ఈనాడు అల్లూరి సీతారామరాజు

ఆదివారం 30 నవంబరు 2025

ఏఓబీలో అప్రమత్తం

సీలేరు, న్యూస్‌టుడే: మారేడుమిల్లి అడవుల్లో జరిగిన ఎదురుకాల్పులపై సుప్రీంకోర్టు ప్రత్యేక విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ఈ నెల 30న భారత్ బంద్‌కు పిలుపునివ్వడంతో ఆంధ్ర-ఒడిశా సరిహద్దుల్లో (ఏఓబీ) పోలీసులు రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఈ నెల 18, 19 తేదీల్లో పోలీసులు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా, ఏఓబీ ఇన్‌ఛార్జి జోగారావు అలియాస్ టెక్ శంకర్‌తోపాటు సుమారు 13 మంది మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఎదురుకాల్పులపై దేశ రాజధానిలోనూ ఆందోళనలు జరిగాయి. ఎదురుకాల్పులకు నిరసనగా మావోయిస్టులు హింసాత్మక ఘటనలకు పాల్పడే అవకాశముందని, ఛత్తీస్‌గఢ్ నుంచి మావోయిస్టులు ఏఓబీలోకి ప్రవేశించారనే నిఘా వర్గాల హెచ్చరికలతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఏఓబీలో శనివారం ఉదయం నుంచి పోలీసులు విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లను పోలీసు అధికారులు అప్రమత్తం చేశారు.

సీలేరులో పోలీసుల తనిఖీలు

అనుమతి లేకుండా బయట ప్రాంతాలకు వెళ్లొద్దు: ఎస్పీ

రంపచోడవరం, న్యూస్‌టుడే: మావోయిస్టుల బంద్ సందర్భంగా పోలీసులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ అమిత్‌బర్దార్ పేర్కొన్నారు. రంపచోడవరం, చింతూరు తదితర ప్రాంతాల పోలీసు ఉన్నతాధికారులతో శనివారం ఎస్పీ కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. మావోయిస్టులు హింసాత్మక ఘటనలకు పాల్పడే ఆస్కారం ఉందన్నారు. పోలీసు అనుమతి లేనిదే ప్రజాప్రతినిధులెవరూ బయటకు వెళ్లొద్దని నోటీసులు జారీ చేశారు. మావోయిస్టు ప్రాబల్యం ఉన్న ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు నిలిపివేశారు. భద్రతా దళాలపై దాడులు, ఆస్తులకు నష్టం కలిగించేందుకు మావోయిస్టులు ప్రయత్నిస్తున్నారని చెప్పారు.

రాత్రి బస్సులు రద్దు

సీలేరు, న్యూస్‌టుడే: బంద్ నేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా మన్యంమీదుగా రాత్రిపూట నడిచే బస్సు సర్వీసులను శనివారం నుంచి రద్దు చేస్తున్నట్లు విశాఖపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ మాధురి తెలిపారు. విశాఖపట్నం నుంచి సీలేరు మీదుగా భద్రాచలం వెళ్లే బస్సు సర్వీసులను డిసెంబర్ 1 వరకూ రద్దు చేశామని పేర్కొన్నారు. విశాఖ నుంచి సీలేరు వచ్చే రాత్రి బస్సు సర్వీసును కూడా రద్దు చేశామన్నారు. పగటిపూట బస్సులు యథావిధిగా తిరుగుతాయని పేర్కొన్నారు.

సాగర తీరాన.. సుమధుర పవనం

విశాఖ నగరంలో నౌకాదళానికి చెందిన సముద్రికా ఆడిటోరియంలో శనివారం రాత్రి నిర్వహించిన సంగీత విభావరికి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన కుమారుడు అకీరానందన్‌తో కలిసి హాజరయ్యారు. – విశాఖపట్నం, న్యూస్‌టుడే

అంతన్నారు.. ఇంతన్నారు.. అలా వదిలేశారు!

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే

గిరిజన కాఫీ రైతులకు ఉపయోగపడే పల్పింగ్ యూనిట్ల నిర్మాణం పడకేసింది. ఉన్నత లక్ష్యంతో ప్రారంభమైన వీటి నిర్మాణాలు మూడేళ్లయినా పూర్తికాలేదు. చింతపల్లిలో ఇటీవలే పనులు పూర్తి చేసుకుని యూనిట్ ప్రారంభించారు. గూడెంకొత్తవీధి, జి.మాడుగుల మండలాల్లో నిర్మాణాలు నిలిచిపోయి ఈ యూనిట్ల కోసం కేటాయించిన ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరయింది.

మన్యంలో పూర్తి సేంద్రియ పద్ధతుల్లో పండించే కాఫీ పంటకు అంతర్జాతీయ గుర్తింపు ఉంది. ఈ పంటను రైతులు పండ్ల రూపంలో విక్రయించడం ద్వారా ఆశించిన మేర లాభాలను పొందలేకపోతున్నారు. అదేపండ్లను పల్పింగ్ చేసి పప్పు రూపంలో విక్రయిస్తే నాలుగురెట్ల అధిక ధర లభిస్తుంది. రైతే ప్రాసెసింగ్ చేసుకుని అధిక ధరకు విక్రయించుకునేలా సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఎకో పల్పింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడానికి 2021లో ముందుకొచ్చింది. చింతపల్లి, గూడెంకొత్తవీధి, జి.మాడుగుల మండలాల్లో వీటి ఏర్పాటు పనులు 2022 మార్చిలో మొదలెట్టారు. చింతపల్లిలో ఇటీవలే పనులు పూర్తి చేసి యూనిట్‌ను ప్రారంభించారు. గూడెంకొత్తవీధి, జి.మాడుగుల మండలాల్లో యూనిట్లు అసంపూర్తిగా మిగిలిపోయాయి.

గూడెంకొత్తవీధిలో అసంపూర్తిగా పల్పింగ్ యూనిట్ నిర్మాణం

ముఖ్య కార్యదర్శి చెప్పినా ముందుకు కదల్లేదు.. గిరిజన రైతులు ఏటా అక్టోబర్ నుంచి కాఫీ పండ్ల సేకరణ ప్రారంభిస్తారు. సేకరించిన పండ్లను ప్రాసెసింగ్ చేసి విక్రయించుకునేందుకు వీలుగా 2022 కాఫీ సీజన్ ప్రారంభం నాటికి ఈ పల్పింగ్ యూనిట్లు అందుబాటులోకి తేవాల్సి ఉంది. కానీ నిర్మాణ పనులపై తీవ్ర నిర్లక్ష్యం నెలకొంది. 2022 డిసెంబర్ 14న గూడెంకొత్తవీధి, జి.మాడుగులలో నిర్మాణాలను అప్పటి రాష్ట్ర గిరిజన సంక్షేమ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే పరిశీలించారు. మూడు నెలల్లో నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో 2023కైనా ఈ యూనిట్లు అందుబాటులోకి వస్తాయని గిరిజన రైతులు ఆశించారు. కానీ ఒక్క అడుగూ ముందుకు పడలేదు.

రూ. కోట్ల నిధులు తుప్పలపాలు

నిధులు మళ్లించారా?.. ఎకో పల్పింగ్ యూనిట్లకు కేటాయించిన నిధుల విషయంపై అయోమయం నెలకొంది. ఈ నిర్మాణాలకు భారీగానే నిధులు మంజూరు చేసినా అసంపూర్తిగా మిగిలిపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గిరిజన ఉప ప్రణాళిక కింద మంజూరైన ఈ నిధులను అప్పటి వైకాపా ప్రభుత్వం సంక్షేమ పథకాలకు మళ్లించిందనే ప్రచారం జరిగింది. అప్పటి అధికారుల నిర్లక్ష్యం కారణంగానే నిర్మాణాలు నీరుగారాయని మరికొందరు చెబుతున్నారు.

మంజూరైన యూనిట్లు: 3

అసంపూర్తి : 2

నిధులు: రూ. 4.54 కోట్లు (చింతపల్లి, గూడెంకొత్తవీధి), రూ. 2.38 కోట్లు (జి.మాడుగుల)

అందుబాటులోకి తెస్తాం: జి.మాడుగుల, గూడెంకొత్తవీధి ఎకో పల్పింగ్ యూనిట్ల పనులు పునః ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇందుకు అధికారులతో చర్చించాం. వీలైనంత త్వరగా వీటిని అందుబాటులోకి తీసుకొస్తాం. – బొంజిబాబు, కాఫీ ఏడీ, పాడేరు

ఫీజు గడువు పొడిగింపు

పాడేరు: పదో తరగతి పరీక్షల ఫీజు చెల్లింపు గడువును డిసెంబర్ 6వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ. 50 అపరాధ రుసుంతో డిసెంబర్ 9లోగా, రూ. 200 అపరాధ రుసుంతో 12లోగా, రూ. 500 అపరాధ రుసుంతో 15వ తేదీలోగా ఫీజులు చెల్లించవచ్చన్నారు. ఇదే చివరి అవకాశమని పేర్కొన్నారు.

'సొరంగ మార్గ' పనుల్లో పురోగతి

విశాఖపట్నం, న్యూస్‌టుడే: కొరాపుట్-సింగపూర్ రోడ్ డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా 35వ సొరంగ మార్గం పనులు పూర్తి చేసి, కీలక మైలురాయిని చేరుకున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. వాల్తేర్ డివిజన్‌లోని సికర్‌పాయి-కేట్‌గూడ స్టేషన్ల మధ్యలో 630 మీటర్ల పొడవైన సొరంగ మార్గాన్ని వంద శాతం అలైన్‌మెంట్‌తో పూర్తి చేశామన్నారు.

చిరు'నగ'వుల సౌందర్యం

సినీ నటి సంయుక్తామేనన్ శనివారం నగరంలో సందడి చేశారు. పలువురు అభిమానులు ఆమెను తిలకించేందుకు వచ్చారు. –న్యూస్‌టుడే, విశాఖపట్నం

ఖాళీ జాగా.. వేసేయ్ పాగా!

గిరిజనేతర పంచాయతీల్లో జోరుగా క్రయవిక్రయాలు

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: గిరిజనేతర పంచాయతీల్లో ఎవరైనా భూములు కొనుగోలు చేసేందుకు వీలుంది. ఇదే అదునుగా అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. అనంతగిరి మండలంలోని గిరిజనేతర పంచాయతీలైన గుమ్మకోట, బీంపోలు, గరుగుబిల్లి, రొంపల్లి, ఎన్ఆర్‌పురంలలో జిరాయితీ భూముల క్రయవిక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. అక్రమార్కులు ముందుగా ఖాళీగా ఉన్న భూములను గుర్తిస్తున్నారు. వాటికి తన అనుచరులతో కలిసి పత్రాలు తయారుచేయిస్తున్నారు. గ్రామపెద్దలకు రాత్రికి రాత్రే కొంత నగదు ముట్టజెబుతున్నారు. మధ్యవర్తులకు కొంత డబ్బులు ఇస్తున్నారు. ఆ భూములతో పాటు పక్కనే ఉన్న భూములను సైతం రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారు. తీరా రైతులు ఆన్‌లైన్‌లో పరిశీలిస్తే అమ్మకాలు జరిగినట్లు తెలుస్తోంది. దీంతో ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో రైతులు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఎక్కడికి వెళ్లినా రైతులకు మాత్రం న్యాయం జరగడం లేదు.

నకిలీ వారసులు ... వారసులు లేకపోయినా అధికారులు, నాయకులు కుమ్మక్కై భూములకు సంబంధించి నకిలీ వారసులను తయారు చేసి వారి పేరుతో రికార్డులు సిద్ధం చేస్తున్నారు. భూములను ఇతర ప్రాంతాలకు చెందిన భూస్వాములకు అమ్మేస్తూ కాసులు దండుకుంటున్నారు. నిరక్షరాస్య గిరిజనులు మోసపోతున్నారు. జిల్లా అధికారులు స్పందించి.. గిరిజనేతర పంచాయతీల్లో భూములపై సమగ్ర సర్వే జరిపి.. అక్రమాల నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉంది.

అమ్మకాలు జరిపిన భూములు ఇవే..

ఏకలవ్య దారి మారింది!

స్పందనకు వందనం

రహదారి పనులు పూర్తయ్యాక..

గూడెంకొత్తవీధి ఏకలవ్య పాఠశాలకు వెళ్లే 400 మీటర్ల రహదారి ఇంతవరకు బురదమయంగా ఉండి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సహనాన్ని పరీక్షించేది. దీనిపై 'ఈనాడు'లో పలు కథనాలు ప్రచురితమయ్యాయి. దీంతో అధికారులు స్పందించి.. ఈ రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా రూ. 56 లక్షల వ్యయంతో సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ మార్గంలో రాకపోకలు సాగించేవారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. – గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే

WANTED

Civil and road Construction Company requires the following man power for Road work at RIL, Gadimoga, Kakinada

❖ DIPLOMA CIVIL ENGINEERS
3 POSTS - 5 YRS EXP.

❖ QC SUPERVISORS
3 POSTS - 3 YRS EXP.

❖ SAFETY SUPERVISORS
3 POSTS - 5 YRS EXP.

Please send resume to wardrobevizag@gmail.com within 5 days with expected salary.

D S KUMAR
Sriharipuram, Visakhapatnam

దిత్వాతో అన్నదాత గుండెల్లో దడ

నక్కపల్లి, మునగపాక, న్యూస్‌టుడే: దిత్వా తుపాను జిల్లాలోని రైతును కలవరపెడుతోంది. జిల్లావ్యాప్తంగా ఈ ఏడాది వరిసాగు పూర్తిస్థాయిలో జరిగింది. 1.65 లక్షల ఎకరాల్లో పంట సాగవుతోంది. ముందుగా నాట్లు వేసిన చోట్ల పంట ఏపుగా ఎదిగి వారం, పది రోజుల్లో కోతకు సిద్ధంగా ఉంది. మిగిలిన చోట్ల రెండు మూడు వారాల్లో కోతకు వస్తుంది. తాజా తుపానుతో పెద్దగా ప్రభావం ఉండదని అధికారులు చెబుతున్నా, ప్రస్తుతం వాతావరణం మార్పులతో రైతులు భయపడుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో వర్షం కురిసినా పెద్దగా ఇబ్బంది ఉండదని, గాలి వీస్తేనే పంట దెబ్బతింటుందని ఆందోళన చెందుతున్నారు. ఒకవేళ కోసినా మూడు, నాలుగు రోజులు గడిస్తేనేగాని వరిపనలు ఎండవని.. పచ్చిచేను కుప్పవేస్తే ధాన్యం పాడవుతుదని మునగపాకకు చెందిన రైతులు టెక్కలి చినదేవకి, నూకల పులనాయుడు చెబుతున్నారు.

సంస్కృతి గ్లోబల్ స్కూల్

P.S బోనంగి, పరవాడ మండలం, విశాఖపట్నం

ఆయాలు & లేడీ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను

మా స్కూల్, హాస్టల్ నందు నైట్ షిఫ్ట్‌లో పని చేయుటకు ఆయాలు మరియు హాస్టల్ నందు లేడీ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. (ఉచిత భోజన సదుపాయం కలదు) ఆసక్తి గలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

ఫోన్: 9542511213

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: మహిళల ఆర్థికాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో ఉపాధి పథకాలు అమలు చేస్తున్నాయని కలెక్టర్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. డుంబ్రిగుడ మండలంలోని సాగర పంచాయతీ కుసుమగుడలో వన్‌ధన్ వికాస్ కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఇక్కడ డ్వాక్రా మహిళలు తయారీ చేసిన అడ్డాకుల విస్తర్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గిరిజన ఉత్పత్తులు, వస్తువులను మైదాన ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపడతామన్నారు. ప్రణాళికబద్ధంగా ఈ కేంద్రాన్ని నిర్వహించి ఆదాయం పెంపొందించుకోవాలన్నారు. సంజీవిని సంస్థ నిర్వహించనున్న చిరుధాన్యాల కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. జానపదకళలు, సృజనాత్మక అకాడమీ ఛైర్మన్ గంగులయ్య మాట్లాడుతూ... గిరిజన ప్రాంతంలో అంతరించిపోతున్న చిరుధాన్యాల సంరక్షణకు తోడ్పాటునిస్తున్న సంజీవిని సంస్థను అభినందించారు. తహసీల్దార్ త్రివేణి, ఎంపీడీఓ ప్రేమ్‌సాగర్, సర్పంచి తౌడమ్మ, ఎంపీటీసీ సభ్యుడు దేవదాసు, ఏపీఎం సుందరమ్మ, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

పాడేరు, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఈవీఎంల గోదాములను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ దినేష్‌కుమార్ శనివారం తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీల్లో భాగంగా శనివారం ఉదయం గోదామును సందర్శించారు.

అడ్డాకుల విస్తర్లతో దినేష్‌కుమార్

చలి గిలిగింత

పాడేరు, న్యూస్‌టుడే: మన్యంలో వారం రోజులుగా ఎముకలు కొరికే చలి ఉంటోంది. శనివారం పాడేరు మినుములూరు కాఫీ బోర్డు వద్ద 9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు ఎస్ఎల్ఓ రమేష్ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. ఉదయం 9 గంటల వరకు మంచు వీడకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పాడేరు సమీప వంజంగి మేఘాల కొండకు పర్యాటకులు భారీ ఎత్తున తరలివచ్చారు. మంచు అందాలు చూసి మైమరిచిపోయారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు గవర అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

✦ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' గవర అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

✦ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు ఆదివారం, నవంబరు 30న ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

✦ మరిన్ని వివరాలకు 9154918858, 8008001616 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు. ఆసక్తిగల వారు ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

– న్యూస్‌టుడే, విశాఖపట్నం

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

గిరిజన సహకార సంస్థలో విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి, అందరి మన్ననలు పొంది, కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి నేడు ఉద్యోగ విరమణ చేయు సందర్భంలో మా హృదయపూర్వక ఉద్యోగవిరమణ శుభాకాంక్షలు.

శ్రీమతి & శ్రీ మత్స్యరాస రామచంద్రరాజు గారు
అకౌంటెంట్, GCC., G. మాడుగుల

భార్య: శ్రీమతి ముత్యాలమ్మ

కుమారులు - కోడళ్ళు
రామ్మూర్తి రాజు, D.E.O. PHC హుకుంపేట - గాయిత్రి ZPTC, పాడేరు
రామకృష్ణరాజు గ్యాస్ డీలర్ D.E.O., GCC - దేవి శరణ్య - సచివాలయం ఎంప్లాయి

కుమార్తె - అల్లుడు
సమర్ల రత్నకుమారి B. ఫార్మసీ - మల్లిక్ M. ఫార్మసీ అసోసియేటెడ్ డైరెక్టర్ బెంగుళూరు, ఆస్ట్రాజెనికా కంపెనీ

మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

శ్రీమతి & శ్రీ మత్స్యరాస రామచంద్రరాజు గారు
అకౌంటెంట్, GCC, G. మాడుగుల

GCCలో విధినిర్వహణలో అంకితభావంతో అందరి మన్ననలు పొంది నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న మా వియ్యంకులు శ్రీ మత్స్యరాస రామచంద్రరాజు గార్కి మా హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ భావిజీవితం ఆనందమయం కావాలని కోరుకుంటూ.. మీ

వియ్యంకులు
కిముడు దేముళ్లునాయుడు, B.A, B.Ed. PS, H.M., రాష్ట్ర PRTU ఉపాధ్యక్షులు – మంజుల, సన్యాసమ్మ BA, B.Ed, LFL HM

కుమారులు
విశ్వప్రసాద్‌నాయుడు - దేదీప్య
టిడిపి నాయకులు
సాయివరప్రసాద్‌నాయుడు, వెల్ఫేర్ అసిస్టెంట్
సిద్ధార్థనాయుడు, B.Tech, IIT, ముంబై.

కుమార్తెలు
మత్స్యరాస గాయిత్రీదేవి-రామ్మూర్తిరాజు ZPTC పాడేరు హెల్త్ డిపార్ట్‌మెంట్
Dr. చిట్టపులి గీతాంజలి - శరత్‌కుమార్ పడాల్ మెడికల్ ఆఫీసర్ టీచర్

పట్టుదల ఉంటే సివిల్స్ సాధ్యమే

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: సాధించాలన్న గట్టి పట్టుదల ఉంటే సివిల్స్ కష్టం కాదని అల్లూరి సీతారామరాజు జిల్లా సహాయ కలెక్టర్ కె.సాహిత్ విద్యార్థులను ఉద్దేశించి పేర్కొన్నారు. పెదబొడ్డేపల్లి డాన్‌బొస్కో కళాశాలలో శనివారం సాయంత్రం పోటీ పరీక్షల శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఏర్పాటైన సభలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రయత్నం ఉత్తమంగా ఉండాలి... సమస్యలను అధిగమించాలని పేర్కొన్నారు. సివిల్స్‌లో లక్షల మంది పోటీ పడతారు. సమయం విలువ తెలుసుకుని ప్రణాళికతో ముందుకు వెళ్లేవారు విజేతలుగా నిలుస్తారన్నారు. ఇంటర్, డిగ్రీ చదువుతున్నప్పుడే లక్ష్యం వైపు దృష్టిసారిస్తే భవిష్యత్తులో ఒత్తిడి తగ్గుతుందన్నారు. ప్రయత్నించి విజేతగా నిలవలేకపోయినా ఈ విజ్ఞానంతో మంచి పౌరుడు కాగలరని పేర్కొన్నారు. కళాశాల ఆనందాలను ప్రతి ఒక్కరు ఆస్వాదించాలన్నారు. సివిల్స్ ఎంపికకు ముందు, తరవాత తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. వారి సందేశాలకు సమాధానాలు ఇచ్చారు. ఫాదర్ బాలశౌరి, ఫాదర్ మరియదాస్ తదితరులు ప్రసంగించారు. ప్రిన్సిపల్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినులు నృత్యాలతో అలరించారు

సూచనలిస్తున్న అల్లూరి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్.. హాజరైన వివిధ మండలాల విద్యార్థులు

మన్యం అందం.. కోనసీమ చందం

చింతపల్లి, న్యూస్‌టుడే

కనుచూపు మేరలో పచ్చని వరి పొలాలు, గట్ల వెంబటి కొబ్బరి తోటలు.. వీటిని చూస్తే ఇదేదో కోనసీమ ప్రాంతం అనుకుంటే పొరపాటు పడినట్టే. చింతపల్లిలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం క్షేత్రాలివి. పరిశోధనల్లో భాగంగా ఇక్కడి శాస్త్రవేత్తలు గతంలో పొలం గట్లపై కొబ్బరి మొక్కలను నాటారు. అవి ప్రస్తుతం పెరిగి పెద్దవై దిగుబడులు ఇస్తున్నాయి. ప్రస్తుతం క్షేత్రాల్లోని వరిపంటకు ఆనుకుని ఇవి చూపరులను ఆకట్టుకుంటున్నాయి.

పాస్‌పోర్ట్ ప్రక్రియ.. కష్టమేం కాదు!

ఈనాడు, విశాఖపట్నం: ఉన్నత విద్య, ఉద్యోగం, ఉపాధి.. ఇలా అవసరమేదైనా విదేశాలకు వెళ్లాలంటే పాస్‌పోర్టు తప్పనిసరి. ఇప్పటికీ పాస్‌పోర్టు కోసం దరఖాస్తు చేసుకోవడానికి చాలా మంది ఏజెంట్లు, స్నేహితులపై ఆధారపడుతున్నారు. కాస్త దృష్టి పెడితే సొంతంగానే ఈ ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చు. సాధారణ విధానంలో దరఖాస్తు, పరిశీలన ప్రక్రియ పూర్తయి.. 30 నుంచి 45 రోజుల్లో పాస్‌పోర్టు చేతికి అందుతుంది. అత్యవసరమైతే సరైన పత్రాలతో తత్కాల్ విధానంలో ఒకటి నుంచి మూడు పనిదినాల్లోనే పొందొచ్చు. దీనికి అదనపు రుసుము చెల్లించాల్సి ఉంటుంది.

12 జిల్లాల్లో సేవలు..

విశాఖలోని ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం (ఆర్పీవో) రాష్ట్రంలోని 12 జిల్లాల ప్రజలకు సేవలందిస్తుంది. ఉమ్మడి గోదావరి, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి ఇప్పటికీ పాస్‌పోర్టు కోసం నగరానికి వస్తున్నారు. ఆర్పీవో పరిధిలో ఉమ్మడి విశాఖ జిల్లాతోపాటు శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలకు రెండు పాస్‌పోర్టు సేవా కేంద్రాలు (పీఎస్కే), ఏడు పోస్టాఫీస్ సేవా కేంద్రాలు (పీవోపీఎస్కే) సేవలందిస్తున్నాయి. ఆయా జిల్లాల పరిధిలోని కేంద్రాల్లో సులభంగా ప్రక్రియ పూర్తిచేసుకోవచ్చు.

రుసుము..

సాధారణ విధానంలో పెద్దలకు రూ.1500, పిల్లలకు రూ. 1000

తత్కాల్ విధానంలో పెద్దలకు రూ.3,500, పిల్లలకు రూ.3,000

దరఖాస్తు ప్రక్రియ ఇలా.. : పాస్‌పోర్టు కోసం www.passportindia.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ముందుగా అభ్యర్థి పేరు, ఈమెయిల్ ఐడీ, ఇతర వివరాలతో నమోదు చేసుకోవాలి. తర్వాత లాగిన్ చేసి దరఖాస్తు నింపాలి. అపాయింట్‌మెంట్ కోసం మీ సమీప ఆర్పీవో, వాటి పరిధిలో మీకు దగ్గరగా ఉండే పీఎస్కే లేదా పీవోపీఎస్కేను ఎంపిక చేసుకోవాలి.

★ వ్యక్తిగత, కుటుంబ వివరాలు, చిరునామా తదితరాలు నమోదు చేసి.. వివరాలన్నీ సరిచూసుకుని.. సబ్‌మిట్ చేయాలి. తర్వాత అప్లికేషన్ రిఫరెన్స్ నంబర్ (ఏఆర్ఎన్) వస్తుంది.

ఉమ్మడి విశాఖలో కేంద్రాలు..

విశాఖ పాస్‌పోర్ట్ సేవా కేంద్రం: మురళీనగర్

పోస్టాఫీసు పాస్‌పోర్ట్ సేవా కేంద్రం: అరకు

★ ఒకసారి సబ్‌మిట్ చేసిన తర్వాత మార్పులకు అవకాశముండదు. తర్వాత రుసుము చెల్లించి, అపాయింట్‌మెంట్ తేదీ ఎంపిక చేసుకోవాలి.

★ రశీదు, చిరునామా గుర్తింపు పత్రం, పుట్టినతేదీ ధ్రువీకరణ పత్రం ఒరిజినల్స్ తీసుకుని పాస్‌పోర్టు సేవా కేంద్రానికి వెళ్లాలి. అక్కడ దరఖాస్తు, ధ్రువపత్రాల పరిశీలన పూర్తయ్యాక దరఖాస్తును పోలీసు విచారణకు పంపిస్తారు.

★ స్థానిక పోలీసులు ఇంటికి వెళ్లి ఏమైనా కేసులున్నాయేమో విచారిస్తారు. అన్నీ సక్రమంగా ఉంటే ఎలక్ట్రానిక్ చిప్‌తో కూడిన పాస్‌పోర్టు ఇంటికి వస్తుంది. ★ వినియోగదారులు మూడు సార్లు అపాయింట్‌మెంట్ రీషెడ్యూల్ చేసుకోవచ్చు. తత్కాల్ విధానంలో అయితే అది ఒక్కసారే. దరఖాస్తు చేసిన 90 రోజుల్లోగా పాస్‌పోర్టు సేవా కేంద్రానికి వెళ్లకుంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి.

సందర్భమేదైనా ఈనాడును చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

80087 09638

(c) eenadu

మలేరియాపై అప్రమత్తం

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మలేరియా సోకకుండా ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారిణి తులసి అన్నారు. శనివారం ఆమె భీమవరం ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో ల్యాబ్, రికార్డులు పరిశీలించారు. గొట్టెలపాడు గ్రామస్థులతో మాట్లాడారు. మలేరియా రాకుండా ప్రతిఒక్కరూ దోమతెరలు వాడాలని పేర్కొన్నారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా మలేరియా అధికారిణి తులసి

పశువులను ఇంటికి దూరంగా ఉంచాలని చెప్పారు. జిల్లా ఎన్.యు.బి.డి.సి.పి. కన్సల్టెంట్ శ్రీనివాసరావు, దోర గల్లూరి రామచంద్ర, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనకు కృషి

పాడేరు, న్యూస్‌టుడే: పీ-4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శులు ఎక్కువగా బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని కలెక్టర్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల నియోజకవర్గాల నోడల్, ప్రత్యేకాధికారులు, ఎంపీడీఓలు, రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలనకు, పీ-4 కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి జిల్లా అధికారులందరూ కృషి చేయాలని పేర్కొన్నారు.

5న మెగా తల్లిదండ్రుల సమావేశం

పాడేరు, న్యూస్‌టుడే: వచ్చే నెల 5వ తేదీన మెగా తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం (పీటీఎం) పండగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన మార్గదర్శకాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని అధికారులను స్పష్టం చేశారు. మెగా పీటీఎంలో 2,945 ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఉన్న 1.8 లక్షల మంది విద్యార్థులు 1.2 లక్షల మంది తల్లిదండ్రులు పాల్గొననున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రతిభపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమీక్షిస్తారని తెలిపారు.

★ అరకు కాఫీకి అంతర్జాతీయంగా గుర్తింపు ఉందని, దానికి తగ్గట్టుగా ప్రభుత్వం

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్, చిత్రంలో ఇన్‌ఛార్జి జేసీ తిరుమణి శ్రీపూజ, డీఈఓ బ్రహ్మాజీరావు

చర్యలు చేపడుతోందన్నారు. జిల్లాలో కాఫీ ప్రాజెక్టు నిమిత్తం రూ. 202.19 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. పాడేరు డివిజన్ 11 మండలాల్లో లక్ష ఎకరాల్లో అదనంగా కాఫీ తోటలు వేయనున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌ఛార్జి సంయుక్త కలెక్టర్ తిరుమణి శ్రీపూజ, జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు, సహాయ ప్రాజెక్టు సమన్వయకర్త స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

నియమాలు లేని నియామకాలు

సమగ్ర శిక్షా పోస్టుల భర్తీలో అక్రమాలు

తేలిన ఉల్లంఘనలు ఇవీ

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

జిల్లా విద్యాశాఖలోని సమగ్రశిక్షా విభాగంలో డిప్యుటేషన్ నియామకాల వ్యవహారంలో జరిగిన అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. గుట్టుచప్పుడు కాకుండా జరిగిన డిప్యుటేషన్ ప్రక్రియలో ఉన్నత చివారుల హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ సంస్థ సహాయ ప్రాజెక్టు సమన్వయకర్త (ఏపీసీ) జయప్రకాశ్‌పై ప్రభుత్వం వేటువేసింది. తన మాతృసంస్థకు బదిలీ చేసింది. ఆయన స్థానంలో రావాల్సిన మరో అధికారి రాకపోవడంతో ఇప్పటికే ఆయనే ఆ సీటులో కొనసాగుతున్నారు.

జిల్లాలో ఈ ఏడాది మే నెలలో సమగ్రశిక్షలో డిప్యుటేషన్‌పై 8 పోస్టుల భర్తీకి ప్రకటన జారీ అయింది. ఇందులో ఒకటి పాఠశాల కమిషనరేట్ నుంచి ఓ అధికారి సిఫార్సుతో నియమించారు. మిగిలిన ఏడు పోస్టులకు ప్రకటన జారీ చేశారు. డిండ్ సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టులు ఉన్నట్లు ప్రకటన విడుదల చేశారు. ఈ నియామకాల్లో ఏపీసీ జయప్రకాశ్ నిబంధనలకు విరుద్ధంగా పక్షపాతం ఉపాధ్యాయులను నియమించడాన్ని ఉపాధ్యాయ సంఘాల నేతలు అప్పట్లో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావుకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఆయన రాష్ట్ర పాఠశాల విద్యాశాఖకు నేరుగా ఫిర్యాదు చేయగా.. విద్యాశాఖ కమిషనర్ స్పందించి విశాఖపట్నం ఆర్‌జేడీ ఉదయభాస్కర్‌తో సమగ్ర విచారణకు ఆదేశించారు.

డిప్యుటేషన్ నియామకాల్లో నిబంధనలకు విరుద్ధంగా అనేక అక్రమాలు జరిగినట్లు ఆర్‌జేడీ గుర్తించి సమగ్ర నివేదిక పంపారు. దీని ప్రకారం.. ఏపీసీ జయప్రకాశ్‌పై పాఠశాల విద్యాశాఖ వేటువేసింది. ఈ నెల 20న విశాఖలోని వాణిజ్య పన్నుల శాఖకు ఉప్పాద అదనపు నియమిస్తూ ఏపీ సీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాజకీయ ఒత్తిళ్ల నేపథ్యంలో ఆమె ఇప్పటివరకు జిల్లాలో బాధ్యతలు చేపట్టలేదని సమాచారం. మరోవైపు ప్రస్తుత ఏపీసీ కూడా కూటమి నేతలు, విద్యాశాఖ అధికారులతో కలిసి తన పోస్టును కాపాడుకునేందుకు తీవ్ర ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

సమగ్ర శిక్షలో డిప్యుటేషన్ నియామకం కోసం జిల్లాలో ఏపీసీతోపాటు జిల్లా ఉపాధ్యాయ శిక్షణ సంస్థ, జిల్లా విద్యాశాఖాధికారితో ఓ కమిటీ ఏర్పాటైంది. నిబంధనల ప్రకారం ఈ కమిటీ అధికారుల సమన్వయంతో నియామకాలు జరగాలి. కానీ.. జిల్లాలో కొందరు కూటమి నేతల సిఫార్సులతో నియామకం జరిగినట్లు తెలుస్తోంది.

» జిల్లాలో మేలో సమగ్ర శిక్షలో 8 డిప్యుటేషన్ పోస్టుల భర్తీకి మేలో నోటిఫికేషన్ జారీ అయింది. అర్హత కలిగిన ఉపాధ్యాయుల దరఖాస్తులు చేసుకున్నారు.. అధికారులు వాటిని పక్కన పెట్టేశారు. సహాయ గణాంకాధికారి పోస్టుకు గణితం, గణాంకశాస్త్రం డిప్లొమా ఇన్ కంప్యూటర్స్ గానీ చేసి ఉండాలి. ఇవేవీ లేకుండా పోస్టు భర్తీ చేశారు.

» మిగిలిన పోస్టులకు అల్లూరి, అనకాపల్లి జిల్లాల నుంచి దరఖాస్తులు వచ్చాయి. నిబంధనల ప్రకారం.. స్థానిక జిల్లాలోని అర్హత కలిగిన వారికే పోస్టులు కల్పించాలి. కానీ.. అల్లూరికి చెందిన ఓ ఉపాధ్యాయుడికి ఓ పోస్టు కేటాయించారు.

కార్మికుల హక్కులకు తూట్లు

రంపచోడవరం, న్యూస్‌టుడే: జనవరిలో విశాఖపట్నంలో జరిగే సీఐటీయూ అఖిలభారత 18వ మహాసభలు విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మట్ల వాణిశ్రీ, పల్లపు వెంకట్ పేర్కొన్నారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో శనివారం సంఘ సమావేశం జరిగింది. మహాసభల గోడపత్రికలు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కార్మికుల హక్కులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తూట్లు పొడుస్తున్నాయని ఆరోపించారు. ఈనెల 22న అమల్లోకి తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లతో కార్మికులకు నష్టం జరుగుతుందన్నారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శాంతిరాజు, ప్రతినిధులు పాయం సీతారామయ్య, వెంకటేశ్వర్లు, పుట్ట రామరాజు, రామలక్ష్మి, మంగమ్మ, మార్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ముమ్మర తనిఖీలు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: మారేడుమిల్లిలో ఎన్‌కౌంటరు నేపథ్యంలో ఆదివారం మావోయిస్టుల బంద్, డిసెంబర్ 2 నుంచి ప్రజావిమోచన గెరిల్లా ఆర్మీ(పీఎల్‌జీఏ) వారోత్సవాల నేపథ్యంలో ఆంధ్ర, ఒడిశా సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. జీకేవీధి, చింతపల్లి, సీలేరు, కొయ్యూరు, జి.మాడుగుల మండలాల్లోని మారుమూల మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు ముమ్మరం

జీకేవీధిలో వాహన తనిఖీలు చేస్తున్న ఎస్సై సురేష్, సిబ్బంది

చేశారు. గూడెంకొత్తవీధి, గుర్తేడు, పాతకోట, జర్రెల, మద్దిగరువు సహా మారుమూల గ్రామాలకు వెళ్లే ఆర్టీసీ బస్సు సర్వీసులను శనివారం మధ్యాహ్నం నుంచి రద్దు చేశారు.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

గంగవరం, న్యూస్‌టుడే: పోరాటాలతోనే గిరిజనుల సమస్యలు పరిష్కారమవుతాయని గిరిజన, రైతు కూలీ సంఘాల నాయకులు పేర్కొన్నారు. నెలదొనేలపాడు ఆర్ అండ్ ఆర్ కాలనీలో శనివారం సమావేశం నిర్వహించారు. గిరిజనోద్యమంలో అమరులైన కంకణ రాజులు, మడి లక్ష్మయ్యలకు నివాళి అర్పించారు. ఈ సభకు జిల్లా అధ్యక్షులు వేట్ల విజయ అధ్యక్షత వహించారు. గిరిజన భూములు, హక్కులు రక్షించుకోవడానికి ఐక్యత అవసరమని పేర్కొన్నారు. రామిరెడ్డి, రైతుకూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఝాన్సీ, నాయకులు అరుణ, వంజం జోగారావు, తాతి బుల్లబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గిరిజన, రైతు కూలీ సంఘాల నాయకులు

తప్పుడు కేసులు తిప్పికొట్టాలి

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: న్యాయం కోసం ఉద్యమాలు చేసే వారిపై క్షుద్రారంగా దాడులు చేయించడం, తప్పుడు కేసులు పెట్టించడం మానుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రంపచోడవరం డివిజన్ కో ఆర్డినేటర్ పి. ప్రసాద్ అన్నారు. రాజవొమ్మంగిలో శనివారం సంఘ సమావేశం జరిగింది. ప్రసాద్ మాట్లాడుతూ.. రంపచోడవరం మండలం నర్సాపురంలో నల్లరాయి క్వారీలతో రెండు గ్రామాల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. న్యాయం కోసం పోరాటం చేస్తుండగా.. మైనింగ్ మాఫియా, ఏడీ, రంపచోడవరం తహసీల్దార్ ప్రజల్ని రెచ్చగొట్టి బాధితులపై, ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీనుపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శ్రీను, కరుణాకర్, విలాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్మీనృసింహస్వామి దీక్షధారణ 3 నుంచి

చింతపల్లి, న్యూస్‌టుడే: డిసెంబరు 3 నుంచి అల్లూరి జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో వరాహ లక్ష్మీనృసింహస్వామి చందన దీక్షలు చేపట్టేలా విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని సింహాద్రిమారం చందన దీక్ష ప్రచారకులు కొరెడ్డి సురేంద్రబాబు తెలిపారు. శనివారం ఈ దీక్షలకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. డిసెంబరు 3 నుంచి మండల దీక్షలు, 11 నుంచి 32 రోజుల దీక్షలు ప్రారంభం అవుతాయన్నారు. వచ్చే ఏడాది జనవరి 12న లక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో మాల విరమణ ఉంటుందన్నారు. పాడేరు మోదకొండమ్మ, గూడెంకొత్తవీధి మండలం ఏబులం, చింతపల్లి మండలం బొంగుబంధలో నృసింహస్వామి ఆలయంలో దీక్షధారణ జరుగుతుందని పేర్కొన్నారు. దీక్ష ప్రచార బృంద సభ్యులు కిలో పురుషోత్తం, బొడు కుశలప్ప, తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు మాలధారుల పయనం

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు అయ్యప్ప ఆలయంలో 41 రోజులపాటు దీక్షలు చేసిన మాలధారులు శనివారం శబరిమలకు బయలుదేరారు. ఆలయంలో శనివారం ఉదయం గురుస్వాములు కాశీ, గోవిందు, అర్చకులు దామోదర్ స్వామి ఆధ్వర్యంలో ఇరుముళ్లు కట్టుకున్నారు. అనంతరం అయ్యప్పస్వాముల ఆలయం నుంచి రామాలయం కూడలి వరకు ఊరేగింపుగా వచ్చారు. అక్కడి నుంచి రాజమహేంద్రవరం బయలుదేరారు.

ఇరుముళ్లు కదుతున్న స్వాములు

రంగురాళ్ల తవ్వకాలు నిలిపేయాలి

అడ్డతీగల, న్యూస్‌టుడే: అడ్డతీగల మండలం దుప్పులపాలెం, మల్లవరం మామిళ్ల గ్రామాల పరిసరాల పరిధిలో తరచుగా అటవీ ప్రాంతాల్లో రంగురాళ్ల అక్రమ తవ్వకాలు వెంటనే నిలిపేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు తీగల బాబూరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక అటవీశాఖ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింటు సంస్థ OTTON Resorts & Infra Pvt. Ltd. తరుపున డైరెక్టర్స్ అయిన 1. శ్రీమతి ఇల్లూరి శ్రీదేవి, 2. శ్రీ గోకవరపు నరేంద్రగార్లు ఇచ్చిన భోగట్టా ప్రకారం మాక్లయింటు సంస్థకిచెందిన **Larisa Mountain Valley Layout**, అల్లూరి సీతారామరాజు జిల్లా, అనంతగిరి మండలం, గరుగుబిల్లి పంచాయితీ, శింగవరం గ్రామ రెవెన్యూ పరిధిలో గల సర్వే నెం. 11లో భాగమైన 1B-1A, 1C-1, 1A-1, 1B-1లో గల ప్లాట్ నెంబర్లు 35, 36, 49, 50, 1, 60, 61, 89, 90, 67, 68, 2, 23 మొత్తం 13 ప్లాట్లకు గతంలో ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, పెనుమలూరు, పోరంకి,సాలిపేటరోడ్డు, డోర్ నెం.10-455, ఫ్లాట్ నెం.జి-2, PRG సమైక్య రెసిడెన్సీ వాస్తవ్యులైన శ్రీ పప్పల అర్జునరావు గారి కుమారుడు పప్పల రవి కుమార్ గారు కమీషన్ ప్రాతిపదికన పనిచేసి 13 ప్లాట్లకు కొనుగోలుదారులని పరిచయం చేసియున్నారు. ఆ సదరు లావాదేవీలు మాక్లయింటు సంస్థ అనుమతితో జరిగినవి.

తదుపరి తేది. 01-08-2025న పరస్పర అంగీకారంతో కుదిరిన ఒప్పందం ప్రకారం శ్రీ పప్పల రవికుమార్ గారు లే-అవుట్‌లో మిగిలిన ప్లాట్ల విక్రయ కార్యక్రమాలలో ఏవిధంగాను పాల్గొనరాదు.

అందువలన ఈ లే-అవుట్‌లో మిగిలియున్న ప్లాట్ల విషయంలో ఏజెంట్లు, మధ్యవర్తులు లేదా థర్డ్ పార్టీల ద్వారా ఏవిధమైన చర్చలు, ఒప్పందాలు, అమ్మకాలు జరుపుటకు ఎవరికీ ఎటువంటి అధికారం ఇవ్వలేదు. కావున ఎవరైనా ఇతర వ్యక్తులతో లావాదేవీలు జరిపినయెడల మాక్లయింటు సంస్థకి ఎటువంటి సంబంధంలేదనియూ అటువంటి లావాదేవీలు మాక్లయింటును బంధింపజాలవనియు అట్లు లావాదేవీలు జరిపినయెడల నష్టపోవుదురనియూ ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

P. SUBBA REDDY, Advocate
#4-43-17, Flat No.507, Venkatagiri Villa, Gandhi Center, Pedawaltair, Vsp. **Cell: 73862 39666**

బడి నుంచి సమాజం బాట

విద్యార్థులకు విహారం, విజ్ఞానం

నర్సీపట్నం, న్యూస్‌టుడే: విద్యార్థులు బడి నుంచి సమాజం బాట పడుతున్నారు. నాలుగు గోడల మధ్య పుస్తకాల పురుగులవుతున్న వీరికి ప్రకృతికి దగ్గరయ్యే అవకాశం లభించింది. పలు ప్రదేశాల్లో విహారానికి తోడు విజ్ఞానానికి దోహదపడే క్షేత్ర పర్యటనకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. సమగ్రశిక్షా ఆధ్వర్యంలో 'ఎక్స్‌పోజర్ విజిట్' పేరుతో దీని నిమిత్తం జిల్లాలోని పీఎంశ్రీ పాఠశాలలను ఎంపిక చేశారు. ఉపాధ్యాయులంతా ప్రస్తుతం దీనికి విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నారు.

★ ఒక్కో విద్యార్థికి రవాణా, భోజన ఖర్చుల నిమిత్తం రూ.500 చొప్పున నిధులు కేటాయించి మరీ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం విశేషం. జిల్లాకు దగ్గర్లో ఉన్న అన్ని సందర్శనీయ స్థలాలు, ఉక్కు కర్మాగారం, నేవల్‌డాక్‌యార్డు, పోర్టు, ఎన్ఎస్‌టీఎల్, జంతు ప్రదర్శన శాల, అనకాపల్లిలోని వ్యవసాయ పరిశోధన స్థానం, పరిశ్రమలు, ఇతర సంస్థలు తదితర ప్రాంతాలకు విద్యార్థులను తీసుకెళ్తారు. పోస్టల్, పోలీస్, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాల కార్యకలాపాలను వివరించనున్నారు. క్షేత్రస్థాయిలోని విషయాలను స్వయంగా పరిశీలించేలా ఆన్‌లైన్

ఆన్‌లైన్ సెంటర్లో డిజిటల్ సేవల గురించి తెలుసుకుంటున్న విద్యార్థినులు

సెంటర్లు, వాహనాల షోరూంలు తదితర వాటిని వీరు సందర్శించేలా ఏర్పాట్లు చేస్తారు.

★ నర్సీపట్నం మండలంలోని పీఎంశ్రీకి చెందిన వేములపూడిలోని ఆదర్శ పాఠశాల, నర్సీపట్నంలో జడ్పీ బాలికల హైస్కూల్ విద్యార్థులను విజ్ఞానయాత్రకు సిద్ధం చేస్తున్నామని ఉపాధ్యాయులు తెలిపారు. ఇప్పటికే జిల్లాలో ఒకటి, రెండు స్కూళ్ల విద్యార్థులు వాహనాల షోరూంలు, ఆన్‌లైన్ సెంటర్లను సందర్శించారని జిల్లా సమగ్రశిక్షా ఏఎంఓ కెజియా తెలిపారు. మిగిలిన వారంతా పర్యటనలకు సిద్ధమవుతున్నారని చెప్పారు. పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా కేంద్రం ఇప్పటికే నిధులు కేటాయించిందని తెలిపారు. ఈ పర్యటన ఉద్దేశం శత శాతం నెరవేరేలా విజయవంతం చేయాలని ఆమె ఉపాధ్యాయులను కోరారు.

★ జిల్లాలోని పాత 35 పీఎం స్కూళ్లకు ఎక్స్‌పోజర్ విజిట్‌కు అవకాశం కల్పించారు. ఒక్కో బడిలో ఆరు నుంచి పదో తరగతి... ఆదర్శ పాఠశాలల్లోని ఇంటర్ విద్యార్థులను సైతం దీనికి ఎంపిక చేయనున్నారు. నిత్యం తెల్లారింది మొదలు ఉరుకుల, పరుగులతో బడులకే పరిమితమవుతున్న వీరు సమాజానికి దగ్గర కాలేకపోతున్నారు. ఇలాంటి వీరందరికీ బయట పరిస్థితులు, చుట్టూ ఉండే వాతావరణంపై అవగాహన పెంపొందించేందుకు ఈ పర్యటన ఉపయోగపడుతుంది.

అవినీతిపై అస్త్రం @ 1064

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు ఉచితంగా పౌర సేవలు అందించాలి. ప్రజల నుంచే వివిధ రూపాల్లో వసూలు చేసే పన్నుల నుంచే ఉద్యోగులకు ప్రభుత్వం జీతాలు చెల్లిస్తోంది. కానీ కొందరు అధికారులు, సిబ్బంది లంచం డిమాండ్ చేయడం పరిపాటిగా మారింది. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు అవినీతిపై పోరాటానికి ప్రజలను సమాయత్తం చేసేందుకు అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నంబరు 1064ను అందుబాటులోకి తెచ్చింది. ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు చేసేందుకు ఎవరైనా లంచం అడిగితే ఈ నంబరుకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చు. ఇదే విషయాన్ని తెలుపుతూ నగరంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద 'అవినీతిని అంతమొందిద్దాం.. ఆదర్శ ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిద్దాం' అనే నినాదంతో గోడ పత్రికలను అంటించారు. దీంతో పాటు **complaints-acb@ap.gov.in** అనే వెబ్‌సైట్‌లో సైతం ఫిర్యాదులు చేయవచ్చు. ఫిర్యాదు చేసిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతారు.

రవాణా శాఖ కార్యాలయంలో అతికించిన పోస్టర్

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా Pioneer's కెఫిన్ లేని ఖర్జురా గింజల కాఫీ, ఇన్‌స్టెంట్ ఎనర్జీ ఖర్జురా పౌడర్ ప్రోడక్ట్స్ లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారీగా అన్ని జిల్లాలలోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 9121657059, 9347727294

BUSINESS OFFER

స్త్రీ/పు చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్స్‌డ్ ప్రాఫిట్ పొందండి! ✆ 7013203996/ 7013544075.

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

GENERAL

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచిన వారు 9399955545.

JOBS

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయుటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. 95025 01122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 96769 01122.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషంట్స్ని, పిల్లలను చుసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను.ఫ్రీ వసతి, భోజనం, జీ:18K ✆96402 58899, 96404 68899

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజిలో అడ్మిషన్స్ కొరకు PRO's (Male/Female) కావలెను. సంప్ర: ✆: 8465005959.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మండలంలో పనిచేయుటకు ఫ్రిడ్జ్ వాషింగ్ మెషిన్, టీవీ & ఇతర హోమ్ అప్లయెన్సెస్ ప్రొడక్ట్స్ లో సేల్స్ & సర్వీస్ అనుభవం గలవారు కావలెను, కనీసం 10 సం అనుభవము గలవారు మాత్రమే apply చేయండి. Garuda Mart India Pvt Ltd ✆ 9364099698, 9353400245.

రామకృష్ణ బిల్డర్స్, Hyd, Vja న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల స్టాఫ్ కావలెను. భోజనం వసతి, మంచి జీతం. ✆ 94918 21122, 94916 51122.

DRIVERS

కాంపర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ॥ 25K/- కంపెనీలో హెల్పర్స్ జీ॥ 15K/- కా॥. RK ఎంటర్‌ప్రైజెస్. 9666500009/ 9666300009

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
కార్యాలయ చిరునామా: డి.నెం.20-1-10, 2వ అంతస్తు, సూపర్‌బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ.

(రూల్ 8(1) ప్రకారం) భౌతిక స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

SARFAESI చట్టం యొక్క 13(4) సెక్షన్ క్రింద స్థిరాస్తి భౌతిక స్వాధీనం కొరకు
రిఫరెన్స్: లోన్ అకౌంట్ నెం. **RAZOLTF1602180001 & RAZOLTF1802280003:**
మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్') (గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి చెన్నై ఆదేశాల మేరకు 09-11-2022 న సి.పి.నెం.69-76 ఆఫ్ 2022లో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడినది. తదనంతరం ది.30-11-2022 నుండి మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ & కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది). మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు:**

1) **ముత్యాల ఆదినారాయణ, తండ్రి: సత్యనారాయణ,** హిందూ, వయస్సు: 64 సం॥, కొబ్బరికాయల వ్యాపారం, డి.నెం.5-108, రామరాజులంక చెరువు గట్టు, మలికిపురం-533253, రాజోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా.
2) **ముత్యాల నాగలక్ష్మి, భర్త: ఆదినారాయణ,** హిందూ, వయస్సు: 58 సం॥, గృహిణి, డి.నెం.5-108, రామరాజులంక చెరువు గట్టు, మలికిపురం-533253, రాజోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా.
3) **గుబ్బల వెంకట వేణు జయప్రకాష్, తండ్రి: దక్షిణామూర్తి,** హిందూ, వయస్సు: 36 సం॥, **నివాస చిరునామా:** డి.నెం. 1-409, యర్రన్నరెడ్డి నగర్, రంపచోడవరం-533288, తూర్పు గోదావరి జిల్లా.

వారు చెల్లించవలసిన బకాయిమొత్తం **రూ.72,44,836/- (అక్షరాల డెబ్భై రెండు లక్షల నలభై నాలుగు వేల ఎనిమిది వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే)** + వడ్డీ మరియు జరిమానాలతో గల కాంట్రాక్ట్యువల్ ఛార్జీలతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.31.10.2022న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీతలు బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం గౌరవనీయులైన ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కమ్ చీఫ్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్, రాజమహేంద్రవరంలో సిఆర్ఎల్.ఎమ్. పి.నెం. **449/2025, తేది: 06-10-2025** ద్వారా సదరు చట్టములోని సెక్షన్ 14కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 9 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది. 22 నవంబర్ 2025న భౌతికంగా స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీతలకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందులమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ప్రస్తుతం చెల్లించవలసిన బకాయిమొత్తం **రూ.72,44,836/- (అక్షరాల డెబ్భై రెండు లక్షల నలభై నాలుగు వేల ఎనిమిది వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే)** + ఇప్పటి వరకు వడ్డీ మరియు ఇతర కాస్టులు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జికి లోబడి ఉండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

ఆస్తి యొక్క షెడ్యూలు

డాక్యుమెంట్ నెం. 627/2016 & 760/2018 (MOD) ద్వారా ముత్యాల ఆదినారాయణ, తండ్రి: సత్యనారాయణ గారిచే ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్‌కు తనఖాపుంచబడిన స్థిరాస్తి యొక్క వివరములు

తూర్పు గోదావరి జిల్లా, మలికిపురం సబ్-జిల్లా, రామరాజు లంక పంచాయితీ మరియు గ్రామ ఖాతాలు, అసెస్‌మెంట్ నెం.705, డి.నెం.5-152, ఆర్.యస్.నెం.160/17 నందు మొత్తం య॥ 0.52 సెంట్లలో య॥ 0.12 సెంట్లు లేదా 580.8 చ॥గ॥ విస్తీర్ణము గల స్థలములో 1043 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి భవనమునకు సంబంధించిన యావదాస్తి. సరిహద్దులు: **తూర్పు:** యమ్.నాగేశ్వరరావు యొక్క స్థలము; **దక్షిణం:** యమ్.కృష్ణమూర్తి యొక్క స్థలము; **పడమర:** గవర్నమెంట్ పుంత; **ఉత్తరం:** యమ్.వెంకట నరసింహారావు యొక్క స్థలము.

ప్రదేశం: కాకినాడ
తేది: 22.11.2025

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

'ఉక్కు'లో నవంబరు జీతాలపై ఉత్కంఠ

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: నవంబరు నెల జీతాల పరిస్థితి ఏమిటో అర్థంకాక ఉక్కు ఉద్యోగులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటి వరకూ 75 శాతం జీతాలు చెల్లించేవారు. నవంబరు 15న యాజమాన్యం ఉత్తర్వులు జారీచేస్తూ.. ఉత్పత్తిని బట్టే జీతాలు చెల్లిస్తామని చెప్పడంతో ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. అరకొర జీతాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్న ఉద్యోగులు.. ఈనెల 30వ తేదీ వచ్చినా జీతాల పరిస్థితి ఏమిటో తెలియక ఆందోళన చెందుతున్నారు. సోమవారం మేనేజ్‌మెంట్ సర్వీసెస్, ప్రొడక్ట్స్ విభాగం ఈనెల వచ్చిన ఉత్పత్తిని అంచనా వేసి ఆ మేరకు ఎంత జీతం చెల్లించాలనే విషయం లెక్కలు తేల్చనున్నట్టు సమాచారం. అయితే ఈనెల రూ. 2,200 కోట్ల అమ్మకాలు సాగినట్టు తెలిసింది. ఇప్పటి వరకూ ఉన్న లెక్కల ప్రకారం కోకోవెన్ విభాగానికి సుమారు 94 శాతం, బ్లాస్ట్ ఫర్నెస్ విభాగానికి సుమారు 82 శాతం, ఎస్ఎంఎస్ విభాగానికి సుమారు 80 శాతం, రోలింగ్‌మిల్స్‌కు సుమారు 79 శాతం జీతాలు రావచ్చుననే అంచనా వినిపిస్తుంది. మరో రెండు రోజులున్న నేపథ్యంలో ఈ అంచనాలు మారవచ్చునని తెలుస్తుంది.

విశాఖ నగరంలో డ్రగ్స్ ముఠా!

ఈనాడు, విశాఖపట్నం: ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థులకు నైజీరియన్లు డ్రగ్స్ సరఫరా చేస్తున్న గుట్టు బయటపడింది. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో(ఈగిల్) తనిఖీల్లో ముగ్గురు నైజీరియా మహిళలు చిక్కిన తరువాత ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి. చిన్న పొట్లాలుగా, సిగరెట్లుగా వాటిని నేరుగా కొన్ని వసతిగృహాల వద్దకే తీసుకువెళ్లి 'డెలివరీ' ముసుగులో అందజేస్తున్నట్లు సమాచారం. ఏయూ వసతి గృహాల్లో చదువుతున్న కొన్ని దేశాల విద్యార్థులకు ఈ డ్రగ్స్ చేరటానికి... అక్కడ సెక్యూరిటీ అంతంత మాత్రంగా ఉండడమే కారణమని తెలుస్తోంది. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మత్తు పదార్థాలు, మద్యం వినియోగంపై ఇటీవల బంగ్లాదేశ్ విద్యార్థి అధికారులకు ఫిర్యాదు కూడా చేశాడు.

పునరావాస కాలనీ నిర్మాణానికి చర్యలు

దేవీపట్నం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టుతో ముంపునకు గురైన దామనపల్లి గ్రామానికి వెలగపల్లి సమీపంలో ప్రభుత్వం కేటాయించిన పునరావాస కాలనీ స్థలాన్ని ఉద్యాన అధికారి ముత్తయ్య శనివారం పరిశీలించారు. పునరావాస కాలనీకి కేటాయించిన దాదాపు తొమ్మిది ఎకరాల స్థలంలో భారీగా తుప్పలు పేరుకుపోవడంతోపాటు టేకు, మారుజాతి చెట్లు ఉన్నాయని అధికారులు తెలిపారు. వైకాపా ప్రభుత్వంలో కనీసం కాలనీ పనులు ప్రారంభానికి నోచుకోలేదని నిర్వాసితులు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కాలనీ నిర్మాణానికి ముందడుగు పడింది. దేవీపట్నం సొసైటీ ఛైర్మన్ కొండ్ల చిన్నకొండారెడ్డి, డైరెక్టర్ సత్యం రాజు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

వెలగపల్లిలో పునరావాస కాలనీకి కేటాయించిన స్థలాన్ని పరిశీలిస్తున్న ఉద్యానాధికారి ముత్తయ్య

'తేనె'లూరు చిత్రం



ఆర్కేబీచ్ రోడ్డులోని కురుసుర జలాంతర్గామి మ్యూజియం సమీపంలో ఇటీవల ఇనుముతో తయారు చేసిన ఆకృతులను ఏర్పాటు చేశారు. ఆకర్షణీయమైన రంగులతో పుష్పాల రూపంలో ఉన్న వాటిని అనువుగా చేసుకొని తేనెటీగలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుతున్నాయి. వాటి సహాయంతో తయారైన తేనెపట్టును బీచ్‌కు వచ్చే సందర్శకులు ఆసక్తిగా తిలకిస్తున్నారు.

– న్యూస్‌టుడే, విశాఖపట్నం

వ్యాధుల నియంత్రణపై ప్రచారం

చింతూరు, న్యూస్‌టుడే: మన్యంలో మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు షేరిన్ ట్రైబల్ హెల్త్ కౌన్సిల్ సొసైటీ ఛైర్‌పర్సన్ ప్రసన్నకుమారి పేర్కొన్నారు. శనివారం యువతకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిఒక్కరూ పరిసరాల శుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు.

శిక్షణ పొందిన యువత

వ్యక్తిగత పరిశుభ్రత అవసరం

చింతపల్లి, న్యూస్‌టుడే: మహిళలు వ్యక్తిగత పరిశుభ్రతకూ ప్రాధాన్యమివ్వాలని ఎంపీడీఓ సీతామహాలక్ష్మి అన్నారు. విజయవాహిని ఛారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు రుతుక్రమ ఆరోగ్యం, పరిశుభ్రత అంశాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం ఏడీఆర్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి, సాంకేతిక అధికారి అప్పలరాజు, విజయవాహిని ట్రస్టు ప్రతినిధులు పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో అధికారులు, ఏడీఆర్ అప్పలస్వామి, ట్రస్టు ప్రతినిధులు

విశాఖలో 'టీ-20' క్రికెట్ సందడి..!

విశాఖపట్నం: విశాఖలో త్వరలో టీ-20 మ్యాచ్‌ల సందడి మొదలుకానుంది. కొద్ది రోజుల కిందట మహిళల వన్డే ప్రపంచకప్ మ్యాచ్‌లు జరిగాయి. డిసెంబరు 6న భారత్- దక్షిణాఫ్రికా జట్ల మధ్య వన్డే మ్యాచ్ జరగనుంది. తాజాగా మరో మూడు మ్యాచ్‌లను విశాఖకు కేటాయించారు. డిసెంబరు 21, 23న భారత్- శ్రీలంక మహిళల టీ-20 మ్యాచ్‌లతో పాటు, జనవరి 28న భారత్- న్యూజిలాండ్ పురుషుల టీ-20 జరగనుంది. విశాఖలో వరుసగా అంతర్జాతీయస్థాయి మ్యాచ్‌లు జరుగుతుండడంతో ఏసీఏ హర్షం వ్యక్తం చేసింది.

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు: 89853 66570 | అరకులోయ: 63034 86346 | రంపచోడవరం: 94908 77172

స్పందనకు వందనం

రహదారి చదును

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లిలోని గిరిజన సహకార సంస్థ (జీసీసీ) కార్యాలయం వద్ద రహదారి మార్గంలో మట్టి పోసి చదును చేశారు. ఈ సమస్యపై ఈనెల 24న 'ఈనాడు'లో 'మేమున్నాం...మీకుతోడుగా...!' శీర్షిక ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టారు.

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: కరిముఖిపుట్టు పంచాయతీ నందిమెట్ట గ్రామంలో పాఠశాలకు భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మూడేళ్ల క్రితం ప్రారంభించిన నిర్మాణం పునాదుల్లో నిలిచిపోయింది. – ధనుర్జయ్, స్థానికుడు, ✓: నిధులు కేటాయించాలని ప్రతిపాదనలు పంపించాం. సొమ్ములు విడుదలైతే నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు చేపడతాం. – కృష్ణమూర్తి, ఎంఈఓ, ముంచంగిపుట్టు

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంపచోడవరం నుంచి మారేడుమిల్లి వెళ్లే రహదారిలో ఇరువైపులా తుప్పలు పెరిగిపోయి సూచికలు కనిపించడంలేదు. – కేదె రవిబాబు, పెదగెద్దాడ, ✓: తుప్పలను తొలగిస్తాం. – ప్రదీప్, ఏఈ, ర.భ.శాఖ, రంపచోడవరం

అతిథిగృహాలపై అంతులేని నిర్లక్ష్యం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ప్రకృతి అందాలతో.. సుందరంగా కనిపించే ఆహ్లాదకరమైన ప్రదేశం మారేడుమిల్లి. ఈ ప్రాంతం పర్యాటకంగా శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇక్కడ వచ్చి.. విడిది చేయాలనుకునే పర్యాటకులకు వసతి సదుపాయం కల్పించడానికి ప్రైవేటు రిసార్టులు, కాటేజీలు, అతిథిగృహాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి.

లక్షలాది రూపాయల ఆదాయాన్ని వాటి నిర్వాహకులు ఆర్జిస్తున్నారు. ప్రభుత్వ అతిథిగృహాల నిర్వహణపై ప్రభుత్వ శాఖలు తీవ్ర నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నాయి. దీనికి మారేడుమిల్లిలోని జిల్లా పరిషత్తు అతిథిగృహమే నిదర్శనం. చాలా ఏళ్ల క్రితం దీనిని నిర్మించారు. అప్పట్లో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు వచ్చి ఇందులో బస చేసేవారు. జోడులలో రూపాయలు వెచ్చించి ఉండే ఈ అతిథిగృహం వారాలకు సేవలు అందించింది. దీని నిర్వహణకు ప్రత్యేకంగా సిబ్బంది ఉండేవారు.

చెట్టు కూలిపోయి అధ్వానంగా అతిథిగృహం

క్రమంగా దీని నిర్వహణపై నీలినీడలు కమ్ముకున్నాయి. ప్రస్తుతం పూర్తిగా శిథిలస్థితికి చేరి అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. దీనికి 2005లో సుమారు రూ.పది లక్షలు వెచ్చించి మరమ్మతులు చేపట్టినా అధికారుల నిర్లక్ష్యంతో మళ్లీ శిథిలావస్థకు చేరింది.

ప్రస్తుతం ఇక్కడ ఆకతాయిలు మద్యం, గంజాయి తాగడం, జూదం ఆడటం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు వినియోగిస్తున్నారు. ప్రైవేటు వాహనాలను ఇక్కడ పార్కింగ్ చేస్తున్నారు. రాత్రి సమయాల్లో స్థానికులు అటుగా వెళ్లడానికి భయపడుతున్నారు.

విశాలమైన ఆవరణతో ఉండే ఈ భవనానికి మరమ్మతులు చేపట్టి, వినియోగంలోకి తీసుకొస్తే ప్రభుత్వానికి అధిక ఆదాయం వచ్చే అవకాశం ఉంటుంది. దీని ఆవరణలో చెట్టు కూలిపోవడంతో పరిస్థితి మరింత భయానకంగా తయారైంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

ఆసుపత్రి నిర్మాణం ఇంకెన్నాళ్లు?

రంపచోడవరం, న్యూస్‌టుడే: స్థానిక ఏరియా ఆసుపత్రిలో భవనాల నిర్మాణం ఏళ్లు గడుస్తున్నా పూర్తికావడంలేదు. ఆసుపత్రిలో ప్రస్తుతం ఉన్న వార్డులు సరిపోవడం లేదు. రోగుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అదనంగా వార్డులతోపాటు వైద్యులు, సిబ్బంది ఉండేందుకు గదులు, వసతి విభాగాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టింది. ఏపీఎంఎస్‌ఐడీసీ ద్వారా రూ.12 కోట్లతో భవన నిర్మాణ పనులు ప్రారంభించారు.

గుత్తేదారుల నిర్లక్ష్యంతోపాటు ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణ లోపంతో పనులు ప్రారంభించి మూడేళ్లు పుతున్నా నేటికీ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో రోగులకు ఇబ్బందిగా మారింది. నిత్యం ఈ ఆసుపత్రిలో 200 నుంచి 250మంది వరకు రోజులు వివిధ వ్యాధులతో చికిత్సకు వచ్చి వెళ్తుంటారు. దీంతో పాటు 80 నుంచి 100 మంది వరకు వార్డులలో చికిత్స పొందుతారు.

వీరంతా ఉండేందుకు చాలీచాలని బెడ్స్ (మంచాలు) ఉన్నాయి. కొత్తగా చేపడుతున్న భవన నిర్మాణం పూర్తయితే రోగులకు సౌకర్యంగా ఉండటంతో పాటు వైద్యులు, సిబ్బంది ఉండేందుకు ప్రయోజనం కలుగుతుంది. దీనిపై ఏపీఎంఎస్‌ఐడీసీ ఏఈ స్వామినాయుడుని వివరణ కోరగా నిధుల విడుదలలో జాప్యం జరుగుతోందని, ప్రస్తుతం నిధులు వచ్చాయని త్వరలో పనులు పూర్తిచేసి ఆసుపత్రికి అప్పగిస్తామని చెప్పారు.

రహదారి కల.. నెరవేరనున్న వేళ

రహదారి.. అక్కడి ప్రజల దశాబ్దాల కల. కూటమి ప్రభుత్వం చొరవతో రహదారి పనులు జరుగుతుండటంతో వారంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. డుంబ్రిగుడ మండలం కితలంగి పంచాయతీ మారుమూల రంగిసింగిగుడ నుంచి దూడుగుడ రోడ్డు సౌకర్యం లేదు. కూటమి ప్రభుత్వం చొరవతో బీటీరోడ్డు మంజూరైంది. నాలుగు నెలల నుంచి పనులు మొదలుపెట్టారు. వచ్చేనెలలోపు పనులు పూర్తయ్యేలా అధికారులు చెబుతున్నారు. బీటీరోడ్డు నిర్మాణం పూర్తయితే తమ కాలినడక కష్టాలు తీరుతాయని గిరిజనులు చెబుతున్నారు. – డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

నిరుపయోగంగా ట్రాక్టర్

కొయ్యూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘానికి పదేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం ట్రాక్టర్, రొటోవేటర్‌ను అందించింది. కొంతకాలం రైతులంతా పొలాలు దున్నుకుని, వరి చేను నూర్పులకు దీన్ని బాగానే వినియోగించుకున్నారు. ఆ తర్వాత మరమ్మతులకు గురవడంతో మూలకు చేరింది. కొయ్యూరులో రోడ్డు పక్కనే దీన్ని వదిలేయడంతో దానిపై పాదులు పాకాయి. ప్రభుత్వం స్పందించి ట్రాక్టర్‌కు మరమ్మతులు చేయించాలని పలువురు రైతులు కోరుతున్నారు. – కొయ్యూరు, న్యూస్‌టుడే

రైతుల్లో తుపాను గుబులు

తుపాను ప్రభావంతో మన్యంలో వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఆకాశం మేఘావృతమై మబ్బులు కమ్ముకోవడంతో రైతన్నలకు గుబులు పట్టుకుంది. వరి, సామ, రాగి పంటల కోతలు ముమ్మరం చేశారు. ముంచంగిపుట్టు మండలంలోని కిలమకోట, జర్రెల, జర్రెల, మాకవరం, బోడిపుట్టు, కించాయిపుట్టు, కిలగాడ, దారెల, కుమడ ప్రాంతాల్లో వరి కోతలు వేగవంతం చేశారు. కోతలు పూర్తి చేసి.. కళ్లాల్లో కుప్పలు వేసి భద్రపరుస్తున్నారు. గొర్రెడ, పెదగుడ, రాయిలు, దారెపుట్టు, కొండపడ గ్రామాల్లో కుప్పలకు టార్పాలిన్లు కప్పారు. – ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

తుప్పల్లో బోరు.. పట్టించుకోరు!

పెదబయలు మండలం జామిగుడ పంచాయతీ కొత్తూరులో తాగునీటి బోరు తుప్పల్లో ఉంది. దీని నుంచి చుక్కనీరు రాకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ గ్రామంలో గ్రావిటీ పథకం ఉన్నా అది మూలకు చేరింది. ప్రస్తుతం జలజీవన్ మిషన్ కింద ఇంటింటికీ కుళాయిలు అమర్చారు ఉన్నా.. బోరు నిరుపయోగంగా ఉండటంతో ఈ పనులు సాగడం లేదు. ఊటగెడ్డనీరే తాగాల్సి వస్తోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. – పెదబయలు, న్యూస్‌టుడే

నేడు ఉపాధ్యాయ సంఘ ఎన్నికలు

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంపచోడవరంలో ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఎన్నికలు జరుగుతాయని ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు బి.మంగిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల అధికారులుగా ఉపాధ్యాయులు పల్లాల బాబురెడ్డి, వడలం సత్యనారాయణ వ్యవహరిస్తారని పేర్కొన్నారు.

సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు

మోతుగూడెం, న్యూస్‌టుడే: సీలేరు విద్యుత్తు కాంప్లెక్స్ సివిల్ ఎస్‌ఈగా విధులు నిర్వహించిన చంద్రశేఖర్‌రెడ్డి ఈనెల 30తో పదవీ విరమణ చేయనున్నారు. ఈయనకు ప్రాజెక్టు సివిల్ డివిజన్ ఉన్నతాధికారులు సీహెచ్ శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు శనివారం డొంకరాయి జెన్‌కో అతిథిగృహంలో శాలువా కప్పి సత్కరించారు. వారు మాట్లాడుతూ.. ఎస్‌ఈ చంద్రశేఖర్‌రెడ్డి అంకితభావంతో పనిచేశారన్నారు. ఉద్యోగులకు సేవలతోనే గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. ఏఈలు కాళ్ల శివశంకర్, అనుదీప్, ఏతాశ విజయపాల్, గుత్తేదారు కొర్లయలు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి అంబేడ్కర్ కృషి

రంపచోడవరం: రాజ్యాంగం ద్వారా ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి డాక్టరు బీఆర్ అంబేడ్కర్ ఎంతో కృషి చేశారని మాలమహాసభ రాష్ట్ర కార్యదర్శి మాదే రామచంద్రరావు, ఆదివాసీ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బోండ్ల వరప్రసాదరావు పేర్కొన్నారు. డిసెంబరు 6న అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద నాయకులు సమావేశమయ్యారు. అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు.

రగ్గుల పంపిణీ

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: జి.కొత్తూరులో గిరిజనులకు గుర్తేడు సర్పంచి గొర్లె దుష్యంతుడు శనివారం రగ్గులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలన్నారు.

సర్వే పరిశీలన

అనంతగిరి, న్యూస్‌టుడే: బాలికల పాఠశాల-2, శివలింగపురం, తీగలమాడ పాఠశాలల్లో డైట్ విద్యార్థులు నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ స్టూడెంట్ అసెస్మెంట్ కార్యక్రమాన్ని భీమిలి కళాశాల ప్రిన్సిపల్ సుదర్శన్, ఎంఈఓ బాలాజీ, సిబ్బంది పరిశీలించారు. అనంతరం పలు సూచనలను చేశారు. సీఆర్పీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న ప్రిన్సిపల్

గురువులకు ఆటవిడుపు

రాజవొమ్మంగి, జి.మాడుగుల, న్యూస్‌టుడే: పాఠ్యాంశాల బోధనలో తలమునకలయ్యే ఉపాధ్యాయులకు ఆటవిడుపుగా కూటమి ప్రభుత్వం క్రీడా పోటీలు ఏర్పాటు చేసిందని సర్పంచి జి. రమణి అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల మండలస్థాయి క్రీడా పోటీలను సర్పంచి, ఎంఈవోలు సత్యనారాయణ దొర, సూర్యారెడ్డి ప్రారంభించారు. ఏపీఏఎస్ డైరెక్టర్ పెద్దిరాజు, పీఎంసీ ఛైర్మన్ శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు ఆదిలక్ష్మి పాల్గొన్నారు. జి.మాడుగుల మండల పరిధిలో ఉపాధ్యాయుల ఆటల పోటీలను ఎంఈవో బాబూరావు ప్రారంభించారు. గెలుపొందినవారు జిల్లా స్థాయికి అర్హత సాధిస్తారన్నారు. ఎంఈవో రమణమూర్తి పాల్గొన్నారు.

ఎటపాక: నెల్లికుంట బాలుర ఆశ్రమ పాఠశాలలో ఈ పోటీలను ఎంఈఓ రాజులు ప్రారంభించారు. డివిజన్‌స్థాయికి 16 మంది ఉపాధ్యాయులు, 12 మంది ఉపాధ్యాయినులు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు సీతారాములు, శంకరయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు నాగిరెడ్డి, రమేష్, కన్నారావు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

కొయ్యూరు, డుంబ్రిగుడ: కొయ్యూరు బాలుర-1 ఆశ్రమ పాఠశాలలో పోటీలను ఎంఈవో -1, 2 రాంబాబు, ప్రసాద్ ప్రారంభించారు. కొయ్యూరు క్లస్టర్ ప్రథమ, రెడ్డిపాడు క్లస్టర్ ద్వితీయ స్థానంలో నిలిచాయి. కిల్లోగుడ ఆశ్రమ పాఠశాలలో ఎంఈఓ-2 గెన్ను అధ్వర్యంలో ఉపాధ్యాయులకు పలు పోటీలు ఏర్పాటు చేశారు. పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పలరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జి.మాడుగులలో క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న ఎంఈవో బాబూరావు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: క్రీడలు శరీర దృఢత్వానికి దోహదం చేస్తాయని మారేడుమిల్లి మండల విద్యాశాఖాధికారులు నరసింహరావు, ముత్యాలరావు అన్నారు. మండలస్థాయి ఉపాధ్యాయుల క్రీడాపోటీలను శనివారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. పీడీలు సుదర్శన్, వెంకట్ పాల్గొన్నారు.

వై.రామవరం, గంగవరం, న్యూస్‌టుడే: వై.రామవరంలో ఆటల పోటీలను సూపరింటెండెంట్ కరుణాకర్ ప్రారంభించారు. ఎంఈవో-2 ఆనందబాబు, సీఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు క్రికెట్, షటిల్, ఉపాధ్యాయినులకు త్రోబాల్ పోటీలు ఏర్పాటు చేశారు. ఇందులో ఎంపికైనవారు జిల్లాస్థాయిలో పాల్గొంటారని ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు తెలిపారు.

రాజవొమ్మంగిలో రిబ్బను కత్తిరిస్తున్న సర్పంచి తదితరులు

విద్యా సామర్థ్యాలు మెరుగుపడేలా బోధన

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: బాలల విద్యా సామర్థ్యాలు మెరుగుపడేలా బోధన సాగాలని జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికీ చదవడం, రాయడం వచ్చేలా ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. పాడేరు పట్టణ పరిధిలోని గుడివాడ ఆదర్శ పాఠశాలను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్యపై ఎంఈవో-1 జాన్, ప్రధానోపాధ్యాయులు రామ్మోహనరావునాయుడిని అడిగి తెలుసుకున్నారు. బేస్‌లైన్ పరీక్ష ఫలితాల ఆధారంగా విద్యార్థుల గ్రూపు విభజన జరిగిందా అని ఆరా తీశారు. కథల పుస్తకాలను పిల్లలతో చదివించారు. త్వరలో గ్యారంటీడ్ ఎఫ్‌ఎల్‌ఎన్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలిస్తున్న డీఈవో బ్రహ్మాజీరావు, ఎంఈవో-1 జాన్

పెదబయలు, న్యూస్‌టుడే: పది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి.. వందరోజుల ప్రణాళికను పక్కాగా అమలుచేయాలని డీఈవో బ్రహ్మాజీరావు అన్నారు. పెదబయలు మండలంలోని పలు పాఠశాలలను తనిఖీ చేశారు. ముందుగా సీతగుంట గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో పాఠాలు చదివించారు. మునిపుట్టు ప్రాథమిక పాఠశాలలో డైట్ విద్యార్థులతో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. అనంతరం స్థానిక రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు. సకాలంలో సిలబస్ పూర్తిచేయాలన్నారు. మండల విద్యాశాఖాధికారులు కృష్ణమూర్తి, పుష్పజోసెఫ్, ఐసీడీపీ ఏటీడబ్ల్యూవో జగత్ రాయ్, ప్రధానోపాధ్యాయులు మాణిక్యాలరావు, సమన్వయకర్త బాలరాజు పాల్గొన్నారు.

దేశ సమైక్యతకు పటేల్ కృషి

అరకులోయ, న్యూస్‌టుడే: సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆర్టీసీ ప్రాంతీయ ఛైర్మన్ దొన్నుదొర అన్నారు. పటేల్ జయంతిని పురస్కరించుకొని అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం యూనిటీ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. దేశ సమైక్యతకు పటేల్ పాటుపడ్డారన్నారు. ఆయన ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. అనంతరం అరకులోయ ప్రధాన రహదారిలో యూనిటీ మార్చ్ నిర్వహించారు. భాజపా నాయకులు పాంగి రాజారావు, పెదలబుడు సర్పంచి దాసుబాబు, ప్రిన్సిపల్స్ భరత్‌కుమార్ నాయక్, చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్టీసీ ప్రాంతీయ ఛైర్మన్ దొన్నుదొర

సమస్యల పరిష్కారంపై చొరవ

కొయ్యూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ రమేష్‌బాబు కోరారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. భూ వివాదంలో హత్యకు గురైన జడ్పీటీసీ సభ్యుడు నూకరాజు చిత్రపటానికి ముందుగా నివాళులర్పించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. నాలుగేళ్లలో జరిగిన ఒక్క మండల సమావేశానికీ ఎక్సైజ్ శాఖ అధికారులు రాలేదన్నారు. గ్రామ సచివాలయాల్లో సిబ్బంది కొరత ఉందని పేర్కొన్నారు. కస్తూర్బా పాఠశాలలో సరకుల పట్టీ వేతపై ఎంఈవో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సరకులను అప్పుగా తెచ్చుకొన్నారని ఎంఈవో రాంబాబు చెప్పడంపై ఎంపీపీ అభ్యంతరం వ్యక్తం చేశారు. రాజేంద్రపాలెం బాలికల వసతిగృహంలో విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటనపై అధికారులు సమాధానం చెప్పాలన్నారు. అక్కడ పొరపాటు జరిగిందని, సరిదిద్దుకున్నామని ఏటీడబ్ల్యూవో క్రాంతికుమార్ తెలిపారు. ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు వసతి గృహాలను సందర్శించేందుకు అనుమతించాలని తీర్మానం చేస్తున్నట్లు ఎంపీపీ తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ మేళా నిర్వహించేలా పోలీసులు చొరవ చూపాలని ఎంపీపీ కొయ్యూరు, మంప ఎస్సైలను కోరారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎస్సైలు కిశోర్‌వర్మ, శంకర్రావులు తెలిపారు. మండల ఉపాధ్యక్షురాలు నూకాలమ్మ, మండల పరిషత్ పరిపాలనాధికారి బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ రమేష్‌బాబు

బడి భవనం మంజూరు చేయరూ..

కొయ్యూరు, న్యూస్‌టుడే: బూదరాళ్ల పంచాయతీలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరికు వినతిపత్రం అందించినట్లు సర్పంచి ముత్యాలమ్మ, వార్డు సభ్యుడు సంజీవ్, తెదేపా నేత కె.చంద్రరావు తెలిపారు. నూతన పాఠశాల భవనాలను నిర్మించాలని, రోడ్లు వేయాలని కోరుతూ పాడేరులో మాజీ ఎమ్మెల్యేను కలిసి విన్నవించామన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న మేజిస్ట్రేట్ మురళీ గంగాధరరావు

రంపచోడవరం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలతో ఎన్నో అనర్థాలున్నాయని రంపచోడవరం మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ కోర్టు మేజిస్ట్రేట్ ఎం.మురళీ గంగాధరరావు పేర్కొన్నారు. నల్లగొండలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ.. చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. బాల్య వివాహ, పోక్సో, గిరిజన చట్టాలను తెలుసుకోవాలన్నారు. గుడ్ టచ్.. బాడ్ టచ్‌లను వివరించారు. తరగతి గదులు, హాస్టల్ నిర్వహణ, మరుగుదొడ్లు, భోజనశాల పరిశీలించారు. ఇవి అధ్వానంగా ఉండటంతో సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. న్యాయవాదులు వీరబాబు, సంతోష్‌కుమార్, లక్ష్మీనారాయణ, కోర్టు పర్యవేక్షకులు నాగభూషణం, ప్రధానోపాధ్యాయురాలు మల్లమ్మ, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

బెర్రీబోరర్ నియంత్రణకు చర్యలు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: కాఫీ పంటను నాశనం చేసే బెర్రీ బోరర్ నియంత్రణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యానాధికారి మత్స్యరాజు అన్నారు. గసభ పంచాయతీ గరిడెలా గ్రామంలో సర్పంచి సునీత ఆధ్వర్యంలో గిరిజనులకు అవగాహన కల్పించారు. కాఫీ పండ్లను పల్పింగ్ చేసి.. వేడి నీటిలో రెండు నిమిషాలపాటు ఉంచాలన్నారు. బేబీ పల్పర్‌ను కల్లాల్లో ఆరబెట్టి .. తేమ శాతం 10.5 ఉండేలా చూసుకోవాలన్నారు. లైజన్ వర్కర్లు శివ, ధనుర్జాయ్, బోడన్న, స్వామినాయుడు, గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న మత్స్యరాజు

పోలవరం జిల్లాతో గిరిజనాభివృద్ధి

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుతో గిరిజనాభివృద్ధి సాధ్యమవుతుందని మారేడుమిల్లి మండల ఆదివాసీ నాయకుడు గరిడే బాబూరావు శనివారం అన్నారు. గతంలో రంపచోడవరం, చింతూరు డివిజన్ల ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే వందలాది కిలోమీటర్లు ప్రయాణించాల్సి వచ్చేదన్నారు. కొత్త జిల్లా ఏర్పాటు ప్రకటనపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

చింతూరు, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని జనసేన నాయకులు పేర్కొన్నారు. చింతూరులో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ల చొరవతో రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నాయకులు తీగల రవి, బేడే సతీశ్, రమణమ్మ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం.. ప్రమాదకరం!

ముంచంగిపుట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనుసంధానంగా ఉన్న గిరిజన సంక్షేమ బాలుర వసతిగృహంలో పలువురు విద్యార్థులు నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రమాదాన్ని కొని తెచ్చుకుంటున్నారు. మూడో అంతస్తు గోడపై పలువురు కూర్చొని భోజనం చేస్తున్నారు. కాలు జారినా, పట్టు తప్పినా మూల్యం తప్పదు. ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించాలి.. విద్యార్థులూ బాధ్యతగా వ్యవహించాల్సిన అవసరం ఉంది. – పెదబయలు, న్యూస్‌టుడే

6న జీవీఎంసీ స్థాయీ సమావేశం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: మహా విశాఖ నగర పాలక సంస్థ స్థాయీ సంఘం సమావేశాన్ని డిసెంబరు 6వ తేదీన నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సమావేశంలో చర్చించే అజెండాలో దాదాపు 200పైగా అంశాలను చేర్చే అవకాశాలు ఉన్నాయి. రెండు రోజుల్లో అజెండా కాపీలను స్థాయీ సభ్యులకు అందించనున్నారు.

మన్యంలో పర్యాటకుల తాకిడి కొనసాగుతోంది. ఆంధ్రాకశ్మీర్‌గా పేరొందిన లంబసింగి, తాజంగి, చెరువులవెనంలోని పర్యాటక ప్రదేశాలకు దూరప్రాంతాల నుంచి సందర్శకులు తరలివస్తున్నారు. జి.మాడుగులలో శనివారం ఉదయం 9.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. జి.మాడుగులలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. స్థానికులు, పర్యాటకులు చలి మంటలంతో ఉపశమనం పొందుతున్నారు. – చింతపల్లి, జి.మాడుగుల, న్యూస్‌టుడే

మన్యానికి పర్యాటకుల తాకిడి

ఊరకొండను అప్పగించం

రంపచోడవరం, న్యూస్‌టుడే: కన్నవరం గ్రామంలో సర్వే నంబరు 14కు చెందిన ఊరకొండను స్వాధీనం చేసుకునేందుకు రెవెన్యూ, అటవీశాఖ అధికారులు నిర్వహించిన గ్రామసభను గిరిజనులు వ్యతిరేకించారు. శనివారం పెసా కమిటీ అధ్యక్షుడు పరదా వెంకన్నదొర, సర్పంచి మిర్తివాడ ఆనందరెడ్డి అధ్యక్షతన అధికారులు గ్రామసభ నిర్వహించారు. గ్రామంలోని ఈ కొండతో తామంతా జీవనాధారం పొందుతున్నామని, దీనిని అటవీశాఖకు అప్పగించబోమని తేల్చి చెప్పారు. తహసీల్దారు బాలాజీ, అడ్డతీగల సబ్ డీఎఫ్‌వో సుబ్బారెడ్డి, రేంజి అధికారి శ్రీనివాసరావు, డీఆర్వో సుజాత, ఎంపీటీసీ సభ్యులు కుంజం వంశీ, కూటమి నాయకులు నాగన్నదొర, భద్రందొర గ్రామపెద్దలు పాల్గొన్నారు.

గ్రామసభలో తహసీల్దారు బాలాజీ, సబ్‌డీఎఫ్‌వో సుబ్బారెడ్డి

రైతు సంక్షేమానికి ప్రాధాన్యం

చింతపల్లి, సీలేరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి అనేక పథకాలు అమలు చేస్తోందని మాజీ ఎమ్మెల్యే, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గిడ్డి ఈశ్వరి అన్నారు. రైతన్నా మీకోసం కార్యక్రమం శనివారం గాదిదలమెట్ట గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఈశ్వరి హాజరై మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో రైతులు సేంద్రియ విధానంలో పండించే పంటలకు మంచి ఆదరణ లభిస్తోందన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు కిలో ఊర్మిళ, పీఏసీఎస్ అధ్యక్షుడు అబ్బాయినాయుడు, తెదేపా నాయకులు చల్లంగి లక్ష్మణరావు బొర్రా విజయరాణి, బేతాళుడు, కేశవ్, ఎంపీడీఓ సీతామహలక్ష్మి, ఏఓ మధుసూదనరావు పాల్గొన్నారు. ధారకొండ పంచాయతీ కమ్మరితోట, తోకరాయి గ్రామాల్లో ఏవో గిరిబాబు నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఏవో మాట్లాడుతూ.. రైతులు ఆర్థికాభివృద్ధి సాధించాలంటే పంచసూత్రాలు పాటించాలన్నారు. వ్యవసాయ శాఖ సహాయకులు పవన్, జోసఫ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి మురళీకృష్ణ అన్నారు. శనివారం తుమిడిపుట్టు, సగ్గులు గ్రామాల్లో రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు. పంచసూత్రాలపై అవగాహన కల్పించారు. అన్నదాత సుఖీభవ కరపత్రాలు పంపిణీ చేశారు.

రంగినివలసలో అవగాహన కల్పిస్తున్న తెదేపా మండల అధ్యక్షుడు ఆనందరావు

గాదిదలమెట్టలో ప్రతులు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెదేపా మండల అధ్యక్షుడు ఆనందరావు అన్నారు. పోతంగి పంచాయతీ రంగినివలసలో రైతన్నా.. మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు సుబ్బారావు, నాయకులు దామోదర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రైతు శ్రేయస్సే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని సొసైటీ మాజీ అధ్యక్షుడు, తెదేపా సీనియర్ నాయకుడు జి.తాతారావు అన్నారు. మారేడుబాక పంచాయతీలోని ఉర్లాకులపాడు, కోసూరివారి వీధిలో రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు.

(c) eenadu

ఆనందం... ఇంటింతై!

విజయవాడ బృందావన కాలనీలోని "ఏ" కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం 'ఈనాడు ప్రాపర్టీ షో–2025'ను సీఆర్‌డీఏ కమిషనర్ కె.కన్నబాబు ప్రారంభించారు. పక్కనే.. చతుర్భుజ ప్రాపర్టీస్ సీఈవో ఎం.జె.హనుమాన్, సన్ సిరి ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో కిలారు నాగార్జున, 'ఈనాడు' విజయవాడ యూనిట్ ఇన్‌ఛార్జి సీహెచ్‌కే కిశోర్‌కుమార్ తదితరులు. స్టాళ్ల వద్ద సందర్శకుల సందడి. - న్యూస్‌టుడే, విజయవాడ సిటీ

ప్రాపర్టీ షో ఆదివారం కూడా నిర్వహించనున్నారు.

జపనీస్‌కు జై.. స్పానిష్‌కు సై..

- ✦ భాష నేర్చుకుని బతుకు మార్చుకోమంటున్న విద్యాలయాలు
- ✦ అమరావతిలోని పలు యూనివర్సిటీల్లో ఐచ్ఛికంగా వీలు

ఈనాడు, అమరావతి

జపనీస్‌కు జై కొడుతున్నారు.. స్పానిష్‌కు సై అంటున్నారు.. చైనీస్, జర్మన్, ఫ్రెంచ్, అరబిక్, కొరియన్.. ఇలా ఒకటి రెండు కాదు.. ప్రపంచంలోని అనేక దేశాల భాషలను విద్యార్థులు సులభంగా నేర్చుకోవడానికి అవకాశాలు కల్పిస్తున్నారు. తద్వారా వారు ప్లేస్‌మెంట్స్‌లో మెరుగైన ఫలితాలు సాధించడానికి, విదేశాల్లో ఉపాధి అవకాశాలు దక్కించుకోవడానికి దోహదపడుతున్నారు. అమరావతిలోని అనేక ప్రైవేట్ డీమ్డ్ విశ్వవిద్యాలయాలు ఇదే బాటలో నడుస్తున్నాయి.

మాతృభాషను మరువకూడదు. పరభాషలను నేర్చుకోకుండా వదలకూడదన్న సిద్ధాంతంతో వర్సిటీలు అడుగేస్తున్నాయి. ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్న దేశాలు, అక్కడి మానవ వనరుల కొరతను దృష్టిలో పెట్టుకుంటున్నాయి. తమ విద్యార్థులకు చదువుతో పాటే ఆయా విదేశీ భాషలు నేర్పించడంపై దృష్టి పెట్టాయి. విట్ ఏపీ, ఎస్ఆర్ఎం, కేఎల్, విజ్ఞాన్.. ఇలా అనేకం ఈ జాబితాలో ఉన్నాయి. మరికొందరు బీటెక్, ఎంటెక్, బీబీఏ వంటి కోర్సుల్లోనే ఓపెన్ ఎలక్టివ్ కింద ఎంపిక చేసుకునే వీలు కల్పించారు. జపాన్‌లో ప్రస్తుతం మానవ వనరుల కొరత అధికంగా ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. అక్కడ వైద్య రంగంలో నర్సులుగా పనిచేయడానికి కొంతకాలంగా విరివిగా ప్రకటనలు వెలువడుతున్నాయి. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సైతం ఔత్సాహికులకు జపనీస్ నేర్పించడంపై దృష్టి పెట్టింది. తద్వారా నిరుద్యోగులకు మెరుగైన ఉద్యోగావకాశాల కల్పనకు కృషి చేస్తోంది.

✪ అమరావతిలోని విట్ ఏపీ క్యాంపస్‌లో బీటెక్, ఎంటెక్, బీబీఏ, లా తదితర కోర్సుల్లో తెలుగు, సంస్కృతం తరహాలో స్పానిష్, ఫ్రెంచ్, కొరియన్, జర్మన్ ఎంపిక చేసుకోవడానికి వీలు కల్పించారు. ఇందుకోసం శిక్షకులను నియమించారు. స్పానిష్ బోధకుణ్ని స్పెయిన్ నుంచి నియమించుకోగా.. మిగిలిన వారంతా విదేశీ భాషల్లో నిపుణులైన భారతీయులే.

✪ ఐఐటీ మద్రాస్ సైతం ఎన్‌పీటీఎల్ కింద వీటిని ప్రవేశపెట్టింది. దేశం మొత్తంగా ఏటా 3లక్షల నుంచి 4లక్షల మంది సద్వినియోగం చేసుకుంటున్నట్లు విద్యారంగ నిపుణులు చెబుతున్నారు. ✪ ఎస్ఆర్ఎంలోనూ విద్యార్థులకు విదేశీ భాషలపై పట్టు పెంచుతున్నారు. రెగ్యులర్ కోర్సుల్లో ఓపెన్ ఎలక్టివ్ కింద సబ్జెక్టులు ఎంచుకునే వీలు కల్పిస్తున్నారు. జపనీస్ ప్లేస్‌మెంట్ తీసుకునే వారికి జపనీస్ నేర్పిస్తారన్న మాట. ఇక్కడ మాండరిన్, జపనీస్‌పై ఎక్కువ మంది విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. ఎన్ని ఎక్కువ భాషలు తెలిస్తే అంతలా ఉద్యోగావకాశాలు, జీతాలు పెరగడానికి అవకాశం ఉంటోంది.

వరికి తుపాను గండం

ఈనాడు – అమరావతి

కోతల దశలో చేలు

ఈమనిలో ధాన్యం కొనుగోళ్లు

కృష్ణా పశ్చిమ డెల్టాలో వరి కోతలు ప్రారంభమైన తరుణంలో అన్నదాతలను దిత్వా తుపాను వణికిస్తోంది. జిల్లాపై కొంత ప్రభావం ఉంటుందని ఇప్పటికే వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ సమయంలో వర్షం, గాలులు వస్తే పంటకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. దీంతో రైతులు కోతకు సిద్ధమైన పొలాలను గత మూడు రోజులుగా నూర్పిడి చేసి ధాన్యాన్ని ఆరబెడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అనుకూలమైన పరిస్థితులు లేక తేమతో ఉన్న ధాన్యాన్ని పొలాల వద్దే వ్యాపారులకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినా.. తేమ 17 శాతం కంటే తక్కువగా ఉంటేనే ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. మరోవైపు ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకొచ్చి మద్దతు ధరకు అమ్ముకోవాలని వ్యవసాయ, పౌరసరఫరాల సంస్థ అధికారులు సూచిస్తూ.. టార్పాలిన్ పట్టాలు ఇస్తామని చెబుతున్నా. అవి కొన్నే ఉన్నాయి. ఆకాశం మేఘావృతంగా ఉండడంతో ధాన్యం ఆరబెట్టినా తేమశాతం తగ్గడం లేదు.

నవంబరు 27 నాటి పరిస్థితి...

- మద్దతు ధరకు కొనుగోలు చేసిన ధాన్యం: 809 టన్నులు
- విక్రయించిన రైతుల సంఖ్య : 123
- సేకరించిన ధాన్యం విలువ : రూ.1.93 కోట్లు
- రైతులకు జమ చేసిన సొమ్ము : రూ.1.51 కోట్లు
- కొనుగోలు కేంద్రాలు: 47 ● ప్రారంభమైనవి : 10
- బ్యాంకు గ్యారంటీ లక్ష్యం : రూ.41.81 కోట్లు
- ఇప్పటికి బ్యాంకు గ్యారంటీ ఇచ్చింది : రూ.9.29కోట్లు
- అందుబాటులో వాహనాలు : 398 ● సాగైనది: 66,083 హెక్టార్లు
- ధాన్యం దిగుబడుల అంచనా : 4,22,928 టన్నులు
- ధాన్యం సేకరణ లక్ష్యం : 50,000 టన్నులు
- అవసరమైన గన్నీ సంచులు : 6,66,667
- మిల్లర్ల వద్ద అందుబాటులో ఉన్నవి : 2,72,000
- జీడీసీఎంఎస్ వద్ద అందుబాటులో ఉన్నవి : 60,000
- అందుబాటులో ఉన్న టార్పాలిన్‌లు : 600

ఇవీ సమస్యలు.. ★ జిల్లాలో చాలాచోట్ల రైతులకు అవసరమైన గన్నీ సంచులు, టార్పాలిన్లు అందుబాటులో లేవు. ★ కొంతమంది మిల్లర్లు ఇప్పటికీ బ్యాంకు గ్యారంటీలు సమర్పించలేదు. ★ కొన్నిచోట్ల తేమ కొలిచే యంత్రాలు పని చేయక రైతులు అవస్థలు పడుతున్నారు.

అలా.. గుంటూరుకు రైలొచ్చింది

పూర్వం గుంటూరు నుంచి చెన్నై వెళ్లాలంటే బందరు వెళ్లి బందరుకోట దగ్గర ఉప్పుటేరులో 14 మైళ్ల దూరం ప్రయాణం చేసి సముద్రంలో చెన్నై (నాటి మద్రాస్) చేరాల్సి వచ్చేది. ఈ కష్టాలకు తెరదించింది గుంటూరు రైలు మార్గం. 1888లో తొలి రైలు వచ్చింది. తాడేపల్లి దగ్గర బయల్దేరి గుంటూరు మీదుగా బళ్లారి వెళ్లేది. తాడేపల్లి దగ్గర రైలు దిగి కృష్ణా నది వరకు ఎడ్లబండ్ల మీద వెళ్లి పడవల మీద నదిని దాటి బెజవాడకు వెళ్లేవారు. అప్పట్లో గుంటూరులో ఒక్క రైలు మార్గమే ఉండేది. మొదటి ప్రపంచ యుద్ధానికి ముందు 1914లో గుంటూరు నుంచి తెనాలి మీదుగా రేపల్లె వరకు రైలును ప్రారంభించారు. ప్రపంచయుద్ధ అవసరాల కారణంగా ఈ రైలు పట్టాలు తొలగించారు. యుద్ధానంతరం కొద్ది కాలానికే ఈ రైలు మార్గాన్ని తిరిగి నిర్మించారు. 1927లో గుంటూరు నుంచి మాచర్ల వరకు రైలు సర్వీసు ప్రారంభమైంది. - న్యూస్‌టుడే, గుంటూరు సాంస్కృతికం

ఎన్టీఆర్ శంకుస్థాపన.. చెన్నారెడ్డి ప్రారంభోత్సవం

సువిశాలమైన స్థలం... 56 ప్లాట్‌ఫారాలు.. నిత్యం 70 వేలమందికి పైగా రాకపోకలు సాగించే గుంటూరు ఆర్టీసీ బస్టాండుకు కొన్ని ప్రత్యేకతలున్నాయి. 1985కు ముందు ఇప్పటి రైతుబజారు వెనుకన ఉన్న రెండెకరాల విస్తీర్ణంలో బస్టాండు ఉండేది. జనాభా అవసరాలకు సరిపోకపోవడంతో 11 ఎకరాల విస్తీర్ణంలో కొత్తది నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. బస్టాండు సముదాయ నిర్మాణానికి 1985 మే 11న అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు శంకుస్థాపన చేశారు. నాటి నుంచి ఎన్టీఆర్ బస్టాండు అనే పేరు వాడుకలోకి వచ్చింది. నిర్మాణం పూర్తయ్యాక నాటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి నోచుకుంది. - న్యూస్‌టుడే, పట్నంబజారు

ఆటాడుకుందాం రా...!

ప్రభుత్వ పాఠశాలలకు 67 రకాల క్రీడా పరికరాలు

ఈనాడు, అమరావతి: క్రీడల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ప్రభుత్వ పాఠశాలలకు 67 రకాల క్రీడా పరికరాలను అందిస్తోంది. చాలాకాలంగా నిధుల్లేక.. పరికరాలు అందక ఈ విభాగం పూర్తిగా నిర్లక్ష్యమైంది. దీన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రూ.కోట్ల వ్యయంతో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 3 వేల ప్రభుత్వ పాఠశాలలకు పరికరాలు అందిస్తోంది. ఇప్పటివరకు గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని 171 క్లస్టర్లలో పంపిణీ పూర్తయింది.

★ కిట్‌లో ఆర్చరీకి సంబంధించి విల్లులు, శరాలు, టార్గెట్లు.. అథ్లెటిక్స్ పరంగా హైజంప్ పోల్స్, జావెలిన్స్. బేస్‌బాల్, బాస్కెట్ బాల్, క్యారమ్స్, చెస్, ఫుట్‌బాల్, హాకీ, కబడ్డీ.. ఇలా 67 రకాల పరికరాలు ఉండటం గమనార్హం. చాలాకాలం తరవాత కొత్త క్రీడా సామగ్రి రావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహం చూపుతున్నారు.

● **గుంటూరు జిల్లాలోని..** 64 క్లస్టర్లలో 978 పాఠశాలల్లో పంపిణీ పూర్తి చేసినట్లు అధికారవర్గాలు తెలిపాయి.

● **పల్నాడు జిల్లాలో..** 107 క్లస్టర్లకు సంబంధించి 28 మండలాల పరిధిలోని 1,537 పాఠశాలలకు సామగ్రి అందింది.

పాఠశాలలకు పంపిణీ చేసిన పరికరాలు

అవకతవకలపై విచారణకు ఆదేశం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: కురగల్లు, మంగళగిరి సహకార సంఘాల్లోని డిపాజిట్లకు సంబంధించిన అవకతవకలపై విచారణకు జిల్లా పాలనాధికారి ఆదేశించారు. సొసైటీలో అవకతవకలు బయటపడడంతో ఇటీవల డిపాజిట్లు చేసిన రైతులు ఆందోళనకు దిగారు. దీనిపై సహకార కమిషనర్ విచారణ చేయాలని సూచించడంతో.. ఇటీవల సహకార డివిజన్ అధికారి ప్రాథమిక విచారణ చేపట్టి నివేదిక సమర్పించారు. దీనిపై 51 విచారణ చేపట్టాలని సూచిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. నెల రోజుల వ్యవధిలో విచారణ చేసి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాల్లో సూచించారు. సొసైటీ సీఈవో రాయల రమేష్‌బాబుపై క్రిమినల్ చర్యలకు ఆదేశించారు.

సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఖాతాలో నగదు మాయం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ బ్యాంకు ఖాతాలో నగదును గుర్తుతెలియని వ్యక్తులు కాజేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బెల్లంకొండ సింధూజ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. ఆమెకు బ్యాంకు ఆఫ్ బరోడా, ఐసీఐసీఐ బ్యాంకుల్లో ఖాతాలు ఉన్నాయి. గుర్తు తెలియని వ్యక్తులు బ్యాంకు ఖాతాలను హ్యాక్ చేసి రూ.1,55,000 తస్కరించారు. మోసపోయానని గ్రహించిన సింధూజ అరండల్‌పేట ఠాణాలో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

తపన.. సాధన.. జయకేతన

న్యూస్‌టుడే – పట్టాభిపురం

షటిల్ బ్యాడ్మింటన్‌లో సత్తా చాటుతున్న అటవీశాఖ ఉద్యోగిని

టైమ్ మేనేజ్‌మెంట్ చేసుకుంటే చాలు... అద్భుతాలు సృష్టించొచ్చని నిరూపించారు అటవీశాఖలో డివిజనల్ మేనేజర్ జాస్తి సౌజన్య. గృహిణిగా.. ఉద్యోగినిగా.. క్రీడాకారిణిగా విజయాలు సాధిస్తూ తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇటీవల ఉత్తరాఖండ్‌లో నిర్వహించిన అటవీశాఖ ఆలిండియా స్పోర్ట్స్ మీట్ షటిల్ బ్యాడ్మింటన్ ఓపెన్ డబుల్స్‌లో కాంస్యం, మాస్టర్స్‌లో వెండి పతకాలు గెలుచుకున్నారు.

ఆసక్తి అలా.... గోరంట్లలో నివాసం ఉంటున్న సౌజన్య తెనాలిలోని వీఎస్ఆర్, ఎన్‌వీఆర్ కళాశాలలో డిగ్రీ చదివేటప్పుడు షటిల్ బ్యాడ్మింటన్‌లో పట్టు సాధించి జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచారు. పీజీలో ఉన్నప్పుడు ఆలిండియా అంతర్ విశ్వవిద్యాలయాల పోటీల్లో కాంస్యం గెలుచుకున్నారు.

విజయాలివిగో.. 2006లో అటవీశాఖలో ఉద్యోగంలో చేరిన ఆమె 2007, 2024, 2025లో నిర్వహించిన ఆలిండియా ఫారెస్ట్ స్పోర్ట్స్ మీట్‌లో సింగిల్స్, డబుల్స్‌లో పతకాలు సాధించారు. 2022లో ప్రొద్దుటూరులో జరిగిన రాష్ట్ర మాస్టర్స్ టోర్నీలో సింగిల్స్, డబుల్స్ విన్నర్‌గా, 2023లో రాజమహేంద్రవరంలో జరిగిన రాష్ట్రస్థాయి టోర్నీలో మిక్స్‌డ్ డబుల్స్‌లో రన్నర్‌గా నిలిచారు. 2024లో విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ టోర్నమెంట్‌లో విజేతగా టైటిల్ కైవసం చేసుకున్నారు.

కుటుంబ ప్రోత్సాహం.. బ్యాడ్మింటన్ ప్లేయర్ భర్త సతీష్‌చంద్ర పంచాయతీ రాజ్‌లో డిప్యూటీ మేనేజర్. భార్యను ప్రోత్సహిస్తున్నారు. ఇంటర్ చదువుతున్న పెద్ద కుమార్తె స్నిగ్ధకు స్విమ్మింగ్, బాస్కెట్‌బాల్‌లో; అయిదో తరగతి చదువుతున్న చిన్న కుమార్తె శ్రేష్ఠకు జిమ్నాస్టిక్స్, బ్యాడ్మింటన్‌లలో శిక్షణ ఇప్పిస్తున్నారు. ★ ట్రెక్కింగ్‌కు వెళ్లినప్పుడు 20 కిలోమీటర్ల వరకు నడవాల్సి ఉంటుందని, రోజూ కొంత సమయం ఫిట్‌నెస్‌కు కేటాయిస్తానని సౌజన్య చెప్పారు. అంతర్జాతీయ స్థాయి పోటీల్లో ఆడాలన్నదే లక్ష్యమన్నారు.

విజ్ఞానం.. వినోదం

విద్యార్థుల వికాసానికి 'ఎక్స్‌పోజర్ విజిట్' కార్యక్రమం

మేడికొండూరు, న్యూస్‌టుడే

జిల్లాలో ఇలా..
ఎంపిక చేసిన బడులు.. 22
విద్యార్థులు.. 852మంది
కేటాయించిన నిధులు రూ.4.26 లక్షలు

ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు చదువుతో పాటు విజ్ఞానం, వినోదం అందిస్తూ వారిలో ఆలోచన శక్తి పెంచేందుకు కృషి చేస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రం చేపట్టిన వైజ్ఞానిక, వినోద యాత్ర (ఎక్స్‌పోజర్ విజిట్) కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అమల్లోకి తెచ్చారు. జిల్లాలో సమగ్ర శిక్ష ద్వారా ఇది అమలవుతోంది. విద్యార్థుల సంఖ్య ఆధారంగా

విజ్ఞాన యాత్రకు బయలు దేరిన మేడికొండూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు

అధికారులు ప్రధాన మంత్రి యోజన (పీఎంశ్రీ) పాఠశాలలను ఎంపిక చేశారు. ఒక్క రోజు విద్యార్థులకు నచ్చిన దర్శనీయ ప్రదేశాలు సందర్శించేందుకు వెసులుబాటు కల్పించారు. ఇందుకు గాను ఒక్కో విద్యార్థికి రవాణా, భోజనం, మంచి నీళ్లు, అల్పాహారం తదితర ఖర్చులకు రూ.500లు చొప్పున కేటాయించారు. ఇప్పటికే కొన్ని పాఠశాలలు దీన్ని సద్వినియోగం చేసుకున్నాయి. మిగిలిన బడులు ఆయా పనుల్లో నిమగ్నమయ్యాయి.

ఎక్స్‌పోజర్ విజిట్‌కు కేటాయించిన ప్రదేశాలు.. అమరావతి గుడి, నాగార్జునసాగర్, రాజధాని అమరావతి, మంగళగిరి లక్ష్మీనరసింహ, పానకాల స్వామి దేవస్థానం, కొండవీడు కోట, ఉండవల్లి గుహలు, కోటప్పకొండ.

సేవా స్ఫూర్తి.. చైతన్య దీప్తి

ఈనాడు – అమరావతి

జీజీహెచ్‌లో వినూత్న కార్యక్రమాలు

సొంత లాభం కొంత మానుకుని. పొరుగువారికి తోడుపడవోయ్ అన్నారు అన్నారు మహాకవి గురజాడ అప్పారావు. అదే స్ఫూర్తితో అడుగేస్తోంది గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల యంత్రాంగం. 'మీ కోసం మేము'... 'టైం బ్యాంక్' ద్వారా ప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందిస్తోంది.

ఇక్కడ నిత్యం 5 వేలమందికిపైగానే చికిత్స పొందుతుంటారు. ఐపీ విభాగానికి 2 వేల మంది వస్తుంటారు. పరిమితికి మించి రోగులు వస్తుండడంతో విపరీతమైన ఒత్తిడి కారణంగా సేవల్లో కొన్ని లోపాలు, సిబ్బంది కొరత ఇబ్బందికరంగా మారాయి. వీటికి చెక్ పెట్టేందుకు ఏడాది క్రితం సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వీ రమణ రెండు కీలక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

రోగులకు మొక్క అందిస్తున్న వైద్యులు

42 వారాలుగా 'మీ కోసం మేము'

రోగుల సమస్యలు తెలుసుకుని తక్షణమే పరిష్కరించేందుకు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటిగంట వరకు 'మీ కోసం మేము' నిర్వహిస్తున్నారు. రోగుల బంధువులతో సూపరింటెండెంట్ నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకుని పరిష్కారాలపై వైద్యులు, సిబ్బందికి సూచనలిస్తున్నారు. ఆరోగ్య జాగ్రత్తలు తెలియజేస్తున్నారు.

★ ఆసుపత్రి నుంచి వెళ్లే రోగులు, వారి బంధువులకు మొక్కను వృక్షప్రసాదంగా ఇస్తున్నారు.

ప్రత్యేకం.. టైం బ్యాంక్..

స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు, పౌరులు, విద్యార్థులు ఎవరైనా ఇక్కడ రోజుకు ఎన్ని గంటలు సేవలందించారో ఆ సమయాన్ని వారి పేరుతో రికార్డు చేస్తున్నారు. వీరికి భవిష్యత్తులో జీజీహెచ్‌లో సేవలు అవసరమైతే.. ఇంకో వాలంటీర్‌తో అన్నిగంటల పాటు సేవలందేలా చూస్తారు.

- ☛ రోగులను క్యూలైన్లలో పంపించడం, పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు రాకుండా చూడడం, నిరక్షరాస్యులైన రోగులకు సహాయపడడం ఇలా అనేకం చేయొచ్చు.
- ☛ ఇందుకోసం ప్రత్యేక శిక్షణ, డ్రెస్‌కోడ్ అందిస్తారు.
- ☛ తొలుత హిందూ కాలేజీ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ చేస్తున్న 16 మంది విద్యార్థులు 90 గంటల పాటు సేవలందించారు. అనంతరం మరికొందరు ముందుకొచ్చారు. వారందరికీ ప్రశంసా పత్రాలందించారు.

అవగాహన కల్పిస్తున్నాం

– డాక్టర్ ఎస్.ఎస్.వి. రమణ, సూపరింటెండెంట్, జీజీహెచ్

'మీ కోసం మేము' కార్యక్రమం ద్వారా ఆరోగ్య అక్షరాస్యత కల్పిస్తున్నాం. ఈ ఆసుపత్రి మీది అనే భావన పెంచుతున్నాం. టైం బ్యాంక్ ద్వారా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పిస్తున్నాం.

(c) eenadu

వైద్యవిద్యలో ప్రతిభ

జితేంద్ర

మంగళగిరి, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఇటీవల విడుదల చేసిన పోస్టుగ్రాడ్యుయేషన్ ఫలితాల్లో మంగళగిరి సాయినగర్‌కు చెందిన పాపన జితేంద్ర రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలిచారు. ఆర్థోపెటిక్ పీజీ విభాగంలో 800 మార్కులకుగాను 568 సాధించి నంబర్‌వన్ స్థానంలో నిలిచారు. ఏలూరు జిల్లా ఆశ్రమ వైద్య కళాశాలలో వైద్యవిద్యను అభ్యసిస్తున్న ఆయన్ను కళాశాల ప్రిన్సిపల్ చేబ్రోలు శ్రీనివాసరావు, డాక్టర్ ఆరమ్ మల్లికార్జునరెడ్డి అభినందించారు. తండ్రి బంగారు పనిచేస్తూ కుమారుడిని చదివించారు. రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో నిలవడం గర్వంగా ఉందని తండ్రి శివరామ్‌ప్రసాద్ తెలిపారు.

బీసీల ఆత్మగౌరవం నిలబెట్టేలా పాలన

తాడేపల్లి, న్యూస్‌టుడే: దొమ్మర సామాజిక వర్గం పేరును దొర వంశంగా మార్చుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడంపై ఆ సామాజిక వర్గీయులు హర్షం వ్యక్తం చేశారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వారు శనివారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను కలిసి కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు. మంత్రి మాట్లాడుతూ బీసీల ఆత్మగౌరవం నిలబెట్టేలా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని, వారి అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. ఎన్నికల సమయంలో మంత్రి లోకేశ్ ఇచ్చిన హామీ అమల్లో భాగంగా ఈ జీవో తెచ్చారని చెప్పారు.

మంత్రి సవితకు కృతజ్ఞతలు తెలుపుతున్న నాయకులు

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

2022 September Model 02 Nos. Scorpios, 02 Nos. Tata Electric Cars & 10 Nos. Bolero Neos for Sale. M: 9293107575, 7386109141.

CARS FOR SALE	
SELTOS-MT (2)	2024
CARENS-MT	2024
VENUE	2020
Contact 7799981599	

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా Pioneer's కెఫిన్ లేని ఖర్జూరా గింజల కాఫీ, ఇనిస్టెంట్ ఎనర్జీ ఖర్జూరా పౌడర్ ప్రొడక్ట్స్ లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారీగా అన్ని జిల్లాలలోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 91216 57059, 93477 27294.

BUSINESS OFFER

స్త్రీ/పు చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్స్‌డ్ ప్రాఫిట్ పొందండి! ✆ 7013203996/ 7013544075.

అరిగిన మోకాళ్ళ నొప్పులు, నడుము, వెన్నుపూస నొప్పులకు ఆయుర్వేదం మందు కలదు. భాగస్తులు కావలెను వివరాలకు. ✆ 8688978502.

FOR SALE

విశాఖపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా రన్నింగ్‌లో గల డార్మెంటరీ (మంచాలు మొ॥) & మెస్ (వంట సామాగ్రితో) సహా అమ్మకమునకు కలదు. ✆ 9246615866.

BUILDING CONSTRUCTION

అనధికారముగా/ ప్లానుకు విరుద్ధముగా నిర్మించిన భవనముల క్రమబద్ధీకరణ స్కీమ్ (BPS) అమలులో వున్నది. గుడ్‌విల్ ఇంజినీర్స్, గుంటూరు. 9642385140.

MARBLES & GRANITES

కోటి గ్రానైట్స్-క్లియరెన్స్ సేల్! బల్క్ స్టాక్ క్లియరెన్స్ కారణంగా గ్రానైట్ స్లాబులపై ప్రత్యేక రాయితీలు! సాయిబాబా రోడ్, Gnt 94402 49796.

WATER PROOFING

బాత్‌రూమ్‌లీకేజి గోడలపైచెమ్మ, శ్లాబ్‌లీక్, సంప్‌లీక్, శ్లాబ్ క్రాక్స్, వాల్‌క్రాక్స్, ఎటువంటి లీకేజినైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. 8096113137, 9642458892.

BOREWELLS

విజయ బోర్‌వెల్స్: 4-1/2, 6-1/2,7'' & 8'' అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన దరలకు వేయబడును. గుంటూరు. సంప్ర॥ 9866222717, 9848183887.

EDUCATION

HOME TUITIONS

1 to 10th, Inter (M/Bi/P/Che), IIT, NEET, B.Tech. Home Tutions Kava/Chepplanna! (M/F). Distance lo (10th/ Inter /U.G./P.G.) 98492 57932.

హోం ట్యూషన్స్ - 4Th క్లాస్ CBSE సిలబస్ బోధించుటకు అనుభవం కల్గిన ప్రొఫెషనల్ "లేడి టీచర్" కావలెను. ✆ 98667 66488.

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్‌ః బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్: 7331161999/ 9851595951.

HEALTH & CARE

సూర్య ఎంటర్‌ప్రైజర్స్ మాగ్నెటిక్ థెరపి ద్వారా అన్నిరకముల జబ్బులను నయము చేయబడును. ప్రకృతి సిద్ధముగా తగ్గించబడును. ✆ 92900 20971.

ACUPUNCTURE

ఆక్యుపంక్చర్/ ప్రెషర్ ద్వారా నడుం, భుజం, మెడ, కీళ్ల అరుగుదలకు సత్వరచికిత్స. లోకల్ హోమ్ విజిట్స్ చేయబడును డిప్లొమా కోర్సులు నేర్పబడును. అమృత ఆక్యుపంక్చర్&హోమియో, చంద్రమౌళి నగర్, గుంటూరు. కాల్/ వాట్సప్. 9912892096.

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్. ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గా ప్రసాద్. 98495 69111.

PEST CONTROL

చెద పురుగుల నివారణ 10 సంవత్సరాల గ్యారంటీ ISO సంస్థ యూనివర్సల్ పెస్ట్ కంట్రోల్ ITCదగ్గర, గుంటూరు. ✆: 9030509880, 7702127789.

INDUSTRY

MACHINERY FOR SALE

దూవ్‌స్టిక్, కప్ సాబ్రాణి & స్టీల్ స్క్రబ్బర్, మెషిన్ యూనిట్ విత్ ఫార్ములాతో సహా అమ్మబడును. Ph : 98854 41785.

PEOPLE CARE

OLD AGE HOME

విజయలక్ష్మీ హోమ్‌కేర్ VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి, వంట, బేబికేర్‌కు దేశమంతటా 20Kకి పంప బడును. ✆ 78424 74996, 83318 21899.

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122.

REAL ESTATE

GENERAL

శ్రీ సాయి రియల్ ఎస్టేట్ & కన్సల్టెన్సీ, గుంటూరు, రాజధాని ప్రాంతాల్లో ఇల్లు, స్థలాలు, పొలాలు, అపార్ట్‌మెంట్స్, కమర్షియల్ స్థలాలు బిల్డింగ్స్ కొన॥ అమ్మ॥ & లోన్స్‌కు సంప్ర॥ చంద్రమౌళి నగర్ 7/2, ఎన్టీఆర్ స్టేడియం మెయిన్‌గేటు ఎదురు రోడ్డు. 9849038672, 8186946260.

గుంటూరు సిటీలో హాస్పిటల్‌కు అనువైన బిల్డింగ్స్, స్థలములు, బిల్డింగ్స్, అమ్మాలన్నా, కొనాలన్నా సంప్ర: పాలబూత్ మస్తాన్‌వలి 98666 68822.

గుంటూరుసిటి ఇన్నర్‌రింగ్‌రోడ్డు నందు అపార్ట్మెంట్ ఫ్లాట్స్, ఓపెన్ ప్లాట్లు అ॥/కొ॥ & కృష్ణనగర్‌లో 2BHK ఫ్లాట్ అమ్మబడును. సంప్ర: 96521 94014.

గుంటూరుసిటీ, గోరంట్ల రెడ్డిపాలెం లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అ/కొ. సం॥ 8919562183.

రాజధాని అమరావతిలో గజం 5000/- & 10000/- రాజధానిలో ఎకరం పొలం 70 లక్షలు, గుంటూరులో డూప్లెక్స్ విల్లా 1.60 Cr. Ph: 90523 45356.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు 9399955545.

FLAT FOR SALE

AMARAVATHI ROAD

అమరావతి రోడ్డు KFC దగ్గర, 1200 Sft, W/F, కొత్త అపార్ట్మెంట్, 5th Floor 50 లక్షలు, అమ్మబడును. 9030807472 (1% కమిషన్ తీసుకోబడును).

BRODIPET

గుంటూరు, 6/18, బ్రాడీపేట, భవ్య ఓరియన్ అపార్ట్‌మెంట్ N/F 100% వాస్తు, ప్రతి ఫ్లోర్ 2000 S.Ft. పుల్లీ పర్నిచర్డ్, 1st & 5th ఫ్లోర్స్ అమ్మబడును. Ph: 9396272999, 9248713999.

LAKSHMI PURAM

2BHK Flat (1135 Sft) For Sale F No: 101, Vasanth Kungh Apt., 2nd line, Nava Bharath Nagar, Guntur. Ph: 9440797994.

NAGARAM PALEM

2BHK FLAT No. 304 Mullapudi enclave Nagaram Palem Main Road. 96030 53455, 91773 99776.

INNER RING ROAD

ఇన్నర్ రింగ్ రోడ్డు - 1, మెడ్ ప్లస్ ఎదురు లైన్, షణ్ముఖ టవర్స్, 2 ఫ్లోర్, 2 B/R, 1070, E/F, పుల్లీఫర్నిష్డ్ 37 చ॥గ॥ ఫ్లాట్ అమ్మకం. 9866479056.

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్, చైతన్య స్కూల్ వెనుక AB టవర్స్, 408, 3BHK, 1560 SFT, E/F కార్ పార్కింగ్ ఫ్లాట్ అమ్మకం. 92464 87830.

VIDYANAGAR

విద్యానగర్ 1/7 లో విష్ణునగర్ 3 లైన్ శ్రీశ్రీనివాసమ్ 3 BHK 2300 Sft. శ్రీహరివాసమ్ E -1250 W -1225 Sft. రెడీ టు ఆక్యుపే. 9704139333, 9885700115.

ఇషా ఎన్‌క్లేవ్ విద్యానగర్, 1లైన్ ఎక్స్‌టెన్షన్ విష్ణునగర్, 2లైన్, 3221S.Ft. హోమ్‌థియేటర్‌రూమ్, సూపర్‌లగ్జరీ, ఫుల్ ఫినిష్డ్ డబల్‌కార్‌పార్కింగ్ 1&5 ఫ్లోర్స్ రెడీటుఆక్యుపై @8074873398.

GENERAL

JKC కాలేజి రోడ్ (Opp) Orion హోటల్‌లైన్ రాగా ఇన్‌ఫ్రా అపార్ట్‌మెంట్ 3BHK (E&W) 1732sft గ్రౌండ్, 1,2,4 ఫ్లోర్‌లో అమ్మకమునకు కలవు. ✆: 9849082369, 9441902683.

గుంటూరు, NGO's కాలనీ, 1 లైన్, న్యూ కన్స్ట్రక్షన్ కావ్య ఆర్చిడ్ 2BHK, 1105 S.Ft., ఈస్ట్‌ఫేస్ గృహప్రవేశానికి కలవు. 9985000673, 9676019172.

గుంటూరు స్తంభాలగరువు Lic కాలనీ 2లైన్ శ్రీరాధాకృష్ణటవర్స్ 2BHK Sft 1250 ఈస్ట్‌ఫేసింగ్ ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్నవి. 9491942233.

గుంటూరు కృష్ణమ్స్ రెసిడెన్సి విజయపురి కాలనీ, 9వ లైన్ 3 BHK ఫుల్ ఫినిషిడ్ ఈస్ట్ & నార్త్ 1944 S.Ft. రెడీ టు ఆక్యుపై @ 80748 73398.

గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్డు భగత్‌సింగ్ బొమ్మదగ్గరలో రెడీ టు ఆక్యూపై 3BHK (2300 SFT) డ్యూప్లెక్స్ ఈస్ట్ ఫేసింగ్ అమ్మకం. 94909 60449.

గుంటూరు, మెట్రో షాపింగ్ వెనుక, SN టవర్స్, 2 B/R ఫ్లాట్, ఈస్ట్ ఫేస్ & వాసవి నగర్, ఈస్ట్‌ఫేస్, 240 చ॥గ॥ స్థలం అమ్మకానికి కలవు. 94916 71125.

గుంటూరు సిటీ, అశోక్‌నగర్, 4/4వ లైను, Teja IRIS అపార్ట్‌మెంట్‌లో 1675Sft, 3BHK, East & West ఫేసింగ్, Fully Finished Premium ఫ్లాట్స్ (Ready to Occupy) అమ్మకమునకు కలవు. ✆ 93939 37179, 9848587654.

గుంటూరు, సీతారామ్ నగర్ 3వ లైన్, పద్మావతిటవర్స్, ఫ్లాట్‌నెంబర్ 403, 2B/R, 1250 SFT, ఈస్ట్‌ఫేస్, కార్ పార్కింగ్ గల ఫ్లాట్ అమ్మకం. 91829 60192.

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు, అమరావతిరోడ్, పోస్టల్ కాలని (పార్క్‌దగ్గర) 114చ॥గ॥ (18x57) తూర్పు ఫేస్ కరెంట్ గల రేకుల ఇల్లు అమ్మకం. ✆ 7032500800, 9849082369.

ARUNDELPETA

గుంటూరు, అరండల్‌పేట, 17లైన్, మెయిన్‌రోడ్ దగ్గర, GF FF & షాప్ 166చ॥గ॥ (25x60) N/F ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకం. 8639822627, 9704848587.

GORANTLA

House property in Annapurna nagar, Gorantla, Outer Ring Road Guntur town is for sale. (contact: 7416956792)

KORITEPADU

ఇండిపెండెంట్ హౌస్ 109 చ.గ. దక్షిణం, 30 yrs old, @69లక్షలు మున్సిపల్ ప్లాన్, మంచి వాస్తు, వెంటిలేషన్ కలదు.కొరిటిపాడు, బ్యాంక్ లోన్ సౌకర్యం. 9182105255.

NALLAPADU ROAD

గుంటూరు సిటీ - నల్లపాడు హౌసింగ్ బోర్డ్ కాలనీలోని MIG లేన్‌లో, 202 Sq Yd. విస్తీర్ణంలో కొత్తగా నిర్మించిన గ్రౌండ్ + 2 ఫ్లోర్ ఇండిపెండెంట్ హౌస్ అమ్మకానికి కలదు. వివరాల కోసం వాట్సాప్‌లో మాత్రమే సంప్రదించండి: 9949398786.

SATTENAPALLI

బిల్డింగ్ అమ్మకము

సత్తెనపల్లి నడిబొడ్డున NGO హోమ్ సెంటర్‌లో రన్నింగ్ హాస్పిటల్ వున్న బిల్డింగ్ అన్ని వసతులు గల కమర్షియల్ బిల్డింగ్ (360 చ॥గ 74.6 పొడవు, 43.9 వెడల్పు) అమ్మబడును.

Ph: 93971 66333, 94402 01051, 99660 78933

GENERAL

న్యూ 2BHK ఇండిపెండెంట్ హౌస్. G+1 అప్రూవ్డ్ ప్లాన్, కో॥ 20X45, 30అ॥రోడ్డు, N/F, 100చ॥గ॥, ఫుల్ ఫర్నిష్డ్ 2A.C's, 2గీజర్స్, 5 ఫ్యాన్లు, చిమ్నితో 65 లక్షలు. Ph: 98480 18386.

గుంటూరు లక్ష్మీపురం 3వ లైన్ UBI దగ్గర 236 చ.గ. 5 ఫ్లోర్‌ల కమర్షియల్/రెసిడెన్షియల్ బిల్డింగ్ (ఫ్లోర్ 1856చ.అ. 3BHK) ఫ్లోర్‌వైజ్/ పూర్తి బిల్డింగ్ అమ్మకము. ✆ 90256 99999.

గుంటూరు, పొత్తూరువారితోట 4లైన్, ఫైజ్ మసీద్‌దగ్గర, 200 చ॥గ॥ (30 వె॥ x 60 పొ॥) 3 షాపులు, వెనుక రేకుల ఇల్లు అమ్మకం. క్లియర్ టైటిల్ 9491085657.

అమరావతి రాజధాని మంగళగిరి మండలం కృష్ణాయపాలెంలో 4.5 సెంట్లు 217.8 చ॥గ॥ దక్షిణంఫేస్ RCC బిల్డింగ్‌తో సహా అమ్మకము PH: 88858 44666.

LAND FOR SALE

GENERAL

గుంటూరు- నరసరావుపేట రూట్ 26 KM, మేరికపూడి రెవెన్యూ, తారు రోడ్డుకు ఆనుకొని ఎకరా పొలం అమ్మబడును. రేటు: 50 లక్షలు. 90323 80696.

నాదెండ్ల మండలం అప్పాపురం గ్రామంలో ఊళ్లో మూడు ఎకరాలు ఏకండి పొలం(ఒకే బిట్) మరియు నాలుగుసెంట్లు ఖాళీ స్థలం అమ్మబడును. Cont 9494540768.

PLOT FOR SALE

MANGALAGIRI

గుంటూరు-విజయవాడ నేషనల్ హైవే ప్రక్కన కాజా టోల్‌గేట్ దగ్గర APCRDA అప్రూవ్డ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్స్ స్పాట్ రిజి॥ & 70% లోన్ 97014 86924.

INNER RING ROAD

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్ ఫేస్-1, ఇన్నర్‌స్క్వేర్ వెనుక, వేద బిల్డింగ్ ప్రక్కన, 186చ॥గ॥, వెస్ట్ ఫేస్ స్థలం అమ్మకం. గ॥ 42,500/- 8885385354.

TENALI

తెనాలికి 2 కి.మీ.ల దూరంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బుర్రిపాలెంరోడ్‌లోని గుప్తాకాలేజి ఎదురు, మెయిన్‌రోడ్ ఆనుకొని కమర్షియల్, ఇళ్ళ ప్లాట్లు గజం 9 వేలకే. ✆: 9948199292.

GENERAL

Guntur to Vijayawada Highway. Rain Tree Building Opposite 310 Sq.Yds. ✆ 7989710461 (Ravi Manager Owner TK).

605 Sqyrd (12.5 Cents), 10 Lakhs. 100 Acre Red Sandal Farm Land Venture @ Narasaroapet, Amaravathi. Ph: 9908228185.

1000 sq.yds road facing approved layout near to mayuri tech park chinakakani for sale. Contact: 9014458976.

100Acr Farm Land, పల్నాడు జిల్లాలో గజం కేవలం 1333/- మాత్రమే, ఒక్కసారి పెట్టుబడి చేస్తే మకాడమీయ నట్స్ ద్వారా KG 2500 to 6000 వరకు ఆదాయం, క్లబ్ హౌస్, క్లియర్ టైటిల్, స్పాట్ రిజిస్ట్రేషన్. Ph: 86886 55551.

హైదరాబాద్: పటాన్‌చెరు, ఇంద్రేశం, వికాస్ సొసైటీ, రామేశ్వరబండ, ఐనోలు, ఈదులనాగులపల్లి, గౌతమినగర్, కొల్లూరులో ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 8555863999.

Gnt - Hyd హైవే దగ్గర విశదల గ్రామంలో 37సెంట్లు ఖాళీ స్థలము అమ్మకం. (కొత్త ORRకి దగ్గరలో) చుట్టూ ప్లాంట్స్. 77029 95676, 96424 54133.

నిడుముక్కల వైష్ణవి టౌన్‌షిప్ నందు CRDA అప్రూవ్డ్ ప్లాట్స్ అమ్మకానికి కలవు. 73069 60568, 93940 75447.

216 చ॥గ॥ (కొ॥వె॥ 36 లో 54) ఈస్ట్ ఫేస్ స్థలము శ్యామలానగర్ 14 వ లైన్ నందు అమ్మకానికి కలదు. 98489 95914.

గుంటూరు జిల్లా పేరేచర్ల జంక్షన్ దగ్గర సుభాన్ చంద్రబోస్ కళ్యాణ మండపం రోడ్డు 460 చ॥ గజాల స్థలము అమ్మకమునకు కలదు. సంప్ర. 6281556902.

గుంటూరు ORR కి & అనంతపురం - అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవేకి దగ్గర్లో 100 ఎ.ల CRDA లేఅవుట్, స్పాట్ రిజిస్ట్రేషన్, లోన్ ఫ్రీ రిజిస్ట్రేషన్ ఆఫర్ కలదు. ✆ 7794991455.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

House for Sale 10 feet from NH5 Commercial area, GT Road Opp. Cine prime. Guntur. Contact: 7386935411.

WANTED

GENERAL

అమరావతి ల్యాండ్‌పూలింగ్ కొత్తగా తీసుకునే గ్రామాలలో క్లియర్‌టైటిల్ ఉన్న ఒక ఎకరం భూమి కొనుటకు కావలెను ★ స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 92464 71715.

రెసిడెన్షియల్ ప్లాట్ కావలెను

తాడేపల్లి, కుంచనపల్లి ఏరియాలో 500 నుండి 600 చ॥గ॥ రెసిడెన్షియల్ ప్లాట్ కావలెను.

Phone: 92923 55888

PROPERTY FOR SALE

GENERAL

సత్తెనపల్లి మెయిన్‌రోడ్డు బస్‌స్టాండ్ దగ్గరలో 291 చ॥గ॥లు (60'X44') 2640 చ॥అ॥లు S/E Face RCC బిల్డింగ్ అమ్మకానికి కలదు. బోర్ సౌకర్యము. No Brokers. ✆ 9603202764, 9948297379.

TO LET

A Luxury A Type Villa With 4 BHK With All Amenities Available For Rent. Its in Premium gated Community Raintree park Opp Nagarjuna University. Pls Contact ✆ 98481 12678.

గుంటూరు, రాజేంద్రనగర్, 5వ లైను, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్-101, 3BHK-2600S.Ft. ఫుల్ ఫర్నిష్డ్ అన్ని సౌకర్యాలతో అద్దెకు. ✆: 99495 96999.

గుంటూరు, అశోక్‌నగర్ 3/2 రోడ్డు, (బేకర్స్ ఫన్ వెనుక) శివలీల అపార్ట్మెంట్, ఫ్లాట్ నెం 14, 2BHK, 1st ఫ్లోర్ అద్దెకు కలదు. 9849977751.

చెరుకుపల్లి కోతి (గుళ్ళపల్లి) సెంటర్లో మెయిన్ రోడ్ (గంగరాజు సెంటర్)లో వున్న ఆంజనేయస్వామి గుడి ఎదుట 2500 S.Ft. గల షాపు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 97042 62662.

గుంటూరు, నగరాలు, హిమనీ నగర్ 5/2 వ లైన్ ఇండిపెండెంట్ హౌస్ గ్రౌండ్ ఫ్లోర్ 2 రూమ్స్ (ఫ్యామిలీ) & పెంట్ హౌస్ 1 రూమ్ అద్దెకు కలదు. 9701917849.

గుంటూరు, శ్యామలనగర్ 3వలైన్, బాలకుటీర్ స్కూల్ ప్రక్కన సందులో సింగల్ బెడ్‌రూమ్ హౌస్ అద్దెకు ఇవ్వబడును. 92473 36433.

గుంటూరు, SVNకాలనీ 3/1వ లైన్, B.K.రెసిడెన్సీ, నార్త్ ఫేస్, 2B/R ఫ్లాట్ అద్దెకు కలదు. చిన్న ఫ్యామిలీకు అనుకూలం. సుధీర్ 87123 26344.

JKC కాలేజీరోడ్, ఒరియన్ హోటల్ ఎదురు అదిత్రి హేక్సటిక, 1st ఫ్లోర్, 109, ఫుల్ ఫినిష్డ్ 3B/R ఫ్లాట్, కార్ పార్కింగ్ అద్దెకు. 94411 14761.

గుంటూరు, దేవాపురం 4వ లైన్, లక్ష్మి నిలయం, 2 B/R (కబోర్డ్స్/ వాల్ కేర్/ కార్ పార్కింగ్‌తో) అద్దెకు కలదు. అద్దె: 12,000/-. 90324 23377.

బాలాజీ టవర్స్, ఫ్లాట్ నెం: 301, 3rd ఫ్లోర్, వినాయక తోట స్ట్రీట్, కవిరాజు పార్క్ దగ్గర, నందుల పేట తెనాలి. సంప్ర॥ K.V. కోటయ్య, 98495 96488.

కుంచెనపల్లిలోని మారుతిరెసిడెన్సీ నందు 5వ ఫ్లోర్‌లో, తూర్పు ఫేసింగ్‌లో 2బెడ్‌రూమ్, విశాలవంతమైన ఫ్లాటు పుజారూమ్, కారుపార్కింగ్‌తో అద్దెకుకలదు. ఫ్యామిలీకి/ ఉద్యోగస్తులకు ప్రాధాన్యత. సంప్ర.9849497403.

COMMERCIAL

గుంటూరు, గుంటూరు వారి తోట 1 వ లైన్, డి.నెం: 13-2-17, గ్రౌండ్ ఫ్లోర్, 1500 S.Ft., హాస్పిటల్స్, క్లినిక్స్, ల్యాబ్స్, ఫార్మసీ అనుకూలం. 97032 22607.

గుంటూరు, బ్రాడీపేట 4/1 మెయిన్‌రోడ్ నందు 2వ ఫ్లోర్, ఆఫీసులకు, గోల్డ్ వర్క్ షాపునకు గోడౌన్‌ను అద్దెకు ఇవ్వబడును. Ph : 98845 84181.

సంగడిగుంట, కనకదుర్గ గుడి దగ్గర, G+2 బిల్డింగ్, 1 & 2nd ఫ్లోర్ (ఒక్కొక్క ఫ్లోర్ 1600 చ॥అ॥) అద్దెకు కలవు. లిఫ్ట్, పార్కింగ్ కలదు. 9441128868.

గుంటూరు వారి తోట 7వ లైన లైఫ్ హాస్పిటల్ పక్కన 2 ఫ్లోర్ బిల్డింగ్ ఒక్కొక్క ఫ్లోర్ 981 చ॥అ॥ క్లినిక్స్ / ల్యాబ్స్/గోడౌన్‌కు అద్దెకు కలదు. 89190 98959.

తెనాలి కొత్తపేట కృష్ణారావు నాయుడు వీధిలో గల 4 అంతస్తుల బిల్డింగ్ షాప్స్, జ్యూయలరీ, షోరూమ్స్ బ్యాంక్‌లకు అనువైనది అద్దెకు కలదు. ✆: 83310 55295.

కమర్షియల్ స్థలములు అద్దెకు

1) గుంటూరు ఇన్నర్ రింగు రోడ్డు ఫేసింగ్, డెకత్లాన్‌కి దగ్గర సువర్ణ కళ్యాణ మండపమునకు ఎదురుగా (గోరంట్ల వద్ద) కరెంటు, నీటి సౌకర్యముతో 5000 చ॥గ॥లు

మరియు

2) గుంటూరు శిల్పారామం దగ్గరలో నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు వెళ్ళు మార్గములో కరెంటు సౌకర్యంతో 8300 చ॥గ॥లు అద్దెకు/ లీజుకు కలవు.

✆ 92999 91066, 91009 90648

SECOND SALE

x4 1/2 అడుగుల కిటికీలు 15 పాతవి అమ్మకమునకు కలవు. ✆ 93930 57766.

JOBS

Req. Marketing Managers for a reputed Company. Exp. is Must. Attractive Salary + Incentives + TA & DA. 99663 84666.

KSP Mall; Guntur Requires Manager, House Keeping Staff; Electricians, Security Guards & Office Staff. ✆ 98493 03869.

Wanted 8 to 10th English Teachers (Afternoon Session only) & 3rd to 5th E.V.S. (Lady Teachers Only) Katuri Public School, lalpuram Con: 94901 14496, 94908 48753.

WANTED Pro'sfor Jr.College Chirala for Details ✆ 80088 12235 send resume to wat's-app: 83283 87500 attend Interview on1-12-25by 10AM.

WANTED Primary mother teacher. St.Patrick's E.M School, IPD Colony, Guntur. 80741 15801, 99594 77803.

URGENTLY Hiring female Telecallers, Freshers / Experienced, Inter, Naidupeta, Guntur - 94935 91484.

Wanted Night Duty iccu Doctor Trained with Ventilator and iccu Staff Nurses Contact & fwd ur resume 62815 06491 or dr.srk66@gmail.com

Wanted Site Engineers Min. 5 Years Experience to work in Gatted Community Villas Project, Mangalagiri. ✆: 91000 22273, 97036 64251, WhatsApp Resume: 91000 22273.

EXCELLENT opportunity for FRESHERS B.Tech-ECE, EEE, MECH, Walk-in-interview 01, 02, 03 DEC Sunanda Projects P.LTD, Hyd. 9640970707.

Wanted Male Accountant with min 5Yrs exp & Knowledge in Tally Prime & Inventory, MSOffice. Loc: Perecherla & Gnt. 7799811160.

Wanted Male store keepers qualification any Degree need system knowledge. Salary upto: 15000/- contact: 89784 80435.

Wanted Experienced DTP Operator for typing Telugu (10) English (10) Hindi(10) Attractive salary Gnt: 9110588864.

MNC Company: Opportunity Full/Part Time : Q.Inter 45 yrs Above. Monthly Income 30,000/- Above. for Details ✆ 81210 09396.

యజ్ఞ హాస్పటల్ బాపట్లలో పనిచేయుటకు డ్యూటి డాక్టరు, అనుభవజ్ఞులైన నర్సింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించవలసిన. ✆: 79897 85865.

గుంటూరులోని హోల్‌సేల్ మెడికల్ షాపులో పనిచేయుటకు అనుభవం గల లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. జీతం : 12000/- టైమింగ్స్ : 9.30 -7.30PM గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత 99120 25295.

గుంటూరులోకల్ హోల్‌సేల్ మెడికల్ షాప్‌లో పనిచేయుటకు అనుభవం గల బాయ్స్ స్టాఫ్ 2వీలర్ తప్పనిసరి. జీ:12000, 9.30-8.30PM లేడీస్ స్టాఫ్ జీ: 10000. 9.30-7.30PM అ: 10th. గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత. 8142104680.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220.

జై గణేష్ సెక్యూరిటీ సంస్థలో విజయవాడ ఆఫీస్‌నందు PF & ESIలలో అనుభవం గల HR కావలెను. జీతం: 30,000/-+ ✆ 79933 22229.

గుంటూరు: బాబుని చూసుకొనుటకు &ఇంటి పనిలో సపోర్ట్‌గా ఉండుటకు లేడీ కేర్‌టేకర్ అ: 10/ఇంటర్ చదివినవారు కావలెను. టైం 9:30-7PM. 9505000877.

WANTED

విజయశ్రీ వారాహి చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్

అరండల్‌పేట, 13/2, గుంటూరు నందు పార్ట్‌టైమ్ మరియు ఫుల్ టైం పనిచేయుటకు అనుభవం ఉన్న, ఉత్సాహవంతులైన యువతీ యువకులు మార్కెటింగ్ స్టాఫ్, చిట్ ప్రమోటర్స్, డెవలప్‌మెంట్ ఆఫీసర్ మరియు లేడీ స్టాఫ్ (కంప్యూటర్ నాలెడ్జి, డిగ్రీ) కావలెను.

98493 96765

గుంటూరు, లాడ్జి సెంటర్‌లో గల శ్రీనివాస ఫాన్సీ & జనరల్ స్టోర్స్ షాప్‌లో పనిచేయుటకు అనుభవమున్న యువతీ/ యువకులు కావలెను. 92468 46815.

రాధాకృష్ణ హోమియో హాస్పిటల్, గుంటూరు, కొత్తపేట నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ 25yrs, ఇంటర్ చదివిన యువతి కావలెను. 94933 19791.

మల్టీమీడియా, యూట్యూబ్ వర్క్ చేయుటకు వీడియో ఎడిటింగ్ &MS Office తెలిసిన వ్యక్తి కావలెను. యర్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరు. సం: 8019559657, 9949125425, 9133430333.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 96764 91122.

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+ వ+జీతం. ✆ 95025 91122.

తాడికొండ X రోడ్‌లో హోటల్ రూమ్స్ & కన్వెన్షన్ హాల్ నందు లేడి రిసెప్షనిస్ట్, రూమ్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. ✆: 98492 14413.

ఫ్లెక్స్ వర్కర్స్ (అనుభవం ఉన్నవారు) మహిళలకు ప్రాధాన్యం నయన గ్రాఫిక్స్, 5/4, అరండల్‌పేట, గుంటూరు. 98852 11112.

కొటక్ లైఫ్ ఇన్సూరెన్స్ నందు రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్ మరియు గృహిణులుకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. సంప్ర: 93987 36597.

విరూపాక్ష హస్తకళలు అరండల్‌పేట 12వ లైనులో Coreldraw & Photoshop నందు అనుభవం కల్గిన Designer కావలెను. 9346335097.

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

గుంటూరులోని ప్రముఖ ఆర్థోపెడిక్ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన నర్సింగ్ స్టాఫ్, OT టెక్నీషియన్, రిసెప్షనిస్ట్ మరియు ఆయాలు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 98486 50807 / 92475 62921.

ప్రముఖ కలెక్షన్ ఏజెన్సీలో పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ మరియు టెలికాలర్స్ అనుభవం గల వారు కావలెను. జీతముః (15K to 20K), కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. DRA సర్టిఫికెట్ ఉన్న వారికి ప్రాధాన్యత కలదు. జీతము: 20K సంప్రదించగలరు ఫోన్ నెంబర్స్: 8919080894, 8309132382.

గుంటూరులోని కాంట్రాక్టర్ నందు పనిచేయుటకు బీటెక్ సివిల్ ఇంజనీర్ కావలెను. సంప్రదించండి. Ph: 90004 99143, 99510 52345.

గుంటూరు ఓల్డ్ క్లబ్ రోడ్, ఆపిల్ డెంటల్ కేర్‌లో పనిచేయుటకు Male/ Female అసిస్టెంట్స్ కావలెను. గుంటూరు లోకల్ వారు మాత్రమే. 63022 43437.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషంట్స్, పిల్లలను చుసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ:18K ✆ 96402 58899, 96404 68899.

ప్రముఖ మార్కెటింగ్ సంస్థకు పార్ట్‌టైమ్ స్టాఫ్ కావలెను. నెలకు ₹ 5,000, డెలివరీ బాయ్స్, స్టూడెంట్స్, హౌస్ వైఫ్స్, వీక్లీ బోనస్. 98487 33026.

ప్రముఖ సంస్థలో P/Fటైం బిజినెస్‌పార్ట్‌నర్‌గా చేరండి. అధిక కమీషన్ సంపాదించుకోండి. చీరాల-బాపట్లవారికి ప్రాధాన్యత 10th: 30-65 సం॥లు 9963590104.

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజిలో అడ్మిషన్స్ కొరకు PRO's (Male/Female) కావలెను. సంప్ర: ✆: 8465005959.

గుంటూరులో ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు మేనేజర్, అకౌంటెంట్, ఫీల్డ్ సూపర్వైజర్ & అసిస్టెంట్స్ కావలెను. 91779 99199, 90639 99499.

మంగళగిరి DGP ఆఫీస్ సమీపంలో సెక్యూరిటీగార్డ్స్ కావలెను. గార్డ్స్, 18వేలు, SUP. 21వేలు, PF & ESI కటింగ్‌పోను, 10th, Age: 45లోపు. ✆ 9642313999.

LG ఆథరైజ్డ్‌డీలర్, పద్మకేశవ సర్వీసెస్, మంగళగిరివారికి డిగ్రీ అర్హత, కంప్యూటర్ అనుభవంఉన్న లేడీ డేటాఎంట్రీ ఆపరేటర్స్, ITI/ డిప్లొమో అర్హతగల హెల్పర్స్ కావలెను. 9542992200.

గుంటూరు RTC బస్టాండ్ దగ్గరలో గల మా నెట్ సెంటర్‌లో పనిచేయుటకు Lady కావలెను. జీతం : 18,000/- సంప్ర: 72868 42671.

ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్‌లో పనిచేయుటకు అనుభవం గల డ్రైవర్ మరియు ఆఫీస్ బాయ్ కావలెను. 99899 99057, 81433 45677.

కంప్యూటర్‌తో పాటు తెలుగు, ఇంగ్లీష్, & హిందీ పరిజ్ఞానం ఉన్న (M/F) & తెలుగు ట్రాన్స్‌లేటర్ కావలెను. Biodata Whatsapp: 9182482807, Hyd & HNK.

గుంటూరు, కొత్తపేట, హోల్‌సేల్ మెడికల్ షాపులో కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. కొత్త వారికి : 10000/- to 12,000/- సీనియర్స్ : 15,000/- to 20,000/- వర్క్ టైమ్ : 10AM- 9PM. లంచ్ టైమ్ : 2PM to 3PM. ✆ 9848126760.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు హాస్టల్ ఇన్‌ఛార్జిస్, వార్డెన్స్‌గా పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. జీతం : 10000/- నుండి 14000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు : ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరములపైన ఉండవలెను. వివరముల కొరకు సంప్ర ఫోన్ 8978480435.

గుంటూరుసిటీలోని ప్రముఖ స్వీట్ షాపు నందు హోమ్ ఫుడ్స్ తయారు చేయుటకు అనుభవమున్న మహిళలు కావలెను. 98661 32826, 94411 21025.

ప్రముఖ క్లాత్‌షాప్ వాసవి కాంప్లెక్స్ కాకానిరోడ్ గుంటూరులో పని చేయుటకు మేల్ హెల్పర్స్ కావలెను. లోకల్‌వారికి ప్రాధాన్యత ✆ 98494 14145.

గుంటూరు, కృష్ణనగర్‌లో మా ఇంట్లో వుంటూ 2 సం॥ పాపను చూసుకొనుటకు ఆడమనిషి కావలెను. 97011 22555.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మండలంలో పనిచేయుటకు ఫ్రిడ్జ్, వాషింగ్ మెషిన్, టీవీ & ఇతర హోమ్ అప్లయెన్సెస్ ప్రొడక్ట్స్ లో సేల్స్ & సర్వీస్ అనుభవం గలవారు కావలెను, కనీసం 10 సం అనుభవము గలవారు మాత్రమే apply చేయండి. Garuda Mart India Pvt Ltd ✆ 9364099698, 9353400245.

ఇంటిరియర్స్ షోరూమ్ గుంటూరులో పనిచేయుటకు సొంత టూవీలర్ కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 15K 93932 22004, 9030298017.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందుక్యాంపస్ ఇన్‌ఛార్జిస్, క్లాసు ఇన్‌ఛార్జిస్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 14000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. విద్యాఅర్హతలు : ఇంటర్ నుండి పి.జి వరకు. వయస్సు 22సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యిఉండాలి. సంప్ర. ఫోన్ నెంబర్ : 8978480429.

గుంటూరులోని Elite Infra ఆఫీసు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన రిసెప్షనిస్ట్ కావలెను, MS Office నందు బేసిక్ నాలెడ్జ్ ఉండవలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 77997 51199.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు Computer Operatorగా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. విద్యాఅర్హతలు : any Degree, 55wpm Typing Speed, M.S Office Skils, వయస్సు: 22 సంవత్సరములపైన ఉండవలెను. వివరముల కొరకు సంప్ర ఫోన్: 89784 80429.

గుంటూరులోని ఆటోమొబైల్ కార్ సర్వీస్ సెంటర్ నందు పనిచేయుటకు ఫ్లోర్ సూపర్‌వైజర్ ★ మెకానిక్స్ కావలెను. అర్హత: డిప్లొమా, ఐటిఐ అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ✆ 86888 36628.

రామకృష్ణ బిల్డర్స్, Hyd, Vja న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల స్టాఫ్ కావలెను. భోజనం వసతి, మంచి జీతం. ✆ 94918 21122, 94916 51122.

గుంటూరు ఆర్.టి.సి కాలనీలోని ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, టీచర్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సం॥సెల్: 80740 28964.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు మెస్ ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతముః 25000/- నుండి 30000/- వరకు ఇవ్వబడును. అర్హతలు: 5 సంవత్సరముల పైన కాలేజిమెస్‌లో పనిచేసిన అనుభవం కలిగి ఉండవలెను. వయస్సు: 30 నుండి 45 సం॥వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. ఫోన్: 8978480435.

గుంటూరులోని క్లినిక్ నందు పనిచేయుటకు "స్టాఫ్, నర్స్" (Male / Female) కావలెను. వివరాలకు Ph : 99481 92543.

తెనాలి APSRTCబస్టాండ్‌లో చిన్నారి సైకిల్ స్టాండ్‌నందు పనిచేయుటకు సిబ్బందికావలెను. (పురుషులు) విద్యార్హత: SSC. జీతం: 12 to 15K ✆ 83098 45874.

వంట మాస్టార్లు భార్య భర్తలు కావలెను వసతి కలదు, వరంగల్ సిటీలోని ప్రైవేటు మెడికల్ కాలేజిలో వంట చేయుటకు. ✆ 9390809999, 9849235255.

రామకృష్ణ గ్రూప్ VJA , HYD, న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+ మంచిజీతం. ఇంటర్వ్యూ: VJA ✆ 95736 91122

గుంటూరు, అమరావతి రోడ్డులోని బొటిక్‌లో లేడీస్ ఐటమ్స్ కుట్టడానికి జంట్స్ టైలర్స్ కావలెను. కాంటాక్ట్: 73370 64784.

ప్రముఖ వ్యాపార సంస్థలో పనిచేయుటకు స్త్రీ పురుషులు (వయసు పరిమితి లేదు) కావలెను జీతం మరియు ఇన్సెంటివ్ ఇవ్వబడును ఆఫీసు లక్ష్మీపురం, గుంటూరు ✆ 94927 94759.

SSR New A ONE CARS గుంటూరు ఆటోనగర్ రిలయన్స్ పెట్రోల్ బంక్ బ్యాక్ సైడ్‌లో పని చేయుటకు లేడీ టెలికాలర్స్ Qlf: 10+2 కావలెను. 98494 08767, 63048 02344.

FACULTY/ TEACHERS

Wanted Primary Lady Principal, Vice Principal, ao, Incharge, English, Maths, Science and mother Teachers. Apple Techno School, Krishna Babu Nagar, Gujjanagundla, Guntur. 63010 36083.

DRIVERS

కాంపర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ॥ 25K/- కంపెనీలో హెల్పర్స్ జీ॥ 15K/- కా॥. RK ఎంటర్‌ప్రైజెస్. 9666500009/ 9666300009.

కారు డ్రైవర్ కావలెను. వినుకొండ, గుంటూరు మరియు హైదరాబాద్ లో పనిచేయుటకు డ్రైవర్స్ కావలెను. అభ్యర్థులు 8వ తరగతి పాసై ఇన్నోవా, రేంజ్ రోవర్, బి.ఎం.డబ్ల్యూ, ఫార్చ్యూనర్ వంటి వాహనములు నడుపుటలో 5సం॥ల అనుభవం వుండి లైట్ మోటార్ వెహికల్ నాన్ ట్రాన్స్ పోర్ట్ లైసెన్స్ కల్గి ఉండవలెను. ఆకర్షణీయమైన జీతంతో పాటు పిఎఫ్, ఇఎస్ఐ, యూనిఫాం సదుపాయములు కల్పించబడును, వయసు 40 సం॥ల లోపు ఉండవలెను. ఆసక్తిగల అభ్యర్థులు సంప్ర. నెం. 9618322244.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..

ఈనాడు లో ప్రకటన ఇవ్వటం

పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

సీఎం సహాయ నిధితో భరోసా

బాధితుడికి చెక్కు అందజేస్తున్న తెదేపా నాయకులు

తాడేపల్లి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ సహకారంతో మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను ఉండవల్లిలో తెదేపా నాయకులు శనివారం బాధితుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. రావుల సురేంద్రరెడ్డికి రూ.1.27లక్షలు, ఈపూరి ప్రమీలకు రూ.60 వేలు, కామేశ్వరమ్మకు రూ.2లక్షలు, సూర్యచంద్రరావుకు రూ.1.50 లక్షలు, శింగంశెట్టి వెంకట శివమ్మకు రూ.1.50 లక్షలు విలువైన ఎల్వోసీ చెక్కులు మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు దాసరి కృష్ణ, వంగా నరేంద్ర, గాదె బసివిరెడ్డి, ఎర్రంశెట్టి రాము తదితరులు పాల్గొన్నారు. ఎర్రబాలెం గ్రామానికి చెందిన పసుపులేటి వెంకటేశ్వరావుకు మంజూరైన రూ.7లక్షల ఎల్వోసీ చెక్కును మంగళగిరిలోని డాక్టర్ ఎంఎస్ఎస్ భవన్‌లో సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, గ్రామ పార్టీ అధ్యక్షులు నీలం అంకమరావు అందజేశారు.

షరతులు లేకుండా ధాన్యం కొనండి

పెదపాలెం(దుగ్గిరాల), న్యూస్‌టుడే: ఇప్పటికే ప్రకృతి వైపరీత్యాల కారణంగా దిగుబడి తగ్గిపోయి అన్నదాతలు ఆందోళనలో ఉన్నారని, ఎటువంటి షరతులు లేకుండా రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్న శివశంకర్ అన్నారు. శనివారం సంఘ నాయకులు పేరుకలపూడి, పెదపాలెం, చిలువూరు, రేవేంద్రపాడు గ్రామాల్లో రైతులను కలిసి మాట్లాడారు. తేమ అని, మట్టిగడ్డలని, ధాన్యం ఆరబోసి తీసుకురావాలని అధికారులు చెప్పడం వల్ల ధాన్యం అమ్ముకునేందుకు నాలుగైదు రోజుల సమయం పడుతుందన్నారు. దీంతో తుపానుకు భయపడి 75 కిలోల ధాన్యాన్ని రూ.1250 నుంచి రూ.1300కే విక్రయించేసుకుంటున్నారని అన్నారు. వ్యకాస జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు, రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నడుకుడుటి యోగేశ్వరరావు, యార్లగడ్డ బ్రహ్మేశ్వరరావు తదితరులున్నారు.

ఉద్యోగ మేళాకు విశేష స్పందన

నియామక పత్రాలు అందుకున్న వారితో అధికారులు, తెదేపా నాయకులు

తాడేపల్లి, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ సహకారంతో మంగళగిరి వీటీజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో వివిధ కంపెనీల్లో యువతీయువకులకు ఉద్యోగ అవకాశం కల్పించారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్వ్యూల్లో 510 మంది అభ్యర్థులు హాజరుకాగా అందులో 215 మందికి ఉద్యోగ అవకాశం లభించింది. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. మంగళగిరి నియోజకవర్గ తెదేపా పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షులు కేసానిని శ్రీనివాస్, డీఆర్డీఏ పీడీ టీవీ విజయలక్ష్మి, నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి సంజీవరావు ఎంపికైన వారిని అభినందించారు.

అమరావతి అభివృద్ధితో రాష్ట్ర ఆదాయం వృద్ధి

అనంతవరప్పాడులో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యే బూర్ల

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: అమరావతి రాజధాని అభివృద్ధితో రాష్ట్ర ఆదాయం కూడా పెరుగుతుందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. అనంతవరప్పాడు, లేమల్లెపాడు, వట్టిచెరుకూరు గ్రామాలలో రూ.2 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన స్థానిక ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులుతో కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కంపెనీలు వస్తే ఉద్యోగాలు కూడా పెరుగుతాయన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రూ. 12 వేల కోట్ల మేర జల్‌జీవన్ పథకం నిధులు నిరుపయోగం అయ్యాయని విమర్శించారు. ప్రస్తుతం సీఎం చంద్రబాబు చొరవతో ఆ నిధుల వినియోగానికి వెసులుబాటు కేంద్రం కల్పించిందన్నారు. ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ వట్టిచెరుకూరు గ్రామాన్ని సర్పంచి విజయ్‌కుమార్, ఉప సర్పంచి యడ్లపల్లి సత్యనారాయణలు సమగ్రంగా అభివృద్ధి చేశారని తెలిపారు. అనంతరం వట్టిచెరుకూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ మంత్రి డాక్టర్ మాకినేని పెదరత్తయ్య, కూటమి నాయకులు వడ్రాణం హరిబాబు, కొర్రపాటి నాగేశ్వరరావు, భీమినేని వందనాదేవి, చిరుమామిళ్ల నరసింహారావు, ముప్పా అంకమ్మరావు, సర్పంచులు దారా వెంకటరావు, పాతూరి శివపార్వతి, ఎంపీడీవో రమేష్‌బాబు, తహసీల్దారు క్షమారాణి తదితరులు పాల్గొన్నారు.

భవనం.. నిరుపయోగం

మేడికొండూరు చంద్రబాబు కాలనీలో గత తెదేపా ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీ కేంద్రానికి సంబంధించి నూతన భవనం కట్టేందుకు సంకల్పించారు. ఆయా పనులు చివర దశకు చేరాయి. ఈ క్రమంలో సాధారణ ఎన్నికలు జరిగాయి. వైకాపా అధికారంలోకి వచ్చింది. గత అయిదేళ్లు ఎవరూ పట్టించుకోకపోవడంతో అప్పటి నుంచి ఇప్పటి వరకూ అసంపూర్తిగా మిగిలిపోయింది. ఎండకు, వానకు గోడలు పాడైపోతున్నాయి. చివరకు మందుబాబులకు అడ్డాగా మారింది. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి నిర్మాణాన్ని పూర్తిచేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, మేడికొండూరు

ఈమనిలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

ఈమనిలోని రైసు మిల్లును పరిశీలించి అధికారులతో మాట్లాడుతున్న జేసీ అశుతోష్ శ్రీవాస్తవ

ఈమని(దుగ్గిరాల), న్యూస్‌టుడే: ఈమనిలో శనివారం ప్రభుత్వం తరపున ధాన్యం కొనుగోలు చేశారు. నలుకుర్తి రాజు రైతు తన రెండున్నర ఎకరాల పొలంలో పండించిన ధాన్యాన్ని అమ్మారు. తేమ 17 శాతం ఉండడంతో ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులు ధాన్యం కొన్నారు. గ్రామంలో నవంబర్ 21న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. ఎకరాకు 35 బస్తాలకు పైగా దిగుబడి వచ్చినట్లు రైతు రాజు చెప్పారు.

మిల్లును పరిశీలించిన జేసీ.. ఈమనిలోని ధాన్యం సేకరణ మిల్లును జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ శనివారం సాయంత్రం పరిశీలించారు. గోనె సంచుల నిల్వలు, లభ్యతపై ఆయన ఆరా తీశారు. సమస్యలు ఉంటే తన నంబరు 70329 29351కు ఫోన్ చేయాలని తహసీల్దార్ చెప్పారు.

పంట కోత వాయిదా వేయండి

దుగ్గిరాల, న్యూస్‌టుడే: రానున్న రెండు రోజుల్లో జిల్లాలో పలు చోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరి పంట కోతలు వాయిదా వేసుకోవాలని వ్యవసాయశాఖ జిల్లా సంయుక్త సంచాలకులు ఎం.పద్మావతి సూచించారు. శనివారం ఈమని రైతు సేవాకేంద్రానికి వచ్చిన ఆమె ధాన్యం కొనుగోళ్లు, తేమ శాతం నిర్ధారణ చేస్తున్న తీరును పరిశీలించారు. తెనాలి ఇన్‌ఛార్జి ఏడీఏ విజయ్‌బాబు, ఏఈవో విజ్ఞాన్‌బాబు ఉన్నారు.

విధి నిర్వహణలో అంకితభావంతో గుర్తింపు

హనుమంతరావు దంపతులను సత్కరించిన ఏపీటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో మద్దినేని హనుమంతరావు అంకిత భావంతో పనిచేసి ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారని జీఏడీ సర్వీసెస్ జాయింట్ సెక్రటరీ టి వేణుగోపాల్ అన్నారు. అంకిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన హనుమంతరావును శనివారం పాఠశాలలో ఘనంగా సత్కరించారు. ఆర్‌జేడీ లింగేశ్వరరెడ్డి, పలువురు ఏపీటీఎఫ్ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భూసారంతో మంచి దిగుబడులు

మాట్లాడుతున్న యడ్లపల్లి వెంకటేశ్వరరావు

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: రైతులు ప్రకృతి వ్యవసాయంలో భూములను బలంగా మార్చుకోగలిగితే పైరు ఆశాజనకమైన దిగుబడులు ఇస్తుందని రైతునేస్తం ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. కొర్నెపాడులోని ఆ సంస్థ ప్రాంగణంలో శనివారం రైతులకు క్షేత్రస్థాయి పర్యటన, కృషి విజ్ఞాన కేంద్రం నవ నిర్మాణ సమితి, అజీజ్‌ప్రేమ్‌జీల సహకారంతో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రసాయన ఎరువులు వేసి పండించిన పంట పొలాలలో సేంద్రియ సాగు లాభదాయకంగా ఉందని.. తొలుత ఆ భూములను సేంద్రియ, ప్రకృతి పద్ధతులకు అనువుగా మార్చుకోవాలని సూచించారు. కషాయాలు, ద్రావణాలు, వర్మి కంపోస్ట్ తయారీని వివరించారు. కర్షకులు ఆవులు, మేకలు, కోళ్లు వంటి జీవాలను పెంచడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. ప్రాజెక్టు కోఆర్డినేటర్‌లు కుమారస్వామి, కె.మురళిరాజు, వెంకటేశ్వరరావులు పాల్గొని ప్రసంగించారు.

ఇంటికి ఆదాయం.. ఇంటికి బహుమానం

చిరు ధాన్యాలతో పిండి వంటల తయారీపై మహిళలకు నైపుణ్య శిక్షణ

ఆహార పదార్థాలను విక్రయిస్తున్న మహిళలు

తుళ్లూరు, న్యూస్‌టుడే

రాజధాని గ్రామాల్లోని మహిళలకు ఉపాధి కల్పించడానికి సీఆర్డీఏ చర్యలు తీసుకుంటోంది. గార్డెనింగ్, హౌస్ కీపింగ్ వంటి పనుల్లో నైపుణ్య శిక్షణ అందించి అమరావతిలోని కార్యాలయాల్లో ఉద్యోగాలు పొందేలా తోడ్పాటు అందిస్తోంది. మరోవైపు టైలరింగ్‌తో పాటు అమరావతి 'ఇంటి వంట' పేరుతో స్థానిక ఉద్యోగుల భోజనాల తయారీలో శిక్షణ అందించి ఉపాధి కల్పిస్తోంది. తాజాగా వినూత్న రీతిలో చిరు ధాన్యాలతో తినుబండారాల తయారీలో రాజధాని మహిళలకు శిక్షణ ఇస్తుంది. మహిళల గ్రూపుగా శుచి, రుచి, పరిశుభ్రంగా ఆహార పదార్థాలు తయారు చేసి విక్రయించేలా తోడ్పాటు ఇస్తున్నారు. ఇటీవల కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పురపాలకశాఖ మంత్రి నారాయణ సీఆర్డీఏ కార్యాలయంలో మహిళలు తయారు చేసిన చిరు ధాన్యాల ఆహార పదార్థాల ఉత్పత్తులను ఆవిష్కరించారు.

• ఇప్పటి వరకు మందడం, ఉండవల్లి, యర్రబాలెం, అనంతవరం గ్రామాల్లో మహిళా సంఘాలకు వంటకాలకు భిన్నంగా చిరు ధాన్యాలతో ఆహార పదార్థాల తయారీపై మహిళలకు నైపుణ్య శిక్షణ అందించి ఉత్పత్తులు తయారు చేయిస్తున్నారు. ఇప్పటి వరకు 270 మంది మహిళలకు సీఆర్డీఏ ఆధ్వర్యంలో శిక్షణ అందించారు. మహిళలు తయారు చేస్తున్న రాగిజావకు రోజుకు 500 ఆర్డర్లు రావటం విశేషం.

• ఒక్కో బ్యాచ్‌కు 30 మంది మహిళలకు 26 రోజులపాటు నిపుణులతో శిక్షణ అందిస్తున్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తున్నారు. రాజధాని పరిధిలోని 25 గ్రామ పంచాయతీల్లో ఒక్కో గ్రామంలో 400 మంది చొప్పున మొత్తం సుమారు 10 వేల మంది మహిళలకు శిక్షణ అందించాలని సీఆర్డీఏ లక్ష్యంగా పెట్టుకుంది. ఆసక్తి ఉన్న మహిళలు సీఆర్డీఏ కార్యాలయంలోని సామాజిక విభాగంలోని అధికారులను లేదా గ్రామాల్లో సీఆర్డీఏ హెల్ప్‌డెస్కులను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవచ్చు.

మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తున్నాం..

రాజధాని మహిళలకు మంచి డిమాండ్ ఉన్న ఆహార పదార్థాల తయారీతో పాటు వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి పొందటానికి కృషి చేస్తున్నాం. తక్కువ ధరలో రుచి, శుచి కలిగిన ఉత్పత్తులను తయారు చేయించి మార్కెటింగ్ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాం.

- రాములు, (గ్రూప్ డైరెక్టర్, సీఆర్డీఏ సామాజిక అభివృద్ధి విభాగం

విద్యార్థులకు ఆత్మవిశ్వాసం అవసరం

విద్యార్థులతో ఎస్‌సీఈఆర్‌టీ సభ్యులు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి పట్టణ పరిధిలోని వీవర్స్ కాలనీ ఏరియాలో కౌన్సెలింగ్ అండ్ గైడెన్స్ సర్వే కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ ఉన్నత పాఠశాలను శనివారం ఎస్‌సీఈఆర్‌టీ అండ్ ఎస్‌సీఈఆర్‌టీ (స్వాధ్) సభ్యులు అశోక్ కుమార్, శివలక్ష్మి సందర్శించారు. కౌన్సెలింగ్ అమలు విధానం, అవగాహన కార్యక్రమాల నిర్వహణపై తగు సూచనలు చేశారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలన్నారు. హెచ్‌ఎం వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలోత్సవం.. ఉరిమే ఉత్సాహం

నృత్యం చేస్తున్న బాలికలు

మంగళగిరి, న్యూస్‌టుడే: చిన్నారుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు బాలోత్సవాలు దోహదపడుతుందని రోటరీ డిస్ట్రిక్ట్ డైరెక్టర్ ... అన్నారు. మంగళగిరిలోని ఆదర్శ మోడల్ స్కూల్లో రెండురోజులపాటు జరిగే బాలోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. తొలుత బాలోత్సవ పతాకాన్ని అమరావతి బాల ఉత్సవ కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ ఆవిష్కరించారు. వీవీ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా విద్యార్థులతో ప్రదర్శన మాక్ అసెంబ్లీ నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు వివిధ రకాల నృత్యాలు, దేశభక్తి గీతాలు, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారు. బాలోత్సవ కమిటీ ఉపాధ్యక్షుడు జీవీ మోహన్‌రావు, నగర గౌరవాధ్యక్షుడు నన్నపనేని నాగేశ్వరరావు, కార్యదర్శి ప్రగడ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సాహస క్రీడల్లో శిక్షణకు ఎంపిక

కార్తికేయ శ్రీరామ్‌ను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

మంగళగిరి, న్యూస్‌టుడే: హిమాచల్ ప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి అడ్వెంచర్ క్యాంప్‌నకు మంగళగిరి నిర్మల ఫార్మసీ కళాశాల విద్యార్థి సిహెచ్ కార్తికేయ శ్రీరామ్ ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ నిర్మలజ్యోతి, ప్రిన్సిపల్ డాక్టర్ పాములరెడ్డి శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడాశాఖ ప్రతి ఏటా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు వచ్చేనెల 9 నుంచి 18 వరకు నిర్వహించే ఈ శిబిరానికి శ్రీరామ్ ఎంపిక చేశారన్నారు. ఇందులో రివర్ రాఫ్టింగ్, మౌంటెన్ క్లైంబింగ్, ట్రెక్కింగ్, సాహస కృత్యాల్లో నిపుణులతో ప్రత్యేక శిక్షణ ఉంటుందన్నారు.

సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా అడుగులు

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, నాయకులు, అధికారులు

మేడికొండూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర కూటమి ప్రభుత్వం రైతన్న సేవలో పరితపిస్తోందని తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. మేడికొండూరులో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17 నెలల్లోనే సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా అడుగులు వేస్తుందన్నారు. రానున్న రోజుల్లో రైతుల అభివృద్ధికి 5 సూత్రాలు ప్రవేశపెడుతున్నారు. సాగు నీటి ప్రాజెక్టులు పూర్తి చేయడం, డిమాండ్ ఆధారిత పంటలు సాగు చేసేలా కృషి చేయడం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు, రాయితీ ద్వారా వ్యవసాయ అనుబంధ పరికరాలు అందించడం, పంటలకు మద్దతు ధర కల్పించడం వంటి పనులు చేస్తుందన్నారు. అనంతరం 'రైతన్న మీ కోసం' కరపత్రాలను పంపిణీ చేశారు. తొలుత మేడికొండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాలు, వీల్ ఛైర్స్ అందించారు. కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అద్దె బకాయిలు చెల్లించకుంటే చర్యలు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడులోని జడ్పీ దుకాణాల సముదాయంలో 16 దుకాణాలు ఉన్నాయని వీటికి రూ.11,75,497 అద్దె బకాయిలు రావాల్సి ఉందని డిప్యూటీ సీఈవో కృష్ణ అన్నారు. శనివారం ఆయన, ఎంపీడీవో లక్ష్మీదేవి, దుకాణ సముదాయాలను పరిశీలించి వ్యాపారులతో మాట్లాడారు. అద్దె చెల్లించకుంటే ఆస్తులను అటాచ్ చేస్తామని హెచ్చరించారు. నోటీసులు జారీ చేశారు. ఏవో నాగరాజు, సీనియర్ అసిస్టెంట్ శ్రీహరి, ఎంపీటీసీ సభ్యుడు నాగేశ్వరరావు వారి వెంట ఉన్నారు.

అదృశ్యమై.. బావిలో విగతజీవిగా తేలి..

తాడేపల్లి: పెనుమాకలో ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. తాడేపల్లి పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మంగళగిరి కొత్తపేటకు చెందిన ఆనంద్(24) కొంత కాలంగా హైదరాబాదులో ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. నానమ్మ చనిపోవడంతో ఈ నెల 27వ తేదీ దశ దిన కార్యక్రమానికి వచ్చారు. ఆ రోజు స్నేహితులు, సోదరుడితో కలిసి మద్యం తాగారు. అనంతరం అతని సోదరుడిని ఇంటి వద్ద వదిలి మళ్లీ బైక్‌పై బయటకు వెళ్లిన ఆనంద్.. ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు గాలించగా శనివారం పెనుమాక నుంచి కృష్ణాయపాలెం వెళ్లే డొంకరోడ్డులో ఓ వ్యవసాయ బావిలో విగతజీవిగా కనిపించాడు. మృతదేహంపై గాయాలు ఉన్నాయని, తమకు అనుమానాలు ఉన్నాయని మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వీరేంద్రబాబు తెలిపారు.

దొంగల ముఠా ఆటకట్టించిన పోలీసులు

ఎస్పీ వకుల్ జిందాల్ నుంచి ప్రశంసా పత్రం స్వీకరిస్తున్న డీఎస్పీ మురళీకృష్ణ

రివార్డులు అందుకుంటున్న సీఐ నాగుల్ మీరా, సిబ్బంది

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: ఇళ్లల్లో చోరీలు చేసే అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను చాకచక్యంగా అరెస్టు చేసిన మేడికొండూరు పోలీసులకు, ఐటీకోర్ విభాగ నిపుణులకు శనివారం ఎస్పీ వకుల్ జిందాల్ తన కార్యాలయంలో రివార్డు, ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. వాటిని స్వీకరించినవారిలో తుళ్లూరు డీఎస్పీ మురళీకృష్ణ, సీఐలు నాగుల్‌మీరా, నిస్సార్‌బాషా, సిబ్బంది సాదిక్, జాన్‌సైదా, ప్రవీణ్‌కుమార్, సురేష్ ఉన్నారు.

అవీ ఇవీ

మెగా కంటి వైద్య శిబిరం నేడు

తుళ్లూరు, న్యూస్‌టుడే: తుళ్లూరు నుంచి అమరావతి వెళ్లే మార్గంలో ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద ఆదివారం శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తాడికొండ నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు నకళ్లతో హాజరై ఈ మెగా కంటి వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు.

బాధ్యతలు సమర్థంగా నిర్వహించాలి

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ఏపీఎంఎస్‌ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావును మంగళగిరి పట్టణంలోని క్యాంప్ ఆఫీసులో ఆంధ్రప్రదేశ్ లేబర్ బోర్డు డైరెక్టర్ చింతా రేణుకా రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. అందరినీ సమన్వయం చేసుకుని బాధ్యతలు సమర్థంగా నిర్వహించాలని ఈ సందర్భంగా చిల్లపల్లి సూచించారు. అనంతరం రేణుకారాజును ఆయన సత్కరించారు.

స్కౌట్ విభాగం ప్రారంభం

ఉప్పలపాడు(పెదనందిపాడు) న్యూస్‌టుడే: సమాజానికి సేవలు అందించేందుకు స్కౌట్ ఒక మార్గమని ఎంఈవో రమేష్‌బాబు అన్నారు. ఉప్పలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం ఆయన స్కౌట్ విభాగాన్ని ప్రారంభించి బాల భటులకు దుస్తులను అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు నజీర్, స్కౌట్ ఉపాధ్యాయుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: చల్లావారిపాలెంలో రూ.25 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, మురుగు కాల్వలను కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే రామాంజనేయులు శనివారం ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

తుళ్లూరు, న్యూస్‌టుడే: సీడ్ యాక్సెస్ రహదారిపై ఎదురెదురుగా వస్తున్న రెండు వాహనాలు ఢీకొన్న ఘటనలో ఒక వ్యక్తి తలకు బలమైన గాయాలు అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం వెంకటపాలెం వద్ద రాయపూడి వైపు నుంచి విజయవాడ వైపు వస్తున్న స్కూటీ.. ఎదురుగా మరో ద్విచక్రవాహనం బలంగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ద్విచక్రవాహనంపై ఉన్న వ్యక్తికి గాయాలయ్యాయి. స్థానికులు అతడిని అంబులెన్స్‌లో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

బంగారు వస్తువుల చోరీ

మేడికొండూరు: జంగంగుంట్లపాలేనికి పట్ట పగలు చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..గ్రామానికి చెందిన చెందిన బాజీబాబు వ్యవసాయం చేస్తుంటారు. వివిధ పనుల నిమిత్తం ఇంట్లోని వారు బయటకు వెళ్లారు. సాయంత్రం వచ్చి చూసేసరికి ఇంటి తాళం పగలకొట్టి ఉంది. లోపలి బీరువా తెరిచి ఉందని, అందులోని 38 గ్రాముల బంగారం మాయమైందని బాధితుడు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఉత్సాహంగా త్రోబాల్ పోటీలు

విజేతగా నిలిచిన ఝాన్సీలక్ష్మీబాయి జట్టు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం మండల పాఠశాలలోని ఉపాధ్యాయినులకు త్రోబాల్ పోటీలు నిర్వహించారు. ఝాన్సీలక్ష్మీ బాయి జట్టు మదర్ థెరిసా జట్టుపై విజయం సాధించి గుంటూరు డివిజన్ స్థాయి పోటీలకు సిద్ధమైంది. అలానే ఉపాధ్యాయులకు నేతాజీ, భగత్‌సింగ్ జట్ల మధ్య క్రికెట్ పోటీ జరగ్గా నేతాజీ జట్టు గెలుపొందింది. ఈ పోటీలను తొలుత ఎంఈవో జాకబ్ ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు మోహనరావు, నతానియేల్ పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం

పెదనందిపాడు, న్యూస్‌టుడే: కొప్పర్రుకు చెందిన ఓ యువకుడు అదృశ్యమైన ఘటన ఇది. స్థానిక పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన సీహెచ్ కల్యాణ్‌చక్రవర్తికి కొన్నేళ్ల కిందట అనూషతో వివాహమైంది. అతడు చిలకలూరిపేటలోని ఓ ఫైనాన్స్ కంపెనీలో పని చేస్తున్నాడు. అక్కడ ఓ యువతితో పరిచయం ఏర్పడి ఇంటికి రావడం లేదు. మూడు రోజుల కిందట గుంటూరులోని ఓ సంస్థలో ఉద్యోగానికి వెళ్తున్నట్లు చెప్పి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అతడి ఆచూకీ తెలియడం లేదని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై మధూపవన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

రిటైల్ అస్సెట్ సెంట్రల్ ప్రోసెస్సింగ్ సెంటర్ (64127), సెల్-5, సియస్‌సి ఏరియా, ఆటో నగర్, విజయవాడ-522503, ఆంధ్రప్రదేశ్

స్వాధీనత ప్రకటన

APPENDIX IV (రూల్-8(1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారం భారతీయ స్టేట్ బ్యాంక్, ... [illegible] ... ది.01-09-2025న తేదీ నాటికి మొత్తము బకాయి రూ.40,75,651/- (అక్షరాల నలబైలక్షల డెబ్బైఐదువేల ఆరువందల యాభైఒక్క రూపాయిలు మాత్రమే) (రూ.15,31,107/- + రూ.24,54,580/- + రూ.86,239/- + రూ.3,725/-) (ఏవైనా చెల్లింపులు ఉంటే తగ్గించగా) మరియు ది:01-09-2025 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలతో సహా చెల్లించవలసినదిగా ఋణగ్రహీత: శ్రీ నేరెళ్ళ గంగాధరరావు, తండ్రి: సుబ్బరత్నం, డోర్ నెం: 54-18-56/1, ఫ్లాట్ నెం.21, యల్ఐసి కాలని, 2వ లైను, గవర్నమెంట్ ఐటిఐ కాలేజి బస్‌స్టాప్ దగ్గర, రమేష్ హాస్పిటల్ రోడ్, విజయవాడ, కృష్ణా జిల్లా-520008, శ్రీ నేరెళ్ళ గంగాధరరావు, తండ్రి: సుబ్బరత్నం, అపార్ట్‌మెంట్ యూనిట్ నెం.0615, 6వ అంతస్థు, వాల్‌నట్ బ్లాక్, రెయిన్ ట్రీ పార్క్, ఐజెయం టౌన్‌షిప్, ద్వారకా కృష్ణ, నాగార్జున యూనివర్సిటి ఎదురు, యన్‌హెచ్5, నంబూరు, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా-522508, శ్రీ నేరెళ్ళ గంగాధరరావు, తండ్రి: సుబ్బరత్నం, విల్లా నెం: సిఇ039, సిలయంగ్ లేన్ విల్లాస్, రెయిన్ ట్రీ పార్క్, ఐజెయం టౌన్‌షిప్, ద్వారకా కృష్ణ, నాగార్జున యూనివర్సిటి ఎదురు, యన్‌హెచ్16, కాజ గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా-522508. హోమ్ లోన్ అకౌంట్ నెం: 32811142710, 34004698746, 32811143189, 34007408012 వీరిని కోరుతూ ది:12-09-2025న డిమాండ్ నోటీసును మరియు ది:25-09-2025న పత్రికా ప్రకటన జారీచేయటమైనది.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు రూల్ "8"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్తిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం ఈ దిగువ సంతకందారు **ది:26-11-2025** న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ స్థిరాస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క ఛార్జీకి మొత్తం బకాయి భారతీయ స్టేట్ బ్యాంక్, ఆర్ఏసిపిసి మంగళగిరి, గుంటూరు జిల్లా, లోన్స్ **ది.01-09-2025వ తేదీ నాటికి మొత్తము బకాయి రూ.40,75,651/- (అక్షరాల నలబైలక్షల డెబ్బైఐదువేల ఆరువందల యాభైఒక్క రూపాయిలు మాత్రమే) (రూ.15,31,107/- + రూ.24,54,580/- + రూ.86,239/- + రూ.3,725/-)** (ఏవైనా చెల్లింపులు ఉంటే తగ్గించగా) మరియు ది:01-09-2025 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలతో సహా మొదలగువాటికి లోబడి ఉంటాయని ఋణగ్రహీతకు / తనఖాదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియపరచటమైనది.

ఋణగ్రహీత & హామీదారు సదరు చట్టంలో సబ్ సెక్షన్(8) ఆఫ్ సెక్షన్ 13 ప్రకారం తనఖా ఆస్థిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టి సారించవలసి ఉన్నది.

తనఖాచేయబడిన ఆస్థి యొక్క డాక్యుమెంట్ నెం.740/2013, తేది:06-02-2013, 7103/2014, తేది:01-08-2014

1. షెడ్యూల్-ఎ గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ రిజిస్ట్రి, పెదకాకాని మండలం, నంబూరు గ్రామం & గ్రామ పంచాయితి, ఆర్‌యస్ నెం.214/1 లోని ఎ॥7.30 సెంట్లు, ఆర్‌యస్ నెం.217 లోని ఎ॥2.68 సెంట్లు, ఆర్‌యస్ నెం.216/2 లోని ఎ॥9.34 సెంట్లు, ఆర్‌యస్ నెం.213/ఎ1 లోని ఎ॥0.77 సెంట్లు, ఆర్‌యస్ నెం.213/1బి లోని ఎ॥1.02 సెంట్లు మొత్తం విస్తీర్ణం 21.11 సెంట్లు లేక 102172.4 చ॥గ॥ల నివాస స్థలం. హద్దులు: తూర్పు: కొంత విస్తీర్ణములోని ఇతరుల భూమి మరియు శ్రీ విశ్వరూప శ్రీనివాస క్షేత్ర ట్రస్టు యొక్క స్థలం, దక్షిణం: పార్టు నెం.2 లోని ఆస్థి, మొదటి భాగములోని కొంత విస్తీర్ణం, కొంత విస్తీర్ణములోని నేషనల్ హైవే, శ్రీ విశ్వరూప శ్రీనివాస క్షేత్ర ట్రస్టు యొక్క స్థలం, పడమర: కొంత విస్తీర్ణములోని కంతేరు రోడ్డు మరియు కొంత విస్తీర్ణములోని ఇతరుల భూమి మరియు పార్టి నెం.2 కి చెందిన కొంత ఆస్థి, ఉత్తరం: మొదటి వ్యక్తి యొక్క రెండవ పార్టీకి చెందిన కొంత ఆస్థి.

షెడ్యూల్-బి గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ రిజిస్ట్రి, పెదకాకాని మండలం, నంబూరు గ్రామం & గ్రామ పంచాయితి, డి.నెం.213/ఎ1 మరియు 213/బి1, 214/1, 217, 216/2 లోని ఎ షెడ్యూల్‌లో నిర్మించబడిన యూనిట్ నెం.0615, 6వ అంతస్థు, వాల్‌నట్ బ్లాక్, బిల్టప్ ఏరియా 1279 చ॥అడుగులుతోపాటు అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము మొత్తం విస్తీర్ణం ఎ॥21.11 సెంట్లు లేక 102172.4 చ॥గ॥లలోని 18.5 చ॥గ॥లు, పార్కింగ్ స్పేస్ నెం.యంపిటిడబ్ల్యూ సెల్లార్ రెగ్యులర్ నెం.910, పార్కింగ్ ఏరియా 134 చ॥అడుగులు. హద్దులు: తూర్పు: వరండా, దక్షిణం: యూనిట్ నెం.0616 తరువాత ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: యూనిట్ నెం.0614 తరువాత ఓపెన్ టు స్కై.

2. షెడ్యూల్-ఎ గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ రిజిస్ట్రి, పెదకాకాని మండలం, నాగార్జున యూనివర్సిటి ఎదురుగా, జెయంజె స్కూల్ పరిధి, గుంటూరు టు విజయవాడ హైవే, కాజా గ్రామం & గ్రామ పంచాయితి, డి.నెంబర్లు: 142 (పార్టు), 143/1బి, 144, 145 (పార్టు), 146/1బి లోని విస్తీర్ణం ఎ॥33.69 సెంట్లు. హద్దులు: తూర్పు: డి.నెం.141 మరియు 145 (పార్టు) లోని లింగమనేని ఎడ్యుకేషన్ అకాడమిక్ ఫౌండేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌లోని భూమి మరియు డి.నెం.140 (డొంక) లోని కొంత విస్తీర్ణం, దక్షిణం: డి.నెం.142 (పార్టు) లోని మొదటి భాగం యొక్క పార్టి నెం.2 కు చెందిన భూమి నంబూరు లోని నెం.77 (డి.నెం.201/ఎ లోని డొంక), పడమర: డి.నెం.143/1ఎ, 146/1ఎ మరియు 147 (రైల్వే ట్రాక్) లోని భూమి, ఉత్తరం: డి.నెం.149, 149/1బి లోని భూమి మరియు ఇతరుల భూమి.

షెడ్యూల్-బి గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ రిజిస్ట్రి, పెదకాకాని మండలం, నాగార్జున యూనివర్సిటి ఎదురుగా, జెయంజె స్కూల్ పరిధి, గుంటూరు టు విజయవాడ హైవే, కాజా గ్రామం & గ్రామ పంచాయితి, డి.నెంబర్లు: 142 (పార్టు), 143/1బి, 144, 145 (పార్టు), 146/1బి లోని ఎ షెడ్యూల్‌లో నిర్మించబడిన విల్లా నెం.సిఇ039 గ్రౌండ్ మరియు మొదటి అంతస్థులు కలిగిన ఆర్‌సిసి భవనము యొక్క మొత్తం విస్తీర్ణం ఎ॥33.69 సెంట్లలోని 198 చ॥గ॥లు, బిల్టప్ ఏరియా 2095 చ॥అడుగులు. హద్దులు: తూర్పు: 40 అడుగుల వెడల్పుగల రోడ్డు, దక్షిణం: విల్లా నెం.సిఇ038, పడమర: పార్క్, ఉత్తరం: పార్క్

తేది : 26-11-2025
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా // హోమ్ లోన్ సెంటర్-2, డి.నెం.54-15-1/బి, యలమంచిలి కాంప్లెక్స్, వెంకటేశ్వర నగర్, విజయవాడ,

ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నుండి వాహనములు కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యమును పొందియున్నారు. బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలను సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనములను స్వాధీనం చేసుకొని **"ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగానే ఏది ఉన్నది ఉన్నట్లుగానే మరియు ఏది ఉంటే అది ఉన్నది ఉన్నట్లుగానే"** వేలం ద్వారా దిగువ తెలిపిన తేదీన అమ్ముటకు నిర్ణయించినారు. వాహనముల లోన్ తాలూకు అసలు బకాయిసొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై ఇ-వేలమునకు ఆహ్వానించడమైనది.

వ. నెం.	ఋణగ్రహీత పేరు & ఖాతా నెం. & బ్రాంచి పేరు	వాహన వివరములు, రిజిస్ట్రేషన్ నెం., మోడల్	రిజర్వ్ ధర & ఇఎమ్‌డి	వేలం సమయం	వాహన వివరములకు సంప్రదించవచ్చు
1	చేకూరి గీతశ్రీ అకౌంట్ నెం.41416530373 బ్రాంచి: యన్‌ఆర్‌పి రోడ్ (40359)	Hyundai I20 Sportz AP39RL 2456 / 2022 / Petrol / ENGINE NO. G4LFNM328134	Rs.5,00,000/- & Rs.50,000/-	11.00 AM to 2.00 PM	8985644774 Murala Agency

ఇ-వేలం తేది మరియు సమయం: 15-12-2025, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు

బిడ్ పెంపుదల: బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.1,000/- లతో గుణింపు ఆన్‌లైన్‌లో హెచ్చించవలెను.

నియమనిబంధనలు: (1) రిజర్వు ధర కన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. (2) విజయవంతమైన పాటదారుడు బిడ్ మొత్తం మీద 15% మొత్తము వెంటనే చెల్లించవలెను, మిగిలిన సొమ్మును 7 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా ఇప్పటివరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. (3) వేలం వాయిదా వేయుటకు రద్దుచేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. (4) **వాహనం రిజిస్ట్రేషన్ బాధ్యత విజయవంతమైన బిడ్డర్‌ది మాత్రమే మరియు రిజిస్ట్రేషన్ పేరు మారిన తరువాత మాత్రమే వాహనం ఇవ్వబడును. (5) వాహనం పార్కింగ్ యార్డు యొక్క అద్దె విజయవంతమైన బిడ్డర్ చెల్లించవలెను.** (6) ఇతర వివరములకు అధీకృత అధికారి, SBI, హోమ్ లోన్ సెంటర్-2, డి.నెం.54-15-1/బి, యలమంచిలి కాంప్లెక్స్, వెంకటేశ్వర నగర్, విజయవాడ సెల్:9441127661 నందు మరియు ఇ-వేలం కొరకు **please visit https://baanknet.com** నందు సందర్శించగలరు.

గమనిక: వాహనం యొక్క రిజిస్ట్రేషన్ పేరు మార్పునకు మొబైల్ నెం:8985644774 ను సంప్రదించగలరు మరియు వాహనం యొక్క రిజిస్ట్రేషన్ ఛార్జీలు విజయవంతమైన బిడ్డర్ చెల్లించవలెను.

తేది: 29-11-2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, SBI, యన్‌ఆర్‌పి రోడ్ బ్రాంచి, విజయవాడ

(c) eenadu

తెనాలి

●తెనాలి ●పొన్నూరు

రేషన్ బియ్యం కొనుగోలు చేస్తే కఠిన చర్యలు

పొన్నూరు, న్యూస్‌టుడే: రైస్ మిల్లుల యజమానులు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. శనివారం సాయంత్రం మండల పరిధిలోని మునిపల్లె రైస్‌మిల్లును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిల్లులో నిల్వ చేసిన బియ్యాన్ని పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకోవాలని సూచించారు. ధాన్యం అమ్మిన రైతు ఖాతాలోనే నగదు జమ చేస్తామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని చెప్పారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బియ్యాన్ని పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రతి గింజా కొంటాం..

చేబ్రోలు, న్యూస్‌టుడే: రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. శనివారం చేబ్రోలు మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించే దుకు వెళ్తూ మార్గ మధ్యలోని మండలంలో ఆయన ఆగారు. వరి పంట దిగుబడి గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. మంచాలలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని పలువురు రైతులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

నేడు విద్యుత్తు బిల్లులు చెల్లించొచ్చు

కొల్లిపర: ఆదివారమయినా నేడు విద్యుత్తు బకాయిలు చెల్లించవచ్చని ఏఈ ప్రతాప్ తెలిపారు. కొల్లిపర విద్యుత్తు సబ్ స్టేషన్‌లో సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తెనాలి టౌన్: ఆదివారం అయినప్పటికీ తెనాలి డివిజన్ పరిధిలోని అన్ని విద్యుత్తు రెవెన్యూ కార్యాలయాల్లో బిల్లులు చెల్లించవచ్చని డీఈ అశోక్‌కుమార్ తెలిపారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)

అత్యధికం: 1200
అత్యల్పం: 800
సగటు: 1000

- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

నిధులిస్తేనే నీళ్లు..!

సాగునీటి కోసం రైతుల ఇబ్బందులు

పొన్నూరు, న్యూస్‌టుడే

పొన్నూరు పరిధిలోని నిడుబ్రోలు సాగునీటి కాలువ నుంచి మొండి కాలువ ద్వారా సాగునీరు ప్రవహిస్తుంది. నిడుబ్రోలు, మాచవరంలోని 1000 ఎకరాలకు దీని ద్వారా సాగునీరు సరఫరా అవుతుంది. నిడుబ్రోలులో సుమారు 2 కిలోమీటర్ల మేర కాలువ ఉంది. ఆ కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో సాగునీరు ముందుకు కదలడం లేదు.

మొండి కాలువలో పేరుకున్న వ్యర్థాలు, ముళ్లకంపలు

వైకాపా హయాంలో మాటలతో సరిపెట్టి...

సాగునీటి కాలువలోకి 13, 14 వార్డులకు సంబంధించిన మురుగు నీరు వస్తుంది. ఎక్కడి మురుగు అక్కడే నిల్వ ఉండటంతో దోమల బెడద, దుర్వాసనతో స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో తెదేపా అధికారంలో ఉన్నప్పుడు ఈ రెండు కిలోమీటర్ల సాగునీటి కాలువలో తూముల ఏర్పాటుకు రూ.1.50 కోట్ల నిధులు మంజూరయ్యాయి. అనివార్య కారణాల వల్ల పనులను ప్రారంభించలేదు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాటలతోనే కాలయాపన చేయడంతో నిధులు వెనక్కి వెళ్లినట్లు సమాచారం.

ఆయిల్ ఇంజిన్లతో..

తూములు ఏర్పాటు చేయకపోవడంతో ఆ ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దిగువ ప్రాంతంలో రైతులకు సాగునీరు అందడం లేదు. ఎక్కువ మంది రైతులు ఆయిల్ ఇంజిన్లు ఏర్పాటు చేసుకుని సాగు చేస్తున్నారు. దీంతో ఖర్చులు పెరిగిపోయాయని రైతులు వాపోతున్నారు.

ఉన్నతాధికారుల పరిశీలనకు ప్రతిపాదనలు..

దీనిపై సాగునీటిశాఖ ఏఈ రవిబాబును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. ఆ కాలువ మరమ్మతుల నిమిత్తం ప్రతిపాదనలు ఉన్నతాధికారుల పరిశీలనకు పంపించామని చెప్పారు. నిధులు మంజూరు కాగానే కాలువను శుభ్రం చేసి విడిగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

విజేతలకు బహుమతులు అందింస్తున్న రావిపాటి వీరనారాయణరావు, అధ్యాపకులు

ఆధునిక ఆవిష్కరణలు మానవాళి మేలుకే

ఉత్సాహంగా 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఆధునిక ఆవిష్కరణలు మానవాళి మేలు కోసమే అని.. వాటిని ఆహ్వానిస్తూ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని బాధ్యత కొత్తతరంపై ఉందని వివేక సంస్థల అధినేత డాక్టర్ రావిపాటి వీరనారాయణరావు పేర్కొన్నారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా వివేక జూనియర్ కళాశాలలో శనివారం 'ఏఐ వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీలను ఆయన ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో ఇంటర్ విద్యార్థులు హాజరై తమ అభిప్రాయాలు పంచుకున్నారు. సయ్యద్ ఆతియా కౌసర్ (జూనియర్ ఇంటర్), పి.లక్ష్మి పద్మావతి (సీనియర్ ఇంటర్), పి.త్రినై (జూనియర్ ఇంటర్) వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలువగా వారిని వీరనారాయణరావు అభినందించి బహుమతులు అందించారు. సునీల్, పావని, నాగేశ్వరరావు, దాగూర్, మురళి, రాంబాబు పాల్గొన్నారు.

హాజరైన విద్యార్థులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

స్పందనకు వందనం

సాంకేతిక సమస్యకు పరిష్కారం.. తెనాలి పట్టణ షరాఫ్‌బజారులో వీధి దీపాలు పగలు కూడా వెలుగుతున్నాయని స్థానికులు నుంచి అందిన ఫిర్యాదు మేరకు మున్సిపల్ అధికారులు స్పందించారు. సాంకేతిక సమస్యను పరిష్కరించారు.

పిచ్చి మొక్కలు తొలగింపు.. తెనాలి పట్టణ బాలాజీరావుపేటలో నివాస గృహాల మధ్య నిర్వహణ లేని ఖాళీ స్థలంలో పిచ్చి పొదలు పెరిగాయని స్థానికుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించి.. వాటిని తొలగింపజేశారు.

వెలగని వీధి దీపాలు.. తెనాలి పట్టణ యడ్లలింగయ్య కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదని అందిన ఫిర్యాదు మేరకు స్పందించి.. మరమ్మతులు చేయించారు. - న్యూస్‌టుడే, తెనాలి టౌన్

పంచాయతీ కార్యదర్శి బాధ్యతలు స్వీకరణ

పెదకాకాని: వెనిగండ్ల పంచాయతీ కార్యదర్శిగా వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. స్వర్ణ పంచాయతీ యాప్‌లో నమోదులో తప్పులు జరగడంతో ఆయన్ను పంచాయతీరాజ్ కమిషనర్ సస్పెండ్ చేశారు. చేసిన తప్పులు సరి చేసినందుకు గాను సస్పెన్షన్ తొలగించారు. దీంతో ఆయన శనివారం బాధ్యతలు తీసుకున్నారు. ఆదివారంతో పదవీ విరమణ కాలం ముగియనుండటం గమనార్హం.

'పనులు సజావుగా సాగడం లేదు'

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: తెనాలి పురపాలక సంఘ సాధారణ సమావేశం సభ్యుల నిరసన ఎదుట దాడులతో గందరగోళంగా జరిగింది. మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షతన శనివారం సాధారణ సమావేశం జరిగింది. పట్టణంలో జరుగుతున్న అనధికార నిర్మాణాలపై వైస్ ఛైర్మన్ మాలెపాటి హరిప్రసాద్ ప్రశ్నించారు. మూడు అంతస్తుల వరకు అనుమతి తీసుకొని ఆపైన ఎన్నిసార్లు లేకుండా చేపట్టేటప్పుడు పరిపాటి అయిందని ఏసీపీ (అసిస్టెంట్ సిటీ ప్లానర్) వాణి బదులిచ్చారు. ప్లాను లేనిది అడ్డుకుంటున్నట్లు.. ఐనా నిర్మించిన వాటికి నోటీసులు ఇస్తున్నట్లు ఆమె చెప్పారు. ప్లాను లేనిది అన్నీ అడ్డుకోవాలి.. కాదంటే చేసుకోవ్వాలని వైస్ ఛైర్మన్ కోరారు. బీపీఎస్‌కు దరఖాస్తుకు 120 రోజులు గడువు ఉందని ఈ కాలంలో ప్లాను లేని అంతస్తులను అడ్డుకోవద్దని అధికారులకు కోరారు. బీపీఎస్ ఉత్తర్వులు వచ్చిన అనధికార నిర్మాణాలు చేపట్టడం సర్వ సాధారణమని ఆయన వ్యంగ్యంగా మాట్లాడారు. ప్లాను లేని అంతస్తులు వేసుకోవచ్చుకుంటే వచ్చే ఎన్నికల్లో వార్డు ప్రజలు ఓట్లు వేయరని.. అంతేకాదు బొక్కా పట్టుకుని నిలదీస్తారని పేర్కొన్నారు. ప్లాను లేని నిర్మాణాలు అడ్డుకోవడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయని, అందరూ ఇబ్బందులు పడుతున్నారని ఛైర్‌పర్సన్ రాధిక పేర్కొన్నారు. ఆరు నెలలుగా కొత్త రోడ్లు వేయక ప్రజలు ఎదుర్కొంటున్న అవస్థల గురించి పలువురు చెప్పారు.. పట్టణంలోని 40 వార్డుల్లో పారిశుద్ధ్యం, ప్రజలకు వంటి పనులు సజావుగా సాగడం లేదని, అధికారులు పూర్తిగా మారిపోవాలని ఛైర్‌పర్సన్ రాధిక పేర్కొన్నారు. అజెండాలోని సుమారు రూ.1.50 కోట్ల అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోదం తెలిపారని ఆమె చెప్పారు.

మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ రాధిక



ఎమ్మెల్యే కుమార్తెను ఆశీర్వదించిన మంత్రి

ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ద్వితీయ పుత్రిక నాగసాయి వైష్ణవి నిశ్చయ తాంబూలాలు ఆదివారం సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు శనివారం చింతలపూడిలోని వారి గృహంలో ఆమెను ఆశీర్వదించారు. - న్యూస్‌టుడే, పొన్నూరు

ముగిసిన పవర్ బీఐ కార్యశాల

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు మైక్రోసాఫ్ట్, గ్యోయింగ్ సొల్యూషన్స్ సంస్థ సంయుక్తంగా 'హ్యాండ్స్ ఆన్ పవర్ బీఐ' పై నిర్వహిస్తున్న కార్యశాల శనివారంతో ముగిసింది. ముగింపు సమావేశానికి రిజిస్ట్రార్ సింహాచలం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యశాలలో పాల్గొన్న విద్యార్థులకు ఆయన ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. ఈ కార్యశాల ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలు పెరుగుతాయన్నారు. ఐయులో నేర్చుకున్న అంశాలను తరచూ సాధన చేస్తూ ఉండాలని సూచించారు. విద్యార్థులకు కావాల్సిన శిక్షణ తరగతులను నిర్వహించేందుకు వర్సిటీ ఎంతైనా ఖర్చు చేస్తోందన్నారు. ప్రిన్సిపల్ ఆచార్య లింగరాజు, ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ తౌసిఫ్ అహ్మద్, సహాయ ప్రిన్సిపల్ డాక్టర్ గోపికృష్ణ, చంద్రమౌళి, అధ్యాపకులు చైతన్య, సతీష్‌కుమార్, సుశీల, బాలాజీ, వరలక్ష్మి, మనోహర్ పాల్గొన్నారు.



విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న రిజిస్ట్రార్ సింహాచలం

వీనుల విందుగా గానామృతం

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: విజయ శ్రీనివాస ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం పట్టణ పరిధి బాలాజీరావుపేటలో నిర్వహించిన వెంకటేశ్వరస్వామి గానామృతం వీనుల విందుగా సాగింది. పంచముఖ ఆంజనేయస్వామి సంకీర్తన బృందం అధ్యక్షులు మూర్తి అనూరాధ, టి.సత్యనారాయణ, కె.బద్రీనాథ్, ట్రస్టు నిర్వాహకుడు ఆర్.వి.కిరణ్‌కుమార్, మూర్తి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కొనుగోలు లక్ష్యాలను అధిగమించాలి

కొల్లిపర, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలులో లక్ష్యాలను అధిగమించాలని జిల్లా అదనపు కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. కొల్లిపర మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం ఆయన పర్యటించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రి నాదెండ్ల మనోహర్ సూచన మేరకు ధాన్యం తరలించేందుకు జీపీఎస్ అనుసంధానం తొలగించామన్నారు. సొంత, కిరాయి వాహనాల్లో రైతులు ధాన్యాన్ని మిల్లర్లకు తరలించేందుకు సాంకేతిక వెసులుబాటును కల్పించామని పేర్కొన్నారు. మళ్లీ, తేమశాతంపై రైతులు, మిల్లర్ల మధ్య వ్యత్యాసాలను సిబ్బంది సమన్వయం చేయాలని సూచించారు. కొనుగోలు లక్ష్యాలను అధిగమించాలని చెప్పారు. తహసీల్దార్ సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ

ప్లాను లేని నిర్మాణం తొలగింపునకు నిరాకరణ

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పట్టణ పరిధి గంగానమ్మ పేట భవనం వారి వీధిలో ఓ యజమాని ప్లాను తీసుకుని నిర్మించిన భవనంపై అనధికార నిర్మాణాలు చేపట్టినట్లు తెలిసి పట్టణ ప్రణాళిక అధికారులు శనివారం అక్కడికి చేరుకున్నారు. వీటిని తొలగించడానికి పైకి వెళ్లకుండా తలుపులకు తాళాలు వేసి ఉండటంతో సదరు యజమానిని ఆ విషయమై సంప్రదించారు. తొలగిస్తామని ఆతను బదులివ్వగా ఎలాంటి తొలగింపు పనులు చేపట్టలేదు.

స్పందించి.. సమస్యలు పరిష్కరించి..

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను 'ఈనాడు' పత్రికలో ప్రచురించి.. వాటిని సంబంధిత విభాగాల అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించారు. మరమ్మతులు చేసి జన ఇబ్బందులకు పరిష్కారాలు చూపారు.

ఈనాడు కథనానికి స్పందన

తాగు నీటి పైపులకు మరమ్మతులు..

తెనాలి పట్టణ ఆర్ఆర్ నగర్‌లో తాగునీటి పైపులు పగిలి నీరు వృథా అవుతుండటం.. పలు పైపులు మురుగు కాలువల్లో ఉండటంతో జలాలు కలుషితం అయ్యే ప్రమాదం ఉందని నవంబరు 7న 'అప్రమత్తం కాకుంటే అత్యవసరమే' శీర్షికన చిత్ర వార్త ప్రచురితమైంది. స్పందించిన మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగ అధికారులు మరమ్మతులు చేశారు.

కల్వర్టు లోపలి ప్లేటును సరిచేశారు..

అంగలకుదురు-గుడివాడ మార్గంలో కల్వర్టు వద్ద ఏర్పడిన భారీ గుంత వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని నవంబరు 11న 'కీలక రోడ్డు.. ప్రమాదాలకు నెలవు' శీర్షికన చిత్ర వార్త ప్రచురితమైంది. స్పందించిన రోడ్లు భవనాల శాఖ అధికారులు కల్వర్టు లోపలి ప్లేటును సరి చేసి.. భారీ గుంతను పూడ్చి ప్రమాదాలను నివారించారు.

మురుగు పారుదలకు చర్యలు..

తెనాలి మండలం ఖాజీపేటలో రోడ్డు వెంబడి పిచ్చిమొక్కలు పెరిగి కీటకాలు ఇళ్లలోకి వస్తున్నాయని, కాలువల్లో వ్యర్థాలు పేరుకున్నాయని, అక్టోబరు 9న 'అధ్వానంగా పారిశుద్ధ్యం' శీర్షికన చిత్ర వార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు పిచ్చి పొదలు, పూడికలను తొలగింపజేశారు.

భారీ గుంత పూడ్చివేత..

తెనాలి బుర్రిపాలెం రోడ్డులోని జెండా చెట్టు వద్ద రోడ్డు సగానికిపైగా పగిలిపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని.. రద్దీగా ఉండే ఈ మార్గంలో జనం ఇబ్బంది పడుతున్న తీరుపై అక్టోబరు నెల 5న 'అడుగడుగునా గుంతలు...ఎన్నాళ్లీ 'పాట్లు'' శీర్షికన చిత్ర వార్త ప్రచురితమైంది. స్పందించిన మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగ అధికారులు మరమ్మతులు చేసి గుంతను పూడ్చారు.

సమస్యలన్నీ పరిష్కరిస్తాం

తెనాలి టౌన్: ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. తెనాలిలోని తన కార్యాలయంలో శనివారం రాత్రి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారితో మాట్లాడారు. వివిధ సంఘాల ప్రతినిధులు మనోహర్‌ను కలిసి వినతి పత్రాలు అందించారు.

కోలాహలంగా ఎన్జీవో సంఘ ఎన్నికలు

తెనాలి టౌన్: తెనాలి ఎన్జీవో సంఘ ఎన్నికలు శనివారం కోలాహలంగా జరిగాయి. సాధారణ ఎన్నికల మాదిరి ప్రచారంతో, ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుతో హడావుడి మధ్య మొత్తం 1059 ఓట్లకు గాను 874 ఓట్లు పోలయ్యాయి. రెండు ప్యానెళ్లు పోటీ పడ్డాయి. ఓట్ల లెక్కింపు రాత్రి 10:30 గంటల వరకు సాగింది. అధ్యక్షుడిగా బిక్కాలు, కార్యదర్శిగా సాయికృష్ణ, కోశాధికారిగా అనిల్ కుమార్ ఎంపికయ్యారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

దస్త్రాల పరిశీలన

తెనాలి టౌన్: జిల్లా పరిషత్తు అకౌంట్స్ ఆఫీసర్ శామ్యూల్ పాల్, ఏవో మల్లేశ్వరరావు శనివారం తెనాలి ఎంపీడీవో కార్యాలయానికి వచ్చారు. నిధుల ద్వారా చేసిన అంశాలు, నిధి సంబంధించిన పలు దస్త్రాలను పరిశీలించారు.

ధాన్యం తక్కువ ధరకు విక్రయించొద్దు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: దళారులకు తక్కువ ధరకు ధాన్యం విక్రయించొద్దని, ప్రభుత్వం మద్దతు ధర అందేలా చూస్తుందని జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు పద్మావతి తెలిపారు. ఆమె శనివారం తెనాలి మండలం కొలకలూరు, పెదరావూరు తదితర గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులు, అధికారులు, సిబ్బందితో మాట్లాడారు.

రైతులను ఆదుకోవాలి : తుపాను హెచ్చరికల నేపథ్యంలో రైతులను ఆదుకోవాలని, టార్పాలిన్ పట్టలను అందించాలని, ధాన్యం విక్రయాల సందర్భంగా మిల్లర్ల మాయాజాలాన్ని అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి కోరారు. ఆయన శనివారం నేలపాడు పరిసర ప్రాంతాల్లో పర్యటించి రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

చెత్తను వేరు చేసి ఇవ్వండి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: వ్యర్థాలను తడి-పొడిగా వర్గీకరించి సిబ్బందికి ఇవ్వడం వల్ల నిర్వహణ సులభంగా ఉంటుందని, గ్రామాల్లో మరింత స్వచ్ఛత అవకాశం ఉంటుందని జిల్లా పంచాయతీ అధికారి నాగసాయికుమార్ తెలిపారు. ఆయన శనివారం తెనాలి మండలం అంగలకుదురులో ఇంటింటికీ తిరిగి తడిపొడి చెత్తపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఆయనతో పాటు సిబ్బంది ఉన్నారు.

చెత్త వర్గీకరణ గురించి స్థానికులకు వివరిస్తున్న డీపీవో

ఆరోగ్యం.. పరిశుభ్రతపై అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు

చేబ్రోలు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్క విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పౌష్టికాహారం తీసుకోవాలని విజ్ఞాన్ లారా ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పేర్కొన్నారు. వడ్లమూడిలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా శనివారం స్థానిక పాఠశాలల్లోని విద్యార్థులకు ఆరోగ్యం.. పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. రంగులు కలిపిన ఆహార పదార్థాలు, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలన్నారు. చిన్నప్పటి నుంచే రోజూ వ్యాయామం, క్రీడల్లో పాల్గొనాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ పణీంద్ర కుమార్, పలు విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

అఖిల భారత మహాసభ కరపత్రం ఆవిష్కరణ

అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి పోస్టర్ ఆవిష్కరిస్తున్న శివాజీ

పెదకాకాని, న్యూస్‌టుడే: సీఐటీయూ అఖిల భారత మహాసభ కరపత్రాన్ని అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి శనివారం ఆ సంఘం జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విశాఖపట్నంలో ఆదివారం నిర్వహించే మహాసభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్పు చేసి కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసే విధంగా లేబర్ కోడ్‌లను ప్రవేశ పెట్టడం దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. కార్మికులను పని భారం పడేలా తీసుకున్న నిర్ణయాలను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు.

పట్టా ఉంది.. స్థలం ఎక్కడుందో..?

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

గత వైకాపా పాలనలో పేదలకు ఇళ్ల స్థలాల పేరిట చేపట్టిన కార్యక్రమంలో స్థల సేకరణ, మెరక తోలడం, ఇళ్ల నిర్మాణాలు వంటి ప్రతి దశలోనూ అవినీతి, నిర్లక్ష్యం అడుగడుగునా చోటుచేసుకుంది. అవినీతి, నిర్లక్ష్యం అడుగడుగునా చూసిన విషయం అందరికీ తెలిసిందే. మరో వైపు సమగ్ర మౌలిక సదుపాయాలు కల్పించకుండా పట్టాలు ఇచ్చి కట్టుకోవాలని లబ్ధిదారులను హడావుడి చేయడం, కొంత మంది వైకాపా నాయకులు, మరి కొంత మంది దళారులు రంగంలోకి దిగి పట్టాలను అమ్మేసుకుని నిలిపివేయడం ప్రత్యక్షంగా చోటుచేసుకుంది. అంతేకాదు అధికారుల వైఖరి మూలంగా స్థలం ఎక్కడుందో తెలియని పరిస్థితి నెలకొంది.

పట్టాలను పరిశీలిస్తున్న తహసీల్దార్

వ్యాయి. కాగా ఇదే కోవలో వేలాది మందికి ఇప్పటికీ ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చారు కాని ఆ స్థలం ఎక్కడ ఉందో చూపించలేదు. అంటే మేము ఇంత మందికి స్థలాలు ఇచ్చాం అని భారీ ప్రచారం కోసం ప్రయత్నం చేశారు తప్ప వాస్తవ లబ్ధి కాదు అనేది స్పష్టంగా తెలుస్తుంది.

కొంత సమయం ఇవ్వండి పరిష్కరిస్తా.. పెద్ద సంఖ్యలో పట్టాదారులు శనివారం తెనాలి తహసీల్దార్ కార్యాలయానికి వచ్చారు. పెదరావూరుకు చెందిన తమకు 5 సంవత్సరాల కిందట జగనన్న కాలనీలో ఇంటి స్థలాలు ఇచ్చామని పట్టాలు ఇచ్చారు కాని ఇప్పటి వరకు స్థలం ఎక్కడ ఉందో చూపించలేదని తహసీల్దార్ గోపాలకృష్ణ వద్ద వాపోయారు. వారి వద్ద ఉన్న పట్టాలను పరిశీలించిన తహసీల్దార్ సంబంధిత సిబ్బందిని ఫోన్‌లో సంప్రదించారు. ప్లాట్ల నంబర్లు పట్టాలో ఉండగా స్థలాలు ఇప్పటికీ సంపూర్ణంగా నంబర్ల కారణంగా చూపలేకపోయారని దీంతో లే అవుట్ పూర్తిగా సిద్ధం కాలేదని.. ప్లాట్ల వర్గీకరణ కాలేదని సమాధానం రావడంతో ఆయన విస్మయాన్ని వ్యక్తం చేశారు. సమగ్ర వివరాలను తన వద్దకు తీసుకురావాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించిన తహసీల్దార్, అన్ని అంశాలను పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని.. కొంత సమయం అవసరమని పట్టాదారులకు చెప్పి పంపారు.

ఎస్టీయూ నూతన కార్యవర్గం

కొల్లిపర, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల హక్కుల కోసం సంఘటితం కావాలని ఎస్టీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.రామచంద్రయ్య పేర్కొన్నారు. శనివారం కొల్లిపర ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన కార్యవర్గం ఎన్నికలు ఏకగ్రీవం కావడం ఐక్యతకు ప్రతీక అని కొనియాడారు. అధ్యక్ష కార్యదర్శులుగా పఠాన్‌సమీ ఉద్దీన్ ఖాన్, పి.సురేష్‌బాబు, ఆర్థిక కార్యదర్శిగా పి.రవితేజ గౌరవ అధ్యక్షులుగా రవికిశోర్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా జి.ఏడుకొండలు, టీవీవీ ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా కె.నరసింహారావు, సాయి పద్మ, లీలానంద్, శ్రీలత తదితరులను ఎంపిక చేసినట్లు తెలిపారు.

ఉచితంగా వైద్య పరీక్షలు

పొన్నూరు: నాట్కో ఫార్మా లిమిటెడ్ ఛైర్మన్ నన్నపనేని వెంకయ్య చౌదరి జన్మదినం సందర్భంగా శనివారం మండల పరిధిలోని నాట్కో ట్రస్ట్ భవనంలో ఉచితంగా 357 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు చేశారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. నేత్ర పరీక్షలు చేసిన వారికి ఉచితంగా ఎల్వీ ప్రసాద్ వైద్యశాలలో శస్త్ర చికిత్స చేయిస్తామని సంస్థ సమన్వయకర్త రమణారెడ్డి వెల్లడించారు.

కనులపండువగా శాంతి కల్యాణం

పొన్నూరు: పట్టణ పరిధి సహస్ర లింగేశ్వరస్వామి దేవాలయంలోని సువర్చల సమేత వీరాంజనేయస్వామి శాంతి కల్యాణాన్ని శనివారం అర్చకులు కనులపండువగా నిర్వహించారు. అనంతరం స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాలతో అభిషేకాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించారు.

ఆక్రమణల తొలగింపు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణ పరిధి మారీసుపేటలో కాలువలు దాటి ముందుకు వచ్చిన ఆక్రమణలు, రాకపోకలకు అడ్డంకులను నీఏం సాంబశివరావు శనివారం తొలగింపజేశారు. దుకాణదారులు, వ్యాపారులు సహకరించాలని కోరారు. రౌడీషీటర్లను తహసీల్దార్ గోపాలకృష్ణ వద్ద బైండోవర్ చేయించారు. హద్దు దాటితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

పొన్నూరు: పట్టణ పరిధిలోని పాత పొన్నూరులో సుమారు 45 సంవత్సరాల గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందడని అర్బన్ సీఐ వీరనాయక్ శనివారం తెలిపారు. ఆత్మహత్య చేసుకున్నాడా? అనారోగ్యంతో మృతి చెందాడా అనే కోణంలో విచారణ చేస్తున్నట్లు చెప్పారు.

చికిత్స పొందుతూ హోంగార్డు మృతి

తెనాలిటౌన్, న్యూస్‌టుడే: హోంగార్డు మృతిపై తెనాలి త్రీటౌన్ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. వారి వివరాల మేరకు.. అమర్తలూరుకు చెందిన శ్రీనివాసరావు (37) తెనాలిలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నెల 24న విధులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా.. వైకుంఠపురం సమీపంలో ఆకస్మాత్తుగా పంది అడ్డం రావడంతో ఆయన వాహనం పైనుంచి కిందపడ్డారు. కొంత సమయం తర్వాత తేరుకుని ఇంటికి చేరారు. ఒళ్లు నొప్పులుగా ఉండటంతో స్థానిక దుకాణంలో మందులు తెచ్చుకుని వాడారు. అయితే శుక్రవారం రాత్రి కళ్లు తిరిగి పడిపోవడంతో కుటుంబ సభ్యులు గుంటూరులోని ఓ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందారు.

వాకింగ్ చేస్తున్న వ్యక్తిని ఢీకొట్టిన ద్విచక్ర వాహనం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి నాలుగు రహదారుల కూడలి ఏరియాలో శనివారం సాయంత్రం జగ్గడిగుంట పాలెం వద్ద వాకింగ్ చేస్తున్న వ్యక్తిని వెనుక నుంచి వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు విచారణ చేస్తున్నారు.

60 మందిపై కేసులు

తెనాలి టౌన్: గత వారం రోజుల వ్యవధిలో తెనాలి మండలంలోని గ్రామాల్లో బహిరంగ మద్యపానం, రాత్రి 11 గంటల తర్వాత అనుమానాస్పదంగా సంచరించడం తదితర అంశాలపై పోలీసులు 60 మందిపై కేసులు నమోదు చేశారు. వారికి శనివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో కౌన్సెలింగ్ ఇచ్చి తెనాలి న్యాయస్థానంలో హాజరుపరిచారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

కొల్లిపర, న్యూస్‌టుడే: జెముడుపాడు పాలెం చెరువు ప్రాంతంలో శనివారం సాయంత్రం వాహనాలు తనిఖీ చేస్తుండగా.. బిల్లులు లేకుండా ఇసుక తరలిస్తున్న కొల్లూరు మండలం చిలుమూరుకు చెందిన రెండు ఇసుక ట్రాక్టర్లను గుర్తించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

(c) eenadu

గుంటూరు తూర్పు

ట్రాఫిక్ సమస్య పరిష్కరించండి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: శంకర్ విలాస్ పైవంతెన పనులు త్వరగా పూర్తి చేసి నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని సీపీఎం నగర కార్యదర్శి ఆకిటి అరుణ్‌కుమార్ కోరారు. శనివారం కొత్తపేటలోని కార్యాలయంలో నగర సమితి సమావేశం నిర్వహించారు. అరుణ్‌కుమార్ మాట్లాడుతూ గడ్డిపాడు, పట్టాభిపురం, పలకలూరు తదితర రైల్వేగేట్ల వద్ద పైవంతెనల నిర్మాణం చేపట్టి నగరం ట్రాఫిక్ సమస్య నుంచి విముక్తి కలిగించాలని కోరారు. సమావేశంలో చిన్న, వైతన్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ధర వరలు

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 52, వంగ 33, బెండ 31, పచ్చిమిర్చి 42, కాకర 40, క్యారెట్ 61, క్యాబేజి 30, బీర 28, దొండ 40, బంగాళదుంప 29, ఉల్లిపాయలు 17, గోరుచిక్కుడు 62, దోస 32, పొట్ల 33, చామదుంప 25, మునగ 10, గోంగూర 12, తోటకూర 15, పుదీనా 14, కొత్తిమీర 25, బీట్‌రూట్ 42, కీర 30, క్యాప్సికం 84, అల్లం 80, ఫ్రెంచి బీన్స్ 50, సొర 16, అరటి 7. - న్యూస్‌టుడే, పట్నంబజారు

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM
94406 38515, 80085 73097

? పాతగుంటూరు జెండాచెట్టు రోడ్డులో ఆవులు గుంపులుగా చేరుతున్నాయి. ఇటుగా రాకపోకలు చేసే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. - అంజనేయులు, గాంధీబొమ్మసెంటర్
✔ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - రత్నం, శానిటరీ ఇన్‌స్పెక్టర్
? పూలమార్కెట్ సెంటర్లో రోడ్డుకు ఇరువైపులా వాహనాలను నిలుపుతున్నందున నిత్యం ట్రాఫిక్ స్తంభిస్తోంది. అధికారులు కట్టడి చేయాలి. - బాలు, పట్నంబజారు
✔ ఆక్రమణలు తొలగించి, ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాం. - శివప్రసాద్, లాలాపేట సీఐ
? మారుతీనగర్ పరిసర ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. రోడ్డుపై వెళ్తున్నవారిపై దాడి చేస్తున్నాయి. - అనిల్, మణిహోటల్ సెంటర్
✔ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటాం. - వెంకటేశ్వరరావు, నగరపాలకసంస్థ ఏఈ - న్యూస్‌టుడే, పట్నంబజారు

స్పందనకు వందనం

✧ సీతానగర్ ప్రధానరోడ్డు పైడు కాలువల్లో పూడికలు చేరి మురుగునీరు పారుదలకు ఆటంకంగా ఉందని స్థానికుడు విజయకుమార్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ ఆయూబ్‌ఖాన్‌కు తెలియజేయడంతో కాలువల్లో పూడికలు తీయించారు. ✧ సుగాలికాలనీ రెండోలైన్‌లో చెత్తకుప్పలు అలాగే వదిలివేయడం వల్ల అపరిశుభ్రంగా ఉందని స్థానికుడు ఉదయ్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్య ప్రజారోగ్య అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో చెత్తకుప్పలు తీయించి తరలించారు. - న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ

నిర్లక్ష్యం కాటు... చెరువులకు చేటు

న్యూస్‌టుడే – నగరపాలక సంస్థ, పట్టాభిపురం

నగరవాసుల నీటి అవసరాలకు.. భూగర్భ జలాల పరిరక్షణకు ఉపయోగపడిన అనేక చెరువులు, కుంటలు నిర్వహణలోపంతో దెబ్బతింటున్నాయి. వాటి పక్కనే పెద్దఎత్తున చెత్త, వ్యర్థాలు వేస్తూ డంపింగ్‌యార్డులుగా మార్చేస్తున్నారు. ఫలితంగా వాతావరణం కలుషితమై చుట్టుపక్కల ప్రాంతాల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చెరువులు, కుంటలైతే కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది. మరోవైపు కబ్జాదారులు తప్పుడు పత్రాలు సృష్టించి క్రమేణా ఆక్రమించేస్తున్నారు.

చిన్నేరుకుంటలో చెత్త, పెరిగిన తూటాకు

★ ఇక్కడ స్థానికులు పెద్దఎత్తున చెత్త, వ్యర్థాలు పడేస్తున్నారు. ఈ విషయాన్ని పారిశుద్ధ్య, ప్రజారోగ్య విభాగం దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదు. చెరువు చుట్టూ నిర్మాణ, ప్లాస్టిక్ వ్యర్థాలు, కొబ్బరి బొండాలు తదితరాలను పారబోస్తున్నారు. దీంతో చెరువు నీరు పూర్తిగా పాడైంది. దుర్వాసనకు చుట్టుపక్కల ప్రాంతాలవారు ఉండలేకపోతున్నారు. చెరువు అభివృద్ధికి ప్రతిపాదనలున్నాయని అధికారులు చెప్పడమేగానీ.. ఒక్క పనీ చేయలేదు.

ప్రాంతం:	పశ్చిమంలోని ఎస్‌వీఎన్‌కాలనీ వెనుకగా ఉన్న నేతాజీనగర్ చెరువు
గతంలో విస్తీర్ణం:	12 ఎకరాలు
ప్రస్తుతం:	5 ఎకరాలు

ప్రహరీ, బండ్ ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారం

చిన్నేరుకుంట, నేతాజీనగర్ చెరువుల వద్ద ఇప్పటికే వందలాది కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. అవి ఆక్రమణలకు గురికాకుండా, నీరు కలుషితం కాకుండా జీఎంసీ చర్యలు తీసుకోవాల్సి ఉంది. మురుగునీటిని తోడించి చుట్టూ రివిటింగ్ చేయించి బండ్ ఏర్పాటు చేసి చెరువులో నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది. చుట్టూ ప్రహరీ నిర్మించి పచ్చదనం అభివృద్ధి చేసి ఓపెన్ జిమ్‌లు, వాకింగ్ ట్రాక్‌లు నిర్మిస్తే చుట్టుపక్కలవారికి ఉపయోగకరంగా ఉంటుంది.

ప్రాంతం:	తూర్పు పరిధిలోని చిన్నేరుకుంట చెరువు
గతంలో విస్తీర్ణం:	3 ఎకరాలు
ప్రస్తుతం:	సగం వరకు ఆక్రమణల్లో ఉంది.

★ చిన్నేరుకుంట వద్ద గత ప్రభుత్వ హయాంలో చుట్టూ వాకింగ్‌ట్రాక్, ప్రహరీ నిర్మించి పచ్చదనంతో అభివృద్ధి చేయాలని నిర్ణయించి, కొంతవరకు పనులు చేశారు. చుట్టూ గ్రావెల్ తోలించి ట్రాక్‌లా వేశారు. సుమారు రూ.20 లక్షలకుపైగా వ్యయం చేశాక పనులు ఆపేశారు. ఇప్పుడక్కడ చెత్తాచెదారంతో చెరువును పూడ్చేస్తున్నారు. కొంతమంది ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. స్థానికంగా వార్డు సచివాలయం ఎదురుగానే వినాయక చవితి పండగ ముసుగులో 200 గజాల మేర స్థలం ఆక్రమించి పక్కా నిర్మాణాలు చేస్తున్నా.. పట్టణ ప్రణాళిక అధికారులు మొద్దు నిద్రలో జోగుతున్నారు. మేయర్ కోవెలమూడి రవీంద్ర ఆదేశాలు జారీ చేసినా.. సీపీ రాంబాబుగానీ, కిందిస్థాయి అధికారులుగానీ స్పందించిన దాఖలాల్లేవు.

విద్యార్థులు కష్టపడేతత్వాన్ని అలవర్చుకోవాలి

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ ఎస్.లక్ష్మి సుభద్ర

పట్నంబజారు, న్యూస్‌టుడే: విద్యార్థులు కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలని గుంటూరు చలమయ్య సాధు సుబ్రహ్మణ్యం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.లక్ష్మి సుభద్ర అన్నారు. సంగడిగుంటలోని కళాశాలలో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో కృత్రిమ మేధ (ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు అనే అంశంపై విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఇందులో జూనియర్ ఇంటర్, సీనియర్ ఇంటర్ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రథమ స్థానంలో ఎల్.కమల, ద్వితీయ స్థానంలో పి.ప్రసన్న, తృతీయ స్థానంలో షేక్ నస్రీన్ నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ లక్ష్మి సుభద్ర బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు నాగజ్యోతి, స్వాతి, రమ్య, పాండురంగారావు పాల్గొన్నారు.

ఉపన్యసించి.. ప్రతిభ కనబరిచి..

ఏటీ అగ్రహారం: 'ఈనాడు' ఆధ్వర్యంలో శనివారం పాతగుంటూరులోని యునైటెడ్ హైస్కూల్‌లో ప్రతిభాపాటవ పోటీలు జరిగాయి. 'విద్యార్థి జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. షేక్ ఉస్మాన్ ప్రథమ, కె.గీతాసాయిమాధురి ద్వితీయ, టి.ప్రసన్న తృతీయ స్థానాల్లో నిలిచారు. వారికి పాఠశాల ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి

సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం

మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నామని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. 11వ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ప్రజలు సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. ఎన్నాళ్లకోసారి కాలువల్లో పూడిక తీస్తున్నారు? తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా తీసుకుంటున్నారా? మంచినీటి సరఫరాలో సమస్యలున్నాయా అని ఆరా తీశారు. ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే నసీర్‌కు విన్నవించారు. వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామన్నారు. రోడ్ల అభివృద్ధి పనుల్ని పరిశీలించారు. పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక బలగాల ముమ్మర తనిఖీలు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా శనివారం ప్రత్యేక బలగాలు ముమ్మర తనిఖీలు చేశాయి. ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో బాంబు నిర్వీర్య నిపుణులు, డీఎస్‌డబ్ల్యూ, ఎస్ఎస్‌జీ పోలీసులు నాలుగు బృందాలుగా విడిపోయి సీడ్ యాక్సెస్ రోడ్డు వెంట పైపుల నిర్మాణ పనులు జరుగుతున్న చోట, ప్రకాశం బ్యారేజీ నుంచి లోటస్ పాయింట్ వరకు, కరకట్ట, రాష్ట్ర సచివాలయం, తెదేపా కేంద్ర కార్యాలయం ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. ఎస్సై హనుమంతు, ఎస్ఎస్‌జీ డీఎస్పీ రామకృష్ణ, ఆర్ఐలు నరేష్, శంకర్, డీఎస్‌డబ్ల్యూ విభాగ ఆర్ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పరిశీలనలో బాంబు నిర్వీర్య నిపుణులు, డీఎస్‌డబ్ల్యూ ఎస్ఎస్‌జీ బృందాలు

డ్రగ్స్ ముఠాను అరెస్టు చేయండి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్న డీవైఎఫ్ఐ నెల్లూరు రూరల్ నాయకుడు పెంచలయ్యను హత్య చేసిన డ్రగ్స్ ముఠాను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కన్వీనర్ వై. కృష్ణకాంత్ శనివారం ఒక ప్రకటనలో కోరారు.

నలుగురు జీఎంసీ ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు

విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్నారంటూ కమిషనర్ ఆగ్రహం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: సేవల్లో బాధ్యతారాహిత్యం, విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే... కఠిన చర్యలు తప్పవని కమిషనర్ పులి శ్రీనివాసులు హెచ్చరించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన శానిటరీ సూపర్‌వైజర్ ఎ.రాజేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బి.ప్రభుదాసు, ప్రజారోగ్య కార్యదర్శి అయ్యప్ప, టీపీబీవో విష్ణువర్ధనరావులను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం ఆయన హౌసింగ్‌బోర్డు కాలనీ, ఎల్ఆర్ కాలనీ, నల్లకుంట ప్రాంతాల్లో పర్యటించి పరిశీలించారు. అభివృద్ధి పనులను పరిశీలించారు. పారిశుద్ధ్య కార్మికుల మస్టర్లు పరిశీలించి, గైర్హాజరైన కార్మికులను విధుల నుంచి తొలగించాలని ఉత్తర్వులిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్య విభాగానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ.. అదనపు కార్మికులు, వాహనాలను అందించినా ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని పేర్కొన్నారు. వ్యర్థాల తరలింపునకు ప్రతి డివిజన్‌కు ట్రాక్టర్ కేటాయించినా పారిశుద్ధ్య ప్రమాణాల్లో మెరుగుదల లేదన్నారు. హెచ్‌బీకాలనీ, ఎల్ఆర్ కాలనీలో రోజులపాటు చెత్త వీధుల్లో పేరుకుపోయి ఉండటాన్ని గమనించి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంటింటి చెత్త సేకరణ, తరలింపులో నిర్లక్ష్యంతోపాటు ప్రజలకు తడి, పొడి చెత్త గురించి అవగాహన కల్పించడంలో విఫలమయ్యారని పేర్కొన్నారు. గతంలో పలుమార్లు హెచ్చరించినా పనితీరు మార్చుకోకపోవడంతో సిబ్బందిపై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. డివిజన్లవారీగా ఆకస్మిక తనిఖీలు చేస్తామని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు ఉంటాయన్నారు.

★ మిర్చియార్డు సమీపంలోని అన్నక్యాంటీన్‌ను కమిషనర్ పరిశీలించారు.

వర్క్ ఇన్‌స్పెక్టర్లు కాంట్రాక్టు పనులు చేస్తే చర్యలు తీసుకుంటాం

మాట్లాడుతున్న కమిషనర్ శ్రీనివాసులు, పక్కన మేయర్ కోవెలమూడి రవీంద్ర

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో రెవెన్యూ విభాగానికి సంబంధించి జరుగుతున్న సమగ్ర సర్వేను పక్కడ్బందీగా పూర్తి చేయాలని మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం కౌన్సిల్ హాల్లో రెవెన్యూ, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అండర్, అన్ అసెస్‌మెంట్లు, అనధికారిక ట్యాప్‌లు, యూజీడీ కనెక్షన్లను క్రమబద్ధీకరించి జీఎంసీ ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జీఎంసీ నుంచి జీతాలు పొందుతున్న వర్క్ ఇన్‌స్పెక్టర్లు కాంట్రాక్టు వర్క్‌లు చేయకూడదని, అలా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిషనర్ మాట్లాడుతూ గుర్తించిన అనధికారిక నీటి, యూజీడీ కనెక్షన్లను మళ్లీ పరిశీలించి రెగ్యులరైజ్ చేయాలన్నారు. పనుల్లో నాణ్యత లేకపోతే కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలతోపాటు గుత్తేదారులను బ్లాక్ లిస్ట్‌లో పెడతామని హెచ్చరించారు. వచ్చే నెల రెండో తేదీ నాటికి స్పెషల్ కార్యదర్శుల లాగిన్‌లోని దరఖాస్తులు పరిష్కరించాలన్నారు. పన్ను విధింపులో పురోగతి లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. సోమవారం నుంచి రోజువారీ సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో ఏసీ చల్లా ఓబులేసు, డీసీలు సీహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాస్, సీపీ రాంబాబు, ఎస్ఈ సుందర్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: అత్యంత క్లిష్టమైన గుండె రక్తనాళ శస్త్రచికిత్సల్లో ఒకటైన థొరాసిక్ ఎండోవాస్కులర్ అయోర్టిక్ రిపేర్ (టి.ఈ.వి.ఎ.ఆర్) విత్ డీబ్రాంచింగ్ శస్త్రచికిత్సను శ్రేష్ఠ ఆసుపత్రిలో విజయవంతంగా పూర్తి చేసినట్లు ఆసుపత్రి డైరెక్టర్, కార్డియాలజిస్ట్ డాక్టర్ నాగార్జున గొట్టిపాటి తెలిపారు. డాక్టర్ నాగార్జున మాట్లాడుతూ తీవ్రమైన ఛాతి, కడుపు నొప్పితో 55 సంవత్సరాల రక్తపోటు రోగి ఒకరు ఆసుపత్రికి వచ్చారు. ఆయన ప్రాణాలను రక్షించేందుకు క్లిష్టమైన శస్త్రచికిత్సను తమ వైద్యులు సమర్థంగా పూర్తి చేశారన్నారు. పరిస్థితి అత్యంత క్లిష్టంగా ఉండడంతో సంప్రదాయ ఓపెన్ సర్జరీకి బదులుగా హైబ్రిడ్, మినిమమ్ ఇన్వేసివ్ ఎండోవాస్కులర్ పద్ధతి ఎంచుకున్నామన్నారు. ఈ శస్త్రచికిత్సను తనతోపాటు కార్డియాలజిస్టు డాక్టర్ హేమసుందర్ కొర్రపాటి, కార్డియోథొరాసిక్, వాస్కులర్ సర్జన్ డాక్టర్ మారుతీప్రసాద్‌తో కూడిన బృందం విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. రోగి కోలుకొని మొదటరోజే నడవ గలిగారని వివరించారు. డాక్టర్ హేమసుందర్ మాట్లాడుతూ ఇది రోగులకు వేగంగా ఉపశమనం..దీర్ఘకాల ఫలితాలను ఇస్తుందన్నారు.

నిఘానేత్రాలకు మరమ్మతులు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలోని నిఘా నేత్రాల పనితీరును శనివారం సంబంధిత విభాగ సిబ్బంది పరిశీలించారు. కెమెరాలు పని చేస్తున్నాయా లేదా వాటికి అంతర్జాల వినియోగం కోసం అనుసంధానం చేసిన తీగలు ఎలా ఉన్నాయి? విద్యుత్తు సరఫరా, స్టోరేజ్ సామర్థ్యం తదితర అంశాలను పరిశీలించారు. పలు ప్రాంతాల్లో చిన్నపాటి సమస్యలున్నవాటికి మరమ్మతులు చేశారు. నిఘా నేత్రాలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు.

నగరంపాలెంలో చెట్ల కొమ్మలు తొలగిస్తున్న సిబ్బంది

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ఈనాడు కథనాలకు స్పందన

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: నెహ్రూనగర్ నుంచి న్యూగుంటూరుకు వెళ్లే రోడ్డు నిర్మాణ పనులను అధికారులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. ఇక్కడ పనులను సగంలో ఆపేయడంతో స్థానికులు నిరసన వ్యక్తం చేయడం.. దుమ్ము, ధూళితో అక్కడివారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను 'రోడ్డు నిర్మాణం సగంలో ఆపేస్తారా?' శీర్షికన 'ఈనాడు' వెలుగులోకి తీసుకురావడంతో జీఎంసీ డీఈ కల్యాణరావు స్పందించారు. వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. శనివారం ఉదయం నుంచి పనులు చేపట్టారు. డీఈ కల్యాణరావు, ఏఈ నాగవేణి, జనసేన నాయకుడు మార్కెట్ శ్రీను అక్కడకు చేరుకొని పనులను పరిశీలించారు.

పనులు పరిశీలిస్తున్న డీఈ కల్యాణరావు, ఏఈ నాగవేణి

జీఎస్టీ తగ్గించని మందుల దుకాణదారుడిపై నివేదిక

పట్నంబజారు, న్యూస్‌టుడే: లక్ష్మీపురంలోని ఒక మందుల దుకాణ నిర్వాహకుడు ఔషధాల ధరలపై జీఎస్టీ తగ్గించకపోవడాన్ని వాణిజ్యపన్నులశాఖ అధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. 'ఈనాడు'లో ప్రచురితమైన 'మందుల ధరల్లో జీఎస్టీ తగ్గింపు ఏదీ' శీర్షికన ప్రచురితమైన కథనానికి వారు స్పందించారు. గుంటూరు-2 జాయింట్ కమిషనర్ స్టీఫెన్‌సన్‌ను నివేదిక అడిగారు. ఈ మేరకు ఆయన వివరాలు సేకరించి కమిషనర్ కార్యాలయానికి పంపించారు. అక్కడి నుంచి వచ్చే ఆదేశాల మేరకు సదరు మందుల దుకాణ యజమానిపై చర్యలు తీసుకోనున్నారు. సర్కిళ్ల పరిధిలో జీఎస్టీ తగ్గించకుండా మందులు విక్రయిస్తున్నవారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై ఆ శాఖ అధికారులు ఉన్నతాధికారులతో చర్చిస్తున్నారు.

★ లక్ష్మీపురంలోని సదరు మందుల దుకాణ యజమాని సెప్టెంబరు 22 తరువాత కొనుగోలు చేసిన మందులపై జీఎస్టీ తగ్గించలేదు. దీనిపై బాధితుడు వాణిజ్యపన్నులశాఖ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

స్థిరాస్తి రంగంలో భారీ సంస్కరణలు

పట్నంబజారు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో స్థిరాస్తి రంగంలో పెద్ద ఎత్తున సంస్కరణలు జరుగుతున్నాయని ఏపీ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ సభ్యుడు దామచర్ల శ్రీనివాసరావు అన్నారు. శ్రీనివాసరావుతోటలోని ఐసీఏఐ భవన్‌లో ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా గుంటూరు బ్రాంచి ఆధ్వర్యంలో శనివారం వన్-డే రియల్ ఎస్టేట్ వర్క్‌షాపు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన దామచర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ

వర్క్‌షాపులో పాల్గొన్న దామచర్ల శ్రీనివాసరావు, ముప్పాళ్ల సుబ్బారావు

రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, వినియోగదారులకు త్వరితగతిన అప్రూవల్స్ అందించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయన్నారు. ఎస్ఐఆర్‌సి వైస్ ఛైర్మన్ ముప్పాళ్ల సుబ్బారావు మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్ సీ.ఏ. సభ్యులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సంగు రామకృష్ణ, పి.వి.మల్లికార్జునరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్స్ ద్వారా ముఖ్యమైన అంశాలను వివరించారు. గుంటూరు బ్రాంచి ఛైర్మన్ చింత రఘునందన్, వైస్ ఛైర్మన్ భరద్వాజ రుద్రవరపు, సెక్రటరీ వనిమిరెడ్డి వెంకటనరేష్, ట్రెజరర్ కన్నెగంటి మృత్యుంజయరావు, సికాసా ఛైర్మన్ నాగబీరు రాజశేఖర్, కమిటీ సభ్యులు షేక్ బాజీ, దేసు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత ప్రపంచ మానవాళికి మార్గదర్శి

బహుమతులు గెలుపొందిన విద్యార్థులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: ప్రపంచ మానవాళికి మార్గదర్శి, అత్యుత్తమ ఆధ్యాత్మిక గ్రంథం భగవద్గీతను విద్యార్థులు తప్పనిసరిగా చదవాలని తితిదే, హెచ్‌డీపీపీ ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త అమ్మిడు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే), హిందూ ధర్మప్రచార పరిషత్ (హెచ్‌డీపీపీ) ఆధ్వర్యంలో గీతా జయంతి పురస్కరించుకొని శనివారం భగవద్గీత పోటీలు నిర్వహించారు. విశ్రాంత ఆచార్యులు, తెలుగు పండితులు నారాయణశేషుబాబు, నాగరాజుశర్మ, నోరి నారాయణమూర్తి, కీర్తి రాజదాస్, స్వర్ణశ్రీవల్లి, తులసి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. 6వ నుంచి 9వ తరగతి విభాగంలో ఎన్. దర్శిని, పి. చరణిశ్రీ, వై. సాయిశిశిర, 10వ తరగతి, ఇంటర్ విభాగంలో యువరాజ్, దేవదత్త, ఉజ్వల్‌దత్త, భగవద్గీత భావ విశ్లేషణ విభాగంలో రాజేశ్వరి, వెంకట కీర్తి, పార్వతి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుపొందారు.

మెడికో లీగల్ కేసుల విషయంలో అప్రమత్తత అవసరం

గుంటూరు పశ్చిమ, న్యూస్‌టుడే : ఆడపిల్లలపై హింసను నివారించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఏపీపీ పి.మురళీకృష్ణ తెలిపారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ కె విజయలక్ష్మి ఆధ్వర్యంలో వైద్యాధికారులకు మహిళలపై హింస, మెడికో లీగల్ కేర్ మీద శిక్షణ తరగతి నిర్వహించారు.

కళాశాల స్ఫూర్తి.. కళాదర్బార్‌గా ఖ్యాతి

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే

నేడు సంస్థ స్వర్ణోత్సవం

పాఠశాలలు, కళాశాలల్లో జరిగే సాంస్కృతికోత్సవాలు, కళాప్రదర్శనల ప్రభావం విద్యార్థుల మీద అమితంగానే ఉంటుంది. కొంతమందికి ఈ కార్యక్రమాలు జీవితాంతం వెన్నంటే ఉంటాయి. దానికి ఉదాహరణే గుంటూరు నగరంలో నిత్యనూతన కార్యక్రమాలు నిర్వహిస్తూ గుర్తింపు తెచ్చుకున్న పొత్తూరి రంగారావు. సాంస్కృతిక రంగంలో ఆయన కృషి ప్రారంభించి 50 ఏళ్లయిన సందర్భంగా ఆదివారం స్వర్ణోత్సవం నిర్వహిస్తున్నారు.

కళారత్న పురస్కారం అందుకుంటున్న రంగారావు

1977లో గుంటూరు టీజేపీఎస్ కళాశాలలో చదువుకునే రోజుల్లో విద్యా సంస్థలో, బయట జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలు రంగారావును ఆకట్టుకున్నాయి. ఆ స్ఫూర్తితో కళాశాల సాంస్కృతిక కార్యదర్శిగా ఎన్నికల్లో గెలిచి కార్యక్రమాల నిర్వహణలో మెలకువలు నేర్చుకున్నారు. అప్పుడే ప్రముఖ హాస్యనటుడు రాజబాబును ఘనంగా సత్కరించారు. అఖిలాంధ్ర చంద్రమోహన్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా, గుంటూరు ఫిలిం ఫ్యాన్స్ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1981లో దాసరి నారాయణరావు పేరు మీద దాసరి సంగీత నృత్య అకాడమీని ప్రారంభించి సంగీతం, నృత్యం, వీణ, తబలా వాద్య పరికరాలపై 20 సంవత్సరాల పాటు కొన్నివేల మంది విద్యార్థులకు శిక్షణ ఇప్పించారు. 1982లో దాసరి కల్చరల్ అకాడమీ ప్రథమ వార్షికోత్సవానికి కమల్‌హాసన్‌ను ఆహ్వానించి సన్మానించారు. మయూరి చిత్ర కథానాయక సుధాచంద్రన్ నృత్యప్రదర్శన ఏర్పాటు చేశారు. ఆ సందర్భంలో 25 మంది వికలాంగులకు కృత్రిమ కాళ్లు, కుట్టుమిషన్లు అందజేశారు. అనంతర కాలంలో అందాల పోటీలు, సినీ స్టార్స్ కామెడీ నైట్ తదితర కార్యక్రమాలెన్నో నిర్వహించారు. చలనచిత్ర పరిశ్రమలో నాటి నుంచి నేటి దాకా కేజే ఏసుదాస్, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, బాలమురళీకృష్ణ వంటి దిగ్గజ గాయకులు, మరెందరో ప్రముఖ నటీనటులను ఆహ్వానించి పురస్కారాలిచ్చి సత్కరిస్తున్నారు. గుంటూరు నాజ్ కూడలిలో ఘంటసాల, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, మహానటి సావిత్రి విగ్రహాలను ఏర్పాటు చేశారు. దీనికి గుర్తింపుగా ఆయనకు కూడా ఎన్నో పురస్కారాలొచ్చాయి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నుంచి కళారత్న పురస్కారాన్ని ఆయన అందుకున్నారు. రాష్ట్రం విడిపోయాక దాసరి కల్చరల్ అసోసియేషన్ పేరును కళాదర్బార్‌గా మార్చి గుంటూరులోనే కాక హైదరాబాద్‌లో కూడా తరచూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

నాజ్‌కూడలిలో మహానటి సావిత్రి విగ్రహావిష్కరణ సందర్భంగా సుహాసిని తదితరులతో..

హితులు, ప్రేక్షకుల ప్రోత్సాహంతోనే..

నా జీవితాన్ని కళాపోషణ, కళారాధనకు అంకితం చేశాను. యాభై సంవత్సరాలుగా ఇలా చేస్తున్నానంటే కళమీద నాకున్న ఆసక్తి ప్రధాన కారణం. సమయానుకూలంగా మిత్రుల సహకారం తీసుకుంటూ కార్యక్రమాలు నిర్వహిస్తుంటాను. ప్రోత్సహించే హితులు, ప్రేక్షకులు ఉన్నందువల్లే ఇది సాధ్యమైంది. **-పొత్తూరి రంగారావు, కళాదర్బార్ వ్యవస్థాపక అధ్యక్షుడు**

పోలీసులకు రివార్డు, ప్రశంసాపత్రాలు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: ఇళ్లల్లో చోరీలు చేసే అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను చాకచక్యంగా అరెస్టు చేసిన మేడికొండూరు పోలీసులకు, ఐటీకోర్ విభాగ నిపుణులకు శనివారం ఎస్పీ వకుల్ జిందాల్ తన కార్యాలయంలో రివార్డు, ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. వాటిని స్వీకరించినవారిలో తుళ్లూరు డీఎస్పీ మురళీకృష్ణ, సీఐలు నాగుల్‌మీరా, నిస్సార్‌బాషా, సిబ్బంది సాదిక్, జాన్ సైదా, ప్రవీణ్‌కుమార్, సురేష్ ఉన్నారు.

ఎస్పీ వకుల్ జిందాల్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం స్వీకరిస్తున్న డీఎస్పీ మురళీకృష్ణ

జిల్లా కోర్టు ప్రాంగణం శుభ్రం చేసిన మందుబాబులు

న్యాయమూర్తి ఆదేశాల అమలు

గుంటూరు లీగల్, న్యూస్‌టుడే: గుంటూరు నగరంలో శుక్రవారం ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో 14 మంది వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వీరిపై తూర్పు, పశ్చిమ ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేసి స్థానిక ఆరో అదనపు జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానంలో శనివారం హాజరుపరిచారు. వీరిని న్యాయమూర్తి మహమ్మద్‌గౌస్ ప్రశ్నించగా తాము మద్యం తాగి వాహనాలు నడిపినట్లు అంగీకరించారు. వారందరినీ మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు జిల్లా కోర్టు ప్రాంగణం శుభ్రం చేయాలని ఆదేశించారు. వారందరూ కోర్టు పరిపాలనాధికారి నాగరాజు సూచనల మేరకు న్యాయస్థానం ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. అనంతరం పోలీసులు వారిని కోర్టులో హాజరుపరచగా అందరికీ రూ.లక్షకుపైగా జరిమానా విధించి మరోసారి ఇలాంటి నేరం చేయవద్దని న్యాయమూర్తి హెచ్చరించారు.

అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణకు అవకాశం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జీఎంసీ నుంచి అనుమతి లేకుండా, ప్లానుకు విరుద్ధంగా ఈ ఏడాది ఆగస్టు 31లోగా నిర్మించిన భవనాలను బీపీఎస్ ద్వారా క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తర్వులొచ్చిన నాటి నుంచి 120 రోజుల్లో మాత్రమే ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. 1997 డిసెంబరు 1కు ముందు నిర్మించిన భవనాలకు పీనల్ ఛార్జీల్లో 25 శాతం రాయితీ, 60 చదరపు గజాల్లో జీ+1 నివాస భవనాలకు మినహాయింపు ఉందన్నారు. జీఎంసీ లైసెన్స్ పొందిన ఇంజినీర్ల ద్వారా భవనం ప్లాను, దస్తావేజులు, పన్ను రసీదు, ఈసీ, మార్కెట్ విలువ ధ్రువపత్రం, గతంలో ఉన్న భవనం ప్లాను, ప్రస్తుత భవనం ఫొటోలు 2, కొన్ని అండర్ టేకింగ్ లేఖలు, రూ.10 వేల చలానా చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అనధికారిక కట్టడాల జాబితా వార్డు సచివాలయాల వారీగా తీసుకుంటున్నామన్నారు.

తెలగమాంబ చెరువు అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నల్లపాడులోని తెలగమాంబ చెరువు అభివృద్ధి పనుల ప్రక్రియను వేగవంతం చేయాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం ఆయన తన ఛాంబర్‌లో జీఎంసీ, నీటిపారుదల అధికారులతో సమావేశమయ్యారు. ప్రస్తుతం చెరువులో నీటి పరిమాణం, చుట్టుపక్కల వారికి, పొలాలకు ఇబ్బంది లేకుండా బెయిల్ అవుట్ చేయడం, పిచ్చిమొక్కల తొలగింపు అనంతరం పూడికతీతలపై జీఎంసీ, ఇరిగేషన్ అధికారులు పరిశీలించి, సోమవారానికి సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. నివేదిక మేరకు తదుపరి అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో సీపీ రాంబాబు, ఇన్‌ఛార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటరత్నం, ఈఈ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌తో సెంట్రల్ Govt జాబ్
నెలకు 60 వేల జీతం రావడానికి మీరు చదవాల్సింది
డిప్లొమా ఇన్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్
డిగ్రీ/ఇంజనీరింగ్ చదవాల్సిన అవసరం లేదు.
BBC 5/2 హిమనీనగర్, నగరాలు, గుంటూరు
91829 50920
రూ. 7500/- ల స్పోకెన్ ఇంగ్లీష్ & గ్రామర్ క్లాసులు ఉచితం.

(c) eenadu

గుంటూరు పశ్చిమ

ఉపన్యసించి.. ప్రతిభ కనబరిచి..

విజేతలకు బహుమతులు అందజేస్తున్న భాష్యం పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ మల్లీశ్వరి

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే : ‘ఈనాడు’ ఆధ్వర్యంలో శనివారం పట్టాభిపురంలోని భాష్యం పబ్లిక్ స్కూల్‌లో ప్రతిభాపాటవ పోటీలు జరిగాయి. ‘విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం’ అంశంపై 8,, 9, 10 తరగతుల విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. రమావత్ లక్ష్మి ప్రథమ, పి.జాహ్నవిలాస్యశ్రీ ద్వితీయ, బాణావత్ సంతోష్ తృతీయ స్థానాల్లో నిలిచారు. వారికి పాఠశాల ప్రిన్సిపల్ మల్లీశ్వరి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. ఉపాధ్యాయులు గంగరాజు, రామకృష్ణ, నాగరాజు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

మెడికో లీగల్ కేసుల విషయంలో అప్రమత్తత అవసరం

మాట్లాడుతున్న డాక్టర్ విజయలక్ష్మి

గుంటూరు పశ్చిమ, న్యూస్‌టుడే : ఆడపిల్లలపై హింసను నివారించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఏపీపీ పి.మురళీకృష్ణ తెలిపారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ కె విజయలక్ష్మి ఆధ్వర్యంలో వైద్యాధికారులకు మహిళలపై హింస, మెడికో లీగల్ కేర్ మీద శిక్షణ తరగతి నిర్వహించారు. ఏపీపీ మురళీకృష్ణ మాట్లాడుతూ మెడికో లీగల్ కేసుల విషయంలో వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఆసుపత్రులకు వచ్చే ఈ కేసులకు కన్సెంట్ ఫారం పూర్తి చేసి, ఉచిత చికిత్స అందించి, పోలీసులకు వివరాలు తెలియజేయాలన్నారు. హింసకు లోనైన అనాథ పిల్లలను స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ జాతీయ రహదారులపై ప్రమాదాల బారిన పడిన వాళ్లకు, జాతీయ హైవే అథారిటీ ద్వారా రూ.లక్షన్నర వరకు క్లెయిమ్ చేసుకునే అవకాశం ఉందని, అంతకుమించితే ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా లబ్ధి పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఈ.అన్నపూర్ణ, డాక్టర్ రోహిణిరత్నశ్రీ, డాక్టర్ సుజాత, డాక్టర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

‘రైతుల గురించి మాట్లాడే హక్కు జగన్‌కు లేదు’

పట్టాభిపురం: రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి, లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు విమర్శించారు. రైతు ద్రోహిగా ముద్రపడినా జగన్‌లో మార్పు రాలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు కోట్లాది రూపాయలు రైతుల సంక్షేమం కోసం ఖర్చు పెడుతుంటే కూటమి ప్రభుత్వంపై వైకాపా నేతలు అవాకులు చవాకులు పేలుతున్నారు. సీఎం చంద్రబాబు రైతును రాజుగా చూడాలనే సంకల్పంతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు.

ధర వరలు

పట్టాభిపురం,న్యూస్‌టుడే: కృష్ణనగర్ రైతుబజార్‌లో ధరలు(కిలో ఒక్కింటికీ రూ.ల్లో) టమాట 40, వంగ 42, బెండ 39, పచ్చిమిర్చి 40, కాకర 40, బీర 45, క్యాలిఫ్లవర్ 25, క్యాబేజీ 30, క్యారెట్ 56, దొండ 29, బంగాళాదుంప 29, ఉల్లిపాయలు 22, గోరుచిక్కుళ్లు 53, దోస 30, సొర 22, పొట్ల 37, అరటికాయ 10, పెద్దచిక్కుళ్లు 120, చామదుంప 26, మునగ 14, బీట్‌రూట్ 42, కీరదోసకాయ 30, బీన్స్ 54, క్యాప్సికం 77, కొత్తిమీర 25, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 25, అల్లం 80, వెల్లుల్లి 110.

నిర్లక్ష్యం కాటు... చెరువులకు చేటు

న్యూస్‌టుడే – నగరపాలక సంస్థ, పట్టాభిపురం

నేతాజీనగర్ చెరువు వద్ద వ్యర్థాలు

నగరవాసుల నీటి అవసరాలకు.. భూగర్భ జలాల పరిరక్షణకు ఉపయోగపడిన అనేక చెరువులు, కుంటలు నిర్వహణలోపంతో దెబ్బతింటున్నాయి. వాటి పక్కనే పెద్దఎత్తున చెత్త, వ్యర్థాలు వేస్తూ డంపింగ్‌యార్డులుగా మార్చేస్తున్నారు. ఫలితంగా వాతావరణం కలుషితమై చుట్టుపక్కల ప్రాంతాల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చెరువులు, కుంటలైతే కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది. మరోవైపు కబ్జాదారులు తప్పుడు పత్రాలు సృష్టించి క్రమేణా ఆక్రమించేస్తున్నారు.

★ ఇక్కడ స్థానికులు పెద్దఎత్తున చెత్త, వ్యర్థాలు పడేస్తున్నారు. ఈ విషయాన్ని పారిశుద్ధ్య, ప్రజారోగ్య విభాగం దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదు. చెరువు చుట్టూ నిర్మాణ, ప్లాస్టిక్ వ్యర్థాలు, కొబ్బరి బొండాలు తదితరాలను పారబోస్తున్నారు. దీంతో చెరువు నీరు పూర్తిగా పాడైంది. దుర్వాసనకు చుట్టుపక్కల ప్రాంతాలవారు ఉండలేకపోతున్నారు. చెరువు అభివృద్ధికి ప్రతిపాదనలున్నాయని అధికారులు చెప్పడమేగానీ.. ఒక్క పనీ చేయలేదు.

ప్రాంతం:	పశ్చిమంలోని ఎస్‌వీఎన్‌కాలనీ వెనుకగా ఉన్న నేతాజీనగర్ చెరువు
గతంలో విస్తీర్ణం:	12 ఎకరాలు
ప్రస్తుతం:	5 ఎకరాలు

ప్రహరీ, బండ్ ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారం

చిన్నేరుకుంట, నేతాజీనగర్ చెరువుల వద్ద ఇప్పటికే వందలాది కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. అవి ఆక్రమణలకు గురికాకుండా, నీరు కలుషితం కాకుండా జీఎంసీ చర్యలు తీసుకోవాల్సి ఉంది. మురుగునీటిని తోడించి చుట్టూ రివిటింగ్ చేయించి బండ్ ఏర్పాటు చేసి చెరువులో నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది. చుట్టూ ప్రహరీ నిర్మించి పచ్చదనం అభివృద్ధి చేసి ఓపెన్ జిమ్‌లు, వాకింగ్ ట్రాక్‌లు నిర్మిస్తే చుట్టుపక్కలవారికి ఉపయోగకరంగా ఉంటుంది.

ప్రాంతం:	తూర్పు పరిధిలోని చిన్నేరుకుంట చెరువు
గతంలో విస్తీర్ణం:	3 ఎకరాలు
ప్రస్తుతం:	సగం వరకు ఆక్రమణల్లో ఉంది.

★ చిన్నేరుకుంట వద్ద గత ప్రభుత్వ హయాంలో చుట్టూ వాకింగ్‌ట్రాక్, ప్రహరీ నిర్మించి పచ్చదనంతో అభివృద్ధి చేయాలని నిర్ణయించి, కొంతవరకు పనులు చేశారు. చుట్టూ గ్రావెల్ తోలించి ట్రాక్‌లా వేశారు. సుమారు రూ.20 లక్షలకుపైగా వ్యయం చేశాక పనులు ఆపేశారు. ఇప్పుడక్కడ చెత్తాచెదారంతో చెరువును పూడ్చేస్తున్నారు. కొంతమంది ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. స్థానికంగా వార్డు సచివాలయం ఎదురుగానే వినాయక చవితి పండగ ముసుగులో 200 గజాల మేర స్థలం ఆక్రమించి పక్కా నిర్మాణాలు చేస్తున్నా.. పట్టణ ప్రణాళిక అధికారులు మొద్దు నిద్రలో జోగుతున్నారు. మేయర్ కోవెలమూడి రవీంద్ర ఆదేశాలు జారీ చేసినా.. సీపీ రాంబాబుగానీ, కిందిస్థాయి అధికారులుగానీ స్పందించిన దాఖలాల్లేవు.

అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణకు అవకాశం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జీఎంసీ నుంచి అనుమతి లేకుండా, ప్లానుకు విరుద్ధంగా ఈ ఏడాది ఆగస్టు 31లోగా నిర్మించిన భవనాలను బీపీఎస్ ద్వారా క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తర్వులొచ్చిన నాటి నుంచి 120 రోజుల్లో మాత్రమే ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. 1997 డిసెంబరు 1కు ముందు నిర్మించిన భవనాలకు పీనల్ ఛార్జీల్లో 25 శాతం రాయితీ, 60 చదరపు గజాల్లో జీ+1 నివాస భవనాలకు మినహాయింపు ఉందన్నారు. జీఎంసీ లైసెన్స్ పొందిన ఇంజినీర్ల ద్వారా భవనం ప్లాను, దస్తావేజులు, పన్ను రసీదు, ఈసీ, మార్కెట్ విలువ ధ్రువపత్రం, గతంలో ఉన్న భవనం ప్లాను, ప్రస్తుత భవనం ఫొటోలు 2, కొన్ని అండర్ టేకింగ్ లేఖలు, రూ.10 వేల చలానా చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇప్పటికే ప్లాను లేకుండా అనధికారికంగా నిర్మిస్తున్న కట్టడాల జాబితా వార్డు సచివాలయాల వారీగా తీసుకుంటున్నామని, వాటిని రోజువారీ ప్రణాళిక మేరకు తొలగిస్తున్నామన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లోనూ విజయం సాధించాలి

హాసినిని అభినందిస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

గుంటూరు(క్రీడలు), న్యూస్‌టుడే: జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లోనూ ప్రతిభ కనబర్చాలని ఎమ్మెల్సీ, విద్యాసంస్థల కార్యదర్శి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఇటీవల శ్రీకాకుళం జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 200 మీటర్ల పరుగు పందెంలో విద్యార్థిని హాసిని పసిడి పతకం సాధించింది. హాసినిని ఆయన లక్ష్మీపురంలోని క్యాంప్ కార్యాలయంలో అభినందించారు. ఆలపాటి మాట్లాడుతూ హాసిని కొత్తపేట ఎన్నారై ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతుందన్నారు. ఎన్నారై విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిడికిటి తిలక్ బాబు, ప్రిన్సిపల్ బాలకృష్ణ, పీడీ తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: అత్యంత క్లిష్టమైన గుండె రక్తనాళ శస్త్రచికిత్సల్లో ఒకటైన థొరాసిక్ ఎండోవాస్కులర్ అఒర్టిక్ రిపేర్ (టి.ఈ.వి.ఎ.ఆర్) విత్ డీబ్రాంచింగ్ శస్త్రచికిత్సను శ్రేష్ఠ ఆసుపత్రిలో విజయవంతంగా పూర్తి చేసినట్లు ఆసుపత్రి డైరెక్టర్, కార్డియాలజిస్ట్ డాక్టర్ హేమసుందర్ గొట్టిపాటి తెలిపారు. డాక్టర్ నాగార్జున మాట్లాడుతూ తీవ్రమైన ఛాతి, కడుపు నొప్పితో 55 సంవత్సరాల రక్తపోటు రోగి ఒకరు ఆసుపత్రికి వచ్చారు. ఆయన ప్రాణాలను రక్షించేందుకు క్లిష్టమైన శస్త్రచికిత్సను తమ వైద్యులు సమర్థంగా పూర్తి చేశారన్నారు. పరిస్థితి అత్యంత క్లిష్టంగా ఉండడంతో సంప్రదాయ ఓపెన్ సర్జరీకి బదులుగా హైబ్రిడ్, మినిమమ్ ఇన్వేసివ్ ఎండోవాస్కులర్ పద్ధతి ఎంచుకున్నామన్నారు. ఈ శస్త్రచికిత్సను తనతో పాటు కార్డియాలజిస్టు డాక్టర్ హేమసుందర్ కొర్రపాటి, కార్డియోథొరాసిక్, వాస్కులర్ సర్జన్ డాక్టర్ మారుతీప్రసాద్‌తో కూడిన బృందం విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. రోగి కోలుకొని మొదటరోజే నడవగలిగారని వివరించారు. డాక్టర్ హేమసుందర్ మాట్లాడుతూ ఇది రోగులకు వేగంగా ఉపశమనం..దీర్ఘకాల ఫలితాలను ఇస్తుందన్నారు.

ఎదిగే పిల్లలకు పోషకాహారం అవసరం

‘ఈనాడు-ఈటీవీ’ ఆధ్వర్యంలో పాఠశాలల్లో వైద్య శిబిరాలు

ఏటీ అగ్రహారం ఎస్‌కేబీఎం పాఠశాలలో విద్యార్థులకు సూచనలు చేస్తున్న డాక్టర్ షేక్ హమీదా

ఏటీ అగ్రహారం, నగరంపాలెం, న్యూస్‌టుడే : ఎదిగే పిల్లలకు తగిన పోషకాహారం అందించాలని గుండారావుపేట యూపీహెచ్‌సీ వైద్యురాలు షేక్ హమీదా సూచించారు. ‘ఈనాడు-ఈటీవీ’ ఆధ్వర్యంలో ఏటీ అగ్రహారంలోని ఎస్‌కేబీఎం హైస్కూల్‌లో శనివారం వైద్య శిబిరం జరిగింది. డాక్టర్ షేక్ హమీదా మాట్లాడుతూ పాలు, పాల ఉత్పత్తులు, ఆకుకూరలు, బీన్స్, బాదం పప్పును పిల్లలకు రోజూ ఆహారంలో చేర్చాలన్నారు. అనంతరం 250 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 158 మందికి హిమోగ్లోబిన్ పరీక్షలు చేశారు. 10 మందికి హిమోగ్లోబిన్ తక్కువ ఉండడంతో ఐరన్ మాత్రలు అందజేశారు. బరువు తక్కువగా ఉన్నవారికి పోషకాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు షేక్ ఖాజావలి, ఎంపీహెచ్‌ఏ డి.సత్యవతి, ఆశా వర్కర్ రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

మన ఆరోగ్యం.. మన చేతుల్లోనే..

విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకోవాలని కృష్ణబాబుకాలనీ యూపీహెచ్‌సీ వైద్యురాలు పి.గాయత్రి సూచించారు. ‘ఈనాడు-ఈటీవీ’ ఆధ్వర్యంలో స్థానిక కేవీపీ కాలనీలోని కేఎస్‌ఆర్‌టీ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో శనివారం వైద్య శిబిరం జరిగింది. 205 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 112 మందికి హిమోగ్లోబిన్ పరీక్షలు చేయగా..9 మందికి తక్కువ ఉండడంతో ఐరన్ మాత్రలు అందజేశారు. పాఠశాల హెచ్‌ఎం పి.శ్రీనివాసరావు, హెల్త్ విజిటర్ శాంతకుమారి, కమ్యూనిటీ ఆర్గనైజర్ భాగ్య, ఏఎన్ఎం రత్నకుమారి, ఆశ వర్కర్ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

కేఎస్‌ఆర్‌టీ మున్సిపల్ హైస్కూల్‌లో విద్యార్థులకు చేతులు శుభ్రపరిచే విధానాన్ని తెలుపుతున్న డాక్టర్ గాయత్రి

నలుగురు జీఎంసీ ఉద్యోగులపై సస్పెన్షన్ వేటు

విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్నారంటూ కమిషనర్ ఆగ్రహం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: సేవల్లో బాధ్యతారాహిత్యం, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే... కఠిన చర్యలు తప్పవని కమిషనర్ పులి శ్రీనివాసులు హెచ్చరించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన శానిటరీ సూపర్‌వైజర్ ఎ.రాజేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ టి.ప్రభాకర్, ప్రజారోగ్య కార్యదర్శి అయ్యప్ప, టీపీఎస్ విష్ణువర్ధనరావులను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం ఆయన హౌసింగ్‌బోర్డు కాలనీ, ఎస్వీఎన్ కాలనీ, నల్లకుంట ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ పనులను పరిశీలించారు. పారిశుద్ధ్య కార్మికులు మార్తమ్మ, వీరమ్మలను విధుల నుంచి తొలగించాలని ఉత్తర్వులిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్య విభాగానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ.. అదనపు కార్మికులు, వాహనాలను అందించినా ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని పేర్కొన్నారు. వ్యర్థాల తరలింపునకు ప్రతి డివిజన్‌కు ట్రాక్టర్ కేటాయించినా పారిశుద్ధ్య పనుల్లో మెరుగుదల లేదన్నారు. హెచ్చరికలని ఎస్వీఎన్ కాలనీలో రోజులపాటు చెత్త వీధుల్లో పేరుకుపోయి ఉండటాన్ని గమనించి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంటింటి చెత్త సేకరణ, తరలింపు పక్కాగా నిర్వహించకపోతే ప్రజలకు తడి, పొడి చెత్త గురించి అవగాహన కల్పించడంలో విఫలమయ్యారని పేర్కొన్నారు. గతంలో పలుమార్లు హెచ్చరించినా పనితీరు మార్చుకోకపోవడంతో సిబ్బందిపై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. డివిజన్లవారీగా ఆకస్మిక తనిఖీలు చేస్తామని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు ఉంటాయన్నారు.

★ మిర్చియార్డు సమీపంలోని అన్నక్యాంటీన్‌ను కమిషనర్ పరిశీలించారు.

కోర్టు ప్రాంగణం శుభ్రం చేసిన మందుబాబులు

న్యాయమూర్తి ఆదేశాల అమలు

గుంటూరు లీగల్: గుంటూరు నగరంలో శుక్రవారం ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో 14 మంది వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వీరిపై తూర్పు, పశ్చిమ ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేసి స్థానిక ఆరో అదనపు జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానంలో శనివారం హాజరుపరిచారు. వీరిని న్యాయమూర్తి మహమ్మద్‌గౌస్ ప్రశ్నించగా తాము మద్యం తాగి వాహనాలు నడిపినట్లు అంగీకరించారు. వారందరినీ మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు జిల్లా కోర్టు ప్రాంగణం శుభ్రం చేయాలని ఆదేశించారు. వారందరూ కోర్టు పరిపాలనాధికారి నాగరాజు సూచనల మేరకు న్యాయస్థానం ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. అనంతరం పోలీసులు వారిని కోర్టులో హాజరుపరచగా అందరికీ రూ.లక్షకుపైగా జరిమానా విధించి మరోసారి ఇలాంటి నేరం చేయవద్దని న్యాయమూర్తి హెచ్చరించారు.

తల తిరిగి పడిపోయిన విద్యార్థిని

జిల్లాపరిషత్తు(గుంటూరు): జిల్లా పరిషత్తు కార్యాలయంలో రికార్డుల నిర్వహణపై శిక్షణకు వచ్చిన గుంటూరు ప్రభుత్వ వృత్తి విద్య కళాశాలకు చెందిన ఓ విద్యార్థిని తల తిరిగి కింద పడడంతో సహచర విద్యార్థినులు ఆందోళనకు గురయ్యారు. కళాశాలకు చెందిన ఆఫీస్ అసిస్టెంట్ షిప్ కోర్సుకు చెందిన 55 మంది విద్యార్థినులు 2 నెలల శిక్షణ కోసం గత కొన్ని రోజులుగా జడ్పీకి వస్తున్నారు. శనివారం ఉదయం 1.30 గంటల సమయంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థిని జడ్పీ కార్యాలయంలో ఒక్కసారిగా కింద పడింది. కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద ఉన్న జడ్పీ సిబ్బంది చూసి లోపలికి తీసుకొచ్చి సపర్యలు చేశారు. తర్వాత వాహనంలో గుంటూరు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లి అత్యవసర వార్డులో చేర్పించడంతో వైద్యులు పరీక్షించి సెలైన్ పెట్టి ఇంజక్షన్లు చేయడంతో విద్యార్థిని కోలుకొంది. నీరసంతో స్పృహ తప్పి పడినట్లు వైద్యులు చెప్పారని సమాచారం. జిల్లా పరిషత్తు కార్యాలయానికి వస్తున్న విద్యార్థినుల సంరక్షణ కోసం కళాశాల నుంచి సిబ్బందిని పంపకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

భర్తపై కేసు నమోదు

పట్టాభిపురం: అనారోగ్యం బారిన పడిన భార్యను ఇంటి నుంచి వెళ్లిపోవాలని వేధిస్తున్న భర్తపై అరండల్‌పేట ఠాణాలో కేసు నమోదైంది. బొంగరాలబీడుకు చెందిన ఉషారాణి మొదట భర్త మృతి చెందారు. సురేశ్‌బాబు అనే వ్యక్తితో 2003లో ఉషారాణికి వివాహమైంది. గత కొంత కాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో సురేశ్‌బాబు భార్యను ఇంటి నుంచి వెళ్లిపోవాలని వేధిస్తున్నాడు. ఆ వేధింపులు తట్టుకోలేక ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దివ్యాంగుల్లో ప్రతిభకు కొదవ లేదు

క్రీడలను ప్రారంభిస్తున్న డీఆర్వో ఖాజావలి

పరుగుపందెంలో తలపడుతూ...

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శనివారం ఎన్టీఆర్ స్టేడియంలో దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీలను డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఎందరో దివ్యాంగులు ప్రపంచంలోనే అత్యంత ప్రతిభావంతులుగా, మోటివేటర్లుగా ఉన్నారని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులుగా రాణిస్తున్నారని చెప్పారు. దివ్యాంగుల్లో ప్రతిభకు కొదవలేదని, వారిలో ఉన్న సృజనాత్మకతను మరింతగా వెలికి తీసి పదును పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు, క్రీడారంగంలో రాణించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ ఇన్‌ఛార్జి అధికారి డి.దుర్గాబాయి, డీఆర్‌డీఏ పీడీ టి.విజయలక్ష్మి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ నజీమాబేగం, విభిన్న ప్రతిభావంతుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఫ్యాన్సీ డ్రస్ పోటీలు

విజేతలకు బహుమతి అందజేస్తున్న రాయపాటి మమత, కోనేరు శ్రీవిద్య తదితరులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: లక్ష్మీపురంలోని శ్రీపాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్‌ఈ పాఠశాలలో శనివారం నిర్వహించిన ఫ్యాన్సీ డ్రస్ పోటీలు ఆకట్టుకున్నాయి. విద్యార్థినులతో పాటు తల్లులు సంప్రదాయ వస్త్రధారణ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా డాక్టర్ రాయపాటి మమత, డాక్టర్ కోనేరు శ్రీవిద్య, సక్కు గ్రూఫ్ కంపెనీస్ డైరెక్టర్ మాధవి వ్యవహరించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల కమిటీ ఉపాధ్యక్షులు సూర్యదేవర హనుమంతరావు, కార్యదర్శి పాటిబండ్ల విష్ణువర్ధన్, అకడమిక్ డైరెక్టర్ కృష్ణవేణి, ప్రిన్సిపల్ దుర్గాశ్యామ్ పాల్గొన్నారు.

వ్యర్థాల నిర్వహణపై అవగాహన

మొక్క నాటి నీరు పోస్తున్న అధికారులు

ఏటీ అగ్రహారం : ప్రభుత్వ మహిళా కళాశాల గుంటూరు ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-1 శిబిరంలో భాగంగా మూడోరోజు శనివారం ఆకులవారితోటలో వ్యర్థాల నిర్వహణపై విద్యార్థినులు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. మురుగు కాల్వల ప్రవాహానికి అంతరాయం కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. అపరిశుభ్రతతో వ్యాధులు వ్యాప్తి చెందుతాయని తెలిపారు. శిబిరాన్ని రాష్ట్ర ఎన్‌ఎస్‌ఎస్ అధికారి మద్దినేని సుధాకర్ సందర్శించి విద్యార్థినులను కార్యక్రమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రోగ్రాం అధికారి ఎం.సంతోష్‌కుమారి, ఎస్‌కేబీపీఎం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు షేక్ ఖాజావలి, డి.తిరుపతిరెడ్డి, వాలంటీర్లతో కలిసి మొక్కలు నాటారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: అభివృద్ధి, పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగిస్తున్నారని తెదేపా మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ లాల్‌వజీర్ పేర్కొన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే సూపర్-6 పథకాలను పక్కాగా అమలు చేస్తున్నారు. రాజధాని అమరావతిలో ఆగిపోయిన పనుల్ని పట్టాలెక్కించారు. బ్యాంకు కార్యాలయాల నిర్మాణానికి భూమిపూజ చేశారు. రాజధానిలో ఇస్లామిక్ ఎడ్యుకేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని మైనార్టీలు కోరుతున్నారన్నారు. సమావేశంలో విశ్రాంత ప్రిన్సిపల్ షేక్ అబ్దుల్ ఖాదర్, తెదేపా నాయకులు బాజి, ఇలాహి, హుస్సేన్, యూనస్, ఆదం షఫీ సైదా తదితరులు పాల్గొన్నారు.

చెరువు పనులు వేగవంతం చేయండి

నగరపాలక సంస్థ: నల్లపాడులోని తెలగమాంబ చెరువు అభివృద్ధి పనుల ప్రక్రియను వేగవంతం చేయాలని కమిషనర్ శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం ఆయన తన ఛాంబర్‌లో అధికారులతో సమావేశమయ్యారు. ప్రస్తుతం చెరువులో నీటి పరిమాణం, చుట్టుపక్కలవారికి, పొలాలకు ఇబ్బంది లేకుండా బెయిల్ అవుట్ చేయడం, పిచ్చిమొక్కల తొలగింపు అనంతరం పూడికతీతలపై జీఎంసీ, ఇరిగేషన్ అధికారులు పరిశీలించి, సోమవారానికి సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. నివేదిక మేరకు తదుపరి అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

కళాశాల స్ఫూర్తి.. కళాదర్బార్‌గా ఖ్యాతి

నేడు సంస్థ స్వర్ణోత్సవం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే

కళారత్న పురస్కారం అందుకుంటున్న రంగారావు

పాఠశాలలు, కళాశాలల్లో జరిగే సాంస్కృతికోత్సవాలు, కళాప్రదర్శనల ప్రభావం విద్యార్థుల మీద అమితంగానే ఉంటుంది. కొంతమందికి ఈ కార్యక్రమాలు జీవితాంతం వెన్నంటే ఉంటాయి. దానికి ఉదాహరణే గుంటూరు నగరంలో నిత్యనూతన కార్యక్రమాలు నిర్వహిస్తూ గుర్తింపు తెచ్చుకున్న పొత్తూరి రంగారావు. సాంస్కృతిక రంగంలో ఆయన కృషి ప్రారంభించి 50 ఏళ్లయిన సందర్భంగా ఆదివారం స్వర్ణోత్సవం నిర్వహిస్తున్నారు.

1977లో గుంటూరు టీజేపీఎస్ కళాశాలలో చదువుకునే రోజుల్లో విద్యా సంస్థలో, బయట జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలు రంగారావును ఆకట్టుకున్నాయి. ఆ స్ఫూర్తితో కళాశాల సాంస్కృతిక కార్యదర్శిగా ఎన్నికల్లో గెలిచి కార్యక్రమాల నిర్వహణలో మెలకువలు నేర్చుకున్నారు. అప్పుడే ప్రముఖ హాస్యనటుడు రాజబాబును ఘనంగా సత్కరించారు. అఖిలాంధ్ర చంద్రమోహన్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా, గుంటూరు ఫిలిం ఫ్యాన్స్ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1981లో దాసరి నారాయణరావు పేరు మీద దాసరి సంగీత నృత్య అకాడమీని ప్రారంభించి సంగీతం, నృత్యం, వీణ, తబలా వాద్య పరికరాలపై 20 సంవత్సరాల పాటు కొన్నివేల మంది విద్యార్థులకు శిక్షణ ఇప్పించారు. 1982లో దాసరి కల్చరల్ అకాడమీ ప్రథమ వార్షికోత్సవానికి కమల్‌హాసన్‌ను ఆహ్వానించి సన్మానించారు. మయూరి చిత్ర కథానాయక సుధాచంద్రన్ నృత్యప్రదర్శన ఏర్పాటు చేశారు. ఆ సందర్భంలో 25 మంది వికలాంగులకు కృత్రిమ కాళ్లు, కుట్టుమిషన్లు అందజేశారు. అనంతర కాలంలో అందాల పోటీలు, సినీ స్టార్స్ కామెడీ నైట్ తదితర కార్యక్రమాలెన్నో నిర్వహించారు. చలనచిత్ర పరిశ్రమలో నాటి నుంచి నేటి దాకా కేజే ఏసుదాస్, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, బాలమురళీకృష్ణ వంటి దిగ్గజ గాయకులు, మరెందరో ప్రముఖ నటీనటులను ఆహ్వానించి పురస్కారాలిచ్చి సత్కరిస్తున్నారు. గుంటూరు నాజ్ కూడలిలో ఘంటసాల, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, మహానటి సావిత్రి విగ్రహాలను ఏర్పాటు చేశారు. దీనికి గుర్తింపుగా ఆయనకు కూడా ఎన్నో పురస్కారాలొచ్చాయి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నుంచి కళారత్న పురస్కారాన్ని ఆయన అందుకున్నారు. రాష్ట్రం విడిపోయాక దాసరి కల్చరల్ అసోసియేషన్ పేరును కళాదర్బార్‌గా మార్చి గుంటూరులోనే కాక హైదరాబాద్‌లో కూడా తరచూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

నాజ్‌కూడలిలో మహానటి సావిత్రి విగ్రహావిష్కరణ సందర్భంగా సుహాసిని తదితరులతో..

హితులు, ప్రేక్షకుల ప్రోత్సాహంతోనే..

నాజీవితాన్ని కళాపోషణ, కళారాధనకు అంకితం చేశాను. యాభై సంవత్సరాలుగా ఇలా చేస్తున్నానంటే కళమీద నాకున్న ఆసక్తి ప్రధాన కారణం. సమయానుకూలంగా మిత్రుల సహకారం తీసుకుంటూ కార్యక్రమాలు నిర్వహిస్తుంటాను. ప్రోత్సహించే హితులు, ప్రేక్షకులు ఉన్నందువల్లే ఇది సాధ్యమైంది. **-పొత్తూరి రంగారావు, కళాదర్బార్ వ్యవస్థాపక అధ్యక్షుడు**

వర్క్ ఇన్‌స్పెక్టర్లు కాంట్రాక్టు పనులు చేస్తే చర్యలు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో రెవెన్యూ విభాగానికి సంబంధించి జరుగుతున్న సమగ్ర సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలని మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం కౌన్సిల్ హాల్‌లో రెవెన్యూ, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అండర్, అన్ అసెస్‌మెంట్లను, అనధికారిక ట్యాప్‌లు, యూజీడీ కనెక్షన్లను క్రమబద్ధీకరించి జీఎంసీ ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జీఎంసీ నుంచి జీతాలు పొందుతున్న వర్క్ ఇన్‌స్పెక్టర్లు కాంట్రాక్టు వర్క్‌లు చేయకూడదని, అలా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిషనర్ మాట్లాడుతూ గుర్తించిన అనధికారిక నీటి, యూజీడీ కనెక్షన్లను మళ్లీ పరిశీలించి రెగ్యులరైజ్ చేయాలన్నారు. పనుల్లో నాణ్యత లేకపోతే కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలతోపాటు గుత్తేదారులను బ్లాక్ లిస్ట్‌లో పెడతామని హెచ్చరించారు. వచ్చే నెల రెండో తేదీ నాటికి ప్లానింగ్ కార్యదర్శుల లాగిన్‌లోని దరఖాస్తులు పరిష్కరించాలన్నారు. పన్ను విధింపులో పురోగతి లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. సోమవారం నుంచి రోజువారీ సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో ఏసీ చల్లా ఓబులేసు, డీసీలు సీహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాస్, సీపీ రాంబాబు, ఎస్ఈ సుందర్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య వాహనాలు అప్పగింత

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: పట్టణ ప్రాంతాల్లో మరుగుదొడ్ల నుంచి వ్యర్థాలను సేకరించే మూడు పారిశుద్ధ్య ట్యాంకర్లను లబ్ధిదారులు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారులకు అందజేశారు. గతంలో ఎస్సీ యువతకు మూడు ట్యాంకర్లను పంపిణీ చేయగా వాటిని నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురవడంతో కిస్తీలు చెల్లించలేదు. దాంతో ఆ వాహనాలు తమకు అక్కర్లేదని చెప్పడంతో ఎస్సీ కార్పొరేషన్ సిబ్బంది వాహనాలను తీసుకొచ్చి గుంటూరులోని సంక్షేమ భవన్ ప్రాంగణంలో నిల్వ చేశారు. ఒక్కో వాహనం ధర రూ.34 లక్షలుగా ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో 50 శాతం రాయితీ కల్పిస్తుంది. నూతనంగా దరఖాస్తులు ఆహ్వానించడంతో ఐదుగురు దరఖాస్తు చేసుకున్నారు. నగరపాలకసంస్థ, మున్సిపల్ కమిషనర్ల నుంచి ప్రతిపాదనలు రావాల్సి ఉంది. దాంతో కమిషనర్లను కలిసి దరఖాస్తులను ఎస్సీ కార్పొరేషన్‌కు పంపేలా చూసుకోవాలని అభ్యర్థులకు సిబ్బంది సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80086 22566, 97042 53525, 80085 74897

స్పందనకు వందనం

★ బ్రాడీపేట 1 నుంచి 5 వీధుల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లడంతో సమస్యను స్థానికులు ‘మేమున్నాం మీకుతోడుగా’ ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి వీధుల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగింపజేశారు. ★ సాంబశివపేట ప్రధాన వీధుల్లోని కాల్వల్లో పూడిక పేరుకుపోయి మురుగు పారుదలకు ఆటంకం ఏర్పడడంతో స్థానికులు సమస్యను ‘మేమున్నాం మీకు తోడుగా’ ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరావు దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాల్వల్లో పూడికను తొలగింపజేశారు. **-న్యూస్‌టుడే, నగరంపాలెం**

ఆకట్టుకున్న హరికథాగానం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: బృందావన్ గార్డెన్స్ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై శనివారం రాత్రి జరిగిన హరికథాగానం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈశ్వర వరప్రసాద పరిషత్తు నిర్వహణలో విజయనగరం నుంచి వచ్చిన కాళ్ల నిర్మల భాగవతారిణి శ్రీవల్లీ కల్యాణం హరికథాగానం చేశారు. హరికథాగానానికి మృదంగంపై భానుహర్ష, వాయులీనంపై మహేశ్వరరావు సహకారం అందించారు. అనంతరం నిర్మలను నిర్వాహకులు, వట్టిచెరుకూరు ఎంఈవో గరిమెళ్ల సత్యనారాయణమూర్తి సత్కరించారు.

ఇంటర్‌తో సెంట్రల్ Govt జాబ్
నెలకు 60 వేల జీతం రావడానికి మీరు చదవాల్సింది
డిప్లొమా ఇన్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్
డిగ్రీ/ఇంజనీరింగ్ చదవాల్సిన అవసరం లేదు.
BBC 5/2 హిమనీనగర్, నగరాలు, గుంటూరు 91829 50920
రూ.7500/- ల స్పోకెన్ ఇంగ్లీష్ & గ్రామర్ క్లాసులు ఉచితం.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
పద్మశాలి కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు పద్మశాలి కుల వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి పద్మశాలి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (30 నవంబరు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

పులుల గణనకు సర్వే

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో పులులు, ఇతర జంతువుల గణన చేపట్టేందుకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని జిల్లా అటవీ అధికారి కృష్ణప్రియ పేర్కొన్నారు. కోటప్పకొండలోని నగరవనంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. డీఎఫ్‌వో మాట్లాడుతూ ప్రతి నాలుగేళ్లకు ఒకసారి గణన చేస్తారన్నారు. ఈసారి డిసెంబర్ 1 నుంచి 8వరకు జిల్లాలో గణన చేపడుతున్నట్లు తెలిపారు. ఈసారి ప్రత్యేకంగా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు. నిర్ణీత వ్యవధిలో గణనను పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా చదివి లక్ష్యం చేరుకోవాలి

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: ప్రణాళికాబద్ధంగా చదివి విద్యార్థులు తమ కలలు సాకారం చేసుకోవాలని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. నల్లపాడు లొయోలా పబ్లిక్ స్కూల్ వజ్రోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథి పెమ్మసాని హాజరై మాట్లాడారు. ఉన్నత ప్రమాణాలు పాటించే విద్యాసంస్థల్లో లొయోలా ఒకటని కొనియాడారు. నమ్మకం, ధైర్యం, వ్యక్తిత్వం అనే మూడు సూత్రాలతో విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. మరో అతిథి ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులకు నిస్వార్థంగా సేవలు అందించటం అభినందనీయమన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి ఏఎంఆర్ ఇండియా లిమిటెడ్ ఛైర్మన్ మహేష్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ వేడుకల్లో తాను పాల్గొనడం గర్వకారణంగా ఉందన్నారు. కరస్పాండెంట్ డాక్టర్ పి. ఆంతోనీ మాట్లాడుతూ 1964లో 13 మంది విద్యార్థులతో మొదలైన పాఠశాల..నేడు వేల మంది విద్యార్థులకు విద్య అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా అతిథులు వజ్రోత్సవ సావనీరు ఆవిష్కరించారు. క్రీడలు, చదువులో రాణించిన పలువురు విద్యార్థులను ఘనంగా సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఫాదర్ స్టానిస్‌లాస్, ప్రిన్సిపల్ సహయరాజు తదితరులు పాల్గొన్నారు.

సావనీర్ ఆవిష్కరిస్తున్న కేంద్రమంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యే రామాంజనేయులు తదితరులు

పారిశ్రామికవాడల అభివృద్ధికి చర్యలు

తాడేపల్లి, న్యూస్‌టుడే: పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోని పారిశ్రామిక వాడల్లో అవసరమైన మౌలిక వసతులు సిద్ధంగా ఉన్నట్లు ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డేగల ప్రభాకర్‌రావు పేర్కొన్నారు. తాడేపల్లిలోని ఆ సంస్థ రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు అహర్నిశలు కష్టపడుతున్నారని తెలిపారు. పారిశ్రామికాభివృద్ధికి తమ సంస్థ నుంచి రుణాలు ఇవ్వాలని సంకల్పించినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఉన్న ఏపీఐడీసీ రిజిస్ట్రార్ ప్రధాన కార్యాలయాన్ని ఏపీకి తీసుకురావాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఇటీవల విశాఖలో జరిగిన గ్లోబల్ సమ్మిట్‌లో కుదిరిన ఒప్పందాల మేరకు 16 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయని చెప్పారు.

మాట్లాడుతున్న డేగల ప్రభాకర్‌రావు

నిర్మాణ రంగ సంస్థలకు ప్రభుత్వ ప్రోత్సాహం

- సామాన్యుల సొంతింటి కల నెరవేర్చేందుకు అనేక సంస్కరణలు
- రాజధాని ప్రాంతంలో నిబంధనలు మరింత సులభతరం
- 'ఈనాడు ప్రాపర్టీషో- 2025'లో సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: 'సామాన్యులు సొంతిల్లు నిర్మించుకునేందుకు అవసరమైన పూర్తి సహకారం ప్రభుత్వం అందిస్తోందని, వారి కల నెరవేర్చేందుకు అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి.. నిబంధనలను మరింత సులభతరం చేస్తున్నామని సీఆర్‌డీఏ కమిషనర్ కె.కన్నబాబు వెల్లడించారు. విజయవాడ బృందావన కాలనీలోని ఎ కన్వెన్షన్ సెంటర్‌లో రెండు రోజుల పాటు నిర్వహించే 'ఈనాడు ప్రాపర్టీ షో'ను ఆయన శనివారం ప్రారంభించారు. కమిషనర్ మాట్లాడుతూ.. వివిధ రాష్ట్రాల్లో నిర్మాణ రంగంలో అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను లోతుగా పరిశీలించిన తర్వాత.. దేశంలో మరెక్కడా లేని విధంగా ఇటు కొనుగోలుదారులు, అటు భవన నిర్మాణ సంస్థలకు ప్రయోజనం చేకూరేలా సంస్కరణలు చేశామని చెప్పారు. స్థిరాస్తి రంగ అభివృద్ధి గణనీయంగా ఉండబోతోంది.. అమరావతి రాజధాని ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకోవడానికి అవసరమైన అనుమతులను సులభతరం చేస్తున్నాం.. సామాన్యుల ఇంటి కలను నెరవేర్చడానికి. . 15 ఏళ్లుగా 'ఈనాడు ప్రాపర్టీ షో' నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. కొనుగోలుదారులు, నిర్మాణ సంస్థలను ఒకే వేదిక పైకి తీసుకొచ్చి.. ఇద్దరికీ ప్రయోజనం చేకూరేలా చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

కొనుగోలుదారుల కోసమే.. : ఇళ్లు, అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్లు, ఓపెన్ ప్లాట్లు కొనుగోలు చేయాలనుకునే వారి కోసం ప్రాపర్టీషో ఏర్పాటు చేసినట్లు 'ఈనాడు' విజయవాడ యూనిట్ ఇన్‌ఛార్జి సి. హెచ్. కె.కిశోర్‌కుమార్ పేర్కొన్నారు. స్థిరాస్తి, భవన నిర్మాణ సంస్థలు, బ్యాంకులను ఒకే వేదిక పైకి తీసుకొచ్చామని తెలిపారు. ప్రాపర్టీ షో టైటిల్ స్పాన్సర్‌గా సన్‌సిరి ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, పవర్డ్ బై హరివిల్లు ప్రమోటర్స్ అండ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్, డైమండ్ స్పాన్సర్‌గా హోమ్ ల్యాండ్ అవెన్యూస్ ప్రైవేట్ లిమిటెడ్, గోల్డ్ స్పాన్సర్‌గా వీఆర్ఆర్ కన్‌స్ట్రక్షన్స్, సిల్వర్ స్పాన్సర్‌గా చతుర్భుజ ప్రాపర్టీస్ ఇన్‌ఫ్రా వ్యవహరించాయి.

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సన్ సిరి ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో కిలారు నాగార్జున. చిత్రంలో వీఆర్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ ప్రతినిధి ఎం.నారాయణరెడ్డి, హరివిల్లు ప్రమోటర్స్ అండ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో జాస్తి ప్రసన్నకుమార్, 'ఈనాడు' విజయవాడ యూనిట్ ఇన్‌ఛార్జి సీహెచ్‌కే కిశోర్‌కుమార్, హోమ్ ల్యాండ్ అవెన్యూస్ ప్రతినిధి హనుమంతరావు, చతుర్భుజ ప్రాపర్టీస్ ఇన్‌ఫ్రా డైరెక్టర్ దోనేపూడి శ్రీకాంత్

సందర్శకులకు బహుమతులు

ప్రాపర్టీ షోని సందర్శించిన వారికి బహుమతులు ఇస్తున్నారు. బీఎస్ఆర్ గోల్డ్ డైమండ్స్, ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ గిఫ్ట్ స్పాన్సర్లుగా వ్యవహరిస్తున్నాయి. శనివారం షోని సందర్శించిన వారికి ఇచ్చిన కూపన్ల నుంచి లక్కీ డ్రా తీశారు. నలుగురికి బహుమతులు అందజేశారు. ఆదివారం కూడా లక్కీ డ్రా ఉంటుంది.

నేటితో ముగియనున్న ప్రాపర్టీ షో

ఎ కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం నిర్వహించిన 'ఈనాడు' ప్రాపర్టీ షో సందర్శకులతో కళకళలాడింది. ఇది ఆదివారం కూడా కొనసాగనుంది. రాత్రి 8 గంటల వరకు మాత్రమే ఉంటుంది. సొంతింటి కల సాకారం చేసుకోవాలనుకునే వారు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

లక్కీ డ్రా విజేత జగదీశ్వరరావుకు బహుమతి అందజేస్తున్న స్పాన్సర్లు

అత్యుత్తమ రాజధానిగా అమరావతి

రాజధాని అమరావతిలో అత్యాధునికమైన సాంకేతికతతో భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడేలా భవనాలు నిర్మిస్తున్నారు. ఇది ప్రపంచంలోనే అత్యుత్తమ రాజధానిగా మారబోతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి ఊపందుకుంది. వచ్చే ఐదేళ్లలో ఊహకు అందని స్థాయిలో జరుగుతోంది. కొన్నేళ్లుగా స్థిరాస్తి రంగంలో ఉంటూ విజయవాడ, గుంటూరులో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించాం. నాణ్యతా ప్రమాణాలతో పాటు సీఆర్‌డీఏ నిబంధనలు అనుసరిస్తున్నాం. అందుకే.. వెంచర్ వేసిన ప్రతిసారీ ఒకసారి కొనుగోలు చేసిన వినియోగదారులే 25 నుంచి 30 శాతం మళ్లీ వచ్చి కొనుగోలు చేస్తుంటారు. మాపై ఉన్న నమ్మకానికి ఇదే నిదర్శనం. ఇటీవల కాజ, తాడికొండ, పెనమలూరులో వేసిన వెంచర్లు వెంటనే అమ్ముడయ్యాయి. ప్రస్తుతం గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని పలకనూరు, కృష్ణా జిల్లాలోని పామర్రు, గంగూరులో వెంచర్లు సిద్ధంగా ఉన్నాయి. **- కిలారు నాగార్జున, సన్ సిరి ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో**

వినియోగదారుల ఆదరణతో రాణిస్తున్నాం

సీఆర్‌డీఏ నిబంధనలు అనుసరించి వెంచర్లు వేయడం, వసతులు కల్పించడం వల్లే వినియోగదారుల ఆదరణ, నమ్మకాన్ని పొందుతున్నాం. అందుకే 20కి పైగా వెంచర్లు వేయగా.. కొద్ది రోజుల్లోనే ఓపెన్ ప్లాట్లు అయిపోయాయి. ప్రస్తుతం గండిగుంటలో 60 ఎకరాల్లో వెంచర్ వేశాం. ఓపెన్ ప్లాట్లు, ఇంటిగ్రేటెడ్, గేటెడ్ కమ్యూనిటీ ఏర్పాటు చేస్తాం. మచిలీపట్నంలో 40 ఎకరాల్లో, ఆగిరిపల్లి, పరిటాలలో వెంచర్లు వేశాం. రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పరిసర ప్రాంతాలు.. జోరుగా అభివృద్ధి చెందుతున్నాయి. **-జాస్తి ప్రసన్నకుమార్, హరివిల్లు ప్రమోటర్స్ అండ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో**

కోరుకున్న రీతిలో నిర్మాణాలు

వినియోగదారులు కోరుకునే విధంగా ఆధునిక హంగులతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అపార్టుమెంట్లు, కమర్షియల్ కాంప్లెక్సు నిర్మిస్తున్నాం. నాణ్యత, ప్రమాణాలను పాటించడం వల్ల త్వరగా కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం హోంల్యాండ్ బృందావనం పేరుతో ఉప్పులూరు, విజయవాడ గాంధీనగర్‌లో కమర్షియల్ కాంప్లెక్స్, రైల్వేస్టేషన్ సమీపంలో మరో కాంప్లెక్స్ నిర్మించాం. త్వరలో పామర్రులో వెంచర్ వేస్తున్నాం. **- వి.దుర్గాప్రసాద్, హోమ్ ల్యాండ్ అవెన్యూ మేనేజింగ్ డైరెక్టర్**

అందరికీ అందుబాటు ధరల్లో..

కొన్నేళ్ల నుంచి స్థిరాస్తి వ్యాపార రంగంలో ఉన్నాం. ప్రజలు ఇష్టపడే ఆధునిక హంగులతో అపార్టుమెంట్లు నిర్మించాం. ఎంతోమంది సొంతింటి కల సాకారం చేశాం. పోరంకి పరిధిలో 4.33 ఎకరాల్లో గేటెడ్ కమ్యూనిటీ నిర్మిస్తున్నాం. విశాలమైన రహదారులు, భూగర్భ మురుగు నీటి వ్యవస్థ, పార్కు తదితర వసతులు కల్పిస్తున్నాం. డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాటు కొన్నవారికి కారు పెట్టుకునేందుకు రెండు పార్కింగులు ఇస్తున్నాం. విజయవాడ నగరం, రాజధాని అమరావతి ప్రాంతాల్లో ఉండడం వల్ల పోరంకి ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతోంది. ఫ్లాట్లు కొనేందుకు మరింత ఆసక్తి చూపుతున్నారు. **- గోపాలం బ్రహ్మయ్య, వీఆర్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ డైరెక్టర్**

నగర పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి

విజయవాడ పరిసర ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. అన్ని వసతులు కల్పించడం వల్ల వివిధ ప్రాంతాల ప్రజలు నగర సమీప ప్రాంతాల్లో ఉండడానికి ఆసక్తి చూపుతున్నారు. దీనివల్ల పెట్టిన పెట్టుబడికి కచ్చితంగా లాభాలు వస్తాయి. పరిటాల, పెనమలూరులో వేసిన వెంచర్లు అమ్మేశాం. ప్రస్తుతం చెవిటికల్లు వెంచర్‌లో ఓపెన్ ప్లాట్లు అమ్ముతున్నాం. రెండో దశలో పెనమలూరులో ఇండిపెండెంట్ గృహాలు, బందరు రోడ్డులో మెగా ప్రాజెక్టు, తాడిగడపలో అపార్టుమెంట్లు నిర్మించనున్నాం. వీటిని కొద్ది రోజుల్లో ప్రారంభిస్తాం. మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ధరలు ఉంటాయి. **- దోనేపూడి శ్రీకాంత్, చతర్భుజ ప్రాపర్టీస్ ఇన్‌ఫ్రా డైరెక్టర్**

గృహ హింస బాధితులకు న్యాయ సహాయం చేస్తాం

'ఈనాడు' ఫోన్ ఇన్‌లో జిల్లా అధికారి ప్రసూన

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే

ఈనాడు మీతోడు

గృహ హింస బాధితులకు చట్టపరంగా న్యాయ సహాయం అందజేయడంతోపాటు వారికి అండగా ఉంటామని జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ అధికారి పి.పి.జి.ప్రసూన తెలిపారు. శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫోన్ కాల్స్‌కు ఆమె స్పందిస్తూ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. బాధితులకు ప్రభుత్వ పరిధిలో సహాయం చేస్తామన్నారు. బాలలను పనిలో పెట్టుకునే సంస్థలు, దుకాణాల నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆ శాఖ గృహహింస చట్టం, వన్‌స్టాప్ కేంద్రం లీగల్ కౌన్సిలర్లు కె.పద్మ, ఎ.విజయలక్ష్మి న్యాయ అంశాలు తెలిపారు. వివరాలివీ.

ఫోన్‌లో సమస్యలు వింటున్న ప్రసూన, చిత్రంలో లీగల్ కౌన్సిలర్లు ఎ.విజయలక్ష్మి, కె.పద్మ

కుమారుడిని కలవొచ్చు... తన కుమార్తె, అల్లుడు కోర్టు నుంచి విడాకులు పొందడంతో కుమారుడిని తండ్రి తీసుకెళ్లారని.. తల్లితోపాటు తాము కలిసేందుకు ఒప్పుకోవడం లేదని పెదనందిపాడు మండలం అన్నపర్రు గ్రామానికి చెందిన మహిళ తెలిపారు. విడాకులు పొందినా తల్లి కుమారుడిని కలిసే అవకాశం చట్టంలో ఉంది. . మహిళా ప్రాంగణానికి వస్తే ఏం చేయాలనేది చెబుతామని లీగల్ కౌన్సిలర్ పద్మ తెలిపారు.

కౌన్సెలింగ్‌కు పిలుస్తాం.. కొందరు మహిళలు తమ భర్తల చేతిలో గృహహింసకు గురవుతున్నామని చెప్పగా.. గుంటూరులోని జిల్లా మహిళా ప్రగతి ప్రాంగణంలో ఉన్న గృహహింస నివారణ విభాగం అధికారులను కలిస్తే వివరాలు నమోదు చేసుకుని అవసరమైన సహాయం చేస్తామన్నారు. ఇరువర్గాలను కౌన్సెలింగ్‌కు పిలిచి రాజీకి ప్రయత్నిస్తామని, అప్పటికీ అంగీకరించకుంటే పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేయించి పోలీసుల ద్వారా కోర్టులో ప్రవేశ పెట్టిస్తామన్నారు.

★ తెనాలి మండలం బుర్రిపాలెంకు చెందిన లక్ష్మి ప్రభుత్వం సరఫరా చేస్తున్న పోషకాహారాన్ని సాంకేతిక కారణాలు చూపి అంగన్‌వాడీ కేంద్రంలో ఇవ్వడం లేదన్నారు. దీనిపై అధికారి స్పందిస్తూ..తెనాలి సీడీపీవోతో మాట్లాడి పోషకాహారం అందజేసేలా చూస్తామన్నారు.

బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు.. గుంటూరు నగరం పట్నంబజారు, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లో బాలలను దుకాణాలు, సంస్థల్లో పనిలో పెట్టుకుంటున్నారని పలువురు ఫిర్యాదు చేశారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులను పంపించి తనిఖీలు నిర్వహించి బాలలను విడిపించటంతో పాటు సంస్థలపై చర్యలు తీసుకునేలా కార్మికశాఖ అధికారులతో మాట్లాడతామన్నారు.

★ జీసీపీఎస్ బాండ్లు ఇచ్చారని.. బాలికల వయసు 18 సంవత్సరాలు పూర్తయినా ప్రభుత్వం ప్రకటించిన రూ.లక్ష నగదు చెల్లించడం లేదని గుండ్లపాలెం గ్రామస్థుడు తెలపగా..ప్రస్తుతం ఈ పథకం అమలులో లేదని.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు.

★ తన మేనకోడలు మరణానికి కారకులైన భర్త కుటుంబీకులపై చర్యలు తీసుకోవడంలో జాప్యం జరుగుతోందని ఒకరు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై రాష్ట్ర అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు కమిటీ ఏర్పాటు చేశారని.. వారే పరిశీలిస్తారని వివరించారు.

పునరావాసం కల్పిస్తాం.. ఒంటరి మహిళలు, భర్తలు వదిలేసిన బాధితులను జిల్లాలోని గుంటూరు, నంబూరు, తెనాలిలోని శక్తి సదనాల్లో చేర్పించి పునరావాసం కల్పిస్తామన్నారు. పదో తరగతి విద్యార్హత కలిగిన మహిళలకు వివిధ కోర్సుల్లో శిక్షణ ఇప్పించి జీవనోపాధి అవకాశాలు కల్పిస్తామని వివరించారు.

పీరియాడిక్ టేబుల్ పఠనంలో శ్రీవిద్య ఘనత

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: గుంటూరులోని నెక్స్‌జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థిని శ్రీవిద్య వేము (12) పీరియాడిక్ టేబుల్‌ను 0.35:96 సెకన్లలో పఠించింది. ఏపీ అడ్మిషన్స్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఎం డీమ్డ్ వర్సిటీలో గిన్నిస్ బుక్ రికార్డు కోసం ప్రొఫెసర్ సీవీ టోమి, సీఏఎస్ డీన్, కెమిస్ట్రీ విభాగం సీనియర్ ప్రొఫెసర్ సీపీరావు సమక్షంలో ఈ ఘనత సాధించింది. పాఠశాల పుస్తక ప్రదర్శనలో పీరియాడిక్ టేబుల్‌ను గమనించి.. రసాయనశాస్త్రంపై ఆసక్తి పెరిగిందని శ్రీవిద్య తెలిపింది. నాటి నుంచి ఈ ఘనత సాధించేందుకు ప్రయత్నం చేశానని చెప్పింది. కార్యక్రమంలో ఆమె తల్లిదండ్రులు, స్కూల్ ప్రిన్సిపల్ సుధీర్‌కృష్ణన్ పాల్గొన్నారు. శ్రీవిద్యను సీవీ టోమీ, ప్రొఫెసర్ సీపీరావు అభినందించారు.

శ్రీవిద్యను అభినందిస్తున్న ఎస్ఆర్ఎం వర్సిటీ సిబ్బంది

ఒక వారంలో డెంటల్ ఇంప్లాంట్స్ తో మీ చిరు నవ్వును మెరుగు పరుచుకోండి

Elegance Restored. Confidence Redefined.
A Confydentz Smile - Timeless and True.

డా॥ రంజిత్ కుమార్ పెరవలి
MDS; ORAL & Maxillofacial surgeon
Fellow of International Congress of oral Implantology
Masters & Teacher In International Implant foundation
NABH
కాన్ఫిడెంట్జ్
డెంటల్ & ఇంప్లాంట్స్ సెంటర్
విద్యానగర్ మెయిన్ రోడ్డు, చంద్రమౌళి నగర్, గుంటూరు.
095422 76777

91.9 FM Vijayawada
91.9 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈస్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

ఇరుకుపాలెం ఎంపీటీసీ సభ్యురాలి రాజీనామా ఆమోదం

జిల్లాపరిషత్తు: పల్నాడు జిల్లా ఇరుకుపాలెం ఎంపీటీసీ సభ్యురాలు బత్తుల విజయలక్ష్మి తన పదవికి రాజీనామా చేశారు. ఆమె రాజీనామాను ఆమోదిస్తూ జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె శుక్రవారం సీఈవోని కలిసి రాజీనామాపత్రం అందజేశారు. ఇరుకుపాలెం-2 అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్తగా ఎంపికవడంతో ఎంపీటీసీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆమె లిఖితపూర్వకంగా తెలిపారు. దాంతో సీఈవో ఆమోదించి ఆ స్థానం ఖాళీ ఏర్పడినట్లు ప్రకటించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు నివేదిక పంపారు.

కళల పరిరక్షణకు ప్రభుత్వాలు చొరవ చూపాలి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: దేశ సంస్కృతి సంప్రదాయలకు ప్రతీక కళలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహించిన 'స్వరలయ తెనాలి ఉత్సవ్' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కళలను కాపాడుకునేందుకు ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు. అలాగే ప్రజలు కూడా సహకరించాలని కోరారు. అమరావతి రాష్ట్ర జేఏసీ ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. వేదిక వ్యవస్థాపకుడు సాయి లక్కరాజు దాదాపు మూడు దశబ్దాలుగా కళలకు ప్రాచుర్యం కల్పిస్తుండటం సంతోషకరమన్నారు. తెనాలి తహసీల్దార్ కె.వి.గోపాలకృష్ణ, కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం, రోటరీ సహాయ గవర్నర్ ఈదర పూర్ణచంద్, దుర్గామల్లేశ్వరస్వామి ఆలయ ట్రస్టుబోర్డు సభ్యుడు తోటకూర వెంకటరమణరావు, ఎస్‌బీఐ ఏజీఎం వి.వి.జగదీష్ కుమార్, వరల్డ్ తెలుగు ఫెడరేషన్ కె.లక్ష్మీమోహనరావు మాట్లాడారు. వివిధ రంగాల్లోని ప్రముఖులు నిర్మలా రమేష్, కాటూరి వెంకటేశ్వరరావు, ఉమ్మలనేని ధర్మారావు, దీపాల సత్యనారాయణ, కనపర్తి బాబూరావు, టి.వి.ఎస్.శాస్త్రి, కొల్లి రామాంజనేయప్రసాద్, టి.ఎస్.ఆర్ బ్రహ్మాచారి, పద్మజా ప్రభాకర్, బెజ్జం నాగమణి, మేకతోటి ప్రభాకర్, అక్కల రామకృష్ణ, జి.రాజశేఖర్, బొల్లిముంత కృష్ణ, అబ్దుల్ రజాక్‌కు 'స్వరలయ తెనాలి ఉత్సవ్' పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమానికి డీసీసీబీ విశ్రాంత సీఈవో డి.సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.

వేదికపై ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, లక్కరాజు సాయి, పురస్కార గ్రహీతలు, తదితరులు

ఎయిమ్స్‌లో అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

మంగళగిరి, న్యూస్‌టుడే: 'ఇమేజ్ - గైడెడ్ కాడవేరిక్ హ్యాండ్స్ ఆన్ మస్క్యులోస్కెలెటల్ ఇంటర్వెన్షన్'పై రెండు రోజులపాటు జరిగే రెండో అంతర్జాతీయ సదస్సు మంగళగిరి ఎయిమ్స్‌లో శనివారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ఎయిమ్స్ సీఈవో అహంతేమ్ శాంతాసింగ్ శనివారం ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ (ఏపీఎంసీ) ఛైర్మన్ డాక్టర్ శ్రీహరిరావు సదస్సుకు హాజరయ్యారు. ఆసియన్ పసిఫిక్ ఇంటర్నేషనల్ రేడియాలజీ, ఇంటర్వెన్షన్ అసోసియేషన్ సహకారంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సదస్సుకు ఏడు దేశాల నుంచి ఫ్యాకల్టీ నిపుణులు హాజరై.. భుజం, మోచేయి, మణికట్టు, చేయి, తుంటి, మోకాలు, చీలమండ, పాదాలు తదితర భాగాల్లో చికిత్సకు నిర్వహించే అధునాతన మస్క్యులోస్కెలెటల్ ఇంటర్వెన్షన్ పద్ధతులను వివరించారు. కచ్చితత్వం, ఉత్తమ క్లినికల్ పద్ధతులపై పట్టుసాధించేందుకు ఈ తరగతులు దోహదపడతాయని, నైపుణ్యంతో కూడిన వైద్య సేవలు అందించేందుకు ఎయిమ్స్ కృషి చేస్తోందని అహంతేమ్‌శాంతాసింగ్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా వంద మందికిపైగా ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొని ఆచరణాత్మక శిక్షణ తీసుకున్నారు.

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎయిమ్స్ సీఈవో అహంతేమ్‌శాంతాసింగ్, పక్కన అతిథులు

పగలు రెక్కీ... చీకట్లో చోరీ

ముగ్గురు దొంగల అరెస్టు

నిందితుల వివరాలు తెలుపుతున్న ఎస్పీ వకుల్‌జిందాల్, ఏఎస్పీ రమణమూర్తి, డీఎస్పీ మురళీకృష్ణ, సీఐ నాగుల్ మీరా

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఇళ్లల్లో చోరీలకు పాల్పడిన ముగ్గురు దొంగలను మేడికొండూరు పోలీసులు అరెస్టు చేశారు. శనివారం పోలీసు కార్యాలయంలో నిందితుల వివరాలను ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. పాలడుగు గ్రామంలో వీరయ్య అనే వ్యక్తి ఇంట్లో ఈ నెల 3న దొంగలు పడి 86 గ్రాముల బంగారు ఆభరణాలు, 150 గ్రాముల వెండి వస్తువులు, రూ.40 వేల నగదు చోరీ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్పీ ఆదేశాలతో తుళ్లూరు డీఎస్పీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో సీఐ నాగుల్ మీరా కేసు దర్యాప్తు చేశారు. ఐటీకోర్ సీఐ నిస్సార్‌బాషా సాంకేతిక సహకారం అందించడంతో ముగ్గురు నిందితులు పేరేచర్ల మీదుగా పలకలూరు రోడ్డుపై వెళ్తుండగా అరెస్టు చేశారు.

జైల్లో పరిచయం..

విజయవాడ వాంబేకాలనీకి చెందిన దేవరకొండ రాంబాబు (55), చిలకలూరిపేటకు చెందిన తుపాకుల వెంకటేశ్, చిలకలూరిపేట మండలం కావూరుకు చెందిన బొమ్మల విజయ్‌లకు జైలులో పరిచయం ఏర్పడింది. బయటకొచ్చాక నరసరావుపేట బస్టాండ్ వద్ద ఓ లాడ్జిలో గది అద్దెకు తీసుకుని ఉంటున్నారు. తాళాలు వేసి ఉన్న ఇళ్ల వద్ద పగటిపూట రెక్కీ నిర్వహించి రాత్రివేళల్లో దొంగతనాలు చేసేవారు. ఆ డబ్బుతో జల్సాలు చేసుకునేవారు. రాంబాబుపై ఆంధ్ర, తెలంగాణల్లో 120 వెంకటేశ్‌పై 50 చోరీ కేసులున్నాయి. విజయ్‌పై చిలకలూరిపేటలో రౌడీషీట్ నమోదైంది. ఇతనిపై చిలకలూరిపేట, మార్టూరు, నరసరావుపేటల్లో హత్య, దోపిడీ, దొంగతనాలు కలిపి మొత్తం 8 కేసులున్నాయి. ముగ్గురి నుంచి రూ.12 లక్షల విలువైన 86 గ్రాముల బంగారు ఆభరణాలు, 150 గ్రాముల వెండి వస్తువులు, ద్విచక్రవాహనాలు, చరవాణులు జప్తు చేసినట్టు ఎస్పీ తెలిపారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 118, రిటైల్ ధర - 145, చికెన్ విత్‌స్కిన్ - 210, చికెన్ స్కిన్‌లెస్ - 239.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -113 రిటైల్ ధర 140 చికెన్ విత్ స్కిన్ - 203, చికెన్ స్కిన్‌లెస్ - 231.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 126, 135, 146 చికెన్ విత్ స్కిన్ - 236 చికెన్ స్కిన్‌లెస్ - 246.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 650 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.98/-.

ప్రజా ప్రకటన మా క్లయింట్ శ్రీ **యాదాల వెంకట గోపాల కృష్ణమూర్తి,** నివాసం: డోర్ నెం. 3-6-69/B/20/2, బషీర్‌బాగ్, అవంతి నగర్ కాలనీ, హైదరాబాద్ వారి సూచనల మేరకు ప్రజలకు తెలియజేయడమేమనగా.. మా క్లయింట్ గారు గతంలో **జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ** (GPA) డాక్యుమెంట్ నెం. **5246/2025, తేది 31-10-2025,** SRO పెదకాకాని వద్ద శ్రీ **ఓరుగంటి లక్ష్మీ నారాయణ** గారికి కేవలం షెడ్యూల్ ఆస్తి పరిరక్షణ మరియు నిర్వహణ కొరకు మాత్రమే జారీ చేసియున్నారు. అయితే తరువాత తెలిసిన విషయమేమనగా పై శ్రీ **ఓరుగంటి లక్ష్మీ నారాయణ** గారు మా క్లయింట్‌కు తెలియకుండా GPA (డాక్యుమెంట్ నెం. 5246/2025, SRO పెదకాకాని) ఆధికారం ఆధారం చేసుకొని మా క్లయింట్‌కు చెందిన మరో ఆస్తిని డాక్యుమెంట్ నెం. 5478/2025, SRO పెదకాకాని ద్వారా విక్రయించినట్లు మా క్లయింట్ గారికి తెలిసినది. ఈ అవకతవక లావాదేవీ తెలిసిన వెంటనే మా క్లయింట్ ప్రస్తుత GPAను తక్షణమే రద్దు చేయాలని నిర్ణయించుకున్నారు. ప్రస్తుతం పై GPAను రద్దు చేసే క్యాన్సిలేషన్ డీడ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఉన్నారు. దీనికి సంబంధించిన నోటీసు పెదకాకాని సబ్ రిజిస్ట్రార్ గారికి ఇప్పటికే అందజేయబడింది అందువలన ఇకముందు పై శ్రీ ఓరుగంటి లక్ష్మీ నారాయణ గారిని మా క్లయింట్ శ్రీ యాదాల వెంకట గోపాల కృష్ణమూర్తి గారి GPA హోదాలో ఏట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దు. అలాగే ఆయనతో ఎటువంటి లావాదేవీలు, ఒప్పందాలు, అమ్మక ఒప్పందాలు, అగ్రిమెంట్లు చేయకండి. ఆయన ఇచ్చే ఒప్పందాలు, రసీదులు, చెక్కులు మా క్లయింట్‌కు చెల్లుబాటు కావు, వాటికి మా క్లయింట్ ఎటువంటి బాధ్యత వహించరు. ఇకపై ఎవరికైనా ఆయన చేత మోసం జరిగితే దాని పట్ల మా క్లయింట్‌కు ఎటువంటి బాధ్యత ఉండదు.
షెడ్యూలు: గుంటూరు జిల్లా - పెదకాకాని సబ్ డివిజన్ - నంబూరు గ్రామ పంచాయితిలో డి.నెం/సర్వే నెం.124-Aలో చదరపు గజాలు 2420 విస్తీర్ణం, డి.నెం/సర్వే నెం.124-Bలో చదరపు గజాలు 1210 విస్తీర్ణం, డి.నెం/సర్వే నెం.124-Cలో చదరపు గజాలు 2395.8 విస్తీర్ణం, డి.నెం/సర్వే నెం.124-Dలో చదరపు గజాలు 2395.8 విస్తీర్ణం, డి.నెం/సర్వే నెం.124-Eలో చదరపు గజాలు 2420 విస్తీర్ణం ఉన్నవి. పై భూముల మొత్తం విస్తీర్ణం చదరపు గజాలు 10841.6, A.P. Capital Region Development Authority (AP C.R.DA) వారు ఫైల్ నెం. LP.No.17/2025/1168/PDAKNI/DPMS, తేది: 08-05-2025 ద్వారా ఆమోదించిన లేఅవుట్ ప్రకారం లేఅవుట్‌లో ప్లాట్ నెం. 3 కింద చదరపు గజాలు 153 విస్తీర్ణం గల ఓపెన్ భూమి **సరిహద్దులు: తూర్పు:** 30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు, **దక్షిణం:** ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం. 2-47.1 అడుగులు, **పడమర:** తులాబందుల నాగేశ్వరరావు గారి ఆస్తి-30 అడుగులు, **ఉత్తరం:** ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం. 4-44.9 అడుగులు.
వారి తరపున : **ముంతెన భార్గవ రాజు (వర్మ) యస్.ఆర్.దుర్గా ప్రసాద్,** హైకోర్టు అడ్వకేట్స్, విజయవాడ. సెల్ : 95050 98780

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

ఆనందం... ఇంటింతై!

విజయవాడ బృందావన కాలనీలోని 'ఏ' కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం 'ఈనాడు ప్రాపర్టీ షో-2025'ను సీఆర్‌డీఏ కమిషనర్ కె.కన్నబాబు ప్రారంభించారు. పక్కనే.. వశిష్ఠ ప్రాపర్టీస్ సీఈవో ఎం.వి.హనుమాన్, నవ నిర్మాణ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో కిలారు నాగార్జున, 'ఈనాడు' విజయవాడ యూనిట్ ఇన్‌ఛార్జి సీహెచ్‌కే కిశోర్‌కుమార్ తదితరులు. స్టాల్స్ వద్ద సందర్శకుల సందడి. - న్యూస్‌టుడే, విజయవాడ సిటీ

ప్రాపర్టీ షో ఆదివారం కూడా నిర్వహించనున్నారు.

సంకల్పమొక్కటే.. శ్రీరామరక్ష!

- కాంక్రీట్ భవనాలు తప్ప.. చెట్లే కనిపించవే
- నగరంలో వేడి, కాలుష్య తీవ్రతకు కారణమిదే

☆ **ఇదీ.. విజయవాడ నగరం.** ఎటుచూసినా భవనాలే.. పచ్చదనం మచ్చుకైనా లేదు. ఏటా ఉష్ణోగ్రతలే కాదు.. గాలి కాలుష్యమూ పెరిగిపోతోంది. జనాభాకు కనీసం ఆక్సిజన్ అందించే చెట్లు లేవు. ప్రస్తుతానికి పెద్ద సమస్య కాకున్నా.. భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవనేది నిపుణుల హెచ్చరిక.

☆ **తాడేపల్లి పక్కన** వడ్డేశ్వరంలోని కె.ఎల్.వర్సిటీ ప్రాంగణమిది. ఇక్కడ ఎటు చూసినా పచ్చదనమే. అందుకే చుట్టుపక్కల ఉండే విజయవాడ సహా మిగతా ప్రాంతాలతో పోలిస్తే కనీసం 2-3 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఇక్కడ తక్కువ. గాలి కాలుష్యమూ తక్కువే.

ఈనాడు, అమరావతి

విజయవాడలో ఎన్ని చెట్లున్నాయని.. 2012లో నగరపాలిక లెక్కించి.. 1.38 లక్షలుగా తేల్చింది. గత తెదేపా ప్రభుత్వ హయాంలో 2016లో చెట్లను లెక్కించి.. ఉన్నవే భారీగా తరిగిపోయాయని తేల్చారు. అందుకే విస్తృతంగా మొక్కలు నాటించాలని ప్రణాళిక రూపొందించారు. నగరంలో ఏటా 20-50 వేల మొక్కలు పెంచాలనేది లక్ష్యం. రెండేళ్లు బాగానే చేశారు. ✦ కాలువల వెంట వేలల్లో నాటించారు. ✦ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ నాటించారు. విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలకు మొక్కలిచ్చారు. ✦ ఇంటికో మొక్క నాటాలని అవగాహన కల్పించారు. కానీ.. వైకాపా హయాంలో పూర్తిగా పక్కన పెట్టేశారు.

అత్యధిక జనసాంద్రత.. ప్రపంచంలోనే అత్యధిక జనసాంద్రత నగరాల జాబితాలో 2016లోనే విజయవాడ మూడో స్థానంలో ఉంది. ఒక చదరపు కిలోమీటర్‌కు.. ఢాకా (బంగ్లాదేశ్) 44,100 మంది, హైదరాబాద్ (పాకిస్థాన్) 41,200 మందితో.. 1, 2 స్థానాల్లో ఉండగా.. విజయవాడ 31,200 మందితో మూడో స్థానంలో నిలిచింది. డెమోగ్రాఫియా సంస్థ (అమెరికా).. ప్రపంచంలో ఐదు లక్షల జనాభా దాటిన నగరాలపై చేసిన అధ్యయన వివరాలివి..

మేలుకుందాం... విజయవాడలో 15 లక్షల జనాభా ఉంటే.. కేవలం లక్ష చెట్లు మాత్రమే ఉన్నాయి. అంటే.. ఆక్సిజన్ కొరత ఏ స్థాయిలో ఉందో చూడండి. నగరానికి చుట్టుపక్కల అటవీ ప్రాంతాలు, కొండపై ఉండే చెట్లతో.. మనుగడ సాఫీగా సాగిపోతోంది. ✦ 1987లో జంధ్యాల శంకర్ మేయర్‌గా ఉన్నప్పుడు.. కొండలపై చెట్లు పెరగడానికి హెలికాప్టర్‌తో విత్తనాలు చల్లించారు. నేటి చాలా చెట్లు అప్పటివే. ✦ ఏటా 20-50 వేల మొక్కలు పెంచాలనే ప్రతిపాదనను.. నగరపాలిక మళ్లీ ఆరంభించాలి. ✦ బెంజిసర్కిల్ పైవంతెన నిర్మాణం వేళ.. వేల చెట్లను తొలగించారు. ఆ కొరత తీర్చేలా అడుగుపడాలి.

✦ ఏటా వేసవిలో నమోదయ్యే 40-45 డిగ్రీల ఎండలకు చెట్లు లేకపోవడమే కారణం. ✦ బెజవాడలో ఎండ కంటే.. వేడి గాలుల తీవ్రత రెండు డిగ్రీలు అధికం. చెట్ల లేమి.. గాలిలో తేమ శాతం అసమతుల్యతే కారణం.

BANK { Clerks POs
RRB (Railway Recruitment Board) SSC (Staff Selection Commission)
and All other Competitive Exams
Batches on } 8-12-2025 (6.30 am - 9.30 am)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

RAILWAY RECRUITMENT BOARD
Notifications Released
NTPC UNDER GRADUATES 3058 VACANCIES L D : 4-12-25
JE 2569 VACANCIES L D : 30-11-25
మా ప్రత్యేకతలు :
2000 పేజీల మెటీరియల్ (తెలుగు / ఇంగ్లీషులలో)
తెలుగు మీడియంలో క్లాసుల నిర్వహణ
అనుభవజ్ఞులైన విషయ నిపుణులచే బోధన
ప్రతిరోజూ 3 గంటల చొప్పున కోచింగ్
లైబ్రరీ సదుపాయం, ఆన్‌లైన్ మోడల్ టెస్టుల నిర్వహణ
తెలుగు మీడియం క్లాసులు ప్రారంభం 10-12-2025 (5 pm - 8 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

భక్తుల సౌలభ్యం కోసమే 'భవానీ దీక్షా 2025' యాప్

ఇంద్రకీలాద్రి: 'భవానీ దీక్షా 2025' మొబైల్ యాప్‌ను దీక్షాధారులు, భక్తులు వినియోగించుకోవాలని దుర్గగుడి ఈవో శీనానాయక్ సూచించారు. డిసెంబరు 11 నుంచి 15 వరకు భవానీ దీక్షల విరమణ పురస్కరించుకొని శనివారం అధికారుల సమావేశంలో ఈవో దిశానిర్దేశం చేశారు. దీక్షల విరమణ ఐదు రోజులు ఆర్జిత సేవా టికెట్ల విక్రయాలు నిలిపి వేసినట్లు ప్రకటించారు. డిసెంబరు 4న కలశ జ్యోతి ఉత్సవానికి ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. యాప్‌లో భక్తులకు అవసరమైన సమాచారం పొందుపరిచామన్నారు. 300 కెమెరాలతో పోలీసులు పర్యవేక్షణ చేస్తారన్నారు. కేశఖండన శాలలో 950 మంది నాయీబ్రాహ్మణులను మూడు షిఫ్టులుగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. 19 కౌంటర్లలో ప్రసాదాలు విక్రయిస్తామన్నారు. 7 లక్షల మంది దీక్షాధారులు వస్తారని అంచనా వేశామన్నారు. 30 లక్షల లడ్డూ ప్రసాదాలను సిద్ధం చేస్తున్నామన్నారు. ఈఈలు కోటేశ్వరరావు, రాంబాబు, ఏసీ రంగారావు, ఏఈవోలు రమేష్, చంద్రశేఖర్, సుధారాణి, గంగాధర్, తిరుమలరావు, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాసంతృప్తే ప్రభుత్వ లక్ష్యం



ప్రజా దర్బార్‌లో సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి రవీంద్ర

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: ప్రజల సంతృప్తే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం ప్రజాదర్బార్ నిర్వహించిన ఆయన.. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పరుగులు పెడుతున్నాయన్నారు. ఒక్క విశాఖ కేంద్రంగా దాదాపు రూ.15లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థతకు నిదర్శనమన్నారు. లక్షలాది మంది యువత భవిష్యత్తు బంగారుమయం కానుందన్నారు. వైద్య కళాశాలల విషయంలో రాద్ధాంతం చేయాలని చూసిన వైకాపా అధ్యక్షుడు జగన్, ఆయన అనుచరగణం చివరకు అభాసుపాలయ్యారన్నారు. విద్య, వైద్యం విషయంలో కూటమి ప్రభుత్వం రాజీపడబోదన్నారు. ప్రజాదర్బార్‌లో ప్రజలు తెలిపిన సమస్యలను పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రహదారి ప్రమాదాల్లో మృతిచెందిన తెదేపా కార్యకర్తలు మస్తాన్, సుబ్బారావులకు పార్టీ సంక్షేమ నిధి నుంచి రూ.5 లక్షల చొప్పున మంజూరైన చెక్కులను వారి కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. కూటమి నాయకులు గొర్రెపాటి గోపీచంద్, కుంచె నాని, బాబాప్రసాద్, గోపు సత్యనారాయణ, లోగిశెట్టి వెంకటస్వామి, కాగిత వెంకటేశ్వరరావు, సోడిశెట్టి బాలాజీ, లంకె నారాయణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఎల్‌బీ ఫలితాల విడుదల

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: కృష్ణా విశ్వవిద్యాలయ పరిధిలోని అనుబంధ కళాశాలలకు సంబంధించి ఎల్ఎల్‌బీ-2, బీఏ ఎల్ఎల్‌బీ-2, 6 సెమిస్టర్ ఫలితాలను శనివారం విడుదల చేశారు. ఎల్ఎల్‌బీ-2లో 77.78 శాతం, బీఏ ఎల్ఎల్‌బీ-2లో 87.79 శాతం, బీఏ ఎల్ఎల్‌బీ-6లో 94.12 శాతం చొప్పున ఉత్తీర్ణత సాధించినట్లు పరీక్షల నియంత్రణాధికారి పి.వీరబ్రహ్మాచారి తెలిపారు. పునఃమూల్యాంకనం కోసం నిర్ణీత రుసుము చెల్లించి డిసెంబరు 8లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చన్నారు.

ఉన్నాయంతే.. వెలగవంతే..!

నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారిపై చిమ్మచీకట్లు అలముకున్నాయి. కంకిపాడు మండలం దావులూరు టోల్‌ప్లాజా సమీపంలో, కంకిపాడు వద్ద పైవంతెనపై, కామయ్యతోపు వద్ద ఒక్క దీపం కూడా వెలగకపోవడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నెలల తరబడి ఇదే పరిస్థితి ఉన్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. –ఈనాడు, కృష్ణా

EVERY DREAM DESERVES AN ADDRESS
SRINIDHI GROUP
SRINIDHI
SRINIDHI'S prakruthi
SRINIDHI'S VISHVAM
SRINIDHI'S GRANDEUR
15 Min Drive to Core Capital Amaravati
Book your Plot NOW
952 953 9999
srinidhigroup.net | srinidhi_group

ఈ డిపాజిట్లు ఎక్కడి నుంచి వచ్చాయి?

ఈనాడు, అమరావతి: నకిలీ మద్యం వ్యవహారంలో నాలుగో రోజు కస్టడీలోనూ జోగి సోదరుల తీరు మారలేదు. సిట్, ఎక్సైజ్ అధికారుల ప్రశ్నలకు సూటిగా సమాధానాలు ఇవ్వకుండా తప్పించుకునేందుకే ప్రయత్నించారు. శనివారం పూర్తిగా ఆర్థిక వ్యవహారాలు, బ్యాంకు లావాదేవీలపైనే ప్రశ్నలను సంధించారు. జోగి రమేష్, రాము బ్యాంకు లావాదేవీల చిట్టాను తీసి వారి ముందుంచి.. వివరాలు అడిగారు. తమకు గుర్తు లేదని.. తెలీదని చెప్పారని తెలిసింది. మీరే ఏ వ్యాపారాలు చేశారు? ఆదాయ వనరులేంటి? ఎంత రాబడి వచ్చేది? అని పోలీసులు ప్రశ్నించారు. వీటికి కూడా అదే సమాధానమిచ్చారు. వీరి ఖాతాల్లో సొమ్ము క్రెడిట్ అయిన ప్రతి లావాదేవీ గురించి అడిగినా సరిగా సమాధానాలు ఇవ్వలేదు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రశ్నించినా విచారణకు సహకరించకుండా పొడి పొడి సమాధానాలతోనే కాలం వెళ్లబుచ్చారు. సాయంత్రం విచారణ ముగిశాక.. ప్రభుత్వాసుపత్రిలో పరీక్షలు చేయించి, విజయవాడ జైలులో అప్పగించారు. ఆదివారం సాయంత్రంతో కస్టడీ ముగియనుంది.

CHENNAIS AMIRTA
GROUP OF INSTITUTIONS
Reputed Organization - Since 2010
WE ARE HIRING
We are expanding our dynamic team and inviting talented professionals to join our organisation.
❖ Telecallers
❖ Team Leaders
❖ Counselors
❖ Marketing Managers
❖ Marketing Executives
Competitive Salary, Professional Work and Growth Opportunities.
WALK-IN-INTERVIEW
Date: 03.12.2025
Time: 10am - 05pm
Surya Towers, 40-1-21/3, 4th Floor Vijaya Sales Building, MG Road, Labbipet, VIJAYAWADA.
Call: 91009 53842

మా ప్రభుత్వం వచ్చాక.. నువ్వు ఎక్కడున్నా వదలం

✧ జడ్పీ సమావేశంలో సీఈవోకు సభ్యుల బెదిరింపులు ✧ పదేపదే రెచ్చగొట్టిన ఛైర్‌పర్సన్

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

'**ఎ**ల్లకాలం ఈ ప్రభుత్వమే ఉండదు. మా ప్రభుత్వం రాగానే నువ్వు సప్త సముద్రాల అవతల ఉన్నా.. ఉద్యోగ విరమణ పొందినా వదిలిపెట్టం. మా తీర్మానాలు కాదని పనులు నిలుపుదల ఉత్తర్వులు ఇవ్వడానికి నువ్వు ఎవరివి' అంటూ పోడియం ఎదుట బైఠాయించి పలువురు సభ్యులు జడ్పీ సీఈవో కన్నమనాయుడిపై వ్యక్తిగత దూషణలకు దిగారు. శనివారం మచిలీపట్నంలోని జడ్పీ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన ఉమ్మడి కృష్ణా జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశంలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఒకే అంశంపై సీఈవోతో ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక, సభ్యులు వాగ్వాదానికి దిగడం విమర్శలకు తావిచ్చింది. అధ్యక్ష స్థానంలో ఉండి.. సభ్యులను అదుపు చేయాల్సిన ఛైర్‌పర్సన్.. వారు శాంతించినా పలు మార్లు రెచ్చగొట్టి సీఈవోకు వ్యతిరేకంగా నినాదాలు చేయించారు. సమావేశం హాలు వద్ద ఛైర్‌పర్సన్ భర్త రాము ఈ అంశంపైనే చర్చను కొనసాగించాలంటూ పలువురు సభ్యులకు దిశానిర్దేశం చేయడం గమనార్హం. దూషణలకు దిగుతున్న సభ్యులను పిలిచి మాట్లాడటం.. అనంతరం వారు పోడియం వద్దకు వెళ్లి వ్యక్తిగతంగా దూషణలు, బెదిరింపులకు పాల్పడటం పలు అనుమానాలకు తావిచ్చింది.

జడ్పీ సీఈవో కన్నమనాయుడుతో పాలకవర్గం సభ్యులు, ఛైర్‌పర్సన్‌ల వాగ్వాదం

అంతా రచ్చే.. నిలుపుదల చేసిన పనుల్లో ఇప్పటికే మొదలైనవి పూర్తి చేసి.. ఇంకా ప్రారంభం కాని వాటికి నిధుల లభ్యతను బట్టి 15 రోజుల్లో స్పష్టత ఇస్తామని కలెక్టర్ డీకే బాలాజీ హామీ ఇచ్చారు. సభ్యులు దీనికి అంగీకారం తెలుపుతుండగా.. ఛైర్‌పర్సన్ అలా కుదరదనడంతో సాయంత్రం వరకు రచ్చ కొనసాగింది. ప్రారంభం కాని పనుల జాబితాలో ప్రారంభించినవి ఉన్నాయని.. వాటిని మార్చి.. ఉత్తర్వులు సవరించి.. ఛైర్‌పర్సన్‌తో చర్చిస్తామని సీఈవో చెప్పే వరకు ఆందోళన విరమించలేదు. ఒకే అంశంపై గందరగోళం సృష్టించి, ప్రజా సమస్యలను గాలికొదిలేశారు.

వ్యక్తిగత ప్రయోజనాల కోసమేనా?

ఉమ్మడి కృష్ణా జిల్లాకు సంబంధించి పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగంలో రూ.24.37 కోట్లతో మంజూరైన 424 పనులకు ఉన్న నిధులు చాలవని.. ప్రారంభించని పనులకు నిధులు సమకూరే వరకు తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నట్లు జడ్పీ సీఈవో ఉత్తర్వులు ఇచ్చారు. మంజూరైన పనుల్లో ఎక్కువగా పెడన నియోజకవర్గం పరిధిలో ఉన్నట్లు తెలుస్తోంది. అక్కడ వ్యక్తిగత ప్రయోజనాల నిమిత్తం నిధులు లేకపోయినా పనులు చేయించాలని సీఈవోపై ఛైర్‌పర్సన్, ఆమె భర్త ఒత్తిడి చేయడం, ఆయన కాదనడంతో వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టేందుకు సభ్యులతో బెదిరింపులకు పాల్పడ్డారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఏం తమాషాగా ఉందా..?

పాలకవర్గ సభ్యులు వెనక్కి తగ్గకపోవడంతో కలెక్టర్ బాలాజీ.. ఛైర్‌పర్సన్, సీఈవోతో మాట్లాడుకోండని చెప్పారు. ప్రజాప్రతినిధులు ధర్నా చేస్తుంటే మీకు తమాషాగా ఉందా అంటూ ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ కలెక్టర్, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో మరింత రచ్చ జరిగింది.

Srikara SPACES & STRUCTURES
OPEN PLOTS
Independent Houses
Villas
Our projects Highlights
CRDA & RERA
AP CRDA
AP RERA
SRIKARA SPACES & STRUCTURES
Siva Complex, Gurunanak Colony Main Road, Vijayawada -8.
Cell : 9705939319

Visit us at: STALL NO 18
At Eenadu Propert Show 2025
TAG PROJECTS
AIRA SMART VILLAS
LUXURY G+2 VILLAS
4 BHK + HOME THEATER
PEDAKAKANI
BELMONT VILLAS
LUXURY 3 BHK VILLAS
NIMMALURU, OPP. BEL
THE IRIS COUNTY
PREMIUM VILLA PLOTS
VUYYURU
SIZES STARTS FROM 165 SQ. YDS.
www.tagprojects.in
988 988 9211

బాధలోనూ.. బాదుడే..!

☛ చిన్నారులపై రోగాల పంజా
☛ వ్యాధి నిర్ధారణకు వసూళ్లు..

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

'మారుతున్న వాతావరణ పరిస్థితులు... చిన్నారులపై వ్యాధులు పంజా విసురుతున్నాయి. కొద్ది రోజులుగా చలి తీవ్రత విపరీతంగా పెరిగి... జలుబు, దగ్గు, జ్వరం, న్యుమోనియా, శ్వాసకోశ వ్యాధులతో పిల్లలు, పెద్దలు రోగాల బారిన పడుతున్నారు. వెరసి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్న చిన్నారుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఇదే అదునుగా కొన్ని ప్రైవేటు పరీక్ష కేంద్రాలు అధిక వసూళ్లకు పాల్పడుతున్నాయి.'

పెరుగుతున్న ఓపీ సంఖ్య.. మచిలీపట్నం సర్వజన ఆసుపత్రి, సీహెచ్‌సీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు జ్వరాల, న్యుమోనియా, విపరీతమైన జలుబు, దగ్గు, శ్వాసకోశ తదితర సమస్యలతో బాధపడుతున్న చిన్నారులు, వృద్ధులు అధికంగా వస్తున్నారు. ఈ నెల ఇప్పటికే సుమారు 100 మంది చిన్నారులు ఇలాంటి లక్షణాలతోనే సర్వజనాసుపత్రిలో చేరారు. ★ గుడివాడ ఏరియా ఆసుపత్రి, అవనిగడ్డ, పెనమలూరు, గన్నవరం, పామర్రు తదితర సీహెచ్‌సీలు, పీహెచ్‌సీలకు రోజుకు పెద్దలు, పిల్లలు సుమారు 50-100 మంది వరకు రోజూ జ్వరపీడితులు వస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ 50 శాతం ఓపీ పెరిగింది.

పిల్లల వార్డులో చిన్నారులకు చికిత్స

జిల్లాలో ఈ ఏడాది ఇలా..

జ్వరాల కేసులు	20,100
మలేరియా	2
అతిసారం	800
డెంగీ	48
టైఫాయిడ్	2,875

ఇదే అదనుగా గుంజుడే... ప్రస్తుతం జ్వరాలు ఎక్కువగా వస్తుండటంతో మలేరియా, డెంగీ, టైఫాయిడ్ పరీక్షలు చేస్తున్నారు. ప్రైవేటు కేంద్రాల్లో కొన్నింటికి అనుమతి లేకపోయినా పరీక్షల పేరుతో రూ.200-3000 వసూలు చేస్తున్నారు. ఏ పరీక్ష ఎంతనేది ఎక్కడా బోర్డులు లేవు. కొందరు ఆర్ఎంపీ వైద్యులు జ్వరం తీవ్రత మేరకు ముదరక ముందే పెద్దాసుపత్రులకు పంపక పోవడంతో కొందరు ప్రాణాలొదిలిన ఘటనలున్నాయి. ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీపై జిల్లా వైద్యారోగ్యశాఖ చర్యలు కనిపించట్లేదు.

అశ్రద్ధ చేయవద్దు... పిల్లల్లో జ్వరం, దగ్గు, జలుబు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తితే సొంత వైద్యం వద్దు. అశ్రద్ధ మాని వెంటనే ఆసుపత్రికి తేవాలి. చలికాలంలో చల్లటి నీరు, కూల్ డ్రింక్స్ ఇవ్వడం, ఎక్కువగా ఏసీలో ఉండటం, బయట ఆహారం తినడం వంటివి చేయకూడదు.

- డా.వై.శివరామకృష్ణ, చిన్నపిల్లల విభాగాధిపతి (సర్వజనాసుపత్రి)

కొండలరావుకు మూడు రోజుల కస్టడీ

ఈనాడు - అమరావతి: అగ్నిమాపక శాఖలో వెబ్‌సైట్, యాప్ రూపకల్పన, ట్యాబ్‌ల కొనుగోలులో అక్రమాలపై నమోదైన కేసులో కొండలరావు (ఏ4)ను కస్టడీకి ఇస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది. వారం రోజులు కస్టడీకి కావాలని ఏసీబీ దాఖలు చేసిన పిటిషన్‌పై శనివారం అనిశా కోర్టు తీర్పు ఇచ్చింది. డిసెంబరు 1 నుంచి 3 వరకు కస్టడీకి అనుమతిస్తున్నట్లు ఉత్తర్వుల్లో న్యాయాధికారి భాస్కరరావు పేర్కొన్నారు.

VIJAYAVAHINI CHARITABLE FOUNDATION
(Supported by TATA TRUSTS)
డ్రైవర్ కమ్ గల్పర్ ఆపరేటర్-1 మరియు హెల్పర్ (MTU) -1
మరిన్ని వివరాలకు సంప్రదించండి @ 70137 41278
careers@vijayavahini.org

7వ వర్ధంతి
కడియాల రాఘవరావు
జననం 12-07-1943 మరణం 18-12-2018
కడియాల రవి, M.Tech
M.D : రసనా కోల్డ్ స్టోరేజ్ మరియు కుటుంబ సభ్యులు
కడియాల రాఘవరావు ఛారిటబుల్ ట్రస్ట్, గన్నవరం
సంజీవని ఉచిత హోమియో క్లినిక్
రసనా కోల్డ్ స్టోరేజ్ ప్రై. లిమిటెడ్, గొల్లపూడి

ఈ రోజు మీరు తీసుకొనే నిర్ణయం భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.
సువర్ణకుటీర్ డెవలపర్స్ ప్రై.లిమిటెడ్
PH : 9780559999 | 9581714999
డ్రీమ్‌సిటీ @ నేపల్లె (కంకిపాడు)

EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

College New Bus for Sale Leyland Bus With 55 Seater 2025 Model (Sealed Bus) Contact No. 98490 47592, 98491 56368

2021 July Model, Mahindra Thar M.T-Maroon Colour, 60,000km is for Sale. ✆ 98482 42831.

CARS FOR SALE
SELTOS-MT (2) 2024
CARENS-MT 2024
VENUE 2020
Contact 7799981599

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

Thar LX, AT, 4WD, Hard top Diesel, Grey, 2022 November, 19500 KM, 14 Lakhs, Bhimavaram. ✆ 62819 10832.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా Pioneer's కెఫిన్ లేని ఖర్జూర గింజల కాఫీ, ఇనిస్టెంట్ ఎనర్జీ ఖర్జూరా పౌడర్ ప్రోడక్ట్స్ లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారీగా అన్ని జిల్లాలలోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 91216 57059, 93477 27294

BUSINESS OFFER

స్త్రీ/పు చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్స్‌డ్ ప్రాఫిట్ పొందండి! ✆ 70132 03996/ 70135 44075.

ఉద్యోగం చేస్తూనే అదనపు ఆదాయం కోసం చూస్తున్నారా? నిరుద్యోగులు, మహిళలు పార్ట్‌టైం or ఫుల్ టైం ఖాళీ సమయాల్లో పనిచేస్తూ డబ్బు సంపాదించాలని అనుకుంటున్నారా? సంప్ర: 85003 53577.

WANTED

నెల్లూరుసిటిలో మిలాన్ లైఫ్‌స్టైల్ బిల్డింగ్ ట్రంకురోడ్డు నందు 4000 SFT గ్రౌండ్ ఫ్లోర్ ఉన్నది. మల్టి బ్రాండ్ స్పోర్ట్స్ ఫ్రాంచైజ్ కావలెను. ✆ 77803 80268, 93986 44232

FOR SALE

విశాఖపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా రన్నింగ్‌లో గల డార్మెంటరీ (మంచాలు మొ॥) & మెస్ (వంట సామాగ్రితో) సహా అమ్మకమునకు కలదు. ✆ 92466 15866.

PACKERS & MOVERS

Tirumala Packers & Movers an ISO 9001:2015 Certified Co. Household Goods Shifting any Time any Where. ✆ 97043 64389.

BUILDING CONSTRUCTION

శ్రీ కన్‌స్ట్రక్షన్స్ గుడివాడ రాజేంద్రనగర్‌లో అపార్ట్‌మెంట్ కట్టుటకు Site డవలప్‌మెంట్‌కి కావలెను మెటీరియల్ కాంట్రాక్ట్ పద్ధతిపై ఇల్లు నిర్మించి ఇవ్వబడును. ✆ 98497 73799.

Raghava Associates. We Do Building Contracts for VMC/ APCRDA/ LRS/ BPS Approvals, Elevations & Structural Designs. 98851 12999

BPS&LRS ద్వారా అనధికార బిల్డింగ్స్ & లేఅవుట్స్ క్రమబద్ధీకరించేందుకు సంప్రదించండి ANCISON ఇన్‌ఫ్రాటెక్ AP ఆర్కిటెక్ట్స్ & ఇంజినీర్స్. 94917 55456

ఇల్లు కట్టబడును: మెటీరియల్ కాంట్రాక్ట్ పద్ధతిలో బ్యాంక్‌లోన్స్, ప్లాన్ అప్రూవల్‌తో కలిపి ఇల్లు కట్టించి ఇవ్వబడును. ✆ 85260 82222.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ARCHITECT & ENGINEERS

ఈశ్వర్ అసోసియేట్స్: BPS ప్లాన్స్ Govt. లైసెన్స్‌డ్ M.Tech. ఇంజినీర్‌చే VMC & CRDAలో అప్లై చేయబడును. ✆ 89777 71989.

WATER PROOFING

Tarun Slab Leakage Works ★ 25Yrs. Exp. ★ 5Yrs. Warranty ★ Bathroom Leakage, Grouting Epoxy Works. ✆ 94940 02285, 99516 07504

EDUCATION

HOME TUITIONS

ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్ LKG to PG All Objective సబ్జెక్ట్స్, NEET, IIT ట్యూటర్స్‌కు ✆ 92900 05677, 74165 35749.

FINANCIAL SERVICES

All Type of Funds (Direct): Mortgage (any prop) Project with Subsidy, Startup, Chew Fin, Npa, Takeover. Low Int. ✆ 90193 88175

స్థిరాస్తిపై 1% వడ్డీకి తనఖా ద్వారా ఫైనాన్స్ ఇతర బ్యాంకులో ఉన్న లోన్స్ విడిపించబడును. ప్రోపర్టి ప్రైవేట్ ఫైనాన్స్+ స్థిరాస్తి అమ్మాలన్నా/ కొనాలన్నా సంప్ర. ✆ 98661 54940

HOME NEEDS

HOME APPLIANCES

KITCHEN APPLIANCES FOR SALE
SS COMERCIAL KITCHEN EQUIPMENTS – 2, All KUTLERY ITEMS, WATER COOLER, STAINLESS STEEL FREEZER 2, CENTRIFUGAL BLOWER 2, COMMERCIAL LPG SYSTEM, ACRYLIC LED BOARD, THERMAL POS PRINTERS EPSON 4, TOUCH POS SYSTEMS 4, 35 KVA DIESEL GENERATOR, ACs 3 Nos.
98496 36969

MOSQUITO SCREENS

మెష్ డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్ బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్ పేపర్, Anti Bird మెష్. ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గాప్రసాద్. 98495 69111.

PEST CONTROL

Tarun Pest ★25Yrs. Exp., 5Yrs. Warranty ★ Smell Less ★ Bayers Chemicals (Pest & Other Insects Control). ✆ 9494002285, 9951607504.

PERSONAL INTEREST COURSES

TAILORING

జయ టైలరింగ్ ఇన్‌స్టిట్యూట్ ★ టైలరింగ్, బ్యూటీషియన్ షార్ట్ టర్మ్ కోర్సులు ఉదయం, సాయంత్రం బ్యాచెస్‌లో నేర్పబడును. ఆడవారికి మాత్రమే. ✆ 96523 09860

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేరకు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 97047 41122

రమణ మహర్షి ఓల్డేజ్ హోమ్: వృద్ధులను, బెడ్ పేషంట్లను చేర్చుకొనబడును. ఇంటి వాతావరణంతో కూడిన వృద్ధాశ్రమం ✆ 97012 54793, 63027 93978.

హ్యాపీ ఓల్డేజ్ హోమ్ ఉండవల్లి-విజయవాడ మా ప్రత్యేకతలు ★ A/c, Non A/c సింగిల్, షేరింగ్ గదులు ★ TV, Internet, ఇంటి వాతావరణం. Ph No 63002 84298

REAL ESTATE

గుంటూరుసిటీ, గోరంట్ల రెడ్డిపాలెం లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అ/కొ. సం॥ 89195 62183.

రాజధాని అమరావతిలో గజం 5000/- & 10000/- రాజధానిలో ఎకరం పొలం 70 లక్షలు, గుంటూరులో డూప్లెక్స్ విల్లా 1.60 Cr. Ph: 90523 45356.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం,JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా,మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు 93999 55545.

గుడివాడ దగ్గర పెలికాన్ హాస్పిటల్, పాలిటెక్నిక్ కాలేజ్, ఇంజినీరింగ్ కాలేజ్ వద్ద 12 సెంట్ల స్థలం అమ్మబడును. ✆ 94925 74644, 89858 08836

రాజధాని. అమరావతి, గుంటూరు, మంగళగిరి, విజయవాడ ఏరియాలలో లేఔట్ మరియు నాన్ లేఔట్ వెంచర్సలోని అమ్మదలచిన వారు సంప్ర ✆ 99483 63141

FLAT FOR SALE

6Yrs Old 1200 SF.t Fully Furnished 2BHK Pent House With Good Ventilation & Car Parking for Sale 65 Lakhs Ayodhyanagar. ✆ 70133 75345.

సింగ్‌నగర్ తోటవారివీధి 9వ లైన్ శ్రీలక్ష్మీనరసింహ రెసిడెన్సీ నందు న్యూ 2BHK ఫ్లాట్స్ తక్కువ ధరకే అమ్మబడును. సంప్ర. ✆ 98662 01239.

ఇబ్రహీంపట్నం, బ్రిలియంట్ స్కూల్‌రోడ్ 3BHK ఫ్లాట్స్ 2450Sft. 2&5 ఫ్లోర్లు 80ల. గొల్లపూడి, ఆంధ్రహాస్పిటల్, 2BHK ఫ్లాట్స్ 1250Sft. 1st ఫ్లోర్ 52ల. అమ్మకం ✆ 94931 21030, 79013 96499

3BHK సెమీ ఇండిపెండెంట్ ఫ్లాట్స్ IMMEDIATE OCCUPATION పోరంకి - నిడమానూరు రోడ్డులో అమ్మకంనకు కలవు. ✆ 85229 12999.

3BHK ఫ్లాట్స్ అమ్మకం.3rd & 5th ఫ్లోర్స్. ప్లింత్:1350Sft, మొత్తం:1795Sft,ట్రెండ్‌సెట్ మిడోస్, మధురానగర్,VJA. ✆ 89777 88889,89777 77797

పటమట డొంకరోడ్ విజయ హాస్పిటల్ రోడ్ నందు 2 BHK & 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 94405 24430

నూజివీడు ఊరు మధ్యలో ద్వారక అపార్ట్‌మెంట్ గుర్రంగేట్ మధ్యన గల 515 గజాలు లేక 2 ప్లాట్లుగా (సెమీ కమర్షియల్ / రెసిడెన్షియల్) అమ్మకం. ✆ 90144 33221, 98481 05750.

New Luxury 3BHK 1800SF.t 52Sq Yds UDS E/F, 3rd Floor With Full Wood work Marvel Heights Mahanadu Road VJA. ✆ 94405 28023.

Vijayawada Porenki 100 Feet Road Brand New Flat 3rd and 4th floor 3000 Sft North/ East facing 1 Car Parking. Per Sft 7500 Slightly Negotiable Ready to Occupy Cont: 73965 44066

New Deluxe 3BHK Flats 1522 Sft for Sale, Near SS Convention, YVRao Hospital Road, VJA, Ready to Occupy ✆ 98481 77277.

FLATS for SALE
4 BHK Premium FLATS - 2850 Sft.
(2 Cars Parking)
beside Bhashyam School, KANURU
✆ 9989855219, 8977162616

3BHK Flat Sale Open Kitchen Cupboards, Balcony, Lift & Generator Car Parking, Bhaskarapuram, Machilipatnam. ✆ 91103 82362.

విజయవాడ బందరురోడ్డు బస్‌టెర్మినల్ వద్ద వసిష్ఠ ఎన్‌క్లేవ్‌లో E/F 3BHK సూపర్ డీలక్స్ ఫ్లాట్ 2050 S.Ft కార్ పార్కింగ్ తో. ✆ 98663 09134.

కాసా TVS, అశోక్‌నగర్ బందరు రోడ్డుకి ప్రక్కన నిర్మించిన 3 BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా ఉన్నవి. ✆ 76800 70510.

నందిగామ రైతుపేట సెంటర్ నందు నిర్మించిన ★ విఘ్నేష్ ప్లాజా నందు కమర్షియల్ షాప్స్ & 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 73829 81107.

విజయవాడ లబ్బీపేట గ్రీన్‌ల్యాంగ్ ఫంక్షన్ హాల్ఎదురు వైష్ణవి రెసిడెన్సీ ఫ్లాట్ నెం201 ఈస్ట్‌ఫేసింగ్ 1324SFT 3బెడ్‌రూమ్ ఫ్లాట్ అమ్మబడును. 91600 02359.

VJA కృష్ణలంక, గీతనగర్ 2వ లైన్‌లో (SBIరోడ్), 2వ అంతస్తులో 2 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 72078 93551, 90105 63685.

పోరంకి, ప్రియ ఫుడ్స్ ఎదురు రోడ్, శ్రీనివాస రెసిడెన్సీ 3BHK, 5th ఫ్లోర్ ప్రీమియం క్వాలిటీ ఫ్లాట్ కబోర్డ్స్‌తో క్లాస్ లొకేషన్. రెడీ టూ మూవ్. ✆ 76740 82458.

2 &3BHK డీలక్స్ ఫ్లాట్స్. 2BHK @ 36L& 3BHK @ 55L గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి. CRDA అప్రూవ్ ఓపెన్‌ప్లాట్స్ M.P. డెవలపర్స్ ✆ 89856 50007

కానూరు కెనడి స్కూలు గ్రౌండ్ Opp PVR Elite గేటెడ్ కమ్యూనిటి 3 Acres, E/F 3 BHK కార్నర్ ఫ్లాటు 1650 Sft.తో అమ్మకం. ✆ 91826 60539.

VJA, సత్యనారాయణపురం, కేదారేశ్వరపేట, 2 BHK డీలక్స్ ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ✆ 98666 01999, 96528 84144.

మొఘల్‌రాజపురం మోడరన్ సూపర్ మార్కెట్ వెనుక, SBI కాలనీ, 4th లైన్‌లో రెడీటు ఆక్యుపై, దేవీ రెసిడెన్సీనందు 3 BHK (2650 Sft.) అమ్మబడును. ✆ 99497 46789.

తాడిగడప-యనమలకుదురు డొంక రోడ్డు, మెగా గ్యాస్ దగ్గర "వెలగపూడి బృందావనం" ప్రీమియం క్వాలిటీ 2/3 BHK ఫర్ సేల్. టాప్ బ్రాండెడ్ మెటీరియల్స్, గుడ్ లొకేషన్ ✆ 76740 82458.

కానూరు శ్రీరామ్‌నగర్, సిద్ధార్థ కాలేజ్ రోడ్, Opp శ్యామ్‌రాక్ ఇంటర్నేషనల్ స్కూల్, 2145 Sft డీలక్స్ 3 BHK విత్ కబోర్డ్స్ ఫ్లోర్‌కి ఒక ఫ్లాట్‌తో 2nd ఫ్లోర్ అమ్మకం. ✆ 82475 88099.

విజయవాడ మొగల్‌రాజపురం ప్రజాశక్తినగర్ రత్నమాంబస్ట్రీట్, కొల్లాటివర్స్ 3BHK ఫ్లాట్ 1st ఫ్లోర్, తూర్పుఫేస్ కార్ పార్కింగ్‌తో అమ్మకానికి కలదు ✆ 98492 72749

చిన్నమనేని పాలిక్లినిక్ రోడ్ స్టయిల్ యూనియన్ రోడ్ అజంతా అపార్ట్‌మెంట్ 1st ఫ్లోర్ W/F 2BH ఫ్లాట్ UDC 40 Sq.yds. రిపేర్లు &కార్‌పార్కింగ్ లేని తక్షణ గృహప్రవేశానికి సిద్ధంగా అమ్మకం. 96527 77881

3 BHK ఫ్లాటు(1600Sft- చ॥గ॥ 63) అమ్మకం.గొల్లపూడి హైవేకు 2వ బిట్, కుసుమ ఎలైట్, 5వ ఫ్లోర్, తూర్పు ఫేస్, పూర్తి ఫర్నిచర్& కారు పార్కింగ్‌తో ఉన్న ఫ్లాటుసంప్ర: 98481 23489

3 BHK 1950 SFT, డిసెంట్ ఫ్లాట్ ఆయుష్ వెనుక శ్రీరామచంద్రనగర్ సాయి ప్రదాత Apt ఫస్ట్ ఫ్లోర్ నందు 95 Lakhs అమ్మకం ✆ 95334 30709, 77029 31921

KANURU

3BHK - 1470SFT North, 2BHK-1240SFT East, Ready to move at Srinivasa Residency, Near Sitapuram Colony, Aravapalli Purnaiah Veedi, Opp. Priya Foods, Poranki, VJA. (C) 77028 76445.

కానూరు కెనడీ స్కూల్ దగ్గర్లో 3&4 BHK డీలక్స్ ఫ్లాట్స్ మరియు తాడిగడప మనోజ్‌నగర్‌లో G+2 హౌస్ (లిఫ్ట్ సౌకర్యంతో) అమ్మకం. ✆ 70750 17255.

3BHK తూర్పు ఫేస్ డీలక్స్ ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో అమ్మకం. బల్లెం వారి వీధి, గౌరిశంకర్ నగర్, కానూరు ✆ 97017 98726, 89196 79256.

RAMAVARAPPADU

FLAT FOR SALE
✔ 363 SQYRDS
✔ 65 UDS FOR EACH FLOOR
✔ 5 FLOORS
✔ 4BHK EACH FLOOR
✔ 2500 SQRFT EACH FLOOR TOTAL
✔ PLINT 2100 SQRFT EACH FLOOR
✔ 10 CAR PARKS TOTAL
✔ 2 FOR EACH FLAT
✔ PRICE : 4500/- PER SFT. (SLIGHTLY NEGOTIABLE)
✔ BRAND NEW LUXURY HIGH QUALITY CONSTRUCTION AT A VERY AFFORDABLE PRICE
✔ READY TO OCCUPY
Contact : 8333911102, 8712123344, 9390311148
Ramvarapadu Inner Ring Road, Back Side of Innotel, Opp. Raguram Steels

SATYANARAYANAPURAM

2 BHK Flat in SN Puram, VJA for Sale 24 Yrs Old around 1350 S/ft including Free Space. No Car Parking. ✆ 8179800259.

VJA, సత్యనారాయణపురం BRTS రోడ్ దగ్గరలో 1,200 S.Ft తో న్యూ 2BHK ఫ్లాట్స్ Upto 90% బ్యాంక్ లోన్‌తో అమ్మబడును. ✆ 80992 13888.

HOUSE FOR SALE

Independent House for sale. Nethaji St, Sitharampuram, Next right to Visalandhra office-Vijayawada, East Face, 279 Sq.Yd. Clear title, Prime location. Ph: 87902 77465

బిల్డింగ్ అమ్మకము
సత్తెనపల్లి నడిబొడ్డున NGO హోమ్ సెంటర్‌లో రన్నింగ్ హాస్పిటల్ వున్న బిల్డింగ్ అన్ని వసతులు గల కమర్షియల్ బిల్డింగ్ (360 చ॥గ 74.6 పొడవు, 43.9 వెడల్పు) అమ్మబడును.
Ph: 93971 66333, 94402 01051, 99660 78933

బందర్‌రోడ్ (గండిగుంట) హరివిల్లు వారి గేటెడ్‌కమ్యూనిటీలో CC రోడ్‌పార్క్, క్లబ్‌హౌస్, 195గ॥ 1400SF.t 2BHK E/F 69L W/F67L. ✆ 95427 56666

పాతపాడు పంచాయతీ మంగళాపురంలో 968 చ.గ. స్థలం & 1350 Sq. Ft. ఇల్లు ఈస్ట్ ఫేసింగ్ శ్రీగంధం ఎర్రచందనం కివి చెట్లు కలిగిన ఇల్లు అమ్మకం. ✆ 92937 91784

పోరంకి సీతాపురం కాలనిలో పడమర ఫేస్ 266 చ॥గ॥ G+1 ఇండివిడ్యువల్ హౌస్ 100% వాస్తుతో అమ్మకము (నోబ్రోకర్స్). ✆ 63036 31004

Indp. House For Sale CRDA Plan, G+1, N/F, Indep. House for Sale. (3Years Old) VJA. Pedapulipaka. Direct Contact ✆ 92908 84244.

Hospitals/Hotels 10Cents Commercial Old Building Sale N/S Two Roads, BRTS Road, Vijayawada. No Brokers. ✆ 90302 04900.

ఇల్లు అమ్మబడును
విజయవాడ, 1 టౌన్ శ్రీనివాస మహల్ వెనుక రోడ్‌లో, రోడ్‌కి ఆనుకొని, 221 గజాల G+1 (8 పోర్షన్ల ఇల్లు) అమ్మబడును. No Brokers.
✆ 93467 20854

విజయవాడ మాచవరం డౌన్ కాటూరి వారి వీధిలో 262 చ॥గ॥ల వెస్ట్ ఫేస్ G+1 ఇల్లు, కార్ పార్కింగ్ అమ్మకానికి కలదు. ✆ 94401 77350.

VJA గవర్నర్‌పేట, పాలపర్తి వారి వీధి, D.No. 27-31-3లో 156 గ॥ G+3 బిల్డింగ్ 4 కార్ల పార్కింగ్ సౌకర్యంతో అమ్మకంనకు కలదు. ✆ 99481 14455

విజయవాడ పైపుల రోడ్డు దగ్గరలో గృహ ప్రవేశానికి సిద్ధంగా 125 చ॥గ॥లలో న్యూ 3ఫ్లోర్ల బిల్డింగ్ అమ్మకం/అద్దెకు కలదు. ✆ 80746 23884, 83176 37676

కమర్షియల్ బిల్డింగ్ అమ్మకం
బ్యాంకులకు, హాస్పిటల్స్‌కు, కార్పొరేట్ ఆఫీసులకు అనువైన (నెలకు 4 లక్షలు అద్దె వచ్చు) 7000 S.Ft. (307 Sq.Y) గల G+2 ఫ్లోర్స్ మరియు 2 బెడ్ రూమ్ పెంట్ హౌస్ బిల్డింగ్, లిఫ్ట్, జనరేటర్, ఫైర్ సేఫ్టీతో విజయవాడ వృష్టి హోటల్ సిగ్నల్స్ దగ్గర అమ్మకమునకు కలదు.
✆ 70329 09069, 91420 69069

VJA, దేవినగర్ 150 చ॥గ॥లో రెండు ఇండివిడ్యువల్ ఇళ్లు అమ్మబడును. G+1 & G. ఈస్ట్‌ఫేస్ దక్షిణం రోడ్. ✆ 99124 92331.

246 చ.గ.ల్లో G+3+పెంట్‌హౌస్ గల బిల్డింగ్ 80,000 అద్దెలు. లిఫ్ట్ పూర్తి ప్లాన్ అప్రూవల్ E/Fతో ప్రసాదంపాడులో అమ్మకం. రేటు 3.25Cr. 94403 73594

అమరావతి రాజధాని మంగళగిరి మండలం కృష్ణాయపాలెంలో 4.5 సెంట్లు 217.8 చ॥గ॥ దక్షిణంఫేస్ RCC బిల్డింగ్‌తో సహా అమ్మకము PH:88858 44666.

LAND FOR SALE

విజయవాడ- హైదరాబాద్ NH నుండి పెనుగంచిప్రోలు వెళ్లే SH-163 ఫేసింగ్‌లో మూడువైపులా రోడ్‌తో 7.4 ఎకరాల కమర్షియల్ పొలం అమ్మకానికి కలదు సంప్రదించండి ✆ 9912344455

9 ఎకరాల మామిడితోట అమ్మబడును. విస్సన్నపేట దగ్గర తారు రోడ్డు ఫేసింగ్, ఔటర్ రింగ్‌రోడ్డు లొకేషన్ ఎకరం 35 లక్షలు. ✆77807 25157/ 94915 86009

132 సెంట్ల ల్యాండ్ అమ్మబడును
కోడూరు రోడ్ కార్నర్, చినపాలపర్రులో (ముదినేపల్లి దగ్గర, ఏలూరు జిల్లా)
• 51 సెంట్లు N/E కార్నర్ కమర్షియల్ ల్యాండ్
• 81 సెంట్లు - అగ్రికల్చర్ ల్యాండ్
విడిగా/మొత్తం అమ్మబడును.
93999 64669, 81067 99513

రాజధాని అమరావతికి 35కి., ఎర్రుపాలెం రైల్వేస్టేషన్‌కు 5కి. దూరంలో రెమిడీచర్ల గ్రామం 1ఎకరం భూమి అమ్మకము. ఎకరం 27L. ✆ 8247068865.

తక్షణ అమ్మకానికి భూమి
తాడికొండ మండలంలో SRM యూనివర్సిటీ సమీపంలో 1.20 సెంట్ల భూమి తక్షణ అమ్మకానికి ఉంది. ఆసక్తిగలవారు మాత్రమే సంప్రదించగలరు.
93981 42337

గుడివాడ మండలం, కొమరవోలు శివారు తటివర్రు గ్రామము నందు 20ఎకరములు మాగాణి పొలము అమ్మకం. సంప్ర: 93462 81147, 83676 38755

KANURU

కానూరు: మురళీనగర్‌లో పడమర సిమెంటు రోడ్డు ఫేసింగ్‌తో చ.గ. 329ల స్థలం అపార్టుమెంట్లకు అనువైనది కలదు. ✆ 89851 60450.

PLOT FOR SALE

బందరు రోడ్డు 6లైన్ హైవేకి దగ్గరలో 100FT రోడ్డుని ఆనుకొని CRDA ప్లాట్ అమ్మకం 80% బ్యాంక్‌లోన్. గజం కేవలం18K మాత్రమే ✆ 94905 14626

భాష్యం డెవలపర్స్ హైదరాబాద్ ఫ్యూచర్ సిటీకి దగ్గరిలో ఆదిభట్ల ఔటర్ రింగ్‌రోడ్ సమీపంలో విల్లా ప్లాట్స్ అందుబాటులో కలవు. 90102 16677.

హైదరాబాద్: పటాన్‌చెరు, ఇంద్రేశం, వికాస్ సొసైటీ, రామేశ్వరబండ, ఐనోలు, ఈదులనాగులపల్లి, గౌతమి నగర్, కొల్లూరులో ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 85558 63999.

కేవలం 23 లక్షలకే 132 గజాలు E/F ప్లాట్ @ 200 గజాలు లేఅవుట్ ప్లాట్ @ 50 లక్షలు ★ బందరు రోడ్డు పోరంకి బ్లూమింగ్ డేల్ స్కూల్ రోడ్డులో ఈ ప్లాట్లు కలవు. ✆ 77320 51576.

VJA పటమట బందరు రోడ్డు ఆనుకొని E/S ఫేసింగ్‌తో 548 చ.గ. (49x99) బిల్డింగు అమ్మబడును. ✆ 924717 2577, 9441194126, 92981 55240, 8143476070

విజయవాడ ఇన్నర్ రింగు రోడ్డులో ఫ్లైవర్ నుండి ముస్తాబాద వెళ్ళు దారిలో వెస్ట్‌ఫేస్ 52 సెంట్లు స్థలము అమ్మకము. Cont ✆ 76610 34433.

జి.కొండూరు- వెలగలేరు రోడ్డులో జి.కొండూరు గ్రామములో లేఅవుట్ అయిన 500 చ.గ. స్థలములు వెస్ట్ మరియు ఈస్ట్‌ఫేసులలో అమ్మకమునకు కలవు. ✆ 76610 34433

కృష్ణాజిల్లా ముస్తాబాద గ్రామం శివాలయం వీధి నుండి 2వ బిట్ 8 సెంట్లు మెరక స్థలం చుట్టూ కాంపౌండ్ వాల్ కలదు. చ.గ. 7,000/- ✆ 94409 79203.

ఓపెన్ ప్లాట్ 169 గ॥ మంచి ప్రైమ్ లొకేషన్, రామలింగేశ్వరనగర్, బెంజి సర్కిల్ దగ్గర, తక్కువ ధరకే, బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 91778 57001

VJA ఆటోనగర్ 5thరోడ్, 3వ క్రాస్ రోడ్‌లో క్రాంతి ట్రాన్స్‌పోర్ట్ ప్రక్కన, ప్లాట్ నెం.208, 1000 చ.గ. స్థలం (కొ॥ 50x180) అమ్మకం. 93921 11319.

1000 sq.yds road facing approved layout near to mayuri tech park chinakakani for sale. Contact: 90144 58976

Vijayawada tempali village vertex gardenia lo two roads corner vuda plot 202 yds for Sale sq.yd 14000/- only. contact: 98483 55666

గచ్చిబౌలి, కొండాపూర్, నల్లగండ్ల, తెల్లాపూర్ & మోకిలా, తుక్కుగూడ పరిసర ప్రాంతాలలో ఫ్లాట్స్ అమ్మదలచిన, కొనదలచిన సంప్రదించండి. 9963077477.

PLOT FOR SALE
500 SQ Yards
(50 Ft. x 90 Ft.)
East & West Both Side Roads Plot for Sale at Aayush Hospital Back Side, Vijayawada. Contact:
Ph: 98660 07296

బందరు రోడ్ నేషనల్ హైవే ఫేసింగ్ నార్త్‌సైడ్ కంకిపాడు దగ్గరలో 810 చ॥గ॥ ప్లాట్ మొత్తం, లేక సగం కానీ అమ్మకం. ✆ 98483 43355.

గుంటూరు- విజయవాడ హైవేలో కాజా టోల్‌గేట్ దగ్గర CRDA అప్రూవల్ ప్లాట్లు కలవు. చ.గ.రూ.19,999/-లకే బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 93944 44477.

గూడవల్లిలో పడమర ఫేస్ స్థలం అమ్మకం CRDA అప్రూవ్డ్ రావ్‌ఫిన్ వేణు వెంచర్ లో 278 చ॥గ॥ స్థలం ఏలూరురోడ్‌కి 300మీ॥ దూరంలో రేటు 15 వేలు గజం. ✆ 98661 93232.

తాడిగడప LV ప్రసాద్ హాస్పిటల్ వెనుక గేట్ ప్రక్కన టీచర్స్ కాలనీలో 215 చ॥గ॥ E/F ప్లాట్ అమ్మకము. వెంటనే ఇల్లు కట్టుకోవచ్చు. ✆ 99518 35086.

VJA రామవరప్పాడు LP No. 62/2024, గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు, హౌసెస్, విల్లాలు ★ బ్యాంక్ లోన్ ★ స్పాట్‌రిజి. ✆ 95531 29369, 97054 33765

392 చ.గ.ల కమర్షియల్ సైటు కేసరపల్లి to కంకిపాడు 100 అ.రోడ్డు ఫేసింగ్, గన్నవరం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకి దగ్గరలో అమ్మకం. ✆99851 51976

బందరురోడ్డు కంకిపాడు గాయత్రి విహార్‌లో E/F 230గ॥ పునాదిపాడు సాయిచలపతి ఫేజ్-2లో W/F 228గ॥ G.కొండూరు హైవే ఫేస్ 150గ॥ అం॥ 78938 37539

5999/- to 13999/- వెస్ట్‌బైపాస్‌కి 1Km అంబాపురం K తాడేపల్లి G. కొండూరు గన్నవరం కంకిపాడు బందరురోడ్‌లో 2/3 BHK విల్లాస్ ✆ 83749 36634

విజయవాడ నేతాజీరోడ్ మొగల్రాజపురం 318 Sqyds ఖాళీస్థలం పడమర దిక్కు రోడ్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 76708 16714.

కానూరు మురళీనగర్‌లో 172 చ॥గ॥, E/F స్థలము లలిత జ్యూయలరి దగ్గర 160 చ॥గ॥లో 2 అంతస్థుల బిల్డింగ్ అమ్మకం. ✆ 720740 8106/88861 24506

విజయవాడ గూడవల్లిలో జాస్పర్ టాటా మోటార్స్ ఎదురు చైతన్య కాలేజి వెనుక, నేషనల్ హైవే నుండి 200 మీ॥ దూరంలో 202 గ॥ తూర్పు ఫేస్ లేఅవుట్ స్థలం అమ్మకం. ✆ 82475 88099.

VJA కంచికచర్ల, ఔటర్ రింగ్ రోడ్డు DTCP & APCRDA ఇళ్ళ మధ్య ప్లాట్స్ చ॥ గ॥ 3,900/- నుండి 7,900/- ✆ 93906 65999

VJA టేలర్‌పేట సర్వేనెం: 9/1లో సచివాలయం ప్రక్కన ప్లాటు నెం.5 ప్రభుత్వపట్టా పొందిన 80 గజాల స్థలం అమ్మబడును. ✆ 99493 97740/ 70939 69752.

మచిలీపట్నం పరాసుపేట మొయిన్ సెంటర్, KKR గౌతమ్ స్కూల్ రోడ్‌లో ఉత్తరం ఫేసింగ్‌గల 378చ॥గ॥ (57.2X59.6) ఫ్లాట్ అమ్మబడును. ✆ 94929 39220.

కంకిపాడు దగ్గర ప్రొద్దుటూరులో చుట్టూ కాంపౌండ్ వాల్‌తో కూడిన నాలుగు సెంట్లు తూర్పు ఫేసు స్థలము అమ్మబడును. ✆ 83280 75547, 93940 94579

PENAMALURU

పునాదిపాడు సాయిచలపతి-2 ఉడా లేఔట్ 240 గ॥ వెస్ట్ కార్నర్, కంకిపాడు బస్టాండ్ రోడ్ సాయి బాబా ఆలయం దగ్గరలో 248 గ॥ ఈస్ట్, 123 గ॥ వెస్ట్ ప్లాట్స్ అమ్మకం. ✆ 79957 78744

GANNAVARAM

గన్నవరం విజయవాడ బైపాస్ రోడ్డుకి 1km దూరంలో తెంపల్లి వెళ్ళే తారు రోడ్డు ఫేస్ ఆనుకుని W/F 14 సెంట్లు భూమి అమ్మకం. ✆ 94901 79329.

GOLLAPUDI

విజయవాడ గొల్లపూడిలో కొత్త వెస్ట్ బైపాస్ వద్ద C కన్వెన్షన్ ఫంక్షన్‌హాల్ ప్రక్కరోడ్డులో 200, 280 గజాల ఉడా లేఅవుట్ ప్లాట్లు గజం: 26,000/-లకే ✆ 92907 63488.

NUNNA ROAD

నున్న ఇళ్ళ మధ్యలో నూతన వెంచర్‌నందు 30 అడుగుల రోడ్డుతో తూర్పు, పడమర ఫేసింగ్‌తో ప్లాట్స్ కలవు. కొండేటి రాంబాబు, ✆ 98496 08527.

COMMERCIAL SPACE FOR SALE

365 S.Ft. Commercial proprity (with car parking) For sale @ FF6B Maha lakshmi Towers. Near Bucking hampet Post office. VJA. ✆ 98481 47063.

35 లక్షలకే విజయవాడ, గొల్లపూడి MG కాంప్లెక్స్ దగ్గర కమర్షియల్ షాప్స్ అమ్మకమునకు కలవు. Ready to occupy. సంప్ర ✆ 99851 51976.

మహానాడు రోడ్‌లో రాజా గ్యాస్ ఏజెన్సీ గొడౌన్ ఎదురుగా, ఫ్లోర్‌కి 90,000/- అద్దె వచ్చే కమర్షియల్ ప్లగ్&ప్లే ఆఫీస్ స్పేస్ ఫ్లోర్‌వైస్ అమ్మబడును. ✆ 9848254909.

SHOP FOR SALE

విజయవాడ గాంధీనగర్ శైలజ థియేటర్ రోడ్డులో, రవి పునుగులు ఎదురుగా 10X20 కొ.గల షాపులు-2 అమ్మకమునకు కలవు. ✆ 86606 77987.

LEASE/ RENT

16 bed rooms fully furnished for lease/rent at low price for companies/ banks/ guest houses/etc., at RK Beach road Vizag. Ph: 8978788899

WANTED

విజయవాడ చుట్టుప్రక్కల వ్యవసాయ భూమి 1ఎ॥ నుండి 2ఎకరాల వరకు కొనుటకు కావలెను. (కమర్షియల్ భూమి వద్దు) సంప్ర. ✆ 92464 71715.

రెసిడెన్షియల్ ప్లాట్ కావలెను
తాడేపల్లి, కుంచనపల్లి ఏరియాలో 500 నుండి 600 చ॥గ॥ రెసిడెన్షియల్ ప్లాట్ కావలెను.
Phone: 92923 55888

PROPERTY FOR SALE

సత్తెనపల్లి మెయిన్‌రోడ్డ్ బస్‌స్టాండ్ దగ్గరలో 291 చ॥గ॥లు (60'X44') 2640 చ॥అ॥లు S/E Face RCC బిల్డింగ్ అమ్మకానికి కలదు. బోర్ సౌకర్యము. No Brokers. ✆ 96032 02764, 99482 97379.

TO LET

కస్తూరిబాయిపేట నవోదయ స్కూలు రోడ్డులో ఆఫీస్, హాస్టల్‌కు అనువుగా 4000 S.Ft మొత్తంగా లేక విడిగా అద్దెకు కలదు. సంప్ర. ✆ 98664 72288.

గాంధీనగర్ బాబాయ్ హోటల్ దగ్గర ఆఫీస్, కమర్షియల్ గోడౌన్‌లకు అనువుగా గ్రౌండ్, 1 ఫ్లోర్ అద్దెకు కలదు. ✆ 94936 50307/ 83283 07446.

Individual house for rent 2bhk, 1Bhk Penthouse for Bachelor Maruti nagar, Eluru Road Vijayawada. ✆ 77993 42228

1 BHK Semi Furnished. Families / Employees Only, Near SVR Neuro Hospital, Labbipet, VJA ✆ 95024 38911, 94936 85811

3BHK Flat for Rent with Good ventilation. 4th Floor Krishna Estates Apart. Srinivasanagar Bank Colony VJA ✆ 70322 18743

A Luxury A Type Villa With 4 BHK With All Amenities Available For Rent. Its in Premium gated Community Raintree park Opp Nagarjuna University. Pls Contact ✆ 98481 12678.

For Rent 3BHK Flat at patamata lanka and 2BHK Flat at Ashok Nagar for Rent Contact. 77023 61362.

VJA బందరు రోడ్డు, చందన గ్రాండ్ వెనుక అవంతి అపార్ట్‌మెంట్ Ist ఫ్లోర్ (FF-4)లో 2BR ఫ్లాట 600 S.Ft. 2వీలర్ పార్కింగ్‌తో అద్దెకు కలదు. ✆99899 55596

విజయవాడ, చిట్టినగర్ కలరా హాస్పిటల్ ఎదురు 2B/R ఇండివిడ్యువల్ హౌస్ 2nd ఫ్లోర్ అద్దెకు. Contact: 88855 64999.

COMMERCIAL

తాడిగడపలో బందర్ రోడ్డుకి వాక్‌బుల్ డిస్టెన్స్‌లో ఈచ్‌ఫ్లోర్ 1800 Sft కలిగిన ఇండిపెండెంట్ బిల్డింగ్ 5ఫ్లోర్ల 9000Sft పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్ & ట్రాన్స్‌ఫార్మర్‌తో అద్దెకు. ✆ 93464 82022, 92464 82022

VJA 1టౌన్ కొత్తపేట రావిచెట్టు సెంటర్ మెయిన్ రోడ్‌లో 1st ఫ్లోరు బిల్డింగు 150 గ.లు ఆఫీసులు, గోడౌన్, కమర్షియల్‌కు అద్దెకు. ✆ 80961 53153.

VJA బెంజిసర్కిల్, ఖన్నానగర్‌నందు ఫస్ట్ ఫ్లోరు 700 చ.అ. సెకండ్ ఫ్లోరు 1300 చ.అ. ఆఫీసులకు, వ్యాపారస్తులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 94403 13174

బందరురోడ్డు టైమ్ హాస్పిటల్ ప్రక్కసందు, శ్రీమన్నారాయణ వీధిలో వంశీ నిలయం, 2nd ఫ్లోరులో, సింగల్ రూమ్ ఆఫీస్/ బ్యాచిలర్స్‌కు అద్దెకు. ✆ 90004 30323

1,650 Sft Space (2Nos) For Shops / Office / Medical Agencies / Banks. Near Andhra Hospital Gollapudi ✆ 98491 00767.

Mahanadu- Ballemvari Road Junction 3Floors Complex Each 2300 Sq.Ft Stilt Parking Space for 9 cars, Suits for Hospital, Banks, Office etc. ✆ 95337 76699.

2,600 S.Ft. Ground and 1st Floor Hospital/ Office Space for Rent. Near Surya raopet, Vijayawada ✆ 91606 83161, 63052 76554.

8000 Sft. New 4 Floors Building for Rent @ MVP Colony Sector-11, Vizag. For Guest Houses, Hostels, Home Stay. Ph. 96422 33344.

Commercial Space for Rent 2400 Sqft in 2nd Floor, Sriraj Building, Bundar Road, Opp. Capital Hospital. ✆ 90148 86630.

బందరురోడ్‌కి 200 మీ.దూరంలో ఈడుపుగల్లు సెంటర్లో ఇండస్ట్రియల్ పవర్ 70HPగల 3000 to 10000 Sft. షెడ్డులు అద్దెకు. ✆ 97911 93789

విజయవాడ రాయనపాడులో RCC బిల్డింగ్ G+1 3000 + 3000SFT 60KV కరెంట్ గూడ్స్ లిఫ్ట్, 40 అడుగుల రోడ్డుతో అద్దెకు కలదు ✆ 93464 77774

VJA గొల్లపూడి మైలురాయి సెంటర్, Y జంక్షన్ దగ్గర బైపాస్ రోడ్డుకు ఉత్తరం ఫేస్, గోల్డ్ మెడల్ బిల్డింగ్ ప్రక్కన (ప్రస్తుతం రాయల్ ఎన్‌ఫీల్డ్ షోరూమ్ కలదు) 7500 చ.అ. అద్దెకు. ✆ 96668 09119

కమర్షియల్ స్థలములు అద్దెకు
1) గుంటూరు ఇన్నర్ రింగు రోడ్డు ఫేసింగ్, డెకత్లాన్‌కి దగ్గర సువర్ణ కళ్యాణ మండపమునకు ఎదురుగా (గోరంట్ల వద్ద) కరెంటు, నీటి సౌకర్యముతో 5000 చ॥గ॥లు
మరియు
2) గుంటూరు శిల్పారామం దగ్గరలో నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు వెళ్ళు మార్గములో కరెంటు సౌకర్యంతో 8300 చ॥గ॥లు అద్దెకు/ లీజుకు కలవు.
✆ 92999 91066, 91009 90648

2500 SF.t గ్రౌండ్ & 2500 Ist ఫ్లోర్ గోడౌన్‌లకు బ్యాంక్, ఆఫీస్, కాలేజిలకు అనుకూలం RTC వర్క్‌షాప్ రోడ్డు విద్యాధరపురం విజయవాడ - 12. ✆ 98491 48241.

500చ॥గ॥ల ఖాళీస్థలం-షెడ్ వాటర్ & పవర్‌తో అద్దెకు కలదు. RTC వర్క్‌షాప్ రోడ్డు, విద్యాధరపురం, విజయవాడ-12. ✆ 98491 48241.

VJA గాంధీనగర్ దుర్గివారి వీధిలో వెస్ట్ ఫేస్ 1,100 Sft. 1st ఫ్లోర్, 1,100 Sft 2nd ఫ్లోర్ ఆఫీసులకు అద్దెకు కలదు. ✆ 94412 68670.

13,000 S.Ft గోడౌన్ (G+1) Building VJA ఆటోనగర్ 100 Feet రోడ్డులో లోడింగు & అన్‌లోడింగుకు వీలుగా అద్దెకు. ✆ 84312 51822.

ఆఫీస్/షాప్స్/బ్యాంక్స్ లకు ఓల్డ్ కృష్ణ సహకార బ్యాంకు బిల్డింగ్, వైశ్య స్ట్రీట్, చల్లపల్లి అద్దెకి కలదు. కాంటాక్ట్: 99499 35107

గోడౌన్ అద్దెకు. 1500 SFT ఏలూరు రోడ్ సత్యసాయిబాబా ఆర్చిరోడ్ చివర అహల్య హాస్పిటల్ ప్రక్కన, వారణాసిస్ట్రీట్ విజయవాడ. 98481 12157,92941 06175

SECOND SALE

20 అ॥ల పాత షిప్పింగ్ కంటైనర్లు- 3 Nos ఆఫీస్ / గోడౌన్‌లకు అనువైనవి మంచి కండీషన్‌తో విజయవాడలో అమ్మకం. ✆ 94850 59999.

5x4 1/2 అడుగుల కిటికీలు 15 పాతవి అమ్మకమునకు కలవు. ✆ 93930 57766.

JOBS

Wanted Real Estate Door to Door Field Marketing Executives in Nandigama & Vijayawada and Telecallers. ✆ 94324 54545.

On-Roll Jobs In APC Channel Life Insurance 2Yrs Exp Q: Degree A: 28-40. Sal+Inc+ 77806 95356 Email: bond68127@gmail.com.

Wanted A.N.M. Nursing Staff and Male Assistant to Work in Pediatric Hospital; Suryaraopet, VJA-2 ✆ 98490 84660.

విజయవాడలోని ప్రముఖ కన్‌స్ట్రక్షన్ ఆఫీస్ నందు పనిచేయుటకు సీనియర్ అకౌంటెంట్ కావలెను. ✆ 94947 87509

మచిలీపట్నం బైపాస్‌రోడ్‌లోని కృష్ణవేణి ITI కాలేజ్‌లో పనిచేయుటకు B.Tech ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్‌సైన్స్ చదివినవారు కావలెను. కాలేజీ ఆవరణలో ఉచిత వసతి. ✆ 9848679360

శ్రీ సాయి అంజనా చిట్‌ఫండ్స్, గాంధీనగర్ నందు పని చేయుటకు అకౌంట్ స్టాఫ్ (F), రికవరీ స్టాఫ్ (M) కావలెను. ✆ 76600 08326, 63034 19997.

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ నందు పని చేయడానికి కంప్యూటర్ వర్క్ తెలిసిన లేడీ స్టాఫ్ కావలెను. ✆ 82979 06944.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

జై గణేష్ సెక్యూరిటీ సంస్థలో విజయవాడ ఆఫీస్‌నందు PF & ESIలలో అనుభవం గల HR కావలెను. జీతం: 30,000/-+ ✆ 79933 22229.

బీసెంట్‌రోడ్ హోల్‌సేల్ బట్టల షాపులో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. జీతం: స్త్రీ: 12 వేలు, పు: 15 వేలు. రేపు స్వయంగా సంప్ర: ✆ 90307 81287

ప్రముఖ శ్రీడోర్స్ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన లేడీ టెలికాలర్స్, లేడీ అకౌంటెంట్స్ విజయవాడలో కావలెను. ఫోన్: 95423 86899.

Wanted Female Staff. Qualification: Inter With Computer Knowledge. S.N.Puram, Vijayawada-11. ✆ 98481 20012.

Wanted Site Engineers Min. 5 Years Experience to work in Gatted Community Villas Project, Mangalagiri. ✆: 91000 22273, 97036 64251, WhatsApp Resume: 91000 22273.

EXCELLENT opportunity for FRESHERS B.Tech-ECE, EEE, MECH, Walk-in-interview 01,02,03 DEC SunandaProjects P.LTD, Hyd. 9640970707.

WANTED
✧ Receptionists with MS Office
✧ Pharmacist
✧ Lab Technician
✧ Sweepers
Sirisha Clinic
Ashoknagar, VJA - 10
✆ 98493 15982

WANTED Primary social teacher immediately to work in VISWAVANI School, VJA. Sal.13k Cell: 9030007495/96.

Hardware and Network Engineers - should have knowledge in Printer Installations and Network sharing, preferred Bank AMC Engineers. Con: 92464 75192, 90320 41574. Mail: klcps2@gmail.com.

Wanted Experienced DTP Operator for typing Telugu (10) English(10) Hindi(10) Attractive salary Gnt: 9110588864.

Diesel/ Electrical Technician for Forklift ITI Preferred 9440066721/ 9247315197 sales@horizonhyd.com

Wanted Exp, sales Engineers Q: Diploma Only For Diesel Generator Dealers. Sal+ Com. Basis in VJA & GNT Send Resume Whatsapp Only. ✆ 85238 92379.

MORE CLASSIFIEDS ON PAGES 8

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

సెంట్రల్ లైటింగ్ ప్రారంభం

కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు

పెడన, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన సెంట్రల్ బటర్‌ఫ్లై లైటింగ్‌ను వైస్‌ఛైర్మన్ ఎండీ ఖాజా శనివారం ప్రారంభించారు. కొన్నేళ్లుగా నిర్వహణ లేక దీపాలు వెలగడం లేదు. ఫలితంగా రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. సమస్యను గుర్తించిన మున్సిపల్ కౌన్సిల్ ఆధునికీకరణ పనులకు రూ.6.50 లక్షలు కేటాయించింది. ప్రారంభ కార్యక్రమంలో కౌన్సిలర్ కటకం ప్రసాద్, ఇన్‌ఛార్జి కమిషనర్ కాగిత సీతారామాంజనేయులు, మేనేజరు మట్టా రాజా, సీనియర్ అసిస్టెంట్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ధర వరలు

టమాట 39, వంగ 24, బెండ 38, పచ్చిమిర్చి 40, కాకర 36, క్యాబేజీ 24, క్యారెట్ 62, దొండ 26, బంగాళదుంప 31, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 48, దోస 28, సొర 20, అరటికాయ 7,6, చిక్కుళ్లు 95,బీర 30, చామదుంప 28,మునగ 20/18, కంద 40, బీట్‌రూట్ 44, కీరదోస 30, బీన్స్ 65, క్యాప్సికం 78, అలసందలు 50, చిలకడదుంప 40, కొత్తిమీర 22/11, పుదీనా 20/15 **ఆదివారం ఉదయం 7 గంటలవరకు ఈ ధరలు వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తి, ఫోన్ 91823 61295లో సంప్రదించవచ్చు.**

సినిమాలు

రేవతి: రివాల్వర్ రీటా, **మినీరేవతి:** ప్రేమంటే, **సిరికృష్ణ:** రాజు వెడ్స్ రాంబాయి, **సిరివెంకట్:** ఆంధ్రాకింగ్ తాలూకా - **మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే**

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందనకు వందనం

• నగరంలోని సుకర్లాబాద మసీదు ప్రాంతంలో ప్రధాన డ్రెయిన్‌లో కల్వర్టు వద్ద వ్యర్థాలు పేరుకుపోయి. మురుగు పారుదలకు ఆటంకంగా మారిందని స్థానికులు 'మేమున్నాం.. మీకుతోడుగా' దృష్టికి తేగా.. కమిషనర్ బాపిరాజు స్పందించి సమస్య పరిష్కరించారు. • నగరంలోని హిందూ కళాశాల సమీపంలో రహదారి పక్కన పైపులైన్ లీకై తాగునీరు వృథాగా పోతోందని ఆ ప్రాంత వాసులు 'మేమున్నాం.. మీకుతోడుగా' దృష్టికి తేగా.. నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు స్పందించి.. మరమ్మతులు చేయించారు. **- మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే** • బంటుమిల్లి ఆంజనేయ స్వామి ఆలయ వీధిలో మురుగు రోడ్డుపై పారుతోందని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. పంచాయతీ కార్యదర్శి దాసరి శ్రీనివాసరావు స్పందించి సమస్య పరిష్కరించారు. **- బంటుమిల్లి, న్యూస్‌టుడే**

ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులిస్తాం!

'ఈనాడు' 'ఫోన్ ఇన్' కార్యక్రమంలో కమిషనర్ బాపిరాజు

ఈనాడు మీతోడు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ఆయా ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని నగర పాలక సంస్థ కమిషనర్ చోడె వీర వెంకట సత్యబాపిరాజు తెలిపారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'ఫోన్ ఇన్' కార్యక్రమంలో నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు చెప్పిన సమస్యలను విని వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

? నగరంలో పశువులు సంచారం, కుక్కల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. శునకాల దాడితో పలువురు గాయపడ్డారు. **-సైకం భాస్కరరావు, కిరణ్, భవానీప్రసాద్**

కమిషనర్: పశువులు రహదారులపైకి రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. వాటిని ఏఎంసీ కార్యాలయ ప్రాంగణంలో ఉంచి సంరక్షిస్తున్నాం. యజమానులకు జరిమానాలు కూడా విధిస్తున్నాం. కుక్కల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

? ఆంధ్రా ఆసుపత్రి సమీపంలోని సందులో వ్యర్థాలు పేరుకుపోయాయి. తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. **-వై.శశికుమార్**

✔ సిబ్బందిని పంపి సమస్య పరిష్కరిస్తాం.

? నగరపాలక సంస్థ కార్యాలయంలో నగరపాలక సంస్థతో పాటు వివిధ శాఖలకు సంబంధించిన అర్జీలు స్వీకరించేలా ఏర్పాట్లు చేయాలి. అందరికీ ఉపయుక్తంగా ఉంటుంది. **-బదరీనాథ్**

✔ ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు వివరించి తగు ఏర్పాట్లు చేస్తాం.

? జీప్లస్‌త్రీ ఇళ్లకు సంబంధించి గతంలో కేటాయించిన మేరకు రూ.50వేలు చెల్లించాం. అవి తిరిగి వస్తాయని అంటున్నారు. ఇంత వరకు జమకాలేదు. **-శివశేఖర్‌బాబు**

✔ డీడీలు చెల్లించిన వారి పూర్తి వివరాలను ప్రభుత్వానికి నివేదించాం. అక్కడి నుంచి వచ్చే మార్గదర్శకాల మేరకు నగదు జమచేస్తాం. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

? నగరంలోని పరాసుపేట గౌతమ్ స్కూల్‌కు వెళ్లే రహదారిలో చెట్ల కొమ్మల వ్యర్థాలను తొలగించకపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. **-రవి కిరణ్**

✔ సిబ్బందిని పంపి వెంటనే తొలగించేలా చర్యలు తీసుకుంటాం.

? నగరంలోని కొత్త హౌసింగ్ బోర్డు కాలనీ, సర్కారుతోట తదితర ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లోని పొదలతో ఇబ్బందులు పడుతున్నాం. పాములు సంచరిస్తున్నాయి. **-అరుణ్‌కుమార్, మాధవీలత**

✔ స్థలాలను ఖాళీగా వదిలేసిన యజమానులకు నోటీసులు జారీ చేస్తున్నాం. స్పందించకుంటే చట్టపరంగా కూడా చర్యలు తీసుకుంటాం. పొదలు సమస్య పరిష్కరిస్తాం.

? నగరంలోని కబేళా అధ్వానంగా తయారైంది. ఆధునికీకరించి అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలి. **-భాస్కరరావు**

✔ కబేళా అభివృద్ధికి సంబంధించి గతంలో ప్రతిపాదనలు చేశాం. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషిచేస్తాం.

పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, నాయకులు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: పేదల పాలిట ఆపద్బాంధవి ముఖ్యమంత్రి సహాయ నిధి అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బందరు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 26 మందికి మంజూరైన రూ15.62 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను శనివారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో రూ. లక్షల విలువైన చికిత్సలు ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పథకంలో లేని వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 455 మందికి రూ.5 కోట్లకు పైగా సాయం అందించామన్నారు. కార్పొరేటర్లు మరకాని సమతాకీర్తి, దేవరపల్లి అనిత, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పీవీ ఫణికుమార్, కూటమి నాయకులు పల్లపాటి సుబ్రహ్మణ్యం, బత్తిన దాసు, తలారి సోమశేఖర్, బచ్చుల అనీల్, కాటం మధు పాల్గొన్నారు.

పంచసూత్రాలపై అవగాహన అవసరం

చినపాండ్రాకలో రైతులకు కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్, నాయకులు

చినపాండ్రాక (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: రైతులంతా పంచ సూత్రాలపై అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని చినపాండ్రాకలో నిర్వహించిన 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతుల శ్రేయస్సుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అనంతరం అభివృద్ధి పనులు, పంచ సూత్రాల కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ ఒడుగు తులసీరావు, డీసీ ఛైర్మన్ నెక్కంటి భాస్కరరావు, వైస్ ఛైర్మన్ బొర్రా ఏడుకొండలు, తెదేపా మండల అధ్యక్షుడు నాగిడి చెన్నకేశవరావు, ప్రధాన కార్యదర్శి యాదవరెడ్డి శ్రీనివాసరావు(కొండ), కూటమి నాయకులు పాల్గొన్నారు.

పర్యవేక్షిస్తున్న సంస్థ ప్రతినిధులు

భగవద్గీత శ్లోకాలపై పోటీలు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరంలోని బచ్చుపేట వేంకటేశ్వరస్వామి ఆలయంలో తితిదే, హిందూ ధర్మప్రచార పరిషత్తు జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం భగవద్గీత శ్లోకాలపై పోటీలు నిర్వహించారు. 18-45 ఏళ్ల వయసు గల వారికి నిర్వహించిన ఈ పోటీల్లో పలువురు పాల్గొని భగవద్గీత శ్లోకాలు పఠించడంతో పాటు విశ్లేషణ చేశారు. ఆదివారం 6వ తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులకు పోటీలు నిర్వహించనున్నట్లు ధర్మప్రచార పరిషత్తు కన్వీనర్ తురగా ప్రసాద్ తెలిపారు.

శాలివాహన సంక్షేమ సంఘ కమిటీల ఎన్నిక

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే: జిల్లా శాలివాహన కుమ్మర సంక్షేమ సంఘం కమిటీల సభ్యుల ఎన్నిక శనివారం స్థానిక ఇంగ్లీష్‌పాలెంలోని షాదీఖానాలో మట్లూరి సీతాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. పెడన కమిటీకి ఎ.రాంబాబు, గన్నవరంకు యర్రాపు వెంకట కోటేశ్వరరావు, మచిలీపట్నంకు కొమళ్ల శీనుబాబు, చిన్నాపురానికి మెదురుమిల్లి రామకృష్ణను ఎన్నుకున్నారు. రాష్ట్ర నాయకులు శతకవరపు పద్మానాగేశ్వరరావు, ప్రేరేపి ఈశ్వరరావు, పేరెల్లి బసవేశ్వరరావు, పిడతల మల్లేశ్వరరావు, కేఎఫ్ వీరయ్య పాల్గొన్నారు.

పెడన సమగ్ర ప్రగతికి కృషి

సభాధ్యక్ష స్థానంలో ఛైర్‌పర్సన్ నాగకుమారి

పెడన, న్యూస్‌టుడే: పెడన పట్టణ సమగ్ర ప్రగతికి కృషి చేస్తున్నామని మున్సిపల్ ఛైర్‌పర్సన్ కటకం నాగకుమారి అన్నారు. పురపాలిక కార్యాలయంలో శనివారం నిర్వహించిన కౌన్సిల్ సాధారణ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. అజెండాలోని 22 అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించినట్లు ప్రకటించారు. • 15వ ఆర్థిక సంఘం నిధులతో వివిధ వార్డుల్లో చేపట్టనున్న డ్రెయిన్లు, తాగునీటి పైపులైన్లు, సీసీ రోడ్ల నిర్మాణాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. మహాత్మాగాంధీ షాపింగ్ కాంప్లెక్స్ పార్కింగ్ ప్రాంతం ఫ్లోరింగ్ నిమిత్తం రూ.1.79 లక్షల టెండరు ఖరారు చేశారు. మత్స్యమార్కెట్‌లో రహదారి నిర్మాణానికి రూ.2.13 లక్షల విడుదలకు సభ్యులు ఆమోదం తెలిపారు. పైడమ్మ లేఔట్‌లో తాగునీటి పైపులైన్ ఏర్పాటుకు రూ.82,569లు కేటాయించారు. పైడమ్మ ఉత్సవాల్లో అదనంగా 12 మంది పారిశుద్ధ్య కార్మికుల నియామకానికి అంగీకరించారు. బీపీఎస్, ఎల్ఆర్ఎస్ పథకాలను పట్టణంలో సమర్థంగా అమలు చేయాలని ఛైర్‌పర్సన్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో వైస్ ఛైర్మన్ ఎండీ ఖాజా, కౌన్సిలర్లు కటకం ప్రసాద్, బళ్ల గంగయ్య, బళ్ల జ్యోత్స్నరాణి, అఫ్సర్‌జహా, బళ్ల పద్మావతి, ఇన్‌ఛార్జి కమిషనర్ కాగిత సీతారామాంజనేయులు, మేనేజరు మట్టా రాజా, ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ గోపీకిశోర్ పాల్గొన్నారు.

లక్ష్మీసుగుణ, రాజరాజేశ్వరిలను సత్కరిస్తున్న డిపో మేనేజరు పెద్దిరాజు తదితరులు

'మాతృశ్రీ' వైభవంపై ఉపన్యాసం

మచిలీపట్నం(గొడుగుపేట): అందరూ నా బిడ్డలే అన్న భావమే జిల్లెళ్లమూడి అమ్మ ప్రత్యేకత అని పలువురు వక్తలు పేర్కొన్నారు. నెలనెలా వెన్నెల కార్యక్రమంలో భాగంగా నగరంలోని మహతీ కళావేదికపై శనివారం మాతృశ్రీ వైభవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాతృశ్రీగా గుర్తింపు పొంది పూజలందుకుంటున్న జిల్లెళ్లమూడి అమ్మ వైభవంపై పలువురు ఉపన్యసించారు. విశ్రాంత ప్రిన్సిపల్ బి.లక్ష్మీసుగుణ మాట్లాడుతూ ప్రేమకు మానవాకృతిగా భూమిపై అవతరించిన మహనీయురాలు మాతృశ్రీ అని అన్నారు. విశ్రాంత అధ్యాపకురాలు జి.రాజరాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజరు పెద్దిరాజు, డా.బృందావనం ధన్వంతరీఆచార్య, భవిష్య, కృష్ణమోహనరావు, పోతురాజు ప్రసంగించారు. అనంతరం లక్ష్మీసుగుణ, రాజరాజేశ్వరిలను సత్కరించారు.

విజేతలతో ఇన్‌ఛార్జి హెచ్‌ఎం విజయరాణి, ఉపాధ్యాయులు, పోటీలో పాల్గొన్న విద్యార్థులు

సృజన చాటారు.. బహుమతి సాధించారు!

గూడూరు, న్యూస్‌టుడే: మండలంలోని కప్పలదొడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో శనివారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించగా వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వై.హన్విత(9వ తరగతి), డి.మోహనబృంద(8వ తరగతి), పి.హరీష్(8వ తరగతి)లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు ఇన్‌ఛార్జి హెచ్‌ఎం పి.విజయరాణి, ఉపాధ్యాయులు కె.శ్రీదేవి, సీహెచ్ శిరీష తదితరులు బహుమతులు అందజేశారు.

అల్లుకున్న పొదలు.. ఆందోళనలో ప్రజలు!

నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వెనుక భవనాల పక్కన దట్టంగా అల్లుకుపోయిన పొదలతో ఉద్యోగులతో పాటు అక్కడికి వచ్చే ప్రజలు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. వాటి నుంచి అప్పుడప్పుడు విషసర్పాలు కూడా బయటకు వస్తుండటంతో భయాందోళన చెందుతున్నారు. కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రాంతాన్ని శుభ్రంచేసి వెనుక ప్రాంతాన్ని పట్టించుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు స్పందించి పొదలు తొలగించి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించాలని కోరుతున్నారు. **- మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే**

మురుగు పారే దారేది?

నగరంలోని ఉల్లింగిపాలెం దొంతులమ్మ ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారిలో మురుగు వ్యవస్థ అధ్వానంగా మారింది. పలుచోట్ల కాలువలు లేక, ఉన్నవి కూడా పాడై మురుగు రహదారిపై చేరుతోంది. దీంతో స్థానికులు, ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. అధికారులు స్పందించి మురుగు రోడ్డుపై చేరకుండా కనీసం కచ్చా కాలువలు ఏర్పాటు చేయాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు. **- మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే**

స్వామిత్వ సర్వేతో ఆస్తులకు రక్షణ

గ్రామ సభకు హాజరైన ప్రజలు

పెడన, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తోన్న స్వామిత్వ సర్వే ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆస్తులకు పూర్తి రక్షణ చేకూరుతుందని మచిలీపట్నం డీఎల్‌డీవో పద్మ అన్నారు. మండలంలోని గురివిందగుంటలో శనివారం స్వామిత్వ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో మొత్తం 162 ఆస్తులను సర్వే చేశామని, దీనికి సంబంధించి నోటీసులు జారీ చేశామన్నారు. అభ్యంతరాలుంటే 21 రోజుల్లోపు లిఖిత పూర్వకంగా పంచాయతీ కార్యదర్శికి తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అరుణకుమారి, డిప్యూటీ ఎంపీడీవో నాగిరెడ్డి, సర్పంచి పుప్పాల స్వరూపారాణి, కార్యదర్శి చాపరాల రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతకు త్రికరణశుద్ధితో కృషి

కలెక్టరేట్ ప్రాంగణంలో పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ బాలాజీ

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: స్వచ్ఛతకు త్రికరణశుద్ధితో పాటుపడదామని కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. కలెక్టరేట్ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన పరిశుభ్రతా కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర సాధనలో భాగంగా ప్రత్యేక ఇతివృత్తాలతో ప్రతి నెలా మూడో శనివారం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కలెక్టరేట్ ప్రాంగణంలోని అన్ని విభాగాల పరిసరాలు శుభ్రం చేశాక.. సుందరీకరణ పనులు చేపడతామన్నారు. కార్యక్రమంలో డీఎస్‌వో మోహన్‌బాబు, బీసీ సంక్షేమాధికారి రమేష్, భూ సర్వే రికార్డుల ఏడీ జోషిలా, బీసీ కార్పొరేషన్ ఈడీ రాజేంద్ర, పౌరసంబంధాల శాఖ డీడీ వెంకటేశ్వరప్రసాద్, నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, కలెక్టరేట్ ఏవో రాధిక, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

షరతులు లేకుండా మద్దతు ధర ఇవ్వండి

ఆముదాలపల్లిలో ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

బంటుమిల్లి, న్యూస్‌టుడే: వాతావరణంలో మార్పులు, తుపాను నేపథ్యంలో ఎటువంటి షరతులు లేకుండా అని రకాల ధాన్యంను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి.. ఆరబెట్టిన, రవాణాకు సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంటుమిల్లి, కృత్తివెన్ను, గుడ్లవల్లేరు, పెదపారుపూడి, నందివాడ తదితర మండలాల్లో కోత యంత్రాల కొరత ఉందన్నారు. కొన్నిచోట్ల గోనె సంచుల కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉన్నతాధికారులు ఆయా సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో లంకదాసుల అజయ్‌ఘోష్, వెంట్రపాటి శ్యాంసుందర్, అబ్బూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో విశేష పూజలు

ప్రత్యేక అలంకరణలో అయ్యప్పస్వామి

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: నగరంలోని పలు ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెమ్మనగిరిపేట అయ్యప్పస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న పడిపూజ మహోత్సవాల్లో భాగంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి, వేద పండితుల ఆధ్వర్యంలో పూజా క్రతువులు నిర్వహించారు. భక్తులు, అయ్యప్పదీక్షాధారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలోని ఆంజనేయస్వామికి పంచామృతాలతో అభిషేకాలు, తమలపాకులతో అర్చన చేశారు.

ఘనంగా మండల పూజ

ఆంజనేయస్వామికి అభిషేకాలు చేస్తున్న భక్తులు

పెడన, న్యూస్‌టుడే: అయ్యప్పస్వామి నామస్మరణతో స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయం శనివారం మారుమ్రోగింది. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని అయ్యప్పస్వామి దీక్షాధారులు మండల పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లూరి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ట్రస్టు అధ్యక్షుడు కొల్లూరి సత్యనారాయణ, రాజా తదితరులు పాల్గొన్నారు.

ఆరబెట్టేందుకు అగచాట్లు

రామరాజుపాలెం ప్రాంతంలో ఓ రైతు ప్రయాస

గూడూరు, న్యూస్‌టుడే: వాతావరణంలో వస్తున్న మార్పులు, పెరుగుతున్న పెట్టుబడి తదితర కారణాలతో ఎక్కువ మంది రైతులు యంత్రాలతో వరికోతలు కోయిస్తున్నారు. కోసిన ధాన్యాన్ని విక్రయించడానికి తేమ శాతం నిబంధనతో ఎవరికి వారు ఆరబెట్టేందుకు అనేక అవస్థలు పడుతున్నారు. రహదారుల పక్కన, పొలాల మధ్యలో ఇలా. . ఎక్కడ పడితే అక్కడ ఆరబెడుతున్నారు. మరోవైపు తుపాను హెచ్చరిక నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యం అంతా కళ్లాల్లో ఉండటంతో గండం గట్టెక్కించాలని దేవుడిని వేడుకుంటూ పంటను దక్కించుకునే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు.

అంబేడ్కర్ స్మృతివనం వినియోగంలోకి తేవాలి

నిరసన తెలుపుతున్న నాయకులు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: విజయవాడలోని అంబేడ్కర్ స్మృతివనాన్ని వినియోగంలోకి తేవాలని దళిత బహుజన పరిరక్షణ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సంఘ ఆధ్వర్యంలో నగరంలోని అంబేడ్కర్ కూడలిలో నిరసన, సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న సంఘ రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహంతో పాటు గ్రంథాలయం, ఆడిటోరియం కూడా నిర్మించడం జరిగిందన్నారు. ఇంకా అవసరమైతే నిధులు సమకూర్చి స్మృతి వనాన్ని వినియోగంలోకి తేవాలని కోరారు. దీనిపై గవర్నర్‌ను కలిసి వినతిపత్రం అందించేందుకు సంతకాల సేకరణ చేస్తున్నామన్నారు. ఎగ్గోని గాంధీ, జక్కుల ఆనంద్‌బాబు, బూరగ రామారావు, మునిపల్లి అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి సంతాపం

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే: మచిలీపట్నంలో ప్రముఖ మిఠాయి దుకాణం యజమాని మల్లయ్య కుమారుడు గౌరా జోసెఫ్ దుర్గాపవన్ అంతిమయాత్రలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొని.. పాడె మోశారు. దుర్గాపవన్ మరణవార్త విని దిగ్భ్రాంతికి గురయ్యానని మంత్రి తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కుటుంబ కలహాలతో కూలీ ఆత్మహత్య

పెడన, న్యూస్‌టుడే: మండలంలోని చెన్నూరు శివారు గొల్లగూడెంలో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన త్రేలంగి నాగబాబు(36) వ్యవసాయ కూలీ. కుటుంబ కలహాల నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం పురుగుల మందు తాగాడు. గుర్తించిన కుటుంబ సభ్యులు అతడిని మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. నాగబాబుకు భార్య అరుణ, ఇద్దరు సంతానం ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై నారాయణ తెలిపారు.

వారసత్వ సంపదను కాపాడుకోవాలి

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో సంస్థ ప్రతినిధులు, హెచ్‌ఎం రోజీపాల్

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: భారత జాతీయ కళా సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) మచిలీపట్నం శాఖ ఆధ్వర్యంలో శనివారం బందరు మండలం మేకావానిపాలెం నేషియా హైస్కూల్లో వారసత్వ సంపద.. పరిరక్షణ ఆవశ్యకతపై విద్యార్థులకు క్విజ్‌పోటీలు నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. సంస్థ కన్వీనర్ డా.ఉడత్తు శ్రీనివాసరావు, పాఠశాల హెచ్‌ఎం రోజీపాల్ తదితరులు మాట్లాడుతూ వారసత్వ సంపదను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

కృష్ణా తరంగ్ విజయవంతానికి పిలుపు

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న ఉపకులపతి ఆచార్య రాంజీ, ఆహ్వాన కమిటీ సభ్యులు

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: కృష్ణా విశ్వవిద్యాలయ పరిధిలో డిసెంబరు మొదటి వారంలో నిర్వహించే కృష్ణా తరంగ్-2025ను విజయవంతం చేయాలని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య రాంజీ పిలుపునిచ్చారు. ఆ మేరకు విశ్వవిద్యాలయంలో కార్యక్రమం గోడపత్రాలను శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కృష్ణా తరంగ్ కన్వీనర్ దిలీప్, లావణ్యలత, సుశీల, ఆహ్వాన కమిటీ సభ్యులు సుజాత, అనిల్, మత్తే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే.. ప్రమాదమే..!

గూడూరు, న్యూస్‌టుడే: మండలంలోని రామరాజుపాలెం అడ్డరోడ్డు కూడలిలో పంట బోదె పక్కన రోడ్డు కోతకు గురవడంతో గొయ్యి ఏర్పడింది. ఆకుమర్రు, మల్లవోలు, ఐదుగుళ్లపల్లి, పోలవరం, రాయవరం తదితర గ్రామాలకు చెందిన ప్రజలతో పాటు మొవ్వ మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే వారు ఈ మార్గంలోనే రాకపోకలు సాగిస్తారు. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ప్రాంతంలో రహదారి కోతకు గురవడంతో ఏర్పడిన గొయ్యి క్రమంగా అగాధంలా మారుతోంది.

అరకొరగా సంచుల సరఫరా

పెడన గ్రామీణం: ధాన్యం సేకరణకు సంచుల కొరత ఏర్పడింది. మండలానికి 1.83 లక్షలు అవసరమని ప్రతిపాదన పెట్టినప్పటికీ అరకొరగా అందుబాటులోకి వస్తున్నాయి. ఒక్కో గ్రామానికి పది వేలు అవసరమని లెక్కగట్టగా.. చెన్నూరు గ్రామానికి శనివారం మూడు వేల సంచులు మాత్రమే వచ్చాయి. వీటిని రైతులకు సరఫరా చేస్తున్నారు. ఈ విషయమై వ్యవసాయశాఖ ఏవో సజ్జా జెన్నీ మాట్లాడుతూ సంచుల కోసం ప్రతిపాదన పెట్టామని రాగానే అన్ని ఆర్ఎస్కేల్లో అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు.

ట్రాఫిక్ చిక్కులతో అవస్థలు

గూడూరు రోడ్డులో నిలిచిన వాహనాలు

పెడన, న్యూస్‌టుడే: పెడనలో ట్రాఫిక్ కష్టాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మచిలీపట్నం-గుడివాడ ప్రధాన రహదారితో పాటు గూడూరు, బంటుమిల్లి, ఇతర ప్రధాన మార్గాలపై సమస్య తీవ్రంగా ఉంది. పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా రోడ్ల విస్తరణ లేక వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. దీనికి తోడు పెరుగుతున్న ఆక్రమణలు మరో సమస్యగా మారింది. అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

హెచ్‌ఐవీ రోగులపై వివక్ష నేరం

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: హెచ్‌ఐవీ రోగులపై వివక్ష చూపడం నేరమని జిల్లా హెచ్‌ఐవీ, క్షయనియంత్రణాధికారి అంబటి వెంకట్రావు అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినాన్ని పురస్కరించుకుని వివిధ సంస్థల ఆధ్వర్యంలో శనివారం మచిలీపట్నంలోని టీబీ ఆసుపత్రిలో రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు హెచ్‌ఐవీపై అవగాహన కల్పించేలా రంగవల్లులు తీర్చిదిద్ది ఆకట్టుకున్నారు. వివిధ విభాగాల అధికారులు డా.వెంకటకృష్ణ, ఎల్.మధుసూదనరావు, కె.రవికుమార్ తదితరులు హెచ్‌ఐవీ రోగులకు అందిస్తున్న సాయం, అందుబాటులోని చికిత్సలను వివరించారు

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

ప్రతిభకు పురస్కారం

విజేతలతో ఉపాధ్యాయులు

పోరంకి, న్యూస్‌టుడే : పోరంకిలోని శ్రీ ఉషోదయా ఇంగ్లిషు మీడియం హైస్కూల్‌లో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం ప్రతిభా పాటవ పోటీలను నిర్వహించారు. 'విద్యార్థుల జీవితంపై చరవాణి ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు ఏర్పాటు చేశారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన భార్గవ్ రామ్, కుముద నాగపూర్ణ, ఆరాధ్యలకు కరెస్పాండెంట్ వై.రాజబాబు, ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ఇన్‌ఛార్జి టి.వి.స్వామి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు.

పెద్దఅవుటపల్లి: విజేతలతో ప్రిన్సిపల్ గీతానంద సత్యసాయి

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే : ఉంగుటూరు మండలం పెద్దఅవుటపల్లిలోని శ్రీసాయి శ్రీనివాస హైస్కూల్‌లో శనివారం 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పి.ఫర్జానా, సీహెచ్.భవ్య, జి.జ్ఞానితాచౌదరి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ఉపాధ్యాయులతో కలిసి ప్రిన్సిపల్ కె.గీతానంద సత్యసాయి బహుమతులు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందనకు వందనం

☆ పెనమలూరు పొట్టి శ్రీరాములు రోడ్డులో కొన్ని చోట్ల వీధి దీపాలు వెలగడం లేదని ఆ ప్రాంత నివాసితులు శుక్రవారం మేమున్నాం మీకు తోడుగా ద్వారా కార్యదర్శి అహ్మద్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన శనివారం నూతన ఏర్పాటు చేయించారు. ☆ పెనమలూరులో చిన్నగుడి నుంచి పెద్దగుడి వరకూ ఆర్అండ్‌బీ రహదారి అంచుల్లో మట్టి పేరుకు పోయి గుట్టలుగా ఉండడంతో వర్షాల సమయంలో నీరు రహదారి పైనే నిలిచి పోతుందని ప్రయాణికులు శుక్రవారం మేమున్నాం మీకు తోడుగా కార్యదర్శి అహ్మద్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన జేసీబీ యంత్రంతో మట్టి కుప్పలను తీయించారు. ☆ పెదపులిపాక - చోడవరం నడుమ ఉన్న ఉంగరం కట్ట వద్ద చెత్త, వ్యర్థాల గుట్టలు కరకట్ట రహదారి వరకూ చేరడంతో దుర్వాసన వస్తోందని ప్రయాణికులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా కార్యదర్శి వెంకటరత్నంకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన చెత్త, వ్యర్థాల గుట్టలు సరి చేయించి శుభ్రం చేయించారు. ☆ చోడవరం ప్రధాన రహదారి, అంతర్గత రహదారుల్లో డ్రెయిన్లు పూడుకు పోయాయని గ్రామస్థులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా శుక్రవారం కార్యదర్శి నరసింహారావుకు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన ఆయా ప్రాంతాల్లోని డ్రెయిన్లు శుభ్రం చేయించారు. – న్యూస్‌టుడే, పెనమలూరు ☆ కానూరు పంటకాలువ రోడ్డులో కొన్ని రోజులుగా మురుగు కాలువలో పూడిక తీత పనులు నిలిచి ఇబ్బంది పడుతున్నామని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన శానిటరీ అధికారి సుధాకర్ సమస్య పరిష్కరించారు. – న్యూస్‌టుడే, కానూరు

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే : గన్నవరం విద్యుత్తు సెక్షన్ పరిధిలో ఆదివారం పలుచోట్ల సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ రాజు తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపేస్తున్నట్లు ఆయన చెప్పారు. చింతలపేట, రాంనగర్, సొసైటీపేట, పాత గన్నవరం, కొత్తపేట, ఇస్లాంపేట, బీబీగూడెం, గొల్లనపల్లి, వీరపనేనిగూడెం, తెంపల్లి, మెట్లపల్లి, మర్లపాలెం, కొత్తగూడెం, చిక్కవరం, గోపవరపుగూడెం పంచాయతీల పరిసరాల్లోని వినియోగదారులు విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

కాపు వనసమారాధన

హనుమాన్‌జంక్షన్ : హనుమాన్‌జంక్షన్ వేదికగా ఆదివారం కాపు వనసమారాధన ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. దుట్టా కృష్ణమూర్తి బృందావన్ గార్డెన్స్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని బాపులపాడు ఉపసర్పంచి దుట్టా శివన్నారాయణ చెప్పారు. ప్రజాప్రతినిధులు, మాజీ మంత్రులు, నాయకులు హాజరు అవుతారన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే : స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం గన్నవరం రాయ్‌నగర్‌లోని ప్రజ్ఞ పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. క్లబ్ ప్రతినిధి శ్రీనివాసరావు సహకారంతో ఏర్పాటు చేసిన శిబిరంలో వంద మంది విద్యార్థులకు ఉచితంగా పరీక్షలు చేసి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విజయవాడ జూబ్లీ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, స్థానిక ప్రతినిధులు శ్రీనివాసరావు, ఛైర్మన్ పవన్ కుమార్, ప్రిన్సిపల్ కోటంరాజు నాగశైలజ రాజరాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

విద్యార్థినికి ధ్రువపత్రం అందిస్తున్న విప్ యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరం గ్రామీణం: యువతకు ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యమని.. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కార్ అందుకు దూరదృష్టితో తగు చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం మండలం సూరంపల్లి శివారు పాలడుగు పార్వతీదేవి ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో రాష్ట్ర సీడ్ ఏపీ, కంచర్ల ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను శనివారం నిర్వహించారు. పీడీ హరిహరనాథ్, జేడీఎం సుమలతతో కలిసి కార్యక్రమాన్ని యార్లగడ్డ ప్రారంభించారు.

శిథిలావస్థలో పాఠశాల..

పెచ్చులూడుతున్న వరండాలోనే తరగతులు

ఉయ్యూరు, న్యూస్‌టుడే

ఉయ్యూరులోని ఉర్దూ పాఠశాలను ఈ విద్యా సంవత్సరంలో ఉర్దూ ఉన్నత పాఠశాలగా వర్గోన్నతి అయింది. నాడు-నేడు-2లో నిర్మించిన నాలుగు తరగతి గదుల నిర్మాణం అసంపూర్తిగా.. ప్రాథమిక పాఠశాల తరగతి గదులు మాత్రం కుప్ప కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. అందులోనే చిన్నారులు విద్యాభ్యాసం చేస్తూ ఉండడంతో విద్యార్థుల తల్లితండ్రులు తల్లడిల్లిపోతున్నారు. ఏ సమయంలో ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని ప్రాణాలు అరచేత పెట్టుకొని పిల్లల్ని పాఠశాలకు పంపుతున్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి ఈ పాఠశాలలో పిల్లల సంఖ్య గణనీయంగా పెరగనుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

☛ ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని తరగతి గదుల్లో పైకప్పు పెచ్చులూడిపోయి కింద పడుతున్నాయి. మరో వైపు అక్కడ పూర్తిగా శిథిలమైపోయిన ప్రాంతంలోనే పిల్లలు మధ్యాహ్న భోజనం చేస్తున్నారు.

☛ తరగతి గదుల్లో పైకప్పు అధ్వానంగా ఉంది. ఏ సమయంలో పిల్లలకు, ఉపాధ్యాయులకు ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి. తరగతి గదులు లేక పిల్లల్ని వరండాల్లోను, ఒక్కో తరగతి గదిలో రెండేసి తరగతులు నిర్వహిస్తున్నారు.

☛ ఉన్నత పాఠశాలగా మార్పు చేయడంతో మరింత స్థలాభావం ఏర్పడింది.

రెండు పాఠశాల వివరాలు
ప్రాథమిక పాఠశాలలో
1 నుంచి 5 తరగతి విద్యార్థులు: 71
ఉన్నత పాఠశాలలో
6 నుంచి 9వ తరగతి విద్యార్థులు: 100
ఉపాధ్యాయుల సంఖ్య రెండింటిలో: 12
తరగతి గదులు సంఖ్య: 6

ఆటలాడేందుకు స్థలం లేదు. నాడు-నేడు నిర్మాణంలో మరో తరగతి గది నిర్మాణం, నూతన భవనంలో మరో 25 శాతం పనులు ఇంకా మిగిలే ఉన్నాయి.

☛ ఉర్దూ ఉన్నత పాఠశాలకు సమీపంలోని వెంచర్లలోని సామాజిక స్థలాన్ని ఉర్దూ ఉన్నత పాఠశాలకు కేటాయిస్తే బాగుంటుందని పట్టణ మైనార్టీలు అభిప్రాయ పడుతున్నారు. పాఠశాల భవిష్యత్తు అభివృద్ధి కోసం సమీపంలోని సామాజిక స్థలాన్ని కేటాయిస్తే పిల్లలకు సౌకర్యంగా ఉంటుందని చెబుతున్నారు.

పెచ్చులు ఊడుతూ..

యార్లగడ్డ కృషితో బస్సు సౌకర్యం

కండక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న తెదేపా నాయకులు

నున్న, న్యూస్‌టుడే : విజయవాడ రూరల్ మండలం నున్న వికాస్ కళాశాల సమీపంలోని ఇండ్లాస్ శాంతివన్ మానసిక చికిత్సాలయానికి గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు కృషితో ఆర్టీసీ బస్సు సౌకర్యం కలిగింది. ఈ సందర్భంగా శనివారం బస్సు కొటకట్ట సెంటర్‌కు చేరుకోగానే సొసైటీ ఛైర్మన్, కోటి శ్రీనివాస రెడ్డి, డైరెక్టర్ పామర్తి శ్రీనివాసరావు, తెదేపా నాయకులు మాదూ శివరామప్రసాద్ స్వాగతం పలికారు. కండక్టర్, డ్రైవర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేశారు.

రూ.1.40 లక్షల సహాయ నిధి అందజేత

పెనమలూరు: అనారోగ్యంతో బాధపడుతున్న పోరంకికి చెందిన కాడి భార్గవ్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1.40 లక్షలు మంజూరయ్యాయి. శనివారం పోరంకిలోని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ కార్యాలయంలో ఆ చెక్కును నాయకులు అనుమోలు ప్రభాకరరావు, మారుపూడి ధనకోటేశ్వరరావు, కోయ ఆనంద్ లబ్ధిదారుడికి అందజేశారు.

రైతులు సాంకేతికతను వినియోగించాలి

ఈడుపుగల్లులో రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్, పక్కన ఏఎంసీ అధ్యక్షుడు ధనయ్య, రాజా తదితరులు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు ఆధునిక సాంకేతికతను వినియోగించి అధిక దిగుబడులను సాధించాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ సూచించారు. శనివారం సాయంత్రం మండలంలోని ఈడుపుగల్లు గ్రామంలో పర్యటించిన ఆయన 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పిలుపు మేరకు రైతుల పొలాలకెళ్లి పంట సూత్రాలను వివరించారు. అనంతరం సమీపంలోని పొలాల పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఎంసీ అధ్యక్షుడు అన్నే ధనయ్య, మాజీ ఎంపీపీ దేవినేని రాజా, వ్యవసాయాధికారి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి సేవలు అభినందనీయం

రమణగోపాల్ దంపతులను సత్కరిస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : వీరవల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పని చేసిన మానికొండ లక్ష్మీ రమణగోపాల్ శనివారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా రమణగోపాల్, విజయలక్ష్మి దంపతులను పలువురు నాయకులు, ఉపాధ్యాయులు సత్కరించారు. విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, ఆర్టీసీ డైరెక్టర్ గరికపాటి శివశంకర్, సర్పంచి పిల్లా అనిల్, ఎంపీటీసీ సభ్యులు అమ్మతపల్లి సూర్యనారాయణ, దూసరి నిర్మల, ఉప సర్పంచి లంక అజయ్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సేవ గొప్పది

బాలవర్ధనరావు, సతీష్ సమక్షంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న కళ్యాణి

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : దివ్యాంగులకు సేవ చేయడం ఎంతో గొప్ప విషయమని మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు, తెదేపా నాయకుడు యార్లగడ్డ సతీష్ పేర్కొన్నారు. రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మూల్పూరి కళ్యాణి ఆధ్వర్యంలో ఏలూరు రోడ్డులోని ఆశాజ్యోతి దివ్యాంగుల పాఠశాల విద్యార్థులకు నూతన దుస్తులు, దుప్పట్లు ఇచ్చారు. ఒకపూట భోజనం ఏర్పాటు చేశారు. నాయకులు చలమలశెట్టి రమేష్, వేగిరెడ్డి పాపారావు, ఆళ్ల గోపాలకృష్ణ, వేములపల్లి శ్రీనివాసరావు, మండవ రవీంద్ర, కలపాల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత అవకాశాలు

విద్యార్థులకు మెటీరియల్ ఇస్తున్న సతీష్ కుమార్ తదితరులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : ఎలాంటి తారతమ్యం లేకుండా సమాజంలో అందరికీ సమానంగా లభించేది విద్య ఒక్కటేనని, దీన్ని సద్వినియోగం చేసుకుంటే జీవితంలో ఉన్నత స్థాయి చేరుకునే అవకాశం లభిస్తుందని విశ్వహిందూ పరిషత్తు జాతీయ ట్రస్టీ పుట్టగుంట సతీష్ కుమార్ తెలిపారు. శనివారం బాపులపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలోని పది విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను ఆయన పంపిణీ చేశారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు రేవతిశెట్టి జితేంద్ర కుమార్ విజ్ఞప్తి మేరకు రూ.లక్ష వ్యయంతో సతీష్ కుమార్ వీటిని సమకూర్చారు. పాఠశాల అభివృద్ధి కమిటీ బాధ్యులు సుంకర సుభాష్ చంద్రబోస్, వీరమాచనేని సత్యప్రసాద్, అక్కినేని రామచంద్రరావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్, ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేయించరూ

కానూరు తులసీనగర్ వరలక్ష్మీపురం కాలనీ నుంచి సనత్‌నగర్‌కు వెళ్లే రోడ్డు గుంతలతో అధ్వానంగా తయారైంది. ఈ మార్గంలో ప్రయాణించాలంటే వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. నిత్యం ఈ రోడ్డులో వేలాది మంది రాకపోకలు సాగిస్తున్నారు. ఈ రోడ్డుకు కనీసం మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కానూరు**

బస్సు సర్వీసుల కుదింపుతో అవస్థలు

కంకిపాడు, న్యూస్‌టుడే: విజయవాడ-గుడివాడ ఆర్టీసీ బస్సు సర్వీసులను తగ్గించడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. విజయవాడ నుంచి కంకిపాడు మీదుగా కోమటిగుంట, మానికొండ, నందమూరు, కలవపాముల, వెంట్రప్రగడ, వానపాముల, జమిదింటకుర్రు, పెదపారుపూడి, భూషణగుళ్ల మీదుగా గుడివాడకు రాకపోకలు సాగించే ప్రయాణికుల సంఖ్య అధికం. వివిధ కారణాలతో ట్రిప్‌లను కుదించడంతో కంకిపాడు బస్టాండ్‌లో గుడివాడ ప్లాట్‌ఫాం వద్ద ప్రయాణికులు గంటల తరబడి వేచి ఉంటున్నారు. బస్ రాగానే ఒక్కసారిగా తోసుకోవడం, ఫుట్‌పాత్‌లపై వేలాడుతుండగానే వాహనం కదలడం పరిపాటిగా మారింది. రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు సర్వీసులు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఇదేనా పరిశుభ్రత..?

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడు మండలంలోని పలు గ్రామ పంచాయతీల పరిధిలో రక్షిత నీటి పథకాల వద్ద అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. ఉన్నతాధికారులు నిత్యం పర్యటిస్తూ పూర్తిస్థాయిలో శుభ్రత చర్యలు చేపట్టాలని సూచిస్తున్నా, స్థానిక యంత్రాంగం అలసత్వం వహిస్తోంది. పైపులైన్ల నుంచి నిరంతరాయంగా నీరు వృథాగా పోతుండటం, అదంతా ట్యాంకుల అడుగు భాగంలో స్తంభించి మురికికూపంగా మారడం పరిపాటిగా మారింది. ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

గన్నవరం బాలుర జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉపాధ్యాయులకు శనివారం ఆటల పోటీలు నిర్వహించారు. ఆయా పోటీలను హెచ్ఎం సునీలతో కలిసి ఎంఈవో- 2 కమల ప్రారంభించారు. ఉపాధ్యాయుల్లో మానసిక ప్రశాంతతకు ఇటువంటి పోటీలు దోహదపడతాయని మండల క్రీడా సమన్వయకర్త నాగరాజు తెలిపారు. **- న్యూస్‌టుడే, గన్నవరం గ్రామీణం**

పంచాయతీ నిర్వహణపై అవగాహన

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : వేలేరు జవహర్ నవోదయ విద్యాలయంలో మోడల్ యూత్ గ్రామ సభ నిర్వహించారు. గ్రామ పంచాయతీల్లో పరిపాలన, నిర్వహణ వ్యవహారాలు, వివిధ స్థాయి అధికారుల విధులు, ప్రజాప్రతినిధుల పాత్ర తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మాజీ సర్పంచి వేములపల్లి శ్రీనివాసరావు అతిథిగా పాల్గొని పలు అంశాలను వివరించారు. ప్రిన్సిపల్ యదునందన్, ఇన్‌ఛార్జి వైస్ ప్రిన్సిపల్ శ్రీ ఆదినారాయణ, నటరాజ్, నాగయ్య, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వరికోత యంత్రాలు అందుబాటులో ఉంచాలి

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులకు వరికోత యంత్రాలను అందుబాటులోకి ఉంచి సహకరించాలని కౌలు రైతు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు అధికారులకు విజ్ఞప్తి చేశారు. శనివారం మండలంలోని పునాదిపాడు, గొడవర్రు, కోమటిగుంట, ఉప్పులూరు తదితర గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి పర్యటించి ఆయా గ్రామాల్లో పోసిన ధాన్యం రాశులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. తుపాను, భారీ వర్షాల ఉన్న నేపథ్యంలో తక్కువ ధరకు పంటను అమ్ముకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘ జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, జిల్లా నాయకులు తాడంకి నరేష్, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు వి.జాన్ మోజేస్, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

నమ్మండి.. కేసరపల్లి బస్‌షెల్టర్ ఇది!

చెన్నై- కోల్‌కతా జాతీయ రహదారిపై గన్నవరం మండలం కేసరపల్లి వద్ద నిర్మించిన బస్‌షెల్టర్‌ను చూస్తే ఆశ్చర్యపోవాల్సిందే. కంకిపాడు, విజయవాడ వైపునకు నిత్యం రాకపోకలు సాగించే ప్రధాన కూడలి వద్ద నిర్మించిన దీని గురించి పట్టించుకునే వారే లేరు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్‌షెల్టర్‌కు మరమ్మతులు చేయించి బస్సులు అక్కడే ఆగేలా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, గన్నవరం గ్రామీణం

వినూత్న విద్యా బోధనతో ఫలితాలు

'ఆహార పండగ'ను ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ రాజా

ఈడుపుగల్లు (కంకిపాడు), కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే : విద్యా శాఖ మంత్రి లోకేశ్ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అమలు చేస్తున్న వినూత్న ప్రణాళిక మంచి ఫలితాలు ఇస్తుందని మాజీ ఎంపీపీ దేవినేని రాజా తెలిపారు. ఈడుపుగల్లు జడ్పీ ఉన్నత పాఠశాల్లో శనివారం నిర్వహించిన 'ఆహార పండగ'లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన వంటకాలను రుచి చూసిన డివిజన్ విద్యాశాఖాధికారి పద్మారాణి మెచ్చుకున్నారు. పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లోనూ రాణించే విధంగా విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం అవసరమని ఎంఈవో శ్రీనివాసరావు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని పద్మావతి, ఎస్ఎంసీ ఛైర్మన్ సురేఖ, వైద్యఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మ అంతిమయాత్ర 'లక్ష'ణంగా



ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరులో శనివారం ఓ తల్లి అంతిమ యాత్రకు కుమారుడు రూ.లక్షల్లో ఖర్చు చేయడం చర్చనీయాంశమైంది. ఉయ్యూరు నివాసి బొల్లా సముద్ర వేణి అనారోగ్యంతో శుక్రవారం హైదరాబాద్‌లో చనిపోయారు. కన్న తల్లి చనిపోవడంతో కుమారుడు బొల్లా నాని ఘనంగా అంతిమయాత్ర నిర్వహించాలని తలచి సుమారు రూ.4 లక్షలు ఖర్చు చేసి అంతిమ సంస్కారం ముగించారు. పూల పల్లకిగా ప్రత్యేక పాడె తయారు చేయించాడు. దాన్ని మోసేందుకు 30 మందిని ఇతర ప్రాంతం నుంచి రప్పించి కార్యక్రమం ముగించారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరాలు

కంకిపాడు: ప్రదర్శనలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

పునాదిపాడు / కంకిపాడు, న్యూస్‌టుడే : విజయవాడలోని శ్రీ దుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వారం రోజులుగా పునాదిపాడు, కంకిపాడులో నిర్వహిస్తున్న శిబిరాలు శనివారం ముగిశాయి. అందులో భాగంగా రెండు గ్రామాల్లోనూ ఉచిత వైద్య శిబిరాలు, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, క్యాన్సర్‌పై అవగాహన సదస్సులు, ప్రదర్శనలు, మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టారు. పీవోలు డాక్టర్ కె.సరళ, టి.నాగరాణి పర్యవేక్షించారు.

బ్లూ-గ్రీన్ ఎనర్జీ ఎక్స్‌పో

మాట్లాడుతున్న ఎంపీఈడీఏ పీడీ శ్రీకాళి

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరులోని ఏజీఎస్‌జీఎస్ కళాశాలలో వృక్ష, జంతు శాస్త్రాల విభాగాల ఆధ్వర్యంలో శనివారం 'బ్లూ-గ్రీన్ సినర్జీ ఎక్స్‌పో 2కె25' కార్యక్రమం నిర్వహించారు. ఈ ఎక్స్‌పోలో ఇంటరాక్టివ్ ఎగ్జిబిట్లు, వర్కింగ్ మోడల్స్, ప్రిజర్వ్డ్ స్పెసిమెన్లు, జల-భూభాగ జీవ వ్యవస్థల మధ్య ఉన్న సంబంధాన్ని చేపే ప్రత్యక్ష ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజీవ్‌గాంధీ సెంటర్ ఫర్ ఆక్వాకల్చర్(ఎంపీఈడీఏ) ప్రాజెక్టు డైరెక్టర్ అనూప్ మండేలా శ్రీకాళి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. బ్లూ-గ్రీన్ సినర్జీ పర్యావరణ సమ తుల్యతకు మూల స్తంభమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్‌జీసీఏ సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ పి.శ్రీనివాసరావు పలు అంశాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమానికి కళాశాల కన్వీనరు తాతినేని శ్రీహరిరావు అధ్యక్షత వహించారు. అకడమిక్ ఆఫీసర్ కృష్ణమోహన్, ప్రత్యేకాధికారి సత్యనారాయణ, జూనియర్ కళాశాల డైరెక్టర్ వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ శివనాథ్ పర్యవేక్షించారు.

అన్నదాతలు ఆందోళన చెందొద్దు

టార్పాలిన్లు పంపిణీ చేస్తున్న ఏఎంసీ ఛైర్మన్ ప్రవీణ్

ఉయ్యూరుగ్రామీణం, న్యూస్‌టుడే : తుపాను ప్రభావం వల్ల కురిసే వర్షాలు వల్ల రైతులు ఆందోళన చెందొద్దని, ధాన్యం తడవకుండా టార్పాలిన్‌లు కప్పాలని ఉయ్యూరు ఏఎంసీ ఛైర్మన్ కొండా ప్రవీణ్ సూచించారు. ఉయ్యూరు మార్కెట్ యార్డులో శనివారం రైతులకు ఆయన టార్పాలిన్లు పంపిణీ చేశారు.

భారత విశ్వవిద్యాలయాల క్రికెట్ జట్టుకు ఎంపిక

కాజా మొహిద్దీన్‌ను అభినందిస్తున్న కె.వి.చౌదరి, వెంకటేశ్వరరావు తదితరులు

కానూరు, న్యూస్‌టుడే : సిద్ధార్థ డీమ్డు విశ్వవిద్యాలయానికి చెందిన ఎంబీఏ మొదటి ఏడాది చదువుతున్న షేక్ కాజా మొహిద్దీన్ పురుషుల భారత విశ్వవిద్యాలయాల జట్టుకు ఎంపికయ్యారని విశ్వవిద్యాలయం ఛాన్సలర్ కె.వి.చౌదరి తెలిపారు. శనివారం విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన వివరాలు వెల్లడించారు. డిసెంబరు 7 నుంచి 14 వరకు ఆస్ట్రేలియాలో జరిగే ఆ దేశ విశ్వవిద్యాలయాల జట్టుతో ద్వైపాక్షిక సిరీస్‌లో కాజా మొహిద్దీన్ పాల్గొంటారన్నారు. ఆల్ ఇండియా క్రికెట్ అంతర్ విశ్వవిద్యాలయాల పోటీల్లో పాల్గొని అర్హత సాధించి ప్రస్తుతం భారత విశ్వవిద్యాలయాల జట్టుకు ఎంపిక అయినట్లు చెప్పారు. ఈ సందర్భంగా అతడిని సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు మలినేని రఘు, కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, ఉపకులపతి పి.వెంకటేశ్వరరావు, ప్రో వైస్ ఛాన్సలర్ ఏ.వి.రత్నప్రసాద్, రిజిస్ట్రార్ రవిచంద్, వ్యాయామ అధ్యాపకులు రఘు తదితరులు అభినందించారు.

పదవీవిరమణ శుభాకాంక్షలు

శ్రీ చిట్టి శ్రీరామమూర్తి - శ్రీమతి ఉమామహేశ్వరి గార్లు
Ln2 ప్లాంట్ ఆపరేటర్, గోపన్నపాలెం
మా బావగారు గత 38 సంవత్సరాలుగా పశుసంవర్ధక శాఖలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలు పొంది నేడు ది. 30-11-2025 పదవీ విరమణ చేయుచున్న శ్రీ చిట్టి శ్రీరామమూర్తి గారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు. వారి భావి జీవితం సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షిస్తూ...
బావమరిది: కర్రి శ్రీనివాసరావు (బాబు) Ex. MPTC - సుభాషిణి
మనుమరాలు: మోనిషసాయి మనుమడు: ఉమేష్ శ్రీచరణ్

(c) eenadu

గుడివాడ

• గుడివాడ • పామర్రు • అవనిగడ్డ

బీమాతో కార్మిక వర్గాలకు కొండంత అండ

గుడివాడ, న్యూస్‌టుడే: కార్మిక వర్గాలకు కొండంత అండ ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన అని గుడివాడ పట్టణ పండ్ల వర్తక సంఘం అధ్యక్షుడు గోకర కొండ బలరాం పేర్కొన్నారు. ఇటీవల గుండెపోటుతో మరణించిన సంఘ సభ్యుడు గంట్రెడ్డి తిరుమలరావు కుటుంబ సభ్యులకు శనివారం తపాల అధికారులతో కలిసి రూ.2 లక్షల బీమా చెక్కును అందజేశారు. తపాల శాఖ సీనియర్ మేనేజర్ పులిపాటి గణేష్, నైనాల చిన్న, పెద్ది రమణ, మొగసాల అప్పన్న, తూము మహేష్, పెద్ది కిషోర్ పాల్గొన్నారు.

చెక్కును పంపిణీ చేస్తున్న అధికారులు

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు: అవనిగడ్డ S.C.O.P.No. 2/2025
Between:
1) చిరువోలు శాంతాదేవి
2) రామచంద్రుని ఆదిత్య ... పిటీషనర్స్
మరియు
1) ది పోస్ట్ మాస్టర్, సబ్-పోస్ట్ ఆఫీస్, మోపిదేవి, మోపిదేవి మండలం
2) సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్, మచిలీపట్నం డివిజన్, మచిలీపట్నం (పోస్ట్ & మండలం), కృష్ణా జిల్లా ... రెస్పాండెంట్స్
పై నెంబరు O.P.లో 1వ పిటీషనరుకు భర్త గారున్నూ మరియు 2వ పిటీషనర్‌కు తండ్రి గారున్నూ అయిన రామచంద్రుని మధుసూదనరావు గారు తను జీవించియున్న కాలములో యీ దిగువ షెడ్యూలు దాఖలా S.B. A/cలో సేవింగ్ చేసిన దర్మిలా ది. 22-01-2025న ఇంటెస్టేటుగా మరణించి యున్నందున దిగువ షెడ్యూలు దాఖలా మొత్తమును పొందుటకుగాను సక్సేషన్ సర్టిఫికెట్ ఇప్పించమని కోరుచూ పై పిటీషనర్స్ పై పిటిషన్‌ను పై కోర్టులో దాఖలు చేసియున్నారు. కావున సదరు పై పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరములు ఉన్నయెడల ది. 15-12-2025న ఉదయం గం. 10.30 గం.లకు పై కోర్టువారి యెదుట హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడును అని ఇందుమూలంగా తెలియజేయటమైనది.
షెడ్యూలు: మోపిదేవి సబ్ పోస్టాఫీసులోని S. B. A/c. No. 9444435113 నందు గల Rs. 6,55,308.95/-
యార్లగడ్డ పూర్ణ మల్లిఖార్జున ప్రసాద్
పిటీషనర్ల తరపున అడ్వకేట్, అవనిగడ్డ.
సెల్: 99853 48385

ది ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
గుడివాడలో చ.అ. 800ల కార్పొరేట్ ఏరియా వరకు వాణిజ్య కార్యాలయ స్థలాన్ని లీజుకు కోరుతోంది. ఎంపిక సాంకేతిక & ఆర్థిక బిడ్ ప్రక్రియ ఆధారంగా ఉంటుంది. బిడ్ చేయడానికి www.orientalinsurance.org.in లోని టెండర్ విభాగం నుండి టెండర్ పత్రాన్ని డౌన్‌లోడ్ చేసుకోండి.
సంప్ర: 73309 64657
0891-2546483

నిత్య అన్నదానానికి వితరణ

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ పాటిమీద ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో తలనీలాలు సమర్పించే భక్తుల నిత్య అన్నదానం నిమిత్తం గుడివాడకు చెందిన పొట్లూరు గోపాలరావు రూ.10,116 లను వితరణగా అందించారు. ఆలయ అధికారి కందుల వేణుగోపాలరావు, ఉత్సవ కమిటీ ఛైర్మన్ లింగం శివ రామ ప్రసాద్ పాల్గొన్నారు.

మాక్ అసెంబ్లీలో పాల్గొన్న పల్లవికి సన్మానం

చల్లపల్లి, న్యూస్‌టుడే: అమరావతిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో నిర్వహించిన మాక్ అసెంబ్లీకి అవనిగడ్డ నియోజకవర్గం నుంచి హాజరైన చల్లపల్లి గురుకుల పాఠశాల విద్యార్థిని డి.పల్లవిని శనివారం చల్లపల్లి పంచాయతీ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఈవో పి.వి.మాధవేంద్రరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సూర్యప్రసాద్, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

పల్లవిని సన్మానిస్తున్న సర్పంచి, ఈవోలు

చరవాణితో విద్యార్థులలో అభ్యసన వైకల్యాలు

ఫాదర్ బియాంకీ బాలికల (ఆర్‌సీఎం) ఉన్నత పాఠశాలలో..

శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో..

గుడివాడ, న్యూస్‌టుడే: చరవాణి అత్యధిక వినియోగం విద్యార్థులలో అభ్యసన వైకల్యాలకు దారితీస్తుందని ఫాదర్ బియాంకీ బాలికల (ఆర్‌సీఎం) ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ జి.జయమ్మ పేర్కొన్నారు. పాఠశాలలో శనివారం 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై ఈనాడు ప్రతిభా పాటవ పోటీలలో భాగంగా ఉపన్యాసం పోటీలు నిర్వహించారు. విద్యార్థులు డి.వైష్ణవి ప్రథమ, ఆర్.అంజలిదేవి ద్వితీయ, టి.మధులత తృతీయ స్థానాలను కైవశం చేసుకున్నారు. విజేతలకు సిస్టర్ జయమ్మ, ఉపాధ్యాయురాలు బి.నీలిమ బహుమతులు అందజేశారు. ❖ పట్టణంలోని రాజేంద్రనగర్‌లోని శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో నిర్వహించిన ఈనాడు ప్రతిభా పాటవ పోటీలలో ఎండీ.ఫాహిమా, డి.గీతిక, సీహెచ్.రిషిత తొలి మూడు స్థానాలను సొంతం చేసుకున్నారు. దీంతో విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ ఎస్. విజయ భాస్కర్, ఉపాధ్యాయుడు మీనాచారి బహుమతులు, ప్రశంసా పత్రాలు ఇచ్చి అభినందించారు.

ప్రతీ గింజా కొనే బాధ్యత నాది

గుడివాడ, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ప్రతీ రైతు వద్ద ఉన్న ఆఖరి గింజ వరకూ కొనే బాధ్యత తనదని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ మండలం రామనపూడి గ్రామంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో పాల్గొన్నారు. లారీలకు జియో ట్యాగింగ్ చేయడం వలన ఎదురవుతున్న ఇబ్బందులను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లారు. దిత్వా తుపాను నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏఎంసీ ఛైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, వాసే మురళి, గొరిపర్తి సుబ్బారావు, జగన్ మోహన్‌రావు, తైలే కాళిదాసు, సూరగాని సూరిబాబు, గోవాడ శివ, గజేంద్ర, సూరపనేని చిన్నబాబు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రావి

సమీక్షలో ఎమ్మెల్యే మండలి

ఘంటసాల, న్యూస్‌టుడే: మారుతున్న వాతావరణ పరిస్థితులలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. ఘంటసాల తహసీల్దారు కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. కూటమి నాయకులు చౌదరిబాబు, కనకదుర్గ, వెంకటరావు, మల్లిక్, పరచూరిరావు, బాసుప్రకాష్, ఎంపీడీవో సుబ్బారావు, ఏడీఏ శ్యామల, ఏవో అనూష, రైతులు పాల్గొన్నారు.

మోపిదేవి, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలుపై నిరంతరం సమీక్ష చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అధికారులకు సూచించారు. దిత్వా తుపాను నేపథ్యంలో తహసీల్దార్ కార్యాలయంలో సమీక్షించారు. కొంతమంది అధికారుల సమాధానంపై ఎమ్మెల్యే మండిపడ్డారు. తహసీల్దార్ హరనాథ్, ఏవో హెప్సిరాణి, ఎంపీడీవో స్వర్ణభారతి, తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ బ్యాంకు పర్సన్ ఇన్‌ఛార్జిగా కృష్ణకాంత్



గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ ఆఫీషియల్ పర్సన్ ఇన్‌ఛార్జిగా డివిజనల్ కోఆపరేటివ్ రిజిస్ట్రార్ వి.కృష్ణకాంత్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. కొంత కాలం క్రితం బ్యాంకు పాలక వర్గ కాలం ముగిసిన విషయం తెలిసిందే.

నూతన గృహ నిర్మాణాలకు 2200 దరఖాస్తులు

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: సొంత స్థలం ఉండి ప్రధాన మంత్రి గృహ నిర్మాణ పథకం కింద గృహ నిర్మాణాలకు అవనిగడ్డ నియోజకవర్గంలో 2200 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు అవనిగడ్డ మండల గృహ నిర్మాణ సంస్థ ఏఈ టి.శాస్త్రి తెలిపారు. అవనిగడ్డ మండలంలో 310 మంది, కోడూరులో 296 మంది, నాగాయలంకలో 328 మంది, చల్లపల్లిలో 505 మంది, ఘంటసాలలో 419మంది, మోపిదేవిలో 342 మంది దరఖాస్తులు చేసినట్లు ఆయన చెప్పారు.

ధాన్యం కొనుగోలుపై సమావేశం

చల్లపల్లిలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి పి.సాయిబాబు

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి మండలంలో ధాన్యం కొనుగోలుపై నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి.సాయిబాబు తహసీల్దార్ కార్యాలయంలో శనివారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. గోనెసంచులు, వాహనాలను అందుబాటులో ఉంచి రైతులకు పంపాలని మిల్లర్లకు సూచనలు చేశారు. తహసీల్దార్ డి. వనజాక్షి, ఎంపీడీవో ఆనందకుమారి, ఏవో కె.మురళీకృష్ణ పాల్గొన్నారు.

❖ **దళారులను నమ్మి నష్టపోవద్దు:** తుపాన్ భయాందోళనతో రైతులు దళారులను నమ్మి నష్టపోవద్దని, ఈ క్రాప్ బుకింగ్ అయిన బీపీటీ5204, ఎంటీయు 1224, ఎంటీయూ 1262, ఎంటీయూ 1318 రకాలను కొనుగోలు చేస్తామని చల్లపల్లి ఏవో కె.మురళీకృష్ణ తెలిపారు. గోనెసంచులు, వాహనాలు, టార్పాలిన్ పట్టాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. 23శాతం తేమ ఉన్న ధాన్యాన్ని మొదటి ప్రాధాన్యతతో మిల్లులకు తరలిస్తామన్నారు.

సీతామహాలక్ష్మి చిత్రపటానికి నివాళి

కొడాలి(ఘంటసాల), న్యూస్‌టుడే: కొడాలికి చెందిన కమ్మ గ్లోబల్ ఫెడరేషన్(కేజీఎఫ్) సభ్యుడు గుమ్మడి శ్రీనివాసరావు మాతృమూర్తి సీతామహాలక్ష్మి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆమె చిత్రపటానికి అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సెక్రటరీ, కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ జెట్టి కుసుమకుమార్, కేజీఎఫ్ సభ్యులు జంగా శ్రీనివాసరావు, మంచికాలపూడి భానుప్రసాద్, బత్తిన శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు తుమ్మల మురళీకృష్ణ, తుమ్మల చౌదరిబాబు, తాతినేని కృష్ణారావు, జి.విజయకుమార్ తదితర ప్రముఖులు నివాళుర్పించారు. కేజీఎఫ్‌లో గుమ్మడి శ్రీనివాసరావు రెండున్నర దశాబ్దాలకు పైగా క్రియాశీలకంగా ఉన్నారని కుసుమకుమార్ పేర్కొన్నారు.

సీతామహాలక్ష్మి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కుసుమకుమార్, తదితరులు

భక్తిలో క్రమశిక్షణ నేర్పేదే.. అయ్యప్ప దీక్ష

అవనిగడ్డ, న్యూస్‌టుడే: భక్తిలో క్రమశిక్షణ నేర్పే దీక్ష అయ్యప్ప దీక్ష అని ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేష్ చెప్పారు. స్థానిక నాగ మణికంఠ అయ్యప్ప పీఠంలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పీఆర్వో లేబాక శ్యామ్ కుమార్ స్వామి ఏర్పాటు చేసిన సద్ది కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. గురుస్వామి పుట్ట శ్రీను ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లగోపుల చలపతి, రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గరికిపాటి శివశంకర్, జనసేన నేత అయజ్‌వర్మ ఠాకూర్, మాదివాడ రాము స్వామి, బండ్రెడ్డి హరి, తదితరులు పాల్గొన్నారు.

300 మందికి రక్త పరీక్షలు

నందివాడ(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని నందివాడలో శుక్రవారం రాత్రి ఒకేసారి 300 మందికి రక్త పరీక్షలు చేశారు. ఫైలేరియా నిర్ధారణకు గానూ రామాపురం పీహెచ్‌సీ వైద్య సిబ్బంది రెండు గంటలలో ఈ పరీక్షలు చేశారు.

పాలకాయతిప్ప బీచ్ గేట్ల మూసివేత

కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే: దిత్వా తుపాను నేపథ్యంలో పాలకాయతిప్ప బీచ్ గేట్లు 2 రోజులపాటు మూసివేస్తున్నట్లు అటవీశాఖ రేంజ్ అధికారి శ్రీసాయి తెలిపారు. ఈనెల 30, డిసెంబర్ 1వ తేదీల్లో బీచ్‌కు ఎవరూ రావద్దని తెలిపారు.

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
గత 30 సం॥లుగా ఉపాధ్యాయ వృత్తిలో అంకిత భావంతో పనిచేసి ఎందరో విద్యార్థినీ విద్యార్థులకు ఉత్తమ సేవలందించి అందరి మన్ననలు పొంది నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న శ్రీ మేడేపల్లి ఫ్రాన్సిస్ HM గార్కి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ.. వారి భావి జీవితం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షిస్తూ..
శ్రీ మేడేపల్లి ఫ్రాన్సిస్ - శ్రీమతి స్వరూపరాణి గార్లు
ప్రధానోపాధ్యాయులు, MPP స్కూల్, పెదవిరివాడ
ఇట్లు, మేడేపల్లి ఫ్రాన్సిస్ ఫ్రెండ్స్ సర్కిల్
Near & Dear, గుడివాడ

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
శ్రీ తోకల జోసఫ్ విజయాకర్ - శ్రీమతి అన్నమ్మ గార్లు
SGT
Govt. ప్రైమరీ స్కూల్, పొన్నగంటి గూడెం, గుడ్లవల్లేరు మండలం
గత 30 సం॥లుగా ఉపాధ్యాయ వృత్తిలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలు పొందిన శ్రీ T.J.విజయాకర్ గారు నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న సందర్భంగా వారికివే మా హార్దిక శుభాకాంక్షలు
కుమారులు కోడలు
తోకల రాజ్ శ్రీకర్ - జాప్తి
తోకల రాజ్ ప్రీతమ్

42వ వర్ధంతి
గుడివాడ S.P.S. మున్సిపల్ హైస్కూల్ ఉపాధ్యాయునిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి H.M గా పదోన్నతి పొంది అటుపిమ్మట నిడదవోలు, రాజమండ్రి, కిర్లంపూడి, పామర్రులలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్‌గా అత్యున్నతమైన సేవలందించి పలువురికి ఆదర్శప్రాయమైన మీరు మా నుండి దూరమైనా మీరు పంచిన మధుర స్మృతులు మాకు చిరస్మరణీయం.
కీ॥శే॥ నర్రా వెంకట సుబ్బారావు గారు
M.A., M.Ed.,
ప్రిన్సిపాల్, గుడివాడ
జననం: 15-10-1929, మరణం: 30-11-1983
భార్య: (లేటు) నర్రా త్రిపురాంబ
Retd. లెక్చరర్, KTR College, Gudiwada
కుమార్తె: Dr. వెల్లంకి అపర్ణ, USA
అల్లుడు: Dr. అను ప్రసాద్, USA
మనుమలు
నర్రా సుమంత్ - Dr. లక్ష్మీరేఖ
USA USA
నర్రా మన్‌హాస్, USA
వెల్లంకి వెంకట సాహిత్, USA
కుమారులు కోడళ్ళు
నర్రా మహేష్ శ్రీసాయి పద్మజ
Rtd. Principal, SCSJR College, Kanumolu Vice Principal ANR College, Gudiwada
నర్రా శ్రీధర్, USA శైలజ, USA
నర్రా చంద్రజిత్, B.Tech. మృణాళిని, B.Tech.
Hyderabad
మనుమరాండ్రు : Dr. కోనేరు శైతల్యశ్రీ - కిరణ్, USA
వెల్లంకి వెన్నెల, USA, నర్రా అనుశ్రీ, HYD
ముని మనుమరాలు : కోనేరు శియ అఖిల

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ
కురుమద్దాలి బ్రాంచి (77800)
డి.నెం.4-111/ఎ, ఆంజనేయ స్వామి గుడి దగ్గర, కురుమద్దాలి, కృష్ణాజిల్లా, ఏపి-521157.
E-mail: ubin0577804@unionbankofindia.bank

ఈ వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 నిబంధనతో పాటు చదవబడిన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు.
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కురుమద్దాలి బ్రాంచి (77800), కు తనఖా/ఛార్జ్ చేయబడిన, దిగువ వివరించబడిన స్థిరాస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారు. దిగువ స్థిరాస్తులను ఈ-వేలం అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఖర్చులు/ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ఈ-వేలం అమ్మకం ద్వారా ది.30-12-2025న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది: ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు.
ఈ వేలం తేది మరియు సమయం: 30-12-2025, మ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు
(10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)
ఋణగ్రహీతలు మరియు హామీదారు పేర్లు మరియు చిరునామా: 1. శ్రీ కొణతం వెంకటేశ్వర రావు, తండ్రి: అర్జునరావు, డోర్ నెం. 3-69, కొలవెన్ను గ్రామం, కంకిపాడు మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521153. 2. శ్రీ కొణతం వెంకటేశ్వర రావు, తండ్రి: అర్జున్‌రావు, ఫ్లాట్ నెం. సి, 5వ అంతస్తు, కామాక్షి రెసిడెన్సీ, జామిదింటకూరు గ్రామం, పెదపారుపూడి మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521263. హామీదారు: 1. శ్రీ దుగ్గిరాల సుభాష్ చంద్ర బోస్, తండ్రి: గోపాల కృష్ణ, డోర్ నెం. 3-43, కొలవెన్ను గ్రామం, కంకిపాడు మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521153.
బకాయి మొత్తం: డిమాండ్ నోటీసు తేది. 29.05.2025 ప్రకారం రూ.19,21,256.63/- (అక్షరాలా పంతొమ్మిది లక్షల ఇరవై ఒక్క వేల రెండు వందల యాభై ఆరు రూపాయల అరవై మూడు పైసలు మాత్రమే) అప్పటివరకు పెరిగిన వడ్డీ మరియు ఖర్చులు/ఛార్జీలతో పాటు.
స్థిరాస్తి వివరములు
షెడ్యూల్-ఎ: ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, ఎస్.ఆర్.ఓ. గుడివాడ, పెదపారుపూడి మండలం, జామిదింటకూర్రు గ్రామం, ఆర్.ఎస్. నెం. 127/3, 128/1, 128/3, 129/2, 143/1, 143/2 లలో, సీఆర్‌డీఏ ఆమోదించిన ఎల్.పి. నెం. 72/2015, ఫైల్ నెం. ఆర్.సి.సి. 20364/2015 ప్రకారం ప్లాట్ నెం. 34, 35, 36, 69, 70 మరియు 71 లలో ఉన్న మొత్తం 864 చదరపు గజాల స్థలంలో 43.20 చదరపు గజాల విస్తీర్ణంలోని స్థలం హద్దులు: తూర్పు: 40-0 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 72, 33, పడమర: 40-0 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 37, 68.
షెడ్యూల్-బి: ఐటమ్ నెం. 1లో ఉన్న కామాక్షి రెసిడెన్సీ అనే పేరు గల అపార్ట్‌మెంట్ 5వ అంతస్తులో 855 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా, 115 చదరపు అడుగుల కామన్ ఏరియా మరియు 100 చదరపు అడుగుల కార్ పార్కింగ్ గల ఫ్లాట్ నెం. సి కు హద్దులు: తూర్పు: ఖాళీ స్థలం, దక్షిణం: ఖాళీ స్థలం, పడమర: కామన్ కారిడార్, ఉత్తరం: ఖాళీ స్థలం.
రిజర్వు ధర (రూ.): రూ. 17,10,000/-, ధరావత్తు ధర (రూ.): రూ. 1,71,,000/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ. 20,000/-
వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్: https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేదీ నందు బ్రాంచి హెడ్ మొబైల్ నెం. 8985831257, మెయిల్ ఐడి: ubin0577804@unionbankofindia.bank.in లలో సంప్రదించవచ్చు.
తేది: 26-11-2025
ప్రదేశము: కురుమద్దాలి
అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నూతన ప్రారంభోత్సవ శుభాకాంక్షలు
Dr. Aswani Kumar Seelam
M.B.B.S., M.S., General & Lap. Surgeon
Dr. Sravya Krishna Putchala
M.B.B.S., M.D., Dermatology
శ్రావ్య కృష్ణ హాస్పిటల్
చల్లపల్లిలో నేడు నూతన ప్రారంభోత్సవము సందర్భంగా మాకు అత్యంత సన్నిహితులైన డాక్టర్ గార్లకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ..
బొప్పన శ్రీనివాసరావు
ప్రొప్రయిటర్
మెహెర్ పెయింట్స్
పోలీస్‌స్టేషన్ రోడ్, చల్లపల్లి
99599 99577

నూతన ప్రారంభోత్సవ ఆహ్వానం
శ్రావ్య కృష్ణ హాస్పిటల్
Sravya Krishna Hospital
Date & Time Sunday 30th November 3.00p.m onwards
24/7 Emergency Service
Dr. Aswani Kumar Seelam
M.B.B.S., M.S., General & Lap. Surgeon
Dr. Sravya Krishna Putchala
M.B.B.S., M.D., Dermatology
VENUE: Near S.R.Y.S.P. College, Beside Sub Registrar Office, (Old Madhusudhana Rao Hospital) Bandar Road, CHALLAPALLI.
Phone: 08671 294566 Cell: 99590 17888
Guest's of Honour
Sri Kandula Durgesh
Sri Mandali Budda Prasad
M.L.A. Avanigadda
Sri Simhadri Ramesh Babu
Ex. M.L.A. Avanigadda
Chief Guests
Dr. Simhadri Chandra Sekhar Rao
Dr. D.R.K.Prasad
Dr. S.Bhavani Prasad

నూతన ప్రారంభోత్సవ శుభాకాంక్షలు
శ్రావ్య కృష్ణ హాస్పిటల్
చల్లపల్లిలో నేడు నూతన ప్రారంభోత్సవం సందర్భంగా మాకు అత్యంత సన్నిహితులైన డాక్టర్ గార్లకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ..
Dr. Aswani Kumar Seelam
M.B.B.S., M.S., General & Lap. Surgeon
Dr. Sravya Krishna Putchala
M.B.B.S., M.D., Dermatology
SARADA GRANDEUR
Beside NH-216, చల్లపల్లి, సెల్: 99894 59433
రంగారావు సిమెంట్ & ఐరన్ షాపు
M.V. ట్రేడర్స్ (నర్సాత కొరకు)
పోలీస్‌స్టేషన్ ఎదురుగా, చల్లపల్లి - 521 126
సెల్: 99894 59433, 70936 79646

నూతన ప్రారంభోత్సవ శుభాకాంక్షలు
శ్రావ్య కృష్ణ హాస్పిటల్
SK HOSPITAL
Near SRYSP College, Beside Sub - Registrar Office, (Old Madhusudhana Rao Hospital) Bandar Road, Challapalli.
08671 294566, Cell: 99590 17888
24/7 Emergency Service
Dr. Aswani Kumar Seelam
M.B.B.S., M.S., General & Lap. Surgeon
Dr.Sravya Krishna Putchala
M.B.B.S., M.D., Dermatology
చల్లపల్లి పరిసర ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందించుట కొరకు నేడు హాస్పిటల్ నూతన ప్రారంభోత్సవము చేయుచున్న సందర్భముగా వారికి మా హార్దిక శుభాకాంక్షలు తెలుపుతూ..
డా॥ సబ్బినేని భవానిప్రసాద్ — కీర్తి హాస్పిటల్, చల్లపల్లి
డా॥ నల్లపనేని కీర్తి — కీర్తి హాస్పిటల్, చల్లపల్లి
సబ్బినేని బోసు — సాయి ఆక్వాఫీడ్స్, చల్లపల్లి
దాసరి వెంకట రమణ — స్నేహ మెడికల్స్, చల్లపల్లి
తొట్టెంపూడి వెంకటేశ్వరరావు — పెదప్రోలు
తొట్టెంపూడి కిరణ్ కుమార్ — పెదప్రోలు

(c) eenadu

విజయ్ దేవరకొండకు ఆనాడే ఐ బొమ్మ రవి బెదిరింపు

- పోలీసుల విచారణలో బహిర్గతం
- పైరసీకి సంబంధించి ప్రతి అంశానికీ తానే కారణమని వెల్లడి
- ముగిసిన పోలీసు కస్టడీ

ఈనాడు, హైదరాబాద్: 'ప్రపంచంలో ఎవరితో నాకు సంబంధం లేదు. పైరసీ సినిమా వెనుక జరిగిన ప్రతి అంశానికీ నేనే కారణం' అని ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమంది రవి పోలీసు విచారణలో వాంగ్మూలమిచ్చాడు. పైరసీ కేసులో అరెస్టైన నిందితుడు రవి పోలీసు కస్టడీ శనివారంతో ముగిసింది. కేవలం డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో పైరసీ మార్గాన్ని ఎంచుకున్నానని రవి అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.

'ఖుషీ' సమయంలో ఇలా..

2023లో ఖుషీ సినిమా పైరసీ చేసినపుడు సినీ నటుడు విజయ్ దేవరకొండను ఉద్దేశించి ఐ బొమ్మ వెబ్‌సైట్ ద్వారా రవి సవాల్ విసిరాడు. తాజా విచారణలో ఆ విషయాన్ని బయటపెట్టాడు. సంబంధిత హెచ్చరికను పోలీసులు బహిర్గతం చేశారు. 'మా టీమ్ ముందే చెప్పింది. మా మీద ఫోకస్ చేస్తే..మేము మీ మీద ఫోకస్ చేయాల్సి వస్తుంది అని. కానీ మీరు మా మాట వినలేదు. మీరు ఏజెన్సీస్‌కి డబ్బులు ఇస్తున్నారు కానీ వాళ్లు మమ్మల్ని తొక్కి మా పేరుతో ఐ బొమ్మ ఎఫ్ఎఫ్ డాట్ ఇన్ పేరుతో రన్ చేస్తున్నారు. అందుకే మీ కింగ్‌డమ్ సినిమా బయటకు తెస్తాం' అంటూ ఆనాడే రవి విజయ్ దేవరకొండను హెచ్చరించినట్లు ఉన్న ప్రకటనను పోలీసులు బహిర్గతపరిచారు.

ఐ బొమ్మ, బప్పం పేర్లు ఎందుకు పెట్టానంటే...

పైరసీ సినిమాల డొమైన్లకు పెట్టిన పేర్ల వెనుక అసలు కథను విచారణలో రవి వెల్లడించాడు. 'విశాఖలో సినిమా థియేటర్‌లోకి వస్తే బొమ్మ పడింది అనేవారు. దాంతో డొమైన్‌కు ఐ బొమ్మ పేరు ఎంచుకున్నా. ఐ బొమ్మ అంటే.. నా బొమ్మ అని అర్థం. బప్పం అంటే సుప్రీమ్ అని అర్థం. నా బొమ్మకు నేనే సుప్రీమ్‌గా ఉండాలనే ఉద్దేశంతో ఆ పేరును ఎంపిక చేసుకున్నా' అని నిందితుడు పోలీసులకు వివరించాడు. ఇంకా డొమైన్ల నిర్వహణ, డిజైనింగ్ వంటి పనులను కరేబియన్, యూకేలోని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అప్పగించినట్లు తెలిపాడు. డొమైన్లలో అప్‌లోడ్ చేసిన కొత్త సినిమాలను టెలిగ్రామ్ యాప్‌ల నుంచి కొనుగోలు చేయడంతో పాటు ఓటీటీ వేదికలపై రికార్డ్ చేసి, పలు సాఫ్ట్‌వేర్ల సాయంతో హెచ్‌డీ క్వాలిటీగా మార్చామని నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.

గడువు కోరిన వారంలోపే లొంగిపోయిన మావోయిస్టు 'అనంత్'

అనంత్

చర్ల, కోరుట్ల, రాయికల్, జగిత్యాల, న్యూస్‌టుడే: మావోయిస్టులు లొంగిపోవడానికి వచ్చే ఏడాది జనవరి 1 వరకు గడువు ఇవ్వాలని మూడు రాష్ట్రాల సీఎంలను కోరుతూ వారం రోజుల క్రితం లేఖలు విడుదల చేసిన మహారాష్ట్ర-మధ్యప్రదేశ్-ఛత్తీస్‌గఢ్(ఎంఎంసీ) స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి అనంత్(42) ఎలియాస్ వికాస్ ఎలియాస్ నవజ్యోత్ నాగ్‌పురే మహారాష్ట్ర పోలీసుల ఎదుట తన 11 మంది సహచరులతో సహా లొంగిపోయారు. ఈ వివరాలను గడ్చిరోలి రేంజి డీఐజీ అంకిత్ గోయల్ శనివారం వెల్లడించారు. వారు 7 ఆయుధాలను అప్పగించారని, వీరందరిపై రూ.89 లక్షల రివార్డు ఉందని తెలిపారు. ఎంఎంసీలో ఇక మిగిలిన మావోయిస్టు కీలక నేతలు రాంధేర్, సురేంద్రలు కూడా హింసామార్గాన్ని వీడి జనజీవన స్రవంతిలో చేరాలని డీఐజీ కోరారు.

ఇద్దరు జగిత్యాల జిల్లా వాసులు

లొంగిపోయిన వారిలో అనంత్‌తోపాటు మావోయిస్టు టెక్నికల్ టీం సభ్యుడు బత్తుల కాశీరాం ఎలియాస్ సమర్ ఎలియాస్ ప్రతాప్‌లు జగిత్యాల జిల్లాకు చెందిన వారే. కథలాపూర్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన మ్యాకల సాయిలు, గంగలక్ష్మి దంపతులు తమ నలుగురు పిల్లలతో కలిసి 1986లో పీపుల్స్‌వార్‌లో చేరారు. తరువాత కాలంలో వీరు ఒక్కొక్కరుగా లొంగిపోగా పెద్దకుమారుడు అనంత్ వారి నుంచి వేరుగా వెళ్లి పార్టీలో కీలక నేతగా ఎదిగారు. రాయికల్ మండలం సింగరావుపేటకు చెందిన బత్తుల కాశీరాం (61) 1989లో ఉద్యమానికి ఆకర్షితులై భార్య మల్లమ్మతో కలిసి అడవి బాటపట్టారు. 2009లో మల్లమ్మ అక్కడే మృతిచెందారు.

ఒడిశాలో ప్రభుత్వ అధికారి సామాజిక వెలి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: ఒడిశాలోని గంజాం జిల్లాలో ప్రభుత్వ అధికారి కుటుంబాన్ని వెలివేసిన ఘటన ఇది. ఛత్రపురం ఠాణా పరిధిలోని ఓ గ్రామానికి చెందిన యువకుడు జిల్లాలోని మరో ప్రాంతంలో రెవెన్యూ విభాగంలో అధికారిగా పనిచేస్తున్నారు. ఫిబ్రవరిలో కులాంతర వివాహం చేసుకున్నారు. ఈ విషయమై అధికారి తండ్రి గ్రామంలోని కుల సంఘానికి తెలియజేశారు. దీనిపై కుల సంఘం అప్పట్లో ఏమీ స్పందించలేదు. ఈనెల 23న గ్రామంలో జరుగుతున్న ఓ విందుకు అధికారి తండ్రి వెళ్లగా.. కుల సంఘం ప్రతినిధులు ఆయన ముందున్న విస్తరిని లాగేశారు. కులాంతర వివాహం వల్ల సామాజిక వెలికి గురైన కుటుంబీకులను భోజనాలకు ఎలా పిలుస్తారంటూ కుల పెద్దలు ఆగ్రహించారు. దీనిపై అధికారి తండ్రి ఛత్రపురం ఠాణాలో ఫిర్యాదు చేశారు. కుల సంఘానికి చెందిన 9 మందిపై కేసు నమోదు చేసిన పోలీసులు శనివారం ఇరువర్గాలతో చర్చించారు. రెండు వర్గాల మధ్య రాజీ కుదిరిందని ఠాణా ఐఐసీ సవ్యసాచి మల్ల చెప్పారు.

ముప్పు ముంగిట అవుకు జలాశయం

- కుంగిన రాతిపరుపు, కట్ట
- లీకులతో వృథాగా పోతున్న జలాలు
- పూర్తిస్థాయి నీటిని నిల్వ చేయలేని దుస్థితి

అవుకు జలాశయం స్పిల్‌వే గేట్ల నుంచి లీకవుతున్న నీరు ★ జలాశయంలో కుంగిన కట్ట

ఈనాడు-నంద్యాల, అవుకు-న్యూస్‌టుడే: నంద్యాల జిల్లాలోని అవుకు జలాశయానికి ముప్పు పొంచి ఉంది. జలాశయ రాతిపరుపు, తిమ్మరాజు చెరువు కట్ట కొంతమేర కుంగడంతో పూర్తిస్థాయిలో నీరు నిల్వ చేయడం లేదు. ఈ ఏడాది దాదాపు 45 టీఎంసీల మేర శ్రీశైలం నీటిని ఈ జలాశయం ద్వారా వైఎస్సార్ కడప జిల్లాలోని గండికోట రిజర్వాయర్‌కు మళ్లించిన తర్వాత ఈ సమస్య తలెత్తింది. లేదంటే వేల మంది రైతులు, ప్రత్యేకించి ఉమ్మడి కడప జిల్లా వాసులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చేది.

తాత్కాలిక మరమ్మతులే..

4.14 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం గల అవుకు జలాశయానికి కొన్నేళ్లుగా ఈ సమస్య ఉంది. ప్రస్తుతం 1.14 టీఎంసీల నీటినే ఇందులో నిల్వ చేశారు. ఏడాది కిందట తాత్కాలిక మరమ్మతులు చేసినా.. మళ్లీ అదే పరిస్థితి నెలకొంది. కట్ట అడుగు భాగం నుంచి నిరంతరాయంగా నీరు లీకవుతూనే ఉంది. దీనికి అడ్డుకట్ట వేయడానికి సుమారు రూ.63 లక్షల వ్యయం అవుతుందని అంచనా వేసి, ఓ ప్రైవేట్ సంస్థకు పని అప్పగించారు. వారు పనులు పూర్తి చేస్తేగానీ, జలాశయంలోకి పూర్తిగా నీటిని నింపే వీల్లేదు. కట్ట అట్టడుగు భాగం నుంచి మరమ్మతులు చేస్తే తప్ప సమస్యకు శాశ్వత పరిష్కారం లభించేలా లేదు. మరో వైపు జలాశయం స్పిల్‌వే మొత్తం లీకుమయంగా మారింది. మొత్తం ఆరు గేట్లు ఉండగా అన్నింటి వద్ద లీకులున్నాయి. నిత్యం 30-40 క్యూసెక్కుల నీరు వృథాగా పోతోంది. దీంతో పాటు జలాశయం గేట్లు ఎత్తడానికి గతంలో ప్రయత్నిస్తే వాటి ఇనుప రోప్‌లు తెగిపోయాయి. వాటి స్థానే కొత్త రోప్‌లు వేశారు. అన్ని గేట్లు ఎత్తితేగానీ, వాటి పరిస్థితి ఏంటో తెలియదు. స్పిల్‌వే మరమ్మతులను 2023లో స్వప్న ఏజెన్సీకి అప్పగించగా.. ఆ సంస్థ కొన్ని పనులు చేసి నిలిపివేసింది. దీంతో జలవనరుల శాఖ అధికారులు ఆ సంస్థకు టెర్మినేషన్ నోటీసులు ఇచ్చారు.

మరో తూము నుంచి లీకేజీ..

అవుకు జలాశయంలో భాగమైన పాలేరు కట్ట తూము నుంచి స్థానిక ఆయకట్టుకు సాగునీరు అందించడానికి వీలుగా జలాశయం లోపలి భాగంలో తూము నిర్మించారు. దాని గేటు సైతం దెబ్బతినడంతో నిరంతరాయంగా సుమారు 30 క్యూసెక్కుల నీరు వృథాగా పోతోంది. ఈ సమస్యను ఎలా పరిష్కరించాలో అర్థంకాక అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. జలాశయం కుంగిపోయిన చోట మరమ్మతులు చేయకపోతే వచ్చే ఏడాది రైతులు తీవ్ర ఇబ్బందులు పడే ఆస్కారముంది.

రుసుము వసూలు కేంద్రాలపై గ్రానైట్ కార్మికుల దాడి

- రెండు బూత్‌లు ధ్వంసం

అద్దంకి, బల్లికురవ, మార్టూరు, న్యూస్‌టుడే: గ్రానైట్, గ్రావెల్, మట్టి వంటివి తరలించే సమయంలో నిబంధనలు అతిక్రమించి, భారీగా రుసుములు వసూలు చేస్తున్నారంటూ గ్రానైట్ అసోసియేషన్ బాధ్యులు, కార్మికులు దాడి చేశారు. శనివారం బాపట్ల జిల్లా బల్లికురవ మండలం వేమవరం కూడలిలోని రెండు కేంద్రాలను కూలదోసి, అందులోని సీసీ కెమెరాలు పగులగొట్టారు. సిబ్బందిపై దాడి చేశారు. పోలీసులు వచ్చి, వారిని అడ్డుకున్నారు. బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు, మైనింగ్ ఏడీ రామచంద్రరావు సమక్షంలో గ్రానైట్ యజమానులు, ఏఎంఆర్ సంస్థ ప్రతినిధుల్ని మార్టూరు పిలిపించి మాట్లాడినా సమస్య కొలిక్కిరాలేదు. అంతకు ముందు గ్రానైట్ అసోసియేషన్ నాయకులు, కార్మికులు పోలీసుల అనుమతితో శాంతియుతంగా నిరసన తెలుపుతూ వచ్చారు. వారి నిరసన సమయంలో ఇక్కడ ఉండొద్దని పోలీసులు చెప్పినా వినకుండా ఏఎంఆర్ సంస్థ ప్రతినిధి అక్కడే వేచి ఉన్నారు. దీంతో కార్మికులు ఆగ్రహించి, రుసుము వసూలు కేంద్రాలపై దాడికి దిగారు. ఏఎంఆర్ సంస్థ క్లస్టర్ బాధ్యుడు శివసాగర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

అడ్డగోలుగా రుసుముల వసూళ్లు!

బాపట్ల జిల్లాలో ఏఎంఆర్ సంస్థ మొత్తం 54 చోట్ల రుసుం వసూలు కేంద్రాలు నెలకొల్పింది. ప్రభుత్వానికి కొంత నగదు చెల్లించి, స్థానికంగా గ్రానైట్, గ్రావెల్ వంటి ఖనిజాలు తరలించే వాహనాల నుంచి రుసుములు వసూలు చేయాల్సి ఉంది. అయితే ఉమ్మడి ప్రకాశం జిల్లాలో చీమకుర్తి, బల్లికురవ, సంతమాగులూరు, మార్టూరు ప్రాంతాల్లో నిబంధనలు మీరి రుసుం వసూలు చేస్తున్నారని గ్రానైట్ పరిశ్రమల యజమానులు ఆరోపిస్తున్నారు.

వేమవరంలో బూత్‌ను పడేస్తున్న కార్మికులు

తుంగభద్ర నిల్వలపై మరోసారి సర్వే!

- వచ్చే బోర్డు సమావేశంలో చర్చించి, నిర్ణయం
- జలాశయంలో పూడిక ప్రభావం ఎంతో తేల్చేందుకే..

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకల ఉమ్మడి జలాశయం తుంగభద్రలో పూడిక ప్రభావం ఎంత ఉంది? మొత్తం నీటి నిల్వలు ఏ మేర తగ్గిపోయాయో తేల్చేందుకు మరోసారి హైడ్రోగ్రాఫిక్ టోపోగ్రాఫిక్ సర్వే చేయాలని సంకల్పించారు. వచ్చే తుంగభద్ర బోర్డు సమావేశంలో ఈ అంశంపై చర్చించి, నిర్ణయం తీసుకుంటారు. నవంబరు నెలాఖరులో నిర్వహించాల్సిన బోర్డు సమావేశం వాయిదా పడింది. డిసెంబర్ 29న నిర్వహించే అవకాశం ఉంది. తుంగభద్ర జలాశయంలో క్రమేణా పూడిక పెరిగిపోయి, నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోతోంది. 1953లో ఈ జలాశయం నీటి నిల్వ 132.473 టీఎంసీలు. 2020-21లో కేంద్ర జల సంఘం సర్వే చేసి 99.04 టీఎంసీలకు (33.343 టీఎంసీలు) తగ్గిపోయినట్లు గుర్తించింది. 1972, 2016ల్లో చేసిన సర్వేల్లో మాత్రం అంతకుముందు కన్నా కొంత మేర నీటి నిల్వ పెరిగినట్లు తెలుస్తోంది. నీటి నిల్వను లెక్కించేందుకు వినియోగించిన అత్యుత్తమ విధానాల వల్ల ఈ పెరుగుదల కనిపించి ఉంటుందని భావిస్తున్నారు. ఈ రెండు సందర్భాలు మినహా అన్ని సర్వేల్లోనూ తుంగభద్ర జలాశయం నిల్వలు క్రమేణా తగ్గిపోతున్నాయనే తేలింది. 2020-21లో శాటిలైట్ రిమోట్ సెన్సింగ్ సర్వే నిర్వహించారు. రాడార్ చిత్రీకరించిన దృశ్యాల ఆధారంగా ఎంత నీరు నిల్వ ఉందో లెక్కలు తేల్చారు. అయితే అది కచ్చితమైన అంచనాలకు దగ్గరలో లేదు. హైడ్రోగ్రాఫిక్ టోపోగ్రాఫిక్ సర్వేలో ఫలితాలు కచ్చితంగా ఉంటాయనే ఉద్దేశంతో మళ్లీ ఈ పద్ధతిలో నీటి నిల్వలు ఎంతో తేల్చనున్నారు.

శాటిలైట్ సర్వే ఎందుకు కచ్చితం కాదంటే..

- శాటిలైట్ రిమోట్ సెన్సింగ్ సర్వే నీటి లోతును నేరుగా అంచనా వేయలేదు. ఎంతమేర నీరు వ్యాపించి ఉంది, అంత వ్యాపిస్తే ఎంత లోతుండే అవకాశం ఉందనే అంశాలపైనే ఆధారపడుతుంది.
- క్షేత్రస్థాయిలో చేసే సర్వేతో పోలిస్తే చిన్న చిన్న అంశాలను పరిగణనలోకి తీసుకోవడంలో అంత పక్కాగా ఉండదు. జలాశయం సరిహద్దుల వద్ద ఎంత నీరుందో లెక్కించడమూ కష్టమే.
- సర్వే చేసిన సమయంలో జలాశయంలోకి వచ్చే, దిగువకు వదిలే ప్రవాహం, ఎంత నీరు సరఫరా చేశారు వంటి అంశాలు ప్రభావం పడి కచ్చితమైన ఫలితాలొచ్చే ఆస్కారం లేదు.

రాజధాని అభివృద్ధి కోసమే రెండో దశ భూసమీకరణ

- పోతుల బాలకోటయ్య

మాట్లాడుతున్న బాలకోటయ్య. పక్కన నాగేంద్రరావు

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే: ప్రజా రాజధాని అమరావతిని మరింతగా అభివృద్ధి చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత భూసమీకరణ చేస్తోందని రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ పోతుల బాలకోటయ్య పేర్కొన్నారు. శనివారం ఆయన విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. అభివృద్ధిని విస్తరించేందుకు రాజధాని ప్రాంతంలోని 7 గ్రామాల పరిధిలో 16,666 ఎకరాలను రైతులను ఒప్పించి ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. కానీ, అమరావతిలో ఏదో జరిగిపోతోందని వైకాపాకు చెందిన మీడియా తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అమరావతి పేరు చెబితే.. వైకాపాకు గిట్టదని, అందువల్లే అసత్య ప్రచారాలు చేస్తోందని పేర్కొన్నారు. సమావేశంలో జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు గంధం సంపత్ కుమార్, రెల్లి సంక్షేమ సంఘం నాయకుడు శిరంశెట్టి నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజా దర్బార్

వినతిపత్రం స్వీకరిస్తున్న శ్రీనివాసరావు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాదర్బారు ఏర్పాటుచేయమని ఆదేశించినట్లు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి కె.శ్రీనివాసరావు చెప్పారు. నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ప్రతి అర్జీపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. గృహాలు, నివేశన స్థలాలు, పింఛన్ల కోసం పలువురు అర్జీలు దాఖలు చేశారు. ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే శ్రీనివాసరావు, రామమోహన్‌రావు, రాఘవ, వి.పాప పాల్గొన్నారు.

విద్యార్థులకు నేత్ర పరీక్షలు

చల్లపల్లి, న్యూస్‌టుడే: అంధత్వ నివారణ సంకల్పయజ్ఞంలో భాగంగా చల్లపల్లి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వి.వి.పి.ఎస్.ఆంజనేయులు విజయా అకాడమీలో విద్యార్థులకు ఉచిత నేత్ర పరీక్ష శిబిరాన్ని శనివారం నిర్వహించారు. లయన్స్‌క్లబ్ విజన్‌కేర్ డిస్ట్రిక్ట్ ఛైర్‌పర్సన్ యర్రంశెట్టి శ్రీనివాస్, వరదా హరిగోపాల్, సాయిబాబు, కస్తూరి వరప్రసాద్, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

మానవత్వంతో మూగజీవికి వైద్యం

కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే: కోడూరు ప్రధాన రహదారిపై శుక్రవారం ఆబోతు నడుస్తూ కూలబడిపోయింది. అది గమనించిన రైతు అప్పికట్ల సాయికృష్ణ, తన కుమారుడు భానుచంద్‌తో కలసి వైద్యం చేయించారు. వారిని పలువురు ప్రశంసించారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

భావదేవరపల్లి(నాగాయలంక), న్యూస్‌టుడే: భావదేవరపల్లిలో ప్రమాదవశాత్తు గురువారం రాత్రి కొవ్వొత్తితో నిప్పంటుకుని ఈగ పాండురంగారావు ఇంట్లోని దుస్తులు, సామాన్లు కాలిపోయి నిరాశ్రయులయ్యారు. శనివారం వారి కుటుంబానికి మండల ఇండియన్ రెడ్‌క్రాస్ ఛైర్మన్ శివవిష్ణువర్ధన్, మండలి వెంకట్రామ్ సహకారంతో వస్తువులు పంపిణీ చేశారు. తహసీల్దారు వీరాంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు.

మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

గుడివాడ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. రాష్ట్రంలో మౌజన్‌లకు, ఇమామ్‌లకు 12 నెలల గౌరవ వేతనం బకాయిలను విడుదల చేయడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతూ స్థానిక తెదేపా కార్యాలయంలో శనివారం మైనారిటీ పెద్దలతో ఆయన సమావేశం అయ్యారు.

కూలిన వంతెనతో ప్రజల ఇక్కట్లు

పెదపారుపూడి, న్యూస్‌టుడే: మండలంలోని పాములపాడు గ్రామంలో దోసపాడు ఛానల్‌పై ఉన్న వంతెన ఇటీవల భారీ వాహనాలు వెళ్లడంతో కూలిపోయింది. దానివల్ల ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మరమ్మతులు చేయాలని ఎంపీపీ గోగం సురేశ్ కలెక్టర్ డి.కె.బాలాజీకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఆయన వెంటనే స్పందించి రూ. 5 లక్షలు తాత్కాలిక మరమ్మతులకు మంజూరు చేసి, నిర్మాణానికి రూ. 5 కోట్లు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపుతున్నట్లు తెలిపారు.

నేటి నుంచి ఆన్‌లైన్‌లో ఆర్జిత సేవల బుకింగ్

మోపిదేవి, న్యూస్‌టుడే: మోపిదేవిలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి 7 రకాల ఆర్జిత సేవ పూజలను భక్తులు ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకునే సదుపాయం కల్పించారు. ఆదివారం నుంచి అమల్లోకి రానుంది.

ఆరోగ్య సంరక్షణపై విద్యార్థులకు అవగాహన

ఈనాడు మీతోడు

కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే: కోడూరు శివారు స్వతంత్రపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 74 మంది విద్యార్థులకు డాక్టర్ రాణి సంయుక్త వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. విద్యార్థులకు హెమోగ్లోబిన్ రక్త పరీక్ష చేసి, ఐరన్ మాత్రలు ఇచ్చారు. తొలుత ఆరోగ్య సంరక్షణకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సీహెచ్.శరత్‌కుమార్, సూపర్‌వైజర్లు పుష్పలత, కోటేశ్వరరావు, ఏఎన్ఎం గంగా భవానీ, ఆశా కార్యకర్త రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణపై విద్యార్థులకు వివరిస్తున్న డాక్టర్ రాణి సంయుక్త

ఘంటసాల జడ్పీ పాఠశాలలో..

ఘంటసాల: ఘంటసాల జడ్పీ పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వేమూరి ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యపరీక్షలకు విశేష స్పందన లభించింది. 81 మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వీరిలో 36 మందికి రక్తహీనత ఉందని గుర్తించారు. ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. గుడ్లు, పాలు, ఆకుకూరలు వాడాలని డాక్టర్ ప్రమోద్‌కుమార్ సూచించారు. వైద్య సిబ్బంది దాసరి రాణి, సుధ, సుశీల, ఉపాధ్యాయులు నాగరాజు, శేషు, పిచ్చేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థినిని పరీక్షిస్తున్న వైద్యాధికారి వేమూరి ప్రమోద్‌కుమార్

మోపిదేవి ఆదర్శ పాఠశాలలో..

మోపిదేవి: రామోజీ గ్రూపు సంస్థల అధినేత దివంగత రామోజీరావు దూరదృష్టితో వ్యవహరించేవారని ఎంపీపీ రావి దుర్గావాణి వ్యాఖ్యానించారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో మోపిదేవి ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో ఆమె పాల్గొన్నారు. మోపిదేవి పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ లక్ష్మీనాథ్ 71 మంది విద్యార్థులను పరీక్షించారు. మందులు పంపిణీ చేశారు. స్వరూపరాణి, బేబీ అంజలి, జాన్సీరాణి, సుధారాణి, దుర్గారాణిలు సహకరించారు. సర్పంచ్ నందిగం మేరీరాణి, ఎంఈవోలు గరికపాటి నాగభాస్కరగోపాల్, ఆలా వెంకట రమణ, వయోజన విద్య డీడీ హాజీబేగ్, తహసీల్దార్ హరనాథ్, పీఎంసీ ఛైర్మన్ సుబ్రహ్మణ్యం, జొన్నలగడ్డ రాము, పరుచూరి శ్రీనివాసరావు, ఇన్‌ఛార్జి హెచ్ఎం వరలక్ష్మి, కృష్ణకాంత్ పాల్గొన్నారు.

విద్యార్థుల్ని పరీక్షిస్తున్న వైద్యులు డాక్టర్ లక్ష్మీనాథ్. చిత్రంలో ఎంపీపీ, ఎంఈవోలు

ఉద్యం పోర్టల్ నమోదు

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు చెందిన వ్యాపారస్థులు తప్పని సరిగా ఉద్యం పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పరిశ్రమల ప్రోత్సాహక అధికారి వై.నాగేంద్ర భూపాల్ పేర్కొన్నారు. జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం దానిపై అవగాహన సదస్సు నిర్వహించారు. వారికి వివిధ రాయితీలు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కృషి చేస్తున్నాయని తెలిపారు.

మిల్లరు వదిలేసిన ధాన్యం గోదాముకు తరలింపు

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: తేమ శాతంతో సంబంధం లేకుండా మిల్లర్లు ధాన్యాన్ని కొనాల్సిందేనని ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు చెప్పారు. శనివారం తుంగలవారిపాలెంలో రైతులు నిల్వ చేసిన ధాన్యాన్ని మిల్లరు కొనకుండా వెళ్లిపోవడంతో రైతులు దిగాలు పడ్డారు. విషయం తెలుసుకున్న నాగాయలంక తహసీల్దారు వీరాంజనేయ ప్రసాద్ ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరివెంకటేశ్వరరావుకు సమాచారం ఇచ్చారు. వీరిరువురు రైతుల ధాన్యం నిల్వలను నాగాయలంకలోని మార్కెట్ యార్డు గోదాముకు తరలించారు.

ఒకటో వార్డులో ముళ్ల పొదల తొలగింపు

అవనిగడ్డ: స్థానిక ఒకటో వార్డులో హరిత హాస్పిటల్ నుంచి ఆ రోడ్డు చివరలో అపార్టుమెంటు వరకు సిమెంట్ రహదారికి ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్లపొదలను తొలగించమని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సూచనతో పార్టీ నాయకుడు యలవర్తి ఆది జెసీబీని ఏర్పాటు చేసి చర్యలు చేపట్టారు. బొమ్మల కూడలి, లంసపేకరీ పరిసరాల్లో పెరిగిన పిచ్చిమొక్కలను కూడా తొలగించారు. కూనపరెడ్డి చంద్రశేఖర్, తుంగల శ్రీను, మత్తి సుబ్బారావు, భూపతి శ్రీను పాల్గొన్నారు.

సహకరించినందుకు సన్మానం

శ్రీనివాసరావును సత్కరిస్తున్న ఎస్.ఐ చాణక్య

కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే: మొంథా తుపాను సమయంలో ప్రభుత్వ అధికారులకు పూర్తిగా సహకారం అందించిన యానాది మహానాడు జిల్లా అధ్యక్షుడు మంగళగిరి శ్రీనివాసరావును శనివారం పోలీసు స్టేషన్‌లో ఎస్.ఐ చాణక్య సత్కరించారు. శ్రీనివాసరావు దాదాపు 380 యానాది కుటుంబాలను గుర్తించి వారిని పునరావాస కేంద్రాలలోకి తరలించడంలో సహకారం అందించారని కొనియాడారు. రైటర్ హేమంత్, హెడ్ కానిస్టేబుల్ నాని, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

రక్తపూతల నమూనాల సేకరణ

పెదపూడి(కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వ మండలం పెదపూడిలో ఫైలేరియా వ్యాధి(బోదకాలు) నిర్ధారణ పరీక్షల కోసం రాత్రి సమయంలో రక్తపూతల నమూనాలను సేకరించారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి పీఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పక్షేత్రం అభివృద్ధికి విరాళం

చల్లపల్లి : చల్లపల్లి నిమ్మలతోటలో గల హరిహరపుత్ర శ్రీఅయ్యప్ప స్వామి క్షేత్రం అభివృద్ధికి దాతలు రూ.25వేలు విరాళాన్ని శనివారం అందచేశారు. కొల్లిపర ఆంజనేయులు-రామరత్నం జ్ఞాపకార్థం కుమారులు విరాళాన్ని ధర్మకర్త పాండురంగారావుకు అందించారు.

పాప్‌ల్యాబ్ ప్రారంభం

తాడంకి(పమిడిముక్కల): తాడంకి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం పర్సనల్ అసిస్టెన్స్ డిజిటల్ ల్యాబ్ (పాప్‌ల్యాబ్)ను ఉయ్యూరు ఉపవిద్యాశాఖాధికారి ఐ.పద్మారాణి ప్రారంభించారు. పీఎంశ్రీ గుర్తింపు కలిగిన పాఠశాలలో వీటిని ఏర్పాటు చేస్తారని, ఆరు నుంచి తొమ్మిది తరగతుల విద్యార్థులు తెలుగు, ఇంగ్లీషు, గణితంలలో సామర్థ్యాలు పెంచుకొనేందుకు ఉపయోగపడతాయని ప్రధానోపాధ్యాయుడు వైఎస్ఎన్ ప్రసాద్ తెలిపారు.

పీ4 పథకంతో పేదలకు లబ్ధి

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా

పామర్రు, న్యూస్‌టుడే: స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం పామర్రు ఎమ్మెల్యే కుమార్‌రాజా, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలిసి సీవీఏపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి నారాయణరావు పాల్గొని మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన పీ4 పథకంతో ఎంతో మంది పేదలకు లబ్ధిచేకూరుతుందన్నారు. గౌడ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి తాడిశెట్టి నరేశ్, సర్పంచి కస్తూరి, ఏఎంసీ ఛైర్మన్ శోభన్‌బాబు, ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ వల్లూరుపల్లి గణేశ్, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, కార్యదర్శి సలీమ్, తదితరులు పాల్గొన్నారు.

☛ రాపర్లకి చెందిన కాకర్ల వెంకటేశ్వరమ్మ వైద్యసేవలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.93,926 చెక్కును ఎమ్మెల్యే అందించారు.

త్రోబాల్ ఎంపిక పోటీలో పాల్గొన్న ఉపాధ్యాయినులు

మండల స్థాయి ఉపాధ్యాయుల ఆటల పోటీలు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో శనివారం మండల స్థాయి ఉపాధ్యాయుల ఆటల పోటీలు జరిగాయి. త్రోబాల్, క్రికెట్ పోటీలు నిర్వహించి, డివిజన్ స్థాయికి ఎంపిక చేసినట్లు ఎంఈవో శివశంకర్‌రావు చెప్పారు.

తాడంకి(పమిడిముక్కల), పెదపారుపూడి : పమిడిముక్కల, పెదపారుపూడి మండలాల్లోని ఉపాధ్యాయులకు క్రికెట్, త్రోబాల్‌లో మండలస్థాయి ఎంపికలు శనివారం జరిగాయి. డీవైఈఓ ఐ.పద్మారాణి, ఎంఈఓలు శ్రీనివాస్, బొడ్డు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రైతు కష్టం... అగ్నికి ఆహుతి

తోట్లవల్లూరులో కాలిపోయిన మినుము చేను

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: తోట్లవల్లూరు గ్రామానికి చెందిన కౌలు రైతు రావులపల్లి రాజేశ్ మూడు ఎకరాలు కౌలుకు తీసుకుని మినుము పంటను సాగు చేశాడు. 20వేలు పెట్టుబడి పెట్టాడు. పక్క పొలంలో వరి కోత అనంతరం గడ్డిని పోగేసి నిప్పు పెడితే అది కాస్తా వచ్చి పంటలో పడి చేను పూర్తిగా కాలిపోయింది. సుమారు రూ.50వేల నష్టం వచ్చిందని కన్నీరుమున్నీరు అవుతున్నాడు.

అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధం

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి మండలం రామానగరంలో శనివారం యర్రారపు వీరాంజనేయులకు చెందిన సిమెంటు గోడలపై ఉన్న తాటాకుల ఇంటిలో విద్యుదాఘాతానికి ఇంటి పైకప్పు పూర్తిగా దగ్ధమైంది. బీరువాలో సామాన్లు, బంగారం, నగదు కాలిపోయాయి. రూ.3 లక్షలకు పైగా ఆస్తినష్టం సంభవించినట్లు అగ్నిమాపకశాఖ అధికారులు తెలిపారు.

(c) eenadu

EENADU Classifieds

JOBS

Wanted Marketing Staff for ARUN TATTOO Studio Degree+ Computer Knowledge, Age: 40 Below. M/F Good Salary. ✆ 95057 60918.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 96764 91122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+ జీతం. ✆ 95025 91122.

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs.20,000/- నుండి Rs. 25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

కార్పొరేట్ సంస్థలో మేనేజర్లుగా పనిచేయుటకు RTD & హౌస్‌వైఫ్స్ కావలెను. రోజుకు 3గం॥ పనిచేస్తూ నెలకు అధిక ఆదాయం సంపాదించండి. 9963213247

స్వగృహఫుడ్స్‌లో పనిచేయుటకు సేల్స్‌బాయస్/ గరల్స్ కావలెను. 18to 30 సం॥లోపు. అనుభవం ఉన్నవారికి మంచిజీతం. అర్హత: 10th, MGరోడ్. ✆ 81425 45000

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషంట్స్‌ను, పిల్లలను చుసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను.ఫ్రీ వసతి, భోజనం, జీ: 18K ✆96402 58899, 96404 68899

SS సోలార్ సిస్టమ్స్ నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. యూనియన్ బ్యాంక్ ప్రక్కన, పోరంకి, విజయవాడ. 81216 63834.

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజీలో అడ్మిషన్స్ కొరకు PRO's (Male/ Female) కావలెను. సంప్ర: ✆: 8465005959.

మేనేజర్లు, సూపర్‌వైజర్లు, గుమస్తాలు, కావలెను. ఆఫీసు, అవుట్ డోర్ పనులకు, దేవాలయ ఆచారనియమాలు పాటించే వ్యక్తి యోగ్యతబట్టి జీతం: 25 వేలు to లక్ష, బయోడేటా పంపండి. SRKBV-SBRDBD సేవా పరిషత్తు శ్రీరామ కోటిక్షేత్రమ్, వీరమ్మపార్కు గేటు ప్రక్కన భీమవరం- 534201

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మండలంలో పనిచేయుటకు ఫ్రిడ్జ్, వాషింగ్ మెషిన్, టీవీ & ఇతర హోమ్ అప్లయెన్సెస్ ప్రొడక్ట్స్ లో సేల్స్ & సర్వీస్ అనుభవం గలవారు కావలెను, కనీసం 10 సం అనుభవము గలవారు మాత్రమే apply చేయండి. Garuda Mart India Pvt Ltd ✆ 9364099698, 9353400245.

ప్రముఖ ఆటోఫైనాన్స్ ఆఫీస్‌కి అనుభవం గల కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. A: 25 30Y, Sal: 18-25K Qul: డిగ్రీ. ✆ 99495 58181, 81215 58181.

ఆర్కిటెక్చర్ & Civil డ్రాయింగ్స్ ప్రిపేర్ చేయుటకు Cad (Auto Cad) డ్రాఫ్ట్‌మ్యాన్స్ కావలెను. శ్రీనివాస అసోసియేట్స్ రామారావ్ స్ట్రీట్, గాంధీనగర్, VJA. 9542599182/9966439087

ప్రముఖ ఇంజినీరింగ్ సంస్థకు సివిల్ ఆటోక్యాడ్ అనుభవం కలిగిన వారు వెంటనే సంప్రదించండి. (1-4 Yrs Exp) విజయవాడ. ✆ 94917 55456.

ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30 సం॥లోపు, హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర ✆ 93921 33234.

కానూరు ఆటోనగర్‌లో ప్రముఖ గ్లాస్‌ఇండస్ట్రీనందు పనిచేయుటకు సూపర్‌వైజర్స్ కావలెను. ఇంటర్/ డిగ్రీ ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 98481 62965

కంకిపాడు నందు స్థిరాస్తికి సంబంధించిన దస్తావేజులు టైపు చేయడానికి అనుభవం కలిగిన DTP ఆపరేటర్స్ కావలెను. ✆ 92462 97979.

SK Riverfront, 1 టౌన్, విజయవాడలో హోటల్ నందు పనిచేయుటకు రూమ్ సర్వీస్ బాయ్స్ కావలెను. ✆ 83413 33563.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో వర్కుచేయుటకు 2 సం॥ EXP ఉన్న అకౌంటెంట్ (M), MBA మార్కెంటింగ్ (M)- 2 అర్జంటుగా కావలెను. ✆ 80965 56789

తీర్థ యాత్రల్లో వంట చేయుటకు వంటవారు లేడీస్ కావలెను. వయస్సు: 45-55 & పనివారు వర్కర్స్ బాయ్స్, వయస్సు: 20-25. ✆ 77021 08471, 94407 34701.

విజయవాడ, పటమట ఆడిట్ ఆఫీసులో అప్రెంటిస్ చేయుటకు Tally వచ్చిన యువతీ యువకులు కావలెను. సంప్ర ✆ 89780 45020.

రామకృష్ణ బిల్డర్స్, Hyd, Vja న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల స్టాఫ్ కావలెను. భోజనం వసతి, మంచి జీతం. ✆ 94918 21122, 94916 51122.

గుడివాడలోని ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, టీచర్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సం॥ సెల్: 99123 40968.

విజయవాడలో ఆటోమొబైల్ ఫైనాన్స్ కంపెనీలో ఫైనాన్స్ కలెక్షన్ చేయుటకు టూవీలర్ డ్రైవింగ్ లైసెన్సు గల మేల్ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. ✆ 92478 64544.

గృహిణులకు అవకాశం ప్రముఖ MNC కంపెనీనందు పనిచేయుటకు గృహిణులు కావలెను Qul: డిగ్రీ, వయస్సు: 29 To 45, టైమింగ్స్ 9:20 AM To 1 PM.✆ 90009 71188,99669 12367

టైల్స్ శానిటరీ కంపెనీలో మార్కెటింగ్ రిప్రజెంటేటివ్స్ కావలెను. జీతం + ఇన్సెంటివ్స్. ✆ 76720 39575.

డైలీ తాజా ఫుడ్ ప్రొడక్ట్స్‌నందు మా ప్రొడక్ట్స్ డెలివరి ఇవ్వడానికి 9AM to 9PM వరకు పనిచేయుటకు చురుకైన స్టాఫ్ కావలెను. అర్హతని బట్టి 15000/-వరకు ఇవ్వబడును. ✆ 90302 00002

మా సంస్థ నందు పనిచేయుటకు పబ్లికేషన్‌లో అనుభవం గల ప్రూఫ్ రీడర్స్ కావలెను. Contact ✆ 84999 23973.

US వీసాకలిగి 45సుండి55సం॥ వయసు కలిగిన స్త్రీలు ఇంటిపని, వంటపనిచేయుటకు కావలెను. No Agents Ple. 99515 25522/ 96768 84281

ప్రముఖ బ్యాంక్ సంస్థలో పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం 12k- 20k+ ఇన్సెంటివ్స్. Age : upto 40. ✆ 99482 00553.

షేర్ మార్కెట్ ఆఫీస్ నందు వర్క్ చేయుటకు మహిళా అభ్యర్థినిలు కావలెను. బెంజిసర్కిల్, విజయవాడ. వాట్సప్‌కి రెజ్యూమ్ పంపండి. ✆ 93924 34241.

న్యూ లాంచింగ్ హెల్త్ ప్రొడక్ట్‌ని మార్కెటింగ్ చేయుటకు, నెట్‌వర్క్ లీడర్స్ కావలెను. అందరికీ అవకాశం అధిక ఆదాయం ✆ 7285917771.

VJA ఫోటో మ్యాజిక్ ఫ్రంట్ ఆఫీస్‌లో రిసెప్షనిస్ట్‌గా పనిచేయుటకు స్టాఫ్ కావలెను. ఇంటర్ పాస్ అయి ఉండాలి. ✆ 74161 13355 / 93934 35363.

వంట మాస్టార్లు భార్యభర్తలు కావలెను వసతి కలదు, వరంగల్ సిటీలోని ప్రైవేటు మెడికల్ కాలేజీలో వంటచేయుటకు. ✆ 9390809999, 9849235255.

రామకృష్ణ గ్రూప్ VJA , HYD, న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+ మంచిజీతం. ఇంటర్వ్యూ: VJA ✆ 95736 91122

VJAలో ప్రముఖ ఆఫీస్ నందు పనిచేయుటకు 3 సం॥ అనుభవం కలిగిన తెలుగు, ఇంగ్లీషు చేయగలిగిన కంప్యూటర్ ఆపరేటర్ M/F కావలెను. ✆ 9440320435

UPVC విండోస్ MFGకంపెనీ కొరకు,VJA బేస్‌గా చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను జీతం 20 to 25వేలు ఇంటర్/డిగ్రీ. ✆ 98482 10000

ప్రముఖ వ్యాపార సంస్థలో పనిచేయుటకు స్త్రీ పురుషులు (వయసు పరిమితి లేదు) కావలెను. జీతం మరియు ఇన్సెంటివ్ ఇవ్వబడును. ఆఫీసు బెంజిసర్కిల్ దగ్గర, విజయవాడ. ✆ 96402 62405.

FACULTY/ TEACHERS

Wanted Teachers: Pre Primary, PET, I, II, III Classes. T.T.I.A.A. E.M. High School, Bhavanipuram, VJA. ✆ 96189 70405, 87905 91440.

DRIVERS

కాంపర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ॥ 25K/- కంపెనీలో హెల్పర్స్ జీ॥ 15K/- కా॥. RK ఎంటర్‌ప్రైజెస్. 9666500009/ 9666300009

ACCOUNTING

అనుభవం గల అకౌంటెంట్ కావలెను. విజయం పబ్లికేషన్స్ హనుమాన్‌పేట, విజయవాడ. ✆ 98854 79105

SECURITY GUARDS

Wanted Security Guards age 30-50Yrs, Good Salary with weekly off, For all over andhra. ✆ 9100058959, 9618508494

బందర్‌రోడ్ లబ్బీపేటలో సెక్యూరిటీ గార్డ్ కావలెను. అర్హత: 10th చదివినవారు జీతం: 10 వేలు + ESI + PF. సంప్ర॥ 9030951399

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

తుపాన్ హెచ్చరికలపై అప్రమత్తత అవసరం

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: దిత్వా తుపాను ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో యుగంధర్ అన్నారు. శనివారం మచిలీపట్నంలోని డీఎంహెచ్‌వో కార్యాలయ

సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో యుగంధర్

ఛాంబర్‌లో వివిధ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పీహెచ్‌సీల వైద్యులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. వివిధ అంశాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు.

జూద శిబిరంపై పోలీసుల దాడి

నందివాడ(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: నందివాడ మండలం రుద్రపాక శివారు గాజులపాడులో చేపలచెరువు గట్టుపై శనివారం మధ్యాహ్నం జూదం ఆడుతున్నారనే సమాచారంతో సీఐ సోమేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది దాడి చేశారు. కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జూదం ఆడుతున్న 17 మంది నుంచి రూ.3.57 లక్షల నగదు, 20 సెల్‌ఫోన్లు, 1 కారు, 3 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ శ్రీనివాస్ వెల్లడించారు.

నిర్మాణ రంగ సంస్థలకు ప్రభుత్వ ప్రోత్సాహం

- సామాన్యుల సొంతింటి కల నెరవేర్చేందుకు అనేక సంస్కరణలు
- రాజధాని ప్రాంతంలో నిబంధనలు మరింత సులభతరం
- 'ఈనాడు ప్రాపర్టీషో- 2025'లో సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: 'సామాన్యులు సొంతిల్లు నిర్మించుకునేందుకు అవసరమైన పూర్తి సహకారం ప్రభుత్వం అందిస్తోందని, వారి కల నెరవేర్చేందుకు అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి.. నిబంధనలను మరింత సులభతరం చేస్తున్నామని సీఆర్‌డీఏ కమిషనర్ కె.కన్నబాబు వెల్లడించారు. విజయవాడ బృందావన కాలనీలోని ఎ కన్వెన్షన్ సెంటర్‌లో రెండు రోజుల పాటు నిర్వహించే 'ఈనాడు ప్రాపర్టీ షో'ను ఆయన శనివారం ప్రారంభించారు. కమిషనర్ మాట్లాడుతూ.. వివిధ రాష్ట్రాల్లో నిర్మాణ రంగంలో అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను లోతుగా పరిశీలించిన తర్వాత.. దేశంలో మరెక్కడా లేని విధంగా ఇటు కొనుగోలుదారులు, అటు భవన నిర్మాణ సంస్థలకు ప్రయోజనం చేకూరేలా సంస్కరణలు చేశామని చెప్పారు. స్థిరాస్తి రంగ అభివృద్ధి గణనీయంగా ఉండబోతోంది.. అమరావతి రాజధాని ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకోవడానికి అవసరమైన అనుమతులను సులభతరం చేస్తున్నాం.. సామాన్యుల ఇంటి కలను నెరవేర్చడానికి. . 15 ఏళ్లుగా 'ఈనాడు ప్రాపర్టీ షో' నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. కొనుగోలుదారులు, నిర్మాణ సంస్థలను ఒకే వేదిక పైకి తీసుకొచ్చి.. ఇద్దరికీ ప్రయోజనం చేకూరేలా చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సన్ సిరి ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో కిలారు నాగార్జున, చిత్రంలో వీఆర్‌ఆర్ కన్‌స్ట్రక్షన్స్ ప్రతినిధి ఎం.నారాయణరెడ్డి, హరివిల్లు ప్రమోటర్స్ అండ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో జాస్తి ప్రసన్నకుమార్, 'ఈనాడు' విజయవాడ యూనిట్ ఇన్‌ఛార్జి సీహెచ్‌కే కిశోర్‌కుమార్, హోమ్ ల్యాండ్ అవెన్యూస్ ప్రతినిధి హనుమంతరావు, చతర్భుజ ప్రాపర్టీస్ ఇన్‌ఫ్రా డైరెక్టర్ దోనేపూడి శ్రీకాంత్

కొనుగోలుదారుల కోసమే.. : ఇళ్లు, అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్లు, ఓపెన్ ప్లాట్లు కొనుగోలు చేయాలనుకునే వారి కోసం ప్రాపర్టీషో ఏర్పాటు చేసినట్లు 'ఈనాడు' విజయవాడ యూనిట్ ఇన్‌ఛార్జి సి.హెచ్.కె.కిశోర్‌కుమార్ పేర్కొన్నారు. స్థిరాస్తి, భవన నిర్మాణ సంస్థలు, బ్యాంకులను ఒకే వేదిక పైకి తీసుకొచ్చామని తెలిపారు. ప్రాపర్టీ షో టైటిల్ స్పాన్సర్‌గా సన్‌సిరి ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, పవర్డ్ బై హరివిల్లు ప్రమోటర్స్ అండ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్, డైమండ్ స్పాన్సర్‌గా హోమ్ ల్యాండ్ అవెన్యూస్ ప్రైవేట్ లిమిటెడ్, గోల్డ్ స్పాన్సర్‌గా వీఆర్‌ఆర్ కన్‌స్ట్రక్షన్స్, సిల్వర్ స్పాన్సర్‌గా చతుర్భుజ ప్రాపర్టీస్ ఇన్‌ఫ్రా వ్యవహరించాయి.

సందర్శకులకు బహుమతులు

ప్రాపర్టీ షోని సందర్శించిన వారికి బహుమతులు ఇస్తున్నారు. బీఎన్‌ఆర్ గోల్డ్ డైమండ్స్ ఎల్ఈడీ ఎలక్ట్రానిక్ గిఫ్ట్ స్పాన్సర్లుగా వ్యవహరిస్తున్నారు. శనివారం షోని సందర్శించిన వారికి ఇచ్చిన కూపన్ నుంచి లక్కీ డ్రా తీశారు. నలుగురికి బహుమతులు అందజేశారు. ఆదివారం కూడా లక్కీ డ్రా ఉంటుంది.

నేటితో ముగియనున్న ప్రాపర్టీ షో

ఎ కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం నిర్వహించిన 'ఈనాడు' ప్రాపర్టీ షో సందర్శకులతో కళకళలాడింది. ఇది ఆదివారం కూడా కొనసాగనుంది. రాత్రి 8 గంటల వరకు మాత్రమే ఉంటుంది. సొంతింటి కల సాకారం చేసుకోవాలనుకునే వారు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

లక్కీ డ్రా విజేత జగదీశ్వరరావుకు బహుమతి అందజేస్తున్న స్పాన్సర్లు

అత్యుత్తమ రాజధానిగా అమరావతి

రాజధాని అమరావతిలో అత్యాధునిక సాంకేతికతతో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా భవనాలు నిర్మిస్తున్నారు. ఇది ప్రపంచంలోనే అత్యుత్తమ రాజధానిగా మారబోతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి ఊపందుకుంది. వచ్చే ఐదేళ్లలో ఊహకు అందని స్థాయిలో జరుగుతోంది. కన్స్ట్రక్షన్‌గా స్థిరాస్తి రంగంలో ఉంటూ విజయవాడ, గుంటూరులో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించాం. నాణ్యతా ప్రమాణాలతో పాటు సీఆర్‌డీఏ నిబంధనలు అనుసరిస్తున్నాం. వెంచర్ వేసిన ప్రతిసారి ఒకసారి కొనుగోలు చేసిన వినియోగదారులే 25 నుంచి 30 శాతం మళ్లీ వచ్చి కొనుగోలు చేస్తుంటారు. మాపై ఉన్న నమ్మకానికి ఇదే నిదర్శనం. ఐటీఎల కాలు, తాడికొండ, పెనమలూరులో వేసిన వెంచర్లు వెంటనే అమ్ముడయ్యాయి. ప్రస్తుతం గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని పలకలూరు, కృష్ణా జిల్లాలోని పొనుకు, గంగూరులో వెంచర్లు సిద్ధంగా ఉన్నాయి. - **కిలారు నాగార్జున, సన్ సిరి ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో**

వినియోగదారుల ఆదరణతో రాణిస్తున్నాం

సీఆర్‌డీఏ నిబంధనలు అనుసరించి వెంచర్లు వేయడం, వసతులు కల్పించడం వల్ల వినియోగదారుల ఆదరణ, నమ్మకాన్ని పొందుతున్నాం. అందుకే 20ఏళ్లపైగా వెంచర్లు వేస్తూ... కొద్ది రోజుల్లోనే ఓపెన్ ప్లాట్లు అమ్ముడుపోయాయి. ప్రస్తుతం గుడివాడలో 60 ఎకరాల్లో వెంచర్ వేశాం. ఓపెన్ ప్లాట్లు, ఇండిపెండెంట్, గేటెడ్ కమ్యూనిటీ ఏర్పాటు చేస్తాం. మచిలీపట్నంలో 40 ఎకరాల్లో, ఆగిరిపల్లి, పరిటాలలో వెంచర్లు వేశాం. రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పరిసర ప్రాంతాలు... భారీగా అభివృద్ధి చెందుతున్నాయి. **-జాస్తి ప్రసన్నకుమార్, హరివిల్లు ప్రమోటర్స్ అండ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో**

కోరుకున్న రీతిలో నిర్మాణాలు

వినియోగదారులు కోరుకునే విధంగా ఆధునిక హంగులతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అపార్ట్‌మెంట్, కమర్షియల్ కాంప్లెక్సు నిర్మిస్తున్నాం. నాణ్యత, ప్రమాణాలను పాటించడం వల్ల త్వరగా కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం హోంల్యాండ్ బృందావనం పేరుతో అపార్ట్‌మెంట్, విజయవాడ గాంధీనగర్‌లో కమర్షియల్ కాంప్లెక్స్, రైల్వేస్టేషన్ సమీపంలో మరో కాంప్లెక్స్ నిర్మించాం. త్వరలో పామర్రులో వెంచర్ వేస్తున్నాం. - **వి.దుర్గాప్రసాద్, హోమ్ ల్యాండ్ అవెన్యూ మేనేజింగ్ డైరెక్టర్**

అందరికీ అందుబాటు ధరల్లో..

కొన్నేళ్ల నుంచి స్థిరాస్తి వ్యాపార రంగంలో ఉన్నాం. ప్రజలు ఇష్టపడే ఆధునిక హంగులతో అపార్ట్‌మెంట్లు నిర్మించాం. ఎంతోమంది సొంతింటి కల సాకారం చేశాం. పోరంకి పరిధిలో 4.33 ఎకరాల్లో గేటెడ్ కమ్యూనిటీ నిర్మిస్తున్నాం. విశాలమైన రహదారులు, భూగర్భ మురుగు నీటి వ్యవస్థ, పార్కు, తదితర వసతులు కల్పిస్తున్నాం. డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్లు కొన్నవారికి కారు పెట్టుకునేందుకు రెండు పార్కింగులు ఇస్తున్నాం. విజయవాడ నగరం, రాజధాని అమరావతి ప్రాంతాల్లో ఉండడం వల్ల పోరంకి ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతోంది. ప్లాట్లు కొనేందుకు మరింత ఆసక్తి చూపుతున్నారు. - **గోపాలం బ్రహ్మయ్య, వీఆర్‌ఆర్ కన్‌స్ట్రక్షన్స్ డైరెక్టర్**

నగర పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి

విజయవాడ పరిసర ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. అన్ని వసతులు కల్పించడం వల్ల వివిధ ప్రాంతాల ప్రజలు నగర సమీప ప్రాంతాల్లో ఉండడానికి ఆసక్తి చూపుతున్నారు. దీనివల్ల పెట్టిన పెట్టుబడికి కచ్చితంగా లాభాలు వస్తాయి. పరిటాల, పెనమలూరులో వేసిన వెంచర్లు అమ్మేశాం. ప్రస్తుతం చెవిటికల్లు వెంచర్‌లో ఓపెన్ ప్లాట్లు అమ్ముతున్నాం. రెండో దశలో పెనమలూరులో ఇండిపెండెంట్ గృహాలు, బందరు రోడ్డులో మెగా ప్రాజెక్టు, తాడిగడపలో అపార్టుమెంట్లు నిర్మించనున్నాం. వీటిని కొద్ది రోజుల్లో ప్రారంభిస్తాం. మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ధరలు ఉంటాయి. **- దోనేపూడి శ్రీకాంత్, చతర్భుజ ప్రాపర్టీస్ ఇన్‌ఫ్రా డైరెక్టర్**

విజయ్‌భాస్కర్‌రెడ్డికి బెయిల్ మంజూరు

ఈనాడు డిజిటల్ - మచిలీపట్నం: సామాజిక మాధ్యమాల్లో కూటమి నేతలు, న్యాయమూర్తులు, మహిళలపై అసభ్య పోస్టులు పెట్టి అరెస్టు అయిన వైకాపా సోషల్‌మీడియా కారకర్త మాలపాటి విజయ్‌భాస్కర్‌రెడ్డికి షరతులతో కూడిన బెయిల్ మంజూరైంది. ఈ కేసులో అరెస్టు చేసేందుకు వెళ్లిన పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన కేసులో పీటీ వారెంట్ దాఖలు కావడంతో ఈ నెల 24న నిందితుడికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే. దీనిపై నెల్లూరు జైల్లో రిమాండ్‌లో ఉండటంతో అసభ్య పోస్టుల కేసులో బెయిల్ వచ్చినా బయటకు వచ్చే అవకాశం లేదు. పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని వెంకటాచలం ఠాణాలో రెండు రోజుల పోలీసు కస్టడీలో నిందితుడు విచారణకు సహకరించకపోవడంతో లోతైన విచారణ చేసేందుకు రెండో విడత కస్టడీకి ఇవ్వాలని దాఖలైన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించి నిందితుడికి శనివారం బెయిల్ మంజూరు చేసింది. కోర్టు అనుమతి లేకుండా దేశం దాటివెళ్లకూడదు. ప్రతి శనివారం పెనమలూరు ఠాణాలో హాజరు కావాలి. రూ.25 వేలు చొప్పున రెండు పూచీకత్తులు వంటి షరతులు విధిస్తూ బెయిల్ మంజూరైంది.

మావోల కస్టడీ పిటిషన్లు.. జిల్లా ప్రధాన కోర్టులో దాఖలుకు వీలు

ఈనాడు - అమరావతి: మావోయిస్టుల కస్టడీ కోసం పోలీసులు మచిలీపట్నంలోని జిల్లా కోర్టులో పిటిషన్లు దాఖలు చేయనున్నారు. ఇప్పటికే విజయవాడలోని కోర్టుల్లో పటమట, పెనమలూరు పోలీసులు దాఖలు చేసిన పిటిషన్లు వెనక్కి ఇచ్చేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. విజయవాడ నగరంలో అరెస్టు చేసిన రంగు అలియాస్ బీమా, లక్మ అలియాస్ మదన్, చిన్మయ్ అలియాస్ మనీలా, మంగిని తమ కస్టడీకి ఇవ్వాలని పటమట పోలీసులు విజయవాడలోని 4వ ఏసీజేఎం కోర్టులో వేసిన పిటిషన్‌ను న్యాయాధికారి శనివారం వెనక్కి ఇచ్చారు. సంబంధిత కోర్టులో దాఖలు చేయాలని సూచించారు. పెనమలూరు పోలీసులు అరెస్టు చేసిన 28 మందిలో ఉద్దే రఘు, ఓయం జ్యోతి, మదకం దివాకర్ అలియాస్ మిట్టు కస్టడీకి కోరుతూ తొలుత తాలూకా కోర్టులో వేసిన పిటిషన్‌ను న్యాయాధికారి వెనక్కి ఇచ్చారు. అనంతరం ఎంఎస్‌జే కోర్టులో వేశారు. సంబంధిత కోర్టులో దాఖలు చేసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో పటమట, పెనమలూరు పోలీసులు సోమవారం బందరులోని జిల్లా ప్రధాన కోర్టులో దాఖలు చేసే వీలుంది.

రహదారి ప్రమాదంలో ఇద్దరు మృతి

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని నెప్పల్లి పరిధిలో జాతీయ రహదారిపై జరిగిన రహదారి ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కోలవెన్ను గ్రామ శివారు కోమటిగుంటకు చెందిన పచ్చిగళ్ల డానియేలు (25), ఉయ్యూరుకు చెందిన నరసింహులు (45) శనివారం తెల్లవారుజామున మోటార్ సైకిలుపై ఉయ్యూరు నుంచి కంకిపాడు వైపునకు వస్తుండగా వాహనం అదుపు తప్పి పక్కనే ఉన్న డివైడర్‌కు ఢీకొని తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు మృతుల వివరాలను సేకరించి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలకు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ప్రమాదమా? గుర్తు తెలియని వాహనం ఢీ కొనడమా?

ఈ ప్రమాదంలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదం జరిగిన సమయంలో మృతదేహాలు రోడ్డు మధ్యలో పడి ఉన్నాయని.. తర్వాత మృతదేహాలను రహదారి మధ్యలోని డివైడర్‌పై పడి ఉన్నాయని పలువురు స్థానికులు చెబుతున్నారు. సమగ్రంగా ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు చేయాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

91.9 FM Vijayawada ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈస్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008003297

జడ్పీ సర్వసభ్య సమావేశానికీ సైకిల్‌పైనే..

సైకిల్‌పై వస్తున్న కలెక్టర్ బాలాజీ

కలెక్టరేట్(మచిలీపట్నం): శబ్ద, వాయు కాలుష్య నివారణలో భాగంగా కలెక్టర్ డీకే బాలాజీ.. అధికారులు, సిబ్బందికి చేసిన సూచనలను ఆయన స్వయంగా ఆచరిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన పరిశుభ్రతా కార్యక్రమానికి తన వ్యక్తిగత సిబ్బందితో సహా సైకిళ్లపైనే వచ్చారు. అనంతరం జడ్పీ కన్వెన్షన్ హాల్‌లో ఎన్టీఆర్ జిల్లా జేసీ ఇలక్కియ, కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాకు చెందిన అధికారులు, ఉమ్మడి కృష్ణా జడ్పీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్న జడ్పీ సర్వసభ్య సమావేశానికి కలెక్టర్ బాలాజీ సైకిల్‌పైనే వచ్చి వెళ్లారు.

సమాజ శ్రేయస్సు కోసమే.. కమ్మ మహాజన సభ

కొడాలి(ఘంటసాల): సమాజ శ్రేయస్సే కమ్మ మహాజన సభ ముఖ్య ఉద్దేశమని కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ (కేజీఎఫ్) వ్యవస్థాపక ఛైర్మన్, ఏబీసీ సెక్రటరీ జెట్టి కుసుమకుమార్ అన్నారు. శనివారం కొడాలిలో విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 8న తమిళనాడులోని కాంచీపురం జిల్లా శ్రీపెరంబదూర్‌లో 10లక్షల మందికి పైగా కమ్మవారితో 'కమ్మ మహానాడు' జరుపుతున్నట్లు పేర్కొన్నారు. సమాజానికి కమ్మవారు చేసిన మేలు గుర్చి వివరిస్తారన్నారు. కేజీఎఫ్ వ్యవస్థాపక సభ్యులు భానుప్రసాద్, శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, సుబ్బారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కుసుమకుమార్, చిత్రంలో కేజీఎఫ్ సభ్యులు

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా

పద్మశాలి కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు పద్మశాలి కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, పద్మశాలి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (30 నవంబరు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు

95501 28306 & 83744 45190

ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

అధికారుల అలసత్వంతో రైతన్నకు ఇక్కట్లు

'ఈనాడు' చొరవతో సంచులు అందించిన వైనం

కూచిపూడి, న్యూస్‌టుడే: ప్రభుత్వం ధాన్యం కొంటున్నామని ప్రకటించినా క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉండటంతో రైతులు దళారుల వైపు చూడాల్సి వస్తోంది. దీంతో సరైన ధర లభించక నష్టపోతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొవ్వ మండలంలో 27,287 ఎకరాలలో వరిని పండించగా అందులో 11,503 ఎకరాలు మాత్రమే కోశారు. 34 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రాగా.. ..రైతు భరోసా కేంద్రాల ద్వారా 13,770 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారు. ఇంకా 21 వేల మెట్రిక్ టన్నులతోపాటు కోతకు సిద్ధంగా ఉన్న మరో 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలి. అయితే ఆర్‌బీకేలలో సంచుల, లారీల కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దానికితోడు తుపాను పుణ్యమా అని... రైతుల గుండెలు బరువెక్కి ధాన్యం మిల్లులకు తోలేందుకు దళారులను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వ ధర రూ.1,777లు, ఏ గ్రేడ్ రకం రూ.1,792లు ఉండగా దళారుల వద్ద కేవలం రూ.1300ల నుంచి 1,450ల మధ్యన తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు.

ధాన్యం కాటా వేస్తున్న కూలీలు

☛ఆర్‌బీకేలో చిరిగిపోయిన సంచులు ఇస్తున్నారని, బయట వ్యాపారులకు ఇక్కడి నుంచి మంచి సంచులు వెళుతున్నాయని రైతు పసుమర్తి భాస్కరశర్మ, ఓరుగంటి సాయి ఆరోపించారు. ☛ భట్లపెనుమర్రులో ఆత్మహత్యకు యత్నించిన కౌలు రైతు ఆంజనేయులు, మరో పది మందికి 2,500లు సంచులు అందించేలా చర్యలు తీసుకున్నామని తహసీల్దార్ మస్తాన్ పేర్కొన్నారు.

చనిపోవాలని కాల్వలో దూకా..

నాలుగు ఎకరాలు నాలుగు సంవత్సరాలుగా కౌలు చేస్తున్నా. ఒక్క రూపాయి కూడా నేను తినేది లేదు. ఈఏడాది తుపాను కారణంగా.... మిషన్ సాయంతో కోత కోసి నాలుగు రోజులుగా ధాన్యం ఆరబెట్టుకున్నా. ఇప్పటికి మూడు సార్లు ఆర్‌బీకేకు వెళితే సమాధానం చెప్పరు. మళ్లీ తుపాన్ అంటున్నారు. దాంతో ఏమిచేయాలో తెలియక చనిపోదామని బీమానది పంటకాల్వలో శుక్రవారం దూకాను. అక్కడ ఉన్న వారు కాపాడారు. నష్టపోతున్నానని భయమేసి చనిపోవాలనుకున్నా. 'ఈనాడు' ప్రతినిధులు వెంటనే రెవెన్యూ అధికారులతో మాట్లాడి సంచులు ఇప్పించేలా చేయటం సంతోషంగా ఉంది.

- కాశిమళ్ల ఆంజనేయులు (భట్లపెనుమర్రు)

ఖాతాలు తెరిపించి.. కమీషన్లు దండుకుని

సైబర్ ముఠాకు సహకరిస్తున్న ఆరుగురి అరెస్టు

ఈనాడు- హైదరాబాద్: దేశవ్యాప్తంగా 400 సైబర్ నేరాలకు పాల్పడిన ముఠాకు బ్యాంకు ఖాతాలు అందజేస్తున్న ఆరుగురిని శనివారం హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. నిందితుల నుంచి 7 ఫోన్లు, మూడు చెక్‌బుక్కులు, 11 సిమ్‌కార్డులు స్వాధీనం చేసుకున్నారు. సైబరాబాద్ సైబర్‌క్రైమ్ డీసీపీ వైవీఎస్ సుధీంద్ర గచ్చిబౌలిలోని కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్, పశ్చిమ గోదావరి, అనంతపురం జిల్లాలకు చెందిన వెనిగళ్ల శ్రీనివాసరావు (52), చిట్టా గణేశ్ (45), గండ్లూరి నవీన్ కుమార్‌రెడ్డి (33) హైదరాబాద్‌లోని ఎస్ఆర్ నగర్‌లో ఉంటారు. వివిధ ప్రాంతాల్లో ఉండే కొందరికి డబ్బు ఆశచూపి వారి పేర్లతో బ్యాంకు ఖాతాలు తీయిస్తారు. వాటిని మేడ్చల్ జిల్లాకు చెందిన సాతూరి రాజేశ్ (41)కు ఇచ్చేవారు. ఒక్కో ఖాతాను రూ.10 వేలకు విక్రయించడంతోపాటు.. 1 శాతం కమీషన్ తీసుకుంటారు. రాజేశ్ 2 శాతం కమీషన్ ఒప్పందంతో ఆ ఖాతాలను.. ఏపీలోని కృష్ణా జిల్లాకు చెందిన మద్దిరాళ్ల సుధీర్ (50), హైదరాబాద్‌కు చెందిన మహ్మద్ అష్రఫ్ (39)కు ఇస్తాడు. సుధీర్, అష్రఫ్ 5 శాతం కమీషన్ తీసుకుని. . టెలిగ్రామ్‌లో సైబోపే పేరుతో విదేశాల నుంచి ఆపరేట్ చేసే సైబర్ నేరగాళ్లకు ఇస్తారు.

ఎలా బయటపడిందంటే..? సైబర్ నేరంలో రూ.1.09 కోట్లు పోగొట్టుకున్న వైద్యుడు సెప్టెంబరులో ఇచ్చిన ఫిర్యాదుతో ఈ ముఠా బాగోతం బయటపడింది. శేరిలింగంపల్లికి చెందిన వైద్యుడి (68)కి స్టాక్ మార్కెట్ వ్యూహాల గురించి చెబుతామని గుర్తుతెలియని వ్యక్తులు వాట్సప్ గ్రూపులో చేర్చారు. లాభాల ఆశ చూపించి వైద్యుడితో రస్సెల్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ వెబ్‌సైట్‌లో పేరు రిజిస్టర్ చేయించి.. దశలవారీగా రూ.1.09 కోట్లు కొట్టేశారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదైంది. ఆయన డబ్బు పంపిన బ్యాంకు ఖాతాల ఆధారంగా ఇన్‌స్పెక్టర్లు విజయ్‌కుమార్, పాలవెల్లి, వీడీఆర్ఎల్ దుర్గా దర్యాప్తు చేయగా నిందితులంతా చిక్కారు. విలేకరుల సమావేశంలో సైబరాబాద్ ఎస్‌వోటీ డీసీపీ శోభన్‌కుమార్, అదనపు డీసీపీ విశ్వప్రసాద్, ఏసీపీ రవీంద్రరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీసీపీ సుధీంద్ర, చిత్రంలో ఏసీపీ రవీంద్రరెడ్డి, డీసీపీ శోభన్‌కుమార్, ఏడీసీపీ విశ్వప్రసాద్ తదితరులు

బ్రాయిలర్ ధరలు (కిలో ।కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -113 రిటైల్ ధర 140 చికెన్ విత్ స్కిన్ - 203, చికెన్ స్కిన్‌లెస్ - 231. **అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్:** బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 650 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.98/-.

(c) eenadu

జపనీస్‌కు జై.. స్పానిష్‌కు సై..

- భాష నేర్చుకుని బతుకు మార్చుకోమంటున్న విద్యాలయాలు
- అమరావతిలోని పలు యూనివర్సిటీల్లో ఐచ్ఛికంగా వీలు

ఈనాడు, అమరావతి

జపనీస్‌కు జై కొడుతున్నారు.. స్పానిష్‌కు సై అంటున్నారు.. చైనీస్, జర్మన్, ఫ్రెంచ్, అరబిక్, కొరియన్.. ఇలా ఒకటి రెండు కాదు.. ప్రపంచంలోని అనేక దేశాల భాషలను విద్యార్థులు సులభంగా నేర్చుకోవడానికి అవకాశాలు కల్పిస్తున్నారు. తద్వారా వారు ప్లేస్‌మెంట్లలో మెరుగైన ఫలితాలు సాధించడానికి, విదేశాల్లో ఉపాధి అవకాశాలు దక్కించుకోవడానికి దోహదపడుతున్నారు. అమరావతిలోని అనేక ప్రైవేట్ డీమ్డ్ విశ్వవిద్యాలయాలు ఇదే బాటలో నడుస్తున్నాయి.

మాతృభాషను మరువకూడదు. పరభాషలను నేర్చుకోవడం వదులుకోవద్దన్న సిద్ధాంతంతో వర్సిటీలు అడుగేస్తున్నాయి. ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్న దేశాలు, అక్కడి మానవ వనరుల కొరతను దృష్టిలో పెట్టుకుంటున్నాయి. తమ విద్యార్థులకు చదువుతో పాటే ఆయా విదేశీ భాషలు నేర్పించడంపై దృష్టి పెట్టాయి. విట్ ఏపీ, ఎస్‌ఆర్‌ఎం, కేఎల్, విజ్ఞాన్.. ఇలా అనేకం ఈ జాబితాలో ఉన్నాయి. మరికొందరు బీటెక్, ఎంటెక్, బీబీఏ వంటి కోర్సుల్లోనే ఓపెన్ ఎలక్టివ్ కింద ఎంపిక చేసుకునే వీలు కల్పించారు. జపాన్‌లో ప్రస్తుతం మానవ వనరుల కొరత అధికంగా ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. అక్కడ వైద్య రంగంలో నర్సులుగా పనిచేయడానికి కొంతకాలంగా విరివిగా ప్రకటనలు వెలువడుతున్నాయి. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సైతం నిరుద్యోగులకు జపనీస్ నేర్పించడంపై దృష్టి పెట్టింది. తద్వారా నిరుద్యోగులకు మెరుగైన ఉద్యోగావకాశాలు కల్పనకు కృషి చేస్తోంది.

✪ అమరావతిలోని విట్ ఏపీ క్యాంపస్‌లో బీటెక్, ఎంటెక్, బీబీఏ, లా తదితర కోర్సుల్లో తెలుగు, సంస్కృతం తరహాలో స్పానిష్, ఫ్రెంచ్, కొరియన్, జర్మన్ ఎంపిక చేసుకునే వీలు కల్పించారు. ఇందుకోసం శిక్షకులను నియమించారు. స్పానిష్ బోధనకు స్పెయిన్ నుంచి నియమించుకొని.. మిగిలిన వారంతా విదేశీ భాషల్లో నిష్ణాతులైన భారతీయులే.

✪ ఐఐటీ మద్రాస్ సైతం ఎన్‌పీటెల్ కింద వీటిని ప్రవేశపెట్టింది. దేశం మొత్తంగా ఏటా 3లక్షల నుంచి 4లక్షల మంది జపనీస్ నేర్చుకుంటున్నట్లు విద్యారంగ నిపుణులు చెబుతున్నారు. ✪ ఎస్‌ఆర్‌ఎంలోనూ విద్యార్థులకు విదేశీ భాషలపై పట్టు పెంచుతున్నారు. రెగ్యులర్ కోర్సుల్లో ఓపెన్ ఎలక్టివ్ కింద సబ్జెక్టుల ఎంపిక వీలు కల్పిస్తున్నారు. జపనీస్ ప్లేస్‌మెంట్ తీసుకునే వారికి జపనీస్ నేర్పిస్తారు.. ఇక్కడ మాండరిన్, జపనీస్‌పై ఎక్కువ మంది విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. ఎన్ని ఎక్కువ భాషలు తెలిస్తే అంతలా ఉద్యోగావకాశాలు, జీతాలు పెరగడానికి అవకాశం ఉంటోంది.

ఆరాధ్య దైవాలు.. రామ వృక్షాలు



125 ఏళ్ల మర్రిచెట్టు, రావిచెట్టు

అవనిగడ్డ మండలం మోదుమూడి గ్రామంలోకి అడుగుపెట్టేవారికి పొలిమేరలోనే మర్రి, రావివృక్షాలు కనిపిస్తాయి. తరాలు గడచినా, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా ఇవి చెక్కు చెదరకుండా, గ్రామానికి రక్షణ గోడల్లా గోచరిస్తుంటాయి. మోదుమూడికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు బచ్చు వెంకటేశ్వరరావు జీవుల ఈ వృక్షాల చరిత్రను బయటకు తీశారు. బచ్చు అంకయ్య అనే వ్యక్తి 1900 సంవత్సరంలో మర్రి, రావి మొక్కలు నాటారని, అప్పటి నుంచి పెనవేసుకుపోయిన వృక్షాలు మోదుమూడి ప్రత్యేకతను తీసుకొచ్చాయని చరిత్ర చెబుతోంది. రావిచెట్టులోని రా, మర్రి చెట్టులోని మ అనే అక్షరాలను తీసుకుని రామ అనే బీజాక్షరాల వృక్షాలుగా ప్రసిద్ధి చెందాయి. వీటి నడుమ ఉన్న నాగపుట్టలో శ్వేతనాగు సంచరిస్తూ ఉంటుందని నమ్ముతూ నాగులచవితి రోజు భక్తులు పుట్టలో పాలు పోస్తుంటారు. - అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే

అలా.. మొఘల్రాజపురమైంది

వర్తక, వ్యాపార, వాణిజ్య, విద్యా సంస్థలు, బహుళ అంతస్తులు, గృహాలతో కళకళలాడుతూ.. మరోవైపు కొండ ప్రాంతం కలిగి ఉంది మొఘల్రాజపురం. ఈ ప్రాంతానికి ఈ పేరు ఎలా వచ్చిందో అంటే.. 1687లో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు గోల్కొండ కోట స్వాధీనం చేసుకున్నారు. అలా తెలుగు నేలపై మొఘలుల పాలన ప్రారంభమై 1724 వరకు సాగింది. 1698లో మొఘల్ సైన్యం, గోల్కొండ నుంచి మచిలీపట్నం ఒడిశాకు వెళ్లే సమయంలో ప్రస్తుత విజయవాడలోని పీబీ సిద్ధార్థ కళాశాల ఉత్తరంగా ఉన్న మైదానంలో విడిది చేసింది. మొఘల్ సైనికుల శిబిరాలున్న ఆ ప్రాంతానికి మొఘల్రాజపురం అనే పేరొచ్చినట్లు చరిత్రకారుడు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి తెలిపారు. - న్యూస్‌టుడే, విజయవాడ సిటీ

ప్రధానమైన సిద్ధార్థ కూడలి

పాటిస్తే సూచిక.. క్షేమమే నీవిక..

రహదారిపై ప్రయాణం చేసే సమయంలో బోర్డులపై కొన్ని సూచికలు కనిపిస్తాయి. సురక్షితంగా గమ్యం చేరేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. లైసెన్స్ పొందాలంటే ముందు వీటి గురించి తెలుసుకోవాల్సిందే. ఐనప్పటికీ తెలియకపోయినా చాలా మంది రయ్ రయ్ మంటూ రోడ్లపై దూసుకుపోతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఏ గుర్తు దేన్ని సూచిస్తుందో తెలుసుకుందాం..

ఇలా గుర్తుంచుకోండి..

రహదారికి ఎడమవైపు వెళ్లమని నిర్దేశించే తప్పనిసరి సంకేతం ఇది. రహదారి వద్ద డివైడర్.. మలుపు ఉన్నా ఆ ప్రాంతంలో వాహనాలు తిరుగుతాయని.. ఎడమ వైపు వెళ్లాలని సూచిస్తుంది. అదే కుడి వైపు గుర్తుంటే అటువైపు వెళ్లాలని అర్థం.

నెమ్మదిగా వెళ్లాలి..

డివైడర్ మధ్య ఖాళీ ఉందని ఈ గుర్తు సూచిస్తుంది. మలుపు తిరగడానికి, రెండు మూడు మార్గాలను కలపడానికి, రోడ్డు దాటడానికి ఏర్పాట్లు ఉండడంతో అక్కడ నెమ్మదిగా వెళ్లాలి.

పని జరుగుతోంది..

ముందు రోడ్డు పనులు జరుగుతున్నాయని అర్థం. వేగాన్ని నియంత్రించుకొని నెమ్మదిగా వెళ్లాలి.

ఇరుక్కోవద్దు..

ముందు ఇరుకైన వంతెన సమీపిస్తుందని సూచన. అక్కడ నెమ్మదిగా వెళ్లాలి. ఈ ప్రాంతంలో వాహనం ఆపకూడదు.

☛ మూడు ఆకారాలు ★ వృత్తాకారం (తప్పనిసరి)★ త్రిభుజాకారం (హెచ్చరికలు) ★ చతురస్రాకారం (ముందు పెట్రోల్ బంకులు, హోటళ్లు, ఆస్పత్రులు ఇతరత్రా సమాచారం)

వేగం తగ్గించు..

కొంత దూరంలో ఎడమవైపు నుంచి గ్రామీణ రోడ్డు ఉందని సూచన. అటు నుంచి వాహనాలు వచ్చే వీలుండడంతో వేగం తగ్గించాలి.

విద్యా సంస్థలు

ఈ ప్రాంతంలో విద్యా సంస్థలు ఉన్నాయని.. పిల్లలు రోడ్డు దాటే అవకాశం ఉండడంతో నెమ్మదిగా వెళ్లమంటుంది.

అధిగమిస్తే ఆపదే..

ముందు వాహనాన్ని ఎట్టి పరిస్థితుల్లో అధిగమించొద్దు. కూడళ్లు, ప్రమాదకర ప్రదేశాలు ఉండవచ్చు.

ప్రమాదాల నివారణకు గుర్తులు

రహదారులపై ప్రమాదాలను నివారించడానికి గుర్తులతో కూడిన బోర్డులను ఏర్పాటు చేస్తాం. చాలా మందికి వీటిపై అవగాహన ఉండట్లేదు. వాటిని చూడడం లేదు. వీటి గురించి తెలుసుకుంటే సురక్షితంగా ప్రయాణం సాగించవచ్చు.

–శ్రీనివాస్, జిల్లా రవాణాశాఖాధికారి

- ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

32 ఏళ్ల కుర్రాడు.. 64 గళ్లకు కింగ్

చదరంగంలో లలిత్‌బాబు మేటి విజయాలు

అరవై నాలుగు గళ్ల చదరంగం ఆటలో నగరానికి చెందిన ముసునూరి రోహిత్ లలిత్‌బాబు (32) రారాజుగా నిలిచారు. నవంబరు 8 నుంచి 17 వరకు కౌలాలంపూర్ (మలేషియా)లో జరిగిన కామన్వెల్త్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం సాధించారు. పదేళ్ల వయసులో వేసవి శిక్షణ శిబిరంలో చెస్ సాధనలో ప్రవేశించి అంచెలంచెలుగా ఎదిగారు. కోచ్ గంగారాజు మురళీకృష్ణ పర్యవేక్షణలో నిత్యం సాధన చేశారు. చెల్లి వీణా మౌనిక కూడా జాతీయ స్థాయి చెస్ క్రీడాకారిణి. ఇద్దరికి శిక్షణ ఇప్పించేందుకు ఆర్థిక భారం కావడంతో వీణా మౌనిక చదరంగం నుంచి వైదొలగి చదువుపై దృష్టి సారించింది. లలిత్‌బాబు తల్లి పద్మకుమారి, చెల్లి ప్రోత్సాహం ఇచ్చారు.

★ 2007 కేరళలో జరిగిన జాతీయ స్థాయి అండర్- 17 చెస్ ఛాంపియన్‌షిప్‌లో విన్నర్ ట్రోఫీ సాధించాడు. తరగతులకు వెళ్లలేకపోయినా.. చదువు విస్మరించకుండా బీకాం డిగ్రీ పూర్తి చేశాడు. ★ 2009 లైడెన్ (నెదర్లాండ్స్)లో జరిగిన లైడెన్ ఇంటర్నేషనల్ ఓపెన్ చెస్ టోర్నీలో తలపడి ఛాంపియన్‌గా నిలిచాడు. ★ 2012 యూకేలో జరిగిన హేస్టింగ్స్ ఇంటర్నేషనల్ ఓపెన్ టోర్నీలో గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌లో చివరి నార్మ్ సొంతం చేసుకోగా జీఎం టైటిల్ సొంతమైంది. అండర్- 17, 19 జాతీయ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలవడంతో శాయ్ ఆర్థిక ప్రోత్సాహాన్నిచ్చింది.

★ 2014లో నార్వే ఒలింపియాడ్‌లో తొలిసారిగా దేశం తరఫున కాంస్య పతకాన్ని అందుకున్న భారత జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. ★ 2008 నుంచి 2013 వరకు ఐవోసీ ఉపకార వేతనాన్ని అందించి ప్రోత్సహించింది. స్పోర్ట్స్ కోటా ద్వారా 2015లో శాశ్వత ఉద్యోగాన్ని ఇచ్చింది. డిసెంబరు 17, 2022లో ప్రత్యూషను వివాహం చేసుకున్నాడు.

– విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే

కోర్కెలు తీర్చే ఇలవేల్పు.. మోహినీపురవాసుడు

ఒకప్పుడు మోహినీపురంగా పిలిచే ఆ గ్రామం నేడు మోపిదేవిగా రూపాంతరం చెందింది. క్షేత్రపురాణం ప్రకారం.. వాల్మీకి మహర్షి దూరదృష్టితో గ్రహించి వల్మీకములతో (పాములు) నిండిన శ్రీవల్లీ దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వరుడు భూగర్భంలో లింగరూపంలో ఉన్నాడని గుర్తించారు. ఆయనే స్వయంగా కార్యరంగంలోకి దిగి పైకి తీసుకొచ్చి పానవట్టం మీద లింగాకారంలో ఉన్న స్వామిని ప్రతిష్ఠించారు. ★ స్వయంభువుగా వెలసిన ఈ క్షేత్రం పలు విశిష్టతలతో కూడి ఉంది. ఈతి బాధలు పడుతున్న దంపతులు, ఆర్థిక, నేత్ర సమస్యలు, రాహు, కేతు, సర్ప దోష నివృత్తికి ఈ క్షేత్రంలో ఒకరోజు రాత్రి నిద్రచేసి పూజలు నిర్వహిస్తే ధర్మబద్ధమైన కోర్కెలు స్వామి తీరుస్తారని ప్రతీతి. ★ ఆలయ ప్రాంగణంలో ఉన్న నాగమల్లి చెట్టుకు శివలింగాకారంలో పూలు పూస్తాయి. ఇక్కడ వివాహం కాని యువతీ యువకులు ఎర్రటి గుడ్డలో కట్టిన ముడుపు స్వామి చెంత ఉంచి పూజ అనంతరం చెట్టు వద్ద మూడు ప్రదక్షిణలు చేసి కడితే పాణిగ్రహణ యోగ్యత కలుగుతుందన్నది నమ్మకం. ★ వివాహమై సంతాన లేమి ఎదుర్కొంటున్న దంపతులు ఉయ్యాల కడితే స్వామి సంతానం అనుగ్రహిస్తారని భక్తుల విశ్వాసం. ప్రతి రోజూ ఈ చెట్టు వద్ద వందల మంది భక్తులు ముడుపులు కట్టడం దేవాలయ ప్రత్యేకత. ★ ఇక సర్పదోషం, రాహు, కేతు దోషాలున్న భక్తులు ఆలయంలో పూజ అనంతరం జంట, మూడు, పంచ ముఖాలున్న నాగశిలలను ప్రతిష్ఠిస్తే స్వామి అనుగ్రహం కలిగి అనుకున్న సంకల్పం నెరవేరుతుందని నమ్మకం. 2023-24 సంవత్సరంలో 362, 2024-25లో 295 మంది భక్తులు నాగప్రతిష్ఠలు చేశారు. – మోపిదేవి, న్యూస్‌టుడే

కట్టిన ముడుపులు

మేలుకోకపోతే.. తేరుకోలేరంతే

సిమ్‌ల మాయతో సైబర్ కేటుగాళ్ల బురిడీ

ఈనాడు, అమరావతి – మధురానగర్, న్యూస్‌టుడే

నిత్య జీవితంలో పలు అవసరాలు సిమ్‌తో ముడిపడి ఉన్నాయి. బ్యాంకు లావాదేవీలు, సంక్షిప్త సందేశాలు మొబైల్ నంబర్లకే వస్తున్నాయి. ఆధార్‌తో ఫోన్ నంబరు అనుసంధానం చేస్తున్నారు. రిజిస్టర్ మొబైల్ నంబరు నుంచి డయల్ చేసి ఫోన్ ద్వారానే బ్యాంకింగ్ లావాదేవీలు నిర్వహించవచ్చు. అన్ని అవసరాలకు అక్కరకొస్తున్న సిమ్‌కు సంబంధించిన పలు మోసాలు వెలుగులోకి వస్తున్నాయి.

మోసం 1 ✪ సిమ్ స్వాప్ ద్వారా ఇతరుల సిమ్‌లోని వివరాలను మోసగాళ్లు కొత్త కార్డులోకి బదిలీ చేస్తున్నారు. సిమ్‌పై 15 అంకెల విశిష్ట సంఖ్య ఉంటుంది. ఇది తెలుసుకుని వినియోగదారుల ఖాతాల నుంచి డబ్బు స్వాహా చేస్తున్నారు. తాము పలానా నెట్‌వర్క్ నుంచి ఫోన్ చేస్తున్నామని పరిచయం చేసుకుంటారు. 15 అంకెల విశిష్ట సంఖ్య పంపిస్తున్నారని, దానిని కంపెనీకి ఎస్సెమ్మెస్ చేయాలని సూచిస్తారు. వారు చెప్పినట్లు చేస్తే మన సిమ్ నుంచి వివరాలు మరో దానికి బదిలీ అవుతాయి. ఇక మన సిమ్ పనిచేయడం ఆగిపోతుంది. ఓటీపీ వివరాలు మోసగాళ్ల సిమ్‌కు వెళ్తాయి.

మోసం 2 ✪ సిమ్ పోయిందని మోసగాళ్లు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తారు. ఆ ఫిర్యాదు కాపీ ఆధారంగా నెట్‌వర్క్ ఆపరేటర్ వద్దకు వెళ్లి కొత్త సిమ్ కోసం దరఖాస్తు చేస్తారు. ఆధార్, నివాస ధ్రువీకరణ పత్రాలు నకిలీవి సమర్పిస్తారు. ఫొటోను మార్ఫింగ్ చేస్తారు. వీటిని పరిశీలించి మన సిమ్ బ్లాక్ చేసి మోసగాడికి కొత్త సిమ్ ఇస్తారు. ఇదే విధానాన్ని అనుసరించి విజయవాడకు చెందిన ఓ వ్యక్తి ఖాతా నుంచి రూ.50వేలు, ఆయన భార్యకు చెందిన ఖాతా నుంచి రూ.18.60లక్షలు కొట్టేశారు.

సిమ్‌ల వివరాలు చెక్ చేసుకుందాం ఇలా..

మన పేరున పలు సిమ్‌కార్డులను మోసగాళ్లు తీసుకుంటున్నారు. వీటి ఆధారంగా నేరాలకు పాల్పడితే, ఎవరి పేరున సిమ్ కార్డు ఉందో వారు కేసుల్లో ఇరుక్కునే ప్రమాదం ఉంది. మన పేరున ఎన్ని సిమ్‌కార్డులు ఉన్నాయో తెలుసుకుని, వాటిని బ్లాక్ చేయించాలి. ఇందుకు కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ ప్రత్యేకంగా రూపొందించిన https:///tafcop.sancharsaathi.gov.in/telecomUser/ వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి. ✦ పది అంకెల మొబైల్ నంబరు నమోదు చేసి క్యాప్చా టైప్ చేయాలి. ✦ మొబైల్‌కు వచ్చిన ఓటీపీ నమోదు చేస్తే మన పేరుతో ఎన్ని నంబర్లు ఉన్నాయో కనిపిస్తాయి. ✦ మనం ఉపయోగించని నంబరును సెలెక్ట్ చేసుకుని ఆన్‌లైన్‌లోనే ఫిర్యాదు చేస్తే బ్లాక్ చేస్తారు.

ఎత్తిపోతల పథకం.. ఆంగ్లేయుల ప్రతిభకు దర్పణం

ఆంగ్లేయులు దివిసీమ ప్రజలకు అపురూపమైన కట్టడాలను అందించారు. ఈ కోవకు చెందినదే దివిసీమ ముఖద్వారమైన పులిగడ్డ శివారు రేగులంక వద్ద 1903లో వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడం కోసం నిర్మించిన ఎత్తిపోతల పథకం. కృష్ణా నదిలోని నీటిని ఎత్తిపోయడం ద్వారా కాలువలకు మళ్లించారు. తద్వారా దివిసీమలోని అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు ప్రాంతాల్లో అప్పట్లో 15 వేల ఎకరాలకు సాగునీరుతో పాటు ప్రజలకు తాగునీటిని అందించారు. 1936లో పులిగడ్డలో కృష్ణా నదిపై బహుళ ప్రయోజనకరంగా అక్విడక్టు నిర్మాణం చేశారు. రాకపోకలతో పాటు సాగునీరు, తాగునీరు సరఫరా చేసే విధంగా అక్విడక్టు అడుగున రెండు తొట్టెలను ఏర్పాటు చేశారు. దీంతో ఎత్తిపోతల పథకం వాడకాన్ని ఆపివేశారు. దీంతో ఎత్తిపోతల పథకాన్ని భావితరాలకు అందించడం కోసం 2012లో అప్పటి రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్ పురావస్తు శాఖ ఆధీనంలోకి తీసుకురావడానికి కృషి చేశారు. 123 వసంతాలు పూర్తి చేసుకున్న ఈ కట్టడం నేటికీ చెక్కుచెదరకపోవడం విశేషం. - న్యూస్‌టుడే, అవనిగడ్డ గ్రామీణం

అదిరే కాలం.. అమృతఫలం

చలికాలంలో మామిడి కాయలు లభించడం ఏంటీ అనుకుంటున్నారా..? వేసవిలో వచ్చేవి ఇప్పుడు రావడం ఏమిటని ఆలోచనలో పడ్డారా..? వేసవిలో కాయని చెట్లు ప్రస్తుతం కాస్తున్నాయి. గతంలో ఉలవపాడు ప్రాంతంలో కాసే అరకొర కాయలు అక్కడే విక్రయించే వారు. ప్రస్తుతం ఎక్కువగా కాయడంతో వాటిని తీసుకొచ్చి విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన విక్రయించగా కిలో రూ.250లు పైగా ధర పలుకుతోంది. దీంతో ఎక్కువ మంది కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.

- న్యూస్‌టుడే, గొల్లపూడి

రూ.2.. 60 కి.మీ

చిట్టి ఎలక్ట్రిక్ బైక్ రూపొందించిన విద్యార్థులు

లీటరు పెట్రోల్ ధర వంద దాటిన నేపథ్యంలో క్రమంగా విద్యుత్తు ఆధారిత ద్విచక్ర వాహనాల వినియోగం పెరుగుతోంది. మరోవైపు ఈ బైక్ ధర మార్కెట్లో రూ.లక్షకు పైగా ఉండటంతో కొనుగోలుకు సామాన్యులు వెనకడుగు వేస్తున్నారు. దీనికి పరిష్కారంగా చిట్టి ఎలక్ట్రిక్ పేరుతో ఈ-బైక్‌ను రూపొందించారు ఇంజినీరింగ్ విద్యార్థులు.

సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఈఈఈ చదువుతున్న అవినాష్, మురళీకృష్ణారెడ్డి అనే విద్యార్థులు కేవలం రూ.35 వేలతో చిట్టి ఎలక్ట్రిక్ పేరుతో ఈ-బైక్‌ను రూపొందించారు. సగం యూనిట్ విద్యుత్తుతో పూర్తి ఛార్జింగ్ అయ్యేలా తయారు చేశారు. అంటే రూ.2 లేదా రూ.3 ఖర్చుతో దాదాపు 55-60 కిలోమీటర్ల దూరం ప్రయాణించవచ్చంటున్నారు. వాహనం గంటకు 25 కిలోమీటర్ల వేగంతో వెళుతుంది. అధునాతన జీపీఎస్ వ్యవస్థ, రిమూవబుల్ బ్యాటరీ సిస్టమ్, స్మార్ట్ లాక్ సదుపాయాలు ఉన్నాయి. ఎల్‌టీఎఫ్ బ్యాటరీ వాడామని, ఎక్కువ ఛార్జింగ్ పెట్టినా పేలే ప్రమాదం ఉండదని చెబుతున్నారు. ఈ వాహనాలు రిజిస్ట్రేషన్ చేసుకోనవసరం లేదంటున్నారు. బైక్ రూపకర్తలు అవినాష్, మురళీకృష్ణారెడ్డి మాట్లాడుతూ తాము ఈబైక్ రూపొందించడానికి అవసరమైన సాంకేతిక సహకారాన్ని ఉపకులపతి పి.వెంకటేశ్వరరావు, ప్రోవైస్ ఛాన్సలర్ ఏవీ రత్నప్రసాద్, ఈఈఈ విభాగాధిపతి నరసింహం అందించారన్నారు. స్టార్టప్ ఇండియాలో ఈ ప్రాజెక్టు స్థానం దక్కించుకుందన్నారు.

– కానూరు, యనమలకుదురు, న్యూస్‌టుడే

శతాబ్దాల చరిత.. చెక్కు చెదరని నాణ్యత

కంకిపాడు మండలం నెప్పల్లి పరిధిలో 400 ఏళ్ల నాటి తానీషా మసీదు ఇది. నేటికీ చెక్కుచెదరక నూతనంగా నిర్మించిన కట్టడంలా కనిపిస్తోంది. నాటి సాంకేతిక నిపుణత, నాణ్యత ప్రామాణికంగా చెబుతుంటారు. విజయవాడ-ఉయ్యూరు మధ్య నెప్పల్లి-చలివేంద్రపాలెం కూడలి వద్ద జాతీయ రహదారి పక్కన ఉండటంతో నెప్పల్లి మసీదు పేరుతోనే ఇక్కడ బస్టాపు ఉంది. పరిసర గ్రామాలకు చెందిన ముస్లింలు రంజాన్, బక్రీద్ పర్వదినాల్లో ఇక్కడ నిర్వహించే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనడం శతాబ్దాలుగా ఆనవాయితీగా వస్తోంది. నిర్వహణలో సంఘ ప్రతినిధులు శ్రద్ధ తీసుకోవడంతో నేటికీ కొత్తదిగా కనిపిస్తోంది.

నెప్పల్లి మసీదు

– న్యూస్‌టుడే, కంకిపాడు

మలివయసులో.. అద్వితీయ విజయం

నేటి ఆధునిక జీవన విధానంలో 40 ఏళ్లు వస్తే చాలు నాలుగు మెట్లు ఎక్కి దిగాలన్నా ఆయాస పడే పరిస్థితి. బీపీ, షుగర్, థైరాయిడ్ తదితర అనారోగ్యాలతో బాధపడేవారే ఎక్కువ. అయితే 70 ఏళ్లు దాటినా యువతకు దీటుగా క్రీడా పోటీల్లో రాణిస్తూ తన ప్రత్యేకత చాటుకుంటున్నారు మచిలీపట్నానికి చెందిన **తోట విజయ కుమారి.**

54వ ఏట మొదలుపెట్టి..

ఆమె కూడా మొదట తనకు తెలిసిన టైలరింగ్ ద్వారా కుటుంబానికి చేదోడుగా నిలిచారు. స్నేహితుల్లో కొందరు మాస్టర్ అథ్లెటిక్ పోటీలకు వెళ్తుండటం చూసి స్ఫూర్తి పొంది తానూ సాధన ప్రారంభించారు. మొదట్లో రోడ్డు వెంట పరుగుపెడుతుంటే చూసేవారు నవ్వుతారనే బెరుకు ఉన్నా పోటీల్లో గెలవాలన్న తపనతో దాన్ని అధిగమించారు. అలా ఆమె తన 54 ఏళ్ల వయసులో మొట్టమొదట 100 మీటర్ల పరుగు పోటీల్లో పాల్గొని రజత పతకం దక్కించుకున్నారు.

ఓపికున్నంత వరకు..

త్వరలో హైదరాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు సన్నద్ధమవుతున్నా. పతకాలు కూడుపెడతాయా అని కొందరు హేళన చేస్తుంటారు. పతకం మెడలో వేసుకుంటే వచ్చే ఆనందం వారికి తెలియదు. ఓపిక ఉన్నంతవరకు పరుగు ఆపను.

జాతీయస్థాయి పోటీల్లో బహుమతి అందుకుంటున్న విజయకుమారి

71 ఏళ్లు.. 75 పతకాలు

ఆమె పరుగుతో పాటు లాంగ్‌జంప్, హేమర్ విభాగాల్లోనూ ప్రావీణ్యం సంపాదించారు. 50 ప్లస్ విభాగంలో పోటీలు ప్రారంభించిన ఆమె ప్రస్తుతం 71 ఏళ్లు రావడంతో 70 ప్లస్ విభాగంలో పోటీ పడుతున్నారు. గతేడాది రాజస్థాన్‌లో జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్ పోటీల్లో 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్, హేమర్ విభాగాల్లో రజత పతకాలు దక్కించుకున్నారు. అంతకుముందు అయోధ్యలో నిర్వహించిన ఆసియా మాస్టర్ అథ్లెటిక్ పోటీల్లో శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ తదితర దేశాల క్రీడాకారులతో పోటీ పడి పరుగు, హేమర్ విభాగాల్లో రెండు బంగారు పతకాలు దక్కించుకున్నారు. ఇప్పటికీ 24 సెకన్లలో 100 మీటర్ల పరుగు పూర్తి చేస్తారు. ఇప్పటి వరకు 75 పతకాలు సాధించగా వాటిలో 45 బంగారు, 20 రజతం, 10 కాంస్యం ఉన్నాయి. – న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

హాయ్.. మీరేవంటారు

వినియోగదారులను ఆకర్షించేందుకు తాము నిర్వహించే వ్యాపారంలో నేటి యువతరం భిన్నంగా ఆలోచిస్తోంది. ముఖ్యంగా ఆహార పదార్థాలు విక్రయించే విభాగంలో కొందరు విమానం ఆకారం ఎంచుకుంటే.. మరికొందరు రైలు పెట్టెల్లో బిర్యానీ వచ్చేలా ఏర్పాటు చేశారు. విజయవాడలోని కరెన్సీనగర్‌కు చెందిన యతీష్ చికెన్ బీబీక్యూ ప్రారంభించారు. వినియోగదారులను ఆకర్షించేందుకు పాత అంబాసిడర్ కారును ఎంచుకుని అందులోనే తన బీబీక్యూ వ్యాపారాన్ని ప్రారంభించారు. చికెన్ కాల్చేందుకు ఏర్పాటు చేసిన గ్రిల్స్‌ను కారు డిక్కీలో అమర్చారు. వాహనానికి ఆకర్షణీయ రంగులు వేయడంతో అటుగా వెళ్లేవారు ఆగి మరీ ఇక్కడ చికెన్ రుచి చూసి వెళ్తున్నారు. - ఈనాడు, అమరావతి

(c) eenadu

ఆనందం... ఇంటింతై!

విజయవాడ బృందావన కాలనీలోని "ఏ" కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం 'ఈనాడు ప్రాపర్టీ షో–2025'ను సీఆర్‌డీఏ కమిషనర్ కె.కన్నబాబు ప్రారంభించారు. పక్కనే.. చతుర్భుజ ప్రాపర్టీస్ సీఈవో ఎం.జె.హనుమాన్, సన్ సిరి ప్రాజెక్ట్సు ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో కిలారు నాగార్జున, 'ఈనాడు' విజయవాడ యూనిట్ ఇన్‌ఛార్జి సీహెచ్‌కే కిశోర్‌కుమార్ తదితరులు. స్టాళ్ల వద్ద సందర్శకుల సందడి.
- న్యూస్‌టుడే, విజయవాడ సిటీ

ప్రాపర్టీ షో ఆదివారం కూడా నిర్వహించనున్నారు.

BANK { Clerks POs
RRB (Railway Recruitment Board) | SSC Staff Selection Commission
and All other Competitive Exams
Batches on } 8-12-2025 (6.30 am - 9.30 am)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

నేడు విద్యుత్తు బిల్లులు చెల్లించొచ్చు

సూర్యారావుపేట: సెలవు దినమైనప్పటికీ ఆదివారం విద్యుత్తు బిల్లుల వసూలు కేంద్రాలు తెరిచి ఉంటాయని ఆ సంస్థ ఎస్ఈ యు.హనుమయ్య తెలిపారు. అలాగే ఏపీసీపీడీసీఎల్ కస్టమర్ యాప్, గూగుల్‌పే, ఫోన్ పే, అమెజాన్ పే యాప్‌ల ద్వారా బిల్లులు చెల్లించవచ్చని తెలిపారు.

CHENNAIS AMIRTA
GROUP OF INSTITUTIONS
Reputed Organization - Since 2010
WE ARE HIRING
We are expanding our dynamic team and inviting talented professionals to join our organisation.
❖ Telecallers
❖ Team Leaders
❖ Counselors
❖ Marketing Managers
❖ Marketing Executives
Competitive Salary, Professional Work and Growth Opportunities.
WALK-IN-INTERVIEW
Date: 03.12.2025
Time: 10am - 05pm
Surya Towers, 40-1-21/3, 4th Floor Vijaya Sales Building, MG Road, Labbipet, VIJAYAWADA.
Call: 91009 53842

సంకల్పమొక్కటే.. శ్రీరామరక్ష!

✦ కాంక్రీట్ భవనాలు తప్ప.. చెట్లే కనిపించవే
✦ నగరంలో వేడి, కాలుష్య తీవ్రతకు కారణమిదే



☆ **ఇదీ.. విజయవాడ నగరం.** ఎటుచూసినా భవనాలే.. పచ్చదనం మచ్చుకైనా లేదు. ఏటా ఉష్ణోగ్రతలే కాదు.. గాలి కాలుష్యమూ పెరిగిపోతోంది. జనాభాకు కనీసం ఆక్సిజన్ అందించే చెట్లు లేవు. ప్రస్తుతానికి పెద్ద సమస్య కాకున్నా.. భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవనేది నిపుణుల హెచ్చరిక.

☆ **తాడేపల్లి పక్కన** వడ్డేశ్వరంలోని కె.ఎల్.వర్సిటీ ప్రాంగణమిది. ఇక్కడ ఎటు చూసినా పచ్చదనమే. అందుకే చుట్టుపక్కల ఉండే విజయవాడ సహా మిగతా ప్రాంతాలతో పోలిస్తే కనీసం 2-3 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఇక్కడ తక్కువ. గాలి కాలుష్యమూ తక్కువే.

ఈనాడు, అమరావతి

విజయవాడలో ఎన్ని చెట్లున్నాయని.. 2012లో నగరపాలిక లెక్కించి.. 1.38 లక్షలుగా తేల్చింది. గత తెదేపా ప్రభుత్వ హయాంలో 2016లో చెట్లను లెక్కించి.. ఉన్నవే భారీగా తరిగిపోయాయని తేల్చారు. అందుకే విస్తృతంగా మొక్కలు నాటించాలని ప్రణాళిక రూపొందించారు. నగరంలో ఏటా 20-50 వేల మొక్కలు పెంచాలనేది లక్ష్యం. రెండేళ్లు బాగానే చేశారు. ✦ కాలువల వెంట వేలల్లో నాటించారు. ✦ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ నాటించారు. విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలకు మొక్కలిచ్చారు. ✦ ఇంటికో మొక్క నాటాలని అవగాహన కల్పించారు. కానీ.. వైకాపా హయాంలో పూర్తిగా పక్కన పెట్టేశారు.

అత్యధిక జనసాంద్రత.. ప్రపంచంలోనే అత్యధిక జనసాంద్రత నగరాల జాబితాలో 2016లోనే విజయవాడ మూడో స్థానంలో ఉంది. ఒక చదరపు కిలోమీటర్‌కు.. ఢాకా (బంగ్లాదేశ్) 44,100 మంది, హైదరాబాద్ (పాకిస్థాన్) 41,200 మందితో.. 1, 2 స్థానాల్లో ఉండగా.. విజయవాడ 31,200 మందితో మూడో స్థానంలో నిలిచింది. డెమోగ్రాఫియా సంస్థ (అమెరికా).. ప్రపంచంలో ఐదు లక్షల జనాభా దాటిన నగరాలపై చేసిన అధ్యయన వివరాలివి..

మేలుకుందాం... విజయవాడలో 15 లక్షల జనాభా ఉంటే.. కేవలం లక్ష చెట్లు మాత్రమే ఉన్నాయి. అంటే.. ఆక్సిజన్ కొరత ఏ స్థాయిలో ఉందో చూడండి. నగరానికి చుట్టుపక్కల అటవీ ప్రాంతాలు, కొండపై ఉండే చెట్లతో.. మనుగడ సాఫీగా సాగిపోతోంది. ✦ 1987లో జంధ్యాల శంకర్ మేయర్‌గా ఉన్నప్పుడు.. కొండలపై చెట్లు పెరగడానికి హెలికాప్టర్‌తో విత్తనాలు చల్లించారు. నేటి చాలా చెట్లు అప్పటివే. ✦ ఏటా 20-50 వేల మొక్కలు పెంచాలనే ప్రతిపాదనను.. నగరపాలిక మళ్లీ ఆరంభించాలి. ✦ బెంజిసర్కిల్ పైవంతెన నిర్మాణం వేళ.. వేల చెట్లను తొలగించారు. ఆ కొరత తీర్చేలా అడుగుపడాలి.

RAILWAY RECRUITMENT BOARD
Notifications Released
NTPC UNDER GRADUATES 3058 VACANCIES L D : 4-12-25
JE 2569 VACANCIES L D : 30-11-25
మా ప్రత్యేకతలు :
2000 పేజీల మెటీరియల్ (తెలుగు / ఇంగ్లీషులలో)
తెలుగు మీడియంలో క్లాసుల నిర్వహణ
అనుభవజ్ఞులైన విషయ నిపుణులచే బోధన
ప్రతిరోజూ 3 గంటల పాటు కోచింగ్
లైబ్రరీ సదుపాయం, ఆన్‌లైన్ మోడల్ టెస్ట్‌ల నిర్వహణ
తెలుగు మీడియం క్లాసులు ప్రారంభం 10-12-2025 (5 pm - 8 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

✦ ఏటా వేసవిలో నమోదయ్యే 40-45 డిగ్రీల ఎండలకు చెట్లు లేకపోవడమే కారణం. ✦ బెజవాడలో ఎండ కంటే.. వేడి గాలుల తీవ్రత రెండు డిగ్రీలు అధికం. చెట్ల లేమి.. గాలిలో తేమ శాతం అసమతుల్యతే కారణం.

తగ్గేదేలె... తొలగించెయ్!

ఆక్రమణలు తొలగించాక విశాలంగా పుల్లేటికట్టరోడ్డులో కాలువ

జేసీబీ సహాయంతో కాలువపై ఆక్రమణలు తొలగిస్తున్నారిలా

గుణదలలో పుల్లేటికట్టరోడ్డులో.. పుల్లేటికట్ట డ్రెయిన్‌పై దాదాపు 17 ఆక్రమణలను తొలగించి.. స్థానికులకు జేఎన్ఎన్‌యుఆర్ఎం ఇళ్లు ఇచ్చి కాలువ విస్తరణ పనులు చేపడుతున్నారు. అయిదో నంబర్‌రోడ్డు, గవర్నమెంట్ ఆసుపత్రి, లయోలా కళాశాల వైపు నుంచి వచ్చే మురుగు... గుణదల మీదుగా సాగి బుడమేరు కాలువలో కలుస్తుంది. ఇలా ఎంతో ముఖ్యమైన కాలువను విస్తరించి వరదలు, తుపాన్ల కాలంలో సైతం నీరు నిలవకుండా సాగేలా నగరపాలిక చర్యలు చేపట్టింది. కాలువపై నూతనంగా కల్వర్టులనూ నిర్మిస్తోంది.

- ఈనాడు, అమరావతి

WANTED
A well established Barcode Labels Manufacturing Company required young and dynamic
MARKETING EXECUTIVES
Age : Below 35 years
Salary : 20,000 to 25,000
Qual: Any Degree with Two Wheeler, No Sales Target
WEBPROS SOLUTIONS
BENZ CIRCLE, VIJAYWADA
9908470123

ఈ డిపాజిట్లు ఎక్కడి నుంచి వచ్చాయి?

★ జోగి సోదరులకు సిట్, ఎక్సైజ్ అధికారుల ప్రశ్నలు
★ దాటవేత జవాబులతో విచారణకు సహకరించని తీరు

ఈనాడు, అమరావతి: నకిలీ మద్యం వ్యవహారంలో నాలుగో రోజు కస్టడీలోనూ జోగి సోదరుల తీరు మారలేదు. సిట్, ఎక్సైజ్ అధికారుల ప్రశ్నలకు సూటిగా సమాధానాలు ఇవ్వకుండా తప్పించుకునేందుకే ప్రయత్నించారు. శనివారం పూర్తిగా ఆర్థిక వ్యవహారాలు, బ్యాంకు లావాదేవీలపైనే ప్రశ్నలను సంధించారు. జోగి రమేష్, రాము బ్యాంకు లావాదేవీల చిట్టాను తీసి వారి ముందుంచి.. వివరాలు అడిగారు. తమకు గుర్తు లేదని.. తెలీదని చెప్పారని తెలిసింది. మీరే ఏ వ్యాపారాలు చేశారు? ఆదాయ వనరులేంటి? ఎంత రాబడి వచ్చేది? అని పోలీసులు ప్రశ్నించారు. వీటికి కూడా అదే సమాధానమిచ్చారు. వీరి ఖాతాల్లో సొమ్ము క్రెడిట్ అయిన ప్రతి లావాదేవీ గురించి అడిగినా సరిగా సమాధానాలు ఇవ్వలేదు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రశ్నించినా విచారణకు సహకరించకుండా పొడి పొడి సమాధానాలతోనే కాలం వెళ్లబుచ్చారు. సాయంత్రం విచారణ ముగిశాక.. ప్రభుత్వాసుపత్రిలో పరీక్షలు చేయించి, విజయవాడ జైలులో అప్పగించారు. ఆదివారం సాయంత్రంతో కస్టడీ ముగియనుంది.

EVERY DREAM DESERVES AN ADDRESS
SRINIDHI GROUP
SRINIDHI 52 Acres @ Nunna
SRINIDHI'S prakruthi 17 Acres @ Gollanapalli
SRINIDHI'S VISHVAM 69 Acres @ Kandrika
SRINIDHI'S GRANDEUR @ Bharathi Nagar
15 Min Drive to Core Capital Amaravati
Book your Plot NOW
952 953 9999
srinidhigroup.net | srinidhi_group

VIJAYAVAHINI CHARITABLE FOUNDATION (Supported by TATA TRUSTS)
డ్రైవర్ కమ్ గ్యాల్పర్ ఆపరేటర్-1 మరియు హెల్పర్ (MTU) -1
మరిన్ని వివరాలకు సంప్రదించండి @ 70137 41278
careers@vijayavahini.org

నిర్యాణం
శ్రీ మోచెర్ల శేషగిరి రావు గారు
Rtd. Joint Secretary Govt. Of Andhra Pradesh
జననం: 06-05-1939 మరణం: 20-11-2025

7వ వర్ధంతి
కడియాల రాఘవరావు
Ex. ZP చైర్మన్, కృష్ణా జిల్లా
జననం 12-07-1943 మరణం 18-12-2018
కడియాల రవి, M.Tech M.D : రసనా కోల్డ్ స్టోరేజ్ మరియు కుటుంబ సభ్యులు
కడియాల రాఘవరావు ఛారిటబుల్ ట్రస్ట్, గన్నవరం
సంజీవని ఉచిత హోమియో క్లినిక్
రసనా కోల్డ్ స్టోరేజ్ ప్రై. లిమిటెడ్, గొల్లపూడి

నేషనల్ సిల్క్ ఎక్స్‌పో
డైరెక్ట్ వీవర్స్ ప్రదర్శన మరియు అమ్మకం
వివాహ సీజన్ ప్రత్యేకం
29 నవంబర్ నుండి 7 డిసెంబర్
శ్రీ శేషసాయి కళ్యాణ వేదిక, బందర్ రోడ్డు, విజయవాడ
UP TO 50% DISCOUNT
M: 9441987009 | Entry Free | All UPI Online / Debit & Credit Cards Accepted

జల్‌జీవన్‌కు.. నిధుల గ్రహణం!

☛ రూ.20 కోట్ల మేర పేరుకున్న బకాయిలు
☛ అసంపూర్తిగా నిలిచిపోయిన 181 పనులు

ఈనాడు, అమరావతి - న్యూస్‌టుడే, నందిగామ

ఏడాదిన్నర వృథా..

ఇదీ... జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా పెనుగంచిప్రోలులో నిర్మించిన సంపు. మునేరు ఆవలి నుంచి బోరు నీరు సంపులోకి రప్పించి.. పక్కనే ట్యాంకులోకి ఎక్కించాలి. మునేరు నుంచి పైపులైన్ వేసినా సంపునకు అనుసంధానించలేదు. దాదాపు 20 వేల మందికి నీరివ్వాల్సిన సంపు.. ఏడాదిన్నరగా వృథాగా ఉంది.

జల్‌జీవన్ మిషన్ పనులకు నిధుల గ్రహణం పట్టింది. గుత్తేదారులకు బిల్లులు చెల్లించక పోవడంతో పనుల ప్రగతి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉంది. వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యంతో కూటమి ప్రభుత్వానికి ఈ పనులు తలకు మించిన భారంగా మారాయి. వెరసి పనులు పడకేశాయి.

అడుగడుగునా అసంపూర్తి... ★ నందిగామ గ్రామీణం రాఘవాపురంలో రూ.30 లక్షలకుపైగా ఖర్చు చేసి చేపట్టిన ట్యాంకు కనెక్షన్ ఇవ్వకపోవడంతో ఎందుకూ కొరగాకుండా ఉంది. ★ మాగల్లులో పైపులు వేసినా కొళాయి ఏర్పాటు చేయలేదు. ★ జగ్గయ్యపేటలో పనుల ఊసే లేదు. ★ ఏ కొండూరు మండలంలో మాత్రం కిడ్నీ వ్యాధుల వ్యాప్తి నేపథ్యంలో పనులు జరుగుతున్నాయి.

✦ జిల్లాలో మొత్తం పనులు: 181
✦ నిధుల కేటాయింపు: రూ.103.9 కోట్లు
✦ పట్టాలెక్కని పనులు: 71
✦ చెల్లించిన బకాయిలు: రూ.3 కోట్లు
✦ చెల్లించాల్సినవి: రూ.20 కోట్లు

వైకాపా పాపమే...

పల్లెల్లో ప్రతి ఇంటికి కొళాయి ద్వారా నీరివ్వాలనే లక్ష్యంతో కేంద్రం జల్‌జీవన్ మిషన్ పథకానికి శ్రీకారం చుట్టింది. 2023-24లో మొదలైన పనులు వైకాపా నిర్లక్ష్యంతో ముందుకు సాగలేదు. చేసిన పనులకూ గుత్తేదారులకు బిల్లులు చెల్లించలేదు. జిల్లాలో రూ.23 కోట్ల వరకు బకాయిలు ఉండడంతో అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టలేక గుత్తేదారులు చేతులెత్తేశారు. కొన్నిచోట్ల కాలువలు తవ్వి వదిలేస్తే.. మరికొన్నిచోట్ల పైపులు అమర్చి, ట్యాంకులు నిర్మించి అసంపూర్తిగా వదిలేశారు. కూటమి సర్కారు తాజాగా రూ.3 కోట్లు ఇచ్చినా.. ఇంకా రూ.20 కోట్ల బకాయిలు ఉన్నాయి. మొత్తం విడుదలైతే గాని పనులు మొదలయ్యేలా లేదు.

"ఉన్నతాధికారులకు సమస్య విన్నవించాం. బకాయి వివరాలు సీఎఫ్ఎంఎస్‌లో నమోదు చేశాం. త్వరలో బిల్లులు చెల్లిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ తిరుమలకుమార్ తెలిపారు."

భూమిపై పెట్టుబడి పెట్టాలనుకుంటున్నారా!
Srikara SPACES & STRUCTURES
OPEN PLOTS
Independent Houses
Villas
Our projects Highlights
● CRDA & RERA అప్రూవ్డ్ ప్లాట్స్
● అమరావతికి అతి దగ్గరలో
● విజయవాడ - హైదరాబాద్ హైవే ప్రక్కన
● బందరు రోడ్డుకు సమీపంలో
● 70% బ్యాంకు లోను సౌకర్యం
● 100% వాస్తు & క్లియర్ టైటిల్
● ఫ్రెండ్లీ వాతావరణంలో
● అందరికీ అందుబాటు ధరలలో
SRIKARA SPACES & STRUCTURES
Siva Complex, Gurunanak Colony Main Road, Vijayawada -8.
Cell : 9705939319

Visit us at: STALL NO 18
At Eenadu Propert Show 2025
TAG PROJECTS
AIRA SMART VILLAS
LUXURY G+2 VILLAS
4 BHK + HOME THEATER
PEDAKAKANI
TAG BELMONT VILLAS
LUXURY 3 BHK VILLAS
NIMMALURU, OPP. BEL
THE IRIS COUNTY
PREMIUM VILLA PLOTS
VUYYURU
SIZES STARTS FROM 165 SQ. YDS.
www.tagprojects.in
988 988 9211

మా ప్రభుత్వం వచ్చాక.. నువ్వు ఎక్కడున్నా వదలం

✧ జడ్పీ సమావేశంలో సీఈవోకు సభ్యుల బెదిరింపులు ✧ పదేపదే రెచ్చగొట్టిన ఛైర్‌పర్సన్

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

'**ఎ**ల్లకాలం ఈ ప్రభుత్వమే ఉండదు. మా ప్రభుత్వం రాగానే నువ్వు సప్త సముద్రాల అవతల ఉన్నా.. ఉద్యోగ విరమణ పొందినా వదిలిపెట్టం. మా తీర్మానాలు కాదని పనులు నిలుపుదల ఉత్తర్వులు ఇవ్వడానికి నువ్వు ఎవరివి' అంటూ పోడియం ఎదుట బైఠాయించి పలువురు సభ్యులు జడ్పీ సీఈవో కన్నమనాయుడిపై వ్యక్తిగత దూషణలకు దిగారు. శనివారం మచిలీపట్నంలోని జడ్పీ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన ఉమ్మడి కృష్ణా జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశంలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఒకే అంశంపై సీఈవోతో ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక, సభ్యులు వాగ్వాదానికి దిగడం విమర్శలకు తావిచ్చింది. అధ్యక్ష స్థానంలో ఉండి.. సభ్యులను అదుపు చేయాల్సిన ఛైర్‌పర్సన్.. వారు శాంతించినా పలుమార్లు రెచ్చగొట్టి సీఈవోకు వ్యతిరేకంగా నినాదాలు చేయించారు. సమావేశం హాలు వద్ద ఛైర్‌పర్సన్ భర్త రాము ఈ అంశంపైనే చర్చను కొనసాగించాలంటూ పలువురు సభ్యులకు దిశానిర్దేశం చేయడం గమనార్హం. దూషణలకు దిగుతున్న సభ్యులను పిలిచి మాట్లాడటం.. అనంతరం వారు పోడియం వద్దకు వెళ్లి వ్యక్తిగతంగా దూషణలు, బెదిరింపులకు పాల్పడటం పలు అనుమానాలకు తావిచ్చింది.

జడ్పీ సీఈవో కన్నమనాయుడుతో పాలకవర్గం సభ్యులు, ఛైర్‌పర్సన్‌ల వాగ్వాదం

అంతా రచ్చే.. నిలుపుదల చేసిన పనుల్లో ఇప్పటికే మొదలైనవి పూర్తి చేసి.. ఇంకా ప్రారంభం కాని వాటికి నిధుల లభ్యతను బట్టి 15 రోజుల్లో స్పష్టత ఇస్తామని కలెక్టర్ డీకే బాలాజీ హామీ ఇచ్చారు. సభ్యులు దీనికి అంగీకారం తెలుపుతుండగా.. ఛైర్‌పర్సన్ అలా కుదరదనడంతో సాయంత్రం వరకు రచ్చ కొనసాగింది. ప్రారంభం కాని పనుల జాబితాలో ప్రారంభించినవి ఉన్నాయని.. వాటిని మార్చి.. ఉత్తర్వులు సవరించి.. ఛైర్‌పర్సన్‌తో చర్చిస్తామని సీఈవో చెప్పే వరకు ఆందోళన విరమించలేదు. ఒకే అంశంపై గందరగోళం సృష్టించి, ప్రజా సమస్యలను గాలికొదిలేశారు.

వ్యక్తిగత ప్రయోజనాల కోసమేనా?

ఉమ్మడి కృష్ణా జిల్లాకు సంబంధించి పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగంలో రూ.24.37 కోట్లతో మంజూరైన 424 పనులకు ఉన్న నిధులు చాలవని.. ప్రారంభించని పనులకు నిధులు సమకూరే వరకు తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నట్లు జడ్పీ సీఈవో ఉత్తర్వులు ఇచ్చారు. మంజూరైన పనుల్లో ఎక్కువగా పెడన నియోజకవర్గం పరిధిలో ఉన్నట్లు తెలుస్తోంది. అక్కడ వ్యక్తిగత ప్రయోజనాల నిమిత్తం నిధులు లేకపోయినా పనులు చేయించాలని సీఈవోపై ఛైర్‌పర్సన్, ఆమె భర్త ఒత్తిడి చేయడం, ఆయన కాదనడంతో వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టేందుకు సభ్యులతో బెదిరింపులకు పాల్పడ్డారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఏం తమాషాగా ఉందా..?

పాలకవర్గం సభ్యులు వెనక్కి తగ్గకపోవడంతో కలెక్టర్ బాలాజీ.. ఛైర్‌పర్సన్, సీఈవోతో మాట్లాడుకోండని చెప్పారు. ప్రజాప్రతినిధులు ధర్నా చేస్తుంటే మీకు తమాషాగా ఉందా అంటూ ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ కలెక్టర్, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో మరింత రచ్చ జరిగింది.

ఎన్టీఆర్ కాంప్లెక్సులో ఆకస్మిక తనిఖీలు

526 సెకండ్ హ్యాండ్ ఫోన్లు స్వాధీనం

గవర్నర్‌పేట: చరవాణుల ఐ.ఎం.ఇ.ఐ. నంబర్లు మార్చి సెకండ్ హ్యాండ్‌లో విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో గవర్నర్‌పేట పోలీసులు శనివారం ఎన్టీఆర్ కాంప్లెక్సులో తనిఖీలు చేపట్టారు. డీసీపీ కృష్ణకాంత్ పటేల్, సౌత్ ఏసీపీ పావన్ కుమార్ పర్యవేక్షణలో సీఐ నాగమురళీ సిబ్బందితో పరిశీలించారు. 15 బృందాలతో 32 దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. 526 సెకండ్ హ్యాండ్ చరవాణులు అనుమానాస్పదంగా ఉండడంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు. వీటి ఐ.ఎం.ఇ.ఐ. నంబర్ల కోసం సైబర్ క్రైం విభాగానికి పంపించారు.

ఈ రోజు మీరు తీసుకొనే నిర్ణయం భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.
సువర్ణకుటీర్ డెవలపర్స్ ప్రై.లిమిటెడ్
PH : 9780559999 | 9581714999
డ్రీమ్‌సిటీ @ నేపల్లె (కంకిపాడు)
B.O : Plot No. 100, Nava Mallika 4th floor 4th Road, Teachers Colony Near Fun Time Club, Patamata Vijayawada, NTR District, A.P. H.O : # 6-9-33, Suvarna Kuteer, 9/3 & 9/2 Arundelpet, Guntur-2.
www.suvarnakuteer.com

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

College New Bus for Sale Leyland Bus With 55 Seater 2025 Model (Sealed Bus) Contact No. 98490 47592, 98491 56368

2021 July Model, Mahindra Thar M.T-Maroon Colour, 60,000km is for Sale. ✆ 98482 42831.

CARS FOR SALE
SELTOS-MT (2) 2024
CARENS-MT 2024
VENUE 2020
Contact 7799981599

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

Thar LX, AT, 4WD, Hard top Diesel, Grey, 2022 November, 19500 KM, 14 Lakhs, Bhimavaram. ✆ 62819 10832.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా Pioneer's కెఫిన్ లేని ఖర్జురా గింజల కాఫీ, ఇనిస్టెంట్ ఎనర్జీ ఖర్జురా పౌడర్ ప్రోడక్ట్స్ లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారీగా అన్ని జిల్లాలలోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 91216 57059, 93477 27294

BUSINESS OFFER

స్త్రీ/పు చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్స్‌డ్ ప్రాఫిట్ పొందండి! ✆ 70132 03996/ 70135 44075.

ఉద్యోగం చేస్తూనే అదనపు ఆదాయం కోసం చూస్తున్నారా? నిరుద్యోగులు, మహిళలు పార్ట్‌టైం or ఫుల్ టైం ఖాళీ సమయాల్లో పనిచేస్తూ డబ్బు సంపాదించాలని అనుకుంటున్నారా? సంప్ర: 85003 53577.

WANTED

నెల్లూరుసిటిలో మిలాన్ లైఫ్‌స్టైల్ బిల్డింగ్ ట్రంకురోడ్డు నందు 4000 SFT గ్రౌండ్ ఫ్లోర్ ఉన్నది. మల్టి బ్రాండ్ స్పోర్ట్స్ ఫ్రాంచైస్ కావలెను. ✆ 77803 80268, 93986 44232

FOR SALE

విశాఖపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా రన్నింగ్‌లో గల డార్మెంటరీ (మంచాలు మొ॥) & మెస్ (వంట సామాగ్రితో) సహ అమ్మకమునకు కలదు. ✆ 92466 15866.

PACKERS & MOVERS

Tirumala Packers & Movers an ISO 9001:2015 Certified Co. Household Goods Shifting any Time any Where. ✆ 97043 64389.

BUILDING CONSTRUCTION

శ్రీ కన్ స్ట్రక్షన్స్ గుడివాడ రాజేంద్రనగర్‌లో అపార్ట్‌మెంట్ కట్టుటకు Site డవలప్‌మెంట్‌కి కావలెను మెటీరియల్ కాంట్రాక్ట్ పద్ధతిపై ఇల్లు నిర్మించి ఇవ్వబడును. ✆ 98497 73799.

Raghava Associates. We Do Building Contracts for VMC/ APCRDA/ LRS/ BPS Approvals, Elevations & Structural Designs. 98851 12999

BPS&LRS ద్వారా అనధికార బిల్డింగ్స్ & లేఅవుట్స్ క్రమబద్ధీకరించేందుకు సంప్రదించండి ANCISON ఇన్‌ఫ్రాటెక్ AP ఆర్కిటెక్ట్స్ & ఇంజినీర్స్. 94917 55456

ఇల్లు కట్టబడును: మెటీరియల్ కాంట్రాక్ట్ పద్ధతిలో బ్యాంక్‌లోన్, ప్లాన్ అప్రూవల్‌తో కలిపి ఇల్లు కట్టించి ఇవ్వబడును. ✆ 85260 82222.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ARCHITECT & ENGINEERS

ఈశ్వర్ అసోసియేట్స్: BPS ప్లాన్స్ Govt. లైసెన్స్‌డ్ M.Tech. ఇంజనీర్‌చే VMC & CRDAలో అప్లై చేయబడును. ✆ 89777 71989.

WATER PROOFING

Tarun Slab Leakage Works ★ 25Yrs. Exp. ★ 5Yrs. Warranty ★ Bathroom Leakage, Grouting Epoxy Works. ✆ 94940 02285, 99516 07504

EDUCATION

HOME TUITIONS

ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్ LKG to PG All Objective సబ్జెక్ట్స్, NEET, IIT ట్యూటర్స్‌కు ✆ 92900 05677, 74165 35749.

FINANCIAL SERVICES

All Type of Funds (Direct): Mortgage (any prop) Project with Subsidy, Startup, Chew Fin, Npa, Takeover. Low Int. ✆ 90193 88175

స్థిరాస్తిపై 1% వడ్డీకి తనఖా ద్వారా ఫైనాన్స్ ఇతర బ్యాంకులో ఉన్న లోన్స్ విడిపించబడును. ప్రోపర్టి ప్రైవేట్ ఫైనాన్స్+ స్థిరాస్తి అమ్మాలన్నా/ కొనాలన్నా సంప్ర. ✆ 98661 54940

HOME NEEDS

HOME APPLIANCES

KITCHEN APPLIANCES FOR SALE
SS COMERCIAL KITCHEN EQUIPMENTS – 2, All KUTLERY ITEMS, WATER COOLER, STAINLESS STEEL FREEZER 2, CENTRIFUGAL BLOWER 2, COMMERCIAL LPG SYSTEM, ACRYLIC LED BOARD, THERMAL POS PRINTERS EPSON 4, TOUCH POS SYSTEMS 4, 35 KVA DIESEL GENERATOR, ACs 3 Nos.
98496 36969

MOSQUITO SCREENS

మెష్ డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్ బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్ పేపర్, Anti Bird మెష్. ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గా ప్రసాద్. 98495 69111.

PEST CONTROL

Tarun Pest ★25Yrs. Exp., 5Yrs. Warranty ★ Smell Less ★ Bayers Chemicals (Pest & Other Insects Control). ✆ 9494002285, 9951607504.

PERSONAL INTEREST COURSES

TAILORING

జయ టైలరింగ్ ఇన్‌స్టిట్యూట్ ★ టైలరింగ్, బ్యూటీషియన్ షార్ట్ టర్మ్ కోర్సులు ఉదయం, సాయంత్రం బ్యాచెస్‌లో నేర్పబడును. ఆడవారికి మాత్రమే. ✆ 96523 09860

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 97047 41122

రమణ మహర్షి ఓల్డ్‌ఏజ్ హోమ్: వృద్ధులను, బెడ్ పేషంట్‌లను చేర్చుకొనబడును. ఇంటి వాతావరణంతో కూడిన వృద్ధాశ్రమం ✆ 97012 54793, 63027 93978.

హ్యాపీ ఓల్డేజ్ హోమ్ ఉండవల్లి-విజయవాడ మా ప్రత్యేకతలు ★ A/c, Non A/c సింగిల్, షేరింగ్ గదులు ★ TV, Internet, ఇంటి వాతావరణం.Ph No 63002 84298

REAL ESTATE

గుంటూరుసిటీ, గోరంట్ల రెడ్డిపాలెం లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అ/కొ. సం॥ 89195 62183.

రాజధాని అమరావతిలో గజం 5000/- & 10000/- రాజధానిలో ఎకరం పొలం 70 లక్షలు, గుంటూరులో డూప్లెక్స్ విల్లా 1.60 Cr. Ph: 90523 45356.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం,JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా,మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు 93999 55545.

గుడివాడ దగ్గర పెలికాన్ హాస్పిటల్, పాలిటెక్నిక్ కాలేజ్, ఇంజినీరింగ్ కాలేజ్ వద్ద 12 సెంట్ల స్థలం అమ్మబడును. ✆ 94925 74644, 89858 08836

రాజధాని. అమరావతి, గుంటూరు, మంగళగిరి, విజయవాడ ఏరియాలలో లేఔట్ మరియు నాన్ లేఔట్ వెంచర్స్‌లోని అమ్మదలచిన వారు సంప్ర ✆ 99483 63141

FLAT FOR SALE

6Yrs Old 1200 SF.t Fully Furnished 2BHK Pent House With Good Ventilation & Car Parking for Sale 65 Lakhs Ayodhyanagar. ✆ 70133 75345.

సింగ్‌నగర్ తోటవారివీధి 9వ లైన్ శ్రీలక్ష్మీనరసింహ రెసిడెన్సీ నందు న్యూ 2BHK ఫ్లాట్స్ తక్కువ ధరకే అమ్మబడును. సంప్ర. ✆ 98662 01239.

ఇబ్రహీంపట్నం, బ్రిలియంట్ స్కూల్‌రోడ్ 3BHK ఫ్లాట్స్ 2450Sft. 2&5 ఫ్లోర్లు 80ల. గొల్లపూడి, ఆంధ్రహాస్పిటల్, 2BHK ఫ్లాట్స్ 1250Sft. 1st ఫ్లోర్ 52ల. అమ్మకం ✆ 94931 21030, 79013 96499

3BHK సెమీ ఇండిపెండెంట్ ఫ్లాట్స్ IMMEDIATE OCCUPATION పోరంకి - నిడమానూరు రోడ్డులో అమ్మకంనకు కలవు. ✆ 85229 12999.

3BHK ఫ్లాట్స్ అమ్మకం.3rd & 5th ఫ్లోర్స్. ప్లింత్:1350Sft, మొత్తం:1795Sft,ట్రెండ్‌సెట్ మిడోస్, మధురానగర్,VJA. ✆ 89777 88889,89777 77797

పటమట డొంకరోడ్ విజయ హాస్పిటల్ రోడ్ నందు 2 BHK & 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 94405 24430

నూజివీడు ఊరు మధ్యలో ద్వారక అపార్ట్‌మెంట్ గుర్రంగేట్ మధ్యన గల 515 గజాలు లేక 2 ప్లాట్లుగా (సెమీ కమర్షియల్ / రెసిడెన్షియల్) అమ్మకం. ✆ 90144 33221, 98481 05750.

New Luxury 3BHK 1800SF.t 52Sq Yds UDS E/F, 3rd Floor With Full Wood work Marvel Heights Mahanadu Road VJA. ✆ 94405 28023.

Vijayawada Porenki 100 Feet Road Brand New Flat 3rd and 4th floor 3000 Sft North/ East facing 1 Car Parking. Per Sft 7500 Slightly Negotiable Ready to Occupy Cont: 73965 44066

New Deluxe 3BHK Flats 1522 Sft for Sale, Near SS Convention, YVRao Hospital Road, VJA, Ready to Occupy ✆ 98481 77277.

FLATS for SALE
4 BHK Premium FLATS - 2850 Sft.
(2 Cars Parking)
beside Bhashyam School, KANURU
✆ 9989855219 8977162616

3BHK Flat Sale Open Kitchen Cupboards, Balcony, Lift & Generator Car Parking, Bhaskarapuram, Machilipatnam. ✆ 91103 82362.

విజయవాడ బందరురోడ్డు బస్‌టెర్మినల్ వద్ద వసిష్ఠ ఎన్‌క్లేవ్‌లో E/F 3BHK సూపర్ డీలక్స్ ఫ్లాట్ 2050 S.Ft కార్ పార్కింగ్ తో . ✆ 98663 09134.

కాసా TVS, అశోకనగర్ బందరు రోడ్డుకి ప్రక్కన నిర్మించిన 3 BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా ఉన్నవి. ✆ 76800 70510.

నందిగామ రైతుపేట సెంటర్ నందు నిర్మించిన ★ విష్ణువ్ ప్లాజా నందు కమర్షియల్ షాప్స్ & 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 73829 81107.

విజయవాడ లబ్బీపేట గ్రీన్‌ల్యాంగ్ ఫంక్షన్ హాల్ఎదురు వైష్ణవి రెసిడెన్సీ ఫ్లాట్ నెం201 ఈస్ట్‌ఫేసింగ్ 1324SFT 3బెడ్‌రూమ్ ఫ్లాట్ అమ్మబడును. 91600 02359.

VJA కృష్ణలంక, గీతనగర్ 2వ లైన్‌లో (SBIరోడ్), 2వ అంతస్తులో 2 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 72078 93551, 90105 63685.

పోరంకి, ప్రియ ఫుడ్స్ ఎదురు రోడ్, శ్రీనివాస రెసిడెన్సీ 3BHK, 5th ఫ్లోర్ ప్రీమియం క్వాలిటీ ఫ్లాట్ కబోర్డ్‌తో క్లాస్ లొకేషన్. రెడీ టూ మూవ్. ✆ 76740 82458.

2 &3BHK డీలక్స్ ఫ్లాట్స్. 2BHK @ 36L& 3BHK @ 55L గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి. CRDA అప్రూవ్డ్ ఓపెన్‌ఫ్లాట్స్ M.P. డెవలపర్స్ ✆89856 50007

కానూరు కెనడీ స్కూలు గ్రౌండ్ Opp PVR Elite గేటెడ్ కమ్యూనిటి 3 Acres, E/F 3 BHK కార్నర్ ఫ్లాటు 1650 Sft.తో అమ్మకం. ✆ 91826 60539.

VJA, సత్యనారాయణపురం, కేదారేశ్వరపేట, 2 BHK డీలక్స్ ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ✆ 98666 01999, 96528 84144.

మొఘల్‌రాజపురం మోడరన్ సూపర్ మార్కెట్ వెనుక, SBI కాలనీ, 4th లైన్‌లో రెడీటు ఆక్యుపై, దేవీ రెసిడెన్సీనందు 3 BHK (2650 Sft.) అమ్మబడును. ✆ 99497 46789.

తాడిగడప-యనమలకుదురు డొంక రోడ్డు, మెగా గ్యాస్ దగ్గర "వెలగపూడి బృందావనం" హై ప్రీమియం క్వాలిటీ 2/3 BHK ఫర్ సేల్. టాప్ బ్రాండెడ్ మెటీరియల్స్, గుడ్ లొకేషన్ ✆ 76740 82458.

కానూరు శ్రీరామ్‌నగర్, సిద్ధార్థ కాలేజ్ రోడ్, Opp శ్యామ్‌రాక్ ఇంటర్నేషనల్ స్కూల్, 2145 Sft డీలక్స్ 3 BHK విత్ కబోర్డ్స్ ఫ్లోర్‌కి ఒక ఫ్లాట్‌తో 2nd ఫ్లోర్ అమ్మకం. ✆ 82475 88099.

విజయవాడ మొగల్‌రాజపురం ప్రజాశక్తినగర్ రత్నమాంబస్ట్రీట్, కొల్లాటివర్స్ 3BHK ఫ్లాట్ 1st ఫ్లోర్, తూర్పుఫేస్ కార్ పార్కింగ్‌తో అమ్మకానికి కలదు ✆ 98492 72749

పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్ స్టయిల్ యూనియన్ రోడ్ అజంతా అపార్ట్‌మెంట్ 1st ఫ్లోర్ W/F 2BH ఫ్లాట్ UDC 40 Sq.yds. రిపేర్లు &కార్‌పార్కింగ్ లేని తక్షణ గృహప్రవేశానికి సిద్ధంగా అమ్మకం. 96527 77881

3 BHK ఫ్లాటు(1600Sft- చ॥గ॥ 63) అమ్మకం.గొల్లపూడి హైవేకు 2వ బిట్, కుసుమ ఎలైట్, 5వ ఫ్లోర్, తూర్పు ఫేస్, పూర్తి ఫర్నిచర్& కారు పార్కింగ్‌తో ఉన్న ఫ్లాటుసంప్ర: 98481 23489

3 BHK 1950 SFT, డిసెంట్ ఫ్లాట్ ఆయుష్ వెనుక శ్రీరామచంద్రనగర్ సాయి ప్రదత Apt ఫస్ట్ ఫ్లోర్ నందు 95 Lakhs అమ్మకం ✆ 95334 30709, 77029 31921

KANURU

3BHK - 1470SFT North, 2BHK-1240SFT East, Ready to move at Srinivasa Residency, Near Sitapuram Colony, Aravapalli Purnaiah Veedi, Opp. Priya Foods, Poranki, VJA. (C) 77028 76445.

కానూరు కెనడీ స్కూల్ దగ్గర్లో 3&4 BHK డీలక్స్ ఫ్లాట్స్ మరియు తాడిగడప మనోజ్‌నగర్‌లో G+2 హౌస్ (లిఫ్ట్ సౌకర్యంతో) అమ్మకం. ✆ 70750 17255.

3BHK తూర్పు ఫేస్ డీలక్స్ ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో అమ్మకం. బల్లెం వారి వీధి, గౌరిశంకర్ నగర్, కానూరు ✆ 97017 98726, 89196 79256.

RAMAVARAPPADU

FLAT FOR SALE
✔ 363 SQYRDS
✔ 65 UDS FOR EACH FLOOR
✔ 5 FLOORS
✔ 4BHK EACH FLOOR
✔ 2500 SQRFT EACH FLOOR TOTAL
✔ PLINT 2100 SQRFT EACH FLOOR
✔ 10 CAR PARKS TOTAL
✔ 2 FOR EACH FLAT
✔ PRICE : 4500/- PER SFT. (SLIGHTLY NEGOTIABLE)
✔ BRAND NEW LUXURY HIGH QUALITY CONSTRUCTION AT A VERY AFFORDABLE PRICE
✔ READY TO OCCUPY
Contact : 8333911102 8712123344, 9390311148
Ramvarapadu Inner Ring Road, Back Side of Innotel, Opp. Raguram Steels

SATYANARAYANAPURAM

2 BHK Flat in SN Puram, VJA for Sale 24 Yrs Old around 1350 S/ft including Free Space. No Car Parking. ✆ 8179800259.

VJA, సత్యనారాయణపురం BRTS రోడ్ దగ్గరలో 1,200 S.Ft తో న్యూ 2BHK ఫ్లాట్స్ Upto 90% బ్యాంక్ లోన్‌తో అమ్మబడును. ✆ 80992 13888.

HOUSE FOR SALE

Independent House for sale. Nethaji St, Sitharampuram, Next right to Visalandhra office-Vijayawada, East Face, 279 Sq.Yd. Clear title, Prime location. Ph: 87902 77465

బిల్డింగ్ అమ్మకము
సత్తెనపల్లి నడిబొడ్డున NGO హోమ్ సెంటర్‌లో రన్నింగ్ హాస్పిటల్ వున్న బిల్డింగ్ అన్ని వసతులు గల కమర్షియల్ బిల్డింగ్ (360 చ॥గ 74.6 పొడవు, 43.9 వెడల్పు) అమ్మబడును.
93971 66333
Ph: 94402 01051
99660 78933

బందర్‌రోడ్ (గండిగుంట) హరివిల్లు వారి గేటెడ్‌కమ్యూనిటీలో CC రోడ్‌పార్క్, క్లబ్‌హౌస్, 195గ॥ 1400SF.t 2BHK E/F 69L W/F67L. ✆ 95427 56666

పాతపాడు పంచాయతీ మంగళాపురంలో 968 చ.గ. స్థలం & 1350 Sq. Ft. ఇల్లు ఈస్ట్ ఫేసింగ్ శ్రీగంధం ఎర్రచందనం కివి చెట్లు కలిగిన ఇల్లు అమ్మకం. ✆ 92937 91784

పోరంకి సీతాపురం కాలనిలో పడమర ఫేస్ 266 చ॥గ॥ G+1 ఇండివిడ్యువల్ హౌస్ 100% వాస్తుతో అమ్మకము (నోబ్రోకర్స్). ✆ 63036 31004

Indp. House For Sale CRDA Plan, G+1, N/F, Indep. House for Sale. (3Years Old) VJA. Pedapulipaka. Direct Contact ✆ 92908 84244.

Hospitals/Hotels 10Cents Commercial Old Building Sale N/S Two Roads, BRTS Road, Vijayawada. No Brokers. ✆ 90302 04900.

ఇల్లు అమ్మబడును
విజయవాడ, 1 టౌన్ శ్రీనివాస మహోల్ వెనుక రోడ్‌లో, రోడ్‌కి ఆనుకొని, 221 గజాల G+1 (8 పోర్షన్‌ల ఇల్లు) అమ్మబడును. No Brokers.
✆ 93467 20854

విజయవాడ మాచవరం డౌన్ కాటూరి వారి వీధిలో 262 చ॥గ॥ల వెస్ట్ ఫేస్ G+1 ఇల్లు, కార్ పార్కింగ్ అమ్మకానికి కలదు. ✆ 94401 77350.

VJA గవర్నర్‌పేట, పాలపర్తి వారి వీధి, D.No. 27-31-3లో 156 గ॥ G+3 బిల్డింగ్ 4 కార్ల పార్కింగ్ సౌకర్యంతో అమ్మకంనకు కలదు. ✆ 99481 14455

విజయవాడ పైపుల రోడ్డు దగ్గరలో గృహ ప్రవేశానికి సిద్ధంగా 125 చ॥గ॥లలో న్యూ 3ఫ్లోర్ల బిల్డింగ్ అమ్మకం/ అద్దెకు కలదు. ✆ 80746 23884, 83176 37676

కమర్షియల్ బిల్డింగ్ అమ్మకం
బ్యాంకులకు, హాస్పిటల్స్‌కు, కార్పొరేట్ ఆఫీసులకు అనువైన (నెలకు 4 లక్షలు అద్దె వచ్చు) 7000 S.Ft. (307 Sq.Y) గల G+2 ఫ్లోర్స్ మరియు 2 బెడ్ రూమ్ పెంట్ హౌస్ బిల్డింగ్, లిఫ్ట్, జనరేటర్, ఫైర్ సేఫ్టీతో విజయవాడ పృష్ట హోటల్ సిగ్నల్స్ దగ్గర అమ్మకమునకు కలదు.
✆ 70329 09069 91420 69069

VJA, దేవినగర్ 150 చ॥గ॥లో రెండు ఇండివిడ్యువల్ ఇళ్లు అమ్మబడును. G+1 & G. ఈస్ట్‌ఫేస్ దక్షిణం రోడ్. ✆ 99124 92331.

246 చ.గ.ల్లో G+3+పెంట్‌హౌస్ గల బిల్డింగ్ 80,000 అద్దెలు. లిఫ్ట్ పూర్తి ప్లాన్ అప్రూవల్ E/Fతో ప్రసాదంపాడులో అమ్మకం. రేటు 3.25Cr. 94403 73594

అమరావతి రాజధాని మంగళగిరి మండలం కృష్ణాయపాలెంలో 4.5 సెంట్లు 217.8 చ॥గ॥ దక్షిణంఫేస్ RCC బిల్డింగ్‌తో సహ అమ్మకము PH:88858 44666.

LAND FOR SALE

విజయవాడ- హైదరాబాద్ NH నుండి పెనుగంచిప్రోలు వెళ్లే SH-163 ఫేసింగ్‌లో మూడువైపులా రోడ్‌తో 7.4 ఎకరాల కమర్షియల్ పొలం అమ్మకానికి కలదు సంప్రదించండి ✆ 9912344455

9 ఎకరాల మామిడితోట అమ్మబడును. విస్సన్నపేట దగ్గర తారు రోడ్డు ఫేసింగ్, ఔటర్ రింగ్‌రోడ్డు లొకేషన్ ఎకరం 35 లక్షలు. ✆77807 25157/ 94915 86009

132 సెంట్ల ల్యాండ్ అమ్మబడును
కోడూరు రోడ్ కార్నర్, చినపాలపర్రులో (ముదినేపల్లి దగ్గర, ఏలూరు జిల్లా)
• 51 సెంట్లు N/E కార్నర్ కమర్షియల్ ల్యాండ్
• 81 సెంట్లు - అగ్రికల్చర్ ల్యాండ్
విడిగా/మొత్తం అమ్మబడును.
93999 64669, 81067 99513

రాజధాని అమరావతికి 35కి., ఎర్రుపాలెం రైల్వే స్టేషన్‌కు 5కి. దూరంలో రెమిడీచర్ల గ్రామం 1ఎకరం భూమి అమ్మకము. ఎకరం 27L. ✆ 8247068865.

తక్షణ అమ్మకానికి భూమి
తాడికొండ మండలంలో SRM యూనివర్సిటీ సమీపంలో 1.20 సెంట్ల భూమి తక్షణ అమ్మకానికి ఉంది. ఆసక్తిగలవారు మాత్రమే సంప్రదించగలరు.
93981 42337

గుడివాడ మండలం, కొమరవోలు శివారు తటివర్రు గ్రామము నందు 20ఎకరముల మాగాణి పొలము అమ్మకం. సంప్ర: 93462 81147, 83676 38755

KANURU

కానూరు: మురళీనగర్‌లో పడమర సిమెంటు రోడ్డు ఫేసింగ్‌తో చ.గ. 329ల స్థలం అపార్టుమెంట్లకు అనువైనది కలదు. ✆ 89851 60450.

PLOT FOR SALE

బందరు రోడ్డు 6లైన్ హైవేకి దగ్గరలో 100FT రోడ్డుని అనుకొని CRDA ప్లాట్ అమ్మకం 80% బ్యాంక్‌లోన్. గజం కేవలం18K మాత్రమే ✆ 94905 14626

భాష్యం డెవలపర్స్ హైదరాబాద్ ఫ్యూచర్ సిటీకి దగ్గరిలో ఆదిభట్ల ఔటర్ రింగ్‌రోడ్ సమీపంలో విల్లా ప్లాట్స్ అందుబాటులో కలవు. 90102 16677.

హైదరాబాద్: పటాన్‌చెరు, ఇంద్రేశం, వికాస్ సొసైటీ, రామేశ్వరబండ, ఐనోలు, ఈదులనాగులపల్లి, గౌతమి నగర్, కొల్లూరులో ప్లాట్లు అమ్మదల చినవారు సంప్ర: 85558 63999.

కేవలం 23 లక్షలకే 132 గజాలు E/F ప్లాట్ @ 200 గజాలు లేఅవుట్ ప్లాట్ @ 50 లక్షలు ★ బందరు రోడ్డు పోరంకి బ్లూమింగ్ డేల్ స్కూల్ రోడ్డులో ఈ ప్లాట్లు కలవు. ✆ 77320 51576.

VJA పటమట బందరు రోడ్డు ఆనుకొని E/S ఫేసింగ్‌తో 548 చ.గ. (49x99) బిల్డింగు అమ్మబడును. ✆ 924717 2577, 9441194126, 92981 55240, 8143476070

విజయవాడ ఇన్నర్ రింగు రోడ్డులో ఫ్లైఓవర్ నుండి ముస్తాబాద వెళ్ళు దారిలో వెస్ట్‌ఫేస్ 52 సెంట్లు స్థలము అమ్మకము. Cont ✆ 76610 34433.

జి.కొండూరు- వెలగలేరు రోడ్డులో జి.కొండూరు గ్రామములో లేఅవుట్ అయిన 500 చ.గ. స్థలములు వెస్ట్ మరియు ఈస్ట్‌ఫేసులలో అమ్మకమునకు కలవు. ✆ 76610 34433

కృష్ణాజిల్లా ముస్తాబాద గ్రామం శివాలయం వీధి నుండి 2వ బిట్ 8 సెంట్లు మెరక స్థలం చుట్టూ కాంపౌండ్ వాల్ కలదు. చ.గ. 7,000/- ✆ 94409 79203.

ఓపెన్ ప్లాట్ 169 గ॥ మంచి ప్రైమ్ లొకేషన్, రామలింగేశ్వరనగర్, బెంజి సర్కిల్ దగ్గర, తక్కువ ధరకే, బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ✆ 91778 57001

VJA ఆటోనగర్ 5thరోడ్, 3వ క్రాస్ రోడ్‌లో క్రాంతి ట్రాన్స్‌పోర్ట్ ప్రక్కన, ప్లాట్ నెం.208, 1000 చ.గ. స్థలం (కొ॥ 50x180) అమ్మకం. 93921 11319.

1000 sq.yds road facing approved layout near to mayuri tech park chinakakani for sale. Contact: 90144 58976

Vijayawada tempali village vertex gardenia lo two roads corner vuda plot 202 yds for Sale sq.yd 14000/- only. contact: 98483 55666

గచ్చిబౌలి, కొండాపూర్, నల్లగండ్ల, తెల్లాపూర్ & మోకిలా, తుక్కుగూడ పరిసర ప్రాంతాలలో ఫ్లాట్స్ అమ్మదలచిన, కొనదలచిన సంప్రదించండి. 9963077477.

PLOT FOR SALE
500 SQ Yards
(50 Ft. x 90 Ft.)
East & West Both Side Roads Plot for Sale at Aayush Hospital Back Side, Vijayawada. Contact:
Ph: 98660 07296

బందరు రోడ్ నేషనల్ హైవే ఫేసింగ్ నార్త్‌సైడ్ కంకిపాడు దగ్గరలో 810 చ॥గ॥ ప్లాట్ మొత్తం, లేక సగం కానీ అమ్మకం. ✆ 98483 43355.

గుంటూరు- విజయవాడ హైవేలో కాజా టోల్‌గేట్ దగ్గర CRDA అప్రూవల్ ప్లాట్లు కలవు. చ.గ.రూ.19,999/-లకే బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 93944 44477.

గూడవల్లిలో పడమర ఫేస్ స్థలం అమ్మకం CRDA అప్రూవ్డ్ రావ్‌ఫిన్ వేణు వెంచర్ లో 278 చ॥గ॥ స్థలం ఏలూరురోడ్‌కి 300మీ॥ దూరంలో రేటు 15 వేలు గజం. ✆ 98661 93232.

తాడిగడప LV ప్రసాద్ హాస్పిటల్ వెనుక గేట్ ప్రక్కన టీచర్స్ కాలనీలో 215 చ॥గ॥ E/F ప్లాట్ అమ్మకము. వెంటనే ఇల్లు కట్టుకోవచ్చు. ✆ 99518 35086.

VJA రామవరప్పాడు LP No. 62/2024, గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు, హౌసెస్, విల్లాలు ★ బ్యాంక్ లోన్ ★ స్పాట్‌రిజి. ✆ 95531 29369, 97054 33765

392 చ.గ.ల కమర్షియల్ సైటు కేసరపల్లి to కంకిపాడు 100 అ.రోడ్డు ఫేసింగ్, గన్నవరం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి దగ్గరలో అమ్మకం. ✆99851 51976

బందరురోడ్డు కంకిపాడు గాయత్రి విహార్‌లో E/F 230గ॥ పునాదిపాడు సాయిచలపతి ఫేజ్-2లో W/F 228గ॥ G.కొండూరు హైవే ఫేస్ 150గ॥ అం॥ 78938 37539

5999/- to 13999/- వెస్ట్‌బైపాస్‌కి 1Km అంబాపురం K తాడేపల్లి G. కొండూరు గన్నవరం కంకిపాడు బందరురోడ్‌లో 2/3 BHK విల్లాస్ ✆ 83749 36634

విజయవాడ నేతాజీరోడ్ మొగల్రాజపురం 318 Sqyds ఖాళీస్థలం పడమర దిక్కు రోడ్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 76708 16714.

కానూరు మురళీనగర్‌లో 172 చ॥గ॥, E/F స్థలము లలిత జ్యూయలరి దగ్గర 160 చ॥గ॥లో 2 అంతస్థుల బిల్డింగ్ అమ్మకం. ✆ 720740 8106/88861 24506

విజయవాడ గూడవల్లిలో జాస్పర్ టాటా మోటార్స్ ఎదురు చైతన్య కాలేజి వెనుక, నేషనల్ హైవే నుండి 200 మీ॥ దూరంలో 202 గ॥ తూర్పు ఫేస్ లేఅవుట్ స్థలం అమ్మకం. ✆ 82475 88099.

VJA కంచికచర్ల, ఔటర్ రింగ్ రోడ్డు DTCP & APCRDA ఇళ్ళ మధ్య ప్లాట్స్ చ॥ గ॥ 3,900/- నుండి 7,900/- ✆ 93906 65999

VJA టేలర్‌పేట సర్వేనెం: 9/1లో సచివాలయం ప్రక్కన ప్లాటు నెం.5 ప్రభుత్వపట్టా పొందిన 80 గజాల స్థలం అమ్మబడును. ✆ 99493 97740/ 70939 69752.

మచిలీపట్నం పరాసుపేట మెయిన్ సెంటర్, KKR గౌతమ్ స్కూల్ రోడ్‌లో ఉత్తరం ఫేసింగ్‌గల 378చ॥గ॥ (57.2X59.6) ప్లాట్ అమ్మబడును. ✆ 94929 39220.

కంకిపాడు దగ్గర ప్రొద్దుటూరులో చుట్టూ కాంపౌండ్ వాల్‌తో కూడిన నాలుగు సెంట్లు తూర్పు ఫేసు స్థలము అమ్మబడును. ✆ 83280 75547, 93940 94579

PENAMALURU

పునాదిపాడు సాయిచలపతి-2 ఉడా లేఔట్ 240 గ॥ వెస్ట్ కార్నర్, కంకిపాడు బస్టాండ్ రోడ్ సాయి బాబా ఆలయం దగ్గరలో 248 గ॥ ఈస్ట్, 123 గ॥ వెస్ట్ ప్లాట్స్ అమ్మకం. ✆ 79957 78744

GANNAVARAM

గన్నవరం విజయవాడ బైపాస్ రోడ్డుకి 1km దూరంలో తెంపల్లి వెళ్ళే తారు రోడ్డు ఫేస్ ఆనుకుని W/F 14 సెంట్లు భూమి అమ్మకం. ✆ 94901 79329.

GOLLAPUDI

విజయవాడ గొల్లపూడిలో కొత్త వెస్ట్ బైపాస్ వద్ద C కన్వెన్షన్ ఫంక్షన్‌హాల్ ప్రక్కరోడ్డులో 200, 280 గజాల ఉడా లేఅవుట్ ప్లాట్లు గజం: 26,000/-లకే ✆ 92907 63488.

NUNNA ROAD

నున్న ఇళ్ళ మధ్యలో నూతన వెంచర్‌నందు 30 అడుగుల రోడ్డుతో తూర్పు, పడమర ఫేసింగ్‌తో ప్లాట్స్ కలవు. కొండేటి రాంబాబు, ✆ 98496 08527.

COMMERCIAL SPACE FOR SALE

365 S.Ft. Commercial proprity (with car parking) For sale @ FF6B Maha lakshmi Towers. Near Bucking hampet Post office. VJA. ✆ 98481 47063.

35 లక్షలకే విజయవాడ, గొల్లపూడి MG కాంప్లెక్స్ దగ్గర కమర్షియల్ షాప్స్ అమ్మకమునకు కలవు. Ready to occupy. సంప్ర ✆ 99851 51976.

మహానాడు రోడ్‌లో రాజా గ్యాస్ ఏజెన్సీ గొడౌన్ ఎదురుగా, ఫ్లోర్‌కి 90,000/- అద్దె వచ్చే కమర్షియల్ ఫ్లగ్&ప్లే ఆఫీస్ స్పేస్ ఫ్లోర్‌వైస్ అమ్మబడును. ✆ 9848254909.

SHOP FOR SALE

విజయవాడ గాంధీనగర్ శైలజ థియేటర్ రోడ్డులో, రవి పునుగులు ఎదురుగా 10X20 కొ.గల షాపులు-2 అమ్మకమునకు కలవు. ✆ 86606 77987.

LEASE/ RENT

16 bed rooms fully furnished for lease/rent at low price for companies/ banks/ guest houses/etc., at RK Beach road Vizag. Ph: 8978788899

WANTED

విజయవాడ చుట్టుప్రక్కల వ్యవసాయ భూమి 1ఎ॥ నుండి 2ఎకరాల వరకు కొనుటకు కావలెను. (కమర్షియల్ భూమి వద్దు) సంప్ర. ✆ 92464 71715.

రెసిడెన్షియల్ ప్లాట్ కావలెను
తాడేపల్లి, కుంచనపల్లి ఏరియాలో 500 నుండి 600 చ॥గ॥ రెసిడెన్షియల్ ప్లాట్ కావలెను.
Phone: 92923 55888

PROPERTY FOR SALE

సత్తెనపల్లి మెయిన్‌రోడ్డ్ బస్‌స్టాండ్ దగ్గరలో 291 చ॥గ॥లు (60'X44') 2640 చ॥అ॥లు S/E Face RCC బిల్డింగ్ అమ్మకానికి కలదు. బోర్ సౌకర్యము. No Brokers. ✆ 96032 02764, 99482 97379.

TO LET

కస్తూరిబాయిపేట నవోదయ స్కూలు రోడ్డులో ఆఫీస్, హాస్టల్‌కు అనువుగా 4000 S.Ft మొత్తంగా లేక విడిగా అద్దెకు కలదు. సంప్ర. ✆ 98664 72288.

గాంధీనగర్ బాబాయ్ హోటల్ దగ్గర ఆఫీస్, కమర్షియల్ గోడౌన్‌లకు అనువుగా గ్రౌండ్, 1 ఫ్లోర్ అద్దెకు కలదు. ✆ 94936 50307/ 83283 07446.

Individual house for rent 2bhk, 1Bhk Penthouse for Bachelor Maruti nagar, Eluru Road Vijayawada. ✆ 77993 42228

1 BHK Semi Furnished. Families / Employees Only, Near SVR Neuro Hospital, Labbipet, VJA ✆ 95024 38911, 94936 85811

3BHK Flat for Rent with Good ventilation. 4th Floor Krishna Estates Apart. Srinivasanagar Bank Colony VJA ✆ 70322 18743

A Luxury A Type Villa With 4 BHK With All Amenities Available For Rent. Its in Premium gated Community Raintree park Opp Nagarjuna University. Pls Contact ✆ 98481 12678.

For Rent 3BHK Flat at patamata lanka and 2BHK Flat at Ashok Nagar for Rent Contact. 77023 61362.

VJA బందరు రోడ్డు, చందన గ్రాండ్ వెనుక అవంతి అపార్ట్‌మెంట్ Ist ఫ్లోర్ (FF-4)లో 2BR ఫ్లాట్ 600 S.Ft. 2వీలర్ పార్కింగ్‌తో అద్దెకు కలదు. ✆99899 55596

విజయవాడ, చిట్టినగర్ కలరా హాస్పిటల్ ఎదురు 2B/R ఇండివిడ్యువల్ హౌస్ 2nd ఫ్లోర్ అద్దెకు. Contact: 88855 64999.

COMMERCIAL

తాడిగడపలో బందర్ రోడ్డుకి వాక్‌బుల్ డిస్టెన్స్‌లో ఈచ్‌ఫ్లోర్ 1800 Sft కలిగిన ఇండిపెండెంట్ బిల్డింగ్ 5ఫ్లోర్ల 9000Sft పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్ & ట్రాన్స్‌ఫార్మర్‌తో అద్దెకు. ✆ 93464 82022, 92464 82022

VJA 1టౌన్ కొత్తపేట రావిచెట్టు సెంటర్ మెయిన్ రోడ్‌లో 1st ఫ్లోరు బిల్డింగు 150 గ.లు ఆఫీసులు, గోడౌన్, కమర్షియల్‌కు అద్దెకు. ✆ 80961 53153.

VJA బెంజిసర్కిల్, ఖన్నానగర్‌నందు ఫస్ట్ ఫ్లోరు 700 చ.అ. సెకండ్ ఫ్లోరు 1300 చ.అ. ఆఫీసులకు, వ్యాపారస్తులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 94403 13174

బందరురోడ్డు టైమ్ హాస్పిటల్ ప్రక్కసందు, శ్రీమన్నారాయణ వీధిలో వంశీ నిలయం, 2nd ఫ్లోరులో, సింగల్ రూమ్ ఆఫీస్/ బ్యాచిలర్స్‌కు అద్దెకు. ✆ 90004 30323

1,650 Sft Space (2Nos) For Shops / Office / Medical Agencies / Banks. Near Andhra Hospital Gollapudi ✆ 98491 00767.

Mahanadu- Ballemvari Road Junction 3Floors Complex Each 2300 Sq.Ft Stilt Parking Space for 9 cars, Suits for Hospital, Banks, Office etc. ✆ 95337 76699.

2,600 S.Ft. Ground and 1st Floor Hospital/ Office Space for Rent. Near Suryaraopet, Vijayawada ✆ 91606 83161, 63052 76554.

8000 Sft. New 4 Floors Building for Rent @ MVP Colony Sector-11, Vizag. For Guest Houses, Hostels, Home Stay. Ph. 96422 33344.

Commercial Space for Rent 2400 Sqft in 2nd Floor, Sriraj Building, Bundar Road, Opp. Capital Hospital. ✆ 90148 86630.

బందరురోడ్‌కి 200 మీ.దూరంలో ఈడుపుగల్లు సెంటర్లో ఇండస్ట్రియల్ పవర్ 70HPగల 3000 to 10000 Sft. షెడ్డులు అద్దెకు. ✆ 97911 93789

విజయవాడ రాయనపాడులో RCC బిల్డింగ్ G+1 3000 + 3000SFT 60KV కరెంట్ గూడ్స్ లిఫ్ట్, 40 అడుగుల రోడ్డుతో అద్దెకు కలదు ✆ 93464 77774

VJA గొల్లపూడి మైలురాయి సెంటర్, Y జంక్షన్ దగ్గర బైపాస్ రోడ్డుకు ఉత్తరం ఫేస్, గోల్డ్ మెడల్ బిల్డింగ్ ప్రక్కన (ప్రస్తుతం రాయల్ ఎన్‌ఫీల్డ్ షోరూమ్ కలదు) 7500 చ.అ. అద్దెకు.✆ 96668 09119

కమర్షియల్ స్థలములు అద్దెకు
1) గుంటూరు ఇన్నర్ రింగు రోడ్డు ఫేసింగ్, డెకత్లాన్‌కి దగ్గర సువర్ణ కళ్యాణ మండపమునకు ఎదురుగా (గోరంట్ల వద్ద) కరెంటు, నీటి సౌకర్యముతో 5000 చ॥గ॥లు
మరియు
2) గుంటూరు శిల్పారామం దగ్గరలో నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు వెళ్ళు మార్గములో కరెంటు సౌకర్యంతో 8300 చ॥గ॥లు అద్దెకు/ లీజుకు కలవు.
✆ 92999 91066 91009 90648

2500 SF.t గ్రౌండ్ & 2500 Ist ఫ్లోర్ గోడౌన్‌లకు బ్యాంక్, ఆఫీస్, కాలేజిలకు అనుకూలం RTC వర్క్‌షాప్ రోడ్డు విద్యాధరపురం విజయవాడ - 12. ✆ 98491 48241.

500చ॥గ॥ల ఖాళీస్థలం-షెడ్ వాటర్ & పవర్‌తో అద్దెకు కలదు. RTC వర్క్‌షాప్ రోడ్డు, విద్యాధరపురం, విజయవాడ-12. ✆ 98491 48241.

VJA గాంధీనగర్ దుర్గివారి వీధిలో వెస్ట్ ఫేస్ 1,100 Sft. 1st ఫ్లోర్, 1,100 Sft 2nd ఫ్లోర్ ఆఫీసులకు అద్దెకు కలదు. ✆ 94412 68670.

13,000 S.Ft గోడౌన్ (G+1) Building VJA ఆటోనగర్ 100 Feet రోడ్డులో లోడింగు & అన్‌లోడింగుకు వీలుగా అద్దెకు. ✆ 84312 51822.

ఆఫీస్/షాప్స్/బ్యాంక్స్ లకు ఓల్డ్ కృష్ణ సహకార బ్యాంకు బిల్డింగ్, వైశ్య స్ట్రీట్, చల్లపల్లి అద్దెకి కలదు. కాంటాక్ట్: 99499 35107

గోడౌన్ అద్దెకు. 1500 SFT ఏలూరు రోడ్ సత్యసాయిబాబా ఆర్చిరోడ్ చివర అహల్య హాస్పిటల్ ప్రక్కన, వారణాసిస్ట్రీట్ విజయవాడ. 98481 12157,92941 06175

SECOND SALE

20 అ॥ల పాత షిప్పింగ్ కంటైనర్లు- 3 Nos ఆఫీస్ / గోడౌన్‌లకు అనువైనవి మంచి కండిషన్‌తో విజయవాడలో అమ్మకం. ✆ 94850 59999.

5x4 1/2 అడుగుల కిటికీలు 15 పాతవి అమ్మకమునకు కలవు. ✆ 93930 57766.

JOBS

Wanted Real Estate Door to Door Field Marketing Executives in Nandigama & Vijayawada and Telecallers. ✆ 94324 54545.

On-Roll Jobs In APC Channel Life Insurance 2Yrs Exp Q: Degree A: 28-40. Sal+Inc+ 77806 95356 Email: bond68127@gmail.com.

Wanted A.N.M. Nursing Staff and Male Assistant to Work in Pediatric Hospital; Suryaraopet, VJA-2 ✆ 98490 84660.

విజయవాడలోని ప్రముఖ కన్‌స్ట్రక్షన్ ఆఫీస్ నందు పనిచేయుటకు సీనియర్ అకౌంటెంట్ కావలెను. ✆ 94947 87509

మచిలీపట్నం బైపాస్‌రోడ్‌లోని కృష్ణవేణి ITI కాలేజ్‌లో పనిచేయుటకు B.Tech ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్‌సైన్స్ చదివినవారు కావలెను. కాలేజీ ఆవరణలో ఉచిత వసతి. ✆ 9848679360

శ్రీ సాయి అంజనా చిట్‌ఫండ్స్, గాంధీనగర్ నందు పని చేయుటకు అకౌంట్ స్టాఫ్ (F), రికవరీ స్టాఫ్ (M) కావలెను. ✆ 76600 08326, 63034 19997.

ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ నందు పని చేయడానికి కంప్యూటర్ వర్క్ తెలిసిన లేడీ స్టాఫ్ కావలెను. ✆ 82979 06944.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

జై గణేష్ సెక్యూరిటీ సంస్థలో విజయవాడ ఆఫీస్‌నందు PF & ESIలలో అనుభవం గల HR కావలెను. జీతం: 30,000/-+ ✆ 79933 22229.

బీసెంట్‌రోడ్ హోల్‌సేల్ బట్టల షాపులో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. జీతం: స్త్రీ: 12 వేలు, పు: 15 వేలు. రేపు స్వయంగా సంప్ర: ✆ 90307 81287

ప్రముఖ శ్రీడోర్స్ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన లేడీ టెలికాలర్స్, లేడీ అకౌంటెంట్స్ విజయవాడలో కావలెను. ఫోన్: 95423 86899.

Wanted Female Staff. Qualification: Inter With Computer Knowledge. S.N.Puram, Vijayawada-11. ✆ 98481 20012.

Wanted Site Engineers Min. 5 Years Experience to work in Gatted Community Villas Project, Mangalagiri. ✆: 91000 22273, 97036 64251, WhatsApp Resume: 91000 22273.

EXCELLENT opportunity for FRESHERS B.Tech-ECE, EEE, MECH, Walk-in-interview 01,02,03 DEC SunandaProjects P.LTD, Hyd. 9640970707.

WANTED
✧ Receptionists with MS Office
✧ Pharmacist
✧ Lab Technician
✧ Sweepers
Sirisha Clinic
Ashoknagar, VJA - 10
✆ 98493 15982

WANTED Primary social teacher immediately to work in VISWAVANI School, VJA. Sal.13k Cell: 9030007495/96.

Hardware and Network Engineers - should have knowledge in Printer Installations and Network sharing, preferred Bank AMC Engineers. Con: 92464 75192, 90320 41574. Mail: klcps2@gmail.com.

Wanted Experienced DTP Operator for typing Telugu (10) English(10) Hindi(10) Attractive salary Gnt: 9110588864.

Diesel/ Electrical Technician for Forklift ITI Preferred 9440066721/ 9247315197 sales@horizonhyd.com

Wanted Exp, sales Engineers Q: Diploma Only For Diesel Generator Dealers. Sal+ Com. Basis in VJA & GNT Send Resume Whatsapp Only. ✆ 85238 92379.

MORE CLASSIFIEDS ON PAGES 8

తిరువూరు
• తిరువూరు • మైలవరం

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM
తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

స్పందనకు వందనం

✦ రెడ్డిగూడెం పంచాయతీ రామవరపాడు బీసీ కాలనీలోని డ్రైనేజీలో పూడిక పేరుకుందని స్థానికులు అధికారులకు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ఎస్.రామారావు స్పందించి పారిశుద్ధ్య కార్మికులను శనివారం పంపించి పూడిక తీయించారు. - న్యూస్‌టుడే, రెడ్డిగూడెం

✦ తిరువూరు 2వ వార్డులోని డ్రైనేజీలో పూడిక పేరుకుందని పట్టణ ప్రజలు రామ కిషోర్ అధికారులకు తెలిపారు. దీనిపై శానిటరీ అధికారి సంతోష్ స్పందించి తమ సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు.

✦ తిరువూరు 18వ వార్డులోని మురుగు కాలువల్లో నీరు పారడం లేదని స్థానికుడు యాసిన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన మున్సిపల్ శానిటరీ అధికారి సిబ్బందిని పంపి కాలువలను శుభ్రం చేయించారు. - న్యూస్‌టుడే, తిరువూరు టౌన్

✦ ఇటీవల వచ్చిన వరదలకు కొటికలపూడి పరిధి మసకల లంక పొలాల్లోని విద్యుత్తు స్తంభాలు పడిపోయినా వాటిని తీసుకోవడం లేదని రైతులు 'ఈనాడు' మేమున్నాం...మీకు తోడుగా ద్వారా సమస్యను ఇబ్రహీంపట్నం విద్యుత్తు సహాయక ఇంజినీరు వెంకన్న దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సిబ్బందితో పడిపోయిన స్తంభాలను నిలబెట్టించారు. - న్యూస్‌టుడే, ఇబ్రహీంపట్నం గ్రామీణం

యూటీఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక

మైలవరం, న్యూస్‌టుడే : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) మండల శాఖ నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా మల్లాది రవి పతిరావు, వాడపల్లి వసంతరావులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘ నాయకులు ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. సంఘ పటిష్ఠతకు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, కార్యదర్శి కె. గంగరాజు, రాష్ట్ర కార్యదర్శి మనోహర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

4న మండల పరిషత్ సమావేశం

గంపలగూడెం, తిరువూరు, న్యూస్‌టుడే : తిరువూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం డిసెంబరు 4న మధ్యాహ్నం 2.30 గంటలకు ఎంపీపీ గద్దల భారతి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సీహెచ్.రవిబాబు శనివారం తెలిపారు. అందరు సభ్యులు, అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని ఆయన కోరారు.

అర్జీల పరిష్కారానికి విచారణ

గంపలగూడెం, న్యూస్‌టుడే : కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ లక్ష్మీశ నవంబరులో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో గంపలగూడెం మండలంలోని కొణిజెర్ల, ఊటుకూరు, పెదకొమిర గ్రామాల నుంచి పలువురు తమ సమస్యలు పరిష్కరించాలని అర్జీలు అందజేశారు. ఈ మేరకు ఎంపీడీవో టి.సరస్వతి శనివారం అర్జీలపై క్షేత్ర స్థాయిలో విచారించి పరిష్కారానికి తగిన నివేదికను ఉన్నతాధికారులకు పంపించారు.

శోభాయమానంగా శ్రీనివాసుని అలంకరణ

మెట్లగుట్టలో స్వామి వారు

గంపలగూడెం, న్యూస్‌టుడే : పెనుగొలను సమీప మెట్లగుట్టలోని గజలక్ష్మి సమేత శేషాచల శ్రీనివాస స్వామి ఆలయంలో మూల విరాట్‌ను శోభాయమానంగా అలంకరించారు. భక్తులు స్వామిని దర్శించుకుని పాల పొంగళ్లతో మొక్కులు చెల్లించారు. గుడి అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తిరువూరు, న్యూస్‌టుడే : పాత తిరువూరులోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.

అయిదు సూత్రాల అమలు.. రైతులకు కల్పతరువు

తిరువూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే

గంపలగూడెంలో రైతన్నా.. మీకోసం సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో మాధురి

రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అమలు చేస్తున్న 'రైతన్నా.. మీకోసం' కార్యక్రమంపై తిరువూరు రెవెన్యూ డివిజన్‌లో అన్నదాతల నుంచి స్పందన లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు రానున్న అయిదేళ్లలో రైతును రాజును చేసేందుకు ప్రతిపాదించిన అయిదు సూత్రాలు తామంతా ఆర్థికంగా బలపడేందుకు బాగున్నాయంటూ కితాబు ఇస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 24 నుంచి క్షేత్ర స్థాయిలో సచివాలయ ఉద్యోగులు ప్రారంభించిన ఇంటింటా సర్వే శనివారం ముగిసింది. అధికారుల ఆధ్వర్యంలో రైతుల ఇంటికి వెళ్లి 'రైతన్నా.. మీకోసం'లో అమలు చేయనున్న నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి భద్రత అంశాలపై సర్వే చేశారు. తిరువూరు ఆర్డీవో కె.మాధురి గంపలగూడెంలో జరుగుతున్న సర్వేను పరిశీలించారు.

స్వర్ణాంధ్ర సాధనకు..

సీఎం చంద్రబాబు సంకల్పించిన పంచ సూత్రాలు కర్షకులకు మేలు చేస్తాయని అధికారులు తెలిపారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన కూడా పంటల సాగుకు అవసరమైన పెట్టుబడికి ఉపయుక్తంగా ఉంటుందని చెప్పారు. రానున్న అయిదేళ్లలో ఈ సూత్రాలు అమలైతే దేశానికి వెన్నెముకగా నిలిచే రైతులు రానున్న కాలంలో రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు, స్వర్ణాంధ్ర సాధనకు కీలకంగా ఉంటారన్నారు. అయితే కొత్తగా సాగు భూములు కొనుగోలు చేసిన రైతులు అన్నదాత సుఖీభవ తమకు మంజూరు చేయాలని కోరారు. అర్జీలు ఇచ్చేందుకు ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తిరువూరు, గంపలగూడెం, విస్సన్నపేట, ఎ.కొండూరు, రెడ్డిగూడెం మండలాల్లో 42,053 మంది రైతులు ఉన్నారు. శనివారం సాయంత్రం 4 వరకు 39,021 మంది రైతులను సర్వే చేశారు. గంపలగూడెం మండలంలో 102%, ఎ.కొండూరులో 94, తిరువూరు 89, రెడ్డిగూడెం 87, విస్సన్నపేట 91 శాతం సర్వే చేశారు.

సర్వే వివరాలు ఇలా..

మండలం	రైతులు	పంపిణీ
గంపలగూడెం	10,229	10,401
తిరువూరు	7,851	6,979
విస్సన్నపేట	7,470	6,761
ఎ.కొండూరు	8,108	7,582
రెడ్డిగూడెం	8,395	7,298

రసాభాసగా కౌన్సిల్ పాలకవర్గ సమావేశం

సమస్యలు విన్నవిస్తున్న కౌన్సిలర్ శ్రీను

కొండపల్లి, న్యూస్‌టుడే : కొండపల్లి పురపాలిక పాలకవర్గ సమావేశం రసాభాసగా సాగింది. చైర్మన్ చిట్టిబాబు అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశంలో పురపాలికలోని సమస్యలపై కౌన్సిలర్లు గళమెత్తారు. పారిశుద్ధ్యం అధ్వానంగా మారిందని వాపోయారు. పాలకవర్గంలో కొందరు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలను పట్టించుకొనే క్రమంలో పార్టీలకు అతీతంగా వ్యవహరించాలన్నారు. దీనిపై చైర్మన్ మాట్లాడుతూ డివిజన్లలోని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పురపాలిక ఇన్‌ఛార్జి కమిషనర్ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటాలి.. పతకాలు పొందాలి

బహుమతులు అందుకున్న వారితో రాజారెడ్డి, జోషి

మైలవరం, న్యూస్‌టుడే : విద్యార్థులు పోటీల్లో ప్రతిభ చాటి పతకాలు సాధించాలని స్థానిక వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ పి.రాజారెడ్డి పేర్కొన్నారు. 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా శనివారం ఆ పాఠశాలలో 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. ఇందులో మైలవరం నవదీప్(10వ తరగతి), బొజ్జగాని సాయిసుధ(9వ తరగతి), నాగమళ్ల సత్యసాయి దీక్షిత(8వ తరగతి) వరుసగా మొదటి మూడు స్థానాలు సాధించారు. వీరికి పాఠశాల కరస్పాండెంటు, ఉపాధ్యాయుడు జోషి బహుమతులు అందజేశారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

సమస్యలు విని.. సానుకూలంగా స్పందించి

ఎమ్మెల్యే శ్రీనివాసరావుకు అర్జీ ఇస్తున్న తెల్లదేవరపల్లి రైతులు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : ప్రజాదర్బార్‌కి వచ్చిన ప్రజా సమస్యలను శీఘ్రంగా పరిష్కరించాలని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అధికారులను కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో శనివారం జరిగిన ప్రజాదర్బార్‌లో ఆయన పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను సానుకూలంగా విన్నారు. వీటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇందులో వివిధ రకాల సమస్యలపై 382 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ కె.లక్ష్మి కల్యాణి, ఎంపీడీవో చేవి చిన్నరాట్నాలు తెలిపారు. తెల్లదేవరపల్లి, కొండపర్వ గ్రామ ప్రజలు 22(ఎ) నిషేధిత జాబితా నుంచి 1000 ఎకరాలను తొలగించి తాతల కాలం నుంచి హక్కుదారులుగా సేద్యం చేస్తున్న పేద, మధ్య తరగతి రైతులకు హక్కులు కల్పించి పట్టాలు ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరారు. విస్సన్నపేటలో రైతు మార్కెట్, ఆటోనగర్‌కు ప్రభుత్వం స్థలాలు కేటాయించి ఏర్పాటు చేయాలని వినతులు అందాయి. కూటమి నాయకులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా

ఇబ్రహీంపట్నం, ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే : రోడ్డుపై ద్విచక్ర వాహనాలతో ప్రమాదకర విన్యాసాలు చేయడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే డ్రోన్ కెమెరాలతో గుర్తించి ఈ జరిమానాలు వేస్తున్నామని ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ ఎస్సై బి.లక్ష్మణరావు వివరించారు. శనివారం జూపూడి వద్ద వాహన చోదకులకు డ్రోన్ కెమెరాల ద్వారా రియల్ టైమ్ ట్రాఫిక్ పర్యవేక్షణపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

జూపూడి వద్ద డ్రోన్‌తో ట్రాఫిక్ పర్యవేక్షిస్తున్న అధికారులు

సైబర్ నేరాలపై అవగాహన

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : మండలంలోని గొల్లమందలలో ఎస్సై జి.మహాలక్ష్మణుడు ఆధ్వర్యంలో శనివారం రాత్రి సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు సూచనలిస్తున్న ఎస్సై మహాలక్ష్మణుడు

తిరువూరు టౌన్, న్యూస్‌టుడే : తిరువూరు మండలం అక్కపాలెం, మునుకుళ్ల గ్రామాల్లో శనివారం తిరువూరు పోలీసు, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ నాగమణి, డీటీవో గాయత్రి, ఎస్సై సత్యనారాయణ, ప్రజలు పాల్గొన్నారు.

కరాటే రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ

విస్సన్నపేట, న్యూస్‌టుడే : మండలంలోని తెల్లదేవరపల్లి తండాకు చెందిన అజ్మీర వివేక్ నాయక్ ఇటీవల నంద్యాలలో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ చాటి బంగారు పతకం సొంతం చేసుకున్నారు. ఈ మేరకు అతడిని కోచ్ సత్య, ఉపాధ్యాయుడు శివ, తెల్లదేవరపల్లి గ్రామస్థులు శనివారం అభినందించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విస్సన్నపేట, న్యూస్‌టుడే : విస్సన్నపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక పల్స్ కేర్ హాస్పిటల్ నందు ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఇందులో వైద్యులు బొమ్మారెడ్డి రామిరెడ్డి, కొత్తగుండ్ల రాజగోపాల్ వైద్య సేవలందించారు. క్లబ్ ప్రెసిడెంట్ లయన్ రాయల అరుణ కుమారి, జగన్మోహన్‌రెడ్డి, రవిమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగావకాశాలు కల్పించేందుకే జాబ్‌మేళాలు

కొండపల్లి, న్యూస్‌టుడే : నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకే జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా మెప్మా పీడీ పి.మురళీ కృష్ణప్రసాద్ అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో కొండపల్లి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శనివారం నిర్వహించిన జాబ్‌మేళాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎందరో యువత చదువుకుని ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అదే సమయంలో సమర్థత కలిగి సిబ్బంది కొరతతో కంపెనీలు ఉన్నాయన్నారు.

మాట్లాడుతున్న మెప్మా పీడీ మురళీ కృష్ణప్రసాద్

అనంతరం పురపాలిక ఛైర్మన్ చిట్టిబాబు, వైస్ ఛైర్మన్ శ్రీను ప్రసంగించారు. ఇందులో వివిధ కంపెనీలు 61 మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు ప్రకటించాయి. మెప్మా సిటీ మిషన్ మేనేజర్లు, ఆర్పీలు పాల్గొన్నారు.

ఎట్టకేలకు రహదారి వేస్తున్నారు!

మైలవరం, న్యూస్‌టుడే

ఆందోళనలు.. ప్రమాదాలు. అడ్డంకులు, హెచ్చరికలు.. వెరసి మైలవరం- నూజివీడు రహదారి రూపు మారుతోంది. దీర్ఘకాలంగా గోతులమయంగా మారిన రోడ్డుపై రాకపోకలు చేయలేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో అధ్వాన రహదారిని ముక్కలుగా విభజించి అధికారులు నిర్మాణ పనులు చేయిస్తున్నారు.

నిర్మాణ పనుల్లో కూలీలు

వేగం పుంజుకోలేదు

మైలవరం నుంచి నూజివీడు వెళ్లే మార్గంలో మైలవరం డివిజన్ పరిధిలోని వెల్వాడం, చంద్రాల వరకు 13 కి.మీ.ల మేరకు దారుణ పరిస్థితుల్లో నిత్యం ప్రమాదాలకు గురై ప్రజలు నానా అవస్థలు పడ్డారు. ఆర్నెళ్ల కిందటే వెట్‌మిక్స్ పరిచిన వారం రోజుల నుంచి రహదారి పనుల్లో కొంత వేగం పెంచారు. మైలవరంలోని చంద్రబాబు నగర్ రింగు వంతెన వద్ద నుంచి భాస్కర కాలనీ చివరి వరకు చదును చేసిన రోడ్డుపై రెండ్రోజులుగా తారుతో అభివృద్ధి చేస్తున్నారు. అయితే పూర్తి స్థాయిలో వేగం పుంజుకోలేదు. భాస్కర కాలనీ దాటాక, ఎస్సీ ఏరియా సమీపంలో నుంచి కీర్తిరాయునిగూడేనికి వెళ్లే జంక్షన్ వరకు పనులు ఇంకా ప్రారంభించాల్సి ఉంది.

పూర్తి చేయిస్తాం

ప్రస్తుతం కాలనీ వరకు తారుతో అభివృద్ధి చేశాక, నాణ్యత పరీక్షలు జరుగుతుంటే, గ్రామం చివరి నుంచి వెట్‌మిక్స్ పరిచే పనులు చేపడతారు. కీర్తిరాయునిగూడెం జంక్షన్ వరకు ఒకే ప్యాకేజీలో పనులు పూర్తవుతాయి. చంద్రాల దాటే వరకు మంజూరైన రూ.6 కోట్ల పనులకు డిసెంబరు 4న టెండర్లు పిలుస్తాం. అవి పూర్తి కాగానే, మలి విడతలో చంద్రాలలో పనులు చేస్తాం. - అప్పారావు, ర.భ. డీఈ, మైలవరం

మౌలిక వసతులు కరవు.. సమస్యలకు నెలవు

విస్సన్నపేట, న్యూస్‌టుడే

అధ్వానంగా డ్రెయినేజీ వ్యవస్థ

విస్సన్నపేటలోని టీచర్స్ కాలనీలో మౌలిక వసతులు లేకపోవడంతో నివాసితులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ 400 కుటుంబాలు ఉన్నప్పటికీ అంతర్గత రోడ్లు లేక రాకపోకలకు అవస్థలు పడుతున్నామని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారి సిమెంటు రోడ్డు అయినా డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగు పారే అవకాశం లేక ఎక్కడికక్కడ తిష్ఠ వేస్తోంది. దీంతో దుర్వాసన వస్తోందని, దోమలు కుట్టి విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. నివాసాల మధ్యనున్న ఖాళీ స్థలాల నిర్వహణను పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో వాటిల్లో పిచ్చిచెట్లు, తుంగ, పొదలు దట్టంగా పెరిగాయి. విష కీటకాలకు నిలయంగా మారాయి. వీధి శునకాలు గుంపులుగా తిరుగుతుండటంతో మహిళలు, పాఠశాల విద్యార్థులు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా ఇంటింటికి పైపులైన్లు వేసి ఏళ్లు గడుస్తున్నప్పటికీ కుళాయి కనెక్షన్లు ఇవ్వకపోవడంతో తాగునీటి ఎద్దడిని ఎదుర్కోవాల్సి వస్తోందని కాలనీవాసులు చెబుతున్నారు. అధికారులు స్పందించి ఆయా సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

భయపెడుతున్నాయ్

కాలనీలో నివాసాల మధ్యనున్న ఖాళీ స్థలాలు నిర్వహణ లేక వాటిలో పిచ్చిచెట్లు పెరిగాయి. విష కీటకాలకు నిలయంగా మారి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడుతూ జీవిస్తున్నాం. - షేక్ పిచ్చయ్య, స్థానికుడు

రోడ్లు నిర్మించండి

కాలనీలో అంతర్గత రహదారులు లేక రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం రోడ్లు నిర్మించి డ్రెయినేజీ సౌకర్యం కల్పించాలి. - కారుమంచి ప్రసాదరావు, కాలనీవాసి

వాల్వ్ సంప్ నిర్మాణం

ఈనాడు కథనానికి స్పందన

గొల్లపూడి వన్‌సెంటర్ రోడ్డులో తాగునీటి పైపులైన్ వాల్వ్ నిర్మాణం కోసం గుంత తవ్వి వదిలేశారు. దీంతో ఈ నెల 24న 'ఈనాడు'లో 'ఆదమరిస్తే అంతే ఇక' శీర్షికన ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. వాల్వ్ సంప్‌ను నిర్మాణం చేయించారు. - న్యూస్‌టుడే, గొల్లపూడి

స్పందించారు.. పనులు పూర్తి చేశారు

కట్టుబడిపాలెం- కవులూరు గ్రామాల మధ్య రూ.2 కోట్లతో నిర్మించాల్సిన ఆర్‌అండ్‌బీ రహదారి పనులు అసంపూర్తిగా నిలిచాయి. దీంతో వాహన చోదకులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారని ఈ నెల 20న 'అసంపూర్తి రహదారి.. నరకంగా మారి..' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. దాదాపు 2.5 కిలోమీటర్ల మేర తారు రోడ్డు నిర్మించి రాకపోకలకు వీలు కల్పించారు. సమస్య పరిష్కారం కావడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.
- న్యూస్‌టుడే, జి.కొండూరు

'దేశంలో సాగుతున్న నియంతృత్వ పాలన'

కొండపల్లి, న్యూస్‌టుడే : మతోన్మాద శక్తుల నుంచి దేశాన్ని కాపాడే శక్తి కాంగ్రెస్‌కు మాత్రమే ఉందని ఏఐసీసీ పరిశీలకుడు, ఎంపీ నీరజ్ డాంగి అన్నారు. శ్రీజాన్ అభియాన్ కార్యక్రమాన్ని కొండపల్లి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో నియంతృత్వ పాలన సాగుతోందని ఆరోపించారు. రాష్ట్రాల్లో కాంగ్రెస్‌ను బలోపేతం చేసేందుకు డీసీపీ అధ్యక్షుల ఎంపిక ఉంటుందని చెప్పారు. పీసీసీ పరిశీలకులు వినయ్ కుమార్, అంజిబాబు, సతీష్ బాబు, పార్టీ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


నీరజ్ డాంగికి కొండపల్లి బొమ్మ బహుకరిస్తున్న పార్టీ కార్యకర్తలు

దళారుల ప్రమేయం ఉండరాదు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : దళారుల ప్రమేయం లేకుండా రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా పంటను విక్రయించాలని తిరువూరు ఆర్డీవో కె.మాధురి అన్నారు. శనివారం మండలంలోని పుట్రేల గ్రామాన్ని ఆమె సందర్శించి ధాన్యం రైతులతో మాట్లాడారు. తెల్లదేవరపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. తహసీల్దార్ కె.లక్ష్మి కల్యాణి, ఆర్ఐ సుజాత, ఏవో షేక్ టిప్పుసుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

పుట్రేలలో రైతులతో మాట్లాడుతున్న మాధురి

గంపలగూడెం, న్యూస్‌టుడే : మండలంలోని కనుమూరులో కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని తహసీల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారి పరిశీలించి రైతులతో మాట్లాడారు. రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

సేవలు అభినందనీయం

ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందిస్తున్న సుబ్రమ్మణ్యం

తిరువూరు టౌన్, న్యూస్‌టుడే : తిరువూరు ఆర్టీసీ డిపోనకు చెందిన పలువురు ఉద్యోగులు తమ విభాగాల్లో అత్యుత్తమ సేవలందించి ఆదర్శంగా నిలిచారు. డిపో మేనేజర్ సుబ్రమ్మణ్యం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఇంధనం పొదుపు చేసినందుకు డ్రైవర్లు(మోహనరావు, రేఖా నాయక్), సమయ పాలన, ప్రయాణికుల సేవలో ప్రతిభ చూపిన కండక్టర్లు(వై.యమ్ రావు, కె.భాస్కర్, జి.పుష్పలత)లను ఘనంగా సన్మానించారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన తొమ్మిది మందికి వైద్యం కోసం ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) ఆధ్వర్యంలో మంజూరైన రూ.4.28 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శనివారం చీమలపాడులో పంపిణీ చేసినట్లు తెదేపా మండల అధ్యక్షుడు భరోతు పీక్లా నాయక్ తెలిపారు.

చీమలపాడులో చెక్కులు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను కొత్త రెడ్డిగూడెంలో తెదేపా నాయకులు లబ్ధిదారులకు శనివారం అందజేశారు. తెదేపా మండల అధ్యక్షుడు వేణుగోపాలరెడ్డి, నాయకులు కిరణ్ కుమార్ రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సహాయకుడి చేతివాటం

మైలవరం, న్యూస్‌టుడే : గ్రామ సచివాలయంలో పని చేస్తున్న సంక్షేమ సహాయకుని చేతివాటం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సేకరించిన సమాచారం మేరకు.. మండలంలోని పుల్లూరు గ్రామ సచివాలయం- 2లో సంక్షేమ సహాయకుడిగా పని చేస్తున్న నాగరాజు అనే వ్యక్తి వద్ద గత రెండు నెలల్లో సమయానికి అందుబాటులో లేక పింఛన్లు తీసుకొని వారి సొమ్ము ఉంది. ప్రతి నెలా పింఛన్ల పంపిణీ పూర్తయ్యాక మిగిలిన నగదును మండల పరిషత్ కార్యాలయంలో జమ చేయాలి. కానీ నాగరాజు సొంతానికి వాడుకోగా ఎవరికి తెలియలేదు. తర్వాత అతని వ్యవహారాన్ని గుర్తించి సొమ్ము తిరిగి చెల్లించాలని ఒత్తిడి చేశారు. ఒక నాయకుడి సహకారంతో చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు నగదును ఇటీవల చలానా రూపంలో కార్యాలయంలో జమ చేశారు. అధికారులు సైతం గుట్టు చప్పుడు కాకుండా చేతులు దులుపుకొన్నారు. దీనిపై ఎంపీడీవో అనురాధను సంప్రదించగా ఇలా స్పందించారు. సొమ్ము జమ చేయకుండా సొంతానికి వాడుకున్న విషయం నిజమేనన్నారు. మూడ్రోజుల కిందట రూ.1,92,500 రికవరీ చేసి, ఛార్జ్ మెమో ఇచ్చామన్నారు. వచ్చే నెల పింఛన్ల పంపిణీ నుంచి అతడిని తప్పించినట్లు తెలిపారు.

ఆర్థిక ఇబ్బందుల్లో ఆసరా

మైలవరం, న్యూస్‌టుడే : రైతుల ఆర్థిక ఇబ్బందుల్లో ఆసరాగా ఉండేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసి, ఆదుకుంటున్నట్లు ఏపీ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ డైరెక్టర్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. 'రైతన్నా.. మీకోసం' కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని కీర్తిరాయునిగూడెంలో రైతులతో కలిసి కరపత్రాలను ప్రదర్శించారు. మాజీ సర్పంచి నాగేశ్వరరావు, నాయకులు సాంబశివరావు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

కీర్తిరాయునిగూడెంలో కరపత్రాలు చూపుతున్న తెదేపా నాయకులు

గంపలగూడెం, న్యూస్‌టుడే : మండలంలోని కొత్తపల్లి, అనుములంక, కనుమూరులో 'రైతన్నా.. మీకోసం' కార్యక్రమం నిర్వహించినట్లు తెదేపా మండల అధ్యక్షుడు మానికొండ రామకృష్ణ తెలిపారు. తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు రాజేశ్వరరావు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కృష్ణారావు పాల్గొన్నారు.

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : మండలంలోని చీమలపాడులో జరిగిన కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు పీక్లా నాయక్, నాయకులు శ్రీనివాసరావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల నైపుణ్యాలు

మైలవరం, న్యూస్‌టుడే : స్థానిక లీలావతి గిరిజన పాఠశాలలో శనివారం నిర్వహించిన ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ ప్రదర్శనలో చిన్నారులు రూపొందించిన వివిధ అలంకరణలు ఆకట్టుకున్నాయి. పండ్లు, ఆకులతో దేవుళ్లు, నెమళ్లు, పలు రకాల జంతువుల బొమ్మలను తయారు చేశారు. చిన్నారుల్లో నైపుణ్యాలు, సృజనాత్మకత పెంచడానికి చేతితో తయారీ దోహదపడుతుందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉడతా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

లోక్ కల్యాణ్ మేళాతో లబ్ధి

చిరు వ్యాపారులకు చెక్కులు అందిస్తున్న అధికారులు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : లోక్ కల్యాణ్ మేళా చిరు వ్యాపారులకు ఎంతో సహాయకారిగా ఉంటుందని మెప్మా పీడీ మురళీ కృష్ణప్రసాద్ అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎస్‌బీఐలో 40 మంది చిరు వ్యాపారులకు శనివారం చెక్కులను అందజేశారు. బ్యాంకు మేనేజర్ వంశీ కృష్ణ, మెప్మా అధికారులు సుగుణ, సుధారాణి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

విజయవాడ తూర్పు

ప్రతిభ చూపి.. బహుమతులు సాధించారు

విజేతలతో హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు

పటమట, న్యూస్‌టుడే : పటమటలోని గోవింద రాజులు మున్సిపల్ పాఠశాలలో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు పెట్టారు. పోటీల్లో ప్రథమ బహుమతి ఎం.దామిని (9వ తరగతి), ద్వితీయ బహుమతి ఎ.స్నేహ (9వ తరగతి), తృతీయ బహుమతి ఎస్‌కె.ఇస్మాయిల్ (9వ తరగతి) సాధించారు. వీరికి హెచ్‌ఎం ఎం.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు సురేష్, హేమలత, పాల్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

దాతకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న దేవస్థానం ఛైర్మన్ వెంకటరాజు

వాడపల్లి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లిలో వేంకటేశ్వరస్వామివారి నిత్యాన్నదాన పథకానికి విజయవాడ లబ్బీపేట (భాస్కిన్ రోబిన్స్)కు చెందిన లేళ్లపల్లి నారాయణ, రేవతి దంపతులు రూ.1,00,116 విరాళాన్ని శనివారం సమర్పించారు. స్వామివారి దర్శనం అనంతరం జ్ఞాపిక, ప్రసాదాలను దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు అందించి అభినందించారు.

గృహకల్ప పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

లబ్ధిదారులతో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తదితరులు

పటమట, న్యూస్‌టుడే : పీఎంఏవై- ఎన్టీఆర్ గృహకల్ప పథకాన్ని అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. తూర్పు నియోజకవర్గంలో ఇల్లు నిర్మించుకుంటున్న వారికి కూటమి పార్టీ నాయకుల తరఫున ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామని ఆయన ప్రకటించారు. శనివారం ఆటోనగర్‌లోని పార్టీ కార్యాలయంలో పీఎంఏవై- ఎన్టీఆర్ గృహకల్ప పథకంలో భాగంగా 62 మందికి మంజూరైన పత్రాలను ఆయన అందజేశారు. పత్రాలతో పాటు వారికి ఎమ్మెల్యే తన సొంత నిధుల నుంచి నూతన వస్త్రాలు బహూకరించారు. జనసేన తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమ్మిశెట్టి వాసు, కార్పొరేటర్ ఉమ్మడి ప్రసాద్, గృహ నిర్మాణశాఖ ఈఈ డి.కపిల్, డీఈఈ విజయబాబు, రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు డైరెక్టర్ దయాల శిరీష గాంధీ, డివిజన్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల నిర్వహణలో అలసత్వం వద్దు

సిబ్బందికి సూచనలిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగర ప్రజలకు అసౌకర్యాలు కలగకుండా అధికారులు వ్యవహరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సూచించారు. నగరంలోని బందరు రోడ్డు, బెంజిసర్కిల్, జాతీయ రహదారి, సర్వీసు రోడ్డు, రాణిగారితోట ప్రాంతాల్లో ఆయన శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రధానంగా కార్పొరేషన్లోని శాఖలన్నీ సమన్వయంతో పని చేసి.. ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని, వారికి మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. మరోవైపు సమస్యలు వేగంగా పరిష్కరించాలని తెలిపారు. ప్రధానంగా పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణలో అలసత్వం చూపొద్దని, లోపాలు లేకుండా చూసుకోవాలని అన్నారు. ఇంజినీరింగ్, ప్రజారోగ్యం, ఉద్యాన విభాగం అధికారులు కలిసి పని చేస్తే నగరాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు వీలుంటుందని అన్నారు. వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. రాణిగారితోట ప్రాంతంలో అన్న క్యాంటీన్‌ను పరిశీలించి ఆహారం నాణ్యంగా వడ్డించాలని సూచించారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రహదారులకు మరమ్మతులు.. గుంతల పూడ్చివేతలు

- రూ.307.56 కోట్లతో అంచనాలు
- మౌలిక వసతులకు ఖర్చు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

పాడైన రహదారిలో మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

నగరంలో రహదారుల మరమ్మతులు, గుంతలు పూడ్చేందుకు నగరపాలక సంస్థ చర్యలు చేపట్టింది. వర్షాకాలం వెళ్లి, చలికాలం రావడంతో పనుల్లో వేగం పెంచారు. అందుకు రూ.307.56 కోట్ల వ్యయంతో అంచనాలు వేయగా, సకాలంలో పూర్తి చేసి, సమస్యలు ఉత్పన్నం కాకుండా, ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. ☛ ఈ పనుల్లో భాగంగా తారు, సిమెంట్ రోడ్లకు మరమ్మతులు, గుంతలు పూడ్చుతారు. పశ్చిమంలో రహదారుల మరమ్మతులు, గుంతలు పూడ్చేందుకు రూ.44.29 లక్షలతో అంచనా వేయగా, మధ్యలో రహదారుల మరమ్మతులకు రూ.97.10 లక్షల వ్యయం, తూర్పులో రూ.1.67 కోట్లతో అంచనాలు వేశారు. 3 నియోజకవర్గాల్లోని పలు డివిజన్లలో ఇప్పటికే పనులు మొదలు పెట్టగా, వర్షాకాలంలో ముందుకు సాగలేదు. ప్రస్తుతం వేగాన్ని పెంచి ప్రధాన, అంతర్గత రహదారుల వెంట సీసీ, బీటీతో మరమ్మతులు చేస్తారు. గుంతలు పూడ్చుతారు.

తూర్పు నియోజకవర్గం	వ్యయం అంచనా రూ.లక్షల్లో
● 3, 4, 5 డివిజన్లలో మరమ్మతులు	18.63
● 4వ డివిజన్లో ప్యాచ్‌వర్క్స్	16.18
● 4వ డివిజన్లో మరమ్మతులు	17.31
● ఈఎస్ఐ, ఇతర రోడ్ల మరమ్మతులు	18.81
● 10వ డివిజన్లో మరమ్మతులు	9.85
● 7వ డివిజన్లో మరమ్మతులు	7.25
● 6,7,8,10 డివిజన్లో మరమ్మతులు, డ్రెయిన్‌పై శ్లాబులు	12.34
● 8వ డివిజన్లో యూజీడీ, రహదారుల మరమ్మతులు	9.68
● అళ్ల చల్లారావు రోడ్డు, మహితా పబ్లిక్ స్కూలు రోడ్డు, ఇతర రోడ్లకు	4.78
● 18, 20, 21, 22 డివిజన్లలో మరమ్మతులు	3.27
● 10, 11, 12, 13, 14 డివిజనల్లో మరమ్మతులు	13.83
● 13వ డివిజన్లో యూజీడీ ట్రెంచ్‌లైన్, మరమ్మతులు	10.82
● 9, 10, 11, 12, 13, 14 డివిజన్లలో మరమ్మతులు	18.20
● 15, 16, 17, డివిజన్లలో గుంతలకు	5.22

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

ఆటోనగర్, న్యూస్‌టుడే : విద్యుత్తు తీగల మరమ్మతుల నేపథ్యంలో ఆటోనగర్ ఉప కేంద్రం పరిధి ఐలా ఫీడర్ పరిధిలో ఆదివారం ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఒకటి, రెండో క్రాస్ మధ్యలోని 4, 5, 6 రోడ్లు.. రెండు, మూడో క్రాస్ మధ్య 4, 5, 6 రోడ్లు, మూడో క్రాస్‌లోని 4, 5, 6 రోడ్లు.. నాలుగో క్రాస్‌లో ఐదు, కాటా రోడ్డు.. నాలుగు, ఐదో క్రాస్‌లో 5వ రోడ్డులో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ఏడుకొండలు తెలిపారు.

రాష్ట్ర భవిష్యత్తు నిర్దేశంలో ఉపాధి అధికారులది కీలకపాత్ర

మాట్లాడుతున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : దిగ్గజ కార్పొరేటు సంస్థలు భారీ పెట్టుబడులతో రాష్ట్రంలో సంస్థలు ఏర్పాటు చేయనున్నాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఈ తరుణంలో పట్టభద్రులను ఉద్యోగ సన్నద్ధులుగా తీర్చిదిద్ది.. రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించడంలో ఉపాధి అధికారులు కీలకపాత్ర వహించాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ శిక్షణ ఉపాధి అధికారుల సమాఖ్య, పీబీ సిద్ధార్థ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఇంజినీరింగ్, డిగ్రీ ఉపాధి విభాగం అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని శనివారం కళాశాలలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై సుభాష్ మాట్లాడారు. ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు, ఐటీ అసోసియేషన్ ఆఫ్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నే ఇంద్రజిత్, ఇన్ఫోసిస్ విశాఖపట్నం సెంటర్ హెడ్ నర్రా సురేశ్, హెచ్.సి.యల్ టెక్నాలజీ విజయవాడ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ క్లబ్ అధ్యక్షుడు బొర్రా సురేశ్‌బాబు, పీబీ సిద్ధార్థ కళాశాల డీన్ ఆచార్య రాజేశ్ సి.జంపాల, ఆంధ్రప్రదేశ్ శిక్షణ ఉపాధి అధికారుల సమాఖ్య అధ్యక్షుడు ఎస్‌వీ సురేంద్రబాబు, కార్యదర్శి జగదీశ్, సంయుక్త కార్యదర్శులు కావూరి శ్రీధర్, హిమబిందు తదితరులు పాల్గొన్నారు. వివిధ కళాశాలల ఉపాధి అధికారులు హాజరయ్యారు.

ఆకట్టుకున్న చిన్నారుల విచిత్ర వేషధారణలు

విచిత్ర వేషధారణలో చిన్నారుల ప్రదర్శన

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : హెల్త్‌వర్సిటీ సమీపంలోని గుణదల సెయింట్ జాన్స్ పాఠశాలలో మూడు రోజులుగా జరుగుతున్న విచిత్ర వేషధారణ పోటీలు శనివారంతో ముగిశాయి. మకావ్ ప్యారెట్, ఫ్లవర్ పాట్, వాషింగ్ మెషిన్, వింటేజ్, శకుంతల, వరహావతారం, జెల్లీ ఫిష్, కాంతారా, మోడ్రన్ పీకాక్, లోటస్ పాత్రలు ఆకట్టుకున్నాయి. పాఠశాల అధ్యక్షులు బి.మోనికా, కరస్పాండెంట్ సుమన్ త్యాగరాజ్ విద్యార్థులను అభినందించారు. పోటీల్లో 242 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో 100 మందికి బహుమతులను ముఖ్య అతిథులు డాక్టర్ల అనురాధ, శ్రీవాణి, డి.స్వరాజ్యం అందించారు. పాఠశాల సీఈవో కె.రామభరణి, ప్రిన్సిపల్ పద్మ పర్యవేక్షించారు.

బీపీఎస్ సద్వినియోగం చేసుకోండి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం (బీపీఎస్)ను నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. అక్రమ నిర్మాణాలు, అనుమతి లేని కట్టడాలు, ప్లానుకు భిన్నంగా నిర్మించిన భవనాలను ఈ పథకం కింద క్రమబద్ధీకరించుకునేందుకు అవకాశం కల్పించినందున ప్రజలు స్పందించాలని సూచించారు. అందుకు బీపీఎస్ కింద అక్రమ కట్టడాలను క్రమబద్ధీకరించుకోని పక్షంలో ఆయా భవనాలను గుర్తించి కూల్చివేస్తామని, మరోవైపు భవిష్యత్తులో వాటిని రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు అవకాశం లేకుండా చేస్తామని తెలిపారు. మరీ ముఖ్యంగా సంబంధిత అక్రమ నిర్మాణాలను అమ్మేందుకు, కొనేందుకు అవకాశం ఉండదని, సంబంధిత రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను బ్లాక్ చేస్తామని హెచ్చరించారు. ఫలితంగా అక్రమ నిర్మాణాల పేరు మార్పు (మ్యుటేషన్), ఆయా ఆస్తి బదలాయింపునకు కూడా వీలుండదని విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆయన సూచించారు. ప్రజలు తమ అక్రమ కట్టడాలను వెంటనే దరఖాస్తు చేసుకోని పక్షంలో ఆమోదిత ప్లానుకు భిన్నంగా నిర్మించిన అన్ని కట్టడాలను చట్టప్రకారం తొలగిస్తామని హెచ్చరించారు.

అక్రమ కట్టడాల కూల్చివేత.. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగరంలోని పలు అక్రమ కట్టడాలను శనివారం పట్టణ ప్రణాళికాధికారులు కూల్చివేశారు. మరోవైపు వీటి కూల్చివేతకు సోమవారం నుంచి నగరంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. లబ్బీపేట, పటమట ప్రాంతాల్లో అక్రమంగా నిర్మించిన పలు నిర్మాణాలు, దుకాణాలను గుర్తించి కూల్చివేశారు. కార్యక్రమంలో ప్రణాళికాధికారి మోహన్‌బాబు, క్షేత్రస్థాయి ప్రణాళికాధికారులు, ప్లానింగ్ సెక్రటరీ పాల్గొన్నారు.

పరిశోధనాత్మక పెంపునకు విజ్ఞాన ప్రదర్శనలు దోహదం

నమూనాలను పరిశీలిస్తున్న సీఐ పవన్ కిషోర్

పటమట, న్యూస్‌టుడే : చిన్నారుల్లో పరిశోధనాత్మకతను పెంచేందుకు పాఠశాలల్లో నిర్వహిస్తున్న విజ్ఞాన ప్రదర్శనలు దోహదం చేస్తాయని పటమట సీఐ వి.పవన్‌కిషోర్ అన్నారు. శనివారం పటమటలోని నిర్మల కాన్వెంట్‌లో నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శన సందర్శించారు. పాఠశాల విద్యార్థులు రూపొందించిన శాస్త్రీయ నమూనాలు ఆకట్టుకున్నాయి. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ పవన్ కిషోర్ విద్యార్థులు రూపొందించిన నమూనాలను పరిశీలించి వారిని అభినందించారు. అనంతరం విజేతలకు స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ గిలి ఆంటోనితో కలిసి బహుమతులను అందజేశారు. అధ్యాపకులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న అధికారులు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలోని పలు వ్యాపార సంస్థలు, పాఠశాలలు, సినిమా థియేటర్లు, ఆసుపత్రి యాజమాన్యాలు అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ అగ్నిమాపక విభాగం అధికారులు ఆదేశించారు. నగరంలోని గుణదల, ఇతర ప్రాంతాల్లో పలు థియేటర్లను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి, అగ్ని ప్రమాదాల నివారణకు యాజమాన్యం తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణకు ప్రతి వ్యాపార సంస్థ తమ పరిధిలో నివారణ పరికరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. నివారణ పరికరాలను ఉపయోగించే విధానంపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని అన్నారు. నగరంలోని ప్రతి వ్యాపార సంస్థ తమ పరిధిలో అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. వ్యాపార సంస్థల యాజమాన్యం తప్పనిసరిగా ఫైర్ స్ప్రింక్లర్లు, స్మోక్ డిటెక్టర్లు, స్మోక్ అలారం అమర్చుకోవాలని సూచించారు. వ్యాపార సంస్థల చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ అమర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అధికారులు మాల్యాద్రి, కె.నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

మార్కులు తక్కువ వచ్చాయని తండ్రి మందలింపు

ఇంటి నుంచి వెళ్లిపోయిన బాలుడు

ఆచూకీ కనిపెట్టిన మాచవరం పోలీసులు

పటమట, న్యూస్‌టుడే : గుణదలకు చెందిన 14 ఏళ్ల బాలుడు ఓ ప్రైవేట్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. ఇటీవల జరిగిన పరీక్షల్లో మార్కులు తక్కువ వచ్చాయని శుక్రవారం రాత్రి తండ్రి మందలించాడు. దీంతో శనివారం ఉదయం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు సమీప ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేక మాచవరం పోలీసులకు తెలిపారు. దర్యాప్తు ప్రారంభించిన వారు సీసీ ఫుటేజ్ ఆధారంగా బాలుడు రైల్వే స్టేషన్‌కు వెళ్లి బందర్ రైలు ఎక్కినట్లు గుర్తించారు. దీంతో అక్కడి పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు బందరు రైల్వే స్టేషన్‌లో ఉన్న బాలుడిని గుర్తించారు. అనంతరం మాచవరం స్టేషన్‌కు తీసుకువచ్చి కౌన్సెలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు

నియమాలు పాటించకుంటే జరిమానా

డ్రోన్ కెమెరాలతో పోలీసుల పర్యవేక్షణ

న్యూస్‌టుడే, పటమట

మహానాడు జంక్షన్ వద్ద డ్రోన్ కెమెరాతో నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారుల వీడియో సేకరిస్తున్న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రమేష్

ట్రాఫిక్ నియమాలు పాటించని వాహనదారులకు డ్రోన్ కెమెరాతో పాటు కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఝలక్ ఇస్తున్నాయి. ట్రాఫిక్ పోలీసులు ఆపితే జరిమానా విధిస్తారనే అభిప్రాయంలో కొంతమంది వాహనదారులు ఉన్నారు. శిరస్త్రాణం ధరించకుండా.. సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్.. ట్రిపుల్ రైడింగ్ చేస్తూ నిబంధనలు పాటించట్లేదు. ట్రాఫిక్ పోలీసులు ఆపి అపరాధ రుసుం విధించడం పాత పద్ధతి. తాజాగా నగరంలోని మహానాడు కూడలి, రామవరప్పాడుతో పాటు పలు రద్దీ కూడళ్లలో సీసీ కెమెరాల ఫుటేజ్ ద్వారా నిబంధనలు పాటించని వాహనదారులకు అపరాధ రుసుం విధిస్తున్నారు. ఇప్పటి వరకు డ్రోన్ కెమెరాలు ట్రాఫిక్ రద్దీని గమనించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు చేరవేసేవి. ప్రస్తుతం డ్రోన్ల ద్వారా వీడియో పుటేజ్ చిత్రీకరించి ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వాహనదారులకు జరిమానా విధిస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు లేరనుకుని నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులకు పోలీసులు కళ్లెం వేస్తున్నారు. శనివారం ఒక్క మహానాడు జంక్షన్ వద్ద డ్రోన్ కెమెరా ద్వారా 25 మంది వాహనదారులకు జరిమానా విధించారు.

'క్రీడలతో మానసిక, శారీరక దారుఢ్యం

క్రీడాకారులకు క్రీడాజ్యోతిని అందజేస్తున్న ఎంఆర్ లలిత్‌బాబు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: క్రీడలు ఆడితే మానసిక, శారీరక దారుఢ్యం పెంపొందుతుందని గ్రాండ్ మాస్టర్ ముసునూరి రోహిత్ లలిత్‌బాబు పేర్కొన్నారు. నిడమానూరులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ క్రీడా వార్షిక దినోత్సవానికి శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం ఆటలు, క్రీడల విషయంలో నిబద్ధతతో ఉందని, విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి, క్రీడాజ్యోతి వెలిగించారు. విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. క్రీడా పోటీల విజేతలకు లలిత్‌బాబు, పాఠశాల డైరెక్టర్ పరిమి పవన్‌చంద్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కడియాల ప్రవీణ్‌కుమార్, ప్రిన్సిపల్ ఎం.ఎస్.భువనేశ్వరన్, ప్రో-వైస్ ఛైర్మన్ పరిమి నరేంద్రబాబు, అకడమిక్ డైరెక్టర్ డేవిడ్ రాజ్, వైస్ ప్రిన్సిపల్ సంజయ్‌కుమార్ భాటియా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భక్తుల సౌలభ్యం కోసమే 'భవానీ దీక్షా 2025' యాప్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: 'భవానీ దీక్షా 2025' మొబైల్ యాప్‌ను దీక్షాధారులు, భక్తులు వినియోగించుకోవాలని దుర్గగుడి ఈవో శీనానాయక్ సూచించారు. ఇంద్రకీలాద్రిపై డిసెంబరు 11 నుంచి 15 వరకు శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భవానీ దీక్షల విరమణ పురస్కరించుకొని శనివారం నిర్వహించిన అధికారుల సమావేశంలో ఈవో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా శీనా నాయక్ మాట్లాడుతూ.. భవానీ దీక్షల విరమణ ఐదు రోజులు ఆర్జిత సేవా టికెట్లు విక్రయాలు నిలిపి వేసినట్లు ప్రకటించారు. డిసెంబరు 4న కలశ జ్యోతి ఉత్సవానికి అవసరమైన ఏర్పాట్లలో లోపాలకు తావు లేకుండా చేపట్టాలని అధికారులకు సూచించారు. అధికారులు పాల్గొన్నారు.

సింగిల్ టెండర్ తిరస్కారం

పలు ప్రతిపాదనలకు ఆమోదం ✦ స్థాయీ సంఘ సమావేశంలో నిర్ణయాలు

స్థాయీ సంఘ సమావేశం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : గాంధీపార్కు కార్ల పార్కింగ్, ఎస్‌బీఐ ద్విచక్ర వాహన పార్కింగ్‌కు సింగిల్ టెండరు దాఖలు కాగా స్థాయీ సంఘం సభ్యులు తిరస్కరించారు. సింగిల్ టెండరు పార్కింగ్ అక్రమాలపై 'ఈనాడు'లో ఈనెల 4న 'ఇది కాదా.. నిలువు దోపిడీ' శీర్షికన కథనం ప్రచురితం కాగా సీఎంవో తీవ్రంగా స్పందించి కార్పొరేషన్ అధికారులకు నోటీసులు జారీచేసి, వివరణ కోరింది. దీంతో సింగిల్ టెండరు ప్రతిపాదనను శనివారం స్థాయీ సంఘం ముందుకు తేగా తిరస్కరించారు. పార్కింగ్ టెండరు ద్వారా జీఎంఆర్ సంస్థ రూ.49,31,062కు దక్కించుకునేందుకు యత్నించింది. దీనిపై సీఎంవో అభ్యంతరం వ్యక్తం చేయగా తిరస్కరించారు. కెనాల్ రోడ్డు పార్కింగ్‌ను లీజు టెండర్ కోసం ఇద్దరు పోటీపడగా, రూ.5,71,26,130 లీజు ధర పలికినా తిరస్కరించారు. పాతబస్తీ కేబీఎన్, చిట్టూరి పార్కింగ్ సెల్లార్ల పార్కింగ్ లీజును 11.11 శాతం పెంచి పొడిగించారు. కార్పొరేషన్ మెయిన్ ఆఫీసు రోడ్డు పార్కింగ్‌ను రూ.3.31 లక్షలకు కేటాయించారు.

'కళాశాల విద్యలో కూడా నిర్బంధ క్రీడలు రావాలి'

మాట్లాడుతున్న కృష్ణా వర్సిటీ ఉప కులపతి ఆచార్య రాంజీ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : ప్రస్తుతం ప్రైమరీ పాఠశాలల్లో క్రీడలతో పాటు విద్య అభ్యసించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, అదే విధంగా కళాశాల విద్యలో కూడా నిర్బంధ క్రీడలు రావాలని కృష్ణా విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య కె.రాంజీ అభిప్రాయపడ్డారు. సిద్ధార్థ అకాడమీ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా స్థానిక పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో ఎస్‌డీఎంఎస్ సిద్ధార్థ మహిళా కళాశాల ఇండోర్ స్టేడియంలో రెండు రోజుల పాటు జరిగే 50వ రాష్ట్ర స్థాయి కళాశాల అధ్యాపకుల బ్యాడ్మింటన్ టోర్నీ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'కృష్ణా తరంగ్' పేరుతో వర్సిటీ అంతర్ కళాశాలల సాంస్కృతిక పోటీలను వచ్చే నెల 4న రుద్రవరంలోని వర్సిటీ ప్రాంగణంలో నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం బ్యాడ్మింటన్ టోర్నీని అధికారికంగా ప్రారంభించినట్లు ప్రకటించారు. రాకెట్ చేత బట్టి కోర్టులో ఆడి అధ్యాపకులను ఉత్సాహపరిచారు. ఏపీ టీచర్స్ బ్యాడ్మింటన్ సంఘ కార్యదర్శి పి.అంకమ్మ చౌదరి మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి సుమారు 300 మంది అధ్యాపకులు పోటీలో తలపడేందుకు వచ్చారని చెప్పారు. సిద్ధార్థ అకాడమీ సంయుక్త కార్యదర్శి సీహెచ్ కృష్ణారావు, అకడమిక్ అడ్వైజర్ ఎల్‌కే మోహనరావు, ఏపీ టీచర్స్ బ్యాడ్మింటన్ సంఘ అధ్యక్షుడు ఎం.వీరభద్రరావు, ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా కళాశాల ప్రిన్సిపల్ వీవీవీఎస్ కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.పద్మజ, పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.రమేష్ పాల్గొన్నారు.

ప్రజల కోసమే ప్రజాదర్బార్

పటమట: ప్రజల సమస్యలు తెలుసుకుని, పరిష్కార మార్గాలు చూపడమే ప్రజా దర్బార్ లక్ష్యమని 10వ డివిజన్ కార్పొరేటర్ దేవినేని అపర్ణ అన్నారు. శనివారం 10వ డివిజన్ ఫన్‌టైమ్స్ క్లబ్ సమీపంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవినేని అపర్ణ పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఎక్కువగా వినతిపత్రాలు వస్తున్నాయని చెప్పారు. వీఎంసీ అధికారులు, నాయకులు ఎం.జయప్రకాష్, పి.జగన్మోహన్‌రావు, పి.దర్శిత్, బెజవాడ నజీర్, సీహెచ్ వాసు, డి.చంద్రశేఖరరావు, రామారావు పాల్గొన్నారు.

కొండలరావుకు మూడు రోజుల కస్టడీ

ఈనాడు - అమరావతి: అగ్నిమాపక శాఖలో వెబ్‌సైట్, యాప్ రూపకల్పన, ట్యాబ్‌ల కొనుగోలులో అక్రమాలపై నమోదైన కేసులో కొండలరావు (ఏ4)ను కస్టడీకి ఇస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది. వారం రోజులు కస్టడీకి కావాలని ఏసీబీ దాఖలు చేసిన పిటిషన్‌పై శనివారం అనిశా కోర్టు తీర్పు ఇచ్చింది. డిసెంబరు 1 నుంచి 3 వరకు కస్టడీకి అనుమతిస్తున్నట్లు ఉత్తర్వుల్లో న్యాయాధికారి భాస్కరరావు పేర్కొన్నారు.

నేడు మహావతార్ బాబాజీ జన్మ దినోత్సవం

పటమట, న్యూస్‌టుడే : పటమటలోని నల్లూరు వారి కల్యాణ మండపంలో ఆదివారం మహావతార్ బాబాజీ జన్మ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. సంగీత ధ్యానం, సాంస్కృతిక కార్యక్రమాలు, ముఖ్య అతిథుల జ్ఞాన సందేశాలతో పాటు సాయంత్రం మహా కరుణ మెగా శాకాహార ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రాథమిక నిర్ధారణతో క్యాన్సర్ చికిత్స సులభం

కృష్ణలంక, న్యూస్‌టుడే : క్యాన్సర్ ప్రాథమిక నిర్ధారణతో సులభంగా చికిత్స చేయించుకోవచ్చని వేమన సాంస్కృతిక వేదిక కన్వీనర్ ఎన్.హరినారాయణ అన్నారు. రాణిగారితోటలో సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో శనివారం హెచ్‌సీజీ క్యాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో క్యాన్సర్ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రొస్టేట్ గ్రంథి, మహిళలకు గర్భసంచి క్యాన్సర్, సీఏ-125 పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పెద్ద మొత్తంలో ఖర్చయ్యే నిర్ధారణ పరీక్షలను ఉచితంగా అందజేస్తున్నట్లు చెప్పారు. శిబిరంలో 56 మందికి పరీక్షలు చేసి.. నివేదికలను వారంలో అందించనున్నట్లు చెప్పారు. వైద్యులు సుచరిత్ర, షేక్ ఆసిఫ్, వైద్య సిబ్బంది, టి.చంద్రశేఖర్, వై.కృష్ణ, కోటిరెడ్డి, మోహనరావు, లక్ష్మి పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

పుస్తక పఠనంతో ప్రయోజనాలు

కార్యక్రమంలో ఫాదర్ కిరణ్ కుమార్ తదితరులు

కరెన్సీనగర్: డిజిటల్ యుగంలో పుస్తక పఠనంతో ప్రయోజనాలను విద్యార్థి దశలోనే గుర్తించాలని ఆంధ్రా లయోల కళాశాల డిగ్రీ వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ జి.కిరణ్ కుమార్ అన్నారు. కళాశాల ఫాదర్ గొర్డెన్ గ్రంథాలయం ఆధ్వర్యంలో రష్మి బన్సాల్ రచించిన 'ఐ హ్యావ్ ఏ డ్రీమ్' పుస్తక సమీక్ష కార్యక్రమం శనివారం కళాశాలలో నిర్వహించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని జి.దామిని పుస్తకాన్ని సమీక్షిస్తూ.. వివిధ రంగాల్లో దేశ ప్రగతికి సాయపడిన 20 మంది ప్రముఖుల సాహసోపేత కార్యకలాపాలను వివరించింది. ముఖ్యంగా కేజ్రీవాల్ (న్యూదిల్లీ, మాజీ ముఖ్యమంత్రి), బిందేశ్వర్ పాతక్ (సులభ్ కాంప్లెక్స్), ఇశీతా ఖన్నా (టూరిజం), దీనబంధు సాహు (సముద్రపు నాచు నుంచి ఉత్పత్తులు) ఎలా సాధించారో పుస్తకంలో వివరించారని పేర్కొంది. ఏదైనా ఒక రంగంలో కొత్త విషయాన్ని ఆచరణలో పెట్టాలంటే ఎదురు వచ్చే వివిధ రకాలైన సవాళ్లను, ఇబ్బందులు ఎలా అధిగమించారని పుస్తకంలో వివరంగా తెలిపినట్లు ఆమె పేర్కొంది. 12 ఏళ్లుగా కళాశాలలో పుస్తకాల సమీక్ష చేస్తున్నామని గ్రంథాలయాధికారి జి.ఎ.ప్రసాదరావు వివరించారు. కార్యక్రమానికి చందన కావ్య సమన్వయకర్తగా వ్యవహరించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా // హోమ్ లోన్ సెంటర్-2, డి.నెం.54-15-1/బి, యలమంచిలి కాంప్లెక్స్, వెంకటేశ్వర నగర్, విజయవాడ,

ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నుండి వాహనములు కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యమును పొందియున్నారు. బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలను సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనములను స్వాధీనం చేసుకొని "ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగానే ఏది ఉన్నది ఉన్నట్లుగానే మరియు ఏది ఉంటే అది ఉన్నది ఉన్నట్లుగానే" వేలం ద్వారా దిగువ తెలిపిన తేదీన అమ్ముటకు నిర్ణయించినారు. వాహనముల లోన్ తాలూకు అసలు బకాయిసొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై ఇ-వేలమునకు ఆహ్వానించడమైనది.

వ.నెం.	ఋణగ్రహీత పేరు & ఖాతా నెం. & బ్రాంచి పేరు	వాహన వివరములు, రిజిస్ట్రేషన్ నెం., మోడల్	రిజర్వు ధర & ఇఎమ్‌డి	వేలం సమయం	వాహన వివరములకు సంప్రదించవచ్చు
1	చేకూరి గీతశ్రీ అకౌంట్ నెం.41416530373 బ్రాంచి: యన్ఆర్‌పి రోడ్ (40359)	Hyundai I20 Sportz AP39RL 2456 / 2022 / Petrol / ENGINE NO. G4LFNM328134	Rs.5,00,000/- & Rs.50,000/-	11.00 AM to 2.00 PM	8985644774 Murala Agency

ఇ-వేలం తేది మరియు సమయం: 15-12-2025, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు

బిడ్ పెంపుదల: బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.1,000/- లతో గుణింపు ఆన్‌లైన్‌లో హెచ్చించవలెను.

నియమనిబంధనలు: (1) రిజర్వు ధర కన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. (2) విజయవంతమైన పాటదారుడు బిడ్ మొత్తం మీద 15% మొత్తము వెంటనే చెల్లించవలెను, మిగిలిన సొమ్మును 7 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా ఇప్పటివరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. (3) వేలం వాయిదా వేయుటకు రద్దుచేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. (4) వాహనం రిజిస్ట్రేషన్ బాధ్యత విజయవంతమైన బిడ్డర్‌ది మాత్రమే మరియు రిజిస్ట్రేషన్ పేరు మారిన తరువాత మాత్రమే వాహనం ఇవ్వబడును. (5) వాహనం పార్కింగ్ యార్డు యొక్క అద్దె విజయవంతమైన బిడ్డర్ చెల్లించవలెను. (6) ఇతర వివరములకు అధీకృత అధికారి, SBI, హోమ్ లోన్ సెంటర్-2, డి.నెం.54-15-1/బి, యలమంచిలి కాంప్లెక్స్, వెంకటేశ్వర నగర్, విజయవాడ సెల్:9441127661 నందు మరియు ఇ-వేలం కొరకు please visit https://baanknet.com నందు సంప్రదించగలరు.

గమనిక: వాహనం యొక్క రిజిస్ట్రేషన్ పేరు మార్పునకు మొబైల్ నెం:8985644774 ను సంప్రదించగలరు మరియు వాహనం యొక్క రిజిస్ట్రేషన్ ఛార్జీలు విజయవంతమైన బిడ్డర్ చెల్లించవలెను.

తేది: 29-11-2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, SBI, యన్ఆర్‌పి రోడ్ బ్రాంచి, విజయవాడ

(c) eenadu

నందిగామ
•నందిగామ •జగ్గయ్యపేట

ఉపన్యసించి.. విజేతలుగా నిలిచి..

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట పట్టణం లోని విజ్ఞాన్‌స్కూల్లో శనివారం ఈనాడు, ఈటీవీ ఆధ్వ ర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'విద్యార్థు లపై చరవాణి ప్రభావం' అంశంపై జరిగిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన టి.మణికంత, ఇ.గ్రేస్‌జాస్మిన్, ఆర్.సంచనలకు పాఠశాల డైరెక్టర్ తన్నీరు సుధారాణి, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు బహుమతులు అందజేసి అభినందించారు.

బహుమతులు అందజేస్తున్న పాఠశాల ప్రతినిధులు

4న ఘంటసాల గానామృతం

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: అమర గాయకుడు ఘంటసాల జయంతి పురస్కరించుకొని డిసెంబరు 4న ఘంటసాల గానామృతం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కళారాధన సేవా సమితి అధ్యక్షులు మీసాల బాబ్జీ తెలిపారు. ఉదయం కోదాడ రోడ్డులోని ఘంటసాల విగ్రహం వద్ద జయంతి కార్యక్రమం, సాయంత్రం ఉక్కు కళావేదికలో ఘంటసాల గానామృతం సంగీత విభావరి ఉంటాయని వెల్లడించారు.

సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న సేవా సమితి ప్రతినిధులు

వాసవీ పెనుగొండ మండలం నామకరణంపై హర్షం

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: పెనుగొండ మండలాన్ని వాసవీ పెనుగొండ మండలంగా మార్చినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఎన్టీఆర్ జిల్లా వాసవీ సేవాసమితి ప్రతినిధులు శనివారం స్థానిక పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మంత్రి నారాలోకేశ్, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ రాజేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఛాంబర్ అధ్యక్షులు తాడేపల్లి సోమేశ్వరరావు, బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ కార్యదర్శి కొంకిమళ్ల మల్లు, వాసవీ సేవా సమితి రాష్ట్ర కార్యదర్శి కాకరపర్తి సోమేశ్వరరావు, జిల్లా గౌరవాధ్యక్షులు పేరూరి నరసింహారావు, అధ్యక్షులు యన్నాకుల రాంబాబు, పెనుగొండ రామకృష్ణ పాల్గొన్నారు.

పౌర హక్కులను వినియోగించుకోవాలి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : పౌర హక్కులను వినియోగించుకోవాలని తహసీల్దారు ఎన్.సురేష్‌బాబు కోరారు. శనివారం అడవి రావులపాడు ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అంటరానితనం ఉండకూడదని అన్నారు. డిప్యూటీ తహసీల్దారు రామ్మూర్తిరెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా వైద్యసాయం

నందిగామ, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వంలో ఏడాదిన్నర పాలనలో నందిగామ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వైద్య ఖర్చులకు లబ్ధిదారులకు రూ.3.50 కోట్లు మంజూరు చేశారని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలిపారు. స్థానిక కాకానినగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం 67 మందికి సీఎంఆర్‌ఎఫ్ నుంచి రూ.34.34 లక్షలు నిధులు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి పేద, మధ్య తరగతి వర్గాల వైద్యానికి ఇబ్బంది పడకూడదని సీఎం వెంటనే నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. దీంతోపాటు అన్ని వర్గాలకు లబ్ధి కలిగేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాజకీయాలకు అతీతంగా తన వద్దకు వచ్చిన వారికి సీఎంఆర్‌ఎఫ్ నిధులు మంజూరుకు సిఫార్సు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, పార్టీ నాయకులు వాసిరెడ్డి ప్రసాదు, కొండ్రగుంట శ్రీనివాసకుమార్, వీరంకి వీరాస్వామి, బొందలపాటి రామకృష్ణ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్న విప్ సౌమ్య పక్కన ప్రసాదు

పూర్వ విద్యార్థుల సాయం స్ఫూర్తిదాయకం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు అందిస్తున్న సహకారం స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య తెలిపారు. స్థానిక కాకాని వెంకటరత్నం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం 1991 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సహకారంతో పదో తరగతి విద్యార్థులకు గణితం, సామాన్యశాస్త్రం అభ్యసన సామగ్రిని ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఉపాధ్యాయ సంఘ నాయకుడు జిల్లేపల్లి సుధానంద్ మాట్లాడుతూ ఫోరమ్ ఫర్ స్టూడెంట్స్ పేరుతో విద్యార్థులకు సేవలు అందించడానికి తమ స్నేహితుల బృందం కృషి చేస్తుందని చెప్పారు. విద్యార్థులందరూ బాగా చదువుకుని ఉన్నత స్థానాల్లోకి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు జడ్.ఎస్.ప్రభుదాస్, బాలికల పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం ముక్కా సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, సుధానంద్

సొంతింటి కల.. సాకారం ఇలా..

పేదలకు కూటమి ప్రభుత్వం వరం ● పీఎంఏవై గ్రామీణ్ 2.0 సర్వేలో లబ్ధిదారుల గుర్తింపు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల సొంతింటి కలను తీర్చనున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యూనిట్ ధర పెంచి పేదలకు ఇళ్లను నిర్మించడానికి సర్వే చేయిస్తోంది. మొదట సొంత స్థలం ఉన్న వారికి పక్కా గృహాలు మంజూరు చేస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వంలో జగనన్న కాలనీలు ఏర్పాటు చేసినా ఎక్కువ మంది ఇళ్లు నిర్మించుకోలేదు. కూటమి ప్రభుత్వం ఆ కల సాకారం చేస్తోంది.

● ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ 2.0 సర్వే ద్వారా గ్రామాల్లో సర్వే చేయిస్తున్నారు. ఇది తుది దశకు చేరుకుంది. దీని ద్వారా సొంతంగా స్థలం ఉన్న 2422 మంది పేదలను గుర్తించి అర్హులుగా నమోదు చేశారు. గత వైకాపా ప్రభుత్వంలో ఒక్కో ఇంటికి రూ.1.80 లక్షలు మంజూరు చేశారు. తాజాగా కేంద్రం రూ.1.59 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష వంతున మొత్తం రూ.2.59 లక్షలు మంజూరు చేస్తున్నాయి. గతంలో జగనన్న కాలనీలో స్థలం ఇచ్చి పక్కాగృహం మంజూరైనా నిర్మించుకోని లబ్ధిదారులను, అసలు స్థలం లేని పేదలను ఈ సర్వేలో నమోదు చేయలేదు. వీరికి రెండో దశలో ఇళ్లు మంజూరు చేయనున్నారు. కూటమి ప్రభుత్వం ఒక్కో ఇంటి నిర్మాణానికి యూనిట్ ధర పెంచడంతో సొంతంగా స్థలం ఉన్న పేదల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. ప్రస్తుతం సర్వే తర్వాత లబ్ధిదారులు పునాదులు నిర్మించుకోడానికి అనుమతి ఇస్తారు. ప్రస్తుతం ప్రస్తుతం ఆవాస్ ప్లస్ యాప్‌లో సర్వే చేసి అర్హుల వివరాలు నమోదు చేశారు. తండ్రి, కుమారులకు వేర్వేరుగా రేషన్ కార్డులుంటే రెండు పక్కా గృహాలు ఒకే చోట నిర్మించుకునే వెసులుబాటు కల్పించడానికి ప్రభుత్వం సమాలోచన చేస్తోంది.

గొల్లమూడిలో సర్వే చేస్తున్న గృహ నిర్మాణ శాఖ ఏఈ వెంకటేశ్వరరావు

మండలం	గుర్తించిన లబ్ధిదారులు
నందిగామ	468
చందర్లపాడు	768
కంచికచర్ల	477
వీరులపాడు	709

సర్వేలో లబ్ధిదారుల గుర్తింపు

ఆవాస్ ప్లస్ యాప్‌లో సొంత స్థలం ఉన్న పేదల వివరాలు నమోదు చేస్తున్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ 2.0 కింద పేదల సొంతింటి కల నిజం చేయబోతున్నాం. సర్వే పూర్తయ్యాక లబ్ధిదారులు పునాదులు నిర్మించుకోడానికి అనుమతులిస్తారు. జగనన్న కాలనీల్లో ఇళ్లు మంజూరై నిర్మించుకోని వారికి ఈ పథకం వర్తించదు.

- లక్ష్మోజీ, నందిగామ గృహ నిర్మాణశాఖ డీఈఈ

పక్కా గృహం మంజూరుకు నిరీక్షణ

ప్రస్తుతం అద్దె ఇంట్లో ఉంటున్నాం. ఇళ్లు నిర్మించుకోడానికి స్థలం ఉంది. ప్రసుత్తం పునాదుల వరకు ఇంటిని నిర్మించాం. పీఎంఏవై గ్రామీణ్ 2.0 సర్వేలో పక్కా గృహం మంజూరు చేస్తే నిర్మించుకుంటా.

- గర్మిడి పుల్లమ్మ, తక్కెళ్లపాడు

రాజీనామా నిర్ణయం ఉపసంహరణ

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : వైకాపాకు రాజీనామా నిర్ణయాన్ని తాను ఉప సంహరించుకున్నానని వైస్ ఎంపీపీ ఆకుల హనుమంతరావు (రంగా) శనివారం తెలిపారు. ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ తనను విజయవాడ పిలిపించి చర్చించారని అన్నారు. దీంతో తాను రాజీనామా నిర్ణయాన్ని ఉప సంహరించుకున్నట్లు చెప్పారు.

నిత్యాన్నదానానికి విరాళం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: స్థానిక శ్రీతిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో నిత్యాన్నదానం పథకానికి మండలంలోని శివాపురం గ్రామానికి చెందిన లగడపాటి శంకర్ విరాళం అందజేశారు. అమ్మవారి ఆలయాన్ని శనివారం కుటుంబసభ్యులతో కలిసి సందర్శించారు. అన్నదానానికి రూ.11116 విరాళాన్ని ఆలయ సూపరింటెండెంట్ నాగేశ్వరరావుకు అందించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు అమ్మవారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలు అందించారు.

ఖాళీ స్థలం.. విష పురుగుల భయం

కంచికచర్ల పంచాయతీ పరిధిలోని మోడల్ కాలనీ, అరుంధతీ కాలనీ, జుజ్జూరు రోడ్, ఇందిరా కాలనీ, ప్రణీత కాలనీల్లో ఖాళీ స్థలాల్లో కంపచెట్లు, పిచ్చి మొక్కలు పెరిగి.. అడవులను తలపిస్తున్నాయి. స్థలాల యజమానులు వాటిని నిర్లక్ష్యంగా వదిలి పెట్టడంతో విష పురుగులకు ఆవాసంగా మారుతున్నాయి. ఇటీవల వచ్చిన వరదలకు ఖాళీ స్థలాల్లో చేరిన వరదనీరు నిల్వ ఉండి దుర్వాసనతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇచ్చి వాటిని శుభ్రం చేయించే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. **- కంచికచర్ల, న్యూస్‌టుడే**

పిచ్చి మొక్కలతో మోడల్ కాలనీలో స్థలం

పోలీసుల అదుపులో చిట్స్ నిర్వాహకురాలు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: చిల్లకల్లు గ్రామంలో చిట్స్ నిర్వహిస్తూ అనేకమందికి సొమ్ములు ఎగ్గొట్టిందన్న అభియోగంపై నమోదైన కేసులో పల్లెపు ప్రమీల అనే మహిళను చిల్లకల్లు పోలీసులు శనివారం కోర్టు వద్ద అదుపులోకి తీసుకున్నారు. పలువురికి రూ.1.5 కోట్ల మేర బాకీ పడినట్లు ఏడాది కిందట పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ తర్వాత గ్రామం నుంచి వెళ్లిపోయిన మహిళ శనివారం కోర్టులో లొంగిపోతున్నట్లు తెలుసుకున్న బాధితులు చిల్లకల్లు పోలీసులను ఆశ్రయించగా వారు బాధితులతో కోర్టు వద్దకు వచ్చి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. దీనిపై ఆమె తరఫు న్యాయవాది శోభ అభ్యంతరం వ్యక్తం చేయగా ఎస్సై సూర్యశ్రీనివాస్, బాధితులు, నిందితురాలు, న్యాయవాదితో చర్చలు జరిపి ఆమెను అదుపులోకి తీసుకునేందుకు ఒప్పించడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం చిల్లకల్లు పోలీసులు ఆమెపై గత ఫిర్యాదుల మేర కేసు నమోదు చేశారు.

అవగాహన సదస్సు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే, న్యూస్‌టుడే: వత్సవాయి మండలం కంభంపాడు గ్రామంలో శనివారం రాత్రి సర్కిల్ పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. రూరల్ డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసీపీ తిలక్ సదస్సులో పాల్గొని సైబర్ నేరాలు, పోక్సో చట్టం, చోరీల నియంత్రణపై ప్రసంగించారు. సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై ఉమామహేశ్వరరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పంటల రక్షణకు జాగ్రత్తలు తీసుకోండి

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వం చేపట్టిన రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో భాగంగా శనివారం ఏడీఏ భవాని, కేవీకే శాస్త్రవేత్తలు గుండ్రాయి, మల్లాపురం గ్రామాల్లో పర్యటించి అన్నదాతలను కలిసి పలు సూచనలు చేశారు. దిత్వా తుపాన్ హెచ్చరికలు దృష్టిలో ఉంచుకొని పంటల రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మార్కెటింగ్ మెలకువల గురించి వివరించారు. జగ్గయ్యపేట మార్కెట్‌యార్డ్‌లో రైతుల ధాన్యాన్ని ఆర్డీవో బాలకృష్ణ పరిశీలించి పలు సూచనలు చేశారు. తహసీల్దార్ మనోహర్, ఇన్‌ఛార్జి ఏవో వి.రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌జీవో సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట తాలూకా ఎన్‌జీవో సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా ఆరేపల్లి కుమార్, టి.బాబూరావు ఎన్నికయ్యారు. శనివారం జగ్గయ్యపేట ఎన్‌జీవో హోమ్‌లో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.సత్యనారాయణరెడ్డి, పి.రమేష్ సమక్షంలో కార్యవర్గ ఎన్నిక, ప్రమాణస్వీకారం జరిగాయి. సహాధ్యక్షులుగా బి.వెంకట్రావ్, ఉపాధ్యక్షులుగా విజయవర్ధన్, బి.పుల్లారావు, పి.ధనలక్ష్మి, సంయుక్త కార్యదర్శులుగా ఎం.వామనసాయి, కె.అశ్వనీప్రసాద్, కె.మహబూబ్ సుభాని, మహిళా సంయుక్త కార్యదర్శిగా బి.ఉషారాణి, కోశాధికారిగా ఎ.శివకోటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రామకృష్ణ, సహాయ ఎన్నికల అధికారి నజీరుద్దీన్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు వేమూరి ప్రసాద్, ఉపాధ్యక్షులు ఎం.రాజబాబు, ఆర్.శ్రీనివాసరావు, కె.శివారెడ్డి వివిధ యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన ప్రమాణస్వీకార సభలో నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి రావాల్సిన ప్రయోజనాలు, రాయితీలు, ఉద్యోగ భద్రత గురించి ప్రస్తావించారు.

నూతన కార్యవర్గ సభ్యులతో జిల్లా నాయకులు

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM
జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

❖ చందర్లపాడులోని నందిగామ రోడ్డు వెంబడి రెండు, రెడ్డి బజారులో మూడు వీధి దీపాలు వెలగటం లేదని 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా పంచాయతీ కార్యదర్శి సాయిరాం దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు. ఆయన స్పందించి దీపాలు ఏర్పాటు చేయించారు. ❖ చందర్లపాడు పంచాయతీ పరిధిలోని [illegible]లో రెండు వీధి దీపాలు వెలగటం లేదని స్థానికులు ఫిర్యాదు చేశారు. పంచాయతీ కార్యదర్శి స్పందించి దీపాలు ఏర్పాటు చేయించారు. ❖ స్థానిక [illegible], పడమట బజారు, బొప్పన్నపాడు రోడ్డు వెంబడి మురుగు కాలువలు పూడి.. మురుగు నిలిచి.. దుర్వాసన వస్తోందని పంచాయతీ కార్యదర్శికి స్థానికులు సూచించారు. ఆయన పారిశుద్ధ్య కార్మికులతో కాలువల్లో పూడిక తీయించారు. **- చందర్లపాడు, న్యూస్‌టుడే**

అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయరా?

పేదల కడుపు నింపేందుకు తక్కువ ధరకే ఆహారాన్ని అందించాలని 2014-19 కాలంలో అప్పటి తెదేపా ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ప్రారంభించింది.

ఆగిన భవన నిర్మాణం

వీటిని నిర్వహించేందుకు ప్రత్యేకంగా భవనాలను పలు చోట్ల నిర్మించింది. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం వీటిని మూసివేయడంతో వాటితో పాటు నిర్మాణంలో ఉన్న భవనాలను వదిలి పెట్టింది. ఇలా కంచికచర్లలో మండల కార్యాలయం ఆవరణలో భవన నిర్మాణం ప్రారంభించారు. వైకాపా ప్రభుత్వం రాగా అది ఆగిపోయింది. తర్వాత తెదేపా ప్రభుత్వం రాగా మళ్లీ అన్న క్యాంటీన్లను పలు చోట్ల ప్రారంభించి పేదలకు తక్కువ ధరకే అల్పాహారం, భోజనం అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో గతంలో కంచికచర్లలో [illegible] ఆగిపోయిన అన్న క్యాంటీన్ నిర్మాణం పూర్తి చేయాలని కార్మికులు కోరుతున్నారు. నిత్యం పదుల సంఖ్యలో కార్మికులు ఇతర గ్రామాల నుంచి పనుల నిమిత్తం కంచికచర్లకు వచ్చి వెళ్తుంటారు. హోటళ్లలో తినడం ఆర్థిక భారంగా మారిన వారికి అన్న క్యాంటీన్ ద్వారా అందించి ఆదుకోవాలని వారు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, కంచికచర్ల**

విగ్రహాల పునఃప్రతిష్ఠ

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: స్థానిక కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నవగ్రహ విగ్రహ పునః ప్రతిష్ఠ మహోత్సవం జరిగింది. ఆలయంలో శనివారం ఆలయ అర్చకుడు పరాంకుశం సీతారామాచార్యులు ఆధ్వర్యంలో పునఃప్రతిష్ఠ పూజలు నిర్వహించారు. పలువురు దంపతులు, మహిళలు పూజల్లో పాల్గొన్నారు. భక్తుల సహకారంతో అన్నప్రసాద వినియోగం జరిగింది.

కల్యాణ తలంబ్రాల ధాన్యానికి పూజలు

తలంబ్రాల వడ్లకు పూజలు.. స్థానిక శ్రీతిరుపతమ్మ, గోపయ్య స్వాముల కల్యాణానికి వినియోగించే వడ్లు వలిచి తలంబ్రాల బియ్యం తయారీకి మహిళలు గ్రామంలోని కల్యాణవెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం పూజలు చేశారు. అనంతరం చేతితో ధాన్యం గింజలను వలిచి తలంబ్రాల బియ్యం సిద్ధం చేసే పని ప్రారంభించారు. దీనిలో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ప్రథమ వర్ధంతి
ఇంజమూరి రత్నాబాయమ్మ గారు
(ప్రభువు నందు నిద్రించి నేటికి సంవత్సర కాలమైనను వారి సేవలని స్మరిస్తూ.. అశ్రునయనాలతో శ్రద్ధాంజలి ఘటిస్తూ..
లేటు శ్రీమతి ఇంజమూరి రత్నాబాయమ్మ గారు
రిటైర్డ్ హెడ్ మాస్టారు, జగ్గయ్యపేట
జననం: 15-7-1938, మరణం: 30-11-2024
కుటుంబ సభ్యులు
డాంగేనగర్, జగ్గయ్యపేట

వీఆర్వో సేవలు అభినందనీయం

జుజ్జూరు (వీరులపాడు), న్యూస్‌టుడే : వెల్లంకి గ్రామ రెవెన్యూ అధికారి వి.శ్రీనివాసరావు శనివారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని జుజ్జూరు జడ్పీ [illegible] సామాజిక భవనంలోని సమావేశ మందిరంలో సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన తహసీల్దారు పి.రవికుమార్ మాట్లాడుతూ.. వీఆర్వో శ్రీనివాసరావు నిబద్ధతతో విధులు నిర్వర్తించి.. ప్రజల మన్ననలు పొందారని అన్నారు. రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా (ఉర్దూ) పనిచేసి ఈనెల 30న ఉద్యోగ విరమణ పొందుతున్న సయ్యద్ ఖుద్రతుల్లాను శనివారం సన్మానించారు. ఉర్దూ ఉపాధ్యాయుడిగా ఆయన సేవలను అభినందించారు. ప్రధానోపాధ్యాయిని పి.విజయలక్ష్మి, ఎస్ఎంసీ ఛైర్మన్ మల్లెపాక శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఆరుద్ర కొండ, వీసం శ్రీధర్, డేవిడ్‌సన్ పాల్గొన్నారు.

శిక్షణ తరగతుల్లో సూచనలు

నందిగామ గ్రామీణం: నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం డివిజన్‌లోని ఉన్నత పాఠశాలల్లో ఆంగ్ల ఉపాధ్యాయులకు ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. రిసోర్సుపర్సన్లు భాను వరప్రసాద్, ప్రభావతి, అనంత ప్రసాద్ సబ్జెక్టు బోధించే పద్ధతులు చెప్పారు. మాదిరి ప్రశ్నపత్రం తయారీ, నికష పద్ధతి (బ్లూప్రింట్) గురించి చెప్పారు. డీఈవో యూవీ సుబ్బారావు గూగుల్ మీట్ ద్వారా ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని చెప్పారు. 83 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. కార్యక్రమంలో శిక్షణ తరగతుల కో-ఆర్డినేటర్ ఆర్.రాంబాబు నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి.విజయలక్ష్మి పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని చందాపురం అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. లింగాలపాడు సెక్టారు ఐసీడీఎస్ గ్రేడ్- 1 సూపర్‌వైజర్ వి.వెంకట్రావమ్మ మాట్లాడుతూ బాలింతలు పసి పిల్లలకు పోషకాహారం తినిపించే విధానం తెలిపారు. 0-5 సంవత్సరాల వయసున్న చిన్నారుల బరువు పరిశీలించి తక్కువ ఉన్న పిల్లలకు ఇవ్వాల్సిన పోషకాహారం వివరించారు. కాచి చల్లార్చిన నీటిని తాగించాలని ఆరోగ్య కార్యకర్తలు సూచించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సీహెచ్ అరుణ, సీహెచ్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

సత్యానికి జీవం పోసిన సద్గురుమూర్తి

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: కళ్లు మూస్తే దైవాన్ని స్మరించు.. కళ్లు తెరిస్తే సమాజాన్ని సేవించు అని నవీన ఆధ్యాత్మిక నినాదాన్ని ఉద్బోధించిన సద్గురు శివానంద మూర్తి భగవానులు సమాజంలో సత్యానికి జీవం పోయడంలో ఎంతో కీలకపాత్ర పోషించారని తెలంగాణ రాష్ట్ర పోలీస్ సంక్షేమ సంఘం కార్యదర్శి, విశ్రాంత పోలీస్ అధికారి గోపాలరెడ్డి అన్నారు. సద్గురు జన్మతిథి పర్వదినాన్ని పురస్కరించుకొని తాత్వికులు గెంటేల వెంకటరమణ, వసంతలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో స్థానిక శ్రీగురుధామ్ ధర్మక్షేత్రంలో శనివారం జరిగిన కార్యక్రమంలో గోపాలరెడ్డి సతీసమేతంగా సన్మాన పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా గోపాలరెడ్డి మాట్లాడుతూ సద్గురుమూర్తి ఆధ్యాత్మిక, సామాజిక ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో వెంకటరమణ వారసులుగా నిలిచారన్నారు. జన్మతిథి పర్వదినంలో భాగంగా సద్గురుమూర్తికి జరిగిన రుద్రాభిషేకం, అన్నాభిషేకం, బిల్వాభిషేకం, పుష్పార్చనల్లో ఉభయ తెలుగురాష్ట్రాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సద్గురుమూర్తికి నక్షత్రహారతి, పల్లకీసేవ కార్యక్రమాలు నిర్వహించారు.

గోపాలరెడ్డి దంపతులను సత్కరిస్తున్న వెంకటరమణ దంపతులు

కొనసాగుతున్న ఎఫ్.ఎల్.ఎన్. సర్వే

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : నందిగామ పాత బస్టాండు ఎంపీపీ పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఫౌండేషన్ లిటరసీ న్యూమరికల్ సర్వే (ఎఫ్ఎల్ఎన్) నిర్వహించారు. సీఆర్పీ విజయ్ తరగతుల వారీగా విద్యార్థుల్లో చదవడం, రాయడం, గణిత సామర్థ్యాలను గుర్తించి యాప్‌లో నమోదు చేశారు. ప్రధానోపాధ్యాయిని డి.మల్లీశ్వరి పర్యవేక్షించారు.

విద్యార్థినుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలిస్తున్న సీఆర్పీ విజయ్

పారిశుద్ధ్యం.. అధ్వానం

కంచికచర్లలో పారిశుద్ధ్యం నిర్వహణ అటకెక్కింది. పలు కాలనీల రహదారులు చెత్త కుప్పలతో ఉన్నాయి. చెత్త సేకరించి నిల్వ కేంద్రాలకు తరలించాలి. కానీ అధికారులు సరైన చర్యలు తీసుకోవట్లేదు. దీంతో చెత్త కుళ్లి దుర్వాసన, దోమలు పెరిగి స్థానికులు రోగాల బారిన పడుతున్నారు. మురుగు నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. అధికారులు స్పందించి పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

-కంచికచర్ల, వీరులపాడు న్యూస్‌టుడే

ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం మండల స్థాయిలో ఉపాధ్యాయులకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో క్రికెట్, త్రోబాల్ పోటీలు నిర్వహించారు. వీటిని ఎంఈవో-2 ఎం.పద్మ, స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి.విజయలక్ష్మి ప్రారంభించారు. ప్రతిభ చూపిన వారిని నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. పోటీల కో-ఆర్డినేటర్ కల్యాణ రాజు, పీఈటీలు భూషణం, నాగబాబు, నాగరాజు పాల్గొన్నారు.

త్రోబాల్ ఆడుతున్న ఉపాధ్యాయినులు

జగ్గయ్యపేట, వత్సవాయి : వత్సవాయి మండల ఉపాధ్యాయుల ఆటలపోటీలను శనివారం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈవో నాగరాజు ప్రారంభించారు. అనంతరం ఆయన క్రికెట్ ఆడి ఉపాధ్యాయులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఆటలపోటీలతో శరీర దృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.

శోభాయమానంగా శ్రీనివాసుని అలంకరణ

గంపలగూడెం: పెనుగొలను సమీప మెట్టగుట్టలోని గజలక్ష్మి సమేత శేషాచల శ్రీనివాస స్వామి ఆలయంలో మూలవిరాట్‌ను శోభాయమానంగా అలంకరించారు. భక్తులు స్వామిని దర్శించుకుని పాల పొంగళ్లతో మొక్కులు చెల్లించారు. గుడి అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము, నందలూరు
వీరులపాడు మండలం, యన్.టి.ఆర్. జిల్లా
టెండరు ప్రకటన

వీరులపాడు మండలం నందలూరు గ్రామ పంచాయితీ కార్యాలయములో ఈ దిగువ పేర్కొనబడిన పనులకు సీల్డు టెండర్లు ది. 15-03-2025న తేదీన ఉదయం 11.00 గంటలకు [illegible]

క్ర.సం.	పని వివరములు	కాలము	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా నిర్వహణ–1 (ఒకరు)	01-04-2025 నుండి	1,000/–
2.	వీధి దీపముల నిర్వహణ –1 (ఒకరు)	31-03-2026 వరకు	

గమనిక: (1) గతంలో పనిచేసిన వారికి ముందుగా ప్రాధాన్యత ఇవ్వబడును. (2) గ్రామ పంచాయితీ నిదుల లభ్యతను బట్టి పేమెంట్ చేయబడును. (3) టెండరు స్వీకరించుటకు నిరాకరించుటకు ఏ కారణము లేకుండా రద్దు చేయు అధికారము గ్రామ పంచాయితీకి కలదు.

కత్తి తిరుపతిరావు సర్పంచ్, నందలూరు
చాట్ల వెంకటేశ్వర్లు కార్యదర్శి

"తాత"కు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

"తాతయ్య" చెప్పిన మాటే మాకు మంచి మార్గం, ప్రేమే ఆయన స్వభావం, మాతో ఉన్నాడంటేనే ధైర్యం, ప్రేమలో నిత్య వెలుగు, మా మనసుకు హీరో, గత 36 సం॥లుగా వృత్తినే దైవంగా భావించి ఉపాధ్యాయ వృత్తిలో ఎందరో విద్యార్థినీ విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దిన మా తాతయ్య
శ్రీ కంచేటి హనుమంతరావు గారు
నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న సందర్భముగా వారికి ప్రేమ పూర్వక అభినందనలు. మా తాతగారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకుంటూ... వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ...

శ్రీమతి & శ్రీ కంచేటి హనుమంతరావు - విజయలక్ష్మి గారు
స్కూల్ అసిస్టెంట్, ఫిజికల్ సైన్స్
G.V.J. ZPH స్కూల్ (Boys), జగ్గయ్యపేట,
UTF సీనియర్ నాయకులు
కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

మీ ముద్దుల మనుమడు:
నీరుకొండ శ్రీయాన్ష్
కుమార్తె హిమబిందు
అల్లుడు రఘునందన్

విజయవాడ పశ్చిమ

ప్రతిభా పోటీల్లో పురస్కారం

విజేతలతో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతబస్తీ కొత్తపేట టీసీఎంఏ(దిక్లాత్ మర్చంట్స్ అసోసియేషన్) ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు శనివారం నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు ఏర్పాటు చేశారు. పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారి అభిప్రాయాలు వ్యక్తం చేశారు. మొదటి మూడు స్థానాల్లో వై. పద్మతేజ(7వ తరగతి), పి. కుసుమ(8వ తరగతి), ఎస్. సూర్యనగేష్(8వ తరగతి) నిలిచి బహుమతులు సాధించారు. విజేతలకు స్కూలు ప్రిన్సిపల్ బి. శివరామకృష్ణ, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందనకు వందనం

✦ బ్రహ్మం గారి మఠం కొండ ప్రాంతానికి వెళ్లే మార్గంలో కుక్కల బెడద అధికంగా ఉందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనికి స్పందించిన వెటర్నరీ విభాగం అధికారులు సిబ్బందితో కుక్కలను పట్టారు.

✦ వాగుసెంటర్ వడ్రపేట కొండ ప్రాంత చెత్త కుండీలో చెత్త తరలించడం లేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో చెత్తను తరలించారు.

– న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

? పాతబస్తీ రథం సెంటర్, కేఆర్ మార్కెట్ ప్రాంతాల్లో రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు వల్ల ట్రాఫిక్ జామ్ అవుతుంది. - శివరామ్‌ప్రసాద్, స్థానికుడు. ✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- ఓంకార్, వన్ ట్రాఫిక్ సెక్టార్, ఎస్సై** ? చిట్టినగర్ కర్మెల్ చర్చి వద్ద మురుగు కాలువలో పూడిక పేరుకుని తీవ్ర దుర్వాసన వస్తోంది. **- సుబ్బలక్ష్మి, స్థానికురాలు,** ✔ పూడిక తీయిస్తాం. **- రంగారావు, స్థానిక శానిటరీ అధికారి**

- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

అక్రమ కట్టడాల కూల్చివేత

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలపై నగరంలోని పలు అక్రమ కట్టడాలను శనివారం పట్టణ ప్రణాళికాధికారులు కూల్చివేశారు. మరోవైపు వీటి కూల్చివేతకు సోమవారం నుంచి నగరంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. లబ్బీపేట, పటమట ప్రాంతాల్లో అక్రమంగా నిర్మించిన పలు నిర్మాణాలు, దుకాణాలను గుర్తించి కూల్చివేశారు. కార్యక్రమంలో ప్రణాళికాధికారి మోహన్‌బాబు, క్షేత్రస్థాయి ప్రణాళికాధికారులు, ప్లానింగ్ సెక్రటరీ పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం అస్తవ్యస్తం.. వ్యాధులకు నిలయం..

పాతరాజరాజేశ్వరీపేట ప్రజలకు తిప్పలు ★ పట్టించుకోని అధికారులు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే

కొత్త రాజరాజేశ్వరీపేట ప్రాంతంలో గత కొద్దిరోజుల కిందట వందల సంఖ్యలో స్థానిక ప్రజలు డయేరియా బారిన పడ్డారు. ఇప్పుడిప్పుడే ఆ ప్రాంతం కోలుకుంటుంది. ఆ ప్రాంతానికి సమీపంలో రెండురోజుల కిందట పాతరాజరాజేశ్వరీపేటలో డయేరియా అనుమానిత లక్షణాలు కనపడడం, అధికారులు రంగంలో దిగి పరీక్షలు నిర్వహించడం, ప్రజలకు అవగాహన కల్పించడం జరిగాయి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి వీధిలో ప్రజల వద్దకు వెళ్లి పరీక్షలు చేశారు. ప్రస్తుతం డయేరియా అంటే స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి ప్రధాన కారణం పారిశుద్ధ్య పరిస్థితులు, సరఫరా అవుతున్న మంచినీరే. పాతరాజరాజేశ్వరీపేట నిలయంగా మారుతుందని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని, పూడికలు తీసే వారే లేరని ప్రజలు వాపోతున్నారు. ప్రజాప్రతినిధులు సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

డివిజన్:	56
జనాభా:	సుమారు 28 వేల మంది
ఇబ్బందులు పడే వారు:	దాదాపు 10 వేల మంది
కాలనీలు:	అల్లు సుబ్బారావునగర్, బీరువాల కంపెనీ, జనప్రియ అపార్టుమెంట్, మహంకాళి ఆలయం వీధి, రైలు కట్ట ప్రాంతాలు
ఓటర్లు:	సుమారు 12 వేల మంది

అధ్వానంగా మురుగు కాలువలు

గత ఐదేళ్లుగా పాతరాజరాజేశ్వరీపేటలో భారీ సంఖ్యలో భవన నిర్మాణాలు వెలిశాయి. నిబంధనల మేరకు మురుగు కాలువలు నిర్మించాలి. కాని కొందరు భవన యజమానులు కాలువలను సైతం పూడ్చేసి నిర్మాణాలు చేపట్టారు. ఫలితంగా ప్రతి వీధిలో కాలువలోని మురుగు నీరు పారేందుకు అవకాశం లేకుండా పోయింది. కొన్ని చోట్ల కాలువల్లో పూడిక తీయక తీవ్ర దుర్వాసన వస్తున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

మంచినీటి పైపులైన్ల మార్పు పనులు పరిశీలిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

రంగుమారిన మంచినీరు సరఫరా

కార్పొరేషన్ సంస్థ సరఫరా చేసే మంచినీరు రంగుమారి సరఫరా అవుతున్న ఘటనలు పాతరాజరాజేశ్వరీపేటలో ప్రతి వీధిలో చోటు చేసుకుంటుంది. స్థానిక ప్రజలు, పలు మీడియా సంస్థలు అనేక మార్లు ఫిర్యాదు చేసిన అధికారులు మాత్రం పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. పైపులైన్లు అన్ని కూడా కాలువల పక్కనే తుప్పు పట్టి దర్శనమిస్తున్నాయి. అల్లు సుబ్బారావు నగర్‌లో మాత్రమే అధికారులు పైపులైన్లు మార్పు పనులు చేపడుతున్నారు. ముఖ్యంగా ఇక్కడి వాసులకు మంచినీటి ట్యాంక్ లేదు. దాని నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

భక్తుల సౌలభ్యం కోసమే 'భవానీ దీక్షా 2025' యాప్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: 'భవానీ దీక్షా 2025' మొబైల్ యాప్‌ను దీక్షాదారులు, భక్తులు వినియోగించుకోవాలని దుర్గగుడి ఈవో శీనానాయక్ సూచించారు. ఇంద్రకీలాద్రిపై డిసెంబరు 11 నుంచి 15 వరకు శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భవానీ దీక్షల విరమణ పురస్కరించుకొని శనివారం నిర్వహించిన అధికారుల సమావేశంలో ఈవో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా శీనా నాయక్ మాట్లాడుతూ.. భవానీ దీక్షల విరమణ ఐదు రోజులు ఆర్జిత సేవా టికెట్ల విక్రయాలు నిలిపి వేసినట్లు ప్రకటించారు. డిసెంబరు 4న కలశ జ్యోతి ఉత్సవానికి అవసరమైన ఏర్పాట్లలో లోపాలకు తావు లేకుండా చేపట్టాలని అధికారులకు సూచించారు. భవానీ దీక్షా యాప్ 2025లో భక్తులకు అవసరమైన సమాచారం, ప్రసాదాల కౌంటర్లు, గిరి ప్రదక్షిణ మార్గం, దర్శనం తదితర అంశాలు పొందుపరిచామన్నారు. భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని పోలీసులు 300 కెమెరాలతో పర్యవేక్షణ చేస్తారన్నారు. దీక్షల విరమణ ఏర్పాట్లు వారం రోజులు ముందుగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. గిరి ప్రదక్షిణ మార్గంలో ప్రదర్శన బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. కేశఖండనశాలలో 950 మంది నాయీబ్రాహ్మణులను మూడు షిప్టులుగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. భవానీ దీక్షాధారుల కోసం బస్‌స్టాండ్, రైల్వేస్టేషన్లతో కలిపి 19 కౌంటర్లలో ప్రసాదాలు విక్రయించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. 7 లక్షల మంది దీక్షాధారులు వస్తారని అంచనా వేశామన్నారు. 30 లక్షల లడ్డూ ప్రసాదాలను సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈఈలు కోటేశ్వరరావు, రాంబాబు, ఏసీ రంగారావు, ఏఈవోలు రమేష్, చంద్రశేఖర్, సుధారాణి, గంగాధర్, తిరుమలరావు, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

జనసేన సభ్యత్వ నమోదుకు కృషి

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తాళ్లూరి రామ్‌ను ఆపార్టీ కార్పొరేటర్‌లు మహాదేవు అప్పాజీ, ఆర్. రాజేష్, నాయకుడు అత్తులూరి పెదబాబు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ బలోపేతం కోసం కష్టపడాలని.. సభ్యత్వ నమోదు కార్యక్రమాలను విస్తృతం చేయాలని రామ్ దిశా నిర్దేశం చేశారని మహాదేవు అప్పాజీ తెలిపారు. అనంతరం తాళ్లూరి రామ్‌కు కార్పొరేటర్‌లు సన్మానించారు.

సమస్యలు పరిష్కరించాలి

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: సీపీఐ విజయవాడ 53వ డివిజన్ కమిటీ సభ్యులు, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్యను సీపీఐ రాష్ట్ర కమిటీ నాయకులు దోనేపూడి శంకర్, జి. కోటేశ్వరరావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పాతబస్తీలోని పార్టీ కార్యాలయంలో సమావేశమయ్యారు. పాతబస్తీలోని సమస్యలపై అడిగి తెలుసుకున్నారని.. పశ్చిమ నియోజకవర్గంలో కొండ ప్రాంతాల ప్రజల సమస్యలపై పోరాటాలు చేయాలని దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు. సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యుడు కొట్టు రమణరావు 53వ డివిజన్ కమిటీ నాయకులు రాయన గుర్నాథం, బంక ఝాన్సీ, పంచదర్ల దుర్గాంబ తదితరులు పాల్గొన్నారు.

సుజనామిత్రలకు చరవాణుల అందజేత

చరవాణులు అందుకున్న వారితో కూటమి నాయకులు

భవానీపురం, న్యూస్‌టుడే: సుజనా మిత్రలకు చరవాణులను భవానీపురంలోని కార్యాలయంలో శనివారం అందజేశారు. పశ్చిమ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌కు ఒక సుజనామిత్రను ఎమ్మెల్యే సుజనాచౌదరి నియమించారు. డివిజన్‌లోని ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని సుజనాచౌదరి కార్యాలయంలో తెలియజేయడం, అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలనే ఉద్దేశంతో వారిని ఏర్పాటు చేశారు. 22 మంది సుజనా మిత్రలకు చరవాణులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాజపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం, కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, నాయకులు బి.నాగలక్ష్మి, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ సామాజిక బాధ్యత

విద్యాధరపురం, న్యూస్‌టుడే: బాలల హక్కుల పరిరక్షణ సామాజిక బాధ్యతగా భావించాలని కృష్ణా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కె. వి. రామకృష్ణయ్య తెలిపారు. కబేళా సెంటరు సమీపంలోని బాలురు పరిశీలన గృహాన్ని శనివారం సందర్శించి రికార్డులను, మౌలిక వసతులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయవాదులను పెట్టుకోవడానికి ఆర్థిక స్తోమత లేని వారికి తమ సంస్థ ఉచిత న్యాయ సేవలు అందిస్తుందన్నారు. బాల నేరస్థులు తెలిసీ తెలియని వయసులో చేసిన పనులకు శిక్ష అనుభవించిన వారిలో మంచి భావన పెంచేందుకు కృషి చేయాల్సిన బాధ్యత సమాజం పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బాలురు పరిశీలన గృహం సూపరింటెండెంట్ రామ్మోహన్‌రెడ్డి, ప్రొబేషన్ ఆఫీసర్ అలీబేగ్, బాలల సంరక్షణ అధికారి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కృష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కె.వి.రామకృష్ణయ్య, పక్కన పరిశీలన గృహం సూపరింటెండెంట్ రామ్మోహన్‌రెడ్డి తదితరులు

విద్యార్థులకు భగవద్గీత పోటీలు

విజేతలతో ప్రిన్సిపల్ యుగంధరాచార్య తదితరులు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతబస్తీ కూరపాటి చంద్రశేఖర్‌రావు ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో గీతా జయంతి పురస్కరించుకుని శనివారం పాఠశాలలో ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులకు భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు యుగంధరాచార్య మాట్లాడుతూ.. దేశ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. పోటీల వల్ల విద్యార్థుల్లో స్వచ్ఛమైన ఉచ్చారణ, మానసిక వికాసంతో పాటు ఏకాగ్రత పెరుగుతుందని పేర్కొన్నారు. పోటీల్లో 180 మంది విద్యార్థులు పాల్గొనగా, పాఠశాలకు చెందిన యశస్వి, అనన్యశ్రీ, ఇద్దిపిల్లి విజయ్‌కుమార్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను సాధించారు. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి కూరపాటి చంటి, ఉపాధ్యాయులు విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

వేగంగా రాజధాని.. పోలవరం పనులు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని ఏపీ నగరాల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ సుకాశి కిరణ్ తెలిపారు. శనివారం పాతబస్తీ నెహ్రూబొమ్మ కూడలిలోని ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. వైకాపా ఇప్పటికీ పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతిపై అసత్యాలు ప్రచారాలు చేస్తున్నారని.. వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు.

కాలువ నిండా.. ప్లాస్టిక్ వ్యర్థాలే..

పారిశుద్ధ్యం కార్మికులు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేస్తున్నప్పటికీ కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు తాండవిస్తున్నాయి. లలితా బార్ పక్కన వెంకటరామోజీ చికెన్ షాపు ఎదురుగా అవుట్ ఫాల్ డ్రెయిన్ పూర్తిగా ప్లాస్టిక్ సీసాలు, సంచులు, గ్లాసులు, ఇతర వ్యర్థాలతో నిండిన కాలువలో మురుగు తిష్ట వేసి దోమలకు నిలయంగా మారింది. ఎప్పటికప్పుడు కాలువలో చెత్త తొలగించకపోవడం వల్లనే పరిస్థితి ఇలా తయారైందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటు వైపు రాకపోకలు సాగించే వారు ముక్కులు మూసుకుని వెళ్లే పరిస్థితి ఉంది. సంబంధిత శానిటరీ అధికారులు పరిశీలించి చెత్తను తొలగించి మురుగునీరు ప్రవహించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, చిట్టినగర్**

అంతా నా ఇష్టం..

స్థానిక 47వ డివిజన్ ఆర్ ఐజాక్ వీధిలో ఓ క్యాటరింగ్ నిర్వాహకుడు నీడ కోసం ఏకంగా రోడ్డుకు పట్టా కట్టారు. నడిచే రోడ్డు మధ్యలో కూరగాయలు కోయడం, ప్లాస్టిక్ ట్రేలు, ఇతర సామగ్రి దారికి అడ్డుగా పెట్టారు. యథేచ్ఛగా ఆక్రమించి క్యాటరింగ్‌కు చెందిన పనులు చేసుకుంటున్నారు. ఆ దారిలో నడిచే వారు ప్రశ్నిస్తే పక్క నుంచి వెళ్లండి అంటూ సలహాలు ఇస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు రోడ్డు ఆక్రమణ తొలగించి ప్రజలు సజావుగా రాకపోకలు సాగించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ప్రాంత వాసులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, చిట్టినగర్**

గుంత తవ్వి.. వదిలేసి..

కలరా ఆసుపత్రి సెంటర్ సర్కిల్-1 కార్యాలయం వద్ద తాగునీరు డిస్ట్రిబ్యూషన్ పైపు లైను లీకుతో రోడ్డు తవ్వి మూడు రోజులు గడుస్తుంది. ఇంతవరకు మరమ్మతులు పూర్తి చేయలేదు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో తవ్వి వదిలేయడం వల్ల వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. రాత్రి సమయాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. ప్రజా ఇబ్బందుల దృష్ట్యా సంబంధిత అధికారులు పైపు లైనుకు వెంటనే మరమ్మతులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, చిట్టినగర్**

ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి

ఫీడింగ్ రూమ్ ప్రారంభోత్సవంలో అరుణశ్రీ, బబితాజైన్

విద్యాధరపురం, న్యూస్‌టుడే: మొక్కల పెంపకం ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని ఇన్నర్ వీల్ క్లబ్ జిల్లా ఛైర్మన్ అరుణశ్రీ సూచించారు. కబేళా సెంటరు సమీపంలో బాలుర పరిశీలన గృహంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, ఇన్నర్ వీల్ క్లబ్ ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్, బేబీ ఫీడింగ్ రూమ్‌లను ఆమె శనివారం ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ.. పరిశీలన గృహంలోని బాలురు కూరగాయలు పండించడానికి కృషి చేయాలని కోరారు. సేంద్రియ వ్యవసాయం వల్ల ఆరోగ్యంగా జీవిస్తామని చెప్పారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు బబితా జైన్, కార్యదర్శి సుజాత, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు రాధాకుమారి, పరిశీలన గృహం సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ టెండర్ తిరస్కారం

పలు ప్రతిపాదనలకు ఆమోదం ● స్థాయీ సంఘ సమావేశంలో నిర్ణయాలు

సమావేశంలో చర్చిస్తున్న అధికారులు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : గాంధీపార్కు కార్ల పార్కింగ్, ఎస్‌బీఐ ద్విచక్ర వాహన పార్కింగ్‌కు సింగిల్ టెండరు దాఖలు కాగా స్థాయీ సంఘం సభ్యులు తిరస్కరించారు. సింగిల్ టెండరు పార్కింగ్ అక్రమాలపై 'ఈనాడు'లో ఈనెల 4న 'ఇది కాదా.. నిలువు దోపిడీ' శీర్షికన కథనం ప్రచురితం కాగా సీఎంవో తీవ్రంగా స్పందించి కార్పొరేషన్ అధికారులకు నోటీసులు జారీచేసి, వివరణ కోరింది. దీంతో సింగిల్ టెండరు ప్రతిపాదనను శనివారం స్థాయీ సంఘం ముందుకు తేగా తిరస్కరించారు. పార్కింగ్ టెండరు ద్వారా జీఎంఆర్ సంస్థ రూ. 49,31,062కు దక్కించుకునేందుకు యత్నించింది. దీనిపై సీఎంవో అభ్యంతరం వ్యక్తం చేయగా తిరస్కరించారు. కెనాల్ రోడ్డు పార్కింగ్‌ను లీజు టెండర్ కోసం ఇద్దరు పోటీపడగా, రూ. 5,71,26,130 లీజు ధర పలికినా తిరస్కరించారు. పాతబస్తీ కేబీఎన్, చిట్టూరి పార్కింగ్ సెల్లార్ల పార్కింగ్ లీజును 11.11 శాతం పెంచి పొడిగించారు. కార్పొరేషన్ మెయిన్ ఆఫీసు రోడ్డు పార్కింగ్‌ను రూ. 3.31 లక్షలకు కేటాయించారు.

తీర్మానాలు..: ● పూలమార్కెట్ 78 దుకాణాల లీజును మూడేళ్లు పొడిగించి, అద్దెను 33 1/3 శాతం పెంచారు. ● బ్రహ్మానందరెడ్డి కాంప్లెక్సు, దర్శిపేట, ఇందిరాగాంధీ కాంప్లెక్సు, వీఎంసీ కాంప్లెక్సు, బొబ్బా వెంకటేశ్వరరావు కాంప్లెక్సు, ఏఐఆర్ కాంప్లెక్సు, డ్వాక్రా దుకాణాలు, దర్శిపేట చేపల మార్కెట్‌లోని 104 దుకాణాల లీజు పొడిగించి, అద్దె పెంచారు. ● గరిమెళ్ల సత్యనారాయణ కాంప్లెక్సు, సీవీఆర్ కాంప్లెక్సు 33 దుకాణాల లీజు కాలాన్ని పొడిగించి అద్దె పెంచారు. ● రూ. 5 లక్షల లోపు విలువైన 193 పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టగా ప్రతిపాదన ర్యాటిఫై చేశారు. ● పశ్చిమంలో రూ. 48.70 లక్షలు, మధ్యలో రూ. 49.50 లక్షలతో 36 ప్రాంతాల్లో వర్షపునీటి గుంతలు ఏర్పాటుకు తీర్మానించారు. ● కార్పొరేషన్లో జీ+9 భవన నిర్మాణ బిల్లుల చెల్లింపుల్లో ఇబ్బందులపై గుత్తేదారు కోర్టును ఆశ్రయించగా, అతడికి ఫైనల్ బిల్లు కింద రూ. 16.51 లక్షలు, డిపాజిట్ సొమ్ము రూ. 20 లక్షలు చెల్లించేందుకు నిర్ణయించారు. ● కార్పొరేషన్ కంట్రోల్ రూం నిర్వహణకు రూ. 23.50 లక్షలు కేటాయించారు. ● హెడ్‌వాటర్ వర్క్సులోని స్కాడా విధానాన్ని పొడిగించి, గుత్తేదారు సంస్థకు రూ. 44.78 లక్షలు కేటాయించారు.

వినూత్న ఆలోచనతో విజయాలు

మాట్లాడుతున్న సుబ్బారావు, వేదికపై అమర్‌సుధీర్ తదితరులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: యువత వినూత్న ఆలోచనలతో వ్యాపార రంగంలో అడుగులు వేస్తే విజయాలను సొంతం చేసుకోవచ్చని ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరి సుబ్బారావు సూచించారు. పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో శనివారం మేథో సంపత్తి హక్కులపై కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్టార్టప్‌లను ప్రారంభించడానికి యువత ఆసక్తిగా ముందుకు వస్తున్నారన్నారు. నూతన సాంకేతికతను వినియోగించుకుంటూ ప్రభుత్వ సహకారాన్ని అందుకుని నైపుణ్యాలను ప్రదర్శించాలని సూచించారు. జిల్లా ఇండస్ట్రీస్ సెంటర్ సహాయ డైరెక్టర్ ఎస్. బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. యువతకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని చెప్పారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యశాలలో కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు చలవాది మల్లికార్జునరావు, అమర్‌సుధీర్, కోశాధికారి కాజా రాఘవయ్య, పారిశ్రామిక వేత్త రవికిరణ్, ప్రిన్సిపల్ శరవణకుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రహదారులకు మరమ్మతులు.. రాకపోకలకు సులభం

రూ.307.56 కోట్లతో అంచనాలు ★ పనులు చేపట్టిన నగర పాలక సంస్థ

నగరపాలక సంస్థ, భవానీపురం, న్యూస్‌టుడే

నగరంలో రహదారుల మరమ్మతులు, గుంతలు పూడ్చేందుకు నగరపాలక సంస్థ చర్యలు చేపట్టింది. వర్షాకాలం వెళ్లి, చలికాలం రావడంతో పనుల్లో వేగం పెంచారు. అందుకు రూ. 307.56 కోట్ల వ్యయంతో అంచనాలు వేయగా, సకాలంలో పూర్తి చేసి, సమస్యలు ఉత్పన్నం కాకుండా, ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటున్నారు.

★ ఈ పనుల్లో భాగంగా తారు, సిమెంట్ రోడ్లకు మరమ్మతులు, గుంతలు పూడ్చుతారు. పశ్చిమంలో రహదారుల మరమ్మతులు, గుంతలు పూడ్చేందుకు రూ. 44.29 లక్షలతో అంచనా వేయగా, మధ్యలో రహదారుల మరమ్మతులకు రూ. 97.10 లక్షల వ్యయం, తూర్పులో రూ. 1.67 కోట్లతో అంచనాలు వేశారు. 3 నియోజకవర్గాల్లోని పలు డివిజన్లలో ఇప్పటికే పనులు మొదలు పెట్టగా, వర్షాకాలంలో ముందుకు సాగలేదు. ప్రస్తుతం వేగాన్ని పెంచి ప్రధాన, అంతర్గత రహదారుల వెంట సీసీ, బీటీతో మరమ్మతులు చేస్తారు. గుంతలు పూడ్చుతారు.

పశ్చిమలో (అంచనా రూ.లక్షల్లో)
40, 43, 44, 45 డివిజన్లలో: గుంతలు పూడ్చేందుకు రూ.6.47
41, 42, 43, 45 డివిజన్లలో: రూ.3.77, రూ.4.79, రూ.1.46
51వ డివిజన్లో : రూ.2.00
38, 52వ డివిజన్లో కొండ ప్రాంతాల్లో: రూ.2.75, రూ.4.84
39వ డివిజన్: ప్యాచ్ వర్క్సు రూ.2.50
37, 53, 54 డివిజన్లలో: రూ.5.00, రూ.4.76
46, 47 డివిజన్లలో: సీసీ రోడ్లు, డ్రెయిన్లు: రూ.2.00
34, 35 డివిజన్లలో: కోల్డ్‌మిక్స్ రూ.3.95

పాడైన రహదారికి మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

కుమార్తె అదృశ్యంపై ఫిర్యాదు

భవానీపురం, న్యూస్‌టుడే: కుమార్తె కనిపించడం లేదని తల్లి భవానీపురం పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. స్థానిక పోలీసు కాలనీలో షేక్ గౌసియా కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటూ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. ఈనెల 28వ తేదీ ఉదయం కళాశాలకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. ఆచూకీ కోసం గాలించినా ఫలితం లేదు. దీంతో తల్లి ఫాతిమా పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కళాశాల విద్యార్థి..

చిట్టినగర్, న్యూస్‌టుడే: డిగ్రీ చదువుతున్న విద్యార్థి అదృశ్యమైన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఏకలవ్యనగర్‌కు చెందిన 20 ఏళ్ల యువకుడు ఓ కళాశాలలో బీఎస్సీ చదువుతున్నాడు. ప్రతి రోజు సైకిల్‌పై కళాశాలకు వెళ్తాడు. ఈనెల 26న కళాశాలకు వెళ్లి తిరిగి ఇంటికి చేరలేదు. కళాశాలతో పాటు అన్ని చోట్ల ఆరా తీసినా ఆచూకీ తెలియలేదు. దీంతో తల్లి దండ్రులు కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఆప్తమిత్రునికి శ్రద్ధాంజలి

మీ రూపం మా కళ్లెదుటే వుంది.
మీ ఆకస్మిక మరణం మాకు తీరని లోటు.
దివికేగిన మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... మీ కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.

కీ॥శే॥ మరుపిళ్ళ తిరుమలేశ్వరరావు గారు
ఛైర్మన్: ఆం.ప్ర. నగరాలు సంక్షేమ & అభివృద్ధి కార్పొరేషన్
జననం: 01-07-1966 మరణం: 17-11-2025

లింగిపిల్లి అప్పారావు
లింగిపిల్లి రామకృష్ణ
పిళ్ళారవి, అడ్వకేట్
పిళ్ళా శ్రీనివాసరావు, అడ్వకేట్
రాంపిళ్ళ శ్రీనివాసరావు, మాస్టారు
కొరగంజి ప్రభాకరరావు (భానుబాబు)
గర్రె భాస్కరరావు
రాయన ఆదిబాబు, అధ్యక్షులు, నగరాలు ఐక్యవేదిక, AP
తమ్మిన హేమంత్‌కుమార్, కార్యదర్శి, నగరాలు ఐక్యవేదిక, AP
గూడేల ఆనంద్
మరుపిళ్ళ శ్రీనివాసరావు (వాసు), కనకదుర్గమ్మ దేవస్థానం
రాంపిళ్ళ వాసు
కొరికాని దివాకర్, లక్ష్మీ లూబ్స్ ఆయిల్ కంపెనీ
బాయన శ్రీనివాసరావు, తెలుగు ఫిలిం ఛాంబర్
బంకా రాము (శ్రీ భవాని కేబుల్ T.V)
భోగవల్లి నాగబాబు, శ్రీ ప్రత్యేక శనైశ్వర స్వామి దేవస్థానం
మాకిన సత్యనారాయణ
మజ్జి శ్రీనివాసరావు, నగరాలు దేవస్థానం కమిటీ సభ్యులు
నల్లాన సూర్యారావు, గౌతమ్ స్కూల్స్ అధినేత
నాగోతి వెంకటేశ్వరరావు (N.V. Rao) బి.సి. నాయకులు
కనిశెట్టి లక్ష్మణరావు, రాష్ట్ర జనరల్ సెక్రటరీ, జాతీయ బి.సి. సంక్షేమ సంఘం
శీరం నాగమల్లేశ్వరరావు, అధ్యక్షులు: జాతీయ బి.సి. సంఘం, విజయవాడ

ద్వితీయ ఆదరణ కూడిక

జననం 20-12-1977
మహిమ ప్రవేశం 30-11-2023

కీ॥శే॥ శ్రీ కొమ్మలూరి ఆనంద సాగర్ గారు
M.Tech. (Ph.D)
ది. 30-11-2023న ప్రభువునందు నిద్రించారు.
కుటుంబ ఆదరణ కొరకు ది. 30-11-2025, ఆదివారం ఉ॥ 11.30 గం॥లకు D.No. 17-14-25, ఫిలిం గోడౌన్‌వీధి, బాప్టిస్ట్‌నగర్, విజయవాడలోని మా స్వగృహము నందు ద్వితీయ ఆదరణ కూడిక జరుగును.

భార్య: కొమ్మలూరి అనిత
కుమార్తెలు: సింధు, సంధ్య
మరియు కుటుంబ సభ్యులు

విజయవాడ మధ్య

ఉచిత శిబిరాలతో ప్రయోజనం

అజిత్‌సింగ్‌నగర్: ఉచిత వైద్య శిబిరాల వల్ల నిరుపేదలకు ప్రయోజనం కలుగుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక డాబా కొట్లు సెంటర్, వడ్డెర కాలనీలో అమరావతి ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే పాల్గొని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. అనుభవజ్ఞులైన వైద్యులతో ప్రజలకు అత్యుత్తమ కంటి సేవలు అందిస్తున్నారని తెలిపారు. దృష్టి లోపాల సమస్యలకు నాణ్యమైన కళ్లద్దాలను ఉచితంగా అందిస్తున్నట్లు వివరించారు. నిర్వాహకులు, కార్యకర్తలను ఆయన అభినందించారు.

మహిళలకు చీరల పంపిణీ

సీతారాంపురం: మహంతి అప్పలనర్సయ్య మహాలక్ష్మి (ఎంఏఎం) ఛారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయమని వక్తలు కొనియాడారు. సీతారాంపురంలోని కార్యాలయం వద్ద ట్రస్టు వార్షికోత్సవం సందర్భంగా వ్యవస్థాపకుడు మహంతి వాసుదేవరావు ఆధ్వర్యంలో శనివారం 600 మంది మహిళలు, వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. వయోవృద్ధ ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు డాక్టర్ చల్లా హరికుమార్, సామాజికవేత్త వెంకట మహేష్ ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు దుర్గా కిషోర్ హాజరయ్యారు. ఛైర్‌పర్సన్ మహంతి గౌతమి, పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సీతారాంపురం–63036 11232, పాయకాపురం– 90631 44761

? డిస్నీ సిబార్ ల్యాండ్‌లో రాత్రి వేళ పలువురు ఆకతాయిలు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు.
- కిషోర్, స్థానికుడు ✔ రాత్రుల్లో గస్తీ పెంచుతాం.
- కృష్ణమోహన్, సీఐ, నున్న ? కృష్ణా హోటల్ సెంటర్ విద్యుత్తు కార్యాలయం సమీపంలో చెత్తకుండీలో చెత్త తరలించడం లేదు. **- రత్నకుమారి, స్థానికురాలు**
✔ పారిశుద్ధ్య సిబ్బందితో తరచూ చెత్త తరలిస్తాం.
- బాబూ శ్రీనివాసన్, ఏఎంవోహెచ్, సర్కిల్-2
– న్యూస్‌టుడే, పాయకాపురం

ఉత్సాహంగా ఉపన్యాస పోటీలు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : స్థానిక కృష్ణా హోటల్ సెంటర్‌లోని శ్రీరామ్ హైస్కూల్‌లో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని.. చక్కటి ఉపన్యాసాలు ఇచ్చారు. ఎం.రామమనోహరి (8వ తరగతి), కె.త్రిపుర తనుశ్రీ (8వ తరగతి), కె.రోషన్ (7వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ప్రిన్సిపల్ బి.సురేష్ కుమార్, డైరెక్టర్ బి.మాధురిలు విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించిన సురేష్ కుమార్, మాధురి

ఉపన్యసిస్తున్న విద్యార్థిని

పేదల ఇంటి కల నెరవేర్చేలా..!

మరమ్మతులు చేపట్టిన ప్రభుత్వం

డ్రైనేజీలకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే

పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం, అధికార యంత్రాంగం దృష్టిసారించింది. గతంలో నిర్మించి.. ఖాళీగా ఉన్న ఇళ్లను కేటాయించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అజిత్‌సింగ్‌నగర్ రామ్‌నగర్ కాలనీలోని జేఎన్ఎన్‌యూఆర్ఎంలో మొత్తం 8 బ్లాకులు ఉన్నాయి. వీటిని నాడు అధికారంలో ఉన్న తెదేపా ప్రభుత్వం నిర్మించింది. కానీ 2019 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం వాటిని గాలికి వదిలేసింది. లబ్ధిదారులకు కేటాయించకుండా అయిదేళ్లు గడిపేసింది. దీంతో ఖాళీగా ఉన్న ఇళ్లల్లో ఆకతాయిలు, మందుబాబులు చేరి గదులను నాశనం చేశారు. తాగిన మైకంలో అర్ధరాత్రి వరకు గొడవలు పడేవారు. స్థానికులను బెంబేలెత్తించారు. తలుపులు, కిటికీలు, విద్యుత్తు తీగలను దొంగిలించుకుని పోయారు. డయల్ 100కి ఫోన్ చేసినా.. కొన్నిసార్లు పోలీసులు స్పందించని పరిస్థితులను ప్రజలు ఎదుర్కొన్నారు. ఏళ్ల తరబడి ఖాళీగా ఉండడంతో గదుల్లో చెత్తాచెదారం చేరింది. దుమ్ము ధూళి పట్టి.. అధ్వానంగా మారాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసిన సందర్భాలు ఉన్నాయి.

విద్యుత్తు బోర్డులు ఇలా..

ప్రాంతం : అజిత్‌సింగ్‌నగర్, రామ్‌నగర్ కాలనీ		
సముదాయం : జేఎన్ఎన్‌యూఆర్ఎం		
మొత్తం బ్లాకులు : 8	ఖాళీ బ్లాకులు : 7	ఇళ్లు : 224

నూతన సంవత్సరం బహుమతిగా..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన జేఎన్ఎన్‌యూఆర్ఎం ఇళ్లను లబ్ధిదారులకు కేటాయిస్తామని పేర్కొంది. ఇందులో భాగంగా మరమ్మతు పనులపై దృష్టిసారించింది. రామ్‌నగర్‌లోని 8 బ్లాకుల్లోనూ పనులు చేస్తున్నారు. వీటిని బాగుచేసి, వచ్చే జనవరిలో లాటరీ ద్వారా కేటాయించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. నంబరు 24, 25, 26, 28 బ్లాకులను తాజాగా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పరిశీలించారు. వీఎంసీ అధికారులకు సూచనలు చేశారు. జిల్లా అధికార యంత్రాంగం నిరాశ్రయుల జాబితాలోని పేర్లతో లాటరీ తీసిన వారికి ఇళ్లు కేటాయించనున్నట్లు అమృత ప్రాజెక్టు జాయింట్ డైరెక్టర్ కందుకూరి లత తెలిపారు.

4న దత్త జయంతి మహోత్సవం

గాంధీనగర్, న్యూస్‌టుడే : శ్రీగురు దత్తాత్రేయ జయంతి సందర్భంగా డిసెంబరు 4న ముత్యాలంపాడులోని శిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ గౌరవాధ్యక్షుడు పూనూరు గౌతమ్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఆరోజు ఉదయం 6.30కి ఏకాదశ రుద్రాభిషేకం, మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ, రాత్రి 9గంటలకు దత్త హోమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శుక్రవారం నుంచి డిసెంబరు 4వ తేదీ వరకు ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి సామూహిక గురు చరిత్ర పారాయణం నిర్వహించనున్నట్లు వివరించారు. భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

జీవ ఎరువుల వినియోగంతో పర్యావరణ పరిరక్షణ

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : పర్యావరణ పరిరక్షణకు బయో ఫెర్టిలైజర్స్ (జీవ ఎరువులు) వినియోగించాలని అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జాయింట్ డైరెక్టర్ వి.ఎస్.ధర్మజ పేర్కొన్నారు. శనివారం మహాత్మా గాంధీ రోడ్డులోని రామ్మోహన గ్రంథాలయంలో సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్స్ విజయవాడ ఆధ్వర్యంలో జీవ ఎరువులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. జీవ ఎరువులతో పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్య సంరక్షణ సాధ్యమవుతుందని చెప్పారు. వాటిని ఎప్పుడు వాడాలి? ఎలా వాడాలి? వంటి అంశాలను సోదాహరణంగా వివరించారు. రోజ్ సొసైటీ ఆఫ్ ఏపీ కన్వీనర్ నర్రా పద్మప్రియ మాట్లాడుతూ.. ఇలాంటి అవగాహనా కార్యక్రమాలు అందరికీ ఉపయోగపడతాయని చెప్పారు. తమవంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. రామ్మోహన గ్రంథాలయం అధ్యక్షుడు చింతలపూడి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. రోజు రోజుకు పెరిగిపోతున్న వాతావరణ కాలుష్యాన్ని కట్టడి చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లల్లో మొక్కలు పెంచాలని కోరారు. ఆరోగ్య పరిరక్షణకు రసాయన రహిత కూరగాయలు పండిస్తున్న సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్స్ కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు పర్యావరణ ప్రేమికులు, మొక్కల పెంపకందార్లు పాల్గొన్నారు.

మాట ఇచ్చాం... పట్టాలు పంచాం..!

గిరిపురం (సీతారాంపురం), న్యూస్‌టుడే : ఇళ్ల పట్టాలు ఇస్తామని మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నామని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. గిరిపురం, న్యూగిరిపురం, కస్తూరిబాయిపేట ప్రాంతాల్లో 60 సంవత్సరాలుగా పరిష్కారం కాని స్థలాలకు జీవో నం:30 ప్రకారం 28 మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. పట్టాలు పొందని వారికి శాశ్వత యాజమాన్య హక్కులు కల్పించడంలో ఎదురైన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చామన్నారు. 150 గజాల్లోపు స్థలాల్లో నివాసం ఉంటున్న పేదలకు శాశ్వత యాజమాన్య హక్కులు కల్పించేలా శనివారం రిజిస్ట్రేషన్ చేయించామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం వారికి ఉండదని పేర్కొన్నారు. నచ్చిన విధంగా అభివృద్ధి చేసుకోవచ్చని, కూతురు లేదా కొడుకు పేర్ల మీద మార్చుకోవచ్చన్నారు. రూపాయి ఖర్చులేకుండా హక్కులు కల్పించడం పట్ల ప్రజలందరూ సంతోషిస్తున్నారన్నారు. రెవెన్యూ అధికారులతోపాటు డివిజన్ అధ్యక్షుడు ఇజ్జాడ దుర్గారావు, గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ పట్టా అందిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

వీనుల విందుగా కచేరి

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో సద్గురు సంగీత సభ వార్షికోత్సవాల్లో భాగంగా శనివారం కుమారి లంక తేజస్వి గాత్ర కచేరి ప్రేక్షకులను అలరించింది. వయోలిన్‌తో కె.సుబ్రహ్మణ్యేశ్వర రాజు, మృదంగంతో కె.కార్తికేయ ఆదినారాయణ సహకారం అందించారు. పలువురి కళాకారిణుల కూచిపూడి, ఒడిస్సీ నృత్యాలు అలరించాయి.

కళాకారిణుల నృత్య రూపకం

సామరస్యంగా మసీదు వివాదం పరిష్కారం

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : మధ్య నియోజకవర్గంలో 60 ఏళ్లుగా కొనసాగుతున్న సుందరయ్య నగర్ మసీదు వివాదాన్ని సామరస్యపూర్వకంగా పరిష్కరించినట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. శనివారం అజిత్‌సింగ్‌నగర్ తెదేపా కార్యాలయంలో మైనార్టీల కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల ఇమామ్, మౌజన్‌లకు గౌరవ వేతనాలు ప్రకటించిన నేపథ్యంలో సీఎం చంద్రబాబు, ఉమామహేశ్వరరావు చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొండా మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం మైనార్టీల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. సుందరయ్యనగర్ మసీదు సమస్యను మైనార్టీ పెద్దలతో ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా అందరినీ ఒకే మాట మీదకు తీసుకువచ్చి పరిష్కరించామని వెల్లడించారు. పార్టీ నాయకుడు బొండా రవితేజ, మైనార్టీ కమిటీ అధ్యక్షుడు ఎస్.కె.గౌస్ బాషా, ఖాసిం, బడే బాజీ, షేక్ జబీర్, సుభానీ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేస్తున్న కమిటీ సభ్యులు, బొండా రవితేజ

ఆత్మీయ సత్కారం

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్‌లో సుదీర్ఘకాలం పని చేసి ఉద్యోగ విరమణ చేసిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు పలికారు. శనివారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డీసీపీ కె.జి.వి.సరిత ఉద్యోగ విరమణ చేసిన వారికి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. ఎస్సైలు ఎన్.ఎన్.రంగనాథుడు, కె.కోటేశ్వరరావు, హెడ్ కానిస్టేబుళ్లు ఎస్.శ్రీనివాసరావు, ఎల్.బి.ఏసుపాదం, హోంగార్డు తాడిబోయిన శంకర్‌లు ఉద్యోగ విమరణ చేయగా.. వారిని అభినందించారు. ఏవో సునీత, ఆర్ఐలు శ్రీనివాసరావు, సురేష్‌రెడ్డి, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.సోమయ్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ చేసిన సిబ్బందితో డీసీపీ సరిత

యువతకు ఉపాధి అవకాశాలు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం అజిత్‌సింగ్‌నగర్‌లోని తెదేపా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా 50వేల మందికి నామమాత్ర రుసుము రూ.500తో క్వాంటమ్ కంప్యూటర్ శిక్షణ ఇవ్వనుందని తెలిపారు. దీనికోసం అమెరికాలోని వైజర్, హైదరాబాద్‌లోని క్యూబిటెక్ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు. ప్రఖ్యాత విద్యాసంస్థల ప్రొఫెసర్లతో బోధన ఉంటుందన్నారు. ఈ కోర్సులు బయట నేర్చుకోవాలంటే రూ.లక్షకుపైగా ఖర్చు అవుతుందని వివరించారు. జనవరిలో ఆన్‌లైన్ శిక్షణ ఉంటుందని తెలిపారు. ఇంజినీరింగ్, డిగ్రీ, ఐటీ విద్యార్థులతోపాటు ఉద్యోగాలు చేస్తున్న వారు కూడా ఈ కోర్సులో చేరవచ్చని వివరించారు. ఆసక్తిగల విద్యార్థులు learn.qubitech.io వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఏమైనా సందేహాలు ఉంటే ఈ మెయిల్ ఐడీ support@qubitech.ioలో సంప్రదించి, నివృత్తి చేసుకోవచ్చని వివరించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. దేశంలో ఇప్పటి వరకు రాని.. తొలి కంప్యూటర్ కోర్సును ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెడుతున్నారని తెలిపారు. విదేశాలకు వెళ్లకుండానే స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందన్నారు. గత నెలలో మెగా డీఎస్సీ ద్వారా సుమారు 17 వేల మందిని ఉపాధ్యాయులుగా నియమించినట్లు గుర్తుచేశారు. గూగుల్ డేటా సెంటర్ ద్వారా లక్షకుపైగా ఉద్యోగాలు వస్తాయని వివరించారు.

మురుగు.. రహదారిపై పరుగు

న్యూరాజరాజేశ్వరిపేట, జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. బ్లాకుల మధ్య సైడు కాల్వలు లేవు. నీటి కుళాయిలు, ఇళ్లల్లో వాడిన నీరు రోడ్లపై చేరుతున్నాయి. దీని వల్ల మురుగు ఏర్పడుతోంది. దారులు దారుణంగా ఉన్నాయి. మరమ్మతులు చేయాలని కోరుతున్నా.. పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, అజిత్‌సింగ్‌నగర్**

అసంపూర్తిగా యూజీడీ

పాయకాపురం కూడలి- ఏపీఎస్ రోడ్డులో ఇటీవల యూజీడీ పనులు చేపట్టారు. పలుచోట్ల రహదారి తవ్వారు. పని అయ్యాక పైకప్పు వేసి, చుట్టూ సిమెంట్ వేశారు. కానీ వ్యర్థాలు తొలగించకుండా వదిలేశారు. తారు పైకి లేచి ప్రమాదకరంగా ఉంది. ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయాలని వాహనదారులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, పాయకాపురం

సింగిల్ టెండర్ తిరస్కారం

పలు ప్రతిపాదనలకు ఆమోదం
స్థాయీ సంఘ సమావేశంలో నిర్ణయాలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : గాంధీపార్కు కార్ల పార్కింగ్, ఎస్‌బీఐ ద్విచక్ర వాహన పార్కింగ్‌కు సింగిల్ టెండరు దాఖలు కాగా స్థాయీ సంఘం సభ్యులు తిరస్కరించారు. సింగిల్ టెండరు పార్కింగ్ అక్రమాలపై 'ఈనాడు'లో ఈనెల 4న 'ఇది కాదా.. నిలువు దోపిడీ' శీర్షికన కథనం ప్రచురితం కాగా సీఎంవో తీవ్రంగా స్పందించి కార్పొరేషన్ అధికారులకు నోటీసులు జారీచేసి, వివరణ కోరింది. దీంతో సింగిల్ టెండరు ప్రతిపాదనను శనివారం స్థాయీ సంఘం ముందుకు తేగా తిరస్కరించారు. పార్కింగ్ టెండరు ద్వారా జీఎంఆర్ సంస్థ రూ.49,31,062కు దక్కించుకునేందుకు యత్నించింది. దీనిపై సీఎంవో అభ్యంతరం వ్యక్తం చేయగా తిరస్కరించారు. కెనాల్ రోడ్డు పార్కింగ్‌ను లీజు టెండర్ కోసం ఇద్దరు పోటీపడగా, రూ.5,71,26,130 లీజు ధర పలికినా తిరస్కరించారు. పాతబస్తీ కేబీఎన్, చిట్టూరి పార్కింగ్ సెల్లార్ల పార్కింగ్ లీజును 11.11 శాతం పెంచి పొడిగించారు. కార్పొరేషన్ మెయిన్ ఆఫీసు రోడ్డు పార్కింగ్‌ను రూ.3.31 లక్షలకు కేటాయించారు.

తీర్మానాలు..

● పూలమార్కెట్ 78 దుకాణాల లీజును మూడేళ్ల పొడిగించి, అద్దెను 33 1/3 శాతం పెంచారు. ● బ్రహ్మానందరెడ్డి కాంప్లెక్సు, దర్శిపేట, ఇందిరా గాంధీ కాంప్లెక్సు, వీఎంసీ కాంప్లెక్సు, బొబ్బా వెంకటేశ్వరరావు కాంప్లెక్సు, ఏఐఆర్ కాంప్లెక్సు, డ్వాక్రా దుకాణాలు, దర్శిపేట చేపల మార్కెట్‌లోని ● దుకాణాల లీజు పొడిగించి, అద్దె పెంచారు. ● గరిమెళ్ల సత్యనారాయణ కాంప్లెక్సు, సీవీఆర్ కాంప్లెక్సు 33 దుకాణాల లీజు కాలాన్ని పొడిగించి అద్దె పెంచారు. ● ఎన్టీఆర్ కాంప్లెక్సు 18 దుకాణాల లీజు మూడేళ్లు పొడిగించి, అద్దె పెంచారు. ● రాజీవ్‌నగర్ మున్సిపల్ పార్కులో 360 చదరపు అడుగుల విస్తీర్ణంలోని షెడ్‌ను రూ.1.66 లక్షలకు లీజుకిచ్చే ప్రతిపాదన తిరస్కరించారు. ● కండ్రిక శ్రీసిటీ వెంచర్‌కు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు రూ.48.53 లక్షల వ్యయం అంచనాను ఆమోదించారు. ● రూ.5 లక్షల లోపు విలువైన 193 పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టగా ప్రతిపాదన ర్యాటిఫై చేశారు. ● రూ.38.99 లక్షలతో రిటైనింగ్ వాల్, రూ.25 లక్షలతో బీటీ రోడ్డు, రూ.39.50 లక్షలతో సీసీ రోడ్డు, రూ.29.78 లక్షలతో రిటైనింగ్ వాల్ నిర్మాణాలు ఆమోదించారు. ● హెడ్‌వాటర్ వర్క్సులో 16 ఎంజీడీ ఫిల్టరేషన్ ప్లాంటు పనిముట్లకు రూ.40.30 లక్షలు, రూ.39.06 లక్షలు మరో ప్రతిపాదన ఆమోదించారు. 8 ఎంజీడీ ప్లాంటుకు పైపులైన్‌కు రూ.44.26 లక్షలు కేటాయించారు. ● పశ్చిమంలో రూ.48.70 లక్షలు, మధ్యలో రూ.49.50 లక్షలతో 36 ప్రాంతాల్లో వర్షపునీటి గుంతలు ఏర్పాటుకు తీర్మానించారు. ● కార్పొరేషన్లో జీ+9 భవన నిర్మాణ బిల్లుల చెల్లింపుల్లో ఇబ్బందులపై గుత్తేదారు కోర్టును ఆశ్రయించగా, అతడికి ఫైనల్ బిల్లు కింద రూ.16.51 లక్షలు, డిపాజిట్ సొమ్ము రూ.20 లక్షలు చెల్లించేందుకు నిర్ణయించారు. ● కార్పొరేషన్ కంట్రోల్ రూం నిర్వహణకు రూ.23.50 లక్షలు కేటాయించారు. ● హెడ్‌వాటర్ వర్క్సులోని స్కాడా విధానాన్ని పొడిగించి, గుత్తేదారు సంస్థకు రూ.44.78 లక్షలు కేటాయించారు.

సమావేశంలో చర్చిస్తున్న సభ్యులు

సంగీత పరికరాల ప్రదర్శన

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : సిద్ధార్థనగర్‌లోని సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం రాత్రి ఫోక్ ఆర్టిస్ట్ నేషనల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విశిష్ట ప్రదర్శన.. వన్ మ్యాస్ట్రో, టెన్ ఇన్‌స్ట్రుమెంట్స్‌తో డాక్టర్ ఆర్.సురేష్‌కుమార్ ప్రదర్శనలు ఇచ్చారు. ఫ్లూట్, క్లారినెట్, కీ ఫ్లూట్, నాదస్వరం, షెహనాయ్ వంటి పది రకాల సంగీత పరికరాల ప్రదర్శనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

మర్యాదపూర్వక కలయిక

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ సిబ్బందికి కల్పించిన పదోన్నతుల్లో భాగంగా ఎన్టీఆర్ జిల్లాలో నలుగురికి పదోన్నతులు లభించాయి. ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు ఎల్.లక్ష్మణరావు, ఎస్.కె.బాషాలకు ఏఎస్సైలుగా.. కానిస్టేబుళ్లు ఎం.వి.సుబ్బారెడ్డి, కె.శ్యామ్‌కుమార్‌లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి లభించింది. వీరు శనివారం రాత్రి పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

కొండలరావుకు మూడు రోజుల కస్టడీ

ఈనాడు - అమరావతి: అగ్నిమాపక శాఖలో వెబ్‌సైట్, యాప్ రూపకల్పన, ట్యాబ్‌ల కొనుగోలులో అక్రమాలపై నమోదైన కేసులో కొండలరావు (ఏ4)ను కస్టడీకి ఇస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది. వారం రోజులు కస్టడీకి కావాలని ఏసీబీ దాఖలు చేసిన పిటిషన్‌పై శనివారం అనిశా కోర్టు తీర్పు ఇచ్చింది. డిసెంబరు 1 నుంచి 3 వరకు కస్టడీకి అనుమతిస్తున్నట్లు ఉత్తర్వుల్లో న్యాయాధికారి భాస్కరరావు పేర్కొన్నారు.

పగలు రెక్కీ... చీకట్లో చోరీలు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఇళ్లల్లో చోరీలకు పాల్పడిన ముగ్గురు దొంగలను మేడికొండూరు పోలీసులు అరెస్టు చేశారు. శనివారం పోలీసు కార్యాలయంలో నిందితుల వివరాలను ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. పాలడుగు గ్రామంలో వీరయ్య అనే వ్యక్తి ఇంట్లో ఈ నెల 3న దొంగలు పడి 86 గ్రాముల బంగారు ఆభరణాలు, 150 గ్రాముల వెండి వస్తువులు, రూ.40 వేల నగదు చోరీ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్పీ ఆదేశాలతో తుళ్లూరు డీఎస్పీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో సీఐ నాగుల్‌మీరా కేసు దర్యాప్తు చేశారు. ఐటీకోర్ సీఐ నిస్సార్‌బాషా సాంకేతిక సహకారం అందించడంతో ముగ్గురు నిందితులు పేరేచర్ల మీదుగా పలకలూరురోడ్డుపై వెళ్తుండగా అరెస్టు చేశారు.

జైల్లో పరిచయం.. విజయవాడ వాంబేకాలనీకి చెందిన దేవరకొండ రాంబాబు (55), చిలకలూరిపేటకు చెందిన తుపాకుల వెంకటేశ్, చిలకలూరిపేట మండలం కావూరుకు చెందిన బొమ్మల విజయ్‌లకు జైలులో పరిచయం ఏర్పడింది. బయటకొచ్చాక నరసరావుపేట బస్టాండ్ వద్ద ఓ లాడ్జిలో గది అద్దెకు తీసుకుని ఉంటున్నారు. తాళాలు వేసి ఉన్న ఇళ్ల వద్ద పగటిపూట రెక్కీ నిర్వహించి రాత్రివేళల్లో దొంగతనాలు చేసేవారు. ఆ డబ్బుతో జల్సాలు చేసుకునేవారు. రాంబాబుపై ఆంధ్ర, తెలంగాణల్లో 120 వెంకటేశ్‌పై 50 చోరీ కేసులున్నాయి. విజయ్‌పై చిలకలూరిపేటలో రౌడీషీట్ నమోదైంది. ఇతనిపై చిలకలూరిపేట, మార్టూరు, నరసరావుపేటల్లో హత్య, దోపిడీ, దొంగనోట్లు కలిపి మొత్తం 8 కేసులున్నాయి. ముగ్గురి నుంచి రూ.12 లక్షల విలువైన 86 గ్రాముల బంగారు ఆభరణాలు, 150 గ్రాముల వెండి వస్తువులు, ద్విచక్రవాహనాలు, చరవాణిలు జప్తు చేసినట్టు ఎస్పీ తెలిపారు.

సేవాభావం అలవరచుకోవాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవరుచుకుని, పేదలను ఆదుకోవాలని ఇన్నర్ వీల్ క్లబ్ జాతీయ అధ్యక్షురాలు జ్యోతి మహిళాల్ అన్నారు. శనివారం శారద డిగ్రీ కళాశాలలో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. సమాజ సేవలోనే నిజమైన ఆనందం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. సొసైటీ కార్యదర్శి కుందా రామనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థుల కోసం ఉచితంగా ప్లాంట్‌ను అందజేయడం అభినందనీయమన్నారు. సభ్యులు జి.అరుణ, జి.మణిప్రభ, శ్రీదుర్గ, సరోజ, కిరణ్మయి, అధ్యాపకులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న క్లబ్ సభ్యులు

తలసేమియా రోగులకు చేయూత

మొక్క నాటుతున్న కలెక్టర్ లక్ష్మీశ

గాంధీనగర్, న్యూస్‌టుడే : రక్తదానం ప్రాణదానంతో సమానమని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. తలసేమియా రోగులకు ఉచితంగా రక్తం అందిస్తున్న రెడ్ క్రాస్ సేవా దృక్పథానికి నిదర్శనమన్నారు. శనివారం గాంధీనగర్‌లోని రెడ్‌క్రాస్ భవనంలో తలసేమియా రోగులకు రక్తం ఎక్కించే కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. రోగులకు సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన హెచ్‌సీజీ సెంటర్, హెమటాలజీ విభాగాన్ని అభినందించారు. ఆవరణలో కలెక్టర్ మొక్కలు నాటారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సమరం, ఉపాధ్యక్షుడు వెలగా జోషి, కార్యదర్శి ఇ.చిట్టిబాబు, హెమటాలజిస్ట్ డాక్టర్ అమర్‌నాథ్, బ్లడ్ బ్యాంక్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

'సినిమా టికెట్ల ధరలు నియంత్రించాల్సిందే'

రాఘవయ్యపార్కు కూడలి(కృష్ణలంక), న్యూస్‌టుడే : సామాన్యులకు అందనంత ఎత్తులో ఉన్న సినిమాను అందుబాటులోకి తీసుకురావాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న, తెలుగు షార్ట్ ఫిల్మ్ అసోసియేషన్ అధ్యక్షుడు డీవి కళింగ కోరారు. సినిమా-పైరసీ-ప్రేక్షకులపై భారాలు అంశంపై బాలోత్సవ భవన్‌లో శనివారం చర్చా గోష్ఠి నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ప్రజలు వినోదం కోసం సినిమాకు వెళితే టికెట్ ధరలు, తినుబండారాల ధరలను చూసి బెంబేలెత్తి పోతున్నారని చెప్పారు. రైతులకు మద్దతు ధర ఇవ్వని ప్రభుత్వాలు.. సినిమాల టికెట్ ధరలను పెంచుకునే వెసులుబాటు ఎందుకు ఇస్తున్నాయని నిలదీశారు. థియేటర్లలో పార్కింగ్ ఛార్జీలు వసూలు చేయరాదని, తాగునీరు, మరుగుదొడ్ల వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.రాము, రాజేష్, గోళ్ల నారాయణరావు, తేజ, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రామన్న

రాష్ట్ర భవిష్యత్తు నిర్దేశంలో ఉపాధి అధికారులది కీలకపాత్ర

రాష్ట్ర మంత్రి సుభాష్

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : గూగుల్, రిలయన్స్, టీసీఎస్, కాగ్నిజెంట్, ఎక్సెంచ్యూర్ లాంటి దిగ్గజ కార్పొరేటు సంస్థలు భారీ పెట్టుబడులతో రాష్ట్రంలో సంస్థలు ఏర్పాటు చేయనున్నాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఈ తరుణంలో కళాశాలల నుంచి లక్షల సంఖ్యలో బయటకు వస్తున్న పట్టభద్రులను ఉద్యోగ సన్నద్ధులుగా తీర్చిదిద్ది.. రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించడంలో ఉపాధి అధికారులు కీలకపాత్ర వహించాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ శిక్షణ ఉపాధి అధికారుల సమాఖ్య, పీబీ సిద్ధార్థ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఇంజినీరింగ్, డిగ్రీ ఉపాధి విభాగం అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని శనివారం కళాశాలలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై సుభాష్ మాట్లాడుతూ ఐదు లక్షల మందికి ఉపాధి కల్పించాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని, దీనిలో ఉపాధి అధికారులు సహకారం ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు, ఐటీ అసోసియేషన్ ఆఫ్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నే ఇంద్రజిత్, ఇన్ఫోసిస్ విశాఖపట్నం సెంటర్ హెడ్ నర్రా సురేశ్, హెచ్.సి.యల్ టెక్నాలజీ విజయవాడ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ క్లబ్ అధ్యక్షుడు బొర్రా సురేశ్‌బాబు, పీబీ సిద్ధార్థ కళాశాల డీన్ ఆచార్య రాజేశ్ సి.జంపాల, ఆంధ్రప్రదేశ్ శిక్షణ ఉపాధి అధికారుల సమాఖ్య అధ్యక్షుడు ఎస్‌వీ సురేంద్రబాబు, కార్యదర్శి జగదీశ్, సంయుక్త కార్యదర్శులు కావూరి శ్రీధర్, హిమబిందు తదితరులు పాల్గొన్నారు. వివిధ కళాశాలల ఉపాధి అధికారులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో డిసెంబర్ 12, 13, 14 తేదీల్లో నిర్వహించే బిజినెస్ ఎక్స్‌పో గోడప్రతులను మంత్రి ఆవిష్కరించారు.

ప్ర క ట న

నాక్లయింటుక్రిష్ణాజిల్లా, ప్రస్తుతం ఎన్.టి.ఆర్.జిల్లా,విజయవాడ,సీతారామ పురం,శ్రీనివాసరావు వీధి,డోర్ నెం.33-10-4/1 రు కాపురస్తులు మెడతాటి నారాయణ గుప్త గారి కుమారుడు సంతోష్ నారాయణ గుప్త గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూలు ఆస్థి విజయరావు సీతామహాలక్ష్మీ గారికి విక్రయ దస్తావేజు నెం.38/1999 రుగా సంక్రమించగా తదుపరి వారు పగడాల గంగిరెడ్డి,బచ్చు కొండలరావు, శాగని శంకరరెడ్డి గార్ల పేరున విక్రయ దస్తావేజు కం జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ నెం.619/2008 రుగా రిజిస్టరు చేయించినారనియు,తదుపరి పై వారలు విజయరావు సీతామహాలక్ష్మీ గారి తరుపున విక్రయ అగ్రిమెంట్ కం జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ హోదాలో పెరుమాళ్ళ రోజా గారికి విక్రయ దస్తావేజు నెం.3930/2008 రుగా రిజిస్టరు చేయించినారనియు ఆ తదుపరి రోజా గారు బొంతు కిరణ్ బాబు,మర్ల రవి కుమార్ గార్ల పేరున నెం.916/2016 రుగ గల అస్వాధీనపు విక్రయ అగ్రిమెంట్ కం జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజు రిజిస్టరు చేయించినారనియు,తదుపరి పై వారలు రోజా గారి తరుపున అస్వాధీనపు విక్రయ అగ్రిమెంట్ కం జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ హోదాలో బొంతు పద్మ గారికి విక్రయించి వారి పేరున నెం.6619/2017 రుగా విక్రయ దస్తావేజు రిజిస్టరు చేయించినారనియు,బొంతు పద్మ గారు ది.8-09-2018 వతేదీన మెడతాటి నారాయణ గుప్త గారి కుమారుడు సంతోష్ నారాయణ గుప్త గారికి విక్రయించి వారిపేరున విక్రయ దస్తావేజు నెం.9992/2018 రుగా రిజిస్టరు చేయించినారనియు తెలియచేయుచున్నారు. ఆ రోజు నుండి ఈ రోజు వరకు ఈ దిగువ షెడ్యూలు ఆస్థి వారి సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో ఉండియున్న ఆస్థి అని తెలియచేయుచున్నారు.అయితే ఈ దిగువ షెడ్యూలు ఆస్థికి చెందిన ఒరిజినల్ లింకు దస్తావేజు నెం.916/2016,6619/2017 లు గైరువీలు (పోయినవి)అని తెలియచేయుచున్నారు.కనుక ఈ దిగువ షెడ్యూలు ఆస్థిపై ఎవరికైనను ఏవిధములైన చెల్లదగు అభ్యంతరములు.కోర్టు జప్తులు,ఇంజక్షన్లు, భాగలబ్ధ తగాదాలు వగైరాలు ఏదైనా వున్నచో ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజులలోపు ఈ దిగువ తెలిపిన అడ్రస్ నకు రిజిస్టరు పోస్టు తిరుగుటపా ద్వారా పంపవలసినది, లేనిచో అభ్యంతరములు లేవని ఎంచి నా క్లయింటు ఏదేని క్రయదారులకు విక్రయించుట గాని లేదా ఏదేని బ్యాంకులలో ఈ దిగువ షెడ్యూలు ఆస్థిని హామీగా ఉంచి ఋణమును పొందుట వంటి లావాదేవీలు జరిపెదరు. తదుపరి వచ్చు క్లయిములు, అభ్యంతరములు నా క్లయింటును ఏ విధముగాను బైండు చేయజాలవు.ఆస్థి షెడ్యూలు: కృష్ణాజిల్లా, ప్రస్తుతం ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ, పాయకాపురం,విద్యాసాగర్ ఉద్యోగి నగర్,సి కాలనీ,ఆర్.ఎస్.నెం.34/1,36/1 రు,ప్లాటు నెం.12 రు దాఖలా స్థిరాస్తికి హద్దులు.తూర్పు:ప్లాటు నెం.19 రు దాఖలా ఆస్థి, దక్షిణము: ప్లాటు నెం.13 రు దాఖలా ఆస్థి,పడమర:పెరుమాళ్ళ రోజా గారి ఆస్థి,ఉత్తరము:అ.60.0 లు వెడల్పు గల రోడ్డు. . పై నాలుగు హద్దుల మధ్య చ.గ 100.0 ర్లు లేక చ.మీ 83.613ర్లు స్థిరాస్తి నివేశన స్థలము అందలి కట్టడములు అందలి యాపత్తు ఈజ్ మెంటు హక్కులతో సహా.

పి. రామమోహనరావు, దామ లక్ష్మణ కుమార్, అడ్వకేట్స్,
డోరు నెం.23-2-1, సత్యనారాయణపురం, విజయవాడ-11, సెల్: 9392114922

(c) eenadu

EENADU Classifieds

JOBS

Wanted Marketing Staff for ARUN TATTOO Studio Degree+ Computer Knowledge, Age: 40 Below. M/F Good Salary. ✆ 95057 60918.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 96764 91122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+ వ+ జీతం. ✆ 95025 91122.

EXP నర్సులు/ ఆయాలు/ వార్డుబాయ్స్ కావలెను. జీతం Rs.20,000/- నుండి Rs. 25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

కార్పోరేట్ సంస్థలో మేనేజర్స్‌గా పనిచేయుటకు RTD & హౌస్‌వైఫ్స్ కావలెను. రోజుకు 3గం|| పనిచేస్తూ నెలకు అధిక ఆదాయం సంపాదించండి. 9963213247

స్వగృహఫుడ్స్‌లో పనిచేయుటకు సేల్స్‌బాయస్/ గరల్స్ కావలెను. 18to 30 సం||లోపు. అనుభవం ఉన్నవారికి మంచిజీతం. అర్హత: 10th, MGరోడ్. ✆ 81425 45000

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషంట్స్‌ని, పిల్లలను చుసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను.ఫ్రీ వసతి, భోజనం, జీ: 18K ✆96402 58899, 96404 68899

SS సోలార్ సిస్టమ్స్ నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. యూనియన్ బ్యాంక్ ప్రక్కన, పోరంకి, విజయవాడ. 81216 63834.

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజిలో ఆడ్మిషన్స్ కొరకు PRO's (Male/ Female) కావలెను. సంప్ర: ✆: 8465005959.

మేనేజర్లు, సూపర్‌వైజర్లు, గుమస్తాలు, కావలెను. ఆఫీసు, అవుట్ డోర్ పనులకు, దేవాలయ ఆచారనియమాలు పాటించే వ్యక్తి యోగ్యతబట్టి జీతం: 25 వేలు to లక్ష, బయోడేటా పంపండి. SRKBV-SBRDBD సేవా పరిషత్తు శ్రీరామ కోటిక్షేత్రమ్, వీరమ్మపార్కు గేటు ప్రక్కన భీమవరం- 534201

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మండలంలో పనిచేయుటకు ఫ్రిడ్జ్, వాషింగ్ మెషిన్, టీవీ & ఇతర హోమ్ అప్లయెన్సెస్ ప్రొడక్ట్స్ లో సేల్స్ & సర్వీస్ అనుభవం గలవారు కావలెను, కనీసం 10 సం అనుభవము గలవారు మాత్రమే apply చేయండి. Garuda Mart India Pvt Ltd ✆ 9364099698, 9353400245.

ప్రముఖ ఆటోఫైనాన్స్ ఆఫీస్‌కి అనుభవం గల కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. A: 25 30Y, Sal: 18-25K Qul: డిగ్రీ. ✆ 99495 58181, 81215 58181.

ఆర్కిటెక్చర్ & Civil డ్రాయింగ్స్ ప్రిపేర్ చేయుటకు Cad (Auto Cad) డ్రాఫ్ట్‌మ్యాన్స్ కావలెను. శ్రీనివాస అసోసియేట్స్ రామారావ్ స్ట్రీట్, గాంధీనగర్, VJA. 9542599182/9966439087

ప్రముఖ ఇంజినీరింగ్ సంస్థకు సివిల్ ఆటోక్యాడ్ అనుభవం కలిగిన వారు వెంటనే సంప్రదించండి. (1-4 Yrs Exp) విజయవాడ. ✆ 94917 55456.

ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30 సం||లోపు, హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర ✆ 93921 33234.

కానూరు ఆటోనగర్‌లో ప్రముఖ గ్లాస్‌ఇండస్ట్రీనందు పనిచేయుటకు సూపర్‌వైజర్స్ కావలెను. ఇంటర్/ డిగ్రీ ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 98481 62965

కంకిపాడు నందు స్థిరాస్తికి సంబంధించిన దస్తావేజులు టైపు చేయడానికి అనుభవం కలిగిన DTP ఆపరేటర్స్ కావలెను. ✆ 92462 97979.

SK Riverfront, 1 టౌన్, విజయవాడలో హోటల్ నందు పనిచేయుటకు రూమ్ సర్వీస్ బాయ్స్ కావలెను. ✆ 83413 33563.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో వర్క్‌చేయుటకు 2 సం|| EXP ఉన్న అకౌంటెంట్ (M), MBA మార్కెంటింగ్ (M)- 2 అర్జంటుగా కావలెను. ✆ 80965 56789

తీర్థ యాత్రల్లో వంట చేయుటకు వంటవారు లేడీస్ కావలెను. వయస్సు 45-55 & పనివారు వర్కర్స్ బాయ్స్, వయస్సు: 20-25. ✆ 77021 08471, 94407 34701.

విజయవాడ, పటమట ఆడిట్ ఆఫీసులో అప్రెంటిస్ చేయుటకు Tally వచ్చిన యువతీ యువకులు కావలెను. సంప్ర ✆ 89780 45020.

రామకృష్ణ బిల్డర్స్, Hyd, Vja న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల స్టాఫ్ కావలెను. భోజనం వసతి, మంచి జీతం. ✆ 94918 21122, 94916 51122.

గుడివాడలోని ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, టీచర్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సం|| సెల్: 99123 40968.

విజయవాడలో ఆటోమొబైల్ ఫైనాన్స్ కంపెనీలో ఫైనాన్స్ కలెక్షన్ చేయుటకు టూవీలర్ డ్రైవింగ్ లైసెన్సు గల మేల్ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. ✆ 92478 64544.

గృహిణులకు అవకాశం ప్రముఖ MNC కంపెనీనందు పనిచేయుటకు గృహిణులు కావలెను Qul: డిగ్రీ, వయస్సు: 29 To 45, టైమింగ్స్ 9:20 AM To 1 PM. ✆ 90009 71188,99669 12367

టైల్స్ శానిటరీ కంపెనీలో మార్కెటింగ్ రిప్రజెంటేటివ్స్ కావలెను. జీతం + ఇన్సెంటివ్స్. ✆ 76720 39575.

డైలీ తాజా ఫుడ్ ప్రొడక్ట్స్‌నందు మా ప్రొడక్ట్స్ డెలివరి ఇవ్వడానికి 9AM to 9PM వరకు పనిచేయుటకు చురుకైన స్టాఫ్ కావలెను. అర్హతని బట్టి 15000/-వరకు ఇవ్వబడును. ✆ 90302 00002

మా సంస్థ నందు పనిచేయుటకు పబ్లికేషన్‌లో అనుభవం గల ప్రూఫ్ రీడర్స్ కావలెను. Contact ✆ 84999 23973.

US వీసాకలిగి 45నుండి55సం|| వయసు కలిగిన స్త్రీలు ఇంటిపని, వంటపనిచేయుటకు కావలెను. No Agents Ple. 99515 25522/ 96768 84281

ప్రముఖ బ్యాంక్ సంస్థలో పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం 12k- 20k+ ఇన్సెంటివ్స్. Age : upto 40. ✆ 99482 00553.

షేర్ మార్కెట్ ఆఫీస్ నందు వర్క్ చేయుటకు మహిళా అభ్యర్థినిలు కావలెను. బెంజిసర్కిల్, విజయవాడ. వాట్సప్‌కి రెజ్యూమ్ పంపండి. ✆ 93924 34241.

న్యూ లాంచింగ్ హెల్త్ ప్రొడక్ట్‌ని మార్కెటింగ్ చేయుటకు, నెట్‌వర్క్ లీడర్స్ కావలెను. అందరికీ అవకాశం అధిక ఆదాయం ✆ 7285917771.

VJA ఫోటో మ్యాజిక్ ఫ్రంట్ ఆఫీస్‌లో రిసెప్షనిస్ట్‌గా పనిచేయుటకు స్టాఫ్ కావలెను. ఇంటర్ పాస్ అయి ఉండాలి. ✆ 74161 13355 / 93934 35363.

వంట మాస్టార్లు భార్యభర్తలు కావలెను వసతి కలదు, వరంగల్ సిటీలోని ప్రైవేటు మెడికల్ కాలేజీలో వంటచేయుటకు. ✆ 9390809999, 9849235255.

రామకృష్ణ గ్రూప్ VJA , HYD, న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+ మంచిజీతం. ఇంటర్వ్యూ: VJA ✆ 95736 91122

VJAలో ప్రముఖ ఆఫీస్ నందు పనిచేయుటకు 3 సం|| అనుభవం కలిగిన తెలుగు, ఇంగ్లీషు చేయగలిగిన కంప్యూటర్ ఆపరేటర్ M/F కావలెను. ✆ 9440320435

UPVC విండోస్ MFGకంపెనీ కొరకు,VJA బేస్‌గా చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను జీతం 20 to 25వేలు ఇంటర్/డిగ్రీ. ✆ 98482 10000

ప్రముఖ వ్యాపార సంస్థలో పనిచేయుటకు స్త్రీ పురుషులు (వయసు పరిమితి లేదు) కావలెను. జీతం మరియు ఇన్సెంటివ్ ఇవ్వబడును. ఆఫీసు బెంజిసర్కిల్ దగ్గర, విజయవాడ. ✆ 96402 62405.

FACULTY/ TEACHERS

Wanted Teachers: Pre Primary, PET, I, II, III Classes. T.T.I.A.A. E.M. High School, Bhavanipuram, VJA. ✆ 96189 70405, 87905 91440.

DRIVERS

కాంపర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ|| 25K/- కంపెనీలో హెల్పర్స్ జీ|| 15K/- కా||. RK ఎంటర్‌ప్రైజెస్. 9666500009/ 9666300009

ACCOUNTING

అనుభవం గల అకౌంటెంట్ కావలెను. విజయం పబ్లికేషన్స్ హనుమాన్‌పేట, విజయవాడ. ✆ 98854 79105

SECURITY GUARDS

Wanted Security Guards age 30-50Yrs, Good Salary with weekly off, For all over andhra. ✆ 9100058959, 9618508494

బందర్‌రోడ్ లబ్బీపేటలో సెక్యూరిటీ గార్డ్ కావలెను. అర్హత: 10th చదివినవారు జీతం: 10 వేలు + ESI + PF. సంప్ర|| 9030951399

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

హ్యాండ్‌బాల్ జట్టు ఎంపిక నేడు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల మైదానంలో ఈ నెల 30న జిల్లా పురుషుల హ్యాండ్‌బాల్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహిస్తామని ఉమ్మడి కృష్ణా జిల్లా హ్యాండ్‌బాల్ సంఘ కార్యదర్శి ఎన్.వంశీకృష్ణ ప్రసాద్ తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్ కార్డుతో అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు రిపోర్టు చేయాలన్నారు. ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెల 4 నుంచి 6 వరకు కర్నూలులో జరిగే 11వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల పురుషుల హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు.

బస్సు రివర్స్ చేస్తుండగా ప్రమాదం

విజయవాడ బస్‌స్టేషన్, న్యూస్‌టుడే: పండిత్ నెహ్రూ బస్ స్టేషన్‌లో బస్సు రివర్స్ చేస్తుండగా వెనుక చక్రాల కిందపడి ప్రయాణికుడు గాయాలపాలైన ఘటన బస్ స్టేషన్‌లో చోటుచేసుకుంది. ఆర్టీసీ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. గుడివాడ డిపోకు చెందిన విజయవాడ గుడివాడ ఆర్టీసీ పల్లె వెలుగు సర్వీసు శనివారం ఉదయం 10.30 గంటలకు ఎరైవల్ బ్లాక్‌లో ప్రయాణికులను దించి బస్సును వెనుకకు రివర్స్ చేస్తుండగా బాపట్లకు చెందిన ప్రయాణికుడు దేవకి శ్రీరాములు 70 ఏళ్లు బస్సు వెనుక ఉండడంతో కింద పడిపోయారు. అతని ఎడమ చేతిపై బస్సు వెనుక చక్రాలు ఎక్కడంతో గాయాలయ్యాయని తెలిపారు. అనంతరం క్షతగాత్రుడిని 108 ద్వారా ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులు వచ్చి స్వగ్రామానికి తీసుకెళ్లారు.

నిర్మాణ రంగ సంస్థలకు ప్రభుత్వ ప్రోత్సాహం

- సామాన్యుల సొంతింటి కల నెరవేర్చేందుకు అనేక సంస్కరణలు
- రాజధాని ప్రాంతంలో నిబంధనలు మరింత సులభతరం
- 'ఈనాడు ప్రాపర్టీషో- 2025'లో సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సన్ సిరి ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో కిలారు నాగార్జున, చిత్రంలో వీఆర్‌ఆర్ కన్‌స్ట్రక్షన్ ప్రతినిధి ఎన్.నారాయణరెడ్డి, హరివిల్లు ప్రమోటర్స్ అండ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో జాస్తి ప్రసన్నకుమార్, 'ఈనాడు' విజయవాడ యూనిట్ ఇన్‌ఛార్జి సీహెచ్‌కే కోటేశ్వరరావు, హోమ్ ల్యాండ్ అవెన్యూస్ ప్రతినిధి హనుమంతరావు, చతుర్భుజ ప్రాపర్టీస్ ఇన్‌ఫ్రా డైరెక్టర్ దోనేపూడి శ్రీకాంత్

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: 'సామాన్యులు సొంతిల్లు నిర్మించుకునేందుకు అనుకూలమైన పూర్తి సహకారం ప్రభుత్వం అందిస్తోంది. వారి కల నెరవేర్చేందుకు అనేక సంస్కరణలు ప్రవేశపెట్టింది. నిబంధనలను మరింత సులభతరం చేస్తున్నామని సీఆర్‌డీఏ కమిషనర్ కె.కన్నబాబు వెల్లడించారు. విజయవాడ బందరు వన కాలనీలోని ఎ కన్వెన్షన్ సెంటర్‌లో రెండు రోజుల పాటు నిర్వహించే 'ఈనాడు ప్రాపర్టీ షో'ను ఆయన శనివారం ప్రారంభించారు. కమిషనర్ మాట్లాడుతూ.. వివిధ రాష్ట్రాల్లో నిర్మాణ రంగంలో అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను లోతుగా పరిశీలించాం. దేశంలో మరెక్కడా లేని విధంగా ఇటు కొనుగోలుదారులు, అటు భవన నిర్మాణ సంస్థలకు ప్రయోజనం చేకూరేలా సంస్కరణలు తీసుకొచ్చాం. స్థిరాస్తి రంగ అభివృద్ధి గణనీయంగా ఉండబోతోంది. అమరావతి రాజధాని ప్రాంతంలో ఇళ్ల నిర్మించుకోవడానికి అనుమతులు సులభతరం చేస్తున్నాం. సామాన్యుల ఇంటి కలను నెరవేర్చేలా.. 15 ఏళ్లుగా 'ఈనాడు ప్రాపర్టీ షో' నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. కొనుగోలుదారులు, నిర్మాణ సంస్థలను ఒకే వేదిక పైకి తీసుకొచ్చి.. ఇద్దరికీ ప్రయోజనం చేకూరేలా చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

కొనుగోలుదారుల కోసం..: ఇళ్లు, అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్లు, ఓపెన్ ప్లాట్లు కొనుగోలు చేయాలనుకునే వారి కోసం ప్రాపర్టీ షో ఏర్పాటు చేసినట్లు 'ఈనాడు' విజయవాడ యూనిట్ ఇన్‌ఛార్జి సి.హెచ్.కె.కోటేశ్వరరావు పేర్కొన్నారు. స్థిరాస్తి, భవన నిర్మాణ సంస్థలు, బ్యాంకులను ఒకే వేదిక పైకి తీసుకొచ్చామన్నారు. ప్రాపర్టీ షో టైటిల్ స్పాన్సర్‌గా సన్‌సిరి ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, పవర్డ్ బై హరివిల్లు ప్రమోటర్స్ అండ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్, డైమండ్ స్పాన్సర్‌గా హోమ్ ల్యాండ్ అవెన్యూస్ ప్రైవేట్ లిమిటెడ్, గోల్డ్ స్పాన్సర్‌గా వీఆర్‌ఆర్ కన్‌స్ట్రక్షన్స్, సిల్వర్ స్పాన్సర్‌గా చతుర్భుజ ప్రాపర్టీస్ ఇన్‌ఫ్రా వ్యవహరించాయి.

సందర్శకులకు బహుమతులు

ప్రాపర్టీ షోని సందర్శించిన వారికి బహుమతులు ఇస్తున్నారు. బీఎన్‌బీ గోల్డ్ డైమండ్స్, ఎలైట్ ఎల్లిగెంట్ గిఫ్ట్ స్పాన్సర్లుగా వ్యవహరిస్తున్నారు. శనివారం షోని సందర్శించిన వారికి ఇచ్చిన కూపన్ల నుంచి లక్కీ డ్రా తీశారు. నలుగురికి బహుమతులను అందజేశారు. ఆదివారం కూడా లక్కీ డ్రా ఉంటుంది.

నేటితో ముగియనున్న ప్రాపర్టీ షో

ఎ కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం నిర్వహించిన 'ఈనాడు ప్రాపర్టీ షో' సందర్శకులతో కళకళలాడింది. ఇది ఆదివారం కూడా కొనసాగనుంది. రాత్రి 8 గంటల వరకు మాత్రమే ఉంటుంది. సొంతింటి కల సాకారం చేసుకోవాలనుకునే వారు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

లక్కీ డ్రా విజేత జగదీశ్వరరావుకు బహుమతి అందజేస్తున్న స్పాన్సర్లు

అత్యుత్తమ రాజధానిగా అమరావతి

రాజధాని అమరావతిలో అత్యాధునికమైన సాంకేతికతతో భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడేలా భవనాలు నిర్మిస్తున్నారు. ఇది ప్రపంచంలోనే అత్యుత్తమ రాజధానిగా మారబోతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి ఊపందుకుంది. వచ్చే ఏడేళ్లలో ఊహకు అందని స్థాయిలో జరుగుతుంది. కన్‌స్ట్రక్షన్ స్థిరాస్తి రంగంలో ఉంటూ విజయవాడ, గుంటూరులో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించాం. నాణ్యత, ప్రమాణాలతో పాటు సీఆర్‌డీఏ నిబంధనలు అనుసరిస్తున్నాం. అందుకే వెంచర్ వేసిన ప్రతిసారీ ఒకసారి కొనుగోలు చేసిన వినియోగదారులే 25 నుంచి 30 శాతం మళ్లీ వచ్చి కొనుగోలు చేస్తుంటారు. మాపై ఉన్న నమ్మకానికి ఇదే నిదర్శనం. ఇటీవల కాజ, తాడికొండ, పెనమలూరులో వేసిన వెంచర్లు వెంటనే అమ్ముడయ్యాయి. ప్రస్తుతం గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని పలకలూరు, కృష్ణా జిల్లాలోని పామర్రు, గంగూరులో వెంచర్లు సిద్ధంగా ఉన్నాయి. **- కిలారు నాగార్జున, సన్ సిరి ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో**

వినియోగదారుల ఆదరణతో రాణిస్తున్నాం

సీఆర్‌డీఏ నిబంధనలు అనుసరించి వెంచర్లు వేయడం, వసతులు కల్పించడం వల్లే వినియోగదారుల ఆదరణ, నమ్మకాన్ని పొందుతున్నాం. అందుకే 20కి పైగా వెంచర్లు వేయగా.. కొద్ది రోజుల్లోనే ఓపెన్ ప్లాట్లు అయిపోయాయి. ప్రస్తుతం గుడివాడలో 60 ఎకరాల్లో వెంచర్ వేశాం. ఓపెన్ ప్లాట్లు, ఇంటిగ్రేటెడ్ గేటెడ్ కమ్యూనిటీ ఏర్పాటు చేస్తాం. మచిలీపట్నంలో 40 ఎకరాల్లో, ఆగిరిపల్లి, పెదపూడిలో వెంచర్లు వేశాం. రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పరిసర ప్రాంతాలు.. భూముల ధరలు అభివృద్ధి చెందుతున్నాయి. **-జాస్తి ప్రసన్నకుమార్, హరివిల్లు ప్రమోటర్స్ అండ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో**

కోరుకున్న రీతిలో నిర్మాణాలు

వినియోగదారులు కోరుకునే విధంగా ఆధునిక హంగులతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అపార్ట్‌మెంట్లు, కమర్షియల్ కాంప్లెక్సు నిర్మిస్తున్నాం. నాణ్యత, ప్రమాణాలను పాటించడం వల్ల త్వరగా కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం హోంల్యాండ్ బృందావనం పేరుతో ఉప్పులూరు, విజయవాడ గాంధీనగర్‌లో కమర్షియల్ కాంప్లెక్స్, రైల్వేస్టేషన్ సమీపంలో మరో కాంప్లెక్స్ నిర్మించాం. త్వరలో పామర్రులో వెంచర్ వేస్తున్నాం. **- వి.దుర్గాప్రసాద్, హోమ్ ల్యాండ్ అవెన్యూ మేనేజింగ్ డైరెక్టర్**

అందరికీ అందుబాటు ధరల్లో..

కొన్నేళ్ల నుంచి స్థిరాస్తి వ్యాపార రంగంలో ఉన్నాం. ప్రజలు ఇష్టపడే ఆధునిక హంగులతో అపార్ట్‌మెంట్లు నిర్మించాం. ఎంతోమంది సొంతింటి కల సాకారం చేశాం. పోరంకి పరిధిలో 4.33 ఎకరాల్లో గేటెడ్ కమ్యూనిటీ నిర్మిస్తున్నాం. విశాలమైన రహదారులు, భూగర్భ మురుగు నీటి వ్యవస్థ, పార్కు, తదితర వసతులు కల్పిస్తున్నాం. డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్లు కొనుక్కునేలా ధరలు పెట్టుకున్నాం. రెండు ప్యాకేజీలు ఇస్తున్నాం. విజయవాడ నగరం, రాజధాని అమరావతి ప్రాంతాల్లో ఉండడం వల్ల పోరంకి ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతోంది. ప్లాట్లు కొనేందుకు మరింత ఆసక్తి చూపుతున్నారు. **- గోపాలం బ్రహ్మయ్య, వీఆర్‌ఆర్ కన్‌స్ట్రక్షన్స్ డైరెక్టర్**

నగర పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి

విజయవాడ పరిసర ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. అన్ని వసతులు కల్పించడం వల్ల వివిధ ప్రాంతాల ప్రజలు నగర సమీప ప్రాంతాల్లో ఉండడానికి ఆసక్తి చూపుతున్నారు. దీనివల్ల పెట్టిన పెట్టుబడికి కచ్చితంగా లాభాలు వస్తాయి. పరిటాల, పెనమలూరులో వేసిన వెంచర్లు అమ్మేశాం. ప్రస్తుతం చెవిటికల్లు వెంచర్‌లో ఓపెన్ ప్లాట్లు అమ్ముతున్నాం. రెండో దశలో పెనమలూరులో ఇండిపెండెంట్ గృహాలు, బందరు రోడ్డులో మెగా ప్రాజెక్టు, తాడిగడపలో అపార్టుమెంట్లు నిర్మించనున్నాం. వీటిని కొద్ది రోజుల్లో ప్రారంభిస్తాం. మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ధరలు ఉంటాయి. **- దోనేపూడి శ్రీకాంత్, చతుర్భుజ ప్రాపర్టీస్ ఇన్‌ఫ్రా డైరెక్టర్**

కార్యాలయాల్లో ఉర్దూ అమలుకు విజ్ఞప్తి

కలెక్టర్ లక్ష్మీశకు వినతిపత్రం అందజేస్తున్న ఫరూఖ్ షిబ్లీ

పాయకాపురం, న్యూస్‌టుడే : ఉర్దూను రెండో అధికార భాషగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ ఫరూఖ్‌షిబ్లీ అన్నారు. శనివారం నగరంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ జి.లక్ష్మీశను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా కార్యాలయాల్లో తెలుగు, ఆంగ్లం భాషలతో పాటు ఉర్దూ భాషలోనూ బోర్డులు ఏర్పాటు చేయాలని, అనువాదకులను నియమించాలని కోరారు. ఉర్దూ భాషకు మతాలతో సంబంధం లేదని పేర్కొన్నారు. ఉర్దూభాషాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

కుటుంబ అండతోనే.. మహిళా సాధికారత సాధ్యం

మాట్లాడుతున్న సౌమ్య, వేదికపై కృష్ణా వర్సిటీ రిజిస్ట్రార్ ఉష, ప్రిన్సిపల్ కృష్ణవేణి తదితరులు

చిట్టినగర్, న్యూస్‌టుడే : కుటుంబం అండదండలతోనే.. మహిళా సాధికారత సాధ్యమని.. కస్టమ్స్ అండ్ జీఎస్టీ ప్రత్యేక కమిషనర్ నూతలపాటి సౌమ్య తెలిపారు. విజయవాడలోని కె.బి.ఎన్. కళాశాల యూజీసీ ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో 'ఎక్స్‌ప్లోరింగ్ అండర్ ఐడెంటిటీ అండ్ సోషల్ ఛేంజ్ త్రూ ఉమెన్ స్టడీస్' అనే అంశంపై శనివారం జాతీయ సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సౌమ్య మాట్లాడుతూ.. పురుషులతో సమానంగా స్త్రీలు అన్ని రంగాల్లో ప్రవేశిస్తున్నప్పటికీ వివక్ష కొనసాగుతూనే ఉందన్నారు. దేశవ్యాప్తంగా అనేక పథకాలు, విధానాలు, చట్టాలు మహిళల కోసం అమలు చేస్తున్నప్పటికీ. . ఇప్పటికీ అవాంఛనీయ ఘటనలు జరుగుతూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కృష్ణా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.ఉష మాట్లాడుతూ.. బాల్య దశ నుంచి తగిన ప్రాధాన్యత ఇస్తూ కుటుంబంలో కుమారుడితో సమానంగా కుమార్తెను చూసినప్పుడే.. మహిళ సాధికారిత సాధ్యమన్నారు. అన్ని రంగాల్లో మహిళల పట్ల సమానత్వం, సమన్యాయం ఉండాలన్నారు. పాండిచ్చేరి విశ్వవిద్యాలయం ఉమెన్ స్టడీస్ విభాగం అసోసియేటెడ్ ప్రొఫెసర్ ఆశిత మాట్లాడుతూ.. పాఠ్య పుస్తకాలు కూడా మహిళల్ని కుటుంబ విషయాలకు అంకితం చేస్తున్నాయన్నారు. దీనివల్ల మహిళ కుటుంబానికి పరిమితం అనే భావన చిన్నతనం నుంచి అందరి మనసుల్లో నాటుకుంటోందని చెప్పారు. ఇంటా, బయటా మహిళకు ఆసరా అందకపోవడం వారి ప్రగతికి ప్రతిబంధకంగా ఉందన్నారు. అనంతరం పలు కళాశాలల, విశ్వవిద్యాలయాల నుంచి వచ్చిన 80 మంది వివిధ కోణాల్లో మహిళా సాధికారిత అంశంపై పరిశోధనా పత్రాలు సమర్పించారు. వాటిని సౌమ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేబీఎన్, బీఈడీ కళాశాలల ప్రిన్సిపల్స్ జి.కృష్ణవేణి, కనకదుర్గ, ఏవో వి.నారాయణరావు, ఉమెన్ సెల్ కన్వీనర్ గౌతమీదేవి తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
పద్మశాలి కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు పద్మశాలి కుల వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, పద్మశాలి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (30 నవంబరు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

విజయ్‌భాస్కర్‌రెడ్డికి బెయిల్ మంజూరు

ఈనాడు డిజిటల్ - మచిలీపట్నం: సామాజిక మాధ్యమాల్లో కూటమి నేతలు, న్యాయమూర్తులు, మహిళలపై అసభ్య పోస్టులు పెట్టి అరెస్టు అయిన వైకాపా సోషల్‌మీడియా కారకర్త మాలపాటి విజయ్‌భాస్కర్‌రెడ్డికి షరతులతో కూడిన బెయిల్ మంజూరైంది. ఈ కేసులో అరెస్టు చేసేందుకు వెళ్లిన పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన కేసులో పీటీ వారెంట్ దాఖలు కావడంతో ఈ నెల 24న నిందితుడికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే. దీనిపై నెల్లూరు జైల్లో రిమాండ్‌లో ఉండటంతో అసభ్య పోస్టుల కేసులో బెయిల్ వచ్చినా బయటకు వచ్చే అవకాశం లేదు. పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని వెంకటాచలం ఠాణాలో రెండు రోజుల పోలీసు కస్టడీలో నిందితుడు విచారణకు సహకరించకపోవడంతో లోతైన విచారణ చేసేందుకు రెండో విడత కస్టడీకి ఇవ్వాలని దాఖలైన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించి నిందితుడికి శనివారం బెయిల్ మంజూరు చేసింది. కోర్టు అనుమతి లేకుండా దేశం దాటివెళ్లకూడదు. ప్రతి శనివారం పెనమలూరు ఠాణాలో హాజరు కావాలి. రూ.25 వేలు చొప్పున రెండు పూచీకత్తులు వంటి షరతులు విధిస్తూ బెయిల్ మంజూరైంది.

మావోల కస్టడీ పిటిషన్లు... జిల్లా ప్రధాన కోర్టులో దాఖలుకు వీలు

ఈనాడు - అమరావతి: మావోయిస్టుల కస్టడీ కోసం పోలీసులు మచిలీపట్నంలోని జిల్లా కోర్టులో పిటిషన్లు దాఖలు చేయనున్నారు. ఇప్పటికే విజయవాడలోని కోర్టుల్లో పటమట, పెనమలూరు పోలీసులు దాఖలు చేసిన పిటిషన్లు వెనక్కి ఇచ్చేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. విజయవాడ నగరంలో అరెస్టు చేసిన రంగు అలియాస్ బీమా, లక్మ అలియాస్ మదన్, చిన్మయ్ అలియాస్ మనీలా, మంగిని తమ కస్టడీకి ఇవ్వాలని పటమట పోలీసులు విజయవాడలోని 4వ ఏసీజేఎం కోర్టులో వేసిన పిటిషన్‌ను న్యాయాధికారి శనివారం వెనక్కి ఇచ్చారు. సంబంధిత కోర్టులో దాఖలు చేయాలని సూచించారు. పెనమలూరు పోలీసులు అరెస్టు చేసిన 28 మందిలో ఉద్దే రఘు, ఓయం జ్యోతి, మదకం దివాకర్ అలియాస్ మిట్టు కస్టడీకి కోరుతూ తొలుత తాలూకా కోర్టులో వేసిన పిటిషన్‌ను న్యాయాధికారి వెనక్కి ఇచ్చారు. అనంతరం ఎంఎస్‌జే కోర్టులో వేశారు. సంబంధిత కోర్టులో దాఖలు చేసుకోవాలని సూచించారు. ఈ నేపథ్యంలో పటమట, పెనమలూరు పోలీసులు సోమవారం బందరులోని జిల్లా ప్రధాన కోర్టులో దాఖలు చేసే వీలుంది.

91.9FM Vijayawada 91.9 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈస్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హ్యాష్‌ట్యాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

రైతు ఖాతాకు రూ.2.70 లక్షలు తిరిగి జమ

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : సైబర్ నేరగాళ్లు పంపిన ఏపీకే ఫైల్ క్లిక్ చేసి, బ్యాంకు ఖాతా నుంచి రూ.9.26 లక్షలు పోగొట్టుకున్న రైతు తోట వీరభద్రరావుకు కాస్తంత ఉపశమనం కలిగింది. సైబర్ నేరగాళ్లు దోచుకున్న సొమ్ములో రూ.2.7 లక్షలను విజయవాడ సైబర్ క్రైం పోలీసులు తిరిగి రైతు ఖాతాలో జమ చేయించారు. నందిగామ మండలం కోడూరు గ్రామానికి చెందిన వీరభద్రరావు 'పీఎం కిసాన్ యోజన' పేరుతో గుర్తు తెలియని వ్యక్తి పంపిన ఏపీకే ఫైల్‌ను క్లిక్ చేశారు. వెంటనే అతని ఖాతాను హ్యాక్ చేసిన నేరగాళ్లు.. ఈ నెల 16, 17 తేదీల్లో నాలుగు విడతలుగా రూ.9.26 లక్షలు కొట్టేశారు. దీన్ని ఆలస్యంగా గుర్తించిన వీరభద్రరావు.. ఈ నెల 24న విజయవాడ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. రైతు డబ్బులు పశ్చిమబంగా రాష్ట్రం అసన్‌సోల్ పట్టణంలోని యూకో బ్యాంకు ఖాతాకు బదిలీ అయినట్లు గుర్తించి.. దాన్ని స్తంభింపచేశారు. సదరు ఖాతాలో ఉన్న రూ.2.7 లక్షలను న్యాయస్థానం అనుమతితో వెనక్కి తీసుకువచ్చి.. రైతు ఖాతాకు జమ చేయించారు. డబ్బులు పోయిన మొదటి గంటలో ఫిర్యాదు చేసి ఉంటే చాలా వరకు నగదు పోకుండా నిలుపుదల చేయవచ్చని పోలీసులు పేర్కొన్నారు. వారం రోజుల తర్వాత ఫిర్యాదు చేసినప్పటికీ రూ.2.7లక్షలు వెనక్కి రప్పించగలిగామని చెప్పారు. సైబర్ నేరం జరిగిన మొదటి గంటలోనే 1930కు ఫిర్యాదు చేస్తే సత్ఫలితాలు వస్తాయని.. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలని కోరారు. అపరిచిత వ్యక్తులు పంపిన ఏపీకే ఫైల్స్‌ను క్లిక్ చేయవద్దని వారు సూచించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -113 రిటైల్ ధర 140 చికెన్ విత్ స్కిన్ - 203, చికెన్ స్కిన్‌లెస్ - 231.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 650 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.98/-.

నందిగామలో టైలర్ ఆత్మహత్య

- కుమారుడి అప్పు చెల్లించాలని ఒత్తిడి
- కానిస్టేబుల్ పాత్రపై పోలీసులు గోప్యం

ఘటనాస్థలంలో వెంకట్రావు

నందిగామ, న్యూస్‌టుడే : నందిగామలో ఐదంతస్తుల భవనంపై నుంచి దూకి టైలర్ ఆత్మహత్య చేసుకున్నాడు. జగ్గయ్యపేట నుంచి ఓ బాకీ విషయంలో కానిస్టేబుల్‌తో పాటు మరో వ్యక్తి వచ్చి గట్టిగా నిలదీయడంతో మనస్తాపం చెంది బలవన్మరణం చెందినట్లు సమాచారం. ఈ ఘటన నందిగామలో సంచలనంగా మారింది. చందర్లపాడు మండలం ఏటూరుకు చెందిన దున్నా వెంకట్రావు (55) టైలర్. అతనికి భార్య మరియమ్మ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పిల్లలకు వివాహాలు అయ్యాయి. కొంతకాలంగా నందిగామలోని తితిదే కల్యాణ మండపం పక్కనున్న అపార్టుమెంట్‌లోని 5వ అంతస్తులో వెంకట్రావు అద్దెకు ఉంటున్నాడు. ఇతని కుమారుడు జగ్గయ్యపేటలో ఒకరికి రూ.1.50 లక్షలు అప్పు ఉండటంతో శనివారం అక్కడి నుంచి కానిస్టేబుల్, మరో వ్యక్తి వెంకట్రావు ఇంటికి వచ్చారు. అప్పు చెల్లించాలని గట్టిగా అడగడంతో వెంకట్రావు మనస్తాపం చెంది.. భవనం పైకెక్కి దూకాడు. దీంతో తీవ్ర గాయాలు కాగా విజయవాడలోని వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు.

ఘటనా స్థలికి డీసీపీ.. విచారణ : సంఘటనా స్థలాన్ని నందిగామ ఏసీపీ బాలగంగాధర్ తిలక్, ఎస్సైలు పరిశీలించారు. ఈ విషయం తెలుసుకున్న విజయవాడ డీసీపీ లక్ష్మీనారాయణ నందిగామ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. ఘటన వివరాలు సేకరించారు. వెంకట్రావు మృతిపై పలు రకాల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భవనం వద్ద పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాలు దృశ్యాలు పోలీసులు అత్యంత గోప్యంగా ఉంచారు. దీనిపై డీసీపీని విలేకరులు సంప్రదించగా దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. కుమారుడి అప్పుల విషయంలో భార్యాభర్తల మధ్య ఘర్షణ నేపథ్యంలో భర్త ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. ఇది ఇలా ఉండగా ఈ వ్యవహారం రాజీ చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

1న కేఆర్‌యూ అంతర్ కళాశాలల పురుషుల టీటీ పోటీలు

విజయవాడ క్రీడలు : స్థానిక సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ కేటరింగ్ కళాశాల ఆధ్వర్యంలో డిసెంబరు 1న కృష్ణా విశ్వ విద్యాలయం (కేఆర్‌యూ) అంతర్ కళాశాలల పురుషుల టేబుల్ టెన్నిస్ పోటీలు, వర్సిటీ జట్టు ఎంపికలు నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్, టోర్నీ కార్య నిర్వాహక కమిటీ ఛైర్మన్ యు.అరవింద్‌బాబు తెలిపారు. ఆసక్తి గల కళాశాలల జట్లు అదే రోజు మూడు సెట్ల అర్హతా పత్రాలు, గుర్తింపు కార్డులతో పోటీల కార్య నిర్వాహక కార్యదర్శి, కళాశాల పీడీ ఎల్.వినయ్‌శేఖర్‌కు రిపోర్టు చేయాలన్నారు. వివరాలకు ఫోన్ 99663 44779 నంబరులో సంప్రదించాలని కోరారు.

ప్రజా ప్రకటన

మా క్లయింట్ శ్రీ **యాదాల వెంకట గోపాల కృష్ణమూర్తి,** నివాసం: డోర్ నెం. 3-6-69/B/20/2, బషీర్‌బాగ్, అవంతి నగర్ కాలనీ, హైదరాబాద్ వారి సూచనల మేరకు ప్రజలకు తెలియజేయడమేమనగా. మా క్లయింట్ గారు గతంలో **జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ** (GPA) డాక్యుమెంట్ నెం. **5246/2025, తేది 31-10-2025,** SRO పెదకాకాని వద్ద శ్రీ **ఓరుగంటి లక్ష్మీ నారాయణ** గారికి కేవలం షెడ్యూల్ ఆస్తి పరిరక్షణ మరియు నిర్వహణ కొరకు మాత్రమే జారీ చేసియున్నారు. ఆయితే తరువాత తెలిసిన విషయమేమనగా పై శ్రీ **ఓరుగంటి లక్ష్మీ నారాయణ** గారు మా క్లయింట్‌కు తెలియకుండా GPA (డాక్యుమెంట్ నెం. 5243/2025, SRO పెదకాకాని) ఆధికారం ఆధారం చేసుకొని మా క్లయింట్‌కు చెందిన మరో ఆస్తిని డాక్యుమెంట్ నెం. 5478/2025, SRO పెదకాకాని ద్వారా విక్రయించినట్లు మా క్లయింట్ గారికి తెలిసినది. ఈ ఆవకతవక లావాదేవీ తెలిసిన వెంటనే మా క్లయింట్ ప్రస్తుత GPAను తక్షణమే రద్దు చేయాలని నిర్ణయించుకున్నారు. ప్రస్తుతం పై GPAను రద్దు చేసే క్యాన్సిలేషన్ డీడ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఉన్నారు. దీనికి సంబంధించిన నోటీసు పెదకాకాని సబ్ రిజిస్ట్రార్ గారికి ఇప్పటికే అందజేయబడింది. అందువలన ఇకముందు పై శ్రీ ఓరుగంటి లక్ష్మీ నారాయణ గారిని మా క్లయింట్ శ్రీ యాదాల వెంకట గోపాల కృష్ణమూర్తి గారి GPA హోదాలో ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దు. అలాగే ఆయనతో ఎటువంటి లావాదేవీలు, ఒప్పందాలు, అమ్మక ఒప్పందాలు, అగ్రిమెంట్లు చేయకండి. ఆయన ఇచ్చే ఒప్పందాలు, రసీదులు, చెక్కులు మా క్లయింట్‌కు చెల్లుబాటు కావు, వాటికి మా క్లయింట్ ఎటువంటి బాధ్యత వహించరు. ఇకపై ఎవరికైనా ఆయన చేత మోసం జరిగితే దాని పట్ల మా క్లయింట్‌కు ఎటువంటి బాధ్యత ఉండదు.

షెడ్యూలు: గుంటూరు జిల్లా - పెదకాకాని సబ్ డివిజన్ - నంబూరు గ్రామ పంచాయితీలో డి.నెం/సర్వే నెం.124-Aలో చదరపు గజాలు 2420 విస్తీర్ణం, డి.నెం/సర్వే నెం.124-Bలో చదరపు గజాలు 1210 విస్తీర్ణం, డి.నెం/సర్వే నెం.124-Cలో చదరపు గజాలు 2395.8 విస్తీర్ణం, డి.నెం/సర్వే నెం.124-Dలో చదరపు గజాలు 2395.8 విస్తీర్ణం, డి.నెం/సర్వే నెం.124-Eలో చదరపు గజాలు 2420 విస్తీర్ణం ఉన్నవి. పై భూముల మొత్తం విస్తీర్ణం చదరపు గజాలు 10841.6. A.P. Capital Region Development Authority (AP C.R.DA) వారు ఫైల్ నెం. LP.No.17/2025/1168/PDAKNI/DPMS, తేది: 08-05-2025 ద్వారా ఆమోదించిన లేఅవుట్ ప్రకారం లేఅవుట్‌లో ప్లాట్ నెం. 3 కింద చదరపు గజాలు 158 విస్తీర్ణం గల ఓపెన్ భూమి **సరిహద్దులు: తూర్పు:** 30 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు, **దక్షిణం:** ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.2-47.1 అడుగులు, **పడమర:** తులాబందుల నాగేశ్వరరావు గారి ఆస్తి-30 అడుగులు, **ఉత్తరం:** ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం. 4-44.9 అడుగులు.

వారి తరపున : **మంతెన భార్గవ రాజు (వర్మ)**
యస్.ఆర్.దుర్గా ప్రసాద్, హైకోర్టు అడ్వకేట్స్, విజయవాడ. సెల్ : 95050 98780

ఈనాడు, అమరావతి

జపనీస్‌కు జై.. స్పానిష్‌కు సై..

✦ భాష నేర్చుకుని బతుకు మార్చుకోమంటున్న విద్యాలయాలు
✦ అమరావతిలోని పలు యూనివర్సిటీల్లో ఐచ్ఛికంగా వీలు

జపనీస్‌కు జై కొడుతున్నారు.. స్పానిష్‌కు సై అంటున్నారు.. చైనీస్, జర్మన్, ఫ్రెంచ్, అరబిక్, కొరియన్.. ఇలా ఒకటి రెండు కాదు.. ప్రపంచంలోని అనేక దేశాల భాషలను విద్యార్థులు సులభంగా నేర్చుకోవడానికి అవకాశాలు కల్పిస్తున్నారు. తద్వారా వారు ప్లేస్‌మెంట్స్‌లో మెరుగైన ఫలితాలు సాధించడానికి, విదేశాల్లో ఉపాధి అవకాశాలు దక్కించుకోవడానికి దోహదపడుతున్నారు. అమరావతిలోని అనేక ప్రైవేట్ డీమ్డ్ విశ్వవిద్యాలయాలు ఇదే బాటలో నడుస్తున్నాయి.

మాతృభాషను మరువకూడదు. పరభాషలను నేర్చుకోకుండా వదలకూడదన్న సిద్ధాంతంతో వర్సిటీలు అడుగేస్తున్నాయి. ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్న దేశాలు, అక్కడి మానవ వనరుల కొరతను దృష్టిలో పెట్టుకుంటున్నాయి. తమ విద్యార్థులకు చదువుతో పాటే ఆయా విదేశీ భాషలు నేర్పించడంపై దృష్టి పెట్టాయి. విట్ ఏపీ, ఎస్ఆర్ఎం, కేఎల్, విజ్ఞాన్.. ఇలా అనేకం ఈ జాబితాలో ఉన్నాయి. మరికొందరు బీటెక్, ఎంటెక్, బీబీఏ వంటి కోర్సుల్లోనే ఓపెన్ ఎలక్టివ్ కింద ఎంపిక చేసుకునే వీలు కల్పించారు. జపాన్‌లో ప్రస్తుతం మానవ వనరుల కొరత అధికంగా ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. అక్కడ వైద్య రంగంలో నర్సులుగా పనిచేయడానికి కొంతకాలంగా విరివిగా ప్రకటనలు వెలువడుతున్నాయి. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సైతం ఔత్సాహికులకు జపనీస్ నేర్పించడంపై దృష్టి పెట్టింది. తద్వారా నిరుద్యోగులకు మెరుగైన ఉద్యోగావకాశాల కల్పనకు కృషి చేస్తోంది.

✪ అమరావతిలోని విట్ ఏపీ క్యాంపస్‌లో బీటెక్, ఎంటెక్, బీబీఏ, లా తదితర కోర్సుల్లో తెలుగు, సంస్కృతం తరహాలో స్పానిష్, ఫ్రెంచ్, కొరియన్, జర్మన్ ఎంపిక చేసుకోవడానికి వీలు కల్పించారు. ఇందుకోసం శిక్షకులను నియమించారు. స్పానిష్ బోధకుణ్ని స్పెయిన్ నుంచి నియమించుకోగా.. మిగిలిన వారంతా విదేశీ భాషల్లో నిపుణులైన భారతీయులే.

✪ ఐఐటీ మద్రాస్ సైతం ఎన్‌పీటీఎల్ కింద వీటిని ప్రవేశపెట్టింది. దేశం మొత్తంగా ఏటా 3లక్షల నుంచి 4లక్షల మంది సద్వినియోగం చేసుకుంటున్నట్లు విద్యారంగ నిపుణులు చెబుతున్నారు. ✪ ఎస్ఆర్ఎంలోనూ విద్యార్థులకు విదేశీ భాషలపై పట్టు పెంచుతున్నారు. రెగ్యులర్ కోర్సుల్లో ఓపెన్ ఎలక్టివ్ కింద సబ్జెక్టులు ఎంచుకునే వీలు కల్పిస్తున్నారు. జపనీస్ ప్లేస్‌మెంట్ తీసుకునే వారికి జపనీస్ నేర్పిస్తారన్న మాట. ఇక్కడ మాండరిన్, జపనీస్‌పై ఎక్కువ మంది విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. ఎన్ని ఎక్కువ భాషలు తెలిస్తే అంతలా ఉద్యోగావకాశాలు, జీతాలు పెరగడానికి అవకాశం ఉంటోంది.

32 ఏళ్ల కుర్రాడు.. 64 గళ్లకు కింగ్

చదరంగంలో లలిత్‌బాబు మేటి విజయాలు

అరవై నాలుగు గళ్ల చదరంగం ఆటలో నగరానికి చెందిన ముసునూరి రోహిత్ లలిత్‌బాబు (32) రారాజుగా నిలిచాడు. నవంబరు 8 నుంచి 17 వరకు కౌలాలంపూర్ (మలేషియా)లో జరిగిన కామన్వెల్త్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం సాధించాడు. పదేళ్ల వయసులో వేసవి శిక్షణ శిబిరంలో చెస్ సాధనలో ప్రవేశించి అంచెలంచెలుగా ఎదిగాడు. కోచ్ గంగరాజు మురళీకృష్ణ పర్యవేక్షణలో నిత్యం సాధన చేశాడు. చెల్లి వీణా మౌనిక కూడా జాతీయ స్థాయి చెస్ క్రీడాకారిణి. ఇద్దరికి శిక్షణ ఇప్పించేందుకు ఆర్థిక భారం కావడంతో వీణా మౌనిక చదరంగం నుంచి వైదొలగి చదువుపై దృష్టి సారించింది. లలిత్‌బాబుకు తల్లి పద్మకుమారి, చెల్లి ప్రోత్సాహం ఇచ్చారు.

☆ 2007 కేరళలో జరిగిన జాతీయ స్థాయి అండర్- 17 చెస్ ఛాంపియన్‌షిప్‌లో విన్నర్ ట్రోఫీ సాధించాడు. తరగతులకు వెళ్లలేకపోయినా.. చదువు విస్మరించకుండా బీకాం డిగ్రీ పూర్తి చేశాడు. ☆ 2009 లైడెన్ (నెదర్లాండ్స్)లో జరిగిన 'లైడెన్ ఇంటర్నేషనల్ ఓపెన్ చెస్ టోర్నీలో తలపడి ఛాంపియన్‌గా నిలిచాడు. ☆ 2012 యూకేలో జరిగిన హెస్టింగ్స్ ఇంటర్నేషనల్ ఓపెన్ టోర్నీలో గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌లో చివరి నార్మ్ సొంతం చేసుకోగా జీఎం టైటిల్ సొంతమైంది. అండర్- 17, 19 జాతీయ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలవడంతో శాయ్ ఆర్థిక ప్రోత్సాహాన్నిచ్చింది. ☆ 2014లో నార్వే ఒలింపియాడ్‌లో తొలిసారిగా దేశం తరఫున కాంస్య పతకాన్ని అందుకున్న భారత జట్టులో సభ్యుడిగా తలపడ్డాడు. ☆ 2008 నుంచి 2013 వరకు ఐవోసీ ఉపకార వేతనాన్ని అందించి ప్రోత్సహించింది. స్పోర్ట్స్ కోటా ద్వారా 2015లో శాశ్వత ఉద్యోగాన్నిచ్చింది. డిసెంబరు 17, 2022లో ప్రత్యూషను వివాహం చేసుకున్నాడు.

– విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే

మేలుకోకపోతే.. తేరుకోలేరంతే

సిమ్‌ల మాయతో సైబర్ కేటుగాళ్ల బురిడీ

ఈనాడు, అమరావతి
– మధురానగర్, న్యూస్‌టుడే

నిత్య జీవితంలో పలు అవసరాలు సిమ్‌తో ముడిపడి ఉన్నాయి. బ్యాంకు లావాదేవీలు, సంక్షిప్త సందేశాలు మొబైల్ నంబర్లకే వస్తున్నాయి. ఆధార్‌కూ ఫోన్ నంబరు అనుసంధానం చేస్తున్నారు. రిజిస్టర్ మొబైల్ నంబరు నుంచి డయల్ చేసి ఫోన్ ద్వారానే బ్యాంకింగ్ లావాదేవీలు నిర్వహించవచ్చు. అన్ని అవసరాలకు అక్కరకొస్తున్న సిమ్‌కు సంబంధించి పలు మోసాలు వెలుగులోకి వస్తున్నాయి.

మోసం 1 ✪ సిమ్ స్వాప్ ద్వారా ఇతరుల సిమ్‌లోని వివరాలను మోసగాళ్లు కొత్త కార్డులోకి బదిలీ చేస్తున్నారు. సిమ్‌పై 15 అంకెల విశిష్ట సంఖ్య ఉంటుంది. ఇది తెలుసుకుని కేటుగాళ్లు ఖాతాల నుంచి డబ్బు స్వాహా చేస్తున్నారు. తాము ఫలానా నెట్‌వర్క్ నుంచి ఫోన్ చేస్తున్నామని పరిచయం చేసుకుంటారు. 15 అంకెల విశిష్ట సంఖ్య పంపిస్తున్నానని, దానిని కంపెనీకి ఎస్ఎంఎస్ చేయాలని సూచిస్తారు. వారు చెప్పినట్టు చేస్తే మన సిమ్ నుంచి వివరాలు మరో దానికి బదిలీ అవుతాయి. ఇక మన సిమ్ పనిచేయడం ఆగిపోతుంది. ఓటీపీ వివరాలు మోసగాళ్ల సిమ్‌కు వెళ్తాయి.

మోసం 2 ✪ సిమ్ పోయిందని మోసగాళ్లు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తారు. ఆ ఫిర్యాదు కాపీ ఆధారంగా నెట్‌వర్క్ ఆపరేటర్ వద్దకు వెళ్లి కొత్త సిమ్ కోసం దరఖాస్తు చేస్తారు. ఆధార్, నివాస ధ్రువీకరణ పత్రాలు నకిలీవి సమర్పిస్తారు. ఫొటోను మార్చేస్తారు. వీటిని పరిశీలించి మన సిమ్ బ్లాక్ చేసి మోసగాడికి కొత్త సిమ్ ఇస్తారు. ఇదే విధానాన్ని అనుసరించి విజయవాడకి చెందిన ఓ వ్యక్తి ఖాతా నుంచి రూ.50వేలు, ఆయన భార్యకు చెందిన ఖాతాల నుంచి రూ.18.60లక్షలు కొట్టేశారు.

సిమ్‌ల వివరాలు చెక్ చేసుకుందాం ఇలా..

మన పేరున పలు సిమ్‌కార్డులను మోసగాళ్లు తీసుకుంటున్నారు. వీటి ఆధారంగా నేరాలకు పాల్పడితే, ఎవరి పేరున సిమ్ కార్డు ఉందో వారు కేసుల్లో ఇరుక్కునే ప్రమాదం ఉంది. మన పేరున ఎన్ని సిమ్‌కార్డులు ఉన్నాయో తెలుసుకుని, వాటిని బ్లాక్ చేయించాలి. ఇందుకు కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ ప్రత్యేకంగా రూపొందించిన https:///tafcop.sancharsaathi.gov.in/telecomUser/ వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి. ✦ పది అంకెల మొబైల్ నంబరు నమోదు చేసి క్యాప్చా టైప్ చేయాలి. ✦ మొబైల్‌కు వచ్చిన ఓటీపీ నమోదు చేస్తే మన పేరుతో ఎన్ని నంబర్లు ఉన్నాయో కనిపిస్తాయి. ✦ మనం ఉపయోగించని నంబరును సెలెక్ట్ చేసుకుని ఆన్‌లైన్‌లోనే ఫిర్యాదు చేస్తే బ్లాక్ చేస్తారు.

అదిరే కాలం..

అమృతఫలం

చలికాలంలో మామిడి కాయలు లభించడం ఏంటీ అనుకుంటున్నారా..? వేసవిలో వచ్చేవి ఇప్పుడు రావడం ఏమిటని ఆలోచనలో పడ్డారా..? వేసవిలో కాయని చెట్లు ప్రస్తుతం కాస్తున్నాయి. గతంలో ఉలవపాడు ప్రాంతంలో కాసే అరకొర కాయలు అక్కడే విక్రయించే వారు. ప్రస్తుతం ఎక్కువగా కాయడంతో వాటిని తీసుకొచ్చి విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన విక్రయించగా కిలో రూ.250లు పైగా ధర పలుకుతోంది. దీంతో ఎక్కువ మంది కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.

- న్యూస్‌టుడే, గొల్లపూడి

రూ.2.. 60 కి.మీ

చిట్టి ఎలక్ట్రిక్ బైక్ రూపొందించిన విద్యార్థులు

లీటరు పెట్రోల్ ధర వంద దాటిన నేపథ్యంలో క్రమంగా విద్యుత్తు ఆధారిత ద్విచక్ర వాహనాల వినియోగం పెరుగుతోంది. మరోవైపు ఈ బైక్ ధర మార్కెట్లో రూ.లక్షకు పైగా ఉండటంతో కొనుగోలుకు సామాన్యులు వెనకడుగు వేస్తున్నారు. దీనికి పరిష్కారంగా చిట్టి ఎలక్ట్రిక్ పేరుతో ఈ-బైక్‌ను రూపొందించారు ఇంజినీరింగ్ విద్యార్థులు. సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఈఈఈ చదువుతున్న అవినాష్, మురళీకృష్ణారెడ్డి అనే విద్యార్థులు కేవలం రూ.35 వేలతో చిట్టి ఎలక్ట్రిక్ పేరుతో ఈ-బైక్‌ను రూపొందించారు. సగం యూనిట్ విద్యుత్తుతో పూర్తి ఛార్జింగ్ అయ్యేలా తయారు చేశారు. అంటే రూ.2 లేదా రూ.3 ఖర్చుతో దాదాపు 55-60 కిలోమీటర్ల దూరం ప్రయాణించవచ్చంటున్నారు. వాహనం గంటకు 25 కిలోమీటర్ల వేగంతో వెళుతుంది. అధునాతన జీపీఎస్ వ్యవస్థ, రిమూవబుల్ బ్యాటరీ సిస్టమ్, స్మార్ట్ లాక్ సదుపాయాలు ఉన్నాయి. ఎల్‌టీఎఫ్ బ్యాటరీ వాడామని, ఎక్కువ ఛార్జింగ్ పెట్టినా పేలే ప్రమాదం ఉండదని చెబుతున్నారు. ఈ వాహనాలు రిజిస్ట్రేషన్ చేసుకోనవసరం లేదంటున్నారు. బైక్ రూపకర్తలు అవినాష్, మురళీకృష్ణారెడ్డి మాట్లాడుతూ తాము ఈబైక్ రూపొందించడానికి అవసరమైన సాంకేతిక సహకారాన్ని ఉపకులపతి పి.వెంకటేశ్వరరావు, ప్రోవైస్ ఛాన్సలర్ ఏవీ రత్నప్రసాద్, ఈఈఈ విభాగాధిపతి నరసింహం అందించారన్నారు. స్టార్టప్ ఇండియాలో ఈ ప్రాజెక్టు స్థానం దక్కించుకుందన్నారు.

– కానూరు, యనమలకుదురు, న్యూస్‌టుడే

మలివయసులో.. అద్వితీయ విజయం

నేటి ఆధునిక జీవన విధానంలో 40 ఏళ్లు వస్తే చాలు నాలుగు మెట్లు ఎక్కి దిగాలన్నా ఆయాస పడే పరిస్థితి. బీపీ, షుగర్, థైరాయిడ్ తదితర అనారోగ్యాలతో బాధపడేవారే ఎక్కువ. అయితే 70 ఏళ్లు దాటినా యువతకు దీటుగా క్రీడా పోటీల్లో రాణిస్తూ తన ప్రత్యేకత చాటుకుంటున్నారు మచిలీపట్నానికి చెందిన **తోట విజయ కుమారి.**

54వ ఏట మొదలుపెట్టి..

ఆమె కూడా మొదట తనకు తెలిసిన టైలరింగ్ ద్వారా కుటుంబానికి చేదోడుగా నిలిచారు. స్నేహితుల్లో కొందరు మాస్టర్ అథ్లెటిక్ పోటీలకు వెళ్తుండటం చూసి స్ఫూర్తి పొంది తానూ సాధన ప్రారంభించారు. మొదట్లో రోడ్డు వెంట పరుగుపెడుతుంటే చూసేవారు నవ్వుతారనే బెరుకు ఉన్నా పోటీల్లో గెలవాలన్న తపనతో దాన్ని అధిగమించారు. అలా ఆమె తన 54 ఏళ్ల వయసులో మొట్టమొదట 100 మీటర్ల పరుగు పోటీల్లో పాల్గొని రజత పతకం దక్కించుకున్నారు.

ఓపికున్నంత వరకు..

త్వరలో హైదరాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు సన్నద్ధమవుతున్నా. పతకాలు కూడుపెడతాయా అని కొందరు హేళన చేస్తుంటారు. పతకం మెడలో వేసుకుంటే వచ్చే ఆనందం వారికి తెలియదు. ఓపిక ఉన్నంతవరకు పరుగు ఆపను.

జాతీయస్థాయి పోటీల్లో బహుమతి అందుకుంటున్న విజయకుమారి

71 ఏళ్లు.. 75 పతకాలు

ఆమె పరుగుతో పాటు లాంగ్‌జంప్, హేమర్ విభాగాల్లోనూ ప్రావీణ్యం సంపాదించారు. 50 ప్లస్ విభాగంలో పోటీలు ప్రారంభించిన ఆమె ప్రస్తుతం 71 ఏళ్లు రావడంతో 70 ప్లస్ విభాగంలో పోటీ పడుతున్నారు. గతేడాది రాజస్థాన్‌లో జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్ పోటీల్లో 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్, హేమర్ విభాగాల్లో రజత పతకాలు దక్కించుకున్నారు. అంతకుముందు అయోధ్యలో నిర్వహించిన ఆసియా మాస్టర్ అథ్లెటిక్ పోటీల్లో శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ తదితర దేశాల క్రీడాకారులతో పోటీ పడి పరుగు, హేమర్ విభాగాల్లో రెండు బంగారు పతకాలు దక్కించుకున్నారు. ఇప్పటికీ 24 సెకన్లలో 100 మీటర్ల పరుగు పూర్తి చేస్తారు. ఇప్పటి వరకు 75 పతకాలు సాధించగా వాటిలో 45 బంగారు, 20 రజతం, 10 కాంస్యం ఉన్నాయి.

– న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

ఆరాధ్య దైవాలు.. రామ వృక్షాలు


125 ఏళ్ల మర్రిచెట్టు, రావిచెట్టు

అవనిగడ్డ మండలం మోదుమూడి గ్రామంలోకి అడుగుపెట్టేవారికి పొలిమేరలోనే మర్రి, రామవృక్షాలు కనిపిస్తాయి. తరాలు గడచినా, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా ఇవి గ్రామానికి రక్షణ గోడలా గోచరిస్తుంటాయి. మోదుమూడికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు బచ్చు వెంకటేశ్వరరావు ఇటీవల ఈ వృక్షాల చరిత్రను బయటకు తీశారు. బచ్చు అంకయ్య అనే వ్యక్తి 1900 సంవత్సరంలో మర్రి, రావి మొక్కలు నాటారని, అప్పటి నుంచి పెనవేసుకుపోయిన వృక్షాలు మోదుమూడికి ప్రత్యేకతను తీసుకొచ్చాయని చరిత్ర చెబుతోంది. రావిచెట్టులోని రా, మర్రి చెట్టులోని మ అనే అక్షరాలను తీసుకుని రామ అనే బీజాక్షరాల వృక్షాలుగా ప్రసిద్ధి చెందాయి. వీటి నడుమ ఉన్న నాగపుట్టలో శ్వేతనాగు సంచరిస్తూ ఉంటుందని నమ్ముతూ నాగులచవితి రోజు భక్తులు పుట్టలో పాలు పోస్తుంటారు.

– అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే

అలా.. మొఘల్రాజపురమైంది

వర్తక, వ్యాపార, వాణిజ్య, విద్యా సంస్థలు, బహుళ అంతస్తులు, గృహాలతో కళకళలాడుతూ.. మరోవైపు కొండ ప్రాంతం కలిగి ఉంది మొఘల్రాజపురం. ఈ ప్రాంతానికి ఈ పేరు ఎలా వచ్చింది అంటే.. 1687లో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు గోల్కొండ కోట స్వాధీనం చేసుకున్నాడు. అలా తెలుగు నేలపై మొఘలుల పాలన ప్రారంభమై 1724 వరకు సాగింది. 1698లో మొఘల్ సైన్యం, గోల్కొండ నుంచి మచిలీపట్నం ఓడరేవుకు వెళ్లే సమయంలో ప్రస్తుతం విజయవాడలోని పీబీ సిద్ధార్థ కళాశాలకు ఉత్తరంగా ఉన్న మైదానంలో విడిది చేసింది. మొఘల్ సైనికుల శిబిరాలున్న ఆ ప్రాంతానికి మొఘల్రాజపురం అనే పేరొచ్చినట్లు చరిత్రకారుడు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి తెలిపారు.

- న్యూస్‌టుడే, విజయవాడ సిటీ

ప్రధానమైన సిద్ధార్థ కూడలి

కోర్కెలు తీర్చే ఇలవేల్పు.. మోహినీపురవాసుడు

కట్టిన ముడుపులు

ఒకప్పుడు మోహినీపురంగా పిలిచే ఆ గ్రామం నేడు మోపిదేవిగా రూపాంతరం చెందింది. క్షేత్రపురాణం ప్రకారం.. వాల్మీకి మహర్షి దూరదృష్టితో గ్రహించి వల్మీకములతో (పాములు) నిండిన శ్రీవల్లీ దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వరుడు భూగర్భంలో లింగరూపంలో ఉన్నాడని గుర్తించారు. ఆయనే స్వయంగా కార్యరంగంలోకి దిగి పైకి తీసుకొచ్చి పానవట్టం మీద లింగాకారంలో ఉన్న స్వామిని ప్రతిష్ఠించారు. ☆ స్వయంభువుగా వెలసిన ఈ క్షేత్రం పలు విశిష్టతలతో కూడి ఉంది. ఈతి బాధలు పడుతున్న దంపతులు, ఆర్థిక, నేత్ర సమస్యలు, రాహు, కేతు, సర్ప దోష నివృత్తికి ఈ క్షేత్రంలో ఒకరోజు రాత్రి నిద్రచేసి పూజలు నిర్వహిస్తే ధర్మబద్ధమైన కోర్కెలు స్వామి తీరుస్తారని ప్రతీతి. ☆ ఆలయ ప్రాంగణంలో ఉన్న నాగమల్లి చెట్టుకు శివలింగాకారంలో పూలు పూస్తాయి. ఇక్కడ వివాహం కాని యువతీ యువకులు ఎర్రటి గుడ్డలో కట్టిన ముడుపు స్వామి చెంత ఉంచి పూజ అనంతరం చెట్టు వద్ద మూడు ప్రదక్షిణలు చేసి కడితే పాణిగ్రహణ యోగ్యత కలుగుతుందన్నది నమ్మకం. ☆ వివాహమై సంతాన లేమి ఎదుర్కొంటున్న దంపతులు ఉయ్యాల కడితే స్వామి సంతానం అనుగ్రహిస్తారని భక్తుల విశ్వాసం. ప్రతి రోజూ ఈ చెట్టు వద్ద వందల మంది భక్తులు ముడుపులు కట్టడం దేవాలయ ప్రత్యేకత. ☆ ఇక సర్పదోషం, రాహు, కేతు దోషాలున్న భక్తులు ఆలయంలో పూజ అనంతరం జంట, మూడు, పంచ ముఖాలున్న నాగశిలలను ప్రతిష్ఠిస్తే స్వామి అనుగ్రహం కలిగి అనుకున్న సంకల్పం నెరవేరుతుందని నమ్మకం. 2023-24 సంవత్సరంలో 362, 2024-25లో 295 మంది భక్తులు నాగప్రతిష్ఠలు చేశారు.

– మోపిదేవి, న్యూస్‌టుడే

ఎత్తిపోతల పథకం.. ఆంగ్లేయుల ప్రతిభకు దర్పణం

ఆంగ్లేయులు దివిసీమ ప్రజలకు అపురూపమైన కట్టడాలను అందించారు. ఈ కోవకు చెందినదే దివిసీమ ముఖద్వారమైన పులిగడ్డ శివారు రేగులంక వద్ద 1903లో వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడం కోసం నిర్మించిన ఎత్తిపోతల పథకం. కృష్ణా నదిలోని నీటిని ఎత్తిపోయడం ద్వారా కాలువలకు మళ్లించారు. తద్వారా దివిసీమలోని అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు ప్రాంతాల్లో అప్పట్లో 15 వేల ఎకరాలకు సాగునీరుతో పాటు ప్రజలకు తాగునీటిని అందించారు. 1936లో పులిగడ్డలో కృష్ణా నదిపై బహుళ ప్రయోజనకరంగా అక్విడక్టు నిర్మాణం చేశారు. రాకపోకలతో పాటు సాగునీరు, తాగునీరు సరఫరా చేసే విధంగా అక్విడక్టు అడుగున రెండు తొట్టెలను ఏర్పాటు చేశారు. దీంతో ఎత్తిపోతల పథకం వాడకాన్ని ఆపివేశారు. దీంతో ఎత్తిపోతల పథకాన్ని భావితరాలకు అందించడం కోసం 2012లో అప్పటి రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్ పురావస్తు శాఖ ఆధీనంలోకి తీసుకురావడానికి కృషి చేశారు. 123 వసంతాలు పూర్తి చేసుకున్న ఈ కట్టడం నేటికీ చెక్కుచెదరకపోవడం విశేషం.

- న్యూస్‌టుడే, అవనిగడ్డ గ్రామీణం

శతాబ్దాల చరిత.. చెక్కు చెదరని నాణ్యత

కంకిపాడు మండలం నెప్పల్లి పరిధిలో 400 ఏళ్ల నాటి తానీషా మసీదు ఇది. నేటికీ చెక్కుచెదరక నూతనంగా నిర్మించిన కట్టడంలా కనిపిస్తోంది. నాటి సాంకేతిక నిపుణత, నాణ్యత ప్రామాణికంగా చెబుతుంటారు. విజయవాడ-ఉయ్యూరు మధ్య నెప్పల్లి-చలివేంద్రపాలెం కూడలి వద్ద జాతీయ రహదారి పక్కన ఉండటంతో నెప్పల్లి మసీదు పేరుతోనే ఇక్కడ బస్టాపు ఉంది. పరిసర గ్రామాలకు చెందిన ముస్లింలు రంజాన్, బక్రీద్ పర్వదినాల్లో ఇక్కడ నిర్వహించే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనడం శతాబ్దాలుగా ఆనవాయితీగా వస్తోంది. నిర్వహణలో సంఘ ప్రతినిధులు శ్రద్ధ తీసుకోవడంతో నేటికీ కొత్తదిగా కనిపిస్తోంది.

నెప్పల్లి మసీదు

– న్యూస్‌టుడే, కంకిపాడు

హాయ్.. మీరేవంటారు

వినియోగదారులను ఆకర్షించేందుకు తాము నిర్వహించే వ్యాపారంలో నేటి యువతరం భిన్నంగా ఆలోచిస్తోంది. ముఖ్యంగా ఆహార పదార్థాలు విక్రయించే విభాగంలో కొందరు విమానం ఆకారం ఎంచుకుంటే.. మరికొందరు రైలు పెట్టెల్లో బిర్యానీ వచ్చేలా ఏర్పాటు చేశారు. విజయవాడలోని కరెన్సీనగర్‌కు చెందిన యతీష్ చికెన్ బీబీక్యూ ప్రారంభించారు. వినియోగదారులను ఆకర్షించేందుకు పాత అంబాసిడర్ కారును ఎంచుకుని అందులోనే తన బీబీక్యూ వ్యాపారాన్ని ప్రారంభించారు. చికెన్ కాల్చేందుకు ఏర్పాటు చేసిన గ్రిల్స్‌ను కారు డిక్కీలో అమర్చారు. వాహనానికి ఆకర్షణీయ రంగులు వేయడంతో అటుగా వెళ్లేవారు ఆగి మరీ ఇక్కడ చికెన్ రుచి చూసి వెళ్తున్నారు.

- ఈనాడు, అమరావతి

పాటిస్తే సూచిక.. క్షేమమే నీవిక..

రహదారిపై ప్రయాణం చేసే సమయంలో బోర్డులపై కొన్ని సూచికలు కనిపిస్తాయి. సురక్షితంగా గమ్యం చేరేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. లైసెన్స్ పొందాలంటే ముందు వీటి గురించి తెలుసుకోవాల్సిందే. ఇవేమీ తెలియకపోయినా చాలా మంది రయ్ రయ్ మంటూ రోడ్లపై దూసుకుపోతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఏ గుర్తు దేన్ని సూచిస్తుందో తెలుసుకుందాం?

ఇలా గుర్తుంచుకోండి..

రహదారికి ఎడమవైపు వెళ్లమని నిర్దేశించే తప్పనిసరి సంకేతం ఇది. రహదారి వద్ద డివైడర్.. మలుపు ఉన్నా ఆ ప్రాంతంలో వాహనాలు తిరుగుతాయని.. ఎడమ వైపు వెళ్లాలని సూచిస్తుంది. అదే కుడి వైపు గుర్తుంటే అటువైపు వెళ్లాలని అర్థం.

నెమ్మదిగా వెళ్లాలి..

డివైడర్ మధ్య ఖాళీ ఉందని ఈ గుర్తు సూచిస్తుంది. మలుపు తిరగడానికి, రెండు మూడు మార్గాలను కలపడానికి, రోడ్డు దాటడానికి ఏర్పాటు చేసి ఉంటుంది. దీంతో అక్కడ నెమ్మదిగా వెళ్లాలి.

పని జరుగుతోంది..

ముందు రోడ్డు పనులు జరుగుతున్నాయని అర్థం. వేగాన్ని నియంత్రించుకొని నెమ్మదిగా వెళ్లాలి.

ఇరుక్కోవద్దు..

ముందు ఇరుకైన వంతెన సమీపిస్తుందని సూచన. అక్కడ నెమ్మదిగా వెళ్లాలి. ఈ ప్రాంతంలో వాహనం ఆపకూడదు.

☛ మూడు ఆకారాలు ★ వృత్తాకారం (తప్పనిసరి) ★ త్రిభుజాకారం (హెచ్చరికలు) ★ చతురస్రాకారం (ముందు పెట్రోల్ బంకులు, హోటళ్లు, ఆస్పత్రులు ఇతరత్రా సమాచారం)

వేగం తగ్గించు..

కొంత దూరంలో ఎడమవైపు నుంచి గ్రామీణ రోడ్డు ఉందని సూచన. అటు నుంచి వాహనాలు వచ్చే వీలుండడంతో వేగం తగ్గించాలి.

విద్యా సంస్థలు

ఈ ప్రాంతంలో విద్యా సంస్థలు ఉన్నాయని.. పిల్లలు రోడ్డు దాటే అవకాశం ఉండడంతో నెమ్మదిగా వెళ్లమంటుంది.

అధిగమిస్తే ఆపదే..

ముందు వాహనాన్ని ఎట్టి పరిస్థితుల్లో అధిగమించొద్దు. కూడళ్లు, ప్రమాదకర ప్రదేశాలు ఉండవచ్చు.

ప్రమాదాల నివారణకు గుర్తులు

రహదారులపై ప్రమాదాలను నివారించడానికి గుర్తులతో కూడిన బోర్డులను ఏర్పాటు చేస్తాం. చాలా మందికి వీటిపై అవగాహన ఉండట్లేదు. వాటిని చూడడం లేదు. వీటి గురించి తెలుసుకుంటే సురక్షితంగా ప్రయాణం సాగించవచ్చు.

–శ్రీనివాస్, జిల్లా రవాణాశాఖాధికారి

- ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

(c) eenadu

శారదా నదికి హారతి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలో శివ పంచాయతన సహిత శత చండీయాగ ఉత్సవం శనివారం ఘనంగా ప్రారంభమైంది. ముందుగా శారదానదికి హారతి ఇచ్చారు. రాష్ట్ర అర్చక ఎగ్జామినర్ రేజేటి రామాచార్యులు నేతృత్వంలో గాంధీనగరం వేంకటేశ్వరస్వామి దేవస్థాన ప్రధాన అర్చకులు రేజేటి చక్రవర్తి విశ్వశాంతిని ఆకాంక్షిస్తూ డిసెంబరు 8 వరకు సంయుక్త విద్యాసంస్థల ప్రాంగణంలో చండీయాగాన్ని చేపట్టారు.

ఆటాపాటా అదుర్స్

పాయకరావుపేటలోని డిగ్రీ విద్యార్థులు ఆటపాటలు, ఆకట్టుకునే నృత్యాలతో అదరగొట్టారు. స్థానిక స్వేసెస్ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ దినోత్సవం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. – పాయకరావుపేట, న్యూస్‌టుడే

6లో

స్వయం ఉపాధి.. ఎంపిక నింపాది

దరఖాస్తుదారుల పడిగాపులు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే

స్వయం ఉపాధి పొందాలనే నిరుద్యోగులు రాయితీ రుణాలకు ఎదురుచూస్తున్నారు. యువతకు స్వయం ఉపాధి అందించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత కార్పొరేషన్లకు జీవం పోసింది. జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీలతో పాటు మరికొన్ని కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు అవుతాయని యువత ఆశలు పెంచుకున్నారు. ప్రభుత్వం అన్ని కార్పొరేషన్ల నుంచి రాయితీ రుణాలు అందించడానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించింది. ప్రభుత్వ నిర్ణయంతో దరఖాస్తులు లక్షల్లో వచ్చాయి. నిర్దేశించిన లక్ష్యానికి.. వచ్చిన దరఖాస్తులకు వేలల్లో వ్యత్యాసం ఉండడంతో అధికారులకు ఏంచేయాలో పాలుపోని పరిస్థితి ఏర్పడింది. దీంతోపాటు ఎన్ఎస్ఎఫ్‌డీసీ ద్వారా యువతకు ఇచ్చే రాయితీ రుణాలు సైతం అందలేదు.

కార్పొరేషన్	లక్ష్యం	దరఖాస్తులు
బీసీ	1,110	21,100
ఎస్సీ	400	2,300
మైనార్టీ	510	2300

గత తెదేపా పాలనలో యువతకు కార్లు, ట్రాక్టర్లు ఇలా జీవనోపాధికి ఉపయోగపడే వాహనాలను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. ఇప్పుడు దరఖాస్తుల స్వీకరణ దశ దాటడం లేదు. రాయితీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న యువత రుణం ఎప్పుడు మంజూరు అవుతుందో? తెలియక ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. అచ్యుతాపురం మండలంలో బీసీ కార్పొరేషన్ నుంచి రాయితీలు పొందడానికి 559 మంది దరఖాస్తులు చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ప్రభుత్వం త్వరితగతిన రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని నిరుద్యోగులు కోరుతున్నారు.

మహిళా పారిశ్రామిక పార్కు.. నిర్లక్ష్యం మార్కు

చిట్టడవిలా పార్కుకు కేటాయించిన భూమి

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

మహిళా పారిశ్రామిక పార్కు పనుల్లో పురోగతి కనిపించడం లేదు. పరిశ్రమలకు అనువుగా స్థలాలు అభివృద్ధి చేసి మహిళా పారిశ్రామికవేత్తలకు అందుబాటులోకి తెస్తామని చెప్పి నెలలుగా ఊరిస్తున్న అధికారులు ఆ దిశగా చర్యలు మాత్రం చేపట్టడం లేదు. ఎంపిక చేసిన భూమి మొత్తం తుప్పలతో నిండిపోయి చిట్టడవిని తలపిస్తోంది.

అనకాపల్లి జిల్లా కేంద్రానికి సమీపంలోని కోడూరు వద్ద పరిశ్రమల ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ భూములు ఉన్నాయి. ఇప్పటికే ఇక్కడ రూ. 59.74 కోట్లతో ఎంఎస్ఎంఈ పార్కు అభివృద్ధి చేసి 250 ప్లాట్లను అందుబాటులోకి తెచ్చారు. ఇందులో 171 ప్లాట్లలో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు ప్రారంభించారు. మరోవైపు దీని సమీపంలోనే ప్రత్యేకంగా మహిళా పారిశ్రామికవేత్తలతో పరిశ్రమలు ఏర్పాటు చేసేలా ప్రభుత్వం ముందడుగు వేసింది.

★ కలెక్టర్ బంగ్లాకు అతి సమీపంలో పీతపాలెం వెళ్లే రహదారిలో సర్వే నంబరు 20లో 31.77 ఎకరాల ప్రభుత్వ భూమిని మహిళా పారిశ్రామిక పార్కుకు కేటాయించారు. ఇక్కడ సాగులో ఉన్న రైతులకు రూ. 6.49 కోట్ల పరిహారం సైతం చెల్లించారు.

తొలుత యంత్రాల సహాయంతో చదును పనులు చేపట్టారు. రహదారి, విద్యుత్తు, తాగునీరు, కాలువలు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ప్రకటించారు. చిన్న పరిశ్రమల ఏర్పాటుకు వీలుగా 300, 400, 500, 800, 1000 చ.మీ ఉండే విధంగా ప్లాట్ల రూపకల్పనకు శ్రీకారం చుట్టారు. 300లకు పైగా ప్లాట్లు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు తయారుచేశారు.

ఆరంభం తరవాత గత ఐదు నెలలుగా కోడూరు భూముల్లో ఎలాంటి అభివృద్ధి పనులూ చేయకుండా వదిలేశారు. ఈ కారణంగా గతంలో తొలగించిన తుప్పలు, చెట్లస్థానంలో మళ్లీ కొత్తవి పుట్టుకొచ్చాయి.

ఆరు నెలలన్నారు.. అంతటితో వదిలేశారు

పనులు అన్నీ పూర్తిచేసి అభివృద్ధి చేసిన ప్లాట్లను ఆరు నెలల్లో అందుబాటులోకి తీసుకువస్తామని ఏపీఐఐసీ అధికారులు ప్రకటించారు. అభివృద్ధి పనుల సంగతి అటుంచి ప్లాట్ల ఆన్‌లైన్ ప్రక్రియ కూడా ప్రారంభం కాకపోవడంతో మహిళా పారిశ్రామిక వేత్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ పార్కును ఆనుకొని ఇటీవలే రూ. 79.42 లక్షలతో నిర్మించిన అధునాతన బీటీ రహదారిని అందుబాటులోకి తీసుకువచ్చారు. భూమి అభివృద్ధి పనుల బాధ్యత తీసుకున్న భారత మహిళా వ్యవస్థాపకుల సంఘం (అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా- అలీప్) పట్టించుకోవడం లేదు.

▶▶ దీనిపై ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ **నరసింహారావును** వివరణ కోగా.. అలీప్ సంస్థకు స్థలాన్ని అప్పగించామని.. వెంటనే మిగిలిన పనులు పూర్తి చేయించి అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. యూనిట్ల ఏర్పాటుకు ముందుకు వచ్చేవారికి రాయితీలిస్తామన్నారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకుంటామన్నారు.

ఉపకార వేతనం.. చదువులకు ఊతం

జిల్లా నుంచి హాజరు కానున్న 3,996 మంది

గబ్బాడ పాఠశాలలో హాల్‌టిక్కెట్లతో విద్యార్థులు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: జాతీయ ఉపకార వేతనాల పరీక్షలకు తేదీ ఖరారైంది. జిల్లాలో ముందెన్నడూ లేని విధంగా అధిక శాతం మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాసేందుకు హాజరు కానున్నారు. ఏటా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.. డిసెంబరు 7న నిర్వహించనున్న ఈ పరీక్షలకు ఇప్పటి నుంచే అధికారులు అన్ని ఏర్పాట్లకు సన్నద్ధమవుతున్నారు. హాల్ టికెట్ల డౌన్‌లోడు పనుల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు తలమునకలు అవుతున్నారు. ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వీటిని చేపట్టనున్నారు. ఆ సంబంధిత వెబ్‌సైట్, వాట్సాప్‌ల్లో హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకునేలా వీలు కల్పించారు. పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులతో వీటి గురించి సంప్రదించవచ్చు.

★ఈసారి పరీక్షల్లో కేంద్రాలకు చేరుకోవడంలో ఇబ్బందులు రాకుండా హాల్ టిక్కెట్లపై క్యూఆర్ కోడ్ ముద్రిస్తున్నారు. దీనిసాయంతో విద్యార్థులు సులువుగా వాటివద్దకు చేరుకోగలుగుతారు. జిల్లాలో మొత్తం 3996 మంది ఇవి రాయనున్నారు. అనకాపల్లి, నర్సీపట్నం రెవెన్యూ డివిజన్లలో పాత కేంద్రాలనే ఏర్పాటు చేస్తున్నారు. అనకాపల్లిలో 2,016 మంది నర్సీపట్నంలో 1,980 మంది వీటికి హాజరు కానున్నారు. జిల్లాలో 23-24 లో 3,141 మంది పరీక్షలు రాశారు. 161 మంది ఎంపికయ్యారు. గత ఏడాది 2,800 మంది హాజరు కాగా 137 మంది అర్హత సాధించారు. ఇప్పుడు సైతం అధికంగానే వీటికి ఎంపికయ్యేలా బడుల్లో ఉపాధ్యాయులు అభ్యర్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు తెలిపారు.

నియమాలు లేని నియామకాలు

సమగ్ర శిక్షా పోస్టుల భర్తీలో అక్రమాలు

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

జిల్లా విద్యాశాఖలోని సమగ్రశిక్షా విభాగంలో డిప్యుటేషన్ నియామకాల వ్యవహారంలో జరిగిన అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. గుట్టుచప్పుడు కాకుండా జరిగిన డిప్యుటేషన్ల ప్రక్రియలో ఉన్నతాధికారుల హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ సంస్థ సహాయ ప్రాజెక్ట్ సమన్వయకర్త (ఏపీసీ) జయప్రకాశ్‌పై ప్రభుత్వం వేటువేసి.. తన మాతృసంస్థకు బదిలీ చేసింది. ఆయన స్థానంలో రావాల్సిన మరో అధికారి రాకపోవడంతో ఇప్పటికీ ఆయనే ఆ సీటులో కొనసాగుతున్నారు.

జిల్లాలో ఈ ఏడాది మే నెలలో సమగ్రశిక్షాలో డిప్యుటేషన్లపై 8 పోస్టుల భర్తీకి ప్రకటన జారీ అయింది. ఇందులో ఒకటి పాఠశాల కమిషనరేట్ నుంచి ఓ అధికారి సిఫార్సుతో నియమించారు. మిగిలిన ఏడు పోస్టులకు ప్రకటన జారీ చేశారు. దీంట్లో సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టులు ఉన్నట్లు ప్రకటన విడుదల చేశారు. ఈ నియామకాల్లో ఏపీసీ జయప్రకాశ్ నిబంధనలకు విరుద్ధంగా పక్కజిల్లా ఉపాధ్యాయులను నియమించారంటూ ఉపాధ్యాయ సంఘాల నేతలు అప్పట్లో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావుకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఆయన రాష్ట్ర పాఠశాల విద్యాశాఖకు నేరుగా ఫిర్యాదు చేయగా.. విద్యాశాఖ కమిషనర్ స్పందించి విశాఖపట్నం ఆర్‌జేడీ ఉదయభాస్కర్‌తో సమగ్ర విచారణకు ఆదేశించారు.

డిప్యుటేషన్ నియామకాల్లో నిబంధనలకు విరుద్ధంగా అనేక అక్రమాలు జరిగినట్లు ఆర్‌జేడీ గుర్తించి సమగ్ర నివేదిక పంపారు. దీని ప్రకారం.. ఏపీసీ జయప్రకాశ్‌పై పాఠశాల విద్యాశాఖ వేటువేసింది. ఈ నెల 20న విశాఖలోని వాణిజ్య పన్నుల శాఖకు ఉప్పాడ అరుణను నియమిస్తూ ఏపీసీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాజకీయ ఒత్తిళ్ల నేపథ్యంలో ఆమె ఇప్పటివరకు జిల్లాలో బాధ్యతలు చేపట్టలేదని సమాచారం. మరోవైపు ప్రస్తుత ఏపీసీ కూడా కూటమి నేతలు, విద్యాశాఖ అధికారులతో కలిసి తన పోస్టును కాపాడుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నట్లు తెలుస్తోంది.

సమగ్ర శిక్షాలో డిప్యుటేషన్ల నియామకం కోసం జిల్లాలో ఏపీసీతోపాటు జిల్లా ఉపాధ్యాయ శిక్షణ సంస్థ, జిల్లా విద్యాశాఖాధికారితో ఓ కమిటీ ఏర్పాటైంది. నిబంధనల ప్రకారం ఈ ముగ్గురు అధికారుల సమన్వయంతో నియామకాలు జరగాలి. కానీ.. జిల్లాలోని కొందరి కూటమి నేతల సిఫార్సులతో నియామకం జరిగినట్లు తెలుస్తోంది.

తేలిన ఉల్లంఘనలు ఇవీ

» జిల్లాలో మేలో సమగ్ర శిక్షాలో 8 డిప్యుటేషన్ల నియామకానికి మేలో నోటిఫికేషన్ జారీ అయింది. అర్హత కలిగిన ఉపాధ్యాయులు దరఖాస్తులు చేసుకున్నా.. అధికారులు వాటిని పక్కన పెట్టేశారు. సహాయ గణాంకాధికారి పోస్టుకు గణితం, గణాంకశాస్త్రం డిప్లొమా ఇన్ కంప్యూటర్స్ గానీచేసి ఉండాలి. ఇవేవీ లేకుండా పోస్టు భర్తీ చేశారు.

» మిగిలిన పోస్టులకు అల్లూరి, అనకాపల్లి జిల్లాల నుంచి దరఖాస్తులు వచ్చాయి. నిబంధనల ప్రకారం.. స్థానిక జిల్లాలోని అర్హత కలిగిన వారికే పోస్టులు కల్పించాలి. కానీ.. అల్లూరికి చెందిన ఓ ఉపాధ్యాయుడికి ఓ పోస్టు కేటాయించారు.

» నిబంధనల ప్రకారం 55 ఏళ్లు దాటిన వారిని నియమించుకో కూడదని ఉన్నా.. 56 ఏళ్లున్న వ్యక్తిని నియమించారు. ఇలా అడుగడుగునా అక్రమాలు జరిగినట్లు తేల్చారు.

గురువులకు 'ఆట' విడుపు

జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులకు క్రికెట్, ఉపాధ్యాయినులకు త్రోబాల్ అంశంలో ఈ పోటీలు జరిగాయి. గెలుపొందిన జట్లను డివిజన్ స్థాయికి ఎంపిక చేశారు. మండల విద్యాశాఖాధికారులు ఈ పోటీలను పర్యవేక్షించారు. ఎలమంచిలి మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో త్రోబాల్ పోటీలో తలపడుతున్న మహిళా ఉపాధ్యాయులు. – న్యూస్‌టుడే, ఎలమంచిలి

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు గవర అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

✦ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' గవర అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది.

✦ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు ఆదివారం, నవంబరు 30న ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

✦ మరిన్ని వివరాలకు 9154918858, 8008001616 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు. ఆసక్తిగల వారు ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. – న్యూస్‌టుడే, విశాఖపట్నం

రాత్రి వెలగవు.. పగలు ఆరవు!

ఎం.జగన్నాథపురంలో వీధి దీపాలు లేని స్తంభాలు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: పల్లెల్లో వీధి దీపాల నిర్వహణ అధ్వానంగా మారింది. పల్లెల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతో గత తెదేపా ప్రభుత్వ హయంలో ఎల్ఈడీ దీపాలను ఏర్పాటు చేసింది. జిల్లాలోనే 2.5 లక్షల వరకు దీపాలను అమర్చారు. సాయంత్రం 6 గంటలకు వెలిగి ఉదయం 6 గంటలకు వాటంతట ఆవి ఆరిపోయేలా సాంకేతికతను ఉపయోగించారు. ఆ తరవాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం పల్లెలను చీకట్లోకి నెట్టింది.

జిల్లాలో 646 పంచాయతీలు, అనకాపల్లి జీవీఎంసీతో పాటు రెండు మున్సిపాలిటీలు ఉన్నాయి. విద్యుత్తు సరఫరా మెరుగు పరచడానికి పల్లెల్లో ప్రత్యేకమైన సింగిల్ ఫేస్ విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయడంతోపాటు విద్యుత్తును ఆదా చేయడానికి తెదేపా ప్రభుత్వం ఎల్ఈడీ దీపాలను గ్రామాల్లో ఏర్పాటు చేయించింది. వీటి నిర్వహణ బాధ్యతను నెడ్‌క్యాప్‌కు అప్పగించింది. దీని వల్ల 50శాతం వరకు విద్యుత్తు ఆదా కావడం, పంచాయతీలు చెల్లించే బిల్లు సైతం 50 శాతం మేర తగ్గిపోయింది. పంచాయతీల పరిధిలో 100 వాట్స్‌తో ఉండే దీపాల స్థానంలో ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు కావడంతో విద్యుత్తు ఆదా కావడంతోపాటు పంచాయతీలు చెల్లించాల్సిన బిల్లు సగానికిపైగా తగ్గిపోయింది. పంచాయతీలు చెల్లించాల్సిన బిల్లుల్లో 80శాతం నెడ్‌క్యాప్‌కు మిగిలిన 20 శాతం తిరిగి పంచాయతీలకు అందించి పాలకవర్గాలను బలోపేతం చేసింది.

డ్యాష్‌బోర్డుతో ఎక్కడ బల్బు వెలుగుతుందో? వెలగడం లేదో? సులభంగా తెలిసేది. తాజాగా రాత్రి దీపాలు వెలగని పరిస్థితి ఉండగా కొన్ని ప్రాంతాల్లో వెలిగిన దీపాలు ఆరకుండా పగలు కూడా వెలుగుతున్నాయి. అధికారులు ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సాగర తీరాన.. సుమధురంగా

నౌకాదళానికి చెందిన సముద్రికా ఆడిటోరియంలో శనివారం రాత్రి నిర్వహించిన సంగీత విభావరికి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన కుమారుడు అకీరానందన్‌తో కలిసి హాజరయ్యారు. సుమధురంగా ఆలపించిన దేశభక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. -న్యూస్‌టుడే, విశాఖపట్నం

WANTED

Civil and road Construction Company requires the following man power for Road work at RIL, Gadimoga, Kakinada

❖ DIPLOMA CIVIL ENGINEERS
3 POSTS - 5 YRS EXP.

❖ QC SUPERVISORS
3 POSTS - 3 YRS EXP.

❖ SAFETY SUPERVISORS
3 POSTS - 5 YRS EXP.

Please send resume to wardrobevizag@gmail.com within 5 days with expected salary.

D S KUMAR
Sriharipuram, Visakhapatnam

ఆక్రమిత ప్రభుత్వ భూమి స్వాధీనం

స్పందనకు వందనం

మునగపాక, న్యూస్‌టుడే: చెర్లోపాలెం శివారు నరేంద్రపురం పరిధిలో ఆక్రమిత ప్రభుత్వ భూమిని శనివారం తహసీల్దార్ స్వాధీనం చేసుకున్నారు. సర్వేనెంబరు 19లో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. నరేంద్రపురం గ్రామాన్ని ఆనుకొని సర్వే నం. 19లోని 96 సెంట్ల విస్తీర్ణంలో ప్రభుత్వ భూమి ఉంది. ఇదే ప్రాంతంలో లేఅవుట్ వేసి ఈ భూమిలో పాగా వేశారు. దీనిపై ఈనెల 27న 'ఈనాడు'లో 'కొండ తవ్వేయ్.. అడగరు అమ్మేయ్' శీర్షికన కథనం ప్రచురించిన సంగతి తెలిసిందే. దీనిపై తహసీల్దార్ సత్యనారాయణ ఆక్రమిత స్థలాన్ని పరిశీలించి సిబ్బందితో సర్వే చేయించారు. ఆక్రమించినట్లు గుర్తించి శనివారం హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయించారు.

సంస్కృతి గ్లోబల్ స్కూల్

P.S బోనంగి, పరవాడ మండలం, విశాఖపట్నం

ఆయాలు & లేడీ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను

మా స్కూల్, హాస్టల్ నందు నైట్ షిఫ్ట్‌లో పని చేయుటకు ఆయాలు మరియు హాస్టల్ నందు లేడీ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. (ఉచిత భోజన సదుపాయం కలదు) ఆసక్తి గలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

ఫోన్: 9542511213

భద్రతా నియమాలు తప్పనిసరి

మాట్లాడుతున్న జిల్లా రవాణాశాఖ అధికారి మనోహర్

రాంబిల్లి, న్యూస్‌టుడే: రహదారి భద్రతా నియమాలు పాటించని కారణంగానే ప్రమాదాలు జరుగుతున్నాయని జిల్లా రవాణాశాఖ అధికారి జి.మనోహర్ ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక పోలీసుస్టేషన్ ఆవరణలో శనివారం నిర్వహించిన రహదారి భద్రత అవగాహన సదస్సులో పరవాడ డీఎస్పీ విష్ణుస్వరూప్, మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కె.ప్రవీణ్‌కుమార్, సీఐ సీహెచ్.నరసింగరావుతో కలిసి మాట్లాడారు. పాఠశాల బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్, అగ్నిమాపక నిరోధక పరికరాలు, అటెండర్ తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. డ్రైవర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సదస్సులో పాఠశాల యాజమాన్యాలు, లారీ యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

దిత్వా తుపానుతో అన్నదాత గుండెల్లో దడ

నక్కపల్లి, మునగపాక, న్యూస్‌టుడే: దిత్వా తుపాను జిల్లాలోని రైతును కలవరపెడుతోంది. జిల్లావ్యాప్తంగా ఈ ఏడాది వరిసాగు పూర్తిస్థాయిలో జరిగింది. 1.65 లక్షల ఎకరాల్లో పంట సాగవుతోంది. ముందుగా నాట్లు వేసిన చోట్ల పంట ఏపుగా ఎదిగి వారం, పది రోజుల్లో కోతకు సిద్ధంగా ఉంది. మిగిలిన చోట్ల రెండు మూడు వారాల్లో కోతకు వస్తుంది. తాజా తుపానుతో పెద్దగా ప్రభావం ఉండదని అధికారులు చెబుతున్నా, ప్రస్తుతం వాతావరణం మార్పులతో రైతులు భయపడుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో వర్షం కురిసినా పెద్దగా ఇబ్బంది ఉండదని, గాలి వీస్తేనే పంట దెబ్బ తింటుందని ఆందోళన చెందుతున్నారు.

పంచాయతీ సొత్తుకు 'కన్నం'

రావికమతం, న్యూస్‌టుడే

కన్నంపేటలో తాగునీటి సరఫరాకు వినియోగించిన పైపులు పక్కదారి పడుతున్నాయి. ఇంటింటా తాగునీటి సరఫరా చేయడానికి అమర్చిన పైపులను పొక్లెయిన్‌తో తవ్వి బయటకు తీయించి ట్రాక్టర్లపై విక్రయానికి వేరే ప్రాంతానికి తరలిస్తున్నారు. రూ. లక్షలు విలువ చేసే పైపులను పంచాయతీ కార్యదర్శి సహకారంతో పక్కదారి పట్టిస్తున్నారంటూ మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు దంట్ల వెంకటరమణ, పంచాయతీ వార్డు సభ్యులు, స్థానికులు శనివారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

కన్నంపేటలో తాగు నీటి సరఫరా పనుల కోసం 2017-18లో నాబార్డు ద్వారా రూ. 30 లక్షల నిధులు మంజూరు చేశారు. ఇంటింటా కుళాయిల ద్వారా తాగునీటిని అందించడం కోసం అప్పట్లో ప్లాస్టిక్ పైపులతో గ్రామం అంతా పైపులైన్ వేశారు. పైపులైన్ పునరుద్ధరణకు ప్రస్తుతం ఉన్నవాటిని తొలగిస్తున్నారు. ఇలా తొలగించిన వాటిని వేలం వేయాల్సి ఉంది. పైపుల తొలగింపు, వేలంలో విక్రయానికి గ్రామ పంచాయతీ పాలకవర్గం తీర్మానించాలి. సంబంధిత శాఖ అధికారుల ముందస్తు అనుమతులు తీసుకోవాలి. అటువంటివి ఏవీ లేకుండానే గ్రామానికి చెందిన దంట్ల శ్రీను, దంట్ల రామకృష్ణ పైపులు తవ్వి ట్రాక్టర్లపై విక్రయానికి తరలించుకుపోయారని కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.. పంచాయతీ ఆస్తులను పరిరక్షించాల్సిన కార్యదర్శి వారితో చేతులు కలిపి ఇందుకు సహకరించారన్నారు.

ఈ వ్యవహారంపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, పైపులను స్వాధీనం చేసుకోవాలని వెంకటరమణ, వార్డు సభ్యులు విసారపు కాసులమ్మ, నిట్టా ఈశ్వరరావు, దంట్ల మహేశ్వరరావు, ఉగ్గిన సత్యవతి, కోదంట్ల చిరంజీవి జిల్లా కలెక్టర్‌కు పంపిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ట్రాక్టర్‌పై తరలిస్తున్న పైపులు

★ దీనిపై గ్రామీణ నీటి సరఫరా విభాగం జేఈ భగవంతరావును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా పైపులు తరలిపోతున్న విషయాన్ని మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు తన దృష్టికి కూడా తీసుకొచ్చారన్నారు. తాను కార్యదర్శిని ఈ విషయంపై ప్రశ్నించగా... రహదారికి అడ్డంగా ఉన్నందున పైపులు తొలగించామని, వాటిని వేలం నిర్వహిస్తామని చెప్పారన్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

పుట్టినరోజు శుభాకాంక్షలు, జన్మదిన శుభాకాంక్షలు, లీగల్ ప్రకటనలు, జయంతి, వర్ధంతి, అంత్యక్రియలు

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

80087 09638

(c) eenadu

డిప్యూటీ ఎంపీడీవోలకు సచివాలయాల విధులు

కలెక్టర్ విజయకృష్ణన్, జేసీ జాహ్నవితో డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో 24 మండలాలతో పాటు అనకాపల్లి జీవీఎంసీ, ఎలమంచిలి, నర్సీపట్నం మున్సిపాలిటీల పరిధిలోని గ్రామ, వార్డు సచివాలయాలకు డిప్యూటీ ఎంపీడీవోలను కేటాయిస్తూ శనివారం కలెక్టర్ విజయకృష్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు. విశాఖపట్నం, పాడేరు, అనకాపల్లి జిల్లాల నుంచి 24 మంది డిప్యూటీ ఎంపీడీవోలను మండల సచివాలయ అధికారులుగా, ఎలమంచిలి, నర్సీపట్నం, అనకాపల్లి జీవీఎంసీ పరిధిలోని మరో ముగ్గురు యూపీబీలను వార్డు సచివాలయాల అధికారులుగా నియమించారు. వీరికి మండలాలు కేటాయిస్తూ కలెక్టర్ విజయకృష్ణన్, జేసీ జాహ్నవి నియామక ఉత్తర్వులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీవీ గ్రామ, వార్డు సచివాలయాల అధికారిణి మంజులవాణి, సిబ్బంది పాల్గొన్నారు.

'ప్రశాంతి'.. ఎప్పుడాగుతావు?

ఎలమంచిలి, న్యూస్‌టుడే

పారిశ్రామిక వాడగా గుర్తింపు పొందిన ఎలమంచిలి రైల్వే స్టేషన్‌లో ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ హాల్టు కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. చిన్న చిన్న స్టేషన్లలో ఆగుతున్న ఈ రైలును ఎలమంచిలిలో ఎందుకు ఆపరని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. దీని హాల్టు సాధించే వరకూ పట్టు వీడేది లేదంటూ వివిధ సంఘాల ప్రతినిధులు ఉన్నతాధికారులకు వినతులు అందిస్తున్నారు.

ఎలమంచిలి నియోజకవర్గం రాష్ట్రంలోనే పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. ఫార్మా కంపెనీలు, దుస్తుల తయారీ పరిశ్రమలు ఇలా ఎన్నో ఇక్కడ ఏర్పాటయ్యాయి. ఎన్ఏఓబీ నిర్మాణం చురుగ్గా సాగుతోంది. ఎంతో ప్రాధాన్యం ఉన్న ఈ స్టేషన్‌లో ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ హాల్ట్ చాలా అవసరం. ఇదే విషయాన్ని రైల్వే అధికారులకు వినతులు ఇస్తున్నారు. జిల్లాలో అనకాపల్లి తరవాత ఎలమంచిలి స్టేషన్ నుంచి ప్రయాణికుల రాకపోకలు అధికం. నియోజకవర్గంలో ఉన్న ఏకైక రైల్వే స్టేషన్ కూడా ఇదే. భువనేశ్వర్-బెంగళూరు నడుమ నడిచే ఈ రైలు ఎలమంచిలిలో హాల్టు ఇస్తే ఉదయం అనకాపల్లి, విశాఖ వైపు వెళ్లే వారికి, మధ్యాహ్నం తుని, రాజమహేంద్రవరం, విజయవాడ వైపు వెళ్లే వారికి ప్రయోజనం చేకూరుతుంది. రోజూ ఇదే స్టేషన్ మీదుగా వేలాది మంది ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు రాకపోకలు చేస్తుంటారు. ప్రస్తుతం ఇక్కడి నుంచి అనకాపల్లి వెళ్లి తమ గమ్యస్థానాలకు ప్రయాణిస్తుంటారు. ఎంపీ సీఎం రమేశ్ స్టాండింగ్ కమిటీకి కూడా ప్రాతినిధ్యం వహించడంతో ఆయనపైనే ప్రయాణికులు ఆశలు పెట్టుకున్నారు.

ఎలమంచిలి రైల్వేస్టేషన్

మత్స్యకారుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయకుమార్

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. పూడిమడకలో ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన కార్యక్రమంలో భాగంగా శనివారం డీజిల్ ఇంజిన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూడిమడకలో త్వరలో మినీ ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు. మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంచడానికి రాయితీపై వేటకు ఉపయోగపడే వస్తువులను అందిస్తామన్నారు. సర్పంచి చేపల సుహాసిని, నాయకులు మేరుగు బాపునాయుడు, ప్రవీణ్‌కుమార్, పోలార్పు పారునాయుడు, ఎరిపల్లి కిరణ్, జనసేన మండలాధ్యక్షులు బైలపూడి రాందాసు తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శులకు ఉప ఎంపీడీఓలుగా పదోన్నతి

చోడవరం, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని మండల పరిషత్ కార్యాలయాలకు అదనపు ఉప ఎంపీడీఓ పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. పంచాయతీ కార్యదర్శులుగా ఉన్న 24 మందికి పదోన్నతి కల్పించి.. ఈ పోస్టుల్లో నియమించారు. వీరందరూ తక్షణమే ప్రస్తుతం నిర్వర్తిస్తున్న బాధ్యతల నుంచి రిలీవ్ అయి వారికి కేటాయించిన మండలాల్లో చేరాలంటూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ప్రతి మండలానికి ఒక ఉప ఎంపీడీఓ ఉన్నారు. వీరు పంచాయతీల పాలన చూస్తారు. కొత్తగా నియమితులైన వారికి గ్రామ సచివాలయ-వార్డు సచివాలయాల బాధ్యతలను అప్పగించారు. వి.సుబ్బలక్ష్మి - కొంకోట, సూర్యకాంత్ - కోటవురట్ల, ఎస్.జీవనలత - పాయకరావుపేట, ఎ.సూర్యారావు - నాతవరం, బొడ్డు సత్యనారాయణ - చోడవరం, కె.మధుసూదనరావు - నర్సీపట్నం, కె.గిరిజ జ్యోతి - నక్కపల్లి, డి.సుబ్బారావు - అనకాపల్లి, వి.ఎస్.ఎస్.లక్ష్మి - రాంబిల్లి, ఎస్.ప్రసన్నకుమార్ - బీకేపల్లి, డి.వి.సోమరాజు - అచ్యుతాపురం, ఎం.సుభాషిణి - పరవాడ, వి.సౌజన్య - కె.కోటపాడు, ఎం.అనంతరాగ్ - ఎలమంచిలి, య.శ్రీరామమూర్తి - అనకాపల్లి, ఎం.సీహెచ్.వర్మ - సబ్బవరం, పి.వి.వి.ఎస్.అలివేలుమ్మ - దేవరపల్లి, ఐ.సతీష్ - ఎస్.రాయవరం, సి.హెచ్.ఎస్.రాజకుమార్ - బుచ్చయ్యపేట, వి.వి.వి.వర్మ - రావికమతం, కె.లక్ష్మి - మాకవరపాలెం, వి.గౌరీశంకర్ - మాడుగుల, ఫిరోజ్‌బేగం - గొలుగొండ, కె.మధుసూదనరావు - మునగపాక

ఆపదమిత్ర వాలంటీర్ల సేవలు అమూల్యం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో ఆపదమిత్ర వాలంటీర్లను కలెక్టర్ విజయకృష్ణన్, సంయుక్త కలెక్టర్ జాహ్నవి శనివారం ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా నుంచి 10 మంది ఆపదమిత్ర వాలంటీర్లు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల భువనేశ్వర్‌లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి హాజరై కలెక్టర్‌ను కలిశారు. శిక్షణ సమయంలో నేర్చుకున్న అంశాలు, రక్షణ కార్యకలాపాలు, సహాయక చర్యలు, అత్యవసర సన్నద్ధతలను వివరించారు. జిల్లా స్థాయిలో విపత్తు నివారణ, స్పందన చర్యల్లో చురుగ్గా పాల్గొని సేవలు అందించాలని కలెక్టర్ వీరికి సూచించారు. విపత్తుల సమయంలో ఆపదమిత్ర వాలంటీర్ల సేవలు అమూల్యమన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సమన్వయ విభాగం పర్యవేక్షకులు ఎస్.వి.ఎస్.వాసునాయుడు పాల్గొన్నారు.

రామచంద్రపాలెం వైద్య కేంద్రంలో తనిఖీలు

రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

కోటవురట్ల, న్యూస్‌టుడే: రామచంద్రపాలెం ఉప వైద్య కేంద్రాన్ని జిల్లా అధికారులు శనివారం తనిఖీ చేశారు. ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరు. రికార్డులను డీపీఎంఓ ప్రశాంతి పరిశీలించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. డీపీఓ జగదీష్, వైద్యాధికారులు జనార్దన్, ధనలక్ష్మి, ఎంపీహెచ్ఈఓ బెన్నయ్య, హెచ్‌వీ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

37వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ మాధవ హాస్పిటల్
తాళ్లపాలెం - కశింకోట (మం), అనకాపల్లి జిల్లా
Ph: 9959312356, 0891-244617
తాళ్లపాలెం పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన అధునాతన వైద్యసేవలను శ్రీ మాధవ హాస్పిటల్ ద్వారా అందిస్తూ అందరి మన్ననలు అందుకుంటున్న డా॥ ఎం. మాధవరావు గారికి, హాస్పిటల్ సిబ్బందికి మా హృదయపూర్వక 37వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

డా॥ M. మాధవరావు గారు
Laproscopic & General Surgeon

★ లాప్రోస్కోపి ఆపరేషన్లు
★ లేజర్ ద్వారా చికిత్స
★ వీడియో ఎండోస్కోపి
రూరల్ ఏరియాలో అన్ని సదుపాయాలు కలిగిన ఏకైక హాస్పిటల్
లాప్రోస్కోపి ఆపరేషన్లు (కుట్లు లేకుండా చిన్న రంధ్రాలు ద్వారా స్కోపుతో ఆపరేషన్ చేయు విధానము)

డా॥ I. రాగలత
MBBS, MS, OBG
కన్సల్టెంట్ గైనకాలజిస్ట్

డా॥ మళ్ళ వి.ఎ. గంగాధర్
MBBS, MD, MED (Jipmer)
DM Gastro (SG, PG 1 Lucknow

డా॥ M. గౌతమ్
MBBS, MD
(ANAESTHESIOLOGY CRITICAL CARE)

డా॥ హరిహర గుప్తా
MD, RD CCFRG
Radiologist

డా॥ అట్టాడ పృథ్వీరాజ్
MBBS, MD, DNB
కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్

డా॥ L. పి. భాస్కరభువన్
MD (MRCPNK. Medical)
Oncologist

డా॥ ఎస్. నాగేశ్వరావు
MD, DM Cardiology (NIMS)

డా॥ T. సురేష్‌బాబు
MD (Pulmonology)
DM (Cardiology)

డా॥ A. శ్రీధర్
M.S. Ortho

డా॥ తాళ్ళూరి ప్రశాంత్
MBBS, MS M.Ch
కన్సల్టెంట్ న్యూరో సర్జన్

డా॥ K. గౌతమ్
Consultant psychiatrist

డా॥ రాజేష్ జోగినాయుడు
Senior Dental Surgeon

దళితులు పాలకులుగా ఎదగాలి: పాల్

ప్రసంగిస్తున్న ఏయూ విశ్రాంత ఆచార్యులు పాల్

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: మన ఓట్లు మనమే వేసుకుని పాలకులుగా ఎదుగుదామని ఏయూ విశ్రాంత ఆచార్యులు ఎన్.ఎ.పి.పాల్ అన్నారు. విశాఖ దళిత సంఘాల ఐక్య వేదిక (విదసం) జిల్లా మహాసభ శనివారం నర్సీపట్నంలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన పాల్ ప్రసంగిస్తూ రాజ్యాంగబద్ధంగా లభించిన ఓటుని ఎవరికీ అమ్ముకోవద్దని పిలుపునిచ్చారు. అతిపెద్ద ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటు విలువ వెలకట్టలేనిదని పేర్కొన్నారు. విదసం తరుపున రానున్న పంచాయతీ, పరిషత్తు, మున్సిపల్ ఎన్నికల నుంచే పాలకులుగా ఎదిగేందుకు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. సమావేశానికి ప్రాన్సిస్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర కన్వీనర్ బూసి వెంకటరావు, రాష్ట్ర నాయకులు ఓంకార్, లావణ్య, ప్రసాద్, నిర్మల తదితరులు ప్రసంగించారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, మెడికల్ కళాశాలల పీపీపీ విధానం రద్దు చేయాలని, బల్క్‌డ్రగ్ నిర్మాణం నిలిపేయాలని, మిట్టల్ స్టీల్‌ప్లాంట్ నిర్మాణంలో భూమి కోల్పోయిన కూలీలను, వ్యవసాయ కూలీలను నిర్వాసితులుగా గుర్తించాలనే తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా చిట్టియ్య, అధ్యక్షుడిగా మట్టా అప్పారావు, కార్యదర్శిగా రేవడి కృష్ణ, వర్కింగ్ అధ్యక్షుడిగా సీహెచ్. నాగేశ్వరరావు ఎన్నికయ్యారు.

కంపోస్టు యార్డు తరలింపుపై కదలిక!

అనకాపల్లి, న్యూస్‌టుడే

పట్టణం మధ్యలో ఉన్న కంపోస్టు యార్డును తరలించేందుకు ఉన్నతాధికారుల్లో కదలిక వచ్చింది. ఇటీవల జోనల్ కమిషనర్ చక్రవర్తి, రెవెన్యూ అధికారులు యార్డు ఏర్పాటుకు అనువైన స్థలాలను అన్వేషించారు. దీంతో ఈ సమస్యకు త్వరలో పరిష్కారం లభిస్తుందని స్థానికులు ఆశిస్తున్నారు. పట్టణం నడిబొడ్డున జీవీఎంసీ జోనల్ కార్యాలయం ఆవరణలోనే కంపోస్టు యార్డు ఉంది. దీనివల్ల కార్యాలయానికి వచ్చే ప్రజలతో పాటు దీన్ని ఆనుకొని ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, చుట్టుపక్కల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత అసెంబ్లీ సమావేశాల్లో ఈ సమస్యపై ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. జీవీఎంసీ జోనల్ కార్యాలయ ఆవరణలోనే ఊరిలో సేకరించిన చెత్త అంతటినీ వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరైనా కార్యాలయానికి తీసుకువెళ్లడానికి ఇబ్బందిగా ఉందని పేర్కొన్నారు. కొన్నేళ్లగా పట్టణంలోని చెత్త అంతటినీ తీసుకువచ్చి జీవీఎంసీ జోనల్ కార్యాలయం ఆవరణలో వేస్తున్నారు. దీన్ని ఇక్కడ నుంచి తరలిస్తామని కూటమి నాయకులు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ దీనిపై దృష్టి పెట్టారు. కొత్తగా కంపోస్టు యార్డు అవసరం లేదని కేవలం తరలింపు కేంద్రం ఏర్పాటు చేస్తామని అధికారులు చెబుతున్నారు. పట్టణంలో సేకరించిన చెత్తను ఇక్కడ నుంచి భారీ లారీల ద్వారా విశాఖ తరలిస్తున్నారు. తరలింపు కేంద్రం ఏర్పాటుకు మూడు ప్రాంతాలను పరిశీలించారు. వాటిలో ఒకటి అనుకూలంగా ఉంటుందని అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్ణయించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. త్వరలోనే స్థల ఎంపిక పూర్తి చేసి అక్కడ తరలింపునకు అనువుగా పనులు చేపడతారని భావిస్తున్నారు.

జీవీఎంసీ కార్యాలయ ఆవరణలో యార్డు

పట్టుదల ఉంటే సివిల్స్ సాధ్యమే: సాహిత్

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: సాధించాలన్న గట్టి పట్టుదల ఉంటే సివిల్స్ కష్టం కాదని అల్లూరి సీతారామరాజు జిల్లా సహాయ కలెక్టర్ కె.సాహిత్ విద్యార్థులను ఉద్దేశించి పేర్కొన్నారు. పెదబొడ్డేపల్లి డాన్‌బాస్కో కళాశాలలో శనివారం సాయంత్రం పోటీ పరీక్షల శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఏర్పాటైన సభలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రయత్నం ఉత్తమంగా ఉండాలి... సమస్యలను అధిగమించాలని పేర్కొన్నారు. సివిల్స్‌లో లక్షల మంది పోటీ పడతారు. సమయం విలువ తెలుసుకుని ప్రణాళికతో ముందుకు వెళ్లేవారు విజేతలుగా నిలుస్తారన్నారు. ఇంటర్, డిగ్రీ చదువుతున్నప్పుడే లక్ష్యం వైపు దృష్టిసారిస్తే భవిష్యత్తులో ఒత్తిడి తగ్గుతుందన్నారు. ప్రయత్నించి విజేతగా నిలవలేకపోయినా ఈ విజ్ఞానంతో మంచి పౌరుడు కాగలరని పేర్కొన్నారు. కళాశాల ఆనందాలను ప్రతి ఒక్కరు ఆస్వాదించాలన్నారు. సివిల్స్ ఎంపికకు ముందు, తరువాత తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. వారి సందేశాలకు సమాధానాలు ఇచ్చారు. ఫాదర్ బాలశౌరి, ఫాదర్ మరియదాస్ తదితరులు ప్రసంగించారు. ప్రిన్సిపల్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినులు నృత్యాలతో అలరించారు.

సూచనలిస్తున్న అల్లూరి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ హాజరైన వివిధ మండలాల విద్యార్థులు

కఠోర శ్రమే విజయానికి మార్గం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: విద్యార్థులంతా క్రమశిక్షణే ఊపిరిగా భావించాలని 18వ ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ అధికారి మేజర్ మహమ్మద్ ఆసిఫ్ పేర్కొన్నారు. స్థానిక స్పేసెస్ డిగ్రీ కళాశాలలో శనివారం 78వ ఎన్‌సీసీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కమాండింగ్ అధికారి మాట్లాడుతూ లక్ష్యం చేరేంతవరకు ఏ కష్టం వచ్చినా విశ్రమించొద్దన్నారు. ఐక్యతతో యువత ముందుకు సాగాలని సూచించారు. దేశరక్షణ, సమగ్రత కాపాడేందుకు యువత సహకారం అందించాలన్నారు. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని పేర్కొన్నారు. విద్య అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందన్నారు. ఉత్తమమైన ఫలితాలు సాధించాలంటే కఠోరశ్రమ చేయాల్సిందేనన్నారు. విజయానికి ఎక్కడా అడ్డదారులుండవని వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కవాతు, విన్యాసాలు, పిరమిడ్ల ఆకృతి ఆకట్టుకున్నాయి. శ్రీప్రకాష్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్.విజయ్‌ప్రకాష్, ప్రిన్సిపాళ్లు డాక్టర్ ఎ.రామకృష్ణారెడ్డి, వి.వి.ఎస్.ఎస్. భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పిరమిడ్ ఆకృతిలో విద్యార్థులు

బేస్‌బాల్‌లో జిల్లాకు తృతీయ స్థానం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం అహోబిలంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో అనకాపల్లి జిల్లా జట్టుకు తృతీయ స్థానం దక్కింది. 16 మంది బృందంగా ఈ విజయాన్ని దక్కించుకున్నారు. బలిఘట్టం జడ్పీ హైస్కూల్‌కు చెందిన క్రీడాకారులు ఎన్.విజయ్‌కుమార్, కె.విన్సెంట్‌లు చక్కగా ఆడి జట్టు విజయానికి దోహదపడ్డారని వ్యాయామోపాధ్యాయుడు ఎస్.నాగేశ్వరరావు శనివారం తెలిపారు. ప్రధానోపాధ్యాయుని కె.శ్రీదేవి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ విజేతలను అభినందించారు.

ప్రతిభ చూపిన క్రీడాకారులతో పీడీ నాగేశ్వరరావు

పేదల పక్షాన పోరాటమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఐసీసీ పరిశీలకులు సుశాంత్ మిశ్రా

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పేదల పక్షాన పోరాటం చేయడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ఏఐసీసీ పరిశీలకులు సుశాంత్ మిశ్రా పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా పేటలో శనివారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం కంటే ప్రజల సంక్షేమానికి రాహుల్‌గాంధీ ప్రాధాన్యమిస్తున్నారని వివరించారు. పార్టీ అభ్యున్నతికి పని చేసిన వారికి పార్టీ పదవుల్లో ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు. జిల్లా పార్టీల అధ్యక్షుల ఎంపిక నిష్పాక్షికంగా జరుగుతుందన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మీసాల సుబ్బన్న, నియోజకవర్గ సమన్వయకర్త ఎం.నారాయణ చక్రవర్తి, ఎం.సురేష్, బి.వెంకట్, శేఖర్, హేమంత్, చక్రధర్, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్‌కు ఎలమంచిలే అనుకూలం

పురపాలక సమావేశంలో తీర్మానం

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలిలో కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ పాలకవర్గ సభ్యులు కోరారు. ఈ మేరకు తీర్మానం చేసి కలెక్టర్‌కు పంపాలని కౌన్సిలర్లు కోరారు. ఎలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ పాలకవర్గ సమావేశం జరిగింది. ముందుగా ఎలమంచిలిలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసేలా తీర్మానం చేయాలని సభ్యులంతా కోరారు. దీనిపై స్పందించిన ఛైర్‌పర్సన్ టేబుల్ అజెండాలో ఈ అంశాన్ని చేర్చారు. సభ్యులంతా ఏకగ్రీవంగా దీనిని ఆమోదించారు. పూర్వం ఎలమంచిలి తాలూకా ఉండేదని.. ఆ ప్రాభవం మళ్లీ రావాలంటే ఎలమంచిలిని రెవెన్యూ డివిజన్ కేంద్రం చేయాలని వైస్‌ఛైర్మన్ ఆరెపు గుప్తా, బెజవాడ నాగేశ్వరరావు కోరారు. పారిశ్రామికవాడగా రాష్ట్రంలో ఎలమంచిలి నియోజకవర్గానికి గుర్తింపు ఉందన్నారు. ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వం కోరినందున ఈ తీర్మానం పత్రాలను ప్రభుత్వానికి పంపాలని కోరారు. దర్జీలు, నాయీ బ్రాహ్మణ సంఘాలకు సామాజిక భవనాల నిర్మాణానికి స్థలం కేటాయిస్తూ తీర్మానించారు. దోమలు పెరిగిపోయాయని, వీటి నివారణకు మరుగుదొడ్ల ట్యాంక్‌లకు నెట్లు కట్టాలని ఛైర్‌పర్సన్ సూచించారు. మున్సిపాలిటీలో పనిచేస్తూ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు పొందిన ముగ్గురిని సన్మానించారు. పదోన్నతిపై వెళుతున్న సంతోష్‌ను సత్కరించారు.

ఛైర్‌పర్సన్‌కు వినతిపత్రం అందిస్తున్న వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు

నిధులు వృథా చేయొద్దు

నిధులను అనవసర పనులకు వినియోగించి వృథా చేయవద్దని సభ్యులు కోరారు. దేవాదాయ శాఖకు చెందిన రాళ్ల చెరువు అభివృద్ధికి రూ. 2 లక్షలు ఖర్చు చేయడం ఎందుకని వైస్ ఛైర్మన్ ఆరెపు గుప్తా ప్రశ్నించారు. మున్సిపాలిటీకి ఆదాయం రాని చెరువు కోసం నిధులు ఎందుకు ఖర్చు చేస్తున్నారని ప్రశ్నించారు. కొమ్మాయి గుండం వద్ద పనులు పూర్తి చేయకుండా అప్పటి అధికారులు రూ. 80 లక్షలు చెల్లించి నిధులు దుర్వినియోగం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సభలో వాగ్వాదం జరిగింది.

ఉచితంగా న్యాయసేవ పొందొచ్చు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి పట్టణంలోని సబ్ జైల్‌ను శనివారం సీనియర్ సివిల్ జడ్జి పి.విజయ తనిఖీ చేశారు. రిమాండ్ ఖైదీలతో మాట్లాడారు. వసతులు పరిశీలించారు. జైలు పరిసరాలను, వంటశాలను తనిఖీ చేశారు. ఉచిత న్యాయసేవ కోసం ఖైదీలకు వివరించారు. సమాజంలో మంచిగా ఎలా బతకాలన్నది వివరించారు. జైలులో పూర్తిస్థాయిలో వసతులు కల్పిస్తున్నారన్నారు. న్యాయవాదులు పీవీ రమణ, హరిశంకర్, జైలు ఇన్‌ఛార్జి పి. సుబ్బారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సబ్‌జడ్జి విజయ

స్వయం ఉపాధికి ప్రోత్సాహం

సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం శ్రీనివాసరావు

నక్కపల్లి, న్యూస్‌టుడే: పొదుపు సంఘాల సభ్యులను ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తుందని వెలుగు ఏపీఎం కె.శ్రీనివాసరావు వెల్లడించారు. నక్కపల్లి వెలుగు కార్యాలయంలో పలువురు సభ్యులకు డీబీఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పారిశ్రామిక వేత్తలు కావాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీనిలో భాగంగానే చిరువ్యాపారాలు చేసేవారికి అండగా ఉంటున్నామన్నారు. వీరికి గుర్తింపు కార్డులు, ఆహార ధ్రువీకరణ పత్రాలు తదితర వాటిని అందిస్తున్నట్లు వెల్లడించారు. బ్యాంకులనుంచి అందించే రుణసహాయాలపైనా వివరించారు. పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

గాల్లో ఎగురుతూ.. పాయింట్లు సాధిస్తూ..

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో పరవాడ మండలం లంకెలపాలెంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల మైదానంలో ఈనెల 28 నుంచి నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి అండర్-14 ఖోఖో పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. శనివారం రెండో రోజు లీగ్ మ్యాచ్‌లు జరిగాయి. పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా 13 బాలికలు, 13 బాలుర జట్లు తలపడుతున్నాయి. పాయింట్ల కోసం క్రీడాకారులు గాల్లో ఎగురుతూ విన్యాసాలు చేశారు. ఆ దృశ్యాలను ఈ చిత్రాల్లో చూడొచ్చు.

– న్యూస్‌టుడే, పరవాడ

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

తాజుద్దీన్ (పాతచిత్రం)

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లి మండలం వేంపాడు వద్ద జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఎస్సై కె.సన్నిబాబు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లా పలాసకు చెందిన షేక్ తాజుద్దీన్ (36) ద్విచక్ర వాహనంపై రాజమహేంద్రవరం నుంచి విశాఖ వైపు వెళ్తుండగా, వేంపాడు కూడలి వద్దకు రాగానే వెనుక నుంచి వస్తున్న లారీ ఇతని ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో తాజుద్దీన్ తలపై నుంచి లారీ చక్రాలు వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే పరారైన లారీని సీసీ ఫుటేజ్ ఆధారంగా గాలించి శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట వద్ద పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

అక్రమంగా పాతచెరువు చదును

చోడవరం, న్యూస్‌టుడే: పాత చెరువుపై హైకోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధంగా కొందరు అక్రమంగా కప్పేస్తున్నారని, దీనిపై అధికారులు మీనమేషాలు లెక్కిస్తుండటం దారుణమని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సర్వే నం. 83లో దుకాణాల సముదాయం నిర్మాణానికి ఆర్టీసీ నుంచి లీజు అనుమతి వచ్చిందంటూ కొందరు వ్యాపారులు చదును చేయడాన్ని అడ్డుకుని హైకోర్టును ఆశ్రయించారన్నారు. చెరువును కాపాడాలని కోర్టు స్పష్టంగా పేర్కొన్నా ఇక్కడ అధికారులు పట్టించుకోలేదని ఆరోపించారు. చెరువును కప్పేస్తే బానేయ్యకోనేరు, బాలాజీనగర్ వంటి నివాసిత ప్రాంతాలు ముంపునకు గురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. వంద ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందదని.. చెరువుపై మత్స్యకార కుటుంబాలు ఉపాధి కోల్పోతాయన్నారు. అధికారులు ఈ చెరువు కప్పడాన్ని అడ్డుకోవాలని కోరారు.

పాత చెరువులో ట్రాక్టర్‌తో మట్టిని వేస్తున్న వైనం

త్వరలో 'టీ-20' క్రికెట్ సందడి..!

విశాఖలో మూడు మ్యాచ్‌ల నిర్వహణకు ఏర్పాట్లు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : విశాఖకు త్వరలో టీ-20 మ్యాచ్‌ల సందడి మొదలుకానుంది. కొద్ది రోజుల కిందట మహిళల వన్డే ప్రపంచకప్ మ్యాచ్‌లు అయిదు జరిగాయి. డిసెంబరు 6న భారత్- దక్షిణాఫ్రికా జట్ల మధ్య వన్డే మ్యాచ్ జరగనుంది. తాజాగా మరో మూడు మ్యాచ్‌లను విశాఖకు కేటాయించారు. డిసెంబరు 21, 23న భారత్- శ్రీలంక మహిళల టీ-20 మ్యాచ్‌లతో పాటు, జనవరి 28న భారత్- న్యూజిలాండ్ పురుషుల టీ-20 మ్యాచ్ జరగనుంది. విశాఖలో వరుసగా అంతర్జాతీయస్థాయి మ్యాచ్‌లు జరుగుతుండడంతో ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్, కార్యదర్శి, ఎంపీ సానా సతీష్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

పదో తరగతి పరీక్షా రుసుము గడువు పెంపు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: పదోతరగతి పరీక్షా రుసుము చెల్లింపు గడువును డిసెంబర్ 6వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమకుమార్ తెలిపారు. నవంబరు 30వ తేదీతో ముగిసినప్పటికీ పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని గడువు పొడిగించినట్లు పాఠశాల విద్యాశాఖ నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. అన్ని మండలాల విద్యాశాఖాధికారులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమాచారాన్ని పంపించాలన్నారు. రూ.50 అపరాధ రుసుముతో డిసెంబర్ 9 వరకు, రూ.200 అపరాధ రుసుముతో డిసెంబర్ 12 వరకు, రూ. 500 అపరాధ రుసుముతో డిసెంబర్ 15 వరకు ఫీజు చెల్లించవచ్చన్నారు.

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా: **రాజు వెడ్స్ రాంబాయి,** సత్యనారాయణ స్క్రీన్2: **స్కూల్ లైఫ్,** పర్తిసాయి: **ప్రేమంటే,** షిర్డిసాయి: **రివాల్వర్ రీటా,** రామచంద్ర: **12ఎ రైల్వేకాలనీ,** సత్యనారాయణ స్క్రీన్1: **ఆంధ్ర కింగ్ తాలూకా,** వెంకటేశ్వర: **మఫ్టీ పోలీస్, అచ్యుతాపురం:** ఎస్‌టీబీఎల్ స్క్రీన్-1 **ఆంధ్ర కింగ్ తాలూకా,** స్క్రీన్-2: **రివాల్వర్ రీటా**

రీ సర్వే లోపాలు సరిచేయాలని వినతి

రాంబిల్లి: రీ సర్వేలో లోపాలు సరిచేయమని ఏడాది కాలంగా తిరుగుతున్నా స్పందించడం లేదని మామిడివాడ రైతులు తహసీల్దారు శ్రీనివాసరావుకు శనివారం వినతి పత్రం అందజేశారు. బ్యాంకుల్లో పంట రుణాలు కూడా పొందలేకపోతున్నామని రైతు పెంటకోట సత్యనారాయణ వాపోయారు. గ్రామంలో గతేడాది నిర్వహించిన రెవెన్యూ సదస్సులోనూ, కలెక్టరేట్‌లో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలోను అర్జీలు ఇచ్చామని రైతులు తెలిపారు.

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

హక్కులను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

కశింకోట, న్యూస్‌టుడే: రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని తహసీల్దారు సీహెచ్. తిరుమలరావు సూచించారు. పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నర్సింగపల్లిలో ఎస్సీ కాలనీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్ఐ రమేష్, ఎస్సై మణియ్య, స్థానికులు పాల్గొన్నారు.

చిక్కుముడి వీడేనా..

కూటమి ప్రభుత్వం ఇళ్ల స్థలాలకు దరఖాస్తులు స్వీకరిస్తుండటంతో అంతా అర్జీలు పెడుతున్నారు. అయితే వైకాపా హయాంలో ఇళ్ల స్థలాల పట్టాలు తీసుకోవడమే కొందరికి శాపంలా పరిణమించింది. ఆన్‌లైన్‌లో నమోదు చేసిన సమయంలో వీరందరికి ప్రభుత్వం స్థలం ఇచ్చినట్లుగా చూపుతోంది. వాస్తవానికి జగనన్న కాలనీ పేరిట ప్రభుత్వం ఇచ్చిన స్థలాల్లో చాలావరకు వివాదాల్లో చిక్కుకున్నాయి. వీరంతా ఏం చేయాలో తోచక ఇబ్బంది పడుతున్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకునేందుకు వీలుండటం లేదని వాపోతున్నారు. ఒక పక్క ఆదివారంతో దరఖాస్తుకు గడువు ముగుస్తోంది. **పాయకరావుపేట, న్యూస్‌టుడే**

పీఎల్‌పురం జగనన్న కాలనీలో స్థలాలు

పాయకరావుపేట, అరట్లకోట, సత్యవరం గ్రామాలకు చెందిన సుమారు 1500 మందికి పైగా మండలంలోని పి.ఎల్.పురంలోని జగనన్న లేఅవుట్‌లో స్థలాలు కేటాయించారు. దీనిలో కొంత భూమికి సంబంధించిన రైతు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీంతో 110 మందికి పట్టాలు ఇచ్చినప్పటికీ స్థలాలు కేటాయించలేదు.

✦ కుమారపురంలో చెరువు ముంపు భూమిలో లే అవుట్ వేశారు. ఇక్కడ 40 మందికి పట్టాలు ఇచ్చారు. వారంతా వీటిని తిరస్కరించారు. పట్టాలు రద్దుచేసి మరోచోట ఇవ్వాలని అప్పట్లో డిమాండ్ చేశారు.

✦ పెదరామభద్రపురంలో 30 మందికి కొత్తూరులోని తాండవ కాలువ పక్కన స్థలాలు కేటాయించారు. ఏమాత్రం నీరు వచ్చినా మునిగిపోతుంది. దీంతో పట్టాలు ఎవరూ తీసుకోలేదు. వీరందరికీ ఆన్‌లైన్‌లో ఇళ్లస్థలాలు ఇచ్చినట్లుగా చూపుతోంది.

✦ తహసీల్దారు మహేశ్వరరావు మాట్లాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరిస్తామని చెప్పారు.

తీరంలో ఇసుక దందా

రాంబిల్లి, న్యూస్‌టుడే

తీరంలో పెద్దఎత్తున ఇసుక దందా సాగుతోంది. దర్జాగా ఇసుకను ఎత్తుకుపోతున్నా రెవెన్యూ, పోలీసు, అటవీశాఖ అధికారులు అడ్డుకోలేకపోతున్నారు. మండలంలోని కొత్తపట్నం, వాడనర్సాపురం, వాడపాలెం, లోవపాలెం, సీతాపాలెం సముద్ర తీరాల్లో ఇసుక తరలింపులు సాగుతున్నాయి. తుపాను సమయంలో గ్రామాలకు రక్షణగా ఉండే ఇసుక దిబ్బలను ఎత్తేస్తున్నా మౌనం వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ తరలింపును నిరోధించకపోతే భవిష్యత్తులో ముప్పు తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

సీతపాలెంలో తీర ప్రాంత అటవీ స్థలంలో ఇసుక తవ్విన ప్రదేశం

ముమ్మరంగా గస్తీ..: తీరంలో ఇసుక తరలింపులపై ముమ్మరంగా గస్తీ నిర్వహిస్తున్నాం. సిబ్బందితో రోజూ తీర గ్రామాలను పరిశీలిస్తున్నాం. ఈ ఇసుక నిర్మాణాలకు పనిచేయదని తెలిసినా కొందరు కొనుగోలు చేస్తున్నారు. దీనిని కొనుగోలు చేయకపోతే తీరంలో తవ్వకాలే ఉండవు. – సీహెచ్ నరసింగరావు, సీఐ, రాంబిల్లి

నిఘా పెట్టాం..: తీర గ్రామాల్లో సముద్ర ఇసుకను తరలించకుండా నిఘా పెట్టాం. ఇసుకతో పట్టుబడిన ట్రాక్టర్లను సీజ్ చేసి విడుదలకు అవకాశం లేకుండా చేస్తాం. తీరంలో ఇసుక తరలింపులను నివారించేందుకు మత్స్యకారుల సహకారంతో వీఆర్వో, వీఆర్ఏలతో బృందాలను ఏర్పాటు చేసి నిఘా ఉంచాం. ఇసుక వాహనాలు పట్టుబడితే కఠిన చర్యలు తప్పవు. – ఎ.శ్రీనివాసరావు, తహసీల్దారు

వక్తృత్వ పోటీలో భళా

మాట్లాడుతున్న విద్యార్థిని

పాయకరావుపేట, న్యూస్‌టుడే: వక్తృత్వ పోటీలో విద్యార్థులు భళా అనిపించారు. ప్రసంగాల్లో చక్కటి ప్రతిభ చూపి బహుమతులు సొంతం చేసుకున్నారు. 'ఈనాడు, ఈటీవీ' ప్రతిభా పాటవ పోటీలు పేటలోని సన్‌ఫ్లవర్ ఇంగ్లిష్ మీడియం స్కూలులో శనివారం నిర్వహించారు. విద్యార్థులకు వక్తృత్వ పోటీలు జరిగాయి. దీనిలో కె.భాషిణి దుర్గాదేవి, ఎస్.యోగిత, వి.రమా వైష్ణవి బహుమతులు గెలుచుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ కె.ఆదినారాయణ, ప్రిన్సిపల్ కె.రాంబాబు, ప్రధానోపాధ్యాయుడు కె.కోటేశ్వరరావు, సూర్యకుమారి, శారద, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బహుమతులు గెలుచుకున్న విద్యార్థినులు

ఏజీపీగా రెడ్డినాయుడు

అనకాపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టుకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ)గా **మళ్ల వెంకట రెడ్డినాయుడు**ను నియమించారు. ఈయన అనకాపల్లి పురపాలక సంఘం స్టాండింగ్ కౌన్సిల్‌గా రెండు పర్యాయాలు పనిచేశారు.

అనకాపల్లిలో రైతుబజార్ ఏర్పాటు చేయాలి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలో రైతుబజార్ ఏర్పాటు చేయాలని ఆమ్ ఆద్మీపార్టీ నాయకులు శనివారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. నెహ్రూచౌక్ వద్ద చేపట్టిన ఈ దీక్షల్లో నియోజకవర్గ కన్వీనర్ కొణతాల హరినాథ్ బాబు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో రైతుబజార్ లేక రైతులు, కొనుగోలు దారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాయకులు వేగి మహలక్ష్మినాయుడు, నారాయణరావు, రమణబాబు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు నోబెల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు తుంపాల వెంకటరమణ, నక్కా శ్రీనిబాబు పేర్కొన్నారు. అనకాపల్లి గ్రామీణ, జీవీఎంసీ పరిధిలో శనివారం పలు పాఠశాలలను సంఘ ప్రతినిధులు సందర్శించారు. ఉపాధ్యాయులను కలసి సమస్యలను తెలుసుకున్నారు. ఏవీ నూకేష్, ఉమామహేశ్వరరావు, కృష్ణమోహన్, ఉమామహేశ్వరి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

VISAKHA PUBLIC SCHOOL
ATCHUTAPURAM, ANAKAPALLI (Dist)-531011
TEACHER VACANCY

1	Kinder Garten Teachers	Minimum 2Years of Experience with Training	Salary: 20K to 30K
2	Primary Teachers	English, Mathematics, Computers, Art and Craft, Hindi, P.E.T.	20K to 35K

NOTE: Please Send Your Resume with Colour Photo to the Following
e-mail: visakhaschool2009@gmail.com
WHATSAPP NUMBER : 9441967270
School Transport is Available from Gajuwaka

తొలగించిన ఇళ్ల పరిశీలన

నక్కపల్లి, న్యూస్‌టుడే: తమ్మయ్యపేటలో పరిశ్రమల నిమిత్తం తొలగిస్తున్న ఇళ్లకు సంబంధించిన పరిహార విషయంలో రీసర్వే చేసి వాటి యజమానులకు న్యాయం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.అప్పలరాజు కోరారు. స్థానికులతో కలిసి గ్రామంలో ఇళ్లను శనివారం పరిశీలించారు. ఎం.రాజేశ్, నాగేశ్వరరావు, చిన్నబ్బాయ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

స్థలాల పేరిట గందరగోళం

అనకాపల్లి, న్యూస్‌టుడే: ఇళ్ల స్థలాల పేరిట పేద ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని సీపీఐ మండల కార్యదర్శి వియ్యపు రాజు ఆరోపించారు. పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సచివాలయం వద్దకు ప్రజలు వెళ్లే వారిని తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లాలని చెబుతున్నారని, ఆ కార్యాలయంలో సిబ్బంది ఎటువంటి సమాధానం చెప్పడం లేదన్నారు.

ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

పాయకరావుపేట, కోటవురట్ల, నక్కపల్లి, న్యూస్‌టుడే: మండలస్థాయిలో ఉపాధ్యాయుల ఆటల పోటీలు ఉల్లాసంగా, ఉత్సాహంగా జరిగాయి. పురుషులకు క్రికెట్ పోటీలు.. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయినులకు త్రోబాల్ పోటీలు ఏర్పాటు చేశారు. పేటలో మండల విద్యాశాధికారులు కె.ఎన్.గాంధీ, రమేష్ బాబు, వ్యాయామోపాధ్యాయులు శ్యామ్, రవి తదితరులు పర్యవేక్షించారు. కోటవురట్లలో డివిజన్ స్థాయి స్త్రీ, పురుషుల క్రికెట్, వాలీబాల్ జట్లను ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఎంపిక చేశారు. ఎంఈఓలు రామారావు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. గొడిచెర్ల ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన ఉపాధ్యాయ క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఎంఈఓలు కె.నరేశ్, నాగన్నదొర తదితరులు పోటీలు ప్రారంభించారు.

పేటలో క్రికెట్ ఆడుతున్న ఉపాధ్యాయులు

డివిజన్ స్థాయికి ఎంపికైన కోటవురట్ల త్రోబాల్ జట్టు

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722	పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726	

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ?: నారాయణపట్నం జడ్పీ, ప్రాథమిక పాఠశాల వద్ద రోడ్డు అంచులు తవ్వేసి వదిలేశారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. – **నాగరాజు, స్థానికుడు,** ✓: డ్రైనేజీ నిర్మాణానికి కాలువను తవ్వి ఉంచారు. త్వరలో పనులు చేపడతాం. – **ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి, తిమ్మాపురం**

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ?: పాయకరావుపేట బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ కారణంగా తరచూ దొంగతనాలు జరుగుతున్నాయి. – **రామరాజు, ప్రయాణికుడు,** ✓: గస్తీ ఏర్పాటు చేసి దొంగలను పట్టుకుంటాం. – **అప్పన్న, సీఐ**

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పాయకరావుపేటలోని మంగవరం రోడ్డులో సీతారామస్వామి కోవెల ఎదురుగా డ్రైనేజీ పూడికతో నిండిపోయింది. మురుగుతో ఇబ్బంది పడుతున్నాం. – **వై.సతీష్, పాయకరావుపేట,** ✓: కాలువ శుభ్రం చేయిస్తాం. – **కె.డేవిడ్, ఈవో**

అనకాపల్లి, న్యూస్‌టుడే: ?:అనకాపల్లి బెల్లం మార్కెట్ సమీపంలో రింగ్‌రోడ్డు పక్కన వ్యర్థాలు వేస్తున్నారు. – **బొడ్డు ప్రసాద్, అనకాపల్లి** ✓: వ్యర్థాలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. – **రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్**

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ?: ఎలమంచిలి పాత ఎస్‌బీఐ కాలనీలో ఖాళీ స్థలాల్లో వర్షం నీరు నిలిచి దోమలు పెరిగిపోయాయి. – **వి.అనురాధ ఎలమంచిలి,** ✓: మురుగు తొలగించే ఏర్పాట్లు చేస్తాం. – **ప్రసాదరాజు, కమిషనర్**

కొత్తచట్టాలపై అవగాహన తప్పనిసరి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: కొత్త చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని పట్టణ ఎస్సై సావిత్రి కోరారు. శనివారం పట్టణంలోని ఉషోదయా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు కొత్తచట్టాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకోవాలన్నారు. మహిళలపై లైంగిక నేరాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఛైర్మన్ బుచ్చిరాజు, కరస్పాండెంట్ భాస్కర్ పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

అనకాపల్లి పట్టణం: తుమ్మపాలలో శనివారం నిర్వహించిన సంతలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ వ్యాపారులకు నిబంధనలపై అవగాహన కల్పించారు. రహదారిపై దుకాణాలు పెట్టడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వైభవంగా గౌరీపరమేశ్వరుల ఊరేగింపు

ఎలమంచిలి/ గ్రామీణం, న్యూస్‌టుడే: సోమలింగపాలెంలో శనివారం రాత్రి గౌరీ పరమేశ్వరుల విగ్రహాలను వైభవంగా ఊరేగించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ రమాకుమారి, తదితరులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఎలమంచిలిలో శనివారం రాత్రి నిర్వహించిన అయ్యప్ప స్వామి అంబలం పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పూజలు నిర్వహించారు.

నక్కపల్లి: మార్గశిర శనివారం కావడంతో ఉపమాక వెంకన్న ఆలయం సందడిగా మారింది. భక్తులంతా కొండపై నిజరూపం, దిగువన వేణుగోపాలస్వామిలను దర్శించుకున్నారు.

అనకాపల్లి, న్యూస్‌టుడే: శారదానది తీరాన ఉన్న శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామికి హోమం, అభిషేకం, అర్చనలు చేశారు.

ఆంజనేయస్వామి పూజలో భక్తులు

రైతులకు మెరుగైన సేవలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: రైతులకు మెరుగైన సేవలు అందివ్వాలని పీఏసీఎస్ నూతన పాలకవర్గ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ సూచించారు. పార్టీ కార్యాలయంలో శనివారం రాత్రి గవరపాలెం గౌరీ, సీహెచ్‌ఎన్ అగ్రహారం పీఏసీఎస్ నూతన పాలకవర్గ సభ్యులు పీలాను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలా అండగా నిలవాలన్నారు. సొసైటీ అధ్యక్షులు కర్రి మహాలక్ష్మినాయుడు, బంటు రవి, డైరెక్టర్లు కాండ్రేగల చిన్నా, యల్లపు శ్రీనివాసరావు, గట్టిరెడ్డి రాజు, జెర్రిపోతుల రమణ పాల్గొన్నారు.



(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

Honda Amaze -2013 Model, Maruti Swift Dzire-2018 Model, Hyundai Grand I10 -2018 Model. Cars Available for sale. Contact: 8886635055.

2022 September Model 02 Nos. Scorpios, 02 Nos. Tata Electric Cars & 10 Nos. Bolero Neos for Sale. M: 9293107575, 7386109141.

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా Pioneer's కెఫిన్ లేని ఖర్జూరా గింజల కాఫీ, ఇనిస్టెంట్ ఎనర్జీ ఖర్జూరా పౌడర్ ప్రొడక్ట్స్ లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారీగా అన్ని జిల్లాలలోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 9121657059, 9347727294

BUSINESS OFFER

స్త్రీ/పు చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్స్‌డ్ ప్రాఫిట్ పొందండి! ✆ 7013203996/ 7013544075.

మంచి రన్నింగ్‌లోఉన్న Hotel Rooms, Function Hall & Restaurant Business కు SleepingPartner కావలెను. NH పేసింగ్ కూర్మన్నపాలెంలో. ✆ 9703369233, 9494102323.

WANTED

స్కూల్ కావలెను. విద్యార్థుల సంఖ్య కలిగి రన్నింగ్ కండిషన్‌లో వున్న స్కూల్ అమ్మదలచినవారు లేదా లీజుకు ఇవ్వదలచినవారు సంప్రదించండి. Ph:8500054848.

FOR SALE

Restaurant for Sale - Madhavadhara Fully Running, Well Established Restaurant Fully Equipped Setup. ✆ 9000199881.

FURNITURE SHOWROOM FOR SALE
Excellent Running Condition furniture showroom (Business with stock only) for sale. Near RAMA TALKIES, RESAPUVANI PALEM.
✆ 9652367834

BUILDING CONSTRUCTION

LRS BPS
FRESH APPLICATIONS INVITED
LICENSED CIVIL ENGINEER
N. SAMPATH REDDY (Regd.)
✆ 9908613579 9989966440

Premium Quality Constructions for Duplex, Villas Indp. Houses & Apartments with Modern Interiors. ✆ 9676762671.

RRNV constructions we takeup building constructions with Material per sft from 1400/- Cell: 72078 31395, 98667 46418.

We Undertake BPS (Building Penalization Scheme) & LRS (Layout Regularization Scheme) Services. ✆ 8885594477.

RCC Precast Compound Wall
STAND UP Strong
✆ 73820 13413 82002 36184
GAJANAND CEMENT PRODUCTS
Visakhapatnam

LRS BPS LRS
Contact for BPS/LRS Plan Approvals
PILLA BRAHMAJI RAO
Rtd. Building Inspector
GVMC PRESENT LICENSED SURVEYOR
✆ 92904 41348

TDR
AP & TELANGANA BONDS BUY & SELL
LAXMAN
✆ 9989908899 9030178636

Sahithya Infras(R) an ISO Certi. Co. Indv. విల్లాస్, డూప్లెక్స్ హౌసెస్, అపార్ట్‌మెంట్స్ మెటీరియల్‌తో 1400/-PerSft. 9346843006.

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

WATER PROOFING

27 సం॥ Exp తో పాత, కొత్త వాల్ క్రాక్స్, చెమ్ములు, స్లాబ్, ట్యాంక్, బాత్‌రూమ్‌లీకేజ్, ప్రెజర్ గ్రౌంటింగ్, చెదలు, బొద్దింకలు, పెస్ట్‌కంట్రోల్, గ్యారంటీ 9676276693

వన్‌టైమ్ ట్రీట్‌మెంట్ - లైఫ్‌టైమ్ సెటిల్‌మెంట్: అన్ని రకాల స్లాబ్‌లు, బాత్‌రూమ్స్, వాటర్ ట్యాంకులు, రెయిన్ వాటర్ లీకులు లైఫ్‌టైమ్ గ్యారంటీ కావాలంటే 33 సం॥ల అనుభవం గల మా సంఘమిత్ర బిల్డింగ్ డాక్టర్లు దగ్గర ఉన్న స్పెషల్ కెమికల్ ఫార్ములాతో ట్రీట్‌మెంట్ చేయించుకోండి ✆ 9393900900.

BEAUTY & PERSONAL CARE

Total Body Massage at your Home Step, Full Relaxation your body Massage. Contact Salonist. ✆ 7901087869.

EDUCATION

CRT, English Skills & Personality Development. Exexcellent Coaching with Multimedia Approach. Cont: 7780580303.

TUITIONS

Engineering Tuitions BE, B.Tech, Polytechnic, CA, Inter, ICSE, CBSE (4th-12th) Spoken English, Hindi, C, JAVA. ✆ 9347046459.

COACHING CENTRES

SAINIK SCHOOL ENTRANCE COACHING
LONG TERM 2026-27
New Batch from: 03-12-2025
HOSTEL FACILITY AVAILABLE
RAO'S SAINIK ACADEMY
DWARAKANAGAR, VISAKHAPATNAM-16
9059131444

FINANCIAL SERVICES

All Type of Funds (Direct): Mortgage (any prop) Project with Subsidy, Startup, Chew Fin, Npa, Takeover. Low Int. ✆ 9019388175

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్: బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్: 7331161999/ 9851595951

FOOD

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు NH16 రోడ్‌ను ఆనుకొని ఉన్న క్షత్రియ రెస్టారెంట్, లాడ్జి అమ్మకమునకు కలదు. ✆ 9603632275, 7989365568.

HOME NEEDS

PEST CONTROL

RK Pest Control. Spl in Cockroaches, White Ants, Mosquitoes, Fogging & Wood Borers. Full Guarantee. ✆ 9989299267, 9989092567.

INTERIOR DECORATORS

NN INTERIORS
All interior WOODWORKS CEILINGS PARTITIONS ELEVATIONS are taken up
Residential / Commercial
✆ 9333333435

మాడ్యులర్ కిచెన్, TV యూనిట్, కబోర్డ్స్ నాణ్యమైన మెటీరియల్‌తో తక్కువ ధరకు చేయబడును. ✆ 9246717108.

PERSONAL INTEREST COURSES

MODELING & FASHION DESIGNING

బ్యూటీషియన్ & టైలరింగ్ నందు శిక్షణ ఇవ్వబడును. అనుభవంగల టైలర్స్ కావలెను. వివరాలకు Fashion Admire. P.M.Palem. ✆ 9110515175

MUSIC & DANCE CLASSES

కర్ణాటక సంగీతం గాత్రం, అన్నమాచార్య కీర్తనలు నేర్పబడును. పరీక్షలకు పంపబడును Sarada, NAD Ascent కాలేజీ ముందర. 9492456573

PEOPLE CARE

OLD AGE HOME

GVR హోంకేర్: వృద్ధులకు, పేషెంట్స్, బేబీకేర్, ఇంటి, వంటపనికి 12గం. 24గం. సేవ చేయుటకు కేర్‌టేకర్స్‌ని మీ ఇంటి వద్దకు పంపగలము. ✆9963822123

శ్రీనిజ ఓల్డేజ్ హోమ్: వృద్ధులకు, పేషెంట్లకు ఏసీ, నాన్ ఏసీ రూములతో రిటైర్‌మెంట్ హోమ్స్, ఇంటి వద్దకే సేవలు. రామటాకీస్. ఫోన్: 8919106992, 9059595022

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

ఆధునిక వసతులతో AC మరియు నాన్ AC రూమ్స్ మరియు డాక్టర్ పర్యవేక్షణలో రిటైర్మెంట్ హోమ్, అక్కయ్యపాలెం, హైవే బస్టాప్ దగ్గర. 7794948777.

గోల్డేజ్ హోమ్ & హాస్పిటల్ Ex.ఆర్మీ డాక్టర్లచే 1979 నుండి సీవ్యూ, ఏ.సి, గార్డెన్, ఫీజియో, Wifi రుషికొండ, మారికవలస. ✆ 9290635086

శ్రీవైష్ణవి రిటైర్మెంట్ హోమ్స్, హాస్పిటల్ హోమ్ నర్సింగ్, బేబీకేర్, ఫిజియోథెరపీ, A/C, Non A/C @MVP/సీతమ్మధార/విశాలాక్షినగర్/P.M. పాలెం. నరసింహారెడ్డి: 9676000633

S.V.R. హోంకేర్ వృద్ధులకు, పేషెంట్స్, బేబీకేర్, ఇంటి & వంటపనికి 12గం॥ & 24గం॥ సేవ చేయుటకు కేర్ టేకర్స్‌ని మీ ఇంటివద్దకు పంపగలం. 7702184399

REAL ESTATE

GENERAL

For best investment- Plots, Flats & Lands in and around Bheemili. ✆ 9848924089

Buy & Sell VMRDA Approved Plots & Lands in & Around Visakhapatnam. Ct: P. Suresh (RERA Authorised). ✆ 7288055558.

267- 1000 sy Yendada/ Madhurawada / kapuluppada, MVP-300, Subbalakshmi Nagar 500, 3/4 BHK (OLD & NEW) 95530 32796.

వైజాగ్, భీమిలి, ఆనందపురం, తగరపువలస, భోగాపురం ఏరియాల్లో ఉడా అప్రూవ్ ప్లాట్లు అమ్మాలన్నా కొనాలన్నా వెంటనే సంప్రదించండి. ✆ 9715971579.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు 9399955545.

FLAT FOR SALE

AKKAYYAPALEM

2BHK, N, 950, 12Y. Lalitangr, 3BHK, W, 1400 New Maddilapalem. Plots Sale @ Anandapuram ✆ 7674909589, 8125469243.

New 3 BHK, E/N, 1600 SFt. Dlx. Flat, Woodwork, Ready to Occupy, No GST, NGGO's Colony, Akkayyapalem. ✆ 9618418049, 9246638799.

Under Construction Flat for Sale. First Floor 1100 Sft. North Facing. Akkayyapalem, Visakhapatnam. Contact ✆ 8367413839.

2385 sft ultra modern 3 bhk east facing 2 road corner stand alone @very attractive price call: 9966691700.

2BHK North & South Facing (5th Floor) (1130Sft @ 7300), UDS 27Sqyds, Lift, Car Parking, Sangam Office, Akkayyapalem. 9948320079

For Sale, New Flat for Sale. 3 Bedroom 1350+100 Sft. West, 3rd Floor with Ceiling. Akkayyapalem. 1.15 Cr. ✆ 9246672227.

2B/R 1234 Sft. నరసింహనగర్ రైతుబజార్ 30' Rd., అక్కయ్యపాలెం, 2) సింగిల్ Bed 550 Sft. బర్మకాలని పంపుహౌస్. 9246677044.

ANAKAPALLI

2&3 BHK Deluxe Flats Car Parking, Lift, Generator @ New Colony, SR Hotel Backside, Anakapalli. Booking. 9885657999.

3BHK Dlx 100 Ft. Road Facing Flat Car Park, Lift, Gen. @ Ring Road Nr. Rly. Station, Anakapalli. Work in Progress. 9885657999.

3540 Sft 3 BHK Lux Flat Rs. 2850/- Sft. 1 Flat/ Floor VUDA 2.20 Cent (UDS) Nr. Rly Station, Anakapalli. ✆ 9652128586, 9666666633

ATCHYUTAPURAM

Brand New Ready to Move 3 BHK Flat 1350 Sqft for sale in Atchutapuram. with 1 year rental agrement 248.88 Sqyds Plot for sale in Atchutapuram. Ph: 9959542110.

BEACH ROAD

4BHK West 3113 Sft. 10 Years Old, 3 Car Parking, 3rd Floor, Near Pandurangapuram Temple. 9652236857, 9030036857.

Premium 3 BHK E/F 1600 Sft Newly Renovated Main Road Opp. Panduranga Swamy Temple, Beach Area ✆ 9246812599, 9246925579.

5520 sft Fully furnished Luxurious N/F 4 B/R Duplex Flat with Sea View 4&5 Floors Total Flat VRV A/C, 3 Cars Parking is for Sale at Kirlampudi Layout. Cont: 9849688299

Under Construction Semi Commercial Flat for Sale. First Flr. 2000 Sft. East Facing. Chinna Waltair. Contact ✆ 8367413839.

BHEEMILI

2BHK Flats E/W facing 950 Sft. & 975 Sft. with Car parking. Bank Colony, Bheemili, Vizag. Con: 9908240919, 9000637678.

DWARAKANAGAR

3 BHK 1100 Sft Commercial Space For Sale at Dwarakanagar 4th Line. Cont: 8688921089, 9110750234.

2BHK 1050 Sft. Group House N/F Wood work Carpark Lift @ Vigneswara Plaza Dwarakanagar Nr. Nehrubazar. ✆ 9449598160.

GAJUWAKA

FLATS FOR SALE
గాజువాకలో 3 బెడ్‌రూం ఫ్లాట్స్ కేవలం 38.49 లక్షలకే
(ఉచిత క్లబ్‌హౌస్ సదుపాయాలు, జనరేటర్, విద్యుత్ మరియు అన్ని సౌకర్యాలు కలిపి)
కొన్ని ఫ్లాట్లు మాత్రమే
గృహప్రవేశానికి సిద్ధంగా కలవు
✆ 77939 31000 70938 14153

Gajuwaka & Aganampudi Flat for Sale 2BHK East & West Facings Contact: 9392478947, 9100682263.

3 BHK IN GAJUWAKA
READY TO MOVE
CHINNAGANTYADA
NEAR CMR CENTRAL
✆ 8977999861

KOMMADI

FLATS FOR SALE
READY TO MOVE IN 2&3 BHK FLATS FOR SALE
@ KOMMADI, MARIKAVALASA
NO GST
✆ 9676854545

FLATS FOR SALE
1980 Sft, 3 BHK, E/F, One Flat Per Floor, False Ceiling, Gas Lines, Sunken Slab Toilets, Full Power Backup, Elec Car Charge Point, SS Body Lift
@ KOMMADI, 200m From NH
Rs. 4599/- Per Sft,
Possession May, 2026, Highly Qualified And Experienced Builder.
✆ 9177448893

Flat for Sale 3 BHK, South Facing, 1650 Sft. Location: Marikavalasa, Aditya College back side. ✆ 9000140101, 6305929122.

KURMANNAPALEM

2BHK 1100 SFt. E/F 4th Floor Cupboards, Lift, Generator Matrusrinagar Kurmannapalem 3 Yrs. Old. 9849272411, 9701347353.

3 BHK 1223 Sft 3 Yrs Old, S/W Facing with Cupboards, Lift, Car Park, Vadlapudi Near Sivalayam VEPZ Road. ✆ 9949701827.

3BHK 2000 SFt. N/F 2nd Floor Lakeview Near Gayatrimatha Temple Nr. Kurmannapalem. Ready to Occupy Ph: 8332960355.

3BHK 1170Sft. 2 Flats E/F 3rd & 4th Flr. Cupboards, 2 ACs & Fans Nr. to Walking Track, Kurmannapalem, Bharatnagar. 9963297666.

Aganampudi 9494151565 2&3 BHK Flats 100% Vastu VUDA Layout 60/ 40 Road Plenty Water No Dust. Sft 2800/- Few Days.

MADHURAWADA

RERA Project VUDA & SBI Approved PM Palem N/F 1510 Sft. U/C 2 Road Corner, UDS-52, Good Quality, Best Price. ✆ 9502595584.

3BHK 1580 Sft E/F & 2BHK 1220 Sft W/F Flats Sale 60 FT Road Nr. 100 ft Road Opp: SBI Sai Priya Layout. ✆ 9966671599.

2BHK 1390 Sft. E/F 1st Flr. Gated Community (Haritha Project) Near I.T.Hills, Midilapuri Colony, Madhurawada ✆ 9885465643.

NEW FLATS FOR SALE
MIDHILAPURI VUDA COLONY,
ROAD OPPOSITE TO ICICI BANK
MADHURAWADA.
3 BHK - 1420 TO 1515 SQ.FT.
NORTH / EAST / SOUTH FACINGS
NO GST - READY TO OCCUPY
OC ISSUED BY GVMC
LAST FEW FLATS
8822882828, 7075425471

Visakhapatnam Madurawada: 3BHK E/F, 1360 sft, interiors, amenities at Revallapalem for sale. Nr Srinivasa School, adj.Gayathri Engg.college. ✆ 9490755489/8247754600

2BHK, W/F, 1050sft 5th Flr Ready to Occupy (46L) @ Backside of Sai Priya Layout, Bakkannapalem. ✆ 9959521285, 98494 47047

1050, 1100, 1200, 1370, 2 BHK Flats, 2100, 1800, 1750, 1600, 1500, 1400, 3 BHK Flats. Madhurawada Om Sairam 8309028771.

Ready to Occupy 2, 3 BHK Deluxe Flats Sale Putty, Car Parking, Generator. P.M.Palem. Nr. 1st Bus Stop No GST. ✆8106696666.

Ready to Occupy 1750+80 Sft. 3BHK Flat E/F Nr. NH5 Midhilapuri VUDA Colony Madhurawada. Contact: 9492959596, 9618427958.

3 BHK S/F 1250 Sft, 4th Flr, 8 Yrs Old, Fully Furnished, Opp. Cricket Stadium, Nr. Highway, Madhurawada 8328305699.

1050 SFT 2 BHK Fully Furnished S/F 5th Flr (2 yrs old) @ 59Lakhs, 1800 SFT 3 BHK E/F @ 75 L, at Madhurawada ✆9246643439.

2 B/R Flat sale. 1025 Sft, North Face, 4th Floor, Car Park. Radhas Landmark, SFS School Road, Midhilapuri Colony. 8985436756.

FLATS FOR SALE
MADHURAWADA · KOMMADI · P.M. PALEM
- 2 BHK-1050 Sft. E/F
- 2 BHK-1240 Sft. E/F
- 2 BHK-1075 Sft. E/F
- 3 BHK-1615 Sft. S/F
- 2 BHK-1100 Sft. N/F

Handover Shortly · Direct Owner / Builder
✆ 6305272331

FLATS FOR SALE
2 & 3 BHK Brand New Flats at NAGARAMPALEM MADHURAWADA.
2 BHK 625 Sft Flat @ 28 Lakhs, 3 BHK 1250 SFT Flat @ 55 Lakhs.
No GST & No Aminities
✆ 8897496464

MVP COLONY

Pedawaltair 3 BHK (1270 Sft. & 1490 Sft.) 4 BHK 3000 Sft. Nr. Visakha Eye Hospital and MVP Colony 3 BHK 1295 Sft. Flats for Sale. No GST, Ready to Occupy @MVP Sector-1. ✆ 9888859333.

2300 SFt. Flat for Sale 3BHK East Facing @ Lawsonsbay Colony Visakhapatnam Contact Number: 7382836588, 7396583399.

1950 Sft. 3BHK Luxury Flat @ Sector-12, MVP Colony N/F. 1 Flat per Floor under Construction. Hurry!! Last Flat Special Price - Special Offer Free Modular Kitchen ✆ 9440115466, 9441968288.

Road side Balcony 1650 Sft 3 BHK S/F 2nd Floor UDS 68 Sq.yards 9 years old @Pedawaltair HMR Consultancy 9948216555.

FLATS FOR SALE
READY TO OCCUPY
MVP COLONY
3 BHK each Flr. single Flat
2300sft Luxury New Flats north facing like Individual House (Flats) with Premium Specifications @ sec-11, MVP Colony, VIZAG
9000922731 9866122731

3 BHK FEW FLATS FOR SALE
1800 Sq.Ft 1815 Sq.Ft
N/F & S/F at LAWSONS BAY COLONY
Opp. Kamat, Vizag.
✆ 95050 54890

Ready to Occupy. New 3Bed Room, 1600 Sft., N/F Flats for sale @ Lawsons Bay Colony, Vizag. 9949292699

1150 Sft. 2 B/R North Facing 2nd Floor Car Parking at Sec-6, MVP Colony Flat for Sale. ✆ 9885511469, 8790770081.

3 BHK 1600 Sft Fully Furnished For Sale. Cont: 8688921089, 9110750234

1440 Sft (3BHK) 26 Y. old S/F Vijayanagara Palace Layout, Visakha Eye Hospital @ 80 L Cont: 9966195222, 9885085219.

2BHK, 1285 Sft. Flat, S/F, 2nd Flr., 20 Yrs. Old, UDS - 54 Syds, Lift, Carpark @ Lawsonsbay Colony for Sale. ✆ 8885539394.

MADDILAPALEM

1300 Sft. 3 BHK, West Facing, 2nd Floor, Lift, Car Parking, 8 Years old, Near. Krishna College, 85 Lakhs. ✆ 9553311004

Sivajipalem Premium Flat Sale. 2 BHK 920 SFt. North Facing. Opp. Sivajipark Road. Cont: 9866122731, 9000922731.

New 3BHK with extraordinary Interior for Sale Opp: Krishna College Main Gate Maddilapalem Ph: 7702892529.

Flats for sale Maddilapalem 2BR, 3BR, Bhogapuram 337 Sqyds North Anandapuram 90, 200 Sqyds. ✆ 9059006423, 9182788373.

890 Sft Flat for sale N/F 3rd Flr with Carpark undivided 30 Sq. Yards Srilakshmi ganapathi Residency Sivajipalem, Vizag. Ph: 9030528259.

MURALINAGAR

3BHK 1500 Sft main road nr. 48 Bus Stop Madhavadara with all facilities. Work will be complete 10 days C: 8008059989.

Pre Booking Flat for Sale at Muralinagar, NGGO's Colony 1500 Sft. North Facing Visakhapatnam. Contact Cell ✆ 8367413839.

MARRIPALEM

1BHK 700 SFt. Group House 2nd Floor Marripalem VUDA Layout 2 Wheeler Parking No Lift. Contact: 9346333998.

FLAT FOR SALE
1050 (2 BHK) 18 Years Old, EAST Facing, Near FAIRFIELD MARIOTT, VUDA LAYOUT, MARRIPALEM @ 48 LAKHS
Cont: 99661 95222 81421 95222

N A D

Pre Booking Flat for Sale at NAD Santhinagar. 1800 Sft. East and West Facing. Visakhapatnam. Contact ✆ 8367413839.

Vimannagar Lane10 Ram Kailash Apts 100'Rd. Frontage CCTV & C.P. 5Yrs. Old Not Rentedout 3BHK 1800 Sft. E/F, 2BHK 865 Sft. S/F & 820 Sft. N/F on Top Floor @ 4500. 9446139989.

PENDURTHI

2 BHK 1000 Sft. & 3 BHK 1260 Sft. Near Police Station to Pendurthi Centre, Zudio Backside Brundavan Garden. ✆ 8886216096.

BRTS రోడ్‌కి దగ్గరలో 120 చ॥గ॥ 2 ఫ్లోర్లు ఒక్కొక్క ఫ్లోరు 2BHK కారుపార్కింగ్, ఒక షాపు 3 రోడ్ల కార్నర్ ద్రోణంరాజునగర్, పెందుర్తి. 7981170903

RUSHIKONDA

3BHK Flats for Sale Ready to Occupy 1850Sft. North&South Facing Walkable to Beach PedaRushikonda. 7013296093, 9393959525

FLATS FOR SALE
2 BHK-1150 & 3 BHK-1570 SFT
READY TO OCCUPY
NO GST
Available 2 BHK only
BRINDAVANAM
Beside ISKCON TEMPLE, SAGARNAGAR
Lansum Properties LLP
✆ 98488 55569

SIRIPURAM

3 BHK, 2200 Sft. N/F Seaview, 7 Yrs Old, UD-93 Sqyd, 2 Car Park, Balaji Nagar, Near AU Engineer College. 9652236857, 9030036857

Large 3&4 BHK 1750 & 3250 SFt. Luxury Flats for Sale Dasapalla Hills, Vizag. New Construction, Lift, Generator, Car Parking, Teakwood Main Doors. Contact: 7396495111.

COMMERCIAL FLAT FOR SALE
2985 SFT LUXURIOUS COMMERCIAL FLAT FOR SALE at Siripuram with Ready Rental Income from Reputed Tenant
✆ 9849188822

4BHK 3500 SFt. Duplex Flat near VIP Road, Sea View. 3 Car Park. ✆ 6302836078.

FLAT FOR SALE
PREMIUM CORNER FLAT
East Facing 2190 Sft with Spacious Balcony, Cupboards / Kitchen furniture fully done in VIP TOWERS, Near SIRIPURAM Jn.
EXPECTATION : 2.5 Crs (NEGOTIABLE)
✆ 6305905463

SANKARAMATHAM

3BHK E/F 1375 Sft 2nd Floor Lift & Car Parking available Shankaramatam opp. Madhuranagar. Cont: 8019506485, 9848704272.

SEETHAMMADHARA

1450 Sft 3 Bed Room West Facing @Seethammadhara 9 Years Old, Well Maintained. Contact: 9177737777.

FLATS FOR SALE
Ready to Occupy 1150 Sft. New 2 BHK North & South Facing Flats For Sale
Behind Volo offiice, Nr. Children park Seethammadhara, Visakhapatnam
Contact: 88080 14447

FLATS FOR SALE
Ready to Occupy 1240 Sft. New 2 BHK East Facing Flats For Sale
Opp. Kashtriya Kalyana mandapam Seethammadhara, Visakhapatnam
Contact: 88080 14447

Rs.6999/Sft Luxury 3BHK 2450 Sft New Flat. North East Facing. 100% Vastu, Lift, Generator, 2 Parkings. Ph: 7893126804

East Facing 3BHK 5th floor fully furnished 2000 Sft, car parking & all amenities. Near Alluri Statue. Ph: 8639774647

Flat for Sale 3 BHK, East facing, 1300 Sft, Location: KRM Colony, Sivalayam Road, Seethammadhara. ✆ 9000140101, 6305929122.

3BHK E/F 1345sft flat for resale @90L in Seethammadhara with Lift & car parking. Ph: 8801144434, 9701114341

Ready to Occupy New 3BHK Luxury Flats 1580sft., E/F, 100% Vastu, Prime Location, Lift, Carparking @B.S.Layout Opp. More Near NRI Hospital (No GST) Only Few Flats Available. Ph: 7799397316

2BHK Flat Sale. 840 Sft. UDS 44.4 (Sq.Ys.), F-4, Ground Flr., Carpark. Aradhana Appts. BLS Layout, Loan available. ✆ 9052130778.

Seethammadhara B.S.Layout, 3B/R 1400 Sft. W/F, Top Floor, Full Furnished 16 Yr. Old, Car Parking UDS 47 Syds ✆ 9848126195.

FLAT FOR SALE
3 BHK 1485 sft , E/F 5th floor, 19 years old, Newly Renovated flat 2 Road corner, 3 Balconies, Road facing flat
SEETHAMMADHARA, Near Abhaya Anjaneya Temple
✆7842270111, 9646969999

SUJATHANAGAR

Ready to Occupy, 2B/R, 1000 Sft. West & East facing, RERA Appd. # Sree Sai Mangal Enclave, Teachers Layout Sujathanagar. 9866073053.

FLATS FOR SALE
1130 SFT, 2 BHK
EAST / WEST FACING
READY TO MOVE 40 L Only
NO GST · AP RERA
VATSA SESHADRI
SESHADRI NAGAR, VEPAGUNTA
✆ 9885749849

Just Pay 5L Own your Flat 2BHK 1000Sft. E/N facing 2yrs old F-Ceiling Lift CarPark Nr DAV School Sujathanagar.7075566399

New 2BHK Premium Luxury West Facing 1100 Sft. Flats Sale @ Sft. 3000/- Nr. Jogulamba Bus Stop, Chinamusidiwada. 7702892529.

SujataNagr 3BHK1700Sft, E/F Flats for sale @65Laks only. Free GST+Reg, Loan upto 60Laks, SBI, Cond.aply. 7876555999, 9848444222

E/F Brand New 3BHK Ready to Occupy Flats For Sale Nr. Sujathanagar. 80Ft Rd, 1225 SFt. Only One Flat Per Floor. 9848833623.

1800 Sft, 3 BHK, East facing, 3 Yrs old, 2 BHK, 900 Sft. East facing 10 Yrs old, Furniture @Sujathanagar. 8328305699.

3BHK 1380 Sft. 3 Years Old Fully Furnished 1st Flr. with Car Parking Sujathanagar 62 Lakhs. ✆ 9247837889/ 9381229131.

3BHK E/F, Individual Floor, 1850 Sft with Car Parking No GST, 220 Mts from BRTS Road, Sujatha Nagar ✆ 8143769266.

సుజాతనగర్‌లో 2Bhk ఫ్లాట్ 850Sft S/F కార్ పార్కింగ్ లిఫ్ట్ సదుపాయాలతో @ 28.50 లక్షలకే అమ్మకం. ✆ 9866707382

SHEELANAGAR

Deluxe 2&3BHK Ready to Occupy Peaceful Residential Area @ Godavari VUDA Layout, Sheelanagar. ✆ 8297279999.

TAGARAPUVALASA

Ready to Accupy 2BHK Flats for Sale, Beside Anits College, Tagarapuvalasa (N&S Face), Rs.3300/- sft. 73066 57599, 63052 23737.

Tallavalasa Near Tirumala School Close to Highway 950 Sft South Facing New Flats for sale. ✆ 7569397533.

FLATS FOR SALE
READY TO MOVE
2BHK EAST & WEST FACING, NO GST
Limited Owners Flats
Opp: Avanthi Engg College
THAGARAPUVALASA
Visakhapatnam
✆ 7815867815

1050 Sft 2BHK తగరపువలస అవంతి కాలేజీకి 1కి.మీ. దూరంలో 28 లక్షలు మాత్రమే. డైరెక్ట్ ఓనర్ సేల్. ✆ 8009777977.

YENDADA

2600 Sft 3 BHK Nr. MK-1 Yendada & 1350/1150, 3 & 2 BHK Flats Nr. Mithilapuri Colony, Madhurawada. ✆ 7989328864, 8498892222.

MK one
@ YENDADA
FLATS FOR SALE
MK-ONE High-Rise
25 FLOORS APARTMENT
Gated Communiity
2350, 2580, 3030, 3510 Sft Available
733 733 9997

LUXURIOUS FLATS FOR SALE
Luxurious
3 BHK NEW FLATS
@ YENDADA EAST & WEST FACING, AREA 2876 Sft, CLEAR TITLE;
RERA APPROVED; No GST
9393740888

1120 Sft. 2BHK Flats E&W Facing Under Construction, Nr. NH-5, Vivekananda Nagar, Yendada. ✆ 9492959596, 9618427958.

ఎండాడలో Sky Park అపార్ట్‌మెంట్‌లో 18th ఫ్లోర్ నార్త్/ ఈస్ట్ కార్నర్. 3BHK ఫ్లాట్ అమ్మబడును. Cell: ✆ 8688861549.

FLAT FOR SALE
1410 Sft. (14 Years Old) EAST Facing, 3 BHK, TRENDZ HARMONY, Main Road, GITAM University, Rushikonda @ 5,500/- Sft.
Cont: 91103 42275 98850 85219

GENERAL

1650 Sft, E/F, North & West Corner, Ground Floor, Each Floor 1 Flat. Pedawaltair Ready to Occupay. ✆ 9866667333, 8500267800.

In Maharanipeta 3BHK flat resale. 1490 sft semifurnished marble floored 3sides open in fourth floor with Puja room, sea view, CC camera, security, lift & parking. Call: 9051573038

Madhurawada Bakkannapalem New 3BR 1806 SFt. East Face @82 Lks, Car Park, 2BR 1063 SFt. East @ 51Lks, Car Park ✆ 9849666274.

2BHK 900 Sft 2nd Floor N/F Flat for sale Carparking CW Punjab Hotel Junction. Marripalem. Ph: 9701112962.

3 BHK 2550 Sft Flat For Sale. South Facing 2 Car Park. 100 UDS at Pandurangapuram. ✆ 9849363356.

Flat for sale Nr. Urvasi Bus stop, 3BHK, 1300 Sft E/F & 2BHK, 1100 Sft Flat for sale ready to move 90% loan. Cont: 9581974855.

FOR SALE
- 1810 Sft. 3 BHK, N/F at MADHAVADHARA
- 1600 Sft. 3 BHK, N/F at PATHA GOPALAPATNAM
- 12,000 Sft. Commercial Building at Dwarakanagar

✆ 8121051119 7416591119

FLATS FOR SALE
2 BHK, 1200 Sft., E/W Facing at RUSHIKONDA.
3 BHK 1800 Sft., N/F at MITHILAPURI COLONY
3 BHK 1650 Sft. near Cricket Stadium, P.M.PALEM
SIRI BUILDERS
9397667799, 8464912345

ఫ్లాట్ అమ్మకం
తగరపువలస, సంగివలస, ఎన్‌హెచ్ -5, అనిట్స్ కాలేజ్ దగ్గరలో "సుదులాస్ కుటీర్" మొదటి అంతస్తు నందు 1000 చ॥అ॥లతో గల ఫ్లాట్ నెం.101 యొక్క రిజర్వు ధర రూ.19,65,000/- గా నిర్ణయించి వేలము నందు అమ్మబడును.
98496 36969

ఫ్లాట్ అమ్మకం
మద్దిలపాలెం నందు "ఓం శ్రీ సాయి ఎన్‌క్లేవ్" యొక్క క్రింది అంతస్తు నందు 500 చ॥అ॥లతో గల ఫ్లాట్ నెం.2 యొక్క రిజర్వు ధర రూ.23,00,000/- గా నిర్ణయించి వేలము నందు అమ్మబడును.
98496 36969

ఫ్లాట్ అమ్మకం
సీతంపేటలో మొదటి అంతస్తు నందు 650 చ॥అ॥లతో గల ఫ్లాట్ నెం.ఎఫ్‌ఎఫ్-4 యొక్క రిజర్వు ధర రూ.28,00,000/- గా నిర్ణయించి వేలము నందు అమ్మబడును.
98496 36969

3 BHK సీతమ్మధార TPT కోలనీ, సీతంపేట అక్కయ్యపాలెం, NAD కొత్తరోడ్ ఏరియాలలో క్రొత్త ఫ్లాట్స్ సేల్. ✆ 9948446705.

పెందుర్తి శారదాపీఠం దగ్గర 1080 Sft, W/F, 4th ఫ్లోర్, 2 BHK (8y. Old) & పెందుర్తి మెయిన్‌రోడ్, 5th ఫ్లోర్, 930 Sft, S/F, 2 BHK (6y. Old), సింగిల్ ఫ్లాట్ 32 లక్షలు అమ్మకు కలవు. ✆ 70755 53377

విశాఖపట్నం సీతమ్మపేట బజారు దగ్గర, మధురానగర్ పాల డెయిరీ వీధి అమృత ఎన్‌క్లేవ్ గ్రౌండ్‌ఫ్లోర్ 2 BHK Flat అమ్మకమునకు కలదు. 6281556902.

HOUSE FOR SALE

GAJUWAKA

Gajuwaka B.C.Road 2 BHK &3 BHK Best Rental Income Property 300 Sq.Yd. 4 Cr, S+G+2 House for Sale. ✆ 9392478947, 9100682263.

96 Sq.Yds. 3 Floors W/F Building Beside S.V.C. Likitha Theater, Main Road ki 100 Meters, Sriharipuram. Individual House for Sale. Cont: 9515295555.

రెండు అంతస్తుల ఇల్లునందు క్రింద అంతస్తులో 2BHK (1050 చ॥అ॥లలో) రెండు ఇల్లులు అమ్మకంనకు కలదు, E/F, కారు పార్కింగ్, బోరు సౌకర్యంతో, స్టీలుప్లాంట్ దగ్గర, దేశపాత్రునిపాలెం. ✆ 7989299453.

గాజువాకలో హాస్టల్‌కి అనువైన స్థలం 300 గ॥ అఫిషియల్‌కాలనీలో 150 గ॥ ఇల్లు 70 లు॥ కూర్మన్నపాలెంలో 360 గ॥ ఇ॥ ఇల్లు. 9000815178.

KOTHAVALASA

పెందుర్తి దరి దేశపాత్రునిపాలెం వద్ద 124 గ॥ న్యూ ఇండివిడ్యువల్ G+1 హౌస్ అమ్మకం కలదు. లోన్ సౌకర్యం కలదు. ✆ 8790698889.

MVP COLONY

305 sq.yards Ind. House, North East Corner Building for sale @ MVP Colony, sector-12, MIG. Ph: 9550293441, 9490880954

189 Sq.yds, Semi Comercial School Buildng For Sale (1 lak Rent Per Month) @ Sector-7, MVP colony. ✆ 9666968544, 8978887569.

MVP- 170, 300, 450, Pendurthy NH5, Sheelanagar- Indp. Houses 3Floors New Buildings, 150, 220, Fully Furniture. ✆ 9290809121.

167 Sq.Yards G/F & F/F West Face, Car Parking. Price 2.90 Cr. Negotiable. MVP Colony. ✆ 9441792342, 7760028985.

MADDILAPALEM

Premium Quality 3Floors Building & Top Room With Furniture, 60 sq.yds. @ Bhanu Nagar Near by Krishna College Road. Rs.1.10Cr, Rentals 30000/- PM. Ph: 9618630772

MARRIPALEM

104 ఏరియా jn. కుంచాలమ్మ & దుర్గాలమ్మ. గుడి ఎదురు షాప్స్ వెనుక 156చ.గ. 2 పోర్షన్స్ ఇండిపెండెంట్ హౌస్ మేడ మీద 3 ఫ్లోర్స్ వేసుకునే సౌలభ్యం. 8978280133

N A D

3BHK Independent House 372 Sq.Yds. for Sale or Long Lease at Susarla Colony, Nr. Baji Jn., NAD. 8790472432, 9989926928.

PENDURTHI

Pendurthi - Juthada G+1 & Dplx. Indp. House, N/F, E/N, N/W, W/F, W/S in 160, 100, 111, 85 Syd's Loans availble. ✆ 9440165171, 9398796679.

N/E కార్నర్ 92 Sq.Yds. 1800 Sft. 3BHK డూప్లెక్స్ ఇల్లు దేశపాత్రునిపాలెం BRTS రోడ్డు నుండి 200 మీ॥ 48 లు॥ రిజి॥. 8121359688.

పెందుర్తికి 4KM కొత్తవలస రైల్వేస్టేషన్‌కి 3.5KM దూరంలో 150 గ॥లో E/F, W/F లలో, G+1 బిల్డింగ్స్ అమ్మకం. ✆ 9701927088, 7981188649.

పెందుర్తి, జుత్తాడలో N/F సెల్లార్ + G+3 హౌస్ అమ్మకం. 140 చ.గ. + 60 గ॥ గార్డెన్, 30 అడుగుల CC రోడ్ ✆ 9949347651, 8096589747.

SEETHAMMADHARA

359 Sq.yds. E/F 3 Floors Building for Sale at Seethammadhara, ASR Nagar, Genuine Buyers only. ✆ 9246676722, 9989441234.

SUJATHANAGAR

Indp. 2BHK 1200 Sft in 267 Sqy VUDA HIG Building 2 Road corner 1 KM to BRTS Road Chinamushidiwada, Ph: 9989198444.

YENDADA

Triplex Villa 5254 Sft. in 395 Yds. South West Corner @ Iconica, Opp. Panorama Hills, 100' Rd, Law College Lane. 9966526175.

LAND FOR SALE

ANAKAPALLI

అనకాపల్లి దగ్గర చోడవరం టు చీడికాడ రోడ్డు 11 ఎకరాలు అమ్మకం కలదు. తారురోడ్డు ఫేసింగ్. Contact: 9849801724.

ATCHYUTAPURAM

అచ్యుతాపురం టు గాజువాక మెయిన్ రోడ్ ఫేసింగ్ 20 సెంట్లు భూమి సుమారు 960 గజాలు అమ్మకానికి కలదు. ఫోన్ : 9393271777.

BHOGAPURAM

అమలాం రావివలస గ్రా॥లో భోగాపురం ఎయిర్‌పోర్ట్ & సన్‌రే రిసార్ట్ దగ్గరలో 22 సెంట్లు E/F అమ్మకానికి కలదు. ✆ 9849664250, 9848113210.

భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు పరిసర ప్రాంతాలలో, ఎకరములలో భూములు, ఓపెన్ ఉడా ప్లాట్స్, విల్లాస్ కొరకు సంప్ర॥ 9666530999, 9494359689.

భోగాపురం ఎయిర్‌పోర్ట్ దగ్గరలో, గంట్యాం విలేజ్, శ్రీశాంతి రిసార్ట్స్ ఫేస్-3 దగ్గర్లో, 20 & 30 సెంట్లు ల్యాండ్ అమ్మకానికి కలదు. ✆ 8790012309, 9908664019

Continued on Page No's 9 & 10

LAND FOR SALE

NARSIPATNAM

40 Acres Land (Mango 18 Acrs + Cashew 20 Acrs+Sapota & Teak 2Acrs) @Tallapalem Makavarapalem, Close to NH26. Ph: 9398889486

GENERAL

1 Acre 6 Cents Land for Sale Road Facing Suitable for Farm House @ Lingalavalasa, Gajapathi Nagaram. ✆ 9177737777.

Akkivaram 2 Acres Land for Sale. Road Facing Pass Book and Clear Title, No Brokers, Direct Parties Only. ✆ 8073033857.

విజయనగరం జిల్లా జామి మండలం జి.సింగవరం గ్రామంలో 1.39 ఎకరాలు సపోటా తోట, ఒక్క సెంటు: 3,00,000/- అమ్మకానికి కలదు. సంప్ర॥ 9063890162, 8106234196.

భోగాపురం Toll Gate ప్రక్కన Land కొనబడును మరియు అమ్మబడును. వివరాలకు సంప్రదించండి. సెల్ : 9441632123.

PLOT FOR SALE

ANANDAPURAM

VMRDA 200 Syd's, E/F, 240N/F, GTD Community, Spot Reg. Ready for Construction Loans Aval. Nr. NH, IT Sez. 9676872373, 8688926789.

Pendurthi Tarluvada at Nr. Google Centre Sontyam Nr. to Highway for VUDA 8500 & 11999/- Rs. Bheemili Rs. 22000/- 9100926640.

VMRDA Plots @ Google Data Center Anandapuram & Tagarapuvalasa Highway Facing, Bhogapuram 80% Bank Loan. 9494794937.

Google Data Centre, Bheemili, Kapuluppada VMRDA Layouts 167, 267, 400, 600, 1000 Sqyds. 9866883434.

Anandapuram to Gottipalli (village)లో ఉడా లేఅవుట్ నందు 200చ॥గ॥ ఇంటి స్థలం అమ్మకానికి కలదు. Ct: 9390893787

ఆనందపురం మండల పరిధిలో సువర్ణభూమిలో ఉడా అప్రూవ్డ్ ప్లాట్స్ కలవు. Rs.7999 నుండి 11999/- లోన్స్ సౌకర్యం కలదు. 9848863183.

ఆనందపురం తర్లువాడ డేటాసెంటర్ దగ్గర బాకూరుపాలెం VMRDA వెంచర్‌లో వెరీ రీజనబుల్ రేట్లకే ప్లాట్స్ అమ్మబడును. స్పాట్ రిజిస్ట్రేషన్. 9490489911.

Google డేటాసెంటర్@ తర్లువాడ, భోగాపురం Airport @ తగరపువలస & వైజాగ్ GVMC పరిధిలో VMRDA Open Plots ✆ 9502230091

తర్లవాడ గూగుల్ డేటా సెంటర్‌కి దగ్గరలో నార్త్ ఈస్ట్ ప్లాట్ అమ్మకానికి కలదు. 217 Sq.yds, రెండువైపుల 40ft రోడ్డు.VMRDA అప్రూవ్డ్. ✆ 9391793301

ఆనందపురం పూలమార్కెట్ జం॥కు 5km దూ. తూర్పురోడ్డుతో S/F 2 సెంట్లు భూమి అమ్మకం. సెంటు ధర: 6 లక్షలు 98666 23569, 99856 84795.

ANAKAPALLI

200 Sqyds Plot for Sale at Anakapalli, Addu Road, NH Facing VMRDA RERA. Contact: 6300043281, 9381023201.

అనకాపల్లి కూండ్రం విలేజ్ దగ్గర్లో శ్రీసూర్య గార్డెన్స్ లేఅవుట్‌లో అన్ని సదుపాయాలతో ఇల్లు కట్టుటకు ప్లాట్లు, గజం 5000/- ✆ 9154529398, 9052889998.

ATCHYUTAPURAM

220 SY (36x55) North 40ft Rd DTCP Aprvd Ganesh Township Layout Somavaram 2km Before atchutapuram. ✆ 9502534907

Two adjacent West- Facing Plots 200 Sq. Yds. (each 36'x50') Location: Kranthi Paradise Phase-2, SEZ Rd, Achyutapuram. Serious Inquiries Only. Ph: 9440128283

BEACH ROAD

GVMC Ward 4 VUDA/ RERA approval Plots for Sale at Bheemili 1/2 KM Beach Suitable for Villas Quick Bank Loan. 8897956418

BHEEMILI

Excellent VUDA Apprd 434 Sq.yd S/W Corner Plot for Sale, Nr.Sadguru SivanandaAshram, Bank Colony, Bhimili. Ph: 9949566909

PLOTS FOR SALE
♦3388 Sq.yds N/W corner (VUDA Approved Plot)
♦444.44 Sq.yds (80x50) N/F (LRS Applied Plot)
at INS KALINGA, BHEEMILI
Contact: 99891 56587
98488 77544, 91606 78799

Plot for Sale 675 SqYds East Facing Size 60x100 GVMC Limits Compound Wall, 40Ft Rd at Bheemili. 9856199999/ 9642771999

183 Sq.Yds. VUDA Approved Plot Sale. 30x55, E/F, 40 Ft. Road in Navaratna Harbour City, Bheemili. ✆ 8367233999, 7997170011.

BHOGAPURAM

Bhogapuram East Facing 299+150 = 449 Sq.yds, Fully or Partly Plots for Sale VMRDA approval. ✆ 7989319387.

Plot for sale 1179.39 sq.yds. with guest house near Bogapuram International Airport. Call/WhatsApp: 9550444850

CMR Gold Fields @Savaravelli - Jn. towards Sun-Ray Resort Road Premium Plots for Re-Sale E/F, N/F 267, 533 Sqyds ✆ 8309646918

3436 Sqyds (72Cents) at Bhogapuram @ 2999/- * 240 Sqyds at Anandapuram 500 Sqyds at Revadi Nr. Oakridge School. 9246643439.

Bhogapuram Akkivaram Jn., 535 Sq.yds three Roads Corner Plot E/S/W 3 KMS away from Highway VUDA approved. Ph: 7032871499.

150 Sq.Yds. VMRDA approved East Facing Plot. Size: 30x45 Nearby Bhogapuram Airport for Sale. Ph: 8522962599.

COMMERCIAL PLOT FOR SALE BHOGAPURAM
NATIONAL HIGHWAY FACING
Commercial property for sale 1245 Sq.yds, East : National highway, North: 60ft Road,
✆9246669578

భోగాపురం ఎయిర్‌పోర్ట్ హైవేదగ్గర 200 చ॥గ॥ E/F స్థలం & 300 చ॥గ॥ S/W ఫేసింగ్ స్థలం అమ్మకానికి కలదు. ఓన్లీ డైరెక్ట్ పార్టీస్. 7660923334

భోగాపురం హైవేకి 300 మీ.కి దగ్గరగా & ఎయిర్‌పోర్ట్‌కి చేరువలో 200చ.గ. విజయనగరం KLపురంలో 267చ.గ. ప్లాట్ సేల్‌కి కలదు. ✆9948888530.

భోగాపురం NH16 కి 1 KM & ఎయిర్‌పోర్ట్‌కి 6 KM దగ్గరలో 60' తార్ రోడ్‌కి ఆనుకొని 30 సెంట్లు S/F స్థలం అమ్మకానికి కలదు. 9492746527.

భోగాపురం పోలిపల్లి హైవేకి దగ్గర్లో 477 చ॥గ॥ VMRDA అప్రూవల్ సౌత్ ఫేసింగ్ ప్లాట్ అమ్మకమునకు. ✆ 6309977779, 8309023280.

భోగాపురం మెయిన్‌రోడ్డుకి దగ్గరలో ఇల్లు కట్టుకోవడానికి అనుకూలంగా వున్న ఇంటి స్థలం అమ్మకానికి కలవు. గజం: 7999/- మాత్రమే. ✆ 8019863939.

భోగాపురం ఎయిర్‌పోర్ట్ దగ్గర హైవేఫేసింగ్‌తో ఉన్న 1 ఎకరం స్థలం అమ్మకానికి కలదు & మంచి రన్నింగ్‌లో ఉన్న హోటల్ లీజుకు కలదు. ✆ 9440255187

భోగాపురం (ముంజేరు) నీలాద్రి టౌన్‌షిప్, ఫేస్ -5 లో ప్లాట్ నంబర్ -13 వుడా అప్రూవ్డ్ ప్లాట్ ఫర్ సేల్. ఫోన్ : 9701347962, 6281018335.

భూమాతగారి తాళ్లూరి టౌన్‌షిప్ ఫేజ్ 3లో పోలిపల్లి భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు దగ్గరలో ప్లాట్లు అమ్మకానికి కలవు. Ct. VV Kumar 9032002299

GAJUWAKA

296 Sq. Yards North Facing. Srinagar, Ginger Hotel Backside. Gajuwaka, Visakhapatnam. Cont.: 9346717891, 9949839498.

గాజువాక CMR సెంట్రల్ పక్క రోడ్‌లో 229 చ॥గ॥ N/W కమర్షియల్ సైట్ అమ్మకం కలదు. Contact: 8790698889.

KOTHAVALASA

800 Sq.y Vuda Approved South, North Face Double Road Bit 5000/- per Sq.y Kothavalasa, Boddam Jn., Contact: 9938393898.

Kothavalasa Rly. Station to our Farm Land 5KM only Govt. Value 6000/- our Spl. Offer 5500/- Guest Houses, Pool. 8886621110.

కోహినూర్ హిల్స్ లేఅవుట్ కొత్తవలసలో 1200 గ॥ ప్లాటు (90x120) అపార్ట్‌మెంట్ కన్‌స్ట్రక్షన్ కొరకు డెవలప్మెంట్‌కు ఇవ్వబడును. ఆసక్తిగల బిల్డర్స్ సంప్ర॥ 8885611779.

కొత్తవలస- **విజయనగరం** మెయిన్‌రోడ్ అలమండ సంత దగ్గర ఉడా ప్లాట్స్ ఈస్ట్ ఫేసింగ్ అమ్మకం. డైరెక్ట్ రిజిస్ట్రేషన్ గ॥ 5800/- మాత్రమే. 9000953954.

NAD కి 22KM కొత్తవలస జం॥కి 4KM & రాయపూర్ హైవేకి 1KM లో B.T. రోడ్డుని ఆనుకుని VMRDA లేఅవుట్‌లో గజం 10,999/- కే. 9885186146, 7093317983.

కొత్తవలస జం॥కి 1.5 KM లో & రాయపూర్ హైవేకి 500 మీ॥లో VMRDA అప్రూవల్‌తో వెంటనే కన్‌స్ట్రక్షన్ చేసుకునేలా ఇళ్ళ స్థలాలు. ✆ 9652635807.

Rs.7999/-చ॥గ॥ కొత్తవలస Sub రిజిస్ట్రార్ ఆఫీసుకి దగ్గరలో 167చ॥గ॥ నార్త్ ఫేసింగ్ VUDA ప్లాట్ అర్జెంటు సేల్. ఫోన్: 7780354216

KOMMADI

Kommadi 311 Yard VUDA Approved Site for Sale. Contact: 8179369758.

Marikavalasa Site for Sale. East Highway Facing NH-5, 550 Sq.yds 52x95. Direct Parties only. Contact: 8073033857.

KURMANNAPALEM

Kurmannapalem size (30/60) 200 Sqyd VUDA Plot 5th Phase North Face. Contact: 8332093134.

Kurmannapalem 194 Sq.yds. North Facing Site, Back side of Sairam Parlour Very Near to NH. Cont: 9849490707, 9398770578.

210 చ॥గ॥ S/W/F కూర్మన్నపాలెం Bharathi ITI Roadలో సైట్ అమ్మకంనకు కలదు. Contact: 7093166570.

Plot for sale in అగనంపూడి , దానబోయినపాలెం, Near stardom school, Rnumber plot 100 చ.గ Contact number ✆: 9885811158, 9493026468.

KAPULUPPADA

167, 200, 267 Sq.Yds. Plots for Sale at Kapuluppada Near Beach & Near TCS. 75% Bank Loan available. 9494794937.

LANKELAPALEM

176 Sq.Yds. N/F in Residential area, Very Near to Lankelapalem Junction and NH-Way. Contact: 9441367511.

MADHURAWADA

400 Sq.yd S/F Semi-Commercial VUDA Plot, Kalanagar, Madhurawada Near to NH(0.5 KM), 48000/- Sq.yd. Direct Buyers Only. 7989887899

VUDA Approved North Facing 267 Sqyds at Madhurawada, Ayodyanagar. ✆ 9985003759, 7989123906.

167 Sq.yards, 30X50, North, VUDA aproved, near SBI backside, PM palem, for sale. I am owner Ph: 9347493409.

Ozone Valley North & East Corner Premium Plots 647 Sq.Yds & 335 Sq.Yds. ✆ 9279279999

PM Palem Surrounding Vuda Plots 120, 155, 233, 281, 300, 311 Sq.y & 3BHK Flats Highway Facing ✆ 8520854484 (Direct Parties).

VUDA Approved 1111 Sq.yds at HSD Layout Behind Old Toyota Showroom Madhurawada For sale. 3 Sides 40 feet Roads South Metro Shop. 9849893932.

P.M.Palem VUDA Approved 200, 267, 400 Yds. (Mithilapuri VUDA Colony 200, 217 Yds) Site for Sale. Con: 7993756689.

Madhurawada VUDA Approved S/W Corner 850 Sq.yds SKML Layout 60x120, Nr. IT Jn., to 1 KM. Direct Parties Only. ✆ 8073033857.

Midhilapuri Colony 83 Sq.Y. (30x25) - 45 Lakhs + 67 Sq.Y. (20x30) - 35 Lakhs Parking or Shop VUDA Site Free. ✆ 8978941242.

PLOTS FOR SALE
వైజాగ్, మధురవాడలోని లచ్చిరాజు లేఅవుట్ నందు
West Facing కలిగిన 266.66 Sq. Yards, ఖాళీ స్థలం అమ్మబడును.
No Mediators/ Agents Contact Owner Directly for the Best Price.
99499 92911

PLOT FOR SALE
311 Sq. YARDS (35x80) South Facing, 33 Ft. Road, VUDA Approved, Near: Haritha Apartments, Ayodhyanagar
@ 43,000/- Per Sq. YARD
Cont: 99661 95222
91103 42275

MURALINAGAR

333 S/Yds (60x50) VUDA Approved Plot Sale. LP No. 9372/08/L4 West: 40Ft. North: 20Ft Road Madhavadhara VUDA Colony. 9666111543.

N A D

160sq.yrd(35x41) N/F 30ft Rd. 2nd plot Laneno: 10, Vimanagar for sale. Direct parties only. Ph: 9446139989

Vuda అప్రూవ్డ్ 289 గజాల W/F ప్లాట్ అన్నింటికీ అందుబాటులో మంచి ఏరియా. గోపాలపట్నం నందు అమ్మకంనకు కలదు. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే. Cont : 9032527798.

PENDURTHI

Pendurty Opp. Nataraj Theatre North Facing 167 Sq.yds Plot No: 35, Sai Divya-I, Janachaitanya- Ready to Built ✆ 8499976229

పెదగాడి జనచైతన్య సాయిసాగర్ VUDA లేఔట్‌లో 2 ప్రక్క ప్రక్క బిట్స్ (240 + 240 Sq.Yards 36x60) S/F అమ్మకం Wattsapp. 8500492109.

వేపగుంటకి 5KM, పెందుర్తికి 3KM పినగాడి పంచాయతీలో నార్త్, ఈస్ట్, సౌత్ ఫేసింగ్ బిట్లు 40ft,100ft రోడ్స్. 9704441006, 7661061837.

పెందుర్తి సాయివిజయ లేఅవుట్ 2 వుడాబిట్లు 278, 279 గ. 80 Ft రోడ్ సాయిపురం వుడా ప్లాట్ నెం.210 S/F, N/F డైరెక్ట్ రిజిస్ట్రేషన్ 9703124666

పెందుర్తి to కొత్తవలస రోడ్డు దేశపాత్రునిపాలెం సాయిభారతి వుడా లేఅవుట్‌లో 2 బిట్‌లు 60Ft. BT రోడ్ ఆనుకొని N/F 500 గ, 500 గ. పెందుర్తి సాయిదివ్య వుడా లేఅవుట్ N/F బిట్ 158 గ॥ డైరెక్ట్ ఓనర్స్ మాత్రమే. 6281847972

PAYAKARAOPETA

విశాఖ నక్కపల్లిహైవే ధర్మవరం పెనుగొళ్లులో హైవేనుండి 500 మీ॥ విలేజ్‌రోడ్డుని ఆనుకుని 2.80 ఎ॥ 30' రోడ్డు, 12 సెంట్లు బిట్లు అమ్మకం. 9347621599.

RUSHIKONDA

Rushikonda Tarakarama Layout 167, 180, 600 Yard (IT SEZ Jn., 550, 622 Yard) Rushikonda 770 Yard Radisson Blue Resort Opp VUDA Site for Sale. Con: 8328461652.

SABBAVARAM

సబ్బవరం జం. మెయిన్ రోడ్‌కి 500మీ. దూరంలో ఇళ్ళ స్థలాలు & కొత్తవలస దగ్గర పామ్‌ల్యాండ్స్‌లో EMI పద్ధతిలో ప్లాట్స్ కలవు. 8125341776, 9966441776.

SUJATHANAGAR

442 Sq.y Survey No. 59/7 Lakshmipuram 5 Feet Approch Road (30 Feet) from main Road 30% Less then Market Price. 9019639063.

400 Sqyds VUDA Approved Plot for sale in Sureddy Layout Phase-II, Beside Sujathanagar, VSP. Cont: 9849114699.

SHEELANAGAR

112 SqYds Site for Sale. Rs. 21000/- & 2BHK Independent House 49 Lakhs Only at Dockyard Colony, Nr. Sheelanagar. 9966722022

TAGARAPUVALASA

Thagarapuvalasa Y Jn & Near Raghu college, NH facing plots @ Dakammarri VUDA approved, Ready to construct. ✆ 9992273747

Tagarapuvalasa / Pydibimavaram VUDA/ DTCP/ Panchayati Plots & Anandapuram 32 Cents Land for Sale. Ph: 8074891666

COMMERCIAL PLOTS FOR SALE
366 Sq. yds
TAGARAPULVALSA "Y"JN
Towards Airport Road
150, 183 sq.yds Direct Highway facing plots, VIZIANAGARAM Road, Near Fresh Choice
✆9866844433

YELAMANCHILI

Farming opportunity. buy 20 cents land,near mittal steel plant Nakkapalli & earn profits every year 9866399515

YENDADA

Sagar Nagar 200 Sq.Yds East Facing Per Square Yard 1,00,000/-. Cell: 8008116237

267 Sq.Yd. VUDA Plot Yendada East Facing 33 Ft. Road Dasapalla Layout Nr. MVV Apartment Sale. Ct: 9849841915, 9347317700.

VZM ROAD

Dakamarri 248 Sqyds VUDA Approved Plot behind Raghu Engg. College 300 Mts Close to VSP Highway. 8978919212, 9948292227.

Near Jonnada Toll Plaza Dakamarri RK Temple Tree Meadows 267 & 393 Sq.Yds. Plots for Sale. ✆ 6302067545/ 9966263396.

VUDA/ DTCP Approval Plots near JNTU, Vizianagaram & Raipur Highway facing Plot for Sale. Contact Ph: 9849389894.

విజయనగరం జిల్లా మం॥ RTC కాంప్లెక్స్ / రైల్వే స్టేషన్ / R&B గెస్ట్ హౌస్‌కి 2.5KMలో దుప్పాడ విలేజ్‌ని ఆనుకొని పంచాయతీ & ఉడా ప్లాట్స్ కలవు. చెల్లూరు to గొట్లాం హైవేకు ఆనుకొని VMRDA VUDA ప్లాట్లు కలవు. ✆ 7993194136.

TUNI

తుని డీమార్ట్ ఎదురు 75సెంట్లు, డీమార్ట్ ప్రక్కన మున్సిపల్ లేఔట్ స్థలములు 4, డిగ్రీకాలేజ్ ఎదురు 1.16సెంట్లు అమ్మకం 98485 82586, 92474 69099

GENERAL

311 Sq.Yds (40'x70') East Facing Plot for Sale at Boyapalem VUDA approved Project. Contact: 9866073053, 9951529004.

SITE FOR SALE
543 Sq yds Subhalaxmi Nagar Railway New Colony
9394072199

GATED COMMUNITY PLOTS/ VMRDA
ADIVIVARAM PENDURTHI ANANDAPURAM
7207573300

VMRDA LP 38/2022 Duvvada Gollalapalem 133, 167, 200 S.Yds. Plots urgent sale. Govt. Bank Loan available. Owner 7729059999.

400Sq.Yds(200+200) (E/N/S 33ft Roads) 100 Mts to VZM Outer Highway S.Appala Naidu Layout near Ramavaram Flyover ✆: 9912975555.

1068 (267x4) Sqyds VUDA Approved Plots N/F, S/F at Sujathanagar. @ 36999/- at Chinthalapalem @ 15999/-. 6303964379, 9246643439.

133 Sq.Yards N/S Facing. Gated Community at Sujathanagar. Bank Loan also available. Contact: 9381797795.

VZM Local Skanda Township near JNTU Jn., VMRDA Approved Plots for Sale. Ready for House Construction 90% bank loan facilities on market value. ✆ 8247755114.

ఎండాడ, కొమ్మాది, మధురవాడ, బోయపాలెం, ఆనందపురం ఏరియాలలో కమర్షియల్ & నివాస ప్లాట్స్ కలవు. వుడా LP & ప్రైవేటు ప్లాట్స్. ✆ 9948446705.

హైదరాబాద్: పటాన్‌చెరు, ఇంద్రేశం, విశాన్ సొసైటీ, రామేశ్వరబండ, ఐనోలు, ఈదులనాగులపల్లి, గౌతమినగర్, కొల్లూరులో ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 8555863999.

HOUSE PLOTS FOR SALE
Sq. Yard. Rs. 7500/-
10 KM to BHOGAPURAM AIRPORT, 2 KM to JONNADA RING ROAD, GVMC LIMITS, BHEEMILI REGISTRATION. VIZAG DISTRICT.
✆ DIRECT OWNER 8009777977

SITE FOR SALE
విశాఖపట్నం జిల్లా, తగరపువలస, అవంతి కాలేజ్ నుండి Divisకి వెళ్లే రోడ్డు మూలకుద్దు గ్రామం గోస్తని River View
3600, 1600 Sq. Yd.
Near Bhogapuram, International Airport.
Site for Sale.
✆7386373388

HOUSE PLOTS FOR SALE
Sq. Yard. Rs. 7500/-
10 KM to BHOGAPURAM AIRPORT, 2 KM to JONNADA RING ROAD, GVMC LIMITS, BHEEMILI REGISTRATION. VIZAG DISTRICT.
✆ 9151318111
8919189884

Nr. తగరపువలస, పోలిపల్లి హైవే ఫేస్, ఆనందపురం, భోగాపురం హైవే ఫేస్, వూసపాటిరేగ హైవే ఫేస్, రణస్థలం హైవే ఫేస్ చ॥గ॥ 13000/- నుండి 21,000/- & చ॥గ॥ 6500/-నుండి 12,500/- వరకు VMRDA ప్లాట్లు కలవు. గేటెడ్ కమ్యూనిటీ అన్ని డవలప్‌మెంట్స్ పూర్తి చేసి 90% బ్యాంకు లోనుతో స్పాట్ రిజిస్ట్రేషన్ L.P.నెంబర్‌తో
9247457590
9617796999

గచ్చిబౌలి, కొండాపూర్, నల్లగండ్ల, తెల్లాపూర్ & మోకిలా, తుక్కుగూడ పరిసర ప్రాంతాలలో ప్లాట్స్ అమ్మదలచిన, కొనదలచిన సంప్రదించండి. 9963077477.

విశాఖలో భోగాపురం ఎయిర్‌పోర్ట్స్& ఆనందపురం Google చుట్టుప్రక్కల ఇళ్ళ స్థలాలు బ్యాంక్‌లోన్‌తో కలవు. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600, 9246678028.

Farm Plots 6 లక్షలు, VMRDA Plots 20 లక్షలు, Villas 1.4 Cr నుండి కొత్తవలస, భోగాపురంలో కలవు. సెల్: 97015 98389.

81 చ॥గజాలు ఉడా అప్రూవ్డ్, ఇంటి స్థలము 11 లక్షలు అమ్మకమునకు కలదు. సింహాచలంకి 6KM దూరంలో దబ్బంద గ్రామం Cont: 8759199999.

క్రిస్‌మస్ ఆఫర్‌గా పినగాడి గుల్లేపల్లి దగ్గర 80 చ॥గ॥ ఇంటిస్థలం 5 లక్షల 60 వేలకే స్పాట్ చేయించుకున్నవారికి Reg ఫ్రీ. ✆ 8179735533.

167 Sqyds VMRDA లేఔట్ Google డేటా సెంటర్ @ తర్లువాడ 200 Mtrs హైవే ప్లాట్లు అమ్మకమునకు కలవు. ✆ 9949375838.

శ్రీ శ్రీనివాస రిసార్ట్స్ పక్కన ప్రీమియం ప్లాట్లు
మరుపల్లి, గజపతినగరం, విజయనగరం ధర:
₹ 4,000 ప్రతి గజం సౌకర్యాలు:
- 30 ఫీట్ రోడ్లు
- 2 స్విమ్మింగ్ పూల్స్
- రెయిన్ డ్యాన్స్ & గేమ్ జోన్
- వాకింగ్ ట్రాక్
- కామన్ కిచెన్
- డైరెక్ట్ రిజిస్ట్రేషన్
- EMI / ఇన్‌స్టాల్‌మెంట్లు

రిటైర్మెంట్ హోం, వీకెండ్ హోం, ప్లాట్లు పరిమిత సంఖ్యలో మాత్రమే!
✆ సంప్రదించండి : 8179213275

PLOT FOR SALE
భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర్లో మరియు తర్లువాడ గూగుల్ డేటా సెంటర్ దగ్గర ప్లాట్లు అమ్మకంనకు కలవు.
Cell: 98668 20859

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

Commercial Space 1200 & 2350 Sft. 3rd F/L for Sale. Style Union beside DMart Muralinagar, VSP. ✆ 9014171258, 9246622197.

2000 Sft. Ground Floor Commercial Space for Sale. Rental Income 90000 P/Mat Ramatalkies Road, Behind Nexashowroom. Ph.: 9440319804.

Anakapalli to Atchutapuram Rd. Main Rd. Facing 32,16,12 Cents availb. Nr. Davinci International School, T.M.R. Peta. 9866666595

Bheemili Seaview (N) 1700 SFt. with Luxury Interiors & Running Business Monthly 1-2, 1-4L Profit @ 1.2 Cr. ✆ 7093354756.

పెందుర్తి పులగానిపాలెం రోడ్ చల్లపల్లి రెసిడెన్సీలో గ్రౌండ్‌ఫ్లోర్ సౌత్ ఫేసింగ్ 2934 Sft కమర్షియల్ స్పేస్ అమ్మకానికి (కోటి 60 లక్షలు) 7075553377

LEASE

GENERAL

3 Floors Building 5100 Sft. For Lease Fully Furnished Ideal for Running PG, Clinics Commercial Use Ready to Occupy Dwarakanagar near Nehru Bazar, Vizag. ✆ 9246614488, 9490811238.

LEASE
LEASE IN VIZAG CITY
1) Dwaraka Nagar 60,000Sft New Building
2) 1,50,000 Sft. Health City
3) Yendada 1,10,000 Sft. Building
4) 10,000 Sft. Building Dasapalla Hills
5) 35,000Sft. Sheelanagar
6) 5.5 Acre Land Bheemili
7) 2.5 Acres Land Gidijala
8) Wanted Anandapuram Jn.; Land 1 Acre N.H. Facing
9) Wanted Property's Out Rate, Development, Commercial Rent Lease.
9395111133

FOR LEASE
Commercial Building Approximately 10000sft 5 Flrs North & East Rds East Facing near Srikanya Theatre, Dondaparti, VSP Suitable for Colleges/ Schools/ MNCs/ Banks/ Offices etc. Ready for long lease.
9885103442

LEASE/ RENT

GENERAL

PM Palem 1750 Sft 2nd Flr Lift Avl N/F 80' Rd 35K Suitable 4 Office/ Clinic/ CldKitchn/ Coaching/ Training Inst. ✆9441901707

2.5 Acres Land for Lease /Rent at Pulaparathi Highway Anakapalli Dist. Contact Sundari - 9866865498.

FOR LONG LEASE / RENT
1700 Sft.
FOR LONG LEASE / RENT for MEDICAL / DENTAL / OFFICE PURPOSE at 2ND FLOOR, SUBHAM PREMA HOSPITAL, RAMA TALKIES JUNCTION VISAKHAPATNAM-3.
✆ 9949896901
9441037776

WANTED

GENERAL

Wanted Lands Purchase/ Development Visakhapatnam, Vizianagaram, Anakapalli Dists. Genuine Parties only ✆ 9885579475.

LEASE/ SALE

GENERAL

Restaurant For Sale/Lease Prime Location Siripuram Vizag Fully Equipped with Kitchen, AC, Furniture, Interiors & more. Ideal for immediate start of Operations. Ph: 8074464392

CONSULTANCY

GENERAL

Kalinga Properties we deal in clear titled lands in bulk for individual Investors, Companies, Societies, Sports, Trusts, mini Organization's Extra C: 8009777977.

LAND REQUIRED

GENERAL

Only Owners Required 1000 Sq.Yds - 2 Acres commercial, 1-4 Acres Appts10-30 Acres Villas & Plotting Development only Around Visakhapatnam Ph: 9391337899.

TO LET

BEACH ROAD

Semi - Furnished flat, 1200 sft, 100 meters distance from beach. Kirlampudi Layout Contact Number : 7330798990

GAJUWAKA

To-Let Commercial Building Sft. 7500 3Floors NH-16, Akkireddypalem, BHPV Post, Gajuwaka. ✆ 9848942554, 9849904098.

KURMANNAPALEM

To-Let 3BHK Flat No: 402, Fully Furnished, Bhavana Enclave, Sathavahananagar, Kurmannapalem. ✆ 9866070555, 9866070556.

MADHURAWADA

3BHK Flat 1800 Sft. E/F for Rent Sailakshmi Gardens, Madhurawada, Near MVV City. Cup Boards, Car Parking. ✆ 9490489655.

VILLA FOR RENT
Panorama Hills, Villa No. Orchids -85 Duplex, carpet 3350 Sft. Gated Community
70327 99506, 95738 08097

MVP COLONY

2600 Sft. E/F at KDPM High School Pedawaltair with Cupboards, Putty, Car Parking is for Rent. ✆ 6304252557, 8808938627.

3BHK North Facing 2nd Floor, Car Parking @ Yasavimansion, Sec-7, MVP Colony. Ph: 9866844428, 6281349165

TO-LET
3BHK, EAST FACING Posh G/F House (2BR suites with 2 Baths & 1BR) with Bath, Plinth area 2300sqft, at 6-20-7/1, KDPM High School Road, (Opp: Kirlampudi Enclave Aprt), East Point Colony, Car Parking
✆9849816492

MADDILAPALEM

Ind 2nd/Flr House with 3BedRooms/ 2Halls/ Kitchen / 3Baths for Residence/ Office @Pitapuram Colony, Nr.Kalabharathi. 8008131855

3BHK 3 bath 1850 Sft 2 Car Parking E/F Perfect Vastu for Rent. Near Kalabharathi, Maddilapalem. 35K ✆ 9110755406.

RAMNAGAR

2 BHK- 4th Floor- A.C. & Furnished Cup Boards @ Jyothi Apts.- Bombay Restaurant above, Ramnagar, Vizag. ✆ 9440102899

SEETHAMMADHARA

960 Sft 2BHK 1st Floor West Face Pujaroom @ Rams Apartment North Ext., Seethammadhara. ✆ 8309246838, 9441919865.

SUJATHANAGAR

వేపగుంట క్షేత్రాయపురం BRTS Rd.50Ft దూరంలో 2BHK N/F,G/F ఇల్లు అద్దెకుకలదు. వేదపండితులకు ప్రత్యేకం. 8500682549, 9390496464

GENERAL

2 BHK 1075 Sft with Car Parking 20k Rental Maddilapalem Kala Bharathi road back side of Sankar foundation. Ph: 8686078686.

Spacious 1BHK Portion with Balconies 1st Flr at Lawsonsbay. Only for IT or Employees Not for Business. ✆ 9490221850.

2BHK Ground Floor in H.B. Colony for Rent for Vegetarians only. Cont.: Ph.: 9818158258.

3 BR Flat, GF 2150 Sft, Pandurangapuram, Beach, 24 Hr water, generator. Phone: 9493601915

Ramnagar Near Care Hospital 1900 Sft 3B/R Furnished with Fall Ceiling 1st&2nd Flr @ 36000/- 9246212671/ 9866735212.

COMMERCIAL

CHODAVARAM

చోడవరం మెయిన్ రోడ్డులో ICICI Bank పైన కమర్షియల్ స్పేస్ ఫైనాన్స్ కంపెనీకి అద్దెకు కలదు. Contact : 8019512349.

DWARAKANAGAR

2800Sft Commercial Space 2nd Flr Pavan Towers Road Facing Opp: Budhil Park Hotel Dwarakanagar. ✆ 9440305360.

2427 Sft Commercial Space for Rent for Banks, Insurance, Corporate Offices, HDFC Bank upstairs, Dwarakanagar. ✆ 9346963599

MADHURAWADA

3200 sft commercial space for rent in Ground & 1st floor in prime locality near NH16 Highway of PM Palem 80 feet road with lift and parking. Preferred for Office or Corporates Call or msg: 9059209162.

TO-LET
COMMERCIAL BUILDING
6500Sft, 3 Floors Banks, Clinics and Schools any purpose.
Ready to Occupy. 3 Road Corner P.M. Palem Last Bus Stop Sai Priya Double Road
7569615383
9848147534

MVP COLONY

1200 Sft. 3BHK (1st Flr) for Offices, Clinics, Etc for Rent at Sector:2, MVP Colony, Prime Area, near by NH16. ✆ 9966117014.

8000 Sft. New 4 Floors Building for Rent @ MVP Colony Sector-11, Vizag. For Guest Houses, Hostels, Home Stay. Ph. 9642233344.

MURALINAGAR

Commercial Space (15x10) Mourya Chambers shop No:4 next to passport office, Muralinagar, VSP. C: 9441519845, 8919308070.

RLY. NEW COLONY

Commercial Space for Rent/Sale 2000Sft. N/F 1st Flr. S.S.Towers Srikanya Rd, Sharing/ IT, Offices Ph: 9177747003, 9490184140.

SEETHAMMADHARA

To-Let Commercial Space 1st Floor 2500 Sft Seethammadhara Near Gurudwara Opp: VBV High School Cont : 9866098939.

Fully Furnished Guest house / Commercial for Rent 3 Floors, Lift, Total 3300 Sft. HB Colony Last Bus stop. 9951211444.

Commercial Office Space 2200 SFt. Rent, Seethammadhara, B.S.Layout, Behind 4th Town P.S., Vizag. ✆ 9963324242, 9848199077.

GENERAL

2385 Sft open plan suitable for banks offices ware houses @akkayapalam two road corner call: 9966691700

16 bed rooms fully furnished for lease/rent at low price for companies/ banks/ guest houses/etc, at RK Beach road Visakhapatnam. ✆ 8978788899

Tolet 1900 sft for office, hostels opp. Sita residency Ramnagar visakhapatnam. Ph: 9652429356

900 Sft 2BHK 4th floor for Office /Residence Sirugudi Arcade Krishna Towers SVR Travel Building Srirampuram Nr:Rama Talkies, VSP ✆9440151239.

Continued on Page No 10

Joy of Housing Lansum SQUARE
CITY and SEA VIEW
FLATS FOR SALE
LAND OWNERS SHARE OF FLATS FOR SALE
3 BHK 2165 SFT. EAST & WEST FACING
at ISUKATHOTA Jn, Opp. MVP Double Road
READY TO OCCUPY
✆ 9959385957
9966678866
9100027667

LUXURY FLATS FOR SALE
@ MADHURAWADA
LAST FEW FLATS AVAILABLE

All 3BHK Luxury Flats
North, East, West Facing
1335 - 1950sft
Next to Car Shed Signal, Madhurawada
SRI RAJASRI CONSTRUCTIONS
9000772798

SRI SURYA CONSTRUCTIONS
GATED COMMUNITY
@ CHINNAMUSHIDIWADA, VISAKHAPATNAM
2 BHK -1135 Sft
3 BHK -1550,
1450 Sft FLATS
SBI APPROVED PROJECT
Member Of CREDAI
3899/- PER SFT.
Ready to Move

✆9652 33 4448 | 8358 88 5999

STARTS 49 LAKHS
STUDIO FLATS
READY TO OCCUPY
1BHK, 2BHK & 3BHK
548, 938,1463 sft
MODERN & HIGH STANDARD
All FACILITIES, AMENITIES
COMMERCIAL SPACE
680, 1023,1654 SFT
ASN CITY CENTRE
1ST LANE DWARAKANAGAR,VIZAG
✆ 93488 02456/ 81060 82982

MVV GREEN FIELD LIVE THE PRIME LIFE
95179 91799
SPECIAL OFFER : ₹5999 ₹4999/- PER SFT ONWARDS
OFFER VALID TILL 31ST DECEMBER
YENDADA

BEST PRICE IN YENDADA
NO COMPARISONS | NO COMPETITION
EXCLUSIVE CLUBHOUSE WITH TOP CLASS AMENTIES
READY TO MOVE | NO GST | 5 ACRES | 4 BLOCKS 3 BHK | 550 UNITS
HURRY UP LIMITED FLATS AVAILABLE

3 BHK FLAT@MADHURAWADA
FOR THE PRICE OF 2 BHK@YENDADA
MVV&GV SUNRISE
Nearest to all upcoming IT companies, Malls,Star Hotels & Metro stations
SPECIAL OFFER 4999/- ₹ 3999/- sft
READY TO OCCUPY
NO GST
Limited period offer! hurry

HURRY! LAST FEW FLATS AVAILABLE
3 BHK FLATS 1595 to 2258 Sft.
RTC Colony, MADHURAWADA
✆ 99486 61600
RERA Regd. No.P03280031929

MVV ORION
LUXURY 2&3 BHK FLATS
1100 sft -1765 sft.
KOMMADI

₹ 4999/- sft
✆ 99486 61600 GRAB NOW

MVV GV THE GRAND
Just Pay 10%
NO PRE EMI FOR 24MONTHS
Mega Luxurious Gated Community of Andhra Pradesh
RESORT STYLE LIFE STYLE
MADHURAWADA NEAR YSR CRICKET STADIUM

Railway Station in 30mins
Zoo Park in 10mins
Airport in 40mins
Highway in 1min
Beach in 10mins
2 & 3 BHK 1390 - 2090 SFT
75000 SFT CLUBHOUSE
9.15 Acres | 5-Towers 25 Floors
BLOCK 1 ₹6999/- ₹6499/-
BLOCK 2, 3, 4, 5 ₹5999/- ₹5499/-
OFFER VALID TILL 31ST DECEMBER
✆ 99486 61600

గీతం వేదికగా 'లాసా' అంతర్జాతీయ సమావేశాలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీ వేదికగా డిసెంబరు 19, 20 తేదీల్లో లేబొరేటరీ ఏనిమల్ సైంటిస్ట్స్ అసోసియేషన్ (లాసా) 13వ అంతర్జాతీయ సమావేశాలు నిర్వహించనున్నట్లు లాసా జాతీయ అధ్యక్షుడు, సీఎస్ఐఆర్ శాస్త్రవేత్త డాక్టర్ విజయపాల్ సింగ్ వెల్లడించారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. లాసా ఉపాధ్యక్షుడు డాక్టర్ జె.మహేశ్ కుమార్, కార్యదర్శి డాక్టర్ ఆర్.కె.శక్తిదేవన్, సమావేశాల కమిటీ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎల్.శ్రీనివాస్, నిర్వాహక కార్యదర్శి డాక్టర్ జి.సుహాసిన్, కన్వీనర్లు డాక్టర్ నేమాని హరిశంకర్, డాక్టర్ నితిన్‌యాదవ్‌లతో కలిసి సమావేశాల బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. ఔషధ ప్రయోగాలకు ఉపయోగించే జంతువులను విమానాల ద్వారా రవాణా చేయడంలో కొత్త నిబంధనలు అవరోధంగా ఉన్నాయని డాక్టర్ విజయపాల్‌సింగ్ పేర్కొన్నారు. రహదారి రవాణాపై ఆధారపడుతున్న దృష్ట్యా ప్రయోగశాలలకు చేరేలోగా జంతువులు మరణిస్తున్నాయన్నారు. ప్రభుత్వం చొరవ చూపి గతంలో మాదిరిగా విమానాల ద్వారా రవాణాకు అనుమతులు ఇవ్వాలని కోరారు.

బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న లాసా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ విజయపాల్‌సింగ్ తదితరులు

భారత ప్రైవేటు మానసిక వైద్యుల సంఘం ఉపాధ్యక్షుడిగా రాజు

పెదవాల్తేరు, వన్‌టౌన్, న్యూస్‌టుడే: భారత ప్రైవేటు మానసిక వైద్యుల సంఘం ఉపాధ్యక్షుడిగా విశాఖకు చెందిన మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఎన్.ఎన్.రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజస్థాన్ రాష్ట్రం జోద్‌పూర్‌లో ఈనెల 28న జరిగిన మానసిక వైద్యుల సర్వసభ్య సమావేశంలో ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా గుజరాత్‌కు చెందిన మృగేష్ వైష్ణవ్, కార్యదర్శిగా మహారాష్ట్రకు చెందిన అరుణ్ మార్వాల్ ఎన్నికయ్యారు. రెండేళ్ల పాటు ఈ కార్యవర్గం కొనసాగుతుందని డాక్టర్ రాజు తెలిపారు.

భార్యపై చాకుతో దాడి

సింధియా, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం మెయిన్‌రోడ్డుపై భార్యపై భర్త చాకుతో దాడికి పాల్పడ్డాడు. దీనికి సంబంధించి మల్కాపురం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్.దాడిబాబు, జ్యోతి(33) భార్యాభర్తలు. మల్కాపురంలో నివాసం ఉంటున్నారు. జ్యోతి మెయిన్‌రోడ్డులోని ఓ స్వీటు షాపులో పనిచేస్తున్నారు. అయితే శనివారం రాత్రి 8 గంటల సమయంలో షాపు వద్దకు వచ్చిన భర్త జ్యోతిపై చాకుతో దాడిచేశాడు. దీంతో ఆమె మెడ చాకు కోసుకుపోయి గాయమైంది. స్థానికులు వెంటనే సెయింట్ ఆన్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం తప్పిందని వైద్యులు చెప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులకు సమాచారం అందడంతో సి.ఐ. గొలగాని అప్పారావు, ఎస్సై శ్రీనివాసరావు ఘటనా ప్రదేశానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఆసుపత్రిలో జ్యోతి నుంచి సమాచారం సేకరించారు. భర్తను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఎందుకు దాడిచేశాడో వివరాలు తెలియాల్సి ఉంది. కేసుని సీఐ పర్యవేక్షణలో ఎస్సై దర్యాప్తు చేస్తున్నారు.

మనస్తాపంతో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

కె.నగరపాలెం(గ్రామీణ భీమిలి), న్యూస్‌టుడే: భీమిలి మండలానికి చెందిన ఇంటర్ విద్యార్థి (16)ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం... విశాఖ నగరంలోని ఆశీల్‌మెట్ట ప్రాంతంలోని ప్రైవేటు కళాశాలలో చదువుతున్న విద్యార్థి, శుక్రవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. ఇంతలో ఇంటికి చేరుకున్న తల్లిదండ్రులు కొన ఊపిరితో ఉన్న కుమారుడిని రుషికొండలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. చదువులో వెనుకబడి ఉండడంతో, మనస్తాపానికి గురై బలవన్మరణానికి పాల్పడి ఉండొచ్చని విద్యార్థి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తిరుమలరావు తెలిపారు.

కేజీహెచ్‌లో అగ్నిప్రమాదం

విద్యుదాఘాతంతో చెలరేగిన మంటలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: కేజీహెచ్ కార్డియాలజీ విభాగంలో శనివారం విద్యుదాఘాతం మంటలు చెలరేగాయి. ఆ వివరాలు.. ఉదయం 9.30 గంటల సమయంలో కార్డియాలజీ భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు కార్యాలయంలో మంటలు చెలరేగి, దట్టమైన పొగ వ్యాపించింది. సిబ్బంది అప్రమత్తమై విద్యుత్తు సరఫరా నిలిపివేశారు. విభాగంలో ఉన్న 43 మంది రోగులను ఇతర వార్డులకు తరలించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటల్ని అదుపు చేశారు.

★ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఘటనాస్థలిని పరిశీలించారు. అనంతరం డాక్టర్ వాణి మాట్లాడుతూ.. ఘటన జరిగిన తర్వాత సిబ్బంది స్పందించి, 45 నిమిషాల్లోనే సాధారణ స్థితికి తీసుకొచ్చారన్నారు. రోగులంతా సురక్షితంగా ఉన్నారని, సుమారు రూ.లక్ష వరకు ఆస్తి నష్టం జరిగినట్టు అంచనా వేశామన్నారు.

రోగులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న సిబ్బంది

ప్రమాదం జరిగిన విభాగంలో పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

బేరింగ్ సమస్యతో ఆగిన బ్లాస్ట్ ఫర్నేస్-3

ఉక్కునగరం (స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు కర్మాగారంలోని బ్లాస్ట్ ఫర్నేస్-3లో సాంకేతిక సమస్య కారణంగా శనివారం ఉక్కు ఉత్పత్తి ఆపినట్టు సమాచారం. ఫర్నేస్ నడుస్తుండగా అకస్మాత్తుగా శబ్దం రావడంతో ఫర్నేస్‌ను ఆపి తనిఖీ చేయగా బేరింగ్ పాడైనట్టు గుర్తించారు. హుటాహుటిన బేరింగ్ మార్చే చర్యలు చేపట్టారు. శనివారం రాత్రికి తిరిగి పనిచేయించేలా మరమ్మతులు చేస్తున్నట్లు తెలిసింది. దీంతో సుమారు 12 గంటల పాటు ఉత్పత్తి నిలిచిపోయినట్టు తెలిసింది.

ఏయూలో ప్రకృతి ఆధారిత పంటల మేళా

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ప్రకృతి ఆధారిత పంటల మేళాను జయప్రదం చేయాలని కోరుతూ బీచ్‌రోడ్డు కాళీమాత ఆలయ ఆవరణలో శనివారం ఉదయం భారతీయ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సంఘం జాతీయ కార్యదర్శి కుమారస్వామి మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో డిసెంబరు 4 నుంచి 7వ తేదీ వరకు ఈ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. సేంద్రియ పంటల ప్రదర్శన ఏర్పాటు చేసి వాటి ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ నాగలక్ష్మి, ఆర్.ఎస్.ఎస్. సంయుక్త కార్యదర్శి జనార్దన్, జిల్లా అధ్యక్షులు పేరి రామకృష్ణ, గోఆధారిత వ్యవసాయదారుల సంఘం అధ్యక్షుడు దాట్ల సుబ్రహ్మణ్యం వర్మ, వ్యవసాయ శాస్త్రవేత్త అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న రైతులు, కిసాన్ మోర్చా ప్రతినిధులు

నవదిన ప్రార్థనలు ప్రారంభం

జ్ఞానాపురం, న్యూస్‌టుడే: పాతపోస్టాఫీసు సమీప విశాఖపురి మేరీమాత పుణ్యక్షేత్రం ఉత్సవాల్లో భాగంగా శనివారం నవదిన ప్రార్థనలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రధాన చర్చి ఆవరణలో ఉత్సవాల పతాకాన్ని విశాఖ ప్రావిన్స్ ప్రొవిన్షియల్ సుపీరియర్ ఫాదర్ బవిరి సురేష్‌బాబు ఆవిష్కరించారు. అనంతరం లూర్థుమాత గుహ వద్ద దివ్య బలిపూజను పునీత పేతురు ప్రధాన దేవాలయం విచారణ గురువులు నిర్వహించారు. కార్యక్రమంలో పుణ్యక్షేత్రం డైరెక్టర్ ఫాదర్ కొండాల జోసెఫ్, ఫాదర్ తోమాస్ పుల్లాట్, ఫాదర్ జొన్నాడ జాన్‌ప్రకాశ్, ఫాదర్ ప్రేమ్‌కుమార్, పలువురు క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

పతాకావిష్కరణలో ఫాదర్ సురేష్‌బాబు, తదితరులు

హాజరైన క్రైస్తవ విశ్వాసులు

సమావేశంలో కలెక్టర్ హరేంధిరప్రసాద్, వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్‌భరత్

పర్యాటక అభివృద్ధికి ప్రాధాన్యం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖ జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని, అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని కలెక్టర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన జిల్లా పర్యాటక శాఖ అధికారులు, ఇతర ప్రతినిధులతో సమావేశమయ్యారు. పర్యాటకశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న నూతన ప్రాజెక్టులతో పాటు పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్‌భరత్, ఇతర అధికారులు, హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పవన్‌కార్తీక్, టూర్, ట్రావెల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయ్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నెట్‌బాల్ పోటీల్లో సత్తా చాటిన విశాఖ జట్లు

పాలకోడేరు, న్యూస్‌టుడే: పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరు మండలం శృంగవృక్షం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన రాష్ట్రస్థాయి నెట్ బాల్ అండర్-14 బాలుర, బాలికల పోటీలు శనివారంతో ముగిశాయి. బాలుర, బాలికల విజేతగా విశాఖ జట్లు నిలిచాయి. విజేతలకు పతకాలు, జ్ఞాపికలను ఉపసభాపతి రఘురామకృష్ణరాజు అందజేశారు.

ఉప సభాపతి రఘురామకృష్ణరాజుతో విశాఖ బాలురు, బాలికల జట్ల క్రీడాకారులు

ఉత్తమ ప్రతిభకు గుర్తింపు

ధ్రువీకరణ పత్రం అందిస్తున్న సీపీ శంఖబ్రతబాగ్చీ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: విధుల్లో ఉత్తమ ప్రతిభ చూపిన పోలీసులను నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చీ అభినందించారు. శనివారం కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మొత్తం 209 మందికి ధ్రువీకరణ పత్రాలు అందించారు. నగరంలో గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడంతో పాటు, చోరీకి గురైన విలువైన సొత్తును స్వాధీనం చేసుకోవడం, ఇతర కేసుల్లో నిందితుల్ని అరెస్టు చేయడంలో చురుగ్గా వ్యవహరించిన వారికి రివార్డులు అందించామని సీపీ తెలిపారు.

ఉక్కులో ప్రవేశాలు కఠినతరం

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు కర్మాగారంలోకి ప్రవేశాలను కఠినతరం చేస్తూ ఉక్కు యాజమాన్యం శనివారం ఉత్తర్వులు జారీచేసింది. శాశ్వత ఉద్యోగి తప్పకుండా తన ఒరిజినల్ గుర్తింపుకార్డు గేటు వద్ద ప్రదర్శించాలని ఉత్తర్వుల్లో ఉంది. ఒప్పంద కార్మికులు గేటుగుండా ప్రవేశించేటప్పుడు తప్పకుండా ఫొటో గుర్తింపు కార్డును కలిగి ఉండాలని.. ఉద్యోగులు, కార్మికులను తనిఖీ అధికారులు ఎపుడు ఎక్కడ అడిగినా చూపించాల్సి ఉంటుందని అందులో పేర్కొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఆశీలుమెట్ట శ్రీ సంపత్ వినాయగర్ ఆలయ హుండీ ఆదాయాన్ని శనివారం లెక్కించారు. 29 రోజులకు రూ.17,96,401 నగదు, 1.62 గ్రాముల వెండి, విదేశీ కరెన్సీ వచ్చిందని ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి డీవీవీ.ప్రసాదరావు, ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యుడు టీఆర్.చోళన్ తెలిపారు. శ్రీ విజయ వెంకటేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి పి.సత్యనారాయణమూర్తి పర్యవేక్షించారు. శ్రీ వెంకటేశ్వర సేవా సంఘం సభ్యులు, సిబ్బంది జి.గోవిందరెడ్డి, బీఎన్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

నగదు లెక్కిస్తున్న సేవా సంస్థల సభ్యులు

మోకాళ్ల చిప్ప మార్పిడికి రోబోటిక్ శస్త్రచికిత్స

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: షీలానగర్ కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో ఏఐ పరిజ్ఞానంతో కూడిన ఆధునిక మిస్సో రోబోటిక్ సేవలు అందుబాటులోకి వచ్చాయని ఆసుపత్రి ఎండీ, ఆర్థోపెడిక్ సర్జన్ సతీశ్‌కుమార్ పెతకంశెట్టి తెలిపారు. ముఖ్యంగా మోకాళ్ల చిప్ప మార్పిడి శస్త్రచికిత్సలకు దీనిని వినియోగిస్తున్నామన్నారు. రోబోటిక్ శస్త్రచికిత్సలో 100 శాతం కచ్చితత్వం ఉంటుందన్నారు. రోగి త్వరగా కోలుకుంటా రన్నారు. కార్యక్రమంలో కిమ్స్ ఐకాన్ ఈడీ సాయి బలరామ్ కృష్ణ, మెడికల్ డైరెక్టర్ గోపాలరాజు, ఈశ్వర ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

ఏఐ పరిజ్ఞానంతో కూడిన మిస్సో రోబోటిక్

రోబోటిక్ శస్త్రచికిత్స చేయించుకున్న వారితో వైద్యులు సతీశ్‌కుమార్ →

విధుల్లో పారదర్శకంగా ఉండాలి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: నగర పోలీసు అధికారులు, సిబ్బంది విధుల్లో పారదర్శకంగా ఉండాలని సీపీ శంఖబ్రతబాగ్చీ అన్నారు. శనివారం కమిషనరేట్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... నగరంలోని ప్రతి స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు. చోరీల నియంత్రించి, గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు. పెండింగ్ కేసులతో పాటు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు. సైబర్ నేరాల నియంత్రణపై క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో డీసీపీలు మణికంఠ, మేరీప్రశాంతి, లతామాధురి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	112	108
లైవ్	139	128
డ్రెస్‌డ్	202	226
స్కిన్‌లెస్	229	236

EENADU Classifieds

SECOND SALE

Sell& Buy Old Furniture/ Cots/ Almars/ Fridges/ Sofas etc. on your behalf Masetty &Co. Nehru Bazar, Dwk ✆ 0891 2798616, 2563759

ఎక్విప్‌మెంట్స్ అమ్మకం
ఉపయోగములో ఉన్న మెడికల్ ఎక్విప్‌మెంట్స్ అమ్మకమునకు కలవు. వివరములు: 1. CR System (X-Ray) - Rs.3,00,000/-; 2. TMT with Software - Rs.2,00,000/-; 3. Mobile X-Ray Machine - Rs.1,00,000/-; 4. 12 CH ECG Connect - Rs.1,00,000/-; 5. Automated analyser (unicorn) 230 - Rs.3,00,000/-
98496 36969

విశాఖపట్నం - భీమిలిలో మా వద్ద పాత డెస్క్ మరియు బెంచీలు కొనుగోలు చేయుటకు అందుబాటులో కలవు. ఆసక్తిగలవారు సంప్రదించండి: 9848824481.

JOBS

Part Time Job: 10th/ Inter (Pass/ Fail) also Eligible. Salary: ₹6,000+. Age above 18+. Timings: 4PM to 9PM. ✆ 9133665544.

Air Conditioners Technicians-4, Helpers-6, Accountant-1, Gurudwara Jn., Visakhapatnam. Ph.:9849983606, 9849983610.

Experienced with 2 Wheeler Site Engineer/ Diploma Civil Engineer for a Interior Design Firm @ Vizag. Salary: 15K+PF+ESI. Ph: 8096910470.

Part Time Female Telecalles Required for MNC Company with Good Communication Skills in Telugu. ✆ 9705940444.

HIRING
20 YEARS RUNNING COMPANY OPEN BELOW POSITIONS
❖CUSTOMER RELATIONS (M/F)
❖SALES ASSOCIATE (RETD. PERSONS ALSO)
❖TELE CALLING (F)
CH. PRAPULLA DEVI
SEETHAMMADHARA, VSP
✆9573758576

WANTED
❖BUSINESS EXECUTIVES
❖RESIDENT DOCTORS
❖LAB TECHNICIANS
❖DRIVERS
❖ADMINISTRATOR
❖SUPERVISORS
❖STAFF NURSES
WALK IN INTERVIEW
LATA HOSPITAL (P) LTD.
OLD GAJUWAKA, VIZAG

Earn Extra Income Part/ Full Time Looking For Young & Dynamic People. Contact. 81062 82856.

Vidya Vikas Jr. College Gajuwaka Wanted Marketing Agents and Telecallers Contact: 9912120699, 8884992255.

Wanted Female Study hours Teachers Timings: 9:30am to 6:00pm & Teacher for Maths for the classes 6th n 7th classes @ MSM School. ✆ 63056 17721, 93915 88015

Wanted Accountant for Construction Company with Knowledge in Tally, Excel, Word. 2+ yrs. Exp. Now! Ph: 9963453919.

Wanted Female Receptionist/ Assistant for Doctor's Clinic. (Skin Specialist) Yendada only from Yendada Cont: 9885123950.

Wanted ITI and Diploma in Electrical Freshers Candidates Contact: Positive Controls, Vizag. ✆ 9505055334, 9581643934.

Wanted Diploma Electrical Engineer 8 to 10 Years Experience. Salary 5 to 6 Lacs, PLC, VFD, 250 KV Generator, 550 K.V. Transformer, 11 K.V. Supply Thermax, Chillar Plant, 11 KV Certificate and Industrial Experience. Contact: 8367662000.

Reputed B2G Company is looking for Supervisor (or) Project Manager having Minimum 5+years Exp. in "Solar Energy" Projects (or) Working Similar Field. Send your resume to: sr.ea@hegroup.in

Sales Engineers(M) Qul: ITI/ Diploma 3 Lakhs CTC PA (Including Variable) resume to 9348754999 Email: kk@classique.co.in

Job: Front Office, Office Asst. (Female) Qlf: Graduation MS Office, Excel, Location: Tagarapuvalasa. ✆ 9000140101, 6305929122.

Wanted Marketing Executives (Male) Required for a reputed Hospital in Health city Chinagadili. Ph: 9550011567, 9704662266

Wanted M/F Exp. Php web Developer/ Wordpress Developer for Designing company.. Female Telecallers also ✆ 8985431644.

Wanted Maths, Home Tutor from Muralinagar only Female to Teach 6th to 10th. Evening 6 to 8 or 6 to 7 PM. 9010171258.

Work from home Bank Based/retired, business, accountent housewife salary, PF, ESI, unlimited income Cont: 8985502299

Wanted Marketing Executives (M/F) with 2 wheeler. Walk in: 30th Nov at 9 am -1Pm, NN interiors, Opp.HDFC BANK, Seethammadhara. ✆ 9333333435

Wanted Civil Engineers/ Diploma Holder having exposure to CAD & T.S. Survey works. Krishi Engg. Sarma. ✆ 9848139088.

Wanted Civil Site Supervisors (10th/ITI / Inter & Diploma Civil) &, Accountant. Ph : 6302049734, mvgeocon@rediffmail.com

Wanted Telecallers(F) for Real Estate Co. Qlf: Degree. Vepagunta, Pendurti, Sujathanagar Area preferred. ✆ 8885537799.

Well Exp. Computer Typist (Male) Required working Advocate Office Krishna College Rd. Maddilapalem. 9703430509, 9676300007

Staff Wanted for Bakery / Restaurant / Cook / Dosa Master / Helper / Delivery Boy Also Fast Food/ Dosa Counter with Space for hire@mvpcolony. Contact: 8074656086.

Wanted PROs & Telecallers (Reputed College, Vizag) PROs Required: Vijayanagaram (Local/ Non-Local) All Areas & Gajuwaka (Vizag) Telecallers Required: Visakhapatnam- Local. Work Location: NAD, Gajuwaka Salary: Negotiable. Contact: 9640205759, 8328684222 For Telecallers: 8886465396/ 7702222927.

Wanted Female Receptionist with good communication skills. Salary 8K - 10K. Timings 10 am - 5 pm. ✆ 88869 99519.

JANANI MOTHER & CHILD NOW HIRING!
FRONT OFFICE EXECUTIVE - 1
OP NURSE - 1
OT Nurse - 1
(Above all Posts Required 2 to 3 years Experience)
Kommadi Double Road, Madhurawada, Vizag
✆9673113306

WANTED
A REPUTED COMPANY REQUIRED
ACCOUNTANT
Qualification: Commerce background with Computer knowledge (Tally)
ECO CARE PEST CONTROL
SHEELANAGAR, VIZAG
please send resume to vizag@ecocarefumigation.com or WhatsApp :7702177080

WANTED
PRO'S: for School Promotion Work. Dynamic, Energetic & Smart people may apply.
Work Timings with Break: 08.30 to 07.00pm.
Salary: 20k + Incentives.
2 Wheeler Driving must
Front Office (F): Exp. Strong Communication Skills, English, Telugu, Hindi, Fluency must. Salary: 20k.
SRIKASHYAP VIDYAANIKETAN
Nr. Neelammavepachettu, Dabagardens, Vizag. Ph: 72072 72326.

WANTED
CHANNEL PARTNERS
to market a ready to occupy Gated community apartments project in Gajuwaka
Attractive Commissions
SALES EXECUTIVES
Min. 2-3Years experience
Ph : 92466 44 336
Novus Constructions, Gajuwaka

WANTED
ENGINEER QC / QA
Location: Autonagar, Vizag
Qualf: Diploma / B.Tech / Civil / Mech Exp: 2-5 years & Good Communication & Technical Skills, willing to travel.
Lang: Hindi, English, Telugu
STRESZA SYSTEMS
✆7680955815

WANTED
RV INFRATECH, Dwarakanagar,vsp
OFFICE EXECUTIVE
Female -01
Qlf:Any Degree with MS Office & Computer Survey with 3 to 4 years experience
RESUME SEND TO WHATSAPP
97014 50419

NRI'S INDIAN SPRINGS SCHOOL
MVP Colony Branch, VSP
REQUIRED TEACHERS FOR HIGH SCHOOL FOR ALL SUBJECTS.
WALK IN INTERVIEW FROM 01-12-2025 to 04-12-2025
FOR DETAIL CONTACT:
7416939898, 8977040787

ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్. Rtd, VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ✆8919123403.

ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్. Rtd, VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ✆ 9704480659.

బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్, బ్రాంచి మేనేజర్స్, కలెక్షన్ మేనేజర్స్, టీమ్‌లీడర్స్, టెలికాలర్స్ M/F వ॥ 25 సం॥లోపు. Qlf.: 10th to డిగ్రీ జీ॥ 15K to 45K. 9133309074

విశాఖపట్నం నందు హోటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, హౌస్‌కీపింగ్, బెల్ బాయ్స్, స్టాఫ్ కావలెను. సంప్రదించండి. ✆ 9246234599.

ప్రముఖ పేరుపొందిన కంపెనీలో పనిచేయుటకు రిటైర్డ్ పర్సన్స్ / హౌస్‌వైఫ్స్ టెలికాలర్స్ M/F కావలెను. స్త్రీలకు ప్రాధాన్యత కలదు. సంప్ర॥ 7330799416.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

వైజాగ్, VZM, SKLM జిల్లాల్లో ఔట్‌సోర్సింగ్ & కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేయుటకు MRI, X-Ray, CT, ల్యాబ్ టెక్నీషియన్స్, స్టాఫ్‌నర్స్, ANM, GNM 2 to 4 Yrs (Exp.) సూపర్‌వైజర్స్, కమర్షియల్ & క్లర్క్స్, Jr. & రికార్డ్ అసిస్టెంట్స్, DFO's, PO's, అటెండర్స్, GTF, ట్రైనీ Engg. 10th, ఇంటర్, ITI, ఆల్ డిప్లొమా & బీటెక్, ఎనీడిగ్రీ, MBA, MCA జీ:19to50K Age:18 to 42 ఇంటర్వ్యూ: 1,2,3 10 to 4PM ✆7036613444.

DTP ఆపరేటర్స్ కావలెను. పేజ్‌మేకర్, ఫొటోషాప్‌లో అనుభవం కలిగి, ప్రింటింగ్ ఫైనల్. Q:డిగ్రీ. ఇంగ్లీష్ టైపింగ్ వచ్చి. 9390726345, 7799888956.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. 95025 01122

ఆడ వంటమనిషి లాసన్స్‌బే కాలనీ గల ఇంటిలో పనిచేయుటకు కావలెను. చినవాల్తేరు, పెద్దవాల్తేరు, MVP పరిసరప్రాంతంవారు, జీ॥15,000/- 9603279985, 9704476856.

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 96769 01122.

కావలెను: వైజాగ్ రైల్వేస్టేషన్ దగ్గర ప్రముఖ లాడ్జిలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ జీ: 13 వేలు హౌస్‌కీపింగ్ & రూమ్ సర్వీస్ బాయ్స్ జీ: 10 వేలు. ✆ 9848150007

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs.20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

సీతమ్మధారలో 24 గం॥ ఇంట్లో ఉండి 30 సం॥పైబడిన పనిమనిషి కావలెను. వసతి కలదు. చిన్నకుటుంబంలో డ్రైవింగ్ చేయగలవారు కావలెను. ✆ 9346308248

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషంట్స్‌ని, పిల్లలను చుసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ:18K ✆96402 58899, 96404 68899

ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్. Rtd, VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ✆ 9676595920.

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజిలో అడ్మిషన్స్ కొరకు PRO's (Male/ Female) కావలెను. సంప్ర: ✆: 8465005959.

బోయపాలెం హైవేకి దగ్గరలోగల 2ఎకరాల స్థలంలో వ్యవసాయం పనులు చేయుటకు ఫ్యామిలీ కావలెను. ఉండడానికి ఇల్లు ఇవ్వబడును. జీతం: 18,000/- ✆ 7416719696, 9246612798.

అనకాపల్లిలో పనిచేయుటకు డ్రైవర్ & ఇంట్లో ఉండి ఇంటిపని, వంటపని చేయుటకు పనిమనిషి కావలెను. ఫ్యామిలీకి ప్రాధాన్యత. వసతి కలదు. ✆9885070353.

Fresh Choice కంపెనీలో కమీషన్ పద్ధతిలో పని చేయుటకు సేల్స్‌మెన్ & లైన్‌మెన్ కావలెను. ఆసక్తి కలవారు సంప్రదించండి. ✆ 7093996905.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీ నందు సీతమ్మధారలో పనిచేయుటకు *రిసెప్షనిస్ట్ (ఫిమేల్) *టెలికాలర్స్ కావలెను. Qlf.: 10th to ఇంటర్. 7995555557.

వైజాగ్‌లో వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు సేవ చేయుటకు కేర్‌టేకర్స్, ఆయాలు కావలెను. సంప్రదించండి: 8341083731.

ఇంట్లో వంట చేయుటకు వంట మనిషి కావలెను. M.V.P. కాలనీ. జీతం: 6,000/- రూ. ✆ 7702272727.

టాక్స్ కన్సల్టెంట్ ఆఫీసులో పనిచేయుటకు కంప్యూటర్ పరిజ్ఞానం / Tally తెలిసిన Male/ Female కావలెను. 9985307851, 8019716074

కావలెను. కల్వరి బాప్టిస్టు చర్చ్, అల్లిపురం, విశాఖపట్టణంలో పూర్తికాల ప్రాతిపదికన పనిచేయడానికి అర్హత మరియు అనుభవజ్ఞులైన సౌండ్ ఇంజనీర్ కావలెను. జీతం అర్హత మరియు అనుభవానికి అనుగుణంగా వుంటుంది. అయితే మీరు ఆశించిన జీతం తెలియజేయండి. ఇది చర్చించదగిన (Negotiable) అర్హతలు అనుభవమును గురించిన డాక్యుమెంటరీ రుజువులతో కూడిన బయోడేటాతో కల్వరి బాప్టిస్టు చర్చ్, అల్లిపురం, విశాఖపట్నం -530004 కు తేది 31-12-2025 లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. ఫోన్ 0891-2502806, సెల్ 9963470197. Mail: cbcvizag@gmail.com

ప్రముఖ కంపెనీ కొరకు హౌస్‌కీపింగ్ క్లీనింగ్ స్టాఫ్ కావెలెను. Male / Female మంచి జీతం ఇవ్వబడును. Call: 9000462226.

గోపాలపట్నం ప్రముఖ ఆఫీస్‌లో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. వెంటనే సంప్రదించండి. Cell: ✆ 9966638056.

మీ ఇంటి దగ్గరలో PRO జాబ్. లెస్ వర్క్, లెస్ టైమ్. ఈజీ వర్క్. నో టార్గెట్. గుడ్ కమీషన్. అందరూ అర్హులే. నో ఎక్స్‌పీరియన్స్. ✆ 9490972901.

సేల్స్ ఎగ్జిక్యూటివ్ & ఆఫీస్ బాయ్ కావలెను. 10th (18-40 yrs) SSR ఎంటర్‌ప్రైజెస్, ఓరా మోటార్స్ మేడ పైన, రైల్వే న్యూ కాలనీ. ఫోన్: 8184910100

ప్రముఖ బోటిక్‌లో డిజైనర్ బ్లౌజులు మరియు డ్రెస్సెస్ కుట్టుటకు అనుభవం గల టైలర్లు కావలెను @ డూర్వశి జంక్షన్, కంచరపాలెం. ఫోన్: 99857 94054

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మండలంలో పనిచేయుటకు ఫ్రిడ్జ్, వాషింగ్ మెషిన్, టీవీ & ఇతర హోమ్ అప్లయెన్సెస్ ప్రొడక్ట్స్ లో సేల్స్ & సర్వీస్ అనుభవం గలవారు కావలెను, కనీసం 10 సం అనుభవము గలవారు మాత్రమే apply చేయండి. Garuda Mart India Pvt Ltd ✆ 9364099698, 9353400245.

రామకృష్ణ బిల్డర్స్ Hyd, Vja న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల స్టాఫ్ కావలెను. భోజనం వసతి, మంచి జీతం. ✆ 94918 21122, 94916 51122.

లేడీస్ టైలరింగ్ షాపులో పనిచేయుటకు అనుభవం కలిగిన టైలర్స్ (స్త్రీ, పురుషులు) వెంటనే కావలెను. ✆ 9010801984, 8499938718.

US వీసాకలిగి 45నుండి55సం॥ వయసు కలిగిన స్త్రీలు ఇంటిపని, వంటపనిచేయుటకు కావలెను. NoAgents Ple. 9951525522/ 9676884281

ప్రముఖ క్యాటరింగ్ పాయింట్‌లో వెజ్ & నాన్‌వెజ్‌కి ఎక్స్‌పీరియన్స్ వంట మాస్టర్ కావలెను. Ph: 9652984733.

ప్రముఖ ఆఫీస్ నందు పనిచేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. బైక్ జీతం 15K-20K. 94944 60326, 93909 16550.

URGENT OPENING
Business Partner Required
★ Age : 30 Y - 75 Y
(Male / Female)
Full time/ Part time
గృహిణులకు, రిటైర్డ్ పర్సన్స్/ ప్రస్తుతం ఉద్యోగంలో ఉన్న వారు కనీసం ఆదాయం నెలకు 80,000/- రూ॥ల నుండి 1,60,000/- ఇవ్వబడును.
C.V.SATYANARAYANA
District Forest Officer, Rtd./DGM
Seethammadhara, Visakhapatnam
Cell: 70130 33265

STAFF WANTED
• RECEPTIONIST
• SUPERVISORS
• HOUSE KEEPING BOYS
• WAITERS
• ACCOUNTANTS
Experienced Male / Female Candidates
Walk-in 9am - 12noon
SAROVAR HOTEL
1st Lane, Dwarakanagar, VSP.
Cell: 9441234123

FACULTY/ TEACHERS

Wanted Lecturers to teach B.com, M.Com Students on part-time basis: 9640054074. Experience compulsory.

Wanted Pre-Primary and Primary (E.M) Teachers Salary: Negotiable. Contact: Sri Gayatri Vidyanilayam, Sector -3, MVP Colony, Ph: 9246612798, 9154130132

Primary Teachers 1-5th All Subj., Higher Maths & 10th (Incharge), Tutors 1-6.30pm, 2.30-7pm. Quincy School, Sec-8, MVP Colony. Ct: 9440693003, 8121406394.

Wanted Mother Teachers & Primary Teachers for All Subjects (English Fluency is must) Computer, Hin & PET for High School. Shree Chaitanya E.M.School ✆ 9704189762.

Wanted Exp. Leady Teachers for 6th to 9th English, Social and 1st & 2nd Hindi. Cont: Success "N" Success School. 9492641179.

Wanted Exp. & Qulfd Teachers 6th to 10th- Maths, Physics (F/P Time). Salary: 20-25,000/- & Primary - Hindi. Sri Krishna School, Maddilapalem. ✆ 8106321819.

DRIVERS

కాంపర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ॥ 25K/- కంపెనీలో హెల్పర్స్ జీ॥ 15K/- కా॥. RK ఎంటర్‌ప్రైజెస్. 9666500009/ 9666300009

ACCOUNTING

Wanted Girl / Boy for Billing Section for Fast food Centre. Near Captain Ramarao Jn., Visakhapatnam. Contact : 8185002702.

మీరు డిగ్రీ చదువుకున్నారా? అకౌంటెంట్‌గా ఉద్యోగం చేయాలనుకుంటున్నారా? అయితే అకౌంటెంట్ ఉద్యోగంలో చేయవలసిన పనులను నేర్చుకోండి. ✆ 9292959527

B.Com., M.Com. వారికి, ఫ్రెషర్స్ Jr. & Sr. అకౌంటెంట్స్‌కి G.S.T. ఇన్‌కమ్ టాక్స్, T.D.S. లో ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇవ్వబడును. జాబ్స్‌కి కూడా రిఫరెన్స్ ఇవ్వబడును. ప్లేస్మెంట్ ఫీజు జాబ్ వచ్చాక శాలరీ నుండి వాయిదాలలో ఇవ్వవచ్చు. 9133036645.

SECURITY GUARDS

Wanted Security Officer (Ex. S.Man) & Security Guards At Sabbavaram Sal S/O 25K S/G 16K (12)hrs PF+ESI ✆ 9573335319, 7842827593.

సెక్యూరిటీ గార్డ్స్ (Male) కావలెను. అచ్యుతాపురం, APIIC ఇండస్ట్రియల్ ఏరియాలో పనిచేయడానికి డ్యూటీ 12 గంటలు. Ph: 9100988771.

సెక్యూరిటీ గార్డులు, సెక్యూరిటీ ఆఫీసర్స్ కావలెను. (Male / Female గాజువాక & వైజాగ్ సిటీ) మంచి జీతం ఇవ్వబడును ఫోన్ : 9396333199.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

అర్హులందరికీ ఇళ్లు: ఎమ్మెల్యే

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: అర్హులందరికీ స్థలాలు, ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు అన్నారు. వడ్డాదిలో శనివారం స్థానిక నాయకులు, అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలకు స్థలాలు లేని వారంతా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గడువు లోగా అర్హులైనవారందరితో దరఖాస్తు చేయించాలని సూచించారు. నాయకుడు గూనూరు మల్లునాయుడు పాల్గొన్నారు.

నర్సీపట్నం
• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

భోజనం ఆలస్యంపై విచారణ

గొలుగొండ, న్యూస్‌టుడే: ఇక్కడ కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు శుక్రవారం రాత్రి భోజనాలు ఆలస్యంగా అందించడంపై ఎంఈఓ సత్యనారాయణ శనివారం విచారణ చేపట్టారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో పాటు వంట సిబ్బంది నుంచి సమగ్రంగా వివరాలు సేకరించారు. విద్యుత్తు సరఫరా నిలిచిపోవడమే కారణమని సిబ్బంది పేర్కొన్నారు. దీనిపై అధికారులకు నివేదిక అందిస్తున్నట్లు ఎంఈఓ వెల్లడించారు.

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య **ఆడి1:** రివాల్వర్ రీటా, జనతా బార్, స్కూల్ లైఫ్, రాజు వెడ్స్ రాంబాయి, **ఆడి 2:** ది గర్ల్ ఫ్రెండ్, రాజు వెడ్స్ రాంబాయి, నాట్ ఆల్ మూవీస్ ఆర్ ది సేమ్ డ్యూయల్ **ఆడి 3:** ఆంధ్రా కింగ్ తాలుకా, **ఆడి 4:** జూటోపియా, ఆంధ్రా కింగ్ తాలుకా, **బంగార్రాజు:** ప్రీ వెడ్డింగ్‌షో, **రాజు:** జింగిరి, **చోడవరం:** శ్రీసాయిలక్ష్మి: ఆంధ్రా కింగ్ తాలుకా సాయిలక్ష్మి: శివ, **పూర్ణా:** రాజు వెడ్స్ రాంబాయి

ఉపన్యాసం.. ప్రశంసనీయం
'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

ఉపన్యాస పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: ఉపన్యాసాల్లో విద్యార్థుల ప్రతిభకు అందరి నుంచి ప్రశంసలు లభించాయి. స్థానిక శ్రీ విద్యాంజలి హైస్కూల్‌లో శనివారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఏర్పాటైన ప్రతిభా పాటవ పోటీల్లో ఏడు నుంచి పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోను ప్రభావం' అనే అంశంపై వీటిని చేపట్టారు. ప్రసంగాల్లో చరవాణితో లాభ, నష్టాలను చక్కగా వివరిస్తూ హద్దులు మీరి వాడితో విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుందని పేర్కొన్నారు. స్కూల్ ఛైర్మన్ యక్కల అక్షజ్‌కృష్ణ పర్యవేక్షణలో వీటికి న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు రాధ, వరలక్ష్మి వ్యవహరించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన ఎస్.వీక్షిత్, జి.జిష్మేష్, జె.అవంతికలకు ప్రధానోపాధ్యాయుడు కోన శ్రీనివాసరావు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న హెచ్ఎం శ్రీనివాసరావు

పంచసూత్రాలపై అవగాహన

చీడికాడ, న్యూస్‌టుడే: 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని శనివారం దిబ్బపాలెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యుడు దారపు పెద్దినాయుడు, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ పర్యటించి సాగులో పంచసూత్రాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందించిన అవగాహన కరపత్రాలను రైతులకు అందించారు. తెదేపా నాయకుడు నానాజీ తదితరులు పాల్గొన్నారు.

బడి నుంచి సమాజం బాట
విద్యార్థులకు విహారం, విజ్ఞానం

నర్సీపట్నం, న్యూస్‌టుడే: విద్యార్థులు బడి నుంచి సమాజం బాట పడుతున్నారు. నాలుగు గోడల మధ్య పుస్తకాల పురుగులవుతున్న వీరికి ప్రకృతికి దగ్గరయ్యే అవకాశం లభించింది. పలు ప్రదేశాల్లో విహారానికి తోడు విజ్ఞానానికి దోహదపడే క్షేత్ర పర్యటనకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. సమగ్రశిక్షా ఆధ్వర్యంలో 'ఎక్స్‌పోజర్ విజిట్' పేరుతో దీని నిమిత్తం జిల్లాలోని పీఎంశ్రీ పాఠశాలలను ఎంపిక చేశారు. ఉపాధ్యాయులంతా ప్రస్తుతం దీనికి విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నారు.

★ ఒక్కో విద్యార్థికి రవాణా, భోజన ఖర్చుల నిమిత్తం రూ.500 చొప్పున నిధులు కేటాయించి మరీ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం విశేషం. జిల్లాకు దగ్గర్లో ఉన్న అన్ని సందర్శనీయ స్థలాలు, ఉక్కు కర్మాగారం, నేవల్‌డాక్‌యార్డు, పోర్టు, ఎన్ఎస్‌టీఎల్, జంతు ప్రదర్శనశాల, అనకాపల్లిలోని వ్యవసాయ పరిశోధన స్థానం, పరిశ్రమలు, ఇతర సంస్థలు తదితర ప్రాంతాలకు విద్యార్థులను తీసుకెళ్తారు. పోస్టల్, పోలీస్, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాల కార్యకలాపాలను వివరించనున్నారు. క్షేత్రస్థాయిలోని విషయాలను స్వయంగా పరిశీలించేలా ఆన్‌లైన్ సెంటర్లు, వాహనాల షోరూంలు తదితర వాటిని వీరు సందర్శించేలా ఏర్పాట్లు చేస్తారు.

ఆన్‌లైన్ సెంటర్లో డిజిటల్ సేవలపై తెలుసుకుంటున్న విద్యార్థినులు

★ నర్సీపట్నం మండలంలోని పీఎంశ్రీకి చెందిన వేములపూడిలోని ఆదర్శ పాఠశాల, నర్సీపట్నంలో జడ్పీ బాలికల హైస్కూల్ విద్యార్థులను విజ్ఞానయాత్రకు సిద్ధం చేస్తున్నామని ఉపాధ్యాయులు తెలిపారు. ఇప్పటికే జిల్లాలో ఒకటి, రెండు స్కూళ్ల విద్యార్థులు వాహనాల షోరూంలు, ఆన్‌లైన్ సెంటర్లను సందర్శించారని జిల్లా సమగ్రశిక్షా ఏఎంఓ కెజియా తెలిపారు. మిగిలిన వారంతా పర్యటనలకు సిద్ధమవుతున్నారని చెప్పారు. పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా కేంద్రం ఇప్పటికే నిధులు కేటాయించిందని తెలిపారు. ఈ పర్యటన ఉద్దేశం శత శాతం నెరవేరేలా విజయవంతం చేయాలని ఆమె ఉపాధ్యాయులను కోరారు.

★ జిల్లాలోని పాత 35 పీఎం స్కూళ్లకు ఎక్స్‌పోజర్ విజిట్‌కు అవకాశం కల్పించారు. ఒక్కో బడిలో ఆరు నుంచి పదో తరగతి... ఆదర్శ పాఠశాలల్లోని ఇంటర్ విద్యార్థులను సైతం దీనికి ఎంపిక చేయనున్నారు. నిత్యం తెల్లారింది మొదలు ఉరుకుల, పరుగులతో బడులకే పరిమితమవుతున్న వీరు సమాజానికి దగ్గర కాలేకపోతున్నారు. ఇలాంటి వీరందరికీ బయట పరిస్థితులు, చుట్టూ ఉండే వాతావరణంపై అవగాహన పెంపొందించేందుకు ఈ పర్యటన ఉపయోగపడుతుంది.

చలికి వణుకుతున్న బాలికలు

నాతవరం, న్యూస్‌టుడే: గురుకుల విద్యాలయాల్లో బాలలకు వేడి నీటిని అందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. చలి దట్టంగా ఉన్నందున చల్లని నీటితో స్నానం చేయడం కష్టమని ఇదే సమయంలో వీరికి అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని బాలికల తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తాండవ, రామన్నపాలెం విద్యాలయాల్లో తక్షణం వేడి నీటిని స్నానాలకు అందించే ఏర్పాటు చేయాలని వీరంతా కోరుతున్నారు. ఇదే విషయాన్ని ఆదివారం నిర్వహించే మెగా పేరెంట్స్‌డే సందర్భంగా తెలియజేయనున్నట్టు తెలిపారు. భోజన సమయంలోనూ వేడి నీటిని అందించాలని బాలికలు కోరారు.

తాండవ గురుకుల పాఠశాలలో బాలికలు

అ వీ ఇ వీ

ఉత్తమ ఉద్యోగిగా శ్రీనివాస్

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఉత్తమ ఉద్యోగిగా నర్సీపట్నం స్కిల్‌హబ్ సమన్వయకర్త కొల్లా శ్రీనివాస్ ఎంపికయ్యారు. తాడేపల్లిలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో నైపుణ్య వృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు, ఎండీ జి.గణేష్ కుమార్ ఆయనకు ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందజేశారు. శ్రీనివాస్‌ను డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.రాజు అభినందించారు.

రాచపల్లి భూసేకరణలో లోపాలు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: రావికమతం మండలం రాచపల్లి గ్రామసభలో సర్వే నంబరు 737లో 489 మంది భూ యజమానుల పేర్లతో విడుదలచేసిన జాబితాలో రైతుల పేర్లు తప్పుగా ఉన్నాయి, తండ్రి పేరు తదితర వివరాలు లేవని మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. శనివారం ఇక్కడి విలేకర్లతో మాట్లాడుతూ రైతుల గుర్తింపునకు చేసిన సర్వే తూతూ మంత్రంగా చేశారని ఆరోపించారు. పాత జాబితా కంటే కొత్త వాటిలో 20 మంది పేర్లు అదనంగా చేరాయన్నారు. 406 ఎకరాల భూములు ఎందుకు తీసుకుంటున్నారో, ఎంత పరిహారం ఇస్తారో చెప్పడం లేదన్నారు. మండలాధ్యక్షుడు రుత్తల సర్వం, రుత్తల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఆరోపణలు

మాకవరపాలెం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో సభాపతి అయ్యన్నపాత్రుడు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని శెట్టిపాలెం సర్పంచి అల్లు రామునాయుడు అన్నారు. శనివారం తామరంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సభాపతి మాకవరపాలెం మండలాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. రాచపల్లి రెవెన్యూ సర్వే నంబరు 737లో పరిశ్రమల కోసం 410 ఎకరాల భూమిని అధికారులు తీసుకున్నారన్నారు. తెదేపా మండలపార్టీ అధ్యక్షులు యర్రాపాత్రుడు, భీమబోయినపాలెం సర్పంచి నంద కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

నర్సీపట్నం, న్యూస్‌టుడే: అయ్యన్నకాలనీ, నీలంపేట, డిగ్రీ కళాశాల ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని డీఈ అప్పారావు పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు.

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల మెరుగు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: సీతయ్యపేట జడ్పీ పాఠశాలలో శనివారం కొత్తగా పాల్ ల్యాబ్‌ను ప్రారంభించారు. దీని ద్వారా విద్యార్థులు అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచుకోవచ్చని ఉపాధ్యాయులు తెలిపారు ఎంఈఓలు గీత, కాశీవిశ్వేశ్వరరావు, ఇన్‌ఛార్జి హెచ్ఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వోల సంఘ నూతన కార్యవర్గం

దేవరాపల్లి, న్యూస్‌టుడే: మండల వీఆర్వోల సంఘ కార్యవర్గ ఎన్నిక శనివారం ఏకగ్రీవంగా జరిగింది. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్.వెంకన్నదొర, కె.రామకృష్ణలను ఎన్నుకున్నారు. వీరితో పాటు ఉపాధ్యక్షుడిగా జామయ్య, సహాయ కార్యదర్శిగా అప్పారావు, కోశాధికారిగా ఎరకయ్య తదితరులు ఎన్నికయ్యారు. అనంతరం తహసీల్దారు పి.లక్ష్మీదేవి, ఉప తహసీల్దారు అప్పారావును మర్యాదపూరకంగా కలిశారు.

ఖైదీల ఆహారంలో నాణ్యత తప్పనిసరి

భోజనాన్ని పరిశీలిస్తున్న న్యాయమూర్తులు షియాజ్‌ఖాన్, రోహిత్

నర్సీపట్నం, న్యూస్‌టుడే: కారాగారాల్లోని ఖైదీలకు అందించే ఆహారంలో నాణ్యత పాటించాలని స్థానిక సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) పి.షియాజ్‌ఖాన్ సూచించారు. స్థానిక ఉప కారాగారాన్ని శనివారం న్యాయమూర్తి రోహిత్‌తో కలిసి ఆయన సందర్శించారు. ఖైదీల గదులన్నీ పరిశీలించారు. ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. బెయిల్ అవసరమైన వారు ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేసుకోవచ్చన్నారు.

భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

చోడవరం, న్యూస్‌టుడే: క్షణికావేశానికిగురై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని రిమాండు నిందితులకు సివిల్ జడ్జి వి.గౌరీశంకరరావు సూచించారు. చోడవరంలో సబ్ జైలును ఆయన సందర్శించారు. నిత్యావసర సరకులతో పాటు వంట తయారీ తదితర అంశాలను పరిశీలించారు. పారిశుద్ధ్యంపై జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆ తర్వాత మండల న్యాయసేవాధికార సేవ సంస్థ ఆధ్వర్యంలో రిమాండు నిందితులకు న్యాయ విజ్ఞానం అందించారు. ఏ ఒక్కరూ ఇతరుల పట్ల దురుసుగా ప్రవర్తించకూడదని, అమానుష చర్యలకు దిగరాదని హితబోధ చేశారు. జైలు పర్యవేక్షకుడు భూపతి రాజు, సబ్ జైలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

చోడవరంలో సివిల్ జడ్జి గౌరీశంకరరావు..

తయారీదారుల దుస్తుల్లో విద్యార్థినులు

వంటలతో అదరగొట్టిన బాలలు

రోలుగుంట, న్యూస్‌టుడే: స్థానిక కస్తూర్బా బాలికా విద్యాలయంలో శనివారం 'ఫుడ్‌ఫెస్టివల్' ఉత్సాహంగా నిర్వహించారు. ఇక్కడి విద్యార్థినులంతా ప్రత్యేకంగా రూపొందించిన దుస్తులు ధరించి వివిధ వంటకాలు తయారుచేసి ఆకట్టుకున్నారు. ప్రత్యేకాధికారిణి వెంకటతులసి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాలికా విద్యాభివృద్ధి అధికారి జెమిమా అనిల్‌తోపాటు ఒకేషనల్ కోర్సు సమన్వయకర్తలు ఎం.రమేష్, ఎం.సుధాకర్ తదితరులు ఇక్కడి స్టాల్స్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మండల విద్యాశాఖాధికారి జగ్గారావు ఫుడ్‌ఫెస్టివల్‌ను తిలకించారు.

ఆక్రమణలను ఉపేక్షిస్తే ఎలా?
అధికారులను ప్రశ్నించిన కౌన్సిలర్లు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శనివారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 11 గంటలకు మొదలైన సమావేశం గంటన్నర మించి కొనసాగలేదు. సమయానికి ముందే అయిదుగురు మినహా మిగతా సభ్యులంతా సమావేశం నుంచి వెళ్లిపోయారు. పట్టణ రహదారుల అభివృద్ధిపై చేపడుతున్న చర్యలను ఆర్అండ్‌బీ ఏఈఈ ఎన్.ఎల్.నాయుడు వివరిస్తున్నప్పుడు అధికార, ప్రతిపక్ష నాయకులు ప్రశ్నలు గుప్పించారు. 28వ వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్ (తెదేపా) మాట్లాడుతూ ఇరువైపులా కాలువలు లేకుండా డిగ్రీ కళాశాల సమీపంలో రూ.40 లక్షలు వెచ్చించి కిలోమీటరు మేర రోడ్డు నిర్మిస్తే ఎన్నాళ్లు మన్నుతుందని నిలదీశారు. 8వ వార్డు కౌన్సిలర్ రామకృష్ణ మాట్లాడుతూ ఆర్అండ్‌బీ కార్యాలయం ఎదుట విలువైన భూమి ఆక్రమణకు గురవుతోందన్నారు. వీధి కుక్కల శస్త్ర చికిత్స లెక్కల విషయంలో అనుమానాలు ఉన్నాయని పలువురు కౌన్సిలర్లు పేర్కొన్నారు. దీనిపై కమిషనర్ సురేంద్ర సమాధానమిస్తూ గతంలో 244 వీధి కుక్కల శస్త్ర చికిత్సలు చేశాం. .. అన్నింటికీ ఆధారాలు ఉన్నాయని స్పష్టం చేశారు.

ఆర్అండ్‌బీ ఏఈఈ ఎన్.ఎల్.నాయుడు ప్రశ్నిస్తున్న కౌన్సిలర్ బుద్ధరా

మరో 521 కుక్కలకు శస్త్ర చికిత్సలు చేయాల్సివుందని తెలిపారు. కొత్తవీధి రోడ్లో కల్వర్టు కూలిపోయి ఏడాదైనా పునరుద్ధరించలేదని తొమ్మిదో వార్డు కౌన్సిలర్ సౌజన్య ప్రశ్నించారు. తన వార్డు పరిధిలో ఉద్యోగుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. జనసేన కౌన్సిలర్ ఒక్కరే అని చులకన [illegible] వైస్‌ఛైర్మన్ కోనేటి సుబ్బలక్ష్మి మాట్లాడుతూ [illegible] అనకాపల్లి కట్టడాల క్రమబద్ధీకరణ [illegible] లపై ఇక్కడి అధికారుల పర్యవేక్షణ ఉండడం లేదని, అగ్నిమాపక వాహనం తిరుగాడే ప్రదేశాన్ని ఉంచడం లేదని తెలిపారు. పార్కింగ్ సైతం లేకుండానే దుకాణాలు కట్టేస్తున్నారని తెలిపారు. దీనిపై టౌన్ ప్లానింగ్ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణకు మార్గదర్శకాలొచ్చాయని, వాటిని ఖచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు.

తుపాన్ హెచ్చరికలతో ఉరుకులు.. పరుగులు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: తుపాను కబురు అన్నదాతల్లో దడ పుట్టించింది. ఇప్పటికే కోత కోసిన పంటను చాలా మంది పొలాల్లోనే కుప్పలు పెడుతున్నారు. మరికొంతమంది కోత కోసిన పంటను కూలీలతో మోయించి, వాహనాలపై కల్లాల్లోకి చేర్చుతున్నారు. ఈ ఏడాది జిల్లాలో చెరకు విస్తీర్ణం తగ్గడంతో వరి విస్తీర్ణం పెరిగింది. వాతావరణం సైతం అనుకూలించడంతో వరి దిగుబడి సైతం ఆశాజనకంగా ఉంది. కష్టానికి తగిన ఫలితం వస్తుందని ఆశ పడుతున్న తరుణంలో తుపాను కలవరానికి గురిచేస్తోంది. ఈ ఏడాది 1.65 లక్షల ఎకరాల్లో వరి పండించగా, ఇప్పటివరకు సుమారు 4 వేల ఎకరాల్లో వరి కోతలయ్యాయి.

కోసిన వరి పంటను మోసుకొస్తున్న కూలీలు, రైతులు

మాడుగుల గ్రామీణం, చీడికాడ, న్యూస్‌టుడే: మండలంలోని వరి కోతలు ముమ్మరమయ్యాయి. ఇప్పటి వరకు సుమారుగా 40 శాతం కోతలు పూర్తి అయ్యాయి. తుపాన్ హెచ్చరికలతో రైతులు కలవరపడుతున్నారు. చీడికాడలో పొలాల్లో కోత కోసిన పంటను కల్లాలకు తరలిస్తున్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: భవన నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎంపీడీవో కొంకి అప్పారావు తెలిపారు. ఎం.కృష్ణాపురంలో ఇటీవల పంచాయతీ భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే కృషితో రూ. 32 లక్షలు నిధులు మంజూరయ్యాయి. దీంతో భవన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. శనివారం ఈ పనులను పంచాయతీరాజ్ డీఈ ఎం.అర్జున పరిశీలించారు.

ముగిసిన గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మాడుగులలో ప్రారంభమైన గౌరీపరమేశ్వరులు ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం విగ్రహాలను పుర వీధుల్లో ఊరేగించి నిమజ్జనం చేశారు.

భారీ కొండచిలువ హతం

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: కె.పి.అగ్రహారం గ్రామంలో శనివారం రాత్రి భారీ కొండచిలువ ప్రత్యక్షమైంది. తూరిబిల్లివారి పాకలు వద్దకు వస్తుండగా అక్కడి రైతులు చూసి భయాందోళనకు గురయ్యారు. తర్వాత గ్రామస్థులు కూడా అక్కడకి చేరుకోవడంతో అందరూ కలిసి కొండచిలువను కర్రలతో కొట్టి చంపారు.

గంజాయి రవాణా కట్టడికి డ్రోన్లతో నిఘా

రావికమతం, న్యూస్‌టుడే: గంజాయి రవాణాకు ఉపయోగించే ప్రత్యామ్నాయ మార్గాలపై శనివారం డ్రోన్లతో నిఘా నిర్వహించారు. కొత్తకోట సి.ఐ. కోటేశ్వరరావు, రావికమతం ఎస్.ఐ. రఘువర్మ, పోలీసు సిబ్బందితో కలిసి యర్రబంద, కవగుంట, కొట్నాబిల్లి గ్రామాలు, వాటి పరిధిలోని అటవీ ప్రాంతం ద్వారా గంజాయి రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందింది. ఈనేపథ్యంలో ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించి డ్రోన్ ద్వారా గంజాయి రవాణా నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు సి.ఐ. తెలిపారు.

యర్రబంద కొండ ప్రాంతంలో..

కల్వర్టుల విస్తరణకు చర్యలు

చోడవరం, న్యూస్‌టుడే: భీమిలి-నర్సీపట్నం (బీఎన్) రహదారిలో వెంకన్నపాలెం, చోడవరం నడుమ మూడు కల్వర్టులను వెడల్పు చేసే పనులకు శ్రీకారం చుట్టారు. వెంకన్నపాలెం విద్యుత్తు ఉపకేంద్రం, సోమేశ్వరరావు బంగళా, అటవీ శాఖ కార్యాలయం వద్ద ఉన్న మూడు కల్వర్టులను వెడల్పు చేస్తున్నారు. ప్రస్తుతం 13 అడుగుల మేర ఉన్న కల్వర్టులను 20 అడుగుల మేర విస్తరించనున్నారు. ముందుగా మళ్లింపు రహదారి పనులు ప్రారంభించారు.

బంగ్లా వద్ద పొక్లెయిన్‌తో పనులు

ఒత్తిడిని దూరం చేసేవి క్రీడలే: ఎమ్మెల్సీ

నర్సీపట్నం అర్బన్, రావికమతం, రోలుగుంట, బుచ్చెయ్యపేట, చీడికాడ, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించడం హర్షణీయమని ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు అన్నారు. నర్సీపట్నంలో శనివారం ఇక్కడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఎంఈఓ చీడిపల్లి తలుపులు, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డీజీనాధ్ తదితరులు పాల్గొన్నారు. రావికమతం జడ్పీ హైస్కూల్లో పురుషుల విభాగంలో జరుగుతున్న పోటీలను ఎంఈవో-2 బ్రహ్మాజీ ప్రారంభించారు. వివిధ పాఠశాలల నుంచి 44 మంది ఉపాధ్యాయులు ఆటల పోటీల్లో పాల్గొన్నారు. హెచ్.ఎం శ్రీనివాసరావు, మరుపాక ఏపీ మోడల్ స్కూలు ప్రిన్సిపాల్ సత్య సునీల్ తదితరులు పాల్గొన్నారు. రోలుగుంట జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన మహిళా ఉపాధ్యాయులకు క్రీడాపోటీలు నిర్వహించారు. ఎంఈఓలు జాన్‌ప్రసాద్, జగ్గారావుతోపాటు హెచ్ఎం శేషగిరిరావు ఆధ్వర్యంలో త్రోబాల్ పోటీలు జరిగాయి. పీఈటీ ఎస్.గోవిందు పాల్గొన్నారు. సీతయ్యపేట జడ్పీ పాఠశాలలో ఎంఈఓలు గీత, కాశీవిశ్వేశ్వరరావు బౌలింగ్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. అప్పలరాజుపురం జడ్పీ పాఠశాల మైదానంలో పోటీలను ఎంఈఓలు బొంజుబాబు, రమణ ప్రారంభించారు. పరుషులకు క్రికెట్, మహిళలకు త్రోబాల్ నిర్వహించారు.

రోలుగుంటలో పోటీలను ప్రారంభిస్తున్న శేషగిరిరావు తదితరులు

కాలనీలకు ట్యాంకర్లతో నీటి సరఫరా

రావికమతం, న్యూస్‌టుడే: మేజరు పంచాయతీ కొత్తకోటలోని అంబేడ్కర్, అరుంధతి కాలనీల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. గత 20 రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయి కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. సమస్య పరిష్కరించాలంటూ శుక్రవారం బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద అరుంధతి కాలనీ మహిళలు ఆందోళన చేపట్టారు. దీంతో మండల ప్రత్యేక అధికారిణి సుజాత, డీఈ సూర్యనారాయణ, జేఈ భగవంత్‌రావు, ఎంపీడీఓ మహేష్ కాలనీల్లో పర్యటించారు. పెద్ద సోఫా వీధిలోని భారీ నీటిపథకం మరమ్మతు పనులు పూర్తయ్యే వరకు ట్యాంకర్ల ద్వారా సరఫరా కొనసాగిస్తామని చెప్పారు. ట్యాంకరు ద్వారా నీటిని తెప్పించి అధికారుల సమక్షంలో మహిళలకు అందజేశారు.

ట్యాంకరు ద్వారా తాగునీటిని అందిస్తున్న అధికారులు

గ్రూప్ -I విజేతకు సత్కారం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఒడిశా రాష్ట్రం నిర్వహించిన గ్రూప్-1 పరీక్షల్లో విజేతగా నిలిచి భువనేశ్వర్‌లో ప్రజా సంబంధాల అధికారిగా నియమితులైన నర్సీపట్నం ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం.అభిషేక్‌ని సీఐ సునీల్‌కుమార్, సిబ్బంది శనివారం ఇక్కడ సత్కరించారు. ఇటీవల పదోన్నతిపై ఇక్కడ నియమితులైన అభిషేక్ గ్రూప్ - 1 అధికారిగా బాధ్యతలు చేపట్టడం హర్షణీయమని సీఐ పేర్కొన్నారు. ఎస్సై కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభిషేక్‌ను సత్కరిస్తున్న సీఐ సునీల్‌కుమార్ తదితరులు

యువతా.. దారి తప్పొద్దు

నాతవరం, న్యూస్‌టుడే: యువత గంజాయి లాంటి మాదక ద్రవ్యాల జోలికి పోవద్దని గ్రామీణ సీఐ రేవతమ్మ తెలిపారు. చమ్మచింతలో ఎస్సై తారకేశ్వరావు ఆధ్వర్యంలో శనివారం 'యువతా.. దారి తప్పొద్దంటూ' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నూతన చట్టాలపై అవగాహన కలిగించారు. మాదక ద్రవ్యాల వినియోగంతో ఎన్నో కుటుంబాలు కూలిపోయాయని ఎందరో యువత జీవితాలు బలైనట్టు తెలిపారు ట్రాఫిక్ నియమాలు తెలుసుకోవాలని, హెల్మెట్ వాడడం తప్పనిసరని తెలిపారు. అవగాహన సదస్సులో గ్రామంలో అనేక మంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: అబీద్ కూడలి నుంచి సాయిబాబా గుడికెళ్లే మార్గంలో ఎన్టీఆర్ శుద్ధజలం కేంద్రం ఎదురుగా విద్యుత్తు స్తంభంపై ఎల్ఈడీ దీపం కిందకు వేలాడుతోంది. రద్దీగా ఉండే ఈ మార్గంలో రాత్రివేళ చీకటిలో జనం ఇబ్బంది పడుతున్నారు. - దామోదర దుర్గాప్రసాద్, బొంతువీధి, ✓: సిబ్బందిని పంపించి ఆ దీపాన్ని సరిచేయిస్తాం. పట్టణంలో ఎక్కడైనా వీధి దీపాలు సక్రమంగా వెలగకపోతే సిబ్బంది దృష్టికి తీసుకురావాలి. - రవి, మున్సిపల్ ఎఈఈ, నర్సీపట్నం.

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక కొత్తూరు కూడలి వద్ద బీఎన్‌రోడ్డుపై గుంతలతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతు చేపట్టి సమస్యను పరిష్కరించాలి. - వి.ఎన్.మూర్తి, చోడవరం, ✓: బీఎన్‌రోడ్డుపై ఏర్పడిన గుంతలకు త్వరలోనే మరమ్మతు చేపట్టి రాకపోకలకు పడుతున్న ఇబ్బందులను తొలగిస్తాం. - సత్యప్రసాద్, ఆర్అండ్‌బీ జెఈ చోడవరం

నాతవరం, న్యూస్‌టుడే: నాతవరం నుంచి గునుపూడి వెళ్లే ప్రధాన రహదారిలో నాతవరం వద్ద భారీ రంధ్రం పడింది. దీన్ని తక్షణం పూడ్చక పోతే ప్రమాదాలకు అవకాశముంది. -కె.కల్యాణ్, న్యాయవాది, గునుపూడి, ✓: సమస్యను మేము గుర్తించాం. ఇలాంటి పనులు రెండు చోట్ల చేపట్టాల్సి ఉంది. అంతవరకు ప్రమాద సూచికలు ఏర్పాటు చేస్తాం. - నాయుడు, ఏఈ, ఆర్అండ్‌బీ శాఖ

దశలవారీగా సీసీ కెమెరాల ఏర్పాటు

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం పట్టణంలో దశలవారీగా సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీసు అధికారులు చర్యలు చేపట్టారు. శనివారం లయన్స్ క్లబ్ చోడవరం శాఖ ఆధ్వర్యంలో చీడికాడ రోడ్డులో ఉన్న బాలికల వసతిగృహం వద్ద రోడ్డుపై మూడు కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటిని పోలీస్ ఇన్‌స్పెక్టర్ పి.అప్పలరాజు ప్రారంభించారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు నల్లమిల్లి గని రెడ్డి, ముక్కా రమేష్, ఉగ్గిన నాగబాబు, వేపాడ సత్యనారాయణ, పి.శ్రీనుతోపాటు తెదేపా యువనాయకులు ఎలకా మల్లిబాబు, పప్పు శ్రీను పాల్గొన్నారు.

చీడికాడ రోడ్డులోని బాలికల వసతిగృహం వద్ద కెమెరాలను ప్రారంభించిన ఇన్‌స్పెక్టర్ అప్పలరాజు

మెరుగైన ఫలితాలకే 'సంకల్ప 2026'

రోలుగుంట, న్యూస్‌టుడే: మెరుగైన ఫలితాల సాధనకే 'సంకల్ప 2026' అనే కార్యక్రమానికి ఇంటర్ బోర్డు శ్రీకారం చుట్టిందని జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి డి.వినోద్‌బాబు పేర్కొన్నారు. రోలుగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. 'సంకల్ప 2026' కార్యక్రమం ఎలా అమలవుతుందో తెలుసుకున్నారు. ప్రతి తరగతి గదిని క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. ఇంటర్ పరీక్షలకు సంబంధించి విద్యార్థులు రూపొందించిన ప్రణాళికలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకూ బోధించిన పాఠాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యాపరంగా ఏ స్థాయికి ఎదిగినా తల్లిదండ్రులను, గురువులను విస్మరించకూడదన్నారు. ఇంటర్ ఫలితాల్లో రోలుగుంట జూనియర్ కళాశాలకు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉండగా, వచ్చే 2026 ఫలితాల్లో మరింత మెరుగైన స్థానాన్ని సొంతం చేసుకోవాలన్నారు. ఆయన వెంట స్థానిక ప్రిన్సిపాల్ ఎం.అప్పలరాజు, ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ సాయి ఇతర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

నోటీసు

మహారాజశ్రీ చోడవరం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
EA 20/2022 in EP 25/2017 in OS 154/2016

బిట్వీన్:
అమ్మిరెడ్డి జగ్గారావు .....వేలందారు / డిక్రీహోల్డరు
మరియు
వాయిలాడ ప్రకాశరావు వగైరాలు ..రెస్పాండెంట్లు / JDr's
To
R4 వాయిలాడ సత్తిబాబు S/o లేటు ప్రకాశరావు
R5 వాయిలాడ శ్రీను S/o లేటు ప్రకాశరావు
ఇద్దరు నివాసం కాపువీధి, 7వ వార్డు, నర్సీపట్నం గ్రామం & మండలం అనకాపల్లి జిల్లా
R6 తాటిశెట్టి ఉమా W/o. శ్రీను
D.No. 146, B.C. Colony, గురువందలపాలెం రోడ్డు
నర్సీపట్నం గ్రామం, మండలం, అనకాపల్లి జిల్లా
ఆను వార్లకు తెలియపర్చునది ఏమనగా పై నెంబరు దరఖాస్తులో 1వ Jdr కు మిమ్ములను వారసులుగా రికార్డు చేయుంచి Sale Certificate దాఖలా Propertyను వేలందారు/Dhr కు సింబాలికల్ డెలివరీ చేయించి కోరి పై నెంబరు వేలందారు/Dhr పైనెంబరు పిటిషన్ దాఖలు చేసియున్నందున అందు విషయమై మీకు ఎట్టి ఆక్షేపణలుయున్నచో తేది. 2-12-2025 దీని కోర్టువారి ఎదుట ఉదయం 10.30నిలకు హాజరు అయి స్వయంగాగానీ వకీలు ద్వారా గానీ మనవి చేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు విమర్శించి తీర్మానించబడుగునని యిందుమూలంగా తెలియపర్చడమైనది.

శ్రీ బి.వి.బి. జగన్నాధరావు
వేలందారు/డిక్రీ హోల్డర్ తరఫు అడ్వకేట్
చోడవరం

చోడవరం
తేది. 28-11-2025

(c) eenadu

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1 ఆంధ్ర కింగ్ తాలూకా
స్క్రీన్-2 - రాజు వెడ్స్ రాంబాయి



ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

మర్యాదపూర్వక కలయిక

పెందుర్తి, న్యూస్‌టుడే: విశాఖ పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం విమానాశ్రయంలో ఆయనకు పంచకర్ల స్వాగతం చెప్పి పుష్పగుచ్ఛాన్ని అందించారు. అనంతరం పవన్ కల్యాణ్ పర్యటనలో పాల్గొన్నారు.

పెందుర్తి

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: ముత్యమాంబ కాలనీ కొండవాలు ప్రాంతంలోని కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. మురుగు పారుదల నిలిచిపోయింది. - రామారావు ✓: సిబ్బందితో పూడిక తొలగించేలా చూస్తాం. - ప్రసాదరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం స్వయంభువరంలోని పాఠశాల భవనం నిరుపయోగంగా ఉండడంతో పాటు శిథిలావస్థకు చేరుకుంది. ఈ భవనాన్ని కూల్చివేయాలి. - ప్రకాశ్ ✓: సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం. - రమేశ్‌నాయుడు, ఎంపీడీవో, పరవాడ

పట్టుఖో.. పాయింట్ తెచ్చుఖో..

లంకెలపాలెం (పరవాడ), న్యూస్‌టుడే: "స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో లంకెలపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి అండర్-14 ఖోఖో పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. ఆదివారం ఉదయం సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు నిర్వహించి విజేతలకు బహుమతులు అందిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రౌతు నాగేశ్వరరావు, ఎస్‌జీఎఫ్ ప్రతినిధులు తెలిపారు. పోటీలకు హాజరైన పలువురు క్రీడాకారులను 'న్యూస్‌టుడే' పలకరించగా వారి అభిప్రాయాలను ఇలా వ్యక్తం చేశారు."

హోరాహోరీగా తలపడుతున్న క్రీడాకారులు

■ **పోలీసు అధికారి కావాలని:** ఇచ్ఛాపురం మున్సిపల్ హైస్కూల్లో 7వ తరగతి చదువుతున్నా. తండ్రి తుంబ నాధం రైతు, తల్లి ధనలక్ష్మి గృహిణి. జిల్లా స్థాయిలో సత్తాచాటి రాష్ట్ర పోటీలకు హాజరయ్యా. లంకెలపాలెం మైదానం బాగుంది. కిందపడినా ఎటువంటి గాయాలు కాకుండా తీర్చిదిద్దారు. సౌకర్యాలు బాగున్నాయి. రెండేళ్లుగా ఖోఖో ఆడుతున్నా. గతేడాది గుంటూరులో జరిగిన రాష్ట్ర పోటీల్లో ద్వితీయ స్థానం సాధించా. పోలీసు అధికారి కావడమే లక్ష్యం. **- జి.యామిని, శ్రీకాకుళం జిల్లా**

■ **జాతీయ స్థాయిలో రాణిస్తా:** చిన్నతనం నుంచి ఖోఖో ఆటపై ఇష్టం పెంచుకున్నా. నాన్న శంకరరావు కార్మికుడు. తల్లి పార్వతి గృహిణి. ఆనందపురం మండలం సిర్లపాలెం ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నా. 2024లో గుంటూరులో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ ఖోఖో పోటీల్లో తృతీయ స్థానం సాధించి మహారాష్ట్రలో జరిపిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నా. ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో రాణించి ప్రస్తుతం లంకెలపాలెంలో జరుగుతున్న రాష్ట్ర పోటీల్లో పాల్గొన్నా. ఇక్కడి మైదానంలో వసతులు బాగున్నాయి. **- ఆర్.శృతిక, విశాఖ బాలికల జట్టు కెప్టెన్**



■ **ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో:** స్వగ్రామం చిత్తూరు దరి బంగారుపాలెం. ఏపీ గిరిజన సంక్షేమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నా. తండ్రి గోవిందరావు కూలీ. తల్లి శైలజ టైలరింగ్ చేస్తారు. నాలుగేళ్లుగా ఖోఖో ఆడుతున్నా. జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్ర పోటీలకు లంకెలపాలెం వచ్చి ఆడుతున్నా. శ్రీకాకుళం, కృష్ణా జట్లపై విజయం సాధించాం. గతంలో చిత్తూరులో నిర్వహించిన రాష్ట్ర పోటీల్లో ప్రథమ, గుంటూరులో తృతీయ స్థానం సాధించి జార్ఖండ్‌లో జరిగిన జాతీయ పోటీల్లో పాల్గొన్నా. **- ఎస్.బద్రీనాథ్, చిత్తూరు జిల్లా**

■ **వసతులు బాగున్నాయి:** కర్నూలు నుంచి పోటీలకు వచ్చా. ఆత్మకూరు హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్నా. తండ్రి రాంబాబు, తల్లి లక్ష్మీదేవి వ్యవసాయం చేస్తారు. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఖోఖో ఆడుతున్నా. ఇటీవల జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో రాణించి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నా. గతేడాది చిత్తూరులో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం సాధించా. సమయానికి తాగునీరు, అల్పాహారం, భోజనాలు, స్నాక్స్ అందిస్తున్నారు. **- ఎం.హర్షవర్ధన్, కర్నూలు జిల్లా**

వ్యక్తిత్వ వికాసంతో ఉన్నత జీవనం

పెందుర్తి, న్యూస్‌టుడే: యువత వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవడం ద్వారా ఉన్నతమైన జీవితాన్ని సాగించవచ్చునని పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ పేర్కొన్నారు. అఖిల భారత వివేకానంద యువ మహా మండలి విశాఖ శాఖ, పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం యువతకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సీఐ సతీశ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని యువతకు సందేశమిచ్చారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.చంద్రశేఖర్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఏబీవీవైఎం కేంద్ర కార్యవర్గ సభ్యులు అరుణబ్‌సేన్ గుప్తా, ప్రశాంత చక్రవర్తి 'శీల నిర్మాణం - వ్యక్తిత్వ నిర్మాణం' అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులు గోవిందరావు, చిరంజీవి, మునిస్వామి, వెంకటరావు, యశ్వంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్

మేరీమాత మందిర నిర్మాణానికి శంకుస్థాపన

చింతగట్ల(వేపగుంట), న్యూస్‌టుడే: కులం, మతం ఏదైనా అంతా ఐకమత్యంగా ఉండటం ముఖ్యమని ఏపీ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్, పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ అన్నారు. చింతగట్లలో స్థానిక క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న మేరీమాత పుణ్యక్షేత్ర మందిరానికి శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఏ మందిరానికైనా ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్మాణం కొనసాగించాలని భక్తులకు సూచించారు. సర్పంచి గనిశెట్టి వెంకటలక్ష్మి, జెడ్పీ మాజీ ఫ్లోర్‌లీడర్ రెడ్డినాయుడుబాబు, క్రైస్తవ మతపెద్ద తోమస్‌రెడ్డి, మార్కెటింగ్ ఛైర్మన్ ఆడారి జ్యోతి, మండల తెదేపా ప్రధాన కార్యదర్శి గనిశెట్టి కనకరాజు, ఎంపీటీసీ నందవరపు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో పాల్గొన్న గండి బాబ్జీ, గనిశెట్టి వెంకటలక్ష్మి తదితరులు

పల్లెల్లో సమస్యల పరిష్కారానికి హామీ: ఎమ్మెల్యే

పెందుర్తి, న్యూస్‌టుడే: పల్లెల్లో సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. 'మన పల్లెకు - మన ఎమ్మెల్యే' కార్యక్రమంలో భాగంగా శనివారం పెందుర్తి మండలంలోని వి.జుత్తాడ, ఎస్‌ఆర్‌పురం పంచాయతీల్లో ఎమ్మెల్యే పర్యటించి గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లోని సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వాటి పరిష్కారానికి ఆయన హామీ ఇచ్చారు. ఎస్‌ఆర్‌పురంలో డ్వాక్రా మహిళలకు మంజూరైన రుణాలకు సంబంధించి పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెందుర్తి తహసీల్దార్ ఐ.వెంకటఅప్పారావు, ఎంపీడీవో గుండు అప్పలరాజు, వివిధ శాఖల అధికారులు, ఎస్‌ఆర్‌పురం సర్పంచి మాది విజయలక్ష్మి, భాజపా కిసాన్ మోర్చా రామునాయుడు, మండల తెదేపా అధ్యక్షుడు కనిగంటి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

దువ్వపాలెంలో సమస్యలను ఎమ్మెల్యేకు వివరిస్తున్న మహిళలు

ఉత్సాహంగా విద్యార్థుల విహారయాత్ర

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తిలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థుల విహారయాత్ర శనివారం ఉత్సాహంగా జరిగింది. ప్రిన్సిపల్ తారకేశ్వరరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నర్సరీ నుంచి తొమ్మిదో తరగతి వరకు విద్యార్థులను నగరంలోని శివాజీపార్కు సందర్శనకు తీసుకెళ్లారు. దీనిలో భాగంగా బాల బాలికలకు వేర్వేరుగా ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

విహారయాత్రలో పాల్గొన్న విద్యార్థులు

జాతీయ కరాటే పోటీలకు ఎంపిక

చినముషిడివాడ(పెందుర్తి), న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన ఎస్‌జీఎఫ్ క్రీడల్లో జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ శారదానగర్ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి రవికిశోర్ ఉత్తమ ప్రదర్శన చేశాడు. ఆ మేరకు శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు శానాపతి వసంత ఘనంగా సత్కరించారు. ఏడో తరగతి చదువుతున్న రవికిశోర్ రాష్ట్ర స్థాయిలో సత్తాచాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని ఉప్పులూరి శ్రీవాణి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రవికిశోర్‌ను సత్కరిస్తున్న కార్పొరేటర్ వసంత, ఉపాధ్యాయులు

గీతాజయంతి వేడుకలకు భారీ ఏర్పాట్లు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట పరిసర ప్రాంతాల్లో ఎన్జీవో కాలనీలో ఈనెల 1న సోమవారం గీతా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ భారీ ఏర్పాట్లు చేస్తోంది. వేడుకల సందర్భంగా అన్ని ఆలయాలను సర్వాంగ సుందరంగా అలంకరిస్తున్నారు. ఆరోజు ఉదయం 6 గంటల నుంచే స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు జరుపనున్నారు.

అలంకరణలో శ్రీకృష్ణ భగవానుడు

సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ నవనీత్‌కౌర్‌ను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

ఘనంగా పాఠశాల క్రీడా దినోత్సవం

ఆర్.ఆర్.వెంకటాపురం(వేపగుంట), న్యూస్‌టుడే: ఆర్.ఆర్.వెంకటాపురంలోని ఆళ్వార్ పాఠశాలలో వార్షిక క్రీడాదినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ నవనీత్‌కౌర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, మార్షల్ ఆర్ట్స్, మార్చ్‌ఫాస్ట్, ఫీల్డ్ ఈవెంట్స్, పరుగు పోటీలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళాశాల కోఆర్డినేటర్ భగవాన్ పర్యవేక్షణలో జరిగిన వేడుకల్లో డైరెక్టర్ హర్షిత, ప్రిన్సిపల్ విజయకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విజేతలకు ముఖ్యఅతిథి నవనీత్‌కౌర్ చేతులమీదుగా బహుమతులు అందజేశారు.

విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు

శ్రీనివాసుడికి వైభవంగా తోమాల సేవ

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసుడికి శనివారం తోమాల సేవ ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు మహర్షి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు వేదమంత్రాల నడుమ శ్రీవారికి ప్రాతఃకాల పూజలు జరిపారు. వివిధ వర్ణాల పూలమాలలతో అలంకరించి సుప్రభాతంతో మేల్కొలిపి ధూపదీప సేవలు చేసి విశేష నివేదనలు సమర్పించారు. మేయర్ పీలా శ్రీనివాసరావు సతీసమేతంగా కలియుగ దైవాన్ని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులు అధికసంఖ్యలో ప్రత్యేక పూజల్లో పాల్గొని దర్శించుకున్నారు. మరికొందరు భక్తులు తులాభారం మొక్కులు చెల్లించుకున్నారు.

వేంకటాద్రిపై నిర్వహించిన తోమాల సేవలో పాల్గొన్న భక్తులు

శ్రీవారి సన్నిధిలో మేయర్ పీలా శ్రీనివాసరావు దంపతులు

వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ఈ.బోనంగి పార్వతీపురం వాసులు కొలిచే వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ సందర్భంగా అభిషేకాలు, గోత్రనామాలతో అర్చనలు జరిపారు. భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపన్యాస కళతో వ్యక్తిత్వ వికాసం

'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

పోటీల్లో పాల్గొన్న రవీంద్ర భారతి విద్యార్థులు, బహుమతులందిస్తున్న జీఎం రమ్య, ఉపాధ్యాయులు

పెందుర్తి, న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్న వయసు నుంచే ఉపన్యాస కళను సాధన చేయడం ద్వారా వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని సుజాతనగర్ రవీంద్రభారతి పాఠశాల జీఎం కె.రమ్య, చినముషిడివాడ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని సీహెచ్ కవిత పేర్కొన్నారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల్లో శనివారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై విద్యార్థులు పోటాపోటీగా ప్రసంగించారు. రవీంద్రభారతి పాఠశాల విద్యార్థులు జీవీ శరణ్(ప్రథమ), ఎన్.పూజిత(ద్వితీయ), ఎం.భవ్య(తృతీయ) స్థానాల్లో నిలిచారు. విజేతలకు జీఎం రమ్య, ప్రిన్సిపల్ జి.సాయిబిందు, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో విద్యార్థులు ఆర్.కవిత(ప్రథమ), ఎన్.హర్షిత(ద్వితీయ), బి.ప్రణీతశ్రీ(తృతీయ) స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయిని సీహెచ్.కవిత, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

పోటీల్లో పాల్గొన్న ఇండియన్ స్ప్రింగ్స్ విద్యార్థులు; విజేతలకు బహుమతులందిస్తున్న ప్రధానోపాధ్యాయిని కవిత, ఉపాధ్యాయులు

చదువు బీటెక్.. వ్యాపారం గంజాయి..

పెందుర్తి, న్యూస్‌టుడే: బీటెక్ చదువుకుని.. ప్రేమించిన యువతిని వివాహం చేసుకున్న ఓ యువకుడు అందమైన జీవితాన్ని వదులుకుని గంజాయికి బానిసై జైలు పాలయ్యాడు. దీనికి సంబంధించి పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నరవలో నివాసముంటున్న స్వర్ణపూడి సంపత్ సాయి శ్రీరామ్ మణికంఠ మారుతి(31) హైదరాబాద్‌లో బీటెక్ చదివాడు. అక్కడే ఓ యువతిని ప్రేమించి వివాహం చేసుకున్నాడు. అనంతరం అతడు గంజాయికి బానిస కావడంతో ఏడాది క్రితం భార్యాభర్తలు విడిపోయారు. అనంతరం విశాఖ రైల్వే స్టేషన్ సమీపంలో సాధువుల వద్ద గంజాయి కొనుగోలు చేసి పీల్చేవాడు. ఈ ఏడాది ఫిబ్రవరిలో కుంభమేళా కోసం కాశీ వెళ్లిన సంపత్‌కు ఒడిశా రాష్ట్రం రాయగడకు చెందిన గణేశ్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. గంజాయి కావాలంటే రాయగడ రావాలని అతను సూచించారు. దీంతో సంపత్ తరచూ రాయగడ వెళ్లి గంజాయి తీసుకొచ్చి ఇక్కడ విక్రయించి జల్సాలు చేసేవాడు. విశ్వసనీయ సమాచారం మేరకు పెందుర్తి పోలీసులు నిఘా పెట్టారు. నరవలోని పాఠశాల సమీపంలో శుక్రవారం బ్యాగుతో సంచరిస్తున్న సంపత్ పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించాడు. ఎస్సై దేముడునాయుడు, సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకుని 1.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

గంజాయి రవాణా చేస్తున్న యువకుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

పార్టీ బలోపేతానికి సన్నాహక సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఏఐసీసీ సంయుక్త కార్యదర్శి పాలక్‌వర్మ

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సంస్థాగతంగా చర్యలు చేపట్టనున్నట్లు ఏఐసీసీ సంయుక్త కార్యదర్శి పాలక్‌వర్మ పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం శనివారం చినముషిడివాడ సప్తగిరినగర్‌లోని గౌరీ కల్యాణ మండపంలో నిర్వహించారు. అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు మీసాల సుబ్బన్న ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఏఐసీసీ కోఆర్డినేటర్ సుశాంత్ మిశ్ర, పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి బోడ వెంకట్ పాల్గొని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో బలంగా ఉన్న నాయకులను జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోవడం కోసం ఈ సమావేశం నిర్వహించి నాయకుల అభిప్రాయాలు తీసుకున్నట్లు పెందుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ విన్నకోట రాము తెలిపారు.

ఆలయాలకు సామగ్రి వితరణ

పరవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ పరిధి తాడికాలనీ, పెదతాడి గ్రామాల్లోని ఆలయాలకు శనివారం రాంకీ ఫౌండేషన్ యాజమాన్యం సీఎస్ఆర్‌లో భాగంగా ఇన్వర్టర్లు, మైక్, సౌండ్‌బాక్స్‌లు, స్పీకర్లు వితరణ చేశారు. విశాఖ ఫార్మాసిటీ సంస్థ ప్రతినిధి గిరిధర్ ముఖ్య అతిథిగా విచ్చేసి వీటిని గ్రామస్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముమ్ముందు విశాఖ ఫార్మాసిటీ సహకారంతో రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ శ్రీకాంత్, మాజీ ఎంపీపీ మాదంశెట్టి నీలబాబు, మాజీ సర్పంచి బొద్దపల్లి అప్పారావు, నాయకులు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థులకు సామగ్రి అందజేస్తున్న విశాఖ ఫార్మాసిటీ డీజీఎం గిరిధర్

డివిజన్ క్రీడా పోటీలకు ఉపాధ్యాయుల ఎంపిక

సబ్బవరం న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు సబ్బవరం మండల స్థాయిలో ఉపాధ్యాయుల క్రీడా పోటీలు స్థానిక ప్రతిభా విద్యాలయం మైదానంలో శనివారం ప్రారంభమయ్యాయి. పోటీలను ఎంఈవో ఎస్.లక్ష్మణరావు ప్రారంభించారు. పురుషుల ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు, మహిళా ఉపాధ్యాయులకు త్రోబాల్ పోటీలు నిర్వహించారు. క్రికెట్‌కు 16 మందిని, త్రోబాల్‌కు 16 మంది ఎంపిక చేయడం జరిగిందని ఎంఈవో లక్ష్మణరావు తెలిపారు. వీరు డివిజన్ స్థాయిలో డిసెంబరు 13, 14 తేదీల్లో అనకాపల్లిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు.

డివిజన్ స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన మహిళా ఉపాధ్యాయులు

రక్తదాన శిబిరానికి స్పందన

పెందుర్తి, న్యూస్‌టుడే: పార్వతీపురం మన్యం జిల్లా వైకాపా పరిశీలకుడు శరగడం చినఅప్పలనాయుడు పుట్టినరోజు సందర్భంగా చినఅప్పలనాయుడు యువసేన ఆధ్వర్యంలో శనివారం పెందుర్తిలో ఉచిత కంటి వైద్య, రక్తదాన శిబిరం నిర్వహించారు. రోటరీ రక్తనిధి కేంద్రం ప్రతినిధులు హాజరై 42 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. తొలుత చినఅప్పలనాయుడు కేకు కోసి వేడుకలు చేశారు. మాజీ ఎమ్మెల్యేలు అన్నంరెడ్డి అదీప్‌రాజ్, కరణం ధర్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలకు ధ్రువపత్రం అందిస్తున్న చినఅప్పలనాయుడు

హోరాహోరీగా ఖోఖో

పాయింట్ కోసం గాలిలో తేలి ఇలా..

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం లంకెలపాలెం జెడ్పీ పాఠశాల మైదానంలో జరుగుతున్న అండర్-14 ఎస్‌జీఎఫ్ ఖోఖో పోటీలు ఫ్లడ్‌లైట్ల వెలుగుల్లో హోరాహోరీగా సాగుతున్నాయి. శనివారం సెమీ ఫైనల్స్‌కు జట్ల ఎంపిక చేసినట్లు ప్రధానోపాధ్యాయులు రౌతు నాగేశ్వరరావు పేర్కొన్నారు. బాలికల విభాగంలో విశాఖపట్నం, చిత్తూరు, విజయనగరం, శ్రీకాకుళం జట్లు సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి. బాలుర విభాగంలో గుంటూరు, శ్రీకాకుళం, విశాఖపట్నం, ప్రకాశం, కర్నూలు, తూర్పుగోదావరి, చిత్తూరు, కడప జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాయని ప్రధానోపాధ్యాయుడు తెలిపారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

పరవాడ, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని పరవాడ సీఐ మల్లికార్జునరావు అన్నారు. జీవీఎంసీ 85వ వార్డు పరిధి మంత్రిపాలెం నిస్ట్ కళాశాలలోని విద్యార్థులకు నోడ్రగ్స్, సైబర్ నేరాలు, రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై శనివారం ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రహదారి భద్రతతో పాటు ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సహకారం అందించాలన్నారు. చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐ మల్లికార్జునరావు

ఈహెచ్ఎస్ కమిటీపై హర్షం

పెందుర్తి, న్యూస్‌టుడే: ఈహెచ్ఎస్ అమలులో సమస్యల పరిష్కారానికి మార్గాలను అన్వేషించడానికి ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేయడం పట్ల ప్రభుత్వ పింఛనుదారుల సంఘం పెందుర్తి యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు అల్లం కృష్ణారావు, వై.కామరాజు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కమిటీ నిర్ణీత సమయంలోగా జిల్లా కేంద్రాలను సందర్శించి పింఛనుదారులు, ఉద్యోగ సంఘాలను ఆహ్వానించి వారి అభిప్రాయాలు తీసుకోవాలని కోరారు.

పదో తరగతి పరీక్షా రుసుము గడువు పెంపు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: పదోతరగతి పరీక్షా రుసుము చెల్లింపు గడువును డిసెంబర్ 6వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమకుమార్ తెలిపారు. నవంబరు 30వ తేదీతో ముగిసినప్పటికీ పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని గడువు పొడిగించినట్లు పాఠశాల విద్యాశాఖ నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. అన్ని మండలాల విద్యాశాఖాధికారులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమాచారాన్ని పంపించాలన్నారు. రూ.50 అపరాధ రుసుముతో డిసెంబర్ 9 వరకు, రూ.200 అపరాధ రుసుముతో డిసెంబర్ 12 వరకు, రూ.500 అపరాధ రుసుముతో డిసెంబర్ 15 వరకు ఫీజు చెల్లించవచ్చన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు కృషి

సబ్బవరం, న్యూస్‌టుడే: ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ రత్నప్రకాష్ అన్నారు. కళాశాలలో శనివారం రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధి నివారణ అనే అంశంపై వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల యువతకు అవగాహన కల్పించేలా ఎప్పటికప్పుడు సదస్సులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు వి.రామకృష్ణ, కె.రజని, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి లెక్కల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతాల్లో ప్రవేశాలకు ఇంటిగ్రేటెడ్ కార్డు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు పర్యాటక ప్రాంతాలను సందర్శకులకు మరింత చేరువ చేసేందుకు కొత్తగా ఇంటిగ్రేటెడ్ కార్డును ప్రవేశపెడుతున్నామని సంస్థ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్, కమిషనర్ తేజ్‌భరత్ తెలిపారు.

విద్యా ప్రమాణాల పెంపుదలకు చర్యలు

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న డైట్ అధ్యాపకురాలు శోభారాణి, ఎంఈవో సువర్ణ

పెందుర్తి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి అయిదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుదలకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తుందని భీమిలి డైట్ అధ్యాపకురాలు శోభారాణి పేర్కొన్నారు. జీవీఎంసీ 96వ వార్డు పెందుర్తి పరిధి దొగ్గవానిపాలెం మండల పరిషత్ పాఠశాలలో శనివారం జీఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా బేస్‌లైన్ టెస్ట్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో కె.సువర్ణ, సీఆర్ఎంటీ దుర్గాప్రసాద్, ప్రధానోపాధ్యాయిని బి.భాగ్యవతి, ఉపాధ్యాయుడు నూకాచారి పాల్గొన్నారు.

లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాటం

ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు

వి.జుత్తాడ(పెందుర్తి), న్యూస్‌టుడే: సమాజంలో లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతామని మహిళలు ప్రతిజ్ఞ చేశారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో శనివారం పెందుర్తి మండలం వి.జుత్తాడ గ్రామంలో లింగ వివక్షకు వ్యతిరేక జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. వెలుగు ఏపీఎం పద్మావతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు అనంతపురం

ఫల సంరక్షణతో అరటికి నాణ్యత

- రైతులకు అవగాహన కల్పించనున్న ఉద్యాన శాఖ
- ప్రోత్సాహకంగా హెక్టారుకు రూ.25 వేలు రాయితీ

అరటి మొగ్గకు ఇంజక్షన్ వేస్తూ..

ఈనాడు, అనంతపురం: ఉత్తర భారతంలో అరటి సాగు విస్తీర్ణం పెరగడం, రాష్ట్రంలో అకాల వర్షాలతో పంట నాణ్యత దెబ్బతినడంతో మన రైతులు పండించిన ఉత్పత్తికి డిమాండ్ తగ్గిపోయింది. ఫలితంగా ధరలు క్షీణించి తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో అరటి రైతుల్ని ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. అనంత జిల్లాలో ఫల సంరక్షణ (ఫ్రూట్ కేర్) ద్వారా దిగుబడిలో నాణ్యత పెంచి తద్వారా మంచి ధరలు వచ్చేలా చేయడం కోసం ప్రత్యేక శిక్షణ ఇవ్వనుంది. అరటి పండించే గ్రామాలను ఎంపిక చేసి ఉద్యాన అధికారులు, శాస్త్రవేత్తల ద్వారా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఫ్రూట్ కేర్ ప్రక్రియ పూర్తిస్థాయిలో చేసిన రైతులకు రూ.25 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించనున్నారు.

జిల్లాలో అరటి సాగు ఇలా..	
విస్తీర్ణం	35,000 ఎకరాలు
రైతులు	12,406
ఏటా దిగుబడి	3.7 లక్షల టన్నులు

రూ.3 కోట్లు మంజూరు

గతంలో ప్రైవేటు ఏజెన్సీ ద్వారా ఫ్రూట్ కేర్ ప్రక్రియ చేపట్టేవారు. ప్రభుత్వం.. ప్రైవేటు కంపెనీకి డబ్బులు చెల్లించేది. కొన్నేళ్లుగా ఫ్రూట్ కేర్ చేపట్టే రైతులకే నేరుగా రాయితీ సొమ్ము అందిస్తున్నారు. ఫలసంరక్షణకు హెక్టారుకు రూ.55 వేలు అవుతుండగా సర్కారు రూ.25 వేలు చొప్పున రాయితీ ఇస్తోంది. జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 1500 హెక్టార్లకు రాయితీ ఇచ్చేందుకు అనుమతిచ్చారు. ఇందుకు గాను రూ.3.82 కోట్లు మంజూరు చేశారు.

ఏమి చేయాలి?

- మొగ్గ నిర్దిష్ట దశలో ఉన్నప్పుడు పైనుంచి పావువంతు కిందకు డెల్టామేత్రిన్ 2.8 ఈసీ మందును లీటరు నీటిలో ఒక ఎంఎల్ చొప్పున కలిపి 80 ఎంఎల్ నుంచి 100 ఎంఎల్ ద్రావణాన్ని ఇంజక్షన్ రూపంలో ఇవ్వాలి.
- గెల చివరన మగ పువ్వును తొలగించాలి. అరటి కాయల ముచ్చిక వద్ద ఉన్న ఆడపూల అవశేషాలను తీసేయాలి. గెలలో చివరి ఒకటి లేదా రెండు హస్తాలను తొలగించాలి. దీనివల్ల గెలలోని మిగతా హస్తాలు పూర్తిగా తయారవుతాయి. గెల కిందకు వంగిన తర్వాత కోటాకుతో కప్పాలి.
- గెలలను రసం పీల్చే పురుగుల నుంచి కాపాడేందుకు అధికారుల సూచన మేరకు 5 విడతల్లో క్రిమిసంహారక మందులు పిచికారీ చేయాలి.
- గెలలు పూర్తిగా విచ్చుకున్న తర్వాత 2 శాతం రంధ్రాలు ఉన్న తెలుపు రంగు పాలిథిన్ సంచులను తొడగాలి.
- సీగటోక ఆకుమచ్చ తెగుళ్ల నివారణకు మందులు పిచికారీ చేసుకోవాల్సి ఉంటుంది.
- ఈ ప్రక్రియను అధికారులు ఎప్పటికప్పుడు రికార్డు చేసి పూర్తయిన తర్వాతనే రాయితీ మొత్తాన్ని రైతులకు జమ చేస్తారు.

ఉమ్మడి గృహసీమ

నార్పల మండలం గడ్డంనాగేపల్లి గ్రామంలో ఆరుగురు అన్నదమ్ములు కలిసి ఒకే చోట ఇళ్ల సముదాయాన్ని నిర్మించారు. రేగిటి చినబాలప్ప, దుబ్బబాలప్ప, పెద్దరాముడు, చినరాముడు, పెద్దకొండయ్య, చినకొండయ్య సోదరులు. ఎప్పటికీ కలిసుండాలి.. కలకాలం ఉమ్మడి కుటుంబంగా కొనసాగాలని సంకల్పించారు. ఈ మేరకు 1984లో ఒకటిన్నర ఎకరాలో ఇళ్ల సముదాయాన్ని నిర్మించారు. వాటికి 72 వాకిళ్లు ఉన్నాయి. కుటుంబ సభ్యులు 80 మంది కాగా వారిలో కొందరు లేరు.. మరికొందరు చదువు, ఉద్యోగరీత్యా ఇతర ప్రాంతాల్లో ఉన్నారు. ప్రస్తుతం 60 మంది వరకు ఇక్కడున్నారు. దీన్ని చూస్తే ఉమ్మడి కుటుంబాలకు ఆ రోజుల్లో ఎంతో విలువ ఇచ్చేవారో అవగతమవుతోంది. **-ఈనాడు, అనంతపురం, న్యూస్‌టుడే, నార్పల**


ప్రజాప్రజాప్రతినిధి ఇంటి వద్ద వాగులో నిర్మించిన రక్షణగోడ ఇదే..

ప్రజాప్రతినిధి అధికార దుర్వినియోగం

కూతలేరు వాగు ఆక్రమణ, రక్షణ గోడ నిర్మాణం

నార్పల, న్యూస్‌టుడే: నార్పల మేజర్ పంచాయతీ స్థానిక ప్రజాప్రతినిధి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. కూతలేరు వాగు స్థలాన్ని ఆక్రమించడమే కాకుండా పంచాయతీ నిధులతో తన ఇంటి పక్కగా రక్షణ గోడ నిర్మించడంపై గ్రామస్థులు మండిపడుతున్నారు. నార్పలలో శేఖర్ పాఠశాల సమీపంలో కూతలేరు వాగు పక్కనే ఆ ప్రజాప్రతినిధి ఇల్లు ఉంది. ఈ వాగు కిలోమీటరు మేర ప్రవహిస్తుంది. దీనికిరువైపులా వందలాది ఇల్లు ఉన్నాయి. ముందుగా ప్రజల ఇళ్లకు రక్షణ గోడ నిర్మించకుండా తన సొంత ఇంటికి కట్టుకోవడాన్ని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు సేవ చేస్తానంటూ పంచాయతీ ఎన్నికల్లో గెలిచి తన స్వార్థ ప్రయోజనాలకు అధికారాన్ని ఉపయోగించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై పంచాయతీ కార్యదర్శి శ్యామలను వివరణ కోరగా, పంచాయతీ నిధులతోనే రక్షణ గోడ నిర్మించినట్లు చెప్పారు. వాగు ఆక్రమించిన విషయం తనకు తెలియదని వివరించారు.

నిలువునా ముంచేసిన కిలేడీ

- స్వయంశక్తి సంఘాల సభ్యుల్ని నమ్మించి మోసం
- రూ.2.50 కోట్లతో పరారీ

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: స్వయంశక్తి సంఘాల సభ్యులను నమ్మించి నిలువునా మోసం చేసింది యానిమేటర్. డ్వాక్రా సంఘాల లెక్కలు రాస్తూ అందరికీ కుచ్చుటోపీ పెట్టింది. పైసా పైసా కూడబెట్టుకున్న వారి సొమ్ములు జమ చేసుకుని ఉడాయించింది. రాత్రికి రాత్రే ఆ కిలాడీ మహిళ కనబడకుండా అదృశ్యమైంది. ఆమెకు అప్పులు ఇచ్చిన, చిట్టీలు కట్టిన మహిళలు లబోదిబోమంటున్నారు. పక్కా ప్రణాళిక ప్రకారం ఇంటిని సైతం తనఖా పెట్టి చడీచప్పుడు లేకుండా పారిపోయింది. ఏకంగా రూ.2.50 కోట్లు పోగు చేసుకుని కనపడకుండా వెళ్లిపోవడంతో బాధితులు విలపిస్తున్నారు. 150 మంది మహిళలు మోసపోయారు. ఒక్కొక్కరిది ఒక్కొక్కగాథ. చీటీలు కట్టి కొందరు.. అప్పులు ఇచ్చి మరికొందరు.. బ్యాంకు రుణాలు ఆమె ఖాతాకు జమ చేసి మరికొందరు నష్టపోయారు. ఆ మహిళ పేరు ఆదిలక్ష్మి. అనంతపురం గ్రామీణ మండలం నందమూరినగర్ గ్రామైక్య సంఘంలో యానిమేటర్‌గా పనిచేస్తోంది.

చీటీల ద్వారా రూ.1.50 కోట్లు

డ్వాక్రా మహిళలు బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని నెలనెలా కంతులు చెల్లిస్తూ ఉంటారు. సంఘాల్లో రుణాలు అవసరం లేని వారి అనుమతితో యానిమేటర్ ఆదిలక్ష్మి తన ఖాతాకు మళ్లించుని అప్పుడప్పుడు కొంత వడ్డీ ఇచ్చేది. ఇలా 30మంది మహిళల పేర్లపై రూ.40 లక్షల వరకు నొక్కేసింది. బ్యాంకుకు అప్పు చెల్లించాల్సింది మాత్రం డ్వాక్రా మహిళలే.

- ఆదిలక్ష్మి చీటీలు కూడా నిర్వహించేది. రెక్కల కష్టం, వృద్ధాప్య, వితంతు పింఛన్లు పొందేవారంతా ఆమె దగ్గరే చీటీలు వేసేవారు. వీటిని ఎత్తకుండా ఆమెకే వడ్డీకి ఇచ్చి మోసపోయారు. నెలకు మూడు చీటీలు నడుపుతూ పాటపాడిన అనేక మందికి డబ్బులు ఇవ్వకుండా ఉడాయించింది.

యానిమేటర్ ఆదిలక్ష్మి ఇంటివద్ద బాధిత మహిళలు

నిందితురాలు

అప్పులు సైతం ఇచ్చారు..

ఆదిలక్ష్మికి కొందరు వడ్డీ కోసం అప్పులు కూడా ఇచ్చారు. చాలామంది మహిళలు రూ.లక్ష నుంచి 6 లక్షల వరకు అప్పులు ఇచ్చారు. ఈ మొత్తం రూ.60 లక్షల వరకు ఉందని వెల్లడైంది. విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈమె చేస్తున్న మోసాలు డీఆర్‌డీఏ అధికారులకు తెలిసినా చర్యలు తీసుకోలేదు.

రూ.13 లక్షలు ఇచ్చా.. - ప్రభావతి, నందమూరినగర్

ఆదిలక్ష్మికి చీటీల రూపంలో రూ.7 లక్షలు, అప్పుల రూపంలో రూ.6 లక్షలు ఆమెకు ఇచ్చాను. కుమారుల ఉద్యోగాల కోసం కూడబెట్టిన సొమ్మునంతా ఇచ్చి వంచనకు గురయ్యా.

కష్టం చేసి కూడబెట్టుకున్నది - సావిత్రి, దినసరి కూలీ

కూలినాలి చేసుకుని కూడబెట్టుకున్న సొమ్ము లక్ష్మీ యానిమేటర్‌కు ఇచ్చాను. బ్యాంకు ద్వారా తాము తీసుకున్న రుణం ఆమె తీసుకుంది. రూ.1.50 లక్షల వరకు ఆమె తీసుకుంది. అధికారులు ఆమె ఆచూకీ కనుగొని సొమ్మును ఇప్పించాలని వేడుకుంటున్నాం.

విచారణ జరుగుతోంది.. - రవికుమార్, వెలుగు ఏపీఎం

డ్వాక్రా మహిళలను ఆదిలక్ష్మి మోసం చేసింది వాస్తవమే. వారం క్రితం ఆమెను ఉద్యోగం నుంచి తొలగించాం. ప్రస్తుతం ఎక్కడుందో తెలియని పరిస్థితి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్‌అండ్‌బీ స్థలంలో ఆక్రమణల తొలగింపు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: బుక్కరాయసముద్రంలోని ప్రభుత్వ స్థలం కబ్జాపై ఈ నెల 25న ఈనాడులో 'కన్ను పడితే.. కబ్జానే' శీర్షికన ప్రచురితమైన కథనంపై తహసీల్దారు శ్రీధరమూర్తి స్పందించారు. ఆర్ఐ ప్రశాంత్, వీఆర్వో స్వరూప్ చేత పంచాయతీలో రహదారి స్థలాన్ని ఆక్రమించుకున్న కబ్జాదారులకు నోటీసులు ఇప్పించారు. ఆ స్థలంలోని ఆక్రమణలు తొలగించారు. ఎంతటివారైనా ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదని, చట్టపర చర్యలు తప్పవని హెచ్చరించారు.

త్వరలోనే ధాన్యం కొనుగోలు చేస్తాం

కణేకల్లు, న్యూస్‌టుడే: డిసెంబరు మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు రమేష్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ మద్దతు ధర ఏగ్రేడు క్వింటాలు రూ.2,389, కామన్ రకం రూ.2,369 చొప్పున కొనుగోలు చేస్తామన్నారు.

సమష్టి కృషి, సమన్వయంతో క్రికెట్ అభివృద్ధి

కొత్త కార్యవర్గ సభ్యులతో మాంచోఫెర్రర్

అనంతపురం క్రీడలు: క్రికెట్ సుగంధ పరిమళాల వ్యాప్తి కోసం సమష్టి కృషి, సమన్వయంతో పనిచేయాలని ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచోఫెర్రర్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా క్రికెట్ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు కొలువుదీరగా. . పాత కార్యవర్గ సభ్యులకు వీడ్కోలు పలికారు. అనంతరం క్రీడాగ్రామంలో జరిగిన ఈ వేడుకల్లో ఆయన పాల్గొని అనేక సలహాలు, సూచనలు చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా మౌలిక సదుపాయాలు అనంత క్రీడాగ్రామంలో కల్పించామని వీటిని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా క్రికెట్ సంఘం నూతన అధ్యక్షుడు శ్రీనాథ్ మాట్లాడుతూ సర్వసభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని, ఇకపై సెలెక్షన్ కమిటీల నియామకం, జట్ల ఎంపిక విధానం, వివిధ రకాల పోటీల నిర్వహణలో సంస్కరణలు తెస్తామన్నారు. కొత్త కార్యదర్శి యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ క్రికెట్ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

కాళ్లకు చక్రాలు.. చిక్కాయి పతకాలు

అంతర్జాతీయ స్కేటింగ్‌లో చిన్నారి సత్తా

తాడిపత్రి, న్యూస్‌టుడే

కాళ్లకు చక్రాలతో పుట్టిందా అన్నట్టుగా స్కేటింగ్‌లో రాణిస్తోంది తాడిపత్రికి చెందిన ముక్తేశ్వరి. ఎనిమిదేళ్లకే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతూ పతకాల పంట పండిస్తోంది. పట్టణంలోని కృష్ణాపురం 9వ రోడ్డుకు చెందిన జగదీష్, దివ్యల కుమార్తె ముక్తేశ్వరి. తండ్రి బుక్‌స్టాల్ నడుపుతూ పాపకు ఇష్టమైన స్కేటింగ్‌లో నాలుగేళ్ల నుంచే తర్ఫీదు ఇప్పిస్తున్నారు. తక్కువ రోజుల్లోనే ఆటలోని మెలకువలు పట్టిన చిన్నారి జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయిలో 30 పతకాలకుపైగా సాధించినట్లు శిక్షకుడు శివ తెలిపారు. ఈ నెల 21, 22, 23 తేదీల్లో పుణెలో జరిగిన అంతర్జాతీయ స్కేటింగ్ టోర్నీలో అద్వితీయంగా రాణించింది. 20 సెకండ్ల రేసులో స్వర్ణం, 5, 2 నిమిషాల విభాగాల్లో వరుసగా వెండి, కాంస్య పతకాలు కైవసం చేసుకొని అభినందనలు అందుకుంది. గతేడాది జరిగిన జాతీయ స్థాయిలో మొహాలి, కోల్‌కతా, కేరళలలో జరిగిన పోటీల్లో ఎనిమిది పతకాలు తెచ్చుకుంది. భవిష్యత్తులో ఆసియా గేమ్స్‌లో దేశం తరపున ఆడి స్వర్ణ పతకం తేవడమే తన లక్ష్యమని చిన్నారి చెబుతోంది.

అనిశాకు చిక్కిన ఆర్ఐ

పట్టుబడిన నగదు, మున్సిపల్ ఆర్ఐ రామాంజనేయులను చూపుతున్న అనిశా డీఎస్పీ, సీఐలు

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురం పురపాలిక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామాంజనేయులు శనివారం రూ.7వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నట్లు అనంతపురం ఏసీబీ ఇన్‌ఛార్జి డీఎస్పీ సోమన్న తెలిపారు. 36వ వార్డు పరిధిలో 600 గజాల స్థలాన్ని రవికుమార్ కొనుగోలు చేసి వీఎల్‌టీ (వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్) చెల్లించేందుకు సంబంధిత మున్సిపల్ ఆర్ఐని సంప్రదించారు. స్థలాన్ని పరిశీలించిన ఆర్ఐ .. నిబంధనల మేరకు రూ.40 వేలు చెల్లించాల్సి వస్తుందని, రూ.10వేలు ముట్టజెప్పితే పనిపూర్తి చేస్తానన్నాడు. అంత మొత్తం లేదని రూ.7వేలు ఇచ్చేలా రవికుమార్ ఆర్ఐతో మాట్లాడినట్లు డీఎస్పీ వివరించారు. దీంతో సదరు వ్యక్తి అనిశా ఫిర్యాదు చేయటంతో నిఘా పెట్టామన్నారు. శనివారం మధ్యాహ్నం మున్సిపల్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద ఆర్ఐ లంచం తీసుకొంటుండగా సీఐలు హమీద్ ఖాన్, జయమ్మ, మోహన్‌ప్రసాద్‌లతో కలిసి దాడి చేసి పట్టుకొన్నామన్నారు. ఆదివారం కర్నూలులోని ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరు పరుస్తున్నట్లు వివరించారు.

రెండు వారాల్లో భూసేకరణ పూర్తి

మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్, జేసీ శివనారాయణ శర్మ, డీఆర్ఓ మాలోల

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: రానున్న రెండు వారాల్లో అవసరమైన భూసేకరణ, బదలాయింపు ప్రక్రియ పూర్తి కావాలని కలెక్టర్ ఆనంద్ ఆదేశించారు. శనివారం తన కార్యాలయంలో కలెక్టరేట్ కార్యాలయ పర్యవేక్షకులు, సంబంధిత అధికారుల సమీక్ష జరిగింది. జిల్లా అభివృద్ధికి అవసరమైన వాటికి భూసేకరణ, బదలాయింపు సత్వరమే పూర్తి కావాల్సిందేనని కలెక్టర్ అన్నారు. నెడ్‌క్యాప్, ఏపీ జెన్కో, ఎకోరెన్ ఎనర్జీ, ఏపీ ఎన్జీఈఎల్ హరిత్ అమృత్, ఎనర్జిజెంట్ పవర్, రిలయన్స్, క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రిడ్ త్రీ, ఏపీఐసీసీ, ఎంఎస్ఎంఈ పార్కులు, మాజీ సైనికులకు కేటాయింపు, బీఎస్ఎన్ఎల్ 4జీ, న్యాయ పరిధిలో కోర్టులు, రైల్వే, తదితర ప్రాజెక్టులకు ఎక్కడికక్కడ భూమి చాలా అవసరం. తగిన సేకరణ చేసి బదలాయించే ప్రక్రియ వేగంగా సాగాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. ప్రతిరోజూ పర్యవేక్షణ, అనుశీలన సాగాలన్నారు. ఏ దశలోనూ దస్త్రాలు పెండింగ్ ఉండకూడదన్నారు. జేసీ శివనారాయణ శర్మ, డీఆర్ఓ మాలోల, కేఆర్‌సీసీ ప్రత్యేక ఉప కలెక్టరు తిప్పేనాయక్, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్ పాల్గొన్నారు.

రేపు అర్జీల స్వీకరణ

కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో డిసెంబరు ఒకటో తేదీ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట దాకా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం ద్వారా అర్జీల స్వీకరణ ఉంటుందని కలెక్టర్ ఆనంద్ తెలిపారు. తనతోపాటు జేసీ, ఇతర అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని చెప్పారు. అర్జీదారులు సకాలంలో వచ్చి తమ అర్జీని ఇవ్వాలన్నారు. గతంలో ఏవైన అర్జీలు ఇచ్చి ఉంటే తగిన రసీదు వెంట తీసుకుని రావాలని సూచించారు.

గేటు సంగతి మీరే తేల్చండి!

- పైకి ఎత్తే ప్రయత్నాలన్నీ విఫలం
- పీఏబీఆర్‌పై ప్రభుత్వానికి నివేదిక

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: పీఏబీఆర్ కుడి కాలువ అత్యవసర గేటును(షట్టర్) పైకెత్తి నీరు విడుదల చేసేందుకు హెచ్చెల్సీ అధికారులు విశ్వ ప్రయత్నాలు చేసినా సఫలం కాలేదు. రెండు వారాల నుంచి అనేక మార్గాలను అనుసరించినా ఏమాత్రం ఫలితం లేదు. శనివారం జిల్లా జలవనరుల శాఖ సీఈ నాగరాజు, హెచ్చెల్సీ ఎస్ఈ సుధాకర్‌రావు, మరికొందరు కీలక అధికారులు లోతుగా చర్చించారు. రాష్ట్ర జలవనరుల శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడమే ఉత్తమమైన మార్గమని నిర్ణయించారు. గేటు సంగతి మీరే తేల్చాలంటూ ప్రత్యేక దస్త్రం ద్వారా నివేదించారు. అక్కడి నుంచి ఉన్నత స్థాయి మెకానికల్ ఇంజినీర్ల బృందం వస్తే తప్ప.. సమస్యకు పరిష్కారం లభించని పరిస్థితి నెలకొంది. జిల్లా మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్‌ల దృష్టికి తీసుకెళ్లాలని కూడా సంకల్పించారు.

చేతులెత్తేసిన డైవర్లు

పీఏబీఆర్ కుడి కాలువకు ఈనెల 15న నీరు విడుదల చేయాలని నిర్ణయించారు. డ్యాం వద్ద కాలువకు రెండు రకాల గేట్లు ఉన్నాయి. ముందు అత్యవసర గేటు.. ఆ తర్వాత సర్వీసు గేటు ఉంది. వెనుక ఉన్న సర్వీసు గేటును నానా ప్రయత్నాలతో పైకిలేపారు. ఆ తర్వాత అత్యవసర గేటు పైకిలేస్తేనే నీరు విడుదల అయ్యేది. ఎత్తడానికి నానా తంటాలు పడినా ఫలితం లేదు. ఈనెల 25న నీరు ఇవ్వాలని అనుకున్నారు. ఇదీ కుదరలేదు. చివరకు రాష్ట్ర జలవనరుల మెకానికల్ సలహాదారు కన్నయ్య నాయుడు ప్రధాన సహాయకుడు కృష్ణారావు, ఇతర ఇంజినీర్లు సందర్శించారు. వారి సమక్షంలో పెద్దపెద్ద రోప్‌లు వేసి పైకి ఎత్తడానికి కృషి చేసినా ఇంచు కూడా కదల్లేదు. కర్ణాటక నుంచి డైవర్స్(నీటి అడుగున ఈతకొట్టే నిపుణులు) పిలిపించారు. గేటుకు 16 మీటర్ల దాకా నీరు ఉంది. తమవల్ల కాదంటూ డైవర్లు చేతులెత్తేశారు. గేటుకు రంధ్రాలు పెట్టాలని అనుకున్నా శాస్త్రీయం కాదని విరమించుకున్నారు. డ్యాంలోకి గాలిపైపులు వేసి కాలువలోకి నీటిని తోడాలని భావించినా సులువైన మార్గం కాదని వద్దనుకున్నారు. ఆఖరు ప్రయత్నంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

అమ్మకు పరీక్ష.. బిడ్డకు జోలపాట

జోలాలి.. జోలాలి అంటూ చిన్నారు లను కుటుంబ సభ్యులు ఓదార్చుతున్న ఘటన కళ్యాణదుర్గం ఎస్‌ఎస్‌జీఎం పరీక్షల కేంద్రం ఆవరణలో శనివారం చోటుచేసుకుంది. తల్లులు బీఈడీ పరీక్షలు రాసేందుకు వెళ్లగా.. చంటి బిడ్డలను ఓదార్చేందుకు కుటుంబ సభ్యులు అష్టకష్టాలు ఎదుర్కొన్నారు. అక్కడి చెట్లకు చీరలతో ఊయలలు కట్టి అందులో జోకొట్టారు. అయినా కొందరు చిన్నారులు ఏడుపు ఆపకపోవడంతో నాన్నలు, అమ్మమ్మలు వారిని నిద్రపుచ్చేందుకు భుజాలమీద వేసుకొని తిప్పాల్సి వచ్చింది. - న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం

కొరవడిన చొరవ.. ప్రభుత్వాసుపత్రుల్లో ‘ఎన్టీఆర్ వైద్యసేవ’ అంతంతమాత్రమే

సమకూరని నిధులు!

అనంతపురం (వైద్యం): ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద ప్రభుత్వ వైద్యశాలల్లో సేవలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. పైగా కేసులు తక్కువ నమోదవుతుండటంతో ఆసుపత్రులకు నిధులు రావడం లేదు. దీంతో అభివృద్ధి కుంటుపడుతోంది. ఈ ఏడాది సెప్టెంబరులో కర్నూలు జీజీహెచ్‌లో పథకం కింద 22 విభాగాల్లో 5,657 కేసులు నమోదు కాగా రూ.10.98 కోట్లు మంజూరయ్యాయి. ఇందులో పేషెంట్ కేర్‌కు రూ.3,29,56,260, వైద్యుల ఇన్సెంటివ్ రూ.2,74,63,550 ప్రభుత్వం కేటాయించింది. అదే నెలలో అనంతపురంలోని సర్వజన వైద్యశాల, సూపర్‌స్పెషాలిటీ వైద్యశాలల్లో 20 విభాగాలకు సంబంధించి ఎన్టీఆర్ వైద్యసేవ కింద 1,654 కేసులకు గాను రూ.1.74 కోట్లు మంజూరు కాగా.. పేషెంట్‌కేర్‌కు రూ.94,91,908, వైద్యులకు ఇన్సెంటివ్ రూ.79,09,779 కేటాయించింది. వ్యత్యాసాన్ని గమనిస్తే సర్వజన వైద్యశాల సేవల తీరు ఎలా ఉందో అవగతమవుతోంది.

- ఎన్టీఆర్ వైద్యసేవ పథకం ద్వారా చికిత్సలు అందిస్తే ఆసుపత్రి అభివృద్ధికి నిధులతో పాటు వైద్యులకు ఇన్సెంటివ్ ముట్టాల్సి ఉంటుంది. ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుంది. ప్రస్తుతం వసతులు, వైద్యపరికరాల కోసం దాతల సాయం కోరాల్సిన పరిస్థితి నెలకొంది.

- అక్టోబరు 15న కలెక్టర్ ఆనంద్.. సర్వజన వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఎన్టీఆర్ వైద్యసేవలో తక్కువ కేసులు నమోదు కావడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పనితీరు మెరుగుపర్చుకోవాలని సూచించారు.

ఈ ఏడాది అక్టోబరు దాకా పథకం ద్వారా ఇలా..

- 16,658 : సర్వజన, సూపర్‌స్పెషాలిటీ వైద్యశాలల్లో చికిత్స పొందిన రోగులు.
- 6,074 : హిందూపురంలోని జిల్లా ఆసుపత్రి, ఇతర ప్రాంతీయ, సామాజిక కేంద్రాల్లో..
- 41,760 : ప్రైవేటు ఆసుపత్రుల్లో

సేవలు విస్తృతం చేస్తున్నాం

సర్వజన, సూపర్‌స్పెషాలిటీ వైద్యశాలల్లో ఎన్టీఆర్ వైద్యసేవ రోగులకు విస్తృతంగా సేవలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే సంబంధిత ఏజెన్సీతో మాట్లాడాం. రోగుల వివరాలను నమోదు చేసేందుకు సిబ్బంది పెంచాలని సూచించాం. ఈమేరకు ఉద్యోగులను నియమించారు. ఆసుపత్రి అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నాం. - డాక్టర్ సుబ్రహ్మణ్యం, సూపరింటెండెంట్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

మాదిగ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు మాదిగ కుల అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాల అత్మీయ వేదిక అయిన ‘ఈనాడు పెళ్లిపందిరి’, మాదిగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (ఆదివారం, నవంబరు 30న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099, 91547 72006** ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ పోస్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

రాయలసీమలో బలపడదాం: భాజపా

ఈనాడు, కడప: రాయలసీమలో పార్టీ బలపడిందని.. గ్రామస్థాయిలోనూ బలమైన అడుగులు వేయాల్సిన అవసరం ఉందని పార్టీ శ్రేణులకు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. శనివారం వైఎస్‌ఆర్ కడప జిల్లా గండికోటలో రాయలసీమ జోన్ భాజపా మండలాధ్యక్షుల ప్రశిక్షణ (కార్యశాల) వర్క్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ 370 ఆర్టికల్‌తో పాటు ట్రిపుల్ తలాక్ రద్దు చేశారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో దేశం, రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీస్తోందన్నారు. పార్టీ మరింతగా పుంజుకోవాల్సిన ఆవశ్యకత ఉందని వివరిస్తూ.. తెదేపా, జనసేన నేతలతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలన్నారు. మంత్రి వై.సత్యకుమార్ మాట్లాడుతూ.. మండల స్థాయిలో పార్టీ బలపడాల్సిన అవసరాన్ని వివరించారు. పార్టీ రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ జకియాఖానం, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి దయాకర్‌రెడ్డి, రాష్ట్ర నేతలు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వెంకట సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

‘అగ్రిగోల్డ్ బాధితులపై నిర్లక్ష్యం తగదు’

ఆర్కేనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: దగా పడిన అగ్రిగోల్డ్ బాధితుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్దేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీరాములు పేర్కొన్నారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. పదేళ్లుగా వేలాదిమంది డిపాజిటర్లు ఆర్థిక, మానసిక, ఆరోగ్యపరంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నేడు అమలు కాకపోవడం బాధాకరమన్నారు. డిసెంబరు 3న విజయవాడలో జరిగే ఆవేదనాత్మక తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఖాతాలు తెరిపించి.. కమీషన్లు దండుకుని

సైబర్ ముఠాకు సహకరిస్తున్న ఆరుగురి అరెస్టు

ఈనాడు- హైదరాబాద్: దేశవ్యాప్తంగా 400 సైబర్ నేరాలకు పాల్పడిన ముఠాకు బ్యాంకు ఖాతాలు అందజేస్తున్న ఆరుగురిని శనివారం హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. నిందితుల నుంచి 7 ఫోన్లు, మూడు చెక్‌బుక్కులు, 11 సిమ్‌కార్డులు స్వాధీనం చేసుకున్నారు. సైబరాబాద్ సైబర్‌క్రైమ్ డీసీపీ వైవీఎస్ సుధీంద్ర గచ్చిబౌలిలోని కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్, పశ్చిమ గోదావరి, అనంతపురం జిల్లాలకు చెందిన వెనిగళ్ల శ్రీనివాసరావు (52), చిట్ట గణేశ్ (45), గంధ్రాని నవీన్ కుమార్‌రెడ్డి (33) హైదరాబాద్‌లో ఎస్ ఆర్‌నగర్‌లో ఉంటారు. వివిధ ప్రాంతాల్లో ఉండే కొందరికి డబ్బు ఆశచూపి వారి పేర్లతో బ్యాంకు ఖాతాలు తీయిస్తారు. వాటిని మేడ్చల్ జిల్లాకు చెందిన సాతాని రాజేశ్ (41)కు ఇచ్చేవారు. ఒక్కో ఖాతాను రూ.10 వేలకు విక్రయించేవారు. 1 శాతం కమీషన్ తీసుకునేవారు. రాజేశ్ 2 శాతం కమీషన్ ఒప్పందంతో ఆ ఖాతాలను.. ఏపీలోని కృష్ణా జిల్లాకు చెందిన మద్ది రాజ్ సుధీర్ (50), హైదరాబాద్‌కు చెందిన మహ్మద్ అఫ్జల్ (39)కు ఇస్తాడు. సుధీర్, అఫ్జల్ 5 శాతం కమీషన్ తీసుకుని.. టెలిగ్రామ్‌లో సైబర్ నేరగాళ్లకు ఇచ్చేవారు.

సర్వజన వైద్యశాల రేడియాలజిస్ట్‌పై విచారణ!

అనంతపురం(వైద్యం),న్యూస్‌టుడే: ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పనిచేస్తున్న ఒక రేడియాలజిస్ట్‌పై శనివారం ప్రభుత్వ వైద్యకళాశాలలో కర్నూలు ప్రభుత్వ వైద్య కళాశాల వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ సాయిసుధీర్ నేతృత్వంలో కమిటీ సభ్యులు విచారణ చేపట్టారు. అనంతపురంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి సంబంధించి సదరు రేడియాలజిస్ట్‌పై కేసు నమోదైంది. సంబంధిత వైద్యుడిపై పలు ఫిర్యాదులు అందటంతో డీఎంఈ విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. విచారణ అధికారులు వివరాలు వెల్లడించేందుకు నిరాకరించారు. నివేదికను డీఎంఈకి పంపుతామని వారు తెలిపారు.

కాలువల గేట్లకు సత్వర మరమ్మతు

కలెక్టర్‌కు రైతు సంఘం వినతి

కలెక్టర్ ఆనంద్‌కు వినతి అందజేస్తున్న రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, నారాయణస్వామి, రమణయ్య తదితరులు

జిల్లా సచివాలయం: ‘జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకున్న దృష్ట్యా ప్రజల దాహార్తి తీర్చడానికి కాలువలకు నీటి సరఫరా చేయాలి. ఐదుకు ఆయా కాలువల గేట్లను సత్వరం మరమ్మతులు చేసేందుకు చొరవ చూపాలి’ అని ఏపీ రైతు సంఘం డిమాండ్ చేసింది. ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి నిధులు విడుదల చేయించాలన్నారు. శనివారం ‘ఈనాడు’లో ‘ఈ పాపం ఎవరిది’ అన్న కథనం ప్రచురితమైన నేపథ్యంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షుడు టి.నారాయణస్వామి, సీపీఐ నగర సహాయ కార్యదర్శులు రమణయ్య, కృష్ణుడు, తదితరుల సారథ్యంలో కలెక్టర్ ఆనంద్‌ను కలిసి వినతి అందజేశారు. మల్లికార్జున మాట్లాడుతూ.. పీఏబీఆర్ కుడి కాలువ, సుబ్బరాయ సాగర్ గేట్లు మొరాయించాయి. వీటివల్ల కాలువలకు నీటి సరఫరా ఆగిపోయింది. నిర్వహణ లోపం కారణంగానే ప్రస్తుతం ఆయా గేట్లు పైకి లేవడం లేదు. ఈ నేపథ్యంలో సమస్యలను తక్షణం పరిష్కరించి గేట్లను పైకెత్తేలా చూడాలి. నీటిని విడుదల చేసి ఆయకట్టును ఆదుకోవాలి. తాగునీటి కొరత తీర్చడానికి చెరువులకు సరఫరా చేయాలన్నారు. రైతు సంఘం నాయకుడు బండి రామకృష్ణ, రాప్తాడు కార్యదర్శి నరేశ్, దుర్గాప్రసాద్, ఎల్లుట్ల నారాయణస్వామి, రాము, వెంకటరాముడు, ప్రసాద్ పాల్గొన్నారు.

నవజాత శిశువు మృతిపై విచారణ

హిందూపురం, న్యూస్‌టుడే: ఈనెల 27వ తేదిన ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాత శిశువు మృతిపై శనివారం జిల్లా వైద్యాధికారి ఫైరోజ్ బేగం, పెనుకొండ డివిజన్ ఉపవైద్యాధికారి మంజువాణి విచారణ చేపట్టారు. శిశువు తల్లి దివ్యశ్రీ ప్రసవానికి ఆసుపత్రిలో చేరినప్పటి నుంచి బిడ్డ మృతి చెందేవరకు చోటు చేసుకున్న సంఘటనలపై విచారించారు. ఆసుపత్రి ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్ బాబాబుడేన్, వైద్యులు శివకుమార్, కేసీజే నాయక్‌తో సమావేశమై శిశువు మృతిపై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ తల్లీబిడ్డ ఆరోగ్యం అత్యంత ప్రధానమని, తల్లి గర్భిణిగా ఉన్నప్పుడే ఆమెకు బిడ్డ ఆరోగ్యం, ప్రసవం గురించి అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఆర్‌ఎంవో రాంనాయక్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల కొరత లేకున్నా..

మెరుగవని బోధన

- సర్దుబాటు చేసినా మారని తీరు
- కొన్నిచోట్ల నిబంధనలు బేఖాతరు..

‘శారదా నగరపాలక బాలికల ఉన్నత పాఠశాలలో కొత్త ఉపాధ్యాయులను నియమించారు. అందులో కొందరు యువ ఉపాధ్యాయులున్నారు. నిబంధనల ప్రకారం బాలికల ఉన్నత పాఠశాలలో పురుష ఉపాధ్యాయులను నియమిస్తే వారికి 50 సంవత్సరాలకు పైబడి ఉండాలి. శారద బాలికోన్నత పాఠశాలకు 30 సంవత్సరాల వయసులోపున్న యువ ఉపాధ్యాయులను నియమించారు. అధికారులు మాత్రం ఏమీ ఎరగనట్లు వ్యవహరిస్తున్నారు.’

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: మెగా డీఎస్సీ-2025లో ఉద్యోగాలకు ఎంపికైన ఉపాధ్యాయుల సర్దుబాటులో అనిశ్చితి నెలకొంది. అనంత నగరంలోని పాఠశాలల్లో ఈ కొత్త ఉపాధ్యాయుల సర్దుబాటులో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. నగరంలో 56 పాఠశాలలున్నాయి. వాటిని 3 క్లస్టర్లుగా ఏర్పాటు చేశారు. 52 మంది కొత్త ఉపాధ్యాయులను నగరపాలక పాఠశాలలకు కేటాయించారు. వారిని సర్దుబాటు చేయాల్సిన బాధ్యత క్లస్టర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అప్పగించారు. గతంలో ఎంఈవో ఉపాధ్యాయులను సర్దుబాటు చేసేవారు. ఈసారి క్లస్టర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు బాధ్యతలు కేటాయించారు. క్లస్టర్ పరిధిలో ఉన్న పాఠశాలల్లో కొరత ఉన్న పాఠశాలలకు నూతన ఉపాధ్యాయులను కేటాయించాలి. వాస్తవానికి నగరంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేదు. డీఎస్సీ ద్వారా 52 మంది ఉపాధ్యాయులు నగరపాలక పాఠశాలలకు వచ్చారు. అవసరం ఉన్న పాఠశాలలకు నియమించడంలో సహేతుకంగా లేదు. కొందరు ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలకు ఉపాధ్యాయులను కేటాయించాలని క్లస్టర్ ప్రధానోపాధ్యాయులను బతిమలాడాల్సిన పరిస్థితి. నిబంధనలు బేఖాతరు చేస్తూ బాలికోన్నత పాఠశాలకు పురుషులను నియమించడం దారుణం. డీఎస్సీ నియామకాలకు ముందు 24 మంది మిగులు ఉపాధ్యాయులున్నారు. డీఎస్సీ ద్వారా వచ్చిన 52 మందితో కలిపి 76 మంది మిగులు ఉపాధ్యాయులు నగరపాలక పాఠశాలల్లో ఉన్నారు.

చర్యలు తీసుకుంటాం

కొత్త ఉపాధ్యాయుల కేటాయింపుపై ఫిర్యాదులు మా దృష్టి రాలేదు. లోపాలుంటే సరిదిద్దుతాం. వేళకు రాకపోవడం, బోధనపై నిర్లక్ష్యం ఉంటే చర్యలు తీసుకుంటాం. - ప్రసాద్‌బాబు, డీఈవో

వేళలు పాటించని వైనం..

ప్రతి పాఠశాలలో అదనంగా ఉపాధ్యాయులున్నారు. కానీ బోధన మాత్రం ముందుకు సాగడం లేదు. చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయులు వేళకు రావడం లేదని ఆరోపణలున్నాయి. హాజరు నమోదు చేసుకొని వెళ్లిపోతున్నట్లు కూడా సమాచారం. ఇటీవల ఉపవిద్యాశాఖాధికారి కోర్టురోడ్డులోని నెహ్రూ నగరపాలక పాఠశాలను తనిఖీ చేశారు. ఇతర పాఠశాలల్లో కూడా సక్రమంగా బోధన జరగడం లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి.

ఆలయ సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో నేడు(ఆదివారం) ఉదయం 10 గంటలకు శ్రీవారికి ఆర్జిత కల్యాణోత్సవం ఉంటుంది. ఉదయం ఆరుగంటలకు సాధారణ దర్శనం. 6.45 నుంచి 8.45 గంటల వరకు అభిషేక, స్వర్ణకవచ సేవలు ఉంటాయి. తర్వాత 9 నుంచి మధ్యాహ్నం 2.30 వరకు తిరిగి సాయంత్రం 5 నుంచి రాత్రి 9 వరకు భక్తులకు స్వామివారి సర్వదర్శనం ఉంటుంది.

జూడోలో బంగారు పతకాల పంట

ధర్మవరం పట్టణం: మండల పరిధిలోని చిగిచెర్ల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న 69వ రాష్ట్ర సాయి జూడో పోటీల్లో ఉమ్మడి జిల్లాకు పతకాల పంట పండింది. శనివారం జరిగిన పోటీల్లో బాల, బాలికల అండర్-14, 19 విభాగాల్లో 27 మంది క్రీడాకారులు పోటీపడ్డారు. ఈ పోటీల్లో ఉమ్మడి అనంత జిల్లా క్రీడాకారులు 13 బంగారు పతకాలను సాధించి అగ్రస్థానంలో నిలిచారు. రాష్ట్రంలోని క్రీడాకారులు పాల్గొంటున్నారని హెచ్‌ఎం తిమ్మారెడ్డి, పీడీ ప్రతాప్‌రెడ్డి తెలిపారు.

అప్పుల బాధతో ఒకరి ఆత్మహత్య

హనుమంతరాయుడు

కుందుర్పి, న్యూస్‌టుడే: చేసిన అప్పులు తీర్చేమార్గం లేకపోవడంతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కుందుర్పి మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. చాకలి హనుమంతరాయుడు(52) రెండేళ్లుగా బెంగళూరు పట్టణంలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. కొన్నాళ్లుగా పలువురి వద్ద అప్పులు చేసి స్వగ్రామంలోని 4 ఎకరాల భూమిలో బోరుబావులు తవ్వించి మామిడి మొక్కలు నాటించాడు. ఈ క్రమంలో అప్పులు పెరిగిపోవడంతో ఆ భూమిని బ్యాంకులో మార్ట్‌గేజ్ తనఖా పెట్టి లోను తీశాడు. ఆ కంతులు సకాలంలో చెల్లించేందుకు వీలుకాకపోవడంతో మనస్తాపానికి గురైన హనుమంతరాయుడు వారం కిందట బెంగళూరు నుంచి స్వగ్రామానికి చేరుకున్నాడు. శుక్రవారం రాత్రి ఇంటి పైకప్పుకు ఉరేసుకుని బలవన్మరణం చెందాడు. ఆయన భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సైలు నగేష్, చిన్నరాయుడు తెలిపారు.

నీటి బకెట్‌లో పడి చిన్నారి మృతి

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం నగరం ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాణీనగర్‌లో ఓ చిన్నారి నీటి బకెట్టులో పడి మృత్యువాతపడ్డాడు. కాలనీకి చెందిన షబ్రీన్‌కు ఇద్దరు కుమారులు. చిన్నకుమారుడు మహమ్మద్ ఆహిల్ (11 నెలలు) తన అన్నతో కలిసి శుక్రవారం ఉదయం ఇంటి ముందు ఆడుకుంటుండగా అక్కడే ఉన్న నిండుగా నీరున్న బకెట్‌లో ప్రమాదవశాత్తు పడిపోయాడు. గమనించిన పెద్ద కొడుకు తన తల్లికి విషయం చెప్పాడు. ఆమె చుట్టుపక్కల వారి సాయంతో చిన్నారిని ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం చనిపోయాడు. చిన్నారి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ట్రక్కును ఢీకొన్న కారు.. ముగ్గురికి తీవ్ర గాయాలు



ప్రమాదంలో ధ్వంసమైన కారు

పెనుకొండ, న్యూస్‌టుడే: పట్టణ శివారులోని 44వ జాతీయ రహదారిపై శనివారం ఉదయాన్నే బెంగళూరు నుంచి రాయచూరు వెళుతున్న కారు చోదకుడు నిద్రమత్తులో డివైడర్ దాటి వెళ్లి ఎదురుగా వచ్చిన ట్రక్కును ఢీకొన్నారు. ప్రమాదంలో బెంగళూరులో నివాసం ఉంటున్న శంబన్న, అరుంధతి, శరణ్‌లు గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను పెనుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించారు. ఈఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆర్డీటీ పథకాల అమలు తీరు ప్రశంసనీయం

గ్రామీ అవార్డు గ్రహీత రిక్కీకేజ్ కితాబు

ఫుట్‌బాల్ స్టేడియంలో రిక్కీకేజ్, మాంచోఫెర్రర్

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: విద్య, వైద్యం, క్రీడల అభివృద్ధికి ఆర్డీటీ అమలు చేస్తున్న విధానాలు ప్రశంసనీయంగా ఉన్నాయని మూడుసార్లు గ్రామీ అవార్డు గ్రహీత, సంగీత స్వరకర్త రిక్కీకేజ్ కితాబిచ్చారు. శనివారం ఆయన ఆర్డీటీ అమలు చేస్తున్న పథకాలను స్వయంగా పర్యవేక్షించారు. ఉదయం అనంత క్రీడాగ్రామాన్ని సందర్శించారు. జాతీయ ఫుట్‌బాల్ పోటీలు, క్రికెట్ స్టేడియాలు పరిశీలించి ప్రశంసల వర్షం కురిపించారు. ఆర్డీటీ సమ్మిళిత ఉన్నత పాఠశాలను సందర్శించి దివ్యాంగులతో మమేకమయ్యారు. దివ్యాంగులకు సమాన అవకాశాలను కల్పించడానికి ఈ పాఠశాల పాత్రను తెలుసుకున్నారు. అక్కడి పిల్లలతో కాసేపు ముఖాముఖిగా మాట్లాడారు. స్పోర్ట్స్ అకాడమీలో యువ అథ్లెట్లతో సమావేశమయ్యారు. క్రీడలతో ఒనగూరే ప్రయోజనాలు తెలిపారు. ఆర్డీటీ అమలు చేస్తున్న విధానాలను తెలుసుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. క్రీడలు, చదువుకు సంస్థ ఇస్తున్న ప్రాధాన్యం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఆయనతోపాటు ప్రోగ్రాం డైరెక్టర్ మాంచోఫెర్రర్, స్పోర్ట్స్ డైరెక్టర్ పి.సాయికృష్ణ ఉన్నారు. ఆర్డీటీ ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణ కోసం వేచిచూస్తున్న ఈ సమయంలో రిక్కీకేజ్ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

వైకాపా నాయకుడి అరెస్టు

రిమాండ్‌కు తరలింపు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం నగరంలోని మూడో డివిజన్‌కు చెందిన వైకాపా నాయకుడు, జడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ బావ కృష్ణమూర్తి ఓ కేసులో అరెస్టయ్యాడు. వన్‌టౌన్ పోలీసుల వివరాల మేరకు.. వేణుగోపాల్ నగర్ తెదేపా బూత్ కన్వీనర్ గోపాల్‌ను ఓ గొడవ విషయంలో ఈ నెల 21న కృష్ణమూర్తి అతని అనుచరులు దాడి చేసి గాయపరిచారు. మూడో డివిజన్‌లో ఆధిపత్యానికి అడ్డొస్తున్నాడనే కారణంతో దాడి చేశారని బాధితుడు విచారణలో వెల్లడించాడు. ఈ నేపథ్యంలో బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దాడిలో పాల్గొన్న కృష్ణమూర్తితోపాటు మరో ఏడుగురిని శనివారం మధ్యాహ్నం పోలీసులు అరెస్టు చేసి జిల్లా కోర్టు ఎదుట హాజరుపరిచారు. కోర్టు నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు నిందితులను రెడ్డిపల్లి వద్దనున్న జిల్లా కారాగారానికి తరలించారు.

త్రుటిలో తప్పిన పెనుప్రమాదం

యాడికిలోని బుగ్గరోడ్డులో శనివారం ఓ భారీ రావి వృక్షం ఉన్నఫళంగా నేలకూలిన ఘటనలో పెను ప్రమాదం తప్పింది. చెట్టు సమీపంలో ఉర్దూ పాఠశాల, ప్రధాన రహదారి, పక్కనే పదుల సంఖ్యలో ఇళ్లు ఉన్నాయి. ఒక్కసారిగా కూకటివేళ్లతో విరిగి పడింది. సాయంత్రం పాఠశాల విడిచే కొన్ని నిమిషాల ముందే కూలడంతో భారీ ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఎలాంటి గాలివాన లేకున్నా ఉన్నట్టుండి కూలడంపై స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. -న్యూస్‌టుడే, యాడికి

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా Pioneer's కెఫిన్ లేని ఖర్జూరా గింజల కాఫీ, ఇన్‌స్టెంట్ ఎనర్జీ ఖర్జూరా పౌడర్ ప్రోడక్ట్స్ లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారీగా అన్ని జిల్లాలలోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 9121657059, 9347727294

BUSINESS OFFER

స్త్రీ/పు చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్సడ్ ప్రాఫిట్ పొందండి! ✆ 7013203996/ 7013544075.

FOR SALE

Automatic Car Washing, Manual Washing Machine 60x20 Iron Shed 7ft Black Bandalu All items in Ready-to-Use Good Condition Immediate sale- Only Genuine Buyers. ✆ 9491330012

BUILDING CONSTRUCTION

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

FINANCIAL SERVICES

All Type of Funds (Direct): Mortgage (any prop) Project with Subsidy, Startup, Chew Fin, Npa, Takeover. Low Int. ✆ 9019388175

Tenfin Goals (Value Added Information Services) Mutual Funds, Gold Funds, ETF's, Stocks, NPS, Children Plans, Retirement Plans, Online New Demat AC Opening Services, Knowledge Based Financial Awareness కొరకు ఆసక్తిగలవారు ఫోన్‌చేసి క్రింది అడ్రస్ నందు సంప్రదించగలరు. O.చంద్రశేఖర్‌రెడ్డి: 8008776969 # 6-3-266-20, Kiran Complex, Flat No.203, 2nd Floor, Opp: Dhanvanthari Hospital, Ramnagar, Anantapur.

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ బాగ లేకున్న అతితక్కువ వడ్డితో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్: 7331161999/ 9851595951

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు 9399955545.

ముదిగుబ్బ మం॥ రాళ్ల అనంతపురంలో హైవేకు ఆనుకొని ఉన్న 75 సెంట్ల స్థలం, ATPటౌన్ అనంతటౌన్ షిప్ నందు కల డబుల్ బెడ్‌రూమ్‌ఇల్లు, ఈనాడు ఆఫీసు దగ్గర కల 4 సెంట్ల స్థలము వెంటనే అమ్మబడును.Cont: 9912733883.

HOUSE FOR SALE

ATP అనంతటౌన్‌షిప్ నందు పంగళ్ రోడ్డు దగ్గర (Opp: శిల్పా లేపాక్షినగర్) 2 BHK గల ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్రదించండి. Cell: 8008538019.

PLOT FOR SALE

ATP టౌన్ NH44కి ఆనుకొని కర్బన్ సిటీ పక్కన నల్లపరెడ్డి గార్డెన్స్‌లో 4 ప్లాట్లు 16.5 సెంట్లు అమ్మకమునకు కలదు. (ప్లాట్ నం.35-5.5 సెంట్స్) ప్లాట్ నం: 36-4.06 సెంట్లు ప్లాట్ నం: 55-3.07 సెంట్స్. ప్లాట్ నం: 5 6-4.15 సెంట్స్ సం॥ప్ర॥ 9014241439.

ATP బైపాస్-హార్మోన్ సిటీ ఆనుకొని రెసిడెన్షియల్ ప్లాట్లు & సాక్షిప్రెస్ బ్యాక్‌సైడ్ రోడ్డుకి, కమర్షియల్‌సైట్21 సెంట్లు అమ్మబడును. వాట్సాప్‌కాల్ మాత్రమే. +91 6300772262.

ATP-కదిరి రోడ్‌కి విన్సెంట్‌డిపాల్ స్కూల్ ఎదురుగా రోడ్ నుంచి 3వ బిట్ AHUDA అప్రూవ్డ్ ఉ: 40 అ॥ల రోడ్, ద: 30అ॥ల రోడ్‌కార్నర్ 10సెంట్లప్లాటు అమ్మబడును. ✆ 9581196786.

TO LET

2BHK House Upstair for Rent Opp: Kalinga Shopping Mall, Sarojini Road, Anantapur. Cell: 94413 77933.

COMMERCIAL

ATP టౌన్, గుత్తిరోడ్డు నందు ఉమా గోడౌన్ ఎదురుగా కోళ్లఫారం బాడుగకు ఇవ్వబడును. సంప్రదించండి. 9440093337, 9494311597.

JOBS

Royaloak Furniture - Walk - In - Interview. Sales Executives & Asst. Manager. Date: 30-11-2025. Venue: Royaloak Furniture Showrooom, Anantapur.

Required: Farm Manager. Farm on the Cuddapah-Tirupati Highway seeks a dynamic, experienced Farm Manager with strong farming knowledge. Must manage daily operations independently, supervise day-to-day farm activities, and ensure smooth operations. Staying on-site or daily commute required. Email: kadapafarm2025@gmail.com WhatsApp (Resumes Only): 9154338979

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 99490 21122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలీకాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95736 91122.

హైదరాబాద్‌లో పనికి వంటమాస్టర్ ఫ్యామిలీ (భార్యభర్త) జీ: 35 వేలు. కిచెన్ హెల్పర్స్ ఫ్యామిలీ (భార్యభర్త) జీ: 26 వేలు. కావలెను. రూం, మీల్స్ ఫ్రీ. ✆ 9493931224, 7386951320.

ప్రముఖ ఫ్యాక్టరీలో పనిచేయుటకు 4సం॥ అనుభవం కల్గిన సేల్స్ రెప్రజెంటేటివ్స్ కావలెను.అర్హత ఎనీ డిగ్రీ&ఇంగ్లీష్ కంప్యూటర్ పరిజ్ఞానం ✆ 63024 32657.

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs.20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషంట్స్ని, పిల్లలను చుసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను.ఫ్రీ వసతి, భోజనం, జీ: 18K ✆ 96402 58899, 96404 68899

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజీలో అడ్మిషన్స్ కొరకు PRO's (Male/ Female) కావలెను. సంప్ర: ✆ : 8465005959.

ట్రాక్టర్ అమ్మడంలో 4-5 సం॥ల అనుభవం కల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. స్వరాజ్ ట్రాక్టర్స్ మార్కెటింగ్ కొరకు రామగిరి, నార్పల, గుత్తి, వజ్రకరూరు, తాడిపత్రి, పప్పూరు, BKS, కనగానపల్లి, యల్లనూరు, పుట్లూరు మండలాలకి. 8465066566, 8374559867.

అనంతపురం టౌన్ రుద్రంపేట దగ్గర గలరామ్‌ఫంక్షన్ హాల్‌నందు పనిచేయడానికివాచ్‌మెన్(ఫ్యామిలీ) కావలెను. ఆకర్షణీయమైన జీతం+వసతి. ✆ 99088 44099.

హైదరాబాద్‌కు చెందిన Spices కంపెనీకు మీ ఏరియాలో ఉంటూ ప్యాకింగ్ పని చేయుటకు స్త్రీలు కావలెను. అర్హత: 10th - ఇంటర్. 98482 73215.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మండలంలో పనిచేయుటకు ఫ్రిజ్, వాషింగ్ మెషిన్, టీవీ & ఇతర హోమ్ అప్లయెన్సెస్ ప్రొడక్ట్స్ లో సేల్స్ & సర్వీస్ అనుభవం గలవారు కావలెను, కనీసం 10 సం అనుభవము గలవారు మాత్రమే apply చేయండి. Garuda Mart India Pvt Ltd ✆ 9364099698, 9353400245.

రామకృష్ణ బిల్డర్స్, Hyd, Vja న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల స్టాఫ్ కావలెను. భోజనం వసతి, మంచి జీతం. ✆ 94918 21122, 94916 51122.

ప్రభుత్వ పాఠశాలలో అవుట్సోర్సింగ్ పద్ధతిలో Vocational Faculty కావలెను, జీ: 28000, అన్ని కాంట్రాక్ట్ ఉద్యోగాలకు # 9848771117, 9849848817

డ్రీమ్‌హోమ్ కన్‌స్ట్రక్షన్, ATP నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్/ టెలీ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. శాలరీ + ఇన్సెంటివ్స్. Ph: 7893932828.

ప్రముఖ కంటి ఆసుపత్రి కొరకు పేషెంట్ కౌన్సిలర్స్ కావలెను. Q: డిగ్రీ+ ఆకర్షణీయమైన రూపం + మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ & Age: 22-32, మర్యాదపూర్వక, ఆత్మవిశ్వాసం, కంప్యూటర్ అనుభవం కలవారు సంప్రదించండి. జీతం: 12,000 to 18,000/- సెల్: 9441323469

అనంతపురం, హిందూపురంలో ఐస్‌క్రీం షాపు నందు పనిచేయుటకు స్త్రీ/పు ఆసక్తిగలవారు సంప్రదించండి. 9440045265.

లేడీ హాస్టల్ ATPలో పనిచేయుటకు లేడీ వార్డెన్ కావలెను. పని మనుషులు కావలెను. మంచి జీతం. రూం+ భోజనం ఫ్రీ. సెల్: 98851 84900.

MARKETING/ SALES

Ceiling Fans Electrical Gesyer & Standard Company Packagesలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం గల వ్యక్తులు కావలెను. Cell: 9440294666.

FACULTY/ TEACHERS

Wanted Faculty Skills- Java, .net, Python. Salary 15000 to 25000 Work - Relocation Contact Details: 9949263337.

DRIVERS

కాంపర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ॥ 25K/- కంపెనీలో హెల్పర్స్ జీ॥ 15K/- కా॥. RK ఎంటర్‌ప్రైజెస్. 9666500009/ 9666300009

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

(c) eenadu

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

పోలీసు అధికారులతో మాట్లాడుతున్న జడ్జి భాను

లోక్ అదాలత్ జయప్రదం చేయండి

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: డిసెంబర్ 13వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జూనియర్ సివిల్ జడ్జి భాను పోలీసులకు సూచించారు. శనివారం కోర్టులో డీఎస్పీ రవిబాబు, సీఐలు నీలకంఠ, హరినాథ్, ఎస్సైలతో సమావేశం అయ్యారు. లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం దిశగా కృషి చేయాలని పోలీసులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్సైలు, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

ఉరవకొండ: ప్రధాన రహదారికి ఇరువైపుల మురుగు కాలువలపై ఏర్పాటు చేసుకున్న నిర్మాణాలు, దుకాణాలను పంచాయతీ అధికారులు శనివారం తొలగించారు. ఎంపీడీవో రవి ప్రసాద్, ఉప ఎంపీడీవో సతీశ్‌కుమార్, కార్యదర్శి గౌస్‌సాహెబ్ నిర్మాణాలు అంచుల వరకు పడగొట్టించారు.

ఉపన్యసించారు.. బహుమతి సాధించారు

విజేతలతో కరస్పాండెంట్ రాము

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: విద్యార్థులు చక్కగా ఉపన్యాసించి బహుమతులు సాధించారు. శనివారం జ్యోతిర్మయి బాలిక జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు జరిగాయి. 'కృత్రిమ మేధ(ఏ.ఐ) వల్ల భవిష్యత్‌లో జరిగే మార్పులు' అనే అంశంపై జరిగిన ఉపన్యాస పోటీల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఉపన్యసించారు. పోటీల్లో శ్రీయశక ప్రథమ, లలిత ద్వితీయ, సింధుప్రియా తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి కరస్పాండెంట్ రాము బహుమతులను అందజేశారు. ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసి ప్రోత్సాహిస్తాయని ఆయన పేర్కొన్నారు. 'ఈనాడు' సంస్థ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించి విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: పట్టణంలోని సెయింట్‌పాల్ పాఠశాల సమీపంలో వారం రోజులుగా వీధి దీపం వెలగక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. **-రామాంజనేయులు, స్థానికులు**

సమాధానం: సిబ్బందిని పంపి దీపానికి మరమ్మతు చేయిస్తాం. **-జగన్నాథ్, ఫిట్టర్**

సమస్య: కొలిమి వీధిలో బాలుర వసతి గృహం సమీపంలో మురుగు ముందుకు కదలక దుర్వాసన వస్తోంది. **-శ్రీనివాసులు, స్థానికుడు**

సమాధానం: పారిశుద్ధ్య కార్మికులను వెంటనే పంపి మురుగు శుభ్రం చేయిస్తాం. **-రవీంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

సమస్య: ఫంకువాల ఐదోవార్డు కాలనీలో సీసీ రోడ్డు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు. సీసీ రోడ్డు, మురుగు కాలువలు నిర్మించాలి. **- రహమత్, స్థానికుడు**

సమాధానం: కాలనీలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటాం. **-దివాకర్‌రెడ్డి, కమిషనర్**

-న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం

సమస్య: రాయలప్పదొడ్డి గ్రామంలోని పలు వీధుల్లో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి సమయంలో స్థానికులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. **- రమేష్**

సమాధానం: వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తాం. **-చంద్రశేఖర్, డిప్యూటీ ఎంపీడీవో**

సమస్య: సూగేపల్లిలోని పైగొల్లలదొడ్డి కాలనీలో మట్టిరోడ్డు గుంతలు పడి అధ్వానంగా మారింది. సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి. **-ఎర్రిస్వామి, సూగేపల్లి**

సమాధానం: ఉపాధి నిధుల కింద సీసీ రోడ్డు మంజూరైంది, త్వరలో పనులు ప్రారంభమవుతాయి. **- విజయకృష్ణ, ఏఈ, పీఆర్.**

సమస్య: పోలేపల్లి నుంచి భైరవానితిప్ప గ్రామం వరకు రోడ్డు గుంతలు పడి వాహన రాకపోకలకు ఇబ్బందిగా మారింది. **-తిప్పేస్వామి, భైరవానితిప్ప**

సమాధానం: ఇటీవలే కొత్త రోడ్డు మంజూరైంది. పనులు చేపట్టి సమస్యను పరిష్కరిస్తాం. **-ఉమాదేవి, ఎంపీడీవో**

– న్యూస్‌టుడే, బ్రహ్మసముద్రం

గురువుల్లేక కుంటుపడుతున్న చదువులు

న్యూస్‌టుడే, రాయదుర్గం, కణేకల్లు: రాయదుర్గం పట్టణంలోని ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు ఎక్కువ మొత్తంలో ఖాళీగా ఉండటంతో విద్యార్థుల చదువులు ముందుకు సాగడం లేదు. పదో తరగతి పరీక్షల షెడ్యూల్ ఇప్పటికే విడుదలైంది. ప్రభుత్వం విద్యార్థులకు డిసెంబర్ 6వ తేదీ నుంచి 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక తరగతులను నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ బడుల్లో పాఠాలు చెప్పే గురువులు లేకపోతే పరిస్థితి ఏమిటని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. డిసెంబర్ నెలలోనైనా వాలంటీర్లను నియమించి పాఠాలు పూర్తయ్యేందుకు తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వాలంటీర్లనైనా నియమించాలని విన్నపం

దుర్గంలో ఖాళీలు ఇలా..

అభ్యుదయ పాఠశాలలో ఉపాధ్యాయులు లేక విద్యార్థి నాయకుల ఆధ్వర్యంలో డిజిటల్ బోర్డుల ద్వారా చదువులు

పట్టణంలోని 9 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 4471 మంది విద్యార్థులు చదువుతున్నారు. వారికి విద్యాబోధనకు మొత్తం 184 మంది ఉపాధ్యాయులు అవసరం కాగా ప్రస్తుతం 106 మంది పనిచేస్తున్నారు. 78 మంది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 25 మందికి 13, ఎస్ఆర్‌జీ ఉర్దూలో 18 మందికి 15, బాలగంగాధర తిలక్‌లో 18 పోస్టులకు 9, ఇందిరాగాంధీలో 15 పోస్టులకు 9, అభ్యుదయలో 13 మందికి 7 మంది, కళ్యాణంలో 20 మందికి 10, ఏఐఐ ఉర్దూలో 12 మందికి 7 పోస్టులు, రాధాకృష్ణలో 17 మందికి 3 పోస్టులు, జడ్పీ ఉన్నత పాఠశాలలో 46 మందికి 5 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

లాంగ్వేజీలోనే లోటు..

పట్టణంలోని ఉన్నత పాఠశాలల్లో తెలుగు, హిందీ, ఆంగ్ల మాధ్యమాలకు సంబంధించిన 13 మంది ఉపాధ్యాయులు లేరు. కొన్ని పాఠశాలల్లో లాంగ్వేజీ సబ్జెక్టులకు ఒక్కరు కూడా లేకపోగా, మరికొన్ని పాఠశాలల్లో ఇద్దరు తెలుగు, ఇద్దరు ఇంగ్లీష్, ఇద్దరు హిందీ పండితులకు ఒక్కొక్కరే ఉన్నారు. అన్ని తరగతులకు బోధించేందుకు వారు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని పాఠశాలల్లో ఇతరు సబ్జెక్టుల ఉపాధ్యాయులు లాంగ్వేజీ సబ్జెక్టులను బోధిస్తున్నారు.

త్వరలో నియామకానికి చర్యలు

- టి.మహమ్మద్ ఇర్షాద్, ఎంఈవో, రాయదుర్గం

ఉపాధ్యాయుల ఖాళీల గురించి ఉన్నతాధికారులకు నివేదించాం. త్వరలో విద్యా వాలంటీర్లను నియమించే అవకాశం ఉంది. అప్పట్లోగా పాఠాలు పూర్తికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటాం.

హోరాహోరీగా ఉపాధ్యాయ క్రీడా పోటీలు

వజ్రకరూరు పాఠశాలలో...

బొమ్మనహాళ్ మండలం ఉద్దేహాళ్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు జరిగిన పోటీలు హోరాహోరీగా సాగాయి. పోటీలను ఎంఈవోలు ఈరన్న, మల్లికార్జున, ఎంపీడీవో విజయ భాస్కర్ ఎస్సై నబీ రసూల్ ప్రారంభించారు. ● డి.హీరేహాళ్ మండలం సోమలాపురం పాఠశాలలో పోటీలను రాయదుర్గం మార్కెట్‌యార్డు ఛైర్మన్ హనుమంతరెడ్డి, ఎంపీడీవో దాసనాయక్ టాస్‌వేసి ప్రారంభించారు. ● కణేకల్లు మండల కేంద్రంలోని ఉర్దూ పాఠశాల, బాలుర క్రీడా మైదానంలో పోటీలను తెదేపా మండల కన్వీనర్ వన్నూరెడ్డి, మాజీ కన్వీనర్ సుదర్శన, ఎంఈఓలు లక్ష్మన్న, భవానీశంకర్‌లు ప్రారంభించారు. ● గుమ్మఘట్ట మండలం తాళ్లకెర ఉన్నత పాఠశాలలో క్రికెట్ పోటీలను ఎంఈఓ సోమశేఖర్, పీడీ రామాంజినేయులు, హెచ్‌ఎం వెంకటప్ప, పీడీ సుకుమార్ ప్రారంభించారు. ● కుందుర్పి ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంఈఓలు తిప్పేస్వామి, లక్ష్మీదేవి, కాంప్లెక్స్ ఛైర్మన్ గోపీచంద్ ఆటలను ప్రారంభించారు. ● శెట్టూరు మండలం యాటకల్లు ఉన్నతపాఠశాలలో ఎంఈవో శ్రీధర్ మాట్లాడుతూ ఎస్‌ఎస్‌ఏ ఆదేశం మేరకు పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ● కంబదూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాపతి ఆధ్వర్యంలో క్రీడలు ఘనంగా నిర్వహించారు. మండల స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ సంజీవరాయుడు, అప్సర్, లలితమ్మ, బండిశ్రీ, శివయ్య, దాదాపీర్, భాస్కర్ పాల్గొన్నారు. ● ఉరవకొండ మండలంలోని కోనబసవస్వామి ఉన్నత పాఠశాలలో పోటీలను ఎంపీడీవో రవిప్రసాద్ ప్రారంభించారు. ఎంఈవోలు ఈశ్వరప్ప, రమాదేవి, హెచ్‌ఎం సత్యనారాయణ పాల్గొన్నారు. ● విడపనకల్లు మండలం ఎర్రగుడి మైదానంలో పోటీలను డీవైఈవో మల్లారెడ్డి ప్రారంభించారు. ఎంఈవో హరికృష్ణ, ఉపాధ్యాయులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు. ● వజ్రకరూరు కేవీ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ ఎర్రిస్వామి, తహసీల్దారు నరేష్‌కుమార్, ఎంఈఓ-2 తిమ్మప్ప, హెచ్‌ఎం స్వర్ణలత, సర్పంచి మోనాలీసా పాల్గొన్నారు.

-న్యూస్‌టుడే బృందం.

బాధిత కుటుంబానికి సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: శెట్టూరు మండలం మంగంపల్లికి చెందిన కరీం చేవెళ్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శనివారం ఎమ్మెల్యే ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు స్పందించి బాధిత కుటుంబానికి రూ.25 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

మాట్లాడుతున్న సీడీపీవో లక్ష్మీప్రసన్న

బ్రహ్మసముద్రం, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఐసీడీఎస్ సీడీపీవో లక్ష్మీప్రసన్న అంగన్‌వాడీ కార్యకర్తలను హెచ్చరించారు. శనివారం వేపులపర్తి సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో సీడీపీవో మాట్లాడారు. పుట్టిన బిడ్డ నుంచి ఆరేళ్లలోపు పిల్లలకు ఖచ్చితమైన బరువు నమోదు చేయాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉదయం 9 గంటల లోపే కేంద్రంలో ఉండాలని, సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పర్యవేక్షురాలు రామాంజినమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యవసాయాభివృద్ధికి కృషి: కాలవ

మొక్కజొన్నను పరిశీలిస్తున్న శ్రీనివాసులు

గుమ్మఘట్ట: రైతును అన్నీ విధాలా ఆదుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం దేవరెడ్డిపల్లిలో రైతన్న..మీకోసం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కూటమితోనే రైతుల్లో నమ్మకం లభించిందన్నారు. అధికారులు ఏడీఏ పద్మజ, ఏఓ నిర్మల్‌కుమార్, ఎంపీడీఓ జయరాములు, తహసీల్దార్ రజాక్ వలి, ఏఓ ఆంజనేయులు పాల్గొన్నారు.

రాయదుర్గం: నియోజకవర్గంలో 33 మంది బాధితులకు రూ.20 లక్షల మేర సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే కాలవ, ఆయన కుమారుడు భరత్‌తో కలిసి పంపిణీ చేశారు. తదుపరి ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ1.45 కోట్ల సాయం అందించినట్లు తెలిపారు. పట్టణంలో ఇటీవల కురాకుల ఆంజనేయులు మరణించగా ఆయన తండ్రి లక్ష్మణశెట్టికి ఎమ్మెల్యే రూ.1.57 లక్షల ఆర్థిక సాయం చేశారు. ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు, తెదేపా నాయకుడు జయంతి సురేష్, ఆ సంఘం నాయకులు లక్ష్మీ నారాయణ, చిందనూరు రాజేష్ పాల్గొన్నారు.

అపూర్వ సమ్మేళనం

కళ్యాణదుర్గం: స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 1987-88 సంవత్సరంలో పదోతరగతి పూర్తిచేసిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. పూర్వ విద్యార్థుల్లో అరుణ, సావిత్రి, సునీత, ఉమా, మిత్ర బృందం కలిసి రూ. 1.50 లక్షలతో గణపతి, సరస్వతి విగ్రహాలను ప్రతిష్ఠించారు. హెచ్‌ఎం వనజ, ఉపాధ్యాయులు మూర్తి, విజయ, భాగ్యమ్మ, అపర్ణ, భారతి, లక్ష్మీప్రసన్న, త్రివేణి, ప్రభావతి, పద్మజ పాల్గొన్నారు.

పందుల బెడద.. దోమల మోత

పట్టణంలోని ఉమానగర్‌లో పందుల సంచారంతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇళ్ల సమీపంలో సంచరిస్తున్నాయి. వీటికి తోడు దోమల వ్యాప్తి పెరిగిపోయిందన్నారు. మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణభార్గవను వివరణ కోరగా పందుల పెంపకం దారులతో మరోసారి సమావేశమై వినకపోతే సుప్రీం కోర్టు నిబంధనల మేరకు పందులను ఊరి బయట పెంచుకునే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

- న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం

మురుగు తొలగించరూ

రాయదుర్గంలోని చంద్రబాబు నాయుడు కాలనీలో బీసీ బాలికల వసతి గృహం సమీపంలో మురుగు ముందుకు కదలక పోవడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ప్రధాన మురుగు కాలువలో గతంలో పైపులు ఏర్పాటు చేశారు. ఇటీవల వాటిని పక్కకు జరపడంతో దోమలు విపరీతంగా ఉన్నాయి. పక్కనే వందల మంది విద్యార్థినులు ఉండటంతో రోగాల బారిన పడే అవకాశం ఉంది. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీంద్రను వివరణ కోరగా మురుగును తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. **-న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం**

జర జాగ్రత్తండోయ్..

కళ్యాణదుర్గం పట్టణంలోని కోటవీధి సమీపంలోని బాలికోన్నత పాఠశాల ఎదుట మురుగు కాలువపై కప్పు లేకపోవడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదు.

శుభ్రం చేశాక దానిపై రక్షణ చర్యలు చేపట్టక పోవడంతో విద్యార్థులు, ద్విచక్రవాహనాదారులు గుంతలో పడి ప్రమాదానికి గురైన సందర్భాలు ఉన్నాయి. సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని రక్షణ చర్యలు ఏర్పాటు చేసేలా చూడాలని పలువురు కోరుతున్నారు. కమిషనర్ వంశీకృష్ణభార్గవన్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ మురుగు కాలువపై బండలు, రక్షణ చర్యలు చేపడతామన్నారు. **- న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం**

నిర్మించారు... ఉపయోగం మరిచారు

వజ్రకరూరు మండలం రాగులపాడులోని ప్రజలకు మెరుగైన సేవలు కల్పించడానికి రూ.లక్షలు ఖర్చు చేసి నిర్మించిన రైతు భరోసా కేంద్రం నిరుపయోగంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన పక్కా భవనం అలంకారప్రాయంగా ఉంది. ప్రస్తుతం ఉన్న భవనంలో అరకొర సౌకర్యాల వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూటమి ప్రభుత్వమైనా రైతు భరోసా కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, వజ్రకరూరు**

ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టండి

ఉరవకొండ, న్యూస్‌టుడే: మారిన పరిస్థితులకు అనుగుణంగా రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని ఆ విభాగం మేనేజర్ నవీన్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉరవకొండ మండలం లత్తవరంలో రైతులకు అవగాహన కల్పించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించడానికి మార్గం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంటీ ధనుంజయ, ఎస్‌డీఏ నాగరాజు, ఐసీఆర్పీలు తొలిసేనాయక్, సుబ్రహ్మణ్యం నాయక్, డాక్యా నాయక్, షేక్షావలి, కదిరప్ప, రమేశ్ పాల్గొన్నారు.

మూగజీవాలకు వైద్యం అందించాలి

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: జబ్బులతో ఆస్పత్రికి తీసుకొచ్చే మూగజీవాలకు సరైన వైద్యసేవలందించాలని డిప్యూటీ డైరెక్టర్ ఉమామహేశ్వరరెడ్డి పేర్కొన్నారు. శనివారం పశువైద్యశాలను తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. జాగ్రత్తలు, చికిత్సల గురించి సూచనలు, సలహాలు అందజేశారు. అందుబాటులో ఉండి సేవలు అందించాలని తెలిపారు.

కుళాయిల ఏర్పాటు

రాయదుర్గం గ్రామీణం: వద్రవన్నూరు గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో 154 తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో కొండన్న, సర్పంచి అశోక్ తెలిపారు. కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, ఉప సర్పంచి ఓబులేషు, గ్రామపెద్దలు తిప్పేస్వామి పాల్గొన్నారు.

అరటి పంట తొలగింపు

కళ్యాణదుర్గం గ్రామీణం: పంట ఆశాజనకంగా ఉన్నా.. ధర లేకపోవడంతో కళ్యాణదుర్గం మున్సిపాలిటి పరిధిలోని ముదిగల్లు గ్రామానికి చెందిన శేఖర్‌రెడ్డి మూడెకరాలకు అరటి పంటను జేసీబీ సాయంతో తొలగింపచేశారు.

ఆలయాల్లో పూజలు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: బోరంపల్లి, గోళ్ల ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు.

డి.హీరేహాళ్: మురడిలోని ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి పూజలు నిర్వహించినట్లు ప్రధాన అర్చకులు రామాంజినేయ స్వామి, పవన్‌స్వామిలు తెలిపారు.

బొమ్మనహాళ్: నేమకల్లు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించినట్లు ప్రధాన అర్చకులు అనిల్‌కుమార్ పేర్కొన్నారు.

శ్రీవారి పల్లకీసేవ

ఉరవకొండ: ఉరవకొండ మండలం పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి మూల విగ్రహానికి అభిషేకాలు, అర్చనలు చేసి విగ్రహాలను ఊరేగించారు.

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: శ్రీధరఘట్టలో గౌరమ్మ, మారెమ్మ దేవతల విగ్రహాలను ఊరేగించారు. ఆదివారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన జరగనున్నట్లు తెలిపారు.

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: రాయదుర్గం రోడ్డులోని శ్రీపద్మావతి, గోదాదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి, మున్సిపల్ కార్యాలయం వద్ద వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు.

తొలగిన చెత్త.. స్థానికుల హర్షం

విడపనకల్లు, న్యూస్‌టుడే: విడపనకల్లు మండలం పాల్తూరు బీసీ కాలనీలో 'రహదారిపై మురుగు తొలగేనా' అనే శీర్షిక ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి కార్యదర్శి నాగభూషణం స్పందించారు. పారిశుద్ధ్య కార్మికులతో బీసీ కాలనీలోని మురుగు శుభ్రం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెత్తను బండిలో మాత్రమే వేయాలని సూచించారు. కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

సమస్యలు పట్టవా?

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కరించాలని రిలే దీక్షలు చేస్తున్నా.. ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని సీఐటీయూ తాలూకా అధ్యక్షుడు రంగనాథ్, నీటి పథకం కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాము, కోశాధికారి వన్నూరుస్వామి పేర్కొన్నారు. తహసీల్దారు కార్యాలయం వద్ద శ్రీరామిరెడ్డి నీటి పథకం కార్మికులు చేపడుతున్న రిలే దీక్ష శనివారం 13వ రోజుకు చేరుకున్న సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో కార్మికులు అశోక్, ఓబుళపతి, శివ, శివశంకర్ పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన అవసరం

బొమ్మనహాళ్, కణేకల్లు, శెట్టూరు, న్యూస్‌టుడే: దేవగిరిలో శనివారం శిక్షణ ఎస్సై నవీన్‌కుమర్, డిప్యూటీ ఎంపీడీవో రమణ ఆధ్వర్యంలో పౌర హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. బాలికలను ఉన్నత చదువులు చదివించాలన్నారు. ● పౌరహక్కులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు బ్రహ్మయ్య పేర్కొన్నారు. సంజయ్‌నగర్ కాలనీలో శనివారం రీసర్వే డీటీ విజయ్, వీఆర్వో పవన్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ● కైరేవులో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా తహసీల్దారు ఈశ్వరమ్మ మాట్లాడుతూ ప్రాథమిక హక్కులు, విధులు, చట్టాల గురించి అవగాహన కల్పించారు. సర్పంచి, ఈవోఆర్డీ రఘురామ్‌రావు, డివిజినల్ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సభ్యుడు మోహన్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

లైంగిక దాడులు నియంత్రణే లక్ష్యం

ఉరవకొండ, న్యూస్‌టుడే: పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులను నియంత్రించడానికి ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు చేపడుతోందని బాలల ఆరోగ్యసేవలు, అసంక్రమిత వ్యాధుల నిర్వహణ అధికారి డాక్టర్ నారాయణ స్వామి పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బందికి ఇచ్చిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాఠశాలల స్థాయిలోనే పిల్లలు చెడు వ్యసనాలకు లోనవకుండా నివారించాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకుడు డాక్టర్ సుందర్‌రావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోండి

సమస్యలపై మాట్లాడుతున్న కౌన్సిలర్లు

రాయదుర్గం, న్యూస్‌టుడే: పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని 12వ వార్డు సభ్యుడు బండి అజయ్‌తో పాటు పలువురు విజ్ఞప్తి చేశారు. శనివారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ శిల్ప అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు మాట్లాడారు. గతంలో శానిటరీ కార్యదర్శులు వాడవాడలా తిరిగి పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకునేవారన్నారు. త్వరలో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ దివాకర్‌రెడ్డి హామీ ఇచ్చారు. పట్టణంలో రూ. 3 కోట్ల అభివృద్ధి పనులు కొందరికే కట్టబెట్టడంతో వేగవంతంగా సాగడం లేదని కౌన్సిలర్ బండి అజయ్ పేర్కొన్నారు. తేరుబజారు వద్ద మూడు నెలలుగా పైపులైన్ లీకవుతున్నా పట్టించుకోవటం లేదని డిష్ గోవింద్ సూచించారు. ద్వితీయశ్రేణి పురపాలక సంఘంగా ఉన్న రాయదుర్గం మున్సిపాల్టీని ఏగ్రేడుగా మార్చినందుకు ఆ శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

అవీ.. ఇవీ.. అన్నీ..

దరఖాస్తుదారులతో కిక్కిరిసిన సచివాలయం

ఉరవకొండ: పీఎం ఆవాస్ యోజన కింద దరఖాస్తు చేసుకోవడానికి వస్తున్న జనంతో ఉరవకొండ మూడో గ్రామ సచివాలయం కిక్కిరిసింది. వారంరోజులుగా నిత్యం 100 మంది దరఖాస్తుదారులు వస్తున్నారు. ఇళ్లు, స్థలాల కోసం పెద్దఎత్తున దరఖాస్తు చేస్తున్నారు. పట్టణంలో ఈ సచివాలయం పరిధిలో ఎక్కువ మంది పేదలు ఉన్నారు. పెద్ద సంఖ్యలో జనం వస్తుండడంతో సచివాలయ, గృహ నిర్మాణ సిబ్బంది కొంత ఇబ్బంది పడుతున్నారు. మిగతా మూడు గ్రామ సచివాలయాల్లోనూ దరఖాస్తుదారుల రద్దీ కొనసాగుతోంది.

చెక్‌పోస్టుల తనిఖీ

విడపనకల్లు, న్యూస్‌టుడే: విడపనకల్లు మండలంలోని సరిహద్దు చెక్‌పోస్టులు విడపనకల్లు, డోనేకల్లు చెక్‌పోస్టులను అనంతపురం సహాయక ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రేవతి తనిఖీ చేశారు. చెక్‌పోస్టుల వద్ద దస్త్రాలు పరిశీలించారు. కర్ణాటక నుంచి వచ్చే వాహనాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఉరవకొండ ఆబ్కారీ ఇన్‌స్పెక్టర్ రవిచంద్ర, చెక్‌పోస్ట్ అధికారి బ్రహ్మయ్య, ఎసైస వీరస్వామి పాల్గొన్నారు.

శాంతి, ప్రేమతో మెలగాలి

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: శాంతి, ప్రేమ, శ్రద్ధతో మెలిగి కుటుంబ సమతుల్యం పాటించాలని హోమియో వైద్యురాలు సాయిరమ్య సూచించారు. శనివారం సరస్వతి విద్యామందిరం హెచ్‌ఎం కరణం తిరుమలరావు ఆధ్వర్యంలో గీతా మందిరంలో సప్తశక్తి సంగం(మాతృమూర్తుల) సమావేశంలో ఆమె మాట్లాడారు. విశ్రాంత ఉపాధ్యాయురాలు జ్యోతి, హోమియో వైద్యురాలు సాయిరమ్య, లీలావతి, మంజుల, నర్మదా, లీలావతి, అనురాధ పాల్గొన్నారు.

గుణాత్మక బోధనతోనే గుర్తింపు

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుడు పిల్లలకు గుణాత్మకంగా బోధించడంతోనే గుర్తింపు లభిస్తుందని ఎంఈవోలు ఈశ్వరప్ప, రమాదేవి పేర్కొన్నారు. రేణుమాకులపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు నాగరాజు పదవీ విరమణ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హెచ్‌ఎం భాస్కర్, ఉపాధ్యాయులు దావూద్, లక్ష్మన్న, సునీత, వసంతమ్మ, వరలక్ష్మి, నాగవేణి, రామాంజినమ్మ, హనుమప్ప పాల్గొన్నారు.

శెట్టూరు: శెట్టూరు సచివాలయంలో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన కార్యదర్శి వ్యాస్‌రావును శనివారం సిబ్బంది సన్మానించారు.

క్రైమ్.. కార్నర్

మద్యానికి బానిసై బలవన్మరణం

బ్రహ్మసముద్రం: ఎరడికెరకి చెందిన బోయ రవి(30) మద్యానికి బానిసై జీవితంపై విరక్తితో శనివారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చైతన్య స్వరూపరాణి తెలిపారు. రవికి భార్య గౌరమ్మ, ఇద్దరు కూతుళ్లు, కొడుకు ఉన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

కూడేరు(ఉరవకొండ): కూడేరు మండలం కమ్మూరుకు చెందిన ఈడిగ భీముడు కుటుంబ సభ్యులు శనివారం ఉదయం ఇంటికి తాళాలు వేసి వ్యవసాయ పనులకు వెళ్లారు. 11 గంటల సమయంలో ఇంటికొచ్చి చూడగా అప్పటికే దొంగలు ఇంట్లోకి చొరబడి బీరువాలోని 6.5 తులాల బంగారు ఆభరణాలు చోరీ చేశారు. ఈ ఘటనపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

వజ్రకరూరు: వజ్రకరూరు పరిధిలోని రాగులపాడు పంప్‌హౌస్ వద్ద శనివారం గుర్తుతెలియని మృతదేహం(33) లభ్యమైంది. ఎవరైనా గుర్తుపట్టినట్లయితే చరవాణి సంఖ్య: 9440901867, 9440796856, 9490108514, 9440796828 నంబర్లకు సమాచారం తెలపాలని ఎస్సై నాగస్వామి పేర్కొన్నారు.

ప్రమాదాల్లో పలువురికి గాయాలు

కళ్యాణదుర్గం గ్రామీణం: అనంతపురం నుంచి తిమ్మసముద్రం పాఠశాలకు కారులో ఐదుగురు ఉపాధ్యాయులు వెళ్తుండగా కొండాపురం- తిమ్మసముద్రం గ్రామాల మధ్య ఐచర్ వాహనం ఢీకొనడంతో పలువురికి గాయాలయ్యాయి. నాగరాజుకు చేయి విరగడంతో అనంతపురం తరలించారు. ● శీబాయి గ్రామం వద్ద ఎద్దుల బండిని ద్విచక్రవాహనం ఢీకొన్న ప్రమాదంలో బెళుగుప్ప తండాకు చెందిన సెక్యూరిటీ గార్డు శంకర్‌నాయక్ గాయపడ్డాడు.

యువతి అదృశ్యం

వజ్రకరూరు, న్యూస్‌టుడే: వజ్రకరూరు మండలం వెంకటంపల్లి పెద్దతండాలో ఓ యువతి(23) కనిపించడం లేదని పోలీసులు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగస్వామి పేర్కొన్నారు.

ఆనంద్‌ది ఆత్మహత్యే: డీఎస్పీ

కళ్యాణదుర్గం గ్రామీణం: ఇటీవల పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న బ్రహ్మసముద్రం మండలం ఎనకల్లుకు చెందిన ఆనంద్ కేసు విషయంలో ఆయన తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేయడంతో పోలీసులు సదరు కేసును పంచనామా దస్త్రాన్ని శనివారం తిరిగి పరిశీలించగా.. ఆనంద్‌ది ఆత్మహత్యగా తేలిందని డీఎస్పీ రవిబాబు తెలిపారు. దీనిపై ఎలాంటి అనుమానాలు లేవన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

విడపనకల్లు, న్యూస్‌టుడే: విడపనకల్లు మండలం గడేకల్లు వద్ద అక్రమంగా ఆటోలో తరలిస్తున్న ఆరు సంచుల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు శిక్షణ ఎస్సై అమీర్‌ఖాన్ పేర్కొన్నారు. అనంతరం రేషన్ బియ్యాన్ని రెవెన్యూ అధికారులకు అప్పగించారు.

(c) eenadu

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

బాలికల చట్టాలపై అవగాహన తప్పనిసరి

గార్లదిన్నె (గ్రామీణం), న్యూస్‌టుడే: బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ అరుణకుమారి సూచించారు. ఆమె శనివారం స్థానిక కేజీబీవీ పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలికల చట్టాలు, విద్య, బాల్య వివాహాలు తదితరాలపై అవగాహన కల్పించారు. సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని, నైతిక విలువలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అవసరమైన మేరకు చరవాణులను వినియోగించాలని, బాగా చదువుకొని తల్లిదండ్రులు, పాఠశాలకు పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో యోగానందరెడ్డి, ఎస్సై గౌస్‌బాషా, కో-ఆర్డినేటర్ శ్రీదేవి, జిల్లా సమన్వయకర్త కృష్ణమాచారి, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: రేకులకుంటలో తాగునీటి పైపుల్లో చెట్ల వేర్లు చొచ్చుకురావడంతో కొన్ని కాలనీలకు తాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదు. **- ఆదిశేషయ్య, గ్రామస్థుడు**

సమాధానం: వెంటనే పైపుల్లో చెట్ల వేర్లు తొలగించి తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూస్తాం. **- సదాశివ, డిప్యూటీ ఎంపీడీవో**
- న్యూస్‌టుడే, బుక్కరాయసముద్రం

గుక్కెడు తాగునీరూ.. భాగ్యమేనా!

● కన్నీరు పెడుతున్న కాలనీవాసులు

గుంతకల్లు, న్యూస్‌టుడే: పట్టణ పురపాలిక పరిధిలోని హంపయ్య కాలనీవాసులు గుక్కెడు తాగునీరు అందక నానా తిప్పలు పడుతున్నారు. ఈ కాలనీలో 500పైనే ఇళ్లు, రెండువేలకుపైగా జనాభా ఉన్నారు. పురపాలిక యంత్రాంగం కుళాయిలకు వారానికి ఒక రోజు కొద్దిసేపే నీటిని వదులుతుండడంతో స్థానికులు పడుతున్న బాధలు వర్ణనాతీతంగా మారాయి. కాలనీకి కేటాయించిన చిన్న నీటిపథకం విద్యుత్తు మోటారు చేడిపోవడంతో సింటెక్స్ ట్యాంకు ఏడాదిగా మూలనపడింది. కుళాయిల నుంచి వచ్చే అరకొర నీటిని నిల్వ ఉంచుకుందామన్నా వీలుకావడం లేదు. కాలనీలో అధిక సంఖ్యలో రోజువారీ పనులు చేసుకునే కూలీలే ఉంటున్నారు. ఉదయం పనులకు వెళ్లి రాత్రి ఇళ్లకు వస్తుంటారు. ఇక్కడ ఉన్న ఒక్క చేతిపంపుపైనే ఆధారపడుతున్నారు. గంటసేపు కొడితే చెంబు నీరు వచ్చేది గగనం. కొట్టికొట్టి మా ఒళ్లు హూనమవుతోందని మహిళలు వాపోతున్నారు.

మూడురోజులకోసారి నీరు ఇస్తే..

పురపాలిక అధికారులు వారానికొకసారి నీరు వదిలితే ఎలాగని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. కనీసం మూడు రోజులకు ఒకసారైనా వదలాలని, మూలపడ్డ నీటి పథకాన్ని పునరుద్ధరించి ఆదుకోవాలని కోరుతున్నారు. చేతిపంపు తమ ప్రాణాలు తీస్తోందని వాపోతున్నారు. ఇప్పటి వరకు ఒక్క మురుగుకాలువ నిర్మించలేదని, వాడుక నీరు ఇళ్ల ముందు, పక్కన నిల్వ ఉంటుండడంతో దోమలు పెరిగిపోతున్నాయి. జ్వరాల బారిన పడాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. నాణ్యత లేని సీసీ రోడ్లు నెర్రెలు చీలాయని, పారిశుద్ధ్యం పనులు సక్రమంగా జరగడం లేదని, అధికారులు స్పందించి సమస్యలు తీర్చాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కష్టంగా బోరు కొడుతున్న ఓ మహిళ

రెండు రోజులకోసారి నీరు సరఫరా

కాలనీలో నెలకొన్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తాం. రెండు రోజులకోసారి తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటాం. మూలపడ్డ నీటి పథకాన్ని అందుబాటులోకి తెస్తాం. బోరుకు మరమ్మతులు చేయిస్తాం.
- నయీం అహమ్మద్, మున్సిపల్ కమిషనర్

విద్యతోనే ఉన్నత స్థానాలు సాధ్యం

జ్ఞాపిక స్వీకరిస్తున్న పూర్వ విద్యార్థిని, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ

గుంతకల్లు, న్యూస్‌టుడే: జిల్లాలోనే గుంతకల్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని పూర్వ విద్యార్థిని, హంద్రీనీవా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (కర్నూలు) అనురాధ అన్నారు. ఆమె కళాశాలలో శనివారం నూతన విద్యార్థులకు ఏర్పాటు చేసిన స్వాగతోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. క్రమశిక్షణతో బాగా చదువుకుంటే ఉన్నత స్థానాలు చేరడం సులభమవుతుందన్నారు. తాను ఇక్కడే చదివి ఉన్నతాధికారి అయ్యానని, ఇప్పుడు అతిథిగా రావడం ఆనందంగా ఉందన్నారు. గ్రామీణ విద్యార్థులకు ఎమ్మెల్యే జయరాం తన సొంత ఖర్చుతో రోజూ మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని ప్రధానాచార్యుడు లక్ష్మయ్య కొనియాడారు. కళాశాలలో అన్ని వసతులు ఉన్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాలలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.28 లక్షలు కేటాయించిందని, త్వరలో పనులు మొదలవుతాయని తెదేపా పట్టణ ఇన్‌ఛార్జి నారాయణస్వామి తెలిపారు. అనంతరం అనురాధను అధ్యాపకులు, నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ కృష్ణారెడ్డి, వైస్‌ప్రిన్సిపల్ రవిశంకర్‌శర్మ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే సీపీఐ లక్ష్యం

ప్రసంగిస్తున్న సీపీఐ నేత నారాయణస్వామి

తాడిపత్రి: పేదల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తెచ్చి పరిష్కారం లభించే వరకు పోరాటాలు చేయడమే సీపీఐ లక్ష్యమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి తెలిపారు. పురపాలిక సముదాయంలో జరిగిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీపీఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా అనంతపురంలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంతోమంది నాయకులు అనేక పోరాటాల్లో పాల్గొన్నారని, వారిని సత్కరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రంగయ్య, సీనియర్ నాయకుడు సూర్య నారాయణరెడ్డి, పెద్దపప్పూరు, పెద్దవడుగూరు, తాడిపత్రి మండలాల కార్యదర్శులు చింతా పురుషోత్తం, వెంకటరాముడు, నాగరంగయ్య, పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎస్‌జేపీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శనివారం మహిళా ఉపాధ్యాయినులకు మండల స్థాయి త్రోబాలు పోటీలు నిర్వహించారు. ఎంఈవో-1 మస్తాన్‌రావు, ఎంఈవో-2 సుబ్బరాయుడు, హెచ్‌ఎం మురళీకృష్ణ ప్రారంభించారు. ఉపాధ్యాయినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇక్కడ ప్రతిభ చూపిన వారిని డివిజన్ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని పీఈటీలు తెలిపారు.

గార్లదిన్నె (గ్రామీణం), న్యూస్‌టుడే: గార్లదిన్నె మండల స్థాయి ఉపాధ్యాయులకు క్రికెట్, త్రోబాల్ క్రీడా పోటీలు నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారులు తారాచంద్రా నాయక్, వెంకటరమణ ఏ, బీ జట్లకు కెప్టెన్లుగా వ్యవహరించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలి

మాట్లాడుతున్న రామ్మోహన్ చౌదరి

గంతకల్లు, న్యూస్‌టుడే: త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సత్తాచాటాలని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టరు పురుషోత్తం అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణంలో శనివారం క్లస్టర్, యూనిట్, పోలింగ్ కేంద్రాల ఇన్‌ఛార్జులతో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలు ఈ ఎన్నికలను సవాలుగా తీసుకోవాలని, గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని, ఓటర్ల మనసు గెలుచుకోవాలన్నారు. గుంతకల్ల మున్సిపాలిటీలో విజయబావుటా ఎగురవేయాలన్నారు. సమావేశంలో తెదేపా పట్టణ ఇన్‌ఛార్జి నారాయణస్వామి, పట్టణ, మండల అధ్యక్షులు గుణశేఖర్, రామన్నచౌదరి, నాయకులు మస్తానప్ప, మస్తాన్ యాదవ్, అంజి, వెంకటేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

1న న్యాయవిజ్ఞాన సదస్సు

గుత్తి, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో 1న న్యాయవిజ్ఞాన సదస్సు ఉంటుందని మండల న్యాయసేవా సంస్థ ఛైర్మన్ సాధుబాబు తెలిపారు. హెచ్ఐవీ, ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పారాలీగల్ వాలంటీరుర్ల, సామాజిక కార్యకర్తలు, ఎన్జీవోలు సదస్సుకు హాజరుకావాలని అందులో కోరారు.

గుంతకల్ పట్టణం: విజేతలతో ఉపాధ్యాయినులు

విద్యార్థులను అభినందిస్తున్న వైస్‌ప్రిన్సిపల్, అధ్యాపకులు

తాడిపత్రి: బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఉపన్యసించారు.. మురిశారు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని సరోజినీనాయుడు మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్నం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో 'విద్యార్థుల జీవితాలపై చరవాణుల ప్రభావం' అనే అంశంపై వక్తృత్వ పోటీలు జరిగాయి. ఉత్సాహంగా పాల్గొన్న బాలికలు చక్కగా మాట్లాడారు. విద్యార్థినుల ఎం.రియాన్సికా, బి.గాయత్రి, కె.మౌనిక మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. హెచ్‌ఎం శంకరయ్య, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయిని లలితశ్రీ విజేతలకు బహుమతులు అందజేశారు.

● స్థానిక శంకరానందగిరి స్వామి జూనియర్ కళాశాలలో 'కృత్రిమ మేధతో భవిష్యత్తులో వచ్చే మార్పులు' అంశంపై జరిగిన వక్తృత్వ పోటీల్లో తలపడిన విద్యార్థులు చక్కగా మాట్లాడారు. వీరిలో ఎస్.సుజాన, యు.అక్షయ, జి.హరిత బాయి వరుసగా తొలి మూడు స్థానాలు సాధించారు. వైస్ ప్రిన్సిపల్ ఆర్‌వీఎస్ ప్రభాకర్, అధ్యాపకులు విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.

తాడిపత్రి: పట్టణ పరిధి శ్రీనివాసపురంలోని ఎస్ఎస్ఎస్ ఎంఆర్ఎం పాఠశాలలో 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై వక్తృత్వ పోటీలు జరిగాయి. చక్కగా మాట్లాడిన విద్యార్థులు షాహిద్, సుప్రీత్, నవిత వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. ప్రధానోపాధ్యాయుడు సూర్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు వారికి బహుమతులు అందజేశారు.

క్రైం కార్నర్

ఆటో బోల్తా: ముగ్గురికి గాయాలు

గుత్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని విద్యుత్తు కార్యాలయం వద్ద పత్తికొండ రోడ్డుపై శనివారం ఆటో బోల్తాపడి ముగ్గురు గాయపడ్డారు. వివరాలు.. గుత్తిలో ప్రతి శనివారం, ఆదివారం జరిగే స్వస్థతశాలకు కర్నూలు జిల్లా బేతంచర్లకు చెందిన యువరాజు, చిత్తూరు జిల్లా మదనపల్లి వాసి శామ్యూల్ రైలులో వచ్చారు. ఇక్కడి ఆటోలో ఎక్కారు. విద్యుత్తు కార్యాలయం వద్ద వెళుతుండగా ఓ ద్విచక్ర వాహనచోదకుడు వచ్చి ఆటోనే ఢీకొనడంతో బోల్తాపడింది. శామ్యూల్, యువరాజుతో పాటు ఆటోడ్రైవర్ శేఖర్ గాయపడ్డారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఒకరి ఆత్మహత్యాయత్నం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని ములకలపెంట గ్రామానికి చెందిన చంద్ర అనే వ్యక్తి కడుపునొప్పి తాళలేక శనివారం పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు కసాపురం పోలీస్‌స్టేషన్ ఎస్సై వెంకటస్వామి తెలిపారు. క్షతగాత్రుడు గుత్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఆయన చెప్పారు.

మట్కా నిర్వాహకుల అరెస్టు

తాడిపత్రి, న్యూస్‌టుడే: మండలంలోని గన్నెవారిపల్లి కాలనీలో మట్కా నిర్వహిస్తున్న ఇరువురిని అరెస్టు చేసినట్లు గ్రామీణ ఎస్సై ధరణిబాబు తెలిపారు. రహస్య సమాచారంతో కాలనీలోని రామాలయం వద్ద పోలీసులు దాడులు చేశారన్నారు. నిర్వాహకులు గోవర్ధన్, రామాంజనేయులిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.34వేలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

మోసంపై బాధితుల ఫిర్యాదు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: రుణాలు, స్థలాలు ఇప్పిస్తానంటూ ఓ జోగిని డబ్బులు తీసుకొని మోసం చేసిందంటూ కొందరు మహిళా బాధితులు శనివారం కసాపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కథనం మేరకు.. వజ్రకరూరు మండలానికి చెందిన ఓ మహిళా జోగిని గుంతకల్లులో తిరుగుతూ మహిళల వద్దకు వచ్చింది. తమకు ట్రస్టు ఉందని, బృందాలుగా ఏర్పడితే రుణాలు, స్థలాలు ఇప్పిస్తామని చెప్పింది. నమ్మిన 15మంది మహిళలు జోగిని డబ్బులు, పొట్టేళ్లు, కోళ్లు ఇచ్చారు. కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నట్లు ఎస్సై వెంకటస్వామి తెలిపారు.

కేసుల రికార్డులు సిద్ధం చేయండి

పోలీసు అధికారులతో చర్చిస్తున్న న్యాయమూర్తి మంజుల

గుంతకల్లు, న్యూస్‌టుడే: రాజీ పడదగ్గ కేసులను జాతీయ లోక్‌అదాలత్‌లో పరిష్కరించడానికి అవసరమైన రికార్డులు సిద్ధం చేయాలని గుంతకల్లు జ్యుడీషియల్ మొదటి తరగతి న్యాయమూర్తి ఎం.మంజుల సూచించారు. ఆమె శనివారం సాయంత్రం వన్, టూటౌన్ పోలీసు అధికారులు, గ్రామీణ, కసాపురం పోలీసులతో సమావేశమై పలు సూచనలు చేశారు. వచ్చే నెల 13న నిర్వహించనున్న అదాలత్‌ను విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముందస్తుగా రికార్డులు సిద్ధం చేస్తే కేసులను త్వరితగతిన పరిష్కరించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈదిశగా కక్షిదారులను సన్నద్ధం చేయాలని కోరారు.

వెండిరథంలో నెట్టికంటి వైభవం

స్వామివారి రథాన్ని లాగుతున్న భక్తులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కసాపురంలోని నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం రాత్రి వెండి రథోత్సవం వైభవంగా జరిగింది. అర్చకులు సీతారామచంద్రులు, ఆంజనేయ ఉత్సవమూర్తులకు పూజలు చేసి సుందరంగా అలంకరించి రథంలో కొలువుదీర్చారు. భక్తులు రథాన్ని లాగుతూ ఆలయ ప్రాంగణంలో తిప్పారు. స్వామిని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు దర్శించుకున్నారు. ఆలయాధికారులు, వేదపండితులు ఆయనకు స్వాగతం పలికి స్వామి శేషవస్త్రం, ప్రసాదాలు అందజేశారు.

మానసిక దివ్యాంగులకు అన్నదానం

తాడిపత్రి, న్యూస్‌టుడే: పట్టణ పురపాలిక ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి, ఉమారెడ్డి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా శనివారం తెదేపా కౌన్సిలర్లు జీవనాలయంలోని మానసిక దివ్యాంగులకు అన్నదానం చేశారు. అంతకుముందు వారి మధ్య కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. తొలుత బుగ్గరామలింగేశ్వర ఆలయంలో జేసీ దంపతుల పేరిట పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్‌ఛైర్‌పర్సన్ తలారి అరుణ, కౌన్సిలర్లు విజయ్‌కుమార్, జింకా లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి చేస్తాం

శింగనమల (బుక్కరాయసముద్రం), న్యూస్‌టుడే: మండలంలో నెలకొన్న సమస్యలు తీర్చడంతో పాటు అభివృద్ధి పనులు చేస్తామని ఎంపీడీవో భాస్కర్ తెలిపారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ యోగేశ్వరి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఎంపీటీసీ సభ్యులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎంపీడీవో తాగునీరు, మురుగు, రోడ్లు, వీధిదీపాలు తదితర సమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తామన్నారు. అనంతరం పలువురు మండల అధికారులు ఆయా శాఖల ప్రగతి, పథకాల అమలుకు తీసుకుంటున్నచర్యల గురించి సభకు వివరించారు.

కాంగ్రెస్ బలోపేతమే ధ్యేయం

తాడిపత్రి, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే తమ ధ్యేయమని ఏఐసీసీ పరిశీలకుడు, మాజీ మంత్రి పరమేశ్వనాయక్ అన్నారు. ఆయన శనివారం పార్టీ స్థానిక కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల నాటికి గ్రామస్థాయి నుంచి పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయాలని నాయకులను కోరారు. పీసీసీ పరిశీలకుడు అలీఖాన్ షేక్ మహమ్మద్, తాడిపత్రి నియోజకవర్గ ఇన్‌ఛార్జి సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: గ్రామస్థాయిలో పార్టీ వృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏఐసీసీ రాష్ట్ర పరిశీలకుడు పరమేశ్వర్‌నాయక్ పిలుపునిచ్చారు. ఆయన పార్టీ శింగనమల నియోజవర్గ కార్యకర్తలతో సమావేశమై పలు సూచనలు చేశారు. త్వరలో పార్టీ జిల్లా అధ్యక్షుడి నియామకం జరుగుతుందని, ఆశావాహులు దరఖాస్తులు ఇవ్వాలని కోరారు.

యాడికి కొత్త సీఐగా శ్రీనివాసులు

యాడికి యూపీఎస్ సీఐగా ఆర్.శ్రీనివాసులు నియమితులయ్యారు. ఈమేరకు ఎస్పీ జగదీశ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేసిన సీఐ ఈరన్న వీఆర్‌కు వెళ్లారు. ఆయన స్థానంలో అనంతపురం వీఆర్‌లో ఉన్న శ్రీనివాసులు వచ్చారు. **- న్యూస్‌టుడే, యాడికి**

ఏడాదిగా.. పట్టించుకునేవారేరీ?

గుత్తి పురపాలిక కార్యాలయం వద్ద వ్యర్థాల తొలగింపులో సిబ్బంది నిర్లక్ష్యం చూపుతున్నారు. ప్రభుత్వం స్వచ్ఛభారత్ మిషన్ కింద చేపట్టిన ఇంటింటా చెత్త సేకరణ, దోమల నివారణకు మందుల పిచికారీ తదితర పనులు సక్రమంగా సాగడం లేదు. మరోవైపు గతేడాదిగా దోమల నివారణ మందు పిచికారీ వాహనం కార్యాలయానికే పరిమితమైంది. దీనిపై శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాష మాట్లాడుతూ స్వచ్ఛ పనులు సక్రమంగా జరిగేలా గట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.
- న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం

లోఓల్టేజీ నివారణకు చర్యలు

గుత్తి: గుత్తిలో లోఓల్టేజీ విద్యుత్తు సమస్య నివారణకు చర్యలు తీసుకుంటున్నట్టు ఆ శాఖ డీఈఈ సాయిశంకర్ తెలిపారు. రూ.16లక్షలతో 100 కేవీ విద్యుత్తు నియంత్రికలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చంద్రప్రియ నగర్, అనంతపురం రోడ్డులోని పంప్‌హౌస్, మాతృశ్రీ ఆసుపత్రి, ఎస్.ఎస్.పల్లి వద్ద నియంత్రికలు అమర్చనున్నట్లు వెల్లడించారు.

కూటమి ప్రభుత్వంతో అందరికీ న్యాయం

అర్జీ స్వీకరిస్తున్న ఎమ్మెల్యే జయరాం

పామిడి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పాలనలో ప్రతి ఒక్కరినీ న్యాయం జరుగుతోందని, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. ఆయన శనివారం పట్టణ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటి స్థలాలు, గృహ నిర్మాణం, విద్యుత్తు, రోడ్డు విస్తరణ బాధితులు, శ్మశానవాటిక, పాఠశాలల్లో సమస్యలు తదితరాలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్యల తీవ్రతను అంచనా వేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణం వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పామిడి, గుత్తి మండలాల తెదేపా బాధ్యుడు ఈశ్వర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒరిగింది.. పడుతుంది

పట్టణంలోని మొదీనాబాదు పరిధి నాయీబ్రాహ్మణ కాలనీ చివరి వీధిలో ఓ విద్యుత్తు స్తంభం పక్కకు ఒరిగి ప్రమాదకరంగా మారింది. సంబంధిత విద్యుత్తు అధికారులు స్పందించి వెంటనే సరిచేయాలని లేదా కొత్త స్తంభం వేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

సారూ.. గుంతలు పూడ్చండి

పట్టణంలోని బీరప్ప కూడలిలో భక్త కనకదాస విగ్రహం దగ్గర రోడ్డుపై కాంక్రీట్ దిమ్మె విరిగి గుంత పడింది. స్థానికులు గుంతలో కర్రె నాటి దానికి వస్త్రం చుట్టి, రాళ్లను అడ్డుగా ఉంచారు. ఎలాంటి ప్రమాదాలు జరగక ముందే సంబంధిత అధికారులు స్పందించి గుంతలపు పూడ్చాలని స్థానికులు, వాహనచోదకులు విజ్ఞప్తి చేస్తున్నారు.
- న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

ముగిసిన నైపుణ్య శిక్షణ తరగతులు

విద్యార్థులతో ప్రిన్సిపల్, కంపెనీల ప్రతినిధులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: నైపుణ్యాలు పెంపొందించుకుంటునే ఉద్యోగావకాశాలు లభిస్తాయని వక్తలు అన్నారు. స్థానిక శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో 15 రోజులుగా జరుగుతున్న నైపుణ్య శిక్షణ తరగతుల శనివారం ముగిశాయి. బహుళ జాతి సంస్థలు ఇన్ఫోసిస్, ఐసీటీ అకాడమీ, కళాశాల ఆధ్వర్యంలో డిగ్రీ చివరి ఏడాది విద్యార్థులకు పలు అంశాల్లో శిక్షణ ఇచ్చారు. ప్రిన్సిపల్, శిక్షకులు మాట్లాడుతూ విద్యార్థులు సాఫ్ట్, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై పట్టు సాధిస్తే ఉద్యోగాలు సులభంగా వస్తాయన్నారు.

గుత్తి: పాలిటెక్నిక్ విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవాలని వక్తలు సూచించారు. గేట్స్ పాలిటెక్నిక్ కాలేజీలో నైపుణ్యాల పెంపుపై ఐబీఎం స్కిల్స్ బిల్డ్ ఆన్ క్లౌడ్ ప్రతినిధులు నాలుగు రోజుల పాటు విద్యార్థులకు నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. పాఠ్యాంశాలపై పట్టు సాధించడంతో పాటు నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో శిక్షకులు, ఐసీటీ అకాడమీ జిల్లా అధికారి ప్రవీణ్, కాలేజీ ఎండీ రఘునాథ రెడ్డి, ప్రిన్సిపల్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు బిల్లులు చెల్లించవచ్చు

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి విద్యుత్తు డివిజన్‌లోని ఈఆర్‌ఓ కార్యాలయాలు, విద్యుత్తు బిల్లుల వసూలు కేంద్రాలు సెలవు రోజు ఆదివారం పనిచేస్తాయని ఈఈ పద్మనాభపిళ్లై తెలిపారు. గుత్తి, గుంతకల్లు, పామిడి, తాడిపత్రి కేంద్రాల్లో వినియోగదారులు బిల్లులు కట్టవచ్చని తెలిపారు. నిర్ణీత సమయంలో బిల్లులు చెల్లించకపోతే విద్యుత్తు కనెక్షన్లు తొలగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

అయ్యప్ప ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ

గుంతకల్లు: స్థానిక ప్రభాత్‌నగర్‌లో డీఆర్ఎం కార్యాలయ సమీపంలోని అయ్యప్ప ఆలయంలో శనివారం ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. మూలవిరాట్‌కు విశేష పూజలు చేశారు. మాలధారులు భక్తిగీతాలు ఆలపించారు. స్వామిని తెదేపా నాయకులు దర్శించుకున్నారు.

గిరిజన పాఠశాలల్లో మెనూ అమలుకు వినతి

గుత్తి: జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో వార్డెన్లు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని హరిత దివ్యాంగుల సేవా సమితి అధ్యక్షుడు మోహన్‌నాయక్ ఆరోపించారు. జిల్లాలోని గుత్తితో పాటు శ్రీసత్యసాయి జిల్లాలోని పెనుకొండ, గోరంట్ల ఆశ్రమ పాఠశాలల నిర్వహణ అధ్వానంగా ఉందన్నారు. ప్రభుత్వం గిరిజన ఆశ్రమ పాఠశాలల నిర్వహణకు సరైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

చెత్తకు పొగ... ప్రజారోగ్యానికి సెగ

✧ వాహనచోదకులు, స్థానికులకు తిప్పలు

తాడిపత్రి, న్యూస్‌టుడే: బహిరంగ ప్రదేశాల్లో చెత్తను కాలిస్తే వచ్చే పొగతో కాలుష్యం పెరగడమే కాకుండా రకరకాల జబ్బులొస్తాయని పలువురు నిపుణులు హెచ్చరిస్తున్నా పురపాలిక యంత్రాంగం మారడం లేదు. ఎక్కడ చెత్త కనిపిస్తే అక్కడే కాలుస్తూ ఇటు పర్యావరణానికి అటు మానవాళికి నష్టం కలిగిస్తున్నారు. తాడిపత్రి పురపాలికలో 36 వార్డులకు గాను 1.30 లక్షల జనాభా ఉన్నారు. రోజూ సుమారు 30 టన్నులకు పైగా చెత్త ఉత్పత్తవుతోంది. కొన్ని కాలనీల్లో ప్రజలు చెత్తను రోడ్డు పక్కన పడేస్తున్నారు. దాన్ని పారిశుద్ధ్య కార్మికులు తరలించకుండా అక్కడే నిప్పుపెడుతూ వాయి కాలుష్యానికి కారణమవుతున్నారు. ఆయా ప్రాంతాల్లో వాహనచోదకులు, స్థానికులు పొగకు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పలుమార్లు వాహనచోదకులు కిందపడి గాయాలపాలైనా సంఘటనలు ఉన్నాయి.

ఎక్కడెక్కడ అంటే..

● పట్టణంలోని బుగ్గరామలింగేశ్వర ఆలయ సమీపంలో బైపాస్ పక్కనే స్థానికులు, పలువురు వ్యాపారులు భారీగా చెత్తను రోడ్డుపక్కనే పడేస్తున్నారు. వారానికొకసారి మున్సిపల్ సిబ్బంది అక్కడికి వచ్చి చెత్తను కాలుస్తున్నారు. మార్కెట్‌యార్డు వెనుక, నందలపాడులోనూ ఇదే తంతు కొనసాగుతోంది.

● యల్లనూరు రోడ్డు వైన్స్ వద్ద, తితిదే కల్యాణమండపం, పుట్లూరు రోడ్డు వద్ద చెత్తాచెదారం పేరుకుంటోంది. ఆయా ప్రాంతాల్లో నిత్యం వ్యర్థాలకు నిప్పు పెడుతుండడంతో పొగ చేరుకొని స్థానికులు అలర్జీ తదితర వ్యాధుల బారిన పడుతున్నారు.

బుగ్గరామలింగేశ్వర ఆలయం వద్ద చెత్తకు పెట్టిన నిప్పుతో వస్తున్న పొగ

పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నాం

పట్టణంలోని పలు రహదారుల పక్కన పోగవుతున్న చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగిస్తున్నాం. కొంతమంది మాకు తెలియకుండా చెత్తకు నిప్పు పెడుతున్నారు. గతంలోనూ ఎవరూ కాల్చకూడదని ఆదేశాలు జారీ చేశాం. పారిశుద్ధ్య కార్మికులు కాలిస్తే కఠినచర్యలు తప్పవు. వాయు కాలుష్య నియంత్రణకు తగు చర్యలు తీసుకుంటాం.
- నాగేంద్ర, మున్సిపల్ ఏఈ, తాడిపత్రి

(c) eenadu

అనంతపురం

• అనంతపురం • రాప్తాడు

నేడు భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీలు

అనంత సాంస్కృతికం: తి.తి.దే. అనుబంధ సంస్థ హిందూ ధర్మప్రచార పరిషత్ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో తి.తి.దే. కల్యాణమండపంలో భగవద్గీత కంఠస్థ పోటీలు జరుగుతాయని శనివారం పరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ బాబు తెలిపారు. గీతా జయంతి సందర్భంగా జరుగుతున్న ఈ పోటీల్లో ఉదయం 9 గంటలకు మొదటి విభాగంగా 6,7,8,9 తరగతుల విద్యార్థులకు 14 అధ్యాయంలోని శ్లోకాల పోటీ ఉంటుందన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు రెండో విభాగంగా 10, ఇంటర్ విద్యార్థులకు 16వ అధ్యాయంలోని శ్లోకాల పోటీ జరుగుతాయి. 3వ విభాగంగా 18ఏళ్ల పై వారికి నిత్య జీవితంలో భగవద్గీత భావ విశ్లేషణపై పోటీ ఉంటుంది. మూడు విభాగాల్లోని విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, ప్రశంసాపత్రాలు ఇస్తామన్నారు.

ఎన్ఎస్ఎస్ శిబిరాలతో విద్యార్థుల్లో సేవాభావం

రాప్తాడు: ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామాల్లో చేసే సేవలు ప్రజల జీవనశైలి, పారిశుద్ధ్యం, పరిశుభ్రత ప్రాముఖ్యం తెలియజేయడానికి దోహదపడతాయని రాప్తాడు సీఐ శ్రీహర్ష తెలిపారు. శనివారం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు రాప్తాడు మండలం గంగులకుంట గ్రామంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ మాట్లాడుతూ చరవాణులకు, చెడు వ్యసనాలకు బానిసవుతున్న నేటి యువతరానికి ఇలాంటి కార్యక్రమాల వల్ల సేవాభావం అలవడుతుందన్నారు. .

తెరపై ఈనాడు

గంగ : **ఖైదు,** గౌరి : **రివాల్వర్ రీటా,** గాయత్రి : **జనతా బార్,** త్రివేణి : **బిజినెస్‌మ్యాన్,** నీలిమ : **స్కూల్ లైఫ్,** తరంగిణి : **మరువ తరమా,** తేజస్విని : **జూటోపీయా-2,** ఎస్వీ సినిమా : **రాజు వెడ్స్ రాంబాయి,** శాంతి : **ఆంధ్ర కింగ్ తాలుకా.**

మేమున్నాం.. మీకు తోడుగా

ఎస్కే, జేఎన్‌టీయూ: 8008573005
శారదానగర్: 8008573049
అశోక్‌నగర్ : 8008573011

సమస్య: గుత్తి రోడ్డులో ఆవుకు దెబ్బ తగలడంతో రెండు రోజులుగా అక్కడే ఉంది. - **ఆనంద్**
సమాధానం: తగు చర్యలు తీసుకుంటాం.
సమస్య: త్రివేణి థియేటర్ దాటిన అనంతరం రోడ్డు గుంతలు పడి ద్విచక్రవాహనాల్లో వెళ్లలేని పరిస్థితి ఉంది. - **చంద్రశేఖర్**
సమాధానం: మరమ్మతులు చేయిస్తాం.
(పై ప్రశ్నలకు నగరపాలక ఈఈ షాకీర్ సమాధానాలు ఇచ్చారు.)
- న్యూస్‌టుడే, అశోక్‌నగర్

పూట గడవని స్థితి నుంచి ఇంకొకరికి ఉపాధి కల్పించే స్థాయికి..

రోటీల తయారీ చేస్తున్న మహబూబ్‌జాన్

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: పొదుపు మంత్రం ఆ కుటుంబాన్ని గట్టెక్కించింది. రోజూ కూలి పనికి వెళితేనే కుటుంబ గడిచే స్థితి నుంచి ఇంకొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రుణాలకు సడలింపు ఇచ్చి ఎక్కువ మొత్తంలో స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందించే బాధ్యతను డీఆర్‌డీఏకు అవకాశం కల్పించడంతో యూనిట్లు స్థాపించి వ్యాపారాన్ని మరింత విస్తృతం చేసుకోవడానికి ఊతం ఇచ్చారు.

భయపడ్డాం.. బయటపడ్డాం

మొదట్లో కూలి పనికి వెళ్లే వారం. యూనిట్ ఏర్పాటు చేసిన ప్రారంభంలో చాలా భయపడ్డాం. ప్రస్తుతం పిల్లలకు మంచి చదువులు చదివించడంతోపాటు ఇంకొందరు మహిళలకు ఉపాధి కల్పిస్తున్నాం. స్వయం సహాయక సంఘాల్లో సభ్యురాలిగా ఉండటంతో డీఆర్‌డీఏ అధికారుల సహకారం మరువలేనిది. వ్యాపారాన్ని ఇంకా విస్తరించాలనుకుంటున్నాం.: **మహబూబ్‌జాన్**

ఒకరు సీఏ.. మరొకరు బీటెక్

నగరం శివారులోని చిన్మయ్‌నగర్‌లో నివాసం ఉంటున్న టి.మహబూబ్‌జాన్ రోటీల తయారీ యంత్రాన్ని ఏర్పాటు చేసుకొని స్వయం ఉపాధి పొందుతోంది. తయారు చేసిన చపాతి, పూరి, పుల్కా, మెంతి ఆకు చపాతిలను తయారు చేస్తే తన భర్త నిసార్ మార్కెటింగ్ చేస్తూ చేదోడుగా ఉండటంతో వ్యాపారం జిల్లాలో ఎక్కడ శుభ కార్యాలు జరిగినా వాటికి సరఫరా చేస్తున్నారు. అనంతపురంలోని పలు హోటళ్లతో పాటు శ్రీసత్యసాయి జిల్లాలోని పలు ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. ఉమామహేశ్వరి స్వయం సహాయక సంఘం ద్వారా రూ.9 లక్షలు రుణం పొంది యూనిట్ ఏర్పాటు చేశారు. నెలకు రూ.70 వేల వరకు వ్యాపారం జరిగితే ఇందులో రూ.25 వేల వరకు ఖర్చులు పోతే నికరంగా నెలకు రూ.45 వేల వరకు ఆదాయం పొందుతున్నారు. పెద్ద కుమారుడు మహమ్మద్ అరీఫ్, చిన్న కుమారుడు తమీమ్ బీటెక్ చదివిస్తున్నారు.

కోరం లేక ఎదురుచూపు

తపోవనం: అనంతపురం గ్రామీణ మండల ప్రజాపరిషత్తు సర్వసభ్య సమావేశం తూతూమంత్రంగా జరిగింది. రెండు గంటల సేపు కోరం లేక ఎంపీపీ వరలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు చంద్రకుమార్‌లు ఎదురుచూశారు. ఎంపీటీసీ సభ్యులకు ఫోన్లు చేసి కోరం కాగానే సమావేశాన్ని గంటన్నరలోనే ముగించారు.

రామకృష్ణుల కథామృత పఠనం

అనంత సాంస్కృతికం: హెచ్ఎల్సీ కాలనీ శ్రీరామకృష్ణ విశ్వజనీన దేవాలయంలో ఉదయం ఆరు గంటలకు ఉషోదయ సమావేశం, సుప్రభాతం, అష్టోత్తర శతనామ పూజ, రామకృష్ణుల కథామృత పఠనం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

అయ్యప్పస్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ

అనంత సాంస్కృతికం: రాంనగర్ 80 ఫీట్ రోడ్డు అయ్యప్పస్వామి దేవాలయంలో ఆదివారం తెల్లవారుజామున 4.35 నిమిషాలకు నూతన విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 8 గంటలకు కలశార్చనలు, సూర్య, భాగ్యదేవతా ప్రార్థన, వేద పారాయణం, పలు రకాల హోమాలు, పూర్ణాహుతి, కలశోద్వాసన, మహాకుంభాభిషేకం వంటి పూజలు జరుగుతాయని తెలిపారు.

నగరంలో నేడు

కమలానగర్: అర్బన్ తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో నేడు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం.
● ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు రాఘవాపల్లి రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో నేడు సీపీఐ కార్యాలయంలో జిల్లా స్థాయి నాయకుల సమావేశం

సెల్‌ఫోన్లు అతిగా వాడితే ముప్పే

లక్ష్మీసినర్జీ పాఠశాలలో బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: సెల్‌ఫోన్లు అతిగా వాడితే ముప్పు తప్పదని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శనివారం గుత్తిరోడ్డులోని లక్ష్మీసినర్జీ, సంగమేష్‌నగర్‌లోని రఘుసైనిక్ పాఠశాల, జీసస్‌నగర్‌లోని భాష్యం, కోవూరునగర్‌లోని విశ్వభారతి పాఠశాలల్లో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

విజేతలు: లక్ష్మీసినర్జీ పాఠశాలలో జరిగిన పోటీల్లో 10వ తరగతి విద్యార్థులు ప్రహస్య ప్రథమ, రితిక ద్వితీయ, యశస్విని తృతీయ బహుమతులు సాధించారు. విజేతలకు కరస్పాండెంట్ మధుసూదన్‌రెడ్డి బహుమతులు అందజేశారు. ● రఘుసైనిక్ పాఠశాలలో జరిగిన పోటీల్లో 7వ తరగతి విద్యార్థులు భవిష ప్రథమ, యగ్నిత ద్వితీయ, రోహిణి తృతీయ బహుమతులు సాధించారు. విజేతలకు కరస్పాండెంట్ రామచేంద్ర బహుమతులు అందజేశారు. ● భాష్యం పాఠశాలలో జరిగిన పోటీల్లో 7వ తరగతి విద్యార్థులు బ్రాహ్మణి ప్రథమ, మాన్విన్ ద్వితీయ, 10వ తరగతి విద్యార్థిని వేదవర్షిత తృతీయ బహుమతులు అందుకున్నారు. విజేతలకు ప్రిన్సిపల్ బాలకృష్ణ బహుమతులు అందజేశారు. ● కోవూరునగర్‌లోని విశ్వభారతి పాఠశాలలో జరిగిన పోటీల్లో 8వ తరగతి విద్యార్థిని హుమేరాఫాత్మా ప్రథమ, 9వ తరగతి విద్యార్థిని నేహాశ్రీ ద్వితీయ, 9వ తరగతి విద్యార్థి సమీర్ తృతీయ బహుమతులు అందుకున్నారు. వారికి ప్రధానోపాధ్యాయురాలు ఆయేషా సుల్తానా బహుమతులు అందజేశారు.

విశ్వభారతి పాఠశాలలో ..

రఘుసైనిక్ పాఠశాలలో..

భాష్యం పాఠశాలలో బహుమతులు, సర్టిఫికెట్లు అందుకుంటూ..

జేఎన్‌టీయూ వీసీకి పురస్కారం

జేఎన్‌టీయూ: జేఎన్‌టీయూ ఉపకులపతి ఆచార్య సుదర్శనరావు జాతీయస్థాయి ఉత్తమ అకడమిక్ అడ్మినిస్ట్రేటర్ (పరిపాలనాధికారి) అవార్డును అందుకున్నారు. శనివారం పుదుచ్చేరిలోని శ్రీమనకుల వినాయకగార్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ అవార్డు అందుకున్నారు. ఆ కళాశాలలో 55వ ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌లో 'రీ ఎమర్జింగ్ టెక్నాలజీ ఫర్ ఏ సస్టైనబుల్ ఫ్యూచర్' అనే అంశంపై జాతీయ సదస్సు జరిగింది. అనంతరం అవార్డు ప్రదానోత్సవం నిర్వహించారు. సాంకేతిక విద్య, కొత్త ఆవిష్కరణలు, పరిపాలన, పరిశోధనలు, బోధన తదితర విభాగాల్లో అవార్డులు ప్రదానం చేశారు.

చదువులతో పాటు క్రీడలు ముఖ్యమే

అనంతపురం విద్య: విద్యార్థులకు చదువులతో పాటు క్రీడలు ముఖ్యమేనని నాలుగోపట్టణ పోలీస్‌స్టేషన్ సీఐ జగదీష్ పేర్కొన్నారు. కమ్మభవన్ సమీపంలోని శ్రీచైతన్య పాఠశాలలో క్రీడాపోటీలు శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సీఐ జగదీష్‌తో పాటు ఏజీఎం సుబ్బారెడ్డి హాజరయ్యారు. క్రీడా పోటీల అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఎస్ఐ విజయభాస్కర్, ప్రిన్సిపల్ విశ్వనాథ్, ఇన్‌ఛార్జిలు భవిత, చిన్న కృష్ణ, పీఈటీలు రవిరాజ్ పాల్గొన్నారు.

సీఎస్ ఆర్ఎంవో రామకృష్ణ సేవలు ఆదర్శనీయం

రామకృష్ణను సన్మానిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, వైద్యులు, ఉద్యోగులు

అనంత పురం(వైద్యం): ప్రభుత్వ సర్వజన వైద్యశాల సీఎస్ ఆర్ఎంవో డాక్టర్ రామకృష్ణ సేవలు ఆదర్శనీయమని సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం రామకృష్ణ పదవివిరమణ సందర్భంగా ఆయనను సూపరింటెండెంట్‌తో పాటు వైద్యులు, స్టాఫ్‌నర్సులు ఘనంగా సన్మానించారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఆయన కృషిచేశారని గుర్తుచేశారు. 27ఏళ్ల పాటు వివిధ కేడర్లలో వైద్యుడు రామకృష్ణ పనిచేశారని పనిచేసిన ప్రతి చోట ప్రజల మన్ననలు పొందారని వివరించారు.

వైకాపా పాలనలో ఒక్క రోడ్డయినా వేశారా?: సునీత

కంది పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ఆత్మకూరు: వైకాపా పాలనలో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఒక్క రోడ్డయినా వేశారా? అని ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రశ్నించారు. మండలంలోని పి.కొత్తపల్లి గ్రామంలో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గత తెదేపా పాలనలో నాడు పి.కొత్తపల్లి గ్రామానికి రాగా ప్రజలు తారు రోడ్డు వేయాలని కోరారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్నికల ముందు రోడ్డు వేసేందుకు పనులు ప్రారంభించాం అని వివరించారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా తెదేపాకి కంచుకోటగా ఉన్న గ్రామాలకు ఎందుకు రోడ్డు వేయాలనే ఆలోచనతో పనులు నిలిపివేశారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి నేడు రోడ్డు నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. అనంతరం పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆత్మకూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ని అందించారు. వీటితో పాటు గ్రామంలో రూ.25లక్షలతో వేసిన సీసీ రోడ్లు, రూ.5.40లక్షలతో నిర్మించిన వాటర్‌ప్లాంట్‌ని ప్రారంభించారు. గ్రామ సమీపంలోని కంది, చీనీ పంటను పరిశీలించారు. అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ పంట యాజమాన్యంలో సూచనలందించాలని చెప్పారు.

ఐక్యత చాటుతున్న యూజేఏసీ నేతలు

ముస్లింల ఐక్యతకు అడుగులు

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: నగరంలో ముస్లిం సమాజం ఐక్యత తొలి అడుగు పడిందని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం నగరంలోని డీఆర్ పంక్షన్ హాల్లో యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ- అనంతపురం పేరుతో శాశ్వత వేదికను ఏకగ్రీవంగా ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామం అన్నారు. సీపీఐకి చెందిన జాఫర్‌ను కన్వీనరుగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మేయర్ వసీం, ముతవల్లీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షకీల్ షఫి, తెదేపా, వైకాపా, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఎంఐఎం, జమాత్ ఇ ఇస్లామీ, జమీయత్ ఉలమా ఇ హింద్, తబ్లీగ్ జమాత్ పాల్గొన్నారు.

స్వామిని స్మరించి... భక్తితో పులకించి

చందనాభిషేకంలో భక్తులు

అనంత సాంస్కృతికం: నగరంలోని రాంనగర్ అయ్యప్పస్వామి (ధర్మశాస్త)ఆలయంలో జరుగుతున్న మహా కుంభాభిషేకం ఉత్సవంలో శనివారం పలురకాల ధార్మిక కార్యక్రమాలు జరిగాయి. గోరంట్ల భాస్కర తారానాథశర్మఅర్చక బృందం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి జరిగిన చందనాభిషేకం, సూర్య, భాగ్య దేవతా ప్రార్థన కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా కలశార్చనలు, వేదపారాయణం, వేదస్వస్తి, మంగళ హారతులిచ్చారు. శ్రీఅయ్యప్ప సేవా సంఘం సభ్యులు చేయూతనందించారు.

ముక్కు మూసుకోవాల్సిందే..

నగరంలోని అరవిందనగర్ మాజీ మేయర్ స్వరూప ఇంటి సమీపంలో చెత్తా చెదారం అధ్వానంగా ఉంది. చెత్తపై పందులు సంచరిస్తున్నాయి. తీవ్ర దుర్వాసన వస్తోంది. మూక్కుమూసుకొని వెళ్లాల్సి వస్తోంది. మూడు రోజులుగా చెత్తను తరలించకపోవటంతో ఇలాంటి పరిస్థితి వచ్చిందని స్థానిక ప్రజలు వాపోతున్నారు.
- న్యూస్‌టుడే, కమలానగర్

వింత తెగులు.. గుబులు



వేప చెట్లకు మళ్లీ వింత తెగులు సోకి అందరిలో గుబులు రేపుతోంది. ఎక్కడ చూసినా చెట్లు ఎండిపోతున్నాయి. మస్కిటో డీబగ్ అనే ఒక రకమైన కీటకం కాటుతో శిలీంధ్రం కారణంగా ఆకులు, చిగుళ్లు, కొమ్మల నుంచి ఎండిపోతున్నాయి. జిల్లా పశుసంవర్ధకశాఖ కార్యాలయ ఆవరణంలోనూ పదుల సంఖ్యలో భారీ వేప చెట్లు ఎండిపోయాయి. **-న్యూస్‌టుడే, రాంనగర్**

చీకటిలో బిక్కు బిక్కు

శారదనగర్‌లో వీధి లైట్లు రెండు వారాలు వెలగటం లేదు. నిత్యం చీకటిలో వాహనదారులు, పాదచారులు బిక్కు బిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నారు. రాత్రిళ్లు విష పురుగులు సంచరిస్తున్నాయని, వాకింగ్‌కు వచ్చిన వారు ఏ క్షణం ఏం జరుగుతుందోనని భయాందోళనగా ఉందన్నారు. **- న్యూస్‌టుడే, కమలానగర్**

ఆధ్యాత్మికతపై అవగాహన ముఖ్యం

సందేశమిస్తున్న విమలాత్మానంద

అనంత సాంస్కృతికం: అంతులేని కోపం అనర్థ హేతువు, దాన్ని అధిగమించి అరిషడ్వర్గాలను అదుపులో ఉంచుకుంటే మహా పురుషుడవుతాడని వేదాలు తెలియచేస్తాయని బేలూరు మఠం స్వామి విమలాత్మానంద మహరాజ్ పేర్కొన్నారు. రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో హెచ్ఎల్సీకాలనీలో జరుగుతున్న రామకృష్ణ విశ్వజనీన దేవాలయ ప్రారంభోత్సవ వేడుకల్లో ఆయన అనుగ్రహభాషణ చేశారు. ఈసందర్భంగా జరిగిన మహిళా సదస్సులో అనంతపురం సంధ్యామూర్తి స్వాగతోపన్యాసం చేశారు. గుంటూరు త్యాగ నిష్ఠప్రాణమాతాజీ 'అనంత ప్రేమమయి శారదామాయి' అనే అంశంపై మాట్లాడారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల శారదా మఠంల మాతీజీలు ప్రసంగించారు.

జాతీయ ఫుట్‌బాల్ పోటీల ప్రారంభం

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: జాతీయ జూనియర్ ఫుట్‌బాల్ పోటీలు శనివారం ఆర్డీటీ మైదానంలో ప్రారంభమయ్యాయి. ప్రారంభోత్సవానికి కలెక్టర్ ఓ.ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరై బాలికలను పరిచయం చేసుకున్నారు. కేరళ, గోవా జట్ల మధ్య జరిగిన పోటీని ఆయన ప్రారంభించారు. జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు జిల్లా ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణంగా ఉందన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి లోటుపాట్లను సరిదిద్దుకోవాలని సూచించారు. ఈ పోటీల్లో మొత్తం 16 రాష్ట్రాల జట్లు పాల్గొన్నాయి. ఆంధ్రతో పాటు పలు జట్లు పాల్గొన్నాయి. అనంతరం పోటీలను కలెక్టర్ ప్రారంభించారు. ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ సాయికృష్ణ, ఫుట్‌బాల్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

గుట్టుచప్పుడు కాకుండా టోర్నీ

రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘంలో వైకాపా మూలాలున్న నాయకులు రాజ్యమేలుతున్నారు. అనంతపురం ఆర్డీటీ మైదానంలో జాతీయ పోటీలు వారం నుంచి గుట్టుచప్పుడు కాకుండా నిర్వహించడం విమర్శలకు తావిస్తోంది. మీడియాకు కూడా సమాచారం లేకుండా పోటీలు నిర్వహించడంపై అనేక అనుమానాలకు తావిస్తోంది. అనంతపురం జిల్లా ఫుట్‌బాల్ సంఘాన్ని పూర్తిగా పక్కనబెట్టి జాతీయ పోటీలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడిగా కోటగిరి శ్రీధర్ ఉన్నారు. ఆయన గతంలో వైకాపా మాజీ ఎంపీగా ఉన్నారు. ప్రధాన కార్యదర్శి డేనియల్ ప్రదీప్ వైకాపా ప్రభుత్వ హయాంలో శాప్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఈయన స్వయానా వైఎస్ జగన్‌కు బంధువు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అవే పోకడలు పాటించడం వివాదంగా మారింది.

క్రీడా పోటీల్లోనూ విభిన్నమే

షాట్‌ఫుట్ పోటీల్లో కలెక్టరు ఆనంద్, పక్కన ఛైర్మన్ నారాయణస్వామి

అనంత సంక్షేమం, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతుల ఆటపోటీలు ఆసక్తికరంగా సాగాయి. పోటీల్లోనూ తమ ప్రతిభను చాటారు. డిసెంబరు 3న అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంను పురస్కరించుకొని శనివారం పోలీసు శిక్షణ కళాశాల మైదానంలో పలు రకాల పోటీలను నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టరు ఆనంద్, విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ ఛైర్మన్ గడుపూటి నారాయణస్వామి ఈ పోటీలను ప్రారంభించారు. ఛైర్మన్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ యూడీఐడీ కార్డును కలిగి ప్రభుత్వ పథకాలు వారి ఇచ్చే రిజర్వేషన్లు తప్పక పాటించాలన్నారు. వీరికి కార్పొరేషన్ ద్వారా పరికరాలు అందిస్తామన్నారు. కలెక్టరు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వారి అనుకూలంగా ర్యాంపులు, లిఫ్ట్ ప్రతిపాదన ప్రభుత్వానికి పంపుతామన్నారు. ఏడీ అర్చన, బీసీ సంక్షేమ సాధికారత అధికారిణి ఖుష్బు కొఠారి, ఉమ్మడి జిల్లాల నుంచి 500మంది దాకా వివిధ పోటీల్లో పాల్గొన్నారు.

అన్నిపంటలకు మద్దతు ధర ప్రకటించాలి

ఆజాద్‌నగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: రైతులు పండించిన అన్ని పంటలకూ మద్దతు ధర ప్రకటించాలని, జిల్లాలో సాగు నీటి ప్రాజెక్టుల్లో నీరు నిల్వ చేసే విధంగా నిధులు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో శనివారం నగరంలోని గణేనాయక్ భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈనెల 27, 28 తేదీల్లో రైతు సంఘం జిల్లా 13వ మహాసభలు గార్లదిన్నె మండలంలో జరిగిన నేపథ్యంలో పలు తీర్మానాలు చేశారు. నూతన జిల్లా కమిటీ ఎన్నుకున్నారు. నూతన కమిటీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడుగా బీహెచ్ రాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడిగా తరిమెల నాగరాజు, శివారెడ్డి, ఎన్.మధుసూదన్, విరుపాక్షి, రాజారాంరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులుగా దస్తగిరి, శిరీషా, చెన్నారెడ్డి, కుళ్లాయప్పను ఎన్నికయ్యారని తెలిపారు.

'హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారు'

అనంతనగరపాలక: బ్రహ్మ సముద్రం మండలం ఎనకల్లు గ్రామానికి చెందిన ఆనంద్‌ను కుల అహంకారంతో హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని మాజీ ఎంపీ తలారి రంగయ్య ఆరోపించారు. శనివారం వైకాపా కార్యాలయంలో ఆనంద్ తల్లి దండ్రులు వెంకటేశులు, వరలక్ష్మితో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార పార్టీ మద్దతులోనే దాడులు, అణచివేతలు జరుగుతున్నాయన్నారు. కుటుంబానికి న్యాయం చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

రైలు కిందపడి యువకుడి మృతి

అనంతపురం (మూడోరోడ్డు), న్యూస్‌టుడే: నగరంలో తాటిచెర్ల సమీపంలో రైలు కింద పడి ఓ యువకుడు (22) ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు సమాచారం అందజేయడంతో రైల్వే పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు అనంతపురానికి చెందిన భాస్కర్‌రెడ్డి కుమారుడు హర్షవర్ధన్‌రెడ్డిగా నిర్ధారించారు. అనారోగ్య సమస్యతో యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

ఉపాధ్యాయుల క్రికెట్, త్రోబాల్ జట్ల ఎంపిక

అనంతపురం విద్య: ఉపాధ్యాయుల ఆటల పోటీలకు అర్బన్, రూరల్ క్రికెట్, త్రోబాల్ జట్లు ఎంపిక చేశారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జట్ల ఎంపిక జరిగింది. అనంతపురం అర్బన్, రూరల్ క్రికెట్ జట్టులో 16 మందిని త్రోబాల్ జట్టులో 13 మందిని ఎంపికచేశారు. కోఆర్డినేటర్లు సబిత, వేణుగోపాల్ జట్లను ఎంపికచేశారు.

రహదారులు నిర్మించండి సార్..

కూటమి ప్రభుత్వం వచ్చాక అనుకున్నంత వేగంగా రహదారుల నిర్మాణం వేగం అందుకోలేదు. అనంతపురం గ్రామీణం కక్కలపల్లికాలనీ పంచాయతీ అమరావతినగర్ నుంచి గౌతమి విలాస్ వరకు రహదారి సౌకర్యం లేదు. ఇప్పటికీ రహదారులు నిర్మించలేదు. మట్టి రోడ్డంతా గుంతలు పడింది. దారంతా రాళ్లు తేలాయి. కాలనీలో ప్రజలు దారుల్లో తిరగలేని పరిస్థితి. తరచుగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు వాపోయారు. కాలనీలో ఇళ్లు నిర్మించుకున్నాం. పలు రకాల పన్నులు పంచాయతీకి చెల్లిస్తున్నాం. అయినా కాలనీలో సౌకర్యాలు మాత్రం కల్పించడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- న్యూస్‌టుడే, రాంనగర్

పొంచి ఉన్న ప్రమాదం

రుద్రంపేట-ఆలమూరు వైపు వెళ్లే ప్రధాన రహదారి షెకినా చర్చి ఎదురుగా తాగు నీటి పైపులు మరమ్మతులు కోసం గుంత తవ్వి మట్టి రోడ్డుపై వేశారు. వారం రోజులు గడుస్తున్నా మరమ్మతులు కోసం తవ్విన గుంత పూడ్చకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని చోదకులు తెలిపారు.
- న్యూస్‌టుడే, రుద్రంపేట

రుద్రంపేట-ఆలమూరు వైపు వెళ్లే ప్రధాన రహదారిలో ప్రమాదకరంగా గుంత

అవీ.. ఇవీ..

హెచ్ఐవీపై అవగాహన ప్రదర్శన

అనంతపురం(వైద్యం): ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని డిసెంబరు 1న నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ ఈ.బి.దేవి తెలిపారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సోమవారం ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ స్థానిక ఆర్ట్స్‌కళాశాల నుంచి అవగాహన ప్రదర్శన చేపడతున్నామన్నారు. అనంతరం జిల్లా హెచ్ఐవీ నియంత్రణ కోసం సమర్థంగా పనిచేసిన అధికారులు, వ్యక్తులకు ప్రశంసాపత్రాల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. సాయంత్రం 6 గంటలకు కొవ్వొత్తుల ప్రదర్శన చేపడతామన్నారు.

నియామకం.. ఏకగ్రీవం

కమలానగర్: ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పులికంటి నాగేంద్ర నాథరెడ్డిని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారావు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు శివ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా నియమించినట్లు తెలిపారు. శనివారం విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు.

అధ్యాపకులుగా పదోన్నతులు కల్పించండి

అనంతపురం విద్య : ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీసు సమస్యలు పరిష్కరించి అధ్యాపకులుగా పదోన్నతి కల్పించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి పేర్కొన్నారు. ఎస్టీయూ జిల్లా ముఖ్యనాయకుల సమావేశం శనివారం ఆ సంఘం కార్యాలయంలో జరిగింది. అర్హులైన ఉపాధ్యాయులు పదోన్నతులకు నోచుకోలేక నష్టపోతున్నారన్నారు.

కుటుంబంలో ఒకరికి ఉద్యోగం అవకాశమివ్వాలి

అనంత నగరపాలక: నగరపాలక పారిశుద్ధ్య విభాగంలో పొరుగు సేవల ద్వారా విధులు నిర్వహించి 60 సంవత్సరాలు పూర్తి అయిన వారిని తొలగించారని వారి స్థానంలో కుటుంబంలో ఒకరికి అవకాశం కల్పించాలని ఎస్సీ మున్సిపల్ ఉద్యోగు సంక్షేమ సంఘం నేతలు అజయ్‌బాబు, తిరుపాలు కోరారు. శనివారం కమిషనరు బాలస్వామికి విన్నవించారు.

ఆడపిల్లలను రక్షిద్దాం.. చదివిద్దాం

ప్రచార పత్రాలను విడుదల చేస్తూ..

శ్రీనివాస్‌నగర్: స్త్రీ జాతి లేకపోతే మానవజాతి మనుగడకే అసాధ్యమని అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. 'అమ్మ' సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం అనంత నగరం ఆ సంస్థ కార్యాలయంలో 'సేవ్ గర్ల్ చైల్డ్' అన్న ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. ప్రస్తుత సమాజంలో ఆడపిల్లల నిష్పత్తి కాలక్రమేణా క్షీణించడం విచారకరమని అదనపు ఎస్పీ అన్నారు. ఈ సమస్య దేశానికే కాదు.. యావత్తు మానవజాతి ఉనికికే ప్రమాదమన్నారు. ప్రముఖ కార్డియాలజిస్టు వంశీకృష్ణ, ప్రముఖ పల్మనాలజిస్టు కోనా మురళీధర్ రెడ్డి, అమ్మ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు తరిమెల రమణారెడ్డి మాట్లాడుతూ.. ఆధునిక సమాజం, సాంకేతిక వృద్ధి వేగంగా సాగుతున్న నేటి పరిస్థితుల్లో ఆడ, మగ ఇద్దరూ సమానమే. అన్ని రంగాల్లోనూ మహిళలు దిగ్విజయంగా రాణిస్తున్నారు. తమ ప్రతిభ చూపిస్తున్నారని అన్నారు. లింగ వివక్షత నిర్మూలనకు సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ఆడపిల్లలపై లైంగిక వేధింపులు, వరకట్నం, భ్రూణహత్యలు, అత్యాచారాలు.. వంటి వాటిని రూపుమాపడానికి ప్రభుత్వాలకు తోడుగా నిలవాలన్నారు.

(c) eenadu

మంచే కురవగా.. పగలే రాత్రిగా!



బి.కొత్తకోట మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్‌లో దిత్వా తుపాను ప్రభావం కనిపిస్తోంది. సముద్ర మట్టానికి 4,312 అడుగుల ఎత్తులో ఉన్న ఈ హిల్ స్టేషన్‌లో శనివారం ఎడతెరిపి లేకుండా మంచు కురిసింది. రోజంతా సూర్యుడి దర్శనం లేకపోవడంతో పగలే రాత్రిలా కనిపించింది. కొండ పైకి వచ్చిన పర్యాటకులు ఎదురుగా వస్తున్న వారిని గుర్తించడం కష్టంగా మారింది. పగలంతా లైట్లతోనే వాహనాల రాకపోకలు సాగాయి. కొండపై కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో పర్యాటకులు చలికి వణుకుతున్నారు.

- న్యూస్‌టుడే, బి.కొత్తకోట

భూచోళ్లపై రెవెన్యూ కొరడా

వైకాపా నేతల గుప్పిట్లోని 18.80 ఎకరాలు స్వాధీనం

రాయచోటి, సంబేపల్లె, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న ప్రభుత్వ భూముల ఆక్రమణపై ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. అక్రమార్కుల చెర నుంచి భూములను విడిపిస్తున్నారు. డీసీఎస్ ఛైర్మన్‌గా వ్యవహరించిన వైకాపా నేత ఒకరు ఆ పార్టీ అధికారంలో ఉండగా ప్రభుత్వ భూములను ఆక్రమించారు. సంబేపల్లె మండలం దేవపట్ల సమీపంలో 18.80 ఎకరాల ప్రభుత్వ భూమిని గౌతం, శంకం నారాయణరెడ్డి, శివగంగ, ఉదయ్‌కుమార్‌రెడ్డి అనే బినామీల పేరుతో అక్రమంగా ఆన్‌లైన్ చేయించుకున్నారు. ఈ మేరకు తహసీల్దార్ ఉన్నతాధికారులకు నివేదించారు. ఈ ఉదంతంపై శనివారం విచారించిన జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ సదరు భూమిని అక్రమంగా ఆధీనంలో ఉంచుకున్నట్లు తేల్చారు. అక్రమంగా ఆన్‌లైన్ చేసిన అప్పటి తహసీల్దార్‌పై శాఖాపరమైన చర్యలకు ఆదేశించారు. భూమిని స్వాధీనం చేసుకుని నిషేధిత జాబితాలో చేర్చాలని సంబేపల్లె తహసీల్దారు సుబ్రహ్మణ్యంరెడ్డికి ఆదేశాలు జారీ చేశారు.

ఆకాశమే హద్దు.. పారా హుషారు

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: ఒక వైపు విద్యాభ్యాసం.. మరోవైపు సాహస కృత్యాలపై ఆసక్తితో అడుగులేస్తున్నారు నేటి విద్యార్థులు. ఎత్తైన కొండలను అవలీలగా ఎక్కేసేలా, లోయలపై భయం లేకుండా నడిచే సాహస కృత్యాల్లో నైపుణ్యం సాధించేందుకు సై అంటున్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రం నుంచి సుమారు వంద మందికి పైగా విద్యార్థులు గండికోట అడ్వెంచర్ స్పోర్ట్స్ అకాడమీలో శిక్షణ పొందుతున్నారు. పరిసరాల్లోని కొండల్లో 16 కి.మీ. ట్రెక్కింగ్ పూర్తి చేసి, రోప్ కోర్స్‌లో లీడర్‌షిప్ నైపుణ్యాలు, భద్రతా చర్యలు, రోప్ సెటప్ విధానం, అడెంచర్, ఎక్విప్‌మెంట్ హ్యాండ్లింగ్ వంటి విషయాలు తెలుసుకున్నారు. వీరికి కిలిమంజారో, ఎవరెస్ట్ శిఖరాలను అధిరోహించిన మురళీకృష్ణ, దుర్గారావు, ఎస్.ఆనంద్, అన్విత, ఈశ్వరప్ప నైపుణ్యాలను నేర్పుతున్నారు.

రేవుల్లో ఇసుక తోడేళ్లు

రెచ్చిపోతున్న వైకాపా జమానా నేతలు

ఈనాడు, కడప: ‘ఉచిత ఇసుక వ్యవహారంలో వేలు పెడితే సహించను. ఈ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోంది. మచ్చ తెచ్చేలా ఎవరూ వ్యవహరించవద్దు. ఎమ్మెల్యేలు, నేతలు క్రమశిక్షణతో మెలగాలి’.. ఇవీ ముఖ్యమంత్రి చంద్రబాబు పదే పదే చేసే హెచ్చరికలు.

చెయ్యేరు నదిలో బాలరాజుపల్లె రేవుకు నదిలో నిర్మించిన రహదారి

● వైకాపా హయాంలో కొందరు వైకాపా నేతలు ఇసుక మేసి ఇనప్పెట్టెలు నింపుకొన్నారు. ఆ ప్రభుత్వం గద్దె దిగినా తినమరిగేందుకు అలవాటు పడి ‘నోళ్లు’ ఆగడం లేదు. తెదేపా ముసుగులో దోపిడీకి తెర లేపారు. టెండర్ల ముసుగులో ఇష్టారీతిన తోడేస్తున్నారు. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌కు తరలిస్తూ ఒక్కో రేవు నుంచి నిత్యం రూ.లక్షల్లో దోచుకుంటున్నారు. ఇందుకు తెదేపా నేతలూ కొందరు సహకారం అందిస్తున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలను పెడచెవిన పెడుతూ కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరిస్తున్నారు. రైల్వేకోడూరులో అధికారుల కనుసన్నల్లోనే ఈ అరాచకం నడుస్తోంది. తంబళ్లపల్లె, రాజంపేట, రాయచోటి నియోజకవర్గాల్లోనూ దందా సాగిస్తున్నారు. అన్నమయ్య జిల్లాలో నెలకొన్న ఈ పరిస్థితులు ఇప్పుడు చర్చనీయాంశమవుతున్నాయి.

చెయ్యేరు నదిలో నిర్మించిన రహదారి తెగిపోగా చేపట్టిన పునర్నిర్మాణ పనులు

● **తవ్వకాలతో భారీ వంతెనకు ముప్పు:** రాజంపేట నియోజకవర్గం చెయ్యేరు నదిలో బాలరాజుపల్లె వద్ద ఇసుక రేవు ఉంది. వాహనాల రాకపోకలకు వీలుగా రహదారి నిర్మించారు. ఏడాది కాలంగా ఇక్కడ విచ్చలవిడిగా తవ్వకాలు సాగిస్తున్నారు. భారీ వంతెనకు సమీపంలోనూ తోడేస్తున్నారు. ఇటీవల రహదారి తెగిపోగా ఇప్పుడు పునర్నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. తవ్వకాలతో భారీ వంతెనకు ముప్పు వాటిల్లే పరిస్థితులు తలెత్తుతున్నాయి. సుండుపల్లి మండలంలోని బహుదా నదిలో కుప్పగుట్ట వద్ద యంత్రాలతో తవ్వకాలు భారీ ఎత్తున సాగిస్తున్నారు.

అనుమతులు లేకుండానే..!

బాలరాజుపల్లె రేవుకు గనుల శాఖ నుంచి కాకుండా జల వనరుల శాఖ నుంచి అనుమతులు తీసుకోలేదు. అధికారులపై ఒత్తిడి తెచ్చి తవ్వకాలు సాగిస్తున్నారు. కుప్పగుట్ట వద్ద కూడా ఇదే పరిస్థితి. రైల్వేకోడూరు నియోజకవర్గ పరిధిలో కోమంతరాజుపురం, నారాయణ నెల్లూరు రేవుల్లోనూ ఆగడాలకు అడ్డుకట్ట పడటం లేదు. స్థానిక రెవెన్యూ, పోలీసు, గనుల శాఖ అధికారులు తెలిసే ఈ దందా సాగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి అక్రమాన్ని ఆపేలా పటిష్ఠ చర్యలు చేపట్టాల్సి ఉంది.

టమాట.. ధరల దోబూచులాట

కలకడ, చిన్నమండెం, న్యూస్‌టుడే: ఆరుగాలం శ్రమించి సాగు చేసిన టమాట దిగుబడులతో మార్కెట్‌లో ధరలు దోబూచులాడుతున్నాయి. గత రెండు వారాలకు ముందు వరకు ధరలు లేకపోవడం, వర్షాలకు కాయలు దెబ్బతినడం, నాణ్యత లోపించడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆ తర్వాత ధరలు పెరగడంతో ఆనందించారు. ఇటీవల మళ్లీ తగ్గుముఖం పట్టాయి. మహారాష్ట్రతో పాటు ఇతర ప్రాంతాల్లో దిగుబడులు ప్రారంభం కావడంతో ఎగుమతులు తగ్గి ఈ పరిస్థితి తలెత్తిందని వ్యాపారులు చెబుతున్నారు.

30 కిలోల పెట్టె తోటల దగ్గర పలికిన ధరలు



పద కవితా పితామహునికి పచ్చలహారం

పద కవితా పితామహుడైన అన్నమయ్య భారీ విగ్రహాన్ని రాజంపేటలోని థీమ్ పార్క్‌లో ప్రతిష్ఠించారు. 108 అడుగుల ఎత్తుతో పర్యాటకులను ఇది ఎంతగానో ఆకట్టుకుంటోంది. సమీపంలోని ఎత్తైన భవనాల నుంచి చూస్తే చుట్టూ పచ్చని చెట్లు.. ఆ మధ్య అంతెత్తున విగ్రహం ఉండి చూపరులను ఆకర్షిస్తోంది. - ఈనాడు, కడప

హరివరాసనం.. మురిసె భక్తజనం

ప్రత్యేక అలంకరణలో అయ్యప్ప స్వామి

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: అయ్యప్ప భక్తుల శరణు ఘోషతో మదనపల్లె పట్టణం శనివారం రాత్రి పులకించింది. ఇక్కడి అయ్యప్ప ఆలయంలో పడిపూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తొలుత స్వామి వారి మెట్లను పూలతో సుందరంగా అలంకరించి పూజలు చేశారు. ప్రజాప్రతినిధులు, నేతలతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

సమయం లేదు.. సంకల్పం బూనుదాం

ఇంటర్ కళాశాలల్లో కార్యాచరణ

ప్రత్యేక తరగతిలో కలకడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

కలకడ, న్యూస్‌టుడే: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధనకు ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందులో భాగంగా సంకల్ప్-2026 పేరుతో 50 రోజుల ప్రణాళిక అమల్లోకి తెచ్చింది. విద్యార్థుల ఉత్తీర్ణత పెంపునకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోంది.

జిల్లాలో అన్ని రకాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలు: **49**

మొత్తం విద్యార్థుల సంఖ్య: **8,359**

● **ప్రత్యేక కార్యక్రమాలు:** ● చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థుల్ని గుర్తించి ప్రత్యేకంగా కేర్ టేకర్లను నియమించి పరీక్షలకు తీర్చిదిద్దుతారు.

● రోజూ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.40 గంటల వరకు అపరిష్కృత పాఠ్యాంశాలు బోధిస్తారు.

● మధ్నాహ్నం 1.20 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రివిజన్, ఇతర పరీక్షలు నిర్వహిస్తారు.

● డిసెంబరు 15 నుంచి 20 వరకు ప్రీ ఫైనల్ పరీక్షలుంటాయి.

● డిసెంబరు 22 నుంచి 2026 ఫిబ్రవరి 20వ తేదీ వరకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేస్తారు.

● విద్యార్థులను ఎ, బి, సి గ్రేడ్లుగా విభజించి ప్రత్యేక దృష్టి పెడతారు.

● సామర్థ్యాలను పరీక్షించి ఎందులో తక్కువ మార్కులు వస్తున్నదీ పరిశీలించి.. ఎక్కువ సాధించేలా కృషి చేస్తారు.

పాస్‌పోర్టు.. సులువుగా పొందొచ్చు

కలకడ, న్యూస్‌టుడే

ఉపాధి కోసం.. ఉన్నత విద్య, పర్యాటక ప్రాంతాల సందర్శనకు చాలా మంది విదేశాలకు వెళ్తుంటారు. ఇందుకు పాస్‌పోర్టు తప్పనిసరి. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకుని సులువుగా పొందొచ్చనే విషయాన్ని తెలుసుకుందాం.

* తొలుత https///www.passportindia.gov.in వెబ్‌సైట్‌లో మెయిల్ ఐడీ లేదా ఫోన్ నంబర్‌తో రిజిస్టర్ చేసుకుని పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకోవాలి. లాగిన్ అయిన తర్వాత దరఖాస్తు నింపాలి.

● ఇంటి పేరు, వ్యక్తి పేరు పూరించాలి. కుటుంబ సభ్యులు, చిరునామా, అత్యవసర పరిస్థితిలో సంప్రదించాల్సిన వారి వివరాలు, చరవాణి నంబర్లు నమోదు చేయాలి.

● రెన్యువల్ అయితే పాత పాస్‌పోర్టు నంబరు, ఇతర వివరాలు పొందుపరచాలి.

● దరఖాస్తును సబ్‌మిట్ చేశాక మార్పులు, చేర్పులకు అవకాశం ఉండదు.

● సబ్‌మిట్ చేయగానే రిఫరెన్స్ నంబర్(ఏఆర్ఎన్) వస్తుంది. పెద్దలకు రూ. 1,500, పిల్లలకు రూ. 1,000 చొప్పున రుసుము చెల్లించాలి.

● ఏ రోజు, ఎన్ని గంటలకు ఎక్కడికి రావాలో సూచిస్తారు.

● చిరునామా, గుర్తింపు పత్రం, పుట్టినరోజు ధ్రువీకరణ పత్రం అసలువి ఉండాలి. ప్రభుత్వం సూచించిన 12 రకాల పత్రాల్లో ఏ ఒక్కటి తీసుకెళ్లినా చిరునామా గుర్తింపుగా పరిగణిస్తారు.

● దరఖాస్తు ఫీజు చెల్లించిన పత్రం ప్రింట్ తీసుకోవాలి. చిరునామా, పుట్టిన రోజు, ధ్రువీకరణ పత్రం అసలు, జిరాక్స్ ప్రతులతో కేటాయించిన సమయానికి అరగంట ముందే పాస్‌పోర్టు సేవా కేంద్రానికి చేరుకోవాలి.

● అసలు పత్రాలు పరిశీలించి ఒక సీరియల్ నంబరు ఇస్తారు. చరవాణికి సదరు నంబరు వస్తుంది. ఈ సంఖ్య సాయంతో స్టేటస్ తెలుసుకోవచ్చు.

● చివరిగా పోలీసు విచారణ ఉంటుంది. అన్నీ సక్రమంగా ఉంటే నివేదికను పైఅధికారులకు పంపుతారు. ఆ తర్వాత ఎలక్ట్రానిక్ చిప్‌తో కూడిన పాస్‌పోర్టు వస్తుంది.

ఉపాధ్యాయుల క్రీడోత్సాహం

ఉపాధ్యాయులకు మండల స్థాయి క్రీడా పోటీలు జిల్లావ్యాప్తంగా శనివారం సందడిగా సాగాయి. వివిధ అంశాల్లో ఉత్సాహంగా పోటీ పడ్డారు. వాలీబాల్ ఆడుతున్న మదనపల్లె మహిళా ఉపాధ్యాయినులను చిత్రంలో చూడొచ్చు. - న్యూస్‌టుడే, మదనపల్లె విద్య

వీళ్లు మేశారు.. వాళ్లు అమ్మేశారు

2,294 ఎకరాల పరిధిలో అనధికారిక లే-అవుట్లు

ప్రొద్దుటూరు శివారులోని ఓ అనధికారిక లే-అవుట్

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం గత అక్టోబరు 23న లే-అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం(ఎల్ఆర్ఎస్) అమలుకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఏడాది జూన్ 30కు ముందుగా రిజిస్ట్రేషన్ అయిన వాటిని క్రమబద్ధీకరణకు అర్హతగా పేర్కొంది. నిర్దేశిత గడువులో ఆశించిన ప్రతిస్పందన లేకపోవడంతో 2026 జనవరి 23 వరకు గడువు పొడిగించింది. ఆచరణలో అనధికారిక లే-అవుట్లు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ క్రమబద్ధీకరణకు ముందుకు రాకపోవడంపై అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఈ పరిస్థితికి కారణం ఉద్యోగుల్లోని ఇంటి దొంగలనే విమర్శలు వినిపిస్తున్నాయి.

● **ఖజానాకు జమకాని సొమ్ములు:** నిబంధనల ప్రకారం గృహ, భవన తదితర కట్టడాలకు నిర్మాణ అకృతుల జారీకి 14 శాతం చొప్పున, 5 శాతం నాలా పన్నులను పంచాయతీ, రెవెన్యూ అధికారులు వసూలు చేయాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించిన సొమ్ము స్థానిక సంస్థల ఖజానాకు పూర్తిస్థాయిలో జమ కాలేదు. కొన్నిచోట్ల ఇంటి దొంగలు చేతివాటం ప్రదర్శించి జేబులు నింపుకొన్నారు. ఇదే అదనుగా ఉమ్మడి జిల్లాలో స్థిరాస్తి వ్యాపారులు కొందరు బరితెగించారు. గ్రామపంచాయతీల నుంచి అమోదం లేకుండా 434 అనధికారిక లే-అవుట్లలో నిబంధనలకు విరుద్ధంగా 2,293 ఎకరాలను నివేశన ప్లాట్లుగా ఏర్పాటు చేసి విక్రయించారు.

ఉమ్మడి జిల్లాలో అనధికారిక లేఅవుట్ల వివరాలు...

నియోజకవర్గం పేరు	అనధికారికం	విస్తీర్ణం (ఎకరాల్లో)
ప్రొద్దుటూరు	110	539
పులివెందుల	87	469
జమ్మలమడుగు	37	192.40
బద్వేలు	40	196
మైదుకూరు	34	176
కమలాపురం	46	220.80
రాయచోటి	34	170
రైల్వేకోడూరు	36	208.80
రాజంపేట	10	120

● **పంపినా పర్యవేక్షించడం లేదు:** కడప పట్టణాభివృద్ధి సంస్థ(కుడా) ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలో ఎల్ఆర్ఎస్ పథకం అమలు తీరును సమీక్షిస్తున్నారు. నియోజకవర్గాల వారీగా సేకరించిన అనధికారిక లే-అవుట్ల వివరాలను పంచాయతీ కార్యదర్శులకు పంపారు. ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ చేసిన ప్లాట్ నుంచి 70 శాతం స్థానిక సంస్థలకు ఆదాయాన్ని బదలాయింపు చేస్తామని చెబుతున్నారు. తద్వారా గ్రామపంచాయతీలకు అదనపు రాబడి వచ్చే అవకాశం ఉన్నా కార్యదర్శులు సద్వినియోగం చేసుకోవడం లేదు. క్షేత్రస్థాయిలో ప్లాట్ల యాజమానుల వద్దకు వెళ్లి ఎల్ఆర్ఎస్ కింద దరఖాస్తు చేసేలా పర్యవేక్షించడం లేదు. ఈ విషయమై డీపీవో రాజ్యలక్ష్మిని ‘న్యూస్‌టుడే’ వివరణ కోరింది. దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదుకు ప్రత్యేక కార్యాచరణ చేపడతామని తెలిపారు.

(c) eenadu

ఏఎస్సై బాలచంద్రనాయుడు దంపతులను సత్కరిస్తున్న ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

పోలీసుల సేవలు చరిత్రలో నిలిచిపోతాయి

రాయచోటి, న్యూస్‌టుడే: పోలీసుల సేవలు చరిత్రలో నిలిచిపోతాయని జిల్లా ఎస్పీ ధీరజ్‌కునుబిల్లి తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం పదవీ విరమణ చేసిన ఎర్రచందనం టాస్క్‌ఫోర్సు ఏఎస్సై బాలచంద్రనాయుడు దంపతులను ఆయన సత్కరించారు. ఒక పోలీసు అధికారి జీవితం 39 సంవత్సరాల సుదీర్ఘమైన త్యాగయాత్ర అని ఆయన అభివర్ణించారు. విధుల్లో బాలచంద్రనాయుడు చూపిన కృషి, క్రమశిక్షణ, నిజాయితీ పోలీసు చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతాయని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ(పరిపాలన) ఎం.వెంకటాద్రి, ఆర్‌ఐలు వి.జె.రామకృష్ణ, ఎం.పెద్దయ్య, డీపీవో సిబ్బంది, ఎస్సైలు పాల్గొన్నారు.

వైకాపా నేతలు చేసిన అభివృద్ధి శూన్యం

రాయచోటి, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో జిల్లాలో జరిగిన అభివృద్ధి శూన్యమని రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అభివృద్ధికి ఏ మాత్రం కృషి చేయని వైకాపా నాయకులకు ప్రజలు గత ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పినా బుద్ధి రావడం లేదన్నారు. అభివృద్ధి చేశామంటూ శూన్య మాటలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు ఇంకా మానుకోవడం లేదని ఆయన విమర్శించారు. అన్నమయ్య జిల్లా ఏర్పాటు సమయంలో శాస్త్రీయంగా చేసి ఉంటే నేడు మదనపల్లె జిల్లా ఏర్పాటు అయ్యేది కాదన్నారు. జిల్లా కేంద్రం తరలిపోతోందని విష ప్రచారం చేశారని కేంద్రం మార్పు లేకపోవడంతో ఇప్పుడు వారికి మింగుడు పడడం లేదని ఆయన విమర్శించారు. వైకాపా హయాంలో ఒక్క రోడ్డు కూడా వేయలేకోయారన్నారు. గుంతల రోడ్లతో ప్రజలు పడిన అవస్థలు వర్ణనాతీతమన్నారు. 16 నెలల కాలంలోనే రాయచోటి నియోకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించామన్నారు. రూ.18 కోట్లతో ఉర్దూ రెసిడెన్సియల్ స్కూల్ రూ.280 కోట్లతో జల్‌జీవన్ మిషన్ కింద ప్రతి పల్లెకు తాగునీరు, రూ.2 కోట్లతో జిల్లా పంచాయతీ రీసోర్స్ సెంటర్‌కు భవన నిర్మాణాలు ఏర్పాటుకు చర్యలు తీసుకొన్నామన్నారు. రూ.241 కోట్లతో రాయచోటి-వేంపల్లి రహదారి విస్తరణ పనులు చేశామన్నారు. ఆయుష్ మెడికల్ కళాశాల, 50 పడకల ట్రామాకేర్ ఆసుపత్రి నిర్మాణానికి 10 ఎకరాల స్థలం కేటాయింపు, శిబ్యాలలో వంద ఎకరాలలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు శంకుస్థాపన చేశామన్నారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారం చేయడం వైకాపా నాయకులు మానుకోవాలని ఆయన హితవు పలికారు.

LAND FOR SALE
అన్నమయ్య జిల్లాలోని కోడూరు (తూర్పు) రెవిన్యూ లెక్క దాఖలో గల 8 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మబడును
సంప్ర: 93816 05582 77998 89944

ఇల్లు కావాలంటే తప్పవు తిప్పలు

దరఖాస్తుదారులను తిప్పుకొంటున్న సచివాలయ సిబ్బంది

పీలేరు, న్యూస్‌టుడే : కొత్తగా ఇంటి మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్న వారి ముఖచిత్రం తీసుకోవడానికి తప్పనిసరిగా సచివాలయం సిబ్బంది దరఖాస్తుదారుల ఇళ్ల వద్దకు వెళ్లాలన్న అధికారుల ఆదేశాలను కొంత మంది ఉద్యోగులు తుంగలో తొక్కారు. కొంత మంది సచివాలయ సిబ్బంది దరఖాస్తు దారులను సచివాలయం వద్దకు వచ్చి ముఖచిత్రం తీసుకోవాలని చెప్పడంతో పీలేరులోని ఐదు సచివాలయాల వద్ద మహిళలు గంటల కొద్దీ నిరీక్షించారు. ముఖచిత్రాలను తీసుకునేందుకు ఈ నెల 30వ తేదీ గడువు కావడంతో సచివాలయాల వద్ద మహిళలు బారులు తీరారు. ఎక్కువ మంది మహిళలు రావడంతో సచివాలయాల వద్ద వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. ఆదివారం అయినా ఉద్యోగులు ఇళ్ల వద్దకు వచ్చి ముఖచిత్రాలను తీసుకుంటే కొంత నిరీక్షణ తప్పుతుంది. సమస్యపై 'న్యూస్‌టుడే' గృహనిర్మాణశాఖ డీఈ రమణయ్యను వివరణ కోరగా నియోజవర్గంలో ఇళ్ల మంజూరు కోసం 11,989 మంది దరఖాస్తు చేసుకున్నారని, అయితే సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేసి 13,216 మంది ముఖచిత్రాలు తీసుకున్నారన్నారు. ఆదివారం కూడా ఉద్యోగులు ఇళ్ల వద్దకు వెళ్లి సర్వే చేస్తారన్నారు. ఎవరూ సచివాలయాల వద్దకు రావద్దని స్పష్టం చేశారు.

పీలేరు ఐదో సచివాలయానికి వచ్చిన దరఖాస్తుదారులు

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..
ముస్లిమ్స్ (మహమ్మద్), (సయ్యద్), (షేక్), (పఠాన్) కుల అవివాహితులకు సువర్ణావకాశం
నేడు ముస్లిమ్స్ (మహమ్మద్), (సయ్యద్), (షేక్), (పఠాన్) కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్
తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' ముస్లిమ్స్ (మహమ్మద్), (సయ్యద్), (షేక్), (పఠాన్) అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, నవంబర్ 30న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.
మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు
● వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

తనిఖీ చేస్తున్న రవాణా శాఖ అధికారులు

రాయచోటి, న్యూస్‌టుడే: విద్యా సంస్థల బస్సుల నిర్వాహకులు మోటారు వాహన చట్టం 1988 నిబంధనలను తప్పని సరిగా పాటించాలని జిల్లా రవాణా శాఖ అధికారి ప్రసాద్ తెలిపారు. పట్టణంలోని పలు విద్యా సంస్థలకు చెందిన బస్సులను శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా వ్యాప్తంగా 75 ఈబీఐలను తనిఖీ చేసి నిబంధనలు పాటించని వారికి నోటీసులు జారీ చేశారు. పర్మిట్, ఫిట్‌నెస్, బీమా, పన్ను, డ్రైవింగ్ లైసెన్సు లేని బస్సులను స్వాధీనం చేసుకుంటామన్నారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా బస్సులలో అగ్నిమాపక యంత్రాలను విధిగా ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ తనిఖీలు కొనసాగుతాయని ఆయన తెలియజేశారు.

ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి

పీలేరు : ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయంపు ఇవ్వాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి, ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి పోకల మధుసూదన్ డిమాండు చేశారు. శనివారం పీలేరు ఎంఎన్ఆర్ మినీ గార్డెన్‌లో జరిగిన డివిజన్ వార్షిక సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో పీలేరు మండలం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల మహిళా కన్వీనర్‌గా కళావతి, అధ్యక్షుడిగా చంద్రశేఖరరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జి.రెడ్డెప్ప, ఆర్థిక కార్యదర్శిగా రేఖ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, మురళి, మహేశ్వరరెడ్డి, జనార్దన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, లోక్‌నాథ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకటరమణ పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ఎస్టీయూ అధ్యక్షులు శివారెడ్డి

అంతర్జాతీయ కరాటే పోటీల్లో సోదరుల ప్రతిభ

మదనపల్లె విద్య: ఈ నెల 16 నుంచి 20 వరకు శ్రీలంకలోని కొలంబోలో జపాన్ సోటోకన్ కరాటే అసోసియేషన్ (జేఎస్‌కేఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ -2025 పోటీల్లో మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు సత్తా చాటినట్లు కరాటే మాస్టర్ మణిసాయి తెలిపారు మదనపల్లెకు చెందిన చారుకేష్‌రాయల్ కటాస్ విభాగంలో ప్రథమస్థానం, అతని సోదరుడు ప్రజ్వల్‌రాయల్ కటాస్, ఓపెన్ కటాస్‌లో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. కుమితే విభాగంలో తృతీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఆ సోదరులను ఒకినోవా గొజురియో కరాటే డూ ఫెడరేషన్ వ్యవస్థాపకులు సోకేసర్ కె.అనంతన్, జేఎస్‌కేఏ వ్యవస్థాపకుడు సలాదీన్, కరాటే మాస్టర్ మణిసాయి అభినందించారు.

ప్రతి నీటి చుక్క.. ఒడిసి పట్టి చెరువులు నింపుదాం

రామాపురం,న్యూస్‌టుడే: ప్రతి నీటి చుక్కను వృథా కాకుండా సప్లై చానల్స్ ద్వారా చెరువులకు నింపే ప్రక్రియను పూర్తిచేయాలని నీటి పారుదల, వెలిగల్లు ప్రాజెక్టు అధికారులను జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆదేశించారు. శనివారం మండలంలోని నల్లగుట్లపల్లె పంచాయతీ బి.రాచపల్లె గ్రామ పరిధిలోని రామరాజు వంక నుంచి విల్లిగుట్ట చెరువు సప్లై చానల్ పనులను ఆయన పరిశీలించారు. దీనికి సంబంధించిన పనులను త్వరగా పూర్తిచేయాలన్నారు. లక్కిరెడ్డిపల్లె మండలంలో ప్రతి చెరువును నీటితో నింపేలా ప్రణాళికలను తయారు చేసి నివేదికలు సమర్పించాలన్నారు. కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఎస్ఈ వెంకటరామయ్య, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ నిశాంత్ కుమార్, అధికారులు

ఉప కారాగారం పరిశీలన

కడప న్యాయవిభాగం, రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: జైళ్లల్లో బాల నేరస్థులను గుర్తించి వారికి తగు న్యాయ సహాయం అందించనున్నట్లు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి బాబా ఫకృద్దీన్ తెలిపారు. రాయచోటి ఉప కారాగారాన్ని ఆయన శనివారం పరిశీలించారు. జైలు పరిసరాలను, వంట గదులను, వసతి గదులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అక్కడ ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ రిజిష్టర్లను పరిశీలించారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా Pioneer's కెఫిన్ లేని ఖర్జూరా గింజల కాఫీ, ఇనిస్టెంట్ ఎనర్జీ ఖర్జూరా పౌడర్ ప్రోడక్ట్స్ లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారీగా అన్ని జిల్లాలలోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 9121657059, 9347727294

BUSINESS OFFER

స్త్రీ/పు చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్స్‌డ్ ప్రాఫిట్ పొందండి! ✆ 7013203996/ 7013544075.

BUILDING CONSTRUCTION

కడపలో రెసిడెన్సియల్, కమర్షియల్ నిర్మాణాలకు ఆసక్తి ఉన్నవారు నిర్మాణ రంగంలో 30 సం॥ అనుభవం Er. M.శ్రీనివాసులు AMIE, BSc, LCE Sr. సివిల్ ఇంజినీర్. 8297757827.

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్: బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్: 7331161999/ 9851595951

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

HEALTH & CARE

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
యూరాలజీ & ఐవిఎఫ్ సెంటర్
548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2220244, 7659077770
కిడ్నీలో రాళ్ళు? ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్లు, కోత లేకుండా చికిత్స
కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు
యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపి, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్
Dr. K.HARSHA MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS CONSULTANT UROLOGIST & ANDROLOGIST

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్
స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల
శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి.
గత 20 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా॥ యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్
డా॥ యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు
0877-2222606 7337556382

CARDIOLOGY

డా॥సి.వెంకటరమణ, M.D., D.M., (కార్డియాలజి) ప్రముఖ గుండె వైద్యనిపుణులు, సంపూర్ణ గుండె చికిత్స ఇ.సి.జి. 2D& కలర్ డాప్లర్, పిడియాట్రిక్, చిన్నపిల్లలు గుండె స్కానింగ్, పేస్‌మేకర్, ఇంప్లాంటేషన్, 24 గం.లు ఇంటెన్సివ్‌కేర్ సదుపాయం. ప్రముఖ స్త్రీ వైద్యనిపుణులు డా॥ ఆర్.నిరుపమ MBBS, D.G.O. (24గం.లు ఎమర్జెన్సీ, ICU, Cathalab CTOT Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు.) Dr. ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ, EHS, WJHS, All Types of Insurance Available. APSPDCL, ప్రభుత్వ ఉద్యోగులకు రీఎంబర్స్‌మెంట్స్ సౌకర్యం కలదు. వెంకటరమణ హార్ట్ & మెటర్నిటి హాస్పిటల్, రెడ్డి&రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 0877-2258183, 94901 09100.

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్
* పక్షవాతం, మూర్ఛ వ్యాధి
* తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి
* నరములు, కండరముల జబ్బులు
* మెదడు & వెన్నెముక ఇన్ఫెక్షన్
* తల, కాళ్లు చేతులు వణుకుట
* మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు
డా॥ యమ్. సుధాకర్ రావు MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు
10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2250600 9246770603

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచిన వారు 9399955545.

HOUSE FOR SALE

ప్రొద్దుటూరు వసంతపేట, టెలిఫోన్ కాలనీలో ఉన్న 4.2 సెంట్లు స్థలంలో ఉన్న 2 ఇళ్ళు అమ్మకానికి కలవు. Cont: 8806514048, 9849824270.

LAND FOR SALE

Land For Sale: 20.4 ఎకరాల పొలం అమ్మబడును. శ్రీకాళహస్తి నుండి 10 Km, చెన్నై రోడ్. 9444174822, 9840037133, 7904825478.

కడపజిల్లా-రాజంపేట మండలం [illegible] 38X105-10 [illegible] 9912944613.

శ్రీకాళహస్తినుండి [illegible] 2.5km [illegible] 12.5L/Acre. 9849055557.

PLOT FOR SALE

Tirupati-Avilala area Near Highway, 40 Ank (30X48) South Facing plot 70L. Price Negotiable ✆ 8317588227, 9885450445.

కడప [illegible] ARP [illegible] 33x66 [illegible] 9963288480.

తిరుపతి [illegible] 30x44 [illegible] ✆ 73828 81119, 90147 27359.

TO LET

COMMERCIAL

ITI సర్కిల్ [illegible] 7400 SFT [illegible] 9848277001, 9110593250.

JOBS

Required: Farm Manager. Farm on the Cuddapah-Tirupati Highway seeks a dynamic, experienced Farm Manager with strong farming knowledge. Must manage daily operations independently, supervise day-to-day farm activities, and ensure smooth operations. Staying on-site or daily commute required. Email: kadapafarm 2025 @gmail.com WhatsApp (Resumes Only) 9154338979.

Wanted PRO's for Admissions - Jeevan Jyothi Junior College and Edify Proddatur. Cell: 9440914765, 9908278718.

హైదరాబాద్‌లో [illegible] ✆ 9866252220.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA. [illegible] ✆ 99490 21122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95736 91122.

ప్రముఖ ఫ్యాక్టరీలో పనిచేయుటకు [illegible] ✆ 63024 32657.

ఎలక్ట్రీషియన్ కావలెను. APSPDCL [illegible] 20K To 30K. Con: 73307 05344, 089131 41574.

హాస్పిటల్ హౌస్‌లో [illegible] ✆ 96402 58999, 96404 68899

ప్రొద్దుటూరు D&C [illegible] Comp. Operator [illegible] 9642484707.

నిజామాబాద్‌లో గల ప్రముఖ [illegible] PRO's (Male/Female) [illegible] 8465005959.

ఫ్యాషన్ బొటిక్స్ [illegible] ✆ 9966222870.

ఆంధ్రప్రదేశ్‌లో [illegible] Garuda Mart India Pvt Ltd ✆ 93640 99698, 9353400245.

రామకృష్ణ బిల్డర్స్, Hyd, Vja [illegible] 94918 21122, 94916 51122.

ప్రభుత్వ పాఠశాలలో ఇన్‌స్ట్రక్టర్స్ [illegible] Vocational Faculty [illegible] 9849848817

పల్లా హాస్పిటల్, [illegible] Contact: 9849040153.

FACULTY/ TEACHERS

Wanted Teachers Preprimary Teachers, Primary Teachers - Hindi Teachers & Vice Principals, Kadapa. Cell: 9968947823.

DRIVERS

కాంపర్ నడుపుటకు, Badge [illegible] RK [illegible] 9666500009/ 9666300009.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ. 350/- మాత్రమే
Contact: KDP: 9989997628 8008514248 PDTR: 8008597620

వచ్చారు.. వెళ్లారు
ప్రజా సమస్యలపై చర్చే లేదు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజ అధ్యక్షతన శనివారం నిర్వహించిన మదనపల్లె పురపాలక సంఘం కౌన్సిల్ అత్యవసర సమావేశం ప్రజల సమస్యలపై చర్చించకుండానే ముగిసింది. 11.30 గంటలకు ప్రారంభించాల్సిన సమావేశం 20 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభమైంది. ఛైర్‌పర్సన్‌తోపాటు వైకాపా కౌన్సిలర్లు సమావేశానికి రావడంతో కౌన్సిలర్లు తులసి, కరీముల్లా, నాగార్జునబాబు మాట్లాడుతూ మదనపల్లెను జిల్లాగా ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా కృషి చేశారన్నారు. సమావేశం ప్రారంభం కాకమునుపే ఈ అంశంపై మాట్లాడటం ఏమిటని ఛైర్మన్‌తోపాటు పలువురు వైకాపా కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. జిల్లా ప్రకటనపై కౌన్సిలర్లు తులసి, నాగార్జునబాబులు తమ అభిప్రాయాలు వెల్లడించి సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. అజెండాలోని అంశాలను చదవడం లేదని కౌన్సిలర్ కరీముల్లా ప్రశ్నించడంతో సభ గందరగోళంగా మారింది. వైకాపా కౌన్సిలర్లు లేచి అజెండాలోని అంశాలన్నీ ఆమోదిస్తూ ప్రకటించి వెళ్లిపోవడంతో సభ అర్ధాంతరంగా ముగిసింది. అజెండాలోని అంశాలు సమావేశంలో చదివి వినిపించకుండా ఆమోదం తెలపడంపై కౌన్సిలర్ కరీముల్లా అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్‌లు జింకా వెంకటాచలపతి, నూరేఆజాం, కమిషనర్ ప్రమీల, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

సభలో జిల్లా ప్రకటనపై హర్షం ప్రకటిస్తున్న కౌన్సిలర్లు తులసి, కరీముల్లా, నాగార్జునబాబు

నిధుల కేటాయింపులో తంబళ్లపల్లెకు ప్రాధాన్యం ఇవ్వాలి : సీపీఐ

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : నిధుల కేటాయింపులో తంబళ్లపల్లె నియోజకవర్గానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మహేశ్, జిల్లా సహాయ కార్యదర్శి టి.కృష్ణప్ప డిమాండు చేశారు. శనివారం బి.కొత్తకోటలో జరిగిన నియోజకవర్గ పార్టీ నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. కరవు కారణంగా వెనుకబడిపోయిన తంబళ్లపల్లెకు రూ.1,000 కోట్లు కేటాయించాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటే యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పేర్కొన్నారు. బి.కొత్తకోటలో ఆర్టీసీ డిపో, ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. పార్టీ నియోజకవర్గ కార్యదర్శి మనోహన్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు బషీర్‌ఖాన్, అంజనప్ప, రఘునాథ్, అష్రఫ్‌వలీ, నారాయణస్వామి, నిజామొద్దీన్, హరికుమార్, తంబయ్యశెట్టి, జవహర్‌బాబు పాల్గొన్నారు.

అటవీ ప్రాంతంలో జంతు కళేబరాలు

వీరబల్లి, న్యూస్‌టుడే: మండలంలోని కావలిగడ్డ సమీపంలో అటవీ ప్రాంతంలో అడవి జంతువుల కళేబరాల అవశేషాలను గుర్తించినట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. రెండు రోజులు కిందట రామచంద్రకు చెందిన గేదె మేత కోసమని అడవికి వెళ్లి ఇంటికి రాలేదు. దీంతో గేదె కోసం రామచంద్ర, బంధువులు అటవీ ప్రాంతమంతా వెతికినా కనిపించలేదు. అటవీ సమీప పొలాల్లో దుర్వాసన రావడంతో అక్కడికెళ్లి చూడగా గేదె కళేబరాన్ని గుర్తించారు. ఆరా తీయగా అడవి జంతువుల నుంచి పొలాన్ని రక్షించుకోవడానికి ఏర్పాటు చేసిన విద్యుత్తు తీగ తగిలి గేదె మృతి చెందిందని నిర్ధారించుకున్నారు. అయితే విద్యుత్తు తీగ తీసిన వ్యక్తి గేదె అక్కడే ఉంటే కనుక్కొంటారన్న నెపంతో కళేబరాన్ని ముక్కలు చేసి వేర్వేరు ప్రాంతాల్లో పడేశారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. గేదె కళేబరాలతో పాటు ఎలుగుబంటి, అడవి జంతువుల కళేబరాలు కనిపించాయి. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

అనారోగ్యంతో బలవన్మరణం



వెంకటేష్ (పాత చిత్రం)

రామాపురం,న్యూస్‌టుడే: అనారోగ్యంతో మనస్తాపానికి గురై ఓ వ్యక్తి ఉరేసుకుని మృతి చెందిన సంఘటన మండలంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... మండలంలోని బీసీ కాలనీకు చెందిన రైతు వెంకటేష్(36) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య కళావతి, ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడున్నారు. ఇటీవల మృతుడి భార్య బతుకుదెరువు కోసం కువైట్‌కు వెళ్లారు. దీంతో మనస్తాపానికి గురైన ఆయన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని మరణించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటసుధాకర్‌రెడ్డి తెలిపారు.

నకిలీ మద్యం కేసులో మరొకరికి రిమాండ్

ఈనాడు, కడప, న్యూస్‌టుడే- ములకలచెరువు: ములకలచెరువు నకిలీ మద్యం తయారీ కేసులో కీలక నిందితుడు ఏ1గా అద్దేపల్లి జనార్దన్‌రావు సోదరుడు జగన్మోహన్‌రావును తంబళ్లపల్లె కోర్టులో ఎక్సైజ్ పోలీసులు శనివారం హాజరు పరిచారు. ఇబ్రహీంపట్నం నకిలీ మద్యం తయారీ కేసులో కూడా జగన్మోహన్‌రావు నిందితుడిగా విజయవాడ జైల్లో రిమాండ్‌లో ఉన్నారు. జగన్మోహన్‌రావు ములకలచెరువు నకిలీ మద్యం తయారీకి జగన్మోహన్‌రావు పాత్ర ఉండడంతో ఎక్సైజ్ పోలీసులు ఏ-26గా కేసులో చేర్చారు. ఆయన్ను ములకలచెరువు కేసులో అరెస్ట్ చూపేందుకు పీటీ వారెంట్‌పై తంబళ్లపల్లె కోర్టుకు తీసుకొచ్చారు. తంబళ్లపల్లె కోర్టు జడ్జి ఉమర్‌ఫరూక్ అతనికి 14 రోజులు రిమాండ్ విధించారు. అనంతరం ఎక్సైజ్ పోలీసులు నిందితుడ్ని మదనపల్లె సబ్‌జైలుకు తరలించారు.

నిందితుడు జగన్మోహన్‌రావు

ఉపాధ్యాయుల క్రీడా పోటీలు ప్రారంభం

సంబేపల్లె, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉపాధ్యాయుల క్రీడలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులకు క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల్లో కూడా గొప్ప క్రీడాకారులున్నారన్నారు. ఈ క్రీడల్లో పురుషులకు క్రికెట్, మహిళలకు హ్యాండ్ బాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మండలంలోని సంబేపల్లె, దేవపట్ల, మోటకట్ల, శెట్టిపల్లె క్లస్టర్ పాఠశాలల నుంచి ఒక్కొక్క జట్టు పాల్గొనిందన్నారు. ఈ క్రీడల్లో గెలుపొందిన జట్టు డివిజన్ స్థాయిలో ఇతర జట్లతో తలపడుతుందన్నారు.

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న డీఈవో సుబ్రహ్మణ్యం

హోరా హోరీగా హ్యాండ్‌బాల్ పోటీలు

కలికిరి, న్యూస్‌టుడే : కలికిరిలో జరుగుతున్న అండర్-14 రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలు రెండో రోజు శనివారం హోరాహోరీగా సాగాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి 13 జిల్లాల నుంచి వివిధ పాఠశాలల నుంచి 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. బాలికల విభాగం క్వార్టర్ ఫైనల్స్‌లో కడపపై 0-2 స్కోరు తేడాతో చిత్తూరు జట్టు గెలుపొంది సెమీ ఫైనల్స్‌కు చేరింది. బాలుర విభాగం క్వార్టర్ ఫైనల్స్‌లో కృష్ణా జట్టుపై చిత్తూరు జట్టు గెలుపొంది సెమీస్‌కు చేరింది. సెమీస్‌లో నెల్లూరు జట్టుపై చిత్తూరు జట్టు 8-13 తేడాతో ఫైనల్స్‌కు అర్హత సాధించింది. కార్యదర్శులు నాగరాజు, ఝాన్సీ, డీటీ తహసీల్దార్ సయ్యద్, రాష్ట్ర పరిశీలకుడు వెంకటేశ్వరరావు, రెఫ్రీ బాబీ, పీడీలు, తదితరులు పాల్గొన్నారు.

కలికిరిలో పోటీ పడుతున్న క్రీడాకారులు

3న టౌన్‌బ్యాంకు శత వార్షికోత్సవం

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : డిసెంబరు 3న ఎన్వీఆర్ కల్యాణ మండపంలో మదనపల్లె కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు శత వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు టౌన్ బ్యాంకు ఛైర్మన్ విద్యాసాగర్ తెలిపారుజి శనివారం పట్టణంలోని ఎన్వీఆర్ కల్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1924లో ఈ బ్యాంకును గంగరపు పెద్దప్పరెడ్డి స్థాపించారన్నారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ భాస్కర్‌కుమార్, డైరెక్టర్లు సోమశేఖర్, భాస్కర్, రవి, నిరంజన్, సర్దార్, కృష్ణమూర్తి, దేవేంద్ర, తెదేపా నాయకులు బాలుస్వామి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మన్ విద్యాసాగర్

మదనపల్లె

•మదనపల్లె • పీలేరు • తంబళ్లపల్లె

కలికిరి పారిశ్రామిక వాడలో ఏర్పాటు చేసిన ఎస్ఆర్కే ఫుడ్స్ యూనిట్ను పరిశీలిస్తున్న అధికారులు

ఔత్సాహికులకు సహకరిస్తాం

కలికిరి, న్యూస్టుడే : పారిశ్రామికవాడలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చే ఔత్సాహికులకు అన్ని విధాలా సహకరిస్తామని ఏపీఐఐసీ ఫుడ్ ప్రాసెసింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి అన్నారు. శనివారం కలికిరి పారిశ్రామిక వాడలో ఏర్పాటు చేసిన ఎస్ఆర్కే ఫుడ్స్ యూనిట్ను ఆయన పరిశీలించారు. పరిశ్రమల స్థాపనకు ముందుకొస్తే ప్రభుత్వ పరంగా సహకారం అందిస్తామన్నారు. జిల్లా ఉద్యాన అధికారి సుబ్బారెడ్డి, పరిశ్రమల శాఖ అధికారి కృష్ణకిశోర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

సూచనలిస్తున్న తహసీల్దారు మహేశ్వరీబాయి

కలకడ, న్యూస్టుడే : గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహసీల్దారు మహేశ్వరీబాయి తెలిపారు. శనివారం మండలంలోని కోన గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అర్హులకు పక్కా గృహాలు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రజలు కోరడంతో చర్యలు తీసుకుని, మంజూరుకు కృషి చేస్తానని తహసీల్దారు పేర్కొన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

విద్యార్థికి ప్రశంసాపత్రం అందిస్తున్న అధ్యాపకులు

వాల్మీకిపురం, న్యూస్టుడే : వాల్మీకిపురం ప్రభుత్వ పీవీసీ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థి అరవింద్ ఈ నెల 26న విజయవాడలో జరిగిన స్కూల్ గేమ్స్ అండర్-19 బాస్కెట్ బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా తరఫున పాల్గొని ప్రతిభ కనబరిచారు. దీంతో జాతీయ స్థాయి బాస్కెట్బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనివారం అరవింద్ను ఆ కళాశాలలో అధ్యాపక బృందం అభినందించింది. ఇన్ఛార్జి ప్రిన్సిపల్ భాస్కర్కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటల్లో ప్రతిభ అద్వితీయం

పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు, ఉపాధ్యాయులు

పీలేరు, న్యూస్టుడే : జిల్లా పారా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా రాయచోటిలో శుక్రవారం నిర్వహించిన క్రీడా పోటీల్లో పీలేరు జిల్లా పరిషత్ ప్రధాన ఉన్నత పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వంద మీటర్ల పరుగు పోటీలో ఎస్.ఆయేషా, షాట్పుట్లో జ్ఞానశేఖర్, లాంగ్ జంప్లో లిఖిత్లు ప్రతిభ చాటి ప్రశంసా పత్రాలు పొందారు. శనివారం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలం జయపాల్రెడ్డి, ఉపాధ్యాయులు లలితకుమారి, శ్రీరాములు, జయరాం నాయక్, భాస్కర్, హేమలత అభినందించారు.

వాల్మీకిపురం కోర్టు ఏజీపీగా రమణ

వాల్మీకిపురం, న్యూస్టుడే : స్థానిక జూనియర్ సివిల్ కోర్టు నూతన ఏజీపీగా జి.రమణ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆయనకు పూర్వపు ఏజీపీ అశోక్కుమార్రెడ్డి బాధ్యతలు అప్పగించారు. న్యాయవాదులు రమణకు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. రమణ మాట్లాడుతూ నిరుపేదలకు న్యాయం అందేలా పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు, నాయకులు సిద్ధప్ప, మదనమోహన్రెడ్డి, రాజశేఖర్నాయుడు, గాంధీపేట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పల్లె వాకిట.. కాలువల్లేక అవస్థ

గ్రామాల్లో ఇళ్ల మధ్య మురుగు

మదనపల్లె గ్రామీణ, న్యూస్టుడే : మదనపల్లె నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో కాలువలు, కల్వర్టుల నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. కాలువలు లేకపోవడంతో రోడ్లపై మురుగు పారడంతో పరిసరాలు దుర్గంధంగా మారుతున్నాయి. కల్వర్టులు నిర్మించకపోవడంతో మురుగులో రాకపోకలు సాగించాల్సిన దుస్థితి నెలకొంటోంది.

✶ నియోజకవర్గంలోని మదనపల్లె, నిమ్మనపల్లె, రామసముద్రం మండలాల్లో 54 గ్రామ పంచాయతీల్లో 647 గ్రామాలున్నాయి. చాలా గ్రామాల్లో ప్రధాన మార్గాల్లో తప్ప పూర్తి స్థాయిలో మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టలేదు. ఇందిరమ్మకాలనీల్లో, వైఎస్ఆర్ కాలనీలతోపాటు గత ప్రభుత్వ హయాంలోని జగన్ అన్న లేఅవుట్లలో ఎక్కడా కాలువల నిర్మాణాలు చేపట్టలేదు. ఫలితంగా పారిశుద్ధ్యం అధ్వానంగా మారి దోమలు వృద్ధి చెంది ప్రజలు అనారోగ్యంబారిన పడుతున్నారు.

✶ మదనపల్లె మండలంలో 25 పంచాయతీల్లో 24 సచివాలయాలు.. 356 గ్రామాలున్నాయి. పట్టణ సమీపంలోని గ్రామాలైన కొత్తిండ్లు, ఈశ్వరమ్మకాలనీ, బాలాజీనగర్, సత్యసాయికాలనీ, జీవీఆర్ కాలనీ, అమ్మచెరువుమిట్టలోని వైఎస్ఆర్ కాలనీ, ఇందిరమ్మకాలనీల్లో ప్రధాన మార్గాల్లో తప్ప అంతర్గత మార్గాల్లో కాలువల నిర్మాణాలు చేపట్టలేదు. దీంతో మురుగు రోడ్లపై పారుతోంది. సీటీఎం, కొత్తవారిపల్లె, బసినికొండ, గుడిసివారిపల్లె, ఆరోగ్యవరం, వలసపల్లె ఇందిరమ్మకాలనీల్లో కాలువలు లేక ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. డ్రైవర్స్ కాలనీ, రంగారెడ్డికాలనీ, తాళ్లసుబ్బన్నకాలనీ, బయ్యారెడ్డికాలనీల్లో లింకురోడ్లపై కాలువలు, కల్వర్టుల నిర్మించలేదు. కొన్ని ప్రాంతాల్లో గత కొన్నేళ్ల కిందట నిర్మించిన కల్వర్టులు దెబ్బతిన్నాయి. రోడ్డు మధ్యలో ఉన్న గుంతలతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

✶ నిమ్మనపల్లె మండలంలోని 10 పంచాయతీలో 12 సచివాలయాలు, 157 గ్రామాలున్నాయి. ఇక్కడ రాచవేటవారిపల్లె పంచాయతీ గొల్లపల్లెలో, నిమ్మనపల్లెలోని నాగలయ్యగారిపల్లె, అగ్రహారంలో బండ్లపల్లెలో, సైదాపేట, బుజుమందపల్లెల్లో కాలువలు లేక ఇళ్ల మధ్య మురుగు నిలబడుతోంది.

✶ రామసముద్రం మండలంలో 19 పంచాయతీలలో 14 సచివాలయాలు.. 134 గ్రామాలున్నాయి. చాలా ప్రాంతాల్లో కాలువలు పూడిపోయి మురుగు సాఫీగా ముందుకు పారడంలేదు. గుండెవారిపల్లె, దిగువబీదిపల్లె, వైఎస్ఆర్, ఇందిరమ్మకాలనీల్లో డ్రైనేజీ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం కాలువలు, కల్వర్టుల నిర్మాణాలు చేపట్టి పారిశుద్ధ్య సమస్య తీర్చాలని గ్రామీణులు కోరుతున్నారు.

వైఎస్ఆర్ కాలనీలో కాలువలు లేక ఇళ్ల మధ్య అధ్వానంగా పారిశుద్ధ్యం

రంగారెడ్డికాలనీలోని లింకురోడ్డుపై కుంగిన కల్వర్టు

చర్యలు తీసుకుంటాం..

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటాం. కల్వర్టులు, కాలువల నిర్మాణాల ప్రతిపాదనలు పంపాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశిస్తాం. రోడ్లపై, ఇళ్ల మధ్య మురుగు నిలబడకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టేలా చూస్తాం.

- నాగరాజు, డీఎల్పీవో, మదనపల్లె

ఏపీ ఎన్జీవో నూతన కార్యవర్గం ఎన్నిక

నూతన కార్యవర్గ సభ్యులు వీరే..

పీలేరు, న్యూస్టుడే : ఏపీ ఎన్జీవో పీలేరు తాలూకా యూనిట్ నూతన కార్యవర్గ ఎన్నికలు శనివారం పీలేరులో ఎన్నికల అధికారి కె.బలరామరాజు ఆధ్వర్యంలో జరిగాయి. ఏపీ ఎన్జీవో తాలూకా అధ్యక్షుడిగా రెడ్డెప్పనాయుడు (పీలేరు రెవెన్యూ కార్యాలయం, గణాంకాధికారి), కార్యదర్శిగా వెంకటరమణతోపాటు మొత్తం పన్నెండు మంది సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షుడు రెడ్డెప్పనాయుడు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా జిల్లా కడప జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ యాదవ్, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎం.వేణుగోపాల్రెడ్డి, జిల్లా కార్యదర్శి పురుషోత్తం, జిల్లా కోశాధికారి నాగేశ్వర్, రాయచోటి కార్యదర్శి మహదేవ, సహాధ్యక్షులు శివారెడ్డి, ఉపాధ్యక్షులు హరి, కన్వీనర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతులకు సకాలంలో రుణాల మంజూరు

మాట్లాడుతున్న సింగిల్ విండో ఛైర్మన్ గుత్తికొండ త్యాగరాజు

ములకలచెరువు, న్యూస్టుడే : రైతులకు సకాలంలో రుణాలిచ్చి అన్ని విధాలా సహకరిస్తామని సోంపల్లి సింగిల్ విండో ఛైర్మన్ గుత్తికొండ త్యాగరాజు అన్నారు. శనివారం సోంపల్లి ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే వ్యవసాయానికి సంబంధించిన ఎరువులు, విత్తనాలు, సహకార రుణాలు అందిస్తామన్నారు. మదనపల్లె డీసీసీబీ బ్యాంక్లో రైతులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో తెచ్చిందన్నారు. రైతులకు పట్టాదారు పాసు పుస్తకంపై త్వరగా రుణాలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. బకాయిలు ఉన్న రైతులు రుణాలు చెల్లించి తిరిగి పొందాలన్నారు. కూటమి ప్రభుత్వం రైతులు అభివృద్ధి కోసం అన్ని విధాలా భరోసా కల్పిస్తోందన్నారు. రానున్న రోజుల్లో రైతులకు మరికొన్ని సౌకర్యాలు అందుబాటులో తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో మదనపల్లె డీసీసీబీ మేనేజర్ స్వర్ణలత, సూపర్వైజర్ వెంకటరమణ, నాయకులు కేవీ రమణ, రమణారెడ్డి, శివారెడ్డి, సుబ్బినాయుడు, రాము, మౌలా సాహెబ్, రామాంజులు, రషీద్, గంగాదేవి పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ

వాల్మీకిపురం, న్యూస్టుడే : మండలంలోని కూరపర్తి గ్రామంలో గ్రామస్థుల సహకారంతో రూ.40 లక్షలతో నిర్మించిన నూతన కోటను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కోట ప్రాంగణంలో శనివారం శ్రీవెంకటేశ్వరస్వామి, వినాయకుడి విగ్రహాలను వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య వైభవంగా ప్రతిష్ఠించారు. ప్రతిష్ఠ మహోత్సవాల సందర్భంగా గ్రామస్థులు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటరమణ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చంద్రమౌళి, మాజీ సర్పంచి రాజేంద్రచారి, మండల పార్టీ అధ్యక్షుడు దామురెడ్డి తదితరులు వేంకటేశ్వరస్వామి వారికి విశేషపూజలు చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మల్లికార్జునరెడ్డి, మురళి, కేకే, పీవీ, మాజీ సర్పంచి కృష్ణారెడ్డి, పాండు, రెడ్డి ధన, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి మూలవిరాట్టు

తరిగొండ దామునికి పూజలు

గుర్రంకొండ, న్యూస్టుడే : తరిగొండలో వెలిసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి వారికి అర్చకులు వైభవంగా అభిషేక పూజలు నిర్వహించారు. భక్తులు జయ జయ ధ్వానాలు, పూజారుల వేద మంత్రోచ్ఛరణ నడుమ అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తితిదే పంపిన పట్టు వస్త్రాలు, ప్రత్యేక ఆభరణాలతో అలంకరించారు.

తంబళ్లపల్లెలో తెదేపాను బలోపేతం చేద్దాం

కమిటీల ఏర్పాటుపై నాయకులతో చర్చిస్తున్న రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్తాజ్, మండల పరిశీలకుడు ఖాదర్ఖాన్

బి.కొత్తకోట, న్యూస్టుడే : తంబళ్లపల్లె నియోజకవర్గంలో తెదేపాను బలోపేతమైన శక్తిగా తీర్చిదిద్దడానికి నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్తాజ్, మండల పరిశీలకుడు ఖాదర్ఖాన్ పిలుపునిచ్చారు. శనివారం బి.కొత్తకోట షాదీమహల్లో గ్రామ కమిటీలతోపాటు మండల అనుబంధ కమిటీల ఏర్పాటుపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాట్లాడుతూ ఏకాభిప్రాయంతో గ్రామ కమిటీలను ఎన్నుకోవడం ద్వారా పార్టీలో ఐక్యత చాటాలని సూచించారు. అనంతరం బీరంగి, గుడిపల్లె, వేమిలేటికోట, బడికాయలపల్లె గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఒక్కొక్క పేరును, బయ్యప్పగారిపల్లెకు రెండు పేర్లను ప్రతిపాదించారు. కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు నారాయణస్వామిరెడ్డి, వెంకటరమణ, సింగిల్విండో అధ్యక్షుడు నారాయణ, పార్టీ నాయకులు శివ, సుదర్శన్రెడ్డి, డి.కుమార్లు పాల్గొన్నారు.

విద్యలో నాణ్యతా ప్రమాణాలు పెంపే 'సాల్ట్' లక్ష్యం

మదనపల్లె విద్య, న్యూస్టుడే : సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్పై (సాల్ట్) సీఆర్ఎంటీలు అవగాహన పెంచుకోవాలని సమగ్ర శిక్షా కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి కరుణాకర్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మదనపల్లె డివిజన్లోని అన్ని మండలాల్లో పనిచేస్తున్న క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్లు (సీఆర్ఎంటీ)లకు ఒక్క రోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో చదువులో నాణ్యత ప్రమాణాలు పెంచే లక్ష్యంతో సాల్ట్ కార్యక్రమం తీసుకొచ్చిందన్నారు. దీని ద్వారా పాఠశాలల్లో విద్యార్థుల పనితీరు, మార్కులపై సామాజిక తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. దీనిలో 6 విభాగాల్లో 42 ప్రశ్నలు ఉంటాయని వాటి గురించి సీఆర్ఎంటీలు తెలుసుకుని పాఠశాలల్లో పరిశీలించాలన్నారు. సామాజిక తనిఖీల్లో పాఠశాలలు 1 నుంచి 4వ లెవల్ వరకు కేటాయించాలని, ఇందులో 4వ లెవల్ పాఠశాలలో మంచి నైపుణ్యం కలిగిన విద్యార్థులు ఉంటారన్నారు. అలాగే 1వ లెవల్ అంటే చాలా విభాగాల్లో వెనుకబడిన విద్యార్థులు ఉంటారని ఆ పాఠశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం డివిజన్లో ఉన్న సీఆర్ఎంటీలకు ఈ శిక్షణ తరగతులు జరుగుతున్నాయని, త్వరలోనే పాఠశాలల్లో సామాజిక తనిఖీ నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో శిక్షకులు శ్రీనివాసులు, సుధాకర్, విజయకుమార్, రిషి, మండలాల సీఆర్ఎంటీలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా.. ఉల్లాసంగా.. ఉపాధ్యాయుల పోటీలు

కంభంవారిపల్లి : గ్యారంపల్లెలో బ్యాటింగ్ చేస్తున్న ఎంఈవో రెడ్డి బాషా

మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాల్లోని మండలాల్లో శనివారం ఉపాధ్యాయులకు వివిధ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించారు. విద్యా బోధన, పని ఒత్తిడితో సతమతమవుతున్న ఉపాధ్యాయులు పోటీల్లో ఉత్సాహంగా.. ఉల్లాసంగా పాల్గొన్నారు. మదనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మదనపల్లె ఎంఈఓ-2 రాజగోపాల్, కంభంవారిపల్లి మండలం గ్యారంపల్లె గురుకుల పాఠశాలలో ఎంఈవో రెడ్డి బాషా, బి.కొత్తకోట జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల గౌండ్లో ఎంఈఓ-1 ఆర్.రెడ్డిశేఖర్, రామసముద్రం ఆదర్శ పాఠశాల మైదానంలో ఎంఈవో ఆంజనేయులు, గుర్రంకొండ జడ్పీ ఉన్నత పాఠశాలలో (తెలుగు, ఊర్దూ) ఎంఈవోలు సురేంద్రబాబు, సుబ్రహ్మణ్యం, నిమ్మనపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో తహసీల్దారు తపస్వి క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని పేర్కొన్నారు. మానసిక ఒత్తిడి దూరమవుతుందన్నారు. వివిధ క్రీడాంశాల్లో ఉపాధ్యాయినులు, ఉపాధ్యాయుల జట్లను ఎంపిక చేశారు. ఎంపికైన జట్లు త్వరలో డివిజన్ స్థాయి జరిగే పోటీల్లో పాల్గొంటాయన్నారు.

- న్యూస్టుడే బృందం

నిమ్మనపల్లె జడ్పీఉన్నత పాఠశాల వద్ద మాట్లాడుతున్న తహసీల్దారు తపస్విని

ఉప కేంద్రాల సామర్థ్యం పెంపునకు చర్యలు

మదనపల్లె అర్బన్, న్యూస్టుడే : విద్యుత్తు శాఖలోని ఉప కేంద్రాల సామర్థ్యం పెంపునకు చర్యలు తీసుకుంటున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఎం.గంగాధరం తెలిపారు. శనివారం స్థానిక డివిజన్ కార్యాలయ ఆవరణంలోని ఉప కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న పరికరాల తొలగింపు పనులను ఆయన పరిశీలించారు. ప్రస్తుతం విద్యుత్తు వినియోగం పెరిగిన నేపథ్యంలో డివిజన్లోని 47 ఉప కేంద్రాల సామర్థ్యం పెంపునకు చర్యలు చేపట్టామన్నారు. కురబలకోట, ఆరోగ్యవరం, పీటీఎంలో కొత్తగా 132కేవీఏ ఉప కేంద్రాల ఏర్పాటుతోపాటు, మరి కొన్ని 33కేవీఏ ఉప కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏడీఈ సురేంద్రనాయక్, ఏఈ ఉత్తన్న, గుత్తేదారు భాస్కర్ నాయుడు పాల్గొన్నారు.

ఉప కేంద్రంలోని పరికరాలను తీసేస్తున్న కూలీలు



జూదరుల అరెస్ట్

గుర్రంకొండ, న్యూస్టుడే : మండలంలోని మర్రిపాడు సమీప వ్యవసాయ పొలాల్లో జూదం ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు శనివారం ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు. వారి నుంచి 5 చరవాణు, రూ.50,500లు నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్టుడే : రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు గాయపడిన ఘటన బి.కొత్తకోట మండలంలో శనివారం ఉదయం జరిగింది. మండలంలోని ఎర్రప్పగారిపల్లెకు చెందిన రెడ్డినరసింహులు (43), భూదేవి (38) ద్విచక్రవాహనంపై మొరంపల్లెకు వెళ్తుండగా మార్గమధ్యంలోని మొరంపల్లె చెరువు కట్టపై ఎదురుగా వచ్చిన ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో వీరిద్దరితో పాటు మరో ద్విచక్ర వాహనంపై వచ్చిన గట్టు పంచాయతీ ఆకులవారిపల్లెకు చెందిన శంకర్ (46) గాయపడ్డారు. వీరిని 108 వాహనంలో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి అవుట్ పోస్టు సిబ్బంది సమాచారాన్ని బి.కొత్తకోట పోలీసులకు తెలియజేశారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన

ములకలచెరువు, న్యూస్టుడే : విద్యార్థులు విద్యార్థి దశ నుంచే చట్టాలు, న్యాయంపై అవగాహన కలిగి ఉండాలని తంబళ్లపల్లె సివిల్ కోర్టు న్యాయాధికారి ఉమర్ఫరూక్ అన్నారు. శనివారం తంబళ్లపల్లె ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. బాల కార్మికుల నిర్మూలన, బాలల రక్షణ, హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయాధికారి ఉమర్ఫరూక్ మాట్లాడుతూ చట్టాలు ప్రజల రక్షణ కోసమే ఉన్నాయన్నారు. అవగాహన లేకపోవడంతోనే కొందరు క్షణికావేశంతో నేరాలు, గొడవలు, తప్పులు చేసి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. క్రమ శిక్షణతో కూడిన చదువు ఉన్నత స్థాయికి ఎదగడానికి దోహదం చేస్తుందన్నారు. చదువుతోనే మార్పు వస్తుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సదస్సులో ప్రసంగిస్తున్న ఉమర్ ఫరూక్

సాంకేతిక నైపుణ్యాలపై సాధన తప్పనిసరి

మదనపల్లె విద్య, న్యూస్టుడే : విద్యార్థులు డిజిటల్ సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలని వేలూరు విట్ స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ తనపాల అన్నారు. శనివారం స్థానిక మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయంలో ఎంసీఏ విభాగం వారు ఫుల్ స్టాక్ వెబ్ డెవలప్మెంట్ అనే అంశంపై వర్క్షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఐటీ రంగంలో కెరియర్ నిర్మించుకోవాలనుకునే విద్యార్థులు నైపుణ్యాలు తప్పనిసరిగా నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాసన్, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రొఫెసర్ డాక్టర్ తనపాల

సర్పంచిపై దుష్ప్రచారం తగదు

మదనపల్లె గ్రామీణ, న్యూస్టుడే : కురవంక సర్పంచి చలపతిపై దుష్ప్రచారం మానుకోవాలని వార్డు సభ్యులు నాగరాజు, కృష్ణమూర్తిలు పేర్కొన్నారు. శనివారం కురవంక పంచాయతీ ప్రజలతో కలిసి వార్డు సభ్యులు మాట్లాడుతూ కురవంక ఉప సర్పంచి భారతి చేస్తున్న ఆరోపణలు అవాస్తవమన్నారు. కేవలం అవిశ్వాస తీర్మానం పెట్టడంతో సర్పంచిపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు అనిత, శ్రీనివాసులు, చంద్రిక, గ్రామస్థులు పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

మదనపల్లె గ్రామీణ, న్యూస్టుడే : డిప్యూటీ ఎంపీడీవో (ఎంజీవో)గా తిరుపాల్నాయక్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తూ ఆయన డిప్యూటేషన్పై మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్బాషాకు పీఏగా వెళ్లారు. పదోన్నతిలో భాగంగా మదనపల్లె డిప్యూటీ ఎంపీడీవోగా (మండల గ్రామ సచివాలయాల అధికారిగా) నియమిస్తూ పంచాయతీ రాజ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోండి

మదనపల్లె విద్య, న్యూస్టుడే : డిగ్రీ విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి దామోదర్రెడ్డి అన్నారు. శనివారం మదనపల్లె పట్టణంలోని శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల, వికాస్ డిగ్రీ కళాశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ కొత్త విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవడంతో పాటు మిగిలిన విద్యార్థులు తమ దరఖాస్తును నవీకరణ (రెన్యూవల్) చేసుకోవాలని సూచించారు. అందుకు కళాశాల యాజమాన్యం సహకరించాలని సూచించారు. ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నక్కలదిన్నెలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఎస్డబ్ల్యూఓ దామోదర్రెడ్డి, ఏఎస్డబ్ల్యూఓ గంగిరెడ్డి తదితరులు

(c) eenadu

రాయచోటి

• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

శక్తి యాప్‌పై అవగాహన

విద్యార్థినులతో మాట్లాడుతున్న సీఐ ప్రసాద్‌బాబు, సిబ్బంది

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థినులంతా తప్పకుండా శక్తి యాప్‌పై అవగాహన కలిగి ఉండాలని రాజంపేట మన్నూరు సర్కిల్ సీఐ ప్రసాద్‌బాబు తెలిపారు. మండలంలోని జడ్పీఉన్నత పాఠశాల ఆవరణంలో శనివారం సైబర్ నేరాలు, శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, బాల్యవివాహాలు వల్ల జరిగే నష్టాలను తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయరాలు భారతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

తహసీల్దారును సన్మానిస్తున్న అటవీశాఖ డైరెక్టర్

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని భూ సమస్యలకు వెంటనే పరిష్కారం అయ్యేలా చూడాలని రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ రెడ్డెయ్య యాదవ్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు క్రాంతికుమార్‌తో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా భూసమస్యలతో పాటూ రేషన్‌కార్డుల సమస్యలు ఎక్కువగా ఉన్నాయన్నారు. వారికి ఇబ్బందులు లేకుండా సమస్యను పరిష్కారం అయ్యేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం తహసీల్దారును ఆయన సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

గాలివీడు, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లాలోని ఐసీడీఎస్ ప్రాజెక్టులో పరిధిలో ఖాళీగా ఉన్న 9 అంగన్వాడీ కార్యకర్తలు, 68 ఆయాలు(సహాయకులు) పోస్టులు భర్తీకి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానించేందుకు నోటిఫికేషన్ విడుదల చేశారు. డిసెంబరు 7వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా అందజేయాలని కోరారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమ సాధికారత అధికారి కార్యాలయం, ఆయా ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాల్లో వివరాల కోసం సంప్రదించాలన్నారు.

■ గాలివీడు మండలంలో పక్కీరారెడ్డిగారిపల్లి(ఎస్సీ), అరవీడు కస్పా(బీసీ-ఈ) అంగన్వాడీ కేంద్రాల సహాయకులు(ఆయా)ల భర్తీ కోసం దరఖాస్తులు కోరుతున్నామని లక్కిరెడ్డిపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో జహరాబీ తెలిపారు. వివరాల కోసం పనివేళల్లో లక్కిరెడ్డిపల్లె ఐసీడీఎస్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. అర్హులైన అభ్యర్థులు అర్హత పత్రాలను గడువు లోగా కార్యాలయంలో అందజేయాలని సీడీపీవో పేర్కొన్నారు.

రైల్వేకోడూరు: నియోజకవర్గ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు సీడీపీవో రేణుక శనివారం తెలిపారు. పుల్లంపేట పరిధిలో ఒక అంగన్వాడీ వర్కరు, కోడూరు, ఓబులవారిపల్లె, పుల్లంపేట మండలాల పరిధిలో పది సహాయకుల(హెల్పర్స్) పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు.

కాలువలపై కలుగులు.. తీస్తున్నాయి ప్రాణాలు

రాయచోటి గ్రామీణ,న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన రాయచోటి పురపాలక పరిధిలో ఏర్పాటు చేసిన మురుగు కాలువలు దెబ్బతిన్నాయి. గత వైకాపా పాలనలో చేసిన కాలువ నిర్మాణ పనుల్లో నాణ్యత లేకపోవడంతో అవి కొన్ని రోజులకే దెబ్బతిన్నాయి. వర్షాలు కురిసినప్పుడు కాలువలు పొంగి రోడ్లపై ప్రవహిస్తోంది.

★ పురపాలకలో సుమారు 31 వేల నివాసాలున్నాయి. లక్షా 30 వేల వరకు జనాభా నివసిస్తున్నారు. ఇప్పటి వరకు సుమారు 197 కి.మీ మురుగు కాలువల నిర్మాణం చేపట్టారు. ఇంకా 26 కి.మీ మేర కాలువల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ఎస్ ఎన్ కాలని, కొత్తపేట, బోస్ నగర్, కొత్తపల్లె వంటి ప్రాంతాల్లో మురుగు కాలువలు, వాటిని కప్పి ఉంచే నిర్మాణాలు దెబ్బతిని అపరిశుభ్రత నెలకొంది. వర్షం కురిసినప్పుడు కాలువలు

మదనపల్లె రోడ్డు మార్గంలో ఇలా..

పొంగి ప్రవహించడంతో కాలువలపై ఏర్పాటు చేసిన నిర్మాణాలు దెబ్బతిని ప్రమాదాలు సంభవిస్తున్నాయి. మదనపల్లె ప్రధాన రహదారి, ఎస్‌ఎన్ కాలనీలో, చిత్తూరు రోడ్డు మార్గంలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. కాలువలు పూడి మురుగు రోడ్డుపై ప్రవహిస్తూ పరిసరాలు అపరిశుభ్రంగా మారి అనారోగ్యం బారిన పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. వీటికి మరమ్మతులు చేయాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

★ పట్టణంలోని మురుగు కాలువలపై కప్పి ఉంచే నిర్మాణాలు దెబ్బతిని పెద్ద గోతులు ఏర్పడ్డాయి. వర్షాలు కురిసనప్పుడు కాలువలు పొంగి ప్రవహిస్తున్న సమయంలో గోతులు కనిపించక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. గత సెప్టెంబరు నెల 19వ తేదీన పట్టణంలో కురిసిన భారీ వర్షానికి మురుగు కాలువల్లో ఒకే రోజు నలుగురు కొట్టుకు పోయి ప్రాణాలు కోల్పోయారు. అధికారులు మేల్కొని ఇప్పటికైనా కాలువలకు మరమ్మతులు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మరమ్మతులు చేయిస్తాం

ప్రధాన రహదారి వెంట ఎన్‌హెచ్ అధికారులు ఏర్పాటు చేసిన మురుగు కాలువలపై కప్పి ఉంచే నిర్మాణాలు దెబ్బతిన్నాయని మా దృష్టికి వచ్చింది. పట్టణంలో దెబ్బతిన్న మురుగు కాలువల మరమ్మతులకు పురపాలక సాధారణ నిధులు వెచ్చించి బాగు చేయిస్తున్నాం. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. పురపాలక పరిధిలో మిగిలిన 26 కి.మీల మురుగు కాలువల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించాం.

- రవి, కమిషనర్, పురపాలక సంఘం, రాయచోటి

కాలానుగుణ వ్యాధులపై అప్రమత్తత అవసరం

గాలివీడు, న్యూస్‌టుడే: కాలానుగుణంగా వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్య, ఆరోగ్య సిబ్బంది సూచించారు. గాలివీడు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ఎల్‌సీడీసీ, సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీహెచ్‌ఏ మల్లికార్జున మాట్లాడారు. కుష్ఠు వ్యాధి లక్షణాలు, గుర్తించే పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు రక్తపూతలు తీశారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం సాగభూషణమ్మ, ఆశా కార్యకర్తలు లక్ష్మీదేవి, నాగేశ్వరమ్మ పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బంది

ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు కృషి

రాయచోటి, న్యూస్‌టుడే: ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అడిషినల్ డీఎంహెచ్‌వో డాక్టరు ఎల్.రాధిక తెలిపారు. డిసెంబరు 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని డైట్ కేంద్రంలో రంగోలి పోటీలు నిర్వహించారు. ఎయిడ్స్ రావడానికి గల కారణాలు, ఎయిడ్స్ వ్యాపిస్తే ఎలా చికిత్స చేసుకోవాలనే విషయాలు తెలియజేసే విధంగా రంగోలి ముగ్గులు ద్వారా అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ఎయిడ్స్ నిర్మూలన కార్యక్రమాలను 15 రోజుల పాటు నిర్వహిస్తామని క్లస్టర్ ప్రోగ్రాం అధికారి భాస్కర్ తెలిపారు. కార్యక్రమంలో డైట్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎం.నరసింహారెడ్డి, న్యాయవాది భారతి, డీఆర్‌పీ అల్లావలీ, విశ్వప్రసాద్, వైద్య సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది

ప్రతిభకు పురస్కారం

రాయచోటి గ్రామీణ,న్యూస్‌టుడే: రాయచోటి పట్టణంలోని దివ్యతేజ హైస్కూల్‌లో ఈనాడు ఆధ్వర్యంలో విద్యార్థులకు 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై శనివారం ప్రతిభా పాటవ పోటీలు (ఉపన్యాసం) నిర్వహించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో తొమ్మిదో తరగతికి చెందిన ప్రతిష్ఠిత, ఎనిమిదో తరగతికి చెందిన శ్రీ చేతన, థాలియా విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ నాగేశ్వర్‌రావు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉపన్యసిస్తున్న విద్యార్థిని

విజేతలతో కరస్పాండెంట్ నాగేశ్వర్‌రావు

ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత

రాయచోటి గ్రామీణ,న్యూస్‌టుడే: దేశ భవిష్యత్తును నిర్ణయించే అధికారం ఓటు హక్కుతో సాధ్యపడుతుందని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రేఖ అన్నారు. శనివారం స్థానిక ఆదర్శ పాఠశాలలో ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన సదస్సును నిర్వహించారు. అనంతరం శిబ్యాల గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు ఓటు హక్కు వినియోగంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారి ప్రసన్న కుమార్, అధ్యాపకులు సుబ్బారెడ్డి, ఖానం పాల్గొన్నారు.

గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

రాజంపేట డివిజన్‌లో కంట్రోల్ రూంల ఏర్పాటు

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లాపై దిత్వా తుపాన్ ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు. తుపానుతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఎదుర్కొనేందుకు జిల్లా పోలీసు శాఖ సిద్ధంగా ఉందని ఆయన తెలియజేశారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసర సహాయం కోసం 112కు ప్రజలు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లోని వంకలు, వాగులు, నదీ పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. పోలీసు శాఖ ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు.

రాజంపేట, న్యూస్‌టుడే: తుపాను, భారీ వర్షాల నేపథ్యంలో రాజంపేట డివిజన్‌లోని అన్ని మండలాల్లో ప్రత్యేక కంట్రోల్ రూములను ఏర్పాటు చేసినట్లు సబ్‌కలెక్టర్ హెచ్.ఎస్.భావన ఓ ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాల కారణంగా విద్యుత్తు అంతరాయం, రహదారులు దెబ్బతినడం, ఇళ్లల్లోకి నీరు చేరడం, పంట నష్టం, తాగునీరు, ఆహార కొరత వంటి సమస్యలుంటే ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూములకు తెలియజేయాలని ఆమె సూచించారు.

● రాజంపేట సబ్‌కలెక్టర్ కార్యాలయం: 9441344273, రాజంపేట మండల కార్యాలయం: 7981146205, రాజంపేట పురపాలక కార్యాలయం: 08565240336, నందలూరు: 7981124493, సుండుపల్లి: 9701908386, వీరబల్లి: 9059507569, రైల్వేకోడూరు: 9100283994, ఓబులవారిపల్లి: 6300509697, చిట్వేలి: 9618873255, పుల్లంపేట: 8309807937, పెనగలూరు: 9912516172.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్, పక్కన నాయకులు

పుల్లంపేట, న్యూస్‌టుడే: పుల్లంపేట మండలంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్, తెదేపా నాయకురాలు వరలక్ష్మి రూ.5,21,771 విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను 13 మంది బాధిత కుటుంబాలకు శనివారం అందజేశారు. టి.కమ్మపల్లిలో వెంకటయ్యనాయుడు, వెంకటసుబ్బయ్య, ఎగువరెడ్డిపల్లెలో సుమంత్, ఆర్.గొల్లపల్లెలో వెంకటసుబ్బారెడ్డి, రంగంపల్లెలో వసంతకుమార్‌రెడ్డి, గారాలమడుగులో రమాదేవి, కొత్తపేటలో విమలమ్మ, కొండంపల్లెలో పెంచలయ్య, అనంతయ్యగారిపల్లెలో నారాయణరెడ్డి, జాగువారిపల్లెలో యానాదమ్మ, బావికాడపల్లెలో రాజేశ్వరమ్మ, వెంకటరమణ, వత్తలూరు మద్దెలవారిపల్లెలో మధుసూదన్‌రెడ్డిలకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకుని కష్టాలనుంచి బయట పడాలన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

రైతే దేశానికి వెన్నెముక: రైతే దేశానికి వెన్నెముక అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం పుల్లంపేట మండల పరిధిలోని బావికాడపల్లెలో నిర్వహించిన రైతు కోసం అనే కార్యక్రమంలో పాల్గొని రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతు అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోందన్నారు.

రైతు సంక్షేమంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

వీరబల్లి, న్యూస్‌టుడే: రైతు సంక్షేమంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని రాజంపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ గన్నే సుబ్బనారసయ్య, మట్లి సర్పంచి సోమారపు నాగార్జునాచారి అన్నారు. మండలంలోని మట్లి గ్రామంలో వారు శనివారం రైతన్న మీ కోసం కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతుల కోసం సీఎం ప్రత్యేకంగా చొరవ చూపి సకాలంలో విత్తనాలు సరఫరా చేయడం, సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

రాజంపేట జిల్లా కేంద్రం అయ్యేలా చూడాలని వినతి

రాజంపేట, న్యూస్‌టుడే: రాజంపేట జిల్లా కేంద్రం అయ్యేలా కృషి చేయాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్‌ని రాజంపేట భాజపా నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం గండికోటకు వచ్చిన ఆయన్ని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్‌కి వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

ఉత్సాహంగా క్రీడా పోటీలు

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న డిప్యూటి డీఈవో నాగయ్య

నందలూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న క్రీడా పోటీలు మండలంలోని అరవపల్లి క్రీడా మైదానంలో శనివారం ఉత్సాహభరితంగా సాగాయి. ఈ పోటీలను జిల్లా డిప్యూటి డీఈవో నాగయ్య ప్రారంభించారు. చిన్నమండెం: చిన్నమండెం ఆదర్శ పాఠశాల క్రీడా మైదానంలో గురువుల క్రీడోత్సవాలను శనివారం ఎంఈవో శివానాయక్ ప్రారంభించారు. పురుష ఉపాధ్యాయులు క్రికెట్ ఆడగా, మహిళా ఉపాధ్యాయులు త్రోబాల్ ఆడారు.

లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరం

సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డా.లక్ష్మీనరసయ్య

రాయచోటి, న్యూస్‌టుడే: లింగ నిర్ధారణ చేయడం చట్ట రీత్యా నేరమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లక్ష్మీనరసయ్య తెలిపారు. తన కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆడ పిల్లల సంరక్షణ, లింగ వివక్షత, స్కానింగ్ కేంద్రాల నిర్వహణ వంటి అంశాలపై ఆయన కమిటీ సభ్యులతో చర్చించారు. ఆడ పిల్లల సంరక్షణ గురించి విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఎన్జీవోలు, ఐసీడీఎస్, పోలీసు, న్యాయ వ్యవస్థల సహకారంతో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి దేవశిరోమణి, అడిషినల్ డీఎంహెచ్‌వో డాక్టర్ రాధిక, సీడీపీవో సుగుణ, వైద్య సిబ్బంది, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి

నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

రాయచోటి, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని నాలుగో తరగతి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.లక్ష్మీనారాయణ తెలిపారు. స్థానిక ఎన్జీవోహోంలో శనివారం నిర్వహించిన నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఉద్యోగులకు న్యాయమైన డిమాండ్లను పరిగణలోకి తీసుకొని పరిష్కరించాలని కోరారు. అనంతరం ఏపీ ప్రభుత్వ నాల్గో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం అన్నమయ్య జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడుగా కె.లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా పి.నవీన్‌కుమార్, కోశాధికారిగా కె.సుఖసాగర్, సహాధ్యక్షుడుగా ఎన్.వెంకటరమణ, ఉపాధ్యక్షులుగా జి.గంగాధర్, ఖాదర్‌బాషా, జె.ఉమాదేవి, సంయుక్త కార్యదర్శులుగా ఎస్.డాసన్ జాడ్సన్, కె.హరిత, ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.హరిబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కడప జిల్లా అధ్యక్షుడు బి.శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.ప్రసాద్‌యాదవ్, జిల్లా ఛైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, కన్వీనర్ శ్రీనివాసన్, కార్యదర్శి నిత్య పూజయ్య తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పద స్థలంలో శుభ్రతా చర్యలు

జేసీబీ యంత్రాలతో శుభ్రం చేయిస్తున్న కొనుగోలుదారులు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని లక్ష్మీనగర్‌లో ఉన్న 1.70 ఎకరాల భూమి వివాదాస్పదంగా మారింది. ఆ భూమి తమదంటే తమదంటూ రెండు వర్గాల వారు గొడవ పడుతున్నారు. పట్టణంలోని అరుంధతివాడకు చెందిన కొందరు ఆ భూములు తమవేనని చెబుతుండగా - మరి కొందరు ఎన్నో ఏళ్లుగా తమ అనుభవంలో ఉన్నాయని, అక్కడ 85 మంది భూములను ఇళ్ల నిర్మాణాల కోసం కొనుగోలు చేశారని చెబుతున్నారు. ఈ ఇరువర్గాల మధ్య నెల రోజుల క్రితం గొడవలు కూడా చోటు చేసుకున్నాయి. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రైల్వేకోడూరు తహసీల్దారు అమర్‌నాథ్ శనివారం పోలీసు బలగాలతో అక్కడికి చేరుకుని ఆ స్థలాన్ని యంత్రాలతో శుభ్రం చేయించారు. పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి ఎవరి స్థలాలు వారికి చూపుతామని వివరించారు.

7న పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట మండలం ఆకేపాడు నారామరాజుపల్లి గ్రామం వద్ద ఉన్న జవహర్ నవోదయ విద్యాలయలో డిసెంబర్ 07న పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు వైస్ ప్రిన్సిపల్ గంగాధరన్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ నవోదయలో చదివి ఉద్యోగాలు సాధించి, ఉన్నత స్థానాలకు చేరుకుని స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఇక్కడికి చేరుకుని విద్యార్థులతో వారి అనుభవాలను పంచుకుంటారన్నారు. ఇలాంటి కార్యక్రమలు విద్యార్థులకు ఎంతో ఉపయోగమని ఆయన వివరించారు. అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పాఠశాలకు మైక్‌సెట్ వితరణ

పుల్లంపేట, న్యూస్‌టుడే: రెడ్డిపల్లె ప్రాథమిక పాఠశాలకు విద్యుత్తు మైక్‌సెట్, 36 మంది విద్యార్థులకు విద్యాసామగ్రి అందించినట్లు తెదేపా నాయకుడు రొంపిచెర్ల మురళీ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రార్థన సమయంలో విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాల తనిఖీ

చిన్నమండెం, న్యూస్‌టుడే: చిన్నమండెం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఎంఈవో శివానాయక్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన దస్త్రాలు పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వసతులపై ఆరా తీశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వంద రోజుల ప్రణాళిక అమలు చేసి వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

ఆ రెండు మండలాలు రాయచోటిలో కలపాలి

రాయచోటి, న్యూస్‌టుడే: వీరబల్లి, సుండుపల్లి మండలాలను రాయచోటి డివిజన్‌లో కలపాలని జనసేన పార్టీ నాయకుడు రామా శ్రీనివాస్ కోరారు. రాయచోటి కార్యాలయంలో కలెక్టర్ నిశాంత్‌కుమార్‌ను శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. రాయచోటి డివిజన్‌లో ఈ మండలాలను కలిపితే ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆయన తెలిపారు.

విద్యుత్తు బిల్లులు నేడూ చెల్లించవచ్చు

రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లాలో విద్యుత్తు బిల్లులను ఆదివారం కూడా చెల్లించవచ్చని ఎస్పీడీసీఎల్ ఈఈ యుగంధర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం సెలవు దినం కూడా కలెక్షన్ సెంటర్లు పని చేస్తాయని ఆయన వివరించారు. వినియోగదారులు గుర్తించి బిల్లులు సకాలంలో చెల్లించాలని ఆయన కోరారు.

ప్రకటన

అన్నమయ్య జిల్లా, చిన్నమండెం మండలం, మల్లూరు గ్రామం, కొడిదపల్లెలో ఉన్న శ్రీ కొడిదపల్లె మల్లూరమ్మ దేవాలయంను దేవాదాయ చట్టం 30/87 ప్రకారం రిజిస్ట్రేషన్ మరియు పబ్లికేషన్ చేయుటకు అభ్యంతరం ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన పది రోజుల్లోగా రాయచోటిలో జిల్లా దేవాదాయ అధికారి వారికి తెలియజేయగలరు.

ఇట్లు : ఇన్‌స్పెక్టర్, సి.శివయ్య



గదులు అసంపూర్తి... విద్యార్థులు అసంతృప్తి

గాలివీడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ విద్యా సంస్థలుగా మార్చుతామని గత వైకాపా పాలనలో చేపట్టిన పాఠశాలల అదనపు తరగతి గదులు నేటికి అసంపూర్తిగా ఉన్నాయి. నాడు-నేడు కింద మంజూరైన నిధులపై నిర్వహణ, పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా పాఠశాల గదుల నిర్మాణాలు నిలిచిపోయాయి. గాలివీడులోని పెద్దూరు జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాల 150 మంది విద్యార్థులు ఉన్నారు. అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం చేపట్టిన పనులు మధ్యలో నిలిచిపోయాయి. దీంతో వాటి కోసం తీసుకొచ్చిన వస్తువులు శిథిలమవుతున్నాయి. ఈ సమస్యపై హెచ్ఎం జాబీర్ మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయామన్నారు. అనుమతి రాగానే పనులు చేపడతామన్నారు.

(c) eenadu

డెల్టాకు దిత్వా తుపాను గండం

లక్షల ఎకరాల్లో కోతకు సిద్ధంగా ఉన్న పంట

బాపట్ల, న్యూస్‌టుడే

కృష్ణా పశ్చిమ డెల్టాకు దిత్వా తుపాను గండం పొంచి ఉంది. వేల ఎకరాల్లో నూర్పిడి చేసిన ధాన్యం కల్లాలు, రహదారులపై ఉంది. లక్షల ఎకరాల్లో వరి పంట కోత, నూర్పిడికి రైతులు సిద్ధమయ్యారు. తుపాను ప్రభావంతో రానున్న మూడ్రోజులు వర్షాలు కురుస్తాయన్న హెచ్చరికలతో అన్నదాతలు వణికిపోతున్నారు. ధాన్యం తడిస్తే రంగు మారుతుందని, పంట నీట మునిగితే మొలకలు వస్తాయని ఆందోళన చెందుతున్నారు.

ఆరబెట్టిన ధాన్యం

☛ తుపాను ముప్పు నేపథ్యంలో సముద్రంలో చేపల వేటకు మత్స్యకారులు వెళ్లరాదని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. దీని ప్రభావం ఆదివారం నుంచి ఉంటుందని, భారీవర్షాలు కురుస్తాయని వాతావారణ శాఖ పేర్కొంది. 2.92 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. అక్టోబరు 29, 30న మొంథా తుపాను వల్ల కురిసిన భారీవర్షాలకు జిల్లాలో 30 వేల ఎకరాల్లో వరి దెబ్బతింది. మరో ఐదున్నర వేల ఎకరాలో అపరాలు, మొక్కజొన్న, ఐదున్నర వేల ఎకరాల్లో ఉద్యాన పంటలకు నష్టం సంభవించింది. కొమ్మమూరు కాలువ, పర్చూరు వాగు, ఆలేరు వాగు, నక్కల వాగు, నల్లమడ వాగుకు వందల సంఖ్యలో గండ్లు పడ్డాయి.

☛ పర్చూరు, అద్దంకి, చీరాల నియోజకవర్గాల్లోని మెట్ట ప్రాంతంలో శనగ, మొక్కజొన్న విత్తనాలు నాటుతున్నారు. 15 రోజుల పైరు ఉంది. తుపాను ముప్పు పోయే వరకు విత్తనాలు నాటడాన్ని తాత్కాలికంగా ఆపేశారు. భారీవర్షాలు కురిస్తే లక్షల ఎకరాల్లో వరి పంట ముంపు బారినపడే ప్రమాదం ఉంది. రబీ సీజన్‌లో పంటల సాగు ప్రారంభమై నెల అవుతోంది. ఇంకా ఈ-క్రాపింగ్ ప్రక్రియను వ్యవసాయ శాఖ అధికారులు ప్రారంభించలేదు. తుపాను వల్ల పంట నష్టం జరిగితే పరిహారం అందాలంటే నమోదు తప్పనిసరి. ధాన్యం సేకరణలో అందరూ నిమగ్నమై ఉన్నామని, వారం రోజుల్లో ఈ-పంట నమోదు ప్రక్రియను ప్రారంభిస్తామని డీఏవో అన్నపూర్ణ తెలిపారు.

☛ జిల్లాలో 167 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. శనివారం నాటికి 2 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. మరో ఎనిమిది వేల మెట్రిక్ టన్నులు కొనుగోలుకు షెడ్యూల్ ఇచ్చారు. ధాన్యంలో తేమ శాతం 17 లోపు ఉండాలని నిబంధన విధించారు. యంత్రాలతో నూర్పిడి చేసిన రైతులు ధాన్యాన్ని కల్లాల్లో, రహదారులపై ఆరబెడుతున్నారు. భారీవర్షాల హెచ్చరికల నేపథ్యంలో ఆది, సోమ, మంగళవారం వరి కోతలు కోయరాదని, నూర్పిడులు ఆపాలని సాగుదారులకు వ్యవసాయశాఖాధికారులు సూచించారు.

ఐదు ఆర్వోబీల నిర్మాణానికి ప్రతిపాదనలు: ఎంపీ

బాపట్ల, న్యూస్‌టుడే: తెనాలి-నిడుబ్రోలు మధ్య విజయవాడ- చెన్నై రైల్వే మార్గంలో వేమూరు నియోజకవర్గ పరిధిలో రూ.265.28 కోట్లతో ఐదు ఆర్వోబీల నిర్మాణానికి రైల్వే శాఖకు ప్రతిపాదనలు సమర్పించినట్లు ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆరెమండ- కొండముది, గాయంవారిపాలెం- ప్యాపర్రు, మోదుకూరు- మోపర్రు, చుండూరు- ఆలపాడు, వలివేరు- చినగాదెలవర్రు గ్రామాల మధ్య ఆర్వోబీలు నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. రైల్వే, ఆర్‌అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, రెవెన్యూ, జలవనరుల శాఖ, పీఆర్ శాఖల అధికారులు ప్రతిపాదిత ప్రాంతాల్లో శనివారం పర్యటించి విస్తృత పరిశీలన చేశారు.

125 వసంతాల వేడుకకు ముస్తాబు

బాపట్ల, బాపట్ల వెస్ట్: పట్టణంలోని చారిత్రక సీబీజెడ్ చర్చి 125వ వార్షికోత్సవానికి ముస్తాబైంది. చర్చిని విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. వేడుక సందర్భంగా ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు, కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దేశ, విదేశాల నుంచి విశ్వాసులు తరలివస్తారు.

కొత్త బంగారులోకం.. కానీయొద్దు కకావికలం

ఈనాడు డిజిటల్, నరసరావుపేట

ఇంటర్, డిగ్రీ, బీటెక్ తదితర ఉన్నత కోర్సుల కోసం యువత పట్టణాలు, నగరాల బాట పడుతున్నారు. అప్పటివరకూ అమ్మానాన్నల చెంతన ఉన్న వారు ఒక్కసారిగా స్వేచ్ఛ దొరికితే తప్పటడుగులు వేసే అవకాశం ఉంది. ఇక్కడ వేసే అడుగులే మనమేంటో చెబుతాయి.

డా.శ్రీనివాస్ సైకాలజిస్టు

➻ 'రూమ్మేట్స్‌తో కలిసి ఫ్రెషర్స్ పార్టీ అనో.. ఫ్రెండ్ పుట్టిన రోజు వేడుక అనో.. అలవాటు లేదని చెప్పినా స్నేహితుడు సిగరెట్ నోట్లో పెట్టేశాడు. కూల్‌డ్రింక్‌లా ఉంటుందని చెప్పడంతో ముందు కాస్త తాగేశాను.. అలా మందు, దమ్ము అలవాటయ్యాయి' అని చాలామంది చెబుతుంటారు. అంటే బ్యాచిలర్ జీవితంలో మొదలు పెట్టినవి జీవితాంతం ఓ వ్యసనంలా వెంటాడుతాయని సైకాలజిస్టులు చెబుతున్నారు.

జల్సాలకు ఖర్చు వద్దు..

అప్పటివరకు గ్రామాల్లో ఉన్నవారు నగరాలకు రాగానే ఏదో రంగుల ప్రపంచానికి వచ్చినట్లు భావిస్తారు. వారానికో కొత్త సినిమా.. షాపింగ్.. వీకెండ్‌లో పార్టీలు అంటూ జల్సాల బాట పడతారు. మొదట్లో ఒకసారే కదా ఏం కాదులే అని స్నేహితులతో వెళ్తాం.. చివరకు అలవాటైపోతుంది. దీనికోసం అమ్మానాన్న పంపే డబ్బులు సరిపోవు. ఆ కోర్సులు.. ఈ కోర్సులు అంటూ మాయమాటలు చెప్పి అదనంగా డబ్బులు పంపించాలని యువకులు పోరుపెడతారు. ఈ వయసులోనే డబ్బు విలువ తెలుసుకోవాలి.

ఒక్కసారే అనుకోవద్దు..

నగరాల్లో వసతిగృహాల్లో ఉండేవారు.. బ్యాచిలర్స్‌గా రూంల్లో ఉండేవారు చెడు అలవాట్ల బారిన పడే అవకాశం ఉంది. ఎదుటివారు బలవంతం చేస్తే మొహమాటానికి తాగొద్దు. మొదట్లో ఒక్కసారే ఏమవదు అనుకోవద్దు. అది క్రమేణా అలవాటై.. బానిసగా మారుస్తుంది. సిగరెట్ కూడా అంతే.. ఏదో ఫ్రెండ్ ఇచ్చాడు కదా అని ఒక దమ్ము కొడితే ఇక అంతే సంగతులు.

రీల్స్ మోజులో పడొద్దు..

ప్రస్తుతం యువతను చెడగొడుతున్న జాబితాలోకి రీల్స్ కూడా చేరింది. చాలా మంది ఈ రీల్స్ మోజులో పడి తమ కెరీర్‌ను చెడగొట్టుకుంటున్నారు. లైక్‌ల కోసం.. ఫేమస్ అవ్వడం కోసం రీల్స్ పేరిట వెర్రి వేషాలు వేస్తున్నారు. కొంతమంది పూర్తిగా రీల్స్‌పైనే దృష్టిపెట్టి కెరీర్‌పై ఫోకస్ పెట్టలేక స్థిరపడటం లేదు. కెరీర్ తర్వాతే ఏదైనా అని గ్రహించాలి. 'కాలేజీకి వెళ్లాక పిల్లల్లో మార్పుల్ని ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలి. డబ్బులు అవసరానికి మించి అడుగుతుంటే అప్రమత్తమవ్వాలి. అలాగే, కాలేజీ లెక్చరర్లు కూడా విద్యార్థులు తరగతి గదులకు సరిగా హాజరవతున్నారా? లేదా? ఆలస్యంగా ఏమైనా వస్తున్నారా? ప్రవర్తనలో మార్పు ఉందా? అనేది ఆరా తీస్తూ ఉంటే పక్కదోవ పట్టకుండా చూసుకోవచ్చు. స్నేహాలు, చెడు అలవాట్లపై తరగతిగదుల్లో డిబేట్‌లు, చర్చలు పెడితే విద్యార్థుల్లో అవగాహన వస్తుందని, ఆలోచనలో మార్పు వచ్చి చెడు అలవాట్ల నుంచి బయటపడతారని గుంటూరుకు చెందిన క్లినికల్ సైకాలజిస్టు డా.శ్రీనివాస్.కె చెప్పారు.

తుపానును ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

బాపట్ల, న్యూస్‌టుడే: దిత్వా తుపానును ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ నుంచి అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మత్స్యకారులు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. జిల్లాకు తుపాను తాకిడి ఉండే అవకాశం ఉందన్నారు. తుపాను తీరం దాటే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. కాలువ కట్టలు బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో ఇసుక బస్తాలు వేసి గండ్ల పడకుండా నివారించాలని ఆదేశించారు. కల్వర్టులు, వంతెనల వద్ద పూడిక తీత పనులు చేపట్టాలన్నారు. విద్యుత్ స్తంభాలు కూలి, తీగలు తెగి కరెంటు సరఫరా నిలిచిపోతే యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని ఆదేశించారు. డీఆర్వో గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు.

ధాన్యం సేకరణ వేగంగా చేపట్టండి

జిల్లాలో ధాన్యం సేకరణ వేగంగా చేపట్టాలని కలెక్టర్ వినోద్‌కుమార్ చెప్పారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, ఆన్‌లైన్ నమోదుపై శనివారం ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. కంట్రోల్ రూమ్ సిబ్బంది మరింత అప్రమత్తతో పని చేసి రైతుల సమస్యలు అధికారుల దృష్టికి తెచ్చి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో రైతులు ఎలాంటి ఇబ్బంది పడరాదన్నారు. అవసరమైన గోనె సంచులు అందుబాటులో ఉంచాలని డీఎంను ఆదేశించారు. మిల్లర్ల నుంచి బీజీలు వెంటనే తీసుకోవాలని చెప్పారు. భారీవర్షాల హెచ్చరికల నేపథ్యంలో పంట నూర్పిడులు, కోతలు కోయటం చేయరాదని సూచించారు. డీఎస్‌వో జమీర్‌బాషా, డీఎం శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

భూములు ఇవ్వడానికి సుముఖత

రెండోవిడత భూ సమీకరణపై గ్రామాల రైతులు

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, అమరావతి

రాజధాని అమరావతి నగరం కోసం ప్రభుత్వం రెండో విడత భూ సమీకరణ చేపట్టనుంది. అందులో గుంటూరు జిల్లాలోని మూడు గ్రామాలతోపాటు పల్నాడు జిల్లా అమరావతి మండలంలో వైకుంఠపురం, యండ్రాయి, కర్లపూడి, పెదమద్దూరు గ్రామాలు ఉన్నాయి. పల్నాడు జిల్లాలో మెజారిటీ రైతులు భూ సమీకరణపై సానుకూలత ప్రకటించారు. నాలుగు గ్రామాల్లో ప్రభుత్వం 9617 ఎకరాలు సమీకరించాల్సి ఉంది. రాష్ట్రాభివృద్ధి కోసం భూములు త్యాగం చేయడానికి సిద్ధమని ప్రభుత్వానికి అండగా ఉంటామని రైతులు చెబుతున్నారు. అదే క్రమంలో భూములిచ్చిన రైతుల సమస్యలను కూడా పరిష్కరించాలని కోరుతున్నారు. తొలివిడతలో భూములిచ్చిన రైతులు పడిన కష్టాలు తమకు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాజధాని అమరావతి అంటూ కేంద్రం గెజిట్ చేస్తే రైతులకు మరింత భరోసా ఉంటుందని పేర్కొంటున్నారు. గ్రామసభల్లో అభిప్రాయాలు మాత్రమే తీసుకున్నారని, గుర్తుచేసిన రైతులు ఇక్కడ అభివృద్ధి ఏవిధంగా చేస్తారో తెలియజేయాలని కోరుతున్నారు. పల్నాడు జిల్లాలోని నాలుగు గ్రామాల్లో భూ సమీకరణ అంశంపైనే శనివారం చర్చ నడిచింది. మరోవైపు తుళ్లూరు మండలంలోని వడ్డమాను, పెదపరిమి, హరిశ్చంద్రపురం గ్రామాల్లోనూ భూ సమీకరణపై చర్చ నడుస్తోంది.

ఇనాం భూముల సమస్య పరిష్కరించాలి

వైకుంఠపురంలో సుమారు 800 ఎకరాల ఇనాం భూముల సమస్య కారణంగా రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇనాం భూముల సమస్య పరిష్కరించాలి. రాజధానికి అతి సమీపంలో ఉన్నందున రాజధాని రైతులకు ఇచ్చే ప్రయోజనాలనే ఇవ్వాలి. గ్రామసభల సందర్భంగా పలు డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. వాటిని పరిష్కరిస్తే భూములు ఇవ్వడానికి అభ్యంతరం లేదు. **-నూతలపాటి గణపతిరావు, వైకుంఠపురం**

రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తాం

రాజధాని విస్తరణకు ప్రభుత్వం రెండో విడత భూసమీకరణ చేపట్టింది. కర్లపూడిలో 2944 ఎకరాలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధమైంది. మెజారిటీ రైతులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెంది బిడ్డల భవిష్యత్తు బాగుండాలంటే రాజధాని బలంగా ఉండాలి. అందుకోసం భూములు త్యాగం చేస్తాం. రైతులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలి.

- బండ్లమూడి రాంబాబు, కర్లపూడి

అవసరమైతే మార్చి వరకు ధాన్యం కొనుగోలు: మంత్రి

నడింపల్లిలో రైతుకు టార్పాలిన్ పట్ట అందిస్తున్న మంత్రి మనోహర్, చిత్రంలో ఉన్నతాధికారులు

చెరుకుపల్లి గ్రామీణ, కొల్లూరు, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోళ్లు అవసరమైతే మార్చి వరకు చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. శుక్రవారం ఆయన బాపట్ల జిల్లా చెరుకుపల్లి, కొల్లూరు మండలాల్లో పర్యటించారు. చెరుకుపల్లి మండలం రైతు సేవా కేంద్రంలో ఆయన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనాల్సి ఉండగా ఇప్పటికే 11 లక్షల టన్నులు కొనుగోలు చేశామన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు 24 గంటల్లోనే వారి బ్యాంకు ఖాతాలకు నగదు జమ అవుతోందన్నారు. ఇప్పటి వరకు రూ.2300 కోట్లను రైతుల ఖాతాలకు జమ చేశామని తెలిపారు. తుపాను ముప్పు పొంచి ఉన్నా కనీసం టార్పాలిన్ పట్టలు కూడా అధికారులు సరఫరా చేయడం లేదని పలువురు రైతులు మంత్రి దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆయన అధికారులు, సిబ్బందిని ప్రశ్నించి వెంటనే గోనె సంచులు, టార్పాలిన్ పట్టలు ఇవ్వాలని ఆదేశించారు. కొందరు రైతులకు స్వయంగా పట్టలు పంపిణీ చేశారు. పౌరసరఫరాలశాఖ ఎండీ ఢిల్లీరావు, కలెక్టర్ వినోద్ కుమార్, జేసీ భావన, డీఎం శ్రీలక్ష్మి, ఆర్డీవోలు రామలక్ష్మి, అనూరాధ తదితరులున్నారు.

బకాయిలు రూ.23 కోట్లు.. చెల్లింపులకు ఏళ్లు

మిల్లర్లకు ఏడేళ్లుగా పౌరసరఫరాల శాఖ పెండింగ్

న్యూస్‌టుడే, బాపట్ల

కస్టమ్ రైస్ మిల్లింగ్ విధానంలో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని బియ్యంగా మార్చి సరఫరా చేసిన మిల్లర్లకు పౌరసరఫరాల శాఖ చెల్లింపులు సకాలంలో చేయటం లేదు. ఏళ్ల తరబడి బకాయిలు పేరుకుపోయి ఉండటంతో చిన్న మిల్లర్లు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. బకాయి సొమ్ము కోసం ఎదురుచూస్తున్నారు.

పారిశ్రామికవాడలో రైస్‌మిల్లు

☛ జిల్లాలో 74 రైస్‌మిల్లులు ఉన్నాయి. గతేడాది ఖరీఫ్‌లో 92 వేలు, రబీలో 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి పౌరసరఫరాల సంస్థ కొనుగోలు చేసింది. ధాన్యాన్ని మిల్లులకు కేటాయించింది. మిల్లర్లు మర ఆడించి బియ్యాన్ని సంస్థకు అందజేశారు. మిల్లర్లకు మిల్లింగ్, సార్టెక్స్, యూజర్ ఛార్జీలు, రవాణా బిల్లులను పౌరసరఫరాల సంస్థ చెల్లిస్తుంది. 2018 నుంచి రూ.23 కోట్ల వరకు బకాయిలు రావాల్సి ఉందని మిల్లర్లు అంటున్నారు. ఆర్ఎస్‌కేలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్‌కు కేటాయించాలంటే టన్నుకు రూ.పది వేలు చొప్పున బ్యాంకు గ్యారెంటీ (బీజీ) సమర్పించాల్సి ఉంది. ఈ ఏడాది మర ఆడించటానికి ఇప్పటి వరకు రూ.40 కోట్ల వరకు బీజీలు చెల్లించారు.

☛ పౌరసరఫరాల శాఖ తమకు చెల్లించాల్సిన బకాయి నగదును బీజీలుగా మార్చాలని మిల్లర్లు కోరినా కమిషనర్ అంగీకరించలేదు. గత నెల 29, 30న మొంథా తుపాను ప్రభావం వల్ల కురిసిన భారీవర్షాలు, ఈదురుగాలులకు వడ్ల గింజ పరిపక్వత చెందలేదు. సరిగా పాలుపోసుకోక తాలు గింజలు వస్తున్నాయి. మిల్లర్‌కు క్వింటా ధాన్యం కేటాయిస్తే మర ఆడించి 67 కిలోల బియ్యాన్ని సంస్థకు సరఫరా చేయాలి. సాధారణంగా క్వింటా ధాన్యం మిల్లింగ్ సమయంలో 25 కిలోల వరకు నూక రావటానికి అనుమతి ఉంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల ఈ ఏడాది నూక ఎక్కువ వస్తోందని మిల్లర్లు చెబుతున్నారు. 35 కిలోల వరకు నూక వస్తోందంటున్నారు. గతేడాది నూకలు అదనంగా వస్తే ఇవ్వాల్సిన బియ్యంలో ఆ మేరకు కోత విధించారని, ఈ సారి అదే విధంగా చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై జేసీ భావన మాట్లాడుతూ మిల్లర్లకు చెల్లించాల్సిన బకాయిలను పౌరసరఫరాల శాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. నిధులు విడుదల కాగానే చెల్లిస్తామన్నారు.

కుందేరు మురుగు కాలువ పరిశీలన

కుందేరు వద్ద కలెక్టరు వినోద్ కుమార్

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: కుందేరులో నీటి ప్రవాహం తగ్గిన తరువాత పనులు చేపట్టాలని కలెక్టరు వినోద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం రాత్రి చీరాల-బాపట్ల మధ్య ఉన్న కుందేరు వాగును ఆయన పరిశీలించారు. ఇతర ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో ఎగువ ప్రాంతాల నుంచి ఎక్కువగా నీరు రావడంతో గట్లు తెగిపోయి, పొలాల్లోకి వరద ముంచెత్తడంతో రైతుల నష్టపోతున్నారన్నారు. నీటిప్రవాహం తగ్గిన తరువాత సంబంధిత పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. అంతకుముందు కలెక్టరు ఆర్డీవో కార్యాలయంలో దిత్వా తుపాను నేపథ్యంలో వర్షాలు పడే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కాలువలకు గండ్లు పడే అవకాశం ఉన్న చోట్ల ఇసుక బస్తాలు, జేసీబీలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి మండల పరిధిలోని మురుగు, సాగునీటి కాలువలకు సంబంధించిన సమగ్ర మ్యాపులు తయారు చేసి అందజేయాలని చెప్పారు. ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, జలవనరుల డీఈ ఎన్‌కేవీ ప్రసాద్, తహసీల్దార్ గోపికృష్ణ, డ్రెయినేజి శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజానికి కృషి

ఎయిడ్స్ నియంత్రణపై వేసిన ముగ్గు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో విజయమ్మ

బాపట్ల, న్యూస్‌టుడే: ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీఎంహెచ్‌వో విజయమ్మ అన్నారు. డిసెంబరు ఒకటి అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఏపీ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పట్టణంలోని ఆంధ్రరత్న మార్గ్‌లో నర్సింగ్ విద్యార్థినులు, మహిళా సిబ్బందికి ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారిని ఆమె అభినందించారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ వ్యాధి పట్ల అవగాహన పెంచుకోవటం ద్వారా హెచ్ఐవీ వ్యాప్తిని అరికట్టాలన్నారు. హెచ్ఐవీ బాధితుల పట్ల వివక్ష చూపించరాదని పేర్కొన్నారు. బాధితులు తప్పకుండా ఏఆర్‌టీ మందులు వినియోగించాలన్నారు. వైద్యాధికారులు లలిత రాజేశ్వరి, ప్రవీణ్, మౌనిక, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు చైతన్యకుమార్, కిరణ్‌కుమార్, సాగర్, శ్రీనివాసరెడ్డి, వెంకట్రావు పాల్గొన్నారు.

రైతులను నమ్మించి.. నాసిరకం యంత్రాలు విక్రయించి

తనకు విక్రయించిన తైవాన్ స్ప్రేయర్‌ను చూపుతున్న రైతు గొట్టిపాటి వాసుదేవరావు

జె.పంగులూరు, న్యూస్‌టుడే: రాయితీపై ప్రభుత్వ యంత్ర పరికరాలు అందిస్తున్నామని రైతులను నమ్మించి నాసివి అంటగట్టిన ఘటన మండలంలోని అలవలపాడులో చోటుచేసుకుంది. గత సెప్టెంబరులో సర్పంచి జక్రయ్య వద్దకు కొందరు వ్యక్తులు వచ్చారు. జై కిసాన్ ఆగ్రో ప్రొడక్ట్స్ కంపెనీ నుంచి వచ్చామని, రూ.25 వేల విలువైన తైవాన్ స్ప్రేయర్ రూ.14 వేలకు వస్తుందని, వీటిని ప్రభుత్వ రాయితీపై అందజేస్తున్నట్లు నమ్మించారు. గ్రామానికి నాలుగు మంజూరయ్యాయని చెప్పారు. తమకు అద్దంకి, ఒంగోలులో దుకాణాలు ఉన్నాయని వివరించారు. నమ్మిన సర్పంచి మిగతా రైతులకు తెలిపారు. దీంతో రైతులు ఆరు యంత్రాలు కొనుగోలు చేశారు. అలాగే రాయితీపై రూ.12 వేలు విలువైన టార్పాలిన్ పట్టలు రూ.6 వేలకు ఇస్తామనడంతో పది పట్టలకు రూ.60 వేలు నగదు చెల్లించారు. సొమ్ములు తీసుకొని వారు వెళ్లిపోయారు. పట్టలు మాత్రం ఇవ్వలేదు. తరువాత రైతులు తైవాన్ స్ప్రేయర్లు వాడటం మొదలుపెట్టారు. తొలి రోజే పాడవడంతో మెకానిక్ వద్దకు తీసుకెళ్లారు. అనంతరం పలుమార్లు ఇదే సమస్య తలెత్తడంతో నాసిరకం అని తెలిసి, మోసపోయామని రైతులు గ్రహించారు. రసీదుపై ఉన్న నంబర్లకు ఫోన్ చేయగా కలవకపోవడంతో ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. దీనిపై పోలీసులకు సమాచారం ఇచ్చినా స్పందన లేదని వాపోతున్నారు. రాయితీపై తక్కువ ధరకు ఇస్తున్నామని నమ్మించి మోసం చేశారని రైతు వాసుదేవరావు తెలిపారు. వారి మాటలు నమ్మిమోసపోయామని సర్పంచి జక్రయ్య అన్నారు. ఈ విషయం తన దృష్టికి రాలేదని ఏవో డి.సుబ్బారెడ్డి చెప్పారు. అపరిచిత వ్యక్తులు వచ్చి రాయితీపై యంత్ర పరికరాలు ఇస్తామని చెప్పే మాటలను నమ్మవద్దన్నారు.

(c) eenadu

2న జిల్లా స్థాయి మేథస్ టెస్ట్

చెరుకుపల్లి: పవిత్ర వెల్‌ఫేర్ సొసైటీ 10వ వార్షికోత్సవం సందర్భంగా డిసెంబరు 2న జిల్లాలోని అన్ని పాఠశాలల్లో మేథస్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు జి శ్రీనివాసరావు తెలిపారు. పరీక్షలు తరగతుల వారీగా అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో నిర్వహిస్తామని, ఆసక్తి కలవారు 1లోగా తమ పేర్లను ఆయా పాఠశాలల్లో నమోదు చేసుకోవాలన్నారు. ప్రతిభ చూపిన వారు చెరుకుపల్లిలో జిల్లా స్థాయిలో జరిగే పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. విజేతలకు వార్షికోత్సవం సందర్భంగా బహుమతులు అందిస్తామన్నారు.. వివరాలకు 63026 84144 నంబరును సంప్రదించాలని కోరారు.

సూర్యలంక వాయుసేన కేంద్ర పరిసర ప్రాంతాలకు వెళ్లరాదు

బాపట్ల, న్యూస్‌టుడే: డిసెంబరు ఒకటి నుంచి ఐదు వరకు క్షిపణి పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో సూర్యలంక వాయుసేన కేంద్ర పరిసర ప్రాంతాలకు ఎవరూ వెళ్లరాదని ఆర్డీవో గ్లోరియా తెలిపారు. ఆమె శనివారం మాట్లాడుతూ ఫైరింగ్ పాయింట్ చుట్టూ 25 కి.మీ.ల, గగనతల నేల స్థాయి నుంచి 10 కి.మీ. ఎత్తు వరకు సురక్షితం కాదని వెల్లడించారు.

నేడు చేనేత సదస్సు

చీరాల: చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు ఆదివారం చేనేత రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన కమిటీ అధ్యక్షుడు దామర్ల శ్రీకృష్ణ తెలిపారు. ఉదయం 10 గంటలకు [illegible] సదాశివరావు కల్యాణ మండపంలో జరిగే సదస్సుకు రాష్ట్రంలో ప్రముఖులు హాజరవుతారని చెప్పారు. చేనేతలు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

రైలు ఢీకొని ఒకరి దుర్మరణం

చీరాల అర్బన్: రైలు ఢీకొనడంతో గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం చెందారు. జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం... స్థానిక రైల్వేస్టేషనులో మూడో ప్లాట్‌ఫారం దిగి నాల్గో నంబరు ప్లాట్‌ఫారం వైపు వెళుతున్న గుర్తు తెలియని సుమారు 50 సంవత్సరాలు కలిగిన వ్యక్తిని ఒంగోలు నుంచి విజయవాడ వైపు వెళ్లే గూడ్సు రైలు ఢీకొట్టింది. దీంతో అతడు ఘటనా స్థలంలోనే మృతిచెందాడు. ఒంటిపై ఎరుపు, తెలుపు, బులుగు గీతల చొక్కా ఉంది. మృతుడి ఆచూకీ తెలిస్తే రైల్వే పోలీసులను సంప్రదించాలని ఎస్సై సీహెచ్ కొండయ్య తెలిపారు.

EENADU eClassifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72301.

2022 September Model 02 Nos. Scorpios, 02 Nos. Tata Electric Cars & 10 Nos. Bolero Neos for Sale. M: 9293107575, 7386109141.

CARS FOR SALE	
SELTOS-MT (2)	2024
CARENS-MT	2024
VENUE	2020
Contact 7799981599	

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా Pioneer's కెఫిన్ లేని ఖర్జూరా గింజల కాఫీ, ఇనిస్టెంట్ ఎనర్జీ ఖర్జూరా పౌడర్ ప్రోడక్ట్స్ లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారీగా అన్ని జిల్లాలలోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 91216 57059, 93477 27294.

BUSINESS OFFER

స్త్రీ/పు చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్సడ్ ప్రాఫిట్ పొందండి! ✆ 7013203996/ 7013544075.

అరిగిన మోకాళ్ళ నొప్పులు, నడుము, వెన్నుపూస నొప్పులకు ఆయుర్వేదం మందు కలదు. భాగస్తులు కావలెను వివరాలకు. ✆ 8688978502.

FOR SALE

విశాఖపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా రన్నింగ్‌లో గల డార్మెంటరీ (మంచాలు మొ॥) & మెస్ (వంట సామాగ్రితో) సహా అమ్మకమునకు కలదు. ✆ 9246615866.

BUILDING CONSTRUCTION

అనధికారముగా/ ప్లానుకు విరుద్ధముగా నిర్మించిన భవనముల క్రమబద్ధీకరణ స్కీమ్ (BPS) అమలులో వున్నది. గుడ్‌విల్ ఇంజినీర్స్, గుంటూరు. 9642385140.

MARBLES & GRANITES

కోటి గ్రానైట్స్-క్లియరెన్స్ సేల్! బల్క్ స్టాక్ క్లియరెన్స్ కారణంగా గ్రానైట్ స్లాబులపై ప్రత్యేక రాయితీలు! సాయిబాబా రోడ్, Gnt 94402 49796.

WATER PROOFING

బాత్‌రూమ్‌లీకేజి గోడలపైచెమ్మ, శ్లాబ్‌లీక్, సంప్‌లీక్, శ్లాబ్ క్రాక్స్, వాల్‌క్రాక్స్, ఎటువంటి లీకేజీనైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. 8096113137, 9642458892.

BOREWELLS

విజయ బోర్‌వెల్స్: 4-1/2, 6-1/2,7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. గుంటూరు. సంప్ర॥ 9866222717, 9848183887.

EDUCATION

HOME TUITIONS

1 to 10th, Inter (M/Bi/P/Che), IIT, NEET. B.Tech. Home Tutions Kava/Chepplanna! (M/F). Distance lo (10th/ Inter /U.G./P.G.) 98492 57932.

హోం ట్యూషన్స్ - 4Th క్లాస్ CBSE సిలబస్ బోధించుటకు అనుభవం కల్గిన ప్రొఫెషనల్ "లేడి టీచర్" కావలెను. ✆ 98667 66488.

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ః బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్: 7331161999/ 9851595951.

HEALTH & CARE

సూర్య ఎంటర్‌ప్రైజర్స్ మాగ్నెటిక్ థెరపి ద్వారా అన్నిరకముల జబ్బులను నయము చేయబడును. ప్రకృతి సిద్ధముగా తగ్గించబడును. ✆ 92900 20971.

ACUPUNCTURE

ఆక్యుపంక్చర్/ ప్రెషర్ ద్వారా నడుం, భుజం, మెడ, కీళ్ల అరుగుదలకు సత్వరచికిత్స. లోకల్ హోమ్ విజిట్స్ చేయబడును. [illegible] చంద్రమౌళి నగర్, గుంటూరు. కాల్/ వాట్సాప్. 9912892096.

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్ ఇన్విజిబుల్ గ్రిల్స్, UPVC విండోస్, Anti Bird మెష్, ఇన్విజిబుల్ గ్రిల్స్, [illegible] ప్రసాద్. 98495 69111.

PEST CONTROL

చెద పురుగుల నివారణ 10 సంవత్సరాల గ్యారంటీ ISO సంస్థ యూనివర్సల్ పెస్ట్ కంట్రోల్ ITCదగ్గర, గుంటూరు. ✆: 9030509880, 7702127789.

INDUSTRY

MACHINERY FOR SALE

దూప్‌స్టిక్, కప్ సాంబ్రాణి & స్టీల్ స్క్రబ్బర్, మెషిన్ యూనిట్ విత్ ఫార్ములాతో సహా అమ్మబడును. Ph : 98854 41785.

PEOPLE CARE

OLD AGE HOME

విజయలక్ష్మి హోమ్‌కేర్ VJA. వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి, వంట, బేబికేర్‌కు దేశమంతటా 20Kకి పంపబడును. ✆ 78424 74996, 83318 21899.

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122.

REAL ESTATE

GENERAL

శ్రీ సాయి రియల్ ఎస్టేట్ & కన్సల్టెన్సీ, గుంటూరు, రాజధాని ప్రాంతాల్లో ఇల్లు, స్థలాలు, పొలాలు, అపార్ట్‌మెంట్స్, కమర్షియల్ స్థలాలు బిల్డింగ్స్ కొన॥ అమ్మ॥ & లోన్స్‌కు సంప్ర॥ చంద్రమౌళి నగర్ 7/2, ఎన్టీఆర్ స్టేడియం మెయిన్‌గేటు ఎదురు రోడ్డు. 9849038672, 8186946260.

గుంటూరు సిటీలో హాస్పిటల్‌కు అనువైన బిల్డింగ్స్, స్థలములు, బిల్డింగ్స్, అమ్మాలన్నా, కొనాలన్నా సంప్ర: పాలబూత్ మస్తాన్‌వలి 98666 68822.

గుంటూరుసిటి ఇన్నర్‌రింగ్‌రోడ్డు నందు అపార్ట్మెంట్ ఫ్లాట్స్, ఓపెన్ ప్లాట్లు అ॥/కొ॥ & కృష్ణనగర్‌లో 2BHK ఫ్లాట్ అమ్మబడును. సంప్ర: 96521 94014.

గుంటూరుసిటీ, గోరంట్ల రెడ్డిపాలెం లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అ/కొ. సం॥ 8919562183.

రాజధాని అమరావతిలో గజం 5000/- & 10000/- రాజధానిలో ఎకరం పొలం 70 లక్షలు, గుంటూరులో డూప్లెక్స్ విల్లా 1.60 Cr. Ph: 90523 45356.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు 9399955545.

FLAT FOR SALE

AMARAVATHI ROAD

అమరావతి రోడ్డు KFC దగ్గర, 1200 Sft, W/F, కొత్త అపార్ట్మెంట్, 5th Floor 50 లక్షలు, అమ్మబడును. 9030807472 (1% కమిషన్ తీసుకోబడును).

BRODIPET

గుంటూరు, 6/18, బ్రాడీపేట, భవ్య ఓరియన్ అపార్ట్‌మెంట్ N/F 100% వాస్తు, ప్రతి ఫ్లోర్ 2000 S.Ft. ఫుల్లీ ఫర్నిచర్డ్, 1st & 5th ఫ్లోర్స్ అమ్మబడును. Ph: 9396272999, 9248713999.

LAKSHMI PURAM

2BHK Flat (1135 Sft) For Sale F No: 101, Vasanth Kungh Apt., 2nd line, Nava Bharath Nagar, Guntur. Ph: 9440797994.

NAGARAM PALEM

2BHK FLAT No. 304 Mullapudi enclave Nagaram Palem Main Road. 96030 53455, 91773 99776.

INNER RING ROAD

ఇన్నర్ రింగ్ రోడ్డు - 1, మెడ్ ప్లస్ ఎదురు లైన్, షణ్ముఖ టవర్స్, 2 ఫ్లోర్, 2 B/R, 1070, E/F, ఫుల్లీఫర్నిష్డ్ 37 చ॥గ॥ ఫ్లాట్ అమ్మకం. 9866479056.

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్, చైతన్య స్కూల్ వెనుక AB టవర్స్, 408, 3BHK, 1560 SFT, E/F కార్ పార్కింగ్ గల ఫ్లాట్ అమ్మకం. 92464 87830.

VIDYANAGAR

విద్యానగర్ 1/7 లో విష్ణునగర్ 3 లైన్ శ్రీనివాసమ్ 3 BHK 2300 Sft. [illegible] E -1250 W -1225 Sft. [illegible] 9704139333, 9885700115.

ఇషా ఎన్‌క్లేవ్ విద్యానగర్, 1లైన్ ఎక్స్‌టెన్షన్ విష్ణునగర్, 2లైన్, 3221S.Ft. హోమ్‌థియేటర్‌రూమ్, సూపర్‌లగ్జరీ, ఫుల్ ఫినిషెడ్ డబల్‌కార్‌పార్కింగ్ 1&5 ఫ్లోర్స్ రెడీటుఆక్యుపై @8074873398.

GENERAL

JKC కాలేజి రోడ్ (Opp) Orion హోటల్‌లైన్ రాగా ఇన్‌ఫ్రా అపార్ట్‌మెంట్ 3BHK (E&W) 1732sft గ్రౌండ్, 1,2,4 ఫ్లోర్‌లో అమ్మకమునకు కలవు. ✆: 9849082369, 9441902683.

గుంటూరు, NGO's కాలనీ, 1 లైన్, న్యూ కన్స్ట్రక్షన్ కావ్య ఆర్చిడ్ 2BHK, 1105 S.Ft., ఈస్ట్‌ఫేస్ గృహప్రవేశానికి కలవు. 9985000673, 9676019172.

గుంటూరు స్తంభాలగరువు Lic కాలనీ 2లైన్ శ్రీరాధాకృష్ణటవర్స్ 2BHK Sft 1250 ఈస్ట్‌ఫేసింగ్ ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్నవి. 9491942233.

గుంటూరు కృష్ణమ్స్ రెసిడెన్సీ విజయపురి కాలనీ, 9వ లైన్ 3 BHK ఫుల్ ఫినిషెడ్ ఈస్ట్ & నార్త్ 1944 S.Ft. రెడీ టు ఆక్యుపై @ 80748 73398.

గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్డు భగత్‌సింగ్ బొమ్మదగ్గరలో రెడీ టు ఆక్యుపై 3BHK (2300 SFT) డ్యూప్లెక్స్ ఈస్ట్ ఫేసింగ్ అమ్మకం. 94909 60449.

గుంటూరు, మెట్రో షాపింగ్ వెనుక, SN టవర్స్, 2 B/R ఫ్లాట్, ఈస్ట్ ఫేస్ & వాసవి నగర్, ఈస్ట్‌ఫేస్, 240 చ॥గ॥ స్థలం అమ్మకానికి కలవు. 94916 71125.

గుంటూరు సిటీ, అశోక్‌నగర్, 4/4వ లైను, Teja IRIS అపార్ట్‌మెంట్‌లో 1675Sft, 3BHK, East & West ఫేసింగ్, Fully Finished Premium ఫ్లాట్స్ (Ready to Occupy) అమ్మకమునకు కలవు. ✆ 93939 37179, 9848587654.

గుంటూరు, సీతారామ్ నగర్ 3వ లైన్, పద్మావతిటవర్స్, ఫ్లాట్‌నెంబర్ 403, 2B/R, 1250 SFT, ఈస్ట్‌ఫేస్, కార్ పార్కింగ్ గల ఫ్లాట్ అమ్మకం. 91829 60192.

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు, అమరావతిరోడ్, పోస్టల్ కాలని (పార్క్‌దగ్గర) 114చ॥గ॥ (18x57) తూర్పు ఫేస్ కరెంట్ గల రేకుల ఇల్లు అమ్మకం. ✆ 7032500800, 9849082369.

ARUNDELPETA

గుంటూరు, అరండల్‌పేట, 17లైన్, మెయిన్‌రోడ్ దగ్గర, GF FF & షాప్ 166చ॥గ॥ (25x60) N/F ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకం. 8639822627, 9704848587.

GORANTLA

House property in Annapurna nagar, Gorantla, Outer Ring Road Guntur town is for sale. (contact: 7416956792)

KORITEPADU

ఇండిపెండెంట్ హౌస్ 109 చ.గ. దక్షిణం, 30 yrs old, @69లక్షలు మున్సిపల్ ప్లాన్, మంచి వాస్తు, వెంటిలేషన్ కలదు.కొరటిపాడు, బ్యాంక్ లోన్ సౌకర్యం. 9182105255.

NALLAPADU ROAD

గుంటూరు సిటీ - నల్లపాడు హౌసింగ్ బోర్డ్ కాలనీలోని MIG లేన్‌లో, 202 Sq Yd. విస్తీర్ణంలో కొత్తగా నిర్మించిన గ్రౌండ్ + 2 ఫ్లోర్ ఇండిపెండెంట్ హౌస్ అమ్మకానికి కలదు. వివరాల కోసం వాట్సాప్‌లో మాత్రమే సంప్రదించండి: 9949398786.

SATTENAPALLI

బిల్డింగ్ అమ్మకము
సత్తెనపల్లి నడిబొడ్డున NGO హోమ్ సెంటర్‌లో రన్నింగ్ హాస్పిటల్ వున్న బిల్డింగ్ అన్ని వసతులు గల కమర్షియల్ బిల్డింగ్ (360 చ॥గ 74.6 పొడవు, 43.9 వెడల్పు) అమ్మబడును.
Ph: 93971 66333, 94402 01051, 99660 78933

GENERAL

న్యూ 2BHK ఇండిపెండెంట్ హౌస్. G+1 అప్రూవ్డ్ ప్లాన్, కో॥ 20X45, 30అ॥రోడ్డు, N/F, 100చ॥గ॥, ఫుల్ ఫర్నిష్డ్ 2A.C's, 2గీజర్స్, 5 ఫ్యాన్లు, చిమ్నీతో 65 లక్షలు. Ph: 98480 18386.

గుంటూరు లక్ష్మీపురం 3వ లైన్ UBI దగ్గర 236 చ.గ. 5 ఫ్లోర్‌ల కమర్షియల్/రెసిడెన్షియల్ బిల్డింగ్ (ఫ్లోర్ 1856చ.అ. 3BHK) ఫ్లోర్‌వైజ్/ పూర్తి బిల్డింగ్ అమ్మకము. ✆ 90256 99999.

గుంటూరు, పొత్తూరువారితోట 4లైన్, ఫైజ్ మసీద్‌దగ్గర, 200 చ॥గ॥ (30 వె॥ x 60 పొ॥) 3 షాపులు, వెనుక రేకుల ఇల్లు అమ్మకం. క్లియర్ టైటిల్ 9491085657.

అమరావతి రాజధాని మంగళగిరి మండలం కృష్ణాయపాలెంలో 4.5 సెంట్లు 217.8 చ॥గ॥ దక్షిణంఫేస్ RCC బిల్డింగ్‌తో సహా అమ్మకము PH: 88858 44666.

LAND FOR SALE

GENERAL

గుంటూరు- నరసరావుపేట రూట్ 26 KM, మేరికపూడి రెవెన్యూ, తారు రోడ్డుకు ఆనుకొని ఎకరా పొలం అమ్మబడును. రేటు: 50 లక్షలు. 90323 80696.

నాదెండ్ల మండలం అప్పాపురం గ్రామంలో ఊళ్లో మూడు ఎకరాలు ఏకండి పొలం(ఒకే బిట్) మరియు నాలుగుసెంట్లు ఖాళీ స్థలం అమ్మబడును. Cont 9494540768.

PLOT FOR SALE

MANGALAGIRI

గుంటూరు-విజయవాడ నేషనల్ హైవే ప్రక్కన కాజా టోల్గేట్ దగ్గర APCRDA అప్రూవ్డ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్స్ స్పాట్ రిజి॥ & 70% లోన్ 97014 86924.

INNER RING ROAD

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్ ఫేస్-1, ఇన్నర్‌స్క్వేర్ వెనుక, వేద బిల్డింగ్ ప్రక్కన, 186చ॥గ॥, వెస్ట్ ఫేస్ స్థలం అమ్మకం. గ॥ 42,500/- 8885385354.

TENALI

తెనాలికి 2 కి.మీ.ల దూరంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బుర్రిపాలెంరోడ్‌లోని గుప్తాకాలేజ ఎదురు, మెయిన్‌రోడ్ ఆనుకొని కమర్షియల్, ఇళ్ళ ప్లాట్లు గజం 9 వేలకే. ✆: 9948199292.

GENERAL

Guntur to Vijayawada Highway. Rain Tree Building Opposite 310 Sq.Yds. ✆ 7989710461 (Ravi Manager Owner TK).

605 Sqyrd (12.5 Cents), 10 Lakhs. 100 Acre Red Sandal Farm Land Venture @ Narasaraopet, Amaravathi. Ph: 9908228185.

1000 sq.yds road facing approved layout near to mayuri tech park chinakakani for sale. Contact: 9014458976.

100Acr Farm Land, పల్నాడు జిల్లాలో గజం కేవలం 1333/- మాత్రమే, ఒక్కసారి పెట్టుబడి చేస్తే మకాడమీయ నట్స్ ద్వారా KG 2500 to 6000 వరకు ఆదాయం, క్లబ్ హౌస్, క్లియర్ టైటిల్, స్పాట్ రిజిస్ట్రేషన్. Ph: 86886 55551.

హైదరాబాద్: పటాన్‌చెరు, ఇంద్రేశం, విశాస్ సొసైటీ, రామేశ్వరబండ, ఐనోలు, ఈదులనాగులపల్లి, గౌతమినగర్, కొల్లూరులో ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 8555863999.

Gnt - Hyd హైవే దగ్గర విశదల గ్రామంలో 37సెంట్లు ఖాళీ స్థలము అమ్మకం. (కొత్త ORRకి దగ్గరలో) చుట్టూ ప్లాంట్స్. 77029 95676, 96424 54133.

నిడుముక్కల వైష్ణవి టౌన్‌షిప్ నందు CRDA అప్రూవ్డ్ ప్లాట్స్ అమ్మకానికి కలవు. 73069 60568, 93940 75447.

216 చ॥గ॥ (కొ॥వె॥ 36 లో 54) ఈస్ట్ ఫేస్ స్థలము శ్యామలానగర్ 14 వ లైన్ నందు అమ్మకానికి కలదు. 98489 95914.

గుంటూరు జిల్లా పేరేచర్ల జంక్షన్ దగ్గర సుభాష్ చంద్రబోస్ కళ్యాణ మండపం రోడ్డు 460 చ॥ గజాల స్థలము అమ్మకమునకు కలదు. సంప్ర. 6281556902.

గుంటూరు ORR కి & అనంతపురం - అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవేకి దగ్గర్లో 100 ఎ.ల CRDA లేఅవుట్, స్పాట్ రిజిస్ట్రేషన్, లోన్ ఫ్రీ రిజిస్ట్రేషన్ ఆఫర్ కలదు. ✆ 7794991455.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

House for Sale 10 feet from NH5 Commercial area, GT Road Opp. Cine prime. Guntur. Contact: 7386935411.

WANTED

GENERAL

అమరావతి ల్యాండ్‌పూలింగ్ కొత్తగా తీసుకునే గ్రామాలలో క్లియర్‌టైటిల్ ఉన్న ఒక ఎకరం భూమి కొనుటకు కావలెను ★ స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 92464 71715.

రెసిడెన్షియల్ ప్లాట్ కావలెను
తాడేపల్లి, కుంచనపల్లి ఏరియాలో 500 నుండి 600 చ॥గ॥ రెసిడెన్షియల్ ప్లాట్ కావలెను.
Phone: 92923 55888

PROPERTY FOR SALE

GENERAL

సత్తనపల్లి మెయిన్‌రోడ్డ్ బస్‌స్టాండ్ దగ్గరలో 291 చ॥గ॥లు (60'X44') 2640 చ॥అ॥లు S/E Face RCC బిల్డింగ్ అమ్మకానికి కలదు. బోర్ సౌకర్యము. No Brokers. ✆ 9603202764, 9948297379.

TO LET

A Luxury A Type Villa With 4 BHK With All Amenities Available For Rent. Its in Premium gated Community Raintree park Opp Nagarjuna University. Pls Contact ✆ 98481 12678.

గుంటూరు, రాజేంద్రనగర్, 5వ లైను, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్-101, 3BHK-2600S.Ft. ఫుల్ ఫర్నిష్డ్ అన్ని సౌకర్యాలతో అద్దెకు. ✆: 99495 96999.

గుంటూరు, అశోక్‌నగర్ 3/2 రోడ్డు, (బేకర్స్ ఫన్ వెనుక) శివలీల అపార్ట్మెంట్, ఫ్లాట్ నెం 14, 2BHK, 1st ఫ్లోర్ అద్దెకు కలదు. 9849977751.

చెరుకుపల్లి కోశి (గుళ్ళపల్లి) సెంటర్లో మెయిన్ రోడ్ (గంగరాజు సెంటర్)లో వున్న ఆంజనేయస్వామి గుడి ఎదుట 2500 S.Ft. గల షాపు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 97042 62662.

గుంటూరు, నగరాలు, హిమనీ నగర్ 5/2 వ లైన్ ఇండిపెండెంట్ హౌస్ గ్రౌండ్ ఫ్లోర్ 2 రూమ్స్ (ఫ్యామిలీ) & పెంట్ హౌస్ 1 రూమ్ అద్దెకు కలదు. 9701917849.

గుంటూరు, శ్యామలనగర్ 3వలైన్, బాలకుటీర్ స్కూల్ ప్రక్కన సందులో సింగల్ బెడ్‌రూమ్ హౌస్ అద్దెకు ఇవ్వబడును. 92473 36433.

గుంటూరు, SVNకాలనీ 3/1వ లైన్, B.K.రెసిడెన్సీ, నార్త్ ఫేస్, 2B/R ఫ్లాట్ అద్దెకు కలదు. చిన్న ఫ్యామిలీస్‌కు అనుకూలం. సుధీర్ 87123 26344.

JKC కాలేజీరోడ్, ఒరియన్ హోటల్ ఎదరు అదిత్రి హేక్సాటిక, 1st ఫ్లోర్, 109, ఫుల్ ఫినిష్ 3B/R ఫ్లాట్, కార్ పార్కింగ్ అద్దెకు. 94411 14761.

గుంటూరు, దేవాపురం 4వ లైన్, లక్ష్మి నిలయం, 2 B/R (కబోర్డ్స్/ వాల్ కేర్/ కార్ పార్కింగ్‌తో) అద్దెకు కలదు. అద్దె: 12,000/-. 90324 23377.

బాలాజీ టవర్స్, ఫ్లాట్ నెం: 301, 3rd ఫ్లోర్, వినాయక తోట స్ట్రీట్, కవిరాజు పార్క్ దగ్గర, నందుల పేట తెనాలి. సంప్ర॥ K.V. కోటయ్య, 98495 96488.

కుంచెనపల్లిలోని మారుతిరెసిడెన్సీ నందు 5వ ఫ్లోర్‌లో, తూర్పు ఫేసింగ్‌లో 2బెడ్‌రూమ్, విశాలవంతమైన ఫ్లాటు పూజారూమ్, కారుపార్కింగ్‌తో అద్దెకుకలదు. ఫ్యామిలికి/ ఉద్యోగస్తులకు ప్రాధాన్యత. సంప్ర.9849497403.

COMMERCIAL

గుంటూరు, గుంటూరు వారి తోట 1 వ లైన్, డి.నెం: 13-2-17, గ్రౌండ్ ఫ్లోర్, 1500 S.Ft., హాస్పిటల్స్, క్లినిక్స్, ల్యాబ్స్, ఫార్మసీ అనుకూలం. 97032 22607.

గుంటూరు, బ్రాడీపేట 4/1 మెయిన్‌రోడ్ నందు 2వ ఫ్లోర్, ఆఫీసులకు, గోల్డ్ వర్క్ షాపునకు గోడౌన్‌ను అద్దెకు ఇవ్వబడును. Ph : 98845 84181.

సంగడిగుంట, కనకదుర్గ గుడి దగ్గర, G+2 బిల్డింగ్, 1 & 2nd ఫ్లోర్ (ఒక్కొక్క ఫ్లోర్ 1600 చ॥అ॥) అద్దెకు కలవు. లిఫ్ట్, పార్కింగ్ కలదు. 9441128868.

గుంటూరు వారి తోట 7వ లైన లైఫ్ హాస్పిటల్ పక్కన 2 ఫ్లోర్ బిల్డింగ్ ఒక్కొక్క ఫ్లోర్ 981 చ॥అ॥ క్లినిక్స్ / ల్యాబ్స్/గోడౌన్‌కు అద్దెకు కలదు. 89190 98959.

తెనాలి కొత్తపేట కృష్ణారావు నాయుడు వీధిలో గల 4 అంతస్తుల బిల్డింగ్ షాప్స్, జ్యూయలర్, షోరూమ్స్, బ్యాంక్‌లకు అనువైనది అద్దెకు కలదు. ✆: 83310 55295.

కమర్షియల్ స్థలములు అద్దెకు
1) గుంటూరు ఇన్నర్ రింగు రోడ్డు ఫేసింగ్, డెకత్లాన్‌కి దగ్గర సువర్ణ కళ్యాణ మండపమునకు ఎదురుగా (గోరంట్ల వద్ద) కరెంటు, నీటి సౌకర్యముతో 5000 చ॥గ॥లు
మరియు
2) గుంటూరు శిల్పారామం దగ్గరలో నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు వెళ్ళు మార్గములో కరెంటు సౌకర్యంతో 8300 చ॥గ॥లు అద్దెకు/ లీజుకు కలవు.
✆ 92999 91066, 91009 90648

SECOND SALE

x4 1/2 అడుగుల కిటికీలు 15 పాతవి అమ్మకమునకు కలవు. ✆ 93930 57766.

JOBS

Req. Marketing Managers for a reputed Company. Exp. is Must. Attractive Salary + Incentives + TA & DA. 99663 84666.

KSP Mall; Guntur Requires Manager, House Keeping Staff; Electricians, Security Guards & Office Staff. ✆ 98493 03869.

Wanted 8 to 10th English Teachers (Afternoon Session only) & 3rd to 5th E.V.S. (Lady Teachers Only) Katuri Public School, lalpuram Con: 94901 14496, 94908 48753.

WANTED Pro'sfor Jr.College Chirala for Details ✆ 80088 12235 send resume to wat's-app: 83283 87500 attend Interview on1-12-25by 10AM.

WANTED Primary mother teacher. St.Patrick's E.M School, IPD Colony, Guntur. 80741 15801, 99594 77803.

URGENTLY Hiring female Telecallers, Freshers / Experienced, Inter, Naidupeta, Guntur - 94935 91484.

Wanted Night Duty iccu Doctor Trained with Ventilator and iccu Staff Nurses Contact & fwd ur resume 62815 06491 or dr.srk66@gmail.com

Wanted Site Engineers Min. 5 Years Experience to work in Gatted Community Villas Project, Mangalagiri. ✆: 91000 22273, 97036 64251, WhatsApp Resume: 91000 22273.

EXCELLENT opportunity for FRESHERS B.Tech-ECE, EEE, MECH, Walk-in-interview 01, 02, 03 DEC Sunanda Projects P.LTD, Hyd. 9640970707.

Wanted Male Accountant with min 5Yrs exp & Knowledge in Tally Prime & Inventory, MSOffice. Loc: Perecherla & Gnt. 7799811160.

Wanted Male store keepers qualification any Degree need system knowledge. Salary upto: 15000/- contact: 89784 80435.

Wanted Experienced DTP Operator for typing Telugu (10) English (10) Hindi(10) Attractive salary Gnt: 9110588864.

MNC Company: Opportunity Full/Part Time : Q.Inter 45 yrs Above. Monthly Income 30,000/- Above. for Details ✆ 81210 09396.

యజ్ఞ హాస్పటల్ బాపట్లలో పనిచేయుటకు డ్యూటి డాక్టరు, అనుభవజ్ఞులైన నర్సింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించవలసిన. ✆: 79897 85865.

గుంటూరులోని హోల్‌సేల్ మెడికల్ షాపులో పనిచేయుటకు అనుభవం గల లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. జీతం : 12000/- టైమింగ్స్ : 9.30 -7.30PM గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత 99120 25295.

గుంటూరులోకల్ హోల్‌సేల్ మెడికల్ షాప్‌లో పనిచేయుటకు అనుభవం గల బాయ్స్ స్టాఫ్ 2వీలర్ తప్పనిసరి. జీ:12000, 9.30-8.30PM లేడీస్ స్టాఫ్ జీ: 10000. 9.30-7.30PM అ: 10th. గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత. 8142104680.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220.

జై గణేష్ సెక్యూరిటీ సంస్థలో విజయవాడ ఆఫీస్‌నందు PF & ESIలలో అనుభవం గల HR కావలెను. జీతం: 30,000/-+ ✆ 79933 22229.

గుంటూరు: బాబుని చూసుకొనుటకు &ఇంటి పనిలో సపోర్ట్‌గా ఉండుటకు లేడీ కేర్‌టేకర్ అ: 10/ఇంటర్ చదివినవారు కావలెను. టైం 9:30-7PM. 9505000877.

WANTED
విజయశ్రీ వారాహి చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్
అరండల్‌పేట, 13/2, గుంటూరు నందు పార్ట్‌టైమ్ మరియు ఫుల్ టైం పనిచేయుటకు అనుభవం ఉన్న, ఉత్సాహవంతులైన యువతీ యువకులు మార్కెటింగ్ స్టాఫ్, చిట్ ప్రమోటర్స్, డెవలప్‌మెంట్ ఆఫీసర్ మరియు లేడీ స్టాఫ్ (కంప్యూటర్ నాలెడ్జి, డిగ్రీ) కావలెను.
98493 96765

గుంటూరు, లాడ్జి సెంటర్‌లో గల శ్రీనివాస ఫాన్సీ & జనరల్ స్టోర్స్ షాప్‌లో పనిచేయుటకు అనుభవమున్న యువతీ/ యువకులు కావలెను. 92468 46815.

రాధాకృష్ణ హోమియో హాస్పిటల్, గుంటూరు, కొత్తపేట నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ 25yrs, ఇంటర్ చదివిన యువతి కావలెను. 94933 19791.

మల్టీమీడియా, యూట్యూబ్ వర్క్ చేయుటకు వీడియో ఎడిటింగ్ &MS Office తెలిసిన వ్యక్తి కావలెను. యర్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరు. సం: 8019559657, 9949125425, 9133430333.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 96764 91122.

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95025 91122.

తాడికొండ X రోడ్‌లో హోటల్ రూమ్స్ & కన్వెన్షన్ హాల్ నందు లేడి రిసెప్షనిస్ట్, రూమ్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. ✆: 98492 14413.

ఫ్లెక్స్ వర్కర్స్ (అనుభవం ఉన్నవారు) మహిళలకు ప్రాధాన్యం నయన గ్రాఫిక్స్, 5/4, అరండల్‌పేట, గుంటూరు. 98852 11112.

కొటక్ లైఫ్ ఇన్సూరెన్స్ నందు రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్ మరియు గృహిణులకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. సంప్రః 93987 36597.

విరూపాక్ష హస్తకళలు అరండల్‌పేట 12వ లైనులో Coreldraw & Photoshop నందు అనుభవం కల్గిన Designer కావలెను. 9346335097.

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

గుంటూరులోని ప్రముఖ ఆర్థోపెడిక్ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన నర్సింగ్ స్టాఫ్, OT టెక్నిషియన్, రిసెప్షనిస్ట్ మరియు ఆయాలు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 98486 50807 / 92475 62921.

ప్రముఖ కలెక్షన్ ఏజెన్సీలో పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ మరియు టెలికాలర్స్ అనుభవం గల వారు కావలెను. జీతముః (15K to 20K), కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. DRA సర్టిఫికెట్ ఉన్న వారికి ప్రాధాన్యత కలదు. జీతము: 20K సంప్రదించగలరు ఫోన్ నెంబర్స్: 8919080894, 8309132382.

గుంటూరులోని కాంట్రాక్టర్ నందు పనిచేయుటకు బీటెక్ సివిల్ ఇంజనీర్ కావలెను. సంప్రదించండి. Ph: 90004 99143, 99510 52345.

గుంటూరు ఓల్డ్ క్లబ్ రోడ్, ఆపిల్ డెంటల్ కేర్‌లో పనిచేయుటకు Male/ Female అసిస్టెంట్స్ కావలెను. గుంటూరు లోకల్ వారు మాత్రమే. 63022 43437.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషంట్స్, పిల్లలను చుసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ:18K ✆ 96402 58899, 96404 68899.

ప్రముఖ మార్కెటింగ్ సంస్థకు పార్ట్‌టైమ్ స్టాఫ్ కావలెను. నెలకు ₹ 5,000, డెలివరీ బాయ్స్, స్టూడెంట్స్, హౌస్ వైఫ్స్, వీక్లీ బోనస్. 98487 33026.

ప్రముఖ సంస్థలో P/Fటైం బిజినెస్‌పార్ట్నర్‌గా చేరండి. అధిక కమీషన్ సంపాదించుకోండి. చీరాల-బాపట్లవారికి ప్రాధాన్యత 10th: 30-65 సం॥లు 9963590104.

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజిలో ఆడ్మిషన్స్ కొరకు PRO's (Male/Female) కావలెను. సంప్ర: ✆: 8465005959.

గుంటూరులో ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు మేనేజర్, అకౌంటెంట్, ఫీల్డ్ సూపర్వైజర్ & అసిస్టెంట్స్ కావలెను. 91779 99199, 90639 99499.

మంగళగిరి DGP ఆఫీస్ సమీపంలో సెక్యూరిటిగార్డ్స్ కావలెను. గార్డ్స్. 18వేలు, SUP. 21వేలు, PF & ESI కటింగ్‌పోను, 10th, Age: 45లోపు. ✆ 9642313999.

LG ఆథరైజ్డ్‌డీలర్, పద్మకేశవ సర్వీసెస్, మంగళగిరివారికి డిగ్రీ అర్హత, కంప్యూటర్ అనుభవంఉన్న లేడీ డేటాఎంట్రీ ఆపరేటర్స్, ITI/డిప్లొమో అర్హతగల హెల్పర్స్ కావలెను. 9542992200.

గుంటూరు RTC బస్టాండ్ దగ్గరలో గల మా నెట్ సెంటర్‌లో పనిచేయుటకు Lady కావలెను. జీతం : 18,000/- సంప్ర: 72868 42671.

ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్‌లో పనిచేయుటకు అనుభవం గల డ్రైవర్ మరియు ఆఫీస్ బాయ్ కావలెను. 99899 99057, 81433 45677.

కంప్యూటర్‌తో పాటు తెలుగు, ఇంగ్లీష్, & హిందీ పరిజ్ఞానం ఉన్న (M/F) & తెలుగు ట్రాన్స్‌లేటర్ కావలెను. Biodata Whatsapp: 9182482807, Hyd & HNK.

గుంటూరు, కొత్తపేట, హోల్‌సేల్ మెడికల్ షాపులో కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. కొత్త వారికి : 10000/- to 12,000/- సీనియర్స్ : 15,000/- to 20,000/- వర్క్ టైమ్ : 10AM- 9PM. లంచ్ టైమ్ : 2PM to 3PM. ✆ 9848126760.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలెజి నందు హాస్టల్ ఇన్‌ఛార్జీస్, వార్డెన్స్‌గా పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. జీతం : 10000/- నుండి 14000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు : ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరములపైన ఉండవలెను. వివరముల కొరకు సంప్ర ఫోన్ 8978480435.

గుంటూరుసిటీలోని ప్రముఖ స్వీట్ షాపు నందు హోమ్ ఫుడ్స్ తయారు చేయుటకు అనుభవమున్న మహిళలు కావలెను. 98661 32826, 94411 21025.

ప్రముఖ క్లాత్‌షాప్ వాసవి కాంప్లెక్స్ కాకానిరోడ్ గుంటూరులో పని చేయుటకు మేల్ హెల్పర్స్ కావలెను. లోకల్‌వారికి ప్రాధాన్యత ✆ 98494 14145.

గుంటూరు, కృష్ణనగర్‌లో మా ఇంట్లో వుంటూ 2 సం॥ పాపను చూసుకొనుటకు ఆడమనిషి కావలెను. 97011 22555.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మండలంలో పనిచేయుటకు ఫ్రిడ్జ్, వాషింగ్ మెషిన్, టీవీ & ఇతర హోమ్ అప్లయెన్సెస్ ప్రొడక్ట్స్ లో సేల్స్ & సర్వీస్ అనుభవం గలవారు కావలెను, కనీసం 10 సం అనుభవము గలవారు మాత్రమే apply చేయండి. Garuda Mart India Pvt Ltd ✆ 9364099698, 9353400245.

ఇంటిరియర్స్ షోరూమ్ గుంటూరులో పనిచేయుటకు సొంత టూవీలర్ కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 15K 93932 22004, 9030298017.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలెజి నందుక్యాంపస్ ఇన్‌ఛార్జీస్, క్లాసు ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 14000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. విద్యాఅర్హతలు : ఇంటర్ నుండి పి.జి వరకు. వయస్సు 22సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యిఉండాలి. సంప్ర. ఫోన్ నెంబర్ : 8978480429.

గుంటూరులోని Elite Infra ఆఫీసు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన రిసెప్షనిస్ట్ కావలెను, MS Office నందు బేసిక్ నాలెడ్జ్ ఉండవలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 77997 51199.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలెజి నందు Computer Operatorగా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. విద్యాఅర్హతలు : any Degree, 55wpm Typing Speed, M.S Office Skils, వయస్సు: 22 సంవత్సరముల పైన ఉండవలెను. వివరముల కొరకు సంప్ర ఫోన్: 89784 80429.

గుంటూరులోని ఆటోమొబైల్ కార్ సర్వీస్ సెంటర్ నందు పనిచేయుటకు ఫ్లోర్ సూపర్‌వైజర్ ★ మెకానిక్స్ కావలెను. అర్హత: డిప్లొమా, ఐటిఐ అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ✆ 86888 36628.

రామకృష్ణ బిల్డర్స్, Hyd, Vja న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల స్టాఫ్ కావలెను. భోజనం వసతి, మంచి జీతం. ✆ 94918 21122, 94916 51122.

గుంటూరు ఆర్.టి.సి కాలనీలోని ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, టీచర్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సం॥సెల్: 80740 28964.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలెజి నందు మెస్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతముః 25000/- నుండి 30000/- వరకు ఇవ్వబడును. అర్హతలు: 5 సంవత్సరముల పైన కాలెజిమెస్‌లో పనిచేసిన అనుభవం కలిగి ఉండవలెను. వయస్సు: 30 నుండి 45 సం॥వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. ఫోన్: 8978480435.

గుంటూరులోని క్లినిక్ నందు పనిచేయుటకు "స్టాఫ్ నర్స్" (Male / Female) కావలెను. వివరాలకు Ph : 99481 92543.

తెనాలి APSRTCబస్టాండ్‌లో చిన్నారి సైకిల్ స్టాండ్‌నందు పనిచేయుటకు సిబ్బందికావలెను. (పురుషులు) విద్యార్హత: SSC. జీతం: 12 to 15K ✆ 83098 45874.

వంట మాస్టార్లు భార్య భర్తలు కావలెను వసతి కలదు, వరంగల్ సిటీలోని ప్రైవేటు మెడికల్ కాలేజిలో వంట చేయుటకు. ✆ 9390809999, 9849235255.

రామకృష్ణ గ్రూప్ VJA , HYD, న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+ మంచిజీతం. ఇంటర్వ్యూ: VJA ✆ 95736 91122.

గుంటూరు, అమరావతి రోడ్డులోని బొటిక్‌లో లేడీస్ ఐటమ్స్ కుట్టడానికి జంట్స్ టైలర్స్ కావలెను. కాంటాక్ట్: 73370 64784.

ప్రముఖ వ్యాపార సంస్థలో పనిచేయుటకు స్త్రీ, పురుషులు (వయసు పరిమితి లేదు) కావలెను జీతం మరియు ఇన్సెంటివ్ ఇవ్వబడును ఆఫీసు లక్ష్మీపురం, గుంటూరు ✆ 94927 94759.

SSR New A ONE CARS గుంటూరు ఆటోనగర్ రిలయన్స్ పెట్రోల్ బంక్ బ్యాక్ సైడ్‌లో పని చేయుటకు లేడీ టెలికాలర్స్ Qlf: 10+2 కావలెను. 98494 08767, 63048 02344.

FACULTY/ TEACHERS

Wanted Primary Lady Principal, Vice Principal, ao, Incharge, English, Maths, Science and mother Teachers. Apple Techno School, Krishna Babu Nagar, Gujjanagundla, Guntur. 63010 36083.

DRIVERS

కాంపర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ॥ 25K/- కంపెనీలో హెల్పర్స్ జీ॥ 15K/- కా॥. RK ఎంటర్‌ప్రైజెస్. 9666500009/ 9666300009.

కారు డ్రైవర్ కావలెను. వినుకొండ, గుంటూరు మరియు హైదరాబాద్ లో పనిచేయుటకు డ్రైవర్స్ కావలెను. అభ్యర్థులు 8వ తరగతి పాసై ఇన్నోవా, రేంజ్ రోవర్, బి.ఎం.డబ్ల్యూ, ఫార్చ్యూనర్ వంటి వాహనములు నడుపుటలో 5సం॥ల అనుభవం వుండి లైట్ మోటార్ వెహికల్ నాన్ ట్రాన్స్ పోర్ట్ లైసెన్స్ కల్గి ఉండవలెను. ఆకర్షణీయమైన జీతంతో పాటు పిఎఫ్, ఇఎస్ఐ, యూనిఫాం సదుపాయములు కల్పించబడును. వయసు 40 సం॥ల లోపు ఉండవలెను. ఆసక్తిగల అభ్యర్థులు సంప్ర. నెం. 9618322244.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

వరి కోతలు వాయిదా వేసుకోండి

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: తుపాను విపత్తు తగ్గే వరకు రేపల్లె మండలంలో రైతులు వరికోతలు వాయిదా వేసుకోవాలని ఏవో మహేష్ తెలిపారు. యంత్రంతో ఇప్పటికే కోత కోయించిన వారు ధాన్యం తడవకుండా టార్పాలిన్ పట్టలు కప్పి భద్రపర్చుకోవాలన్నారు. పేటేరు, బేతపూడి, గుడ్డికాయలంక, పిరాట్లంక, పోటుమెరక, సింగుపాలెం రైతు సేవా కేంద్రాల్లో టార్పాలిన్ పట్టలు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇబ్బందులు ఉంటే కంట్రోల్ రూం నంబరు 1967, 7702806804కు తెలియజేయాలని ఏవో తెలిపారు.

కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యం


దుర్గారెడ్డి కుటుంబసభ్యులకు ప్రమాదబీమా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

బాపట్ల, న్యూస్‌టుడే: కార్యకర్తల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ వారికి అన్ని విధాలుగా అధినేత చంద్రబాబు, యువ నేత లోకేష్ అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. కర్లపాలెం మండలం తుమ్మలపల్లికి చెందిన పార్టీ కార్యకర్త కోమట్ల దుర్గారెడ్డి ప్రమాదవశాత్తూ మృతి చెందగా కుటుంబానికి సంక్షేమ నిధి నుంచి రూ.ఐదు లక్షల ఆర్థిక సాయం చెక్కును ఎమ్మెల్యే శనివారం అందజేశారు. తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు నక్కల వెంకటస్వామి పాల్గొన్నారు.

ప్రతిభతో మెరిసి.. బహుమతులు చేపట్టి

విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న వివేక పాస్టర్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ మోహన్

బాపట్ల న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో పట్టణంలోని వివేక పాస్టర్, లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాలల్లో ప్రతిభా పాటవ పోటీలు శనివారం నిర్వహించారు. వక్తృత్వ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివేక పాస్టర్ పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు సుమ హారిక ప్రథమ, రాగనందిని ద్వితీయ, ద్వారకనాథ్ తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ మోహన్ బహుమతులు ప్రదానం చేశారు. లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో విద్యార్థులు రాణించి ఆయేష్ ప్రథమ, కావ్య ద్వితీయ, జ్యోతి స్వరూప తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ సుబ్బారావు బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ సుబ్బారావు

మట్టిలో మాణిక్యాలు.. పోటీ పడితే విజేతలు

ప్రతిభ చాటుతున్న చిన్నారులు

తుమ్మలపాలెం (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే

గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు నేడు ప్రతిభతో విజేతలుగా నిలుస్తున్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం.. గురువుల శిక్షణతో విద్యార్థులు వ్యాస రచన, వక్తృత్వం, క్లాసికల్ డాన్స్, చిత్రలేఖనం వంటి పోటీల్లో రాణిస్తున్నారు. చెరుకుపల్లి మండలం ఆరుంబాక పంచాయతీ పరిధి, కామినేనివారిపాలెం ఎంపీపీ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు సాధనతో ప్రతిభ చూపి విజేతలై ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. తీరంలో ఇలాంటి మట్టిలో మాణిక్యాల గురించి తెలుసుకుందాం.

వక్తృత్వ పోటీల్లో విజేత

తుమ్మలపాలేనికి చెందిన పిట్టు యోచనారెడ్డి 4వ తరగతి చదువుకుంటోంది. విద్యార్థిలోని ప్రతిభను గుర్తించిన ఉపాధ్యాయుడు పి.సాంబ శివరెడ్డి చిన్నారి వివిధ అంశాల్లో తర్ఫీదు ఇచ్చారు. ఇటీవల చెరుకుపల్లిలో నిర్వహించిన జిల్లా స్థాయి సాహితీ, సాంస్కృతిక పోటీల్లో 'సెల్‌ఫోన్‌ల వల్ల లాభనష్టాలు' అనే అంశంలో వక్తృత్వం పోటీల్లో విజేతగా నిలిచింది. ఈనెల మూడో వారంలో పాఠశాలను తనిఖీ చేసి అకడమిక్ ఫోరం సభ్యులు అడిగిన దేశ భౌగోళిక చరిత్రను రెండు నిమిషాల్లో చెప్పడంతో ఆమెకు మరింత ప్రోత్సాహం అందించాలని ఉపాధ్యాయులను కోరారు.

నృత్యంలో 'హంస'

కామినేనివారిపాలేనికి చెందిన పీటా హంసానందిని 5వ తరగతి చదువుతోంది. చెరుకుపల్లిలో వీఎస్ఎస్ఎస్ సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన పోటీల్లో చిన్నారి క్లాసికల్ నృత్యంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈనెల 24న రాజోలులో నిర్వహించిన పోటీల్లో విజేతగా నిలిచింది. డిసెంబర్‌లో బాపట్ల, వెల్లటూరులో నిర్వహించనున్న పలు పోటీల్లో విజేతగా నిలవాలని ఈ విద్యార్థిని సాధన చేస్తోంది.

పద్యాల కంఠస్థంలో దిట్ట

కామినేనివారిపాలెం పాఠశాలకు చెందిన పీటా ప్రణవి చదివేది 4వ తరగతే. కానీ ఇప్పటికే వందకు పైగా పద్యాలు కంఠస్థం చేసింది. ఆరుంబాక వద్ద ఇటీవల నిర్వహించిన పోటీల్లో జూనియర్స్ విభాగంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. ఇప్పటికి పది పోటీల్లో ఐదు సార్లు ప్రథమం, మూడు సార్లు ద్వితీయ, రెండు సార్లు తృతీయ స్థానంలో నిలిచి ప్రతిభ చాటుతోంది.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

భట్టిప్రోలు, న్యూస్‌టుడే : భట్టిప్రోలుకు చెందిన కంచర్ల సదాలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందారు. సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా, మంజూరైన రూ. పది లక్షల చెక్కును శనివారం బాధితురాలి ఇంటివద్ద చెక్కును ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అందించారు. వేమూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, మండల పార్టీ అధ్యక్షుడు వాకా శేష, తహసీల్దారు శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎస్.వి.రమణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆనందబాబు వెల్లటూరులో రైతన్నా.. మీకోసం కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.

చుండూరు సీఐగా ఆనందరావు

చుండూరు, న్యూస్‌టుడే: చుండూరు సీఐగా ఎం.ఆనందరావు శనివారం బాధ్యతలు తీసుకున్నారు. ఆయన గుంటూరులోని డీసీఆర్‌బీలో పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన శ్రీనివాసరావు వీఆర్‌కు వెళ్లారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని సీఐ తెలిపారు.

ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన

ప్రదర్శన నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం, పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో శనివారం ఎయిడ్స్ నిర్మూలనపై ప్రదర్శన నిర్వహించారు. ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కల్పించారు. ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ పృథ్వీరాజ్, ఏసీటీసీ కౌన్సిలర్ రాజేంద్ర, ప్రసన్న, రమణ, రాజు, దివ్యవాణి, రమ్య, రాణి, లావణ్య, సుమ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

22 అంశాలు ఆమోదం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె పురపాలక సంఘం కౌన్సిల్ హాల్లో శనివారం ఛైర్ పర్సన్ కట్టా మంగ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. అజెండాలో పొందుపర్చిన 22 అంశాలను చదివి వినిపించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. వైస్ ఛైర్మన్ ప్రశాంత్‌కుమార్, కమిషనర్ సాంబశివరావు, మేనేజరు శివ ప్రసాద్, డీఈ మధుసూదనరావు, ఆరోగ్య రత్నం జలి, ఏఈ శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

బాపట్ల టౌన్: బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తొలుత బీఈఎస్ అధ్యక్షుడు ఎమ్. శ్రీనివాసరావు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు.

యోగా పోటీల్లో ప్రతిభ

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే : చందలూరులో జరిగిన 69వ ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో బాపట్ల ప్రాడిజీ పాఠశాల విద్యార్థి ఎన్.కౌషిక్ ప్రతిభ కనబరిచి రెండో స్థానంలో నిలిచాడు. వెండి పతకం సాధించటం పట్ల పాఠశాలలో శనివారం ప్రిన్సిపల్ బ్రజేష్ కానూన్‌గో, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

400 మీటర్ల పరుగులో ప్రథమం

విజేతకు ప్రశంసాపత్రం అందిస్తున్న ఐఈడీ జిల్లా సమన్వయకర్త జ్యోత్స్న

చుండూరు, న్యూస్‌టుడే: చుండూరు భవిత పాఠశాల విద్యార్థిని మహిమారాణి స్థానిక ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. జిల్లా సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో శనివారం బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌లో నిర్వహించిన ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల ఆటల పోటీల్లో బాలిక 400 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించినట్లు ఐఈఆర్‌టీ శివకుమారి తెలిపారు. బాలికకు ప్రశంసాపత్రం అందజేశారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

వెదుళ్లపల్లి (బాపట్ల టౌన్), న్యూస్‌టుడే : సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని బాపట్ల రూరల్ సీఐ హరికృష్ణ అన్నారు. వెదుళ్లపల్లి పోలీస్ స్టేషన్‌లో శనివారం రాత్రి రౌడీషీట్ ఉన్నవారిని పిలిపించి సీఐ కౌన్సెలింగ్ ఇచ్చారు. రాత్రి వేళల్లో గ్రూపులుగా చేరి నగదు కోసం ఎవరినైనా బెదిరిస్తే చర్యలు ఉంటాయన్నారు. కోర్టు విధించిన షరతులు ఉల్లంఘించరాదన్నారు. సామాజికంగా మంచి ప్రవర్తనను అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై పి.భాగ్యరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల చదువులకు చేయూత

చెక్కు అందిస్తున్న దాతలు

నగరం, న్యూస్‌టుడే: గ్రామానికి చెందిన భార్యాభర్తలు తుమ్మల సుబ్బారావు, మహాలక్ష్మి విషజ్వరాలు సోకి గంటల వ్యవధిలో మృతి చెందారు. వారి ఇద్దరి కుమార్తెలు యక్షిత, గగన అనాథలయ్యారు. నెల్లూరు జిల్లాకు చెందిన మాస్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు విషయం తెలుసుకుని స్థానిక బాలయేసు ఉన్నత పాఠశాలలో నాలుగు, రెండో తరగతులు చదువుతున్న బాలికలకు అండగా ఉంటామని ముందుకొచ్చారు. ఇద్దరి ఫీజులు సుమారు రూ. 35వేల చెక్కును చిన్నారుల సమక్షంలో ప్రిన్సిపల్ సజీవరాణికి అందించారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు, తాళ్లూరి నరసింహారావు, కళ్యాణ చక్రవర్తి, తుమ్మల శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డీపీవో ఉద్యోగి మృతిపై సంతాపం

అంజమ్మకు ఆర్థిక సాయం అందజేస్తున్న ఆర్ఐ మౌలుద్దీన్

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లా పోలీసు కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగి టి.జాన్ గుండెపోటుతో మరణించారు. ఆయన మృతిపై ఎస్పీ ఉమామహేశ్వర్ సంతాపం తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ మృతుని కుటుంబానికి పోలీసు శాఖ అండగా ఉంటుందన్నారు. అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్ మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అత్యవసర ఆర్థిక సాయంగా జాన్ సతీమణి అంజమ్మకు రూ.లక్ష నగదు అందజేశారు.

రోడ్డు ఇలా..ప్రయాణం ఎలా

రేపల్లె ఆర్అండ్‌బీ రహదారి నుంచి సిరిపూడి వెళ్లే అనుసంధాన రోడ్డు అధ్వానంగా తయారైంది. ఇటీవల కురిసిన వానలకు గుంతల్లో నిరు నిలిచి గ్రామస్థులు అవస్థలు పడ్డారు. ఇటీవల ప్రైవేటు పాఠశాల బస్సుకు త్రుటిలో ప్రమాదం తప్పింది. ఈ రోడ్డు సుమారు కిలో మీటరు మేర ఉంటుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రహదారిని అభివృద్ధి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, నగరం**

వీధి కుక్కలతో ఇబ్బందులు

గ్రామాల్లో గ్రామ సింహాలు ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. ఏ వీధికి వెళ్లినా పదుల సంఖ్యలో కుక్కలు రోడ్లపై తిరుగుతున్నాయి. దారిన పోయే వారిని చూసి అరుస్తూ, ఎగబడుతున్నాయి. మండల పరిధిలోని 18 గ్రామాలు ఉండగా, పెద్ద పంచాయతీలైన మోదుకూరు, చుండూరు, చినపరిమి, యడ్లపల్లి, వేటపాలెం తదితర గ్రామాల్లో కుక్కల సంతతి ఎక్కువగా ఉంది. ఈ విషయంపై డిప్యూటీ ఎంపీడీవో మీనాక్షి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడి వాటి నియంత్రణకు చర్యలు చేపడతామని తెలిపారు.
-న్యూస్‌టుడే, మోదుకూరు (చుండూరు)

కుంచించుకుపోతున్న రోడ్డు

మండలంలోని భవనంవారిపాలెం నుంచి సంగుపాలెం కోడూరు వెళ్లే పంచాయతీరాజ్ శాఖ రోడ్డు పొదలు, పనికిరాని మొక్కలతో మూసుకుపోయింది. ఎదురుగా వాహనాలు వస్తే తప్పించుకోవడం కష్టంగా ఉందని, దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి రోడ్డుపైకి వచ్చిన ముళ్లపొదలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం

నీరు ఆపేందుకు పుల్లే ఆధారం

న్యూ అంబేడ్కర్ నగర్‌లోని పబ్లిక్ కుళాయిలకు కనీసం ట్యాప్‌లు ఏర్పాటు చేయకపోవడంతో ప్రతి రోజు రక్షిత మంచినీరు నేల పాలవుతోంది. లక్షల్లో ఖర్చు చేసి వంద రూపాయిల ట్యాప్‌లు ఏర్పాటు చేయడంలో అధికారులు అలసత్వం చూపిస్తున్నారు. అధికారులు స్పందించి పబ్లిక్ కుళాయిలకు ట్యాప్‌లు ఏర్పాటు చేసి నీటి వృథాను అరికట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, నగరం**

శరవేగంగా రహదారి విస్తరణ పనులు

ఆక్రమణలు తొలగిస్తున్న యంత్రం

చెరుకుపల్లి, న్యూస్‌టుడే : చెరుకుపల్లి సంత బజారుకు పూర్వ వైభవం తిరిగిరానుంది. 30 అడుగుల వెడల్పు సీసీ రోడ్డు ఇరు పక్కలా డ్రైనేజీ నిర్మాణానికి ఈనెల 27న శంకుస్థాపన జరగ్గా స్థానిక నేత ఎమ్మార్కే మూర్తి చొరవ చూపి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకొన్నారు. గతంలో రహదారి పల్లంగా ఉండటం, డ్రైనేజీ సదుపాయం లేని కారణంగా సంత రోజున వానొస్తే కూరగాయలు కొట్టుకుపోవటం, పక్కనే ఉన్న దుకాణాల్లోకి నీరు చేరటం జరిగేది. ఎన్నికల సమయంలో అప్పటి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఇచ్చిన హామీ మేరకు ఇటీవల రహదారి ఆధునీకరణకు రూ.కోటి మంజూరు అయ్యాయి. వెంటనే పనులు ప్రారంభించి రెండు నెలల్లో సీసీ రోడ్డు నిర్మాణం ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

హిందూ ధర్మ రక్షణకు కృషి చేద్దాం..

నగరం, న్యూస్‌టుడే: హిందూ ధర్మ రక్షణ కోసం అందరం కృషి చేద్దామని సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా మహిళా కన్వీనర్ బొలగాని విజయలక్ష్మి అన్నారు. స్థానిక పద్మావతి సమేత శ్రీనివాసుని దేవాలయంలో శనివారం నిర్వహించిన జిల్లాస్థాయి సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ధర్మ రక్షా దినోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. ధర్మ ప్రచారక్‌లు పాల్గొన్నారు.

పౌరహక్కులపై అవగాహన

కర్లపాలెం, న్యూస్‌టుడే: పౌర హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని ఆర్డీవో గ్లోరియా తెలిపారు. మండలంలోని నల్రావారిపాలెంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. గ్రామస్థులకు హక్కులపై అవగాహన కల్పించారు. డీఎస్పీ రామాంజనేయులు, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దారు షాకీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించండి

కొండుబోట్లవారిపాలెం (బాపట్ల టౌన్), న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించాలని ఐసీడీఎస్ సీడీపీవో శివపార్వతి అన్నారు. మండలంలోని కొడుబోట్లవారిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం కార్యకర్తల సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ చిన్నారులకు ఆహ్లాదం, ఆటలతో కూడిన విద్య అందించాలన్నారు. అనంతరం కార్యకర్తల నెలవారి రిపోర్టు పరిశీలించారు. చిల్డ్రన్స్ కిట్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

వ్యక్తికి గాయాలు

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల బైపాస్ రోడ్డు సమీపంలో కారు బైక్ ఢీకొన్న ఘటనలో చీరాలకు చెందిన వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వ్యక్తి చీరాల ఉడ్ నగర్‌కు చెందిన నాగేశ్వరరావు అని తెలిసింది.

సత్తిరెడ్డి లేని లోటు తీర్చలేనిది

రాంభొట్లపాలెం (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: తెదేపా సీనియర్ నేత, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పిట్టు సత్తిరెడ్డి (99) మరణం పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య అన్నారు. పగడంవారిపాలెంలోని ఆయన నివాసంలో శుక్రవారం వృద్ధాప్యంతో మృతి చెందారు. శనివారం ఆయన మృతదేహాన్ని సందర్శించిన సుబ్బయ్య పూలమాల వేసి నివాళి అర్పించారు. సత్తిరెడ్డి కుమారుడు, తెదేపా బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షుడు పిటు శ్రీనివాసరెడ్డి, కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఆయనతోపాటు నేతలు అనగాని శివప్రసాద్, మండవ తాతాజీ, పుషడపు కుమారస్వామి తదితరులు నివాళులర్పించారు. మంత్రి అనగాని సత్య ప్రసాద్ సత్తిరెడ్డి మృతి విషయం తెలుసుకుని సంతాపం తెలిపారు.

గురువుల క్రీడా పోటీలు

క్రికెట్ ఆడుతున్న గురువులు

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే : స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యాశాఖ నిర్వహిస్తోన్న ఉపాధ్యాయుల క్రీడా పోటీల్లో భాగంగా శనివారం పిట్టలవానిపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. క్రికెట్ పోటీలను ఎంఈవో శివబాబు ప్రారంభించారు. పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమృతలూరు: అమృతలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పురుషుల విభాగంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. 14 మంది ఉపాధ్యాయ బృందంతో మండలస్థాయి క్రికెట్ బృందం ఎంపిక చేశారు. వీరు కెప్టెన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిరీక్షణరావు ఆధ్వర్యంలో డిసెంబరు మొదటి వారంలో జరగనున్న జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారు.

నేటి నుంచి శంకర విద్యాలయ వార్షికోత్సవాలు

బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే: శంకర వేద విద్యాలయ 109వ వార్షికోత్సవాలను ఆదివారం నుంచి డిసెంబరు 4 వరకు నిర్వహిస్తున్నట్లు విద్యాలయ కార్యదర్శి శిఖరం మౌళి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు చేశామన్నారు. డిసెంబరు నాలుగు స్వామికి లక్ష బిల్వార్చన, భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

నేడు ఛత్రపతి మహరాజ్ నాటక ప్రదర్శన

రసరంజని ఛత్రపతి శివాజీ స్మారక సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని టౌన్ హాలులో ఛత్రపతి శివాజీ మహరాజ్ చారిత్రక నాటక ప్రదర్శన ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు ప్రారంభమవుతుందని ప్రతినిధులు సంగమేశ్వరశాస్త్రి, జీవీఎల్ మోహన్ గౌడ్ తెలిపారు.

నోటీసు

మహారాజశ్రీ గౌరవ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం వారి కోర్టు అమరావతిలో

ఐ.ఎ.నెం.2/2025 ఇన్ ఐ.ఎ.నెం.1/2025 ఇన్ ఐ.ఎ.నెం.1/2021 ఇన్ ఎ.యస్.నెం.195/2017

బిట్వీన్:

వేమూరి గిరిజా దేవి ...పిటీషనరు/ అప్పీలెంటు

మరియు

వల్లమూడి అచ్చమాంబ వగైరాలు ...రెస్పాండెంట్లు

6వ రెస్పాండెంటు:పాలడుగు రమణకుమారి, భర్త. లేటు రామ చంద్రరావు, కేరాఫ్.ఆమె తండ్రి ఘంటా మోహనరావు, శివాలయం ఎదురు, గూడపల్లి గ్రామం, చెరుకుపల్లి మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు ఐ.ఎ.లో 6వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియ జేయమని గౌరవ ఉన్నత న్యాయస్థానం వారు ది. 15-12-2025కి వాయిదావేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు గౌరవ ఉన్నత న్యాయస్థానం వారి యెదుట మీరు హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొనవలసినదిగా కోరడ మైనది. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మా నించబడును.

(గౌరవ ఉన్నత న్యాయస్థానం వారి ఉత్తర్వులు ప్రకారం) వాయిదా తేది.15-12-2025

కోటంరాజు హనుమత్ వెంకట శివ కుమార్, పిటీషనరు/ అప్పీలెంటు తరపు అడ్వకేట్, లాలుపురం రోడ్డు, చుట్టుగుంట, గుంటూరు, సెల్. 94903 43124

అల్లుకున్న నిర్లక్ష్యం.. విద్యుత్తు సరఫరాకు ఆటంకం

కంకటపాలెం(బాపట్లటౌన్) న్యూస్‌టుడే : మండల పరిధిలోని కంకటపాలెం గ్రామంలో ఉన్నత పాఠశాల రోడ్డులో విద్యుత్తు స్తంభానికి తీగ జాతి మొక్కలు అల్లుకుపోయాయి. రాత్రివేళల్లో దీపం వెలిగినా వెలుతురు రావడం లేదని స్థానికులు వాపోతున్నారు. విద్యుత్తు సిబ్బంది స్తంభానికి, విద్యుత్తు తీగలకు అల్లుకున్న చెట్ల తీగలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై ఆ శాఖ ఏఈ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ లైన్‌మెన్‌తో చెట్ల తీగలను వెంటనే తొలగిస్తామన్నారు.

చికిత్స పొందుతూ హోంగార్డు మృతి

తెనాలిటౌన్, న్యూస్‌టుడే: హోంగార్డు మృతిపై తెనాలి త్రీటౌన్ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. వారి వివరాల మేరకు.. అమృతలూరుకు చెందిన శ్రీనివాసరావు (37) తెనాలిలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నెల 24న విధులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా.. వైకుంఠపురం సమీపంలో అకస్మాత్తుగా పంది అడ్డం రావడంతో ఆయన వాహనం పైనుంచి కిందపడ్డారు. కొంత సమయం తర్వాత తేరుకుని ఇంటికి వెళ్లారు. ఒళ్లు నొప్పులుగా ఉండడంతో స్థానిక దుకాణంలో మందులు తెచ్చుకుని వాడారు. అయితే శుక్రవారం రాత్రి కళ్లు తిరిగి పడిపోవడంతో కుటుంబ సభ్యులు గుంటూరులోని ఓ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందారు. శ్రీనివాసరావుకు భార్య, కుమారుడు ఉన్నారు.

బస్సు రివర్స్ చేస్తుండగా ప్రమాదం

విజయవాడ బస్‌స్టేషన్, న్యూస్‌టుడే: పండిత్ నెహ్రూ బస్ స్టేషన్‌లో బస్సు రివర్స్ చేస్తుండగా వెనుక చక్రాల కిందపడి ప్రయాణికుడు గాయాలపాలైన ఘటన బస్ స్టేషన్‌లో చోటుచేసుకుంది. ఆర్టీసీ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. గుడివాడ డిపోకు చెందిన విజయవాడ గుడివాడ ఆర్టీసీ పల్లెవెలుగు సర్వీసు శనివారం ఉదయం 10.30 గంటలకు ఎరైవల్ బ్లాక్‌లో ప్రయాణికులను దించి బస్సును వెనుకకు రివర్స్ చేస్తుండగా బాపట్లకు చెందిన ప్రయాణికుడు దేవకి శ్రీరాములు 70 ఏళ్లు బస్సు వెనుక ఉండడంతో కింద పడిపోయారు. అతని ఎడమ చేతిపై బస్సు వెనుక చక్రాలు ఎక్కడంతో గాయాలయ్యాయని తెలిపారు. అనంతరం క్షతగాత్రుడిని 108 ద్వారా ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులు వచ్చి స్వగ్రామానికి తీసుకెళ్లారు.

మానుగాయతో వరి రైతు కుదేలు

సమ్మెటవారిపాలెం పొలాల్లో మానుగాయతో పైర్లు

అప్పికట్ల (బాపట్ల టౌన్) న్యూస్‌టుడే : మొంథా తుపాను వచ్చి నెలరోజులు దాటినా దాని ప్రభావం రైతుకు శాపంగా మారింది. ఆరుగాలం శ్రమించిన పంట ఏదో ఒక దశలో దెబ్బతింటోంది. మండల పరిధిలోని అప్పికట్ల, పిన్నిబోయినవారిపాలెం, సమ్మెటవారిపాలెం, హైదర్‌పేట గ్రామాల్లో వేల ఎకరాల్లో వరి సాగులో ఉంది. ఇటీవల వచ్చిన తుపానుకు మూడు గ్రామాల్లో సుమారు 500 ఎకరాల్లో పైర్లకు మానుగాయ, ఊస తెగుళ్లకు గురై పొలాలు దెబ్బతిన్నాయి.

దిగుబడి తగ్గుతోందని ఆందోళన

ఈస్ట్ పిన్నిబోయినవారిపాలెంలో సుమారు 300 ఎకరాల్లో పైర్లకు మానుగాయ సోకి పైర్లు దెబ్బతిన్నాయి. తుపాను నాటికి ముందుగా నాటిన వరిపైర్లు సుంకు విడిచే దశలో బీపీటీ రకం పైర్లు ఉన్నాయి. కంకి సుంకు విడిచే దశలో ఉండటంతో దానిలోకి నీరు చేరటం వల్ల కంకి బిగవకుండా తాలు కంకిగానో, మానుగాయగానో మారిపోయింది. అప్పికట్లలో పైరుకు ఊస తెగులు, సమ్మెటవారిపాల, హైదర్‌పేటలోని 200 ఎకరాల్లో మానుగాయ ఎక్కుగా ఉంది. తాలు కంకితో 3 నుంచి 5 బస్తాలు దిగుబడి తగ్గుతుందని రైతులు ఆందోళన చెందుతున్నాయ ఈవిషయమై ఏవో శారద మాట్లాడుతూ మానుగాయకు నివారణ లేదని, వర్షం నీరు సుంకు లోకి వెళ్లడం వల్ల కంకులు మానుగాయగా, తాలు కంకిగా మారతాయని, ముందుగానే పొలంలో నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

పొలమంతా అంతే

రెండున్నన ఎకరాల్లో మానుగాయ వచ్చింది. 60 సెంట్లలో పైరంతా మనుగాయే. అక్కడ దిగుబడి ఏమీ రాదు. మిగిలిన పొలంలో 15 నుంచి 20 బస్తాలు అయినా వస్తాయని అనుకుంటున్నా. తుపాను వల్ల పెట్టుబడి కూడా రాకుండా పోయింది.
- నాగేశ్వరరావు, పిన్నిబోయినవారిపాలెం, రైతు

వేలము ప్రకటన

మహారాజశ్రీ రేపల్లె ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

ఇ.పి.నెం.5/2022 ఒ.యస్.నెం.67/2019

బిట్వీన్:- నల్లూరి రామమోహనరావు .. డి.హెచ్.ఆర్.

ఎదిరి

కరేటి బాలాజీ మురళీకృష్ణ .. జె.డి.ఆర్.

పై నెంబరు అమలులో జె.డి.ఆర్. తాలూకు యీ నెంబరు డిక్రీబాకీ క్రింద జప్తుకాబడిన దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని శ్రీకోర్టువారు ది.15-12-2025వ తేదీన ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టువారిచే వేలం జరుపబడును. సదరు వేలంలో పాల్గొనదలచినవారు కోర్టువారి ఎదుట పై తేదీన ఉదయం గం.10.30 ని.లకు హాజరై వేలం పాటలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు : ప్రస్తుత బాపట్ల జిల్లా (పాత గుంటూరు జిల్లా), రేపల్లె సబ్ డి॥ యిలాకా ఉప్పూడి గ్రామంలోని జె.డి.ఆర్.కు సర్వహక్కులు కల్గిన వేలం **ఆస్తి వివరం:-** ఉప్పూడి గ్రామ సర్వే నెం.61/1 రులో య.0-52 ట్లు. సర్వే నెం.61/2 రులో య.3-69 ట్లు. వెరశి ఏకప్రదేశంగా య.4-21 ట్లులో య.2-58 3/4 ట్లు మాగాణి భూమికి **హద్దులు:-** తూర్పు : కరేటి సత్యనారాయణగారి భూమి హద్దు. దక్షిణం : భట్టు సీతారామయ్యగారి భూమి హద్దు. పడమర: కరేటి కోకిల గారి భూమి హద్దు. ఉత్తరం : గుమ్మడి బాబూరావు గారి భూమి హద్దు. పై నాలుగు హద్దుల మధ్య య.2-58 3/4 ట్లు మాగాణీ భూమి మాత్రం. ఇ.సి.దాఖలా 1వ కాలమ్ దాఖలా ది.15-10-2012వ తేదీన జె.డి.ఆర్. పి.ఎ.సి.యస్., ఇసుకపల్లివారి వద్ద షెడ్యూలు దాఖలా ఆస్తిని తనఖా పెట్టి రు.8,05,000/-లు అప్పు తీసుకున్న తనఖా బాకీకి లోబడి వేలం జరుగవలెను.

డి. హెచ్.ఆర్. విలువ : రు.5,00,000/-లు

అమీనా విలువ : రు.38,88,250/-లు

సబ్ రిజిస్ట్రారు వారి విలువ : రు.33,63,750/-లు

టెస్ట్ వారెంట్ విలువ : రు.77,00,000/-

వేలం వాయిదా : 15-12-2025

(శ్రీయుత కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

టి.కె.వి.గుప్త, డి.హెచ్.ఆర్. తరుపు న్యాయవాది, రేపల్లె. సెల్: 9441129088.

(c) eenadu

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

మౌలిక వసతులు కల్పించరూ

మార్టూరు: ద్రోణాదులలో అభివృద్ధికి నోచని శివారు ప్రాంత వీధి

వలపర్ల, ద్రోణాదుల, పూనూరు (మార్టూరు, యద్దనపూడి), న్యూస్‌టుడే: శివారు ప్రాంతాల్లో మౌలిక వసతులు కరవై గ్రామీణులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మెరుగైన అంతర్గత రోడ్లు కనిపించక, మురుగు పారుదలకు సరైన సిమెంటు కాలువలు లేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. పర్చూరు నియోజకవర్గంలోని మార్టూరు మండలం ద్రోణాదుల, వలపర్ల, యద్దనపూడి మండలం పూనూరు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రజలు ఎదురు చూస్తున్నారు. చినుకు రాలితే చిత్తడి రోడ్లు, వాటి వెంట చెత్తకుప్పలతో ద్రోణాదులలో అపరిశుభ్రత నెలకొంటుంది. వలపర్లలో ఎస్బీఐ వెంటున్న బజారు ఇప్పటికీ సీసీగా మలచలేదు. వానల సమయంలో జారుడుబండల్లా మారే రోడ్లపై రాకపోకలు సాగించలేక గ్రామస్థులు ప్రమాదాలకు గురవుతున్నారు. కాలువల నిర్మాణం అంతంతమాత్రంగా ఉండటంతో నీటి పారుదల అస్తవ్యస్తంగా మారింది. దోమలకు ఆవాసాలుగా మారడంతో వ్యాధులు ప్రబలుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. పూనూరులో శ్మశానస్థలంలో చిల్లచెట్లు, ముళ్ల పొదలు ఏపుగా పెరిగి కర్మకాండల నిర్వహణకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూటమి పాలనలో మెరుగైన వసతులు కల్పించి గ్రామీణులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పించాలని, శివారు ప్రాంత కాలనీలను అభివృద్ధి చేయాలని విజ్ఞప్తిచేస్తున్నారు.

నేడు విద్యుత్తు బిల్లులు చెల్లించొచ్చు

అద్దంకి, న్యూస్‌టుడే: శింగరకొండ రోడ్డులోని కార్యాలయం వద్ద ఆదివారం విద్యుత్తు బిల్లులు చెల్లించవచ్చని డీఈఈ దామోదరం తెలిపారు. ప్రత్యేక కౌంటరు ఏర్పాటు చేశామని, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వృత్తి నైపుణ్యంలోనూ ప్రత్యేక శిక్షణ

జె.పంగులూరు, న్యూస్‌టుడే: చదువుతోపాటు వృత్తి నైపుణ్యంలో శిక్షణ ఇవ్వడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు అందించవచ్చని కొండమంజూరు జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఇమ్మడి అనిత అన్నారు. ఆ పాఠశాలలో వృత్తి నైపుణ్యంలో శిక్షణ పొందిన 9,10వ తరగతి విద్యార్థులు పారిశ్రామిక సందర్శనలో భాగంగా శనివారం అద్దంకిలోని శ్రీ షిర్డీసాయి షాపింగ్ మాల్, శివప్రియ ఆటోమోటివ్స్‌లో పర్యటించారు. అక్కడ యజమానులు వారికి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

అసంపూర్తిగా.. రైతు సేవా కేంద్రాలు

కొరిశపాడు (మేదరమెట్ల), కడవకుదురు (చినగంజాం), ఇడుపులపాడు (ఇంకొల్లు), న్యూస్‌టుడే: రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచి.. అధికారులు క్షేత్రస్థాయిలో సేవలు అందించాలనే ఉద్దేశంతో చేపట్టిన రైతు సేవా కేంద్రాల భవనాలు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. మరికొన్ని చోట్ల నిర్మించిన వాటిని ఉపయోగించుకోవడం లేదు. రూ.లక్షల ఖర్చుతో ప్రారంభించిన భవనాలు పూర్తి చేయక పోవడంతో నిరుపయోగంగా మారాయి. గత ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాలుగా ఉన్న వీటిని కూటమి ప్రభుత్వం రైతు సేవా కేంద్రాలుగా పేరు మార్చింది. పేరు మార్చిన సర్కారు.. భవనాల పూర్తికి ఊతమివ్వాలని, నిర్మాణాలు పూర్తయితే తమకు ప్రయోజనం చేకూరుతుందని అన్నదాతలు పేర్కొంటున్నారు.

❑ కొరిశపాడు మండలంలో 15 గ్రామ సచివాలయాల పరిధిలోని 14 గ్రామాల్లో ఈ భవనాల నిర్మాణాలు చేపట్టారు. ఒక్కొక్క దానికి రూ.25 లక్షలు కేటాయించారు. కొరిశపాడు, బొడ్డువానిపాలెం, మేదరమెట్లలో రెండు, పి.గుడిపాడు, రావినూతల గ్రామాల్లో భవనాలు పూర్తిచేశారు. మిగిలిన చోట్ల నిర్మాణ దశలోనే ఉన్నాయి. కోర్టు వివాదం కారణంగా తిమ్మనపాలెంలో ఇప్పటి వరకు పనులు ప్రారంభించ లేదు. పి.గుడిపాడు, రావినూతల గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్నారు. కేంద్రాల పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని, పూర్తయిన భవనాల్లో సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని పంచాయతీ రాజ్ ఏఈ ప్రసాద్ తెలిపారు.

అసంపూర్తిగా కడవకుదురు ఆర్ఎస్‌కే భవనం

❑ చినగంజాం మండలం కడవకుదురు సచివాలయం-2 పరిధిలో సుమారు 2,300 మంది జనాభా ఉన్నారు. దళితవాడలోని ఎస్సీ సామాజిక భవనంలో సచివాలయం-2 కార్యాలయం ఉంది. దీనికి సమీపంలో రాష్ట్రీయ రహదారి పక్కన రూ.23.40 లక్షలతో ఆర్ఎస్‌కే భవనం, రూ.21.80 లక్షలతో హెల్త్ సెంటర్ భవనాలను నిర్మించగా ఆ పనులు అసంపూర్తిగా రెండేళ్ల క్రితం నిలిచిపోయాయి. నాటి నుంచి ఆ రెండు భవనాలు అసాంఘిక కార్యక్రమాలకు నిలయాలుగా మారాయి. కొందరు మద్యం తాగి ఖాళీ సీసాలను అక్కడే పడేసి వెళుతున్నారు. దీనిపై మండల పంచాయతీరాజ్ శాఖ ఏఈ దండమూరి దాస్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ఆగిన భవన నిర్మాణాలకు అవసరమైన నిధుల వివరాలతో ప్రతిపాదనలు పంపాలని ప్రభుత్వం కోరగా వాటిని పంపుతున్నట్లు తెలిపారు.

❑ ఇంకొల్లు మండలంలో 15 ఆర్బీకే భవనాలకు పావులూరు ఆర్ఎస్‌కే పూర్తయింది. అక్కడ మాత్రమే సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఇంకొల్లు, ఇడుపులపాడు, వంకాయలపాడు, నూతలపాడు, భీమవరం, దుద్దుకూరు తదితర గ్రామాల్లో 14 ఆర్బీకేలు వివిధ దశల్లో పనులు ఆగిపోయి అసంపూర్తిగా ఉన్నాయని ఈవోఆర్డీ సత్యనారాయణ తెలిపారు. సచివాలయాలు 15గాను ఇంకొల్లు-1 భవనం పూర్తయింది. అక్కడ విధులు నిర్వహిస్తున్నారు. మిగిలిన 14 గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు.

గేటు వేశారు.. ఎప్పటికి తీస్తారో?

గేటు వద్ద వేచి ఉన్న వాహనదారులు

ఎంజీసీ కాలనీ, వైకుంఠపురం (చీరాల), న్యూస్‌టుడే: రమేష్ అత్యవసర పనిమీద పట్టణంలోకి వెళుతున్నాడు.. పట్టాల వద్దకు వచ్చాడు. ఒక్కక్షణమైతే పట్టాలు దాటేవాడే.. కానీ అంతలోనే కళ్ల ముందు గేటు వేశారు. ఇక అంతే ఎప్పటికో తీశారు. అప్పటివరకు తన దురదృష్టాన్ని నిందించుకుంటూ అక్కడే వేచి ఉండాల్సి వచ్చింది. ఇది ఒక రమేషో మరొకరో కాదు.. ఎంజీసీ కాలనీ, వైకుంఠపురం, కొత్తపాలెం ప్రాంతాలకు చెందిన ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్య... ఈ ప్రాంతాలకు చెందిన ప్రజలు ప్రతిరోజు స్వర్ణగేటు నుంచే పట్టణంలోకి వెళ్లాలి. గేటు ఎప్పుడు తీసి ఉంటుందో ఎప్పుడు వేస్తారో ఎవరికి తెలియదు. అదృష్టం బాగుంటే సమయానికి ఆఫీసుకు, పాఠశాలకు వెళతారు. వైద్యశాలకు సకాలంలో చేరుకుంటారు. లేదంటే చివాట్లు తప్పవు, ప్రాణాలు దక్కవు. ఇది ఈప్రాంతవాసుల నిత్యపరిస్థితి. అందుకనే ఇటీవల ఈ ప్రాంతాల్లో నివసించేందుకు బయట నుంచి వచ్చేవారి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఇక్కడి వారు పట్టణంలోకి వెళుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. పాలకులు స్పందించి ఆర్వోబీ కానీ కింది మార్గం కానీ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఆరోగ్య ఉప కేంద్రం.. చిల్లచెట్లమయం

ఆరోగ్య కేంద్రం లోపల ఇదీ పరిస్థితి..

జాండ్రపేట (చీరాల గ్రామీణం), న్యూస్‌టుడే: జాండ్రపేట గ్రామ పంచాయతీలో దాదాపు 20 వేల జనాభా ఉంది. వీరికి వైద్య సేవలు అందించడానికి పంచాయతీ భవనం, కూరగాయల మార్కెట్ మధ్య ఒక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నిర్వహణ లేక లోపల చిల్లచెట్లు పెరిగిపోతున్నాయి. వీటికి తోడు మట్టి వ్యర్థాలు లోపల కుప్పగా పోసి ఉంచారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు తెరిచి ఉంచాల్సి ఉంది. కొన్ని సార్లు సిబ్బంది తాళం వేసి ఉంచుతున్నారు. దీంతో వైద్య సేవలు కోసం వచ్చే వారికి నిరీక్షణ తప్పడం లేదు. పంచాయతీకి చెందిన పాత వాహనాలు ఈ కేంద్రంలో పెట్టి అధికారులు మర్చిపోయారు. అవి తుప్పు పట్టి ఎందుకు పనికిరాకుండా పోతున్నాయి. అధికారులు సత్వరమే ఉప కేంద్రంలో చిల్ల చెట్లు, పిచ్చి మొక్కలు తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

❑ పంచాయతీకి ఆదాయం అందిస్తున్న కూరగాయలు, చేపలు, మాంసం అంగళ్లు అభివృద్ధికి నోచుకోవడం లేదు. కనీసం విక్రయదారులకు సరైన సౌకర్యాలు లేవు. షెడ్లకు పైన రేకులు లేవు. విద్యుత్ సదుపాయం కల్పించడం లేదు. దీంతో సాయంత్రం పూట ప్రధాన రహదారిపైనే దుకాణాలు పెట్టి కూరగాయలు అమ్ముకుంటున్నారు. పంచాయతీ అధికారులు మార్కెట్‌ను అభివృద్ధి పరచాలని పలువురు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

కారంచేడు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా శనివారం కారంచేడులో పోలీసులు ప్రమాదకర మలుపులను గుర్తించి, రేడియం స్టిక్కర్లు అమర్చారు. రహదారి పక్కనే ఉన్న మలుపులను సూచించే స్తంభాలకు స్టిక్కర్లు అమర్చి రాత్రి సమయాల్లో వాహన చోదకులకు ఎంతగానో ప్రయోజనకరంగా ఉంటుందని ఎస్సై ఖాదర్‌బాషా తెలిపారు.

తోటవారిపాలెం పంపింగ్ స్కీం పనిచేసేనా

తోటవారిపాలెం వద్ద కాలువ దుస్థితి

తోటవారిపాలెం (చీరాల గ్రామీణం), న్యూస్‌టుడే: చీరాల తీర ప్రాంతంలో మెట్టసాగుకు జీవం పోస్తున్న తోటవారిపాలెం పంపింగ్ స్కీం క్రమంగా కష్టాలలో పడుతోంది. దాదాపు 50 ఏళ్ల క్రితం నాలుగు వేల ఎకరాల ఆయకట్టుకు బోయినవారిపాలెం వద్ద ఉన్న స్టూవర్టుపురం ఛానల్ నుంచి నేరుగా సాగు అందించే లక్ష్యంతో ఈస్కీం ఏర్పాటు చేశారు. తోటవారిపాలెం, పిట్టువారిపాలెం, గవినివారిపాలెం, కావూరివారిపాలెం గ్రామాల రైతులు లబ్ధి పొందుతున్నారు. కాలక్రమంలో ఆయకట్టు మూడు వేల ఎకరాలకు పడిపోయింది. కావూరివారిపాలెం బ్రాంచి కాలువను పూర్తిగా ఆపివేశారు. ప్రస్తుతం ఇదే దుస్థితికి 3 కి.మీ పొడవునా ఉన్న తోటవారిపాలెం కాలువకు చేరుతోంది. కాలువలో చెట్లు మొలవడంతో నీటిని నిలిపివేశారు. దీంతో 200 ఎకరాలకు నీటి ఎద్దడి తప్పడం లేదు. ఈ ఏడాది నాలుగు నెలలుగా మోటార్లు ఆడించడం లేదు. రెండు రోజుల క్రితం నీటిని విడుదల చేసినా.. నాలుగు మోటార్లకు రెండు పని చేయడం లేదు. ప్రస్తుతం స్కీం కింద అన్ని చోట్ల మొక్కజొన్న వేశారు. రైతుల నుంచి ఫిర్యాదులు రావడంతో నీటిని ఆపి ఉపాధి హామీ కింద కాలువలను బాగు చేస్తున్నారు. కొందరు కాలువ పరిధిలోని స్థలంలో ఇసుకను కొట్టి తరలించడం ప్రారంభించారు. ఇసుక తరలించకుండా నిఘా పెంచి..సాగుకు నీరు అందించాలని రైతులు కోరుతున్నారు.

రామమందిర స్వర్ణోత్సవాలు

నేడు

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ఇంకొల్లు మిట్టపాలెంలోని రామమందిరం నిర్మించి 50 సంవత్సరాలు నిండిన సందర్భంగా ఆదివారం స్వర్ణోత్సవాలు నిర్వహిస్తున్నట్లు రామమందిర నిర్వాహక కమిటీ తెలిపింది.

అభయాంజనేయుడి 11వ వార్షికోత్సవం

చినగంజాం: కడవకుదురులోని శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహ 11వ వార్షికోత్సవం ఆదివారం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అన్నసంతర్పణ ఉంటుందని చెప్పారు.

సృజన వెలికితీతకు పోటీలు దోహదం

చీరాల: విజేతలకు జ్ఞాపికలు అందజేసిన కళాశాల ప్రతినిధులు

ఉడ్‌నగర్(చీరాల అర్బన్), న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికితీసేందుకు 'ఈనాడు' నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని గౌతమి జూనియర్ కళాశాల డైరెక్టరు ఎం.సీహెచ్. వెంకటేశ్వర్లు(ఎంవీ) అన్నారు. శనివారం కళాశాలలో 'కృత్రిమ మేధ ఏఐతో భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై వక్తృత్వ పోటీలు జరిగాయి. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను వరుసగా అబ్దుల్ కుద్దూస్, జె.ఎం.ఐశ్వర్య, ఎ.శివబాలాజీ సాధించారు. వీరికి 'ఈనాడు' తరఫున జ్ఞాపికలను ప్రధానాచార్యుడు ఎన్.వి.శ్యామ్ ప్రసాద్, ఏవో శ్రీనివాస్‌లు అందజేశారు.

కృత్రిమ మేధ చుట్టూ ప్రపంచం పయనం

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే: ఆధునిక ప్రపంచం మొత్తం కృత్రిమ మేధ చుట్టూ ప్రయాణిస్తోందని, అందిపుచ్చుకున్న వారు సులభంగా ఉన్నతస్థితికి చేరతారని విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి అన్నారు. శింగరకొండ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో 'ఏఐ వలన భవిష్యత్‌లో వచ్చే మార్పులు' అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన వై.పావని, డి.ప్రియాంకాగాంధీ, బి.హన్నలకు 'ఈనాడు' తరఫున బహుమతులు అందించారు. ప్రధానోపాధ్యాయిని చాముండేశ్వరి, ఉపాధ్యాయినులు ఎల్.చంద్రావతి, సీహెచ్.హేమలత పాల్గొన్నారు.

అద్దంకిలో..

అవగాహన ర్యాలీ

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: అప్రమత్తతోనే ఎయిడ్స్‌కి అడ్డుకట్ట వేయడానికి అవకాశం ఉంటోందని ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ పేట శ్రీకాంత్ అన్నారు. దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ర్యాలీ నిర్వహించారు. ఆర్ఎంవో హరిబాబు, డాక్టరు సునీత పాల్, నర్సింగ్ సూపరింటెండెంట్ జ్యోతి, బోయిన రాజు, రుక్మిణి, వెంకటస్వామి పాల్గొన్నారు.

మార్టూరు, న్యూస్‌టుడే: రోటరీక్లబ్ ఆఫ్ మార్టూరు ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం కొణిదెన సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. రోటరీక్లబ్ ఆఫ్ పర్చూరు ఆధ్వర్యంలో స్థానిక సీహెచ్‌సీలో రోటరీక్లబ్ సభ్యులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

సచివాలయాలకు అద్దె భవనాలే దిక్కా?

అద్దంకి: అద్దె భవనంలో కొనసాగుతున్న సచివాలయం

పేరాల, వైకుంఠపురం, ముంతావారి సెంటర్, (చీరాల అర్బన్), రామ్‌నగర్ (అద్దంకి), న్యూస్‌టుడే: అయిదేళ్ల క్రితం సచివాలయ వ్యవస్థను గత ప్రభుత్వం తీసుకొచ్చింది. వీటికి పంచాయతీల్లో సొంత భవనాల నిర్మాణంపై దృష్టిసారించింది. వాటిల్లో నేటికి కొన్ని పూర్తి కాలేదు. పట్టణాల్లో మాత్రం వీటిపై శ్రద్ధ పెట్టలేదు. ఫలితంగా పలు చోట్ల అద్దె భవనాల్లో కొనసాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎక్కువ సచివాలయాల వద్ద బోర్డులు లేక కొత్తవారు వెతుక్కోవాల్సిన వస్తోంది.

చీరాలలో: చీరాల పట్టణంలో 33 వార్డులుండగా 25 వార్డు సచివాలయాలు ఏర్పాటు చేశారు. వీటిల్లో 19 వరకు పురపాలక సంఘాలకు చెందిన భవనాల్లోనే ఏర్పాటు చేశారు. మిగిలిన జక్కావారివీధి, హరిప్రసాదునగర్-2, వైకుంఠపురం-1,2, పేరాల గొల్లపాలెం-2, ఏఆర్ రోడ్డు-1 ప్రస్తుతం అద్దె భవనాల్లో ఉన్నాయి. వీటి అన్నింటికి రూ.43,120 నెలకు అద్దె చెల్లిస్తున్నారు. ప్రారంభం నుంచి ఇలాగే కొనసాగుతున్నాయి.

అద్దంకిలో: అద్దంకి పురపాలక సంఘం పరిధిలో 20 వార్డులున్నాయి. వీటి పరిధిలో 10 సచివాలయాలను ఏర్పాటు చేశారు. వీటిల్లో నాలుగు మాత్రమే పురపాలక సంఘానికి సంబంధించిన వాటిల్లో ఉన్నాయి. ఇక కాకానిపాలెం, నంబూరిపాలెం, పాత ఆంధ్రా బ్యాంకు, నాగులబండపాలెం, కట్టకిందపాలెం, ఎన్టీఆర్ నగర్‌లో సచివాలయాలు మాత్రం అద్దె భవనాల్లో ఏర్పాటు చేశారు. వీటికి అద్దె నిమిత్తం నెలకు రూ.51,163 చెల్లిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి సొంత భవనాలు ఏర్పాటు చేస్తే పురపాలక సంఘాలకు అద్దెభారం తప్పనుంది.

గ్రామం చుట్టూ వాగు... ఊరిలో కదలని మురుగు

డ్రైనేజీలు లేక ఎక్కడికక్కడ నిలిచిన మురుగు

స్వర్ణ(కారంచేడు), న్యూస్‌టుడే: స్వర్ణ ప్రారంభంలో కొమ్మమూరు కాలువ... ఊరు చుట్టూ కప్పలవాగు... వరద ముంచెత్తితే ఈ గ్రామంలోని శివారు కాలనీల్లోకి నీరు చేరే ప్రమాదం పొంచి ఉంది.. గ్రామంలో సీసీ రోడ్లున్నా సైడ్ కాలువల నిర్మాణం చేపట్టకపోవడం, ఉన్న కచ్చా డ్రైన్లను ప్రధాన మురుగు కాలువలకు అనుసంధానించకపోవడంతో ఎక్కడి మురుగు అక్కడే తిష్ఠ వేస్తుందని శివారు కాలనీ, పల్లెల్లోని ప్రజలు తెలుపుతున్నారు. మండలంలో మేజర్ పంచాయతీగా ఉన్న స్వర్ణలో 7వేలకు పైగా జనాభా ఉండగా 2200 గృహాలు ఉన్నాయి. 1600 మంచినీటి కుళాయిల ద్వారా కొన్ని ప్రాంతాలకు శుద్ధ జలాలను అందిస్తుండగా మరికొన్ని ప్రాంతాలకు చెరువుల్లోని నీటిని నేరుగా సరఫరా చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. గ్రామానికి చివరన ఉన్న కప్పల వాగులో ఇసుక మేటలు వేయటం, తూటుకాడ తొలగించక నీటి ప్రవాహానికి ఆటంకంగా మారి పొలాలను వరదల సమయంలో నీరు ముంచెత్తుతుందని రైతులు వాపోతున్నారు. గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉంది. గతంలో ఇక్కడి వైద్యుల కోసం వసతి గృహాలు ఏర్పాటు చేయగా అవి శిథిలావస్థకు చేరడంతో ఉద్యోగులు ఉండలేని పరిస్థితి. ఆసుపత్రి ప్రాంగణంలో పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగాయి. గ్రామం నుంచి పొలాలకు వెళ్లే మార్గంలో వంతెన పడిపోవడంతో కొత్తది నిర్మించాలని రైతులు కోరుతున్నారు.

ప్రకాశంలో విలీనంపై హర్షం

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి ప్రజల కాంక్షకు అనుగుణంగా విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కృషితో ప్రకాశం జిల్లాలో విలీనం కావడం, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం ముదావహమని 13వ వార్డు కౌన్సిలర్ కొణిజేటి విజయలక్ష్మి అన్నారు. అద్దంకి పురపాలక సాధారణ సమావేశం ఛైర్‌పర్సన్ ఎల్.ఎస్తేరమ్మ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. సమావేశం ప్రారంభంలోనే కౌన్సిలర్ విజయలక్ష్మి చేసిన ప్రతిపాదనపై తెదేపా కౌన్సిలర్లు బల్లలు చరుస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం అజెండాలోని అంశాలు మొత్తం చదవగా ఆమోదించినట్లు ఛైర్‌పర్సన్ ఎస్తేరమ్మ ప్రకటించారు.

బహిరంగ ప్రకటన

K. పద్మావతమ్మ అను నేను A.K.M.R. ఉన్నత పాఠశాల, చెరుకూరు, పర్చూరు (మం), బాపట్ల (జిల్లా) నందు తెలుగు ఉపాధ్యాయురాలుగా పనిచేయుచున్నాను. నేను పాఠశాల యాజమాన్యం మీద గతములో కొన్ని నిరాధారమేనా ఆరోపణలు చేసి ఉన్నాను. అందుకు నన్ను పెద్ద మనస్సుతో క్షమించమని కోరుతున్నాను. భవిష్యత్తులో ఇటువంటి పొరపాట్లు జరగవని విన్నవించుకుంటున్నాను.

ఇట్లు : K.పద్మావతమ్మ
A.K.M.R. High School, చెరుకూరు

విశ్వబ్రాహ్మణుల సంక్షేమమే లక్ష్యం

మార్టూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధిలో పయనించేలా చొరవ చూపుతున్నట్లు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కోడూరి శేష బ్రహ్మచారి అన్నారు. శనివారం మార్టూరులో ఆయన పర్యటించారు. మార్టూరు ప్రాంత విశ్వబ్రాహ్మణుల నేతృత్వంలో కోడూరిని సత్కరించారు. జగదీష్, సుధాకర్, నాగు, రఘుబాబు, చందు, కృష్ణమూర్తి, వినయ్ పాల్గొన్నారు.

పార్టీ పటిష్ఠానికి కృషి అవసరం

బొబ్బేపల్లి(మార్టూరు): గ్రామ స్థాయిలో పార్టీ మరింత పటిష్ఠంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెదేపా నాయకులు తేలప్రోలు సాంబశివరావు చెప్పారు. శనివారం బొబ్బేపల్లిలో నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు.

కుటుంబ సభ్యులకు బాలిక అప్పగింత

మార్టూరు: ఇంట్లో అలిగి వచ్చి మార్టూరులోని నాగరాజుపల్లి సెంటర్‌లో సంచరిస్తున్న బాలికను శనివారం మార్టూరు పోలీసులు గుర్తించి, వివరాలు సేకరించారు. ఆ బాలికది బల్లికురవ మండలం కాగా, ఎస్సై సైదా కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. బాలికను తల్లికి అప్పగించారు. ఏఎస్సై మహబూబ్‌బాషా ఉన్నారు.

ఏఐసీసీ పరిశీలకుడిని కలిసిన ఆమంచి

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: బాపట్ల జిల్లా పర్యటనలో భాగంగా చీరాల ఐటీసీ అతిథి గృహంలో ఉన్న ఏఐసీసీ పరిశీలకుడు షారద్ అహర్‌ను మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ శనివారం కలిశారు. చీరాలలో నిర్వహించే కార్యక్రమాల గురించి చర్చించారు.

భిక్షాటన చేయవద్దు

పర్చూరు: రాష్ట్ర వ్యాప్తంగా భిక్షాటనను నిషేధిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో శనివారం పర్చూరులో ఇద్దరు మహిళలు భిక్షాటన చేస్తుండటాన్ని ఐసీడీఎస్ అధికారులు గుర్తించారు. వారిని స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలకు తరలించి వివరాలు సేకరించారు. చంటిబిడ్డతో భిక్షాటన చేస్తూ పిల్లల ఆరోగ్యాన్ని దెబ్బతీయవద్దని సీడీపీవో జి.సుభద్ర తెలిపారు.

ఇద్దరిపై కేసు నమోదు

చినగంజాం, న్యూస్‌టుడే: రాయితో ఒక వ్యక్తిని గాయపర్చిన కేసులో భార్యాభర్తలపై కేసు నమోదైంది. ఎస్సై రమేష్ అందించిన వివరాల ప్రకారం... పాత గొడవల నేపథ్యంలో చినగంజాం అంబేడ్కర్‌నగర్‌కు చెందిన జి.ఆదినారాయణకు అదే ప్రాంతానికి చెందిన ఎం.శ్రీను, అతని భార్య మధ్య గురువారం తొలుత స్వల్ప వివాదమైంది. తర్వాత మాటమాటా పెరిగి ఆదినారాయణను భార్యాభర్తలు రాయితో కంటి వద్ద గాయపర్చారు. ఆదినారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సందడిగా ఉపాధ్యాయుల ఆటల పోటీలు

సంతమాగులూరు: ఎంపికైన ఉపాధ్యాయుల త్రో బాల్ జట్టు

అద్దంకి, జె.పంగులూరు, సంతమాగులూరు, ఇంకొల్లు, పర్చూరు, కారంచేడు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులపై పెరుగుతున్న ఒత్తిడిని తగ్గించుకునేందుకు, క్రీడాస్ఫూర్తి పెంచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్రీడాపోటీలు నిర్వహిస్తోందని పలువురు ఎంఈవోలు పేర్కొన్నారు. అద్దంకి మండలం కాకానిపాలెం, పంగులూరు, ఇంకొల్లు, సంతమాగులూరు జడ్పీ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, పర్చూరు ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్, కారంచేడు మండలంలోని ఉపాధ్యాయులకు రామానాయుడు స్టేడియంలో పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులకు క్రికెట్, ఉపాధ్యాయినులకు త్రోబాల్ పోటీలు చేపట్టి, డివిజన్ స్థాయిలో పాల్గొనే జట్లను ఎంపిక చేశారు. ఉన్నత పాఠశాల మైదానంలో క్రికెట్, త్రో బాల్ టీం ఎంపిక ఉత్సాహంగా సాగింది. ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పర్సులో పెట్టిన బంగారు వస్తువులు చోరీ

చీరాల అర్బన్: పర్సులో ఉంచిన బంగారు వస్తువులు చోరీకి గురయ్యాయి. ఈఘటన శనివారం వెలుగు చూసింది. ఉడ్‌నగర్‌కి చెందిన గుంజి ఉషారాణి ఏఆర్ రోడ్డులో టిఫిన్ కొట్టు నడుపుతున్నారు. మూడు రోజుల క్రితం డబ్బులు అవసరమై తాకట్టు పెట్టడానికి ఇంటి వద్ద నుంచి పర్సులో బంగారు కమ్మలు, బుట్టలు పెట్టుకుని వచ్చారు. హోటల్‌లో వాటిని పక్కన పెట్టారు. సాయంత్రం చూడగా ఖాళీ పర్సు ఉంది. సీసీ కెమెరాను పరిశీలించగా గుర్తు తెలియని వ్యక్తి తీసుకున్నట్లు నమోదైంది. దీంతో ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు

చీరాల అర్బన్: ఈపూరుపాలెం కూడలిలో బాపట్ల వైపు నుంచి వస్తున్న కారు ముందుగా వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని శనివారం ఢీకొట్టింది. వాహనం నడుపుతున్న చిన్నా నారాయణకు గాయాలయ్యాయి. బాధితుడ్ని ఏరియా వైద్యశాలకు. అక్కడ నుంచి ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసుకున్నారు.

కేసుల నమోదు

రామ్‌నగర్(అద్దంకి): అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రెండు వేర్వేరు సంఘటనలపై కేసులు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. పట్టణంలోని రామ్‌నగర్‌లో నివసించే ఎం.వెంకటేశ్వర్లు ద్విచక్రవాహనం ఇంటిముందు ఉంచగా తెల్లారేసరికి మాయమైంది. ఈనెల 23న జరిగింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై డి.సైదయ్య తెలిపారు.

❑ దక్షిణ అద్దంకి నర్రావారిపాలేనికి చెందిన ఎన్.నాగేశ్వరరావు పొలం వద్ద గల విద్యుత్తు మోటారును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. ఈనెల 25న ఉదయం పొలం వెళ్లిచూడగా కనిపించలేదు. ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ డి.రవికుమార్ తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో మహిళ ఆత్మహత్య

దేశాయిపేట(వేటపాలెం), న్యూస్‌టుడే: దంతంపేటకు చెందిన చేనేత కార్మికురాలు గుత్తి ప్రమీల (49) అప్పులు, అనారోగ్యంతో శనివారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఈమెకు భర్త, ఇద్దరు పిల్లలు న్నారు. మృతురాలి సోదరుడు ఫిర్యాదు మేరకు ఎస్సై జనార్దన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గృహ హింస కేసు నమోదు

చీరాల గ్రామీణం: చీరాల మండలం ఈపూరుపాలెం పోలీస్‌స్టేషన్‌లో శనివారం గృహ హింస కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... దేవాంగపురి పంచాయతీ హస్తనాపురానికి చెందిన దీప్తిని పుల్లాయపాలెంలోని అంకయ్యకు ఇచ్చి ఆరేళ్ల క్రితం వివాహం చేశారు. వీరికి ఒక పాప. కొంత కాలం క్రితం దీప్తికి డెంగీ జ్వరం రావడంతో ఆమెకు నరాల సమస్య తలెత్తింది. దీంతో భర్త మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని తనను వేధిస్తున్నాడని బాధితురాలు ఫిర్యాదు చేశారు.

టైర్ల దుకాణం దగ్ధం

జె.పంగులూరు, న్యూస్‌టుడే: మండలంలోని ముప్పవరం గ్రామానికి చెందిన యర్రంశెట్టి వీరాంజనేయులు టైర్ల, పంక్చర్ల దుకాణంతో పాటు టీ దుకాణం నడుపుతున్నారు. శనివారం రాత్రి దుకాణంలో విద్యుదాఘాతంతో మంటలు వ్యాపించడంతో స్థానిక యువత మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తూ అద్దంకి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. వారు వచ్చి మంటలు ఆర్పారు.

అంబేడ్కర్‌నగర్‌లో పాము కలకలం

పర్చూరు,న్యూస్‌టుడే: పర్చూరు అంబేడ్కర్‌నగర్‌లో శనివారం పాము కలకలం సృష్టించింది. యువత దానిని కొట్టి చంపివేశారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

చీరాల బ్రాంచ్-01009, వుటుకూరి బిల్డింగ్, దర్బార్ రోడ్డు, చీరాల, బాపట్ల జిల్లా-523155.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు

(I) [illegible] M/s జయలక్ష్మి ట్రేడర్స్ [illegible]

NPA: EB-MSME-CC A/c No: 38289743309

(II) [illegible]

(III) డిమాండ్ నోటీసు తేదీ: 04.11.2025 NPA తేదీ: 31.10.2025

[illegible]

తేదీ: 04.11.2025, ప్రదేశం: చీరాల సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

aha@eenadu.in

ఆహా! ..ఏమి రుచి

చలికాలం లంచ్‌బాక్స్‌లో తెచ్చుకునే రోజువారీ కూరలు చల్లారిపోయి చప్పగా ఉంటాయి. కాబట్టి పెద్దగా నచ్చవు. అలా మొక్కుబడిగా తినడం కష్టమే కదూ! మరేం చేయాలంటారా.. వేడి చేసుకునే అవకాశం లేకపోయినా.. కొంచెం కారంగా, స్పైసీగా ఉంటే ఈ రెసిపీలు ప్రయత్నించండి. నోటికి హితవుగా ఉంటాయి.

చలికాలం.. కారం కారంగా..



షాహీ పనీర్

కావలసినవి: పనీర్ - 200 గ్రాములు, పెరుగు - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, ఉల్లి తరుగు - అర కప్పు, జీడిపప్పులు - 2 టేబుల్ స్పూన్లు, బాదం, గుమ్మడి గింజలు - టేబుల్ స్పూన్ చొప్పున, అల్లం - అంగుళం ముక్క, వెల్లుల్లి - 4 రెబ్బలు, నెయ్యి - 3 టేబుల్ స్పూన్లు, పంచదార, ధనియాల పొడి - స్పూన్ చొప్పున, మిరియాల పొడి, గరం మసాలా, కారం, షాజీరా - అర స్పూన్ చొప్పున, కుంకుమపువ్వు - కొద్దిగా, హెవీ క్రీమ్ - టేబుల్ స్పూన్, బిర్యానీ ఆకు - 1, లవంగాలు - 3, నల్ల, ఆకుపచ్చ యాలకులు - 2 చొప్పున, దాల్చినచెక్క - అంగుళం ముక్క, రోజ్ వాటర్ - 2 స్పూన్లు, కొత్తిమీర తరుగు - గుప్పెడు

తయారీ: పనీర్‌ను అంగుళమంత ముక్కలుగా కోయాలి. ఉల్లి తరుగులో కొన్ని నీళ్లు, బాదం, గుమ్మడి, జీడిపప్పులు, అల్లం వెల్లుల్లి తరుగు వేసి ఏడెనిమిది నిమిషాలు ఉడికించాలి. చల్లారాక గ్రైండ్ చేయాలి. పెరుగును గిలకొట్టి పక్కనుంచాలి. ప్యాన్‌లో నెయ్యి వేడయ్యాక.. దాల్చినచెక్క, బిర్యానీ ఆకు, యాలకులు, లవంగాలు.. అవి వేగాక.. ఉల్లి మిశ్రమం జోడించాలి. అది లేత గోధుమ రంగులోకి మారాక.. మిరియాల పొడి, గరం మసాలా, కారం, ధనియాల పొడి, పంచదార, గిలకొట్టిన పెరుగు చేర్చాలి. పది నుంచి పన్నెండు నిమిషాలు ఉడకనివ్వాలి. కుంకుమపువ్వు, దంచిన యాలకులు, పనీర్ క్యూబ్స్, క్రీమ్ జతచేసి కలియతిప్పాలి. అర నిమిషం తర్వాత దించేసి.. రోజ్ వాటర్, కొత్తిమీర చల్లితే ఘుమఘుమలాడే 'షాహీ పనీర్' తయారైపోతుంది.

మష్రూమ్ మసాలా

కావలసినవి: పుట్టగొడుగులు - అర కిలో, పచ్చి బఠాణీలు, ఉల్లి తరుగు, టొమాటోగుజ్జు - కప్పు చొప్పున, ఉప్పు - రుచికి తగినంత, నూనె - 2 టేబుల్ స్పూన్లు, జీలకర్ర - స్పూన్, అల్లం ముద్ద, వెల్లుల్లి తరుగు, కసూరీ మేథీ, నిమ్మరసం - టేబుల్ స్పూన్ చొప్పున, ధనియాల పొడి - ఒకటిన్నర స్పూన్లు, కారం - స్పూన్, పచ్చిమిర్చి - 2, గరం మసాలా, పసుపు - అర స్పూన్ చొప్పున, కొత్తిమీర తరుగు - పావు కప్పు

తయారీ: బఠాణీలను ఉడికించి అందులో నీళ్లు వార్చేయాలి. మష్రూమ్స్‌ను కడిగి.. ముక్కలుగా తరిగి ఉంచాలి. ప్యాన్‌లో నూనె వేడిచేసి జీలకర్రను వేయించాలి. అది వేగాక.. ఉల్లితరుగును లేత గోధుమ రంగులోకి మారే వరకూ వేగనివ్వాలి. అందులో అల్లం, వెల్లుల్లి తరుగు, పచ్చిమిర్చి ముక్కలు చేర్చాలి. పచ్చి వాసన పోయాక.. టొమాటో గుజ్జు, పసుపు, ఉప్పు జోడించి మూత పెట్టాలి. ఐదు నిమిషాల తర్వాత పుట్టగొడుగులు, కప్పు నీళ్లు, ఉడికించిన బఠాణీలు, కారం, ధనియాల పొడి, గరం మసాలా జోడించి.. పది నుంచి పన్నెండు నిమిషాలు ఉడికించాలి. చివర్లో కసూరీ మేథీ, నిమ్మరసం, కొత్తిమీర వేసి కొన్ని క్షణాలుంచి.. దించేయాలి. అంతే.. రుచికరమైన 'మష్రూమ్ మసాలా' రెడీ అయినట్లే.

ఉలవచారు కోడి కూర

ఉలవచారును ఇష్టపడని తెలుగువాళ్లుండరు. అది కోడి కూరతో జతకట్టిందనుకోండి.. ఆ ప్రత్యేక రుచిని వర్ణించడానికి మాటలు చాలవు.. ఆస్వాదించి ఆనందించాల్సిందే!

కావలసినవి: నాటుకోడి మాంసం - అర కిలో, ఉలవలు- 100 గ్రా, ఉప్పు- తగినంత, ఉల్లిపాయలు- 2, పచ్చిమిర్చి- 4, ధనియాల పొడి, అల్లం-వెల్లుల్లి పేస్ట్- టేబుల్ స్పూన్, గరంమసాలా, కారం, పసుపు, ఆవాలు - స్పూన్ చొప్పున, కరివేపాకు - 2 రెబ్బలు, ఎండుమిర్చి- 2, చింతపండు- నిమ్మకాయంత, నూనె - 3 టేబుల్ స్పూన్లు

తయారీ: ఉలవలను ఉడికించి ఉలవనీళ్లు సిద్ధం చేసుకోవాలి. చింతపండు నానబెట్టాలి. ఉల్లిపాయలను సన్నగా తరగాలి. చికెన్‌ను శుభ్రం చేసి, అల్లం-వెల్లుల్లి పేస్టు, పసుపు, ఉప్పు వేసి కలిపి పావు గంట పక్కనుంచాలి. కుక్కర్లో నూనె వేడి చేసి.. ఆవాలు, కరివేపాకు, ఎండు మిర్చిలతో తాలింపు వేయాలి. అవి వేగాక.. ఉల్లి తరుగు జోడించి బంగారురంగులోకి మారే వరకూ వేయించాలి. అందులో సగానికి చీల్చిన పచ్చిమిర్చి, మ్యారినేట్ చేసిన కోడిమాంసం వేసి ఎక్కువ సెగ మీద వేయించాలి. కారం, ధనియాల పొడి, గరం మసాలా వేసి బాగా కలపాలి. ఇప్పుడు ఉలవనీళ్లు, చింతపండు పులుసు జతచేయాలి. మూతపెట్టి రెండు విజిల్స్ వచ్చే వరకూ ఉడికించాలి. వెయిట్ తీసి.. మరో పది నిమిషాలు సన్నసెగ మీదుంచండి. దగ్గరపడ్డాక దించేసి.. నెయ్యి చల్లండి. ఇందులో ప్రొటీన్లు అధికం. రెండు భిన్నమైన రుచుల కలయికతో తయారయ్యే ఈ కొత్త వెరైటీ వారాంతంలో చేస్తే కుటుంబమంతా సంతోషంగా ఆరగించవచ్చు. అన్నానికి బదులు జొన్నరొట్టెతో తింటే గ్రామీణ రుచి గుర్తుకొస్తుంది. పండుగ సందర్భాల్లో మట్టికుండలో అందిస్తే ప్రత్యేకంగా కనిపిస్తుంది. నాటుకోడి రుచి అదిరిపోతుంది. అది అందుబాటులో లేకుంటే బాయిలర్ కోడితోనూ చేయొచ్చు.

షెఫ్ స్పెషల్

– శ్రీదేవి, హోటల్ మేనేజ్‌మెంట్ నిపుణురాలు

బ్రోకలీ కొబ్బరి కూర

కావలసినవి: బ్రోకలీ - ఒకటి, కొబ్బరి తురుము - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, కారం - ఒకటిన్నర స్పూన్, కొబ్బరి పాలు - కప్పు, నూనె - 3 టేబుల్ స్పూన్లు, ఉల్లి తరుగు - అర కప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద - స్పూన్, కర్రీ పౌడర్ - స్పూన్, మిరియాలు, జీలకర్ర పొడులు - ముప్పావు స్పూన్ చొప్పున

తయారీ: బ్రోకలీని కడిగి, చిన్న పూలుగా తుంచి పక్కనుంచాలి. ప్యాన్‌లో నూనె వేడయ్యాక.. ఉల్లి తరుగును వేయించాలి. అది లేత గోధుమరంగులోకి మారాక.. అల్లం వెల్లుల్లి ముద్ద, కర్రీ పౌడర్, మిరియాలు, జీలకర్ర పొడులు వేసి.. అడుగంటకుండా కలియతిప్పుతూనే ఉండాలి. మంచి వాసన వస్తుండగా.. బ్రోకలీ పూలు జోడించి మూత పెట్టాలి. మధ్యమధ్యలో కలియబెడుతూ చక్కగా వేగనివ్వాలి. ఇందుకు ఏడెనిమిది నిమిషాలు పడుతుంది. ముక్కలు మెత్తగా అయ్యాక.. కొబ్బరి తురుము, కొబ్బరిపాలు, కారం, ఉప్పు జతచేసి ఉడికించాలి. ఇంకో రెండు నిమిషాలయ్యాక.. సెగ తీసేస్తే సరిపోతుంది.

కశ్మీరీ దమ్ ఆలూ

కావలసినవి: బేబీ పొటాటోలు - అర కిలో, కశ్మీరీ కారం - టేబుల్ స్పూన్, ఉప్పు - రుచికి తగినంత, సోంపు, షాజీరా పొడులు - టేబుల్ స్పూన్ చొప్పున, పసుపు, డ్రై జింజర్ పౌడర్ - అర స్పూన్ చొప్పున, దాల్చినచెక్క - అంగుళం ముక్క, మిరియాలు - 10, లవంగాలు - 3, యాలకులు - 2, చిక్కటి పెరుగు - ముప్పావు కప్పు, నూనె - 5 టేబుల్ స్పూన్లు

తయారీ: బంగాళదుంపలో కాస్త ఉప్పు వేసి ఉడికించాలి. చల్లారాక పొట్టు తీసి, ఫోర్క్‌తో అక్కడక్కడా గాట్లుపెట్టి పక్కనుంచాలి. పెరుగును బాగా గిలకొట్టాలి. అందులో కారం కలపాలి. మిరియాలు, లవంగాలు, యాలకులను మెత్తగా నూరాలి. కడాయిలో 3 టేబుల్ స్పూన్ల నూనె వేడిచేసి.. దుంపలను బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అరకిలోకు సుమారుగా 20 వరకూ వస్తాయి కాబట్టి రెండుమూడు విడతల్లో అన్నీ వేగుతాయి. ప్యాన్‌లో మిగిలిన నూనె పోసి.. దాల్చినచెక్క, సోంపు, షాజీరా ఒక్కొక్కటిగా వేయాలి. అవి వేగాక.. పెరుగు జోడించి కలియతిప్పు తుండాలి. అందులో పసుపు, మిరియాలు, యాలకులు, లవంగాల పొడి, బేబీ పొటాటోలు, ఉప్పు, డ్రై జింజర్ పౌడర్ జతచేసి కలపాలి. మూత పెట్టి సన్నసెగ మీద సుమారు పది నిమిషాలు ఉడికించాలి. దించేసి కాస్త సోంపు పైన చల్లితే.. 'కశ్మీరీ దమ్ ఆలూ' సిద్ధమైపోతుంది.

రుచీ ఆరోగ్యాల అవకాడో డిప్

పాఠకవంట

అవకాడో మంచి పోషకాహారం. ఇది రక్తపోటును, కొలెస్ట్రాల్ స్థాయిని క్రమబద్ధంగా ఉంచుతుంది. దీంతో కూర, పచ్చడి, పరోటా, మిఠాయి.. ఇలా ఏదైనా చేయొచ్చు. అవకాడో డిప్ చేశారంటే పిల్లలకు బాగా నచ్చేస్తుంది...

ఇందుకోసం పండిన అవకాడోలు- రెండు, క్యాప్సికం, టొమాటో, ఉల్లిపాయ- ఒక్కొకటి, చిల్లీఫ్లేక్స్, మిరియాల పొడి- స్పూన్, ఉప్పు- తగినంత, జీలకర్ర పొడి- అరస్పూన్, నిమ్మరసం- 2 స్పూన్లు, కొత్తిమీర తరుగు- గుప్పెడు చొప్పున తీసుకోవాలి.

ఎలా చేయాలంటే... టొమాటో, ఉల్లిపాయ, క్యాప్సికంలను చిన్న ముక్కలుగా కోసుకోవాలి. అవకాడోల్లో గింజలను తీసేసి.. మెత్తగా మెదపాలి. ఈ అవకాడో గుజ్జులో టొమాటో, ఉల్లి, క్యాప్సికం ముక్కలు, కొత్తిమీర, నిమ్మరసం, జీలకర్ర, మిర్యాల పొడులు, ఉప్పు, చిల్లీ ఫ్లేక్స్ వేసి బాగా కలపాలి. అంతే.. అవకాడో డిప్ రెడీ. అతి సులభంగా తయారయ్యే ఈ డిప్ బ్రెడ్‌స్లైసుల్లోకి చాలా బాగుంటుంది. దీన్ని పిల్లలూ పెద్దలూ అందరూ ఇష్టపడతారు. దీంతో ఆలూచిప్స్ తింటే సూపర్ టేస్టీగా ఉంటాయి. అవకాడో రుచే కాదు ఆరోగ్యం కూడా. దీన్ని ఎప్పటి కప్పుడు తాజాగా చేసుకోవాలి. కొన్ని గంటలు నిలువుంచినా రంగు మారిపోతుంది.

– ఆర్.వి. రక్ష, చెన్నై

కొత్త వంటకం కనిపెట్టేశా!

బ్యాచిలర్స్ కిచెన్

నేను ఎంసీఏ చదువుతున్నప్పుడు.. ఇంకో ఇద్దరితో కలిసి దిల్‌సుఖ్‌నగర్‌లో అద్దెకు ఉండేవాడిని. పనులు ముగ్గురం సమానంగా పంచుకునేవాళ్లం. రాజేశ్‌ది వంటపని. తనకు తెలిసింది రెండు మూడు వంటకాలే. అవే మళ్లీ మళ్లీ చేసేవాడు. పైగా చాలాసార్లు నూడుల్స్‌తో సరిపెట్టేవాడు. ఒక ఆదివారం వాళ్లిద్దరూ బయటికెళ్లారు. మధ్యాహ్నమైనా రాలేదు. ఆకలి దంచేస్తోంది.. త్వరగా రమ్మని ఫోన్ చేస్తే.. వచ్చాక చేస్తాలే- అన్నాడు. నాకు బాగా కోపమొచ్చేసి.. నేనే ఏదో ఒకటి చేయాలని నిశ్చయించేసుకుని.. వెంటనే కిచెన్‌లో దూరిపోయాను. అక్కడ ఏమేం ఉన్నాయో క్షణంలో పరిశీలించా. అమ్మను తలచుకొని పని మొదలుపెట్టా. ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, టొమాటోలు షేప్‌లెస్‌గా అయితేనేం... చకచకా కట్ చేశా. కుక్కర్‌లో కొంచెం నూనె వేశా. ముందు పోపు గింజలు, తర్వాత ఉల్లి, మిర్చి, టొమాటో ముక్కలు వేశా. స్టవ్ పక్కన అల్లం-వెల్లుల్లి డబ్బా కనిపిస్తే.. అది కొంచెం వేసేశా. ఉప్పు, బిర్యానీ మసాలా, గరంమసాలా.. ఉన్న పొడులన్నీ కొద్దికొద్దిగా చల్లాను. పసుపు వేస్తారో లేదో తెలీదు కానీ.. కొంచెం కలర్‌ఫుల్‌గా ఉంటుందిగా నష్టమేముందని అది కూడా వేసేశా. బియ్యం కడిగేలోపు... ఇవన్నీ మాడిపోతాయేమో అనిపించి టక్కున స్టవ్వు కట్టేసి బియ్యం కడిగి.. అందులో జోడించా. నీళ్ల లెక్క తెలీదు. తక్కువైతే ఉడకవు కదాని గబగబా మూడు గ్లాసులు పోసి మూత పెట్టేశా. ఇక మూడు విజిల్స్ వచ్చేదాకా మొబైల్ జోలికెళ్లా వెళ్లలేదు. నాలుగో విజిల్ రాకముందే స్టవ్వు కట్టేశాను. వెయిట్ తీసి.. కుక్కర్ తెరిస్తే.. వాసన భలే ఘుమఘుమ లాడిపోయింది. కొంచెం కొత్తిమీర వేసి.. పళ్లెంలో వడ్డించుకున్నా. మెత్తగా ఉడికితేనేం.. పది పచ్చిమిర్చిలు వేశా కదా.. కారంకారంగా టేస్ట్ అద్దిరిపోయింది. ఇంకేం.. ఫుల్లుగా లాగించేశా. కాసేపయ్యాక వాళ్లిద్దరూ వచ్చారు. నేను వంట చేశానంటే ఆశ్చర్యపోయారు. తిని 'సూపర్‌గా ఉందిరా మామా.. ఇంతకీ ఇదేం వంటకం?' అన్నారు. నేను నవ్వి.. 'కొత్త వంటకం.. బ్యాచిలర్స్ మిర్చి మసాలా రైస్' అన్నాను. ఆరోజు నుంచీ 'నూడుల్స్ ఏం తింటాం కానీ.. మిర్చిమసాలా రైస్ చెయ్యరా' అనేవాళ్లిద్దరూ.

– అలువాల నాగరాజు, వరంగల్

వృత్తి విద్యతో మంచి జీవితం

స్టాల్‌ను పరిశీలిస్తున్న చారుతల, హెచ్‌ఎం కవిత

గుళ్లపల్లి (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: వృత్తి విద్యా కోర్సులతో జీవితంలో స్థిరపడే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని జిల్లా బాలికా సంరక్షణాభివృద్ధి అధికారిణి చారులత అన్నారు. శనివారం మండలంలోని గుళ్లపల్లి పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాల ప్లస్ వృత్తి విద్యా కోర్సు విద్యార్థులు నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్‌ను ఆమె ప్రారంభించి స్టాల్స్‌ను పరిశీలించారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాలైన వంటలను ఆమె రుచి చూసి వాటి నాణ్యత, శుచి.. శుభ్రతను పరిశీలించారు. హెచ్‌ఎం కవిత, శిక్షకుడు ధ్యాన్ చంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూసేకరణ జరిగేనా.. పథకం పూర్తయ్యేనా?

కొరిశపాడు, రావినూతల (మేదరమెట్ల), ఇంకొల్లు, న్యూస్‌టుడే

బొల్లవరప్పాడులో రిజర్వాయర్ నిర్మించాల్సిన ప్రదేశం

యర్రం చినపోలిరెడ్డి కొరిశపాడు ఎత్తిపోతల పథకం పనులను రూ.177 కోట్లతో 2008 జూన్ 5న ప్రారంభించారు. పునరావాస సమస్యతో ఈ పథకం నిలిచిపోయింది. దీనికి అనుసంధానంగా బొల్లవరప్పాడు రిజర్వాయర్ నిర్మించాల్సి ఉంది. కొరిశపాడు నుంచి ఫీడర్ కెనాల్‌కు 96.68 ఎకరాలు, రిజర్వాయర్‌కు 516 ఎకరాలు అవసరం. అందులో కాలువ కోసం భూసేకరణ చేయడంతో పాటు కొంత భాగం కాలువ పనులు పూర్తి చేశారు. రిజర్వాయర్ కోసం 516 ఎకరాల్లో 155 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉండగా 360 ఎకరాల వరకు సేకరించాల్సి ఉంది. కొరిశపాడు, జె.పంగులూరు, నాగులుప్పలపాడు, ఇంకొల్లు మండలాల్లోని 20 వేలకు పైగా ఎకరాలకు సాగు నీరు అందించే చినపోలిరెడ్డి ఎత్తిపోతల పథకం పనులు ఇప్పటి వరకు 75 శాతం పూర్తయ్యాయి. రిజర్వాయర్ పక్కనే ఉన్న తూర్పుపాలెం గ్రామాన్ని ముంపు గ్రామంగా గుర్తించారు. దీనికి పునరావాస ప్యాకేజీ అందిస్తే ఈ పథకం పూర్తయి, పొలాలకు నీరు చేరుతుంది. కానీ ఇప్పటి వరకు వారికి సరైన ప్యాకేజీ ప్రకటించకపోవడంతో గ్రామస్థులు పథకాన్ని అడ్డుకుంటున్నారు. ఇక్కడ మరో సమస్య ఉంది. కొరిశపాడు చెరువులో ఎత్తిపోతల పథకం నిర్మాణం చేపట్టక ముందు 150 ఎకరాల ఆయకట్టు ఉంది. అక్కడ రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా చెరువును ఎండబెట్టడంతో రైతులు ఆయకట్టుకు దూరమయ్యారు. పంట ఉత్పత్తికి నష్టపరిహారం అందిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కానీ పథకం ఇప్పటి పూర్తి కాకపోవడంతో 150 ఎకరాల్లో చాలా భాగం బీడుగా మారింది. ఇందులో ఎక్కువ మంది ఎస్సీ రైతులు ఉన్నారు.

బొల్లవరప్పాడు రిజర్వాయర్‌కు భూసేకరణ సమస్య. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా పమిడిపాడు, బొల్లవరప్పాడు గ్రామాలకు సంబంధించిన పొలాలు సేకరించాల్సి ఉంది. వీటికి 2009లో అవార్డు ప్రకటించారు. ఈ నష్టపరిహారాన్ని రైతులకు అందించేందుకు ప్రయత్నించగా వారు తీసుకునేందుకు నిరాకరించారు. దీంతో ప్రభుత్వం ఆ నగదును సివిల్ కోర్టులో డిపాజిట్ చేసింది. నష్టపరిహారం పెంచాలని కోరుతూ రైతులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కారణంతో ఈ ప్రాజెక్ట్ అప్పటి నుంచి పెండింగ్‌లోనే ఉంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో ఈ ప్రాజెక్టుకు కదలిక వచ్చింది. భూమి కోల్పోతున్న రైతుల అభిప్రాయాలను రెండు రోజుల క్రితం కలెక్టర్‌కు తెలియజేశారు. త్వరలోనే పథకం నిర్మిస్తున్న ప్రాంతాన్ని పరిశీలిస్తానని కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు. రెండు ప్రాజెక్టులు పూర్తయితే కొరిశపాడు మండలంతో పాటు మరో మూడు మండలాల్లోని పొలాలకు సాగు నీరు అందుతుందని పమిడపాడు గ్రామానికి చెందిన పిన్నక శ్రీనివాసరావు తెలిపారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
పద్మశాలి కుల వధూవరులకు సువర్ణావకాశం
నేడు పద్మశాలి కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి పద్మశాలి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (30 నవంబరు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

హెచ్‌ఐవీ మృతుల పిల్లలకు ఆశ్రయం

కొవ్వొత్తుల ప్రదర్శనలో డీఎంహెచ్‌వో విజయమ్మ, వైద్యాధికారులు

బాపట్ల, న్యూస్‌టుడే: హెచ్‌ఐవీ మృతుల పిల్లలకు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఆశ్రయం కల్పిస్తున్నట్లు డీఎంహెచ్‌వో విజయమ్మ తెలిపారు. డిసెంబరు ఒకటిన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా హెచ్‌ఐవీ మృతులకు నివాళి అర్పిస్తూ వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం రాత్రి పట్టణంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచి ఆదుకుంటుందన్నారు. డీఐవో రత్న మన్మోహన్, వైద్యాధికారులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఒక వారంలో డెంటల్ ఇంప్లాంట్స్ తో మీ చిరు నవ్వును మెరుగు పరుచుకోండి

Elegance Restored. Confidence Redefined.
A Confydentz Smile - Timeless and True.

డా॥ రంజిత్ కుమార్ పెరవలి
MDS; ORAL & Maxillofacial surgeon
Fellow of International Congress of oral Implantology
Masters & Teacher In International Implant foundation
కాన్ఫిడెంట్జ్ డెంటల్ & ఇంప్లాంట్స్ సెంటర్
విద్యానగర్ మేయిన్ రోడ్డు, చంద్రమౌళి నగర్, గుంటూరు.
095422 76777

ఇన్‌ఛార్జి వీఆర్వోలతో పనుల్లో తీవ్ర ఆలస్యం

పేరాల, బెస్తపాలెం కొత్తపేట, (చీరాల అర్బన్, వేటపాలెం), న్యూస్‌టుడే: గ్రామాల్లో వీఆర్వోల పాత్ర ఎంతో కీలకం. భూమి వివరాలు ఇతర పరిపాలన డేటాను సక్రమంగా నిర్వహించడం, ప్రభుత్వానికి రావాల్సిన పన్నులు, భూమి శిస్తు వసూలు చేయాలి. గ్రామాల్లో ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడం, కులం, ఆదాయం, నివాస, వివిధ ధ్రువపత్రాలను జారీచేయడంలో అవసరమైన నివేదికలు తయారు చేయాలి. ఇక సర్వేలో సహకరించడం, ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ విధులు నిర్వహించడంలో రెవెన్యూ అధికారులకు సహాయం చేయడంతో పాటు అనుమానిత వ్యక్తుల గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలి. వీటితో పాటు కొత్త జాబ్‌ఛార్ట్ ప్రకారం సచివాలయ విధులను సైతం నిర్వహించాల్సి ఉంది. ఇంతటి ప్రాధాన్యం కలిగిన ఈ పోస్టుల్లో జిల్లా వ్యాప్తంగా చాలా చోట్ల ఇన్‌ఛార్జులతో నెట్టుకొస్తున్నారు. ఫలితంగా ఒక పని కోసం రోజుల తరబడి తిరగాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. వేటపాలెం మండలంలో కొత్తపేట-1 సచివాలయంలో పనిచేస్తున్న ఎన్.నాగరాజు కొత్తపేట-3కి ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. ఈ మండలంలో 19 మంది వీఆర్వోలకు నాలుగుచోట్ల ఇతర ప్రాంతాల్లో పనిచేసే వారికి బాధ్యతలు అప్పగించారు. ఇక చీరాల మండలంలో 22 మందికి ఆరు పోస్టులు ఖాళీగా ఉండటంతో అక్కడ ఇన్‌ఛార్జులే విధులు నిర్వహించాల్సిన పరిస్థితి. పురపాలక సంఘం పరిధిలో 25 పోస్టులకు 8 ఖాళీగా ఉన్నాయి. బీఎల్వోల్లోనూ వీరే ఎక్కువగా ఉండటంతో ప్రస్తుతం స్థానిక సంస్థలపై ప్రభుత్వం దృష్టి సారించిన నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జిల్లాలో గ్రామ రెవెన్యూ అధికారుల పోస్టులు 477 ఉండగా పనిచేస్తున్న వారు 417 మాత్రమే.

ఎన్నెస్పీ కాలువల ఆధునికీకరణకు ప్రణాళికలు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ చక్రపాణి

మాట్లాడుతున్న చక్రపాణి

ఇసుకదర్శి(మార్టూరు), న్యూస్‌టుడే: నాగార్జునసాగర్ ప్రాజెక్టు చివరి భూములకు సాగునీరు అందించి రైతులకు భరోసానివ్వాలన్న లక్ష్యంతో కాలువల ఆధునికీకరణకు ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ చక్రపాణి చెప్పారు. శనివారం ఇసుకదర్శిలోని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంపు కార్యాలయంలో నీటి పంపిణీ కమిటీలు, నీటి సంఘాల ప్రతినిధులు, అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రతి పొలానికి నీరు అందించాలన్న సంకల్పంతో ఎమ్మెల్యే ఏలూరి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని సూచించారు. ఎన్ఎస్పీ డీఈ స్వామి నాయక్ మాట్లాడుతూ పిచ్చిమొక్కల తొలగింపు, కాలువ కట్టల పునరుద్ధరణ, మరమ్మతులు వంటి 70 పనులకు రూ.6.50 కోట్లతో అంచనాల నివేదికలను ప్రభుత్వానికి పంపించినట్లు తెలిపారు. నీటి సంఘాల నాయకులు సూచించిన పనులనూ ప్రతిపాదనల్లో చేర్చినట్లు చెప్పారు. ఏఎంసీ ఛైర్మన్ గుంజి వెంకట్రావు, కమిటీ ఛైర్మన్లు ఆంజనేయస్వామి, బి.శ్రీనివాసరావు, మల్లికార్జునరావు, కె.దిలీప్, మురళీకృష్ణ, ఎం.ఆంజనేయులు, మహబూబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పీ4లో గుర్తించి...గూడును నిర్మించి!

ఇంటిని ప్రారంభించి గృహ యజమానికి నిత్యావసర సరకులు అందజేస్తున్న సతీష్, షంషుద్దీన్, చౌదరి

నూతలపాడు(పర్చూరు), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ4తో పేదల కుటుంబాల్లో ఆనందాలు వెల్లువిరుస్తున్నాయి. ఇటీవల నూతలపాడు గ్రామ శివారు కురప్పపాలెంలో సుపరిపాలనలో తొలిఅడుగులో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ సమయంలో గ్రామానికి చెందిన పుష్పాయమ్మ తన ఇల్లు పూర్తిగా పాడై వర్షాల సమయంలో ఇబ్బందులు పడుతున్నానని నాయకులకు తెలిపారు. దీంతో పీ4 పథకం కింద ఆమెను గుర్తించిన నూతలపాడు పీఏసీఎస్ అధ్యక్షుడు విన్నకోట సతీష్ సమస్యను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దృష్టికి, పలువురు దాతలకు తెలియజేశారు. రూ.లక్షతో పుష్పాయమ్మ నివసించే వీలుగా రేకుల నివాసాన్ని ఏర్పరిచారు. శనివారం ఈ గృహాన్ని రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ షంషుద్దీన్, ఎస్సై జీవీ చౌదరి, సతీష్‌లు ప్రారంభించారు. తనను ఆదుకున్న దాతలకు పుష్పాయమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

పేటేరు(రేపల్లె అర్బన్),న్యూస్‌టుడే: మండలంలోని పేటేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం పౌరసరఫరాల కమిషనర్ సౌరబ్‌గౌర్ పరిశీలించారు. కొనుగోలు విధానాన్ని, ఆన్‌లైన్‌లో ధాన్యం కొనుగోలు పనితీరును అడిగి తెలుసుకున్నారు. టార్పాలిన్, గోనె సంచులు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. పౌరసరఫరాల మేనేజరు శ్రీలక్ష్మి, డీఎస్వో బాషా, ఆర్డీవో రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యసన సామర్థ్యంపై విశ్లేషణ

విద్యార్థినితో మాట్లాడుతున్న డీఈవో పురుషోత్తం

బాపట్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యంపై ప్రత్యేక బృందాల ద్వారా విశ్లేషణ చేస్తున్నట్లు డీఈవో పురుషోత్తం తెలిపారు. పట్టణంలోని దరివాదకొత్తపాలెం ఉన్నత పాఠశాలను ఆయన శనివారం సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యంపై విశ్లేషించారు. డీఈవో మాట్లాడుతూ డిసెంబరు 5న నిర్వహించే మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని 1234 పాఠశాలల్లో 35,710 మంది విద్యార్థుల అభ్యసన సామర్థ్య వివరాలు ఇప్పటి వరకు సేకరించినట్లు తెలిపారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలకు తల్లిదండ్రులకు తెలియజేస్తామన్నారు. ఏఎంవో మోజెస్ పాల్గొన్నారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈస్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

బ్రాయిలర్ ధరలు
(కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 118, రిటైల్ ధర - 145, చికెన్ విత్‌స్కిన్ - 210, చికెన్ స్కిన్‌లెస్ - 239.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -113 రిటైల్ ధర 140 చికెన్ విత్ స్కిన్ - 203, చికెన్ స్కిన్‌లెస్ - 231.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 126, 135, 146 చికెన్ విత్ స్కిన్ - 236 చికెన్ స్కిన్‌లెస్ - 246.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 650 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.98/-.

(c) eenadu

ఈనాడు చిత్తూరు

కబడ్డీలో మన సివంగులు

రాష్ట్ర జట్టు కెప్టెన్, వైస్‌కెప్టెన్లుగా 'పద్మావతి' విద్యార్థినులు

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: చదువులో ప్రతిభ చూపుతూ.. క్రీడల్లోనూ ఉన్నత శిఖరాలు అధిరోహిస్తున్నారు శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినులు. ఇప్పటివరకు జిల్లా, రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో విజయాలు సాధించిన సీఈసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు ఎం.లిఖిత, బి.బి.లోహిత ఇప్పుడు జాతీయ స్థాయి జట్టులో కీలక హోదాలకు ఎంపికయ్యారు. డిసెంబరు 20న మహారాష్ట్రలో జరిగే పోటీలకు రాష్ట్రం తరఫున ఆడనున్న జట్టుకు కెప్టెన్‌గా, వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యారు.

గర్వకారణంగా ఉంది

మాది చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం బూరగపల్లి. నాన్న మమ్మల్ని చిన్నప్పుడే వదిలి వెళ్లిపోయారు. అమ్మ మతిస్థిమితం కోల్పోయింది. పెద్దమ్మ అమరావతమ్మే నన్ను పెంచారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న సమయంలో మా ఉపాధ్యాయుడు రాజేంద్రబాబు క్రీడల్లో ప్రోత్సహించారు. 2023 నుంచి కబడ్డీ జట్టుకు నేనే కెప్టెన్. మధ్యప్రదేశ్, జమ్మూకశ్మీర్, రాయచోటి, చౌడేపల్లిలో జరిగిన పలు పోటీల్లో నాయకత్వం వహించి జట్టును గెలిపించడంలో ప్రముఖపాత్ర పోషించా. ఇటీవల కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించా. రాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా ఎంపికవ్వడం గర్వంగా ఉంది. అంతర్జాతీయ స్థాయిలో ఆడటమే నా కల. సైన్యంలో ఆఫీసర్‌గా పనిచేయడం నా లక్ష్యం. **– ఎం.లిఖిత**

భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం నా కల

మాది నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం బిరదవోలు. నాన్న రంగయ్య వ్యవసాయం చేస్తూ ఆటో నడుపుతున్నారు. అమ్మ అనిత గృహిణి. నాకు చదువుతోపాటు క్రీడలంటే చాలా ఇష్టం. ఇంటర్‌లో పద్మావతి కళాశాలలో చేరాక కబడ్డీలో శిక్షణ తీసుకున్నా. 2024లో రాయచోటిలో ప్రతిభచాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యా. ఇటీవల కర్నూలులో జరిగిన పోటీల్లో జట్టు మొదటి స్థానంలో నిలిచింది. డిసెంబరులో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టుకు వైస్‌కెప్టెన్‌గా ఎంపికవడం ఆనందంగా ఉంది. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం నా కల. భవిష్యత్తులో పోలీసు అధికారిగా సేవలందించాలనుకుంటున్నా. **– బి.వి.లోహిత**

అవే ఊళ్లు.. ఎన్నో బోర్డులు

చిత్తూరు నుంచి పీలేరు వెళ్లే మార్గంలో కల్లూరు వద్ద అర్ అండ్ బీ బోర్డులు బారులు తీరాయి. సాధారణంగా ఒక బోర్డు ఏర్పాటు ఏ ఊరుకు ఎటు వెళ్లాలో.. దూరం ఎంతో తెలియజేస్తారు. కానీ ఇక్కడ మాత్రం ఒకే ఊరు పేర్లతో ఏకంగా నాలుగు బోర్డులు ఏర్పాటు చేశారు. దీంతో ఆ ప్రాంతం బోర్డుల కూడలిగా మారింది. **- ఈనాడు, చిత్తూరు**

తుక్కుతుక్కుగా తినేశారు

- పేదల పేరుతో బోగస్ సంస్థలు
- రంగంలోకి సీజీఎస్‌టీ అధికారులు

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: పేదలే లక్ష్యంగా స్క్రాప్ (తుక్కు) మాఫియా చెలరేగుతోంది. అడ్డదారుల్లో పన్ను ఎగవేస్తూ, ఐటీసీ రూపంలో ప్రభుత్వ సొమ్ము కాజేస్తోంది. చిత్తూరు కేంద్రంగా ఓ స్క్రాప్ వ్యాపారి ఆ వ్యాపారంలో డాన్‌గా ఎదిగాడు. కర్ణాటక, తమిళనాడు, ఆంధ్ర, తెలంగాణల్లో తన సామ్రాజ్యాన్ని విస్తరించాడు. బినామీ పేర్లతో సరకు విక్రయించి రూ.కోట్లు కొల్లగొడుతూ, కేంద్ర ప్రభుత్వానికి సీజీఎస్‌టీని ఎగవేస్తున్నాడు. బోగస్ రిజిస్ట్రేషన్లతో దొంగ బిల్లులు సృష్టించి ఇనుప తుక్కును విక్రయిస్తున్నాడు. రూ.కోట్లలో పన్ను ఎగవేస్తుండగా, రిజిస్ట్రేషన్ ఉన్న వారి పేరుతో సీజీఎస్‌టీ అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు. తాఖీదులు అందే వరకూ తమ పేరుతో ఓ సంస్థ ఉందని, దాని పేరుతో క్రయవిక్రయాలు జరిగాయని తెలియక తెల్లముఖం వేస్తున్నారు.

రూ.12.32 కోట్లకు నోటీసులు

చిత్తూరు నగరంలోని ఓ చిరువ్యాపారి రెండేళ్ల క్రితం రూ.10 వేలకు ఆశపడి తన ఆధార్, సిమ్‌కార్డు, బ్యాంకు ఖాతా నంబర్లను స్క్రాప్ మాఫియాకు ఇచ్చాడు. అంతే అతని పేరుతో ఓ సంస్థ రిజిస్టరైంది. ఆ సంస్థ పేరుతో తుక్కు క్రయవిక్రయాలు జరిపి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) తీసుకున్నారు. 2024 అక్టోబరు నుంచి ఈ ఏడాది జులై వరకు ఆర్థిక లావాదేవీలకు సంబంధించి రూ.12.32 కోట్లు సీజీఎస్‌టీ చెల్లించాలని నోటీసులు వచ్చాయి.

బినామీ పేర్లతో ఎలాగంటే..

చిరు వ్యాపారులు, రోజు వారీ కూలీలకు రూ.10 వేలు, రూ.20 వేలు ఇచ్చి వారి ఆధార్, పాన్ కార్డు, బ్యాంకు ఖాతా, సిమ్ కార్డు తీసుకుంటారు. వారికి తెలియకుండానే సీజీఎస్‌టీ రిజిస్ట్రేషన్ చేయించి స్క్రాప్ క్రయవిక్రయాలు చేస్తున్నారు. ప్రభుత్వానికి పన్ను ఎగవేస్తున్నారు. పన్ను చెల్లించాలని ఏ పేరుతో రిజిస్ట్రేషన్ ఉందో వారు నోటీసులు అందుకుంటున్నారు.

ఎలా చేస్తారంటే..

స్థానికంగానే తుక్కు కొంటారు.. ఇక్కడే విక్రయిస్తారు.. వీటికి బిల్లులు ఉండవు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లోని కొందరు వ్యాపారుల నుంచి ఆ తుక్కు కొన్నట్లు నకిలీ బిల్లులు తెచ్చుకుంటారు. బినామీ పేర్లతో ఇక్కడ రిజిస్ట్రేషన్ అయిన సంస్థల పేరుతో ఐటీసీ ఫైల్ చేసి ప్రభుత్వ సొమ్మును అప్పనంగా కాజేస్తున్నారు.

రూ.200 కోట్ల అవకతవకలు

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో బోగస్ సంస్థలు ఏటా రూ.200 కోట్లకు పైగా ఐటీసీ రూపంలో అక్రమంగా కాజేస్తున్నట్లు అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఇలా ఐటీసీ రిటర్న్స్ ద్వారా రూ.కోట్లలో లబ్ధిపొందిన వారిని గుర్తించే పనిలో అధికారులు ఉన్నారు. త్వరలో ఈ మాఫియా గుట్టు రట్టు కానుంది.

దిత్వా తుపానుతో అప్రమత్తం

చిత్తూరు (వ్యవసాయం), కలెక్టరేట్, న్యూస్‌టుడే: దిత్వా తుపాను ప్రభావంతో జిల్లాలోని పలు ప్రాంతాల్లో ముసురు కొనసాగింది.. మధ్యాహ్నం నుంచి చిత్తూరు, గుడిపాల, పెనుమూరు, పూతలపట్టు, గంగాధరనెల్లూరు, పాలసముద్రం, ఎస్ఆర్‌పురం, నింద్ర, విజయపురం ప్రాంతాల్లో చిరుజల్లులు కురిశాయి. చలి తీవ్రత పెరిగింది.

చెరువుల వద్ద చర్యలు.. తుపాను నేపథ్యంలో చెరువుల విషయంలో అప్రమత్తంగా ఉన్నట్లు జల వనరుల శాఖ ఎస్ఈ వెంకటేశ్వరరాజు అన్నారు. ఇటవల మొంథా తుపాను సమయంలో భారీగా మొరవలు కోతకు గురవడంతో ఈసాలరి పటిష్ఠ చర్యలు చేపట్టామన్నారు.

జాగ్రత్తలు అవసరం..

వర్షాలతో పంటల సంరక్షణకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ తెలిపారు. అన్ని మండలాల అధికారులతో సమీక్షించారు.

నేడు, రేపు భారీ వర్షాలు: కలెక్టర్

దిత్వా తుపాను ప్రభావంతో ఆది, సోమవారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ సూచించారు. ఎక్కడా ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు

ఒక్కరోజే గడువు

పుంగనూరు: ఇళ్లు లేని పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం పీఎం అవాస్ యోజన 2.0ను తీసుకొచ్చింది. ఇందులో భాగంగా ఈ ఏడాది మే వరకు సర్వే చేశారు. కొందరు నమోదు కాకపోవడంతో కూటమి ప్రభుత్వం లబ్ధిదారుల నమోదుకు ఆదివారం వరకు అవకాశం ఇచ్చింది. దీంతో అధికారులు సర్వేను వేగవంతం చేశారు. జిల్లాలో అధికారులు చేసిన సర్వేలో 34,764 మందిని గుర్తించారు. తాజాగా అన్ని మండలాల్లో కలిపి ఇప్పటివరకు 40,335 మంది మాత్రమే ఇళ్ల నిర్మాణాలకు పేర్లు నమోదు చేసుకున్నారు.

కునుకు కరవాయే..!

మనిషికి సరైన నిద్ర ఉంటే చేయాల్సిన పనులు సాఫీగా జరుగుతాయి. అదే నిద్రలేమికి గురైతే మరుసటి రోజు పనులపై దృష్టి పెట్టలేరు. ప్రస్తుత ఆధునిక జీవనశైలితో ప్రజలు ఒత్తిడి, ఆందోళనలకు గురవుతూ నిద్రలేమి సమస్యను ఎదుర్కొంటున్నారు. దీర్ఘకాలంపాటు ఈ సమస్య శారీరక, మానసిక సమస్యలకు హేతువుగా మారుతుందని వైద్యవర్గాలు హెచ్చరిస్తున్నాయి.

– న్యూస్‌టుడే, తిరుపతి(వైద్యవిభాగం)

కారణాలు అనేకం..



- వృత్తిపరంగా, వ్యక్తిగతంగా చాలామంది ఒత్తిడికి గురవుతుంటారు. ఆందోళన ఎక్కువై కునుకు సక్రమంగా పట్టదు.
- అధిక బరువుతో గురక (స్లీప్ ఆప్నియా) నిద్రలేమికి కారణమవుతోంది. రుయా మానసిక వైద్య విభాగానికి రోజూ 10 - 15 మంది నిద్రలేమి సమస్యతో వస్తున్నారు.
- రాత్రి ఆలస్యంగా భోజనం చేయడం.. అదీ ఎక్కువగా తినడం వల్ల కడుపులో అసౌకర్యం, గ్యాస్ సమస్యతో నిద్ర పట్టదు.
- పొగతాగడం, మద్యం అలవాటు నిద్రలేమిని మరింత ఎక్కువ చేస్తాయి. ఆల్కహాల్ తీసుకున్న తర్వాత కొద్ది గంటలు నిద్ర పట్టినట్లు ఉంటుంది. కానీ మత్తు వదిలిన తర్వాత నిద్రపట్టదు.
- కుంగుబాటు, రక్తపోటు, నొప్పి నివారణ, బరువు తగ్గించే మందులు నిద్రకు ఆటంకం కలిగిస్తాయి.
- జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి. ఇంట్లో చేసిన ఆహార పదార్థాలు తీసుకోవడం మంచిది.

సమస్యలు ఎన్నెన్నో...

- రోడ్డు ప్రమాదాలకు గురికావడం
- చిరాకు, కోపం, పనులపై దృష్టి పెట్టలేకపోవడం
- ఏకాగ్రత, జ్ఞాపకశక్తి లోపించడం, చురుకుదనం తగ్గడం
- తలనొప్పి, కండరాల నొప్పి
- బైపోలార్ డిజార్డర్, స్కిజోఫ్రినియా లాంటి మానసిక రుగ్మతలు
- రక్తపోటు, గుండె జబ్బులకు దారి తీయడం
- బరువు పెరగడం
- జీవక్రియ లోపాలు, హార్మోన్ల అసమతుల్యత
- రోగ నిరోధకశక్తి తగ్గిపోవడం

6- 8 గంటలు నిద్రించాల్సిందే..

ప్రతి వ్యక్తికి రోజూ 6- 8 గంటలపాటు నాణ్యమైన నిద్ర అవసరమని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. నిద్రలేమితో ఒక్కోసారి విపరీతమైన నిర్ణయాలు తీసుకుంటారు. సరైన నిద్ర కోసం మోతాదుకు మించి మందు బిల్లలు తీసుకుని అపస్మారక స్థితికి చేరి ఆస్పత్రులను ఆశ్రయిస్తుంటారు. నిద్ర విషయంలో కఠినంగా ఉండాల్సి ఉంది.

సరైన జీవనశైలి అవసరం

రుయాకు స్లీప్ అప్నియా, స్లీప్ హైజాన్ సమస్యలతో వస్తున్నారు. సరైన జీవన్శైలిని పాటించాలి. అధిక గురకతో ఊపిరి ఆడక ఉలిక్కిపడే నిద్రలేచేవారు ప్రాణాయామం చేయాలి. వీలైతే పడుకునే అరగంట ముందు గోరువెచ్చని పాలు తీసుకోవచ్చు.

– డాక్టర్ మల్లికార్జున రావు, ప్రొఫెసర్, రుయా మానసిక వైద్య విభాగం,

ఏం చేయాలి..?

- బరువును నియంత్రణలో పెట్టుకోవడం
- మంచి నిద్ర కోసం పడక గదిని సౌకర్యంగా ఉండేలా చూసుకోవాలి
- నిద్రపోయే రెండు గంటల ముందు టీవీ, చరవాణిలు పక్కన పెట్టాలి
- ఒత్తిడిని దరిచేరనీయకూడదు. ఉపశమనం కోసం మనసుకు నచ్చిన పనిలో నిమగ్నమవ్వాలి
- వ్యాయామంతో మంచి నిద్ర పడుతుంది.
- కుటుంబ సంబంధాలు ముఖ్యం.

అదివో.. అల్లదివో..

శేషాచలం అటవీప్రాంతం అరుదైన వృక్ష సంపదకు నిలయంగానే కాకుండా సహజసిద్ధమైన కొండలకు ప్రసిద్ధిగాంచింది. అందులో రెండో ఘాట్ రోడ్డులోని అఖరు మలుపు వద్ద ఉన్న కొండపై శ్రీవారి సహజ శిలాస్వరూపం భక్తులను ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతంలో స్థానికులు కొందరు వెళ్లి అభిషేకాలు చేయడం, మాలలు వేయడం చేసేవారు. అయితే కొండపైకి వెళ్లడం ప్రమాదకరం కావడం, సహజశిలా స్వరూపం దెబ్బతినే అవకాశం ఉండటంతో తితిదే భక్తుల ప్రవేశాన్ని నిషేధించింది. వాహనాల్లో కొండపైకి వచ్చే భక్తులు సమీపంలో దిగి శ్రీవారి సహజ శిలాస్వరూపానికి నమస్కరించుకుని తిరుమలకు చేరుకోవడం ఇప్పటికీ కొనసాగుతోంది.

- న్యూస్‌టుడే, తిరుమల

ప్లాంటు ఉన్నా.. ప్రాణవాయువు కరవు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: కుప్పం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రెండు ఆక్సిజన్ ప్లాంట్లు ఉన్నా.. ప్రాణవాయువు కరవైంది. కుప్పం వంద పడకల ఏరియా ఆస్పత్రికి గ్రామీణ ప్రాంతాల నుంచి రోగులు తరలివస్తుంటారు. వారి సౌకర్యార్థం 2017లో ఆస్పత్రిని ఆధునికీకరించారు. అత్యవసర సమయాల్లో రోగులకు ఆక్సిజన్ అందించేందుకు రూ.లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన రెండు ఆక్సిజన్ ప్లాంట్లు ప్రస్తుతం వినియోగానికి దూరంగా ఉన్నాయి. ఫలితంగా ప్రైవేటు ఆక్సిజన్ సిలిండర్లను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

నీరుగారిన లక్ష్యం..

కొవిడ్ సమయంలో కుప్పం ఏరియా ఆస్పత్రికి ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆక్సిజన్ ప్లాంటును ఏర్పాటు చేశారు. దీంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం మరో ప్లాంటును మంజూరు చేసింది. వైకాపా హయాంలో ఎన్టీఆర్ ట్రస్టు ఇచ్చిన ఆక్సిజన్ ప్లాంటును వినియోగించక అధికారులు నిర్లక్ష్యం చేశారు. నెలల తరబడి అది మూలకు చేరడంతో మరమ్మతుకు గురైంది. రోగులకు ఆక్సిజన్ కోసం ప్రైవేటు వ్యక్తుల నుంచి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి. నెలల తరబడి పరిస్థితి ఇలానే ఉన్నా అధికారులు పట్టించుకోకపోవడంతో నిధులు అధికంగా ఖర్చయ్యేవి.

నెలల తరబడి ప్రైవేటు ఆక్సిజన్

మూతపడిన ఆక్సిజన్ ప్లాంటు

ఉన్నతాధికారులకు నివేదించాం..: విజయకుమారి, ఆస్పత్రి సూపరింటెండెంట్

ఆక్సిజన్ ప్లాంట్ల పరిస్థితిపై ఉన్నతాధికారులకు నివేదించాం. టెక్నీషియన్లు వచ్చి మరమ్మతులు చేశారు. అయినా ప్లాంటు నుంచి ఆక్సిజన్ పంపింగ్ తక్కువగా వస్తోంది. మరలా మరమ్మతు చేయించి త్వరలో అందుబాటులోకి తీసుకొచ్చేలా చూస్తాం.

ముక్కంటి సేవలు సులభతరం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీజ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి సేవలు మరింత సులభతరంగా భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఆలయ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. సుదూర ప్రాంతాల నుంచి ఇక్కడ ఆలయ సందర్శనకు వచ్చే భక్తుల సౌకర్యార్థం వాట్సప్ ద్వారా సేవలను పొందే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఈవో బాపిరెడ్డి తెలిపారు. యాత్రికుల సేవలు, ప్రసాదాలు, దర్శనం, వసతి సౌకర్యం నమోదు చేసుకొనేందుకు ఇప్పటికే https://www.aptemples.org వెబ్‌సైట్లు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వివరించారు. భక్తుల ఆధార్‌కార్డ్ ఇతర వివరాలకు కౌంటర్‌లో పరిశీలించిన అనంతరం వారిని సేవలకు అనుమతించనున్నట్లు ఈవో తెలిపారు.

టికెట్ బుకింగ్‌కు వాట్సప్ నంబరు: 95523 00009

రూ.130 కోట్ల చెల్లింపునకు అడ్డంకులు

చిత్తూరు (వ్యవసాయం), న్యూస్‌టుడే: గతంలో చేపట్టిన నీరు చెట్టు పనుల బిల్లుల చెల్లింపునకు సాంకేతిక సమస్యలు అడ్డంకిగా మారాయి. రెండు నెలలుగా చెల్లింపుల ప్రక్రియ పూర్తిగా ఆగిపోయింది. 2014-19 మధ్య పెద్ద ఎత్తున చెరువుల పునరుద్ధరణ, చెక్‌డ్యామ్‌ల పనులు చేపట్టారు. అప్పట్లో కొంత మేర బిల్లుల చెల్లింపులు చేశారు. తర్వాత వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఐదేళ్లలో ఒక్కపైసా చెల్లించలేదు. దీంతో గుత్తేదారులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చాక.. మే నెలలో నామమాత్రంగా మంజూరు చేయగా జిల్లాలో సుమారు రూ.130 కోట్లు చెల్లించాల్సి ఉంది. ఈ ప్రక్రియను సీఎఫ్ఎంఎస్ నుంచి నిధి పోర్టల్ సాఫ్ట్‌వేర్‌కు మార్చారు. రెండు ఈ పోర్టల్‌లో బిల్లులు అప్‌లోడ్ కావడం లేదు. సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నట్లు ఆ శాఖ అధికారులు చెబుతున్నారు. రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన రావడం లేదన్నారు.

పుస్తకం దిద్దిన జీవితం



తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: ఫ్యాషన్, ట్రెండ్ అని టాటూలు వేయించుకునే వారి మధ్య.. పుస్తక పఠనం ద్వారా కలిగే చైతన్యం, జ్ఞానం ప్రాధాన్యాన్ని అందరికీ తెలియజేయాలని వినూత్నంగా ఆలోచించారు శ్రీపద్మావతి మహిళా వర్సిటీ ఎమ్మెస్సీ క్లినికల్ సైకాలజీ విద్యార్థిని లోకపావని. ఒకవైపు తెరచిన పుస్తకం.. మరోవైపు ఆ పుస్తక పుటల నుంచి ఆకాశానికి ఎగురుతున్న పక్షుల చిత్రాన్ని ఆమె తన చేతిపై టాటూగా వేయించుకున్నారు. ఆమె ఇంకేమంటున్నారంటే..

మందులా పని చేసింది..

నాలోని సమస్యలు సరిదిద్దుకోవడానికి పుస్తకం నాకు మందులా పనిచేసింది. నాన్న క్యాన్సర్‌తో చెన్నైలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. నన్ను నేను ఓదార్చుకోవడానికి చెన్నై ఫుట్‌పాత్‌పై దొరికే పుస్తకాలు కొని చదివేదాన్ని. అలా అక్కడ దొరికిన 'ట్యూస్‌డే విత్ మోరీ' పుస్తకం నా జీవితంలో చాలామార్పులు తెచ్చింది.

బహుమతులుగా ఇచ్చా: వివాహాలు, పుట్టినరోజులు, ఇతర శుభకార్యాలకు వెళ్తే పుస్తకాలే బహుమతిగా ఇస్తా. నేను చదివిన దాదాపు 500 పుస్తకాలను నా స్నేహితులు, బంధువులు, విద్యార్థులకు పంచా. భవిష్యత్తులో తిరుపతిలో ఒక బుక్ హబ్ ఏర్పాటు చేయాలని ఉంది.

గండ్లు పూడ్చరు.. కడగండ్లు తీర్చరు

పలమనేరు నియోజకవర్గం పెద్దపంజాని మండలం బొమ్మరాజుపల్లె పంచాయతీ పరిధిలోని ముద్దల చెరువు కట్ట మొంథా తుపాను సమయంలో కుంగిపోంది. అధికారులు తాత్కాలిక మరమ్మతులకు సరిపెట్టారు. భారీ వర్షాలు కురిస్తే మరోసారి కట్ట పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇదే జరిగితే పలమనేరు-అప్పినపల్లె మార్గంలోని 100 గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోతాయి.

చెరువులకు మరోసారి దిత్వా తుపాను ముప్పు

పుత్తూరు, చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రైతాంగం అధికంగా చెరువులు, బోర్లు, బావుల మీదే ఆధారపడి సాగు చేస్తుంటారు. ఈ చెరువులన్నీ గతంలో సంస్థానాలను పాలించిన రాజులు నిర్మించినవే. వీటి నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో గట్లు బలహీనపడుతున్నాయి. భారీ వర్షాలు కురిస్తే గండ్లుపడి నీరంతా వృథా అవుతోంది. ఏదైనా జరిగితే తాత్కాలిక మరమ్మతులతో చేతులు దులుపుకొంటున్నారు. మొంథా తుపాను సమయంలో పడిన గండ్లు చాలాచోట్ల ఇప్పటికీ అలాగే ఉన్నాయి. భారీ వర్షాలు కురిస్తే నీటిని నిల్వ చేసుకోలేని పరిస్థితి.

బొమ్మరాజుపల్లెలో ముద్దలచెరువుకు కట్టకు తాత్కాలిక మరమ్మతులు

చిత్తూరు జిల్లాలో ఇలా..

మొత్తం చెరువులు:	1880
మొంథాతో దెబ్బతిన్నవి:	226
మరమ్మతులకు చేసిన ప్రతిపాదనలు:	రూ.6.30 కోట్లు

పొంచి ఉన్న మరో ఉపద్రవం

ఉమ్మడి చిత్తూరులో మొంథా ప్రభావం తక్కువే. దీంతో సుమారు 1500 చెరువుల వరకు నిండాయి. ప్రస్తుతం దిత్వా తుపాను ఉత్తర తమిళనాడులోని కారైకల్, పుదుచ్చేరి వద్ద కేంద్రీకృతమైనట్లు వాతావరణశాఖ అధికారులు చెబుతున్న నేపథ్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం నుంచే వర్షాలు పడుతున్నాయి. దీంతో చెరువులకు ప్రమాదం పొంచి ఉంది. అధికార యంత్రాంగం నష్టం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

4న కార్తిక దీపోత్సవం

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 4వ తేదీన సాలకట్ల కార్తిక పర్వ దీపోత్సవాన్ని తితిదే ఘనంగా నిర్వహించనుంది. సాయంకాలం నేతి వత్తులతో దీపాలు వెలిగించి ఊరేగింపుగా విమాన ప్రదక్షిణం చేస్తూ ఆనంద నిలయంలో శ్రీవారికి హారతి ఇస్తారు. ఈ కారణంగా సహస్ర దీపాలంకార, పౌర్ణమి గరుడ సేవలను తితిదే రద్దు చేసింది.

104FM Tirupati ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశి వాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - రా॥ 7
# హాష్‌టాగ్	రా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008555167, 9154991499

చరవాణి హ్యాక్‌చేసి రూ.12.05 లక్షల తస్కరణ

డక్కిలి, న్యూస్‌టుడే: చరవాణిని హ్యాక్‌చేసి బ్యాంకు ఖాతాలోని రూ.12.05 లక్షలను సైబర్ నేరగాళ్లు దోచుకోవడంతో బాధితుడు శనివారం పోలీసులను ఆశ్రయించాడు. దిగువ లింగసముద్రం గ్రామానికి చెందిన అత్తి భార్గవ శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివ శంకర్‌రావు తెలిపారు. నెల్లూరు రామలింగాపురంలోని ఓ బ్యాంకులో భార్గవ రూ.13.59 లక్షలు రుణంగా తీసుకుని తన ఖాతాలో ఉంచారు. ఖాతాదారు చరవాణిని హ్యాక్ చేసి 22న నాటికి తొమ్మిది విడతలుగా కలిపి రూ.12.05 లక్షలను సైబర్ నేరగాళ్లు దోచుకున్నారు.

గంటల శబ్దం విన్నాకే భోజనం



ఆరవీటి రామదేవ రాయలు (1617-32) విజయనగర సామ్రాజ్యాన్ని పాలించిన చివరి పాలకులలో ఒకరు. చంద్రగిరి కోటను స్థావరంగా చేసుకొని పరిపాలించారు. ఈయన స్వామి వారికి ఆలయంలో నైవేద్యాలు సమర్పించిన తరువాత.. అక్కడి గంట శబ్దం విన్నాకే భోజనం చేసేవారని చెబుతుంటారు. మరి ఎక్కడో తిరుమల ఆలయంలో మోగిన గంట ఎలా వినిపిస్తుందనే కదా సందేహం.

- స్వామి వారి ఆలయంలో జయ విజయుల వద్ద ఘంటా మండపం ఉంది. ఇప్పటికీ అక్కడ రెండు పెద్ద గంటలున్నాయి. స్వామి వారికి గర్భాలయంలో నైవేద్యాలు సమర్పించే సమయంలో వీటిని మోగిస్తారు. మరోటి కొండపై అవ్వాచారి కోన పైభాగంలో ఉండేది. ఇంకోటి చంద్రగిరి కోటకు సమీపంలో కొండపై కోతి గుండు రాయి సమీపంలో ఏర్పాటు చేశారు. తిరుమల శ్రీవారి ఆలయంలో నైవేద్యం సమర్పించే సమయంలో మొదట మోగించేవారు.. ఆ శబ్దం విని.. అవ్వాచారి కొండపై మోగించేవారు. అది చంద్రగిరి కోట వరకు స్పష్టంగా వినిపించేది. ఈ శబ్దం విని.. కోటపై ఉన్న గంటను కొట్టేవారు. అప్పుడు ఆరవీటి రామదేవరాయలు భుజించేవారని చెబుతుంటారు.

- ఈనాడు, తిరుపతి; న్యూస్‌టుడే, తిరుపతి (తితిదే)

(c) eenadu

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిష్టర్డ్ ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై- 600032, ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలకు పరిపాలనా కార్యాలయం: డి.నెం.3-6-478,4వ అంతస్తు, ఆనంద్ ఎస్టేట్ లిబర్టీ రోడ్డు, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029. వెబ్‌సైట్: www.shriramfinance.in. బ్రాంచ్ కార్యాలయము: డి.నెం.11/58కె, 2వ అంతస్తు, ఓటికె రోడ్డు, చిత్తూరు- 517001

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యస్‌యఫ్‌యల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారము లను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.25.11.2025** న లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాదారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:

1) **జి.భానుప్రసాద్ నాయుడు** తండ్రి భాస్కర్‌నాయుడు, డి.నెం.1-19, తిమ్మోజి పల్లి, బొమ్మసముద్రం, ఐరాల మండలం, చిత్తూరు జిల్లా - 517131
2) **జి.లావణ్య** భర్త భానుప్రసాద్ నాయుడు, డి.నెం.1-19, తిమ్మోజి పల్లి, బొమ్మసముద్రం, ఐరాల మండలం, చిత్తూరు జిల్లా - 517131
3) **కె.విజయకుమార్ నాయుడు** తండ్రి భాస్కర్‌నాయుడు, డి.నెం.1-22, యల్లంపల్లి కలిగిరి, చిత్తూరు జిల్లా - 517124

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.19,23,531/- (పంతొమ్మిది లక్షల ఇరవై మూడు వేల ఐదు వందల ముప్పై ఒక్క రూపాయలు మాత్రమే)
ఋణఖాతా నెం.CHTORTF2302270005 డిమాండ్ నోటీసు తేది: 29.08.2025
ఋణమొత్తం: రూ.25,00,000/- (ఇరవై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)
స్వాధీనం తీసుకున్న తేది: 25.11.2025

స్థిరాస్తుల వివరములు:-

చిత్తూరు జిల్లా, చిత్తూరు రూరల్ సబ్ జిల్లా, తవణంపల్లి మండలం, నెం.62, పట్నం గ్రామ పంచాయతీ మరియు గ్రామలెక్కదాఖలా సర్కారు మెట్ట సర్వేనెం.27-1బి మరియు 27-2బి లోని భూమిన మార్పుచేసి వేసిన ఇంటి లేఅవుట్ ప్లాట్లలోప్లాటు నెం.22 మరియు 25కు హద్దులు: తూర్పు: 30అ. వెడల్పు గల రోడ్డు, పడమర: 25అ. వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.23 & 26లోని స్థలం, దక్షిణం: 30అ. వెడల్పు గల రోడ్డు, ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 90అ. లేదా 27.45 మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 36అ. లేదా 10.98మీ. వెరశి మొత్తం విస్తీర్ణం 3240చ.అ లేదా 360 చ.గ.ఖాళీ స్థలం మాత్రమే

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (**SFL**) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: చిత్తూరు **సం/- అధీకృత అధికారి,**
తేది: 25.11.2025 **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

CHENNAI ANNA NAGAR COOPERATIVE HOUSING SOCIETY LTD

Regd No MSCS /CR /1219/2015
No 7/6, 8Th Main Road, E-Type, Sidco Nagar, Villiwakkam Chennai – 600049

ELECTION GENERAL BODY MEETING NOTICE

Present: Mrs. Rashmi Siddharath Zagade I.A.S
District Collector / Returning Officer

By virtue of the powers vested with me as Returning Officer upon appointment by the Cooperative Election Authority vide their order Election No 83/ 2025-26, dated 30.07.2025, it is hereby notified that there will be an Election General Body Meeting of the Society to Elect 7 (Seven) Directors for the term 2025-30 will be held on 18th January 2026 at CHENNAI ANNA NAGAR COOPERATIVE HOUSING SOCIETY LTD, No 7/6, 8TH Main Road, E-Type, Sidco Nagar, Villivakkam, Chennai – 600049, as per schedule. All the members are requested to attend this Election General Body meeting and they are eligible to contest and vote in the Election as per the Condition laid down in MSCS Amendment Act 2023.

ELECTION PROGRAMME

Attachment of the Order No CEA – 12011/371/2024, dated 30.07.2025, for conduct of Election

(A) General Information

Name of the Multistate cooperative Multipurpose Society	CHENNAI ANNA NAGAR COOPERATIVE HOUSING SOCIETY LTD, No 7/6, 8TH Main Road, E-Type, Sidco Nagar, Villivakkam, Chennai – 600049
Registered No	Regd No MSCS /CR /1219/2015
Returning Officer	Mrs. Rashmi Siddharath Zagade I.A.S
Post for which Election being held	7 Seven (General -4, Women – 2, SC/ST-1) Office Bearers-02 (Chairman-1 & Vice Chairman1)
Area of Operation	Tamil Nadu & Andhra Pradesh
Number of Members	110
Polling Booth	Chennai & Chittoor

(B) Election Programme for Board of Directors

S.No	Particulars	Date	Time
1	Publication of Provisional List of members eligible to vote	15th December 2025 (Monday)	11.00 A.M
2	Time Window for Raising Objection to the Provisional List	16th December 2025 to 20th December 2025 (Tuesday to Saturday)	11.00 A.M to 3.00 P.M
3	Scrutiny of Objection received to the Provisional List (if any)	22nd December 2025 to 26th December 2025 (Monday to Friday)	11.00 A.M to 3.00 P.M
4	Publication of Final List of Members Eligible to Vote	27th December 2025 (Saturday)	11.00 A.M
5	Issue and Filing of Nomination Forms	29th December 2025 to 2nd January 2026 (Monday to Friday)	11.00 A.M to 3.00 P.M
6	Publication of List of Nominations Received	2nd January 2026 (Friday)	5.00 P.M
7	Scrutiny of Received Nomination Forms	5th January 2026 (Monday)	11.00 A.M. onwards
8	Publication of List of Valid Nominations	05th January 2026 (Monday)	5.00 P.M
9	Withdrawal of Nominations	06th January 2026 (Tuesday)	11.00.A.M to 3.00 P.M
10	Publication of final List of Contesting Candidates	06th January 2026 (Tuesday)	5.00 P.M.
11	Date of Polling if necessary	18th January 2026 (Sunday)	8.00 A.M to 2.00 P.M and all those who have entered polling station at 2.00 P.M or before will be allowed to cast vote
12	Counting of Votes	18th January 2026	Immediately after polling
12A	Submission of Form 19 M with recommendation for seeking approval of CEA before declaration of results of BOD	18th January 2026 (Sunday)	
13	Declaration of Results of Board of Directors	27th January 2026 (Tuesday)	After approval of Cooperative Election Authority, New Delhi on Form 19M

(C) Election Programme of Office Bearers

S.No	Particulars	Date	Time
1	Announcement of Election Schedule i Time window for Filing Nomination ii Scrutiny of Nomination Papers iii. Time & Date for Withdrawal iv. Display of List of the conte sting and schedule of Election	28th January 2026 (Wednesday)	After Declaration of Result of Board Members Election
2	Meeting of newly Constituted Board & Publication of List for valid Nominations, Poling (If required)	29th January 2026 (Thursday)	11.00 A.M.
3	Declaration of Results of Election of Office Bearers	After approval of Cooperative Election Authority, New Delhi on Form 19 N	

This Notice issued with the approval of Cooperative Election Authority

Sd/- **Mrs. Rashmi Siddharath Zagade** I.A.S
Date: 17/10/2025 **District Collector / Returning Officer**

బాలికల విజేత బంగారుపాళ్యం జట్టు

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ విజేతలు వీరే

యాదమరి, న్యూస్‌టుడే : పీఈఎస్ పబ్లిక్ పాఠశాలలో రెండురోజుల పాటు నిర్వహించిన ఆరో రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు శనివారం ముగిశాయి. వివిధ జిల్లాల నుంచి మొత్తం 41 జట్లు పాల్గొన్నాయి. బాలుర విభాగంలో పీఈఎస్ పబ్లిక్ పాఠశాల (చిత్తూరు), గుడివాడ మాంటిస్సోరి జట్లు సంయుక్త విజేతలుగా నిలిచాయి. విజయవాడ సిద్ధార్థ పబ్లిక్ పాఠశాల జట్టు మూడో స్థానం సాధించింది. బాలికల విభాగంలో బంగారుపాళ్యం జట్టు విజేతగా నిలవగా, పీఈఎస్ పబ్లిక్ పాఠశాల జట్టు రన్నరప్ సాధించింది. మదనపల్లె వశిష్ఠ పాఠశాల జట్టు మూడో స్థానం కైవసం చేసుకుంది. విజేతలకు బాస్కెట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టి.చంగల్రాయనాయుడు ట్రోఫీ, బహుమతులను అందజేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్, ఉపాధ్యక్షుడు ఎన్.పి.జయప్రకాష్, పీఈఎస్ పాఠశాల డైరెక్టర్ కుమారస్వామినాయుడు, ప్రిన్సిపల్ వై.వి.కృష్ణబాబు, పీఈటీలు అరవింద్, నాగరాజు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలుంటే ఫోన్ చేయండి

చిత్తూరు జడ్పీ, న్యూస్‌టుడే: జిల్లాపై దిత్వా తుపాను ప్రభావం అధికంగా ఉన్న నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఏర్పడితే 08572 233098కు ఫోన్ చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ ప్రసన్నకుమార్ సూచించారు. డిసెంబరు ఒకటో తేదీ వరకు ఫిర్యాదులు చేయొచ్చన్నారు. అవకాశం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి శిక్షణ

చంద్రగిరి, న్యూస్‌టుడే: చంద్రగిరిలోని యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో పురుషులకు రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండిషనింగ్(ఏసీ)ల మరమ్మతులు, సర్వీసింగ్‌పై డిసెంబరు 8 నుంచి 31 రోజులపాటు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ పి.సురేష్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పదోతరగతి చదివిన 19-45 ఏళ్లలోపువారు అర్హులన్నారు. వివరాలకు 79896 80587, 94949 51289, 63017 17672లో సంప్రదించాలని ఆయన కోరారు.

పురస్కారం అందుకుంటున్న నవ్యంత్‌రెడ్డి

ఎలైట్ వరల్డ్ రికార్డ్సులో స్థానం

చిత్తూరు (క్రీడలు), న్యూస్‌టుడే: చిత్తూరు నగరానికి చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి నవ్యంత్‌రెడ్డి ఎలైట్ వరల్డ్ రికార్డ్సులో స్థానం సంపాదించాడు. చిత్తూరుకు చెందిన వైద్యులు నిరంజన్‌రెడ్డి, రోజాప్రియ కుమారుడు నవ్యంత్‌రెడ్డి వేలూరులోని ఫిట్టీ ఇంటర్నేషనల్ పాఠశాలలో చదువుతున్నాడు. సదరు సంస్థ సైన్స్ పాఠ్యాంశంలో నిర్వహించిన మౌఖిక పరీక్షలో నిర్వచనాలు, సూత్రాలను వేగంగా చెప్పి గతంలో ఉన్న 900 పాయింట్ల రికార్డును అధిగమించి 923 పాయింట్లు సాధించాడు. సంస్థ ప్రతినిధి శ్రీనివాసన్ పురస్కారం అందజేశారు.

భర్తపై హత్యాయత్నం

భార్య, ప్రియుడి అరెస్టు

పలమనేరు, న్యూస్‌టుడే: భర్తను చంపేందుకు యత్నించిన భార్య, ప్రియుడిని అరెస్టు చేసిన ఘటన మండలంలో శనివారం చోటుచేసుకుంది.

శిల్ప

ఎం.వెంకటేష్

ఎస్సై స్వర్ణతేజ వివరాల మేరకు... మండలంలోని కోతిగుట్టకు చెందిన సి.వెంకటేశులు ఆర్మీలో పని చేస్తున్నారు. ఇతని భార్య శిల్పకు నూనెవారిపల్లెకు చెందిన ఎం.వెంకటేష్‌తో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ విషయం భర్తకు తెలియడంతో ఆమె ప్రియుడితో కలిసి హత్యకు యత్నించారు. ఈ ఏడాది మే 16న భర్తపై వేడినూనె పోసి ప్రియుడితో పరారైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు అప్పట్లో కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి తప్పించుకు తిరుగుతున్న నిందితులను పోలీసులు శనివారం అరెస్టు చేశారు.

నా కంటే నీకు భోజనమే ఎక్కువా..?

భర్తపై కోపంతో పురుగుమందు తాగి భార్య ఆత్మహత్య

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: కడుపునొప్పి ఎక్కువగా ఉంది.. ఆస్పత్రికి తీసుకెళ్లమని భర్తను అడగ్గా.. త్వరగా తీసుకెళ్లలేదనే కోపంతో భార్య మనస్తాపానికి గురై పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రాయలపేట పంచాయతీ వడ్డేపల్లెలో చోటుచేసుకుంది. వివరాల మేరకు.. కర్ణాటకలోని కేజీఎఫ్ తాలూకా జీడీమాకులపల్లెకు చెందిన అరుణ(34)కు.. పెద్దపంజాణి మండలం వడ్డేపల్లెకు చెందిన సుబ్రహ్మణ్యంతో 14 ఏళ్ల కిందట వివాహమైంది. వీరికి ఇద్దరు కుమార్తెలు. శుక్రవారం మధ్యాహ్నం అరుణకు కడుపునొప్పి రావడంతో భర్తను ఆస్పత్రికి తీసుకెళ్లమని కోరింది. భోజనం తిని వెళ్దామని చెప్పగా.. నా ప్రాణం కంటే నీకు భోజనం ఎక్కువా..? అంటూ కోపంతో పురుగుమందు తాగారు. గుర్తించిన భర్త పలమనేరు ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు. శనివారం పెద్దపంజాణి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా Pioneer's కెఫిన్ లేని ఖర్జూరా గింజల కాఫీ, ఇన్‌స్టెంట్ ఎనర్జీ ఖర్జూరా పౌడర్ ప్రోడక్ట్స్‌లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారీగా అన్ని జిల్లాలలోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 9121657059, 9347727294

BUSINESS OFFER

ఆరోగ్యము వ్యాపారము సంపాదన ఈ మూడింటిని అధికముగా గల మా సంస్థ నందు ఏలాంటి పెట్టుబడి లేకుండా పనిచేయుటకు వ్యాపార భాగస్వాములు కావలెను. Ph;7989636905

స్త్రీ/ పు చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్స్‌డ్ ప్రాఫిట్ పొందండి! ✆ 7013203996/ 7013544075.

WANTED

నెల్లూరు సిటిలో మిలాన్ లైఫ్‌స్టైల్ బిల్డింగ్ ట్రంకు రోడ్డు నందు 4000 SFT గ్రౌండ్ ఫ్లోర్ ఉన్నది. మల్టి బ్రాండ్ స్పోర్ట్స్ ఫ్రాంచైస్ కావలెను. ✆ 77803 80268, 93986 44232

FOR SALE

మంచి రన్నింగ్‌లో వున్న కంప్యూటర్స్ షాప్ మొత్తం స్టాకుతో అమ్మబడును. 18-20 లక్షల స్టాకు వుంది. నెలకు 30-40 వేల రూ. ఆదాయం కలదు. సేల్స్ & సర్వీసింగ్ షాప్ రెంట్ మంచి సెంటర్. (నా ఆరోగ్యం బాగోలేక ఇస్తున్నాను) లేదా 50% షేర్ ✆ 73305 41676 తిరుపతి

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

COMPUTER PRODUCT & SERVICES

కొత్త కంప్యూటర్లు రూ. 22-28 వేలు, 1 సం. వారంటీతో UPS ఫ్రీ. సెకండ్స్, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్స్ తక్కువ ధరలకు 3 నెల వారంటీతో పాతవి అప్‌గ్రేడ్, ఎక్సేంజి కొనబడును. ఉద్యోగస్తులకు 50% ఇన్‌స్టాల్‌మెంట్స్. SV కంప్యూటర్స్, తిరుపతి ✆ 83318 57429/ 83175 09381

EDUCATION

LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/ Lateral Entry. ✆93812 87629.

FINANCIAL SERVICES

All Type of Funds (Direct): Mortgage (any prop) Project with Subsidy, Startup, Chew Fin, Npa, Takeover. Low Int. ✆ 9019388175

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్: 7331161999/ 9851595951

PROFESSIONAL SERVICES

సొసైటీలు - NGOs ఎడ్యుకేషనల్ సొసైటీలు సేవా సంస్థలు గుడి, చర్చి, మసీదు కమిటీలు మహిళామండలి గ్రామసంఘాలు యూత్ అసోసియేషన్స్ అపార్ట్‌మెంట్ అసోసియేషన్స్ వెల్ఫేర్‌సొసైటీలు సేవా ఫౌండేషన్స్ ట్రస్టులు కొత్తగా డాక్యుమెంటేషన్ రిజిస్ట్రేషన్స్ కొరకు పాతవి రెన్యువల్స్ మిని ట్స్ వ్రాయుటకు ఆడిట్‌లు IT రిటర్న్స్ FCRA ఆన్‌లైన్ సర్వీసులు చేయుటకు సలహా సూచనల కొరకు సంప్ర: శ్రీభాస్కర్ ఏజెన్సీస్ 9100037369

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

GENERAL

తిరుపతి పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో ఇంటి స్థలాలు, అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ మరియు ఖాళీ సైట్లు అమ్మాలన్నా, కొనాలన్నా సంప్ర: 97030 50098, 78932 33230.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు 93999 55545.

FLAT FOR SALE

GENERAL

తిరుపతి - పద్మావతి కళ్యాణ మండపం వెనుక నారాయణపురంలోని మహాలక్ష్మి రెసిడెన్సీలో 3 BHK తూర్పు ముఖం, 1900 sqft ఫ్లాట్ అమ్మబడును. ✆ 81062 18440.

LAND FOR SALE

GENERAL

Land For Sale: 20.4 ఎకరాల పొలం అమ్మబడును. శ్రీకాళహస్తి నుండి 10 Km, చెన్నై రోడ్. 94441 74822, 98400 37133, 79048 25478.

తిరుపతి, తుమ్మలగుంట, ఉప్పరపల్లి గ్రామం ఆనుకొని 50 సెంట్లు భూమి అపార్ట్‌మెంట్ నిర్మాణానికి అనుకూలమైనది అమ్మబడును. ✆ 72078 78246.

శ్రీకాళహస్తి సమీపంలోని పొయ్యి గ్రామం, హైవే రోడ్డుకి ఆనుకొనివున్న 60 సెంట్లు భూమి అమ్మబడును. Contact: 9652892176.

శ్రీకాళహస్తి నుండి తడ హైవే రోడ్డుకి 2.5km, మట్టి రోడ్డుకి 76 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి గలదు, కెనాల్ వాటర్, బోర్ సౌకర్యం, కొబ్బరి తోటలకు అనుకూలం. 12.5L/ Acre. 98490 55557.

PLOT FOR SALE

GENERAL

తిరుపతి-చంద్రగిరి రోడ్డు విద్యానగర్ కాలనీలో మరియు తాటితోపుకు అనుకొనివున్న సాయివెంకటేశ్ నందు రెండు తుడా అప్రూవ్డ్ ప్లాట్లు కలవు ✆ 9247152500

Tirupati-Avilala area Near Highway, 40 Ank (30X48) South Facing plot 70L, Price Negotiable ✆ 8317588227, 9885450445.

తిరుపతి, మంగళం శేషాచల హిల్ వ్యూ లేఅవుట్ ఫేస్1లో 40 అ.రోడ్డుకు E/F ప్లాట్ అమ్మకమునకు కలదు. direct parties. 91006 78186.

శ్రీకాళహస్తి, తొండమనాడు దగ్గర తుడ అప్రూవల్ ప్లాట్లు పూర్తి డెవలప్‌మెంట్‌తో అన్ని డాక్యుమెంట్లతో అమ్మబడును. Con: 95027 76981.

తిరుపతి- కరకంబాడి- కడప NH సమీపం, తుడా అప్రూవ్డ్ ఓపెన్‌ప్లాట్ సేల్. శ్రీకర గార్డెన్స్, ప్లాట్ నెం. 54 (55x31 అ) తూర్పు ముఖం, 40 Ft రోడ్. 97014 63029.

తిరుపతి -A రంగంపేట మోహన్‌బాబు స్కూల్ వెనుక 30x44 అం॥ ఈస్ట్/ వెస్ట్ ఫేసింగ్ ప్లాట్స్ అమ్మబడును. ✆ 73828 81119, 90147 27359.

తిరుపతి - చంద్రగిరి టౌన్‌లో మెయిన్‌రోడ్‌కు ఆనుకొని హౌస్ - విల్లా - హోమ్‌స్టే & అపార్ట్‌మెంట్ కట్టుకునే TUDA అప్రూవల్ కొత్త వెంచర్‌లో కమర్షియల్ - రెసిడెన్షియల్ - ఇన్వెస్ట్‌మెంట్ కొరకు 100% వాస్తు Plots అమ్మబడును. సంప్ర॥ 9505502346

ఏర్పేడు to వెంకటగిరి రోడ్డు పల్లం నందు అప్రూవల్ కల్గిన 36.66 అంకణాల ప్లాట్ కేవలం రూ. 6,25,000/- మాత్రమే. ✆ 80997 85333.

తిరుపతి హీరో షోరూం ఎదురుగా కొత్త రోడ్డు దగ్గర H.N.లేఔట్లో 30x60 ఈస్ట్‌ఫేస్ రోడ్డుకి 2వ ప్లాట్ అమ్మకానికి కలదు ✆ 9032123809.

పుత్తూరు గోవిందపాళ్యంలో NGO కాలనీ USM నగర్‌లో సౌత్ ఈస్ట్ ప్లాట్ No: 20, 1733 Sft, సౌత్ వెస్ట్ ప్లాట్ No: 41, 2114 Sft, ఈస్ట్ & వెస్ట్ ఫేస్ ప్లాట్ No: 46, 1917 Sft, వెస్ట్ ఫేస్ ప్లాట్ No: 37, 1525 Sft ఇళ్ల ప్లాట్స్ అమ్మబడును ✆ 98490 77696.

LEASE/ RENT

GENERAL

Tirupati, Mangalam, Karakambadi Road RTC Depo Road, Front 60 feet Road, 1200 Sft for Godown Purpose. Pls Con: 9652441555

తిరుపతి, చెర్లోపల్లి వద్ద HP పెట్రోల్ బంక్ ఎదురుగా 45x55 కొలతలు గల గోడౌన్ అద్దెకి ఇవ్వబడును. సంప్ర: 94400 78441, 97097 97972.

TO LET

TIRUPATHI - Hare Krishna Road, Opp: SBI Bank, 1st Floor - 800 sqft. N/F Lift, Parking. Rent For Clinics, Office, Commercial. ✆ 63040 94712.

2 BED ROOM Flats Available B-Block Manohari Residency Opp: to Chillies Air Bypass Road, Tirupati. ✆ 94410 43476.

Scientific Warehouses with FCI Specification of 13500 Sqft, each 2 Warehouses totalling 27000 Sqft are readily available for Occupation for rent at adjacent national highway near tothe International Airport at Renigunta. PCR Warehousing Ltd, D.No.3-147, Guravarajupalli, Tirupati- Srikalahasti Road, Renigunta- 517520, Chittoor Dist, AP. Contact: 98490 46567, 98499 82900. Email: pcrayulu@gmail.com & pcrwhltd@gmail.com, web: www.pcrwarehousingltd.com

2400 Sft గోడౌన్ (37X61) & వాచ్‌మెన్ రూం (10X10) బాడుగకు ఇవ్వబడును. RC రోడ్, అవిలాల పార్క్ ఎదురుగా, తిరుపతి ✆ 85200 38198, 80740 25167.

కొత్తగా కట్టిన ఫ్లాట్స్‌లలో 2BHK ఫ్లాట్స్ అద్దెకు ఇవ్వబడును. (E/W) మల్లంగుంట శ్రీచైతన్య కాలేజి దగ్గర అవిలాల తిరుపతి ✆ 8331857429.

తిరుపతి పద్మావతిపురం SBI పక్కన 1BHK, 2BHK మరియు షాపు/ఆఫీసు/గోడౌన్ బాత్‌రూమ్ సౌకర్యంతో అద్దెకు కలదు ✆ 9392791325.

JOBS

తిరుచానూరులోని మా ఇంటివద్ద వున్న అమ్మను రాత్రిపూట చూసుకొనుటకు అనుభవం కల్గిన మహిళ కావలెను. జీతం: 12000 -15000. ✆ 94418 86594.

హైదరాబాద్‌కు చెందిన Spices కంపెనీకు మీ ఏరియాలో ఉంటూ ప్యాకింగ్ పని చేయుటకు స్త్రీలు కావలెను. అర్హత: 10th - ఇంటర్. 98482 73215.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

WANTED Faculty for Coaching Centre @ Tirupati 1. SSC Arithmetic, 2. English High & Grammar 3. General Studies. Ph: 83329 12328.

A Premier Construction Firm is highly Exp. Senior Sales & Marketing Executive Specialising in Residential Flats Tirupati Area. Over 5 Yrs Exp in Sales & Marketing ✆ +91-7780641034.

Parinaya Creation's (A Premium Gift Shop for All Occasions) Wanted Cashier with Computer Billing Knowledge is Must ✆ 63009 00677, 79934 34242

Parinaya Creation's (A Premium Gift Shop for All Occasions) Wanted Sales Girl/Boy with Good Communication Skills ✆ 63009 00677, 79934 34242.

Gynic OT experienced nursing staff with 2-5 years. Qua: B.Sc Nursing/ GNM. Timings 7 am to 4 pm. Ph: 86862 05595/ 94932 22384.

Wanted Teachers & Watchmen Higher Maths & Biology Sal:30K-35K. Primary all Subjects Sal: 15K-20K, RTS Olympaid School, Mangalam, TPT ✆ 9392322270, 7893113557.

ఎలక్ట్రీషియన్లు కావలెను. APSPDCL పరిధిలో చిత్తూరు, నెల్లూరు, కడప, కర్నూలు & అనంతపురం జిల్లాల్లో వర్క్స్ చేయుటకు ఎలక్ట్రీషియన్లు, హెల్పర్లు, సూపర్‌వైజర్లు కావలెను. జీతం 20K To 30K. Con: 73307 05344, 089131 41574.

Required: Farm Manager. Farm on the Cuddapah–Tirupati Highway seeks a dynamic, experienced Farm Manager with strong farming knowledge. Must manage daily operations independently, supervise day-to-day farm activities, and ensure smooth operations. Staying on-site or daily commute required. Email: kadapafarm2025@gmail.com WhatsApp (Resumes Only): 9154338979

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూడిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 99490 21122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలీకాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+ వ+ జీతం. ✆ 95736 91122.

రేణిగుంట IFB వాషింగ్ మిషన్ సర్వీస్ సెంటర్ నందు పని చేయుటకు ఇంటర్/ ఐటిఐ చదివిన టెక్నీషియన్స్ (M) & రిసెప్షనిస్ట్ (F) కావలెను. ✆ 79936 69233.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషంట్స్, పిల్లలను చుసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ: 18K ✆96402 58899, 96404 68899

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజిలో ఆడ్మిషన్స్ కొరకు PRO's (Male/Female) కావలెను. సంప్ర: ✆: 8465005959.

ఆఫీస్‌లో పనిచేయుటకు స్త్రీ/పు కావలెను. కంప్యూటర్స్ నాలెడ్జి వున్న, ఇంటర్ - డిగ్రీ వరకు చదువుకున్న వారు సంప్ర SV మ్యారేజిలింక్స్ తిరుపతి ✆ 8331857429

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మండలంలో పనిచేయుటకు ఫ్రిడ్జ్, వాషింగ్ మెషిన్, టీవీ & ఇతర హోమ్ అప్లయెన్సెస్ ప్రొడక్ట్స్ లో సేల్స్ & సర్వీస్ అనుభవం గలవారు కావలెను, కనీసం 10 సం అనుభవము గలవారు మాత్రమే apply చేయండి. Garuda Mart India Pvt Ltd ✆ 93640 99698, 93534 00245.

Exp. మాస్టర్స్(జీ: 30K) & వెయిటర్స్(జీ:12K) కావలెను. ఫ్రీ భోజనం + వసతి. హోటల్ శరవణ భవన్, తిరుచానూరు ✆ 7093543337, 8897940639.

రామకృష్ణ బిల్డర్స్, Hyd, Vja న్యూడిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల స్టాఫ్ కావలెను. భోజనం వసతి, మంచి జీతం. ✆ 94918 21122, 94916 51122.

ప్రభుత్వ పాఠశాలల్లో అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో Vocational Faculty కావలెను, జీ: 28000, అన్ని కాంట్రాక్ట్ ఉద్యోగాలకు # 98487 71117, 98498 48817

తిరుపతి సిటీస్‌లో ఆటోగేర్ వెహికల్స్ డ్రైవ్ చేయుటకు లైసెన్స్ కల్గిన డ్రైవర్ కావలెను. బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్ కల్గిన వారికి ప్రాధాన్యత ✆ 9849046681

నెల్లూరులోని ప్రముఖ మాల్‌లో క్రింది సిబ్బంది కావలెను. లాండ్రీ సూపర్‌వైజర్ : ఆటోమేటిక్ వాషింగ్ మిషన్‌లో యూనిఫారమ్స్ వాషింగ్, ఇస్త్రీ చేయుటలో మంచి అనుభవము ఉండవలెను. సెక్యూరిటీ సూపర్‌వైజర్, సెక్యూరిటీ గార్డ్స్: ఎత్తు: 5'8 ft (పురుషులు), 5'4 ft (స్త్రీలు) అనుభవజ్ఞులకు ప్రాధాన్యము. వయస్సు: 25-35 సంవత్సరాలు. మంచి జీతం, PF, ESI, గ్రాట్యూటీ, వార్షిక బోనస్ ఇవ్వబడును. దూరప్రాంత అభ్యర్థులకు ఉచిత బ్యాచిలర్ వసతి, భోజనం కలదు. ✆79977 33000, 79977 66000

WANTED

తిరుపతిలో ప్రముఖ ఎలక్ట్రానిక్స్ షోరూమ్ HS Enterprises నందు పనిచేయుటకు
★ AC Technicians-6 Salary:18,000- 20,000
★ AC Technician Helpers-06 Salary:12,000- 15,000
★ Auto Drivers-02 Salary:15,000- 18,000
అక్కారంపల్లి రోడ్, తిరుపతి
8008803316

DRIVERS

కాంపర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ॥ 25K/- కంపెనీలో హెల్పర్స్ జీ॥ 15K/- కా॥. RK ఎంటర్‌ప్రైజెస్. 9666500009/ 9666300009

SECURITY GUARDS

Wanted Security Guards age 30-50Yrs, Good Salary with weekly off, For all over andhra. ✆ 9100058959, 9618508494.

HEALTH & CARE — ఆరోగ్యమే మహాభాగ్యం

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్, యూరాలజీ & ఐవిఎఫ్ సెంటర్, 548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. 0877-2220244, 7659077770. కిడ్నీలో రాళ్ళు? ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్లు, కోత లేకుండా చికిత్స. కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు. యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపి, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్. Dr. K.HARSHA MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS CONSULTANT UROLOGIST & ANDROLOGIST

CARDIOLOGY

వెంకటరమణ హార్ట్ & మెటర్నిటీ హాస్పిటల్. డి.నెం. 10-3-206/ఎ3/ఎ, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. 0877-2258183, 9490109100. ప్రముఖ గుండె వైద్య నిపుణులు డా॥ సి.వెంకటరమణ ఎం.డి.,డి.ఎం.,(కార్డియాలజీ). ✿ సంపూర్ణ గుండె చికిత్స ✿ ఇసిజి, 2డి ఇకో & కలర్ డాప్లర్ ✿ పీడియాట్రిక్ (చిన్నపిల్లలు) గుండె స్కానింగు ✿ టియం.టి, హోల్టర్ ✿ ఏంజియోగ్రామ్, ఏంజియోప్లాస్టీ ✿ పేస్‌మేకర్ ఇంప్లాంటేషన్ ✿ వెంటిలేటర్ సదుపాయం ✿ 24 గం॥ ఐసియు. ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డా॥ ఆర్.నిరుపమ ఎం.బి.బి.ఎస్., డిజిఓ ✿ స్త్రీలకు & ఆడోలెసెంట్ కేర్ క్లినిక్ ✿ పిల్లలు లేనివారికి చికిత్స ✿ నార్మల్ డెలివరీ & సిజేరియన్ ఆపరేషన్లు ✿ అల్ట్రాసౌండ్ స్కానింగ్ ✿ ల్యాపరోస్కోపి & క్రయోథెరపి. EHS, WJHS, ALL TYPES OF INSURANCES AVAILABLE APSPDCL ప్రభుత్వ ఉద్యోగస్తులకు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. 24 గంటలు ఎమర్జెన్సీ, ICU Cathlab, CTOT, Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

సూర్య మల్టీ స్పెషాలిటీ & ఎమర్జెన్సీ హాస్పిటల్. చెస్ట్, అలెర్జీ & గైనకాలజీ. ★ఊపిరితిత్తులు, ★ఆస్తమా ★నెమ్ము ★ఇ.ఎన్.టి., 24 గంటల అత్యవసర కేసులు చూడబడును. డా॥ ఎస్.సూర్యప్రకాష్ MBBS, DNB(Pulmonology), DTCD, FCCP. డా॥ బి. మాధవి MBBS, DGO, DNB (OBG & GYN.) రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. అన్ని ఇన్సూరెన్స్ కంపెనీలకు క్యాష్‌లెస్ సౌకర్యం కలదు. 10-13-516, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి 0877-2280567, 2229444, 9247779341

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌సైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

DENTAL

టిటిడి ఉద్యోగస్తులకు శుభవార్త! ఉచిత కన్సల్టేషన్ ఎక్సేరే & దంత చికిత్సలకు రాయితీ ఇవ్వబడును. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. డా॥ ఎం.హేమాద్రి, ఎండిఎస్ మేఘన దంత వైద్యశాల 18-2-91/బి, అశోక్ నగర్, తిరుపతి, ఫోన్: 0877-2248330 6648330, 9963289285

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్ స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల. శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి. గత 20 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా॥ యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్. డా॥ యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు. 0877-2222606 7337556382

HAIR CARE

సూర్య స్కిన్ & హెర్ హాస్పిటల్, 208, కోటకొమ్మల వీధి, Opp: వినాయక స్వామి గుడి, తిరుపతి. ✆ 96666 30626, లేజర్ ట్రీట్‌మెంట్స్, Hair Loss, PRP, Skin Whitening, Pimple, Scar, Nail & Allergy Treatments.

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్. ★ పక్షవాతం, మూర్ఛ వ్యాధి ★ తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి ★ నరములు, కండరముల జబ్బులు ★ మెదడు & వెన్నెముక ఇన్‌ఫెక్షన్ ★ తల, కాళ్లు చేతులు వణుకుట ★ మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు. డా॥ యమ్. సుధాకర్ రావు MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు. 10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నిటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి 0877-2250600 9246770603

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయినారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

రవి న్యూరో & ఎమర్జెన్సీ హాస్పిటల్. 24 గం॥ స్ట్రోక్ కేర్ సెంటర్. పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై సంప్రదించండి. డా॥ రవిశేఖర్‌రెడ్డి, MD, DM (న్యూరో) 576, రెడ్డి & రెడ్డికాలని, తిరుపతి. ✆ 0877-2226668, 9394831151

PSYCHIATRIST

Dr. కె. కవిత, MD (Psy). మానసిక వైద్య నిపుణులు, శ్రీ వేంకటేశ్వర న్యూరో సైకియాట్రి క్లినిక్ మరియు కౌన్సిలింగ్ సెంటర్, (1st Floor, శ్రీ వేంకటేశ్వర ENT హాస్పిటల్) రష్ హాస్పిటల్ వీధి, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 95025 29719.

EENADU THE CLASSIFIEDS WAY — B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి B/W: రూ. 600 Colour: రూ. 800 ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

చిత్తూరు

వినాయకుని సేవలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి

కాణిపాకం, న్యూస్‌టుడే: కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామిని కర్ణాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఉమేష్ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం దర్శించుకున్నారు. రాజగోపురం వద్ద వారికి ఏఈవోలు రవీంద్రబాబు, ధనపాల్, అర్చకులు స్వాగతం పలికారు. మూలమూర్తి దర్శనం అనంతరం స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించారు.

న్యాయమూర్తి జస్టిస్ ఉమేష్‌కు జ్ఞాపిక ఇస్తున్న ఏఈవోలు

గ్రామాల్లో విద్యుత్తు సేవలపై ఆరా

తవణంపల్లె, న్యూస్‌టుడే: విద్యుత్తు సరఫరాకు సంబంధించి వినియోగదారుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ తెల్లగుండ్లపల్లెలో శనివారం పర్యటించారు. రైతులు, ఉపాధ్యాయులు, పంచాయతీ అధికారుల నుంచి వివరాలు ఆరా తీశారు. తెల్లగుండ్లపల్లెను చెర్లోపల్లి ఉప కేంద్రం పరిధిలోకి గ్రామస్థులు మార్చాలన్నారు. అదనంగా సింగిల్ ఫేజ్ నియంత్రికలు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఐరాల క్రాస్‌లోని పైపైల ఉపకేంద్రాన్ని పరిశీలించారు. శాఖ ఇంజినీర్, అధికారులు కృష్ణయ్య, ఆయూబ్‌ఖాన్, ఇస్మాయిల్ అహ్మద్, మునిచంద్ర తదితరులున్నారు.

ప్రతిభకు బహుమతులు

పుత్తూరు మండలంలోని శ్రీచైతన్య పాఠశాలలో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థులపై చదరంగ ప్రభావం' అంశంపై 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉపన్యాసాలు ఇచ్చారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో దీక్షిత, హర్షిత, వెంకటసుదర్శన్ నిలిచారు. హెచ్ఎం శరవణ, ఉపాధ్యాయులు మోహన్, రూపవాణి, మంజుల బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. - న్యూస్‌టుడే, పుత్తూరు

మంజూరై ఏళ్లు.. పూర్తికాని ఇళ్లు

• కనీస సౌకర్యాలు కరవు

ఇవి నంజరపల్లె సమీపంలో నిర్మించిన ఇళ్లు. ఇక్కడ స్థలం బాగున్నా నిర్మాణ వ్యయం కారణంగా అసంపూర్తిగా వదిలేశారు. కొందరు లబ్ధిదారులు అసంపూర్తి నిర్మాణాల్లోనే ఉంటున్నారు.

న్యూస్‌టుడే, పెనుమూరు

నిలువ నీడలేని నిరుపేదలందరికీ గూడు కల్పించడమే తమ లక్ష్యమని గత వైకాపా పాలకులు గొప్పలు చెప్పారు. మాటల వరకు బాగానే ఉన్నా చేతల్లో వారి గొప్పలు లక్ష్యానికి దూరంగా ఉండిపోయాయి. గుట్టలు, కొండల్లో స్థలాలు కేటాయించడంతో లబ్ధిదారులు ఇళ్లు కట్టేందుకు ఇబ్బందులు పడ్డారు. దీంతో ఇప్పటికీ దాదాపు సగం నిర్మాణాలు అసంపూర్తిగానే ఉన్నాయి. గంగాధరనెల్లూరు నియోజకవర్గంలో జగనన్న కాలనీ గృహాల లబ్ధిదారుల కన్నీటి కథ ఇది.

నీరు, దారి లేక అవస్థలు..

పెనుమూరు అంబేడ్కర్ కాలనీ సమీపంలోని కాలనీకి ఇప్పటికీ సరైన మార్గం లేదు. దీంతో తాగునీటి సరఫరా వేళ ఇంటికి చేరుకునేందుకు ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి సరఫరా కరవైంది. వీధి దీపాలు సైతం లేవు. నంజరపల్లె సమీప కాలనీలో పిచ్చి మొక్కలతో అసలు వీధి ఎక్కడ ఉందనే విషయం తెలియని దుస్థితి. ఈ పరిస్థితి నియోజకవర్గంలోని చాలా కాలనీల్లో ఉంది.

పనుల పూర్తికి చర్యలు..

కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాం. ప్రతి వారం సాంకేతిక సహాయకులతో సమీక్షిస్తున్నాం. మౌలిక వసతుల కల్పనకు గృహనిర్మాణ శాఖ పరిధిలో ఉండదు. ప్రస్తుతం ఆయా శాఖలకు అప్పగించడంతో వారే చర్యలు తీసుకోవాలి. పక్కాగృహాలు పూర్తిచేసుకుంటే నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం.

-ఎం.శ్రీధర్‌రాజు, ఇన్‌ఛార్జి డీఈఈ

నియోజకవర్గంలోని వివరాలు | మంజూరైన ఇళ్లు: **2,832** | పూర్తయినవి: **1,632** | వివిధ స్థాయిల్లో ఉన్నవి: **1,200**

విద్యార్థినికి ధ్రువపత్రం ఇస్తున్న ప్రిన్సిపల్ కుమార్

సాంకేతికతతో భవితకు మేలు

పుత్తూరు, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతికతను విద్యార్థులు అందిపుచ్చుకుంటే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని బెంగళూరు ఐఐటీ అడ్వాన్స్‌డ్ అవియానిక్స్ డిస్‌ప్లే సిస్టమ్స్ ఫ్యాకల్టీ డాక్టర్ ప్రేమకుమార్ అన్నారు. పిళ్లారిపట్టు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్, ఏఐ, వీఎల్ఎస్ఐ, సాఫ్ట్‌వేర్ ఇన్నోవేషన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. పలువురు విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. వివిధ కంపెనీల ప్రతినిధులు ప్రవీణ్, భరత్, తేజశ్రీ, సాయికుమార్, రమణబాబు, సుబ్రహ్మణ్యం, విశ్రాంత ప్రిన్సిపల్ రమణకుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరు పురపాలికలోని అమరం కండ్రిగలో సమస్యలు పరిష్కరించాలని తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఎస్.గోపీకృష్ణ కోరారు. కమిషనర్ నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. సీసీ రోడ్లు, శ్మశానానికి దారి, తాగునీరు, వీధి దీపాలు, అపరిశుభ్రత సమస్యలు పరిష్కరించాలన్నారు. పారిశుద్ధ్య అధికారి మోహన్‌కృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థుల భద్రతకు పెద్దపీట

నగరి, న్యూస్‌టుడే: విద్యార్థుల భద్రతకు పెద్దపీట వేస్తున్నట్లు మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్ వాసుదేవరెడ్డి అన్నారు. నగరిలోని వశిష్ఠ విద్యాలయంలో శనివారం అవగాహన కల్పించారు. పిల్లలను ఇళ్ల నుంచి పాఠశాలకు తరలించే బస్సుల చోదకులు, సహాయకులు ప్రత్యేక భద్రత చర్యలు పాటించాలన్నారు. రెండు రోజులుగా అన్ని విద్యాలయాలు, కళాశాలల్లోని బస్సుల సామర్థ్యాలు పరిశీలించామన్నారు.

స.హ.చట్టంపై అవగాహన

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని డీఆర్వో మోహన్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో శనివారం సమీక్షించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు. ప్రజలు కోరిన సమాచారం సకాలంలో అందించాలన్నారు. విశ్రాంత తహసీల్దార్ రఘుపతి పాల్గొన్నారు.

రక్షణ ఏది సారూ?

చిత్తూరు- ఐరాల ప్రధాన రహదారి తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రవహిస్తున్న గార్గేయ నదిలో వంతెనకు ఇరువైపులా ఎలాంటి రక్షణ గోడ లేక ప్రమాదకరంగా మారింది. నిత్యం వందలాది వాహనాలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తాయి. ప్రధానంగా రాత్రివేళ ఇటువైపు వచ్చేవారు అప్రమత్తంగా ఉండాలి. పొరపాటున ఆదమరిస్తే ప్రమాదం తప్పదు. స్థానికులు పలుమార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా అక్కడ తాత్కాలికంగా ఎరుపు రంగు రిబ్బన్ కట్టి వదిలేశారు. ఇప్పటికీ శాశ్వత చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. - న్యూస్‌టుడే, ఐరాల

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

? నరసింహాపురం పంచాయతీ అయ్యవారి కండ్రిగలోని ప్రధాన వీధుల్లో దీపాలు వెలగక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. - **పయణి**

● వీధిదీపాలు వెలిగించి సమస్య పరిష్కరిస్తాం. - **సత్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో** - న్యూస్‌టుడే, పాలసముద్రం

వెలిగిన వీధి దీపాలు

స్పందనకు వందనం

పెనుమూరు, న్యూస్‌టుడే: సాయినగర్ కాలనీలో వీధిదీపాలు వెలగడం లేదని ఈనాడులో వార్త ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి సిబ్బంది సహకారంతో శనివారం మరమ్మతు చేయించి సమస్య పరిష్కరించారు.

కాలువలో పూడిక తొలగింపు

పుత్తూరు, న్యూస్‌టుడే: గేటుపుత్తూరులోని పిళ్లారిపట్టు రోడ్డులో మురుగు కాలువ అధ్వానంగా ఉందని 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. పుర కమిషనర్ నాగేశ్వరరావు, పారిశుద్ధ్య అధికారి మోహన్‌కృష్ణ స్పందించారు. సిబ్బందితో కాలువను శుభ్రం చేయించారు.

సేవా పురస్కారం ప్రదానం

లయన్స్ క్లబ్ ఆఫ్ చిత్తూరు గోల్డ్ డైరెక్టర్ పార్థసారథినాయుడు చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపు లభించింది. చిత్తూరు నేచర్ లవర్స్ అసోసియేషన్ విశిష్ట సేవా పురస్కారానికి శనివారం ప్రదానం చేసింది. సంఘ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యక్రమం నిర్వహించి ఆయనకు సత్కారం చేసినట్లు కార్యదర్శి మురళి తెలిపారు. - **న్యూస్‌టుడే, చిత్తూరు (సంతపేట)**

అసంపూర్తి పనులకు మోక్షమెన్నడో..?

కృష్ణసముద్రం వద్ద వేపగుంట- నెడియం రోడ్డు పక్కన గ్రామ సచివాలయ భవన నిర్మాణాన్ని కొన్నాళ్ల క్రితం ప్రారంభించారు. పనులు నేటికీ పూర్తి చేయలేదు. దీంతో ప్రస్తుతం ఆ భవనం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. కొద్దిపాటి నిధులు ఖర్చు చేసి నిర్మాణం పూర్తి చేస్తే వినియోగంలోకి తీసుకురావచ్చు. ఆ దిశగా అధికారులు ప్రయత్నాలు చేయడం లేదని పలువురు వాపోతున్నారు. దీంతో భవనం శిథిలావస్థకు చేరే అవకాశం ఉందని చెబుతున్నారు. - న్యూస్‌టుడే, పుత్తూరు

పుత్తూరులో తుపాను సహాయ కేంద్రం

పుత్తూరు, న్యూస్‌టుడే: కలెక్టర్ ఆదేశాలతో పుత్తూరు పురపాలికలో సహాయ కేంద్రం ఏర్పాటు చేసినట్లు కమిషనర్ నాగేశ్వరరావు శనివారం తెలిపారు. తుపాను నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, లోతట్టు ప్రాంతాలు, శిథిల భవనాల్లో నివాసం ఉంటున్న ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. సమస్యలుంటే 70750 67503కు కాల్ చేయాలని సూచించారు.

భూ సమస్యల పరిష్కారానికి కృషి

చిత్తూరు గ్రామీణం, న్యూస్‌టుడే: భూముల రీసర్వేలో గుర్తించిన తప్పులను సరి చేస్తామని, రైతుల సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామని తహసీల్దారు కల్యాణి అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ.. భూ వివాదాలతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. సిబ్బంది కొరతతో భూ సర్వే, వివాదాల పరిష్కారంలో జాప్యం జరుగుతోందన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు, గ్రామస్థులు

రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

వెదురుకుప్పం, న్యూస్‌టుడే: రైతులు యూరియాకు బదులు పచ్చిరొట్ట పంటలను వినియోగించాలని జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త రామకృష్ణారావు సూచించారు. శనివారం బొమ్మాయిపల్లె, కొమరగుంటలో రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు. వరిలో మోతాదుకు మించి ఎకరాకు యూరియా వినియోగంతో పంట పాడవుతోందన్నారు. ● కేఎంపీపల్లెలో తెదేపా మండలాధ్యక్షుడు మోహన్‌మురళి ఆధ్వర్యంలో రైతులు ప్రభుత్వ పథకాల కరపత్రాలు ఆవిష్కరించారు. నాయకులు శ్రీనాథరెడ్డి, చెంగల్రాయరెడ్డి, వరప్రసాద్ ఉన్నారు. ● బంగారుపాళ్యం: రైతుల శ్రేయస్సే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని తెదేపా మండలాధ్యక్షుడు ధరణీప్రసాద్ నాయుడు పేర్కొన్నారు. మండలంలోని తుంబకుప్పంలో శనివారం రైతన్న- మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల కరపత్రాలు అందజేస్తూ వివరించారు. చిత్తూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, సర్పంచి ఉషశ్రీ, నాయకులు జనార్దన్, రమేష్, హరిప్రసాద్, గురుస్వామి, మురళీమోహన్ ఉన్నారు.



రసాభాసగా పుర సమావేశం

సమావేశంలో అధికారులు, సభ్యుల మధ్య వాగ్వాదం

నగరి, న్యూస్‌టుడే: రసాయనాల కలుషిత నీరు విడిచిపెట్టే డయింగ్ యూనిట్లపై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని పుర కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. ఛైర్మన్ నీలమేఘం అధ్యక్షతన శనివారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సభ్యులు, అధికారుల మధ్య వాగ్వాదం జరిగింది. 17వ వార్డు కౌన్సిలర్ చినపాప ఇంటిని కూల్చడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారని, టవర్ క్లాక్ నుంచి సత్రవాడ వరకు ఉన్న ఆక్రమణలు తొలగించాలని పలువురు డిమాండ్ చేశారు. సంత మైదానంలో 26 దుకాణాలకు 2016 నుంచి రూ.64.77 లక్షల అద్దె బకాయిలు ఉన్నాయన్నారు. వాటిని రైట్ ఆఫ్ చేసేందుకు అజెండాలో ఉంచగా సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. వాటిని వసూలు చేయాల్సిందేనన్నారు. కాలుష్య నియంత్రణ బోర్డు అనుమతులు ఇవ్వడంతో డయింగ్ యూనిట్ల విషయంలో ఏమీ చేయలేకపోతున్నామని కమిషనర్ కృష్ణారెడ్డి తెలిపారు. ఉపాధ్యక్షులు బాలన్, వెంకటరత్నంరెడ్డి, డీఈ రవీంద్రరెడ్డి, హౌసింగ్ డీఈ భాస్కర్, డీటీ మేఘవర్ణం, సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఆమోదం తెలపండి

ఛైర్మన్ హరి, తెదేపా ఫ్లోర్‌లీడర్ మధ్య వాగ్వాదం

పుత్తూరు, న్యూస్‌టుడే: పంతానికి పోతే పుత్తూరు అభివృద్ధి ఆగిపోతుందని తెదేపా ఫ్లోర్ లీడర్ జి.జీవరత్నంనాయుడు అన్నారు. అధ్యక్షుడు హరి ఆధ్వర్యంలో శనివారం పుర సమావేశం నిర్వహించారు. రూ.2 కోట్లు నిధులు తీసుకొచ్చినా పాలకవర్గం ఆమోదం తెలపకపోవడంతో పనులు చేయలేకపోతున్నట్లు జీవరత్నం ఆవేదన చెందారు. ఛైర్మన్ హరి మాట్లాడుతూ.. గడిచిన ఏడు సమావేశాల్లో తాము ప్రతిపాదించిన పనులు కూడా చేపట్టలేదన్నారు. కనీసం మరుగుదొడ్లు నిర్మించలేదన్నారు. వార్డుల్లో రూ.2 కోట్లతో సీసీ రోడ్లు, కాలువలు, తాగునీటి పైపులు ఏర్పాటు చేయొచ్చని, సభ్యులు పునరాలోచించాలని ఫ్లోర్‌లీడర్ కోరారు. ఉపాధ్యక్షుడు జయప్రకాశ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

In the Court of the MACT-CUM Principal District Judge: Kadapa
M.V.O.P No. 445/2019

1. G.Shobha Rani, W/o Late Ravi Prasad
2. G.Sai Prasanna, D/o Late Ravi Prasad,
3. Lakshmi Prasanna, D/o Late Ravi Prasad,

Petitioner 2 and 3 are minors. Rep by their Natural guardian next friend mother who is the 1st Petitioner here in all are Residing at Chinnaorampadu (V), Obulavaripalli (M), Kadapa District. ..వాదులు

Vs

(R3). Manur Satish, S/o Venkatesh, aged about 25 years, Hindu, Driver of the car bearing No. AP02-S-3077, R/o Jannavallamitta Village, Yadamari Mandal, Chittoor District. ...Respondent No.3

ప్రకటన

పై తెలిపిన కేసు నందు వాదులు మోటారు యాక్సిడెంట్ నందు నష్టపరిహారం కొరకు ప్రతివాదులుగా వున్న మీపైన రాజశ్రీ కోర్టు నందు దావా దాఖలు చేసియున్నారు. సదరు కేసు **05.12.2025** తేదీన మీ హాజరు కొరకు రాజశ్రీ కోర్టు వారు వాయిదా వేసియున్నారు. కావున **05.12.2025** తేదీన ఉదయం 10:30 గంటల సమయంలో మీరు గానీ, మీ తరపు లాయర్ గానీ పై తెలిపిన రాజశ్రీ కోర్టు ఎదుట హాజరై మీ అక్షేపణలను తెలుపుకొనవలెను. లేని పిదప మీ పరోక్షమున కేసు తీర్మానించబడును.

//By order of the court //

ఇట్లు : **వి.నాగార్జునుడు**, అడ్వకేట్, రైల్వేకోడూరు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

వెదురుకుప్పం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం ఢీకొనడంతో మహిళను మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వారి వివరాల మేరకు.. రెడ్డేపల్లె కాలనీకి చెందిన నీలమ్మ (60) శుక్రవారం రాత్రి చవటగుంట వెళ్లి ఇంటికి వస్తున్నారు. బస్టాపు వద్ద ఆటో దిగి రోడ్డు దాటే క్రమంలో ద్విచక్రవాహనం వేగంగా వచ్చి ఢీకొట్టింది. తీవ్రగాయాలైన ఆమెను పుత్తూరు తరలిస్తుండగా మృతి చెందారు. ఆమె కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు చెప్పారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

నగరంలో పోటీలు ప్రారంభిస్తున్న ఉపాధ్యాయులు

న్యూస్‌టుడే, బృందం: మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరమని పుత్తూరు ఎంఈవో-2 బాలసుబ్రహ్మణ్యం అన్నారు. ఎస్ఆర్ఎస్ జడ్పీ ఉన్నత పాఠశాలలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ● చిత్తూరులో ఎంఈవోలు సెల్వరాజ్, మోహన్, నగరిలో ఎంఈవోలు శ్రీదేవి, నమశ్శివాయం, నిండ్రలో మండల విద్యాధికారులు వసుమతిదేవి, శ్రీధర్‌రాజు, తవణంపల్లెలో ఎంఈవో హేమలత ఆధ్వర్యంలో వివిధ రకాల క్రీడాపోటీలు జరిగాయి. ● ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ కనబరిచారు. పాలసముద్రంలో ఎంఈవోలు రాజేంద్రప్రసాద్, గిరిజ, గంగాధరనెల్లూరులో ఎంఈవో గుణశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించారు. ఈ నెల 13న డివిజన్ స్థాయి పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. మండల స్థాయిలో రాణించిన వారు పాల్గొంటారన్నారు.

గంజాయి కేసులో ఒకరి అరెస్టు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: గంజాయి కేసులో పాత నేరస్థుడిని అరెస్టు చేశామని సీఐ శ్రీనివాసులు శనివారం తెలిపారు. అక్టోబరు నాలుగున 2 కిలోల గంజాయి తరలిస్తుండగా ఆరుగురిని అరెస్టు చేశారు. ఈ కేసులో పరారీలో ఉన్న చిత్తూరులోని ఇరువారానికి చెందిన అలాబక్షన్‌ను తుంబకుప్పం క్రాస్ వద్ద శనివారం పట్టుకున్నారు. ఆయనపై చిత్తూరు ఒకటి, రెండో పట్టణ ఠాణాల్లో మూడు కేసులు ఉన్నట్లు సీఐ చెప్పారు.

పుత్తూరు, న్యూస్‌టుడే: పుదుచ్చేరిలో జరిగిన ఇండియన్ సొసైటీ టెక్నికల్ ఎడ్యుకేషన్ వార్షిక సదస్సులో పిళ్లారిపట్టు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సివిల్ ఇంజినీరింగ్ విభాగం అధ్యాపకుడు వెంకటేశ్ మంత్రి సత్యపాల్‌సింగ్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎస్వీ కుమార్, అధ్యాపకులు ఆయనను అభినందించారు.

ఆరుగురికి జరిమానా

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఆరుగురికి జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఉమాదేవి తీర్పు ఇచ్చారు. చిత్తూరు ట్రాఫిక్ సీఐ లక్ష్మీనారాయణ నగరంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. పట్టుబడిన ఆరుగురిని న్యాయస్థానం ముందు హాజరుపర్చగా చెరో రూ.10 వేలు చొప్పున రూ.60 వేలు జరిమానా విధించారు.

ఏనుగు దాడిలో పాడిపశువు మృతి

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: ఒంటరి ఏనుగు దాడిలో పాడి పశువు మృతి చెందినట్లు ఎఫ్‌బీవో పద్మావతి శనివారం తెలిపారు. ఈ నెల 26న టేకుమందకు చెందిన జానకీరామ్ షెడ్డులోని పశువుపై ఏనుగు దాడి చేసినట్లు చెప్పారు. ఆర్థిక సాయం అందించేందుకు ప్రతిపాదనలు పంపిస్తామని ఎఫ్‌బీవో చెప్పారు.

దుకాణాల్లో సోదాలు

చిత్తూరు (నేరవార్తలు): చిత్తూరులో పాఠశాలల సమీపంలో ఉన్న దుకాణాల్లో రెండో పట్టణ సీఐ నెట్టికంఠయ్య, భద్ర, రక్షక్ బృందాల సభ్యులు సోదాలు చేపట్టారు. నిషేధిత పదార్థాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నగరంలో ఇటీవల హాన్స్, కులిప్ బస్తాలు దొరకడంతో పోలీసులు సోదాలు చేశారు.

ఆరోగ్య సిబ్బందిపై వేధింపులు సరికాదు

కాణిపాకం, న్యూస్‌టుడే: ఐరాల పీహెచ్‌సీలో ఉద్యోగులు, సిబ్బంది విధులకు ఆటంకం కలిగిస్తే సహించేది లేదని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వి.శివయ్య, ఏపీ పబ్లిక్ హెల్త్, మెడికల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఏపీ ఎన్జీవో జిల్లా సంయుక్త కార్యదర్శి మహేష్‌కుమార్ అన్నారు. సిబ్బందిని ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి వేధింపులకు గురి చేస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు నిరసన తెలిపారు. సెలవులు కావాలంటే డబ్బులు డిమాండు చేస్తున్నట్లు ఆరోపించారు. అధికారులు విచారణ నిర్వహించాలన్నారు.

నిరసన తెలుపుతున్న ఆరోగ్య సిబ్బంది, ఉద్యోగులు

వేలూరు నుండి చిత్తూరు ప్రధాన రహదారిలోని పానాటూరు సమీపంలోని గుడిపాల మండలంలో మా గోడౌన్ అద్దెకు అందుబాటులో ఉంది.

TO LET

❖ మొత్తం భూమి 1.65 ఎకరాలు, గోడౌన్ కోసం 71సెంట్లు మరియు 60 సెంట్లుగా విభజించబడింది.
❖ 4 సెంట్లు పార్కింగ్ స్థలం (పార్కింగ్ స్థలం)
❖ 5 సెంట్లు స్థలంలో కార్మికుల వసతి కోసం 5 గదులు మరియు బాత్రూమ్లు సౌకర్యం కలదు.
❖ 2 సెంట్లు సెక్యూరిటీ గదికి కేటాయించగా 94 సెంట్ల స్థలంలో కొబ్బరి చెట్లు ఉన్నాయి.
❖ R.O సౌకర్యంతో 2000 లీటర్లు మరియు 500 లీటర్ల సామర్థ్యం గల నీటి ట్యాంక్ ఉంది.
❖ 24 గంటల 3 ఫేస్ విద్యుత్ కనెక్షన్ మరియు బోర్వెల్ సౌకర్యం అందుబాటులో ఉంది .
❖ 125 KVA జెనెసెట్ తో అమర్చబడింది.
❖ చుట్టూ నిఘా కెమెరాలు మరియు భద్రతా సమ్మేళనం ఉన్నాయి. ❖ వారి అవసరాలకు అనుగుణంగా వాటిని అనుకూలీకరించవచ్చు

వెంటనే సంప్రదించండి
8531862922, 9047778205

(c) eenadu

aha@eenadu.in

ఆహా! ..ఏమి రుచి

చలికాలం లంచ్‌బాక్స్‌లో తెచ్చుకునే రోజువారీ కూరలు చల్లారిపోయి చప్పగా ఉంటాయి. కాబట్టి పెద్దగా నచ్చవు. అలా మొక్కుబడిగా తినడం కష్టమే కదూ! మరేం చేయాలంటారా.. వేడి చేసుకునే అవకాశం లేకపోయినా.. కొంచెం కారంగా, స్పైసీగా ఉంటే ఈ రెసిపీలు ప్రయత్నించండి. నోటికి హితవుగా ఉంటాయి.

చలికాలం.. కారం కారంగా..

ఉలవచారు కోడి కూర

ఉలవచారును ఇష్టపడని తెలుగువాళ్లుండరు. అది కోడి కూరతో జతకట్టిందనుకోండి.. ఆ ప్రత్యేక రుచిని వర్ణించడానికి మాటలు చాలవు.. ఆస్వాదించి ఆనందించాల్సిందే!

కావలసినవి: నాటుకోడి మాంసం - అర కిలో, ఉలవలు- 100 గ్రా, ఉప్పు- తగినంత, ఉల్లిపాయలు- 2, పచ్చిమిర్చి- 4, ధనియాల పొడి, నెయ్యి, అల్లం-వెల్లుల్లి పేస్ట్- టేబుల్ స్పూన్, గరంమసాలా, కారం, పసుపు, ఆవాలు - స్పూన్ చొప్పున, కరివేపాకు - 2 రెబ్బలు, ఎండుమిర్చి- 2, చింతపండు- నిమ్మకాయంత, నూనె - 3 టేబుల్ స్పూన్లు

తయారీ: ఉలవలను ఉడికించి ఉలవనీళ్లు సిద్ధం చేసుకోవాలి. చింతపండు నానబెట్టాలి. ఉల్లిపాయలను సన్నగా తరగాలి. చికెన్‌ను శుభ్రం చేసి, అల్లం-వెల్లుల్లి పేస్టు, పసుపు, ఉప్పు వేసి కలిపి పావు గంట పక్కనుంచాలి. కుక్కర్లో నూనె వేడి చేసి.. ఆవాలు, కరివేపాకు, ఎండు మిర్చిలతో తాలింపు వేయాలి. అవి వేగాక.. ఉల్లి తరుగు జోడించి బంగారురంగులోకి మారే వరకూ వేయించాలి. అందులో సగానికి చీల్చిన పచ్చిమిర్చి, మ్యారినేట్ చేసిన కోడిమాంసం వేసి ఎక్కువ సెగ మీద వేయించాలి. కారం, ధనియాల పొడి, గరం మసాలా వేసి బాగా కలపాలి. ఇప్పుడు ఉలవనీళ్లు, చింతపండు పులుసు జతచేయాలి. మూతపెట్టి రెండు విజిల్స్ వచ్చే వరకూ ఉడికించాలి. వెయిట్ తీసి.. మరో పది నిమిషాలు సన్నసెగ మీదుంచండి. దగ్గరపడ్డాక దించేసి.. నెయ్యి చల్లండి. ఇందులో ప్రొటీన్లు అధికం. రెండు భిన్నమైన రుచుల కలయికతో తయారయ్యే ఈ కొత్త వెరైటీ వారాంతంలో చేస్తే కుటుంబమంతా సంతోషంగా ఆరగించవచ్చు. అన్నానికి బదులు జొన్నరొట్టెతో తింటే గ్రామీణ రుచి గుర్తుకొస్తుంది. పండుగ సందర్భాల్లో మట్టికుండలో అందిస్తే ప్రత్యేకంగా కనిపిస్తుంది. నాటుకోడి రుచి అదిరిపోతుంది. అది అందుబాటులో లేకుంటే బాయిలర్ కోడితోనూ చేయొచ్చు.

షెఫ్ స్పెషల్

- శ్రీదేవి, హోటల్ మేనేజ్‌మెంట్ నిపుణురాలు

షాహీ పనీర్

కావలసినవి: పనీర్ - 200 గ్రాములు, పెరుగు - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, ఉల్లి తరుగు - అర కప్పు, జీడిపప్పులు - 2 టేబుల్ స్పూన్లు, బాదం, గుమ్మడి గింజలు - టేబుల్ స్పూన్ చొప్పున, అల్లం - అంగుళం ముక్క, వెల్లుల్లి - 4 రెబ్బలు, నెయ్యి - 3 టేబుల్ స్పూన్లు, పంచదార, ధనియాల పొడి - స్పూన్ చొప్పున, మిరియాల పొడి, గరం మసాలా, కారం, షాజీరా - అర స్పూన్ చొప్పున, యాలకుల పొడి - పావు స్పూన్, కుంకుమపువ్వు - కొద్దిగా, హెవీ క్రీమ్ - టేబుల్ స్పూన్, బిర్యానీ ఆకు - 1, లవంగాలు - 3, నల్ల, ఆకుపచ్చ యాలకులు - 2 చొప్పున, దాల్చినచెక్క - అంగుళం ముక్క, రోజ్ వాటర్ - 2 స్పూన్లు, కొత్తిమీర తరుగు - గుప్పెడు

తయారీ: పనీర్‌ను అంగుళమంత ముక్కలుగా కోయాలి. ఉల్లి తరుగులో కొన్ని నీళ్లు, బాదం, గుమ్మడి, జీడిపప్పులు, అల్లం వెల్లుల్లి తరుగు వేసి ఏడెనిమిది నిమిషాలు ఉడికించాలి. చల్లారాక గ్రైండ్ చేయాలి. పెరుగును గిలకొట్టి పక్కనుంచాలి. ప్యాన్‌లో నెయ్యి వేడయ్యాక.. దాల్చినచెక్క, బిర్యానీ ఆకు, యాలకులు, లవంగాలను.. అవి వేగాక.. ఉల్లి మిశ్రమం జోడించాలి. అది లేత గోధుమ రంగులోకి మారాక.. మిరియాల పొడి, గరం మసాలా, కారం, ధనియాల పొడి, పంచదార, గిలకొట్టిన పెరుగు చేర్చాలి. పది నుంచి పన్నెండు నిమిషాలు ఉడకనిచ్చి.. కుంకుమపువ్వు, దంచిన యాలకులు, పనీర్ క్యూబ్స్, క్రీమ్ జతచేసి కలియతిప్పాలి. అర నిమిషం తర్వాత దించేసి.. రోజ్ వాటర్, కొత్తిమీర చల్లితే ఘుమఘుమలాడే 'షాహీ పనీర్' తయారైపోతుంది.

మష్రూమ్ మసాలా

కావలసినవి: పుట్టగొడుగులు - అర కిలో, పచ్చి బఠాణీలు, ఉల్లి తరుగు, టొమాటోగుజ్జు - కప్పు చొప్పున, ఉప్పు - రుచికి తగినంత, నూనె - 2 టేబుల్ స్పూన్లు, జీలకర్ర - స్పూన్, అల్లం ముద్ద, వెల్లుల్లి తరుగు, కసూరీ మేథీ, నిమ్మరసం - టేబుల్ స్పూన్ చొప్పున, ధనియాల పొడి - ఒకటిన్నర స్పూన్లు, కారం - స్పూన్, పచ్చిమిర్చి - 2, గరం మసాలా, పసుపు - అర స్పూన్ చొప్పున, కొత్తిమీర తరుగు - పావు కప్పు

తయారీ: బఠాణీలను ఉడికించి అందులో నీళ్లు వార్చేయాలి. మష్రూమ్స్‌ను కడిగి.. ముక్కలుగా తరిగి ఉంచాలి. ప్యాన్‌లో నూనె వేడిచేసి జీలకర్రను వేయించాలి. అది వేగాక.. ఉల్లితరుగును లేత గోధుమ రంగులోకి మారే వరకూ వేగనివ్వాలి. అందులో అల్లం, వెల్లుల్లి తరుగు, పచ్చిమిర్చి ముక్కలు చేర్చాలి. పచ్చి వాసన పోయాక.. టొమాటో గుజ్జు, పసుపు, ఉప్పు జోడించి మూత పెట్టాలి. ఐదు నిమిషాల తర్వాత పుట్టగొడుగులు, కప్పు నీళ్లు, ఉడికించిన బఠాణీలు, కారం, ధనియాల పొడి, గరం మసాలా జోడించి.. పది నుంచి పన్నెండు నిమిషాలు ఉడికించాలి. చివర్లో కసూరీ మేథీ, నిమ్మరసం, కొత్తిమీర వేసి కొన్ని క్షణాలుంచి.. దించేయాలి. అంతే.. రుచికరమైన 'మష్రూమ్ మసాలా' రెడీ అయినట్లే.

బ్రోకలీ కొబ్బరి కూర

కావలసినవి: బ్రోకలీ - ఒకటి, కొబ్బరి తురుము - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, కారం - ఒకటిన్నర స్పూన్, కొబ్బరి పాలు - కప్పు, నూనె - 3 టేబుల్ స్పూన్లు, ఉల్లి తరుగు - అర కప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద - స్పూన్, కర్రీ పౌడర్ - స్పూన్, మిరియాలు, జీలకర్ర పొడులు - ముప్పావు స్పూన్ చొప్పున

తయారీ: బ్రోకలీని కడిగి, చిన్న పూలుగా తుంచి పక్కనుంచాలి. ప్యాన్‌లో నూనె వేడయ్యాక.. ఉల్లి తరుగును వేయించాలి. అది లేత గోధుమరంగులోకి మారాక.. అల్లం వెల్లుల్లి ముద్ద, కర్రీ పౌడర్, మిరియాలు, జీలకర్ర పొడులు వేసి.. అడుగంటకుండా కలియతిప్పుతూనే ఉండాలి. మంచి వాసన వస్తుండగా.. బ్రోకలీ పూలు జోడించి మూత పెట్టాలి. మధ్యమధ్యలో కలియబెడుతూ చక్కగా వేగనివ్వాలి. ఇందుకు ఏడెనిమిది నిమిషాలు పడుతుంది. ముక్కలు మెత్తగా అయ్యాక.. కొబ్బరి తురుము, కొబ్బరిపాలు, కారం, ఉప్పు జతచేసి ఉడికించాలి. ఇంకో రెండు నిమిషాలయ్యాక.. సెగ తీసేస్తే సరిపోతుంది.

కశ్మీరీ దమ్ ఆలూ

కావలసినవి: బేబీ పొటాటోలు - అర కిలో, కశ్మీరీ కారం - టేబుల్ స్పూన్, ఉప్పు - రుచికి తగినంత, సోంపు, షాజీరా పొడులు - టేబుల్ స్పూన్ చొప్పున, పసుపు, డ్రై జింజర్ పౌడర్ - అర స్పూన్ చొప్పున, దాల్చినచెక్క - అంగుళం ముక్క, మిరియాలు - 10, లవంగాలు - 3, యాలకులు - 2, చిక్కటి పెరుగు - ముప్పావు కప్పు, నూనె - 5 టేబుల్ స్పూన్లు

తయారీ: బంగాళదంపల్లో కాస్త ఉప్పు వేసి ఉడికించి.. చల్లారాక పొట్టు తీసి, ఫోర్క్‌తో అక్కడక్కడా గాట్లుపెట్టి పక్కనుంచాలి. పెరుగును బాగా గిలకొట్టి.. అందులో కారం కలపాలి. మిరియాలు, లవంగాలు, యాలకులను మెత్తగా నూరాలి. కడాయిలో 3 టేబుల్ స్పూన్ల నూనె వేడిచేసి.. దుంపలను బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అరకిలోకు సుమారుగా 20 వరకూ వస్తాయి కాబట్టి రెండుమూడు విడతల్లో అన్నీ వేగుతాయి. ప్యాన్‌లో మిగిలిన నూనె పోసి.. దాల్చినచెక్క, సోంపు, షాజీరా ఒక్కొక్కటిగా వేయాలి. అవి వేగాక.. పెరుగు జోడించి కలియతిప్పు తుండాలి. అందులో పసుపు, మిరియాలు, యాలకులు, లవంగాల పొడి, బీబే పొటాటోలు, ఉప్పు, డ్రై జింజర్ పౌడర్ జతచేసి కలపాలి. మూత పెట్టి సన్నసెగ మీద సుమారు పది నిమిషాలు ఉడికించాలి. దించేసి కాస్త సోంపు పైన చల్లితే.. 'కశ్మీరీ దమ్ ఆలూ' సిద్ధమైపోతుంది.

రుచీ ఆరోగ్యాల అవకాడో డిప్

పాఠకవంట

అవకాడో మంచి పోషకాహారం. ఇది రక్తపోటును, కొలెస్ట్రాల్ స్థాయిని క్రమబద్ధంగా ఉంచుతుంది. దీంతో కూర, పచ్చడి, పరోటా, మిఠాయి.. ఇలా ఏదైనా చేయొచ్చు. అవకాడో డిప్ చేశారంటే పిల్లలకు బాగా నచ్చేస్తుంది...



ఇందుకోసం పండిన అవకాడోలు- రెండు, క్యాప్సికం, టొమాటో, ఉల్లిపాయ- ఒక్కొకటి, చిల్లీఫ్లేక్స్, మిరియాల పొడి- స్పూన్, ఉప్పు- తగినంత, జీలకర్ర పొడి- అరస్పూన్, నిమ్మరసం- 2 స్పూన్లు, కొత్తిమీర తరుగు- గుప్పెడు చొప్పున తీసుకోవాలి.

ఎలా చేయాలంటే... టొమాటో, ఉల్లిపాయ, క్యాప్సికంలను చిన్న ముక్కలుగా కోసుకోవాలి. అవకాడోల్లో గింజలను తీసేసి.. మెత్తగా మెదపాలి. ఈ అవకాడో గుజ్జులో టొమాటో, ఉల్లి, క్యాప్సికం ముక్కలు, కొత్తిమీర, నిమ్మరసం, జీలకర్ర, మిర్యాల పొడులు, ఉప్పు, చిల్లీ ఫ్లేక్స్ వేసి బాగా కలపాలి. అంతే.. అవకాడో డిప్ రెడీ. అతి సులభంగా తయారయ్యే ఈ డిప్ బ్రెడ్‌స్లైసుల్లోకి చాలా బాగుంటుంది. దీన్ని పిల్లలూ పెద్దలూ అందరూ ఇష్టపడతారు. దీంతో ఆలూచిప్స్ తింటే సూపర్ టేస్టీగా ఉంటాయి. అవకాడో రుచే కాదు ఆరోగ్యం కూడా. దీన్ని ఎప్పటికప్పుడు తాజాగా చేసుకోవాలి. కొన్ని గంటలు నిలువుంచినా రంగు మారిపోతుంది.

- ఆర్.వి. రక్ష, చెన్నై

కొత్త వంటకం కనిపెట్టేశా!

బ్యాచిలర్స్ కిచెన్

నేను ఎంసీఏ చదువుతున్నప్పుడు.. ఇంకో ఇద్దరితో కలిసి దిల్‌సుఖ్‌నగర్‌లో అద్దెకు ఉండేవాడిని. పనులు ముగ్గురం సమానంగా పంచుకునేవాళ్లం. రాజేశ్‌ది వంటపని. తనకు తెలిసింది రెండు మూడు వంటకాలే. అవే మళ్లీ మళ్లీ చేసేవాడు. పైగా చాలాసార్లు నూడుల్స్‌తో సరిపెట్టేవాడు. ఒక ఆదివారం వాళ్లిద్దరూ బయటికెళ్లారు. మధ్యాహ్నమైనా రాలేదు. ఆకలి దంచేస్తోంది.. త్వరగా రమ్మని ఫోన్ చేస్తే.. వచ్చాక చేస్తాలే- అన్నాడు. నాకు బాగా కోపమొచ్చేసి.. నేనే ఏదో ఒకటి చేయాలని నిశ్చయించేసుకుని.. వెంటనే కిచెన్‌లో దూరిపోయాను. అక్కడ ఏమేం ఉన్నాయో క్షణంలో పరిశీలించా. అమ్మను తలచుకొని పని మొదలుపెట్టా. ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, టొమాటోలు షేప్‌లెస్‌గా అయితేనేం... చకచకా కట్ చేశా. కుక్కర్‌లో కొంచెం నూనె వేశా. ముందు పోపు గింజలు, తర్వాత ఉల్లి, మిర్చి, టొమాటో ముక్కలు వేశా. స్టవ్ పక్కన అల్లం-వెల్లుల్లి డబ్బా కనిపిస్తే.. అది కొంచెం వేసేశా. ఉప్పు, బిర్యానీ మసాలా, గరంమసాలా.. ఉన్న పొడులన్నీ కొద్దికొద్దిగా చల్లాను. పసుపు వేస్తారో లేదో తెలీదు కానీ.. కొంచెం కలర్‌ఫుల్‌గా ఉంటుందిగా నష్టమేముందని అది కూడా వేసేశా. బియ్యం కడిగేలోపు... ఇవన్నీ మాడిపోతాయేమో అనిపించి టక్కున స్టవ్వు కట్టేసి బియ్యం కడిగి.. అందులో జోడించా. నీళ్ల లెక్క తెలీదు. తక్కువైతే ఉడకవు కదాని గబగబా మూడు గ్లాసులు పోసి మూత పెట్టేశా. ఇక మూడు విజిల్స్ వచ్చేదాకా మొబైల్ జోలికెళ్లాడా వెళ్లలేదు. నాలుగో విజిల్ రాకముందే స్టవ్వు కట్టేశాను. వెయిట్ తీసి.. కుక్కర్ తెరిస్తే.. వాసన భలే ఘుమఘుమ లాడిపోయింది. కొంచెం కొత్తిమీర వేసి.. పళ్లెంలో వడ్డించుకున్నా. మెత్తగా ఉడికితేనేం.. పది పచ్చిమిర్చిలు వేశా కదా.. కారంకారంగా టేస్ట్ అద్దిరిపోయింది. ఇంకేం.. ఫుల్లుగా లాగించేశా. కాసేపయ్యాక వాళ్లిద్దరూ వచ్చారు. నేను వంట చేశానంటే ఆశ్చర్యపోయారు. తిని 'సూపర్‌గా ఉందిరా మామా.. ఇంతకీ ఇదేం వంటకం?' అన్నారు. నేను నవ్వి.. 'కొత్త వంటకం.. బ్యాచిలర్స్ మిర్చి మసాలా రైస్' అన్నాను. ఆరోజు నుంచీ 'నూడుల్స్ ఏం తింటాం కానీ.. మిర్చిమసాలా రైస్ చెయ్యరా' అనేవాళ్లిద్దరూ.

- అలువాల నాగరాజు, వరంగల్

---

50 గ్రాముల బంగారు నగలు చోరీ

కార్వేటినగరం, న్యూస్‌టుడే: కార్వేటినగరం మండలం అమ్మపల్లి క్రాస్ రోడ్డు సమీపంలోని ఇంటిల్లు గ్రామానికి చెందిన లోకనాథం ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. సీఐ హనుమంతప్ప వివరాల మేరకు.. లోకనాథం, కుటుంబ సభ్యులు ఈనెల 23న రొంపిచెర్లలో బంధువుల ఇంటికి వెళ్లారు. 25న తిరిగి వచ్చి చూడగా తలుపులు తీసి ఉన్నాయి. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలోని 50 గ్రాముల బంగారు నగలు, వెండి వస్తువులు చోరీకి గురైనట్లు గుర్తించారు. వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032.
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలకు పరిపాలనా కార్యాలయం: డి.నెం.3-6-478,4వ అంతస్తు, ఆనంద్ ఎస్టేట్ లిబర్టీ రోడ్డు, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029, వెబ్‌సైట్: www.shriramfinance.in.
బ్రాంచ్ కార్యాలయము : పుంగనూరు

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యస్‌యఫ్‌యల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ సందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారము లను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని ది.26.11.2025 న లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాదారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:
1) **ఎం.నివాస్‌కుమార్,** తండ్రి జానకిరామ నాయుడు, డి.నెం.2-16, శేషాపురం, పాలేరు, చిత్తూరు జిల్లా - 517429
2) **డి.సుజాత,** భర్త నివాస్‌కుమార్, డి.నెం.2-16, శేషాపురం, పాలేరు, చిత్తూరు జిల్లా - 517429
3) **ఎం.జానకిరామనాయుడు,** తండ్రి భేకబ్బ నాయుడు, డి.నెం.2-16, శేషాపురం, పాలేరు, చిత్తూరు జిల్లా - 517429
4) డి.హరీన్ చక్రవర్తి, తండ్రి దామోదర్‌నాయుడు, డి.నెం.2-40, శంకరాయల పేట, పెద్దపంజాణి, చిత్తూరు జిల్లా - 517432

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.26,04,514/- (ఇరవై ఆరు లక్షల నాలుగు వేల ఐదు వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే)
ఋణఖాతా నెం.PUNGATF2012150001 డిమాండ్ నోటీసు తేది:22.08.2025
ఋణమొత్తం: రూ.40,00,000/- (నలభై లక్షల రూపాయలు మాత్రమే)
స్వాధీనం తీసుకున్న తేది: 26.11.2025

స్థిరాస్తుల వివరములు:-

చిత్తూరుజిల్లా, బంగారుపాళెం సబ్ జిల్లా, బంగారుపాలెం మండలం, పాలేరు గ్రామ పంచాయతీ, నెం.171, పాలేరు గ్రామలెక్కదాఖలా సర్కారు మెట్ట సర్వేనెం.203/3సిలో ఎ.0.63 సెంట్లు లేదా 0.253 హెక్టార్లు మరియు ఇందున నిర్మించిన డి.నెం.2/40, అసెస్‌మెంట్ నెం.390 గల ఆర్.సి.సి. బిల్డింగ్ హద్దులు: తూర్పు:దారి బాట, పడమర: కుమ్మర మునిరత్నం శెట్టి భూమి, ఉత్తరం: మోహన్ నాయుడు భూమి, దక్షిణం: జయరామ నాయుడు భూమి. ఈ హద్దుల మధ్య స్థలం విస్తీర్ణం ఎ.0.63 సెంట్లు లేదా 0.253 హెక్టార్లు మరియు ఇందున నిర్మించిన ఆర్.సి.సి. బిల్డింగ్ కొలతలు: 55'×24.5'=1347.5 చ.అ. మరియు 1వ అంతస్తులోని ఆర్.సిసి రూఫ్ కొలతలు: 45'×24.5"=1102.5 చ.అ. అన్ని ఫిక్చర్లు మరియు అనుబంధ స్థలంలో సహా.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికీ విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: పుంగనూరు
తేది: 26.11.2025
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఎన్‌సీసీ శిక్షణ.. భవితకు నిచ్చెన

కళాశాలలో పరేడ్ నిర్వహిస్తున్న ఎన్‌సీసీ కేడెట్లు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో క్రమశిక్షణ, సేవాభావం, సామాజిక సేవ, నైతిక అంశాలను పెంపొందించడంతో పాటు దేశభక్తి, రక్షణలో భాగస్వాములయ్యే ఆలోచనను ఎన్‌సీసీ కల్పిస్తోంది. పుంగనూరు శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2015-16 ఏడాదిలో ఎన్‌సీసీ ఏర్పాటైంది. విద్యార్థుల్లో క్రమశిక్షణ కోసం ఎన్‌సీసీలో చేరికను ప్రోత్సహిస్తూనే, మరో వైపు విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్తును కల్పించేందుకు ప్రిన్సిపల్ వెంకటేశులు, వైస్ ప్రిన్సిపల్ రాజశేఖర్, ఎన్‌సీసీ అధికారి సోమరాజు కృషి చేస్తున్నారు. నవంబరు 26న కళాశాల నుంచి ఐదుగురు ఎన్‌సీసీ విద్యార్థులు మహారాష్ట్రలో జరిగే 'ఆర్మీ అటాచ్‌మెంట్ క్యాంపు'లో శిక్షణకు వెళ్లారు. వారిపై న్యూస్‌టుడే కథనం.

చాలా ఆసక్తి

నాకు ఎన్‌సీసీ అంటే చాలా ఆసక్తి. కేడెట్‌గా ఎంపికయ్యా. ఇందులో చేరిన తరువాత స్టేట్ క్యాంపుతో సహా ట్రెక్కింగ్ ఏటీసీ, సీఏటీసీ, గుంటూరు తదితర మూడు శిబిరాల్లో సత్తా చాటా. ఆంధ్రా 35వ బెటాలియన్‌లో ఉన్నా.

- ఎస్.ముబారక్ తాజ్, బీకాం, తృతీయ

సమాజసేవ..

విపత్తుల సమయంలో, దేశ ప్రయోజనాలను కాపాడేందుకు యువతను ప్రోత్సహిస్తోంది ఎన్‌సీసీ. చదువుతో పాటు సమాజసేవ చేయడం ఎన్‌సీసీతోనే సాధ్యం. ఇప్పటి వరకు తొమ్మిది శిబిరాల్లో పాల్గొని శిక్షణ పొందాను. కేడెట్ అండర్ ఆఫీసర్‌గా ముందుకు సాగుతున్నా.

- పి.తులసీ రామ్, బీకాం, తృతీయ

చదువుతో పాటు క్రమశిక్షణ



చదువుతో పాటు క్రమశిక్షణ ఒక్క ఎన్‌సీసీ తోనే సాధ్యం. సీనియర్లను చూసి ఎన్‌సీసీలో చేరాలని నిశ్చయించుకున్నా. ఆర్మీ అటాచ్‌మెంట్ క్యాంప్, సీఏటీసీ, ఆర్మీ తదితర శిబిరాల్లో ప్రతిభ చాటాను. జూనియర్ అండర్ ఆఫీసర్‌గా ఉన్నాను.

- పి.సాయితేజ, బీకాం, తృతీయ

ఆర్మీలో చేరాలని కోరిక..

చదువులో రాణిస్తూనే ఎన్‌సీసీలోనూ శిక్షణ తీసుకుంటున్నా. ప్రతిభ చూపడంతో ప్రస్తుతం ర్యాంక్ సీనియర్ అండర్ ఆఫీసర్ అయ్యాను. నాలుగు ఎన్‌సీసీ శిబిరాల్లో పాల్గొని ఆర్మీ అటాచ్‌మెంట్ క్యాంప్ సికింద్రాబాద్, సీఏటీసీ, ట్రెకింగ్ క్యాంప్ గుంటూరులో పాల్గొన్నా. భవిష్యత్తులో ఆర్మీలో చేరి దేశానికి సేవ చేయడమే నా లక్ష్యం.

- ఫజల్, బీకాం, తృతీయ

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (30 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

యూపీఎస్సీ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

తిరుపతి (కలెక్టరేట్): తిరుపతిలోని ఆరు కేంద్రాల్లో యూపీఎస్సీ- ఈపీఎఫ్‌వో పోస్టుల భర్తీకి ఆదివారం ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు జరగనున్న పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు డీఆర్వో నరసింహులు తెలిపారు. శనివారం పలు శాఖల అధికారులతో సమీక్షించారు.

2,03,074 ఇళ్లకు అధికారులు

■ జిల్లాలో ముగిసిన 'రైతన్నా- మీకోసం'

చిత్తూరు (వ్యవసాయం): జిల్లాలో నిర్వహించిన 'రైతన్నా- మీకోసం' కార్యక్రమం శనివారంతో ముగిసింది. 314 రైతు సేవా కేంద్రాల పరిధిలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు 2,03,074 గృహాలను సందర్శించారని జిల్లా వ్యవసాయ శాఖాధికారి మురళీకృష్ణ పేర్కొన్నారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నగదు జమ కాలేదని పలువురు రైతులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.

చిత్తూరు జిల్లా వార్తలు

మొగిలీశ్వరుడి ఆదాయం రూ.5.12 లక్షలు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మండలంలోని మొగిలి గ్రామంలో వెలసిన కామాక్షి సమేత మొగిలీశ్వర ఆలయం హుండీ ఆదాయాన్ని శనివారం లెక్కించారు. 89 రోజుల వ్యవధిలో కానుకల ద్వారా రూ.4,57,939, అన్నదాన హుండీకి రూ.58,279 వచ్చినట్లు ఈవో మునిరాజా తెలిపారు.

భూగర్భ విద్యుత్తు వ్యవస్థ అవసరం

శివశంకర్‌కు జ్ఞాపిక ఇస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్, అధికారులు

కాణిపాకం, న్యూస్‌టుడే: కాణిపాకంలో భూగర్భ విద్యుత్తు వ్యవస్థను రూపొందించాలని ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ దృష్టికి ఎమ్మెల్యే డాక్టర్ కె.మురళీమోహన్ తీసుకెళ్లారు. సీఎండీ శనివారం కాణిపాకంలో పర్యటించారు. ఆలయ అతిథి గృహంలో ఆయనను ఎమ్మెల్యే కలిశారు. నిత్యం వేల సంఖ్యలో భక్తులు వస్తారని, ఉత్సవాల సమయంలో ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఈవో కిశోర్, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

తెల్లకోటు తొడిగి.. సంబరాల్లో మునిగి

ఎస్వీ ప్రభుత్వ వైద్య కళాశాలలో సంబరాలు అంబరాన్నంటాయి. శనివారం ఫ్రెషర్స్ డేను పురస్కరించుకుని భువన విజయం ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు వివిధ వేషధారణలు.. నృత్యాలతో అలరించారు.. సెల్ఫీ పాయింట్‌లో స్వీయచిత్రాలు తీసుకుంటూ ఆనందంగా కనిపించారు. శనివారం ఉదయం వైట్‌కోట్ కార్యక్రమం నిర్వహించినట్లు సీనియర్ విద్యార్థులు తెలిపారు. **- ఈనాడు, తిరుపతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్, చిత్తూరు జిల్లా
2వ అంతస్తు, వివేకానంద భవన్, న్యూ కలెక్టరేట్, చిత్తూరు జిల్లా,

2025-27 సంవత్సరమునకు సంబంధించి ప్రజా పంపిణీ పథకం క్రింద స్టేజి II ద్వారా ఆహార ధాన్యములు మరియు ఇతర నిత్యావసర వస్తువులు రవాణా చేయుట కొరకై

రీ- టెండరు (షార్ట్ నోటీసు)

సం.పి.డి.ఎస్/7/స్టేజి-II/చిత్తూరు 2025-27 తేది: 28.11.2025

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, చిత్తూరు వారి తరపున జిల్లా లోని మండల స్థాయి గోదాముల నుండి / నిల్వ గోదాముల నుండి వాటికి అనుసంధానింపబడిన మండలాలలోని చౌక ధర దుకాణములకు, స్కూల్స్, హాస్టల్స్ మరియు ఐ.సి.డి.ఎస్ కేంద్రాలకు ఎప్పటికప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేర్కొనబడు ఇతర ప్రదేశాలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేయు బియ్యం మరియు ఇతర నిత్యావసర వస్తువులను 2025-27 (అగ్రిమెంట్ తేది నుండి 31.3.2027 వరకు) సంవత్సరములకు స్టేజి II క్రింద రవాణా చేయుటకు ఆన్లైన్ రీ టెండరు కోరబడుచున్నవి. మండల స్థాయి గోదాములు ఈ కేంద్రములలో కలవు. 1) గంగాధర నెల్లూరు, 2) పూతలపట్టు, 3) కార్వేటినగరం, 4) పచ్చికాపాలెం మరియు 5) నగరి.

స్టేజ్- II రవాణా కాంట్రాక్టుకు సంబంధించిన రీ-టెండరు ప్రక్రియ పూర్తిగా AP e- procurement పోర్టల్ నందు మాత్రమే జరుగును. (website address: https://tender.apeprocurement.gov.in)

ఆసక్తి గల రవాణాదారుడు/ సంస్థ https://tender.apeprocurement.gov.in website ను సందర్శించి బిడ్ డాక్యుమెంట్ మరియు రీ-టెండరు ప్రకటన వివరాలను పొందవచ్చును. అదేవిధంగా టెండరును దాఖలు చేయుటకు పైన తెలిపిన website నందు రిజిస్టర్ చేసుకుని రూ.5900/- @ 18% GST తో కలుపుకొని టెండర్ షెడ్యూల్ కొరకు ఆన్ లైన్ ద్వారా చెల్లించి టెండరు డాక్యుమెంట్ ను డౌన్లోడ్ చేసుకోగలరు.

AP e-procurement పోర్టల్ నందు టెండరు డాక్యుమెంట్ పొందవలసిన మరియు అప్లోడు చేయవలసిన తేది మరియు సమయముల వివరములు

వివరములు తేదీ మరియు సమయము

1. బిడ్ డాక్యుమెంట్ డౌన్లోడ్ ప్రారంభ తేదీ 01.12.2025, ఉదయం 10.30 గంటల నుండి
2. ఆన్లైన్ బిడ్ల స్వీకరణకు చివరి తేదీ 08.12.2025 సాయంత్రం 5.00 గంటలకు.
3. టెక్నికల్ టెండర్స్ పరిశీలించు తేదీ 09.12.2025 ఉదయం 11.00 గంటలకు
4. ఫైనాన్షియల్ బిడ్ పరిశీలించు తేది 10.12.2025 ఉదయం 11.30 గంట నుండి.

సం/-
జిల్లా పౌరసరఫరాల మేనేజరు, చిత్తూరు జిల్లా
జిల్లా కలెక్టర్ మరియు పదవి రీత్యా ఎక్జిక్యూటివ్ డైరెక్టర్, చిత్తూరు జిల్లా

పలమనేరు

•పలమనేరు •కుప్పం •పుంగనూరు

విద్యార్థులకు సూచనలిస్తున్న ఎస్సై వెంకటరమణ

క్రమశిక్షణతో ఆదర్శ జీవితం

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: చిన్న వయసు నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవడంతో ఆదర్శవంత జీవితం జీవించవచ్చని పుంగనూరు ఎస్సై వెంకటరమణ తెలిపారు. శనివారం స్థానిక శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజశేఖర్, అధ్యాపకులు అనిల్ కుమార్, సోమశేఖర్ పాల్గొన్నారు.

జనవరి నుంచి వ్యాపారాలు

సోమల, న్యూస్‌టుడే: స్థానిక కందూరు మార్గంలో నూతనంగా నిర్మించిన మార్కెట్ యార్డులో వచ్చే ఏడాది జనవరి నుంచి వ్యాపారాలు ప్రారంభమవుతాయని ఏఎంసీ ఛైర్మన్ శ్రీనివాసులునాయుడు పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని నారాయణస్వామి వీధిలో ఓ ప్రైవేటు పాఠశాల వద్ద తాగునీటి బోరు గేట్‌వాల్వ్ లీకవుతోంది. **– రాజు, కుప్పం**

సమాధానం: గేట్‌వాల్వ్ మరమ్మతుకు చర్యలు తీసుకుంటాం. **– శ్రీనివాసరావు, కమిషనర్**

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని మిట్టచింతవారిపల్లె గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి. **– రమేష్, ఎంసీ పల్లె**

సమాధానం: వీధుల్లో పారిశుద్ధ్య చర్యలు చేపడుతాం. – నరసింహులు, పంచాయతీ కార్యదర్శి

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: లక్ష్మీనగర్‌కాలనీలో మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయి. అలాగే వీధిలో ఫాగింగ్ చేయించాలి. **– అహ్మద్**

సమాధానం: కాలువలు శుభ్రం చేయిస్తాం. –ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్

క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్‌పై శిక్షణ.. కల్లూరు: పచ్చదనం, పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని ఎంపీడీవో రాజశేఖర్‌బాబు సూచించారు. శనివారం పులిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్‌పై ఎస్‌హెచ్‌జీ సభ్యులు, వీవోఏలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఏనుగు దాడిలో పాడిపశువు మృతి.. బంగారుపాళ్యం: ఏనుగు దాడిలో పాడి పశువు మృతి చెందినట్లు ఎఫ్‌బీవో పద్మావతి తెలిపారు. ఈ నెల 26న టేకుమందకు చెందిన జానకీరామ్ షెడ్డులోని పశువుపై ఏనుగు దాడి చేసినట్లు చెప్పారు.

కౌన్సిల్ సమావేశం రసాభాస

కౌన్సిలర్ల వాగ్వాదం

పలమనేరు, న్యూస్‌టుడే: మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శనివారం రసాభాసగా మారింది. ఛైర్‌పర్సన్ చాముండేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన బడ్జెట్ సమావేశంలో వైకాపా, తెదేపా కౌన్సిలర్ల మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది. రెండు రోజుల కిందట మున్సిపల్ సమావేశానికి వైకాపా ఛైర్‌పర్సన్‌తో పాటు ఆ పార్టీ కౌన్సిలర్లు హాజరు కాలేదు. సమావేశాన్ని అధికారులు వాయిదా వేశారు. అయితే సభలో ఒకరిద్దరు తెదేపా సభ్యులు తమ వార్డులోని సమస్యలను అధికారులతో చర్చించారు. తాము లేకుండా సమావేశాన్ని ఎలా నిర్వహిస్తారని వైకాపా కౌన్సిలర్లు శనివారం వాగ్వాదానికి దిగారు. ఛైర్‌పర్సన్ లేకుండా సమావేశాన్ని నిర్వహించడాన్ని నిరసిస్తూ కౌన్సిలర్ కోదండరామయ్య చేతికి నల్లబ్యాడ్జీ ధరించారు. సమావేశానికి వైకాపా కౌన్సిలర్లు 15 మంది.. తెదేపాకు చెందిన ముగ్గురు హాజరయ్యారు. 2026-27 సంవత్సరానికి రూ.7.97 కోట్లతో బడ్జెట్‌ను సభ్యులు ఆమోదించారు. అనంతరం చేపట్టిన సాధారణ సమావేశంలోని 20 అంశాలను కూడా సభ్యులు ఆమోదించారు. కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి, ఎస్సై లోకేశ్, అధికారులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీల్లో ప్రగతి శూన్యం

✦ మట్టికొట్టుకుపోయిన రోడ్లు

పలమనేరు, న్యూస్‌టుడే: మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులను విస్మరించడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పట్టణంలోని ప్రధాన వీధుల్లో రోడ్లు మట్టికొట్టుకుపోయి దుస్థితిలో ఉన్నాయి. మున్సిపల్ నిధుల్లో ప్రతి ఏటా 19 శాతం రోడ్ల కోసం ఖర్చు పెడుతున్నా ప్రయోజనం కనిపించడంలేదు. ఎక్కడో తమకు అనుకూలంగా ఉండే చోట సిమెంటు రోడ్లను ఏర్పాటు చేయడం అవి ఆరు నెలలకే కొట్టుకుపోవడం రివాజుగా మారింది. పట్టణ వాసులు రోడ్ల తీరుపై అధికారులకు అర్జీలు ఇస్తున్నా.. ప్రయోజనం లేకపోతోందని పురవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అవసరం ఉన్న ప్రాంతాలు

పలమనేరులోని శ్రీనగర్‌కాలనీ, ఇందిరమ్మ, ఎన్టీఆర్, గంటావూరు, గడ్డూరు, గాంధీనగర్ కాలనీలు.. ● కుప్పంలో షికారీ కాలనీ, ఎన్టీఆర్, తీగలపల్లె-నారాయణపురం ● పుంగనూరు పురపాలికలో.. భగత్‌సింగ్, ఆర్‌ఆర్, మంగళం, హిదాయత్, నక్కబండ కాలనీలో విస్తరణ ప్రాంతాలు.. ఏటా బడ్జెట్‌లో రోడ్ల నిర్మాణానికి కేటాయింపులు పెడుతున్నా

పలమనేరు శ్రీనగర్ కాలనీలో మట్టిరోడ్డు

దానికి సరిపడా నిధులు సమకూరడం లేదు. ప్రత్యేక పద్దుల కింద నిధులు విడుదలైతే తప్పా రోడ్ల నిర్మాణాలు చేపట్టలేక పోతున్నారు. ఈ విషయమై పలమనేరు కమిషనర్ ఎన్వీ రమణారెడ్డిని వివరణ కోరగా.. రోడ్ల ఆవశ్యకత ఉన్న ప్రాంతాలను గుర్తించామని.. త్వరితగతిన పనులు చేపడతామన్నారు.

పలమనేరు.. ఆర్థిక పరిస్థితి..

మున్సిపాలిటీ సం. ఆదాయం: రూ.2 కోట్లు
ప్రతిఏటా విద్యుత్తు బిల్లు, జీతాలు: రూ.1.5 కోట్లు

పలమనేరులో.. రోడ్ల వివరాలిలా..(కి.మీ)

సీసీ	: 67
బీటీ	: 26
కంకర	: 21
కచ్చా	: 20
రోడ్డేలేనివి	:25 శాతం

గడ్డూరులో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

పారిశుద్ధ్య పనులు చేస్తున్న విద్యార్థులు

పలమనేరు, న్యూస్‌టుడే: మున్సిపల్ పరిధిలోని గడ్డూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు సేవా శిబిరాన్ని నిర్వహించారు. శనివారం గ్రామంలో పర్యావరణ పరిరక్షణ అంశంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ప్రిన్సిపల్ వెంకటేశులు మాట్లాడుతూ... డిసెంబరు 12 వరకు గ్రామంలో శిబిరాన్ని నిర్వహిస్తామని చెప్పారు. అధ్యాపకులు వెంకటేష్ బాబు, సరస్వతమ్మ, నందీశ్వరయ్య పాల్గొన్నారు.

వృత్తివిద్యా కోర్సులు ఉపయోగకరం

పరీక్ష విధానాన్ని పరిశీలిస్తున్న మోహన్‌కుమార్

సోమల, న్యూస్‌టుడే: వృత్తి విద్యాకోర్సులు గ్రామీణ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని విజయవాడ ఇంటర్మీడియట్ బోర్డు సంబంధిత అధికారి మోహన్‌కుమార్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం ప్రిన్సిపల్ అమరేంద్రకుమార్‌తో కలిసి స్థానిక పీహెచ్‌సీలో విద్యార్థినుల శిక్షణను పరిశీలించారు. వైద్యాధికారి జయసింహ పాల్గొన్నారు.

రుణాలకు దరఖాస్తు చేసుకోండి

సదుం, న్యూస్‌టుడే: రైతులు పంట రుణాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సదుం సింగిల్ విండో అధ్యక్షుడు సునీల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బోరమందకు చెందిన రైతులకు రుణాలను పంపిణీ చేశారు.

పథకాలు సద్వినియోగం చేసుకోండి

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: రైతులకు ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని... ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం పేర్కొన్నారు. శనివారం నూలుకుంట పంచాయతీలో రైతన్నా-మీకోసం, అన్నదాత-సుఖీభవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజగోపాల్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ కృష్ణమూర్తి, క్లస్టర్ ఇన్‌ఛార్జి హైదర్‌వలి, కాణిపాకం ఆలయ డైరెక్టర్ వసంతమ్మ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను రైతులకు వివరిస్తున్న పీఎస్ మునిరత్నం, రాజగోపాల్

పోటీలు ప్రారంభిస్తున్న ఎంఈవో-2 రాజారాం

చౌడేపల్లె: ఉపాధ్యాయ క్రికెట్ జట్టు

ఆటవిడుపు ఎంతో అవసరం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ఎంఎఫ్‌సీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మండల విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు శనివారం క్రీడా పోటీలు నిర్వహించారు. ఎంఈవో రాజారాం పోటీలను ప్రారంభించారు. పురుషులకు క్రికెట్, మహిళలకు త్రోబాల్ పోటీలు నిర్వహించారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె, న్యూస్‌టుడే: దుర్గసముద్రంలోని కేపీఎల్ క్రీడా మైదానంలో ఎంఈవో కేశవరెడ్డి ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఎంఈవో తిరుమలమ్మ చౌడేపల్లె ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయినులకు త్రోబాల్ పోటీలు నిర్వహించారు. **కల్లూరు:** కల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయుల క్రీడోత్సవ కార్యక్రమం నిర్వహించారు. పురుష విభాగం క్రికెట్ పోటీలో 16 మంది, మహిళా విభాగం త్రోబాల్ పోటీలో 12 మంది ఉపాధ్యాయులను డివిజన్ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. **పలమనేరు:** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో టీచర్ టోర్నమెంట్‌ను చిత్తూరు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడల్ ప్రారంభించారు.

చౌడేపల్లె: ఉపాధ్యాయినుల త్రోబాల్ బృందం

డిసెంబరు 6న బాలోత్సవం

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలో డిసెంబరు 6న పలమనేరు బాలోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ అధ్యక్షుడు తులసినాథంనాయుడు తెలిపారు. శనివారం ఆ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఉత్సవంలో విద్యార్థులకు విచిత్ర వేషధారణ, శాస్త్రీయ నృత్యం, పద్యాలు చెప్పడం, చిత్రలేఖనం, చదరంగం, తెలుగులో మాట్లాడటం, జ్ఞాపకశక్తి ఆటలు వంటి 15 అంశాలతో పోటీలు ఉంటాయని పేర్కొన్నారు.

కొనసాగుతున్న ఏనుగు దాడి

కల్లూరు, న్యూస్‌టుడే: దేవళంపేట పంచాయతీలోని దిగువమూర్తివారిపల్లె, చిన్ననగరి గ్రామాల్లోని పంటలపై ఒంటరి ఏనుగు బీభత్సం సృష్టిస్తోంది. శుక్రవారం రాత్రి దిగువమూర్తివారిపల్లె, దేవళంపేటలోని పలువురి రైతులకు చెందిన వరి, మామిడి, వ్యవసాయ పరికరాలను ధ్వంసం చేసింది.

తుపాను తగ్గేవరకు కోత వద్దు

సదుం, న్యూస్‌టుడే: తుపాను ప్రభావం తగ్గే వరకు కోతకు వచ్చిన వరిని కోయరాదని మండల వ్యవసాయాధికారిణి జ్యోతి సూచించారు. తుపాను కారణంగా రాబోవు రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. పంట పొలంలో వర్షపు నీరు నిల్వ కాకుండా పొలం గట్లను కొంత వరకు తెంపాలన్నారు. నీటిలో మునిగిన వరి ధాన్యం మొలకెత్తకుండా లీటరు నీటిలో 50 గ్రాముల సాధారణ ఉప్పు చల్లుకోవాలన్నారు.

మంజూరు పత్రాలు అందజేస్తున్న సునీల్‌కుమార్‌రెడ్డి

స.హ.చట్టంపై అవగాహన

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కలిగించాలని డీఆర్‌వో మోహన్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా అధికారులకు శనివారం అవగాహన కల్పించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా సమాచార అధికారి బోర్డులు ఏర్పాటు చేయాలని, రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు. ప్రజలు కోరిన సమాచారం నిర్ణీత సమయంలో అందించాలన్నారు. విశ్రాంత తహసీల్దార్ రఘుపతి పాల్గొన్నారు.

స్పందించి మరమ్మతు చేయరూ..?

పుంగనూరు మండలంలోని ఉలవలదిన్నె ప్రాథమిక పాఠశాలలోని మరుగుదొడ్లు మరమ్మతుకు గురయ్యాయి. అత్యవసరమైతే ఇబ్బంది పడాల్సి వస్తోందని విద్యార్థులు వాపోతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ విషయమై ఎంఈవో నటరాజరెడ్డి మాట్లాడుతూ.. పరిశీలించి మరమ్మతులు చేపట్టడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణ

ఎర్రచందనం చెట్ల నరికివేత

మండలంలో అరుదుగా ఉన్న ఎర్రచందనం చెట్లను నరకడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. నంజంపేట ఈడ్గాలో ఉన్న ఎర్రచందనం చెట్ల రెండు రోజుల కిందట గుర్తుతెలియని వ్యక్తులు నరికి దుంగలను తరలించారు. అలాగే శుక్రవారం రాత్రి సరస్వతీపురంలో ఉమాదేవికి చెందిన రెండు ఎర్రచందనం చెట్లు నరికారు. దీనిపై మసీదు కమిటీ సభ్యులు, మహిళ రైతు ఉమాదేవి పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. – న్యూస్‌టుడే, సోమల

గుజరీకి తరలించలేరా..?

రూ.వేలాది రూపాయలు వెచ్చించి ప్రభుత్వం కొనుగోలు చేసి గ్రామాలకు సరఫరా చేసిన చెత్త తరలింపు ఆటోలు ఇలా దర్శనమిస్తున్నాయి. కొన్నేళ్ల కిందట కుమ్మరనత్తం పంచాయతీకి ఆటోలు సరఫరా చేశారు. మొదట్లో సక్రమంగా నడిచినా రానురాను మూలకు చేరాయి. అప్పట్లోనే జిల్లా కేంద్రానికి తరలించడమో..? లేదా అధికారుల దృష్టికి తీసుకెళ్లి గుజరీకైనా విక్రయించి ఉంటే కొంత సొమ్ము జమయ్యేదని ప్రజలు పేర్కొంటున్నారు. – న్యూస్‌టుడే, పుంగనూరు

రోడ్డు పక్కనే రాళ్ల కుప్పలు

అడిగేవారు లేకపోవడంతో స్థానికులు పుంగనూరుకు రోడ్డుకు ఇరువైపులా పట్టణంలోని భవన నిర్మాణ వ్యర్థాలను రోడ్డు పక్కన డంపింగ్ చేస్తున్నారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అలాగే రోడ్డు కూడా కుచించుకుపోతోందని వాపోతున్నారు. అధికారులు దీనిపై స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

– న్యూస్‌టుడే, పుంగనూరు

రూ.12లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణం

సదుం, న్యూస్‌టుడే: కొత్తపల్లెలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద స్వచ్ఛభారత్ మిషన్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.12లక్షలతో మరుగుదొడ్లు నిర్మిస్తున్నట్లు డీఈఈ కిషోర్ శనివారం తెలిపారు. ఏఈ ఆదినారాయణ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పౌరహక్కులపై ప్రజలకు అవగాహన

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని గడ్డిండ్లులో రెవెన్యూ, పోలీసు అధికారులు శనివారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. భారత రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కులు, విధుల పట్ల కనీస అవగాహన కలిగి ఉండాలని అధికారులు సూచించారు. ప్రజల మధ్య ఏర్పడే చిన్నచిన్న వివాదాలను గ్రామ పెద్దల ద్వారా రాజీ మార్గంలో పరిష్కరించుకోవడం శ్రేయస్కరమని చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఐ దాము, ఎంఈవో సుబ్రహ్మణ్యం, వీఆర్వో గోపాలకృష్ణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పౌరహక్కులపై అవగాహన కల్పిస్తున్న ఆర్ఐ దామోదర్

కాంగ్రెస్‌ను బలోపేతం చేద్దాం

మాట్లాడుతున్న మహేంద్రన్

పుంగనూరు, న్యూస్‌టుడే: ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి.. వారి సమస్యల పరిష్కారంతో పాటు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దామని నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు మహేంద్రన్ అన్నారు. శనివారం స్థానికంగా జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి స్థానం నుంచి పోటీ చేయడానికి నాయకులు సంసిద్ధులు కావాలని కోరారు. సమావేశంలో నాయకులు మురళీమోహన్‌యాదవ్, భాస్కర్, అయూబ్‌బాషా పాల్గొన్నారు.

3న కార్తిక దీపోత్సవం

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: కంగుంది కోటలో డిసెంబరు 3న కార్తిక దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానం, లక్ష దీపాలంకరణ ఉంటుందన్నారు.

నేడు అయ్యప్పస్వామి కన్నెపూజ

కుప్పం గ్రామీణ: నూలుకుంటలో ఆదివారం రాత్రి అయ్యప్పస్వామి కన్నెపూజ జరుగుతుందని నిర్వాహకులు దేవరాజు, రమేష్ శనివారం తెలిపారు.

నేడు విగ్రహ ప్రతిష్ఠ

చౌడేపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని గడ్డంవారిపల్లెలో నూతనంగా నిర్మించిన బోయకొండ గంగమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని ఆదివారం ప్రతిష్ఠించనున్నట్లు నిర్వాహకులు శనివారం తెలిపారు.

ఓబులేశ్వరస్వామికి అభిషేక పూజలు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మురారిపల్లెలో వెలసిన శ్రీఓబులేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి భక్తులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు తిప్పాచార్యులు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీఓబులేశ్వరస్వామి మూలవర్లకు పంచామృతాభిషేకం, ప్రత్యేక పుష్పాలంకరణతో అర్చనలు, పూజలు జరిపారు. నిర్వాహకులు భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

వసతుల మెరుగుకు కృషి

పుంగనూరు, న్యూస్‌టుడే: పట్టణం రోజురోజుకు విస్తరిస్తుండటంతో మౌలిక వసతులు మెరుగుపరచడానికి కృషి చేస్తున్నామని పుర ఛైర్మన్ అలీంబాషా అన్నారు. శనివారం గోకుల్ వీధి విస్తరణ ప్రాంతంలో రూ.10లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. పట్టణంలో తాగునీరు, వీధిదీపాలు, పారిశుద్ధ్యం, రోడ్లు, కాలువలు వంటి అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తానన్నారు. కౌన్సిలరు అమ్ము, గుత్తేదారు నరేష్ పాల్గొన్నారు.

రోడ్డు పనులు పరిశీలిస్తున్న ఛైర్మన్ అలీంబాషా

శ్రీనివాసవనంలో సాంకేతిక విద్య

✦ అత్యాధునిక హంగులతో ల్యాబ్‌లు
✦ ఆనందోత్సాహాల నడుమ విద్యార్థుల చదువులు

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: ఎటుచూసినా గుట్టలు.. కొండలు.. పచ్చనిచెట్లతో విరాజిల్లుతున్న శ్రీనివాసవనం నడుమ కొలువైన ద్రవిడ విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటైంది. ఆహ్లాదకర వాతావరణంలో కొలువైన ద్రవిడలో ఇంజినీరింగ్ చదివేందుకు కుప్పం పరిసర ప్రాంతాలతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి విద్యార్థులు ఆసక్తి చూపారు. ద్రవిడలో ప్రవేశపెట్టిన సీఎస్‌ఈ, ఏఐఎంఎల్ కోర్సుల్లో ప్రవేశాలు పొందిన 45 మంది ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థుల్లో కొందరు తమ అభిప్రాయాలు 'న్యూస్‌టుడే'తో పంచుకొన్నారు.

ద్రవిడలో ఇంజినీరింగ్ కళాశాల సముదాయం

మంచి పేరు తీసుకువస్తా..

కొత్తగా ఏర్పాటైన ఈ కళాశాలలో అత్యాధునిక హంగులతో ల్యాబ్‌లను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ ల్యాబ్‌ల ద్వారా మంచి నైపుణ్యాన్ని పెంపొందించుకొని కళాశాలకు మంచిపేరు తీసుకురావడమే ధ్యేయంగా ముందుకెళ్తా.

– లోహిత, సీఎస్‌ఈ ప్రథమ, వి.కోట

అనుకూల వాతావరణం..

మాది శాంతిపురం. ఇక్కడ పచ్చని చెట్లు విస్తరించి ఉన్నందున చల్లటి వాతావరణంలో చదువుకునేందుకు అనుకూలంగా ఉంది. వసతి గృహంలో ఉంటూ చదువుకుంటున్నా. అధ్యాపకులు చెప్పే పాఠాలు చక్కగా అర్థమవుతున్నాయి.

– తేజప్రకాష్, సీఎస్‌ఈ ప్రథమ, శాంతిపురం

ఉత్తమ విద్యాబోధన..

కొత్తగా ఈ కళాశాలను ఎంచుకున్నప్పుడు వసతులు ఉంటాయో లేదోనని భయపడ్డా. ఇక్కడికి వచ్చాక చూస్తే వసతులను బాగా కల్పించారు. మెరుగైన విద్యాబోధన చేపడుతున్నారు. అర్థమయ్యే రీతిలో అధ్యాపకులు పాఠాలు బోధిస్తున్నారు.

– సిద్ధార్థ, సీఎస్‌ఈ ప్రథమ, వి.కోట

తిప్పలు తప్పాయి

గుడుపల్లె మండలంలో ఇంజినీరింగ్ కళాశాలను ప్రారంభించడం సంతోషకరం. నేను అందుకే ఏపీఈసెట్ ద్వారా నా సొంత మండలంలో ఉన్న కళాశాలనే ఎంచుకున్నా. ఈ కళాశాల ప్రారంభంతో కుప్పం ప్రాంత విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం. దూరం వెళ్లి చదువుకోవాల్సిన తిప్పలు తప్పాయి.

– అక్షిత, సీఎస్‌ఈ ప్రథమ, బిసానత్తం(గుడుపల్లె)

ద్విచక్ర వాహనాలు ఢీ.. నలుగురికి తీవ్రగాయాలు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలైన ఘటన శనివారం గూడూరుపల్లె సమీపంలో చోటుచేసుకుంది. గూడూరుపల్లె సమీపంలో పుంగనూరు వెళ్తున్న రెండు ద్విచక్ర వాహనాలకు పశువులు అడ్డురావడంతో అదుపు తప్పి ఢీకొన్నాయి. ప్రమాదంలో స్థానిక జగనన్న కాలనీకి చెందిన శ్రీనివాసన్‌కు తీవ్రగాయాలై మదనపల్లె ఏరియా ఆసుపత్రికి తరలించగా... మరో ముగ్గురు యువకులు లిఖిత్, అరవింద్, సునీల్ స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఇంట్లో నగదు చోరీ

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: బీరువాలో దాచిన నగదు చోరీకి గురైన ఘటన మండలంలోని రాజుపల్లె పంచాయతీ ఎస్టీ కాలనీలో చోటుచేసుకుంది. కాలనీకి చెందిన చిన్నపాప అనే మహిళ డ్వాక్రా సంఘంలో రూ.50వేలు రుణం తీసుకుని బీరువాలో దాచారు. శనివారం చిన్నపాప పనులకు వెళ్లగా.. భర్త శంకర సొంత పని నిమిత్తం హెబ్బణికి వెళ్లారు. సాయంత్రం ఇంటికి వచ్చిన శంకర బీరువా తలుపులు తెరిచి ఉండటం, బీరువాలోని నగదు కనిపించకపోవడంతో చోరీ జరిగిందని గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పెద్దపంజాణి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

ఆదుకొనుమా.. పురుషోత్తమా

వాడపల్లి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి దివ్యక్షేత్రం ఏడు శనివారాల నోము ఆచరించే భక్తజనంతో అలరారింది. స్వామివారి నామస్మరణతో ఏడు ప్రదక్షిణలు చేశారు. సుప్రభాత సేవ, తొలిహారతితో ప్రారంభమైన దర్శనాలు రాత్రి వరకు కొనసాగాయి. దాదాపు 50 వేల మంది స్వామివారిని దర్శించుకున్నట్లు అంచనా. వివిధ రుసుముల ద్వారా రూ.56,59,925 ఆదాయం సమకూరింది. రాత్రి ధర్మపథం పేరిట నిర్వహించిన కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలు అలరించాయి.

విశేష పుష్పాలంకరణలో స్వామివారు, మాడ వీధుల్లో భక్తజనం

విధి ఆటలో.. సంకల్ప ధీరులు

ఉత్సాహంగా క్యారమ్స్ ఆడుతూ..

వారు కాళ్లు కదపలేరు.. అయితేనేం మనోధైర్యంతో ముందుకెళ్తారు. కళ్లతో ప్రపంచాన్ని చూడలేకపోయినా లక్ష్యాన్ని మాత్రం చూడగలరు. డిసెంబర్ 3న అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహకారంతో శనివారం పోటీలు నిర్వహించారు. చదరంగం, బ్యాడ్మింటన్, క్యారమ్స్, వాలీబాల్ విభాగాల్లో పోటీపడ్డారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంక్షేమశాఖ ఏడీ శ్రీనివాస్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి రుద్ర వైకుంఠరావు, సూపరింటెండెంట్ రాజు, సురేష్, శ్రీనివాస్, సత్యసుబ్రహ్మణ్యం, పరంకుశం పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా వచ్చే నెల 7 నుంచి 29 వరకు నిర్దేశించిన తేదీల్లో ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు శనివారం దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. 7, 14, 21, 28 తేదీల్లో సికింద్రాబాద్-అనకాపల్లి (07041), 8, 15, 22, 29 తేదీల్లో అనకాపల్లి-సికింద్రాబాద్(07042) ప్రత్యేక రైళ్లు నాలుగు సర్వీసులుగా నడుస్తాయన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం, సామర్లకోట, అన్నవరం, తుని రైల్వేస్టేషన్లలో ఇవి ఆగుతాయన్నారు.

7న ఎన్ఎంఎంఎస్ పరీక్ష

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జాతీయ ఉపకార వేతన పరీక్ష (ఎన్ఎంఎంఎస్)ను డిసెంబర్ 7న జరగనుంది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తారు. పరీక్ష రాసే విద్యార్థులు www.bse.ap.gov.in వెబ్‌సైట్ నుంచి తమ హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలి. వాట్సాప్‌లోని 'మన మిత్ర' యాప్ నుంచి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హాల్ టిక్కెట్‌లో ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయటం ద్వారా పరీక్ష కేంద్ర వివరాలను తెలుసుకోవచ్చునని అధికారులు సూచిస్తున్నారు.

ఇంటా.. బయట మన బ్రాండ్

ఉమ్మడి జిల్లా చేనేత ఉత్పత్తులకు ప్రముఖుల ఫిదా

ఆదివారం ప్రత్యేకం

ఈనాడు, కాకినాడ, న్యూస్‌టుడే, పెద్దాపురం: 'సింగారమనే దారంతో చేసిందీ చీర.. ఆనందమనే రంగులను అద్దిందీ చీర..' అని ఓ సినీ గేయ రచయిత రాశారు. ఉమ్మడి జిల్లా చేనేత వస్త్రాలు నేడు సరికొత్త బ్రాండ్. ఆదిత్య బిర్లా, రిలయన్స్, టాటా తనీరా వంటి సంస్థలు మార్కెట్ చేయడం, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వంటి ప్రముఖులు జాంధాని చీరలు కొనుగోలు చేయడంతో 'ఇది సారూ మా బ్రాండ్' అంటూ చేనేత కార్మికులు, మాస్టర్ వీవర్లు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

ఇటీవల విశాఖలో నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో మంత్రి లోకేశ్ తన షర్ట్‌పై చేనేత జాకెట్ ధరించారు. 'ఇది మిలన్ లేదా ముంబైలో తయారైంది కాదు.. అనపర్తి మండలం పులగుర్తలో తయారుచేసింది' అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

పులగుర్త.. పులకరింత

ఇదీ ప్రత్యేకత: పులగుర్త చేనేత సహకార సంఘం ద్వారా మల్కా యార్న్ యూనిట్‌తో దారం తయారుచేసి పొందూరు ఖద్దరును పోలిన కాటన్ వస్త్రాలను తయారు చేస్తారు. పోలవరం వచ్చిన 40 మంది ఎంపీలు ఇక్కడ కొనుగోలు చేశారు. ఇక్కడ 27 రకాల వస్త్రాలు నేస్తుంటారు. రూ.కోటిన్నరపైగా లావాదేవీలు జరుగుతుంటాయి.

అంగర.. 400 మగ్గాలతో

కోనసీమ జిల్లా కపిలేశ్వరం మండలంలోని అంగర చేనేత సహకార సంఘం ద్వారా కాటన్ వస్త్రాలు తయారుచేస్తుంటారు. కార్పొరేట్ సంస్థలు ఆర్డర్లు ఇచ్చి తీసుకువెళ్తుంటాయి. 400 మగ్గాలుండగా 600 మందికి పైగా ఆధారపడ్డారు. సుమారు రూ.2 కోట్ల టర్నోవర్ సాధిస్తుంది సంఘం.

పెద్దాపురం సిల్క్.. తళుక్కు

స్వచ్ఛమైన పట్టుతో గంగా, జమున (ఎరుపు, ఆకుపచ్చ) అంచులు, డబ్బీ జరీతో పంచెల తయారీ పెద్దాపురం ప్రత్యేకత. ఈ ఏడాది 'ఒకదేశం ఒక ఉత్పత్తి'లో ఇక్కడి సిల్క్‌కు జాతీయస్థాయి పురస్కారం వరించింది. పట్టుచీరలు, షర్ట్‌లు ప్రత్యేకం. పెద్దాపురం చేనేత సహకార సొసైటీ పరిధిలో 1500 మందికి పైగా మగ్గం పనులపై ఆధారపడ్డారు. ఇక్కడి రెండు సొసైటీలు రూ.80 లక్షల నుంచి రూ.కోటి వరకు టర్నోవర్ సాగిస్తున్నాయి.

ఉప్పాడ.. వహ్వా

మహిళలు మెచ్చేవాటిలో ఉప్పాడ చీరలు ప్రత్యేకం. జాంధాని, పైథాని మిశ్రమంతో తయారవుతుంటాయి. కార్పొరేట్ సంస్థలు ఇక్కడి వస్త్రాలను అమ్మకాలు చేస్తుంటాయి. 2వేల మందికి పైగా ఈ రంగంపై ఆధారపడ్డారు. ఏటా రూ.50 కోట్ల వరకు లావాదేవీలు జరుగుతుంటాయి. ఈ ఏడాది ఒక దేశం ఒక ఉత్పత్తి పోటీలకు ఎంపికచేశారు.

వైద్యులను నియమిస్తాం: తాళ్లరేవు: తాళ్లరేవు సీహెచ్‌సీలో చిన్నపిల్లలు, ప్రసూతి వైద్యులతో పాటు మరో ఇద్దరు నిపుణులను నియమిస్తామని డీసీహెచ్ఎస్ ఉమామహేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన ఈ సీహెచ్‌సీని తనిఖీ చేశారు.

APEX HOSPITALS
అధునాతనమైన రోబోటిక్ సర్జరీలు
హెర్నియా | గాల్‌బ్లాడర్ | గర్భాశయం | బేరియాట్రిక్
ప్రయోజనాలు: తక్కువ నొప్పి | తక్కువ రక్తస్రావం | త్వరితంగా కోలుకోవడం
సంప్రదించండి
Dr. Nitin Rimmalapudi, M.S
Robotic & Advanced Laparoscopic Surgeon
ప్రకాష్ నగర్, రాజమండ్రి. 93922 92200

SURYA POWER TREE
D.No. 8-52-1/2, CHINNA WALTAIR, VISAKHAPATNAM - 530003
WANTED DEALERS
Surya Power Tree is No.1 Rooftop Solar company in A.P.
We require both MALE AND FEMALE in all areas of
EAST GODAVARI, KAKINADA AND KONASEEMA DISTRICTS
TO CANVAS BENEFITS OF ROOFTOP SOLAR FOR HOMES AND TO GET ORDERS FOR PM SURYA GHAR SCHEME.
- Job training will be given.
- Attractive DISCOUNT. No Deposit.
- They can work from their home Town or Village.
- Sky is the limit for earning under this scheme as Government is supporting solar for homes by giving subsidy and Banks are giving loans with low interest without security.
RETIRED GOVERNMENT EMPLOYEES ALSO CAN CONTACT
79971 74274 / 98484 84001

స్త్రీశక్తి.. బస్సులకు కుస్తీ

ప్రతి శనివారం తప్పని ఇబ్బందులు

న్యూస్‌టుడే, రావులపాలెం గ్రామీణం, పట్టణం

రావులపాలెం బస్టాండ్‌లో బస్సుల కోసం ఎదురు చూస్తున్న మహిళలు

స్త్రీశక్తి పథకంతో వాడపల్లి ఆలయానికి మహిళా భక్తులు పెద్దసంఖ్యలో తరలివస్తున్నారు. రావులపాలెం బస్టాండ్ నుంచి శనివారం రోజు బస్సు ఎక్కాలంటే సాహసంగానే ఉంది. కార్తీకమాసంలో అధికంగా ఉండటంతో ఇక్కడకు వచ్చేవారు, వెళ్లేవారు కలిపి సుమారు 60 వేల మంది ఉంటారని అంచనా. ఈ బస్టాండ్ నుంచి రోజుకు సుమారు 600 ట్రిప్పులు తిరుగుతుండగా శనివారం ఒక్క వాడపల్లికే 300 ట్రిప్పులు తిరుగుతున్నాయి. తణుకు, తాడేపల్లిగూడెం, ఏలూరు డిపోలకు చెందిన బస్సులు మధ్యాహ్నం 3 దాటాక తక్కువ వస్తుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై డీఎం కుమార్‌తో సంప్రదించగా ఉన్నతాధికారులకు నివేదించనున్నామన్నారు.

పిల్లల సామర్థ్యానికో పరీక్ష

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యం ఏ స్థాయిలో ఉందో పరిశీలించేందుకు ప్రభుత్వం ప్రత్యేక సర్వే ప్రారంభించింది. బేస్ లైన్ సర్వే పేరుతో సర్కారు బడుల్లో 1 నుంచి 5వ తరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షిస్తారు. వచ్చే ఫలితాల ఆధారంగా ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు.

జిల్లాలో వివరాలు..	
ప్రాథమిక పాఠశాలలు	1,374
విద్యార్థులు (1 నుంచి 5వ తరగతి లోపు)	30,769
సర్వే పూర్తయిన వారు	5,419
చేయాల్సిన వారు	25,350

జిల్లాలో సర్వే ఇలా..

క్లస్టర్ పరిధిలో సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న సీఆర్‌పీలతో డైట్ పూర్తి చేసిన ఓ విద్యార్థిని మ్యాపింగ్ చేశారు. వీరు తమ పరిధిలోని ప్రతి పాఠశాలకు వెళ్లి తరగతికి ఓ విద్యార్థిని పరీక్షిస్తున్నారు. దీనికి ప్రభుత్వం ప్రత్యేకంగా యాప్ రూపొందించింది. అందులో కొన్ని ప్రశ్నలు పొందుపరిచారు. ఎక్కడా లోపం లేకుండా సర్వే నిర్వహిస్తున్నారు.

ఈ అంశాల్లో..

- గణితంలో అంకెలు, తీసివేతలు, కూడికలు, భాగహారాలకు సంబంధించిన ప్రశ్నలుంటాయి.
- తెలుగులో పదాలు, పద్యాలు, గుణింతాలు, పేరాలకు సంబంధించినవి ఉంటాయి.
- ఆంగ్లంలో కొన్ని పదాలను, అక్షరాల్లో తేడాలను (క్యాపిటల్, స్మాల్ లెటర్స్) గుర్తించాలి.

ఫలితాలు అప్పుడే...

డిసెంబరు 5న రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా అన్ని పాఠశాలల్లోనూ మెగా పేటీఎం సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం అనంతరం సర్వే వివరాలను రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు. సర్వేలో వచ్చిన వివరాల ప్రకారం అవసరమైన ఉపాధ్యాయులకు 100 రోజుల కార్యాచరణ ఇచ్చే అవకాశం ఉంది. పిల్లల్లో నైపుణ్యాలు పెంచేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని డీఈవో సలీం బాషా పేర్కొన్నారు.

సాగులో ఆ ఒక్కటి

జిల్లాలో పెరుగుతున్న బేలర్ల వినియోగం

పి.గన్నవరం, న్యూస్‌టుడే: గతంలో కోతలు పూర్తయిన తర్వాత వచ్చే సాగుకు రైతులు పట్టిగడ్డికి నిప్పు పెట్టేవారు. దీంతో భూసారం తగ్గిపోవడంతో పాటు వాయు కాలుష్యం పెరిగేది. పశుగ్రాసం కొరత కూడా ఏర్పడేది. దీనిపై వ్యవసాయ అధికారులు పెద్దఎత్తున అవగాహన కల్పించారు. దీనికి తోడు బేలర్లు అందుబాటులోకి రావడంతో ఈ సమస్యకు పూర్తి పరిష్కారం లభించింది.

ఇదీ ప్రత్యేకత.. యంత్రంతో కోసిన చేనులో గడ్డిని చుట్టి కట్టలు కట్టేందుకు బేలర్ యంత్రాలు అందుబాటులోకి వచ్చాయి. ఆయిల్ ట్రాక్టర్ల ద్వారా ఇవి అద్దెకు లభిస్తున్నాయి. ప్రస్తుతం ఒక్క పి.గన్నవరంలోనే 10 ఉండగా, జిల్లాలో 100కు పైగా ఉన్నాయి. ఎకరం చేనులో గడ్డి బేలర్‌తో చుట్టించి కట్టలు కడితే సుమారు 70 కట్టలు అవుతాయి. ఒకదానికి రూ.35 చొప్పున 70 కట్టలకు రూ.2,450 అవుతుంది. చేను నుంచి ఇంటికి చేర్చేందుకు మరో రూ.వెయ్యి ఖర్చవుతుంది. మొత్తంగా రూ.3,500 ఖర్చవుతుంది. ఇదే కట్ట బయట కొనాలంటే రూ.100లు పైనే అవుతుంది. పశుపోషకులకు తక్కువ వ్యయం అవుతుంది.

పోతవరంలో గడ్డిని కడుతున్న యంత్రం

ఇవీ ప్రయోజనాలు..

- రైతులు గడ్డిని తగలబెట్టకుండా బేలర్ మిషన్లతో ఒబ్బిడి చేస్తున్నారు.
- దీంతో భూమిలో పోషకాలు వల దెబ్బతినకుండా ఉంటాయి.
- పర్యావరణానికి ఇబ్బంది ఉండదు. వాయుకాలుష్యం తగ్గుతుంది.
- పశువులు లేని రైతులైతే మిషన్తో చుట్టించి అమ్ముకోవచ్చు. ఇలా అమ్మిన గడ్డిని ఎకరానికి రూ.1,500 నుంచి రూ.2,000 చొప్పున విక్రయించి ఆదాయం ఆర్జిస్తున్నారు.

బాలల పండగ వచ్చిందోచ్

శ్యామలాసెంటర్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాలలో 'గోదావరి బాలోత్సవం' శనివారం ప్రారంభమైంది. వివిధ ప్రాంతాల నుంచి సుమారు 1,200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. చిన్నారుల సాంస్కృతిక, నృత్య, వివిధ వేషధారణలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

అడ్డగోలుగా కట్టేశారు.. మిన్నకున్నారు

ఎల్‌ఆర్‌ఎస్‌కు ముందుకు రానివారిపై చర్యలకు రంగం సిద్ధం

మండపేట, రామచంద్రపురం, న్యూస్‌టుడే: జిల్లాలోని మండపేట, రామచంద్రపురం పట్టణాల్లో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. వీటిని క్రమబద్ధీకరించుకోవాలని ప్రభుత్వం ఆదేశిస్తున్నా పట్టని వారే అధికం. వాటిపై చర్యలకు ప్రస్తుతం రంగం సిద్ధమవుతోంది.

మండపేటలో అక్రమ నిర్మాణాన్ని కూలగొడుతున్న మున్సిపల్ సిబ్బంది

గడువు పెంచినా పట్టక..

ఈ ఏడాది జూన్ 26న ముందస్తు అక్రమ నిర్మాణాలకు, లేఔట్లకు ఆక్టోబర్ 27లోగా క్రమబద్ధీకరణ చేసుకోవాలని ప్రభుత్వం గతంలో ఉత్తర్వులు జారీచేసింది. స్పందన లేకపోవడంతో వచ్చే జనవరి 23 వరకు పెంచింది. దీనికి స్పందన అంతంత మాత్రంగానే ఉంది. దీంతో వాటిని కూలగొట్టాలని పురపాలక శాఖ మంత్రి నారాయణ ఆదేశించారు. వీటిపై అధికారులు జాబితాలు సిద్ధం చేస్తున్నారు.

ముందుగా వీటిపై..

మండపేట, రామచంద్రపురం పట్టణాల్లో ఎల్‌ఆర్‌ఎస్ పథకాన్ని వినియోగించుకోని 231 స్థలాలను గుర్తించి వాటికి నోటీసులు జారీ చేశారు. బీపీఎస్ పథకం ద్వారా వాటిని సరిచేసుకోవాలని 813 మందిని గుర్తించారు. తొలుత వీటిపై చర్యలు తీసుకోనున్నారు. రామచంద్రపురంలో 260 వరకు అక్రమ కట్టడాలు, అక్రమ లేఅవుట్లు ఉంటే వారిలో 227 మందికి నోటీసులిచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలను కూల్చివేస్తున్నామని మండపేట పట్టణ కమిషనర్ టి.వి.రంగారావు చెప్పారు. వాటిని బీపీఎస్ పథకం ద్వారా సరిచేసుకోవాలని ఇంకా గడువుందని వివరించారు.

WANTED
Civil and road Construction Company requires the following man power for Road work at RIL, Gadimoga, Kakinada
- DIPLOMA CIVIL ENGINEERS 3 POSTS - 5 YRS EXP.
- QC SUPERVISORS 3 POSTS - 3 YRS EXP.
- SAFETY SUPERVISORS 3 POSTS - 5 YRS EXP.
Please send resume to wardrobevizag@gmail.com within 5 days with expected salary.
D S KUMAR
Sriharipuram, Visakhapatnam

THE GOLLALA MAMIDADA EDUCATIONAL SOCIETY (Estd.1987)
GOLLALA MAMIDADA-533 344, Kakinada Dist., A.P (NEAR BICCAVOLU)
Phone No: (0884) 2319568. CELL: 9573545333, 9849322922.
WANTED FACULTY
Applications are invited from the qualified candidates for the following posts.
D.L.REDDY COLLEGE (P.G. COURSES)
Professors/Associate Professors/Lecturers in the under mentioned subjects and departments.
M.C.A., M.B.A., (Marketing, HRM. and Finance Specialization), M.Sc., (Analytical Chemistry) and M.Sc., (Organic Chemistry)
D.S. JUNIOR COLLEGE & D.L.REDDY DEGREE COLLEGE:
Masters Degree In Telugu, English, Mathematics, Physics, Chemistry, Botony, Zoology, BioChemistry, Micro Biology, Nursing, History, Economics, Civics, Commerce, Computer Science and Library Science.
D.R.K.REDDY COLLEGE OF PHYSICAL EDUCATION (UG D.P.Ed & B.P.Ed):
Any Degree with M.P.Ed with 55% or above marks.
DWARAMPUDI CHANDRAVATHI COLLEGE OF EDUCATION (D.Ed/TTC): All METHODOLOGY Subjects
Any P.G with M.Ed / M.A. (Education) with 55% or above marks, M.F.A and M.P.A candidates are also required.
*NET/APSET /Ph.D qualified Candidates are preferable to the above said all colleges faculty positions.
NON TEACHING: Jr.Assistants, Accountants (Any Degree with computer knowledge), attenders (10th Passed) and Drivers.
Applications from the qualified Candidates should reach the undersigned by post (or) mail your resume to gmes87jobs@gmail.com on or before 15-12-2025.
Salary will commensurate with qualifications and experience of the Candidate.
Dr. T.SRINIVASA REDDY, Principal
Ln.D.R.K.REDDY, M.J.F.,P.H.F., Secretary & Correspondent
G.MAMIDADA, Date: 30-11-2025.

పదవీ విరమణ శుభాకాంక్షలు
గత 42 సంవత్సరాలుగా వృత్తినే దైవంగా భావించి అంకితభావంతో పనిచేసి, మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి మా భవిష్యత్తుకు బంగారుబాటలు వేసిన శ్రీ చప్పిడి శ్రీనివాసబాబు గారు నేడు పదవీ విరమణ చేస్తున్న శుభవేళ వారికివే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
భార్య: భ్రమరాంబదేవి
కుమారుడు: చప్పిడి కొండా సాయికిరణ్ కోడలు: ప్రీతితేజ్
మనుమడు: చప్పిడి సాయిశ్రేయాన్స్ ఆర్యన్
కుమార్తె: గుబ్బల రిషిత అల్లుడు: గుబ్బల వెంకటేష్
మనుమడు: గుబ్బల శ్రీశౌర్య
తమ్ముడు: చప్పిడి రాజబాబు మరదలు: మీనాక్షి
తమ్ముడు కుమారులు: చప్పిడి సాయిప్రతాప్, చప్పిడి సత్యసాయిరామ్
చిన్నతమ్ముడు: చప్పిడి నారాయణరావు (లేటు) మరదలు: నిర్మలకుమారి
తమ్ముడు కుమార్తె: చప్పిడి గీతా వెంకటసాయివర్ష
సిబ్బంది, దస్తావేజులు లేఖర్లు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, బిక్కవోలు
మాకు అత్యంత ఆత్మీయులు శ్రీ చప్పిడి శ్రీనివాసబాబు గారు నేడు పదవీవిరమణ చేస్తున్న వారికివే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
శ్రీ చప్పిడి శ్రీనివాసబాబు గారు
సబ్‌రిజిస్ట్రార్ (గ్రేడ్-I), బిక్కవోలు

శ్రీరంగం URBAN LIVING | NAVEEN & NIKILESH DEVELOPERS | తొస్సిపూడి పందలపాక
శ్రీవిశ్వప్రియ పౌల్ట్రీ కాంప్లెక్స్, దుప్పలపూడి - ముక్కినాడ, మే॥పా॥ తాడి త్రిమూర్తులు రెడ్డి, 9393 449 222, తాడి చంద్రశేఖర రెడ్డి, 95 335 22222
G.S.బ్రదర్స్ గుబ్బల సత్యనారాయణ, వేమగిరి
అకిరా కంటి ఆసుపత్రి, లేజర్ ట్రీట్‌మెంట్ సెంటర్, Dr. N.PRABHAKARA RAO, Aryapuram, Rajahmundry
అయోధ్య మ్యూచ్‌వల్లీ ఎయిడెడ్, కో॥ ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్, రాజమండ్రి. ఛైర్మన్: నల్లమిల్లి మధుసూదన్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్: కొండేటి భీమారావు, మే॥డై॥ పెద్దిరెడ్డి శ్రీధర్‌నాయుడు, మరియు డైరెక్టర్లు, సిబ్బంది
సాయి కాలేజ్ ఆఫ్ నర్సింగ్, స్కూల్ ఆఫ్ నర్సింగ్, సద్గురు స్కూల్ ఆఫ్ నర్సింగ్, కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి రీహాబ్లిటేషన్, కోర్సులు: B.P.T., M.P.T., B.Sc., (నర్సింగ్), M.Sc., (నర్సింగ్), G.N.M., ఛైర్మన్: దండుమేను వెంకటసుబ్బారావు, ద్వారకామయి, జవహర్‌లాల్ నెహ్రూరోడ్, రాజమండ్రి. 0883-2490222, 2490333
రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కెనాల్‌రోడ్ - అనపర్తి
K.P.R.CropSciences Private Limited, Nallamilli Road, Bikkavolu
UDAYA BUILDERS PVR GARDENS, LUXURY VILLAS, Rajahmundry Visakhapatnam, Managing Partner: MUPPIDI SEKHAR
పడాల నాగిరెడ్డి, (PNR) పడాల దామోదర్‌రా రెడ్డి, రావులపాలెం, సెల్: 98664 22269
శ్రీ లక్ష్మీగణపతి వెహికల్ ఫైనాన్స్, గొల్లలమామిడాడ, మే॥పా॥ మల్లిడి వీర్రాఘవరెడ్డి, సెల్: 9154 222 999
ROYAL ESTATE AND DEVELOPERS, KVR CONSTRUCTIONS, OM VENKATESWARA BUILDERS AND DEVELOPERS, Rajahmundry, Amalapuram
సాయికృష్ణ తల్లిపిల్లల హాస్పిటల్, అంబాజీపేట, Dr. చెల్లుబోయిన వెంకటేష్, M.B.B.S., M.D., Dr. వీరవల్లి వెంకటశైలజ, M.B.B.S., D.G.O., మాస్టర్ ఆదిత్యరామ్
జయలక్ష్మి పిల్లల హాస్పిటల్, రాజోలు, Dr. గుత్తుల చైతన్య, M.B.B.S., D.C.H., వీరవల్లి శారదాలక్ష్మి, M.Pharmacy, మాస్టర్ నిఖిల్
ఉమ్మడి ప॥గో॥ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ జిల్లా అవార్డుగ్రహీతలు వీరవల్లి తులసీకృష్ణ, B.A., B.Ed. Rtd.Teacher, శ్రీమతి పంపన సుజాత, B.A., B.Ed. Rtd.Teacher, వీరవాసరం
MUTYALA SURYANARAYANA, Retd. Branch Manager Union Bank of India, Priyanka Infra Davelopers, Bommuru, Rajahmundry
S.S.VENUE (కళ్యాణ మండపం, ఏసీ రూమ్‌లు, సూట్లు అద్దెకు కలవు) కేశవరం రోడ్ - కొండగుంటూరు సెల్:93979 51255, ప్రొ॥ సానబోయిన సత్యనారాయణ
సానబోయిన రామారావు Retd. H.M. V.T. హైస్కూల్, రాజమండ్రి, సెల్: 92478 64443
తలశిల జనార్ధనరావు, విద్యానగర్, రాజమండ్రి
G.S.R.డెవలపర్స్, అంబాజీపేట, గోపి - 94402 267154
Dr. M.సూర్యనారాయణమూర్తి, Sri Satya Skin Hospital, College Road, Amalapuram
Ratna Realty Pvt. Ltd., MD: RAIDU, Cell:99595 11333, Rajahmundry
SP RAJU INFRA, Rajahmundry
AAVAASA BUILDERS & DEVELOPERS, Managing Partner: N.SATISH KUMAR
Siva Constructions, Proprietor: M.V.H.S.SRINIVASA REDDY, Rajahmundry, Cell: 86 88 666 999
SR Constructions, M/P: Kandregula Murali Krishna, Rajamahendravaram, Cell: 94400 13475
చిలుకూరి కైలాష్‌పతి, చిలుకూరి పద్మావతి ఫంక్షన్‌హాల్, A.V.అప్పారావు రోడ్, రాజమండ్రి, సెల్: 94901 48143
అకిరా కంటి ఆసుపత్రి, పేరూరు - అమలాపురం, సెల్: 87906 13949
వెంకటేశ్వర ఫైనాన్స్, ప్రొ॥ గుబ్బల రాజా, కెనాల్‌రోడ్, వేమగిరితోట, వేమగిరి, సెల్: 95026 95362
జెట్టి నాగేశ్వరరావు, హోటల్ జెట్టి గ్రాండ్, రాజమండ్రి, సెల్: 98481 66677
BUDDIGA SRINIVASU, B.Tech, Chairman: CREDAI, Andhra Pradesh, Sree Kalyani Constructions, Rajamahendravaram
పోతుల కొండలరావు, విళ్ళ రామారావు, విళ్ళ వీరమారుతి ప్రసాద్
చిక్కం హనుమంతరావు, దుగ్గినేని వెంకటకృష్ణ, కొత్తపేట
A.V.Srinivas, Advocate, Rajahmundry
Velumuri Bhimashankar Rao, Managing Director: Velumuti Infra Private Limited, Rajahmundry
Manyam Phani Kumar, Jai Kanchana Infra, Builders & Developer, Rajahmundry
అన్నపూర్ణ ఆటో కన్సల్టెన్సీ, ప్రొ॥ P.S.G.మోహన్ (బుజ్జి), మెయిన్‌రోడ్, తాళ్లరేవు, సెల్: 99891 88442
శ్రీనివాసం పార్టీజోన్, కాటన్‌బొమ్మ దగ్గర, బిక్కవోలు, సెల్: 93909 19810
SREE GIRIDHARI INFRASTRUCTURE, మే॥డై॥ సుంకర గౌతమ్‌కుమార్, రాజమండ్రి, సెల్: 8099 191919
SB Ventures, M.D.: M.RANGAPRASAD, Rajahmundry

(c) eenadu

EENADU Classifieds

AGRI BUSINESS

FOR SALE

ప్రత్తిపాడు మండలం, ధర్మవరం గ్రామంనకు చేరువలో హైవేకి 2km దూరంలో వ్యవసాయ క్షేత్రంసందు 50 టేకు చెట్లు అమ్మకమునకు కలవు. ✆ 95536 61464

AUTO

Govt. ప్రాజెక్ట్ వర్క్సుకి, ఇసుక, కంకర, ఇటుక సప్లై చేయువారికి ట్రాక్టర్ అద్దెకు ఇవ్వబడును. Cont: 92488 36525.

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

Thar LX, AT, 4WD, Hard top Diesel, Grey, 2022 November, 19500 KM, 14 Lakhs, Bhimavaram. ✆ 62819 10832.

2022 September Model 02 Nos. Scorpios, 02 Nos. Tata Electric Cars & 10 Nos. Bolero Neos for Sale. M: 9293107575, 7386109141.

2010 మోడల్ TATA 1109 బాక్స్ వెహికల్ AP37TB 4355, మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్నది అమ్మకమునకు కలదు. Cont: 98486 18417.

BUSINESS SERVICES

శ్రీసాయి గోల్డ్ తాకట్టులో ఉన్న బంగారం ఏ బ్యాంక్/ ప్రైవేట్ సంస్థల నుండి అయినా విడిపించి ఆ రోజు మార్కెట్ రేటుకి కొనబడును. స్పాట్ క్యాష్. Cell: 94933 38823.

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా Pioneer's కెఫిన్ లేని ఖర్జూరా గింజల కాఫీ, ఇన్‌స్టెంట్ ఎనర్జీ ఖర్జూరా పౌడర్ ప్రోడక్ట్స్‌లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారీగా అన్ని జిల్లాల్లోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 9121657059, 9347727294

BUSINESS OFFER

స్త్రీ/పు చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్స్‌డ్ ప్రాఫిట్ పొందండి! ✆ 7013203996/ 7013544075.

INDUSTRY TOLET

రాజమండ్రి దగ్గరలో భూపాలపట్నం నుండి G.యర్రంపాలెం రోడ్డులో రన్నింగ్ కండిషన్ గల జీడిపిక్కల ఫ్యాక్టరీ మొత్తం మిషనరీతో అద్దెకు మరియు ఎదుట ఖాళీ స్థలం అద్దెకు.
99087 35470
99082 65273

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

EDUCATION

HOME TUITIONS

రాజమండ్రిలో హైస్కూల్ విద్యార్థికి ఇంటి వద్దకు వచ్చి బోధించుటకు తెలుగు పండిట్ కావలెను. ✆ 95150 53174.

FINANCIAL SERVICES

పర్సనల్, వ్యవసాయ భూములకు, రైతులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు, ఇండస్ట్రియల్‌కు ఫైనాన్స్ సదుపాయం కలదు. Contact Cell: 90632 90864.

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్: 7331161999/ 9351595951

DTCP SITES మీద రుణాలు ఇవ్వబడును. తాకట్టులో ఉన్న బంగారం విడిపించి తగిన రేటుకు కొనుగోలు చేయబడును. దానవాయిపేట, Rjy, 98496 72274, 99596 77789.

INDUSTRY

పెద్దాపురం ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఫేజ్-1లో ప్లాట్ నెం.12, 13, 1040 చ॥గజాల్లో పెద్ద షెడ్డు, ఆఫీస్ రూమ్‌తో అమ్మకమునకు కలదు. Contact: 95027 43226.

PERSONAL INTEREST COURSES

MUSICAL INSTRUMENTS

Expert Guidance in Music for Mid-level and Advanced Instrumental and Vocal Learners. Ramaraopeta, Kakinada, Cont: 95355 39672.

PEOPLE CARE

మాతృశ్రీ హోమ్‌కేర్: మంచంపై వృద్ధులకు, పేషంట్లకు, బేబీకేర్ ఇంటి/వంటపనికి ఆయాలు అటెండర్స్ నర్సులు 24 గం. పంపగలం. 9989558736, 8317601335

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

GENERAL

సిటీ ప్రాపర్టీస్ ఇంజనీర్స్ పర్యవేక్షణలో జంగారెడ్డిగూడెం రాజమండ్రిలో స్థలంతో కలిపి 2BHK హౌస్ 40Lks, 3BHK డూప్లెక్స్ 60Lks నుండి ప్రారంభం. ✆ 89886 78222.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం,JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా,మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు 9399955545.

Rjy, జాంపేట సిరిడెయిరీ దగ్గర 146గ. బిల్డింగ్ 3ఫ్లోర్లు, దివాన్‌చెరువు దగ్గర 260గ, 350గ, క్వారీదగ్గర 295గ, DTCP, నారాయణపురంలో 209గ, మోరంపూడి దగ్గర 216గ. అమ్మకం. 9290428290

పెద్దాపురం మండలం, దివిలి మెయిన్‌రోడ్ ప్రక్కన 455 చదరపు గజాలలో G+1 షాపింగ్ కాంప్లెక్స్ మరియు 3 BHK హౌస్ అమ్మబడును. Contact: 98660 22884.

FLAT FOR SALE

KAKINADA CITY

రెడీటు ఆక్యూపై KKD, మధురానగర్, గోకులం దగ్గరలో న్యూ 3BHK లగ్జరీ E/F ఫ్లాట్స్ 1430Sft (రెరా), 65L లోన్ సౌకర్యం. 9989095505, 8688650420

KKD, APSP 2nd గేట్ ఎదురుగా బాలాజీనగర్‌లో 3BHK & 2BHK N&S ఫేసింగ్ ఫ్లాట్స్ కార్ పార్కింగ్, లిఫ్ట్ మొ॥ సౌకర్యాలతో అమ్మకం. ✆ 9848266054.

RAJAMAHENDRAVARAM CITY

Spacious 2340 Sft 2BHK W/F New Flat Sale in Sangeetha Venkatareddy Street Jn., Road Rajahmundry. Ph: 9848291111.

★ ★ ★ **రాజమండ్రిలో 65** గజాల 2 BHK హౌస్ 36 లక్షలకే మరియు GSL, బొమ్మూరులో గజం 12,499/-, ఎయిర్‌పోర్ట్ దగ్గర 9499/- మాత్రమే. ✆ 97044 25384

Rjy, గాంధీపురం మేడూరి సత్యనారాయణ వీధిలో ఐశ్వర్య అపార్ట్మెంట్స్‌లో 2nd ఫ్లోర్‌లో 2 bhk N/F ఫ్లాట్ అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్ Ct. 8885019329

Rjy, కంబాలచెరువు, మెగా కాలేజ్ ప్రక్కన 2BHK, E/F&W/F ఫ్లాట్స్ కప్‌బోర్డ్స్‌తో అమ్మకం. 2వీలర్ పార్కింగ్ మాత్రమే. ✆ 97055 05914, 99892 42133

3BHK ఫ్లాట్స్ అమ్మబడును. గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి, East Facing, సెంట్రల్ జైల్ రోడ్, RTO ఆఫీస్ దగ్గర, పృథ్వీ టయోటా షోరూం వెనుక, రాజమండ్రి Cell: 81432 22277.

రాజమండ్రి AVA రోడ్‌లో 13 సం॥ల 3 BHK ఫ్లాట్, పూజ రూమ్ ఫుల్ కప్‌బోర్డ్స్, లిఫ్ట్, జనరేటర్, కార్ పార్కింగ్ అమ్మకానికి కలదు. నో మీడియేటర్స్ ప్లీజ్ ✆ 94903 70011

RJY, AVAరోడ్, E/F కారు పార్కింగ్, లిఫ్ట్ గల 3rd ఫ్లోర్ FLAT అమ్మకమునకు కలదు. ✆ 63032 01009 or 91826 65126.

రాజమండ్రి J.N.రోడ్ రామాలయం జంక్షన్ E/F 3BHK, AKCకాలేజ్ దగ్గర E/F 3BHK ఫ్లాట్స్, GVK హాస్పిటల్ దగ్గర డూప్లెక్స్ హౌస్ అమ్మకం. 96761 44027.

89 లక్షలకే 3Bhk ఫర్నిష్డ్ 1240 Sft ఫ్లాట్, 3rd ఫ్లోర్ కార్ పార్కింగ్‌తో అమ్మకం, Rjy NHప్రక్కన మోరంపూడి Jn, భవ్యశ్రీనిటి Apt, 8639916991, 9154989444

FLAT FOR SALE
READY TO MOVE
New 4 BHK 5220 Sft
EAST FACING
5th FLOOR
Model Colony, Vl Puram
Rajahmundry
95509 96143,90302 47775

RAJAMAHENDRAVARAM RURAL

Rjy, హుకుంపేట, రైల్వేస్టేషన్ రోడ్, సావిత్రినగర్‌లో సువిధ ఎంక్లేవ్ నందు 2 Bhk, E/f 970 Sft ఫ్లాట్ అమ్మబడును. నో బ్రోకర్స్, Ct: 87902 61100

GENERAL

Urgent Sale New 3BHK Flat 1540 Sft Carpark, Lift near Bank Street, Amalapuram. Contact Cell: 9440147280.

3 BHK East & West Flat, S.V. Residency, Near Red Bridge, R.D.O. Office, NTR Marg, Amalapuram. Contact Cell: 98495 30316.

HOUSE FOR SALE

KAKINADA CITY

కాకినాడ, వలసపాకల శుశ్రుత హాస్పిటల్ వీధిలో ఈస్ట్‌ఫేసింగ్ 311 చ॥గ॥లు గల 2BHK ఇండిపెండెంట్ హౌస్ అమ్మకమునకు కలదు. ✆ 94401 27998.

కాకినాడ తిలక్‌వీధి, మార్కెట్‌వీధి కలిసే జంక్షన్ ఈశాన్య బిల్డింగ్ అమ్మకం. 110 చ.గ. G+1 కమర్షియల్‌గా అద్దెలు వస్తున్న బిల్డింగ్. Cell:63095 47739

KAKINADA RURAL

కాకినాడ, APSP వెనుక, టీచర్స్ కాలనీలో వెస్ట్ ఫేసింగ్ 150 గ॥ (2500 అ॥) 4 బెడ్‌రూమ్ కొత్త డూప్లెక్స్ హౌస్, కార్ పార్కింగ్ & 145 గ॥ (2200 అ॥)లలో 4 బెడ్‌రూమ్ జి+1 కొత్త బిల్డింగ్ అమ్మకం. Contact Cell: 94407 27999.

కాకినాడ, ఇంద్రపాలెం లిటిల్‌బడ్స్ స్కూల్ దగ్గర 140 చ॥గ॥లలో నిర్మించిన నార్త్ ఫేసింగ్ ఇండివిడ్యువల్ 2 BHK బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 87908 55554.

Kkd, సర్పవరం, జనచైతన్య లేఔట్ 117గ॥ రెడీ N/W కార్నర్ గ్రౌండ్ 2BHK, ఫస్ట్ 2BHK సీలింగ్ వుడ్‌వర్క్ బిల్డింగ్ అమ్మకం. 9989014170/ 9966883249

W/F, 105 గజాల్లో ఇండిపెండెంట్ హౌస్ కాకినాడ, మాధవపట్నం బ్రిడ్జ్ డౌన్‌లో, Ex-MLA పిల్లి అనంతలక్ష్మిగారి ఇంటి పక్కన రూ.55 లక్షలు. Contact: 98856 59933.

ప్రపోజ్డ్ ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ కారు పార్కింగ్‌తో
ఈస్ట్ ఫేసింగ్ 2 BHK 180 గజములలో,
నార్త్ ఫేసింగ్ 2 BHK 140 గజములలో,
శుభానికేతన్ స్కూల్ దగ్గరలో సర్పవరం, కాకినాడ
90108 87333

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి మోరంపూడి జంక్షన్, ఎయిర్‌పోర్ట్‌రోడ్ కోలమూరు, గాడాలలో రుడా అప్రూవ్డ్, బ్యాంక్‌లోన్‌తో ఓపెన్ ప్లాట్స్&ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మకం. ✆ 7396944459.

RJY, బాలాజీపేట, రామకృష్ణనగర్ 6వ వీధిలో 300 చ॥గ॥ G-1 నార్త్/ ఈస్ట్ డోర్స్ గల S/F బిల్డింగ్(1994) కార్ పార్కింగ్‌తో అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్, ✆ 94944 43862.

GENERAL

House For Sale Near Ashoknagar, Meeseva road, Kakinada. 370Sq yards (52x65) Contact: RS RAO, ✆ 94927 70388

LAND FOR SALE

RAJAMAHENDRAVARAM RURAL

Rjy పాతనామవరం నుండి సంపత్‌నగరం రోడ్‌లో వేసిన లేఔట్ దగ్గర ఎ.6.30 సెంట్లు వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. Cont: 70133 71110

పుణ్యక్షేత్రం దగ్గర, జి.ఎర్రంపాలెంలో ద్వారపూడికి వెళ్లేరోడ్ దగ్గరలో నర్సరీకి ఎదురుగా 1 ఎకరా 60 సెంట్లు గ్రామంలో పొలం అమ్మబడును. ✆ 81216 00573

GENERAL

పొలం అమ్మబడును
7.44 ఎకరములు
బిల్లానందూరు గ్రామం కోటనందూరు మండలం (తుని దగ్గర) కాకినాడ జిల్లా ఈస్ట్ గోదావరి నందు అమ్మకానికి కలదు.
9866558846
9550783573

12.6 ఎ. పామాయిల్ తోట తూ.గో.జిల్లా, బిక్కవోలు మం, రంగాపురంలో 2 బోర్లు, 3 రోడ్స్ మధ్య గల 8 సం. వయస్సు గల 8 1/2 ఎ & 3 సం. వయస్సు గల 4 ఎ. మంచికాపు, ఆదాయం గల పామాయిల్ తోట అమ్మబడును. సెల్: 9866895369

ఏలూరు జి॥ ఉంగుటూరు గ్రామంలో వృద్ధాశ్రమం ఎదుట 10.5 ఎ వ్యవసాయ భూమి & 2 ఎ॥ రోడ్ ఫేసింగ్ పొలం నీటిసదుపాయం గలది అమ్మకం. 70328 08069

పొలం అమ్మకం
నిడదవోలు మండలం, పురుషోత్తపల్లి నుండి పందలపర్రు వెళ్లే రోడ్డులో తారు రోడ్డుకు ఆనుకొని నార్త్, ఈస్ట్ 4 ఎకరాల 20 సెంట్ల వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు.
70757 13345

PLOT FOR SALE

KAKINADA CITY

కాకినాడ, సురేష్‌నగర్ 375చ॥గ॥ N/F స్థలం, పల్లంరాజునగర్ N/F 267చ॥గ॥ & కన్యయ్యకాపునగర్ E/F 300చ॥గ॥ హౌస్ అమ్మకం. ✆ 9848454100, 9652603623

మన కాకినాడకు అతి చేరువలో మెడికవర్ హాస్పిటల్ దగ్గరలో
145 చ॥గ॥ల ఇంటి స్థలం కేవలం 9,90,000/- లకు మాత్రమే
కార్తికమాసం సందర్భంగా రిజిస్ట్రేషన్ ఛార్జెస్ ఫ్రీ
స్పాట్ రిజిస్ట్రేషన్
96031 94449

KAKINADA RURAL

కాకినాడ, తిమ్మాపురం పోలీస్‌స్టేషన్ దగ్గర్లో సతీష్‌చంద్ర మార్గ్ 4వ లైన్‌నందు 333 చ॥గ॥ W/F కాంపౌండ్ వాల్‌తో గల స్థలం అమ్మకం. ✆ 88977 67822

కాకినాడ, జ్యూయల్ మెడోస్ వద్ద శుభానికేతన్ స్కూల్ బ్యాక్ చైతన్య స్కూల్ ఎదురుగా 263 చ॥గ॥ మరియు తిమ్మాపురం వాగంటి కోటేశ్వరరావు గారి ఇంటి దగ్గర 300 చ॥గ॥ స్థలం అమ్మబడును. ✆ 99498 11979, నో బ్రోకర్స్.

కాకినాడ, కరణంగారి జంక్షన్‌లో 456 చ॥గ॥ వెస్ట్, రమణయ్యపేట పైప్‌లైన్ రోడ్ 120 చ॥గ॥ (36x30) ఈస్ట్, వెస్ట్ స్థలములు అమ్మకం. సంప్ర॥ సెల్: 99486 64161.

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రిలో GPR గార్డెన్స్, రెసిడెన్సీ, SVLనగర్, కొంతమూరు, కోలమూరు, పిడింగొయ్యి, గాదాలమ్మనగర్, హార్లిక్స్ లేఔట్ అన్ని ఏరియాల్లో సైట్స్ కొనబడును. Cell: 90301 00536.

విశాఖపట్నంలో మధురవాడ, కొమ్మాది, ఆనందపురం, పెందుర్తి, భోగాపురం, తగరపువలస, భీమిలి, దువ్వాడ ఏరియాలో వుడా, పంచాయతీ సైట్స్ కొనబడును. Cell: 90301 00536.

Rjy, భాస్కర్‌నగర్ దగ్గరలో ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే రోడ్‌కు 100మీ॥ దూరంలో 836 చ॥గ॥ S/F ఫేసింగ్ స్థలం అమ్మకం. LRS అప్రూవ్డ్ ✆ 94914 45967

రాజమండ్రి, సుందర్‌నగర్ ప్రక్కన, పల్లచెర్ల రోడ్ రాధాస్వామి సత్సంగ్/BIASపక్కనే, మహేంద్రవనంగేటెడ్ కమ్యూనిటీలో 255వ. గ.ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ ఫర్ సేల్. గజంరేటు: 35,000/- (నో షియబుల్): 9866636296.

RAJAMAHENDRAVARAM RURAL

RJY, లాలాచెరువు హౌసింగ్‌బోర్డ్ (MIG), వినాయకుడి గుడి ఆటో స్టాండుకు దగ్గరలో 265 చ॥ గజముల (40x60) S/F స్థలం అమ్మబడును. Contact: 99510 20883.

Rjy రాయుడుపాకల రోడ్డు తక్షణ ఇంటి నిర్మాణానికి E/F 33x50, 10లక్షల 50 వేలు. రాజానగరం లెనోరా డెంటల్ కాలేజి వెనుక రోడ్డుకు దగ్గర 272 గ.లు W/F స్థలం 9 లక్షల 80వేలు 8977617777.

RJY, వేమగిరి గ్రామంలో మెయిన్‌రోడ్‌కు ఆనుకొని 2000 చ.గ. నార్త్, ఈస్ట్ పక్కావాస్తు & డాక్యుమెంట్స్ గల స్థలం అమ్మబడును. Contact: 99492 69386.

దివాన్‌చెరువు హైవేకి మూడవ కమర్షియల్ బిట్టు 300 చదరపు గజాలు అమ్మకమునకు కలదు. వెస్ట్ - నార్త్ కార్నర్ స్థలం. Contact Cell: 96035 97358.

RAJANAGARAM

శ్రీరాజనరసింహ రెసిడెన్షియల్ ప్లాట్లు తూ॥గో॥జిల్లా, రాజానగరం మండల ఆఫీస్ వెనుక, డిటిసిపి అప్రూవ్డ్ లేఅవుట్‌లో స్థలాలు అమ్మబడును. ✆ 96668 94019, 93980 83034.

TUNI

తుని డీమార్ట్ ఎదురు 75సెంట్లు, డీమార్ట్ ప్రక్కన మున్సిపల్ లేఔట్ స్థలములు 4, డిగ్రీకాలేజ్ ఎదురు 1.16సెంట్లు అమ్మకం 98485 82586, 92474 69099.

GENERAL

260Sq.yds for Sale. Plot No: 46, Survey No: 476/477 at Pidimgoyyi Panchayat, Kavalagoyyi Village. S/F, DTP Layout 7382836905

Farming opportunity. buy 20 cents land, near mittal steel plant Nakkapalli & earn profits every year. ✆ 9866399515

Open Plot For Sale Near Gokulam Temple, Gokulam Road, Kakinada. Plot No: 11 (45x67) 337 Sq Yards. RS RAO ✆ 94927 70388

కోనసీమ జిల్లా, భీమనపల్లి పంచాయతీ సింగరాయపాలెం, రెడ్డిపల్లి సమాన రోడ్డుకు ఆనుకుని 56 సెంట్లు ఇండ్ల స్థలము కొబ్బరి మొక్కలతో అమ్మకంనకు కలదు. Contact Cell: 85001 35605, 85006 69706.

కాకినాడ, చిత్రాడ S.B.వెంచర్స్ నందు 300 చ॥గ॥ W/S కార్నర్ బిట్ పండూరు లక్ష్మీ వెంచర్స్‌లో డిటిసిపి లేఔట్‌లో 153 చ॥గజాల W/N కార్నర్ స్థలాలు అమ్మకానికి కలవు. సంప్ర: 9866516633.

శ్రీకృష్ణపట్నంలో ఇళ్ల మధ్య North Facing 160 చదరపు గజాల (35x41) స్థలం అమ్మబడును. Contact Cell: 99 890 32620, 80 966 10999.

RJY, 5 లక్షలకే సెంటు, మోరంపూడి హైవేకి 4 Km, RTC డిపోకి 6 Km, 11 సెంట్లు, 22 సెంట్లు, స్పాట్ పేమెంట్ చేస్తే 1 BHK, 2 BHK ఫామ్‌హౌస్ కట్టి ఇవ్వబడును. ✆ 7674833422.

ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ మొత్తం 450 చ. గ లేదా 250 చ.గ పోలీస్ క్వార్టర్స్ వెనుక బాలాజీ నగర్ 5th లైన్ రాజమండ్రి. Contact: 9441144475.

స్థలం అమ్మకం
రాజానగరం మండలం, కానవరం గ్రామపంచాయతీ పరిధిలో గాయత్రి స్కూలు దగ్గరలో శుభగృహ లేఅవుట్‌లో ఉన్న తూర్పు - ఉత్తరం ఫేసింగ్ కలిగిన 176 చ॥గ॥లు స్థలము అమ్మబడును.
సంప్రదించండి:
88864 23488

గుంటూరు-విజయవాడ హైవేలో కాజాటోల్‌గేట్ దగ్గర, టెక్నోటవర్ వెనుక, CRDAఅప్రూవ్డ్ ప్లాట్స్‌లోన్ సౌకర్యంతో తక్కువ ధరలో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. 88855 56620.

కాకినాడ, మధురానగర్‌లో పెద్దకాపు గారి వీధిలో 33x54 కొలతలు గల 198 గజాల వెస్ట్ ఫేసింగ్ ఖాళీస్థలం అమ్మకం. Cont: 83329 92099.

కాకినాడ సిటీకి దగ్గర ఇళ్లమధ్య E/F గజం 20 వేలు చొప్పున 400 చ.గ. కలదు. తుని దగ్గర నేషనల్ హైవేకి దగ్గరలో అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో గజం 8000/- చొప్పున 1250 చ.గ. కలదు. వెంటనే కొనుక్కున్న వారికి స్పెషల్ సైట్ గిఫ్ట్ ఆఫర్. వాట్సాప్ కాల్స్ మాత్రమే. ఆంధ్రాశబరిమలై చైర్మన్, కుసుమంచి శ్రీనివాసరావు, Contact: 95502 58507.

TO LET

Family portion, Hindus only Near SRMT mall, beside Rajiv Gandhi College, Sarpavaram Junction, Kakinada. ✆ 96763 84886

E/F 3BHK 1546 Sft. Flat available for Rent. A block 1207 gated community velumuri Vistas, Morampudi Rajahmundry. ✆ 8790249629

రాజమండ్రి, బాలాజీపేట, రామకృష్ణ నగర్ 7వ వీధి 3 అంతస్తుల బిల్డింగ్ మొత్తంగా లేదా విడిగా రెసిడెన్స్/ కమర్షియల్‌కి అద్దెకు ఇవ్వబడును. Contact: 85007 88055.

రాజమండ్రి, సీతంపేట దగ్గర, లింగంపేట 4వ వీధిలో ఇండివిడ్యువల్ హౌస్‌లో 2nd ఫ్లోర్ 2 BHK పోర్షన్ అద్దెకు కలదు. Contact Cell: 92935 06676.

COMMERCIAL

Shed-1230 Sft., Godown-560 Sft. available for Rent. Syamala Theatre Beside, Maddula Buildings, Rajahmundry, Contact Cell: 91677 10265.

కమర్షియల్ మెయిన్‌బజార్, టౌన్‌హాల్‌రోడ్ Opp: శోభాహోటల్ షోరూం, 2రోడ్స్ ఫేసింగ్‌లో 800 Sft షాపు & గోడౌన్ అద్దెకు, 9848376343, 9148452699.

పెద్దాపురం పట్టణంలో పాతబస్టాండ్ కృష్ణుడు గుడివద్ద 5500 Sft. 3 అంతస్తుల భవనం స్కూల్స్, కాలేజీలకు, కమర్షియల్ ఆఫీసులకు, హాస్టల్‌కు అద్దెకు కలదు. సెల్: 9866222700.

కాకినాడ, దేవాలయం వీధిలో 2 డబుల్ బెడ్‌రూమ్ పోర్షన్స్ రెసిడెన్షియల్/ కమర్షియల్‌కు అద్దెకు కలవు. Cont. Cell: 99631 37447, 94415 63789

రాజమండ్రి, దానవాయిపేటలో 1st ఫ్లోర్ నందు 1600 sft.తో ఇన్సూరెన్స్, బ్యాంక్స్, డెంటల్‌కి అనుకూలమైనది పార్కింగ్‌తో అద్దెకు. Contact Cell: 83673 36739.

RJY, తిలక్‌రోడ్‌లో యాక్సిస్ బ్యాంక్ ఎదురుగా, SBI బిల్డింగ్‌లో 2nd Floor 2000 Sft, E/F ఆఫీస్/బ్యాంకులకు అద్దెకు. ✆ 93917 74979, 93933 19444.

ఏలేశ్వరం, లింగంపర్తి రోడ్ భారత్‌గ్యాస్ ఎదురుగా రోడ్‌ని ఆనుకొని 50అ × 35అ గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ బిల్డింగ్ అద్దెకు 9441802889, 8919704414.

షెడ్డులు అద్దెకు కలవు. నల్లజర్ల, ఎర్నగూడెం మధ్యలో వీరవల్లి టోలుగేటు ఎదురు హైవేకి ఆనుకుని ఉన్నవి. కరెంటు, బోరు, గోడౌన్ సౌకర్యం కలదు. 8121479669.

రాజమండ్రి, లాలాచెరువు, ఫుడ్ గొడౌన్ వెనుక సైక్లోన్ కాలనీ, ఇండివిడ్యువల్ హౌస్ గ్రౌండ్‌ఫ్లోర్ 1562 sft ఆఫీసులకు కమర్షియల్‌కి అద్దెకు ✆ 9247807063.

కాకినాడ, రామారావుపేట, నారాయణ స్కూల్ ఎదురుగా 650 చ॥గ॥ కమర్షియల్ స్థలంలో రేకుల షెడ్డు లేదా బిల్డింగ్ కట్టి అద్దెకు ఇవ్వబడును. Contact: 99497 70777.

JOBS

Required Managers, Agents, Salary and Incentives. Marketing Job, guarantee Income, Age 50 above Cont: 90108 09384

Wanted male staff for Office in Kkd - Office Assistant (must have knowledge in Tally) Bill collection staff&Office boy. (Only local candidates from Kkd eligible). Send resumes greenkkd2025@gmail.com ✆ 8008483999.

WANTED ACCOUNTS ASSISTANT. Qualification: Degree, Computer knowledge & Tally must. Elite Natural Oils and Fuels Pvt. Ltd., Chendurthi, Near Kathipudi, Cont. Cell: 63044 83443.

కాకినాడలో ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్‌కు 1) సేల్స్ మేనేజర్ 2) ప్రొక్యూర్మెంట్ మేనేజర్ 3) ప్రాసెసింగ్ మేనేజర్ 4) అకౌంటెంట్ 5) ఆఫీస్ క్లర్క్స్ కావలెను. జీ: 15-35 వేలు, సంప్ర: లెన్సన్ ఫుడ్స్, ఆనందభారతి గ్రౌండ్స్ ఎదురుగా, సినిమా రోడ్, ✆ 63056 27297, Email: hr@lensunfoods.com

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

KKD: Reputed Banksలో Managersగా. Salary, Incentives, రిటైర్డ్ ఆఫీసర్స్, సీనియర్ సిటిజన్స్, హౌస్‌వైఫ్స్ కావలెను. ✆ 98487 90024.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ, ఇంటర్వ్యూ VJA, 95025 01122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+ జీతం. ✆ 96769 01122.

లైఫ్ మెడికల్ స్టోర్స్, రాజమండ్రి నందు పనిచేయుటకు క్యాషియర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫార్మాసిస్టులు, ఫార్మసీ అసిస్టెంట్లు, పార్ట్‌టైమ్ స్టాఫ్, డెలివరీ బాయ్స్ కావలెను. మా బ్రాంచ్‌లు: ప్రకాష్‌నగర్, మెయిన్‌రోడ్, దేవీచౌక్ ✆ 99667 44450.

RJY, మా సంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన యువతీయువకులు కావలెను (పార్ట్ టైం/ ఫుల్ టైం). శ్రీవెన్ గ్రూప్, ✆ 93934 48888, 86390 26398.

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs.20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: రూ.15,000/-. 40 సంవత్సరాలలోపువారు మాత్రమే, Cont: శ్రీదేవి హోండా, అథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్‌స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ. సెల్: 94909 98888.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషంట్స్ని, పిల్లలను చుసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ:18K. ✆ 96402 58899, 96404 68899

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజీలో అడ్మిషన్స్ కొరకు PRO's (Male/ Female) కావలెను. సంప్ర: ✆: 84650 05959.

కాకినాడలో ప్రముఖ ఫర్నిచర్ షోరూమ్ Home Comforts నందు పనిచేయుటకు ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Contact Cell: 79891 30406.

నిడదవోలు మండలం శంకరాపురంలోని దివ్యాంగుల ఆశ్రమం హృదయాలయం నందు పని చేయుటకు వంటవాళ్ళు, వార్డెన్, ఆయాలు, కేర్‌టేకర్, స్వీపర్ (ఆడవారు), అడ్మిన్ / డ్రైవర్ / వార్డెన్ (మగ) రెసిడెన్షియల్‌గా పనిచేయుటకు కావలెను. సెల్: 94409 42148, 94418 76034.

రాజమండ్రి, ప్రకాష్‌నగర్ హసిత హాస్పిటల్ నందు పనిచేయుటకు ★ PRO ★ రిసెప్షనిస్ట్ ★ ఆయాలు కావలెను. Cont: 70366 24707, 85759 55595.

గుంటూరు, కృష్ణనగర్‌లో మా ఇంట్లో పుంటూ 2 సం॥ పాపను చూసుకొనుటకు ఆడమనిషి కావలెను. Cont. Cell: 97011 22555.

మేనేజర్లు, సూపర్‌వైజర్లు గుమస్తాలు, కావలెను. ఆఫీసు, అవుట్ డోర్ పనులకు, దేవాలయ ఆచార నియమాలు పాటించే వ్యక్తి యోగ్యత బట్టి జీతం: 25 వేలు to లక్ష, బయోడేటా పంపండి. SRKBV-SBRDBD సేవా పరిషత్తు శ్రీరామ కోటిక్షేత్రమ్, వీరమ్మపార్కు గేటు ప్రక్కన భీమవరం - 534201.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మండలంలో పనిచేయుటకు ఫ్రిడ్జ్, వాషింగ్ మెషిన్, టీవీ & ఇతర హోమ్ అప్లయెన్సెస్ ప్రొడక్ట్స్ లో సేల్స్ & సర్వీస్ అనుభవం గలవారు కావలెను, కనీసం 10 సం అనుభవము గలవారు మాత్రమే apply చేయండి. Garuda Mart India Pvt. Ltd., ✆ 93640 99698, 93534 00245.

రాజమండ్రిలో అడ్వకేట్ ఆఫీస్ నందు పనిచేయుటకు స్టెనో కావలెను. మంచి జీతం, లోకల్ వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 83309 83308

నెయ్యిపై మేం చెప్పిందేమిటి.. మీరు చేస్తున్నదేమిటి?

● ఈవోపై దేవాదాయశాఖ ఉన్నతాధికారుల అసంతృప్తి

అన్నవరం: అన్నవరం దేవస్థానంలో నెయ్యి కొనుగోలుకు సంబంధించి దేవాదాయశాఖ ఇచ్చిన ఆదేశాల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు ఈవో సుబ్బారావుపై ఆ శాఖ ముఖ్యకార్యదర్శి హరిజవహర్‌లాల్, కమిషనర్ కె.రామచంద్రమోహన్‌లు అసహనం వ్యక్తం చేశారు. శనివారం వారు సమీక్ష నిర్వహించారు. సెంట్రల్ స్టోర్ విభాగం ద్వారా కొటేషన్ పద్ధతిలో విజయ, సంగం డెయిరీల నుంచి కేజీ రూ.590కు కొనుగోలు చేస్తున్నామని ఈవో తెలిపారు. ఈ ప్రొక్యూర్‌మెంట్‌లో టెండర్ల ద్వారా కొనుగోలు చేయాలని జులై 23న ఆదేశాలిస్తే..అమలుచేయకుండా కొటేషన్ పద్ధతిలో ఎందుకు కొనుగోలు చేస్తున్నారని అధికారులు ప్రశ్నించారు. బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోకూడదని నిలదీశారు. తక్షణం టెండర్లు పిలవాలన్నారు.

రెడ్డి కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రెడ్డి కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (30 నవంబర్ 2025, ఆదివారం)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414 & 9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

అపార్ట్‌మెంట్లకూ సౌరభం

మీ కోసం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రూఫ్‌టాప్‌లు అందుబాటులో లేని అపార్ట్‌మెంట్లు, గ్రూప్ హౌస్‌లు, వాణిజ్య సముదాయాలకు కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్యఘర్ పథకం ద్వారా రాయితీ రహిత వర్చువల్ సోలార్ మీటరింగ్ విధానాన్ని అమల్లోకి తెచ్చింది. నగరాలు, పట్టణాల్లోని బహుళ అంతస్తుల భవనాల్లో నివసించే వారికి సోలార్ ప్రాజెక్టు అమలుకు ఏపీఈపీడీసీఎల్ సంస్థ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ కేటగిరీ వినియోగదారులు ఎక్కడైనా స్థలాన్ని సమకూర్చుకుంటే.. దానిలో సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసి, తద్వారా వచ్చే విద్యుత్తును ఈపీడీసీఎల్ సంస్థ తీసుకుని, వీరు నివాసం ఉంటున్న బహుళ అంతస్తుల భవనాల్లో వినియోగించే విద్యుత్తు బిల్లుకు సర్దుబాటు చేయనుంది. తద్వారా ప్రతి నెలా విద్యుత్తు బిల్లులు చెల్లించే అవసరం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక కిలోవాట్ సోలార్ ప్యానళ్ల ఏర్పాటుకు రూ. 50 వేలు ఖర్చవుతుందని, వర్చువల్ సోలార్ మీటరింగ్ విధానం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఎస్ఈ ప్రసాద్ తెలిపారు. పీఎం సూర్య ఘర్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సబ్‌డివిజన్	ఫోను నంబరు
కాకినాడ టౌన్	94408 12597
సర్పవరం	94910 49804
కరప	94408 12598
సామర్లకోట	94408 12600
పిఠాపురం	94408 12599
ప్రత్తిపాడు	94910 49805
జగ్గంపేట	94408 12608
తుని	94408 12610

రిజిస్ట్రేషన్ ఇలా :
https://pmsuryaghar.gov.in.
వెబ్‌సైట్‌లో లాగిన్ అయ్యి, కన్జ్యూమర్ లాగిన్‌లోకి నాన్ సబ్సిడీ ఆప్షన్‌కు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఏడు దశల్లో అవసరమైన వివరాలు నమోదు చేసుకోవచ్చు. వెండర్‌ను ఎంపిక చేసుకోవచ్చు. దరఖాస్తు రుసుం, ఇతర వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. టోల్‌ఫ్రీ నంబరు 1912ను సంప్రదించాలి.

నగరంలో 'రాజు వెడ్స్ రాంబాయి' సందడి

ఇటీవల విడుదలై ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందుతున్న 'రాజు వెడ్స్ రాంబాయి' చిత్ర యూనిట్ శనివారం రాజమహేంద్రవరంలో సందడి చేసింది. ఊర్వశి థియేటర్‌లో ఉదయం చిత్ర కథానాయకుడు అఖిల్, కథానాయికి తేజస్వీరావ్ తదితరులు ప్రేక్షకులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా చిత్రంలో ఓ పాటకు నృత్యం చేసి, అలరించారు.

–న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	18,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	113-00
రిటైల్ లైవ్	140-00
డ్రెస్డ్	203-00
స్కిన్‌లెస్	231-00

పెంపుడు శునకానికి మత్తు బిస్కెట్లు తినిపించి..

● కారు, ల్యాప్‌టాప్ తస్కరించి పరారైన చోరులు

కాజులూరు, న్యూస్‌టుడే: కాజులూరు మండలం గొల్లపాలెంలో దొంగలు వినూత్నంగా చోరీకి పాల్పడ్డారు. తాళం వేసి ఉన్న ఇంట్లో పెంపుడుకుక్క ఉందని గ్రహించి దానికి మత్తుమందు కలిపిన బిస్కెట్లు వేసి అది స్పృహ కోల్పోయిన తర్వాత హస్త లాఘవం ప్రదర్శించారు. ఇంటిలోని ల్యాప్‌టాప్, ఆవరణలో నిలిపిన కారుతో పరారయ్యారు. ఎస్సై మోహన్‌కుమార్, స్థానికుల వివరాల ప్రకారం.. గొల్లపాలెం గ్రామానికి చెందిన నేతి భగవాన్ ఇంటికి మరమ్మతులు చేయించే క్రమంలో పక్క ఇంట్లో ఉంటున్నారు. శుక్రవారం అర్ధరాత్రి పన్నెండు గంటల తరవాత ఆ ఇంట్లో చోరీకి వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు పెంపుడు శునకాన్ని చూసి దానికి మత్తుమందు కలిపిన బిస్కెట్లు అందించారు. అది మత్తులోకి జారుకున్న తర్వాత గేటు తాళాలు పగలగొట్టి లోనికి చొరబడ్డారు. ఇంటి తాళాలు తెరిచి చూడగా విలువైన వస్తువులేవీ కనిపించలేదు. దీంతో ల్యాప్‌టాప్‌ను అందుకుని ఆవరణలోని హ్యుందాయ్ వెన్యూ కారుతో ఉడాయించారు. తెల్లవారుజామున చోరీ జరిగినట్లు గ్రహించిన భగవాన్ పోలీసులకు సమాచారం అందించడంతో క్లూస్ సీఐ పి.శ్రీనివాస్, ఎస్సై ఎం.మోహన్‌కుమార్ సిబ్బందితో కలిసి ఆధారాలు సేకరించారు. పెంపుడు శునకాన్ని పశు వైద్యులు పరీక్షించారు. ఎస్సై మోహన్‌కుమార్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్పృహ కోల్పోయిన పెంపుడు శునకం

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశివాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - సా॥ 7
హ్యాష్ ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

రాఘవ ఆటో ఫైనాన్స్‌కు రాజమండ్రి, కాకినాడ, అమలాపురం, జగ్గంపేట, తుని, రావులపాలెంలలో బిజినెస్ & రికవరి ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 910092 7474, 90631 80344.

రామకృష్ణ బిల్డర్స్, Hyd, Vja న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల స్టాఫ్ కావలెను. భోజనం వసతి, మంచి జీతం. ✆ 94918 21122, 94916 51122.

రాజానగరం నుండి రాజమండ్రి పాలు తీసుకొని రావడానికి మనిషి కావాలి. టైమింగ్ మార్నింగ్ 5 to 6. ఈవినింగ్ 5 to 6 బైక్ ఉండాలి. 8341795849

రాజమండ్రిలో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పని చేయుటకు కనీసం 2 సం॥ల అనుభవం గల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 9515053174.

రాజమండ్రి ప్రముఖ సోలార్ పవర్‌సప్లై కంపెనీ నందు చేయుటకు ★ మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. Q: డిగ్రీ/ BBA/ MBA మంచి కమ్యూనికేషన్ స్కిల్స్. ✆ 9642807999

రాజమండ్రి, సివిల్ కన్సల్టెన్సీ ఆఫీస్‌లో పని చేయుటకు Diploma/ B.Tech Civil (1 సం॥ exp), Autocad వచ్చినవారు కావలెను. ✆ 98663 29899, 93480 64412.

శ్రీలక్ష్మీ గణపతి ఎస్టేట్స్, కాకినాడలో పని చేయుటకు రిసెప్షనిస్ట్ (F) Age: 25 below మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 99664 44579.

జనప్రియ ఊరగాయలు నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Cont: జనప్రియ ఊరగాయలు, రాయుడుపాకలు, రాజమండ్రి రూరల్, Cell: 98664 08924.

కాకినాడ ప్రముఖ సోలార్ కంపెనీ మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను. జీతం: 25,000+ ఇన్సెంటివ్స్ 95732 42111, 90593 11513.

రామకృష్ణ గ్రూప్ VJA, HYD, న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+ మంచిజీతం, ఇంటర్వ్యూ: VJA, ✆ 95736 91122.

Lupin Bio Science Hyd కంపెనీకి మేనేజర్స్ & ఎగ్జిక్యూటివ్స్ లోకల్‌లో Job చేయుటకు వెంటనే కావలెను. మంచి జీతం+ TA. ✆ 8106927883.

కాకినాడ, అశోక్‌నగర్‌లో ఫంక్షన్ హాల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సూపర్‌వైజర్ కావలెను. Contact Cell: 85558 97169.

కాకినాడ, ఇంద్రపాలెం శివగౌరీ టిఫిన్ సెంటర్ నందు సా॥ 5.30 నుండి రా.10.30 ని॥ వరకు పార్శిల్స్ కట్టుటకు పనివారు కావలెను. ✆ 9666025546.

రాజమండ్రిలో శ్రీ గిరిధారి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన ★ సీనియర్ అకౌంటెంట్ ★ సైట్ సూపర్‌వైజర్ కావలెను. Cont: 80991 91919.

ఎలక్ట్రీషియన్ మరియు ఎకౌంటెంట్ కావలెను. రాజమండ్రి లోకల్ వారు మాత్రమే. అనుభవం గలవారికి జాబ్ ఇవ్వబడును. Contact Cell: 94403 23925.

కాకినాడ, ROY చెస్ అకాడమీ నందు పనిచేయుటకు చెస్ కోచ్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Contact Cell: 62815 98466, 96036 85011.

DRIVERS

కాంపర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ॥ 25K/- కంపెనీలో హెల్పర్స్ జీ॥ 15K/- కా॥. RK ఎంటర్‌ప్రైజెస్. 9666500009/ 9666300009.

ENGINEERING

Wanted Service Engineers in East Godavari with Diploma (ECE/EEE) for Stabilizers, Mixer Grinder, Geysers, with 1 to 2yrs. Experience in Service Field and Should have Good Communication Contact: 8008102231.

SECURITY GUARDS

రాజమండ్రి, పోలవరం ప్రాజెక్ట్ దగ్గర పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 15,000/-, P.F, ESI, ఉచిత వసతి + భోజన సదుపాయం కలదు. Contact: 98665 94189, 85004 98115.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-25 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU
for Advertisement
Contact:
8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

aha@eenadu.in

ఆహా! .. ఏమి రుచి

చలికాలం లంచ్‌బాక్స్‌లో తెచ్చుకునే రోజువారీ కూరలు చల్లారిపోయి చప్పగా ఉంటాయి. కాబట్టి పెద్దగా నచ్చవు. అలా మొక్కుబడిగా తినడం కష్టమే కదూ! మరేం చేయాలంటారా.. వేడి చేసుకునే అవకాశం లేకపోయినా.. కొంచెం కారంగా, స్పైసీగా ఉంటే ఈ రెసిపీలు ప్రయత్నించండి. నోటికి హితవుగా ఉంటాయి.

చలికాలం.. కారం కారంగా..

ఉలవచారు కోడి కూర

ఉలవచారును ఇష్టపడని తెలుగువాళ్లుండరు. అది కోడి కూరతో జతకట్టిందనుకోండి.. ఆ ప్రత్యేక రుచిని వర్ణించడానికి మాటలు చాలవు.. ఆస్వాదించి ఆనందించాల్సిందే!

కావలసినవి: నాటుకోడి మాంసం - అర కిలో, ఉలవలు- 100 గ్రా, ఉప్పు- తగినంత, ఉల్లిపాయలు- 2, పచ్చిమిర్చి- 4, ధనియాల పొడి, నెయ్యి, అల్లం-వెల్లుల్లి పేస్ట్- టేబుల్ స్పూన్, గరంమసాలా, కారం, పసుపు, ఆవాలు - స్పూన్ చొప్పున, కరివేపాకు - 2 రెబ్బలు, ఎండుమిర్చి- 2, చింతపండు- నిమ్మకాయంత, నూనె - 3 టేబుల్ స్పూన్లు

తయారీ: ఉలవలను ఉడికించి ఉలవనీళ్లు సిద్ధం చేసుకోవాలి. చింతపండు నానబెట్టాలి. ఉల్లిపాయలను సన్నగా తరగాలి. చికెన్‌ను శుభ్రం చేసి, అల్లం-వెల్లుల్లి పేస్టు, పసుపు, ఉప్పు వేసి కలిపి పావు గంట పక్కనుంచాలి. కుక్కర్లో నూనె వేడి చేసి.. ఆవాలు, కరివేపాకు, ఎండు మిర్చిలతో తాలింపు వేయాలి. అవి వేగాక.. ఉల్లి తరుగు జోడించి బంగారురంగులోకి మారే వరకూ వేయించాలి. అందులో సగానికి చీల్చిన పచ్చిమిర్చి, మ్యారినేట్ చేసిన కోడిమాంసం వేసి ఎక్కువ సెగ మీద వేయించాలి. కారం, ధనియాల పొడి, గరం మసాలా వేసి బాగా కలపాలి. ఇప్పుడు ఉలవనీళ్ల, చింతపండు పులుసు జతచేయాలి. మూతపెట్టి రెండు విజిల్స్ వచ్చే వరకూ ఉడికించాలి. వెయిట్ తీసి.. మరో పది నిమిషాలు సన్నసెగ మీదుంచండి. దగ్గరపడ్డాక దించేసి.. నెయ్యి చల్లండి. ఇందులో ప్రొటీన్లు అధికం. రెండు భిన్నమైన రుచుల కలయికతో తయారయ్యే ఈ కొత్త వెరైటీ వారాంతంలో చేస్తే కుటుంబమంతా సంతోషంగా ఆరగించవచ్చు. అన్నానికి బదులు జొన్నరొట్టెతో తింటే గ్రామీణ రుచి గుర్తుకొస్తుంది. పండుగ సందర్భాల్లో మట్టికుండలో అందిస్తే ప్రత్యేకంగా కనిపిస్తుంది. నాటుకోడి రుచి అదిరిపోతుంది. అది అందుబాటులో లేకుంటే బాయిలర్ కోడితోనూ చేయొచ్చు.

– శ్రీదేవి, హోటల్ మేనేజ్‌మెంట్ నిపుణురాలు

బ్రోకలీ కొబ్బరి కూర

కావలసినవి: బ్రోకలీ - ఒకటి, కొబ్బరి తురుము - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, కారం - ఒకటిన్నర స్పూన్, కొబ్బరి పాలు - కప్పు, నూనె - 3 టేబుల్ స్పూన్లు, ఉల్లి తరుగు - అర కప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద - స్పూన్, కర్రీ పౌడర్ - స్పూన్, మిరియాలు, జీలకర్ర పొడులు - ముప్పావు స్పూన్ చొప్పున

తయారీ: బ్రోకలీని కడిగి, చిన్న పూలుగా తుంచి పక్కనుంచాలి. ప్యాన్‌లో నూనె వేడయ్యాక.. ఉల్లి తరుగును వేయించాలి. అది లేత గోధుమరంగులోకి మారాక.. అల్లం వెల్లుల్లి ముద్ద, కర్రీ పౌడర్, మిరియాలు, జీలకర్ర పొడులు వేసి.. అడుగంటకుండా కలియతిప్పుతూనే ఉండాలి. మంచి వాసన వస్తుండగా.. బ్రోకలీ పూలు జోడించి మూత పెట్టాలి. మధ్యమధ్యలో కలియబెడుతూ చక్కగా వేగనివ్వాలి. ఇందుకు ఏడెనిమిది నిమిషాలు పడుతుంది. ముక్కలు మెత్తగా అయ్యాక.. కొబ్బరి తురుము, కొబ్బరిపాలు, కారం, ఉప్పు జతచేసి ఉడికించాలి. ఇంకో రెండు నిమిషాలయ్యాక.. సెగ తీసేస్తే సరిపోతుంది.

షాహీ పనీర్

కావలసినవి: పనీర్ - 200 గ్రాములు, పెరుగు - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, ఉల్లి తరుగు - అర కప్పు, జీడిపప్పులు - 2 టేబుల్ స్పూన్లు, బాదం, గుమ్మడి గింజలు - టేబుల్ స్పూన్ చొప్పున, అల్లం - అంగుళం ముక్క, వెల్లుల్లి - 4 రెబ్బలు, నెయ్యి - 3 టేబుల్ స్పూన్లు, పంచదార, ధనియాల పొడి - స్పూన్ చొప్పున, మిరియాల పొడి, గరం మసాలా, కారం, షాజీరా - అర స్పూన్ చొప్పున, యాలకుల పొడి - పావు స్పూన్, కుంకుమపువ్వు - కొద్దిగా, హెవీ క్రీమ్ - టేబుల్ స్పూన్, బిర్యానీ ఆకు - 1, లవంగాలు - 3, నల్ల, ఆకుపచ్చ యాలకులు - 2 చొప్పున, దాల్చినచెక్క - అంగుళం ముక్క, రోజ్ వాటర్ - 2 స్పూన్లు, కొత్తిమీర తరుగు - గుప్పెడు

తయారీ: పనీర్‌ను అంగుళమంత ముక్కలుగా కోయాలి. ఉల్లి తరుగులో కొన్ని నీళ్లు, బాదం, గుమ్మడి, జీడిపప్పులు, అల్లం వెల్లుల్లి తరుగు వేసి ఏడెనిమిది నిమిషాలు ఉడికించాలి. చల్లారాక గ్రైండ్ చేయాలి. పెరుగును గిలకొట్టి పక్కనుంచాలి. ప్యాన్‌లో నెయ్యి వేడయ్యాక.. దాల్చినచెక్క, బిర్యానీ ఆకు, యాలకులు, లవంగాలను.. అవి వేగాక.. ఉల్లి మిశ్రమం జోడించాలి. అది లేత గోధుమ రంగులోకి మారాక.. మిరియాల పొడి, గరం మసాలా, కారం, ధనియాల పొడి, పంచదార, గిలకొట్టిన పెరుగు చేర్చాలి. పది నుంచి పన్నెండు నిమిషాలు ఉడకనిచ్చి.. కుంకుమపువ్వు, దంచిన యాలకులు, పనీర్ క్యూబ్స్, క్రీమ్ జతచేసి కలియతిప్పాలి. అర నిమిషం తర్వాత దించేసి.. రోజ్ వాటర్, కొత్తిమీర చల్లితే ఘుమఘుమలాడే 'షాహీ పనీర్' తయారైపోతుంది.

మష్రూమ్ మసాలా

కావలసినవి: పుట్టగొడుగులు - అర కిలో, పచ్చి బఠాణీలు, ఉల్లి తరుగు, టొమాటోగుజ్జు - కప్పు చొప్పున, ఉప్పు - రుచికి తగినంత, నూనె - 2 టేబుల్ స్పూన్లు, జీలకర్ర - స్పూన్, అల్లం ముద్ద, వెల్లుల్లి తరుగు, కసూరీ మేథీ, నిమ్మరసం - టేబుల్ స్పూన్ చొప్పున, ధనియాల పొడి - ఒకటిన్నర స్పూన్లు, కారం - స్పూన్, పచ్చిమిర్చి - 2, గరం మసాలా, పసుపు - అర స్పూన్ చొప్పున, కొత్తిమీర తరుగు - పావు కప్పు

తయారీ: బఠాణీలను ఉడికించి అందులో నీళ్లు వార్చేయాలి. మష్రూమ్స్‌ను కడిగి.. ముక్కలుగా తరిగి ఉంచాలి. ప్యాన్‌లో నూనె వేడిచేసి జీలకర్రను వేయించాలి. అది వేగాక.. ఉల్లితరుగును లేత గోధుమ రంగులోకి మారే వరకూ వేగనివ్వాలి. అందులో అల్లం, వెల్లుల్లి తరుగు, పచ్చిమిర్చి ముక్కలు చేర్చాలి. పచ్చి వాసన పోయాక.. టొమాటో గుజ్జు, పసుపు, ఉప్పు జోడించి మూత పెట్టాలి. ఐదు నిమిషాల తర్వాత పుట్టగొడుగులు, కప్పు నీళ్లు, ఉడికించిన బఠాణీలు, కారం, ధనియాల పొడి, గరం మసాలా జోడించి.. పది నుంచి పన్నెండు నిమిషాలు ఉడికించాలి. చివర్లో కసూరీ మేథీ, నిమ్మరసం, కొత్తిమీర వేసి కొన్ని క్షణాలుంచి.. దించేయాలి. అంతే.. రుచికరమైన 'మష్రూమ్ మసాలా' రెడీ అయినట్లే.

కశ్మీరీ దమ్ ఆలూ

కావలసినవి: బేబీ పొటాటోలు - అర కిలో, కశ్మీరీ కారం - టేబుల్ స్పూన్, ఉప్పు - రుచికి తగినంత, సోంపు, షాజీరా పొడులు - టేబుల్ స్పూన్ చొప్పున, పసుపు, డ్రై జింజర్ పౌడర్ - అర స్పూన్ చొప్పున, దాల్చినచెక్క - అంగుళం ముక్క, మిరియాలు - 10, లవంగాలు - 3, యాలకులు - 2, చిక్కటి పెరుగు - ముప్పావు కప్పు, నూనె - 5 టేబుల్ స్పూన్లు

తయారీ: బంగాళదుంపల్లో కాస్త ఉప్పు వేసి ఉడికించి.. చల్లారాక పొట్టు తీసి, ఫోర్క్‌తో అక్కడక్కడా గాట్లుపెట్టి పక్కనుంచాలి. పెరుగును బాగా గిలకొట్టి.. అందులో కారం కలపాలి. మిరియాలు, లవంగాలు, యాలకులను మెత్తగా నూరాలి. కడాయిలో 3 టేబుల్ స్పూన్ల నూనె వేడిచేసి.. దుంపలను బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అరకిలోకు సుమారుగా 20 వరకూ వస్తాయి కాబట్టి రెండుమూడు విడతల్లో అన్నీ వేగుతాయి. ప్యాన్‌లో మిగిలిన నూనె పోసి.. దాల్చినచెక్క, సోంపు, షాజీరా ఒక్కొక్కటిగా వేయాలి. అవి వేగాక.. పెరుగు జోడించి కలియతిప్పు తుండాలి. అందులో పసుపు, మిరియాలు, యాలకులు, లవంగాల పొడి, బేబీ పొటాటోలు, ఉప్పు, డ్రై జింజర్ పౌడర్ జతచేసి కలపాలి. మూత పెట్టి సన్నసెగ మీద సుమారు పది నిమిషాలు ఉడికించాలి. దించేసి కాస్త సోంపు పైన చల్లితే.. 'కశ్మీరీ దమ్ ఆలూ' సిద్ధమైపోతుంది.

రుచీ ఆరోగ్యాల అవకాడో డిప్

అవకాడో మంచి పోషకాహారం. ఇది రక్తపోటును, కొలెస్ట్రాల్ స్థాయిని క్రమబద్ధంగా ఉంచుతుంది. దీంతో కూర, పచ్చడి, పరోటా, మిఠాయి.. ఇలా ఏదైనా చేయొచ్చు. అవకాడో డిప్ చేశారంటే పిల్లలకు బాగా నచ్చేస్తుంది...

ఇందుకోసం పండిన అవకాడోలు- రెండు, క్యాప్సికం, టొమాటో, ఉల్లిపాయ- ఒక్కొకటి, చిల్లీఫ్లేక్స్, మిరియాల పొడి- స్పూన్, ఉప్పు- తగినంత, జీలకర్ర పొడి- అరస్పూన్, నిమ్మరసం- 2 స్పూన్లు, కొత్తిమీర తరుగు- గుప్పెడు చొప్పున తీసుకోవాలి.

ఎలా చేయాలంటే... టొమాటో, ఉల్లిపాయ, క్యాప్సికంలను చిన్న ముక్కలుగా కోసుకోవాలి. అవకాడోల్లో గింజలను తీసేసి.. మెత్తగా మెదపాలి. ఈ అవకాడో గుజ్జులో టొమాటో, ఉల్లి, క్యాప్సికం ముక్కలు, కొత్తిమీర, నిమ్మరసం, జీలకర్ర, మిర్యాల పొడులు, ఉప్పు, చిల్లీ ఫ్లేక్స్ వేసి బాగా కలపాలి. అంతే.. అవకాడో డిప్ రెడీ. అతి సులభంగా తయారయ్యే ఈ డిప్ బ్రెడ్‌స్లైసుల్లోకి చాలా బాగుంటుంది. దీన్ని పిల్లలూ పెద్దలూ అందరూ ఇష్టపడతారు. దీంతో ఆలూచిప్స్ తింటే సూపర్ టేస్టీగా ఉంటాయి. అవకాడో రుచే కాదు ఆరోగ్యం కూడా. దీన్ని ఎప్పటి కప్పుడు తాజాగా చేసుకోవాలి. కొన్ని గంటలు నిలువుంచినా రంగు మారిపోతుంది.

– ఆర్.వి. రక్ష, చెన్నై

కొత్త వంటకం కనిపెట్టేశా!

బ్యాచిలర్స్ కిచెన్

నేను ఎంసీఏ చదువుతున్నప్పుడు.. ఇంకో ఇద్దరితో కలిసి దిల్‌సుఖ్‌నగర్‌లో అద్దెకు ఉండేవాడిని. పనులు ముగ్గురం సమానంగా పంచుకునేవాళ్లం. రాత్రికి వంటపని. తనకు తెలిసింది రెండు మూడు వంటకాలే. అవే మళ్లీ మళ్లీ చేసేవాడు. పైగా చాలాసార్లు నూడుల్స్‌తో సరిపెట్టేవాడు. ఒక ఆదివారం వాళ్లిద్దరూ బయటికెళ్లారు. మధ్యాహ్నమైనా రాలేదు. ఆకలి దంచేస్తోంది.. త్వరగా రమ్మని ఫోన్ చేస్తే.. వచ్చాక చేస్తాలే అన్నాడు. నాకు బాగా కోపమొచ్చేసి.. నేనే ఏదో ఒకటి చేయాలని నిశ్చయించుకున్నా.. వెంటనే కిచెన్‌లో దూరిపోయాను. అక్కడ ఏమేం ఉన్నాయో క్షణంలో పరిశీలించా. అమ్మను తలచుకొని పని మొదలుపెట్టా. ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, టొమాటోలు షేప్‌లెస్‌గా అయితేనేం... చకచకా కట్ చేశా. కుక్కర్‌లో కొంచెం నూనె వేశా. ముందు పోపు గింజలు, తర్వాత ఉల్లి, మిర్చి, టొమాటో ముక్కలు వేశా. స్టవ్ పక్కన అల్లం-వెల్లుల్లి డబ్బా కనిపిస్తే.. అది కొంచెం వేసేశా. ఉప్పు, బిర్యానీ మసాలా, గరంమసాలా.. ఉన్న పొడులన్నీ కొద్దికొద్దిగా చల్లాను. పసుపు వేస్తారో లేదో తెలీదు కానీ.. కొంచెం కలర్‌ఫుల్‌గా ఉంటుందిగా నష్టమేముందని అది కూడా వేసేశా. బియ్యం కడిగేలోపు... ఇవన్నీ మాడిపోతాయేమో అనిపించి టక్కున స్టవ్ కట్టేసి బియ్యం కడిగి.. అందులో జోడించా. నీళ్ల లెక్క తెలీదు. తక్కువైతే ఉడకదు కదా గబగబా మూడు గ్లాసులు పోసి మూత పెట్టేశా. ఇక మూడు విజిల్స్ వచ్చేదాకా మొబైల్ జోలికెళ్లకుండా వెళ్లలేదు. నాలుగో విజిల్ రాకముందే స్టవ్ ఆపేశా. వెయిట్ తీసి.. కుక్కర్ తెరిస్తే.. వాసన భలే ఘుమఘుమలాడిపోయింది. కొంచెం కొత్తిమీర వేసి.. ప్లేట్లో వడ్డించుకున్నా. మెత్తగా ఉడికేసింది.. పది పచ్చిమిర్చిలు వేశా కదా.. కారంకారంగా టేస్ట్ అదిరిపోయింది. ఇంకేం.. ఫుల్లుగా లాగించేశా. కాసేపయ్యాక వాళ్లిద్దరూ వచ్చారు. నేను వంట చేశానంటే ఆశ్చర్యపోయారు. తిని 'సూపర్‌గా ఉందిరా మామా.. ఇంతకీ ఇదేం వంటకం' అన్నారు. నేను నవ్వి.. 'కొత్త వంటకం.. బ్యాచిలర్స్ మిర్చి మసాలా రైస్' అన్నాను. ఆరోజు నుంచీ 'నూడుల్స్ ఏం తింటాం కానీ.. మిర్చిమసాలా రైస్ చెయ్యరా' అనేవాళ్లిద్దరూ.

– అలువాల నాగరాజు, వరంగల్

రమణీయ రూపం.. భక్తజన పావనం

పుష్పాలంకరణలో బాలబాలాజీ

మామిడికుదురు: బాలతిరుపతిగా భక్తజన నీరాజనం అందుకుంటున్న అప్పనపల్లి బాలబాలాజీస్వామి శని వారం పుష్పాలంకార శోభితుడై భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితులు లక్ష్మీనారాయణ హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. అనేకమంది కల్యాణాల్లో తలంబ్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు పవిత్ర వైనతేయ నదిలో స్నానాలు ఆచరించి, ప్రధాన ఆలయం ముఖ్య ఏడు ప్రదక్షిణలు చేశారు. ఆలయ ఈవో ఎం. సత్యనారాయణరాజు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

రైల్వే పైవంతెనల నిర్మాణానికి స్థల సేకరణ

ఈనాడు కథనానికి స్పందన

మండపేట గ్రామీణం: కేశవరం, జడ్.మేడపాడు గ్రామాల్లో రైల్వే గేట్లున్న చోట్ల పైవంతెనల నిర్మాణానికి స్థల సేకరణకు రంగం సిద్ధమైంది. విశాఖపట్నం-విజయవాడ ప్రధాన మార్గంలోని ఈ రెండు గేట్ల వద్ద రోజూ రైళ్ల రాకపోకల సమయంలో గంటల తరబడి వాహనాలు నిలిచిపోతున్నాయి. కెనాల్ రోడ్డులో ట్రాఫిక్ స్తంభిస్తోందని 'గేటు పడితే గంటలే..' శీర్షికన ఈనెల 27న 'ఈనాడు'లో ప్రచురించిన కథనానికి మండపేట ఎమ్మెల్యే జోగేశ్వరరావు స్పందించి రైల్వే అధికారులతో సమస్య పరిష్కారానికి చర్చించారని ఎంపీపీ వుండమట్ల వాసు శనివారం చెప్పారు. సమస్య తీవ్రంగా మారుతున్న నేపథ్యంలో రైల్వే అధికారులు స్పందించి పైవంతెనల నిర్మాణానికి స్థల సేకరణకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారని ఆయన పేర్కొన్నారు. డిసెంబరు మొదటి వారంలో రైల్వే అధికారులు స్థల సేకరణ చేపడతారని వివరించారు.

గోరంత కుక్కరు.. వండితినలేరు..

గోరంత పరిణామంలో ఉన్న ఈ డబుల్ డెక్కర్ ప్రెషర్ కుక్కర్, స్పూన్‌లు, ఇడ్లీ రేకులను చూస్తే భలే చూడముచ్చటగా ఉంది కదూ.. అమలాపురానికి చెందిన స్వర్ణకారుడు తాళ్లబత్తుల బ్రహ్మాజీ శనివారం వీటిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెండి కుక్కర్ బరువు 20 గ్రాములు, ఎత్తు 4 సెంటీమీటర్లు, వెడల్పు 2 సెంటీమీటర్లు ఉంటుందన్నారు. స్పూన్‌లు 0.10 మి.గ్రా., 100 మి.గ్రా ఇడ్లీ రేకులు తయారు చేశామన్నారు. వీటిని తయారు చేసేందుకు పది రోజులు పట్టిందన్నారు. ఇప్పటివరకు 36 సూక్ష్మ కళాఖండాలు తయారు చేశానన్నారు. గతంలో మినియేచర్ వరల్డ్ రికార్డు వచ్చిందన్నారు.

గోరంత పరిణామంలో కుక్కర్, ఇడ్లీ రేకులు

– న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

శంకరగుప్తం డ్రెయినులో పీతలను పట్టడానికి రిమ్ వల వేస్తున్న మత్స్యకారుడు (అంతర చిత్రం) చిక్కిన పీత

రిమ్ వల వేస్తే పీత చిక్కాల్సిందే

పీతలను పట్టడానికి మత్స్యకారులు ఇనుప ఊచతో కొత్తగా రిమ్ వలను సొంతంగా తయారు చేసుకున్నారు. గుండ్రంగా ఉన్న ఈ వలలో ఎరగా చిన్నచేపలను ఉంచి పీతలను పడుతున్నారు. కేశనపల్లిలో శంకరగుప్తం మేజరు డ్రెయినులో ఈ వల వేసి దాని తాడును వంతెన రెయిలింగుకు కట్టి ఉంచుతున్నారు. కొద్ది సమయం తరువాత వలను పైకి తీస్తున్నారు. ఎరకోసం వచ్చిన పీతలు వలకి చిక్కుకుంటాయని గూడపల్లి పల్లిపాలెం గ్రామానికి చెందిన కొల్లు ఏడుకొండలు చెప్పారు. ఇంకా మరి కొంత మంది ఇదే విధంగా రిమ్ వలలతో ఉపాధి పొందుతున్నట్లు తెలిపారు. తాను కొబ్బరి ఒలుపు పనికి వెళ్తానని, ఖాళీగా ఉన్నపుడు రిమ్ వలలతో పీతలను వేటాడి జీవనోపాధి పొందుతున్నట్లు చెప్పారు.

– న్యూస్‌టుడే, మలికిపురం

ఉపాధి.. యువతకు పరమావధి

● నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో అవకాశాలు

కొత్తపేట, న్యూస్‌టుడే: యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది. నైపుణ్యాభివృద్ధి సంస్థల ద్వారా ఉద్యోగ మేళాలు నిర్వహిస్తోంది. కంపెనీల అవసరాలకు తగినట్టుగా యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పిస్తోంది. కేవలం ఐటీఐ, డిగ్రీ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ చేసిన వారితో పాటు పదో తరగతి ఉత్తీర్ణులైన వారికి కూడా ఉపాధి కల్పిస్తున్నారు. జిల్లాలో ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 19 ఉద్యోగ మేళాలు నిర్వహించి సుమారు 3 వేల మంది ఉద్యోగాలు కల్పించారు. కొత్తపేటలో శనివారం నిర్వహించిన జాబ్‌మేళాకు 235 మంది హాజరుకాగా 110 మంది ఎంపికయ్యారు. వీరిలో కొందరు తమ అభిప్రాయాలను 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.

ఉద్యోగమేళాకు హాజరైన యువత

టాటా కంపెనీలో ఉద్యోగం..

మాది కొత్తపేట. బీఎస్సీ అగ్రికల్చర్ చదివా. నేను మంచి ఉద్యోగం సాధించాలనేది తల్లిదండ్రుల కోరిక. టాటా కంపెనీలో ఉద్యోగానికి ఎంపిక కావడం ఆనందంగా ఉంది. బెంగళూరులో పనిచేయాల్సి ఉంటుందని, మూడు నెలల శిక్షణ ఉంటుందని చెప్పారు. రూ.19 వేల జీతంతోపాటు అన్ని వసతులు కల్పిస్తామన్నారు.

- గుబ్బల సాయిప్రసన్న

నా భవిష్యత్‌కు మంచి అవకాశం

మాది గంటి గ్రామం. నేను బీఎస్సీ కంప్యూటర్స్ చదివా. మా నాన్న వ్యవసాయం చేస్తుంటారు. గ్రామాల్లో ఉన్న మాలాంటి వారు పెద్దపెద్ద కంపెనీల్లో చేరడానికి జాబ్‌మేళా ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించడం యువత అదృష్టం. ఉద్యోగ మేళా ద్వారా టాటా కంపెనీలో చేరే అవకాశం కలిగింది.

- గుత్తుల దేవి

పదో తరగతి చదివినా..

మూలస్థానం నుంచి ఉద్యోగం కోసం వచ్చా. నేను పదో తరగతి మాత్రమే చదివా. ఏపని చేయాలన్నా నైపుణ్యం, అనుభవం అడుగుతున్నారు. ఉపాధి కోసం ఎక్కడెక్కడో తిరగనవసరం లేకుండా కూటమి ప్రభుత్వం ఉద్యోగ మేళాలు నిర్వహించడంతో మాలాంటి వారికి సులభంగా అవకాశాలు లభిస్తున్నాయి. స్మార్ట్ మీటరు ఇన్‌స్టాలేషన్ ద్వారా ఉపాధి లభించడం సంతోషంగా ఉంది.

- తోరం వీరబాబు

మెగా పేటీఎం విజయవంతం చేయాలి

అమలాపురం కలెక్టరేట్: విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి పనిచేసేందుకు రూపొందించిన కార్యక్రమమే మెగా పేటీఎం అని కలెక్టర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. డిసెంబరు 5న జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోనూ ఈ కార్యక్రమం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. 10వ తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణతకు తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై చర్చిస్తామన్నారు. డిసెంబరు 5న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహించాలని తెలిపారు.

అభిమాని విన్యాసం.. ద్విచక్ర వాహనం దగ్ధం

రాజోలు: రాజోలు మండలం తాటిపాకలోని ఓ థియేటర్ వద్ద శనివారం రాత్రి ద్విచక్ర వాహనం దగ్ధమైంది. సినిమా రీ రిలీజ్ సందర్భంగా అభిమానులు థియేటర్ వద్ద హంగామా చేశారు. ఓ అభిమాని ద్విచక్ర వాహనంతో విన్యాసాలు చేస్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగి దగ్ధమయింది. ఈ విషయాన్ని ఎస్సై రాజేష్‌కుమార్ వద్ద ప్రస్తావించగా తమకు ఎటువంటి ఫిర్యాదూ అందలేదన్నారు.

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. బ్రాంచ్ ఆఫీస్ చిరునామా: డి.నెం: 6-12-5/1, 2వ అంతస్తు, [illegible], రాజమహేంద్రవరం-533101.

స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) (గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి చెన్నై ఆదేశాల మేరకు 09.11.2022న సి.పి.నెం: 69-76 ఆఫ్ 2022లో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడినది. తదనంతరం ది.30.11.2022 నుండి మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మార్పుకు అనుగుణంగా ... శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది) [illegible] సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ... సెక్షన్ 13(12) ... రూల్ 3 ... [illegible] 26 నవంబర్ 2025న స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారుల యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయిపడిన మొత్తం
1. [illegible] 2. [illegible] 3. [illegible]	ఋణ ఖాతా నెం. RVPLMTF1710240002 ద్వారా రూ. 75,57,921/- [illegible] డిమాండ్ నోటీసు తేదీ: 30-01-2025

ఋణగ్రహీతలు లేదా హామీదారులకు చెందిన ఆస్తి వివరములు: [illegible]

తేది: 26.11.2025
ప్రదేశం: రాజమండ్రి

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. కార్యాలయ చిరునామా: డి.నెం.20-1-10, 25 అంతస్తు, సూపర్‌బజార్ కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ.

(రూల్ 8(1) ప్రకారం) **భౌతిక స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

SARFAESI చట్టం యొక్క 13(4) సెక్షన్ క్రింద స్థిరాస్తి భౌతిక స్వాధీనం కొరకు ఋణఖాతా/ లోన్ అకౌంట్ నెం. RAZOLTF1602180001 & RAZOLTF1802280003: మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్') (గౌరవనీయులైన ఎన్.సి.ఎల్.టి చెన్నై ఆదేశాల మేరకు 09-11-2022 సి.పి.నెం.69-76 ఆఫ్ 2022లో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడినది. తదనంతరం ది.30-11-2022 నుండి మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ & కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది). మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు:**

1) **ముత్యాల ఆదినారాయణ, తండ్రి: సత్యనారాయణ,** హిందూ, వయస్సు: 64 సం॥, కొబ్బరికాయల వ్యాపారం, డి.నెం.5-108, రామరాజులంక చెరువు గట్టు, మలికిపురం-533253, రాజోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా.
2) **ముత్యాల నాగలక్ష్మి, భర్త: ఆదినారాయణ,** హిందూ, వయస్సు: 58 సం॥, గృహిణి, డి.నెం.5-108, రామరాజులంక చెరువు గట్టు, మలికిపురం-533253, రాజోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా.
3) **గుబ్బల వెంకట వేణు జయప్రకాష్, తండ్రి: దక్షిణామూర్తి,** హిందూ, వయస్సు: 36 సం॥, **నివాస చిరునామా:** డి.నెం. 1-409, యర్రన్నరెడ్డి నగర్, రంపచోడవరం-533288, తూర్పు గోదావరి జిల్లా.

వారు చెల్లించవలసిన బకాయిమొత్తం **రూ.72,44,836/- (అక్షరాల డెబ్బై రెండు లక్షల నలభై నాలుగు వేల ఎనిమిది వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే)** + వడ్డీ మరియు జరిమానాలతో గల కాంట్రాక్ట్యువల్ ఛార్జీలతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.31.10.2022న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీతలు బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం గౌరవనీయులైన ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కమ్ చీఫ్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్, రాజమహేంద్రవరంలో **సీఆర్ఎల్.ఎమ్. పి.నెం. 449/2025, తేది: 06-10-2025** ద్వారా సదరు చట్టములోని సెక్షన్ 14కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 9 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది. 22 నవంబర్ 2025న భౌతికంగా స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీతలకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందులమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ప్రస్తుతం చెల్లించవలసిన బకాయిమొత్తం **రూ.72,44,836/- (అక్షరాల డెబ్బై రెండు లక్షల నలభై నాలుగు వేల ఎనిమిది వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే)** + ఇప్పటి వరకు వడ్డీ మరియు ఇతర కాస్టులు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జికి లోబడి ఉండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

ఆస్తి యొక్క షెడ్యూలు

దాక్యుమెంట్ నెం. 627/2016 & 760/2018 (MOD) ద్వారా ముత్యాల ఆదినారాయణ, తండ్రి: సత్యనారాయణ గారిచే ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్‌కు తనఖాపుంచబడిన స్థిరాస్తి యొక్క వివరములు

తూర్పు గోదావరి జిల్లా, మలికిపురం సబ్-జిల్లా, రామరాజు లంక పంచాయతీ మరియు గ్రామ ఖాతాలు, అసెస్‌మెంట్ నెం.705, డి.నెం.5-152, ఆర్.యస్.నెం.160/17 నందు మొత్తం య॥ 0.52 సెంట్లలో య॥ 0.12 సెంట్లు లేదా 580.8 చ॥గ॥ విస్తీర్ణము గల స్థలములో 1043 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి భవనమునకు సంబంధించిన యావదాస్తి. సరిహద్దులు: **తూర్పు:** యమ్.నాగేశ్వరరావు యొక్క స్థలము; **దక్షిణం:** యమ్.కృష్ణమూర్తి యొక్క స్థలము; **పడమర:** గవర్నమెంట్ పుంత; **ఉత్తరం:** యమ్.వెంకట నరసింహారావు యొక్క స్థలము.

ప్రదేశం: కాకినాడ
తేది: 22.11.2025

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu

రాజోలు
• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

విద్యార్థుల అభ్యసన సామర్థ్యంపై ఆన్‌లైన్ పరిశీలన

అంబాజీపేట, న్యూస్‌టుడే: ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని ఆన్‌లైన్ ద్వారా పరిశీలించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని డైట్ సీనియర్ అధ్యాపకుడు కొమ్ముల వెంకటసూర్యనారాయణ తెలిపారు. మండలంలోని నాగాబత్తులవారి పాలెం, పుల్లేటికుర్రులోని నెహ్రూనగర్, గంగలకుర్రులోని సిద్ధార్థనగర్ ప్రాథమిక పాఠశాలలలో డైట్ ఉపాధ్యాయులు శనివారం విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, ఇతర వివరాలు సేకరించారు. ఆన్‌లైన్‌లో వివిధ అంశాలపై విద్యార్థులను ప్రశ్నించి సమాధానాలను రాబట్టి నమోదు చేస్తామని వెంకటసూర్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో డైట్ ఉపాధ్యాయులు మృదుల, మణిమాల, స్రవంతి పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల నిరసన

రాజోలు, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యునైటెడ్ వర్కర్స్ యూనియన్ నాయకులు, ఉద్యోగులు రాజోలు ఆర్టీసీ డిపో ఎదుట శనివారం నిరసన వ్యక్తం చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎ.ఎస్.నారాయణ మాట్లాడుతూ స్త్రీశక్తి పథకంలో మహిళా ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సిబ్బందిపై పెరిగిన పనిభారం సమస్యలను పరిష్కరించాలన్నారు. పెరిగిన ప్రయాణికుల దృష్ట్యా బస్సులను కూడా పెంచాలన్నారు. డిపో అధ్యక్షుడు కె.ఎల్.ఎస్.నారాయణ, కార్యదర్శి కె.ఎన్.ఎస్.వాసు, ఖలీల్, నీలిమ, హేమావతి, వేణి, కుమార్, సతీష్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి అవకాశాలు

కొత్తపేట, న్యూస్‌టుడే: యువతకు మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం కొత్తపేటలోని బండారు బులిసత్యం చంద్రావతి కాపు కల్యాణ మండపంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాలో ఆయన మాట్లాడారు. ఏటా పెద్ద సంఖ్యలో యువత చదువు పూర్తిచేసుకుంటారని, వారికి ఉద్యోగావకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ఉద్యోగ మేళాకు వివిధ గ్రామాల నుంచి 235 మంది అభ్యర్థులు హాజరుకాగా 110 మంది ఉద్యోగాలకు ఎంపిక కావడం ఆనందకరమన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి అనేక పరిశ్రమలు, సంస్థలు రాబోతున్నాయని తెలిపారు. 11 కంపెనీల ప్రతినిధులు హాజరై ముఖాముఖి నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేశారని నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరిశేషు తెలిపారు. నాయకులు ఆకుల రామకృష్ణ, కంఠంశెట్టి శ్రీనివాసరావు, దర్నాల రామకృష్ణ, పాలూరి సత్యానందం, జక్కంపూడి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన అభ్యర్థులకు నియామకపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

భజగోవిందం.. సేవానందం
ఆధ్యాత్మిక సేవలో మహిళా భక్తులు

న్యూస్‌టుడే, ఆత్రేయపురం, రావులపాలెం పట్టణం

కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న సేవ అంటే చాలు మహిళలకు పరమానందం. తెలంగాణతోపాటు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చి శ్రీనివాసుని సేవలో తరిస్తున్నారు. శనివారం, ఆదివారంతోపాటు పర్వదినాలు, రద్దీ రోజులు, ఉత్సవాల సమయంలో భక్తులకు అన్నదానం, మంచినీటి సరఫరా, క్యూలైన్ల వద్ద ఉండి స్వామివారి దర్శనం చేయించడం, చంటి పిల్లలకు పాలు సరఫరా చేయడం, ప్రసాదం పంపిణీ, స్వామివారి ప్రసాదం ప్యాకింగ్ చేయడం తదితర సేవలు అందిస్తున్నారు. ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా స్వామివారి సేవలో తరిస్తున్నారు. వీరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవస్థానం చర్యలు తీసుకొంటోంది. తిరుపతి తరహాలోనే సేవకు ముందుగానే అనుమతి తీసుకుంటారు. ఖమ్మం, తుని, భీమవరం, డొంకాడ, నేలటూరు, రావులపాలెం, జల్లికొమ్మర తదితర ప్రాంతాల నుంచి వెయ్యి మందికి పైగా మహిళలు వచ్చి సేవలు అందిస్తున్నారు.

మహాభాగ్యం..

శ్రీవారి సేవ మహాభాగ్యంగా భావిస్తున్నాం. శుక్రవారం రాత్రికే మా బృంద సభ్యులంతా ఆలయానికి చేరుకుంటాం. దేవస్థానం అధికారులు కేటాయించిన చోట ఉదయం నుంచి సాయంత్రం వరకు సేవలు అందిస్తుంటాం. సంవత్సర కాలంగా స్వామివారి సన్నిధిలో సేవ లభించడం ఎంతో ఆనందంగా ఉంది.
– సుజాత, ఖమ్మం, తెలంగాణ

పరమానందం

వాడపల్లిలో సేవ ఎంతో భక్తి భావం కలిగిస్తుంది. సేవ చేస్తుంటే ఆకలనేది కూడా తెలియదు. కుటుంబ సభ్యులు కూడా ఎంతగానో తోడ్పాటు అందిస్తున్నారు. చివరిగా స్వామివారి దర్శనం చేసుకుంటే పరమానందం కలుగుతుంది.
– కుక్కల నాగమణి, రామచంద్రపురం

పులిహోర ప్యాకింగ్ చేస్తున్న సేవకులు

మానసికోల్లాసం..

వాడపల్లి వేంకటేశ్వరుని సేవలో పాల్గొంటే మానసికోల్లాసం కలుగుతోంది. ఎటువంటి అలసట అనిపించదు. అన్నదానం, ప్రసాదం పంపిణీ చేయడం, కూరగాయలు తరగడం వంటి పనులు చేస్తున్నా. దేవస్థానం సేవతో పాటు దర్శన భాగ్యం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నాం. పులిహోర ప్యాకింగ్ చేయడం వంటి పలు పనులు చేస్తున్నాం.
– లోవ సత్యవతి, టి.జె.నగరం

బృందంగా వచ్చి..

పది సంవత్సరాలుగా ఇక్కడే సేవ చేస్తున్నా. తోటి మహిళలతో బృందంగా ఆటోపై వచ్చి నిత్యం సేవలు అందిస్తున్నాం. దేవస్థానం గుర్తింపు కార్డులను అందించింది. సేవ చేయాలంటే సహనం, ఓర్పు అవసరం. కొంత మంది భక్తులు తెలిసీతెలియక చిరాకు పడుతుంటారు. వాటిని లెక్కచేయకుండా ముందుకు సాగుతాం.
– గుబ్బల మంగాయమ్మ, గుబ్బలవారిపాలెం

బహిరంగ ప్రకటన

డా. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, చెన్నడం గ్రామ కాపురస్తులు మట్టా రవికుమార్ గారి భార్య శ్రీమతి మట్టా శైలజ గారు మాకు యిచ్చిన సంజాయిషీ పై యావన్మందికి తెలియజేయునది ఏమనగా

మామిడికుదురు మండలం, గెద్దాడ గ్రామంలో చేరిన సర్వే నెంబరు 47/1లో య.0-14 సెంట్లు ... [illegible] ...

అలాగే శ్రీ హైకోర్టు వారి వెబ్‌సైట్‌లో W.P.No.26140/2024 కూడా తనిఖీ చేసుకోవచ్చును.

అసత్యపు సంగతులతో ఎవరైనా ఏవిధమైన లావాదేవీలలో కూరుకున్న వారు చట్టం తీసుకునే చర్యలకు బాధ్యులు అగుదురు.

కొడవటి. పి.ఆర్.ఆర్. నాయుడు
దొడ్డ ఎల్.రవిచంద్ర
రాజోలు, ది. 29-11-2025. న్యాయవాదులు, రాజోలు.

బూత్‌లవారీ పార్టీని బలోపేతం చేయాలి

అంబాజీపేట, న్యూస్‌టుడే: తెదేపాను పోలింగ్ బూత్‌ల వారీగా మరింత బలోపేతం చేసేందుకు ప్రణాళిక తయారు చేస్తున్నామని పోలింగ్ బూత్‌ల పరిశీలకురాలు, అమలాపురం ఏఎంసీ ఛైర్‌పర్సన్ అధికారి జయవెంకటలక్ష్మి తెలిపారు. మాచవరం పంచాయతీలో పార్టీ శ్రేణులతో కలిసి శనివారం ఆమె పర్యటించారు. క్లస్టర్ ఇన్‌ఛార్జులు గణపతి వీరరాఘవులు, నాగాబత్తుల వెంకటసుబ్బారావు, దొమ్మేటి శ్యామ్, యూనిట్ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

చిన్న పరిశ్రమలతో గ్రామీణ మహిళలకు ఉపాధి

అంబాజీపేట, న్యూస్‌టుడే: చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయూత ఇస్తున్నాయని పలువురు అన్నారు. అంబాజీపేట మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం నిర్వహించిన సదస్సులో అవగాహన కల్పించారు. జీరో ఎఫెక్ట్- జీరో డిఫెక్ట్ సర్టిఫికెట్‌పై మహిళలకు అవగాహన కల్పించారు. ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో బి.మమత, మాజీ ఎంపీపీ దాసరి వీరవెంకటసత్యనారాయణ పాల్గొన్నారు.

ధ్యానంతో ఒత్తిడిని జయించొచ్చు

రాజోలు: శ్వాసపై ధ్యాస ఉంచితే ఒత్తిడిని జయించవచ్చని సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు అన్నారు. శివకోటిలోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం నిర్వహించిన విపాసన కార్యక్రమంలో ఆయన ధ్యానంపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ లలితకుమారి, వాలంటీర్లు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళాలు

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిత్యాన్నదాన కార్యక్రమానికి మలికిపురం మండలం అక్కవరం గ్రామానికి చెందిన రుద్రరాజు రామరాజు ఆయన సోదరి సుబ్బలక్ష్మమ్మ జ్ఞాపకార్థం రూ.1,00,000 విరాళాన్ని శనివారం ఈవో నాగవరప్రసాద్‌కు అందజేశారు. దాతకు స్వామివారి చిత్రపటం, ప్రసాదాన్ని ఈవో అందజేసి అభినందించారు.

దాతకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఈవో నాగవరప్రసాద్

వాడపల్లి (ఆత్రేయపురం): వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి నిత్యాన్నదాన పథకానికి విజయవాడ లబ్బీపేట (బ్యాంక్ కాలనీ)కు చెందిన లేళ్లపల్లి నారాయణ, రేవతి దంపతులు రూ.1,00,116 విరాళాన్ని శనివారం సమర్పించారు. స్వామివారి దర్శనం అనంతరం జ్ఞాపిక, ప్రసాదాలను దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు అందించి అభినందించారు.

వెంకన్న సన్నిధిలో విజయనగరం ఎమ్మెల్యే

ఆత్రేయపురం: వాడపల్లి వెంకటేశ్వరస్వామివారిని విజయనగరం ఎమ్మెల్యే [illegible] కుటుంబ సభ్యులు శనివారం దర్శించుకుని పూజలు చేశారు. అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శేషవస్త్రాలు కప్పి ఆశీర్వచనం గావించారు. నరసాపురం తెదేపా బాధ్యుడు పొత్తూరి రామరాజు కూడా స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు జ్ఞాపికలు అందజేశారు.

ఉత్సాహంగా ఉపాధ్యాయుల ఆటల పోటీలు

మామిడికుదురులో..

పి.గన్నవరంలో క్రికెట్ ఆడుతున్న గురువులు

అంబాజీపేటలో ఆటల పోటీల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు

మామిడికుదురు, మలికిపురం, అంబాజీపేట, అయినవిల్లి, పి.గన్నవరం: ఉపాధ్యాయుల మండలస్థాయి క్రీడా పోటీలు శనివారం ఉత్సాహభరితంగా సాగాయి. ఉపాధ్యాయులకు క్రికెట్, ఉపాధ్యాయినులకు త్రోబాల్ పోటీలు నిర్వహించారు. ఎంపికైన మండల జట్లు డిసెంబరు 13, 14వ తేదీల్లో జరిగే డివిజన్ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటాయి. మామిడికుదురు జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఎంఈవోలు ఎస్.లక్ష్మీనారాయణ, ఎం.వెంకన్నబాబు, ప్రధానోపాధ్యాయుడు బి.చిరంజీవిరావు, పీడీలు పాల్గొన్నారు. ● మలికిపురం మండలం కేశనపల్లి, బట్టేలంక జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఆటల పోటీలను ఎంఈవో ఎం.విజయశ్రీ, హెచ్‌ఎంలు యు.మహేశ్వరరావు, ఎన్.వి.హనుమంతరావు ప్రారంభించారు. పీడీ ఎ.విజయశ్రీనివాస్, పీఈటీ కుమార్ పాల్గొన్నారు. ● అంబాజీపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలను హెచ్‌ఎం కడలి సాయిబాబు ప్రారంభించారు. ఎంఈవోలు వెంకటేశ్వరరావు, ప్రకాష్ పాల్గొన్నారు. ● అయినవిల్లి మండలం ముక్తేశ్వరం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయినులకు త్రోబాల్ పోటీల్లో 31 మంది పాల్గొనగా 12 మందిని డివిజన్ స్థాయికి ఎంపికైనట్లు ఎంఈవోలు పి.శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు తెలిపారు. పీడీలు రామారావు, విష్ణుకుమార్, నాగమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ● పి.గన్నవరం జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో క్రికెట్, త్రోబాల్ పోటీలు నిర్వహించారు. ఎంఈవోలు కోన హెలీనా, సిహెచ్.వీరభద్రానందం తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌స్థాయికి ఎంపికైన మలికిపురం మండల క్రికెట్ జట్టు

అయినవిల్లిలో త్రోబాల్ ఆడుతున్న ఉపాధ్యాయినులు

కపోతేశ్వరస్వామి హుండీ ఆదాయం లెక్కింపు

రాజోలు: కడలిలోని కపోతేశ్వరస్వామి ఆలయంలో హుండీ ఆదాయాన్ని శనివారం లెక్కించారు. గత ఏడాది షష్ఠి ఉత్సవాల నుంచి ఈ ఏడాది ఉత్సవాల ముగింపు వరకు లెక్కించగా రూ.7,01,329 ఆదాయం వచ్చిందని ఈవో నాగవిష్ణు తెలిపారు. గత ఏడాదికన్నా రూ.1,14,215 ఆదాయం అధికంగా వచ్చిందన్నారు.

రోడ్డుపై విక్రయాలు.. ట్రాఫిక్ ఇక్కట్లు

బొబ్బర్లంక ర.భ రహదారిపై ఆక్రమిత దుకాణదారులతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. దుకాణం నుంచి బయటకు వచ్చి వాహనాలను నిలుపుదల చేసి పూతరేకుల అమ్మకాలు చేస్తుండటంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. వాహనాలు నిలిచిపోతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని పలువురు చోదకులు ఆవేదన వ్యక్తంచేశారు. తరచూ ట్రాఫిక్ అంతరాయం కలుగుతుండటంపై ఎస్సై ఎస్.రాము వద్ద ప్రస్తావించగా దుకాణదారులకు నోటీసులు అందించి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం

శిథిల భవనం.. పట్టించుకోకుంటే ప్రమాదం

నగరంలో జాతీయ రహదారిని ఆనుకుని వ్యవసాయ శాఖకు చెందిన రెండు భవనాలు పూర్తిగా శిథిలస్థితికి చేరి దాదాపు పదేళ్లు దాటింది. భవనంపైన, చుట్టూ పొదలు అలముకుని పరిసరాలు భయానకంగా తయారయ్యాయి. ఎప్పుడు కూలిపోతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయ శాఖ కార్యాలయం ప్రస్తుతం మామిడికుదురులో కొనసాగుతోంది. భవనాల పరిస్థితిని పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిస్తానని ఏవో ఎన్‌వీవీ సత్యనారాయణ తెలిపారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయండి

రాజోలు, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో ఎస్సీ, ఎస్టీ పెండింగ్ బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని దళిత చైతన్య వేదిక నాయకులు కోరారు. ఇంటింటా అంబేడ్కర్ కార్యక్రమంలో భాగంగా శనివారం రాజోలు బాబానగర్, తుపాన్ కాలనీల్లో చింతా మధుకుమార్ ఆధ్వర్యంలో ప్రజలను కలిసి కరపత్రాలు అందించారు. విప్పర్తి సాయిబాబు, చిలకపాటి శ్రీధర్, బత్తుల మురళీకృష్ణ, లిఖితపూడి బుజ్జి, మందపాటి మధు, పి.శ్యాంబాబు, మట్టా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, గంటి గ్రామం, చినపేట కాపురస్తుడనైన చిల్లి బ్రహ్మతేజ, S/o వీరన్న తెలియజేయునది ఏమనగా, ది. 08-10-2025న నేను నా ఇంటివద్ద నుండి నా పాస్‌పోర్ట్‌ను జిరాక్స్ తీయించుటకు మెయిన్‌రోడ్‌లో జిరాక్స్ షాపు వద్దకు వెళ్లగా నా సంచిలో నుండి నా పాస్‌పోర్ట్ నెం.R5900203 పడిపోయినది. ఎంతవెతికిననూ దొరకలేదు. దయచేసి ఎవర్కైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

చిల్లి బ్రహ్మతేజ, సెల్: 95332 65924

పాఠాలు వింటాం.. వండి చూపిస్తాం

మామిడికుదురు, న్యూస్‌టుడే: మామిడికుదురులోని పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ప్రోసెసింగ్ వృత్తివిద్య కోర్సు అభ్యసిస్తున్న విద్యార్థులు శనివారం ఆహారోత్సవం నిర్వహించారు. పోషకాహార వంటల రుచులతో ఔరా అనిపించారు. ఆరోగ్యకరమైన ఆహారంపై అవగాహనలో భాగంగా పలురకాల ఎండు ఫలాలు, చిరుధాన్యాలతో పసందైన తినుబండారాలు తయారుచేసి ప్రదర్శించారు. జీసీడీవో భీమారావు, వృత్తివిద్య కోర్సుల జిల్లా సమన్వయకర్త కె.రమేష్, ప్రధానోపాధ్యాయుడు బి.చిరంజీవిరావు సందర్శించి పదార్థాలను రుచి చూశారు. వృత్తివిద్య కోర్సుల శిక్షకులు జె.మోనికాకృష్ణ, పి.సత్యశ్రీ, వై.మధు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తయారుచేసిన వంటకాన్ని జీసీడీవో భీమారావుకు అందిస్తున్న విద్యార్థులు

పీచు ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం

మలికిపురం, న్యూస్‌టుడే: మండలంలోని గొల్లపాలెంలో ఓఎన్‌జీసీకి చెందిన గ్రూపు గేదరింగ్ స్టేషను సమీపంలో మంచిగంటి రామకృష్ణకు చెందిన పీచు ఫ్యాక్టరీలో శనివారం స్వల్ప అగ్ని ప్రమాదం సంభవించింది. రాజోలు అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఒక పీచు ఫ్యాక్టరీలోని విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌లో సాంకేతిక లోపం కారణంగా నెరుసులు ఏర్పడి పక్కనే ఉన్న మరో ఫ్యాక్టరీలో పీచుపై పడి మంటలు వచ్చాయని అగ్నిమాపక అధికారి కె.ఎన్.వి.రమణ చెప్పారు. రూ.1.50 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ప్రహరీని ఆనుకుని ఉన్న పీచు ఫ్యాక్టరీల కారణంగా ఓఎన్‌జీసీకి చెందిన జీజీఎస్‌కు ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పాల్ ల్యాబ్ ప్రారంభం

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: పీఎంశ్రీ పథకంలో ఎంపికైన రామేశ్వరం జడ్పీ ఉన్నత పాఠశాలలో పాల్ ల్యాబ్‌ను సర్పంచి కట్టా ఉమామహేశ్వరరావు శనివారం ప్రారంభించారు. ఈ పథకంలో భాగంగా వచ్చిన ట్యాబ్‌లను విద్యార్థులకు అందజేశారు. ఎంఈవోలు కిషోర్‌కుమార్, వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ట్యాబ్‌ల సహాయంతో తెలుగు, ఇంగ్లీష్, గణితంలో మంచి పరిజ్ఞానం సాధిస్తారని చెప్పారు. వీటిని విద్యార్థులు సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు ఏడుకొండలు, దేవ ఆనందలక్ష్మి, మంగెన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపీడీవో అలీకి సన్మానం

మలికిపురం, న్యూస్‌టుడే: లక్కవరం పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి పొంది అంబాజీపేట మండల పరిషత్తుకు బదిలీపై వెళ్తున్న అబ్బాస్ అలీని స్థానిక పంచాయతీ కార్యాలయంలో శనివారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రుద్రరాజు గోపాలకృష్ణరాజు, సిబ్బంది సత్కరించారు. యాతం కృష్ణ, పలచోళ్ల నారాయణరావు, బోణం బాబ్జి, వలవల రాంబాబు, గుబ్బల ప్రసాద్ పాల్గొన్నారు.

గొలుసు దుకాణదారులపై కేసులు

అయినవిల్లి, న్యూస్‌టుడే: ఈ ఏడాది మండలంలోని పలుగ్రామాల్లో మద్యం గొలుసు దుకాణాలు నిర్వహిస్తున్న 24 మందిని అదుపులోకి తీసుకుని బైండవర్ కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ శనివారం తెలిపారు. వారి నుంచి 267 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. వచ్చే నెల 13న అమలాపురంలో ఎజేఎఫ్‌సీ కోర్టు వద్ద నిర్వహించే లోక్ అదాలత్‌లో పాల్గొని కేసులను పరిష్కరించుకోవాలని కోరారు.

మాడ వీధిలో చోరీ

ఆత్రేయపురం: వాడపల్లి వేంకటేశ్వరస్వామివారి మాడవీధిలో శనివారం హైదరాబాద్‌కు చెందిన భక్తురాలు పున్నపు శివలక్ష్మి ప్రదక్షిణ చేస్తుండగా గుర్తుతెలియని వక్తులు ఆమె చేతిలో ఉన్న పర్సును దొంగిలించారు. అందులో 20 గ్రాముల బంగారు గొలుసు ఉందని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్.రాము తెలిపారు.

దిత్వా తుపాను ప్రభావంతో ఆందోళన

మామిడికుదురు, న్యూస్‌టుడే: సార్వా వరి కోతలు ముమ్మరం చేసుకుని మాసూళ్లలో నిమగ్నమవుతున్న సమయంలో దిత్వా తుపాను ప్రభావంతో శనివారం ఈదురుగాలులు పెరగడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. కోతలు పూర్తయిన వారు కల్లాలు లేక అవస్థలు పడుతున్నారు. వరి కోత యంత్రాలు అవసరాల మేరకు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మామిడికుదురు, నగరం, గెద్దాడ, రాజోలు మండలం బి.సావరం, శివకోటి తదితర చోట్ల 216 జాతీయ రహదారిపైనే ధాన్యాన్ని ఆరబెట్టుకుంటూ అవస్థలు పడుతున్నారు. రాజోలు మండలంలో 3,374 ఎకరాలకుగాను 416, మామిడికుదురులో 2,713కు 750, మలికిపురం మండలంలో 704కి ఇప్పటి వరకు 110 ఎకరాల్లో వరి కోతలు పూర్తయ్యాయి.

మామిడికుదురులోని జాతీయ రహదారిపై ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్న రైతు

ఓం నమో వేంకటేశాయ నమః
దేవదాయ ధర్మాదాయ శాఖ
శ్రీ బాలబాలాజీ దేవస్థానం, అప్పనపల్లి
మామిడికుదురు మండలం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ / సీల్డు టెండర్ - కమ్ - బహిరంగ వేలం ప్రకటన

ఆర్.సి.నెం.బి5/201/2025, తేది:29-11-2025

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, అప్పనపల్లి గ్రామములో వేంచేసియున్న శ్రీ బాలబాలాజీ స్వామివారి దేవస్థానమునందు ది.16-12-2025 తేదీ మంగళవారం రోజున ఈ క్రింది వాటికి 'ఇ'ప్రొక్యూర్‌మెంట్/ సీల్డు టెండర్-కమ్ బహిరంగ వేలం నిర్వహించబడును.

వ.నెం.	వివరములు	కాల పరిమితి	ధరావతు రూ.
1.	శ్రీ స్వామివారికి భక్తులచే సమర్పించబడిన తలనీలాలు ప్రోగు చేసుకొను లైసెన్సు హక్కునకు.	01-01-2026 నుండి 31-12-2026	2,00,000/-
2.	శ్రీ స్వామివారికి భక్తులు సమర్పించిన బియ్యం (దేవస్థానం వారిచే ప్రోగుచేయబడినవి సుమారు 700 కేజీలు)	03-08-2024 నుండి 31-12-2024	20,000/-
3.	శ్రీ స్వామివారి దేవాలయ ప్రాంగణము నందు భక్తులకు ఫోటోలు తీసుకొను లైసెన్సు హక్కునకు. (2వ పిలుపు)	అప్పగించిన తేదీ నుండి 1సం॥ల కాలపరిమితికి	50,000/-

షరతులు: 1. 'ఇ' ప్రొక్యూర్మెంట్ / శ్రీయుత కమిషనరు, దేవదాయ ధర్మదాయ శాఖ, ఎ.పి., అమరావతి, గొల్లపూడి వారి ఆమోదపు ఉత్తర్వులకు లోబడి అనుమతించబడును.
2. భక్తులచే సమర్పించిన తలనీలాలు ప్రోగుచేసుకొని తీసుకొని పోవు లైసెన్సునకు 'ఇ' టెండర్లు మరియు టెండరు - కమ్ బహిరంగ వేలం, సీల్డు టెండర్లు స్వీకరించబడును, 'ఇ'టెండర్లు దాఖలు చేసుకొనుట కొరకు http://tender.apeprocurement.gov.in ద్వారా లాగిన్‌అయి apendowments marketing నుండి ది.30-11-2025 నుండి పొందగలరు మరియు బిడ్‌ను ది. 16-12-2025 వరకు ఉ॥ 11-00 గం॥ వరకు దాఖలు చేయవలెను.
3. 'ఇ' ప్రొక్యూర్మెంట్ నందు ఇ.ఎమ్.డి చెల్లింపు ఆన్‌లైన్/డి.డి. చెల్లించి పాల్గొనవచ్చును. సీల్డు టెండరులలో పాల్గొనువారు ధరావత్తును కార్యనిర్వాహణాధికారి, శ్రీ బాల బాలాజీ దేవస్థానం వారిపేరున ఏదేని జాతీయబ్యాంకు నుండి డి.డి. తీసి టెండరుతో జతపర్చవలెను లేదా నగదును టెండర్లు సమయములో చెల్లించవలెను. సీల్డుటెండర్లు దాఖలుచేయు ఆఖరు తేది 16-12-25 మ॥ 1-00 గంటలలోపు టెండరు బాక్సు నందు వేయవలెను.
4. సీల్డు టెండర్లు అదేరోజు అనగా తేది. 16-12-25 మ॥ 02.00లకు దేవస్థానం కార్యాలయం అప్పనపల్లి నందు టెండరుదారుల సమక్షంలో తెరువబడును.
5. ఇతర షరతులు మరియు వివరములు కార్యాలయం పనివేళలందు ఫోన్ నెంబరు. 08862-239562, 94910 00720, 96523 23999 ద్వారా తెలుసుకొనవచ్చును.

అప్పనపల్లి, 29-11-2025.
మొల్లేటి లక్ష్మీనారాయణ (ఛైర్మన్ మరియు వంశపారంపర్య ధర్మకర్త)
యమ్.సత్యనారాయణ రాజు సహాయ కమిషనరు మరియు కార్యనిర్వహణాధికారి.

పదవీవిరమణ శుభాకాంక్షలు

శ్రీ భావరాజు సూర్యప్రకాశరావు గారు, MA, M.Ed
గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, జి.ప. ఉన్నత పాఠశాల
అప్పనపల్లి, మామిడికుదురు మండలం

ది.19-10-1983 సం॥ నందు ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించి 42 సం॥ సుదీర్ఘకాలము పాటు ఉపాధ్యాయునిగా వివిధ హోదాలలో పనిచేసి నేడు అనగా ది.30-11-2025న పదవీవిరమణ చేయుచున్న శ్రీ భావరాజు సూర్యప్రకాశరావు గారు, M.A., M.Ed., G.H.M. జి.ప.ఉ. పాఠశాల అప్పనపల్లి వార్కి పదవీవిరమణ శుభాకాంక్షలు. విషయ పరిజ్ఞానం, వాక్చతురత, క్రమశిక్షణ కలిగి ఎందరో విద్యార్థినీ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుటలో మీ కృషి శ్లాఘనీయం. మీ ఈ సుదీర్ఘ ఉపాధ్యాయ ప్రయాణంలో మీకు అన్ని విధములుగా చేదోడు వాదోడుగా ఉంటూ మీ ఈ సేవలను విజయవంతము చేయుటలో మీకు అన్ని విధముల సహకరించిన మీ అర్ధాంగి శ్రీమతి మనోరమ గారి పాత్ర వెలకట్టలేనిది.

కుమారుడు: శ్రీరామ చరణ్
కోడలు: లక్ష్మీ ప్రసన్న
మనుమడు: ప్రణవ్
అల్లుడు: అడివి శ్రీకాంత్
కుమార్తె: సత్య లక్ష్మి మనోజ్ఞ
మనుమరాళ్లు: తన్మయి, శివాక్ష
అల్లుడు: అక్కిరాజు రవికిరణ్
కుమార్తె: శ్రీ హేమలత
మనుమరాళ్లు: అక్షర, మయూఖ

అన్నయ్య: భావరాజు సుబ్బారావు
వదిన: భావరాజు నాగమణి
అన్నగారి కుమారుడు: భావరాజు ప్రవీణ్
అన్నగారి కోడలు: రేణుక
అన్నగారి మనుమడు: ఋత్విక్
అన్నగారి మనుమరాలు: సాత్విక
అన్నగారి అల్లుడు: రఘురామ్
అన్నగారి కుమార్తె: హేమలత
అన్నగారి మనుమరాలు: ద్యుతి
తమ్ముడి భార్య: శ్రీమతి కుమారి
తమ్ముడి కుమారులు: హేమంత్, వంశీకృష్ణ

మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

డిసెంబరు 2 నుంచి ప్రాంతీయ విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

యానాం: విద్యార్థుల్లో సాంకేతిక, సృజనాత్మక వైజ్ఞానిక స్ఫూర్తి పెంపొందించడానికి ప్రాంతీయ విద్యా వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు సర్వశిక్షాభియాన్ ఏడీపీసీ కమిడి ప్రభాకరరావు తెలిపారు. పీఎంశ్రీ రాజీవ్‌గాంధీ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్లో డిసెంబరు 2 నుంచి 4వరకు జరుగుతాయన్నారు. యానాంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు నాలుగు విభాగాలలో 'స్థిరమైన భవిత కోసం విజ్ఞా వైజ్ఞానిక సాంకేతిక పరిజ్ఞానం' అంశంపై పోటీలో పాల్గొంటారన్నారు. విజేతలు పుదుచ్చేరిలో డిసెంబరు 7, 8 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

రైతుబజార్‌లో నిన్నటి ధరలు (కిలోకు)

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: టమాటా - 40, వంకాయలు నలుపు - 50, వంకాయలు తెలుపు - 42, బెండకాయలు - 46, పచ్చిమిర్చి - 42, కాకరకాయ - 45, బీరకాయలు - 48, కాలీఫ్లవర్ -28, క్యాబేజీ - 38, క్యారెట్ - 55, దొండకాయలు - 34, బంగాళదుంపలు - 25, ఉల్లిపాయలు - 26, గోరుచిక్కుళ్లు - 45, దోసకాయలు - 35, చిక్కుడుకాయలు - 90, చేమదుంపలు - 43, కంద - 55, బీట్‌రూట్ - 48, కీరదోసకాయలు -35, అల్లం - 75, క్యాప్సికం - 98, చిలకడదుంపలు - 45, గుమ్మడి -30, ఉసిరి - 80, ముల్లంగి - 45, కరివేపాకు -55, నిమ్మకాయలు - 30, మామిడికాయ - 70. * ఒక్కొక్కటి చొప్పున ఆనబకాయ - 30, పొట్లకాయ -25, అరటికాయ -6, మునగకాయ -15, ఆకుకూరలు కట్ట - 10, 15, కొత్తిమీర కట్ట - 25, కొబ్బరికాయ - 25.

జాతీయ జట్టుకు జి.వేమవరం విద్యార్థులు

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: సాఫ్ట్ బాల్ జాతీయ జట్టుకు ఐ.పోలవరం మండలం జి.వేమవరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల పులివెందులలో జరిగిన అండర్-14 సాఫ్ట్ బాల్ పోటీల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాల, బాలికల జట్లు రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచాయి. అందులో జి.వేమవరానికి చెందిన అయిదుగురు జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు వారణాసి సుభద్రలక్ష్మీదేవి తెలిపారు. బాలుర విభాగంలో మద్దింశెట్టి వీరవెంకట బాల ఆదిత్య, కర్రి కాసువర్మ, బాలికల విభాగం నుంచి మందపల్లి ఝాన్సీ, పులుసుగంటి కృష్ణదీపిక, చింతా రమ్యశ్రీ ఆడతారన్నారు. వారిని ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ బసవ అప్పారావు, సర్పంచి నల్లా సుదర్శనరావు, పెంటా రవి, లంకలపల్లి మునిరాజు, చిక్కాల శ్రీనివాసరావులు అభినందించారు.

కేసుల దర్యాప్తులో వేగం పెంచాలి

సమీక్షిస్తున్న ఎస్పీ రాహుల్ మీనా, ఏఎస్పీ ప్రసాద్

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: పోలీసుస్టేషన్లలో నమోదైన తీవ్రమైన కేసులపై దర్యాప్తు వేగవంతం చేయాలని జిల్లా ఎస్పీ రాహుల్‌మీనా ఆదేశించారు. అమలాపురంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో శనివారం పలు అంశాలపై సమీక్షించారు. ఇండియన్ పీనల్ కోడ్ స్థానంలో వచ్చిన భారతీయ న్యాయ సంహిత కింద నమోదైన కేసులను వేగవంతంగా దర్యాప్తు చేయాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలన్నారు. అదృశ్యమైన వ్యక్తుల కేసులను పరిశోధించాలని సూచించారు. రాబోయే లోక్‌అదాలత్‌లో కేసులను గుర్తించి కౌన్సెలింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. అడిషనల్ ఎస్పీ ఏవీఆర్‌పీబీ ప్రసాద్, డీఎస్పీలు టీఆర్ఎస్‌కే ప్రసాద్, మురళీకృష్ణ, రఘువీర్, ఎస్బీ సీఐ పుల్లారావు, సీఐలు పాల్గొన్నారు.

ప్రతి ఓటరు బాధ్యత..



అవగాహన కల్పిస్తున్న రాజీవ్ కనకాల

యానాం, న్యూస్‌టుడే: ప్రతి ఓటరు ప్రత్యేక విస్తృత పరిశీలనలో పాల్గొనాలని సినీ నటుడు రాజీవ్ కనకాల పేర్కొన్నారు. వచ్చే వేసవిలో యానాంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో యానాంలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత పరిశీలన డిసెంబరు 4తో ముగియనుంది. 40,043 మంది ఓటర్లున్న యానాం డిజిటలీకరణ అంశంలో పుదుచ్చేరిలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో యానాం పరిధి కనకాలపేటకు చెందిన ఆయన ఇటీవల ఓ వీడియోతో అవగాహన కల్పిస్తున్నారు. దరఖాస్తులు సకాలంలో పూర్తి చేసి, అధికారులకు సహకరించాలని సూచిస్తున్నారు.

అందమైన జ్ఞాపకం.. కాకూడదు అనర్థం

అమలాపురంలో పచ్చబొట్టు వేస్తున్న యువకుడు

న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం: పచ్చబొట్టు.. జీవితాంతం గుర్తుండిపోయే ఓ అందమైన జ్ఞాపకం. గతంలో చాలా తక్కువ మంది మాత్రమే వేయించుకునే వారు. ప్రస్తుత కాలంలో యువతకు అదొక ఫ్యాషన్ ఐకాన్‌గా మారింది. ఒకరిని చూసి మరొకరు వేయించుకుంటున్నారు. పూర్తి జాగ్రత్తలతో నిపుణుల పర్యవేక్షణలో మాత్రమే వేయించుకోవాలి. లేదంటే ఆరోగ్య సమస్యలు తప్పవు.

100కు పైగా దుకాణాలు..

అమలాపురం, ముమ్మిడివరం పట్టణాలు, పరిసర గ్రామాల్లో తీర్థాలు ఎక్కువగా జరుగుతాయి. అక్కడ పచ్చబొట్టు వేసే దుకాణాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. అమలాపురంలో ఇటీవల జరిగిన సుబ్రహ్మణ్య షష్ఠి తీర్థాల్లో పచ్చబొట్టు వేసేవారు దాదాపు వందమందికి పైగా వచ్చేవారు. వీరు డిజైన్, మోడల్ బట్టి రూ.200 నుంచే వేస్తున్నారు. తక్కువ ధరకే వేస్తుండటంతో పలువురు ఆసక్తి కనబరుస్తున్నారు. జాగ్రత్తలు తీసుకోకుండా నిర్వహిస్తున్న వీటితో క్యాన్సర్ కూడా వచ్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

చరవాణుల్లో చూసి..

ఒకప్పుడు సూదులతో ఆకు పసరు పోసి పచ్చబొట్టు పొడిచేవారు. ఇప్పుడు అధునాతన యంత్రాలతో వేస్తున్నారు. చరవాణుల్లో చూసి చిన్న చిన్న పరికరాలతో ఎటువంటి అనుభవం, కనీస అర్హతలు లేకుండా దుకాణాలు నిర్వహిస్తున్నారు. కనీస ప్రామాణాలు పాటించకపోవడం గమనార్హం. కొందరు విజయవాడ నుంచి తక్కువ ధరకు రసాయనాలు తెచ్చుకుని పచ్చబొట్లు వేస్తున్నారు.

ఈ జాగ్రత్తలు పాటించాలి..

▲ పచ్చబొట్టు వేసే వ్యక్తి తప్పనిసరిగా చేతులకు గ్లౌజు వేసుకోవాలి. ▲ బ్లేడు, సూది, ఇంకు కప్పును ఎవరిది వారికే వినియోగించాలి. ▲ టాటూ వేసే వ్యక్తి తప్పనిసరిగా శిక్షణ తీసుకున్న వారై ఉండాలి. ▲ దుకాణం పెట్టే ముందు కార్మిక శాఖ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. ▲ సంబంధిత ధ్రువపత్రాన్ని కూడా ప్రదర్శించాలి. ▲ నిపుణులు సూచించినట్లే రసాయనాలు, పరికరాలు, సిబ్బంది పనిచేయాలి.

ఈ ఉద్యోగాలు కష్టమే..

పచ్చబొట్టు (టాటూ) ఉంటే కేంద్ర బలగాలు, పోలీసులు, జాతీయ దర్యాప్తు సంస్థ తదితర వాటిల్లో ఉద్యోగాలకు అనర్హులే. కొన్నింటికి మోచేతిపై కొంతవరకు మాత్రమే అనుమతిస్తారు. చేతిపైన.. దిగువన ఉన్నా.. తల, మెడ భాగాన ఉన్నా అనర్హులుగానే గుర్తిస్తారు. ఇక మధుమేహం ఉన్నవారు శరీరంపై పచ్చబొట్టు వేయించుకోకూడదు. మధుమేహం ఉన్న వారికి టాటూ గాయం మానేందుకు అధిక సమయం తీసుకోవడంతో ఇబ్బందులు వస్తాయని వైద్యులు చెబుతున్నారు.

ప్రాథమిక విద్యలో నైపుణ్యాల గణన

అమలాపురం పట్టణం: ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు చదవడం, వినడం, చెప్పడం, రాయడం వంటి ప్రాథమిక విద్య నైపుణ్యాల గణన జరుగుతుందని ఉప విద్యాశాఖాధికారి ప్రకాశరావు తెలిపారు. (ఫౌండేషన్ లెటరరీ న్యూమరసీ) ఎఫ్ఎల్ఎన్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. అమలాపురం పట్టణంలో ప్రాథమిక పాఠశాలలో ప్రకాశరావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. జిల్లా పరిశీలకుడు సాయి రామకృష్ణ ఒకటి నుంచి 5వ తరగతి విద్యార్థులు ఎలా నేర్చుకున్నారో పరిశీలించారు.

ఆక్రమణలు నిరోధించేందుకు చర్యలు

అమలాపురం గ్రామీణం: గ్రామాల్లో ప్రతిపాదిత 22ఏ భూముల పునఃసర్వే క్షేత్రస్థాయిలో నిర్వహిస్తూ ఆక్రమణలకు అడ్డుకట్ట వేస్తామని ఆర్డీవో కె.మాధవి తెలిపారు. నిజమైన హక్కుదారులకు వాటిని వర్తింపజేస్తామన్నారు. ఎ.వేమవరంలో జరుగుతున్న సర్వేను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే బృందానికి పలు సూచనలు చేశారు. ఈ సర్వేలో భూముల స్థితిగతులను ధ్రువీకరిస్తూ సమగ్ర నివేదికలు రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాల ప్రకారం భూముల రికార్డులను పరిశీలించి పక్కాగా సర్వే చేస్తామన్నారు. సర్వే, ల్యాండ్ రికార్డుల సహాయ సంచాలకుడు కె.ప్రభాకర్, తహసీల్దార్ వి.ఎస్.దివాకర్ పాల్గొన్నారు.

ప్రతిభ చూపి.. బహుమతులు పట్టి..

• ఈనాడు-ఈటీవీ ప్రతిభా పాటవ పోటీలు

దిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఉపన్యాసం ఇస్తున్న విద్యార్థి

విజేతలతో పాఠశాల డైరెక్టర్ మనువిహార్

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: అమలాపురం దిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో శనివారం ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఇందులో గొలకోటి లక్ష్మీఅవంతి, చోడిశెట్టి హాసిని, ఇంజేటి సుశాంత్ మొదటి మూడుస్థానాల్లో నిలిచారు. 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను పాఠశాల ప్రిన్సిపల్, డైరెక్టర్ నంద్యాల మనువిహార్ చేతులమీదుగా విజేతలకు అందించారు. పాఠశాల ఛైర్మన్ నంద్యాల నాయుడు, పాఠశాల పరీక్ష నిర్వహణ అధికారి యర్రంశెట్టి శ్రీనాగవెంకటవరప్రసాద్ అభినందించారు.

ఆదిత్య పాఠశాలలో..

ఆదిత్య పాఠశాలలో ఉపన్యాసం ఇస్తున్న విద్యార్థిని

విజేతలతో ప్రిన్సిపల్ రామప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీసుధ

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: అమలాపురం మండలం కామనగరువు ఆదిత్య పాఠశాలలో ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం అనే అంశంపై ఉపన్యాస పోటీలను నిర్వహించారు. నిమ్మకాయల సాయిసంజన, ఎమ్.రక్షితనాగలక్ష్మి, పడవల శశిమేఘన మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను ప్రిన్సిపల్ బి.రామప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ జి.లక్ష్మీసుధ చేతులమీదుగా విజేతలకు అందించారు. ఉపాధ్యాయులు ఎన్.అరుణ, నాయుడు అభినందించారు.

భాగ్యశ్రీకి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

బాధ్యతల స్వీకరణ

కాట్రేనికోన, న్యూస్‌టుడే: ముమ్మిడివరం ఏఎంసీ ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన ఓగూరి భాగ్యశ్రీకి శనివారం పలువురు శుభాకాంక్షలు తెలిపారు. కాట్రేనికోనలోని బూలవారిపేట, జిల్లెలవారిపేట, తలారీవారిపేట, జైభీమ్‌నగర్, దోనిపాటివారిపేట తదితర గ్రామస్థులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. మోకా అప్పాజి, కాట్రు ఏసుబాబు, చెంచలరావు, సత్యనారాయణ, వి.ఏసుబాబు, రామాంజేయులు, శ్రీనివాసరావు, వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పంపిణీ

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ప్రజారోగ్యానికి అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. మురమళ్ల క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి గీసాల తులసి కుటుంబానికి మంజూరైన రూ.1.75లక్షల చెక్కును శనివారం వారికి అందజేశారు.

వృద్ధులకు రగ్గుల పంపిణీ

యానాం, న్యూస్‌టుడే: శీతాకాలం నేపథ్యంలో ఫరంపేటలో శనివారం 200 మంది వృద్ధులకు రగ్గులు పంపిణీ చేశారు. ప్రముఖ వ్యాపారవేత్త తోట రాజు వీటిని అందజేశారు. పుదుచ్చేరి స్వపరిపాలనశాఖ విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ గిడ్డి బలరాం, పోతుల శివకృష్ణ, నందిక భాస్కర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అల్లవరం: కొమరగిరిపట్నంలో శనివారం సామాజిక కార్యకర్త బందారు శ్రీదేవి దుప్పట్లు పంపిణీ చేశారు. 100 మందికి దుప్పట్లు, బిస్కట్లు పంపిణీ చేశారు. బందారు రంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రతిభ, సోమరాజు, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు

ఆరోగ్య భవనం.. పూర్తయితేనే ప్రయోజనం

పలుచోట్ల గత ప్రభుత్వం తలపెట్టిన వెల్‌నెస్ సెంటరు భవనాలు అసంపూర్తిగా మిగిలిపోయాయి. వానపల్లిపాలెంలో తలపెట్టిన ఆరోగ్య కేంద్రం నిర్మాణం స్లాబు వరకూ చేరి ఆగిపోయింది. స్థానికులు ఈ భవనాన్ని వారి అవసరాలకు వాడుతున్నారు. అధికారులు స్పందించి పూర్తిచేయాలని పలువురు కోరుతున్నారు. అసంపూర్తిగా ఉన్న వెల్‌నెస్ సెంటరు భవనాలు పూర్తిచేయడానికి అనుమతి వచ్చిందని పీఆర్ జేఈ రాధాకృష్ణ తెలిపారు.

– న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

మేఘం.. అన్నదాతల్లో భయం

శనివారం సాయంత్రం ఆకాశంలో మేఘాలు కమ్ముకోవడంతో అన్నదాతల్లో కంగారు మొదలైంది. కూనవరం, గోపవరం, భీమనపల్లి తదితర గ్రామాల్లో రైతులు కోత కోసిన వరి పనలను హడావుడిగా గట్టుకు చేర్చి కుప్పలు వేశారు. మండల వ్యాప్తంగా 4,850 ఎకరాల్లో వరిసాగు చేపట్టగా 1,700 ఎకరాల్లో వరి కోతలు పూర్తయ్యాయని మండల వ్యవసాయాధికారి గుత్తుల కుమార్‌బాబు తెలిపారు. – న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

పేరుకుపోయిన వ్యర్థాలు

పల్లం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలోని టాయిలెట్ల వద్ద చెత్త పేరుకుపోయింది. దీనికి తోడు పాముల సంచారం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఇక్కడి చెత్తను తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కాట్రేనికోన

మలుపులో బిక్కుబిక్కు

దొంతికుర్రు దుర్గమ్మతల్లి ఆలయం ఎదురుగా మలుపు, పల్లం వెళ్లే పండితూము మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. ఇక్కడ మలుపుల్లో పంట కాలువపై రక్షణ గోడలు పాడవ్వడంతో స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు సూచికలు ఏర్పాటు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. – న్యూస్‌టుడే, కాట్రేనికోన

రక్షణ గోడ లేక

పల్లంకుర్రు రైసుమిల్లు వద్ద పంటకాలువపై ఉన్న వంతెనకు ఓ వైపున రక్షణ గోడ లేదు. ప్రమాదాలకు అవకాశం ఉంది. ఇక్కడ వాహనదారులు అదుపు తప్పితే ప్రధాన పంటకాలువలో పడిపోతారు. ఇదే ప్రాంతంలో గతేడాది ఓ లారీ కాలువలోకి బోల్తా కొట్టింది. నూతన కల్వర్టు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కాట్రేనికోన

ఎయిడ్స్‌పై అవగాహన అవసరం

అమలాపురం పట్టణం: ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ దుర్గారావుదొర పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అమలాపురం ఏరియా ఆసుపత్రిలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ విభాగం ఆధ్వర్యంలో శనివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. దుర్గారావుదొర మాట్లాడుతూ సమాజంలో ఎయిడ్స్‌పై ఉన్న అజ్ఞానాన్ని, అపనమ్మకాలను తొలగించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఏడీఎంహెచ్‌వో భారతిలక్ష్మి మాట్లాడుతూ హెచ్‌ఐవీ అనేది ఒక వ్యాధి మాత్రమేనని, వచ్చిన వారిపై వివక్షత చూపరాదని తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో గీసిన చిత్రం ఆకట్టుకుంది.

విద్యాదాత జగపతిరావు మృతి తీరనిలోటు

పామర్రు: కె.గంగవరం మండలం కూళ్లకు చెందిన పారిశ్రామికవేత్త, విద్యాదాత చిట్టూరి జగపతిరావు శనివారం హైదరాబాద్‌లో కన్నుమూయడంతో స్వగ్రామమైన కూళ్లలో విషాదం నెలకొంది. సంతాపంగా స్వచ్ఛంద బంద్ పాటించారు. పాఠశాలలకు సెలవు ప్రకటించారు. ఆయన యువకునిగా ఉండగానే కూళ్ల నుంచి హైదరాబాద్ వెళ్లి పౌల్ట్రీ పరిశ్రమ స్థాపించారు. జన్మభూమిపై మమకారంతో నాలుగెకరాలను ఉన్నత పాఠశాలకు విరాళంగా ఇచ్చారు. తల్లిదండ్రులు వెంకట్రాయుడు, శేషమ్మల జ్ఞాపకార్థం భవనాలు నిర్మించి బెంచీలు, బల్లలు, ప్రయోగశాలలు, ఆర్‌వో ప్లాంటు సమకూర్చారు. ఆయన మృతి తీరనిలోటని నాదెళ్ల వీర్రాఘవ చౌదరి, చిట్టూరి రామ్మోహన్ రావు, సుబ్బారావు, సూర్యప్రకాశరావు చౌదరి సంతాపం ప్రకటించారు.

500 కిలోల నిషేధిత పొగాకు ఉత్పత్తులు స్వాధీనం

యానాం: విశాఖపట్నం నుంచి యానాం మీదుగా కోనసీమ వరకు నిషేధిత పొగాకు ఉత్పత్తులను సరఫరా చేస్తున్న వాహనాన్ని శనివారం గోపాల్‌నగర్ రోడ్డు మూడు తూముల వద్ద పట్టుకున్నట్లు ఎస్పీ కె.వరదరాజన్ తెలిపారు. తనిఖీలో దొరికిన 500 కిలోల ఖైనీ ఉత్పత్తుల ఖరీదు రూ.4లక్షలు ఉంటుందన్నారు. తాళ్లరేవుకు చెందిన వ్యాన్ డ్రైవరు వాడపర్తి వెంకటరమేష్‌పై కేసు నమోదు చేశామన్నారు. ఇంత భారీగా సరుకు యానాంలో పట్టుకోవడం ఇదే తొలిసారన్నారు. ఎస్సై పునీత్‌రాజ్, ఏసురాజు, ఏసుబాబు, శివశంకర్ బృందాన్ని ఎస్పీ అభినందించారు.

సేవలతో గుర్తింపు

అల్లవరం, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో భాగంగా ప్రజలకు చేసిన సేవలే గుర్తింపు ఇస్తాయని పలువురు పేర్కొన్నారు. అల్లవరం కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతిపై అయినవిల్లి మండలానికి వెళ్తున్న రాజ్‌మోహన్‌ను శనివారం పాలకవర్గ సభ్యులు, గ్రామస్థులు, నాయకులు సత్కరించి, వీడ్కోలు పలికారు.

రూ.లక్షలు పోసి.. తుప్పల్లో వదిలేసి..



రూ.లక్షలతో నిర్మించిన ప్రభుత్వ భవనాలు ప్రారంభించకుండానే తుప్పల్లో కలిసి పోతున్నాయి. వీటిని అధికారులు పట్టించుకోవట్లేదనే విమర్శలు ఉన్నాయి. ఉప్పలగుప్తం పంచాయతీ కార్యాలయం ఎదురుగా నాలుగేళ్ల క్రితం సుమారు రూ.10లక్షలతో అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్మించి పూర్తిచేశారు. భవనం ఎదురుగా చేతికందే ఎత్తులో విద్యుత్తు నియంత్రిక ఉండటంతో అప్పటి నుంచి ప్రారంభానికి నోచుకోలేదు. అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రస్తుతం అద్దె భవనంలో నడుపుతున్నారు. నియంత్రిక చుట్టూ ప్రమాదకరంగా తుప్పలు పెరిగినా కనీస రక్షణ చర్యలు చేపట్టడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితిని విద్యుత్తు అధికారుల దృష్టికి తీసుకెళ్లామని ఇంకా చర్యలు తీసుకోలేదని సెక్టర్ సూపర్‌వైజర్ లీలాకుమారి తెలిపారు.

– న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

13న మాలల ఆత్మీయ సమారాధన

ఐక్యత చాటుతున్న సంఘ నాయకులు

అమలాపురం పట్టణం: జిల్లా మాలల ఐక్యత చాటేందుకు అమలాపురం మండలం భట్నవిల్లి బైపాస్‌రోడ్డులో డిసెంబర్ 13న మాలల ఆత్మీయ సమారాధన నిర్వహిస్తున్నట్లు జిల్లా మాల సంఘ నాయకులు పిలుపునిచ్చారు. అమలాపురం ఎర్రవంతెన వేడుక మందిరంలో జిల్లాలోని 22 మండలాలకు చెందిన మాల ప్రతినిధుల శనివారం సమావేశం నిర్వహించారు. మాల ఐక్యవేదిక కన్వీనర్ ఇసుకపట్ల రఘుబాబు మాట్లాడుతూ మాలలు అన్ని రంగాల్లో ఎదగాలంటే ఐకమత్యంగా ఉండాలన్నారు. ప్రజాప్రతినిధులు అంతా రావాలని కోరారు. డీబీ లోక్, జంగా బాబురావు, గొల్లపల్లి డేవిడ్, చెల్లి అశోక్, రేవు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

గురువులు.. క్రీడా వెలుగులు

కాట్రేనికోనలో పోటీలు ప్రారంభిస్తున్న ఎంఈవో మోహనకృష్ణ

కాట్రేనికోన, న్యూస్‌టుడే: క్రీడలతో శారీరక వ్యాయామంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎంఈవో మోహన్‌కృష్ణ పేర్కొన్నారు. కాట్రేనికోన జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల మండలస్థాయి క్రీడా పోటీలను శనివారం ఆయన ప్రారంభించారు. ఉపాధ్యాయులు క్రికెట్, మహిళా ఉపాధ్యాయినులు త్రోబాల్ క్రీడలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆర్.అంబ, పేరిశెట్టి, పెద్దిరాజు, సాయిబాబు, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఐ.పోలవరం: ఐ.పోలవరం మండల స్థాయి ఉపాధ్యాయ పోటీలను జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈవో నల్లమిల్లి కొండారెడ్డి ప్రారంభించారు. విజేతలు డిసెంబరు 6న డివిజన్ స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఎంఈవో తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు వీధి సురేష్‌బాబు, మండల కోఆర్డినేటర్ పి.సురేష్‌బాబు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐ.పోలవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో..

ఉప్పలగుప్తం: గొల్లవిల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు గోకరకొండ కనకదుర్గ ఆధ్వర్యంలో నిర్వహించారు. రోజువారీ బోధనా కార్యక్రమాల్లో నిమగ్నమై ఉండే ఉపాధ్యాయుల్లో ఈ క్రీడలు ఆటవిడుపు, ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని ఎంఈవో-2 సత్యకృష్ణ ఈ సందర్భంగా తెలిపారు. 16 మంది ఉపాధ్యాయులను క్రికెట్ పోటీల కోసం, 10 మంది ఉపాధ్యాయినులు త్రోబాల్ పోటీలకు ఎంపిక చేసినట్లు సెలక్షన్ కమిటీ పీడీలు ఫణి, మధు, సరస్వతిలు తెలిపారు.



(c) eenadu

రాష్ట్ర రగ్బీ పోటీలకు విద్యార్థి ఎంపిక


వెంకటకుమార్

రామచంద్రపురం: పట్టణంలోని చింతపల్లి సూరన్ననగర్ శ్రీమతి ఇందిరా గాంధీ మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థి చెల్లె లక్ష్మీవెంకటకుమార్ అక్టోబరు 6న కాకినాడ డీఎస్‌ఏ గ్రౌండ్లో జరిగిన జిల్లాస్థాయి రగ్బీ పోటీల్లో ప్రతిభతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని ప్రధానోపాధ్యాయులు చేగొండి సత్యనారాయణమూర్తి తెలిపారు. ఈనెల 30 నుంచి డిసెంబరు ఒకటో తేదీ వరకు కృష్ణా జిల్లా గన్నవరంలో జరిగే స్కూల్ గేమ్స్ అండర్-14 రగ్బీ పోటీలకు హాజరవుతున్నాడని వివరించారు. ఈ సందర్భంగా కుమార్, పీఈటీ నాగార్జునలను హెచ్‌ఎంతో క్రీడా సామగ్రి దాత గుబ్బల సత్యనారాయణ అభినందించారు.

మండపేట

•మండపేట •రామచంద్రపురం

వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ ఏర్పాట్ల పరిశీలన

మండపేట: మండపేట బైపాస్‌రోడ్డు కూడలిలో ఆదివారం ఆవిష్కరించే మాజీ ప్రధాని వాజ్‌పేయీ విగ్రహ ఏర్పాట్లు పనులను భాజపా నాయకులు శనివారం పరిశీలించారు. ఆవిష్కరణ అనంతరం తాపేశ్వరంలోని వేడుక ఫంక్షన్ హాలులో నిర్వహించనున్న బహిరంగ సభ వేదికను భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీప్రసన్న పరిశీలించి సూచనలు చేశారు. ఆమెతో పాటు స్థానిక భాజపా నాయకులు పాల్గొన్నారు.

విగ్రహం వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న నాయకులు

భళా.. మహిళా..

క్రీడా పోటీల్లో దూసుకుపోతున్న ఉపాధ్యాయినులు

రామచంద్రపురం పట్టణానికి చెందిన ముగ్గురు మహిళలు ఆటలతో అందలం ఎక్కి భళా అనిపించారు. వీరిలో ఇద్దరు టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు పీఈటీ కొలువులు సాధించగా.. మరొకరు బాస్కెట్‌బాల్ ద్వారా పీఈటీగా రాణిస్తున్నారు. ఉపాధ్యాయులకు ప్రస్తుతం నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో వీరు రాణిస్తున్నారు. -న్యూస్‌టుడే, రామచంద్రపురం

2012లో సయ్యద్ మస్తానీ బేగం..

రామచంద్రపురం జెండావీధి కి చెందిన సయ్యద్ మస్తానీ బేగం టేబుల్‌టెన్నిస్‌లో ప్రతిభచాటి మూడు యూనివర్సిటీ స్థాయి, జాతీయస్థాయి పోటీల్లో పతకాలు సాధించారు. ఈ ప్రతిభతో 2012 డీఎస్సీలో పీఈటీగా నియమితులై ఎస్‌కేపీజీఎన్ ప్రభుత్వ జూనియర్ ఉన్నత పాఠశాలలో పీఈటీగా చేరారు. అనంతరం కొత్తపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లి ప్రస్తుతం కాకినాడ పీఆర్ బాలికోన్నత పాఠశాలలో ప్రస్తుతం పనిచేస్తున్నారు.

2018లో షేక్ లాహెరున్నీసా బేగం..

పట్టణంలోని జెండావీధికి చెందిన షేక్ లాహెరున్నీసాబేగం బాస్కెట్ బాల్ క్రీడల్లో ఆరు యూనివర్సిటీ స్థాయి పోటీలు, 14 జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభ చాటి 2018 డీఎస్సీలో పీఈటీగా ఎంపికయ్యారు. వీరికి 2021లో పోస్టింగ్ ఇవ్వడంతో కాజులూరు మండలం అయితపూడి ఉన్నత పాఠశాలలో పీఈటీగా చేరారు. గత ఏడాది బదిలీపై కపిలేశ్వరపురం మండలం నల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీఈటీగా వెళ్లి ప్రస్తుతం కపిలేశ్వరపురం మండలంలో ఉపాధ్యాయ క్రీడా పోటీల్లో సత్తా చాటుతున్నారు.

2025లో మహ్మద్ ఫాతిమా..

కొండలరావువీధికి చెందిన మహ్మద్ ఫాతిమా టేబుల్ టెన్నిస్‌లో జిల్లా, రాష్ట్ర స్థాయితో పాటు యూనివర్సిటీ స్థాయి పోటీల్లో ప్రతిభచాటి 2025 మెగా డీఎస్సీలో పీఈటీగా ఎంపికయ్యారు. కపిలేశ్వరపురం మండలం కాలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నారు. ఈమె తనకు ఇష్టమైన టేబుల్‌టెన్నిస్ పోటీల్లో తాజాగా రాణిస్తున్నారు.

వసతిగృహానికి రక్షణ కరువు

మండపేట పట్టణం న్యూకాలనీలోని కళాశాల బీసీ బాలుర వసతిగృహ స్థలం ఆక్రమణలకు గురవుతోందని స్థానికులు ఫిర్యాదు చేశారు. వసతి గృహం చుట్టూ రక్షణగోడ లేకపోవడంతో వెనుక వైపు మరుగుదొడ్ల నుంచి ఎవరైనా లోనికి చొరబడే అవకాశం ఉంది. ఇటీవల తాత్కాలికంగా ఓ ఇనుపరేకును తలుపుగా పెట్టినా దానిని దాటుకుని కొందరు లోనికి వస్తున్నారు. మరికొందరు అక్కడే వాహనాలు నిలుపుతూ.. మరమ్మతులు చేస్తున్నారు. రక్షణగోడ నిర్మాణానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు వార్డెన్ అనిల్ తెలిపారు. - న్యూస్‌టుడే, మండపేట

తూర్పులో మండపేట విలీనంపై హర్షం

సీఎం, డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

మండపేట గ్రామీణం, అంగర, న్యూస్‌టుడే: మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేసేందుకు ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పట్టుదలతో కృషిచేశారని ఎంపీపీ ఉండమట్ల వాసు అన్నారు. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పసుపర్తి నాగబాబు, జి.వెంకటరమణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ చింతపల్లి రామకృష్ణ పాల్గొన్నారు. కపిలేశ్వరపురం మండలం నల్లూరులో కూటమి నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఎమ్మెల్యే వేగుళ్ల ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేశారు. నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను నెరవేర్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

మోడరన్ ఎస్సెస్సీ బిట్ బ్యాంక్ విడుదల

బిట్ బ్యాంక్ విడుదల చేసిన ఆర్డీవో అఖిల

రామచంద్రపురం, న్యూస్‌టుడే: మోడరన్ విద్యా సంస్థలు ప్రతి సంవత్సరం పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా అందించే ఎస్సెస్సీ బిట్ బ్యాంకును శుక్రవారం రామచంద్రపురం ఆర్డీవో డి.అఖిల విడుదల చేశారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు తొలి కాపీని కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్‌కు అందజేశారు. అనంతరం జి.వి.రావు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కుల సాధనకు ఈ పుస్తకాలు ఉపయోగపడతాయని 2000 సంవత్సరం నుంచి ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఆర్డీవోలు అఖిల, శ్రీకర్ మాట్లాడుతూ పదో తరగతి చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ఇలాంటి పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. కార్యక్రమంలో మోడరన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాజేష్ పాల్గొన్నారు.

నేడు అవగాహన సదస్సు..

పదో తరగతిలో ప్రతిభచాటే విద్యార్థులకు మోడరన్ విద్యా సంస్థలు చక్కటి అవకాశాన్ని కల్పిస్తున్నాయని ఇంటర్‌లో ఉచితంగా సీట్లు కేటాయిస్తామని విద్యా సంస్థల అధినేత జి.వి.రావు చెప్పారు. ఈ అంశంపై అవగాహన కల్పించడానికి ఈనెల 30వ తేదీన ఉదయం 8.30 గంటలకు పదో తరగతి విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందులో ఐఐటీ, జేఈఈ, నీట్, ఈఏపీసెట్, ఐపీఈ కోర్సులపై అవగాహన కల్పిస్తామన్నారు.

విద్యాదాత జగపతిరావు మృతి తీరనిలోటు

కూళ్ల గ్రామంలో విషాదం

పామర్రు, న్యూస్‌టుడే: కె.గంగవరం మండలం కూళ్ల గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త, విద్యాదాత చిట్టూరి జగపతిరావు శనివారం హైదరాబాద్‌లో కన్నుమూయడంతో స్వగ్రామం కూళ్లలో విషాదం నెలకొంది. సంతాపంగా గ్రామంలో స్వచ్ఛంద బంద్ పాటించారు. పాఠశాలల్లో ప్రత్యేక అసెంబ్లీ పెట్టి రెండు నిమిషాలు మౌనం పాటించి సెలవు ప్రకటించారు. ఆయన యువకునిగా ఉండగానే కూళ్ల నుంచి హైదరాబాద్ వెళ్లి పౌల్ట్రీ పరిశ్రమ స్థాపించారు. శ్రీనివాస హేచరీస్‌తో కలిసి విస్తరించారు. జన్మభూమిపై మమకారంతో నాలుగెకరాలను ఉన్నత పాఠశాలకు విరాళంగా ఇవ్వడమే కాకుండా తల్లిదండ్రులు వెంకట్రాయుడు, శేషమ్మల జ్ఞాపకార్థం భవనాలు నిర్మించి బెంచీలు, బల్లలు, ప్రయోగశాలలు, ఆర్వో ప్లాంటు సమకూర్చారు. అముజూరులో బోరు వేయించి గొట్టాల ద్వారా నీరుతెచ్చి శుద్ధజల ప్లాంటుతో తాగునీరు ఉచితంగా అందించారు. గ్రామ శ్మశానం వద్ద విశ్రాంతి భవనం, శివాలయానికి గోపురం, మండపం, ధ్వజస్తంభం ఏర్పాటుచేయించారు. ఆయన మృతి తీరని లోటని నాదెళ్ల వీర్రాఘవ చౌదరి, చిట్టూరి రామ్మోహన్‌రావు, సుబ్బారావు, సూర్యప్రకాశరావు చౌదరి, దుర్గాప్రసాదరావు సంతాపం ప్రకటించారు.

వల్లూరులో పిల్లలకు పాఠాలు చెబుతున్న ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్

మాయాపెట్టెతో పిల్లలకు పాఠాలు

అంగర: చిన్నారులకు ఆటలు, పాటల ద్వారా పాఠాలు బోధించేలా ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీని కోసం మండలంలోని వల్లూరు ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు పిటారా పెట్టెను మాయాపెట్టెగా ప్రభుత్వం అందించింది. ఇందులో బొమ్మలు, పజిల్స్, పోస్టర్లు, ఫ్లాష్‌కార్డులు, కథల పుస్తకాలు, ఉపాధ్యాయుల కోసం మాన్యువల్స్ వంటి వస్తువులు ఉన్నాయని ప్రధానోపాధ్యాయుడు చిట్టూరి వెంకటశ్రీధర్ తెలిపారు. మూడు నుంచి ఎనిమిదేళ్ల వయసున్న చిన్నారుల్లో విద్యా నైపుణ్యాలు మెరుగుపరచడమే కాకుండా అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఈ కిట్లు ఉపయోగపడతాయని వివరించారు. శనివారం కిట్టులోని వస్తువులతో విద్యార్థులకు ఆయన పాఠాలు బోధించారు.

ఉపాధ్యాయుల క్రికెట్ జట్టు ఎంపిక

ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న ఎంపీడీవో

పామర్రు, న్యూస్‌టుడే: నిరంతరం బోధనతో శ్రమించే ఉపాధ్యాయులకు క్రీడాపోటీలు ఆటవిడుపుగా ఉంటాయని ఎంపీడీవో ఎన్.శ్రీనివాసరావు అన్నారు. మండలస్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ జట్టు ఎంపికపోటీలను శనివారం కె.గంగవరం ఉన్నత పాఠశాలలో ఆయన ప్రారంభించారు. మండలంలోని పలు పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ ఆధారంగా 16 మందితో జట్టును డివిజనల్ స్థాయికి ఎంపిక చేశామని మండల క్రీడా కన్వీనర్ పి.సురేష్‌బాబు వెల్లడించారు. ఎంఈవోలు అలజంగి నాగరాజు, చోడిశెట్టి ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయుడు జి.వి.ఎస్.సుబ్రహ్మణ్యం, యూటీఎఫ్ జిల్లా సంఘం నాయకులు ఎం.ప్రదీప్‌కుమార్, డి.వి.శ్రీనివాసు, పాఠశాలల పీడీలు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

రామచంద్రపురం: హక్కుల పరిరక్షణకు, వాటిని కల్పించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రజలు పోరాటాల్లోకి రావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. దివంగత సీనియర్ నేత గుర్రాల పరంజ్యోతి 20వ వర్ధంతిని డా.చెలికాని రామారావు స్మారక భవనంలో అఖిలభారత రైతుకూలి సంఘం జిల్లా అధ్యక్షుడు జె.సత్తిబాబు అధ్యక్షతన నిర్వహించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ ఆయన సేవలను ప్రస్తుతించారు.

మోటార్‌సైకిల్ ఢీకొని వృద్ధుడి మృతి

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: రామచంద్రపురం మండలం తాడిపల్లి గ్రామానికి చెందిన మాధవరపు అయ్యన్న భార్య అనంతలక్ష్మితో కలిసి మోపెడ్‌పై ద్రాక్షారామ వస్తుండగా తోటపేట వద్ద వెనుక నుంచి వస్తున్న మోటార్‌సైకిల్ ఢీకొట్టింది. ప్రమాదంలో రోడ్డుపై పడిన అయ్యన్నకు తలకు తీవ్రగాయాలయ్యాయి. రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ ఆయన మృతిచెందారు. భార్య అనంతలక్ష్మికి స్వల్పగాయాలు కాగా కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారిని బైక్‌తో ఢీకొట్టిన కొప్పిశెట్టి చంద్రశేఖర్, రాయుడు శ్రీనుపై ద్రాక్షారామ అదనపు ఎస్సై వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళల్లో చైతన్యం కోసమే సప్తశక్తి సంగం


శ్రీదేవిని సత్కరిస్తున్న చిట్టిబాబు తదితరులు

పామర్రు, న్యూస్‌టుడే: మహిళల్లో చైతన్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకే సప్తశక్తి సంగం కార్యక్రమం రూపొందించారని అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం భాజపా ఇన్‌ఛార్జి కర్రి చిట్టిబాబు అన్నారు. శనివారం కోటిపల్లి విజ్ఞానభారతి పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2026 జనవరి 23 వరకు జరిగే ఈ కార్యక్రమం ద్వారా అన్ని గ్రామాల్లోని మహిళల్లో చైతన్యం కల్పించడం, మాతృ సమ్మేళనాలు, భారతీయ ఆలోచనలను ఇంటింటికీ చేరవేయడం ముఖ్య లక్ష్యమన్నారు. కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవిని సత్కరించారు. కార్యక్రమంలో విజ్ఞానభారతి ప్రధానాచార్యుడు పి.శ్రీవిష్ణు, ప్రముఖులు జి.శ్రీధర్, కె.చిట్టిబాబు, జి.రాయుడు, సీహెచ్.నాగేశ్వరరావు, పి.శ్రీను, బి.శివరావు, మాచర్రావు తదితరులు పాల్గొన్నారు.

జడ్.మేడపాడులో స్తంభించిన ట్రాఫిక్

గ్రామంలోని కూడలిలో నిలిచిపోయిన వాహనదారులు

ద్వారపూడి, న్యూస్‌టుడే: మండపేట మండలం జడ్.మేడపాడు మూడురోడ్ల కూడలిలో మళ్లీ వాహనాలు నిలిచిపోయాయి. రామచంద్రపురం, కాకినాడ, రాజమహేంద్రవరం వైపు వెళ్లే ఈ కెనాల్‌రోడ్డులో రోజూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ద్వారపూడి రైల్వేస్టేషన్‌కు వెళ్లే ప్రయాణికులు, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు సకాలంలో చేరుకోవాలని హడావుడి పడుతుంటారు. దీంతో వంతెనపై గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతోంది. ద్వారపూడి-మండపేట ప్రధాన రహదారిలో ద్విచక్ర, భారీ వాహనాలు సామర్లకోట, రాజమహేంద్రవరం వైపు ఈ వంతెనపై నుంచే వెళ్లాలి. ఆయా వాహనాలతో నిత్యం జడ్.మేడపాడు కూడలిలో వాహనాలు నిలిచిపోతున్నాయి. దీనిపై మండపేట రూరల్ ఎస్సై వి.కిషోర్‌ను వివరణ కోరగా ట్రాఫిక్ నియంత్రణకు రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో కూడలిలో పోలీసు సిబ్బందిని నియమించి వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తున్నామని చెప్పారు.

ప్రొటోకాల్‌పై కౌన్సిల్ సమావేశంలో రగడ

అజెండా పంపకపోవడంపై నిలదీసిన ఎమ్మెల్సీ

ప్రొటోకాల్‌పై కమిషనర్‌ను నిలదీస్తున్న ఎమ్మెల్సీ త్రిమూర్తులు, మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్

మండపేట, న్యూస్‌టుడే: మండపేట మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రొటోకాల్ విషయంపై రగడ రేగింది. ఎమ్మెల్సీ హోదాలో సభకు విచ్చేసిన తోట త్రిమూర్తులు తనకు అజెండా ఎందుకు పంపలేదని అధికారులను నిలదీయడంతో సమావేశం రసాభాసగా మారింది. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూకదుర్గారాణి అధ్యక్షతన శనివారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్సీ అనూహ్యంగా విచ్చేసి అధికారులను ఇరుకునపెట్టేందుకు ప్రయత్నించారు. తన సీటు వద్దకు వచ్చినా కూర్చోకుండా నిల్చున్నారు. ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు కల్పించుకుని కూర్చోమని చెప్పినా ఆయన వినిపించుకోలేదు. దీంతో ఎమ్మెల్యేతో పాటు కౌన్సిలర్లు, అధికారులు అంతా నిల్చున్నారు. తనకు ఆహ్వానం ఎందుకు పంపలేదని ఛైర్‌పర్సన్, మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావుపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. అజెండా పంపాలని తాను కమిషనర్‌కు చెప్పానని ఛైర్‌పర్సన్ చెప్పానని పేర్కొనగా సంబంధిత గుమస్తా కమిషనర్ వద్దని చెప్పడంతో కాసేపు గందరగోళం నెలకొంది. ఈ విషయమై తనకు లిఖితపూర్వకంగా సమాధానం కావాలని ఎమ్మెల్సీ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే జోక్యం చేసుకుని ప్రభుత్వానికి ఈ విషయాన్ని నివేదించి నిబంధనలను వచ్చే సమావేశంలో అందిస్తామని, సభలో కూర్చొని నిర్వహణకు సహకరించాలని కోరారు. అనంతరం మున్సిపల్ మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, మాజీ కౌన్సిలర్ వేగుళ్ల రామ్మోహనరావు మృతికి సంతాపం తెలిపారు. తర్వాత అజెండా అంశాలపై చర్చించి ఆమోదించారు. ట్రేడ్ లైసెన్సుల పెంపును తిరస్కరించారు.

మున్సిపాలిటీ గ్రేడ్ పెంచాలి: మండపేట పురపాలక సంఘం 1980లో గ్రేడ్-2గా స్థాయిని పెంచుకుందని, ప్రస్తుతం ఆర్థిక పరిపుష్టి, జనాభాపరంగా స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా ఎంపికయ్యేందుకు అన్ని అర్హతలు ఉన్నందున అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని స్థాయి పెంచాలని అజెండాలో కోరగా సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఎమ్మెల్యేకు అభినందన..

మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేసేందుకు కృషిచేసిన ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావును కౌన్సిల్ సభ్యులు అభినందించారు. కోఆప్షన్ సభ్యుడు రెడ్డి రాధాకృష్ణ, గ్రంధి శ్రీనివాస్, మున్సిపల్ వైస్‌ఛైర్మన్‌లు పిల్లి గణేశ్వరరావు, వేగుళ్ల నారాయణరావు, పిల్లి శ్రీనివాస్ కోఆప్షన్ సభ్యుడు రెడ్డి రాధాకృష్ణ తదితరులు ఎమ్మెల్యేను అభినందించారు.

డీఈ శ్రీకాంత్‌ను సరెండర్ చేయాల్సిందే..

రామచంద్రపురంలో పార్టీలకతీతంగా ఒక్కటైన కౌన్సిలర్లు

డీఈని సరెండర్ చేయాలని నిరసన తెలుపుతున్న సభ్యులు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: పట్టణంలో అభివృద్ధి కావాలంటే డీఈ శ్రీకాంత్ ఉండకూడదు.. ఆయనే ఉంటే అభివృద్ధి జరిగే అవకాశం లేదని.. సరెండర్ చేయాలని పార్టీలకతీతంగా కౌన్సిలర్లు ఏకతాటిపైకి వచ్చారు. కూటమి పార్టీల తరపున జనసేన కౌన్సిలర్ అంకం శ్రీనివాస్, వైకాపా కౌన్సిలర్ల తరపున వాడ్రేవు సాయిప్రసాద్, బావాల మంగామణి తదితరులు ముక్తకంఠంతో గళమిప్పారు. కాసేపు నిల్చుని నిరసన తెలిపారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో అజెండాలోని 16 అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. జీరో అవర్‌లో జనసేన కౌన్సిలర్ అంకం శ్రీనివాస్ సమస్యను లేవనెత్తుతూ డీఈ పనితీరు బాలేదని కిందిస్థాయి ఉద్యోగులను పైస్థాయి ఉద్యోగులను లెక్కచేయరని, కౌన్సిలర్లను ఆయన గౌరవించరని ఎండగట్టారు. వాడ్రేవు సాయిప్రసాద్, బావాల మంగామణి తదితర కౌన్సిలర్లు మాట్లాడుతూ వార్డుల్లో తాము చెప్పిన ఏ పనీ చేయట్లేదని ఇష్టానుసారంగా ఆయన వ్యవహరిస్తారని ఉదాహరణలతో సహా వివరించారు. ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, కౌన్సిలర్లు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ఆయనను సెలవులో పంపాలని కోరారు. ఛైర్‌పర్సన్ సమీక్ష నిర్వహించి నామినేషన్ పద్ధతిలో వేగంగా పనులు చేయాలని నిర్ణయించినా ఆయన వినిపించుకోలేదని ఆరోపించారు.

- ఆయా అంశాలపై డీఈ శ్రీకాంత్ వివరణ ఇస్తూ తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని.. తప్పులుంటే క్షమించాలంటూ కోరారు. అభివృద్ధి పనులకు తాను అడ్డుకాదన్నారు. గుత్తేదారులు, కౌన్సిలర్లతో సమీక్ష ఏర్పాటుచేస్తే పనుల గురించి తాను వివరణ ఇస్తానని చెప్పారు. దీంతో ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ రాజు సోమవారం సమీక్ష సమావేశం ఏర్పాటుచేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో వైస్ ఛైర్మన్‌లు కోలమూరి శివాజీ, చింతపల్లి నాగేశ్వరరావు, కౌన్సిలర్లు అమలదాసు లోవరాజు, పావని, ఇతర కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

మండపేట: 80085 74183 రామచంద్రపురం: 80085 74191
కపిలేశ్వరపురం: 97044 16418 పామర్రు: 80085 74228
ద్రాక్షారామ : 80085 74192 ద్వారపూడి : 91543 96553

వ్యర్థాలు తొలగించారు..

సమస్య: మండపేట మండలం కేశవరం గ్రామం దేవుడుతాళ్లకాలనీ రెండో వీధిలో రహదారి పక్కన వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్వాసనతో పాటు దోమల బెడద తీవ్రంగా ఉంది. - వి.తాతాజీ, కేశవరం

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి ఎన్.సుబ్బారావుకు తెలియజేయగా వెంటనే స్పందించారు. సిబ్బందిని పంపించి వ్యర్థాలు తొలగించే పనులు చేయించారు. – న్యూస్‌టుడే, ద్వారపూడి

భక్తిశ్రద్ధలతో కంకణసేవా ఉత్సవం

గీతాపారాయణంలో మహిళలు

అంగర: కపిలేశ్వరపురం మండలం అంగరలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి మహోత్సవాల్లో భాగంగా శనివారం కంకణసేవా ఉత్సవం నిర్వహించారు. స్వామివారిని నెమలి వాహనంపై కొలువుదీర్చి పురవీధుల్లో గ్రామోత్సవంగా తరలించారు. స్థానిక మహిళా మండలి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా, గీతా పారాయణం చేశారు. ఆదివారం సాయంత్రం స్వామివారికి పుష్పోత్సవం నిర్వహిస్తామని అర్చకులు కొమాళ్లపల్లి సుబ్రహ్మణ్యం తెలిపారు.

అబ్బురపరచిన ఉపన్యాసం

'ఈనాడు-ఈటీవీ' ప్రతిభాపాటవ పోటీలు

ఉపన్యాసం పోటీలో మాట్లాడుతున్న స్వర్ణభారతి పాఠశాల విద్యార్థిని

విజేతలకు బహుమతులు అందిస్తున్న కరస్పాండెంట్ సత్యనారాయణమూర్తి

మండపేట, న్యూస్‌టుడే: 'ఈనాడు ఈటీవీ' ఆధ్వర్యంలో స్వర్ణభారతి ఆంగ్ల మాధ్యమ పాఠశాల, విజ్ఞాన్ కళాశాలలో శనివారం నిర్వహించిన ప్రతిభాపాటవ పోటీల్లో 7, 8, 9, 10 తరగతి విద్యార్థులతో పాటు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం అంశంపై స్వర్ణభారతి స్కూలులో నిర్వహించిన ఉపన్యాసం (స్పీచ్) పోటీలో విద్యార్థులు ఆకట్టుకునేలా మాట్లాడారు. వీరిలో 10వ తరగతి విద్యార్థిని సూరంపూడి దివ్యరాణి ప్రథమ, 9వ తరగతి విద్యార్థిని పసుమర్తి చైత్ర ద్వితీయ, 8వ తరగతి విద్యార్థి గుడివాడ అభివర్షిత్ తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ వర్రే సత్యనారాయణమూర్తి 'ఈనాడు' సమకూర్చిన బహుమతులు అందజేశారు.

విజ్ఞాన్ కళాశాలలో..

కృత్రిమ మేధ (ఏఐ)తో భవిష్యత్‌లో వచ్చే మార్పులు అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస (స్పీచ్) పోటీలో ఇంటర్ విద్యార్థులు ఆలోచింపజేసేలా ప్రసంగించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఎ.లక్ష్మిణ్ ప్రథమ బహుమతి, ద్వితీయ సంవత్సరం విద్యార్థిని కె.సాయిలక్ష్మి ద్వితీయ బహుమతి, ద్వితీయ సంవత్సరం విద్యార్థి వి.మణికంఠ తృతీయ బహుమతి సాధించారు. వీరికి కళాశాల కరస్పాండెంట్ యినపకోళ్ల గణేష్‌చౌదరి, ప్రిన్సిపల్ ఎ.సత్యనారాయణ బహుమతులు అందించారు. ఎస్.కె.సుల్తానా, వై.హరిశ్చంద్ర, ఎస్.వరలక్ష్మి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

ఉపన్యాసం పోటీలో మాట్లాడుతున్న విజ్ఞాన్ కళాశాల విద్యార్థిని

విజేతలకు బహుమతులు అందజేస్తున్న అధ్యాపకులు

చుండ్రు కుటుంబ సభ్యులకు పరామర్శ


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల, ఎస్సీ కమిషన్ ఛైర్మన్ జవహర్

మండపేట, న్యూస్‌టుడే: ఇటీవల ఆకస్మికంగా మృతిచెందిన మున్సిపల్ మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ కుటుంబ సభ్యులను రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహర్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు తదితరులు శనివారం పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. కౌన్సిలర్ సవరపు సతీష్, బుంగ సంజయ్ తదితరులు ఉన్నారు.

తణుకు ఎమ్మెల్యే రాక..

మండపేట: తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ శనివారం సాయంత్రం విచ్చేసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా చుండ్రు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు డాక్టర్ బిక్కిన గోపాలకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు నల్లమిలి వీర్రెడ్డి తదితరులు ఉన్నారు.

డిసెంబరు 14న యూటీఎఫ్ జిల్లా మహాసభలు

రాయవరం: రాయవరం మండలం పసలపూడిలో డిసెంబరు 14న నిర్వహించే జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.సురేంద్రకుమార్, ఎంటీవీ సుబ్బారావు పిలుపునిచ్చారు. శనివారం పసలపూడిలో మండల శాఖ అధ్యక్షుడు కడలి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. సభల ఏర్పాట్లపై జిల్లా గౌరవ అధ్యక్షుడు పెంకే వెంకటేశ్వరరావు, గరగ సీతాదేవి, జ్యోతిబసు, గారా చిట్టిబాబు సమీక్ష నిర్వహించారు. యూటీఎఫ్ రూపొందించిన పదో తరగతి మోడల్ ప్రశ్నపత్రాలను విడుదల చేశారు. సమావేశంలో బాలాజీ, విజయకృష్ణ, జి.మురళీకృష్ణ, జి.రాజు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ఇదీ మన బ్రాండ్

ఉమ్మడి జిల్లా చేనేత ఉత్పత్తులకు ప్రముఖుల ఫిదా

'సింగారమనే దారంతో చేసిందీ చీర.. ఆనందమనే రంగులను అద్దిందీ చీర..' అని ఓ సినీ గేయ రచయిత రాశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని నేతన్నలు మనసు పెట్టి నేసిన చేనేత వస్త్రాలు నేడు సరికొత్త బ్రాండ్. జాతీయ స్థాయిలోనూ గుర్తింపు. ఆదిత్య బిర్లా, రిలయన్స్, టాటా తనీరా వంటి సంస్థలు మార్కెట్ చేయడం, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వంటి ప్రముఖులు జాంధాని చీరలు కొనుగోలు చేయడంతో 'ఇది సారా మా బ్రాండ్' అంటూ చేనేత కార్మికులు, మాస్టర్ వీవర్లు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. - **ఈనాడు, కాకినాడ, న్యూస్‌టుడే, పెద్దాపురం**

ఉప్పాడ.. వహ్వా

మహిళలు మెచ్చేవాటిలో ఉప్పాడ చీరలు ప్రత్యేకం. జాంధాని, పైథాని మిశ్రమంతో తయారవుతుంటాయి. కార్పొరేట్ సంస్థలు ఈ వస్త్రాలను అమ్మకాలు చేస్తుంటాయి. 2 వేల మందికి పైగా ఈ రంగంపై ఆధారపడ్డారు. ఏటా రూ.50 కోట్ల లావాదేవీలు జరుగుతుంటాయి. ఈ ఏడాది ఒక దేశం ఒక ఉత్పత్తి పోటీలకు ఎంపిక చేశారు.

ఆదివారం ప్రత్యేకం

పులగుర్త.. పులకరింత

ఇటీవల విశాఖలో నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తన షర్ట్‌పై చేనేత జాకెట్ ధరించారు. 'ఇది మిలన్ లేదా ముంబైలో తయారైంది కాదు.. మన తూర్పుగోదావరి జిల్లా పులగుర్తలో తయారుచేసింది' అంటూ ఎక్స్‌లో పోస్టుచేశారు.

ఇదీ ప్రత్యేకత: అనపర్తి మండలం పులగుర్తలో మల్కా యార్న్ యూనిట్‌తో దారం తయారుచేసి పొందూరు ఖద్దరును పోలిన కాటన్ వస్త్రాలు తయారుచేస్తారు. గతంలో పోలవరం సందర్శనకు వచ్చిన 40 మంది ఎంపీలు ఇక్కడ కొనుగోలు చేశారు. ఇక్కడ రూ.కోటిన్నరపైగా లావాదేవీలు జరుగుతుంటాయి.

పెద్దాపురం సిల్క్.. తళుక్కు

స్వచ్ఛమైన పట్టుతో గంగా, జమున (ఎరుపు, ఆకుపచ్చ) అంచులు, డబ్బీ జరీతో పంచెల తయారీ పెద్దాపురం ప్రత్యేకత. ఈ ఏడాది 'ఒకదేశం ఒక ఉత్పత్తి'లో ఇక్కడి సిల్క్‌కు జాతీయస్థాయి పురస్కారం వరించింది. పట్టుచీరలు, షర్ట్‌లు ప్రత్యేకం. పెద్దాపురం చేనేత సహకార సొసైటీ పరిధిలో 1500 మందికి పైగా మగ్గం పనులపై ఆధారపడ్డారు. ఇక్కడి రెండు సొసైటీలు రూ.80 లక్షల నుంచి రూ.కోటి వరకు టర్నోవర్ సాగిస్తున్నాయి.

అంగర.. 400 మగ్గాలతో

కోనసీమ జిల్లా కపిలేశ్వరం మండలంలోని అంగర చేనేత సహకార సంఘం ద్వారా కాటన్ వస్త్రాలు తయారుచేస్తుంటారు. కార్పొరేట్ సంస్థలు ఆర్డర్లు ఇచ్చి తీసుకువెళ్తుంటాయి. 400 మగ్గాలుండగా 600 మందికి పైగా ఆధారపడ్డారు. సుమారు రూ.2 కోట్ల టర్నోవర్ సాధిస్తుందీ సంఘం.

7న ఉపకార వేతన పరీక్ష

కాకినాడ నగరం: జాతీయ ఉపకార వేతన పరీక్ష (ఎన్ఎంఎంఎస్)ను డిసెంబరు 7న నిర్వహిస్తారని డీఈవో పిల్లి రమేష్ తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టిక్కెట్లను ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయ వెబ్‌సైట్ www.bse.ap.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. వాట్సాప్‌లోని 'మన మిత్ర' యాప్ నుంచి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని చెప్పారు.

ఏడు నుంచి ప్రత్యేక రైళ్లు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా వచ్చే నెల 7 నుంచి 29 వరకు నిర్దేశించిన తేదీల్లో ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు శనివారం దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. 7, 14, 21, 28 తేదీల్లో సికింద్రాబాద్-అనకాపల్లి (07041), 8, 15, 22, 29 తేదీల్లో అనకాపల్లి-సికింద్రాబాద్(07042) ప్రత్యేక రైళ్లు నాలుగు సర్వీసులుగా నడుస్తాయన్నారు. ఉమ్మడి జిల్లాలోని రాజమహేంద్రవరం, సామర్లకోట, అన్నవరం, తుని రైల్వేస్టేషన్లలో ఆగుతాయన్నారు.

బాలల పండగ.. ఆనందం నిండుగా..!

రాజమహేంద్రవరంలోని ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాలలో 'గోదావరి బాలోత్సవం' శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. **-న్యూస్‌టుడే, శ్యామలాసెంటర్**

WANTED
A well established Barcode Labels Manufacturing Company required young and dynamic
MARKETING EXECUTIVES
Age : Below 35 years
Salary : 20,000 to 25,000
Qual: Any Degree with Two Wheeler, No Sales Target
WEBPROS SOLUTIONS
KOTA GUMMAM, RAJAHMUNDRY
9063680605

WANTED
Civil and road Construction Company requires the following man power for Road work at RIL, Gadimoga, Kakinada
❖ DIPLOMA CIVIL ENGINEERS
3 POSTS - 5 YRS EXP.
❖ QC SUPERVISORS
3 POSTS - 3 YRS EXP.
❖ SAFETY SUPERVISORS
3 POSTS - 5 YRS EXP.
Please send resume to wardrobevizag@gmail.com within 5 days with expected salary.
D S KUMAR
Sriharipuram, Visakhapatnam

APEX HOSPITALS
అధునాతనమైన రోబోటిక్ సర్జరీలు
హెర్నియా, గాల్‌బ్లాడర్, గర్భాశయం, బేరియాట్రిక్
సంప్రదించండి
Dr. Nitin Rimmalapudi, M.S
Robotic & Advanced Laparoscopic Surgeon
ప్రకాష్ నగర్, రాజమండ్రి. 93922 92200

పుష్కరాలు.. కొలిక్కితెద్దాం పనులు

ప్రజాప్రతినిధులు, అధికారుల సమావేశంలో కార్యాచరణ

ఈనాడు, రాజమహేంద్రవరం, న్యూస్‌టుడే, టి.నగర్: వచ్చే గోదావరి పుష్కరాలను వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇందుకు చేపట్టాల్సిన పనులు, ప్రతిపాదనలపై అధికార యంత్రాంగం నుంచి పూర్తిస్థాయి కార్యాచరణ రావాల్సి ఉంది. గత పుష్కరాలకు రూ.1,306 కోట్లతో ప్రతిపాదనలుంటే, ఈ దఫా రూ.5,705 కోట్లు అవసరమని అంచనా వేశారు. వారం తరువాత ప్రత్యేకాధికారి సమక్షంలో మరో దఫా తుది అంచనాలు సిద్ధంచేస్తారు. కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన శనివారం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఎంపీ పురందేశ్వరి, మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, ముప్పిడి వెంకటేశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృష్ణ, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి తదితరులు హాజరయ్యారు.

వచ్చే మార్చిలోగా రైల్వే పనులు

● గోదావరి రైల్వే స్టేషన్‌లో రూ.5 కోట్లతో ప్లాట్‌ఫాం విస్తరణ, ఇతర వసతులు, కొవ్వూరులో అభివృద్ధి పనులను వచ్చే మార్చిలోగా పూర్తి చేస్తామని రైల్వే అధికారులు వెల్లడించారు. నిడదవోలు జంక్షన్‌లోనూ వసతులు కల్పించాలని మంత్రి దుర్గేష్ ఆదేశించారు. ● విజయవాడ నుంచి వచ్చే భక్తులను సాధ్యమైనమేర కొవ్వూరు, నిడదవోలు పరిధిలో ఘాట్లకు పరిమితం చేస్తామని, ఉత్తరాంధ్ర నుంచి రైళ్లను రాజమహేంద్రవరం వరకు వచ్చేలా చేయాలని సూచించారు. ● తర్పణాలు, వాయినాలు ఇచ్చేందుకు బ్రాహ్మణుల్లో స్థానిక, స్థానికేతర సమస్య రాకుండా స్పష్టత ఇవ్వాలని దేవాదాయ శాఖ అధికారులకు ఎంపీ, మంత్రి సూచించారు.

జిల్లా వ్యాప్తంగా పుణ్యస్నానాలు

పుణ్యస్నానాలంటే రాజమహేంద్రవరమే కాకుండా జిల్లాలోని అన్ని ప్రాంతాల్లోనూ ఘాట్‌ల ఏర్పాటు, విస్తరణ, అనుసంధానానికి నిర్ణయించారు. కొవ్వూరు, నిడదవోలు, రాజమహేంద్రవరం, రాజానగరం, రాజమహేంద్రవరం గ్రామీణం పరిధిలో పనులను యూనిట్లుగా విభజించారు.

15 సబ్‌స్టేషన్లు

రాజమహేంద్రవరం, కొవ్వూరు, నిడదవోలు ప్రాంతాల్లో 15 సబ్ స్టేషన్ల ఏర్పాటుకు నిర్ణయించారు.. అంతకుముందు కమిషనర్ రాహుల్ మీనా పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. సంయుక్త కలెక్టర్ మేఘాస్వరూప్, డీఆర్వో సీతారామమూర్తి, అదనపు ఎస్పీ మురళీకృష్ణ, ఆర్డీఓలు రాణి సుస్మిత, కృష్ణనాయక్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులు ఏమన్నారంటే..

● **సోము వీర్రాజు, ఎమ్మెల్సీ:** పారిశుద్ధ్య పనులు, కార్మికుల ఎంపిక, వేతనాల విషయంలో ముందుగానే పటిష్ఠ చర్యలు తీసుకోవాలి.

● **ఆదిరెడ్డి శ్రీనివాస్, అర్బన్ ఎమ్మెల్యే:** రాజమహేంద్రవరంలో సుందరీకరణ, కూడళ్ల విస్తరణ, ట్రాఫిక్, ముంపు సమస్యపై దృష్టి సారించాలి.

● **నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి ఎమ్మెల్యే:** పుణ్యస్నానాలు, పిండ ప్రదానాల తరువాత భక్తులు కోటిపల్లి వెళ్తుంటారు. ఇతర జిల్లాల వారితోనూ సమావేశం నిర్వహిస్తే మరింత పటిష్ఠ ఏర్పాట్లు చేయవచ్చు. గోదావరిలో పేపరు మిల్లు, ఆంధ్ర షుగర్స్ వ్యర్థాలు కలపకుండా చర్యలు చేపట్టాలి.

● **ముప్పిడి వెంకటేశ్వరరావు, కొవ్వూరు ఎమ్మెల్యే:** గోదావరి పరివాహక ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలి. రోడ్లు, కాలువలు విస్తరించాలి.

పెద్దమల్లాపురం కేంద్రంగా ఐటీడీఏ

సర్పవరం(కాకినాడ): ప్రత్తిపాడు నియోజకవర్గంలోని శంఖవరం మండలం పెద్దమల్లాపురం కేంద్రంగా కొత్త ఐటీడీఏ కేంద్రం ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని, ఆ మేరకు తనకు కేంద్ర మంత్రిత్వశాఖ నుంచి లిఖిత పూర్వక సమాధానం వచ్చిందని ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్ తెలిపారు. కాకినాడలో శనివారం మాట్లాడుతూ నియోజకవర్గంలోని 4 మండలాల్లోని గిరిజన గ్రామాలతోపాటు తుని నియోజకవర్గ పరిధిలోని కోటనందూరులోని గిరిజన గ్రామాలతో కలిపి కొత్త కేంద్రం ఏర్పాటు చేయాలని గిరిజనులు పోరాటం చేస్తున్నారన్నారు. 5 మండలాల్లోని 59 గ్రామాల్లో 18,440 మంది గిరిజనులు నివసిస్తున్నారని, ఇవి రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో ఉన్నాయన్నారు.

WALK - IN - INTERVIEW
IMMEDIATE RECRUITMENT

PRODUCTION WORKERS 10th/Inter/ ITI Pass or Fail	- 10
Asst. TECHNICIANS ITI / Diploma (2years Experience)	- 06
PRINT FINISHING HELPERS 10th/Inter/ ITI Pass or Fail	- 10
PRODUCTION SUPERVISORS Degree / ITI (2years Experience)	- 06
SUPERVISORS (Operations) Degree / MBA (2years Experience)	- 06
FEMALE RECEPTIONIST Inter / Degree (1year Experience)	- 04
GRAPHIC DESIGNERS (Seniors & Juniors) Photoshop Experience	- 10
OPERATION MANAGERS Degree / MBA (4years Experience)	- 05

ఆసక్తి కలిగిన అర్హులైన యువతకు ఉద్యోగ అవకాశం
Interview on 30th November (Sunday)
9 am to 2 pm at Printonica
SRI SIVA RAMA DIGITAL PRESS
Printonica
Opp. Vijaya Theatre Lane, 2nd Left Street, Beside Kolla Veeraswamy Kalyanamandapam, T.Nagar, Rajahmundry. Ph: (0883) 2471141 / 42
HP INTERNATIONAL PRINT AWARD WINNER
Whatsapp - 7416542525
email: printonicajobs@gmail.com



ప్రమాణ స్వీకారోత్సవ శుభాకాంక్షలు
మాకు అత్యంత ఆప్తులు, శ్రేయోభిలాషి, మంచి మనిషి శ్రీ ఉండవల్లి వి.ఎస్.ఎన్.మూర్తి గారు తూర్పుగోదావరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా నేడు ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ...
రవిశ్క్ గౌతమ్ కుమార్, అన్విక ప్రొ: G.K. గ్రానైట్స్ & ఎక్స్‌పోర్ట్స్
సుంకవల్లి శ్రీరామ్, USA
ఉండవల్లి శ్రీహర్ష S/o U.V.S.N. మూర్తి
ఉండవల్లి సుక్రుత D/o U.V.S.N. మూర్తి

ఆదుకొనుమా.. పురుషోత్తమా

వాడపల్లి (ఆత్రేయపురం): కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి దివ్యక్షేత్రం ఏడు శనివారాల నోము ఆచరించే భక్తజనంతో అలరారింది. స్వామివారి నామస్మరణతో ఏడు ప్రదక్షిణలు చేశారు. సుప్రభాత సేవ, తొలిహారతితో ప్రారంభమైన దర్శనాలు రాత్రి వరకు కొనసాగాయి. దాదాపు 50 వేల మంది స్వామివారిని దర్శించుకున్నట్లు అంచనా. వివిధ రుసుముల ద్వారా రూ.56,59,925 ఆదాయం సమకూరింది. రాత్రి నిర్వహించిన నృత్య ప్రదర్శనలు అలరించాయి.

విశేష పుష్పాలంకరణలో స్వామివారు

మాడ వీధుల్లో భక్తజనం

స్త్రీశక్తి.. బస్సుల కోసం కుస్తీ

స్త్రీశక్తి పథకం అమలుతో బస్సులు రద్దీగా మారాయి. కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న ఆలయంలో ఏడు శనివారాల మొక్కు తీర్చుకునేందుకు అధికంగా మహిళలు వస్తుండటంతో రద్దీ ఏర్పడుతోంది. వాడపల్లి చేరేందుకు రావులపాలెం బస్టాండులో బస్సు ఎక్కాలంటే సాహసం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. బస్టాండు ఇరుకుగా ఉండటంతో కనీసం కూర్చునేందుకు వీల్లేక ఇబ్బంది పడుతున్నారు. వేలాదిమంది తరలిరావడంతో శనివారం బస్టాండు కిటకిటలాడింది. - న్యూస్‌టుడే, రావులపాలెం గ్రామీణం, పట్టణం

చైతన్యనగర్‌లో అక్రమ తవ్వకాలు నిజమే

కడియం: కడియం మండలం చైతన్యనగర్ పరిధిలో గ్రావెల్ అక్రమ తవ్వకాలు జరిగాయని రాజమహేంద్రవరం మైనింగ్ ఏడీ ఫణిభూషణ్ ధ్రువీకరించారు. రాత్రి పగలు తేడా లేకుండా ఇష్టారీతిన పదుల సంఖ్యలో గ్రావెల్‌ను అక్రమార్కులు తరలించుకుపోతూ కాసులు దండుకుంటున్నారని దుయ్యబట్టారు. ఇదేంటని ప్రశ్నించిన వారిపై బెదిరింపులకు దిగడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఈనాడులో శనివారం 'కరుగుతున్న కొండలు' శీర్షికతో ప్రత్యేక కథనాన్ని ప్రచురితం చేసింది. దీంతో రాజమహేంద్రవరం మైనింగ్ అధికారులతో పాటు స్థానిక రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తమై తవ్వకాలు జరిగిన ప్రాంతాలను జల్లెడపట్టారు. ఎంతమేర తవ్వకాలు జరపారని సిబ్బంది లెక్కలు వేశారు. ప్రస్తుతం అనుమతులు పొందిన స్థలంలో కాకుండా 3650, 3651, 3652, 3654 ఎల్‌పీఎం నంబర్లలో తవ్వకాలు జరిపిన ప్రాంతాలను గుర్తించామన్నారు. కారకులపై ఎంతవరకూ అపరాధ రుసుం విధించాలనేది మైనింగ్ సర్వేయర్ సమర్పించే నివేదికపై ఆధారపడి ఉంటుందన్నారు.

తవ్వకాలు జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న మైనింగ్ అధికారులు

ఈనాడు కథనానికి స్పందన

SURYA POWER TREE
D.No. 8-52-1/2, CHINNA WALTAIR, VISAKHAPATNAM - 530003
WANTED DEALERS
Surya Power Tree is No.1 Rooftop Solar company in A.P.
We require both MALE AND FEMALE in all areas of
EAST GODAVARI, KAKINADA AND KONASEEMA DISTRICTS
TO CANVAS BENEFITS OF ROOFTOP SOLAR FOR HOMES AND TO GET ORDERS FOR PM SURYA GHAR SCHEME.
☞Job training will be given.
☞Attractive DISCOUNT. No Deposit.
☞They can work from their home Town or Village.
☞Sky is the limit for earning under this scheme as Government is supporting solar for homes by giving subsidy and Banks are giving loans with low interest without security.
RETIRED GOVERNMENT EMPLOYEES ALSO CAN CONTACT
79971 74274 / 98484 84001

THE GOLLALA MAMIDADA EDUCATIONAL SOCIETY
(Estd.1987)
GOLLALA MAMIDADA-533 344, Kakinada Dist., A.P (NEAR BICCAVOLU)
Phone No: (0884) 2319568. CELL: 9573545333, 9849322922.
WANTED FACULTY
Applications are invited from the qualified candidates for the following posts.
D.L.REDDY COLLEGE (P.G. COURSES)
Professors/Associate Professors/Lecturers in the under mentioned subjects and departments.
M.C.A., M.B.A., (Marketing, HRM. and Finance Specialization), M.Sc., (Analytical Chemistry) and M.Sc., (Organic Chemistry)
D.S. JUNIOR COLLEGE & D.L.REDDY DEGREE COLLEGE:
Masters Degree In Telugu, English, Mathematics, Physics, Chemistry, Botony, Zoology, BioChemistry, Micro Biology, Nursing, History, Economics, Civics, Commerce, Computer Science and Library Science.
D.R.K.REDDY COLLEGE OF PHYSICAL EDUCATION (UG D.P.Ed & B.P.Ed):
Any Degree with M.P.Ed with 55% or above marks.
DWARAMPUDI CHANDRAVATHI COLLEGE OF EDUCATION (D.Ed/TTC): All METHODOLOGY Subjects
Any P.G with M.Ed / M.A. (Education) with 55% or above marks, M.F.A and M.P.A candidates are also required.
*NET/APSET /Ph.D qualified Candidates are preferable to the above said all colleges faculty positions.
NON TEACHING: Jr.Assistants, Accountants (Any Degree with computer knowledge), attenders (10th Passed) and Drivers.
Applications from the qualified Candidates should reach the undersigned by post (or) mail your resume to gmes87jobs@gmail.com on or before 15-12-2025.
Salary will commensurate with qualifications and experience of the Candidate.
Dr. T.SRINIVASA REDDY, Principal
Ln.D.R.K.REDDY, M.J.F.,P.H.F., Secretary & Correspondent
G.MAMIDADA, Date: 30-11-2025.

పదవీ విరమణ శుభాకాంక్షలు
శ్రీ చప్పిడి శ్రీనివాసబాబు గారు
సబ్‌రిజిస్ట్రార్ (గ్రేడ్-I), బిక్కవోలు
భార్య: భ్రమరాంబదేవి

శ్రీరంగం URBAN LIVING
తొస్సిపూడి పందలపాక
శ్రీవిశ్వప్రియ పౌల్ట్రీ కాంప్లెక్స్
G.S.బ్రదర్స్ గుబ్బల సత్యనారాయణ వేమగిరి
అకిరా కంటి ఆసుపత్రి లేజర్ ట్రీట్‌మెంట్ సెంటర్ Dr. N.PRABHAKARA RAO, Aryapuram, Rajahmundry
సాయి
K.P.R.CropSciences Private Limited Nallamilli Road, Bikkavolu
UDAYA BUILDERS PVR GARDENS LUXURY VILLAS, Rajahmundry
పడాల నాగిరెడ్డి, (PNR) పడాల దామోదర్‌రెడ్డి
ROYAL ESTATE AND DEVELOPERS KVR CONSTRUCTIONS OM VENKATESWARA BUILDERS AND DEVELOPERS, Rajahmundry, Amalapuram
MUTYALA SURYANARAYANA Retd. Branch Manager Union Bank of India
V.T. హైస్కూల్, రాజమండ్రి సెల్: 92478 64443
తలశిల జనార్దనరావు
G.S.R.డెవలపర్స్ సెల్: 94402 267154
Dr. M.సూర్యనారాయణమూర్తి Sri Satya Skin Hospital College Road, Amalapuram
Ratna Realty Pvt. Ltd., MD: RAIDU Cell:99595 11333, Rajahmundry
SP RAJU INFRA Rajahmundry
AAVAASA BUILDERS & DEVELOPERS Managing Partner: N.SATISH KUMAR
Siva Constructions Proprietor: M.V.H.S.SRINIVASA REDDY Rajahmundry, Cell: 86 88 666 999
SR Constructions M/P: Kandregula Murali Krishna Rajamahendravaram, Cell: 94400 13475
అకిరా కంటి ఆసుపత్రి సెల్: 87906 13949
BUDDIGA SRINIVASU, B.Tech Chairman: CREDAI, Andhra Pradesh
A.V.Srinivas, Advocate, Rajahmundry
Velumuri Bhimashankar Rao Managing Director: Velumuri Infra Private Limited, Rajahmundry
Manyam Phani Kumar Jai Kanchana Infra Builders & Developer, Rajahmundry
SREE GIRIDHARI INFRASTRUCTURE
SB Ventures M.D.: M.RANGAPRASAD Rajahmundry

(c) eenadu

EENADU Classifieds

AGRI BUSINESS

FOR SALE

ప్రత్తిపాడు మండలం, ధర్మవరం గ్రామంనకు చేరువలో హైవేకి 2km దూరంలో వ్యవసాయ క్షేత్రంనందు 50 టేకు చెట్లు అమ్మకమునకు కలవు. ✆ 95536 61464

AUTO

Govt. ప్రాజెక్ట్ వర్క్స్‌కి, ఇసుక, కంకర, ఇటుక సప్లై చేయువారికి ట్రాక్టర్ అద్దెకు ఇవ్వబడును. Cont: 92488 36525.

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

Thar LX, AT, 4WD, Hard top Diesel, Grey, 2022 November, 19500 KM, 14 Lakhs, Bhimavaram. ✆ 62819 10832.

2022 September Model 02 Nos. Scorpios, 02 Nos. Tata Electric Cars & 10 Nos. Bolero Neos for Sale. M: 9293107575, 7386109141.

2010 మోడల్ TATA 1109 బాక్స్ వెహికల్ AP37TB 4355, మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్నది అమ్మకమునకు కలదు. Cont: 98486 18417.

BUSINESS SERVICES

శ్రీసాయి గోల్డ్ తాకట్టులో ఉన్న బంగారం ఏ బ్యాంక్/ ప్రైవేట్ సంస్థల నుండి అయినా విడిపించి ఆ రోజు మార్కెట్ రేటుకి కొనబడును. స్పాట్ క్యాష్. Cell: 94933 38823.

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా Pioneer's కెఫిన్ లేని ఖర్జూరా గింజల కాఫీ, ఇన్‌స్టెంట్ ఎనర్జీ ఖర్జూరా పౌడర్ ప్రోడక్ట్స్‌లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారీగా అన్ని జిల్లాలలోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 9121657059, 9347727294

BUSINESS OFFER

స్త్రీ/పు చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటిపద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్స్‌డ్ ప్రాఫిట్ పొందండి! ✆ 7013203996/ 7013544075.

INDUSTRY TOLET

రాజమండ్రి దగ్గరలో భూపాలపట్నం నుండి G.యర్రంపాలెం రోడ్డులో రన్నింగ్ కండిషన్ గల జీడిపిక్కల ఫ్యాక్టరీ మొత్తం మిషనరీతో అద్దెకు మరియు ఎదుట ఖాళీ స్థలం అద్దెకు.

99087 35470
99082 65273

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

EDUCATION

HOME TUITIONS

రాజమండ్రిలో హైస్కూల్ విద్యార్థికి ఇంటి వద్దకు వచ్చి బోధించుటకు తెలుగు పండిట్ కావలెను. ✆ 95150 53174.

FINANCIAL SERVICES

పర్సనల్, వ్యవసాయ భూములకు, రైతులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు, ఇండస్ట్రియల్‌కు ఫైనాన్స్ సదుపాయం కలదు. Contact Cell: 90632 90864.

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్‌: బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్: 7331161999/ 9351595951

DTCP SITES మీద రుణాలు ఇవ్వబడును. తాకట్టులో ఉన్న బంగారం విడిపించి తగిన రేటుకు కొనుగోలు చేయబడును. దానవాయిపేట, Rjy. 98496 72274, 99596 77789.

INDUSTRY

పెద్దాపురం ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఫేజ్-1లో ప్లాట్ నెం.12, 13, 1040 చ॥గజాల్లో పెద్ద షెడ్డు, ఆఫీస్ రూమ్‌తో అమ్మకమునకు కలదు. Contact: 95027 43226.

PERSONAL INTEREST COURSES

MUSICAL INSTRUMENTS

Expert Guidance in Music for Mid-level and Advanced Instrumental and Vocal Learners. Ramaraopeta, Kakinada. Cont: 95355 39672.

PEOPLE CARE

మాతృశ్రీ హోమ్‌కేర్: మంచంపై వృద్ధులకు, పేషంట్లకు, బేబీకేర్ ఇంటి/ వంటపనికి ఆయాలు అటెండర్స్ నర్సులు 24 గం. పంపగలం. 9989558736, 8317601335

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

GENERAL

సిటీ ప్రాపర్టీస్ ఇంజనీర్స్ పర్యవేక్షణలో జంగారెడ్డిగూడెం రాజమండ్రిలో స్థలంతో కలిపి 2BHK హౌస్ 40Lks, 3BHK డూప్లెక్స్ 60Lks నుండి ప్రారంభం. ✆ 89886 78222.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం,JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా,మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు 9399955545.

Rjy, జాంపేట సిరిడెయిరీ దగ్గర 146గ. బిల్డింగ్ 3ఫ్లోర్లు, దివాన్‌చెరువు దగ్గర 260గ, 350గ, క్వారీదగ్గర 295గ, DTCP, నారాయణపురంలో 209గ, మోరంపూడి దగ్గర 216గ. అమ్మకం. 9290428290

పెద్దాపురం మండలం, దివిలి మెయిన్‌రోడ్ ప్రక్కన 455 చదరపు గజాలలో G+1 షాపింగ్ కాంప్లెక్స్ మరియు 3 BHK హౌస్ అమ్మబడును. Contact: 98660 22884.

FLAT FOR SALE

KAKINADA CITY

రెడీటు ఆక్యుపై KKD, మధురానగర్, గోకులం దగ్గరలో న్యూ 3BHK లగ్జరీ E/F ఫ్లాట్స్ 1430Sft (రెరా), 65L లోన్ సౌకర్యం. 9989095505, 8688650420

KKD, APSP 2nd గేట్ ఎదురుగా బాలాజీనగర్‌లో 3BHK & 2BHK N&S ఫేసింగ్ ఫ్లాట్స్ కార్ పార్కింగ్, లిఫ్ట్ మొ॥ సౌకర్యాలతో అమ్మకం. ✆ 9848266054.

RAJAMAHENDRAVARAM CITY

Spacious 2340 Sft 2BHK W/F New Flat Sale in Sangeetha Venkatareddy Street Jn., Road Rajahmundry. Ph: 9848291111.

★ ★ ★ **రాజమండ్రిలో 65** గజాల 2 BHK హౌస్ 36 లక్షలకే మరియు GSL, బొమ్మూరులో గజం 12,499/-, ఎయిర్‌పోర్ట్ దగ్గర 9499/- మాత్రమే. ✆ 97044 25384

Rjy, గాంధీపురం మేడూరి సత్యనారాయణ వీధిలో ఐశ్వర్య అపార్ట్‌మెంట్స్‌లో 2nd ఫ్లోర్‌లో 2 bhk N/F ఫ్లాట్ అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్ Ct. 8885019329

Rjy, కంబాలచెరువు, మెగా కాలేజ్ ప్రక్కన 2BHK, E/F&W/F ఫ్లాట్స్ కప్‌బోర్డ్స్‌తో అమ్మకం. 2వీలర్ పార్కింగ్ మాత్రమే. ✆ 97055 05914, 99892 42133

3BHK ఫ్లాట్స్ అమ్మబడును. గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి. East Facing, సెంట్రల్ జైల్ రోడ్, RTO ఆఫీస్ దగ్గర, పృథ్వి టయోటా షోరూం వెనుక, రాజమండ్రి Cell: 81432 22277.

రాజమండ్రి AVA రోడ్‌లో 13 సం॥ల 3 BHK ఫ్లాట్, పూజ రూమ్ ఫుల్ కప్‌బోర్డ్స్, లిఫ్ట్, జనరేటర్, కార్ పార్కింగ్ అమ్మకానికి కలదు. నో మీడియేటర్స్ ప్లీజ్ ✆ 94903 70011

RJY, AVAరోడ్, E/F కారు పార్కింగ్, లిఫ్ట్ గల 3rd ఫ్లోర్ FLAT అమ్మకమునకు కలదు. ✆ 63032 01009 or 91826 65126.

రాజమండ్రి, J.N.రోడ్ రామాలయం జంక్షన్ E/F 3BHK, AKCకాలేజ్ దగ్గర E/F 3BHK ఫ్లాట్స్. GVK హాస్పిటల్ దగ్గర డూప్లెక్స్ హౌస్ అమ్మకం. 96761 44027.

89 లక్షలకే 3Bhk ఫర్నిష్డ్ 1240 Sft ఫ్లాట్, 3rd ఫ్లోర్ కార్ పార్కింగ్‌తో అమ్మకం, Rjy NHప్రక్కన మోరంపూడి Jn, భవ్యశ్రీనిధి Apt, 8639916991, 9154989444

FLAT FOR SALE
READY TO MOVE
New 4 BHK 5220 Sft
EAST FACING
5th FLOOR
Model Colony, VI Puram
Rajahmundry
95509 96143,90302 47775

RAJAMAHENDRAVARAM RURAL

Rjy, హుకుంపేట, రైల్వేస్టేషన్ రోడ్, సావిత్రినగర్‌లో సువిధ ఎంక్లేవ్ నందు 2 Bhk, E/f 970 Sft ఫ్లాట్ అమ్మబడును. నో బ్రోకర్స్, Ct: 87902 61100

GENERAL

Urgent Sale New 3BHK Flat 1540 Sft Carpark, Lift near Bank Street, Amalapuram. Contact Cell: 9440147280.

3 BHK East & West Flat, S.V. Residency, Near Red Bridge, R.D.O. Office, NTR Marg, Amalapuram. Contact Cell: 98495 30316.

HOUSE FOR SALE

KAKINADA CITY

కాకినాడ, వలసపాకల శుశ్రుత హాస్పిటల్ వీధిలో ఈస్ట్‌ఫేసింగ్ 311 చ॥గ॥లు గల 2BHK ఇండిపెండెంట్ హౌస్ అమ్మకమునకు కలదు. ✆ 94401 27998.

కాకినాడ తిలక్‌వీధి, మార్కెట్‌వీధి కలిసే జంక్షన్ ఈశాన్య బిల్డింగ్ అమ్మకం. 110 చ.గ. G+1 కమర్షియల్‌గా అద్దెలు వస్తున్న బిల్డింగ్. Cell:63095 47739

KAKINADA RURAL

కాకినాడ, APSP వెనుక, టీచర్స్ కాలనీలో వెస్ట్ ఫేసింగ్ 150 గ॥ (2500 అ॥) 4 బెడ్‌రూమ్ కొత్త డూప్లెక్స్ హౌస్, కార్ పార్కింగ్ & 145 గ॥ (2200 అ॥)లలో 4 బెడ్‌రూమ్ జి+1 కొత్త బిల్డింగ్ అమ్మకం. Contact Cell: 94407 27999.

కాకినాడ, ఇంద్రపాలెం లిటిల్‌బడ్స్ స్కూల్ దగ్గర 140 చ॥గ॥లలో నిర్మించిన నార్త్ ఫేసింగ్ ఇండివిడ్యువల్ 2 BHK బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 87908 55554.

Kkd, సర్పవరం, జనచైతన్య లేఔట్ 117గ॥ రెడీ N/W కార్నర్ గ్రౌండ్ 2BHK, ఫస్ట్ 2BHK సీలింగ్ వుడ్‌వర్క్ బిల్డింగ్ అమ్మకం. 9989014170/ 9966883249

W/F, 105 గజాల్లో ఇండిపెండెంట్ హౌస్ కాకినాడ, మాధవపట్నం బ్రిడ్జ్ డౌన్‌లో, Ex-MLA పిల్లి అనంతలక్ష్మిగారి ఇంటి పక్కన రూ.55 లక్షలు. Contact: 98856 59933.

ప్రపోజ్డ్ ఇండివిడ్యువల్ బిల్డింగ్స్
కారు పార్కింగ్‌తో
ఈస్ట్ ఫేసింగ్ 2 BHK
180 గజములలో,
నార్త్ ఫేసింగ్ 2 BHK
140 గజములలో,
శుభానికేతన్ స్కూల్ దగ్గరలో
సర్పవరం, కాకినాడ
90108 87333

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి మోరంపూడి జంక్షన్, ఎయిర్‌పోర్ట్‌రోడ్ కోలమూరు, గాడాలలో రుడా అప్రూవ్డ్, బ్యాంక్‌లోన్‌తో ఓపెన్ ప్లాట్స్&ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మకం. ✆ 7396944459.

RJY, బాలాజీపేట, రామకృష్ణనగర్ 6వ వీధిలో 300 చ॥గ॥ G-1 నార్త్/ ఈస్ట్ డోర్స్ గల S/F బిల్డింగ్(1994) కార్ పార్కింగ్‌తో అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్, ✆ 94944 43862.

GENERAL

House For Sale Near Ashoknagar, Meeseva road, Kakinada. 370Sq yards (52x65) Contact: RS RAO, ✆ 94927 70388

LAND FOR SALE

RAJAMAHENDRAVARAM RURAL

Rjy పాతనామవరం నుండి సంపత్‌నగరం రోడ్‌లో వేసిన లేఔట్ దగ్గర ఎ.6.30 సెంట్లు వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. Cont: 70133 71110

పుణ్యక్షేత్రం దగ్గర, జి.ఎర్రంపాలెంలో ద్వారపూడికి వెళ్లేరోడ్ దగ్గరలో నర్సరీకి ఎదురుగా 1 ఎకరా 60 సెంట్లు గ్రామంలో పొలం అమ్మబడును. ✆ 81216 00573

GENERAL

పొలం అమ్మబడును
7.44 ఎకరములు
బిల్లానందూరు గ్రామం
కోటనందూరు మండలం (తుని దగ్గర)
కాకినాడ జిల్లా ఈస్ట్ గోదావరి నందు
అమ్మకానికి కలదు.
9866558846
9550783573

12.6 ఎ. పామాయిల్ తోట తూ.గో.జిల్లా బిక్కవోలు మం, రంగాపురంలో 2 బోర్లు, 3 రోడ్స్ మధ్య గల 8 సం. వయస్సు గల 8 1/2 ఎ & 3 సం. వయస్సు గల 4 ఎ. మంచికాపు, ఆదాయం గల పామాయిల్ తోట అమ్మబడును. సెల్: 9866895369

ఏలూరు జి॥ ఉంగుటూరు గ్రామంలో వృద్ధాశ్రమం ఎదుట 10.5 ఎ వ్యవసాయ భూమి & 2 ఎ॥ రోడ్ ఫేసింగ్ పొలం నీటిసదుపాయం గలది అమ్మకం. 70328 08069

పొలం అమ్మకం
నిడదవోలు మండలం, పురుషోత్తపల్లి నుండి పందలపర్రు వెళ్లే రోడ్డులో తారు రోడ్డుకు ఆనుకొని నార్త్, ఈస్ట్
4 ఎకరాల 20 సెంట్ల వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు.
70757 13345

PLOT FOR SALE

KAKINADA CITY

కాకినాడ, సురేష్‌నగర్ 375చ॥గ॥ N/F స్థలం, పల్లంరాజునగర్ N/F 267చ॥గ॥ & కన్నయ్యకాపునగర్ E/F 300చ॥గ॥ హౌస్ అమ్మకం. ✆ 9848454100, 9652603623

మన కాకినాడకు అతి చేరువలో మెడికవర్ హాస్పిటల్ దగ్గరలో
145 చ॥గ॥ల ఇంటి స్థలం కేవలం 9,90,000/- లకు మాత్రమే
కార్తికమాసం సందర్భంగా రిజిస్ట్రేషన్ ఛార్జెస్ ఫ్రీ
స్పాట్ రిజిస్ట్రేషన్
96031 94449

KAKINADA RURAL

కాకినాడ, తిమ్మాపురం పోలీస్‌స్టేషన్ దగ్గర్లో సతీష్‌చంద్ర మార్గ్ 4వ లైన్‌నందు 333 చ॥గ॥ W/F కాంపౌండ్ వాల్‌తో గల స్థలం అమ్మకం. ✆ 88977 67822

కాకినాడ, జ్యూయల్ మెడోస్ వద్ద శుభానికేతన్ స్కూల్ బ్యాక్ చైతన్య స్కూల్ ఎదురుగా 263 చ॥గ॥ మరియు తిమ్మాపురం చాగంటి కోటేశ్వరరావు గారి ఇంటి దగ్గర 300 చ॥గ॥ స్థలం అమ్మబడును. ✆ 99498 11979, నో బ్రోకర్స్.

కాకినాడ, కరణంగారి జంక్షన్‌లో 456 చ॥గ॥ వెస్ట్, రమణయ్యపేట పైప్‌లైన్ రోడ్ 120 చ॥గ॥ (36x30) ఈస్ట్, వెస్ట్ స్థలములు అమ్మకం. సంప్ర॥ సెల్: 99486 64161.

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రిలో GPR గార్డెన్స్, రెసిడెన్సీ, SVLనగర్, కొంతమూరు, కోలమూరు, పిడింగొయ్యి, గాడాలమ్మనగర్, హార్లిక్స్ లేఔట్ అన్ని ఏరియాల్లో సైట్స్ కొనబడును. Cell: 90301 00536.

విశాఖపట్నంలో మధురవాడ, కొమ్మాది, ఆనందపురం, పెందుర్తి, భోగాపురం, తగరపువలస, భీమిలి, దువ్వాడ ఏరియాలో వుడా, పంచాయతీ సైట్స్ కొనబడును. Cell: 90301 00536.

Rjy, భాస్కర్‌నగర్ దగ్గరలో ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే రోడ్‌కు 100మీ॥ దూరంలో 836 చ॥గ॥ S/F ఫేసింగ్ స్థలం అమ్మకం. LRS అప్రూవ్డ్ ✆ 94914 45967

రాజమండ్రి, సుందర్‌నగర్ ప్రక్కన, పల్లచెర్ల రోడ్ రాధాస్వామి సత్సంగ్/ BIAపక్కనే, మహేంద్రవనంగేటెడ్ కమ్యూనిటీలో 255చ. గ.ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ ఫర్ సేల్. గజంరేటు: 35,000/- (నెగోషియబుల్): 9866636296.

RAJAMAHENDRAVARAM RURAL

RJY, లాలాచెరువు హౌసింగ్‌బోర్డ్ (MIG), వినాయకుడి గుడి ఆటో స్టాండ్‌కు దగ్గరలో 265 చ॥ గజముల (40x60) S/F స్థలం అమ్మబడును. Contact: 99510 20883.

Rjy రాయుడుపాకల రోడ్డు తక్షణ ఇంటి నిర్మాణానికి E/F 33x50, 10లక్షల 50 వేలు. రాజానగరం లెనోరా డెంటల్ కాలేజి వెనుక రోడ్డుకు దగ్గర 272 గ.లు W/F స్థలం 9 లక్షల 80వేలు 8977617777.

RJY, వేమగిరి గ్రామంలో మెయిన్‌రోడ్‌కు ఆనుకొని 2000 చ.గ. నార్త్, ఈస్ట్ పక్కాఏస్తు & డాక్యుమెంట్స్ గల స్థలం అమ్మబడును. Contact: 99492 69386.

దివాన్‌చెరువు హైవేకి మూడప కమర్షియల్ బిట్టు 300 చదరపు గజాలు అమ్మకమునకు కలదు. వెస్ట్ - నార్త్ కార్నర్ స్థలం. Contact Cell: 96035 97358.

RAJANAGARAM

శ్రీరాజనరసింహ రెసిడెన్షియల్ ప్లాట్లు తూ॥గో॥జిల్లా, రాజానగరం మండల ఆఫీస్ వెనుక, డిటిసిపి అప్రూవ్డ్ లేఅవుట్‌లో స్థలాలు అమ్మబడును. ✆ 96668 94019, 93980 83034.

TUNI

తుని డీమార్ట్ ఎదురు 75సెంట్లు, డీమార్ట్ ప్రక్కన మున్సిపల్ లేఔట్ స్థలములు 4, డిగ్రీకాలేజ్ ఎదురు 1.16సెంట్లు అమ్మకం 98485 82586, 92474 69099.

GENERAL

260Sq.yds for Sale. Plot No: 46, Survey No: 476/477 at Pidimgoyyi Panchayat, Kavalagoyyi Village. S/F, DTP Layout 7382836905

Farming opportunity. buy 20 cents land, near mittal steel plant Nakkapalli & earn profits every year. ✆ 9866399515

Open Plot For Sale Near Gokulam Temple, Gokulam Road, Kakinada. Plot No: 11 (45x67) 337 Sq Yards. RS RAO ✆ 94927 70388

కోనసీమ జిల్లా, బీమనపల్లి పంచాయతి సింగరాయపాలెం, రెడ్డిపల్లి సమాన రోడ్డుకు ఆనుకుని 56 సెంట్లు ఇండ్ల స్థలము కొబ్బరి మొక్కలతో అమ్మకంనకు కలదు. Contact Cell: 85001 35605, 85006 69706.

కాకినాడ, చీడ్రాడ S.B.వెంచర్స్ నందు 300 చ॥గ॥ W/S కార్నర్ బిట్ పండూరు లక్ష్మీ వెంచర్స్‌లో డిటిసిపి లేఔట్‌లో 153 చ॥గజాల W/N కార్నర్ స్థలాలు అమ్మకానికి కలవు. సంప్ర: 9866516633.

శ్రీకృష్ణపట్నంలో ఇళ్ల మధ్య North Facing 160 చదరపు గజాల (35x41) స్థలం అమ్మబడును. Contact Cell: 99 890 32620, 80 966 10999.

RJY, 5 లక్షలకే సెంటు, మోరంపూడి హైవేకి 4 Km, RTC డిపోకి 6 Km, 11 సెంట్లు, 22 సెంట్లు, స్పాట్ పేమెంట్ చేస్తే 1 BHK, 2 BHK ఫామ్‌హౌస్ కట్టి ఇవ్వబడును. ✆ 7674833422.

ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ మొత్తం 450 చ. గ లేదా 250 చ.గ పోలీస్ క్వార్టర్స్ వెనుక బాలాజీ నగర్ 5th లైన్ రాజమండ్రి. Contact: 9441144475.

స్థలం అమ్మకం
రాజానగరం మండలం, కానవరం గ్రామపంచాయతీ పరిధిలో గాయత్రి స్కూలు దగ్గరలో శుభగృహ లేఅవుట్‌లో ఉన్న తూర్పు - ఉత్తరం ఫేసింగ్ కలిగిన 176 చ॥గ॥లు స్థలము అమ్మబడును.
సంప్రదించండి:
88864 23488

గుంటూరు-విజయవాడ హైవేలో కాజాటోల్‌గేట్ దగ్గర, టెక్నోటవర్ వెనుక, CRDAఅప్రూవ్ ప్లాట్స్‌లోన్ సౌకర్యంతో తక్కువ ధరలో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. 88855 56620.

కాకినాడ, మధురానగర్‌లో పెద్దకాపు గారి వీధిలో 33x54 కొలతలు గల 198 గజాల వెస్ట్ ఫేసింగ్ ఖాళీస్థలం అమ్మకం. Cont: 83329 92099.

కాకినాడ సిటీకి దగ్గర ఇళ్లమధ్య E/F గజం 20 వేలు చొప్పున 400 చ.గ. కలదు. తుని దగ్గర నేషనల్ హైవేకి దగ్గరలో అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో గజం 8000/- చొప్పున 1250 చ.గ. కలదు. వెంటనే కొనుక్కున్న వారికి స్పెషల్ సైట్ గిఫ్ట్ ఆఫర్. వాట్సాప్ కాల్స్ మాత్రమే. ఆంధ్రశబరిమలై చైర్మన్, కుసుమంచి శ్రీనివాసరావు, Contact: 95502 58507.

TO LET

Family portion, Hindus only Near SRMT mall, beside Rajiv Gandhi College, Sarpavaram Junction, Kakinada. ✆ 96763 84886

E/F 3BHK 1546 Sft. Flat available for Rent. A block 1207 gated community velumuri Vistas, Morampudi Rajahmundry. ✆ 8790249629

రాజమండ్రి, బాలాజీపేట, రామకృష్ణ నగర్ 7వ వీధి 3 అంతస్థుల బిల్డింగ్ మొత్తంగా లేదా విడిగా రెసిడెన్స్/ కమర్షియల్‌కి అద్దెకు ఇవ్వబడును. Contact: 85007 88055.

రాజమండ్రి, సీతంపేట దగ్గర, లింగంపేట 4వ వీధిలో ఇండివిడ్యువల్ హౌస్‌లో 2nd ఫ్లోర్ 2 BHK పోర్షన్ అద్దెకు కలదు. Contact Cell: 92935 06676.

COMMERCIAL

Shed-1230 Sft., Godown-560 Sft. available for Rent. Syamala Theatre Beside, Maddula Buildings, Rajahmundry. Contact Cell: 91677 10265.

కమర్షియల్ మెయిన్‌బజార్, టౌన్‌హాల్‌రోడ్ Opp: శోభాహోటల్ షోరూం, 2రోడ్స్ ఫేసింగ్‌లో 800 Sft షాపు & గోడౌన్ అద్దెకు, 9848376343, 9148452699.

పెద్దాపురం పట్టణంలో పాతబస్టాండ్ కృష్ణుడు గుడివద్ద 5500 Sft. 3 అంతస్థుల భవనం స్కూల్స్, కాలేజీలకు, కమర్షియల్ ఆఫీసులకు, హాస్టల్‌కు అద్దెకు కలదు. సెల్: 9866222700.

కాకినాడ, దేవాలయం వీధిలో 2 డబుల్ బెడ్‌రూమ్ పోర్షన్స్ రెసిడెన్షియల్/ కమర్షియల్‌కు అద్దెకు కలవు. Cont. Cell: 99631 37447, 94415 63789

రాజమండ్రి, దానవాయిపేటలో 1st ఫ్లోర్ నందు 1600 sft.తో ఇన్సూరెన్స్, బ్యాంక్స్, డెంటల్‌కి అనుకూలమైనది పార్కింగ్‌తో అద్దెకు. Contact Cell: 83673 36739.

RJY, తిలక్‌రోడ్‌లో యాక్సిస్ బ్యాంక్ ఎదురుగా, SBI బిల్డింగ్‌లో 2nd Floor 2000 Sft, E/F ఆఫీస్/బ్యాంకులకు అద్దెకు. ✆ 93917 74979, 93933 19444.

ఏలేశ్వరం, లింగంపర్తి రోడ్ భారత్‌గ్యాస్ ఎదురుగా రోడ్‌ని ఆనుకొని 50అ × 35అ గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ బిల్డింగ్ అద్దెకు 9441802889, 8919704414.

షెడ్లు అద్దెకు కలవు. నల్లజర్ల ఎర్రగుంటాడెం మధ్యలో వీరవల్లి టోల్‌గేటు ఎదురుగా హైవేకి ఆనుకుని ఉన్నవి. కరెంటు, బోరు, గోడౌన్ సౌకర్యం కలదు. 8121479669.

రాజమండ్రి, లాలాచెరువు, ఫుడ్ గోడౌన్ వెనుక సైక్లోన్ కాలనీ, ఇండివిడ్యువల్ హౌస్ గ్రౌండ్‌ఫ్లోర్ 1562 sft ఆఫీసులకు కమర్షియల్‌కి అద్దెకు ✆ 9247807063.

కాకినాడ, రామారావుపేట, నారాయణ స్కూల్ ఎదురుగా 650 చ॥గ॥ కమర్షియల్ స్థలంలో రేకుల షెడ్డు లేదా బిల్డింగ్ కట్టి అద్దెకు ఇవ్వబడును. Contact: 99497 70777.

JOBS

Required Managers, Agents, Salary and Incentives. Marketing Job, guarantee Income, Age 50 above Cont: 90108 09384

Wanted male staff for Office in Kkd - Office Assistant (must have knowledge in Tally) Bill collection staff&Office boy. (Only local candidates from Kkd eligible). Send resumes greenkkd2025@gmail.com ✆ 8008483999.

WANTED ACCOUNTS ASSISTANT. Qualification: Degree, Computer knowledge & Tally must. Elite Natural Oils and Fuels Pvt. Ltd., Chendurthi, Near Kathipudi, Cont. Cell: 63044 83443.

కాకినాడలో ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్‌కు 1) సేల్స్ మేనేజర్ 2) ప్రొక్యూర్మెంట్ మేనేజర్ 3) ప్రాసెసింగ్ మేనేజర్ 4) అకౌంటెంట్ 5) ఆఫీస్ క్లర్క్స్ కావలెను. జీ: 15-35 వేలు, సంప్ర: లెన్సన్ ఫుడ్స్, ఆనందభారతి గ్రౌండ్స్ ఎదురుగా, సినిమా రోడ్, ✆ 63056 27297, Email: hr@lensunfoods.com

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

KKD: Reputed Banksలో Managersగా. Salary, Incentives, రిటైర్డ్ ఆఫీసర్స్, సీనియర్ సిటిజన్స్, హౌస్‌వైఫ్స్ కావలెను. ✆ 98487 90024.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ, ఇంటర్వ్యూ VJA, 95025 01122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+ జీతం. ✆ 96769 01122.

లైఫ్ మెడికల్ స్టోర్స్, రాజమండ్రి నందు పనిచేయుటకు క్యాషియర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, ఫార్మాసిస్టులు, ఫార్మసీ అసిస్టెంట్లు, పార్ట్‌టైమ్ స్టాఫ్, డెలివరీ బాయ్స్ కావలెను. మా బ్రాంచ్‌లు: ప్రకాష్‌నగర్, మెయిన్‌రోడ్, దేవీచౌక్ ✆ 99667 44450.

RJY, మా సంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన యువతీయువకులు కావలెను (పార్ట్ టైం/ ఫుల్ టైం). శ్రీవెన్ గ్రూప్, ✆ 93934 48888, 86390 26398.

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs.20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: రూ.15,000/-. 40 సంవత్సరాలలోపువారు మాత్రమే, Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్‌స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ. సెల్: 94909 98888.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషంట్స్‌ని, పిల్లలను చుసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ:18K. ✆ 96402 58899, 96404 68899

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజిలో అడ్మిషన్స్ కొరకు PRO's (Male/ Female) కావలెను. సంప్ర: ✆: 84650 05959.

కాకినాడలో ప్రముఖ ఫర్నిచర్ షోరూమ్ Home Comforts నందు పనిచేయుటకు ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Contact Cell: 79891 30406.

నిడదవోలు మండలం శంకరాపురంలోని దివ్యాంగుల ఆశ్రమం హృదయాలయం నందు పని చేయుటకు వంటవాళ్ళు, వార్డెన్, ఆయాలు, కేర్‌టేకర్, స్వీపర్ (ఆడవారు), అడ్మిన్ / డ్రైవర్ / వార్డెన్ (మగ) రెసిడెన్షియల్‌గా పనిచేయుటకు కావలెను. సెల్: 94409 42148, 94418 76034.

రాజమండ్రి, ప్రకాష్‌నగర్ హసిత హాస్పిటల్ నందు పనిచేయుటకు ★ PRO ★ రిసెప్షనిస్ట్ ★ ఆయాలు కావలెను. Cont: 70366 24707, 85759 55595.

గుంటూరు, కృష్ణనగర్‌లో మా ఇంట్లో వుంటూ 2 సం॥ పాపను చూసుకొనుటకు ఆడమనిషి కావలెను. Cont. Cell: 97011 22555.

మేనేజర్లు, సూపర్‌వైజర్లు, గుమస్తాలు, కావలెను. ఆఫీసు, అవుట్ డోర్ పనులకు, దేవాలయ ఆచార నియమాలు పాటించే వ్యక్తి యోగ్యత బట్టి జీతం: 25 వేలు to లక్ష బయోడేటా పంపండి. SRKBV-SBRDBD సేవా పరిషత్తు శ్రీరామ కోటిక్షేత్రమ్, వీరమ్మపార్కు గేటు ప్రక్కన భీమవరం - 534201.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మండలంలో పనిచేయుటకు ఫ్రిడ్జ్, వాషింగ్ మెషిన్, టీవీ & ఇతర హోమ్ అప్లయెన్సెస్ ప్రొడక్ట్స్ లో సేల్స్ & సర్వీస్ అనుభవం గలవారు కావలెను, కనీసం 10 సం అనుభవము గలవారు మాత్రమే apply చేయండి. Garuda Mart India Pvt. Ltd., ✆ 93640 99698, 93534 00245.

రాజమండ్రిలో అడ్వకేట్ ఆఫీస్ నందు పనిచేయుటకు స్టెనో కావలెను. మంచి జీతం, లోకల్ వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 83309 83308

రాఘవ ఆటో ఫైనాన్స్‌కు రాజమండ్రి, కాకినాడ, అమలాపురం, జగ్గంపేట, తుని, రావులపాలెంలలో బిజినెస్ & రికవరి ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 910092 7474, 90631 80344.

రామకృష్ణ టిల్లర్స్ Hyd, Vja న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల స్టాఫ్ కావలెను. భోజనం వసతి, మంచి జీతం. ✆ 94918 21122, 94916 51122.

రాజానగరం నుండి రాజమండ్రి పాలు తీసుకొని రావడానికి మనిషి కావాలి. టైమింగ్ మార్నింగ్ 5 to 6. ఈవినింగ్ 5 to 6 బైక్ ఉండాలి. 8341795849

రాజమండ్రిలో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పని చేయుటకు కనీసం 2 సం॥ల అనుభవం గల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 9515053174.

రాజమండ్రి ప్రముఖ సోలార్ పవర్‌సప్లై కంపెనీ నందు చేయుటకు ★ మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. Q: డిగ్రీ/ BBA/ MBA మంచి కమ్యూనికేషన్ స్కిల్స్. ✆ 9642807999

రాజమండ్రి, సివిల్ కన్సల్టెన్సీ ఆఫీస్‌లో పని చేయుటకు Diploma/ B.Tech Civil (1 సం॥ exp), Autocad వచ్చినవారు కావలెను. ✆ 98663 29899, 93480 64412.

శ్రీలక్ష్మి గణపతి ఎస్టేట్స్, కాకినాడలో పని చేయుటకు రిసెప్షనిస్ట్ (F) Age: 25 below మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 99664 44579.

జనప్రియ ఊరగాయలు నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Cont: జనప్రియ ఊరగాయలు, రాయుడుపాకలు, రాజమండ్రి రూరల్, Cell: 98664 08924.

కాకినాడ ప్రముఖ సోలార్ కంపెనీ మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను. జీతం: 25,000+ ఇన్సెంటివ్స్ 95732 42111, 90593 11513.

రామకృష్ణ గ్రూప్ VJA , HYD, న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+ మంచిజీతం, ఇంటర్వ్యూ: VJA, ✆ 95736 91122.

Lupin Bio Science Hyd కంపెనీకి మేనేజర్స్ & ఎగ్జిక్యూటివ్స్ లోకల్‌లో Job చేయుటకు వెంటనే కావలెను. మంచి జీతం+ TA. ✆ 8106927883.

కాకినాడ, అశోక్‌నగర్‌లో ఫంక్షన్ హాల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సూపర్‌వైజర్ కావలెను. Contact Cell: 85558 97169.

కాకినాడ, ఇంద్రపాలెం శివగారి టిఫిన్ సెంటర్ నందు సా॥ 5.30 నుండి రా.10.30 ని॥ వరకు పార్శిల్స్ కట్టుటకు పనివారు కావలెను. ✆ 9666025546.

రాజమండ్రిలో శ్రీ గిరిధారి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన ★ సీనియర్ అకౌంటెంట్ ★ సైట్ సూపర్‌వైజర్ కావలెను. Cont: 80991 91919.

ఎలక్ట్రీషియన్ మరియు ఎకౌంటెంట్ కావలెను. రాజమండ్రి లోకల్ వారు మాత్రమే. అనుభవం గలవారికి జాబ్ ఇవ్వబడును. Contact Cell: 94403 23925.

కాకినాడ, ROY చెస్ అకాడమీ నందు పనిచేయుటకు చెస్ కోచ్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Contact Cell: 62815 98466, 96036 85011.

DRIVERS

కాంపర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ॥ 25K/- కంపెనీలో హెల్పర్స్ జీ॥ 15K/- కా॥. RK ఎంటర్‌ప్రైజెస్. 9666500009/ 9666300009.

ENGINEERING

Wanted Service Engineers in East Godavari with Diploma (ECE/EEE) for Stabilizers, Mixer Grinder, Geysers, with 1 to 2yrs. Experience in Service Field and Should have Good Communication Contact: 8008102231.

SECURITY GUARDS

రాజమండ్రి, పోలవరం ప్రాజెక్ట్ దగ్గర పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 15,000/-, P.F, ESI, ఉచిత వసతి + భోజన సదుపాయం కలదు. Contact: 98665 94189, 85004 98115.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-25 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU
for Advertisement
Contact:
8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెయ్యిపై మేం చెప్పిందేమిటి.. మీరు చేస్తున్నదేమిటి?

● ఈవోపై దేవాదాయశాఖ ఉన్నతాధికారుల అసంతృప్తి

అన్నవరం: అన్నవరం దేవస్థానంలో నెయ్యి కొనుగోలుకు సంబంధించి వేదార యాతాల ఇచ్చిన ఉత్తర్వుల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఈవో సుబ్బారావుపై ఆ శాఖ ముఖ్యకార్యదర్శి హరిజవహర్‌లాల్, కమిషనర్ కె.రామచంద్రమోహన్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం వారు సమీక్ష నిర్వహించారు. సెంట్రల్ ఫుడ్ విభాగం ద్వారా కొటేషన్ పద్ధతిలో విజయ, సంగం డెయిరీల నుంచి కేజీ రూ.590కు కొనుగోలు చేస్తున్నామని ఈవో తెలిపారు. ఈ ప్రొక్యూర్‌మెంట్‌లో టెండర్ ద్వారా కొనుగోలు చేయాలని జులై 23న ఆదేశిస్తే.. అమలు చేయకుండా కొటేషన్ పద్ధతిలో ఎందుకు కొనుగోలు చేస్తున్నారని అధికారులు ప్రశ్నించారు. బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. తక్షణం టెండర్లు పిలవాలన్నారు.

రెడ్డి కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రెడ్డి కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, ఖాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (30 నవంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైలను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు 8008621414 & 9154918858 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

అపార్ట్‌మెంట్లకూ సౌరభం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రూఫ్‌టాప్‌లు అందుబాటులో లేని అపార్ట్‌మెంట్లు, గ్రూప్ హౌసింగ్, వాణిజ్య సముదాయాలకు కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్యఘర్ పథకం ద్వారా రాయితీ రహిత వర్చువల్ సోలార్ మీటరింగ్ విధానాన్ని అమల్లోకి తెచ్చింది. నగరాలు, పట్టణాల్లో బహుళ అంతస్తుల భవనాల్లో నివసించే వారికి సోలార్ ప్రాజెక్టు అమలుకు ఏపీఈపీడీసీఎల్ సంస్థ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ కేటగిరీ వినియోగదారులు ఎక్కడైనా స్థలాన్ని సమకూర్చుకుంటే.. దానిలో సోలార్ ప్యానళ్ల ఏర్పాటు చేసి, ఉత్పాదయ్యే విద్యుత్తును ఈపీడీసీఎల్ సంస్థ తీసుకుని, వీరు నివాసం ఉంటున్న బహుళ అంతస్తుల భవనాల్లో వినియోగించే విద్యుత్తు బిల్లుకు సర్దుబాటు చేయనుంది. తద్వారా ప్రతి నెలా విద్యుత్తు బిల్లుల చెల్లింపు అవసరం లేకుండా ఏర్పాటు చేస్తున్నారు. ఒక కిలోవాట్ సోలార్ ప్యానల్ ఏర్పాటుకు రూ.50 వేలు ఖర్చవుతుంది. వర్చువల్ సోలార్ మీటరింగ్ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎస్ఈ ప్రసాద్ తెలిపారు. పీఎం సూర్యఘర్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మీ కోసం

సబ్‌డివిజన్	ఫోను నంబరు
కాకినాడ టౌన్	94408 12597
సర్పవరం	94910 49804
కరప	94408 12598
సామర్లకోట	94408 12600
పిఠాపురం	94408 12599
ప్రత్తిపాడు	94910 49805
జగ్గంపేట	94408 12608
తుని	94408 12610

రిజిస్ట్రేషన్ ఇలా : https://pmsuryaghar.gov.in. వెబ్‌సైట్‌లో లాగిన్ అయ్యి, కన్స్యూమర్ లాగిన్‌లో నా సబ్సిడీ ఆప్షన్ ఎంచుకుని వర్చువల్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఏడు దశల్లో అవసరమైన వివరాలు నమోదు చేసుకోవచ్చు. వెండర్‌ను ఎంపిక చేసుకోవచ్చు. దరఖాస్తు రుసుం, ఇతర వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. టోల్‌ఫ్రీ నంబరు 1912ను సంప్రదించాలి.

నగరంలో 'రాజు వెడ్స్ రాంబాయి' సందడి

ఇటీవల విడుదలై ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందుతున్న 'రాజు వెడ్స్ రాంబాయి' చిత్ర బృందం శనివారం రాజమహేంద్రవరంలో సందడి చేసింది. ఊర్వశి థియేటర్‌లో ఉదయం చిత్ర కథానాయకుడు అఖిల్, కథానాయిక తేజస్విరావ్ తదితరులు ప్రేక్షకులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా చిత్రంలోని ఓ పాటకు నృత్యం చేసి, అలరించారు. -న్యూస్‌టుడే, వీఎల్ రోడ్డు

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (రకంవారీగా)	ధర (రూపాయల్లో)
కొత్తకాయ పండు (వెయ్యికాయలు)	18,000
పాతకాయ గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ గండేరా	28,000
గటగట	26,000
పచ్చి కాయ (వెయ్యికాయలు)	15,000-16,000
కొత్త (ముద్దు) కాయ	14,000-15,000
కొబ్బరినూనె 15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్‌లో ధరలు..

వెంకోబ్ చికెన్ ధర కిలో రూపాయల్లో

ఫారంకోడి	113-00
బ్రాయిలర్ లైవ్	140-00
డ్రెస్డ్	203-00
స్కిన్‌లెస్	231-00

పెంపుడు శునకానికి మత్తు బిస్కెట్లు తినిపించి..

● కారు, ల్యాప్‌టాప్ తస్కరించి పరారైన చోరులు

కాజులూరు, న్యూస్‌టుడే: కాజులూరు మండలం గొల్లపాలెంలో దొంగలు వినూత్నంగా చోరీకి పాల్పడ్డారు. తాళం వేసి ఉన్న ఇంట్లో పెంపుడుకుక్క ఉందని గ్రహించి దానికి మత్తుమందు కలిపిన బిస్కెట్లు వేసి అది స్పృహ కోల్పోయిన తర్వాత హస్తలాఘవం ప్రదర్శించారు. ఇంటిలోని ల్యాప్‌టాప్, ఆవరణలో నిలిపిన కారుతో పరారయ్యారు. ఎస్సై మోహన్‌కుమార్, స్థానికుల వివరాల ప్రకారం.. గొల్లపాలెం గ్రామానికి చెందిన నేతి భగవాన్ ఇంటికి మరమ్మతులు చేయించే క్రమంలో పక్క ఇంట్లో ఉంటున్నారు. శుక్రవారం అర్ధరాత్రి పన్నెండు గంటల తరవాత ఆ ఇంట్లో చోరీకి వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు పెంపుడు శునకాన్ని చూసి దానికి మత్తుమందు కలిపిన బిస్కెట్లు అందించారు. అది మత్తులోకి జారుకున్న తర్వాత గేటు తాళాలు పగలగొట్టి లోనికి చొరబడ్డారు. ఇంటి తాళాలు తెరిచి చూడగా విలువైన వస్తువులేవీ కనిపించలేదు. దీంతో ల్యాప్‌టాప్‌ను అందుకుని ఆవరణలోని హ్యుండాయ్ వెన్యూ కారుతో ఉడాయించారు. తెల్లవారుజామున చోరీ జరిగినట్లు గ్రహించిన భగవాన్ పోలీసులకు సమాచారం అందించడంతో క్లూస్ సీఐ పి.శ్రీనివాస్, ఎస్సై ఎం.మోహన్‌కుమార్ సిబ్బందితో కలిసి ఆధారాలు సేకరించారు. పెంపుడు శునకాన్ని పశు వైద్యులు పరీక్షించారు. ఎస్సై మోహన్‌కుమార్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్పృహ కోల్పోయిన పెంపుడు శునకం

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశివాణి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ప్రెస్ డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - సా॥ 7
హ్యాష్ ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

aha@eenadu.in

ఆహా! .. ఏమి రుచి

చలికాలం లంచ్‌బాక్స్‌లో తెచ్చుకునే రోజువారీ కూరలు చల్లారిపోయి చప్పగా ఉంటాయి. కాబట్టి పెద్దగా నచ్చవు. అలా మొక్కుబడిగా తినడం కష్టమే కదూ! మరేం చేయాలంటారా.. వేడి చేసుకునే అవకాశం లేకపోయినా.. కొంచెం కారంగా, స్పైసీగా ఉంటే ఈ రెసిపీలు ప్రయత్నించండి. నోటికి హితవుగా ఉంటాయి.

చలికాలం.. కారం కారంగా..

ఉలవచారు కోడి కూర

ఉలవచారును ఇష్టపడని తెలుగువాళ్లుండరు. అది కోడి కూరతో జతకట్టిందనుకోండి.. ఆ ప్రత్యేక రుచిని వర్ణించడానికి మాటలు చాలవు.. ఆస్వాదించి ఆనందించాల్సిందే!

కావలసినవి: నాటుకోడి మాంసం - అర కిలో, ఉలవలు- 100 గ్రా, ఉప్పు- తగినంత, ఉల్లిపాయలు- 2, పచ్చిమిర్చి- 4, ధనియాల పొడి, నెయ్యి, అల్లం-వెల్లుల్లి పేస్ట్- టేబుల్ స్పూన్, గరంమసాలా, కారం, పసుపు, ఆవాలు - స్పూన్ చొప్పున, కరివేపాకు - 2 రెబ్బలు, ఎండుమిర్చి- 2, చింతపండు- నిమ్మకాయంత, నూనె - 3 టేబుల్ స్పూన్లు

తయారీ: ఉలవలను ఉడికించి ఉలవనీళ్లు సిద్ధం చేసుకోవాలి. చింతపండు నానబెట్టాలి. ఉల్లిపాయలను సన్నగా తరగాలి. చికెన్‌ను శుభ్రం చేసి, అల్లం-వెల్లుల్లి పేస్టు, పసుపు, ఉప్పు వేసి కలిపి పావు గంట పక్కనుంచాలి. కుక్కర్లో నూనె వేడి చేసి.. ఆవాలు, కరివేపాకు, ఎండు మిర్చిలతో తాలింపు వేయాలి. అవి వేగాక.. ఉల్లి తరుగు జోడించి బంగారురంగులోకి మారే వరకూ వేయించాలి. అందులో సగానికి చీల్చిన పచ్చిమిర్చి, మ్యారినేట్ చేసిన కోడిమాంసం వేసి ఎక్కువ సెగ మీద వేయించాలి. కారం, ధనియాల పొడి, గరం మసాలా వేసి బాగా కలపాలి. ఇప్పుడు ఉలవనీళ్లు, చింతపండు పులుసు జతచేయాలి. మూతపెట్టి రెండు విజిల్స్ వచ్చే వరకూ ఉడికించాలి. వెయిట్ తీసి.. మరో పది నిమిషాలు సన్నసెగ మీదుంచాలి. దగ్గరపడ్డాక దించేసి.. కొత్తిమీర చల్లాలి. ఇందులో ప్రోటీన్లు అధికం. రెండు విభిన్న రుచుల కలయికతో తయారయ్యే ఈ కొత్త వెరైటీ వారాంతంలో చేస్తే కుటుంబమంతా సంతోషంగా ఆరగించవచ్చు. అన్నానికి బదులు జొన్నరొట్టెతో తింటే గ్రామీణ రుచి గుర్తుకొస్తుంది. పండుగ సందర్భాల్లో మట్టికుండలో వండితే ప్రత్యేకంగా కనిపిస్తుంది. నాటుకోడి అదిరిపోతుంది. అది అందుబాటులో లేకుంటే బాయిలర్ కోడితోనూ చేయొచ్చు.

షెఫ్ స్పెషల్

– శ్రీదేవి, హోటల్ మేనేజ్‌మెంట్ నిపుణురాలు

బ్రోకలీ కొబ్బరి కూర

కావలసినవి: బ్రోకలీ - ఒకటి, కొబ్బరి తురుము - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, కారం - ఒకటిన్నర స్పూన్, కొబ్బరి పాలు - కప్పు, నూనె - 3 టేబుల్ స్పూన్లు, ఉల్లి తరుగు - అర కప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద - స్పూన్, కర్రీ పౌడర్ - స్పూన్, మిరియాలు, జీలకర్ర పొడులు - ముప్పావు స్పూన్ చొప్పున

తయారీ: బ్రోకలీని కడిగి, చిన్న పూలుగా తుంచి పక్కనుంచాలి. ప్యాన్‌లో నూనె వేడయ్యాక.. ఉల్లి తరుగును వేయించాలి. అది లేత గోధుమరంగులోకి మారాక.. అల్లం వెల్లుల్లి ముద్ద, కర్రీ పౌడర్, మిరియాలు, జీలకర్ర పొడులు వేసి.. అడుగంటకుండా కలియతిప్పుతూనే ఉండాలి. మంచి వాసన వస్తుండగా.. బ్రోకలీ పూలు జోడించి మూత పెట్టాలి. మధ్యమధ్యలో కలియబెడుతూ చక్కగా వేగనివ్వాలి. ఇందుకు ఏడెనిమిది నిమిషాలు పడుతుంది. ముక్కలు మెత్తగా అయ్యాక.. కొబ్బరి తురుము, కొబ్బరిపాలు, కారం, ఉప్పు జతచేసి ఉడికించాలి. ఇంకో రెండు నిమిషాలయ్యాక.. సెగ తీసేస్తే సరిపోతుంది.

షాహీ పనీర్

కావలసినవి: పనీర్ - 200 గ్రాములు, పెరుగు - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, ఉల్లి తరుగు - అర కప్పు, జీడిపప్పులు - 2 టేబుల్ స్పూన్లు, బాదం, గుమ్మడి గింజలు - టేబుల్ స్పూన్ చొప్పున, అల్లం - అంగుళం ముక్క, వెల్లుల్లి - 4 రెబ్బలు, నెయ్యి - 3 టేబుల్ స్పూన్లు, పంచదార, ధనియాల పొడి - స్పూన్ చొప్పున, మిరియాల పొడి, గరం మసాలా, కారం, షాజీరా - అర స్పూన్ చొప్పున, యాలకుల పొడి - పావు స్పూన్, కుంకుమపువ్వు - కొద్దిగా, హెవీ క్రీమ్ - టేబుల్ స్పూన్, బిర్యానీ ఆకు - 1, లవంగాలు - 3, నల్ల, ఆకుపచ్చ యాలకులు - 2 చొప్పున, దాల్చినచెక్క - అంగుళం ముక్క, రోజ్ వాటర్ - 2 స్పూన్లు, కొత్తిమీర తరుగు - గుప్పెడు

తయారీ: పనీర్‌ను అంగుళమంత ముక్కలుగా కోయాలి. ఉల్లి తరుగులో కొన్ని నీళ్లు, బాదం, గుమ్మడి, జీడిపప్పులు, అల్లం వెల్లుల్లి తరుగు వేసి ఏడెనిమిది నిమిషాలు ఉడికించాలి. చల్లారాక గ్రైండ్ చేయాలి. పెరుగును గిలకొట్టి పక్కనుంచాలి. ప్యాన్‌లో నెయ్యి వేడయ్యాక.. దాల్చినచెక్క, బిర్యానీ ఆకు, యాలకులు, లవంగాలు.. అవి వేగాక.. ఉల్లి మిశ్రమం జోడించాలి. అది లేత గోధుమ రంగులోకి మారాక.. మిరియాల పొడి, గరం మసాలా, కారం, ధనియాల పొడి, పంచదార, గిలకొట్టిన పెరుగు చేర్చాలి. పది నుంచి పన్నెండు నిమిషాలు ఉడకనివ్వాలి. కుంకుమపువ్వు, దంచిన యాలకులు, పనీర్ క్యూబ్స్, క్రీమ్ జతచేసి కలియతిప్పాలి. ఆ నిమిషం తర్వాత దించేసి.. రోజ్ వాటర్, కొత్తిమీర చల్లితే ఘుమఘుమలాడే 'షాహీ పనీర్' తయారైపోతుంది.

కశ్మీరీ దమ్ ఆలూ

కావలసినవి: బేబీ పొటాటోలు - అర కిలో, కశ్మీరీ కారం - టేబుల్ స్పూన్, ఉప్పు - రుచికి తగినంత, సోంపు, షాజీరా పొడులు - టేబుల్ స్పూన్ చొప్పున, పసుపు, డ్రై జింజర్ పౌడర్ - అర స్పూన్ చొప్పున, దాల్చినచెక్క - అంగుళం ముక్క, మిరియాలు - 10, లవంగాలు - 3, యాలకులు - 2, చిక్కటి పెరుగు - ముప్పావు కప్పు, నూనె - 5 టేబుల్ స్పూన్లు

తయారీ: బంగాళదుంపల్లో కాస్త ఉప్పు వేసి ఉడికించాలి. చల్లారాక పొట్టు తీసి, ఫోర్క్‌తో అక్కడక్కడా గాట్లు పెట్టి పక్కనుంచాలి. పెరుగును బాగా గిలకొట్టి.. అందులో కారం కలపాలి. మిరియాలు, లవంగాలు, యాలకులను మెత్తగా నూరాలి. కడాయిలో 3 టేబుల్ స్పూన్ల నూనె వేడిచేసి.. దుంపలను బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అరకిలోకి సుమారుగా 20 వరకూ వస్తాయి కాబట్టి రెండుమూడు విడతల్లో అన్నీ వేగుతాయి. ప్యాన్‌లో మిగిలిన నూనె పోసి.. దాల్చినచెక్క, సోంపు, షాజీరా ఒక్కొక్కటిగా వేయాలి. అవి వేగాక.. పెరుగు జోడించి కలియతిప్పు తుండాలి. అందులో పసుపు, మిరియాలు, యాలకులు, లవంగాల పొడి, బీబే పొటాటోలు, ఉప్పు, డ్రై జింజర్ పౌడర్ జతచేసి కలపాలి. మూత పెట్టి సన్నసెగ మీద సుమారు పది నిమిషాలు ఉడికించాలి. దించేసి కాస్త సోంపు పైన చల్లితే.. 'కశ్మీరీ దమ్ ఆలూ' సిద్ధమైపోతుంది.

మష్రూమ్ మసాలా

కావలసినవి: పుట్టగొడుగులు - అర కిలో, పచ్చి బఠాణీలు, ఉల్లి తరుగు, టొమాటోగుజ్జు - కప్పు చొప్పున, ఉప్పు - రుచికి తగినంత, నూనె - 2 టేబుల్ స్పూన్లు, జీలకర్ర - స్పూన్, అల్లం ముద్ద, వెల్లుల్లి ముద్ద, కసూరీ మేథీ, నిమ్మరసం - టేబుల్ స్పూన్ చొప్పున, ధనియాల పొడి - ఒకటిన్నర స్పూన్లు, కారం - స్పూన్, పచ్చిమిర్చి - 2, గరం మసాలా, పసుపు - అర స్పూన్ చొప్పున, కొత్తిమీర తరుగు - పావు కప్పు

తయారీ: బఠాణీలను ఉడికించి అందులో నీళ్లు వార్చేయాలి. పుట్టగొడుగుల్ని కడిగి.. ముక్కలుగా తరిగి ఉంచాలి. ప్యాన్‌లో నూనె వేడిచేసి జీలకర్రను వేయించాలి. అవి వేగాక.. ఉల్లితరుగును లేత గోధుమ రంగులోకి మారే వరకూ వేగనివ్వాలి. అందులో అల్లం, వెల్లుల్లి ముద్దలు, పచ్చిమిర్చి ముక్కలు చేర్చాలి. పచ్చి వాసన పోయాక.. టొమాటో గుజ్జు, పసుపు, ఉప్పు జోడించి మూత పెట్టాలి. పది నిమిషాల తర్వాత పుట్టగొడుగులు, కప్పు నీళ్లు, ఉడికించిన బఠాణీలు, కారం, ధనియాల పొడి, గరం మసాలా జోడించి.. పది నుంచి పన్నెండు నిమిషాలు ఉడికించాలి. చివర్లో కసూరీ మేథీ, నిమ్మరసం, కొత్తిమీర వేసి కొన్ని క్షణాలుంచి.. దించేయాలి. అంతే.. రుచికరమైన 'మష్రూమ్ మసాలా' రెడీ అయినట్లే.

రుచీ ఆరోగ్యాల అవకాడో డిప్

పాఠకవంట

అవకాడో మంచి పోషకాహారం. ఇది రక్తపోటును, కొలెస్ట్రాల్ స్థాయిని క్రమబద్ధంగా ఉంచుతుంది. దీంతో కూర, పచ్చడి, పరోటా, మిఠాయి.. ఇలా ఏదైనా చేయొచ్చు. అవకాడో డిప్ చేశారంటే పిల్లలకు బాగా నచ్చేస్తుంది...



ఇందుకోసం పండిన అవకాడోలు- రెండు, క్యాప్సికం, టొమాటో, ఉల్లిపాయ- ఒక్కొకటి, చిల్లీఫ్లేక్స్, మిరియాల పొడి- స్పూన్, ఉప్పు- తగినంత, జీలకర్ర పొడి- అరస్పూన్, నిమ్మరసం- 2 స్పూన్లు, కొత్తిమీర తరుగు- గుప్పెడు చొప్పున తీసుకోవాలి.

ఎలా చేయాలంటే... టొమాటో, ఉల్లిపాయ, క్యాప్సికంలను చిన్న ముక్కలుగా కోసుకోవాలి. అవకాడోల్లో గింజలను తీసేసి.. మెత్తగా మెదపాలి. ఈ అవకాడో గుజ్జులో టొమాటో, ఉల్లి, క్యాప్సికం ముక్కలు, కొత్తిమీర, నిమ్మరసం, జీలకర్ర, మిర్యాల పొడులు, ఉప్పు, చిల్లీ ఫ్లేక్స్ వేసి బాగా కలపాలి. అంతే.. అవకాడో డిప్ రెడీ. అతి సులభంగా తయారయ్యే ఈ డిప్ బ్రెడ్‌స్లైసుల్లోకి చాలా బాగుంటుంది. దీన్ని పిల్లలూ పెద్దలూ అందరూ ఇష్టపడతారు. దీంతో ఆలూచిప్స్ తింటే సూపర్ టేస్టీగా ఉంటాయి. అవకాడో రుచే కాదు ఆరోగ్యం కూడా. దీన్ని ఎప్పటి కప్పుడు తాజాగా చేసుకోవాలి. కొన్ని గంటలు నిలువుంచినా రంగు మారిపోతుంది.

– ఆర్.వి. రక్ష, చెన్నై

కొత్త వంటకం కనిపెట్టేశా!

బ్యాచిలర్స్ కిచెన్

నేను ఎంసీఏ చదువుతున్నప్పుడు.. ఇంకో ఇద్దరితో కలిసి దిల్‌సుఖ్‌నగర్‌లో అద్దెకు ఉండేవాడిని. పనులు ముగ్గురం సమానంగా పంచుకునేవాళ్లం. రాజేశ్‌ది వంటపని. తనకు తెలిసింది రెండు మూడు వంటకాలే. అవే మళ్లీ మళ్లీ చేసేవాడు. పైగా చాలాసార్లు నూడుల్స్‌తో సరిపెట్టేవాడు. ఒక ఆదివారం వాళ్లిద్దరూ బయటికెళ్లారు. మధ్యాహ్నమైనా రాలేదు. ఆకలి దంచేస్తోంది.. త్వరగా రమ్మని ఫోన్ చేస్తే.. వచ్చాక చేస్తాలే- అన్నాడు. నాకు బాగా కోపమొచ్చేసి.. నేనే ఏదో ఒకటి చేయాలని నిశ్చయించేసుకుని.. వెంటనే కిచెన్‌లో దూరిపోయాను. అక్కడ ఏమేం ఉన్నాయో క్షణంలో పరిశీలించా. అమ్మను తలచుకొని పని మొదలుపెట్టా. ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, టొమాటోలు షేప్‌లెస్‌గా అయితేనేం... చకచకా కట్ చేశా. కుక్కర్‌లో కొంచెం నూనె వేశా. ముందు పోపు గింజలు, తర్వాత ఉల్లి, మిర్చి, టొమాటో ముక్కలు వేశా. స్టవ్ పక్కన అల్లం-వెల్లుల్లి డబ్బా కనిపిస్తే.. అది కొంచెం వేసేశా. ఉప్పు, బిర్యానీ మసాలా, గరంమసాలా.. ఉన్న పొడులన్నీ కొద్దికొద్దిగా చల్లాను. పసుపు వేస్తారో లేదో తెలీదు కానీ.. కొంచెం కలర్‌ఫుల్‌గా ఉంటుందిగా నష్టమేముందని అది కూడా వేసేశా.

బియ్యం కడిగేలోపు... ఇవన్నీ మాడిపోతాయేమో అనిపించి టక్కున స్టవ్వు కట్టేసి బియ్యం కడిగి.. అందులో జోడించా. నీళ్ల లెక్క తెలీదు. తక్కువైతే ఉడకవు కదాని గబగబా మూడు గ్లాసులు పోసి మూత పెట్టేశా. ఇక మూడు విజిల్స్ వచ్చేదాకా మొబైల్ జోలికెళ్ళాడా వెళ్లలేదు. నాలుగో విజిల్ రాకముందే స్టవ్వు కట్టేశాను. వెయిట్ తీసి.. కుక్కర్ తెరిస్తే.. వాసన భలే ఘుమఘుమలాడిపోయింది. కొంచెం కొత్తిమీర వేసి.. పళ్లెంలో వడ్డించుకున్నా. మెత్తగా ఉడికితేనేం.. పది పచ్చిమిర్చిలు వేశా కదా.. కారంకారంగా టేస్ట్ అద్దిరిపోయింది. ఇంకేం.. ఫుల్లుగా లాగించేశా. కాసేపయ్యాక వాళ్లిద్దరూ వచ్చారు. నేను వంట చేశానంటే ఆశ్చర్యపోయారు. తిని 'సూపర్‌గా ఉందిరా మామా.. ఇంతకీ ఇదేం వంటకం?' అన్నారు. నేను నవ్వి.. 'కొత్త వంటకం.. బ్యాచిలర్స్ మిర్చి మసాలా రైస్' అన్నాను. ఆరోజు నుంచీ 'నూడుల్స్ ఏం తింటాం కానీ.. మిర్చిమసాలా రైస్ చెయ్యరా' అనేవాళ్లిద్దరూ.

– అలువాల నాగరాజు, వరంగల్

చిన్నారుల్లో వ్యక్తిత్వ వికాసానికి 'గోదావరి బాలోత్సవం': మంత్రి దుర్గేష్

శ్యామలాసెంటర్: చిన్నారుల్లో సృజనాత్మకత, వ్యక్తిత్వ వికాసానికి 'గోదావరి బాలోత్సవం' దోహదపడుతుందని పర్యాటక, సాంస్కృతిక శాఖామంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాజమహేంద్రవరంలోని ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాలలో గోదావరి బాలోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థిలో సృజనాత్మకత ఉంటుందని దానిని వెలికితీయాల్సిన బాధ్యత తల్లిదండ్రులు తర్వాత ఉపాధ్యాయులదేనన్నారు. పిల్లలకు చిన్ననాటి నుంచే కళలు, సాంస్కృతిక కార్యకలాపాలపై మక్కువ చూపేలా శ్రద్ధ చూపాలన్నారు. ప్రైవేటు, ప్రభుత్వ విద్యార్థులను ఒకచోటకు చేర్చి వారి మధ్య బృంద చర్చలు నిర్వహించటం వల్ల స్నేహభావం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి మాట్లాడుతూ ప్రస్తుత విద్యావిధానంలో మూసతత్వం వల్ల ఎక్కువ మార్కులు సాధించడమే విద్యార్థి ప్రతిభకు గీటురాయిగా మారిపోయిందన్నారు. దీనివల్ల వారి జ్ఞాపకశక్తికి ఇస్తున్న ప్రాధాన్యం మిగిలిన అంశాలకు ఇవ్వకపోవటం సరికాదన్నారు. తొలుత బాలోత్సవం థీమ్ సాంగ్‌ను మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు. నాట్యాచారి సప్పా దుర్గాప్రసాద్, తిరుమల విద్యాసంస్థల అధినేత నున్న తిరుమలరావు, ఎస్వీ కృష్ణకుమార్, డీఎస్ఈవో కె.వాసుదేవరావు, ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ తిరుపణ్యం, ఎల్ఐసీ మేనేజర్ సత్యనారాయణ సాహు, బాలోత్సవం సెక్రటరీ పి.తులసి, నిర్వాహకులు టి.క్రాంతికుమార్, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరి బాలోత్సవం థీమ్‌సాంగ్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి కందుల దుర్గేష్ తదితరులు

అధికలోడు ఆపై అతివేగం

జాతీయరహదారిపై అతివేగంగా వెళ్తున్న టిప్పర్

ధవళేశ్వరం, మోరంపూడి, న్యూస్‌టుడే: ఇసుక తరలించే టిప్పర్లు అధికలోడ్ వేసుకొని వేగంగా జాతీయరహదారులు మొదలు జనసంచారాల్లోనూ దూసుకువెళ్తున్నాయి. వీటి కారణంగా నిత్యం ఏదో ఒక చోట ప్రమాదాలు జరుగుతున్నాయి. ధవళేశ్వరం పరిధిలో గాయత్రీ ఇసుక ర్యాంపుల నుంచి పరిమితికి మించి నిబంధనలకు విరుద్ధంగా లారీపైవరకు ఇసుక లోడ్ చేస్తున్నారు. అక్కడ నుంచి ఐఎల్‌టీడీ కూడలి, బాలాజీపేట మీదుగా రేయింబవళ్లు జాతీయ రహదారిపైకి రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ధవళేశ్వరం కాయర్‌బోర్డు ఎదురుగా, బాలాజీపేట, బొమ్మూరు, రాజవోలు ప్రాంతాల్లో రహదారులు పాడై పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. రద్దీ ప్రాంతాల్లో సైతం అతివేగంగా రాకపోకలు సాగిస్తుండడంతో వాహనచోదకులు భయాందోళనలకు గురవుతున్నారు. నియంత్రించాల్సిన సంబంధిత శాఖ అధికారులు కన్నెత్తి చూడడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిబంధనలు ఇవి

రవాణాశాఖ నిబంధనల ప్రకారం 12 టైర్ల లారీ 20 టన్నులు, 10 టైర్లలారీ 16 టన్నుల సామర్థ్యం వరకు లోడ్ చేసుకోవచ్చు. కానీ డబ్బు ఆశతో వాహన యజమానులు పరిమితికి మించి లోడ్‌చేస్తున్నారు. 20 టన్నులు వేయాల్సిన చోట 45 టన్నులు మించి నింపుతున్నారు. వాస్తవానికి 20 టన్నులు సామర్థ్యం కలిగిన లారీ 30-40 కి.మీ వేగంతో మాత్రమే ప్రయాణించాలి. కానీ 45 టన్నులు పైగా వేసుకొని 50-60 కి.మీ వేగంతో జాతీయ రహదారులు, రద్దీ రోడ్లపైన దూసుకుపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనచోదకులు కోరుతున్నారు.

దేశాభివృద్ధిలో మహిళలు భాగస్వాములు కావాలి: ఎంపీ పురందేశ్వరి

అనపర్తి గ్రామీణం: ప్రపంచంలో మూడో ఆర్థిక శక్తిగా భారత్ ఎదగాలంటే మహిళా శక్తి దేశాభివృద్ధిలో భాగస్వామి కావాలని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు. రామవరంలోని శనివారం నిర్వహించిన ఆత్మనిర్భర్ భారత్ మహిళా సమ్మేళనంలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. స్వదేశీ వస్తువులనే వాడాలని, చేతివృత్తుల కళాకారులు, రైతులను ప్రోత్సహించాలని కోరారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వదేశీ జీవన విధానం రావాలని, ఆ దిశగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు, జిల్లా భాజపా అధ్యక్షుడు పి.నాగేంద్ర, రాష్ట్ర ఆత్మనిర్భర్ భారత్ కమిటీ కన్వీనర్ కల్యాణ చక్రవర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎస్‌కే రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ పురందేశ్వరి నేతలు, కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. డిసెంబరు 25న నిర్వహించే వాజ్‌పేయీ జయంతి వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు.

ఎంపీ పురందేశ్వరిని గజమాలతో సన్మానిస్తున్న మహిళా నేతలు, చిత్రంలో ఎమ్మెల్యే నల్లమిల్లి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు

బాలికల విభాగంలో తూర్పుగోదావరి జట్టు

ముగిసిన రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలు

పొదలకూరు, న్యూస్‌టుడే: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని పొదలకూరు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న 69వ రాష్ట్ర రగ్బీ పోటీలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలైన వారికి పతకాలు, కప్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగతంగా దేశంలో గుర్తింపు తెచ్చేది చదువు, క్రీడలేనన్నారు. అనంతరం మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన బాలబాలికల జట్లకు రూ.12,000, రూ.8,000, రూ.5,000, రూ.5,000 చొప్పున సొంత నిధులు రూ.60,000లు అందజేశారు. కాగా బాలుర విభాగంలో నెల్లూరు(ప్రథమ), ఒంగోలు (ద్వితీయ), చిత్తూరు(తృతీయ), తూర్పుగోదావరి(నాలుగో)జట్లు వరుస స్థానాలు దక్కించుకున్నాయి. బాలికల విభాగంలో తూర్పు గోదావరి (ప్రథమ), గుంటూరు (ద్వితీయ), నెల్లూరు (తృతీయ), అనంతపురం (నాలుగో) జట్లు విజేతలుగా నిలిచాయి. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మస్తాన్‌బాబు, వెంకటరత్నంనాయుడు, టోర్నమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి పి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్ అయిన పశ్చిమగోదావరి జిల్లా, దేవరపల్లి మండలం, గౌరిపట్నం గ్రామం కాపురస్తులు **కొర్లపాటి సతీష్ గారి భార్య శ్రీమతి ప్రత్యూష దేవి** గారు ఇచ్చిన సంజాయిషీ పై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

దిగువ షెడ్యులు ఆస్థి తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి అర్బన్, వెంకటేశ్వరనగర్ వాకర్స్ వీధి, డి.బి.వి.రాజు ఎన్‌క్లేవ్, ప్లాట్ నెం.103 కాపురస్తులు **బోను (లేటు) వరహ శేషగిరిరావు** గారి భార్య **వీర రామలక్ష్మి** (వయస్సు 45 సం॥లు), **బోను నాగ సత్యలాస్య శ్రీ** (వయస్సు 16 సం॥లు) మైనరు, **బోను ద్యుతిశ్రీ చాయ** (వయస్సు 12సం॥లు) మైనరు మరియు **బోను శ్రీ సత్య సాయి చరిత్** (వయస్సు 9 సం॥లు) మైనరు వీరికి గల ఆస్థి **ఆనాల వెంకట అప్పారావు** రోడ్డు, డోర్ నెం. 54-6-13, ఫ్లాట్ నెం.32రు లో చ.గ. 267లు వీరి సంపూర్ణ హక్కుభుక్తములలో కలిగి యున్నదని చెప్పియున్నారు. అందువలన మా క్లయింటు ది. 27-11-2025వ తేదీ గల క్రయ అగ్రిమెంటు వ్రాయించుకొని యున్నారు.

కావున ఈ ప్రకటన ద్వారా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, షెడ్యూలు ఆస్తిపై ఎవరికైనా అభ్యంతరములు ఉన్నచో మరియు తనఖాలు, కోర్టు దావాలు, బ్యాంకు లోనులు, వారసత్వపు హక్కులు గానీ, ఏ ఇతర అభ్యంతరములు వున్నయెడల ఈ ప్రకటన నుండి 7 రోజులలో వారి అభ్యంతరములను వ్రాతపూర్వకముగా తగిన ఆధారములతో ఒరిజినల్ పేపర్లతో ఈ క్రింది అడ్రస్‌కి తెలియపరచవలెను. గడువు తేదీ లోపు ఏవిధమైన అభ్యంతరములు రానియెడల నా క్లయింటు పైన తెలిపిన ఆస్తి నిప్పేచి ఆస్తి అని రిజిస్ట్రేషన్ చేయించుకొందురని తెలియజేయడమైనది.

షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం Sub Registryలో చేరిన రాజమండ్రి మునిసిపల్ ఏరియాలోని, ఏ.వి.అప్పారావు రోడ్ లోని ఆర్.యస్.నెం.248 పూరా AC.8-88 భూమిని శీలా మల్లికార్జునరావు వగైరాలు ఇండ్ల స్థలములు వేయగా, వాటిలో ప్లాట్ నెం.32 చదరపు గజములు 284 1/4 నుండి రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పొరేషన్ వారికి 17 చదరపు గజములు రోడ్ విస్తీర్ణం డ్రైన్ వగైరాలకు గిఫ్ట్‌డీడ్ చేయగా మిగిలిన 267 చదరపు గజములు ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** 50.1 ఫీట్ సూర్యెడ్డి రాంబాబు గారి ఇల్లు డోర్ నెం.54-6-14; **దక్షిణం:** 47 ఫీట్ ఏ.వి.అప్పారావు రోడ్; **పడమర:** 54 ఫీట్ ప్లాట్ నెం.31 డోర్ నెం.54-6-12 గల గ్రూప్ హౌస్; **ఉత్తరం:** 46.6 ఫీట్ ప్లాట్ నెం.28 డోర్ నెం. 54-5-07 గల ఇల్లు;

పై హద్దుల మధ్యగల 267 చదరపు గజముల స్థలం ఇందలి ఈజుమెంటు హక్కులతో సహా.

ఆత్కూరి సత్యనారాయణ, అడ్వకేట్,

కొవ్వూరు, తూ॥గో॥జిల్లా, ఆంధ్రప్రదేశ్, సెల్: 98498 47197.

రాష్ట్ర సుభిక్షానికి పూజలు

అనపర్తి గ్రామీణం: రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని పెడపర్తిలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో 41 రోజులు పూజలు నిర్వహిస్తున్నట్లు సభాపతి అయ్యన్నపాత్రుడు తెలిపారు. చండీయాగం, రుద్రయాగం, నవగ్రహ యాగాల్లో శనివారం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. స్వామివారి, అమ్మవార్ల రథోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామోత్సవం కనులపండువగా సాగింది. అక్టోబరు 31న ప్రారంభమైన ప్రత్యేక పూజలు డిసెంబరు 10 వరకు కొనసాగుతాయని నిర్వాహకులు చెప్పారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కూడా పూజలు నిర్వహించారు.

మాట్లాడుతున్న సభాపతి అయ్యన్నపాత్రుడు, చిత్రంలో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

ద్విచక్రవాహనంపై తీర్థయాత్ర

దేశంలోని 12 జ్యోతిర్లింగాలను దర్శించుకునేందుకు ఓ యువకుడు బైక్ యాత్ర చేపట్టారు. రాజస్థాన్‌కు చెందిన బాబూలాల్ మీరా జీఎస్టీకి సంబంధించిన విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. జ్యోతిర్లింగాలను దర్శించుకోవాలనే సంకల్పంతో ద్విచక్ర వాహనంపై ఈ నెల 2న ఇంటి నుంచి బయలుదేరారు. తొలుత ఉజ్జయిని మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్‌ను దర్శించుకున్నారు. శ్రీశైలం మల్లిఖార్జున స్వామిని దర్శించుకునేందుకు శనివారం రాజమహేంద్రవరం చేరుకున్నారు. ఈ సందర్భంగా న్యూస్‌టుడేతో మాట్లాడుతూ ఒక్కొక్క జ్యోతిర్లింగాన్ని దర్శించుకుని, చివరిగా గుజరాత్‌లోని సోమనాథ్‌కు చేరతానని వివరించారు.

– న్యూస్‌టుడే, శ్యామలా సెంటర్

బాబూలాల్ మీరా

పురపాలిక ఆదాయానికి నష్టం కలిగించిన..

● గత కమిషనర్, ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు

కొవ్వూరు పట్టణం: కొవ్వూరు పురపాలక సంఘం ఆదాయానికి నష్టం కలిగించారన్న ఆరోపణలపై గత కమిషనర్, నలుగురు ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలకు ఆదేశిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. 2015-16 ఆర్థిక సంవత్సరంలో కొవ్వూరు పట్టణంలోని రోడ్ మార్జిన్‌లో జరిగే రోజువారీ, వారపు సంతకు వేలం పాట నిర్వహణ, నిర్ధరణలో అవకతవలకు పాల్పడం ద్వారా పురపాలక సంఘం ఆదాయానికి నష్టం కలిగించిన అప్పటి కమిషనర్ టి.నాగేంద్రకుమార్, మేనేజర్ బి.శ్రీధర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టరు పి.సాయిబాబు, జూనియర్ అసిస్టెంట్లు యు.వి.నూకాంబిక, మీసాల హరనాథ్‌లపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీరంతా 15 రోజుల్లోగా సంజాయిషీ ఇవ్వాలని పేర్కొన్నారు. నాగేంద్రకుమార్ ప్రస్తుతం మహా విశాఖ నగర పాలక సంస్థలో సూపరింటెండెంట్ హోదాలో పని చేస్తున్నారు. మేనేజర్ శ్రీధర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సాయిబాబు ఉద్యోగ విరమణ చేశారు. మిగిలిన ఉద్యోగులిద్దరు వేర్వేరు ప్రాంతాల్లో పని చేస్తున్నారు.

తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశాలకు ఏర్పాట్లు

కలెక్టరేట్ (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: విద్యాశాఖ ఆధ్వర్యంలో డిసెంబరు 5న జిల్లాలోని 956 పాఠశాలల్లో తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాలు (మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్) నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఆయా పాఠశాలల్లో పండగ వాతావరణంలో కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు, విద్యార్థులకు క్రీడాకిట్లు అందిస్తామన్నారు. జేసీ మేఘాస్వరూప్, ఎమ్మెల్సీ రాజశేఖర్, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన బాలుర జట్లు

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు జట్ల ఎంపిక

కొవ్వూరు పట్టణం: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వాలీబాల్ బాలుర జట్ల ఎంపిక ప్రక్రియ శనివారం నిర్వహించారు. కొవ్వూరులోని ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణంలోని అల్లూరి వెంకటేశ్వరరావు వాలీబాల్ మైదానంలో పోటీలు జరగ్గా 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. సబ్ జూనియర్స్, జూనియర్స్ యూత్, సీనియర్ విభాగాల్లో ఒక్కో జట్టుకు 16 మంది చొప్పున క్రీడాకారులను ఎంపిక చేశారు. వారంతా డిసెంబరు, జనవరి నెలల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరపున పాల్గొంటారని అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జి.రాఘవేంద్రరావు తెలిపారు. ఎంపికైన నాలుగు జట్లను కొవ్వూరు గౌతమి వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పరిమి హరిచరణ్, సూరపనేని చిన్ని, జిల్లా కోశాధికారి కొయ్యల ప్రసాద్, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు నయమ..

నిడదవోలు, న్యూస్‌టుడే: జాతీయస్థాయి అండర్-14 ఫుట్‌బాల్ పోటీలకు నిడదవోలు మాంటిస్సోరి పాఠశాల విద్యార్థిని నయమ ఎంపికైంది. ఇటీవల చిత్తూరు జిల్లా మదనపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఫ్రాన్సీస్ తెలిపారు. మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో ఆమె పాల్గొంటుందన్నారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు.

రాజమహేంద్రవరం

ఈవీఎం స్ట్రాంగ్‌రూమ్‌ల తనిఖీ

వి.ఎల్.పురం: ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు(ఈవీఎం)లు భద్రపరిచిన కేంద్ర గిడ్డంగుల సంస్థలోని స్ట్రాంగ్ రూమ్‌లను శనివారం జిల్లా రెవెన్యూ అధికారి(డీఆర్వో) సీతారామమూర్తి తనిఖీ చేశారు. భద్రత ఏర్పాట్లు, నిఘా కెమెరాల పనితీరు పరిశీలించారు. సిబ్బంది పర్యవేక్షణ తదితర అంశాలపై ఆరా తీశారు. అర్బన్ తహసీల్దారు పాపారావు, తెదేపా ప్రతినిధి ఆనంద్, ఇతర ప్రతినిధులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

రైతులు జాగ్రత్తలు పాటించాలి

తొర్రేడులో పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి మాధవరావు

బొమ్మూరు: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వివిధ దశల్లో ఉన్న సార్వా వరికి శాస్త్రీయ పద్ధతులు పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు సూచించారు. తొర్రేడు, వెంకటనగరంలో వరి, మినుము పంటలను ఆయన ఏరువాక శాస్త్రవేత్తలు డా.మానుకొండ శ్రీనివాస్, డా.ఎస్.దయాకర్‌లతో కలిసి పరిశీలించారు.

విద్యార్థుల సమస్యలు విస్మరించిన సర్కారు

పీడీఎస్‌యూ జాతీయ కన్వీనర్ రామకృష్ణ

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే : పీడీఎస్‌యూ రాష్ట్ర మహాసభలు రాజమహేంద్రవరంలో అంబేడ్కర్ సామాజిక భవనంలో శనివారం కొనసాగాయి. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జాతీయ కన్వీనర్ రామకృష్ణ మాట్లాడుతూ పాఠశాల నుంచి యూనివర్సిటీ వరకు విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల పీజీ విద్యకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను దూరం చేసే జీవోను వెంటనే రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్‌కుమార్, అధ్యక్షుడు రవీ, ఉపాధ్యక్షులు కె.భాను ప్రసాద్, సహాయ కార్యదర్శి బి.సిద్ధు, కోశాధికారి రూపాశంకర్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రామకృష్ణ

సైబర్ నేరాలపై అవగాహన

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం సైబర్ నేరాలు, లైంగిక వేధింపులు, శిరస్త్రాణం వినియోగం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్‌క్రాస్ వాలంటీర్లతో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ నబీ మాట్లాడుతూ సైబర్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని, సోషల్ మీడియా విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అపరిచితులతో పరిచయం ప్రమాదకరమన్నారు. చిన్నారులు, యువతులు, మహిళలపై ఇటీవల కాలంలో అఘాయిత్యాలు పెరుగుతున్నాయన్నారు. లైంగిక వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యలకు ప్రయత్నిస్తున్నారని, ఆపదలో ఉన్నవారు తక్షణం పోలీసుల సహకారం తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, బండి నడిపేటప్పుడు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలన్నారు. ఆదిత్య డైరెక్టర్ ఎస్.పి.గంగిరెడ్డి, జి.వి.ఎస్.నాగేశ్వరరావు, బి.రామదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం

టి.నగర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ అటానమస్ కళాశాల ఎన్ఎస్ఎస్ సేవా శిబిరంలో భాగంగా రెండో రోజు పాముకుంట ప్రైమరీ పాఠశాల పరిసర ప్రాంతాల్లో చెత్త తొలగించారు. పాఠశాల చుట్టూ మొక్కలు నాటారు. అనంతరం ఆర్గానిక్ ఫార్మింగ్ విధానంలో కూరగాయల పంటలు పండించడంపై అవగాహన కల్పించారు. ప్రోగ్రాం ఆఫీసర్ సూర్యాదేవి, సంజీవ్, కనకదుర్గ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేలాడుతూ ప్రయాణాలు.. గాలిలో ప్రాణాలు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సుల్లో ఫుట్‌బోర్డుపై ప్రయాణం నిషేధమని చెబుతున్నా కొందరు పట్టించుకోవడం లేదు. ప్రమాదకరంగా వేలాడుతూ ప్రయాణాలు సాగిస్తున్నారు. ముఖ్యంగా కళాశాల విద్యార్థులు బస్సు ద్వారం వద్ద వేలాడుతూ కన్పిస్తుండటంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఆర్టీసీ అధికారులు స్థానిక ప్రధాన బస్టాండ్‌లో హెచ్చరికలతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినా ప్రయోజనం ఉండటం లేదు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

ఎంహెచ్‌వోతో ఫోన్‌ఇన్‌కు విశేష స్పందన

ఈనాడు మీ తోడు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపర్చేందుకు సమగ్ర ప్రణాళికతో కృషి చేస్తున్నామని మున్సిపల్ ఆరోగ్యాధికారిణి వినూత్న తెలిపారు. శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఫోన్ ఇన్' కార్యక్రమానికి పాఠకుల నుంచి విశేష స్పందన వచ్చింది. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను ఆలకించి, పరిష్కార మార్గాలు చూపారు. రానున్న పుష్కరాల నేపథ్యంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. చెత్త తరలింపు, దోమల నివారణకు ఫాగింగ్ క్రమం తప్పకుండా జరుగుతాయన్నారు. మున్సిపల్ ఎస్ఎస్ శ్రీనివాస్, శానిటరీ విభాగం అధికారులు పాల్గొన్నారు.

? సమస్య : స్థానిక ఇన్నీసుపేట రామాలయం వీధిలో కాలువల్లో పూడిక పేరుకుపోయింది. ఫిర్యాదు చేసినా స్పందించడం లేదు. **- కేఎస్ రావు**

? మెయిన్ రోడ్డు దిగువన, ఎల్ఐసీ భవనం వెనుక కాలువల్లో పూడిక తొలగించడం లేదు. **- నరసింహమూర్తి**

? సుబ్బారావునగర్‌లో కాలువల్లో పూడిక సక్రమంగా తొలగించడం లేదు. దీంతో దోమలు పెరిగిపోతున్నాయి. **- యశ్వంత్**

? ఆర్యాపురం నల్లాఛానల్‌కు అనుబంధంగా ఉన్న కాలువల్లో పూడిక పేరుకుపోతోంది. **- సుబ్రహ్మణ్యం**

✓ సమాధానం : సిబ్బంది పరిశీలించి, ఆయా కాలువల్లో పూడిక తొలగించేలా చర్యలు తీసుకుంటాం.

సమస్యలు ఆలకిస్తున్న ఎంహెచ్‌వో వినూత్న

? ఆర్యాపురం మొదటి వీధిలో ఖాళీ స్థలాల్లో తుప్పలు పెరిగిపోవడంతో దోమలకు ఆవాసాలుగా మారాయి. దీంతో చుట్టుపక్కల ప్రజలు అన్ని విధాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నారాయణపురంలోనూ ఇదే సమస్య వేధిస్తోంది. **- సుబ్బారావు, శ్రీకాంత్**

✓ ఖాళీ స్థలాలను ఇష్టానుసారంగా వదిలేస్తే సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేస్తున్నాం. నిత్యం శుభ్రం చేసి, గ్రీన్ మేటు చుట్టూ వేయాల్సి ఉంది.

? త్యాగరాజనగర్‌లో వీధి కుక్కలు విపరీతంగా ఉన్నాయి. రాత్రి పూట వీధుల్లో వెళ్లడానికి భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. సంజీవయ్య నగర్, మున్సిపల్ స్టేడియం వెనుక వీధిలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. **- రమ్యశ్రీ,లక్ష్మి, ప్రశాంతి**

✓ వీధి కుక్కల నియంత్రణకు వ్యాక్సినేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. కమాండ్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేస్తే తక్షణం సిబ్బంది స్పందిస్తారు.

ఆర్యాపురం కాలువల్లో పేరుకుపోయిన వ్యర్థాలు

? ఆనంద్‌నగర్, పీఅండ్‌టీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. **- ప్రభాకర్,సురేశ్**

✓ సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.

విద్యుత్తు బిల్లులు చెల్లించండి

టి.నగర్, న్యూస్‌టుడే: జిల్లా విద్యుత్తు రెవెన్యూ కార్యాలయాల్లో ఈ నెల 30న విద్యుత్తు బిల్లులు చెల్లించవచ్చని ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ తిలక్‌కుమార్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఆదివారం సెలవు రోజుల్లో సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

3న పుస్తకాల బహూకరణ

రాజమహేంద్రవరం సాంస్కృతికం: ప్రముఖ కవి, చిత్రకారుడు శీలా వీర్రాజు సేకరించిన జాతీయ, అంతర్జాతీయ చిత్రకళా పుస్తకాలను తెలుగు విశ్వవిద్యాలయానికి పద్మశ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ద్వారా బహూకరిస్తామని మాదేటి రాజాజీ మెమోరియల్ ఆర్ట్ అకాడమీ వ్యవస్థాపక కార్యదర్శి మాదేటి రవిప్రకాశ్ తెలిపారు. డిసెంబరు 3న ఉదయం 10 గంటలకు దామెర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీలో తెలుగు యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య డి.మునిరత్నం నాయుడు పుస్తకాలను స్వీకరిస్తారన్నారు. ప్రాణహిత కవి సన్నిధానం నరసింహశర్మ, ఆంధ్ర విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు పర్వతనేని సుబ్బారావు అభినందన ప్రసంగం చేస్తారని చెప్పారు.

3న దివ్యాంగులకు రుణాలు

వి.ఎల్.పురం: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని వచ్చే నెల 3న జిల్లాలోని అన్ని పురపాలక సంఘాల పరిధిలోని విభిన్న ప్రతిభావంతుల స్వయం సహాయక సంఘాలు, పట్టణ వికలాంగుల సమాఖ్యల్లోని అర్హులైన సభ్యులకు రుణాలు మంజూరు చేస్తామని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ప్రాజెక్టు డైరెక్టర్ టి.కనకారావు తెలిపారు.

గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి

రాజానగరం: గ్రామీణ వైద్యుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎంపీ పురందేశ్వరి హామీ ఇచ్చారు. పీఎంపీ, ఆర్ఎంపీ, ఐకాస ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో రాజానగరం సమీపంలోని జీఎస్ఎల్ వైద్య కళాశాలలో శనివారం 'ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వైద్యుల పాత్ర' అంశంపై ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఐకాస అధ్యక్షుడు గోవిందరెడ్డి అధ్యక్షత వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. పీఎంపీ, ఆర్ఎంపీలు అనుభవం గల వైద్యుల దగ్గర వైద్య విధానాలు తెలుసుకుని మెరుగైన సేవలు అందించాలన్నారు. జీఎస్ఎల్ అధినేత భాస్కరరావు, జేఏసీ గౌరవ అధ్యక్షుడు టి.డి. జనార్దన్, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందం, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడారు.

జ్యోతి వెలిగిస్తున్న ఎంపీ పురందేశ్వరి

బాల 'కళ'.. అలరించేలా..!

వేషధారణలో చిన్నారి

చిట్టి చేతులు అద్భుతాలు చేశాయి. పసిబుగ్గల ముఖకవళికలు అలనాటి నాయకులను గుర్తుచేశాయి. ఇవన్నీ ఎక్కడ నుకుంటున్నారా.. రాజమహేంద్రవరం ఎస్‌కేవీటీ కళాశాలలో శనివారం నిర్వహించిన గోదావరి బాలోత్సవం చిన్నారుల ప్రదర్శనలకు వేదికైంది. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి 1200 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరికి చిత్రలేఖనం, బంకమట్టితో కళాఖండాలు తయారు చేయటం, శాస్త్రీయ నృత్యం, జానపదం, సంగీతం, విచిత్రవేషధారణ, కాగితాలతో బొమ్మలు, కోలాటం తదితర పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చూపారు. -న్యూస్‌టుడే, శ్యామలాసెంటర్, ఏవీఏ రోడ్డు

విద్యార్థుల నృత్య ప్రదర్శన

కూటమి హయాంలోనే విలువలతో కూడిన రాజకీయాలు : ఎమ్మెల్యే

టి.నగర్, న్యూస్‌టుడే: విలువలతో కూడిన రాజకీయాలు కూటమి ప్రభుత్వానికే సాధ్యమని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వానికి ప్రజా సమస్యలు పట్టలేదన్నారు. విద్యార్థుల చదువుల విషయంలో ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకున్నారని దుయ్యబట్టారు. కూటమి అధికారం చేపట్టాక పాఠశాలల్లో మెరుగైన విద్య అందిస్తున్నారన్నారు. ఇటీవల విద్యార్థులతో నిర్వహించిన మాక్ అసెంబ్లీ అద్భుతంగా ఉందన్నారు. ఆ సమావేశంలో ప్రతిపక్షం ఎలా ఉండాలో, ఎలా వ్యవహరించాలో విద్యార్థులు తెలియజేశారన్నారు. జగన్ ఏ సమస్యలపై పోరాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. కోర్టులో ఫొటోలు ఎలా బయటకు వచ్చాయని ప్రశ్నిస్తున్నారని, చంద్రబాబును అన్యాయంగా అరెస్టు చేయడమే కాకుండా జైలులో అడుగుపెడుతున్నప్పుడు ఫొటోలు ఎలా బయటకు వచ్చాయన్నారు. ఎన్నికల్లో ప్రజలు వైకాపాకి బుద్ధిచెప్పినా ఆయన తీరు మారడం లేదన్నారు. నగరంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. అసత్య ప్రచారాలతో ఏదో చేయాలని చూస్తున్నారన్నారు. నగర ప్రతిష్ఠకు భంగం కలిగేలా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధిలో భాగంగా 34 మందికి రూ.25.37 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

13న హిందూ సమ్మేళనం

బొమ్మూరు: బొమ్మూరులోని వెలుగూరి ఫంక్షన్ హాల్లో హిందూ సమ్మేళన సమావేశం శనివారం జరిగింది. సమ్మేళన నిర్వహణ సమితి విభాగ్ అధ్యక్షుడు మెట్ల వెర్రియ్య మాట్లాడుతూ డిసెంబరు 13న బొమ్మూరులో వల్లభి సుబ్బన్న స్థలంలో ఈ మండల హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నామని తెలిపారు. హిందూ సనాతన ఐక్యతపై విభాగ్ నిర్వాహకులు ప్రసంగిస్తారన్నారు. బొమ్మూరు, హుకుంపేట, పిడింగొయ్యి, రాజవోలు తదితర గ్రామాల నుంచి ప్రతి ఒక్కరూ రావాలని పిలుపునిచ్చారు. సుబ్బరాజు, సుబ్రహ్మణ్యం, సాయిబాబు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ సభ్యులు

చెత్త దహనం

నగరంలోని పలు ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తకుప్పలను డంపింగ్ యార్డ్‌కు తరలించాల్సి ఉండగా కొందరు పారిశుద్ధ్య సిబ్బంది వాటిని దహనం చేస్తున్నారు. ఏవీఏరోడ్డులోని పద్మావతి కల్యాణ మండపం, బాలాజీ కోవెల వెనుక వీధి, ప్రేమ హంసయోగ మార్గ్ రోడ్డు శివారులో పలుచోట్ల ఇళ్ల మధ్య ఖాళీస్థలాల్లో , రోడ్ల పక్కన చెత్తకుప్పలు దహనం చేస్తున్నారు. దీంతో పొగ వ్యాప్తి చెందడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. -న్యూస్‌టుడే, వీఎల్‌పురం

గుంతతో తప్పని వెతలు

రాజమహేంద్రవరం నగరంలోని దేవీచౌక్ సెంటర్ నుంచి గోకవరం బస్టాప్ దారిలో గౌతమి గ్రంథాలయానికి వెళ్లే దారిలో మలుపు దగ్గర గుంత పడింది. ప్రధాన రహదారికి అంతర్గత దారికి మధ్యలో గుంత పడటంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. నిత్యం రద్దీగా ఉండే దారిలో ప్రమాదాలు జరుగుతుండటంతో తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. రహదారికి మరమ్మతులు చేయించాలని చోదకులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, కోటగుమ్మం

ప్రయాణానికి ఆటంకాలు

కొంతేరు నుంచి కొంతమూరు వెళ్లే మార్గంపై రోడ్డు శిథిలాలు ప్రయాణానికి ఆటంకంగా మారాయి. సుమారు రెండు నెలల నుంచి వాహనదారులు, పాదచారులకు అవస్థలు తప్పడం లేదు. అసలే చిన్న రోడ్డు దానికి తోడు నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటుంది. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

తగిలితే అంతే..!

నగరంలో కొన్ని వాహనాలు ప్రమాదకరంగా ప్రయాణిస్తుండటంతో వాటి వెనుక వచ్చే చోదకులకు ఇబ్బందులు తప్పడం లేదు. కొన్ని ఆటోల్లో ఇనుపఊచలను ఎటువంటి భద్రత చర్యలు తీసుకోకుండా రవాణా చేస్తున్నారు. రైల్వేస్టేషన్ వద్ద శనివారం ఓ ఆటోలో పెద్ద ఇనుప రాడ్‌ను ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోకుండా తరలించారు. ఈ వాహనం వెళ్తూ మధ్యలో ఆకస్మికంగా ఆగితే వెనుక వచ్చే వారు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. ఇలాంటి వాహన చోదకులపై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

ప్రచార గోడపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

నారాయణస్వామి ఆశయ సాధనకు కృషి

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: కమ్యూనిస్టు యోధుడు, అఖిల భారత రైతుకూలీ సంఘం(ఏఐకేఎంఎస్) వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు, దివంగత మాజీ ఎంపీ మాదాల నారాయణస్వామి వర్ధంతి సందర్భంగా డిసెంబరు 9న గుంటూరులో జరిగే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షురాలు పి.టాన్యా పిలుపునిచ్చారు. శనివారం రాజమహేంద్రవరంలోని మావో భవన్‌లో ఏఐకేఎంఎస్ రాష్ట్ర సదస్సుకు సంబంధించిన ప్రచార గోడపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టాన్యా మాట్లాడుతూ నారాయణస్వామి తుదిశ్వాస వరకు విప్లవోద్యమంలో పని చేశారని, ఆయన ఆశయాల సాధనకు పని చేయాలని పిలుపునిచ్చారు. ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ప్రకాష్, గనిరాజు, సహాయ కార్యదర్శి కూర్మారావు, నాయకులు భీమశంకర్, కిరణ్‌కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని మహిళ ఆత్మహత్య

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: నాలుగు నెలల కిందట భర్త మృతి చెందడంతో మనస్తాపానికి గురైన మహిళ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నగరంలోని సుబ్బారావు పేట పరిధిలో శనివారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. ఆర్ట్స్ కళాశాల ఎదురు సుబ్బారావుపేటకు చెందిన గుంటముక్కల రోజా కల్యాణి (36), భర్త సురేష్ నాలుగు నెలల కిందట అప్పుల బాధలు తాళలేక ఆత్మహత్య చేసుకున్నారు. అప్పటి నుంచి మనస్తాపానికి గురై అనారోగ్యంతో ఆమె బాధపడుతూ శనివారం ఉదయం ఉరేసుకున్నారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్‌కు తరలించారు.

నేడు సుబ్బారాయుడి శాంతి కల్యాణం

కోరుకొండ, న్యూస్‌టుడే: కోరుకొండ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శాంతి కల్యాణం జరగనుందని ఆలయ కమిటీ నిర్వాహకులు వుల్లి బుజ్జిబాబు, నీరుకొండ బాబ్జి, బద్దిరెడ్డి దొర, కోలా వీరేష్ తెలిపారు. ఉదయం 9 గంటలకు 108 దంపతులతో సామూహికంగా కల్యాణం జరుగుతుందన్నారు. సోమవారంతో ఉత్సవాలు ముగుస్తాయని, ఉదయం 9 గంటల నుంచి స్వామివారి గ్రామోత్సవం ఉంటుందన్నారు.

మానసిక ఒత్తిడిని అధిగమించాలి

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతూ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఆత్మస్థైర్యంతో వాటిని అధిగమించాలని మానసిక వైద్య నిపుణులు కమలాంజలి సూచించారు. కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ రాఘవ కుమారి ఆధ్వర్యంలో శనివారం 'విద్యార్థుల భద్రత మానసిక ఆరోగ్యం' అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కమలాంజలి మాట్లాడుతూ భవితకు చక్కటి బాటలు వేసుకుని అవి సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా చదవాలన్నారు. మంచి స్నేహితుల్ని ఎంచుకుని ఆరోగ్యకర వాతావరణంలో జీవించాలన్నారు. విద్యార్థి దశ ప్రతి ఒక్కరికి ఎంతో కీలకమని, అడుగులు జాగ్రత్తగా వేయాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ ప్రభల శ్రీవల్లి, ఎం.సునీత, కె.నీరజ తదితరులు మాట్లాడారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న కమలాంజలి

నేడు విద్యుత్తుకు సరఫరాకు అంతరాయం

టి.నగర్: గౌతమీ సబ్ స్టేషన్ పరిధిలో విశ్వేశ్వర ఫీడర్‌లో నూతన లైన్ నిర్మాణం నిమిత్తం ఆదివారం ఆయా ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తామని ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు నక్కపల్లి శామ్యూల్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఆల్కట్‌గార్డెన్స్, కన్నాంబ వీధి, కాళేశ్వర ఆలయం రోడ్డు, పోస్టాఫీసు వీధి, విజయలక్ష్మీ వీధి, గోకుల్ వీధి ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ సరఫరాకు ఆటంకం ఏర్పడుతుందన్నారు.

ఎయిడ్స్‌ను తరిమికొడదాం

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్‌రిబ్బన్ క్లబ్, జిల్లా ఎయిడ్స్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ యూనిట్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రంగోళి, పోస్టర్ పోటీలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వాలంటీర్లు, ఎన్‌జీవోలు కొవ్వొత్తులతో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు, ప్రాజెక్టు డైరెక్టర్ ఆదిలింగం, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో ప్రదర్శన చేస్తున్న ఎన్‌జీవోలు , విద్యార్థులు

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : రాజమహేంద్రి మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రత్నంపేటలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో శనివారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ కానిస్టేబుల్ జి.రవికుమార్ ఆధ్వర్యంలో వాలంటీర్లకు నియమ నిబంధనలు వివరించారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలపై అవగాహన ఉండాలన్నారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్నపుడు శిరస్త్రాణం ధరించి తక్కువ వేగంతో వెళ్లాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు తగిన జాగ్రత్తలు చెప్పాలన్నారు. ఎన్ఎస్ఎస్ అధికారులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ రవికుమార్

మొక్కు'బడి' సమావేశాలేనా..?

న్యూస్‌టుడే, శ్యామలాసెంటర్: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో డిసెంబరు 5న తల్లిదండ్రుల సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు విద్యాశాఖ పటిష్ఠ ఏర్పాట్లు చేసింది. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సత్సంబంధాలు ఏర్పడి విద్యార్థుల భవితపై శ్రద్ధ తీసుకునేలా ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. కానీ పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పీటీఎం)ను కొన్ని పాఠశాలలు మొక్కుబడిగా నిర్వహిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. తల్లిదండ్రులు కూడా పూర్తిస్థాయిలో హాజరు కావటం లేదు. దీంతో ప్రభుత్వ లక్ష్యం గాడి తప్పుతోంది. కనీసం మూడు నెలలకు ఒకసారైనా పాఠశాలలకు వెళ్లి తమ చిన్నారుల ప్రవర్తన, విద్యాస్థాయి సామర్థ్యాలు తెలుసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

54	నగరంలో ప్రాథమిక పాఠశాలలు
21	ఉన్నత పాఠశాలలు
04	హైస్కూలు ప్లస్‌లు
76	ప్రైవేటు పాఠశాలలు
34560	విద్యార్థులు

కారణాలివే..

✦ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఎక్కువగా దినసరి కూలి, చిన్న చిన్న పనులు చేసుకుంటున్న వారే ఎక్కువ. ఒకరోజు ఈ సమావేశాలకు వెళితే ఆ రోజు పని పోతుందని చాలామంది తల్లిదండ్రులు రావటం లేదు. ✦ ముఖ్యంగా సమావేశాలకు నిర్ణయించిన సమయానికి రాకపోవటం సమయపాలన పాటించకపోవటంతో పీటీఎంల నిర్వహణకు అడ్డంకులు ఏర్పడుతున్నాయి. ✦ ఎక్కువ మంది విద్యార్థులున్న పాఠశాలల్లో విద్యార్థుల ప్రగతిని ఒకే రోజు సమీక్షించటం ఉపాధ్యాయులకు కష్టతరంగా మారింది. ఇవన్నీ ఒకేసారి తల్లిదండ్రులకు వివరించటం సవాలుగా తయారైంది.

ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు

శ్యామలాసెంటర్: మండలస్థాయి ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆటల పోటీలు శనివారం రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డీఐ బి.దిలీప్‌కుమార్ ప్రారంభించారు. పురుషులకు క్రికెట్, స్త్రీలకు త్రోబాల్ పోటీలు నిర్వహించారు.

కొనసాగుతున్న ఎఫ్ఎల్ఎన్ సర్వే

అవీ ఇవీ అన్నీ

శ్యామలాసెంటర్: ప్రాథమిక స్థాయి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల మదింపు (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమం కొనసాగుతోంది. శనివారం డీఎంహెచ్ స్కూలు కాంప్లెక్స్ పరిధిలో బ్రాడీపేట ప్రాథమిక పాఠశాల, పవర్స్ ఎయిడెడ్, పాఠశాలల్లో సర్వే చేశారు.

పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లించండి

శ్యామలాసెంటర్: మార్చిలో జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి పరీక్ష ఫీజు ఎటువంటి ఆలస్య రుసుము లేకుండా డిసెంబరు 6లోగా చెల్లించవచ్చని డీఎస్ఈవో కె.వాసుదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. రూ. 200 ఆలస్య రుసుముతో వచ్చే నెల 10నుంచి 12 వరకు, రూ.500ఆలస్య రుసుముతో 13 నుంచి 15 వరకు చెల్లించవచ్చన్నారు.

విద్యార్థుల ప్రతిభ

బొమ్మూరు: భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన నేషనల్ జంబోరి డైమండ్ జూబ్లీ క్యాంపు లక్నోలో ఇటీవల నిర్వహించారు. నగరానికి చెందిన స్కౌట్స్ అండ్ గైడ్స్ కె.రిషిత, ఎ.హర్ష, వి.సాత్విక, కళ్యాణ్, ఎం.చందన్‌శివసాయి పాల్గొన్నారు.

ఫ్యూజ్ బాక్స్‌కు మూత ఏర్పాటు..

స్పందనకు వందనం

స్థానిక నందంగని రాజు జంక్షన్ నుంచి జాంపేట గాంధీ బొమ్మ సెంటర్‌కు వెళ్లే దారిలో విద్యుత్తు ఫీజు బాక్స్‌కు మూతలేక తీగలు బయటే వేలాడుతున్నాయి. దీనిపై గత గురువారం 'పొంచి ఉన్న ప్రమాదం' శీర్షికన 'ఈనాడు' లో ప్రచురితమైన చిత్ర వార్తకు విద్యుత్తు శాఖ అధికారులు స్పందించారు. తీగలను సరిచేసి మూతను ఏర్పాటు చేశారు. -న్యూస్‌టుడే, కోటగుమ్మం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ప్రభుత్వ వైద్య కళాశాల, రాజమహేంద్రవరం

వెహికల్ కావలెను

ప్రభుత్వ వైద్య కళాశాల, రాజమహేంద్రవరం ప్రిన్సిపల్ / అదనపు సంచాలకుల వారికి నెలకు **రూ. 45,000/-** చొప్పున, టాక్సీ రిజిస్ట్రేషన్ మరియు సరియైన అన్ని పత్రములు కలిగిన **"ఎర్టిగా"** 2023 తర్వాత మోడల్ కార్ అద్దె ప్రాతిపదికన ఒక సంవత్సరం పాటు నడుపుటకు అర్హత కలిగిన వాహన యజమానుల నుండి కొటేషన్స్ కోరడమైనది. **కొటేషన్స్ సమర్పించుటకు ఆఖరు తేది 06-12-2025**
ఇట్లు, ప్రిన్సిపల్ / అదనపు సంచాలకులు (FAC),
ప్రభుత్వ వైద్య కళాశాల, రాజమహేంద్రవరం

(c) eenadu

విద్యుత్తు బిల్లులు చెల్లించండి

టీనగర్: జిల్లా విద్యుత్తు రెవెన్యూ కార్యాలయాల్లో ఈ నెల 30న విద్యుత్తు బిల్లులు చెల్లించవచ్చని ఏపీ ఈపీడీసీఎల్ ఎస్‌ఈ తిలక్‌కుమార్ తెలిపారు. ఆదివారం సెలవు రోజుల్లో సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు.

నేడు సరఫరాకు అంతరాయం

టీనగర్: నూతన లైన్ నిర్మాణం నిమిత్తం ఆదివారం ఆయా ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తామని ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు నక్కపల్లి శామ్యూల్ తెలిపారు. ఆల్కట్ గార్డెన్స్, కన్నాలు వీధి, కాశీశ్వర ఆలయం రోడ్డు, పోస్టాఫీసు వీధి, విజయలక్ష్మి వీధి, గోకుల్ వీధి ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాకు ఆటంకం ఏర్పడుతుందన్నారు.

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

ఉపాధ్యాయుల క్రీడా పోటీలకు ఎంపిక

కడియం, న్యూస్‌టుడే: రాష్ట్ర పాఠశాల విద్య కమిషనర్ ఆదేశాల మేరకు కడియం జడ్పీ ఉన్నత పాఠశాల వేదికగా శనివారం ఉదయం ప్రాథమిక, జడ్పీ ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయుల మధ్య జరిగే పోటీలకు క్రీడాకారుల ఎంపిక జరిగింది. ఎంఈవోలు మణికుమార్, నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలకు ముఖ్యఅతిథిగా ఉప సర్పంచి వెలుగుబంటి రఘురామ్ హాజరై పోటీలను ప్రారంభించారు. త్రోబాల్, క్రికెట్‌లో పలువురిని ఎంపిక చేయడం జరిగిందని వీరంతా డివిజన్ స్థాయిలో డిసెంబరు 13, 14న జరిగే క్రీడాపోటీల్లో పాల్గొంటారని మండల క్రీడాకార్యదర్శి దేవీడ్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేశ్, హెచ్‌ఎం టి.సత్యనారాయణ, విద్యాకమిటీ ఛైర్‌పర్సన్ గారపాటి సత్య పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ధవళేశ్వరం: 91212 29057, కడియం: 91212 29062, అనపర్తి: 95333 66637
ఉ. 10 - మ. 1

చెత్త తీయాలి

సమస్య: హుకుంపేట పంచాయతీ వీధి చివరలో చెత్త రోజుల తరబడి ఉంటుంది. రాత్రుళ్లు చెత్త తెచ్చి రోడ్డు పక్కనే వేస్తున్నారు. దుర్వాసన వస్తుంది. - శ్రీధర్, స్థానికుడు

సమాధానం: చెత్త తీయమని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశిస్తా. - కాశీ, కార్యదర్శి

- న్యూస్‌టుడే, హుకుంపేట

ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం.. సేవే అభిమతం

రాజానగరం, సీతానగరం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయంలోని సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన విద్యార్థులు కేవలం తరగతి గదులకు మాత్రమే పరిమితం కాకుండా జాతీయ సేవాపథకంలో చేరి గ్రామాల్లో క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్తున్నారు. సమాజంలో నేరుగా ఉన్న సామాజిక రుగ్మతలపై వారికి అవగాహన కల్పిస్తున్నారు. తమ సేవా కార్యక్రమాల ద్వారా గ్రామస్థులను చైతన్యవంతం చేస్తున్నారు. క్రమశిక్షణ, సమయపాలన, నాయకత్వ లక్షణాలు అలవరుచుకోవడంతో పాటు, సమాజంపై అవగాహన, జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన అంశాల గురించి తెలుసుకుంటున్నారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న వాలంటీర్లు తమ మనోభావాలను న్యూస్‌టుడేతో పంచుకున్నారు.

సామాజిక సమస్యలపై అవగాహన కల్పిస్తున్న పీవో రాజ్యలక్ష్మి, వాలంటీర్లు

నాయకత్వ లక్షణాలు పెరిగాయి

జాతీయ సేవాపథకం ద్వారా నాయకత్వ లక్షణాలు పెరిగాయి. పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను గ్రామస్థులకు వివరించాం. రోడ్డు భద్రత, సైబర్ నేరాల బారిన పడకుండా ఎలా వ్యవహరించాలో అవగాహన కల్పించాం. సహనం, సమాజ సేవలో భాగస్వామ్యం వహించడం నేర్చుకున్నాను. - జె.మమత, జువాలజీ, ప్రథమ సంవత్సరం

ఆత్మవిశ్వాసం ఏర్పడింది

ఎన్‌ఎస్‌ఎస్‌లో చేరి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడంతో ఆత్మవిశ్వాసం పెరిగింది. బృంద స్ఫూర్తితో పనిచేస్తే కలిగే ప్రయోజనాలు తెలుసుకున్నాను. చిన్నారులను కలుసుకోవడం, వారి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కార మార్గాలు సూచించాం. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల జీవన విధానం, వారి ఆర్థిక వనరులపై అవగాహన కలిగింది. - పి.ఉదయకిరణ్, ఎమ్మెస్సీ, భౌతికశాస్త్రం

క్రమశిక్షణ అలవడింది

ఎన్‌ఎస్‌ఎస్ ద్వారా నాలో క్రమశిక్షణ, సేవాభావం అలవడ్డాయి. ఇతర విద్యార్థులతో కలిసి పనిచేయడం ద్వారా ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందాయి. ప్రభుత్వ పథకాల అమలు గురించి తెలిసింది. ఆయా ప్రాంతాలలోని సంస్కృతి, సంప్రదాయాలు తెలిశాయి. - విజయకుమార్, ఎమ్మెస్సీ సైకాలజీ

సమాచార నైపుణ్యాలు పెంపొందాయి

గ్రామాల్లో పర్యటించడంతో సమాచార నైపుణ్యాలు పెంపొందాయి. ఇతరులతో ఎలా మెలగాలో అవగాహన చేసుకున్నాను. సామాజిక సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కార చర్యలు సూచించాం. - కె.మృన్మయి, ఎమ్మెస్సీ, భౌతికశాస్త్రం

జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారిగా భానూజీ

పెదపూడి, న్యూస్‌టుడే: పెదపూడి మండలం జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారిగా భానూజీ నియమితులయ్యారని ఎంపీడీవో కె.నరేంద్రరెడ్డి శనివారం తెలిపారు. ప్రస్తుతం కాకినాడ జిల్లా పరిషత్ సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఆయన పదోన్నతిపై పెదపూడి మండలానికి ఎంపీడీవోగా వచ్చారన్నారు. పెదపూడి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న గ్రేడ్-1 జి.ఉషారాణి ప్రస్తుతం మండల జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారిగా ఎంపిక య్యారని వివరించారు.

దోమాడ క్షేత్ర సహాయకుడిపై వేటు

పెదపూడి, న్యూస్‌టుడే: పెదపూడి మండలం దోమాడ గ్రామ ఉపాధి పథకం క్షేత్ర సహాయకుడు కె.మోహన్ మణికంఠను సస్పెండ్ చేస్తూ జిల్లాస్థాయిలో ఉత్తర్వులు శనివారం అందాయని ఏపీవో సత్యనారాయణ తెలిపారు. ఉపాధి హామీ పథకంలో పనిచేయని వారికి మస్టర్లు వేసినట్లు గ్రామంలో 16 మంది ఆయనపై ఫిర్యాదు చేశారని వివరించారు. దీనిపై డ్వామా పీడీ కార్యాలయం నుంచి సంబంధిత అధికారులు విచారణ చేపట్టి ఆయనపై సస్పెన్షన్ విధిస్తూ ఉత్తర్వులు జారీచేశారని వెల్లడించారు.

రైతన్నకు తోడుగా కూటమి ప్రభుత్వం

బొమ్మూరు: అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని తెదేపా రాష్ట్ర వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవిరామ్ కిరణ్ అన్నారు. తొర్రేడులో 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో రైతులకు కరపత్రాలు అందజేశారు. అకాల వర్షాలు వస్తున్న నేపథ్యంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను రైతులకు వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు, ఎంపీడీవో ఆర్మ్‌స్ట్రాంగ్, తహసీల్దార్ శ్రీనివాస్, తెదేపా మండల అధ్యక్షుడు మత్స్యేటి ప్రసాద్, నాయకులు హనుమంతరావు, గ్రామ అధ్యక్షుడు వీరయ్య చౌదరి, నున్న కృష్ణ పాల్గొన్నారు.

రైతులకు కరపత్రాన్ని ఇస్తున్న గోరంట్ల రవి, అధికారులు

కర్షకులు జాగ్రత్తలు పాటించాలి

బొమ్మూరు: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు వివిధ దశల్లో ఉన్న సార్వా వరి శాస్త్రీయ పద్ధతులు పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు సూచించారు. తొర్రేడు, వెంకటనగరంలో వరి, మినుము పంటలను ఆయన ఏరువాక శాస్త్రవేత్తలు డా. మానుకొండ శ్రీనివాస్, డా. ఎస్. దయాకర్‌లతో కలిసి పరిశీలించారు. రైతులకు సూచనలు చేశారు. పొలాల్లో వర్షపు నీటిని తొలగించాలన్నారు. కోతకోసిన ధాన్యాన్ని బరకాలు వేసి రక్షించాలన్నారు. వ్యవసాయ అధికారులు భీమరాజు, సుస్మిత, శ్రీనివాస్, నాగబాబు, రైతులు పాల్గొన్నారు.

పంట పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి మాధవరావు

గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి

రాజానగరం: గ్రామీణ వైద్యుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎంపీ పురందేశ్వరి హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ పీఎంపీ, ఆర్ఎంపీ, జేఏసీ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో రాజానగరం సమీపంలోని జీఎస్ఎల్ వైద్య కళాశాలలో శనివారం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ - గ్రామీణ వైద్యుల పాత్ర అనే అంశంపై ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు కే.జి.గోవిందరెడ్డి అధ్యక్షత వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. పీఎంపీ, ఆర్ఎంపీలు అనుభవం గల వైద్యుల దగ్గర వైద్య విధానాలు తెలుసుకుని మేలైన సేవలు అందించాలన్నారు. జీఎస్ఎల్ అధినేత డా.గన్ని భాస్కరరావు మాట్లాడుతూ అత్యవసర సమయాలలో బేసిక్ లైఫ్ సపోర్ట్‌తో ప్రజల ప్రాణాలను కాపాడే గ్రామీణ వైద్యులే నిజమైన ప్రజావైద్యులన్నారు. జేఏసీ గౌరవ అధ్యక్షుడు టి.డి.జనార్ధన్, ఎమ్మెల్యేలు బలరామకృష్ణ, దాట్ల సుబ్బరాజు, బండారు సత్యానందం, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం తదితరులు మాట్లాడారు.

కార్యక్రమం ప్రారంభిస్తున్న ఎంపీ పురందేశ్వరి

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనకు కృషి

బిక్కవోలు: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనకు రైతులంతా పాటుపడాలని యువనేత నల్లమిల్లి మనోజ్‌రెడ్డి అన్నారు. ఇల్లపల్లిలో రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యతనిచ్చి పంటలు పండిస్తే ఆరోగ్యకర ఉత్పత్తులు వస్తాయన్నారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఏఎంసీ ఛైర్మన్ సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు కరపత్రాలు అందిస్తున్న మనోజ్‌రెడ్డి

రంగంపేటలో 2న ప్రజాదర్బార్

రంగంపేట, న్యూస్‌టుడే: రంగంపేట మండల పరిషత్తు కార్యాలయంలో డిసెంబరు 2వ తేదీ ఉదయం 9గంటలకు ప్రజాదర్బార్ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వి.వి.సాయిబాబు తెలిపారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హాజరై ప్రజా సమస్యలపై చర్చించి పరిష్కార మార్గం చూపుతారని ఆయన చెప్పారు.

ప్రకటన

మా క్లయింటు బిక్కవోలు గ్రామం కాపురస్థులు **జంపా అప్పారావు (లేటు) గారి కుమార్తు రామమ్మోహన రావు** మాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

మా క్లయింటు తండ్రి గారైన అప్పారావు గారు వారి జీవిత కాలంలో ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు ఆస్తికి Title Declare చేయమనుచూ అంగర వెంకటేశ్వరరావు పై అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో O.S.471/2001 గా దావా వేసి సదరు దావా ద్వారా కోర్టు వారి డిక్రీ ప్రకారం షెడ్యూలు ఆస్తిని మా క్లయింటు తండ్రికి Declare చేసియున్నారు. మరియు సదరు ఆస్తిని అంగర వెంకటేశ్వరరావు గార్ని మా క్లయింటు తండ్రికి అప్పచెప్పు వలసినదిగా ది.04-07-2003 డిక్రీ ప్రకారం తీర్పు ఇచ్చియున్నారు.

సదరు తీర్పు అనంతరము జంపా అప్పారావు అనగా మా క్లయింటు తండ్రి గారు చనిపోయిన కారణంగా వారి ముఖ్య వారసులుగా మా క్లయింటు సదరు అంగర వెంకటేశ్వరరావు గారి వారసులపై షెడ్యూలు ఆస్తి స్వాధీన నిమిత్తం సదరు పై కోర్టు నందు Execution Petition వేసియున్నారు. సదరు పిటిషను EPSR 1265/2020 అనపర్తి కోర్టులో నెంబరు కావలసియున్నది.

అవిధంగా కోర్టు నందు EP పెండింగులో వున్నను అంగర వెంకటేశ్వరరావు వారసులు సదరు ఆస్తిని వార్కి ఆస్తిపై ఎటువంటి హక్కులను లేకున్నను ఇతరులకు అమ్మివేయుటకు ప్రయత్నం చేయుచున్నారని మా క్లయింటునకు తెలియవచ్చినది.

ఈ దిగువ షెడ్యూలు ఆస్తి నందు మా క్లయింటునకు తప్పా వేరెవరికి ఎటువంటి హక్కులు ఉండియుండలేదు. కాబట్టి ఎవరైనా మా క్లయింటునకు తెలియకుండా పైన ఉదహరించిన అంగర వెంకటేశ్వరరావు వారసులతో గాని, ఏ ఇతరవ్యక్తులతో గాని ఏ లావాదేవీలను జరిపినా అవి చెల్లనేరవని మా క్లయింటు హక్కులను బైండు చేయవని ఈ ప్రకటన ద్వారా యావన్మందికి తెలియపర్చడమైనది.

షెడ్యూలు

ఆస్తి షెడ్యూలు: తూర్పు గోదావరి జిల్లా, బిక్కవోలు మండలము బిక్కవోలు గ్రామ పంచాయతి ఏరియా R.S.No.457/1 and 457/2 an extent of 0.08 cents situated within following boundaries: **తూర్పు:** జంపా అప్పారావు భూమి - 17 లింక్స్. **పడమర:** జంపా అప్పారావు భూమి - 17 లింక్స్. **ఉత్తరం:** జంపా అప్పారావు భూమి - 48 లింక్స్. **దక్షిణం:** అంగర వెంకటేశ్వరరావు గారి ఇల్లు - 48 లింక్స్.

అయ్యగారి వెంకటేష్, అడ్వకేట్
డో.నెం.8-10-1, కమలాదేవి వీధి, గాంధీనగర్, కాకినాడ. సెల్: 98481 67773

నేడు సుబ్బారాయుడి శాంతి కల్యాణం

కోరుకొండ, న్యూస్‌టుడే: కోరుకొండ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శాంతి కల్యాణం జరగనుందని ఆలయ కమిటీ నిర్వాహకులు వుల్లి బుజ్జిబాబు, నీరుకొండ బాబ్జి, బద్దిరెడ్డి దొర, కోలా వీరేష్ తెలిపారు. ఉదయం 9 గంటలకు 108 దంపతులతో సామూహికంగా కల్యాణం జరుగుతుందన్నారు. సోమవారంతో ఉత్సవాలు ముగుస్తాయని, ఉదయం 9 గంటల నుంచి స్వామివారి గ్రామోత్సవం ఉంటుందన్నారు.

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

పెదపూడి, న్యూస్‌టుడే: పెదపూడి మండలంలోని సంపర వేంకటేశ్వరస్వామికి శనివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. మార్గశిర మాస తొలి శనివారం సందర్భంగా పంచామృతాభిషేకాలు, తులసిదళ పూజలు అనంతరం అమ్మవారికి కుంకుమపూజలు జరిపించామని అర్చకులు ఖండవల్లి హనుమంతరావు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు గోవిందనామ పారాయణం చేశారు. స్వామివారి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు.

డిసెంబర్ 13న హిందూ సమ్మేళనం

సమావేశంలో ఆర్‌ఎస్‌ఎస్ సభ్యులు

బొమ్మూరు, న్యూస్‌టుడే: బొమ్మూరులోని చెరుకూరి ఫంక్షన్‌హాల్‌లో హిందూ సమ్మేళన సమావేశం శనివారం రాత్రి నిర్వహించారు. సమ్మేళన నిర్వహణ సమితి విభాగ్ అధ్యక్షుడు మెట్ల వెర్రియ్య మాట్లాడుతూ డిసెంబర్ 13న బొమ్మూరులో వల్లేపల్లి సుబ్రహ్మణ్యం స్థలంలో ఉప మండల హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నామని తెలిపారు. హిందూ సమాజ ఐక్యతపై విభాగ్ నిర్వాహకులు ప్రసంగిస్తారని అన్నారు. బొమ్మూరు, హుకుంపేట, పిడింగొయ్యి, రాజవోలు తదితర గ్రామాల నుంచి ప్రతీ ఒక్కరూ రావాలని పిలుపునిచ్చారు. నిమ్మలపూడి సుబ్బరాజు, వల్లేపల్లి సుబ్రహ్మణ్యం, సలాది సాయిబాబ తదితరులు పాల్గొన్నారు.

గుంతల రోడ్లపై అవస్థలు

శాటిలైట్ సిటీ బీ బ్లాక్ ప్రధాన రహదారిపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ప్రయాణం నరకంగా మారుతోందని స్థానికులు వాపోతున్నారు. రాత్రి సమయంలో వీధిలైట్లు లేకపోవడంతో గుంతలు కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నామని చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గుంతలు పూడ్చాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మోరంపూడి

ఇసుకను తొలగించారు

ఈనాడు కథనానికి స్పందన

మోరంపూడి: మోరంపూడి పై వంతెనపై ఇసుక పేరుకుపోయింది. రాకపోకలు సాగించే వాహనదారులు జారి పడుతున్నారు. నిత్యం ఇసుక లారీలు తిరుగుతూ ఉండటంతో ఈ సమస్య ఏర్పడింది. ఈ నెల 18న ఇసుకతో ఇక్కట్లు అనే శీర్షికతో ఈనాడులో ప్రచురితమైన చిత్రవార్తకు అధికారులు స్పందించి పేరుకుపోయిన ఇసుకను తొలగించారు. దీంతో వాహనచోదకులు హర్షం వ్యక్తం చేశారు.

ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

రాజానగరం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయంలో సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలోని ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా శిబిరం నిర్వహించారు. అందులో భాగంగా శనివారం దివాన్‌చెరువులో రహదారి భద్రతపై అవగాహన ర్యాలీ చేపట్టారు. ముఖ్యఅతిథిగా గైట్ ఫార్మసీ పీఓ షేక్‌మీరా హాజరై 'రహదారి భద్రతా నియమాలు పాటిద్దాం. ...నిర్లక్ష్యాన్ని విడనాడదాం' అని పిలుపునిచ్చి ర్యాలీ ప్రారంభించారు. పీఓ ఎస్.రాజ్యలక్ష్మి, కార్యదర్శి హనుమంతరావు, కో-ఆర్డినేటర్ పి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పురుషుల క్రికెట్ జట్టు

ఉపాధ్యాయుల క్రీడా జట్ల ఎంపికలు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల క్రీడా పోటీలకు శనివారం జట్లను ఎంపికచేసినట్లు మండల క్రీడా సమన్వయకర్త టీవీవీఎస్ రాఘవరెడ్డి తెలిపారు. శనివారం ఉదయం మహిళల త్రోబాల్, మధ్యాహ్నం పురుషుల క్రికెట్ పోటీలు బాలికల, బాలుర ఉన్నత పాఠశాలల్లో నిర్వహించారు. ప్రతిభచాటిన క్రీడాకారులతో మహిళా, పురుష జట్లను ఎంపికచేశామని వివరించారు. ఎంఈవో-2 నల్లమిల్లి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు.

పెదపూడి ర్యాలీలో పాల్గొన్న తెదేపా నేతలు, కార్యకర్తలు

అన్నదాత సంక్షేమానికి ప్రభుత్వం కృషి

పెదపూడి: అన్నదాతల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తోందని అనపర్తి నియోజకవర్గం తెదేపా యువనేత నల్లమిల్లి మనోజ్‌రెడ్డి అన్నారు. శనివారం పెదపూడిలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా రెండో విడత రైతుల ఖాతాల్లో నగదు జమ చేశారన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ జుత్తుక సూర్యకుమారి, పెదపూడి సొసైటీ అధ్యక్షుడు పుట్టా గంగాధర చౌదరి, కూటమి నేతలు ఆరుమిల్లి అమ్మన్న చౌదరి, ఎ.వాసు, మార్ని కాశీ, ఏవో ఎన్.సత్యప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని మహిళ ఆత్మహత్య

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): నాలుగు నెలల కిందట భర్త మృతి చెందడంతో మనస్తాపానికి గురైన మహిళ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నగరంలోని సుబ్బారావు పేట పరిధిలో శనివారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. ఆర్ట్స్ కళాశాల ఎదురు సుబ్బారావుపేటకు చెందిన గుంటముక్కల రోజా కల్యాణి (36), భర్త సురేష్ నాలుగు నెలల కిందట అప్పుల బాధలు తాళలేక ఆత్మహత్య చేసుకున్నారు. అప్పటి నుంచి మనస్తాపానికి గురై అనారోగ్యంతో ఆమె బాధపడుతూ శనివారం ఉదయం ఉరేసుకున్నారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్‌కు తరలించారు.

3న పుస్తకాల బహూకరణ

రాజమహేంద్రవరం సాంస్కృతికం: ప్రముఖ కవి, చిత్రకారుడు శీలా వీర్రాజు సేకరించిన జాతీయ, అంతర్జాతీయ చిత్రకళా పుస్తకాలను తెలుగు విశ్వవిద్యాలయానికి పద్మశ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ద్వారా బహూకరిస్తామని మాదేటి రాజాజీ మెమోరియల్ ఆర్ట్ అకాడమీ వ్యవస్థాపక కార్యదర్శి మాదేటి రవిప్రకాశ్ తెలిపారు. డిసెంబరు 3న ఉదయం 10 గంటలకు దామెర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీలో తెలుగు యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య డి.మునిరత్నం నాయుడు పుస్తకాలను స్వీకరిస్తారన్నారు. ప్రాణహిత కవి సన్నిధానం నరసింహశర్మ, ఆంధ్ర విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు పర్వతనేని సుబ్బారావు అభినందన ప్రసంగం చేస్తారని చెప్పారు.

పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లించండి

శ్యామలాసెంటర్: మార్చిలో జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి పరీక్ష ఫీజు ఎటువంటి ఆలస్య రుసుము లేకుండా డిసెంబరు 6లోగా చెల్లించవచ్చని డీఈఓ కె.వాసుదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. రూ.200 ఆలస్య రుసుముతో వచ్చే నెల 10 నుంచి 12 వరకు, రూ.500ఆలస్య రుసుముతో 13 నుంచి 15 తేదీ వరకు చెల్లించవచ్చన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ప్రభుత్వ వైద్య కళాశాల, రాజమహేంద్రవరం
వెహికల్ కావలెను

ప్రభుత్వ వైద్య కళాశాల, రాజమహేంద్రవరం ప్రిన్సిపల్ / అదనపు సంచాలకుల వారికి నెలకు **రూ. 45,000/-** చొప్పున, టాక్సీ రిజిస్ట్రేషన్ మరియు సరియైన అన్ని పత్రములు కలిగిన **"ఎర్టిగా"** 2023 తర్వాత మోడల్ కార్ అద్దె ప్రాతిపదికన ఒక సంవత్సరం పాటు నడుపుటకు అర్హత కలిగిన వాహన యజమానుల నుండి కొటేషన్స్ కోరడమైనది. **కొటేషన్స్ సమర్పించుటకు ఆఖరు తేది 06-12-2025**

ఇట్లు, ప్రిన్సిపల్ / అదనపు సంచాలకులు (FAC),
ప్రభుత్వ వైద్య కళాశాల, రాజమహేంద్రవరం

19వ నేషనల్ జంబోరిలో రాజమహేంద్రవరం విద్యార్థులు

బొమ్మూరు, న్యూస్‌టుడే: భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 19వ నేషనల్ జంబోరి-2025 డైమండ్ జూబ్లీ క్యాంపు ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో ఈనెల 23 నుంచి 29 వరకు జరిగింది. వికసిత్ భారత్ నేపథ్యంలో ఈ కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. చివరిరోజు జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జంబోరిలో ఫుడ్ ప్లాజా, జానపదనృత్యం, యోగా తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం నుంచి ఎంపికైన స్కౌట్స్ అండ్ గైడ్స్ కె.రిషిత, ఎ.హర్ష, వి.సాత్విక, పిబివిఎస్.కళ్యాణ్, ఎం.చందన్‌శివసాయి పాల్గొన్నారు.

ఎంపికైన స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు

తోటపేటలో అగ్ని ప్రమాదం

బిక్కవోలు, న్యూస్‌టుడే: బిక్కవోలు రైల్వే ట్రాక్ సమీపంలోని తోటపేటకు చెందిన ఒంటి మరియమ్మ ఇల్లు శుక్రవారం రాత్రి అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. వంట చేస్తుండగా గ్యాస్ లీకయి ఒక్కసారిగా మంటలు రేగడంతో ఇల్లంతా కాలిపోయిందని అగ్నిమాపక శాఖ అధికారి నవీన్ తెలిపారు. సిబ్బందితో వెళ్లి మంటలు అదుపులోకి తెచ్చామని, రూ.లక్ష వరకు ఆస్తి నష్టం జరిగిందని వెల్లడించారు. మరియమ్మకు స్వల్ప గాయాలయ్యాయని తెలిపారు.

ప్రమాదకరంగా పార్కింగ్!

రాజమహేంద్రవరం విమానాశ్రయం ప్రధాన ముఖద్వారం ముందు వాహనాలను పార్కింగ్ చేయడం వల్ల ప్రమాదకర పరిస్థితులు నెలకొంటున్నాయి. ప్రయాణికులను తీసుకువెళ్లేందుకు ఆయా విమాన సర్వీసు వేళల్లో ముఖద్వారం సమీపంలోని ప్రధాన రహదారికి ఆనుకుని పెద్దఎత్తున వాహనాలను నిలిపివేస్తున్నారు. లోపలికి వెళ్లి పార్కింగ్ చేయాలంటే టికెట్ ఖర్చు అవుతుందని వాహనాలను బయటనే నిలిపివేయడంతో తరచూ ఇక్కడ ట్రాఫిక్ ఇబ్బంది కలుగుతోంది. ప్రధాన రహదారి కావడంతో నిత్యం వాహనాల రాకపోకలు పెద్ద సంఖ్యలో ఉండటంతో పాటు విమాన ప్రయాణికుల వాహనాలతోనూ ఈ ప్రాంతం ఎప్పుడూ రద్దీగానే ఉంటుంది.

– న్యూస్‌టుడే, కోరుకొండ

(c) eenadu

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

ఎన్‌జీజీవో సంఘం ఎన్నికల ప్రక్రియ ప్రారంభం

నిడదవోలు, న్యూస్‌టుడే: ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ నిడదవోలు తాలుకా యూనిట్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనట్లు ఆఫీసర్ కమిటీ ఛైర్మన్ మీసాల మాధవరావు తెలిపారు. ఓటర్లుగా చేరేందుకు డిసెంబరు 3వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అవకాశం ఉందన్నారు. నామినేషన్ దాఖలు డిసెంబరు 10న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, ఎన్నికలు 16న ఉదయం 10.30 నుంచి సాయంత్రం 3 గంటల వరకు జరుగుతాయన్నారు. ఎన్నికల అధికారి, సహాయాధికారులుగా గోపాలపురం యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు జె. వెంకటేశ్వరరావు, ఎస్.వెంకటరమణ, పర్యవేక్షణకి కార్గిల్ జిల్లా అడ్‌హక్ కమిటీ కన్వీనర్ పి.అనిల్‌కు మార్చు నియమించినట్లు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తాళ్లపూడి: 80085 74498, ఉండ్రాజవరం: 80085 74503, నల్లజర్ల: 97011 37112
ఉ. 10 - మ. 1

కాలువ పరిసరాలు శుభ్రం..

తాళ్లపూడి: తాళ్లపూడి నుంచి వేగేశ్వరపురం వెళ్లే దారిలో ప్రధాన కాలువ పక్కన పేరుకుపోయిన వ్యర్థాలను పంచాయతీ సిబ్బంది తొలగించారు. వ్యర్థాలు పేరుకుపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఇటీవల 'మేమున్నాం.. మీకు తోడుగా'లో ప్రచురితమైన సమస్యపై పంచాయతీ కార్యదర్శి వీరన్న స్పందించి ఈ పనులు చేయించారు.

చెత్త తొలగింపు..

దేవరపల్లి: దేవరపల్లిలోని పల్లంట్ల వెళ్లే రహదారిలో ప్రభుత్వ ఉపవైద్యశాల దాటిన తరువాత చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రచురితమైన సమస్యపై పంచాయతీ కార్యదర్శి నిట్ట రవిశేఖర్ స్పందించారు. పారిశుద్ధ్య కార్మికులతో వ్యర్థాలు తొలగింపునకు చర్యలు తీసుకున్నారు.

ఇంటర్‌లో మెరుగైన ఉత్తీర్ణతకు కసరత్తు

న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

విద్యార్థి జీవితంలో ఇంటర్ చదువు వారధిగా నిలుస్తుంది. ఈ రెండేళ్ల కాలంలో రూపొందిన ప్రతిభ ఆధారంగానే కోరుకున్న రంగంలో రాణించే వీలుంటుంది. ఈ ఏడాది ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా ఇంటర్ బోర్డు ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 50 రోజుల ప్రణాళిక అమలు చేయాలని మార్గదర్శకాలిచ్చింది. దీని ప్రకారం అన్ని కళాశాలల్లో ప్రత్యేక తరగతులు ఇప్పటికే ప్రారంభించారు. జనవరి 27 నుంచి ప్రయోగ పరీక్షలు, ఫిబ్రవరి 23 నుంచి వార్షిక పరీక్షలు జరగనున్నాయి. వీటికి సన్నద్ధం చేసేలా ప్రణాళిక అమలు చేస్తున్నారు.

12 కళాశాలల్లో..: కొవ్వూరు డివిజన్ పరిధిలో పది ప్రభుత్వ జూనియర్, రెండు గురుకుల కళాశాలలు ఉన్నాయి. కొవ్వూరు పట్టణంలో బాలుర, బాలికల, వేగేశ్వరపురం, చాగల్లు, పెరవలి, ఉండ్రాజవరం, యర్నగూడెం, గోపాలపురం, నల్లజర్లలో కళాశాలలు ఉన్నాయి. కుమారదేవం, గోపాలపురంలో గురుకుల కళాశాలలు నడుస్తున్నాయి. వీటిలో సుమారు 750 మంది వరకు చదువుతున్నారు.

ఈసారి కార్యాచరణ ఇలా..: బోర్డు ఇచ్చిన కార్యాచరణను ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు పర్యవేక్షిస్తున్నారు. గతేడాది వరకు ఉదయం 9.45 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కళాశాలలు నడిచేవి. తాజాగా అన్ని కళాశాలలు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగించేలా చర్యలు తీసుకున్నారు.

పాఠ్యాంశాలు.. పునశ్చరణ..: తాజాగా 50 రోజుల ప్రణాళికలో భాగంగా రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సాధారణ పాఠ్యాంశ బోధన జరుగుతోంది. భోజన విరామం తర్వాత 1.20 నుంచి 5 గంటల వరకు పునశ్చరణ తరగతులు, సందేహాల నివృత్తికి కేటాయించారు. ● రోజూ వారీ, వారాంతపు పరీక్షలు పెడుతున్నారు. పాఠ్యాంశాల పునశ్చరణ, విద్యలో వెనుకబడిన వారిని గుర్తించి వార్షిక పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. ● ప్రయోగ పరీక్షల్లో మంచి మార్కులు వచ్చేలా సన్నద్ధం చేస్తున్నారు.

కొవ్వూరు బాలికల కళాశాలలో పునశ్చరణ తరగతి

ప్రణాళిక అమలుకు చర్యలు..

ఇంటర్ ఫలితాలు మెరుగు కోసం బోర్డు నుంచి వచ్చిన ఆదేశాలతో అన్ని కళాశాలల్లో 50 రోజుల ప్రణాళిక అమలుకు చర్యలు తీసుకుంటున్నాం. ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేస్తున్నాం.
– ఎన్‌వీఎస్ఎల్ నరసింహం, ఆర్ఐవో

వేలివెన్నులో 'రైతన్నా.. మీకోసం'

ఉండ్రాజవరం: 'రైతన్నా.. మీకోసం' కార్యక్రమాన్ని అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు కోరారు. ఆయన శనివారం వేలివెన్నులో రైతులతో కలిసి కరపత్రాలు ప్రదర్శించి, ప్రయోజనాలను వివరించారు. తెదేపా మండలశాఖ అధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ, తహసీల్దార్ ప్రసాద్, ఏవో రాజారావు పాల్గొన్నారు.

శిఖర ప్రతిష్ఠ పూజలు

ఉండ్రాజవరం: మండలంలోని తాడిపర్రులో పార్వతీ సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన ఉపాలయాల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో భాగంగా శనివారం ప్రత్యేక పూజలు చేశారు.

హుండీ ఆదాయం లెక్కింపు

కొవ్వూరు పట్టణం: స్థానిక గోష్పద క్షేత్రంలోని సుందరేశ్వరస్వామి ఆలయంలో హుండీ ఆదాయాన్ని శనివారం లెక్కించగా రూ.72,860 లభించినట్లు దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ బి.లక్ష్మి నరసింహారావు తెలిపారు. ఈ ఏడాది జులై నుంచి ఇప్పటి వరకు (ఐదు నెలలు) సమకూరిన ఆదాయాన్ని లెక్కించామన్నారు.

క్రిస్మస్ వేడుకల స్థలంలో ప్రార్థనలు

నల్లజర్ల: నల్లజర్ల శివారు కవులూరు రోడ్డులో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో డిసెంబరు 14న జరిగే నియోజకవర్గస్థాయి క్రిస్మస్ వేడుకల నిర్వహణకు ఎంపిక చేసిన స్థలాన్ని ఆయా గ్రామాల పాస్టర్లు శనివారం పరిశీలించి పనుల ప్రారంభానికి ప్రార్థనలు చేశారు. అధిక సంఖ్యలో విశ్వాసులు హాజరు కావాలని కోరారు.

చక్రాల కుర్చీ అందజేత

కొవ్వూరు పట్టణం: కొవ్వూరుకు చెందిన రుద్ర వేణికి దేవీశ్రీ రాంటిలల్ ట్రస్ట్ ఛైర్మన్ ప్రతిపాటి నాగరాజు శనివారం చక్రాల కుర్చీ అందజేశారు. ట్రస్ట్ సభ్యులు జొడాల వెంకట్, వీటి విల్సన్‌రాజు, వైకే శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిడదవోలు సమగ్రాభివృద్ధికి కృషి

వజ్రోత్సవాల స్తూపాన్ని ఆవిష్కరించిన మంత్రి దుర్గేష్. చిత్రంలో మున్సిపల్ ఛైర్మన్ ఆదినారాయణ, తదితరులు

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నని రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్ అన్నారు. పురపాలక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వజ్రోత్సవాల స్తూపాన్ని శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. పురపాలక సంఘ కార్యకలాప జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు, దుస్తులు, పురపాలక, సచివాలయ సిబ్బందికి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందించారు. కార్యక్రమంలో ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్‌ఛైర్మన్ షేక్ వజీరుద్దీన్, కౌన్సిలర్లు, కమిషనర్ తోట కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

వంటకాలను పరిశీలిస్తున్న డీఈవో వాసుదేవరావు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని డీఈవో కె.వాసుదేవరావు ఆకాంక్షించారు. ఉండ్రాజవరం ఉన్నత పాఠశాలలో శనివారం ఆహారోత్సవం (ఫుడ్ ఫెస్టివల్) నిర్వహించారు. డీఈవో తదితరులు విచ్చేసి విద్యార్థులు తయారు చేసిన వంటకాలను రుచి చూసి, బాగున్నాయని అభినందించారు. తల్లిదండ్రులతో మాట్లాడారు. బాలిక సంరక్షణాధికారి ఎర్రేపురాజు, ఎంఈవో డి.శారదజ్యోతి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉపన్యసించి.. ప్రశంసలు పొంది

ఉపన్యసిస్తున్న విద్యార్థిని

విజేతలతో కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, తదితరులు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: 'ఈనాడు -ఈటీవీ' ఆధ్వర్యంలో కొవ్వూరు పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'కృత్రిమ మేధ (ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై ఉన్నాస పోటీలు నిర్వహించగా ఉత్సాహంగా పాల్గొన్నారు. కెశ్రేయ బి.ఒక (ద్వితీయ ఎంపీసీ), సేహెద్ వైనక (ప్రథమ ఎంపీసీ) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. కళాశాల ప్రిన్సిపల్ ఎస్. సత్యనారాయణ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. హిందీ అధ్యాపకుడు ఎ. మురళీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మాట్లాడుతున్న 9వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి అనురాధ

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: సామరస్య ధోరణితో జరుపుకునే రాజీ చేసుకుంటే సత్వర న్యాయం జరుగుతుందని కొవ్వూరు 9వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి ఎం.అనురాధ అన్నారు. డిసెంబరు 13న జాతీయ లోక్‌అదాలత్ నేపథ్యంలో కక్షిదారులకు అవగాహన, ప్రీ లోక్‌అదాలత్ శనివారం నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ భార్యాభర్తలకు సంబంధించి 2,190 క్రిమినల్ కేసులు రాజీ అయ్యాయన్నారు. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జరిగే లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించనున్నామన్నారు. ఒకే రోజు లోక్‌అదాలత్ రాజీపడితే కక్షిదారులకు వెసులుబాటు ఉండే అవకాశం లేదన్నారు. డిసెంబరు 11వ తేదీ వరకు అన్ని పని దినాల్లో ప్రీ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు. సీనియర్ సివిల్ జడ్జి జి.సౌజన్యశ్రీ, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.నాగలక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.నాగమూర్తి, పోలీసు అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి వితరణ

దేవరపల్లి: యర్నగూడెం శ్రీపోలిన గంగరాజు జడ్పీ ఉన్నత పాఠశాలకు యండపల్లి దొరబాబు కుమార్తె జ్యోతి పుట్టినరోజు సందర్భంగా రూ.15 వేల విలువైన క్రీడా సామగ్రి అందించినట్లు హెచ్ఎం చంద్రరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించారు. బొంతా సోమరాజు, డి. వెంకటేశ్వరరావు, కె.సురేష్‌బాబు, పతంజలి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు సత్వర పరిష్కారం

ఉండ్రాజవరం: ప్రజా సమస్యలను సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు అన్నారు. వేలివెన్నులో శనివారం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. నిడదవోలు, పెరవలి, ఉండ్రాజవరం మండలాలకు చెందిన 37 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ. 15.68 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఆయా మండలాల తెదేపా అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, వెలగన సూర్యారావు, ఆతికాల రామకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.



చెక్కులు పొందిన లబ్ధిదారులతో శేషారావు

పుష్కరాల ప్రణాళికతో అభివృద్ధి పనులు

కొవ్వూరు పట్టణం: రానున్న పుష్కరాల ప్రణాళికలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యమిచ్చి మండలాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతామని ఎంపీపీ కాకర్ల సత్యనారాయణ అన్నారు. కొవ్వూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఆయన అధ్యక్షతన శనివారం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు చేపడుతున్న కార్యక్రమాలు, పథకాలను వివరించారు. ఎంపీపీ మాట్లాడుతూ స్నానాల రేవుల విస్తరణతోపాటు కొన్నిచోట్ల కొత్త ఘాట్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. గతంలో మద్దూరు, వాడపల్లి, బంగారంపేట గ్రామాలకు చెందిన 506 మంది లబ్ధిదారులకు సొంత గ్రామాల్లోనే 3 సెంట్లు చొప్పున స్థలం ఇచ్చేందుకు రెవెన్యూశాఖ నిర్ణయం తీసుకుందన్నారు. ఎంపీడీవో జీబీవీ ప్రసాద్, వైస్ ఎంపీపీ పీతల మల్లి నారాయణ, జడ్పీటీసీ సభ్యురాలు బొంతా వెంకటలక్ష్మి, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే

నిడదవోలు నుంచి రాజమహేంద్రవరం వెళ్లే రహదారిలో సమిశ్రగూడెం ఎస్సీ బాలికల వసతి గృహానికి చేరుకునే దారిలో రోడ్డు పక్కనే గుంత ప్రమాదకరంగా ఉంది. అందులో పిచ్చి మొక్కలు పెరిగాయి. అక్కడే రహదారి మలుపు తిరుగుతుంది. దీంతో సమీపానికి వచ్చే వరకు గుంత కనిపించక వాహనదారులు అందులోపడి గాయాలపాలవుతున్నారు. గుంతను పూడ్చి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనచోదకులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నిడదవోలు

గట్టుపైనే చెత్త.. తొలగించక అవస్థ

ఎక్కడెక్కడి నుంచో చెత్త తీసుకొచ్చి పెరవలి మండలం ఖండవిల్లిలోని ఏటిగట్టుపై వేస్తున్నారు. అది కుప్పలా పేరుకుపోయి వర్షాలకు కుళ్లి దుర్వాసన వెదజల్లుతోంది. చెత్త క్రమంగా కాలువలోకి చేరుతుండడంతో జలాలు కలుషితమవుతున్నాయి. అటుగా రాకపోకలు సాగించే వారు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ఏటిగట్టు పరిరక్షణ విభాగం ఏఈ చదలవాడ సుధాకర్ దృష్టికి తీసుకువెళ్లగా ఏటిగట్టును పరిశీలించి చెత్త తొలగింపునకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పెరవలి

గుంతల రోడ్డుపై పాట్లు

నల్లజర్ల మండలం దూబచర్ల శివారు ఆంజనేయస్వామి ఆలయం అడ్డు రోడ్డు నుంచి జి.కొత్తపల్లికి వెళ్లే 8 కి.మీ. బీటీ రోడ్డు గుంతలమయంగా మారింది. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదువుతున్నాయని వాహనచోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో గుంతలు కనిపించక ప్రమాదాలబారిన పడుతున్నామంటున్నారు. దీనిపై ర.భ. శాఖ డీఈ వెంకటరమణను వివరణ కోరగా రోడ్డు నిర్మాణానికి రూ.4 కోట్లు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, నల్లజర్ల

గోడ కట్టారు.. గేటు మరిచారు

దేవరపల్లి మండలం యాదవోలు జడ్పీ ఉన్నత పాఠశాలలో సుమారు 340 మంది విద్యార్థులు చదువుతున్నారు. దీనిని ఆనుకుని యర్నగూడెం-పొంగుటూరు ప్రధాన రహదారి, నిమ్మకాయల మార్కెట్ ఉండడంతో నిత్యం వాహనాల రద్దీ ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని పాఠశాల చుట్టూ గోడ నిర్మించారు. దీనికి గేటు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదం పొంచి ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎంఈవో తిరుమల దాస్‌ను వివరణ కోరగా గేటు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, దేవరపల్లి

డ్రెయిన్ ఇలా.. మురుగు పారేదెలా..?

ఉండ్రాజవరం మండలంలోని ఉండ్రాజవరం, దమ్మెన్ను, పాలంగి, చివటం మీదుగా ప్రవహిస్తున్న ప్రధాన డ్రెయిన్‌లో సుమారు 6 కిలోమీటర్ల మేర తూడు, గుర్రపు డెక్క, పిచ్చిమొక్కలు మొలిచాయి. మేట వేయడంతో మురుగు ప్రవాహానికి ఆటంకాలు ఎదురవుతున్నాయి. పూడికతీత, తూడు తొలగింపు పనులు చేపట్టాలని పరిసర గ్రామాల ప్రజలు కోరుతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని డ్రెయిన్‌శాఖ ఏఈ వెంకటేశ్వరరావు తెలిపారు. – న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

సింగిల్ టెండర్లకు ఎలా అనుమతిస్తారు..?

● 'ఈనాడు' కథనంపై కౌన్సిల్ సమావేశంలో చర్చ

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలులో అభివృద్ధి పనులకు సంబంధించి సింగిల్ టెండర్ల ఆమోదానికి ఎలా సిఫార్సు చేస్తారని 27వ వార్డు కౌన్సిలర్ ఆకుల ముకుందరావు ప్రశ్నించారు. ఛైర్మన్ భూపతి ఆదినారాయణ అధ్యక్షతన శనివారం పురపాలక సంఘ సాధారణ, అత్యవసర సమావేశాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో అభివృద్ధి పనుల టెండర్ల ఆమోదానికి సంబంధించి 'ఈనాడు'లో 'పంచుకుంటున్నారా.. పంచిపెడుతున్నారా..?' శీర్షికన ప్రచురితమైన కథనంపై వాడీవేడిగా చర్చ జరిగింది. నామినేషన్ ప్రాతిపదికన అప్పగిస్తున్న పనులు కూడా ముందుకు సాగడం లేదని ముకుందరావు అన్నారు. దీనిపై ఏఈ హేమంత్ మాట్లాడుతూ సింగిల్ టెండర్లు ఆమోదించవచ్చని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. నామినేషన్ ప్రాతిపదికన పనులు ఛైర్మన్ నిర్ణయిస్తారన్నారు.

సభ్యురాలి వ్యాఖ్యలపై అభ్యంతరం..

కాంట్రాక్టర్లు చేసిన పనులకు బిల్లులు అవుతున్నాయా..? లేదా? అని ఎప్పుడైనా అడిగారా అంటూ 6వ వార్డు కౌన్సిలర్ పువ్వల రతీదేవి ప్రశ్నించడంపై 21వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి వెంకట సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ దాకే అనిల్‌కుమార్ మాట్లాడుతూ విద్యుత్తు సామగ్రికి రూ. 5 లక్షలు కేటాయించినా పట్టణంలో పలు వార్డులు అంధకారంలో మగ్గుతున్నాయని, అడిగితే సామగ్రి రాలేదంటూ సమాధానం చెబుతున్నారన్నారు. సామగ్రి వచ్చిందని, త్వరలో మరమ్మతులు చేస్తామని ఏఈ హేమంత్ వివరణ ఇచ్చారు. తన వార్డులోని జండాల, సాలోమి వీధుల్లో రోడ్ల నిర్మాణానికి బాధ్యతలు స్వీకరించిన సమయంలో నిధులు మంజూరు చేసి, టెండర్లు పిలిచారని, ఇంత వరకు పనులు మొదలవలేదని 12వ వార్డు కౌన్సిలర్ ఉసురుమర్తి జాన్‌బాబు ఆవేదన వ్యక్తం చేశారు. వైస్‌ఛైర్మన్ బాలరాజు మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉందన్నారు. పట్టణాన్ని ద్వితీయ శ్రేణి ప్రత్యేక గ్రేడ్ పురపాలక సంఘంగా గుర్తించడంపట్ల మంత్రులు పి. నారాయణ, కందుల దుర్గేష్‌కు ఛైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో కమిషనర్ తోట కృష్ణవేణి పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న సభ్యులు. (అంతర చిత్రం) మాట్లాడుతున్న ఛైర్మన్ భూపతి ఆదినారాయణ

ఉద్యోగ విరమణ పొందిన అధ్యాపకుడికి సత్కారం

నల్లజర్ల, న్యూస్‌టుడే: నల్లజర్లలోని ఎస్సార్కే, కేఎస్సార్ కోఆపరేటివ్ జూనియర్, డిగ్రీ కళాశాల్లో 36 ఏళ్లు గణిత శాస్త్ర అధ్యాపకుడిగా పని చేసి ఉద్యోగ విరమణ పొందిన నాగిరెడ్డి సత్యనారాయణను ఉమ్మడి పశ్చిమ గోదావరి జడ్పీ మాజీ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు చేతుల మీదుగా శనివారం సత్కరించారు. తొలుత సత్యనారాయణ దంపతులను పూర్వపు, ప్రస్తుత విద్యార్థులు, గ్రామస్థులు మేళ తాళాల నడుమ కళాశాల వరకు ప్రదర్శనగా తోడ్కొని వచ్చారు. అనంతరం సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ కంఠమణి వసుంధారరదేవి, డైరెక్టర్లు కొడాలి ఆంజనేయ చౌదరి, సుంకర సుబ్బారావు, గన్నమనేని దొరయ్య, కొఠారు గాంధీ, దుగ్గిన లీలాకృష్ణ, వేగి గాంధీ, కోరా కన్నయ్య, వీటీ.వి.ఎన్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవోకు..: దేవరపల్లి: దేవరపల్లి ఎంఈవో మాణిక్యం తిరుమలదాస్ ఉద్యోగ విరమణ కార్యక్రమం శనివారం స్థానిక కరుటూరి కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కె.వి.కె.దుర్గారావు, మండలంలోని ఉపాధ్యాయులు, రాజకీయనాయకులు, అధికారులు తిరుమలదాస్, రత్నకుమారి దంపతులను సత్కరించారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

దేవరపల్లి: ఆర్డీఎస్ఎస్ పనుల నిమిత్తం 11కేవీ పల్లంట్ల గ్రామీణ, వ్యవసాయ, రాతిచెరువు ఫీడర్ల పరిధిలో ఆదివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ నారాయణ అప్పారావు తెలిపారు. 11కేవీ లక్ష్మీపురం ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు సరఫరా నిలుపుదల చేస్తామన్నారు.

నిడదవోలులో స్పోర్ట్స్ మీట్..

నిడదవోలు: స్థానిక ఆదిత్య పాఠశాలలో ఈనెల 30న జెస్ట్‌ఫెస్ట్ 2కే25 పేరిట ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ కరీమా తెలిపారు. ఉదయం 8.30 నుంచి సాయంత్రం 3.30 వరకు పోటీలు జరుగుతాయన్నారు.

గోపవరంలో ఆత్మీయ సమ్మేళనం..

నిడదవోలు: మండలంలోని గోపవరంలో ఈనెల 30న మాదిగల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఆహ్వాన కమిటీ కన్వీనర్ నేకూరి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్, నిడదవోలు ఏఎంసీ ఛైర్మన్ గాలింకి జిన్నాబాబు హాజరవుతారన్నారు.

చెరకుతోట దగ్ధంపై ఫిర్యాదు

తాళ్లపూడి: బల్లిపాడులో బాణసంచా నిప్పులు ఎగిసిపడి చెరుకు తోట దగ్ధమైందని మద్దుకూరి సతీష్ అనే రైతు శనివారం సాయంత్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నెల 27న స్థానిక కల్యాణ మండపంలో వివాహం సందర్భంగా బాణసంచా కాల్చడంతో నిప్పు రవ్వలు ఎగిసిపడి పక్కనే ఉన్న ఎకరన్నర చెరకుతోట కాలిపోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

వడివడిగా.. స్వయం ఉపాధి దిశగా..

● మెప్మా తోడ్పాటుతో మహిళల అడుగులు

న్యూస్‌టుడే, నిడదవోలు: మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తూ.. కుటుంబ పోషణలో భాగస్వాములవుతున్నారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ద్వారా ఏర్పాటైన సంఘాల్లో మహిళలు వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేసి విక్రయిస్తూ ఉపాధి పొందుతున్నారు.

రెండుచోట్ల ఇలా..

పట్టణం	సంఘాలు	సభ్యులు	స్వయం ఉపాధి పొందుతున్న వారు
నిడదవోలు	709	7,078	826
కొవ్వూరు	748	7,951	1,051

కుటుంబానికి ఆర్థిక ఆసరా..

పట్టణంలోని 7వ వార్డుకు చెందిన లక్ష్మీ నారాయణ సంఘంలో పది సంవత్సరాల కిందట సభ్యురాలిగా చేరా. మెప్మా సహకారంతో తొలిత రూ.5 వేల రుణం తీసుకున్నాను. అది సకాలంలో తిరిగి చెల్లించి, ప్రస్తుతం రూ.2 లక్షల రుణం తీసుకుని టైలరింగ్, ఎంబ్రాయిడరీ వర్క్ పరికరాలు సమకూర్చుకుని పనులు చేసుకుంటున్నాను. నా సంపాదన కుటుంబానికి కొంతవరకు ఆర్థిక ఆసరాగా నిలుస్తోంది. – దేవల సత్యశైలజ, నిడదవోలు

ఇద్దరు పిల్లలను బీటెక్ చదివించా..

పట్టణంలోని 21వ వార్డుకు చెందిన జీవన్ కరుణ సంఘంలో 25 ఏళ్లుగా సభ్యురాలిగా ఉన్నా. తొలుత రూ.5 వేలు రుణం ఇచ్చారు. తర్వాత రూ.2 లక్షల వరకు రుణం తీసుకుని వస్త్ర వ్యాపారం మొదలుపెట్టా. దానిని అభివృద్ధి చేసుకుంటూ ఇద్దరు పిల్లలను బీటెక్ వరకు చదివించా. – కొండేటి సూర్యప్రభ, నిడదవోలు

నెలకు రూ.20 వేలు ఆదాయం..

పట్టణంలోని 13వ వార్డు మాణిక్యమాల సంఘంలో 18 ఏళ్లుగా సభ్యురాలిగా కొనసాగుతున్నా. మొదటి రూ.5 వేలు రుణం పొందా. సకాలంలో తీర్చిడంతో రూ.2 లక్షల వరకు రుణం ఇచ్చారు. ఆ మొత్తంతో ఎండు చేపల వ్యాపారం మొదలు పెట్టా. నెలకు రూ.20వేల వరకు సంపాదిస్తున్నా. మా కుటుంబానికి ఈ వ్యాపారం ఆర్థికభరోసా ఇచ్చింది. - రాజా కొండమ్మ, నిడదవోలు

కుటుంబానికో పారిశ్రామికవేత్త..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్‌లో భాగంగా పురపాలక సంఘాల పరిధిలో కొత్తగా వ్యాపారం చేయాలనుకున్న మహిళలను గుర్తించి బ్యాంకు లేదా మురికివాడల సమాఖ్య పొదుపు నుంచి రుణాలు రుణాలు ఇప్పించే ఏర్పాటు చేస్తున్నాం. ఆ మొత్తంతో నిర్వహించబోయే వ్యాపారం, మార్కెటింగ్‌పై శిక్షణ ఇస్తున్నాం. స్వయం సహాయక సంఘ మహిళల పిల్లలు చదువుకుని ఉంటే వేస్ ఎంప్లాయిమెంట్ కింద ఉద్యోగ మేళాలు నిర్వహించి విద్యా అర్హత ఆధారంగా అవకాశాలు కల్పిస్తున్నాం. వ్యాపారాలు కొత్తగా పెట్టుకున్న వారికి మెప్మా వెబ్‌సైట్లో 52 రకాల వ్యాపారాలకు పెట్టుబడి ఎంత అవసరం, డీపీఆర్ ఏ విధంగా తయారు చేసుకోవాలనే వివరాలు తెలుగు భాషలోనే అందుబాటులో ఉంచాం. - టి.కనకరాజు, మెప్మా పీడీ

సమావేశంలో ఆర్ఎస్ఎస్ సభ్యులు

13న హిందూ సమ్మేళనం

బొమ్మూరు: బొమ్మూరులోని చెరుకూరి ఫంక్షన్‌హాల్‌లో హిందూ సమ్మేళన సమావేశం శనివారం రాత్రి నిర్వహించారు. సమ్మేళన నిర్వహణ సమితి విభాగ్ అధ్యక్షుడు మెట్ల వెర్రియ్యా మాట్లాడుతూ డిసెంబర్ 13న బొమ్మూరులో వల్లేపల్లి సుబ్రహ్మణ్యం స్థలంలో ఉప మండల హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నామని తెలిపారు. హిందూ సమాజ ఐక్యతపై విభాగ్ నిర్వాహకులు ప్రసంగిస్తారని అన్నారు. బొమ్మూరు, హకుంపేట, పిడింగొయ్యి, రాజవోలు తదితర గ్రామాల నుంచి ప్రతీ ఒక్కరూ రావాలని పిలుపునిచ్చారు. నిమ్మలపూడి సుబ్బరాజు, వల్లేపల్లి సుబ్రహ్మణ్యం, సలాది సాయిబాబ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

సర్వ మంగళాదేవి

మంగళూరు నగర దేవత మంగళాదేవికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించిన నేపథ్యంలో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అభిషేకాలు, కుంకుమార్చనలతో శ్రీదేవిని కొలిచారు. **(న్యూస్‌టుడే, బెంగళూరు సాంస్కృతికం)**

అంబర సంబరంగా కంబళ!

మంగళూరు, న్యూస్‌టుడే : దక్షిణ కన్నడ, ఉడుపి, కేరళలోని కాసరగోడుకు మాత్రమే కంబళ క్రీడను పరిమితం చేయాలని పెటా వేసుకున్న అర్జీని ఇటీవలే సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఆ మూడు జిల్లాలతో పాటు మైసూరు, శివమొగ్గ, బెంగళూరులోనూ ఈ క్రీడోత్సవాలు అంబరాన్ని తాకేలా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కంబళ సమితి అధ్యక్షుడు ఐకళ దేవీ ప్రసాద్ శెట్టి ఇటీవలే ప్రకటించారు. డిసెంబరు ఆరు నుంచి వచ్చే ఏడాది ఏప్రిల్ 25 మధ్యలో మొత్తం పాతిక చోట్ల కంబళను నిర్వహిస్తామని తెలిపారు. బెంగళూరు, మైసూరు, శివమొగ్గల్లో పాతిక ఎకరాల మైదానాన్ని అప్పగిస్తే అక్కడ క్రీడను నిర్వహించేందుకు, ఎక్కువ మంది వీక్షించేందుకు అవకాశాన్ని కల్పించవచ్చని ఆయన వివరించారు.

బురద కయ్యలో దున్నపోతులను పరుగు పెట్టిస్తున్న క్రీడాకారుడు

అభివృద్ధి మాటేంటి?

శివమొగ్గ, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి పీఠం కోసం, మంత్రి పదవులు కాపాడుకునేందుకు నేతలు చేస్తున్న ప్రయత్నాల మధ్య అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయని మాజీ ముఖ్యమంత్రి బీఎస్ యడియూరప్ప ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితులను అవలోకిస్తే ప్రభుత్వం ఎక్కువ రోజులు కొనసాగే అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయని జోస్యం చెప్పారు. ప్రభుత్వం పతనమైతే తామే కొత్తగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని మాజీ ముఖ్యమంత్రి సదానందగౌడ చేసిన వ్యాఖ్యలను విశ్లేషించేందుకు నిరాకరించారు. రాజకీయాల్లో ఏ క్షణంలో ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరని అన్నారు. శివకుమార్ ముఖ్యమంత్రి కావాలని నిర్మలానందనాథ స్వామి చేసిన వ్యాఖ్యలను తాను వ్యతిరేకించనన్నారు. స్వామిపై తమకు గౌరవం ఉందని, ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడంలో తప్పేముందని ప్రశ్నించారు.

యుద్ధం ఇప్పుడే షురూ..

ధార్వాడ, న్యూస్‌టుడే : కర్ణాటకలో ముఖ్యమంత్రి పీఠం కోసం అసలైన యుద్ధం ఇప్పుడే ప్రారంభమైందని మాజీ ముఖ్యమంత్రి జగదీశ్ శెట్టర్ వ్యాఖ్యానించారు. రెండు నెలలుగా తెరవెనుక జరుగుతున్న ప్రచ్ఛన్న యుద్ధం ఇప్పుడు ప్రత్యక్షంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి పీఠాన్ని విడిచి పెట్టేందుకు 'సిద్ధం'గా లేకపోవడంతో ఈ పోరు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందన్నారు. ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి, అధికారం కోసమే పోటీ పడుతున్న నేతల తీరును ప్రజలు గమనిస్తున్నారని ఆయన శనివారం ఇక్కడ చెప్పారు. బెళగావి-ధార్వాడ మధ్య కొత్త రైలు ప్రాజెక్టుకు ఇప్పటికే రూ.927 కోట్లు విడుదలయ్యాయని గుర్తు చేశారు. ప్రాజెక్టుకు కావలసిన 406 ఎకరాల భూస్వాధీనానికి రూ.129 కోట్లను విడుదల చేయవలసిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క పైసా కూడా విడుదల చేయలేదని ఆరోపించారు.

కదన విరామం

- కుర్చీలాటకు అల్పాహారంతో బ్రేక్
- ఈ ఏడాది నాయకత్వ మార్పు లేనట్లే

ఈనాడు, బెంగళూరు : దిల్లీకి వెళ్లలేదు.. సోనియాగాంధీతో సహా కాంగ్రెస్ అధిష్ఠాన నేతలతో పెద్దగా చర్చ లేదు. కర్ణాటక కుర్చీలాటకు మాత్రం. . బ్రేక్ పడింది. పది రోజుల పాటు నువ్వా? నేనా? అంటూ సాగిన ఆధిపత్య పోరు మధ్యవర్తి లేకుండానే పోటీదారులు విరామం పలికారు. ఇకపై మా మధ్య రాజకీయాలు లేవని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులు ఏకాభిప్రాయంతో చేసిన ప్రకటనకు కాలపరిమితి ఎంతో కాలమే బదులివ్వాలి. బెంగళూరులోని సిద్ధు నివాసంలో శనివారం ఉదయం అల్పాహార సమావేశంలో వీరిద్దరూ ఓ గంటపాటు చర్చించుకుని అధిష్ఠానంపై భారాన్ని తగ్గించారు. పీఠం కోసం చేసిన పోరాటంలో ఏ ఒక్కరూ విజయం సాధించకపోగా.. అలాగని తలొగ్గకపోవటమే అసలైన రాజకీయం. ఎట్టకేలకు శనివారం వీరిద్దరూ చేసిన ఉమ్మడి ప్రకటనతో ఈ ఏడాది నాయకత్వ మార్పు లేనట్లే.

మేమిద్దరం ఒక్కటేనంటున్న డీకే, సిద్ధు

పోయిన అధిష్ఠానం అత్యంత సున్నితంగా పరిష్కరించింది. ఎవరి నుంచి ఈ సమస్య మొదలైందో వారి నుంచే విరామం పలికేలా చేసింది. శీతాకాల సమావేశాల్లో సిద్ధు, డీకేల శీతల సమరం చర్చా వస్తువుగా మారకుండా వ్యూహాత్మకంగా నివారించింది. వీరిద్దరినీ దిల్లీకి రప్పించినంత మాత్రాన క్షణాల్లో సమస్య పరిష్కారం కాదు. ఒకటికి రెండుసార్లు సమావేశమై చర్చించుకోవాల్సిన వ్యవహారాన్ని సాగదీయకుండా సమస్యకు కేంద్ర బిందువులైన వారితోనే నివారణోపాయాన్ని వెతికింది. పైగా.. మేమిద్దరం పెద్దలు చెప్పినట్లే చేస్తామన్న ప్రకటన అధిష్ఠానం ప్రాధాన్యతను పెంచేలా మారింది. ప్రస్తుతానికి మా మధ్య రాజకీయాలు లేవు.. ఇదంతా భాజపా సృష్టించిన గందరగోళమని చెప్పించి శీతాకాల సమావేశాల్లో ప్రత్యర్థుల నుంచి రక్షణ వ్యవస్థను సిద్ధం చేసుకుంది.

ఫలించిన వ్యూహం

సోమవారం నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు.. మరో వారంలో బెళగావిలో అసెంబ్లీ సమావేశాలు. ఈ సమావేశాల్లో కర్ణాటక రాజకీయ వ్యవహారం చర్చకు వచ్చే అవకాశం ఉంది. పార్లమెంట్‌లో అధికార పక్షం, అసెంబ్లీలో విపక్షాల కర్ణాటక కాంగ్రెస్ రాజకీయ కోలాటంపై విమర్శలతో దాడి చేసే వీలుంది. నాయకత్వ మార్పు వంటి అత్యంత కీలకమైన నిర్ణయాన్ని కొద్ది రోజుల వ్యవధిలో తీసుకోలేక

సిద్ధు రికార్డు పదిలం

ఇప్పటికి.. ఈ కుర్చీ నాదే!

ఈనాడు, బెంగళూరు : దిల్లీలో కుదుర్చుకున్న నాయకత్వ మార్పు ఒప్పందం అమలై ఉంటే సిద్ధరామయ్య ఓ రికార్డు ఛేదించే అవకాశాన్ని కోల్పోయేవారు. రాష్ట్రంలో డి.దేవరాజ్ అరసు ఏడు సంవత్సరాలు 234 రోజుల పాటు ముఖ్యమంత్రిగా పని చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి సిద్ధరామయ్య జనవరి 7తో దేవరాజు అరసు రికార్డును అధిగమిస్తారు. శీతాకాల సమావేశాలయ్యే వరకు మా మధ్య రాజకీయాలుండవని ప్రకటించటంతో డిసెంబరు 19 వరకు ఆ ప్రస్తావన లేనట్లే. ఆపై మిగిలిన 20 రోజుల్లో అధికార పంపిణీపై డీకే పట్టుబట్టినా ఆ తతంగంపై చర్చలకే నెలల సమయం పడుతుంది. ఆలోగా సిద్ధరామయ్య అత్యధిక కాల ముఖ్యమంత్రిగా రికార్డులకెక్కే అవకాశం ఉంది. జనవరి తర్వాత మరో రెండు నెలలకు బడ్జెట్ సమావేశాలకు కూడా సమయం ముంచుకువస్తుంది. ఆ గడువునూ సిద్ధరామయ్య సద్వినియోగం చేసుకునే వీలుంది.

శివుడి మృత్యుంజయ హోమం!

మండ్య, న్యూస్‌టుడే : భూవరాహస్వామి ప్రేరణతోనే తాను మండ్య జిల్లా కేఆర్ పేటె తాలూకా కల్లహళ్లికి వచ్చానని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పేర్కొన్నారు. తనను ఈడీ అరెస్టు చేసి, తిహాడ్ కారాగారంలో ఉంచినప్పుడు తన భార్య, ఇతర కుటుంబ సభ్యులు భూవరాహ స్వామికి ముడుపు కట్టుకున్నారని చెప్పారు. స్వామి ఆలయంలో హోమం, పూజ చేయించుకున్న అనంతరం తనను కలుసుకున్న విలేకరులతో ఆయన శనివారం రాత్రి మాట్లాడారు. ఈ ఆలయానికి వచ్చి మొక్కుకుంటే, కోరుకున్నవి నెరవేరతాయని తన స్నేహితులు కూడా చెప్పారని, మొదటిసారిగా ఈ ఆలయానికి వచ్చానని తెలిపారు. కుల, మతాలకు అతీతంగా భక్తులు వచ్చి ప్రార్థనలు చేసుకోవడం సంతోషాన్ని కలిగిస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి స్థానాన్ని కోరుకునేందుకు ఇక్కడకు వచ్చి హోమం చేశారా అన్న ప్రశ్నకు 'నేను పూజ చేసుకునేందుకు మాత్రమే వచ్చాను. వస్తూ ఏమైనా తీసుకురావాలా అని అర్చకులకు ఫోన్ చేసి మాట్లాడాను. ఏమీ వద్దని, దర్శనం చేసుకుని వెళ్లాలని వారు చెప్పారు. ఇక్కడకు వచ్చిన అనంతరం వారు హోమం చేస్తే అందులో పాల్గొన్నా' అని వివరించారు. మృత్యుంజయ హోమాన్ని నిర్వహించేందుకు శనివారం ఉదయం ఏర్పాట్లు చేస్తున్న సమయంలో ఆలయం ఆవరణలోని ఒక తేనెతుట్టె నుంచి తేనెటీగలు భక్తులపై దాడి చేశాయి.

మృత్యుంజయ హోమం చేసిన హోమగుండం వద్ద ఉషతో, శివుడు

వ్యూహాలకు పదును

ఇంటికి వచ్చిన అతిథి శివుడికి దారిచూపుతున్న సిద్ధు

ఈనాడు, బెంగళూరు : ప్రస్తుతానికి కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తర్వాత ఆ స్థానాన్ని భర్తీ చేసే నేతగా డీకే అవతరించినట్లే. ఆయనకు అహింద నేతల నుంచి పోటీ ఎదురైనా.. అధిష్ఠానం దృష్టిలో డీకే తిరుగులేని ఐచ్ఛికంగా మారారు. సిద్ధరామయ్యకు పోటీగా ఎమ్మెల్యేల బలాన్ని కూడబెట్టుకోవటం, అవసరమైతే సముదాయాల మఠాధిపతుల మద్దతు రాబట్టుకోవటంలో డీకే చేసిన ప్రయత్నాలు ఫలితాన్నిచ్చాయి. కీలక పదవికి పోటీ పడాలంటే అన్ని వైపుల అస్త్రాలు, వ్యూహాలకు పదునుండాలని డీకే ప్రయత్నించారు. ఇంకా నెలకు పైగా సమయం ఉండటంతో ఆ బలం మరింత పెరిగి అధిష్ఠానం ముందు గట్టిగా వాదించే అవకాశం ఉంది. ఈ అవకాశాన్ని సిద్ధరామయ్య కూడా సద్వినియోగం చేసుకొంటారు. తనకు సహజంగానే ఉన్న ఎమ్మెల్యేల బలం, అహింద సముదాయాలను కూడా కదిలించిన సిద్ధరామయ్య మరో నెలల రోజుల్లో ఈ బలాన్ని పెంచుకునే అవకాశం లేకపోలేదు. తాను దిగిపోయేందుకు బలమైన కారణం చూపాలని ఆయన అధిష్ఠానాన్ని నిలదీయొచ్చు. పైగా.. అధికార పంపిణీ ఒప్పందం మాటిచ్చింది ఆ సమక్షంలో కాదు, మీరిచ్చిన మాటకు నేనెలా బలి పశువును కావాలని సిద్ధరామయ్య వాదనకు అధిష్ఠానం నుంచి సమాధానం లేదు. జనవరి నాటికి తమ అస్త్రాలను మరింత పదును చేసుకుని దిల్లీపై సమరానికి సిద్ధు, డీకేలు సిద్ధమవుతున్నారు.

కొనసాగుతున్న పూజలు

చాముండి బెట్టపై వెండి రథంతో డీకే అభిమానులు, కార్యకర్తలు

మైసూరు, న్యూస్‌టుడే : ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటూ అభిమానులు, పార్టీ కార్యకర్తలు, ఒక్కలిగ సంఘాల ప్రతినిధులు ఆలయాల్లో పూజలు కొనసాగించారు. మైసూరులో చాముండి బెట్టపై వెండి రథాన్ని లాగే సేవను కేపీసీసీ సభ్యుడు జి.శ్రీనాథ్‌బాబు నేతృత్వంలోని కార్యకర్తలు శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. గత ఎన్నికల్లో 136 నియోజకవర్గాల్లో గెలుపునకు శివకుమార్ తీసుకున్న నిర్ణయాలు, కార్యవైఖరే కారణమన్నారు. ముందుగా భరోసా ఇచ్చిన విధంగా రెండున్నరేళ్ల పాటు డీకే ముఖ్యమంత్రి అయ్యేందుకు అవకాశాన్ని కల్పించాలని ఆయన చిత్రపటాలతో వెండి రథాన్ని లాగే సేవను చేశామని తెలిపారు.

ముస్లింల పూజలు

ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ త్వరగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని సిద్ధరామయ్య సొంత జిల్లా మైసూరులో ముస్లింలు శనివారం ప్రార్థనలు చేశారు. హజరత్ సయ్యద్ హుమన్ దర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ముస్లిం కార్యకర్తలు సామూహికంగా ప్రార్థనలు చేసి, శివకుమార్ ముఖ్యమంత్రి కావాలని కోరుకున్నారు.

ప్రభుత్వ వైఫల్యాలపై పోరుబాట

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : బెళగావి శాసనసభ సమావేశాల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని విపక్ష నేత ఆర్. అశోక్ ప్రకటించారు. కేంద్ర మంత్రి కుమారస్వామి, యువ జనతాదళ్ అధ్యక్షుడు నిఖిల్ గౌడతో పాటు, పార్టీ సీనియరు నాయకులతో ఆయన శనివారం బెంగళూరులో సమావేశమయ్యారు. జనతాదళ్‌తో సమన్వయం చేసుకుంటూ, సమావేశాల్లో పాల్గొంటామని చెప్పారు. కొన్ని బిల్లుల అనుమతికే ప్రభుత్వం ఈ సమావేశాలను మొక్కుబడిగా నిర్వహించబోతోందని తప్పుబట్టారు. తుంగభద్ర ఆనకట్ట వద్ద క్రస్ట్ గేట్లు పాడై ఏడాదైనా రూ.12 కోట్లు విడుదల చేసి, వాటిని మరమ్మతు చేయించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. చిన్నస్వామి మైదానం వద్ద 11 మంది మృతి, వాల్మీకి కార్పొరేషన్‌లో నిందితులకు శిక్ష, ముడా అక్రమాల్లో నిందితులపై చర్యలు తీసుకోలేని నిస్సహాయ స్థితికి ప్రభుత్వం చేరుకుందని దుయ్యబట్టారు. పార్టీ రాష్ట్రాధ్యక్షుడు విజయేంద్ర ఫోన్‌లో తమకు పలు అంశాల్లో మార్గదర్శనం చేశారని చెప్పారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మధ్య శనివారం జరిగింది కదన విరామ సభేనని పేర్కొన్నారు. అధికారాన్ని కాపాడుకునేందుకు తాను ఎన్నడూ మఠాలు, మఠాధిపతుల సాయాన్ని కోరలేదని కేంద్ర మంత్రి కుమారస్వామి ఇదే సందర్భంలో వ్యాఖ్యానించారు. రెండుసార్లు తాను ముఖ్యమంత్రి పదవి కోల్పోయినప్పుడు కూడా మఠాధిపతులను జోక్యం చేసుకోవాలని కోరలేదన్నారు. సిద్ధరామయ్య, డీకే శివకుమార్ ఇద్దరూ కులాలు, మతాలను స్వార్థ రాజకీయాలకు బలి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు.

పాల్గొన్న విశ్వనాథ్, అశ్వత్థనారాయణ, నిఖిల్ గౌడ

వేదికపై నాయకులు ఆర్.అశోక్, కుమారస్వామి తదితరులు

పాదరసంతో మరణశాసనం

భార్యను కడతేర్చిన భర్త అరెస్టు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : భార్య కాలికి పాదరసాన్ని ఇంజెక్టు చేసి, ఆమె మరణానికి కారకుడైన బసవరాజ్ (40), అతని తండ్రి మరిస్వామాచార్‌ను అత్తిబెలె ఠాణా పోలీసులు శనివారం అరెస్టు చేశారు. సర్జాపుర రోడ్డు తిలకనగరకు చెందిన విద్య (37)కు ఈ ఏడాది ఫిబ్రవరి 26న పాదరసాన్ని ఇంజక్ట్ చేశాడు. ఎడమకాలు స్వాధీనం తప్పడంతో ఆమెను చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు. సుమారు ఎనిమిది నెలల పాటు ప్రాణాలతో పోరాటం చేసి, ఇటీవల ఆమె మరణించింది. ముందస్తుగా ఆమె ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా పోలీసులు కార్యాచరణ నిర్వహించి, పరారీలో ఉన్న నిందితులను అరెస్టు చేశారు.

తిప్పేనహళ్లిలో చిరుత భయం

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : చిక్కబళ్లాపుర శివారు ప్రాంతం తిప్పేనహళ్లిలో శనివారం ఉదయం చిరుత కనిపించింది. గౌరీబిదనూరుకు వెళ్లే మార్గంలోని బెట్టపై చిరుతను చూసిన స్థానికులు తక్షణమే అటవీశాఖ సిబ్బందికి సమాచారం అందించారు. చిరుత కనిపించిందని సామాజిక మాధ్యమాల్లో వీడియోలు రావడంతో ఆ మార్గంలో ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు, పశువులు, గొర్రెలను మేపే కాపర్లు అప్రమత్తమయ్యారు. చిరుతను బంధించేందుకు బోనులు ఏర్పాటు చేశామని అటవీశాఖ అధికారులు తెలిపారు.

ఎన్నికల్లో పోటీకి శాంతకుమార్‌కు అవకాశం

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం ఎన్నికల్లో పోటీ చేసేందుకు కేఎన్ శాంతకుమార్‌కు అవకాశం కల్పిస్తూ ఉన్నత న్యాయస్థానం శనివారం ఆదేశాలు జారీ చేసింది. ఆయనకు రూ.200 అప్పు ఉన్నట్లు చూపించలేదని ఎన్నికల అధికారి నామినేషన్ పత్రాన్ని తిరస్కరించారు. దాన్ని ప్రశ్నిస్తూ శాంతకుమార్ వేసుకున్న అర్జీని జస్టిస్ సూరజ్ గోవిందరాజ్ విచారణకు స్వీకరించారు. డిసెంబరు 7న ఎన్నికలు ఉండడంతో పోటీలో ఉన్న మాజీ క్రికెటర్ వెంకటేశ్ ప్రసాద్ ఎన్నిక ఏకగ్రీవం కాకుండా ఆగిపోయింది.

వన వాటికలో పూల దర్పం!

కబ్బన్ ఉద్యానవనం నిండుగా సందర్శకుల సందడి

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : కబ్బన్ ఉద్యానవనంలో ఏర్పాటు చేసిన ఫల-పుష్ప ప్రదర్శనకు శనివారం సాయంత్రం నుంచి రాత్రి పొద్దు పోయేంత వరకు సందర్శకులు పోటెత్తారు. వాతావరణం చల్లగా ఉన్నప్పటికీ, నగరవాసులతో పాటు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులు ఆయా నమూనాల వద్ద స్వీయ చిత్రాలు తీసుకున్నారు. ఉద్యానశాఖ ఏర్పాటు చేసిన స్టాళ్ల వద్ద పూలు, కూరగాయల మొక్కల విత్తనాలు, మొక్కలను కొనుగోలు చేసుకున్నారు. కబ్బన్ ఉద్యానవనం వరకు ప్రయాణించేందుకు ఎంజీ రోడ్డు, కబ్బన్‌పార్కు, విధానవీధిలో మెట్రో రైలు సేవలు అందుబాటులో ఉండడంతో ఎక్కువ మంది తరలివచ్చారు.

రాతి రథం వద్ద ఎడతెగని రీతిలో రద్దీ

'వాక్‌థాన్ థణిసంద్ర' ప్రారంభిస్తున్న కమిషనర్ సునీల్‌కుమార్ తదితరులు

నడకదారిలో వేడుక!

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : చక్కని పాదచారి మార్గాల రూపకల్పనకు బెంగళూరు నగర పాలికె- ఉత్తర విభాగం నేతృత్వంలో వివిధ సంస్థల సభ్యులంతా కలిసి 'వాక్‌థాన్ థణిసంద్ర' పేరిట శనివారం ప్రత్యేక స్వచ్ఛ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాలికె కమిషనర్ సునీల్‌కుమార్ ఈ పనులను ప్రారంభించి వారితో కలిసి పాదచారి మార్గాల్లో సంచరించారు. నడకదారులు చక్కగా ఉంటే ఎలాంటి ప్రమాదాలకూ అవకాశం ఉండదన్నారు. ఇలాంటి దారులనే అనేకచోట్ల ఆక్రమించారని, వాటిని తొలగించి, చక్కగా మార్చాలన్నారు. ఈ పనులకు వ్యాపారులు సహకరించాలని కోరారు. ఐదు కిలోమీటర్ల నడక కార్యక్రమం విజయవంతమైన నేపథ్యంలో నగర వ్యాప్తంగా వాక్‌థాన్లకు ప్రణాళిక సిద్ధం చేయాలని నిర్ణయించారు.

కార్యక్రమానికి హాజరైన స్థానిక సంస్థల సభ్యులతో అధికారులు

ధర్నాలో జస్టిస్ సంతోశ్ హెగ్డే, మఠాధిపతులు, పర్యావరణ ప్రేమికులు

'కేసరి' గర్జన : రాష్ట్ర ప్రభుత్వం అచేతనావస్థకు చేరుకుందని, కాంగ్రెస్ నేతలు అంతర్యుద్ధంలో మునిగి ప్రజల కష్టాలు గాలికి వదిలేశారని విమర్శిస్తూ హెబ్బళ్లి- ధార్వాడలో భాజపా నేతలు, కార్యకర్తలు శనివారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. తక్షణమే సిద్ధు సర్కారు రాజీనామా చేయాలని డిమాండు చేశారు. **(న్యూస్‌టుడే, ధార్వాడ)**

జోగ్ ముంగిట పర్యావరణం

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : శివమొగ్గ జిల్లాలో జోగ్ జలపాతం సమీపంలో 'శరావతి పంప్డ్ స్టోరేజ్ పథకం' వద్దంటూ 'పరిసరక్కాగి నావు సంస్థ' స్వాతంత్ర్య ఉద్యానవనంలో శనివారం ధర్నాకు దిగింది. ఈ పథకం ద్వారా మల్నాడు ప్రాంతంలోని పర్యావరణ పరిరక్షణకు భంగం కలగడంతో పాటు సమతౌల్యం దెబ్బతింటుందని నటుడు, పర్యావరణవేత్త సురేశ్ హెబ్లికర్ ఆందోళన వ్యక్తం చేశారు. శరావతి చుట్టుపక్కల ప్రాంతాల్లో ఐదు దశాబ్దాలుగా కొన్ని గ్రామాలకు విద్యుత్తును అందించని ప్రభుత్వం, ఈ ప్రాజెక్టు పేరిట పర్యావరణాన్ని దెబ్బతీయడం సరికాదన్నారు. ధర్నాకు జస్టిస్ సంతోశ్ హెగ్డే, మాజీ ఎమ్మెల్యే ఏటీ రామస్వామి, పర్యావరణవేత్తలు నాగేశ్ హెగ్డే, ఇంధూధర హొన్నాపుర, దళిత సంఘర్ష సమితి నేత నాగరాజ్ తదితరులు మద్దతు పలికారు.

దీపం వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న శోభా కరంద్లాజె, బైరతి బసవరాజు

అన్నింటా కన్నడకే అగ్రతాంబూలం

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : కర్ణాటకలో నివసించే వారంతా తప్పనిసరిగా కన్నడ భాష నేర్చుకోవడంతో పాటు ఇక్కడి సంప్రదాయాలను గౌరవించాలని కేంద్ర మంత్రి శోభాకరంద్లాజె పిలుపునిచ్చారు. కృష్ణరాజపురం- దూరవాణినగర ఐటీఐ కాలనీలో వివిధ కన్నడ సంఘాలు ఏర్పాటు చేసిన రాజ్యోత్సవాలను ఆమె శనివారం ప్రారంభించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారంతా కన్నడభాషను తప్పనిసరిగా నేర్చుకుని స్థానికులతో స్నేహభావాన్ని పెంచుకోవాలని సూచించారు. నీరు, భూమి, సరిహద్దు అంశాల్లో దేనికీ రాజీపడబోమని స్పష్టం చేశారు. అందరూ సంప్రదాయాలను సంరక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో శాసనసభ్యుడు బైరతిబసవరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 9121167525

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 9945050116

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా Pioneer's కెఫిన్ లేని ఖర్జూరా గింజల కాఫీ, ఇన్‌స్టెంట్ ఎనర్జీ ఖర్జూరా పౌడర్ ప్రొడక్ట్స్‌లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారీగా అన్ని జిల్లాలలోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 9121657059, 9347727294

BUSINESS OFFER

స్త్రీ/పు చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్స్‌డ్ ప్రాఫిట్ పొందండి! 7013203996/ 7013544075.

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్: 7331161999/ 9851595951

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు9399955545.

PLOT FOR SALE

Tirupati-Avilala area Near Highway, 40 Ank (30X48) South Facing plot 70L, Price Negotiable ✆ 8317588227, 9885450445.

JOBS

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

హైదరాబాద్‌లో పనికి వంటమాస్టర్ ఫ్యామిలీ (భార్యభర్త) జీః 35 వేలు. కిచెన్ హెల్పర్స్ ఫ్యామిలీ (భార్యభర్త) జీః 26 వేలు. కావలెను. రూం, మీల్స్ ఫ్రీ. ✆ 9493931224, 7386951320.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషంట్స్ని, పిల్లలను చుసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ:18K ✆ 96402 58899, 96404 68899

కర్ణాటక గదగ్ జిల్లాలో ప్రముఖ విండ్ ఫాన్ కంపెనీలో పని చెయ్యడానికి అనుభవం ఉన్న సూపర్‌వైజర్లు, సైట్ ఇన్‌ఛార్జులు, ROW డీలింగ్ వ్యక్తులు కావలెను. ✆: 8919882518.

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజిలో అడ్మిషన్స్ కొరకు PRO's (Male/ Female) కావలెను. సంప్ర: ✆: 8465005959.

హైదరాబాద్‌కు చెందిన Spices కంపెనీకు మీ ఏరియాలో ఉంటూ ప్యాకింగ్ పని చేయుటకు స్త్రీలు కావలెను. అర్హత: 10th - ఇంటర్. 98482 73215.

రామకృష్ణ బిల్డర్స్, Hyd, Vja న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల స్టాఫ్ కావలెను. భోజనం వసతి, మంచి జీతం. ✆ 94918 21122, 94916 51122.

DRIVERS

కాంపెర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ|| 25K/- కంపెనీలో హెల్పర్స్ జీ|| 15K/- కా||. RK ఎంటర్‌ప్రైజెస్. 9666500009/ 9666300009

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రయాణికుల భద్రతకు అద్దాల గోడలు!

మెట్రో ప్రాంగణాల్లో సరికొత్త చర్యలు

ప్రస్తుత మెట్రో ప్రయాణ ప్రాంగణమిలా..

శివాజీనగర భూగర్భస్టేషన్‌లో రైలుకు అడ్డంగా అద్దాల గోడ

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : నమ్మ మెట్రో ప్రయాణ ప్రాంగణాల్లో భద్రత చర్యలు విస్తృతం చేశారు. ప్లాట్‌ఫారంపై నుంచి ప్రయాణికులెవరూ పట్టాల వైపు వెళ్లకుండా తెరల గోడ (స్క్రీన్ వాల్ అండ్ డోం- (పీఎస్‌డీ)లను గులాబీ మార్గంలో పూర్తి స్థాయిలో అమర్చే పనులు చేపట్టారు. తరచు చోటుచేసుకుంటున్న ప్రమాదాలను నియంత్రించడానికి ఈ పనులు తప్పడం లేదు. ఇప్పటికే కొన్నింట ఒకటి రెండు గోడలు అమర్చిన విషయం తెలిసిందే. 21.26 కిలోమీటర్ల పొడవున్న కాళేనాఅగ్రహార- నాగవార మార్గంలో 2026మే నెలలో ఉపరితల వంతెనపై రైలు సంచారం ప్రారంభించారు. ఆ పరిధిలో నిర్మాణంలోని ప్రాంగణాలకు అనుబంధంగా ఈ అద్దాల గోడలు సిద్ధం చేయాలని సాంకేతిక నిపుణులు పరిశీలిస్తున్నారు. వాటివల్ల ప్రయాణికులకు భద్రత ఎక్కువగా ఉంటుందని బీఎంఆర్‌సీఎల్ అధికారులు తెలిపారు. రైలు వచ్చి ఆగిన తరువాతే అద్దాల గోడలకు అనుబంధంగానే అమర్చిన తలుపులు తెరుచుకుని.. వాహనంలోనికి వెళ్లడానికి మార్గం చూపుతాయి. రైలు ఎక్కిన తరువాత అద్దాలు మూసుకుంటాయి. విద్యుత్తు ఆధారంగా మెట్రో పరుగులు తీస్తుంది. పట్టాల పక్కన విద్యుత్తు తీగలు అమర్చడంతో.. అటుగా ఎవరు వెళ్లినా ప్రమాదమే. కావాలనే పట్టాలపైకి దూకే వారు విద్యుదాఘాతానికి గురై మృత్యువాత పడతారు. గతంలో ఎంజీ రోడ్డు, విజయనగర, బయ్యప్పనహళ్లి, సీఎంహెచ్ రోడ్డులో అలాంటి సంఘటనలు భయం గొలిపాయి. ప్రయాణికుడి భద్రత ప్రశ్నగా మారిన తరుణంలో ప్రాంగణాలపై పచ్చగీతలు గీసి.. అవి దాటి వెళ్లకుండా కట్టడి చేశారు. అదనంగా భద్రతా సిబ్బందిని నియమించినా సమస్యలు ఎదురయ్యాయి. చివరికి అద్దాల గోడల అంశం తెరపైకి వచ్చింది. ప్రస్తుతం శివాజీనగరలో ఇదెంతో భద్రంగా కనిపిస్తుండటంతో అన్ని చోట్లా ఇదే తరహా పనులు అవసరమని భావిస్తున్నారు. నగర వ్యాప్తంగా 92 కిలోమీటర్ల దూరం మెట్రో మార్గం విస్తరించగా.. 37 ప్రయాణ ప్రాంగణాలున్నాయి.

రైలు నుంచి దిగుతున్న ప్రయాణికులు

'మోదీ బొమ్మ'ల సందడి

ఉడుపి, న్యూస్‌టుడే : ఉడుపి కృష్ణమఠంలో తన ప్రసంగాన్ని ప్రారంభించేందుకు ముందుగా ఎస్పీజీ, స్థానిక పోలీసులను ఉద్దేశించి ప్రధాన మంత్రి మోదీ చెప్పిన మాటలు వైరల్‌గా మారాయి. తన కోసం బొమ్మలు గీసిన, బహుమతులు తీసుకు వచ్చిన వారి నుంచి వాటిని తీసుకునే ముందుగా, వాటి వెనుక వారి పేరు, చిరునామా, ఇతర వివరాలు ఉన్నాయా లేదా చూసుకోవాలని వారికి సూచించారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

మాదిగ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు మాదిగ కుల అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', మాదిగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (ఆదివారం, నవంబరు 30న) ఉదయం 9 గం|| నుంచి సాయంత్రం 5.30 గం|| వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

ఇద్దరు పోలీసు అధికారులపై వేటు

ధార్వాడ : వ్యాపారుల నుంచి ఆర్డర్ తీసుకుని నగలు తయారు చేసి ఇచ్చే విశ్వనాథ్ అనే వ్యక్తిని బెదిరించి ఆభరణాలను దోచుకున్న కేసులో ఇద్దరు ఎస్సైలను సస్పెండ్ చేస్తూ తూర్పు వలయం ఏడీజీపీ రవికాంతేగౌడ ఆదేశాలు జారీ చేశారు. హావేరి జిల్లా బ్యాడగి తాలూకా హంసభావి ఠాణా ఎస్సై మాళప్ప చిప్పలకట్టి, శివమొగ్గ జిల్లా సాగర తాలూకా ఎస్సై ప్రవీణ్ కుమార్‌లను విధుల నుంచి తప్పించామని ప్రకటించారు. నవంబరు 24న మరో ముగ్గురిని కలుపుకుని బొమ్మ తుపాకీ చూపించి దోపిడీకి పాల్పడ్డారు. కేటీజే నగర ఠాణా పోలీసులు ఇప్పటికే నిందితులను అరెస్టు చేసి, విచారణ చేపట్టారు.

నీళ్లలా డబ్బు ఖర్చు

సువర్ణసౌధ సోకులపై భీమప్ప గడాద్ మండిపాటు

సుందరంగా సిద్ధమైన సువర్ణసౌధ సభాప్రాంగణం

బెళగావి, న్యూస్‌టుడే: శాసనసభ సమావేశాల నిర్వహణ పేరిట ప్రజా ధనాన్ని నీళ్లలా ఖర్చు చేస్తున్నారని సామాజిక కార్యకర్త భీమప్ప గడాద్ ఆరోపించారు. బెళగావి సువర్ణ సౌధలో స్పీకర్ కూర్చునే కుర్చీ, ముందు ఉండే పీఠాన్ని (టేబుల్) తయారు చేయించేందుకు రూ. 42.93 లక్షలు, విధానపరిషత్తు అధ్యక్షుడు పీఠం వద్ద పాత ప్లైవుడ్, కుషన్ మార్చేందుకు రూ.1.98 లక్షలు ఖర్చు చేస్తున్నారని అభ్యంతరం తెలిపారు. సువర్ణ సౌధ లోపల ఏర్పాటు చేసిన 11 భావచిత్రాలకు ఇప్పటికే రూ. 68,67,964 ఖర్చు చేశారని తెలిపారు. రాష్ట్రంలో ఏడుగురు ప్రముఖుల తైలవర్ణ చిత్రాలను గీయించేందుకు రూ.28.49 లక్షలు ఖర్చు చేయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని స.హ చట్టం ద్వారా వెల్లడైందని బెంగళూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరించారు.

భయం వీడితే విజయం తథ్యం

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : వ్యక్తిగత, వృత్తి జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ, తమ కలలను సాకారం చేసుకునే వాళ్లే అంతిమ విజేతలుగా నిలుస్తారని ప్రముఖ విద్యావేత్త, చిత్ర నిర్మాత రోనీ స్క్రూవాలా పేర్కొన్నారు. దేశంలో యువతకు అందుబాటులో పలు ఉపాధి అవకాశాలు వృద్ధి చెందుతున్నాయని తెలిపారు. ప్రెసిడెన్సీ విశ్వవిద్యాలయంలో 8వ స్నాతకోత్సవంలో పట్టభద్రులకు పతకాలను ప్రదానం చేసి మాట్లాడారు. కృత్రిమ మేధస్సుతో సంప్రదాయక ఉపాధి అవకాశాలు తగ్గుముఖం పట్టినా కొత్త ఉద్యోగాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. వైఫల్యాలకు భయపడితే, ముందంజలోకి రావడం కష్టమవుతుందని పట్టభద్రులకు వివరించారు. స్నాతకోత్సవంలో 3686 మంది డిగ్రీ, 1233 మంది పీజీ, 34 పీహెచ్‌డీ, 32 మంది బంగారు పతక విజేతలకు పట్టాలు ప్రదానం చేశామని ఛాన్సలర్ డాక్టర్ నిసార్ అహ్మద్ తెలిపారు. సీనియరు విలేకరి దిలీప్ ఠాకూర్, వర్సిటీ ట్రస్టీ కౌసర్, ఉపాధ్యక్షుడు సుహేల్ అహ్మద్, రిజిస్ట్రార్ సమీనా నూర్ అహ్మద్, ఉప కులపతి డాక్టర్ ఎస్‌జే తిరువేంగడం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

వేదికపై రోనీ స్క్రూవాలా, దిలీప్ ఠాకూర్, డాక్టర్ నిసార్ అహ్మద్, కౌసర్, ఇతర ఆచార్యులు

రాజధానిలో ఎంటర్‌ప్రై'నారీ' మేళా!

వివిధ రంగాలకు చెందిన మహిళలతో, నిర్వాహకులు

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే: వివిధ రంగాల్లో వ్యాపారవేత్తలుగా, మార్గదర్శకులుగా రాణిస్తున్న మహిళలతో ఎంటర్‌ప్రై'నారీ' మేళాను వైట్‌ఫీల్డ్‌లోని కేటీపీఓ మైదానంలో నిర్వహించనున్నారు. డిసెంబరు 3, 4వ తేదీల్లో నిర్వహించే మేళాను మహిళా, శిశు శాఖ మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్ ప్రారంభిస్తారని కార్యక్రమ నిర్వాహకురాలు, ప్రాజెక్ట్ నవేలి వ్యవస్థాపకురాలు నవ్య నవేలి తెలిపారు. బెంగళూరులో మొదటిసారిగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో 70కు పైగా బ్రాండ్లతో గుర్తింపు దక్కించుకున్న మహిళా పారిశ్రామికవేత్తలు, ఆయా రంగాలకు చెందిన ప్రముఖ మహిళలు, అస్పైర్ ఫర్ హర్ సంస్థ ప్రతినిధులు స్టాళ్లను ఏర్పాటు చేస్తారని వెల్లడించారు. ఇక్కడ నిర్వహించిన సమావేశంలో ఆయా సంస్థలకు చెందిన ప్రతినిధులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. గ్రామీణ కళలు, ఉత్పత్తులను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తోడ్కొని వెళుతూ, జీవనోపాధిని మరింత విస్తరించేలా తాము కార్యక్రమంలో ప్రత్యేక కార్యశాలలు, నిపుణుల వ్యాపార మార్గదర్శకత్వం, వ్యాపార అభ్యాస కార్యక్రమాలు, వనరుల మద్దతు అందిస్తామని వివరించారు.

ఇదంతా.. కులాల కుంపటి


విశ్వనాథ్

మైసూరు, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి పీఠం కాపాడుకునేందుకు సిద్ధరామయ్య, దాన్ని దక్కించుకునేందుకు డీకే శివకుమార్ చేస్తున్న ప్రయత్నాలు కులాల మధ్య కుంపటిని రగలించాయని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ హెచ్ విశ్వనాథ్ విమర్శించారు. ఆయన శుక్రవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ నిర్మలానందనాథ స్వామిని కించపరుస్తూ ఎమ్మెల్సీ యతీంద్ర వ్యాఖ్యలు చేయడం సరి కాదన్నారు. సిద్ధరామయ్య కాంగ్రెస్ పార్టీకి అనివార్యం కాదన్నారు. 'ఆపరేషన్ కమల' సందర్భంలో కాంగ్రెస్ నుంచి భాజపాకు 14 మంది ఎమ్మెల్యేలను పంపించడంలో సిద్ధరామయ్య పాత్ర కీలకమన్నారు. ముందుగా ఇచ్చిన హామీ ప్రకారం శివకుమార్‌కు బాధ్యతలు అప్పగించడం ఉత్తమమని హితవు పలికారు. ఉప ముఖ్యమంత్రిగా, ఆర్థిక శాఖ మంత్రిగా కొనసాగేందుకు అవకాశం కల్పించిన మాజీ ప్రధాన మంత్రి హెచ్‌డీ దేవేగౌడను ఉద్దేశించి, నోరు పారేసుకోవడం సిద్ధరామయ్య దురహంకార ప్రవర్తనకు అద్దం పడుతోందని దుయ్యబట్టారు. రెండున్నరేళ్ల అనంతరం తాను ముఖ్యమంత్రి పీఠాన్ని శివకుమార్‌కు అప్పగిస్తానని ముందస్తుగా మాట ఇవ్వలేదని సిద్ధరామయ్య సత్యప్రమాణం చేసేందుకు సిద్ధమా అని ప్రశ్నించారు.

కొనసాగుతున్న ఐటీ దాడులు

బెంగళూరు (గాంధీనగర) : ఆదాయ పన్ను, జీఎస్టీ చెల్లింపుల్లో వంచనలకు పాల్పడుతున్న వ్యాపారుల నివాసాలు, కార్యాలయాలపై అధికారులు దాడులు కొనసాగించారు. గత 15 రోజుల్లో రూ.100 కోట్లకు పైగా వంచనలను వెలికి తీశారు. రూ.40 లక్షలకు పైగా వ్యాపార లావాదేవీలు ఉన్నప్పటికీ కొందరు వర్తకులు జీఎస్టీ నమోదు చేసుకోలేదని గుర్తించారు. బిల్లు లేకుండా తరలిస్తున్న వెయ్యి మూటల పాన్ మసాలా పొట్లాలు, 75 వాహనాల్లో తరలిస్తున్న ఇనుప వ్యర్థాలను అధికారులు జప్తు చేసుకున్నారు. చిక్కపేట, అవెన్యూ రోడ్డు, బీవీకే రోడ్డు, జేసీ రోడ్డు, ఎస్పీ రోడ్డు తదితర ప్రాంతాలలో దాడులు, సోదాలను అధికారులు కొనసాగించారు.

రోడ్డుప్రమాదంలో డెలివరీ బాయ్ మృతి

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : శ్రీరాంపుర సమీపంలోని జేఎం టాటా కార్యాలయం వద్ద శుక్రవారం అర్ధరాత్రి సంభవించిన రోడ్డుప్రమాదంలో హరికాంత్ (34) అనే డెలివరీ బాయ్ మరణించాడు. కలబురగికి చెందిన బాధితుడు ఆహారాన్ని వితరణ చేసేందుకు వెళుతూ రహదారి పక్కన చెట్టును ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మరణించాడు. హెబ్బాళ ట్రాఫిక్ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ద్విచక్రవాహనం ఢీకొని పాదచారి దుర్మరణం

బెంగళూరు (గ్రామీణం) : చందాపుర దారిలో సంభవించిన రోడ్డు ప్రమాదంలో జేమ్స్ (25) అనే యువకుడు మరణించాడు. శనివారం ఉదయం రహదారి పక్కన నడుచుకుని వెళుతున్న అతన్ని వెనుక నుంచి వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. కిందపడి తలకు గాయాలైన బాధితుడ్ని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించేలోగా మరణించాడు. అత్తిబెలె ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

పట్టపగలే దొంగలు పడ్డారు

లింగసుగూరు, (మాన్వి) : పట్టణంలో పట్టపగలే ఓ ఇంట్లో దోపిడీ జరిగింది. పత్రికా విలేకరిగా పనిచేస్తున్న సిద్ధనగౌడ పాటిల్, ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న భార్య విధులకు వెళ్లిన సమయంలో నిందితులు ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. వెనక తలుపు గొళ్లెం తొలగించి ఇంట్లోకి ప్రవేశించారు. రూ.14 లక్షల నగదు, 95 గ్రాములు బంగారం, 50 గ్రాముల వెండి ఆభరణాలను దొంగిలించారు. ఇటీవల సిద్దనగౌడ తన పొలాన్ని విక్రయించారు. లింగసుగూరు పోలీసులు స్థల పరిశీలన చేసి కేసు నమోదు చేసుకున్నారు. పట్టపగలే ఈ విధంగా చోరీలు జరగడం పట్టణంలో పరిపాటిగా మారిపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. చోరీలపై పోలీసులు చర్యలు తీసుకోవాలని, నిఘా పెంచాలని డిమాండ్ చేశారు.

ద్వారాలు పగులగొట్టి..రూ.10 లక్షల చోరీ

హొసపేటె, న్యూస్‌టుడే: ఇంటి పెరటి ద్వారాలను బద్దలు కొట్టిన చోరులు రూ.10లక్షల నగదు దోచుకున్న ఘటన హడగలిలో ఆలస్యంగా వెలుగు చూసింది. శనివారం హడగలి పోలీసులు తెలిపిన చోరీ ఘటన వివరాలు.. ఆ ప్రాంతానికి చెందిన మాజీ సైనికుడు కె.దేవేంద్రప్ప కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం పొరుగు గ్రామమైన హులిగుడ్డకు వెళ్లారు. రాత్రి తిరిగి వచ్చి చూసి, చోరీ సంగతి గుర్తించారు. మధ్యాహ్నం లేదా పొద్దుపోయాక చోరీ జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే హరపనహళ్లి డీఎస్పీ సంతోష్ చవాన్, సీఐ దీప్‌బూసరెడ్డి, ఎస్సై మణికంఠలు ఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

రాగుల వాము దగ్ధం:రూ.3లక్షల నష్టం

హొసపేటె, న్యూస్‌టుడే: మరో రెండు రోజుల్లో రాగులను విక్రయించేందుకు సిద్ధమవుతున్న అన్నదాతకు అగ్నిప్రమాదం రూపంలో తీరని నష్టం వాటిల్లింది. ఇంటివద్ద వేసిన రాగుల వాముకు నిప్పంటుకుని దగ్ధమైంది. ఈ ఘటన కూడ్లిగి తాలూకా కుదురేడవు గొల్లరహట్టిలో చోటు చేసుకుంది. విపణిలో మంచి గిరాకీ ఉందని రైతు దొడ్డనాగప్ప రాగులను పండించారు. మంచి ధర వచ్చిన తర్వాత విక్రయించాలన్న ఉద్దేశంతో మూడు రోజుల క్రితం కోత కోసి ఇంటి వద్దనే వాము వేసుకున్నారు. మధ్యాహ్నం వాములో ఆకస్మికంగా మంటలు కనిపించగా, వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఇరుగుపొరుగు రైతులు మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. కొద్ది సేపట్లో అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. సుమారు రూ.3లక్షల దాకా నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు ఫిర్యాదులో పేర్కొన్నారు. కూడ్లిగి పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

రాగుల వాముకు అంటుకున్న మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

అదిరింది.. భారీ పతాక

దావణగెర రహదారిలో ఊరేగింపుగా తరలివస్తున్న 7 కి.మీ. పొడవైన కన్నడ జెండా

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: 1956 నవంబరు 1న భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటయిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న 70వ రాష్ట్రావతరణ ఉత్సవాల్లో భాగంగా దావణగెరలో 7 కిలోమీటర్ల పొడవైన కన్నడ పతాకం (ఎరుపు, పసుపు రంగులు)తో ఊరేగింపు నిర్వహించారు. వందకు పైగా పాఠశాలలు, కళాశాలలు, స్వచ్ఛంద సంస్థలకు చెందిన 10 వేల మందికి పైగా విద్యార్థులు, కార్యకర్తలు, జానపద కళాకారుల బృందాలు ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ పతాకాన్ని రూపొందించడానికి అవసరమయిన వస్త్రాన్ని బీఎస్ చన్నబసప్ప దుస్తుల వ్యాపార సంస్థ సమకూర్చింది.

ఉత్తమ పోలీస్‌స్టేషన్‌గా 'కవితాళ'

అమిత్‌షా నుంచి జ్ఞాపిక అందుకున్న ఎస్సై గురుచరణ్

కవితాళ, (మాన్వి) : తాలూకాలోని కవితాళ పోలీస్ స్టేషన్ దేశంలో అత్యుత్తమ పోలీస్‌స్టేషన్ అవార్డును దక్కించుకుంది. ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రం రాయపుర్‌లో నిర్వహించిన డీజీ, ఐజీపీ సదస్సులో దేశ అత్యుత్తమ పోలీస్‌స్టేషన్లుగా ఎంపికైన వాటికి పురస్కారాలు ప్రదానం చేశారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో కవితాళ ఎస్సై గురుచరణ్ అవార్డు, జ్ఞాపిక అందుకున్నారు. కవితాళ పోలీసులను ఎస్పీ పుట్టమాదయ్య, పోలీస్ అధికారులు అభినందించారు.

సైబర్ నేరాలను నియంత్రించాలి

మాన్వి, న్యూస్‌టుడే : సైబర్ నేరాల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సాలిడార్టీ యూత్ మూవ్‌మెంట్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో నేరాలు పెరిగిపోతున్నాయని, అమాయకులైన పేద ప్రజలు నష్టపోతున్నారని తెలిపారు. చదువుకున్న విద్యావంతులు సైతం సైబర్ నేరగాళ్లకు చిక్కి జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. ఇదే అంశంపై మంత్రి బోసురాజుకు కూడా వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రతినిధులు నాసిర్ అలి, మహ్మద్ హారూన్, గఫూర్‌ఖాన్, మహ్మద్, కె.ఎం.బాషా, ఇసాక్, మహ్మద్ సైఫ్ పాల్గొన్నారు.

ప్రయాణ ప్రాంగణం పరిశుభ్రతకు వినతి

సిరుగుప్ప, న్యూస్‌టుడే: సిరిగేరి బస్సు ప్రయాణ ప్రాంగణంలో మరుగుదొడ్లు, ఇతర విభాగాల శుభ్రతకు చర్యలు తీసుకోవాలని నిమగాగి నావు సంస్థ (మీకోసం మేము) అధ్యక్షుడు హనుమేశ్, ఇతర సభ్యులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అభివృద్ధి అధికారి హుసేన్‌పీర్‌ను కోరారు. పంచాయతీ కార్యాలయానికి తరలివచ్చి ప్రయాణ ప్రాంగణంలో మరుగుదొడ్లు ఉన్నా నీటి సౌకర్యం లేక, శుభ్రం చేసే వారు లేక సిరిగేరితో పాటు ఇతర గ్రామాల నుంచి రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా మహిళా ప్రయాణికులు బాధలు చెప్పనలవి కాకుండా ఉన్నాయని వాపోతున్నారు. సంబంధిత సిబ్బంది పరిశుభ్రత విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఉపాధి మెరుగు.. స్పందన తరుగు

ఫ్యాషన్ డిజైనింగ్‌పై విద్యార్థుల్లో కనిపించని ఆసక్తి

ఫ్యాషన్ దుస్తులపై శిక్షణ

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి జీన్స్, గార్మెంట్స్‌కు దేశ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉంది. మరింత ప్రోత్సహించాలని 2009లో బళ్లారి నల్లచెరువులోని విశాలమైన ప్రదేశంలో కర్ణాటక రాష్ట్ర వస్త్ర పరిశోధన శిక్షణ రూపకల్పన, అభివృద్ధి కేంద్రం (కె.ఎస్.టి.ఐ.డి.సి.ఎల్) కేంద్రం ప్రారంభించారు. ఈ కేంద్రం నుంచి విశేష స్పందన రావడంతో 2011-12లో బళ్లారి విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం(వీఎస్కేయూ) పరిధిలోకి చేర్చి బీఎస్సీ ఫ్యాషన్ టెక్నాలజీ డిగ్రీ(జీఎంటీ)గా వర్గోన్నతి కల్పించారు. ఈ కోర్సుకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దండిగా ఉన్నా అభ్యర్థుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రావడం లేదని ప్రధానాచార్యులు తెలిపిన లెక్కలు స్పష్టం చేస్తున్నాయి.

విద్యార్హత

ఏ గ్రూపులో పీయూసీ పూర్తి చేసిన అభ్యర్థులైన బీఎస్సీ ఫ్యాషన్ టెక్నాలజీ డిగ్రీ కోర్సులో చేరవచ్చు. ఈ కోర్సు వ్యవధి మూడేళ్లు. విద్యార్థులకు బోధనతో పాటు ఫ్యాషన్ డిజైనింగ్‌పై ప్రత్యేక ఆధునిక శిక్షణ ఉంటుంది. ఈ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు బెంగళూరు, ముంబాయి వంటి మహానగరాల్లో దండిగా అవకాశాలు లభిస్తున్నాయి.

ఖరీదైన కుట్టు యంత్రాలు

ఈ కేంద్రంలో విద్యార్థుల శిక్షణ కోసం ఖరీదైన కుట్టు యంత్రాలు ఏర్పాటు చేశారు. ఫ్యాషన్‌పై డిజైన్ సిద్ధం చేసుకోవడానికి అధునాతనమైన కంప్యూటర్లను కూడా సిద్ధంగా ఉంచారు. కావాల్సిన నమూనాలో ఫ్యాషన్ డిజైన్ చేసుకోవచ్చు. ఈ కోర్సులో మొత్తం 40 సీట్లు ఉన్నాయి. కోర్సు చేస్తున్న విద్యార్థులకు కళాశాల ఆవరణలో హాస్టల్ వసతి కూడా కల్పించారు. బళ్లారి నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు కూడా కోర్సులో ప్రవేశాలు పొందడానికి అవకాశం కల్పించారు. ఈ ఏడాదే అత్యధికంగా 36 మంది విద్యార్థులు కోర్సులో చేరారు.

మంచి భవిష్యత్తు

మాది అనంతపురం జిల్లా ఉరవకొండ తాలూకా కల్పహళ్లి గ్రామం. మా నాన్న రైతు. .నేను ద్వితీయ పీయూసీ పూర్తి చేశాను. బీఎస్సీ ఫ్యాషన్ డిజైనింగ్ డిగ్రీ కోర్సులో చేరాను. భవిష్యత్తులో ఈ కోర్సుకు మంచి అవకాశాలు ఉన్నాయి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నాం

- అంజుమ్, విద్యార్థిని

ఆధునికతపై మక్కువ

నాకు మొదటి నుంచి ఫ్యాషన్ డిజైనింగ్‌పై మక్కువ ఎక్కువ. ప్రభుత్వ ఉద్యోగం లేకపోయినా కనీసం స్వయం ఉపాధి పొంది, పలువురికి పని కల్పించవచ్చు. స్నేహితులు, కుటుంబసభ్యులు ఇంజినీరింగ్ తదితర కోర్సుల్లో చేరాలని చెప్పినా నేను ఈ కోర్సులోనే చేరాను

- ఉమ్మె సుబ్రేవెన్, విద్యార్థిని

స్వయం ఉపాధి పొందొచ్చు

మా అక్క ఇక్కడే ఫ్యాషన్ డిజైనింగ్‌లో నాలుగు నెలలు సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేసింది. మంచి భవిష్యత్తు ఉంటుందని సలహా ఇచ్చింది. ప్రభుత్వ ఉద్యోగం రాకపోయినా..స్వయం ఉపాధితో కుటుంబాన్ని పోషించుకోవచ్చు. మొదటి ఏడాది లోనే డిజైనింగ్‌పై శిక్షణ ప్రారంభించారు

- మల్లమ్మ, విద్యార్థిని

(c) eenadu

బళ్ళారి

• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

'నమ్మ ఆరోగ్య-నమ్మ హక్కు'పై అభియాన్

మాన్వి, న్యూస్‌టుడే : జనవేదిక కర్ణాటక జనారోగ్య చళవళి ఆధ్వర్యంలో నమ్మ ఆరోగ్య నమ్మ హక్కుపై అభియాన్ నిర్వహించారు. శనివారం స్థానిక బసవ కూడలి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు వేదిక కార్యకర్తలు ప్లకార్డులు చేత పట్టి ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా సంచాలకుడు పాదర్ జార్జ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని సముదాయ ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మెరుగైన ఆరోగ్య సేవలు, సదుపాయాలు కల్పించాలన్నారు. వైద్యులు, నర్సులను నియమించాలని, ప్రయోగశాలను అభివృద్ధి చేయాలన్నారు. అనంతరం తహసీల్దార్ అబ్దుల్ వాహిద్‌కి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ప్రతినిధులు రవీంద్ర జానేకల్, ముదప్ప, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

వడ్డరబండలో పర్యటించిన కమిషనర్

స్థానిక కార్పొరేటర్ నూర్‌తో కలిసి ప్రజలతో మాట్లాడుతున్న కమిషనర్ మంజునాథ

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర పాలికె 15వ వార్డులోని వడ్డరబండ, దోణప్పవీధి చుట్టుపక్కల ప్రాంతాలను స్థానిక కార్పొరేటర్ నూర్‌తో కలిసి కమిషనర్ పి.మంజునాథ పరిశీలించారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువ మంది మురికివాడలో జీవనం సాగిస్తున్నారు. ప్రధానంగా రహదారులు దుస్థితి, భూగర్భ కాల్వల సమస్యలు, తాగునీటి ఎద్దడి, పారిశుద్ధ్యం లోపించడం వంటి సమస్యలు స్థానికులు కమిషనర్‌కు వివరించారు. అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తారని భరోసా ఇచ్చారు.

చట్టాలపై అవగాహనతో ఉత్తమ సమాజ నిర్మాణం

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న న్యాయవాదులు, అధ్యాపకులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరు చదువుతో పాటు చట్టాలపై అవగాహన పొందడం వల్ల ఉత్తమ జీవనం సాగించడంతో పాటు ఉత్తమ సమాజ నిర్మాణానికి దోహద పడుతుందని ప్రభుత్వ న్యాయవాది శివరాజ్ పేర్కొన్నారు. చట్ట సేవా సమితి, న్యాయవాదుల సంఘం, విద్యాశాఖ, పోలీసుశాఖ సంయుక్తంగా పట్టణ చివార్లో సిద్ధప్పనగర్ పరిధిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం న్యాయ నిమ్మదు నెరవు నమ్మదు (న్యాయం మీది తోడ్పాటు మాది) కార్యక్రమాన్ని ఇతర న్యాయవాదులు, అధ్యాపకులతో కలిసి ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి ఆయన వివిధ విషయాలపై వివరించారు. ప్యానెల్ న్యాయవాది అబ్దుల్‌నబి మాట్లాడారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఉప్పార వెంకోబ, న్యాయవాదులు వెంకటేశ్ నాయక్, మల్లిగౌడ, ఇతర న్యాయవాదులు, ప్రధాన ఆచార్యుడు కృష్ణప్ప నాయక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభను వెలికి తీయాలి

జిల్లాస్థాయి సాంస్కృతిక పోటీలను ప్రారంభిస్తున్న పీయూ విద్యాశాఖ అధికారి నాగరాజ్ హవాల్దార్

ఆకట్టుకొన్న విద్యార్థినుల జానపద నృత్య ప్రదర్శన

హొసపేటె, న్యూస్‌టుడే: విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి వెలికి తీయాల్సిన బాధ్యత ఇంట్లో తల్లిదండ్రులు, పాఠశాలల్లో ఉపాధ్యాయులదని విజయనగర జిల్లా పీయూ విద్యాశాఖ అధికారి నాగరాజ్ హవాల్దార్ అన్నారు. పీయూ విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం ఇక్కడ ఏర్పాటు చేసిన విద్యార్థుల జిల్లాస్థాయి సాంస్కృతిక పోటీలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఈ రోజుల్లో కేవలం మార్కుల జాబితాల కన్నా, విద్యార్థుల్లో దాగి ఉన్న భావవ్యక్తీకరణ, చురుకుదనాలే వారి భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. కార్యక్రమంలో టీబీడ్యాం కళాశాల ప్రధానాచార్య ఎం.ఎఫ్. హుగ్గి, బాలికల కళాశాల ప్రధానాచార్యిణి వీణాకుమారి ఉపన్యాసకులు డాక్టర్ సమ్మద్ కొట్టూర్, రమా కర్జం, కొట్లమ్మ, ద్యామప్ప కిన్నాళ్, ప్రభుస్వామి తదితరులు పాల్గొన్నారు. జానపద, భరతనాట్య నృత్య ప్రదర్శనలతో విద్యార్థులు అలరించారు.

మౌలిక అంశాలు ప్రస్తావించిన ప్రతినిధులు

వాణిజ్య పరిశ్రమల మండలి అధ్యక్షుడికి వినతిపత్రం అందజేస్తున్న మంజునాథ, సురేశ్‌బాబు తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: కొత్త దిల్లీలో ఏర్పాటైన భారత వాణిజ్య, పరిశ్రమల మండలి సమాఖ్య 98వ వార్షిక సర్వసభ్య సమావేశానికి బళ్లారి నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. నగర వాణిజ్య పరిశ్రమల మండలి అధ్యక్షుడు అవ్వారు మంజునాథ, గౌరవ కార్యదర్శి సురేశ్‌బాబు, మాజీ అధ్యక్షుడు యశ్వంత్‌రాజ్ నాగిరెడ్డి పలు మౌలిక సౌకర్యాలు కల్పించాల్సిన అంశాన్ని సమావేశం దృష్టికి తీసుకెళ్లారు. ఆయా అంశాలను సమావేశంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ అధ్యక్షుడు హర్షవర్ధన్ అగర్వాల్, అనంత్‌గోయెంకా, ఎఫ్.కె.సి.సి.ఐ బెంగళూరు అధ్యక్షురాలు ఉమారెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లినట్లు సురేశ్‌బాబు తెలిపారు. వ్యాపార, వ్యవస్థాపక పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు, చట్టాల అమలు, పన్నుల చెల్లింపులో సరళీకరణ, వివిధ మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతిపత్రం సమర్పించారు. జిల్లా సమగ్ర అభివృద్ధి విషయమై సంబంధిత శాఖ మంత్రుల దృష్టికి తీసుకెళ్లి అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. సమావేశంలో బళ్లారి వాణిజ్య పరిశ్రమల మండలి సీనియర్ ఉపాధ్యక్షుడు దొడ్డనగౌడ, సంయుక్త కార్యదర్శి రామచంద్ర, కోశాధికారి నాగళ్లి రమేశ్ కార్యవర్గ సభ్యుడు కె.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు ఉచిత శిక్షణ

జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఫణి సోమప్ప

కంప్లి, న్యూస్‌టుడే: శ్రీక్షేత్ర ధర్మస్థల గ్రామీణాభివృద్ధి యోజన బీసీ ట్రస్టు జ్ఞాన వికాస కార్యక్రమంలో భాగంగా కంప్లి కోట స్వామి వివేకానంద పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఉచిత విద్యా శిక్షణ శిబిరం ప్రారంభించారు. గ్రామీణాభివృద్ధి యోజనాధికారి రామచంద్ర మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించాలనే ఈ ఉచిత శిక్షణను ప్రారంభించామన్నారు. విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలని సూచించారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఫణి సోమప్ప ప్రారంభించిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రుతి, కృషి అధికారి సంజు కుమార్, జగదీశ్ పూజారి, రేఖ, అమల తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ సాగుతో అంతర్జాతీయ గిరాకీ

కొప్పళలో దిశ సమితి సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ

గంగావతి, న్యూస్‌టుడే: కొప్పళ జిల్లాలో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని లోక్‌సభ సభ్యుడు రాజశేఖర్ హిట్నాళ సూచించారు. ఆయన శనివారం దిశ సమితి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉద్యానవన పంటలు మామిడి, జామకు అంతర్జాతీయ విపణిలో మంచి గిరాకీ ఉందన్నారు. జిల్లాలో వీటిని అధికంగా పండిస్తున్నారన్నారు. సేంద్రియ పద్ధతులను అవలంబిస్తే ఉత్తమ ఫలితాలు లభిస్తాయన్నారు. తావరగేరాకు చెందిన రైతు బసవరాజ్ సేంద్రియ పద్ధతుల్లో మునగను సాగుచేసి విదేశాలకు ఎగుమతి చేయడం గర్వకారణం అన్నారు. కర్ణాటక రైతు సురక్షా, ప్రధానమంత్రి ఫసల్‌బీమా పథకాలకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. వీధికుక్కలు, పాముకాటుకు గురైన వారికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ వర్ణిత్‌నేగి పాల్గొన్నారు.

ఉపన్యాస కళతో జ్ఞాన సమృద్ధి

శిబిరంలో మాట్లాడుతున్న వీఎస్కేయూ రిజిస్ట్రార్ జి.పి.దినేష్

బళ్లారి, న్యూస్‌టుడే: విద్యా, పరిశోధన సంస్థల్లో నిర్వహించే ఉపన్యాస కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనడం వల్ల వారి జ్ఞానం మరింత వృద్ధి చెందుతుందని విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం (వీఎస్కేయూ) రిజిస్ట్రార్ జి.పి.దినేష్ అన్నారు. బళ్లారి వీఎస్కేయూ ఆధ్వర్యంలో రసాయనశాస్త్రంలో తాజా ధోరణులపై ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చురుకైన భాగస్వామ్యంతో, విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. సమాజానికి విద్యా సేవలు అందించడం ద్వారా వారు బాధ్యతాయుతమైన స్థానాన్ని పొందొచ్చన్నారు. విద్యార్థిక, విద్యా సంస్థకు మధ్య బలమైన బంధాన్ని ఏర్పరచగలమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మూల్యాంకనం రిజిస్ట్రార్ ఎస్.ఎం.సాలి వర్క్‌షాపు ప్రాముఖ్యాన్ని గురించి వివరించారు. ఆచార్యులు ఖడ్కే ఉదయ్‌కుమార్, కె.ఎస్.లోకేశ్, సాధు సూర్యకాంత, అరుణ్‌కుమార్ లగశెట్టి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత సమాచారంపై జాగ్రత్త ముఖ్యం

మాట్లాడుతున్న ఎఫ్.పి.ఎ.ఐ సంస్థ మేనేజర్ విజయలక్ష్మి

బళ్లారి, న్యూస్‌టుడే: వివిధ రకాల డిజిటల్ హింస, సైబర్ నేరాలు, నకిలీ ప్రొఫైళ్లు, సైబర్ బెదిరింపులు, పాస్‌వర్డ్ భద్రత, వ్యక్తిగత సమాచారం రక్షణ తదితర విషయాలపై బాలికలు జాగ్రత్తగా ఉండాలని 'భారత కుటుంబ నియంత్రణ సంఘం' (ఎఫ్.పి.ఎ.ఐ) సంస్థ మేనేజర్ విజయలక్ష్మి విద్యార్థులకు సూచించారు. బళ్లారి ప్రభుత్వ బాలికల పీయూసీ కళాశాల, సంఘం నగర శాఖ సంయుక్తంగా శనివారం ఏర్పాటు చేసిన డిజిటల్ హింస అవగాహన కార్యక్రమాన్ని మేనేజర్ ప్రారంభించి మాట్లాడారు. చరవాణిలోని సైబర్ నేరాలకు మోసపోవడం, వ్యక్తిగత సమాచారం ఇవ్వడంతో బ్లాక్‌మెయిలింగ్ పాల్పడే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి వాటిపై జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానాచార్యులు సురేఖ మాట్లాడుతున్న సైబర్ నేరాలు డిజిటల్ అరెస్టు విషయాలపై కేవలం విద్యార్థులు అవగాహన పొందడమే కాకుండా తల్లిదండ్రులు తమ చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వాసవీలో శ్రీనివాస కల్యాణోత్సవం

మాన్వి, న్యూస్‌టుడే : పట్టణంలోని వాసవీ కల్యాణ మంటపంలో ఆదివారం సాయంత్రం శ్రీనివాస కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తామని నగరేశ్వర ఆర్యవైశ్య సంఘం నిర్వాహకులు తెలిపారు. శ్రీవారి ఫౌండేషన్ వెంకటేశ్‌మూర్తి సాన్నిధ్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి భక్తులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

నేడు క్విజ్ పోటీలు

బళ్లారి, న్యూస్‌టుడే: సిరల్ అభియాన్-2025 ఆధ్వర్యంలో బళ్లారి, విజయనగర జిల్లాల స్థాయి క్విజ్ పోటీలు ఆదివారం స్థానిక కోల్‌బజార్ మోడి రైల్వే గేటు వద్ద ఉన్న మహమ్మదీయ బీఈడీ కళాశాలలో క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ప్రధాన ఆచార్యులు తెలిపారు. కార్యక్రమంలో కన్నడ సాహిత్య పరిషత్తు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నిష్టిరుద్రప్ప, జమాలికె ఇస్లామ్ హింద్ అధ్యక్షుడు ఆయిషా సాహెబ్ పాల్గొననున్నారు.

ఉపాధ్యాయులతోనే సమాజాభివృద్ధి

ఉపాధ్యాయులను సత్కరిస్తున్న మంత్రి బోసురాజు, ఎమ్మెల్యే హంపయ్యనాయక్

మాన్వి, న్యూస్‌టుడే : ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని, సమాజాభివృద్ధి ఉపాధ్యాయులతోనే సాధ్యమని మంత్రి ఎన్.ఎస్.బోసురాజు పేర్కొన్నారు. తాలూకా ప్రైవేట్ శిక్షణ సంస్థల ఒక్కూట ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు నివాళులర్పించి మాట్లాడారు. పాఠశాలల్లో చదువుతో పాటు విద్యార్థులకు నైతిక విలువలపై ప్రత్యేక బోధన జరగాలన్నారు. కల్యాణ కర్ణాటకకు రూ.1125 కోట్ల ప్రభుత్వం శిక్షణ రంగానికి కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. ఎమ్మెల్యే హంపయ్యనాయక్ మాట్లాడుతూ తన రాజకీయ గురువు బోసురాజు వేసిన మార్గంలోనే తాను పయనిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయలను సత్కరించారు. ఒక్కూట అధ్యక్షుడు హెచ్.శర్ఫుద్దీన్, ముడా అధ్యక్షుడు అబ్దుల్ గఫూర్, మాజీ ఎమ్మెల్యే రాజా వెంకటప్పనాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు అమరేశప్ప, రాజా సుభాశ్చంద్రనాయక్, బాలస్వామి కొడ్లి, బసవరాజ్‌పాటిల్, మహంతేశ్‌స్వామి, అమరేగౌడ హంచినాళ్, లక్ష్మీదేవినాయక్, అక్బర్‌సాబ్, ఖాలిద్ ఖాద్రి, తహసీల్దార్ భీమరాయ రామసంద్ర తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠాపనపై తీర్మానం

స్థలాన్ని పరిశీలిస్తున్న వాల్మీకి సముదాయం ప్రముఖులు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర పాలికె పరిధిలోకి వచ్చే వాల్మీకి కూడలిలో వాల్మీకి విగ్రహం ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సముదాయం ప్రజలు తీర్మానించారు. శనివారం తొలుత సమావేశం నిర్వహించి, వాల్మీకి కూడలిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. మాజీ ఉపమేయర్ జానకమ్మ మాట్లాడుతూ బళ్లారి నగర ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి వాల్మీకి విగ్రహం ప్రతిష్ఠాపనకు ముందుకు రావడం సంతోషకరమన్నారు. విశ్రాంత అధికారి రుద్రప్ప మాట్లాడారు. ఏపీఎంసీ మాజీ అధ్యక్షుడు హడ్లిగి రామణ్ణ, మోకా మల్లయ్య తదితరులు సలహాలు ఇచ్చారు. అనంతరం కర్ణాటక సహకార రత్న పురస్కార గ్రహీత రంగస్వామి, కర్ణాటక కార్యనిరత పత్రికర్తర సంఘం ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన మోకా మల్లయ్యను సన్మానించి అభినందించారు.

రైతు సంఘం రాష్ట్ర కార్యాధ్యక్షుడిగా బి.వి.గౌడ

కంప్లి, న్యూస్‌టుడే: రైతు సంఘం, హసిరు సేన రాష్ట్ర కార్యాధ్యక్షుడిగా బళ్లారి జిల్లా అధ్యక్షుడు బి.వి.గౌడ నియమితులయ్యారు. జిల్లా అధ్యక్ష బాధ్యతలతో పాటు రాష్ట్ర కార్యాధ్యక్ష బాధ్యతలను సమర్థంగా, ప్రామాణికంగా, జవాబుదారీగా నిర్వహించి సంఘం బలోపేతానికి కృషి చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోడిహళ్లి చంద్రశేఖర్ నియామకపత్రంలో పేర్కొన్నారు.

అమ్మ భాష..అన్నం పెట్టేదే

కన్నడ నాడు, నుడి భాషా సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ చంద్రశేఖర్

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: అమ్మ భాష (మాతృ భాష) పట్ల నిర్లక్ష్యం వహించరాదని, కన్నడ అన్ని రంగాల్లో గుర్తింపు పొందటమే కాకుండా అమలుకు రావాలని, ఇది అందరికీ అన్నం పెట్టే భాష కావాలని అధ్యాపకులు డాక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం ఎస్‌జేఎం డిగ్రీ కళాశాలలో కన్నడ నాడు, నుడి, భాష, సంస్కృతి అంశాలపై నిర్వహించిన రాష్ట్ర స్థాయి సెమినార్‌లో ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కన్నడ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు శివస్వామి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఈశ్వరప్ప, వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ శాంతారాం, డాక్టర్ రామేగౌడ, డాక్టర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

తుంగభద్ర స్వచ్ఛత సమష్టి బాధ్యత

నిర్మల తుంగభద్ర అభియాన్ గోడ పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే గణేశ్

కంప్లి, న్యూస్‌టుడే: ఈ ప్రాంత ప్రజల జీవ నాడి తుంగభద్ర నది స్వచ్ఛత మనందరి బాధ్యత అని కంప్లి ఎమ్మెల్యే గణేశ్ తెలిపారు. నిర్మల తుంగభద్ర అభియాన్ పాదయాత్ర గోడ పోస్టర్లను కంప్లిలో శనివారం ఆయన విడుదల చేసి మాట్లాడారు. నదిలో కలుస్తున్న వ్యర్థాల వల్ల నీరు కలుషితమవుతుంది. ఈ విషయమై ప్రజల్లో జాగృతి కలిగించి ముందు తరాలకు స్వచ్ఛమైన తుంగభద్రను అందిద్దామన్నారు. అభియాన సంచాలకుడు గంగావతి డాక్టర్ శివకుమార్ మాలిపాటిల్ మాట్లాడుతూ డిసెంబరు 27న కిష్కింధ నుంచి పాదయాత్ర ప్రారంభమై జనవరి 4న మంత్రాలయం చేరుకుంటుందన్నారు.

హక్కుల సాధనకు నిరవధిక సత్యాగ్రహం

పాల్గొన్న రైతులు, మద్దతుదారులు

బళ్లారి, న్యూస్‌టుడే: కుడతిని భూ పోరాట సమితి చేస్తున్న నిరవధిక సత్యాగ్రహం శనివారానికి 1079వ రోజుకు చేరుకుంది. కుడతిని, చుట్టుపక్కల గ్రామాల రైతులు నుంచి తక్కువ ధరకు వ్యవసాయ భూమిని స్వాధీనం చేసుకోవడాన్ని నిరసిస్తూ నిరవధిక సత్యాగ్రహం చేస్తున్నారు. దీనిపై ఈ నెల మూడో వారంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, పరిశ్రమలశాఖ మంత్రి ఎం.బి.పాటిల్, జిల్లా మంత్రి జమీర్, లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారామ్, ఎమ్మెల్యే ఇ.అన్నపూర్ణ, డీసీ, జడ్పీ సీఈవో, ఎస్పీలతో పాటు కుడతిని రైతులతో సమావేశం నిర్వహించారు. సమస్య పరిష్కారం కాక పోవడంతో రైతులు నిరవధిక సత్యాగ్రహం కొనసాగిస్తున్నారు.

లక్ష గంటల హనుమాన్ చాలీసా పఠనం

అంజనాద్రి వద్ద హనుమ దీక్ష తీసుకుంటున్న గాలి జనార్దన్‌రెడ్డి

గంగావతి,న్యూస్‌టుడే: హనుమాన్ జయంతి సమయంలో అంజనాద్రి వద్ద లక్ష గంటలు హనుమాన్ చాలీసా పఠనానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు గంగావతి శాసనసభ్యుడు గాలి జనార్దన్‌రెడ్డి తెలిపారు. ఆయన శనివారం అంజనాద్రి వద్ద హనుమమాల దీక్ష తీసుకుని మాట్లాడారు. డిసెంబరు 3న జరిగే హనుమద్‌వ్రతం సందర్భంగా హనుమమాల దీక్ష విరమణ చేస్తారన్నారు. ఏప్రిల్‌లో జరిగే హనుమజయంతి సమయంలో హనుమాన్ చాలీసా పఠనం జరుగుతుందన్నారు. తన కష్టకాలంలో అంజనాద్రి హనుమంతుడు తనకు అండగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో అంజనాద్రి పాలనాధికారి మహేశ్ మాలగిత్తి పాల్గొన్నారు.

స్వామీజీ మృతికి పలువురి సంతాపం

శ్రద్ధాంజలి ఘటిస్తున్న మఠాధిపతులు

మాన్వి, న్యూస్‌టుడే : శుక్రవారం రాత్రి శివైక్యం చెందిన అడవి అమరేశ్వర మఠం శాంతమల్ల శివాచార్య మహాస్వామీజీకి పలువురు శ్రద్ధాంజలి ఘటించారు. వివిధ మఠాలకు చెందిన మఠాధిపతులు, మంత్రి బోసురాజు, ఎమ్మెల్యే హంపయ్యనాయక్, మాజీ ఎమ్మెల్యేలు బసనగౌడ బ్యాగవాట్, రాజా వెంకటప్ప నాయక్, ప్రజాప్రతినిధులు అమరేశ్వర మఠానికి వెళ్లి సంతాపం వ్యక్తం చేశారు. స్వామీజీ సేవలని కొనియాడారు. మఠాధిపతుల సమక్షంలో చిన్నస్వామీజీ తోంటదార్య మహాస్వామీజీకి ధర్మదండం, పేటను అందజేశారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులతో మఠం కిక్కిరిసిపోయింది. సాయంత్రం అంతిమ సంస్కారం నిర్వహించారు.

దివ్యాంగులకు పరికరాల వితరణ

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లా యంత్రాంగం, జిల్లా పంచాయతీ, జిల్లా న్యాయసేవా ప్రాధికార సంస్థ, దివ్యాంగుల, వృద్ధుల నాగరికర సబలీకరణ శాఖ, జిల్లా మహిళ-శిశు అభివృద్ధిశాఖ, వివిధ స్వచ్ఛంద సంస్థల సంయుక్తంగా డిసెంబరు 3న ఉదయం 11లకు బళ్లారి జోళదరాశి దొడ్డనగౌడ రంగమందిరంలో విశ్వ దివ్యాంగుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు అధికారి గోవిందప్ప తెలిపారు. కార్యక్రమంలో దివ్యాంగులకు వివిధ రకాల సామగ్రి, వస్తువులను వితరణ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మంత్రి జమీర్, ప్రజాప్రతినిధులు, మేయర్, బుడా అధ్యక్షుడు, డీసీ, ఎస్పీ, జడ్పీ సీఈవో పాల్గొంటారన్నారు.

1న విశ్వ ఎయిడ్స్ దినోత్సవం

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లా యంత్రాంగం, జిల్లా పంచాయతీ, జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణశాఖ సంయుక్తంగా ఈ నెల 1న ఉదయం 10లకు జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ సభాభవనంలో విశ్వ ఎయిడ్స్ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ఇంద్రాణి తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 7గంటలకు జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కార్యాలయం నుంచి వాక్‌థాన్ (నడక) నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొననున్నారన్నారు. అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రాష్ట్ర స్థాయి క్విజ్‌లో చిత్రదుర్గం విజేత

విద్యార్థినులను సత్కరించి, చెక్కులు అందజేసిన సభాధ్యక్షుడు బసవరాజ్

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి పురాతత్వ ప్రజ్ఞ క్విజ్ పోటీలలో చిత్రదుర్గం జిల్లాకు చెందిన విద్యార్థినులు తనుజా, వసుంధరలు ఫైనల్ పోటీల్లో గెలుపొంది కప్పును సొంతం చేసుకొన్నారని జిల్లా విద్యాశాఖ అధికారి మంజునాథ్ తెలిపారు. శనివారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. చవలిహళ్లి గొల్లరహట్టి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఈ విద్యార్థినులు రాష్ట్ర స్థాయిలో జిల్లా పేరు ప్రతిష్ఠలను ఇనుమడింప జేశారని వారికి అభినందనలను తెలిపారు. గదగ్ మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం సభా భవనంలో నిర్వహించిన ఫైనల్ పోటీల్లో వివిధ జిల్లాల నుంచి బృందాలు పాల్గొన్నాయన్నారు. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న సభాధ్యక్షుడు బసవరాజ హొరట్టి, రాష్ట్ర పురాతత్వ శాఖ కమిషనర్ దేవరాజ్‌లు విజేత విద్యార్థినులను సత్కరించి రూ. 30 వేల నగదు (తలా రూ. 15 వేలు) చెక్కులను అందజేసి అభినందించారన్నారు. విద్యార్థినులకు మార్గదర్శ ఉపాధ్యాయులుగా పనిచేసిన మల్లికార్జున్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేంద్రప్పలను మంజునాథ్ అభినందించారు.

ఇందిరా క్యాంటీన్ ప్రారంభం

అల్పాహారం తీసుకుంటున్న మంత్రి శివరాజ్ తంగడగి

కారటగి, న్యూస్‌టుడే: కనకగిరి బస్ స్టాండు వద్ద ఇందిరా క్యాంటీన్‌ను స్థానిక ఎమ్మెల్యే, జిల్లా బాధ్య మంత్రి శివరాజ్ తంగడగి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల నుంచి వివిధ పనుల కోసం పట్టణాలకు వచ్చే ఆర్థికంగా వెనుకబడిన వారికి ఇవి ఎంతో ఉపయోగకరమన్నారు. నాణ్యమైన ఆహారం అందించాలని క్యాంటీన్ నిర్వాహకులకు సూచించారు. పట్టణ పంచాయతీ నుంచి రూ.8.50 లక్షల విలువ చేసే 8 త్రిచక్ర వాహనాలను దివ్యాంగులకు ఇచ్చారు. పట్టణ పంచాయతీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు, సభ్యులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

29-11-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1623.06	1629.96
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	2,117	2,429
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	6,267	6,507
నీటి నిల్వ (టి.ఎం.సి)	70.327	93.909

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

హిత రక్షక సంఘం సేవలు ప్రశంసనీయం

పదో తరగతి కన్నడ సబ్జెక్టులో వంద శాతం మార్కులు సాధించిన విద్యార్థులు

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి కన్నడ హిత రక్షక సంఘం స్థానిక వీర శైవ భవనంలో శుక్రవారం రాత్రి సంఘం 55వ వార్షికోత్సవం, కన్నడ రాజ్యోత్సవం నిర్వహించింది. ఎమ్మెల్యే గణేశ్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ 55 ఏళ్లుగా కన్నడ హిత రక్షక సంఘం అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. మాతృ భాష కన్నడ సంరక్షణకు తల్లిదండ్రులు తమ పిల్లల్ని కన్నడ మాధ్యమ పాఠశాలల్లో చదువు చెప్పించాలన్నారు. శరణ సాహిత్య పరిషత్ జిల్లా అధ్యక్షుడు సిద్ధరామ కల్మఠ మాట్లాడుతూ కర్ణాటక ఏకీకరణ పోరాటంలో బళ్లారి ప్రేరణ అంటూ 'కర్ణాటక ఏకీకరణ' గురించి ఉపన్యసించారు. రంగ భూమి కళాకారుడు చిదానంద గవాయి, బాల యోగా ప్రతిభ ఎస్.పూజ, బుర్రకథ కళాకారిణి జంబక్క, లేఖక బంగి దొడ్డ మంజునాథ, విలేకరుల సంఘం జిల్లా ప్రతినిధులుగా ఎన్నికైన ద్యామన గౌడ, జి.చంద్రశేఖర గౌడ, పదో తరగతి కన్నడలో వంద శాతం మార్కులు సాధించిన విద్యార్థులు, క్రీడాకారులను సత్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. హిత రక్షక సంఘం అధ్యక్షుడు బూదగుంపి అంబణ్ణ, కార్యాధ్యక్షుడు హేమయ్య స్వామి, వీరశైవ సంఘం తాలూకా అధ్యక్షుడు పి.మూకయ్య స్వామి, అంబిగర మంజునాథ, ఎస్.డి.బసవరాజ్, కె.మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

బళ్లారి, న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్ర సహకార మహామండలి, కలబురిగి కర్ణాటక ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కోపరేటివ్ మేనేజ్‌మెంట్ సంస్థలో శిక్షణ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అధికారులు తెలిపారు. సహకార శాఖ, సహకార లెక్కలపరిశోధన శాఖలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, ప్రైవేట్ సంస్థలో విధుల్లో ఉన్న సిబ్బందికి ఆరు నెలల (180రోజులు) పాటు డిప్లొమా ఇన్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్ శిక్షణ ఇవ్వడానికి అర్హులైన అభ్యర్థులు నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల బీదర్, కలబురిగి, యాదగిరి, రాయచూరు, కొప్పళ, విజయనగర జిల్లాలకు చెందిన అభ్యర్థులు పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులతో పాటు వివరాలను నిర్దిష్ట సమయంలో పంపాలని కోరారు.

అధికార దాహమే తప్ప పాలన ఏదీ?

గాంధీ కూడలిలో రాస్తారోకో చేస్తున్న భాజపా నాయకులు, కార్యకర్తలు, రైతులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కాంగ్రెస్ పాలకులకు అధికార దాహమే మినహా పాలన చేతకావడం లేదని మాజీ శాసనసభ్యుడు ఎం.ఎస్.సోమలింగప్ప ఘాటుగా విమర్శించారు. పట్టణంలో శనివారం భారతీయ జనతాపార్టీ, రైతుల ఆధ్వర్యంలో ఆందోళన ర్యాలీ, గాంధీ కూడలిలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగభద్ర డ్యాం నుంచి రెండో పంటకు నీరు విడుదల చెయ్యాలి లేకుంటే రైతులకు పంట పరిహారం కింద ఎకరా ఒక్కింటికి రూ. 25వేలు అందించాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న క్వింటాలుకు రూ.3500 ఇచ్చి ప్రభుత్వం కొనుగోలు చెయ్యాలన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే రాబోయే రోజుల్లో సిరుగుప్ప, బళ్లారి, కొప్పళ, రాయచూరు జిల్లాల బంద్ చేపడతామని పేర్కొని తహసీల్దార్ గౌసియాబేగంకు వినతిపత్రం ఇచ్చి గవర్నర్‌కు పంపించాలని కోరారు. ఆందోళనలో నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటి సాగా Pioneer's కెమికల్ లేని ఖర్జూర గింజల కాఫీ, ఇన్‌స్టెంట్ ఎనర్జీ ఖర్జూర పౌడర్ ప్రొడక్ట్స్ ఎక్స్ శ్రీనిధి ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్ర జిల్లాలలో కొత్త డీలర్స్ కావలెను. Ph: 9121657059, 9347727294

BUSINESS OFFER

ఫ్రీ/పు విస్పపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్స్‌డ్ ప్రాఫిట్ పొందండి. 7013203996/ 7013544075.

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ తో ... లోన్స్: 7331161999/ 9851595951

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లకు సేవకు, ఇంటి/ వంట, బేబీకేర్ వర్కర్లకు భారతదేశం అంతటా సంప్రదించండి. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెంగళ్ రెడ్డినగర్, నంబూరు, కాజా, మంగళగిరి, తాడేపల్లిలలో ప్లాట్స్ అమ్మబడును 9399955545.

PLOT FOR SALE

Tirupati-Avilala area Near Highway, 40 Ank (30X48) South Facing plot 70L, Price Negotiable ✆ 8317588227, 9885450445.

JOBS

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయుటకు ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను. జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

హైదరాబాద్‌లో పనికి వంటమనిషి ఫ్యామిలీ (భార్యభర్త) జీ: 35 వేలు. కిచెన్ హెల్పర్స్ ఫ్యామిలీ (భార్యభర్త) జీ: 26 వేలు. కావలెను. రూం, మీల్స్ ఫ్రీ. ✆ 9493931224, 7386951320.

హోలిస్టిక్ హోంకేర్‌లో వృద్ధులకు, పేషెంట్స్, పిల్లలను చూసుకునుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ:18K ✆ 96402 58899, 96404 68899

కర్ణాటక గదగ్ జిల్లాలో ప్రముఖ విండ్ పవర్ కంపెనీలో పని చెయ్యుటకు అనుభవం ఉన్న సూపర్‌వైజర్లు, సైట్ ఇన్‌ఛార్జ్, ROW టీమింగ్ వర్కర్లు కావలెను. ✆: 8919982518.

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజిలో అడ్మిషన్ కొరకు PRO's (Male/ Female) కావలెను. సంప్ర: ✆: 8465005959.

హైదరాబాద్‌కు చెందిన Spices కంపెనీకి మీ ఏరియాలో ఉంటూ ప్యాకింగ్ పని చేయుటకు స్త్రీలు కావలెను. అర్హత: 10th - ఇంటర్. 98482 73215.

రామకృష్ణ బిల్డర్స్, Hyd, Vja ... కస్టమర్ కేర్, అగ్రికల్చర్ స్టాఫ్ కావలెను. భోజనం వసతి, ... 94918 21122, 94916 51122.

DRIVERS

కాపర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ॥ 15K/- కూలి పెట్టిన హెల్పర్స్ జీ॥ 15K/- కా. RK ఎంటర్‌ప్రైజెస్. 9666500009/ 9666300009

గమనిక

[illegible]

ప్రయాణికుల భద్రతకు అద్దాల గోడలు!

మెట్రో ప్రాంగణాల్లో సరికొత్త చర్యలు

ప్రస్తుత మెట్రో ప్రయాణ ప్రాంగణమిలా..

శివాజీనగర భూగర్భస్టేషన్‌లో రైలుకు అడ్డంగా అద్దాల గోడ

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : నమ్మ మెట్రో ప్రయాణ ప్రాంగణాల్లో భద్రత చర్యలు విస్తృతం చేశారు. ప్లాట్‌ఫారంపై నుంచి ప్రయాణికులెవరూ పట్టాల వైపు వెళ్లకుండా తెరల గోడ (స్క్రీన్ వాల్ అండ్ డోం- (పీఎస్‌డీ)లను గులాబీ మార్గంలో పూర్తి స్థాయిలో అమర్చే పనులు చేపట్టారు. తరచు చోటుచేసుకుంటున్న ప్రమాదాలను నియంత్రించడానికి ఈ పనులు తప్పడం లేదు. ఇప్పటికే కొన్నింట ఒకటి రెండు గోడలు అమర్చిన విషయం తెలిసిందే. 21.26 కిలోమీటర్ల పొడవున్న కాళేనాఅగ్రహార- నాగవార మార్గంలో 2026మే నెలలో ఉపరితల వంతెనపై రైలు సంచారం ప్రారంభించారు. ఆ పరిధిలో నిర్మాణంలోని ప్రాంగణాలకు అనుబంధంగా ఈ అద్దాల గోడలు సిద్ధం చేయాలని సాంకేతిక నిపుణులు పరిశీలిస్తున్నారు. వాటివల్ల ప్రయాణికులకు భద్రత ఎక్కువగా ఉంటుందని బీఎంఆర్‌సీఎల్ అధికారులు తెలిపారు. రైలు వచ్చి ఆగిన తరువాతే అద్దాల గోడలకు అనుబంధంగానే అమర్చిన తలుపులు తెరుచుకుని.. వాహనంలోనికి వెళ్లడానికి మార్గం చూపుతాయి. రైలు ఎక్కిన తరువాత అద్దాలు మూసుకుంటాయి. విద్యుత్తు ఆధారంగా మెట్రో పరుగులు తీస్తుంది. పట్టాల పక్కన విద్యుత్తు తీగలు అమర్చడంతో.. అటుగా ఎవరు వెళ్లినా ప్రమాదమే. కావాలనే పట్టాలపైకి దూకే వారు విద్యుదాఘాతానికి గురై మృత్యువాత పడతారు. గతంలో ఎంజీ రోడ్డు, విజయనగర, బయ్యప్పనహళ్లి, సీఎంహెచ్ రోడ్డులో అలాంటి సంఘటనలు భయం గొలిపాయి. ప్రయాణికుడి భద్రత ప్రశ్నగా మారిన తరుణంలో ప్రాంగణాలపై పచ్చగీతలు గీసి.. అవి దాటి వెళ్లకుండా కట్టడి చేశారు. అదనంగా భద్రతా సిబ్బందిని నియమించినా సమస్యలు ఎదురయ్యాయి. చివరికి అద్దాల గోడల అంశం తెరపైకి వచ్చింది. ప్రస్తుతం శివాజీనగరలో ఇదెంతో భద్రంగా కనిపిస్తుండటంతో అన్ని చోట్లా ఇదే తరహా పనులు అవసరమని భావిస్తున్నారు. నగర వ్యాప్తంగా 92 కిలోమీటర్ల దూరం మెట్రో మార్గం విస్తరించగా.. 37 ప్రయాణ ప్రాంగణాలున్నాయి.

రైలు నుంచి దిగుతున్న ప్రయాణికులు

రాజధానిలో ఎంటర్‌ప్రైజ్‌‘నారీ’ మేళా!

వివిధ రంగాలకు చెందిన మహిళలతో, నిర్వాహకులు

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే: వివిధ రంగాల్లో వ్యాపావేత్తలుగా, మార్గదర్శకులుగా రాణిస్తున్న మహిళలతో ఎంటర్‌ప్రైజ్‌‘నారీ’ మేళాను వైట్‌ఫీల్డ్‌లోని కేటీపీఓ మైదానంలో నిర్వహించనున్నారు. డిసెంబరు 3, 4వ తేదీల్లో నిర్వహించే మేళాను మహిళా, శిశు శాఖ మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్ ప్రారంభిస్తారని కార్యక్రమ నిర్వాహకురాలు, ప్రాజెక్ట్ నవేలి వ్యవస్థాపకురాలు నవ్య నవేలి తెలిపారు. బెంగళూరులో మొదటి సారిగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో 70కు పైగా బ్రాండ్లతో గుర్తింపు దక్కించుకున్న మహిళా పారిశ్రామికవేత్తలు, ఆయా రంగాలకు చెందిన ప్రముఖ మహిళలు, అస్పైర్ ఫర్ హర్ సంస్థ ప్రతినిధులు స్టాళ్లను ఏర్పాటు చేస్తారని వెల్లడించారు. ఇక్కడ నిర్వహించిన సమావేశంలో ఆయా సంస్థలకు చెందిన ప్రతినిధులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. గ్రామీణ కళలు, ఉత్పత్తులను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తోడ్కొని వెళుతూ, జీవనోపాధిని మరింత విస్తరించేలా తాము కార్యక్రమంలో ప్రత్యేక కార్యశాలలు, నిపుణుల వ్యాపార మార్గదర్శకత్వం, వ్యాపార అభ్యాస కార్యక్రమాలు, వనరుల మద్దతు అందిస్తామని వివరించారు.

ఇద్దరు పోలీసు అధికారులపై వేటు

ధార్వాడ, న్యూస్‌టుడే : వ్యాపారుల నుంచి ఆర్డర్ తీసుకుని నగలు తయారు చేసి ఇచ్చే విశ్వనాథ్ అనే వ్యక్తిని బెదిరించి ఆభరణాలను దోచుకున్న కేసులో ఇద్దరు ఎస్సైలను సస్పెండ్ చేస్తూ తూర్పు వలయం ఏడీజీపీ రవికాంతేగౌడ ఆదేశాలు జారీ చేశారు. హావేరి జిల్లా బ్యాడగి తాలూకా హంసభావి ఠాణా ఎస్సై మాళప్ప చిప్పలకట్టి, శివమొగ్గ జిల్లా సాగర తాలూకా ఎస్సై ప్రవీణ్ కుమార్‌లను విధుల నుంచి తప్పించామని ప్రకటించారు. నవంబరు 24న మరో ముగ్గురిని కలుపుకుని బొమ్మ తుపాకీ చూపించి దోపిడీకి పాల్పడ్డారు. కేటీజే నగర ఠాణా పోలీసులు ఇప్పటికే నిందితులను అరెస్టు చేసి, విచారణ చేపట్టారు.

నీళ్లలా డబ్బు ఖర్చు

సువర్ణసౌధ సోకులపై భీమప్ప గడాద్ మండిపాటు

సుందరంగా సిద్ధమైన సువర్ణసౌధ సభాప్రాంగణం

బెళగావి, న్యూస్‌టుడే: శాసనసభ సమావేశాల నిర్వహణ పేరిట ప్రజా ధనాన్ని నీళ్లలా ఖర్చు చేస్తున్నారని సామాజిక కార్యకర్త భీమప్ప గడాద్ ఆరోపించారు. బెళగావి సువర్ణ సౌధలో స్పీకర్ కూర్చునే కుర్చీ, ముందు ఉండే పీఠాన్ని (టేబుల్) తయారు చేయించేందుకు రూ.42.93 లక్షలు, విధానపరిషత్తు అధ్యక్షుడు పీఠం వద్ద పాత ఫైబర్, కుషన్ మార్చేందుకు రూ.1.98 లక్షలు ఖర్చు చేస్తున్నారని అభ్యంతరం తెలిపారు. సువర్ణ సౌధ లోపల ఏర్పాటు చేసిన 11 ఛాయాచిత్రాలకు ఇప్పటికే రూ.68,67,964 ఖర్చు చేశారని తెలిపారు. రాష్ట్రంలో ఏడుగురు ప్రముఖుల తైలవర్ణ చిత్రాలను గీయించేందుకు రూ.28.49 లక్షలు ఖర్చు చేయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని సహ చట్టం ద్వారా వెల్లడైందని బెంగళూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరించారు.

భయం వీడితే విజయం తథ్యం

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : వ్యక్తిగత, వృత్తి జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ, తమ కలలను సాకారం చేసుకునే వాళ్లే అంతిమ విజేతలుగా నిలుస్తారని ప్రముఖ విద్యావేత్త, చిత్ర నిర్మాత రోనీ స్క్రూవాలా పేర్కొన్నారు. దేశంలో యువతకు అందుబాటులో పలు ఉపాధి అవకాశాలు వృద్ధి చెందుతున్నాయని తెలిపారు. ప్రెసిడెన్సీ విశ్వవిద్యాలయంలో 8వ స్నాతకోత్సవంలో పట్టభద్రులకు పతకాలను ప్రదానం చేసి మాట్లాడారు. కృత్రిమ మేధస్సుతో సంప్రదాయ ఉపాధి అవకాశాలు తగ్గుముఖం పట్టినా కొత్త ఉద్యోగాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. వైఫల్యాలకు భయపడితే, ముందంజలోకి రావడం కష్టమవుతుందని పట్టభద్రులకు వివరించారు. స్నాతకోత్సవంలో 3686 మంది డిగ్రీ, 1233 మంది పీజీ, 34 పీహెచ్‌డీ, 32 మంది బంగారు పతక విజేతలకు పట్టాలు ప్రదానం చేశామని ఛాన్స్‌లర్ డాక్టర్ నిసార్ అహ్మద్ తెలిపారు. సీనియర్ విలేకరి దిలీప్ రాకూర్, వర్సిటీ ట్రస్టీ కౌసర్, ఉపాధ్యక్షుడు సుహేల్ అహ్మద్, రిజిస్ట్రార్ సమీనా నూర్ అహ్మద్, ఉప కులపతి డాక్టర్ ఎస్‌జె తిరువెంగడం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

వేదికపై రోనీ స్క్రూవాలా, దిలీప్ రాకూర్, డాక్టర్ నిసార్ అహ్మద్, కౌసర్, ఇతర ఆచార్యులు

కొనసాగుతున్న ఐటీ దాడులు

బెంగళూరు (గాంధీనగర) : ఆదాయ పన్ను, జీఎస్టీ చెల్లింపుల్లో వంచనలకు పాల్పడుతున్న వ్యాపారుల నివాసాలు, కార్యాలయాలపై అధికారులు దాడులు కొనసాగించారు. గత 15 రోజుల్లో రూ.100 కోట్లకు పైగా వంచనలను వెలికి తీశారు. రూ.40 లక్షలకు పైగా వ్యాపార లావాదేవీలు ఉన్నప్పటికీ కొందరు వర్తకులు జీఎస్టీ నమోదు చేసుకోలేదని గుర్తించారు. బిల్లు లేకుండా తరలిస్తున్న వెయ్యి మూటల పాన్ మసాలా పొట్లాలు, 75 వాహనాల్లో తరలిస్తున్న ఇనుప వ్యర్థాలను అధికారులు జప్తు చేసుకున్నారు. చిక్కపేట, అవెన్యూ రోడ్డు, బీవీకే రోడ్డు, జేసీ రోడ్డు, ఎస్పీ రోడ్డు తదితర ప్రాంతాలలో దాడులు, సోదాలను అధికారులు కొనసాగించారు.

రోడ్డుప్రమాదంలో డెలివరీ బాయ్ మృతి

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : శ్రీరాంపుర సమీపంలోని జేఎం టాటా కార్యాలయం వద్ద శుక్రవారం అర్ధరాత్రి సంభవించిన రోడ్డుప్రమాదంలో హరికాంత్ (34) అనే డెలివరీ బాయ్ మరణించాడు. కలబురగికి చెందిన బాధితుడు ఆహారాన్ని వితరణ చేసేందుకు వెళుతూ రహదారి పక్కన చెట్టును ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మరణించాడు. హెబ్బాళ ట్రాఫిక్ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ద్విచక్రవాహనం ఢీకొని పాదచారి దుర్మరణం

బెంగళూరు (గ్రామీణం) : చందాపుర దారిలో సంభవించిన రోడ్డు ప్రమాదంలో జేమ్స్ (25) అనే యువకుడు మరణించాడు. శనివారం ఉదయం రహదారి పక్కన నడుచుకుని వెళుతున్న అతన్ని వెనుక నుంచి వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. కిందపడి తలకు గాయాలైన బాధితుడ్ని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించేలోగా మరణించాడు. అత్తిబెలె ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

గొలుసు దొంగకు చేదు అనుభవం

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ఆమె అందరిలా మిన్నకుండలేదు.. ఏకంగా ఆ గొలుసు దొంగను గట్టిగానే ఎదుర్కొంది. దెబ్బకు ఆ దొంగ పరుగులు తీయక తప్పిందికాదు. బాలాజీ లేఅవుట్ కిడ్స్ పాఠశాల వద్ద చంద్రమ్మ అనే మహిళను శుక్రవారం సాయంత్రం కత్తితో బెదిరించి ఒక అపరిచితుడు ఆమె మాంగల్యాన్ని తెంచుకునేందుకు విఫలయత్నం చేశాడు. బాధితురాలు కేకలు వేయడంతో ఇరుగు పొరుగులు అక్కడికి రావడాన్ని చూసి నిందితుడు పరారయ్యాడు. చంద్రమ్మ ఫిర్యాదుతో మాదనాయకనహళ్లి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

16 మంది డ్రైవర్లపై కేసు

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : మద్యం తాగా వాహనాలు నడుపుతున్న ప్రైవేటు బస్సుల డ్రైవర్లపై ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేశారు. నగరం నుంచి వేర్వేరు ప్రాంతాలకు వెళుతున్న 2,583 బస్సులను నిలిపి శుక్రవారం అర్ధరాత్రి వరకు సోదాలు నిర్వహించారు. 16 మంది మద్యం తాగి ఉన్నట్లు గుర్తించి, బస్సులను జప్తు చేసుకున్నామని తెలిపారు.

చిరుతను ఢీకొట్టిన బైకు

హావేరి, న్యూస్‌టుడే : శిగ్గావి తాలూకా కోణకెరె గ్రామం వద్ద సంభవించిన రోడ్డు ప్రమాదంలో మూడేళ్ల వయసున్న చిరుత మరణించింది. రోడ్డు దాటుతున్న దాన్ని శుక్రవారం రాత్రి వేగంగా వచ్చిన బైకు ఢీకొట్టి వెళ్లడంతో గాయపడి మరణించింది. ప్రమాదానికి కారకుడైన డ్రైవరుపై అటవీశాఖ సిబ్బంది కేసు నమోదు చేసుకున్నారు.

సముద్రంలో మునుగుతున్న నలుగురికి ప్రాణరక్షణ

కార్వార, న్యూస్‌టుడే : గోకర్ణ వద్ద అరేబియా సముద్రంలో ఈతకు దిగి మునిగి పోతున్న ముగ్గురు విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడ్ని ‘లైఫ్ గార్డులు’ రక్షించారు. లోతుకు వెళ్లవద్దని చేస్తున్న హెచ్చరికలను వారు బేఖాతరు చేయడంతోనే ప్రమాదం అంచు వరకు వెళ్లి వచ్చారు. శివమొగ్గ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన నియాజ్ అహ్మద్ (15), మహ్మద్ జిలాల్ (15), ఆకాశ్ (15), వారితో వచ్చిన ఉపాధ్యాయుడ్ని వీరు రక్షించారు. పాఠశాల నుంచి ఉపాధ్యాయులతో కలిసి 39 మంది విద్యార్థులు పర్యటనకు వచ్చారు. గోకర్ణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కడుపునొప్పి తాళలేక ఆత్మహత్య

చిక్కబళ్లాపుర : విపరీతమైన కడుపునొప్పి తాళలేక శారద (18) అనే యువతి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. బాధితురాలు శిడ్లఘట్ట తాలూకా బురడుగుంటె గ్రామానికి చెందిన అంజనప్ప, మధుశ్రీ దంపతుల కుమార్తె. తమ కుమార్తెకు ఎవరో చేతబడి చేయించారని, అప్పటి నుంచి కడుపునొప్పి ప్రారంభమైందని దంపతులు ఆరోపించారు. ఎన్ని ఆసుపత్రుల్లో చూపించినా, నొప్పి తగ్గకపోవడంతో ఆమె శుక్రవారం రాత్రి ఆత్మహత్య చేసుకుందని ఆక్రోశించారు.

పంచ ప్రాణాలను మింగిన వేగం

● జాతీయ రహదారిపై రెండు కార్లు ఢీ ● మృతులంతా కర్ణాటక వాసులు

ఎమ్మిగనూరు గ్రామీణం, ఎమ్మిగనూరు, ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : పెళ్లి రోజును తమ ఇష్టదైవం రాఘవేంద్రుడి సన్నిధిలో జరుపుకోవాలని ఆనందంగా బయలుదేరారు.. మరో 45 నిమిషాలు గడిస్తే గమ్యం చేరేవారు.. అంతలోనే అతివేగం.. నిద్రమత్తు.. పొగమంచు ‘మృత్యు’రూపంలో ఎదురైంది. ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు ఢీకొన్నాయి. ఎమ్మిగనూరు మండలం కోటేకల్ సమీపంలో జాతీయ రహదారి (167)పై శనివారం తెల్లవారుజామున 4.30 గంటల ప్రాంతంలో జరిగిన ఈ ఘటనలో కర్ణాటక వాసులు ఐదుగురు దుర్మరణం చెందారు.

ఆనందంగా బయలుదేరి..

● కర్ణాటకలోని కోలారు జిల్లా నెల్లల్లికి చెందిన సతీష్‌కుమార్, మీనాక్షి దంపతులిద్దరూ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పని చేస్తున్నారు. వీరికి మూడేళ్ల కుమారుడు రుత్విక్ ఉన్నారు. శుక్రవారం రాత్రి 10 గంటలకు మంత్రాలయానికి బయలుదేరారు.

● బెంగళూరులో సేల్స్ మేనేజరుగా పనిచేస్తున్న చేతన్ (సతీష్‌కుమార్ స్నేహితుడు) కారు నడుపుతున్నారు. పక్కనే సతీష్‌కుమార్ తన మేనల్లుడు బినీత్‌గౌడ్‌ను ఒళ్లో కూర్చోబెట్టుకొన్నారు. వెనక సీట్లో భార్య మీనాక్షి, కుమారుడు రుత్విక్, అత్తామామలు వెంకటేశప్ప, గంగమ్మ ఉన్నారు.

● వేగం ధాటికి కర్ణాటకవాసుల కారు ఎడమ భాగం ఛిద్రమై చక్రం విరిగింది. రహదారి పక్కన ఏడు అడుగుల దూరంలో పడింది. ముందు భాగం నుజ్జునుజ్జైంది. ముందు సీట్లో ఉన్న సతీష్‌కుమార్ (34), బనీత్‌గౌడ్ (5) తల ఛిద్రమై లోపలి భాగం ఎగిరి ఎదురుగా ఉన్న కారుపై పడింది. ఇద్దరూ కారు సీట్లోనే ఒరిగిపోయారు.

● వెనుక సీట్లో కూర్చున్న రుత్విక్ (3) కారులో నుంచి ఎగిరి రహదారిపై పడి ప్రాణాలు కోల్పోయాడు. వెంకటేశప్ప (76) కాళ్లు విరిగిపోయాయి. కారు తలుపు ఊడిపోయి మృతదేహం బయటకొచ్చింది. మీనాక్షి (32) కారులోనే కాళ్లు విరిగిపోగా కూర్చున్న చోటనే ఆమె తుదిశ్వాస విడిచింది. కారు నడుపుతున్న చేతన్, వెనక ఉన్న గంగమ్మలు తీవ్రంగా గాయపడ్డారు.

ప్రమాదంలో చిక్కి.. అసువులుబాసిన ఆ ఐదుగురు..

మలుపు వద్ద జరిగిన ప్రమాదం

బెలూన్లు తెరుచుకోవడంతో

● మరో కారు ముందు భాగం దెబ్బతిన్నా బెలూన్లు తెరుచుకోవడంతో అందులో ప్రయాణిస్తున్న సీహెచ్ అశోక్‌చౌదరి, భార్య రాధిక, కుమార్తె జాహ్నవి, డ్రైవరు కుంచెం బాలశివకుమార్‌కు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని ఆదోనిలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వీరు విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు విమానంలో ప్రయాణించి అక్కడినుంచి కారులో ఆదోనికి శుభ కార్యక్రమానికి వస్తున్నారు.

● ప్రమాదంలో డ్రైవరు చేతన్, గంగమ్మ తీవ్రంగా గాయపడి కారులో చిక్కుకుపోయారు. విషయం తెలుసుకున్న 108 సిబ్బంది కైలాష్, అంబులెన్స్ డ్రైవరు వీరశేఖర్ అక్కడికి హుటాహుటిన చేరుకుని స్థానికుల సాయంతో క్షతగాత్రుల్ని ఆదోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించి వారి ప్రాణాలను కాపాడారు.

● ఘటనా స్థలంలో మృతి చెందినవారికి సంబంధించి దాదాపు 10 తులాల బంగారు ఆభరణాలు, రూ.1,040 నగదును 108 సిబ్బంది.. ఆదోని ప్రభుత్వ ఆస్పత్రిలో పోలీసులకు అప్పగించి తమ నిజాయతీ చాటుకున్నారు.

న్యాయం.. శరవేగం

జస్టిస్ నాగప్రసన్న తీరే వేరు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : కర్ణాటక హైకోర్టులో జస్టిస్ నాగప్రసన్న (54)కు ఒక గుర్తింపు ఉంది. తన పీఠం ముందుకు వచ్చే కేసులను సునిశితంగా పరిశీలించి, విచారణ చేసి, తీర్పులు వేగంగా ఇస్తారని న్యాయవాదులు ప్రశంసిస్తుంటారు. ఆరేళ్లలో 22 వేల కేసుల్లో తీర్పులు ఇచ్చారు. ఉన్నత న్యాయస్థానంలో 2019 నవంబరు 26న బాధ్యతలు చేపట్టిన ఆయన సేవావధి 2033 వరకు ఉంది. గత ఏడాది తన ముందుకు వచ్చిన 600 అర్జీలలో 180కు మధ్యంతర ఆదేశాలు, 87 అర్జీలలో తీర్పులు, మిగిలిన వాటిని వాయిదా వేసిన రికార్డు ఉంది. బెంగళూరుతో పాటు ధార్వాడ పీఠంలోనూ ఆయన కొంత సమయం పని చేశారు.

జస్టిస్ నాగప్రసన్న

‘మోదీ బొమ్మ’ల సందడి

ఉడుపి, న్యూస్‌టుడే : ఉడుపి కృష్ణమఠంలో తన ప్రసంగాన్ని ప్రారంభించేందుకు ముందుగా ఎస్‌పీజీ, స్థానిక పోలీసులను ఉద్దేశించి ప్రధానమంత్రి మోదీ చెప్పిన మాటలు వైరల్‌గా మారాయి. తన కోసం బొమ్మలు గీసిన, బహుమతులు తీసుకువచ్చిన వారి నుంచి వాటిని తీసుకునే ముందుగా, వాటి వెనుక వారి పేరు, చిరునామా, ఇతర వివరాలు ఉన్నాయా లేదా చూసుకోవాలని వారికి సూచించారు. దిల్లీకి వెళ్లిన అనంతరం తనకు చిత్రాలు, బహుమతులు ఇచ్చిన వారందరికీ వ్యక్తిగతంగా ధన్యవాదాలు తెలుపుతూ లేఖల్ని రాస్తారని వేదికపై నుంచి మోదీ ప్రకటించారు. పుత్తిగె మఠాధిపతి సుగుణేంద్ర తీర్థ ప్రధాని చేతికి కంకణాన్ని కట్టి, నెమలి పింఛాలు, రత్నాలు, ముత్యాలతో అలంకరించిన తలపాగాతో సత్కరించారు. మాధ్వ సంప్రదాయానికి అనుగుణంగా ‘అంగారక అక్షతల తిలకం’ పెట్టారు. శ్రీకృష్ణునికి నైవేద్యంగా పెట్టే ప్రసాదం, తీర్థాన్ని మోదీకి అందించారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	55
క్యారెట్-	105
బీరకాయలు-	60
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	50
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	120
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	80
టమాటా(సాధారణ)-	70
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	35
ఉల్లి(మేలురకం)-	25
ఉల్లి(సాధారణ)-	20
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	65
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	140

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	385
సిమ్లా ఆపిల్-	165
గ్రీన్ ఆపిల్-	325
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	30
ఆరంజి-	85
బత్తాయి-	65

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

ఇదంతా.. కులాల కుంపటి

విశ్వనాథ్

మైసూరు, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి పీఠం కాపాడుకునేందుకు సిద్ధరామయ్య, దాన్ని దక్కించుకునేందుకు డీకే శివకుమార్ చేస్తున్న ప్రయత్నాలు కులాల మధ్య కుంపటిని రగలించాయని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ హెచ్ విశ్వనాథ్ విమర్శించారు. ఆయన శుక్రవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ నిర్మలానందనాథ స్వామిని కించపరుస్తూ ఎమ్మెల్సీ యతీంద్ర వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. సిద్ధరామయ్య కాంగ్రెస్ పార్టీకి అనివార్యం కాదన్నారు. ‘ఆపరేషన్ కమల’ సందర్భంలో కాంగ్రెస్ నుంచి భాజపాకు 14 మంది ఎమ్మెల్యేలను పంపించడంలో సిద్ధరామయ్య పాత్ర కీలకమన్నారు. ముందుగా ఇచ్చిన హామీ ప్రకారం శివకుమార్‌కు బాధ్యతలు అప్పగించడం ఉత్తమమని హితవు పలికారు. ఉప ముఖ్యమంత్రిగా, ఆర్థిక శాఖ మంత్రిగా కొనసాగేందుకు అవకాశం కల్పించిన మాజీ ప్రధానమంత్రి హెచ్‌డీ దేవేగౌడను ఉద్దేశించి, నోరు పారేసుకోవడం సిద్ధరామయ్య దురహంకార ప్రవర్తనకు అద్దం పడుతోందని దుయ్యబట్టారు. రెండున్నరేళ్ల అనంతరం తాను ముఖ్యమంత్రి పీఠాన్ని శివకుమార్‌కు అప్పగిస్తానని ముందస్తుగా మాట ఇవ్వలేదని సిద్ధరామయ్య సత్యప్రమాణం చేసేందుకు సిద్ధమా అని ప్రశ్నించారు.

ఉపాధి మెరుగు.. స్పందన తరుగు

ఫ్యాషన్ డిజైనింగ్‌పై విద్యార్థుల్లో కనిపించని ఆసక్తి

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి జీన్స్, గార్మెంట్స్‌కు దేశ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉంది. మరింత ప్రోత్సహించాలని 2009లో బళ్లారి నల్లచెరువులోని విశాలమైన ప్రదేశంలో కర్ణాటక రాష్ట్ర వస్త్ర పరిశోధన శిక్షణ రూపకల్పన, అభివృద్ధి కేంద్రం (కె.ఎస్.టి.ఐ.డి.సి.ఎల్) ప్రారంభించారు. ఈ కేంద్రం నుంచి విశేష స్పందన రావడంతో 2011-12లో బళ్లారి విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం(వీఎస్కేయూ) పరిధిలోకి చేర్చి బీఎస్సీ ఫ్యాషన్ టెక్నాలజీ డిగ్రీ(జీఎంటీ)గా వర్గోన్నత కల్పించారు. ఈ కోర్సుకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దండిగా ఉన్నా అభ్యర్థుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రావడం లేదని ప్రధానాచార్యులు తెలిపిన లెక్కలు స్పష్టం చేస్తున్నాయి.

విద్యార్హత

ఏ గ్రూపులో పీయూసీ పూర్తి చేసిన అభ్యర్థులైన బీఎస్సీ ఫ్యాషన్ టెక్నాలజీ డిగ్రీ కోర్సులో చేరవచ్చు. ఈ కోర్సు వ్యవధి మూడేళ్లు. విద్యార్థులకు బోధనతో పాటు ఫ్యాషన్ డిజైనింగ్‌పై ప్రత్యేక ఆధునిక శిక్షణ ఉంటుంది. ఈ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు బెంగళూరు, ముంబాయి వంటి మహానగరాల్లో దండిగా అవకాశాలు లభిస్తున్నాయి.

ఫ్యాషన్ దుస్తుల తయారీపై శిక్షణ

ఖరీదైన కుట్టు యంత్రాలు

ఈ కేంద్రంలో విద్యార్థుల శిక్షణ కోసం ఖరీదైన కుట్టు యంత్రాలు ఏర్పాటు చేశారు. ఫ్యాషన్‌పై డిజైన్ సిద్ధం చేసుకోవడానికి అధునాతనమైన కంప్యూటర్లను కూడా సిద్ధంగా ఉంచారు. కావాల్సిన నమూనాలో ఫ్యాషన్ డిజైన్ చేసుకోవచ్చు. ఈ కోర్సులో మొత్తం 40 సీట్లు ఉన్నాయి. కోర్సు చేస్తున్న విద్యార్థులకు కళాశాల ఆవరణలో హాస్టల్ వసతి కూడా కల్పించారు. బళ్లారి నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు కూడా కోర్సులో ప్రవేశాలు పొందడానికి అవకాశం కల్పించారు. ఈ ఏడాదే అత్యధికంగా 36 మంది విద్యార్థులు కోర్సులో చేరారు.

(c) eenadu

బెంగళూరు
● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

కర్ణాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉమేష్ కుటుంబ సభ్యులు

గణనాథుని సేవలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి

కాణిపాకం : కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామిని కర్ణాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఉమేష్ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం దర్శించుకున్నారు. రాజగోపురం వద్ద వారికి ఏఈవోలు రవీంద్రబాబు, ధనపాల్, అర్చకులు స్వాగతం పలికారు. మూలమూర్తి దర్శనం అనంతరం స్వామి వారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందించారు.

కన్నడను కాపాడడం అందరి బాధ్యత

వాక్‌థాన్‌ను ప్రారంభిస్తున్న రుక్మాంగదనాయుడు తదితరులు

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : మాతృభాష మన జీవన నాడి అని విద్యావేత్త డాక్టర్ రుక్మాంగదనాయుడు పేర్కొన్నారు. కన్నడ రాజ్యోత్సవాల సందర్భంగా శనివారం 500 మంది విద్యార్థులు బోధన, సిబ్బందితో వాక్‌థాన్ నిర్వహించారు. ఎనిమిది కిలోమీటర్లు వాక్‌థాన్ ఉత్సాహంగా సాగింది. ఈసందర్భంగా ఆయన ప్రసంగిస్తూ కన్నడను కాపాడటం, ప్రేమించటం, వినయ విధేయతలు చూపటం ప్రతి కన్నడిగుడి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో ప్రినిపల్ పద్మానవనీత్, వనిత, కోఆర్డినేటర్ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

హో సూ రు క బు ర్లు

నేడు రాష్ట్ర కబడ్డీ ఫైనల్ పోటీలు

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరులో రాష్ట్ర స్థాయి కబడ్డీ ఫైనల్ పోటీలు ఆదివారం ప్రారంభించారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి చక్రపాణి ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఎమ్మెల్యే వై.ప్రకాశ్ తెలిపారు. బృందావన విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 38 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ పోటీల్లో తమిళనాడు నుంచి జాతీయ స్థాయి కబడ్డీ జట్టుకు ఎంపిక చేయనున్నారు. విజేతలకు మంత్రి చక్రపాణి బహుమతులు అందజేస్తారు. పురుషుల విభాగంలో ప్రథమ బహుమతి రూ.1.50 లక్షలు, రెండో బహుమతి రూ.లక్ష, మూడో బహుమతి రూ.50 వేలు, నాలుగో బహుమతి రూ.50 వేలు అందజేస్తారు. మహిళల విభాగంలో నాలుగు బహుమతులకు రూ.50 వేలు చొప్పున అందజేస్తారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ప్రముఖులు, శేఖర్

వాల్మీకి భవనం నిర్మాణానికి శ్రీకారం

హోసూరు, న్యూస్‌టుడే : జిల్లాలోని హోసూరు సమీపం వేపనహళ్లి అసెంబ్లీ నియోజకవర్గంలో వాల్మీకి నాయుడు సముదాయం ప్రజలు అధికంగా ఉన్నారు. కార్యక్రమాలను నిర్వహించడానికి సామూహిక భవనం నిర్మించాలని సముదాయం ప్రతినిధులు ప్రజలు వేపనహళ్లి ఎమ్మెల్యే కె.పి.మునిస్వామికి విన్నవించారు. చిన్నారనదొడ్డి గ్రామ పంచాయతీకి చెందిన చప్రాలపల్లి గ్రామంలో తమ కులానికి చెందిన రాజుదేవుడి పురాతన ఆలయం ఉందని, రథోత్సవం సందర్భంగా అక్కడికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరవుతారని ఎమ్మెల్యేకు వివరించారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే మునిస్వామి.. వాల్మీకి సామూహిక భవనం నిర్మాణానికి శనివారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో నాయకులు సీకనపల్లి బాబు వెంకటాచలం, బేరికె చిన్నఅబ్బయ్య, మల్లయ్య, గోవిందరాజ్, రామమూర్తి, శైలేష్ కృష్ణన్, రంగనాథ్, రామన్ తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న మునిస్వామి, నాయకులు

బ్లాక్‌స్పాట్లపై దృష్టి సారించిన అధికారులు

హెబ్బాళ్ బస్టాండు వద్ద చెత్త కుప్ప

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న రహదారులు, పాదచారి మార్గాలు, డివైడర్లు ఇతర ప్రదేశాల్లో స్థానిక ప్రజలు తమ ఇంట్లో పోగువుతున్న చెత్తను తెచ్చి వేస్తున్నారు. దీంతో ఆయా ప్రదేశాలు బ్లాక్ స్పాట్లుగా మారుతున్నాయి. ఆప్రదేశంలో ఉన్న చెత్త కుప్పలు కుళ్లి దుర్వాసన చుట్టు పక్కల ప్రదేశాలకు వ్యాపిస్తోంది. ఇలా నగరంలో 350పైగా బ్లాక్‌స్పాట్లు ఉన్నట్లు గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) అధికారులు గుర్తించారు. అక్కడ ఉన్న చెత్త కుప్పలను తొలగించి మళ్లీ ప్రజలు చెత్త వేయకుండా గోడలకు సున్నం కొట్టి, రహదారిపై ముగ్గులు వేస్తున్నారు. చెత్త వేసే ప్రదేశాల్లో పూల మొక్కలు కుండీలను ఉంచి ఆప్రదేశాలను అందంగా మార్చుతున్నారు. హెబ్బాళ్ బస్టాండు సొరంగ మార్గం వద్ద చెత్త కుప్పను చీఫ్ కమిషనర్ మహేశ్వర్ రావు తిలకించి అధికారులకు చీవాట్లు పెట్టారు. ఎక్కడా బ్లాక్ స్పాట్లు ఉండకూడదని హెచ్చరించారు. దాసరహళ్లి విభాగంలో బ్లాక్‌స్పాట్ వద్ద చెత్తను పారిశుద్ధ్య కార్మికులు తొలగించారు. ఆవిభాగం ప్రత్యేక కమిషనర్ నవీన్‌కుమార్‌రాజు పరిశీలించారు. చెత్త వేసే ప్రదేశంలోని గోడకు రంగులు వేసి దానిపై చిత్రాలను గీసి సుందరంగా మార్చారు. బ్లాక్‌స్పాట్లను నిర్మూలించడం ద్వారా అంటువ్యాధులను దూరం చేయవచ్చని ఆయన తెలిపారు. ఇళ్లలో పోగవుతున్న వ్యర్థాలను ఇంటి ముందుకు వచ్చే చెత్తసేకరించి వాహనం సిబ్బందికి అందిస్తే బ్లాక్‌స్పాట్‌లు ఉండవన్నారు.

శుభ్రం చేసి రంగులు వేసిన పారిశుద్ధ్య కార్మికులు

'ఎండుకొమ్మలు' ఉంటే సమాచారమివ్వండి

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : నగరంలో ఎండు కొమ్మలు, ఎండిపోయిన చెట్ల గురించి సమాచారాన్ని అందించాలని గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) అధికారులు నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కాలంలో చెట్టుకొమ్మలు విరిగిపడి అనేక మంది మృతి చెందుతున్న విషయం తెల్సిందే. దీంతో అప్రమత్తమైన అధికారులు ఎండు కొమ్మలు, చెట్లసమాచారాన్ని ప్రాధికార సహాయవాణి సంఖ్య : 1533లకు అందించాలని సూచించారు. విభాగాల వారిగా సమాచారం ఇచ్చేందుకు రాజాజీనగర, గోవిందరాజనగర, మల్లేశ్వరం విభాగాలకు ఫోన్ నంబర్ : 9480683341, మహాలక్ష్మీ లేఔట్, గాంధీనగర, చామరాజపేటలకు-9449175978, శాంతినగర, సీవీరామన్‌నగర, పులికేశినగరలకు-9113530344, శివాజీనగర, హెబ్బాళ్, సర్వజ్ఞనగరలకు-9164597895, బసవనగుడి, విజయనగర, పద్మనాభనగరలకు-9480683655, చిక్కపేట, జయనగరలకు-9740576919, దాసరహళ్లి విభాగానికి -9448234928, బెంగళూరు దక్షిణ-9480685399, బొమ్మనహళ్లి, ఆనేకల్‌లకు -7760933913, యలహంక-9964530649, బ్యాటరాయనపుర-9483139438, ఆర్.ఆర్.నగర-6361903330, యశ్వంతపుర-9880516322, మహదేవపుర, కె.ఆర్.పురంలకు- 9480685541 నంబర్లకు సమాచారం ఇవ్వాలని అధికారులు తెలిపారు.

అవార్డు గ్రహీతలతో అతిథిలు, పాత్రికేయులు

ముఖ్యమంత్రి దత్త పురస్కారాల ప్రదానం

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : పాత్రికేయరంగంలో మహిళా పాత్రికేయుల సంఖ్య పెరిగితే ఆత్మవంచన, స్వార్థం తగ్గుముఖం పడతాయని ముఖ్యమంత్రి మాధ్యమ సలహాదారుడు కె.వి.ప్రభాకర్ వక్కాణించారు. కర్ణాటక మహిళా పాత్రికేయుల సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దత్తి ప్రశస్తి ప్రదానంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహిళా పాత్రికేయులు స్వచ్ఛ, ఆరోగ్య సమాభిముఖులై ఉంటారనటంలో సందేహం లేదన్నారు. కన్నడ పత్రికోద్యమం ముందుకు సాగేందుకు మహిళా పాత్రికేయుల కృషి శ్లాఘనీయమన్నారు. విశ్రాంత న్యాయమూర్తి నాగమోహన్‌దాస్, సదరన్ ఎకనామిష్ట పత్రిక సంపాదకురాలు సుశీల సుబ్రమణ్య, ప్రజావాణి భూమిక సంపాదకురాలు నీళలకు ప్రశస్తులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు పద్మాశివమొగ్గ, మాజీ అధ్యక్షురాలు శాంతలా ధర్మరాజ్, మాలతీ భట్, కార్యదర్శి మంజు కరగోళ, సీనియర్ పాత్రికేయురాలు, ఆర్.పూర్ణిమ, విజయమ్మ, పదాధికారులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

రూ.40 కోట్ల విలువైన భూమి స్వాధీనం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : బెంగళూరు ఉత్తర తాలూకా యశ్వంతపుర రెవెన్యూ ఫిర్కా పరిధిలోని మాళగాళ గ్రామంలో కబ్జాకు గురైన రూ.40 కోట్ల విలువైన 30సెంట్ల భూమిని బీడీఏ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం ఇక్కడ గట్టి పోలీసు బందోబస్తు మధ్య ఆక్రమణలకు గురైన భూమిలో ఏర్పాటు చేసిన షెడ్లను కూల్చివేశారు. కొందరు వ్యక్తులు భూమిని ఆక్రమించుకుని తమదని న్యాయస్థానానికి వెళ్లారు. న్యాయస్థానం ఆభూమి బీడీఏ ఆస్తిగా ప్రకటించడంతో అధికారులు భూస్వాధీనం చేసుకుని చుట్టూ ఇనుప కంచె ఏర్పాటు చేశారు.

కృషి, పట్టుదలతో లక్ష్యాలను సాధించాలి

తుమకూరు, న్యూస్‌టుడే : మన సుంటే మార్గముంటుందనే సామెతకు అనుగుణంగా సాధనలు చేయడానికి అనేక మార్గాలు ఉన్నాయని, కృషి, పట్టుదలతో లక్ష్యాలను సాధించాలని సిద్ధగంగా విద్యాసంస్థ సీఈవో జయవిభవస్వామి విద్యార్థులకు పిలుపునిచ్చారు. తుమకూరులోని సిద్ధగంగా బాలికల జూనియర్ కళాశాలలో సాంస్కృతిక కార్యకలాపాల ముగింపు వేడుకల్లో ఆయన మాట్లాడారు. కన్నడ మీడియంలో చదువుతూ క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో ముందంజలో ఉండాలన్నారు. ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ ఉమా మాట్లాడుతూ తాను ఈ కళాశాల పూర్వ విద్యార్థినని, ఇక్కడ విద్యతో పాటు సంస్కారం, విజ్ఞానాన్ని నేర్చుకున్నట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో సిద్ధగంగామఠం చిన్న స్వామీజీ శివసిద్ధేశ్వర స్వామీజీ, ప్రిన్సిపల్ చంద్రశేఖర్, ప్రతినిధులు రేణుకప్ప, శీతికుశాల్, లక్ష్మీవిజయ్, సుష్మా, బసవరాజ్, చైత్ర, తనుజ, చందన్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిని ప్రజ్వలన చేస్తున్న స్వామీజీ, ఉమా, తదితరులు

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం

పావగడ, న్యూస్‌టుడే : తాలూకాలోని అరసికెరె గ్రామంలో పంచాయతీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేశ్ ప్రారంభించి రూ.10 లక్షలతో నిర్మించనున్న మల్లికార్జున దేవాలయానికి భూమిపూజ చేశారు. నిడిగల్లు గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించే కనకదాస భవనానికి శంకుస్థాపన చేశారు. కోటి రూపాయల వ్యయంతో న్యాయదగుంట నుంచి చిక్కతిమ్మనహట్టి గ్రామాల రహదారి పనులను ప్రారంభించారు. రూ.30 లక్షలతో నిర్మించే అరసికెరె, ముద్దగానహళ్ళి గ్రామ రహదారికి భూమిపూజ, సాసలకుంట-వెంకటమ్మహళ్లి రహదారి, సాసలకుంట గ్రామంలో ఎస్టీ కాలనీలో రూ.20 లక్షలతో నిర్మించే సిమెంట్ రహదారి, జూలప్పయనపాళ్య గ్రామంలో రూ.30 లక్షలతో నిర్మించే రహదారికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. లింగదహళ్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఈఓ ఉత్తమ్, గ్యారంటీ పథకాల సమితి అధ్యక్షుడు కె.ఎస్.పాపణ్ణ, తుముల్ డైరెక్టర్ చంద్రశేఖరరెడ్డి, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న వెంకటేశ్, ప్రముఖులు

ఉప లోకాయుక్త ఆకస్మిక తనిఖీ

తుమకూరు, న్యూస్‌టుడే : జిల్లాలోని తిపటూరులో శనివారం ఉదయం ఉప లోకాయుక్త, న్యాయమూర్తి బి.వీరప్ప పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేసి అధికారులపై మండిపడ్డారు. ఏపీఎంసీ మార్కెట్, కేఎస్ఆర్టీసీ, వసతి గృహాలు, చెరువులను పరిశీలించారు. మార్కెట్‌లో రైతులతో ముచ్చటించగా సమస్యలను ఏకరవుపెట్టారు. మార్కెట్ అంతా చెత్తాచెదారంతో నిండిపోయిందని, ఇష్టానుసారంగా పన్నులు వసూలు చేస్తారని రైతులు న్యాయమూర్తికి ఫిర్యాదు చేశారు. బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యాలను పరిశీలించారు. హోటల్, తినుబండారాలు, పానీయాలు ధరల పట్టికలను పరిశీలించారు. సామాన్య ప్రజలు, విద్యార్థులకు సౌకర్యంగా ఉండేవిధంగా సర్వీసులు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కర్ణాటక లోకాయుక్త అధికారి అరవింద, జిల్లా లోకాయుక్త లక్ష్మీనారాయణ, అదనపు జిల్లాధికారి తిప్పేస్వామి, తహసీల్దార్ మోహన్ పాల్గొన్నారు.

కూరగాయల వ్యాపారులతో మాట్లాడుతున్న న్యాయమూర్తి వీరప్ప, అధికారులు

వైట్‌ఫీల్డ్‌లో క్రీడా దుకాణం పునఃప్రారంభం

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : ప్రపంచ స్థాయి క్రీడా బ్రాండ్లలో ఒకటైన డెకథ్లాన్ సంస్థ వైట్‌ఫీల్డ్‌లో నవీకరణతో శనివారం పునఃప్రారంభమైంది. ఆరవైవేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన క్రీడాదుకాణంలో అన్ని క్రీడలకు సంబంధించి వ్యవస్థలు, అనుభవం గలవారితో శిక్షణ, సదుపాయాలు ఉన్నాయి. ఈ సందర్భంగా మాట్లాడిన ఇండియా సీఈవో శంకర్‌చటర్జీ మాట్లాడుతూ పదేళ్ల నుంచి భారత క్రీడా క్షేత్రంలో అనేక మార్పులు జరిగాయని, మార్పులకు అనుగుణంగా ఆసక్తితో క్రీడలు ఆడేందుకు ముందుకొస్తున్నారన్నారు. కార్యక్రమంలో డెకథ్లాన్ ఇండియా ప్రతినిధి గిల్లేస్ గౌడేమార్డ్ తదితరులు పాల్గొన్నారు.

వేదికపై శంకర్‌చటర్జీ తదితరులు

క్రీడాపోటీల్లో గెలుపోటములు సహజం

బెంగళూరు (పీణ్యాదాసరహళ్లి), న్యూస్‌టుడే : క్రీడల్లో విద్యార్థులు ధైర్యంగా పాల్గొనాలని, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని దాసరహళ్లి ఎమ్మెల్యే ఎస్.మునిరాజు సూచించారు. దాసరహళ్లి రామయ్య బడావణెలోని పూర్ణప్రజ్ఞ కళాశాలలో బెంగళూరు డివిజన్ స్థాయి పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. కబడ్డీ గ్రామీణ క్రీడ అని, పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. బాలురు, బాలికల జట్లు 30 కళాశాలల నుంచి పాల్గొంటున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉమేష్‌కుమార్, కార్యదర్శి గోపాలసుబ్బారాయ, జాయింట్ సెక్రటరీ జి.వి.కృష్ణ, అకడమిక్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, స్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మునిరాజు, నిర్వాహకులు

ఆకట్టుకున్న నృత్యరూపకాలు

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : రాష్ట్రంలో కళ, సంస్కృతి, రంగభూమి కార్యక్రమాలు తగ్గుతున్నాయని, మన కళలను కాపాడి అభివృద్ధి చేసేందుకు సహకరించాలని మాజీ మంత్రి రాణీసతీశ్ తెలిపారు. రవీంద్ర కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన నృత్యరూపకం వేడుకలను ఆమె ప్రారంభించారు. శివలీలా కల్చరల్, ఛారిటబుల్ ట్రస్టు అధ్యక్షురాలు ఎం.ఎస్.శాంతల మాట్లాడుతూ 2014లో ప్రారంభమైన ఈ సంస్థలో వందలాది మంది కళాకారులు శిక్షణ పొందుతున్నారన్నారు. కళ, సంస్కృతిని కాపాడుకొనేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. సిరిగన్నడంగెల్లే అనే నృత్య రూపకానికి చక్కని స్పందన లభించింది. సాహితీవేత్త సి.వి.శివశంకర్ సాహిత్యంలో రెండు గంటల పాటు వందల మంది కళాకారుల నృత్యరూపకాలు ఆకట్టుకున్నాయి. వేడుకల్లో సీనియర్ నటుడు శ్రీనాథ్, కార్యదర్శి ఎస్.పరిమ, గాయకురాలు లక్ష్మీ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కళాకారులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రాణీసతీశ్

ఆరోగ్యకర సమాజానికి నర్సులే సైనికులు

బెంగళూరు (కెంగేరి) : ఫ్లోరెన్స్ నైటింగేల్ చేసిన సేవలను నర్సింగ్ విద్యార్థులు పాటించాలని విజయనగర ఎమ్మెల్యే ఎం.కృష్ణప్ప తెలిపారు. బంటరసంఘలో విజయనగర నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు స్వాగత కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో గోవిందరాజనగర ఎమ్మెల్యే ప్రియాకృష్ణ్, కళాశాల సంస్థాపకుడు డాక్టర్ ఎస్.రాజు, ఎం.సి.నందకుమార్, వైద్యులు వెంకటరామ్, క్లెమెంట్, సిరి, లతా మహాలక్ష్మీ, శ్రేయస్, డైరెక్టర్లు డెన్నిస్, రోజీమ్యాథ్యూ, ప్రిన్సిపల్ క్రిస్టీనా, స్నేహ కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న కృష్ణప్ప, రాజు, ప్రియాకృష్ణ తదితరులు

అన్నను హత్య చేసిన తమ్ముడు

ముళబాగిలు, న్యూస్‌టుడే : తల్లిని పదే పదే వేధిస్తూ.. ఆమెపై దాడి చేస్తున్న అన్నపై తమ్ముడు రాడ్డు, కొడవలితో దాడిచేసి దారుణంగా హత్య చేసిన సంఘటన కోలారు నగరంలోని మిల్లత్ నగర్‌లో జరిగింది. ప్రశాంత్ నగర్‌కు చెందిన సల్మాన్ (28) హత్యకు గురయ్యాడు. అతని సోదరుడు సాజిద్ (26) హత్య చేసినట్లు గుర్తించి కోలారు గల్‌పేట్ పోలీసులు అరెస్టు చేశారు.

అనుమానంతో భార్యపై ఘాతకం

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : చేళూరు తాలూకా గెరిగెరడ్డిపాళ్య గ్రామానికి చెందిన దిల్షాత్ అలియాస్ కవిత (22)ను ఆమె భర్త బాలు (25) హత్య చేశాడు. డ్రైవరుగా పని చేస్తున్న బాలు, నాలుగేళ్ల క్రితం ప్రేమించి దిల్షాత్‌ను వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు. గత కొద్ది రోజులుగా ఆమె ప్రవర్తనను అనుమానిస్తూ వచ్చిన అతను, భార్యపై దాడి చేశాడు. ఆమెకు గుండు గీచి, ఇనుపరాడ్‌తో తలపై కొట్టి హత్య చేశాడు. చేళూరు ఠాణా పోలీసులు హంతకుడ్ని అరెస్టు చేసి విచారణ చేపట్టారు.

సీనియర్ నాయకుడు రాజగోపాల్ మృతి

కేఎన్ దొడ్డి, (బేరికె), న్యూస్‌టుడే : బేరికె సమీపంలోని కేఎన్ దొడ్డి గ్రామానికి చెందిన ఏఐఏడీఎంకే సీనియర్ నాయకుడు కె.వి.రాజగోపాల్ (72) మృతి చెందారు. ఇతనికి భార్య శోభ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. 45 ఏళ్లకు పైగా పార్టీలో జిల్లా కోశాధికారిగా వ్యవహరించారు. ఒక సారి కౌన్సిలర్‌గా పోటీ చేసి ఓడిపోయారు. స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. రాజగోపాల్ మృతదేహానికి వేపనపల్లి ఎమ్మెల్యే కె.పి.మునిస్వామి, మాజీ మంత్రి పి.బాలకృష్ణారెడ్డి, కృష్ణగిరి మాజీ ఎమ్మెల్యే గోవిందరాజు, బేరికె సొసైటీ మాజీ అధ్యక్షుడు వి.ఆనంద్, వివిధ పార్టీల ప్రముఖులు నివాళులర్పించారు.

టిప్పుసుల్తాన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

అధికారులను సత్కరిస్తున్న చిక్కణ్ణ, తదితరులు

బెంగళూరు (పీణ్యాదాసరహళ్లి), న్యూస్‌టుడే : జమీందారులు, భూస్వాముల కబంధ హస్తాల్లో వేల ఎకరాల భూములను పేదలకు, బడుగు బలహీన వర్గాలకు పంచిపెట్టిన టిప్పుసుల్తాన్ ఆదర్శనీయులని మానవహక్కుల పరిరక్షణవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బి.ఎన్.చిక్కణ్ణ తెలిపారు. చిక్కబానువారలో టిప్పుసుల్తాన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం సహకార బ్యాంకులను ఏర్పాటు చేసి రైతుల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన అధికారి సందీప్, కర్ణాటక త్రైక్వాండో సంఘం అధ్యక్షుడు గుణశేఖరన్, సోమదేవనహళ్లి ఇన్‌స్పెక్టర్ కె.రఘు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కేశవమూర్తిలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అహ్మద్ సలీం, యువకులు పాల్గొన్నారు.

విశ్రాంత పోలీస్ అధికారి ఆత్మహత్య

హెచ్‌వై తురాయి

దావణగెరె, న్యూస్‌టుడే : కర్ణాటక రాష్ట్ర విశ్రాంత డీఎస్పీ హనుమంతప్ప హెచ్‌వై తురాయి (70) తుపాకీతో కాల్చుకుని శనివారం బలవన్మరణానికి పాల్పడ్డారు. ఇంట్లో శనివారం రాత్రి ఒక్కరే ఉన్నప్పుడు డబుల్ బ్యారెల్ గన్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నారని పోలీసులు తెలిపారు. విజయనగర జిల్లా కూడ్లిగిలో 2014లో పదవీ విరమణ చేసిన అనంతరం దావణగెరెకు వచ్చి ఆయన స్థిరపడ్డారు. గత కొద్ది నెలలుగా ఆయన మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారని గుర్తించారు. కేటీజే నగర ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

సహ ఆచార్యురాలు సస్పెన్షన్

మైసూరు : ప్రాజెక్టు వర్కును ఆమోదించేందుకు విద్యార్థుల నుంచి లంచాన్ని డిమాండ్ చేస్తున్న ఆరోపణలపై సహ ఆచార్యురాలు డాక్టర్ సుమతి ఆర్ గౌడను సస్పెండ్ చేస్తూ కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం రిజిస్ట్రారు ఆదేశాలు జారీ చేశారు. ఆమె లంచాలు డిమాండ్ చేస్తూ విద్యార్థులకు వాట్సప్‌లో చేసిన సంభాషణల స్క్రీన్ షాట్లను మరో ఆచార్యుడు డాక్టర్ జగదీశ్‌బాబు ఫిర్యాదు చేశారు.

శ్రీకృష్ణా విద్యాసంస్థలో వాణిజ్యోత్సవం

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : ఒక వ్యక్తి వ్యాపారవేత్తగా ఎదగాలంటే ముందుగా మార్కెట్లు, ఉత్పత్తులు, సమస్యలపై క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని ఎస్ఎల్ఎన్ కార్ప్ సెల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆర్థికశాఖ డైరెక్టర్ సరయూ సుధీంద్ర తెలిపారు. నగరంలోని శ్రీకృష్ణా విద్యాసంస్థలో వాణిజ్యోద్యమ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. సరయూ సుధీంద్ర వాణిజ్యరంగంలో ఎదగటానికి కావలసిన లక్షణాలను విశదీకరించారు. విద్యాసంస్థ ఛైర్మన్ డాక్టర్ రుక్మాంగదనాయుడు మాట్లాడుతూ విదార్థులు గెలుపు, ఓటమి అనే భావనలు మరిచి ప్రీతి విశ్వాసాలతో ఆరోగ్యకర పోటీల్లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక, రచన, క్రీడా పోటీల్లో 30 కళాశాలలు పాల్గొన్నాయి.

ప్రాంభింస్తున్న రుక్మాంగదనాయుడు, అతిథులు

రహదారి పనులకు భూమిపూజ

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : చిక్కల్లసంద్ర వార్డులోని హనుమగిరి ప్రాంతంలో రోడ్ల నిర్మాణాలకు ప్రతిపక్ష నాయకుడు ఆర్.అశోక్ భూమిపూజ చేశారు. ఈ ప్రాంతంలో అస్తవ్యస్తంగా ఉన్న కొన్ని రోడ్లతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానికుల వినతి మేరకు అశోక్ మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అక్కడే నీటి సరఫరాకు పైపులైన్లను ప్రారంభించారు. కార్యక్రమంలో చిక్కల్లసంద్రం మాజీ కార్పొరేటర్ బి.ఎస్.వెంకటస్వామినాయుడు, తదితర ప్రముఖులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న అశోక్, తదితరులు

(c) eenadu

అమిత్‌షా నుంచి జ్ఞాపిక అందుకున్న ఎస్సై గురుచరణ్

ఉత్తమ పోలీసుస్టేషన్‌గా 'కవితాళ'

కవితాళ, (మాన్వి) : తాలూకాలోని కవితాళ పోలీసు స్టేషన్ దేశంలో అత్యుత్తమ పోలీసుస్టేషన్ అవార్డును దక్కించుకుంది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాయపూర్‌లో నిర్వహించిన డీజీ, ఐజీపీ సదస్సులో దేశ అత్యుత్తమ పోలీసుస్టేషన్లుగా ఎంపికైన వాటికి పురస్కారాలు ప్రదానం చేశారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో కవితాళ ఎస్సై గురుచరణ్ అవార్డు, జ్ఞాపిక అందుకున్నారు. కవితాళ పోలీసులను ఎస్పీ పుట్టమాదయ్య, పోలీస్ అధికారులు అభినందించారు.

బళ్ళారి

• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

అంగన్‌వాడీల సమస్యలపై చలో బెంగళూరు

పద్మ

రాయచూరు, న్యూస్‌టుడే : అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బెంగళూరులోని కేంద్రమంత్రుల ఇళ్ల వద్ద, స్వతంత్ర ఉద్యానవనంలో డిసెంబరు 1న నిరవధిక ఆందోళన ప్రారంభిస్తామని జిల్లా అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు హెచ్.పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవ వేతనంపై పనిచేస్తున్న అంగన్‌వాడీలు, సహాయకులకు వేతనాలు ఖరారు చేసేందుకు ప్రత్యేక మండలిని ఏర్పాటు చేయాలని, అంత వరకు కనీస వేతనాన్ని ఖరారు చేయాలని, 2026 బడ్జెట్‌లో ఐసీడీఎస్ పథకానికి నిధులు రెట్టింపు చేయాలని ఒత్తిడి తెస్తామని వివరించారు. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలను బంద్ చేసి ఆదివారం బెంగళూరుకు బయలుదేరాలని ఆమె సూచించారు.

జొన్నకు గిట్టుబాటు ధర లేదన్నా

రాయచూరు, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా జొన్న కోతలు మొదలయ్యాయి. డిసెంబరు మూడో వారం నుంచి వ్యవసాయ మార్కెట్లకు పంట వచ్చే అవకాశం ఉంది. జిల్లాలో హైబ్రిడ్ జొన్న, తెల్ల జొన్న రకాలను సాగు చేస్తారు. అక్టోబర్ ముందుగానే స్వల్పంగా పండించిన హైబ్రిడ్‌ను రాయచూరు ఏపీఎంసీకి తెస్తున్నారు. ఆరంభంలోనే పతనమైన ధరను చూసి రైతులు కంగుతింటున్నారు. కేంద్ర ప్రభుత్వం హైబ్రిడ్ జొన్న క్వింటాలుకు నిర్ణయించిన ధర రూ.3371గా ఉంది. ఇక్కడి ఏపీఎంసీలో శనివారం కనిష్ఠ, గరిష్ఠ, మాదిరి ధర రూ.2321 పలికింది.

రాయచూరు ఏపీఎంసీ మార్కెట్

ప్రభుత్వం ఖరారు చేసిన రేటుతో పోలిస్తే రూ.1050 తక్కువ. గత్యంతరం లేక నష్టానికి అమ్ముకున్నారు. రాయచూరు తాలూకాలో తెల్లజొన్నను, దేవదుర్గ, మాన్వి, సిరివార, సింధనూరులో హైబ్రిడ్ జొన్నను అధికంగా సాగు చేస్తారు. ఈ సీజన్‌లో రెండు రకాలు కలిపి 40 వేల హెక్టార్లకు పైగా పండిస్తారని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. మస్కి, సిరివార రైతులు మాన్వి, దేవదుర్గ వర్తకులు రాయచూరు ప్రభుత్వ విపణికి తీసుకొస్తారు. తెల్ల రకానికి పోలిస్తే హైబ్రిడ్ దిగుబడులు అధికం. నీటిపారుదల ప్రదేశంలో కంటే మెట్ట భూముల్లో ఎక్కువ విస్తీర్ణంలో సాగవుతోంది. రాయచూరు జొన్నకు దేశ వ్యాప్తంగా పేరుంది. పొరుగు రాష్ట్రాల్లో డిమాండ్ అధికంగా ఉంటుంది.

కొనుగోలు కేంద్రాలకు పెరుగుతున్న డిమాండ్

వరి ధాన్యం మినహా మిగిలిన ఉత్పత్తులకు ధర లేదు. పత్తి, కందుల కేంద్రాలు ప్రారంభించినా ధర పుంజుకోలేదు. జొన్న ఇబ్బడిముబ్బడిగా తరలివస్తే వ్యాపారులు ధరను తగ్గించేస్తారన్న ఉద్దేశంతో రైతు సంఘాలు ముందుగానే కొనుగోలు కేంద్రాలను తీయాలని ఒత్తిడి చేస్తున్నారు. గతేడాది గట్టిగా డిమాండ్ చేసిన నేపథ్యంలో ప్రారంభించిన విషయం తెలిసిందే. క్వింటాల్ రూ.3 వేలకు విక్రయించుకున్నారు.

డిసెంబరు తొలి వారంలోనే తెరవాలి

పత్తిని సగం అమ్ముకున్నాక కేంద్రాలు తెరిచారు. జొన్న కొనుగోళ్లకు వెంటనే తీయాలి. ప్రస్తుత ధరలే ఉంటే పెట్టుబడి రాదు. కేంద్రం ఖరారు చేసిన గరిష్ఠ మద్దతు ధరను వర్తకులు ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. సేకరణ కేంద్రాలు త్వరగా ఆరంభించాలని పోరాటం ద్వారా సర్కారుపై ఒత్తిడి తెస్తాం.

- లక్ష్మణ గౌడ (జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు)

చాముండి బెట్టపై వెండి రథంతో డీకే అభిమానులు, కార్యకర్తలు

కొనసాగుతున్న పూజలు

మైసూరు, న్యూస్‌టుడే : ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటూ అభిమానులు, పార్టీ కార్యకర్తలు, ఒక్కలిగ సంఘాల ప్రతినిధులు ఆలయాల్లో పూజలు కొనసాగించారు. మైసూరులో చాముండి బెట్టపై వెండి రథాన్ని లాగే సేవను కేపీసీసీ సభ్యుడు జి.శ్రీనాథ్‌బాబు నేతృత్వంలోని కార్యకర్తలు శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. గత ఎన్నికల్లో 136 నియోజకవర్గాల్లో గెలుపును శివకుమార్ తీసుకున్న నిర్ణయాలు, కార్యప్రణాళిక కారణమన్నారు. ముందుగా భరోసా ఇచ్చిన విధంగా రెండున్నరేళ్ల పాటు డీకే ముఖ్యమంత్రి అయ్యేందుకు అవకాశాన్ని కల్పించాలని ఆయన చిత్రపటాలతో వెండి రథాన్ని లాగే సేవను చేశామని తెలిపారు.

ఉపాధ్యాయులతోనే సమాజాభివృద్ధి

మాన్వి, న్యూస్‌టుడే : ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని, సమాజాభివృద్ధి ఉపాధ్యాయులతోనే సాధ్యమని మంత్రి ఎన్.ఎస్.బోసురాజు పేర్కొన్నారు. తాలూకా ప్రైవేట్ శిక్షణ సంస్థల ఒక్కూట ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. పాఠశాలల్లో చదువుతో పాటు విద్యార్థులకు నైతిక విలువలపై ప్రత్యేక బోధన జరగాలన్నారు. కల్యాణ కర్ణాటకకు రూ.1125 కోట్ల ప్రభుత్వం శిక్షణ రంగానికి కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. ఎమ్మెల్యే హంపయ్యనాయక్ మాట్లాడుతూ తన రాజకీయ గురువు బోసురాజు వేసిన మార్గంలోనే తాను పయనిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. ఒక్కూట అధ్యక్షుడు హెచ్.శర్ఫుద్దీన్, ముడా అధ్యక్షుడు అబ్దుల్ గఫూర్, మాజీ ఎమ్మెల్యే రాజా వెంకటప్పనాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు అమరేశప్ప, రాజా సుభాశ్చంద్రనాయక్, బాలస్వామి కొడ్లి, బసవరాజ్‌పాటిల్, మహాంతేశ్‌స్వామి, అమరేగౌడ హంచినాళ్, లక్ష్మీదేవినాయక్, అక్బర్‌సాబ్, ఖాలిద్ ఖాద్రి, తహసీల్దార్ భీమరాయ రామసంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సత్కరిస్తున్న మంత్రి బోసురాజు, ఎమ్మెల్యే హంపయ్యనాయక్

చిరుతను ఢీకొట్టిన బైకు

హావేరి, న్యూస్‌టుడే : శిగ్గావి తాలూకా కోణకెరె గ్రామం వద్ద సంభవించిన రోడ్డు ప్రమాదంలో మూడేళ్ల వయసున్న చిరుత మరణించింది. రోడ్డు దాటుతున్న దాన్ని శుక్రవారం రాత్రి వేగంగా వచ్చిన బైకు ఢీకొట్టి వెళ్లడంతో గాయపడి మరణించింది. ప్రమాదానికి కారకుడైన డ్రైవరుపై అటవీశాఖ సిబ్బంది కేసు నమోదు చేసుకున్నారు.

సిద్ధూను కొనసాగించకపోతే తీవ్ర పరిమాణాలు

రాయచూరు : కర్ణాటకను అభివృద్ధి పథం వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను పదవిలో కొనసాగించాలని, బలవంతంగా తప్పిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని జిల్లా కురుబర సంఘం అధ్యక్షుడు కె.బసవంతప్ప కాంగ్రెస్ అధిష్టానాన్ని హెచ్చరించారు. ఆయన శనివారం పత్రికా భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విధానసభ ఎన్నికల్లో పార్టీ ఘన విజయం వెనుక సిద్ధరామయ్య పాత్రను విస్మరించవద్దని హితవు పలికారు. సంక్షేమ కార్యక్రమాలు, గ్యారంటీ పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ కాంగ్రెస్ కీర్తిని ఇనుమడింప చేస్తున్న సిద్ధూను తప్పించేందుకు కనీసం ఒక కారణం లేదన్నారు. 15 బడ్జెట్లను ప్రవేశపెట్టిన ఆయనపై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవని తెలిపారు. అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారాన్ని కోల్పోయిందని చెబుతూ ఇటీవల బీహార్ ఎన్నికల్లో కేవలం ఐదు సీట్లు లభించిన విషయాన్ని గుర్తు చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ మనుగడ సాధించాలంటే అహింద నేత సిద్ధరామయ్యను సీఎంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ప్రతినిధులు బి.బసవరాజ్, కె.హనుమంతప్ప,నాగరాజ్, శేఖర్, జాలిబెంచి హనుమంతప్ప, మటమారి నాగేంద్రప్ప ఉన్నారు.

మాట్లాడుతున్న బసవంతప్ప, నాయకులు

జీడీపీలో భారత్‌దే అగ్రస్థానం

రాయచూరు, న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించిన సౌలభ్యాలను పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని రాయచూరు వాణిజ్యోద్యమ సంఘం అధ్యక్షుడు కమలకుమార్ జైన్ సూచించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం ర్యాంప్ యోజనలోని ట్రేడ్స్, ఈఎస్ఎంల గురించి అవగాహన కల్పించేందుకు స్టేషన్ రహదారికి దగ్గర్లోని రంజితా ప్యాలెస్‌లో శనివారం పారిశ్రామిక సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జైన్ ప్రసంగిస్తూ దేశ ఆర్థికాభివృద్ధిలో పరిశ్రమల పాత్ర కీలకమని, పారిశ్రామిక రంగం ఊతానికి సర్కార్లు ఇస్తున్న ప్రోత్సాహకాలపై చైతన్యం కొరవడిందని ఆవేదన వ్యక్తం చేశారు. జాగృతి కల్పించే ఉద్దేశంతోనే సదస్సును ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కర్ణాటక వాణిజ్య, పరిశ్రమల సంఘం నిర్దేశకుడు త్రివిక్రమజోషి ఉపన్యసిస్తూ ప్రపంచంలో భారత్ జీడీపీ అగ్రస్థానంలో నిలవడం గర్వంగా ఉందన్నారు. చైనా, అమెరికా, జపాన్‌ల ఆర్థిక పరిస్థితి దిగజారిందని వివరిస్తూ కేంద్రం విధానాల వల్ల మన దేశం ఆర్థికంగా నిలదొక్కుకుందన్నారు. అనుభవజ్ఞులు, నిపుణులైన పారిశ్రామికవేత్తలతో ఔత్సాహిక యువతకు ప్రతి జిల్లాల్లో పరిశ్రమలకు సంబంధించిన శిక్షణ ఇస్తున్నారని వివరించారు. రాయచూరులో పారిశ్రామిక కార్డియార్ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం సంయుక్త నిర్దేశకుడు సతీష్ కుమర్, రాయచూరు కాటన్ పరిశ్రమల సంఘం అధ్యక్షుడు ఉట్కూరు లక్ష్మిరెడ్డి, రైస్ మిల్లుల సంఘం ప్రతినిధులు మారెం తిప్పణ్ణ, సావిత్రి పురుషోత్తం, పరిశ్రమల యజమానులు హాజరయ్యారు.

ప్రసంగిస్తున్న కమలకుమార్

మహిళా కమిషన్ అధ్యక్షురాలి పర్యటన

రాయచూరు, న్యూస్‌టుడే : రాష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్షురాలు నాగలక్ష్మి చౌదరి కలబురగి, బీదర్, రాయచూరు జిల్లాల పర్యటన ఖరారైంది. ఆదివారం మధ్యాహ్నం బెంగళూరులో రైలులో బయలుదేరి రాత్రి కలబురగికి చేరుకుంటారు. డిసెంబరు 1వ తేదీ కలబురగిలోని ఆదిత్య ఆసుపత్రిని సందర్శిస్తారు. మధ్యాహ్నం కలబురగి తాలూకా మళఖేడ గ్రామంలో మృతి చెందిన బాలింత సంగీత కుటుంబాన్ని పరామర్శిస్తారు. 2వ తేదీ బీదర్ జిల్లా బసవ కల్యాణ తాలూకా హులసూరులో జరిగే శరణ సంస్కృతి ఉత్సవంలో పాల్గొంటారు. అనంతరం బసవ కల్యాణ తాలూకా ఆసుపత్రి, బస్టాండ్, పోలీస్ ఠాణా, బాలికల వసతి నిలయాన్ని సందర్శిస్తారు. 3వ తేదీ లింగసూగూరు తాలూకాలోని కుప్పి భీమదేవర మహారథ శతమానోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న సామూహిక వివాహాల కార్యక్రమానికి హాజరవుతారు. అనంతరం హట్టి బంగారు గనుల మహిళా కార్మికులతో సమావేశమవుతారు. చివరిగా లింగసూగూరు పోలీస్ ఠాణా, డిగ్రీ విద్యార్థినుల వసతి నిలయం సందర్శిస్తారు.

నమ్మ ఆరోగ్య-నమ్మ హక్కుపై అభియాన్

మాన్వి, న్యూస్‌టుడే : జనవేదిక కర్ణాటక జనారోగ్య చళువళి ఆధ్వర్యంలో నమ్మ ఆరోగ్య నమ్మ హక్కుపై అభియాన్ నిర్వహించారు. శనివారం స్థానిక బసవ కూడలి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరుకు వేదిక కార్యకర్తలు ప్లకార్డులు చేత పట్టి ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా సంచాలకుడు ఫాదర్ జార్జ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని సముదాయ ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మెరుగైన ఆరోగ్య సేవలు, సదుపాయాలు కల్పించాలన్నారు. వైద్యులు, నర్సులను నియమించాలని, ప్రయోగశాలను అభివృద్ధి చేయాలన్నారు. అనంతరం తహసీల్దార్ అబ్దుల్ వాహిద్‌కి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ప్రతినిధులు రవీంద్ర జానేకల్, ముదప్ప, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

సైబర్ నేరాలను నియంత్రించాలి

మాన్వి, న్యూస్‌టుడే : సైబర్ నేరాల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సాలిడార్టీ యూత్ మూవ్‌మెంట్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో నేరాలు పెరిగిపోతున్నాయని, అమాయకులైన పేద ప్రజలు నష్టపోతున్నారని తెలిపారు. చదువుకున్న విద్యావంతులు సైతం సైబర్ నేరగాళ్లకు చిక్కి జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. ఇదే అంశంపై మంత్రి బోసురాజుకు కూడా వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రతినిధులు నాసిర్ అలి, మహ్మద్ హారూన్, గఫూర్‌ఖాన్, మొహ్మద్, కె.ఎం.బాషా, ఇసాక్, మొహ్మద్ సైఫ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీనివాస కల్యాణోత్సవం

మాన్వి, న్యూస్‌టుడే : పట్టణంలోని వాసవీ కల్యాణ మంటపంలో ఆదివారం సాయంత్రం శ్రీనివాస కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు నగరేశ్వర ఆర్యవైశ్య సంఘం నిర్వాహకులు తెలిపారు. శ్రీవారి ఫౌండేషన్ వెంకటేశ్‌మూర్తి సాన్నిధ్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి భక్తులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

దీపం వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న శోభా కరంద్లాజె, బైరతి బసవరాజు

అన్నింటా కన్నడకే అగ్రతాంబూలం

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : కర్ణాటకలో నివసించే వారంతా తప్పనిసరిగా కన్నడ భాష నేర్చుకోవడంతో పాటు ఇక్కడి సంప్రదాయాలను గౌరవించాలని కేంద్ర మంత్రి శోభాకరంద్లాజె పిలుపునిచ్చారు. కృష్ణరాజపురం- దూరవాణినగర ఐటీఐ కాలనీలో వివిధ కన్నడ సంఘాలు ఏర్పాటు చేసిన రాజోత్సవాలను ఆమె శనివారం ప్రారంభించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారంతా కన్నడభాషను తప్పనిసరిగా నేర్చుకుని స్థానికులతో స్నేహభావాన్ని పెంచుకోవాలని సూచించారు. నీరు, భూమి, సరిహద్దు అంశాల్లో దేనికీ రాజీపడబోమని స్పష్టం చేశారు. అందరూ సంప్రదాయాలను సంరక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో శాసన సభ్యుడు భైరతిబసవరాజు తదితరులు పాల్గొన్నారు.

నడకదారిలో వేడుక!

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : చక్కని పాదచారి మార్గాల రూపకల్పనకు బెంగళూరు నగర పాలికె- ఉత్తర విభాగం నేతృత్వంలో వివిధ సంస్థల సభ్యులంతా కలిసి 'వాక్‌థాన్ థణిసంద్ర' పేరిట శనివారం ప్రత్యేక స్వచ్ఛ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాలికె కమిషనర్ సునీల్‌కుమార్ ఈ పనులను ప్రారంభించి వారితో కలిసి పాదచారి మార్గాల్లో సంచరించారు. నడకదారులు చక్కగా ఉంటే ఎలాంటి ప్రమాదాలకూ అవకాశం ఉండదన్నారు. ఇలాంటి దారులనే అనేకచోట్ల ఆక్రమించారని, వాటిని తొలగించి, చక్కగా మార్చాలన్నారు. ఈ పనులకు వ్యాపారులు సహకరించాలని కోరారు. ఐదు కిలోమీటర్ల నడక కార్యక్రమం విజయవంతమైన నేపథ్యంలో నగర వ్యాప్తంగా వాక్‌థాన్లకు ప్రణాళిక సిద్ధం చేయాలని నిర్ణయించారు.

'వాక్‌థాన్ థణిసంద్ర'ను ప్రారంభిస్తున్న కమిషనర్ సునీల్‌కుమార్ తదితరులు

జోగ్ ముంగిట పర్యావ'రణం'

బెంగళూరు (గాంధీనగర) : శివమొగ్గ జిల్లాలో జోగ్ జలపాతం సమీపంలో 'శరావతి పంప్డ్ స్టోరేజ్ పథకం' వద్దంటూ 'పరిసరక్కాగి నావు సంస్థ' స్వాతంత్య్ర ఉద్యానవనంలో శనివారం ధర్నాకు దిగింది. ఈ పథకం ద్వారా మల్నాడు ప్రాంతంలోని పర్యావరణ పరిరక్షణకు భంగం కలగడంతో పాటు సమతౌల్యం దెబ్బతింటుందని నటుడు సురేశ్ హెబ్లికర్ ఆందోళన వ్యక్తం చేశారు. శరావతి చుట్టుపక్కల ప్రాంతాల్లో ఐదు దశాబ్దాలుగా కొన్ని గ్రామాలకు విద్యుత్తును అందించని ప్రభుత్వం, ఈ ప్రాజెక్టు పేరిట పర్యావరణాన్ని దెబ్బతీయడం సరికాదన్నారు. ధర్నాకు జస్టిస్ సంతోశ్ హెగ్డే, మాజీ ఎమ్మెల్యే ఏటీ రామస్వామి, పర్యావరణవేత్తలు నాగేశ్ హెగ్డే, ఇంధూధర హొన్నాపుర, దళిత సంఘర్ష సమితి నేత నాగరాజ్ తదితరులు మద్దతు పలికారు.

ధర్నాలో జస్టిస్ సంతోశ్ హెగ్డే, మఠాధిపతులు, పర్యావరణ ప్రేమికులు

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ స్వాధీనం

రాయచూరు, న్యూస్‌టుడే : హేరుండి గ్రామ సమీపంలోని కృష్ణానది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు దేవదుర్గ ఏఎస్ఐ గోపాల్ తెలిపారు. అనుమతి లేకుండా రవాణా చేస్తున్నారనే సమాచారంతో శుక్రవారం సాయంత్రం దాడి చేశామన్నారు. పోలీసులను చూసిన డ్రైవర్ వాహనాన్ని వదిలేసి పారిపోయారని చెప్పారు. ట్రాక్టర్‌కు, ట్రాలీకి వాహన సంఖ్యలు లేవని, 1.5 మెట్రిక్ టన్నుల ఇసుక ఉన్నట్లు గుర్తించామన్నారు. యజమాని, డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

పోలీసు ఠాణాలో ట్రాక్టర్

పట్టపగలే దొంగలు పడ్డారు

లింగసుగూరు, (మాన్వి) : పట్టణంలో పట్టపగలే ఓ ఇంట్లో దోపిడీ జరిగింది. పత్రికా విలేకరిగా పనిచేస్తున్న సిద్ధనగౌడ పాటిల్, ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న భార్య విధులకు వెళ్లిన సమయంలో నిందితులు ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. వెనక తలుపు గొళ్లెం తొలగించి ఇంట్లోకి ప్రవేశించారు. రూ.14 లక్షల నగదు, 95 గ్రాముల బంగారం, 50 గ్రాముల వెండి ఆభరణాలను దొంగిలించారు. ఇటీవల సిద్దనగౌడ తన పొలాన్ని విక్రయించారు. లింగసుగూరు పోలీసులు స్థల పరిశీలన చేసి కేసు నమోదు చేసుకున్నారు. పట్టపగలే ఈ విధంగా చోరీలు జరగడం పట్టణంలో పరిపాటిగా మారిపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. చోరీలపై పోలీసులు చర్యలు తీసుకోవాలని, నిఘా పెంచాలని డిమాండ్ చేశారు.

శివుడి మృత్యుంజయ హోమం!

మండ్య, న్యూస్‌టుడే : భూవరాహస్వామి ప్రేరణతోనే తాను మండ్య జిల్లా కేఆర్‌పేటె తాలూకా కల్లహళ్లికి వచ్చానని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పేర్కొన్నారు. తనను ఈడీ అరెస్టు చేసి, తిహాడ్ కారాగారంలో ఉంచినపుడు తన భార్య, ఇతర కుటుంబ సభ్యులు భూవరాహస్వామికి ముడుపు కట్టుకున్నారని చెప్పారు. స్వామి ఆలయంలో హోమం, పూజ చేయించుకున్న అనంతరం తనను కలుసుకున్న విలేకరులతో ఆయన శనివారం రాత్రి మాట్లాడారు. ఈ ఆలయానికి వచ్చి మొక్కుకుంటే, కోరుకున్నవి నెరవేరతాయని తన స్నేహితులు కూడా చెప్పారని, మొదటిసారిగా ఈ ఆలయానికి వచ్చానని తెలిపారు. కుల, మతాలకు అతీతంగా భక్తులు వచ్చి ప్రార్థనలు చేసుకోవడం సంతోషాన్ని కలిగిస్తుందని చెప్పారు. ఇక్కడకు వచ్చిన అనంతరం ఆవరణలోని ఒక తేనె తుట్టె నుంచి తేనెటీగలు భక్తులపై దాడి చేశాయి. వాటి నుంచి తప్పించుకునేందుకు భక్తులు, ఆలయ సిబ్బంది ఇబ్బంది ఎదుర్కొన్నారు.

మృత్యుంజయ హోమం చేసిన హోమగుండం వద్ద వద్ద ఉషతో, శివుడు

రోడ్డు ప్రమాదంలో డెలివరీ బాయ్ మృతి

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : శ్రీరాంపుర సమీపంలోని జేఎం టాటా కార్యాలయం వద్ద శుక్రవారం అర్ధరాత్రి సంభవించిన రోడ్డుప్రమాదంలో హరికాంత్ (34) అనే డెలివరీ బాయ్ మరణించాడు. కలబురగికి చెందిన బాధితుడు ఆహారాన్ని వితరణ చేసేందుకు వెళుతూ రహదారి పక్కన చెట్టును ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మరణించాడు.

ఇద్దరు ఎస్సైలపై వేటు

ధార్వాడ, న్యూస్‌టుడే : వ్యాపారుల నుంచి ఆర్డర్ తీసుకుని నగలు తయారు చేసి ఇచ్చే విశ్వనాథ్ అనే వ్యక్తిని బెదిరించి ఆభరణాలను దోచుకున్న కేసులో ఇద్దరు ఎస్సైలను సస్పెండ్ చేస్తూ తూర్పు వలయం ఏడీజీపీ రవికాంతేగౌడ ఆదేశాలు జారీ చేశారు. హావేరి జిల్లా బ్యాడగి తాలూకా హంసభావి ఠాణా ఎస్సై మాళప్ప చిప్పలకట్టి, శివమొగ్గ జిల్లా సాగర తాలూకా ఎస్సై ప్రవీణ్ కుమార్‌లను విధుల నుంచి తప్పించామని ప్రకటించారు. నవంబరు 24న మరో ముగ్గురిని కలుపుకుని బొమ్మ తుపాకీ చూపించి దోపిడీకి పాల్పడ్డారు. కేటీజే నగర ఠాణా పోలీసులు ఇప్పటికే నిందితులను అరెస్టు చేసి, విచారణ చేపట్టారు.

సముద్రంలో మునుగుతున్న నలుగురికి ప్రాణరక్షణ

కార్వార, న్యూస్‌టుడే : గోకర్ణ వద్ద అరేబియా సముద్రంలో ఈతకు దిగి మునిగి పోతున్న ముగ్గురు విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడ్ని 'లైఫ్ గార్డులు' రక్షించారు. లోతుకు వెళ్లవద్దని చేస్తున్న హెచ్చరికలను వారు బేఖాతరు చేయడంతోనే ప్రమాదం అంచు వరకు వెళ్లి వచ్చారు. శివమొగ్గ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన నియాజ్ అహ్మద్ (15), మహ్మద్ జిలాల్ (15), ఆకాశ్ (15), వారితో వచ్చిన ఉపాధ్యాయుడ్ని వీరు రక్షించారు. పాఠశాల నుంచి ఉపాధ్యాయులతో కలిసి 39 మంది విద్యార్థులు పర్యటనకు వచ్చారు.

కడుపునొప్పి తాళలేక ఆత్మహత్య

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : విపరీతమైన కడుపునొప్పి తాళలేక శారద (18) అనే యువతి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. బాధితురాలు శిడ్లఘట్ట తాలూకా బురడుగుంటె గ్రామానికి చెందిన అంజనప్ప, మధుశ్రీ దంపతుల కుమార్తె. తమ కుమార్తెకు ఎవరో చేతబడి చేయించారని, అప్పటి నుంచి కడుపునొప్పి ప్రారంభమైందని దంపతులు ఆరోపించారు. ఆమె శుక్రవారం రాత్రి ఆత్మహత్య చేసుకుందని ఆక్రోశించారు.

వాహనం ఢీకొని పాదచారి దుర్మరణం

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : చందాపుర దారిలో సంభవించిన రోడ్డు ప్రమాదంలో జేమ్స్ (25) అనే యువకుడు మరణించాడు. శనివారం ఉదయం రహదారి పక్కన నడుచుకుని వెళుతున్న అతన్ని వెనుక నుంచి వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. కిందపడి తలకు గాయాలైన బాధితుడ్ని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించేలోగా మరణించాడు.

రాజధానిలో ఎంటర్‌ప్రై'నారీ' మేళా!

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే: వివిధ రంగాల్లో వ్యాపావేత్తలుగా, మార్గదర్శకులుగా రాణిస్తున్న మహిళలతో ఎంటర్‌ప్రై'నారీ' మేళాను వైట్‌ఫీల్డ్‌లోని కేటీపీఓ మైదానంలో నిర్వహించనున్నారు. డిసెంబరు 3, 4వ తేదీల్లో నిర్వహించే మేళాను మహిళా, శిశు శాఖ మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్ ప్రారంభిస్తారని కార్యక్రమ నిర్వాహకురాలు, ప్రాజెక్ట్ నవేలి వ్యవస్థాపకురాలు నవ్య నవేలి తెలిపారు. బెంగళూరులో మొదటిసారిగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో 70కు పైగా బ్రాండ్లతో గుర్తింపు దక్కించుకున్న మహిళా పారిశ్రామికవేత్తలు, ఆయా రంగాలకు చెందిన ప్రముఖ మహిళలు, అస్పైర్ ఫర్ హర్ సంస్థ ప్రతినిధులు స్టాళ్లను ఏర్పాటు చేస్తారని వెల్లడించారు. ఇక్కడ నిర్వహించిన సమావేశంలో ఆయా సంస్థలకు చెందిన ప్రతినిధులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. గ్రామీణ కళలు, ఉత్పత్తులను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తోడ్కొని వెళుతూ, జీవనోపాధిని మరింత విస్తరించేలా తాము కార్యక్రమంలో ప్రత్యేక కార్యశాలలు, నిపుణుల వ్యాపార మార్గదర్శకత్వం, వ్యాపార అభ్యాస కార్యక్రమాలు, వనరుల మద్దతు అందిస్తామని వివరించారు.

వివిధ రంగాలకు చెందిన మహిళలతో నిర్వాహకులు

ఉద్యానవనంలోకి ప్రవేశం నిలిపివేత

రాయచూరు, న్యూస్‌టుడే : స్థానిక మావిన చెరువుకు దగ్గరలోని ఉద్యానవనంలో అభివృద్ధి, సుందరీకరణ పనుల నిమిత్తం పర్యాటకుల ప్రవేశాన్ని తాత్కాలికంగా నిలిపివేసినట్లు నగర పాలక సంస్థ కమిషనర్ జుబిన్ మహోపాత్ర వెల్లడించారు. రహదారుల నిర్మాణం, ఇంటర్ లాకింగ్ వ్యవస్థ, అలంకృత విద్యుత్తు స్తంభాల ఏర్పాటు, ఇతర ప్రగతి పనులు చేస్తారని వివరించారు. నవంబరు 29 నుంచి ఫిబ్రవరి 28 వరకు మూడు మాసాలు అనుమతి లేదని వివరించారు.

యుద్ధం ఇప్పుడే షురూ : శెట్టర్

ధార్వాడ, న్యూస్‌టుడే : కర్ణాటకలో ముఖ్యమంత్రి పీఠం కోసం అసలైన యుద్ధం ఇప్పుడే ప్రారంభమైందని మాజీ ముఖ్యమంత్రి జగదీశ్ శెట్టర్ వ్యాఖ్యానించారు. రెండు నెలలుగా తెరవెనుక జరుగుతున్న ప్రచ్ఛన్న యుద్ధం ఇప్పుడు ప్రత్యక్షంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి పీఠాన్ని విడిచి పెట్టేందుకు 'సిద్ధ'ంగా లేకపోవడంతో ఈ పోరు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందన్నారు. ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి, అధికారం కోసమే పోటీ పడుతున్న నేతల తీరును ప్రజలు గమనిస్తున్నారని ఆయన శనివారం ఇక్కడ చెప్పారు. బెళగావి-ధార్వాడ మధ్య కొత్త రైలు ప్రాజెక్టుకు ఇప్పటికే రూ.927 కోట్లు విడుదలయ్యాయని గుర్తు చేశారు. ప్రాజెక్టుకు కావలసిన 406 ఎకరాల భూస్వాధీనానికి రూ.129 కోట్లను విడుదల చేయవలసిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క పైసా కూడా విడుదల చేయలేదని ఆరోపించారు.

స్వామీజీ మృతికి పలువురి సంతాపం

మాన్వి, న్యూస్‌టుడే : శుక్రవారం రాత్రి శివైక్యం చెందిన అడవి అమరేశ్వరమఠం శాంతమల్ల శివాచార్య మహాస్వామీజీకి పలువురు శ్రద్ధాంజలి ఘటించారు. వివిధ మఠాలకు చెందిన మఠాధిపతులు, మంత్రి బోసురాజు, ఎమ్మెల్యే హంపయ్యనాయక్, మాజీ ఎమ్మెల్యేలు బసనగౌడ బ్యాగవాట్, రాజా వెంకటప్పనాయక్, ప్రజాప్రతినిధులు అమరేశ్వర మఠానికి వెళ్లి సంతాపం వ్యక్తం చేశారు. స్వామీజీ సేవలని కొనియాడారు. మఠాధిపతుల సమక్షంలో చిన్నస్వామీజీ తోంటదార్య మహాస్వామీజీకి ధర్మదండం, పేటను అందజేశారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులతో మఠం కిక్కిరిసిపోయింది. సాయంత్రం అంతిమ సంస్కారం నిర్వహించారు.

శ్రద్ధాంజలి ఘటిస్తున్న మఠాధిపతులు

20,150 అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాల్లేవ్

శాసనసభలో ఉపముఖ్యమంత్రి ప్రభాతి

సమాధానాలిస్తున్న ప్రభాతి పరిడ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 20,150 అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాల్లేవని, నిర్మాణాలు చేపట్టడానికి స్థలాల కొరత ఉన్నట్లు ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడ చెప్పారు. శనివారం శాసనసభలో కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగాయి. సభాపతి సురమాపాడి ప్రశ్నోత్తరాలు చేపట్టారు. మహిళా, శిశు సంక్షేమశాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న ఉప ముఖ్యమంత్రి ప్రభాతి పరిడ సభ్యులడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. భవన నిర్మాణానికి నిధులున్నా స్థలాల కొరత వల్ల నిర్మాణాలు ఆలస్యమవుతున్నాయని, దీనిపై రెవెన్యూ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల సాయం కోరామని, అవసరమైతే కమ్యూనిటీ స్థలాలు కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

పెండింగులో 3,694 కేసులు

ఈ ఏడాది నవంబరు 25 నాటికి మహిళా కమిషన్ వద్ద 3,694 కేసులు పెండింగులో ఉన్నాయని, శిశు సురక్షా కమిషన్ పరిధిలో 4,453 కేసులు పరిశీలనలో ఉన్నాయని ప్రభాతి చెప్పారు.

● సుభద్ర పథకంలో మరో 17,83,251 మంది

సుభద్ర పథకం కింద మరో 17,83,251 మంది మహిళలు చేరారని, మార్చి 8న వీరికి ఒకేసారి మూడు వాయిదాల సొమ్ము (రూ.15 వేలు) బ్యాంకు ఖాతాల్లో జమవుతుందన్నారు. ఇదివరకు తొలగించిన వారికి సంబంధించి సమగ్ర అధ్యయనం జరిపించి పథకంలో చేర్చామన్నారు.

మరో 6 పట్టణాలకు ఈ-బస్సులు

సురక్షితమైన ఈ-బస్సు సేవలకు ప్రాధాన్యమిస్తున్నామని, త్వరలో మరో 6 పట్టణాల్లో సేవలు ప్రారంభించనున్నామని పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణశాఖ మంత్రి కృష్ణచంద్ర మహాపాత్ర్ చెప్పారు. ఎమ్మెల్యే ప్రతాప్‌దేవ్ అడిగిన ప్రశ్నకు శనివారం మంత్రి లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. ఈ బస్సుల్లో ఆన్‌లైన్ టికెట్లపై 35 శాతం రాయితీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

అనర్హులను తొలగించాం: మంత్రి పాత్ర్

ఆహార హామీ పథకం పేదల కోసమని, ఎంతోమంది అనర్హులు జాబితాలో చేరారని, వారిని తొలగించడానికి ఈకేవైసీ ప్రక్రియ చేపట్టామని ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి కృష్ణచంద్ర పాత్ర్ చెప్పారు. శనివారం రేషన్ పంపిణీలో అవినీతి, అక్రమాలు జరిగాయంటూ విపక్షం బిజద సభ్యులు శనివారం ఉదయం సభాపతి సురమాపాడికి ఫిర్యాదు అందించారు. దీన్ని స్వీకరించిన సభాపతి సాయంత్రం చర్చకు అనుమతించారు. ఇందులో పాల్గొన్న విపక్షాలు(బిజద, కాంగ్రెస్) సభ్యులు మాట్లాడుతూ భాజపా మద్దతుదారులకే రేషన్ కేటాయింపులు జరుగుతున్నాయని, పేదలకు ఇవ్వడం లేదని ఆరోపించారు. దీనికి మంత్రి పాత్ర్ సమాధానమిస్తూ అర్హులకు రేషన్ జాబితాలో చేర్చాలన్న సదుద్దేశంతో ప్రభుత్వం ఈకేవైసీ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఇదివరకు మృతుల పేరిట కూడా రేషన్ కేటాయించినట్లు పరిశీలనలో స్పష్టమైందన్నారు. 5.16 లక్షల మంది అనర్హులను జాబితా నుంచి తొలగించామని, కొత్తగా 5 లక్షల మంది దరఖాస్తులు చేసుకోగా, ఇవి పరిశీలనలో ఉన్నాయన్నారు.

అదనపు బడ్జెట్ నిరాశాజనకం

మాజీ ముఖ్యమంత్రి నవీన్

ఆర్థికశాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి 2025-26 సంవత్సరానికి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రూ.17,440 కోట్ల అదనపు బడ్జెట్ నిరాశాజనకంగా ఉందని విపక్షనేత నవీన్‌పట్నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి బడ్జెట్‌పై సామాజిక మాధ్యమంలో తన అభిప్రాయం వెల్లడించారు. ప్రాధాన్యతా రంగాలను నిర్లక్ష్యం చేశారన్నారు. ఆర్థిక సంవత్సరం పూర్తయ్యే నాటికి లోటు తథ్యమని, దీన్ని ఎలా భర్తీ చేస్తారన్న దానిపై ఎలాంటి స్పష్టత లేదన్నారు.

లోటు ప్రసక్తే లేదు

భాజపా అధికార ప్రతినిధి బాబూసింగ్ శనివారం భువనేశ్వర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ అదనపు బడ్జెట్‌లో అత్యవసర కేటాయింపులు ఉంటాయని, ఇందులో లోటు ప్రసక్తే లేదని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుందని చెప్పారు.

మరో 15 ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు

రాష్ట్రంలో మరో 15 ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ దిశగా సన్నాహాలు జరుగుతున్నాయని న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ పేర్కొన్నారు. శనివారం అసెంబ్లీలో ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిచ్చారు. కేసులు త్వరగా పరిష్కరించాలన్న ధ్యేయం గల ప్రభుత్వం ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ప్రారంభించడానికి నిర్ణయించామన్నారు.

వితంతు పింఛన్లు పెంచండి

వితంతువుల పింఛన్లు పెంచాలని బిజద సీనియర్ ఎమ్మెల్యే బద్రినారాయణ పాత్ర్ కోరారు. శనివారం శాసనసభ శూన్యగంట (జీరో అవర్)లో ఆయన మాట్లాడుతూ రూ.3,500లు చెల్లించాలన్నారు. వారికి నెలకు చెల్లిస్తున్న రూ.వెయ్యి ఎటూ చాలడం లేదని, ప్రభుత్వం పరిశీలించాలన్నారు.

ప్రెషర్ కుక్కర్ పేలి విద్యార్థికి గాయాలు

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

విద్యార్థిని పాలనాధికారికి అప్పగిస్తున్న బిజద నేత ప్రదీప్‌మాఝి

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా కొసగుముడ సమితి కె. సెమ్లాలో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాల వసతి గృహంలో ప్రెషర్ కుక్కర్ పేలి విద్యార్థి గాయపడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. పాఠశాల సమీపంలో ఉన్న ఈ వసతిగృహంలో ఈ నెల 20న మధ్యాహ్నం వంట చేసే వ్యక్తి మద్యం తాగి ఇంటి వద్ద పడిపోయాడు. గత్యంతరం లేక 7వ తరగతి చదువుతున్న విద్యార్థి కుక్కర్‌లో పప్పు వండేందుకు ప్రయత్నించగా అది పేలిపోయింది. ఈ విషయాన్ని పాఠశాల, హాస్టల్ నిర్వాహకులు రహస్యంగా ఉంచి, విద్యార్థిని ఓ గదిలో ఉంచి బయట నుంచి వైద్యాలు తీసుకొచ్చారు. కానీ బాలుడిని ఆసుపత్రికి తీసుకెళ్లలేదు. ఈ విషయం తెలుసుకున్న బిజద నేత ప్రదీప్‌మాఝి శుక్రవారం రాత్రి పాఠశాల దగ్గరకు వెళ్లి బాలుడ్ని తీసుకొని పాలనాధికారి మహేశ్వర్ స్వయికి అప్పగించారు. సమాచారం అందుకున్న డీఈఓ చిత్రపతి సాహు, డీడబ్ల్యూవో రబీంద్ర పట్నాయక్ పాలనాధికారి కార్యాలయానికి చేరుకున్నారు. బాలుడిని జిల్లా ప్రధానాసుపత్రిలో చేర్పి, సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని పాలనాధికారి డీఈవోను ఆదేశించారు.

'మావోయిస్టులూ లొంగిపోండి'

శివ అధర్ శ్రీవాస్తవ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మావోయిస్టులు లొంగిపోవాలని లేదా ఏరివేత తప్పదని బీఎస్ఎఫ్ ఐజీ శివ అధర్ శ్రీవాస్తవ చెప్పారు. శనివారం భువనేశ్వర్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 2026 మార్చి నాటికి దేశంలో మావోయిస్టుల ఉనికి ఉండకూడదన్న కేంద్రం మేరకు బీఎస్ఎఫ్ ఆయా రాష్ట్రాల పోలీసులతో సంయుక్త ఆపరేషన్లు చేస్తోందని, ఇప్పటికే కొంతమంది టాప్ మావోయిస్టుల ఏరివేత పూర్తయిందన్నారు. మరికొంత మంది కోసం సంయుక్త ఆపరేషన్లు జరుగుతున్నాయని, ఒడిశాలో 2025లో ఇంతవరకు 19 మంది హతమయ్యారని, 8 మంది అరెస్టు కాగా, ఆరుగురు లొంగిపోయినట్లు చెప్పారు. మార్చి నాటికి ఒడిశాలో మావోయిస్టులెవరూ మిగలరన్నారు. ప్రభుత్వం లొంగిపోయిన వారికి ఆకర్షణీయమైన ఆర్థిక ప్యాకేజీ, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నందున జనజీవన స్రవంతిలో కలవాలని కోరుతున్నామన్నారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో రాష్ట్ర మహిళా లిఫ్టర్ల ప్రతిభ

రజత పతకంతో మీనా శాంత

రెండు పతకాలతో శ్వేతలినా మహంతి

కాంస్యంతో అలీసా బెహరా

రజతంతో రోమాలి ప్రధాన్

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: కోల్‌కతాలోని ఖుదీరామ్ అనుసీలన కేంద్రంలో ఈ నెల 26 నుంచి 30 వరకు నిర్వహిస్తున్న తూర్పు జోన్ అశ్మిత ఖేలో ఇండియా వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఒడిశా మహిళా లిఫ్టర్లు వివిధ కేటగిరీల్లో పోటీపడి మొత్తం 12 పతకాలు సాధించారు. 58 కిలోల విభాగంలో అంకిత ప్రధాన్ స్నాచ్, క్లీన్ జర్క్‌లలో మొత్తం 167 కిలోల బరువులెత్తి పసిడి పతకం, కాంస్యపతకం గెలుచుకుంది. యువ కేటగిరీలో మీనా శాంత స్నాచ్, క్లీన్‌జర్క్‌లలో మొత్తం 156 కిలోలు ఎత్తి ద్వితీయస్థానంతో రజత పతకం గెలుచుకున్నట్లు రాష్ట్ర సీనియర్ కోచ్ కె.రవికుమార్ శనివారం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. 96 కిలోల కేటగిరీలో

వివిధ కేటగిరీల్లో ఒడిశాకు 12 పతకాలు

ప్రీతిమయి మహంతి స్నాచ్, క్లీన్‌జర్క్‌లలో మొత్తం 132 కిలోలు బరువులెత్తి పసిడి పతకం, 63 కిలోల విభాగంలో రోమాలి ప్రధాన్ స్నాచ్, క్లీన్‌జర్క్‌లలో 156 కిలోల బరువులెత్తి రజత పతకం, శ్వేతలినా మహంతి స్నాచ్, క్లీన్‌జర్క్‌లలో మొత్తం 161కిలోల బరువులెత్తి రెండు రజతాలు సాధించారు. అలీసా బెహరా 156 కిలోలు బరువులెత్తి కాంస్య పతకం, 69 కిలోల కేటగిరీలో టినా రౌత్ 151 కిలోల బరువులెత్తి కాంస్యపతకం, రిమ్‌మిమ్ నాయక్ 158 కిలోల బరువులెత్తి రెండు రజత పతకాలు సాధించినట్లు కోచ్ రవికుమార్ చెప్పారు. ఒడిశా వెయిట్‌లిఫ్టింగ్ సంఘం అధ్యక్షుడు చిత్తరంజన్ స్వయిన్, కోచ్, మేనేజర్లు బుల్లు సుబుద్ధి, జజ్ఞనారాయణ నందో, పద్మిని మహంతి, గోపాలకృష్ణదాస్ తదితరులు పతకాల విజేతలకు అభినందనలు తెలిపారు.

కేఆర్ రైల్వే మార్గంలో 35వ టన్నెల్ నిర్మాణం పూర్తి

టన్నెల్ వద్ద అధికారులు, కార్మికులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: వాల్తేర్ డివిజన్‌లోని కోరాపుట్ రాయగడ (కేఆర్) రైల్వే మార్గం డబ్లింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేస్తున్నట్లు విషయం తెలిసిందే. ఈ మార్గంలో కోరాపుట్ సింగాపూర్ రోడ్డు డబుల్ ప్రాజెక్టు కోసం ఒక టన్నెల్ (సొరంగం) నంబర్ 35 నిర్మాణం చేపట్టి విజయవంతంగా పూర్తి చేశారు. ఈ టన్నెల్ నిర్మాణం రైల్వే శాఖలో మైలురాయిగా నిలుస్తుంది. శిఖరపాయి-క్యూటగుడ స్టేషన్ల మధ్య ఉన్న 630 మీటర్ల పొడవు గల ఈ సొరంగం 100% అలైన్‌మెంట్ మ్యాపింగ్ పూర్తయింది. ప్రతిష్ఠాత్మకంగా గుర్రపునాడా (హార్స్ షేప్) ఆకారంలో 5-డిగ్రీల వక్రరేఖపై నిర్మించిన ఈ సొరంగం, చైనేజ్ 148.12 కి.మీ. నుంచి 148.75 కి.మీ. వరకు విస్తరించి ఉంది. నిర్మాణం పూర్తయ్యాక పరిశీలించడానికి వాల్తేర్ డివిజన్ నుంచి ఇంజినీరింగ్ అధికారులు శనివారం అక్కడికి చేరుకొని శ్రమించిన ఇంజినీర్లు, కార్మికులను అభినందించారు. టన్నెల్ నంబరు 35లో సాధించిన పురోగతి తూర్పు తీర రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధిని, నాణ్యతా ప్రమాణాలతో ముందుకు తీసుకెళ్లడానికి ఉపయోగపడుతుందన్నారు. ట్రాక్ డబ్లింగ్ పూర్తయిన తర్వాత ఈ ప్రాజెక్టు రైలు కనెక్టివిటీ, ప్రాంతీయ అభివృద్ధిని మెరుగుపరుస్తుందని సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ పవన్‌కుమార్ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. టన్నెల్ వద్ద నిర్మాణం పూర్తయిన సందర్భంగా అందరూ సంతోషాన్ని పంచుకున్నారు.

అరకొర కొలువులు... తప్పని ఎదురుచూపులు

ఉద్యోగాలకు 13.09 లక్షల మంది యువత పేర్లు నమోదు

సంపద్ చరణ్ స్వయి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అరకొరగా దక్కుతున్న కొలువులు నిరుద్యోగ యువతకు శాపంగా మారుతోంది. ఉద్యోగాలు దొరక్క ఏళ్ల తరబడి ఎదురు చూపులతో వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 13.09 లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం పేర్లను నమోదు చేసుకోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. శాసనసభ సమావేశాల సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే అరవింద్ మహాపాత్ర్ అడిగిన ప్రశ్నకు నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక విద్యాశాఖ మంత్రి సంపద్ చరణ్ స్వయి బదులిస్తూ ఈ వివరాలు వెల్లడించారు. రాష్ట్రంలో ఈ ఏడాది అక్టోబరు 31 నాటికి వివిధ జిల్లాల ఉపాధి కల్పన కేంద్రాల్లో 13,09,250 మంది చదువుకున్న యువత పేర్లు నమోదు చేసుకున్నారు. 2024 జూన్ నుంచి 2025 అక్టోబరు మధ్య 37,371 మందికి వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగావకాశాలు కల్పించారు. 2024 ఏప్రిల్ నుంచి 2025 సెప్టెంబరు మధ్య ఉపాధి కల్పనా కేంద్రాలు నిర్వహించిన ఉద్యోగ మేళాల్లో మరో 26,412 మంది పేర్లను ప్రైవేటు రంగంలో కొలువుల కోసం జాబితా సిద్ధం చేశారన్నారు.

శ్రీక్షేత్రంపై శుభంకర్ వివాదాస్పద వ్యాఖ్యలు

శుభంకర్ మిశ్ర

గోపాలపూర్, న్యూస్‌టుడే: ప్రముఖ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ శుభంకర్ మిశ్ర పూరీ శ్రీక్షేత్రంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీనిపై జగన్నాథ భక్తులు, పండితులు, చరిత్ర పరిశోధకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రేమికులు శ్రీక్షేత్ర దర్శనం చేసుకుంటే వారు ఒకటి కాలేరని, వివాహం జరగదని, ఇది రాధాదేవి శాపమని సోషల్ మీడియాలో శుభంకర్ పేర్కొన్నారు. కృష్ణుడ్ని ఆరాధించిన రాధమ్మ జగన్నాథునిలో తన స్వామి దర్శనార్థం పూరీ శ్రీక్షేత్రానికి రాగా, సేవాయత్‌లు ఆమెకు ప్రవేశం కల్పించలేదని, నిరాశగా వెనుదిరిగిన ఆమె పూరీ స్వామి దర్శనార్థం వచ్చే ప్రేమికులు జంటలు కాలేరని శపించినట్లు పేర్కొన్నారు. ఈ వైనం ప్రసార సాధనాల్లో చర్చనీయాంశమైంది. శుభంకర్ ఏ ఆధారంతో ఇలాంటి వ్యాఖ్యలు చేశారని, ఇది కల్పితమని, జగన్నాథ సంస్కృతిని దెబ్బతీసే యత్నంగా పండిత సూర్యనారాయణ రథశర్మ శనివారం విలేకర్ల వద్ద చెప్పారు. వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఆయనపై చర్యలు తీసుకోవాలని చరిత్రకారులూ డిమాండ్ చేస్తున్నారు. దీనిపై పూరీ జిల్లా పాలనాధికారి దివ్యజ్యోతి మిశ్ర శనివారం విలేకర్లతో మాట్లాడుతూ శుభంకర్ చేసిన వ్యాఖ్యలు పరిశీలిస్తున్నామని, చర్యలు తథ్యమని తెలిపారు.

ట్రాక్టరులో ప్రయాణించిన అస్కా ఎంపీ అనితా శుభదర్శిని

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా అస్కా ఎంపీ అనితా శుభదర్శిని ట్రాక్టరు ట్రక్కులో కూర్చుని ప్రయాణించిన చిత్రాలు శనివారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. జిల్లాలోని పోలసరా సమితిలో గొచ్చాబాడి పంచాయతీలో పర్యటించిన ఆమె చాంచర గ్రామానికి నడుచుకుంటూ వెళ్లి ప్రజల్ని కలిశారు. తిరిగి వచ్చే సమయంలో ఎంపీ ట్రాక్టరు ట్రక్కులో కూర్చుని ప్రయాణించారు. మార్గమధ్యంలో ఆమెను పలకరించిన గ్రామస్థులకు ట్రక్కులోనే నిల్చొని నమస్కరిస్తూ ముందుకు సాగారు.

ట్రాక్టరు ట్రక్కులో కూర్చుని ఉన్న అనితా శుభదర్శిని

మానవత్వం మరిచి... రాళ్లుగా నిలిచి

మృతదేహాన్ని మోసుకెళ్తున్న ఆర్ఎస్ఎస్, బజరంగ్‌దళ్ సభ్యులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు ప్రేమ వివాహం చేసుకోవడం ఆ బిడ్డలకు శాపంగా మారింది. మనిషి బతికి ఉన్నంత వరకు పంతం, పట్టుదల ఉంటుంది. మరణించిన తరువాత కూడా వారి పగ తీరలేదు. అంతిమ సంస్కారాలు చేయడానికి ఒక్కరు కూడా ముందుకు రాలేదు. దాదాపు 12 గంటల సమయం ఇంటి వరండాలోనే మృతదేహం ఎవరి సహాయానికి నోచుకోక పడి ఉంది. ఈ ఘటన నవరంగపూర్ జిల్లా చందహండి ఠాణా పరిధిలో అంటిపడ గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన భల్ నాయక్, శాంతి మాఝి 25 ఏళ్ల కిందట ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇద్దరు వేర్వేరు వర్గాలకు చెందిన వారు కావడంతో వారిని ఇరువర్గాల వారు బహిష్కరించారు. వారికి ఒక కుమారుడు, కుమార్తె జన్మించారు. కుమార్తెకు వివాహం జరిగింది. కొన్నేళ్ల కిందట భల్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఇప్పుడు కుమారుడు నవీన్ (20) ఆరోగ్యం క్షీణించి శుక్రవారం మృతిచెందాడు. అంత్యక్రియలు నిర్వహించడానికి ఇరువర్గాల ప్రజలు ముందుకు రాలేదు. శనివారం ఆర్ఎస్ఎస్ సభ్యులు లోకేష్ సామరథ్, దృశికేష్ నాయక్, బజరంగ్‌దళ్ సభ్యులు శ్రీమంత్ రథ్, తరుణ్ 3 కి.మీ. మృతదేహాన్ని మోసుకొని వెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు.

రాజ్‌భవన్‌లో కేరళ గవర్నరు

విశ్వనాథ్‌కు మువ్వురుమూర్తుల ఫొటో అందజేస్తున్న హరిబాబు

కేరళ గవర్నరు రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ శనివారం భువనేశ్వర్ వచ్చారు. రాజ్‌భవన్‌లో కంభంపాటి హరిబాబును మర్యాదపూర్వకంగా కలుసుకొని ముచ్చటించారు. అతిథికి హరిబాబు జగన్నాథ, బలభద్ర, సుభద్రల ఫొటో అందజేశారు.

–న్యూస్‌టుడే, భువనేశ్వర్

అగ్ని ప్రమాదంలో తొమ్మిదిళ్లు దగ్ధం

మంటలపై నీరు చిమ్ముతున్న అగ్నిమాపక ఉద్యోగి

మంటల్లో దగ్ధమవుతున్న ఇళ్లు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా తార్‌సింగ్ ఠాణా పరిధిలో దోముహాణి పంచాయతీలోని గరుడు గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. తొమ్మిదిళ్లు, ఓ పశువుల శాల, వరికుప్ప దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న భంజనగర్, బెల్లుగుంత అగ్నిమాపక కేంద్రాల సిబ్బంది హుటాహుటిన గ్రామానికి చేరుకుని సుమారు నాలుగు గంటలు శ్రమించి మంటలను నియంత్రించారు. ఓ ఇంట్లో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చేలరేగి, ఇరుగుపొరుగు ఇళ్లకు వ్యాపించాయని భంజనగర్ అగ్నిమాపక కేంద్రం అధికారులు శనివారం విలేకరులకు తెలిపారు.

రేవణ సిద్ధేశ్వరునికి విశేష అలంకరణ

బ్రహ్మపురలో మార్తాపేటలోని శతాబ్దాల పురాతన రేవణ సిద్ధేశ్వరస్వామికి కాలభైరవ అష్టమి సందర్భంగా శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. రాత్రి ప్రత్యేకంగా అలంకరించి హారతులిచ్చారు.

–న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం



ప్రజాధనం సద్వినియోగం కావాలి

వేదికపై గవర్నరు హరిబాబు, ఏజీ అధికారులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: నిర్మాణాల్లో పారదర్శకత ఉండాలని, ప్రజాధనం ప్రతి రూపాయీ సద్వినియోగం కావాలని, ఆడిట్ వివరాల్లో లోపాలుండకూడదని గవర్నరు కంభంపాటి హరిబాబు చెప్పారు. శుక్రవారం రాత్రి భువనేశ్వర్‌లోని జయదేవ్ భవన్‌లో 5వ ఆడిట్ వారోత్సవం ముగింపు కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న గవర్నరు మాట్లాడుతూ దేశంలోని ఆడిట్ సంస్థలు విశ్వసనీయతకు మరో పేరుగా ఉన్నాయని, ఆ విశ్వసనీయత కొనసాగించాలన్నారు. అకౌంటెంట్ జనరల్ సంస్థలకు బాధ్యతల గురించి విపులంగా వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ డి.సాహు, మరో జనరల్ సుబు.ఆర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పట్టుబడిన అంతరాష్ట్ర దోపిడీ ముఠా


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఝార్సుగుడ ఎస్పీ రాఘవేంద్ర. పక్కన పోలీసు అధికారులు. చిత్రంలో అరెస్టయిన నిందితులు (ముసుగుల్లో)

రూ.37.27 లక్షల నగదు, 521 గ్రాముల బంగారం, 14.32 కిలోల వెండి స్వాధీనం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: ఒడిశాలోని ఝార్సుగుడ జిల్లా పోలీసులు అంతరాష్ట్ర దోపిడీ ముఠా రాకెట్‌ను పట్టుకున్నారు. 8 మంది నిందితుల్ని అరెస్టు చేసి శనివారం న్యాయస్థానానికి తరలించారు. 17 ఏళ్ల వయసు గల ఇద్దర్ని పట్టుకుని జువెనైల్ జస్టిస్ బోర్డు (జేజేబీ)లో హాజరుపరిచారు. నిందితుల నుంచి భారీ మొత్తంలో దోపిడీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. శనివారం సాయంత్రం ఝార్సుగుడలోని ఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఝార్సుగుడ ఎస్పీ రెడ్డి రాఘవేంద్ర గుండాల ఆ వివరాలు తెలిపారు. నిందితుల నుంచి రూ.1.40 కోట్లకుపైగా విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నామన్నారు. రూ.37.27 లక్షల నగదు, 521 గ్రాముల బంగారం (రూ.66.56 లక్షల విలువ), 14.32 కిలోల వెండి బిస్కెట్లు, నాణేలు, ఆభరణాలు (రూ.24.77 లక్షల విలువ) స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ రాఘవేంద్ర పేర్కొన్నారు. మూడు పిస్తోళ్లు, పన్నెండు తూటాలు, రెండు కత్తులు, రెండు కార్లు, రెండు ద్విచక్ర వాహనాలు, పన్నెండు చరవాణులు తదితరాలు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. అరెస్టయిన ఎనిమిది మందిలో ఆరుగురు దోపిడీ ముఠా సభ్యులు, ప్రీ యాక్టివ్ సిమ్‌ల విక్రేత, సమకూర్చిన వ్యక్తి ఉన్నాడని తెలిపారు. నిందితులు ఒడిశాతోపాటు బిహార్, ఝార్ఖండ్ రాష్ట్రాల్లో వీరి నెట్‌వర్క్ విస్తరించారని ఎస్పీ రాఘవేంద్ర తెలిపారు.

ఐదు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు

ఝార్సుగుడ ఠాణా పరిధిలో వినాయకపురమ్ లేన్ నివాసి ముకేష్ బచువాని అనే వ్యాపారి ఇంట్లోకి చొరబడ్డ నిందితులు పిస్తోళ్లతో బెదిరించి రూ.14 లక్షల నగదు తదితరాలు దోపిడీ చేసినట్లు ఈ నెల 19న బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీన్ని సవాలుగా తీసుకున్న ఎస్పీ రాఘవేంద్ర దర్యాప్తునకు ఐదు ప్రత్యేక బృందాల్ని ఏర్పాటు చేశారు. ఆయన పర్యవేక్షణలో పోలీసు బృందాలు దర్యాప్తు చేపట్టాయి. సీసీటీవీ ఫుటేజీలు, మొబైల్ టవర్ డంప్, సీడీఆర్ ట్రాకింగ్, సైబర్, ఫోరెన్సిక్ ట్రాకింగ్, వేలిముద్రలు, ఘటనా స్థలంలో లభించిన శాస్త్రీయ ఆధారాలు తదితర ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎనిమిది రోజుల వ్యవధిలో ఈ దోపిడీ ముఠా రాకెట్‌ను పట్టుకున్నామని ఎస్పీ రాఘవేంద్ర వివరించారు.

స్వాధీనం చేసుకున్న నగదు, బంగారం, వెండి సామగ్రి, పిస్తోళ్లు

(c) eenadu

ఎమ్మెల్యే గారు మా గోడు వినిపించండి

శంకరడ - కాపడంగి రోడ్డు దుస్థితి

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని అతి పెద్ద సమితి కాశీపూర్. ఇందులో అనేక గ్రామాల ప్రజలు రహదారులు, తాగునీరు వంటి సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్మెల్యే సార్ ఇప్పటికైనా మా సమస్యలు అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లండంటూ కాశీపూర్ సమితి వాసులు కోరుతున్నారు. సమితిలో సుమారు ఇరవై గ్రామాలకు నేటికీ సరైన రోడ్లు లేవు. అత్యవసర పరిస్థితుల్లోనూ అంబులెన్స్ గ్రామానికి రాలేని పరిస్థితి. దీంతో సుమారు మూడు కిలోమీటర్లు డోలీపైనే తీసుకెళ్లాల్సి వస్తోందని వాపోతున్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే అప్పలస్వామి కద్రకను చరవాణిలో సంప్రదించగా దీనిపై శాసనసభలో ప్రస్తావిస్తానని తెలిపారు.

న్యాయం జరగకుంటే ఆందోళన

విలేకర్ల సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, ఇతరులు

కొరాపుట్, న్యూస్‌టుడే: కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రూపక్ తురుక్ ఆధ్వర్యంలో దశమంత్‌పూర్ సమితికి చెందిన డెంగ్రైజని గూడ గ్రామ ప్రతినిధులు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. రూపక్ మాట్లాడుతూ జిల్లాలో నాల్కో కర్మాగారం నుంచి వెలువడుతున్న ప్రమాదకర రసాయనాలు గ్రామస్థులు వాడుతున్న నీటిలో కలవడంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. గ్రామస్థులను తక్షణం జిల్లా యంత్రాంగం సురక్షిత ప్రదేశానికి తరలించాలని డిమాండ్ చేశారు. న్యాయం జరగకుంటే ఆందోళన తప్పదని హెచ్చరించారు.

మాలిపుట్ మెలోడీస్ మార్చిలో రిలీజ్

కార్యక్రమంలో పాల్గొన్న చలనచిత్ర కళాకారులు

జయపురం, న్యూస్‌టుడే: జాతీయ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఎన్ఎఫ్‌డీసీ) తరపున గోవాలో జరిగిన 56వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'మాలిపుట్ మెలోడీస్' ప్రదర్శించిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది మార్చిలో ఈ చిత్రం విడుదల చేయనున్నట్లు శుక్రవారం రాత్రి జయపురం సిటీ హైస్కూల్‌లో జరిగిన మీడియా సమావేశంలో చిత్ర దర్శకుడు సుధాకర్ పట్నాయక్ ప్రకటించారు. ఫిల్మ్ ఫెస్టివల్‌లో వివిధ రాష్ట్రాల నుంచి 1098 చలనచిత్రాలు పోటీపడగా, టాప్-25లో కొరాపుట్ మాలిపుట్ మెలోడీస్ ఎంపికవ్వడం గర్వకారణమంటూ కళాకారులు సంతోషం వ్యక్తం చేశారు.

రెండేళ్లలో ఎనిమిది ర్యాగింగ్ ఫిర్యాదులు


సూర్యవంశీ సూరజ్

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ర్యాగింగ్, లైంగిక వేధింపులకు సంబంధించి విద్యార్థినుల నుంచి 8 ఫిర్యాదులు అందాయి. శాసనసభలో బిజద ఎమ్మెల్యే అరవింద్ మహాపాత్ర్ అడిగిన ప్రశ్నకు ఉన్నత విద్యాశాఖ మంత్రి సూర్యవంశీ సూరజ్ సమాధానమిస్తూ ఈ వివరాలు వెల్లడించారు. వీటిలో రవ్రెన్షా ప్రభుత్వ అటానమస్ కళాశాల నుంచి రెండు ఫిర్యాదులు అందగా బాలేశ్వర్ ఎఫ్.ఎం అటానమస్ కళాశాల, సంబల్‌పూర్ జీఎం విశ్వవిద్యాలయం, జాజ్‌పూర్‌లోని అభిమన్యు డిగ్రీ కళాశాల, అనుగుల్ అతామలిక్ కళాశాల, బరగఢ్ అంచల్ కళాశాల, టిట్లాగఢ్‌లోని డీఏవీ అటానమస్ కళాశాల నుంచి ఒక్కో ఫిర్యాదు నమోదయ్యాయి.

రాష్ట్రస్థాయి పోటీలకు టెంటులిఖుంటి ప్రాజెక్టు ఎంపిక

కలహండిలో విద్యార్థినులకు పురస్కారం అందజేస్తున్న అధికారులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: కలహండి జిల్లా జయపట్న సమితి ఖలియాభట్టాలో జరిగిన జోనల్ స్థాయి విజ్ఞాన మేళాలో నవరంగపూర్ జిల్లా టెంటులిఖుంటి సమితి బీక్రగూడ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు కాంచనబొత్ర, మాన్సిజాని ప్రదర్శించిన ప్రాజెక్టు మొదటిస్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. రైతులు తమ పంటను నిల్వ చేసేందుకు తక్కువ ఖర్చుతో శీతల గిడ్డంగిని ఎలా తయారు చేసుకోవాలన్న దానిపై ప్రాజెక్టు ప్రదర్శించారు. సైన్స్ టీచర్ కన్హుచరణ్ పట్నాయక్ పర్యవేక్షణలో ఈ ప్రాజెక్టును అందంగా రూపొందించినట్లు ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్ నాయక్ తెలిపారు.

వైభవంగా శ్రీవారి కల్యాణోత్సవం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణ మలంచా ప్రాంతంలో ఉన్న శ్రీ తిరుపతి వేంకటేశ్వర పెరుమాళ్ల దేవస్థానం 27వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. శనివారం శ్రీదేవి, భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరించి ఊరేగించారు.

అబ్బురపరిచిన జానపద నృత్యాలు

ఆదివాసీ సాంప్రదాయ నృత్యంలో కళాకారులు

రాయగడ, న్యూస్‌టుడే: అమృత్ కాల్ సాంస్కృతిక ఉత్సవంలో భాగంగా ఒడిశా సంస్కృతికి అద్దంపడుతూ కళాకారులు చేసిన జానపద నృత్యాలు, రాధా మాధవీయం పేరిట చేసిన అద్భుతమైన నృత్యరూపకాలు అందరినీ అలరించాయి. శుక్రవారం రాత్రి స్థానిక బిజు పట్నాయక్ ఆడిటోరియంలో కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వశాఖ, తూర్పు ప్రాంతీయ సాంస్కృతిక కేంద్రం సంయుక్తంగా ఏర్పాటు ఈ కార్యక్రమం ఆకట్టుకుంది. తూర్పు సాంస్కృతిక కేంద్రం అదనపు సంచాలకుడు శ్రీకృష సరోజ్, అదనపు కలెక్టర్ నవీన్‌చంద్ర నాయక్ పాల్గొన్నారు.

ఓఏవీ ఉపాధ్యాయుల ఆందోళన

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా బొయిపరిగుడ సమితి చంద్రపడలో ఒడిశా ఆదర్శ విద్యాలయ(ఓఏవీ) ఉపాధ్యాయ సంఘం పిలుపు మేరకు శనివారం ఆందోళన చేశారు. తమ 12 డిమాండ్లు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ప్రభుత్వ హోదా, సమాన పనికి సమాన వేతనం, తమ పిల్లలకు ఇదే పాఠశాలలో సీట్లు కేటాయించాలని తదితర డిమాండ్లు చేశారు.

నిరంతర పరిశోధనలతో కొత్త ఆవిష్కరణలు

అతిథులతో విజేతలైన విద్యార్థులు

రాయగడ-గుణుపురం, న్యూస్‌టుడే: విద్యార్థులు మేధస్సుకు పదును పెట్టి నిరంతరం కృషి చేస్తే కొత్త ఆవిష్కరణలు రూపొందించవచ్చని గుణుపురం సమితి విద్యాధికారి మనోజ్‌కుమార్ గొమాంగో అన్నారు. గుణుపురం బాలికోన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన సమితి స్థాయి విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అదనపు అధికారి దమయంతి, గీతాంజలి, ప్రధానోపాధ్యాయుడు హేమానంద బొరిహ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ ప్రదర్శనలు, క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందించారు.

హిందీ సాంకేతిక వర్క్‌షాప్

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఐఐటీ ఖరగ్‌పూర్ తక్షశిలా కాంప్లెక్స్‌లో హిందీ సాంకేతిక వర్క్‌షాప్ నగర రాజ్య భాష కార్యవన సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో పలు విభాగాల ఉద్యోగులు, అధికారులు, నిర్వాహకులు, ఆచార్యులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం..

లక్ష్యాన్ని గురిపెడుతున్న క్రీడాకారులు

కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా లోకోత్సవం పరబ్ ఉత్సవాలలో భాగంగా జిల్లా స్థాయి క్రీడా ఉత్సవాలు ప్రారంభించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ మనోజ్ సత్యవాన్ మహాజన్ మాట్లాడుతూ... క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని అందిస్తాయన్నారు. క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని బయటపెట్టేందుకు పరబ్ వేదిక మంచి అవకాశమన్నారు. విలువిద్య పోటీల్లో పాల్గొన్నవారికి అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లాస్థాయి విలువిద్య, బాడ్మింటన్, ఫుట్‌బాల్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ అంశాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఘన రంజన్ త్రిపాఠి తెలిపారు.

తెలుగు పాటల పోటీలకు ఆహ్వానం

రాయగడ, న్యూస్‌టుడే: స్థానిక స్పందన సాహితీ సాంస్కృతిక సంస్థ 30వ వార్షికోత్సవ పోటీల్లో భాగంగా గాయకులకు తెలుగు సినిమా పాటల పోటీలు నిర్వహించేందుకు సన్నాహాలు చేసింది. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి స్వాగత్ రోడ్డు రామలింగేశ్వర ఆలయంలోని కల్యాణ మండపంలో జరిగే ఈ పోటీల్లో పాల్గొనాలనుకునేవారు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని అధ్యక్ష, కార్యదర్శులు గుడ్ల గౌరీశంకర్‌ప్రసాద్, డా.పతివాడ తులసీదాస్‌లు కోరారు.

అనాథ పిల్లల సంరక్షణపై సమీక్షా సమావేశం

సమావేశంలో పాల్గొన్న అధికారులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా పాలనాధికారి డా.మహేశ్వర్ స్వయి ఆధ్వర్యంలో అనాథ పిల్లల సంరక్షణపై శనివారం సమీక్షా సమావేశం జరిగింది. చట్ట ప్రకారం అనాథలను దత్తత తీసుకునేందుకు అందరికీ అవగాహన కల్పించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. తల్లిదండ్రులు లేని శిశువుల దత్తతకు మాత్రమే అధికారులు అనుమతివ్వాలని సూచించారు. సమావేశంలో జిల్లా ప్రజా సంక్షేమ అధికారి ద్రౌపది కహార్, అదనపు జిల్లా వైద్యాధికారి డా.మలయా త్రిపాఠి, జిల్లా శిశు సురక్ష అధికారి సురేష్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలకిక ప్యూన్‌లు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పంచాయతీలకిక ప్యూన్(బంట్రోతులు)లు నియమితులవుతారు. వీరికి ప్రభుత్వం నెలకు రూ.13,160లు చెల్లిస్తుంది. ఈమేరకు శనివారం అధికార వర్గాలు వివరాలు వెల్లడించాయి.

ఛత్తీస్‌గఢ్‌లో తొలి టన్నెల్ నిర్మాణం పూర్తి

టన్నెల్‌లో ఇంజినీర్లు, అధికారులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: ఛత్తీస్‌గఢ్‌లో తొలి టన్నెల్ నిర్మాణం పూర్తయింది. రాయపూర్ నుంచి ఆంధ్రాలో విశాఖపట్నం వరకు భారత్‌మాల 6 లైన్ల జాతీయ రహదారి నిర్మాణం జరుగుతున్న విషయం తెలిసిందే. కప్పల్ పట్ నుంచి 25 కి.మీ. దూరంలో గోవింద్‌పూర్ వద్ద 2.79 కిలోమీటర్ల పొడుగు గల ఈ టన్నెల్ గత సెప్టెంబర్‌లో పూర్తి కాగా, తాజాగా మరో టన్నెల్(2.79 కి.మీ.) శుక్రవారం సాయంత్రంతో నిర్మాణం పూర్తయింది. టన్నెల్ లోపల విద్యుత్, వెంటిలేషన్ వంటి సదుపాయాలు సమకూర్చారు. దీంతో కేఎంవీ ప్రాజెక్ట్సు లిమిటెడ్ సంస్థకు చెందిన ఇంజినీర్లు, అధికారులు, కార్మికులు శనివారం ఆనందాన్ని వ్యక్తం చేస్తూ జాతీయ జెండాను ఎగురవేశారు.

కలియాగావ్‌కు రాష్ట్ర స్థాయిలో మూడోస్థానం

వేదికపై ట్రోఫీ అందుకుంటున్న జట్టు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణం కలియాగావ్ పవర్‌గ్రిడ్ రాష్ట్ర స్థాయి నాటక పోటీల్లో మూడో స్థానం దక్కించుకుంది. భువనేశ్వర్‌లోని చంద్రశేఖర్‌పూర్ రైల్వే ఆడిటోరియంలో రాష్ట్ర స్థాయి పవర్‌గ్రిడ్ ఉద్యోగ్ నిగామ్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో కలియాగావ్‌కు చెందిన సస్నేహితుల దర్శకత్వంలో 'అసత్యంపై సత్యం గెలుపొంది' అనే నాటకం ప్రేక్షకుల మన్ననలను గెలుచుకుంది. ఈ పోటీల్లో టాప్-3లో కలియాగావ్ నిలిచిందని గ్రిడ్ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

లాభసాటి వ్యవసాయం చేయాలి

రాయగడ, గుణుపురం, న్యూస్‌టుడే: ఆరుగాలం శ్రమించే రైతన్నలు భూ నాణ్యత, నీటి వనరులను తెలుసుకొని లాభసాటి వ్యవసాయ పద్ధతులు అవలంబించాలని గుణుపురం ఉద్యాన శాఖ అధికారి సత్యవ్రత సాహు అన్నారు. శనివారం గుణుపురం సబ్ డివిజన్ పరిధి వలేరి కుడియా గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు సదస్సులో పాల్గొని మాట్లాడారు.

మట్టి, లక్క బొమ్మల తయారీపై శిక్షణ

విద్యార్థులతో బొమ్మల తయారీపై శిక్షణ పొందుతున్న భాజపా నేత

జయపురం, న్యూస్‌టుడే: జయపురం ఆర్ట్స్ కళాశాలలో శనివారం మట్టి, లక్క బొమ్మల తయారీపై శిక్షణ జరిగింది. ప్రముఖ లక్క శిల్పి ప్రభాతి పాత్ర్, జయంత్ కుమార్‌దాస్ పర్యవేక్షణలో 40 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ముఖ్యఅతిథిగా హాజరైన భాజపా నేత గౌతమ్ సామంత్రాయ్ సరదాగా కాసేపు బొమ్మల తయారీ శిక్షణ పొందుతూ విద్యార్థులతో సమయం గడిపారు. రాష్ట్రంలో అధిక శాతం నవరంగపూర్ జిల్లా జోరిగావ్‌లో లక్క ఉత్పత్తి అధికంగా ఉండేదని, ప్రస్తుతం బొమ్మల తయారీకి సరిపడ లక్క అందుబాటులోకి ఉండటం లేదని ప్రభుత్వం దృష్టిసారించాలనారు.

బాధ్యతలు చేపట్టిన రథరాణి

అభినందనలు తెలిపిన సిబ్బంది

కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా కొరాపుట్ సబ్ డివిజన్ సూచనాధికారిగా ఉమ్మర్‌కోట్‌కు చెందిన రథరాణి సర్కార్ బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన రథరాణికి కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

అక్రమ రాతి క్వారీ, క్రషర్‌కు సీల్

క్వారీ వద్ద చర్చిస్తున్న అధికారులు

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా కుంద్రా సమితి బాణువాగూడ పంచాయతీ నారాగావ్ క్రషర్ యూనిట్‌ను, పుపుగావ్ రాళ్ల క్వారీని శనివారం యంత్రాంగం సీల్ చేసింది. ఎరుపు జెండాలను పాతిపెట్టి నాలుగు క్రషర్ మెషిన్లు, 3,045 క్యూబిక్ మీటర్ చిప్స్, 2 టిప్పర్లు, పిక్ అప్ వ్యాన్‌ను స్వాధీనం చేసుకున్నారు. తహసీల్దార్ వినోద్‌కుమార్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 24న సబ్ కలెక్టర్ సస్యరెడ్డి క్రషర్‌ను ఆకస్మిక తనిఖీలు చేశారు. సంబంధిత పత్రాలు లేకపోవడంతో చట్టరీత్యా చర్యలు తీసుకున్నట్లు జిల్లా గనుల శాఖ అధికారి సౌమ్యరంజన్ సాహు తెలిపారు.

జోరిగావ్‌లో అంబులెన్స్ సేవలు ప్రారంభం

నవరంగపూర్, న్యూస్‌టుడే: దివంగత నేత సువర్ణప్రసాద్ మాఝి జ్ఞాపకార్థంగా నవరంగపూర్ మాజీ ఎంపీ భగవాన్ మాఝి జోరిగావ్ ఆసుపత్రికి అంబులెన్స్ వితరణ చేశారు. శనివారం భగవాన్ మనవడు చేతుల మీదుగా అంబులెన్స్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ ప్రదీప్ మాఝి, డా.అరవింద్ పండా, డా.సంతోష్ ప్రధాన్ తదితరులు పాల్గొన్నారు. అంబులెన్స్ సేవల కోసం 97771 03847, 917 83 45641, 94373 41401 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని వైద్యులు కోరారు.

ఆకట్టుకునే రీతిలో రైలు ప్రమాద మాక్‌డ్రిల్

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ డివిజన్ బాలేశ్వర్ స్టేషన్ దగ్గరలో గల నీలగిరి స్టేషన్ యార్డులో రైలు ప్రమాద మాక్ డ్రిల్ నిర్వహించినట్లు రైల్వే అధికారులు శుక్రవారం సాయంత్రం ఓ ప్రకటనలో తెలిపారు. రైలు ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యల్లో అన్ని విభాగాలు చురుకుగా పాల్గొన్నాయి. రైల్వే ఉద్యోగులు ఎంత అప్రమత్తంగా ఉన్నారన్నది ఈ డ్రిల్ ద్వారా రైల్వే అధికారులు తెలుసుకున్నారు. డీఆర్ఎం లలిత్ మోహన్ పాండే మాక్ డ్రిల్‌కు హాజరయ్యారు.

పరబ్ వేడుకల్లో బహుమతుల పంట

సిమిలిగుడ: సునాబెడ పురపాలక సంస్థ స్థాయి పరబ్ వేడుకల్లో సిమిలిగుడ ప్రభుత్వ కళాశాలకు బహుమతుల పంట పండింది. ఇటీవల మూడు రోజుల పాటు జరిగిన క్రీడా సాంస్కృతిక పోటీల్లో తన కళాశాల విద్యార్థులు బహుమతులు సాధించి కళాశాలకు గుర్తింపు తీసుకువచ్చారని ప్రిన్సిపల్ రూన్సీ సింగ్ పేర్కొన్నారు. విజేతలకు శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సత్కరించారు.

బహుమతులు సాధించిన విజేతలతో అధ్యాపకులు

అలరించిన నృత్య ప్రదర్శన

ఆదివాసీ పాటలకు నృత్యం చేస్తున్న కళాకారులు

పర్లాఖెముండి: బిజు కల్యాణ మండపంలో క్రీడా శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన వికసిత్ భారత్ 2026 యువజనోత్సవాలు శనివారంతో ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి రెవెన్యూ ఏడీఎం మునీంద్రా హన్నగా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ ఫాల్గుణ మాఝి, జిల్లా సాంస్కృతిక అధికారిని అర్చనకుమారి మంగరాజ్ హాజరయ్యారు. మునీంద్రా మాట్లాడుతూ ఇలాంటి ఉత్సవాలు యువతలోని సృజనాత్మకతను వెలుగులోకి తెచ్చేందుకు ఉపయోగపడతాయన్నారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72301.

PEOPLE CARE

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

[illegible] 96038 53355, 9704741122

[illegible] 9121657059, 9347727294

BUSINESS OFFER

[illegible] 7013203996/ 7013544075.

OLD AGE HOME

REAL ESTATE

JOBS

[illegible] PRO's (Male/Female) [illegible] 8465005969.

[illegible] ✆ 94918 21122, 94916 51122.

DRIVERS

[illegible] 9666500009/ 9666300009

[illegible] ✆ 96662 52220

[illegible] ✆ 96402 58899, 96401 68899

గమనిక

[illegible]

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

ఈనాడు క్లాసిఫైడ్స్

5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే

సంప్రదించండి: 8008597609

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక పెద్దబజారు ఠాణా పరిధిలోని దనమెరా వీధి కూడలి సమీపంలో శుక్రవారం సాయంత్రం ఓ శుభ కార్యక్రమానికి టెంటు బిగిస్తున్న యువకుడు ప్రమాదవశాత్తూ పైనుంచి వెళుతున్న విద్యుత్తు తీగల్ని తాకడంతో ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. మృతుడు దిగపొహండి సమితిలో నరసింహపూర్ గ్రామానికి చెందిన రోషన్ నాయక్ (22)గా గుర్తించారు. ఆయన టెంటు హౌస్ దుకాణంలో కార్మికునిగా పని చేస్తున్నట్లు తెలిసింది. అగ్నిమాపక కేంద్రం సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని, పైన టెంటుపై పడి ఉన్న నాయక్ మృతదేహాన్ని కిందకు దింపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

బావిలో మృతదేహం లభ్యం

సురేంద్ర భాటి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: గత రెండు రోజులుగా కనిపించకుండా పోయిన ఓ యువకుడి మృతదేహం బావిలో లభ్యమైంది. బొలంగీర్ జిల్లా కంటాబంజి పోలీస్ స్టేషన్ పరిధి బురోమల్ గ్రామంలో చోటు చేసుకున్న ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సురేంద్ర భాటి(19) రెండు రోజుల కిందట పశువులను మేతకు తీసుకెళ్లారు. చీకటి పడినప్పటికీ ఇంటికి రాకపోవడంతో బాధిత కుటుంబీకులు కంటాబంజి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు గ్రామ సమీపంలోని పొలాల్లో సురేంద్ర మృతదేహాన్ని గుర్తించారు. యువకుడి చేతులు కట్టేసి, శరీరానికి బండరాయి కట్టి ఉండటాన్ని చూస్తుంటే సురేంద్రను హత్యచేసి బావిలో పడేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆ దిశగా దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

342 చోరీ చరవాణులు స్వాధీనం: నలుగురి అరెస్టు

అరెస్టయిన నిందితులు, స్వాధీనం చేసుకున్న చరవాణులు. చిత్రంలో పోలీసులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక పెద్దబజారు ఠాణా పోలీసులు చరవాణుల (మొబైల్ ఫోన్) చోరీ, క్రయ, విక్రయాల ర్యాకెట్ గుట్టును రట్టు చేశారు. గంజాం జిల్లా ధారాకోట ఠాణా పరిధిలోని దామోదరపల్లి గ్రామానికి చెందిన దాస్ సోను (20), దాస్ సుశీల్ కుమార్, ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడుకు చెందిన దాస్ రాజా (38), పసుపులేటి శ్రీనివాసులు (39)లను అరెస్టు చేసి శనివారం న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం. సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. నిందితుల నుంచి 342 చోరీ చరవాణులు, వాటి పౌచ్‌లు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు.

ఇలా పట్టుబడ్డారు

రహస్య సమాచారం మేరకు పెద్దబజారు ఠాణా పోలీసులు శుక్రవారం ఓ ద్విచక్ర వావాహనంపై వెళుతున్న నిందితుల్లో ఇద్దర్ని (గంజాం జిల్లా వాసులు) పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న సంచిలో స్విచ్ఛాఫ్ చేసి ఉన్న సుమారు వంద చరవాణుల్ని గుర్తించారు. అనంతరం వారిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా వారిచ్చిన సమాచారంతో స్థానిక శ్రీక్షేత్ర విహార్‌లో వారు అద్దెకుంటున్న ఇంటిలో తనిఖీలు చేశారు. అక్కడ ఇద్దరు నిందితులు (ఆకివీడు వాసులు) చిక్కారు. అక్కడ రెండు సంచుల్లో మిగిలిన చరవాణులు, ఫోన్ కవర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

రాష్ట్రేతర ప్రాంతాల్లో చోరీలు..తక్కువ ధరలకు కొనుగోళ్లు..

నిందితులు చెన్నై, హైదరాబాదు తదితర రాష్ట్రేతర ప్రాంతాల్లో చోరీ చరవాణుల్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ, అవసరమైన వాటికి మరమ్మతులు చేయిస్తున్నారు. వీరు ఆయా చోట్ల రద్దీగా ఉండే ప్రాంతాల్లో చరవాణుల్ని చోరీ చేస్తున్నారు. వాటిని వేరే రాష్ట్రాల్లోని దుకాణాల్లో విక్రయించేందుకు శ్రీక్షేత్ర విహార్‌లోని అద్దె ఇంట్లో కొత్తవిలా కనిపించేలా సిద్ధం చేస్తూ పోలీసులకు పట్టుబడ్డారు.

సరకు వాహనంలో మంటలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర శివారున కొణిసి సంత సమీపంలో 16వ నెంబరు జాతీయ రహదారిపై శనివారం మధ్యాహ్నం నడుస్తున్న ఓ సరకు రవాణా వాహనం ముందు భాగంలో మంటలు చెలరేగాయి. దీంతో చోదకుడు వాహనాన్ని రహదారిపై నిలిపివేసి, బయటకు దూకి ప్రాణాలు కాపాడుకున్నాడు. సమాచారం అందుకున్న కొణిసి అగ్నిమాపక కేంద్రం సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు నియంత్రించారు. జాతీయ రహదారిపై మంటల్లో చిక్కుకున్న వాహనంతో ఈ మార్గంలో కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

దోపిడీ కేసులో నిందితుల అరెస్టు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గుసాని సమితి రామచంద్రపురం ప్రాంతంలో ఈనెల 3న రాత్రి ద్విచక్ర వాహనంపై డబ్బుతో వస్తున్న ఓ వ్యాపారిపై దాడి చేసి సొమ్మును దోచుకుపోయిన ఘటన గారబంద ఠాణా పరిధిలోని చోటుచేసుకుంది. బాధితుడు బంధువు మధుసూదనపురం గ్రామానికి చెందిన పి.రామారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. ఠాణా అధికారి ప్రశాంత్ నిషిక తెలిపిన వివరాల ప్రకారం.. జీడిపప్పు వ్యాపారి సురేష్ నాయక్ డబ్బుతో స్కూటర్‌పై వస్తున్న సమయంలో గమనించిన దుండగులు రామచంద్రపురం గ్రామ ప్రాంతంలో అడ్డగించి తీవ్రంగా గాయపరిచారు. అనంతరం స్కూటర్ డిక్కీలో ఉన్న సొమ్మును దోచుకుపోయినట్లు యజమాని బంధువు ఫిర్యాదు చేశాడని, ఈ ఘటనపై దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేసినట్లు వివరించారు. నిందితులు గురండి ఠాణా పరిధిలోని గురండి గ్రామానికి చెందిన గణేష్ బిసోయి(40), బబులా జెనా(42)గా గుర్తించారు. వీరి నుంచి మూడు చరవాణులు, ద్విచక్ర వాహనంతో పాటు రూ.2 లక్షలు స్వాధీనం చేసుకొని కోర్టుకు తరలించినట్లు తెలిపారు.

గంజాయి మొక్కలు ధ్వంసం

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: బిసంకటక్ సమితి పరిధిలోని బెథియాపాడ పంచాయతీలో రేలకుప మౌజా కింద ఉన్న అటవీ ప్రాంతంలో బిసంకటక్ ఎక్సైజ్ పోలీసులు, గుణుపూర్ రేంజ్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లు సంయుక్తంగా శనివారం దాడులు నిర్వహించి 5 హెక్టార్లలో గంజాయి మొక్కలను ధ్వంసం చేశారు. ఈ ప్రాంతంలో ఇది తొలిసారిగా చేపట్టిన కార్యక్రమమని పోలీసులు తెలిపారు. గంజాయి సాగు, అక్రమ రవాణా చేసే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ధ్వంసం చేసిన మొక్కల విలువ రూ.5 లక్షలకు పైగా ఉంటుందని ఎక్సైజ్ పోలీసుస్టేషన్ అధికారి తెలిపారు.

లారీ దగ్ధం... బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర శివారున లుచ్చాపడలోని ఓ గ్యారేజీలో శుక్రవారం రాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. ప్రమాదంలో గ్యారేజీలోని ఓ లారీ మంటల్లో చిక్కుకుని దగ్ధమైంది. బ్రహ్మపుర అగ్నిమాపక కేంద్రం సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలు నియంత్రించారు. గ్యారేజీలో వెల్డింగ్ పనులు జరుగుతున్న సమయంలో ఎగిసిపడ్డ మంటలు లారీకి అంటుకున్నాయని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని అగ్నిమాపక అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97609

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80081 11237

సైబర్ మోసాలపై చైతన్యానికి సైకిల్ యాత్ర

సైకిల్ యాత్రను ప్రారంభిస్తున్న సంఘ సేవకులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లాలో సైబర్ మోసాలు మితిమీరుతున్నాయని, మోసాలకు పాల్పడకుండా ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు సిమిలిగుడకు చెందిన ఎస్.చిన్నారావు శనివారం సైకిల్ యాత్ర నిర్వహించారు. ఎస్పీ రోహిత్ వర్మ వినతి మేరకు స్థానిక అగ్ని గంగమ్మ మందిరం నుంచి ఈ యాత్ర ప్రారంభించారు. సైబర్ మోసాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రజలకు వివరించారు.

జాతీయస్థాయి టాలెంట్ హంట్‌పై సమీక్ష

కార్యక్రమానికి సంబంధించిన వివరాల జాబితాను చూపిస్తున్న నేతలు

జయపురం, న్యూస్‌టుడే: పట్టణంలో కాంగ్రెస్ పార్టీ తరపున జాతీయస్థాయి టాలెంట్ హంట్‌పై శనివారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా డైనమిక్ వక్తలు, మీడియా ప్యానెలిస్టులు, పరిశోధన సమన్వయకర్తలు, ప్రచార సమన్వయకర్తలను ఎంపిక చేయనున్నట్లు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రూపక్ తురుక్ పేర్కొన్నారు. పట్టణ అధ్యక్షుడు విహార్ రంజన్ బిసోయి, నరేంద్ర మహంతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

కనిపించక వాళ్లు.. కుమిలిపోతూ వీళ్లు..!

● శ్రీకాకుళం నగరానికి చెందిన ఓ ప్రేమ జంట ఆరేళ్ల కిందట వివాహం చేసుకున్నారు. భవన నిర్మాణ కార్మికులుగా పని చేసుకుంటున్న వీరికి ఇద్దరు ఆడపిల్లలు. రెండు నెలల కిందట పనికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన భర్త వారమైనా తిరిగి రాలేదు. ఫోన్ స్విచ్ఛాఫ్ చేసేశాడు. ఆచూకీ తెలియక పిల్లలతో కలిసి పోలీసు స్టేషన్‌కు వచ్చి భార్య ఫిర్యాదు చేసింది.

● కొత్తూరు చెందిన ఓ యువతిని విశాఖలో ఉంటున్న యువకుడికిచ్చి పెద్దలు పెళ్లి చేశారు. ఏడాది కాలం భర్తతో ఉన్న ఆ యువతి గత నెల 26న శ్రీకాకుళం నగరంలోని సోదరి ఇంటికి వచ్చింది. 28న మార్కెట్‌కు వెళ్లి వస్తానని చెప్పిన ఆమె తిరిగి రాలేదు.

న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తావిభాగం

కుటుంబ సభ్యులు, ఆత్మీయులు కనిపించకుండా పోతే ఆ బాధ వర్ణనాతీతం. ఆనందంగా సాగిపోతున్న దాంపత్య జీవితంలో అనుకోకుండా భార్యో.. భర్తో.. వదిలి వెళ్లిపోతే ఆ ఆవేదనకు అంతు ఉండదు. అందులోనూ పిల్లలున్నవారి పరిస్థితి మరింత దారుణం. తమ వాళ్లు ఎక్కడికెళ్లారో? ఏమైపోయారో? తెలియక ఇంటిల్లిపాది మానసికంగా కుంగిపోతుంటారు. జిల్లాలో ఇలాంటి ఘటనలు రోజురోజుకీ ఎక్కువవుతున్నాయి. 34 నెలల్లో 639 మంది అదృశ్యమైనట్లు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

జిల్లాలో అదృశ్యం కేసులిలా..

ఏడాది	వివాహితులు	యువత	వృద్ధులు
2023	63	72	81
2024	87	64	80
2025 (అక్టోబరు)	68	56	68

ప్రధాన కారణాలు..

భార్యాభర్తల మధ్య మనస్పర్థలు, ఆర్థిక సమస్యలు, ఆస్తి తగాదాలు, వివాహేతర సంబంధాలు, ప్రేమ వ్యవహారం, పెద్దలు మందలించడం, అనుకున్నది జరగక మనస్తాపం చెందడం వంటి కారణాలతో ఎక్కువ మంది ఇళ్లను వీడుతున్నారు.



34 నెలల్లో 639 మంది అదృశ్యం

బాధిత కుటుంబాల్లో ఆందోళన

కన్నోళ్లకు కన్నీళ్లు..

యుక్తవయసులో ఉన్నవారే ఎక్కువ మంది అదృశ్యమవుతున్నారు. చేతికందొచ్చిన బిడ్డలు కంటికి కనిపించకుండా పోతుంటే తల్లిదండ్రులు మథన పడుతున్నారు. ఏ కష్టమొచ్చిందో.. అసలు ఎందుకు వెళ్లిపోయారో అర్థం కాక చాలా మంది సతమతమవుతున్నారు. ఏ అఘాయిత్యానికి పాల్పడ్డారోనని మానసికంగా కుంగిపోతున్నారు. పెళ్లయినవారైతే పిల్లలతో భవిష్యత్తును తలచుకుంటూ బాధపడుతున్నారు.

సమస్యకు పరిష్కారం వెతకాలి..

● జీవితంలో కష్టాలు వచ్చినప్పుడు.. పరిస్థితులు అనుకూలించనప్పుడు ధైర్యంగా ఉండాలి.
● క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోకుండా సావధానంగా ఆలోచించి సమస్యకు పరిష్కారం వెతకాలి.
● అలా చేయకపోవడంతోనే చాలా మంది ఇళ్ల నుంచి వెళ్లిపోవడం, ఆత్మహత్యలకు పాల్పడటం చేస్తున్నారు.
● మానసికంగా ఇబ్బందులు ఎదురైతే ఆత్మీయులతో వాటిని పంచుకోవాలి.
● చిన్న విషయాలకు కుంగిపోయేవారిని కుటుంబ సభ్యులు గుర్తించి వైద్యుల వద్దకు తీసుకెళ్లి కౌన్సెలింగ్ ఇప్పించాలి.

– డాక్టర్ బెండి సాయిరాం, మానసిక వైద్యనిపుణులు, శ్రీకాకుళం

అంతర్ వర్సిటీ రగ్బీలో కిట్‌కు రెండు పసిడి పతకాలు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగిన ఖేలో ఇండియా అంతర్‌వర్సిటీ రగ్బీ పోటీల్లో ఒడిశాకు చెందిన కిట్ వర్సిటీ పురుషులు, మహిళా జట్లు ఛాంపియన్‌గా నిలిచాయి. ఇందులో తుదిపోరులో కిట్ విశ్వవిద్యాలయం ఇరు జట్ల క్రీడాకారులు చండీగఢ్ వర్సిటీ జట్లపై గెలుపొంది విజేతగా నిలిచి రెండు పసిడి పతకాలు కైవసం చేసుకున్నాయి.

ఛాంపియన్‌గా నిలిచిన కిట్ వర్సిటీ మహిళా జట్టు క్రీడాకారిణులు

ఈత పోటీల్లో ఆయుశ్రీ, దివ్యాంకకు పతకాలు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగిన ఖేలో ఇండియా అంతరవర్సిటీ పోటీల్లో వివిధ అంశాల్లో రాష్ట్ర పురుషులు, మహిళా క్రీడాకారులు పతకాలు గెలుచుకున్నారు. ఇందులో భాగంగా స్విమ్మింగ్‌లో ప్రత్యూష రాయ్ 50 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ అంశంలో మొదటిస్థానంలో నిలిచి పసిడి పతకం గెలుచుకుంది. 1500 మీటర్ల ఫ్రీస్టయిల్‌లో ఆయుశ్రీ దత్త తృతీయ స్థానంతో కాంస్య పతకం, 100 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ అంశంలో దివ్యాంక దివ్యజ్యోతి ప్రధాన్ తృతీయ స్థానంతో కాంస్య పతకం కైవసం చేసుకున్నట్లు రాష్ట్ర క్రీడా శాఖ 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది.

కాంస్య పతకంతో దివ్యాంక దివ్యజ్యోతి ప్రధాన్

కాంస్య పతకంతో ఆయుశ్రీ దత్త

మొదటి స్థానంలో నిలిచిన ప్రత్యూష రాయ్

ఆరోగ్య ఉపకేంద్రం మూసివేత

కొత్తూరు మండలంలోని బమ్మిడి ఆరోగ్యకేంద్రం కొన్ని నెలలుగా మూతపడింది. కాలువలు లేకపోవడంతో వర్షం కురిస్తే ఆవరణలోకి నీరు చేరి ఉద్యోగులు, ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. అధికారులు స్పందించి, సేవలు ప్రారంభమయ్యేలా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు. దీనిపై పీహెచ్‌సీ వైద్యాధికారి దుర్గాప్రసాద్ చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

ఇళ్లలో వంట.. రుచి మారుతోందట..!

పాఠశాలల్లో వంట గదుల్లేక తప్పని అవస్థ

★ పలాస నియోజకవర్గంలో మొత్తం 298 పాఠశాలలు ఉండగా అందులో సగానికిపైగా బడుల్లో వంట గదులు లేవు. దీంతో భోజన కార్మికులు ఇళ్లల్లో వండి బడికి తీసుకెళ్లాల్సిన దుస్థితి.

★ పలాస మండలం హిమగిరి, దానగోర, జైజోల, కొత్తపూరు తదితర గ్రామాల్లో ఇళ్లలోనే వండి విద్యార్థులకు మధ్యాహ్నం తినే సమయానికి భోజనాన్ని పాఠశాలలకు తీసుకొస్తుంటారు. వంట కార్మికులకు ఏమైనా పనులుంటే ఉదయాన్నే ఆహారం తయారు చేసి ఉంచుతుండటంతో మధ్యాహ్నానికి చల్లగా మారుతుందని విద్యార్థులు వాపోతున్నారు.

★ మందస మండలంలోని పితాతోళి, కిల్లోయి, వాసుదేవపురం, రంగనాథపురం, వీరభద్ర మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇళ్లలోనే వండి మధ్యాహ్నం భోజనం పెడుతున్నారు.

– న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన ఆహారం అందిస్తున్నా అది క్షేత్రస్థాయిలో పూర్తిగా ఫలితాలు ఇవ్వడం లేదు. కొన్ని బడుల్లో వంట గదులు, మరికొన్ని చోట్ల స్థలాలు లేకపోవడం, ఇంకొన్ని ప్రదేశాల్లో అధికారుల నిర్లక్ష్యం కారణంగా నాణ్యమైన ఆహారం అందే పరిస్థితి కనిపించడం లేదు. భోజన నిర్వాహకులు ఇళ్లల్లో వండి పాఠశాలలకు తీసుకెళ్లే సమయానికి ఆహారం పాడవుతోందన్న విమర్శలు వస్తున్నాయి.

పలాస నియోజకవర్గ వివరాలు

మండలాలు	పాఠశాలలు	విద్యార్థులు
పలాస	82	6,845
వజ్రపుకొత్తూరు	91	7,231
మందస	125	6,863

చర్యలు తీసుకుంటాం..

మధ్యాహ్న భోజనాన్ని ఇళ్లల్లో వండటానికి అసలు అవకాశమే లేదు. అలా చేయడం సరికాదు. ఈ అంశం మా దృష్టికి రాలేదు. ఈ విషయంపై వెంటనే తదుపరి చర్యలు తీసుకుంటాం.

- ఏ.రవిబాబు, జిల్లా విద్యా శాఖ అధికారి

పలాస మండలం హిమగిరిలోని ఓ ఇంట్లో వండుతున్న భోజన కార్మికురాలు

★ వజ్రపుకొత్తూరు మండలంలోని చీపురుపల్లి, కొండపల్లి, మర్రిపాడు, ఉండ్రుకుడియా, సీతాపురం, పి.బొడ్డపాడు, గుల్లలపాడు, సీహెచ్ కొత్తూరు, గూణలపాడు, డబ్బాలపాడు, లింగాలపాడు, పూండి గల్లీ, సీఎం పురం, గంగయ్యవాని పేట పాఠశాలల్లోనూ ఇదే పరిస్థితి ఉంది.

కాశీబుగ్గ శ్మశానవాటికను పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు, తెదేపా నాయకులు

శ్మశానవాటిక రూపు మార్చుదాం

పలాస, న్యూస్‌టుడే: కాశీబుగ్గ శ్మశానవాటిక రూపు మార్చేందుకు చర్యలు చేపడతామని పురపాలక సంఘం కమిషనర్ ఇ.శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం శ్మశానవాటికలో పేరుకుపోయిన పనికిరాని మొక్కల తొలగింపు పనులు పరిశీలించారు.

జూన్ నాటికి చండీ ఆలయ విస్తరణ పనులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: సుప్రసిద్ధ కటక్ చండీమాత ఆలయ విస్తరణ పనులు 2026 జూన్ నాటికి పూర్తిచేయాలని ధ్యేయంగా నిర్మాణాలు జరుగుతున్నాయని ప్రజాపనులు, న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ చెప్పారు. శనివారం శాసనసభలో సభ్యులడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ దేవాదాయశాఖ పరిధిలో 18 వేల ఆలయాలున్నాయన్నారు. ఇదివరకు నిర్వహణ ఖర్చుల కింద రూ.5 కోట్లు చెల్లించగా, ఇప్పుడీ మొత్తం రూ.7.50 కోట్లకు పెంచామన్నారు.

పక్కకు వెళ్తే ప్రమాదమే..!

పాతపట్నం- టెక్కలి ప్రధాన రహదారి నుంచి సింగుపురం గ్రామానికి వెళ్లే మార్గంలో పొగడవల్లి గెడ్డపై వంతెన శిథిలావస్థకు చేరింది. రక్షణ గోడలు సైతం కూలిపోయాయి. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు తీసుకోవాలని కోరుతున్నారు. సమస్యను పంచాయతీరాజ్ శాఖ జేఈ ప్రసాద్ వద్ద ప్రస్తావించగా.. నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని చెప్పారు. – న్యూస్‌టుడే, పాతపట్నం

చేప పిల్లల పెంపకం.. ఉపాధి మార్గం!

మత్స్య శాఖ ప్రత్యేక కార్యాచరణ

న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపడేలా కూటమి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. చేప పిల్లల పెంపకం కేంద్రాలకు పూర్వ వైభవం తీసుకురావడానికి కార్యాచరణ చేపట్టింది. గత మూడేళ్లలో జిల్లాలో మూడు లక్షల పిల్లలు పెంచగా ప్రస్తుతం 10.5 లక్షల పిల్లలు పెంచి వాటిని చెరువులు, జలాశయాల్లో వదలడానికి మత్స్య శాఖ జిల్లా అధికారులు ప్రణాళిక రూపొందించారు.

ఇచ్ఛాపురం వద్ద చేప పిల్లల్ని పెంచుతున్న కుండీలు

రెండు చోట్ల కేంద్రాల నిర్వహణ

● ఈ ఏడాది శ్రీకాకుళం నగరం, ఇచ్ఛాపురంలో చేప పిల్లల పెంపకం కేంద్రాలను మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.
● శ్రీకాకుళంలోని పెంపకం కేంద్రంలో 50 లక్షల స్పాన్‌లు వేయగా 80 నుంచి 90 ఎంఎం పరిమాణం కలిగిన 8.5 లక్షల పిల్లలు ఉత్పత్తి అయ్యాయి.
● ఇచ్ఛాపురంలో 10 లక్షల స్పాన్‌లు వేయగా ఇప్పటికి 2 లక్షల పిల్లలు ఉత్పత్తి అయ్యాయి.
● శ్రీకాకుళంలో పెరిగిన పిల్లల్ని హిరమండలంలోని వంశధార జలాశయంలో వదలడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

● ఇక్కడ 24 సిమెంటు నర్సరీల్లో పిల్లల్ని పెంచుతున్నారు.

● ఇచ్ఛాపురంలో పెరిగిన చేప పిల్లల్ని గిరిజన ప్రాంతాల్లోని మత్స్యకార సొసైటీలకు ఇవ్వాలని నిర్ణయించారు.
● స్వర్ణాంధ్ర లక్ష్యానికి అనుగుణంగా జిల్లాలో నాణ్యమైన చేప పిల్లలు ఉత్పత్తి చేయాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు.
● గతంతో పోలిస్తే మూడు నాలుగు రెట్లు అదనంగా పెంచి చేపలు సాగు చేసేలా అధికారులు ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు.

మత్స్యకార సొసైటీలకు అందజేస్తాం..

జిల్లాలో ఎంపిక చేసిన రెండు చేప పిల్లల పెంపకం కేంద్రాల్లో బొచ్చె, రాగండి, ఎర్రమైల రకాలను పెంచాం. కొన్ని రోజుల్లో వంశధార జలాశయంలో 7 లక్షల పిల్లలు వదలాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మిగిలినవి మత్స్యకార సొసైటీలకు పంపిణీ చేసి చెరువుల్లో పెంచేలా పర్యవేక్షిస్తాం. మత్స్య సంపద ఉత్పత్తి పెరిగి మత్స్యకారులకు ఉపాధి పెరుగుతుంది.

– వై.సత్యనారాయణ, డీడీ, మత్స్య శాఖ, శ్రీకాకుళం

2 రోజులు.. 14,602 ఇళ్లు..

గృహసర్వేకు నెలాఖరుతో ముగియనున్న గడువు

న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు కూటమి సర్కారు కృషి చేస్తోంది. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆవాస్ యోజన ప్లస్ సర్వే గడువు ఈ నెలాఖరుతో ముగియనుంది. వివరాలు నమోదు చేసుకున్న లబ్ధిదారులకు మాత్రమే 2029 వరకు పక్కా ఇళ్లు మంజూరు చేయనున్నారు. దీనిపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా సర్వే లక్ష్యం పూర్తి కాలేదు.

● గతంలో నిర్వహించిన డిమాండ్ సర్వేలో పేరు లేకపోయినా అర్హులైనవారు ప్రధానమంత్రి ఆవాస్ యోజన ప్లస్ సర్వేలో పేర్లు నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది.
● సర్వే గురించి చాలా మందికి తెలియక వివరాల నమోదులో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.
● డిమాండ్ సర్వే జాబితాలో పేరు నమోదుకాకపోయినా.. స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోవాలనుకునే వారు సిబ్బందిని సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవచ్చు. 'అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తాం. అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి' అని గృహనిర్మాణ సంస్థ పీడీ డి.రమాకాంత్ తెలిపారు.

జిల్లావ్యాప్తంగా ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన ప్లస్ పథకంలో భాగంగా 52,949 ఇళ్లు నిర్మించాలని గృహనిర్మాణసంస్థ సిబ్బంది లక్ష్యం పెట్టుకున్నారు. ఆ మేరకు 70.6 శాతం ఇళ్లకు సంబంధించి క్షేత్రస్థాయిలో సర్వే పూర్తి చేశారు. ఇందుకు 946 మంది సర్వేయర్లను నియమించారు. వీరంతా నెల రోజులుగా ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారుల స్థలంలో చిత్రాలు తీసి, ఆన్‌లైన్‌లో ధ్రువపత్రాలు అప్‌లోడ్ చేస్తున్నారు. ఇప్పటి వరకు 38,347 ఇళ్లకు సంబంధించిన వివరాలు యాప్‌లో నమోదు చేశారు.

ఇదీ పరిస్థితి..

నియోజకవర్గం	లక్ష్యం	సర్వే జరగాల్సిన ఇళ్లు
ఎచ్చెర్ల	9,190	2,929
నరసన్నపేట	8,724	2,490
పాతపట్నం	6,977	1,669
ఆమదాలవలస	6,775	460
పలాస	6,287	2,268
ఇచ్ఛాపురం	6,150	3,632
టెక్కలి	5,809	1,034
శ్రీకాకుళం	3,057	120

దివంగత ఉపాధ్యాయుడికి సంతాపం

హరిపురం (మందస), న్యూస్‌టుడే: దివంగత విశ్రాంత ఉపాధ్యాయుడు ఎరుకోల సోమేశ్వరరావు ఉదార స్వభావి అని, దాన గుణంతో ప్రజల మనసులు గెలిచారని మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ అన్నారు. హరిపురంలో శనివారం నిర్వహించిన సోమేశ్వరరావు సంతాప సభలో శివాజీ పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విశ్రాంత ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ముక్కు మూసుకోవాల్సిందే..

ఇచ్ఛాపురం మండలం కేదారిపురం సమీప ప్రధాన రహదారిలో చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. ముచ్చింద్ర నుంచి ఒడిశా పితాతోలి, చికిటి తదితర ప్రాంతాలకు ఇదే ప్రధాన మార్గం కావడంతో వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. ఇళ్ల నుంచి సేకరించిన చెత్త, ఇతర వ్యర్థాలు ఇలా రహదారి పక్కనే పడేస్తుండటంతో దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి పార్థసారథి వద్ద ప్రస్తావించగా పరిశీలించి సమస్య పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

పలకలు సరిచేయండి..

ఇచ్ఛాపురం పుర పరిధి కస్పా కొయ్యవీధి, జాలారివీధి, బొబ్బిలివీధి, మంచాలవీధులను నీలకంఠేశ్వర వీధితో కలిపే మార్గంలో కల్వర్టు ప్రమాదకరంగా ఉంది. దీనిపై పలకలు సక్రమంగా లేకపోవడంతో రాత్రి సమయంలో ప్రమాదాలు బారిన పడుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. సమస్యను పరిశీలించి చర్యలు తీసుకుంటామని పుర ఏఈ ఐ.కిశోర్ తెలిపారు. –న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

అసంపూర్తిగా వదిలేశారు..

కంచిలి మండల పరిధి పోలేరులో రైతు సేవా కేంద్రం నిర్మాణ పనులు మధ్యలో నిలిపివేయడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. సచివాలయ భవనం సైతం అందుబాటులోకి రాకపోవడంతో ఇరుకు, అద్దె గదుల్లో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. అధికారులు స్పందించి పనులు పూర్తిచేయాలని కోరుతున్నారు. ఈ విషయం పీఆర్ ఏఈ ప్రవీణ్ వద్ద ప్రస్తావించగా గుత్తేదారుకు బిల్లులు చెల్లింపులో జాప్యంతో నిర్మాణం ఆగిందని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

రాకపోకలకు ఆటంకం

ఇచ్ఛాపురం మండలం బెనుగాని పేట నుంచి బాలకృష్ణాపురం డెప్పూరు, మండపల్లి తదితర గ్రామాలకు వెళ్లే మార్గంలో ఇరువైపులా పనికిరాని మొక్కలు, ముళ్లపొదలు పెరగడంతో వాహనదారులకు అవస్థలు తప్పడం లేదు. రాత్రి సమయంలో రాకపోకలకు ఆటంకం కలుగుతోందని వాపోతున్నారు. అధికారులు స్పందించి ముళ్లపొదలు తొలగించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ రాజ్ జేఈ ధనంజయరావు వద్ద ప్రస్తావించగా త్వరలోనే సమస్య పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

సీపీఐ శతాబ్ది ఉత్సవాలకు తరలిరండి

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: సీపీఐ స్థాపించి వంద ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఖమ్మంలో వచ్చే ఏడాది జనవరి 18న జరిగే ఉత్సవాలకు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం ఇచ్ఛాపురంలో పర్యటించి, కర్షక, కార్మికవర్గాలకు ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాలిన నారాయణస్వామి, పి.ఆరేలమ్మ, బొత్స సంతోష్, జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెంకటరమణ

తండ్రి అనుకున్నది.. తనయ సాధిస్తోంది..!

న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

బరువులెత్తడం అంటే ఆయనకెంతో ఆసక్తి.. చదువుకునే వయసులో వివిధ పోటీల్లో బోలెడు పతకాలూ పొందారు.. పరిస్థితులు సహకరించకపోవడంతో ఉత్తమ క్రీడాకారుడిగా ఎదగాలన్న కల మాత్రం నెరవేరలేదు. నిరుత్సాహ పడకుండా కుమార్తెను వెయిట్ లిఫ్టింగ్ క్రీడలో ప్రోత్సహిస్తున్నారు. ఆమె విజయాల బాటలో దూసుకుపోతుంటే వెన్నంటే ఉండి నడిపిస్తూ ఆనందం పొందుతున్నారు. తండ్రి కళ్లలో సంతోషం చూసేందుకు ఆ బిడ్డ సైతం కఠోర సాధన చేస్తూ జాతీయస్థాయిలో సత్తా చాటుతోంది. ఈ యువ క్రీడాకారిణి గురించి తెలుసుకుందాం రండి...

వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో సత్తా చాటుతున్న వర్షిత

● ధర్మశాలలోని సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హిమాచల్ ప్రదేశ్‌లో ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన అఖిల భారత మహిళల వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో రజత పతకం సాధించింది.
● మార్చిలో బిహార్ వేదికగా జరిగిన ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో ప్రథమ స్థానం సాధించి స్వర్ణ పతకం పొందింది.
● 2024లో సబ్ జూనియర్ విభాగంలో పసిడి, జూనియర్ విభాగంలో కాంస్య పతకాలతో పాటు అనేక సార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపింది.
● కామన్వెల్త్, ఏషియన్, ఒలింపిక్ పోటీల్లో దేశం తరఫున ప్రాతినిధ్యం వహించడమే తన లక్ష్యమని వర్షిత చెబుతోంది.

శ్రీకాకుళం గ్రామీణ మండలం అంపోలు పంచాయతీలోని ఆడవరం గ్రామానికి చెందిన గుజ్జల వర్షిత డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. చదువును నిర్లక్ష్యం చేయకుండా పరీక్షల్లో 90 శాతానికిపైగా మార్కులు సాధిస్తూనే.. మరో వైపు వెయిట్ లిఫ్టింగ్ క్రీడలో రాణిస్తోంది. తల్లిదండ్రులు రమణమ్మ, హిమగిరి వ్యవసాయ పనులు చేసుకుంటూ కుమారుడు, కుమార్తెను చదివిస్తున్నారు. తండ్రి హిమగిరి వర్షితను చిన్నతనం నుంచి ఆటల్లో ప్రోత్సహించేవారు. తనకెంతో ఇష్టమైన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో బిడ్డ రాణించేలా సహకారం అందిస్తున్నారు. ఆ తోడ్పాటుతోనే వర్షిత పాఠశాల, కళాశాలల స్థాయిల్లో జాతీయ, రాష్ట్రస్థాయిలో పోటీల్లో పాల్గొని పతకాలు కైవసం చేసుకుంది. రెండు రోజుల కిందట రాజస్థాన్‌లోని బికనీర్‌లో జరిగిన ఖేల్ ఇండియా పోటీల్లో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయం తరఫున పాల్గొని కాంస్య పతకం గెలుపొందింది.

రైతుల సమస్యలపై 'ఆప్' ధర్నా

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా గోపాలపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ఆప్ గంజాం జిల్లా ఆధ్వర్యంలో శనివారం ఆందోళన చేపట్టారు. స్థానిక హిల్‌పట్నాలో నెహ్రూ పార్కు సమీపంలోని సహకార శాఖ, సహకార సమితుల సహాయ రిజిస్ట్రార్ (ఏఆర్‌సీఎస్) కార్యాలయం బయట మధ్యాహ్నం నేతలు సుభాష్‌చంద్ర రౌత్, ఆదిత్యనారాయణ రథ్, నీలకంఠ రెడ్డి తదితరులు ధర్నా చేపట్టారు. అనంతరం గంజాం పాలనాధికారి పేరిట వివిధ డిమాండ్లతో ఓ వినతిపత్రాన్ని ఏఆర్‌సీఎస్ కార్యాలయం అధికారులకు అందజేశారు.

ఏఆర్‌సీఎస్ కార్యాలయం బయట ధర్నాచేస్తున్న ఆప్ నాయకులు, కార్యకర్తలు

రైతును రాజు చేయడమే కూటమి లక్ష్యం

హరిపురం (మందస), న్యూస్‌టుడే : రైతును రాజు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, లాభసాటి పంటలు పండించడానికి ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మందస మండలం కొండలోగాంలో శనివారం 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను తెలియజేశారు.

(c) eenadu

ఈనాడు తమిళనాడు

ఆదివారం నవంబరు 30, 2025 5

ప్రజలు తమ వస్తువులు, జీవాలను సురక్షిత ప్రాంతానికి తీసుకెళ్తున్న దృశ్యం

నాగపట్టిణంలో భారీ వర్షం

ప్యారిస్, న్యూస్‌టుడే: దిత్వా తుపాను నాగపట్టిణం జిల్లా వేదారణ్యం నుంచి ఆగ్నేయంగా 110 కి.మీ దూరంలో నెలకొందని, ఆదివారం భారీవర్షాలతో పాటు గంటకు 80 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ పరిశోధన కేంద్రం తెలిపింది. ఈ విషయమై విడుదల చేసిన ప్రకటనలో.. శ్రీలంక సముద్రతీరం, దీనిని ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన దిత్వా తుపాను వేగం గంటకు 10 కి.మీ పెరిగి ఉత్తర, వాయువ్య దిశలో పయనిస్తోంది. 30న ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్ సముద్రతీరాల వద్ద నైరుతి బంగాళాఖాతం చేరుకుంటుంది. శ్రీలంక(యాళ్పాణం) తూర్పున 80 కి.మీ, వేదారణ్యం నుంచి ఆగ్నేయంగా 110 కి.మీ, పుదుచ్చేరికి ఆగ్నేయంగా 250 కి.మీ, ఇది చెన్నైకు ఆగ్నేయంగా 350 కి.మీ దూరంలో నెలకొంది. ఉత్తర వాయువ్య దిశలో పయనిస్తూ ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి సముద్రతీరాల నుంచి శనివారం అర్ధరాత్రి 60 కి.మీ, ఆదివారం తెల్లవారుజామున 50 కి.మీ, సాయంత్రానికి 25 కి.మీ దూరంలో కేంద్రీకృతమయ్యే అవకాశం ఉంది.

● ఆదివారం ఉత్తర తమిళనాడులో అనేక చోట్ల, దక్షిణ తమిళనాడులో ఒకటి రెండు చోట్ల, పుదుచ్చేరి, కారైక్కల్‌లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. దక్షిణ తమిళనాడు సముద్రతీర జిల్లాలు, డెల్టా జిల్లాలు, కారైక్కల్‌లో గంటకు 55 నుంచి 65 కి.మీ వేగంతో గాలులు వీస్తాయి. తిరువళ్లూరు, రాణిపేట జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షం, ఒకటి రెండు చోట్ల అత్యంత భారీవర్షం కురిసే అవకాశం ఉంది. చెన్నై, కాంచీపురం, చెంగల్పట్టు, విళుపురం, తిరువణ్ణామలై, వేలూర్, తిరుప్పత్తూర్, కృష్ణగిరి, ధర్మపురి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షం, సేలం, కళ్లకురిచ్చి, కడలూరు, పుదుచ్చేరిలోనూ భారీవర్షానికి అవకాశం ఉంది.

24 గంటల్లో వర్షపాతం (సెం.మీలలో)

నాగపట్టిణం జిల్లాలో	
కొడియక్కరై	25
వేదారణ్యం	19
వేళాంగణ్ణి	13
తిరుపూండి, నాగపట్టిణం	12
తలైజ్ఞాయిరు	11
పాంబన్ (రామనాథపురం జిల్లా)	10
కారైక్కల్	10

నేటి సాయంత్రం చెన్నై సమీపానికి తుపాను..

ఆదివారం సాయంత్రం చెన్నై సమీపంలో దిత్వా తుపాను నైరుతి బంగాళాఖాతం చేరుకుంటుందని వాతావరణ పరిశోధన కేంద్రం దక్షిణ జోన్ హెడ్ అముద తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. తుపాను కారణంగా సముద్రతీర జిల్లాల్లో భారీవర్షం కొనసాగుతోందన్నారు. ఆదివారం సాయంత్రం నుంచి తుపాను బలహీనపడే అవకాశం ఉందన్నారు. సముద్రతీర ప్రాంతాల్లో దిత్వా తుపాను కేంద్రీకృతమయ్యే అవకాశం ఉంటుందని, డిసెంబరు 1 నుంచి వర్షం క్రమంగా తగ్గుతుందని, తిరువళ్లూరులో మాత్రమే డిసెంబరు 1న భారీ వర్షం కురుస్తుందన్నారు. తుపాను చెన్నైకి సమీపించే సమయంలో వాయుగుండంగా బలహీనపడుతుందని ముందు అంచనా వేశారని, తుపానుగానే వస్తుందని తెలిపారు.

5వ నెంబరు ప్రమాద హెచ్చరిక..

నాగపట్టిణం, కారైక్కల్ ఓడ రేవులకు 5వ నెంబరు ప్రమాద హెచ్చరిక, చెన్నై, ఎన్నూర్, కాట్టుప్పళ్లి, కడలూరు, నాగపట్టినం, పుదుచ్చేరి, కారైక్కల్ తదితర తొమ్మిది ఓడరేవులకు నాలుగో నెంబరు ప్రమాద హెచ్చరికలు జారీచేశారు.

చెన్నైలో తీరాన నిలిపి ఉంచిన పడవలు

● రామనాథపురం జిల్లా రామేశ్వరంలో ఈదురుగాలులతో కూడిన భారీవర్షం కురిసింది. రామేశ్వరం సమీపం గాంధీనగర్, తంగచ్చిమటం, మండపం తదితర ప్రాంతాల్లో నివాసాల్లోకి వాననీరు చేరింది. మూడు రోజులుగా కురుస్తున్న భారీవర్షాల కారణంగా ఇంట్లో ఉన్న వస్తువులు నీట మునిగిపోయినట్లు, ఇళ్లలోకి పాములు వస్తున్నాయని, ఆహారం, తాగేందుకు మంచి నీరు కూడా లభించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● తూత్తుకుడిలో [illegible] భారీవర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

గవర్నర్ వ్యవహారంపై పార్లమెంట్‌లో గళం విప్పుదాం

డీఎంకే ఎంపీల సమావేశంలో తీర్మానం

మాట్లాడుతున్న స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: బిల్లులను ఆమోదించే వ్యవహారంలో గవర్నర్‌కు గడువు విధించడంపై పార్లమెంట్‌లో గళం విప్పుదామంటూ డీఎంకే ఎంపీల సమావేశంలో తీర్మానించారు. డీఎంకే లోక్‌సభ, రాజ్యసభ ఎంపీల సమావేశం ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్ అధ్యక్షతన అన్నా అరివాలయంలో శనివారం జరిగింది. ఇందులో 12 తీర్మానాలు చేశారు. రాష్ట్ర హక్కులను గౌరవించకుండా విధులను తమిళనాడును వంచిస్తున్న, రైల్వే ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండా రాష్ట్రాన్ని నిరాకరిస్తున్న కేంద్రంలోని భాజపా ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ, ప్రధాని జోక్యం చేసుకుని కోయంబత్తూర్, మదురై మెట్రోరైలు ప్రాజెక్టులను అనుమతించాలని, కోయంబత్తూర్, మదురై విమానాశ్రయాల విస్తరణ, ధాన్యంసేకరణ తేమశాతాన్ని 17నుంచి 22శాతానికి పెంచాలని, విద్యాశాఖలో కాషాయాన్ని రుద్దడాన్ని మానుకుని రాష్ట్రానికి అందించాల్సిన రూ.3,548.22 కోట్ల సమగ్ర శిక్ష నిధిని వెంటనే మంజూరు చేయాలని, శ్రీలంక సముద్రజలాల్లోకి చొరబడిన అభియోగంపై అరెస్టు చేసిన తమిళ జాలర్లను, పడవలను విడిపించి దానికి శాశ్వత పరిష్కారం అవసరమని, ఉపాధి హామీ నిధులను వెంటనే తమిళనాడుకు అందించాలని కోరుతూ తీర్మానాలు చేశారు. సమావేశంలో పార్టీ ప్రధానకార్యదర్శి దురైమురుగన్, కోశాధికారి టీఆర్ బాలు, ముఖ్య కార్యదర్శి కేఎన్ నెహ్రూ, ఎంపీలు తిరుచ్చి శివ, కనిమొళి, ఎ.రాజా, ఎన్.ఆర్.ఇళంగో, దయానిధి మారన్, విల్సన్, తమిళచ్చి తంగపాండియన్, గిరిరాజన్, డాక్టర్ కనిమొళి సోము తదితరులు పాల్గొన్నారు.

అన్బుమణి రాజకీయ జీవితం ముగిసింది

మాట్లాడుతున్న రామదాసు

వేళచ్చేరి, న్యూస్‌టుడే: అన్బుమణి రాజకీయ జీవితం ముగిసిందని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాసు తెలిపారు. కడలూర్ జిల్లా పీఎంకే సమావేశం శనివారం కడలూర్‌లో నిర్వహించారు. రామదాసు మాట్లాడుతూ 10.5 శాతం అంతర్గత రిజర్వేషన్ కోసం పార్టీలో అందరూ పోరాడుతున్నారని గుర్తుచేశారు. తనకు ఓ కుమారుడు ఉన్నాడని, తన ప్రాణాలు తప్పి అన్నీ లాక్కున్నాడని ఆరోపించారు. 46 ఏళ్లుగా 96 వేల గ్రామాలకు వెళ్లి తమ సామాజిక ప్రజలను కలిసి దళితులారిగా పార్టీని బలోపేతం చేశానని, ఇప్పుడు దానిని అన్బుమణి లాక్కోవాలని ప్రయత్నిస్తున్నాడని, అది సాధ్యం కాదన్నారు.

మీ పెంపుడు జంతువులకు లైసెన్సు తీసుకున్నారా?

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై నివాసులారా.. కుక్క, పిల్లి వంటి మీ పెంపుడు జంతువులకు లైసెన్సు తీసుకున్నారా? లేకుంటే జరిమానా చెల్లించాల్సిందే. పెంపుడు జంతువుల పెంపకాన్ని క్రమబద్ధీకరించడానికి 2023 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ ద్వారా లైసెన్సు పొందే విధానాన్ని అమలు చేసింది. చెన్నై మహానగర పాలకసంస్థ(జీసీసీ) వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ సేవల విభాగంలో పెంపుడు జంతువుల లైసెన్సును ఎంచుకుని యజమాని ఖాతా రూపొందించాలి. పెంపుడు జంతువు వివరాలు, యజమాని వ్యక్తిగత సమాచారాన్ని పొందుపరచాలి. లైసెన్సు కోసం రూ.50 రుసుమును ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలి. పెంపుడు జంతువుకు మైక్రోచిప్, రేబిస్ వ్యాక్సినేషన్ చేయించిన ధ్రువపత్రం వంటి అవసరమైన పత్రాలు సమర్పించాలి. పిల్లులకు మైక్రోచిప్ అమర్చడం తప్పనిసరి కాదు. ఈ ప్రక్రియ ముగిసిన తర్వాత లైసెన్సు మంజూరు చేస్తారు. లైసెన్సు లేకుండా పెంపుడు జంతువులను కలిగి ఉంటే రూ.5వేలు జరిమానా విధిస్తోంది. లైసెన్సు పొందేందుకు దరఖాస్తుకు గడువును ప్రస్తుతం ఈనెల 23వ తేదీ నుంచి డిసెంబరు 7 వరకు పొడిగించింది.

సినిమా కల వదిలి సమాజ సేవకు నడిచి..

- అణగారిన వర్గాల పిల్లల శ్రేయస్సుకు కృషి
- గిరిజన మహిళలకు ఉపాధి కల్పిస్తున్న ప్రేమా రేవతి

సంచార, గిరిజన వర్గాల పిల్లల అభివృద్ధికి పాటుపడుతోంది నాగపట్నం జిల్లా సిక్కలై సమీపం కీళక్కరై ప్రాంతంలో ఉన్న వానవిల్ ప్రాథమిక పాఠశాల. పాఠశాల వ్యవస్థాపకురాలు ప్రేమా రేవతి అణగారిన వర్గాల పిల్లలకు మంచి విద్య అందించేందుకు తనను తాను అంకితం చేసుకున్నారు. ప్రేమా రేవతి సేవా ప్రయాణం గురించి ఆమె మాటల్లోనే తెలుసుకుందాం..

- న్యూస్‌టుడే, ఆర్కేనగర్

చిన్నారి మరణం కలచివేసింది

చెన్నైలో ఐదేళ్లపాటు కొన్ని మీడియా సంస్థలలో పనిచేసి తర్వాత సినీ దర్శకుడు గౌతమ్ మేనన్ వద్ద పలు సినిమాలకు అసోసియేట్ డైరెక్టర్‌గా నాలుగేళ్లు పనిచేశాను. సమంత తమిళంలో నటించిన 'నీ దానే ఎన్ పొన్ వసంతం' సినిమాలోని టీచర్ పాత్ర నన్ను ఆదర్శంగా తీసుకొని గౌతమ్ మేనన్ కొంత సమాచారం అడిగి తెలుసుకున్నారు. 2004లో సంభవించిన సునామిలో నాగపట్నం ప్రాంతం అతలాకుతలమైందని స్నేహితులు చెప్పడంతో అక్కడికి వెళ్లిపోయాను. స్నేహితులతో కలిసి వాలంటీర్‌గా సహాయ చర్యల్లో పాల్గొన్నాను. ఒకరోజు టీ దుకాణంలో కూర్చొని ఉండగా అక్కడికి లక్ష్మి అనే చిన్నారి భిక్షమెత్తుకుంటూ వచ్చింది. చిన్నారి ఎముకల గూడులా బక్కచిక్కి ఉండడాన్ని చూసి చలించిపోయాను. ఆమెతో మాట్లాడటానికి ప్రయత్నించగా భయంతో పారిపోయింది. తన వెనుకనే వెళ్లాను. తన వాళ్లు ఓ పార్కులో గుడిసె వేసుకొని ఉండటాన్ని చూశా.

● వాళ్లతో మాట్లాడగా.. తాము గిరిజనులమని, సునామితో తమకేం నష్టం జరగలేదని చెప్పి సునామి శిబిరం నుంచి వెళ్లగొట్టారని వాపోయారు. వారికి పలురకాలుగా సాయం అందించాను. ఈలోగా పోషకాహార లోపంతో చిన్నారి లక్ష్మి చనిపోయింది. ఆ మరణం నన్నెంతగానో బాధించింది. అక్కడున్న మిగిలిన పిల్లల్ని అయినా కాపాడాలనుకున్నా.

వానవిల్ స్కూల్ వ్యవస్థాపకురాలు ప్రేమా రేవతి

విప్రో సంస్థ సహకారంతో..

పోషకాహారం అందించడంతోపాటు వారికి విద్య అందించడం ముఖ్యమని భావించి అందుకోసం ఏర్పాట్లు చేయడం ప్రారంభించాను. సునామి సహాయక చర్యల్లో పాల్గొన్నప్పుడు విప్రో సంస్థతో సంబంధాలు పెరిగాయి. పిల్లల కోసం ఓ పాఠశాల ఏర్పాటు చేయాలనుకున్నాను. అందుకు ఆ సంస్థ ద్వారా భూమి దీర్ఘకాలిక లీజుకు దక్కింది. 2005లో ఆరుగురు పిల్లలతో 'వానవిల్ బోర్డింగ్ స్కూల్' ప్రారంభించాను. 2007లో అదే సంస్థ పాఠశాల నిర్మాణానికి సాయపడింది.

అమ్మ నగలు తాకట్టు పెట్టి..

మొదట్లో చిన్నారులకు ఆహారం, దుస్తులు ఇవ్వడానికి చాలా కష్టపడ్డాను. అప్పుడే అమ్మ తన నగలను తాకట్టు పెట్టి డబ్బులు ఇచ్చింది. టీచర్, వంటమనిషి అన్నీ నేనే. తొమ్మిదేళ్ల తర్వాత 2013లో వానవిల్ స్కూల్‌లో చదివిన ఓ అమ్మాయి తొలిసారిగా కళాశాలలో చేరింది. ఆమె పేరు కూడా లక్ష్మినే. ఆదియన్, సంచార, గిరిజనులు, ఇరుళర్ వర్గాలకు చెందిన పిల్లలు మా పాఠశాలలో చదువుతున్నారు. వేరే వర్గానికి చెందినవారు కొందరున్నారు. అక్కడే పోషకాహారంతో సాయంత్రం పూట పాఠశాలను ప్రారంభించాము. ఇప్పుడు వానవిల్ నర్సరీ, ప్రాథమిక పాఠశాలలో 140మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇంకా వానవిల్ చిల్డ్రన్స్ హోమ్‌లో 40మంది పిల్లలున్నారు.

గర్భిణులు, పిల్లలకు పోషకాహారం

వానవిల్ స్కూల్ ద్వారా 'గోల్డెన్ చిల్డ్రన్ ప్రాజెక్ట్‌'ను ప్రారంభించి 15 గ్రామాల్లోని 225 మంది గర్భిణులు, రెండేళ్లలోపు పిల్లల బరువు, ఎత్తును నెలవారీ పర్యవేక్షిస్తూ, వారికి పోషకాహారం అందిస్తున్నాం. సంచార, గిరిజన మహిళల కోసం స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా 250మంది మహిళలు చిన్న వ్యాపారాలు ప్రారంభించేలా ప్రోత్సహించాం. భిక్షాటన చేస్తున్న 130మంది గిరిజన పిల్లలను చదివించాం. విరాళాలతో ఈ పనులన్నీ చేస్తున్నాం.

తిరువణ్ణామలై అరుణాచలేశ్వరస్వామి ఆలయ కార్తిక దీపోత్సవాల సందర్భంగా శనివారం వెండి గజ వాహనంపై ఊరేగుతున్న చంద్రశేఖరస్వామి

63 నాయన్మారుల ఊరేగింపు

పుదుచ్చేరిలో విజయ్ రోడ్‌షోకు అనుమతి నిరాకరణ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: విజయ్ రోడ్‌షోకు పుదువైలో పోలీసులు అనుమతి నిరాకరించారు. డిసెంబరు 5న ఉదయం 9 నుంచి 5గంటల వరకు కలాపేట్టై నుంచి కన్నియాకోవిల్ వరకు విజయ్ రోడ్‌షో నిర్వహించాలని టీవీకే అధిష్ఠానం నిర్ణయించింది. అజంతా సిగ్నల్, ఉప్పలం, అరియాంగుప్పం, తవలకుప్పం తదితర ప్రాంతాల్లో ప్రసంగిస్తారని తెలిపి పుదుచ్చేరి పోలీసుశాఖకు వినతి అందించింది. విలుపురం, కడలూర్, తిరువణ్ణామలై జిల్లాల నుంచి జనం తరలివచ్చే ఆస్కారం ఉందని, కరూర్‌లాంటి తొక్కిసలాట ఘటనలు జరగకూడదని పోలీసులు అనుమతి నిరాకరించారు. భద్రతా సమస్యలు కారణంగా పేర్కొంటూ ఈ నిర్ణయం తీసుకున్నారు.

సనాతన ధర్మాన్ని నాశనం చేసేందుకు కుట్ర



ప్రసంగిస్తున్న గవర్నర్ ఆర్.ఎన్.రవి

చెన్నై, న్యూస్‌టుడే: భారతదేశ సనాతన ధర్మాన్ని నాశనం చేసేందుకు కుట్ర జరుగుతోందని, కుట్రదారులకు వ్యతిరేకంగా అప్రమత్తంగా ఉండటం అందరి ఉమ్మడి బాధ్యత అని గవర్నర్ ఆర్.ఎన్.రవి పిలుపునిచ్చారు. నగరంలోని శ్రీకృష్ణగాన సభలో జరిగిన నామ సంకీర్తన వేడుక-2025 రజతోత్సవాన్ని గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రారంభించారు. కర్ణాటక సంగీతంలో ఉత్తమ సేవలు అందిస్తున్న యజ్ఞరామ శర్మను 'సంకీర్తన కళానిధి', కడలూర్ భాగవతర్‌ను 'సంకీర్తన చూడామణి' పురస్కారాలతో గవర్నర్ సత్కరించారు. ఆయన ప్రసంగిస్తూ... నాయన్మార్లు, ఆళ్వార్లు, పలువురు సాధువుల ద్వారా రాష్ట్రంలో ఆధ్యాత్మిక ఉద్యమం వెల్లివెరిసిందన్నారు. వలసదారుల కంబంధహస్తాల్లో దేశం చిక్కుకున్నా మన ఐక్యతను సనాతన ధర్మం చాటిందని తెలిపారు.

పీతల పెంపకంతో చక్కటి ఆదాయం

■ యువ జాలరి కొత్తబాట

పీతను చూపుతున్న వినోద్‌కుమార్

మహాబలిపురం, న్యూస్‌టుడే: పీతల పెంపకంతో చక్కటి లాభాలు అందుకుంటున్నాడు ఓ యువ జాలరి. ఆ పీతలు విదేశాలకు ఎగమతి అవుతుండటం విశేషం. చెంగల్పట్టు జిల్లా కల్పాక్కం సమీపంలోని కడలూర్ కుప్పం జాలర్ల గ్రామం. ఇక్కడి మత్స్యకారులు బంగాళాఖాతంలో చేపల వేటకు వెళ్లి జీవనం సాగిస్తున్నారు. గ్రామానికి చెందిన వినోద్‌కుమార్ అనే యువ జాలరి పాఠశాల విద్య ముగించిన తర్వాత తండ్రితో కలిసి చేపలవేటకు వెళ్లేవాడు. తగినంత ఆదాయం లేకపోవడంతో వ్యాపారం చేయాలని నిర్ణయించుకున్నాడు. పీతల పెంపకాన్ని ఎంచుకున్నాడు. నాలుగేళ్ల కిందట తీరానికి సమీపంలో కృత్రిమంగా గుంత తవ్వి పెట్టెలు ఏర్పాటు చేసి వాటిలో సముద్రంలో లభించే నీటి పీతలు వేశాడు. చిన్నసైజు చేపలను ఆహారంగా వేసి పీతలు 2 నుంచి 3 కిలోల బరువు వచ్చేవరకు పెంచుతూ వచ్చాడు. సింగపూర్, మలేషియా, థాయ్‌లాండ్ తదితర దేశాలకు పీతలు ఎగుమతి చేసే సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుని నెలకు రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు ఆదాయం పొందుతున్నాడు. వినోద్ మాట్లాడుతూ 'సాగరంలో దొరికే నీటి పీతలకు సరైన ఆహారం అందిస్తే తక్కువ సమయంలోనే బరువు పెరుగుతాయి. వలలో కేవలం నీరు మాత్రమే ఉండే పీతలు చిక్కితే జాలర్లు పక్కనే పడేస్తుంటారు. వాటిని తీసుకొచ్చి ఉదయం, సాయంత్రం వేళల్లో చేపలను ఆహారంగా వేసి పెంచుతాను. ఒక్కో పీత 750 గ్రాముల నుంచి 3 కిలోల వరకు పెరుగుతుంది. ఎగుమతి సంస్థలు కిలో రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకు కొనుగోలు చేస్తారు. నెలకు 50 నుంచి 100 కిలోల వరకు ఎగుమతి చేస్తుంటామన్నారు.

సెంగోట్టైయన్ నిర్ణయం సరైనదేనా?

ఆసక్తి రేపుతున్న రాష్ట్ర రాజకీయాలు

అన్నాడీఎంకే నుంచి బహిష్కరణకు గురైన సెంగోట్టైయన్ గురువారం విజయ్ సమక్షంలో తమిళగ వెట్రి కళగం(టీవీకే)లో చేరిన సంగతి తెలిసిందే. సెంగోట్టైయన్ నిర్ణయం అన్నాడీఎంకేపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే విషయమై రాష్ట్రంలో జోరుగా చర్చలు సాగుతున్నాయి. ఆ పార్టీకి నష్టమేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కొంగు మండలం అన్నాడీఎంకే కంచుకోటగా ఉంది. అలాంటిచోట బలమైన నేతగా పేరున్న సెంథిల్ బాలాజీ డీఎంకేలో చేరినప్పుడే అన్నాడీఎంకే ప్రాభవం తగ్గటం ప్రారంభించిందనే చెప్పాలి. ప్రస్తుతం అదే ప్రాంతానికి చెందిన మరో కీలకనేత సెంగోట్టైయన్ టీవీకేలో చేరటం అన్నాడీఎంకేకు తీవ్ర నష్టమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. **- న్యూస్‌టుడే, సైదాపేట**

టీవీకేతో పొత్తుకు మూసుకున్న దారులు

మొదటి నుంచే విజయ్ కేంద్రంలోని భాజపా ప్రభుత్వాన్ని, రాష్ట్రంలోని అధికార పార్టీని విమర్శిస్తున్నారు.

అన్నాడీఎంకేను పెద్దగా విమర్శించలేదు. ఎన్డీయే నుంచి అన్నాడీఎంకే బయటికొస్తే టీవీకేతో కూటమి ఏర్పాటయ్యే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. సెంగోట్టైయన్ టీవీకేలో చేరడంతో ఈ అవకాశాలకు దారులు మూసుకుపోయినట్లే అయింది. ఎడప్పాడి పళనిసామి ఒంటెద్దు పోకడ నిర్ణయాలతో అన్నాడీఎంకే ప్రమాదంలో పడుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

ఈపీఎస్‌పై భాజపా పెద్దల అసంతృప్తి

ఈపీఎస్‌పై భాజపా పెద్దలు కూడా అసంతృప్తిలో ఉన్నట్లు సమాచారం. అన్నాడీఎంకే నుంచి తొలగించినప్పుడే సెంగోట్టైయన్ డీఎంకే లేదా టీవీకేలో చేరుతారని అందరూ భావించారు. సెంగోట్టైయన్ రహస్యంగా దిల్లీ వెళ్లి అమిత్‌షాను కలిశారు. పళనిసామిని సంప్రదించిన భాజపా అధిష్ఠానం విడిపోయిన వారిని కలుపుకెళ్లాలని ఆయనకు సూచించింది. ఈపీఎస్ అందుకు అంగీకరించకపోవడంతో సెంగోట్టైయన్ వేరే పార్టీకి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఓపీఎస్, టీటీవీ ఎటువైపు..?

డిసెంబరు 15న ముఖ్యమైన నిర్ణయం తీసుకోనున్నట్లు మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం చెప్పిన సంగతి తెలిసిందే. మరోవైపు విజయ్‌కు మద్దతుగా ఏఎంఎంకే ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్ మాట్లాడుతున్నారు. వారిద్దరి కార్యాచరణ ఎలా ఉంటుందనేది ప్రస్తుతం ఆసక్తి రేపుతోంది.

ఆగని పయనం.. వలస జీవనం

■ తరలివస్తున్న శ్రీలంక తమిళులు



పునరావాస శిబిరాల్లోని నివాసాలు

చెన్నై, న్యూస్‌టుడే: శ్రీలంక తమిళుల్లో కొందరు కుటుంబ సమేతంగా అక్రమంగా సముద్రమార్గంగా రాష్ట్రానికి చేరుకుంటున్నారు. వారికి శరణార్థుల పునరావాస శిబిరాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రయం కల్పించి సంక్షేమ సహాయాలు అందేలా చూస్తోంది. శ్రీలంక తమిళులు అక్రమ వలసదారులుగా రాష్ట్రానికి ఎందుకొస్తున్నారో తెలుసుకుందాం.

కొని తినలేక..

శ్రీలంకలో 2021వ ఏడాది ఆర్థిక సంక్షోభం విశ్వరూపం దాల్చి నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలనంటాయి. కోడి గుడ్డు ధర రూ.35, లీటరు పాలు రూ.1,195, కిలో పాలపొడి రూ.1,945, వంటగ్యాస్ సిలిండర్ రూ.2,657 పలికాయి. ఇది సామాన్యులను బెంబేలెత్తించింది. పసిపిల్లల ఆకలి కూడా తీర్చలేని స్థితిలో ఆ దేశంలోని తమిళులు పలువురు వలస మార్గం ఎంచుకున్నారు. ఆస్తులను సైతం అమ్ముకుని సముద్ర మార్గంలో బోటు ద్వారా అక్రమంగా తమిళనాడుకు పయనమయ్యారు. శ్రీలంకలోని తలైమన్నార్ నుంచి తమిళనాడులోని రామేశ్వరానికి సుమారు 55 కి.మీ దూరం ఉంటుంది. పడవల్లో 3, 4 గంటల్లో చేరుకోవచ్చు. అర్ధరాత్రి సమయంలో పలువురు నాటు పడవల్లో రాష్ట్రానికి చేరుకుంటున్నారు.

శిబిరాల్లో పునరావాసం

శరణార్థులుగా శ్రీలంక నుంచి వచ్చిన తమిళులను మండపంలోని బ్రిటిష్ హయాం నాటి శిబిరాల్లో ఉంచి వారి వివరాలను నిర్ధారించిన తర్వాత రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉన్న తాత్కాలిక శిబిరాలకు తరలిస్తున్నారు. ఆర్థిక స్థోమత ఉంటే పోలీసుశాఖ అనుమతితో శిబిరానికి వెలుపల నివస్తున్నారు. నిర్ణీత కాలానికి ఒకసారి పోలీసుస్టేషన్ లేదా జిల్లా యంత్రాంగం వద్ద అనుమతి పునరుద్ధరించుకోవాలి. శిబిరాల్లోని నివాసాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్తు వసతిని కల్పించింది. వారికి రూ.వెయ్యి వరకు నెల భత్యం, ఉచితంగా రేషన్ బియ్యం, రాయితీతో ఇతర రేషన్ సరకులను, కో-ఆప్టెక్స్ ద్వారా ఉచితంగా దుస్తులు అందిస్తోంది. విద్యార్థులు 12వ తరగతి వరకు ఉచితంగా చదువుకోవచ్చు. గతంలో వృత్తివిద్య కోర్సుల్లో ప్రవేశానికి ప్రత్యేక కోటా ఉన్నా తర్వాత మద్రాసు హైకోర్టు ఆదేశాలతో రద్దయింది. 1983 నుంచి 2010 వరకు సుమారు 3.03లక్షల మంది శ్రీలంక తమిళులు శరణార్థులుగా రాష్ట్రానికి వచ్చినట్లు తమిళనాడు పునరావాసశాఖ కార్యాలయం గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఎల్టీటీఈ చీఫ్ ప్రభాకరన్ మృతితో శ్రీలంకలో అంతర్యుద్ధం సమసిపోయి సహజ వాతావరణం నెలకొనడంతో శరణార్థుల్లో పలువురు స్వదేశానికి తిరిగి వెళ్లారు.

మండపం చేరుకున్న వలసదారులు (పాత చిత్రం)

పునరావాస శిబిరాలు

రాష్ట్రంలోని సుమారు 110 పునరావాస శిబిరాల్లో సుమారు 20వేల కుటుంబాలకు చెందిన 65వేల మంది, శిబిరాలకు వెలుపల సుమారు 35వేల మంది నివసిస్తున్నారు. చెన్నై సమీపాన గుమ్మిడిపూండి, పుళల్, ఈరోడులోని భవానీసాగర్, తిరుచ్చిలోని కొట్టపట్టు శిబిరాలు పెద్దవి. ఇక్కడ 500 నుంచి 1500 కుటుంబాలు వరకు ఉన్నాయి. పునరావాస శిబిరాల్లోని నివాసాలు 10 అడుగుల పొడవు, 10 అడుగుల వెడల్పుతోనే ఉంటాయి. శిబిరాల్లోని నివాసాల్లో చాలావరకు దెబ్బతినడంతో పునరుద్ధరించే, పునర్నిర్మించే పనులను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. 2023వ ఏడాది రూ.79.70 కోట్ల వ్యయంతో 13 జిల్లాల్లో నిర్మించిన 1,591 నివాసాలను, గత నెలలో విరుదునగర్, తిరువణ్ణామలై, తూత్తుకుడి, శివగంగై జిల్లాల్లోని 8 పునరావాస కేంద్రాల్లో 772 నివాసాలను ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించారు.

విజయ్‌కి మార్గదర్శకంగా ఉంటా

విల్లివాక్కం, న్యూస్‌టుడే: టీవీకే అధ్యక్షుడు విజయ్‌కు మార్గదర్శకంగా ఉంటానని ఆ పార్టీ రాష్ట్ర నిర్వాహక కమిటీ ప్రధాన సమన్వయకర్త సెంగోట్టైయన్ పేర్కొన్నారు. చెన్నై నుంచి గోపికి వెళ్లిన ఆయనకు టీవీకే నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. విజయ్ 2026లో ముఖ్యమంత్రి కావడాన్ని ఏ శక్తి ఆపలేదని జోస్యం చెప్పారు. సినిమాల్లో నటిస్తే వచ్చే కోట్లాది రూపాయలు కాదనుకుని విజయ్ రాజకీయాల్లోకి వచ్చారన్నారు. డిసెంబరు లోపు బలమైన కూటమి ఏర్పాటవుతుందని, తమ విజయాన్ని ఎవరు ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు.

ప్రసంగిస్తున్న సెంగోట్టైయన్

(c) eenadu

శిశువులకు బంగారు నాణేల బహూకరణ

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ జన్మదినాన్ని పురస్కరించుకొని డీఎంకే పొళ్లాచ్చి దక్షిణ సిటీ తరఫున ఇన్‌ఛార్జి అముద భారతి నేతృత్వంలో శనివారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వాస్పత్రిలో 27వ తేదీ జన్మించిన 11మంది శిశువులకు బంగారు నాణేలను కోయంబత్తూరు దక్షిణ జిల్లా కార్యదర్శి తళబది మురుగేశన్ బహూకరించారు. రాష్ట్ర ఐటీ విభాగ సంయుక్త కార్యదర్శి డాక్టర్ మహేంద్రన్, పలువురు నిర్వాహకులు పాల్గొన్నారు.

నెమ్మేలికి భారీగా చేరుకున్న వలస బాతులు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నెమ్మేలి చిత్తడి నేలల్లోని నీటివనరులకు 16,000 వేలకు పైగా వలస బాతులు తరలివచ్చాయి. ఈ ప్రాంతానికి చాలాఏళ్లుగా పెద్ద సంఖ్యలో వలస పక్షులు వస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రముఖ చిత్తడి నేలల్లో ఇదీ ఒకటి. పక్షి శాస్త్రవేత్తల అంచనా ప్రకారం ఐదు జాతుల పక్షులు సుదూర ప్రాంతాల నుంచి వలస వస్తున్నాయి. చెన్నై జిల్లా అటవీ శాఖాధికారి వీఏ శరవణన్ మాట్లాడుతూ.. నెమ్మేలితో ఈ సీజన్‌ని పోలిస్తే ఇంత పెద్ద ఎత్తున పక్షులు పళ్లిక్కరణై చిత్తడి నేలలకు రాలేదని చెప్పారు. ఈ ప్రాంతం చుట్టూ భారీ వాహనాలు తిరుగుతున్నా తరచూ మత్స్యకారులు నీటిలోకి వెళ్తున్నా పక్షులు ఈ చిత్తడి నేలనే ఇష్టపడుతున్నాయని పేర్కొన్నారు. పక్షుల సంఖ్య పెరగడంతో నెమ్మేలికి సందర్శకుల సంఖ్య కూడా పెరిగిందని మద్రాస్ నేచరలిస్ట్స్ సొసైటీ సభ్యులు తెలిపారు. ఇక్కడ ఇటీవలి కాలంలో అరుదైన పక్షి జాతులను చూస్తున్నట్లు చెబుతున్నారు.

గోషెన్ లైబ్రరీకి గత వైభవం

- తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చర్యలు
- తుది దశలో పునరుద్ధరణ పనులు

- న్యూస్‌టుడే, వడపళని

గోషెన్ గ్రంథాలయం

చెన్నై చింతాద్రిపేటలోని శిథిలావస్థలో ఉన్న పురాతన 'గోషెన్ లైబ్రరీ' మరమ్మతు పనులు తుది దశకు చేరుకున్నాయి. ప్రజాపనుల శాఖ రూ.2.36 కోట్ల వ్యయంతో భవనం పూర్వ వైభవాన్ని కోల్పోకుండా మరమ్మతులు చేపట్టింది. నగరంలోని సాహిత్య వారసత్వ కట్టడాలలో ఒకటిగా ఉన్న ఈ భవంతి వచ్చే ఏడాది జనవరి 23వ తేదీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకోనుంది. మద్రాస్ టెర్రస్ పైకప్పు మరమ్మతులు, సంప్రదాయ సున్నపు ప్లాస్టరింగ్, నిర్మాణ బలోపేతం సహా ప్రధానంగా జరగాల్సిన పునరుద్ధరణ పనులు అక్టోబరు 31 నాటికి పూర్తయ్యాయని పీడబ్ల్యూడీ అధికారులు పేర్కొన్నారు. కొత్తగా మరుగుదొడ్ల బ్లాక్, ప్రహరీ నిర్మాణంతో పాటు ఇతర పనులు కూడా జరిగాయి. గత ఏడాది అక్టోబరులో పనులు ప్రారంభించారు.

సామాజిక కార్యక్రమాలకు వేదికగా..

లైబ్రరీ ప్రారంభమైన దశాబ్ద కాలంలో రీడింగ్ రూముతో పాటు సామాజిక కార్యక్రమాలకు వేదికగా కూడా నిలిచింది. స్వాతంత్ర్యానికి ముందు చెన్నై రాజకీయ, సాంస్కృతిక జీవితాన్ని చాటే సమావేశాలు ఇక్కడ జరిగాయి. కాలక్రమేణా ఆదరణ తగ్గి, 2015లో సంభవించిన వరదలతో దాదాపు 2,000 పుస్తకాలు పాడయ్యాయి. గ్రంథాలయంలో 56వేల కన్నా ఎక్కువ రకాల పుస్తకాలుండేవని పీడబ్ల్యూడీ అధికారి ఒకరన్నారు. లైబ్రరీలతో నడిచిన పురాతన భవనాలను గుర్తించడం చాలా అవసరమని అన్నా వర్సిటీ మాజీ డైరెక్టర్, మద్రాస్ లైబ్రరీ అసోసియేషన్ అధ్యక్షుడు కె.నిత్యానందం పేర్కొన్నారు.

అందరి నోటా 'రావు సాహెబ్ పి.విజయరాఘవులు చెట్టి పబ్లిక్ లైబ్రరీ'గా పిలువబడే ఈ గ్రంథాలయాన్ని దాత, సామాజిక కార్యకర్త విజయరాఘవులు చెట్టి చింతాద్రిపేటకు రీడింగ్ కమ్యూనిటీ హాలుగా రూపొందించారు.

1926లో పునాది

1926 జనవరి 23వ తేదీ గవర్నర్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడిగా ఉన్న టీఈ మోయిర్ దీని నిర్మాణానికి పునాది రాయి వేశారు. ఈ భవనాన్ని 1927లో అప్పటి మద్రాస్ గవర్నర్ విస్కౌంట్ గోస్కెమ్ భార్య లేడీ గోస్కెన్ ప్రారంభించారు. టెర్రస్ రూఫింగ్, లైమ్ ప్లాస్టర్, ఇటుక గోడలు, టేకు కలప ఫ్రేమ్‌లతో 245 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మితమైంది.

సత్యమంగళం ప్రాంతంలో ఏనుగుల గుంపు సంచారం

ఎత్తికట్టిలో సంచరిస్తున్న ఏనుగుల గుంపు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఈరోడ్ జిల్లా సత్యమంగళం సమీపంలోని పంట పొలాల్లో ఏనుగులు చొరబడి ధ్వంసం చేస్తున్నాయి. తమిళనాడు-కర్ణాటక సరిహద్దులో మకాం వేసిన ఏనుగుల గుంపు రాత్రి సమయాలలో జీరహళ్లి అటవీ సర్కిల్ పరిధిలోని ఎత్తికట్టి, బైయనాపురం తదితర గ్రామాలలోకి ప్రవేశించి రాగి, మొక్కజొన్న తదితర పంటలను నాశనం చేయడంతో పాటు తాటి చెట్లను నేలకూలుస్తున్నాయి. 35కు పైగా ఏనుగులు సంచరిస్తుండటంతో ప్రజలు, రైతులు భయాందోళన చెందుతున్నారు. అటవీ శాఖవారు వాటిని అడవిలోకి తరమడానికి చర్యలు చేపడుతున్నారు.

'సెంగోట్టైయ్యన్ ఉనికి కనుమరుగవడం ఖాయం'

మహాబలిపురం, న్యూస్‌టుడే: సెంగోట్టైయ్యన్‌కు అన్నాడీఎంకేలో మంచి గుర్తింపు ఉండేదని, ఆయన తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి టీవీకేలో చేరడం వల్ల ఉనికిని కోల్పోతారని అన్నాడీఎంకే రాజ్యసభ సభ్యుడు ధనపాల్ పేర్కొన్నారు. చెంగల్పట్టు జిల్లా కల్పాక్కంలో శనివారం ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అన్నాడీఎంకే ఆవిర్భావం నుంచి పార్టీలో అన్నీ తానై దివంగత ముఖ్యమంత్రి జయలలిత మంత్రివర్గంలో తనకంటూ ఓ స్థానాన్ని పదిలపరుచుకున్నారని తెలిపారు. అన్నాడీఎంకే నుంచి బహిష్కరణకు గురైన వారిలాగే సెంగోట్టైయ్యన్ కూడా ఉనికిని కోల్పోతారని, ఆయన ఏ పార్టీలోకి వెళ్లినా అన్నాడీఎంకేకు నష్టంలేదని పేర్కొన్నారు.

జావెలిన్ త్రో పోటీలో ఐసీఎఫ్ ఉద్యోగి సత్తా

సోనై మురుగన్‌కు బహుమతి అందజేస్తున్న ఐసీఎఫ్ అధికారి

వడపళని, న్యూస్‌టుడే: ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసీఎఫ్) ఉద్యోగి సోనై మురుగన్ నవంబరు 25వ తేదీ థాయ్‌లాండ్‌లోని నఖోన్ రాట్చసిమాలో జరిగిన వరల్డ్ ఎబిలిటీ స్పోర్ట్ గేమ్స్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు. జావెలిన్ త్రో పోటీలో ఆయన స్వర్ణ పతకం సాధించారని ఐసీఎఫ్ ప్రకటనలో తెలిపింది. అలాగే డిస్కస్ త్రో రజతం సాధించారు. ఐసీఎఫ్ తరఫున ఆయన్ను అభినందిస్తున్నట్లు పేర్కొంది.

తమిళనాడు పార్టీలను భాజపా నడిపిస్తుందనడంలో నిజం లేదు

ఎంపీ కార్తి చిదంబరం

బస్టాండు ప్రారంభోత్సవంలో మంత్రి పెరియకరుప్పన్, ఎంపీ కార్తి చిదంబరం తదితరులు

ప్యారిస్, న్యూస్‌టుడే: తమిళనాడు పార్టీలను భాజపా నడిపిస్తుందని చెప్పడంలో నిజం లేదని ఎంపీ కార్తి చిదంబరం తెలిపారు. శివగంగైలో కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం, ఎంపీ కార్తి చిదంబరం నియోజకవర్గ అభివృద్ధి నిధి నుంచి నిర్మించిన బస్టాండును శుక్రవారం జిల్లా కలెక్టర్ పొర్కొడి నేతృత్వంలో మంత్రి పెరియకరుప్పన్, ఎంపీ కార్తి చిదంబరం ప్రారంభించారు. అనంతరం కార్తి చిదంబరం విలేకరులతో మాట్లాడుతూ.. మాజీ మంత్రి సెంగోట్టైయన్ వెళ్లిపోవడంతో అన్నాడీఎంకే ఇబ్బంది ఎదుర్కొంటుందని, ఆయన చేరిన టీవీకేకి బలం చేకూరుతుందని తెలిపారు. టీవీకేను తాను తక్కువ అంచనా వేయలేదని, కనీసం ఒక్క సీటు సాధిస్తుందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో త్రిముఖ పోటీ ఉంటుందని చెప్పడం కుదరదని, సీమాన్ బరిలో ఉన్నారన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(ఎస్ఐఆర్) పనులు గత జనవరిలో ప్రారంభించాల్సి ఉందన్నారు. బిహార్‌లోలా తమిళనాడులో ఓటర్ల సంఖ్య తగ్గదని చెప్పారు. మృతిచెందిన వారిని తొలగిస్తున్నారన్నారు.

'వేడంతాంగళ్'లో సందర్శకులకు మరిన్ని సౌకర్యాలు

మహాబలిపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లా మధురాంతకం సమీపంలోని వేడంతాంగళ్ పక్షుల అభయారణ్యం 86 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఇక్కడి చెరువులో 15 అడుగుల మేర నీరుంది. ప్రస్తుతం విదేశాలు, ఇతర రాష్ట్రాల నుంచి 20కు పైగా జాతులకు చెందిన 25వేలకు పైగా పక్షులు వచ్చాయి. సెప్టెంబర్ చివరి వారంలో పక్షుల శీతాకాల వలసలు ప్రారంభమవుతాయి. డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి నెలల్లో పక్షుల వలసలు గరిష్ఠ స్థాయిలో ఉంటాయి. మార్చి, ఏప్రిల్, మే చివరి వారంలో పక్షుల సంఖ్య తగ్గుతుంది. ఉదయం 6 నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు పక్షులు అభయారణ్యం నుంచి ఆహారం కోసం వెళ్లి తిరిగి గూళ్లకు చేరుకునే సమయంలో సందర్శకులు ఫొటోలు తీసుకోవచ్చని అభయారణ్యం అధికారులు తెలుపుతున్నారు. ప్రస్తుతం సీజన్ ప్రారంభమవడంతో ఇక్కడికి వచ్చే సందర్శకులు పక్షుల వివరాలు తెలుసుకునేలా పక్షుల బొమ్మలు గోడ కింద వివరాలు ఉంచారు. అభయారణ్యం గురించి మరింత సమాచారం తెలుసుకోవడానికి ప్రవేశద్వారం వద్ద క్యూఆర్ కోడ్ సౌకర్యం కల్పించారు. అదేవిధంగా 'గూగుల్ పే'తో ప్రవేశ టికెట్టు తీసుకునే వసతి కల్పించారు. ప్లాస్టిక్ సంచుల వినియోగానికి నిషేధం.

కల్పాక్కం తీరానికి కొట్టుకొచ్చిన గ్యాస్ సిలిండర్

తీరానికి వచ్చిన వస్తువు

మహాబలిపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లా కల్పాక్కం సమీపం బకింగ్‌హామ్ కెనాల్ ముఖద్వారమున్న సముద్ర తీరానికి శుక్రవారం ఓ వింత వస్తువు కొట్టుకొచ్చింది. స్థానికులు గుర్తించి కల్పాక్కం పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు అక్కడకు చేరుకొని వస్తువును పరిశీలించారు. అది ఒక మీటరు పొడవు, 6 సెం.మీ వ్యాసం కలిగిన నారింజరంగు ఇనుప సిలిండరుగా గుర్తించారు. దానిపై అమెరికాలో తయారు చేసిన ట్యాగ్ గుర్తు ఉంది. పోలీసులు దాన్ని స్వాధీనం చేసుకుని విచారించారు. అది ఓడల్లో రసాయన వాయువు నింపడానికి ఉపయోగించే సిలిండర్ అని తెలిసింది. దానిని ప్రభుత్వ పేలుడు పదార్థాల నిల్వ కేంద్రంలో అప్పగించారు.

సెంగోట్టైయన్ చేరికతో టీవీకేకు బలం: తమిళిసై

తమిళిసైకి స్వాగతం పలుకుతున్న అర్చకుడు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: టీవీకేలో సెంగోట్టైయన్ చేరడంతో ఆ పార్టీకి బలం చేకూరుతుందని భాజపా సీనియర్ నాయకురాలు, మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పేర్కొన్నారు. పుదుచ్చేరి మనక్కుల వినాయకుడి ఆలయం, బాగూర్ మూలనాథర్‌స్వామి ఆలయాలను శనివారం ఆమె సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. డీఎంకే పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయన్నారు. ఉదయనిధి స్టాలిన్ జన్మదిన వేడుకల్లో పెట్టే శ్రద్ధ పిల్లల భద్రతపై లేదన్నారు. సభాపతి అప్పావు లాంటివారు కూడా చాలా తప్పుగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆయన గవర్నర్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. సెంగోట్టైయన్ అనుభవజ్ఞుడైన రాజకీయ నాయకుడని, ఆయన చేరికతో టీవీకేకి బలం చేకూరుతుందన్నారు. అన్నాడీఎంకే-భాజపా కూటమి బలంగా ఉందన్నారు.

చెన్నై మెట్రో రైలు ప్రాజెక్టు ఫేజ్-2లోని లైన్-5లో 'ముల్లై' అనే టన్నెల్ బోరింగ్ మిషన్(టీబీఎం) విజయవంతంగా తవ్వకం పని పూర్తి చేసి శనివారం కొళత్తూరు స్టేషన్‌కు చేరుకుంది. టీబీఎం 'కురింజి' కొళత్తూరు స్టేషన్ నుంచి శ్రీనివాసనగర్ వరకు పని ప్రారంభించింది. యంత్రాలను సీఎంఆర్ఎల్ ప్రాజెక్టు డైరెక్టర్ టి.అర్జునన్, చీఫ్ జనరల్ మేనేజర్ ఎం.కార్తికేయన్ తదితరులు పరిశీలించారు. - ట్రిప్లికేన్, న్యూస్‌టుడే

యువశక్తిని క్రీడల వైపు మళ్లించాలి: ఆదవ్ అర్జున

టీనగర్, న్యూస్‌టుడే: మద్యం, మాదకద్రవ్యాల వ్యసనానికి క్రీడలే ఏకైక పరిష్కారమని భారత బాస్కెట్‌బాల్ సమాఖ్య(బీఎఫ్ఐ) అధ్యక్షుడు ఆదవ్ అర్జున తెలిపారు. యువశక్తిని క్రీడల వైపు మళ్లించడానికి మౌలిక సదుపాయాలపై పెట్టుబడి పెంచాలని సూచించారు. చెన్నైలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. భారత బాస్కెట్‌బాల్ సమాఖ్యను భవిష్యత్తులో బీసీసీఐ తరహాలో స్వయం సమృద్ధితో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. క్రీడల నిర్వహణకు ఖర్చును రూ.3 కోట్ల నుంచి రూ.30 కోట్లకు పెంచినట్లు వివరించారు. ఐపీఎల్ తర్వాత దేశంలోనే అతి పెద్ద టోర్నీగా పురుషులు, మహిళల బాస్కెట్‌బాల్ లీగ్ నిర్వహించాలని యోచిస్తున్నామన్నారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా Pioneer's కెఫిన్ లేని ఖర్జూరా గింజల కాఫీ, ఇనిస్టెంట్ ఎనర్జీ ఖర్జూరా పౌడర్ ప్రోడక్ట్స్ లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారీగా అన్ని జిల్లాలలోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 91216 57059, 93477 27294.

BUSINESS OFFER

స్త్రీ/పు చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్స్‌డ్ ప్రాఫిట్ పొందండి! ✆ 7013203996/ 7013544075.

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచిన వారు 9399955545.

PLOT FOR SALE

GENERAL

Tirupati-Avilala area Near Highway, 40 Ank (30X48) South Facing plot 70L, Price Negotiable ✆ 8317588227, 9885450445.

TUDA APPROVED Plots available with all Modern Amenities & Ready to Construction Suitable for Commercial Building for more Rental Purpose at Sri City TADA, Tirupati (Dist). 99592 21918.

JOBS

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషంట్స్‌ని, పిల్లలను చుసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ: 18K ✆96402 58899, 96404 68899.

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజిలో అడ్మిషన్స్ కొరకు PRO's (Male/ Female) కావలెను. సంప్ర: ✆: 8465005959.

హైదరాబాద్‌కు చెందిన Spices కంపెనీకు మీ ఏరియాలో ఉంటూ ప్యాకింగ్ పని చేయుటకు స్త్రీలు కావలెను. అర్హత: 10th - ఇంటర్. 98482 73215.

రామకృష్ణ బిల్డర్స్, Hyd, Vja న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల స్టాఫ్ కావలెను. భోజనం వసతి, మంచి జీతం. ✆ 94918 21122, 94916 51122.

DRIVERS

కాంపర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ|| 25K/- కంపెనీలో హెల్పర్స్ జీ|| 15K/- కా||. RK ఎంటర్‌ప్రైజెస్. 9666500009/ 9666300009.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బీఎల్‌వో, బీఎల్ఏలను సత్కరించిన జిల్లా రిటర్నింగ్ అధికారి

షీల్డు అందిస్తున్న కమిషనర్

చెన్నై, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ పనులను ఆదర్శవంతంగా చేపట్టిన బీఎల్‌వో, బీఎల్ఏలను జిల్లా రిటర్నింగ్ అధికారి, జీసీసీ కమిషనరు కుమరగురుబరన్ శాలువాలు కప్పి, షీల్డులు అందించి సత్కరించారు. కార్పొరేషన్ పరిధిలోని 16 శాసనసభ నియోజకవర్గాల్లోని 3,718 బీఎల్‌వోలు ఈనెల 4 నుంచి ఇంటింటికి వెళ్లి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు అందించి, పూర్తిచేసిన ఫారాలను ఎన్నికల కమిషన్ బీఎల్‌వో యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. ఈ పనులను ఆదర్శవంతంగా చేపట్టిన 142 మంది బీఎల్‌వో, బీఎల్ఏలను సత్కరించారు.

బలంగా కాంగ్రెస్-డీఎంకే కూటమి: వేణుగోపాలరావు

విలేకరులతో మాట్లాడుతున్న వేణుగోపాలరావు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తమిళనాడులో కాంగ్రెస్-డీఎంకే కూటమి బలంగా ఉందని, అన్ని ఎన్నికల్లో ఈ కూటమి కొనసాగుతుందని తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు, తమిళనాడు కాంగ్రెస్ ఎన్నికల పరిశీలకుడు వేణుగోపాలరావు అన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ఎన్నిక ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ఆయన శుక్రవారం దిండుక్కల్‌లో నాయకులతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. యువరక్తం పార్టీలోకి రావడానికి అనుకూలంగా జిల్లా అధ్యక్షులను నియమిస్తామన్నారు. మైనారిటీలు, దళితులు, అన్ని వర్గాలకూ ప్రాతినిధ్యం లభిస్తుందన్నారు

పని ప్రాంతాల్లో మహిళలకు లైంగిక వేధింపులను అడ్డుకునేందుకు చర్యలు

ప్రభుత్వాన్ని అభినందించిన మదురై ధర్మాసనం

ప్యారిస్, న్యూస్‌టుడే: పని ప్రాంతాల్లో మహిళలకు లైంగిక వేధింపులను అడ్డుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలను మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం అభినందించింది. మహిళల భద్రతను నిర్ధారించాలని దాఖలైన కేసు న్యాయమూర్తి జస్టిస్ మంజుల ఎదుట శనివారం విచారణకు వచ్చింది. ప్రభుత్వం తరఫున.. ప్రభుత్వ, ప్రైవేటుసంస్థల్లో పని చేసే అందరు మహిళలకు లైంగిక వేధింపులకు సంబంధించి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపి నివేదిక దాఖలు చేశారు. మహిళలపై నేరాలను అడ్డుకొనేందుకు తీసుకొచ్చిన ప్రతి చట్టం ప్రతిజ్ఞలాగానే తీసుకోవాలని న్యాయమూర్తి తెలిపారు. ఆ బాధ్యత ప్రభుత్వానికి మాత్రమే కాదని ప్రజలందరికీ ఉందన్నారు.

'మెట్రో' ప్రాజెక్టుపై గళం వినిపిస్తాం

తిరుమావళవన్

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: భాజపా ఆడిన మోసపూరిత ఆట ఫలితంగా సెంగోట్టైయన్ టీవీకేలో చేరారని వీసీకే అధ్యక్షుడు తిరుమావళవన్ అన్నారు. శనివారం కోయంబత్తూరు విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడారు. 12 రాష్ట్రాలలో ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణ జరుగుతోందని, ప్రతిపక్ష పార్టీలు పార్లమెంట్‌లో సందేహాలను లేవనెత్తుతున్నందున చర్చ తీవ్రంగా ఉంటుందని చెప్పారు. 'సర్' పనుల్లో నిమగ్నమైన ఉద్యోగులు ఒత్తిడి కారణంగా ఆత్మహత్యలకు పాల్పడుతుండటం బాధాకరంగా ఉందని తెలిపారు. కోయంబత్తూరు, మదురై మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించి పార్లమెంట్‌లో గళాన్ని వినిపిస్తామన్నారు. సెంగోట్టైయన్ అన్నాడీఎంకే సీనియర్ నాయకుడైనా ప్రస్తుత అన్నాడీఎంకే వాతావరణంలో ఆయన స్థానం పార్టీకి అనుకూలంగా లేదని చెప్పారు.

ఓటరు జాబితాలో పేరు లేకపోయినా ఫారం సమర్పించొచ్చు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: ఓటరు జాబితాలో పేరు కనిపించకపోతే ఫారమ్‌లోని పేర్కొన్న విభాగాన్ని పూరించకుండానే సమర్పించవచ్చని కోవై జిల్లా కలెక్టర్ పవన్‌కుమార్ తెలిపారు. 2002/2025 సంవత్సరాల్లో పేరు లేదా వారి బంధువుల పేరు కనిపించని ఓటర్లు, లెక్కింపు ఫారమ్‌లో ఆ విభాగాన్ని ఖాళీగా ఉంచి, ఇతర వివరాలను పూరించి, సంతకం చేసి సమర్పించాలి. అలాంటి ఓటర్ల పేరు ముసాయిదా ఓటర్ల జాబితాలో చేర్చుతారన్నారు.

వైభవంగా గంగాధరుని గజ వాహన సేవ

వెండి వృషభ వాహనంపై ఉన్నాముల్లై సమేత చంద్రశేఖరస్వామి ఊరేగింపు

ధ్వజస్తంభం వద్దకు చేరుకున్న పంచమూర్తులు

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న కార్తిక మహా దీపోత్సవాల్లో భాగంగా ఆరో రోజు శనివారం ఉదయం వినాయకుడిని, ఉన్నాముల్లై సమేత చంద్రశేఖరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి వెండి గజ వాహనంపై ఆలయ మాడ వీధుల్లో ఊరేగించారు. అనంతరం 63 నాయన్మారుల ఊరేగింపు జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా ఐదో రోజు శుక్రవారం రాత్రి పంచమూర్తుల ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నాముల్లై సమేత చంద్రశేఖరస్వామిని వెండి వృషభ వాహనంపై ఊరేగించారు.

నేడు పంచరథాల ఉత్సవం

ఆదివారం పంచరథాల ఉత్సవం జరుగనుంది. ఈ సందర్భంగా ఉదయం 6 నుంచి 6.18 గంటల్లోగా వినాయకుడి రథోత్సవం ప్రారంభమవుతుంది. తరువాత శ్రీ వళ్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, ఉన్నాముల్లై సమేత చంద్రశేఖరస్వామి, పరాశక్తి అమ్మవారు, చివరిగా చండికేశ్వర రథోత్సవాలు జరుగుతాయి. ఉదయం ప్రారంభమయ్యే ఉత్సవాలు రాత్రి వరకూ కొనసాగుతాయి. ఈ సందర్భంగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

వేమన ఆలయంలో యాగశాల పూజలు ప్రారంభం

యాగశాల పూజలు నిర్వహిస్తున్న రుత్వికులు

పళ్లిపట్టు, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పళ్లిపట్టు తాలూకా అత్తిమాంజేరిపేట గ్రామంలో ఉన్న సుప్రసిద్ధ కవి యోగి వేమన ఆలయ మహాకుంభాభిషేకం ఆదివారం జరుగనుంది. ఈ సందర్భంగా శనివారం ఆలయంలో యాగశాల పూజలు ప్రారంభించారు. పుణ్యావహనం, రక్షాబంధనం, కలశ స్థాపనం, శ్రీగణపతి పూజ, వాస్తుశాంతి పూజ, ప్రవేశబలి, పరివార దేవతల పూజ, యంత్ర ప్రతిష్ఠ, హోమం, పూర్ణాహుతి తదితర పూజలు చేపట్టారు.

నాణ్యత లేని హల్వా స్వాధీనం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: తిరునెల్వేలిలో ఇటీవల దుకాణాలు ఎక్కువ కావడంతో పాటు నాణ్యత లేని హల్వాను వ్యాపారులు తయారు చేస్తూ విక్రయిస్తున్నట్లు తిరునెల్వేలి ఆహార భద్రతాశాఖ అధికారులకు అనేక ఫిర్యాదులు అందాయి. ఆ మేరకు శనివారం అధికారులు పట్టణంలోని ప్రధాన హల్వా దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. భద్రతా నిబంధనలు పాటించకుండా ప్లాస్టిక్ కవర్లలో నిల్వ ఉంచిన, నాణ్యత లేని హల్వాను పలు దుకాణాల నుంచి స్వాధీనం చేసుకున్నారు.

ముందస్తు చర్యల్లో ప్రభుత్వం విఫలం

సమావేశంలో నయినార్ నాగేంద్రన్ తదితరులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: వర్షాల ముందస్తు చర్యల్లో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని రాష్ట్ర భాజపా అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ ఆరోపించారు. రాష్ట్ర భాజపా కోర్ కమిటీ సమావేశం కుంభకోణంలో శనివారం జరిగింది. నయినార్ నాగేంద్రన్, తమిళిసై సౌందరరాజన్, భాజపా జాతీయ సంస్థ ప్రధానకార్యదర్శి సంతోష్, రాష్ట్ర ఎన్నికల ఇన్‌ఛార్జ్ బైజయంత్ పాండా తదితరులు పాల్గొన్నారు. అనంతరం నయినార్ నాగేంద్రన్ విలేకరులతో మాట్లాడుతూ.. వర్షాలు వస్తాయని ప్రభుత్వానికి సెప్టెంబరులోనే తెలిసినా సన్నాహాలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.

పుస్తక ప్రదర్శన ప్రారంభం

వేలూరు, న్యూస్‌టుడే: తిరుపత్తూరు జిల్లా తిరుపత్తూరు పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద జిల్లా యంత్రాంగం తరఫున 5వ వార్షిక పుస్తక ప్రదర్శన శనివారం ఏర్పాటైంది. దీనిని జిల్లా కలెక్టర్ శివసౌందరవల్లి నేతృత్వంలో మంత్రి ఈవీ వేలు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రదర్శన ప్రారంభించారు. అనంతరం స్టాళ్లను తిలకించారు. ప్రదర్శనలో అన్ని రకాల పుస్తకాలు లభిస్తాయని పేర్కొన్నారు.

కమ్యూనిటీ హాలు...

తిరుపత్తూరు సమీపం విషమంగళం పంచాయతీ అంగనాథవలస గ్రామంలో శాసనసభ నియోజకవర్గ అభివృద్ధి నిధి 2024-25 కింద రూ.26.50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాలు భవనాన్ని శనివారం మంత్రి ఈవీ వేలు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు దేవరాజ్, నల్లతంబి తదితరులు పాల్గొన్నారు.

3న పలు మెము సర్వీసులు రద్దు

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై ఎగ్మూరు-విళుపురం సెక్షనులోని విక్రవాండి యార్డులో జరుగుతున్న సాంకేతిక పనుల కారణంగా డిసెంబరు 3వ తేదీ పలు మెము సర్వీసులు తాత్కాలికంగా రద్దయినట్లు దక్షిణ రైల్వే శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ● 66045 తాంబరం-విళుపురం మెము 09.45 రైలు దిండివనం వరకు నడుస్తుంది. ● 66046 విళుపురం-చెన్నై బీచ్ మెము 13.40 రైలు దిండివనం నుంచి బయలుదేరుతుంది.

పడగవిప్పిన పాము

- వెనక్కి పంపిన మహిళ
- నెట్టింట వీడియో వైరల్

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: పడగవిప్పిన పామును ఓ మహిళ తన మాటలతో వెనక్కి పంపిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. తెన్కాశి జిల్లా ఆళ్వార్‌కురిచ్చి పెరుమాళ్ కోవిల్ వీధికి చెందిన వాసుదేవన్ ఇంటివెనుక నుంచి లోపలికి ప్రవేశించిన పాము ఆగ్రహంతో పడగవిప్పి నిల్చుంది. దానిని చూసి దిగ్భ్రాంతికి గురైన వాసుదేవన్ కుటుంబీకులు ఇరుగుపొరుగు సాయం కోరారు. థామస్ పార్వతి అనే హిందీ ఉపాధ్యాయిని అక్కడికి చేరుకున్నారు. 'నాగరాజా వెళ్లిపో. . నేను గుడికి వస్తాను. పాలు పోస్తాను'ని చెప్పడంతో పాము వెళ్లిపోయింది. ఈ దృశ్యాలు చిత్రీకరించిన స్థానికులు సోషల్ మీడియాలో షేర్ చేయగా వైరల్ అవుతున్నాయి. శనివారం సాయంత్రం ఆళ్వార్‌కురిచ్చి నాగరాజు ఆలయంలో ప్రత్యేక పాలాభిషేకం నిర్వహించారు.

నరసింహస్వామిని దర్శించుకున్న దర్శకుడు వినోద్

అరక్కోణం, న్యూస్‌టుడే: తమిళ సినీ దర్శకుడు హెచ్.వినోద్ శనివారం శోలింగర్‌లోని నరసింహస్వామి, ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కుటుంబసభ్యులతో కలిసి రోప్‌కార్ ద్వారా కొండపైన ఉన్న ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (30 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

రెట్ట తల డిసెంబరు 25న విడుదల

చెన్నై, న్యూస్‌టుడే: తిరుకుమరన్ దర్శకత్వంలో అరుణ్ విజయ్, సిద్ధి ఇద్నాని జంటగా నటించిన చిత్రం 'రెట్ట తల'. తన్యా రవిచంద్రన్ ప్రధానపాత్రలో నటించారు. చిత్రానికి శ్యామ్ సి.ఎస్ సంగీతం అందించారు. ఇటీవల సినిమా టీజర్ విడుదలై ప్రేక్షకుల అంచనాలను పెంచింది. డిసెంబరు 18న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన నేపథ్యంలో డిసెంబరు 25న విడుదల చేయనున్నట్లు తాజాగా ప్రకటించారు.

రూట్‌కు గౌతమ్ రామ్ కార్తిక్ డబ్బింగ్ పూర్తి

డబ్బింగ్ చెబుతున్న గౌతమ్ రామ్ కార్తిక్

చెన్నై: సూర్యప్రతాప్ దర్శకత్వంలో గౌతమ్ రామ్ కార్తిక్ హీరోగా నటిస్తున్న చిత్రం 'రూట్ : రన్నింగ్ ఔట్ ఆఫ్ టైమ్'. నాయికగా భవ్య త్రిఖ నటించగా ఓ కీలక పాత్రలో అపర్‌శక్తి ఖురానా నటించారు. వైజీ మహేంద్రన్, పావనిరెడ్డి, లింగ, ఆర్.జె.ఆనంది తదితరులు ఇతర నటీనటులు. చిత్రీకరణ పనులు ముగిసి నిర్మాణానంతర పనులు జరుగుతున్న నేపథ్యంలో గౌతమ్ రామ్ కార్తిక్ డబ్బింగ్ పనులు పూర్తి చేసుకున్నారు.

పరాశక్తి డబ్బింగ్ పనులు ప్రారంభం

డబ్బింగ్ చెబుతున్న శివకార్తికేయన్

చెన్నై: సుధా కొంగర దర్శకత్వంలో శివకార్తికేయన్, శ్రీలీల జంటగా నటిస్తున్న చిత్రం 'పరాశక్తి'. రవి మోహన్, అథర్వ మురళి తదితరులు నటించిన ఈ సినిమాకు చిత్రీకరణ పనులు ముగిసి నిర్మాణానంతర పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో డబ్బింగ్ పనులు ప్రారంభమైనట్లు నిర్మాణ సంస్థ డాన్ పిక్చర్స్ ప్రకటించింది. శివకార్తికేయన్ డబ్బింగ్ చెప్పే సన్నివేశాలు చోటుచేసుకున్న వీడియోను నిర్మాత ఆకాశ్ భాస్కరన్ విడుదల చేశారు. జీవీ ప్రకాశ్‌కుమార్ సంగీతం అందించిన ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 14న విడుదల కానుంది.

సేవా సంస్థకు ఆస్కా ట్రస్ట్ విరాళం

సంస్థ ప్రతినిధికి విరాళం చెక్కు అందిస్తున్న నిర్వాహకులు

టీనగర్, న్యూస్‌టుడే: చెన్నై టీనగర్‌లోని ఆంధ్రా సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని ఆస్కా ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వాహకులు శనివారం చెన్నై వెస్ట్‌మాంబళంలోని వృద్ధాశ్రమమైన 'కాక్కుమ్ కరంగల్'కు రూ.25 వేల విరాళాన్ని అందజేశారు. ట్రస్ట్ తరఫున మేనేజింగ్ ట్రస్టీ కోటారెడ్డి, ఇతర సభ్యులు ఈ విరాళం చెక్కును కాక్కుమ్ కరంగళ్ ప్రతినిధులకు అందజేశారు. కార్యదర్శి సంతోష్‌కుమార్, కోశాధికారి బీవీఎస్ కోటేశ్వరరావు, ట్రస్టీలు విజయేంద్రరావు, శ్రీనివాసరావు, బాలాజీ పాల్గొన్నారు.

శ్రీవారి సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారి సర్వదర్శనానికి 10 గంటలు, రూ.300 ఎస్ఈడీ టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటలు పట్టనుంది. శుక్రవారం స్వామివారిని 70,044 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ.3.47 కోట్లు హుండీ కానుకలు లభించాయి. తిరుమలలో చిరుజల్లులు కురుస్తున్నాయి. చలి తీవ్రత పెరగడంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు.

తూత్తుకుడిలో వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలిస్తున్న మంత్రి గీతాజీవన్ ● రామేశ్వరంలో ఇళ్లలోకి చేరిన వాననీరు ● పుదుచ్చేరి తీరంలో పర్యాటకులను వెనక్కి పంపించేస్తున్న పోలీసులు

దిత్వా తుపాను నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా కాంచీపురం జిల్లా కుండ్రత్తూర్ తాలూకాలో సిద్ధంగా ఉన్న టీఎన్‌డీఆర్ఎఫ్ బృందాన్ని శనివారం కలిసి వారి వద్ద ఉన్న ఉపకరణాలను పరిశీలిస్తున్న జిల్లా పర్యవేక్షణ అధికారి కందసామి
- శ్రీపెరుంబుదూరు, న్యూస్‌టుడే

మొదలైన దిత్వా దాడి

పలు జిల్లాల్లో తీవ్రంగా తుపాను ప్రభావం

ఎదుర్కోవడానికి ముందస్తు చర్యలు

మాట్లాడుతున్న సాత్తూర్ రామచంద్రన్

వేళచ్చేరి, న్యూస్‌టుడే: దిత్వా తుపానును ఎదుర్కోవడానికి ముందస్తు చర్యలు తీసుకున్నామని మంత్రి సాత్తూర్ రామచంద్రన్ తెలిపారు. శనివారం చెన్నైలో విలేకరులతో మట్లాడారు. తుపాను తీరం దాటే వరకు ప్రజలు ఇళ్లనుంచి అనవసరంగా బయటకు రావద్దని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారన్నారు. విపత్తు సహాయ బృందాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు మనుషులకు సంబంధించి ఎలాంటి ప్రాణనష్టం జరగలేదన్నారు. 16 పశువులు మృతి చెందాయని, 24 గుడిసెలు కూలిపోయాయన్నారు. చెన్నై, కడలూర్, నాగపట్నం, విళుపురం జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారన్నారు. తుపాను బాధితుల కోసం కల్యాణ మంటపాలను పునరావాస కేంద్రాలుగా మార్చాలని అధికారులకు సూచించామని చెప్పారు.

పాంబన్ వంతెనపై రైలు సేవలకు అనుమతి

ప్యారిస్, న్యూస్‌టుడే: పాంబన్‌లో గాలివేగం తగ్గడంతో రామేశ్వరం నుంచి రైలు సేవలు ప్రారంభమయ్యాయి. భారీ వర్షం, వేగంగా వీస్తున్న గాలుల కారణంగా రామేశ్వరం వెళ్లాల్సిన అన్ని రైళ్లను మండపం రైల్వేస్టేషన్‌లో ఆపేశారు. శనివారం మధ్యాహ్నం నుంచి గాలి వేగం గంటకు 42 కి.మీ తగ్గింది. కడలి కల్లోలం కూడా తగ్గడంతో రైలు సేవలను నడిపేందుకు దక్షిణ రైల్వే చర్యలు చేపట్టింది.

సాయానికి సిద్ధంగా విద్యుత్తు బోర్డు

ప్యారిస్: వర్షం కారణంగా విద్యుత్తు సమస్యలు తలెత్తితే 94987 94987 నెంబరుకు సమాచారం అందించాలని విద్యుత్తు బోర్డు ఛైర్మన్ రాధాకృష్ణన్ తెలిపారు. అత్యవసర సమయాల్లో పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు 99 వాకీటాకీలను సిబ్బందికి అందించినట్లు పేర్కొన్నారు. 3.3 లక్షల విద్యుత్తు స్తంభాలు, 9568 కి.మీ విద్యుత్తు తీగలు, 13,029 నియంత్రికలు సిద్ధంగా ఉన్నాయన్నారు. 1000 మంది క్షేత్రస్థాయి సిబ్బంది, 750 మంది ఒప్పంద కార్మికులు తయారుగా ఉన్నారని తెలిపారు. రాష్ట్ర విద్యుత్తు వినియోగదారుల సేవా కేంద్రం 24 గంటలూ అందుబాటులో ఉంటుందన్నారు.

చెంబరంబాక్కం చెరువు నీటి విడుదల

గేట్ల నుంచి విడుదలవుతున్న నీరు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: చెన్నై నగర తాగునీటి అవసరాలు తీర్చే ప్రధాన జలాశయాల్లో చెంబరంబాక్కం చెరువు ఒకటి. దీని పూర్తి సామర్థ్యం 24 అడుగులు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు చెరువుకు నీరు వచ్చి చేరుతోంది. శనివారం పరిస్థితి ప్రకారం నీటి నిల్వ 21.64 అడుగులకు చేరింది. ఇన్‌ఫ్లో పెరుగుతుండటంతో సెకనుకు 2000 ఘనపుటడుగుల చొప్పున దిగువకు విడుదల చేశారు.

పుళల్ జలాశయం నుంచి...

ట్రిప్లికేన్: చెన్నై ప్రధాన తాగునీటి వనరైన పుళల్ జలాశయం నుంచి నీటి విడుదల మరింత పెరిగింది. శనివారం ఉదయం సెకనుకు 1000 క్యూబిక్ అడుగుల చొప్పున విడుదల చేయగా ప్రస్తుతం 1500 క్యూబిక్ అడుగులకు పెంచారు. తీర ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

రాణిపేట జిల్లాలో హెల్ప్‌లైన్ నంబర్ల ప్రకటన

అరక్కోణం, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లాలో 30వ తేదీ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించిన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ప్రజలు సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లను ప్రకటించింది. ఆ మేరకు జిల్లాలోని అత్యవసర కంట్రోల్ రూమ్‌ను 94878 99841, 94878 99842, 94878 99843, 94878 99844, 94987 94987, 04172-271966, వాలాజాపేట కంట్రోల్ రూమ్‌ను 94450 05506, 04172-299808, అరక్కోణం - 94450 00507, 04177-236360, నెమిలి - 93840 95102, 04177-290275, షోలింగర్ - 93840 95101, 04172-290800, ఆర్కాడు - 94450 00505, 04172-235568, కలవై - 04173-290031 ఫోన్ నంబర్లను సంప్రదించాలని జిల్లా యంత్రాంగం సూచించింది.

49 ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు

అత్యవసర సామగ్రితో పోలీసు సహాయక బృందం

ప్యారిస్, న్యూస్‌టుడే: దిత్వా తుపాను నేపథ్యంలో 49 ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు గ్రేటర్ చెన్నై పోలీసు కమిషనర్ అరుణ్ తెలిపారు. 12 విపత్తు సహాయ బృందాలు 24 గంటలూ సిద్ధంగా ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఒక్కో బృందంలో హెడ్ కానిస్టేబుల్ నేతృత్వంలో 10 మంది పోలీసులు సహా మొత్తం 120 మంది ఉంటారన్నారు. ప్రతి బృందానికి ఒక వాహనం, రబ్బరు పడవ, తాడు తదితర 21 సహాయక పరికరాలు అందించినట్లు పేర్కొన్నారు. వివిధ శాఖలతో కలిసి సహాయ చర్యలు చేపట్టేలా ఏర్పాట్లు చేశారన్నారు. వాహనాల్లో లౌడ్ స్పీకర్లతో ప్రజలకు తుపాను గురించి హెచ్చరికలు జారీచేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న వారిని తొలగించే చర్యలు చేపడుతున్నారు. అత్యవసర సహాయం, ఇబ్బంది ఎదురైతే పోలీసు అత్యవసర సహాయ నంబర్లను సంప్రదించాలన్నారు.

ఓ విద్యార్థినికి ఉత్తర్వు కాపీ అందజేస్తున్న కలెక్టర్ చంద్రకళ

కళాశాల విద్యార్థులకు విద్యా రుణాల పంపిణీ

అరక్కోణం, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా కలవై సమీపంలోని శ్రీ ఆదిపరాశక్తి వ్యవసాయ, ఉద్యానవన కళాశాల్లో చదువుతున్న విద్యార్థులకు విద్యా రుణాల పంపిణీ కార్యక్రమం శనివారం జిల్లా యంత్రాంగం, జిల్లా పయనీర్ బ్యాంక్ సంయుక్తంగా నిర్వహించాయి. జిల్లా కలెక్టర్ చంద్రకళ ముఖ్య అతిథిగా పాల్గొని 153మంది విద్యార్థినీ విద్యార్థులకు రుణాలకు సంబంధించి ఉత్తర్వు కాపీలను అందజేశారు. కార్యక్రమంలో ఆర్కాడు ఎమ్మెల్యే జేఎల్ ఈశ్వరప్పన్, ఆర్కాడు పంచాయతీ యూనియన్ అధ్యక్షురాలు భువనేశ్వరి, పయనీర్ బ్యాంక్ మేనేజర్ రామ్‌జీ కుమార్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

బీఎల్వోలకు ప్రశంసాపత్రాల అందజేత

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్ జిల్లాలో ఓటర్ల జాబితాల్లో ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) పనులు జరుగుతున్నాయి. ఈ పనుల్లో 11మంది బీఎల్వోలు ప్రతిభ కనబరచినట్లు కలెక్టర్ తంగవేల్ దృష్టికి వచ్చింది. దీంతో ఆయన శనివారం వారిని కలెక్టర్ కార్యాలయానికి పిలిపించి సత్కరించారు. ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

అదుపుతప్పి డివైడర్‌ని ఢీకొన్న కారు

మామ, కోడలి మృతి

ప్రమాదానికి గురైన కారు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: కారు అదుపుతప్పి డివైడర్‌ని ఢీకొన్న ప్రమాదంలో మామ, కోడలు మృత్యువాతపడ్డారు. పోలీసుల కథనం మేరకు.. మదురై జిల్లా నాగమలైకు చెందిన పెట్రిక్(55). చెన్నైలోని ఓ ఐటీ కంపెనీలో పనిచేస్తున్న కుమారుడు మెల్విన్ (33), కోడలు ఆరోగ్య ప్రిసిల్లా(26)తో కలిసి శుక్రవారం రాత్రి కారులో చెన్నై నుంచి మదురై బయలుదేరారు. కారుని మెల్విన్ నడిపారు. శనివారం ఉదయం తువాంగురిచ్చి-నత్తం జాతీయ రహదారిలో కృష్ణాపురం వద్ద వెళ్తుండగా వాహనం అదుపుతప్పి డివైడర్‌ని వేగంగా ఢీకొంది. ప్రమాదంలో పెట్రిక్ ఘటనా స్థలంలోనే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన మెల్విన్, ఆరోగ్య ప్రిసిల్లాను ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆరోగ్య ప్రిసిల్లా మృతిచెందింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో భవన నిర్మాణ కార్మికుడి మృతి

వేలూరు, న్యూస్‌టుడే: తిరుపత్తూరు జిల్లా ఆంబూరు సమీపం నాయకనేరి కొండ ప్రాంతం పెరియూరుకు చెందిన శరవణన్(19) భవన నిర్మాణ కార్మికుడు. ఇతను శనివారం సోమలపురం వద్ద పనిలో ఉండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురయ్యాడు. వెంటనే తోటి కార్మికులు ఆంబూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మరణించినట్లు నిర్ధారించారు. కేసు దర్యాప్తులో ఉంది.

ప్రియురాలి గొంతుకోసి యువకుడి ఆత్మహత్య

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ప్రియురాలి గొంతుకోసిన ప్రియుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కరూర్ జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. అరవక్కురిచ్చి సమీపం వేలంబాడికి చెందిన వసంతకుమార్(26) ఎలక్ట్రీషియన్. ఇతను, అదే ప్రాంతానికి చెందిన వేరే సామాజిక వర్గానికి చెందిన కళాశాల విద్యార్థిని మూడేళ్లుగా ప్రేమలో ఉన్నారు. వీరి ప్రేమను ఇరువురి కుటుంబీకులు అంగీకరించకపోవడంతో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఆ ప్రకారం శనివారం ఉదయం యువతి ఇంట్లో ఎవరూ లేరని తెలుసుకున్న వసంతకుమార్ బ్లేడుతో వెళ్లి ప్రేయసి గొంతుకోశాడు. అనంతరం అతను అక్కడే ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాసేపటి తర్వాత యువతికి స్పృహరావడంతో పెద్దగా రోధించింది. దీంతో చుట్టుపక్కల వారు అక్కడకు చేరుకొని రక్తపుమడుగులో ఉన్న ఆమెను కరూర్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రికి తరలిచారు. పోలీసులు వసంతకుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

మార్కులు తక్కువ రావడంతో కళాశాల విద్యార్థి...

సుభాష్ (పాతచిత్రం)

ట్రిప్లికేన్: కోయంబత్తూరు నగరంలోని సెల్వపురానికి చెందిన సుభాష్(19) స్థానిక ప్రైవేటు కళాశాలలో బీకాం రెండో ఏడాది చదువుతున్నాడు. ఈనెల 26వ తేదీ కళాశాలకు వెళ్లిన బాలుడు తిరిగి ఇంటికి చేరుకోలేదు. తల్లి ఫోన్ చేయగా.. తనకు పరీక్షల్లో మార్కులు తక్కువ వచ్చాయని, బతకాలని లేదని చెప్పాడు. ఆందోళనకు గురైన తల్లి ఓదార్చి వెంటనే ఇంటికి రమ్మని పిలిచింది. తాను ఉక్కడం పెరియకుళంలో ఉన్నానని, ఇంటికి రావడం ఇష్టంలేదని ఫోన్ పెట్టేశాడు. వెంటనే తల్లి ఉక్కడం పెరియకుళంలో ఉన్న బంధువుల సాయంతో అక్కడకు చేరుకొని కుమారుడి కోసం గాలించింది. అక్కడి కొలనులో బ్యాగు, చెప్పులు, సెల్‌ఫోన్ గుర్తించారు. సమాచారం మేరకు పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని కొలనులో గాలింపు చేపట్టారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ఒడ్డుకు సుభాష్ మృతదేహం చేరుకుంది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

అనుమానాస్పదంగా యువకుల మృతి

మృతదేహాలు తీసుకోకుండా బంధువుల ఆందోళన

ఆస్పత్రి వద్ద గుమిగూడిన మృతుల కుటుంబీకులు, బంధువులు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ధర్మపురి జిల్లా పాలక్కోడు సమీపం సొర్ణంపట్టికి చెందిన సునీల్‌కుమార్(19), మురుగన్(20) ఈ నెల 26వ తేదీ అనుమానాస్పదంగా మృతి చెందారు. పాలక్కోడు పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టనికి ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో మృతుల కుటుంబీకులు, బంధువులు పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను తీసుకోకుండా శుక్రవారం ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగారు. వీరికి సీపీఎం, వీసీకే పార్టీలవారు మద్దతు తెలిపారు. పోలీసులు ఆందోళనకారులతో చర్చలు జరిపారు.

రైలు ప్రయాణికుడి నుంచి రూ.62.50 లక్షల నగదు స్వాధీనం

స్వాధీనం చేసుకున్న నగదు, నిందితుడిని చూపుతున్న పోలీసులు

ప్యారిస్: చెన్నై ఎగ్మూర్ రైల్వే స్టేషన్‌లో పోలీసులు శుక్రవారం ప్రయాణికుల లగేజీ తనిఖీ చేశారు. తెలంగాణ రాష్ట్రం కాచిగూడ నుంచి వచ్చిన ఎక్స్‌ప్రెస్ రైల్లో ఓ ప్రయాణికుడిపై అనుమానంతో అతని బ్యాగు సోదా చేశారు. అందులో రూ.62.50 లక్షల నగదు గుర్తించారు. అందుకు సంబంధించిన పత్రాలు లేకపోవడంతో విచారించారు. అతను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నెల్లూరుకి చెందిన గౌతమ్ అని తెలిసింది. నెల్లూరులో బంగారు నగలు విక్రయించే ఓ వ్యక్తి తనకు నగదు ఇచ్చి చెన్నై షావుకారుపేటలో ఓ వ్యక్తికి అప్పగించాలని చెప్పాడని, ఇలా చేస్తే తనకు రూ.3 వేల నుంచి రూ.10 వేల వరకు ఇస్తానని చెప్పడంతో తీసుకొచ్చినట్లు గౌతమ్ వివరించాడు. అనంతరం నగదుని రెవెన్యూ శాఖ అధికారులకి అప్పగించిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

బహుళ అంతస్తుల భవనంలోని 13 ఇళ్లలో చోరీ

ముగ్గురిపై కాల్పులు జరిపి పట్టుకున్న పోలీసులు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోయంబత్తూరు నగరంలోని కౌండంపాళ్యంలో హౌసింగ్ బోర్డు తరఫున నిర్మించిన ప్రభుత్వ ఉద్యోగులకు బహుళ అంతస్తుల భవన సముదాయాలు నిర్మించారు. మూడు బ్లాకులలో దాదాపు 1,800 ఇళ్లు ఉన్నాయి. ఇందులో ఎక్కువ మంది ఉదయం విధులకు వెళ్లి మధ్యాహ్నం భోజన విరామ సమయంలో లేదా సాయంత్రం ఇంటికి చేరుకుంటారు. దీంతో పగటిపూట చాలా ఇళ్లకు తాళాలు వేసి ఉంటాయి. ఇదిలా ఉండగా శుక్రవారం మధ్యాహ్నం ఎ-బ్లాక్‌లోని మూడు ఇళ్లు, సి-బ్లాక్‌లో 10 సహా మొత్తం 13 ఇళ్లలో చోరీ జరిగింది. పోలీసులు అక్కడకు చేరుకొని పరిశీలించి మొత్తం 53 సవర్ల బంగారు నగలు, రూ.3లక్షల నగదు, వెండి వస్తువులు చోరీకి గురైనట్లు నిర్ధారించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో చోరీ నిందితులు ముగ్గురు కునియముత్తూరులోని కుళత్తుపాళ్యంలో దాగి ఉన్నట్లు సమాచారం అందింది. ఆ మేరకు ప్రత్యేక పోలీసు బృందం అక్కడికెళ్లి దొంగలను పట్టుకోవడానికి యత్నించింది. అప్పుడు దొంగలు కత్తితో దాడికి పాల్పడగా కానిస్టేబుల్ పార్తిబన్ గాయపడ్డాడు. దీంతో పోలీసులు నిందితుల కాళ్లపై తుపాకీ కాల్చి పట్టుకున్నారు. అనంతరం వారిని కోయంబత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. ప్రాథమిక దర్యాప్తులో.. నిందితులు ఉత్తరప్రదేశ్‌లోని మజీద్‌పురా జిల్లాకు చెందిన ఆసిక్, కల్లూర్, ఇర్ఫాన్‌గా తెలిసింది.

విద్యుదాఘాతానికి గురైన బాలిక

మహాబలిపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లా మరైమలై నగర్‌లోని తిరువళ్లువర్ పార్కులో అదే ప్రాంతానికి చెందిన పవిత్ర(2) శనివారం పిల్లలతో ఆడుకుంటూ అక్కడున్న విద్యుత్తు స్తంభాన్ని తాకింది. వెంటనే విద్యుదాఘాతానికి గురైంది. వెంటనే అక్కడున్న వారు బాలికను చెంగల్పట్టు ఆసుపత్రికి తరలించారు. బాలిక పరిస్థితి విషమంగా ఉంది. ఈ క్రమంలో పార్కులో విద్యుత్తు స్తంభాల నిర్వహణ సరిగా లేదని స్థానికులు ఆరోపించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

భార్య, కుమారుడిని హత్య చేసిన వ్యక్తికి రెండు జీవిత ఖైదులు

అరక్కోణం, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా ఆర్కాడు తాలూకా తాజ్‌పురా సమీపం సత్యనగర్‌కు చెందిన రాజేష్(30), లత(27) దంపతులు. వీరికి కుమారుడు నవీన్(6) ఉన్నాడు. రాజేష్ ఉపాధి కోసం 15ఏళ్ల క్రితం దుబాయ్ వెళ్లాడు. ప్రతి నెలా భార్యకు డబ్బులు పంపేవాడు. ఈ క్రమంలో డబ్బుల విషయంలో రాజేష్ తల్లి, భార్య మధ్య విభేదాలు తలెత్తాయి. లత తన కుమారుడిని తీసుకొని అత్తింటి నుంచి వెళ్లిపోయి ఓ అద్దె ఇంట్లో కాపురం పెట్టింది. ఇదిలా ఉండగా రాజేష్ దుబాయ్ నుంచి 2010 నవంబరు 11న తిరిగొచ్చాడు. తల్లి వద్దకు వెళ్లి విషయం తెలుసుకొని తర్వాత భార్య, కొడుకును చూడటానికి వెళ్లాడు. భర్త రాకను గమనించని లత సెల్‌ఫోన్లో ఎవరితోనో మాట్లాడసాగింది. గుర్తించిన రాజేష్ ఎవరితో మాట్లాడుతున్నావని నిలదీశాడు. దీంతో భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఆగ్రహించిన రాజేష్ ఇంట్లో ఉన్న కత్తితో భార్య గొంతు కోశాడు. అడ్డం వచ్చిన కుమారుడిని కూడా హత్య చేసి పారిపోతుండగా స్థానికులు పట్టుకుని ఆర్కాడు పోలీసులకు అప్పగించారు. ఈ కేసు తుది విచారణ జిల్లా ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టులో శుక్రవారం జరిగింది. నేరం రుజువు కావడంతో రాజేష్‌కు రెండు జీవితఖైదులు, రూ.2 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

వృద్ధురాలి హత్య కేసులో దోషికి జీవిత ఖైదు

విల్లివాక్కం: ఈరోడ్ జిల్లా కొడుముడి సమీపం సమ్మంగుట్టైపుదూర్‌కి చెందిన అరుక్కాణి(70) వడ్డీ వ్యాపారి. ఇతనితో పురుగు మందు పిచికారీ చేసే మారిముత్తుకి పరిచయం ఏర్పడింది. అరుక్కాణి వద్ద నగదు, నగలు ఉన్నాయని తెలుసుకున్న మారిముత్తు.. 2018 డిసెంబరు 10వ తేదీ ఆమె ఇంటికి వెళ్లి అప్పు అడిగాడు. డబ్బు తీసుకురావడానికి ఇంట్లోకి వెళ్లిన వృద్ధురాలిని హత్య చేసి ఐదున్నర సవర్ల బంగారు నగలు దోపిడీ చేసి పారిపోయాడు. కొడుముడి పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి ఈరోడ్ మహిళా కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో తుది విచారణ శుక్రవారం జరిగింది. నేరం రుజువు కావడంతో మారిముత్తుకు జీవిత ఖైదు, రూ.5 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

క్రైం కార్నర్

హత్య కేసులో ఇద్దరి అరెస్టు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కృష్ణగిరి జిల్లా ఎణ్ణేకొళ్‌పుదూర్‌కు చెందిన రఘుపతి(40) హోసూర్ సంతలో కూలీగా, పార్ట్‌టైమ్ వంటమనిషిగా పనిచేస్తున్నారు. ఈ నెల 21వ తేదీ వేకువజామున స్థానిక తెన్‌పెన్నై నది వంతెన సమీపంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న రఘుపతిని కారు ఢీకొంది. తీవ్రంగా గాయపడిన అతన్ని కుటుంబీకులు ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ ఈ నెల 23న మృతి చెందారు. ఘటనపై గురుబరపల్లి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కర్ణాటక రాష్ట్రం పన్నార్‌కట్టాకు చెందిన వినోద్‌కుమార్ తానే ప్రమాదానికి కారణమని ఈ నెల 24వ తేదీ పోలీసు స్టేషన్‌లో లొంగిపోయాడు. రఘుపతి పోస్టుమార్టంలో ఇనుపరాడ్డుతో దాడిచేయడంతో మృతి చెందినట్లు తెలిసింది. దీంతో రఘుపతి సెల్‌ఫోన్‌కు వచ్చిన కాల్స్ డేటా పరిశీలించి అతని బావమరిది రాజా, బంధువు శరత్‌కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

పోక్సో కేసులో యువకుడు...

అరెస్టయిన మోహన్

తిరుత్తణి: తిరువళ్లూరు జిల్లా తిరుత్తణిలోని జేజే రవి నగర్‌లోని ఓ ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి చదువుతున్న బాలిక మూడు రోజుల క్రితం పాఠశాలకు నడుచుకుంటూ వెళ్తుండగా ఓ యువకుడు వెంబడించాడు. అనంతరం లైంగిక వేధింపులకు పాల్పడినట్లు తెలుస్తోంది. బాలిక ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు వీరకనల్లూరు గ్రామానికి చెందిన మోహన్(21)గా గుర్తించి శనివారం పోక్సో చట్టం కింద అరెస్టు చేశారు.

నగదు మోసానికి పాల్పడిన ముగ్గురు...

మురుగన్, విజయ, శశికుమార్

తిరువణ్ణామలై: తిరువణ్ణామలై సమీపం డి.కల్లేరి గ్రామానికి చెందిన మురుగన్, ఆయన భార్య విజయ, శశికుమార్ 2023-24 సంవత్సరం దీపావళి చిట్టీ నిర్వహించారు. స్థానికుల నుంచి రూ.3.5 కోట్లు వసూలు చేసి మోసగించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఈ నేపథ్యంలో మురుగన్, విజయ, శశికుమార్‌లను శనివారం అరెస్టు చేసి చెన్నై పుళల్ జైలుకు తరలించారు.

సహకార సంఘంలో చేతివాటం చూపిన ఇద్దరు ఉద్యోగులు...

వెంకటేశన్, శ్రీనివాసన్

తిరువణ్ణామలై: తిరువణ్ణామలై జిల్లా సొర్పనందల్ ప్రాంతంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉంది. ఇందులో 2020-22 సంవత్సరం వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్, నగలపై అందజేసిన రుణాల్లో రూ.1.50 కోట్ల అవినీతి జరిగినట్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు అందింది. సహకార సంఘాల జిల్లా డిప్యూటీ రిజిస్ట్రార్ మీనాక్షి సుందరం చేపట్టిన దర్యాప్తులో సహకార సంఘంలో కార్యదర్శిగా పనిచేసిన శ్రీనివాసన్, సేల్స్‌మెన్ వెంకటేశన్ కలిసి రూ.1.49 లక్షలు కాజేసినట్లు తేలింది. ఫిర్యాదు మేరకు తిరువణ్ణామలై క్రైం బ్రాంచ్ పోలీసులు శ్రీనివాసన్, వెంకటేశన్‌లను అరెస్టు చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

జాతీయ రహదారిపైనున్న ఆశ్రమం కూడలి నుంచి ఏలూరుకు వెళ్లే ప్రధాన రహదారిలో చీకట్లు అలముకున్నాయి. ఆరు కిలోమీటర్ల మేర ఉన్న ఈ రహదారి ఏలూరుకు స్వాగతద్వారం వంటిది. విద్యుద్దీపాలు లేకపోవడంతో చీకట్లో వాహనదారులు అవస్థలు పడుతూ రాకపోకలు సాగిస్తున్నారు. ఏలూరు నగరపాలకసంస్థ పరిధి రైల్వేస్టేషన్ వరకే ఉంది. మిగిలినదంతా దెందులూరు నియోజకవర్గంలో ఉండటంతో ఎవరు బాధ్యత తీసుకోవాలనే అంశంపై సందిగ్ధత నెలకొంది. ఇటీవల ఏలూరు నుంచి కలపర్రు వెళ్లే మార్గంలో ఎస్వీ రంగారావు కూడలి వరకూ ఏలూరు పట్టణాభివృద్ధి సంస్థ(ఈడా) ఆధ్వర్యంలో విద్యుద్దీపాలను ఏర్పాటుచేశారు. రైల్వేస్టేషన్ కూడలి నుంచి ఆశ్రమం కూడలి వరకూ ఏర్పాటుచేయాలని స్థానికులు కోరుతున్నారు. ఇదే విషయాన్ని ఇటీవల కలెక్టరేట్‌లో జరిగిన డీఆర్సీ సమావేశంలో ఎమ్మెల్యేలు ప్రస్తావించారు. - ఈనాడు, ఏలూరు.

ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్ ఖరారు



ఉంగుటూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పర్యటన ఖరారైంది. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా డిసెంబరు ఒకటిన ఉంగుటూరు మండలంలో పర్యటించనున్నారు. సోమవారం ఉదయం 10.30 గంటలకు ఉండవల్లిలో హెలికాప్టర్‌లో బయల్దేరి 10.55కు గొల్లగూడెం చేరుకుంటారు. హెలిప్యాడ్ వద్ద మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య ప్రజాప్రతినిధులు సీఎంను కలుస్తారు. 11.10 గంటలకు గోపినాథపట్నం బయల్దేరి వెళ్తారు. 11.20కు మూత్రపిండాల రోగి గుడ్ల నాగలక్ష్మి ఇంటికి వెళ్లి పింఛను అందజేసి ఆమెతో మాట్లాడతారు. 11.50కి నల్లమాడులో ఏర్పాటు చేసిన ప్రజావేదిక వద్దకు చేరుకుంటారు. వివిధ శాఖల ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలిస్తారు. 11.55 నుంచి 1.25 గంటల వరకు ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. 2 గంటలకు రోడ్డు మార్గంలో గొల్లగూడెం వచ్చి 2.05 నుంచి 3.35 గంటల వరకు కార్యకర్తలతో సమావేశమవుతారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో 3.40కు హెలిప్యాడ్ వద్దకు చేరుకొని 3.45 గంటలకు ఉండవల్లి బయల్దేరి వెళ్తారు. ఆయా గ్రామాల్లో ఏర్పాట్లను కలెక్టర్ వెట్రిసెల్వి ఎస్పీ ప్రతాప్ శివకిశోర్, జేసీ అభిషేక్ గౌడ తదితరులు శనివారం పరిశీలించారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ తదితరులు

కత్తి దూసిన స్నేహం
మనస్పర్థలతో మిత్రుడిని హతమార్చిన వైనం
కొల్లేరు సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి: కామినేని
6లో

రెడ్డి కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రెడ్డి కుల వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (30 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 80086 21414 & 91549 18858 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

శనివారం సందడికి డబ్బులొచ్చాయ్!

పాఠశాలలకు 'నో బ్యాగ్ డే' నిధులు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: పాఠశాలల్లో శనివారం నో బ్యాగ్ డే కార్యక్రమాల నిర్వహణకు వీలుగా సమగ్ర శిక్షా నిధులను విడుదల చేసింది. ప్రాథమిక పాఠశాలకు రూ.500లు, ఉన్నత పాఠశాలకు రూ.వెయ్యి చొప్పున కేటాయించారు. ఈ మేరకు పథక రాష్ట్ర సంచాలకుడు బి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఏలూరు జిల్లాలో మొత్తం 1767 పాఠశాలలకు రూ.10.04లక్షలు, పశ్చిమ గోదావరి జిల్లాలో 1341 పాఠశాలలకు రూ.7.70 లక్షలను విడుదల చేశారు. ● శనివారం సందడిలో భాగంగా విద్యార్థులకు పుస్తకాల సంచి భారం ఉండదు. వారిలో సృజనాత్మకత, మానసికోల్లాసం, నైపుణ్యాలను వెలికితీసేలా పలు కార్యక్రమాలను అమలు చేస్తారు. 1, 2 తరగతులకు పాడుకుందాం, మాట్లాడుకుందాం, నటిద్దాం, సృజన పేరుతో నాలుగు అంశాలపై కార్యక్రమాలు ఉంటాయి. 3, 4, 5 తరగతులకు సృజన, తోటకు పోదాం-పరిశీలన చేద్దాం, చదువుకుందాం, వినోదం! వినోదం! శీర్షికలతో నాలుగు కార్యక్రమాలను చేయిస్తారు. సృజనాత్మక కార్యక్రమాలకు అవసరమైన సామగ్రి కొనుగోలుకు నిధులను వెచ్చించుకొనే వెసులుబాటు ఉంటుందని సమగ్ర శిక్షా ఏలూరు ఏపీసీ రెడ్డి రామారావు అన్నారు.

రూ.576 కోట్లు విలువైన పొగాకు కొనుగోళ్లు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం రెండో పొగాకు వేలం కేంద్రం (నంబరు 32)లో శనివారంతో కొనుగోళ్లు ముగిశాయి. ఈ కేంద్రంలో రూ.576 కోట్ల విలువైన పొగాకు కొనుగోళ్లు జరిగాయని వేలం నిర్వహణాధికారి సురేంద్ర తెలిపారు. **డిసెంబరు 2 నుంచి..** వేలం కేంద్రం పరిధిలో చూర పొగాకు కొనుగోళ్లు డిసెంబరు 2 నుంచి ప్రారంభం అవుతాయని వేలం నిర్వహణాధికారి సురేంద్ర తెలిపారు.

ఇక్కడ పులుంది.. దానికో లెక్కుంది

బుట్టాయగూడెం, కుక్కునూరు, న్యూస్‌టుడే: మన అడవుల్లో పులులు ఎన్ని ఉన్నాయో గణనకు అటవీశాఖ సోమవారం నుంచి వారం రోజుల పాటు సర్వే చేయనుంది. వీటితో పాటు ఇతర జంతువులు, వాటి ఆవాస ప్రదేశాల్లో పరిసరాలు, వృక్ష, మొక్క జాతులు తదితర అంశాలను కూడా లెక్కిస్తారు. నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ, వైల్డ్ లైఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా (డెహ్రాడూన్)ల సారథ్యంలో ఈ సంస్థల మార్గదర్శకాల ప్రకారం సర్వే చేయనున్నారు. ఏలూరు జిల్లాలోని అడవులు, జాతీయ పార్కు అయిన పాపికొండల అభయారణ్యంలో జంతు గణన చేస్తారు. ఆవాస ప్రదేశాల్లో వన్యప్రాణుల జీవనం, మానవాళికి కలిగే ప్రతికూల పరిస్థితులను కూడా గుర్తిస్తారు.

రేపటి నుంచి వారం రోజుల పాటు అడవుల్లో గణన

ఇది ఆరోసారి.. నాలుగేళ్లకు ఒకసారి ఈ సర్వే చేస్తారు. ఇప్పుడు ఆరోసారి చేస్తున్నారు. మొదటి మూడు రోజులు పెద్ద పులులు, చిరుత పులులు వంటి మాంసాహార, తరువాత మూడు రోజులు శాకాహార జంతువుల గణన చేస్తారు. ఏలూరు జిల్లా మన్యం అడవులు, పాపికొండల్లో పెద్ద పులులు స్థిర నివాసాలు ఉన్నట్లు గతంలో ఆనవాళ్లు గుర్తించలేదు. కానీ సరిహద్దు రాష్ట్రాల్లోని అడవుల నుంచి మూడు పులులు వచ్చి వెళ్తున్నట్లు అంచనా. వీటితో పాటు ఎక్కువ సంఖ్యలో చిరుతలు ఉన్నాయి. గొర్రె గేదెలు, కొండ గొర్రెలు, కొండ మేకలు, కౌంజు, చుక్క కౌంజులు, ఎదురు ఎలుకలు(మౌస్ డీర్), జింకలు, అడవి పందులు ఉన్నాయని చెబుతున్నారు.

వన్య ప్రాణులు సంచరించే అవకాశం ఉన్న ప్రదేశంలో వృక్షానికి గుర్తు వేస్తున్న అటవీ సిబ్బంది

ఎలా చేస్తారు.. నిర్దేశించుకున్న ప్రదేశంలో ఐదు కిలోమీటర్ల మేర సిబ్బంది నడిచి తిరుగుతూ పులులు, ఇతర జంతువుల సంచారానికి సంబంధించిన ఆనవాళ్లు గుర్తిస్తారు. జంతువులను నేరుగా కనిపిస్తే ఫొటో తీస్తారు. లేదా చెట్ల రాపిడి, పెంటికలు తదితరాలను గుర్తిస్తారు. అడవుల్లో సంచరించే వారి నుంచి కూడా సమాచారాన్ని సేకరిస్తారు. 'పులుల గణన ప్రధానం అయినా ఇతర జంతువులతో అన్ని అంశాలను సర్వేలో గుర్తిస్తారు' అని జిల్లా అటవీశాఖ అధికారి పి.వెంకట సందీప్‌రెడ్డి తెలిపారు.

జిల్లాలో అటవీ విస్తీర్ణం ఇలా.. (హెక్టార్లలో..)	ఏలూరు	జంగారెడ్డిగూడెం	కన్నాపురం	పోలవరం	కుక్కునూరు	అమరవరం
	19,778.37	19,765.81	19,356.83	24,331.42	30,741.27	16,935.02

బీచ్‌లోకి అనుమతి లేదు

మొగల్తూరు, నరసాపురం, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో సముద్ర అలలు ప్రమాదకరంగా ఉన్నందున పేరుపాలెం సౌత్, కేపీపాలెంసౌత్ బీచ్‌కు ఆదివారం పర్యాటకులను అనుమతించబోమని ఎస్సై జి.వాసు తెలిపారు.

చేపల వేటకు వెళ్లొద్దు : తుపాను హెచ్చరికల నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలోకి చేపలవేటకు వెళ్లొద్దని మత్స్య శాఖ సహాయ సంచాలకుడు ఎల్ఎల్ఎన్ రాజు సూచించారు. ఇప్పటికే సముద్రంలోకి వేటకు వెళ్లిన మత్స్యకారులు వెంటనే తీరానికి చేరుకోవాన్నారు.

శుభకరాయ.. సుబ్రహ్మణ్యాయ!

వైభవంగా రథోత్సవం

సింగరాయపాలెం(ముదినేపల్లి), న్యూస్‌టుడే: సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటరులోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుడి షష్ఠి మహోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి స్వామివారు, అమ్మవార్లు గ్రామ వీధుల్లో అత్యంత వైభవోపేతంగా రథంపై ఊరేగారు. విద్యుత్తు దీపాలంకరణల నడుమ కల్యాణ రథయాత్ర కనుల పండువగా సాగింది. అడుగడుగునా భక్తుల పూజలు అందుకుంటూ స్వామివారు వైభవంగా పుర వీధుల్లో ఊరేగారు. ఉదయం ఆలయ ఆవరణలో కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది.

ఏడుకొండలవాడా.. వేంకటేశా..

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి క్షేత్రం శనివారం కిటకిటలాడింది. శ్రీదేవిభూదేవి సమేత శ్రీనివాసుడిని దర్శించుకునేందుకు భక్తులు వేలాదిగా తరలి వచ్చారు. స్వామివారిని సుమారు 25వేల మందికి పైగా దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

భక్తులతో నిండిన శ్రీవారి దర్శన క్యూకాంప్లెక్స్

జాతీయ గుంతల రహదారి

అచ్యుతాపురం నుంచి నరసన్నపాలెం వరకు 516డీ జాతీయ రహదారిపై పలు చోట్ల ఏర్పడిన గుంతలతో చోదకులు, ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. అచ్యుతాపురం, కొయ్యలగూడెం మార్కెట్‌యార్డు, తితిదే కల్యాణ మండపం సమీపంలో గుంతలు పడ్డాయి. బస్టాండు నుంచి వినాయకుడి గుడి వరకు రహదారి కుంగుతోంది. దీంతో వాహనాలు అదుపు తప్పి త్రుటిలో ప్రమాదాలను తప్పించుకుంటున్నారు. ఈ విషయమై జాతీయ రహదారుల డీఈ శ్రీనివాస్ మాట్లాడుతూ.. రహదారిపై మరమ్మతు పనులు చేపట్టామన్నారు. గుంతలను పూడ్చి సమస్య పరిష్కరిస్తామన్నారు. - న్యూస్‌టుడే, కొయ్యలగూడెం గ్రామీణ

దగ్గర్లో ఉన్నా దూరానికే

ప్రభుత్వంపై రవాణా ఖర్చుల భారం

చింతలపూడి, ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ సొమ్ము ఏ రూపంలో వచ్చినా దళారులు దోచేయకుండా ఆగడం లేదు. సర్కారు రవాణా ఖర్చులు భరిస్తుందన్న లొసుగును ఆసరాగా చేసుకొని దూర ప్రాంత మిల్లులకు ధాన్యం తరలిస్తున్నారు. కమీషన్ చెల్లించిన వారికే వడ్ల లారీలు వెళ్తున్నాయి. మండలంలో నాలుగు మిల్లులు బ్యాంక్ గ్యారెంటీ ఇచ్చి కొనుగోలు చేస్తున్నా దెందులూరు, ఏలూరు మిల్లులకు ధాన్యం పంపిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్నారు.

రైతులను ఆదుకునేందుకు రవాణా ఛార్జీలను పూర్తిగా ప్రభుత్వమే భరిస్తోంది. కానీ ఆ సాయం దళారుల పాలవుతోంది. రైతుల వద్ద నుంచి ధాన్యం కొని పక్కనే ఉన్న మిల్లులకు కాకుండా ఎక్కడో 60కి.మీ దూరంలో ఉన్న వాటికి అమ్ముకుంటున్నారు.

అదనపు భారం.. ప్రభుత్వం రవాణా ఛార్జీలు కింద 8 కి.మీ దూరం వరకు మెట్రిక్ టన్నుకు రూ.324, ఆపై ప్రతీ 8-20 వరకు రూ.7, 20-40 వరకు రూ.6.50, 40-80 వరకు రూ.6, 80కి.మీ పైన అయితే టన్నుకు రూ.5.50 ఇస్తోంది. లోడ్ చింతలపూడి నుంచి ఏలూరు వెళ్తే 25 టన్నుల లారీకి సుమారు రూ.13వేలు ప్రభుత్వంపై రవాణా ఖర్చుల భారం పడుతోంది. దగ్గర్లో ఉన్న మిల్లులకు ధాన్యం వెళ్తే రవాణా ఛార్జీలు 50శాతం పైగా తగ్గే అవకాశం ఉంది.

ఏర్పాటు చేయాల్సిన ధాన్యం సేకరణ కేంద్రాలు- 234
ఇంత వరకు చేసినవి- 198
ధాన్యం సేకరణ లక్ష్యం 4.50 లక్షల టన్నులు
ఇప్పటి వరకు కొనుగోలు 1.48 లక్షలు
సీఎంఆర్ కింద ట్యాగ్ అయిన రైస్ మిల్లులు 108

ప్రభుత్వానికి నష్టం.. జిల్లాలోని దాదాపు అన్ని మిల్లుల నుంచి ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం హామీ తీసుకుంది. జిల్లాలో 100కి పైగా మిల్లులు ఉన్నాయి. కర్షకులు దగ్గర్లోని మిల్లుకు అమ్ముకునే సౌలభ్యం ఉన్నా తేమ శాతం, గోనెసంచులు అందుబాటులో లేకపోవడంతో దళారుల వద్దకు వెళ్తున్నారు. ఇదే అదనుగా లారీలు ఏర్పాటు చేసి తక్కువ ధరకు ధాన్యం కొంటున్నారు. ప్రభుత్వం కిరాయి ఇస్తుండటంతో ఎక్కువ దూరంలో ఉన్న మిల్లులకు రవాణా చేస్తున్నారు. 'బ్యాంక్ గ్యారెంటీ ఇచ్చిన మిల్లులకు ధాన్యం పంపిస్తున్నాం. దళారుల ప్రమేయం లేకుండా చూసి స్థానికంగా ఉన్న మిల్లులకే ప్రాధాన్యమిస్తాం' అని పౌరసరఫరాలశాఖ డీఎం శివరామమూర్తి తెలిపారు.

మీరు నివేదిక ఇస్తే కొత్త పరిశ్రమ

ఆయిల్‌ఫెడ్ ఎండీకి ప్రభుత్వం లేఖ

ఈనాడు-ఏలూరు: రాష్ట్రంలో రెండు చోట్ల పామాయిల్ ప్రాసెసింగ్ యూనిట్ల నిర్మాణానికి సవివర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)లు అందజేయాలని ప్రభుత్వం ఏపీ ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ ఎండీకి ఈ నెల 25న లేఖ రాసింది. అందులో ఏ నిధులతో ఏర్పాటు చేస్తారో తెలియజేయాలని కోరింది. ప్రస్తుతం పెదవేగిలో 16 ఎకరాల విస్తీర్ణంలో ఏపీ ఆయిల్‌ఫెడ్‌కు ఏకైక పామాయిల్ కర్మాగారం ఉంది. ఇది దశాబ్దాల క్రితం నాటిది. ఇటీవల దీన్ని ప్రైవేటుపరం చేయబోతున్నారని ప్రచారం నడిచింది. ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మిల్లును కొనసాగించాలని, పీపీపీని వ్యతిరేకిస్తున్నామని ఏపీ స్టేట్ ఆయిల్‌పామ్ రైతుల సంక్షేమ సంఘం స్పష్టం చేసింది. దీంతో అప్పట్లో తదుపరి చర్యలు నిలిచిపోయాయి.

ప్రస్తుతం మిల్లు నిర్మాణానికి నాలుగు కన్సల్టెన్సీ కంపెనీలను పిలిచి డీపీఆర్ తయారుచేసి ఇవ్వాలని కోరటం ప్రాధాన్యం సంతరించుకుంది. నిర్మాణానికి ఆయిల్‌ఫెడ్ నిధులు వెచ్చించాలా? ప్రభుత్వ నిధులా? ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య(పీపీపీ) విధానంలో కావాలో చెప్పాలంది. మార్చి 28న సచివాలయంలో మిల్లు నిర్మాణంపై ఉన్నత స్థాయి సమీక్ష జరిగింది. ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్‌కు చెందిన రూ.155.986 కోట్ల నిధులు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని, అవి ఇస్తే వాటితోనే పెదవేగిలోని పురాతన మిల్లు స్థానే కొత్తది నిర్మించుకుంటామని అధికారులు కొందరు వివరించారు. మిల్లు పాతదైనా లాభాల బాటలోనే నడుస్తోంది. కొత్త మిల్లు ఎలా నిర్మించాలనుకుంటున్నారో తెలియజేయాలని ఎండీకి రాసిన లేఖలో కోరటాన్ని కొందరు కార్పొరేషన్ అధికారులు తప్పుబట్టారు.

మద్దతు ధర నిర్ణయం ఇలా.. ఇక్కడి మిల్లులో వచ్చే ఆయిల్ రికవరీ శాతాన్ని(ఓఈఆర్) ప్రామాణికంగా తీసుకుని ఆయిల్‌పామ్ పంటకు మద్దతు ధరను నిర్ణయిస్తున్నారు. అలాంటప్పుడు దీన్ని ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనసాగించాలని, పీపీపీకి ఇవ్వకూడదనేది అధికారుల మాటగా ఉంది. గంటకు 24 మెట్రిక్ టన్నులు క్రషింగ్ చేసేలా రూ.6 కోట్ల వ్యయంతో 2019లో పెదవేగిలోని ప్రాసెసింగ్ యూనిట్‌ను ఒకసారి ఆధునికీకరించారు. తర్వాత అప్‌గ్రేడేషన్‌కు నోచుకోలేదు. దీని పరిధిలో ఉన్న పలు ప్రైవేటు మిల్లులు అధునాతన యంత్ర పరికరాలతో గంటకు 30 నుంచి 60 మెట్రిక్ టన్నులు క్రషింగ్ చేసే సామర్థ్యంతో పని చేస్తున్నాయి. కాకినాడలోనూ మిల్లు నిర్మాణానికి ప్రతిపాదనలు కోరడం గమనార్హం.

ప్రాజెక్టు మార్గ నిర్మాణానికి రూ.117.80 కోట్లు

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం ఏటిగట్టు సెంటర్ నుంచి ప్రాజెక్టు స్పిల్‌వే వరకు ఏడు కిలోమీటర్ల పొడవునా.. రహదారితో పాటు వంతెనలు, కల్వర్టుల నిర్మాణానికి రాష్ట్ర మంత్రి వర్గం రూ.117.80 కోట్లకు ఆమోద ముద్రవేసింది. ఈ నిధులతో పోలవరం ఏటిగట్టు సెంటర్ నుంచి స్పిల్‌వే వరకు డబుల్ లైన్ రహదారి వేస్తామని ప్రాజెక్టు ఈఈ పి.వెంకటరమణ చెప్పారు. కడెమ్మ అవుట్‌ఫాల్ స్లూయిజ్ వెనుక భాగంలో, మామిడిగొంది ఈ షడిల్ డ్యామ్ వద్ద వంతెనలు, దేవరగొంది వద్ద ఎఫ్ షడిల్ డ్యామ్ వద్ద కల్వర్టు నిర్మిస్తామన్నారు. కడెమ్మ అవుట్‌ఫాల్ స్లూయిజ్ వెనుక భాగంలో నిర్మించే వంతెనకు దాదాపు రూ.20 కోట్లు ఖర్చవుతుందన్నారు.

అక్కడ భళా.. ఇక్క 'డీలా'..

గోపాలపురం మండలం పరిధిలో ఇలా..

కొయ్యలగూడెం, గోపాలపురం మండలాల పరిధిలో సుమారు వెయ్యి ఎకరాలకు పైగా సాగు నీరందించే గోపాలపురం సప్లయ్ ఛానల్ కాలువ నిర్వహణను అధికారులు గాలికొదిలేశారు. గోపాలపురం నియోజకవర్గం పరిధి రైతులు తమ ప్రజాప్రతినిధిని ఆశ్రయించగా.. ఆయన భరోసాతో తమ పరిధిలోని కాలువలో పూడిక తీసి, తుప్పలు తొలగించారు. కొయ్యలగూడెం పరిధికి చెందిన సుమారు 4 కి.మీల మేర తుప్పలు పెరిగి, పూడిక నిండి అధ్వానంగా ఉంది. ఈ విషయమై చిన్ననీటివనరుల శాఖ కొయ్యలగూడెం ఏఈ రాహుల్ భాస్కర్ మాట్లాడుతూ. ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించామన్నారు. - న్యూస్‌టుడే, కొయ్యలగూడెం గ్రామీణ

కొయ్యలగూడెం పరిధిలో దుస్థితి

SURYA POWER TREE
D.No. 8-52-1/2, CHINNA WALTAIR, VISAKHAPATNAM - 530003
WANTED DEALERS
Surya Power Tree is No.1 Rooftop Solar company in A.P.
We require both MALE AND FEMALE in all areas of
WEST GODAVARI (BHEEMAVARAM) AND ELURU DISTRICTS
TO CANVAS BENEFITS OF ROOFTOP SOLAR FOR HOMES AND TO GET ORDERS FOR PM SURYA GHAR SCHEME.
- Job training will be given.
- Attractive DISCOUNT. No Deposit.
- They can work from their home Town or Village.
- Sky is the limit for earning under this scheme as Government is supporting solar for homes by giving subsidy and Banks are giving loans with low interest without security.
RETIRED GOVERNMENT EMPLOYEES ALSO CAN CONTACT
79971 74274 / 98484 84001

32 గ్రామాలకు పీఎంఏజీవై నిధులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఏలూరు జిల్లా పరిధిలో పలు నియోజక వర్గాల్లో 32 గ్రామాలకు పీఎంఏజీవై నిధులు మంజూరు చేస్తూ కలెక్టరు వెట్రిసెల్వి ఆదేశాలు జారీ చేశారు. చింతలపూడికి రూ.20 లక్షలు దెందులూరుకు రూ.40 లక్షలు, ద్వారకా తిరుమలకు రూ.80 లక్షలు, ఏలూరుకు రూ.40లక్షలు, మండవల్లికి రూ.40లక్షలు, ముదినేపల్లికి రూ.40 లక్షలు, నూజివీడుకు రూ.40 లక్షలు, పెదవేగికి రూ.20 లక్షలు, టి.నర్సాపురానికి రూ.20 లక్షలు, ఆగిరిపల్లికి రూ.40 లక్షలు, కైకలూరుకు రూ.20లక్షలు, ముసునూరుకు రూ.60 లక్షలు మంజూరయ్యాయి. ఆయా మండలాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఈ నిధులు వినియోగించనున్నారు.

రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పీఆర్వో కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. డిసెంబరు 7, 14, 21, 28 తేదీల్లో సికింద్రాబాద్-అనకాపల్లి (07041), డిసెంబరు 8, 15, 22, 29 తేదీల్లో అనకాపల్లి-సికింద్రాబాద్ (07402) రైళ్లు నడపనున్నట్లు తెలియజేశారు. చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, రాజమహేంద్రవరం, సామర్లకోట, అన్నవరం, తుని, ఎలమంచిలి స్టేషన్ల మీదుగా ఈ రైళ్లు పయనిస్తాయన్నారు.

కమ్మని వంటకాలు.. నోరూరే రుచులు

టి.నరసాపురం, న్యూస్‌టుడే: కమ్మని వంటకాలు నోరూరే రుచులతో అందర్నీ ఆకట్టుకున్నారీ చిన్నారులు. టి.నరసాపురం మండలం బొర్రంపాలెం ఉన్నత పాఠశాలలో శనివారం జిల్లా స్థాయి ఫుడ్ ఫెస్టివల్‌ను తొమ్మిది, పదో తరగతి విద్యార్థులు నిర్వహించారు. నూనె, పంచదార, మైదా వినియోగించకుండా.. ఆరోగ్యానికి హాని తలపెట్టని సుమారు 50 రకాల పదార్థాలు తయారు చేసి కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, స్థానికుల అభినందనలు పొందారు. విద్యార్థులు అయిదు స్టాళ్లు ఏర్పాటు చేసి బత్తాయి, నిమ్మ, యాపిల్, దానిమ్మ, వంటి 10 రకాల పళ్ల రసాలు, బాదం, ద్రాక్ష వంటి వాటితో డ్రైఫ్రూట్స్ లడ్డూలు, రాగులు, సజ్జలు, గోధుమలు, కొర్రలు, జొన్నలు వంటి చిరు ధాన్యాలతో ఆహార పదార్థాలు, కూరగాయలు, పండ్లతో సలాడ్స్, వేరుశనగ, శనగ, బొబ్బర్లతో బెల్లం కలిపిన ఉండలు ఒకటికి మించి మరొకటి ఆకర్షించాయి. కార్యక్రమంలో బొర్రంపాలెం టి.నరసాపురం, తిరుమలదేవిపేట ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అహ్మద్‌ఆలీ, లింగస్వామి, శ్రీనివాస్, వీసీవో శ్రీను, వీటీ త్రినాధ్ పాఠశాల కమిటీ ఛైర్మన్ కంపసాటి రమేశ్ పాల్గొన్నారు.

ఫుడ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు, అధికారులు

ఉపాధ్యాయుల సహకారంతో.. మా పాఠశాల ఉపాధ్యాయుల సహకారంతో మేము పలు రకాల ఆహార పదార్థాలు తయారు చేయడం నేర్చుకున్నాం. నిత్యం మనం తినే ఆహార పదార్థాలు నూనె, పంచదార, మైదా వినియోగించకుండా రుచికరంగా తయారు చేశాం. - చిట్లూరి జాహ్నవి, తొమ్మిదో తరగతి

ఆరోగ్యం మన చేతుల్లోనే.. పౌష్టికాహారం తీసుకోవడంతో మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని గుర్తించాం. బయట దొరికే జంక్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్, రసాయనాలతో కూడిన శీతల పానీయాలు వినియోగించకుండా ఉంటే ఆరోగ్యం బాగుంటుందని తెలుసుకున్నాం. - నాగశౌర్య, పదో తరగతి

R3 Promoters Developers
Ananda Lahari
Celebrate Retirement Living At Its Best
Edupugallu, Bandar Road, Vijayawada
ఉద్యోగ విరమణానంతరం ఉత్తేజభరిత జీవితం..
ఫైవ్ స్టార్ రిటైర్‌మెంట్ హోమ్స్ & మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
PROJECT HIGHLIGHTS
2 BHK FLATS FOR SALE
- 24X7 సెక్యూరిటీ
- 24X7 ఆరోగ్య భద్రత
- ఇంటర్‌కమ్
- ఆంఫిథియేటర్
- వాకింగ్ ట్రాక్స్
- స్విమ్మింగ్ పూల్
- సెలూన్ & లైబ్రరీ
- ప్రతీ ఫ్లాటుకు అత్యవసర అలారం సిస్టమ్
- కామన్ కిచెన్ & డైనింగ్
- యాక్టివిటీ సెంటర్‌తో జిమ్
- అవుట్‌డోర్ జిమ్
- హౌస్ కీపింగ్ సర్వీస్
- మినీ బాంకెట్ హాల్
- కాఫీ షాప్
Scan for Location
Call: 98854 63376, 72101 44444, 96427 74699

(c) eenadu

12 నుంచి హేలాపురి బాలోత్సవం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: హేలాపురి బాలోత్సవాన్ని విజయవంతం చేయాలని డీఈవో వెంకటలక్ష్మమ్మ పిలుపునిచ్చారు. డిసెంబరు 12న నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రాలను స్థానిక డీఈవో కార్యాలయంలో శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మమ్మ మాట్లాడుతూ ఎక్కువ మంది విద్యార్థులు బాలోత్సవంలో పాల్గొనేలా చూడాలన్నారు. ఆహ్వాన సంఘం ప్రతినిధులు ఏ.నరసింహారావు, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టీటీసీ పరీక్ష ఫలితాలు విడుదల

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఈ ఏడాది ఆగస్టులో నిర్వహించిన టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్(టీటీసీ) పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయని డీఈవో ఎం.వెంకటలక్ష్మమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయ వెబ్‌సైట్‌లో (www.bse.ap.gov.in) ఫలితాలను అందుబాటులో ఉంచారన్నారు.

బాధితులకు మెరుగైన సేవలందించండి

కౌన్సెలింగ్ ఇస్తున్న రత్నప్రసాద్

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: బాధితులకు మెరుగైన సేవలందించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాద్ అన్నారు. ఏలూరు సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని వన్‌స్టాప్ కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించారు. అక్కడ అందుతున్న సేవలు, సౌకర్యాలను పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేశారు. స్వయంగా కౌన్సెలింగ్ నిర్వహించారు. ఎప్పుడు ఏ సమయంలో అయినా బాధిత మహిళలు, యువతులు, బాలికలు ఈ కేంద్రాన్ని ఆశ్రయించినప్పుడు వారిని ఆదరించి అవసరమైన న్యాయ, వైద్య సహాయంతోపాటు అవసరాన్ని బట్టి వసతి ఏర్పాట్లు చేసి పూర్తి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.

కత్తి దూసిన స్నేహం!

మనస్పర్ధలతో మిత్రుడిని హతమార్చిన వైనం

తణుకు, న్యూస్‌టుడే: కడివెడు పాలలో ఒక చుక్క విషం పడినా మొత్తం విరిగిపోతాయి. అదే తీరులో ప్రాణానికి ప్రాణమైన స్నేహితుల మధ్య చిన్న మనస్పర్థ పెనుభూతంగా మారి ప్రాణాలు తీసే వరకూ వెళ్లింది. నిద్రిస్తున్న సమయంలోనే మిత్రుడిని కడతేర్చాడు. తణుకు శివారులో ఉన్న డ్రైవర్స్ కాలనీలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన ఈ ఉదంతం స్థానికంగా సంచలనం రేకెత్తించింది. ఈ ఘటనలో శిరాళం ప్రభాకర్ (28) మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు... పైడిపర్రు డ్రైవర్స్ కాలనీలో శిరాళం ప్రభాకర్, కందుల శ్రీను ఇరుగుపొరుగు ఇళ్లలో నివాసముంటున్నారు. ప్రభాకర్ డ్రైవర్‌గా పనిచేస్తుండగా, శ్రీను ఏసీ టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు. శ్రీను సమీప బంధువైన మహిళతో ప్రభాకర్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ కృష్ణకుమార్

భావించి ఇటీవల అతణ్ని హెచ్చరించాడు. దీంతో ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయి. మూడురోజుల క్రితం శ్రీను తలపై ప్రభాకర్ బలంగా కొట్టాడు. దీన్ని అవమానంగా భావించిన అతడు తన మరో మిత్రుడైన కాపకాయల గణేష్‌తో కలిసి ప్రభాకర్‌పై దాడి చేయాలని ప్రణాళిక వేసుకున్నాడు. శుక్రవారం మద్యం తాగి అర్ధరాత్రి దాటాక ప్రభాకర్ ఇంట్లోకి ప్రవేశించారు. నిద్రిస్తున్న సమయంలో చాకుతో విచక్షణా రహితంగా దాడి చేశాడు. కుటుంబ సభ్యులు కేకలు వేయడంతో శ్రీను పారిపోయాడు. గణేశ్‌ను స్థానికులు పట్టుకున్నారు. తీవ్రంగా గాయపడిన ప్రభాకర్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న తణుకు గ్రామీణ సీఐ బి.కృష్ణకుమార్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి నిందితులను విచారిస్తున్నారు.

పెచ్చులూడి పడిన పంచాయతీ భవనం పైకప్పు

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలం అయ్యవారిరుద్రవరం పంచాయతీ భవనంలో శనివారం పెచ్చులూడి పడటంతో డిజిటల్ సహాయకుడికి స్వల్ప గాయాలయ్యాయి. గ్రామంలో సచివాలయ భవనం నిర్మాణం చివరి దశలో ఉంది. మరో రెండు, మూడు లక్షల రూపాయలు ఖర్చు చేస్తే ప్రజలకు అందుబాటులోకి వస్తుంది. కానీ ఆ నిధులు లేక పోవడంతో శిథిలమైన పంచాయతీ భవనంలో సచివాలయ ఉద్యోగులు కాలాన్ని వెళ్లదీస్తున్నారు. భవనం పెచ్చులూడి పడటంతో భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

కొండచిలువను మెడలో వేసుకుని హల్‌చల్

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమలలో ఓ వ్యక్తి మద్యం మత్తులో కొండ చిలువను మెడలో వేసుకుని హల్‌చల్ చేశాడు. ద్వారకాతిరుమలకు చెందిన లాజర్ అనే వ్యక్తి శుక్రవారం రాత్రి చేపల కోసం చెరువులో వల వేశాడు. ఉదయం చెరువు దగ్గరికి వెళ్లి వల లాగి చూసే సరికి అందులో భారీ కొండ చిలువ చిక్కుకుని కనిపించింది. మద్యం మత్తులో ఉన్న లాజర్ దానిని వల నుంచి బయటకు తీసి.. కర్రతో కొట్టి చంపాడు. చనిపోయిన కొండ చిలువను మెడలో వేసుకుని వీధుల్లో తిరుగుతూ హల్‌చల్ చేశారు. దీంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. అలాగే స్థానిక దేవస్థానం ఓరియంటల్ ఉన్నత పాఠశాలలోకి వెళ్లి.. విద్యార్థులకు కొండ చిలువను చూపించడంతో వారు.. భయాందోళనకు గురయ్యారు. ఉపాధ్యాయులు అతన్ని అక్కడి నుంచి బయటకు పంపించేశారు.

యువతి ప్రేమ వ్యవహారం: స్టేషన్ ఆవరణలో యువకుడిపై దాడి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఓ ప్రేమ వ్యవహారం నూజివీడు పోలీసు స్టేషన్ ప్రాంగణంలో ఉద్రిక్తతకు కారణమైంది. యువకుడిపై యువతి బంధువులు దాడి చేసి గందరగోళం సృష్టించారు. దాడికి పాల్పడుతున్న వారిని కానిస్టేబుళ్లు అతి కష్టమ్మీద నిలువరించి యువతీ యువకులను స్టేషన్‌లోకి తీసుకుని వెళ్లి రక్షణ కల్పించారు. సీఐ పి.సత్యశ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. నూజివీడు బాపునగర్‌కు చెందిన మార్తిన రామకృష్ణ ఇటీవల తన కుమార్తెకు వివాహం నిశ్చయించారు. కాగా శుక్రవారం నుంచి తమ కుమార్తె కనపడటం లేదని ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ జరిపి ఆ యువతి తణుకులో పూజారి డేనియల్ అనే వ్యక్తితో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే కానిస్టేబుళ్లను పంపి వారిని శనివారం మధ్యాహ్నం స్టేషన్‌కు తీసుకొచ్చారు. భోజన సమయం కావడంతో స్టేషన్‌లో ముగ్గురు సిబ్బందే ఉన్నారు. ఈ సమయంలో యువతి బంధువులు 20 మందికిపైగా వచ్చి మూకుమ్మడిగా డేనియల్‌పై దాడి చేశారు. వెంటనే కానిస్టేబుళ్లు ఆ యువకుడిని రక్షించి స్టేషన్ లోపలకు తీసుకెళ్లారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. స్టేషన్‌పై ఎటువంటి దాడి జరగలేదని, స్టేషన్ ఆవరణలో తమ అదుపులో ఉన్న వ్యక్తిపై దాడికి పాల్పడి వారిపై చట్ట ప్రకారం చర్యలుంటాయని స్పష్టం చేశారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

పరిశీలిస్తున్న ఎస్సై నాగబాబు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఇంటి యజమానులు లేని సమయంలో దొంగలు చోరీకి పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. తంగెళ్లమూడి ద్వారకానగర్‌కు చెందిన శొంఠి వెంకట సుబ్రహ్మణ్యం ఈ నెల 21న ఇంటికి తాళం వేసి కుటుంబంతో సహా బంధువుల ఇంటికి విజయవాడ వెళ్లారు. ఈ క్రమంలో దొంగలు తాళాలు పగలగొట్టి ఇంట్లోకి చొరబడి బంగారు నగలు, వెండి వస్తువులు చోరీ చేశారు. సుబ్రహ్మణ్యం ఇంటికి సీసీ కెమెరాలు అమర్చి చరవాణి ద్వారా పర్యవేక్షించే ఏర్పాటు చేసుకున్నారు. సీసీ కెమెరాలు పక్కకు తిరిగి ఇతర ప్రాంతాలను చూపించడంతో నేరం జరిగిందని గుర్తించి శనివారం ఇంటికి వచ్చారు. అప్పటికే చోరీ జరిగింది. మూడున్నర కాసుల బంగారు నగలు, పావుకిలో వెండి అపహరణకు గురైనట్లు గుర్తించారు. దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు ఏలూరు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నమూనా ప్రశ్నపత్రాల పుస్తకం విడుదల

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: యూటీఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన పదో తరగతి నమూనా ప్రశ్న పత్రాల పుస్తకాన్ని శనివారం స్థానిక డీఈవో కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారిణి వెంకటలక్ష్మమ్మ విడుదల చేశారు. యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు శ్యాంబాబు, సహాధ్యక్షులు ఎస్.సుధారాణి, ప్రధాన కార్యదర్శి ఆర్.రవికుమార్, కోశాధికారి రంగమోహన్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లేరు సమస్య పరిష్కారానికి కృషి: కామినేని

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

కైకలూరు, న్యూస్‌టుడే: కొల్లేరు సమస్య పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. కైకలూరులో శనివారం నిర్వహించిన ఓ ఆక్వా సదస్సులో కొల్లేరు అంశంపై ఆయన మాట్లాడారు. గడిచిన అయిదేళ్లలో కొల్లేరు గురించి మాట్లాడిన నాయకులు లేరని.. ఇప్పుడు సమస్య ఏమైందని హడావుడి చేస్తున్నారని మండిపడ్డారు. పక్షులతో పాటు ప్రజలు జీవించాలనే నినాదాన్ని, జిరాయితీ, డి పట్టా రైతుల సమస్యలను సుప్రీంకోర్టు, సీఈసీ, నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ దృష్టికి తీసుకెళ్లామని, రాష్ట్రంతో పాటు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. కొల్లేరు సమస్య ఇద్దరు వ్యక్తులు కూర్చుని మాట్లాడుకుంటే సమసి పోయేది కాదని దేశ అత్యున్నత న్యాయస్థానంతో పాటు 5 శాఖల నిర్ణయాలపై ఆధారపడి ఉందన్న విషయంపై అవగాహన అవసరమన్నారు. 26 ఏళ్ల తరువాత కొల్లేరుకు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే మార్గం లభించడంతో రైతులతో కలిసి అలుపెరుగని పోరాటం చేస్తున్నామన్నారు.

అవగాహన లేని వారు చిక్కుముళ్లు వేశారు.. ఎమ్మెల్సీ జయమంగళ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంపై కనీస అవగాహన లేని కొందరు ఇతర ప్రాంత వాసులు.. విధ్వంసాలు జరుగుతున్నాయని కేసులు వేసి సమస్యకు చిక్కుముళ్లు వేశారని తెలిపారు. గతంలో అజీజ్, సుకుమార్ కమిటీలు ఇచ్చిన నివేదికలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. కూటమి పాలనలో కొల్లేరు సమస్య పరిష్కారం కావాలని, దీనికి రాజకీయాలకు అతీతంగా కలిసి రావాలని రాష్ట్ర చేపల రైతు సంఘం అధ్యక్షుడు నంబూరి వెంకటరామరాజు పేర్కొన్నారు. కామినేని నేతృత్వంలో మంచి జరుగుతుందని నమ్ముతున్నట్లు చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, రాష్ట్ర వడ్డి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, సీపీఎం నాయకుడు బలరామ్ పాల్గొన్నారు.

ఆప్కాబ్ ఛైర్మన్‌కు వినతిపత్రం, కరపత్రాలు అందజేసిన సమితి నాయకులు

గోదావరి జిల్లాగా మార్పు చేయాలి

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: పూర్వ పశ్చిమ గోదావరి జిల్లా కేంద్రంగా ఉన్న ప్రస్తుత ఏలూరు జిల్లా పేరును గోదావరి జిల్లాగా మార్పు చేయాలని.. ఇది స్థానిక ప్రజల ఆకాంక్ష అని గోదావరి జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో అన్ని విభాగాలకు చెందిన అఖిలపక్ష నాయకులు కోరారు. దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజల మదిలో గోదావరి అనే పదం పదిలమైందని సాధన సమితి నాయకులు షేక్ ముస్తాఫా, పరిమి సత్యనారాయణ, ముప్పిడి శ్రీనివాసరావు అన్నారు. నాయకుల బృందం శనివారం ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, బడేటి చంటి, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ తదితరులను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. గోదావరి లేదా ఉత్తర గోదావరి జిల్లాగా పేరు మార్చాలన్నారు. ప్రజాప్రతినిధులు సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సఫలీకృతమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

రేపు హ్యాండ్‌బాల్ జట్టు ఎంపిక పోటీలు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల హ్యాండ్ బాల్ సంఘం ఆధ్వర్యాన సీనియర్ పురుషుల విభాగంలో జిల్లా జట్టు ఎంపికను పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరం మండలం కొణితవాడలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో డిసెంబరు ఒకటిన సాయంత్రం 3 గంటలకు నిర్వహించనున్నట్లు ఆ సంఘ కార్యదర్శి కె.అలివేలుమంగ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపికైన జట్టు డిసెంబరు 4 నుంచి 6 వరకు కర్నూలులో నిర్వహించే అంతర్ జిల్లాల హ్యాండ్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారని.. మరిన్ని వివరాలకు 83283 12583, 90308 94311 నంబర్లలో సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు.

జాతీయ స్థాయికి అర్హత..

విజేతలతో కళాశాల ప్రతినిధులు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక సెయింట్ థెరిసా కళాశాల విద్యార్థినులు క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచారు. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్, బాస్కెట్‌బాల్ పోటీల్లో డి.సాయిభవాని, బి.దేవిశ్రీ బాస్కెట్‌బాల్ పోటీలో, కె.జోత్స్న హ్యాండ్‌బాల్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారని ప్రధానాచార్యులు పి.మెర్సీ ఒక ప్రకటనలో తెలిపారు.

విత్తన శుద్ధితో చీడపీడల నివారణ

కిచెన్ గార్డెన్ కిట్లు అందజేస్తున్న ఉద్యానశాస్త్రవేత్త రేఖ

పోలవరం, న్యూస్‌టుడే: మొక్కజొన్నలో సమగ్ర సస్య రక్షణలో భాగంగా ముందుగానే విత్తన శుద్ధి చేస్తే తొలి 30 రోజులు చీడపీడలు పంటను ఆశించవని వెంకట్రామన్నగూడెం కృషి విజ్ఞాన కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త పి.విజయలక్ష్మి అన్నారు. మండలంలోని కొండ్రుకోట పునరావాస కాలనీలో ఐటీడీఎస్ సేవ సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం మొక్కజొన్న చేలల్లో ఆకులపై రంధ్రాలు కనిపిస్తున్నాయని, దాని నివారణకు లీటర్ నీటిలో ఐదు మిల్లీలీటర్ల వేప నూనె కలిపి పిచికారీ చేస్తే.. గుడ్లు పగిలి పిల్ల పురుగులు రాకుండా నివారించవచ్చన్నారు. శాస్త్రవేత్త ఇ.రేఖ కిచెన్ గార్డెన్ కిట్ల ప్రాముఖ్యతను, కూరగాయల తోటల అంశాలను వివరించారు. నిర్వాసిత రైతులకు కిచెన్ గార్డెన్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో సేవా సంస్థ డైరెక్టర్ జి.అనిల్‌కుమార్, పశు వైద్య నిపుణుడు దేవివరప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -113 రిటైల్ ధర 140 చికెన్ విత్ స్కిన్ - 203, చికెన్ స్కిన్‌లెస్ - 231. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

క్షీరారామలింగేశ్వర స్వామి హుండీ ఆదాయం లెక్కింపు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయంలో హుండీ ఆదాయాన్ని శనివారం లెక్కించారు. 4 నెలల 15 రోజులకు రూ.32,64,772 ఆదాయం వచ్చినట్లు ఈవో ఎం.శ్రీనివాస్ తెలిపారు. దేవాదాయ శాఖ భీమవరం డివిజన్ ఇన్‌స్పెక్టర్ వి.వెంకటేశ్వరరావు, ఆలయ ఛైర్మన్ మీసాల రామచంద్రరావు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనకు భద్రత కట్టుదిట్టం

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనలో చిన్న పొరపాట్లకు కూడా తావులేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. పింఛన్ల పంపిణీలో భాగంగా ఉంగుటూరు మండలం గొల్లగూడెం, గోపినాథపట్నంలో సోమవారం సీఎం పర్యటించనున్న నేపథ్యంలో ఎస్పీ ప్రతాప్ శివకిశోర్, జేసీ అభిషేక్ గౌడతో కలిసి ఆయా గ్రామాల్లో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివారం సాయంత్రానికి ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారుల్ని ఆదేశించామన్నారు. ఎస్పీ మాట్లాడుతూ సీఎం పర్యటించే మార్గాలు, హెలిప్యాడ్, ప్రజావేదిక, పింఛను ఇచ్చే లబ్ధిదారు ఇంటిని జల్లెడ పడుతున్నామన్నారు. పర్యటన పూర్తయ్యే వరకు భద్రతా ఏర్పాట్లు కొనసాగుతాయన్నారు. అడ్వాన్స్ సెక్యూరిటీ లైజనింగ్ (ఏఎస్ఎల్) కార్యక్రమం నిర్వహించామన్నారు. అదనపు ఎస్పీలు సుస్మిత, సూర్యచంద్రరావు, ఆర్డీవో అచ్యుత్ అంబరీశ్, ఏలూరు, నూజివీడు డీఎస్పీలు శ్రావణ్‌కుమార్, ప్రసాద్, నిడమర్రు సీఐ రజినీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

92.7 FM Rajamahendravaram — 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు — ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశివాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - సా॥ 7
హ్యాష్ ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - ఉ॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

Thar LX, AT, 4WD, Hard top Diesel, Grey, 2022 November, 19500 KM, 14 Lakhs, Bhimavaram. ✆ 62819 10832.

2022 September Model 02 Nos. Scorpios, 02 Nos. Tata Electric Cars & 10 Nos. Bolero Neos for Sale. M: 9293107575, 7386109141.

2006 మోడల్ Santro Xing పెట్రోల్ గ్రే కలర్ కార్ మంచి రన్నింగ్ కండీషన్‌లో వున్న రూ॥ 90000 కే అమ్మబడును. ✆ 77802 23137.

2010 మోడల్ TATA 1109 బాక్స్ వెహికల్ AP37TB 4355, మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్నది అమ్మకమునకు కలదు. Cont: 98486 18417.

CARS FOR SALE	
SELTOS-MT (2)	2024
CARENS-MT	2024
VENUE	2020
Contact 7799981599	

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా Pioneer's కెఫిన్ లేని ఖర్జూరా గింజల కాఫీ, ఇనిస్టెంట్ ఎనర్జీ ఖర్జూరా పౌడర్ ప్రొడక్ట్స్ లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారీగా అన్ని జిల్లాలలోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 9121657059, 9347727294

BUSINESS OFFER

స్త్రీ/పు చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్స్‌డ్ ప్రాఫిట్ పొందండి! ✆ 7013203996/ 7013544075.

BUILDING CONSTRUCTION

WATER PROOFING

తరుణ్ స్లాబ్ లీకేజీ వర్క్స్ ★25 సం॥ అనుభవం ★5 సం॥ గ్యారంటీతో చేయబడును. ★బాత్‌రూమ్ లీకేజీకి గ్రౌటింగ్ ఎపాక్స్ పెట్టబడును. ✆ 9494002285, 9951607504.

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ బాగ లేకున్నా అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్: 7331161999/ 9851595951

HOME NEEDS

PEST CONTROL

తరుణ్ పెస్ట్ ★25 సం॥ అనుభవం, 5 సం॥ గ్యారంటీ ★వాసనలేని, మరకలుపడని బేయర్ కెమికల్స్ ★చెదలు, బొద్దింకల నివారణ. ✆ 9494002285, 9951607504.

PEOPLE CARE

OLD AGE HOME

ఏలూరు విజయ వృద్ధుల ఆశ్రమం. వృద్ధులు, పేషెంట్స్, మంచంపై ఉన్నవారిని ఆశ్రమంలో చేర్చుకోబడును. వైద్య సదుపాయం కలదు. సంప్ర॥ 96033 38054.

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

సిటీ ప్రాపర్టీస్ ఇంజనీర్స్ పర్యవేక్షణలో జంగారెడ్డిగూడెం రాజమండ్రిలో స్థలంతో కలిపి 2BHK హౌస్ 40Lks, 3BHK డూప్లెక్స్ 60Lks నుండి ప్రారంభం. ✆ 89886 78222.

గుంటూరుసిటీలో, గోరంట్ల లాం,JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా,మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు 9399955545.

FLAT FOR SALE

2BHK Apt, with Car Parking, East Facing, Satyam Residency, Vamsi Krishna Nagar, Bhimavaram-2. Cont: 94901 10868.

ఏలూరు కట్టా సుబ్బారావుతోటలో 103-3BHK, 301-2BHK ఈస్ట్‌ఫేస్ డీలక్స్ ఫ్లాట్స్ 3 సైడ్ రోడ్స్, డికొలమ్ కబోర్డ్సుతో గృహప్రవేశానికి సిద్ధం. ✆ 84979 33999

నూజివీడు ఊరు మధ్యలో ద్వారక అపార్ట్‌మెంట్ గుర్రంగేట్ మధ్యన గల 515 గజాలు లేక 2 ప్లాట్లుగా (సెమీ కమర్షియల్ / రెసిడెన్షియల్) అమ్మకం. ✆ 90144 33221, 98481 05750.

ఏలూరుఆశ్రమం దగ్గర పిచ్చుకల నాగేశ్వరరావు వెంచర్ మహీమేన్షన్‌లో 2BHK 1300SFT అపార్ట్‌మెంట్స్ అమ్మకం. ✆ 94401 88188, 95539 66666

ఏలూరు ఆశ్రంహాస్పటల్ దగ్గర పిచ్చుకలనాగేశ్వరరావు వెంచర్‌లో సూర్యరెసిడెన్సీ 3BHK 2040 SFT అపార్ట్‌మెంట్స్ అమ్మకం. 9440188188, 9553966666

భీమవరం చినఅమిరంలో సూర్య ఎన్‌క్లేవ్‌లో ఫుల్లీ ఫర్నిష్ 2 B/R ఫ్లాట్ అన్ని వసతులతో అమ్మకం. ✆ 87628 98438, 98867 99125.

HOUSE FOR SALE

ఏలూరు శనివారపు పేట సెంటరు వద్ద 384 గ॥ల్లో ఇల్లు 6 వేలు అద్దె, 100% వాస్తు బ్యాంక్‌లోన్ సౌ॥తో, గ॥ 20 వేలుకే అమ్మకము. ✆ 93962 84152.

తణుకు- T.వేమవరంలో 150 గ॥లలో G+2 డబుల్ బెడ్‌రూమ్ బిల్డింగ్ పడమర ఫేసింగ్ అమ్మకము. 50 గ॥ పార్కింగ్ కలదు. Cont: 88854 63838.

ఏలూరు శనివారపుపేట దగ్గిరాల మెయిన్ రోడ్డుకి అతి సమీపంలో నూతనంగా నిర్మించిన డీలక్స్ 2BHK ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ ఈస్ట్, వెస్ట్ ఫేస్‌వి అమ్మకము. ✆ 73824 36722.

ఖండవల్లి గ్రామంలో కాముట్ల వీధిలో డబుల్ స్టేర్ బిల్డింగ్ క్రింద నివాసం పైన షాపు గలది అమ్మకమునకు కలదు. సంప్ర సెల్: 93921 22526.

బిల్డింగ్ అమ్మకం

తణుకు- టీచర్స్ కాలనీలో (K.సావరం) 273 చ॥గ॥ల్లో 3 అంతస్తులు ప్రతి ఫ్లోర్ 1250 చ॥అ॥లు విస్తీర్ణంతో 100% వాస్తు, మే 2025 ప్లాన్‌తో విశాలమైన 7 బెడ్‌రూమ్స్, 3 హాల్స్, 3 కిచెన్లు, హోమ్‌థియేటర్, అన్ని గదులు సీలింగ్, కబోర్డ్స్, 5 కార్లకు పార్కింగ్ సదుపాయాలతో ప్రతి ఫ్లోర్ విడివిడిగా గానీ లేదా బిల్డింగ్ మొత్తంగా అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. సెల్: 81061 70365

LAND FOR SALE

Sale-305 sq.yds land with old house, North- East corner (45 61), Sriramnagar, 2nd Lane, backside-St.Anns College, ELURU, Ph no: 9885000551

పాలకొల్లు నర్సాపురం రోడ్డులో (దిగమర్రు) 3.16 ఎకరములు రొయ్యల చెరువు అమ్మకము. ఎకరం. రూ. 85 లక్షలు కాంటాక్ట్: 98481 25992.

ఏలూరు జిల్లా, ఉంగుటూరు మ॥, ఉంగుటూరు గ్రామం జాతీయ రహదారికి దగ్గర్లో సర్వే నెం. 1218లో 55 లక్షల విలువగల ఎ. 3.81 సెంట్ల వ్యవసాయ భూమి (వరి) అమ్మకం. Cont: 6304291951, 9666441616

ఏలూరు జి॥ ఉంగుటూరు గ్రామంలో వృద్ధాశ్రమం ఎదుట 10.5 ఎ వ్యవసాయ భూమి & 2 ఎ॥ రోడ్ ఫేసింగ్ పొలం నీటిసదుపాయం గలది అమ్మకం. 70328 08069

PLOT FOR SALE

ఏలూరు RR పేట గుబ్బల వారి వీధిలో మోడరన్ బేకరి ప్రక్కన తూర్పుఫేస్ 156 గ॥ స్థలము అమ్మకమునకు కలదు. సెల్: 94917 17063.

ఏలూరు కొత్తపేట పవరుపేట దాసరి వారి వీధిలో 158 గ॥ ఈస్ట్‌ఫేస్ స్థలం అమ్మకమునకు కలదు. ✆ 63093 70495, 77939 74822.

ఏలూరు చాటపర్రు రోడ్ చైతన్య స్కూల్ ప్రక్కన 500 గ॥ స్థలం వెస్ట్, సౌత్ రోడ్ ఫేస్ గలది అమ్మకమునకు కలదు. ✆ 98662 04106, 94410 70630

రాజమండ్రిలో GPR గార్డెన్స్, రెసిడెన్సీ, SVLనగర్, కొంతమూరు, కోలమూరు, పిడింగొయ్యి, గాదాలమ్మనగర్, హార్లిక్స్ లేఔట్ అన్ని ఏరియాల్లో సైట్స్ కొనబడును. Cell: 90301 00536.

విశాఖపట్నంలో మధురవాడ, కొమ్మాది, ఆనందపురం, పెందుర్తి, భోగాపురం, తగరపువలస, భీమిలి, దువ్వాడ ఏరియాలో వుడా, పంచాయతీ సైట్స్ కొనబడును. Cell: 90301 00536.

ఏలూరు కండ్రికగూడెం RTO ఆఫీస్ దగ్గర వెంచర్లో 533 గ॥లు ఏకంగా/ విడిగా గాని అమ్మకమునకు కలదు. సంప్ర: 99123 23712.

చింతలపూడి గ్రామం T. నర్సాపురం రోడ్ భారత్ గ్యాస్ గొడౌన్ ప్రక్కన బిల్డింగ్, స్థలం 1675 గ॥ అమ్మకము ✆ 98481 20846, 99660 06554.

తణుకు, మున్సిపాలిటీలోని వేమవరం గ్రామపంచాయతీ పరిధిలోని కరుటూరి రామయ్య లేఅవుట్ లో 244.44 చదరపు గజాలు దక్షిణ ముఖం, స్థలం అమ్మకానికి కలదు. పొడవు 55, వెడల్పు 40 గజాలు ✆ 9490750816/ 9701112439.

ఏలూరు వెంకటాపురం బ్లాక్ II LP 83/86 ప్లాట్ No 17, 257 గ, తంగెళ్ళమూడి నోవా కాలేజ్ వెనుక తూర్పు 562 గ, పంపులచెరువుకి వెనుక ఉత్తరం 167 గ, కొత్తూరు జూట్‌మిల్ స్కూల్ దగ్గర తూర్పు 222 గ, కండ్రికగూడెం గ్యాస్ గొడౌన్ లైన్లో 269 గ DTCP లేఅవుట్‌లోవి అమ్మకము. ✆ 94404 02257.

ఏలూరు జిల్లా, ఉంగుటూరు మండలం, చేబ్రోలు గ్రామంలో సర్వే నెంబర్ 246-2లో Cent 2.5 లక్షల విలువగల 0-20 సెంట్లు కన్వర్షన్ చేసిన భూమి అమ్మకం. Cont: 63042 91951, 96664 41616.

ప॥గో॥జిల్లా, పాలకోడేరు మ॥, వేండ్ర గ్రామంలో సర్వే నెంబర్ 121/1లో మెయిన్‌రోడ్ ఆనుకొని చ॥గ॥ 12,000/- విలువగల 277.77 చ॥గ॥ల భూమి అమ్మకం. Cont: 6304291951, 9666441616.

భీమవరం భారతి విద్యాభవన్ స్కూల్ దగ్గరలో 200 చ॥గ॥ స్థలం ఫెన్సింగ్‌తో ఉన్నది అమ్మకమునకు కలదు. సంప్ర: సెల్: 93921 22526.

భీమవరం గునుపూడి, నల్లంవారి హైస్కూల్ సమీపంలో, యర్రంశెట్టి వీధిలో, 6 సెంట్లు ఖాళీస్థలము అమ్మబడును. ✆ 98483 62898, 80741 00057

వైజాగ్‌లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎండాడ, మధురవాడ, భోగాపురం ఏరియాలలో ఇళ్ళ స్థలాలు అమ్మకం. ✆ 9493244471, 9396972239.

నూజివీడు నుండి 5KM దూరంలో వెంకటాద్రిపురం నందు 3.60 సెంట్లు ఇండ్ల స్థలం ఈస్ట్ ఫేసింగ్‌తో అమ్మకమునకు కలదు. ఫోన్ నం: 94403 13315.

తాడేపల్లిగూడెం RTC బస్‌స్టాండ్ వెనుక FCI కాలనీ 6 రోడ్‌లో 300 గ॥ DTCP E/W ప్లాట్ (ఫుల్లీ డెవలప్‌మెంట్ ఏరియా) అమ్మకము. 81797 27899.

వ॥గ॥325లలో ఉన్నప్లాటు అమ్మకం. ఏలూరు, సత్రంపాడు నందు, పోలీస్ హౌసింగ్ సొసైటీలో, పడమర ఫేసింగ్‌తో ఉన్న ప్లాటునెం.5 అమ్మకమునకు కలదు సంప్ర: 9848123489

TO LET

ఏలూరు పవర్‌పేట రైల్వేస్టేషన్స్, ఓల్డ్ బస్టాండ్, కాలేజీలకు దగ్గరలో కొత్తపేట, సబ్బవరపువారి వీధిలో 3BHK ఫ్లాట్స్ అద్దె 15 వేలు. ✆ 7386936789.

COMMERCIAL

ఏలూరు YMHA హాల్ ప్రక్కన కమర్షియల్‌గా ఉపయోగపడే 200 SFT 1 ఫ్లోర్, 2 ఫ్లోర్, బిల్డింగ్ అద్దెకు కలదు. సంప్ర॥ ✆ 98857 49554.

భీమవరం బ్యాంక్ కాలని రోడ్డు చినపేట ఆంజనేయస్వామి వారి గుడి దగ్గర 2 షాపులు (పొడవు 14X8 వెడల్పు) అద్దెకు కలవు. సంప్ర: 63015 79709.

షెడ్డులు అద్దెకు కలవు. నల్లజర్ల, ఎర్నగూడెం మధ్యలో వీరవల్లి టోలుగేటు ఎదురుగా హైవేకి ఆనుకుని ఉన్నవి. కరెంటు, బోరు, గోడౌన్ సౌకర్యం కలదు. 8121479669

JOBS

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. 95025 01122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 96769 01122.

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs.20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

సూర్య హాస్పటల్ కొవ్వూరు నందు పనిచేయుటకు నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్స్, ఓటి టెక్నీషియన్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 90104 20771.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషంట్స్ను, పిల్లలను చుసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను.ఫ్రీ వసతి, భోజనం, జీ:18k ✆96402 58899, 96404 68899

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజిలో అడ్మిషన్స్ కొరకు PRO's (Male/Female) కావలెను. సంప్ర: ✆: 8465005959.

నిడదవోలు మండలం శంకరాపురంలోని దివ్యాంగుల ఆశ్రమం హృదయాలయం నందు పనిచేయుటకు వంటవాళ్ళు, వార్డెన్, ఆయాలు, కేర్‌టేకర్, స్వీపర్ (ఆడవారు), అడ్మిన్ / డ్రైవర్ / వార్డెన్ (మగ) రెసిడెన్షియల్‌గా పనిచేయుటకు కావలెను. సెల్: 94409 42148, 94418 76034.

అర్థమెటిక్, రీజనింగ్, జనరల్ ఇంగ్లీష్ బోధించుటకు పార్ట్‌టైమ్ లెక్చరర్స్ కావలెను. రత్నం కోచింగ్ సెంటర్, భీమవరం - 2. ✆ 98482 33141.

పీపుల్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ జంగారెడ్డిగూడెం బ్రాంచి నందు పనిచేయుటకు సేల్స్ ఆఫీసర్స్ కావలెను. బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ ఆర్థిక సంస్థల యందు 1 సం॥ అనుభవం కావలెను. ✆ 91824 07554.

గుంటూరు, కృష్ణనగర్‌లో మా ఇంట్లో వుంటూ 2 సం॥ పాపను చూసుకొనుటకు ఆడమనిషి కావలెను. 97011 22555.

మేనేజర్లు, సూపర్‌వైజర్లు, గుమస్తాలు, కావలెను. ఆఫీసు, అవుట్ డోర్ పనులకు, దేవాలయ ఆచార నియమాలు పాటించే వ్యక్తి యోగ్యతబట్టి జీతం: 25 వేలు to లక్ష, బయోడేటా పంపండి. SRKBV-SBRDBD సేవా పరిషత్తు శ్రీరామ కోటిక్షేత్రమ్, వీరమ్మపార్కు గేటు ప్రక్కన భీమవరం- 534201.

ఏలూరు విజయ వాచ్ & ఎలక్ట్రానిక్స్ నందు పని చేయుటకు సేల్స్ గర్ల్స్, సేల్స్ బాయ్స్ టెక్నీషియన్స్ కావలెను. ఆసక్తిగలవారు సంప్ర॥ 99485 44444.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మండలంలో పనిచేయుటకు ఫ్రిడ్జ్, వాషింగ్ మెషిన్, టీవీ & ఇతర హోమ్ అప్లయెన్సెస్ ప్రొడక్ట్స్ లో సేల్స్ & సర్వీస్ అనుభవం గలవారు కావలెను, కనీసం 10 సం అనుభవము గలవారు మాత్రమే apply చేయండి. Garuda Mart India Pvt Ltd ✆ 9364099698, 9353400245.

తాడేపల్లిగూడెం శ్రీవిజయదుర్గ సోలార్స్ (బ్యాటరీ & ఇన్వర్టర్స్) నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, కంప్యూటర్, ఎలక్ట్రీషియన్స్, రిసెప్షనిస్ట్ కావలెను. 98485 35147.

రామకృష్ణ బిల్డర్స్, Hyd, Vja న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల స్టాఫ్ కావలెను. భోజనం వసతి, మంచి జీతం. ✆ 94918 21122, 94916 51122.

రామకృష్ణ గ్రూప్ VJA , HYD, న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+ మంచిజీతం. ఇంటర్వ్యూ: VJA ✆ 95736 91122

Lupin Bio Science Hyd కంపెనీకి మేనేజర్స్ & ఎగ్జిక్యూటివ్స్ లోకల్‌లో Job చేయుటకు వెంటనే కావలెను. మంచి జీతం+TA. ✆ 8106927883

WANTED — A LEADING FINANCIAL SERVICES MARKETING COMPANY REQUIRES **AREA MANAGER** FOR SELLING MOTOR INSURANCE. CTC Rs.3.5-4.5 LACS/ANNUM. PREFERABLY FROM GENERAL INSURANCE COMPANIES OR INSURANCE BROKING COMPANIES WITH 3 TO 4 YEARS OF EXPERIENCE. LOCATION ELURU, BHIMAVARAM. send your RESUME to resume@skiretail.in ✆ 9840335849. Ski Retail Capital limited, No.1, Sambandam Street, T Nagar Chennai-600017.

DRIVERS

కాంపర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ॥ 25K/- కంపెనీలో హెల్పర్స్ జీ॥ 15K/- కా॥. RK ఎంటర్‌ప్రైజెస్. 9666500009/ 9666300009

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry ★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.25 పై॥ తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

ఏలూరు

● ఏలూరు ● దెందులూరు ● ఉంగుటూరు

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

భీమడోలు, న్యూస్‌టుడే: సామాజిక దురాచారమైన బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటిని నివారించడానికి ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరిద్దామంటూ అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రచారం, ప్రతిజ్ఞ కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. భీమడోలు మండలం భీమడోలు, కురెల్లగూడెం గ్రామాల్లో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ ప్రతినిధుల ఆధ్వర్యంలో కార్యకర్తలు ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? తంగెళ్లమూడి శివారు జంగారెడ్డిగూడెం రోడ్డులో వీధి దీపం వెలగడం లేదు. రాత్రి వేళ చీకట్లో రాకపోకలకు అవస్థలు పడుతున్నాం. - రంగారావు, తంగెళ్లమూడి

✔ మరమ్మతులు చేయించి దీపం వెలిగిస్తాం.
- పవన్, విద్యుత్తు ఏఈ, ఏలూరు నగరపాలక సంస్థ

దెందులూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? గోపన్నపాలెంలో దోమల బెడద అధికంగా ఉంది. - నరసింహారావు, గోపన్నపాలెం

✔ దోమల నివారణ మందు పిచికారీ చేయిస్తాం.
- స్టానిష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి, గోపన్నపాలెం

వైద్యవిద్యలో సత్తా

పాపన జితేంద్ర

మంగళగిరి, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఇటీవల విడుదల చేసిన పోస్టు గ్రాడ్యుయేషన్ ఫలితాల్లో గుంటూరు జిల్లా మంగళగిరి సాయినగర్‌కు చెందిన పాపన జితేంద్ర రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలిచారు. ఆర్థోపెటిక్ పీజీ విభాగంలో 800 మార్కులకుగాను 568 సాధించి నంబర్‌వన్ స్థానంలో నిలిచారు. ఏలూరు జిల్లా ఆశ్రమ వైద్య కళాశాలలో వైద్యవిద్యను అభ్యసిస్తున్న ఆయన్ను కళాశాల ప్రిన్సిపల్ చేబ్రోలు శ్రీనివాసరావు, డాక్టర్ ఆర్ఎం మల్లికార్జునరెడ్డి అభినందించారు. తండ్రి బంగారు సత్తిరాజు కుమారుడిని చదివించారు. రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో నిలవడం గర్వంగా ఉందని తండ్రి శివప్రసాద్ తెలిపారు.

వైద్య సహాయం అందిస్తున్నాం

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఖైదీల ఆరోగ్య పరిరక్షణ కోసం అవసరమైన వైద్య సహాయం అందిస్తున్నామని ఏలూరు జిల్లా జైలు పర్యవేక్షణాధికారి నరసింహారెడ్డి అన్నారు. హేలాపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా జైలు ప్రాంగణంలో ఖైదీలకు చెవి, ముక్కు, గొంతు, చర్మవ్యాధుల ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు నాగేశ్వరరావు, నాగేశ్వరి తదితరులు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జైలు పర్యవేక్షణాధికారి మాట్లాడుతూ సుమారు 100 మంది ఖైదీలకు వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. ఎవరికి వారు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. లయన్స్ జిల్లా ప్రతినిధులు ఎల్.వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, జైలర్ రమేష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మేలు చేసే ప్రభుత్వమిది

భీమడోలు, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమం కోసం వివిధ పథకాలను విజయవంతంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని భీమడోలు ఏఎంసీ ఛైర్మన్ శేషపు శేషగిరి అన్నారు. భీమడోలు ప్రాంతంలో రహదారుల వెంబడి ధాన్యం ఆరబోసుకున్న రైతులను శనివారం కలుసుకున్న ఏఎంసీ ఛైర్మన్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఆమెకు అండగా..

జీఆర్‌సీలతో బాధిత మహిళలకు సాంత్వన

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ఇల్లు, గుడి, బడి, పని ప్రదేశాలు ఇలా అన్ని చోట్లా అతివలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. వారికి అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు మండల కేంద్రాల్లో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యాన జెండర్ రిసోర్స్ సెంటర్లు (జీఆర్సీ) పేరిట వసతి కేంద్రాలు ఏర్పాటు చేస్తోంది.

ఉంగుటూరులో అవగాహన ప్రదర్శన

రెండు ఏర్పాటు... మరొకటి సిద్ధం.. ఏలూరు క్లస్టర్ పరిధిలో ఇప్పటికే భీమడోలు, పెదపాడు మండల కేంద్రాల్లో జీఆర్సీలు ఏర్పాటు చేయగా ఉంగుటూరులో మరో కేంద్రాన్ని సిద్ధం చేస్తున్నారు. లింగ వివక్షకు గురైన బాధిత మహిళలను ఈ కేంద్రాలకు తీసుకొచ్చి అవగాహన కల్పిస్తారు. కొన్ని రోజులపాటు కేంద్రంలోనే ఉంచుతారు. సమస్య సర్దుబాటయ్యాక తిరిగి ఇంటికి చేరుస్తారు.

ఏర్పాటు ఇలా.. ప్రతి మండలంలో గ్రామ సమాఖ్యల నుంచి ఇద్దరు చొప్పున సభ్యులను ఎంపిక చేసి గ్రామస్థాయి కమిటీలను నియమిస్తారు. ఈ కమిటీల నుంచి ముగ్గురు లేదా అయిదుగురు సభ్యులతో మండల కమిటీని ఎంపిక చేస్తారు. వారే జీఆర్సీ ప్రతినిధులుగా కొనసాగుతారు. మండల కమిటీ వారానికోసారి సమావేశమై గ్రామ కమిటీల ద్వారా గుర్తించిన బాధితుల ఆర్థిక, సామాజిక, చట్టపరమైన సమస్యలపై దృష్టి సారించి పరిష్కారానికి తగు చేయూత అందించాల్సి ఉంటుంది. ఒక్కో కేంద్రం ఏర్పాటు, నిర్వహణకు ప్రభుత్వం నిధులు విడుదల చేయనుంది. వెలుగు కార్యాలయాల్లో సరిపడా గదులు, సదుపాయాలు ఉంటే అక్కడే ఈ కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. లేకుంటే భవనాలను అద్దెకు తీసుకోవాల్సి ఉంటుంది. 'జిల్లాలో నాలుగు కేంద్రాలు ఇప్పటికే ప్రారంభించాం. మరో నాలుగు కేంద్రాలను త్వరలో ప్రారంభిస్తాం. అన్ని మండలాల్లో ఏర్పాటు చేస్తామని' డీఆర్డీఏ పీడీ విజయరాజు తెలిపారు.

బాలల ఉపన్యాసం.. సందేశాత్మకం

'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక కేపీఆర్, జేవీఎల్ సిద్ధార్థ పాఠశాలలో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. విద్యార్థుల జీవితాల్లో పర్వాణి ప్రభావం అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు పాల్గొని తమలోని ప్రతిభ కనబరిచారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఎస్.మనుశ్రీ, ఎన్.నిహాల్, పి.సుదర్శన్‌లకు పాఠశాల ప్రధానాచార్యుడు పీవీఆర్ కుమార్ బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు యు.ధనలక్ష్మి, కె.లక్ష్మణ్, ఎం.రమ్య, ఎన్.రమాదేవి పర్యవేక్షించారు. ● సీఆర్ఆర్ పబ్లిక్ స్కూల్‌లో ఇదే అంశంపై నిర్వహించిన పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన పి.సాయిశ్రీ, వి.ధన్యత, ఎల్.అక్షిత్‌లకు ప్రిన్సిపల్ సాయి కుమారి బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు బి.సుభాషిణి, సి.హెచ్.అరుణ పర్యవేక్షించారు.

విజేతలతో కేపీఆర్, జేవీఎల్ సిద్ధార్థ పాఠశాల ప్రతినిధులు

విద్యార్థులతో సీఆర్ఆర్ పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు

అధ్యక్షా

బొమ్మిడి (ఉంగుటూరు), న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన విద్యార్థుల మాక్ అసెంబ్లీని స్ఫూర్తిగా తీసుకొని ఉంగుటూరు మండలం బొమ్మిడి జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం మాక్ అసెంబ్లీ నిర్వహించారు. సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయిని గొల్లపల్లి రామారావు, జి.రమాదేవి పర్యవేక్షణలో మాక్ అసెంబ్లీలో విద్యార్థి ప్రజాప్రతినిధుల పాత్రను సమర్థంగా పోషించారు.

మాక్ అసెంబ్లీలో విద్యార్థులు

సామాన్యుని చేతిలో బ్రహ్మాస్త్రం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టం సామాన్యుని చేతిలో బ్రహ్మాస్త్రమని ఏలూరు అర్బన్ తహసీల్దార్ గాయత్రి పేర్కొన్నారు. గొల్లాయిగూడెంలో శనివారం స.హ. చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించారు. గొల్లాయిగూడెం నుంచి వంగాయగూడెం మీదుగా జూట్‌మిల్లు వరకు ర్యాలీ నిర్వహించారు. నగరపాలక సంస్థ రెవెన్యూ అధికారి నాగరాజు, తహసీల్దార్, ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాలీలో తహసీల్దార్ గాయత్రి, సిబ్బంది

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: జలవనరుల శాఖ పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ సర్కిల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఆ శాఖ ఇంజినీర్లు, ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు స్టేడియం నుంచి పాత బస్టాండ్ వరకు నిర్వహించిన ర్యాలీలో తెలుసుకోవడం మీ హక్కు, చెప్పడం ప్రభుత్వ బాధ్యత అని ఉద్యోగులు నినాదాలు చేశారు. ● **ఏలూరు టూటౌన్:** ప్రజలు ప్రశ్నించే గుణం అలవర్చుకోవాలని బీసీ సంక్షేమ వసతిగృహ అధికారి హరినారాయణ అన్నారు. ఆర్టీఐ చట్టం వచ్చి 20 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా శనివారం బీసీ వసతిగృహ విద్యార్థులు పలువురు నగరంలో అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ● **ఉంగుటూరు, న్యూస్‌టుడే:** మండల సమైక్య భవనంలో నిర్వహించిన అవగాహన సదస్సులో గృహనిర్మాణ సంస్థ ఏఈ చింతలపూడి సతీష్ మాట్లాడారు.

అధ్యాపకులకు శిక్షణ

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక రామచంద్ర ఇంజినీరింగ్ కళాశాలలో ఏఐసీటీఈ మార్గదర్శక పథకం కింద, జేఎన్‌టీయూకే సహకారంతో ఈనెల 24 నుంచి 29 వరకు అధ్యాపకులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. దేశంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు, ఐఐటీల నుంచి ఆరుగురు నిపుణులు విచ్చేసి విద్యావిధాన సంస్కరణలు, సంస్థాగత అభివృద్ధిపై అవగాహన కల్పించారు. కళాశాల ఎండీ సాయి రోహిత్, ప్రధానాచార్యుడు మురళీధరరావు తదితరులు పర్యవేక్షించారు.

ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు

విజయరాయి(పెదవేగి) న్యూస్‌టుడే: పెదవేగి మండలం విజయరాయి ప్రాథమిక పాఠశాలలో శనివారం మండల స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు ప్రతిభ చూపి జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావాలని పెదవేగి ఎంఈవో-2 అరుణ్ కుమార్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు క్రికెట్, వాలీబాల్ తదితర పోటీలు నిర్వహించారు.

నియోజకవర్గ అభివృద్ధికి మైలు రాయిగా నిలవాలి

ఉంగుటూరు, న్యూస్‌టుడే: పింఛన్ల పంపిణీలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గొల్లగూడెం, గోపీనాథపట్నం పర్యటన సందర్భంగా ఏర్పాట్లను ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి సీఎం పర్యటన మైలురాయిగా నిలవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. తెదేపా, జనసేన మండల కమిటీ అధ్యక్షులు వేములపల్లి సుధీర్, పి.రాంబాబు, సొసైటీ ఛైర్మన్ కడియాల రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లపై చర్చిస్తున్న ఎమ్మెల్యే పత్సమట్ల, గన్ని

వైభవంగా షష్ఠి ఉత్సవాలు

కైకరం (ఉంగుటూరు), న్యూస్‌టుడే: కైకరంలోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో షష్ఠి ఉత్సవాలు నాలుగో రోజూ కొనసాగాయి. ఇందులో భాగంగా శనివారం రాత్రి జబర్దస్త్ ఫేమ్ హైపర్ ఆది, దొరబాబు, రైజింగ్ రాజుతో కలిసి చేసిన కామెడీ స్కిట్లతో నవ్వులు పూయించారు. అంతకు ముందు సంగీత విభావరి ఆకట్టుకుంది.

హైపర్ ఆది బృందం ప్రదర్శన

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరుగుతోందని, అవకతవకలకు పాల్పడితే ఉపేక్షించేదిలేదని ఎమ్మెల్యే ప్రభాకర్ అన్నారు. దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో గృహనిర్మాణ శాఖ అధికారులు, సిబ్బందితో శనివారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సత్వరమే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్

రైతులకు పెద్ద పీట.. దెందులూరు, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. వట్లూరులో శనివారం రైతన్నా మీకోసం కార్యక్రమం శనివారం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో రైతుల వద్దకు వెళ్లి ఎటువంటి పథకాలు అవసరమో తెలుసుకొని కూటమి ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందన్నారు.

గుంతల దారి.. ప్రమాదకరంగా మారి

గోతుల్ని తప్పించుకొని అడ్డదిడ్డంగా వెళ్తున్న వాహనాలు

నిడమర్రు మండల కేంద్రం నుంచి వెళ్లే రహదారులు అధ్వానంగా మారాయి. నారాయణపురం నుంచి గణపవరం వెళ్లే ప్రధాన రహదారి సుమార్ 3 కిలో మీటర్ల మేర గుంతలమయంగా మారడంతో వాహనదారులకు నరకయాతన తప్పడం లేదు. అధికారులు నిత్యం ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నాగానీ సమస్య పరిష్కారం కావడం లేదని వాహన చోదకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కనీసం మరమ్మతులైనా చేయాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం

అన్నదాతల్లో అలజడి..

ముమ్మరంగా మాసూళ్లు, పట్టుబడులు

భీమడోలు, న్యూస్‌టుడే: అన్నదాతలను తుపానులు వెంటాడుతున్నాయి. మొంథా తుపాను గండం నుంచి గట్టెక్కిన రైతులు వరి పంట చివరి దశలో ఉండగా దిత్వా తుపాను దూసుకొస్తుండడంతో ఆందోళన చెందుతున్నారు. ఉంగుటూరు నియోజకవర్గం వ్యాప్తంగా కొద్ది రోజులుగా ఖరీఫ్ మాసూళ్లు ముమ్మరంగా సాగుతున్నాయి. మరో వారం రోజులు సజావుగా గడిస్తే అన్నదాతలు తమ పంటను దాదాపుగా సొమ్ము చేసుకుంటారు. ప్రస్తుతం తుపాను హెచ్చరికలు వారిని హడలెత్తిస్తున్నాయి. పంటను దక్కించుకునేందుకు హైరానా పడుతున్నారు. యంత్రాలతో మాసూళ్లు పూర్తి చేసిన రైతులు ధాన్యం తేమ 17 శాతం ఉండేలా ఆరుదల కోసం రహదారుల వెంబడి రాశులు పోసుకున్నారు. శనివారం మధ్యాహ్నం నుంచి బలమైన గాలులు వీస్తూ మబ్బులు కమ్ముకొస్తుండడంతో ఆరబెట్టిన ధాన్యాన్ని ఒబ్బిడి చేసుకునేందుకు పరుగులు పెడుతున్నారు.

భీమడోలు: రహదారిపై ధాన్యాన్ని ట్రాక్టర్‌తో ఒబ్బిడి చేస్తున్న రైతు

అప్రమత్తంగా ఉండాలి.. తుపాను హెచ్చరికల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయశాఖ భీమడోలు ఏడీఏ సీహెచ్.ఉషారాజకుమారి తెలిపారు. పంట మాసూళ్లు పూర్తి చేసుకున్న రైతులు ధాన్యాన్ని మిల్లులకు వెంటనే తరలించే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వర్షాలు కురిస్తే ధాన్యం తడిసిపోకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. స్థానిక రైతు సేవా కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచినట్లు ఆమె పేర్కొన్నారు.

మండలం	రైతులు	
	కొనుగోలు ధాన్యం చేసిన (మెట్రిక్ టన్నుల్లో)	
భీమడోలు	1,6575	14,199
ఉంగుటూరు	4,784	42,746
నిడమర్రు	1,035	7,417
గణపవరం	1,800	10,000

అభ్యసన నైపుణ్యాలు మెరుగుపడేలా బోధించాలి

భీమడోలు, న్యూస్‌టుడే: గుణాత్మక విద్యాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా తరగతి గదిలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు లక్ష్యాలకు అనుగుణంగా సమర్థ బోధన చేయాలని భీమడోలు మండల విద్యాశాఖాధికారి-1 ఇ.శ్రీనివాసరావు అన్నారు. భీమడోలు ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులకు గుణాత్మక విద్యా లక్ష్యాలపై నిర్వహిస్తున్న రెండు రోజుల పునశ్చరణ తరగతులు శనివారం ముగిశాయి. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు అహ్మద్ పాల్గొన్నారు.

కారుణ్య నియామక పత్రాలు అందజేత

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఏలూరు జిల్లా పరిషత్తు కార్యాలయంలో కారుణ్య నియామకం కింద కొత్తగా ఎంపికైన ఇద్దరు ఆఫీస్ సబార్డినేట్లకు జడ్పీ ఛైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ శనివారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నియామకాల ద్వారా బాధిత కుటుంబాలకు ఆర్థిక, సామాజిక భరోసా లభిస్తుందన్నారు. జడ్పీ సీఈవో ఎం.శ్రీహరి తదితర అధికారులు పాల్గొన్నారు.

సీఆర్ఆర్‌లో కార్యశాల

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: సీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో శుక్ర, శనివారాల్లో కార్యశాల నిర్వహించారు. 'ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఫర్ యంగ్ సిటిజన్స్' అనే అంశంపై నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రధానాచార్యుడు కేపీ రామరాజు అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా విజయవాడకు చెందిన కోటక్ సర్వీసెస్ ప్రతినిధి విజయకుమార్ విచ్చేశారు. ఆర్థిక ప్రణాళిక, పెట్టుబడులు, పొదుపు, ఆర్థిక క్రమశిక్షణ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల కరస్పాండెంట్ విష్ణుమోహన్ తదితరులు పాల్గొన్నారు. ● సీఆర్ఆర్ మహిళా కళాశాలలో విద్యార్థినులకు ఈ నెల 24 నుంచి 29 వరకు 'సాఫ్ట్ స్కిల్స్, ఆప్టిట్యూడ్'పై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఐ.శరత్‌బాబు, బి.బాలయ్య, ఎండీ లాల్జని, జి.మనోజ్‌రిషి, ఎం.శివప్రసాద్ హాజరై ఉద్యోగావకాశాలు, కెరీర్ గైడెన్స్ గురించి వివరించారు. కళాశాల కరస్పాండెంట్ కె.ప్రభాకరరావు, ప్రధానాచార్యులు జి.సరళ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

భీమడోలు: విఘ్నేశ్వర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో 60 మంది దివ్యాంగులకు దుప్పట్లు, నిత్యావసర వస్తువులు, బియ్యం, పౌష్టికాహారాన్ని దాతల సహకారంతో శనివారం పంపిణీ చేశారు. గుండుగొలనులోని సంస్థ భవనంలో జరిగిన కార్యక్రమంలో వగ్వాల రాంబాబు జ్ఞాపకార్థం ఆయన పేరిట కుటుంబ సభ్యులు జగపతిస్వామి, వగ్వాల విమల, సురభి నాగవెంకటనారాయణ వాటిని దివ్యాంగులకు పంపిణీ చేశారు.

దివ్యాంగుల హక్కుల చట్టంపై అవగాహన

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: దొండపాడులోని జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం ఆధ్వర్యంలో ఏలూరు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో శనివారం దివ్యాంగుల హక్కుల చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంఈవోలు ఎ. రవిప్రకాష్, వి.అరుణ్‌కుమార్, రిసోర్స్ పర్సన్స్ పి.కమలహాసన్, ఎం.వహీదాబేగం దివ్యాంగుల చట్టంపై అవగాహన కల్పించారు.

నిబంధనలు సడలించి ధాన్యం కొనుగోలు చేయండి

దెందులూరు, ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: తుపాను హెచ్చరికల నేపథ్యంలో తేమ శాతం నిబంధనలు సడలించి ధాన్యం వెంటనే రైసు మిల్లులకు తరలించాలని ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు కోరారు. దెందులూరు, ఏలూరు మండలాల్లోని కొవ్వలి, పోతునూరు, దెందులూరు, మల్కాపురం గ్రామాల్లో రైతు సంఘం నాయకులు శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ మొంథా తుపాను ప్రభావం వల్ల దిగుబడులు ఎకరాకు పది బస్తాలు తగ్గి రైతులు నష్టాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ సంచుల కొరత, రవాణ సమస్యలపై దృష్టి సారించాలని కోరారు.

చిన్నారుల సంక్షేమమే లక్ష్యం

పెదవేగి, న్యూస్‌టుడే : చిన్నారుల సంక్షేమమే లక్ష్యంగా అంగన్‌వాడీ సిబ్బంది పని చేయాలని సీడీపీవో ఫాతిమా బేగం అన్నారు. పెదవేగి సెక్టార్ సమావేశంలో శనివారం జరిగిన అంగన్‌వాడీ చిన్నారుల ఆరోగ్య సంరక్షణ, పూర్వ ప్రాథమిక విద్యకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.

యూటీఎఫ్ కమిటీల ఎన్నిక

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: యూటీఎఫ్ నగర శాఖ నూతన కార్యవర్గాన్ని సంఘ కార్యాలయంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా సీహెచ్ షణ్ముఖి, జె.రాజారావు, కోశాధికారిగా కె.కిరణ్‌కుమార్ ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షుడిగా కె.దొరబాబు, సహాధ్యక్షులుగా ఆర్.రాజేశ్వరి, కార్యదర్శులుగా వరప్రసాద్, టి.మారుతి, కె.మహంకాళిరావు, పి.విజయలక్ష్మి, డి.రామచంద్రరావు, కె.శ్రీనివాసరావు, ఎండీ సాదిక్, ఎం.శ్రీలక్ష్మీదుర్గ ఎన్నికయ్యారు.

నగర అధ్యక్షుడు షణ్ముఖి, ప్రధాన కార్యదర్శి రాజారావు, కోశాధికారి కిరణ్‌కుమార్

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏలూరులోని యూటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన ఏలూరు మండల శాఖ వార్షిక కౌన్సిల్ సమావేశంలో ఏలూరు మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. గౌరవాధ్యక్షుడిగా పి.సురేశ్‌బాబు, అధ్యక్షుడు ఎస్‌కేవీఎస్ మణి, సహాధ్యక్షులుగా ముకుంద లక్ష్మి, కె.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎల్.కనకదుర్గ, కోశాధికారి ఎస్‌కే పూరాఖాన్, వారితోపాటు పలువురిని కార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్లు, మరో 30 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి నంబూరి రాంబాబు, పర్యవేక్షకుడు ఆర్.రవికుమార్ కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రవికుమార్ పాల్గొన్నారు.

గ్రీన్ ఎనర్జీ వినియోగంపై అవగాహన పెంచుకోండి

భీమడోలు, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ, గ్రీన్ ఎనర్జీ వినియోగంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని భీమడోలులో విద్యుత్తు శాఖ అధికారులు ప్రచార కరపత్రాలను శనివారం విడుదల చేశారు. మాస్టర్ టెక్ సోలార్ కంపెనీ ప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సౌర విద్యుత్తు వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు అర్థమయ్యేలా విస్తృత ప్రచారం చేయాలని అధికారులు పేర్కొన్నారు. విద్యుత్తు శాఖ భీమడోలు ఏఈ శివాజి, మాస్టర్ టెక్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

స్పర్శలేని మచ్చలుంటే వైద్యులను సంప్రదించండి

గుండుగొలను(భీమడోలు), న్యూస్‌టుడే: శరీరంపై స్పర్శ లేని మచ్చలు, దద్దుర్లు గమనిస్తే వెంటనే స్థానిక వైద్య సిబ్బందిని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులను సంప్రదించాలని, వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలంటూ గుండుగొలను పీహెచ్‌సీ వైద్యసిబ్బంది గ్రామంలో కుష్ఠు నిర్ధారణ, చికిత్సలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విజేతలతో నిర్వాహకులు

విద్యార్థులకు పురస్కారాలు

భీమడోలు, న్యూస్‌టుడే: భీమడోలు పరిసర ప్రాంతాల్లో కోరు మాస్టారుగా పేరొందిన విశ్రాంత ఉపాధ్యాయుడు దివంగత కతారి నాగేశ్వర నరసింహమూర్తి పేరుతో ఏటా విద్యార్థులకు అందజేస్తున్న పురస్కార కార్యక్రమం భీమడోలు ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. కోరు మాస్టారు కుమారుడు, ఎన్ఆర్ఐ అయిన కతారి పుణ్యమూర్తి స్థానిక ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తున్నారు. ఈ ఏడాది పది పరీక్షల్లో పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన పి.స్నేహగీతిక, వి.సుధాభార్గవి, ఎల్.యశస్వినిలకు నగదు బహుమతి, జ్ఞాపికలను ఎంఈవోల ద్వారా అందజేశారు. ఎంఈవోలు ఇ.శ్రీనివాసరావు, ఎ.భాస్కరకుమార్, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఎస్‌కే.అహ్మద్, సలాది వీరశివ తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అంకితభావంతో సేవలు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో అంకితభావంతో నాలుగు దశాబ్దాల పాటు సేవలందించి అందరి మన్ననలు పొందిన మైనేని వెంకటేశ్వరరావు అభినందనీయులని పలువురు పేర్కొన్నారు. కొత్తూరు పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన వెంకటేశ్వరరావు సన్మానసభ పెదపాడులోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించారు. సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీడీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ, పంచాయతీల సిబ్బంది వెంకటేశ్వరరావు, రామలక్ష్మి దంపతులకు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. ఎంపీడీవో ఇందిర, సర్పంచి కడిమి పద్మావతి, ఎంపీటీసీ సభ్యుడు పల్లపోతు శ్రీనివాసరావు, విశ్రాంత ఈవోపీఆర్డీ సూర్యకుమార్ పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో పలువురికి గాయాలు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: భీమడోలులోని వెలమపేటకు చెందిన వెంకటరమణ తన ద్విచక్ర వాహనంపై శనివారం జాతీయ రహదారిపై ఏలూరు వైపు వస్తుండగా పూళ్ల గ్రామానికి చెందిన కార్తీక్ అనే యువకుడు ఢీకొన్నాడు. ఇద్దరికీ గాయాలు కాగా స్థానికులు ఏలూరు సర్వజన ఆసుపత్రిలో చేర్పించారు. ● తంగెళ్లమూడి గవరపేటకు చెందిన నవీన్ అనే యువకుడు అతని స్నేహితుడైన రెడ్డి సందీప్‌తో కలిసి శనివారం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా నగర శివారు కైకలూరు బైపాస్ రోడ్డులో నుంచి వస్తుండగా మాదేపల్లి వైపు నుంచి వస్తున్న ఓ టిప్పరు లారీని ఢీకొని ఇద్దరూ గాయాలపాలయ్యారు. స్థానికులు వారిని సర్వజన ఆసుపత్రికి తరలించారు. ● ఏలూరు మండలం పోణంగికి చెందిన చుక్కా కార్తీక్ అనే యువకుడు జంగారెడ్డిగూడెం నుంచి ఏలూరు వచ్చే రోడ్డులో వస్తుండగా దెందులూరు మండలం సోమవరప్పాడు ఆంజనేయస్వామి గుడి వద్ద ఓ గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు అతడ్ని 108 వాహనంలో సర్వజన ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం అతను అపస్మారకస్థితికి వెళ్లినట్లు వైద్యులు తెలిపారు.

వివాదంలో మరో ఇద్దరికి.. కవ్వగుంట (పెదవేగి) న్యూస్‌టుడే : ఓ వివాదానికి సంబంధించి కొట్లాటలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయని ఎస్.ఐ. కె.రామకృష్ణ తెలిపారు. పెదవేగి మండలం నడిపల్లికి చెందిన దొండపాటి మహేశ్ కవ్వగుంటలో మందుల షాపు నిర్వహిస్తున్నాడు. సమీపంలో నివాసం ఉంటున్న మర్రి అనిల్ కుమార్ ఇంట్లోకి మహేశ్ తరచూ తొంగి చూస్తున్నాడు. శుక్రవారం రాత్రి కూడా ఇలానే చూస్తుండగా గమనించిన అనిల్ కుమార్ ప్రశ్నించాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య కొట్లాటకు దారి తీసింది. అనిల్‌కుమార్ కత్తితో మహేశ్‌పై దాడి చేశాడు. ఈ దాడిలో మహేశ్ కుడికాలు, భుజం, వీపుపై తీవ్ర గాయాలయ్యాయి. అనిల్ రెండు తొడలపై గాయాలు కావడంతో వెంటనే క్షతగాత్రులను ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరస్పర ఫిర్యాదుల ఆధారంగా ఉభయులపై కేసులు నమోదు చేశామని ఎస్.ఐ. రామకృష్ణ తెలియజేశారు.

ఓం నమో వేంకటేశాయ నమః
దేవదాయ ధర్మాదాయ శాఖ
శ్రీ బాలబాలాజీ దేవస్థానం, అప్పనపల్లి
మామిడికుదురు మండలం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
'ఇ' ప్రొక్యుర్‌మెంట్ / సీల్డు టెండర్ - కమ్ - బహిరంగ వేలం ప్రకటన
ఆర్.సి.నెం.బి5/201/2025, తేది:29-11-2025

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, అప్పనపల్లి గ్రామములో వేంచేసియున్న శ్రీ బాలబాలాజీ స్వామివారి దేవస్థానమునందు ది.16-12-2025 తేదీ మంగళవారం రోజున ఈ క్రింది వాటికి 'ఇ'ప్రొక్యుర్‌మెంట్/ సీల్డు టెండర్-కమ్ బహిరంగ వేలం నిర్వహించబడును.

వ.నెం.	వివరములు	కాల పరిమితి	ధరావతు రూ.
1.	శ్రీ స్వామివారికి భక్తులచే సమర్పింపబడిన తలనీలాలు ప్రోగు చేసుకొను లైసెన్సు హక్కునకు.	01-01-2026 నుండి 31-12-2026	2,00,000/-
2.	శ్రీ స్వామివారికి భక్తులు సమర్పించిన బియ్యం (దేవస్థానం వారిచే ప్రోగుచేయబడినవి సుమారు 700 కేజీలు)	03-08-2024 నుండి 31-12-2024	20,000/-
3.	శ్రీ స్వామివారి దేవాలయ ప్రాంగణము నందు భక్తులకు ఫోటోలు తీసుకొను లైసెన్సు హక్కునకు (ఒక పిలుపు)	అప్పగించిన తేదీ నుండి ఒకంఃల కాలపరిమితికి	50,000/-

షరతులు: 1. 'ఇ' ప్రొక్యూర్మెంట్ / శ్రీయుత కమిషనరు, దేవదాయ ధర్మాదాయ శాఖ, ఎ.పి., అమరావతి, గొల్లపూడి వారి ఆమోదపు ఉత్తర్వులకు లోబడి అనుమతించబడును.
2. భక్తులచే సమర్పించిన తలనీలాలు ప్రోగుచేసుకొని తీసుకొని పోవు లైసెన్స్‌నకు 'ఇ' టెండర్లు మరియు టెండరు - కమ్ బహిరంగ వేలం, సీల్డు టెండర్లు స్వీకరించబడును, 'ఇ'టెండర్లు దాఖలు చేసుకొనుట కొరకు http://tender.apeprocurement.gov.in ద్వారా లాగిన్‌అయి apendowments marketing నుండి ది.30-11-2025 నుండి పొందగలరు మరియు బిడ్‌ను ది. 16-12-2025 వరకు ఉ॥ 11-00 గం॥ వరకు దాఖలు చేయవలెను.
3. 'ఇ' ప్రొక్యూర్మెంట్ నందు ఇ.ఎమ్.డి చెల్లింపు ఆన్‌లైన్/డి.డి. చెల్లించి పాల్గొనవచ్చును. సీల్డు టెండరులలో పాల్గొనువారు ధరావత్తును కార్యనిర్వాహణాధికారి, శ్రీ బాల బాలాజీ దేవస్థానం వారిపేరున ఏదేని జాతీయబ్యాంకు నుండి డి.డి. తీసి టెండరుతో జతపర్చవలెను లేదా నగదును టెండర్లు సమయములో చెల్లించవలెను. సీల్డుటెండర్లు దాఖలుచేయు ఆఖరు తేది 16-12-25 మ॥ 1-00 గంటలలోపు టెండరు బాక్సు నందు వేయవలెను.
4. సీల్డు టెండర్లు అదేరోజు అనగా తేది. 16-12-25 మ॥ 02.00లకు దేవస్థానం కార్యాలయం అప్పనపల్లి నందు టెండరుదారుల సమక్షంలో తెరువబడును.
5. ఇతర షరతులు మరియు వివరములు కార్యాలయం పనివేళలందు ఫోన్ నెంబరు 08862-239562, 94910 00720, 96523 23999 ద్వారా తెలుసుకొనవచ్చును.

అప్పనపల్లి, 29-11-2025.
మొల్లేటి లక్ష్మీనారాయణ (ఛైర్మన్ మరియు వంశపారంపర్య ధర్మకర్త)
యమ్.సత్యనారాయణ రాజు సహాయ కమిషనరు మరియు కార్యనిర్వహణాధికారి.

పోలవరం

•పోలవరం •చింతలపూడి

ఆలయ ముఖద్వారం ప్రారంభం

ఎమ్మెల్యే బాలరాజును సన్మానిస్తున్న నాయకులు

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: స్థానిక మదనగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడికి నిర్మించిన ముఖ ద్వారాన్ని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శనివారం ప్రారంభించారు. అనంతరం ద్వారంపైన నిర్మించిన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి విగ్రహానికి పూలమాల వేశారు. ఆలయ నిర్మాణ దాత కొల్లూరి సుబ్బారావు, కృష్ణలత దంపతులు రూ.2.50లక్షల ఆర్థిక సహాయంతో ఈ ముఖద్వారం నిర్మించారు.

రహదారి భద్రతా ప్రమాణాలు పాటించండి: సీఐ

మాట్లాడుతున్న క్రాంతికుమార్

చింతలపూడి, న్యూస్‌టుడే: కళాశాలలు, పాఠశాలల బస్సులను నడిపే డ్రైవర్లు అత్యంత జాగ్రత్తగా వాహనాలు నడపాలని సీఐ క్రాంతికుమార్ అన్నారు. రహదారి భద్రతా ప్రమాణాలపై డ్రైవర్స్ యూనియన్ సభ్యులకు పట్టణంలోని స్థానిక ఓ ప్రైవేటు కళాశాలలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. డ్రైవర్ల కొద్దిపాటి నిర్లక్ష్యం విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదమన్నారు. విద్యార్థుల జీవితాలు మీ చేతుల్లో ఉంటాయని, దీన్ని దృష్టిలో ఉంచుకొని వాహనాలు నడపాలన్నారు. సమావేశంలో ఎస్సై సతీశ్ పాల్గొన్నారు.

అంజనీసుతుడికి పంచామృతాభిషేకాలు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: గురవాయిగూడెం మద్ది ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం పంచామృతాభిషేకాలు నిర్వహించారు. వేద పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా చేపట్టిన పూజాదికాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శనివారం ఒక్కరోజే వివిధ సేవల రూపేణా రూ.1,30,848 ఆదాయం సమకూరినట్లు ఈవో ఆర్వీ చందన తెలిపారు.

అడుగడుగునా.. గండం

• అధ్వానంగా రహదారులు • ప్రయాణికుల పాట్లు

వీరిశెట్టిగూడెం రోడ్డులో దేవినేనివారిగూడెం వద్ద ఇలా..

గోతులమయంగా గొల్లగూడెం-తిరుమలంపాలెం మార్గం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలంలో పలు గ్రామాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా మారాయి. దీంతో ప్రజలు నరకయాతన పడుతున్నారు. గొల్లగూడెం నుంచి మారంపల్లి వరకు రోడ్డు 10 కిలోమీటర్ల మేర ఉంటుంది. తిమ్మాపురం నుంచి కామవరపుకోట మండలం వీరిశెట్టిగూడెం వరకు ఉన్న రోడ్డు 6 కిలోమీటర్ల ఉంటుంది. ఆయా మార్గాల్లో అడుగడుగునా.. గోతులు ఏర్పడటంతో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. రాత్రి సమయంలో గోతులను అంచనా వేయలేక కిందపడి గాయాలపాలవుతున్నారు.

• గతంలో దేవినేనివారిగూడేనికి చెందిన సురేశ్ అనే యువకుడు ద్విచక్ర వాహనంపై తిరుమలంపాలెం నుంచి గొల్లగూడెం వస్తూ గోతుల్లో పడి కింద పడిపోయాడు. ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం అతని మీద పడిపోవడంతో సురేశ్ కాలు విరిగింది. ఆయన్ను ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

• ఇటీవల ఓ సచివాలయ ఉద్యోగిని ద్విచక్ర వాహనంపై తిమ్మాపురం నుంచి వీరిశెట్టిగూడెం వెళ్తుండగా. . వాహనం గోతుల్లో పడి ప్రమాదానికి గురైంది. ఆమెకు తీవ్ర గాయాలవడంతో స్థానికులు ఆసుపత్రికి తరలించారు.

ప్రతిపాదనలు పంపాం

ఈ రెండు రోడ్లు పూర్తిగా పాడవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడటం వాస్తవమే. అభివృద్ధికి అంచనాలు తయారు చేసి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరు కాగానే అభివృద్ధి చేస్తాం.' అని పంచాయతీరాజ్ శాఖ ఏఈ వెంకటేశ్వరరావు తెలిపారు.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే:? చింతలపూడి పట్టణం కొప్పులవారి వీధి శివారులో సిమెంట్ రోడ్డుపై పెద్ద గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. **- తాతారావు, స్థానికుడు**

✔ గుంత పూడ్చి సమస్య పరిష్కరిస్తాం. **- రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్**

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ? కొయ్యలగూడెం పోస్టు ఆఫీసు వద్ద ఉత్తరాలు పోస్టు చేయడానికి వీలుగా పోస్ట్ బాక్స్ లేదు. అడిగితే కార్యాలయం లోకి వచ్చి ఇవ్వమని చెబుతున్నారు. **- ఎన్.ఆనందరావు, విశ్రాంత ఉద్యోగి, కొయ్యలగూడెం**

✔ పోస్ట్ బాక్స్ పాడవడంతో మరమ్మతులకు పంపించాం. బాగు చేసిన వెంటనే అందుబాటులో ఉంచుతాం. **- ఉమేశ్, బ్రాంచి పోస్టుమాస్టర్**

పారిజాతగిరికి భక్తుల వెల్లువ

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: గోకుల తిరుమల పారిజాతగిరి వేంకటేశ్వరస్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. వందలాది మంది పారిజాతగిరి పర్వతం చుట్టూ ప్రదక్షిణలు చేసి శ్రీనివాసుడిని దర్శించారు. రాజమహేంద్రవరానికి చెందిన సీహెచ్ అనసూయ వీణానాదం చేసి అలరించారు. 1,116 గోవింద నామాలతో కాగితం పువ్వులు తయారు చేసి ఒక మహిళ స్వామికి సమర్పించారు. స్వామివారిని జబర్దస్త్ నటుడు అప్పారావు దర్శించారు. శనివారం రూ.80వేల ఆదాయం సమకూరిందని ఈవో కలగర శ్రీనివాస్ తెలిపారు.

పవళింపు సేవ నిర్వహిస్తున్న అర్చకులు

ముగిసిన తిరుకల్యాణోత్సవాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి తిరుకల్యాణ మహోత్సవాలు శనివారంతో ముగిశాయి. ఈ నెల 23 నుంచి ఏడు రోజుల పాటు ఉత్సవాలు కనులపండువగా జరిగాయి. చివరి రోజు రాత్రి ద్వాదశ కోవెల ప్రదక్షిణలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి పవళింపు సేవ జరిపించారు.

ఆంక్షలు ఎత్తివేయాలంటూ ప్రదర్శన

నిధులు విడుదల చేయాలని నిరసన వ్యక్తం చేస్తున్న వైకాపా కౌన్సిలర్లు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: రూ.8.50 కోట్ల జనరల్ ఫండ్ నిధులపై ఆంక్షలు ఎత్తివేయాలని పలువురు వైకాపా కౌన్సిలర్లు శనివారం జరిగిన పురపాలక కౌన్సిల్ సమావేశంలో ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. పురపాలక ఛైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అధ్యక్షతన శనివారం పురపాలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఛైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు మాట్లాడుతూ.. జనరల్‌ఫండ్ నిధులు ఖర్చు చేయడానికి అవకాశం కల్పించాలన్నారు. ఆంక్షలతో అభివృద్ధి నిలిచిపోతోందంటూ ఆందోళన చెందారు. పట్టణంలో మరమ్మతులకు గురైన రోడ్లలో క్వారీ రబ్బిష్ వేయవద్దని కౌన్సిలర్ కరుటూరి రమాదేవి సూచించారు. దీని వల్ల నిధులు వృథా అవుతాయన్నారు. సభ్యుల ప్రశ్నలకు కమిషనర్ కె.వి.రమణ సమాధానాలిచ్చారు. పలు అభివృద్ధి పనులను ఈ సభలో ఆమోదించారు.

గ్రేడ్-1గా ఉన్నతిపై.. పట్టణం గ్రేడ్-1గా ఉన్నతి సాధించడంపై కౌన్సిల్ ఆనందం వ్యక్తం చేసింది. క్యాడర్ స్ట్రెంగ్త్ కూడా పెంచాలని కౌన్సిలర్లు కోరారు. తెదేపా కౌన్సిలర్లు కరుటూరి రమాదేవి, నంబూరి రామచంద్రరాజు మాట్లాడుతూ.. గ్రేడ్-1గా ఉన్నతీకరణ సాధించడంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్, ఎంపీ మహేశ్‌కుమార్ ఎంతో కృషి చేశారన్నారు.

సమాచార హక్కు చట్టం వినియోగించుకోండి

అవగాహన ర్యాలీ

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టాన్ని అవసరమైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బోడపాటి వెంకటేశ్వరరావు కోరారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం జంగారెడ్డిగూడెంలో స.హ.చట్టంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ చట్టం ఆవశ్యకతను వివరించారు. కళాశాల అధ్యాపకుడు వి.సుబ్బారావు, బీసీ కళాశాల వార్డెన్‌లు బి.శిరీష, సత్యవాణి పాల్గొన్నారు.

మౌనాన్ని జయించి.. విజయం సాధించి

'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

బహుమతులు అందజేస్తున్న శ్రీధర్

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలలో భాగంగా స్థానిక అక్షర ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శనివారం ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం అన్న అంశంపై పోటీలు జరిగాయి. జి.నవీన్ కుమార్, ఎం.కమల్ విద్యాసాగర్, ఎస్.భానుశ్రీ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరికి పాఠశాల డైరెక్టర్లు జి.శ్రీధర్, సింగిరెడ్డి సత్యనారాయణ, ప్రిన్సిపల్ సుభద్ర, ఉపాధ్యాయిని దుర్గాదేవి తదితరులు పాల్గొన్నారు.

దేశీయ ఉత్పత్తులు ప్రోత్సహించాలి: ఎమ్మెల్యే

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులనే వినియోగించి, దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పిలుపునిచ్చారు. భాజపా ఆధ్వర్యంలో ఆత్మనిర్భర్ భారత్ కింద బర్రింకలపాడులో శనివారం నిర్వహించిన 'స్వదేశీ వస్తువులనే వినియోగిస్తానని నా ప్రతిజ్ఞ' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రచారాన్ని నిర్వహించారు. భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బొరగం వెంకటలక్ష్మి, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు కరిబండి నాగరాజు, మండల అధ్యక్షుడు గుడ్ల రాంబాబు, మాజీ అధ్యక్షుడు కొండపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోక్సోపై అవగాహన అవసరం

చింతలపూడి, న్యూస్‌టుడే: విద్యార్థి దశలో పోక్సో చట్టంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సీఐ క్రాంతికుమార్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోక్సో చట్టంతో పాటు సైబర్ నేరాల నుంచి రక్షణపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. విద్యార్థులకు పాఠశాలలో, ఇంటి వద్ద ఏదైనా ఇబ్బందికర పరిస్థితి ఎదురైతే వెంటనే 112కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం సామాజిక మాధ్యమాల వినియోగం, అనామక సందేశాలు, సైబర్ నేరాలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై సతీశ్, ప్రధానోపాధ్యాయుడు చక్రధరరావు పాల్గొన్నారు.

గోతులకు మరమ్మతులు

ఈనాడు కథనానికి స్పందన

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: బయ్యనగూడెంలో యూనియన్ బ్యాంకు ఎదురుగా జాతీయ రహదారిపై పడిన గొయ్యి కారణంగా చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారని గత నెల 30న 'ఈనాడు'లో 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన ప్రచురితమైన సమస్యపై జాతీయ రహదారుల డీఈ శ్రీనివాస్ స్పందించారు. గుత్తేదారు సిబ్బంది శనివారం గొయ్యిని తార, వెట్‌మిక్స్‌తో పూడ్చడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. వర్షాలు తగ్గడంతో మరమ్మతులు చేపట్టామని డీఈ తెలిపారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీఐ క్రాంతికుమార్ అన్నారు. చింతలపూడి మండలం వెంకటాపురంలో శుక్రవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో యువత చదువులపై దృష్టిపెట్టాలన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులుగా మెలగాలన్నారు. అనంతరం ఎస్సై సతీశ్‌కుమార్‌తో కలిసి స్థానిక సచివాలయంలో నిద్రించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డ్రెయిన్ల నిర్మాణానికి నిధులు

పోలవరం, న్యూస్‌టుడే: మండలంలో డ్రెయిన్‌లు, రక్షిత మంచినీటి పథకాల పనులు పూర్తిచేయడానికి జడ్పీ నిధులు రూ.60 లక్షలు మంజూరైనట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గంగరాజు తెలిపారు. పోలవరం పంచాయతీకి కేటాయించిన రూ.50లక్షలతో ప్రజాప్రతినిధుల సూచనల మేరకు ప్రధాన రహదారి వెంబడి డ్రెయిన్ నిర్మాణం చేపడతామన్నారు.

భూవివాదంలో న్యాయం చేయాలని నిరసన

నినాదాలు చేస్తున్న నాయకులు, గిరిజనులు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: అమ్మపాలెం, గుంజవరం, చీమలవారిగూడెం గ్రామాల్లో గిరిజనులు, గిరిజనేతరుల మధ్య ఉన్న వివాదంలో న్యాయం చేయాలని కోరుతూ బుట్టాయగూడెం తహసీల్దారు కార్యాలయం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో గిరిజనులు శనివారం నిరసన ప్రదర్శన చేశారు. పార్టీ మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ.. ఈ గ్రామాల్లో ఎల్‌టీఆర్, 1/70 చట్టం పరిధిలో 11.46 ఎకరాల భూమిలో ఆదివాసీలు సాగు చేసుకుంటున్నారన్నారు. వివాదంపై రెవెన్యూ అధికారులు ఇరుపక్షాల దస్త్రాలను పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. అనంతరం తహసీల్దారు చలపతిరావుకు వినతిపత్రం అందజేశారు.

'విజయకేతనం' ఉపయుక్తం

పుస్తకాలు అందిస్తున్న బాబ్జీ తదితరులు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు తమ విద్యా ప్రమాణాలు మెరుగుపరుచుకునేందుకు 'విజయకేతనం' పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని జడ్పీటీసీ సభ్యుడు పోల్నాటి బాబ్జీ అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు శనివారం పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక ఆధారంగా 'విజయకేతనం' పుస్తకాలను రూపొందించారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూటమి నాయకులు కుక్కల మాధవరావు, టీవీబీఏ గోపాలరావు, విజ్జు వెంకటస్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

వర్షిత్, పక్కన పీఈటీ సురేశ్

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు కొయ్యలగూడెంలోని వీఎస్ఎన్ కళాశాల విద్యార్థి జె.వర్షిత్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ వీవీఎస్ఎన్ స్వామి శనివారం తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో జరిగిన ఎంపిక పోటీలో వర్షిత్ ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహించనున్నాడు. రాష్ట్ర పోటీలకు ఎంపికైన వర్షిత్‌ను, తనకు శిక్షణ ఇచ్చిన పీఈటీ సురేశ్‌ను కళాశాల సిబ్బంది స్థానికులు అభినందించారు.

సీఎస్‌టీఎస్ విద్యార్థుల సత్తా

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీలకు జంగారెడ్డిగూడెం సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఇద్దరు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ ఎన్.ప్రసాద్‌బాబు తెలిపారు. కె.పావన లక్ష్మీ ప్రసన్న, ఎం.నాగతులసి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని ప్రిన్సిపల్ ప్రసాద్‌బాబు అభినందించారు. వీరు చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జరిగే వాలీబాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు.

క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం: పీవో

పోటీలు ప్రారంభిస్తున్న రాములు నాయక్

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: క్రీడలు మానసిక ఒత్తిడిని దూరం చేసేందుకు ఎంతో దోహదపడతాయని ఐటీడీఏ పీవో రాములు నాయక్ అన్నారు. కేఆర్‌పురం ఐటీడీఏ మైదానంలో ఉపాధ్యాయులకు మండల స్థాయి క్రీడా పోటీలను శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. క్రీడలు క్రమశిక్షణతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. పీవో కొద్ది సేపు వారితో క్రికెట్ ఆడారు. ఉప విద్యాశాఖాధికారి రవి ప్రసన్నకుమార్, ఎంఈవో-2 నరేంద్ర రాయ్, ఏఎంవో శిరమయ్య తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయినులకు బుట్టాయగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో త్రోబాల్ పోటీలు నిర్వహించారు.

పోలవరం, కామవరపుకోట, జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: మండల స్థాయి ఉపాధ్యాయుల ఆటల పోటీలు పోలవరం, కామవరపుకోట, జంగారెడ్డిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ప్రారంభమయ్యాయి. పోలవరంలో ఇన్‌ఛార్జి ఎంఈవో ఎల్.సత్యనారాయణ, కామవరపుకోటలో విద్యాశాఖాధికారి ప్రశాంత్‌కుమార్, జంగారెడ్డిగూడెంలో ఎంఈవోలు బుద్దుల రాముడు, జి.రాములు ప్రారంభించారు.

అన్నదాతల సమస్యలపై పోరాటం

కుక్కునూరు, న్యూస్‌టుడే: రైతాంగ సమస్యలపై పోరాటాలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కృష్ణచైతన్య పిలుపునిచ్చారు. శనివారం కుక్కునూరులో జరిగిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పోరాటాల చరిత్రలో ముందుంటున్న సీపీఐ వందో సంవత్సరంలో అడుగు పెడుతోందన్నారు. స్వాతంత్ర్యం ముందు నుంచి పోరుబాటలో ఉంటున్న సీపీఐ, అనంతరం కూడా ప్రజా పోరాటాలతోనే కొనసాగుతోందన్నారు. 100 ఏళ్ల వేడుకలను అన్ని గ్రామాల్లో నిర్వహించాలన్నారు. ముందుగా బలగాల చేతిలో హతమైన మావోయిస్టు నేత హిడ్మా మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. మండల కార్యదర్శి కొన్నె లక్ష్మయ్య, నియోజకవర్గ ఇన్‌ఛార్జి కారం దారయ్య, నాయకులు వెంకటాచారి, బాబూరావు, రమణయ్య, సురేశ్ పాల్గొన్నారు.

వైకాపా యూత్ మండల అధ్యక్షుడిగా నవీన్

కుక్కునూరు, న్యూస్‌టుడే: వైకాపా యువజన విభాగం కుక్కునూరు మండలాధ్యక్షుడిగా చేకూరి నవీన్ వర్మను నియమించినట్లు ఆ పార్టీ ప్రకటించింది. వెంటనే ఈ నియామకం అమల్లోకి వస్తుందని తెలిపారు. ఈ మేరకు ఆ పార్టీ అధికార ప్రతినిధి చంటినాయుడు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు.

గ్రీన్ ఎనర్జీ వినియోగంపై అవగాహన పెంచుకోండి

భీమడోలు, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ, గ్రీన్ ఎనర్జీ వినియోగంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని భీమడోలులో విద్యుత్తు శాఖ అధికారులు ప్రచార కరపత్రాలను శనివారం విడుదల చేశారు. మాస్టర్ టెక్ సోలార్ కంపెనీ ప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సౌర విద్యుత్తు వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు అర్థమయ్యేలా విస్తృత ప్రచారం చేయాలని అధికారులు పేర్కొన్నారు. విద్యుత్తు శాఖ భీమడోలు ఏఈ శివాజీ, మాస్టర్ టెక్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

'రైతన్నా మీ కోసం'తో ప్రయోజనం

కరపత్రాలు అందిస్తున్న కూటమి నాయకులు

చింతలపూడి, న్యూస్‌టుడే: పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ ద్వారా నియోజకవర్గంలో రైతులకు రూ.24కోట్ల మేర లబ్ధి చేకూరినట్లు ఏఎంసీ ఛైర్మన్ చీదరాల దుర్గాపార్వతి అన్నారు. మండలంలోని వెంకటాద్రిగూడెంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో 'రైతన్నా మీ కోసం' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం రైతుల కోసం రూపొందించిన 'పంచ సూత్రాల'పై అవగాహన కల్పించారు. తెదేపా మండలాధ్యక్షుడు చింతం విష్ణు, జనసేన మండలాధ్యక్షుడు చీదరాల మధు, ఏవో మురళీకృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర

రైతులతో మాట్లాడుతున్న నజీముల్లాషా

లింగపాలెం(చింతలపూడి), న్యూస్‌టుడే: ప్రభుత్వం రైతులకు మద్దతుగా నిలిచేందుకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని, వాటిని రైతులు వినియోగించుకోవాలని లింగపాలెం మండల తహసీల్దార్ నజీముల్లాషా అన్నారు. యడవల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. తేమశాతం తక్కువగా ఉండేలా రైతులు చూసుకోవాలన్నారు. తుపాను ప్రభావం దృష్ట్యా బరకాలు అందుబాటులో ఉంచాలని రైతులు కోరారు. రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని కొనుగోలు కేంద్రం సిబ్బందిని హెచ్చరించారు. ఆయనతో పాటు ఏవో ప్రదీప్‌కుమార్ ఉన్నారు.

'ముంపు, పునరావాస మండలాలు లేకపోవడం శోచనీయం'

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు చేయబోయే పోలవరం జిల్లాలో ముంపు, పునరావాస మండలాలు లేకపోవడం శోచనీయమని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.రాజబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోడెం ముక్కయ్య అన్నారు. పార్టీ నాయకుల సమావేశాన్ని బుట్టాయగూడెంలో శనివారం నిర్వహించారు. వీరు మాట్లాడుతూ.. ఈ అంశంపై స్థానిక ఎమ్మెల్యే తన వైఖరిని తెలపాలని కోరారు. రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రేడ్-I పురపాలక సంఘంగా జంగారెడ్డిగూడెం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: గ్రేడ్-1 పురపాలక సంఘంగా జంగారెడ్డిగూడెం పట్టణం అప్‌గ్రేడ్ అయింది. ఇప్పటి వరకు గ్రేడ్-2 పురపాలక సంఘంగా ఉన్న ఈ పట్టణాన్ని గ్రేడ్-1గా అప్‌గ్రేడ్ చేస్తూ.. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ విభాగం ముఖ్య కార్యదర్శి సురేశ్‌కుమార్ ఉత్తర్వులు వెలువరించారు.

2011లో జంగారెడ్డిగూడెం నగర పంచాయతీగా ఉన్నతీకరణ చెందింది. అప్పట్లో 20 వార్డులు ఉండేవి. ఈ సమయంలో రాష్ట్రంలోనే అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణంగా గుర్తింపు పొందింది.

2019లో గ్రేడ్-2 పురపాలక సంఘంగా ఉన్నతీకరణ చెందింది. తదనంతరం వార్డుల పునర్విభజన చేయడంతో 20 నుంచి 29కి పెరిగాయి. తాజాగా గ్రేడ్-1గా అప్‌గ్రేడ్ కావడంతో మరిన్ని వార్డులు పెరిగే అవకాశం ఉంటుంది. అప్‌గ్రేడ్ చేయాలని పాలకవర్గం తీర్మానం చేసింది. ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ ప్రభుత్వానికి విన్నవించారు. పురపాలక అధికారులు ఉన్నతీకరణ చేయాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ లేఖలు పంపారు. 'అప్‌గ్రేడ్ కావడం శుభపరిణామం. అమృత్ పథకంతో పాటు వివిధ రకాల గ్రాంట్లు ఈ పట్టణానికి వస్తాయి. దీని వల్ల పట్టణం మరింత అభివృద్ధి చెందుతుంది.' అని జంగారెడ్డిగూడెం కమిషనర్ కె.వి.రమణ తెలిపారు.

అమల్లోకి బృహత్తర ప్రణాళిక

ప్రస్తుత పట్టణ బడ్జెట్ దాదాపు రూ.20 కోట్లు. పన్నుల రూపంలోనే సుమారు రూ.10 కోట్లు వరకు వస్తుండగా, ప్రభుత్వం ఇచ్చే గ్రాంట్‌లు మరో రూ.10 కోట్ల వరకు ఉంటున్నాయి. 2011 జన గణన ప్రకారం పట్టణ జనాభా 48వేలు, కాగా ప్రస్తుతం 75వేలకు పెరిగింది. ఇటీవలే ఈ పట్టణానికి మాస్టర్ ప్లాన్ అమలులోకి వచ్చింది.

అభివృద్ధి.. ఆమడదూరం

26 వార్డు నివేదన

సాయిబాబా గుడి రోడ్డులో మురుగు కాలువ దుస్థితి

జనాభా : 3,000

ప్రాంతాలు: లలితాదేవి ఆలయం, సాయిబాబా ఆలయం, సుబ్బంపేట రోడ్డు, వెలమపేట, రామాలయం, నేతాజీ వీధి, బీసీ కళాశాల విద్యార్థుల హాస్టల్, శ్రీనివాసపురం రోడ్డు.

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: 26వ వార్డు పరిధిలో నాన్ లేఅవుట్‌లు ఎక్కువగా ఉండటంతో అభివృద్ధి అంతంత మాత్రంగా ఉంది. పూర్వం నుంచి ఉన్న ప్రాంతాల్లో వసతులు బాగానే ఉన్నా.. కొత్తగా ఏర్పడిన ప్రాంతాల్లో మాత్రం మౌలిక సదుపాయాల కొరత ఉంది. సుబ్బంపేట రోడ్డులో లలితమ్మ ఆలయం నుంచి సాయిబాబా గుడి వరకు డ్రెయిన్ సమస్య ఉంది. ఇక్కడ భారీ డ్రెయిన్ కట్టాలి. పలు అంతర్గత రహదారులు నిర్మాణానికి నోచుకోలేదు. పందులు, కుక్కల బెడద అధికం. మురుగుతో దోమల సమస్య ఎక్కువగా ఉంది.

• శ్రీనివాసపురం రోడ్డు వెంబడి 26వ వార్డు పరిధిలో ఆక్రమణలు అధికమయ్యాయి. రహదారి అంచులు ఆక్రమించి కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేయడంతోపాటు కాంక్రీట్ కట్టడాలు కడుతున్నారు. వీటిని పురపాలక అధికారులు నిరోధించలేకపోతున్నారు.

• కొత్తగా ఏర్పాటైన ప్రాంతాల్లో డ్రెయిన్లు, రహదారులు అవసరం ఉంది. వీటికి నిధుల కోసం ప్రతిపాదనలు చేస్తున్నామని పురపాలక కమిషనర్ కేవీ రమణ పేర్కొన్నారు.

ఆసుపత్రికి వితరణ

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి ప్రథమ చికిత్సా కేంద్రానికి ఓ దాత రక్తపోటు, నాడి, ఉష్ణోగ్రతను పరీక్షించే డిజిటల్ మానిటర్‌ను శనివారం అందజేశారు. హైదరాబాద్ ఎం.హెచ్. ఫార్మా కంపెనీ అధినేత ద్వారకాతిరుమల మండలం వేంపాడుకు చెందిన కొల్లి శ్రీహరి వరప్రసాద్, మౌనిక దేవి దంపతులు దీనిని కొల్లి మురళీ మధుసూదనరావు, ఉమాదేవి దంపతుల పేరున ఆలయ ఏఈవో నటరాజారావు, ఎలక్ట్రికల్ డీఈ సూర్యనారాయణకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ అధికారులు అభినందించారు. అనంతరం స్వామివారి దర్శనం ఏర్పాటు చేశారు.

మహాసభల విజయవంతానికి పిలుపు

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో డిసెంబరు 31 నుంచి జనవరి 4 వరకు జరిగే సీఐటీయూ అఖిల భారత 18వ మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ లత పిలుపునిచ్చారు. శనివారం నాగులగూడెం వద్ద మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు.

CHANGE OF NAME

I **Satya Prasanna Kumari Maddula** W/o **Subrahmanyam Maddula** Residence at D.No.11-89, Near New Busstand, Jangareddygudem, Eluru Dist. Changing My Name from **Prasanna Maddula** (Old Name) to **Satya Prasanna Kumari Maddula** W/o **Subrahmanyam Maddula** (New name). Hence Forth I am Being Called as **Satya Prasanna Kumari Maddula** (New Name) For all purposes.

(c) eenadu

నూజివీడు

• నూజివీడు • కైకలూరు

పౌర హక్కులపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న భద్రు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: గిరిజనులు పౌర హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలని నూజివీడు తహసీల్దారు భద్రు తెలిపారు. శనివారం మండలంలోని బత్తులవారిగూడెంలో సర్పంచి లక్ష్మీ కాంతమ్మ ఆధ్వర్యంలో సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు పర్యవేక్షణలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సమావేశంలో బాల్య వివాహాల నిర్మూలన, విద్య ప్రాధాన్యం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. తెదేపా మండల మాజీ అధ్యక్షుడు ముసునూరు రాజా, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరుడి ఆలయానికి భక్తుల తాకిడి

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం వలసపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం భక్తుల తాకిడి నెలకొంది. స్వామివారిని అర్చకులు సాయిబాబు, అనంత సాయి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, హారతులిచ్చారు. తులసి మాలలతో పుష్పార్చన నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు	80085 74698	ఆగిరిపల్లి:	9121229090
ముసునూరు	93983 81268	చాట్రాయి:	8008574700
కైకలూరు	73060 88555	మండవల్లి:	8106099008
కలిదిండి	90594 84862	ముదినేపల్లి:	8008574693

స్పందనకు సందేశం

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు టౌన్ హాలు పక్క వీధి సిమెంటు రోడ్డుపై డ్రెయినేజీ మురుగు నీరు నిలిచి రాకపోకలకు స్థానికులు అవస్థలు పడుతున్నారని స్థానికుడు రాహుల్ 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ ఈవో వై.ప్రసాద్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన డ్రెయిన్‌లోని పూడిక తీయించారు.

★ మండలంలోని కోరుకొల్లు సంత మార్కెట్ సమీపంలో పంచాయతీ వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదని గ్రామస్థుడు రుబెన్ 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ ఈవో రాఘవేంద్రరావు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన వెలగని దీపాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయించారు.

అద్దె భవనాలు.. అరకొర వసతులు

అంగన్‌వాడీల్లో వేధిస్తున్న సమస్యలు

ముసునూరు, న్యూస్‌టుడే: మాతా శిశుసంరక్షణలో భాగంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం, ఆరు నెలల నుంచి ఆరేళ్లలోపు వయసున్న పిల్లలకు ఆట పాటలతో కూడిన విద్య నేర్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేసింది. నూజివీడు నియోజకవర్గంలోని ఈ కేంద్రాలు కనీస సౌకర్యాలు లేని అద్దె భవనాల్లో కునారిల్లుతున్నాయి. సొంత భవనాల నిర్మాణంపై ప్రభుత్వం దృష్టిసారించడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిధుల కొరతతో పలు గ్రామాల్లో నిర్మాణ దశలో ఉన్న కేంద్రాలు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. సొంత భవనాలకు ఎప్పుడు మోక్షం కలుగుతుందోనని వేచిచూస్తున్నారు.

నియోజకవర్గంలో ఇదీ పరిస్థితి

మండలాలు	మొత్తం కేంద్రాలు	అద్దె భవనాలు
నూజివీడు	117	64
ఆగిరిపల్లి	68	15
ముసునూరు	59	05
చాట్రాయి	75	26

◆ **అన్నీ ఒక గదిలోనే..**

సామగ్రిని భద్రపరచడం, వండిపెట్టడం, చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య అందించడం వంటి పనులన్నీ ఒకేగదిలో నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. కొన్ని గ్రామ కేంద్రాల్లో ఫ్యాను కూడా లేకపోవడంతో పిల్లలు ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్నారు. శౌచాలయాలు, నీటి సరఫరా తదితర సౌకర్యాలూ కరవయ్యాయి. అద్దె భవనాల్లో నడుస్తున్న కేంద్రాలకు ప్రతి నెలా రూ.వెయ్యి చొప్పున అద్దె చెల్లిస్తున్నా కనీస వసతులు ఉండటం లేదు. దీంతో చిన్నారులను పంపడానికి తల్లిదండ్రులు వెనకాడుతున్నారు. శాశ్వత భవనాలు నిర్మించాలని కోరుతున్నారు

కిరాయి పంచన గోపవరం-2 సెంటర్

ప్రతిపాదనలు పంపాం

ఎక్కడెక్కడ పక్కా భవనాలు లేవో అక్కడ సొంత భవన నిర్మాణాల కోసం ప్రభుత్వానికి నివేదించాం. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తాం. **- విజయకుమారి, సీడీపీవో**

సుబ్రహ్మణ్యేశ్వరుడికి విశేష పూజలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ఊటుకూరులోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న పంచమ వార్షిక షష్ఠి మహోత్సవాల్లో శనివారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. 1,108 సార్లు సుబ్రహ్మణ్యేశ్వరుడి మూల మంత్ర హోమం, మహా పూర్ణాహుతి నిర్వహించారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, కూటమి నాయకులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి విశేష పూజలు నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన కోలాటం అందరిని ఆకట్టుకుంది. నాయకులు వీరంకి వెంకయ్య, మోటేపల్లి హనుమ, ఏఎన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన తిరుకల్యాణోత్సవాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి తిరుకల్యాణ మహోత్సవాలు శనివారంతో ముగిశాయి. ఈ నెల 23 నుంచి ఏడు రోజుల పాటు ఉత్సవాలు కనులపండువగా జరిగాయి. చివరి రోజు రాత్రి ద్వాదశ కోవెల ప్రదక్షిణలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి పవళింపు సేవ జరిపించారు.

నేడు ముసునూరు మండలంలో మంత్రి పర్యటన

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం గుళ్లపూడి, ముసునూరు గ్రామాల్లో సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాలును ఆదివారం మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభించనున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు ఎంపీడీవో ఏసుబాబు తెలిపారు.

ట్రయల్ రన్ కోసం చర్చిస్తున్న సీఐ, అగ్నిమాపక సిబ్బంది

తెప్పోత్సవం విజయవంతానికి సహకరించండి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటరులోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా తెప్పోత్సవం నిర్వహించడానికి అందరి సహకారం అవసరమని కైకలూరు రూరల్ సీఐ రవికుమార్ అన్నారు. దీనికోసం శనివారం అగ్నిమాపక శాఖ, మత్స్యశాఖ, దేవాదాయశాఖ అధికారులతో కలిసి ట్రయల్ రన్ నిర్వహించారు. గతంలో జరిగిన ఘటనలు పునరావృతం కాకూడదని సూచించారు. ఉదయం తెదేపా నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు స్వామివారిని దర్శించుకున్నారు. మహిళలు నిర్వహించిన కోలాటం ఆకట్టుకుంది. ఆలయ ఏసీ ఆర్.గంగాశ్రీదేవి, ఎస్సై వీరభద్రరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను వేయాలని తహసీల్దారుకు వినతి

లతీఫ్ పాషాకు అర్జీ ఇస్తున్న మహిళలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: అన్నవరం కాలనీలో ఇళ్లు నిర్మించుకున్న తమకు ఇంటి పన్నులు వేసి కట్టించుకునేలా చర్యలు తీసుకోవాలని పలువురు మహిళలు తహసీల్దారు లతీఫ్ పాషాకు వినతిపత్రం అందించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో శనివారం ఆయనను కలిసి మాట్లాడారు. పెయ్యేరు పంచాయతీ పరిధిలో నివాసముంటున్న తమకు అన్నవరం కాలనీలో ఇళ్ల స్థలాలు ఇచ్చారని, వాటిలో ఇల్లు నిర్మించుకుని నాలుగేళ్లుగా నివాసముంటున్నామని తెలిపారు.

ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్‌గా మాబూ

చాట్రాయి, న్యూస్‌టుడే: ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్‌గా ఎస్.కె. మాబూ(చిన్నంపేట) ఎన్నికైనట్లు మండల అధ్యక్ష, కార్యదర్శులు జి.అమరయ్య, ఎస్.నరసింహారావు తెలిపారు. జిల్లా కోశాధికారిగా జి.రాము(చిత్తపూరు), జిల్లా కార్యదర్శిగా ఎ.విజయభాస్కర్ (ఆరుగొలనుపేట), జిల్లా అదనపు కార్యదర్శిగా ఎం.పుల్లారావు (తుమ్మగూడెం) ఎన్నికయ్యారని తెలిపారు.

కైకలూరు యువకుడికి గోల్డెన్ స్టూడెంట్ అవార్డు

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరుకు చెందిన యువకుడికి చెన్నైలో పోతీస్ వ్యాపార సంస్థ గోల్డెన్ స్టూడెంట్ అవార్డును అందించింది. కైకలూరు భాజపా సీనియర్ నేత వేంపాటి విష్ణురావు మనవడు సాయి నరసింహ కార్తీక్ చెన్నై కేంద్రీయ విద్యాలయంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్య నభ్యసిస్తున్నాడు. చదువుకుంటూనే కర్నాటిక్ గాత్రం, కీబోర్డు, వయోలిన్‌లో విశేష ప్రతిభ కనబరుస్తున్నాడు. కేంద్రీయ విద్యాలయం తరఫున పలు జాతీయ స్థాయిలో పోటీల్లో పాల్గొని సత్తా చాటాడు. ఈ క్రమంలో ప్రతి ఏడాది వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన వారికి అవార్డులను అందిస్తున్న పోతీస్ సంస్థ ఈ ఏడాది సాయి నరసింహ కార్తీక్‌కు శనివారం అవార్డు అందించి సత్కరించింది. కైకలూరు చెందిన యువకుడికి అవార్డు రావడంతో పలువురు గ్రామ ప్రముఖులు, రాజకీయ నాయకులు అభినందనలు తెలిపారు.

సాయి నరసింహ కార్తీక్‌కు పురస్కారం ఇస్తున్న చెన్నై సంస్థ ప్రతినిధులు

రైతు బాగుంటేనే అన్ని రంగాల అభివృద్ధి

కైకలూరు, న్యూస్‌టుడే: రైతు సుభిక్షంగా ఉంటే ఆక్వాతో పాటు అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, రాష్ట్ర వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు అన్నారు. సీపీ న్నార్ గార్డెన్స్‌లో శనివారం ఎక్స్‌పో నిర్వాహకుడు కె.జోసఫ్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల ఆక్వాటెక్ ఎగ్జిబిషన్, సాంకేతిక సదస్సు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఆక్వా రంగానికి పుట్టినిల్లు కొల్లేరు ప్రాంతమన్నారు. ఒడుదొడుకులతో ముందుకెళ్తున్న ఆక్వా సాగుకు ఆయా పరిశ్రమలు నాణ్యత ఉన్న మేత, సీడ్, మందులు అందించాలన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. విద్యుత్తు రాయితీలు, ఇతర ప్రయోజనాలు పొందేందుకు ప్రతి రైతు అప్సడా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నాయకులు తెలిపారు. పోలవరం ఆక్వా రంగానికి జీవనాడిగా మారనుందని, భవిష్యత్తులో ఉప్పు ప్రక్షాళన చేసి ఏడాది పొడవునా కొల్లేరు నీటిని వినియోగించుకునేలా చర్యలు చేపడతామన్నారు.

ఎక్స్‌పో ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కామినేని ఎమ్మెల్సీ జయమంగళ, రావి

నిరంతర విద్యుత్తు .. గోపవరంలో 220 కేవీ విద్యుత్తు కేంద్రం ఏర్పాటుతో విద్యుత్తు సమస్యలు ఉండవని కామినేని పేర్కొన్నారు. ట్రంప్ సుంకాలు తట్టుకునే శక్తి దేశానికి ఉందని , ప్రజలంతా సీఫుడ్ తినేలా చూస్తే సుంకాలు ఏమీ చేయలేవని సీపీఎం నేత, రాష్ట్ర ఆక్వా రైతు సంఘం కన్వీనర్ బలరామ్ తెలిపారు. దశాబ్దాల కిందట కరవు ప్రాంతంగా ఉండే కైకలూరు ఆక్వారంగ అభివృద్ధితో రాష్ట్రానికి తలసరి ఆదాయం అందించే స్థాయికి చేరిందని మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు వివరించారు. ఇందులో రాష్ట్ర వడ్డి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, రాష్ట్ర చేపల రైతు సంఘం అధ్యక్షుడు నంబూరి వెంకటరామరాజు, తెదేపా కో-కన్వీనర్ బి.విజయలక్ష్మి పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు శ్రీనివాసరావు, రత్నారావు పాల్గొన్నారు.

నియంత్రణ, పర్యవేక్షణ లేని స్వేచ్ఛ నిరుపయోగం

'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నియంత్రణ, పర్యవేక్షణ లేని వ్యక్తిగత స్వేచ్ఛ నిరుపయోగమని కుమార్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రిన్సిపల్ పి.సంధ్య లక్ష్మి తెలిపారు. శనివారం ఈనాడు ఆధ్వర్యంలో విద్యార్థుల పైన సెల్ ఫోన్ ప్రభావం అనే అంశం పైన ఉపన్యాస పోటీ జరిగింది. ఈ పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను నిర్మొహమాటంగా తెలిపారు. ప్రథమ స్థానం కె.వెంకట నితీశ్(9వ తరగతి), ద్వితీయ స్థానాన్ని పి.సాహితి(పదో తరగతి), తృతీయ స్థానాన్ని కె.జోయల్(8వ తరగతి)లు దక్కించుకున్నారు. పాఠశాల ఇన్‌ఛార్జి కె.అజయ్‌కుమార్, ప్రిన్సిపల్ పి.సంధ్యా లక్ష్మి చేతుల మీదుగా బహుమతులు అందించారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపల్ సంధ్యాలక్ష్మి

తుపాను హెచ్చరికతో హడావుడి

చాట్రాయి, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురుస్తాయనే వాతావరణ నిపుణుల హెచ్చరికతో మెట్ట ప్రాంతమైన చాట్రాయి మండల రైతుల్లో కలవరం మొదలైంది. మారుతున్న వాతావరణంతో కోతలు ముమ్మరంగా చేపట్టారు. కోత యంత్రాల కొరత రైతులకు సమస్యగా మారింది. కోత వెంటనే తేమ శాతం తగ్గే వరకూ ఆరబెడుతున్నారు. ధాన్యం రాశుల వద్ద పట్టాలతో సిద్ధంగా ఉంటున్నారు. చాట్రాయి మండలంలో ఇంకా 50 శాతం కోతలు పూర్తి చేయాల్సి ఉంది. మరోవైపు ధాన్యాన్ని అమ్మేందుకు రైతులు నానా ఇబ్బంది పడుతున్నారు. వర్షమొచ్చేలా ఉండటంతో రైతుల్లో కలవరం నెలకొంది. ధాన్యం ఎగుమతికి తేమ శాతం సమస్యగా మారింది.

చనుబండ పొలాల్లో ధాన్యం నిల్వలు

ఇంకా జగన్ చిత్రాలేనా..

ముదినేపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాదిన్నర గడిచినా నేటికీ పలు ప్రభుత్వ కార్యాలయాల్లో మాజీ సీఎం జగన్ ఫొటోతో ఉన్న బోర్డులు ఉండటం గమనార్హం. వాడవల్లిలోని హెల్త్ సెంటరు వైఎస్సార్ పేరునే కొనసాగుతోంది. అంతేకాకుండా లోపల ఏర్పాటు చేసిన సేవలు అప్పటి పేరునే ఉండటం గమనార్హం. రైతు సేవా కేంద్రంపై మాజీ సీఎం జగన్ చిత్ర పటమే ఉండటంపై కూటమి నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వాటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

మురుగు వీడదు.. నడక సాగదు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని మీర్జాపురంలోని ఇందిరమ్మకాలనీలో మురుగు నీరు రోడ్డు పైకి వస్తుండటంతో స్థానికులు నానా ఇబ్బంది పడుతున్నారు. రహదారిపై కనీసం నడవలేని దుస్థితి దాపురించింది. ఇటీవల మీర్జాపురం వచ్చిన మంత్రి పార్థసారథి దృష్టికి స్థానికులు ఈ సమస్య తీసుకు వెళ్లారు. స్పందించిన ఆయన కార్యదర్శిని పిలిపించి మాట్లాడారు. గతంలోనే 'నిన్ను హెచ్చరించా. సమస్యలు పరిష్కరించడం ఇష్టం లేకపోతే చెప్పు ఉన్నతాధికారులతో మాట్లాడి పంపించేస్తానంటూ' ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్వరమే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.

మీర్జాపురంలో అధ్వానంగా అంతర్గత రహదారి

గుంతల దారి.. అవస్థలే మరి

చాట్రాయి, న్యూస్‌టుడే: వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పంట ఉత్పత్తులను కేంద్రాలకు తీసుకు వెళ్లాలి. ఎరువులతో వాహనాలు వస్తున్నాయి. వీటన్నింటికీ చాట్రాయి - బూరుగుగూడెం రోడ్డు ప్రధాన మార్గంగా ఉంది. అడుగుకో గొయ్యిగా మారగా మూడున్నర కిలో మీటర్ల మేర పడరాని పాట్లు తప్పడం లేదు. ద్విచక్ర వాహనదారులు నరక యాతన పడుతున్నారు. ఆరు గ్రామాల్లో పంట ఉత్పత్తులను బయటకు తీసుకు వెళ్లేందుకు లారీ యజమానులు వాహనాలు పంపేందుకు వెనుకాడుతున్నారు. మరో ప్రత్యామ్నాయ మార్గం అందుబాటులో లేదు. రెండు గ్రామాల నడుమ రెండున్నర అడుగుల మేర గోతులు కూడా ఉన్నాయి. ఈ రోడ్డు పనులకు ఇటీవలే శ్రీకారం చుట్టినా సక్రమంగా సాగడం లేదు. వారం రోజుల్లో పనులు చేపడతామని నూజివీడు ర.భ.శాఖ డీఈ బాబూరావు తెలిపారు.

వసతి గృహం.. పరిసరాలు అధ్వానం

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు బాలికల వసతి గృహం వెనుక భాగం దట్టమైన ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలతో చిట్టడవిని తలపిస్తోంది. దీంతో ఆవరణ పాములు, ఇతర క్రిమికీటకాలకు ఆవాసంగా మారింది. రాత్రి సమయంలో విష పురుగులు వస్తున్నాయని, విద్యార్థినులకు అసౌకర్యంగా మారిందని తల్లిదండ్రులు వాపోతున్నారు. దోమలతో కంటి మీద కునుకు ఉండటంలేదని విద్యార్థినులు చెబుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పరిసరాలు శుభ్రం చేయించాలని కోరుతున్నారు. దీనిపై సంక్షేమాధికారి హిమబిందును వివరణ కోరగా.. వెంటనే పరిసరాలు శుభ్రం చేయిస్తామన్నారు.



చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలు

నూజివీడులో క్రీడలను ప్రారంభిస్తున్న డీవైఈవో సుధాకర్

ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు డివిజన్ ఏపీ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్(అప్సా)డెమొక్రటిక్ ఆధ్వర్యంలో శనివారం క్రీడలు నిర్వహించారు. నూజివీడు త్రివిధ పాఠశాలలో జరిగిన ఈ క్రీడలను నూజివీడు డీవైఈవో పీఎస్ సుధాకర్ రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. బాలుర జూనియర్, సీనియర్ విభాగంలో పోటీలను నిర్వహించినట్లు త్రివిధ పాఠశాల కరస్పాండెంట్ ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, సబ్ జూనియర్ విభాగంలో లెమన్ అండ్ స్పూన్, ఫ్రాగ్ జంప్ తదితర పోటీలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. నూజివీడు, చాట్రాయి, ముసునూరు, ఆగిరిపల్లి మండలాల నుంచి 12 పాఠశాలలు పాల్గొన్నాయని తెలిపారు. ఆయా పోటీల్లో విజేతలకు డీవైఈవో చేతులు మీదుగా బహుమతులు సాయి ప్రణీత పాఠశాల డైరెక్టర్ అనూరాధ చేతులు మీదుగా ఆమె తండ్రి నాగేశ్వరరావు జ్ఞాపకార్థం అందించారన్నారు.

గంగానమ్మ ఆలయంలో చోరీ

ముదినేపల్లి, న్యూస్‌టుడే: పెద పాలపర్రులోని గంగానమ్మ ఆలయం హుండీలోని నగదును గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడిన సంఘటన ఇది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం. పెదపాలపర్రులోని ప్రధాన రహదారి వెంబడి ఉన్న ఆలయంలో ఆదివారం నిర్వహించే సంబరం ఏర్పాట్లపై మాట్లాడటానికి శనివారం ఉదయం కమిటీ సభ్యులు ఆలయం వద్దకు వచ్చారు. ఆవరణలోని సామాన్లు చిందరవందరగా పడేసి హుండీ తెరచి ఖాళీగా ఉంది. అందులో సుమారు రూ.4 వేలు నగదు ఉంటుందని అంచనా వేస్తున్నారు. దీనిపై ఆలయ కమిటీ అధ్యక్షుడు యెలిశెట్టి లక్ష్మీ నరసింహారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై వీరభద్రరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: కైకలూరు నియోజకవర్గాన్ని ఏలూరు జిల్లాలోనే కొనసాగించాలన్న నిర్ణయం, అందుకు గల కారణాలపై ప్రజల్లో సర్వత్రా చర్చ నడుస్తోంది. నియోజక వర్గాన్ని కృష్ణా జిల్లాలో కలపనున్నట్లు ప్రతిపాదనలు వెళ్లడంతో అంతా మార్పు ఖాయమనే నమ్మకంతో ఉన్నారు. తీరా జిల్లాల పునర్విభజన, చేర్పులు మార్పులకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన ప్రాథమిక నోటిఫికేషన్‌లో నియోజకవర్గ మార్పు లేకపోవడంతో అందరిని నిరాశకు గురి చేసింది. ప్రభుత్వం ప్రస్తుతానికి యథాతథ స్థితిలోనే కొనసాగించాలని నిర్ణయించడంపై ప్రజల్లో నిరుత్సాహం నిండుకుంది. గతంలోనే కృష్ణా జిల్లాలోకి మార్చాల్సిందిగా ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మంత్రివర్గానికి లేఖ అందించారు. అలాగే అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి మంత్రి వర్గాన్ని కలిసి జిల్లా మార్పు చేయాలని..

అసలేం జరిగింది..

కైకలూరును యథాతథంగా కొనసాగించడంపై సర్వత్రా చర్చ

రైతులు, ఉద్యోగులు పడుతున్న కష్టాలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో జిల్లా మార్పు తథ్యం అనుకున్నారు. రాజకీయ ప్రాబల్యం తగ్గుతుందన్న కోణంలోనే కొంత మంది నాయకులు ఒత్తిళ్లతో జిల్లా మార్పు జరగలేదని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ప్రధాన ఇబ్బందులు ఇవే.. ప్రధానంగా నీటి సమస్య ఎదుర్కొంటున్నారు. నియోజకవర్గానికి తాగు, సాగు నీరు కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు రైవస్ కాలవ ద్వారానే రావాలి. ఆ జిల్లాకు చెందిన శివారు మండలాలైన బంటుమిల్లి, కృత్తివెన్నులకు ఇదే కీలకం. దీంతో ఎక్కువ ప్రాధాన్యం వారికే ఇవ్వడంతో నాలుగేళ్లలో పలుసార్లు దాళ్వా పంటలకు నీరు అందక ఎండిన సంఘటనలు ఉన్నాయి. ముదినేపల్లి, మండవల్లి, కలిదిండి నుంచి జిల్లా కేంద్రానికి ఒక్క బస్సు లేకపోవడంతో ఏ పనికి వెళ్లాలన్నా ఒక రోజంతా సరిపోతుంది. అలాగే విద్యుత్తు, ఆర్‌అండ్‌బీ తదితర శాఖలన్నీ గుడివాడ డివిజన్‌తోనే ముడిపడి ఉంది. ఉద్యోగులు, ఉపాధ్యాయులు బదిలీలు, పదోన్నతులు, ఇతరత్రా అన్ని పాత ఉమ్మడి కృష్ణా పరిధిలో జరుగుతుండటంతో రెండు జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సి వస్తుంది. ప్రభుత్వం పునరాలోచన చేసి జిల్లా మార్పు చేయాలని వినతిపత్రాలు అందించడానికి పలువురు సిద్ధమవుతున్నారు.

కృష్ణా జిల్లాలోనే కలపాలి: కమ్మిలి

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు నియోజక వర్గాన్ని కృష్ణా జిల్లాలోనే కలపాలని మాజీ ఎమ్మెల్సీ, నియోజకవర్గ తెదేపా కో-కన్వీనర్ కమ్మిలి విఠల్‌రావు అన్నారు. శనివారం కైకలూరు సీఎన్నార్ గార్డెన్స్‌లో రైతులతో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ అంశంపై మాట్లాడారు. కృష్ణా జిల్లాలో కైకలూరును చేర్చాలన్న తీర్మానాన్ని ఈ సభలో ప్రవేశపెట్టగా రైతులు హర్ష ధ్వానాలతో ఆమోదం తెలిపారు. శతాబ్దాల కాలంగా భౌగోళికంగా కృష్ణా జిల్లాతోనే అనుబంధం ఏర్పడిందన్నారు. ఇక్కడి రైతులకు కృష్ణా జలాలే ఏకైక దిక్కు కాగా గత ప్రభుత్వ పోకడలతో నాలుగేళ్లుగా తాగు, సాగు నీటికి పడ్డ ఇబ్బందులు వర్ణనాతీతమన్నారు. ఇక్కడి ప్రజల సమస్యలు, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.

మృతుల కుటుంబాలకు చేయూత ఇవ్వండి

కౌన్సిల్ అత్యవసర సమావేశంలో నాయకులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో పనిచేసే పలువురు పారిశుద్ధ్య కార్మికులు మృతి చెందారని, వారి కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు రామిశెట్టి మురళీ కృష్ణకుమార్ కోరారు. శనివారం నూజివీడు పురపాలక సంఘంలో ఛైర్‌పర్సన్ ఆర్‌టీవీ దుర్గ అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిలర్లు శీలం రామయ్యారావు, నవుడు నాగమల్లేశ్వరరావులు మాట్లాడుతూ వీధి దీపాలు ఎన్ని కొనుగోలు చేస్తున్నారు. నాణ్యత ఎలాఉందీ..తదితరాంశాలను ప్రస్తావించారు. వారం రోజులకే వేసిన దీపాలు పోతుంటే ఇంజినీరింగ్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. నాణ్యతలో రాజీ పడితే పట్టణం అంధకారం అవుతుందని పేర్కొన్నారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్ పురపాలక సంఘంలో అభివృద్ధి పనులు తదితర అంశాలను ప్రస్తావించారు. చెత్త తొలగించేందుకు ట్రాక్టర్లు డోజర్ అద్దె ప్రాతిపదిక తీసుకునేందుకు రూ.3.11లక్షలు, ఛైర్‌పర్సన్ ఇంటి రోడ్డులో పైప్ లైన్ నిమిత్తం రూ.2.50లక్షలు, 24వ వార్డులో ముసలి రామమందిరం సీసీ రోడ్డుకు రూ.9 లక్షలు, 5వ వార్డులో సీసీ రహదార్ల నిర్మాణానికి రూ.2.80 లక్షలు, 8వ వార్డులో బీటీ ప్యాచ్ వర్క్‌లకు రూ.లక్ష, కల్వర్టు నిర్మాణానికి రూ.లక్ష, 7వ వార్డులో ఎస్సైపీ కాలనీ సీసీ రహదారికి రూ.4.99 లక్షలు, 14వ వార్డులో సీసీ కల్వర్టు, డ్రెయిన్‌కు రూ.11లక్షలు, 26వ వార్డులో సీసీ డ్రెయిన్‌కు రూ.లక్ష, పురపాలక సంఘం పాత కార్యాలయంలో మరమ్మతులకు రూ. 4.68 లక్షలు, ఎల్‌ఈడీ వీధి దీపాల నిమిత్తం రూ.25 లక్షలు నిధులను కేటాయిస్తూ కౌన్సిల్ సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ కె.వీరయ్య, ఇతర ఉద్యోగులు, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

కుష్ఠు రహిత సమాజంగా తీర్చిదిద్దాలి

సిబ్బందితో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

ముసునూరు, న్యూస్‌టుడే: కుష్ఠు వ్యాధి రహిత సమాజం అందరి బాధ్యత అని జిల్లా అదనపు డీఎం అండ్ హెచ్‌వో లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం ముసునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. సిబ్బందితో కుష్ఠు వ్యాధి నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం కాట్రేనిపాడులో సిబ్బంది చేస్తున్న సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వే సమయంలో నిబంధనల ప్రకారం అన్ని వివరాలు సేకరించి ప్రభుత్వం అందించే వైద్య సేవలను ప్రజలకు తెలపాలన్నారు. వ్యాధి గ్రస్తుల పట్ల వివక్ష లేకుండా ప్రజల్లో వైద్య సిబ్బంది అవగాహన తీసుకురావాలన్నారు. గృహ సందర్శనలకు వెళ్లినప్పుడు స్పర్శలేని మచ్చల గురించి విచారించి అలాంటి కేసులు ఉంటే నమోదు చేయాలన్నారు. కుష్ఠు వ్యాధి మచ్చలుగా అనుమానిస్తే పరీక్షలు చేయించి నిర్ధారణ అయితే చికిత్స అందించాలన్నారు. ఈ వ్యాధికి సరైన సమయంలో చికిత్స చేస్తే కచ్చితంగా నయం అవుతుందన్నారు. వైద్యాధికారిణి భవాని, సూపర్‌వైజర్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు బిల్లులు కట్టించుకుంటారు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: విద్యుత్తు కార్యాలయానికి ఆదివారం సెలవు దినం అయినప్పటికీ బిల్లులు కట్టించుకుంటామని ఈఈ ఎ.సత్యనారాయణ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు కార్యాలయంలో తెరచి ఉంటుందని, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని తుక్కులూరులో నూజివీడు సీడ్స్ మండవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డా.మండవ గంగాధరరావు ఈ శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. విజయవాడ రమేశ్ ఆస్పత్రి వైద్యుడు డా.సాయినాథ్, డీవీకే ప్రియాంక(కార్డియాలజీ), డా.వినయ్(జనరల్ మెడిసన్), డా.కృష్ణ సాయి(మధుమేహం, థైరాయిడ్) డా.కిశోర్(లంగ్స్), డా.ఇమాన్యు(ఆర్థోపెడిక్), డా.శ్రీధర్(డెంటల్)లు పాల్గొని 150 మందిని పరీక్షించి మందులు అందించారు.

ముసునూరులో విజేతలైన మాస్టార్లు

ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

ముసునూరు, న్యూస్‌టుడే: మానసిక, శారీరక, వృత్తిపరమైన ఒత్తిడిని అధిగమించేందుకు ప్రభుత్వం ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో బీవీఎస్ సుబ్బారావు తెలిపారు. ముసునూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం మండలస్థాయిలో ఉపాధ్యాయులకు క్రికెట్, త్రోబాల్ పోటీలను ఎంఈవో చేతుల మీదుగా ప్రారంభించారు.

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల క్రీడల పోటీలు శనివారం సందడిగా సాగాయి. ఎంఈవో సురేశ్‌బాబు క్రీడలను ప్రారంభించి ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల్లో క్రీడా స్ఫూర్తిని పెంచడంతోపాటు ఉల్లాసాన్ని పెంపొందించేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: డిసెంబరు 1న ఉపాధ్యాయులకు ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంఈవో మంద దేవ వరప్రసాదరావు తెలిపారు. శనివారం ఎస్ఆర్ఆర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని పుష్పలత, యనమదల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస శాస్త్రి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. డీవైఈవో పీఎస్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF SUR NAME

I, PATIVADA LAKSHMI (Old sur Name) W/o.P.Subbarao, Resident of D.No. 3-19, Tumu Center Thadinada, Kalidindi Mandal, ELuru District A.P. I Have Changed my surname PATIVADA LAKSHMI To PATHIVADA LAKSHMI New Surname (W/o. P.Subbarao) Hence forth Iam being called as PATHIVADA LAKSHMI W/o. P.Subbarao New Sur Name for all purpose.

(c) eenadu

ఇదీ మన బ్రాండ్

ఉమ్మడి జిల్లా చేనేత ఉత్పత్తులకు ప్రముఖుల ఫిదా

'సింగారమనే దారంతో చేసిందీ చీర.. ఆనందమనే రంగులను అద్దిందీ చీర..' అని ఓ సినీ గేయ రచయిత రాశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని నేతన్నలు మనసుపెట్టి నేసిన చేనేత వస్త్రాలు నేడు సరికొత్త బ్రాండ్. జాతీయ స్థాయిలోనూ గుర్తింపు. ఆదిత్య బిర్లా, రిలయన్స్, టాటా తనేరియా వంటి సంస్థలు మార్కెట్ చేయడం, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వంటి ప్రముఖులు జాంధాని చీరలు కొనుగోలు చేయడంతో 'ఇది సారా మా బ్రాండ్' అంటూ చేనేత కార్మికులు, మాస్టర్ వీవర్లు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. - ఈనాడు, కాకినాడ, న్యూస్‌టుడే, పెద్దాపురం

ఉప్పాడ.. వహ్వా

మహిళలు మెచ్చేలా.. ఉప్పాడ చీరలు ప్రత్యేకం. జాంధాని, పైఠాని చిత్రమంలో తయారవుతుంటాయి. కార్పొరేట్ సంస్థలు ఈ వస్త్రాలను అమ్మకాలు చేస్తుంటాయి. 2 వేల మందికి పైగా ఈ రంగంపై ఆధారపడ్డారు. ఏటా రూ.50 కోట్ల లావాదేవీలు జరుగుతుంటాయి. ఏ ఏడాది ఒక దేశం ఒక ఉత్పత్తి పోటీలకు ఎంపిక చేశారు.

పులగుర్తి.. పులకరింత

ఇటీవల విశాఖలో నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తన షర్ట్‌పై చేనేత జాకెట్ ధరించారు. 'ఇది మేడిన్ ఇండియా ముమ్మిడివరంలో తయారైంది కాదు.. మన తూర్పుగోదావరి జిల్లా పులగుర్తిలో తయారుచేసింది' అంటూ ఎక్స్‌లో పోస్టుచేశారు. ఇదీ ప్రత్యేకత: మల్బరీ యార్న్ యూనిట్‌లో దారం తయారుచేసి పొందూరు ఖద్దరును పోలిన కాటన్ వస్త్రాలను తయారుచేస్తారు. గతంలో పోలవరం సందర్శనకు వచ్చిన 40 మంది ఎంపీలు ఇక్కడి కొనుగోలు చేశారు. మల్బరీ చీర మగువలకు ఎంతో ఇష్టం. రూ. కోట్లకుపైగా లావాదేవీలు జరుగుతుంటాయి.

ఆదివారం ప్రత్యేకం

పెద్దాపురం సిల్క్.. తళుక్కు

స్వచ్ఛమైన పట్టుతో గంగ, జమున (ఎరుపు, ఆకుపచ్చ) అంచులు, డబ్బీ జరీతో పంచెల తయారీ పెద్దాపురం ప్రత్యేకత. ఈ ఏడాది 'ఒకదేశం ఒక ఉత్పత్తి'లో ఇక్కడి సిల్క్‌కు జాతీయస్థాయి పురస్కారం వరించింది. పట్టుచీరలు, షర్టులు ప్రత్యేకం. పెద్దాపురం చేనేత సహకార సొసైటీ పరిధిలో 1500 మందికి పైగా మగ్గం పనులపై ఆధారపడ్డారు. ఇక్కడి రెండు సొసైటీలు రూ.80 లక్షల నుంచి రూ.కోటి వరకు టర్నోవర్ సాగిస్తున్నాయి.

అంగర.. 400 మగ్గాలతో

కోనసీమ జిల్లా కపిలేశ్వరం మండలంలోని అంగర చేనేత సహకార సంఘం ద్వారా కాటన్ వస్త్రాలు తయారుచేస్తుంటారు. కార్పొరేట్ సంస్థలు ఆర్డర్లు ఇచ్చి తీసుకువెళ్తుంటాయి. 400 మగ్గాలుండగా 600 మందికి పైగా ఆధారపడ్డారు. సుమారు రూ.2 కోట్ల టర్నోవర్ సాధిస్తుందీ సంఘం.

సప్తాహం.. పరిసమాప్తం

పిఠాపురంలోని శ్రీపాద వల్లభ మహా సంస్థానంలో దత్త జయంతి సప్తాహ మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శనివారం మహాగణపతి పూజ, వేద పారాయణం తదితర క్రతువుల తీర్థప్రసాద వితరణతో ముగిశాయి. శ్రీపాద వల్లభుడికి లక్ష బిల్వార్చన నిర్వహించారు. ఈవో సౌజన్య పూజల్లో పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, పిఠాపురం

ఈనాడు కాకినాడ

ఆదివారం నవంబరు 30, 2025

'పది' పరీక్ష ఫీజు చెల్లించండి

కాకినాడ నగరం: పదో తరగతి పరీక్ష ఫీజును డిసెంబరు 6 లోపు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా చెల్లించవచ్చని డీఈవో పిల్లి రమేష్ తెలిపారు.

కాలువలో కాలకూటం

సామర్లకోట, న్యూస్‌టుడే: స్వచ్ఛమైన ఏలేరు జలాలు ప్రవహించాల్సిన కాలువలో కలుషిత జలాలు ఉంటున్నాయి. ఏలేశ్వరం ప్రాజెక్టు నుంచి మిగులు నీరు సముద్రంలోకి చేరేందుకు ఈ కాలువ ఏర్పాటు చేశారు. కాలువ నీటితో రైతులు పంటలు పండిస్తుంటారు. వేలాది పశువులు ఇదే తాగుతాయి. ఎగువ ప్రాంతం దిగువ వరకు సమీప పరిశ్రమల నుంచి కాలువలో కలిసే కాలుష్య, రసాయన జలాలతో నీరు మారిపోతోంది. ఏలేరు ప్రాజెక్టు లాకులు మూసివేయడంతో కాలువలో కలుస్తున్న జలాలు నల్లగా మారి నురగతో దుర్వాసన వస్తున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు.

సామర్లకోట-కాకినాడ రోడ్డులో ఐదుదు తూముల వద్ద ప్రవహిస్తున్న కలుషిత జలాలు

తాగునీటికి అల్లాడుతున్న పశువులు

కిర్లంపూడి, పెద్దాపురం, సామర్లకోట పరిసర ప్రాంతాల్లో వ్యవసాయం, పాడి రైతులు ఏలేరు కాలువపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. కాలువలో కలుషిత నీటితో పంటలు పాడవుతున్నాయని, పశువులు నీరు తాగలేకపోతున్నాయని రైతులు వాపోతున్నారు.

పీసీబీకి లేఖలు రాశాం..

ఏలేరు కాలువలో కలుషిత జలాలు అరికట్టాలని కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులకు లేఖలు రాశాం. కిర్లంపూడి, పెద్దాపురం, రాగంపేట, సామర్లకోట పరిసర ప్రాంతాల్లోని పరిశ్రమల నుంచి రసాయనాలు, వ్యర్థ జలాలు వదులుతున్నట్టు గమనించి ఫిర్యాదు చేశాం. పీసీబీ అధికారులు చర్యలు తీసుకోవాలి.

- శేషగిరిరావు, ఇరిగేషన్ ఈఈ, పిఠాపురం

APEX HOSPITALS

అధునాతనమైన రోబోటిక్ సర్జరీలు

హెర్నియా | గాల్‌బ్లాడర్ | గర్భాశయం | బేరియాట్రిక్

ప్రయోజనాలు: తక్కువ నొప్పి | తక్కువ రక్తస్రావం | త్వరితంగా కోలుకోవడం

సంప్రదించండి

Dr. Nitin Rimmalapudi, M.S

Robotic & Advanced Laparoscopic Surgeon

ప్రకాష్ నగర్, రాజమండ్రి. 93922 92200

చౌక దుకాణాల్లో 'టీ పొడి' విక్రయాలు

కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాలు ఎంపిక

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: చౌక దుకాణాల్లో నిత్యావసర సరకుల విక్రయాలకు కూటమి ప్రభుత్వం సంకల్పించింది. ప్రస్తుతం బియ్యం, పంచదార రాయితీపై అందిస్తుండగా, ఇతర సరకులను తక్కువ ధరలకు పేదలకు అందుబాటులో తేనున్నారు. వీటిని మినీ మాల్స్‌గా మారుస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఇప్పటికే ప్రకటించారు. దీనిలో భాగంగా కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాలో టీ పొడిని తొలుత విక్రయించాలని నిర్ణయించారు. 20 గ్రాముల ప్యాకెట్ రూ. 10, 40 గ్రాముల ప్యాకెట్‌ను రూ.20 విక్రయించేలా ధరలు నిర్ణయించారు. రెండు జిల్లాల్లో 2వేల వరకు చౌక దుకాణాలు ఉండగా, వీటిలో 75 శాతం దుకాణాల్లో విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. డీలర్లకు బియ్యం, పంచదార విక్రయించే వచ్చే కమీషన్‌తో పాటు టీ పొడి అమ్మకాలు ద్వారా 14 శాతం మార్జిన్ కల్పించనున్నారు. వచ్చేనెల నుంచి అమ్మకాలు ప్రారంభించి, జనవరి నుంచి పూర్తిస్థాయిలో విక్రయించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

డీలర్ల నుంచి డీడీలు: టీ పొడి విక్రయాలకు సంబంధించి ఒక్కో డీలరు రూ.5 వేలు చొప్పున డీడీ తీయాలని అధికారులు ఇప్పటికే సూచించారు. దీనిపై డీలర్ల నుంచి మిశ్రమ స్పందన కనిపిస్తోంది. నిత్యావసర సరకుల విక్రయాలను చౌక దుకాణాల్లో స్వాగతిస్తున్నామని, రూ.5వేలు చొప్పున డీడీలు తీయలేమని, క్రెడిట్‌లో ఇవ్వాలని వారు కోరుతున్నారు. దీనిపై పౌరసరఫరాల శాఖ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

బాల.. ఆనంద హేల

రాజమహేంద్రవరంలోని ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాలలో 'గోదావరి బాలోత్సవం' శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. - న్యూస్‌టుడే, శ్యామలాసెంటర్

'స్క్రబ్ టైఫస్' వ్యాధిపై అప్రమత్తం

కీటకం కుడితే శరీరంపై వచ్చే దద్దురు

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. నల్లి మాదిరిగా ఉండే చిన్న కీటకం కుట్టడంతో ఈ వ్యాధి వస్తుందని పేర్కొంటున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకూ జిల్లాలో 144 కేసులు నమోదయ్యాయి. అక్టోబర్, నవంబరుల్లో సుమారు 80 కేసులు నమోదయ్యాయని ఇన్‌ఛార్జి డీఎంవో డా.ప్రభాకర్ తెలిపారు. కాకినాడ జీజీహెచ్‌లో నలుగురు చికిత్స పొందుతున్నారని, వారి పరిస్థితి నిలకడగా ఉందని చెప్పారు. ఇది అంటువ్యాధి కాదని, ఎటువంటి మరణాలు సంభవించలేదని తెలిపారు. జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, దద్దుర్లు, వాపు వంటివి వ్యాధి లక్షణాలని, చికిత్స తీసుకోకుండా అశ్రద్ధ వహిస్తే ప్రమాదకరమన్నారు. అన్ని పీహెచ్‌సీల్లో వైద్యాధికారులను దీనిపై అప్రమత్తం చేశామని, డీఎంహెచ్‌వో నరసింహనాయక్ పేర్కొన్నారు.

పెద్దమల్లాపురం కేంద్రంగా ఐటీడీఏ

సర్పవరం(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని శంఖవరం మండలం పెద్దమల్లాపురం కేంద్రంగా కొత్త ఐటీడీఏ కేంద్రం ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని, ఆ మేరకు తనకు కేంద్ర మంత్రిత్వశాఖ నుంచి లిఖితపూర్వక సమాధానం వచ్చిందని ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ తెలిపారు. కాకినాడలో శనివారం ఆయన మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలోని 4 మండలాల్లోని గిరిజన గ్రామాలతోపాటు తుని నియోజకవర్గ పరిధిలోని కోటనందూరు మండలంలోని గిరిజన గ్రామాలతో కలిపి కొత్త కేంద్రం ఏర్పాటు చేయాలని చాలాకాలంగా గిరిజనులు పోరాటం చేస్తున్నారన్నారు. 5 మండలాల్లోని 59 గ్రామాల్లో 2011 లెక్కల ప్రకారం 18,440 మంది గిరిజనులు నివసిస్తున్నారని, ప్రస్తుతం ఇవి రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో ఉన్నాయన్నారు. కొత్త కేంద్రం ఏర్పాటుతో మౌలిక సదుపాయాలు మెరుగవుతాయన్నారు.

SURYA POWER TREE

D.No. 8-52-1/2, CHINNA WALTAIR, VISAKHAPATNAM - 530003

WANTED DEALERS

Surya Power Tree is No.1 Rooftop Solar company in A.P.

We require both MALE AND FEMALE in all areas of EAST GODAVARI, KAKINADA AND KONASEEMA DISTRICTS TO CANVAS BENEFITS OF ROOFTOP SOLAR FOR HOMES AND TO GET ORDERS FOR PM SURYA GHAR SCHEME.

- Job training will be given.
- Attractive DISCOUNT. No Deposit.
- They can work from their home Town or Village.
- Sky is the limit for earning under this scheme as Government is supporting solar for homes by giving subsidy and Banks are giving loans with low interest without security.

RETIRED GOVERNMENT EMPLOYEES ALSO CAN CONTACT

79971 74274 / 98484 84001

కదలక వాహనాలు.. యాతన ఎన్నేళ్లు..?

పెద్దాపురం, సామర్లకోట, న్యూస్‌టుడే: పెద్దాపురం నియోజకవర్గంలోని సామర్లకోట పట్టణంలో నిత్యం ట్రాఫిక్ సమస్యలతో వాహనచోదకులు పడే కష్టాలు వర్ణనాతీతం. రోడ్డు-రైల్వే వంతెనపై గుంతలు పడటం, వాటిని తప్పించే క్రమంలో వాహనాలు నిలిచిపోవడంతోపాటు వాహనాల మధ్య తగిన దూరం పాటించకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడుతోంది. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు ఇబ్బంది నెలకొంటోంది. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలకు చెందిన వందలాది వాహనాలు ఈ వంతెనపై రాకపోకలు సాగిస్తాయి. 1973 ప్రాంతంలో ఈ వంతెన నిర్మించడంతో పెరిగిన వాహనాల సంఖ్యకు చాలక ఇరుకుగా మారింది. ఈ సమస్య తీరాలంటే పెద్దాపురం ఏడీబీ రహదారిలో రాక్ సిరామిక్స్ వద్ద నుంచి సామర్లకోట మీదుగా కాకినాడ పోర్టుకు నూతనంగా నిర్మిస్తున్న వంతెన పూర్తవ్వాలి. సామర్లకోట ట్రాఫిక్ ఎస్సై గంగాధర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

7న జాతీయ ఉపకార వేతన పరీక్ష

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: జాతీయ ఉపకార వేతన పరీక్ష (ఎన్ఎంఎంఎస్)ను డిసెంబరు 7న నిర్వహిస్తారని డీఈవో పిల్లి రమేష్ తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టిక్కెట్లను ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయ వెబ్‌సైట్ www.bse.ap.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. వాట్సాప్‌లోని 'మన మిత్ర' యాప్ నుంచి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని చెప్పారు.

పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

ముఖా ముఖి

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా జరుగుతున్నాయని, 24 గంటల్లో రైతుల ఖాతాలకు సొమ్ములు చెల్లిస్తున్నామని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు ఎం.దేవులనాయక్ 'న్యూస్‌టుడే'కు పలు విషయాలను వెల్లడించారు. వివరాలు ఆయన మాటల్లోనే...

- జిల్లాలో 116 రైస్ మిల్లులను సీఎంఆర్‌కు ఎంపిక చేశాం. వీటి వద్ద కస్టోడియన్ అధికారులను నియమించారు. 37.50 లక్షల గోనె సంచులు అవసరంగా కాగా, 46 లక్షలు అందుబాటులో ఉంచాం.
- ఇప్పటికి 201 రైతు సేవా కేంద్రాలు ద్వారా 15,909 మంది రైతుల నుంచి రూ.195.13 కోట్ల విలువైన 89,766 టన్నుల ధాన్యాన్ని సేకరించాం. వారి ఖాతాలకు రూ.194.71 కోట్ల సొమ్ము చెల్లించాం.
- ఒక మిస్డ్‌కాల్‌తో విక్రయించుకోవచ్చు. వాట్సాప్ నంబరు 73373 59375కు సమాచారం అందించి, ధాన్యం విక్రయించుకోవచ్చు. జిల్లాస్థాయిలో 88869 036611 కంట్రోల్ రూం నంబరుకు ఫోను చేసి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చు.
- కల్లం వద్ద నుంచే ధాన్యాన్ని రైస్ మిల్లుకు పంపడానికి 1,866 వాహనాలు సిద్ధంగా ఉన్నాయి. వీటికి జీపీఎస్ పరికరాలు అమర్చాం. సాంకేతిక సమస్యల పరిష్కారానికి అయిదుగురితో కూడిన సాంకేతిక బృందాన్ని నియమించాం.
- జిల్లా వ్యాప్తంగా 3లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించాలని తాత్కాలికంగా లక్ష్యం విధించారు. ఎంత ధాన్యానైనా కొనడానికి పౌరసరఫరాల సంస్థ సిద్ధంగా ఉన్నాం.
- సాధారణ రకం ధాన్యం క్వింటాలుకు రూ.2,300, 75 కిలోల బస్తాకు రూ.1,725 మద్దతు ధర చెల్లిస్తున్నాం. గ్రేడ్-ఏ రకం క్వింటాలుకు రూ.2,320, 75 కిలోలకు రూ.1,740 ఇస్తున్నాం.

సికింద్రాబాద్‌కు ప్రత్యేక రైళ్లు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా వచ్చే నెల 7, 14, 21, 28 తేదీల్లో సికింద్రాబాద్ - అనకాపల్లి (07041), 8, 15, 22, 29 తేదీల్లో అనకాపల్లి-సికింద్రాబాద్(07042) ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇవి రాజమహేంద్రవరం, సామర్లకోట, అన్నవరం, తుని రైల్వేస్టేషన్లలో ఆగుతాయన్నారు.

WANTED

Civil and road Construction Company requires the following man power for Road work at RIL, Gadimoga, Kakinada

- DIPLOMA CIVIL ENGINEERS 3 POSTS - 5 YRS EXP.
- QC SUPERVISORS 3 POSTS - 3 YRS EXP.
- SAFETY SUPERVISORS 3 POSTS - 5 YRS EXP.

Please send resume to wardrobevizag@gmail.com within 5 days with expected salary.

D S KUMAR

Sriharipuram, Visakhapatnam

THE GOLLALA MAMIDADA EDUCATIONAL SOCIETY (Estd.1987)

GOLLALA MAMIDADA-533 344, Kakinada Dist., A.P (NEAR BICCAVOLU)

Phone No: (0884) 2319568. CELL: 9573545333, 9849322922.

WANTED FACULTY

Applications are invited from the qualified candidates for the following posts.

D.L.REDDY COLLEGE (P.G. COURSES)

Professors/Associate Professors/Lecturers in the under mentioned subjects and departments.

M.C.A., M.B.A., (Marketing, HRM. and Finance Specialization), M.Sc., (Analytical Chemistry) and M.Sc., (Organic Chemistry)

D.S. JUNIOR COLLEGE & D.L.REDDY DEGREE COLLEGE:

Masters Degree In Telugu, English, Mathematics, Physics, Chemistry, Botony, Zoology, BioChemistry, Micro Biology, Nursing, History, Economics, Civics, Commerce, Computer Science and Library Science.

D.R.K.REDDY COLLEGE OF PHYSICAL EDUCATION (UG D.P.Ed & B.P.Ed):

Any Degree with M.P.Ed with 55% or above marks.

DWARAMPUDI CHANDRAVATHI COLLEGE OF EDUCATION (D.Ed/TTC): All METHODOLOGY Subjects

Any P.G with M.Ed / M.A. (Education) with 55% or above marks, M.F.A and M.P.A candidates are also required.

*NET/APSET /Ph.D qualified Candidates are preferable to the above said all colleges faculty positions.

NON TEACHING: Jr.Assistants, Accountants (Any Degree with computer knowledge), attenders (10th Passed) and Drivers.

Applications from the qualified Candidates should reach the undersigned by post (or) mail your resume to gmes87jobs@gmail.com on or before 15-12-2025.

Salary will commensurate with qualifications and experience of the Candidate.

Dr. T.SRINIVASA REDDY, Principal

Ln.D.R.K.REDDY, M.J.F.,P.H.F., Secretary & Correspondent

G.MAMIDADA, Date: 30-11-2025.

స్త్రీ శక్తి.. బస్సుల కోసం కుస్తీ

స్త్రీశక్తి పథకం అమలుతో బస్సులు రద్దీగా మారాయి. కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న ఆలయంలో ఏడు శనివారాల మొక్కు తీర్చుకునేందుకు అధికంగా మహిళలు వస్తుండటంతో రద్దీ ఏర్పడుతోంది. వాడపల్లి చేరేందుకు రావులపాలెం బస్టాండులో బస్సు ఎక్కాలంటే సాహసం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. బస్టాండు ఇరుకుగా ఉండటంతో కనీసం కూర్చునేందుకు వీల్లేక ఇబ్బంది పడుతున్నారు. వేలాదిమంది తరలిరావడంతో శనివారం బస్టాండు కిటకిటలాడింది.

- న్యూస్‌టుడే, రావులపాలెం గ్రామీణం, పట్టణం

శ్రీరంగం URBAN LIVING | NAVEEN & NIKILESH DEVELOPERS | తాపీపూడి పందలపాక

శ్రీవిశ్వప్రియ పౌల్ట్రీ కాంప్లెక్స్, దుప్పలపూడి - ముక్కినాడ, మే॥పా: తాడి త్రిమూర్తులు రెడ్డి, 9393 449 222, తాడి చంద్రశేఖర రెడ్డి, 95 335 22222

G.S.బ్రదర్స్ గుబ్బల సత్యనారాయణ, వేమగిరి

అకిరా కంటి ఆసుపత్రి, లేజర్ ట్రీట్‌మెంట్ సెంటర్, Dr. N.PRABHAKARA RAO, Aryapuram, Rajahmundry

అయోధ్య మ్యూచువల్లీ ఎయిడెడ్, కో॥ ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్, రాజమండ్రి. చైర్మన్: నల్లమిల్లి మధుసూదన్‌రెడ్డి, వైస్‌చైర్మన్: కొండేటి భీమారావు, మే॥డై॥ పెద్దిరెడ్డి శ్రీధర్‌నాయుడు, మరియు డైరెక్టర్లు, సిబ్బంది

సాయి - కాలేజ్ ఆఫ్ నర్సింగ్, స్కూల్ ఆఫ్ నర్సింగ్, సద్గురు స్కూల్ ఆఫ్ నర్సింగ్, కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి రీహాబిలిటేషన్, కోర్సులు: B.P.T., M.P.T., B.Sc., (నర్సింగ్), M.Sc., (నర్సింగ్), G.N.M., చైర్మన్: దండుమేను వెంకటసుబ్బారావు, ద్వారకామయి, జవహర్‌లాల్ నెహ్రూరోడ్, రాజమండ్రి. 0883-2490222, 2490333

రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కెనాల్‌రోడ్ - అనపర్తి

K.P.R.CropSciences Private Limited, Nallamilli Road, Bikkavolu

UDAYA BUILDERS PVR GARDENS, LUXURY VILLAS, Rajahmundry Visakhapatnam, Managing Partner: MUPPIDI SEKHAR

పడాల నాగిరెడ్డి, (PNR) పడాల దామోదర్రా రెడ్డి, రావులపాలెం, సెల్: 98664 22269

శ్రీ లక్ష్మీగణపతి వెహికల్ ఫైనాన్స్, గొల్లలమామిడాడ, మే॥పా॥ మల్లిడి వీర్రాఘవరెడ్డి, సెల్: 9154 222 999

ROYAL ESTATE AND DEVELOPERS, KVR CONSTRUCTIONS, OM VENKATESWARA BUILDERS AND DEVELOPERS, Rajahmundry, Amalapuram

సాయికృష్ణ తల్లిపిల్లల హాస్పిటల్, అంబాజీపేట, Dr. చెల్లుబోయిన వెంకటేష్, M.B.B.S., M.D., Dr. వీరవల్లి వెంకటశైలజ, M.B.B.S., D.G.O., మాస్టర్ ఆదిత్యరామ్

జయలక్ష్మి పిల్లల హాస్పిటల్, రాజోలు, Dr. గుత్తుల చైతన్య, M.B.B.S., D.C.H., వీరవల్లి శారదాలక్ష్మి, M.Pharmacy, మాస్టర్ నిఖిల్

ఉమ్మడి ప॥గో॥ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ జిల్లా అవార్డుగ్రహీతలు వీరవల్లి తులసీకృష్ణ, B.A., B.Ed. Rtd.Teacher, శ్రీమతి పంపన సుజాత, B.A., B.Ed. Rtd.Teacher, వీరవాసరం

MUTYALA SURYANARAYANA, Retd. Branch Manager Union Bank of India, Priyanka Infra Davelopers, Bommuru, Rajahmundry

S.S.VENUE (కళ్యాణ మండపం, ఏసీ రూమ్‌లు, సూట్లు అద్దెకు కలవు) కేశవరం రోడ్ - కొండగుంటూరు సెల్:93979 51255, ప్రొ॥ సానబోయిన సత్యనారాయణ

సానబోయిన రామారావు Retd. H.M. V.T. హైస్కూల్, రాజమండ్రి, సెల్: 92478 64443

తలశిల జనర్ధనరావు, విద్యానగర్, రాజమండ్రి

G.S.R.డెవలపర్స్, అంబాజీపేట, గోపి - 94402 267154

Dr. M.సూర్యనారాయణమూర్తి, Sri Satya Skin Hospital, College Road, Amalapuram

Ratna Realty Pvt. Ltd., MD: RAIDU, Cell:99595 11333, Rajahmundry

SP RAJU INFRA Rajahmundry

AAVAASA BUILDERS & DEVELOPERS, Managing Partner: N.SATISH KUMAR

Siva Constructions, Proprietor: M.V.H.S.SRINIVASA REDDY, Rajahmundry, Cell: 86 88 666 999

SR Constructions, M/P: Kandregula Murali Krishna, Rajamahendravaram, Cell: 94400 13475

చిలుకూరి కైలాష్‌పతి, చిలుకూరి పద్మావతి ఫంక్షన్‌హాల్, A.V.అప్పారావు రోడ్, రాజమండ్రి, సెల్: 94901 48143

అకిరా కంటి ఆసుపత్రి, పేరూరు - అమలాపురం, సెల్: 87906 13949

వెంకటేశ్వర ఫైనాన్స్, ప్రొ॥ గుబ్బల రాజా, కెనాల్‌రోడ్, వేమగిరితోట, వేమగిరి, సెల్: 95026 95362

జెట్టి నాగేశ్వరరావు, హోటల్ జెట్టి గ్రాండ్, రాజమండ్రి, సెల్: 98481 66677

BUDDIGA SRINIVASU, B.Tech, Chairman: CREDAI, Andhra Pradesh, Sree Kalyani Constructions, Rajamahendravaram

పోతుల కొండలరావు, విళ్ళ రామారావు, విళ్ళ వీరమారుతి ప్రసాద్

చిక్కం హనుమంతరావు, దుగ్గినేని వెంకటకృష్ణ, కొత్తపేట

A.V.Srinivas, Advocate, Rajahmundry

Velumuri Bhimashankar Rao, Managing Director: Velumuti Infra Private Limited, Rajahmundry

Manyam Phani Kumar, Jai Kanchana Infra Builders & Developer, Rajahmundry

అన్నపూర్ణ ఆటో కన్సల్టెన్సీ, ప్రొ॥ P.S.G.మోహన్ (బుజ్జి), మెయిన్‌రోడ్, తాళ్ళరేవు, సెల్: 99891 88442

శ్రీనివాసం పార్టీజోన్, కాటన్‌బొమ్మ దగ్గర, బిక్కవోలు, సెల్: 93909 19810

SREE GIRIDHARI INFRASTRUCTURE, మే॥డై॥ సుంకర గౌతమ్‌కుమార్, రాజమండ్రి, సెల్: 8099 191919

SB Ventures, M.D.: M.RANGAPRASAD, Rajahmundry

(c) eenadu

AGRI BUSINESS

FOR SALE

ప్రత్తిపాడు మండలం, ధర్మవరం గ్రామంనకు చేరువలో హైవేకి 2km దూరంలో వ్యవసాయ క్షేత్రంనందు 50 టేకు చెట్లు అమ్మకమునకు కలవు. ✆ 95536 61464

AUTO

Govt. ప్రాజెక్ట్ వర్క్స్‌కి, ఇసుక, కంకర, ఇటుక సప్లై చేయువారికి ట్రాక్టర్ అద్దెకు ఇవ్వబడును. Cont: 92488 36525.

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

Thar LX, AT, 4WD, Hard top Diesel, Grey, 2022 November, 19500 KM, 14 Lakhs, Bhimavaram. ✆ 62819 10832.

2022 September Model 02 Nos. Scorpios, 02 Nos. Tata Electric Cars & 10 Nos. Bolero Neos for Sale. M: 9293107575, 7386109141.

2010 మోడల్ TATA 1109 బాక్స్ వెహికల్ AP37TB 4355, మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్నది అమ్మకమునకు కలదు. Cont: 98486 18417.

BUSINESS SERVICES

శ్రీసాయి గోల్డ్ తాకట్టులో ఉన్న బంగారం ఏ బ్యాంక్/ ప్రైవేట్ సంస్థల నుండి అయినా విడిపించి ఆ రోజు మార్కెట్ రేటుకి కొనబడును. స్పాట్ క్యాష్. Cell: 94933 38823.

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా Pioneer's కెఫిన్ లేని ఖర్జూరా గింజల కాఫీ, ఇనిస్టెంట్ ఎనర్జీ ఖర్జూరా పౌడర్ ప్రోడక్ట్స్‌లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారిగా అన్ని జిల్లాలలోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 9121657059, 9347727294

BUSINESS OFFER

స్త్రీ/పు చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటిపద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్స్‌డ్ ప్రాఫిట్ పొందండి! ✆ 7013203996/ 7013544075.

INDUSTRY TOLET
రాజమండ్రి దగ్గరలో భూపాలపట్నం నుండి G.యర్రంపాలెం రోడ్డులో రన్నింగ్ కండిషన్ గల జీడిపిక్కల ఫ్యాక్టరీ మొత్తం మిషనరీతో అద్దెకు మరియు ఎదుట ఖాళీ స్థలం అద్దెకు.
99087 35470
99082 65273

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

EDUCATION

HOME TUITIONS

రాజమండ్రిలో హైస్కూల్ విద్యార్థికి ఇంటి వద్దకు వచ్చి బోధించుటకు తెలుగు పండిట్ కావలెను. ✆ 95150 53174.

FINANCIAL SERVICES

పర్సనల్, వ్యవసాయ భూములకు, రైతులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు, ఇండస్ట్రియల్‌కు ఫైనాన్స్ సదుపాయం కలదు. Contact Cell: 90632 90864.

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్: 7331161999/ 9851595951

DTCP SITES మీద రుణాలు ఇవ్వబడును. తాకట్టులో ఉన్న బంగారం విడిపించి తగిన రేటుకు కొనుగోలు చేయబడును. దానవాయిపేట, Rjy. 98496 72274, 99596 77789.

INDUSTRY

పెద్దాపురం ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఫేజ్-1లో ప్లాట్ నెం.12, 13, 1040 చ॥గజాల్లో పెద్ద షెడ్డు, ఆఫీస్ రూమ్‌తో అమ్మకమునకు కలదు. Contact: 95027 43226.

PERSONAL INTEREST COURSES

MUSICAL INSTRUMENTS

Expert Guidance in Music for Mid-level and Advanced Instrumental and Vocal Learners. Ramaraopeta, Kakinada, Cont: 95355 39672.

PEOPLE CARE

మాతృశ్రీ హోమ్‌కేర్: మంచంపై వృద్ధులకు, పేషంట్లకు, బేబీకేర్ ఇంటి/వంటపనికి ఆయాలు అటెండర్స్ నర్సులు 24 గం. పంపగలం. 9989558736, 8317601335

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

GENERAL

సిటీ ప్రాపర్టీస్ ఇంజనీర్స్ పర్యవేక్షణలో జంగారెడ్డిగూడెం రాజమండ్రిలో స్థలంతో కలిపి 2BHK హౌస్ 40Lks, 3BHK డూప్లెక్స్ 60Lks నుండి ప్రారంభం. ✆ 89886 78222.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం,JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా,మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు 9399955545.

Rjy, జాంపేట సిరిడెయిరీ దగ్గర 146గ. బిల్డింగ్ 3ఫ్లోర్లు, దివాన్‌చెరువు దగ్గర 260గ, 350గ, క్వారీదగ్గర 295గ, DTCP, నారాయణపురంలో 209గ, మోరంపూడి దగ్గర 216గ. అమ్మకం. 9290428290

పెద్దాపురం మండలం, దివిలి మెయిన్‌రోడ్ ప్రక్కన 455 చదరపు గజాలలో G+1 షాపింగ్ కాంప్లెక్స్ మరియు 3 BHK హౌస్ అమ్మబడును. Contact: 98660 22884.

FLAT FOR SALE

KAKINADA CITY

రెడీటు ఆక్యూపై KKD, మధురానగర్, గోకులం దగ్గరలో న్యూ 3BHK లగ్జరీ E/F ఫ్లాట్స్ 1430Sft (రెరా), 65L లోన్ సౌకర్యం. 9989095505, 8688650420

KKD, APSP 2nd గేట్ ఎదురుగా బాలాజీనగర్‌లో 3BHK & 2BHK N&S ఫేసింగ్ ఫ్లాట్స్ కార్ పార్కింగ్, లిఫ్ట్ మొ॥ సౌకర్యాలతో అమ్మకం. ✆ 9848266054.

RAJAMAHENDRAVARAM CITY

Spacious 2340 Sft 2BHK W/F New Flat Sale in Sangeetha Venkatareddy Street Jn., Road Rajahmundry. Ph: 9848291111.

★ ★ ★ **రాజమండ్రిలో 65** గజాల 2 BHK హౌస్ 36 లక్షలకే మరియు GSL, బొమ్మూరులో గజం 12,499/-, ఎయిర్‌పోర్ట్ దగ్గర 9499/- మాత్రమే. ✆ 97044 25384

Rjy, గాంధీపురం మేడూరి సత్యనారాయణ వీధిలో ఐశ్వర్య అపార్ట్‌మెంట్స్‌లో 2nd ఫ్లోర్‌లో 2 bhk N/F ఫ్లాట్ అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్ Ct. 8885019329

Rjy, కంబాలచెరువు, మెగా కాలేజ్ ప్రక్కన 2BHK, E/F&W/F ఫ్లాట్స్ కప్‌బోర్డ్స్‌తో అమ్మకం. 2వీలర్ పార్కింగ్ మాత్రమే. ✆ 97055 05914, 99892 42133

3BHK ఫ్లాట్స్ అమ్మబడును. గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి. East Facing, సెంట్రల్ జైల్ రోడ్, RTO ఆఫీస్ దగ్గర, పృథ్వి టయోటా షోరూం వెనుక, రాజమండ్రి Cell: 81432 22277.

రాజమండ్రి AVA రోడ్‌లో 13 సం॥ల 3 BHK ఫ్లాట్, పూజ రూమ్ ఫుల్ కప్‌బోర్డ్స్, లిఫ్ట్, జనరేటర్, కార్ పార్కింగ్ అమ్మకానికి కలదు. నో మీడియేటర్స్ ప్లీజ్ ✆ 94903 70011

RJY, AVAరోడ్, E/F కారు పార్కింగ్, లిఫ్ట్ గల 3rd ఫ్లోర్ FLAT అమ్మకమునకు కలదు. ✆ 63032 01009 or 91826 65126.

రాజమండ్రి, J.N.రోడ్ రామాలయం జంక్షన్ E/F 3BHK, AKCకాలేజ్ దగ్గర E/F 3BHK ఫ్లాట్స్, GVK హాస్పిటల్ దగ్గర డూప్లెక్స్ హౌస్ అమ్మకం. 96761 44027.

89 లక్షలకే 3Bhk ఫర్నిష్డ్ 1240 Sft ఫ్లాట్, 3rd ఫ్లోర్ కార్ పార్కింగ్‌తో అమ్మకం, Rjy NHప్రక్కన మోరంపూడి Jn, భవ్యట్రినిటి Apt, 8639916991, 9154989444

FLAT FOR SALE
READY TO MOVE
New **4 BHK 5220 Sft**
EAST FACING
5th FLOOR
Model Colony, VI Puram
Rajahmundry
95509 96143,90302 47775

RAJAMAHENDRAVARAM RURAL

Rjy, హుకుంపేట, రైల్వేస్టేషన్ రోడ్, సావిత్రినగర్‌లో సువిధ ఎంక్లేవ్ నందు 2 Bhk, E/f 970 Sft ఫ్లాట్ అమ్మబడును. నో బ్రోకర్స్, Ct: 87902 61100

GENERAL

Urgent Sale New 3BHK Flat 1540 Sft Carpark, Lift near Bank Street, Amalapuram. Contact Cell: 9440147280.

3 BHK East & West Flat, S.V. Residency, Near Red Bridge, R.D.O. Office, NTR Marg, Amalapuram. Contact Cell: 98495 30316.

EENADU e Classifieds

HOUSE FOR SALE

KAKINADA CITY

కాకినాడ, వలసపాకల శుశ్రుత హాస్పిటల్ వీధిలో ఈస్ట్‌ఫేసింగ్ 311 చ॥గ॥లు గల 2BHK ఇండిపెండెంట్ హౌస్ అమ్మకమునకు కలదు. ✆ 94401 27998.

కాకినాడ తిలక్‌వీధి, మార్కెట్‌వీధి కలిసే జంక్షన్ ఈశాన్య బిల్డింగ్ అమ్మకం. 110 చ.గ. G+1 కమర్షియల్‌గా అద్దెలు వస్తున్న బిల్డింగ్. Cell:63095 47739

KAKINADA RURAL

కాకినాడ, APSP వెనుక, టీచర్స్ కాలనీలో వెస్ట్ ఫేసింగ్ 150 గ॥ (2500 అ॥) 4 బెడ్‌రూమ్ కొత్త డూప్లెక్స్ హౌస్, కార్ పార్కింగ్ & 145 గ॥ (2200 అ॥)లలో 4 బెడ్‌రూమ్ జి+1 కొత్త బిల్డింగ్ అమ్మకం. Contact Cell: 94407 27999.

కాకినాడ, ఇంద్రపాలెం లిటిల్‌బడ్స్ స్కూల్ దగ్గర 140 చ॥గ॥లలో నిర్మించిన నార్త్ ఫేసింగ్ ఇండివిడ్యువల్ 2 BHK బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 87908 55554.

Kkd, సర్పవరం, జనచైతన్య లేఔట్ 117గ॥ రెడీ N/W కార్నర్ గ్రౌండ్ 2BHK, ఫస్ట్ 2BHK సీలింగ్ వుడ్‌వర్క్ బిల్డింగ్ అమ్మకం. 9989014170/ 9966883249

W/F, 105 గజాల్లో ఇండిపెండెంట్ హౌస్ కాకినాడ, మాధవపట్నం బ్రిడ్జ్ డౌన్‌లో, Ex-MLA పిల్లి అనంతలక్ష్మిగారి ఇంటి పక్కన రూ.55 లక్షలు. Contact: 98856 59933.

ప్రపోజ్డ్ ఇండివిడ్యువల్ బిల్డింగ్స్
కారు పార్కింగ్‌తో
ఈస్ట్ ఫేసింగ్ 2 BHK
180 గజములలో,
నార్త్ ఫేసింగ్ 2 BHK
140 గజములలో.
శుభానికేతన్ స్కూల్ దగ్గరలో
సర్పవరం, కాకినాడ
90108 87333

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి మోరంపూడి జంక్షన్, ఎయిర్‌పోర్ట్‌రోడ్ కోలమూరు, గాడాలలో రుడా అప్రూవ్, బ్యాంక్‌లోన్‌తో ఓపెన్ ప్లాట్స్&ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మకం. ✆ 7396944459.

RJY, బాలాజీపేట, రామకృష్ణనగర్ 6వ వీధిలో 300 చ॥గ॥ G-1 నార్త్/ ఈస్ట్ డోర్స్ గల S/F బిల్డింగ్(1994) కార్ పార్కింగ్‌తో అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్, ✆ 94944 43862.

GENERAL

House For Sale Near Ashoknagar, Meeseva road, Kakinada. 370Sq yards (52x65) Contact: RS RAO, ✆ 94927 70388

LAND FOR SALE

RAJAMAHENDRAVARAM RURAL

Rjy పాతనామవరం నుండి సంపత్‌నగరం రోడ్‌లో వేసిన లేఔట్ దగ్గర ఎ.6.30 సెంట్లు వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. Cont: 70133 71110

పుణ్యక్షేత్రం దగ్గర, జి.ఎర్రంపాలెంలో ద్వారపూడికి వెళ్లేరోడ్ దగ్గరలో నర్సరీకి ఎదురుగా 1 ఎకరా 60 సెంట్లు గ్రామంలో పొలం అమ్మబడును. ✆ 81216 00573

GENERAL

పొలం అమ్మబడును
7.44 ఎకరములు
బిల్లానందూరు గ్రామం
కోటనందూరు మండలం (తుని దగ్గర)
కాకినాడ జిల్లా ఈస్ట్ గోదావరి నందు
అమ్మకానికి కలదు.
9866558846
9550783573

12.6 ఎ. పామాయిల్ తోట తూ.గో.జిల్లా, బిక్కవోలు మం, రంగాపురంలో 2 బోర్లు, 3 రోడ్స్ మధ్య గల 8 సం. వయస్సు గల 8 1/2 ఎ & 3 సం. వయస్సు గల 4 ఎ. మంచికాపు, ఆదాయం గల పామాయిల్ తోట అమ్మబడును. సెల్: 9866895369

ఏలూరు జి॥ ఉంగుటూరు గ్రామంలో వృద్ధాశ్రమం ఎదుట 10.5 ఎ వ్యవసాయ భూమి & 2 ఎ॥ రోడ్ ఫేసింగ్ పొలం నీటిసదుపాయం గలది అమ్మకం. 70328 08069

పొలం అమ్మకం
నిడదవోలు మండలం, పురుషోత్తపల్లి నుండి పందలపర్రు వెళ్లే రోడ్డులో తారు రోడ్డుకు ఆనుకొని నార్త్, ఈస్ట్ **4 ఎకరాల 20 సెంట్ల వ్యవసాయ భూమి** అమ్మకమునకు కలదు.
70757 13345

PLOT FOR SALE

KAKINADA CITY

కాకినాడ, సురేష్‌నగర్ 375చ॥గ॥ N/F స్థలం, పల్లంరాజునగర్ N/F 267చ॥గ॥ & కన్న్యయ్యకాపునగర్ E/F 300చ॥గ॥ హౌస్ అమ్మకం. ✆ 9848454100, 9652603623

మన కాకినాడకు అతి చేరువలో మెడికవర్ హాస్పిటల్ దగ్గరలో
145 చ॥గ॥ల ఇంటి స్థలం కేవలం 9,90,000/- లకు మాత్రమే
కార్తికమాసం సందర్భంగా రిజిస్ట్రేషన్ ఛార్జెస్ ఫ్రీ
స్పాట్ రిజిస్ట్రేషన్
96031 94449

KAKINADA RURAL

కాకినాడ, తిమ్మాపురం పోలీస్‌స్టేషన్ దగ్గర్లో సతీష్‌చంద్ర మార్గ్ 4వ లైన్‌నందు 333 చ॥గ॥ W/F కాంపౌండ్ వాల్‌తో గల స్థలం అమ్మకం. ✆ 88977 67822

కాకినాడ, జ్యూయల్ మెడోస్ వద్ద శుభానికేతన్ స్కూల్ బ్యాక్ చైతన్య స్కూల్ ఎదురుగా 263 చ॥గ॥ మరియు తిమ్మాపురం చాగంటి కోటేశ్వరరావు గారి ఇంటి దగ్గర 300 చ॥గ॥ స్థలం అమ్మబడును. ✆ 99498 11979, నో బ్రోకర్స్.

కాకినాడ, కరణంగారి జంక్షన్‌లో 456 చ॥గ॥ వెస్ట్, రమణయ్యపేట పైప్‌లైన్ రోడ్ 120 చ॥గ॥ (36x30) ఈస్ట్, వెస్ట్ స్థలములు అమ్మకం. సంప్ర॥ సెల్: 99486 64161.

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రిలో GPR గార్డెన్స్, రెసిడెన్సీ, SVLనగర్, కొంతమూరు, కోలమూరు, బిడింగొయ్యి, గాడాలమ్మనగర్, హార్లిక్స్ లేఔట్ అన్ని ఏరియాల్లో సైట్స్ కొనబడును. Cell: 90301 00536.

విశాఖపట్నంలో మధురవాడ, కొమ్మాది, ఆనందపురం, పెందుర్తి, భోగాపురం, తగరపువలస, భీమిలి, దువ్వాడ ఏరియాలో వుడా, పంచాయతీ సైట్స్ కొనబడును. Cell: 90301 00536.

Rjy, భాస్కర్‌నగర్ దగ్గరలో ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే రోడ్‌కు 100మీ॥ దూరంలో 836 చ॥గ॥ S/F ఫేసింగ్ స్థలం అమ్మకం. LRS అప్రూవ్ ✆ 94914 45967

రాజమండ్రి సుందర్‌నగర్ ప్రక్కన, పల్లచెర్ల రోడ్ రాధాస్వామి సత్సంగ్/ BIASపక్కనే, మహేంద్రవనంగేటెడ్ కమ్యూనిటీలో 255చ. గ.ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ ఫర్ సేల్. గజంరేటు: 35,000/- (నెగోషియబుల్): 9866636296.

RAJAMAHENDRAVARAM RURAL

RJY, లాలాచెరువు హౌసింగ్‌బోర్డ్ (MIG), వినాయకుడి గుడి ఆటో స్టాండ్‌కు దగ్గరలో 265 చ॥ గజముల (40x60) S/F స్థలం అమ్మబడును. Contact: 99510 20883.

Rjy రాయుడుపాకల రోడ్డు తక్షణ ఇంటి నిర్మాణానికి E/F 33x50, 10లక్షల 50 వేలు. రాజానగరం లెనోరా డెంటల్ కాలేజి వెనుక రోడ్డుకు దగ్గర 272 గ.లు W/F స్థలం 9 లక్షల 80వేలు 8977617777.

RJY, వేమగిరి గ్రామంలో మెయిన్‌రోడ్‌కు ఆనుకొని 2000 చ.గ. నార్త్, ఈస్ట్ పక్కావాస్తు & డాక్యుమెంట్స్ గల స్థలం అమ్మబడును. Contact: 99492 69386.

దివాన్‌చెరువు హైవేకి మూడవ కమర్షియల్ బిట్టు 300 చదరపు గజాలు అమ్మకమునకు కలదు. వెస్ట్ - నార్త్ కార్నర్ స్థలం. Contact Cell: 96035 97358.

RAJANAGARAM

శ్రీరాజనరసింహ రెసిడెన్షియల్ ప్లాట్లు తూ॥గో॥జిల్లా, రాజానగరం మండల ఆఫీస్ వెనుక, డిటిసిపి అప్రూవ్ లేఅవుట్‌లో స్థలాలు అమ్మబడును. ✆ 96668 94019, 93980 83034.

TUNI

తుని డీమార్ట్ ఎదురు 75సెంట్లు, డీమార్ట్ ప్రక్కన మున్సిపల్ లేఔట్ స్థలములు 4, డిగ్రీకాలేజ్ ఎదురు 1.16సెంట్లు అమ్మకం 98485 82586, 92474 69099.

GENERAL

260Sq.yds for Sale. Plot No: 46, Survey No: 476/477 at Pidimgoyyi Panchayat, Kavalagoyyi Village. S/F, DTP Layout 7382836905

Farming opportunity. buy 20 cents land, near mittal steel plant Nakkapalli & earn profits every year. ✆ 9866399515

Open Plot For Sale Near Gokulam Temple, Gokulam Road, Kakinada. Plot No: 11 (45x67) 337 Sq Yards. RS RAO ✆ 94927 70388

కోనసీమ జిల్లా, భీమనపల్లి పంచాయతీ సింగరాయపాలెం, రెడ్డిపల్లి సమాన రోడ్డుకు ఆనుకుని 56 సెంట్లు ఇండ్ల స్థలము కొబ్బరి మొక్కలతో అమ్మకంనకు కలదు. Contact Cell: 85001 35605, 85006 69706.

కాకినాడ, చీడ్రాడ S.B.వెంచర్స్ నందు 300 చ॥గ॥ W/S కార్నర్ బిట్ పండూరు లక్ష్మీ వెంచర్స్‌లో డిటిసిపి లేఔట్‌లో 153 చ॥గజాల W/N కార్నర్ స్థలాలు అమ్మకానికి కలవు. సంప్ర: 9866516633.

శ్రీకృష్ణపట్నంలో ఇళ్ళ మధ్య North Facing 160 చదరపు గజాల (35x41) స్థలం అమ్మబడును. Contact Cell: 99 890 32620, 80 966 10999.

RJY, 5 లక్షలకే సెంటు, మోరంపూడి హైవేకి 4 Km, RTC డిపోకి 6 Km, 11 సెంట్లు, 22 సెంట్లు, స్పాట్ పేమెంట్ చేస్తే 1 BHK, 2 BHK ఫామ్‌హౌస్ కట్టి ఇవ్వబడును. ✆ 7674833422.

ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ మొత్తం 450 చ. గ లేదా 250 చ.గ పోలీస్ క్వార్టర్స్ వెనుక బాలాజీ నగర్ 5th లైన్ రాజమండ్రి. Contact: 9441144475.

స్థలం అమ్మకం
రాజానగరం మండలం, కానవరం గ్రామపంచాయతీ పరిధిలో గాయత్రి స్కూలు దగ్గరలో శుభగృహ లేఅవుట్‌లో ఉన్న తూర్పు - ఉత్తరం ఫేసింగ్ కలిగిన 176 చ॥గ॥లు స్థలము అమ్మబడును.
సంప్రదించండి:
88864 23488

గుంటూరు-విజయవాడ హైవేలో కాజాటోల్‌గేట్ దగ్గర, టెక్నోటవర్ వెనుక, CRDAఅప్రూవ్ ప్లాట్స్‌లోన్ సౌకర్యంతో తక్కువ ధరలో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. 88855 56620.

కాకినాడ, మధురానగర్‌లో పెద్దకాపు గారి వీధిలో 33x54 కొలతలు గల 198 గజాల వెస్ట్ ఫేసింగ్ ఖాళీస్థలం అమ్మకం. Cont: 83329 92099.

కాకినాడ సిటీకి దగ్గర ఇళ్ళమధ్య E/F గజం 20 వేలు చొప్పున 400 చ.గ. కలదు. తుని దగ్గర నేషనల్ హైవేకి దగ్గరలో అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో గజం 8000/- చొప్పున 1250 చ.గ. కలదు. వెంటనే కొనుక్కున్న వారికి స్పెషల్ సైట్ గిఫ్ట్ ఆఫర్. వాట్సాప్ కాల్స్ మాత్రమే. ఆంధ్రాశబరిమలై చైర్మన్, కుసుమంచి శ్రీనివాసరావు, Contact: 95502 58507.

TO LET

Family portion, Hindus only Near SRMT mall, beside Rajiv Gandhi College, Sarpavaram Junction, Kakinada. ✆ 96763 84886

E/F 3BHK 1546 Sft. Flat available for Rent. A block 1207 gated community velumuri Vistas, Morampudi Rajahmundry. ✆ 8790249629

రాజమండ్రి, బాలాజీపేట, రామకృష్ణ నగర్ 7వ వీధి 3 అంతస్తుల బిల్డింగ్ మొత్తంగా లేదా విడిగా రెసిడెన్స్/ కమర్షియల్‌కి అద్దెకు ఇవ్వబడును. Contact: 85007 88055.

రాజమండ్రి, సీతంపేట దగ్గర, లింగంపేట 4వ వీధిలో ఇండివిడ్యువల్ హౌస్‌లో 2nd ఫ్లోర్ 2 BHK పోర్షన్ అద్దెకు కలదు. Contact Cell: 92935 06676.

COMMERCIAL

Shed-1230 Sft., Godown-560 Sft. available for Rent. Syamala Theatre Beside, Maddula Buildings, Rajahmundry. Contact Cell: 91677 10265.

కమర్షియల్ మెయిన్‌బజార్, టౌన్‌హాల్‌రోడ్ Opp: శోభాహోటల్ షోరూం, 2రోడ్స్ ఫేసింగ్‌లో 800 Sft షాపు & గొడౌన్ అద్దెకు, 9848376343, 9148452699.

పెద్దాపురం పట్టణంలో పాతబస్టాండ్ కృష్ణుడు గుడివద్ద 5500 Sft. 3 అంతస్తుల భవనం స్కూల్స్, కాలేజీలకు, కమర్షియల్ ఆఫీసులకు, హాస్టల్‌కు అద్దెకు కలదు. సెల్: 9866222700.

కాకినాడ, దేవాలయం వీధిలో 2 డబుల్ బెడ్‌రూమ్ పోర్షన్స్ రెసిడెన్షియల్/ కమర్షియల్‌కు అద్దెకు కలవు. Cont. Cell: 99631 37447, 94415 63789

రాజమండ్రి, దానవాయిపేటలో 1st ఫ్లోర్ నందు 1600 sft.తో ఇన్సూరెన్స్, బ్యాంక్స్, డెంటల్‌కి అనుకూలమైన పార్కింగ్‌తో అద్దెకు. Contact Cell: 83673 36739.

RJY, తిలక్‌రోడ్‌లో యాక్సిస్ బ్యాంక్ ఎదురుగా, SBI బిల్డింగ్‌లో 2nd Floor 2000 Sft, E/F ఆఫీస్/బ్యాంకులకు అద్దెకు. ✆ 93917 74979, 93933 19444.

ఏలేశ్వరం, లింగంపర్తి రోడ్ భారత్‌గ్యాస్ ఎదురుగా రోడ్‌ని ఆనుకొని 50అ × 35అ గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ బిల్డింగ్ అద్దెకు 9441802889, 8919704414.

షెడ్లులు అద్దెకు కలవు. నల్లజర్ల ఎర్రగుంటలుగూడెం మధ్యలో వీరవల్లి టోల్‌గేటు ఎదురుగా హైవేకి ఆనుకుని ఉన్నవి. కరెంటు, బోరు, గోడౌన్ సౌకర్యం కలదు. 8121479669.

రాజమండ్రి, లాలాచెరువు, ఫుడ్ గొడౌన్ వెనుక సైక్లోన్ కాలనీ, ఇండివిడ్యువల్ హౌస్ గ్రౌండ్‌ఫ్లోర్ 1562 sft ఆఫీసులకు కమర్షియల్‌కి అద్దెకు ✆ 9247807063.

కాకినాడ, రామారావుపేట, నారాయణ స్కూల్ ఎదురుగా 650 చ॥గ॥ కమర్షియల్ స్థలంలో రేకుల షెడ్డు లేదా బిల్డింగ్ కట్టి అద్దెకు ఇవ్వబడును. Contact: 99497 70777.

JOBS

Required Managers, Agents, Salary and Incentives. Marketing Job, guarantee Income, Age 50 above Cont: 90108 09384

Wanted male staff for Office in Kkd - Office Assistant (must have knowledge in Tally) Bill collection staff&Office boy. (Only local candidates from Kkd eligible). Send resumes greenkkd2025@gmail.com ✆ 8008483999.

WANTED ACCOUNTS ASSISTANT. Qualification: Degree, Computer knowledge & Tally must. Elite Natural Oils and Fuels Pvt. Ltd., Chendurthi, Near Kathipudi, Cont. Cell: 63044 83443.

కాకినాడలో ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్‌కు 1) సేల్స్ మేనేజర్ 2) ప్రొక్యూర్మెంట్ మేనేజర్ 3) ప్రాసెసింగ్ మేనేజర్ 4) అకౌంటెంట్ 5) ఆఫీస్ క్లర్క్స్ కావలెను. జీ: 15-35 వేలు, సంప్ర: లెన్సన్ ఫుడ్స్, ఆనందభారతి గ్రౌండ్స్ ఎదురుగా, సినిమా రోడ్, ✆ 63056 27297, Email: hr@lensunfoods.com

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

KKD: Reputed Banksలో Managersగా. Salary, Incentives, రిటైర్డ్ ఆఫీసర్స్, సీనియర్ సిటిజన్స్, హౌస్‌వైఫ్స్ కావలెను. ✆ 98487 90024.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ, ఇంటర్వ్యూ VJA, 95025 01122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+ వ+ జీతం. ✆ 96769 01122.

లైఫ్ మెడికల్ స్టోర్స్, రాజమండ్రి నందు పనిచేయుటకు క్యాషియర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, ఫార్మాసిస్టులు, ఫార్మసీ అసిస్టెంట్లు, పార్ట్‌టైమ్ స్టాఫ్, డెలివరీ బాయ్స్ కావలెను. మా బ్రాంచ్‌లు: ప్రకాష్‌నగర్, మెయిన్‌రోడ్, దేవీచౌక్ ✆ 99667 44450.

RJY, మా సంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన యువతీయువకులు కావలెను (పార్ట్ టైం/ ఫుల్ టైం). శ్రీవెన్ గ్రూప్, ✆ 93934 48888, 86390 26398.

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs.20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: రూ.15,000/-, 40 సంవత్సరాలలోపువారు మాత్రమే, Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్‌స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ. సెల్: 94909 98888.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషంట్స్, పిల్లలను చుసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. స్త్రీ వసతి, భోజనం, జీ:18K. ✆ 96402 58899, 96404 68899

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజిలో అడ్మిషన్స్ కొరకు PRO's (Male/ Female) కావలెను. సంప్ర: ✆: 84650 05959.

కాకినాడలో ప్రముఖ ఫర్నిచర్ షోరూమ్ Home Comforts నందు పనిచేయుటకు ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Contact Cell: 79891 30406.

నిడదవోలు మండలం శంకరాపురంలోని దివ్యాంగుల ఆశ్రమం హృదయాలయం నందు పని చేయుటకు వంటవాళ్ళు, వార్డెన్, ఆయాలు, కేర్‌టేకర్, స్వీపర్ (ఆడవారు), అడ్మిన్ / డ్రైవర్ / వార్డెన్ (మగ) రెసిడెన్షియల్‌గా పనిచేయుటకు కావలెను. సెల్: 94409 42148, 94418 76034.

రాజమండ్రి, ప్రకాష్‌నగర్ హసిత హాస్పిటల్ నందు పనిచేయుటకు ★ PRO ★ రిసెప్షనిస్ట్ ★ ఆయాలు కావలెను. Cont: 70366 24707, 85759 55595.

గుంటూరు, కృష్ణనగర్‌లో మా ఇంట్లో వుంటూ 2 సం॥ పాపను చూసుకొనుటకు ఆడమనిషి కావలెను. Cont. Cell: 97011 22555.

మేనేజర్లు, సూపర్‌వైజర్లు, గుమస్తాలు, కావలెను. ఆఫీసు, అవుట్ డోర్ పనులకు, దేవాలయ ఆచార నియమాలు పాటించే వ్యక్తి యోగ్యత బట్టి జీతం: 25 వేలు to లక్ష, బయోడేటా పంపండి. SRKBV-SBRDBD సేవా పరిషత్తు శ్రీరామ కోటిక్షేత్రం, వీరమ్మపార్కు గేటు ప్రక్కన భీమవరం - 534201.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మండలంలో పనిచేయుటకు ఫ్రిడ్జ్, వాషింగ్ మెషిన్, టీవీ & ఇతర హోమ్ అప్లయెన్సెస్ ప్రొడక్ట్స్ లో సేల్స్ & సర్వీస్ అనుభవం గలవారు కావలెను, కనీసం 10 సం అనుభవము గలవారు మాత్రమే apply చేయండి. Garuda Mart India Pvt. Ltd., ✆ 93640 99698, 93534 00245.

రాజమండ్రిలో అడ్వకేట్ ఆఫీస్ నందు పనిచేయుటకు స్టెనో కావలెను. మంచి జీతం, లోకల్ వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 83309 83308

రాఘవ ఆటో ఫైనాన్స్‌కు రాజమండ్రి, కాకినాడ, అమలాపురం, జగ్గంపేట, తుని, రావులపాలెంలలో బిజినెస్ & రికవరి ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 910092 7474, 90631 80344.

రామకృష్ణ బిల్డర్స్, Hyd, Vja న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల స్టాఫ్ కావలెను. భోజనం వసతి, మంచి జీతం. ✆ 94918 21122, 94916 51122.

రాజానగరం నుండి రాజమండ్రి పాలు తీసుకొని రావడానికి మనిషి కావాలి. టైమింగ్ మార్నింగ్ 5 to 6. ఈవినింగ్ 5 to 6 బైక్ ఉండాలి. 8341795849

రాజమండ్రిలో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పని చేయుటకు కనీసం 2 సం॥ల అనుభవం గల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 9515053174.

రాజమండ్రి ప్రముఖ సోలార్ పవర్‌సప్లై కంపెనీ నందు చేయుటకు ★ మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. Q: డిగ్రీ/ BBA/ MBA మంచి కమ్యూనికేషన్ స్కిల్స్. ✆ 9642807999

రాజమండ్రి, సివిల్ కన్సల్టెన్సీ ఆఫీస్‌లో పని చేయుటకు Diploma/ B.Tech Civil (1 సం॥ exp), Autocad వచ్చినవారు కావలెను. ✆ 98663 29899, 93480 64412.

శ్రీలక్ష్మీ గణపతి ఎస్టేట్స్, కాకినాడలో పని చేయుటకు రిసెప్షనిస్ట్ (F) Age: 25 below మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 99664 44579.

జనప్రియ ఊరగాయలు నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Cont: జనప్రియ ఊరగాయలు, రాయుడుపాకలు, రాజమండ్రి రూరల్, Cell: 98664 08924.

కాకినాడ ప్రముఖ సోలార్ కంపెనీ మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను. జీతం: 25,000+ ఇన్సెంటివ్స్ 95732 42111, 90593 11513.

రామకృష్ణ గ్రూప్ VJA , HYD, న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+ మంచిజీతం. ఇంటర్వ్యూ: VJA, ✆ 95736 91122.

Lupin Bio Science Hyd కంపెనీకి మేనేజర్స్ & ఎగ్జిక్యూటివ్స్ లోకల్‌లో Job చేయుటకు వెంటనే కావలెను. మంచి జీతం+ TA. ✆ 8106927883.

కాకినాడ, అశోక్‌నగర్‌లో ఫంక్షన్ హాల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సూపర్‌వైజర్ కావలెను. Contact Cell: 85558 97169.

కాకినాడ, ఇంద్రపాలెం శివగౌరీ టిఫిన్ సెంటర్ నందు సా॥ 5.30 నుండి రా.10.30 ని॥ వరకు పార్శిల్స్ కట్టుటకు పనివారు కావలెను. ✆ 9666025546.

రాజమండ్రిలో శ్రీ గిరిధారి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన ★ సీనియర్ అకౌంటెంట్ ★ సైట్ సూపర్‌వైజర్ కావలెను. Cont: 80991 91919.

ఎలక్ట్రీషియన్ మరియు ఎకౌంటెంట్ కావలెను. రాజమండ్రి లోకల్ వారు మాత్రమే. అనుభవం గలవారికి జాబ్ ఇవ్వబడును. Contact Cell: 94403 23925.

కాకినాడ, ROY చెస్ అకాడమీ నందు పనిచేయుటకు చెస్ కోచ్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Contact Cell: 62815 98466, 96036 85011.

DRIVERS

కాంపర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ॥ 25K/- కంపెనీలో హెల్పర్స్ జీ॥ 15K/- కా॥. RK ఎంటర్‌ప్రైజెస్. 9666500009/ 9666300009.

ENGINEERING

Wanted Service Engineers in East Godavari with Diploma (ECE/EEE) for Stabilizers, Mixer Grinder, Geysers, with 1 to 2yrs. Experience in Service Field and Should have Good Communication Contact: 8008102231.

SECURITY GUARDS

రాజమండ్రి పోలవరం ప్రాజెక్ట్ దగ్గర పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 15,000/-, P.F, ESI, ఉచిత వసతి + భోజన సదుపాయం కలదు. Contact: 98665 94189, 85004 98115.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **6-25** పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU
for Advertisement
Contact:
8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెయ్యిపై మేం చెప్పిందేమిటి.. మీరు చేస్తున్నదేమిటి?

● ఈవోపై దేవాదాయశాఖ ఉన్నతాధికారుల అసంతృప్తి

అన్నవరం: అన్నవరం దేవస్థానంలో నెయ్యి కొనుగోలుకు సంబంధించి దేవాదాయశాఖ ఇచ్చిన ఆదేశాల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు ఈవో సుబ్బారావుపై ఆ శాఖ ముఖ్యకార్యదర్శి హరిజవహర్‌లాల్, కమిషనర్ కె.రామచంద్రమోహన్‌లు అసహనం వ్యక్తం చేశారు. శనివారం వారు సమీక్ష నిర్వహించారు. సెంట్రల్ స్టోర్ విభాగం ద్వారా కొటేషన్ పద్ధతిలో విజయ, సంగం డెయిరీల నుంచి కేజీ రూ.590కు కొనుగోలు చేస్తున్నామని ఈవో తెలిపారు. ఈ ప్రొక్యూర్‌మెంట్‌లో టెండర్ల ద్వారా కొనుగోలు చేయాలని జులై 23న ఆదేశాలిస్తే..అమలుచేయకుండా కొటేషన్ పద్ధతిలో ఎందుకు కొనుగోలు చేస్తున్నారని అధికారులు ప్రశ్నించారు. బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోకూడదని నిలదీశారు. తక్షణం టెండర్లు పిలవాలన్నారు.

రెడ్డి కుల అవివాహితులకు సువర్ణావకాశం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (30 నవంబర్ 2025, ఆదివారం)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

నేడు రెడ్డి కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

● మరిన్ని వివరాలకు **8008621414** & **9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

అపార్ట్‌మెంట్లకూ సౌరభం

మీ కోసం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రూఫ్‌టాప్‌లు అందుబాటులో లేని అపార్ట్‌మెంట్లు, గ్రూప్ హౌస్‌లు, వాణిజ్య సముదాయాలకు కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్యఘర్ పథకం ద్వారా రాయితీ రహిత వర్చువల్ సోలార్ మీటరింగ్ విధానాన్ని అమల్లోకి తెచ్చింది. నగరాలు, పట్టణాల్లోని బహుళ అంతస్తుల భవనాల్లో నివసించే వారికి సోలార్ ప్రాజెక్టు అమలుకు ఏపీఈపీడీసీఎల్ సంస్థ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ కేటగిరీ వినియోగదారులు ఎక్కడైనా స్థలాన్ని సమకూర్చుకుంటే.. దానిలో సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసి, తద్వారా వచ్చే విద్యుత్తును ఈపీడీసీఎల్ సంస్థ తీసుకుని, వీరు నివాసం ఉంటున్న బహుళ అంతస్తుల భవనాల్లో వినియోగించే విద్యుత్తు బిల్లుకు సర్దుబాటు చేయనుంది. తద్వారా ప్రతి నెలా విద్యుత్తు బిల్లులు చెల్లించే అవసరం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక కిలోవాట్ సోలార్ ప్యానళ్ల ఏర్పాటుకు రూ. 50 వేలు ఖర్చవుతుందని, వర్చువల్ సోలార్ మీటరింగ్ విధానం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఎస్‌ఈ ప్రసాద్ తెలిపారు. పీఎం సూర్యఘర్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సబ్‌డివిజన్	ఫోను నంబరు
కాకినాడ టౌన్	94408 12597
సర్పవరం	94910 49804
కరప	94408 12598
సామర్లకోట	94408 12600
పిఠాపురం	94408 12599
ప్రత్తిపాడు	94910 49805
జగ్గంపేట	94408 12608
తుని	94408 12610

రిజిస్ట్రేషన్ ఇలా :
https://pmsuryaghar.gov.in. వెబ్‌సైట్‌లో లాగిన్ అయ్యి, కన్జ్యూమర్ లాగిన్‌లోకి నాన్ సబ్సిడీ ఆప్షన్‌కు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఏడు దశల్లో అవసరమైన వివరాలు నమోదు చేసుకోవచ్చు. వెండర్‌ను ఎంపిక చేసుకోవచ్చు. దరఖాస్తు రుసుం, ఇతర వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. టోల్‌ఫ్రీ నంబరు 1912ను సంప్రదించాలి.

నగరంలో 'రాజు వెడ్స్ రాంబాయి' సందడి

ఇటీవల విడుదలై ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందుతున్న 'రాజు వెడ్స్ రాంబాయి' చిత్ర యూనిట్ శనివారం రాజమహేంద్రవరంలో సందడి చేసింది. ఊర్వశి థియేటర్‌లో ఉదయం చిత్ర కథానాయకుడు అఖిల్, కథానాయికి తేజస్విరావ్ తదితరులు ప్రేక్షకులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా చిత్రంలో ఓ పాటకు నృత్యం చేసి, అలరించారు.

–న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	18,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	113-00
రిటైల్ లైవ్	140-00
డ్రెస్డ్	203-00
స్కిన్‌లెస్	231-00

పెంపుడు శునకానికి మత్తు బిస్కెట్లు తినిపించి..

● కారు, ల్యాప్‌టాప్ తస్కరించి పరారైన చోరులు

కాజులూరు, న్యూస్‌టుడే: కాజులూరు మండలం గొల్లపాలెంలో దొంగలు వినూత్నంగా చోరీకి పాల్పడ్డారు. తాళం వేసి ఉన్న ఇంట్లో పెంపుడుకుక్క ఉందని గ్రహించి దానికి మత్తుమందు కలిపిన బిస్కెట్లు వేసి అది స్పృహ కోల్పోయిన తర్వాత హస్తలాఘవం ప్రదర్శించారు. ఇంటిలోని ల్యాప్‌టాప్, ఆవరణలో నిలిపిన కారుతో పరారయ్యారు. ఎస్సై మోహన్‌కుమార్, స్థానికుల వివరాల ప్రకారం.. గొల్లపాలెం గ్రామానికి చెందిన నేతి భగవాన్ ఇంటికి మరమ్మతులు చేయించే క్రమంలో పక్క ఇంట్లో ఉంటున్నారు. శుక్రవారం అర్ధరాత్రి పన్నెండు గంటల తరవాత ఆ ఇంట్లో చోరీకి వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు పెంపుడు శునకాన్ని చూసి దానికి మత్తుమందు కలిపిన బిస్కెట్లు అందించారు. అది మత్తులోకి జారుకున్న తర్వాత గేటు తాళాలు పగలగొట్టి లోనికి చొరబడ్డారు. ఇంటి తాళాలు తెరిచి చూడగా విలువైన వస్తువులేవీ కనిపించలేదు. దీంతో ల్యాప్‌టాప్‌ను అందుకుని ఆవరణలోని హ్యుందాయ్ వెన్యూ కారుతో ఉడాయించారు. తెల్లవారుజామున చోరీ జరిగినట్లు గ్రహించిన భగవాన్ పోలీసులకు సమాచారం అందించడంతో క్లూస్ టీమ్ సీఐ పి.శ్రీనివాస్, ఎస్సై ఎం.మోహన్‌కుమార్ సిబ్బందితో కలిసి ఆధారాలు సేకరించారు. పెంపుడు శునకాన్ని పశు వైద్యులు పరీక్షించారు. ఎస్సై మోహన్‌కుమార్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్పృహ కోల్పోయిన పెంపుడు శునకం

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశివాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - సా॥ 7
హ్యాష్ ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

aha@eenadu.in

ఆహా! ..ఏమి రుచి

చలికాలం లంచ్‌బాక్స్‌లో తెచ్చుకునే రోజువారీ కూరలు చల్లారిపోయి చప్పగా ఉంటాయి. కాబట్టి పెద్దగా నచ్చవు. అలా ముక్కుబిగా తినడం కష్టమే కదూ! మరేం చేయాలంటారా.. వేడి చేసుకునే అవకాశం లేకపోయినా.. కొంచెం కారంగా, స్పైసీగా ఉంటే ఈ రెసిపీలు ప్రయత్నించండి. నోటికి హితవుగా ఉంటాయి.

చలికాలం.. కారం కారంగా..

ఉలవచారు కోడి కూర

ఉలవచారును ఇష్టపడని తెలుగువాళ్లుండరు. అది కోడి కూరతో జతకట్టిందనుకోండి.. ఆ ప్రత్యేక రుచిని వర్ణించడానికి మాటలు చాలవు.. ఆస్వాదించి ఆనందించాల్సిందే!

కావలసినవి: నాటుకోడి మాంసం - అర కిలో, ఉలవలు- 100 గ్రా, ఉప్పు- తగినంత, ఉల్లిపాయలు- 2, పచ్చిమిర్చి- 4, ధనియాల పొడి, నెయ్యి, అల్లం-వెల్లుల్లి పేస్ట్- టేబుల్ స్పూన్, గరంమసాలా, కారం, పసుపు, ఆవాలు - స్పూన్ చొప్పున, కరివేపాకు - 2 రెబ్బలు, ఎండుమిర్చి- 2, చింతపండు- నిమ్మకాయంత, నూనె - 3 టేబుల్ స్పూన్లు

తయారీ: ఉలవలను ఉడికించి ఉలవనీళ్లు సిద్ధం చేసుకోవాలి. చింతపండు నానబెట్టాలి. ఉల్లిపాయలను సన్నగా తరగాలి. చికెన్‌ను శుభ్రం చేసి, అల్లం-వెల్లుల్లి పేస్టు, పసుపు, ఉప్పు వేసి కలిపి పావు గంట పక్కనుంచాలి. కుక్కర్లో నూనె వేడి చేసి.. ఆవాలు, కరివేపాకు, ఎండు మిర్చిలతో తాలింపు వేయాలి. అవి వేగాక.. ఉల్లి తరుగు జోడించి బంగారురంగులోకి మారే వరకూ వేయించాలి. అందులో సగానికి చీల్చిన పచ్చిమిర్చి, మ్యారినేట్ చేసిన కోడిమాంసం వేసి ఎక్కువ సెగ మీద వేయించాలి. కారం, ధనియాల పొడి, గరం మసాలా వేసి బాగా కలపాలి. ఇప్పుడు ఉలవనీళ్లు, చింతపండు పులుసు జతచేయాలి. మూతపెట్టి రెండు విజిల్స్ వచ్చే వరకూ ఉడికించాలి. వెయిట్ తీసి.. మరో పది నిమిషాలు సన్నసెగ మీదుంచండి. దగ్గరపడ్డాక దించేసి.. నెయ్యి చల్లండి. ఇందులో ప్రొటీన్లు అధికం. రెండు భిన్నమైన రుచుల కలయికతో తయారయ్యే ఈ కొత్త వెరైటీ వారాంతంలో చేస్తే కుటుంబమంతా సంతోషంగా ఆరగించవచ్చు. అన్నానికి బదులు జొన్నరొట్టెతో తింటే గ్రామీణ రుచి గుర్తుకొస్తుంది. పండుగ సందర్భాల్లో మట్టికుండలో అందిస్తే ప్రత్యేకంగా కనిపిస్తుంది. నాటుకోడి రుచి అదిరిపోతుంది. అది అందుబాటులో లేకుంటే బాయిలర్ కోడితోనూ చేయొచ్చు.

షెఫ్ స్పెషల్

– శ్రీదేవి, హోటల్ మేనేజ్‌మెంట్ నిపుణురాలు

బ్రోకలీ కొబ్బరి కూర



కావలసినవి: బ్రోకలీ - ఒకటి, కొబ్బరి తురుము - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, కారం - ఒకటిన్నర స్పూన్, కొబ్బరి పాలు - కప్పు, నూనె - 3 టేబుల్ స్పూన్లు, ఉల్లి తరుగు - అర కప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద - స్పూన్, కర్రీ పౌడర్ - స్పూన్, మిరియాలు, జీలకర్ర పొడులు - ముప్పావు స్పూన్ చొప్పున

తయారీ: బ్రోకలీని కడిగి, చిన్న పూలుగా తుంచి పక్కనుంచాలి. ప్యాన్‌లో నూనె వేడయ్యాక.. ఉల్లి తరుగును వేయించాలి. అది లేత గోధుమరంగులోకి మారాక.. అల్లం వెల్లుల్లి ముద్ద, కర్రీ పౌడర్, మిరియాలు, జీలకర్ర పొడులు వేసి.. అడుగంటకుండా కలియతిప్పుతూనే ఉండాలి. మంచి వాసన వస్తుండగా.. బ్రోకలీ పూలు జోడించి మూత పెట్టాలి. మధ్యమధ్యలో కలియబెడుతూ చక్కగా వేగనివ్వాలి. ఇందుకు ఏడెనిమిది నిమిషాలు పడుతుంది. ముక్కలు మెత్తగా అయ్యాక.. కొబ్బరి తురుము, కొబ్బరిపాలు, కారం, ఉప్పు జతచేసి ఉడికించాలి. ఇంకో రెండు నిమిషాలయ్యాక.. సెగ తీసేస్తే సరిపోతుంది.

షాహీ పనీర్

కావలసినవి: పనీర్ - 200 గ్రాములు, పెరుగు - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, ఉల్లి తరుగు - అర కప్పు, జీడిపప్పులు - 2 టేబుల్ స్పూన్లు, బాదం, గుమ్మడి గింజలు - టేబుల్ స్పూన్ చొప్పున, అల్లం - అంగుళం ముక్క, వెల్లుల్లి - 4 రెబ్బలు, నెయ్యి - 3 టేబుల్ స్పూన్లు, పంచదార, ధనియాల పొడి - స్పూన్ చొప్పున, మిరియాల పొడి, గరం మసాలా, కారం, షాజీరా - అర స్పూన్ చొప్పున, యాలకుల పొడి - పావు స్పూన్, కుంకుమపువ్వు - కొద్దిగా, హెవీ క్రీమ్ - టేబుల్ స్పూన్, బిర్యానీ ఆకు - 1, లవంగాలు - 3, నల్ల ఆకుపచ్చ యాలకులు - 2 చొప్పున, దాల్చినచెక్క - అంగుళం ముక్క, రోజ్ వాటర్ - 2 స్పూన్లు, కొత్తిమీర తరుగు - గుప్పెడు

తయారీ: పనీర్‌ను అంగుళమంత ముక్కలుగా కోయాలి. ఉల్లి తరుగులో కొన్ని నీళ్లు, బాదం, గుమ్మడి, జీడిపప్పులు, అల్లం వెల్లుల్లి తరుగు వేసి ఏడెనిమిది నిమిషాలు ఉడికించాలి. చల్లారాక గ్రైండ్ చేయాలి. పెరుగును గిలకొట్టి పక్కనుంచాలి. ప్యాన్‌లో నెయ్యి వేడయ్యాక.. దాల్చినచెక్క, బిర్యానీ ఆకు, యాలకులు, లవంగాలు.. అవి వేగాక.. ఉల్లి మిశ్రమం జోడించాలి. అది లేత గోధుమ రంగులోకి మారాక.. మిరియాల పొడి, గరం మసాలా, కారం, ధనియాల పొడి, పంచదార, గిలకొట్టిన పెరుగు చేర్చాలి. పది నుంచి పన్నెండు నిమిషాలు ఉడకనివ్వాలి.. కుంకుమపువ్వు, దంచిన యాలకులు, పనీర్ క్యూబ్స్, క్రీమ్ జతచేసి కలియతిప్పాలి. అర నిమిషం తర్వాత దించేసి.. రోజ్ వాటర్, కొత్తిమీర చల్లితే ఘుమఘుమలాడే షాహీ పనీర్ తయారైపోతుంది.

కశ్మీరీ దమ్ ఆలూ

కావలసినవి: బేబీ పొటాటోలు - అర కిలో, కశ్మీరీ కారం - టేబుల్ స్పూన్, ఉప్పు - రుచికి తగినంత, సోంపు, షాజీరా పొడులు - టేబుల్ స్పూన్ చొప్పున, పసుపు, డ్రై జింజర్ పౌడర్ - అర స్పూన్ చొప్పున, దాల్చినచెక్క - అంగుళం ముక్క, మిరియాలు - 10, లవంగాలు - 3, యాలకులు - 2, చిక్కటి పెరుగు - ముప్పావు కప్పు, నూనె - 5 టేబుల్ స్పూన్లు

తయారీ: బంగాళదుంపల్లో కాస్త ఉప్పు వేసి ఉడికించాలి. చల్లారాక పొట్టు తీసి, ఫోర్క్‌తో అక్కడక్కడా గాట్లు పెట్టి పక్కనుంచాలి. పెరుగును బాగా గిలకొట్టాలి. అందులో కారం కలపాలి. మిరియాలు, లవంగాలు, యాలకులను మెత్తగా నూరాలి. కడాయిలో 3 టేబుల్ స్పూన్ల నూనె వేడిచేసి.. దుంపలను బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అరకిలోకు సుమారుగా 20 వరకూ వస్తాయి కాబట్టి రెండుమూడు విడతల్లో అన్నీ వేగుతాయి. ప్యాన్‌లో మిగిలిన నూనె పోసి.. దాల్చినచెక్క, సోంపు, షాజీరా ఒక్కొక్కటిగా వేయాలి. అవి వేగాక.. పెరుగు జోడించి కలియతిప్పు తుండాలి. అందులో పసుపు, మిరియాలు, యాలకులు, లవంగాల పొడి, బీబీ పొటాటోలు, ఉప్పు, డ్రై జింజర్ పౌడర్ జతచేసి కలపాలి. మూత పెట్టి సన్నసెగ మీద సుమారు పది నిమిషాలు ఉడికించాలి. దించేసి కాస్త సోంపు పైన చల్లితే.. 'కశ్మీరీ దమ్ ఆలూ' సిద్ధమైపోతుంది.

మష్రూమ్ మసాలా

కావలసినవి: పుట్టగొడుగులు - అర కిలో, పచ్చి బఠాణీలు, ఉల్లి తరుగు, టొమాటోగుజ్జు - కప్పు చొప్పున, ఉప్పు - రుచికి తగినంత, నూనె - 2 టేబుల్ స్పూన్లు, జీలకర్ర - స్పూన్, అల్లం ముద్ద, వెల్లుల్లి తరుగు, కసూరీ మేథీ, నిమ్మరసం - టేబుల్ స్పూన్ చొప్పున, కారం, ధనియాల పొడి - ఒకటిన్నర స్పూన్లు చొప్పున, పచ్చిమిర్చి - 2, గరం మసాలా, పసుపు - అర స్పూన్ చొప్పున, కొత్తిమీర తరుగు - పావు కప్పు

తయారీ: బఠాణీలను ఉడికించి అందులో నీళ్లు వార్చేయాలి. మష్రూమ్స్‌ను కడిగి.. ముక్కలుగా తరిగి ఉంచాలి. ప్యాన్‌లో నూనె వేడిచేసి జీలకర్రను వేయించాలి. అది వేగాక.. ఉల్లితరుగును లేత గోధుమ రంగులోకి మారే వరకూ వేగనివ్వాలి. అందులో అల్లం, వెల్లుల్లి తరుగు, పచ్చిమిర్చి ముక్కలు చేర్చాలి. పచ్చి వాసన పోయాక.. టొమాటో గుజ్జు, పసుపు, ఉప్పు జోడించి మూత పెట్టాలి. ఐదు నిమిషాల తర్వాత పుట్టగొడుగులు, కప్పు నీళ్లు, ఉడికించిన బఠాణీలు, కారం, ధనియాల పొడి, గరం మసాలా జోడించి.. పది నుంచి పన్నెండు నిమిషాలు ఉడికించాలి. చివర్లో కసూరీ మేథీ, నిమ్మరసం, కొత్తిమీర వేసి కొన్ని క్షణాలుంచి.. దించేయాలి. అంతే.. రుచికరమైన 'మష్రూమ్ మసాలా' రెడీ అయినట్లే.

రుచీ ఆరోగ్యాల అవకాడో డిప్

పాఠకవంట

అవకాడో మంచి పోషకాహారం. ఇది రక్తపోటును, కొలెస్ట్రాల్ స్థాయిని క్రమబద్ధంగా ఉంచుతుంది. దీంతో కూర, పచ్చడి, పరోటా, మిఠాయి.. ఇలా ఏదైనా చేయొచ్చు. అవకాడో డిప్ చేశారంటే పిల్లలకు బాగా నచ్చేస్తుంది...

ఇందుకోసం పండిన అవకాడోలు- రెండు, క్యాప్సికం, టొమాటో, ఉల్లిపాయ- ఒక్కొకటి, చిల్లీఫ్లేక్స్, మిరియాల పొడి- స్పూన్, ఉప్పు- తగినంత, జీలకర్ర పొడి- అరస్పూన్, నిమ్మరసం- 2 స్పూన్లు, కొత్తిమీర తరుగు- గుప్పెడు చొప్పున తీసుకోవాలి.

ఎలా చేయాలంటే... టొమాటో, ఉల్లిపాయ, క్యాప్సికంలను చిన్న ముక్కలుగా కోసుకోవాలి. అవకాడోల్లో గింజలను తీసేసి.. మెత్తగా మెదపాలి. ఈ అవకాడో గుజ్జులో టొమాటో, ఉల్లి, క్యాప్సికం ముక్కలు, కొత్తిమీర, నిమ్మరసం, జీలకర్ర, మిర్యాల పొడులు, ఉప్పు, చిల్లీ ఫ్లేక్స్ వేసి బాగా కలపాలి. అంతే.. అవకాడో డిప్ రెడీ. అతి సులభంగా తయారయ్యే ఈ డిప్ బ్రెడ్‌స్లైసుల్లోకి చాలా బాగుంటుంది. దీన్ని పిల్లలూ పెద్దలూ అందరూ ఇష్టపడతారు. దీంతో ఆలూచిప్స్ తింటే సూపర్ టేస్టీగా ఉంటాయి. అవకాడో రుచే కాదు ఆరోగ్యం కూడా. దీన్ని ఎప్పటికప్పుడు తాజాగా చేసుకోవాలి. కొన్ని గంటలు నిలువుంచినా రంగు మారిపోతుంది.

– ఆర్.వి. రక్ష, చెన్నై

కొత్త వంటకం కనిపెట్టేశా!

బ్యాచిలర్స్ కిచెన్

నేను ఎంసీఏ చదువుతున్నప్పుడు.. ఇంకో ఇద్దరితో కలిసి దిల్‌సుఖ్‌నగర్‌లో అద్దెకు ఉండేవాడిని. పనులు ముగ్గురం సమానంగా పంచుకునేవాళ్లం. రాజేశ్‌ది వంటపని. తనకు తెలిసింది రెండు మూడు వంటకాలే. అవే మళ్లీ మళ్లీ చేసేవాడు. పైగా చాలాసార్లు నూడుల్స్‌తో సరిపెట్టేవాడు. ఒక ఆదివారం వాళ్లిద్దరూ బయటికెళ్లారు. మధ్యాహ్నమైనా రాలేదు. ఆకలి దంచేస్తోంది.. త్వరగా రమ్మని ఫోన్ చేస్తే.. వచ్చాక చేస్తాలే- అన్నాడు. నాకు బాగా కోపమొచ్చేసి.. నేనే ఏదో ఒకటి చేయాలని నిశ్చయించేసుకుని.. వెంటనే కిచెన్‌లో దూరిపోయాను. అక్కడ ఏమేం ఉన్నాయో క్షణంలో పరిశీలించా. అమ్మను తలచుకొని పని మొదలుపెట్టా. ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, టొమాటోలు షేప్‌లెస్‌గా అయితేనేం... చకచకా కట్ చేశా. కుక్కర్‌లో కొంచెం నూనె వేశా. ముందు పోపు గింజలు, తర్వాత ఉల్లి, మిర్చి, టొమాటో ముక్కలు వేశా. స్టవ్ పక్కన అల్లం-వెల్లుల్లి డబ్బా కనిపిస్తే.. అది కొంచెం వేసేశా. ఉప్పు, బిర్యానీ మసాలా, గరంమసాలా.. ఉన్న పొడులన్నీ కొద్దికొద్దిగా చల్లాను. పసుపు వేస్తారో లేదో తెలీదు కానీ.. కొంచెం కలర్‌ఫుల్‌గా ఉంటుందిగా నష్టమేముందని అది కూడా వేసేశా. బియ్యం కడిగేలోపు... ఇవన్నీ మాడిపోతాయేమో అనిపించి టక్కున స్టవ్వు కట్టేసి బియ్యం కడిగి.. అందులో జోడించా. నీళ్ల లెక్క తెలీదు. తక్కువైతే ఉడకవు కదాని గబగబా మూడు గ్లాసులు పోసి మూత పెట్టేశా. ఇక మూడు విజిల్స్ వచ్చేదాకా మొబైల్ జోలికెళ్లాడా వెళ్లలేదు. నాలుగో విజిల్ రాకముందే స్టవ్వు కట్టేశాను. వెయిట్ తీసి.. కుక్కర్ తెరిస్తే.. వాసన భలే ఘుమఘుమలాడిపోయింది. కొంచెం కొత్తిమీర వేసి.. పళ్లెంలో వడ్డించుకున్నా. మెత్తగా ఉడికితేనేం.. పది పచ్చిమిర్చిలు వేశా కదా.. కారంకారంగా టేస్ట్ అద్దిరిపోయింది. ఇంకేం.. ఫుల్లుగా లాగించేశా. కాసేపయ్యాక వాళ్లిద్దరూ వచ్చారు. నేను వంట చేశానంటే ఆశ్చర్యపోయారు. తిని 'సూపర్‌గా ఉందిరా మామా.. ఇంతకీ ఇదేం వంటకం?' అన్నారు. నేను నవ్వి.. 'కొత్త వంటకం.. బ్యాచిలర్స్ మిర్చి మసాలా రైస్' అన్నాను. ఆరోజు నుంచీ 'నూడుల్స్ ఏం తింటాం కానీ.. మిర్చిమసాలా రైస్ చెయ్యరా' అనేవాళ్లిద్దరూ.

– అలువాల నాగరాజు, వరంగల్

ఆశాలకు వేతనాలు పెంచేవరకూ పోరాటం

జిల్లా మహాసభలో మాట్లాడుతున్న ఆశా కార్యకర్తల సంఘం గౌరవాధ్యక్షురాలు జి.బేబిరాణి

గాంధీనగర్: ప్రభుత్వాలు గత ఆరేళ్లుగా ఆశా వర్కర్లకు వేతనాలు పెంచట్లేదని, పెరిగిన నిత్యావసరాలకు అనుగుణంగా వేతనాలు పెంచే వరకూ పోరాడదామని వక్తలు పిలుపునిచ్చారు. శనివారం కచేరిపేటలోని సుందరయ్యభవన్‌లో ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ కాకినాడ జిల్లా మహాసభ జరిగింది. జిల్లా గౌరవాధ్యక్షురాలు జి.బేబిరాణి, ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జి మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 26వేలు చెల్లించాలన్నారు. ఆన్‌లైన్ వర్కుల పేరుతో ఆశాలపై వేధింపులు ఆపాలని, ఎన్నికల ముందు చేసిన పోరాట ఫలితంగా రాసిచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ నేత మేరీ నిర్మల అనంతకుమారి, చంద్రావతి తదితరులున్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

అనంతరం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షురాలిగా జి.బేబిరాణి, అధ్యక్షురాలిగా రాయుడు నాగలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా చంద్రమళ్ల పద్మ, కోశాధికారిగా ఎన్.లలిత, ఆఫీసు బేరర్లతోపాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కలెక్టరేట్ ఎదుట బైఠాయించి నిరసన తెలుపుతున్న అభిరామ్ కుటుంబసభ్యులు

పోలీసులు దౌర్జన్యం చేశారంటూ ఆందోళన

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కోరింగ పోలీసులు తమపై దౌర్జన్యం చేశారంటూ తాళ్లరేవు మండలం, బొడ్డువెంకటయ్యపాలెంకు చెందిన దండుప్రోలు అభిరామ్, తన భార్య శివకుమారి, తల్లి లక్ష్మి, కుటుంబ సభ్యులతో కలిసి శనివారం కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టారు. తన తండ్రి లక్ష్మణస్వామి పేరుతో తాళ్లరేవు మండలం, పటవలలో ఉన్న 65 సెంట్ల భూమిని కొందరు అన్యాయంగా కబ్జా చేశారని, తమ పొలంలోకి వెళితే పోలీసులు బెదిరిస్తూ.. కేసులు పెడుతున్నారని ఆరోపించారు. న్యాయం చేయాలంటూ కలెక్టరేట్ ఎదురుగా రహదారిపై బైఠాయించారు. వాహనాలకు అడ్డంగా పడుకోవడానికి యత్నించారు. కలెక్టరేట్ అవుట్‌పోస్టు పోలీసులు వారితో చర్చించారు. తర్వాత అక్కడి నుంచి జగన్నాథపురం వంతెన వద్దకు వెళ్లి రోడ్డుపై బైఠాయించగా, పోలీసులు పంపించేశారు.

భూవివాదం.. ఆరుగురిపై కేసు

తాళ్లరేవు: పటవలలోని వ్యవసాయ భూమిలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కోరింగ ఎస్సై పి.సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. పటవలకు చెందిన సత్తిరాజు 15 ఏళ్ల క్రితం వెంకటలక్ష్మి, సత్యవతి, లక్ష్మణస్వామి వద్ద 95 సెంట్లు వ్యవసాయ భూమి కొనుగోలు చేసి, సాగు చేసుకుంటున్నారు. రిజిస్ట్రేషన్ మాత్రం చేయించుకోలేదు. భూమికి సంబంధించి సత్తిరాజు పన్నులు చెల్లిస్తున్నారు. శనివారం స్వామి ఆయన కుమారుడు అగ్గిరాముడు, కుటుంబ సభ్యులు సాగు భూమిలోకి వచ్చి వరి పంటను తరలించేందుకు ప్రయత్నం చేశారు. దీనిపై బాధితుడు కోరింగ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి రాగా అగ్గిరాముడు పురుగు మందు డబ్బాతో బెదిరించేందుకు యత్నించారు. పోలీసులు అడ్డుకోవడంతో వారంతా అక్కడి నుంచి వెళ్లిపోయారు.

నిదానమే ప్రధానం

● మంచు కురిసే వేళ.. ఇదే తారకమంత్రం

– న్యూస్‌టుడే-ప్రత్తిపాడు

జాతీయ రహదారిపై మరింత అప్రమత్తంగా వెళ్లాల్సిన వేళ ఇదీ.. సూర్యోదయం తరవాత కూడా కొద్ది గంటల పాటు దారి స్పష్టంగా కనిపించకుండా మంచు తెరలు అడ్డపడతాయి. జిల్లా పరిధిలోని గండేపల్లి నుంచి తుని వరకూ హైవేపై రోజూ వందలాది వాహనాలు వెళ్తుంటాయి. రాత్రి వేళ ప్రయాణాలు అధికం. వీటికి తోడు విశాఖ, హైదరాబాద్ మధ్య ప్రైవేటు బస్సుల జోరు అంతాఇంతా కాదు. ప్రమాదాలు జరగకుండా ఎన్ని చర్యలు తీసుకున్నా నిదానమే ప్రధానంగా సాగకపోతే జీవితాలు అర్ధంతరంగా ముగుస్తున్నాయి. నవంబరు- జనవరి మధ్య జరిగిన ప్రమాదాలకు వేగం, నిద్రలేమికి తోడు మంచు మాయ'దారి'గా మారడమూ కారణమే. ప్రత్తిపాడు సర్కిల్ పరిధిలోనే గతేడాది మంచుతో ఎర్రవరం- కత్తిపూడి మధ్య 15 ప్రమాదాలు జరగ్గా 9 మంది మృత్యువాత పడ్డారు. 16 మందికిపైగా గాయపడ్డారు. హైవే పక్కన నిలిచిన వాహనాలను గుర్తించలేక జరిగిన ప్రమాదాలు 10 పైమాటే! ఇవన్నీ మంచు మసకలో జరిగినవే.

ప్రత్తిపాడు సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదం

పోలీసుల ప్రత్యేక దృష్టి

ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్‌కుమార్ ఇటీవల ప్రత్తిపాడు వచ్చినపుడు హైవే భద్రతనే ప్రధానంగా ప్రస్తావించారు. ఒక ఎస్సైతో కూడిన ప్రత్యేక బృందం ప్రమాదాల నివారణకు హైవే వెంబడి పహారా కాస్తుందని తెలిపారు. జిల్లాలో హైవే వెంబడి అత్యంత ప్రమాదకరమైన ప్రదేశాలు ఎన్‌హెచ్-16పై 12 చోట్ల ఉన్నాయి. జగ్గంపేట, రామవరం, ఎర్రవరం, ప్రత్తిపాడు, ధర్మవరం, వన్నెపూడి, చెందుర్తి, కత్తిపూడి పైవంతెన, సీతంపేట, బెండపూడి, తుని తదితర ప్రాంతాల్లో సర్వీసు రోడ్డు ఉన్న చోట పగటిపూట అయోమయ పరిస్థితే.

ఆపుతాం..జాగ్రత్తలు చెపుతాం..

చలికాలంలో ప్రమాదాల తీరును దృష్టిలో ఉంచుకుని ప్రతి కూడలిలో నిఘా ఉంచుతాం. వాహన చోదకులను అప్రమత్తం చేయడంతో పాటు, డ్రంక్ డ్రైవ్ పరీక్షలు చేస్తాం. ఒక చోదకుడు ఉన్న వాహనాలు, కుటుంబాలతో వెళ్లే వారిని రాత్రి 12 నుంచి ఉదయం 5 వరకు విరామం తీసుకునేలా చైతన్యపరుస్తాం. ఇప్పటికే పెట్రోలింగ్ సిబ్బంది పహారా కొనసాగుతుంది.

- బి.సూర్యఅప్పారావు, ప్రత్తిపాడు, సీఐ

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్

నూతన విద్యావిధానంతో పేద విద్యార్థులకు అన్యాయం

● పిఠాపురంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభ

పిఠాపురం: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యావిధానంతో పేద, మధ్యతరగతి విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్ అన్నారు. పిఠాపురంలో రెండు రోజులపాటు జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు శనివారం ప్రారంభమయ్యాయి. ఉదయం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి మున్సిపల్ కార్యాలయం, కోటగుమ్మం సెంటర్ మీదుగా ఉప్పాడ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండలాధ్యక్షుడు చిన్ని అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. రామ్మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగంలో కేంద్రం నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం సరికాదన్నారు. దీంతో ప్రభుత్వ విద్యాసంస్థలు మూతపడే పరిస్థితి నెలకొంటుందన్నారు. సమస్యలపై చర్చిస్తున్న విద్యార్థి సంఘాలను విద్యాసంస్థల్లోకి అనుమతించమంటూ తీసుకొచ్చిన ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలన్నారు. విద్యాసంస్థల్లో ఎన్నికలు నిర్వహించాలన్నారు. పిఠాపురం, గొల్లప్రోలు కళాశాలలకు నూతన భవనాలు నిర్మించాలని, కొత్తపల్లిలో కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు సూరిబాబు, సిద్ధూ, సాయి, అమృత, నాని, సంతోష్, జైరామ్, కాసులు పాల్గొన్నారు.

చట్ట సవరణను విరమించుకోవాలి

మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

గాంధీనగర్: దళితులు, బలహీనవర్గాలకు చెందిన అసైన్డ్ భూములను అక్రమంగా, దౌర్జన్యంగా ఆక్రమించిన పెత్తందారులకు 99 సంవత్సరాల లీజుకు ఇవ్వడానికి రాష్ట్ర క్యాబినెట్ 9బై99 అసైన్డ్ చట్టాన్ని సవరించడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సంఘ జిల్లా కమిటీ సమావేశాన్ని శనివారం సుందరయ్యభవన్‌లో నిర్వహించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో అసైన్డ్ భూముల అమ్మకాలు, కొనుగోలు చేయరాదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఫ్రీ హోల్డ్ నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆక్రమణదారులకు భూములు అప్పగించేందుకు నిర్ణయించడం తగదన్నారు. ప్రభుత్వం దీనిని వెనక్కు తీసుకోకుంటే, రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.ఈశ్వరరావు, కెఎస్.శ్రీనివాసు, సింహాచలం, కె.ప్రసాద్ పాల్గొన్నారు.

ఏపీఎన్‌జీజీవో ఎన్నికలు వాయిదా

కాకినాడ కలెక్టరేట్: ఈనెల 30న నిర్వహించాల్సిన ఏపీఎన్‌జీజీవో కాకినాడ యూనిట్ ఎన్నికల ప్రక్రియను వాయిదా వేసినట్లు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్నికల అధికారి వై.రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మారిన షెడ్యూలు ప్రకారం డిసెంబరు 6న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కాకినాడలోని ఏపీన్‌జీజీవో భవన్‌లో నామినేషన్లు స్వీకరిస్తారని, ఈ నెల 14న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియన నిర్వహిస్తారని వెల్లడించారు.

చేబ్రోలులో దొంగల హల్‌చల్

గొల్లప్రోలు: గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని రెండు వీధుల్లో శనివారం తెల్లవారుజామున దొంగలు హల్‌చల్ చేశారు. ఇళ్లల్లోకి వెళ్లి తలుపులు తట్టి లోపలికి ప్రవేశించేందుకు ప్రయత్నించినట్లు స్థానికులు చెబుతున్నారు. ఒక మోటారుసైకిల్‌ను ఎత్తుకుపోయారన్నారు. స్థానిక యువకులు కొందరు వెంటపడగా పారిపోయారని, మళ్లీ కాసేపు వీధుల్లో ఇద్దరు వ్యక్తులు తిరిగారని తెలిపారు. పోలీసులకు సమాచారం అందించగా.. వారు ఆయా ప్రాంతాల్లో సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా దొంగల్ని గుర్తించే చర్యలు చేపట్టారు.

కాలిలో స్క్రూ తీశారు.. సర్జికల్ బ్లేడు మరిచారు

● తుని ఏరియా ఆసుపత్రిలో ఘటన

● మరోసారి శస్త్రచికిత్స చేసి బ్లేడు తొలగింపు

తుని, న్యూస్‌టుడే: శస్త్రచికిత్స కోసం వచ్చిన ఓ యువకుడి కాలు నుంచి స్క్రూ తీసి, లోపల బ్లేడును వదిలేసి కుట్లేసిన ఘటన తుని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. తుని మండలంలోని ఎస్.అన్నవరం పంచాయతీ పరిధి రామకృష్ణానగర్‌కు చెందిన కె.చిన్నాకు ఏడాది కిందట రోడ్డు ప్రమాదంలో కాలికి గాయమైంది. విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యులు శస్త్రచికిత్స చేసి కాలులో స్టీలు రాడ్డు వేశారు. ఇటీవల నొప్పి రావడంతో రాడ్డుకు వేసిన స్క్రూ తీయించుకోవడానికి తుని ఆసుపత్రిలోని వైద్యులను చిన్నా సంప్రదించారు. ఇక్కడి ఆర్థోపెడిక్ సివిల్ సర్జన్ మహేశ్వరరావు ఇటీవల డీసీహెచ్ఎస్‌గా అదనపు బాధ్యతలు చేపట్టడంతో ఆయన అందుబాటులో లేరు. ప్రత్తిపాడు నుంచి మరో వైద్యుడు వచ్చి ఈ నెల 27న చిన్నాకు శస్త్రచికిత్స చేసి స్క్రూ తొలగించారు. కుట్లువేసే సమయంలో లోపల సర్జికల్ బ్లేడును వదిలేశారు. మళ్లీ నొప్పి రావడంతో చిన్నా ఎక్స్‌రే తీయించుకున్నారు. లోపల ఉన్న బ్లేడు కనిపించింది. వైద్యులు 28న మరోసారి శస్త్రచికిత్స చేసి బ్లేడును తొలగించారు. ప్రస్తుతం చిన్నా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తన సమస్య పరిష్కారమవడంతో ఎవరిపైనా ఫిర్యాదు చేయలేదని చెప్పారు. సూపరింటెండెంట్ అన్నపూర్ణను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. శస్త్రచికిత్స చేసి బ్లేడును మరచిన వైద్యుడిపై ఉన్నతాధికారుల ఆదేశాలను అనుసరించి చర్యలు తీసుకుంటామన్నారు. బ్లేడు మరచి కుట్లేసిన విషయం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది.

చికిత్స పొందుతున్న చిన్నా (అంతర చిత్రం) ఎక్స్‌రేలో కనిపిస్తున్న సర్జికల్ బ్లేడు

చోరీ కేసుల్లో రూ.59 లక్షల సొత్తు స్వాధీనం

బంగారు, వెండి ఆభరణాలను పరిశీలిస్తున్న ఎస్పీ బిందుమాధవ్

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా పలు పోలీసుస్టేషన్ల పరిధిలో జరిగిన చోరీ కేసుల్లో రూ.40 లక్షలు విలువైన 350 గ్రాముల బంగారు, రూ.19,60,000 విలువైన 12.400 కిలోల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. మొత్తం 12 మంది నిందితులను అరెస్ట్ చేశామని చెప్పారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో చోరీ కేసులకు సంబంధించి వివరాలను ఎస్పీ వెల్లడించారు. ● అన్నవరంలో జరిగిన దొంగతనం కేసులో 172 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకుని, విశాఖ జిల్లా భీమిలి మండలం, చేపల ఉప్పాడకి చెందిన నిందితుడు సీహెచ్ ఎల్లాజీని అరెస్ట్ చేశారు. ఇతనిపై గతంలో 20 బైక్ చోరీలు, ఇతర కేసులు ఉన్నాయి. ● ప్రత్తిపాడు బంగారు దుకాణంలో చోరీ ఘటనలో 11 కిలోల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకుని, ఆరుగురు నిందితులను అరెస్ట్ చేయగా, మరో నలుగురు పరారీలో ఉన్నారు. అరెస్ట్ అయిన వారిలో నెల్లూరుకు చెందిన షేక్ ఫక్రుద్దీన్ బిషనె, మధ్యప్రదేశ్‌కి చెందిన కేషు మోహదా, బారిక్ సింగ్, రఘాన్ హాటియా, హీరూ, మహరు కల్లు మెహదా ఉన్నారు. ● జగ్గంపేట-తుని-విజయవాడ హైవేలో జరిగిన 4 బ్యాగు కేసుల్లో 176 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి అంతర్ జిల్లా మహిళా దొంగలు.. తాడేపల్లిగూడెం, యాగరిపల్లి కాల్వగట్టుకి చెందిన గేరక వరలక్ష్మి, మరసాని సత్యవేణిలను అరెస్ట్ చేశారు. ఈ కేసుల ఛేదనకు కృషి చేసిన జగ్గంపేట సీఐ వైఆర్‌కే శ్రీనివాస్, ఎస్సైలు రఘునాథరావు, సతీష్, పీసీ జైరామ్, జగ్గంపేట, కిర్లంపూడి పోలీసుల బృందాన్ని, ప్రత్తిపాడు సీఐ సూర్యఅప్పారావు, ఎస్సై లక్ష్మీకాంతం, అన్నవరం ఎస్సై శ్రీహరిబాబు, ఏఎస్సై ప్రసాద్, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో ఎస్బీ డీఎస్పీ కేవీ సత్యనారాయణ, పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

కాకినాడ

రైతుబజార్‌లో నిన్నటి కూరగాయల ధరలు(కిలోకు)

గాంధీనగర్: టమాట- 28, 30, వంకాయలు- 40, 50, బెండకాయలు- 46, పచ్చిమిర్చి- 40, 42, 60, కాకరకాయ- 45, బీర- 40, 45, కాలీఫ్లవర్- 25, 30, క్యాబేజీ- 36, క్యారెట్- 56, దొండకాయలు- 26, బంగాళాదుంపలు- 23, 26, ఉల్లి- 22, 27, గోరుచిక్కుడు- 60, దోసకాయలు- 28, చిక్కుడు- 80, 100, చేమదుంపలు- 30, బీట్‌రూట్- 40, కీరదోస- 36, బీన్స్‌కాయలు- 56, అల్లం- 74, క్యాప్సికం- 76, బొబ్బర్లు- 46, చిలకడదుంపలు- 36, ఒకటి దొప్పలు అనపకాయ- 25, 30, పొట్లకాయ- 25, 30, అరటికాయ-5, 7, మునగకాడ- 10, 12, మామిడికాయ- 15, 20, నిమ్మకాయలు(డజన్) - 24, 30.

నగరంలో సినిమాలు

గాంధీనగర్: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్- ఆంధ్ర కింగ్ తాలూకా, మరువతరమా, జూటోపియా 2, ది ఫేస్ ఆఫ్‌ది ఫేస్‌లెస్, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- ఆంధ్ర కింగ్ తాలూకా, రివాల్వర్ రీటా, ప్రేమంటే, ఇట్లు మీ ఎదవ, లక్ష్మీ- జనతాబార్, సత్యగౌరి - ఆంధ్ర కింగ్ తాలూకా, తిరుమల - ఆంధ్ర కింగ్ తాలూకా, సీఅండ్‌సీ 1- 12ఎ రైల్వేకాలనీ, సీఅండ్‌సీ 2- బిజినెస్‌మేన్, శ్రీప్రియ - ఆంధ్ర కింగ్ తాలూకా, పద్మప్రియ- రాజు వెడ్స్ రాంబాయి, సూర్య1(వాకలపూడి) - రాజు వెడ్స్ రాంబాయి, సూర్య 2 –ఆంధ్ర కింగ్ తాలూకా.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ఉ. 10 - మ. 1

కాకినాడ నగరం: 80085 74157

సాంబమూర్తినగర్: 91548 46719, మసీదుసెంటర్: 91541 18210

గాంధీనగర్: 80085 74159, బాలాజీచెరువు: 80085 74154

అధ్వానంగా కాలువ

గాంధీనగర్ పట్టాభి వీధిలోని డో.నం.8-22-32 వద్ద కాలువను సరిగా శుభ్రం చేయడం లేదు. పారిశుద్ధ్య సిబ్బంది వచ్చినా పైపైనే తొలగించి వెళ్లిపోతున్నారని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో కాలువ శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని మాజీ కార్పొరేటర్ గోడి సత్యవతి కోరారు.

స్తంభం తొలగించారు..

గాంధీనగర్ ఉమ్మిడివారి వీధిలో శ్రీలక్ష్మి అపార్ట్‌మెంట్ వద్ద విద్యుత్తు స్తంభం నిరుపయోగంగా ఉంది. పక్కనే మరో విద్యుత్తు స్తంభం ఉండటంతో చెట్ల కొమ్మలు తగిలి ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర వార్తకు అధికారులు స్పందించారు. స్తంభం తొలగించి సమస్యను పరిష్కరించారు. –న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

అక్షర సేద్యం.. అభ్యాస క్షేత్రం

న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

చీడిగలో నర్సరీని పరిశీలిస్తున్న విద్యార్థినులు

విద్యార్థులు తరగతి గది పాఠాలకే పరిమితం కాకుండా, క్షేత్ర స్థాయిలోనూ నేర్చుకుంటేనే ఏ అంశంపైనా పట్టు సాధిస్తారు. సమాజంపై అవగాహన కూడా పెరుగుతుంది. స్థానిక అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల హార్టికల్చర్ విద్యార్థినులు నర్సరీల్లో, వ్యవసాయ క్షేత్రాల్లో పర్యటిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయం, వివిధ రకాల పంటలు, పండ్లు, పూలు, ఇతర క్రోటాన్ మొక్కల సాగుపై తెలుసుకుంటున్నారు. కళాశాల అధ్యాపకులు డా.ఎం. సులక్షణ, కేవీవీఎస్ ఈశ్వరి, ఎస్.పుష్ప సారథ్యంలో చీడిగలో నర్సరీల్లో గ్రాఫ్టింగ్, లేయరింగ్, కంటింగ్, మట్టి పరీక్షలు, నీటి వాడకం, మందు పిచికారి వంటి పలు అంశాలపై అవగాహన పెంచుకున్నారు. హైబ్రిడ్ మొక్కల తయారీ, గ్రీన్‌హౌస్, పాలిహౌస్ నిర్మాణాలపై మెలకువలు నేర్చుకుంటున్నారు.

ప్రకృతి వ్యవసాయంతో మేలు

ప్రస్తుతం సాగులో అధిక మోతాదులో ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడడంతో భూసారం దెబ్బతింటోంది. దీనికి ప్రత్యామ్నాయంగా కొంతమంది రైతులు సేంద్రియ ఎరువుల వాడకంపై ఆసక్తి చూపుతున్నారు. వాటి గురించి సమగ్రంగా తెలుసుకున్నాం. మన ఇళ్ల వద్ద కూడా మొక్కలు, ఆకు కూరలు, కాయగూరలు పెంచుకోవడానికి దోహదపడుతుంది.

-డి.హిమమాల, విద్యార్థిని

విత్తన శుద్ధితో ప్రయోజనం

క్షేత్ర పర్యటనలో పలు అంశాలను నేర్చుకున్నాం. ఇటీవల రాజమహేంద్రవరం, కడియం, చీడిగ తదితర ప్రాంతాల్లోని పలు నర్సరీలను సందర్శించాం. అక్కడి రైతులను కలిసి ఆర్కిడ్‌లపై వివరాలు తెలుసుకున్నాం. అక్కడి నిర్వాహకులు మొక్కల పెంపకతోపాటు పలు అంశాలపై అవగాహన కల్పించారు. విత్తన శుద్ధి, గ్రాఫ్టింగ్, లేయరింగ్ వంటివి నేర్చుకున్నాం.

-ఎం.లక్ష్మి, బీఎస్సీ తృతీయ

గ్రీన్‌హౌస్, పాలిహౌస్‌లపై అవగాహన

వివిధ రకాల మొక్కలను ఏవిధంగా సంరక్షించాలి, ఎంత మోతాదులో వాటికి నీరు పోయాలి, చీడ పురుగుల నుంచి ఏవిధంగా కాపాడుకోవాలనే అంశాలపై నేర్చుకున్నాం. మొక్కలు దెబ్బతినకుండా గ్రీన్‌హౌస్, పాలిహౌస్‌ల నిర్మాణాలపై రైతుల నుంచి తెలుసుకున్నాం.

-పి.లక్ష్మీప్రసన్న, విద్యార్థిని

పుర యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పరిధిలో వివిధ సమస్యల పరిష్కారం కోసం పుర యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణ తెలిపారు. శనివారం ఆయన రేచర్లపేట, కోకిలా సెంటర్, శాంతినగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజలు తమ స్మార్ట్‌ఫోన్‌లో పురయాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని పూర్తి వివరాలతో సమస్యలను అందులో అప్‌లోడ్ చేసుకోవచ్చని చెప్పారు. అదనపు కమిషనర్ సుధాకర్, ఎంహెచ్‌వో పృథ్వీచరణ్, శానిటరీ ఎస్ఐ సత్తప్పనాయుడు ఉన్నారు.

కమిషనర్‌ను కలిసిన కూటమి నేతలు

బాలాజీచెరువు: మున్సిపల్ కమిషనర్(ఇన్‌ఛార్జి), హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణను శనివారం కూటమి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో 48వ డివిజన్ తెదేపా నేత కోనాల కృష్ణ, 41వ డివిజన్ భాజపా నాయకుడు గోడి వెంకట్ కమిషనర్‌ను కలిసి అభినందనలు తెలిపారు. డివిజన్లలో సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు.

అలరించిన ఇంద్రజాల ప్రదర్శన

కాకినాడ నగరం: స్థానిక అశోక్‌నగర్ ఎంఎస్ఎన్ పాఠశాలలో శనివారం నాగూర్‌వలీ ఇంద్రజాల ప్రదర్శన (మ్యాజిక్ షో)ను నిర్వహించారు. మూఢ నమ్మకాలను ఖండిస్తూ అవగాహన కల్పించారు.

టిడ్కో గృహాల నిర్మాణ ఘనత చంద్రబాబుదే

అధికారులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే కొండబాబు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: టిడ్కో గృహాల నిర్మాణం ఘనత చంద్రబాబుకే దక్కుతుందని నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. స్థానిక 12వ డివిజన్ పర్లోవపేటలోని టిడ్కో గృహాల సముదాయాన్ని శనివారం కొండబాబు పరిశీలించారు. పనులను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అసంపూర్తిగా మిగిలిన 900 ఇళ్లను త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే జనవరి నాటికి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించి, లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు. నగపాలక సంస్థ కమిషనర్ సత్యనారాయణ, అదనపు కమిషనర్ సుధాకర్, టీపీఆర్‌వో శైలజ, టిడ్కో ఎస్ఈ గంగరాజు, డీఈ సురేంద్ర, స్థానిక నాయకులు తుమ్మల రమేష్, సునీత, గంపల లక్ష్మణరావు, దిబ్బాడ పోలరాజు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: పూర్తి పారదర్శకతతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. స్థానిక జగన్నాథపురంలోని తన నివాసంలో శనివారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్లు, సీఎం సహాయ నిధి, తదితర అంశాలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు.

ఉపన్యాసంతో ఆకట్టుకున్నారు.. బహుమతులు పట్టారు

పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో ప్రిన్సిపల్ చంద్రశేఖర్, హెచ్.ఎం. సూర్యజ్యోతి

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలని కాకినాడ భాష్యం పాఠశాలల జోనల్ ఇన్‌ఛార్జి గోవిందరాజు అన్నారు. కాకినాడ శశికాంత్‌నగర్ భాష్యం పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శనివారం ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాసం(స్పీచ్) పోటీలో సిహెచ్.భ్రమరాంబిక ప్రథమ, ఎస్.ప్రహర్షిణి ద్వితీయ, కె.షాన్వి తృతీయ బహుమతులు సాధించారు. ప్రిన్సిపల్ కె.చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయురాలు వై.సూర్యజ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏఎస్‌డీ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో

పోటీలో పాల్గొన్న కళాశాల విద్యార్థినులు

విజేతలతో ప్రిన్సిపల్ మూర్తిరాజు, అధ్యాపకులు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ జగన్నాథపురంలోని అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో కళాశాల స్థాయిలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. 'కృత్రిమ మేధ(ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అంశంపై నిర్వహించిన ఉపన్యాసం పోటీలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు పాల్గొన్నారు. పి.దీవెన ప్రథమ, డి.శివదుర్గ అనూష ద్వితీయ, బి.భూలక్ష్మి తృతీయ బహుమతులు సాధించారు. ప్రిన్సిపల్ సిహెచ్ఎన్ మూర్తిరాజు, అధ్యాపకులు దుర్గాప్రసాద్, సత్య శ్రీదేవి, ధనకృష్ణారావు విజేతలకు బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు.

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కుటుంబసభ్యులు, పూర్వ విద్యార్థులు

విద్యార్థులకు మార్గదర్శి వెంకటేశ్వర్లు

గాంధీనగర్, న్యూస్‌టుడే: పాలిటెక్నిక్ విద్యార్థులకు మార్గదర్శకం చేసిన తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు సేవలు నిరుపమానమని, ఆయన ఎందరో విద్యార్థులకు గొప్ప మార్గదర్శిగా నిలిచారని పలువురు కొనియాడరు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్, సాంకేతిక విద్య జాయింట్ డైరెక్టర్‌గా పనిచేసిన వెంకటేశ్వర్లు ఇటీవల కన్నుమూశారు. ఆయన సంతాప సభ శాంతినగర్‌లోని ఆయన స్వగృహం వద్ద శనివారం నిర్వహించారు. కుటుంబ సభ్యులతో పాటు, బంధువులు, పూర్వ విద్యార్థులు, నగర ప్రముఖులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

స్వామిత్వ సర్వే పూర్తిచేయండి

కాకినాడ కలెక్టరేట్: జిల్లాలో గ్రామాల్లో చేపట్టిన స్వామిత్వ సర్వే మందకొడిగా సాగడంతో కలెక్టర్ షాన్‌మోహన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన శనివారం అధికారులతో వీసీ నిర్వహించారు. స్వామిత్వ ఆశించిన స్థాయిలో జరగకపోవడంతో ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. దీనిపై కలెక్టర్ మండలాల వారీగా సమీక్షించారు. అన్ని ప్రక్రియలను మూడు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. డీపీవో వి.రవికుమార్, అధికారులు ఎస్.మల్లిబాబు, కె.శ్రీరమణి, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

WANTED TEACHERS

Young Talented and passionate teacher's are required

Primary Teachers all Subjects

High School-Telugu

Front Office-DTP& Photoshop, Video Editing

Interview: 30-11-2025 Timing: 9 am to 5 pm

OXFORD EM SCHOOL

Sivalayam Street, Ramaraopeta,

KAKINADA. Cell: 93931 31371

CHANGE OF NAME

I, MUCHIPALLI GAYATHRI My Daughter MUCHIPALLI GAMANA SAI (New Name) Previously called TIPPABHOTLA GAMANA SAI ANASUYA (Old Name) Resident of D.No. 2-37-6, Mandavari Street, Perrajupeta, Kakinada - 533003, Now Changed My Daughter Name from TIPPABHOTLA GAMANA SAI ANASUYA (Old Name) to MUCHIPALLI GAMANA SAI (New Name) Hence forth I will be called as MUCHIPALLI GAMANA SAI (New Name) for all Purpose.

వీధుల్లో అంధకారం

స్థానిక 22వ డివిజన్, జగన్నాథపురం చిన్నమార్కెట్ వీధి, చందాలవారి వీధి, భూలోకమ్మ వీధి నెలరోజులుగా అయిదు వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో రాత్రి పూట వెలుతురు లేక ఇబ్బంది పడుతున్నామని, దొంగల భయం వెంటాడుతోందని స్థానిక 22వ డివిజన్, జగన్నాథపురానికి చెందిన ఆకేటి రాంబాబు పేర్కొన్నారు. నగరపాలక అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోయారు.

-న్యూస్‌టుడే, బాలాజీచెరువు

ప్రమాదకరంగా ఫుట్‌పాత్

కాకినాడ భాస్కర్‌నగర్ ప్రధాన రహదారి పక్కన ఫుట్‌పాత్‌పై కాలువపై స్లాబురాయి లేక ప్రమాదకరంగా ఉంది. కొంతమేర మార్గం ఆక్రమణకు గురైంది. దాంతో నడిచేందుకు వీలు లేకపోవడంతో వాహనాల మధ్య రోడ్డుపైనే ప్రమాదకరంగా నడవాల్సి వస్తోంది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని నగరవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, మసీదుసెంటర్

పేరుకుపోయిన వ్యర్థాలు

కాకినాడ దుమ్ములపేట బైపాస్ రహదారిలో హోల్‌సేల్ మార్కెట్ వద్ద వ్యర్థాలు భారీగా పేరుకుపోయాయి. చెత్తాచెదారంతోపాటు ప్లాస్టిక్ వ్యర్థాలు, శానిటరీ వ్యర్థాలు, ఎండు కొమ్మలతో రహదారి సగం వరకు మూసుకుపోయింది. దీంతో అటుగా రాకపోకలు సాగించే వారు ఇబ్బందులకు గురవుతున్నారు. దుర్వాసన వెదజల్లుతోందని సమీప ప్రాంత నివాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, భానుగుడిసెంటర్

Ashram Public School, Kakinada

(Senior Secondary School, Affiliated to CBSE, New Delhi)

File No: APS/Estt./2025-26/4 dated 29.11.2025

Wanted Staff

Ashram Pulbic School, Kakinada, invites applications from qualified, trained and experienced candidates for the following teaching positions:

- Primary English Teacher
- Secondary Social Science Teacher (Short Term)

Interested and eligible candidates may apply by sending their resume along with scanned copies of relevant certificates to ashrampublicschool@gmail.com or by submitting them in person at the school office on or before 4th December 2025.

Dt: 29-11-2025 Correspondent-cum-Chairman

కష్టజీవుల పక్షాన నిలిచిన నండూరి

నండూరి ప్రసాదరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: తెలుగు నేలపై కమ్యూనిస్టు ఉద్యమ తొలి పూర్తి కాల కార్యకర్తగా, నేతగా కష్టజీవుల పక్షాన నిలిచిన గొప్ప వ్యక్తిగా నండూరి ప్రసాదరావు సేవలు ఎనలేనివని వక్తలు పేర్కొన్నారు. నండూరి ప్రసాదరావు వర్ధంతి సందర్భంగా శనివారం సుందరయ్యభవన్‌లో సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నండూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దువ్వా శేషబాబ్జి, కె.సత్తిరాజు, కె.వీరబాబులు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనడంతో పాటు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఒక దళానికి నాయకత్వం వహించారన్నారు. రాజ్యసభ సభ్యుడిగా, శాసన మండలి సభ్యుడిగా ప్రజావాణి వినిపించారని తెలిపారు.

డిసెంబరు 3 లోగా దరఖాస్తు చేసుకోండి

కాకినాడ కలెక్టరేట్: సివిల్స్‌లో ఉచిత శిక్షణకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించిన బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు డిసెంబరు 3లోగా దరఖాస్తు చేసుకోవాలని బీసీ సంక్షేమాధికారిణి ఎం.లల్లి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ మార్కుల జాబితాలతో పాటు కుల, ఆదాయ ధ్రువపత్రాలు, ఆధార్, బ్యాంకు పాసుపుస్తకం, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో బుధవారం సాయంత్రం 5 గంటల్లోగా కాకినాడలో ప్రగతి భవన్‌లో ఉన్న బీసీ సంక్షేమాధికారి కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు. డిసెంబరు 7న స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తారని, మరిన్ని వివరాలకు 0884-2379216, 8008121321 ఫోను నంబర్లలో సంప్రదించాలని కోరారు.

బాలల్లో సృజన పెంపునకు కృషి

గాంధీనగర్, న్యూస్‌టుడే: పాఠశాల విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచేలా చూడటంతోపాటు, ఆటపాటల ద్వారా వారిలో ఉత్తేజాన్ని నింపుతూ, పోటీల ద్వారా ప్రతిభను ప్రోత్సహిస్తున్న బాలవేదిక 30 వసంతాలు పూర్తి చేసుకోవడం ఆనందంగా ఉందని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పేర్కొన్నారు. బాలవేదిక 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం పరదేశమ్మపేటలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కన్వీనర్ నోరి బలరామకృష్ణ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ టిప్స్ పుస్తకాలను పంపిణీ చేశారు. వేదిక కార్యక్రమాల్లో చురుగ్గా ఉంటున్న ఉపాధ్యాయులు మానే కృష్ణమోహన్, అశ్వినిలను సన్మానించారు. వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ఎన్.వెంకటేశ్వరరావు, పీవీ సత్యనారాయణరాజు, మహేష్, కేసరి శ్రీనివాసరావు, వెంకటరమణ, గంగారామ్, రత్నశేఖర్, టి.శ్రీనివాసు, రాజశేఖర్, చంద్రకళ పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల్లోనూ రోటరీ ప్రాజెక్టులు

రక్తదానం చేస్తున్న రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కల్యాణ చక్రవర్తి

గాంధీనగర్, న్యూస్‌టుడే: అల్లూరు జిల్లా పాడేరులోని 19 గ్రామాల్లో రోటరీ ఆధ్వర్యంలో ప్రాజెక్టుల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ వై.కల్యాణ చక్రవర్తి అన్నారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో రూ.9 కోట్ల వ్యయంతో మంచినీరు, విద్య, మరుగుదొడ్లు వంటి నిర్మాణాలను రోటరీ ఆధ్వర్యంలో చేపడతామని చెప్పారు. మహిళా సాధికారతపై కృష్ణాజిల్లా నుంచి శ్రీకాకుళం వరకూ ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని, పాఠశాల స్థాయిలో ట్రాఫిక్ నిబంధనలు, మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రతి క్లబ్‌కు 500 డాలర్ల వరకూ మ్యాచింగ్ గ్రాంట్ రూపంలో సహాయం చేసేందుకు ప్రాజెక్టుల ప్రతిపాదనను రోటరీ డిస్ట్రిక్ట్‌కు అందజేయాలని సూచించామని, ఇప్పటికే నర్సీపట్నం రోటరీ క్లబ్ ముందుకు వచ్చిందని తెలిపారు. అనంతరం ఆయన రోటరీ బ్లడ్‌బ్యాంకును సందర్శించి, క్లబ్ సభ్యులతో పాటు రక్తదానం చేశారు. పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ ఎస్వీఎస్ రావు, అసిస్టెంట్ గవర్నర్ అప్పసాని కృష్ణకుమారి, క్లబ్ కార్యదర్శి డాక్టర్ సానా ప్రవీణ్, కోశాధికారి ఉదయ్ చక్రవర్తి, మాచారెడ్డి, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న న్యాయమూర్తులు, న్యాయవాదుల క్రికెట్ టోర్నీ

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ, ఆర్ఎంసీ మైదానంలో కాకినాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న న్యాయమూర్తులు, న్యాయవాదుల క్రికెట్ టోర్నమెంట్‌లో రెండో రోజు శనివారం 5 మ్యాచ్‌లు జరిగాయని బార్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు ఏలూరి సుబ్రహ్మణ్యం, చక్కపల్లి వీరభద్రరావు(చంటి) తెలిపారు. కాకినాడ మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి జి.ఆనంది, ఇతర న్యాయమూర్తులు హాజరై తిలకించారు. మూడో అదనపు సీనియర్ సివిల్ జడ్జి మోతీలాల్ 68 పరుగులతో సత్తా చాటారు. ఆదివారంతో ఈ పోటీలు ముగియనున్నాయి.

పటిష్ఠంగా సీనియర్ సిటిజన్స్ చట్టం అమలు

అధికారులతో సమీక్షిస్తున్న ఆర్డీవో మల్లిబాబు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్స్ సంరక్షణ, సంక్షేమ చట్టంను పటిష్ఠంగా అమలు చేయాలని ఈ చట్టం ట్రైబ్యునల్ అధీకృత అధికారి, ఆర్డీవో ఎస్.మల్లిబాబు సూచించారు. శనివారం ఆయన కాకినాడ డివిజన్‌లో నమోదైన కేసులపై ట్రైబ్యునల్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. డివిజన్‌లో ఇప్పటికి 90 కేసులు పరిష్కరించామని, మిగతా 30 కేసుల్లో బాధితులకు న్యాయం చేయాలని ఆయన ఆదేశించారు. తల్లిదండ్రుల సంక్షేమం, సంరక్షణ చూడని పిల్లలకు వారి ఆర్థిక స్థితి ఆధారంగా నెలకు రూ.10 వేల వరకు తల్లిదండ్రులకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆయన రెండు కేసులకు సంబంధించి తల్లితండ్రులు, పిల్లలతో విచారణ నిర్వహించారు. ట్రైబ్యునల్ కన్వీనర్, దివ్యాంగుల శాఖ ఏడీ ఏవై శ్రీనివాస్, కౌన్సిలర్, విశ్రాంత తహసీల్దారు కొరుప్రోలు గౌరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఎస్‌జీఎఫ్ జిమ్నాస్టిక్స్ పోటీలు

విజేతలతో ముఖ్యఅతిథులు

మసీదు సెంటర్ (కాకినాడ): జిల్లా పాఠశాల సమాఖ్య(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర జిల్లాల జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్-2025 పోటీలు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థలో రెండో రోజు శనివారం ఉత్సాహంగా జరిగాయి. అండర్-14, 17, 19 విభాగాల్లో బాలబాలికలకు ఈ పోటీలు నిర్వహించారు. ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు పి.సుధారాణి, కె.శ్రీనివాసరావు పర్యవేక్షించారు. అండర్-17 రిథమిక్ బాలబాలికలకు విజేతలకు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ట్రైబల్ స్పోర్ట్స్ అథారిటీ కేవీ రమణ పతకాలు అందజేశారు. ఆదివారంతో పోటీలు ముగియనున్నాయి.

మహిళ మృతిపై కేసు నమోదు

మసీదుసెంటర్: జీజీహెచ్ చికిత్స పొందుతూ మహిళ మృతిచెందిన ఘటనపై కాకినాడ ఒకటో పట్టణ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. కాకినాడ బుడంపేటకి చెందిన డి.రాఘవ(53) ఈనెల 26న స్థానిక సంతచెరువు వద్ద సుబ్రహ్మణేశ్వర స్వామి గుడిలో భోజనం చేస్తుండగా బల్ల కాలుపై పడింది. గాయమవడంతో స్థానికంగా వైద్యుడి వద్దకు వెళ్లి ప్రథమచికిత్స చేయించుకుని మందులు తీసుకుని ఇంటికి వెళ్లారు. ఈనెల 28న ఇంటి వద్ద సంబంధిత మాత్రలు అధిక సంఖ్యలో వేసుకున్నారు. అస్వస్థతకు గురవడంతో జీజీహెచ్‌లో చేర్చగా, చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆమె బంధువు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

AKSHARA SCHOOL

(Sponsored by Nagarjuna Educational Trust)

16-22-7/2, PALLAMRAJU NAGAR, KAKINADA - 533003

Affiliated to C.B.S.E., Aff No: 130123

ADMISSIONS ARE OPEN FOR NURSERY TO CLASS IX & CLASS XI 2026 - 2027

The Best CBSE School in Kakinada

Town Toppers in Grade x

Salient Features

- Holistic education fostering academic and personal growth.
- Experienced and caring faculty
- Safe and nurturing environment for young learners.
- Focus on values, creativity, and foundational skills.
- Sprawling lush green, pollution free environment.
- Innovation Lab to develop the creative innovators of tomorrow.
- Magnificent Play Ground
- Spacious and Organised A/C Library
- Recreational Sports Activities

Registration Forms are available at the School Office from 01.12.2025

Visit between 8:30 a.m - 4:30 p.m

Hurry up! we have limited Seats

Admissions on First Come First Serve Basis

For more information, please contact:

77940 77897, 0884-2365053, aksharaschool1990@gmail.com

Secure a bright start for your child's future at Akshara School ! Admissions are open - Enroll today!

అమృతమూర్తికి అశ్రునివాళి

కీ॥శే॥ దంగేటి వెంకటసుబ్బారావు గారు

రిటైర్డ్ తహసీల్దార్

జననం: 10-05-1933 మరణం: 20-11-2025

సౌమ్యులు, నిరాడంబరులు, నిత్యకృషీవలుడు, తహసీల్దార్‌గా నిస్వార్థమైన సేవలందించటంతోపాటు, కష్టంలో ఉన్నవారికి అండగా నిలిచే మహనీయులు, మీరు లేరన్న నిజం నమ్మలేకున్నాము.

మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ..

అల్లుడు: గడ్డం పార్థసారథి కుమార్తె: గడ్డం సుబ్బలక్ష్మి

మనుమరాలు: గడ్డం వెంకట మాధవి

మరియు దంగేటి కుటుంబసభ్యులు

పెద్దకార్యము: ది.30-11-2025 కాకినాడలో (2-46-26/1, శ్రీవిద్య కాలనీ, గుడారిగుంట) వారి స్వగృహమునందు జరుపబడును. సెల్: 96525 41123.

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ప్రతిభాభారతి

గిరిజన ఆశ్రమ పాఠశాలలో జేడీ తనిఖీ

సామర్లకోట: సామర్లకోట ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఆ శాఖ జేడీ ప్రతిభాభారతి తనిఖీ చేశారు. శనివారం సామర్లకోట వచ్చిన ఆమె ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల వసతి, తరగతి గదులు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు చెప్పమన్నారు. అనంతరం వారితో కలిసి భోజనం చేశారు. హెచ్‌ఎం దేవానంద్, వార్డెన్ రాకేష్ పాల్గొన్నారు.

వృత్తివిద్యా కోర్సులతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

సర్పవరం: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకోసం కూటమి సర్కారు వివిధ రకాల వృత్తి విద్యాకోర్సులు నిర్వహిస్తోంది. వాటి ద్వారా భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని డీఈవో రమేష్ తెలిపారు. రమణయ్యపేట ఏపీఎస్పీ జడ్పీ ఉన్నత పాఠశాల ప్లస్‌లో శనివారం 8, 9, 10 తరగతులు, ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు ఏర్పాటు చేసిన ఆహారోత్సవాన్ని డీఈవో పరిశీలించారు.

ఆహార ప్రదర్శనను పరిశీలిస్తున్న డీఈవో రమేష్

WANTED TEACHERS
Young Talented and passionate teacher's are required
Primary Teachers all Subjects
High School-Telugu
Front Office-DTP& Photoshop, Video Editing
Interview: 30-11-2025 Timing: 9 am to 5 pm
OXFORD EM SCHOOL
Sivalayam Street, Ramaraopeta,
KAKINADA. Cell: 93931 31371

విజేతలకు అభినందన

పిఠాపురం: పిఠాపురంలోని గురుకుల పాఠశాల విద్యార్థినులు కరాటేలో సత్తా చాటారని ప్రిన్సిపల్ సుజాత శనివారం తెలిపారు. ఈ నెల 14న అమలాపురంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో పాఠశాల నుంచి 19 మంది పాల్గొన్నారన్నారు. 8 మంది బంగారు, 11 మంది రజత పతకాలు దక్కించుకున్నారన్నారు. వారిలో దుర్గాశ్రీవాణి, బి.సాయి, సుప్రజ, సత్యసులోచన ఉన్నారన్నారు.

గురువులకు సూచన

కరప: విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ సూచించారు. నడకుదురులోని ప్రాథమిక పాఠశాలలో శనివారం ఆయన ఎంఈవో బులికృష్ణవేణితో కలిసి విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో చిన్నారుల విద్యా సామర్థ్యాలు పరిశీలించారు. హెచ్‌ఎం వెంకటరమణ, రాంబాబు, విజయలక్ష్మి, నాగలక్ష్మికుమారి పాల్గొన్నారు.

దంతాల రక్షణ

పిఠాపురం: చిన్నప్పట్నుంచే ప్రతిఒక్కరూ దంత సంరక్షణపై దృష్టి సారించాలని ఎన్‌ఈవో డైరెక్టర్ డా. బుర్రా దివ్యరాజ్ తెలిపారు. శనివారం పిఠాపురంలో [illegible] ఆసుపత్రి సహకారంతో రెండోరోజు ఉచిత దంత వైద్య శిబిరం జరిగింది. విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ రామారావు, జిల్లా చైర్మన్ తరుణ్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

కరెన్సీ శిక్షణ

గొల్లప్రోలు: గొల్లప్రోలులోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో 65 దేశాల కరెన్సీ, 50 దేశాల పోస్టల్ స్టాంపుల ప్రదర్శన శనివారం ఏర్పాటు చేశారు. పిఠాపురానికి చెందిన ఏఎం చంద్రశేఖర్ 20 ఏళ్లుగా సేకరించిన నాణేలు, కరెన్సీ నోట్లు, స్టాంపుల గురించి విద్యార్థులకు వివరించారు. హెచ్‌ఎం సూర్యప్రకాశరెడ్డి, ఉపాధ్యాయులు యామినిప్రసాద్, సబిత, భారతి పాల్గొన్నారు.

కర్షకుల ఆక్రందన

గొల్లప్రోలు: గొల్లప్రోలు రైల్వేస్టేషన్ సమీపంలో అదనపు రైలు పట్టాలు ఏర్పాటు పనులకోసం ఏలేరు కాలువలో రెండు సిమెంటు తూరలు వేసి గ్రావెల్‌తో అడ్డుకట్ట ఏర్పాటుతో పంట పొలాలకు సాగునీరు సరఫరా కాదని, ముంపు ఏర్పడుతుందని రైతులు శనివారం నిరసన తెలిపారు. ఏఈ పద్మజ, సిబ్బంది వచ్చి పరిశీలించారు. శ్రీనివాస్, తాతాజీ, రైతులు పాల్గొన్నారు.

హైవేల వెంట.. ఆక్రమణల తంటా..

దుకాణాల ఏర్పాటు..

కాకినాడ గ్రామీణ నియోజకవర్గం పరిధిలోని కరప, కాకినాడ గ్రామీణ మండలాల పరిధిలోని జాతీయ రహదారుల పక్కన స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, రాజకీయ నాయకుల ఒత్తిడి కారణంగా కొందరు పక్కా నిర్మాణాలు ఏర్పాటు చేసుకుని దర్జాగా వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఆక్రమణలతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

– న్యూస్‌టుడే, సర్పవరం

రమణయ్యపేటలో ఇలా..

ప్రమాదాలతో చేటు..

జాతీయ రహదారులు వెంట ఉన్న మార్జిన్‌లు అన్యాక్రాంతానికి గురికావడంతో చోదకులు అవసరమైన సమయాల్లో తమ వాహనాలు నిలుపుకొనేందుకు స్థలం లేక రోడ్డుమీదే నిలపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనదారులు రోడ్డుపైనే నిల్చుని ఆయా దుకాణాలు వస్తుసామగ్రి కొనుక్కునే క్రమంలో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. తిమ్మాపురం, రమణయ్యపేట, తూరంగి, నడకుదురు, కరప, వేళంగి తదితర గ్రామాల్లో ఎక్కువగా ఆక్రమణలు ఉన్నాయి. రాజకీయ ఒత్తిడి కారణంగా వాటిని తొలగించకపోవడంతో పక్కా నిర్మాణాలు వెలుస్తున్నాయి.

తిమ్మాపురంలో దారి పక్కన ఆక్రమించి వ్యాపారాలు

సమస్యను పరిష్కరిస్తాం..

రహదారుల వెంట ఆక్రమణలతో ఇబ్బందే. క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తాం. సమస్యను ఉన్నతాధికారులకు వివరించి.. వారి ఆదేశాలతో తగిన చర్యలు తీసుకుంటాం.

- లక్ష్మీప్రసన్న, ఆర్అండ్‌బీ ఏఈ

ప్రకటన

మా క్లయింట్లు P.అప్పలనర్సమ్మ, P.లక్ష్మీపతి మరియు లోకేశ్వరి గార్ల తరపున యావన్మందికి ఇందుమూలంగా తెలియజేయునది, మా క్లయింట్లుకు సర్వే నెంబరు 186లో య. 0.50 సెంట్లు భూమికి సంబంధించి L.P. నెం. 579/86లో రమణయ్యపేట పంచాయతీ ఏరియాలో ఉన్న ప్లాట్లు 1, 2, 3, 4 మరియు క్రాసు బిట్టు P.అప్పలనర్సమ్మ గారిది మరియు ప్లాట్లు 5,6,7 P.లక్ష్మీపతి మరియు ప్లాటు నెంబర్ 8 లోకేశ్వరి గారిది అయి ఉన్నది. సదరు స్థలములు అసలు విషయము కప్పిపుచ్చి కట్టా వెంకటరమణ వగైరాలు కొంత మంది కబ్జాదారులు లావాదేవీలు జరుపుటకు ప్రయత్నము చేయుచున్నారు. కావున యావన్మందికి తెలియజేయునది, సదరు స్థలములపై ఎవరైనా [illegible]

T.P.R.చంద్రశేఖర్, అడ్వకేట్
డోర్ నెం. 33-8-15, రాజావీధి,
పట్నాల బిల్డింగ్ సెంటర్
కాకినాడ, సెల్: 94403 37629

గేటుకు తాళంతో ఇక్కట్లు

పిఠాపురం: పిఠాపురం పురపాలికలో ఓ ఉద్యోగి చర్యలు ఇబ్బందికరంగా ఉంటున్నాయని గత కౌన్సిల్ సమావేశంలో సభ్యులు ప్రస్తావించగా.. కమిషనర్ రాజు హెచ్చరిస్తానని సమాధానమిచ్చారు. నేటికీ ఆ ఉద్యోగిలో మార్పు రాలేదని, కొన్నాళ్లుగా చెరుకుల కాలువవైపు మున్సిపల్ కార్యాలయ గేటుకు తాళాలు వేస్తున్నారని కౌన్సిలర్ అల్లవరపు నగేష్ శనివారం సమావేశంలో ప్రస్తావించడంతో తాళం తీశారు. చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు కోరారు.

కాలువపై వంతెన నిర్మాణం

తాళ్లరేవు: పటవల పరిధిలోని ఆత్రేయ గోదావరి చెంతన దొర్లకాలువపై వంతెన నిర్మాణానికి స్థలాన్ని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మణరావు, పటవల నీటిసంఘం అధ్యక్షుడు కాశీఈశ్వరుడు శనివారం పరిశీలించారు.

సుబ్రహ్మణ్యేశ్వరుడికి నెమలి వాహన సేవ

గొల్లప్రోలు: మల్లవరంలో నెమలి వాహనంపై శ్రీవల్లీ దేవసేనాసమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని శనివారం ఊరేగించారు. భక్తులు ఎండ్ల బండిని లాగుతూ ఊరేగింపు నిర్వహించారు. కల్యాణోత్సవాల్లో భాగంగా స్వామివారికి క్షీరాభిషేకం, అమ్మవారికి సహస్ర కుంకుమార్చన జరిపారు.

నెమలి వాహనంపై ఊరేగింపు

శృంగార వల్లభుడి సన్నిధిలో..

పెద్దాపురం: పెద్దాపురం మండలం తిరుపతి శ్రీశృంగార వల్లభస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీబీ విజయశంకర్ కుటుంబ సభ్యులతో వచ్చి దర్శించుకున్నారు. ఈవో శ్రీనివాసరావు, సర్పంచి కృష్ణమూర్తి, నారాయణాచార్యులు, పురుషోత్తమాచార్యులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో సంపర వేంకటేశ్వరస్వామి

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

పెదపూడి: సంపర వేంకటేశ్వరస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమపూజలు జరిపించామని అర్చకులు హనుమంతరావు తెలిపారు.

పెనుమర్తిలో ఎన్‌ఎస్‌ఎస్ సేవలు

సర్పవరం: కాకినాడ గ్రామీణం పెనుమర్తిలో అక్కూ కాకినాడ ఎంఎస్ఎన్ పీజీ క్యాంపస్ ఎన్ఎస్ఎస్ యూనిట్-1 అధికారిణి మాగంటి శ్రీదేవి ఆధ్వర్యంలో శనివారం గ్రామస్థులకు మెడికవర్ హాస్పిటల్ వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారిగా భానూజీ

పెదపూడి: పెదపూడి మండల జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారిగా భానూజీ నియమితులైనట్లు ఎంపీడీవో నరేంద్రరెడ్డి శనివారం తెలిపారు.

దోమాడ క్షేత్ర సహాయకుడిపై వేటు

పెదపూడి: దోమాడ ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుడు మోహనకుమార్‌ను సస్పెండ్ చేస్తూ జారీచేసిన ఉత్తర్వులు శనివారం అందాయని ఏపీవో సత్యనారాయణ తెలిపారు. ఉపాధి హామీ పథకంలో పనిచేయని వారికి మస్తర్లు వేసినట్లు గ్రామంలో 16 మంది ఆయనపై ఫిర్యాదు చేశారని వివరించారు.

పురపాలిక డీఈఈకి సత్కారం

పెద్దాపురం: పెద్దాపురం పురపాలికలో డీఈఈగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన డీఎస్ ప్రకాశరావును శనివారం సత్కరించారు. పురపాలిక అధ్యక్షురాలు తులసీమంగతాయారు, ఉపాధ్యక్షులు సాయి ప్రసాద్, మాజీ అధ్యక్షుడు రాజాసూరిబాబురాజు, కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No.16/2024 O.S.No.71/2019
Between:
Puvvula Ravindranath Tagore ...DHr
And
Chada Sarvani ...JDr
సదరు పై నెంబరు అమలు గ్రంథమున ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు ఆస్తికి మహారాజశ్రీ పై కోర్టు వారి యెదుట ది. 5-12-2025 ఉదయం 10:30 ని॥లకు వేలంపాట నిర్వహించబడును. [illegible]
షెడ్యూలు:
East Godavari District, Thondangi Mandal, Tuni Sub-Registry, Thondangi Grama Panchayat, Thondangi Village, Zeriot Dry, S.No.504/2A, an extent of ac.1=00 cents = 4840 sq. yds in a full extent of ac.19-10 cents being bounded by: East: Chada Gayathri garl land; West: Thota Varahalu and Namala Sathiraju land; South: Chada Pawar Land; North: others land. With all easementary rights etc..
DHR Value: Rs.26,18,183/-
JDr Value: Not Shown
Market Value: Rs.96,96,000/-
N.S.R.N.Chowdary, M.A., B.L.
Advocate, #10-7-34, Dhanyam Raju Apartments
Ramaraopeta, Kakinada-533001
పిఠాపురం, ది. 26-11-2025 Cell: 98482 22565

రైతన్నల సంక్షేమానికి ప్రాధాన్యం

కరప: వ్యవసాయ అనుబంధ రంగాల రైతన్నల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం కల్పించి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. యండమూరులో శనివారం ఆయన రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా రైతుల ఇళ్లకు వెళ్లి సంక్షేమ పథకాలు వివరించారు. మాజీ మంత్రి చిక్కాల, సర్పంచి శ్రీనివాసరావు, శ్రీనివాసబాబా, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ● **పెదపూడి:** అనపర్తి నియోజకవర్గ తెదేపా యువనేత మనోజ్‌రెడ్డి పెదపూడిలో మాట్లాడారు. నేతలు సూర్యకుమారి, గంగాధరచౌదరి, అమ్మన్నచౌదరి, వాసు, కాశీ, ఏవో సత్యప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ● **సర్పవరం:** భాజపా జిల్లా మాజీ అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్ తమ్మవరంలో కూటమి నాయకులతో కలిసి రైతులకు పథకాలు వివరించారు.

యండమూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నానాజీ

బయటపడిన అక్రమాలు.. కౌన్సిలర్లలో విభేదాలు

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం పురపాలిక కౌన్సిల్ సమావేశం ఛైర్‌పర్సన్ సూర్యావతి అధ్యక్షతన శనివారం జరిగింది. 14వ ఆర్థిక సంఘ నిధుల్లో అవకతవకల అంశంపై వైకాపా-తెదేపా కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. తమ వల్లే ఆ అంశం బయటికొచ్చిందని వైకాపా కౌన్సిలర్ లలిత, తెదేపా కౌన్సిలర్లు అల్లవరపు నగేష్, బంగారుబాబు, రాయుడు శ్రీనుబాబు పరస్పరం వాదించారు. అక్రమాలు బయట పెట్టాలని కమిషనర్‌ను నిలదీశారు. పట్టణంలో 206 డబుల్ అనెస్‌మెంట్లు తొలగింపు అంశం వాయిదా వేయాలని కౌన్సిలర్ వెంకటేశ్వరరావు కోరగా, తెదేపా కౌన్సిలర్లు అడ్డుకున్నారు. పలు సమస్యలపై కౌన్సిలర్ పావని, వైస్ ఛైర్‌పర్సన్ జ్యోతి, అన్నపూర్ణ ప్రశ్నించారు. పురపాలిక మేనేజర్ హరిమోహన్ తమ మధ్య గొడవలు పెడుతున్నారని కౌన్సిలర్లు మండిపడ్డారు. తక్షణం ఆయన్ను ప్రభుత్వానికి సరెండర్ చేయాలని ఛైర్‌పర్సన్‌కు వినతిపత్రం ఇచ్చారు.

వినతి పత్రం ఇస్తున్న కౌన్సిలర్లు

సంరక్షించాల్సిన అధికారులే చెట్టు నరికేస్తారా..!

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: మొక్కలు పెంచాలని ప్రచారం సాగించే అధికారులే తహసీల్దార్ కార్యాలయం వద్ద చెట్టును నరికేయడం సమంజసమా అంటూ 10వ వార్డు కౌన్సిలర్ దుర్గానందరావు ప్రశ్నించారు. గొల్లప్రోలు నగర పంచాయతీ సమావేశం ఛైర్‌పర్సన్ మంగతాయారు అధ్యక్షతన శనివారం జరిగింది. రాజుచెరువు పడమరవైపున్న స్థలాన్ని రజక సేవా సంఘానికి కేటాయించాలని కౌన్సిలర్లు చర్చించారు. కౌన్సిలర్లు సుబ్బారావు, భవానీ పలు అంశాలపై చర్చించారు. కమిషనర్ శ్రీనివాసులు, టీపీవో నీలిమాదీప్తి, వైస్ ఛైర్మన్లు అలేఖ్యరాణి, నాగేశ్వరరావు, మేనేజరు నవీన్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

గొల్లప్రోలు నగర పంచాయతీ సమావేశంలో అధికారులను ప్రశ్నిస్తున్న కౌన్సిలర్లు

మొక్కుబడిగా మండల సమావేశం

సామర్లకోట గ్రామీణం: సామర్లకోటలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మండల పరిషత్ బడ్జెట్ సమావేశం ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు అధ్యక్షతన నిర్వహించగా మొక్కుబడిగా సాగింది. 2025-26 సంవత్సరాల బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా చర్చ లేకుండానే సభ్యులు ఆమోదించారు. ఎంపీడీవో హిమమహేశ్వరి, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

కోరం లేక వాయిదా..

సామర్లకోట: సామర్లకోట పురపాలిక కౌన్సిల్ సాధారణ సమావేశం కౌన్సిల్ సభ్యుల కోరం లేక వాయిదాపడింది. శనివారం కమిషనర్ శ్రీవిద్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ అధ్యక్షత వహించారు. ఛైర్‌పర్సన్‌తో సహా 29 మంది సభ్యులు హాజరు కావాల్సిఉంది. కేవలం ముగ్గురు సభ్యులు, ఛైర్‌పర్సన్ మాత్రమే రావడంతో వాయిదావేశారు.

Ashram Public School, Kakinada
(Senior Secondary School, Affiliated to CBSE, New Delhi)
File No: APS/Estt./2025-26/4 dated 29.11.2025
Wanted Staff
Ashram Pulbic School, Kakinada, invites applications from qualified, trained and experienced candidates for the following teaching positions:
• Primary English Teacher
• Secondary Social Science Teacher (Short Term)
Interested and eligible candidates may apply by sending their resume along with scanned copies of relevant certificates to ashrampublicschool@gmail.com or by submitting them in person at the school office on or before 4th December 2025.
Dt: 29-11-2025 Correspondent-cum-Chairman

భూములు కాపాడాలని వినతి

తాళ్లరేవు: పటవల పంచాయతీ పరిధిలో 2.29 ఎకరాల్లోని అసైన్ట్ భూముల్లో కొంతమంది ఇష్టానుసారంగా ట్రాక్టర్లతో మట్టి తరలిస్తున్నారని, ఆ భూములను కాపాడాలని పలువురు శనివారం ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నేత ఈశ్వరరావు ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

వైద్యులను నియమిస్తాం: డీసీహెచ్‌ఎస్

తాళ్లరేవు: మెరుగైన చికిత్సలకు వైద్యులను నియమిస్తామని డీసీహెచ్‌ఎస్ ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. తాళ్లరేవు సీహెచ్‌సీని శనివారం ఆయన తనిఖీ చేశారు.

పాస్టర్ మృతికి సంతాపం

కొత్తపల్లి: యు.కొత్తపల్లి మండలం అమినాబాదుకు చెందిన పాస్టర్ జాషువా కన్నయ్య శనివారం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వర్మ సంతాపం తెలిపారు.

తాటాకిల్లు దగ్ధం

పెద్దాపురం: పెద్దాపురంలోని బంగారమ్మగుడి వద్ద శనివారం విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్‌తో తులసీ సత్యనారాయణకు చెందిన తాటాకిల్లు సామగ్రితోసహా దగ్ధమై రూ.3 లక్షలు ఆస్తి నష్టం జరిగిందని అగ్నిమాపకాధికారి శ్రీహరి జగన్నాథం తెలిపారు.

మహారాజశ్రీ కాకినాడ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP No.104/2023 OS No.504/2022
Between:
Padaala Krishna Reddy ... D.Hr.
And
Bocha Srinu & Others ...J.Dr's
సదరు పై నెంబరు అమలు గ్రంథమున ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు ఆస్తికి మహారాజశ్రీ పై కోర్టు వారి యెదుట ది. 10-12-2025 ఉదయం 10.30 ని॥లకు వేలంపాట నిర్వహించబడును. కావున సదరు వేలంపాటనందు లోకులు ఎవరైననూ పాల్గొనవచ్చును. ఇతర వివరములకు కాకినాడ కోర్టు నాజరు గారి ఆఫీసునందు గాని ఈ క్రింది ఉదహరించిన D.Hr వకీలు గారి ఆఫీసునందు సంప్రదించవచ్చును.
PETITION SCHEDULE FILED BY THE PETITIONER
East Godavari District, Samalkota Mandal, Samalkota Sub-Registry, Samalkota Municipality, Veerghavapuram Village, Bhimavaram Sivaru, Municipal D.No.11-6-3, Madras Terrace Daba House and tiled House, with an extent of 61 Sq.Yds being bounded by: East: 31 Feet 9 Inches site belongs to Ch.Nookalamma; West: 31 Feet 9 Inches wall belongs to Kotal Venkata Ramana; South: 17 Feet 9 Inches Road; North: 16 Feet 6 Inches house belongs to Marri Ramu. With all easementary rights etc.,
DHR Value: Rs.5,00,000/-
Amin Value: Rs.25,00,000/-
JDR Value: Not Given
N.S.R.N.Chowdary, M.A., B.L.
Advocate, #10-7-34, Dhanyam Raju Apartments
కాకినాడ, Ramaraopeta, Kakinada-533001
ది. 26-11-2025. Cell: 98482 22565

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి క్షేత్ర పర్యటనలు

పెద్దాపురం: కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేస్తున్నట్లు ఏఐసీసీ రాష్ట్ర పరిశీలకుడు అలీ మేది అన్నారు. శనివారం పెద్దాపురంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి కార్యకర్తలను కలుసుకుంటున్నామన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందం, నియోజకవర్గ కన్వీనర్ మలకల సూర్యారావు, పట్టణ అధ్యక్షుడు తోట కరుణాకర్(సోనీ) తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీసీ రాష్ట్ర పరిశీలకుడు అలీ మేది

స్వామిత్వ సర్వే పూర్తిచేయండి

కాకినాడ కలెక్టరేట్: జిల్లాలో గ్రామాల్లో చేపట్టిన స్వామిత్వ సర్వే మందకొడిగా సాగడంతో కలెక్టర్ షాన్‌మోహన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన శనివారం తన విడిది కార్యాలయం నుంచి తహసీల్దార్లు, సర్వేయర్లు, పంచాయతీ అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామాల్లో ప్రజల ఆస్తులకు కొలతలు వేసి, ధ్రువపత్రాలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం తలపెట్టి స్వామిత్వ కార్యక్రమంలో ఆశించిన స్థాయిలో జరగకపోవడంతో ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. దీనిపై కలెక్టర్ మండలాల వారీగా సమీక్షించారు. అన్ని ప్రక్రియలను మూడు రోజుల్లో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

పన్నులు సకాలంలో చెల్లించండి

గొల్లప్రోలు: గ్రామాల్లో నూరు శాతం ఇంటి పన్నుల వసూలుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సలాట్ రాజు తెలిపారు. వన్నెపూడిలో డిప్యూటీ ఎంపీడీవో కుమార్, పంచాయతీ సిబ్బందితో కలిసి శనివారం ఇంటింటా పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. గృహ యజమానులకు నోటీసులు అందజేశారు. అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు.

సహజ యోగాతో ఆరోగ్యం మెరుగు

గొల్లప్రోలు: శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు సహజ యోగా ఉపకరిస్తుందని ఆదర్శ్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ బుర్రా అఖిలేష్ అన్నారు. చేబ్రోలులోని ఆదర్శ్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. సభ్యులు సుభాష్‌చంద్ర, మురళి, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

AKSHARA SCHOOL
(Sponsored by Nagarjuna Educational Trust)
16-22-7/2, PALLAMRAJU NAGAR, KAKINADA - 533003
Affiliated to C.B.S.E., Aff No: 130123
ADMISSIONS ARE OPEN FOR NURSERY TO CLASS IX & CLASS XI 2026 - 2027
The Best CBSE School in Kakinada
Town Toppers in Grade x
Salient Features
• Holistic education fostering academic and personal growth.
• Experienced and caring faculty
• Safe and nurturing environment for young learners.
• Focus on values, creativity, and foundational skills.
• Sprawling lush green, pollution free environment.
• Innovation Lab to develop the creative innovators of tomorrow.
• Magnificent Play Ground
• Spacious and Organised A/C Library
• Recreational Sports Activities
Registration Forms are available at the School Office from 01.12.2025
Visit between 8:30 a.m - 4:30 p.m
Hurry up! we have limited Seats
Admissions on First Come First Serve Basis

For more information, please contact:
77940 77897, 0884-2365053, aksharaschool1990@gmail.com
Secure a bright start for your child's future at Akshara School ! Admissions are open - Enroll today!

ఆదుకునే అన్నలు సేవాతోవ ఆకలితీర్చే అమ్మలు

కాకినాడ అర్బన్ 50వ డివిజన్‌కు చెందిన పిల్లి నాగేశ్వరరావు ఐటీఐ చదివి ప్లంబింగ్ పనులు చేస్తుంటారు. తన వద్ద పనిచేసే పది మందితో సామాజిక మాధ్యమం వేదికగా 2020లో 'మీకోసం ఆర్గనైజేషన్' పేరున స్వచ్ఛంద సంస్థను స్థాపించారు. రోజువారీ కూలీలు, నిరుద్యోగులతో కలిసి 60 మంది సభ్యులతో ప్రస్తుతం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తాము సంపాదించిన దాంట్లో నెలకు కొంత మొత్తం దాచి.. నిరుపేదలు, వృద్ధులు, దివ్యాంగులకు సాయంగా నిలుస్తున్నారు. అత్యవసర పరిసితుల్లో ఉన్న వారికి రక్తదానం చేస్తూ కాలనీలో మరిందరు ముందుకొచ్చేలా అవగాహన కల్పిస్తున్నారు. అనారోగ్యంతో బాధపడే వారిని కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చేర్చి.. చికిత్స అనంతరం వారికి నిత్యావసరాలు అందించి అండగా నిలుస్తున్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులకు నెలకోసారి నిత్యావసరాలు ఇస్తున్నామని చెబుతున్నారు. - న్యూస్‌టుడే, రమణయ్యపేట

రమణయ్యపేటలో నిత్యావసరాలు పంచుతున్న నాగేశ్వరరావు

– న్యూస్‌టుడే, సర్పవరం

కాకినాడకు చెందిన మహిళలు సామాజిక మాధ్యమాల వేదికగా 8 ఏళ్లుగా ఫ్రెండ్స్ హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ పేరుతో సేవలందిస్తున్నారు. అధ్యక్షురాలిగా పున్నమరాజు రాజేశ్వరి, ఉపాధ్యక్షురాలిగా మల్లీశ్వరి, కార్యదర్శిగా సీహెచ్ నీలిమ తదితరుల నేతృత్వంలోని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కుటుంబ ఖర్చులుపోను పొదుపుచేసిన మొత్తం, దాతల సహకారంతో పేదలను ఆదుకుంటున్నారు. వీరి సేవలు నచ్చి స్నేహితులు, బంధువులు, కాకినాడతోపాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాలు, అమెరికా వంటి విదేశాల్లో స్థిరపడినవారు కలిపి 80 మంది సభ్యులయ్యారు.

✦ అనాథ, వృద్ధాశ్రమాలు, నిరుపేద కుటుంబాలకు అవసరమైన ఆహారం, బియ్యం, వస్త్రాలు అందిస్తున్నారు. ఇప్పటివరకు దివ్యాంగులకు 12 ట్రైసైకిళ్లు, 9 వీల్ ఛైర్లు, 15 ఉపకరణాలు అందించారు. నిరుపేదల జీవనోపాధికి 16 కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. అయిదేళ్లుగా నిత్యాన్నదానం ప్రారంభించి ప్యాకెట్లుగా చేసి సర్పవరం, రమణయ్యపేట తదితర ప్రాంతాల్లో పేదలకు పంచుతున్నారు. అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా స్థిరపడిన కాకినాడకు చెందిన పండూరు వేణుగోపాల్, సాయిసౌజన్య, వీరి సేవలకు నెలకు రూ.18 వేలు పంపుతున్నారు.

సర్పవరంలో పేదలకు భోజనం ప్యాకెట్ల పంపిణీ

అమృతమూర్తికి అశ్రునివాళి

కీ॥శే॥ దంగేటి వెంకటసుబ్బారావు గారు
రిటైర్డ్ తహసీల్దార్
జననం: 10-05-1933 మరణం: 20-11-2025
సౌమ్యులు, నిరాడంబరులు, నిత్యకృషీవలుడు, తహసీల్దార్‌గా నిస్వార్థమైన సేవలందించటంతోపాటు, కష్టంలో ఉన్నవారికి అండగా నిలిచే మహనీయులు, మీరు లేరన్న నిజం నమ్మలేకున్నాము.
మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ..
అల్లుడు: గెద్దం పార్థసారథి కుమార్తె: గెద్దం సుబ్బలక్ష్మి
మనుమరాలు: గెద్దం వెంకట మాధవి
మరియు దంగేటి కుటుంబసభ్యులు
పెద్దకార్యము: ది.30-11-2025 కాకినాడలో (2-46-26/1, శ్రీవిద్య కాలనీ, గుడారిగుంట) వారి స్వగృహమునందు జరుపబడును. సెల్: 96525 41123.



ఫోన్ కాల్ దూరంలో గ్యాస్ బండ

ఇటీవల హిందుస్థాన్ పెట్రోలియమ్ (హెచ్‌పీ) సంస్థ వినియోగదారులు సులువుగా గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకునేందుకు ప్రత్యేకంగా ఓ ఫోన్ నంబరును అందుబాటులోకి తెచ్చింది. హెచ్‌పీ డీలర్ వద్ద సదరు వినియోగదారుడి పేరున నమోదు అయిన ఫోన్ నుంచి మాత్రమే 94936 02222 నంబరుకు ఫోన్ కాల్ చేస్తే సరి. క్షణాల్లో గ్యాస్ బుకింగ్ ప్రక్రియ పూర్తవుతుంది. ఫోన్ నంబరు సదరు గ్యాస్ కనెక్షన్‌తో లింక్ కాకపోతే ఈ సేవలు పొందలేరు. వినియోగదారుల్లో అవగాహన కలిగించేందుకు సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. దీంతో అనేక మంది ఈ ఐచ్ఛికాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని ఏజెన్సీల నిర్వాహకులు చెబుతున్నారు. **- న్యూస్‌టుడే, తుని**

తుని

• తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

పరిశీలకుల నియామకం

రౌతులపూడి: గ్రామస్థాయిలో రానున్న రెండు నెలల్లో 'ఉపాధి' సామాజిక తనిఖీల ప్రజావేదికలకు ఉన్నతాధికారులు పరిశీలకులను నియమించారు. వ్యవసాయాధికారి రెడ్డి ఈశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో బీవీఎస్వీప్రసాద్, ఏఈఈ గౌతమ్‌కుమార్, పశు వైద్యాధికారిణి ఇందుప్రియ, విద్యాశాఖాధికారులు సతీష్‌బాబు, కొండబాబులను పరిశీలకులుగా నియమించారని ఎంపీడీవో శివరామకృష్ణయ్య తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

తుని గ్రామీణం: ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని ఎమ్మెల్యే దివ్య అన్నారు. తేటగుంట కార్యాలయంలో శనివారం ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఎనిమిది మంది లబ్ధిదారులకు రూ.81 వేలు విలువ చేసే చెక్కులను అందించారు. నాయకులు చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, చొక్కా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

ఉ. 10 - మ. 1

పూడిక తీయించరూ..!

సమస్య: లింగంపర్తిలో పంట కాలువలు వ్యర్థాలతో నిండిఉన్నాయి. దీంతో సాగుకు నీరు అందని పరిస్థితి. ఈ క్రమంలో ఉన్న కొద్దిపాటి నీరు నిలిచి పోయి దుర్వాసన వస్తోంది.

– రామచంద్రరావు, లింగంపర్తి.

సమాధానం: కాలువల్లో ఉన్న వ్యర్థాలను తొలగిస్తాం. – ఎస్ఎస్ఎన్ మూర్తి, పంచాయతీ కార్యదర్శి, లింగంపర్తి

- న్యూస్‌టుడే, ఏలేశ్వరం, శంఖవరం

కాలువలు నిర్మించండి..

సమస్య: మండలంలోని కత్తిపూడి4వ వార్డులో డ్రైనేజీలు లేక మురుగునీరు రహదారుల పైనే పారుతుంది.

– లింగేశ్వరరావు, స్థానికుడు

సమాధానం: గ్రామంలో కొన్ని చోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. త్వరలోనే సమస్యను పరిష్కరిస్తాం.

– మధుశేఖర్, కార్యదర్శి, కత్తిపూడి

ఆలయ నిర్మాణానికి సహకరించాలని వినతి

ఎమ్మెల్యేకు వినతి అందిస్తున్న నటుడు రెడ్డి కార్తికేయ

రౌతులపూడి: మల్లంపేట గ్రామంలో వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కోరుతూ ఆర్.నారాయణమూర్తి సోదరుడు రెడ్డి బుల్లిఅబ్బాయి కుమారుడు, సినీనటుడు కార్తికేయ ఎమ్మెల్యే సత్యప్రభకు వినతిపత్రం అందజేశారు. పెదశంకర్లపూడిలో ఎమ్మెల్యేను శనివారం తెదేపా నాయకులతో కలిసి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఆమె సానుకూలంగా స్పందించారన్నారు. రెడ్డి చిన్నయ్యనాయుడు, గాడి తాతబాబు, శీరంరెడ్డి నవీన్, చింతల ప్రసాద్ తదితరులు ఉన్నారు.

క్రమశిక్షణతో ముందడుగు

తుని పట్టణం, న్యూస్‌టుడే: ఎన్‌సీసీ విభాగంలో ఉన్న విద్యార్థులు క్రమశిక్షణతో మంచి భవిష్యత్తు తీర్చిదిద్దుకోగలుగుతారని 18వ ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ మేజర్ మొహమ్మద్ ఆసిఫ్ అన్నారు. శ్రీప్రకాష్ అనుబంధ స్ప్రెసెస్ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ వేడుకలు నిర్వహించారు. అనేక మంది కేడెట్లు చేసిన కవాతు, విన్యాసాలు అబ్బురపరిచాయి. విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్ విజయ్‌ప్రకాష్, ప్రిన్సిపల్స్ ఎ.రామకృష్ణారెడ్డి, వివిఎస్ భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ కేడెట్‌ల విన్యాసం

ఏలేశ్వరం.. సమస్యలే నిత్యకృత్యం

పుష్కర కాలమైనా పరిష్కారం కాని వైనం

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: పురపాలనకు వెళ్లి పుష్కర కాలం గడిచింది. కాని నగర పంచాయతీ ఏలేశ్వరంలో ఎటు చూసినా సమస్యలే. పంచాయతీ నుంచి స్థాయి పెరిగితే మేలు జరుగుతుందని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలింది. సమస్యలు సవాల్ చేస్తున్నాయి. 20 వార్డుల్లో 40 వేల మంది ప్రజలకు తాగు నీరు, పారిశుద్ధ్య తదితర ప్రధాన అంశాల్లో అవస్థలు తప్పడం లేదు. కౌన్సిలర్లు సమస్యలను సమావేశాల్లో ఏకరువు పెడుతున్నా అధికారుల నుంచి స్పందన కరవు.

ఎటు చూసినా అపరిశుభ్రం..

కొత్త కాలనీలు ఏర్పడ్డాయి. జనాభాకు అనుగుణంగా కార్యాచరణ లేకపోవడంతో ఎక్కడ పడితే అక్కడ చెత్త కనిపిస్తోంది. అపరిశుభ్రతే ప్రధాన సమస్య. తడి, పొడి చెత్త, హానికర వ్యర్థాల సేకరణ ఊసే లేదు. అన్నీ కలగలిపి ఒకే ప్రాంతంలో వేస్తున్నారు. వార్డుల్లో చెత్త కుండీలు నిండినా ఖాళీ చేసేందుకు పారిశుద్ధ్య తనిఖీ అధికారికి తీరిక ఉండడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వ్యర్థాలు రహదారిని ఆక్రమిం చేస్తున్నాయి. ఏలేశ్వరం శివారున లింగంపర్తి వెళ్లే రోడ్డు చెంతనే ఉన్న ఈ వ్యర్థాలే అధికారి పనితీరుకు అద్దం పడుతోంది. చెత్త తరలింపు జరక్కపోవడంతో నిప్పు పెడుతున్నారు. అపరిశుభ్రతపై నగర పంచాయతీ సమావేశాల్లో కొన్ని లర్లు గళమెత్తుతున్నా .. సంబంధిత అధికారి పట్టనట్టే వ్యవహరిస్తున్నారు. పారిశుద్ధ్య నిర్వహణకు ఇకనైనా కమిషనర్ చొరవ తీసుకుని తగిన ఆదేశాలివ్వాలని ప్రజానీకం కోరుతోంది.

ఏలేశ్వరం అంబేడ్కర్ నగర్‌లో కొళాయి లేక నీరు వృథా

తాగునీరు వృథా..

పబ్లిక్, ప్రైవేట్ కొళాయిలు ఏలేశ్వరంలో వెయ్యికి పైగానే ఉన్నాయి. వీధుల్లోని పైపులకు కొళాయిలు లేకపోవడంతో జలాలు నేలపాలవుతున్నాయి. పట్టణంలోని అంబేడ్కర్ నగర్, 17వ వార్డుల్లోని పలు కూడళ్లలో నీరు వృథాగా పోతోంది. పరిమితికి మించి కొళాయి కనెక్షన్లు ఇవ్వడంతోనే సమస్య ఏర్పడింది. నీరు సక్రమంగా రాకపోవడంతో పైపులకు ఉండే కొళాయిలను కొందరు తొలగిస్తున్నారు. నీరు ప్రజలు తీసుకెళ్లని సమయాల్లో జలాలు మురుగు కాలువలకు చేరుతున్నాయి. ఈ తరహా సమస్య ప్రతీ వార్డులోనూ ఉన్నా.. సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వినవస్తున్నాయి. పర్యవేక్షణ చేసి నీటి వృథాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ప్రథమ చికిత్సతో ప్రాణాలు కాపాడొచ్చు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: తీవ్ర అనారోగ్యంతో ఉన్న వారికి చేసే ప్రథమ చికిత్సతో ప్రాణాలు కాపాడవచ్చునని ఏలేశ్వరం డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కె.వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ పీవో ప్రయోగమూర్తి అన్నారు. పీఎం ఉష పథకంలో ఎన్ఎస్ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న శిక్షణా శిబిరం శనివారంతో ముగిసింది. కాకినాడ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వైద్యుడు పరాశర ఈ సందర్భంగా ప్రాథమికంగా అందజేత చికిత్సపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుండెపోటు తదితర ఇబ్బందులు ఉన్న వేళ సీపీఆర్ చేసే విధానాన్ని ప్రయోగాత్మకంగా చూపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధ్రువపత్రాలను అందజేశారు. వైద్యులు సురేష్, మదీనా, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆకట్టుకునేలా ప్రసంగించి.. సత్తా చాటి..

'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

మున్సిపల్ హైస్కూల్‌లో ప్రసంగిస్తున్న విద్యార్థిని

బహుమతులు, ప్రశంసాపత్రాలు అందుకున్న విజేతలు

తుని, న్యూస్‌టుడే: 'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని బ్యాంకుకాలనీలో ఉన్న ఎస్‌సీఎస్ఆర్ఎం మున్సిపల్ హైస్కూల్లో విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు జరిగాయి. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై వివిధ తరగతుల విద్యార్థులు ఉపన్యాసం ఇచ్చారు. అవసరం మేర సెల్‌ఫోన్ వినియోగించాలని, ఎక్కువ వాడకంతో అనారోగ్య సమస్యలు వస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. స్కూలు ఉపాధ్యాయులే న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి ప్రతిభచూపిన వారిని ఎంపిక చేశారు. పోటీల్లో బోడపాటి రమ్య ప్రియ(ప్రథమ), కర్రి డేవిడ్ (ద్వితీయ), బోడపాటి జయవీర్ (తృతీయ) స్థానాలు కైవసం చేసుకున్నారు. వీరికి ఈనాడు సమకూర్చిన బహుమతులు, ప్రశంసాపత్రాలను హెచ్ఎం హేమలత, ఉపాధ్యాయులు శ్రీదేవి, పివిఎల్ఎన్ మూర్తి, నారాయణమ్మ, పార్వతి అందజేశారు.

● పట్టణంలోని సిద్ధార్థ జూనియర్ కళాశాలలో జరిగిన పోటీల్లో 'కృత్రిమ మేధ (ఏఐ) ద్వారా భవిష్యత్తులో వచ్చే మార్పులు' అంశంపై విద్యార్థులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. అధ్యాపకులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. ఎంఎస్ఎల్ శ్రీమాధురి, పి.భార్గవ్ జయదేవ్, కె.సుజన విజేతలుగా నిలిచారు. వీరికి బహుమతులు, ప్రశంసాపత్రాలను విద్యాసంస్థల వ్యవస్థాపకుడు దుర్గాదాస్, కరస్పాండెంట్ రంగారావు, ఏవో నారాయణమూర్తి, ప్రిన్సిపల్ సురేష్, ఇన్‌ఛార్జి అచ్యుత అందజేశారు.

సిద్ధార్థ జూనియర్ కళాశాలలో విద్యార్థి ఉపన్యాసం

బహుమతులతో విజేతలు, ఉపాధ్యాయులు

చట్టాలపై కనీస అవగాహన ఉండాలి

వెంకటనగరంలో మాట్లాడుతున్న జడ్జి గోపీనాథ్

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రతి పౌరుడుకి చట్టాలపై కనీస అవగాహన ఉంటే ఎన్నో ఇబ్బందులకు దూరంగా ఉండవచ్చని జూనియర్ సివిల్ జడ్జి ఎల్.గోపీనాథ్ అన్నారు. వెంకటనగరంలో శనివారం నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మహిళలు, బాలల రక్షణలో ఉన్న చట్టాలపై గ్రామస్థులకు అవగాహన కలిగించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజాల చిట్టిబాబు, న్యాయవాదులు కొల్లా వీర్రాజు, బుగత శివ, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

తోటపల్లిలో న్యాయవాదుల సందడి

తోటపల్లిలో ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం వన సమారాధన జరిగింది. జూనియర్ సివిల్ జడ్జి ఎల్.గోపీనాథ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. న్యాయవాదులు రోజంతా తోటపల్లిలో సందడి చేశారు. బార్ అధ్యక్షుడు రాజాల చిట్టిబాబు, న్యాయవాదులు జడ్జిని సత్కరించారు.

ఘనంగా సత్యదేవుని ప్రాకారసేవ

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం సత్యదేవుని ప్రాకార సేవ శనివారం ఘనంగా జరిగింది. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను తిరుచ్చిపై ఆశీనులను చేసి వేదమంత్రోచ్చరణ, మంగళవాయిద్యాలతో ఆలయప్రాకారం చుట్టూ మూడు సార్లు ఊరేగించారు.

తిరుచ్చిపై స్వామి, అమ్మవార్లు

సుబ్రహ్మణ్యేశ్వరుని సన్నిధిలో త్రయాహం

ప్రత్తిపాడు: షష్ఠి మహోత్సవాల్లో భాగంగా మండలంలోని శరభవరంలో వేంచేసి ఉన్న స్వయంభూ శ్రీనాగేంద్ర స్వామి సహిత శ్రీవల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో మూడు రోజుల పాటు అవిచ్ఛిన్నంగా జరిగిన భజన కార్యక్రమం త్రయాహం శనివారం ముగిసింది. ఆదివారం స్వామి వారి శ్రీపుష్పయాగంతో ఉత్సవాలు ముగుస్తాయి.

ఏలేశ్వరం: ఏలేశ్వరంలోని సత్యదేవుని ఆలయ ప్రాంగణంలో కొలువైయున్న శ్రీకృష్ణ మందిరంలో శనివారం వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమం జరిగింది. వీహెచ్‌పీ ప్రధాన కార్యదర్శి కె.కిరీటి తదితరుల ఆధ్వర్యంలో భగవద్గీతలోని 700 శ్లోకాలను పఠించారు. విష్ణు సహస్ర పారాయణం చేశారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి: ఛైర్‌పర్సన్

తుని: వార్డుల్లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని పురపాలక ఛైర్‌పర్సన్ నార్ల భువనసుందరి అధికారులను ఆదేశించారు. కౌన్సిల్ అత్యవసర సమావేశం శనివారం నిర్వహించారు. పలు దుకాణాలు వ్యాపారులకు లీజుకు ఇచ్చేందుకు అనుమతి ఇచ్చారు. తడి, పొడి చెత్త వేరుచేసే డస్ట్‌బిన్స్ కోసం రూ.4.98 లక్షలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. వీధుల్లో కుక్కలు, కోతుల బెడద అధికంగా ఉందని కౌన్సిలర్ వాసంశెట్టి శ్రీను సభ దృష్టికి తెచ్చారు. చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఎ.వెంకట్రావు సమాధానం ఇచ్చారు.

ప్లాంట్లకు మరమ్మతులు చేయించరూ..!

ప్రభుత్వ పాఠశాలల్లో రూ.లక్షలు వెచ్చించి అందజేసిన ఆర్వోప్లాంట్‌లపై నిర్లక్ష్యపు నీడలు ఆవరించాయి. ఏ పాఠశాలల్లోనూ ఈ ప్లాంట్లు పనిచేయని పరిస్థితి. గండేపల్లి మండలం బొర్రంపాలెం ప్రాథమిక పాఠశాలలో ఆర్వోప్లాంట్ మరమ్మతులకు గురై నెలలు గడిచాయి. ప్రస్తుతం విద్యార్థులు సురక్షిత నీరులేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

- న్యూస్‌టుడే, గండేపల్లి

వేగ నియంత్రికలు ఏర్పాటుచేయాలి

ఒంటిమామిడి-తొండంగి ప్రధాన రహదారిలో గ్రామ శివారు కామయ్య గెడ్డ వద్ద ఉన్న మలుపు ప్రమాదాలకు నిలయంగా మారింది. గతంలో ఇక్కడ వేగ నియంత్రికలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అవి తొలగిపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాహనాలు వేగంగా రావడంతో మలుపు వద్ద అదుపు చేయలేక పక్కనే ఉన్న పంట కాలువల్లోకి దూసుకువెళ్తున్నారు. ఇటీవల ఇదే మలుపు వద్ద నాలుగైదు ప్రమాదాలు జరిగి పలువురు గాయాలపాలయ్యారు. ర.భ శాఖ అధికారులు స్పందించి హెచ్చరికబోర్డులు, లేక వేగనియంత్రికలు ఏర్పాటు చేయాలని ప్రయాణికులంతా కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తొండంగి**

ముందుగానే అప్రమత్తం..

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని లేని పక్షంలో అపరాధరుసుం వసూళ్లు చేసేందుకు పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నారు. తనిఖీలు జరుగుతున్న విషయం తెలుసుకున్న వాహనదారులు ముందుగా వాహనాలు నిలిపివేసి వెనుతిరుగుతున్నారు. శనివారం మరువాడ సమీపంలో రూరల్ పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఎదురుగా వచ్చేవాహనదారులు పోలీసులు తనిఖీలు చేపడుతున్న విషయం తెలియజేయడంతో లైసెన్సులు, వాహనదాల దస్త్రాలు లేనివారు, నిబంధనలకు పైబడి వాహనాలపై ప్రయాణిస్తున్న వారు తనిఖీల నుంచి తప్పించుకునేందుకు ముందుగా వాహనాలు నిలిపి వేచిఉండటం విశేషం. ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యలకు వాహనదారులు సహకరించాలని పోలీసులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తుని గ్రామీణం**

ప్రత్యేక మార్గంలో భారీ వాహనాలు

ప్రత్యేక మార్గం ద్వారానే భారీ వాహనాల రవాణా చేపట్టాలని శనివారం ఎస్.పైడిపాలలో స్థానికులు డిమాండ్ చేశారు. తమ గ్రామం ద్వారా లారీల రవాణా వద్దని, ప్రత్యేకంగా మార్గం ఏర్పాటుచేసుకోవాలని కోరుతూ గ్రామస్థులు వాహనాలను అడ్డగించారు. నిత్యం వాహనాల ద్వారా నల్లరాయి, లేటరైట్ రవాణాతో కాలుష్యం, రహదారుల ధ్వంసం వంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. రౌతులపూడి ఎస్సై వెంకటేశ్వరరావు సిబ్బందితో కలిసి నిరసనకారులతో మాట్లాడారు. లారీలను వేరే మార్గం ద్వారా మళ్లించడంతో స్థానికులు నిరసన విరమించారు. **- న్యూస్‌టుడే, రౌతులపూడి**

పాఠశాలల బస్సులు సామర్థ్యంతో ఉండాలి: ఆర్టీవో

విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్టీవో ప్రసాద్, ఉపాధ్యాయులు

గండేపల్లి, న్యూస్‌టుడే: ప్రైవేట్ పాఠశాలల బస్సులు సురక్షితంగా, ఫిట్‌నెస్‌ను కోల్పోకుండా ఉండాలని పెద్దాపురం ఆర్టీవో ప్రసాద్ అన్నారు. నిబంధనలు, భద్రతా తనిఖీలపై ప్రైవేట్ పాఠశాలల బస్సులను శనివారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు బస్సుల్లో ప్రయాణిస్తున్నప్పుడు మద్యం తాగి నడపడం, వేగంగా నడపడం చేయరాదన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ. . పాఠశాలలకు వచ్చి, వెళ్లే సమయాల్లో డోర్ వద్ద నిల్చోవడం, ఆకతాయిగా ఎగరడాలు వద్దన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే సమాచారమివ్వాలన్నారు. ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు

జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు సై

గండేపల్లి, జగ్గంపేట గ్రామీణం: సౌకర్యాలు లేకున్నా నేర్చుకోవాలనే తపన, ఆసక్తి ఉంటే ఎంతటి విజయాన్ని అయినా సాధించొచ్చు. పాఠశాల స్థాయిలో రెండు వారాలు రెజ్లింగ్‌లో శిక్షణ ఇస్తే ఆ క్రీడనే మక్కువగా మార్చుకున్నాడు. యూట్యూబ్‌లో వీడియోలు చూసి నేడు జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు సై అంటున్నాడీ కిర్లంపూడి మండలం తామరాడ గ్రామానికి చెందిన యర్రంశెట్టి కృష్ణార్జున. కృష్ణార్జున ప్రస్తుతం జగ్గంపేట డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం బీఎస్సీ చదువుతూ ఆల్‌ఇండియా ఇంటర్ విశ్వవిద్యాలయాల ఎంపికలో బంగారు పతకం సాధించి, జాతీయ స్థాయికి శిక్షణ పొందుతున్నాడు.

రెజ్లింగ్ (కుస్తీ)లో ప్రత్యర్థితో తలపడుతున్న కృష్ణార్జున (అంతరచిత్రం) రాష్ట్రస్థాయి రెజ్లింగ్‌లో బంగారు పతకంతో..

దేశం తరఫున ఆడాలనే కాంక్ష..

ఒకటో తరగతి నుంచి పది వరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదివాను. ● 2022లో గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి రెజ్లింగ్‌లో 44కేజీల విభాగంలో గ్రీకో రోమన్ (కాళ్లు పట్టుకోకుండా) ఆడి బ్రాంజ్ మెడల్ పొందాడు. ● 2025 అక్టోబర్ 3న రాజానగరం ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో 57 కేజీల విభాగంలో ఆడి బంగారు పతకం సాధించాడు. ● 2026 జనవరిలో పంజాబ్‌లో జరిగే జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీల్లో 57 కేజీల విభాగంలో ఆడి సత్తాచాటి, ఎప్పటికైనా దేశం తరఫున పోటీలో ఆడాలనేదే లక్ష్యంగా కృష్ణార్జున సాధన చేస్తున్నారు.

వృద్ధాశ్రమానికి యంత్ర సామగ్రి వితరణ

తుని పట్టణం: పెంటకోట రోడ్డులో ఉన్న శ్రీసాయి అన్నపూర్ణ వృద్ధాశ్రమానికి పెన్షనర్స్ అసోసియేషన్ ద్వారా వివిధ యంత్ర సామగ్రి అందించారు. దాతల ద్వారా సమకూర్చిన రూ.15 వేలు విలువైన 4 సిమెంటు బెంచీలు, రూ.12 వేలు విలువైన రంగుల డబ్బాలు అందించినట్లు సంఘ అధ్యక్షుడు ఎం.త్రిమూర్తులు తెలిపారు. గోశాలకు రూ.50 వేలు విలువైన పశువుల నుంచి పాలు తీసే, పొలంలో గడ్డి కత్తిరించే యంత్రాలు విశ్రాంత ఉపాధ్యాయుడు కె.నాగభూషణం, నేమాని ఆదిత్య బహూకరించినట్లు ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు. బీడీవివి ప్రసాద్, కోటిలింగేశ్వరరావు, సీతారామరాజు, కెవి కృష్ణ, కాదా సీత తదితరులు పాల్గొన్నారు.

సామగ్రి అందిస్తున్న సంఘ నాయకులు

ప్రజలకు పూర్తిస్థాయి సౌకర్యాలు: ఎంపీపీ

ఏలేశ్వరం: ప్రతి గ్రామంలోనూ ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పిస్తున్నామని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అన్నారు. పేరవరం, సిరిపురం గ్రామాల్లో రూ.16 లక్షలతో సిమెంటు రహదారుల నిర్మాణ పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. డిప్యూటీ ఎంపీడీవో రామరాజు వర్మ, మండల తెదేపా అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు, సొసైటీ అధ్యక్షుడు పెంటకోట మోహన్, భాజపా నాయకుడు కొల్లా శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అంతకుముందు ఈ రెండు గ్రామాల్లో ఏవో ఏవీ రాజేష్ ఆధ్వర్యంలో 'రైతన్నా.. మీకోసం' జరిగింది.

విద్యార్థినులకు క్రీడలు

తుని పట్టణం, న్యూస్‌టుడే: భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో జడ్పీ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులకు ఆటల పోటీలు నిర్వహించారు. పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో భావిప గౌరవ అధ్యక్షుడు ఎంవి సూర్యనారాయణరాజు మాట్లాడుతూ. . బాలికల్లో శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించడానికి అనేక క్రీడాపోటీలు నిర్వహించామన్నారు. వివిధ తరగతుల బాలికలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చూపారు. విజేతలు 180 మంది విద్యార్థినులకు బహుమతులు అందించారు. హెచ్ఎం జయంతి, భావిప అధ్యక్షుడు గాజుల వేణుగోపాలస్వామి, కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, కోశాధికారి ఎన్.రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆకలి తీర్చడమే పరమావధిగా..

ఏళ్లుగా అన్న క్యాంటీన్, డొక్కాసీతమ్మ పేరిట భోజనాలు

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే

బాటసారులు, పేదలు, చిరు వ్యాపారుల ఆకలితీర్చేందుకు వారంలో ప్రతి సోమవారం అన్నక్యాంటీన్, మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్లను నిర్విరామంగా స్థానిక నాయకులు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ కేంద్రానికి వచ్చే పేదలకు ఏళ్లుగా తితిదే పాలకవర్గ సభ్యులు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రతి సోమవారం దాతల సహకారంతో వందల మందికి భోజనాలు వడ్డిస్తున్నారు. గత తెదేపా ప్రభుత్వం రూ.5కే అన్నక్యాంటీన్‌లో టిఫిన్, మధ్యాహ్నం, సాయంత్రం భోజనం అందించే పథకం ప్రారంభిస్తే వైకాపా ప్రభుత్వం అక్కసుతో నిలుపుదల చేసింది. అభాగ్యులు ఆకలితో అలమటించకూడదనే ఉద్దేశంతో ప్రతిపక్షంలో ఉన్న జ్యోతుల నెహ్రూ 2021 అక్టోబరు 6న జగ్గంపేటలో ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద అన్న క్యాంటీన్ పేరుతో ఉచితంగా భోజనం అందించే ఏర్పాట్లు చేశారు. ప్రతి సోమవారం వారపు సంతకు చుట్టుపక్కల గ్రామాల నుంచి అధికసంఖ్యలో పేదలు రావడం, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేవారు, బాటసారులు, భోజనం కోసం ఇబ్బందులు పడే సంచార జీవులకు నాలుగేళ్లుగా నిరంతరాయంగా భోజనం అందిస్తున్నారు. కాకినాడ రోడ్డులోని ప్రధాన కూడలిలో టెంటువేసి 600 మందికి భోజనం అందించే ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా జనసేనాని పవన్‌కల్యాణ్ స్ఫూర్తితో జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్ కూడా ప్రతి మంగళవారం డొక్కాసీతమ్మ పేరిట క్యాంటీన్ నిర్వహిస్తూ వందల మందికి భోజనాలు అందిస్తున్నారు. జగ్గంపేటకు అన్న క్యాంటీన్ మంజూరు కావడం, భవన నిర్మాణం శరవేగంతో జరుగుతోంది. త్వరలోనే ఈ భవనం అందుబాటులోకి రానుంది.

జగ్గంపేటలో వడ్డన చేస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

క్రీడా పోటీలకు ఉపాధ్యాయుల ఎంపిక

తొండంగి: క్రికెట్, త్రోబాల్ పోటీల్లో పాల్గొనేందుకు మండల స్థాయిలో ఉపాధ్యాయుల ఎంపిక తొండంగి పీఎంశ్రీ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగింది. న్యాయనిర్ణేతలుగా ఎంఈవోలు షేక్ బాబ్జి, సుబ్బిరెడ్డి వ్యవహరించారు. ఈ రెండు జట్ల కెప్టెన్లుగా చక్రాతి సత్యన్నారాయణ, శ్రీలక్ష్మిలను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. వీరు పెద్దాపురంలో జరిగే డివిజన్ స్థాయి పోటీల్లో ఆడనున్నారు.

కార్మికులకు వేతనాలు పెంచాలి

తుని: ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలోని పారిశుద్ధ్య విభాగంలో ఒప్పంద పద్ధతిలో పనిచేస్తున్న వారికి రూ.18,600 వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ నాయకులు నక్కెళ్ల శ్రీనివాస్, గొర్ల వెంకటరమణ కోరారు. ఆసుపత్రిలో ఉన్న పడకలకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలన్నారు. సూపరింటెండెంట్ డా.అన్నపూర్ణకు వినతిపత్రం అందజేశారు. సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ఖాళీ స్థలాల్లో పండ్ల మొక్కలు

గండేపల్లి: గ్రామాల్లో ఖాళీ స్థలాల్లో పండ్ల మొక్కలు నాటి, వాటిని సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని ఉద్యాన అధికారిణి శ్రీవల్లి పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో హరికృష్ణసత్యారెడ్డి ఆధ్వర్యంలో ఉద్యాన, వ్యవసాయ, ఎన్ఆర్ఈజీఎస్ అధికారులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏవో చంద్రరావు, ఏపీవో రామకృష్ణంరాజు పాల్గొన్నారు.

బైకు ప్రమాదం.. ఒకరి మృతి

ప్రత్తిపాడు: లంపకలోవ దారిలో బైకుపై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు పక్కనే ఉన్న విద్యుత్తు స్తంభాన్ని వేగంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో రౌతుపాలెం గ్రామానికి చెందిన ఐ.రాంబాబు, కె.వెర్రియ్యలు ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తూ ఈ ప్రమాదంలో చిక్కుకున్నారు. గాయపడ్డ వీరిని కాకినాడ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాంబాబు శనివారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చిట్టీ డబ్బు ఇవ్వడం లేదని ఫిర్యాదు

తుని: చిట్టీ డబ్బులు రూ.రెండు లక్షలు ఇవ్వకుండా నిర్వాహకులు (దంపతులు) వేధిస్తున్నారని పట్టణానికి చెందిన ఓ వ్యక్తి ఫిర్యాదు చేసినట్లు ఎస్సై పాపారావు తెలిపారు. ఎమ్మార్‌పేటకు చెందిన శ్రీదేవి, ఆమె భర్త శ్రీను తనకు రావాల్సిన డబ్బులు అడిగితే బెదిరిస్తున్నారని వ్యాపారి సత్తిబాబు ఫిర్యాదు చేయడంతో వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

గుండెపోటుతో ఏఈఓ హఠాన్మరణం

ప్రత్తిపాడు, రాజానగరం: రాజానగరం మండలంలో పని చేస్తున్న వ్యవసాయ విస్తరణాధికారి మోడోజు శివ(40) శనివారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన స్వగ్రామమైన పెద్దిపాలెంలో అంత్యక్రియలు చేశారు. శివకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. జిల్లా వ్యవసాయ విస్తరణాధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి సతీష్, కోశాధికారి నాగేశ్వరరావు, రాజమహేంద్రవరం ఏడిఏ సూర్యరమేష్, ఏపీఎన్జీవో నేత ఎం.మాధవరావులు శివ భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ప్రభుత్వపరంగా శివ కుటుంబానికి చేకూరాల్సిన ప్రయోజనాలు సత్వరమే అందేలా కృషి చేస్తామని ఏఈవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి.వేణుమాధవరావు తెలిపారు.

(c) eenadu

నాన్నే ప్రేరణ

■ తొలి ప్రయత్నంలోనే ఐఏఎస్ సాధించా
■ 'ఈనాడు'తో నంద్యాల జేసీ కార్తీక్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : "ఓ పెద్ద అధికారి కావాలన్న బలమైన కోరిక చిన్ననాటి నుంచే ఉండేది. ఆ ఆలోచన పెరుగుతూ.. పెరుగుతూ వచ్చింది. చివరికి సివిల్స్ సాధించాలన్న పట్టుదల కలిగింది. రానురాను అది బలపడి ఐఏఎస్ అయ్యేందుకు కారణమైంది.. పట్టుదలతో ముందుకెళ్లి తొలి ప్రయత్నంలోనే ఐఏఎస్ సాధించా" అంటున్నారు నంద్యాల జేసీ కొల్లాబత్తుల కార్తీక్. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆయన తన విజయ ప్రస్థానాన్ని 'ఈనాడు'తో పంచుకొన్నారు. నాన్న శ్రీనివాస్ ఉద్యోగ సంఘం నేతగా ఉండేవారు. చిన్నప్పటి నుంచి ఆయన్ను చూస్తూ పెరిగా. ఆయన ప్రేరణతోనే సివిల్స్ వైపు అడుగులు వేశా.. ఐఏఎస్ సాధించాలనే యువతకు ముందు 'క్యూరియాసిటీ' ఉండాలి. సేవా తత్పరత ఉంటేనే ఈ రంగాన్ని ఎంచుకోవాలి. ఆ భావన ఉంటే తప్పనిసరిగా ఐఏఎస్ సాధించొచ్చని వివరించారు.!!

బాంబే ఐఐటీలో చదివా

మాది మధ్యతరగతి కుటుంబం. మొత్తం నలుగురు కుటుంబ సభ్యులం. మా స్వస్థలం విశాఖపట్నం. మా పూర్వీకులది పశ్చిమ గోదావరి జిల్లా. అక్కడినుంచి వచ్చి వైజాగ్‌లో స్థిరపడ్డారు. నాన్న శ్రీనివాస్ హెచ్‌పీసీఎల్ ఉద్యోగి. అమ్మ రేవతి గృహిణి. తమ్ముడు కౌశిక్ చెన్నైలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. నేను ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు వరకు వైజాగ్‌లో చదివా. ఇంటర్మీడియట్ పూర్తయ్యాక బాంబే ఐఐటీలో సీటు రావడంతో మెకానికల్ ఇంజినీరింగ్‌లో చేరా.

ఉద్యోగం మానేసి

2017లో ఇంజినీరింగ్ పూర్తైన తర్వాత ముంబయిలోనే టాటా సంస్థలో చేరా. అక్కడ ఏడాది పాటు మాత్రమే పనిచేశా. 2018-19 మధ్య హైదరాబాద్ వచ్చి సీఎస్‌బీఐ అకాడమీలో చేరా. బాలలత గారి శిక్షణలో తొలి ప్రయత్నంలో 428వ ర్యాంకు తెచ్చుకుని ఐఏఎస్ సాధించా. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేషీలో ఉన్న ఐఏఎస్ కృష్ణతేజ.. మాకు అప్పుడప్పుడూ తరగతులు తీసుకునేవారు. ఎంతో స్ఫూర్తి నింపేవారు.

ఈనాడు బాగా చదివా...

చిన్నప్పటి నుంచి 'ఈనాడు' పత్రికను బాగా చదివేవాడిని. ఇంటికి 'ఈనాడు'తోపాటు ఆంగ్ల పత్రిక హిందూ వచ్చేది. ఈ రెండింటిని రెగ్యులర్‌గా చదివేవాడిని. 'ఈనాడు'లో వచ్చే ఎడిటోరియల్‌ను తప్పనిసరిగా చదివేవాడిని. ఇప్పటికీ ప్రతిరోజూ 'ఈనాడు' చదువుతా. ఈ రెండు పత్రికలు ఐఏఎస్ అయ్యేందుకు ఉపయోగపడ్డాయి.

గాంధీ రచనలంటే ఇష్టం

మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం రాసిన 'వింగ్స్ ఆఫ్ ఫైర్' పుస్తకం అంటే ఎంతో ఇష్టం. గాంధీ రచనలన్నా ఆసక్తి చూపుతా. చిన్నప్పటి నుంచి షటిల్ బ్యాడ్మింటన్ అంటే ఇష్టం. క్రీడా పోటీల్లో పాల్గొనలేదు. చిన్నప్పటి నుంచి అకడమిక్ పరంగా నిర్వహించే వివిధ వ్యాసరచన పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించా.

చిన్నప్పుడు రాజకీయాలంటే ఇష్టం

చిన్ననాటి నుంచి రాజకీయాలంటే ఇష్టం. రాజకీయాలంటే ఎవరికి ఇష్టం.. నాయకులు ఎవరవుతారు.. అని తరగతి గదిలో ఉపాధ్యాయులు అడిగితే నేను చేతులెత్తేవాడిని. మరెవరూ ముందుకు వచ్చేవారు కాదు. రాజకీయాల్లోకి రావాలన్న ఆసక్తి ఉన్నా... సివిల్స్ వైపు దృష్టి సారించడంతో అది కాస్త వెనక్కి వెళ్లిపోయింది.

బయటి ఆహారం ఇష్టపడను

○ శాస్త్రీయ సంగీతం అంటే మక్కువ. సమాజాన్ని కదిలించే సినిమాలను బాగా ఇష్టపడుతా. ఒక్కరోజు సీఎం కథాంశంగా దర్శకుడు శంకర్ తీసిన 'ఒకే ఒక్కడు' నాకు బాగా ఇష్టమైన.. నచ్చిన సినిమా.

○ ఇంటి భోజనాన్ని ఇష్టపడుతా. బయట ఆహారంపై పెద్దగా ఆసక్తి చూపను. ఇంట్లో చేసిన అన్నం, పప్పు, రసం అంటే ఇష్టం. మాంసాహారాన్ని ఎక్కువగా తీసుకోను. దక్షిణ భారతదేశ వంటకాలను అభిమానిస్తా.

చెంతనే నీరు.. తడవని చేను

రబీలో రైతులు వివిధ పంటలు సాగు చేస్తున్నారు. పంటలకు నీటి అవసరం కావడంతో వెల్దుర్తి మీదుగా వెళ్లే హంద్రీనీవా సుజల స్రవంతి కాలువలో పలువురు రైతులు పైపులు వేసి మళ్లించుకుంటున్నారు. ఉప కాలువలు లేకపోవడంతో నీరు అందని పరిస్థితి ఏర్పడింది. ఖరీఫ్‌లో పంటలు సాగు చేసినా వర్షాలకు దెబ్బతినడం.. దీనికితోడు గిట్టుబాటు ధర లభించకపోవడంతో పలువురు నష్టపోయారు. రబీలోనైనా కష్టాలు తీరుతాయన్న ఉద్దేశంతో పంటలు వేశారు. నీటిని మళ్లించుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. – ఈనాడు, కర్నూలు

పంచ ప్రాణాలను మింగిన వేగం

■ జాతీయ రహదారి (167)పై రెండు కార్లు ఢీ ■ ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురి మృతి
■ మృతులంతా కర్ణాటక వాసులు

పెళ్లి రోజును తమ ఇష్టదైవం రాఘవేంద్రుడి సన్నిధిలో జరుపుకోవాలని ఆనందంగా బయలుదేరారు.. మరో 45 నిమిషాలు గడిస్తే గమ్యం చేరేవారు.. అంతలోనే అతివేగం.. నిద్రమత్తు.. పొగమంచు 'మృత్యు'రూపంలో ఎదురైంది. ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు ఢీకొన్నాయి. ఎమ్మిగనూరు మండలం కోటేకల్ సమీపంలో జాతీయ రహదారి (167)పై శనివారం తెల్లవారుజామున 4.30 గంటల ప్రాంతంలో జరిగిన ఈ ఘటనలో కర్ణాటక వాసులు ఐదుగురు దుర్మరణం చెందారు.

–న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు గ్రామీణం, ఎమ్మిగనూరు, ఆదోని నేరవార్తలు

రోడ్డు పక్కకు దూసుకెళ్లి నుజ్జునుజ్జైన కర్ణాటక వాసుల కారు

▸▸ కర్ణాటకలోని కోలార్ జిల్లా నెల్లల్లికి చెందిన సతీష్ కుమార్, మీనాక్షి దంపతులిద్దరూ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పని చేస్తున్నారు. వీరికి మూడేళ్ల కుమారుడు రుత్విక్ ఉన్నారు. శుక్రవారం రాత్రి 10 గంటలకు మంత్రాలయానికి బయలుదేరారు.

▸▸ బెంగళూరులో సేల్స్ మేనేజరుగా పనిచేస్తున్న చేతన్ (సతీష్‌కుమార్ స్నేహితుడు) కారు నడుపుతున్నారు. పక్కనే సతీష్‌కుమార్ తన మేనల్లుడు బినీత్‌గౌడ్‌ను ఒళ్లో కూర్చోబెట్టుకొన్నారు. వెనక సీట్లో భార్య మీనాక్షి, కుమారుడు రుత్విక్, అత్తామామలు వెంకటేశప్ప, గంగమ్మ ఉన్నారు.

సతీష్‌కుమార్, భార్య మీనాక్షి, వెంకటేశప్ప, రుత్విక్, బినీత్‌గౌడ్ (పాత చిత్రాలు)

కాళ్లు విరిగి.. తల ఛిద్రమై..

● వేగం ధాటికి కర్ణాటకవాసుల కారు ఎడమ భాగం ఛిద్రమై చక్రం విరిగింది. రహదారి పక్కన ఏడు అడుగుల దూరంలో పడింది. ముందు భాగం నుజ్జునుజ్జైంది. ముందు సీట్లో ఉన్న సతీష్‌కుమార్ (34), బినీత్‌గౌడ్ (5) తల ఛిద్రమై లోపలి భాగం ఎగిరి ఎదురుగా ఉన్న కారుపై పడి చిట్లింది. ఇద్దరూ కారు సీట్లోనే ఒరిగిపోయారు.

● వెనుక సీట్లో కూర్చున్న రుత్విక్ (3) కారులో నుంచి ఎగిరి రహదారిపై పడి ప్రాణాలు కోల్పోయారు. వెంకటేశప్ప (76) కాళ్లు విరిగిపోయాయి. కారు తలుపు తెరుచుకొని మృతదేహం బయటకొచ్చింది. మీనాక్షి (32) కారులోనే కాళ్లు విరిగి కూర్చున్న చోటనే తుదిశ్వాస విడిచింది.

● కారు నడుపుతున్న చేతన్, వెనక ఉన్న గంగమ్మలు తీవ్రంగా గాయపడ్డారు.

బెలూన్లు తెరుచుకోవడంతో

● మరో కారు ముందు భాగం దెబ్బతిన్నా బెలూన్లు తెరుచుకోవడంతో అందులో ప్రయాణిస్తున్న సీహెచ్ అశోక్ చౌదరి, భార్య రాధిక, కుమార్తె జాహ్నవి, డ్రైవరు కుంచెం బాలశివకుమార్‌కు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని ఆదోనిలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వీరు విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు విమానంలో ప్రయాణించి అక్కడి నుంచి కారులో ఆదోనికి శుభకార్యక్రమానికి వస్తున్నారు.

నిజాయతీ చాటుకున్న 108 సిబ్బంది

సమాచారం తెలుసుకున్న 108 సిబ్బంది కైలాష్, అంబులెన్స్ డ్రైవరు వీరశేఖర్ అక్కడికి హుటాహుటిన చేరుకుని గాయపడిన వారిని స్థానికుల సాయంతో ఆదోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించి వారి ప్రాణాలను కాపాడారు. ఘటనా స్థలంలో మృతి చెందినవారికి సంబంధించి దాదాపు 10 తులాల బంగారు ఆభరణాలు, రూ.1,040 నగదును ఆదోని ప్రభుత్వ ఆస్పత్రిలో 108 సిబ్బంది.. పోలీసులకు అప్పగించి తమ నిజాయతీ చాటుకున్నారు.

ఏడిపిస్తున్న ఏడు మలుపులు

ఎమ్మిగనూరు మండలం కోటేకల్-ఆరేకల్ మధ్య జాతీయ రహదారిపై కొండ ప్రాంతంలో ఏడు మలుపులు ఉన్నాయి. అక్కడ రేడియం స్టిక్కర్లు, రహదారికి ఇరువైపులా ఇనుప ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. అయినా ప్రమాదాల తీవ్రత తగ్గడం లేదు. మలుపుల వద్ద రహదారి కొంత భాగం ఓ వైపు ఒరిగినట్లు ఉంది. వాహనచోదకులు ఏమరపాటుగా ఉండటంతో ప్రమాదాలు చోటు చేసుకొంటున్నాయి. మలుపుల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. తెల్లవారుజామున, రాత్రి సమయాల్లో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

▸▸ ఈనెల ఒకటో తేదీన ఆటోను ట్రావెల్స్ వాహనం ఢీకొన్న ప్రమాదంలో సరస్వతి, రంగవేణి అనే ఇద్దరు కూలీలు దుర్మరణం చెందారు. మరో 12 మంది గాయపడ్డారు.

▸▸ ఆరు నెలల కిందట స్కార్పియో వాహనం ప్రమాదానికి గురై అందులో ప్రయాణిస్తున్న వాహన చోదకుడు అక్కడికక్కడే మృతి చెందారు. మూడేళ్ల కిందట జరిగిన ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక రేపు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో డిసెంబరు 1వ తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు కలెక్టర్ డా.ఎ.సిరి తెలిపారు. సోమవారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలు, డివిజన్ స్థాయిలోనూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా.. పరిష్కారం ఏ దశలో ఉందన్న సమాచారం కోసం కాల్ సెంటర్ నంబరు 1100కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు. అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో అర్జీలు నమోదు చేసుకోవచ్చని వివరించారు.

రహదారుల నిర్మాణంలో నాణ్యతా లోపంపై ఆగ్రహం

■ జడ్పీ స్థాయీ సంఘ సమావేశంలో ఛైర్మన్, సభ్యుల అసంతృప్తి

కర్నూలు జడ్పీ, న్యూస్‌టుడే : రూ.కోట్ల వ్యయంతో కొత్తగా వేస్తున్న రహదారులు నాణ్యతా లోపంతో కొన్నాళ్లకే అధ్వానంగా మారుతున్నాయని జిల్లా పరిషత్ స్థాయీ సంఘ సమావేశంలో జడ్పీటీసీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొలిమిగుండ్ల- పెట్నికోట గ్రామాల మధ్య ఆరు నెలల కిందట రూ.2 కోట్లతో వేసిన రోడ్డు అప్పుడే దెబ్బతిందని జడ్పీ ఛైర్మన్ పాపిరెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. వీటిపై నివేదిక ఇస్తామని ఆర్‌అండ్‌బీ అధికారులు తెలిపారు. నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఛైర్మన్ పాపిరెడ్డి అధ్యక్షతన శనివారం జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు జరిగాయి. సీఈవో నాసరరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, జడ్పీటీసీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు అధికారుల దృష్టికి సమస్యలను తెచ్చారు. నందికొట్కూరు-పగిడ్యాల, గార్గేయపురం- మిడుతూరు మధ్య అధ్వానంగా మారిన రోడ్లను బాగుచేయాలని ఎన్నిసార్లు చెప్పినా ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకోవడం లేదని జడ్పీటీసీ సభ్యులు యుగంధర్‌రెడ్డి, జగదీశ్వరరెడ్డి నిలదీశారు. సంగమేశ్వరం నుంచి శ్రీశైల క్షేత్రానికి పర్యాటకులను ఆకర్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జలమార్గ్ వికాస్ ప్రాజెక్టును అమలు చేయాలని, ఛైర్మన్ సూచించారు.

కోవెలకుంట్ల సమీపంలోని కుందూ నది మట్టిని 167కే జాతీయ రహదారి నిర్మాణానికి తరలించేందుకు ఎవరి అనుమతి తీసుకున్నారని ప్రశ్నించారు. మట్టి తరలింపుపై ఫిర్యాదు చేశామని జలవనరుల శాఖ ఇంజినీరు సమాధానమిచ్చారు. అనంతరం కర్నూలు జిల్లాలో రహదారి వసతిలేని పది గ్రామాలకు పీఎంజీఎస్‌వై పథకం ద్వారా రోడ్లు నిర్మించాలని తీర్మానించారు. రూ.126 లక్షల వ్యయంతో 28 పనులు చేసేందుకు పాలకవర్గం ఆమోదం తెలిపింది.

డిప్యూటీ ఎంపీడీవోలకు మండలాల కేటాయింపు

కర్నూలు జడ్పీ, న్యూస్‌టుడే : డిప్యూటీ ఎంపీడీవోలుగా పదోన్నతి పొందిన వారికి మండలాలు కేటాయిస్తూ కలెక్టర్ డా.సిరి ఉత్తర్వులు జారీ చేశారు. ఇక నుంచి ప్రతి మండలంలో ఇద్దరు డిప్యూటీ ఎంపీడీవోలు విధులు నిర్వర్తించనున్నారు.

ఇళ్లులేని వారు దరఖాస్తు చేసుకోండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంతాల్లో సొంతిల్లు లేని వారు ఈనెల 30వ తేదీలోగా పీఎంఏవై గ్రామీణ్ 2.0 పథకం కింద పేర్లు నమోదు చేసుకోవాలని కలెక్టర్ డా.ఎ.సిరి సూచించారు. అర్హులు సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ ద్వారా తమ పేరు నమోదు చేసుకోవచ్చన్నారు.

రూ.105.66 కోట్లు కేటాయింపు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలో దెబ్బతిన్న రోడ్ల పునర్నిర్మాణానికి రహదారులు భవనాల శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.105.66 కోట్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ డా.ఎ.సిరి శనివారం తెలిపారు. ఈ నిధులతో 222.18 కి.మీ పొడవైన 30 పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

★ ఢణాపురం- హాళగుంద రోడ్డు (25.80 కి.మీ) నిర్మాణానికి రూ.13.70 కోట్లు, బైచిగేరి- పెద్దకడబూరు రోడ్డు (13.750 కి.మీ)కు రూ.6.40 కోట్లు, ఎమ్మిగనూరు- మాలపల్లి- కోసిగి రహదారి (12 కి.మీ) నిర్మాణానికి రూ.7.40 కోట్లు మంజూరయ్యాయన్నారు. త్వరలోనే ఈ పనులు పూర్తి చేయాలని రహదారులు, భవనాలశాఖ పర్యవేక్షక ఇంజినీర్ పి.మహేశ్వరరెడ్డిని ఆదేశించినట్లు కలెక్టర్ వివరించారు.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

మాదిగ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు మాదిగ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' మాదిగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, నవంబరు 30న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099 & 91547 72006**

ఆదోని జిల్లా సాధనకు అందరూ కృషి చేయాలి

◆ పలువురు నాయకుల మద్దతు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే : ఆదోని జిల్లా సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ఆదోని జిల్లా ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కోట్ల కూడలి వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఆదోని ముస్లిం మైనార్టీ నేతలు శనివారం మద్దతు తెలిపారు. అనంతరం కమిటీ నాయకులు ఆదినారాయణ రెడ్డి, లలితమ్మ, రఘురామయ్య, కృష్ణమూర్తి గౌడు, దస్తగిరినాయుడు, నూర్‌అహ్మద్ తదితరులు మాట్లాడుతూ వెనుకబడిన ఆదోని ప్రాంతాన్ని జిల్లాగా చేసేంతవరకు దీక్షలు కొనసాగిస్తామన్నారు. ఆదోని, మంత్రాలయం, ఎమ్మిగనూరు, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాలతో ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండు చేశారు.

రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపి పాల్గొన్న ముస్లిం మైనార్టీ నేతలు

★ ఆదోని జిల్లా సాధన కోసం చేపట్టిన దీక్షలకు వైకాపా మాజీ ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి మద్దతు తెలిపారు. దీక్షా శిబిరాన్ని సందర్శించి దీక్షలో కూర్చొన్న నాయకులకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

★ ఆదోని జిల్లా సాధనకు తెదేపా పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతుందని తెదేపా సీనియర్ నేత ఉమాపతి నాయుడు అన్నారు. దీక్షా శిబిరాన్ని సందర్శించి తన మద్దతు తెలిపారు.

★ ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలని కోరుతూ కౌతాళం మండలానికి చెందిన అఖిల భారత రైతు కూలీ సంఘం నేతలు శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పాత బస్టాండు కూడలి నుంచి ప్రదర్శనగా శిబిరం వద్దకు చేరుకుని నాయకులకు మద్దతు తెలిపారు. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే : ఆదోని జిల్లాగా ప్రకటించాలని బెస్త కార్పొరేషన్ డైరెక్టరు రామాంజనేయులు విన్నవించారు. ఆయన శనివారం మంగళగిరిలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి వినతిపత్రం అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో కన్నడవాసుల మృతి బాధాకరం

ఎమ్మిగనూరు గ్రామీణం, ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కోటేకల్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రహదారి ప్రమాదంలో గాయపడిన బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబానికి సంతాపం తెలిపి సానుభూతి వ్యక్తం చేశారు. ప్రయాణ సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. భద్రత ప్రమాణాలపై కఠిన చర్యలు తీసుకునేలా అధికారులకు ఆదేశాలిచ్చారు. రహదారి ప్రమాదాలకు తావులేకుండా పర్యవేక్షణ పెంచాలన్నారు.

కర్నూలు ఆసుపత్రిలో బాధితుడిని పరామర్శిస్తున్న మంత్రి టీజీ భరత్, కలెక్టర్ డాక్టర్ సిరి

రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు వైద్యులను ఆదేశించారు. సంఘటన స్థలానికి అధికారులు చేరుకుని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. మృతుల్లో చిన్నారులు ఉండటం విచారకరమన్నారు.

మంత్రి భరత్, కలెక్టర్ సిరి పరామర్శ

ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను మంత్రి టీజీ భరత్, కలెక్టర్ డాక్టర్ సిరి పరామర్శించారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

ప్రమాదం దురదృష్టకరం

ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి చెందడం దురదృష్టకరమని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతుందని అన్నారు. మృతి చెందిన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

మెరుగైన వైద్యం అందించాలి

ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఇన్

ఆటల్లో మేటి.. విజయాల్లో పోటీ

★ క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: క్రీడాకారులు కృషి, పట్టుదల ఏకాగ్రతతో సాధన చేసి పతకాలు గురి పెట్టారు. పోటీలకు సాధన చేస్తూ సత్తాచాటారు. రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలకు నిరంతరం శ్రమిస్తున్నారు. రాష్ట్రస్థాయిలో సత్తాచాటిన క్రీడాకారులు జాతీయ స్థాయి కోసం కసరత్తు చేస్తున్నారు. ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన విద్యార్థులు బాస్కెట్ బాల్, చెస్ పోటీల్లో రాష్ట్రంలో రాణించగా జాతీయ స్థాయిపై దృష్టి పెట్టారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక కథనం

పాయింట్లు పట్టి.. - మహమ్మద్ ముజ్జమిల్, పదో తరగతి, గుడ్‌బేస్ స్కూల్

చెస్ పోటీలంటే చిన్నప్పటి నుంచి ఇష్టం. మెదడుకు పదును పెట్టే ఆట గేమ్. పావులను కదిలిస్తు ఎదుటి క్రీడాకారులను ఓడించి సాధించా. అమ్మానాన్నలు అబ్దుల్ రహీం, సాజిద వ్యాపారంలో రాణిస్తున్నారు. చిన్నప్పటి నుంచి చెస్ పోటీలకు శిక్షణ ఇప్పించారు. దాదాపు ఐదేళ్లుగా చెస్‌లో రాణిస్తున్నా. రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలనే సంకల్పంతో ప్రతి రోజూ గురువులతో సాధన చేస్తున్నా. చెస్‌లో ఏనుగు, గుర్రం, ఒంటెను ఎక్కువగా ఎక్కువ పెట్టి పాయింట్లు సాధిస్తా. మూడేళ్లుగా రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీల్లో పాల్గొంటున్నా. 2024 కడపలో జరిగిన పోటీలో రెండు సార్లు ప్రతిభ పురస్కారం అందుకున్నా. 2025లో పార్వతీపురంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో మూడోస్థానంలో నిలిచాను. కర్నూలులో జరిగిన అండర్-19 విభాగంలో స్టేట్‌మీట్‌లో జరిగిన పోటీల విభాగంలో రెండో స్థానం సాధించా. రాబోయే రోజుల్లో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు సాధన చేస్తున్నా. భవిష్యత్తులో చెస్ క్రీడాకారుడిగా రాణించడమే లక్ష్యం. ఈ సందర్భంగా గుడ్‌బేస్ స్కూల్ పాఠశాల ప్రిన్సిపల్,అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.

షీల్డ్‌తో మహమ్మద్ ముజ్జమిల్

ప్రత్యర్థులకు చిక్కకుండా.. - రాజశేఖర్, 8వ తరగతి, బనవాసి నవోదయ విద్యాలయం

బాస్కెట్ బాల్ అంటే ఎంతో ఇష్టం. అమ్మానాన్నలు నాకు ప్రత్యేకంగా శిక్షణ ఇప్పించారు. మైదానంలో రెండు గంటల పాటు సాధన చేశా. ఈ ఏడాది ప్రకాశంలో జరిగిన క్లస్టర్ లెవెల్ పోటీల్లో ఉత్తమ క్రీడాకారుడిగా ఎంపిక చేశారు. ఎదుటి జట్టు క్రీడాకారులకు బంతి దొరకకుండా మైదానంలో పరుగులు తీసి బుట్టలో వేస్తా. ఇలా చేయడంతో ఉత్తమ క్రీడాకారుడిగా ప్రశంస అందుకున్నా. రీజినల్ లెవెల్ పోటీల విభాగంలో కాసర్‌ఘడ్(కేరళ)లో జరిగిన పోటీల్లో నాలుగు జట్లతో తలపడ్డా. అక్కడ మూడు గోల్స్ చేయడంతో ఉత్తమ క్రీడాకారుడిగా పతకం అందజేశారు. అనంతరం జాతీయ స్థాయి పోటీల కరేకల్(తమిళనాడు)లో జరిగిన పోటీల్లో తలపడ్డా. జాతీయ స్థాయి జట్లలో భాగంగా పశ్చిమబెంగాల్, కేరళ, కర్ణాటక జట్లను ఓడించాం. ఇక్కడ ప్రతిభ పురస్కారం అందుకున్నా. మూడేళ్లలో జరిగిన నవోదయ పోటీల విభాగంలో క్లస్టర్, రీజనల్ స్థాయిలో పోటీల్లో ప్రతిభ సాధించా. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో రాణించడమే లక్ష్యం.

బాస్కెట్‌బాల్‌లో సాధన చేస్తున్న క్రీడాకారుడు

ఆఫ్రికా ఖండంలోని టోగో దేశానికి చెందిన మైల్స్ లీడర్ షిప్ వర్సిటీ వైస్ ఛాన్సలర్ రవి ఆచార్య, డీన్ రాజేంద్రకుమార్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకుంటున్న రామచంద్రస్వామి. మఠం పీఠాధిపతి రాఘవేంద్ర తీర్థులు. - న్యూస్‌టుడే, మంత్రాలయం

రాయలసీమలో బలపడాలి

◆ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

ఈనాడు, కడప, న్యూస్‌టుడే, జమ్మలమడుగు: రాయలసీమలో పార్టీ బలపడాలని.. గ్రామస్థాయిలోనూ బలమైన అభ్యర్థులు వేయాల్సిన అవసరం ఉందని పార్టీ శ్రేణులకు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. శనివారం వైఎస్‌ఆర్ కడప జిల్లా గండికోటలో రాయలసీమ జోన్ భాజపా మండలాధ్యక్షుల ప్రశిక్షణ (కార్యశాల) వర్గ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ 370 ఆర్టికల్‌తో పాటు ట్రిపుల్ తలాక్ రద్దు చేశారన్నారు. కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది : ఎమ్మెల్యే బీవీ

ఎమ్మిగనూరు గ్రామీణం, ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి చెందడంపై ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కోటేకల్ వద్ద జరిగిన రహదారి ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. సంఘటన వివరాలను ఏఎస్పీ హుసేన్‌పీరా, డీఎస్పీ భార్గవిని అడిగి తెలుసుకున్నారు. నిద్ర మత్తు, పొగమంచు వల్ల ప్రమాదం జరిగిందని భావిస్తున్నానని.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ప్రమాదాలు తగ్గించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న జయనాగేశ్వరరెడ్డి

★ రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందడం దురదృష్టకరమని డీఐజీ కోయ ప్రవీణ్ పేర్కొన్నారు. బెంగళూరు హైవేలో ఫేస్‌వాస్ కార్యక్రమం ద్వారా ప్రమాదాల నివారణలో ఫలితం కనిపిస్తోందని చెప్పారు. కర్ణాటక సరిహద్దు ప్రాంతంలోనూ అదే విధానాన్ని అమలు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని కోరారు.

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : డిసెంబరు 13న జరుగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించి విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి ఉమ్మడి జిల్లా న్యాయమూర్తులను ఆదేశించారు. నగరంలోని జిల్లా కోర్టులోని కాన్ఫరెన్స్ హాలులో శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రితో కలిసి ఆయన జాతీయ లోక్‌అదాలత్‌పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, సివిల్, చెక్‌బౌన్స్ కేసులు త్వరగా పరిష్కరించాలన్నారు. కక్షిదారులు జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి

5న మెగా పీటీఎం 3.0 నిర్వహణ

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబరు 5వ తేదీన మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ డా.ఎ.సిరి తెలిపారు. కర్నూలు కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్సు హాల్‌లో శనివారం మెగా పీటీఎం 3.0 నిర్వహణపై కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ 3.0 డిసెంబరు 5వ తేదీన మొత్తం 1468 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో జరుగనుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, పూర్వవిద్యార్థులు, సామాజిక కార్యకర్తలు, దాతలను ఆహ్వానిస్తున్నామన్నారు. కార్యక్రమ నిర్వహణకు 13 కమిటీలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా విద్యాధికారి శామ్యూల్‌పాల్, సమగ్ర శిక్షా పీవో లోక్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డా.ఎ.సిరి. చిత్రంలో డీఈవో శామ్యూల్‌పాల్, సమగ్ర శిక్షా పీవో లోక్‌నాథ్

ఆర్డరు-21, రూల్-66 ఆఫ్ సి.పి.సి నోటీసు
మ॥రా॥శ్రీ కర్నూలు ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఇ.పి.నెం: 40/25 in ఓ.యస్: 61/2021

సజ్జన గాండ్ల శ్రీధర్ - డి.హెచ్.ఆర్

-Vs-

ఎ.హుషాం బాషా - జె.డి.ఆర్

జె.డి.ఆర్‌కు నోటీసు

ఎ.హుషాం బాషా తండ్రి షేక్‌షావలి, వ్యాపారం వల్ల జీవనం, ముస్లిం, వయస్సు 57 సం॥లు, ఇంటి నెంబర్ 68-39, కింగ్ మార్కెట్టు వద్ద కర్నూలు.

పై అమలు అర్జీలో డి.హెచ్.ఆర్ తనకు రావలసిన డిక్రీ బాపతుపైకం రూ.28,20,027-00లు రాబట్టు కొనుటకు నీకు చెందిన స్థిరాస్తి వేలము వేయించి తన బాకీపైకం వసూలు చేయించి యివ్వ కోరుచూ ఈ అమలు అర్జీ జె.డి.ఆర్.పైన నీపై ఈ అమలు అర్జీదాఖలు చేసిఉంటున్నాడు. కనుక ఈ విషయంలో మీకేమైన అభ్యంతరములున్నచో వాయిదా దినం 22-12-2025వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు స్వయముగా కాని, అడ్వకేటు గారి ద్వారా కాని సదరు కోర్టులో హాజరై తమకు గల అభ్యంతరములను తెలుపు కోవలసినదిగా కోరుచున్నాము. లేనిచో ఈ అమలు అర్జీ మీ పరోక్షములో తీర్మానించబడునని ఈ పేపరు ప్రకటన మూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

కర్నూలు రిజిష్టర్ డివిజన్, కోడుమూరు సబ్ డివిజన్, కోడుమూరు మం॥ కోడుమూరు గ్రామ పంచాయతీ బోర్డు దాఖలా కోడుమూరు గ్రామం 13వ వార్డులోని 13-97-1 తలుపు నెంబరు గల ఇంటికి **చెక్కుబంది: తూర్పు:** ఆకుల ఖాజా హుసేన్ ఇల్లు, **పడమర:** రస్తా, **ఉత్తరం:** మౌలా సాహెబ్ ఇల్లు, **దక్షిణం:** బి.కౌలుట్ల ఇల్లు. ఈ హద్దులకు లోనైన ఇంటికి **కొలతలు: తూర్పు-పడమర:** 48.3 అడుగులు, **ఉత్తరం-దక్షిణం:** 15 అడుగులు వెరశి 723.75 చ॥అ॥ లేక 80.4 చ॥గ॥.

కోర్టు వారి ఉత్తర్వుమేరకు
యిస్కాల శ్రీనివాసులు
అర్జీదారు పరం అడ్వకేటు. కర్నూలు. Cell: 98664 09704

కర్ణాటక ఆర్టీసీ బస్సు బోల్తా

✦ ముగ్గురికి స్వల్ప గాయాలు

తుగ్గలి, న్యూస్‌టుడే : బెంగుళూరు నుంచి మంత్రాలయానికి వెళ్తున్న కర్ణాటక ఆర్టీసీ బస్సు తుగ్గలి రైల్వేస్టేషన్ సమీపంలో శనివారం ఉదయం పొలాల్లో బోల్తా పడింది. స్టీరింగ్ రాడ్ విరిగిపోవడంతో బస్సు అదుపు తప్పి బోల్తా పడింది. బస్సు చోదకుడితోపాటు ఇద్దరు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. బస్సులో మొత్తం 29 మంది ఉన్నారు. బస్సు ముందు భాగంలో ఉన్న అద్దం పగిలిపోగా ప్రయాణికులు అందులో నుంచి బయటకు వచ్చేశారు. వీరిలో మరో బస్సులో మంత్రాలయానికి పంపారు. గాయపడిన వారిని 108లో చికిత్స నిమిత్తం పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

బస్సు ముందుభాగంలో ఉన్న అద్దం పగిలిపోవడంతో ఇక్కడి నుంచి ప్రయాణికులు బయటపడ్డారు..

అగ్నిమాపక వాహనానికి సమాచారం

ఇటీవల కర్నూలు వద్ద ఘోర ప్రమాదం జరిగి పలువురు ప్రయాణికులు చనిపోయిన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. బస్సు బోల్తా పడినట్లు సమాచారం రాగా ప్రమాదవశాత్తు మంటలు రేగితే వెంటనే ఆర్పేసేందుకు అగ్నిమాపక వాహనాన్ని రప్పించారు. మరోవైపు గుత్తి-పత్తికొండ ప్రధాన రహదారిలో తుగ్గలి రైల్వే వంతెన వద్ద రహదారి మధ్యలో లారీ మరమ్మతులకు గురవడంతో కొద్ది సేపు తుగ్గలి రైల్వేస్టేషన్ రోడ్డుపై నుంచి వాహనాలు మళ్లించారు. తుగ్గలి ఎస్సై బాలనరసింహులు, పత్తికొండ గ్రామీణ సీఐ పులిశేఖర్ అక్కడికి చేరుకొని విచారించారు. ప్రయాణికుడు కిరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జిల్లా ప్రజా పరిషత్, కర్నూలు
ఇ-ప్రొక్యూర్మేంట్ టెండర్ ప్రకటన
ఇ-ప్రొక్యూర్మేంట్ టెండర్ నోటీసు నెం. ఖ4/337/2018 తేది:27-11-2025

కర్నూలు జిల్లా, జిల్లా ప్రజా పరిషత్ ప్రాంగణంలో ఐదు సంవత్సరాల కాలానికి, 01.01.2026 నుండి 31.12.2030 వరకు వాణిజ్య ప్రకటనల బోర్డుల కొరకు స్థలము లీజు ఇవ్వబడును. ఒక సంవత్సరానికి లీజు అంచనా మొత్తము రూ.20.00 లక్షలు. టెండర్స్ ప్రారంభపు తేది: 01-12-2025 ఉదయం 10.30 గంటల నుండి. టెండర్స్ స్వీకరణకు చివరి తేది: 15-12-2025 సాయంత్రం 4.00 గంటల వరకు. తదుపరి వివరముల కొరకు ఇ-ప్రొక్యూర్మేంట్ మార్కెట్ ప్లేస్ http://apeprocurement.gov.in నందు చూడవచ్చును. సంప్రదించు ఫోన్ నెంబర్లు: 99631 78619, 94915 92524.

సం/- ముఖ్య కార్యనిర్వహణ అధికారి,
జిల్లా ప్రజా పరిషత్, కర్నూలు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97628
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 13479

రహదారి ప్రమాదంలో పాతబస్తీ వాసి మృతి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలులోని ఆనంద్ థియేటర్ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో శాలిబాషా (39) మృతి చెందారు. పాతబస్తీలోని ఛత్రీబాగ్ కాలనీకి చెందిన శాలిబాషా కల్లూరు వెళ్లే మార్గంలోని ఓ దుకాణంలో బీరువాలు తయారు చేసే పనిచేస్తూ జీవనం సాగించేవారు. ఉదయం దుకాణానికి నడుచుకుంటూ వెళ్తున్న ఇతడు ఆనంద్ థియేటర్ వద్ద గాయాలతో పడి ఉండటాన్ని గుర్తించిన వారు దుకాణం యజమాని సాదిక్‌కు సమాచారం ఇచ్చారు. సమీపంలోనే ఉంటున్న ఆయన ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు.

లంచం తీసుకున్న కేసులో హౌసింగ్ అధికారికి జైలుశిక్ష

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : రూ.10 వేల లంచం తీసుకున్న కేసులో నిందితుడైన అనంతపురం జిల్లా కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్ అసిస్టెంట్ రిజిస్టర్, రికవరీ అధికారి అయిన ఆర్.సుబ్బయ్యకు ఏడేళ్ల జైలుశిక్ష, రూ.2 లక్షల జరిమానా విధిస్తూ కర్నూలు అనిశా కోర్టు న్యాయమూర్తి శ్రీవిద్య శనివారం తీర్పు ఇచ్చారు.

నకిలీ అధికారిపై మరో కేసు నమోదు

హైదరాబాద్, న్యూస్‌టుడే : నకిలీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారిగా అవతారమెత్తిన నందికొట్కూర్‌కు చెందిన బి.శశికాంత్‌పై హైదరాబాద్ నగరం మధురానగర్ ఠాణాలో మరో కేసు నమోదైంది. ఇతని స్వస్థలం నందికొట్కూరు. ఇటీవల షేక్‌పేటకు మకాంమార్చాడు. 3-డి ఏనిమేషన్ కోర్సు చేసి చిన్న కంపెనీ ఏర్పాటు చేశాడు. తన పేరిట నకిలీ అధికారుల గుర్తింపు కార్డులు తయారు చేశాడు. పోలీసు, ఎన్ఐఏలో ప్రత్యేక ఆపరేషన్ల కోసం తనను ప్రభుత్వం నియమించిందని నమ్మబలుకుతూ తిరుగుతుండేవాడు. తమిళనాడుకు చెందిన విశ్రాంత సీఆర్‌పీఎఫ్ జవాన్లు ప్రవీణ్, విమల్‌ను గన్‌మెన్లుగా నియమించుకున్నాడు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా Pioneer's కెఫిన్ లేని ఖర్జూరా గింజల కాఫీ, ఇన్‌స్టెంట్ ఎనర్జీ ఖర్జూరా పౌడర్ ప్రొడక్ట్స్ లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారీగా అన్ని జిల్లాలలోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 9121657059, 9347727294.

BUSINESS OFFER

స్త్రీ/ పు చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్స్‌డ్ ప్రాఫిట్ పొందండి! ✆ 7013203996/ 7013544075.

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్: 7331161999/ 9851595951

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీరామచేంద్ర జ్యోతిష్యాలయం బ్రాహ్మణవేలి ముద్ర, రెండు హస్తరేఖలను పరీక్షించి సంపూర్ణ జ్యోతిష్యం తెలపగలరు. బళ్ళారి చౌరస్తా, కర్నూలు. ✆ 97031 67293.

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

కోడుమూరు రోడ్డులో జాయ్‌హోమ్స్ పక్కన వెంకటేశ్వర వెంచర్ నందు ఓపెన్ ప్లాట్స్ అమ్మబడును. ఇల్లు నిర్మించి ఇవ్వబడును. కర్నూలు. Cont: నరేష్ ✆9490769111

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా,మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు 9399955545.

FLAT FOR SALE

2BHK 1150 Sft, 3BHK 1600 Sft, 5th floor, 1Sq.ft. 4,400/- only. 60 feet road Sri Indu Castle, Opp: Muncipal park, near Nandyal Checkpost, Sai Vaibav Nagar, Knl. 81420 27447.

HOUSE FOR SALE

బెంగుళూరు హైవేలో K.V.సుబ్బారెడ్డి కాలేజి దగ్గర గల M.S.బాలాజి విల్లాస్ నందు 30×40లో విల్లా అమ్మబడును. సంప్ర: 99515 97247.

కర్నూలు - జొహరాపురం హౌసింగ్ బోర్డు నందు 2.75 సెంట్లు గల MIG ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్రదించు ఫోన్ నెంబరు: 91770 17495.

PLOT FOR SALE

జగన్నాథగట్టు దగ్గర T.V.9 అనుకొని 30X40 ఉత్తరం పేసు 3 ప్లాట్లు, బాలాజి నగర్ మెయిన్‌రోడ్‌లో 30X75 సైజుగల ప్లాట్లు అమ్మబడును. 94402 26395.

COMMERCIAL SPACE FOR SALE

కర్నూల్ To కోడుమూరు రోడ్‌లో మంచి బాడుగ వచ్చు కొత్తగా కట్టిన గోడౌన్ అమ్మకంనకు కలదు. సంప్ర: 99854 80681.

SHOP FOR SALE

కల్లూరు మెయిన్ రోడ్డులో కమర్షియల్ షాపు అమ్మకమునకు కలదు. 1646 Sft. అద్దె 50,000/- వరకు వచ్చును. ✆ 99080 71153, 63024 32657.

LEASE/ RENT

మహబూబ్‌నగర్ టౌన్,స్టేషన్ రోడ్, పులివీరన్న ఇంటి ప్రక్కన, 400 చ.గ.లలో హాస్పిటల్/కమర్షియల్ మాల్స్‌కు అణుగుణంగా భవనము నిర్మించి, లీజు/రెంట్‌కు ఇవ్వబడును. ఆసక్తి గల వారు సంప్రదించగలరు. సెల్: 9908097165.

TO LET

House for rent- Individual House Ground Floor 2 BHK 1200 S.ft. with CC Cameras, Car Parking, 200 ft. near to Highway, Opp: Hotel Keshav Grand, Bellary Chowrasta, Kurnool ✆ 94412 90589.

కర్నూలు - కల్లూరు ఎస్టేట్ నందు 3200 Sft. గోడౌన్, ఆటో నగర్ నందు 800 Sft గల గోడౌన్ బాడుగకు కలదు. సంప్ర ✆ 99855 50011.

కర్నూలు బిర్లా కాంపౌండ్‌లో శ్రీ శ్రీనివాస నిలయం నందు 2BHK పెంట్ హౌస్ బాడుగకు కలదు. లిఫ్ట్ & పార్కింగ్ సౌకర్యం కలదు. ✆ 94402 92702.

TOLET
For Rent to Hospital
◆ Poly Clinics
◆ Diagnostic Centres
◆ Area 5200 Sft, G+1, 43/194-2, Line No-7, N.R.Peta, Kurnool.
8985132552

కర్నూలు సోమిశెట్టినగర్‌లో ఇల్లు అద్దెకు ఇవ్వబడును. 3 బెడ్ రూములు, పెద్దహాలు 2000 Sft 5 1/2సెంట్సు కలదు. సంప్ర॥ 98483 15624, 80088 56357.

JOBS

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 99490 21122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95736 91122.

ప్రముఖ ఫ్యాక్టరీలో పనిచేయుటకు 4 సం॥ అనుభవం కల్గిన సేల్స్ రెప్రజెంటేటివ్స్ కావలెను. అర్హత ఎనీ డిగ్రీ & ఇంగ్లీష్, కంప్యూటర్ పరిజ్ఞానం ✆63024 32657.

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs.20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషంట్స్ని, పిల్లలను చుసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ:18K ✆96402 58899, 96404 68899

కోయిలకుంట్లలో RV రెసిడెన్సి ఏ/సి లాడ్జి నందు పనిచేయుటకు సిబ్బంది కావలెను. ఆసక్తి గలవారు సంప్రదించండి: ✆ 99899 07171.

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజిలో అడ్మిషన్స్ కొరకు PRO's (Male/ Female) కావలెను. సంప్ర: ✆: 8465005959.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మండలంలో పనిచేయుటకు ఫ్రిడ్జ్, వాషింగ్ మెషిన్, టీవీ & ఇతర హోమ్ అప్లయెన్సెస్ ప్రొడక్ట్స్‌లో సేల్స్ & సర్వీస్ అనుభవం గలవారు కావలెను, కనీసం 10 సం అనుభవము గలవారు మాత్రమే apply చేయండి. Garuda Mart India Pvt Ltd ✆ 9364099698, 9353400245.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ 5 మంది పురుషులు కావలెను. అర్హత: డిగ్రీ, 2 వీలర్ కలిగి ఉండాలి. జీతం మరియు ఇన్సెంటివ్స్ కలవు. ఆసక్తి గల వారు సంప్రదించండి: 90149 59899.

రామకృష్ణ బిల్డర్స్, Hyd, Vja న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల స్టాఫ్ కావలెను. భోజనం వసతి, మంచి జీతం. ✆ 94918 21122, 94916 51122.

G.N.R హస్పిటల్, గాయత్రి ఎస్టేట్ కర్నూలులో పనిచేయుటకు అనుభవం కల్గిన రిసెప్షనిస్ట్ (F) కావలెను. అనుభవం బట్టి జీతం. సంప్ర: 96405 13249.

FACULTY/ TEACHERS

Wanted Experienced & Qualified High School Teachers for English, Telugu (TPT) Social, Computer Faculty, Operator & PET. Cont:KVR High School, KVR Gardens, Opp:Vaddegeri, Knl. Cell: 77023 62798.

DRIVERS

కాంపర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ॥ 25K/- కంపెనీలో హెల్పర్స్ జీ॥ 15K/- కా॥ RK ఎంటర్‌ప్రైజెస్. 96665 00009/ 96663 00009.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: **99899 97628**

ఆరోగ్యమే మహాభాగ్యం

HEALTH & CARE

DIABETES

డా॥ బి.శ్రీదివ్య రెడ్డి, MD,DM., ఎండోక్రైనాలజిస్ట్ షుగర్, థైరాయిడ్, హార్మోన్ స్పెషలిస్ట్. Add: విజయా డయగ్నోస్టిక్ సెంటర్ లైన్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆ 83046 88799, 97049 15534.

GYNAECOLOGY

డా॥ కె.అరవింద, MBBS, DNB, OBG గర్భిణీ మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు, 2PM to 5PM & 5PM-9PM, శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు ✆88970 87874.

ENT

డా॥M.కృష్ణచైతన్య, M.S., ENT, చెవి, ముక్కు, గొంతు వైద్యనిపుణులు. శ్రీచైతన్య ENT కేర్ సెంటర్ Opp: ఇన్‌కమ్‌ట్యాక్స్ ఆఫీసు N.R.పేట, కర్నూలు. ✆99595 84877.

PHYSICIAN

డా॥G.కుశల్‌ప్రసాద్, M.D., Gen., ఫిజీషియన్ & డయాబెటాలజిస్ట్ సత్యనారాయణ స్వామి గుడి వెనుక, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆99669 25324.

డా॥కె.చంద్రమౌళిరెడ్డి, Gen.Med, IDCCM, జనరల్ ఫిజీషియన్, హెడ్ ఇన్ క్రిటికల్‌కేర్ యూనిట్, శ్రీసాయిచంద్ర క్లినిక్, విజయదుర్గ కార్డియాక్ లైన్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆88970 87874.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పారిశుద్ధ్య పనులు

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: పట్టణం లోని జైన్ మందిరం ప్రాంతంలో నీటి వాల్వ్ చుట్టు పురపాలక నీటి విభాగం కార్మికులు శని వారం శుభ్రత పనులు చేపట్టారు. వాల్వ్ చుట్టు అపరిశుభ్రతతో పాటు లీకేజీ వల్ల ఇబ్బందులెదురవుతున్న సమస్యపై ఈనెల 29వ తేదీన 'ఈనాడు- మేమున్నాం మీకు తోడుగా' కథనం ప్రచురితమైంది. స్పందించిన నీటి విభాగం డీఈ రామూర్తి కార్మికుల చేత శుభ్రత పనులు చేయించారు.

వ్యవసాయ మార్కెట్ యార్డు ధరలు

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం పలికిన వివిధ పంట దిగుబడుల ధరలు. పత్తి క్వింటాలు గరిష్ఠం రూ.7499, మధ్యస్థం రూ.7209. కనిష్ఠం రూ.4018, వేరుశనగ రూ. 4488-6847-6146, ఆముదాలు రూ. 5380-5880-5759లు పలికాయి.

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

తుగ్గలిలో ఆర్డీవో తనిఖీలు

తుగ్గలి, న్యూస్‌టుడే: తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పత్తికొండ ఆర్డీవో భరత్‌నాయక్ శనివారం తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఓపీ రిజిస్టర్, మందులు పరిశీలించారు. వైద్య సేవలపై స్థానిక వైద్యాధికారి రోజారమణిని అడిగి తెలుసుకొన్నారు. అంతకుముందు తహసీల్దార్ కార్యాలయం, అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆయన వెంట తహసీల్దార్ రవి, ఆర్ఐ వెంకటరాముడు ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆదోని: 77996 66004 ఆలూరు: 80085 62277 పత్తికొండ: 80085 73822

మద్దికెర, న్యూస్‌టుడే: ?: మద్దికెర-చిప్పగిరి గ్రామాల మధ్య పొలాలకు వెళ్లే దారి అధ్వానంగా మారింది. **- మల్లికార్జున, మద్దికెర.**

✔: పరిశీలించి మరమ్మతులకు ప్రతిపాదిస్తాం. **- వెంకటేశ్వర్లు, ఏఈ మద్దికెర.**

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ?: పత్తికొండ-గుత్తి, పత్తికొండ-దేవనకొండ రహదారులపై పలు చోట్ల గుంతలు పడ్డాయి. **- తిప్పన్న, పెద్దహుల్తి.**

✔: రహదారుల మరమ్మతుల కోసం అవసరమైన నిధులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. **- సునీల్, ఆర్అండ్‌బీ ఏఈ, పత్తికొండ.**

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణం లోని 40వ వార్డులో సామూహిక శౌచాలయం కూలిపోయింది. **- లక్ష్మి, ఆదోని.**

✔: సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం. **- నాసీర్‌హుస్సేన్, ఇన్‌ఛార్జి, కమిషనర్.**

?: చిప్పగిరి మండల పరిధిలోని రామదుర్గం ఉన్నత పాఠశాలకు వెళ్లే మార్గంలో చెత్త పేరుకుపోయింది. వెంటనే తొలగించాలి. **- చంద్రశేఖర్**

✔: పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి తెలిపి రెండు, మూడు రోజుల్లో తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **- రోహిణి, సర్పంచి రామదుర్గం – న్యూస్‌టుడే, చిప్పగిరి**

ఉపన్యసించారు.. బహుమతులు పట్టారు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: పట్టణంలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఎం. అబ్దుల్ కలీక్, కె.రాజులి, రిహానా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. మల్లికార్జున బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నిరంజన్, సుధాకర్, లోకేష్‌నాయక్, కోటి తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున, ఉపాధ్యాయులు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: వివిధ పోటీల్లో పాల్గొనటం వల్ల విద్యార్థుల్లో మానసిక పరిపక్వత పెంపొందుతుందని పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు సి. రంగనాథ్ అన్నారు. పత్తికొండ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. విద్యార్థులపై సెల్‌ఫోన్ ప్రభావం అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ కె.నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బహుమతులు అందుకున్న విజేతలు

పట్టని ఆరోగ్య కేంద్రాలు

☛ రోగులకు పూర్తిస్థాయిలో అందని సేవలు

ఆదోని వైద్యం, న్యూస్‌టుడే: పట్టణంలో ఆరు అర్బన్ ఆరోగ్య కేంద్రాలున్నాయి. వాటిలో మూడు చోట్ల వైద్యుల కొరత ఉంది. ఫలితంగా ఒక్కో వైద్యుడికి రెండేసి కేంద్రాల బాధ్యతలు అప్పగించారు. దీంతో వారు ఏ కేంద్రానికి సరైన న్యాయం చేయలేకపోతున్నారు. పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందక సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా శివారు ప్రాంతాలు, మురికి వాడలకు దగ్గరున్న వార్డులో అపరిశుభ్రతతో ప్రజలు వ్యాధుల బారిన పడి సతమతమవుతున్నారు.

● పట్టణంలో హనుమాన్‌నగర్, అరుణ్‌జ్యోతినగర్, శంకర్‌నగర్, ఇందిరానగర్‌తో పాటు కొత్తగా బంగారు బజారు, హవన్నపేట ఆరోగ్య కేంద్రాలతో కలిపి ఆరు కేంద్రాలున్నాయి. ఒక్కో

బంగారు బజారు ఆరోగ్య కేంద్రంలో ఖాళీ కుర్చీలు

కేంద్రం పరిధిలో సరాసరి 25-30 వేల జనాభా ఉన్నారు. రోజు ఓపీ 50-80 వరకు ఉంటుంది. కేంద్రాల్లో నిత్యం గర్భిణులకు పరీక్షలు, కాన్పులకు సిఫారసు చేయడం, పిల్లలకు వ్యాక్సినేషన్ వేయడం, వివిధ రకాల సర్వేలు, ఆరోగ్య సదస్సులు తదితరాలుంటాయి. ప్రస్తుతం బంగారు బజార్ ఆరోగ్య కేంద్రంలో వైద్యుడు అందుబాటులో లేరు. ఐదు కి.మీ ఉన్న హనుమాన్‌నగర్ కేంద్ర వైద్యుడికి బాధ్యతలు అప్పగించారు. ఇందిరానగర్ కేంద్రంలో వైద్యుడు లేకపోవడంతో శంకర్‌నగర్ కేంద్రం నుంచి బాధ్యతలు చూస్తున్నారు. అరుణ్‌జ్యోతినగర్ కేంద్రం బాధ్యతలు హవన్నపేట కేంద్రం వైద్యురాలికి అప్పగించారు. తక్కువ జనాభా ఉండే పీహెచ్‌సీలకే ఇద్దరేసి వైద్యులున్నారు. అర్బన్ ఆరోగ్య కేంద్రాలకు ఒక్కరే వైద్యుడు ఉన్నారు. ప్రతి కేంద్రంలో ఇద్దరేసి స్టాఫ్ నర్సులుండాలి. కానీ ఒకటో, రెండో కేంద్రాల్లో మాత్రమే ఉన్నారు. హనుమాన్‌నగర్ వైద్య కేంద్రంలో రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. తాత్కాలికంగా ఓ వ్యక్తిని నియమించుకొని సేవలందిస్తున్నారు.

వైద్యుల కొరత

ఆరోగ్య కేంద్రాలకు పది పడకలతో పాటు అత్యాధునిక వైద్య పరికరాలు ఇచ్చారు. కేంద్రాల్లో మందులు నిండుగా ఉన్నాయి. వైద్యుల కొరత వేధిస్తోంది. వైద్యులు లేక రోగులకు కింది స్థాయి సిబ్బందే సేవలందిస్తున్నారు. పెద్ద సమస్యలు వస్తే చరవాణి ద్వారా వైద్యుడిని సంప్రదిస్తున్నారు. ఒక్కో అర్బన్ కేంద్రంలో మెడికల్ ఆఫీసర్, ఇద్దరు స్టాఫ్ నర్సులు, ఫార్మాసిస్టు, డేటా ఎంట్రీ ఆపరేటర్, ల్యాబ్ నిపుణుడు, లాస్ట్ గ్రేడ్ సర్వీస్ సిబ్బంది అందుబాటులో ఉండాలి. స్థానిక వార్డులో ఉన్న ఆసుపత్రులు కావడంతో ప్రజలకు సత్వరం వైద్య సేవలు అందుతాయి. వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లేందుకు వ్యయప్రయాసాలు తగ్గుతాయి.

మాట్లాడుతున్న గుత్తా రోహిత్

ప్రజలకు న్యాయం జరిగేలా పనిచేయాలి

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకులు ఆర్థిక, సామాజిక, రాజకీయ న్యాయానికి విరుద్ధంగా పాలన సాగిస్తున్నారని హెచ్‌ఆర్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గుత్తా రోహిత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు యుజీ శ్రీనివాసులు బీఎస్పీ నాయకులు రామలింగయ్య అన్నారు. పట్టణంలోని రెవెన్యూ భవన్‌లో శనివారం పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవంపై సభ నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. పాలకులు, ప్రజా వ్యతిరేక విధానాలతో రాజ్యాంగం ప్రమాదంలో పడిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని ప్రజలు పోరాడి రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

మైనార్టీల సంక్షేమానికి చేయూతనివ్వండి

హొళగుంద, న్యూస్‌టుడే: మైనార్టీల సంక్షేమానికి తోడ్పాటు అందించాలని వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ కె.జాకీర్ కోరారు. ఈ మేరకు శనివారం కర్నూలులో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిణి సబిహా పర్వీన్‌ను కలిసి వినతిపత్రం అందించారు. హొళగుందలోని ఈద్గాతోపాటు శ్మశాన వాటిక చుట్టూ ప్రహరీ నిర్మించాలని, మైనార్టీ యువకులకు శిక్షణ తరగతులు నిర్వహించి ఉపాధి కల్పించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సద్దాం తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

బిల్లేకల్లు, (ఆస్పరి), న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. మండలంలోని బిల్లేకల్లులో శనివారం రైతన్నా.. మీకోసం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పర్యటించి కరపత్రాలను అందజేశారు. వారు మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్‌లు రైతుల సంక్షేమం కోసమే పని చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ముళ్ల పొదల్లో చెత్తసంపద కేంద్రం

గ్రామంలో 3వేల జనాభా ఉన్నారు. ఇళ్ల నుంచి చెత్తను సేకరించాలి. ఎక్కడ పడితే అక్కడ పారబోయకుండా చెత్తతో సంపద సృష్టించాలనే లక్ష్యం పూర్తిగా నీరుగారిపోయింది. ఏళ్ల తరబడి ముళ్లపొదల్లో ఎలాంటి అభివృద్ధి మూసుకుపోయింది. అధికారులు దానిని వినియోగంలోకి తెచ్చేందుకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. మండలంలోని హంప గ్రామంలో రూ.3 లక్షలతో నిర్మించిన చెత్త సంపద కేంద్రం వినియోగంలో లేనందున పూర్తిగా శిథిలమైంది. అధికారులు దానికి వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, హంప, (మద్దికెర)

పాచి పట్టి.. అధ్వానంగా మారి

గిరిగెట్ల గ్రామంలో తాగునీటి ట్యాంకులు పాచి పట్టి అధ్వానంగా మారాయి. వాటి నిర్వహణ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. ట్యాంకు పైభాగంలోనే ఇలా ఉంటే లోపలి భాగం ఏవిధంగా ఉంటుందోనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరచు నీటి ట్యాంకులను శుభ్రం చేయించి, నీటిలో బ్లీచింగ్ పౌడర్ చల్లించేలా

చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. నీటి ట్యాంకులు ఉన్న ప్రదేశంలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, గిరిగెట్ల(తుగ్గలి)

రైతుకు కరపత్రం అందజేస్తున్న తిక్కారెడ్డి తదితరులు

వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం

బైచిగేరి (ఆదోని గ్రామీణం), న్యూస్‌టుడే : రైతుల సంక్షేమాన్ని గత వైకాపా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు తిక్కారెడ్డి అన్నారు. మండలంలోని బైచిగేరిలో శనివారం రైతన్నా..మీకోసం, రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను రైతులకు వివరించి కరపత్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని అన్నివిధాలా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రాయితీపై వ్యవసాయ పరికరాలు అందజేస్తోందన్నారు. తెదేపా సీనియర్ నేత ఉమాపతినాయుడు, కురుబ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ దేవేంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

వెల్దుర్తి, న్యూస్‌టుడే: పాఠశాల బస్సుల్లో సరైన జాగ్రత్తలు తీసుకోవాలని సీనియర్ ఎంవీఐ రవిందర్‌కుమార్ అన్నారు. వెల్దుర్తిలో విద్యానికేతన్ పాఠశాలలో పాఠశాల బస్సులను శనివారం తనిఖీ చేశారు. బస్సుల నిర్వహణలో యాజమాన్యం తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. విద్యార్థులకు బస్సు ప్రయాణం, రోడ్డు దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

జలహారతిపై సమాచారమివ్వకపోతే ఎలా..

☛ సమావేశంలో నిలదీసిన సభ్యులు

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే : పట్టణ శివారులోని రాంజల చెరువు వద్ద డిసెంబరు 1న చేసే జలహారతి కార్యక్రమంపై సమాచారం ఇవ్వకపోవడం సరికాదని కౌన్సిల్ సభ్యులు బాలాజీయాదవ్, రఘునాథ్ రెడ్డి, లలితా మధుసూదన్‌శర్మ అన్నారు. ఛైర్‌పర్సన్ లోకేశ్వరి అధ్యక్షతన శనివారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఇది ప్రజల కార్యక్రమమా.. లేదా ప్రైవేటుగా నిర్వహిస్తున్నారా అన్ని ప్రశ్నించారు. ప్రచార ఫ్లెక్సీలో ఎమ్మెల్యేతోపాటు ఛైర్‌పర్సన్ చిత్రాలు ముద్రించారని, వైస్ ఛైర్మన్లు, తమ చిత్రాలు వద్దా అని నిలదీశారు. స్పందించిన ఇన్‌ఛార్జి కమిషనర్ నాసీర్‌హుస్సేన్ ఆహ్వాన పత్రికలు ముద్రించి పిలుస్తామన్నారు. తన వార్డులో అభివృద్ధి పనులు చేసుకోలేకపోతున్నానని ఒకటో వార్డు సభ్యురాలు పార్వతి తెలిపారు. భీమిరెడ్డి నగర్‌లో

మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ లోకేశ్వరి

ఎమ్మెల్యే చేత పురపాలక ఉర్దూ పాఠశాల భవనానికి సంబంధించి ప్రైవేటు స్థలంలో భూమి పూజ ఎలా చేయించారన్నారు. పలువురు తమ వార్డు పరిధిలోని సమస్యలను సమావేశం దృష్టికి తెచ్చారు. సభ్యులు 12 అంశాలతో అజెండాను ఆమోదించారు. ఎంఈ సత్యనారాయణ, ప్రజారోగ్యాధికారి డా.సందీప్, వైస్ ఛైర్మన్లు ముల్లామహమ్మద్‌గౌస్, నరసింహులు, డీఈలు రామ్మూర్తి, గోపినాథ్, రాజశేఖర్‌రెడ్డి, ఏఈలు, వివిధ విభాగాధికారులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

ఆదోని : మాట్లాడుతున్న ఎంఈవో భూపాల్‌రెడ్డి

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల మానసిక ఉల్లాసం కోసం ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారులు భూపాల్‌రెడ్డి, శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మండల స్థాయి ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఆదోని స్పోర్ట్స్ మండల కో-ఆర్డినేటరు జి.రామన్న, క్రికెట్ సెలక్షన్ కమిటీ సభుయులు వెంకటేశు, నందీస్‌ప్రసాద్, త్రోబాల్ సెలక్షన్ కమిటీ సభ్యులు అంజినమ్మ, బేబి, ఆదోని వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్దికెర, న్యూస్‌టుడే: స్థానిక బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఎంఈవోలు రంగస్వామి, మోహన్ ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించారు.

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన ఉపాధ్యాయుల క్రీడా పోటీలను మండల విద్యాధికారులు రాజా రామ్మోహన్, రమేశ్ ప్రారంభించారు.

హొళగుంద, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారులు సుధారాణి, కబీర్‌సాబ్ ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించారు.

ఆలూరు, న్యూస్‌టుడే : ప్రభుత్వ రెండో ఉన్నత పాఠశాల మైదానంలో పురుష ఉపాధ్యాయులకు క్రికెట్, జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయినులకు త్రోబాల్ పోటీలు మండల విద్యాధికారులు కోమలాదేవి, చిరంజీవిరెడ్డి ప్రారంభించారు.

కుంకనూరు (దేవనకొండ) న్యూస్‌టుడే : కుంకనూరు ఉన్నత పాఠశాలలో ఎంఈవో విజయ నిర్మలాదేవి, మండల కోఆర్డినేటర్ రామచంద్రుడు, ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి, నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించారు.

ఖైదీలతో మాట్లాడుతున్న జిల్లా రెండో అదనపు జడ్జి సుధ

న్యాయవాదిని ఏర్పాటు చేస్తాం

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆర్థిక స్థోమత లేని ముద్దాయిలకు ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని ఆదోని జిల్లా రెండో అదనపు జడ్జి సుధ పేర్కొన్నారు. ఆదోని ప్రత్యేక ఉప కారాగారాన్ని శనివారం తనిఖీ చేశారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ తరుపున ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేసే వెసులుబాటు ఉందని ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో జైలర్ నజీర్ అహ్మద్, న్యాయవాది ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఖైదీల పట్ల సిబ్బంది ఆదరణ చూపాలని పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి జ్యోత్స్నాదేవి సూచించారు. పత్తికొండ ఉప కారాగారాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ.. ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. కారాగారంలో సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. న్యాయవాదులు దామోదర్‌ఆచారి, అశోక్‌కుమార్, రాజశేఖర్‌నాయుడు, అరుణ్‌లు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి

వేతనాలు చెల్లించకుంటే సమ్మెలోకి వెళ్తాం

ఆలూరు, న్యూస్‌టుడే : వేతనాలు చెల్లించకుంటే సమ్మెలోకి వెళ్తామని బాపురం, చింతకుంట రక్షిత మంచి నీటి పథకాల కింద విధులు నిర్వహిస్తున్న ఒప్పంద కార్మికులు హెచ్చరించారు. వేతనాలు ఇవ్వాలని శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆలూరు గ్రామీణ నీటి సరఫరా విభాగ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణ స్వామి, హనుమంతు మాట్లాడుతూ గత ఏడు నెలలుగా ఒప్పంద కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఈ రాంనీలాకు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ నేతలు, ఒప్పంద కార్మికుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక నగదు

ఆలూరు, న్యూస్‌టుడే : ఆలూరు గిరిజన గురుకుల బాలికలు, బాలుర ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థులకు కలెక్టర్ ప్రోత్సాహక నగదు అందించారు. విద్యార్థులు ఐషమ్మ, వైష్ణవిలు రాష్ట్రస్థాయి వాలీబాల్‌లో ప్రతిభ చాటారు. ఆశ్రమ పాఠశాలకు చెందిన సంజీవరాజు అథ్లెటిక్స్‌లో రాణించారు. గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమేష్ విద్యార్థులకు చెరో రూ.5 విలువైన చెక్కులు అందజేసి మాట్లాడుతూ..విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్న ఉద్దేశంతో కలెక్టరు ప్రోత్సాహక నగదు అందించారన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రేఖామణి, జమ్మన్న, వ్యాయామఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శిరస్త్రాణమే.. శ్రీరామరక్ష

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ద్విచక్రవాహన చోదకులు శిరస్త్రాణం ధరించి వాహనాలు నడపాలని.. ఆదోని డీఎస్పీ మర్రిపాటి హేమలత పేర్కొన్నారు. పట్ట

హెల్మెట్లు ధరించి బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

ణంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో రహదారి ప్రమాదాల నివారణలో భాగంగా సేఫ్టీ ఫస్ట్ - హెల్మెట్ మస్ట్' నినాదంతో పట్టణ ప్రధాన రహదారిపై అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ..అందరూ తప్పనిసరిగా హెల్మెంట్లు ధరించాలన్నారు. ట్రాఫిక్ సీఐ గౌస్, పట్టణ సీఐలు శ్రీరామ్, రాజశేఖర్‌రెడ్డి, రామలింగమయ్య, తాలుకా సీఐ నల్లప్ప, ఎస్సైలు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

జొన్నగిరి(తుగ్గలి): జొన్నగిరిలో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఆర్ఐ వెంకటరాముడు తెలిపారు. చట్టాలపై అవగాహన కల్పించామన్నారు.

ఆదోని పాతపట్టణం: ఆదోని డివిజన్లో విద్యుత్ వినియోగదారులు సెలవు రోజుల్లో విద్యుత్ బిల్లులు చెల్లింపుకు అవకాశం కల్పించామని ఆ శాఖ ఆదోని ఏడీఏ పురుషోత్తం తెలిపారు. నేడు కేంద్రాలు తెరిచే ఉంటాయన్నారు.

మద్దికెర: మద్దికెర కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న శివకుమార్‌కి సచివాలయాల డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని పనిచేసేలా అధికారులు ఆదేశాలు ఇచ్చారు.

వెల్దుర్తి: అమరావతిలో మాక్ అసెంబ్లీలో పాల్గొన్న వెల్దుర్తి గురుకుల పాఠశాల విద్యార్థి గాయత్రికి తెదేపా నాయకుడు బలరాంగౌడ్ రూ. 10వేలు, తెదేపా నాయకుడు రామకృష్ణ ఆచారి రూ.2500 నగదు అందజేశారు.

దేవనకొండ: మండలంలోని సచివాలయం-1లో డిజిటల్ అసిస్టెంట్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని జనసేన నాయకులు ఉచ్చీరప్ప, రామాంజనేయులు డిప్యూటీ ఎంపీడీవో గోపాల్‌కు వినతిపత్రం ఇచ్చారు.

దేవనకొండ: దేవనకొండలోని సంత మార్కెట్ వద్ద అపరిశుభ్రత నెలకొనడంపై గ్రామానికి చెందిన కాయూష్ అనే యువకుడు చిత్రం తీసి ఇన్‌స్టాగ్రామ్‌లో తెదేపా ఆలూరు బాధ్యురాలు వైకుంఠం జ్యోతికి పంపారు. స్పందించిన ఆమె పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించారు.

పత్తికొండ గ్రామీణం: పత్తికొండ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల పదవీ విరమణ పొందిన వనజాదేవికి ప్రధానోపాధ్యాయిని శ్రీదేవి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వనజాదేవి, నాగభూషణం దంపతులను శాలువాతో సత్కరించారు.

పత్తికొండ గ్రామీణం: పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టులో శనివారం నిర్వహించిన ప్రీ సిట్టింగ్ లోక్ అదాలత్‌లో నాలుగు కేసులు పరిష్కారమైనట్లు జడ్జి జ్యోత్స్నదేవి తెలిపారు.

ఆస్పరి: మండలంలోని బిల్లేకల్లుయ గ్రామంలో సీఐ గంగాధర్ రహదారి ప్రయాణంలో వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అతివేగం ప్రమాదకరం అన్నారు.

ఆదోని నేరవార్తలు: పట్టణంలోని సీఎస్ఐ హోలీట్రినిటీ చర్చిలో ఈనెల 23న ప్రార్థనల సమయంలో తనను బెదిరింపులకు గురి చేశారని అమృత్‌రాజ్ ఫిర్యాదు మేరకు చర్చి పాస్టర్ భరత్ ఇజ్రాయిల్, డేవిడ్, ఎమిలి, విల్సన్‌బాబు, నిర్మల జ్యోతి, అఖిల్‌కుమార్, నిఖిల్‌కుమార్, గ్లాడియాలపై కేసు నమోదు చేసినట్లు రెండో పట్టణ సీఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.

పెరవలి, (మద్దికెర), న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీలకు చెందిన రైతులకు వంద శాతం రాయితీతో ప్రభుత్వం సూక్ష్మ, బిందు సేద్య పరికరాలు అందిస్తుందని ఏవో రవి తెలిపారు.

నీరుగారిన లక్ష్యం

☛ తాగునీటికి తప్పని తిప్పలు

మద్దికెర, న్యూస్‌టుడే: ప్రజలకు తాగునీరు అందించాలనే లక్ష్యంతో నిర్మించిన నీటి పథకం నీరుగారింది. రూ.లక్షలు వెచ్చించి నిర్మించారు. లక్ష్యం చేరకుండానే నిరుపయోగంగా మారాయి. ఎలాంటి సేవలు అందించకుండానే శిథిలమైపోయాయి. మినీ ట్యాంకుల నిర్మాణాలు పగిలిపోయాయి. గుత్తేదారులు, అధికారులు పట్టించుకోవడం లేదు. వాటి నిర్వాహణ గాలికి వదిలేశారు. అలాగే వదిలేస్తే అవి పూర్తిగా పనికి రాకుండా పోతాయని స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు. మద్దికెరలోని ప్రభుత్వ కాలనీ నిర్మాణంలో భాగంగా రూ.15.50 లక్షలతో ఏర్పాటు చేసిన నీటి పథకం నుంచి చుక్క నీరందడం లేదు. దీనికి తోడు అవి మూలకు చేరాయి.

నీరందకుండానే శిథిలం

మద్దికెరలో గత వైకాపా హయాంలో 220 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చారు. 204 మందికి పక్కా గృహాలు మంజూరు చేశారు. అక్కడ కొందరు ఇళ్లు నిర్మించుకున్నారు. కొన్ని కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఇళ్ల నిర్మాణ సమయంలో లబ్ధిదారులకు తాగునీటి కోసం రూ.15.50 లక్షలతో నీటి పథకం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా కాలనీలో 6 చోట్ల మినీ ట్యాంకులు నిర్మించారు. వాటి నుంచి

శిథిలమైన మినీ ట్యాంకు

నీరందక ముందే శిథిలయయ్యాయి. ఇళ్ల నిర్మాణ సమయంలో లబ్ధిదారులు నీటి కోసం అవస్థలు పడ్డారు. ట్యాంకర్ల ద్వారా నీటిని తెచ్చుకున్నారు. 3 ట్యాంకులు పూర్తిగా ముళ్లపొదల్లో మూసుకుపోయాయి. మరో 3 పగిలిపోయాయి. వాటి నిర్వాహణలో అధికారులు నిర్లక్ష్యం వహించారు. వాటికి ఇప్పటి వరకు మరమ్మతులు చేపట్టలేదు. ప్రజలకు నీరందించేలా చర్యలు చేపట్టలేదు. అధికారులు శిథిలమైన ట్యాంకులకు మరమ్మతులు చేయాల్సి ఉంది.

చర్యలు తీసుకుంటాం

- మయాంక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

కాలనీలోని మినీ ట్యాంకులను పరిశీలించి చర్యలు తీసుకుంటాం. నిరుపయోగంగా మారిన వాటిని మరమ్మతులు చేసి వినియోగంలోకి తెస్తాం. స్థానికులకు నీటి ఎద్దడి లేకుండా చేస్తాం.

జిల్లా సాధన శిబిరాన్ని రాజకీయం చేయడం సరికాదు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: జిల్లా సాధన కోసం రిలే నిరహారదీక్షలు చేస్తున్న శిబిరం వద్ద రాజకీయ విషయాలు మాట్లాడడం సరికాదని ఆదోని తెదేపా సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు పేర్కొన్నారు. అక్కడికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి చేయలేదనడం దారుణమన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదోనిని జిల్లాగా ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. ఆదోని జిల్లా కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి రాజకీయం చేయాలనుకోవడం సరికాదన్నారు.


మాట్లాడుతున్న తెదేపా సీనియర్ నేత ఉమాపతినాయుడు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

మాట్లాడుతున్న జూటూరు హేమలత

చిప్పగిరి, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతిఒక్కరు పార్టీలకు అతీతంగా పని చేయాలని ఎంపీపీ జూటూరు హేమలత అన్నారు. చిప్పగిరి మండల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. సచివాలయ సిబ్బంది, గృహ నిర్మాణ శాఖాధికారులు అర్హులైన వారందరికీ పక్కా గృహాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలు ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బెల్డోణ సహకార సంఘం అధ్యక్షుడు కొండా రామాంజనేయులు, తహసీల్దారు ఇజాజ్ అహమ్మద్, ఎంపీడీవో అల్లా బకాష్, డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు, ఎంఈవోలు సావిత్రమ్మ, ఏవో శ్రీరాం ప్రవీణ్, ఏఈలు వెంకట రమణి, వెటర్నరీ డా. దివకార్‌బాబు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఈరమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వ గోదాములను వినియోగించుకోవాలి

చిప్పగిరి, న్యూస్‌టుడే: రైతులు ప్రభుత్వ గోదాములను వినియోగించుకోవాలని బెల్డోణ సహకార సంఘం ఛైర్మన్ కొండా రామాంజనేయులు కోరారు. చిప్పగిరి మండలం, నగరడోణలో రూ. 17.50 లక్షల వ్యయంతో కేంద్ర ప్రభుత్వ నిర్మించిన గోదాములను శనివారం పరిశీలించారు. రైతులు గోదాముల్లో ధాన్యం నిల్వ చేసుకోవచ్చన్నారు. సీఈవో హరికృష్ణ, తెదేపా మండల కన్వీనర్ కొండా పురుషోత్తం పాల్గొన్నారు.

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

వెల్దుర్తి, న్యూస్‌టుడే: బాల్యవివాహాలు చట్టారీత్యా నేరమని ఐసీపీఎస్ అధికారిణి దీప అన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో బాల్యవివాహ ముక్త్ భారత్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. చిన్న వయసులో వివాహాలు చేస్తే ఎన్నో సమస్యలు ఉత్పన్నం అవుతాయన్నారు. బాల్యవివాహాలు చేస్తే 10 ఏళ్ల వరకు శిక్షలు పడతాయన్నారు. బాలకలకు పోక్సోచట్టం గురించి వివరించారు.

తల్లీబిడ్డల అంత్యక్రియలు పూర్తి

వెల్దుర్తి, న్యూస్‌టుడే: అనంతపురంలో అనుమానస్పద స్థితిలో మృతి చెందిన తల్లి అమూల్య, కుమారుడు సహర్స్‌ల మృతదేహాలకు శనివారం వెల్దుర్తిలో అంత్యక్రియలు నిర్వహించారు. భర్త రవికుమార్ వేధిపులతోనే కుమార్తె మృతి చెందిందని తల్లితండ్రులు వాపోయారు. కుమార్తెకు తామే అంత్యక్రియలు చేయాల్సి వచ్చిందని కన్నీరుమున్నీరైన తీరు స్థానికులను కలచివేసింది. రవికుమార్‌పై విచారణ చేసి శిక్షించాలని ఎస్టీ సాధన కమిటీ నాయకులు వెంకటనాయుడు, తల్లితండ్రులు డిమాండ్ చేశారు.

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఉపన్యసించి.. ప్రతిభ చాటి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఉపన్యాస పోటీల్లో ప్రతిభ సాధించాలని నలందా స్కూల్ కరస్పాండెంట్ తిరుపతయ్య అన్నారు. పాఠశాలలో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ఉపన్యాస పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో తిరుపతయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో దాగిన ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు పోటీ పరీక్షలు దోహదపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ పోటీ పరీక్షలపై ఆసక్తి చూపాలన్నారు. శ్రీధర్, మంజునాథ్, రామకృష్ణులు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, బాబు, శోభ పాల్గొన్నారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

నియామకాలు చేపట్టాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: మున్సిపాలిటీలో మృతి చెందిన కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని ఏఐటీయూసీ నాయకులు తిమ్మగురుడు డిమాండు చేశారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా చేపట్టారు. ఏళ్లుగా పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించలేదన్నారు.

వేసవిలో నీటి ఎద్దడి రావొద్దు

మంత్రాలయం, న్యూస్‌టుడే: వేసవిలో నీటి ఎద్దడి రాకుండా అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ గిరిజమ్మ అధికారులను సూచించారు. మంత్రాలయం ఎంపీడీవో కార్యాలయంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆమె హాజరయ్యారు. సర్వసభ్య సమావేశంలో అధికారులు, సిబ్బంది తమ శాఖల గురించి తెలియజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఎమ్మిగనూరు 8008573824 కోడుమూరు 9885988357 కౌతాళం 8008574313

కోసిగి, న్యూస్‌టుడే: ?: కోసిగి మండల కేంద్రం స్థానిక శాంతి నగర్ కాలనీలో రెండు నెలలుగా డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయకపోవడంతో దుర్వాసనతో పాటు రాత్రి దోమల బెడద ఎక్కువైంది. -రామకృష్ణ, స్థానికుడు

✔: పారిశుద్ధ్య కార్మికులను పంపించి డ్రైనేజీ శుభ్రం చేయిస్తాం. -రంగస్వామి, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి

కోసిగి, న్యూస్‌టుడే: ?: కోసిగి మండలం కామనదొడ్డి గ్రామంలో బస్టాండ్ సమీపంలో ఉన్న తాగునీటి ట్యాంకుకు సరైన సమయంలో నీటి సరఫరా జరగకపోవడంతో ప్రజలు నీటికోసం అవస్థలు పడుతున్నారు. -వీరేష్

✔: లైన్‌మెన్‌ను పంపించి సమస్య పరిష్కరిస్తామన్నారు. -నరసింహగౌడ్, సర్పంచ్, కామనదొడ్డి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: మునిగేపేటలో మురుగుకాలువలో కంకర తేలి ప్రమాదకరంగా ఉంది. రహదారి నిర్మించండి. -చిన్నరంగన్న, కాలనీవాసి

✔: రహదారి పనులకు ప్రతిపాదనలు పెట్టాం -గంగిరెడ్డి, పురపాలక కమిషనర్

?: గూడూరు రోడ్డు పక్కన చెత్త పారవేయడంతో దుర్వాసన వస్తోంది. -సోమన్న, కాలనీవాసి

✔: రహదారిలో శుభ్రం చేయిస్తాం -శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: గాంధీనగర్ కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉంది. -బజారప్ప, కాలనీవాసి

✔: సమస్య రాకుండా చూస్తాం - గంగిరెడ్డి, పురపాలక కమిషనర్

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మండలంలోని చిన్న తుంబళం గ్రామంలో చాలా రోజుల నుంచి మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. -హనుమంతు, చిన్నతుంబళం

✔: సమస్యను గ్రామ కార్యదర్శి, సర్పంచి దృష్టికి తీసుకెళ్తాం. -ప్రభావతిదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు.

వసతి లేక.. చదువు సాగక

◆ విద్యకు దూరమవుతున్న విద్యార్థులు

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి చదువుకునే విద్యార్థులకు వసతి గృహాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పశ్చిమ ప్రాంతం కరవు కాటకంతో వలసలు ఎక్కువ. విద్యార్థులకు కనీసం ఉన్నత పాఠశాల స్థాయి విద్య అందించాలని ప్రభుత్వ ఉద్దేశం. దీంతో దశాబ్దాల క్రితం కోడుమూరులో బాలుర వసతి గృహాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఈ వసతిగృహాన్ని మూసేశారు. దీంతో వసతికి, ఉన్నత విద్యకు పేద, గ్రామీణ విద్యార్థులు దూరమయ్యారు. వసతి గృహాలుంటే ఇక్కడే ఉండి చదువుకునే అవకాశం ఉండేదని పేద, గ్రామీణ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అతికష్టం మీద పలువురు విద్యార్థులు గ్రామాల నుంచి పాఠశాలలకు రాకపోకలు సాగిస్తున్నారు.

కోడుమూరులో శిథిలమైన ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహం

వందమంది సామర్థ్యం

కోడుమూరు జీవీఆర్ ఉన్నత పాఠశాలలో వెయ్యి మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రైవేటు పాఠశాలల్లోనూ చాలా మంది ఇతర గ్రామాల నుంచి చదువుకునేందుకు వస్తున్నారు. అందులో కోడుమూరు, గోనెగండ్ల, దేవనకొండ, కృష్ణగిరి తదితర మండలాల నుంచి విద్యార్థులు వచ్చి వెళ్తుంటారు. నిత్యం ప్రయాణం ఇబ్బందిగా ఉంటుందనే ఉద్దేశంతో దశాబ్దాల క్రితం బీసీలకు కోడుమూరులో వసతి గృహాన్ని ఏర్పాటుచేశారు. వంద సీట్లు కేటాయించారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రి, గ్రంథాలయం, అగ్నిమాపక కేంద్రాలకు ఉపయోగించిన గదులు ఖాళీగా ఉండటంతో వసతికి కేటాయించారు. అవి శిథిలావస్థకు చేరుకోవటంతో గత ప్రభుత్వం 2022సంవత్సరంలో మూసేసింది. దాంతో చాలా మంది పల్లెల నుంచి వచ్చే విద్యార్థులకు వసతి కరవైంది. సంవత్సరాలు గడుస్తున్నా బీసీ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించకుండా, కనీసం అద్దె భవనంలో కొనసాగించడం లేదు. కూటమి ప్రభుత్వమైనా తిరిగి అందుబాటులోకి తీసుకురావాలని, లేదంటే పాత భవనాలను మరమ్మతులు చేయించాలని విద్యార్థులు కోరుతున్నారు.

బస్సు సౌకర్యం లేదు - పరశురాముడు, 10వ తరగతి

మాది ముడుమలగుర్తి గ్రామం. కోడుమూరులో బీసీ వసతిగృహం లేకపోవటంతో రోజూ 5కి.మీ.లు రాకపోకలు సాగిస్తున్నా. మా ఊరికి కనీసం బస్సు సౌకర్యం లేదు. రోజు తిరిగేందుకు ఇబ్బంది పడుతున్నాం. ఆటోలో ప్రమాదకరంగా ప్రయాణం చేస్తున్నా. కొన్ని సందర్భాల్లో ఆటో లేకపోతే సైకిల్, నడుచుకుంటూ వెళ్తాను.

ఆర్థిక ఇబ్బందులు - అరవింద్, వేంగొడు

మాది గోనెగండ్ల మండలం వేంగొడు గ్రామం. మా ఊరిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లేదు. దీంతో రోజూ కోడుమూరు ఉన్నత పాఠశాలకు వెళ్తుంటాను. వేళకు బస్సులు ఉండవు. దాంతో డబ్బులు చెల్లించి ఆటోలో వెళ్లాలి. ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి. వసతి లేక అవస్థలు పడుతున్నాం. కనీసం అద్దె గదిలో నిర్వహిస్తే దూర ప్రాంతాల నుంచి వచ్చే మాకు ఉపయోగపడుతుంది.

పంచసూత్రాలతో రైతులకు లాభం

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పంచ సూత్రాలతో రైతులకు లాభసాటి వ్యవసాయం సాధ్యమని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు. కల్లపరిలో శనివారం నిర్వహించిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. నీరు భూమిలోకి చేరేలా ఇంకుడు గుంతలు తప్పక సంరక్షించుకోవాలని సూచించారు. మిశ్రమ పంటలను సాగు చేయాలని, సూక్ష్మ సేద్యానికి వంద శాతం ఇచ్చే రాయితీని సద్వినియోగం చేసుకోవాలని, సాగులో సాంకేతికతను వినియోగించుకోవాలన్నారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం, ఉల్లి రైతులకు రూ.లక్ష వరకు ప్రభుత్వం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి రవిప్రకాష్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దస్తగిరి

ఆర్పీల సమస్యలు పరిష్కరించాలని వినతి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: మెప్మాలో ఆర్పీలుగా పనిచేస్తున్న వారు వేతనాలతో పని చేస్తున్నారని తక్షణమే సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు రాముడు కోరారు. శనివారం మెప్మా సీఈవోకు వినతి పత్రాన్ని అందజేశారు. రాముడు మాట్లాడుతూ మహిళలపై పని ఒత్తిడి పెంచారు తప్ప నిధులు కేటాయింపులు లేవన్నారు. ఆర్పీలకు కనీస వేతనం కింద రూ.26వేలు, ఇతర బకాయిలు పంపిణీ చేయాలని డిమాండు చేశారు. లేదంటే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కల్యాణంలో పురోహితుడు.

ఘనంగా కోన వెంకటేశ్వరస్వామి కల్యాణం

కృష్ణదొడ్డి(సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని కృష్ణదొడ్డి గ్రామంలోని కోన వెంకటేశ్వరస్వామి ఆలయం సన్నిధిలో శనివారం జీకే(గోనెగండ్ల కరణం) వంశస్థులు ఘనంగా కల్యాణోత్సవం నిర్వహించారు. బెంగళూరు, హైదరాబాద్, ఉత్తరాఖండ్‌లో స్థిరపడిన జీకే కుటుంబసభ్యులు ఏటా ఇక్కడికి వచ్చి ప్రత్యేక పూజలు చేస్తారు. బద్రీనాథ్ మఠం పురోహితుడు విక్రమసింహాచార్యులు కల్యాణ క్రతువు జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన డీఎస్పీ

గూడూరు గ్రామీణం, సి.బెళగల్, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన గూడూరు పోలీసు స్టేషన్‌ను శనివారం డీఎస్పీ బాబుప్రసాద్ సందర్శించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా స్టేషన్‌లోని పలు కేసులకు సంబంధించిన దస్త్రాలను పరిశీలించారు. గ్రామాల్లో శాంతి భద్రతలపై ఆరా తీశారు. అనంతరం సి.బెళగల్ ఠాణాను తనిఖీ చేశారు. పెండింగ్ కేసులపై సమీక్షించారు. కోడుమూరు సీఐ తబ్రేజ్, గూడూరు ఎస్సై హనుమంత రెడ్డి ఉన్నారు.

సి.బెళగల్ ఠాణాలో గౌరవ వందనం స్వీకరిస్తున్న డీఎస్పీ బాబు ప్రసాద్

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

కోసిగి, న్యూస్‌టుడే: మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ నేరాలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని మహిళా పోలీసులకు ఎస్సై రమేష్ రెడ్డి తెలిపారు. కోసిగి పోలీస్ స్టేషన్‌లో శనివారం ఎస్సై ఆధ్వర్యంలో మహిళా పోలీస్‌తో సమావేశం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ.. మహిళలు ఎక్కడికి వెళ్లినా కుటుంబ సభ్యులకు, నమ్మకమైన వ్యక్తికి సమాచారం ఇవ్వాలన్నారు. వేధింపులు, అనుమానాస్పద వ్యక్తులు, అసురక్షిత పరిస్థితి వస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

రహదారి బాగు చేసి

స్పందనకు వందనం

రాయచోటి(నందవరం), న్యూస్‌టుడే: మండలంలోని రాయచోటి గ్రామంలో తుంగభద్ర నదికి వెళ్లే రహదారి అధ్వానంగా ఉందని ఈనెల 25వ తేదీన 'ఈనాడు'లో 'నది దారి..అధ్వానంగా మారి' అనే శీర్షికతో చిత్ర కథనం ప్రచురితమైంది. ఈ విషయంపై పంచాయతీ అధికారులు స్పందించి రహదారి జేసీబీతో బాగు చేయించారు. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రమాదకర రంధ్రం పూడ్చివేసి

నౌలేకల్ (పెద్దకడబూరు), న్యూస్‌టుడే: మండలంలోని నౌలేకల్ గ్రామం ప్రధాన రహదారిలో ప్రమాదకర రంధ్రం ఏర్పడింది. తరచూ ప్రయాణికులు ప్రమాదాలకు గురి కావడంతో ఈనెల 26న 'అదుపు తప్పితే అంతే' అనే శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైంది. సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే ప్రమాదకర రంధ్రాన్ని పూడ్చి వేశారు. దీంతో గ్రామస్థులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

నీరు నిలిచి.. దోమలు పెరిగి..

మండలంలోని మజరా గ్రామమైన వెంకటగిరిలో పారిశుద్ధ్యం పడకేసింది. వీధుల్లో మురుగు నీరు నిలిచి వెదజల్లే దుర్వాసనతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. దోమలకు నిలయంగా మారి అనారోగ్యాలకు గురవుతున్నారు. మురుగు నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు గ్రామీణం

అసంపూర్తి పనులతో అవస్థలు

ఇనగండ్ల గ్రామంలో రైతు సేవా కేంద్రానికి గత వైకాపా ప్రభుత్వ హయాంలో పైకప్పు పనులు పూర్తి చేసి వదిలేశారు. కొద్ది పాటు నిధులు వెచ్చించి అసంపూర్తి పనులు పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని గ్రామస్థులు కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం కంప చెట్ల మధ్య విష పురుగులు సంచరిస్తున్నాయి. రైతు సేవాకేంద్రం సిబ్బంది బయట అద్దెలు చెల్లిస్తూ అరకొర సమస్యలతో సతమతమవుతున్నారు. పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ఇనగండ్ల(సి.బెళగల్)

పర్యవేక్షణ లేక.. దుర్వాసన పెరిగి

కోడుమూరు పట్టణంలోని జీవీఆర్ ఉన్నత పాఠశాలలోని బాలుర శౌచాలయాలు అధికారుల పర్యవేక్షణ కరువై అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. నెలలు గడుస్తున్న బాలుర శౌచాలయాలు శుభ్రం చేయడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కనీసం ఆవరణలో నీటి సౌకర్యం సరిగా లేదని విద్యార్థులు చెబుతున్నారు. దీంతో విద్యార్థులు శౌచాలయాలకు ముక్కు మూసుకొని వెళ్లే పరిస్థితి నెలకొంది.

ఈ పాఠశాలలో మొత్తం 671 మంది విద్యార్థులు ఉన్నారు. శుభ్రం చేయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, కోడుమూరు పట్టణం

పన్నులు చెల్లించినా.. పట్టించుకోరా

వేజరు పంచాయతీ గోనెగండ్లలో లక్ష్మీపేటలో నయారా పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న కాలనీలో మురుగునీరు రహదారిపై ప్రవహిస్తోంది. చిన్నపాటి వర్షాలకు రహదారంతా చిత్తడిగా మారుతోంది. మురుగు నీరంతా ప్రధాన రహదారిపైకి ప్రవహిస్తోంది. అపరిశుభ్ర పరిసరాల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నివారణ కోసం పలుమార్లు విన్నవించినా పట్టించుకునే దిక్కు లేదని వాపోతున్నారు. -న్యూస్‌టుడే, గోనెగండ్ల

గీతామందిరంలో శ్లోకాలు చెప్తున్న విద్యార్థినులు

భగవద్గీతతో నైతిక విలువలు పెంపు

కోసిగి, న్యూస్‌టుడే: పిల్లల్లో నైతిక విలువలు పెంపొందించడంలో భగవద్గీత ముఖ్య పాత్ర పోషిస్తున్నట్లు మండల విద్యాధికారి బాలయ్య అన్నారు. కోసిగిలోని స్థానిక శ్రీగీతామందిరంలో శనివారం భగవద్గీత పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా శ్రీబ్రహ్మనిష్ఠ అవ్విక్తానంద సరస్వతి స్వామీజీ, శివ రామదూత, శ్రోత్రియ బ్రహ్మనిష్ఠ స్వాత్మానంద స్వామీజీలు హాజరయ్యారు. పోటీలకు 12 పాఠశాల నుంచి దాదాపు 350 విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో రమేష్, శ్రీనివాస నందస్వామి, కుమార్ దొర, శ్యామ్ దొర, కృష్ణమూర్తి, రాజమౌళి, గోపాల్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఉపాధ్యాయుల ఆటల పోటీలు

కౌతాళం, గూడూరు గ్రామీణం, గోనెగండ్ల, న్యూస్‌టుడే: కౌతాళం మండలంలోని ఎరిగేరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలను శనివారం నిర్వహించారు. ఉపాధ్యాయులకు క్రికెట్, ఉపాధ్యాయినులకు త్రోబాల్ పోటీలను నిర్వహించారు. పోటీలను ఎంఈవోలు రామాంజనేయులు, శోభారాణి ప్రారంభించారు. గూడూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో హెచ్‌ఎం జీవీ సారధి శర్మ క్రీడలను ప్రారంభించారు. మండలం నుంచి టీమ్ డివిజన్ స్థాయికి ఎంపికైనట్లు పీడీ శ్రీనివాసులు తెలిపారు. హెచ్‌ఎంలు నాసీర్ హుస్సేన్, కిషోర్ కుమార్, కిష్టన్న, ఉపాధ్యాయులు షబ్బీర్, రవికుమార్, కాంతరెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు. గోనెగండ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో పోటీలను ఎంఈవోలు రామాంజినేయులు, నీలకంఠ ప్రారంభించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు జాకీర్‌హుస్సేన్, నరసింహుడు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, సుంకేశ్వరి, మన్సూర్‌ఉస్సేన్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈవో శోభారాణి

పిల్లలకు సరైన ఆహారం అందించాలి

కోసిగి, న్యూస్‌టుడే: ఎనిమిదేళ్ల వరకు పిల్లల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ఆట ఆధారిత అభ్యాసం ద్వారా వారి శారీరక, భావోద్వేగ, సామాజిక, సృజనాత్మక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కాత్యాయిని అన్నారు. కోసిగి మండల కేంద్రం 9వ అంగన్వాడీ కేంద్రంలో శనివారం ఎర్లీ చైల్డ్ హుడ్ అండ్ ఎడ్యుకేషన్(ఈసీసీఈ) దినోత్సవం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. బరువు, ఎత్తు తక్కువగా ఉన్న పిల్లలకు కూరగాయలు, ఆకు కూరలతో కూడిన ఆహారం అందించాలని తెలిపారు. టౌన్ అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కాత్యాయిని

రాష్ట్రస్థాయి ఘూట్కా పోటీలు ప్రారంభం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి ఘూట్కా పోటీలు ఎమ్మిగనూరు పట్టణంలో ప్రారంభమయ్యాయి. పట్టణంలో మాచాని సోమప్ప బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోటీలను ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి ప్రారంభించి మాట్లాడారు. ఘూట్కా పోటీలు కత్తిసాము లాంటివని అన్నారు. పోటీల్లో రాణిస్తే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. రెండు రోజులు పాటు జరిగే పోటీల్లో రాష్ట్రంలోని అన్నీ జిల్లాల క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలని సూచించారు. కార్యక్రమంలో పీఈటీలు నరసింహరాజు, మారుతీత్మాజ, నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ బాలికల స్కూల్‌లో పోటీ పడుతున్న విద్యార్థులు

విజయం దిశగా పనిచేయాలి

కౌతాళం, న్యూస్‌టుడే: కౌతాళం మండలంలో త్వరలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం దిశగా అందరూ పనిచేయాలని మండల తెదేపా అధ్యక్షుడు సురేష్‌నాయుడు, మండల పరిశీలకులు ఎల్‌వీ ప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని ఎరిగేరి, తోవి, బదినేహాల్ గ్రామాల్లో మండల పరిశీలకులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు వెంకటపతిరాజు, రామలింగ,కురువ వీరేష్, సతీష్‌నాయుడు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సురేష్‌నాయుడు

పేదలకు వైద్య శిబిరం అభినందనీయం

మాధవరం(మంత్రాలయం), న్యూస్‌టుడే: పేద ప్రజలకు ఉచితంగా కంటి వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జీ రాఘవేంద్రరెడ్డి అన్నారు. ఎమ్మిగనూరుకు చెందిన ఆర్‌కే కంటి వైద్యశాల నిర్వాహకుడు డాక్టర్ హేమంత్ కుమార్ మాధవరంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి రాఘవేంద్రరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డాక్టర్ హేమంత్ కుమార్, సిబ్బంది దాదాపు 200 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, మందులు ఇచ్చారు. పీఆర్వో ఆనందరావు, వైద్యశాల సిబ్బంది రాఘవేంద్ర, కుమార్, ఇక్బాల్, ఇస్మాయిల్, శాంతి, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాఘవేంద్రరెడ్డి,

సంక్షిప్త సమాచారం

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: సీసీఐ నిబంధనలతో రైతులు బయట తక్కువ ధరకు అమ్ముకుంటున్నారని కపాస్ కిసాన్ యాప్ తీసేయాలని రైతు సంఘం నాయకులు లక్ష్మీనరసయ్య, అబ్దుల్లా డిమాండ్ చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో కరపత్రాలను విడుదల చేశారు. జిల్లాలో అధికంగా పత్తి వేశారని దిగుబడులు అధిక వర్షాలతో తగ్గాయని బయట తక్కువ ధరకు వ్యాపారులు కొంటున్నారని సీసీఐ నిబంధనలు సడలించాలన్నారు.

కౌతాళం, న్యూస్‌టుడే: కౌతాళం మండలం అదనపు ఎంపీడీవోగా ఈఓపీఆర్డీగా విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్ బాధ్యతలు స్వీకరించారు.

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: కోడుమూరు మండల విద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న వసంత లక్ష్మీ సేవలు శనివారంతో ముగిశాయి. ఉపాధ్యాయులు ఘనంగా వీడ్కోలు పలికారు.

సింగరాజనహళ్లి (మంత్రాలయం), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికే ఇంటింటికి మీకోసం కార్యక్రమంలో భాగంగా సమస్యల పరిష్కారం చేస్తామని మంచాల సొసైటీ సింగిల్ విండో ఛైర్మన్ రామకృష్ణారెడ్డి తెలిపారు. సింగరాజనహళ్లి గ్రామంలో మండల అధ్యక్షుడు గోపాల్ రెడ్డితో కలసి కరపత్రాలు అందజేశారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కల్లపరిలో ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి సందర్శించారు. ఉన్నత పాఠశాల గదుల నిర్మాణం నిలిచిపోవటంతో ఇబ్బందులు పడుతున్నామని హెచ్‌ఎం శాంతమూర్తి, ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

పెద్దకొత్తిలి(నందవరం), న్యూస్‌టుడే: అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం ఉందని మండల కన్వీనర్ కాశీంవలి అన్నారు. శనివారం పెద్దకొత్తిలి గ్రామంలో రైతన్నా..మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు.

సి.బెళగల్, న్యూస్‌టుడే: రైతులకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని మండల తెదేపా కన్వీనరు బి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. మారందొడ్డిలో కరపత్రాలు అందించారు.

గూడూరు గ్రామీణం,న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతోందని తెదేపా మండల అధ్యక్షుడు జె.సురేష్ అన్నారు. ఆర్.ఖానాపురం గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు.

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను మండల విద్యాధికారి ఎంఈవో-1 నాగరాజు తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని నిర్వాహకులకు తెలిపారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కోడుమూరులో వచ్చే నెల 7వ తేదీన నిర్మాణ దశలో ఉన్న శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయంలో హిందూ సమ్మేళనం, మహా పాదయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ ఎద్దుల మహేశ్వరరెడ్డి, నాగేశ్వరరావు తదితరులు కరపత్రాలు విడుదల చేశారు.

ఎద్దుల బండిని ఢీకొన్న ప్రైవేటు బస్సు

మంత్రాలయం, న్యూస్‌టుడే: ఎద్దుల బండిని వెనుక నుంచి వేగంగా వస్తున్న ప్రైవేటు బస్సు మాధవరం వంతెనపై ఢీకొట్టడంతో ఓ ఎద్దు మృతి చెందగా, మరొకటి తీవ్రంగా గాయపడింది. ఎద్దుల బండిపై ఉన్న మాధవరం గ్రామానికి చెందిన పైబాయి వీరేశ్, భీమరాజు ఎగిరి రోడ్డుపై దూరంగా పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని 108 వాహనంలో ఆదోని వైద్యశాలకు తరలించారు.

ఆదోని జిల్లాగా ప్రకటించాలి

మంత్రాలయం, న్యూస్‌టుడే: ఆదోని తాలూకాను జిల్లాగా ప్రకటించాలని ఎంపీపీ గిరిజమ్మకు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్ యాదవ్ వినతి పత్రం అందజేశారు. మండల అభివృద్ధి కార్యాలయంలో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో వారు ప్రజా సంఘాల నాయకులతో కలసి వినతిపత్రం అందజేశారు. ఆదోనిని జిల్లాగా ప్రకటిస్తేనే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి లక్ష్మణ్‌నాయక్, నాయకులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ గిరిజమ్మకు వినతి పత్రం ఇస్తున్న భాస్కర్ యాదవ్

కదలని నిర్మాణాలు.. తొలగని కష్టాలు

◆ నిధులు రాక నిలిచిన గోకులం షెడ్లు

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: మంత్రాలయం నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో మొత్తం 161 గోకులం షెడ్లు మంజూరయ్యాయి. మొదట్లో నిర్మాణాలను ప్రారంభించాలని, పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వం, అధికారులు ఆదేశించారు. దీంతో చాలామంది రైతులు అప్పులు చేసి షెడ్లను నిర్మించుకున్నారు. కొంత మందివి వివిధ దశల్లో ఉన్నాయి. పనులు ప్రారంభించిన ఆరు నెలలకు కొంతమేర బిల్లులను విడుదల చేశారు. ఆ తర్వాత ఇప్పటి వరకు బిల్లుల జాడ కానరావడం లేదు. అప్పు చేసిన రైతులు బిల్లుల పైనే ఆశలు పెట్టుకున్నారు.

మండలం	మంజూరైనవి	మొత్తం నిధులు (రూ.లక్షల్లో)	వచ్చినవి	రావాల్సినవి
కోసిగి	37	33.50	7.70	26
కౌతాళం	56	42	28.50	13.50
పెద్దకడబూరు	33	28	2.56	2.40
మంత్రాలయం	35	46	20	26

కౌతాళం: నిర్మాణం పూర్తయిన గోకులం షెడ్డు

● కౌతాళం మండలంలో 56 గోకులం షెడ్లు మంజూరు కాగా అవి వివిధ దశల్లో ఉన్నాయి. అందులో పునాది స్థాయిలో-6, కప్పు స్థాయి-16, నిర్మాణం పూర్తయినవి-11 ఉన్నాయి.

● పెద్దకడబూరు మండలంలో 33 గోకులం షెడ్లకు గాను 6 పిల్లర్ల స్థాయిలో ఉన్నాయి. మిగిలిన నిర్మాణాలు పునాది దశలో ఉన్నాయి.

● కోసిగి మండలంలో 37 మంజూరు కాగా అందులో పునాదుల స్థాయిలో-7, నిర్మాణం మొదలుకానివి-19, నిర్మాణం పూర్తయినవి-11 ఉన్నాయి.

● మంత్రాలయం మండలంలో 35 గోకులం షెడ్లు మంజూరయ్యాయి. అందులో వివిధ దశల్లో నిర్మాణంలో ఉండేవి-25, పనులు ప్రారంభం కానివి 10 ఉన్నాయి.

త్వరలోనే నిధుల మంజూరు -రఫిక్ ఏపీఓ, కౌతాళం

గోకులాలు నిర్మాణం చేసిన వారికి, వివిధ దశలో పనులు చేసిన వారికి త్వరలోనే నిధులు మంజూరు అవుతాయి. వివిధ దశల్లో ఉన్న గోకులం షెడ్లను పూర్తిస్థాయిలో నిర్మించుకోవాలి. త్వరలోనే నిధులు మంజూరవుతున్నట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు.

(c) eenadu

బాధితులకు పరిహారం అందేలా చూడండి

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : హిట్ అండ్ రన్ కేసుల్లో బాధితులకు పరిహారం త్వరగా అందేలా అధికారులు కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి సూచించారు. స్థానిక న్యాయ సేవా సదన్‌లో శనివారం ఆయన హిట్ అండ్ రన్ కేసులపై ఉమ్మడి జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో రెవెన్యూ, పోలీసు, రవాణా, వైద్యారోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయమూర్తి లీలా వెంకటశేషాద్రి

కర్నూలు

•కర్నూలు •పాణ్యం

నేడు నగరంలో విద్యుత్తు అంతరాయం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : నగరంలో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు కర్నూలు డివిజన్ ఈఈ శేషాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి పనుల్లో భాగంగా సంతోష్‌నగర్, శ్రీలక్ష్మి పార్క్, టాటా షోరూం తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదని ఆయన వివరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
కర్నూలు: 80085 52632, కర్నూలు గ్రామీణం: 85000 05408, ఓర్వకల్లు: 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ?: సీతారాంనగర్, వెల్దుర్తిరోడ్డులో మురుగు కాలువలు పూడిపోయాయి. శుభ్రం చేయాలి. - విశాల్, స్థానికుడు
?: బంగారుపేటలో దోమల సమస్య తీవ్రంగా ఉంది. నియంత్రణ చర్యలు చేపట్టాలి. - స్థానికులు
✓: కాలువలు శుభ్రం చేయిస్తాం. దోమల నివారణకు ఫాగింగ్ చేస్తాం. - నగరపాలక అధికారులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : చదువుతో పాటు ప్రతిభా పాటవ పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందుతుందని కర్నూలు ఈనాడు కరస్పాండెంట్ వేణుగోపాల్ పేర్కొన్నారు. నగరంలోని కాంకర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో 'డ్రోన్ టెక్నాలజీ' అన్న అంశంపై శనివారం విద్యార్థులకు ఉపన్యాస పోటీలు జరిగాయి. పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన సాయివర్షిత, దయామణి, శ్వేతకు కరస్పాండెంట్, ప్రిన్సిపల్ ఉమాదేవి, అధ్యాపకులు శ్రీనివాసులు, రామాంజనేయులు బహుమతులు అందజేశారు.

విజేతలతో కాంకర్ కళాశాల అధ్యాపకులు

ప్రతిభా పోటీలు.. మేధో వికాసానికి బాటలు

కల్లూరు (గ్రామీణ), న్యూస్‌టుడే : 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా నగరంలోని ఎన్ ఆర్ పేటలో ఉన్న బాష్యం పాఠశాలలో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ఆలోచనలను వివరించారు. ఎనిమిదో తరగతి విద్యార్థి నల్ల హంసిక, జ్ఞానద, కార్తీక ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల జడ్‌ఈవో అనిల్, ప్రిన్సిపల్ ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

బహుమతులు గెలుచుకున్న విద్యార్థినులు

కల్లూరు (గ్రామీణ), న్యూస్‌టుడే : 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా నగరంలోని చిన్నరంగాపురం వీధిలో ఉన్న లిటిల్ స్కాలర్స్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో శనివారం 'విద్యార్థుల జీవితాల్లో సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. ఎస్.అబ్దుల్ రెహమాన్ (ఎనిమిదో తరగతి), షేక్ ఎండీ తల్హా (తొమ్మిదో తరగతి), షేక్ హుస్నా తబుసుమ్ (ఏడో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ రఫీక్ అహ్మద్ తదితరులు బహుమతులు అందజేశారు.

బహుమతులు అందుకున్న లిటిల్ స్కాలర్స్ విద్యార్థులు

నేల సారం తెలియక.. నష్టాలు వీడక

★ అన్నదాతలకు అందని భూ ఆరోగ్య పత్రాలు
★ ఏడు నెలలుగా ఫలించని ఎదురుచూపులు

ఐదేళ్ల కిందట రైతులకు భూ ఆరోగ్య పత్రాలు పంపిణీ చేసిన వ్యవసాయశాఖ సిబ్బంది

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : పంటల సాగులో భూసారం కీలక భూమిక పోషిస్తుంది. నేల స్వభావం.. సూక్ష్మపోషకాల లోటును గుర్తించి.. ఆ మేరకు ఎరువులు వాడటం ద్వారా పంటలు అధిక దిగుబడులు ఇచ్చే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వ్యవసాయ అధికారులు మాత్రం దీనిపై దృష్టి పెట్టడం లేదు. కర్నూలు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి మట్టి నమూనాలు సేకరించారు. వాటిని జిల్లా కేంద్రంలోని భూసార పరీక్ష కేంద్రాలకు పంపారు. వాటి ఫలితాలను సంబంధిత భూ ఆరోగ్య పత్రాలను ఇంతవరకు రైతులకు పంపిణీ చేయలేదు. ఖరీఫ్ కరిగిపోయింది. రబీ సాగు మొదలై రెండు నెలలవుతున్నా అధికారులు పత్రాల పంపిణీపై దృష్టి పెట్టడం లేదు.

రబీలోనూ నిరాశే..

కర్నూలు వ్యవసాయ సబ్ డివిజన్‌లోని ఆరు మండలాల్లో 6,270 మట్టి నమూనాలు సేకరించారు. వీటిలో 620 మందికి కూడా భూ ఆరోగ్య కార్డులు పంపిణీ చేసిన దాఖలాల్లేవు. ఏప్రిల్ నుంచి నమూనాలు సేకరించారు. జూన్ మొదలై సెప్టెంబరు నాటికి ఖరీఫ్ సీజన్ ముగిసింది. అక్టోబరు నుంచి రబీ సీజన్ ఆరంభమైంది. రబీ పంట కాలం ఆరంభమై రెండు మాసాలైనా నేటికీ రైతులకు భూ ఆరోగ్య కార్డులు పంపిణీ చేయలేదు.

2025 ఖరీఫ్‌నకు ముందు మట్టి నమూనాల సేకరణ ఇలా..

మండలం	సేకరించిన మట్టి నమూనాలు
కర్నూలు రూరల్	1,430
కల్లూరు	1,100
కోడుమూరు	1,155
ఓర్వకల్లు	1,045
గూడూరు	660
సి.బెళగల్	880

కార్యాలయాలకు చేరినా పట్టించుకోరు..

డివిజన్‌లో ఓర్వకల్లు మండలానికి వారం రోజుల కిందట భూఆరోగ్య పత్రాలను చేరవేశారు. గూడూరు మండలంలో గూడూరు, మునగాల గ్రామాల్లో ఇటీవల కొంతమంది రైతులకు కార్డులను పంపిణీ చేశారు. నెలన్నర రోజుల కిందటే మట్టి నమూనాల పరీక్షలు పూర్తయ్యాయి.. భూసార పరీక్షా కేంద్రం అధికారులు చెబుతున్నారు. రైతులకు మాత్రం ఇప్పటి వరకు వాటి ఫలితాల పత్రాలు అందించలేదు. వారం వారం పొలం పిలుస్తోంది కార్యక్రమాలు.. తాజాగా రైతన్నా మీకోసం కార్యక్రమాలు చేపడుతున్న అధికారులు పంటల సాగులో కీలకమైన భూ ఆరోగ్య పత్రాల పంపిణీ గురించి పట్టించుకోకపోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కిట్ల పంపిణీ ఎప్పుడో..

భూసార పరీక్షల ద్వారా పొలాల్లో ఏ పోషకాలు ఎంత మోతాదులో ఉన్నాయో తెలుస్తుంది. ఆ ఫలితాల ఆధారంగా సూక్ష్మ పోషకాలు తక్కువగా ఉన్న భూములకు ఆయా పోషకాలతో కూడిన ఎరువులు కిట్లను పంపిణీ చేస్తామని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. ఇంతవరకు భూ ఆరోగ్య కార్డులనే పంపిణీ చేయలేదు.. సూక్ష్మ పోషకాల కిట్లు ఇంకెప్పుడిస్తారని అన్నదాతలు ప్రశ్నిస్తున్నారు.

మురుగంగ..

కర్నూలు నగరం మీదుగా వెళ్లే తుంగభద్ర నది పెద్దఎత్తున కలుషితమవుతోంది. నగరంలో ఉత్పత్తయ్యే మురుగు నీరంతా నదిలో కలుస్తోంది. దీనికితోడు వ్యర్థాలను నదిలో వేస్తుండటంతో భరింపరాని దుర్గంధం వస్తోంది. అయినప్పటికీ నగరపాలక, జలవనరుల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. ఫలితంగా నది డంపింగ్ యార్డులా మారింది. ఇకనైనా అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. - ఈనాడు, కర్నూలు

ప్రయాణమంటే బెంగ

నగరంలోని సీతారాంనగర్‌లో వివిధ పనుల నిమిత్తం రహదారిపై గుంతలు తవ్వారు. వాటిని సరిగా పూడ్చకుండా మట్టితో కప్పేసి వదిలేశారు. కాంక్రీటు వ్యర్థాలు, కంకరను రోడ్డుపైనే పడేశారు. దీంతో వాహనాలు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రాత్రిళ్లు ఈ దారిలో వచ్చే వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు. అధికారులు స్పందించి కంకర, కాంక్రీటు పెచ్చులను తొలగించి రోడ్డును బాగుచేయాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కర్నూలు నగరపాలక సంస్థ

పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : సర్వజన వైద్యశాలలో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ చెప్పారు. నగరంలోని సర్వజన వైద్యశాలలో రూ.41 లక్షలతో ఆధునికీకరించిన నాలుగు గదుల పేయింగ్ బ్లాక్‌ను కలెక్టర్ డా.సిరితో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కర్నూలు సర్వజన ఆసుపత్రిలో అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ డాక్టర్ ఎ.సరి మాట్లాడుతూ.. నూతన పేయింగ్ బ్లాక్‌ను మంత్రి అందించిన రూ.41 లక్షల సీఎస్ఆర్ నిధులతో అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ, ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీబాయి, సీఎస్ఆర్ఎంవో డాక్టర్ వెంకటరమణ, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ జఫ్రుల్లా తదితరులు పాల్గొన్నారు.

పేయింగ్ బ్లాక్‌ను ప్రారంభిస్తున్న మంత్రి టీజీ భరత్, కలెక్టర్ సిరి, ఆసుపత్రి అధికారులు

హైకోర్టు బెంచి ఏర్పాటుతో నగరాభివృద్ధి

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : కర్నూలు నగరాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని మంత్రి టీజీ భరత్ స్పష్టం చేశారు. నగరంలోని 18, 8, 45 వార్డుల్లో రూ.1.61 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లుతో కలిసి శనివారం ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరాభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న తమపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టు బెంచి నగరం నడిబొడ్డున ఏర్పడటం కర్నూలు అభివృద్ధికి ఎంతో ముఖ్యమన్నారు. ఇందుకు ఏ, బీ, సీ క్యాంపుల ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, కార్పొరేటర్లు పరమేష్, మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా ఆర్థికసాయం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పార్టీలకు అతీతంగా ప్రజలకు ఆర్థికసాయం

చెక్కులు అందుకున్న వారితో మంత్రి టీజీ భరత్

అందించి ఆదుకుంటామని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. కర్నూలు నియోజకవర్గానికి చెందిన 25 మందికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.15.74 లక్షల విలువైన ఆర్థికసాయం చెక్కులను నగరంలోని తన కార్యాలయంలో శనివారం ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

గుత్తేదారులపై చర్యలు తీసుకోండి

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని మంత్రి టీజీ భరత్ ఆదేశించారు. స్థానిక ఎస్బీఐ కాలనీలోని నగరపాలక సమావేశ మందిరంలో శనివారం ఆయన నగరపాలక అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నగరంలో అభివృద్ధి పనులకు శిలాఫలకాలు వేస్తున్నామే తప్ప ప్రారంభం కావడం లేదన్నారు. టెండర్లు దక్కించుకుని పనులు ప్రారంభించని గుత్తేదారులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గుత్తేదారుల లైసెన్సులు బ్లాక్ చేయాలని ఆదేశించారు. కిడ్స్ వరల్డ్ నుంచి బుధవారపేట వంతెన వరకు రోడ్డు విస్తరణను వేగవంతం చేయాలన్నారు. కల్లూరు దర్వాజ వద్ద వంతెన పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. ఎగ్జిబిషన్ మైదానం, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు సమీపంలో 129 ఎకరాల్లో పీపీపీ ప్రాజెక్టు ద్వారా నగర ప్రజలకు అధునాతన సౌకర్యాలు కల్పించేలా రూపకల్పన చేసిన పనులను సిబ్బంది పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్, డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

మాట్లాడుతున్న కలెక్టర్ డా.సిరి, పాల్గొన్న అఖిల భారత సర్వీసుల అధికారులు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్ని సమస్యలపై అవగాహన పెంచుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ డా.ఎ.సిరి సూచించారు. స్థానిక కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్సు హాల్‌లో అఖిల భారత సర్వీస్‌లకు చెందిన అధికారులు శనివారం కలెక్టర్‌తో సమావేశమయ్యారు. వారు గ్రామాల్లో పర్యటించినప్పుడు గుర్తించిన విషయాలపై ఆరా తీశారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ, పిల్లలకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనం బాగున్నాయని, పారిశుద్ధ్యం మెరుగుపడాలని వారు కలెక్టర్‌కు వివరించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో నాసరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఒపెరా జ్యువెలరీ ప్రదర్శన ప్రారంభం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : నేటి యువతకు నచ్చే ఎన్నో ఆధునిక మోడల్స్‌లో బంగారు, వజ్రాల నగలు ఎక్స్‌పోలో అందుబాటులో ఉన్నాయని ఒపెరా జ్యువెలరీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మందాటి క్రాంతి పేర్కొన్నారు. నగరంలోని హోటల్ డీవీఆర్ మాన్షన్‌లో రెండు రోజుల పాటు జరుగనున్న ఒపెరా జ్యువెలరీ వారి నగల ప్రదర్శనను శనివారం ప్రారంభించారు. ఈ ఎక్స్‌పోలో తగ్గింపు ధరల్లో వజ్రాభరణాలు లభ్యమవుతాయని ఎండీ తెలిపారు. ఈ ప్రదర్శన ఆదివారం కూడా కొనసాగుతుందని వివరించారు. కర్నూలు జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఒపెరా జ్యువెలరీ ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న అతిథులు

అంబటి కంటే విద్యార్థులే నయం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : శాసనసభ నిర్వహణపై మాజీ మంత్రి అంబటి రాంబాబు కంటే విద్యార్థులకు మంచి అవగాహన ఉందని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఇటీవల విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించడాన్ని అంబటి రాంబాబు తప్పుపట్టడంపై సోమిశెట్టి మండిపడ్డారు. స్థానిక తెదేపా జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. పదకొండు స్థానాల్లో గెలిచిన వైకాపా ఎమ్మెల్యేలకు ప్రజల సమస్యలపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా అసెంబ్లీకి వచ్చి వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

పాలకుల నిర్లక్ష్యంతో యువత నష్టపోతున్నారు

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : పాలకుల నిర్లక్ష్యం కారణంగా రాయలసీమ ప్రాంత యువత తీవ్రంగా నష్టపోతున్నారని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జి.సంతోష్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక సీఆర్ భవన్‌లో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమా

మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ నాయకుడు సంతోష్‌కుమార్

వేశంలో ఆయన మాట్లాడారు. రాయలసీమ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయంపై యువతలో చైతన్యం పెంచి ఉపాధి అవకాశాలను సాధించే లక్ష్యంతో డిసెంబరు 19న యంగ్ కమ్యూనిస్టు పేరుతో కర్నూలు నగరంలో నిర్వహించే సదస్సుకు యువత పెద్ద సంఖ్యలో హాజరవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నక్కి లెనిన్‌బాబు, సహాయ కార్యదర్శి నాగరాముడు, రామకృష్ణ, అన్నమయ్య, ప్రభాకర్, వెంకటేసు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డా.వి.రామకృష్ణయ్య

మానవ జీవనానికి మార్గదర్శి భగవద్గీత

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : మానవ జీవన గమనానికి భగవద్గీత మార్గదర్శి అని విజ్ఞానపీఠం అధ్యక్షుడు డా.వి.రామకృష్ణయ్య పేర్కొన్నారు. నగర శివారులోని జి.పుల్లారెడ్డి నగర్‌లో ఉన్న విజ్ఞానపీఠంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం భగవద్గీత కంఠస్థ పోటీలను నిర్వహించారు. సమరసత విభాగ్ కన్వీనర్ గోరంట్ల రమణతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన కోలాటం ఆకట్టుకుంది. కార్యక్రమంలో టీసీ మద్దిలేటి, ఈపూరి నాగరాజు, మాళిగి భానుప్రకాశ్, గోవిందరాజులు, గిరిబాబు, పలు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని నారాయణ విద్యా సంస్థల క్లస్టర్ ప్రిన్సిపల్ అన్వర్‌బాషా పేర్కొన్నారు. స్థానిక మాధవీనగర్‌లో శనివారం నిర్వహించిన నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. పాఠశాల సమన్వయకర్త అరుణతో కలిసి క్రీడా జ్యోతిని వెలిగించారు. కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం రమేష్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ రాధ, పరిపాలనాధికారి రాము తదితరులు పాల్గొన్నారు.

క్రీడాజ్యోతిని వెలిగిస్తున్న ప్రిన్సిపల్ అన్వర్‌బాషా

SALE NOTICE UNDER RULE 66 OF ORDER 21 OF CODE OF CIVIL PROCEDURE
IN THE COURT OF 1ST ADDITIONAL DISTRICT JUDGE: KURNOOL
E.P.NO 502/2023 IN O.S.NO.40/2010
S.Shaizad - D.Hr
Versus
Smt. A.Ramani and others - J.Drs
NOTICE TO 2ND JDR
2. B.Shirisha D/o Late G.Jagadeeswara Reddy, Doctor, D.No. 49/1-12, M.S.R.Nagar, Kurnool.
Please take notice that the above mentioned DHR filed the above EP for recovery of the EP Claim by way of sale of the below mentioned schedule property and the matter stands posted to 26.12.2025 for your appearance in person or through your Advocate and file the objections if any. If you fail to appear on that date the matter will be decided exparte.
Schedule:
The House hold property situated in Kurnool District in Kurnool Sub-District and in Kurnool Municipal Corporation area, in 43rd ward N.R.Peta Street, and a house Nos. 43/182 and 43/182-A and out of this entire household property a portion of house situated towards Southern side.
BOUNDED AND MEASURED BY:
East: House of Abdul Ghani, West: House of Challa Venkateswaramma, North: Remaining Portion of H.No. 43/182 and 43/182-A, South: House of Beedi Gulam Hussain.
Measurement of House Partition and Extent of Site:
East to West: 22 feet or 6.7256 Mts, North to South: 41 1/2 feet or 12.6992 Mts, Extent of Site: 101.44 sq.yards
Measurement of Construction Portion (out of above) Ground floor.
Ground Floor: East to West: 16 1/2 feet, North to South: 31 1/2 feet (RCC). Extent: 519.75 sq.feet, East to West: 16 1/2 feet, North to South: 10 feet
Extent: 165 sq.feet.
1st floor Measurements: East to West: 10 1/2 feet, North to South: 31 1/2 feet
Extent: 519.75 sq.feet.
Having joint rights in the house walls situated towards.
Hearing Date: 26.12.2025 at 10.30 AM
Sd/- E.GIDDAIAH, Advocate for Decree Holder
Kurnool. Cell: 9912993450.

SALE NOTICE UNDER RULE 66 OF ORDER 21OF CODE OF CIVIL PROCEDURE IN THE COURT OF 1ST ADDITIONAL DISTRICT JUDGE: KURNOOL
E.P.NO 398/2023 IN O.S.NO.39/2010
K.Baleswaraiah - D.Hr
Versus
Smt A.Ramani and others - J.Drs
NOTICE TO 2ND JDR
2.B.Shirisha D/o Late G.Jagadeeswara Reddy, Doctor, D.No.49/1-12, M.S.R.Nagar, Kurnool
Please take notice that the above mentioned D.HR filed the above EP for recovery of the EP claim by way of sale of the below mentioned schedule property and the matter stands posted to 26.12.2025 for your appearance in person or through your Advocate and file the objections if any. If you fail to appear on that date the matter will be decided exparte.
Schedule:
The House hold property situated in Kurnool District in Kurnool Sub-District and in Kurnool Municipal Corporation area, in 43rd ward N.R.Peta Street, and a house Nos.43/182 and 43/182-A and out of this entire household property a portion of house situated towards Northern side.
BOUNDED AND MEASURED BY: East: House of Abdul Ghani, West: House of Challa Venkateswaramma, North: Road, South: Remaining Portion of H.No.43/182 and 43/182-A
Measurement of site: East to West: 22 feet or 6.7256 Mts, North to South: 50 feet or 15.24 Mts, Extent of site: 122.22 sq.yards
Measurement of construction portion
Ground floor: East to West: 22 feet, North to South: 50 feet, Extent of Construction portion: 1100 sq.feet, Extent: 165 sq.feet
1st floor measurements: East to West: 16 1/2 feet, North to South: 38 1/2 feet, Extent: 635 1/4 sq.feet with RCC roofs having joint rights in the walls of East and West.
Hearing Date: 26.12.2025 at 10.30 AM
Sd/- E.GIDDAIAH,
ADVOCATE FOR DECREE HOLDER,
KURNOOL. CELL: 99129 93450

116 బడి బస్సులకు తాఖీదులు.. 2 సీజ్

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : జిల్లా రవాణా శాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా బడి బస్సులను విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. 28వ తేదీ అర్ధరాత్రి నుంచి శనివారం సాయంత్రం వరకు 190 బస్సులను తనిఖీ చేశారు. నిబంధనలు పాటించని 116 బస్సుల యజమానులకు తాఖీదులు అందజేశారు. పన్నులు చెల్లించని రెండు బస్సులను సీజ్ చేసినట్లు జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ శాంతకుమారి వెల్లడించారు. నగరంలోని అధీనా పాఠశాల బస్సు డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. తనిఖీల్లో మోటారు వాహనాల తనిఖీ అధికారులు మల్లికార్జున, నాగరాజునాయక్, బాబుకిషోర్ పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షల్లో తొమ్మిదిమంది డిబార్

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : రాయలసీమ విశ్వవిద్యాలయం పరిధిలో జరుగుతున్న డిగ్రీ 5వ సెమిస్టర్ పరీక్షలో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన తొమ్మిదిమంది విద్యార్థులను డిబార్ చేసినట్లు వీసీ వెంకటబసవరావు శనివారం తెలిపారు. మొత్తం 6,900 మందికి గాను 6,383 మంది పరీక్ష రాసినట్లు చెప్పారు. బీఈడీ 3వ సెమిస్టర్‌కు 490 మంది హాజరయ్యారు.

కర్నూలు తహసీల్దారు కార్యాలయం వద్ద ఉద్రిక్తత

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు మండలం భూపాల్‌నగర్‌కు చెందిన రవిశంకర్‌గౌడ్‌పై శనివారం దాడి జరిగింది. ఇతనికి పి.రుద్రవరం పరిధిలో పొలం ఉంది. మిలిటరీకాలనీకి చెందిన గోపాల్ అనే వ్యక్తికి కూడా అదే గ్రామ పరిధిలో పొలం ఉంది. ఆయన తన పొలాన్ని స్థిరాస్తి వ్యాపారి గురునాథ్‌కు విక్రయించినట్లు తెలిసింది. రవిశంకర్‌గౌడ్, గోపాల్ పొలాలు పక్కపక్కనే ఉండటంతో 75 సెంట్ల స్థలం విషయంలో ఇరువురి మధ్య వివాదం ఏర్పడింది. ఈ వివాదం కర్నూలు తహసీల్దారు వద్దకు వెళ్లింది. నోటీసులు ఇవ్వడంతో ఇరువర్గాల వారు విచారణ నిమిత్తం శనివారం నగరంలోని తహసీల్దారు కార్యాలయం వద్దకు చేరుకున్నారు. కార్యాలయంలోకి ప్రవేశిస్తున్న రవిశంకర్‌గౌడ్‌పై ప్రత్యర్థులు దాడి చేయడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. దాడి కారణంగా కార్యాలయం వద్ద నిర్మిస్తున్న కాలువపై పడటంతో రవిశంకర్‌గౌడ్ తలకు గాయమైంది. అతడు తహసీల్దారు, అధికారులకు గాయం చూపించి తర్వాత కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందారు. గురునాథ్, గోపాల్ మరికొందరు రాడ్లతో తనపై దాడి చేసినట్లు ఆయన ఆరోపించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని అక్కడున్న వారిని విచారించారు. గురునాథ్, గోపాల్ మరికొందరు తనపై హత్యాయత్నం చేశారని రవిశంకర్‌గౌడ్ కర్నూలు రెండో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

భక్తితో వండుతూ.. భక్తులకు వడ్డిస్తూ

★ అన్నదాన క్షేత్రంగా మణికంఠ అయ్యప్ప ఆలయం
★ కార్తికమాసం నుంచి సంక్రాంతి వరకు మాలధారులకు భిక్ష

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలోని మణికంఠ అయ్యప్ప స్వామి ఆలయం అన్నదానానికి ప్రసిద్ధిగాంచింది. కేసీ కాలువ సమీపంలో 25 ఏళ్ల కిందట నిర్మించిన ఈ ఆలయంలో అయ్యప్ప కోవెలతో పాటు చౌడేశ్వరీదేవి గుడి, కైలాస గిరిపై ప్రతిష్ఠించిన శివలింగం భక్తులను ఆకర్షిస్తున్నాయి. ఈ ఆలయంలో ఏటా అయ్యప్ప మాలధారులకు అన్నప్రసాదాలు అందిస్తున్నారు. 2001లో ఆలయాన్ని ప్రారంభించినప్పటి నుంచి ఏటా కార్తిక మాసం ప్రారంభం నుంచి సంక్రాంతి వరకు ప్రతిరోజు దీక్షాపరులకు మధ్యాహ్నం భిక్ష నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది అక్టోబరు 21న మొదలైన అన్నదాన కార్యక్రమం వచ్చే ఏడాది జనవరి 14వ తేదీ వరకు కొనసాగనుంది.

దాతల చేయూతతో..

ఈ ఆలయంలో ప్రతిరోజు 1200- 1300 మంది వరకు అయ్యప్ప భక్తులు భిక్ష స్వీకరిస్తున్నారు. 84 రోజుల పాటు నిర్వహించే అన్నదానానికి రూ.60.48 లక్షల వ్యయం అవుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

అయ్యప్ప ఆలయంలో భిక్ష స్వీకరిస్తున్న మాలధారులు

● కర్నూలుకు కొందరు దాతలు ఆర్థిక సాయం అందిస్తున్నారు. మరికొందరు దాతలు కూరగాయలు, నిత్యావసర సరకులు ఇస్తున్నారు. ప్రతిరోజు భిక్షకు వచ్చే మాలధారులు కూడా తమవంతు విరాళాలు అందజేస్తున్నట్లు మణికంఠ అయ్యప్ప ఆలయ కమిటీ గౌరవ ఛైర్మన్ కేఈ ప్రతాప్ తెలిపారు.

నిత్య పూజలు.. భజనలు

కార్తిక మాసంలో అయ్యప్ప మాల ధరించిన భక్తులు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం మణికంఠ అయ్యప్పస్వామి ఆలయంలో పూజలకు హాజరవుతున్నారు. నిత్యం ఇక్కడ తెల్లవారుజామున నియమ నిష్ఠలతో పూజలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం భిక్ష స్వీకరిస్తారు. తిరిగి సాయంత్రం నుంచి రాత్రి వరకు ఆలయంలో జరిగే పూజ, హారతి, భజన కార్యక్రమాల్లో పాల్గొంటారు. నిత్యం పూజలు, భజనలతో ఈ ప్రాంగణంలో ఆధ్యాత్మికత వెల్లివిరుస్తోంది.

రైతుల సంక్షేమమే తెదేపా ధ్యేయం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : రైతుల సంక్షేమమే తెదేపా ప్రభుత్వ ధ్యేయమని హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యుడు బోయ రామాంజనేయులు పేర్కొన్నారు.

ఎల్.పేటలో రైతులకు సీఎం లేఖలను పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

కర్నూలు రూరల్ మండలం ఎల్.పేట గ్రామంలో శనివారం రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి సీఎం చంద్రబాబు పంపిన లేఖలను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీరాములు, నాయకులు విక్రమ్, విజయ్‌కుమార్, ఓబులేష్, చిన్న హనుమన్న పాల్గొన్నారు.

ఎ.గోకులపాడు (కల్లూరు గ్రామీణ), న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తుందని తెదేపా యువ నాయకుడు గౌరు జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. కల్లూరు మండలం ఎ.గోకులపాడు గ్రామంలో శనివారం రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు.

సంస్కృతభాషపై పట్టు అవసరం

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : గ్రంథాలను అధ్యయనం చేయాలంటే సంస్కృత భాషపై పట్టు ఉండాలని విశ్రాంత మెడికల్ టీబీ అధికారి డా.మోక్షేశ్వరుడు, వివేకానంద సంస్కృత పాఠశాల ప్రతినిధి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. సుంకేసుల రోడ్డులోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాలలో దిల్లీలోని కేంద్ర సంస్కృత విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సర్టిఫికేట్ కోర్సును ప్రారంభించారు. ఈసందర్భంగా శనివారం నిర్వహించిన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ శాంతతో కలిసి వారు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. వైస్ ప్రిన్సిపల్ డా.వెంకటసత్యనారాయణ, సంస్కృత ఆచార్యులు సునీల్‌కుమార్‌శర్మ, కళాశాల డీన్ శౌర్య తదితరులు పాల్గొన్నారు.

నాన్నే ప్రేరణ

▸▸ తొలి ప్రయత్నంలోనే ఐఏఎస్ సాధించా - 'ఈనాడు'తో జేసీ కార్తీక్

"ఓ పెద్ద అధికారి కావాలన్న బలమైన కోరిక చిన్ననాటి నుంచే ఉండేది. ఆ ఆలోచన పెరుగుతూ.. పెరుగుతూ వచ్చింది. చివరికి సివిల్స్ సాధించాలన్న పట్టుదల కలిగింది. రానురాను అది బలపడి ఐఏఎస్ అయ్యేందుకు కారణమైంది.. పట్టుదలతో ముందుకెళ్లి తొలి ప్రయత్నంలోనే ఐఏఎస్ సాధించా" అంటున్నారు నంద్యాల జేసీ కొల్లాబత్తుల కార్తీక్. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆయన తన విజయ ప్రస్థానాన్ని 'ఈనాడు'తో పంచుకొన్నారు. నాన్న శ్రీనివాస్ ఉద్యోగ సంఘం నేతగా ఉండేవారు.. చిన్నప్పటి నుంచి ఆయన్ను చూస్తూ పెరిగా. ఆయన ప్రేరణతోనే సివిల్స్ వైపు అడుగులు వేశా.. ఐఏఎస్ సాధించాలనే యువతకు ముందు 'క్యూరియాసిటీ' ఉండాలి. సేవా తత్పరత ఉంటేనే ఈ రంగాన్ని ఎంచుకోవాలి. ఆ భావన ఉంటే తప్పనిసరిగా ఐఏఎస్ సాధించొచ్చని వివరించారు.!! – న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

బాంబే ఐఐటీలో చదివా

మాది మధ్యతరగతి కుటుంబం. మొత్తం నలుగురు కుటుంబ సభ్యులం. మా స్వస్థలం విశాఖపట్నం. మా పూర్వీకులది పశ్చిమ గోదావరి జిల్లా. అక్కడినుంచి వచ్చి వైజాగ్‌లో స్థిరపడ్డారు. నాన్న శ్రీనివాస్ హెచ్‌పీసీఎల్ ఉద్యోగి. అమ్మ రేవతి గృహిణి. తమ్ముడు కౌశిక్ చెన్నైలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. నేను ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు వరకు వైజాగ్‌లో చదివా. ఇంటర్మీడియట్ పూర్తయ్యాక బాంబే ఐఐటీలో సీటు రావడంతో మెకానికల్ ఇంజినీరింగ్‌లో చేరా.

ఉద్యోగం మానేసి

2017లో ఇంజినీరింగ్ పూర్తైన తర్వాత ముంబయిలోనే టాటా సంస్థలో చేరా. అక్కడ ఏడాదిపాటు మాత్రమే పనిచేశా. 2018-19 మధ్య హైదరాబాద్ వచ్చి సీఎస్‌బీఐ అకాడమీలో చేరా. బాలలత గారి శిక్షణలో తొలి ప్రయత్నంలో 428వ ర్యాంకు తెచ్చుకుని ఐఏఎస్ సాధించా. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేషీలో ఉన్న ఐఏఎస్ కృష్ణతేజ.. మాకు అప్పుడప్పుడూ తరగతులు తీసుకునేవారు. ఎంతో స్ఫూర్తి నింపేవారు.

చిన్నప్పుడు రాజకీయాలంటే ఇష్టం

చిన్ననాటి నుంచి రాజకీయాలంటే ఇష్టం. రాజకీయాలంటే ఎవరికి ఇష్టం.. నాయకులు ఎవరవుతారు.. అని తరగతి గదిలో ఉపాధ్యాయులు అడిగితే నేను చేతులెత్తేవాడిని. మరెవరూ ముందుకు వచ్చేవారు కాదు. రాజకీయాల్లోకి రావాలన్న ఆసక్తి ఉన్నా... సివిల్స్ వైపు దృష్టి సారించడంతో అది కాస్త వెనక్కి వెళ్లిపోయింది.

ఈనాడు బాగా చదివా...

చిన్నప్పటి నుంచి 'ఈనాడు' పత్రికను బాగా చదివేవాడిని. ఇంటికి 'ఈనాడు'తోపాటు ఆంగ్ల పత్రిక హిందూ వచ్చేది. ఈ రెండింటిని రెగ్యులర్‌గా చదివేవాడిని. 'ఈనాడు'లో వచ్చే ఎడిటోరియల్‌ను తప్పనిసరిగా చదివేవాడిని. ఇప్పటికి ప్రతిరోజూ 'ఈనాడు' చదువుతా. ఈ రెండు పత్రికలు ఐఏఎస్ అయ్యేందుకు ఉపయోగపడ్డాయి.

గాంధీ రచనలంటే ఇష్టం

మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం రాసిన 'వింగ్స్ ఆఫ్ ఫైర్' పుస్తకం అంటే ఎంతో ఇష్టం. మహాత్మా గాంధీ రచనలన్నా ఆసక్తి చూపుతా. చిన్నప్పటి నుంచి షటిల్ బ్యాడ్మింటన్ అంటే ఇష్టం. క్రీడా పోటీల్లో పాల్గొనలేదు. చిన్నప్పటి నుంచి అకడమిక్ పరంగా నిర్వహించే వివిధ వ్యాసరచన పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించా.

బయటి ఆహారం ఇష్టపడను

● ఇంటి భోజనాన్ని ఇష్టపడుతా. బయట ఆహారంపై పెద్దగా ఆసక్తి చూపను. ఇంట్లో చేసిన అన్నం, పప్పు, రసం అంటే ఇష్టం. మాంసాహారాన్ని ఎక్కువగా తీసుకోను. దక్షిణ భారతదేశ వంటకాలను అభిమానిస్తా.

● శాస్త్రీయ సంగీతం అంటే మక్కువ. సమాజాన్ని కదిలించే సినిమాలను బాగా ఇష్టపడుతా. ఒక్కరోజు సీఎం కథాంశంగా దర్శకుడు శంకర్ తీసిన 'ఒకే ఒక్కడు' నాకు బాగా ఇష్టమైన.. నచ్చిన సినిమా.

దిత్వా కలవరింత

'దిత్వా' తుపాన్ దూసుకొస్తుందన్న సమాచారంతో రైతుల్లో కల'వరి'ంత మొదలైంది. ఆది, సోమవారం జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు ప్రకటించారు. తరలించేందుకు వీలుగా బస్తాల్లో నింపుతున్నారు. – న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

ఉల్లంగనులు

▸▸ గుట్టుగా ఖనిజాల తరలింపు
▸▸ సరిహద్దులు దాటుతున్న సంపద

ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఖనిజ నిక్షేపాలు అపారంగా ఉన్నాయి. వీటిపై కన్నేసిన అక్రమార్కులు అందినకాడికి దోచుకుంటున్నారు. కొండలను పిండి చేస్తున్నారు. అడ్డగోలుగా తవ్వేసి సొమ్ము చేసుకుంటున్నారు. కొందరు ప్రజాప్రతినిధులే అక్రమ తవ్వకాలను ప్రోత్సహిస్తున్నారు. ఫలితంగా రూ.కోట్ల విలువ చేసే ఖనిజం సరిహద్దులు దాటుతోంది. – న్యూస్‌టుడే, నిఘా విభాగం



డోన్ ప్రాంతంలో ఓ పరిశ్రమ వద్ద నిల్వ ఉంచిన డోలమైట్

400 వరకు లీజులు

డోన్, బనగానపల్లి, కృష్ణగిరి ప్రాంతాల్లో డోలమైట్, వైట్‌షెల్, వైట్‌క్లే, సున్నపురాయి, తెల్లసుద్ద, ఐరన్‌ఓర్, నాపరాయి, రోడ్‌మెటల్, గ్రానైట్ తదితర ఖనిజ నిక్షేపాలు ఉన్నాయి. వీటి ఆధారంగా 600కుపైగా పరిశ్రమలు నడుస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున అక్రమ తవ్వకాలు సాగాయి. కొన్నాళ్లు ఆగిన తర్వాత ఇటీవల మళ్లీ దందా మొదలైంది.

నేతల అండదండలతో..

● ఖనిజ నిక్షేపాల కోసం కొందరు అక్రమార్కులు కొండలు, గుట్టలున్న ప్రాంతాల్లో అక్రమ మైనింగ్‌కు తెరలేపారు. ఖనిజాలున్న ప్రాంతాలను గుర్తించి గుట్టుచప్పుడు కాకుండా అక్రమ తవ్వకాలు జరిపి ఎలాంటి బిల్లులు లేకుండా వాటిని పరిశ్రమలకు తరలించేస్తున్నారు. అధికారులు తూతూమంత్రంగా దాడులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ, అటవీ భూముల్లో యథేచ్ఛగా తవ్వకాలు సాగుతున్నా చర్యలు శూన్యమే.

● డోన్ మండలంలోని పెద్దమల్కాపురం, కన్నప్పకుంట, కొచ్చెర్వు, బావిపల్లె, చంద్రపల్లె, చిన్నమల్కాపురం తదితర ప్రాంతాల్లో అక్రమ తవ్వకాలు గుట్టుగా సాగుతున్నాయి. టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా అధిక లోడుతో వీటిని సమీప ప్రాంతాల్లోని పరిశ్రమలకు చేర్చి అక్కడ నిల్వ ఉంచి పొడిగా మార్చేసి సరిహద్దులు దాటించేస్తున్నారు.

రాయల్టీల మాటున..

● కొందరు లీజులున్న యజమానులు గనుల్లో తవ్వకాలు చేపట్టడం లేదు. దీంతో ఈ అనుమతుల మాటున కొందరు అక్రమార్కులు రాయల్టీలను వారి నుంచి కొనుగోలు చేసి అక్రమంగా తవ్విన ఖనిజాన్ని సక్రమంగా మార్చుకుని పరిశ్రమలకు చేరవేస్తున్నారు. ఈ రాయల్టీలు ఒకటి రెండు కొనుగోలు చేసి వాటిపై ఇష్టానుసారంగా టన్నులకొద్దీ ఖనిజాన్ని అనధికారికంగా తరలిస్తున్నారు.

● గనుల అక్రమాలపై ఎవరైనా ప్రశ్నించినా, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా మాఫియాతోపాటు కొందరు నాయకుల దాడులు తప్పవన్న భయం నెలకొంది. ఈ నేపథ్యంలో ఎవరూ ఫిర్యాదు చేసేందుకు సాహసించడం లేదు. దీంతో అక్రమార్కులకు అడ్డే లేకుండా పోయింది.

మూట జారితే ముప్పే

కోవెలకుంట్ల మండలం అమడాల గ్రామ సమీపంలో శనివారం వరి బస్తాలు తీసుకెళ్తున్న ట్రాక్టరుపై కూలీలు ప్రమాదకరంగా కూర్చుని ప్రయాణించారు. పొరపాటున బస్తాలు జారితే కూలీలు కిందపడి ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. – న్యూస్‌టుడే, కోవెలకుంట్ల పట్టణం

ఏఐ చెప్పేస్తుంది
తిండి లెక్క

☛ వసతి గృహాల్లో అక్రమాలకు కళ్లెం
☛ చిన్న తేడా ఉన్నా చిత్రంతో వెంటనే గుర్తింపు

ప్రభుత్వ వసతి గృహాల్లో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో అపరిశుభ్రత నెలకొనడం, భోజనాలపై నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. సిబ్బంది నిర్లక్ష్యానికి కళ్లెం వేసి, వసతి కేంద్రాల పర్యవేక్షణ బాధ్యత పెంచేలా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా అవకతవకలకు అడ్డుకట్ట వేసేందుకు 'హాస్టల్ పర్మినెంట్ ట్రాకింగ్ సిస్టం(హెచ్‌పీటీఎస్)' పేరుతో ఏఐ(కృత్రిమ మేధ ఆధారిత) సాంకేతికతతో కూడిన ప్రత్యేక యాప్‌ను తీసుకువచ్చింది. ప్రతి పనిని దీని ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ వసతిగృహాల సంరక్షకులు తీసి అప్‌లోడ్ చేయాల్సి ఉంది. ఈ విధానం నవంబరు 17 నుంచే ఉమ్మడి జిల్లాలో అమలులోకి వచ్చింది. – న్యూస్‌టుడే, డోన్ పట్టణం, నంద్యాల రైతు నగరం

పూర్తిస్థాయిలో అడ్డుకట్ట

● ఉమ్మడి కర్నూలు జిల్లాలో 75 ఎస్సీ హాస్టళ్లలో 13,117 మంది, 80 బీసీ హాస్టళ్లలో 13,116 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. ఇప్పటికే వసతి గృహాల సంరక్షకుల చరవాణుల్లో హెచ్‌పీటీఎస్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేశారు.

● విద్యార్థులు తిన్న ప్లేట్లు కడగడం మొదలు వండిన పదార్థాలు, భోజనాలు, తాగునీరు, మరుగుదొడ్ల శుభ్రత, హాజరు తదితర వివరాలు ఏఐ ప్రత్యేక యాప్ ద్వారా ఉన్నతాధికారుల పరిశీలనకు ఎప్పటికప్పుడు చేరతాయి. ఎక్కడా ఏ చిన్న పొరపాటు గానీ, అక్రమాలకు పాల్పడేందుకు వీలు లేకుండా దీన్ని రూపొందించారు.

తక్షణమే హెచ్చరికల జారీ

వసతి గృహాల్లో పారదర్శకతను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ యాప్‌ను తీసుకువచ్చింది. రోజు వారి పనులతో పాటు వారాంతం, నెల వారీ కార్యక్రమాలను పక్కాగా అమలయ్యే అవకాశం ఉంటుంది. ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరిగినా సిబ్బందికి తక్షణమే హెచ్చరికలు వెళ్తాయి.

	నంద్యాల	కర్నూలు
ఎస్సీ హాస్టళ్లు	38	37
ఎస్సీ హాస్టళ్ల విద్యార్థులు	6202	6915
బీసీ హాస్టళ్లు	33	47
బీసీ హాస్టళ్ల విద్యార్థులు	3783	9333

బీసీ వసతిగృహంలో భోజనం చేస్తున్న విద్యార్థులు

యాప్‌తో కనిపెట్టొచ్చు ఇలా..

● కృత్రిమ మేధ(ఏఐ) యాప్‌తో వసతిగృహాల్లో అక్రమాలను ఒక్క చిత్రంతో కనిపెట్టవచ్చు. ఇప్పటికే వసతిగృహాల విద్యార్థుల సంఖ్యకు సరిపోతుందా లేదా అన్న విషయాన్ని లెక్కగట్టి చెప్పవచ్చు. ఆహార పదార్థాల నాణ్యత ఎలా ఉంది స్పష్టం చేస్తుందని. ఇలా ప్రతి విషయంలోనూ ప్రమాణాలను గుర్తిస్తుంది. దీంతో అక్రమాలకు, అవకతవకలకు పాల్పడితే బాధ్యులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది.

● వసతిగృహాల్లోని సంరక్షకులతో పాటు ఏఎస్‌డబ్ల్యూవోలు యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకున్నారు. వసతిగృహాల్లో రోజు వారీ చేసే పనుల చిత్రాలను ఈయాప్‌లో అప్‌లోడ్ చేయాలి. మెనూ ప్రకారం అల్పాహారం, భోజనాలు, చిరుతిళ్లు, వసతిగృహ ప్రాంగణం, గదులు, మరుగుదొడ్ల శుభ్రత తదితర చిత్రాలను తీసి అప్‌లోడ్ చేయాలి. దీనిపై వసతిగృహాల సంరక్షకులకు అవగాహన కల్పించారు.

జ్యోతుల వైభవం

☛ సిద్ధమైన కాశినాయన ఆశ్రమం

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: నిత్యం వేలాది మంది అన్నార్తుల ఆకలి తీరుస్తూ మరోవైపు ఆధ్యాత్మికతను పెంపొందిస్తున్న కలుగొట్ల కాశినాయన ఆశ్రమం జ్యోతులు ఉత్సవానికి ముస్తాబైంది. డిసెంబరు 4న 30వ ఆరాధన ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. 2016 నుంచి ఏటా ఈ ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. 70 నుంచి 80 వేల మంది భక్తులు రానున్నట్లు నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాతో పాటు వైఎస్సార్ కడప, ప్రకాశం, అనంతపురం, పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాల నుంచి భక్తులు రానున్నారు.

కాశినాయన విగ్రహం

● ఉదయం నుంచి స్వామికి పల్లకీ సేవ, హోమాలు, పూజలు నిర్వహించనున్నారు. అర్ధరాత్రి జ్యోతి వెలిగిస్తారు. భక్తులు జ్యోతి దర్శనం చేసుకోవడంతో ఉత్సవం ముగుస్తుంది. కోలాటం, చెక్కభజన, నాటకాల ప్రదర్శన ఉంటుంది. ఉత్సవంలో 20 నుంచి 25 రకాల తీపి పదార్థాలు, పలు రకాలను భక్తులకు వడ్డించనున్నారు. ఇప్పటికే దాతలు వివిధ ప్రాంతాల నుంచి భారీ ఎత్తున కూరగాయలు, ఆకుకూరలు, బియ్యం బస్తాలు ఆశ్రమానికి తరలిస్తున్నారు.

జంతువులకో లెక్కుంది

■ రేపటి నుంచి నల్లమలలో గణన

ఆత్మకూరు, న్యూస్‌టుడే: జనాభాకు లెక్క ఉన్నట్లే అడవిలో నివాసం ఉంటున్న జంతువులకూ ఓ లెక్క ఉంటుంది. ప్రతి నాలుగేళ్లకోసారి గణన చేపడతాం. నల్లమల అభయారణ్యంలో ఏ ఏ జంతువులున్నాయి.. అందులో శాకాహార, మాంసాహార జంతువులెన్ని తదితర వివరాలు సేకరించనున్నారు. ఆత్మకూరు, నంద్యాల, మార్కాపురం, గిద్దలూరు డివిజన్ల పరిధిలో.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో డిసెంబరు 1వ తేదీ నుంచి అటవీ అధికారులు జంతువుల లెక్కింపునకు శ్రీకారం చుట్టనున్నారు. 'క్షేత్రస్థాయిలో గుర్తించిన వాటి వివరాలను ఎకలాజికల్, డిస్టెన్స్ యాప్‌లలో నమోదు చేస్తామని ఆత్మకూరు డివిజన్ డీడీ విఘ్నేష్ అప్పావు తెలిపారు.

జంతువుల పాదముద్రల చిత్రాలు తీస్తున్న ఉద్యోగి

ఎలా సేకరిస్తారంటే..

▸▸ నల్లమలలో 25 రేంజిల పరిధిలో 250 బీట్లలో గణన చేయనున్నారు. ఇందులో 223 ట్రాన్సెక్టర్ లైన్స్, 438 ట్రయల్ పాత్‌లు ఏర్పాటు చేస్తారు. 250 మంది సిబ్బంది పాల్గొంటారు.

▸▸ ప్రధానంగా మూడు విధానాల్లో జంతువుల వివరాలు సేకరిస్తారు. మొదటగా అడవిలో రెక్కీ నిర్వహిస్తారు. అడవిలో దారులు, జంతువులు సంచరించే ప్రాంతాలు గుర్తిస్తారు.

▸▸ మాంసాహార జంతువులైన పులులు, చిరుతలు, రేసు కుక్కలు, ఎలుగుబంట్లు తదితర వాటిని లెక్కిస్తారు. ఒక్కో బీట్‌లో 15 కి.మీ.లు, రోజుకు 5 కి.మీ. చొప్పున సర్వే చేస్తారు.

▸▸ అడవిలోని అన్ని భౌగోళిక పరిస్థితులను కలుపుతూ ఒక్కో బీట్‌లో 2 కి.మీ. మేర ట్రాక్‌లైన్ ఏర్పాటుచేసి అందులోని శాకాహార జంతువులను పరిశీలిస్తారు. అడవి పందులు, చుక్కల దుప్పులు, సాంబార్, మనుబోతు, కొండగొర్రె వంటి వాటిని గుర్తించి ఎంత దూరంలో ఎన్ని ఉన్నాయి.. వాటి సంఖ్యను గుర్తిస్తారు.

మూడు పద్ధతులు.. ఐదు విధాలు

▸▸ ట్రాక్‌మోడ్ : జంతువుల పాదముద్రలు, మలమూత్ర విసర్జన, చెట్లను గోకడం, నేలను గీరడం వంటి వాటిని గమనించి సేకరిస్తారు.

▸▸ ఎమ్‌స్ట్రైబ్ : కాలిబాటన అడవిలో తిరుగుతూ ఎమ్‌స్ట్రైబ్ యంత్రం ఆధారంగా గుర్తించిన విషయాలు నమోదు చేస్తారు.

▸▸ ఎకలాజికల్ యాప్ : సర్వే బృంద సభ్యులు యాప్ ఆధారంగా సెల్ఫీతో పరికరాన్ని ప్రారంభిస్తారు. ఎంత మంది సర్వేలో పాల్గొన్నారు. ఎక్కడెక్కడ ఏం గుర్తించారు తదితర వివరాలన్నీ అన్ని యాప్‌లలో నమోదు చేస్తారు. జంతువుల ఫొటోలు తీస్తారు. నమోదైన అంశాలను రేంజి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మరో యాప్ అనుసంధానంతో డివిజన్, సీసీఎఫ్‌కు పంపుతారు.

▸▸ మలమూత్రాల సేకరణ : పులుల మలమూత్రాలు సేకరించి డీఎన్ఏ పరీక్షలు నిర్వహించి వాటి సంఖ్యను లెక్కిస్తారు.

▸▸ భౌగోళిక పరిస్థితుల అంచనా : వన్యప్రాణుల అనుకూల, ప్రతికూల నివాస పరిస్థితులు, నీరు, ఆహారం లభ్యత.. భౌగోళిక పరిస్థితుల ప్రభావం ఎలా ఉంది.. తదితర వాటిని అంచనా వేస్తారు.

ఆన్‌లైన్‌లో మహానందీశుని దర్శనం టికెట్లు

మహానంది, న్యూస్‌టుడే: మహానందీశుని దర్శనం, సేవలు, వసతి సౌకర్యాలు కోసం ఆన్‌లైన్లో టికెట్లు నమోదు చేసుకోవచ్చని ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి తెలిపారు. https:///www.aptemples.org వెబ్‌సైట్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.

B.Sc(N) & M.Sc (Nursing)
BPT & MPT
ADMISSIONS
For MANAGEMENT QUOTA SEATS are in Progress for the Academic Year 2025-26.
CONTACT FOR DETAILS
98489 94526 / 9000 555 244
- Principal / Co-ordinator
LVTG College of Nursing & Physiotherapy
Behind Venkateswara Swamy Temple, New Sankal Bagh, KURNOOL-518004.

పంచ ప్రాణాలను మింగిన వేగం

☛ జాతీయ రహదారి (167)పై రెండు కార్లు ఢీ
☛ ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురి మృతి

ఎమ్మిగనూరు గ్రామీణం, ఎమ్మిగనూరు, ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: పెళ్లి రోజును తమ ఇష్టదైవం రాఘవేంద్రుడి సన్నిధిలో జరుపుకోవాలని ఆనందంగా బయలుదేరారు.. మరో 45 నిమిషాలు గడిస్తే గమ్యం చేరేవారు.. అంతలోనే అతివేగం.. నిద్రమత్తు.. పొగమంచు 'మృత్యు'రూపంలో ఎదురైంది. ఎమ్మిగనూరు మండలం కోటేకల్ సమీపంలో జాతీయ రహదారి (167)పై శనివారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటనలో కర్ణాటక వాసులు ఐదుగురు దుర్మరణం చెందారు.

రోడ్డు పక్కకు దూసుకెళ్లి నుజ్జునుజ్జైన కర్ణాటక వాసుల కారు

■ కర్ణాటకలోని కోలార్ జిల్లా నెల్లల్లికి చెందిన సతీష్‌కుమార్, మీనాక్షి దంపతులిద్దరూ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పని చేస్తున్నారు. వీరికి మూడేళ్ల కుమారుడు రుత్విక్ ఉన్నారు. శుక్రవారం రాత్రి 10 గంటలకు మంత్రాలయానికి బయలుదేరారు.

■ బెంగళూరులో సేల్స్ మేనేజరుగా పనిచేస్తున్న చేతన్ (సతీష్‌కుమార్ స్నేహితుడు) కారు నడుపుతున్నారు. పక్కనే సతీష్‌కుమార్ తన మేనల్లుడు బినీత్‌గౌడ్‌ను ఒళ్లో కూర్చోబెట్టుకొన్నారు. వెనక సీట్లో భార్య మీనాక్షి, కుమారుడు రుత్విక్, అత్తామామలు వెంకటేశప్ప, గంగమ్మ ఉన్నారు.

● వేగం ధాటికి కర్ణాటకవాసుల కారు ఎడమ భాగం ఛిద్రమై చక్రం విరిగింది. రహదారి పక్కన ఏడు అడుగుల దూరంలో పడింది. ముందు భాగం నుజ్జునుజ్జైంది. ముందు సీట్లో ఉన్న సతీష్‌కుమార్ (34), బనీత్‌గౌడ్ (5) తల ఛిద్రమై లోపలి భాగం ఎగిరి ఎదురుగా ఉన్న కారుపై చిట్లింది. ఇద్దరూ కారు సీట్లోనే ఒరిగిపోయారు.

● వెనుక సీట్లో కూర్చున్న రుత్విక్ (3) కారులో నుంచి ఎగిరి రహదారిపై పడి ప్రాణాలు కోల్పోయారు. వెంకటేశప్ప (76) కాళ్లు విరిగిపోయాయి. కారు తలుపు తెరుచుకొని మృతదేహం బయటకొచ్చింది. మీనాక్షి (32) కారులోనే కాళ్లు విరిగి కూర్చున్న చోటనే తుదిశ్వాస విడిచింది.

● కారు నడుపుతున్న చేతన్, వెనక ఉన్న గంగమ్మలు తీవ్రంగా గాయపడ్డారు.

బెలూన్లు తెరుచుకోవడంతో..

● మరో కారు ముందు భాగం దెబ్బతిన్నా బెలూన్లు తెరుచుకోవడంతో అందులో ప్రయాణిస్తున్న సీహెచ్ అశోక్ చౌదరి, భార్య రాధిక, కుమార్తె జాహ్నవి, డ్రైవరు కుంచెం బాలశివకుమార్‌కు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని ఆదోనిలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వీరు విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు విమానంలో ప్రయాణించి అక్కడి నుంచి కారులో ఆదోనికి శుభ కార్యక్రమానికి వస్తున్నారు.

నిజాయతీ చాటుకున్న 108 సిబ్బంది

సమాచారం తెలుసుకున్న 108 సిబ్బంది కైలాష్, అంబులెన్స్ డ్రైవరు వీరశేఖర్ అక్కడికి హుటాహుటిన గాయపడిన వారిని ఆదోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించి వారి ప్రాణాలను కాపాడారు. ఘటనా స్థలంలో మృతి చెందినవారికి సంబంధించి దాదాపు 10 తులాల బంగారు ఆభరణాలు, రూ.1,040 నగదును ఆదోని ప్రభుత్వ ఆస్పత్రిలో పోలీసులకు 108 సిబ్బంది అప్పగించి తమ నిజాయతీ చాటుకున్నారు.

ఎస్సీ, ఎస్టీ బాధితులకు అన్నివిధాలా న్యాయం చేస్తాం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల బాధితులకు సహకారం అందించి ప్రతి ఒక్కరికీ న్యాయం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. స్థానిక పీజీఆర్ఎస్ హాలులో శనివారం ఆమె అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యులు చేసిన సూచనలను క్షేత్రస్థాయిలో విచారించి బాధితులకు తగిన న్యాయం జరిగేలా చూస్తామన్నారు. 126 విలేజ్ హెల్త్ క్లినిక్‌లను మార్చి 31లోపు ప్రారంభించే దిశగా పనులు జరుగుతున్నాయన్నారు. 2022 ఏప్రిల్ నుంచి ఈ ఏడాది ఆగస్టు వరకు 343 మంది నిందితులపై కేసులు నమోదవగా.. 570 మంది బాధితులకు రూ.7.84 కోట్ల పరిహారం అందించామన్నారు. ఈ ఏడాది సెప్టెంబరు నుంచి నవంబరు వరకు 22 కేసులు నమోదవగా.. 69 మంది బాధితులకు రూ.90.12 లక్షలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఎస్పీ సునీల్ షొరాణ్ మాట్లాడుతూ.. ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో విచారణ చేసి న్యాయం జరిగేలా చూసుకుంటామని తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చింతామణి, డీఆర్వో రామునాయక్, ఆర్డీవోలు విశ్వనాథ్, నరసింహులు, కమిటీ సభ్యులు బాలనాగన్న, నాగరాజు, కాశన్న, దేవదానం, రవికాంత్‌బాబు, వెంకటేశ్‌నాయక్, మురళి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

మాదిగ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు మాదిగ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' మాదిగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, నవంబరు 30న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099 & 91547 72006**

తప్పయినా.. తప్పక

నంద్యాల పట్టణం రైల్వేస్టేషన్ నుంచి చామకాల్వ వరకు ఇటీవల పలు హోటళ్లు, టీ కొట్లు వెలిశాయి. వాటికి పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేయలేదు. వాహనాలను రహదారిపై నిలుపుతుండటంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ట్రాఫిక్ పోలీసులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

– న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు తీసుకోండి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. శనివారం స్థానిక పీజీఆర్ఎస్ హాల్‌లో ఎస్పీ సునీల్ షొరాన్‌తో కలిసి మత్తు పదార్థాల నియంత్రణపై ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. గంజాయి సహా ఇతర మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన పర్యవేక్షణతో పాటు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ఎస్పీ సునీల్ షొరాన్ మాట్లాడుతూ.. విద్యా సంస్థల వద్ద అనుమానాస్పద వ్యక్తులు, చర్యలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు 5,781 కేసులు నమోదు చేసి నిందితుల నుంచి రూ.4,95,830 వసూలు చేసినట్లు వివరించారు. సమావేశంలో జేసీ కె.కార్తీక్, అదనపు ఎస్పీ యుగంధర్‌బాబు, కర్నూలు ఎస్సీ, ఎస్టీ న్యాయస్థానం స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై.శ్రీహరి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్, డీఆర్వో రామునాయక్ పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

డోన్, న్యూస్‌టుడే: జిల్లాలో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి శంకర్‌ప్రసాద్ తెలిపారు. శనివారం డోన్ అగ్నిమాపక కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రమాదాలు జరిగితే ఎప్పటికప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జనవరి నుంచి ఇప్పటి వరకు డోన్ పరిధిలో 68 అగ్ని ప్రమాదాలు జరిగాయన్నారు. ఓర్వకల్లులో అగ్నిమాపకశాఖ కార్యాలయం ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అనంతరం సిబ్బంది నైపుణ్య పరీక్షలను పరిశీలించారు.

నిందితుల ఇళ్లలో సోదాలు

దొర్నిపాడు, న్యూస్‌టుడే: దొర్నిపాడులో నిరుద్యోగులను మోసగించిన కేసులో నిందితులైన రాజారెడ్డి, వీరారెడ్డి ఇళ్లలో శనివారం కోవెలకుంట్ల సీఐ హనుమంత్ నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు సోదాలు నిర్వహించారు. ఇప్పటికే నిందితులను అరెస్టు చేసిన పోలీసులు పూర్తిస్థాయిలో విచారిస్తున్నారు. మరోసారి నిందితుల ఇళ్లలో సోదాలు చేశారు. ఎస్సైలు వరప్రసాద్, మల్లికార్జునరెడ్డి, ఏఎస్సై రంగయ్య పాల్గొన్నారు.

పోక్సో కేసు నమోదు చేయాలి

మిడుతూరు, న్యూస్‌టుడే: తనకు పుట్టిన బిడ్డకు కళ్యాణ్ అనే వ్యక్తి కారణమని.. తామిద్దరం కొంతకాలంగా ప్రేమించుకుంటున్నామని బాలిక ఆరోపించింది. శనివారం సాయంత్రం మండల కేంద్రం మిడుతూరులో తన తల్లి, సీపీఎం నాయకులతో కలిసి ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు.

శ్రీమఠం పీఠాధిపతికి గౌరవ డాక్టరేట్ ప్రదానం

మంత్రాలయం, న్యూస్‌టుడే: రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులకు ఆఫ్రికాలోని మైల్స్ లీడర్ షిప్ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. మంత్రాలయం శ్రీరాఘవేంద్ర స్వామి మఠం యోగీంద్ర మంటపంలో శనివారం వర్సిటీ వైస్ ఛాన్సలర్ రవి ఆచార్య, డీన్ రాజేంద్రకుమార్‌లు పీఠాధిపతికి డాక్టరేట్ ప్రదానం చేశారు.

చెరువుల జలకళతో ఆయకట్టు సస్యశ్యామలం

పూజలు నిర్వహిస్తున్న కలెక్టర్ రాజకుమారి, ఎమ్మెల్యే కోట్ల తదితరులు

డోన్, ప్యాపిలి, న్యూస్‌టుడే: వరద నీటి జలాలతో జిల్లాలో చెరువులు జలకళను సంతరించుకున్నాయని, పంటల సాగుకు ఇది ఉపకరిస్తుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డిలు అన్నారు. శనివారం డోన్, ప్యాపిలి మండలాల్లోని పలు చెరువును వారు పరిశీలించారు. వర్షం నీటితో పాటు హంద్రీనీవా నీటితో చెరువు నిండటంతో కళకళలాడుతోందన్నారు. ఈ సందర్భంగా చెరువు విస్తీర్ణం, నీటి నిల్వ, ఆయకట్టు విషయాలను ఇరిగేషన్‌శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువులో సాగునీటితో పాటు చేపల పెంపకం చేపడతారని పలువురు తెలియజేశారు. చెరువును అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. హంద్రీనీవా నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నీటిని పొదుపుగా వాడుకుని పంటల సాగు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులతో పాటు అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకునేందుకు వైకాపా కుట్రలు

ధర్మకర్తల మండలి సభ్యులతో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

గడివేముల, న్యూస్‌టుడే: 'ప్రతిపక్ష నాయకులు అభివృద్ధి చేయరు.. చేసే వారికి అడ్డంకులు సృష్టిస్తారని' ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి విమర్శించారు. గని గ్రామంలో శనివారం నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం గడివేములలో విద్యుత్తు భవనాన్ని ప్రారంభించారు. మూలపెద్దమ్మ ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గడివేముల బైపాస్ రహదారి నిర్మాణం జరగకుండా వైకాపా నాయకులు న్యాయస్థానానికి వెళ్తామంటున్నారని సహకార సంఘం అధ్యక్షుడు దేశం సత్యనారాయణరెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా బైపాస్ నిర్మాణం పూర్తిచేసి తీరుతామన్నారు. అలగనూరు జలాశయానికి రూ.36 కోట్లు మంజూరు చేయించి త్వరలో మరమ్మతు పనులు చేయిస్తామన్నారు. ఓర్వకల్లు మండలంలో ఎన్నో పరిశ్రమలు వచ్చాయని.. గత ప్రభుత్వంలో నాయకుల కమిషన్లకు భయపడి కంపెనీలు పారిపోయాయన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు. విద్యుత్తు శాఖ ఎస్ఈ సుధాకర్, మాజీ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ గీత, జడ్పీటీసీ మాజీ సభ్యుడు సీతారామిరెడ్డి, మూలపెద్దమ్మ ఆలయ ఛైర్మన్ రమణారెడ్డి పాల్గొన్నారు.

ఆటల్లో మేటి.. విజయాల్లో పోటీ

★ క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: క్రీడాకారులు కృషి, పట్టుదలతో పతకాలకు గురి పెట్టారు. పోటీలకు సాధన చేస్తూ సత్తా చాటారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు నిరంతరం శ్రమిస్తున్నారు. రాష్ట్రస్థాయిలో సత్తాచాటిన క్రీడాకారులు జాతీయ స్థాయి కోసం కసరత్తు చేస్తున్నారు. ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన విద్యార్థులు బాస్కెట్ బాల్, చెస్ పోటీల్లో రాణిస్తూ జాతీయ స్థాయిపై దృష్టి పెట్టారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక కథనం.

పాయింట్లు పట్టి.. - మహమ్మద్ ముజ్జమిల్,

పదోతరగతి, గుడ్‌బేస్ స్కూల్

చెస్ పోటీలంటే చిన్నప్పటి నుంచి ఇష్టం. మెదడుకు పదును పెట్టే ఆటే గేమ్. పావులను కదిలిస్తూ ఎదుటి క్రీడాకారులను ఓడించి పాయింట్లు సాధించా. అమ్మానాన్నలు అబ్దుల్ రహీం, సాజిద వ్యాపారంలో రాణిస్తున్నారు. చిన్నప్పటి నుంచి చెస్ పోటీలకు శిక్షణ ఇప్పించారు. దాదాపు ఐదేళ్లుగా చెస్‌లో రాణిస్తున్నా. రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలనే సంకల్పంతో ప్రతి రోజూ గురువుల దగ్గర సాధన చేస్తున్నా. చెస్‌లో ఏనుగు, గుర్రం, ఒంటెను ఎక్కువగా ఎక్కువ పెట్టి పాయింట్లు సాధిస్తా. మూడేళ్లుగా రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీ విభాగాల్లో 2024 కర్నూలు, కడపలో జరిగిన వాటిలో రెండు సార్లు ప్రతిభ పురస్కారం అందుకున్నా. 2025లో పార్వతీపురంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో మూడోస్థానంలో నిలిచాను. కర్నూలులో జరిగిన అండర్-19 విభాగంలో స్టేట్‌మీట్‌లో జరిగిన పోటీల విభాగంలో రెండో స్థానం సాధించా. రాబోయే రోజుల్లో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు సాధన చేస్తున్నా. భవిష్యత్తులో చెస్ క్రీడాకారుడిగా రాణించడమే లక్ష్యం. ఈ సందర్భంగా గుడ్‌బేస్ స్కూల్ పాఠశాల ప్రిన్సిపల్,అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.

షీల్డ్‌తో మహమ్మద్ ముజ్జమిల్

ప్రత్యర్థులకు చిక్కకుండా..

- రాజశేఖర్, 8వ తరగతి, బనవాసి నవోదయ విద్యాలయం

బాస్కెట్ బాల్ అంటే ఎంతో ఇష్టం. అమ్మానాన్నలు నాకు ప్రోత్సాహం అందిస్తున్నారు. మైదానంలో రెండు గంటల పాటు సాధన చేశా. ఈ ఏడాది ప్రకాశంలో జరిగిన క్లస్టర్ లెవెల్ పోటీల్లో ఉత్తమ క్రీడాకారుడిగా ఎంపిక చేశారు. ఎదుటి జట్టు క్రీడాకారులకు బంతి దొరకకుండా మైదానంలో పరుగులు తీసి బుట్టలోకి వేస్తా. ఇలా చేయడంతో ఉత్తమ క్రీడాకారుడిగా ప్రశంసలు అందుకున్నా. రీజనల్ లెవెల్ పోటీ విభాగంలో కాసర్‌గోడ్(కేరళ)లో జరిగిన పోటీల్లో నాలుగు జట్లతో తలపడ్డా. అక్కడ మూడు గోల్స్ చేయడంతో ఉత్తమ క్రీడాకారుడి పతకం అందజేశారు. అనంతరం జాతీయ స్థాయి పోటీలు కేరళ(తమిళనాడు)లో జరిగిన పోటీల్లో తలపడ్డా. జాతీయ స్థాయి జట్లలో భాగంగా పశ్చిమబెంగాల్, కేరళ, కర్ణాటక జట్లను ఓడించాం. ఇక్కడ ప్రతిభ పురస్కారం అందుకున్నా. మూడేళ్లలో జరిగిన నవోదయ పోటీల విభాగంలో క్లస్టర్, రీజనల్ స్థాయిలో పోటీల్లో ప్రతిభ సాధించా. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో రాణించడమే లక్ష్యం.

బాస్కెట్‌బాల్‌లో సాధన చేస్తున్న క్రీడాకారుడు

మావోయిస్టుల కదలికలపై వదంతులు నమ్మొద్దు

బనగానపల్లి, కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: కొలిమిగుండ్ల సమీపంలోని కొండల్లో మావోయిస్టులు కదలికలు కేవలం వదంతులు మాత్రమేనని సీఐ రమేష్‌బాబు పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఛత్తీస్‌గఢ్ పోలీసులు స్థానిక ఎర్రమల కొండల్లో పరిశీలించారనేది అవాస్తవమని తెలిపారు. పోలీసు దుస్తుల్లో కొందరు వ్యక్తులు హిందీలో మాట్లాడటంతో అపోహలు వచ్చాయన్నారు. ఇక్కడ ఎలాంటి వాహనాల తనిఖీలు చేయలేదని, వేరే రాష్ట్రం చెందిన పోలీసులు వచ్చారని తమకు సమాచారం లేదన్నారు. ఒకవేళ వస్తే తమ సహకారం తీసుకుంటారన్నారు. ప్రజలు ఇలాంటి వదంతులు నమ్మవద్దని వెల్లడించారు. సమాచారం ఉంటే తమకు తప్పకుండా తెలుస్తుందన్నారు.

అహోబిలంలో భక్తుల సందడి

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రం అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. దూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఎగువ, దిగువ ఆలయాలతో పాటు నల్లమల అటవీ ప్రాంతంలోని పావన నృసింహ స్వామిని దర్శించుకున్నారు. తలనీలాలు, చిరుకానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో దర్శనం కోసం గంటల తరబడి సమయం పట్టింది. భక్తులు బారులు తీరి నిలబడటంతో క్యూలైన్లు కిక్కిరిశాయి. ఎగువ అహోబిలం రహదారి వాహనాలతో నిండి రద్దీ నెలకొంది.

దర్శనానికి బారులు తీరిన భక్తులు

బేస్‌బాల్ విజేత కర్నూలు జట్టు

విజేతలతో క్రీడా పోటీల నిర్వాహకులు

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని అహోబిలం జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ 69వ అంతర్ జిల్లా బేస్‌బాల్ ఎంపిక పోటీల్లో కర్నూలు జట్టు విజేతగా నిలిచింది. మూడు రోజుల పాటు జరిగిన పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను కనబరిచారు. శనివారం జరిగిన తుది పోరులో మొదటి స్థానంలో కర్నూలు జిల్లా బాలబాలికల జట్టు నిలిచి డబుల్‌క్రౌన్ సాధించింది. బాలుర విభాగంలో రెండో స్థానంలో శ్రీకాకుళం, మూడో స్థానంలో విశాఖపట్నం, నాలుగో స్థానంలో వైఎస్సార్ కడప జట్లు నిలిచాయి. బాలికల విభాగంలో రెండో స్థానం వైఎస్సార్ కడప, మూడో స్థానంలో విజయనగరం, నాలుగో స్థానంలో శ్రీకాకుళం జట్లు నిలిచాయి. విజేతలకు అహోబిలం ఆలయ ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్, నంద్యాల జిల్లా ఉప విద్యాశాఖ అధికారి శంకర ప్రసాద్ కప్‌ను అందజేశారు. కార్యక్రమంలో జాతీయ బేస్‌బాల్ సీఈవో మాధవ రావు, సౌత్‌జోన్ ఛైర్మన్ నాగరాజు పాల్, ఏపీఎస్‌ఏ పీఈ రాష్ట్ర అధ్యక్షుడు ఏపీ రెడ్డి, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి దండే నాగరాజు, పోటీల ఆర్గనైజింగ్ అధ్యక్షుడు వెంకటరమణ, కార్యదర్శులు విశ్వనాథ్, ఆశాజ్యోతి, ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌రెడ్డి, వీఆర్వో హరి నాయక్, జగదీశ్వరయ్య, అన్నపూర్ణ, జిల్లా సెక్రటరీ పుల్లయ్య పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక

ఎంపికైన విద్యార్థినితో ఉపాధ్యాయులు

పసుపల(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం పసుపల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థిని మైథిలి అండర్-14 కబడ్డీ విభాగంలో జాతీయస్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు మోహన్‌రెడ్డి శనివారం తెలిపారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైందన్నారు. పీఈటీ డోర్కాస్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడిపై ఎలుగుబంటి దాడి

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: ఎలుగుబంటి దాడిలో యువకుడు గాయపడిన ఘటన శ్రీశైలం మండలంలోని హఠకేశ్వరం సమీపం అటవీ ప్రాంతంలో జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు... హఠకేశ్వరం చెంచుగూడేనికి చెందిన చిన్న దేవయ్య శనివారం సమీప అటవీ ప్రాంతంలోకి కట్టెలు తెచ్చుకునేందుకు వెళ్లగా ఎలుగుబంటి దాడి చేసి గాయపరచింది. గట్టిగా అరుస్తూ పారిపోతుండగా మరో రెండు ఎలుగుబంట్లు దాడి చేసేందుకు ప్రయత్నించాయన్నారు. బాధితుడికి సున్నిపెంట ప్రభుత్వ వైద్యశాలలో ప్రథమ చికిత్స అందించారు. శ్రీశైలం రేంజ్ ఫారెస్టు అధికారి పరమేశులు వైద్యశాలకు వచ్చి జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం కోసం మార్కాపురం రెఫర్ చేశారు.

బాధితుడితో మాట్లాడుతున్న రేంజర్ పరమేశులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

జిల్లా ప్రజా పరిషత్, కర్నూలు

ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ప్రకటన

ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ నోటీసు నెం. ఇ4/337/2018 తేదీ:27-11-2025

కర్నూలు జిల్లా, జిల్లా ప్రజా పరిషత్ ప్రాంగణంలో ఐదు సంవత్సరాల కాలానికి, 01.01.2026 నుండి 31.12.2030 వరకు వాణిజ్య ప్రకటనల బోర్డుల కొరకు స్థలము లీజు ఇవ్వబడును. ఒక సంవత్సరానికి లీజు అంచనా మొత్తము రూ.20.00 లక్షలు. టెండర్స్ ప్రారంభపు తేది: 01-12-2025 ఉదయం 10.30 గంటల నుండి. టెండర్స్ స్వీకరణకు చివరి తేది: 15-12-2025 సాయంత్రం 4.00 గంటల వరకు. తదుపరి వివరముల కొరకు ఇ-ప్రొక్యూర్మెంట్ మార్కెట్ ప్లేస్ http://apeprocurement.gov.in నందు చూడవచ్చును. సంప్రదించు ఫోన్ నెంబర్లు: 99631 78619, 94915 92524.

సం/- ముఖ్య కార్యనిర్వహణ అధికారి,

జిల్లా ప్రజా పరిషత్, కర్నూలు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 99899 97628

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 13479

కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

దస్తగిరి (పాత చిత్రం)

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి పట్టణంలో కుటుంబ కలహాలతో దూదేకుల దస్తగిరి(27) అనే యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై సురేష్ తెలియజేశారు. పట్టణంలోని డిగ్రీ కళాశాల సమీపంలో నివాసముంటున్న దస్తగిరికి మూడేళ్ల క్రితం వివాహమైంది. ఇతనికి కుమార్తె కూడా ఉంది. ఇటీవల కుటుంబ కలహాలు ఏర్పడటంతో శనివారం తెల్లవారుజామున ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకుని మృతి చెందాడని ఎస్సై తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరించారు.

మృతదేహం లభ్యం

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలో ఇటీవల హత్యకు గురైన విశ్రాంత ఉద్యోగి పుల్లయ్య (61) మృతదేహం శనివారం లభ్యమైనట్లు మూడో పట్టణ పోలీసులు తెలిపారు. పుల్లయ్యను గొంతుకు తాడు బిగించి హత్య చేసి ఆ తర్వాత గోస్పాడు మండలం తెల్లపూరి సమీపంలోని కుందూనదిలో పడేసినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు గాలిస్తుండగా మృతదేహం లభ్యమైనట్లు చెప్పారు. స్థానిక జీజీహెచ్‌కు తరలించామన్నారు.

రైల్వేస్టేషన్‌లో వ్యక్తి మృతి

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: మండలంలోని చిన్న మల్కాపురం రైల్వేస్టేషన్‌లో శనివారం ఓ వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే ఎస్సై బిందు మాధవి తెలిపారు. సంజామల మండలం లింగందిన్నె గ్రామానికి చెందిన చిన్న గంగన్న(53) చిన్నమల్కాపురం గ్రామానికి పని నిమిత్తం వచ్చారు. అక్కడ తన స్నేహితుడితో కలిసి తిరిగి గ్రామానికి వెళ్లేందుకు రైల్వేస్టేషన్‌కు వచ్చారు. తీవ్ర అస్వస్థతకు గురై కింద పడిపోగా.. స్థానికులు డోన్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద కేసుగా నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా Pioneer's కెఫిన్ లేని ఖర్జూరా గింజల కాఫీ, ఇన్‌స్టెంట్ ఎనర్జీ ఖర్జూరా పౌడర్ ప్రోడక్ట్స్ లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారీగా అన్ని జిల్లాలలోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 9121657059, 9347727294.

BUSINESS OFFER

స్త్రీ/ పు చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్స్‌డ్ ప్రాఫిట్ పొందండి! ✆ 7013203996/ 7013544075.

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్‌: బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్: 7331161999/ 9851595951

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీరాఘవేంద్ర జ్యోతిష్యాలయం బ్రొటనవేలి ముద్ర, రెండు హస్తరేఖలను పరీక్షించి సంపూర్ణ జ్యోతిష్యం తెలపగలరు. బళ్ళారి చౌరస్తా, కర్నూలు. ✆ 97031 67293.

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA. వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

కోడుమూరు రోడ్డులో జాయ్‌హోమ్స్ పక్కన వెంకటేశ్వర వెంచర్ నందు ఓపెన్ ప్లాట్స్ అమ్మబడును. ఇల్లు నిర్మించి ఇవ్వబడును. కర్నూలు. Cont: నరేష్ ✆9490769111

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా,మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు 9399955545.

FLAT FOR SALE

2BHK 1150 Sft, 3BHK 1600 Sft, 5th floor, 1Sq.ft. 4,400/- only. 60 feet road Sri Indu Castle, Opp: Muncipal park, near Nandyal Checkpost, Sai Vaibav Nagar, Knl. 81420 27447.

HOUSE FOR SALE

బెంగుళూరు హైవేలో K.V.సుబ్బారెడ్డి కాలేజి దగ్గర గల M.S.బాలాజి విల్లాస్ నందు 30×40లో విల్లా అమ్మబడును. సంప్ర: 99515 97247.

కర్నూలు - జొహరాపురం హౌసింగ్ బోర్డు నందు 2.75 సెంట్లు గల MIG ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్రదించు ఫోన్ నెంబరు: 91770 17495.

PLOT FOR SALE

జగన్నాథగట్టు దగ్గర T.V.9 అనుకోని 30X40 ఉత్తరం ఫేసు 3 ప్లాట్లు, బాలాజి నగర్ మెయిన్‌రోడ్‌లో 30X75 సైజుగల ప్లాట్లు అమ్మబడును. 94402 26395.

COMMERCIAL SPACE FOR SALE

కర్నూల్ To కోడుమూరు రోడ్‌లో మంచి బాడుగ వచ్చు కొత్తగా కట్టిన గోడౌన్ అమ్మకంనకు కలదు. సంప్ర: 99854 80681.

SHOP FOR SALE

కల్లూరు మెయిన్ రోడ్డులో కమర్షియల్ షాపు అమ్మకమునకు కలదు. 1646 Sft. అద్దె 50,000/- వరకు వచ్చును. ✆ 99080 71153, 63024 32657.

LEASE/ RENT

మహబూబ్‌నగర్ టౌన్,స్టేషన్ రోడ్, పులివీరన్న ఇంటి ప్రక్కన, 400 చ.గ.లలో హాస్పిటల్/కమర్షియల్ మాల్స్‌కు అనుగుణంగా భవనము నిర్మించి, లీజు/రెంట్‌కు ఇవ్వబడును. ఆసక్తి గల వారు సంప్రదించగలరు. సెల్: 9908097165.

TO LET

House for rent- Individual House Ground Floor 2 BHK 1200 S.ft. with CC Cameras, Car Parking, 200 ft. near to Highway, Opp: Hotel Keshav Grand, Bellary Chowrasta, Kurnool ✆ 94412 90589.

కర్నూలు - కల్లూరు ఎస్టేట్ నందు 3200 Sft. గోడౌన్, ఆటో నగర్ నందు 800 Sft గల గోడౌన్ బాడుగకు కలదు. సంప్ర ✆ 99855 50011.

కర్నూలు బిర్లా కాంపౌండ్‌లో శ్రీ శ్రీనివాస నిలయం నందు 2BHK పెంట్ హౌస్ బాడుగకు కలదు. లిఫ్ట్ & పార్కింగ్ సౌకర్యం కలదు. ✆ 94402 92702.

TOLET

For Rent to Hospital

◆ Poly Clinics

◆ Diagnostic Centres

◆ Area 5200 Sft, G+1, 43/194-2, Line No-7, N.R.Peta, Kurnool.

8985132552

కర్నూలు సోమిశెట్టినగర్‌లో ఇల్లు అద్దెకు ఇవ్వబడును. 3 బెడ్ రూములు, పెద్దహాలు 2000 Sft 5 1/2సెంట్స్ కలదు. సంప్ర: 98483 15624, 80088 56357.

JOBS

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 99490 21122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95736 91122.

ప్రముఖ ఫ్యాక్టరీలో పనిచేయుటకు 4 సం॥ అనుభవం కల్గిన సేల్స్ రెప్రజెంటేటివ్స్ కావలెను. అర్హత ఏదీ డిగ్రీ & ఇంగ్లీష్ కంప్యూటర్ పరిజ్ఞానం ✆63024 32657.

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs.20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషంట్స్‌ని, పిల్లలను చుసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ:18K ✆96402 58899, 96404 68899

కోయిలకుంట్లలో RV రెసిడెన్సి ఏ/సి లాడ్జి నందు పనిచేయుటకు సిబ్బంది కావలెను. ఆసక్తి గలవారు సంప్రదించండి: ✆ 99899 07171.

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజిలో అడ్మిషన్స్ కొరకు PRO's (Male/ Female) కావలెను. సంప్ర: ✆: 8465005959.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మండలంలో పనిచేయుటకు ఫ్రిడ్జ్, వాషింగ్ మెషిన్, టీవీ & ఇతర హోమ్ అప్లయెన్సెస్ ప్రొడక్ట్స్ లో సేల్స్ & సర్వీస్ అనుభవం గలవారు కావలెను, కనీసం 10 సం అనుభవము గలవారు మాత్రమే apply చేయండి. Garuda Mart India Pvt Ltd ✆ 9364099698, 9353400245.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ 5 మంది పురుషులు కావలెను. అర్హత: డిగ్రీ, 2 వీలర్ కలిగి ఉండాలి. జీతం మరియు ఇన్సెంటివ్స్ కలవు. ఆసక్తి గల వారు సంప్రదించండి: 90149 59899.

రామకృష్ణ బిల్డర్స్, Hyd, Vja న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల స్టాఫ్ కావలెను. భోజనం వసతి, మంచి జీతం. ✆ 94918 21122, 94916 51122.

G.N.R హాస్పిటల్, గాయత్రి ఎస్టేట్ కర్నూలులో పనిచేయుటకు అనుభవం కల్గిన రిసెప్షనిస్ట్ (F) కావలెను. అనుభవం బట్టి జీతం. సంప్ర: 96405 13249.

FACULTY/ TEACHERS

Wanted Experienced & Qualified High School Teachers for English, Telugu (TPT) Social, Computer Faculty, Operator & PET. Cont:KVR High School, KVR Gardens, Opp:Vaddegeri, Knl. Cell: 77023 62798.

DRIVERS

కాంపర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ॥ 25K/- కంపెనీలో హెల్పర్స్ జీ॥ 15K/- కా॥. RK ఎంటర్‌ప్రైజెస్. 96665 00009/ 96663 00009.

ఆరోగ్యమే మహాభాగ్యం

HEALTH & CARE

DIABETES

డా॥ బి.శ్రీదివ్య రెడ్డి, MD,DM., ఎండోక్రైనాలజిస్ట్, షుగర్, థైరాయిడ్, హార్మోన్ స్పెషలిస్ట్. Add: విజయా డయగ్నోస్టిక్ సెంటర్ లైన్, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆ 83046 88799, 97049 15534.

GYNAECOLOGY

డా॥ కె.అరవింద, MBBS, DNB, OBG గర్భిణి మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు, 2PM to 5PM & 5PM-9PM, శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు ✆88970 87874.

ENT

డా॥M.కృష్ణచైతన్య, M.S., ENT. చెవి, ముక్కు, గొంతు వైద్యనిపుణులు. శ్రీచైతన్య ENT కేర్ సెంటర్ Opp: ఇన్‌కమ్‌ట్యాక్స్ ఆఫీసు N.R.పేట, కర్నూలు. ✆99595 84877.

PHYSICIAN

డా॥G.కుశల్‌ప్రసాద్, M.D., Gen., ఫిజీషియన్ & డయాబెటాలజిస్ట్ సత్యనారాయణ స్వామి గుడి వెనుక, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆99669 25324.

డా॥కె.చంద్రమౌళిరెడ్డి, Gen.Med, IDCCM, జనరల్ ఫిజీషియన్, ఫెలో ఇన్ క్రిటికల్‌కేర్ యూనిట్. శ్రీసాయిచంద్ర క్లినిక్, విజయదుర్గ కార్డియాక్ లైన్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆88970 87874.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలపై 5% GST వర్తించును.

వివరాలకు: **99899 97628**

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నంద్యాల

• నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం

భగవద్గీతతో మానసిక ప్రశాంతత

పోటీలను నిర్వహిస్తున్న న్యాయనిర్ణేతలు

నంద్యాల పట్టణం, గాంధీచౌక్, న్యూస్‌టుడే: జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు శ్రీమద్ భగవద్గీత గంటస్థ తాత్పర్య సహిత పోటీలు నిర్వహించారు. స్థానిక కాంతినగర్‌లోని రామచంద్ర మిషన్ ఆశ్రమంలో విద్యార్థులకు భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించారు. న్యాయ నిర్ణేతలుగా సంస్కృతోపన్యాసకుడు దివి హయగ్రీవాచార్యులు, విశ్రాంత న్యాయమూర్తి శివప్రసాద్, గీతా లక్ష్మీ, డా.రమణ మూర్తి, దత్తన్న, వి.రమేశ్‌లు వ్యవహరించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సీఎం సహాయనిధి పేదల వరమని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. వడ్డుమాను గ్రామంలో నాగలింగేశ్వరగౌడ్, ప్రమీలమ్మలకు మంజూరైన రూ.2.21 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను శనివారం ఆయన పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని సంజీవనగర్, కురవ వీధి ప్రాంతాల్లో వీధికుక్కల బెడద అధికమైంది. - అరుణ్, శివరామిరెడ్డి, స్థానికులు

?: నంద్యాల పట్టణం బైర్మల్ వీధి, మెయిన్‌బజార్‌లలో కాల్వలు సరిగా శుభ్రం చేయడం లేదు. - రవి, శీను, స్థానికులు

✔: త్వరలోనే కుక్కలను పట్టించి సమస్య పరిష్కరిస్తాం. సిబ్బందిని పంపి కాల్వలు శుభ్రం చేయిస్తాం. - లక్ష్మీనారాయణ శర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

మిడుతూరు: ?: కడుమూరులో దర్గా వద్ద ఉన్న మురుగు కాలువ పూడిపోయింది. - నజీర్, గ్రామస్థుడు

✔: దర్గా వద్ద ఉన్న కాలవను శుభ్రం చేయిస్తాం. - కళ్యాణ్ సింగ్, గ్రామ కార్యదర్శి, కడుమూరు

?: తలముడిపి గ్రామంలో కొన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. - వెంకటేశ్వర్లు, గ్రామస్థుడు

✔: వీధి దీపాలు వెలగని చోట కొత్తవాటిని ఏర్పాటు చేయిస్తాం. - కరీం, గ్రామ కార్యదర్శి, తలముడిపి

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: పెద్దబజారు నుంచి వడ్డరామాపురం వెళ్లే మార్గంలో చిన్న మురుగు కాల్వ ప్రమాదకరంగా ఉంది. - సంపత్, స్థానికుడు

✔: కల్వర్టు నిర్మాణ విషయాన్ని పరిశీలిస్తాం. - రమేష్‌బాబు, కమిషనరు

?: కస్తూర్బా లే అవుట్‌లో రెండు వీధి దీపాలు వెలగటం లేదు. - రాంబాబు, స్థానికుడు

✔: వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. - షాహీర్‌బాషా, పురపాలక ఏఈ

మహానంది, న్యూస్‌టుడే: ?: దేవస్థానం వసతిగదుల గోడల్లో చెట్లు మొలిచి ప్రమాదకరంగా మారుతున్నాయి. వాటిని తొలగించి గదులను పరిరక్షించాలి. - నీలిమ, భక్తురాలు

✔: పరిశీలించి సిబ్బందితో తొలగింపజేస్తాం. - మధు, ఏఈవో

అన్నదాతల అభ్యున్నతికి ప్రభుత్వం తోడ్పాటు

రోళ్లపాడులో మహిళా రైతుకు కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జయసూర్య

మిడుతూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పథకాల అమలులో రైతన్నలకే పెద్ద పీట వేసిందని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పేర్కొన్నారు. మండలంలోని రోళ్లపాడులో శనివారం నిర్వహించిన 'రైతన్నా మీకోసం' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు కాతా రమేష్ రెడ్డి, స్వామిరెడ్డి, శివరామిరెడ్డి, వ్యవసాయ అధికారి పీరు నాయక్, సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

నంద్యాల గ్రామీణం: మండలంలోని అబాండం తండాలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ గుంటుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. వైస్ ఛైర్మన్ రంగప్రసాదు, తెదేపా లీగల్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీడీహెచ్ బాబు మార్కెడ్‌యార్డు డైరెక్టర్ స్వామీ నాయక్ పాల్గొన్నారు.

నంద్యాల గ్రామీణం: కరపత్రాలను విడుదల చేస్తున్న హరిబాబు, నాయకులు

పాఠశాల వాహనాల తనిఖీ

నందికొట్కూరు, న్యూస్‌టుడే : పట్టణంలోని వివిధ పాఠశాలల వాహనాలను ఎంవీఐ నాగేంద్ర తనిఖీ చేశారు. శనివారం పట్టణంలోని పాఠశాలలకు విద్యార్థులను తీసుకువస్తున్న సమయంలో వాహనాలను నిలిపి పత్రాలను తనిఖీ చేశారు.

లీకేజీల పర్వం.. గొంతుల్లోకి గరళం

◆ కలుషిత నీటితో అనారోగ్యానికి గురవుతున్న ప్రజలు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: పుర ప్రజలకు కుళాయిల ద్వారా పురపాలక సంస్థ అందిస్తున్న నీరు లీకేజీల కారణంగా మురుగుమయంగా మారుతోంది. పట్టణంలో రోజూ ఏదో చోట పైప్‌లైన్‌లు పగలడం, లీకవడం సర్వసాధారణమైంది. దీంతో కాల్వల్లోని మురుగు పైప్‌లైన్లలో కలిసిపోయి కలుషిత నీరు గృహాలకు సరఫరా అవుతోంది. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పురపాలక అధికారులు పైప్‌లైన్ల లీకేజీలపై దృష్టి సారించడం లేదు. గతంలో నంద్యాలలోని నూనెపల్లెలో కలుషిత నీరు తాగి పలువురు అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్యానికి కలుషిత నీరు కారణమని వైద్యులు చెబుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. పురపాలక నీటిని తాగడానికి భయపడి అధిక శాతం మంది డబ్బా నీరు కొనుగోలు చేసి తాగుతున్నారు.

ఏకలవ్యనగర్‌లో కాల్వలో నుంచి వెళ్తున్న తాగునీటి పైప్‌లైన్లు

వార్డులు: 42
జనాభా: 3 లక్షలు
కుళాయి కనెక్షన్లు: 32,400
నీటి పైప్‌లైన్లు: 199 కి.మీ.
కాల్వల్లో ఉన్న పైప్‌లైన్లు: 5 కి.మీ
లీకేజీలు: 20 వరకు
ప్రతి రోజు నీటి సరఫరా: 34 ఎంఎల్‌డీలు

వర్షాకాలంలో అధికం

పైప్‌లైన్ లీకేజీ ఘటనలు వర్షాకాలంలో అధికంగా ఉంటున్నాయి. ప్రతి రోజూ 20 నుంచి 25 లీకేజీలు ఉంటుండగా.. అందులో 5 నుంచి 10 వరకు పురపాలక సిబ్బంది మరమ్మతులు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. లీకేజీలను త్వరగా గుర్తించకపోవడంతో నీరు కలుషితమై ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. పబ్లిక్ కుళాయి కనెక్షన్లు సైతం చాలావరకు కాల్వల వద్దే ఉన్నాయి. అధికారులు చర్యలు చేపట్టి లీకేజీలను అరికట్టాలని, నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కాల్వల్లోనే పైప్‌లైన్లు..

పట్టణంలో ప్రధాన పైప్‌లైన్ల నుంచి ప్రతి వీధికి 10 నుంచి 20 సన్నటి ప్లాస్టిక్ లేదా ఇనుప పైపులతో అనుసంధానం చేసి ఇళ్లకు నీటి కనెక్షన్లను ఏర్పాటు చేశారు. పలు చోట్ల వీటిని మురుగునీటి కాల్వల్లోనే ఏర్పాటు చేయాల్సిన దుస్థితి నెలకొంది. బంగారు వీధి, బైర్మల్ వీధి, రోజాకుంట, కోట వీధి, చిత్తలూరువారి వీధి, జగజ్జననీనగర్, విజయపురి కాలనీ, సాధిక్‌నగర్, సాయిబాబానగర్, ఎస్బీఐ కాలనీల్లోనూ ఇదే పరిస్థితి.

ప్రసంగంతో మెప్పించి.. బహుమతి సాధించి

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించేందుకు పోటీలు ఉపయోగపడతాయని నూనెపల్లె పురపాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏవీఎస్ చలపతి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని నూనెపల్లె పురపాలక ఉన్నత పాఠశాలలో ఉపన్యాస పోటీలు నిర్వహించారు. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో మొదటి బహుమతిని శ్రావ్యరెడ్డి, రెండో బహుమతిని ప్రార్థన, మూడో బహుమతిని అర్ఘ్యరాణి అందుకున్నారు. వీరికి ఉపాధ్యాయులు సుబ్బయ్య, భరత్‌రెడ్డి బహుమతులు అందజేశారు.

ఉపన్యసిస్తున్న విద్యార్థి

నందికొట్కూరు, న్యూస్‌టుడే: ప్రతిభా పోటీలతో విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుందని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ కెన్నడీ పేర్కొన్నారు. పట్టణంలోని పాఠశాలలో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఇందులో పదో తరగతికి చెందిన పి. రాజేశ్, ఎల్. హావీజ, ఎస్. ముస్కాన్‌లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్లు కెన్నడీ, నిర్మల కెన్నడీ బహుమతులు ప్రదానం చేశారు.

బహుమతులు ఇస్తున్న పాఠశాల కరస్పాండెంట్

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: విద్యార్థులు అవసరం ఉన్నంత మేరకే సెల్‌ఫోన్లు ఉపయోగించాలని రోటరీ పాఠశాల ప్రిన్సిపల్ నిజాముద్దీన్ సూచించారు. పట్టణంలోని శ్రీనివాసనగర్‌లో గల రోటరీ పాఠశాలలో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో 7 నుంచి 10 తరగతుల వారికి ప్రతిభా పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై విద్యార్థులు ఉపన్యసించారు. పోటీల్లో మొదటి బహుమతి మహతి, రెండో బహుమతి మౌనిక, మూడో బహుమతి ఇస్లాముద్దీన్ గెలుపొందారు. వారికి ప్రిన్సిపల్ బహుమతులు అందజేశారు.

విజేతలతో రోటరీ పాఠశాల ప్రిన్సిపల్

పంచసూత్రాలతో అభివృద్ధికి ప్రణాళికలు

పరమటూరు(బండిఆత్మకూరు), న్యూస్‌టుడే: పంచసూత్రాల ద్వారా అన్నదాతలకు మేలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. మండలంలోని పరమటూరులో శనివారం మండల వ్యవసాయాధికారి పవన్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. రైతులు అనుసరించాల్సిన సాంకేతిక పద్ధతుల గురించి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నదాతల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందజేశారు. అన్నదాత సుఖీభవ పథకం నగదు పడనివారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు కంచర్ల సురేశ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు లాయర్ కృష్ణారెడ్డి, టీజీపీ ప్రాజెక్టు ఉపాధ్యక్షుడు కంచర్ల మనోహర్ చౌదరి, సొసైటీ ఛైర్మన్ సాయిబాబారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, జనసేన మండల అధ్యక్షుడు సురేశ్, సీఈవో గోపాల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సంతజూటూరు గ్రామ సర్పంచి యలగల రామచంద్రుడును ఎమ్మెల్యే బుడ్డా ఆయన ఇంట్లో పరామర్శించారు. ఇటీవల ఆయన గుండెపోటుకు గురై స్టంట్ వేయించుకున్నారు. ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు.

ప్రజలకు పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి

శాంతి భద్రతలపై చర్చ

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సునీల్‌షారాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో శాంతి భద్రతలపై చర్చించారు.

మురుగు.. రహదారిపై పరుగు

నంద్యాల పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానం వద్ద రోడ్డుపై మురుగునీరు నిలిచి అపరిశుభ్రంగా మారింది. మైదానం పక్కనున్న కాల్వలో నుంచి మురుగు దారిపైకి చేరి బురదమయంగా మారుతోంది. అసలే మట్టి దారి కావడంతో చిత్తడిగా మారి రాకపోకలకు స్థానికులు, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. మార్గంపై మురుగు నిలవకుండా అధికారులు చర్యలు చేపట్టాలని విద్యార్థులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

సీటు దక్కాలంటే కండువా వేయాల్సిందే

ఆర్టీసీ బస్సుల్లో సీటు దక్కించుకునేందుకు ప్రయాణికులు పాట్లు, ఫీట్లు చేస్తుంటారు. బస్సు కిటికీల వద్దకు వెళ్లి సంచి, చేతిరుమాలు ఏదో ఒక వస్తువు వేసి రిజర్వు చేసుకోవాల్సిన పరిస్థితి. సాయంత్రం వేళల్లో రద్దీ అధికంగా ఉండటం, బస్సుల సంఖ్య తక్కువగా ఉండటం, అందుబాటులో ఉన్న బస్సులు సకాలంలో రాకపోవటంతో వచ్చిన బస్సు అందుకునేందుకు ప్రమాదకరంగా పరుగెత్తుతున్నారు. ఆత్మకూరు ఆర్టీసీ ప్రాంగణంలోనూ ఇదే పరిస్థితి. ప్రయాణికులకు సరిపడా బస్సులు ఏరాటు చేసి, సకాలంలో నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.
–న్యూస్‌టుడే, ఆత్మకూరు పట్టణం

అధికారులు ఉన్నా హాజరు కాలేదు

నందికొట్కూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలపై చర్చించి పరిష్కరించాల్సిన పురపాలక అధికారులు సమావేశానికి హాజరు కాకుండా కార్యాలయానికే పరిమితమయ్యారని పురపాలక ఛైర్మన్ దాసి సుధాకరరెడ్డి అన్నారు. నందికొట్కూరు పురపాలక సాధారణ సమావేశం శనివారం 11 గంటలకు ఉండటంతో ఛైర్మన్, కౌన్సిలర్లు హాజరయ్యారు. 12 గంటలకు కూడా కమిషనర్ కార్యాలయంలో ఉన్నా సమావేశానికి హాజరు కాలేదన్నారు. ఈ విషయమై వారు సమావేశాన్ని వాకౌట్ చేసి.. కమిషనర్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ.. అధికారుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి కుంటుపడిందన్నారు. రూ.1.05 కోట్ల వ్యయంతో నిర్మాణం పూర్తి చేసిన షాదీఖానాను రెండు నెలల కిందట పురపాలక డీఈ స్వాధీనం చేసుకున్నా ప్రారంభించలేదన్నారు. పురపాలకకు సంబంధించిన ట్రాక్టర్ టైరు పగిలిపోయిందని, దాని కోసం రూ.10 వేలు వ్యయం చేయలేని వారు ప్రతి నెలా బాడుగ కింద రూ.40 వేలు ఎలా చెల్లిస్తున్నారని ప్రశ్నించారు. నిధులను పక్కదారి పట్టిస్తూ అభివృద్ధి జరగకుండా చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై కమిషనర్ బేబితో మాట్లాడగా.. తాను వీసీలో ఉన్నాని, అందుకే సమావేశానికి హాజరు కాలేదని సమాధానమిచ్చారు.

కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఛైర్మన్, కౌన్సిలర్లు

మల్లన్నసేవలో యాంకర్ శ్రీముఖి

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను శనివారం జబర్దస్త్ ప్రోగ్రాం యాంకర్ శ్రీముఖి, నటుడు అవినాష్ దర్శించుకున్నారు. స్వామి వారి స్పర్శ దర్శనం చేసుకొని మొక్కులు తీర్చుకున్నారు. పలువురు అభిమానులు యాంకర్ శ్రీముఖిని ఆప్యాయంగా పలకరించారు.

స్వామివారి ఆలయ ప్రాంగణంలో యాంకర్ శ్రీముఖి

సస్య రక్షణ చర్యలతో మంచి దిగుబడులు

కొత్తపల్లి, న్యూస్‌టుడే: పూత దశలో ఉన్న మునగ తోటల్లో పురుగుల మందు పిచికారీ చేయరాదని కేవీకే యాగంటిపల్లి శాస్త్రవేత్త ఆదినారాయణ రైతులకు సూచించారు. ముసలిమడుగులో సాగు చేసిన మునగతోటలను ఆత్మకూరు డివిజన్ ఉద్యాన శాఖ అధికారి చందనతో కలిసి ఆయన శనివారం పరిశీలించారు.

కొండచరియలను పరిశీలించిన అధికారుల బృందం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైలం పరిసర ప్రాంతాల్లోని కొండచరియలను శనివారం ఆత్మకూరు అధికారుల బృందం పరిశీలించారు. ఇటీవల కురిసిన మొంథా తుపాను ప్రభావంతో శ్రీశైలం ఆనకట్ట ఘాట్‌రోడ్డు, ఏరియల్ రోప్ వేల వద్ద బండరాళ్లు దొర్లిపడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారుల బృందాన్ని నియమించారు. ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి ఆధ్వర్యంలో అధికారులు లింగాలగట్టు నుంచి ఆనకట్ట వరకు, శ్రీశైలం రోప్ వే, పాతాళగంగ వద్ద కొండచరియల స్థితిగతులను పరిశీలించారు. నివేదికను కలెక్టర్‌కు ఇవ్వనున్నట్లు ఆర్డీఓ తెలిపారు.

శ్రీశైలం రోప్ వే వద్ద పరిశీలిస్తున్న అధికారులు

లోక్ అదాలత్‌తో ఉచిత న్యాయ సహాయం

నందికొట్కూరు, న్యూస్‌టుడే: న్యాయవాదిని ఏర్పాటు చేసుకునేందుకు స్థోమత లేని ఖైదీలకు లోక్ అదాలత్ ద్వారా ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని నందికొట్కూరు కోర్టు జూనియర్ సివిల్ జడ్జి వి.దివ్య సూచించారు. శనివారం ఉపకారాగారాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కారాగారం పరిసరాలు, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఖైదీలతో సమావేశమయ్యారు. సమస్యలు ఉంటే కారాగారంలోని లీగల్ ఎయిడ్ క్లీనిక్ ద్వారా గాని, 15100 కు ఫోన్ చేసి తెలియజేయవచ్చన్నారు. భోజన వసతి, వైద్య సదుపాయాలు గురించి ఆరా తీశారు. కార్యక్రమంలో ఉపకారాగారం పర్యవైక్షక బాధ్యుడు చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి దివ్య

గురువులకు క్రీడా పోటీలు

క్రీడా పోటీల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు

త్రో బాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈవో మార్గరేట్ రాణి

ఎప్పుడు పాఠాలు, విద్యాపరమైన విధులతో తలమునకలై ఉండే విద్యార్థులు ఆటలాడారు. శనివారం పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు ప్రారంభించారు. ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.
– పగిడ్యాల, గడివేముల, మహానంది, పాణ్యం గ్రామీణం, ఆత్మకూరు

భక్తి శ్రద్ధలతో పెద్దపడి పూజ

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరులో శనివారం అయ్యప్ప మాలధారులు విళక్కి (పెద్దపడి) పూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామోత్సవం నిర్వహించారు. వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయం నుంచి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఊరేగింపుగా అయ్యప్ప స్వామి దేవాలయం వరకు తీసుకెళ్లారు. మాలధారులు దేవతామూర్తుల వేషధారణల్లో అలరించారు.

ఉత్సవ మూర్తులతో ఊరేగింపుగా స్వాములు

ఆత్మ రక్షణ కళలో ఔరా

❒ కరాటేలో రాణిస్తున్న సర్కారు బడి విద్యార్థులు

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: పాణ్యంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆత్మ రక్షణ కళలో సత్తా చాటుతున్నారు. పాఠశాలలో చదువుతో పాటు కరాటేలో శిక్షణ తీసుకుంటూ పతకాలు సాధిస్తున్నారు. ఈ నెల 25వ తేదీన రాజమండ్రిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడల్లో ప్రతిభ చాటి పతకాలు అందుకున్నారు. జాతీయ స్థాయిలో పతకాలు అందుకోవడమే లక్ష్యంగా సాధన చేస్తున్నారు. తల్లిదండ్రులు రోజు కూలీలుగా పనులు చేస్తూ పిల్లలను చదివిస్తున్నారు. చదువుతో పాటు పాఠశాలలో కల్పిస్తున్న అవకాశాల్లో తమలోని నైపుణ్యాలను ప్రదర్శిస్తూ తల్లిదండ్రులతో పాటు పాఠశాలకు పేరు తీసుకువస్తుండటంతో గ్రామస్థులు అభినందిస్తున్నారు.

నిత్య సాధనే విజయ రహస్యం

పాణ్యం గ్రామానికి చెందిన సుబ్బరాయుడు, సుజాత దంపతులకు ముగ్గురు కుమార్తెలు. చిన్న కుమార్తె సుబ్బమ్మ పాణ్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతోంది. సుబ్బమ్మ కరాటేలో రోజూ ఉదయం గంట పాటు శిక్షణ తీసుకుంటూ పలు పోటీల్లో పాల్గొంటోంది. పాఠశాల క్రీడల్లో జిల్లా స్థాయిలో రాణించడంతో ఈ నెల 25న రాజమండ్రిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో అండర్- 14 విభాగంలో పాల్గొని స్వర్ణం గెలిచి జాతీయ స్థాయికి ఎంపికైంది. త్వరలో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో నిర్వహించే పోటీల్లో పాల్గొననుంది. జాతీయ స్థాయిలో విజయం సాధించమే లక్ష్యంగా సాధన చేస్తోంది.

జాతీయ స్థాయి పతకమే లక్ష్యం - సోహెల్‌బాషా

పాణ్యం గ్రామానికి చెందిన ఖాజా, మౌలాబి దంపతులకు కుమారుడు సోహెల్ బాషా పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. కరాటేలో రాణిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. నిత్యం సాధన చేస్తూ నైపుణ్యాలను పెంచుకుంటున్నాడు. ఇటీవల జరిగిన పాఠశాల క్రీడల్లో అండర్- 14 విభాగంలో రాష్ట్ర స్థాయికి చేరుకున్నాడు. రాజమండ్రిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని కాంస్య పతకం అందుకున్నాడు. జాతీయ స్థాయిలో రాణించడమే లక్ష్యంగా సాధన చేస్తున్నాడు.

పోలీసుశాఖకు సేవలందించడం అభినందనీయం

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: సుదీర్ఘ కాలం పోలీసుశాఖలో పనిచేసిన పోలీసు సిబ్బంది పదవి విరమణ పొందడం అభినందనీయమని ఎస్పీ సునీల్ షొరాణ్ అన్నారు. హెడ్‌కానిస్టేబుల్ ముకుందారెడ్డి, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ నాగేంద్రుడు పదవీ విరమణ సందర్భంగా శనివారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ, సిబ్బంది వారిని సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. నిబద్ధత, అంకితభావంతో అందించిన సేవలను పోలీసు శాఖ ఎప్పటికీ గుర్తించుకుంటుందన్నారు. ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, జిల్లా సాయుధ బలగాల డీఎస్పీ శ్రీనివాస్, ఆర్ఐ మంజునాథ్, సురేష్‌బాబులు పాల్గొన్నారు.


పదవి విరమణ పొందుతున్న కానిస్టేబుళ్లను సన్మానించిన ఎస్పీ, అధికారులు

కాంగ్రెస్ పార్టీ జిల్లా పరిశీలకునిగా హరీస్

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ జిల్లా పరిశీలకులుగా బెంగళూరు డెవలప్‌మెంటు అథారిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే హరీస్‌ను అధిష్ఠానం నియమించింది. పట్టణంలోని సూరజ్‌గ్రాండ్ హోటల్‌లో ఆదివారం పార్టీ జిల్లా నేత నరసింహ యాదవ్ అధ్యక్షతన కార్యకర్తల కార్యకర్తల సమావేశం నిర్వహిస్తారు. ఈ సమావేశానికి హరీస్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుని ఎన్నికపై కార్యకర్తల అభిప్రాయాలను తీసుకొంటారు.

స్వచ్ఛత మనందరి బాధ్యత

తిమ్మాపురం (మహానంది), న్యూస్‌టుడే: స్వచ్ఛత మనందరి బాధ్యతని అసోసియేట్ డీన్ డాక్టర్ వి.జయలక్ష్మి పేర్కొన్నారు. స్వచ్ఛతా హి సేవలో భాగంగా మహానంది మండలం ఎం.తిమ్మాపురంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, అంకాళపరమేశ్వరి దేవాలయం ఆవరణలో ఆచార్య ఎన్‌జీరంగా వ్యవసాయ కళశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శ్రమదానం చేశారు. ఎన్ఎస్ఎస్ ఇన్‌ఛార్జి డాక్టర్ ఉమామహేశ్వరమ్మ, ఎంపీహెచ్ఈవో బీసీ హుస్సేన్‌రెడ్డి, ప్రొఫెసర్లు డాక్టర్ ఎల్.విజయభాస్కర్, డాక్టర్ శివజ్యోతి, డాక్టర్ వై.మాధవి పాల్గొన్నారు.

నీటిని విడుదల చేయాలంటూ ఆందోళన

కొత్తపల్లి, న్యూస్‌టుడే: సంగమేశ్వరం శివపురం ఎత్తిపోతల పథకం నుంచి గుమ్మడాపురం, సింగరాజుపల్లి, శివపురం గ్రామాలకు చెందిన మోటార్ నుంచి నీటి విడుదల చేయాలంటూ మండలంలోని ముసలిమడుగులో ఎత్తిపోతల పథకం ముందు శనివారం రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మునగ, కంది పంటలు పూత దశలో ఉన్నాయని, నీటి తడి అందక పూత రాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిండా నీరున్నా అందకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, అధికారులు స్పందించి నీరు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎత్తిపోతల పథకం ముందు ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు

సహకార బ్యాంకు సేవలను వినియోగించుకోండి

సంతజూటూరు(బండిఆత్మకూరు), న్యూస్‌టుడే: సహకార బ్యాంకులు అందిస్తున్న సేవలను ఖాతాదారులు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సహకార బ్యాంకు వెలుగోడు బ్రాంచ్ చీఫ్ మేనేజరు సుధారాణి అన్నారు. శనివారం మండలంలోని సంతజూటూరులో ఉన్న పరమటూరు సహకార బ్యాంక్‌లో రైతులకు ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీవాణి, బ్యాంకు సీఈవో గోపాల్, సిబ్బంది సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

దావా సమన్ ప్రకటన

మహారాజశ్రీ నంద్యాల రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు
O.S.No.48/2025

కామినేని లక్ష్మీప్రసన్న - వాది

-Vs-

కాళాంగిరి వెంకటేశ్వర్లు అలియాస్ వెంకటేశ్వర్
Died by L.Rs.

1) కాళాంగిరి లక్ష్మీదేవి, సుమారు 46 సం., భర్త లేట్ కాళాంగిరి వెంకటేశ్వర్లు @ వెంకటేశ్వర్, హిందూ, హౌస్‌వైఫ్, రెసిడెంట్ ఆఫ్ ఇ.నెం.219, రోడ్డు నెం.313, లలితానగర్, ఎన్.జి.ఒస్ కాలనీ, నంద్యాల, నంద్యాల జిల్లా.
2) కాళాంగిరి విశ్వనాథ్, సుమారు 30 సం, తండ్రి లేట్ కాళాంగిరి వెంకటేశ్వర్లు @ వెంకటేశ్వర్, హిందూ. un-employee, రెసిడెంట్ ఆఫ్ ఇ.నెం.219, రోడ్డు నెం.313, లలితానగర్, ఎన్.జి.ఒస్ కాలనీ, నంద్యాల, నంద్యాల జిల్లా.
3) కాళాంగిరి తేజ, సుమారు 28 సం, తండ్రి లేట్ కాళాంగిరి వెంకటేశ్వర్లు @ వెంకటేశ్వర్, హిందూ, Employee, రెసిడెంట్ ఆఫ్ ఇ.నెం.219, రోడ్డు నెం.313, లలితా నగర్, ఎన్.జి.ఒస్ కాలనీ, నంద్యాల, నంద్యాల జిల్లా.
4) కాళాంగిరి మనోజ్ కుమార్, సుమారు 26 సం, తండ్రి లేట్ కాళాంగిరి వెంకటేశ్వర్లు @ వెంకటేశ్వర్, హిందూ, Employee, రెసిడెంట్ ఆఫ్ ఇ.నెం.219, రోడ్డు నెం.313, లలితా నగర్, ఎన్.జి.ఒస్ కాలనీ, నంద్యాల, నంద్యాల జిల్లా. - ప్రతివాదులు

సదరు దావాలో వాది 1 నుంచి 4 ప్రతివాదుల పైన దావా మొత్తం రూ.20,10,999/-లు రాబట్టుకొనుటకు గాను దావా దాఖలు వేయగా కోర్టు వారు 1 నుండి 4 ప్రతివాదులకు దావా సమన్‌కు గాను 05-12-2025వ తేదీకి వాయిదా వేసినారు. 1 నుండి 4 ప్రతివాదులకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల ఉదయం 10-30 గంటలకు పైకోర్టుకు హాజరై తెలుపుకొనవలెను. లేనంతట ఎక్స్‌పార్టీగా తీర్మానింపబడుదురు.

సం/- వి.రామచంద్రరావు, వాది అడ్వకేటు, నంద్యాల. Cell: 98851 60079.

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

ఉపన్యాసం.. బహుమతి సొంతం

ఉపన్యసిస్తున్న విద్యార్థిని

బహుమతులు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: బనగానపల్లి పట్టణంలోని ఎస్వీ చైతన్య ఉన్నత పాఠశాలలో పాఠశాల నిర్వాహకులు రమణారెడ్డి, రామసుబ్బారెడ్డి అధ్యక్షతన 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభ పాటవ పోటీల్లో భాగంగా ఉపన్యాస పోటీలు నిర్వహించారు. సనాకౌసర్ (తొమ్మిదో తరగతి), ఆయేషా సిద్దిఖి (తొమ్మిదో తరగతి), అష్రాఫ్ హుసేన్ (ఎనిమిదో తరగతి) విద్యార్థులు వరసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరికి పాఠశాల నిర్వాహకులు బహుమతులు అందజేశారు.

పోటీల్లో ప్రసంగిస్తున్న విద్యార్థిని

విజేతలతో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించాలని, ఇందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రధానోపాధ్యాయురాలు పద్మావతమ్మ పేర్కొన్నారు. ఈనాడు ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా పాతపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉపన్యాస పోటీలను నిర్వహించారు. పోటీల్లో బి.శ్రీవిద్య(ఎనిమిదో తరగతి), బి.హారిక(ఎనిమిదో తరగతి), పి.దీపిక (పదో తరగతి) వరుస స్థానాల్లో నిలిచారు. వారికి హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.

సరళ పద్ధతుల్లో విద్యను బోధించాలి

సంజామల, న్యూస్‌టుడే: విద్యార్థులకు విద్యను ఉపాధ్యాయులు సరళ పద్ధతుల్లో బోధించాలని ఎంఈవో వెంకటరమణారెడ్డి అన్నారు. పేరుసోముల డిపెప్ పాఠశాల, గిద్దలూరు ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న జీఎఫ్ఎల్ఎన్ పరీక్షలను ఎంఈవో శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సామర్థ్యాల మదింపు పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు.

బనగానపల్లి ఈవో సస్పెన్షన్ ఎత్తివేత

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి పంచాయతీ ఈవో సతీష్‌కుమార్‌రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేశారు. ఈ నెల 5న రాష్ట్రంలోని 26 మంది ఈవోలను ప్రభుత్వం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అందులో సతీష్‌కుమార్‌రెడ్డి ఉన్నారు. ఆయన సస్పెండ్ అయ్యాక ఇక్కడ ఇన్‌ఛార్జి ఈవోగా బాధ్యతలు తీసుకునేందుకు ఎవరూ ముందుకు రాలేదు. డిసెంబరు 1న తిరిగి ఆయన ఈవోగా బాధ్యతలు తీసుకోనున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

అవుకు, న్యూస్‌టుడే: ?: అవుకులోని ముస్లిం వీధిలో మురుగు నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. - గౌస్‌మొహియుద్దీన్, అవుకు.
✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - హరిప్రసాద్, పంచాయతీ కార్యదర్శి, అవుకు.

సంజామల, న్యూస్‌టుడే: ?: రెడ్డిపల్లె గ్రామంలోని ప్రధాన రహదారిలో మురుగుతో నిలిచి అవస్థలు పడుతున్నాం. - సూర్యనారాయణరెడ్డి, రెడ్డిపల్లె.
✔: పారిశుద్ధ్య పనులు చేపడతాం. -సాల్మన్, ఎంపీడీవో, సంజామల.

ఎస్.లింగందిన్నె(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ?: ఆళ్లగడ్డ మండలంలోని ఎస్.లింగందిన్నె గ్రామంలో ఎస్సీ కాలనీలో దోమల బెడద అధికంగా ఉంది. - ఓబులేసు, ఎస్.లింగందిన్నె.
✔: దోమల మందు పిచికారీ చేయిస్తాం. -అశ్విన్, ఈవోపీఆర్డీ.

డోన్, న్యూస్‌టుడే: ?: దొరపల్లె గ్రామం బీసీ కాలనీలో ప్రధాన రహదారి సమీపంలో వీధి దీపం వెలగటంలేదు. - మనోహర్, దొరపల్లె.
✔: వీధి దీపం ఏర్పాటు చేసేలా చూస్తాం. - వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడీవో.
?: ధర్మవరం గ్రామంలో ప్రధాన రహదారి పూర్తిగా గుంతల మయంగా మారింది. -రంగనాయకులు, ధర్మవరం.
✔: మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం. - వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడీవో.

శిరివెళ్ల, న్యూస్‌టుడే:?: మండలంలోని చెన్నూరు ఎస్సీ కాలనీలో నూతన తాగునీటి పైప్‌లైన్ వేయించాలి. -పార్వతీశం.
✔: పైప్‌లైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. - శివమల్లేశ్వరప్ప, ఎంపీడీవో, శిరివెళ్ల.

చెరువులు.. నిర్లక్ష్యానికి ఆనవాళ్లు

దెబ్బతిన్న అబ్బిరెడ్డిపల్లె చెరువు కాల్వ

డోన్, న్యూస్‌టుడే: చెరువుల కట్టలు చిట్టడవులను తలపించేలా మారుతున్నాయి. కట్టల వెంట కంపచెట్లు ఏపుగా పెరిగి కాలుమోపలేని పరిస్థితి నెలకొంది. వీటి నిర్వహణ మాత్రం పట్టించుకోవటంలేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు ఏళ్లు గడుస్తున్నా చెరువులకు సంబంధించిన తూముల నిర్వహణ పట్టించుకోకపోవటంతో దెబ్బతింటున్నాయని రైతులు వాపోతున్నారు. తూముల నిర్వహణ లోపంతో దెబ్బతిని నీరు వృథాగా పోతోంది. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే తాత్కాలికంగా పనులు చేసి వదిలేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.

నిర్వహణ లోపంతో..

☛ డోన్ మండలంలోని అబ్బిరెడ్డిపల్లె, ఉడుములపాడు చెరువులు ముఖ్యమైనవి. మూడు వేల ఎకరాల వరకు ఆయకట్టు ఉన్న అబ్బిరెడ్డిపల్లె చెరువు కట్ట చుట్టూ పెద్దఎత్తున కంపచెట్లు ఏపుగా పెరిగి వృక్షాలుగా మారుతున్నాయి. ఇలాగే వదిలేస్తే వాటి వేర్లు చొచ్చుకు పోయి కట్టబలహీన పడే అవకాశం ఉంది.

☛ ఈ చెరువుకు ఉన్న రెండు తూములకు మరమ్మతులు కరవయ్యాయి. ఇటీవల ఓ తూము నుంచి నీరు వృథాగా మారుతుంటే అత్యవసర పనుల కింద పనులు చేపట్టారు. శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ఉడుములపాడు చెరువు కట్ట పరిస్థితి అలాగే దాపురించింది.

కూటమి ప్రభుత్వం పైనే ఆశలు

డోన్, ప్యాపిలి మండలాల పరిధిలో మొత్తం 36 చెరువులు ఉన్నాయి. వీటిలో అబ్బిరెడ్డిపల్లె, ఉడుములపాడు, జగదుర్తి, వెంగళాంపల్లె, యాపదిన్నె తదితర చెరువుల కింద వివిధ పంటలు సాగవుతున్నాయి. ఈ చెరువులకు హంద్రీనీవా కాల్వ ద్వారా నీటిని నింపుతున్నారు. కట్ట మరమ్మతు పనులు, కాల్వల నిర్వహణ, తూముల భద్రత వంటి పనులు చేపట్టాలని పలువురు రైతులు కోరుతున్నారు.

నిధులకు ప్రతిపాదనలు పంపాం – హరీష్‌కుమార్, నీటి పారుదల శాఖ ఏఈ

అబ్బిరెడ్డిపల్లె చెరువు తూముకు అత్యవసర పనుల కింద మరమ్మతులు చేపట్టాం. సంబంధించిన నిధులకు ప్రతిపాదనలు పంపాం. చెరువుల మరమ్మతులకు నిధులు వస్తే పనులు చేయిస్తాం. మరోసారి పరిశీలించి అవసరమైన చర్యలు చేపడతాం.

రహదారి గుంత.. ప్రయాణ చింత

ఉయ్యాలవాడ నుంచి ఆర్.పాంపల్లె గుండా ఆళ్లగడ్డ వెళ్లే రహదారిలో భారీగా కంకర, తారు లేచి గుంత ఏర్పడింది. అనంతపురం, తాడిపత్రి నుంచి ఉయ్యాలవాడ మీదుగా ఆళ్లగడ్డ, అహోబిలానికి ఈ దారి గుండానే అధిక సంఖ్యలో వాహనాల రాకపోకలు ఉంటాయి. రోడ్డు మార్గంలో పడిన గోతితో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. పంచాయతీ రాజ్ శాఖాధికారులు తక్షణమే స్పందించి మరమ్మతులు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఉయ్యాలవాడ

పాఠశాలలో ఆకతాయిల హల్‌చల్

ఆళ్లగడ్డలో ఆకతాయిలు చెలరేగిపోతున్నారు. ఉర్దూ పాఠశాల, రామాలయం వీధి, బృందావనం రోడ్డు పరిధిలో రాత్రివేళ ఆకతాయిలు గుంపులుగుంపులుగా చేరుతున్నారు. కొందరు మద్యం మత్తులో ఉంటూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఉర్దూ పాఠశాలలో బయట ఉన్న అరుగును ధ్వంసం చేశారు. విద్యుత్తు దీపాలను పగులగొడుతున్నారు. ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

బయటకు వెళ్లాలంటే భయం భయం

బేతంచెర్ల పట్టణంలో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. వీధుల్లో రహదారులపై శునకాలు గుంపులుగా తిరుగుతూ దాడి చేస్తున్నాయి. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పిల్లలు, వృద్ధులు ఇంటి నుంచి బయటకు రావడానికి హడలిపోతున్నారు. కొన్నాళ్లుగా కుక్కల బెడద ఉన్నప్పటికీ వాటి నియంత్రణకు అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని స్థానికులు వాపోతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బేతంచెర్ల

కొత్త దుప్పట్లు వచ్చేశాయ్

డోన్ పట్టణంలోని ప్రీమెట్రిక్ ఎస్సీ, బీసీ వసతిగృహాల్లో విద్యార్థులకు అందించే దుప్పట్లు, కార్పెట్లు సరఫరా అయ్యాయి. వాటిని ఆయా వసతిగృహాల సంరక్షకులు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఇంకా పలు బీసీ వసతి గృహాలకు కార్పెట్లు రావాల్సి ఉంది. వాటిని జిల్లాలోని ప్రధాన కార్యాలయం నుంచి వసతిగృహాలకు సరఫరా చేయనున్నారు. చలికాలంలో దుప్పట్లు, కార్పెట్లు పంపిణీ చేయడంపై విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, డోన్ పట్టణం

భక్తిశ్రద్ధలతో ఆలయాల్లో పూజలు

పూజలో పాల్గొన్న భక్తులు

డోన్, న్యూస్‌టుడే: పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం వైభవంగా పడిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు ప్రత్యేకంగా భజనలు చేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. నిర్వాహకులు భక్తులకు అన్నదానం నిర్వహించారు.

రుద్రవరం, న్యూస్‌టుడే: రుద్రవరం సమీపంలోని వాసాపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుడు స్వామి వారికి ఉదయం పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళలు కుంకుమార్చన నిర్వహించారు.

సంక్షిప్త సమాచారం

దొర్నిపాడు, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ పాఠశాలకు చెందిన ఒకేషనల్ తరగతి విద్యార్థులకు స్థానిక దుస్తుల తయారీ కేంద్రంలో శనివారం సందర్శించారు. హెచ్ఎం చెన్నకేశ్వరి, ఉపాధ్యాయులు రాముడు, రమణ ఉన్నారు.

బనగానపల్లి, న్యూస్‌టుడే: పసుపుల గ్రామ సమీపంలో మొక్కజొన్న పంటపై కొందరు గుర్తుతెలియని వ్యక్తులు గడ్డిమందు పిచికారీ చేశారు. దీంతో రూ.70వేల నష్టం జరిగిందని రమాదేవి అనే మహిళ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

డోన్, న్యూస్‌టుడే: పట్టణంలోని రైల్వేగేట్ల వద్ద శుక్రవారం ఓ అనాథ వ్యక్తి మృతి చెందారు. ద్రోణాచల సేవా సమితి సభ్యులు మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. షాదీఖానా రాజా, సతీష్, పోలీసులు నాయక్, మునిస్వామి పాల్గొన్నారు.

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లా సహాయ బీసీ సంక్షేమ శాఖ అధికారిగా డి.మునిరాజు శనివారం నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలోని పౌర సరఫరాల గోదాము దగ్గర రేషన్ దుకాణం డీలర్ల సమావేశం శనివారం నిర్వహించారు.

ఇంజేడు(ఉయ్యాలవాడ), న్యూస్‌టుడే: ఇంజేడులోని కోనేటి రాయడి ఆలయంలో భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు.

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ సర్వసాధారణమని ఐటీడీఏ పీవో వెంకట శివప్రసాద్ పేర్కొన్నారు. అహోబిలం గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుడు పద్మనాభరావు పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.

రుద్రవరం, న్యూస్‌టుడే: బీరవోలు గ్రామ సమీపంలో ట్రాక్టర్, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో చెన్నూరుకు చెందిన శివరామ్ అనే వ్యక్తికి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు.

రుద్రవరం, న్యూస్‌టుడే: రుద్రవరం ఆదర్శ పాఠశాలలోని విద్యార్థులకు మట్టి నమూనాల సేకరణ, భూసార పరీక్షలు తదితరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఏవో సుమతి తెలిపారు.

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయాభివృద్ధికి యాలూరు గ్రామానికి చెందిన తిమ్మారెడ్డి రూ.10,116 విరాళాన్ని ఆలయాధికారి పాండురంగారెడ్డికి శనివారం అందజేశారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని ఏవో సుధాకర్ శనివారం తెలిపారు. యర్రగుంట్ల, గోవిందపల్లె, శిరివెళ్ల గ్రామాల్లో తుపాను దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ఇంటి, కుళాయి పన్నులను సంబంధిత యజమానులు ఆన్‌లైన్ ద్వారానే చెల్లింపులు జరపాలని ఇన్‌ఛార్జి ఈవో అశ్విన్‌కుమార్ పేర్కొన్నారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు ప్రాధాన్యం ఇచ్చేలా పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసశర్మ పేర్కొన్నారు.

డోన్, న్యూస్‌టుడే: కర్నూలుకు చెందిన వైష్ణవి అనే చిన్నారి అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న స్ఫూర్తి సేవా సమితి దాతల సాయంతో రూ.25వేల ఆర్థిక సాయం అందించారు. ఆలా మధు, కృష్ణవేణి, శివ, అహ్మద్, రమణయ్య పాల్గొన్నారు.

ఐక్యంగా పనిచేస్తేనే అభివృద్ధి

మాట్లాడుతున్న ఛైర్మన్ సప్తశైలరాజేష్

డోన్, న్యూస్‌టుడే: డోన్ మున్సిపాలిటీలో ప్రగతి పనుల కోసం కలిసికట్టుగా కృషి చేయాలని మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పట్టణంలోని సిద్ధార్థ పాఠశాల ప్రాంతంలో సీసీ రహదారి ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీలో గత ఐదేళ్లుగా పనిచేస్తున్న కార్మికులను ఏపీసీఓఎస్ ద్వారా నియమించుకునే విషయాన్ని కౌన్సిల్‌లో ప్రవేశపెట్టారు. మొత్తం 12 అంశాలను కౌన్సిల్‌లో ఆమోదానికి ఉంచగా వీటిపై సభ్యులందరితోనూ చర్చించారు. కార్యక్రమంలో కమిషనర్ ప్రసాద్‌గౌడ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలకు దరఖాస్తు చేసుకోండి

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి మండల వ్యాప్తంగా పీఎం ఆవాస్ యోజన కింద గృహ నిర్మాణాల కోసం 488 మంది దరఖాస్తు చేసుకున్నారని హౌసింగ్ ఏఈ నవీన్ తెలియజేశారు. పీఎంఏవై కింద గృహ నిర్మాణాల కోసం దరఖాస్తుల స్వీకరణ ఈనెల 30వ తేదీతో ముగుస్తుందని తెలిపారు. నేడు అన్ని సచివాలయాల్లో లేదా హౌసింగ్ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. కార్యక్రమంలో వర్క్‌ఇన్‌స్పెక్టర్ ఓబులేసు పాల్గొన్నారు.

అధికారుల ఆదేశాల మేరకు చర్యలు

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: స్థానికంగా ఉన్న ఇటిక్యాల, కొలిమిగుండ్ల పంచాయతీల పరిధిలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారిపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తహసీల్దారు శ్రీనివాసులు శనివారం చెప్పారు. ఇటిక్యాల గ్రామ పంచాయతీ పరిధిలో 738 సర్వే నంబరులో కొలిమిగుండ్ల గ్రామానికి చెందిన కొందరు ఆక్రమించుకొని బేస్‌మట్టాలు వేసుకొన్నారు. ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు వాటిని తొలగించారు. ఎవరైనా ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే జిల్లా అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రాణాలు నిలిపేది రక్తదానం

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ఆపద సమయంలో ఉన్న వారికి రక్తం దానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని మద్దిలేటిస్వామి ఆలయ ఈవో, అసిస్టెంట్ కమిషనర్ రామాంజనేయులు పేర్కొన్నారు. మండలంలోని మద్దిలేటిస్వామి ఆలయంలో నంద్యాల బ్లడ్ సెంటర్ సహకారంతో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమిషనర్, ఆలయ సిబ్బంది, భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఆపద సమయంలో రక్తం ఇచ్చి ప్రాణదాతలుగా నిలవాలని సూచించారు. రక్తం ఇచ్చిన దాతలను అభినందించారు.

శిబిరంలో రక్తం ఇస్తున్న దాతలు

పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

సమావేశంలో మాట్లాడుతున్న మద్దులేటిస్వామి

డోన్, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కలసికట్టుగా కృషిచేద్దామని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మద్దులేటిస్వామి అన్నారు. శనివారం స్థానిక కార్యాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబరు 1వ తేదీన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు లక్ష్మీనరసింహయాదవ్, నాయకులు పాల్గొంటారన్నారు.

నైపుణ్యాలు పెంపొందించుకుంటే అవకాశాలు

సుసన్నను అభినందిస్తున్న ఉపాధ్యాయినులు

డోన్, న్యూస్‌టుడే: నైపుణ్యాలు పెంపొందించుకుంటే భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉంటాయని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గీత అన్నారు. మాక్ అసెంబ్లీకి ఎంపికైన ఎనిమిదో తరగతి విద్యార్థిని సుసన్నను ఉపాధ్యాయినులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డోన్ నియోజకవర్గం నుంచి సుసన్న మాక్ అసెంబ్లీకి ఎంపికై నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిందన్నారు. ప్రతి విద్యార్థి ఇలాగే కష్టపడి ప్రతిభ చాటాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఒత్తిడి దూరం

క్రీడలను ప్రారంభిస్తున్న ఎంఈవో ప్రభాకర్ తదితరులు

డోన్, న్యూస్‌టుడే: క్రీడలతో ఒత్తిడిని దూరం చేసుకోవచ్చని ఎంఈవోలు ప్రభాకర్, రఘునాయక్‌లు అన్నారు. స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం వారు ఉపాధ్యాయుల క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవోలు మాట్లాడుతూ.. ఉద్యోగ నిర్వహణలో ఉండే ఉపాధ్యాయులకు క్రీడలను నిర్వహించటం వల్ల కొంత వరకు ఒత్తిడి దూరం అవుతుందన్నారు. మొత్తం 60 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మైమున్నీసాబేగం, రామనర్సప్ప, కోఆర్డినేటర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాలో నేడు అంతరాయం

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: నూతన లైన్, మరమ్మతుల కారణంగా ఆదివారం పట్టణంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ నాగేశ్వరరెడ్డి తెలిపారు. మహాలక్ష్మి హాస్పిటల్, పండరీనగర్, శ్రీకృష్ణనగర్, కురుకుంద కాలనీ, పాతబస్టాండ్, సీఎస్ఐ చర్చి, నెహ్రూనగర్ ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని సూచించారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

తప్పుడు ఆరోపణలు చేయడం తగదు

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్తేరమ్మ

డోన్, న్యూస్‌టుడే: భూఆక్రమణపై ప్రశ్నిస్తే కమ్యూనిస్టులపై తప్పుడు ఆరోపణలు చేయడం తగవని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్తేరమ్మ అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ.. నంద్యాలలో 50 సెంట్లను నకిలీ డాక్యుమెంట్లతో కబ్జా చేసేందుకు యత్నించిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలన్నారు. ఈ విషయంపై విచారణకు తాము సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకురాళ్లు మున్నీ, లక్ష్మిదేవి, హసీనా, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ల ప్రక్రియ వాయిదా

డి.వనిపెంట(చాగలమర్రి), న్యూస్‌టుడే: మండలంలోని డి.వనిపెంట పాల సొసైటీకి ఖాళీ ఏర్పడ్డ రెండు డైరెక్టర్ల స్థానానికి శనివారం నామినేషన్ల ప్రక్రియ జరగాల్సి ఉంది. అయితే ఉదయం నుంచి నిర్ణీత సమయం మధ్యాహ్నం వరకు సంబంధిత ఎన్నికల అధికారి హాజరుకాలేదు. దీంతో నామినేషన్ల ప్రక్రియ వాయిదాపడింది.

ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

అవుకు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఆటల పోటీల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నట్లు ఎంఈవో శ్రీధర్‌రావు శనివారం తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిసెంబరు 2వ తేదీన అవుకులోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో క్రీడలు నిర్వహిస్తారన్నారు. పురుషులకు క్రికెట్, మహిళలకు త్రోబాల్ పోటీలు నిర్వహించనున్నారన్నారు. ఆసక్తి గల ఉపాధ్యాయులు పేర్లు నమోదు చేశామన్నారు. క్రీడల నిర్వహణకు ఆరుగురు వ్యాయామ ఉపాధ్యాయులను ఎంపిక చేశారన్నారు.

దూదేకుల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం

బనగానపల్లి, న్యూస్‌టుడే: దూదేకుల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యమని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏపీ నూర్ బాషా దూదేకుల కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మహబూబ్ ఖాసీం సాహెబ్ పేర్కొన్నారు. నూర్‌బాషా కార్పొరేషన్ ఏర్పాటుకు మంత్రి మండలి అనుమతి ఇవ్వడంపై శనివారం హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. సంఘం నాయకులు అవుకు తిక్కన్న, యాగంటిపల్లె దస్తగిరి, మౌలాలి, టైలర్ దస్తగిరి, మదార్‌బాషా, దస్తగిరి, హుసేన్‌వలి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి బీసీ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న ఖాసీం సాహెబ్ తదితరులు

ప్రమాదాల నివారణకు సహకరించాలి

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని ఎస్సై మల్లికార్జునరెడ్డి అన్నారు. కోవెలకుంట్లలోని నంద్యాల, ఆళ్లగడ్డ వెళ్లేదారిలో శనివారం వాహనాల తనిఖీ నిర్వహించారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో రోగాలు దూరం

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, అధికారులు

మద్దూరు (చాగలమర్రి), న్యూస్‌టుడే: వ్యక్తిగత మరుగుదొడ్లు ఆత్మగౌరవ చిహ్నమని ఎంపీడీవో తాహీర్‌హుసేన్ తెలియజేశారు. వ్యక్తిగత పరిశుభ్రతతో రోగాలు దూరం చేసుకోవచ్చన్నారు. మండలంలోని మద్దూరు, చాగలమర్రి పట్టణంలో వ్యక్తిగత మరుగుదొడ్లపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ ఎంఐఎస్ కోఆర్డినేటర్ ప్రసన్న, హెల్త్‌సూపర్‌వైజర్ రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కిరాణా దుకాణాల్లో తనిఖీలు

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: పలు కిరాణా దుకాణాల్లో ఏవో సుధాకర్‌రెడ్డి శనివారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల నివారణ కోసం వాడే అగరుబత్తుల్లో హానికరమైన పురుగుమందు అవశేషాలు ఉండటంతో మనుషులకు వివిధ వ్యాధులు వస్తున్నాయని తేలిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేస్తున్నామని, ప్రజలు ఎవరూ వీటిని కొనరాదన్నారు.

ఈ పన్నులేంటి బాబోయ్!

■ ఆళ్లగడ్డ పురపాలికలో విచిత్ర స్థితి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ పురపాలికలో విచిత్ర పరిస్థితులు ఎదురవుతున్నాయి. సాధారణంగా పురపాలక సంఘాలకు పన్నుల ద్వారా ఆదాయం వస్తుంది. పన్నుల్లో ఆస్తి పన్ను(ఇంటి పన్ను), రెండోది నీటి పన్ను. ఒకటి కాదు రెండు కాదు వందల కుళాయిలకు పన్ను విధించకపోవడంతో ఏటా రూ.లక్షల ఆదాయాన్ని కోల్పోతున్నారు. మరోవైపు కుళాయి లేకున్నా పన్ను చెల్లించాలంటూ తాఖీదు పంపుతున్న విచిత్ర ఘటనలు ఇక్కడే చోటుచేసుకుంటున్నాయి.

బాధితుల ఆందోళన

వాటర్ సర్వీసింగ్ సెంటరు వారు ఉపయోగిస్తున్న పబ్లిక్ కుళాయి

★ ఆళ్లగడ్డ పట్టణంలోని పాత మసీదు వీధిలో ఒక వ్యక్తి ఇంటికి కుళాయి లేకున్నా ఏడేళ్ల కాలానికి సంబంధించి రూ.8,400 నీటి పన్ను చెల్లించాలని తాఖీదు అందింది. ఈ అసెస్‌మెంట్ రద్దు చేయాలని సచివాలయంలో దరఖాస్తు చేస్తే దాన్ని ఆన్‌లైన్ చేయాలంటే ముందు అసెస్‌మెంట్‌లో ఉన్న పన్నును చెల్లిస్తేనే సాధ్యమవుతుందని సచివాలయ సిబ్బంది చెబుతున్నారు.

★ పద్మనాభరావు వీధిలో ఇంటికి కుళాయి లేకున్నా పన్ను చెల్లించాలని తాఖీదు ఇచ్చారు. కుళాయే లేదని పన్ను ఎలా చెల్లించాలని సదరు వ్యక్తి ప్రశ్నిస్తున్నాడు.

అనధికార కుళాయిలున్నా..

★ ఆళ్లగడ్డలో అక్రమ కుళాయిలు వేలల్లో ఉన్నాయి. ఇదే విషయాన్ని ఛైర్మన్ రామలింగారెడ్డి కౌన్సిల్ సమావేశంలో లేవనెత్తారు. ఒక్కో కుళాయికి ఏటా రూ.1200 చొప్పున పన్ను వసూలు చేస్తున్నారు. కమర్షియల్ కుళాయికి రూ.2,400 వసూలు చేస్తున్నారు. పురపాలక పరిధిలో ప్రతి వార్డులో సగటున 150 వరకు పన్ను విధించని కుళాయిలు ఉన్నట్లు సమాచారం.

★ కుళాయి ఉన్నా పన్ను రసీదులు రానివి దాదాపు 1,600 గృహాలను గుర్తించారు. కుళాయి లేకున్నా పన్ను వచ్చేవి 170 గృహాలను సిబ్బంది గుర్తించారు.

★ మరికొందరు అక్రమంగా నేతలు, అధికారుల సిఫారసు మేరకు ఎలాంటి చలానా చెల్లించకుండానే కుళాయిలు వేసుకుని పన్ను చెల్లించకుండా నీటిని వాడుకుంటున్నారు. అనధికారికంగా పన్నులు రాని కుళాయిలు 2 వేల వరకు ఉన్నట్లు అంచనా. ఈ లెక్కన ఏటా రూ.24 లక్షల ఆదాయానికి గండి పడుతోంది. గత 15 ఏళ్లుగా కనీసం రూ.2.75 కోట్ల ఆదాయాన్ని పురపాలక కోల్పోయిందని చెప్పవచ్చు.

(c) eenadu

భూములు ఇవ్వడానికి సుముఖత

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, ధరణికోట(అమరావతి)

రాజధాని అమరావతి కోసం ప్రభుత్వం రెండో విడత భూ సమీకరణ చేపట్టనుంది. అందులో గుంటూరు జిల్లాలోని మూడు గ్రామాలతోపాటు పల్నాడు జిల్లా అమరావతి మండలంలో వైకుంఠపురం, యండ్రాయి, కర్లపూడి, పెదమద్దూరు గ్రామాలు ఉన్నాయి. పల్నాడు జిల్లాలో మెజారిటీ రైతులు భూ సమీకరణపై సానుకూలత ప్రకటించారు. నాలుగు గ్రామాల్లో ప్రభుత్వం 9617 ఎకరాలు సమీకరించాల్సి ఉంది. రాష్ట్రాభివృద్ధి కోసం భూములు త్యాగం చేయడానికి సిద్ధమని రైతులు చెబుతున్నారు. అదే క్రమంలో భూములిచ్చిన రైతుల సమస్యలను కూడా పరిష్కరించాలని కోరుతున్నారు. తొలివిడతలో భూములిచ్చిన రైతులు పడిన కష్టాలు తమకు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాజధాని అమరావతి అంటూ కేంద్రం గెజిట్ చేస్తే రైతులకు మరింత భరోసా ఉంటుందని పేర్కొంటున్నారు. గ్రామసభల్లో అభిప్రాయాలు మాత్రమే తీసుకున్నారని, గుర్తుచేసిన రైతులు ఇక్కడ అభివృద్ధి ఏవిధంగా చేస్తారో తెలియజేయాలని కోరుతున్నారు. పల్నాడు జిల్లాలోని నాలుగు

రెండోవిడత భూ సమీకరణపై గ్రామాల రైతులు

గ్రామాల్లో భూ సమీకరణ అంశంపైనే శనివారం చర్చ నడిచింది. మరోవైపు తుళ్లూరు మండలంలోని వడ్డమాను, పెదపరిమి, హరిశ్చంద్రపురం గ్రామాల్లోనూ భూ సమీకరణపై చర్చ నడుస్తోంది.

ఎకరాకు రూ.50 వేలు కౌలు ఇవ్వాలి

భూములు ఇచ్చేందుకు గ్రామంలో చాలామంది సుముఖం. రాజధానిలో రైతులకు ప్రస్తుతం ఇస్తున్నట్లు ఎకరాకు రూ. 50వేలు కౌలు ఇస్తే న్యాయం జరుగుతుంది. మా గ్రామంలో పత్తి, మిరప వాణిజ్య పంటలు ఎక్కువగా పండుతాయి. అదేవిధంగా ప్రయోజనం చేకూరేలా అండగా ఉండాలి. రాజధాని మహా నగరం కోసం అందరం ఎదురు చూస్తున్నాం.

–పొదిలె శ్రీనివాస్, పెదమద్దూరు

రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తాం

రాజధాని విస్తరణకు ప్రభుత్వం రెండో విడత భూసమీకరణ చేపట్టింది. కర్లపూడిలో 2944 ఎకరాలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధమైంది. మెజారిటీ రైతులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెంది బిడ్డల భవిష్యత్తు బాగుండాలంటే రాజధాని బలంగా ఉండాలి. అందుకోసం భూములు త్యాగం చేస్తాం. రైతులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలి.

– రాంబాబు, కర్లపూడి

ఇనాం భూముల సమస్య పరిష్కరించాలి

వైకుంఠపురంలో సుమారు 800 ఎకరాల ఇనాం భూముల సమస్య కారణంగా రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇనాం భూముల సమస్య పరిష్కరించాలి. రాజధానికి అతి సమీపంలో ఉన్నందున రాజధాని రైతులకు ఇచ్చే ప్రయోజనాలనే ఇవ్వాలి. గ్రామసభల సందర్భంగా పలు డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. వాటిని పరిష్కరిస్తే భూములు ఇవ్వడానికి అభ్యంతరం లేదు.

–నూతలపాటి గణపతిరావు, వైకుంఠపురం

రాజధానిలో కలపడం సంతోషం

మా గ్రామాన్ని కూడా రాజధాని పరిధిలోకి తీసుకురావాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యక్తిగతంగా స్వాగతిస్తున్నా. నాకు 12 ఎకరాలు ఉంది. భూమి ఇచ్చేందుకు సిద్ధం. రైతులకు ఇచ్చే ప్రయోజనాలను తెలియజేయాలి. రైతులు కోరుకున్న విధంగా రిటర్నబుల్ ప్లాట్లు ఇస్తే మేలు. –ఎళ్ల శ్రీకాంత్, యండ్రాయి

ప్రకృతి పాఠాలు నేర్చుకుంటాం

చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల వద్ద ఉన్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రానికి గణపవరం జడ్పీ పాఠశాల పదో తరగతి విద్యార్థులు శనివారం వచ్చారు. సేంద్రియంగా సాగు చేస్తున్న పండ్లు, కూరగాయల తోటలను పరిశీలించారు. ప్రకృతి సేద్యంపై వ్యవసాయక్షేత్ర నిర్వాహకుడు కందుల రవికుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. –న్యూస్‌టుడే, చిలకలూరిపేటగ్రామీణ

కొత్త బంగారులోకం.. కానీయొద్దు కకావికలం

ఈనాడు డిజిటల్, నరసరావుపేట

ఇంటర్, డిగ్రీ, బీటెక్ తదితర ఉన్నత కోర్సుల కోసం యువత పట్టణాలు, నగరాల బాట పడుతున్నారు. అప్పటివరకూ అమ్మానాన్నల చెంతన ఉన్న వారు ఒక్కసారిగా స్వేచ్ఛ దొరికితే తప్పటడుగులు వేసే అవకాశం ఉంది. ఇక్కడ వేసే అడుగులే మనమేంటో చెబుతాయి.

డా.శ్రీనివాస్ సైకాలజిస్టు

➡ 'రూమ్మేట్స్‌తో కలిసి ఫ్రెషర్స్ పార్టీ అనో.. ఫ్రెండ్ పుట్టిన రోజు వేడుక అనో.. అలవాటు లేదని చెప్పినా స్నేహితుడు సిగరెట్ నోట్లో పెట్టేశాడు. కూల్‌డ్రింక్‌లా ఉంటుందని చెప్పడంతో మందు కాస్త తాగేశా.. అలా మందు, దమ్ము అలవాటయ్యాయి' అని చాలామంది చెబుతుంటారు. అంటే బ్యాచిలర్ జీవితంలో మొదలు పెట్టినవి జీవితాంతం ఓ వ్యసనంలా వెంటాడుతాయని సైకాలజిస్టులు చెబుతున్నారు.

జల్సాలకు ఖర్చు వద్దు..

అప్పటివరకు గ్రామాల్లో ఉన్నవారు నగరాలకు రాగానే ఏదో రంగుల ప్రపంచానికి వచ్చినట్టు భావిస్తారు. వారానికో కొత్త సినిమా.. షాపింగ్.. వీకెండ్‌లో పార్టీలు అంటూ జల్సాల బాట పడతారు. మొదట్లో ఒకసారే కదా ఏం కాదులే అని స్నేహితులతో వెళ్తాం.. చివరకు అలవాటైపోతుంది. దీనికోసం అమ్మానాన్న పంపే డబ్బులు సరిపోవు. ఆ కోర్సులు.. ఈ కోర్సులు అంటూ మాయమాటలు చెప్పి అదనంగా డబ్బులు పంపించాలని యువకులు పోరుపెడతారు. ఈ వయసులోనే డబ్బు విలువ తెలుసుకోవాలి.

ఒక్కసారే అనుకోవద్దు..

నగరాల్లో వసతిగృహాల్లో ఉండేవారు.. బ్యాచిలర్స్‌గా రూంల్లో ఉండేవారు చెడు అలవాట్ల బారిన పడే అవకాశం ఉంది. ఎదుటివారు బలవంతం చేస్తే మొహమాటానికి తాగొద్దు. మొదట్లో ఒక్కసారే ఏమవదు అనుకోవద్దు. అది క్రమేణా అలవాటై.. బానిసగా మారుస్తుంది. సిగరెట్ కూడా అంతే.. ఏదో ఫ్రెండ్ ఇచ్చాడు కదా అని ఒక దమ్ము కొడితే ఇక అంతే సంగతులు.

రీల్స్ మోజులో పడొద్దు..

ప్రస్తుతం యువతను చెడగొడుతున్న జాబితాలోకి రీల్స్ కూడా చేరింది. చాలా మంది ఈ రీల్స్ మోజులో పడి తమ కెరీర్‌ను చెడగొట్టుకుంటున్నారు. లైక్‌ల కోసం.. ఫేమస్ అవ్వడం కోసం రీల్స్ పేరిట వెర్రి వేషాలు వేస్తున్నారు. కొంతమంది పూర్తిగా రీల్స్‌పైనే దృష్టిపెట్టి కెరీర్‌పై ఫోకస్ పెట్టలేక స్థిరపడటం లేదు. కెరీర్ తర్వాతే ఏదైనా అని గ్రహించాలి. 'కాలేజీకి వెళ్లాక పిల్లల్లో మార్పుల్ని ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలి. డబ్బులు అవసరానికి మించి అడుగుతుంటే అప్రమత్తమవ్వాలి. అలాగే, కాలేజీ లెక్చరర్లు కూడా విద్యార్థులు తరగతి గదులకు సరిగా హాజరవుతున్నారా? లేదా? ఆలస్యంగా ఏమైనా వస్తున్నారా? ప్రవర్తనలో మార్పు ఉందా? అనేది ఆరా తీస్తూ ఉంటే పక్కదోవ పట్టకుండా చూసుకోవచ్చు. స్నేహాలు, చెడు అలవాట్లపై తరగతిగదుల్లో డిబేట్‌లు, చర్చలు పెడితే విద్యార్థుల్లో అవగాహన వస్తుందని, ఆలోచనలో మార్పు వచ్చి చెడు అలవాట్ల నుంచి బయటపడతారని గుంటూరుకు చెందిన క్లినికల్ సైకాలజిస్టు డా.శ్రీనివాస్.కె చెప్పారు.

జిల్లాలో కొత్త పంచాయతీలపై ఆశలు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట: జిల్లాలో కొత్త పంచాయతీల ఏర్పాటుకు ఆశలు చిగురిస్తున్నాయి. ప్రస్తుతం జిల్లాలో 527 పంచాయతీలు ఉన్నాయి. కొత్తగా 15 ఏర్పడే అవకాశాలున్నాయి. పంచాయతీల విభజన, పునర్నిర్మాణంపై నిషేధాన్ని ఎత్తివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఒక పంచాయతీని రెండుగా చేయడం, ఒక పంచాయతీలో గ్రామాలను మరో దాంట్లో లీనం చేయడం, పంచాయతీలను సమీప పుర, నగరపాలక సంస్థల్లో కలపడం వంటివి చేస్తారు. ఇందుకోసం పాలకవర్గ సభ్యులు తీర్మానాలు చేయాలి. మార్పులు, చేర్పులు ఆ మండల పరిధి వరకే అనుమతిస్తారు. పంచాయతీలు, వాటి పరిధిలోని గ్రామాలను పక్క మండలాల్లో చేర్చడానికి వీల్లేదు. పాలకవర్గం లేని పంచాయతీల్లో ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించి తీర్మానాలు ఆమోదించాలి. తర్వాత ఈ తీర్మానాలు కలెక్టర్, రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయానికి అందజేస్తారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్న తరుణంలో కొత్త పంచాయతీల ఏర్పాటుపై చర్చ నడుస్తోంది. పెద్ద పంచాయతీల్లోని గ్రామాలను విభజించి కొత్తవి ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

కోలాటమాడుతున్న బాలికలు

సందడిగా పిల్లల పండగ

నరసరావుపేట అర్బన్: నరసరావుపేటలో బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎస్ఎన్ కళాశాలలో సాంస్కృతిక పోటీలు శనివారం ప్రారంభించారు. జిల్లాలోని 200 పాఠశాలలకు చెందిన వందలాది మంది విద్యార్థులు తరలివచ్చారు. తొలిరోజు కోలాటం, లఘు నాటికలు, మ్యాప్ పాయింటింగ్, కథారచన, విశ్లేషణ, పాటల పోటీలు, శాస్త్రీయ నృత్యప్రదర్శన అంశాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సినీనటుడు నరేష్, ఎమ్మెల్యే అరవిందబాబు ముఖ్య అతిథులుగా హాజరై నిర్వాహకులను అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమాలకు తాము సహకరిస్తామన్నారు. నిర్వాహకులు కట్టా కోటేశ్వరరావు, మస్తాన్‌షరీఫ్, కమిటీ నేతలు ఉన్నారు.

ఏ8 ఎక్కడ?

జంట హత్యల కేసులో ఆరు నెలలైనా అరెస్టు చేయని పోలీసులు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, రాయవరం(మాచర్ల): ఎటువంటి ముందస్తు బెయిల్ పొందలేదు.. అరెస్టు నుంచి మినహాయింపు కోర్టులు ఇవ్వలేదు.. అయినా సరే జంట హత్యల కేసులో ఏ8 అయిన కండ్లకుంట సర్పంచి పిన్నెల్లి వెంకటరెడ్డిని మాచర్ల పోలీసులు ఇంతవరకు అరెస్టు చేయలేదు. అజ్ఞాతంలో ఉన్నాడని సరిపుచ్చుతున్నారు. ఏ6 మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఏ7 అతని సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి మాత్రం ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం ముందు హైకోర్టుకు అక్కడ రద్దు కావడంతో సుప్రీంకోర్టుకు వెళ్లారు. పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. చివరకు రెండు వారాల్లో లొంగిపోవాలని సూచించిన విషయం తెలిసిందే. ఇంతవరకు బాగానే ఉన్నా.. ఏ8 అయిన కండ్లకుంట సర్పంచి ఏమయ్యాడు? అనేది అందరూ మర్చిపోయారు. అతని బెయిల్ పిటిషన్‌ను కిందికోర్టు కొట్టివేసింది. అప్పుడే పోలీసులు అరెస్టు చేయాల్సి ఉన్నా ఇంతవరకు ఆ ప్రయత్నాలు చేసినట్లు కనిపించడం లేదు. ఏ8 వెంకటరెడ్డి పిన్నెల్లి సోదరుల వద్దే ఉన్నాడని సమాచారం. గత మే 24న గుండ్లపాడుకు చెందిన తెదేపా నేతలు జవ్విశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు బోదిల వీడుకు సమీపంలో హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ కేసులో ప్రధాన నిందితుడు తోట వెంకట్రామయ్యకు సర్పంచి పదవి ఆశ చూపి పిన్నెల్లి సోదరులు సహకారం అందించినట్లు, మధ్యవర్తిగా కండ్లకుంట సర్పంచి వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించారు.

దరఖాస్తు చేస్తే రెండురోజుల్లో ఉపాధి కార్డు

న్యూస్‌టుడే, రఘురామనగర్(సత్తెనపల్లి), నెహ్రూనగర్(మాచర్ల)

ఇంటిపట్టునే ఉపాధి పొందేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జారీచేసే జాబ్‌కార్డు ఎంతో కీలకం. కొత్తగా ఏర్పాటైన కుటుంబాలు తాజాగా జాబ్‌కార్డులు పొందేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవకాశం కల్పిస్తున్నాయి.

❖ సాధారణంగా జాబ్‌కార్డుకు దరఖాస్తు చేస్తే 15 రోజుల్లోపు అర్హతను బట్టి మంజూరు చేస్తారు. ప్రస్తుతం రెండు రోజుల్లోనే నూతన జాబ్‌కార్డు జారీ చేస్తున్నారు. కాకుంటే నిర్ణీత ప్రొఫార్మాలో దరఖాస్తుతోపాటు దానిపై పంచాయతీ కార్యదర్శి, క్షేత్ర సహాయకుడి సంతకాలతో మండల డ్వామా కార్యాలయాల్ని సంప్రదిస్తేనే వేగంగా జాబ్‌కార్డు అందుతుంది. ఇటీవల నిర్వహించిన గ్రామ సభల్లో జిల్లా వ్యాప్తంగా 2,500 వరకు కుటుంబాలు జాబ్‌కార్డుల కోసం దరఖాస్తు చేశాయి. వారికి నూతన కార్డులు అందించే కసరత్తు జరుగుతోంది. ప్రభుత్వ సాయంతో పక్కా ఇళ్లు నిర్మించుకునే ప్రతి కుటుంబానికి జాబ్‌కార్డు అవసరం. దీంతో వేలాది కుటుంబాలు నూతన జాబ్‌కార్డు కోసం ముందుకువస్తున్నాయి.

❖ కొత్తగా ఉపాధి హామీ జాబ్‌కార్డుకు దరఖాస్తు చేసుకునే వారికి తపాలా బ్యాంకు ఖాతాలపై అవగాహన కల్పిస్తున్నారు. తపాలాలో ఖాతా ఉంటే శ్రామికులకు వేతనాలు వెంటనే జమ అవుతాయని చెబుతున్నారు. వేరే బ్యాంకుల ఖాతాలతో ఉన్న ఇబ్బందులపై అవగాహన కల్పించి నూతనంగా తపాలాలో ఖాతాలు తెరిచేలా చైతన్యం పెంపొందిస్తున్నట్లు డ్వామా అధికారులు చెప్పారు.

వసతి గృహాలపై ఏఐ

సత్తెనపల్లి, రామకృష్ణాపురం, అడిగొప్పల, న్యూస్‌టుడే

నిత్య పరిశీలనతో పర్యవేక్షణ పటిష్ఠం

భోజనం బాగాలేదని సత్తెనపల్లిలోని కళాశాల వసతిగృహం విద్యార్థినులు గతంలో ఔషధాలు మింగి ఆత్మహత్యాయత్నం చేశారు. ఇటీవల బీసీ సంక్షేమ శాఖ మంత్రి జిల్లాలోని ఓ బాలికల వసతి గృహాన్ని సందర్శించినప్పుడు విద్యుత్తు సరఫరా లేక విద్యార్థినులు చీకట్లో మగ్గుతున్నారని, మెనూ ప్రకారం ఆహారం అందడం లేదని గుర్తించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు వసతి గృహాల సందర్శనకు వెళ్లినప్పుడు అనేక లోపాలు బయటపడుతున్నాయి. ఈ నేపథ్యంలో వసతిగృహాలను మెరుగ్గా నిర్వహించడంపై ప్రభుత్వం దృష్టిసారించింది. సాంకేతిక పరిజ్ఞానంతో అక్రమాలకు కళ్లెం వేసే చర్యలు చేపట్టింది. ఇక నుంచి వసతిగృహాలపై ఏఐ(కృత్రిమ మేధ) నిఘా పెట్టనుంది.

ఏఐతో పర్యవేక్షణ ఇలా..

వసతిగృహం	సంఖ్య	విద్యార్థులు
బీసీ ప్రీ మెట్రిక్	20	2,200
బీసీ పోస్ట్ మెట్రిక్	14	1,400
ఎస్సీ ప్రీ మెట్రిక్	18	1,800
ఎస్సీ పోస్ట్ మెట్రిక్	11	1,100
ఎస్టీ ప్రీ మెట్రిక్	06	600
ఎస్టీ పోస్ట్ మెట్రిక్	03	300

హెచ్‌టీపీఎస్ యాప్ రూపకల్పన

హాస్టల్ పర్మినెంట్ ట్రాకింగ్ సిస్టమ్ (హెచ్‌టీపీఎస్) పేరుతో ఏఐ వ్యవస్థతో పనిచేసే ప్రత్యేక యాప్‌ను ప్రభుత్వం రూపొందించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల వార్డెన్ల చరవాణుల్లో ఆ యాప్ నిక్షిప్తం చేశారు. యాప్ పనితీరుపై శిక్షణ ఇచ్చారు. వసతిగృహాల పకడ్బందీ పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో యాప్ ఒకటి రూపకల్పన చేశారు. ఇందులో రోజూ చేపట్టే పనులు పక్కాగా అమలయ్యేందుకు ఏఐ నిఘా దోహదం చేయనుంది. ఏ చిన్న పొరపాటు జరిగినా వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకునే వ్యవస్థ అమల్లోకి వచ్చింది. రోజు వారీగా మెనూ వివరాలను యాప్‌లో వార్డెన్లు నమోదు చేయాల్సి ఉంటుంది. వసతిగృహ పరిసరాలు, ఆవరణ, మరుగుదొడ్లు, గదుల శుభ్రత చిత్రాలు ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలి.

వసతి గృహాల్లో విద్యార్థులకు రుచికరమైన ఆహారంతోపాటు అక్కడి పరిసరాలు, వసతులు మెరుగ్గా ఉండేలా ఏఐతో పర్యవేక్షణ చేస్తున్నట్లు జిల్లా బీసీ, ఎస్సీ వసతిగృహాల పర్యవేక్షణాధికారులు శ్రీనివాసులు, రాజేశ్వరమ్మ తెలిపారు.

సీజ్ చేసిన లారీలు

ఇసుక దందాకు బ్రేక్

పెదకూరపాడు, అమరావతి, న్యూస్‌టుడే: ఇసుక దందాకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. ప్రభుత్వం చెక్‌పోస్ట్‌లను ఎత్తివేయడంతో కొందరు అక్రమార్కులు ఇసుకను సరిహద్దులు దాటించి జేబులు నింపుకొంటున్నారు. అర్ధరాత్రి వేళ అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. తుళ్లూరు మండలం లింగాయపాలెం కృష్ణా నది నుంచి ఇసుకను ఉమ్మడి గుంటూరు జిల్లాతోపాటు, తెలంగాణకు రవాణా చేస్తున్నారు. తప్పుడు బిల్లులు, పత్రాలు చూపిస్తూ అధికారులను బురిడీ కొట్టిస్తున్నారు. దీనిపై 'ఈనాడు'లో వరుస కథనాలు ఇవ్వడంతో ఎట్టకేలకు అమరావతి, పెదకూరపాడు పోలీసులు స్పందించారు. అమరావతి-సత్తెనపల్లి కాలచక్ర రహదారిలో తనిఖీలు నిర్వహించి 14 ఇసుక లారీలను ఏకకాలంలో పట్టుకున్నారు. ఇసుక లోడింగ్, రవాణా బిల్లుల్లో వ్యత్యాసం, సరైన ధ్రువపత్రాలు లేకపోవడం, పరిమితికి మించి ఇసుకను తరలిస్తుండటంతో లారీలను సీజ్ చేసి స్టేషన్లకు తరలించారు.

ఈనాడు కథనానికి స్పందన

సొంతింటి కల.. సాకారం ఇలా

నేటితో ముగియనున్న దరఖాస్తు గడువు

న్యూస్‌టుడే, వినుకొండ, అచ్చంపేట : పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజనా పథకం కింద ఇళ్లు మంజూరు కోసం దరఖాస్తుల స్వీకరణ గడువు ఈనెల 30(ఆదివారం)తో ముగియనుంది. ఆన్‌లైన్‌లో కాని, దగ్గర్లోని గ్రామ సచివాలయంలో గానీ పేర్లు నమోదు చేసుకునేందుకు అధికారులు వీలు కల్పించారు. ఇప్పటి వరకు అందిన దరఖాస్తులలో 90శాతానికి పైగా అప్‌లోడ్ చేయడం పూర్తి అయిందని, అర్హత ఉండి ఇప్పటి వరకు దరఖాస్తు చేయని వారు చివరి రోజు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

ఇప్పటివరకు నమోద వివరాలు
(29వతేది 10గంటల వరకు)
నియోజకవర్గాలు : 7
అందిన దరఖాస్తులు: 35,551
ఆన్‌లైన్‌లో నమోదు: 32,252

వివరాలు యాప్‌లో నమోదు చేస్తున్న గృహనిర్మాణశాఖ సిబ్బంది

అందజేయాల్సిన పత్రాలు.. దరఖాస్తుదారు తమ కుటుంబ సభ్యుల ఆధార్‌కార్డులు, బ్యాంక్ ఖాతా, రేషన్‌కార్డు, జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం జాబ్‌కార్డ్‌తో పాటు ఫోన్ నంబర్‌ను గ్రామ సచివాలయంలో అందజేయాలి. ఈకేవైసీ చేసి ఆన్‌లైన్‌లో పేరు నమోదు చేసిన అనంతరం ప్రభుత్వం గ్రామ సభ ద్వారా అర్హులను గుర్తించి ఇల్లు మంజూరు చేస్తారు. ఎంపికైన వారికి రూ.2.50లక్షల ఇంటి నిర్మాణానికి పీఎం ఆవాస్ యోజనా ప్లస్ ద్వారా సాయం అందిస్తుందని గృహనిర్మాణశాఖ అధికారులు తెలిపారు.

రాష్ట్ర స్థాయిలో గెలుపొందేలా జట్లు ఎంపిక చేసుకోండి: డీఈవో

నరసరావుపేటక్రీడలు: రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయుల పోటీల్లో గెలుపొందేలా మంచి జట్లను ఎంపిక చేసుకునేలా పీడీలు, ఎంఈవోలు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ అన్నారు. పట్టణంలోని లూథరన్ హైస్కూల్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పురుషుల క్రికెట్ పోటీలను, స్థానిక శంకరభారతి పురం హైస్కూల్‌లో మహిళలకు త్రోబాల్ పోటీలను శనివారం ఆమె ప్రారంభించి బ్యాటింగ్ చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ పురుషులకు దీటుగా మహిళలు అని రంగాల్లో ముందుండాలని, పల్నాడు జట్టు రాష్ట్రంలో గెలుపొందేలా ఉండాలన్నారు. మహిళ ఉపాధ్యాయులు త్రోబాల్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలను మండల పరిధిలోని పీడీలు పర్యవేక్షించారు.

బ్యాటింగ్ చేస్తున్న డీఈవో చంద్రకళ

(c) eenadu

యువకులను చావబాదిన సీఐ

మంత్రి లోకేశ్‌కు ఫిర్యాదు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట: బైక్ పార్కింగ్ విషయంలో ఇద్దరు యువకుల్ని మాచర్ల పట్టణ సీఐ వెంకటరమణ చావబాదారు. అతని దాష్టీకంపై మంత్రి నారాలోకేశ్‌కు ఎక్స్ వేదికగా తెలుగుతమ్ముళ్లు ఫిర్యాదు చేశారు. బంధువుల పెళ్లికి హాజరయ్యేందుకు పుణ్యానాయక్, చేపల మల్లి మాచర్ల వచ్చారు. నో పార్కింగ్ ప్రదేశంలో ద్విచక్ర వాహనాలను నిలిపారని సీఐ వెంకటరమణ వాటిని స్టేషన్‌కు తరలించారు. జరిమానా కడతాం.. బైక్‌లు ఇవ్వాలని కోరగా వినిపించుకోలేదు. యువకుల్ని స్టేషన్‌కు తరలించి లాఠీతో కొట్టారు. తెదేపా సానుభూతిపరులను సీఐ కొట్టారని, గతంలో నెల్లూరులోనూ ఎంతోమంది తెదేపా కార్యకర్తలను హింసించాడని ఈ సందర్భంగా కొందరు తెదేపా కార్యకర్తలు ఎక్స్‌లో మంత్రికి ఫిర్యాదు చేశారు. వచ్చిన రెండు నెలలకే సీఐ వ్యవహారశైలి చర్చనీయాంశమవుతోంది. ఇటీవలే ఎస్‌బీ కానిస్టేబుల్ కొందరు జూదగాళ్లను పట్టుకుంటే అందులో వైకాపాకు చెందిన వ్యక్తి నుంచి రూ.50 వేలు తీసుకుని పేరు లేకుండా సీఐ చేశారని ఆరోపణలు వచ్చాయి.

పులుల గణనకు సర్వే

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో పులులు, ఇతర జంతువుల గణన చేపట్టేందుకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని జిల్లా అటవీ అధికారి కృష్ణప్రియ పేర్కొన్నారు. కోటప్పకొండలోని నగరవనంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. డీఎఫ్‌వో మాట్లాడుతూ ప్రతి నాలుగేళ్లకు ఒకసారి గణన చేస్తారన్నారు. ఈసారి డిసెంబర్ 1 నుంచి 8వరకు జిల్లాలో గణన చేపడుతున్నట్లు తెలిపారు. ఈసారి ప్రత్యేకంగా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు. నిర్ణీత వ్యవధిలో గణనను పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సమీక్ష చేస్తున్న డీఎఫ్‌వో కృష్ణప్రియ

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

2022 September Model 02 Nos. Scorpios, 02 Nos. Tata Electric Cars & 10 Nos. Bolero Neos for Sale. M: 9293107575, 7386109141.

CARS FOR SALE	
SELTOS-MT (2)	2024
CARENS-MT	2024
VENUE	2020
Contact	7799981599

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా Pioneer's కెఫీన్ లేని ఖర్జూరా గింజల కాఫీ, ఇనిస్టెంట్ ఎనర్జీ ఖర్జూరా పౌడర్ ప్రోడక్ట్స్ లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారీగా అన్ని జిల్లాలలోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 91216 57059, 93477 27294.

BUSINESS OFFER

క్రీమ్ విస్తరిస్తున్నది మీ ఆఫీసు/ ఇంటివద్ద గోల్డ్ జ్యూవెలరీ ... ఫిక్స్‌డ్ ప్రాఫిట్ పొందండి! ✆ 7013203996/ 7013544075.

అరిసెల మెష్నీస్ సప్లయర్స్, ... ✆ 8688978502.

FOR SALE

విశాఖపట్నం ఆర్టిస్ట్ కాంప్లెక్స్ ఎదురుగా రోడ్డులో గల దర్బార్ (మంచాలు) & మెస్ (వంట సామగ్రి) సహా అమ్మబడును. ✆ 9246615866.

BUILDING CONSTRUCTION

అనధికారముగా/ ప్లానుకు విరుద్ధముగా నిర్మించిన భవనములు క్రమబద్ధీకరణ స్కీమ్ (BPS) అమలులో వున్నది. సంప్రదించండి ... గుంటూరు. 9642385140.

MARBLES & GRANITES

... గ్రానైట్స్ ... Gnt 90442 49796.

WATER PROOFING

... 8096113137, 9642458892.

BOREWELLS

విజయ బోర్‌వెల్స్: 4-1/2, 6-1/2, 7" & 8" ... 9866222717, 9848183887.

EDUCATION

HOME TUITIONS

1 to 10th, Inter (M/Bi/P/Che), IIT, NEET, B.Tech. Home Tutions Kaya/Chepplanna/ (M/F). Distance to (10th/ Inter /U.G./P.G.) 98492 57932.

హోమ్ ట్యూషన్స్ - 4Th to CBSE సిలబస్ బోధించబడును ... "లేడీ టీచర్" కావలెను. ✆ 98667 66488.

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company ... ✆ 7331161999/ 9951595591.

HEALTH & CARE

సూర్య ఎంటర్‌ప్రైజెస్ ... ✆ 92900 20971.

ACUPUNCTURE

ఆక్యుపంక్చర్/ ప్రెషర్ ద్వారా నడుం, భుజం, మెడ, కీళ్ల అరుగుదలకు సత్వరచికిత్స. లోకల్ హోమ్ విజిట్స్ చేయబడును డిప్లొమా కోర్సులు నేర్పబడును. అమృత ఆక్యుపంక్చర్&హోమియో, చంద్రమౌళి నగర్, గుంటూరు. కాల్/ వాట్సాప్. 9912892096.

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్, ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గా ప్రసాద్. 98495 69111.

PEST CONTROL

చెద పురుగుల నివారణ 10 సంవత్సరాల గ్యారంటీ ISO సంస్థ యూనివర్సల్ పెస్ట్ కంట్రోల్ ITCదగ్గర, గుంటూరు. ✆: 9030509880, 7702127789.

INDUSTRY

MACHINERY FOR SALE

దూప్‌స్టిక్, కప్ సాంబ్రాణి & స్టీల్ స్క్రబ్బర్, మెషీన్ యూనిట్ విత్ ఫార్ములాతో సహా అమ్మబడును. Ph : 98854 41785.

PEOPLE CARE

OLD AGE HOME

విజయలక్ష్మి హోమ్‌కేర్ VJA. వృద్ధులకు, పేషెంట్స్ సేవకు ... ✆ 78424 74996, 83318 21899.

REAL ESTATE

GENERAL

శ్రీ సాయి రియల్ ఎస్టేట్ & డెవలపర్స్, గుంటూరు ... 9849036672, 8186946260.

గుంటూరు సిటీలో ... 98666 68822.

గుంటూరు సిటీలో ఇన్నర్‌రింగ్‌రోడ్డు ... 2BHK ... సంప్ర: 96521 94014.

గుంటూరుసిటీ, గోరంట్ల ... 8919562183.

రాజధాని అమరావతిలో గజం 5000/- & 10000/- ... 1.60 Cr. Ph: 90523 45536.

గుంటూరుసిటీ, గోరంట్ల, ... 8888855545.

FLAT FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు, అమరావతి రోడ్డు KFC దగ్గర, 1200 Sft, W/F, ... 5th Floor 50 లక్షలు ... 9030807472 (1% బ్రోకరేజ్ తీసుకోబడును).

BRODIPET

గుంటూరు, 6/18, బ్రాడీపేట, ... N/F 100% వాస్తు ... 2000 S.Ft. ... 9396272999, 9248713999.

LAKSHMI PURAM

2BHK Flat (1135 Sft) For Sale F No: 101, Vasanth Kungh Apt., 2nd line, Nava Bharath Nagar, Guntur. Ph: 9440797994.

NAGARAM PALEM

2BHK FLAT No. 304 Mullapudi enclave Nagaram Palem Main Road. 96030 53455, 91773 99776.

INNER RING ROAD

ఇన్నర్ రింగ్ రోడ్డు - 1, మెడ్ ప్లస్ ఎదురు లైన్, షణ్ముఖ టవర్స్, 2 ఫ్లోర్, 2 B/R, 1070, E/F, ఫుల్లీఫర్నిష్డ్ 37 చ||గ|| ఫ్లాట్ అమ్మకం. 9866479056.

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్, చైతన్య స్కూల్ వెనుక AB టవర్స్, 408, 3BHK, 1560 SFT, E/F కార్ పార్కింగ్ ఫ్లాట్ అమ్మకం. 92464 87830.

VIDYANAGAR

విద్యానగర్ 1/7 లో విష్ణునగర్ 3 లైన్ శ్రీశ్రీనివాసమ్ 3 BHK 2300 Sft. శ్రీహరివాసమ్ E -1250 W -1225 Sft. రెడీ టు ఆక్యుపే. 9704139333, 9885700115.

ఇషా ఎన్‌క్లేవ్ విద్యానగర్, 1లైన్ ఎక్స్‌టెన్షన్ విష్ణునగర్, 2లైన్, 3221S.Ft. హోమ్‌థియేటర్‌రూమ్, సూపర్‌లగ్జరీ, ఫుల్ ఫినిషెడ్ డబల్‌కార్‌పార్కింగ్ 1&5 ఫ్లోర్స్ రెడీటుఆక్యుపై @8074873398.

GENERAL

JKC కాలేజి రోడ్ (Opp) Orion హోటల్‌లైన్ రాగా ఇన్‌ఫ్రా అపార్ట్‌మెంట్ 3BHK (E&W) 1732sft గ్రౌండ్, 1,2,4 ఫ్లోర్‌లో అమ్మకమునకు కలవు. ✆: 9849082369, 9441902683.

గుంటూరు, NGO's కాలనీ, 1 లైన్, న్యూ కన్స్ట్రక్షన్ కావ్య ఆర్చిడ్ 2BHK, 1105 S.Ft., ఈస్ట్‌ఫేస్ గృహప్రవేశానికి కలవు. 9985000673, 9676019172.

గుంటూరు, స్తంభాలగరువు Lic కాలనీ 2లైన్ శ్రీలక్ష్మీ టవర్స్ 2BHK Sft 1250 ఈస్ట్‌ఫేసింగ్ ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్నది. 9491942233.

గుంటూరు కృష్ణనగర్ రెసిడెన్సీ విజయపురి కాలనీ 9వ లైన్ 3 BHK ఫుల్ ఫినిష్డ్ ఈస్ట్ & నార్త్ 1944 S.Ft. రెడీ టు ఆక్యుపై @ 80748 73398.

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్ ... బొమ్మిదాసరి ప్రక్కన ... 3BHK (2300 SFT) ఈస్ట్ ఫేసింగ్ ఫ్లాట్ అమ్మకం. 94909 60449.

గుంటూరు, మెడ్ ప్లస్ వెనుక, SN టవర్స్ 2 B/R ఫ్లాట్, ఈస్ట్ ఫేస్ & వాస్తు ... 240 ... 94916 71125.

గుంటూరు సిటీ, అశోక్‌నగర్, 4/4వ లైను, Teja IRIS అపార్ట్‌మెంట్ 1676Sft, 3BHK, East & West ఫేసింగ్, Fully Finished Premium ఫ్లాట్స్ (Ready to Occupy) అమ్మకము కలదు. ✆ 93939 37179, 9848587654.

గుంటూరు, సీతారామ నగర్ 3వ లైన్, ... 403, 2B/R, 1250 SFT, ... 91829 60192.

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు, అమరావతిరోడ్, పోస్టల్ కాలనీ ... 114చ||గ|| (18x57) ... కరెంట్ ... ✆ 7032500800, 9649082369.

ARUNDELPETA

గుంటూరు, అరండల్‌పేట, 17లైన్, మెయిన్‌రోడ్ దగ్గర, CF FF & ... 166చ||గ|| (25x60) N/F ... అమ్మకం. 8639822627, 9704948587.

GORANTLA

House property in Annapurna nagar, Gorantla, Outer Ring Road Guntur town is for sale. (contact: 7416956792)

KORITEPADU

ఇండిపెండెంట్ హౌస్ 109 చ.గ. దక్షిణం, 30 yrs old, ... లక్షలు ... వాస్తు, ... బ్యాంక్ ... 9182105255.

NALLAPADU ROAD

గుంటూరు సిటీ - నల్లపాడు హౌసింగ్ బోర్డ్ కాలనీలో MIG ఈస్ట్, 202 Sq Yd. విస్తీర్ణంలో గ్రౌండ్ + 2 ఫ్లోర్ ఇండిపెండెంట్ హౌస్ అమ్మకానికి కలదు. వివరాల ... మాత్రమే సంప్రదించండి. 9949396786.

SATTENAPALLI

బిల్డింగ్ అమ్మకము

సత్తెనపల్లి నడిబొడ్డున NGO హోమ్స్ సెంటర్‌లో రన్నింగ్ హాస్పిటల్ వున్న బిల్డింగ్ అన్ని హంగులతో ... బిల్డింగ్ ... కలదు. (360 చ||గ 74.6 సెంట్లు ... 43.9 సెంట్లు) అమ్మబడును.

93971 66333 Ph: 94402 01051 99660 78933

GENERAL

న్యూ 2BHK ఇండిపెండెంట్ హౌస్. G+1 అప్రూవ్డ్ ప్లాన్, కో|| 20X45, 30అ||రోడ్డు, N/F, 100చ||గ||, ఫుల్ ఫర్నిష్డ్ 2A.C's, 2గీజర్స్, 5 ఫ్యాన్లు, చిమ్నితో 65 లక్షలు. Ph: 98480 18386.

గుంటూరు లక్ష్మీపురం 3వ లైన్ UBI దగ్గర 236 చ.గ. 5 ఫ్లోర్‌ల కమర్షియల్/రెసిడెన్షియల్ బిల్డింగ్ (ఫ్లోర్ 1856చ.అ. 3BHK) ఫ్లోర్‌వైజ్/ పూర్తి బిల్డింగ్ అమ్మకము. ✆ 90256 99999.

గుంటూరు, పొత్తూరువారితోట 4లైన్, ఫైజ్ మసీద్‌దగ్గర, 200 చ||గ|| (30 వె|| x 60 పొ||) 3 షాపులు, వెనుక రేకుల ఇల్లు అమ్మకం. క్లియర్ టైటిల్ 9491085657.

అమరావతి రాజధాని మంగళగిరి మండలం కృష్ణాయపాలెంలో 4.5 సెంట్లు 217.8 చ||గ|| దక్షిణంఫేస్ RCC బిల్డింగ్‌తో సహా అమ్మకము PH: 88858 44666.

LAND FOR SALE

GENERAL

గుంటూరు- నరసరావుపేట రూట్ 26 KM. మేరికపూడి రెవెన్యూ, తారు రోడ్డుకు ఆనుకొని ఎకరా పొలం అమ్మబడును. రేటు: 50 లక్షలు. 90323 80696.

నాదెండ్ల మండలం అప్పాపురం గ్రామంలో డొంకో మూడు ఎకరాలు ఏకండి పొలం(ఒకే బిట్) మరియు నాలుగుసెంట్లు ఖాళీ స్థలం అమ్మబడును. Cont 9494540768.

PLOT FOR SALE

MANGALAGIRI

గుంటూరు-విజయవాడ నేషనల్ హైవే ప్రక్కన కాజా టోల్గేట్ దగ్గర APCRDA అప్రూవ్డ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్స్ స్పాట్ రిజి|| & 70% లోన్ 97014 86924.

INNER RING ROAD

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్ ఫేజ్-1, ఇన్నర్‌స్క్వేర్ వెనుక, వేద బిల్డింగ్ ప్రక్కన, 186చ||గ||, వెస్ట్ ఫేస్ స్థలం అమ్మకం. గ|| 42,500/- 8885385354.

TENALI

తెనాలికి 2 కి.మీ.ల దూరంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బుర్రిపాలెంరోడ్‌లోని గుప్తాకాలేజి ఎదురు, మెయిన్‌రోడ్ ఆనుకొని కమర్షియల్, ఇళ్ళ ప్లాట్లు గజం 9 వేలకే. ✆: 9948199292.

GENERAL

Guntur to Vijayawada Highway. Rain Tree Building Opposite 310 Sq.Yds. ✆ 7989710461 (Ravi Manager Owner TK).

605 Sqyrd (12.5 Cents), 10 Lakhs. 100 Acre Red Sandal Farm Land Venture @ Narasaroapet, Amaravathi. Ph: 9908228185.

1000 sq.yds road facing approved layout near to mayuri tech park chinakakani for sale. Contact: 9014458976.

100Acr Farm Land, పల్నాడు జిల్లాలో గజం కేవలం 1333/- మాత్రమే, ఒక్కసారి పెట్టుబడి చేస్తే మకాడమీయ నట్స్ ద్వారా KG 2500 to 6000 వరకు ఆదాయం, క్లబ్ హౌస్, క్లియర్ టైటిల్, స్పాట్ రిజిస్ట్రేషన్. Ph: 86886 55551.

హైదరాబాద్: పటాన్‌చెరు, ఇంద్రేశం, విశాన్ సొసైటీ, రామేశ్వరబండ, ఐనోలు, ఈదులనాగులపల్లి, గౌతమినగర్, కొల్లూరులో ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 8555863999.

Gnt - Hyd హైవే దగ్గర విశదల గ్రామంలో 37సెంట్లు ఖాళీ స్థలము అమ్మకం. (కొత్త ORRకి దగ్గరలో) చుట్టూ ప్లాంట్స్. 77029 95676, 96424 54133.

నిడుముక్కల వైష్ణవి టౌన్‌షిప్ నందు CRDA అప్రూవ్డ్ ప్లాట్స్ అమ్మకానికి కలవు. 73069 60568, 93940 75447.

216 చ||గ|| (కొ||వె|| 36 లో 54) ఈస్ట్ ఫేస్ స్థలము శ్యామలానగర్ 14 వ లైన్ నందు అమ్మకానికి కలదు. 98489 95914.

గుంటూరు జిల్లా పేరేచర్ల జంక్షన్ దగ్గర సుభాష్ చంద్రబోస్ కళ్యాణ మండపం రోడ్డు 460 చ|| గజాల స్థలము అమ్మకమునకు కలదు. సంప్ర. 6281556902.

గుంటూరు ORR కి & అనంతపురం - అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవేకి దగ్గర్లో 100 ఎ.ల CRDA లేఅవుట్, స్పాట్ రిజిస్ట్రేషన్, లోన్ ఫ్రీ రిజిస్ట్రేషన్ ఆఫర్ కలదు. ✆ 7794991455.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

House for Sale 10 feet from NH5 Commercial area, GT Road Opp. Cine prime. Guntur. Contact: 7386935411.

WANTED

GENERAL

అమరావతి ల్యాండ్‌పూలింగ్ కొత్తగా తీసుకునే గ్రామాలలో క్లియర్‌టైటిల్ ఉన్న ఒక ఎకరం భూమి కొనుటకు కావలెను ★ స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 92464 71715.

రెసిడెన్షియల్ ప్లాట్ కావలెను

తాడేపల్లి, కుంచనపల్లి ఏరియాలో 500 నుండి 600 చ||గ|| రెసిడెన్షియల్ ప్లాట్ కావలెను.

Phone: 92923 55888

PROPERTY FOR SALE

GENERAL

సత్తెనపల్లి మెయిన్‌రోడ్ బస్‌స్టాండ్ దగ్గరలో 291 చ||గ||లు (60'X44') 2640 చ||అ||లు S/E Face RCC బిల్డింగ్ అమ్మకానికి కలదు. బోర్ సౌకర్యము. No Brokers. ✆ 9603202764, 9948297379.

TO LET

A Luxury A Type Villa With 4 BHK With All Amenities Available For Rent. Its in Premium gated Community Raintree park Opp Nagarjuna University. Pls Contact ✆ 98481 12678.

గుంటూరు, రాజేంద్రనగర్, 5వ లైను, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్-101, 3BHK-2600S.Ft. ఫుల్ ఫర్నిష్డ్ అన్ని సౌకర్యాలతో అద్దెకు. ✆: 99495 96999.

గుంటూరు, అశోక్‌నగర్ 3/2 రోడ్డు, (బేకర్స్ ఫన్ వెనుక) శివలీల అపార్ట్మెంట్, ఫ్లాట్ నెం 14, 2BHK, 1st ఫ్లోర్ అద్దెకు కలదు. 9849977751.

చెరుకుపల్లి కోఠి (గుళ్ళపల్లి) సెంటర్లో మెయిన్ రోడ్ (గంగరాజు సెంటర్)లో వున్న ఆంజనేయస్వామి గుడి ఎదుట 2500 S.Ft. గల షాపు అద్దెకు ఇవ్వబడును. సంప్ర|| 97042 62662.

గుంటూరు, నగరాలు, హిమనీ నగర్ 5/2 వ లైన్ ఇండిపెండెంట్ హౌస్ గ్రౌండ్ ఫ్లోర్ 2 రూమ్స్ (ఫ్యామిలీ) & పెంట్ హౌస్ 1 రూమ్ అద్దెకు కలదు. 9701917849.

గుంటూరు, శ్యామలనగర్ 3వలైన్, బాలకుటీర్ స్కూల్ ప్రక్కన సందులో సింగల్ బెడ్‌రూమ్ హౌస్ అద్దెకు ఇవ్వబడును. 92473 36433.

గుంటూరు, SVNకాలనీ 3/1వ లైన్, B.K.రెసిడెన్సీ, నార్త్ ఫేస్, 2B/R ఫ్లాట్ అద్దెకు కలదు. చిన్న ఫ్యామిలీస్‌కు అనుకూలం. సుధీర్ 87123 26344.

JKC కాలేజీరోడ్, ఒరియన్ హోటల్ ఎదురు అదిత్రి హేక్సటిక్, 1st ఫ్లోర్, 109, ఫుల్ ఫినిష్డ్ 3B/R ఫ్లాట్, కార్ పార్కింగ్ అద్దెకు. 94411 14761.

గుంటూరు, దేవాపురం 4వ లైన్, లక్ష్మి నిలయం, 2 B/R (కబోర్డ్స్/ వాల్ కేర్/ కార్ పార్కింగ్‌తో) అద్దెకు కలదు. అద్దె: 12,000/-. 90324 23377.

బాలాజీ టవర్స్, ఫ్లాట్ నెం: 301, 3rd ఫ్లోర్, వినాయక తోట స్ట్రీట్, కవిరాజు పార్క్ దగ్గర, నందుల పేట తెనాలి. సంప్ర|| K.V. కోటయ్య, 98495 96488.

కుంచెనపల్లిలోని మారుతిరెసిడెన్సీ నందు 5వ ఫ్లోర్‌లో, తూర్పు ఫేసింగ్‌లో 2బెడ్‌రూమ్, విశాలవంతమైన ఫ్లాటు పూజారూమ్, కారుపార్కింగ్‌తో అద్దెకుకలదు. ఫ్యామిలికి/ ఉద్యోగస్తులకు ప్రాధాన్యత. సంప్ర.9849497403.

COMMERCIAL

గుంటూరు, గుంటూరు వారి తోట 1 వ లైన్, డి.నెం: 13-2-17, గ్రౌండ్ ఫ్లోర్, 1500 S.Ft., హస్పిటల్స్, క్లినిక్స్, ల్యాబ్స్, ఫార్మసీ అనుకూలం. 97032 22607.

గుంటూరు, బ్రాడీపేట 4/1 మెయిన్‌రోడ్ నందు 2వ ఫ్లోర్, ఆఫీసులకు, గోల్డ్ వర్క్ షాపులకు గోడౌన్‌ను అద్దెకు ఇవ్వబడును. Ph : 98845 84181.

సంగడిగుంట, కనకదుర్గ గుడి దగ్గర, G+2 బిల్డింగ్, 1 & 2nd ఫ్లోర్ (ఒక్కొక్క ఫ్లోర్ 1600 చ||అ||) అద్దెకు కలవు. లిఫ్ట్, పార్కింగ్ కలదు. 9441128868.

గుంటూరు వారి తోట 7వ లైన లైఫ్ హాస్పిటల్ పక్కన 2 ఫ్లోర్ బిల్డింగ్ ఒక్కొక్క ఫ్లోర్ 981 చ||అ|| క్లినిక్స్ / లబ్స్/గోడౌన్‌కు అద్దెకు కలదు. 89190 98959.

తెనాలి కొత్తపేట కృష్ణారావు నాయుడు వీధిలో గల 4 అంతస్తుల బిల్డింగ్ షాప్స్, జ్యూయలరీ, షోరూమ్స్, బ్యాంక్‌లకు అనువైనది అద్దెకు కలదు. ✆: 83310 55295.

కమర్షియల్ స్థలములు అద్దెకు

1) గుంటూరు ఇన్నర్ రింగు రోడ్డు ఫేసింగ్, డెకత్లాన్‌కి దగ్గర సువర్ణ కళ్యాణ మండపమునకు ఎదురుగా (గోరంట్ల వద్ద) కరెంటు, నీటి సౌకర్యముతో 5000 చ||గ||లు

మరియు

2) గుంటూరు శిల్పారామం దగ్గరలో నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు వెళ్ళు మార్గములో కరెంటు సౌకర్యంతో 8300 చ||గ||లు అద్దెకు/ లీజుకు కలవు.

✆ 92999 91066 91009 90648

SECOND SALE

x4 1/2 అడుగుల కిటికీలు 15 పాతవి అమ్మకమునకు కలవు. ✆ 93930 57766.

JOBS

Req. Marketing Managers for a reputed Company. Exp. is Must. Attractive Salary + Incentives + TA & DA. 99663 84666.

KSP Mall; Guntur Requires Manager, House Keeping Staff; Electricians, Security Guards & Office Staff. ✆ 98493 03869.

Wanted 8 to 10th English Teachers (Afternoon Session only) & 3rd to 5th E.V.S. (Lady Teachers Only) Katuri Public School, lalpuram Con: 94901 14496, 94908 48753.

WANTED Pro'sfor Jr.College Chirala for Details ✆ 80088 12235 send resume to wat's-app: 83283 87500 attend Interview on1-12-25by 10AM.

WANTED Primary mother teacher. St.Patrick's E.M School, IPD Colony, Guntur. 80741 15801, 99594 77803.

URGENTLY Hiring female Telecallers, Freshers / Experienced, Inter, Naidupeta, Guntur - 94935 91484.

Wanted Night Duty iccu Doctor Trained with Ventilator and iccu Staff Nurses Contact & fwd ur resume 62815 06491 or dr.srk66@gmail.com

Wanted Site Engineers Min. 5 Years Experience to work in Gatted Community Villas Project, Mangalagiri. ✆: 91000 22273, 97036 64251, WhatsApp Resume: 91000 22273.

EXCELLENT opportunity for FRESHERS B.Tech-ECE, EEE, MECH, Walk-in-interview 01, 02, 03 DEC Sunanda Projects P.LTD, Hyd. 9640970707.

Wanted Male Accountant with min 5Yrs exp & Knowledge in Tally Prime & Inventory, MSOffice. Loc: Perecherla & Gnt. 7799811160.

Wanted Male store keepers qualification any Degree need system knowledge. Salary upto: 15000/- contact: 89784 80435.

Wanted Experienced DTP Operator for typing Telugu (10) English (10) Hindi(10) Attractive salary Gnt: 9110588864.

MNC Company: Opportunity Full/Part Time : Q.Inter 45 yrs Above. Monthly Income 30,000/- Above. for Details ✆ 81210 09396.

యజ్ఞ హాస్పటల్ బాపట్లలో పనిచేయుటకు డ్యూటి డాక్టరు, అనుభవజ్ఞులైన నర్సింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించవలసిన. ✆: 79897 85865.

గుంటూరులోని హోల్‌సేల్ మెడికల్ షాపులో పనిచేయుటకు అనుభవం గల లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. జీతం : 12000/- టైమింగ్స్ : 9.30 -7.30PM గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత 99120 25295.

గుంటూరులోకల్ హోల్‌సేల్ మెడికల్ షాప్‌లో పనిచేయుటకు అనుభవం గల బాయ్స్ స్టాఫ్ 2వీలర్ తప్పనిసరి. జీ:12000, 9.30-8.30PM లేడీస్ స్టాఫ్ జీ: 10000. 9.30-7.30PM అ: 10th. గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత. 8142104680.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220.

జై గణేష్ సెక్యూరిటీ సంస్థలో విజయవాడ ఆఫీస్‌నందు PF & ESIలలో అనుభవం గల HR కావలెను. జీతం: 30,000/-+ ✆ 79933 22229.

గుంటూరు: బాబుని చూసుకొనుటకు &ఇంటి పనిలో సపోర్ట్‌గా ఉండుటకు లేడీ కేర్‌టేకర్ అ: 10/ ఇంటర్ చదివినవారు కావలెను. టైం 9:30-7PM. 9505000877.

WANTED

విజయశ్రీ వారాహి చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్

అరండల్‌పేట, 13/2, గుంటూరు నందు పార్ట్‌టైమ్ మరియు ఫుల్ టైం పనిచేయుటకు అనుభవం ఉన్న, ఉత్సాహవంతులైన యువతీ యువకులు మార్కెటింగ్ స్టాఫ్, చిట్ ప్రమోటర్స్, డెవలప్‌మెంట్ ఆఫీసర్ మరియు లేడీ స్టాఫ్ (కంప్యూటర్ నాలెడ్జి, డిగ్రీ) కావలెను.

98493 96765

గుంటూరు, లాడ్జి సెంటర్‌లో గల శ్రీనివాస ఫాన్సీ & జనరల్ స్టోర్స్ షాప్‌లో పనిచేయుటకు అనుభవ మున్న యువతీ/ యువకులు కావలెను. 92468 46815.

రాధాకృష్ణ హోమియో హాస్పిటల్, గుంటూరు, కొత్తపేట నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ 25yrs, ఇంటర్ చదివిన యువతి కావలెను. 94933 19791.

మల్టీమీడియా, యూట్యూబ్ వర్క్ చేయుటకు వీడియో ఎడిటింగ్ &MS Office తెలిసిన వ్యక్తి కావలెను. యర్రాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, గుంటూరు. సం: 8019559657, 9949125425, 9133430333.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 96764 91122.

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95025 91122.

తాడికొండ X రోడ్‌లో హోటల్ రూమ్స్ & కన్వెన్షన్ హాల్ నందు లేడి రిసెప్షనిస్ట్, రూమ్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. ✆: 98492 14413.

ఫ్లెక్స్ వర్కర్స్ (అనుభవం ఉన్నవారు) మహిళలకు ప్రాధాన్యం నయన గ్రాఫిక్స్, 5/4, అరండల్‌పేట, గుంటూరు. 98852 11112.

కొటక్ లైఫ్ ఇన్సూరెన్స్ నందు రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్ మరియు గృహిణులకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. సంప్ర: 93987 36597.

విరూపాక్ష హస్తకళలు అరండల్‌పేట 12వ లైనులో Coreldraw & Photoshop నందు అనుభవం కల్గిన Designer కావలెను. 9346335097.

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

గుంటూరులోని ప్రముఖ ఆర్థోపెడిక్ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన నర్సింగ్ స్టాఫ్, OT టెక్నిషియన్, రిసెప్షనిస్ట్ మరియు ఆయాలు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వ బడును. ✆ 98486 50807 / 92475 62921.

ప్రముఖ కలెక్షన్ ఏజెన్సీలో పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ మరియు టెలికాలర్స్ అనుభవం గల వారు కావలెను. జీతము: (15K to 20K), కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. DRA సర్టిఫికెట్ ఉన్న వారికి ప్రాధాన్యత కలదు. జీతము: 20K సంప్రదించగలరు ఫోన్ నెంబర్స్: 8919080894, 8309132382.

గుంటూరులోని కాంట్రాక్టర్ నందు పనిచేయుటకు బీటెక్ సివిల్ ఇంజనీర్ కావలెను. సంప్రదించండి. Ph: 90004 99143, 99510 52345.

గుంటూరు ఓల్డ్ క్లబ్ రోడ్, ఆపిల్ డెంటల్ కేర్‌లో పనిచేయుటకు Male/ Female అసిస్టెంట్స్ కావలెను. గుంటూరు లోకల్ వారు మాత్రమే. 63022 43437.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషంట్స్ను, పిల్లలను చుసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ:18K ✆ 96402 58899, 96404 68899.

ప్రముఖ మార్కెటింగ్ సంస్థకు పార్ట్‌టైమ్ స్టాఫ్ కావలెను. నెలకు ₹ 5,000, డెలివరీ బాయ్స్, స్టూడెంట్స్, హౌస్ వైఫ్స్, వీక్లీ బోనస్. 98487 33026.

ప్రముఖ సంస్థలో P/Fటైం బిజినెస్‌పార్ట్‌నర్‌గా చేరండి. అధిక కమీషన్ సంపాదించుకోండి. చీరాల-బాపట్లవారికి ప్రాధాన్యత 10th: 30-65 సం||లు 9963590104.

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజిలో అడ్మిషన్స్ కొరకు PRO's (Male/Female) కావలెను. సంప్ర: ✆: 8465005959.

గుంటూరులో ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు మేనేజర్, అకౌంటెంట్, ఫీల్డ్ సూపర్‌వైజర్ & అసిస్టెంట్స్ కావలెను. 91779 99199, 90639 99499.

మంగళగిరి DGP ఆఫీస్ సమీపంలో సెక్యూరిటీగార్డ్స్ కావలెను. గార్డ్స్ 18వేలు, SUP. 21వేలు, PF & ESI కటింగ్‌పొను, 10th, Age: 45లోపు. ✆ 9642313999.

LG ఆథరైజ్డ్‌డీలర్, పద్మకేశవ సర్వీసెస్, మంగళగిరివారికి డిగ్రీ అర్హత, కంప్యూటర్ అనుభవంఉన్న లేడీ డేటాఎంట్రీ ఆపరేటర్స్, ITI/డిప్లొమో అర్హతగల హెల్పర్స్ కావలెను. 9542992200.

గుంటూరు RTC బస్టాండ్ దగ్గరలో గల మా నెట్ సెంటర్‌లో పనిచేయుటకు Lady కావలెను. జీతం : 18,000/- సంప్ర: 72868 42671.

ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్‌లో పనిచేయుటకు అనుభవం గల డ్రైవర్ మరియు ఆఫీస్ బాయ్ కావలెను. 99899 99057, 81433 45677.

కంప్యూటర్‌తో పాటు తెలుగు, ఇంగ్లీష్ & హిందీ పరిజ్ఞానం ఉన్న (M/F) & తెలుగు ట్రాన్స్‌లేటర్ కావలెను. Biodata Whatsapp: 9182482807, Hyd & HNK.

గుంటూరు, కొత్తపేట, హోల్‌సేల్ మెడికల్ షాపులో కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. కొత్త వారికి : 10000/- to 12,000/- సీనియర్స్ : 15,000/- to 20,000/- వర్క్ టైమ్ : 10AM- 9PM. లంచ్ టైమ్ : 2PM to 3PM. ✆ 9848126760.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు హాస్టల్ ఇన్‌ఛార్జీస్, వార్డెన్స్‌గా పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. జీతం : 10000/- నుండి 14000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు : ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరములపైన ఉండ వలెను. వివరముల కొరకు సంప్ర ఫోన్ 8978480435.

గుంటూరుసిటీలోని ప్రముఖ స్వీట్ షాపు నందు హోమ్ ఫుడ్స్ తయారు చేయుటకు అనుభవమున్న మహిళలు కావలెను. 98661 32826, 94411 21025.

ప్రముఖ క్లాత్‌షాప్ వాసవి కాంప్లెక్స్ కాకానిరోడ్ గుంటూరులో పని చేయుటకు మేల్ హెల్పర్స్ కావలెను. లోకల్‌వారికి ప్రాధాన్యత ✆ 98494 14145.

గుంటూరు, కృష్ణనగర్‌లో మా ఇంట్లో వుంటూ 2 సం|| పాపను చూసుకొనుటకు ఆడమనిషి కావలెను. 97011 22555.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మండలంలో పనిచేయుటకు ఫ్రిడ్జ్, వాషింగ్ మెషిన్, టీవీ & ఇతర హోమ్ అప్లయెన్సెస్ ప్రొడక్ట్స్ లో సేల్స్ & సర్వీస్ అనుభవం గలవారు కావలెను, కనీసం 10 సం అనుభవము గలవారు మాత్రమే apply చేయండి. Garuda Mart India Pvt Ltd ✆ 9364099698, 9353400245.

ఇంటిరియర్స్ షోరూమ్ గుంటూరులో పనిచేయుటకు సొంత టూవీలర్ కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. జీతం: 15K 93932 22004, 9030298017.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందుక్యాంపస్ ఇన్‌ఛార్జీస్, క్లాసు ఇన్‌ఛార్జీన్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 14000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు : ఇంటర్ నుండి పి.జి వరకు. వయస్సు 22సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యిఉండాలి. సంప్ర. ఫోన్ నెంబర్ : 8978480429.

గుంటూరులోని Elite Infra ఆఫీసు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన రిసెప్షనిస్ట్ కావలెను, MS Office నందు బేసిక్ నాలెడ్జ్ ఉండ వలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 77997 51199.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు Computer Operatorగా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు : any Degree, 55wpm Typing Speed, M.S Office Skils, వయస్సు: 22 సంవత్సరములపైన ఉండవలెను. వివరముల కొరకు సంప్ర ఫోన్: 89784 80429.

గుంటూరులోని ఆటోమొబైల్ కార్ సర్వీస్ సెంటర్ నందు పనిచేయుటకు ఫ్లోర్ సూపర్‌వైజర్ ★ మెకానిక్స్ కావలెను. అర్హత: డిప్లొమా, ఐటిఐ అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ✆ 86888 36628.

రామకృష్ణ బిల్డర్స్, Hyd, Vja న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల స్టాఫ్ కావలెను. భోజనం వసతి, మంచి జీతం. ✆ 94918 21122, 94916 51122.

గుంటూరు ఆర్.టి.సి కాలనీలోని ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, టీచర్స్ మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సం||సెల్: 80740 28964.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు మెస్ ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 25000/- నుండి 30000/- వరకు ఇవ్వబడును. అర్హతలు: 5 సంవత్సరముల పైన కాలేజిమెస్‌లో పనిచేసిన అనుభవం కలిగి ఉండవలెను. వయస్సు: 30 నుండి 45 సం||వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. ఫోన్: 8978480435.

గుంటూరులోని క్లినిక్ నందు పనిచేయుటకు "స్టాఫ్, నర్స్" (Male / Female) కావలెను. వివరాలకు Ph : 99481 92543.

తెనాలి APSRTCబస్టాండ్‌లో చిన్నారి సైకిల్ స్టాండ్‌నందు పనిచేయుటకు సిబ్బందికావలెను. (పురుషులు) విద్యార్హత: SSC. జీతం: 12 to 15K ✆ 83098 45874.

వంట మాస్టార్లు భార్య భర్తలు కావలెను వసతి కలదు, వరంగల్ సిటీలోని ప్రైవేటు మెడికల్ కాలేజిలో వంట చేయుటకు. ✆ 9390809999, 9849235255.

రామకృష్ణ గ్రూప్ VJA , HYD, న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+ మంచిజీతం. ఇంటర్వ్యూ: VJA ✆ 95736 91122.

గుంటూరు, అమరావతి రోడ్డులోని బొటిక్‌లో లేడీస్ ఐటమ్స్ కుట్టడానికి జెంట్స్ టైలర్స్ కావలెను. కాంటాక్ట్: 73370 64784.

ప్రముఖ వ్యాపార సంస్థలో పనిచేయుటకు స్త్రీ పురుషులు (వయసు పరిమితి లేదు) కావలెను జీతం మరియు ఇన్సెంటివ్ ఇవ్వబడును ఆఫీసు లక్ష్మీపురం, గుంటూరు ✆ 94927 94759.

SSR New A ONE CARS గుంటూరు ఆటోనగర్ రిలయన్స్ పెట్రోల్ బంక్ బ్యాక్ సైడ్‌లో పని చేయుటకు లేడీ టెలికాలర్స్ Qlf: 10+2 కావలెను. 98494 08767, 63048 02344.

FACULTY/ TEACHERS

Wanted Primary Lady Principal, Vice Principal, ao, Incharge, English, Maths, Science and mother Teachers. Apple Techno School, Krishna Babu Nagar, Gujjanagundla, Guntur. 63010 36083.

DRIVERS

కాంపర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ|| 25K/- కంపెనీలో హెల్పర్స్ జీ|| 15K/- కా||. RK ఎంటర్‌ప్రైజెస్. 9666500009/ 9666300009.

కారు డ్రైవర్ కావలెను. వినుకొండ, గుంటూరు మరియు హైదరాబాద్ లో పనిచేయుటకు డ్రైవర్స్ కావలెను. అభ్యర్థులు 8వ తరగతి పాసై ఇన్నోవా, రేంజ్ రోవర్, బి.ఎం.డబ్ల్యూ, ఫార్చ్యూనర్ వంటి వాహనములు నడుపుటలో 5సం||ల అనుభవం వుండి లైట్ మోటార్ వెహికల్ నాన్ ట్రాన్స్ పోర్ట్ లైసెన్స్ కల్గి ఉండవలెను. ఆకర్షణీయమైన జీతంతో పాటు పిఎఫ్, ఇఎస్ఐ, యూనిఫాం సదుపాయములు కల్పించబడును, వయసు 40 సం||ల లోపు ఉండవలెను. ఆసక్తిగల అభ్యర్థులు సంప్ర. నెం. 9618322244.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

కాలభైరవునికి గుమ్మడి దీపాలు

వితంరాజుపల్లిలోని శనీశ్వర ఆలయంలో ప్రతిష్ఠించిన కాలభైరవ స్వామికి శనివారం గుమ్మడికాయలను ప్రమిదలుగా మార్చి దీపాలు వెలిగించారు. వేకువజామునే స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాల ధరించిన స్వాములు గుమ్మడికాయలు తెచ్చి అందులో నూనె పోసి దీపాలు వెలిగించారు. కాలభైరవునికి ఇష్టమైన రోజు కావడంతో ఏటా ఇలా దీపాలు వెలిగించడం ఆనవాయితీగా నిర్వహిస్తున్నట్లు అర్చకులు జానపాటి పరమేశ్వరరావు తెలిపారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. – న్యూస్‌టుడే, వినుకొండ రూరల్

గ్రామస్థులతో మమేకమవ్వండి

శావల్యాపురం, న్యూస్‌టుడే: పోలీసు సిబ్బంది ప్రజలతో మమేకం కావాలని నరసరావుపేట డీఎస్పీ మేదరమెట్ల హనుమంతరావు తెలిపారు. శనివారం వార్షిక తనిఖీల్లో భాగంగా శావల్యాపురం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్ ఆవరణలో వివిధ రకాల మొక్కలు నాటారు. అనంతరం సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడి, వారికి కేటాయించిన గ్రామాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి స్టేషన్‌లో వివిధ రకాలైన కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. రూరల్ సీఐ బ్రహ్మయ్య, ఎస్సై లేళ్ల లోకేశ్వరరావు, రైటర్ సలీమ్‌బాష సిబ్బంది ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? చిలకలూరిపేట పట్టణంలోని రూత్‌డైక్‌మెన్‌కాలనీ చేతిపంపు పాడైపోయి నెలలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదు. బాగుచేయిస్తే కాలనీ ప్రజలకు ఉపయోగంగా ఉంటుంది. - **శ్రీనివాసరావు**
✔ చేతి పంపును ఉపయోగంలోకి తీసుకువస్తాం. - **మణికుమార్, పురపాలకసంఘ ఏఈ** – న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

కౌన్సిల్‌లో వాదోపవాదాలు

మాట్లాడుతున్న చైర్మన్ ఎస్కే రఫాని

పండరీపురం (చిలకలూరిపేట పట్టణం), న్యూస్‌టుడే: చిలకలూరిపేట పురపాలకసంఘం కౌన్సిలర్ సాధారణ సమావేశంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణంపై వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. ఛైర్మన్ ఎస్కే రఫాని అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో అజెండాలో 16 అంశాలపై చర్చ జరిగింది. ఛైర్మన్ రఫాని మాట్లాడుతూ చౌత్రా సెంటర్‌లో పిల్లల ఆసుపత్రి ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉందన్నారు. ఈ ఆసుపత్రి మంజూరు కాగానే అర్బన్‌హెల్త్ సెంటర్‌ను మానుకొండవారిపాలెంలో ఏర్పాటు చేస్తామన్నారు. 14వ అంశమైన సీఆర్ కాలనీలోని పార్కుకు మైలవరపు గుండయ్య మున్సిపల్ పార్కుగా నామకరణానికి ఆమోదించారు. దీనిపై కో-ఆప్షన్ మెంబర్ మస్తాన్‌రావు అభ్యంతరం తెలిపారు. వీటితోపాటు 6, 7 అంశాలైన రోడ్ల నిర్మాణాలకు తెదేపా కౌన్సిలర్లు అభ్యంతరం తెలిపారు. మిగిలిన అంశాలన్నీ ఆమోదిస్తున్నట్లు ఛైర్మన్ రఫాని తెలిపారు. సమావేశంలో డీఈ రహీం, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

అవసరాలకు అనుగుణంగా ఖర్చు



ఛైర్మన్ షేక్ దస్తగిరి

వినుకొండ: వర్షం కురిస్తే ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లేదారి చెరువుగా మారుతోందని ప్రజల సౌకర్యార్థం సీసీ రోడ్డు నిర్మించాలని 19 వార్డ్ కౌన్సిలర్ ఎంఎస్ఎం బాషా కోరారు. ఛైర్మన్ దస్తగిరి అధ్యక్షతన శనివారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో పలువురు సభ్యులు సమస్యలను ప్రస్తావించారు. గత ప్రభుత్వం కన్నా ఇప్పుడు ఎక్కువ నిధులు వచ్చాయని వాటిని అవసరాలకనుగుణంగా ఖర్చు చేస్తున్నామని ఛైర్మన్ సమాధానం చెప్పారు. అజెండాలోని 22 అంశాలలో మూడు మినహా అన్నింటిని ఆమోదించినట్లు ఛైర్మన్ ప్రకటించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు కమిషనర్ సుభాష్‌చంద్రబోస్ సమాధానాలు ఇచ్చారు.

అధికంగా వసూలు చేస్తే చర్యలు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: ఆధార్ నమోదు, బయోమెట్రిక్, పేరు, ఇంటి అడ్రస్ మార్పు తదితర సేవలకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకన్నా ఎక్కువ రుసుం తీసుకుంటే అలాంటి ఆధార్ కేంద్రాలపై చర్యలు తీసుకుంటామని డీఎల్‌డీవో వెంకటరెడ్డి తెలిపారు. కొన్ని కేంద్రాల్లో అధిక ధరలు వసూలు చేస్తున్నారని తన దృష్టికి వచ్చిందని, అలా వసూలు చేయడం తగదన్నారు.

ట్రాక్ ఏదైనా.. గెలుపు మాదే

★ సైక్లింగ్‌లో రాణిస్తున్న జొన్నలగడ్డ జడ్పీ పాఠశాల విద్యార్థులు
★ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే

పట్టుదల, ప్రోత్సాహం ఉంటే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని నిరూపిస్తున్నారు మండలంలోని జొన్నలగడ్డ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు. చిన్నప్పటి నుంచి క్రీడల పట్ల ఇష్టం, భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలన్న తపనతో పాఠశాలకు చెందిన విద్యార్థులు సైక్లింగ్, రెజ్లింగ్, వాలీబాల్ పోటీల్లో జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల పీఈటీ సునీల్ శిక్షణలో సాధనతో అంతర్జాతీయస్థాయిలో సత్తాచాటుతామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

మూడుసార్లు రాష్ట్రస్థాయిలో..

చదువుతో పాటు క్రీడలు భవిష్యత్తుకు ఉపయోగపడతాయని జొన్నలగడ్డ జడ్పీ పాఠశాలలో 10వ తరగతి చదువుతూ మూడేళ్లుగా సైక్లింగ్‌లో సాధన చేస్తున్నా. మూడు సార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నా. నవంబరు 21న జరిగిన స్టేట్‌లెవల్ సైక్లింగ్ పోటీల్లో అండర్-17 ట్రాక్ విభాగంలో ప్రథమ స్థానం సాధించి జాతీయస్థాయికి ఎంపికయ్యా. ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే లక్ష్యం. -**సీహెచ్ విజయలక్ష్మి, పదోతరగతి**

ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యం

చిన్నప్పటి నుంచి క్రీడలంటే ఇష్టం. సైక్లింగ్, రెజ్లింగ్, అథ్లెటిక్స్‌లో శిక్షణ పొందుతున్నా. సైక్లింగ్‌లో రెండు సార్లు జిల్లాస్థాయి, ఒక సారి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యా. పాఠశాలలో జరిగిన అన్ని పోటీల్లో పాల్గొంటున్నా. రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా నున్నలో జరిగిన అండర్-14 (రోడ్) విభాగంలో ప్రథమ స్థానం సాధించా. క్రీడా కోటాలో ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే లక్ష్యం. - **వై.తేజశ్వని, తొమ్మిదోతరగతి**

పోలీస్ అవుతా

చిన్న తనం నుంచి పోలీస్ కావాలనే కోరిక ఉంది. క్రీడా కోటాలో ఉద్యోగం త్వరగా వస్తుందనే ఉద్దేశంతో సైక్లింగ్ పై ఆసక్తి పెంచుకున్నా. పాఠశాల స్థాయిలో జరిగే అన్ని ఆటల పోటీల్లో పాల్గొంటున్నా. రాష్ట్రస్థాయి పోటీల్లో అండర్-17 ట్రాక్ విభాగంలో ప్రథమ స్థానం సాధించా. పోలీస్ ఉద్యోగం సాధించడమే లక్ష్యం. -**ఎన్.పరమాత్మ, పదోతరగతి**

అంతర్జాతీయస్థాయిలో ఆడాలని

రెండేళ్లుగా సైక్లింగ్‌లో శిక్షణ పొందుతున్నా. ఇప్పటి వరకు రెండు సార్లు స్కూల్ గేమ్స్‌లో, ఒక సారి అసోసియేషన్ల రాష్ట్రస్థాయికి ఎంపికయ్యా. ఇటీవల జరిగిన అండర్-17 రోడ్ విభాగంలో ప్రథమస్థానం సాధించి జాతీయస్థాయికి ఎంపికయ్యా. జాతీయస్థాయిలో ప్రతిభ చూపించి అంతర్జాతీయస్థాయి స్థాయిలో ఆడాలని, ఆర్మీ ఉద్యోగం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నా. -**ఎస్కే నబీర్, పదోతరగతి**

రైతును రాజుగా చూడాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

నూజండ్ల, న్యూస్‌టుడే: రైతును రాజుగా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. శనివారం తలార్లపల్లెలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఎకరాకు నీరిచ్చి రైతు ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖల అధికారులు రైతుల వద్దకే వెళ్లి సలహాలు, సూచనలు ఇస్తున్నట్లు గుర్తు చేశారు. మిరప తోటలను సందర్శించి రైతులతో మాట్లాడారు. సమస్యలు పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు, లాంఫాం శాస్త్రవేత్త శ్రీకాంత్, ఏడీఏ రవి కుమార్, మార్కెట్ యార్డు ఛైర్మన్ మీసాల మురళీకృష్ణ, ఉద్యాన శాఖ అధికారి నబీ రసూల్, సొసైటీ అధ్యక్షులు ముంద్రు సుబ్బారావు, బచ్చు అంజిరెడ్డి, లగడపాటి వెంకట్రావు, కుంటా కోటిరెడ్డి, ఏవో ఆంజనేయులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రొంపిచర్ల,న్యూస్‌టుడే: రైతులకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు అన్నారు. మండలంలోని చిట్టిపోతులవారిపాలెం, తరుమెళ్లలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి రైతులతో మాట్లాడి కరపత్రాలను పంపిణీ చేశారు. అన్నదాత సుఖీభవ, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. కార్యక్రమంలో ఏడీఏ శ్రీనివాసరావు, ఏవో శివలలిత, సొసైటీ అధ్యక్షుడు ఇంటూరి ప్రసాదు, శేషమ్మ, నాగిరెడ్డి, సురేష్, వెంకట్రామయ్య పాల్గొన్నారు.

ర్యాలీలో ఎమ్మెల్యే చదలవాడ, వ్యవసాయశాఖ అధికారులు

వైకాపాది మొసలి కన్నీరు

యడ్లపాడు, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వంలో బాగు చేయలేని రోడ్లను కూటమి ప్రభుత్వం ఏడాదిలో సరి చేసిందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మండలంలోని లింగారావుపాలెం, చెంఘీజ్‌ఖాన్‌పేట గ్రామాల్లో శనివారం నిర్వహించిన 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులకు పంచసూత్రాలపై అవగాహన కల్పించారు. రైతులకు పట్టాలు, స్ప్రేయర్లు, సాగు పరికరాలు ఇవ్వని వైకాపా నాయకులు ఇప్పుడు మొసలి కన్నీరు పెడుతున్నారని విమర్శించారు. కొండవీడును టెంపుల్ టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. బోయపాలెం, లింగారావుపాలెం, నాదెండ్ల మధ్య రూ.2.40 కోట్ల నాబార్డు నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

రైతులకు కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

భావవ్యక్తీకరణతో సృజనాత్మకత

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో భావవ్యక్తీకరణతో పాటు వారిలో దాగిన సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈనాడు విశేష కృషి చేస్తోందని ప్రధానోపాధ్యాయులు మొహిద్దీన్ సాహెబ్ అన్నారు. నరసరావుపేట మండలంలో ఇస్సపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం ఈనాడు ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు చైత్ర, ప్రసన్న, పల్లవి వరసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు బహుమతులు అందజేసి అభినందించారు. ఉపాధ్యాయులు తబ్రేజ్ తదితరులు ఉన్నారు.

విజేతలతో ప్రధానోపాధ్యాయుడు మొహిద్దీన్ సాహెబ్

గాంధీపేట (చిలకలూరిపేట గ్రామీణ): చిలకలూరిపేట భాష్యం హైస్కూలులో ఈనాడు ఆధ్వర్యంలో విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాసం పోటీలో విద్యార్థులు కల్పిత, సాయి చైత్ర, మహబూబ్ సుభాని వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. భాష్యం హైస్కూలు ప్రతినిధి ఎ.ప్రమీలారాణి, ప్రిన్సిపల్ జి.వాసు, హెచ్ఎం ఎస్.యామిని అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ పి.మేరి పాల్గొన్నారు.

విజేతలతో భాష్యం హైస్కూలు ప్రతినిధి ప్రమీలారాణి, ప్రిన్సిపల్ వాసు, హెచ్ఎం యామిని

రైలు మార్గంతో నియోజకవర్గ అభివృద్ధి

పండరీపురం (చిలకలూరిపేట పట్టణం), న్యూస్‌టుడే: నూతన రైలు మార్గం చిలకలూరిపేట నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. శావల్యాపురం-బాపట్ల రైల్వేలైన్ సాధన సమితి సభ్యులు శనివారం ఎమ్మెల్యే ప్రత్తిపాటిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిలకలూరిపేట మీదుగా రైల్వే లైను నిర్మాణం జరిగితే ప్రజలకు ప్రయాణపరంగా, వాణిజ్యపరంగా ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. దీనిపై గతంలో తాను ప్రభుత్వానికి తెలియజేశానని చెప్పారు. హుబ్లీ, బెంగళూరు నుంచి వచ్చే రైళ్లు, గూడ్సులు విజయవాడ - గుంటూరు మార్గంలో కాకుండా బాపట్ల, రేపల్లె, మచిలీపట్నం, నరసాపురం చేరుకోవడానికి ఈ మార్గం అనువుగా ఉంటుందన్నారు. దీనిపై దేవాదాయశాఖను కూడా సంప్రదించి, రైల్వే లైను మార్గం సుగమం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. సాధన సమితి అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

మేరీశౌరీలు సేవలు ఎనలేనివి

మేరీశౌరీలు, వెంకటేశ్వరరావు దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

యడ్లపాడు, న్యూస్‌టుడే: ఎందరో విద్యార్థులను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దిన ఘనత మేరీ శౌరీలుకు దక్కుతుందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మండలంలోని లింగారావుపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం వ్యాయామోపాధ్యాయినిగా పని చేస్తున్న ఎం.మేరీ శౌరీలు పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ప్రత్తిపాటి మాట్లాడుతూ విధి నిర్వహణలో ఆమె వివిధ పాఠశాలల్లో అంకితభావంతో పని చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా అతిథులు మేరీశౌరీలు, వెంకటేశ్వరరావు దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, డిప్యూటీ డీఈవో సుభాని, సర్పంచి షేక్ కరీమూన్, ఎంపీటీసీ తోకల వీరరాఘవయ్య, ఎస్ఎంసీ ఛైర్మన్ తోకల వీరరాఘవయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మలేసియా యూనివర్సిటీతో ఎంవోయూ

ఎంవోయూ కుదుర్చుకుంటున్న ఎన్ఈసీ ప్రతినిధులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: నరసరావుపేట ఇంజినీరింగ్ కాలేజీ(ఎన్ఈసీ) మలేసియాలోని కర్టిన్ యూనివర్సిటీతో ఎంవోయూ కుదుర్చుకున్నారు. పరిశోధనలు ప్రాజెక్టులు, అంతర్జాతీయ వర్క్‌షాప్‌లు, కాన్ఫరెన్స్‌లు, అకడమిక్ సహకారం తదితర అంశాలపై మలేసియా పర్యాటకశాఖ మంత్రి వైబీ దాతుక్ సెబాస్టియన్ సమక్షంలో ఎన్ఈసీ వైస్ ఛైర్మన్ చక్రవర్తి మిట్టపల్లి, డైరెక్టర్ సుహాసిని మిట్టపల్లి, కర్టిన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ విన్సెంట్ లీ చియెంగ్‌చెన్ పరస్పరం ఎంవోయూ పత్రాలు అందిపుచ్చుకున్నారు. పల్నాడు జిల్లా విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలు అందించేందుకు ఈ ఎంవోయూ దోహదం చేస్తుందని ఎన్ఈసీ యాజమాన్యం తెలిపింది.

కళాశాలపై చర్యలకు వినతి

డిప్యూటీ ఎంపీడీవోకు ఫిర్యాదు చేస్తున్న పీడీఎం నాయకులు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: వితంరాజుపల్లిలోని వివేకానంద బీఈడీ కళాశాల భవనానికి 20 ఏళ్లుగా పన్నులు చెల్లించడంలేదని, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పీడీఎం నాయకులు డిమాండ్ చేశారు. డిప్యూటీ ఎంపీడీవో సుందరరెడ్డికి ఫిర్యాదు చేశారు. ఇదే కళాశాల వారికి బ్రాహ్మణపల్లి పంచాయతీ పరిధిలో మరో కళాశాల ఉందని, ఆ భవనానికి సంబంధించి కూడా పంచాయతీకి పన్నులు చెల్లించడం లేదన్నారు. ఈరెండు కళాశాలలకు అన్ని అనుమతులు రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో పీడీఎం నాయకుడు వై.వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, పగడాల చిన కోటిరెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రజా సంఘాల ధర్నా

ర్యాలీలో పాల్గొన్న ప్రజా సంఘాల నేతలు

రొంపిచర్ల,న్యూస్‌టుడే: రొంపిచర్లకు కేటాయించిన కేంద్రీయ విద్యాలయాన్ని రొంపిచర్లలో నిర్మించాలని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ప్రజాసంఘాలు, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. వివిధ సంఘాల నేతలు మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయం కేటాయించినా ప్రభుత్వాల ఆలసత్వం వల్ల ఏళ్లుగా పురోగతి లేదన్నారు. తక్షణమే కేంద్రీయ విద్యాలయం నిర్మాణానికి చర్యలు చేపట్టాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉద్ధృతం చేస్తామన్నారు. అనంతరం తహసీల్దార్ బండి నిర్మలకు వినతి పత్రం అందజేశారు.

ఉల్లాసంగా..ఉత్సాహంగా

పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈవోలు

బ్యాటింగ్ చేస్తున్న ఎంఈవో-2 బ్రహేశ్వరరావు

రొంపిచర్ల, న్యూస్‌టుడే: ఎప్పుడూ బోధనలో తలమునకలై ఉండే ఉపాధ్యాయులు క్రీడా మైదానంలో ఉల్లాసంగా గడిపారు. వి. రెడ్డిపాలెం పీఎంశ్రీ ఏపీ మోడల్ స్కూల్‌లో శనివారం మండల స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలు నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి-2 డి.బ్రహేశ్వరరావు ప్రారంభించి కొద్దిసేపు క్రికెట్ ఆడారు. అనంతరం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ రవినాయక్, ఎంఈవో-ఈ డి.బ్రహేశ్వరరావుల టీమ్‌ల మధ్య మ్యాచ్ నిర్వహించారు. ప్రతిభ చూపిన ఉపాధ్యాయులను నరసరావుపేట డివిజన్ స్థాయి పోటీలకు ఎంపిక చేశామని ఎంఈవో-2 తెలిపారు.

నూజండ్ల, న్యూస్‌టుడే: నూజండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఎంఈవోలు క్రీడలను ప్రారంభించారు. ఉపాధ్యాయులు ఉత్సాహంగా క్రీడా పోటీలలో పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధితో సుస్థిర ఆర్థికాభివృద్ధి

సదస్సులో అతిథులు, నిర్వాహకులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: నైపుణ్యాభివృద్ధితో సుస్థిర ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని భారత ఆర్థిక సంస్థ హైదరాబాద్ సంచాలకులు ప్రొఫెసర్ టీఎల్ఎన్‌మూర్తి పేర్కొన్నారు. వాగ్దేవి డిగ్రీ కళాశాలలో శనివారం 46వ రాష్ట్ర ఆర్థిక సంఘం సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మూర్తి మాట్లాడుతూ శ్రమశక్తికి నైపుణ్యాలు తోడైతే ఉత్పాదకత పెరుగుతుందన్నారు. విశ్రాంత ఆచార్యులు కొండపల్లి పరమేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుంటే ఉత్పాదకతతో పాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ప్రభుత్వం యువత నైపుణ్యాభివృద్ధికి చేస్తున్న కృషి, అమలు చేస్తున్న పథకాలను మరో ఆచార్యుడు ఎం.కోటేశ్వరరావు వివరించారు. కళాశాల ఛైర్మన్ కాట్లా రామకోటేశ్వరరావు, డైరెక్టర్లు ఓగూరి నాగేశ్వరరావు, రాయల శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం బోల్తాపడి ఒకరి మృతి

నరసరావుపేటసెంట్రల్, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనంపై వెళుతూ ప్రమాదవశాత్తు కింద పడటంతో తీవ్రగాయాలపాలైన వ్యక్తి మృతి చెందారు. మండలంలోని రావిపాడు గ్రామానికి చెందిన పెద్దకొండయ్య(35) వ్యక్తిగత పనుల నిమిత్తం పట్టణానికి ద్విచక్రవాహనంపై వచ్చాడు. పనులు ముగించుకొని తిరిగి వెళుతుండగా వల్లప్పచెరువు ప్రాంతానికి చేరుకోగానే వాహనం అదుపు తప్పి కిందపడ్డారు. తీవ్రగాయాలపాలైన అతన్ని స్థానికులు గమనించి జిల్లా వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని భార్య అలివేలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

రైల్లో నుంచి పడి యువకుడు..

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట): నరసరావుపేట రైల్వేస్టేషన్ పరిధిలోని నరసరావుపేట-మునమాక రైల్వేస్టేషన్ మధ్యలో రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని యువకుడు మృతిచెందినట్లు రైల్వే ఎస్సై రాజమోహన్‌రావు తెలిపారు. మృతుడి వయస్సు 20 నుంచి 30 ఏళ్లు ఉండొచ్చని, ఆకుపచ్చ రంగు చొక్కా, జీన్స్ ధరించి ఉన్నట్లు తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి..

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట): నరసరావుపేట పట్టణం నవోదయనగర్ రామాలయం గుడి పక్కన గుర్తుతెలియని యాచకుడు మృతి చెందినట్లు ఒకటో పట్టణ పోలీసులు తెలిపారు. అతడి వయసు సుమారు 35 నుంచి 40 ఏళ్లు ఉండవచ్చని, బులుగు చారల లుంగీ, లైట్ నలుపు రంగు చొక్కా ధరించి ఉన్నారని, మృతదేహాన్ని ఏరియా వైద్యశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

అవీ ఇవీ

పారిశుద్ధ్యం లోపించిందని ఫిర్యాదు

పోట్లూరు (శావల్యాపురం): పోట్లూరు సర్పంచి పోపూరి జ్యోతి విధులను సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల గ్రామంలో పారిశుద్ధ్యం లోపించిందని తెదేపా మండల యూత్ అధ్యక్షుడు గోనుగుంట్ల ధనుంజయ్, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు పొందూరి సుబ్బయ్య శనివారం ఎంపీడీవో పేరుమీన సీతారామయ్యకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గ్రామాభివృద్ధిని సర్పంచి పూర్తిగా గాలికి వదిలేశారని, దీనిపై ఎన్ని సార్లు మండల స్థాయి, డివిజన్ స్థాయి పంచాయతీ అధికారులకు విన్నవించినా ప్రయోజనం కనిపించడం లేదని, ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని ఎంపీడీవోను కోరారు.

మద్యం కేసుల్లో ముగ్గురి బైండోవర్

రొంపిచర్ల: ఈపూరు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మద్యం దుకాణాల్లో ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా మద్యం అమ్మకాలు నిర్వహించాలని శనివారం ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్లు కోరారు. సర్కిల్ పరిధిలో సారా, అక్రమ మద్యం, మాదకద్రవ్యాలు వంటి వాటిపై ఎలాంటి సమాచారం ఉన్నా తెలియజేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. తమ పరిధిలో మద్యం కేసుల్లో ఉన్న ముగ్గురు వ్యక్తులను బైండోవర్ చేసినట్లు తెలిపారు. సంతగుడిపాడు, కొత్తపల్లి, నల్లగార్లపాడుకు చెందిన వారిని రొంపిచర్ల తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

నేరాలకు పాల్పడితే జైలుకే

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట): రౌడీషీటర్లు చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే జైలుకు పంపిస్తానని సీఐ ప్రభాకరరావు హెచ్చరించారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో శనివారం రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎస్సై ప్రియాంక, సౌందర్ రాజన్ తదితరులు ఉన్నారు.

బాధితులకు సెల్‌ఫోన్ల అందజేత

చిలకలూరిపేట గ్రామీణ: చిలకలూరిపేట మండల పరిధిలో సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న 10 మంది బాధితులకు రికవరీ చేసి శనివారం గ్రామీణ ఎస్సై అనిల్‌కుమార్ అందజేశారు. ఫోన్ పోగొట్టుకున్న బాధితులు వెంటనే సమీప పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే సాంకేతికత ద్వారా వాటి ఆచూకి కనిపెట్టవచ్చని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై కోరారు.

'దిత్వా' కంట్రోల్‌రూమ్ ఏర్పాటు

పండరీపురం(చిలకలూరిపేట పట్టణం): దిత్వా తుపాను దృష్ట్యా చిలకలూరిపేట పురపాలకసంఘ పరిధిలో ముందు జాగ్రత్తలు చర్యలు తీసుకున్నామని పురపాలకసంఘ కమిషనర్ శ్రీహరిబాబు తెలిపారు. ఆదివారం నుంచి కంట్రోల్‌రూమ్ అందుబాటులో ఉంటుందన్నారు. భారీ వర్షాలు, గాలులు ప్రారంభమైనప్పుడు నీటి సరఫరా, విద్యుత్తు సరఫరా, చెట్లు విరిగిపోవడం వలన ప్రజలకు అంతరాయం ఏర్పడితే కంట్రోల్ రూం నెంబరుకు 08647-253994 ఫోన్‌చేయాలని సూచించారు.

ప్రసన్నాంజనేయునికి ప్రత్యేక అభిషేకం

చిలకలూరిపేట గ్రామీణ: బొప్పూడి ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో స్వామివారి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకుని శనివారం పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వడమాల సేవలు, ఆకు పూజలు చేశారు. అర్చక బృందం దివి పవనాచార్యులు, చరణ్, చక్రవర్తి, అంజిబాబులు పాల్గొన్నారు.

సమాజంపై అవగాహన పెంచుకోవాలి

విద్యాసామగ్రి అందజేస్తున్న ప్రిన్సిపల్ వైవీ నారాయణ

నరసరావుపేటసెంట్రల్: విద్యతో పాటు సమాజంపై అవగాహన కలిగి ఉండాలని తిరుమల ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవీ నారాయణ అన్నారు. మండలంలోని జొన్నలగడ్డలో తిరుమల ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ సేవా శిబిరంలో భాగంగా జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు విద్యతో పాటు సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. పాఠశాలలోని 50 మంది విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్, జామింట్రీబాక్సులు తదితర సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో హనుమంతరావు, క్రాంతికుమార్, హెచ్ఎం మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

వెదురు సాగు లాభదాయకం

అవగాహన కల్పిస్తున్న జిల్లా ఉద్యాన అధికారి వెంకట్రావు

నాదెండ్ల(చిలకలూరిపేట గ్రామీణ): వెదురు సాగు రైతులకు లాభదాయకంగా ఉంటుందని జిల్లా ఉద్యానాధికారి ఐ.వెంకట్రావు అన్నారు. నాదెండ్లలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో వెదురుసాగు, మార్కెటింగ్, విలువ వృద్ధిపై శనివారం క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో వెదురుసాగును ప్రోత్సహించేందుకు నేషనల్ బాంబూమిషన్ ద్వారా అందిస్తున్న ఆర్థికసాయాన్ని, వెదురు నర్సరీలు, సాగు విస్తరణ, విలువ వృద్ధి యూనిట్లు ఏర్పాటుకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను రైతులకు వివరించారు. ప్రోగ్రెసివ్ ఫార్మర్ వెంకటేశ్వరరావు తన అనుభవాలను పంచుకున్నారు. చిలకలూరిపేట ఉద్యానాధికారి ఆర్.శ్రీలక్ష్మి, నాదెండ్ల సొసైటీ అధ్యక్షుడు నల్లమోతు హరిబాబు, మండల రైతు అధ్యక్షుడు సూర్యనారాయణ పాల్గొన్నారు.

విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకోండి

డీఆర్వోకు వినతిపత్రం అందజేస్తున్న నేతలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: సమాజంలో సమానత్వం, సేవాభావం, నైతికత, చైతన్యానికి ప్రతీకగా నిలిచిన బసవేశ్వరుని విగ్రహం జిల్లా కేంద్రం నరసరావుపేటలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ అఖిల భారత జంగమ సమాజం నేతలు కోరారు. శనివారం కలెక్టరేట్‌లో డీఆర్వో మురళిని కలిసి వినతిపత్రం అందజేశారు. శంఖుల చంద్రశేఖర్, అల్లూరి శేఖర, కుంకుం కోటేశ్వరరావు, మల్లికార్జున్ తదితరులు ఉన్నారు. * 16 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ ఆదిత్య సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు.

శాస్త్రీయ విధానాలతో వ్యవసాయం లాభసాటి

కరపత్రాలు చూపుతున్న గోగులపాడు రైతులు

రొంపిచర్ల, న్యూస్‌టుడే: రైతులకు వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మండల వ్యవసాయాధికారిణి శివలలిత, తెదేపా నేతలు అన్నారు. మండలంలోని గ్రామాల్లో శనివారం రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయశాఖ బృందం రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి కర పత్రాలను అందజేశారు. మండల పరిధిలోని అన్నదాతలకు అందిస్తున్న పెట్టుబడి సాయంతో పాటు వివిధ పథకాల గురించి వివరించారు.

(c) eenadu

సత్తెనపల్లి

•సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

రూ.2.65 కోట్ల పనులకు ఆమోదం

దాచేపల్లి, న్యూస్‌టుడే: దాచేపల్లి నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం శనివారం ఛైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మ అధ్యక్షతన నిర్వహించారు. వివిధ వార్డుల కౌన్సిలర్లు తమ ప్రాంతాల్లోని సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. 14వ వార్డు కౌన్సిలర్ షరీఫ్ మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘ నిధులను ముస్లిం శ్మశాన వాటిక అంతర్గత రహదారుల కోసం కేటాయించినా, కొందరు నాయకుల జోక్యంతో ఆ నిధులను వేరే పనులకు మళ్లించారని ఆరోపించారు. నిధులను శ్మశాన వాటిక అభివృద్ధికి కేటాయించాలని కోరారు. సుమారు 1000 మంది నిరుపేదలకు ఇంటి నివేశన స్థలాల పట్టాలు ఇచ్చినా.. భూమి చూపించలేదన్నారు. నాగులేరు వరకు రాష్ట్ర రహదారికి ఆనుకుని ఉన్న మురుగు కాలువలో పూడిక నిండిందన్నారు. ఈ సమావేశంలో రూ.2.65 కోట్ల అంచనాలతో పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏఈ రాములు నాయక్, వైస్ ఛైర్మన్ మస్తాన్‌బీ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? స్థానిక ఉర్దూపాఠశాల సమీపంలో పలువురు చెత్తాచెదారం వేస్తున్నారు. దుర్వాసనతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. **- రామాంజి, కాలనీవాసి** ✔ వెంటనే పరిశీలించి చెత్తను తొలగించి, హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తాం. **- పురుషోత్తమరాజు, ఈవోపీఆర్డీ** ? అడిగొప్పల ఎస్టీకాలనీలో వీధి దీపాలు కొన్నిచోట్ల వెలగడం లేదు. **- వెంకటేశ్వర్లు, కాలనీవాసి** ✔ సిబ్బందిని పంపి వెలగని దీపాలను బాగు చేస్తాం. **- వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి** ? దుర్గి ఇందిరమ్మ కాలనీలో నీటిపైపు పగిలి వీధి బురదమయంగా మారింది. **- శ్రీనివాసరావు, కాలనీ వాసి** ✔ సిబ్బందిని పంపించి పైపునకు మరమ్మతులు చేయిస్తాం. **- రత్నకుమారి, పంచాయతీ కార్యదర్శి** – న్యూస్‌టుడే, దుర్గి
? పులిపాడు బీసీ కాలనీలో అక్కడక్కడ వీధి దీపాలు వెలగడం లేదు. **- కాలనీ వాసులు** ✔ వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. **- సుబ్బారావు, కార్యదర్శి** – న్యూస్‌టుడే, గురజాల గ్రామీణ

కాపు భవన్‌కు స్థలంపై చర్చ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: కాపు భవన్‌పై కౌన్సిల్‌లో దుమారం రేగింది. అమృత్ 2.0 పథకం కింద హడ్కో రుణం రూ.7 కోట్లతో నరసరావుపేట రోడ్డులోని పాత డంపింగ్ యార్డులో వాణిజ్య సముదాయం నిర్మాణానికి కౌన్సిల్ ఆమోదం కోసం అజెండాలో పెట్టారు. ఆరోవార్డు కౌన్సిలర్ సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో 35 వేల మంది వరకు కాపులు ఉన్నారని వారి ఆశ నెరవేర్చేలా గత తెదేపా ప్రభుత్వ నిర్ణయం ప్రకారం కాపు భవనమును డంపింగ్ యార్డు స్థలంలో నిర్మించాలని కోరారు. డిప్యూటీ ఫ్లోర్‌లీడర్(జనసేన కౌన్సిలర్) సుమన్‌కుమార్ ఇదే అంశంపై మాట్లాడుతూ 2019లో మాజీ సభాపతి కోడెల శివప్రసాదరావు స్థలాన్ని కాపు భవనకు కేటాయించి, రూ.40 లక్షల నిధులు మంజూరు చేయించారని తెలిపారు. ప్రభుత్వం మారడంతో మాజీ మంత్రి రాంబాబు ఆ స్థలంలో వివాదాలు ఉన్నాయని, ప్రజావసరాల నిర్మాణాలకు పనికి రాదని, బాగుచేసే పేరుతో రూ.80 లక్షలు, ఫర్నిచర్ పేరుతో మరో రూ.2 కోట్లు దోచుకున్నారన్నారు. అప్పుడు 15 ఏళ్ల వరకు ఎలాంటి నిర్మాణాలకు పనికిరాదని కౌన్సిల్‌లో తీర్మానం చేసి ఇప్పుడు నిర్మాణాలు చేపట్టవచ్చని ఎలా తీర్మానం చేస్తారని చైర్‌పర్సన్‌ను ఆయన వాదనకు దిగారు. మున్సిపాల్టీపై భారం పడకుండా దస్త్రాలను రాంబాబు తీసుకున్నారని చైర్‌పర్సన్ లక్ష్మీతులసి చెప్పారు. కాపు భవన్‌కు కాకుండా వేరే వాటికి ఆ స్థలం కేటాయిస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని, ఆమరణ దీక్షకు కూడా వెనుకాడనని సుమన్‌కుమార్ హెచ్చరించారు. పట్టణంలో భవన నిర్మాణదారుల నుంచి టీపీవో లంచాలు వసూలు చేస్తున్నారని, డబ్బులిస్తే అక్రమాలకు వత్తాసు పలుకుతున్నారని ఆయన ఆరోపించారు. కౌన్సిల్‌లో ఆమోదాలు తప్పించి, అభివృద్ధి పనులు జరగట్లేదని వైకాపా కౌన్సిలర్ లక్ష్మి విమర్శించారు.

ఉద్యోగుల సేవలు భేష్

ఉద్యోగులను సత్కరిస్తున్న డిపో మేనేజర్ విజయకుమార్

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: డిపో అభివృద్ధికి ఉద్యోగులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆర్టీసీ డీఎం విజయకుమార్ అన్నారు. ఈ నెలలో అత్యధిక కేఎంపీఎల్, ఈపీకే సాధించిన డ్రైవర్లు, కండక్టర్లు ఎండీ సలామ్, కేకే రావు, కె.ప్రసాద్, ఎస్. కోటిరెడ్డిలను శనివారం సత్కరించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన ఉద్యోగులు పనిచేయాలని కోరారు.

పేదింటి బిడ్డలు.. ఆటల్లో మెరుపులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

పేదింటి బిడ్డలు.. ఫుట్‌బాల్ పోటీల్లో సత్తా చాటుతున్నారు. అందుబాటులోని వనరులు, అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. కఠోర శ్రమతో క్లిష్టమైన క్రీడలో రాణిస్తున్నారు. స్థానిక జడ్పీ సుగాలి ఉన్నత పాఠశాల విద్యార్థులు వ్యాయామోపాధ్యాయుడు రియాజ్ శిక్షణ.. ప్రధానోపాధ్యాయిని లతాప్రియదర్శిని ప్రోత్సాహంతో ప్రతిభ చాటుతున్నారు.

అమ్మాయి.. అదరహో

పట్టణంలోని రంగాకాలనీకి చెందిన పి.గురవయ్య, శ్రీలక్ష్మి దంపతులు కూలీ పనులు చేస్తూ కుమార్తె అలేఖ్యను పదోతరగతి చదివిస్తున్నారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చదువుతో పాటు క్రీడల్లో ఆమె రాణిస్తోంది. గతేడాది హిందూపురం, తిరుపతిలో జరిగిన సబ్ జూనియర్ ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటింది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో కడప, అనంతపురంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లోనూ మెరిసింది. అనంతపురంలో ఈనెల 12వ తేదీ నుంచి 20 వరకు జరిగిన జాతీయస్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. కబడ్డీలోనూ సత్తా చాటుతోంది. అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొనడం తన లక్ష్యమని, వైద్యవిద్య అభ్యసించి పేదలకు సేవ చేస్తానని చెబుతోంది.

రాష్ట్ర, జాతీయస్థాయిల్లో ప్రతిభ



స్థానిక ముస్లింపేటకు చెందిన జానిబాషా, మీరాబి దంపతులు వంటపని, ముఠా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ దంపతుల కుమారుడు.. పదో తరగతి విద్యార్థి మహమ్మద్ రఫి చదువుతోపాటు ఫుట్‌బాల్‌లో ఉత్తమంగా రాణిస్తున్నాడు. 2023-24 విద్యా సంవత్సరంలో విశాఖ, అనంతపురంలో జరిగిన ఎస్‌జీఎఫ్ సబ్‌జూనియర్ రాష్ట్రస్థాయి పోటీలు, గతేడాది అనంతపురం, మైలవరంలో జరిగిన రాష్ట్ర పోటీలు, ప్రస్తుత విద్యా సంవత్సరంలో విశాఖలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటాడు. ఉత్తరప్రదేశ్‌లో గత సెప్టెంబరు 20 నుంచి నవంబరు 1 వరకు జరిగిన జాతీయస్థాయి పోటీలో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. క్రీడల్లో రాణించి ఐపీఎస్‌గా సేవలందించడం లక్ష్యమని అతడు తెలిపాడు.

హాయ్ అనలేక.. సేవలు పొందలేక

75త్యాళ్లూరు (పెదకూరపాడు), కొండమోడు, న్యూస్‌టుడే

మనమిత్ర యాప్‌పై అవగాహన కల్పిస్తున్న సచివాలయ ఉద్యోగులు

పౌరసేవలు ఇంటి వద్దే అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్‌ ద్వారా ఒక్క క్లిక్‌తో ప్రభుత్వసేవలు తీసుకునే వెసులుబాటు కల్పించారు. ఏడు నెలలు గడుస్తున్నా అనుకున్న లక్ష్యాలను చేరడం లేదు. మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్‌పై ప్రజలకు అవగాహన లేకపోవడం, సచివాలయ ఉద్యోగుల నిర్లక్ష్యం అందుకు కారణమన్న వాదన వినిపిస్తోంది.

ఏఐ ఆధారిత చాట్‌బాట్: వాట్సప్ నంబరు 95523 00009కు హాయ్ అని సందేశం పంపించిన వెంటనే సేవలు ఏఐ ఆధారిత చాట్‌బాట్ సాయంతో ప్రత్యక్షమవుతాయి. అందులో మీకు అవసరమయ్యే సేవలు వినియోగించుకోవచ్చు. ఒకవేళ ఆ వివరాలు గందరగోళం అనిపిస్తే, వాయిస్ కమాండ్ ఎంపిక చేసుకోవచ్చు. ధ్రువీకరణ పత్రాలు, రసీదులు, ఎలక్ట్రానిక్ మెంట్లు అందిస్తుంది. తెలుగు, ఆంగ్ల భాషల్లో అందుబాటులో ఉన్న మన మిత్ర ఒక్క క్లిక్‌తో లైసెన్స్‌లు, పన్నులు, బిల్లుల చెల్లింపులు చేయవచ్చు. పరీక్షల ఫలితాలు సత్వరం పొందవచ్చు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా నకిలీ, అసలు గుర్తించే సౌలభ్యం అందుబాటులోకి తీసుకొచ్చారు. కాలక్రమేణా సేవల నిమిత్తం గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లే వారి సంఖ్య తగ్గించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరటం లేదు.

కేసుల పరిష్కారానికి సహకరించండి

సమీక్షిస్తున్న జిల్లా జడ్జి ప్రియదర్శిని

గురజాల, న్యూస్‌టుడే: డిసెంబరు 13న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌లో క్రిమినల్ కేసుల పరిష్కారానికి పోలీసులు సహకారం అందించాలని గురజాల 10వ అదనపు కోర్టు జిల్లా జడ్జి జి. ప్రియదర్శిని కోరారు. గురజాల కోర్టు ఆవరణలో శనివారం పోలీసు, రెవెన్యూ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాజీకి అవకాశం ఉన్న కేసుల విషయంపై దృష్టి పెట్టాలని డీఎస్పీ జగదీష్‌కు సూచించారు. భూమి సంబంధ వివాదాల పరిష్కారానికి కృషి చేయాలని ఆర్డీవో మురళీకృష్ణను కోరారు. సమీక్షలో సీనియర్ సివిల్‌జడ్జి వై.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సత్యన్నారాయణ, ఏపీపీ సూర్యరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపి.. బహుమతి పట్టి

విజేతలతో ఉపాధ్యాయులు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని లెనిన్‌నగర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలను శనివారం నిర్వహించారు. విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం అనే అంశంపై ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి కొత్తపల్లి రాజేష్, ద్వితీయ షేక్ నజ్మా, తృతీయ బహుమతి ఇర్ల సుప్రియ అందుకున్నారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు ఎన్.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

మహిళల సొమ్ము రికవరీ ఏదీ?

ధరణికోట, మండెపూడి (అమరావతి), న్యూస్‌టుడే

ధరణికోటలోని ఓ వీఓఏ మహిళలకు సంబంధించిన స్త్రీ నిధి, ఉన్నతి రుణాల సొమ్ము ఖాతాల్లో జమ చేయకుండా రూ.10 లక్షలు మాయం చేశారు. ఇంతవరకు సొమ్ము తిరిగి చెల్లించలేదు. వైకుంఠపురానికి చెందిన ఓ వీఓఏ స్త్రీనిధి, ఉన్నతి, సీఐఎఫ్ రుణాల సొమ్ము రూ.8.50 లక్షలు పక్కదారి పట్టించారు. ధరణికోటకు చెందిన మరో వీఓఏ మహిళల రుణాలను పక్కదారి పట్టించి రూ.5.లక్షలు కాజేశారు. ఈ అక్రమాలన్నీ వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగాయి. బాధిత మహిళలు వెలుగు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా న్యాయం జరగడం లేదు. స్త్రీనిధి, ఉన్నతి, సీఐఎఫ్ రుణాల అవకతవకలపై 'ఈనాడు'లో వచ్చిన కథనాల ఆధారంగా ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. రెండుసార్లు విచారణ చేయగా అవినీతి జరిగినట్లు తేల్చారు. నలుగురు సీసీలు, తొమ్మిది మంది వీఓఏలు కలిసి రూ.69,09,952 కాజేసినట్లు నివేదికలో పొందుపరిచారు.

రెండేళ్లుగా తిరుగుతున్నా..: రుణాల అవకతవకలపై విచారణ బృందం ఇచ్చిన నివేదిక ఆధారంగా నలుగురు సీసీలపై ఉన్నతాధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. కానీ వారి నుంచి నగదు రికవరీ చేయలేదు. పొదుపు మహిళలు ఒక్కో రూపాయి దాచుకుని బ్యాంకులో జమ చేస్తున్నారు. ఆ సొమ్మును కాజేయడంపై మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీఓఏల నుంచి కూడా రికవరీ చేయాల్సిన అవసరం ఉంది. న్యాయం చేయాలని బాధితులు వెలుగు కార్యాలయాల చుట్టూ రెండేళ్లుగా తిరుగుతూనే ఉన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

గురజాల, న్యూస్‌టుడే: గురజాల నగర పంచాయతీ అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఛైర్మన్ బడేజాని కోరారు. శనివారం నగర పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయాలని, భవన నిర్మాణ అనుమతులు, ఇంటి పన్నుల వసూళ్లు, నీటి పన్నులు సకాలంలో వసూలు చేయాలన్నారు. పలు అభివృద్ధి పనులకు తీర్మానాలను ఆమోదించారు. ఈ సమావేశంలో కమిషనరు శివన్నారాయణరావు, వైస్ ఛైర్మన్ మన్నెం ప్రసాదరావు పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు సన్మానం

ఉపాధ్యాయురాలిని సత్కరిస్తున్న ట్రస్ట్ సభ్యులు

దాచేపల్లి: ఇటీవల డీఎస్సీ ద్వారా ముత్యాలంపాడు జడ్పీ, మండల పరిషత్ పాఠశాలల్లో కొత్తగా చేరిన ఉపాధ్యాయులు నాగ ప్రసన్న, అనిత, నాగ సురేష్‌లను గ్రామ కమిటీ సభ్యులు, ఆరిజన్స్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు శనివారం ఘనంగా సత్కరించారు. సమ్మేటివ్ అసెస్మెంట్ వన్‌లో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ట్రస్ట్ తోడ్పడుతుందని సభ్యుడు నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, శ్యామ్ కుమారి, ట్రస్ట్ అధ్యక్షుడు గురవారెడ్డి, గ్రామ పెద్ద సైదారెడ్డి పాల్గొన్నారు.

పట్టణాన్ని అభివృద్ధి చేద్దాం

మాచర్ల, (రెంటచింతల): ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి సహకారంతో మాచర్ల పట్టణాన్ని అభివృద్ధి చేద్దామని మున్సిపల్ ఛైర్మన్ షేక్ మదార్ సాహెబ్ అన్నారు. శనివారం పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయిస్తున్నందున కౌన్సిలర్లు రాజకీయాలకు అతీతంగా సమస్యలు గుర్తిస్తే కేటాయింపు చేస్తామన్నారు. సంక్రాంతి నాటికి టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందజేయనున్నట్లు చెప్పారు. అజెండాలో పొందుపరిచిన 24 అంశాలు, టేబుల్ అజెండాలోని 28 అంశాలు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. వైస్ ఛైర్‌పర్సన్ సిద్దమ్మ, కమిషనర్ వేణుబాబు, ఏఈ రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

చెత్తకు నిప్పు.. ఆరోగ్యానికి ముప్పు

దాచేపల్లి మండలం గామాలపాడు శివారులో రహదారి పక్కనే చెత్తను కుప్పలుగా వేసి సిబ్బంది నిప్పు పెడుతున్నారు. ఆ ప్రాంతం పొగ కమ్ముకుని వాహనచోదకులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు పక్కన చెత్త వేయకుండా సంపద కేంద్రానికి తరలించాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, దాచేపల్లి

సూచిక బోర్డును కప్పేశారు

ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా ఉన్న అమరావతిలో ఇతర ప్రాంతాల గురించి తెలుసుకునేందుకు ఆర్‌అండ్‌బీ అధికారులు సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. కొందరు వాటిని మూసివేసి తమ వ్యాపారాలకు అనుకూలంగా మార్చుకున్నారు. అమరావతిలో పెదమద్దూరు జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన సూచిక బోర్డు కనిపించకుండా మూసివేయడంతో పర్యాటకులు అయోమయానికి గురవుతున్నారు. అధికారులు స్పందించి ఆక్రమణలను తొలగించాలని పర్యాటకులు కోరుతున్నారు. - నూస్‌టుడే, అమరావతి

పశువులను కట్టేసి.. ప్రమాదాలకు తెరతీసి!

పెదకూరపాడు మండలంలో ప్రధాన రహదారుల పక్కన పశువులను కట్టేస్తుండటంతో ప్రయాణికులకు ప్రాణసంకటంగా మారింది. రాత్రివేళ అవి రహదారిపై చేరుతుండటంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. పంచాయతీ అధికారులు పట్టించుకుని రహదారిపై కట్టేయకుండా చర్యలు చేపట్టాలని వాహన చోదకులు, గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పెదకూరపాడు

4న ఉద్యోగ మేళా

పిడుగురాళ్ల: పట్టణంలోని జూనియర్ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వచ్చేనెల 4న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి చెప్పారు. గురజాల నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్హత బట్టి వేతనం రూ.12 వేల నుంచి రూ.35 వేల వరకు అందజేస్తారన్నారు. పది, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, బీటెక్, డిప్లొమా, ఫార్మసి, పీజీ చదివిన యువత హాజరు కావచ్చని తెలిపారు.

5న వీఆర్‌ఏల ధర్నా

అమరావతి: వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వచ్చే నెల 5న అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నా చేయనున్నట్లు వీఆర్‌ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బందగీ సాహెబ్ తెలిపారు. శనివారం అమరావతిలో జరిగిన వీఆర్‌ఏల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదన్నారు. ఎనిమిదేళ్లుగా జీతాలు పెరగక ఇబ్బందులు పడుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు.

బస్సును ఢీకొన్న లారీ

గురజాల: మాచర్ల నుంచి గురజాల వైపు వస్తున్న ఆర్టీసీ బస్సును లారీ ఢీకొంది. శనివారం రాత్రి 8 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో గురజాలకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు బండారు చిరంజీవి, తెలంగాణకు చెందిన చెన్నయ్యకు గాయాలయ్యాయి. వారిని గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

డిమాండు ఆధారంగా జొన్నలు కేటాయింపు

సత్తెనపల్లి గ్రామీణ: రేషను కార్డుదారుల డిమాండు ఆధారంగా చౌక డిపోలకు జొన్నలు కేటాయించనున్నట్లు డీఎస్‌వో ప్రసాద్ తెలిపారు. సత్తెనపల్లిలోని పౌరసరఫరాల సంస్థ నిల్వ గోదామును ఆయన శనివారం పరిశీలించారు. బియ్యం, ఇతర సరకుల నిల్వల దస్త్రాలను పరిశీలించారు. గోదాము ఇన్‌ఛార్జి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బియ్యం నిల్వల పరిశీలన

రాజుపాలెం: రాజుపాలెంలోని గిడ్డంగిలో బియ్యం నిల్వలను డీఎస్‌వో ప్రసాద్ శనివారం తనిఖీ చేశారు. సరకు నిల్వ వివరాలను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దారు సరోజ, సిబ్బంది ఉన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు, సత్తెనపల్లి
ఇ.పి. No. 47/2024 ఇన్.ఓ.యస్, 644/22

బిట్వీన్:
బుర్రి పుండరీకాక్షుడు, S/o. ముత్తయ్య
మునగోడు గ్రామం, అమరావతి మండలం, పల్నాడు జిల్లా ...డి.హెచ్.ఆర్.

మరియు

షేక్ సైదా @ సైదా సాహెబ్, S/o. జాన్ సాహెబ్,
మునగోడు గ్రామం, అమరావతి మండలం, పల్నాడు జిల్లా ...జె.డి.ఆర్.

పై నెంబరులో డిక్రీ బాకీని రాబట్టుకొనుటకు గాను డి.హెచ్.ఆర్. అమలు దరఖాస్తు దాఖలు చేయగా జె.డి.ఆర్. స్వాధీన అనుభవము నందు గల ఈ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి ఎదుట ది. 17-12-2025న ఉదయం గం. 10.30 లకు పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలము జరుపబడును. వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చునని యావన్మందికి తెలియపరచటమైనది. కావలసిన వారు పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

షెడ్యూలు: గుంటూరు జిల్లా, నరసరావుపేట రి॥డి॥ (New పల్నాడు జిల్లా). పెదకూరపాడు సబ్॥ రి. అమరావతి మండలం మునగోడు గ్రామ సర్వే నెం. 37/1లో య. Ac. 2.30 సెంట్లులలో (మింజుమలె) య. 0-50 సెంట్లు మెట్ట భూమికి హద్దులు. తూర్పు: రోడ్డు, దక్షిణం: నాగులమీరా భూమి, పడమర: గూడ అంజిరెడ్డి భూమి, ఉత్తరం: మేకల చెంచు రామరావు భూమి, ఈ హద్దుల మధ్య య. 0-50 సెంట్లు మెట్ట భూమి.

డి.హెచ్.ఆర్. విలువ: Rs. 4,00,000/-
ఫీల్డ్ అసిస్టెంట్ విలువ: Rs. 15,00,000/-
సబ్ రిజిస్ట్రార్ సర్టిఫికెట్ ప్రకారం: Rs. 7,00,000/-

Note: Dt. 2-7-2018 తేదీన చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు అమరావతి వారికి మోర్టిగేజ్‌కు లోబడి వేలం పాట జరుగును.
వేలం తేది: 17-12-2025, ఫర్దర్ హియరింగ్: 31-12-2025
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

పిట్టల సురేష్‌బాబు, B.Com, LL.B.
డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది
ఎన్రోల్ నెంబరు AP/1099/2017 సత్తెనపల్లి
Phone No. 77020 62021

ఉత్సాహం.. ఉల్లాసం

క్రోసూరులో త్రోబాల్ పోటీల్లో ఉపాధ్యాయినులు

ముప్పాళ్లలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈవో సుధారాణి

పెదకూరపాడులో బ్యాటింగ్ చేస్తున్న ఎంఈవో సత్యనారాయణ

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల ఆటల పోటీలు శనివారం ఉత్సాహంగా సాగాయి. ముప్పాళ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయినులకు త్రోబాల్, స్థానిక క్రీడా మైదానంలో ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీలను ఎంఈవో సుధారాణి, హెచ్‌ఎం నాగేంద్రమ్మ పర్యవేక్షించారు.

అచ్చంపేట, న్యూస్‌టుడే: మానసిక ప్రశాంతతకు క్రీడలు దోహదపడతాయని ఎంఈవోలు ప్రసాదరావు, గణేష్ అన్నారు. శనివారం అచ్చంపేట జడ్పీపాఠశాల ఆవరణలో మండల స్థాయిలో ఉపాధ్యాయుల క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. త్రోబాల్‌లో ఉపాధ్యాయిని విజయరాణి జట్టు, క్రికెట్‌లో షేక్ అబ్దుల్ అజీజ్ జట్టు గెలుపొందింది. డిసెంబరు 13న డివిజన్‌స్థాయి పోటీలు జరగనున్నాయి. ★ క్రోసూరు జడ్పీ పాఠశాల ఆవరణలో పోటీలను ఎంఈవోలు జి.కృష్ణ, గణేష్ ప్రారంభించారు.

పెదకూరపాడు, న్యూస్‌టుడే: క్రీడలు మానసిక ఒత్తిడిని దూరం చేస్తాయని ఎంఈవో సత్యనారాయణ అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో ఉపాధ్యాయులకు మండల స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు.

ఆలయ సిబ్బందికి సత్కారం

అమరావతి, న్యూస్‌టుడే: కార్తికమాసం సందర్భంగా భక్తులకు ఇబ్బందులు లేకుండా అమరేశ్వరాలయంలో సేవలందించిన ఆలయ అర్చకులు, పరిపాలనా, పారిశుద్ధ్య సిబ్బందికి రాష్ట్ర భాజపా అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ శనివారం సత్కరించారు. నెలరోజుల పాటు పారిశుద్ధ్య సిబ్బంది ఎంతో శ్రమించి ఆలయాన్ని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా కృషి చేశారన్నారు

సర్వేయర్ సులేమాన్‌కు..

కారంపూడి, న్యూస్‌టుడే: జిల్లా సర్వేయర్ల సంఘం సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన సులేమాన్‌ఖాన్‌ను శనివారం కారంపూడి అంజుమన్ కమిటీ ఘనంగా సన్మానించింది. క్రమశిక్షణతో పనిచేస్తున్న సర్వేయర్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలని కమిటీ అధ్యక్షుడు షేక్ బడేసా కోరారు.

మొసలిని పట్టేందుకు బోను ఏర్పాటు

మాచవరం: ఆకురాజుపల్లి మేజర్ పరిధిలోని విశ్వనాథ డ్రాప్ వద్ద సాగునీటి కాలువలో మొసలి సంచరిస్తుందన్న వార్తపై అటవీశాఖ అధికారులు స్పందించారు. పిడుగురాళ్ల ఎఫ్ఆర్‌వో విజయకుమారి ఆదేశాల మేరకు శనివారం మొసలి సంచరిస్తున్న కాలువ వద్ద బోను ఏర్పాటు చేశారు. రైతులను అప్రమత్తం చేసినట్లు వేమవరం బీట్ ఆఫీసర్ ఖాసిం తెలిపారు.

రెంటచింతలలో రక్తదాన శిబిరం

రెంటచింతల, న్యూస్‌టుడే: రక్తదానం ప్రాణదానంతో సమానమని తహసీల్దార్ మేరి కనకం అన్నారు. శనివారం స్థానిక సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాలలో నరసరావుపేట రెడ్‌క్రాస్ సంస్థ ఏర్పాటు చేసిన శిబిరాన్ని తహసీల్దారు ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం అలవాటుగా మార్చుకోవాలి. ప్రమాదం జరిగినప్పుడు, రోగులకు సకాలంలో తగిన గ్రూప్ రక్తం దొరక్క ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అనంతరం 31 మంది రక్తదానం చేశారు. సర్పంచి హనిమిరెడ్డి, ఏవో లక్ష్మారెడ్డి, వీఆర్వో రామకృష్ణ పాల్గొన్నారు.

వింత దూడ జననం

గురజాల: గేదెకు ఆవును పోలిన వింత దూడ జన్మించింది. గురజాల మండలం జంగమహేశ్వరపురం గ్రామానికి చెందిన రైతు శ్రీనివాసరెడ్డికి చెందిన గేదెకు ఈ దూడ పుట్టి, చనిపోయింది. పశువైద్యాధికారి మల్లికార్జునరావు మాట్లాడుతూ జన్యులోపంతో ఇలాంటి దూడలు జన్మిస్తాయన్నారు.

అవగాహనతో హెచ్ఐవీకి కళ్లెం

సత్తెనపల్లి: అవగాహనతో హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాప్తికి కళ్లెం వేయవచ్చని స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల సూపరింటెండెంట్ లక్ష్మణరావు అన్నారు. దిశ, హ్యాండ్సాప్ కంపోజిన్ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్ల మ్యాపింగ్ పూర్తిచేయండి

దుర్గి: ఓటర్ల మ్యాపింగ్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్ కరుణకుమార్ బీఎల్వోలను కోరారు. శనివారం ఆయన తన కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామాల వారీగా మ్యాపింగ్ తీరును తెలుసుకున్నారు. 34 శాతం పూర్తి చేశారని, రెండు మూడు రోజుల్లో వంద శాతం పూర్తి కావాలని ఆయన సూచించారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

పిడుగురాళ్ల: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ఎమ్మెల్యే శిఖామీల్ బరాల చెప్పారు. శనివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో గురజాల నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లు సాధించి రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అవుతారని చెప్పారు. పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని కోరారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి యలమందారెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు.

యూటీఎఫ్ కార్యవర్గం ఎన్నిక

కారంపూడి, న్యూస్‌టుడే: యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా బి.రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా నరసింహారావు, గౌరవాధ్యక్షులుగా శివశంకర్, సహాధ్యక్షులుగా బాలాజీనాయక్, సహాధ్యక్షురాలిగా శివపార్వతి, కోశాధికారిగా నాగశేషుబాబు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా శ్రీనివాసరావు వ్యవహరించారు.

బాల్యవివాహాలతో అనర్థం



బాలికకు చలికోటు పంపిణీ చేస్తున్న హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు

అచ్చంపేట, న్యూస్‌టుడే: బాల్యవివాహాలతో శారీరక, మానసికంగా చాలా అనర్థాలు వస్తాయని పీహెచ్‌సీ ఆరోగ్య విస్తరణాధికారి వెంకట్రావు పేర్కొన్నారు. శనివారం స్థానిక కస్తూర్బా బాలికా విద్యాలయంలో హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల్యవివాహాలతో కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలికలకు చలికోట్లు అందజేశారు. ఫౌండేషన్ ఛైర్మన్ బుల్లిబాబు, ఐసీడీఎస్ పర్యవేక్షకులు మాణిక్యం, పద్మ, ప్రత్యేకాధికారి జ్యోత్స్న దీప్తి పాల్గొన్నారు.

(c) eenadu

aha@eenadu.in

ఆహా! ..ఏమి రుచి

చలికాలం లంచ్‌బాక్స్‌లో తెచ్చుకునే రోజువారీ కూరలు చల్లారిపోయి చప్పగా ఉంటాయి. కాబట్టి పెద్దగా నచ్చవు. అలా మొక్కుబడిగా తినడం కష్టమే కదూ! మరేం చేయాలంటారా.. వేడి చేసుకునే అవకాశం లేకపోయినా.. కొంచెం కారంగా, స్పైసీగా ఉంటే ఈ రెసిపీలు ప్రయత్నించండి. నోటికి హితవుగా ఉంటాయి.

చలికాలం.. కారం కారంగా..

ఉలవచారు కోడి కూర

ఉలవచారును ఇష్టపడని తెలుగువాళ్లుండరు. అది కోడి కూరతో జతకట్టిందనుకోండి.. ఆ ప్రత్యేక రుచిని వర్ణించడానికి మాటలు చాలవు.. ఆస్వాదించి ఆనందించాల్సిందే!

కావలసినవి: నాటుకోడి మాంసం - అర కిలో, ఉలవలు- 100 గ్రా, ఉప్పు- తగినంత, ఉల్లిపాయలు- 2, పచ్చిమిర్చి- 4, ధనియాల పొడి, సోంపు, అల్లం-వెల్లుల్లి పేస్ట్- టేబుల్ స్పూన్, గరంమసాలా, కారం, పసుపు, ఆవాలు - స్పూన్ చొప్పున, కరివేపాకు - 2 రెబ్బలు, ఎండుమిర్చి- 2, చింతపండు- నిమ్మకాయంత, నూనె - 3 టేబుల్ స్పూన్లు

తయారీ: ఉలవలను ఉడికించి ఉలవనీళ్లు సిద్ధం చేసుకోవాలి. చింతపండు నానబెట్టాలి. ఉల్లిపాయలను సన్నగా తరగాలి. చికెన్‌ను శుభ్రం చేసి, అల్లం-వెల్లుల్లి పేస్టు, పసుపు, ఉప్పు వేసి కలిపి పావు గంట పక్కనుంచాలి. కుక్కర్లో నూనె వేడి చేసి.. ఆవాలు, కరివేపాకు, ఎండు మిర్చిలతో తాలింపు వేయాలి. అవి వేగాక.. ఉల్లి తరుగు జోడించి బంగారురంగులోకి మారే వరకూ వేయించాలి. అందులో సగానికి చీల్చిన పచ్చిమిర్చి, మ్యారినేట్ చేసిన కోడిమాంసం వేసి ఎక్కువ సెగ మీద వేయించాలి. కారం, ధనియాల పొడి, గరం మసాలా వేసి బాగా కలపాలి. ఇప్పుడు ఉలవనీళ్లు, చింతపండు పులుసు జతచేయాలి. మూతపెట్టి రెండు విజిల్స్ వచ్చే వరకూ ఉడికించాలి. వెయిట్ తీసి.. మరో పది నిమిషాలు సన్నసెగ మీదుంచండి. దగ్గరపడ్డాక దించేసి.. నెయ్యి చల్లండి. ఇందులో ప్రొటీన్లు అధికం. రెండు భిన్నమైన రుచుల కలయికతో తయారయ్యే ఈ కొత్త వెరైటీ వారాంతంలో చేస్తే కుటుంబమంతా సంతోషంగా ఆరగించవచ్చు. అన్నానికి బదులు జొన్నరొట్టెతో తింటే గ్రామీణ రుచి గుర్తుకొస్తుంది. పండుగ సందర్భాల్లో మట్టికుండలో అందిస్తే ప్రత్యేకంగా కనిపిస్తుంది. నాటుకోడి రుచి అదిరిపోతుంది. అది అందుబాటులో లేకుంటే బాయిలర్ కోడితోనూ చేయొచ్చు.

షెఫ్ స్పెషల్

– శ్రీదేవి, హోటల్ మేనేజ్‌మెంట్ నిపుణురాలు

బ్రోకలీ కొబ్బరి కూర

కావలసినవి: బ్రోకలీ - ఒకటి, కొబ్బరి తురుము - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, కారం - ఒకటిన్నర స్పూన్, కొబ్బరి పాలు - కప్పు, నూనె - 3 టేబుల్ స్పూన్లు, ఉల్లి తరుగు - అర కప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద - స్పూన్, కర్రీ పౌడర్ - స్పూన్, మిరియాలు, జీలకర్ర పొడులు - ముప్పావు స్పూన్ చొప్పున

తయారీ: బ్రోకలీని కడిగి, చిన్న పూలుగా తుంచి పక్కనుంచాలి. ప్యాన్‌లో నూనె వేడయ్యాక.. ఉల్లి తరుగును వేయించాలి. అది లేత గోధుమరంగులోకి మారాక.. అల్లం వెల్లుల్లి ముద్ద, కర్రీ పౌడర్, మిరియాలు, జీలకర్ర పొడులు వేసి.. అడుగంటకుండా కలియతిప్పుతూనే ఉండాలి. మంచి వాసన వస్తుండగా.. బ్రోకలీ పూలు జోడించి మూత పెట్టాలి. మధ్యమధ్యలో కలియబెడుతూ చక్కగా వేగనివ్వాలి. ఇందుకు ఏడెనిమిది నిమిషాలు పడుతుంది. ముక్కలు మెత్తగా అయ్యాక.. కొబ్బరి తురుము, కొబ్బరిపాలు, కారం, ఉప్పు జతచేసి ఉడికించాలి. ఇంకో రెండు నిమిషాలయ్యాక.. సెగ తీసేస్తే సరిపోతుంది.

షాహీ పనీర్

కావలసినవి: పనీర్ - 200 గ్రాములు, పెరుగు - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, ఉల్లి తరుగు - అర కప్పు, జీడిపప్పులు - 2 టేబుల్ స్పూన్లు, బాదం, గుమ్మడి గింజలు - టేబుల్ స్పూన్ చొప్పున, అల్లం - అంగుళం ముక్క, వెల్లుల్లి - 4 రెబ్బలు, నెయ్యి - 3 టేబుల్ స్పూన్లు, పంచదార, ధనియాల పొడి - స్పూన్ చొప్పున, మిరియాల పొడి, గరం మసాలా, కారం, షాజీరా - అర స్పూన్ చొప్పున, యాలకుల పొడి - పావు స్పూన్, కుంకుమపువ్వు - కొద్దిగా, హెవీ క్రీమ్ - టేబుల్ స్పూన్, బిర్యానీ ఆకు - 1, లవంగాలు - 3, నల్ల, ఆకుపచ్చ యాలకులు - 2 చొప్పున, దాల్చినచెక్క - అంగుళం ముక్క, రోజ్ వాటర్ - 2 స్పూన్లు, కొత్తిమీర తరుగు - గుప్పెడు

తయారీ: పనీర్‌ను అంగుళమంత ముక్కలుగా కోయాలి. ఉల్లి తరుగులో కొన్ని నీళ్లు, బాదం, గుమ్మడి, జీడిపప్పులు, అల్లం వెల్లుల్లి తరుగు వేసి ఏడెనిమిది నిమిషాలు ఉడికించాలి. చల్లారాక గ్రైండ్ చేయాలి. పెరుగును గిలకొట్టి పక్కనుంచాలి. ప్యాన్‌లో నెయ్యి వేడయ్యాక.. దాల్చినచెక్క, బిర్యానీ ఆకు, యాలకులు, లవంగాలు.. అవి వేగాక.. ఉల్లి మిశ్రమం జోడించాలి. అది లేత గోధుమ రంగులోకి మారాక.. మిరియాల పొడి, గరం మసాలా, కారం, ధనియాల పొడి, పంచదార, గిలకొట్టిన పెరుగు చేర్చాలి. పది నుంచి పన్నెండు నిమిషాలు ఉడకనివ్వాలి. తర్వాత కుంకుమపువ్వు, దంచిన యాలకులు, పనీర్ క్యూబ్స్, క్రీమ్ జతచేసి కలియతిప్పాలి. అర నిమిషం తర్వాత దించేసి.. రోజ్ వాటర్, కొత్తిమీర చల్లితే ఘుమఘుమలాడే 'షాహీ పనీర్' తయారైపోతుంది.

కశ్మీరీ దమ్ ఆలూ

కావలసినవి: బేబీ పొటాటోలు - అర కిలో, కశ్మీరీ కారం - టేబుల్ స్పూన్, ఉప్పు - రుచికి తగినంత, సోంపు, షాజీరా పొడులు - టేబుల్ స్పూన్ చొప్పున, డ్రై జింజర్ పౌడర్ - అర స్పూన్ చొప్పున, దాల్చినచెక్క - అంగుళం ముక్క, మిరియాలు - 10, లవంగాలు - 3, యాలకులు - 2, చిక్కటి పెరుగు - ముప్పావు కప్పు, నూనె - 5 టేబుల్ స్పూన్లు

తయారీ: బంగాళదుంపల్లో కాస్త ఉప్పు వేసి ఉడికించాలి. చల్లారాక పొట్టు తీసి, ఫోర్క్‌తో అక్కడక్కడా గాట్లుపెట్టి పక్కనుంచాలి. పెరుగును బాగా గిలకొట్టాలి. అందులో కారం కలపాలి. మిరియాలు, లవంగాలు, యాలకులను మెత్తగా నూరాలి. కడాయిలో 3 టేబుల్ స్పూన్ల నూనె వేడిచేసి.. దుంపలను బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అరకిలోకు సుమారుగా 20 వరకూ వస్తాయి కాబట్టి రెండుమూడు విడతల్లో అన్నీ వేగుతాయి. ప్యాన్‌లో మిగిలిన నూనె పోసి.. దాల్చినచెక్క, సోంపు, షాజీరా ఒక్కొక్కటిగా వేయాలి. అవి వేగాక.. పెరుగు జోడించి కలియతిప్పు తుండాలి. అందులో పసుపు, మిరియాలు, యాలకులు, లవంగాల పొడి, బీబీ పొటాటోలు, ఉప్పు, డ్రై జింజర్ పౌడర్ జతచేసి కలపాలి. మూత పెట్టి సన్నసెగ మీద సుమారు పది నిమిషాలు ఉడికించాలి. దించేసి కాస్త సోంపు పైన చల్లితే.. 'కశ్మీరీ దమ్ ఆలూ' సిద్ధమైపోతుంది.

మష్రూమ్ మసాలా

కావలసినవి: పుట్టగొడుగులు - అర కిలో, పచ్చి బఠానీలు, ఉల్లి తరుగు, టొమాటోగుజ్జు - కప్పు చొప్పున, ఉప్పు - రుచికి తగినంత, నూనె - 2 టేబుల్ స్పూన్లు, జీలకర్ర, అల్లం ముద్ద, వెల్లుల్లి తరుగు, కసూరీ మేథీ, నిమ్మరసం - టేబుల్ స్పూన్ చొప్పున, ధనియాల పొడి - ఒకటిన్నర స్పూన్లు, కారం - స్పూన్, పచ్చిమిర్చి - 2, గరం మసాలా, పసుపు - అర స్పూన్ చొప్పున, కొత్తిమీర తరుగు - పావు కప్పు

తయారీ: బఠానీలను ఉడికించి అందులో నీళ్లు వార్చేయాలి. మష్రూమ్స్‌ను కడిగి.. ముక్కలుగా తరిగి ఉంచాలి. ప్యాన్‌లో నూనె వేడిచేసి జీలకర్రను వేయించాలి. అది వేగాక.. ఉల్లితరుగును లేత గోధుమ రంగులోకి మారే వరకూ వేయించాలి. అందులో అల్లం, వెల్లుల్లి తరుగు, పచ్చిమిర్చి ముక్కలు చేర్చాలి. పచ్చి వాసన పోయాక.. టొమాటో గుజ్జు, పసుపు, ఉప్పు జోడించి మూత పెట్టాలి. ఐదు నిమిషాల తర్వాత పుట్టగొడుగులు, కప్పు నీళ్లు, ఉడికించిన బఠానీలు, కారం, ధనియాల పొడి, గరం మసాలా జోడించి.. పది నుంచి పన్నెండు నిమిషాలు ఉడికించాలి. చివర్లో కసూరీ మేథీ, నిమ్మరసం, కొత్తిమీర వేసి కొన్ని క్షణాలుంచి.. దించేయాలి. అంతే.. రుచికరమైన 'మష్రూమ్ మసాలా' రెడీ అయినట్లే.

రుచీ ఆరోగ్యాల అవకాడో డిప్

పాఠకవంట

అవకాడో మంచి పోషకాహారం. ఇది రక్తపోటును, కొలెస్ట్రాల్ స్థాయిని క్రమబద్ధంగా ఉంచుతుంది. దీంతో కూర, పచ్చడి, పరోటా, మిఠాయి.. ఇలా ఏదైనా చేయొచ్చు. అవకాడో డిప్ చేశారంటే పిల్లలకు బాగా నచ్చేస్తుంది...

ఇందుకోసం పండిన అవకాడోలు- రెండు, క్యాప్సికం, టొమాటో, ఉల్లిపాయ- ఒక్కొకటి, చిల్లీఫ్లేక్స్, మిరియాల పొడి- స్పూన్, ఉప్పు- తగినంత, జీలకర్ర పొడి- అరస్పూన్, నిమ్మరసం- 2 స్పూన్లు, కొత్తిమీర తరుగు- గుప్పెడు చొప్పున తీసుకోవాలి.



ఎలా చేయాలంటే... టొమాటో, ఉల్లిపాయ, క్యాప్సికంలను చిన్న ముక్కలుగా కోసుకోవాలి. అవకాడోల్లో గింజలను తీసేసి.. మెత్తగా మెదపాలి. ఈ అవకాడో గుజ్జులో టొమాటో, ఉల్లి, క్యాప్సికం ముక్కలు, కొత్తిమీర, నిమ్మరసం, జీలకర్ర, మిర్యాల పొడులు, ఉప్పు, చిల్లీ ఫ్లేక్స్ వేసి బాగా కలపాలి. అంతే.. అవకాడో డిప్ రెడీ. అతి సులభంగా తయారయ్యే ఈ డిప్ బ్రెడ్‌స్లైసుల్లోకి చాలా బాగుంటుంది. దీన్ని పిల్లలూ పెద్దలూ అందరూ ఇష్టపడతారు. దీంతో ఆలూచిప్స్ తింటే సూపర్ టేస్టీగా ఉంటాయి. అవకాడో రుచే కాదు ఆరోగ్యం కూడా. దీన్ని ఎప్పటికప్పుడు తాజాగా చేసుకోవాలి. కొన్ని గంటలు నిలువుంచినా రంగు మారిపోతుంది.

– ఆర్.వి. రక్ష, చెన్నై

కొత్త వంటకం కనిపెట్టేశా!

బ్యాచిలర్స్ కిచెన్

నేను ఎంసీఏ చదువుతున్నప్పుడు.. ఇంకో ఇద్దరితో కలిసి దిల్‌సుఖ్‌నగర్‌లో అద్దెకు ఉండేవాడిని. పనులు ముగ్గురం సమానంగా పంచుకునేవాళ్లం. రాజేశ్‌ది వంటపని. తనకు తెలిసింది రెండు మూడు వంటకాలే. అవే మళ్లీ మళ్లీ చేసేవాడు. పైగా చాలాసార్లు నూడుల్స్‌తో సరిపెట్టేవాడు. ఒక ఆదివారం వాళ్లిద్దరూ బయటికెళ్లారు. మధ్యాహ్నమైనా రాలేదు. ఆకలి దంచేస్తోంది.. త్వరగా రమ్మని ఫోన్ చేస్తే.. వచ్చాక చేస్తాలే- అన్నాడు. నాకు బాగా కోపమొచ్చేసి.. నేనే ఏదో ఒకటి చేయాలని నిశ్చయించేసుకుని.. వెంటనే కిచెన్‌లో దూరిపోయాను. అక్కడ ఏమేం ఉన్నాయో క్షణంలో పరిశీలించా. అమ్మను తలచుకొని పని మొదలుపెట్టా. ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, టొమాటోలు షేప్‌లెస్‌గా అయితేనేం... చకచకా కట్ చేశా. కుక్కర్‌లో కొంచెం నూనె వేశా. ముందు పోపు గింజలు, తర్వాత ఉల్లి, మిర్చి, టొమాటో ముక్కలు వేశా. స్టవ్ పక్కన అల్లం-వెల్లుల్లి డబ్బా కనిపిస్తే.. అది కొంచెం వేసేశా. ఉప్పు, బిర్యానీ మసాలా, గరంమసాలా.. ఉన్న పొడులన్నీ కొద్దికొద్దిగా చల్లాను. పసుపు వేస్తారో లేదో తెలీదు కానీ.. కొంచెం కలర్‌ఫుల్‌గా ఉంటుందిగా నష్టమేముందని అది కూడా వేసేశా. బియ్యం కడిగేలోపు... ఇవన్నీ మాడిపోతాయేమో అనిపించి టక్కున స్టవ్వు కట్టేసి బియ్యం కడిగి.. అందులో జోడించా. నీళ్ల లెక్క తెలీదు. తక్కువైతే ఉడకవు కదాని గబగబా మూడు గ్లాసులు పోసి మూత పెట్టేశా. ఇక మూడు విజిల్స్ వచ్చేదాకా మొబైల్ జోలిక్కూడా వెళ్లలేదు. నాలుగో విజిల్ రాకముందే స్టవ్వు కట్టేశాను. వెయిట్ తీసి.. కుక్కర్ తెరిస్తే.. వాసన భలే ఘుమఘుమలాడిపోయింది. కొంచెం కొత్తిమీర వేసి.. పళ్లెంలో వడ్డించుకున్నా. మెత్తగా ఉడికితేనేం.. పది పచ్చిమిర్చిలు వేశా కదా.. కారంకారంగా టేస్ట్ అద్దిరిపోయింది. ఇంకేం.. ఫుల్లుగా లాగించేశా. కాసేపయ్యాక వాళ్లిద్దరూ వచ్చారు. నేను వంట చేశానంటే ఆశ్చర్యపోయారు. తిని 'సూపర్‌గా ఉందిరా మామా.. ఇంతకీ ఇదేం వంటకం?' అన్నారు. నేను నవ్వి.. 'కొత్త వంటకం.. బ్యాచిలర్స్ మిర్చి మసాలా రైస్' అన్నాను. ఆరోజు నుంచీ 'నూడుల్స్ ఏం తింటాం కానీ.. మిర్చిమసాలా రైస్ చెయ్యరా' అనేవాళ్లిద్దరూ.

– అలువాల నాగరాజు, వరంగల్

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
పద్మశాలి కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు పద్మశాలి కుల వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి పద్మశాలి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (30 నవంబరు 2025)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 83744 45190
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

నైపుణ్య శిక్షణకు చేయూత

పెదకూరపాడు, న్యూస్‌టుడే: బీటెక్ చదివి, కొలువు లభించక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద విద్యార్థి శిక్షణకు కమ్మ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ అండగా నిలిచింది. పెదకూరపాడు గ్రామానికి చెందిన చిన్నం ప్రవీణ్ బీటెక్ కంప్యూటర్ సైన్స్ పూర్తి చేశాడు. అతడు ఇటీవల కమ్మ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరిని కలిసి తన సమస్య చెప్పడంతో హైదరాబాద్‌లో 3 నెలల నైపుణ్య శిక్షణ, వసతికి అయ్యే ఖర్చు రూ. లక్ష కార్పొరేషన్ తరపున చెల్లించేందుకు అంగీకరిస్తూ విద్యార్థికి శనివారం మంజూరు అందించారు.

మంజూరు పత్రాలను అందిస్తున్న బ్రహ్మం చౌదరి

ఒక వారంలో డెంటల్ ఇంప్లాంట్స్‌తో మీ చిరు నవ్వును మెరుగు పరుచుకోండి

Elegance Restored. Confidence Redefined.
A Confydentz Smile - Timeless and True.

డా॥ రంజిత్ కుమార్ పెరవలి
MDS; ORAL & Maxillofacial surgeon
Fellow of International Congress of Oral Implantology
Masters & Teacher in International Implant foundation

కాన్ఫిడెంట్జ్ డెంటల్ & ఇంప్లాంట్స్ సెంటర్
విద్యానగర్ మెయిన్ రోడ్డు, చంద్రమౌళి నగర్, గుంటూరు.
095422 76777

తేమ తగ్గితే.. తెల్లబంగారమే

'ఈనాడు' ఫోన్ ఇన్‌లో మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి కేవీఎన్ ఉపేంద్రకుమార్

ఈనాడు మిత్రోడు

పత్తి ఆరబెట్టుకుని తెస్తేనే మద్దతు ధర

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే, నరసరావుపేట వ్యవసాయం: పత్తిలో తేమ శాతం విషయంలో రైతులు అవగాహన పెంచుకోవాలని, పత్తిని ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రానికి తీసుకొస్తే మద్దతు ధర దక్కుతుందని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి కేవీఎన్ ఉపేంద్రకుమార్ తెలిపారు. సీసీఐ నిబంధనల ప్రకారమే కొనుగోళ్లు జరుగుతున్నాయని, నిబంధనలు సడలించాలని కేంద్రానికి సీఎం లేఖ రాశారని, పత్తి రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. శనివారం ఈనాడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమంలో రైతుల ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు.

రైతు: ఏడెకరాల్లో పత్తి వేస్తే 17 క్వింటాళ్లు దిగుబడి వచ్చింది. తుపాను వల్ల నాణ్యత తగ్గింది. కేంద్రానికి తీసుకెళ్లిన పత్తిని కొనుగోలు చేయలేదు. అదే పత్తిని వ్యాపారులు తీసుకొస్తే వెంటనే కొంటున్నారు. గతేడాదిలా జరగకుండా చూడాలి. **-ఎమ్.వెంకటేశ్వర్లు, కోమటినేనివారిపాలెం, చిలకలూరిపేట మండలం**

అధికారి: ఈసారి అలా జరగదు. ముందస్తుగా ఎవరు స్లాట్ బుకింగ్ చేసుకుంటారో వారినే కొనుగోలు కేంద్రం లోపలకు అనుమతిస్తారు. సమస్య ఎదురైతే మా దృష్టికి తీసుకురండి. చర్యలు తీసుకుంటాం.

రైతు: కొన్నిచోట్ల హమాలీలు పత్తి దింపేందుకు రూ.700కు పైగా తీసుకుంటున్నారు. **-పోపూరి శివప్రసాద్‌రావు, యడ్లపాడు**

అధికారి: హమాలీలు అధిక వసూళ్లకు పాల్పడితే ఫిర్యాదు చేయండి. చర్యలు తీసుకుంటాం. వాళ్లకు నిర్ణయించిన ధర కాకుండా అదనంగా చెల్లించకండి. దీనిపై అన్ని కొనుగోలు కేంద్రాలకు ఆదేశాలు జారీ చేస్తాం.

? మొంథా తుపాను వల్ల పత్తి నల్లరంగులోకి మారింది. సీసీఐ కేంద్రాల్లో రిమార్కు పెడుతున్నారు. కొనుగోలు చేయడం లేదు. **–సత్యనారాయణ, కొత్తపాలెం, యడ్లపాడు మండలం**

✔ నల్లరంగు పత్తి కొంటే నష్టం వస్తుందని బయ్యర్లు ఆందోళన చెందుతున్నారు. కేంద్రానికి లేఖ రాశాం. సానుకూలంగా స్పందిస్తే. రంగుమారిన పత్తిని కొనుగోళ్లు చేసే అవకాశం ఉంది.

? 3 ఎకరాల్లో పత్తి వేశా. అందులో కొంత నాణ్యత బాగోలేదని క్వింటా రూ.5వేలకు ప్రైవేటు వ్యక్తులు అడుగుతున్నారు. **-పెదగురవయ్య, అచ్చంపేట**

✔ సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో నాణ్యమైన పత్తినే కొనుగోలు చేస్తున్నారు. మీ పంటలో బాగున్న పత్తిని మొదట సీసీఐ కొనుగోలు కేంద్రంలో అమ్మండి. నాణ్యతలేని పత్తిని గ్రేడ్ చేయండి. కేంద్రం నుంచి ఆదేశాలు వచ్చాక కొనుగోలు చేస్తారు.

? సీసీఐ కొనుగోలు కేంద్రానికి 30 క్వింటాళ్ల పత్తిని తీసుకెళ్తే 2 క్వింటాళ్లు తీసేస్తున్నారని ఊరులో రైతులు చెప్పారు. ఇలాంటి సమస్య రాకుండా తేమశాతం విషయంలో నిబంధనలు సడలించాలి **–శ్రీనివాసరావు, రమేశ్, మాచవరం**

✔ పత్తిలో తేమశాతాన్ని బట్టి ఒకవేళ అలా చేసి ఉండొచ్చు. తేమ ఎక్కువ ఉందని కోత వేశారేమో. తేమ లేకుండా ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రానికి తెస్తే మేలు. తేమశాతంపై సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాశారు. అక్కడ నుంచి వచ్చే సమాధానాన్ని బట్టి తదుపరి చర్యలుంటాయి.

? స్లాట్ బుకింగ్ కావడం లేదు. ఏం చేయాలి? – **శ్రీనివాసరావు, గణపవరం, రాజుపాలె మండలం, గారపాడు, పెదకూరపాడు మండలం, గ్రంథసిరి, అచ్చంపేట మండలం**

✔ సీసీఐ కొనుగోలు కేంద్రానికి సెలవు కాబట్టి శని, ఆదివారాలతో పాటు ప్రభుత్వ సెలవు దినాల్లో స్లాట్ బుకింగ్ నిలిచిపోతోంది. కొనుగోలు కేంద్రం సామర్థ్యాన్ని బట్టి స్లాట్‌లు అందుబాటులో ఉంటాయి. ప్రస్తుతం రోజుకు 65 క్వింటాళ్లే కొంటున్నారు. 120 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని ప్రతిపాదనలు పంపాం. వచ్చాక స్లాట్ బుకింగ్ సులభతరమవుతుంది.

? చదువురాని రైతులు, స్మార్ట్‌ఫోన్ లేని రైతులు ఎలా స్లాట్ బుకింగ్ చేసుకోగలరు? – **రాఘవయ్య, ఉన్నవ, యడ్లపాడు మండలం**

✔ స్మార్ట్‌ఫోన్ లేని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రైతు సేవా కేంద్రాల్లో సచివాలయ ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేశాం. రైతులకు స్లాట్ బుకింగ్ చేయాలని సూచించాం. సచివాలయ ఉద్యోగులు చేయకపోతే ఫిర్యాదు చేయండి.

13న జవహర్ నవోదయ ప్రవేశపరీక్ష

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: చిలకలూరిపేట మండలం మద్దిరాలలో ఉన్న జవహర్ నవోదయలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశ పరీక్ష డిసెంబరు 13న ఉంటుందని, ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా అడ్మిట్ కార్డులు విడుదల చేశామని ఇన్‌చార్జి ప్రిన్సిపల్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు 6వ తరగతి ప్రవేశాల కోసం ప్రవేశపరీక్ష ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అడ్మిట్ కార్డులు నవోదయ వెబ్‌సైట్‌కు వెళ్లి డౌన్‌లోడ్ చేసుకోవాలని, డౌన్‌లోడ్ విషయంలో ఏమైన సమస్యలు ఎదురైతే హెల్ప్‌లైన్ నంబరు 9494676751 సంప్రదించాలన్నారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 118, రిటైల్ ధర - 145, చికెన్ విత్‌స్కిన్ - 210, చికెన్ స్కిన్‌లెస్ - 239.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -113 రిటైల్ ధర 140 చికెన్ విత్ స్కిన్ - 203, చికెన్ స్కిన్‌లెస్ - 231.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 126, 135, 146 చికెన్ విత్ స్కిన్ - 236 చికెన్ స్కిన్‌లెస్ - 246.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 650 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.98/-.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియచేయునదేమనగా నా క్లయింటు రొంపిచెర్ల గ్రామం, పల్నాడు జిల్లా ఆంధ్రప్రదేశ్‌లోని సర్వే నం.లు 365-సి, 365-సి, 365-ఎ2, 365-బి, 365-సి, 365-హెచ్1, 365-ఎ2, 365-బి, 365-సి, 365-డి, 365-జి, 365-ఎఫ్, 365-ఎఫ్1, 365-డి, 365-ఇ, 365-హెచ్, 365-హెచ్1, 365-జి, 365-జి1, 365-బి, 365-సి, 365-డి, 365-2ఎ, 365-ఇ, 366-24, 366-2ఎ, 366-2ఎ1, 365-ఎ1, 355-1-1, 355-1, 355-1-2, 365-ఎ2, 365-ఇ, 365-సి, 365-హెచ్, 366-24, 355-1లోని ఎ.28.28 సెంట్ల వ్యవసాయభూమిని ("ఆస్తి")ని (1) షేక్ ఖాజావలి తండ్రి పేరు లేట్ షేక్ బుడే సాహెబ్ మరియు (2) షేక్ ఖాజా షహబుద్దీన్ తండ్రి పేరు షేక్ ఖాజావలి ("విక్రేతలు") నుంచి కొనుగోలు చేయాలని భావిస్తున్నారు.

ఈ నేపథ్యంలో, ఏ వ్యక్తికి అయినా సహజమైన లేదా న్యాయపరమైన అక్షేపణ, క్లెయిము, ప్రయోజనం, వివాదం కనుక సదరు ఆస్తి లేదా దానిలో భాగంలో విక్రయం, బదిలీ, తాకట్టు, ఛార్జి, బహుమతి, మెయింటెనెన్స్, వారసత్వం, స్వాధీనత, లీజు, టెనెన్సీ, సబ్-టెనెన్సీ, లీన్, లైసెన్సు, టైటిలు బదిలీ లేదా లాభదాయక ప్రయోజనం ద్వారా ట్రస్ట్ రైట్ ఆఫ్ ప్రిస్క్రిప్షన్ లేదా ఏదైనా ఒప్పందం కింద ప్రి-ఎంప్షన్ లేదా ఇతర తీర్పు లేదా ఏదైనా డిక్రీ, ఆదేశం లేదా అవార్డు లేదా మరే ఇతరత్రా కనుక నా క్లయింటు యొక్క ప్రతిపాదిత విక్రయ లావాదేవీపై ఉంటే వారు ఆయన/ ఆమె/ వారికి గల అక్షేపణలు/ క్లెయిములు/ వివాదం(దాల) వివరాలను బలపరచు డాక్యుమెంటరీ రుజువులతో ఈ బహిరంగ ప్రకటన తేది నుంచి **7 (ఏడు) రోజులలోగా** దిగువ సంతకందారును సంప్రదించవలెను, లేని ఎడల షెడ్యూలు ఆస్తిపై ఏ మూడవపక్షం వారికి క్లెయిములు/ అక్షేపణలు/ వివాదాలు లేవని, నా క్లయింట్లు విక్రయ లావాదేవీని పూర్తి చేసుకొనేందుకు ముందుకు కొనసాగుతారు, ఆ తరువాత ఏ క్లెయిములు/ అక్షేపణలు/ వివాదాలు పరిగణించబడవు.

దినేష్ బాబు ఈడి
లక్ష్మి కుమరన్ & శ్రీధరన్ అటార్నీస్ తరఫున
ఛాపెల్ రోడ్, నాంపల్లి, హైదరాబాద్-001.
ఫోన్: +91 99515 32083.
ఇమెయిల్: dinesh.eedi@lakshmisri.com

యువకుడి దుర్మరణం

రెంటచింతల: రెంటచింతల-గురజాల మధ్య జరిగిన రహదారి ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. రెంటాలకు చెందిన ఆడెపు మరియదాసు అలియాస్ మల్లయ్య (28) రెంటచింతలలో కొండారెడ్డి వద్ద క్యాటరింగ్ పని చేస్తున్నాడు. గురజాల నుంచి రెంటచింతలకు ఆయనతోపాటు మరో నలుగురు ఆటలో బయలుదేరారు. మార్గమధ్యలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి ఆటో బోల్తా పడింది. దీంతో మరియదాసు అక్కడికక్కడే మృతి చెందాడు. హనిమిబాయి, మణిలకు బలమైన గాయాలయ్యాయి. వీద్దరిని మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట వైద్యశాలకు తరలించారు.

ఎంపీటీసీ సభ్యురాలి రాజీనామా ఆమోదం

గుంటూరు, న్యూస్‌టుడే: ముప్పాళ్ల మండలం ఇరుకుపాలెం మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యురాలు బత్తుల విజయలక్ష్మి తన పదవికి రాజీనామా చేశారు. ఎంపీటీసీ రాజీనామాను ఆమోదిస్తూ జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె శుక్రవారం సీఈవోని కలిసి రాజీనామాపత్రం అందజేశారు. ఇరుకుపాలెం-2 అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్తగా ఎంపికవడంతో ఎంపీటీసీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆమె లిఖితపూర్వకంగా తెలిపారు. దాంతో సీఈవో ఆమోదించి ఆ స్థానం ఖాళీ ఏర్పడినట్లు ప్రకటించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు నివేదిక పంపారు.

పిన్నెల్లి సోదరుల పాపం పండింది: ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

ఈనాడు, అమరావతి: బడుగు బలహీనవర్గాలను హింసించి, హతమార్చి.. ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసిన నర హంతకులు పిన్నెల్లి సోదరులని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ధ్వజమెత్తారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని పెట్రేగిపోయిన అరాచకశక్తి పిన్నెల్లి కుటుంబమని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'పిన్నెల్లి సోదరులు మాచర్ల నియోజకవర్గాన్ని రావణ కాష్టంలా, అరాచకాలకు అడ్డాగా మార్చేసి, తాలిబన్లలా గత ప్రభుత్వంలో ప్రతిపక్షాలు, ప్రజలపై దమనకాండకు తెగబడ్డారు. ఎందరో తెదేపా కార్యకర్తలు దారుణహత్యకు గురయ్యారు. జగన్ అండతో వ్యవస్థలన్నింటినీ గుప్పెట్లో పెట్టుకుని పెట్రేగిపోయిన వారుఉ చట్టం ముందు అడ్డంగా దొరికిపోయారు. పిన్నెల్లి సోదరుల ముందస్తు బెయిల్ పిటిషన్లు సుప్రీంకోర్టు కొట్టేసింది. వీరికి జైలు శిక్ష తప్పదు. మాచర్ల ప్రజలు ఐదేళ్లుగా ఎదురుచూస్తున్న న్యాయం దగ్గర్లో ఉంది' అని ఎమ్మెల్యే జూలకంటి పేర్కొన్నారు.

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈస్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
# హ్యాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

బాధ్యతగా పనిచేయకుంటే చర్యలు

గ్రామస్థులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో రవి

నూజండ్ల, న్యూస్‌టుడే: వైద్యులు, సిబ్బంది బాధ్యతగా పనిచేయకుంటే చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో రవి అన్నారు. శనివారం లింగముక్కపల్లెలో ప్రాథమిక ఉపకేంద్రానికి ఇచ్చిన ఎకరం స్థలంపై వివాదం తలెత్తిన నేపథ్యంలో ఆయన గ్రామానికి వెళ్లి పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. దాతలు ఇచ్చిన భూమిని ఆక్రమించడానికి వీలు లేదన్నారు. గ్రామస్థులకు అవగాహన కల్పించారు. స్థలాన్ని స్వాధీనం చేసుకొని కంచె ఏర్పాటు చేస్తామన్నారు. ఐనవోలులో భవన నిర్మాణానికి ఇస్తామన్న స్థలాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది బాధ్యతగా పనిచేయాలన్నారు. ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రోగ్రాం అధికారి హనుమకుమార్, వైద్యాధికారి వహిదారెహమాన్ సిబ్బంది ఉన్నారు.



బియ్యానికి బదులుగా రాగులు

పార్వతీపురం, న్యూస్‌టుడే: పట్టణాల్లోని రేషన్ డిపోల్లో డిసెంబరు నుంచి రాగులు పంపిణీ చేయనున్నట్లు జిల్లా పౌరసరఫరాల సంస్థ ప్రబంధకుడు శ్రీనివాస్ శనివారం చెప్పారు. బియ్యానికి బదులుగా రాగులు ప్రయోగాత్మకంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పార్వతీపురం, సాలూరు, పాలకొండ కేంద్రాల్లోని కార్డుదారులకు వీటిని అందిస్తామన్నారు. నెలకు 50 టన్నుల వంతున విడుదల చేసి.. కార్డుదారుకు గరిష్ఠంగా మూడు కేజీల వరకు అందజేయనున్నట్లు తెలిపారు.

నైపుణ్య పోటీ.. మాకు మేమే సాటి!

పాఠశాల దశలో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యమని సమగ్ర శిక్షా ఏపీసీ ఆర్.తేజేశ్వరరావు అన్నారు. సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో పార్వతీపురం లయన్స్ కల్యాణ వేదికలో జిల్లాస్థాయి నైపుణ్య ప్రదర్శన పోటీలు శనివారం నిర్వహించారు. 41 పాఠశాలల నుంచి 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పలు అంశాలపై ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కురుపాం ఏపీఆర్ఎస్, బలిజిపేట, పాచిపెంట, చినమేరంగి జడ్పీహెచ్ఎస్, సాలూరు (పురోహితునివలస) ఏపీఆర్ఎస్, కురుపాం ఏటీడబ్ల్యూఆర్ఎస్, రేగిడి జీటీడబ్ల్యూహెచ్ఎస్, చినమేరంగి, సీతంపేట కేజీబీవీ పాఠశాలలు రాష్ట్రస్థాయి ప్రదర్శనలకు ఎంపికయ్యాయి. జీసీడీవో కేఏ భారతి తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం పురపాలక

చేతులు తిప్పేస్తూ.. చెంగున గెంతేస్తూ..

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రతి శనివారం విద్యార్థులకు ఉదయం ప్రార్థన సమయంలో ఏరోబిక్ సాధన చేయించాలని కలెక్టర్ ప్రభాకరరెడ్డి ఆదేశించారు. దీంతో అన్ని పాఠశాలల్లోనూ దీన్ని అమలు చేశారు. పాలకొండ పట్టణంలోని సత్యసాయి పాఠశాలలో విద్యార్థులు ఇలా ఉత్సాహంగా ఏరోబిక్ చేశారు. – న్యూస్‌టుడే, పాలకొండ

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా
పద్మశాలి అవివాహితులకు సువర్ణావకాశం
నేడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి.. పద్మశాలి అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా నిర్వహించనుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (30 నవంబరు 2025 ఆదివారం) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.
★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయో డేటా, ఫోటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

దళారి.. ధాన్యం రాశులపై సవారీ

న్యూస్‌టుడే, పార్వతీపురం, మక్కువ

ఏ మిల్లుకు పంపించాలో వారే నిర్ణయిస్తారు. క్వింటాకు అయిదు నుంచి ఆరు కిలోల వరకు అదనంగా తీసుకుంటారు. వీటికి అంగీకరిస్తేనే బస్తాలు కదులుతాయి. ఇదీ ధాన్యం కొనుగోలులో దళారుల హవా. జిల్లాలో కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. అధికారుల మాటలు.. క్షేత్రస్థాయి పరిస్థితులకు పొంతన ఉండడం లేదు. మిల్లర్లు, రైతులకు మధ్య దళారులు... తొలగించలేని వ్యవస్థగా మారారు. కొనుగోలు ప్రారంభమై పది రోజులు గడిచినా జిల్లావ్యాప్తంగా కేవలం 13 వేల టన్నులు మాత్రమే కొనుగోలు చేశారు.

మక్కువ: ఇతర జిల్లాలకు తరలించేందుకు లారీలో ఎక్కిస్తున్న ధాన్యం బస్తాలు

- మక్కువ మండలంలో వెంగళరాయసాగర్‌లో ఆయకట్టు భూములు ఉన్నాయి. సాలూరు నియోజకవర్గంలో ధాన్యం దిగుబడి ఇక్కడే ఎక్కువగా వస్తుంది. శనివారం వరకు ఈ మండలంలో కొనుగోలు ప్రక్రియ ప్రారంభమే కాలేదు.
- మిల్లర్లు గ్యారెంటీలు సమర్పించని కారణంగానే ధాన్యం మిల్లులకు పంపించడం కుదరడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.
- ఇదే అదనుగా దళారులు రంగంలోకి దిగారు. కోస్తా ప్రాంతానికి ధాన్యం తరలించేందుకు వాహనాలు సిద్ధం చేశారు.

జిల్లాలో ఇలా..

ధాన్యం కొనుగోలు లక్ష్యం : 2.50 లక్షల మెట్రిక్ టన్నులు

ఇప్పటి వరకు కొనుగోలు : 13 వేల టన్నులు

రావాల్సిన బ్యాంకు గ్యారెంటీలు : రూ.200 కోట్లు

ఇప్పటి వరకు వచ్చినవి : రూ.50 కోట్లు

హామీలు పూర్తయ్యేదెప్పుడు?

రూ.200 కోట్లను బ్యాంకులకు హామీ చూపించాల్సిన మిల్లర్లు ఇప్పటి వరకు రూ.51 కోట్లు మాత్రమే చూపించగలిగారు. ప్రభుత్వం నుంచి మిల్లర్లకు రావాల్సిన బకాయిలు దాదాపు రూ.20 కోట్లు విడుదలైన తర్వాత మాత్రమే ఈస్థాయికి చేరింది. 104 మిల్లులు గ్యారెంటీలు సమర్పించినట్లు అధికారులు వెనకేసుకొస్తున్నా.. ఆన్‌లైన్లో మాత్రం చాలా మిల్లుల హామీ కనిపించడం లేదని చెబుతున్నారు.

అన్ని మిల్లులు సిద్ధంగా ఉన్నాయి

జిల్లావ్యాప్తంగా 104 మిల్లులు బ్యాంకు గ్యారెంటీలు ఇచ్చాయి. కొన్ని మిల్లుల వివరాలు ఆన్‌లైన్లో కనిపించడం లేదు. ఆదివారం నాటికి అన్నీ సర్దుకుంటాయి.
– శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల సంస్థ ప్రబంధకుడు

స్లాట్ పద్ధతిలో రిజిస్ట్రేషన్లు వేగవంతం

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: రిజిస్ట్రేషన్లు త్వరితగతిన పూర్తిచేసి, దస్తావేజులు అందించేలా ప్రణాళికతో పనిచేయాలని డీఐజీ, జిల్లా ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఎ.నాగలక్ష్మి సిబ్బందికి సూచించారు. శనివారం పార్వతీపురం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు దస్త్రాలు పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. స్లాట్ పద్ధతిలో సమయానికి రిజిస్ట్రేషన్లు జరిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. పార్వతీపురం, పాలకొండ, సాలూరు, కురుపాం కార్యాలయాల్లో దస్తావేజులు సక్రమంగా అందించేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. సబ్ రిజిస్ట్రార్ రవిచంద్ర, ఏవో ఉన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న డీఐజీ

మౌలిక వసతుల్లో మన్యం ఫస్ట్..

పార్వతీపురం, న్యూస్‌టుడే: జాతీయస్థాయిలో ఆకాంక్షిత జిల్లాలకు పనితీరు, ప్రగతి సూచీల ఆధారంగా నీతి ఆయోగ్ శనివారం ర్యాంకులను వెల్లడించింది. మౌలికసదుపాయాల కల్పన విభాగంలో జిల్లా ప్రథమస్థానంలో నిలిచిందని కలెక్టర్ ప్రభాకర రెడ్డి వెల్లడించారు. ప్రతి మూడు నెలలకు ఈ ప్రక్రియ చేపడుతున్నారన్నారు. అన్ని రంగాల్లో కలిపి జాతీయస్థాయిలో అయిదో ర్యాంకు సాధించిందన్నారు. విద్య, మౌలిక వసతులు, ఆరోగ్యం, పోషకాహారం, వ్యవసాయం, నీటివనరుల పురోగతి, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో గత త్రైమాసిక ప్రగతి సూచికల కంటే మెరుగైన స్థానాలను కైవసం చేసుకుందన్నారు.

సంస్కృతి గ్లోబల్ స్కూల్
P.S బోనంగి, పరవాడ మండలం, విశాఖపట్నం
ఆయాలు & లేడీ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను
మా స్కూల్, హాస్టల్ నందు నైట్ షిఫ్ట్‌లో పని చేయుటకు ఆయాలు మరియు హాస్టల్ నందు లేడీ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. (ఉచిత భోజన సదుపాయం కలదు) ఆసక్తి గలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
ఫోన్: 9542511213

కరి.. వదలవా మరి!

తుపాను హెచ్చరికలు ఒకవైపు.. గజరాజుల అలజడి మరోవైపు.. కోసిన వరి పంటను కాపాడుకునేందుకు రైతులు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు. శనివారం కొమరాడ మండలం కుమ్మరిగుంట ప్రాంతంలో ఏనుగులు సంచరించాయి. ఆ రోడ్డు మీదుగా సోమినాయుడువలస రైల్వే లైను దాటేందుకు ప్రయత్నించాయి. దీంతో రైల్వే యంత్రాంగానికి అటవీశాఖ అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వడంతో గుమడ రైల్వేస్టేషన్లో గూడ్స్ రైలును కొంతసమయం నిలిపివేశారు. ఏనుగులు అక్కడి నుంచి కదిలిన తర్వాత రైలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

– న్యూస్‌టుడే, కొమరాడ

కొమరాడ కుర్రాడు.. కండల ధీరుడు

- ఒలింపియా బాడీబిల్డింగ్‌లో స్వర్ణ పతకం

న్యూస్‌టుడే, కొమరాడ

ముంబయిలో ఈ నెల 23న జరిగిన ఒలింపియా బాడీబిల్డింగ్ పోటీల్లో ఓపెన్ కేటగిరిలో జిల్లా కొమరాడ గ్రామానికి చెందిన **నగుదాసరి రాంబాబు(రామ్)** విజేతగా నిలిచాడు. బంగారు పతకంతో పాటు ప్రో కార్డుకు అర్హత సాధించాడు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి విదేశాల్లో ప్రదర్శన ఇచ్చేందుకు అర్హతను పొందాడు.

రాంబాబు విద్యాభ్యాసం అంతా కొమరాడ ప్రభుత్వ పాఠశాలలోనే సాగింది. 2010లో పదోతరగతి ఉత్తీర్ణత సాధించాడు. పార్వతీపురంలోని ఓ ప్రైవేటు కళాశాలలో 2012లో ఇంటర్ పూర్తి చేశాడు. తర్వాత హైదరాబాద్ వెళ్లి డిగ్రీ, ఎంబీఏ పూర్తిచేశాడు. విశ్వవిద్యాలయంలో ఉండగా ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టాడు. చదువు ముగిసిన అనంతరం ఒక ఫిట్‌నెస్ కేంద్రంలో శిక్షకుడిగా స్థిరపడ్డాడు. తల్లిదండ్రులు కన్నయ్య, పార్వతి.. కొమరాడలో వ్యవసాయ పనులు చేస్తుండేవాళ్లు. 2013లో కుమారుడి వద్దకు వెళ్లిపోయారు.

విజేతగా బంగారు పతకం అందుకుని..

రోజుకు రెండు గంటల సాధన...

ఫిట్‌నెస్ కేంద్రంలో ఉన్నప్పుడు.. వచ్చే వాళ్లకు శిక్షణ ఇస్తూ నేనూ రెండు గంటలపాటు సాధన చేస్తుంటా. ఇక్కడకు ఎక్కువగా సెలబ్రిటీలు వస్తుంటారు. కండరాల బలం తగ్గకుండా పోషకాహారం తీసుకోవడంతో పాటు బరువు పెరగకుండా జాగ్రత్త పడుతుంటా. ఈ విజయం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. – ఎన్.రాంబాబు(రామ్)

జిల్లాను కాలుష్య రహితంగా తీర్చిదిద్దాలి

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాను కాలుష్య రహితంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ పి.కృష్ణయ్య కోరారు. శనివారం రాత్రి కలెక్టరు కార్యాలయంలో కలెక్టర్ ప్రభాకరరెడ్డి, జేసీ యశ్వంత్‌కుమార్ రెడ్డితో సమావేశం నిర్వహించారు. ఒకసారి మాత్రమే వాడే పాలిథిన్‌ను పూర్తిగా నిషేధించాలన్నారు. జిల్లాలో జట్టు సంస్థ పర్యావరణం మెరుగుపర్చేందుకు చేస్తున్న కృషిని అభినందించారు.

మాట్లాడుతున్న కాలుష్యనియంత్రణ మండలి ఛైర్మన్ కృష్ణయ్య

ఫలించాలి ప్రయోగం.. పొందాలి విజ్ఞానం

- సమీకృత కరికులంతో అటల్ ప్రయోగ శాలలు

న్యూస్‌టుడే, వీరఘట్టం

అటల్ టింకరింగ్ ప్రయోగశాలలను మరింత బలోపేతం చేసే దిశలో విద్యాశాఖ సన్నాహాలు చేసింది. సమీకృత కరికులంతో ఈ ల్యాబ్‌లను అనుసంధానం చేస్తున్నారు. విద్యార్థులు మరింత విజ్ఞానం పొందేలా కొత్త మాడ్యూల్‌ను ప్రవేశపెడుతున్నారు.



బృందంలో జిల్లా ఉపాధ్యాయుడు

మూడు రాష్ట్రాలకు చెందిన 15 మంది సైన్సు ఉపాధ్యాయులు ఈ మాడ్యూల్‌ను తయారు చేశారు. మన్యం జిల్లా సైన్సు అధికారి గిరడ లక్ష్మణరావు ఈ బృందంలో ఉన్నారు. జిల్లాలో 26 అటల్ టింకరింగ్ ప్రయోగశాలలు ఉన్నాయి. ఇవి ఆ పాఠశాలల విద్యార్థులకే ఉపయోగపడుతున్నాయి. కొత్త విధానం అమలైతే మాడ్యూల్‌లో సిలబస్‌ను అనుసరించి ఇతర పాఠశాలల విద్యార్థులను ప్రయోగశాలలకు తీసుకెళ్తారు. ఇష్టమైన ప్రయోగాలు చేయిస్తారు. శాస్త్రసాంకేతిక రంగాల్లో ఆసక్తి కనబరిచేలా చూస్తారు. దీనిలోని కంటెంట్ ఏఐఎం పోర్టల్‌కు అనుసంధానించారు. తద్వారా దేశవ్యాప్తంగా ఉన్న ల్యాబుల్లోని ప్రయోగాలు, కృత్యాలను రియల్ టైం మానిటరింగ్‌తో పర్యవేక్షించొచ్చు.

పరికరాల సాయంతో..

రోబోటిక్, డ్రోన్, 3డీ ప్రింటింగ్ టెక్నాలజీ సహాయంతో డీసీ మోటార్లు, ఎల్‌సీడీ డిస్‌ప్లేలు, పొటెన్షియో మీటర్లు, బ్రెడ్ బోర్డులు, పీజో ఎలక్ట్రికల్ ప్లేట్లు, ఐఆర్ సెన్సార్లు వంటి పరికరాలు ఉపయోగించి ప్రయోగాలు చేయాలి. వాటిని అందుబాటులో ఉంచనున్నారు.

కార్యశాలలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్న లక్ష్మణరావు

విద్యార్థులకు ఆసక్తి .. కొత్త మాడ్యూల్‌తో విద్యార్థుల్లో ప్రయోగాలు చేయాలనే తపన కలుగుతుంది. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం ఉంది.
– గిరడ లక్ష్మణరావు, జిల్లా సైన్స్ అధికారి

(c) eenadu

ఏకాగ్రతతో విధులు నిర్వహించాలి

జోనల్ వర్క్‌షాపును పరిశీలిస్తున్న ఎంపీ కలిశెట్టి తదితరులు

అయ్యన్నపేట, న్యూస్‌టుడే: వైద్యుల చేతిలో ఒక ప్రాణముంటే.. చోదకుల చేతిలో వందల మంది ప్రాణాలుంటాయని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. బస్సులు నడిపేటప్పుడు ఏకాగ్రతతో ఉండాలని కోరారు. శనివారం విజయనగరంలోని ఆర్టీసీ జోనల్ శిక్షణ కళాశాలను సందర్శించారు. అద్దె బస్సులు, ఆన్‌కాల్ చోదకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రోడ్డు నిబంధనలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే ధ్యేయంగా ముందుకెళ్లాలన్నారు. అనంతరం విజయనగరం జోన్ పరిధిలో విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసిన వంద మంది సిబ్బందిని సత్కరించారు. జోనల్ ఈడీ కేఎస్. బ్రహ్మానందరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ సుధాబిందు, జిల్లా ప్రజారవాణాధికారిణి వరలక్ష్మి, ఎంవీఐ రవిశంకర్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

సంక్షేమ పథకాలను రైతులకు వివరిస్తున్న మంత్రి శ్రీనివాస్

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గంట్యాడ మండలం రావివలస గ్రామంలో శనివారం నిర్వహించిన అన్నదాతా సుఖీభవ, రైతన్నా మీకోసం కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. ఆధునిక వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ అన్నదాతల ఆదాయాన్ని పెంచేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చర్యలు చేపట్టారన్నారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించేలా ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతున్నామన్నారు. బిందుసేద్యం పరికరాలపై 100 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ గోపాలరాజు, తెదేపా మండలాధ్యక్షుడు భాస్కరరావు, తహసీల్దారు నీలకంఠేశ్వర రెడ్డి, ఎంపీడీవో రమణమూర్తి, ఏడీఏ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

భాషా ఉద్యమాలకు ఉత్తరాంధ్ర ఊపిరి

నెల్లిమర్ల, విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: భాషా ఉద్యమాలకు ఉత్తరాంధ్ర ఊపిరిగా నిలుస్తోందని రాష్ట్ర సాహితీ స్రవంతి గౌరవాధ్యక్షుడు తెలకపల్లి రవి అన్నారు. శనివారం నెల్లిమర్లలోని డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్త్రీల పక్షాన నిలిచిన వారిగా గురజాడ చరిత్రకెక్కారన్నారు. ప్రముఖ న్యాయవాది ఎస్ఎస్ఎస్ఎస్. రాజు, ప్రిన్సిపల్ కె. రేఖ తదితరులు పాల్గొన్నారు. ● విజయనగరంలోని గురజాడ స్వగృహాన్ని రవి సందర్శించారు. గురజాడ సాంస్కృతిక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండు చేశారు. అన్ని రాష్ట్రాల్లో సాహిత్య, సాంస్కృతిక రంగాలను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. మహాకవి గురజాడకు తగిన గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. సాహితీ స్రవంతి ప్రతినిధులు దివాకర్, జేవీవీ నాయకులు ఎం.వి.ఎన్. వెంకటరావు, రాజగోపాల్, గురజాడ వారసులు పాల్గొన్నారు.

తెలకపల్లి రవిని సన్మానిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ రేఖ, అధ్యాపక బృందం

విజినిగిరి యోగా పాఠశాల విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులతో హెచ్ఎం సీతారామయ్య, డైరెక్టర్ రవీంద్రనాథ్

జామి, న్యూస్‌టుడే: జామి మండలం విజినిగిరి రామాస్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ విద్యార్థులు ఈనెల 23, 24వ తేదీల్లో బాపట్లలో నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో సత్తా చాటారు. కె. లోకేశ్, ఈ. దివినేష్ ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు సీతారామయ్య తెలిపారు. వీరితో పాటు, కోచ్ సన్యాసిరావును పాఠశాల అధ్యక్షుడు డాక్టర్ ఆర్. వెంకటేశ్వరరావు, డైరెక్టర్ పి. రవీంద్రనాథ్ శనివారం అభినందించారు.

‘విధులకు రారు.. నిధులు దారి మళ్లిస్తారు’

అధికారులతో మాట్లాడుతున్న సుబ్రహ్మణ్యం

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి మండలం కోనూరు పీహెచ్‌సీ వైద్యాధికారి వెంకట రమణమ్మ విధులకు హాజరవకుండా, ఆసుపత్రి నిధులు దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు అభియోగాలు రావడంతో శనివారం వైద్యారోగ్య శాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి సుబ్రహ్మణ్యం విచారణ చేపట్టారు. ఇటీవల కోనూరు మాజీ సర్పంచి వి. రమణమూర్తి, రమణ, రాము ఎమ్మెల్యే కళావెంకటరావుకు ప్రజాదర్బార్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ ఆదేశాలతో శనివారం ఆసుపత్రిని తనిఖీ చేశారు. విధులకు రాకుండా పీహెచ్‌సీ అభివృద్ధి నిధులను సొంతానికి వాడుకుని బోగస్ బిల్లులు పెడుతున్నట్లు ఫిర్యాదుదారులు ఆయనకు తెలిపారు. వైద్య సేవలు కూడా సరిగా అందించడం లేదని, గర్భిణులకు ప్రసవాలు చేయడానికి చర్యలు తీసుకోవడం లేదన్నారు. పని తీరుపై కలెక్టర్ హెచ్చరించినా ఫలితం లేదన్నారు. తాటిపూడి కేంద్రంగా పనిచేస్తున్న ఎంఎల్‌హెచ్‌పీ కూడా సక్రమంగా రావడం లేదని గొలగాం సర్పంచి అప్పలరాజు అన్నారు. లిఖిత పూర్వకంగా రాసి సంతకాలు చేసి విచారణాధికారికి అందించారు. సమగ్ర దర్యాప్తు చేసి నివేదికను డీఎంహెచ్‌వోకు అందిస్తామని సుబ్రహ్మణ్యం వెల్లడించారు.

నగదు ఆశ చూపి పుస్తెలతాడు దోచేశారు

సాలూరు, న్యూస్‌టుడే: డబ్బు ఆశ చూపి ఓ వృద్ధురాలి బంగారు పుస్తెలతాడును ముగ్గురు దుండగులు పట్టుకుపోయిన ఘటన సాలూరు పట్టణంలో శనివారం చోటుచేసుకుంది. రామభద్రపురం మండలం మిర్తివలస గ్రామానికి చెందిన వృద్ధురాలు తాత్రాజు గౌరమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఆటోలో సాలూరుకు వచ్చారు. దండిగాం రోడ్డులోని ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య సేవల అనంతరం పెదమార్కెట్‌లో సరకులు కొనుక్కునేందుకు వెళ్లారు. మార్గమధ్యలో ముగ్గురు వ్యక్తులు ఆమెను వెంబడించారు. ఆమె బంధువులకు ఆరోగ్యం బాగా లేదని చెప్పి.. ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపం వరకు తీసుకెళ్లారు. చిత్తు పేపర్ల కట్టపై రూ.500 నోటును చూపించారు. డబ్బంతా ఉంచమని ఇచ్చారు. కొద్దిసేపటి తరువాత.. చూసి ఇస్తామని చెప్పి ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడు అడిగారు. వారి నగదు తన దగ్గర ఉందన్న నమ్మకంతో ఆభరణాన్ని ఇచ్చింది. క్షణాల్లో ముగ్గురూ పరారయ్యారు. మోసపోయానని గ్రహించిన బాధితురాలు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి గోడు వినిపించింది. ఈ ఘటనపై కేసు నమోదు కాలేదు.

వృద్ధురాలి ఆత్మహత్య

వంగర, న్యూస్‌టుడే: గడ్డి మందు తాగి ఓ వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న ఘటన వంగర మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. నీలయ్యవలసకు చెందిన సి. హెచ్. విజయమ్మ(60) వ్యవసాయ కూలి. కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది శనివారం గడ్డి మందు తాగింది. కుటుంబ సభ్యులు 108 వాహనంలో రాజాం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో శ్రీకాకుళం రిమ్స్‌కు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమెకు భర్త నారాయణస్వామి, కుమారుడు ఉన్నారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

వర్షమొస్తే.. వెనకాడొద్దు

అప్రమత్తతతో పంటలకు రక్ష

న్యూస్‌టుడే, విజయనగరం వ్యవసాయ విభాగం

తుపాన్లు, వర్షాల నేపథ్యంలో ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే వరకు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటీవల కన్నీళ్లు తెప్పించిన మొంథా ప్రభావాన్ని మరవకముందే దిత్వా దూసుకొస్తోంది. ఉత్తరాంధ్రకు అంత తీవ్రత లేకపోయినా, సాధారణ వర్షాలున్న నేపథ్యంలో పంటలను కాపాడుకోవాలని ఏరువాక కేంద్రం సమన్వయకర్త కెల్ల లక్ష్మణ్, సస్యపోషణ ప్రధాన శాస్త్రవేత్త ఎం.ఎం.వి. శ్రీనివాసరావు సూచిస్తున్నారు. శనివారం ‘న్యూస్‌టుడే’కు పలు విషయాలను వెల్లడించారు.

పిచికారీ ఇలా..

గజపతినగరం, తెర్లాం, రామభద్రపురం, బొబ్బిలి మండలాల్లో 7,554 ఎకరాల మేర పత్తి సాగైంది. ఈ ఏడాది 6,375 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా. ఇప్పటి వరకు 1147 క్వింటాళ్ల మేర అమ్మకాలు జరిగాయి. రెండో తీత సాగుతోంది. విచ్చుకోకుండా ఉన్న కాయలు పాడవకుండా.. వర్షాలు తగ్గిన వెంటనే లీటరు నీటిలో 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను కలిపి మొక్క మొదళ్ల నుంచి చిగుర్ల వరకు తడిచేలా పిచికారీ చేయాలి.

రామభద్రపురంలో క్యాబేజీ సాగు

మిగిలిన వాటిల్లో..

● మొక్కజొన్న పొలాల్లో నీరు లేకుండా చూసుకోవాలి. ● నెలివాడ, కొండవెలగాడ, జామి, రామభద్రపురం, కుమ్మరిగుంట, పోరాం, జక్కువ, జయతి గ్రామాల్లో బెండ, క్యాబేజీ, వంగ, పొడవు చిక్కుడు, ఆనప, బీర, కాకర, ఆకుకూరల సాగు ఎక్కువ. నీరు నిల్వ ఉంటే ఇందులో కొన్నిరకాలు పాడవుతాయి. ముందుగానే అప్రమత్తం కావాలి. కుళ్లు తెగులు ఆశిస్తే లీటరు నీటిలో మూడు గ్రాముల బ్లైటాక్స్ కలిపి చల్లాలి. క్యాబేజీ పంటను కాపాడుకునేందుకు లీటరు నీటిలో గ్రాము అజాక్షిస్ట్రోబిన్‌ను కలిపి పిచికారీ చేయాలి.

కోతల వాయిదా..

జిల్లాలో ఇంకా వరి కోతలు జరుగుతున్నాయి. ఈ ఏడాది 3.07 లక్షల ఎకరాల్లో సాగైంది. 1.86 లక్షల ఎకరాల మేర పంట చేతికందింది. ఈమేరకు 7.36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాధికారులు అంచనా వేస్తున్నారు. ఇంకా కోస్తున్నవారు వాయిదా వేసుకోవాలి. పొలాల్లో నీరు లేకుండా చూసుకోవాలి. సాంబా మసూరి, శ్రీధృతి వంటి రకాలు తడిస్తే మొలకలు వచ్చే ముప్పుంది. ఆ పరిస్థితి ఏర్పడితే 5 శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారీ చేయాలి. ధాన్యం ముక్కిపోకుండా, రంగు మారకుండా ఉండేందుకు కుప్పల మధ్యలో గడ్డ ఉప్పు వేయాలి. నూర్పులు పూర్తయితే టార్పాలిన్లు కప్పాలి.

హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలసలో ప్రభుత్వ భూములు ఆక్రమించుకోకుండా రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. తహసీల్దారు సునీత, ఆర్ఐ షణ్ముఖరావు, సంబంధిత వీఆర్‌వోలను క్షేత్రస్థాయి పరిశీలనకు పంపుతున్నారు. కొత్తవలసలోని సర్వే నంబరు 170లో రస్తా పోరంబోకు స్థలంలో పునాది తొలగించి వీఆర్‌వో రాధాకృష్ణ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. సర్వే నంబరు 164/2లో రెండు సెంట్ల భూమిలో మరో బోర్డు పెట్టారు. ప్రభుత్వ దస్త్రాల్లో గయాలుగా నమోదైన సర్వే నంబరు 156/2 సుమారు 4.66 భూమిపై డీపట్టా ఉందని చెబుతూ కొందరు ఫెన్సింగ్, పునాదులు వేసినట్లు పరిశీలనలో గుర్తించారు.

మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రభాకరరెడ్డి, ఎస్పీ మాధవరెడ్డి తదితరులు

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రభాకరరెడ్డి ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మత్తు పదార్థాల నియంత్రణపై జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఎస్పీ మాధవరెడ్డి, సబ్ కలెక్టర్ వైశాలి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రతి పది ఇళ్లకు ఒక వాలంటీరుకు బాధ్యత అప్పగించి, అవగాహన కల్పించాలన్నారు. ఈ క్రతువులో విద్యార్థులను భాగస్వామ్యం చేసి, అధ్యాపకులు దిశానిర్దేశం చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు బాధ్యతలు పంచుకోవాలన్నారు. చిత్తశుద్ధితో కార్యక్రమం అమలు చేయాలన్నారు. ● రహదారి భద్రతపై జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణాల్లో రద్దీగా ఉన్న ప్రాంతాల్లో దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

చాపకింద నీరులా స్క్రబ్ టైఫస్

ఉభయ జిల్లాల్లో 65 పాజిటివ్ కేసులు

ఈనాడు, పార్వతీపురం మన్యం

ఉమ్మడి జిల్లా ప్రజలను స్క్రబ్ టైఫస్ వణికిస్తోంది. విజయనగరంలోని మహారాజా ఆసుపత్రి, పార్వతీపురం జిల్లా ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసిన ప్రయోగశాలల్లో అనుమానిత వ్యక్తుల నమూనాలు పరీక్షిస్తున్నారు. ఈ ఏడాది జనవరి ఒకటి నుంచి నవంబరు 17 వరకు మన్యంలో 27 నమూనాలు పరీక్షించగా.. 6 పాజిటివ్ కేసులు.. విజయనగరంలో 487 నమూనాలు పరీక్షించగా 59 పాజిటివ్ కేసులు బయటపడ్డాయి. ఇటీవల ఉభయ జిల్లాల్లో ఈ వ్యాధి లక్షణాలతో బాధపడుతున్న వారు పదుల సంఖ్యలో ఉంటున్నారు. తొలుత సాధారణ జ్వరంగా భావించి అందుబాటులో ఉన్న వైద్యులను సంప్రదిస్తున్నారు. వారిచ్చిన మందులతో జ్వరం తగ్గిందని భావిస్తున్నారు. జ్వరం తగ్గినా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిపడి మళ్లీ ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. తాజాగా మెట్టపల్లి ప్రాంతానికి చెందిన ఓ మహిళ వ్యాధి లక్షణాలతో మరణించడం కలకలం రేపింది.

స్వచ్ఛత పాటిస్తేనే మనుగడ

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పట్టణాలు, పల్లెల్లో స్వచ్ఛత పాటిస్తేనే జనజీవనానికి మనుగడ ఉంటుందని కలెక్టర్ ప్రభాకరరెడ్డి అన్నారు. స్వచ్ఛ పార్వతీపురంలో భాగంగా శనివారం పట్టణంలో ‘మన వీధి- మన బాధ్యత’ కార్యక్రమం నిర్వహించారు. ఆయన పాల్గొని మాట్లాడారు. చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలన్నారు. జిల్లాలో ప్లాస్టిక్ నిషేధంపై దృష్టిసారించాలన్నారు. ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సబ్ కలెక్టర్ వైశాలి, డీఆర్‌వో హేమలత, పుర కమిషనర్ కె. కిషోర్‌కుమార్ పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	130	230	240

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

2022 September Model 02 Nos. Scorpios, 02 Nos. Tata Electric Cars & 10 Nos. Bolero Neos for Sale. M: 9293107575, 7386109141.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా Pioneer's కెఫిన్ లేని ఖర్జూరా గింజల కాఫీ, ఇన్‌స్టెంట్ ఎనర్జీ ఖర్జూరా పౌడర్ ప్రోడక్ట్స్ లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారీగా అన్ని జిల్లాలలోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 9121657059, 9347727294

BUSINESS OFFER

స్త్రీ/పు చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్స్‌డ్ ప్రాఫిట్ పొందండి! ✆ 7013203996/ 7013544075.

EDUCATION

Sri Geethika Study Circle, Parvathipuram. Mob: 9948171530 24/7 Hours Free Wi-fi. New Admission Open.

HOME TUITIONS

Wanted Home Tuition Teachers for Olympiad Classes sub: Maths & Science. Time: 6.30 to 7.30 AM & 5 to 6 PM ✆ 7032989656.

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్: 7331161999/ 9851595951

FOOD

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు NH16 రోడ్‌ను ఆనుకొని ఉన్న క్షత్రియ రెస్టారెంట్, లాడ్జి అమ్మకమునకు కలదు. ✆ 9603632275, 7989365568.

HEALTH & CARE

NEURO

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్

మెదడు, నరములు & వెన్నెముక వ్యాధి నిపుణులు

Dr.Nirmala Vangapandu M.D (Gen.Med) DM (Neuro) JIPMER Specialist in Brain & Nerve Problems & General Physician

ఆదివారం మినహా ప్రతిరోజు ఉ 9 గం. నుండి సా. 6 గం. వరకు

R.T.C.కాంప్లెక్స్ ఎదురుగా, INOX మల్టీప్లెక్స్ వెనుక వైపు, VZM

FOR APPOINTMENT : 63054 71147

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు 9399955545.

FLAT FOR SALE

2BHK Flats (1300sft) for sale at 100ft ring road, Surya Nagar, beside Bashyam school, VZM. Con: 9849516146, 9908835262.

2BHK 970Sft 2nd floor N/F corner flat 2 balconies prime location parking Palnagar Jn., VZM. ✆9425549220 / 8333923264.

Tallavalasa Near Tirumala School Close to Highway 950 Sft South Facing New Flats for sale. ✆ 7569397533.

ఫ్లాట్ అమ్మకం

తగరపువలస, సంగివలస, ఎన్‌హెచ్-5, అనిట్స్ కాలేజ్ దగ్గరలో "సుదులాస్ కుటీర్" మొదటి అంతస్తు నందు 1000 చ॥అ॥లతో గల ఫ్లాట్ నెం.101 యొక్క రిజర్వు ధర రూ.19,65,000/- గా నిర్ణయించి వేలము నందు అమ్మబడును.

98496 36969

విజయనగరం శ్రీనివాసనగర్ రింగ్ రోడ్డు దగ్గర్లో 2BHK 1160 Sft. కార్ పార్కింగ్‌తో 52 లక్షలు మాత్రమే. అర్జంట్ సేల్. Ct.: 8249601154.

3BHK G2 1st ఫ్లోర్ E/F 1380 Sft భాగ్యలక్ష్మి ఎన్‌క్లేవ్, ఈజీబై వెనుక రింగ్ రోడ్, విజయనగరం. for Sale. ✆ 9182650432.

విజయనగరం సూర్య హాస్పటల్ సింహాద్రినగర్ దగ్గర MNR రెసిడెన్సీలో కార్‌పార్కింగ్‌తో 1000 Sft, 2BHK ఫ్లాట్ అమ్మకం. ✆ 8248738470.

ధర్మపురి 80 అడుగుల రోడ్డుకు అతి దగ్గరలో 1000 sft 2BHK E/F Flat అతి తక్కువ ధరలో అమ్మకానికి కలదు. ✆ 7995588192

PREMIUM FLATS FOR SALE



WWW.SATYABUILDERS.COM
Site Address: CTO OFFICE LANE, NEAR RTC COMPLEX, VIZIANAGARAM
9346445777
9959812354

HOUSE FOR SALE

House Sale/Rent 2bh NW Face 222sy vuda Appr plots sale 267sy SW&NW face VT Agraharam. ✆ 8897096792

Mini Three Rooms Quarters at Garividi Near Foot Ball Ground, Vizianagaram Dist. Cont.: ✆ 9490940296.

LAND FOR SALE

విజయనగరం జిల్లా జామి మండలం జి.సింగవరం గ్రామంలో 1.39 ఎకరాలు సపోటా తోట, ఒక్క సెంటు: 3,00,000/- అమ్మకానికి కలదు. సంప్ర॥ 9063890162, 8106234196.

PLOT FOR SALE

VMRDA with Swimming pool, Resort, Rain Dance, Box Cricket Nr to Collector Office, VZM. 80% Bank Loan C: 9154920207.

CMR Layout 267 Sq. yards for sale. South facing near to Vizag Road, VZM. C: 8497961518, 8639817088.

200 చ॥గ॥ S/F "శ్రీకృష్ణ నగర్ లే-అవుట్" JNTU జంక్షన్, VZM. 267 చ.గ. N/F "భాస్కర్ నగర్" తాటిగూడ గ్రామం, గరివిడి అమ్మబడును. ✆ 8802889988, 9542031332.

233 చ॥గ॥లు, N/F స్థలం అమ్మకం. ఆకాశపు ఎంక్లేవ్ ప్లాట్ నెం.11, Sitam కాలేజ్ Opp. గాజులరేగా VZM. 9949478595, 9440501951

విజయనగరం జిల్లా మం॥ RTC కాంప్లెక్స్ / రైల్వే స్టేషన్ / R&B గెస్ట్ హౌస్‌కి 2.5KMలో దుప్పాడ విలేజ్‌ని ఆనుకొని పంచాయతీ & ఉడా ప్లాట్స్ కలవు. చెల్లూరు to గొట్లాం హైవేకు ఆనుకొని VMRDA VUDA ప్లాట్లు కలవు. ✆ 7993194136.

విజయనగరం KLపురంలో 267చ.గ. రెడీటూ కన్‌స్ట్రక్షన్ ప్లాట్ బొబ్బిలి 200 చ.గ., భోగాపురం ఎయిర్‌పోర్ట్ 200 చ.గ.ప్లాట్ సేల్‌కి కలదు. ✆ 9948888530.

Chipurapalli From Main Road 3KM Nr. Manasadevi Temple 30 Acers VUDA Layout Nr. by R.S. & Bus Stop. Govt Offices. 9912474621

400Sq.Yds(200+200) (E/N/S 33ft Roads) 100 Mts to VZM Outer Highway S.Appala Naidu Layout near Ramavaram Flyover ✆: 9912975555.

442 Sq.y Survey No. 59/7 Lakshmipuram 5 Feet Approch Road (30 Feet) from main Road 30% Less then Market Price. 9019639063.

PLOT FOR SALE
భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర్లో మరియు తర్లువాడ గూగుల్ డేటా సెంటర్ దగ్గర ప్లాట్లు అమ్మకంనకు కలవు.
Cell: 98668 20859

విశాఖలో భోగాపురం ఎయిర్‌పోర్ట్&ఆనందపురం Google చుట్టుప్రక్కల ఇళ్ళ స్థలాలు బ్యాంక్‌లోన్‌తో కలవు. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600, 9246678028.

భోగాపురం పోలిపల్లి హైవే ఫేసింగ్ రెవిడి తగరపువలస VMRDA పంచాయతీ లేఅవుట్‌లో ప్లాట్లు అమ్మకానికి కలవు. ✆ 97015 98389.

KVR Estates శక్తిదార్ ఫేజ్-1లో రోడ్డు పోటు ప్లాట్ ఫర్ సేల్ 238 గజాలు గవర్నమెంటు రేటు గజం 8000కే అమ్మకం ✆ 9493707594.

విజయనగరం దగ్గరలో (చెల్లూరు- రాయపూర్) హైవే ఫేసింగ్ VMRDA వెంచర్‌లో రెడీగా ఇల్లు కట్టుకొనుటకు గజం 15వేలు & 167, 183, 200, 300 గజాలు కలవు. ✆9391276529

పూసపాటిరేగ హైవే 0.5 km దూరంలో VUDA LP- 10 ప్లాట్స్ 200గ., 240గ. 267గ. అమ్మకానికి కలవు. గజం రేట్ 10,000 ఫైనల్. ✆ 7396818349, 9963064220

VZM టౌన్ లిమిట్‌లో ప్రాపర్టీలు అమ్మకం, క్లియర్ టైటిల్ ఉడా, పంచాయతీ లే-అవుట్స్, ప్లాట్లు, ఇల్లులు, అపార్ట్‌మెంట్స్, గ్రూప్‌హౌస్. బ్యాంక్‌లోన్ కలదు. ✆ 7799551096.

COMMERCIAL PLOT FOR SALE BHOGAPURAM
NATIONAL HIGHWAY FACING
Commercial property for sale 1245 Sq.yds, East : National highway, North: 60ft Road,
✆9246669578

COMMERCIAL SPACE FOR SALE

Bheemili Seaview (N) 1700 SFt. with Luxury Interiors & Running Business Monthly 1-2, 1-4L Profit @ 1.2 Cr. ✆ 7093354756.

SHOP FOR SALE

విజయనగరం వెంకటేశ్వర షాపింగ్ మాల్ బిల్డింగ్ 4వ ఫ్లోర్ లో 3 షాపులు 1060 sft అమ్మకానికి కలవు, మెయిన్ రోడ్ బాలాజీ కాంప్లెక్స్ ప్రక్కన. ✆ 7396818349, 9963064220

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

WANTED

WANTED LANDS
Purchase/ Development
VISAKHAPATNAM VIZIANAGARAM ANAKAPALLI Dists
Interested & Genuine Parties Pl. Call
9885579475
mail:apratla@gmail.com

TO LET

Rent for Flat, 1325 sft in first floor with car parking at Satya Green Towers, near RTC complex Vizianagaram. ✆ 8978788899

పాలకొండలో వీరఘట్టం రోడ్, చెక్‌పోస్ట్ సెంటర్ నందు గల షాపు, ఇల్లు అద్దెకు ఇవ్వబడును. ✆ 9912503339.

COMMERCIAL

విజయనగరం శ్రీనివాసనగర్ రింగ్‌రోడ్ దగ్గర్లో 750 Sft గ్రౌండ్‌ఫ్లోర్ షాప్/ గొడౌన్‌కు అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి. 8247572145.

JOBS

Wanted Data Entry Operators in English & Telugu Experience MS-Word & MS Excel & Pagemaker. Ph.: 9963034029.

బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్, బ్రాంచి మేనేజర్స్, కలెక్షన్ మేనేజర్స్, టీమ్‌లీడర్స్, టెలికాలర్స్ M/F వ॥ 25 సం॥లోపు. Qlf.: 10th to డిగ్రీ జీ॥ 15K to 45K. 9133309074

వైజాగ్, VZM, SKLM జిల్లాల్లో ఔట్‌సోర్సింగ్ & కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేయుటకు MRI, X-Ray, CT, ల్యాబ్‌టెక్నీషియన్స్, స్టాఫ్‌నర్స్, ANM, GNM 2 to 4 Yrs (Exp.) సూపర్‌వైజర్స్, కమర్షియల్ & క్లర్క్స్, Jr. & రికార్డ్ అసిస్టెంట్స్, DFO's, PO's, అటెండర్స్, GTF, ట్రైనీ Engg. 10th, ఇంటర్, ITI, ఆల్‌డిప్లొమా & బిటెక్, ఎనీడిగ్రీ, MBA, MCA జీ:19to50K Age:18 to 42 ఇంటర్వ్యూ: 1,2,3 10to4PM ✆7036613444.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

Wanted PROs & Telecallers (Reputed College, Vizag) PROs Required: Vijayanagaram (Local/ Non-Local) All Areas & Gajuwaka (Vizag) Telecallers Required: Visakhapatnam- Local. Work Location: NAD, Gajuwaka Salary: Negotiable. Contact: 9640205759, 8328684222 For Telecallers: 8886465396/ 7702222927.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. 95025 01122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 96769 01122.

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs.20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషంట్స్, పిల్లలను చుసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ:18K ✆96402 58899, 96404 68899

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజిలో అడ్మిషన్స్ కొరకు PRO's (Male/Female) కావలెను. సంప్ర: ✆: 8465005959.

అనకాపల్లిలో పనిచేయుటకు డ్రైవర్ & ఇంట్లో ఉండి ఇంటిపని, వంటపని చేయుటకు పనిమనిషి కావలెను. ఫ్యామిలీకి ప్రాధాన్యత. వసతి కలదు. ✆9885070353.

ప్రముఖ ఫార్మా కంపెనీలో పనిచేయుటకు 3 సం॥లు ఫార్మా అనుభవం గల ఫిట్టర్స్, యుటిలిటీ ఆపరేటర్స్ కావలెను. సంప్రదించండి. ✆ 8143119966.

VZMలో ప్రముఖ Pvt టెలికాలింగ్ సంస్థలో పనిచేయుటకు ఫిమేల్స్ కావలెను. Q: ఇంటర్ & ఆపై జీతం:10,000 + ఇన్సెంటివ్ ఇవ్వబడును. ✆ 7288933352.

విజయనగరం సమీపంలో గల ఆటోమొబైల్ అనుబంధ సంస్థలో పనిచేయుటకు విజయనగరం టౌన్ పరిసర ప్రాంతాలవారు సంప్ర : 9502266999.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మండలంలో పనిచేయుటకు ఫ్రిడ్జ్, వాషింగ్ మెషిన్, టీవీ & ఇతర హోమ్ అప్లయెన్సెస్ ప్రొడక్ట్స్ లో సేల్స్ & సర్వీస్ అనుభవం గలవారు కావలెను, కనీసం 10 సం అనుభవము గలవారు మాత్రమే apply చేయండి. Garuda Mart India Pvt Ltd ✆ 9364099698, 9353400245.

బొర్రా కేవ్స్ రైల్వే కాంట్రాక్టర్ వద్ద పనిచేయుటకు గ్రాడ్యుయేట్ Civil Engineer కావలెను. ఆకర్షణీయమైన జీతం C: 9849349996.

రామకృష్ణ బిల్డర్స్, Hyd, Vja న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల స్టాఫ్ కావలెను. భోజనం వసతి, మంచి జీతం. ✆ 94918 21122, 94916 51122.

విజయనగరం ఆఫీస్‌లో పనిచేయుటకు టెన్త్/ డిగ్రీ అర్హత గల ఇద్దరు మహిళలు కావలెను. పార్ట్/ ఫుల్ టైం చేసుకోవచ్చు. ✆ 9010311019.

విజయనగరంలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా 3 వెంచర్లు మార్కెటింగ్ చేయుటకు ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు అనుభవం ఉన్న మార్కెటింగ్ లీడర్లు, యువతీ యువకులు, టెలికాలర్లు, కార్ డ్రైవర్, అకౌంటెంట్ కావలెను. ✆ 8688796746.

JOBS @ N SOLUTIONS
1) Marketing Manager-5 Degree / MBA
2) Accountant- 2 B.Com with Tally must
Job location- Vizianagaram
Send Resume to 7993836424

FACULTY/ TEACHERS

A Private School is seeking applications from Qual., & Exp., candidates for the positions of Teacher and H.M ✆ 9391446385

Wanted Lecturers to teach B.com, M.Com Students on part-time basis: 9640054074. Experience compulsory.

DRIVERS

కాంపర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ॥ 25K/- కంపెనీలో హెల్పర్స్ జీ॥ 15K/- కా॥. RK ఎంటర్‌ప్రైజెస్. 9666500009/ 9666300009

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315/- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	- 8008566244
పాలకొండ	- 8008574299
సాలూరు	- 8008786820
కురుపాం	- 9849044696

? పెదబోగిల జగనన్న కాలనీ ప్రవేశ మార్గంలో కాలువపై కల్వర్టు లేదు. - **అప్పారావు** ★ చర్యలు తీసుకుంటాం. - **ప్రసాద్, ఎంపీడీవో** – న్యూస్‌టుడే, సీతానగరం

? బాలగుడబ, వీరభద్రాపురం దారిలో మల విసర్జన చేస్తున్నారు. - **రాజయ్య** ★ కార్యదర్శిని అప్రమత్తం చేస్తాం. - **పాపారావు, డిప్యూటీ ఎంపీడీవో** – పార్వతీపురం గ్రామీణం

? పాలకొండ ప్రభుత్వాసుపత్రి దారిలో సాగునీరు ప్రవహిస్తోంది. ఇబ్బంది పడుతున్నాం. - **ఎస్‌వీ ప్రసాదరావు, విశ్రాంత ఉపాధ్యాయుడు** ★ చర్యలు తీసుకుంటాం. **-రత్నరాజ్, కమిషనర్** – పాలకొండ గ్రామీణం

పనికిరాని మొక్కల తొలగింపు

పాచిపెంట: పాచిపెంట బైపాస్ రోడ్డులో నియంత్రిక వద్ద పనికిరాని మొక్కలు పెరిగి, ప్రమాదకరంగా మారింది. దీనిపై శనివారం వార్త ప్రచురితమవడంతో అధికారులు స్పందించారు. మొక్కలు తొలగింపజేశారు.

కాలువ నిర్మించారు

స్పందనకు వందనం

గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మీపురంలో ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి గ్రంథాలయానికి వెళ్లే దారి పక్కన కాలువ లేకపోవడంతో మురుగు పోయే మార్గం లేకుండాపోయింది. దీనిపై వార్త ప్రచురించడంతో కాలువ నిర్మాణం చేపట్టారు.

మట్టిని చదును చేశారు

సీతానగరం: సీతానగరంలోని కమలాతోటలో కాలువల నిర్మాణానికి తవ్విన మట్టిని మధ్యలో వదిలేశారు. దీనిపై వార్త ప్రచురితమవడంతో అధికారులు స్పందించారు. ఈవో సురేష్ సిబ్బందితో మట్టిని చదును చేయించారు.

వాగ్ధాటి.. మేమే మేటి

పార్వతీపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో "ప్రతిభా పాటవ పోటీలు" జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. "విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం" అనే అంశంపై జరిగిన ఉపన్యాస పోటీల్లో ప్రతిభ చూపారు. బి.తేజశ్విని (9వ తరగతి), ఎం.వరుణ్ (9వ తరగతి), ఎ.శ్యామల (7వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు హెచ్‌ఎం వి.వరప్రసాద్, ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం

ప్రసంగం.. బహుమతులు సొంతం

సాలూరు పట్టణంలోని నారాయణ హైస్కూల్‌లో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో "ప్రతిభా పాటవ పోటీలు" జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. "విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం అనే అంశంపై ఉపన్యసించారు. కె.వైష్ణవి (7వ తరగతి), ఎం.హారిక (9వ తరగతి), బి.ఊర్మిళ (9వ తగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ప్రిన్సిపల్ శివకుమార్, ఉపాధ్యాయులు విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. – న్యూస్‌టుడే, సాలూరు

చిట్టి బుర్రలు.. పదునైన ఆలోచనలు

న్యూస్‌టుడే– పార్వతీపురం పట్టణం, పురపాలక

సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో శనివారం జిల్లాస్థాయి వృత్తి విద్యా నైపుణ్య పోటీలు జరిగాయి. జిల్లాలోని పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొని సత్తాచాటారు. సాంకేతికత, ఎలక్ట్రానిక్స్, ఐటీ, బ్యూటీ, వెల్‌నెస్, ఎలక్ట్రికల్, ఆటోమోటివ్, ఫుడ్ ప్రాసెసింగ్, వ్యవసాయం తదితర అంశాలపై ప్రాజెక్టులను ప్రదర్శించారు. సమాజంలో ఎదురవుతున్న కొన్ని సమస్యలకు సాంకేతికతతో పరిష్కారం చూపారు. అధికారుల ప్రశంసలు అందుకున్నారు.

ప్రాజెక్ట్: ❖ విద్యార్థి: ➾ పాఠశాల: ◆ అంశం: ✪

❖ కృత్రిమ మేధతో విద్యుత్తు ఆదా ➾ వేణు ◆ పాచిపెంట ఉన్నత ✪ కృత్రిమ మేధతో విద్యుత్తు ఆదా చేయడం. ఎక్కడ ఉన్నా.. సెల్‌ఫోన్, ట్యాబ్‌తో ఇంట్లోని దీపాలు, మోటారు, ఇతర పరికరాలను కంట్రోల్ చేయడం. స్మార్టు హోం కంట్రోల్ సిస్టమ్.

❖: దుస్తుల తయారీ ➾: మాధురి, హరిణి ◆: మోడల్ స్కూల్, కురుపాం ✪: నేటి ఫ్యాషన్‌కు అనుగుణంగా దుస్తుల తయారీ.

❖: క్యూఆర్ కోడ్‌తో హాజరు ➾: భువన తేజ, సామ్యూల్ ◆: పురోహితునివలస మోడల్ స్కూల్ ✪: విద్యార్థులకు క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి, బడిలో స్కాన్ చేయడం. ఈ హాజరు వల్ల ఉపాధ్యాయులకు పని ఒత్తిడి తగ్గుతుంది.

❖: కార్బన్‌డైఆక్సైడ్ శుద్ధి ➾: తులసీరామ్ ◆:మోడల్ స్కూల్, భామిని ✪: పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యాన్ని శుద్ధిచేయడం

❖: గ్రాస్ కట్టర్ ➾: భాను, మోహిత్ కుమార్, శిరీష ◆: మక్కువ జడ్పీ ఉన్నత ✪: రూ.200 ఖర్చుతో గడ్డి కత్తిరించే పరికరం. ఇంటి, చుట్టుపక్కల పరిసరాలు శుభ్రం చేసుకునేందుకు ఉపయోగం.

❖: సేవ్ లైఫ్ ➾: శ్రీవల్లి ◆: పాచిపెంట, కేజీబీవీ ✪: ఆరోగ్య, అనారోగ్యకర ఆహారం గురించి తెలియజేయడం.

పదోతరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

పార్వతీపురం, న్యూస్‌టుడే: పదోతరగతి ఫలితాల్లో జిల్లా శతశాతం ఉత్తీర్ణత సాధించి, ముందుండాలని కలెక్టర్ ప్రభాకరరెడ్డి ఆదేశించారు. శనివారం విద్యాశాఖపై సమీక్షించారు. విద్యాప్రమాణాలు మెరుగుపర్చేందుకు చేపట్టిన కార్యక్రమం సక్రమంగా అమలు చేయాలన్నారు. పిల్లల మానసిక ఉల్లాసానికి ఆనందలహరి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి నాగేశ్వరరావు, డీఈవో రాజ్‌కుమార్ పాల్గొన్నారు. ★ **పార్వతీపురం పట్టణం:** ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్సీఎం పాఠశాలలో ముగ్గుల పోటీలను కలెక్టర్ ప్రారంభించారు.

మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనం

సైకిల్ ర్యాలీలో అధికారులు

పాచిపెంట, న్యూస్‌టుడే: యువత మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దని పార్వతీపురం ఏఎస్పీ వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం పాచిపెంట మండలంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో అభ్యుదయం సైకిల్ యాత్ర నిర్వహించారు. పాంచాలి ప్రాథమికోన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే 1972, 100, 102 నంబర్లకు ఫోన్‌చేసి, సమాచారం అందించాలన్నారు. సీఐ రామకృష్ణ, ఏఎంసీ ఛైర్మన్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. పాంచాలి నుంచి గురివినాయుడుపేట, మాతుమూరు, పాచిపెంట వరకు యాత్ర నిర్వహించారు.

భవనమిలా.. విధులెలా..?

పాచిపెంట గ్రామ సచివాలయం- 2 నిర్మాణం పూర్తి కాకపోవడంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వైకాపా హయాంలో పనులు ప్రారంభమైనప్పటికీ మధ్యలోనే ఆగిపోయాయి. ప్రస్తుతం ఎస్సీ బాలుర వసతి గృహంలో విధులు నిర్వర్తిస్తున్నారు. అది కూడా శిథిలావస్థకు చేరడంతో స్లాబ్ పెచ్చులూడి పడుతోంది. ఉద్యోగులు, ప్రజలు భయాందోళన చెందుతున్నారు. సమస్యను జేఈ ఫరూక్ వద్ద ప్రస్తావించగా.. ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదేశాలు వెలువడలేదన్నారు. – న్యూస్‌టుడే, పాచిపెంట

దారి కొండకు కాదు.. గ్రామానికే

సాలూరు మండలం సంపెంగిపాడు పంచాయతీ రూడి గ్రామానికి వెళ్లే దారి అధ్వానంగా మారింది. వైకాపా హయాంలో రూ.40 లక్షల అంచనా వ్యయంతో దీన్ని నిర్మించారు. మలుపుల వద్ద రక్షణ గోడలు లేకపోవడం, వర్షాలకు కోతకు గురై రోడ్డు పాడయ్యింది. గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం రూ.5 కోట్లు మంజూరుచేసింది. నందేడువలస నుంచి పందిగంపాడు, సుళ్లారి మీదుగా సీకుపాడు వరకు మూడు నెలల్లో పనులు పూర్తిచేస్తామని ఐటీడీఏ ఏఈ సత్యనారాయణ తెలిపారు. – న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

ఫైబర్ యంత్రం.. మూలకే పరిమితం

గ్రామస్థాయిలో అంతర్జాల సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో సచివాలయాలకు అందజేసిన ఏపీ ఫైబర్ పరికరాలు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. గుమ్మలక్ష్మీపురం మండలం లక్కగూడలో రెండేళ్ల కిందట ఫైబర్ పరికరాలు ఏర్పాటు చేశారు. కానీ వినియోగంలోకి రాలేదు. సేవలకు అంతరాయం ఏర్పడుతోందని సిబ్బంది వాపోతున్నారు. విషయాన్ని డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

స్పోర్ట్స్ వింగ్‌కు 50 మంది ఎంపిక

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేటలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో నిర్వహిస్తోన్న స్పోర్ట్స్ వింగ్‌లో 2025- 26 విద్యా సంవత్సరానికి 6 నుంచి 9వ తరగతుల్లో ప్రవేశానికి శనివారం పాఠశాల వద్ద ఎంపికలు నిర్వహించారు. విద్యార్థులకు వివిధ రకాల క్రీడా, సామర్థ్యాలను పరీక్షించారు. 60 మంది హాజరవగా.. 50 మందిని ఎంపిక చేశారు. క్రీడా అధికారి ఎస్.జాకోబ్‌దయానందం, గురుకుల ప్రిన్సిపల్ ఎం.మధుసూదనరావు, ఆర్.వాసుదేవరావు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరుగు పందెంలో విద్యార్థులు

ఏపీఎన్‌జీజీవో యూనిట్ ఎన్నిక

ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గం

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: ఏపీఎన్‌జీజీవో కురుపాం తాలూకా యూనిట్ ఎన్నిక శనివారం ఏకగ్రీవంగా జరిగింది. ప్రెసిడెంట్‌గా ఎస్.ఎస్.ప్రకాశ్‌రావు, వైస్ ప్రెసిడెంట్‌గా ఎ.మురళీకృష్ణ, సెక్రటరీగా ఎ.వెంకటనాయుడు, కోశాధికారిగా ఎ.సాంబశివరావుతో సహా 14 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు జొన్నాడ విక్టర్, ఎస్.దుర్గాప్రసాద్ తెలిపారు. వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కురుపాంలో ర్యాలీ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు జి.వి.ఆర్.ఎస్.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు అందాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయచంద్ర

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: సచివాలయ ఉద్యోగులు సక్రమంగా పనిచేయాలని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. శనివారం పుర, సచివాలయ ఉద్యోగులతో కౌన్సిల్ సమావేశ మందిరంలో మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని సూచించారు. పుర కమిషనర్ కె.కిషోర్ కుమార్, డీఈ జి.శ్రీనివాసరాజు పాల్గొన్నారు. ★ **పార్వతీపురం గ్రామీణం:** ఎమ్మెల్యే బి.విజయచంద్ర పెదబొండపల్లిలో రైతన్నా.. మీకోసం కార్యక్రమం చేపట్టారు.

8 వేల లీటర్ల బెల్లం ఊట ధ్వంసం.. పార్వతీపురం పట్టణం: ఒడిశాలోని కొరాపుట్ జిల్లా కర్లీ, మాణిక్యాలవలస గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. 8 వేల లీటర్ల బెల్లం ఊటను స్వాధీనం చేసుకొని ధ్వంసం చేసినట్లు ఆ శాఖ జిల్లా అధికారి శ్రీనాథుడు తెలిపారు. నలుగురిపై ఒడిశా పోలీసులు కేసులు నమోదు చేశారన్నారు. పార్వతీపురం మన్యం, విజయనగరం, ఒడిశా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులకు గృహాలు అందేలా కృషి.. జియ్యమ్మవలస: అర్హులకు ప్రభుత్వ గృహాల మంజూరుకు సంబంధిత అధికారులు కృషిచేయాలని ఎంపీపీ బొంగు సురేష్ అన్నారు. శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.

క్రీడలతో మానసికోల్లాసం

నర్సిపురంలో పోటీల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు

బలిజిపేట: త్రోబాల్‌లో పాల్గొన్న ఉపాధ్యాయినులతో అధికారులు

న్యూస్‌టుడే బృందం: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని అధికారులు అన్నారు. శనివారం అన్ని మండలాల్లో ఉపాధ్యాయుల క్రీడా పోటీలు ప్రారంభించారు. ఉపాధ్యాయినులకు త్రోబాల్, ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు జరిగాయి. ప్రతిభ కనబర్చినవారిని డివిజన్‌స్థాయికి ఎంపిక చేశారు.

5న ఎఫ్‌ఎల్‌ఎన్ కార్యక్రమంపై ప్రకటన

వీరఘట్టం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు డిసెంబరు 5న గ్యారంటీ ఎఫ్‌ఎల్‌ఎన్ (ఫౌండేషన్ లిటరసీ న్యూమరసీ) కార్యక్రమం ప్రకటించే అవకాశముందని ఉపవిద్యాశాఖాధికారి పర్రి కృష్ణమూర్తి అన్నారు. వీరఘట్టం బాలికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులకు శనివారం విద్యాభివృద్ధి కార్యక్రమాలపై పలు సూచనలు చేశారు. బాలికోన్నత పాఠశాలలో రెండు రోజులుగా జరుగుతున్న టీచ్ టూల్ పరిశీలకుల ముగింపు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంఈవోలు డి.గౌరునాయుడు, ఆర్.ఆనందరావు, నోడల్ ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ రత్నాకరరావు, పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలల్లో పర్యవేక్షణ పెంచాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న రంజిత్‌కుమార్

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆశ్రమ పాఠశాలల్లో పర్యవేక్షణ పెంచాలని, ఉపాధ్యాయులు రాత్రిబస చేయాలని గిరిజన సంక్షేమ సంఘ ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పి.రంజిత్‌కుమార్ అన్నారు. శనివారం జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెదఖేర్జిల ఆశ్రమ పాఠశాల విద్యార్థులను పరామర్శించారు. జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. జరిగిన ఘటనపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండు చేశారు.

పాఠశాల దత్తత.. కొమరాడ, న్యూస్‌టుడే: కొమరాడ మండలం దళాయిపేట ఉన్నత పాఠశాలను దత్తత తీసుకున్నట్లు టైమ్స్ ఫౌండేషన్ అధినేత, ప్రవాసాంధ్రుడు పి.రవీంద్రబాబు శనివారం ప్రకటించారని ప్రముఖ రచయిత గంటేడ గౌరినాయుడు చెప్పారు. ఆయన పంపించిన ఆంగ్ల నిఘంటువులను విద్యార్థులకు అందజేశారు. పదో తరగతిలో సైన్స్, గణితంలో 90 శాతం మార్కులు సాధించిన విద్యార్థినుల పైచదువులకు ఆర్థిక సాయం అందిస్తామన్నారన్నారు. హెచ్‌ఎం శ్రీనివాసరావు, అమ్మ సేవాసమితి సభ్యులు సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'నిధుల దుబారా సరికాదు'

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: నగర పంచాయతీ అభివృద్ధి నిధులు దుబారా చేయడం సరికాదని సభ్యులు కమిషనర్ రత్నరాజ్‌తో అన్నారు. పుర అధ్యక్షురాలు ఆకుల మల్లీశ్వరి అధ్యక్షతన శనివారం పాలకవర్గ సమావేశం జరిగింది. రక్షితపైపుల మరమ్మతులు, డంపింగ్ యార్డు శుభ్రత పేరిట రూ.లక్షల్లో ఖర్చు చేయడం సబబుకాదన్నారు. త్వరితగతిన పనులు చేపట్టాల్సి ఉండడంతో నామినేషన్ ప్రాతిపదికన రూ.91 వేలు వెచ్చించినట్లు ఏఈ దేవీవరప్రసాద్ తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

పాలకొండ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఇక నుంచి ప్రతి శనివారం జనవాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పేర్కొన్నారు. శనివారం సీతంపేట రహదారిలోని క్యాంపు కార్యాలయంలో జనవాణి కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు ప్రజల సహకారంతో సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ఎంపీపీ బి.భాను, వైస్ ఎంపీపీ అనిల్, రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, వెన్నపు శ్రీనివాసరావు, కొంచాడ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ జగదీశ్వరి

కొమరాడ, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం కుమ్మరిగుంట గ్రామంలో రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కార్యకర్తలదేనన్నారు. కందివలసలో రూ.30 లక్షలతో చేపడుతున్న పనులకు భూమిపూజ చేశారు. కుమ్మరిగుంటలో రూ.16 లక్షలతో రోడ్డుకు శంకుస్థాపన చేశారు. నాయకులు శేఖర్‌పాత్రుడు, లక్ష్మణరావు, ఎన్.మధు పాల్గొన్నారు.

స్టాండింగ్ కౌన్సిల్‌కు ఎన్నిక

ఓటింగ్‌లో పాల్గొన్న కౌన్సిలర్లు

సాలూరు, న్యూస్‌టుడే: సాలూరు పుర అధ్యక్షురాలు ఈశ్వరమ్మ అధ్యక్షతన కౌన్సిల్ హాలులో శనివారం సాధారణ సమావేశం జరిగింది. స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా టి.తిరుపతిరావు, వి.షణ్ముఖముత్యాలు పోటీపడ్డారు. తిరుపతిరావుకు ఛైర్‌పర్సన్ మద్దతు తెలపగా.. సభ్యులు ససేమిరా అన్నారు. దీంతో ఓటింగ్ నిర్వహించారు. 9 మంది తిరుపతిరావుకు, 14 మంది ముత్యాలుకు మద్దతుగా చేతులెత్తారు. ఉపాధ్యక్షుడు అప్పలనాయుడు, కమిషనర్ రత్నకుమార్, డీఈ ప్రసాద్ పాల్గొన్నారు.

మండల పరిషత్తు బడ్జెట్‌కు ఆమోదం

బలిజిపేటలో మాట్లాడుతున్న నాయకులు

బలిజిపేట, న్యూస్‌టుడే: బలిజిపేట మండల పరిషత్తు బడ్జెట్ సమావేశం వైస్ ఎంపీపీ బెవర హేమలత అధ్యక్షతన శనివారం జరిగింది. ఎంపీడీవో కార్యాలయ పరిపాలనాధికారి నగేష్ బడ్జెట్ అంశాలను చదివి వినిపించారు. సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఎంపీడీవో వాణిశ్రీ, నాయకులు అలజంగి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ★ **జియ్యమ్మవలస:** మండల పరిషత్తు అంచనా బడ్జెట్‌ను సభ్యులు ఆమోదించారు. ఎంపీపీ బొంగు సురేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో కె.ధర్మారావు బడ్జెట్ చదివి వినిపించారు. ★ **కురుపాం గ్రామీణం:** ఎంపీపీ శెట్టి పద్మావతి అధ్యక్షతన బడ్జెట్ సమావేశం జరిగింది. సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఎంపీడీవో జె.ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నకిలీ నంబర్‌తో కారు తనఖా

పార్వతీపురం పురపాలక: నకిలీ నంబర్‌తో కారు తనఖా పెట్టిన ముగ్గురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.గోవింద్ శనివారం తెలిపారు. పట్టణానికి చెందిన కౌసల్య అనిల్.. కృష్ణపల్లికి చెందిన ఇ.అవినాష్, టి.కోటేశ్వరరావు విశాఖకు చెందిన వి.జగదీష్ వద్ద కారు అద్దెకు తీసుకున్నారు. దాని అసలు నంబర్ తీసి, నకిలీది అమర్చి పట్టణానికి చెందిన ఆర్.సురేష్ వద్ద రూ.2 లక్షలకు ఆరు నెలల కిందట తనఖా పెట్టారు. యజమాని వచ్చి తన వాహనం తనకు ఇవ్వాలని కోరుతూ వాగ్వాదానికి దిగడంతో సురేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

కొమరాడ, న్యూస్‌టుడే: కాలిన గాయాలతో చికిత్స పొందుతున్న మహిళ శనివారం మృతి చెందింది. కూనేరు రామభద్రపురం గ్రామానికి చెందిన మండంగి పార్వతి (53) వరికోతల నిమిత్తం ఈనెల 20న అంటివలసలోని కన్నవారింటికి వచ్చింది. వంట సమయంలో కర్రల పొయ్యిపై పడడంతో గాయాలయ్యాయి. పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం విశాఖ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందింది. భర్త గంగయ్య, కుమార్తె ఉన్నారు. కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్సై రాజు చెప్పారు.

ఇరువర్గాల కొట్లాట: ఇద్దరిపై కేసు

కొమరాడ: ఇరు కుటుంబాల మధ్య జరిగిన కొట్లాటలో ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు ఏఎస్సై రాజు చెప్పారు. పరుశురాంపురానికి చెందిన రెండు కుటుంబాల మధ్య వివాదం చోటు చేసుకుంది. పరస్పరం దాడి చేసుకోవడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు వారిని పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. అవుట్ పోస్టు పోలీసుల సమాచారంతో కేసు నమోదు చేశామని ఏఎస్సై తెలిపారు.

డిగ్రీ కళాశాలలో 3న ఉద్యోగ మేళా

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పార్వతీపురంలోని గాయత్రీ డిగ్రీ కళాశాలలో డిసెంబరు 3న నిర్వహించనున్న ఉద్యోగ మేళాను నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విజయచంద్ర కోరారు. శనివారం పార్టీ కార్యాలయంలో సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: సీఎం సహాయనిధి పేదలకు వరమని ఎమ్మెల్యే విజయచంద్ర అన్నారు. శనివారం పార్వతీపురంలోని పార్టీ కార్యాలయంలో మండలంలోని తాళ్లబురిడికి చెందిన సిరిపురపు వెంకటరమణకు రూ.92.188 సహాయనిధి చెక్కును అందించారు.

డిప్యూటీ డీఈవో దస్త్రాల పరిశీలన

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న రామ్మోహనరావు

సీతంపేట, న్యూస్‌టుడే: మండలంలోని సామరెల్లి బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో డిప్యూటీ డీఈవో జి.రామ్మోహనరావు శనివారం వార్షిక తనిఖీ నిర్వహించారు. దస్త్రాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. హెచ్‌ఎం ఎ.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల బస్సుల తనిఖీ

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: పాఠశాల బస్సులన్నీ పూర్తి ఫిట్‌నెస్‌తో ఉండేలా చూసుకోవాలని ఎంవీఐ సుమన్ తెలిపారు. శనివారం పార్వతీపురం, పాలకొండ, సాలూరులో 23 బస్సుల్లో తనిఖీలు నిర్వహించారు. ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చోదకులకు వివరించారు. ఏవైనా ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అత్యవసర ద్వారం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రమాదం వస్తే ఎలా బయటపడాలో చెప్పారు. ఏఎంవీఐలు కాశీరాంనాయక్, జేవీవీఎస్ ప్రసాద్, టి.వేణుగోపాలరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అభ్యసనా సామర్థ్యాల పరిశీలన

పార్వతీపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం, గణితంలో కనీస అభ్యసనా సామర్థ్యం ఉండేలా చూడాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇందులో భాగంగా విజయనగరం ఉపాధ్యాయ శిక్షణ సంస్థ బృందం డి.అప్పలనాయుడు, డి.శ్రీనివాసరావు, ఎ.శశిభూషణరావు, డైట్ విద్యార్థులు శనివారం జిల్లాలోని పలు పాఠశాలలను సందర్శించారు. పార్వతీపురం, జియ్యమ్మవలస, కొమరాడ, గరుగుబిల్లి మండలాల్లో పుర పాఠశాలలు, నర్సిపురం, బిత్తరపాడు, శివిని, విక్రాంపురం, ఉల్లిభద్రలో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు పరిశీలించారు. ఎంఈవోలకు పలు సూచనలు చేశారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయినటువంటి పార్వతీపురం నివాసస్తులు అయిన కొత్తకోట లేటు ఈశ్వరరావు గారి కుమారుడు 1) కొత్తకోట ప్రసాద్ ఇతని భార్య 2) జయంతి, శంకా శంకరనారాయణ గారి భార్య 3) మాధవి, గెంబలి వెంకట గౌరీ ఆదినారాయణ గారి కుమారుడు 4) గణేష్ గార్లు నాకు ఇచ్చిన భోగట్టా అంశములను బట్టి ఈ దిగువ బహిరంగ ప్రకటన జారీ చేయడమైనది.

పార్వతీపురం పట్టణంలో KMH రోడ్ దరిలో నా క్లయింట్ల స్వంత గృహ స్థలాల గురించి ఇటీవల కొంతమంది వ్యక్తులు అసత్య ప్రచారాలు చేయుచున్నారు. సదరు స్థలాలు ప్రభుత్వ వరహాలుగెడ్డ పోరంబోకు భూమిని ఆక్రమించుకొని నిర్మించుకున్నవని అంటూ వివిధ ప్రభుత్వ శాఖలకు తప్పుడు ఫిర్యాదులు ఇవ్వడంతో పాటు పత్రికలలో కూడా అసత్య వార్తలు ప్రచురించబడియున్నాయి.

కావున ఈ ప్రకటన ద్వారా ప్రజలకు స్పష్టముగా తెలియజేయునది ఏమనగా :

1) నా క్లయింట్లు కొనుగోలు చేసిన స్థలాలు, పార్వతీపురం రెవెన్యూ గ్రామంలోని సర్వేనెంబరు 411/9లో గల స్థలములు అయియున్నాయి. వీటిని నా క్లయింట్లు రిజిస్ట్రీ క్రయదస్తావేజు నెంబర్లు 1820/2005, 1821/2005, 1822/2005 మరియు 2195/2010గా వాటి నిజహక్కుదారుల నుండి చట్టబద్ధంగా కొనుగోలు చేసి నాటినుండి వారి యొక్కస్వాధీన హక్కు అనుభవములో ఉంచుకొని వినియోగిస్తున్నారు.
2) సదరు నా క్లయింట్ల స్థలాలకు దక్షిణం మరియు పశ్చిమ భాగంలో వరహాలుగెడ్డ సర్వేనెంబర్లు 409, 410లలో కలదు. సదరు గెడ్డ వెడల్పు దాని యొక్క రక్షణ గోడలు (Retaining walls) వరకు మాత్రమే. ఆ రక్షణ గోడలు ప్రభుత్వ సంబంధిత శాఖలు 2012-14 కాలంలో నిర్మించి వరహాలుగెడ్డ సరిహద్దులను స్పష్టంగా నిర్ణయించినాయి. ఆ రిటైనింగ్ వాల్స్ దాటి నా క్లయింట్లు వరహాలుగెడ్డ ప్రాంతాన్ని ఆక్రమించలేదు.
3) నా క్లయింట్ల అభ్యర్ధనపై 2020 జులైలో తహశీల్దార్ కార్యాలయం. పార్వతీపురం మండల సర్వేయర్ గారి ద్వారా సర్వే నిర్వహించి తే 16.07.2020 దీన వరహాలుగెడ్డ స్థలంతో విభజించి వారి స్వంత స్థలాలు అని స్థిరపరచినారు.
4) మెయిన్ రోడ్ వెడల్పు పనులు మరియు బైపాస్ కాలనీ రోడ్ ఏర్పాటు సమయంలో ప్రభుత్వము వరహాలుగెడ్డ వెడల్పు తగ్గించి కొత్త రోడ్లను ఏర్పాటు చేసినది. కావున నా క్లయింట్లపై వరహాలుగెడ్డను ఆక్రమించారు అన్న ప్రచారం పూర్తిగా తప్పుడు, అసత్య దుష్ప్రచారం మరియు వారి శాశ్వత హక్కులను దెబ్బతీయడానికి కొంతమంది వ్యక్తులు కావాలనే వదంతులు వ్యాప్తి చేస్తున్నారు.
5) ఈ నేపథ్యంలో సదరు స్థలాలపై నా క్లయింట్లకే చట్టబద్ధ హక్కులు కలవని వారి స్థలాలు వరహాలుగెడ్డ పోరంబోకులో భాగం కాదని ప్రజలకు స్పష్టత కోసం ఈ బహిరంగ ప్రకటన జారీ చేయడమైనది.

ఇట్లు

తేది: 29-11-2025 పార్వతీపురం

పి. రాజేశ్వరరావు, న్యాయవాది
పార్వతీపురం. సెల్: 9440510328

ఈనాడు
ప్రకాశం
ఆదివారం 30 నవంబరు 2025

జిల్లా కానుంది.. వసతి లేకుంది!

◗ మార్కాపురం పట్టణంలో అరకొరగా సదుపాయాలు ◗ ప్రభుత్వ భవనాల్లేవు... ప్రైవేటువి అంతంతమాత్రం

కొత్త జిల్లాగా అవతరించనున్న మార్కాపురంలో మౌలిక వసతులు అంతంత మాత్రంగా ఉన్నాయి. కలెక్టరేట్‌తో పాటు అనుబంధంగా సంయుక్త కలెక్టర్, డీఆర్వో.. తదితరుల కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు భారీ భవనాలే కావాల్సి ఉంది. పట్టణంలో ఎక్కడెక్కడ భవనాలు అందుబాటులో ఉన్నాయనే దానిపై అధికారులు ఆరా తీస్తున్నారు. –ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, మార్కాపురం అర్బన్

◗ మార్కాపురం జిల్లా ఏర్పాటు విషయమై ప్రభుత్వం గెజిట్ వెలువరించడంతో జిల్లా, డివిజన్, అన్ని మండల రెవెన్యూ కార్యాలయాల్లో తెలుగు, ఆంగ్ల భాషల్లో గెజిట్ ప్రతులు అందుబాటులో పెట్టి అభ్యంతరాల స్వీకరణకు ఏర్పాట్లు చేశారు. సరిహద్దులు విషయమై ఎవరైనా అభ్యంతరాలు లేవనెత్త వచ్చు. కొత్త జిల్లాకు సంబంధించి నిబంధనల పరంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మరో వైపు మార్కాపురంలో జిల్లా కార్యాలయాలకు భవనాలు సమకూర్చాల్సి ఉంది. జిల్లా కేంద్రంలో దాదాపు 84 వరకు ప్రభుత్వ శాఖలు ఏర్పాటు కావాలి.

◗ కీలకమైన వైద్యం వంటి శాఖలకు అనుబంధంగా డీసీహెచ్‌ఎస్, మలేరియా, ఎయిడ్స్. తదితర కార్యాలయాలుంటాయి. ఇదే మాదిరి వ్యవసాయశాఖకు అనుబంధంగా పలు కార్యాలయాలకు భవనాలు అవసరం కానుంది. అన్నింటిలో కీలకమైన కలెక్టరేట్‌కు ఇప్పుడున్న సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని పరిశీలిద్దామన్నా, అనుబంధంగా ఉండే కార్యాలయాలకు స్థలం లేకపోవడం సమస్యగా మారింది.

మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం

◗ పట్టణ శివారులో పట్టు శాఖకు చెందిన భవనం ఉన్నా మరమ్మతులు చేయాల్సి ఉంది. పైగా ఇది మార్కాపురానికి దూరంగా ఉండడంతో అందరికి ఇబ్బందే. కొత్తగా నిర్మించిన తహసీల్దారు కార్యాలయం కూడా స్థలం సరిపోదు. ఏదైనా ప్రైవేటు భవనంలో ఏర్పాటు చేద్దామన్నా, ఆ స్థాయి భారీ భవనాల్లేవు. పట్టణంలో ఏవైనా కళాశాల భవనాలు పని కొస్తాయన్న కోణంలో అధికారులు పరిశీలన జరుపుతున్నారు.

పోలీసు శాఖకైనా సమస్యే

ఇప్పుడున్న డీఎస్పీ కార్యాలయాన్ని ఎస్పీ కార్యాలయంగా మార్చినా ఏఎస్పీ, ఆర్మ్‌డ్ రిజర్వుడు, కమ్యూనికేషన్, వేలిముద్రలు, డాగ్‌స్క్వాడ్, పోలీసు పరిపాలన భవనాలు సమకూర్చాల్సి ఉంది. మిగతా ప్రభుత్వ శాఖలకు సంబంధించి ఒకటి అరా జిల్లా కార్యాలయాలను డివిజన్ కార్యాలయాలుగా ఉన్న వాటిలో నడిపించవచ్చు. కీలకమైన రెవెన్యూ, పోలీసు, వైద్య, ఆరోగ్య తదితర శాఖలకు భవనాలు అన్వేషించాల్సి ఉంది. భవనాలు సమకూర్చే విషయమై తమకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చిన వెంటనే పరిశీలిస్తామని ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి పేర్కొన్నారు.

వెలిగొండస్వామికి భక్తనీరాజనం

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వెలిగొండ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండపైన కొలువుదీరిన లక్ష్మమ్మ ఆలయంలో పూజాదికాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో చెన్నకేశవరెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు. – న్యూస్‌టుడే, కొనకనమిట్ల

ఆత్మవిశ్వాసమే ఆలంబనగా..

వారంతా దివ్యాంగులైనా పట్టుదలతో ముందడుగు వేస్తున్నారు. ఆత్మవిశ్వాసమే ఆలంబనగా క్రీడా సమరంలోనూ సత్తా చాటారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒంగోలు నగరంలోని డీఆర్ఆర్ఎం ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చాటి పలువురికి ఆదర్శంగా నిలిచారు.
–న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

దూసుకొస్తున్న దిత్వా!

◗ జిల్లాకు భారీ వర్ష సూచన
◗ అప్రమత్తమైన అధికారులు

న్యూస్‌టుడే, కలెక్టరేట్

దిత్వా తుపాను ప్రభావంతో రానున్న మూడు రోజులపాటు కోస్తా తీర ప్రాంతమైన జిల్లాకు వాతావరణశాఖ భారీ వర్ష సూచన ప్రకటించింది. ఈ మేరకు జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. సముద్ర తీర మండలాలైన ఒంగోలు, కొత్తపట్నం, నాగులుప్పలపాడు, టంగుటూరు, సింగరాయకొండలో ముందస్తు సహాయక చర్యలు చేపట్టారు. జిల్లాలోని మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశమున్నందున ముందస్తు చర్యలపై వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ రాజాబాబు ఆదేశాలు జారీ చేశారు. సహాయక చర్యలు చేపట్టడానికి అవసరమైన సామగ్రి, నిత్యావసర సరకులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

లోతట్టు ప్రాంతాలపై దృష్టి

ఒంగోలు నగరంతోపాటు సముద్ర తీర గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలపై అధికారులు దృష్టి సారించారు. అవసరాన్ని బట్టి అందుబాటులో ఉన్న పునరావస కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, సామాజిక భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలకు నిరాశ్రయులను తరలించేందుకు ప్రణాళిక చేశారు. నష్ట నివారణ, సహాయక చర్యలపై కలెక్టరేట్‌తో పాటు తహసీల్దారు కార్యాలయాల్లో కంట్రోలు రూంలు ఏర్పాటు చేశారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించడానికి కలెక్టరేట్‌లో టోల్ ఫ్రీ నంబరు 1077ను ఏర్పాటు చేశారు. ఎలాంటి విద్యుత్తు సమస్యలున్నా సమాచారమిచ్చేందుకు ఆ శాఖ కంట్రోల్ రూం నంబరు 94408 17491 అందుబాటులో ఉంచారు.

రాకపోకలకు గండి కొట్టారు

చిత్రంలో కనిపిస్తోంది వాగు కాదు నిత్యం ప్రజలు రాకపోకలు సాగించే వెలగలపాయ రహదారి. ఇటీవల వెలుగొండ ప్రాజెక్టు సంబంధించి కాకర్ల ఆనకట్ట సమీపంలోని పెద్దవాగు కాలువ అలుగు పారుతూ పంటపొలాలను ముంచెత్తడంతో గుర్తుతెలియని వ్యక్తులు గండి కొట్టారు. దీంతో రహదారిపై ఇలా ఉద్ధృతంగా కాలువ నీటి ప్రవాహం కొనసాగుతోంది. ద్విచక్రవాహనదారులు నీటి ప్రవాహాన్ని దాటలేక నానా ఇబ్బందులు పడుతూ గాయాలపాలవుతున్నారు. సమస్యపై రహదారులు, భవనాలు, నీటిపారుదలశాఖల అధికారులకు వాహనచోదకులు, ప్రయాణికులు ఫిర్యాదులు చేసినా స్పందించకపోవడం గమనార్హం. –న్యూస్‌టుడే, అర్ధవీడు

60 ఏళ్లుగా సైకిల్‌నే నమ్ముకున్నారు

చిత్రంలో కనిపిస్తున్న ఈయన పేరు మేడం కొండారెడ్డి. వయసు 75 ఏళ్లు. ఈయనది ముండ్లమూరు మండలం చంద్రగిరి గ్రామం. సుమారు 60 ఏళ్ల నుంచి ఎంత దూరమైనా సైకిల్‌పైనే ప్రయాణిస్తుంటారు. ఇలా ఒకసారి శిర్డీ కూడా వెళ్లి వచ్చారు. ప్రస్తుతం రోజుకు 20 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంటారు. దర్శి, కనిగిరి, అద్దంకి, ఒంగోలు తదితర ప్రాంతాలకు సైతం ఇలా సైకిల్ పైనే వెళ్లి వస్తుంటారు. సైకిల్ వేగంగా వెళ్లేందుకు పెద్ద పళ్ల చక్రాలతోపాటు పెడళ్లను మార్పు చేయించారు. సైకిల్ బాగా నడిచేవిధంగా ఎప్పటి కప్పుడు దానికి అవసరమైన మార్పులు చేస్తూ జాగ్రత్తగా కాపాడుకుంటున్నారు. సాధారణ సైకిల్ కంటే రెట్టింపు వేగంతో వెళుతుందని, ఇందుకోసం కొంత మొత్తం ఖర్చు చేసినట్లు కొండారెడ్డి చెబుతున్నారు. –న్యూస్‌టుడే, ముండ్లమూరు

పశ్చిమాన.. గంజాయి వాసన!

జిల్లాలోని పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో చాప కింద నీరులా గంజాయి విస్తరిస్తోంది. మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం నియోజకవర్గాల్లో గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. మద్యం కంటే తక్కువ ధరకు లభిస్తుండడంతో యువత బానిసవుతున్నారు. పట్టణ, గ్రామ శివార్లు, నిర్మానుష్య ప్రాంతాలను అడ్డాగా మార్చుకుని విక్రయాలు సాగిస్తున్నారు. మార్కాపురంలో ఇటీవల జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గంజాయి మూలాలను కట్టడి చేయాలని పోలీసు అధికారులకు సూచించారంటే ఇక్కడ పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.
–న్యూస్‌టుడే, మార్కాపురం అర్బన్

ఇటీవల దోర్నాల పరిధిలో మిర్చి పొలంలో సాగు చేసిన గంజాయి మొక్కలను ధ్వంసం చేసిన ఎక్సైజ్ పోలీసులు

నెల రోజుల్లో మూడు కేసులు

మార్కాపురం డివిజన్‌లో నెల రోజుల వ్యవధిలో మూడు గంజాయి కేసులు నమోదయ్యాయి. గిద్దలూరులో ఇటీవల ఓ వ్యక్తి గంజాయి విక్రయిస్తూ పట్టుబడ్డాడు. తాజాగా శ్రీశైలం ఘాట్ రోడ్డులో గురువారం గంజాయి అమ్ముతున్న ముగ్గురిని పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. పంటపొలాలలో గంజాయి సాగు చేస్తున్న యువకుడిని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు.

◗ స్థానికంగా సాగు చేస్తుండడంపై కలకలం

◗ యువతే లక్ష్యంగా విచ్చలవిడిగా విక్రయం

సర్వత్రా అనుమానాలు

యర్రగొండపాలెం నియోజకవర్గంలో గంజాయి సాగుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా దోర్నాల మండలం జమ్మిదోర్నాలలో ఓ వ్యక్తి మిర్చి పొలంలో గంజాయి సాగు చేస్తుండడం తాజాగా శుక్రవారం కలకలం రేపింది. సహజంగా గంజాయి ఆకులు, పొడి మాత్రమే దొరుకుతుంది. విత్తనాలు తెచ్చు కుని సాగు చేస్తున్నారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి సమయంలో నిందితులను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరుస్తున్నారే తప్ప అవి ఎక్కడి నుంచి తెచ్చుకుంటున్నారనే సమాచారం తెలుసుకునే ప్రయత్నం పోలీసులు చేయకపోవడం గమనార్హం.

ఆమె వల్లే ఆ చెరువు రాణించింది



ఆసియాలోనే అతిపెద్ద మానవ నిర్మిత చెరువుల్లో ఒకటిగా పేరొందిన కంభం చెరువు పర్యాటకంగా ఎంతో ప్రసిద్ధి చెందింది. విజయనగర సామ్రాజ్యరాజైన శ్రీకృష్ణదేవరాయల సతీమణి వరదరాజమ్మ (రాణి రుచీదేవి) 15వ శతాబ్దంలో నిర్మించారు. సుమారు 3 టీఎంసీల నీటినిల్వతో సరాసరి 13 వేల ఎకరాల ఆయకట్టుతో చెరువు ఉంటుంది. సుమారు 7.5 కిలోమీటర్ల పొడవు, 3.5 కిలోమీటర్ల వెడల్పు, 14 కిలోమీటర్ల వ్యాసార్థంతో ఉండే ఈ చెరువు సముద్రాన్ని తలపిస్తుంది. బ్రిటీష్ కాలంలో చెరువు కట్టను చూసిన తెల్లదొరలు మంత్రముగ్ధులై చెరువు చిత్రాన్ని గీయించుకుని లండన్ మ్యూజియంలో భద్రపరచుకోవడం విశేషం. –న్యూస్‌టుడే, అర్ధవీడు

తాళ్లూరు @ ఎవర్ గ్రీన్

భూగర్భ జలాలు సమృద్ధిగా ఉండడంతో ఇక్కడ రైతులు ఏడాదికి మూడు పర్యాయాలు పంటలు పండిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఖరీఫ్, రబీ సీజన్లలో వరి, వేసవిలో నువ్వులు, పత్తి, జొన్న, సజ్జ తదితర పంటల సాగుతో ఆదాయం గడిస్తున్నారు తాళ్లూరు మండల రైతులు. మండలంలో ఏ గ్రామం చూసినా ఏడాది పొడవునా పచ్చటి పంటపొలాలతో కళకళలాడుతూ కనిపిస్తుండడం ఇక్కడ ప్రత్యేకత. ఎన్నెస్పీ ఆయకట్టుతోపాటు ఎత్తిపోతల పథకాలతోపాటు సుమారు 10 వేలపైగా బోరుబావులుండడం, భూగర్భజలాలు పుష్కలంగా ఉండడంతో 20 వేలకుపైగా ఎకరాల్లో ఆహార, ఉద్యాన, వాణిజ్య పంటలు సాగవుతున్నాయి. ప్రత్యేకించి పాడి పశువుల కోసం 10వేలకుపైగా ఎకరాల్లో పశుగ్రాసం సాగు చేస్తుండడం విశేషం. దీంతో తాళ్లూరు మండలం వ్యవసాయ ఖిల్లాగా పేరుగాంచింది –న్యూస్‌టుడే, తాళ్లూరు

మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేయడమే లక్ష్యం

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తెలిపారు. సింగరాయకొండ మండలం మూలగుంటపాడులో శనివారం టంగుటూరు, సింగరాయకొండ మండలాల డ్వాక్రా మహిళలకు కలెక్టర్ రాజాబాబుతో కలిసి రూ. 80.35 కోట్లతోపాటు వ్యాపార సంస్థలు ప్రారంభించేందుకు మరో రూ.25 కోట్లు చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల వద్ద రూ.10 వేల కోట్ల మేర పొదుపు నగదు ఉన్నట్లు వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీ, డీఆర్‌డీఏ పీడీ నారాయణ, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, తహసీల్దార్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

నమూనా చెక్కు అందజేస్తున్న మంత్రి స్వామి, కలెక్టర్ రాజాబాబు, దామచర్ల సత్య తదితరులు

మెప్మాలో అక్రమాలపై విచారణ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: మెప్మా పరిధిలోని పొదుపు సంఘాలకు సంబంధించిన రుణాల్లో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరుగుతోంది. ఎండీ ఆదేశాల మేరకు మెప్మా పీడీ శ్రీహరి క్షేత్రస్థాయిలో విచారణ జరిపేందుకు సీఎంఎంలు సంతోష్ కుమార్, పణికుమారితో పాటు మరికొందరిని బృందాలుగా ఏర్పాటు చేశారు. వీరు ఒంగోలు నగరంలోని కేశవస్వామిపేట, కేశవరాజుకుంటలోని 38 సంఘాలపై శనివారం విచారణ చేపట్టారు. కేశవస్వామిపేటకు చెందిన ఎస్టీ మహిళలతో ఏర్పాటైన 14 సంఘాల్లో అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. ఇక్కడ పని చేసిన రిసోర్స్‌పర్సన్ కొంతమంది ఎస్టీ మహిళల పేరిట రూ. 20 లక్షల రుణం తీసుకున్నట్లు సమాచారం. మరికొన్ని సంఘాల్లో నాయకులు పది మంది సభ్యుల్లో ముగ్గురు, నలుగురికి వాటా డబ్బులిచ్చి మిగిలింది వాడుకున్నట్లు విచారణలో బయటపడింది. బ్యాంకుల నుంచి నోటీసులందడంతో అక్రమాలు వెలుగులోకి వచ్చాయి.

పొదుపు సంఘం మహిళల నుంచి వివరాలు సేకరిస్తున్న సీఎంఎం

మెగాస్టార్ మెచ్చిన మేస్త్రీలు

‘నా ఇంటిని ఇక్కడ తాపీ మేస్త్రీలే ఎంతో చక్కగా, గట్టిగా, మోడల్‌గా నిర్మించారు.’ ప్రజారాజ్యం పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కనిగిరికి వచ్చిన మెగాస్టార్ చిరంజీవి వారిని మెచ్చుకుంటూ అన్న మాటలివి. తాపీమేస్త్రీలు, కూలీలకు కనిగిరి పెట్టింది పేరు. ఇక్కడ నుంచి 70 వేల మందికిపైగా తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు వలసబాట పట్టగా, వీరిలో సగం మందికిపైగా మేస్త్రీలు, కూలీలే ఉండడం విశేషం. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలతోపాటు నిజామాబాద్, బోధన్, నిర్మల్, ఆదిలాబాద్, ఖమ్మం, రంగా రెడ్డి, మహబూబ్‌నగర్ తదితర ప్రాంతాల్లో అధిక శాతం మంది భవన నిర్మాణ కార్మికులుగా ఉన్నారు. కనిగిరి నియోజకవర్గంలోని కనిగిరి, పీసీపల్లి, వెలిగండ్ల, హనుమంతునిపాడు, పామూరు, సీఎస్‌పురం మండలాల్లో గ్రామాలకు గ్రామాలు భవన నిర్మాణ కార్మికులుగా ఉండడం గమనార్హం. –న్యూస్‌టుడే, కనిగిరి

జొన్నలొచ్చాయ్

గతేడాదిగా రేషన్ కార్డుదారులు బియ్యం, పంచదారతో సర్దుకుపోతున్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కందిపప్పుతోపాటు పామాయిల్, గోధుమలు, రాగులు, జొన్నలు పంపిణీ చేయాలని ఆలోచన కూటమి ప్రభుత్వం చేస్తున్నా ప్రకటనలకే పరిమితమైంది. ఎప్పటికైనా రాష్ట్ర పౌరసరఫరాలశాఖ కార్డుదారులకు నిత్యావసర సరకులు రాయితీపై అందించేందుకు చర్యలు చేపట్టింది. తొలివిడతగా డిసెంబరు నుంచి సంబంధించి జొన్నలు సరఫరా చేయనుంది.

200 మెట్రిక్ టన్నుల కేటాయింపు: జిల్లాలో 1,392 చౌక ధరల దుకాణాలుండగా, వీటి పరిధిలో 6.51 లక్షల బియ్యం కార్డులున్నాయి. తొలి విడతగా జిల్లాకు 200 మెట్రిక్ టన్నుల జొన్నలు కేటాయించారు. గతంలో కిలో బియ్యానికి బదులు కిలో జొన్నలు ఇచ్చేవారు. తాజాగా ప్రభుత్వ నిర్ణయం మేరకు ఒక్కో కార్డుదారుడికి 3 కిలోల చొప్పున ఇవ్వనున్నారు. ప్రస్తుతం బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్న నేపథ్యంలో జొన్నలు తీసుకున్న వారికి మూడు కిలోల మేర బియ్యాన్ని తగ్గించనున్నారు.

కందిపప్పు లేదాయె: గత సంవత్సరంగా కార్డుదారులకు కందిపప్పు ఇవ్వకపోవడంతో పేదలు ఉసూరుమంటున్నారు. డిసెంబరులో కూడా పంపిణీ నిలిచింది. జిల్లాలోని కార్డుదారులకు నెలకు 650 టన్నుల డిమాండ్ ఉండగా, ఈనెలలోనూ కేటాయింపులేవు. కిలో కందిపప్పు బయట మార్కెట్‌లో నాణ్యత ఆధారంగా ధర రూ.110 నుంచి రూ.120 వరకు ఉండగా; పౌరసరఫరాలశాఖ ద్వారా రూ.67కే అందిస్తున్నారు.
–న్యూస్‌టుడే, కలెక్టరేట్

ఒంగోలు నగరంలోని సుజాతనగర్‌లో వృద్ధురాలికి జొన్నలు అందజేస్తున్న డీలరు

ఈ కొండలు కృత్రిమం



చిత్రంలో కనిపిస్తున్నవి చీమకుర్తి, ఆర్‌ఎల్‌పురం పంచాయతీల పరిధిలో కొండల్లా రూపుదిద్దుకున్న గ్రానైట్ వ్యర్థాలు. గత 35 ఏళ్లుగా పోస్తున్న గ్రానైట్ క్వారీల వ్యర్థాలు ఇలా కొండల్లా మారిపోయాయి. ఇక్కడ ఎకరా ధర రూ.కోట్లకు చేరడంతో కరగదీసే దిశగా క్వారీ యజమాన్యాలు కొన్నేళ్లుగా ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇక్కడ గ్రానైట్ రాళ్లు, మట్టిని తరలించేందుకు స్థానికులు పోటీపడుతుంటారు. వీటి కోసం గతంలో ప్రజాప్రతినిధులు సిఫార్సులు అవసరమయ్యేవంటే వీటికి ఎంత డిమాండు ఉందో అర్థం చేసుకోవచ్చు. జిల్లా కేంద్రం ఒంగోలు, పరిసర ప్రాంతాలకు మట్టి, పరిశ్రమలకు గ్రానైట్ రాళ్లు తరలిపోతుంటాయి. –న్యూస్‌టుడే, చీమకుర్తి

కష్టపడితేనే సత్ఫలితాలు

కొత్తపట్నం: విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనిల్‌కుమార్ అన్నారు. మోటుమాలలోని కేజీబీవీ స్కూల్‌లో శనివారం ఫుడ్ ఫెస్టివల్‌ని సందర్శించారు. విభిన్న వంటకాలు తయారుచేసి తీసుకొచ్చిన విద్యార్థులను అభినందించారు.

వంటకాలు రుచి చూస్తున్న అనిల్ కుమార్

ముసిరుకున్న ప్రమాదం

చిత్రంలో కనిపిస్తోంది ఒంగోలు-పొదిలి రహదారిలో చీమకుర్తి సమీపంలోని ముసి నదిపై వంతెన రహదారి. నిత్యం పరిమితికి మించిన బరువుతో గ్రానైట్ రాళ్లను తరలించే లారీలతో ఇలా గుంతలమయంగా మారి ప్రమాదకరంగా తయారైంది. దీంతో రహదారిపై రాక పోకలు సాగించేందుకు వాహనచోదకులు ఇబ్బందులు పడుతుండడమే కాకుండా భయాందోళనకు గురవుతున్నారు. వంతెనకు మరమ్మతులు చేయడంపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వాహనచోదకులు వాపోతున్నారు.
–ఈనాడు, ఒంగోలు

విదేశీ విహంగాలొచ్చాయ్

జిల్లాకు విదేశీ విహంగాలొచ్చాయ్. శీతాకాలం కావడంతో సైబీరియా, మధ్య ఆసియా, యూరప్ తదితర ప్రాంతాల నుంచి కంభం మండలం తురిమెళ్ల చెరువు, రాచర్ల మండలం గౌతవరం, అర్ధవీడు మండలంలోని కొన్ని చెరువుల పరిసరాలకు వలస వచ్చాయి. ఆయా ప్రాంతాల్లో సంతానోత్పత్తి చేసుకుని తిరిగి పయనమవుతాయి. ఇక్కడకు ఎక్కువగా స్పాట్ బిల్డ్‌పెలికాన్, రెడ్ క్రెస్టెడ్ పోచర్డ్, లిటిల్ ఎగ్రెట్, జాకోబిన్ కుకు, సైబీరియన్ స్టోన్‌చాట్, నార్తన్ పిన్‌టైల్, బార్‌హెడెడ్ గూస్, గ్రేహెరాన్, రోజీ స్టార్లింగ్స్, నాబ్ బిల్డ్ డక్, స్మాల్ ప్రాటింక్ కోల్, రివర్ టర్న్, బాల్ హెడెడ్ హైబిస్, కామన్ రోస్ ఫించ్, గ్రే నెక్ట్ బంటింగ్ ఇలా 75 రకాలకు పైగా పక్షులు వలస వస్తున్నాయి.
–న్యూస్‌టుడే, కంభం

గ్రే-నెక్డ్ బంటింగ్

స్పాట్ బిల్డ్ పెలికాన్

చలికాలం.. జర పైలం!

రాత్రివేళ మంచు, చలిగాలులు, పగటి పూట ఎండ ఇలా మిశ్రమ వాతావరణం వ్యాధులకు అనువుగా మారింది. నవంబరు నుంచి జనవరి ఆఖరి వరకు ఈ పరిస్థితి ఉండడటం సహజమే అయినప్పటికీ ఈ ఏడాది తుపాను, బంగాళాఖాతంలో అల్పపీడనాల ప్రభావంతో వాతావరణంలో మరింత మార్పులొచ్చాయి. వారం రోజులుగా చలి తీవ్రత పెరుగుతోంది. ఈ పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ డి.వెంకటేశ్వర్లు సూచించారు.
–న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

పిల్లలపై ప్రభావం

జిల్లాలో 14,322 చదరపు కిలోమీటర్లు సముద్రతీర ప్రాంతం ఉంది. దీంతో చుట్టుపక్కల వాతావరణంలో ఉప్పురేణువులుండి చలికాలంలో చర్మవ్యాధులకు అవకాశం ఉంది. ప్రస్తుతం పగటి ఉష్ణోగ్రత 32 నుంచి 34 డిగ్రీల వరకు ఉండగా, రాత్రివేళ 22 నుంచి 24 వరకు ఉంటోంది. ఇలాంటి సమయంలో పిల్లలను చలిగాలిలో తిప్పకూడదు. రాత్రి వేళ గది తలుపులు మూసి ఉంచాలి. తగినంత వేడినీరు, సూప్‌లు ఇచ్చి శరీరాన్ని జలసంపుష్టంగా ఉంచాలి. చేతులు తరచూ కడుక్కోవడం, మాస్కులు ధరించడం మంచిది. న్యూమోనియా రాకుండా పిల్లలకు పీసీవీ టీకా వేయించాలి. అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో టీకాలు అందుబాటులో ఉన్నాయి.

వృద్ధుల్లో కీళ్లనొప్పులు

చలికాలంలో వ్యాధినిరోధకశక్తి తక్కువగా ఉన్నవారిలో సమస్యలు తలెత్తుతాయి. వృద్ధులకు చర్మం పొడి బారుతుంది. గోరువెచ్చని నీరు తాగాలి. చర్మానికి మాయిశ్చరైజర్ రాసుకోవచ్చు. ముక్కులు బిగదీయటం, జలుబు, దగ్గు వచ్చే అవకాశం ఉంది. వృద్ధుల్లో కీళ్లనొప్పులొస్తాయి. ప్రతిఒక్కరూ చిన్నపాటి వ్యాయామాలు చేయాలి. నొప్పులకు పెయిన్ కిల్లర్స్ వాడడం అనవసరం. ఎండ సమయంలో వాకింగ్‌కు వెళ్లాలి. బ్యాలెన్స్ డైట్ తప్పనిసరి. సిట్రస్ అధికంగా ఉండే పండ్లు, వెల్లుల్లి, పెరుగు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి. చలి తగలకుండా చెవులు కప్పుతూ వస్త్రాన్ని ధరించాలి. జలుబు, దగ్గు, జ్వరం ఎక్కువగా ఉంటే వైద్యులను సంప్రదించాలి.

(c) eenadu

స్వయం ఉపాధికి ముస్తాబు!

ఇప్పుడు చాలామంది మహిళలు, యువత, చిన్నారులు తమ ఇంట్లో ఏదైనా వేడుక ఉందంటే చాలు.. వెంటనే మేకప్ కోసం బ్యూటీపార్లర్లకు వెళ్తారు. కాస్త స్తోమత ఉన్నవారు బ్యూటీషియన్లనే నేరుగా ఇంటికి పిలిపించుకొని ముస్తాబవుతారు. పట్టణాలు, నగరాల్లోనే ఉండే ఈ పద్ధతులు ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాయి. పల్లెల్లో కూడా బ్యూటీషియన్లకు డిమాండు ఏర్పడుతోంది. దీంతో చాలామంది ఔత్సాహిక మహిళలు, యువతులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారు స్వయం సమృద్ధి సాధించే దిశగా ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయి. - న్యూస్‌టుడే, తాళ్లూరు

80 రోజులపాటు శిక్షణ

తాళ్లూరు మండలంలోని మారుమూల గ్రామమైన బొద్దికూరపాడులో బ్యూటీషియన్ కోర్సును మహిళలు ఎంతో ఉత్సాహంగా పూర్తి చేశారు. కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్మాణ స్వచ్ఛంద జన శిక్షణ సంస్థాన్ తోడ్పాటుతో ఇక్కడ ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. 80 రోజులపాటు ఇరవై మంది మహిళలు ఉదయం నుంచి సాయంత్రం వరకు శిక్షణలో పాల్గొని ఎన్నో అంశాలను చక్కగా నేర్చుకున్నారు. తూర్పుగంగవరానికి చెందిన ట్రైనరు సునీత వివిధ రకాల హెయిర్ స్టైల్, హెన్నా తయారీ, మెనిక్యూర్, పెడిక్యూర్, ఫేషియల్స్ తదితర మేకప్‌లపై ప్రయోగాత్మకంగా వివరించారు. దీంతో ఇక స్వయం ఉపాధి సాధన దిశగా.. సాగుతామని మహిళలు చెబుతున్నారు.

శిక్షణ పొందుతున్న మహిళలు

సొంతూరిలోనే చక్కని అవకాశం

నా పేరు పోలంరెడ్డి శిరీష. బీఫార్మసీ చదివాను. ఉద్యోగానికి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉన్నా. బ్యూటీషియన్ కోర్సు జీవనోపాధికి ఉపయోగపడుతుంది. బయటి ప్రాంతాల్లో నేర్చుకోవాలంటే నెలకు రూ.20 వేలు చెల్లించాలి. నిత్యం పట్టణాలకు వెళ్లిరావడం కూడా ఇబ్బందే. ఇప్పుడు స్వయంగా మా గ్రామానికే వచ్చి నేర్పించడం మాకు ఎంతో ఉపయోగపడింది. నేను స్వయం ఉపాధి పొందడంతోపాటు, ఇతర మహిళలకు కూడా ఉచితంగా నేర్పిస్తా.

తెలుగు పండితుల సమస్యలపై వినతి

సి.ఎస్.పురం: ప్రకాశం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పలువురు తెలుగు పండితులకు, ఉండాల్సిన ప్రాథమిక అర్హతలు, వారికి న్యాయంగా అందాల్సిన స్టెప్ అప్ సౌకర్యం కల్పించాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్‌రసూల్ రాష్ట్ర విద్యాశాఖ సంచాలకులు ఎస్.మోహన్‌రావుకి వినతి పత్రం అందజేశారు. కనిగిరి మండలం పరిధిలోని పలువురు తెలుగు పండితులతో కలిసి స్టెప్ అప్ గురించి వివరించారు. స్టెప్ అప్ ప్రయోజనం అందించడం ద్వారా వారికి సముచితమైన వేతన సమానత్వం లభిస్తుందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా తెలుగు పండితులకు స్టెప్ అప్ సౌకర్యం కోసం ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

పద్మశాలి కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు పద్మశాలి కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' పద్మశాలి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (30 నవంబర్ 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9154772006, 9154366099 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

✪ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన నంబరుకు వాట్సప్‌లో పంపవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

క్రీడలతో శారీరక వికాసం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: క్రీడలతో శారీరక వికాసం సాధ్యమని డీఈవో కిరణ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. ఒంగోలు మండలంలో ఎంఈవో టి.కిషోర్‌బాబు నేతృత్వంలో నవోదయ విద్యాలయం ప్రాంగణంలో క్రీడా పోటీలు నిర్వహించారు. డీఈవో ఎ.కిరణ్‌కుమార్, సమగ్రశిక్ష ఏపీసీ దాసరి అనిల్‌కుమార్ హాజరై వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ పని ఒత్తిడిలో ఉండే ఉపాధ్యాయులకు ఈ క్రీడలు ఓ ఆటవిడుపులా ఉంటాయన్నారు. అనంతరం క్రికెట్, మహిళల త్రోబాల్ పోటీలు నిర్వహించారు. విజేతలను డీఈవో అభినందించారు. మండలంలోని దాదాపు 200 మంది ఉపాధ్యాయులు కార్యక్రమానికి హాజరయ్యారు.

విజేతలైన ఉపాధ్యాయులతో డీఈవో కిరణ్‌కుమార్

నెమలిగుండ్ల స్వామికి ప్రత్యేక పూజలు

మండలంలోని జేపీ చెరువు గ్రామ నల్లమల అటవీ ప్రాంతంలో కొలువైన నెమలిగుండ్ల రంగనాయక స్వామి దర్శనానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారికి అర్చకులు అభిషేకాలు, తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు చేశారు. పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో క్యూ లైన్లు రద్దీగా మారాయి. స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. లక్ష్మమ్మవారి సమీపంలోని అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. - న్యూస్‌టుడే, రాచర్ల

రైస్ మిల్లును పరిశీలించిన ఆర్డీవో

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలిలోని శ్రీ శ్రీనివాస రైస్‌మిల్లును శనివారం కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో కస్టమర్ రైస్‌మిల్లు కింద పొదిలిలోని రైస్‌మిల్లును ఎంపిక చేసేందుకు ఇక్కడ వసతులను పరిశీలించారు. ప్రభుత్వం సేకరించిన వరిని మిల్లర్లకు అప్పగించి వారి నుంచి బియ్యం సేకరిస్తుంది. అందుకు మిల్లులో నిల్వ సామర్థ్యం, బాయిల్డ్ చేసే యంత్రాలు తదితర సౌకర్యాలు ఉన్నాయో లేదో పరిశీలించారు. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు అధికారులు చెప్పారు. ప్రస్తుతం మిల్లు సామర్థ్యం ఎంత తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పొదిలి డీటీ సాజిదాబేగం, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ డేవిడ్, వీఆర్వోలు ఉన్నారు.

రైస్‌మిల్లులో సౌకర్యాల గురించి ఆరా తీస్తున్న ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి

వైద్య సిబ్బంది నిర్లక్ష్యం.. బాలింతకు అవస్థలు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో ఓ బాలింత అవస్థలు పడిన ఘటన మార్కాపురం సర్వజన వైద్యశాలలో జరిగింది. బాధితులు, స్థానికుల సమాచారం ప్రకారం యర్రగొండపాలెం మండలం చెన్నరాయునిపల్లి గ్రామానికి చెందిన మరియమ్మ మూడో కాన్పులో శనివారం ఉదయం వై.పాలెం ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ బిడ్డకు జన్మనిచ్చింది. ప్రసవానంతరం మరియమ్మకు బీపీ అధికమై ఫిట్స్ రావడంతో వారు మెరుగైన చికిత్స కోసం మార్కాపురానికి 108 వాహనంలో తరలించారు. అక్కడి సిబ్బంది నిర్లక్ష్యం వల్ల బాలింత ఇక్కట్లు పడాల్సి వచ్చిందని ఆమె తల్లి వెంకటమ్మ వాపోయింది.

● కనీసం చూడకుండానే ఒంగోలుకు వెళ్లమన్నారు: వైద్యశాలలో కనీసం డాక్టరు చూడకుండానే ఒంగోలుకు తీసుకెళ్లండని చెప్పారని బాధితులు వాపోయారు. 108 వాహనంలో డ్రైవరు ఒంగోలుకు వెళ్లే అవకాశం లేక వాహనం మార్చి తీసుకెళ్లాల్సి రావడంతో దాదాపు గంటసేపు మరియమ్మ ఇక్కట్లకు గురికావాల్సి వచ్చింది. ఆ తర్వాత మరో 108 వాహనంలో ఒంగోలుకు తరలించారు. డ్రైవరు కూడా లేదని సిబ్బంది చెప్పడంతో తామే ఇంకో 108 బండిలో మార్చవలసి వచ్చిందని ఆమె భర్త యోహోషువా వాపోయారు. ఈ విషయంపై డ్యూటీ డాక్టరు శ్రీనివాస్ మాట్లాడుతూ.. పేషెంటుకు మెరుగైన చికిత్స అవసరమని, అందుకే ఒంగోలుకు తీసుకెళ్లమని సూచించామన్నారు.

మార్కాపురం సర్వజన వైద్యశాలకు చికిత్స కోసం వచ్చిన మరియమ్మ

నెక్ సూచించిన కోడిగుడ్డు ధర: నెక్ కోస్తా జోన్ విజయవాడ కేంద్రంలో 100 గుడ్ల ధర: రూ. 650 (రవాణా & వర్తకుల కమీషన్ కలిపి) ★ నెక్ విజయవాడ సూచించిన ధర కేవలం గైడ్ లైన్ మాత్రమే.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 118, రిటైల్ లైవ్ - 145, చికెన్ విత్ స్కిన్ - 210, చికెన్ స్కిన్‌లెస్- 239

ధర తగ్గి.. ఊరూరా తిరిగి..

జిల్లాలో నిమ్మ తోటలు సాగుకు కనిగిరి ప్రాంతం పెట్టింది పేరు. అక్కడ పండించిన పంటను దక్షిణాది రాష్ట్రాలతో పాటు ఉత్తర భారతానికి సైతం పెద్ద మొత్తంలో ఎగుమతి చేస్తుంటారు. శీతాకాలం కారణంగా ప్రస్తుతం పంటకు గిరాకీ తగ్గడంతో మార్కెట్‌లో ధరలు పతనమయ్యాయి. ప్రస్తుతం కనిగిరి ప్రాంతంలో కిలో రూ.10లకు లభ్యం కావడంతో పంట కోసే కూలీలకు డబ్బు చెల్లించలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో రైతులే సొంత వాహనాలపై టంగుటూరు, సింగరాయకొండ, కొండపి ప్రాంతాలకు తరలించి డజను రూ.15 చొప్పున ప్యాకింగ్ చేసి ఇలా విక్రయిస్తున్నారు. -న్యూస్‌టుడే, టంగుటూరు

కవర్లలో పెట్టి విక్రయిస్తున్న నిమ్మకాయలు

మద్యం దుకాణంలో రూ.1.50 లక్షల చోరీ

కంభం, న్యూస్‌టుడే: స్థానిక బస్టాండ్ సమీపంలోని మద్యం దుకాణంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. పోలీసుల కథనం మేరకు.. విజయదుర్గా మద్యం దుకాణం వెనుక వైపు ఉన్న గాలి, వెలుతురు వచ్చే కిటికీలో నుంచి వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి టేబుల్‌లో డ్రాయర్‌లో ఉన్న రూ.1.50 లక్షల నగదు చోరీ చేసినట్లు దుకాణ నిర్వాహకుడు మల్లికార్జున ఫిర్యాదు చేశారు. శనివారం యజమాని షాపు షట్టర్ తీయగా చోరీ జరిగినట్లు గుర్తించారు. సీసీ కెమెరాలు, కంప్యూటర్ హార్డ్ డిస్క్‌లు కాలువలో పడేశారు. సంఘటన స్థలాన్ని సీఐ మల్లికార్జున పరిశీలించారు. ఎస్సై నరసింహారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాఠశాల బస్సులు నిబంధనలు పాటించాలి

మార్కాపురం అర్బన్: పాఠశాల బస్సుల యాజమాన్యాలు మోటారు వాహన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని రవాణా శాఖ అధికారి మాధవరావు సూచించారు. స్థానిక మార్కెట్ యార్డు వద్ద శనివారం పాఠశాల బస్సులను ఆయన తనిఖీ చేశారు. బస్సుల స్థితిని పరిశీలించారు. పాఠశాల బస్సులలో పది రోజుల గడువులోగా తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ సిలిండర్లు ఉండాలన్నారు. అత్యవసర కిటికీ వద్ద ఉండే సీట్లను తొలగించాలన్నారు. మార్కాపురం డివిజన్‌లో ఉన్న అన్ని పాఠశాల బస్సులకు ఈ నిబంధనలు వర్తిస్తాయన్నారు. వీటిని పాటించకుండా తిరిగే వాహనాలను సీజ్ చేస్తామన్నారు.

బస్సులో తనిఖీలు నిర్వహిస్తున్న రవాణాశాఖ అధికారి మాధవరావు

సమన్వయంతోనే తెదేపా బలోపేతం

ముండ్లమూరు, న్యూస్‌టుడే: తెదేపా అభివృద్ధికి అందరూ కలిసి కట్టుగా పని చేయాలని రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి కమిషన్ ఛైర్‌పర్సన్ పొడపాటి తేజస్విని సూచించారు. మండలంలోని చింతలపూడిలో శనివారం ఆమె పర్యటించారు. గత ఎన్నికల్లో ఈ గ్రామంలో పార్టీకి మెజార్టీ ఓట్లు రాలేదని, స్థానిక నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాయకుల మధ్య ఉన్న మనస్పర్థల కారణంగా పార్టీకి నష్టం కలిగించవద్దని సూచించారు. గ్రామ పార్టీలో నెలకొన్న సమస్యలను నాయకులు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. అందరూ కూర్చొని చర్చించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు కూరపాటి శ్రీను, నాయకులు అంజయ్య, ఏడుకొండలు, మాజీ సర్పంచి పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ నాయకులతో మాట్లాడుతున్న తేజస్విని

ప్రత్యేక కలెక్టర్ పీఏగా శ్రీధర్‌రెడ్డి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ ప్రత్యేక కలెక్టర్ పీఏగా కె.శ్రీధర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన గతంలో పీఎస్‌పీపీ ప్రత్యేక కలెక్టర్‌గా విధులు నిర్వహించారు.

త్రిపురాంతకంలో ద్విచక్ర వాహన దొంగల హల్‌చల్

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: త్రిపురాంతకం మండలంలోని మేడపిలో శుక్రవారం అర్ధరాత్రి ద్విచక్ర వాహన దొంగలు హల్‌చల్ చేశారు. మేడపి మెట్టపై ఓ ఇంటి ముందు నిలబెట్టి ఉన్న ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. అదే సమయంలో అక్కడే ఉన్న మరో ద్విచక్ర వాహనాన్ని తీసుకెళ్లేందుకు ప్రయత్నించి విఫలయత్నం కావడంతో అక్కడే వదిలేసి వెళ్లారు. ఇదంతా అక్కడే ఉన్న సీసీ కెమెరాల్లో నమోదైంది. ఈ ఘటనలో ముత్తులూరి బ్రహ్మంకు చెందిన ద్విచక్ర వాహనం చోరీకి గురి కాగా.. బాధితుడు స్థానిక పోలీసులను ఆశ్రయించడంతో దర్యాప్తు చేపట్టారు.

ద్విచక్ర వాహనం చోరీ చేసేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తి సీసీ ఫుటేజీ

అతిథుల్లా వచ్చిన దొంగలు !

● పెళ్లికుమార్తె బంధువుల నగల చోరీ

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: త్రోవగుంటలోని కల్యాణ మండపంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బసవన్నపాలేనికి చెందిన యువకుడికి, మైనంపాడుకు చెందిన యువతికి శుక్రవారం రాత్రి స్థానిక త్రోవగుంటలోని కల్యాణ మండపంలో వివాహం జరుగుతోంది. అదే సమయంలో ఇద్దరు గుర్తు తెలియని యువకులు టక్ చేసుకుని అతిథుల్లా వేడుకకు హాజరయ్యారు. ఓ యువకుడు పెళ్లి కుమార్తె గదిలోకి వెళ్లి నగదు, ఆభరణాలు వస్త్రంలో చుట్టి తీసుకొస్తుండగా, ఓ మహిళ ప్రశ్నించగా హిందీలో సమాధానమిచ్చి జారుకున్నాడు. ఆలస్యంగా గుర్తించిన కుటుంబీకులు తాలూకా పోలీసులకు సమాచారమివ్వగా, సీఐ టి.విజయ్‌కృష్ణ, ఎస్సై హరిబాబు సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. వీరు ఇతర రాష్ట్రాలకు చెందిన వారుగా భావిస్తున్నారు. 158 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.1.50 లక్షల నగదు అపహరణకు గురైనట్లు జి.కిషోర్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదే వివాహంలో ఓ అతిథి జేబులోంచి గుర్తు తెలియని వ్యక్తులు రూ.20వేలు దొంగిలించినట్లు సమాచారం.

వివాహం ముగించుకుని.. : చీమకుర్తి, న్యూస్‌టుడే: కేవీ పాలెంలో చీమకుర్తి జడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు ఇంట్లో ఈ నెల 27న రాత్రి జరిగిన చోరీపై కేసు నమోదు చేసినట్లు సీఐ ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు..27వ తేదీ రాత్రి చీమకుర్తిలోని బీవీఎస్ ఆర్ కల్యాణ మండలంలో శ్రీనివాసరావు కుమారుడి పెళ్లి జరగ్గా, అందరూ ఇంటికి తాళంవేసి వెళ్లారు. వివాహం ముగిసిన తర్వాత అర్ధరాత్రి సమయంలో ఇంటికొచ్చి చూడగా..బీరువాలో ఉన్న నగలు, రూ.4.73 లక్షల నగదు కన్పించలేదు. ఈ మేరకు బాధితుడు శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

లారీని ఢీకొన్న కారు.. మహిళకు గాయాలు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరాయకొండ పరిధిలోని 16వ జాతీయ రహదారి పైవంతెన వద్ద శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలయ్యాయి. హైవే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జరుగుమల్లి మండలం నందనవనం యూనియన్ బ్యాంకులో మేనేజరుగా విధులు నిర్వహిస్తున్న నవీన్‌రెడ్డి, తన భార్య లక్ష్మీతో కలిసి కారులో నెల్లూరు జిల్లా ఉలవపాడు వెళ్తున్నారు. ఈ క్రమంలో కందుకూరు వైపు వెళ్లే పైవంతెన వద్ద ముందు వెళ్తున్న గుర్తు తెలియని లారీని వీరి కారు బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో లక్ష్మీకి గాయాలు కావడంతో 108 ద్వారా ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. కారు ముందు భాగం ధ్వంసమైంది. వెంటనే హైవే పోలీసులు క్రేన్ సాయంతో దానిని తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఎస్సై మహేంద్ర సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ధ్వంసమైన కారు ముందు భాగం

టైరు పగిలి కారు బోల్తా.. ముగ్గురికి గాయాలు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పెద్దదోర్నాల - శ్రీశైలం ఘాట్ రోడ్డులోని చింతల సమీపంలో శనివారం పెను ప్రమాదం తప్పింది. శ్రీశైలం నుంచి పెద్దదోర్నాల వైపు వస్తున్న కారు టైరు పగిలి కొండను ఢీకొట్టి రహదారిపై బోల్తా పడింది. అదే సమయంలో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. కారులో ముగ్గురు ప్రయాణికులు న్నారు. అదృష్టవశాత్తు వారు చిన్నపాటి గాయాలతో బయటపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏలూరుకు చెందిన ముగ్గురు కారులో శ్రీశైలం వెళ్లి వస్తుండగా కారు టైరు పగిలి కొండను ఢీకొట్టి రహదారిపై బోల్తా కొట్టింది. అదే సమయంలో ఎదురుగా వస్తున్న విజయవాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. కారు రహదారికి అడ్డంగా పడిపోవడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వాహనాల్లోని ప్రయాణికులు బోల్తా పడిన కారును పైకి లేపి పక్కకు పెట్టి రాకపోకలు జరిగేలా చూశారు. సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాద స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్వల్ప గాయాలతో బయటపడిన కారులోని ప్రయాణికులు మరమ్మతులు చేయించుకుని వెళ్లిపోయారు.

బోల్తా పడిన కారు

శ్రీ వల్లూరమ్మ దేవస్థానము - వల్లూరు

టంగుటూరు మండలం - ప్రకాశం జిల్లా

ఈ-ప్రొక్యూరుమెంట్ - సీల్డు టెండరు - బహిరంగ వేలం ప్రకటన

శ్రీ వల్లూరమ్మ దేవస్థానములో ఈ క్రింద తెలిపిన ఐటమునకు ఈ-ప్రొక్యూరుమెంట్/ సీల్డుటెండర్లు కం బహిరంగ వేలం 10-12-2025న ఉ.11:00లకు నిర్వహించబడును. ఈ టెండర్ కాలపరిమితి తేది. 25-12-2025 నుండి 24-12-2026 వరకు మాత్రమే.

ఐటెం.నెం	పాటకు పెట్టుబడు ఐటెముల వివరములు	ధరవత్తు రూ.లు
1.	భక్తులచే సమర్పించబడు చీరలు, రవిక గుడ్డలు ప్రోగు చేసుకొను హక్కు	50,000/-

టెండరు షెడ్యూల్స్ జారీ చేయు తేది: ది. 30-11-2025 నుండి తేది. 09-12-2025 సా. 5.00 ల వరకు. టెండరు షెడ్యూల్స్ దాకలు చేయు ఆఖరు తేది. 10-12-2025 ఉ. 9:00ల వరకు టెండరు షెడ్యూల్ ఖరీదు రూ.500/-. ఈ-టెండరు బిడ్ డౌన్లోడ్ మొదలు తేది. 30-11-2025. ఉ.10:00 లకు బిడ్ స్వీకరించు చివరి తేది. 09-12-2025 సా. 5:00ల వరకు బిడ్ తెరచు తేది. 10-12-2025 ఉ.11.00లకు ఈ-టెండరు వివరములు www.eprocurement.gov.inలో AP Endowments Department Marketing నందు చూడగలరు. మిగిలిన షరతులు దేవస్థానము కార్యాలయము నందు తెలుసుకొనవచ్చును.

వల్లూరు. ఇట్లు/- బి.రమేష్, కార్యనిర్వహణాధికారి,
తేది: 29-11-2025 సెల్ నెం: 70134 29148

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tip pers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd. 2019 Model. ✆ 94401 72901.

2022 September Model 02 Nos. Scorpios, 02 Nos. Tata Electric Cars & 10 Nos. Bolero Neos for Sale. M: 9293107575, 7386109141.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా Pioneer's కెఫిన్ లేని ఖర్జూరా గింజల కాఫీ, ఇన్‌స్టెంట్ ఎనర్జీ ఖర్జూరా పౌడర్ ప్రొడక్ట్స్ లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారీగా అన్ని జిల్లాలలోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 9121657059, 9347727294

BUSINESS OFFER

స్త్రీ/పు చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్స్‌డ్ ప్రాఫిట్ పొందండి! ✆ 7013203996/ 7013544075.

అరిగిన మోకాళ్ళ నొప్పులు, నడుము, వెన్నుపూస నొప్పులకు ఆయుర్వేదం మందు కలదు. భాగస్తులు కావలెను వివరాలకు. ✆ 8688978502.

FOR SALE

విశాఖపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా రన్నింగ్‌లో గల డార్మెంటరీ (మంచాలు మొ॥) & మెస్ (వంట సామాగ్రితో)సహా అమ్మకమునకు కలదు. ✆ 92466 15866.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

BUILDING CONSTRUCTION

WATER PROOFING

బాత్‌రూమ్‌లీకేజీ గోడలపైచెమ్మ, శ్లాబ్‌లీక్,సంప్‌లీక్, శ్లాబ్ క్రాక్స్, వాల్‌క్రాక్స్,ఎటువంటి లీకేజీనైనా గ్యారంటీతో కెమికలింగ్‌చేయగలము. 8096113137, 9642458892.

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్‌ః బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్: 7331161999/ 9851595951

HOME NEEDS

MOSQUITO SCREENS

మెష్‌డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్, UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్. ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గా ప్రసాద్. 98495 69111.

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

శ్రీ సాయి రియల్ ఎస్టేట్& కన్సల్టెన్సీ, గుంటూరు, రాజధాని ప్రాంతాల్లో ఇల్లు, పొలాలు స్థలాలు, అపార్ట్ మెంట్స్, కమర్షియల్ స్థలాలు బిల్డింగ్స్ కొన॥ అమ్మ॥ &లోన్స్‌కు సంప్ర॥ చంద్రమౌళి నగర్ 7/2, ఎన్టీఆర్ స్టేడియం మెయిన్ గేటు ఎదురు రోడ్డు. 9849038672, 8186946260.

ఒంగోలు టౌన్ పరిధి & చుట్టు ప్రక్కల ప్రాంతాలలో మా వెంచర్ నందు ఓపెన్ ప్లాట్లు కలవు. DTCP వుడా కన్వర్షన్, రోడ్లు, కరెంటు, డ్రైనేజి, చెట్లు 8095087431

గుంటూరుసిటీ, గోరంట్ల రెడ్డిపాలెం లాం, అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజాలలో ప్లాట్లు అ/కొ. సం॥ 8919562183.

రాజధాని అమరావతిలో గజం 5000/- & 10000/- రాజధానిలో ఎకరం పొలం 70 లక్షలు, గుంటూరులో డూప్లెక్స్ విల్లా 1.60 Cr. Ph: 90523 45356.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు 9399955545.

FLAT FOR SALE

ఒంగోలు నడిబొడ్డున భాగ్యనగర్ 2వ వీధిలో ఇందిర హోమ్ నందు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 BHK ఫ్లాట్ (FlatNo.302) అమ్మబడును.9000890966

ఒంగోలు, సంతపేట, పశువుల ఆసుపత్రికి తూర్పువైపున మఠంపల్లి దక్షిణామూర్తి గారి వీధి తూర్పు, పడమర ముఖం కలిగిన 1350 Sqft 2BHK గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న నూతన ప్లాట్లు అమ్మకానికి కలవు. సెల్: 9494255418.

HOUSE FOR SALE

గుంటూరు లక్ష్మీపురం 3వ లైన్ UBI దగ్గర 236 చ.గ. 5ఫ్లోర్‌ల కమర్షియల్/రెసిడెన్షియల్ బిల్డింగ్ (ఫ్లోర్ 1856చ.అ. 3BHK) ఫ్లోర్‌వైజ్/ పూర్తి బిల్డింగ్ అమ్మకము. ✆ 90256 99999

అమరావతి రాజధాని మంగళగిరి మండలం కృష్ణాయపాలెంలో 4.5 సెంట్లు 217.8 చ॥గ॥ దక్షిణంఫేస్ RCC బిల్డింగ్‌తో సహా అమ్మకము PH:88858 44666.

LAND FOR SALE

ఒంగోలు దగ్గరలోని వల్లూరు గ్రామంలో బెస్ట్ రెసిడెన్షియల్ ల్యాండ్ & అగ్రికల్చరల్ ల్యాండ్ అమ్మకము నకు కలదు. సంప్రదించండి. ✆ 8074692009.

PLOT FOR SALE

1000 sq.yds road facing approved layout near to mayuri tech park chinakakani for sale. Contact: 9014458976

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు
80087 09902
మార్కాపురం
80081 11050
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 500
Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

East Facing 364 Sq.Yards Plot in SBI Colony, Kurnool Road, Ongole. is for URGENT sale. No Brokers. Ph: 83285 05374.

గుంటూరు-విజయవాడ నేషనల్ హైవే ప్రక్కన కాజా టోల్గేట్ దగ్గర APCRDA అప్రూవ్డ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్స్ స్పాట్ రిజి॥ & 70% లోన్ 97014 86924.

గుంటూరు ORR కి & అనంతపురం - అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవేకి దగ్గర్లో 100 ఎ.ల CRDA లేఅవుట్, స్పాట్ రిజిస్ట్రేషన్, లోన్ ఫ్రీ రిజిస్ట్రేషన్ ఆఫర్ కలదు. ✆7794991455

TO LET

ఒంగోలు, కొండయ్య బంకులైను యూనివర్సిల్ బ్యాగ్ షాపు ఎదురు గ్రౌండుఫ్లోరు1BHK, IInd ఫ్లోర్-2BHK ఇల్లులు అద్దెకు ఇవ్వబడును. (బ్రాహ్మణులు/వైశ్యులకు) లిఫ్ట్ సౌకర్యం కలదు. ✆ 9182347505

JOBS

WANTED Pro'sfor Jr.College Chirala forDetails ✆800881 2235 sendresumeto wat'sapp:8328387500 attendInterview on1-12-25by 10AM.

Jobs in Bangalore International Airport. Handyman Baggage Loders. Q: 10+2/ ITI/Degree. Age: 18 to 27. Salary: 16500 to 25000. ✆ 7989597376.

తనిష్క్ జ్యువెలరీ స్టోర్‌లో పనిచేయుటకు ఫ్లోర్ మేనేజర్ కావలెను. జీతం : 25K to 35K+ ఇన్సెంటివ్స్. సంప్ర: సస్యగ్రూప్, ఒంగోలు. 92814 52802.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

హోటల్ కావేరి గ్రాండ్, ఒంగోలు నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, మేనేజర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం+ఫ్రీ భోజనం+వసతి కలదు. 7799162728.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 96764 91122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95025 91122.

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs. 20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

రాజేష్ ఎంటర్‌ప్రైజెస్ నందు ప్రకాశం జిల్లాలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీ॥రూ.15 to 20 వేలు సెల్: 90000 10810

త్రోవగుంట పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ (స్త్రీ/పు) కావలెను. డ్యూటీ: 12 గం॥లు. జీతం: 14 వేలు. సం॥ప్ర: 81796 95848.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషంట్స్‌ను, పిల్లలను చుసు కొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను.ఫ్రీ వసతి, భోజనం, జీ:18K ✆96402 58899, 96404 68899

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజీలో అడ్మిషన్స్ కొరకు PRO's (Male/ Female) కావలెను. సంప్ర: ✆: 8465005959.

కంప్యూటర్‌తో పాటు తెలుగు, ఇంగ్లీష్, & హిందీ పరిజ్ఞానం ఉన్న (M/F)& తెలుగు ట్రాన్స్‌లేటర్ కావలెను. Biodata Whatsapp: 9182482807, Hyd & HNK.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మండలంలో పనిచేయుటకు ఫ్రిడ్జ్, వాషింగ్ మెషిన్, టీవీ & ఇతర హోమ్ అప్లయెన్సెస్ ప్రొడక్ట్స్ లో సేల్స్ & సర్వీస్ అనుభవం గలవారు కావలెను, కనీసం 10 సం అనుభవము గలవారు మాత్రమే apply చేయండి. Garuda Mart India Pvt Ltd ✆ 9364099698, 9353400245.

రామకృష్ణ బిల్డర్స్ Hyd, Vja న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల స్టాఫ్ కావలెను. భోజనం వసతి, మంచి జీతం. ✆ 94918 21122, 94916 51122.

నెల్లూరు సిటీ ప్రముఖ పాల ఫ్యాక్టరీలో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. జీతం+ రూమ్+ EPF+ESI కలదు. సెల్: 9705551528.

వంట మాస్టార్లు భార్యభర్తలు కావలెను వసతి కలదు, వరంగల్ సిటీలోని ప్రైవేటు మెడికల్ కాలేజిలో వంటచేయుటకు. ✆ 9390809999, 9849235255.

రామకృష్ణ గ్రూప్ VJA , HYD, న్యూఢిల్లీకు 10th ఆపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+ మంచిజీతం. ఇంటర్వ్యూ: VJA ✆ 95736 91122

DRIVERS

కాంపర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ॥ 25K/- కంపెనీలో హెల్పర్స్ జీ॥ 15K/- కా॥. RK ఎంటర్‌ప్రైజెస్. 9666500009/ 9666300009

కారు డ్రైవర్ కావలెను. వినుకొండ, గుంటూరు మరియు హైదరాబాద్ లో పనిచేయుటకు డ్రైవర్స్ కావలెను. అభ్యర్థులు 8వ తరగతి పాసై ఇన్నోవా, రేంజ్ రోవర్, బి.ఎం.డబ్ల్యూ, ఫార్చ్యూనర్ వంటి వాహనములు నడుపుటలో 5సం॥ల అనుభవం వుండి లైట్ మోటార్ వెహికల్ నాన్ ట్రాన్స్ పోర్ట్ లైసెన్స్ కల్గి ఉండవలెను. ఆకర్షణీయమైన జీతంతో పాటు పిఎఫ్, ఇఎస్ఐ, యూనిఫాం సదుపాయములు కల్పించబడును, వయసు 40 సం॥ల లోపు ఉండవలెను. ఆసక్తిగల అభ్యర్థులు సంప్ర. నెం. 9618322244.

మార్కాపురం

•మార్కాపురం •గిద్దలూరు •యర్రగొండపాలెం

ఉత్సాహంగా ఉపన్యాసం.. బహుమతితో ప్రోత్సాహం

● 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై పోటీలు జరిగాయి. విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పోటీల్లో పాల్గొన్నారు. ప్రథమ బహుమతి ఎం.జ్యోతిబిందు (9వ తరగతి), ద్వితీయ బహుమతి సీహెచ్.షరోన్‌రాణి (9వ తరగతి), తృతీయ బహుమతి ఎం.సుమయ (9వ తరగతి) గెలుచుకున్నారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.రోజారాణి, సీనియర్ ఉపాధ్యాయురాలు ఆదిలక్ష్మి, పార్వతి చేతుల మీదుగా బహుమతులు

విజేతలతో ఉపాధ్యాయులు

బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు

అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.ప్రసన్న, ఎన్.తిరుపతమ్మ, ఎ.పద్మావతి, చాంద్‌బేగం, కె.తులసి, బి.పద్మావతి, బెనర్జీలు పాల్గొన్నారు.

▸ గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరు పురపాలకంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. డి.నస్రీమ్ (10వ తరగతి) ప్రథమ, ఎం.కరిష్మ (9వ తరగతి) ద్వితీయ, ఎన్.రమ్యశ్రీ (9వ తరగతి) తృతీయ బహుమతులు దక్కించుకున్నారు. వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.నాగభూషణ్‌రెడ్డి, ఉపాధ్యాయుడు సగీర్, నూర్ అబ్దుల్, సుస్మిత, రమాదేవి, అరుణ పాల్గొన్నారు.

పంచ సూత్రాలతో సుస్థిర వ్యవసాయాభివృద్ధి

రాజుపాలెం (కొమరోలు గ్రామీణం), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పంచ సూత్రాలతో ముందుకు వెళ్లి వారికి సుస్థిర ఆదాయం కల్పించడం కోసం కృషి చేస్తుందని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. రాజుపాలెంలో శనివారం సాయంత్రం రైతన్నా మీ కోసం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రైతులకు 90 శాతం రాయితీతో బిందు సేద్యం పరికరాలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మార్కెట్ యార్డు అధ్యక్షుడు బైలడుగు బాలయ్య, ఉపాధ్యక్షుడు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

గోడి ఓబుల్ రెడ్డి, సహకార బ్యాంకు ఛైర్మన్ ముత్తుముల సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

▸ గిద్దలూరు పట్టణం: గిద్దలూరు పురపాలకంలోని తన నివాసంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి శనివారం ఉదయం ప్రజాదర్బార్ నిర్వహించారు. 40 మంది తమ సమస్యలను ఎమ్మెల్యేకు అర్జీలు అందజేయగా పరిశీలించి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తెదేపా కార్యాలయాల్లో నిర్వహించే ప్రజాదర్బార్‌లో తెలియజేయాలని కోరారు.

గ్రామ కంఠాల్లో ఆస్తులకు యాజమాన్య హక్కులు

బేస్తవారపేట: గ్రామ కంఠాల్లో ఇళ్లు, ఖాళీ స్థలాలపై ప్రజలకు యాజమాన్య హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం స్వామిత్వ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఎంపీడీవో రంగనాయకులు పేర్కొన్నారు. మండలంలోని పెద్ద ఓబినేనిపల్లిలో శనివారం స్వామిత్వ సర్వే పై గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే అనంతరం ఇల్లు, స్థలాలకు ఆస్తిహక్కు పత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఆకట్టుకున్న ఆహార ప్రదర్శన

ప్రదర్శనలో ఎంఈవోలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు

కంభం, న్యూస్‌టుడే : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన ఆహార ప్రదర్శన ఆకట్టుకుంది. ఎంఈవోలు అబ్దుల్ సత్తార్, శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు కూల్‌డ్రింక్స్, జంక్ ఫుడ్స్ తినకూడదని చెప్పారు. సహజ సిద్ధమైన ఆహారం ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన ఆహార స్టాల్స్ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విజయవాహిని ఫౌండేషన్, టాటా ట్రస్ట్ ప్రోగ్రాం అసోసియేట్ శ్యాంబాబు, అజయ్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కందికి వేప కషాయంతో ప్రయోజనం

కంభం, న్యూస్‌టుడే : కంది పంట పూత దశలో ఉందని, ప్రస్తుతం గూడ పురుగు వచ్చే అవకాశం ఉందని వ్యవసాయాధికారి మహమ్మద్ అన్నారు. మండలంలోని నర్సిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం కంది పంటను పరిశీలించి మాట్లాడారు.

▸ అర్ధవీడు: తుపాను హెచ్చరికల నేపథ్యంలో అన్నదాతలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దారు నాగార్జునరెడ్డి సూచించారు. మండల పరిధిలోని మొహిద్దీన్‌పురం, బోగోలు గ్రామాల్లో శనివారం పర్యటించి మాట్లాడారు.

ఆకట్టుకున్న భాగవత సత్సంగం

కంభం, న్యూస్‌టుడే : స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం నిర్వహించిన భాగవత సత్సంగం ఆకట్టుకుంది. ఆంగ్ల ఉపాధ్యాయుడు పాపిశెట్టి శశికుమార్ పోతన రచించిన భాగవతం, అష్టమ స్కంధంలోని గజేంద్ర మోక్షంపై ఆకట్టుకునేలా ఉపన్యసించారు.

అడిగింది కిలోకు రూ.300.. ఇచ్చింది రూ.202

న్యూస్‌టుడే, పొదిలి

● పొగాకు బ్యారన్‌కు రూ. 2లక్షలు నష్టం

పొగాకు రైతులు ఈ ఏడాది తీవ్రంగా నష్టపోయారు. 2024-25 సీజన్‌లో ఎంతో వ్యయప్రయాసల కోర్చి పంట పండించిన రైతులకు బ్యారన్‌కు రూ.2 లక్షల వరకు నష్టపోవాల్సి వచ్చింది.

పొదిలి వేలం కేంద్రంలో పొగాకు అమ్మకాలు

రెండుసార్లు నాట్లు, నాణ్యతలేని దిగుబడి

ప్రారంభంలో ప్రకృతి సహకరించకపోవడంతో రెండుసార్లు నాట్లు వేయడం, నాణ్యమైన దిగుబడి రాకపోవడం, మార్కెట్ మాయాజాలం వెరసి రైతన్నకు నష్టాలపాలు తప్పలేదు. ▸ పొదిలి వేలం కేంద్రంలో 4500 మంది రైతులున్నారు. 2600 బ్యారన్లు ఉన్నాయి. పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి, తర్లుపాడు, దొనకొండ, మార్కాపురం, కురిచేడు తదితర మండలాల రైతులు ఎక్కువ మంది పొగాకు పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు.

మూడేళ్లు బాగున్నా ఈసారి నష్టం

మూడేళ్ల వరుస లాభాలు ఆర్జించిన పొగాకు రైతులు ఈ ఏడాది మాత్రం తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాది మార్చి పదో తేదీన పొదిలిలో వేలం కేంద్రం ప్రారంభమైంది. ప్రారంభంలో గరిష్ఠధర కిలో రూ.260 పలికింది. దాదాపు నాలుగైదు నెలలు అదే ధరపై వ్యాపారులు సీలింగ్ పెట్టి కొనుగోలుచేశారు. ఆ తరువాత మీడియం, బ్రైట్ ధరలు సైతం తగ్గించి కొనుగోలు చేయడంతో రైతులు ఆందోళన బాటపట్టారు. తీరా అమ్మకాలు పూర్తయ్యేసరికి బ్యారన్‌కు రూ.రెండు లక్షల నష్టం మిగిలింది. పొగాకు బోర్డు రూ.9 మిలియన్ కిలోలు అనుమతించగా రైతులు 14.9 మిలియన్ల పొగాకు పండించారు. దీంట్లో లోగ్రేడ్ అధికంగా రావడంతో రైతులు నష్టపోయారు.

తగ్గిన సరాసరిధర...

గత ఏడాది అమ్మకాలు పూర్తయ్యేసరికి సరాసరిధర కిలో రూ.265 పలికింది. ఈ ఏడాది కిలోకి రూ. 300 అడిగితే సరాసరిధర కిలో రూ.202 మాత్రమే దక్కింది. గత ఏడాది రైతులకు రూ.300 కోట్లు రాబడి రాగా ఈ ఏడాది ఉత్పత్తి పెరిగినందున రూ.302 కోట్లు వచ్చింది. బోర్డు అధికారులు, ప్రభుత్వం సైతం పూర్తిస్థాయిలో రైతులకు న్యాయం చేయలేదని రైతులు వాపోతున్నారు.

చెన్నారెడ్డిపల్లెలో రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

రాష్ట్రాభివృద్ధికి కూటమి సర్కార్ కృషి

తర్లుపాడు, న్యూస్‌టుడే: గత ఐదేళ్ల కాలంలో వైకాపా రాష్ట్రాన్ని తిరోగమనం దిశగా తీసుకు వెళ్లింది. అనంతరం వచ్చిన కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, లోకేశ్ రాష్ట్రాభివృద్ధిని శరవేగంగా తీసుకు వెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని చెన్నారెడ్డిపల్లెలో శనివారం నిర్వహించిన 'రైతన్నా.. మీ కోసం' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఒంగోలు పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు కాశయ్య, మండల తెదేపా అధ్యక్షుడు చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

▸ మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: గత ఐదేళ్లు వైపాకా ప్రభుత్వం రాష్ట్రంలో అరాచకం సృష్టించిందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మండిపడ్డారు. మార్కాపురం జిల్లా చేసిన సందర్భంగా స్థానిక 25వ వార్డులో కృతజ్ఞత సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి కాలం వెళ్లబుచ్చిందన్నారు. అనంతరం సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, భాజపా నేత పి.వి కృష్ణారావు, తెదేపా నాయకులు ఇబ్రహీం, బాల వెంకటరమణ, తాళ్లపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఉపాధ్యాయుల క్రీడా పోటీలు

పెద్దారవీడులో పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈవో శ్రీనివాసులు

త్రిపురాంతకంలో పోటీలు ప్రారంభిస్తున్న ఉప విద్యాధికారి శ్రీనివాసరెడ్డి

పెద్దదోర్నాలలో త్రో బాల్ ఆడుతున్న టీచర్లు

న్యూస్‌టుడే, త్రిపురాంతకం గ్రామీణం: పాఠాలు బోధించడంతో పాటు ఆటల్లో రాణించాలని మార్కాపురం డివిజన్ ఉప విద్యాధికారి శ్రీనివాసరెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. త్రిపురాంతకం జడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయుల క్రీడా పోటీలను ఆయన శనివారం ప్రారంభించి మాట్లాడారు. ఎంఈవోలు కేటీ మల్లికార్జున నాయక్, టి.రాజశేఖరరెడ్డి, హెచ్‌ఎం శ్రీనివాసరావు, పీడీలు పాల్గొన్నారు.

▸ పెద్దదోర్నాల: స్థానిక ప్రభుత్వ పాఠశాల మైదానంలో జరిగిన పోటీల్లో ఎంఈవో బి.మస్తాన్‌నాయక్, ఎంఈవో-2 కొండలరావు, ప్రధానోపాధ్యాయులు శ్యామ్ ప్రసన్నతాంజలి తదితరులు పాల్గొన్నారు.

▸ రాచర్ల ఆటల పోటీల్లో ప్రతిభ చూపిన ఉపాధ్యాయులను డివిజన్ స్థాయిలో జరిగే పోటీలకు పంపించనున్నట్లు ఎంఈవోలు మొయినుద్దీన్, గిరిధరశర్మ తెలిపారు.

కంభం: పోటీలు ప్రారంభిస్తున్న ఎంఈవో అబ్దుల్ సత్తార్, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు

బేస్తవారపేట: తలపడుతున్న మహిళా ఉపాధ్యాయినులు

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిద్దలూరు పట్టణం : 8008574135
యర్రగొండపాలెం : 8008552658

–న్యూస్‌టుడే, పెద్దారవీడు, కొనకనమిట్ల

?: నీటి ట్యాంకుకు సరఫరా చేసే రెండు విద్యుత్తు మోటార్లు మరమ్మతులకు గురయ్యాయి. దీంతో నీటి సమస్య పెరిగి ఇబ్బందులు పడుతున్నాం. – నాగేష్, గుండంచర్ల

✓: తొందర్లోనే విద్యుత్తు మోటార్లకు మరమ్మతులు చేసి ట్యాంక్‌కు నీటిని సరఫరా చేస్తాం.
– హర్షవర్ధన్, పంచాయతీ కార్యదర్శి, గుండంచర్ల

?: మండలంలోని తువ్వపాడు పంచాయతీ వీధుల్లో దీపాలు మరమ్మతులకు గురయ్యాయి. సమస్యను పరిష్కరించగలరు.
– వెంకటేశ్వర్లు, తువ్వపాడు

✓: వారం రోజుల్లో మరమ్మతులు చేయిస్తాం.
– శ్రీదేవి, ఈవోఆర్డీ

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న తెదేపా నాయకులు

ఎన్నికల హామీ నెరవేర్చారు

పొదిలి, న్యూస్‌టుడే: మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయడం పట్ల పొదిలిలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి జి.భాస్కర్, ఏఎంసీ డైరెక్టర్ ఎస్.శ్రీదేవి ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం కేక్ కత్తిరించారు. ఈ కార్యక్రమంలో శివాలయం ఛైర్మన్ వెంకట్రామయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురం జిల్లా కోరిక నెరవేర్చారని పేర్కొన్నారు.

పనిచేయని పథకం.. పట్టించుకోని అధికార గణం

న్యూస్‌టుడే, రాచర్ల

☛ మేడంవారిపల్లిలో తొలగని నీటి కష్టాలు

రాచర్ల మండలంలోని మేడంవారిపల్లిలో నీటికి గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ సుమారు 500 మంది జనాభా ఉంటున్నారు.

జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా సుమారు రూ.22.5 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంకు, పైపులైన్ నిర్మాణాలు, కుళాయిలు వేశారు. కానీ ఇప్పటి వరకూ వాటి నుంచి నీరు విడుదల చేయలేదు. దాంతో గ్రామస్థులు ఊళ్లో దూరంగా ఉన్న సింగిల్ ఫేజ్ మోటారు నుంచి నీటిని తెచ్చుకోవాల్సి వస్తోంది. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలం పనులు ఎక్కువగా ఉండడంతో పనులు మానుకని నీరు తెచ్చుకోవడం కష్టంగా మారుతోందని వాపోతున్నారు.

దూరప్రాంతం నుంచి నీటిని తెచ్చుకుంటున్న మహిళలు

గ్రామానికి దూరంగా పాలకవీడు బోరు

పాలకవీడు సమీపంలోని బోరు నుంచి నీరు సరఫరా కావాల్సి ఉంది. అది గ్రామానికి దూరంగా ఉండడంతో దాని నిర్వహణ బాధ్యతలు చేపట్టడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఓవర్‌హెడ్ ట్యాంకు నుంచి కుళాయిలకు నీరు విడుదల చేయాలని ప్రజలు కోరుతున్నారు. సర్పంచి, పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి పాలకవీడు వద్ద ఉన్న మోటారుకు ఆటోమేటిక్ యంత్రాన్ని ఏర్పాటు చేసి రెండు, మూడు రోజుల్లో నీటి నిర్వహణ జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేష్‌రెడ్డి తెలిపారు.

విద్యాభివృద్ధికి కృషి అభినందనీయం

మాట్లాడుతున్న తెదేపా నియోజకవర్గ బాధ్యుడు ఎరిక్షన్ బాబు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పదవీ విరమణ పొందుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సూరగాని సావిత్రి విద్యాభివృద్ధికి చేసిన కృషి అభినందనీయమని తెదేపా నియోజకవర్గ బాధ్యుడు గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. డిగ్రీ కళాశాలలో శనివారం జరిగిన ఆమె పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెద్దదోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇతర ప్రాంతానికి తరలి పోకుండా ఆమె కాపాడారన్నారు. ఆమె సేవలను సిబ్బంది, ఇతరులు కొనియాడారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు షేక్ మాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం దాతల సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన తరగతి గదిని ఆయన ప్రారంభించారు.

గృహ నిర్మాణ దరఖాస్తుల గడువు పొడిగించాలి

ప్రసంగిస్తున్న జిల్లా సీపీఎం నాయకుడు వి.బాలకోటయ్య

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : గృహ నిర్మాణ దరఖాస్తుల గడువును డిసెంబరు చివరి వరకు పొడిగించాలని జిల్లా సీపీఎం నాయకులు వి.బాలకోటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన శనివారం గిద్దలూరు సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన పార్టీ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు. సర్వర్ సక్రమంగా పనిచేయకపోవడంతో నిరుపేదలు చాలామంది నేటికీ గృహ నిర్మాణం కోసం దరఖాస్తులు చేసుకోలేని పరిస్థితి ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు టి.ఆవులయ్య, డి.థామస్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్ అధికారుల తనిఖీలు

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: పట్టణంలోని పలు చౌకదుకాణాలను విజిలెన్స్ అధికారులు శనివారం తనిఖీలు నిర్వహించారు. అనంతరం పౌరసరఫరాల గోదాంలో ఉన్న నిల్వలు, రికార్డులు పరిశీలించారు. ఎస్‌డీసీ ఎ.కుమార్, డిప్యూటీ తహసీల్దారు చంద్రశేఖర్, ఆర్ఐ సర్దార్ హుస్సేన్‌బాషా, తదితరులు పాల్గొన్నారు

ఇంట్లో అగ్ని ప్రమాదం

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: పట్టణంలోని సాయిబాబా ఆలయం సమీపంలోని ఓ ఇంట్లో శనివారం మధ్యాహ్నం షార్ట్ సర్క్యూట్ అవ్వటంతో మంటలు చెలరేగాయి. స్పందించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సిబ్బంది వచ్చి మంటలు ఆర్పివేశారు. ఎలాంటి ఆస్తి నష్టం జరగలేదు. అధికారులు డి.మాల్యాద్రి, కోటేశ్వరరావు, రవి పాల్గొన్నారు.

అన్న క్యాంటిన్లో కంప్యూటర్ సీపీయూ చోరీ

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరు రైల్వేస్టేషన్ సమీపంలోని అన్న క్యాంటిన్‌లో శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి కంప్యూటర్ సీపీయూ ఎత్తుకెళ్లారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి అన్న క్యాంటిన్ సిబ్బంది తాళం వేసి వెళ్లారు. అయితే ఆదివారం ఉదయం క్యాంటిన్ తెరిచేందుకు సిబ్బంది వెళ్లగా ఓ తలుపు చెక్క ఊడిపడి ఉండటం గమనించి లోపలికి వెళ్లి చూడగా కంప్యూటర్ సీపీయూ అపహరణకు గురైనట్లు గుర్తించారు. వెంటనే క్యాంటిన్ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించడంతో సీఐ సురేష్, సిబ్బంది సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీశైలం ట్రస్టు బోర్డు డైరెక్టర్‌కు ఘన సన్మానం

బేస్తవారపేట, న్యూస్‌టుడే: శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు నూతన డైరెక్టర్‌గా ఇటీవల ఎన్నికైన దేవకి వెంకటేశ్వర్లును బేస్తవారపేట ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం కనిగిరిలోని ఆయన నివాసగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు బొంతల లక్ష్మణస్వామి గుప్త, బీసు అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

పొదిలి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం రైతులను రాజుగా చేసేందుకు వ్యవసాయంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తోందని వ్యవసాయాధికారి డి.శ్రీనివాసులరెడ్డి చెప్పారు. శనివారం మండలంలోని మాదాలవారిపాలెం, కొండాయపాలెం, కంభాలపాడులో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: 'దిత్వా' తుపాను నేపథ్యంలో మండలంలోని రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్కాపురం తహసీల్దారు చిరంజీవి సూచించారు. గుండ్లకమ్మ వాగు ప్రవహించే గ్రామాలైన భూపతిపల్లి, మాల్యవంతునిపాడు, వేములకోట, కొండేపల్లి, కోలభీమునిపాడు, పెద్దనాగులవరం గ్రామాల్లో నివసించే ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన అన్నారు. వ్యవసాయాధికారి బుజ్జిబాయితో కలసి ఆయా గ్రామాల్లో పర్యటించారు

కనిపించని బోర్డులు.. ప్రయాణికులకు ఇక్కట్లు

న్యూస్‌టుడే, రాచర్ల

☛ గ్రామాల పేర్లు తెలియక దారి తప్పుతున్న వాహనదారులు

నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఊరి పేర్లను తెలిపే సూచిక బోర్డులు లేక వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. స్థానికులకు ఇబ్బంది లేకున్నా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారు బోర్డులు లేక ఓ వైపు వెళ్లాల్సింది మరోవైపు వెళ్తూ ఇక్కట్ల పాలవుతున్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోంది రాచర్ల మండలం.

ఒకచోట దిగాల్సింది మరో చోట దిగుతున్నారు

మండల పరిధిలోని పలు గ్రామాల్లో రహదారి వెంట ఊర్ల పేర్లు తెలిపే బోర్డులు లేవు. గిద్దలూరు నుంచి రంగారెడ్డిపల్లి, సత్యవోలు, ఒద్దులవాగుపల్లి, మేడంవారిపల్లి, రామాపురం, సోమిదేవుపల్లి, సంగపేట, జేబీకే పురం, గోవిందాపురం గ్రామాల వద్ద ఊళ్ల పేర్లను సూచించే బోర్డులు ఏర్పాటు చేయలేదు. దాంతో ప్రయాణికులు ఊళ్లు తెలియక ఇబ్బందులు పడుతున్నారు. ఒక గ్రామంలో దిగాల్సిన వారు మరో ఊరిలో దిగి సమయాన్ని, ధనాన్ని రెండింటినీ కోల్పోతున్నారు. ఈ రూట్‌లో నిత్యం రెండు బస్సులు తిరుగుతున్నాయి. అవి ఎప్పుడొస్తాయో తెలియదు.

గ్రామం పేరు తెలిపే బోర్డులేని మేడంవారిపల్లి

ఇరువైపులా చెట్లు.. ఎదురుగా వస్తే కష్టమే..

ఈ రోడ్డులో రెండు వైపులా చిల్లచెట్లు ఏపుగా పెరిగిపోయాయి. దాంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. మలుపులు ఎక్కువగా ఉన్నాయి. వాటి వద్ద ఎలాంటి హెచ్చరిక, సూచిక బోర్డులు లేవు. దాంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. వెలిగొండ ప్రాజెక్టు తూర్పు ప్రధాన కాలువ వద్ద పూర్తిగా మలుపు ఉంది. పలు చోట్ల రహదారిపై కంకర పరిచి వదిలేశారు. పలు ప్రాంతాల్లో మట్టితో ఉన్న దారి గుంతలమయంగా మారింది. సుమారు పది గ్రామాల మీదుగా వెళ్లే దారిని బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

▸ అధికారులు స్పందించి ఊరి పేర్లను తెలిపేలా బోర్డులు ఏర్పాటు చేసి, ముళ్లచెట్లు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. రోడ్డుకు రెండు వైపులా పెరిగిన ముళ్లచెట్లను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని రహదారులు భవనాల శాఖ గిద్దలూరు డీఈ రాంబాబు తెలిపారు.

పేదలను ఆదుకుంటున్న కూటమి ప్రభుత్వం

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో ఇటీవల కాలంలో అనారోగ్యం కారణంగా వివిధ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్న పేద వారికి సీఎం ఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి వసంతలక్ష్మి శనివారం పంపిణీ చేశారు. 9మందికి మొత్తం రూ.5.85లక్షలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో పేదవారిని ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రతి ఒక్కరు అభినందించాలన్నారు. ఏవైనా అనుకోని ప్రమాదాలు, అనారోగ్యం వచ్చినపుడు ఎన్టీఆర్ వైద్య సేవతో పాటు ఇటువంటి సహాయ కార్యక్రమాలు వారికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అశ్రునివాళి



మంచితనానికి మారుపేరుగా నిలిచి మా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసిన కీ॥శే॥ బొప్పరాజు వెంకటయ్య గారి అకాల మరణానికి చింతిస్తూ... వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

తమ్ముడు: చిన్న వెంకటయ్య
చెల్లెలు: నారాయణమ్మ
కుమారులు - కోడళ్ళు
వెంకట కాశీరత్నం - విజయ
శ్రీనివాసరావు - నాగచంద్రిక
మనుమడు, మనుమరాళ్ళు
వెంకట సాయి దీక్షిత్, హేమాంజలి
చరిష్మా, మోక్షశ్రీ
మరియు
కుమార్తెలు, అల్లుళ్ళు

కీ॥శే॥ బొప్పరాజు వెంకటయ్య గారు
Rtd టీచర్,
ప్రధానకార్యదర్శి: రజక అన్నదానసత్రం, శ్రీశైలం.
కోశాధికారి: వెలుగొండ అన్నదానసత్రం
TDP మాజీ BC సెల్ కార్యదర్శి

పెద్దకర్మ : తేది: 30-11-2025 ఆదివారం ఉ॥ 10 గం॥లకు తర్లుపాడు (మం) మీర్జాపేట గ్రామంలోని మా స్వగృహం నందు జరుగును.

(c) eenadu

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో సుబ్బారావు, ఉపాధ్యాయులు

విజేతలతో దర్శి జడ్పీ బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

కనిగిరి

•కనిగిరి •దర్శి •కొండపి

దూబగుంటలోనే ట్రిపుల్‌ఐటీ నిర్మించాలి

సి.ఎస్.పురం: వెనుకబడిన ప్రాంతాలైన సి.ఎస్.పురం, పామూరు మండలాల అభివృద్ధి కోసం ట్రిపుల్ ఐటీ కళాశాలను దూబగుంట వద్దనే నిర్మించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఊసా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సీఎస్‌పురంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దూబగుంట వద్ద ట్రిపుల్‌ఐటీ కళాశాల నిర్మాణానికి 2018లోనే భూమిపూజ చేశారని గుర్తుచేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం చంద్రబాబు భూమిపూజ చేసిన చోట కళాశాలను నిర్మించకుండా ఇష్టానుసారంగా వేరే చోటుకు మార్చిందని తెలిపారు. అయిదేళ్ల జగన్ పాలనలో కళాశాల నిర్మాణం గురించి పట్టించుకోలేదని పేర్కొన్నారు. దూబగుంటలోనే కళాశాల నిర్మించాలని కోరుతూ డిసెంబరు 1న సీపీఎం ఆధ్వర్యంలో పామూరు నుంచి దూబగుంట వరకు చేపడుతున్న పాదయాత్రకు యువతీ, యువకులు, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

ప్రతిభ భళా.. బహుమతి ఇలా..!

కనిగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితంపై సెల్ ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. ఇందులో పి.శ్రావణ్‌కుమార్, ఎ.ఎస్తేరు రాణి, ఎం.సాయికమల్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరికి ఎంఈవో సుబ్బారావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోటిరత్నం, ఉపాధ్యాయులు బాలచందర్, నరసింహారావు, గౌస్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

● దర్శి: స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాలలో ఈనాడు ఆధ్వర్యంలో ఉపన్యాస పోటీలు జరిగాయి. ప్రతిభ చూపి తొలి మూడు స్థానాల్లో నిలిచిన కె.చిన్మయి, ఎ.మేఘనారెడ్డి, టి.వైష్ణవిలకు హెచ్‌ఎం ఖాదర్‌మస్తాన్ చేతులమీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉపాధ్యాయులు మంజుల, జైహింద్‌రెడ్డి, బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

వనితోపాయం.. ఇంటికి అభయం

న్యూస్‌టుడే, దర్శి

ఒకప్పుడు ఇంటికే పరిమితమైన మహిళలు ప్రస్తుతం పురుషులతో సమానంగా ప్రతి రంగంలో రాణిస్తున్నారు. ఈ క్రమంలో ఆర్థికంగా స్థిరపడుతూ కుటుంబ పోషణలో భాగస్వాములవుతున్నారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకు గ్రూపులు ఏర్పాటు చేస్తున్నారు. చిన్నపాటి వ్యాపారాలపై అవగాహన పెంచడంతో పాటు బ్యాంకు రుణాల మంజూరుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇలా దర్శి పట్టణానికి చెందిన కొందరు మహిళలు సొంతంగా వ్యాపారాలు ప్రారంభించి స్వయం ఉపాధి పొందుతున్నారు. మరి కొందరికి ఉపాధి కల్పిస్తున్నారు.

నారీలోకం

సిమెంట్ కుండీల యూనిట్‌తో

దర్శి పట్టణానికి చెందిన **గొట్టం సుభాషిణి** గతంలో కళాశాలలో అటెండర్‌గా పనిచేస్తూ జీవనం సాగించేవారు. 2019లో పొదుపు సంఘంలో చేరి బ్యాంకుల ద్వారా రూ.2 లక్షల రుణం తీసుకున్నారు. సొంతంగా సిమెంట్ కుండీలు, వరలు, కిటికీలు, ఇతర వస్తువులు తయారు చేసి విక్రయిస్తున్నారు. తన సంపాదనతో కుటుంబానికి ఆసరాగా మారినట్లు ఆమె చెబుతున్నారు.

బ్యూటీపార్లర్ ఏర్పాటు చేసి..

దర్శి పట్టణానికి చెందిన **కోయి కవిత** లంకోజనపల్లి రోడ్డులో పది మంది మహిళలతో కలిసి అంజనా పేరుతో గ్రూపు ఏర్పాటు చేశారు. బ్యాంకులో పొదుపు ఖాతా ప్రారంభించి రూ.2 లక్షల రుణం తీసుకున్నారు. ఈ డబ్బులతో సొంతంగా బ్యూటీ పార్లర్ ఏర్పాటు చేయడంతో పాటు ఈవెంట్స్ నిర్వహిస్తున్నారు. అన్ని ఖర్చులు పోను నెలకు బాగానే ఆదాయం వస్తుందని, పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాల సమయంలో మరింత ఆదాయం వస్తుందని ఆమె చెబుతున్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

జరుగుమల్లి, న్యూస్‌టుడే: కామేపల్లి సబ్ స్టేషన్‌లో నిర్వహణ పనుల కారణంగా వర్ధినేనివారిపాలెం, పచ్చవ గ్రామాల్లో ఆదివారం ఉదయం ఏడు నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ హర్షిద్ తెలిపారు.

అంబులెన్సులో కవలల జననం

దర్శి, న్యూస్‌టుడే: మండలంలోని అబ్బాయిపాలేనికి చెందిన తిరుపతమ్మ అనే మహిళకు శనివారం పురిటి నొప్పులు రావడంతో 108కి సమాచారం ఇచ్చారు. అంబులెన్స్ సిబ్బంది గౌస్‌బాషా, వెంకటరెడ్డి గ్రామానికి చేరుకుని ఆమెను దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరీక్షించిన వైద్యులు కవల పిల్లలు ఉండటం, ఆమెకు రక్తం తక్కువగా ఉన్నందున ఒంగోలు రిమ్స్‌కు రిఫర్ చేశారు. తిరిగి 108 అంబులెన్సులో తీసుకెళ్తుండగా.. వెల్లంపల్లి సమీపంలో పురిటినొప్పులు అధికమై ప్రసవించింది. ఇద్దరు కవల పిల్లలు జన్మించినట్లు అంబులెన్సు సిబ్బంది తెలిపారు.

వ్యవసాయ రంగం బలోపేతానికి కృషి

నేరేడుపల్లిలో రైతుకు కరపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

పీసీపల్లి, న్యూస్‌టుడే: పారిశ్రామికీకరణతో పాటు వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తామని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని నేరేడుపల్లిలో రైతన్నా- మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రాంత రైతులు ఉత్పత్తి చేస్తున్న పప్పు ధాన్యాలకు మార్కెట్ అనుసంధానం, రవాణా సదుపాయాలు బలపడేలా చర్యలు తీసుకుంటామన్నారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం అందని రైతుల వివరాలు నమోదు చేసుకున్నారు. వారికి సత్వరం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు ఇటీవల గుంటూరు లింగన్నపాలెంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించిన ఎంఎస్‌ఎంఈ పార్కును పరిశీలించారు. పెదఇర్లపాడులో జరుగుతున్న స్వామిత్వ గ్రామ సభకు హాజరై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ శ్యామల కాశిరెడ్డి, ఏడీఏ జైనులబ్దీన్, సర్పంచి పల్లా మల్లికార్జున, ఒంగోలు పార్లమెంట్ తెదేపా ఉపాధ్యక్షుడు గడ్డం బాలసుబ్బయ్య, పార్టీ మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య, ఏవో రంగకృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తెదేపాలో 15 కుటుంబాల చేరిక

పామూరు, న్యూస్‌టుడే: మండలంలోని నర్రమారెళ్ల పంచాయతీకి చెందిన 15 కుటుంబాలు వైకాపాను వీడి తెదేపాలో చేరాయి. వారికి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

వరి కోతలు వాయిదా వేయండి

తాళ్లూరు: రాబోతున్న దిత్వా తుపాను నేపథ్యంలో పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం నెలకొందని ఏవో బి.ప్రసాదరావు తెలియజేశారు. ఈ కారణంగా పంట కోతలను కొన్ని రోజులపాటు వాయిదా వేసుకోవాలని సూచించారు. ఈదురు గాలులతో పాటు భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉన్నందువల్ల రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శనివారం ఆయన మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులను కలసి అప్రమత్తం చేశారు. ● కురిచేడు: తుపాను ప్రభావంతో రాబోయే మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏవో సంపత్‌కుమార్ సూచించారు. మండలంలోని కల్లూరు, ఆవులమంద, ఎం.గంగవరం గ్రామాల్లో వరి పంటలను పరిశీలించారు. కోతలను వాయిదా వేసుకోవాలన్నారు. ఎంపీడీవో సత్యకుమార్, రైతులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

దర్శి: ముండ్లమూరు మండలం తమ్మలూరుకు చెందిన దాసరి జాన్ ప్రభాకర్ అనారోగ్యంతో వైద్యశాలలో చేరాడు. చికిత్స నిమిత్తం బాధితుడికి మంజూరైన రూ.2 లక్షల ఎల్‌వోసీ చెక్కును శనివారం అతడి కుటుంబ సభ్యులకు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి అందజేశారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జరుగుమల్లిలో స్వామిత్వ సర్వే

జరుగుమల్లి: జరుగుమల్లిలో శనివారం డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వరరావు ఆధ్వర్యంలో స్వామిత్వ రెండో విడత సర్వేకు సంబంధించి ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. సాఫ్ట్‌వేర్‌లో జనరేట్ అయిన వివరాలను ఆస్తుల యజమానులకు చదివి వినిపించారు. సర్పంచి పున్నారావు అధ్యక్షతన 279 మంది యజమానులు వీటిని అంగీకరించినట్లు అధికారులు తెలిపారు. గ్రీవెన్స్‌లో 4 అభ్యంతరాలు వచ్చాయన్నారు. కొందరు వలసలు వెళ్లిన కారణంగా అందుబాటులో లేరని వారికి వాట్సప్ ద్వారా సర్వే చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెదేపా నాయకుడు డి.సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి విద్యులత, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ సభలో పాల్గొన్న అధికారులు, స్థానికులు

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

ముండ్లమూరు, న్యూస్‌టుడే: రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెదేపా దర్శి నియోజవకర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. మండలంలోని శింగన్నపాలెంలో రైతన్నా- మీకోసం కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అన్నదాతల సమస్యలు తెలుసుకున్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పంచసూత్రాలు తీసుకొచ్చారని వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రాల సేవలను రైతుల సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి కమిషన్ ఛైర్‌పర్సన్ పొడపాటి తేజస్విని మాట్లాడుతూ.. పులివెందులకు సాగునీటిని అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడదేనని వివరించారు. దర్శి నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలోనే ఉంచినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ల చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లలిత్‌సాగర్, తెదేపా నాయకులు కూరపాటి శ్రీనివాసరావు, సోమేపల్లి శ్రీనివాసరావు, నరసింహారావు, చంద్రమౌళి, ఏడీఏ బాలాజీనాయక్, ఏవో తిరుమలరావు, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గొట్టిపాటి లక్ష్మి, పక్కన పొడపాటి తేజస్విని

విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: వసతి గృహాల్లోని పేద విద్యార్థులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పిస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాలవీరాంజనేయ స్వామి తెలిపారు. సింగరాయకొండలోని బాలికల గురుకుల పాఠశాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఆవరణలో పారిశుద్ధ్య లేమిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రిన్సిపల్ రమాదేవిని ఆదేశించారు. అనంతరం బాలికలతో మాట్లాడి పాఠశాలలోని సమస్యలు, వసతులపై ఆరా తీశారు. ప్రతి చోటా శుద్ధజల కేంద్రాలను ఏర్పాటు చేసి సురక్షితమైన తాగు నీరు అందిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి ఉన్నత చదువుల్లో రాణించి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని సూచించారు. అనంతరం స్థానిక చేపల మార్కెట్ ఆధునికీకరణ, ఎస్సీ బాలుర వసతి గృహ మరమ్మతులు పరిశీలించారు. పనుల్లో నాణ్యత తగ్గరాదని, త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేష్, సీఐ హజరత్తయ్య, మండల తెదేపా అధ్యక్షుడు బ్రహ్మయ్య, చంటి, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో వసతులపై బాలికలతో మాట్లాడుతున్న మంత్రి స్వామి

వీధి దీపాలు.. వెలగక ఇక్కట్లు

తాళ్లూరు మండలం బొద్దికూరపాడులోని పలు వీధుల్లో వీధి దీపాలు వెలగడం లేదు. రామాలయం వద్ద, మసీదు ప్రాంతం, పోలంరెడ్డి బజారు, ఇతర వీధుల్లో రాత్రివేళ చీకట్లు అలముకుంటున్నాయి. దీంతోపాటు మొంథా తుపాను ప్రభావంతో కొన్ని దీపాలు పాడై పోవడం, మరి కొన్ని చోట్ల లైన్లు సరిగా లేనందువల్ల ఇబ్బందులు తలెత్తాయి. ఈ విషయమై డిప్యూటీ ఎంపీడీవో మల్లీశ్వరి మాట్లాడుతూ త్వరలోనే వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తామని ఆమె తెలిపారు. -న్యూస్‌టుడే, తాళ్లూరు

ఉప్పొంగిన భూగర్భ జలం

పీసీపల్లి మండలం మురుగుమ్మిలో వాటర్‌షెడ్ పనులు మంచి ఫలితమిచ్చాయి. వర్షాలకు కుంటలు, చెక్‌డ్యాంలు, కందకాల్లో నీరు చేరడంతో భూగర్భ జలాలు పెరిగాయి. ఈ సందర్భంగా శనివారం డ్వామా పీడీ జోసెఫ్ కుమార్ తన బృందంతో కలిసి నీటి కుంటలను పరిశీలించారు. భూగర్భ జలాలు పెరగడంపై రైతులతో మాట్లాడారు. బోరు బావి నుంచి వస్తున్న నీటిని పరిశీలించారు. అధికారులు, గ్రామస్థులు ఉమ్మడిగా కృషి చేయడంపై జాతీయ స్థాయిలో గ్రామానికి అవార్డు, నగదు పురస్కారం దక్కిందిద. -న్యూస్‌టుడే, పీసీపల్లి

ఆకట్టుకున్న ఫుడ్ ఫెస్టివల్

వెలిగండ్ల కస్తూర్బా విద్యాలయంలో శనివారం బాలికలు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థినులు స్వయంగా తయారు చేసిన సలాడ్, లడ్డు, నూనెలేని వంటకాలను ప్రదర్శించారు. రోజు తీసుకునే ఆహారంలో నూనె వినియోగం తగ్గించుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారులు హేమవతి, మౌనికలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో దాసు ప్రసాద్, ప్రిన్సిపల్ సుశీల తదితరులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, వెలిగండ్ల

కల్యాణం.. కమనీయం

తాళ్లూరులో శనివారం పద్మావతీ అలివేలుమంగా సమేత శ్రీనివాస కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఇక్కడి సరస్వతి ఉన్నత పాఠశాలలో విద్యా సంస్థల అధినేత ఏవీ.రమణారెడ్డి, సతీమణి పద్మ ఆధ్వర్యంలో ఈ వేడుక నిర్వహించారు. దేవ, దేవుళ్లను పూలమాలలతో అలంకరించారు. అయ్యప్ప, శివ మాలల దీక్షాపరులు కీర్తనలు ఆలపిస్తూ భజనలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై ఈ వేడుక తిలకించారు. దీక్షాపరులకు సద్ది ఏర్పాటు చేశారు. -న్యూస్‌టుడే, తాళ్లూరు

మలుపులు.. తరచూ ప్రమాదాలు

తాళ్లూరు-తూర్పుగంగవరం రహదారిలో అధికంగా ఉన్న మలుపులు ప్రమాదాలకు దారి తీస్తున్నాయి. తరచూ వేగంగా వస్తున్న వాహనాలు ఢీకొంటున్నాయి. కొత్తపాలెం పోలేరమ్మ ఆలయం వద్ద, మాధవరం సమీపాన, లింగాలపాడుల్లోని మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. చిత్రంలోనిది మాధవరం శివారున ఉన్న మలుపు. ఈ విషయమై ర.భ.శాఖ డీఈ గోపీకృష్ణ మాట్లాడుతూ వెంటనే అక్కడి సమస్యపై విచారించి ప్రమాదాలకు తావులేకుండా చర్యలు చేపడతామని తెలిపారు. -న్యూస్‌టుడే, తాళ్లూరు

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

?: తాళ్లూరు మండలం తూర్పుగంగవరం నుంచి ఎన్నెస్పీ కాలనీకి వెళ్లే రహదారిలో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. దీంతో రాత్రివేళ అటువైపుగా రాకపోకలు సాగిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. –వెంకటేశ్వర్లు, తూర్పుగంగవరం

✓: త్వరలోనే కొత్త దీపాలు వేయించి సమస్య పరిష్కరిస్తాం. -మల్లీశ్వరి, పంచాయతీ కార్యదర్శి

?: మర్రిపూడి మండలం వెంకటకృష్ణాపురం బీసీ కాలనీలో వీధిదీపాలు వెలగడం లేదు. –వెంకటరావు, స్థానికుడు

✓: విద్యుత్తు సిబ్బందితో మాట్లాడి వెంటనే మరమ్మతులు చేయిస్తాం. –జగదీష్, ఎంపీడీవో

?: హనుమంతునిపాడు మండలం రసీదుపురం - లింగారెడ్డిపల్లి క్రాస్‌రోడ్డు రాళ్లతేలి నడిచేందుకు వీలులేకుండా ఉంది. – జి.నరసయ్య స్థానికుడు

✓: లింకు రోడ్లకు అంచనాలు పంపించాం. నిధులు విడుదలయితే పనులు చేయిస్తాం. –బ్రహ్మయ్య, పంచాయతీరాజ్ ఏఈ

- న్యూస్‌టుడే, తాళ్లూరు, మర్రిపూడి, హనుమంతునిపాడు

మంచినీటి ట్యాంకు శుభ్రం

స్పందనకు వందనం

తాళ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని మాధవరం ప్రధాన వీధిలో రామతీర్థ జలాశయ పథకం ద్వారా మంచినీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన మినీ ట్యాంకు దుస్థితికి చేరింది. దట్టంగా పాచిపట్టి అధ్వానంగా తయారైంది. ఈ కారణంగా నీరు కలుషితమయ్యే ప్రమాదం నెలకొనడంతో 'ఈనాడు'లో శనివారం 'ట్యాంకు ఇలా...నీరు తాగేదెలా' శీర్షికన ప్రచురితమైన చిత్రవార్తకు పంచాయతీ కార్యదర్శి షహనాజ్‌బేగం స్పందించారు. సిబ్బందితో ట్యాంకును శుభ్రం చేయించారు.

విద్యుత్తు స్తంభం తొలగింపు

కనిగిరి, న్యూస్‌టుడే: కనిగిరి పట్టణంలోని శివనగర్‌కాలనీలో కొమ్మిరెడ్డి శ్రీను ఇంటికి అడ్డుగా ఉన్న విద్యుత్తు స్తంభం వల్ల వారు 20 ఏళ్లుగా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై శుక్రవారం చాయ్ 3.0 కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పరిష్కారం చూపాలని విద్యుత్తు అధికార్లను ఆదేశించారు. దీంతో శనివారం ఆ స్తంభాన్ని తొలగించారు.

మౌలిక వసతుల కల్పనకు ఆమోదం

దర్శి, న్యూస్‌టుడే: పట్టణంలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పలు పనులకు కౌన్సిల్ సమావేశం ఆమోదం తెలిపింది. మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ పిచ్చయ్య అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం నిర్వహించారు. రూ.1.5 కోట్ల ఒడా నిధులతో 4 పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. రూ.10 లక్షల జనరల్ ఫండ్‌తో 2, 16 వార్డుల్లో తాగునీటి పైపులైన్ ఏర్పాటు, 2వ వార్డులో రూ.5 లక్షలతో కాలువల నిర్మాణానికి ఆమోదం తెలిపారు. అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరణ పథకం గురించి అవగాహన పెంచేలా కృషి చేయాలని సభ్యులు సూచించారు. సమావేశంలో కమిషనర్ మహేష్, అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఛైర్మన్ పిచ్చయ్య, కమిషనర్ మహేష్ తదితరులు

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు

పీసీపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే తమ పార్టీవారైనా సరే కఠిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్, ఎస్సైలను ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశించారు. శనివారం మండలంలోని నేరేడుపల్లిలో రైతన్నా మీకోసం కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు వెంగళాయపల్లి గ్రామస్థులు ఆక్రమణలపై ఫిర్యాదు చేశారు. గ్రామ శివారు ప్రాంతంలోని శాంచెరువు, కట్టపై ఉన్న కర్రను నరికి కొంతభాగాన్ని చదును చేశారు. కట్టపై వెళ్లేందుకు రహదారి సైతం ఏర్పాటు చేశారు. గ్రామస్థుల వినతి మేరకు అప్పటికప్పుడే తహసీల్దార్ ఉష తమ సిబ్బంది, రైతులతో వెళ్లి పరిశీలించారు. మరోసారి పూర్తిగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు తెలిపినట్లు గ్రామస్థులు చెప్పారు.

వెంగళాయపల్లి శివారున ఆక్రమిత భూమిని పరిశీలిస్తున్న తహసీల్దార్ ఉష

బడిలో సందడే సందడి

సి.ఎస్.పురం,న్యూస్‌టుడే: సి.ఎస్.పురం జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డే జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయించారు. పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన బాలబాలికలకు బహుమతులు పంపిణీచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.310

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: కొండపి పొగాకు వేలం కేంద్రంలో శనివారం కిలో గరిష్ఠ ధర రూ.310 పలికినట్లు నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. బోర్డు పరిధిలోని గుర్రపడియా, నరసరాజుపాలెం, కే.అగ్రహారం, చతుకుపాడు గ్రామలకు చెందిన రైతులు 1,409 బేళ్లను అమ్మకానికి తీసుకురాగా, అందులో 1,033 కొనుగోలు చేశారు. మిగిలిన వాటిని వివిధ కారణాలతో తిరస్కరించారు. కిలో పొగాకు కనిష్ఠ ధర రూ.50 పలికిందన్నారు.

ప్రత్యామ్నాయ పంటల సాగు మేలు

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: రైతుల కృషికి తగిన రీతిలో అన్ని రకాల పొగాకు బేళ్లకు న్యాయమైన ధరలు చెల్లించాలని పొగాకు బోర్డు ఇన్‌ఛార్జి రీజనల్ మేనేజర్ రామారావు సూచించారు. శనివారం కొండపి వేలం కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ముందుగా వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్‌తో కలిసి వేలం ప్రక్రియను పరిశీలించారు. అనంతరం రైతులు, కొనుగోలు దారులతో మాట్లాడారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలన్నారు. శనగ, పెసర, మినుము పంటలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అధిక ధరలకు భూములను కౌలుకు తీసుకోవద్దన్నారు. బోర్డు అనుమతి మేరకే పొగాకు సాగు చేయాలని సూచించారు.

రైతులతో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి ఆర్ఎం రామారావు

మాస్టార్లు.. అయ్యారు క్రీడాకారులు

ఉత్సాహంగా ఉపాధ్యాయుల ఆటల పోటీలు

తాళ్లూరు, న్యూస్‌టుడే: నిత్యం పాఠాల బోధనలో తలమునకలయ్యే ఉపాధ్యాయులు ఒక్కసారిగా క్రీడాకారులుగా మారిపోయారు. తమలో దాగి ఉన్న ఆటగాళ్లను తట్టిలేపారు. దీంతో ఆయా పాఠశాలల్లో సందడి వాతావరణం నెలకొంది. తాళ్లూరులోని వీకే ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఎంఈవోలు జి.సుబ్బయ్య, ఎల్.సుధాకరరావు, ఏఎస్సై సీహెచ్.భాస్కరరావులు వీటిని ప్రారంభించారు. వివిధ పాఠశాలల నుంచి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి జట్లుగా ఏర్పడి తలపడ్డారు. పీఎంసీ ఛైర్మన్ ఏ.సత్యవర్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

● హనుమంతునిపాడు: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈవోలు పెద్దిరాజు, రమణయ్యలు ఆటల పోటీలు ప్రారంభించారు. ఉపాధ్యాయులకు క్రికెట్, బ్యాడ్మింటన్, ఉపాధ్యాయినులకు త్రోబాల్, వాలీబాల్ తదితర పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచినవారు డివిజన్, జిల్లా స్థాయిలో పాల్గొంటారని, అక్కడ విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర స్థాయిలో ఆడుతారని గేమ్స్ కోఆర్డినేటర్ ఎస్.జిలానిబాష తెలిపారు. హెచ్‌ఎం నరసింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.

తాళ్లూరులో పోటీలు ప్రారంభించి మాట్లాడుతున్న ఎంఈవో సుబ్బయ్య

● దొనకొండ: స్థాని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు ఉత్సాహంగా క్రికెట్ ఆడారు. ఎంఈవో సాంబశివరావు, ప్రధానోపాధ్యాయుడు రామాంజనేయులు పోటీలను ప్రారంభించారు. ● సి.ఎస్.పురం: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో క్రికెట్, త్రోబాల్ పోటీలను ఎంఈవో జగన్నాథం ప్రసాదరావు ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయిని షేక్ ఖాదరున్నీసా బేగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ● దర్శి: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జడ్పీ బాలికోన్నత పాఠశాలలో పోటీలను ఎంఈవోలు మాల కొండయ్య, రమాదేవిలు ప్రారంభించారు.

హెచ్‌ఎంపాడులో వాలీబాల్ ఆడుతున్న ఉపాధ్యాయినులు



బ్యాటింగ్ చేస్తున్న సీఎస్‌పురం ఎంఈవో ప్రసాదరావు

దొనకొండలో బ్యాట్ పట్టిన ఎంఈవో సాంబశివరావు, పక్కన ప్రధానోపాధ్యాయుడు రామాంజనేయులు

(c) eenadu

బహుమతులు అందజేస్తున్న శ్రీరామ్ హైస్కూలు ప్రతినిధులు

గెలుపొందిన వారితో అపెక్స్ స్కూలు కరస్పాండెంట్

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

సత్వరం స్వామిత్వ సర్వే పూర్తి

చీమకుర్తి, న్యూస్‌టుడే: స్థిరాస్తికర్తల జారీకి సంబంధించి జరుగుతున్న స్వామిత్వ సర్వేను సత్వరం పూర్తిచేయాలని జిల్లా పంచాయతీ అధికారి ఎం. వెంకటేశ్వరరావు కోరారు. చీమకుర్తి మండలం ఇలపావులూరులో శనివారం నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. డీపీవో మాట్లాడుతూ ఆయా పంచాయతీల్లో స్వామిత్వ సర్వేను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామసభ నిర్వహించి అభ్యంతరాలు, అనుకూలతలను నమోదు చేయాలన్నారు. గ్రామసభ సంబంధించిన ఫొటోలు, వీడియోలను తప్పనిసరిగా భద్రపరచాలని సూచించారు. ఎంపీడీవో కె.రామచంద్ర, డిప్యూటీ ఎంపీడీవో కె.శ్రీధర్‌రావు, సర్పంచి పులి రమణమ్మ, పంచాయతీ అభివృద్ధి అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశంసలు కురిపించిన ప్రసంగాలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు చేపట్టిన ప్రతిభాపాటవ పోటీల్లో భాగంగా శనివారం నగరంలోని శ్రీరామ్ హైస్కూలు, అపెక్స్ హైస్కూలులో ప్రసంగ పోటీలు నిర్వహించారు. 'చరవాణి వినియోగం..విద్యార్థులపై ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన పోటీల్లో 7,8,9,10 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీరామ్ ఒలింపియాడ్ స్కూలులో జరిగిన పోటీలో 9వ తరగతి విద్యార్థులు ఎం.జీవన ప్రథమ, టి.శశిధర్ ద్వితీయ, సి.హెచ్ వీర వెంకట మౌనిక తృతీయ స్థానాల్లో నిలిచారు. పాఠశాల డైరెక్టర్ వి.శ్రీరామలురెడ్డి, ప్రిన్సిపల్ ఎస్.బిందుమోల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ● అపెక్స్ హైస్కూలులో జరిగిన పోటీలో ఏడో తరగతి విద్యార్థి ఎన్.దక్షిత్ ప్రథమ, 9వ తరగతి విద్యార్థి బి.క్షేత్రిక ద్వితీయ, 7వ తరగతి విద్యార్థి జి.దీక్షిత్‌సాయి తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ శివకోటిరెడ్డి, డైరెక్టర్ రాజశేఖర రెడ్డి, ఇన్‌ఛార్జి శశి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

దిత్వాతో యంత్రాంగం అప్రమత్తం

◆ సహాయక కేంద్రం ఏర్పాటు

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం దిత్వా తుపానుగా మారుతుందని వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో నగరపాలక సంస్థ అప్రమత్తమైంది. ఇటీవల మొంథా తుపాను దాటికి నగరం జలమయమైంది. ఈ నేపథ్యంలో యంత్రాంగం అప్రమత్తమైంది. కమిషనర్ కె. వెంకటేశ్వరరావు శనివారం సిబ్బందితో అత్యవసర సమావేశం నిర్వహించారు. భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరికలు రావడంతో ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు సిబ్బంది మొత్తం అందుబాటులో ఉండాలన్నారు. పునరావాస కేంద్రాలకు అనువైన భవనాలను సిద్ధం చేసుకోవాలన్నారు. 24 గంటలు పనిచేసే సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. 08592 227766 నంబరుకు ఫోన్ చేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. 15 మంది సిబ్బందితో సహాయ బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఎదురైనా ఈ కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం సెలవు అయినా సచివాలయ సిబ్బంది విధుల్లో ఉండాలని ఆదేశించారు. తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు ఎవరూ సెలవు పెట్టవద్దన్నారు. సమావేశంలో సహాయ కమిషనర్ రాంబాపాల్‌రెడ్డి, ఎంహెచ్‌వో వైష్ణవి, ఎంఈ ఐసయ్య, ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

సిబ్బందికి సూచనలిస్తున్న కమిషనర్

పన్ను వసూలు వందశాతం పూర్తికావాలి

నగరంలో ఆస్తి, నీటిపన్ను బకాయిలపై కమిషనర్ వెంకటేశ్వరరావు సమీక్ష జరిపారు. కుళాయి పన్ను బకాయి వసూలుతోపాటు అక్రమ కుళాయిలను క్రమబద్ధీకరించాలన్నారు. ప్రభుత్వం అమృత్ పథకం కింద మంజూరు చేసిన వాటికి సంబంధించి చెల్లించాల్సిన డొనేషన్ వెంటనే వసూలు చేయాలన్నారు. ఆస్తి, కుళాయి పన్నులను డిసెంబర్ 31 నాటికి వంద శాతం జమ చేసేలా చూడాలని రెవెన్యూ విభాగం సిబ్బందిని ఆదేశించారు.

తీర గ్రామాల్లో నిఘా

ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు

ఒంగోలు నేరవిభాగం: దిత్వా తుపాను నేపథ్యంలో జిల్లాలో భారీ, అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు సూచించారు. తీరప్రాంతంలోని కొత్తపట్నం, మడనూరు, ఈతముక్కల, పాకల, ఊళ్లపాలెం, కనపర్తి బీచ్‌ల్లో సముద్రపు అలలు తాకిడి ఎక్కువగా ఉంటుందని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదన్నారు. శిథిలావస్థలో ఉన్న గోడలు, పాత భవనాలు, విద్యుత్తు స్తంభాలు, భారీ వృక్షాలకు దూరంగా ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే 112కు, స్థానిక పోలీసుస్టేషన్‌కు సమాచారమివ్వాలని ఆయన కోరారు.

ఆత్మ విశ్వాసమే ఆయుధం

జెండా ఊపి పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జనార్దన్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆత్మ విశ్వాసమే ఆయుధంగా దివ్యాంగులు ముందడుగు వేయాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఉద్బోధించారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక నెల్లూరు బస్టాండ్‌లోని డీఆర్‌ఆర్‌ఎం ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో రాణించే సత్తా దివ్యాంగుల సొంతమన్నారు. అందువల్ల వారికి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడీ సువార్త, డీఈవో కిరణ్‌కుమార్, డీఎస్‌డీవో రాజేశ్వరి, ఏఎంసీ ఛైర్మన్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని పలు పాఠశాలలకు చెందిన దివ్యాంగ విద్యార్థులు, సంఘాల నాయకులు, ఉద్యోగులు ఉత్సాహంగా వివిధ ఆటల పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. తొలుత ఎమ్మెల్యే జనార్దన్ జెండా ఊపి పోటీలు ప్రారంభించారు.

పోటీ పడుతున్న దివ్యాంగులు

లేబర్ కోడ్‌లతో కార్మికులకు అన్యాయం

మాట్లాడుతున్న ఏఐటీయూసీ నేత సుబ్బయ్య

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: కార్మికుల హక్కులు హరించే నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకట సుబ్బయ్య డిమాండ్ చేశారు. స్థానిక మల్లయ్య లింగం భవన్‌లో శనివారం ఏఐటీయూసీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో భాజపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందన్నారు. దేశవ్యాప్తంగా నాలుగు లేబర్ కోడ్లు రద్దు కోరుతూ ఆందోళనలు, ధర్నాలు చేస్తున్నా కేంద్రం ఏకపక్షంగా వ్యవహరిస్తోందన్నారు. సమాన పనికి సమాన వేతనం, పని గంటల తగ్గింపు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రాధాకృష్ణమూర్తి, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్.నారాయణ, నాయకులు కె.వెంకటేశ్వర్లు, డి.మల్లికార్జున పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

సదస్సులో మాట్లాడుతున్న ఎంవీఐ భాస్కర్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఎంవీఐ జి.భాస్కర్ సూచించారు. జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో ఒంగోలు సమీపంలోని పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం రోడ్డు ప్రమాదాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాన్ని నడపడం చట్టరీత్యా నేరమన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని సూచించారు. ఎవరైనా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం చట్టరీత్యా నేరమన్నారు. కార్యక్రమంలో ఎంవీఐ జయప్రకాష్, కళాశాల ప్రధానాచార్యులు జీవీకే.మూర్తి, ఏవో రమణ, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగ క్రీడాకారులకు చేయూత

ఒంగోలు నగరం: అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా స్థానిక డీఆర్ఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతున్న పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు సూర్యశ్రీ దివ్యాంగుల ట్రస్ట్ ఆల్పాహారం అందజేసింది. సుమారు 500 మంది దివ్యాంగులకు ట్రస్ట్ ప్రతినిధులు సర్దార్, షహనాజ్ అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకుడు మండవ మురళీకృష్ణ ప్రారంభించారు. మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ చైర్మన్ మారెళ్ల సుబ్బారావు పాల్గొన్నారు.

శుద్ధజలం అందించేందుకు

చీమకుర్తి, న్యూస్‌టుడే: గోనుగుంట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏడాది పొడవునా శుద్ధజలం అందజేసేందుకు చీమకుర్తి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం అన్నం రామాంజనేయులు, రామకృష్ణలు రూ.17 వేలు నగదు అందజేశారు.

నేడు విద్యుత్తు బిల్లులు చెల్లించొచ్చు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు బిల్లుల చెల్లింపు దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా అన్ని కౌంటర్లు ఆదివారం కూడా తెరిచే ఉంటాయని విద్యుత్తుశాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఓ ప్రకటనలో కోరారు.

అధికారుల దృష్టికి సమస్యలు

చీమకుర్తి, న్యూస్‌టుడే: గ్రామాల్లో సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకు రావాలని చీమకుర్తి తహసీల్దారు ఆర్.బ్రహ్మయ్య కోరారు. బండ్లమూడి ఎస్సీ కాలనీలో శనివారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. తహసీల్దారు మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానమే అన్నారు. ఎవరైనా కులవివక్ష చూపినా, అంటరానితనాన్ని ప్రోత్సహించినా శిక్షార్హం అవుతుందన్నారు. సీఐ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల హక్కులకు ఎవరూ భంగం కలిగించకూడదన్నారు. ఎంపీడీవో కె.రామచంద్ర, వ్యవసాయాధికారి డి.వి.భాస్కర్, ఎంఈవోలు నరసింహారావు, కె.శివాజీ, వివిధ శాఖల ఏఈలు శాంతిప్రియ, సునీల్ కుమార్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలులో నేత్రదానం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: బాపట్ల జిల్లా నరసాయిపాలెంకు చెందిన పెద్దిమ్మ (98) శనివారం ఒంగోలులో మృతిచెందగా, ఆమె నేత్రాలను దానంచేశారు. కుమార్తె పిన్నక లక్ష్మి, ప్రోత్సాహక ఐక్యవేదిక నాయకులు ఎస్వీ రంగారెడ్డి సమక్షంలో కార్నియా సేకరించారు.

మద్దిపాడులో చీకట్లు

మద్దిపాడు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో పలు కాలనీలు అంధకారంలో మగ్గుతున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత కొత్త స్తంభాలను మండల కేంద్రంలో ఏర్పాటు చేశారు. దీంతో వీధి దీపాలను తొలగించి కొత్త స్తంభాలను నెలకొల్పారు. అసలే పనులు నత్తనడకన సాగాయని, ఆపై వీధి దీపాల ఏర్పాటును మరిచారని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వర్షాలు పడి రహదారులు గుంతలమయం కావడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనికితోడు శునకాల బెడదతో స్థానికులు బెంబేలెత్తుతున్నారు. పడమరపాలెం బొడ్రాయి సెంటర్ నుంచి గ్రామ చివర వీధి వరకు అంధకారం ఉంది. మద్దిపాడు ప్రధాన వీధిలో మెయిన్ రహదారిలో ఒక్క వీధి దీపం మాత్రమే వెలుగుతోంది.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన ప్రకాశం జిల్లా, ఒంగోలు పట్టణం, భవాని వీధి, నిర్మల్‌నగర్, డోరు నెం. 8-442-3రులో నివాసం, శ్రీ **పొడపాటి రమణయ్యగారి కుమారుడు మల్లిఖార్జునరావు** అనువారు నాకు యిచ్చిన సమాచారం మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా..

లోగా క్రింది షెడ్యూలు దాఖలాస్థిని గురించి గాడిపర్తివారిపాలెం గ్రామ కాపురస్తులు శ్రీమతి తెలికేపల్లి సీతాలక్ష్మిగారు మరియు తెలికేపల్లి ఉమామహేష్ కుమార్‌గార్లు **తే.24.02.2007** దిన **శ్రీ తెలికేపల్లి ఉమాశంకర్** గారి పేరుతో శెటిల్‌మెంటు దస్తావేజు వ్రాయించి ఒంగోలు స.రి. వారి ఆఫీసులో **ద.నెం. 2160/2007రుగా** రిజిష్టరు కాబడి, సదరు ఉమాశంకర్ గారికి హక్కు సంక్రమించి వారి స్వాధీనానుభవములో కలిగి నిర్వివాదముగా అనుభవించుచు వారి అవసరముల నిమిత్తం సదరాస్థిని నా క్లయింటుకు విక్రయించుటకు ఖరారుపడి, నా క్లయింటు పేరుతో స్థిరాస్థి విక్రయ ఖారరు అగ్రిమెంటు వ్రాసియున్నారు. క్రింది షెడ్యూలు దాఖలా ఆస్థికి సంబంధించి సదరు ఉమాశంకర్ గారి పేరున గల **ఒరిజినల్ ద.నెం. 2160/2007రు** వారి వద్ద పోయినది అని నా క్లయింటుకు తెలిపియున్నారు. క్రింది షెడ్యూలు దాఖలాస్థిని కొనుగోలు చేయుటకు నా క్లయింటు సదరాస్థిని తాకట్టుగా వుంచి బ్యాంకు నందు రుణము పొందుటకు సిద్ధంగా ఉండియున్నారు. కావున క్రింది షెడ్యూలు దాఖలాస్థిపై ఎవ్వరికైనను ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలుగానీ, తాకట్లుగానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన పదిహేను (15) రోజులు లోపల వ్రాతపూర్వకమైన ఆధారములతో క్రింది అడ్రసుకు తెలియపరచవలెను. లేనియెడల సదరాస్థి నిర్వివాదమైన ఆస్థియని ధృవపరచుకొని నా క్లయింటు వారి పేరుతో విక్రయపత్రం పొంది బ్యాంకు నందు తనకాపరిచి ఋణము పొందగలరు. తదుపరి సదరాస్థిపై ఎటువంటి ఆక్షేపణలు వచ్చిన యెడల అట్టివి చెల్లనేరవు మరియు నా క్లయింటు మరియు వారి బ్యాంకు వారి తనఖా హక్కులను బద్ధపరచజాలవు అని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు:– ప్రకాశం జిల్లా - ఒంగోలు స.రి. యిలాకా - ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్ - **ఒంగోలు గ్రామ సర్వే నెం. 238రులో 17 గదుల 51 చ.అ.లు లేక 141.66 చ.గ.లు** ఖాళీ స్థలము మరియు యిందులో గల ఆర్‌సిసి గ్రౌండ్, ఫస్ట్ మరియు సెకండ్ ఫ్లోరు ఆర్‌సిసి బిల్డింగుకు హద్దులు. **తూర్పు:** 20 అ.లు వెడల్పు గల రోడ్డు - యాదిశ 25 అ.లు, **దక్షిణం:** ప్లాటు నెం. 7, 10ర్ల స్థలం - యాదిశ 51 అ.లు, **పడమర:** తెలికేపల్లి శ్రీనివాసమూర్తి యితరులకు విక్రయించిన స్థలం - యాదిశ 25 అ.లు, **ఉత్తరం:** తెలికేపల్లి ఉమామహేష్ కుమార్ గారి స్థలం - యాదిశ 51 అ.లు.

సం/- **బొడ్డు రామలింగం, AP/1697-A/1992**

స్థలం: ఒంగోలు, అడ్వకేట్, డోరు నెం.8–513/జి1, బృందావన్‌నగర్,

తేది:29. 11. 2025 శ్రీసాయి ఎన్‌క్లేవ్, ఒంగోలు. ఫోన్: 98665 88599.

గౌరవనీయ డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ విశాఖపట్నం ముందు

గ్రౌండ్ & 1వ అంతస్తు, శ్రీ నారాయణ భవన్, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020.

ఓ.ఏ. 1108/2025

బ్యాంక్ ఆఫ్ బరోడా, ఒంగోలు MSME బ్రాంచి (పూర్వపు విజయా బ్యాంక్) ప్రకాశం జిల్లా, ప్రాతినిధ్యం వహిస్తున్న పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ ...దరఖాస్తుదారు బ్యాంక్

మరియు

మెస్సర్స్ శ్రీ రాజ రాజేశ్వరి ట్రేడర్స్ మరియు ఇతరులు ...డిఫెండెంట్లు

మెస్సర్స్ శ్రీ రాజ రాజేశ్వరి ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ అప్పల సుధాకర్ రావు, డి.నెం. 37-1-430(6), 1వ లైన్, రామ్ నగర్, ఒంగోలు, ఆంధ్రప్రదేశ్-523001. **(1వ ప్రతివాది)**

శ్రీ అప్పల సుధాకర్ రావు, తండ్రి: వెంకట సుబ్బయ్య, మెస్సర్స్ శ్రీ రాజ రాజేశ్వరి ట్రేడర్స్, ప్రొప్రయిటర్, వయస్సు 59 సంవత్సరాలు, డి.నెం. 37-1-430(6), 1వ లైన్, రామ్ నగర్, ఒంగోలు, ఆంధ్రప్రదేశ్-523001 **...(2వ ప్రతివాది)**

శ్రీ కోచ్చెర్ల రమేష్, తండ్రి: వెంకట రావు, వయస్సు 48 సంవత్సరాలు, డి.నెం. 37-1-430/6, 1వ లైన్, రామ్ నగర్, ఒంగోలు, ఆంధ్రప్రదేశ్-523001, పాన్ నెం: CDOPK8528E. **(4వ ప్రతివాది)**

1వ, 2వ మరియు 4వ ప్రతివాదులకి పత్రికా ప్రచురణ ద్వారా సమన్లు జారీ చేయుటకు ప్రత్యామ్నాయ సర్వీస్

దరఖాస్తుదారు బ్యాంక్ మీపై ఋణాల రికవరీతో పాటు ప్రస్తుత మరియు భవిష్యత్తు వడ్డీ మరియు ఇతర ఉపశమనాల రికవరీ కోసం, బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థలకు చెల్లించవలసిన ఋణాల రికవరీ చట్టం, 1993 లోని సెక్షన్ 19 క్రింద ఈ ట్రిబ్యునల్‌లో దరఖాస్తును దాఖలు చేసింది.

ఈ దావాకు సమాధానం ఇవ్వడానికి మీరు **ది.30.12.2025 నాడు ఉదయం 10.30** గంటలకు లేదా ఆ తరువాత ట్రిబ్యునల్ సౌలభ్యం ప్రకారం వెంటనే ట్రిబ్యునల్ ముందు హాజరై, లిఖితపూర్వక వాంగ్మూలాన్ని దాఖలు చేయవలసిందిగా ఇందుమూలంగా మీకు సమన్లు జారీ చేయడమైనది.

మీరు ఏవైనా డాక్యుమెంట్లలను దాఖలు చేయదలిస్తే, మీరు వాటిని లిఖితపూర్వక వాంగ్మూలంతో పాటు ఒక జాబితాతో దాఖలు చేయవచ్చు.

మీరు వ్యక్తిగతంగా లేదా న్యాయవాది/ప్లీడర్ ద్వారా ట్రిబ్యునల్ ముందు హాజరైనప్పుడు, మీ రిజిస్టర్డ్ చిరునామాను మరియు హాజరు మెమోను తప్పనిసరిగా దాఖలు చేయాలి.

పై పేర్కొన్న రోజున మీరు హాజరుకావడంలో విఫలమైతే, మీరు లేకుండానే విచారణ జరిపి తీర్పు ఇవ్వబడుతుందని గమనించగలరు.

నా చేతుల మీదగా మరియు ఈ ట్రిబ్యునల్ యొక్క ముద్రతో ది.27.11.2025 తేదీన ఇవ్వబడింది.

సమన్లు జారీ చేసే అధికారం

అధీకృత అధికారి సంతకం

క్రికెట్, త్రోబాల్ జట్ల ఎంపిక

చీమకుర్తి, న్యూస్‌టుడే: బండ్లమూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయిలో ఉపాధ్యాయుల క్రికెట్, త్రోబాల్ జట్లను ఎంపిక చేశారు. క్రికెట్‌కు 16 మందిని, త్రోబాల్‌కు 12 మందిని ఎంపిక చేశారు. డిసెంబరు 13, 14 తేదీల్లో జరిగే డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల ఆటల పోటీల్లో వీరు మండల జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఎంఈవోలు నరసింహారావు, కె.శివాజీ, వ్యాయామ ఉపాధ్యాయులు ఎంపికలు నిర్వహించారు.

'కాటంరాజు జిల్లా'గా ప్రకటించాలి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: కొత్తగా ఏర్పాటవుతున్న మార్కాపురం జిల్లాకు 'కాటంరాజు జిల్లా'గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ జిల్లా యాదవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తంచేశారు. ఈ మేరకు స్థానిక జిల్లా విద్యుత్తు కార్యాలయం ఎదురుగా ఉన్న కాటంరాజు విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు మల్లెబోయిన రాజు మాట్లాడుతూ కాటంరాజు నల్లమల ప్రాంతాన్ని పరిపాలించి ప్రజల్లో మంచి గుర్తింపు పొందారని కొనియాడారు. ఈ మేరకు మార్కాపురం కేంద్రంగా ఏర్పాటుకానున్న నూతన జిల్లాకు 'కాటంరాజు' పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు రావులపల్లి శ్రీహరి, పాశం వెంకటేశ్వర్లు, కార్తీక్, జాజుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

మద్దిపాడు, న్యూస్‌టుడే

?: మద్దిపాడు మండలం వెల్లంపల్లి గ్రామ పంచాయతీ బీసీ కాలనీలో మంచి నీటి పైపు లైన్ లీక్ అయ్యింది. దీని మరమ్మతులకు గుంత తీసి పూడ్చలేదు. గుంత నిండా నీరు నిలిచి ప్రమాదకరంగా మారింది. చిన్న పిల్లలు పొరపాటు అటుగా వెళ్లి జారి పడితే ప్రమాదం తప్పదు. కాబట్టి గుంతను పూడ్చి ప్రమాదం జరగకుండా చూడండి.

- ముచ్చు ఆంజనేయులు, వెల్లంపల్లి

✓: పంచాయతీ సిబ్బందిని పంపించి తక్షణమే గుంతను పూడ్చి వేయిస్తాం. ప్రజలకు ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకుంటాం.

- చిట్టిబోయిన అనిల్‌కుమార్ యాదవ్, సర్పంచి, వెల్లంపల్లి.

?: మద్దిపాడు మండలం కేంద్రంలోని పడమర పాలెం బొడ్రాయి సెంటర్‌లో వీధి దీపాలు వెలగడం లేదు. దీనివల్ల రాత్రి సమయంలో బయటకు రావడానికి చిన్న పిల్లలు, వృద్ధులు ఇబ్బంది పడాల్సి వస్తోంది వీధి దీపాలు వెలిగించి ప్రజల ఇక్కట్లు తొలగించగలరు.

✓: పంచాయతీ సిబ్బందితో చర్చించి వీధి దీపాలు వెలిగే విధంగా చర్యలు తీసుకుని ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. **- చెన్నారెడ్డి, విద్యుత్‌శాఖ ఏఈ**

కొత్తపట్నం, న్యూస్‌టుడే

?: కొత్తపట్నం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదుట ప్రధాన రోడ్డు పక్కన డ్రైనేజీ నీరు నిలిచిపోతోంది. దీంతో విద్యార్థులు, రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నత అధికారులు వెంటనే సమస్య పరిష్కరించాలి. **- రాజేష్, కొత్తపాలెం.**

✓: ఎక్కడ అయితే సమస్య ఉందో..సిబ్బందిని పంపి పూర్తిగా తనిఖీ చేయిస్తాం. రెండు రోజుల్లో పూర్తి చేయించి ఇబ్బంది లేకుండా చూస్తాం. **- ధనలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి**

పక్కాగా రైతు కుటుంబాల సర్వే

మంగమూరు (సంతనూతలపాడు), న్యూస్‌టుడే: రైతు కుటుంబాల సర్వేను సమర్థంగా చేపట్టాలని జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎస్.శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం మంగమూరులో రైతన్నా..మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి ఆధారిత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి రైతన్నకు పెట్టుబడి సాయం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఏపీఏఐఎంఎస్ యాప్‌లో రైతుల వివరాలను నమోదు చేయాలన్నారు. రైతు సమస్యలను తెలుసుకోవాలని తెలిపారు. తెదేపా మండలాధ్యక్షుడు మద్దినేని హరిబాబు మాట్లాడుతూ గిట్టుబాటు ధర లేక శనగ ఉత్పత్తులు గోదాముల్లో మగ్గుతున్నాయన్నారు. వీటిని ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఒంగోలు సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి.రమేష్‌బాబు, ఏవో పి.పావని, తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, డీసీ ఛైర్మన్ నల్లూరి కృష్ణారావు, సొసైటీ అధ్యక్షులు నల్లూరి నారాయణరావు, నీటి సంఘం అధ్యక్షులు అబ్బూరి శ్రీను, రైతులు పాల్గొన్నారు.

అన్నదాతలతో చర్చిస్తున్న వ్యవసాయ శాఖాధికారులు

ప్రజా ఉద్యమాలు బలపరచాలి

చీమకుర్తి, న్యూస్‌టుడే: సీఐటీయూ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని, కార్మిక కర్షక ప్రజా ఉద్యమాలను బలపరచాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కంకణాల ఆంజనేయులు కోరారు. మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ చీమకుర్తి మండలం మర్రిచెట్లపాలెంలో శనివారం ప్రదర్శన నిర్వహించి విరాళాలు సేకరించారు. ఆయా ప్రభుత్వాలు అమలుచేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకే సిటు జాతీయ మహాసభలు విశాఖపట్నంలో నిర్వహిస్తున్నామన్నారు. సభల విజయవంతానికి అన్నివిధాలా సహకరించాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు, తన్నీరు సుజాత, కంకణాల వెంకటేశ్వర్లు, వంజా చెన్నయ్య, ఎస్.ఆదినారాయణ పాల్గొన్నారు.

విరాళాలు సేకరిస్తున్న నాయకులు

శిక్షణకు జడ్పీ సీఈవో

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జడ్పీ సీఈవో చిరంజీవి సోమవారం నుంచి 13 రోజులపాటు విజయవాడలోని ఏపీఎస్ఐఆర్డీలో శిక్షణ కోసం వెళ్లారు. ఎంపీడీవో నుంచి డీడీవోగా ఉద్యోగోన్నతి పొందిన అధికారులకు తొలివిడతగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ మేరకు జడ్పీ ఉప సీఈవో బాలమ్మకు ఇన్‌ఛార్జి సీఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ పి.రాజాబాబు ఉత్తర్వులు జారీ చేశారు.

గుంతలమయం.. ఆపై అడ్డదారిలో పయనం

న్యూస్‌టుడే, మద్దిపాడు : మద్దిపాడు - వెల్లంపల్లి మధ్య జాతీయ రహదారి గుంతలమయమై ప్రమాదకరంగా మారింది. మద్దిపాడు నుంచి వెల్లంపల్లి వైపు వెళ్లే మార్గంలో ఒంగోలు జాతర హోటల్ దాటిన తరువాత పొగాకుగూడెం వరకు సుమారు 300 మీటర్ల దూరం ఉంటుంది. ఈ మార్గంలో దాదాపు పెద్ద గుంతలు పదిహేను వరకూ ఉన్నాయి. కొన్ని గుంతలు రెండు మీటర్ల పొడవుతో పాటు లోతుగా ఉన్నాయి. దీంతో ఆ ప్రాంతంలో వాహనాలు అదుపుతప్పి పడిపోతున్నాయి. దీనికితోడు తాళ్లూరు నుంచి వెల్లంపల్లి మీదుగా వందల సంఖ్యలో వాహనాలు అపసవ్య దిశలో వస్తుంటాయి. దీంతో రాత్రి వేళ ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు ఈ రహదారిని మెరుగుపర్చాలని ప్రయాణికులు కోరుతున్నారు.

వెల్లంపల్లి - మద్దిపాడు మార్గంలో అపసవ్య దిశలో వస్తున్న వాహనాలు

ప్రమాదకరంగా ఉన్న భారీ గుంత

సంత పునరుద్ధరణకు కృషి

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఛైర్మన్ మన్నం రాజేశ్వరిప్రసాద్ తెలిపారు. శనివారం ఏఎంసీ కార్యాలయంలో పాలక వర్గం సమావేశంలో ఆమె మాట్లాడుతూ పశువుల సంత పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏఎంసీ కార్యదర్శి పి.దానమ్మ, వైస్ ఛైర్మన్ షేక్ ఖాజావలీ పాల్గొన్నారు.

పశుదాణా పంపిణీ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: పశు పోషకులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జనార్దన్ సూచించారు. కొప్పోలులో శనివారం నిర్వహించిన ఉచిత పశు వైద్యశిబిరంలో ఆయన పాల్గొని పశు దాణా పంపిణీ చేశారు. జిల్లా పశుసంవర్థకశాఖ అధికారి ఎన్.వెంకటేశ్వరరావు, డీడీ జగత్ శ్రీనివాసులు, ఈవో మురళీకృష్ణ, పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

గత 36 సం॥లుగా ఎందరో విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దిన మృధుస్వభావి, స్నేహశీలి శ్రీ కొమ్మాలపాటి శ్రీరామమూర్తి గారు నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న శుభసందర్భంగా వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ...

శ్రీమతి & శ్రీ కొమ్మాలపాటి శ్రీరామమూర్తి-శోభారాణి (లేటు)గార్లు

S.A., MPUPS, బొమ్మినేనివారిపాలెం, సంతనూతలపాడు (మం)

మండవ నాగేశ్వరరావు	బాలిన రామసుబ్బారావు	బొమ్మినేని కుమార్(ఎండ్లూరు)
కట్టా వెంకటేశ్వర్లు	ఆవుల శ్యామ్‌ప్రసాద్	మండవ సుబ్బారావు
నాగబోయిన భాస్కరరావు	చిడిపోతు వెంకటేశ్వరరావు	కుర్రా భాస్కరరావు
ముప్పలనేని బాలకృష్ణమూర్తి	చెన్నుపాటి వరప్రసాదరావు	నల్లూరి పూర్ణచంద్రరావు
వంకాయలపాటి రామారావు	జాగర్లమూడి సుబ్బారావు	మద్దినేని హరనాథ్‌బాబు
గనిపినేని హరనాథ్‌బాబు	కంకణాల ఆంజనేయులు	మద్దినేని హరిబాబు
నాగబోయిన చలపతిరావు	కాటూరి శ్రీనివాసరావు	జిల్లెళ్ళమూడి కోటేశ్వరరావు
మన్నె శ్రీరామమూర్తి	మండువ శ్రీరామమూర్తి	కొల్లిపాటి గాలేశ్వరరావు

దూసుకొస్తున్న దిత్వా!

జిల్లా యంత్రాంగం అప్రమత్తం
తీర ప్రాంతాల్లో హెచ్చరికలు

ఈనాడు, నెల్లూరు: జిల్లాపై దిత్వా తుపాను ప్రభావం ఉండొచ్చన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో యంత్రాంగం అప్రమత్తమైంది. శనివారమే జిల్లాలోని పలు ప్రాంతాల్లో వర్షపాతం నమోదు కాగా- ఆదివారం, సోమవారం ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని సమాచారం. ఆపై ఆకస్మిక వరద సూచన చేశారు. దాంతో ప్రజలు, మత్స్యకారులను అధికారులు జాగృతం చేశారు. లోతట్టు, తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ముందస్తుగా ఏర్పాట్లు చేశారు. వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు స్పష్టం చేశారు. నీటిపారుదలశాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్తు, ఆర్‌అండ్‌బీ, పంచాయతీ, పంచాయతీరాజ్, వ్యవసాయ, పశుసంవర్ధక, మున్సిపల్‌తో పాటు అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు 24/7 ప్రజలకు అందుబాటులో ఉండాలని జేసీ మొగిలి వెంకటేశ్వర్లు ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షాలు కురిసేటప్పుడు అత్యవసరమైతేనే బయటకు రావాలంటూ.. ప్రజలకు వివిధ జాగ్రత్తలు సూచించారు. మరోవైపు కృష్ణపట్నం ఓడరేవులో మూడో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు.. అందులో 24 గంటలు విధులు నిర్వహించేలా సిబ్బందిని ఏర్పాటు చేశారు. అన్ని ఆర్డీవో కార్యాలయాల్లోనూ కంట్రోల్ రూములు ఏర్పాటు చేస్తున్నారు. కలెక్టరేట్ కంట్రోలు రూం నెంబర్లు : 0861 - 2331261, 7995576699

పెంచల స్వామి వైభవం

పెంచలకోనలో శనివారం ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి సమేత పెనుశిల లక్ష్మీనరసింహస్వామి వార్లకు విశేష పూజలు నిర్వహించారు. అభిషేకం, కల్యాణోత్సవంతో పాటు తిరుచ్చి, సహస్రదీపాలంకరణ సేవ తదితరాలు నిర్వహించగా- భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు. - న్యూస్‌టుడే, రాపూరు

నాటి పాపం.. నేడు శాపం!

అక్రమ లేఅవుట్లను ప్రోత్సహించినట్లు విజిలెన్స్ విచారణలో తేటతెల్లం
ఇద్దరు ఏసీపీలతో పాటు.. మరో నలుగురిపై చర్యలకు ఆదేశం

ఈనాడు, నెల్లూరు: వైకాపా ప్రభుత్వంలో అప్పటి ప్రజాప్రతినిధులు చెప్పినదానికల్లా తలాడించిన అధికారుల అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండగా- వాటిలో భాగస్వాములైన అధికారులపై కూటమి ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. నెల్లూరు రూరల్ పరిధిలోని అల్లీపురం సమీపంలో నిబంధనలు ఉల్లంఘించి వేసిన అయిదు లేఅవుట్లకు భూమి బేసిక్ విలువపై పది శాతం జరిమానాతో పాటు జీవో నంబరు 275 ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దీంతో పాటు బాధ్యులైన అధికారులపై క్రమశిక్షణ చర్యలు, డ్రాఫ్ట్ ఛార్జి మెమోలు సిద్ధం చేయాలని ప్రభుత్వ కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు.

వైకాపా నేత అండతో...

గత ప్రభుత్వంలో అల్లీపురంలో అక్రమ లేఅవుట్లు పుట్టగొడుగుల్లా వెలిశాయి. వాటిపై పెద్దఎత్తున ఫిర్యాదులు అందినా.. నాటి అధికారులు పట్టించుకోలేదు. పైగా నిషేధిత జోన్లలో లేఅవుట్లకు.. వాటిలో నిర్మాణాలకూ అనుమతులు ఇచ్చారు. నగరానికి చెందిన ఓ వైకాపా నాయకుడి అండతో ఇష్టానుసారం వ్యవహరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై విజిలెన్స్ విచారణకు ఆదేశించగా.. అధికారుల పాత్ర నేరుగానే ఉన్నట్లు తేలింది. అయిదు లేఅవుట్లు పూర్తిగా నిషేధిత జాబితాలో ఉన్నా.. అక్రమార్కులతో చేతులు కలిపి రెగ్యులర్ లేఅవుట్లుగా ప్రచారం చేయడం.. అనుమతి లేకుండా నిర్మాణాలు చేస్తున్నా పట్టించుకోకపోవడం.. ప్రభుత్వ నిబంధనలు స్పష్టంగా ఉల్లంఘించినట్లు గుర్తించారు. వాటికి బాధ్యులను చేస్తూ ఆరుగురు అధికారులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్లాన్ అప్రూవల్‌లో అవకతవకలకు పాల్పడినట్లు తేలడంతో ఎల్‌టీపీ బొమ్మిరెడ్డి మహేంద్ర లైసెన్స్ రద్దు చేసి.. తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ప్రత్యేక బృందం ఏర్పాటుకూ..

నెల్లూరు నగరంతో పాటు కావలి, కందుకూరు, ఆత్మకూరు, బుచ్చిరెడ్డిపాళెం పురపాలికల్లో అనుమతి లేని లేఅవుట్లు, భవన నిర్మాణాలను పరిశీలించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అవసరమైతే జరిమానాలు విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకునే అధికారాలు దానికి ఇవ్వాలని స్పష్టం చేశారు.

బాధ్యులుగా గుర్తించిన నాటి అధికారులు వీరే..

బి.ధనంజయులు, ఏసీపీ(ఇన్‌ఛార్జి), నెల్లూరు, కె.దసయ్య, ఏసీపీ, ఎన్‌ఎంసీ, కె.వెంకటేష్, టీపీబీవో, 12వ వార్డు, బి.ప్రవీణ్‌కుమార్, టీపీవో, ఎన్‌ఎంసీ, కె.పవన్‌కుమార్, డబ్ల్యూఆర్‌ఎస్, 12వ వార్డు, కర్నం రామ్కి, డబ్ల్యూపీఆర్‌ఎస్, ఎన్‌ఎంసీ(ప్రస్తుతం ఆత్మకూరు యూఎల్‌బీ) వీరిలో పదవీ విరమణ చేసి ఉంటే.. ఏపీ రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకోనున్నారు.

జడ్పీ బడ్జెట్ సమావేశం 13న

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: జడ్పీ 2026-27 బడ్జెట్ ఆమోదానికి డిసెంబరు 13న సర్వసభ్య సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ విషయమై నూతన సీఈవో ఎల్.శ్రీధర్ రెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మతో భేటీ అయ్యారు. ఈ సారి సమావేశంలో ప్రధానంగా వ్యవసాయ శాఖతో పాటు ఇరిగేషన్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ, సాంఘిక సంక్షేమ, రహదారులు, భవనాలు, శాఖలపై సమీక్ష నిర్వహించనున్నారు.

మత్తు కోరలు.. మౌన జాడలు!

హెచ్చుమీరుతున్న గంజాయి బ్యాచ్ ఆగడాలు
చాపకింద నీరులా విక్రయాలు

న్యూస్‌టుడే, నెల్లూరు(నేర విభాగం)

జిల్లాలో గంజాయి విక్రయాలు.. గంజాయి బ్యాచ్‌ల ఆగడాలకు రెండు రోజుల్లో జరిగిన ఈ దారుణాలే నిదర్శనం. నిన్న మొన్నటి వరకు తమ దందాలో అడ్డొస్తున్నారని పలువురిపై దాడులు చేసుకున్న ఈ ముఠాలు.. ఇప్పుడు ఆగడాలకు అడ్డొస్తున్నారని ఏకంగా ఓ యువకుడిని అతి దారుణంగా కడతేర్చడం జిల్లా ప్రజలను తీవ్ర ఉద్విగ్నానికి గురి చేసింది. జిల్లాలో మత్తు విక్రయాలను కట్టడి చేశామని పోలీసులు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో చాపకింద నీరులా విస్తరిస్తున్న వైనాన్ని తేటతెల్లం చేసింది. ఇప్పటికైనా ఈ మొత్తం పరిస్థితికి అడ్డుకట్ట వేయడంతో పాటు యువత చెడు తోవ పట్టడానికి కారణమవుతున్న గంజాయిని పూర్తిస్థాయిలో అరికట్టాల్సిన అవసరం ఉంది.

నెల్లూరు ధనలక్ష్మీపురంలోని ఓ ఇంట్లో 22.4 కిలోల గంజాయిని గుర్తించిన పోలీసులు.. దాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు మొత్తం 25 కిలోలు దిగుమతి చేసుకోగా- అందులో 3 కిలోలను చిన్న చిన్న పొట్లాలుగా విక్రయించినట్లు నిర్ధారణకు వచ్చారు. ఇందుకు సంబంధించి గురువారం నలుగురిని అరెస్టు చేశారు.

నెల్లూరు గ్రామీణం హౌసింగ్ బోర్డు కాలనీలో శుక్రవారం ఓ యువకుడిని గంజాయి బ్యాచ్ దారుణంగా హత్య చేసింది. తమ వ్యాపారానికి, దందాకు అడ్డొస్తున్నారనే నెపంతో కక్ష పెంచుకుని ఓ మహిళే ఇదంతా చేయించింది. పోలీసులు సైతం ఈ అంశాలను నిర్ధారించారు.

విశాఖ నుంచి నెల్లూరుకు...

విశాఖపట్టణం జిల్లా నుంచి.. లారీలు, రైళ్లు, ఆర్టీసీ బస్సులు, ఇతర ప్రైవేటు వాహనాల ద్వారా కిలోల కొద్దీ గంజాయి జిల్లాకు చేరుతోంది. దీన్నే కొందరు వ్యక్తులు ప్రధాన ఉపాధి మార్గంగానూ ఎంచుకున్నట్లు తెలుస్తోంది. అక్కడి నుంచి సరకును తెచ్చేవారు జిల్లాకు చేరుకోగానే చిన్న లాడ్జీలు, హోటళ్లలో బస చేసి.. ప్రాంతాల వారీగా పంపిణీ చేస్తుంటారని సమాచారం. ప్రతి వారం మూడు, నాలుగు సార్లు ఇలా సరకు వస్తుండగా.. వ్యాపారం రూ. కోట్లలోనే జరుగుతోంది. ఇక్కడకు చేరిన సరకును కొన్ని ముఠాలు యువతనే లక్ష్యంగా చేసుకుని విక్రయిస్తుండటం.. ఎందరో జీవితాలు చిత్తవుతున్నాయి.

	2023	2024	2025 (ఆగస్టు వరకు)
కేసులు	16	13	11
సీజ్ చేసింది (కిలోల్లో)	369.45	111.900	291.765
అరెస్టులు	107	55	30

అన్ని వేళ్లు.. పోలీసుల వైపు..

జిల్లాలో గంజాయి విక్రయాలు.. ఆయా బ్యాచ్‌ల ఆగడాలు హెచ్చుమీరుతున్నా పోలీసులు మౌనం వహించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎక్కడ ఏ కూడలిలో.. ఏ దుకాణంలో.. ఎవరు విక్రయిస్తున్నారో కూడా పోలీసులకు బాగా తెలుసని.. మఫ్టీలో తిరిగే ప్రతి కానిస్టేబులుకు దీనిపై సమాచారం ఉందని.. అయినప్పటికీ తగిన చర్యలు తీసుకోకపోవడం వెనుక అంతర్యం ఏమిటన్న ప్రశ్న నిన్నటి ఘటన తర్వాత ప్రజల నుంచి ఉత్పన్నమైంది. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని.. ఆ అలసత్వమే గంజాయి బ్యాచ్ రెచ్చిపోవడానికి, చివరకు ఓ వ్యక్తిని దారుణంగా హతమార్చడానికి దారి తీసిందని ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. అసలు పెంచలయ్యతో పోలీసులకు ఫిర్యాదు చేశారనే విషయం ఎలా దుండగులకు చేరింది. ఆ అంశాలకు సమాధానాలు రావాల్సి ఉంది. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత నెలకొంది.

సంఘటనలు	2023	2024	2025 (నవంబరు వరకు)
హత్యలు	46	43	22
హత్యాయత్నాలు	193	116	87
దాడులు	1135	1087	534

- వీటిలో హత్యలు 70శాతం, హత్యాయత్నాలు 75, దాడులు 95 శాతం మత్తులో జరిగినవే కావడం గమనార్హం.

పారా లీగల్ వాలంటీర్లది కీలక పాత్ర

నెల్లూరు(మార్కెట్ సెంటర్) : పేదలకు న్యాయ సహాయం అందించడంలో పారా లీగల్ వాలంటీర్లది కీలక పాత్ర అని జిల్లా జడ్జి జి.శ్రీనివాస్ అన్నారు. న్యాయసేవా భవన్‌లో శనివారం నిర్వహించిన పారా లీగల్ వాలంటీర్ల శిక్షణ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. న్యాయం, చట్టాలపై సామాన్యులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, లోక్ అదాలత్ న్యాయమూర్తి కె.వాణి వివిధ అంశాలను వివరించారు. లోక్ అదాలత్ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ గోపాల్‌రెడ్డి, నెల్లూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అయ్యప్పరెడ్డి, కావలి లోక్ అదాలత్ సభ్యుడు మాలకొండారెడ్డి చట్టాలపై అవగాహన కల్పించారు.

WANTED
A well established Barcode Labels Manufacturing Company required young and dynamic
MARKETING EXECUTIVES
Age : Below 35 years
Salary: 20,000 to 25,000
Qual: Any Degree with Two Wheeler, No Sales Target
WEBPROS SOLUTIONS
G.T ROAD, NELLORE
9949951275

రాళ్లుపాడు

లింగసముద్రం మండలంలోని రాళ్లపాడు జలాశయంపై రోడ్డు గుంతలమయంగా మారి రాళ్లు తేలింది. ఈ మార్గంలో రాకపోకలు సాగించే గ్రామీణ ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. జలాశయం ఆనకట్ట పైన, ఫిల్టర్ బెడ్ వద్ద రహదారి దారుణంగా ఉంది. గుంతలు పెద్దవి కాకముందే మరమ్మతులు చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు
- ఈనాడు, నెల్లూరు, న్యూస్‌టుడే, లింగసముద్రం

గెలుపు హుషారు

పొదలకూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో రెండు రోజుల పాటు హుషారుగా జరిగిన 60వ రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో బాలుర విభాగంలో జిల్లా జట్టు విజేతగా నిలిచింది. శనివారం జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చేతుల మీదుగా జట్టు సభ్యులు కప్పు అందుకున్నారు. - న్యూస్‌టుడే, పొదలకూరు

మెగా జాబ్‌మేళాకు 50 కంపెనీలు

నెల్లూరు(కలెక్టరేట్) : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నెల్లూరు హరనాథపురంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు మెప్మా పీడీ లీలారాణి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో జేసీ వెంకటేశ్వర్లుతో కలిసి జాబ్‌మేళా గోడప్రతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబరు ఒకటో తేదీ ఉదయం 9 గంటలకు నెల్లూరు నగరపాలకసంస్థ, కావలి, ఆత్మకూరు, కందుకూరు, బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీల పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకుల కోసం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మెప్మా 'నిపుణ' సంస్థతో కలిసి విప్రో, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, ఆదిత్య బిర్లా సన్‌లైఫ్ ఇన్సూరెన్స్, అపోలో ఫార్మసీ, ముత్తూట్ గ్రూప్ తదితర 50 కంపెనీలను మేళాకు ఆహ్వానించినట్లు వెల్లడించారు. 18 నుంచి 31 సంవత్సరాలలోపు వయసు కలిగి, పదో తరగతి నుంచి పీజీ వరకు చదివిన అభ్యర్థులు సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు.

అందిపుచ్చుకుంటే.. అన్నదాతకు భరోసానే

మీ కోసం

కష్టపడి పండించిన పంటలు సరైన ధరకు అమ్ముడుపోకపోతే రైతన్నల ఆవేదన మాటలకు అందనిది. ఇలాంటి నష్టాలను తగ్గించేందుకు.. ప్రభుత్వం చర్యలు చేపట్టింది. యాజమాన్య పథకం కింద రైతులకు రైపనింగ్ ఛాంబర్, కోల్డ్ రూమ్‌ల నిర్మాణానికి ఉద్యాన శాఖ ద్వారా ప్రోత్సాహాలు అందిస్తోంది. రైతులు తాము పండించిన పండ్లు, కూరగాయలు, పూలను ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు, పండ్లు తాజాదనం, రంగు, రుచి, ఆకృతి దెబ్బతినకుండా పక్వానికి వీటిని ఉపయోగించవచ్చు. తద్వారా తమ ఉత్పత్తులకు మార్కెట్లో అధిక లాభాలు పొందొచ్చు. ఇంకెందుకు ఆలస్యం.. పథకం ప్రయోజనాలు అందిపుచ్చుకోవడమే మనవంతు మరి.
- న్యూస్‌టుడే, నెల్లూరు(నవాబుపేట)

రైపనింగ్ ఛాంబర్

రాయితీలు ఇలా..

ఒక మెట్రిక్ టన్ను రైపనింగ్ ఛాంబర్ నిర్మాణానికి రూ.లక్షకు గాను ప్రభుత్వం ఉద్యానశాఖ ద్వారా 35శాతం రాయితీ అందిస్తుంది. ఒక రైతుకి గరిష్ఠంగా 70 మెట్రిక్ టన్నుల వరకు పరిమితి ఉంది. కోల్డ్ రూమ్ నిర్మాణానికి మొత్తం అయ్యే ఖర్చు రూ.12.50లక్షలకు రూ.4.375లక్షల నుంచి రూ.5లక్షల వరకు రాయితీ రూపేణా ఇస్తారు. ఉద్యాన పంటలు పండించే రైతులు ఉద్యానాధికారిని లేదంటే 79950 86780 నంబర్‌ను సంప్రదించొచ్చు.

గ్రామసభలో ప్రజాభిప్రాయం కోరుతున్న కలిగిరి పంచాయతీ కార్యదర్శి రవిచంద్ర

కొత్త పంచాయతీలకు పచ్చజెండా

ఇప్పటికే 36 దరఖాస్తులు

న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ): జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. ఇప్పటికే ఎన్నికల సంఘం రాష్ట్ర పంచాయతీరాజ్ అధికారులతో సంప్రదింపులు జరపడంతో పాటు సూచనలు, సలహాలు ఇస్తూ లేఖలు రాసింది. అదే సమయంలో జిల్లాలో కొత్త పంచాయతీల ఏర్పాటుతో పాటు ఒక పంచాయతీలో పక్కనే ఉన్న ప్రాంతాలను కలిపేందుకూ.. రాష్ట్ర ప్రభుత్వం అనుమతిచ్చింది.

నాడు ఉమ్మడి జిల్లా ప్రాతిపదికగా..

గత స్థానిక సంస్థల ఎన్నికలు ఉమ్మడి జిల్లా ప్రాతిపదికగా జరిగాయి. 941 పంచాయతీలకు గాను.. 937కు ఎన్నికలు జరిగాయి. 2021 ఏప్రిల్ మొదటి వారం నుంచే సర్పంచులు, వార్డు సభ్యుల బాధ్యతలు స్వీకరించారు. జడ్పీటీసీ సభ్యులు 46 మంది, ఎంపీపీలు 46, ఎంపీటీసీ సభ్యులు 583, వార్డు సభ్యులు 8910 మంది.. అదే ఏడాది సెప్టెంబరు 24 నుంచి బాధ్యతలు చేపట్టారు. త్వరలోనే వీరి పదవీ కాలం పూర్తి కావస్తోంది. దాంతో ఎన్నికల సంఘం మూడు నెలల ముందుగానే ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించి.. కసరత్తు ప్రారంభించింది. ఆ మేరకు ప్రత్యేక సిబ్బందిని, ఎన్నికల అధికారులను తమకు కేటాయించాలని అధికారులను ఆదేశించింది. దాంతో కొత్త పంచాయతీల ఏర్పాటు, కొన్నింటిలో ఉన్న ప్రాంతాల విభజన ప్రారంభించారు.

ఆమోదంతోనే...

కొడవలూరు మండలంలోని యల్లాయపాలెం పంచాయతీలోని రామాపురం, ఎన్టీఆర్ కాలనీ, పక్కనే ఉన్న మరో రెండు ప్రాంతాలను కలిపి రామాపురం పేరుతో కొత్త పంచాయతీని ఏర్పాటు చేయాలని దరఖాస్తు చేశారు. ఇలా 36 జిల్లా కార్యాలయానికి అందాయి. వీటికి స్థానిక పంచాయతీల ఆమోదం పరిగణనలోకి తీసుకుంటామని, ఆయా జాబితాను కలెక్టర్ ద్వారా రాష్ట్ర అధికారులకు పంపుతామని జడ్పీ సీఈవో, డీపీవోలు తెలిపారు.

(c) eenadu

జాతీయ రహదారి.. చెత్త కుప్పగా మారి

నెల్లూరు-ముంబయి జాతీయ రహదారి.. చెత్త కుప్పలకు నిలయమైంది. దుకాణదారులు వ్యర్థాలను పోస్తుండడంతో పందులు, కుక్కలు, కోతులు ఇతర పశువులు స్వైర విహారం చేస్తున్నాయి. వెళ్లను రోడ్డుపైకి ఈడ్చేస్తున్నాయి. దీంతో వాహనదారులు రాకపోకలు చేయాలంటే నానా ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రమైన మర్రిపాడు సెంటర్‌లో ఈ దుస్థితి నెలకొంది.
- న్యూస్‌టుడే, మర్రిపాడు (ఆత్మకూరు గ్రామీణం)

ఒడ్డుకు పడవలు.. గట్టుపైకి యంత్రాలు

దిత్వా తుపాను నేపథ్యంలో సంగం బ్యారేజీకి.. పెన్నానదిలో ఇసుక సేకరించే పడవలతో మరోసారి ముప్పు రాకుండా నిర్వాహకులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. మొంథా తుపాను నేపథ్యంలో గత నెల 29న బీరాపేరు వంతెనకు కట్టిన మూడు పడవలు వరద దాటికి కొట్టుకువచ్చాయి. భారీ పడవ బ్యారేజీ సమీపానికి చేరింది. జలవనరుల అధికారులు స్పందించి దాన్ని తొలగించడంతో పెనుప్రమాదం తప్పింది. శనివారం రెండు పడవలను ఒడ్డుకు చేర్చడంతోపాటు గట్టున భారీ యంత్రాలను ఉంచారు. - న్యూస్‌టుడే, ఆత్మకూరు

ముగిసిన రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలు

విజేతలుగా నిలిచిన నెల్లూరు బాలుర జట్టు తూర్పుగోదావరి బాలికల జట్టు

పొదలకూరు, న్యూస్‌టుడే: వ్యక్తిగతంగా దేశంలో గుర్తింపు వచ్చేది క్రీడల వల్లనే సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. పొదలకూరు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న 69వ రాష్ట్ర రగ్బీ పోటీలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలైన వారికి పతకాలు, కప్పు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన బాలబాలికల జట్లకు రూ.12,000, రూ.8,000, రూ.5,000, రూ.5,000 చొప్పున సొంత నిధులు రూ.60,000 అందజేశారు. కాగా బాలుర విభాగంలో నెల్లూరు(ప్రథమ), ఒంగోలు (ద్వితీయ), చిత్తూరు(తృతీయ), తూర్పుగోదావరి(నాలుగో)జట్లు వరుస స్థానాలు దక్కించుకున్నాయి. బాలికల విభాగంలో తూర్పు గోదావరి (ప్రథమ), గుంటూరు (ద్వితీయ), నెల్లూరు (తృతీయ), అనంతపురం (నాలుగు) విజేతలుగా నిలిచాయి. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మస్తాన్ బాబు, వెంకటరత్నంనాయుడు, బోర్డు మెంబరు కార్యనిర్వాహక కార్యదర్శి పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తూర్పుగోదావరి జట్టుకు కప్పు అందజేస్తున్న సోమిరెడ్డి

ఎన్ఎంఎంఎస్ పరీక్ష నేడు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: జాతీయ ఉపకార వేతన పరీక్ష (ఎన్ఎంఎంఎస్) ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు 18 కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు డీఈవో ఆర్.బాలాజీరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పరీక్షకు 3,685 మంది హాజరు కానున్నారని, స్కూల్ లాగిన్‌లో హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు.

జలాశయానికి 11,581 క్యూసెక్కుల వరద

ఆత్మకూరు: సోమశిల జలాశయంలో శనివారానికి ఎగువ ప్రాంతాల నుంచి 11,581 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. 70.034 టీఎంసీల నీరు నిల్వ ఉంది. -17, -18 రివర్ స్లూయిస్ ద్వారా 50, పవర్ టన్నల్ ద్వారా 2,600, 6, 7, 8 క్రస్ట్ గేట్ల ద్వారా 27,350 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. కండలేరు వరద కాలువ 2,000, ఉత్తర, దక్షిణ కాలువలకు 200, 400 క్యూసెక్కుల చొప్పున నీరు విడుదలవుతోంది.

అన్నదానానికి విరాళం

రాపూరు,న్యూస్‌టుడే: పెంచలకోన ఆలయ నిత్యాన్నదాన సత్ర నిర్వహణకు హైదరాబాద్‌కు చెందిన వినాయక దవిరెడ్డి.. శాంతి ప్రియదర్శిని కలిసి రూ.1,10,116 విరాళాన్ని ఆన్‌లైన్ ద్వారా శనివారం అందజేశారు. ఆలయ సహాయ కమిషనర్ పి.శ్రీనివాసులురెడ్డికి వారు నగదు రసీదును అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి పెనుశిల లక్ష్మీనరసింహస్వామి,ఆదిలక్ష్మి అమ్మవార్ల తోపాటు ఆంజనేయస్వామి,గొల్లబోయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ప్రత్యేక శిక్షణ.. ఉత్తమ ఫలితాలకు నిచ్చెన

ప్రత్యేక శిక్షణ తరగతిలో సంగం బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు

సంగం, న్యూస్‌టుడే: జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థినులు సంపూర్ణ ఉత్తీర్ణత సాధించడంతోపాటు అత్యుత్తమ ఫలితాలు పొందేలా ఈనెల ప్రారంభం నుంచే ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మార్చి 16వ తేదీ పరీక్షలు ప్రారంభమయ్యే వరకు కొనసాగించనున్నారు. ఇందుకు హాజరవుతున్న విద్యార్థినులకు ప్రత్యేక ప్రణాళికతోపాటు, మెనూ అమలు చేస్తుండటం విశేషం.

అక్టోబరు నెలకే.. జిల్లాలో సంగం, బుచ్చిరెడ్డిపాళెం, కోడూరు, ముత్తుకూరు, బోగోలు, కండలేరు, ఆదూరుపల్లి, పెద్దపవనిలో సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలలు ఉన్నాయి. ఇందులో పదోతరగతి చదువుతున్న విద్యార్థినులు 640 మంది ఉన్నారు. గత నెలాఖరుకు సిలబస్ పూర్తి కావడంతో ఉపాధ్యాయులు ప్రత్యేక శిక్షణకు సిద్ధమయ్యారు. ఇందుకు అనుగుణంగా సాంఘిక సంక్షేమశాఖ ప్రణాళిక సిద్ధం చేసింది. చదవాల్సిన పాఠ్యాంశాలను రోజువారీగా కేటాయించింది.

రోజుకు ఏడు తరగతులు..

ఉదయం ఆరు గంటల నుంచి ప్రత్యేక శిక్షణ ప్రారంభమై, రాత్రి తొమ్మిదింపావు వరకు ఏడు తరగతులు జరుగుతున్నాయి. ఒక్కో దానికి ఒకటిన్నర గంట వ్యవధి కేటాయిస్తున్నారు. ఉపాధ్యాయులు పర్యవేక్షణలో విద్యార్థినులు చదువుకుని, సందేహాలు తీర్చుకుంటున్నారు. ఈ క్రమంలో వెనకబడిన వారిపై మరింత దృష్టిసారిస్తున్నారు. మెరుగ్గా ఉన్న వారిని మరింత రాణించేలా సిద్ధం చేస్తున్నారు. తరగతిలో బాగా చదివే వారిని బృందాలుగా విభజించి.. వారితో వెనకబడిన విద్యార్థినులతో అనుసంధానం చేసి సందేహాలు తీర్చుకునే అవకాశం కల్పిస్తున్నారు. రోజూ 20 మార్కులకు పరీక్ష నిర్వహిస్తున్నారు. ప్రశ్నపత్రాలు గురుకుల సొసైటీ నుంచి ఆన్‌లైన్ ద్వారా లభిస్తుండగా, వాటిలో వచ్చే మార్కుల ఆధారంగా విద్యార్థినుల సామర్థ్యాలను మదింపు చేసి శిక్షణ ఇస్తున్నారు.

ప్రత్యేక మెనూ.. విద్యార్థినులకు తరగతులు ప్రారంభమయ్యే ముందుగా కాచిన పాలు ప్రత్యేకంగా ఇస్తున్నారు. రాత్రి పూట కేసరి, వేరుసెనగ పప్పులు, ఉడికించిన అల సందలు, సెనగలు అందిస్తున్నారు. పరీక్షల్లో ఎవరికి వారు మరింత రాణించేలా సిద్ధమవుతున్నారని సంగంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రధానాచార్యులు సుమతి తెలిపారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

IndusInd Bank, Maruti Ertiga Vdi, Reg-AP03BX 3786, Year-16, Toyota Glanza V, Reg AP39 GA 4509, Year-20, Tata Nexon, Reg AP39HR7222, Year- 21 ✆ 9440435744

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా Pioneer's కెఫిన్ లేని ఖర్జూరా గింజల కాఫీ, ఇన్‌స్టెంట్ ఎనర్జీ ఖర్జూరా పౌడర్ ప్రోడక్ట్స్ లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారీగా అన్ని జిల్లాలలోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 91216 57059, 93477 27294

BUSINESS OFFER

స్త్రీ/పు చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్స్‌డ్ ప్రాఫిట్ పొందండి! ✆ 7013203996/ 7013544075.

ఉద్యోగం చేస్తూనే అదనపు ఆదాయం కోసం చూస్తున్నారా? నిరుద్యోగులు, మహిళలు పార్ట్‌టైం or ఫుల్ టైం ఖాళీ సమయాల్లో పనిచేస్తూ డబ్బు సంపాదించాలని అనుకుంటున్నారా? సంప్ర: 85003 53577.

BEAUTY & PERSONAL CARE

BEAUTY PARLOUR

బుజ్జీస్ బ్యూటీపార్లర్ Opp: సండే మార్కెట్, పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత ✆ 2347011

EDUCATION

HOME TUITIONS

I-X, ఇంటర్, EAMCET, JEE Mains, IIT, NEETలకు మీ ఇంటి వద్దే, మా వద్ద శిక్షణ. శ్రీచరణ్ IIT & NEET అకాడమి. 9963518004

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

100% Clear Title Commercial Property for Sale 200% growth Potential. Best for Hotels, Hospitals, Corporates. ✆ 78921 46069

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు ✆ 9399955545.

ఈపూరు గ్రామం, ముత్తుకూరు మండలం, 360 అంకణాల స్థలం, 16 రూములు, బాత్రూమ్స్, విలువ 1,25,00,000/- నోబ్రోకర్స్ ✆ 9866881318

FLAT FOR SALE

Fully Furnished ready to Occupy, Vastu, Best Location. New Flat GFloor for Sale @ A.C. Vegetable Market, NLR. ✆ 7892146069

నెల్లూరు పొదలకూరు రోడ్, చైతన్యపురికాలనీ, L.L.F. స్కూల్ దగ్గర SGM టవర్స్‌లో 3 బెడ్‌రూమ్ ఫ్లాట్ అమ్మబడును. ✆ 95422 99564

HOUSE FOR SALE

నెల్లూరు VRC సెంటర్ టౌన్‌హాలు ఎదురు రోడ్డుకు 2వ ఇల్లు తూర్పు 16 అం|| 8 స్టూడెంట్ రూములు, షాపు, నెలకు 28 వేలు అద్దె 1.1Cr సేల్. 9849144470

నెల్లూరు ముత్తుకూరురోడ్డు పార్థసారథి నగర్‌లో 16.6 అం|| 35 అం|| కట్టుబడి న్యూ డ్యూప్లెక్స్ హౌస్ అమ్మబడును. రేటు: 1.10Cr. 8801313137, 9491922631

LAND FOR SALE

శ్రీకాళహస్తినుండి తడ హైవే రోడ్డుకి 2.5km, మట్టి రోడ్డుకి 76ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి గలదు, కెనాల్ వాటర్, బోర్ సౌకర్యం, కొబ్బరితోటలకు అనుకూలం. 12.5L/Acre. 9849055557

PLOT FOR SALE

2400 S.ft. Plot @ M.G.Brothers Real Estate Sundra Nagar, Varigonda & Sulochana Gradens, Chintareddy palem, Nellore. Please Whatsapp if your are interested to ✆ +91 99400 54183, Brokers Excuse.

Sundaraiah Colony Vasudha Nagar, 33 Ankanams, Ready to Construct, Plots For Sale. Ph. no: 9440196509

Corner Plot, Srinagar Colony, Konda Balaram Reddy Layout, Damoro Showroom Backside, No Mediators. Ph: 83175 16116

నెల్లూరు సిటీ లీలామహల్ థియేటర్ వెనుక చాకలివీధిలో 10 1/2 అం|| కమర్షియల్ బిట్ అమ్మబడును. 1 అం|| 12L. ✆ 7674087399, 9000839723

ఆత్మకూరు బస్టాండ్ Opp: అల్లీపురం, కొత్తకాలువ సెంటర్, 3వ మైలు, పొదలకూరు దగ్గర నుడా అప్రూవ్డ్ ప్లాట్స్, అం:లక్ష, స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంకులోన్.9121459131

ప్రముఖ పుణ్యక్షేత్రమైన గొలగమూడి వెంకయ్యస్వామి సన్నిధిలో 32 ఎ||ల గేటెడ్ కమ్యూనిటీ డిటిసిపి అప్రూవ్డ్ నుడా & తుడా కమర్షియల్ ప్లాట్స్ తక్కువ ధరలో.9346948665

నెల్లూరుసిటీ వెదాయపాలెం చంద్రమౌళినగర్ ఏరియాలో 32 అంకణముల దక్షిణ ఫేసింగ్ స్థలం అమ్మకము కలదు. ✆ 8790698889.

PLOT FOR SALE
వరిగొండ గ్రామములోని శ్రీ జ్వాలాముఖి అమ్మవారి దేవాలయానికి దక్షిణం మరియు నెల్లూరు నుండి వరిగొండ, టి.పి.గూడూరు పోవు రోడ్డునకు అనుకొని ఉత్తరంవైపు రోడ్డు ఫేసింగ్ నందు 157.5 అంకణముల కమర్షియల్ ప్లాటు అమ్మబడును.
83744 20793

WANTED

Wanted House/Vacant Site in Nellore City Old/New Military Colony/ Surrounding Area. Early Registration. ✆ 94414 69379

TO LET

Commercial Shed for lease / Rent at Kottur 2000 sft in 100 Ankanams. Contact: 99599 93730

Fully Furnished 1250 Sft Space available for Rent in Brundavanam, Nellore Suitable for Office /Clinics. Cont: 99593 66677, 80749 91375

సింగిల్ రూమ్, అటాచ్ బాత్‌రూం, AC/TV/COT తో రెంట్ Rs.6,000 మంత్లీ, బృందావనం దగ్గర నెల్లూరు.Cont: 80749 91375, 99593 66677

COMMERCIAL

Industrial Shed for Lease: నెల్లూరు AK నగర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో 30x105 సైజు గల షెడ్ బాడుగకు కలదు. సంప్ర: 9440658256

TO-LET
నెల్లూరు బాలాజీనగర్ మెయిన్ రోడ్డులో గ్రౌండు ఫ్లోర్ 750 Sft, 1st ఫ్లోర్ 750 Sft, 2nd ఫ్లోర్ 750 Sft గల కమర్షియల్ బిల్డింగ్ పార్కింగ్‌తో అద్దెకు ఇవ్వబడును.
83096 73242

Available for Rent in NELLORE City (AP)
Prime Location Achari Street Upstairs Bank of India For Private Banks, Co-Operative Offices.
1st Flr - 2400 Sft,
2nd Flr - 2A - 1300 Sft
3rd Floor- 2400 Sft., Lift Facility
Ct: 90009 94392

గోడౌన్ లీజుకు : హరనాథపురం గోమతినగర్ మధ్యలో NH16 కి దగ్గర 3600 Sft. ఏ వస్తువులైన భద్రపర్చుటకు. ✆ 98489 20567, 94909 59859

హరనాథపురం 2వ వీధి (మినిబైపాస్ దగ్గరలో) మరియు అల్లీపురం సిరిగార్డెన్స్ దగ్గర మీకు కావాల్సిన విధంగా 2000 s.ftలో గోడౌన్ కట్టి అద్దెకు ఇవ్వబడును. ✆ 87905 58330

నెల్లూరు వేదాయపాళెం సావిత్రినగర్‌లోని మెయిన్ రోడ్డుగల కమర్షియల్ బిల్డింగ్ 1000 s.Ft,గల బ్యాంకులకు గానీ, ఆఫీసులకు గానీ బాడుగకు. ✆ 9440351708

నెల్లూరు మినిబైపాస్ రోడ్, GPR కళ్యాణ మండపం ప్రక్కన కమర్షియల్ ఆఫీసులకు / షోరూంలకు అద్దెకు ఇవ్వబడును. ✆ 90105 59955, 70320 88809

AGENTS

నెల్లూరు జిల్లా సర్వేపల్లి గ్రామంలో వెంకటాచలం - ముత్తుకూరు రోడ్డులో గోడౌన్ల కోసం 12 ఎకరాల ఓపెన్ ల్యాండ్ లీజుకు ఉంది. ✆ 9866337707

JOBS

Required: Farm Manager. Farm on the Cuddapah–Tirupati Highway seeks a dynamic, experienced Farm Manager with strong farming knowledge. Must manage daily operations independently, supervise day-to-day farm activities, and ensure smooth operations. Staying on-site or daily commute required. Email: kadapafarm 2025@gmail.com WhatsApp (Resumes Only): 9154338979

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 96764 91122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95025 91122.

రెడిమేడ్, శారీస్ నందు పనిచేయుటకు అనుభవం ఉన్న సేల్స్‌గర్ల్స్, సేల్స్‌మెన్స్ హెల్పర్స్ కావలెను. ✆ 9704023331, 9000669510

అనుభవం ఉన్న సేల్స్‌గర్ల్స్, సూపర్‌వైజర్స్, సేల్స్‌మెన్స్, టైలర్స్ కావలెను. ✆ 93986 44232, 93926 95940

నెల్లూరు టౌన్ ప్రముఖ MNCలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, గోడౌన్ ఇన్‌ఛార్జ్, ఆటో డ్రైవర్లు, డెలివరి బాయ్స్ కావలెను. ✆ 97012 22267

Zerox Shopలో కంప్యూటర్, Zerox తీయు అనుభవం కలిగిన అమ్మాయిలు కావలెను. టైం:9AM to 8 PM. జీతం: 12 వేలు. ✆ 8309729819

డ్రైవర్స్ & హెల్పర్స్ : నెల్లూరు, BVనగర్‌లోని హోల్‌సేల్ స్పేర్‌పార్ట్స్ షాపుకు డ్రైవర్స్, హెల్పర్స్‌గా యువతీ, యువకులు కావలెను.Cont:99851 57449, 8520968709

అల్లూరు- ముదివర్తి సమీపంలో ఉన్న మా షెడ్‌లో పనిచేయుటకు Supervisors కావలెను. అల్లూరు, ముదివర్తి లోకల్ వారికి ప్రాధాన్యత. ✆ 72072 03393

ఎలక్ట్రీషియన్లు కావలెను. APSPDCL పరిధిలో చిత్తూరు, నెల్లూరు, కడప, కర్నూలు & అనంతపురం జిల్లాల్లో వర్క్స్ చేయుటకు ఎలక్ట్రీషియన్లు, హెల్పర్లు, సూపర్‌వైజర్లు కావలెను. జీతం 20K To 30K. Con: 73307 05344, 089131 41574.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చుసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను.ఫ్రీ వసతి, భోజనం, జీ:18K ✆96402 58899, 96404 68899

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పనిచేయుటకు టెలికాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం, కమీషన్ ఇవ్వబడును. ✆ 98858 77490

బాలాజీ ట్రేడర్స్ కొత్త కాలువ సెంటర్ NV గార్డెన్స్ నెల్లూరు నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. అర్హత డిగ్రీ. అనుభవం బట్టి జీతం. ✆ 9966300827,6281414559.

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజీలో అడ్మిషన్స్ కొరకు PRO's (Male/Female) కావలెను. సంప్ర: ✆: 8465005959.

నెల్లూరు సిటీలో ప్రముఖ హాస్పిటల్‌లో హౌస్‌కీపింగ్ బాయ్స్ కావలెను. జీ 13K, 4 వీక్లీ ఆఫ్స్, 8 గం|| డ్యూటీ. PF, ESI. 9441699083, 8919148706.

Madhu Nature Health Care Pvt.Ltd., కంపెనీలో ఆయుర్వేదిక్ మరియు హెర్బల్ ప్రొడక్ట్స్ మార్కెటింగ్ కొరకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.మంచి జీతము+TA+మంచి ఇన్సెంటివ్స్. అర్హత: ఏదైనా డిగ్రీ ✆63048 67578, 70752 68099

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మండలంలో పనిచేయుటకు ఫ్రిడ్జ్, వాషింగ్ మెషిన్, టీవీ & ఇతర హోమ్ అప్లయెన్సెస్ ప్రొడక్ట్స్ లో సేల్స్ & సర్వీస్ అనుభవం గలవారు కావలెను, కనీసం 10 సం అనుభవము గలవారు మాత్రమే apply చేయండి. Garuda Mart India Pvt Ltd ✆ 93640 99698, 93534 00245.

శ్రీ దుర్గా పికిల్స్ ఫ్యాక్టరీలో ప్యాకింగ్ మిషన్ వద్ద ప్యాకింగ్ చేయుటకు మహిళలు కావలెను. నారాయణరెడ్డిపేట (డెవిస్‌పేట) నెల్లూరు. ✆91005 74129, 76759 74297

సప్లయర్స్-4, కిచెన్ స్టాఫ్ కావలెను. శ్రీ దుర్గా హోటల్, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు. ✆ 9701335689, 7569792114

రామకృష్ణ బిల్డర్స్, Hyd, Vja న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల స్టాఫ్ కావలెను. భోజనం వసతి, మంచి జీతం. ✆ 94918 21122, 94916 51122.

నేషనల్ బేరింగ్స్& ట్రాక్టర్ స్పేర్స్ షోరూం నందు పనిచేయుటకు కారు డ్రైవర్, సేల్స్ బాయ్స్ కావలెను.Age 20to25 సం|| ఆటోనగర్, నెల్లూరు. నెల్లూరు టౌన్ వారికి ప్రాధాన్యత 9849467099

గాయత్రీ హోండా స్పేర్స్ నందు పనిచేయుటకు వర్కర్స్ కావలెను. వయస్సు:35 సంవత్సరాలు లోపు. Qly: 10th ✆95814 00025, 90001 96265

కావలిలో 27 సం.వయసుగల నడవలేని మగ పేషంటుని చూసుకోవడానికి 50సం.పైబడిన మహిళ కావలెను. జీతం, భోజనం, వసతితో 20వేలు. 8332070712

WANTED TEACHERS
1st క్లాస్ నుండి 7th క్లాసు వరకు బోధించుటకు (అన్ని సబ్జెక్టులకు) టీచర్స్ కావలెను. P.E.T. టీచర్స్, ఆఫీస్ స్టాఫ్, స్కూల్ బస్సు డ్రైవర్స్ కావలెను.
హిమాలయ స్కూల్స్, నెల్లూరు.
89855 83309, 86884 64939

DRIVERS

కాంపర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ|| 25K/- కంపెనీలో హెల్పర్స్ జీ|| 15K/- కా||. RK ఎంటర్‌ప్రైజెస్. 9666500009/ 9666300009

SECURITY GUARDS

నెల్లూరు సిటీలో ప్రముఖ హాస్పిటల్‌లో సెక్యూరిటీగార్డ్స్ కావలెను. జీతం 15,000/-, 4 వీక్లీఆఫ్స్, PF, ESI. 9441699083, 8919148706, 8247036280

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయ రాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు..
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
వివరాలకు..
నెల్లూరు
80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

పద్మశాలి కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు పద్మశాలి కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', పద్మశాలి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహంకోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేటి (నవంబరు 30, ఆదివారం) ఉ. 9 గం. నుంచి సా. 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు లేదా క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

అసంపూర్తి గదులు పూర్తి చేస్తాం: ఏపీసీ

ఉదయగిరి, న్యూస్‌టుడే : జిల్లాలో మనబడి- మన భవిష్యత్తు ఫేజ్-2లో మంజూరై పాఠశాలల్లో అసంపూర్తిగా ఉన్న అదనపు తరగతి గదుల నిర్మాణాలను ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే పూర్తి చేస్తామని సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న భవనాలను శనివారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మనబడి- మన భవిష్యత్తు ఫేజ్-2లో జిల్లాకు 1,356 అదనపు తరగతి గదులు మంజూరయ్యాయన్నారు. వాటిలో 657 పూర్తి కాగా 699 భవనాల నిర్మాణాలు 80 శాతం అయ్యాయన్నారు. వీటికోసం పాఠశాలల పేరెంట్స్ మేనేజ్‌మెంట్ కమిటీల ఖాతాల్లో రూ. 6.50 కోట్ల నిధులు ఉన్నాయన్నారు. జిల్లాలో పీఎంశ్రీ పథకంలో 46 పాఠశాలలు ఎంపిక కాగా 39 చోట్ల వాటి పనులు పూర్తయ్యాయన్నారు. ఉదయగిరి ప్రభుత్వం పాఠశాలలో శనివారం మినహా మిగతా రోజుల్లో మధ్యాహ్న భోజనం సరిగా ఉండడం లేదని, దాంతో విద్యార్థులకు ఇంటి నుంచి భోజనం పంపిస్తున్నామని తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. మార్పు రాకపోతే మధ్యాహ్న భోజన పథకం ఏజన్సీని మారుస్తామన్నారు. కార్యక్రమంలో ఎంఈవోలు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి గదులను పరిశీలిస్తున్న వెంకటసుబ్బయ్య

దుత్తలూరు : జిల్లాలో ఆదర్శ పాఠశాలల్లో నిర్మించిన బాలికల వసతిగృహాల మరమ్మతులకు ప్రభుత్వం రూ. 15 లక్షలు మంజూరు చేసిందని సర్వశిక్షా ఏపీసీ వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. దుత్తలూరులోని ఆదర్శ పాఠశాల వసతిగృహంతో పాటు పాఠశాలను తనిఖీ చేశారు.

ఆనంద క్షణాన.. అంతులేని విషాదం

మెట్టింట కుప్పకూలిన వివాహిత

తమ కలలకు ప్రతిరూపంగా పుట్టిన బిడ్డను చూసి తన్మయత్వం పొందారు భార్యాభర్తలు. బోసి నవ్వుల బుజ్జాయి పుట్టాడని సంతోషంతో రెండు కుటుంబాలు ఉప్పొంగాయి. పుట్టింట నిద్ర చేసి మెట్టింటికి బిడ్డతో వచ్చిన ఆ తల్లి.. తన పొత్తిళ్లలో ఉన్న చిన్నారిని బంధువుకు ఇచ్చి కుప్పకూలి మృతిచెందింది. ఈ హృదయ విదారక ఘటన శనివారం చేజర్ల మండలం ఆదూరుపల్లిలో జరిగింది.

చేజర్ల, ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరుకు చెందిన ఆయేషా(22)కు ఆదూరుపల్లికి చెందిన గౌస్‌బాషాతో రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. అయిదు నెలల క్రితం ఆమె మగబిడ్డకు జన్మనిచ్చింది. అయిదో నెలలో పుట్టినింట నిద్రించి రావాలన్న సంప్రదాయం ప్రకారం వారం క్రితం ఆమె ఆత్మకూరుకు వెళ్లారు. శనివారం భర్త గౌస్‌బాషా ఆత్మకూరు వెళ్లి భార్యాబిడ్డలను తీసుకొని ఆదూరుపల్లికి వచ్చారు. వారిని ఇంటిలో వదిలి కారులోని వస్తువులను తెచ్చేందుకు వెళ్లారు. ఆప్యాయంగా ఎదురొచ్చిన మరదలు చేతికి బిడ్డను అప్పగించి ఆయేషా కుప్పకూలిపోయింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను వైద్యశాలకు తరలించారు. గుండె పోటు కారణంగా చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. కోడలు చనిపోవటం, అయిదు నెలల బిడ్డ అనాథగా మారటంతో ఆనందంగా ఉన్న ఆ ఇంటిలో పెనువిషాదం చోటు చేసుకుంది.

గూడూరును నెల్లూరులో కలిపే వరకు ఆమరణ దీక్ష

వైకాపా నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి

ఇందుకూరుపేట న్యూస్‌టుడే: గూడూరును నెల్లూరు జిల్లాలో కలిపేంత వరకు గూడూరులో ఆమరణ నిరహార దీక్ష చేస్తానని వైకాపా నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం కుడితిపాలెం గ్రామంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ అధికారంలోకి వస్తే గూడూరు నియోజకవర్గాన్ని జిల్లాలోనే కలుపుతామని హామీ ఇచ్చారన్నారు. ప్రస్తుతం ఎందుకు కలపడం లేదో తెలియజేయాలన్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే పాశం సునీల్ ఎందుకు నోరు మెదపడంలేదన్నారు. జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రశ్నించాలన్నారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్‌తో కలిసి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పోరాటం చేస్తానన్నారు. గతంలో మేము అధికారంలో ఉన్నప్పుడు 26 జిల్లాలు చేశామని ఆ సమయంలో గూడూరును నెల్లూరులో, కందుకూరును ఒంగోలులో ఉంచమని చెప్పామన్నారు. కొందరు ఐఏఎస్ అధికారులు అడ్డుపడి జిల్లాకు అన్యాయం చేశారన్నారు. ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 12,257
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 98,056
వెండి గ్రాము :	రూ. 181.30

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	130
లేయర్	130
బ్రాయిలర్స్	236
బ్రాయిలర్స్‌స్కిన్‌లెస్	260
లేయర్ మాంసం	221

ఆటోని ఢీకొట్టిన ట్రావెల్ బస్సు

మహిళా కూలీ మృతి.. 8 మందికి గాయాలు

ఉలవపాడు: జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ఇద్దరు తీవ్రంగా, ఆరుగురు స్వల్పంగా గాయపడ్డారు. ఈ ఘటన రాజుపాలెం అడ్డరోడ్డు సమీపంలో శనివారం జరిగింది. ఎస్సై అంకమ్మ వివరాల మేరకు..మండలంలోని కరేడు పంచాయతీ టెంకాయచెట్లపాలేనికి చెందిన ఎనిమిది మంది కూలీలు ఆటోలో తెట్టులో జామాయిల్ తోటలో పనిచేసేందుకు బయలుదేరారు. ఇది జాతీయ రహదారిపై రాజుపాలెం వద్దకు చేరుకునేసరికి వెనుకగా బెంగళూరు వైపు వెళుతున్న కావేరి ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. దీంతో వాయిల లక్ష్మి (33) ప్రాణాలు కోల్పోయింది. పామంజి ఉదయ్, వాయిల పోలమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. పామంజి అంజమ్మ, సుజాత, ప్రళయకావేరి పద్మ, గీత, బుచ్చంగారి సుజాత, డ్రైవర్ సురేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని తొలుత 108 అంబులెన్స్‌లో ఉలవపాడు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం కావలిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. సంఘటనాస్థలాన్ని ఎస్సై అంకమ్మ పరిశీలించారు. మృతి చెందిన లక్ష్మికి ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు.

లక్ష్మి (పాతచిత్రం)

మృతదేహానికి నివాళులర్పిస్తున్న శ్రీనివాస రావు

డిసెంబరు 2న జిల్లా బంద్‌కు పిలుపు

నెల్లూరు(వేదాయపాలెం) : గంజాయి ముఠా హత్యాకాండకు నిరసనగా.. డిసెంబరు 2న జిల్లా బంద్‌కు పిలుపు ఇచ్చినట్లు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. గంజాయి బ్యాచ్ చేతిలో మృతి చెందిన పెంచలయ్య మృతదేహాన్ని శనివారం జిల్లా ప్రభుత్వాస్పత్రి మార్చురీ వద్ద సీపీఎం నాయకులు సందర్శించారు. అనంతరం ఆయన ఇంటికెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గంజాయి ముఠా ఆగడాలు తీవ్రస్థాయికి చేరుకున్నాయని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నిందితులపై ప్రభుత్వం మెతక వైఖరిని విడనాడాలన్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, తెదేపా నాయకులు గిరిధర్ రెడ్డి, జనసేన నాయకులు మార్చురీ వద్ద పెంచలయ్య మృతదేహానికి నివాళులర్పించారు.

కులదూషణపై కేసు నమోదు

మర్రిపాడు (ఆత్మకూరు గ్రామీణం), న్యూస్‌టుడే: పెగళ్లపాడు పంచాయతీ, ఉమ్మాయిపల్లికి చెందిన పుచ్చకట్ల పాపయ్య, సురేంద్ర, మరికొందరిపై శనివారం కులదూషణ కింద కేసు నమోదైనట్లు ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. ఆయన వివరాల మేరకు పెగళ్లపాడు ఎస్సీ కాలనీకి చెందిన కన్నెమరకల చిన్న సుబ్బయ్య, తన కుమారుడు బాలాజీ, మరదలు భర్త ఓరుగంటి వినోద్‌లతో కలిసి సమీప వాగులో ఉన్న ఇసుకను ట్రాక్టర్‌లో నింపుకొనేందుకు వెళ్లారు. అక్కడికి మరో ట్రాక్టర్‌లో ఇసుక నింపుకొనేందుకు వచ్చిన పాపయ్య అకారణంగా కులం పేరుతో దూషించారని, తన మనుషులు 30 మందితో ఇంటి మీదకు వచ్చి దూషిస్తూ భయభ్రాంతులకు గురి చేశారని చిన్న సుబ్బయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుల దూషణ కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఐటీడీఏ పీవో బదిలీ

నెల్లూరు(విద్య) : ఐటీడీఏ పీవో మల్లికార్జునరెడ్డి ఆ శాఖ రాష్ట్ర కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జిల్లా ఇన్‌ఛార్జి పీవోగా సుజాత నియమితులయ్యారు. ఆయన్ని ఆ శాఖ అధికారులు, సిబ్బంది శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకరించిన అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

నెల్లూరు(నవాబుపేట), న్యూస్‌టుడే: దిత్వా తుపాన్ హెచ్చరిక నేపథ్యంలో అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కోరారు. మంత్రి అమరావతి నుంచి అధికారులను అప్రమత్తం చేస్తూ పలు సూచనలు చేశారు. పెన్నా నది పరివాహక ప్రాంతాలు, మండలాలపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తీరప్రాంత గ్రామాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. మత్స్యకారులను వేటకు వెళ్లకుండా అవగాహన కల్పించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.

కావలి

•కావలి •ఉదయగిరి •కందుకూరు

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

ఉదయగిరి, న్యూస్‌టుడే: పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని మేకపాటి గౌతమ్‌రెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాల జాతీయ సేవా పథకం అధికారులు సునీత, వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కళాశాలలో బీఎస్సీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాతీయ సేవా పథకంలో భాగంగా శనివారం గండిపాలెం, వెంగళరావునగర్ గ్రామాల్లో శిబిరం నిర్వహించారు. గ్రామాల్లోని ఉన్నత పాఠశాలలు, సచివాలయ ప్రాంగణాల్లో చెట్ల కొమ్మలను తొలగించి మొక్కలు నాటారు. వెంగళరావునగర్ బస్టాండ్ ప్రాంగణం, గండిపాలెంలో అంతర్గత రహదారులను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ శోభారాణి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు సకాలంలో సేవలు

కందుకూరు పట్టణం: వివిధ శాఖల ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు సకాలంలో సేవలు అందించాలని ఖజానా శాఖ రాష్ట్ర కార్యాలయ డైరెక్టర్ ఎన్.మోహన్‌రావు ఆదేశించారు. శనివారం కందుకూరు ఖజానా శాఖ కార్యాలయాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 206 ఉపఖజానా కార్యాలయాలు ఉన్నట్లు వివరించారు. ఉద్యోగులకు వేతనాలు, ఇంక్రిమెంట్లు వంటివి సకాలంలో అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో జగన్నాథం, ఏటీవో రవికుమార్, ఎస్టీవో మీరావలి పాల్గొన్నారు.

రేపటి నుంచి సొసైటీలో యూరియా పంపిణీ

ఉదయగిరి: మండలంలోని రైతులకు కొటాలపల్లి సొసైటీ ద్వారా యూరియా పంపిణీ చేయనున్నట్లు సొసైటీ అధ్యక్షుడు గడ్డం వెంకటేశ్వర్లు, సీఈవో పోలయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 టన్నులు వచ్చిందన్నారు. పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు తీసుకుని రైతులు కార్యాలయానికి రావాలని సూచించారు.

బస్సులు మధ్యలో ఆగిపోకుండా చర్యలు: ఆర్ఎం

ఉదయగిరి, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సులు మార్గమధ్యంలో ఆగిపోకుండా చర్యలు చేపట్టాలని ప్రజా రవాణా సంస్థ రీజనల్ మేనేజరు షమీమ్ పేర్కొన్నారు. ఉదయగిరి ఆర్టీసీ డిపోను శనివారం సందర్శించి సిబ్బందికి సూచనలిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెల్లూరు రీజియన్ పరిధిలో గతంలో ఆక్యుపెన్సీ రేషియో 65 శాతం ఉండగా ప్రస్తుతం 83కి పెరిగిందన్నారు. గతేడాది కేఎంపీఎల్ 5.92 ఉండగా ప్రస్తుతం 5.90కి తగ్గిందన్నారు. ఎస్‌సీకి వచ్చే బస్సుల పూర్తిస్థాయిలో నూతనంగా వైరింగ్ చేయాలన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజరు రమేష్ కుమార్, ఏఎంటి నాగభూషణం, ఏఎంఎఫ్ నాగర్జున, జనరల్ ఏటీసీ వెంకటేశ్వర్లు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు. **సీతారామపురం:** సీతారామపురంలోని బస్ షెల్టర్‌ను త్వరలో అందుబాటులోకి తెస్తామని ఆర్ఎం షమీమ్ తెలిపారు. సీతారామపురంలోని బస్‌షెల్టర్‌ను శనివారం పరిశీలించారు. అభివృద్ధికి దాతల సాయం తీసుకోవాలని అధికారులకు సూచించారు. పరిసరాలు శుభ్రం చేశారు.

లక్ష్మీనృసింహ స్వామికి రూ.7,74,586 ఆదాయం

వలేటివారిపాలెం: పలు ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు పుణ్యక్షేత్రమైన మాలకొండ లక్ష్మీనృసింహ స్వామిని శనివారం దర్శించుకున్నారు. అర్చకులు లక్ష్మీనృసింహస్వామి, లక్ష్మీదేవి అమ్మవారికి అలంకరణ చేసి సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. ఒక రోజు వివిధ రూపాల్లో రూ.7,74,586 ఆదాయం సమకూరినట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ తెలిపారు.

హక్కులు సద్వినియోగం చేసుకోవాలి

ఉదయగిరి: భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలని ఏఎస్‌డబ్ల్యూవో రమణారెడ్డి, ఎంఈవో శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని శకునాలపల్లి ఎస్సీ కాలనీలో శనివారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు.

బయో గబ్బు.. రోగులకు జబ్బు

ఆసుపత్రుల్లో వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం

అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకుంటే కొత్త రోగాలు వస్తున్నాయి. వీటిలో వెలువడే వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఎక్కడపడితే అక్కడ వేస్తున్నారు. ప్రస్తుతం చాలా ఆసుపత్రుల నిర్వాహణపై విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

న్యూస్‌టుడే, కావలి

జిల్లాలో 1200లకు పైగా ఆసుపత్రులు, 400లకు పైగా ల్యాబ్‌లు ఉన్నాయి. వీటిలో వెలువడే వ్యర్థాలు శాస్త్రీయంగా నిర్వహించకపోవడంతో ప్రాణాంతక వ్యాధులు ప్రజలకు సోకుతున్నాయి. సాధారణ చెత్తలోనే సిరంజీలు, సూదులు, వైద్యులు వినియోగించిన గ్లౌజులు, వాడిన దూది, ఇతర సామగ్రి కనిపిస్తుండడం గమనార్హం. జిల్లా కేంద్రమైన నెల్లూరు నుంచి వీటిని సేకరించే వాహనం సక్రమంగా రావడం లేదనే విమర్శలున్నాయి. ఆసుపత్రులతోపాటు రక్త నిధుల వ్యర్థాలనూ వారికే అందించాలి.

ప్రైవేట్ ల్యాబుల సంగతో !

అర్బన్ ప్రాంతాల్లో ప్రైవేట్ లేబరేటరీలు లెక్కకు మిక్కిలిగా ఉన్నాయి. వాటి నుంచి సిరంజీలు, సూదులు, రక్తం సేకరించిన అనంతరం వినియోగించే దూది వంటివి ఎక్కడపడితే అక్కడ పారేస్తున్నారు. ఆర్ఎంపీలు, పీఎంపీల ప్రాథమిక చికిత్సాకేంద్రాల్లోనూ డ్రెస్సింగ్ అనంతరం వచ్చే వ్యర్థాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వాటిని మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి అప్పగిస్తున్నారు. ప్రైవేట్ లేబరేటరీల వారు ఎవరూ వీటిని సేకరించే ప్రత్యేక వాహనానికి ఇస్తున్న జాడ లేదు.

కావలిలోని ఓ ఆసుపత్రిలో బయటే వ్యర్థాల కవరు ఉంచారు.

కొరవడిన సమన్వయం

జీవప్రమాద వ్యర్థాల నిర్వహణను వైద్యారోగ్యశాఖతో పాటు కాలుష్య నియంత్రణ మండలి కూడా పర్యవేక్షించాలి. ప్రైవేట్ ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సమయంలో ఈ అంశంపై అఫిడవిట్ ఇస్తారు. ఆసుపత్రి యాజమాన్యం వ్యర్థాల సేకరణ ఏజెన్సీతో ఎంవోయూ కుదుర్చుకోవాలి. ఈ పత్రాలు కాలుష్య మండలికి అప్పగిస్తేనే వారు సమ్మతిస్తారు. వీరిచ్చే అనుమతిపత్రాలతోనే వైద్యారోగ్యశాఖలో ఆసుపత్రి రిజిస్ట్రేషన్‌కు మార్గం ఏర్పడుతుంది. ఈనిబంధన ఆచరణలో అమలుకావడం లేదు.

జిల్లాలోని ఆసుపత్రులు	
ప్రభుత్వ ఆసుపత్రులు (సీహెచ్‌సీలు, పీహెచ్‌సీలతో కలిపి)	89
ప్రైవేట్ ఆసుపత్రులు	195
ఆర్ఎంపీలు, పీఎంపీలు ప్రాథమిక చికిత్స కేంద్రాలు	919
లేబొరేటరీలు	426

కనిపించని బార్‌కోడ్ కవర్లు

జిల్లాలో ఎస్ఎస్ బయోహజార్డ్ ద్వారా జీవ ప్రమాదకర వ్యర్థాలు సేకరిస్తున్నారు. వారి తరఫున ఆసుపత్రుల్లో బార్‌కోడ్ కవర్లు ఇస్తారు. వాటిలో మాత్రమే వ్యర్థాలను వేయాల్సి ఉంటుంది. అలాంటి ప్రక్రియ సజావుగా జరగక అనర్థాలు జరుగుతున్నాయి.

అలా చేయడం తప్పిదమే

–రమేష్, ప్రోగ్రాం అధికారి, వైద్యారోగ్యశాఖ, నెల్లూరు

తప్పనిసరిగా బార్‌కోడ్ కవర్లలో మాత్రమే జీవ వ్యర్థాలను వేయాలి. అలాంటి కవర్లను ఆసుపత్రుల్లో ఏర్పాటు చేయడంతోపాటు తప్పనిసరిగా ప్రత్యేక వాహనం ద్వారా సేకరించాలి. వీటిని పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

మేమున్నాం.. మీకు తోడుగా!
(10 AM to 1 PM)
కావలి: 80080 51666, 91548 46698
కందుకూరు:70939 81624, ఉదయగిరి: 80085 73944

సమస్య: పట్టణంలోని ఉదయగిరి వంతెన కింద బొగ్గుల చర్చి ముందు రోడ్డు ధ్వంసమై ఏళ్లు గడుస్తున్నా మరమ్మతులు చేయడం లేదు. – డి.మన్మథరావు, రాజవీధి

సమాధానం: ఆక్కడ ప్రధాన తాగునీటి పైపులైన్ లీకేజీ మరమ్మతులకు తవ్వగా.. రహదారి ధ్వంసమైంది. త్వరలో బాగు చేస్తాం. – జి. శ్రావణ్‌కుమార్, కమిషనర్, కావలి పురపాలక సంఘం – న్యూస్‌టుడే, కావలి

? మా గ్రామంలోని సాగునీటి చెరువు కట్ట కింద రోడ్డులో సింగిల్ ఫేజ్ విద్యుత్తు పరివర్తకం దగ్గర వీధి దీపం వెలగడం లేదు. రాత్రిళ్లు అంధకారంలో ఇబ్బందులు పడుతున్నాం. – కొండయ్య, శాఖవరం

✓ కొత్త ఎల్ఈడీ బల్బు ఏర్పాటుచేయాలని సర్పంచికి సూచిస్తాం. –వేణు, పంచాయతీ కార్యదర్శి – న్యూస్‌టుడే, వలేటివారిపాలెం

అగ్నిమాపక చర్యలు తప్పనిసరి

కావలి, న్యూస్‌టుడే: వాహనాల్లో అగ్నిమాపక నివారణ చర్యలు తప్పక ఏర్పాటు చేసుకోవాలని కావలి ఎంవీఐ సుందరరావు కోరారు. శనివారం కావలి పట్టణంలో పలు ప్రైవేట్ పాఠశాలల బస్సులు, వ్యాన్లను తనిఖీ చేశారు. గడువులోగా ఏర్పాటు చేయకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. **వింజమూరు:** మండలంలోని పాఠశాలల బస్సులను కావలి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ తనిఖీ చేశారు. కావలి- ఉదయగిరి హైవేలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్దకు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరచూ పాఠశాలల బస్సులు ప్రమాదానికి గురవుతున్నందున క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామన్నారు. సేఫ్టీ పరికరాలు, సీట్ల పరిమితి, అత్యవరస ద్వారం నిబంధనల ప్రకారం ఉన్నాయా లేవా అని పరిశీలించి తగిన సూచనలిచ్చారు.

ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాం: ఇంటూరి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: కందుకూరును ప్రకాశం జిల్లాలో కలుపుతామని ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ఈమేరకు నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా అయిదు మండలాల తెదేపా అధ్యక్షులు, జనసేన నాయకులు, జేఏసీ ప్రతినిధులు శనివారం పట్టణంలోని కార్యాలయంలో ఆయన్ను సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అంకమ్మ ఆలయ అభివృద్ధి విషయంలో ఆచారాలు, సంప్రదాయాలకు భంగం కలిగించమని స్పష్టం చేశారు. సాంకేతిక కోర్సులు నేర్చుకుంటే ఉపాధికి భరోసా కలుగుతుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలోని శ్రీగాయత్రి డిగ్రీ కళాశాలలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సీహెచ్ రామకృష్ణ, డైరెక్టర్ భరద్వాజ్, ప్రిన్సిపల్ గీతాశ్రీనివాసరావు, తెదేపా పట్టణాధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నియామకపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ఇంటూరినాగేశ్వరరావు

21 టవర్ల నిర్మాణానికి ప్రతిపాదనలు: సురేష్

వింజమూరు, న్యూస్‌టుడే: ఉదయగిరి నియోజకవర్గంలో సిగ్నల్ లేని గ్రామాల్లో 21 చోట్ల కొత్త టవర్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రకటించారు. స్థానిక తెదేపా కార్యాలయంలో శనివారం బీఎస్ఎన్ఎల్ డీజీఎం ఎం.శ్రీనివాస్ ఎనిమిది మండలాల తహసీల్దార్లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ టవర్లకు భూకేటాయింపులు తహసీల్దార్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. బీఎస్ఎన్ఎల్ చేసిన సర్వేలో 21 గ్రామాలకు సిగ్నళ్లు అందడం లేదని గుర్తించారన్నారు. దీంతో టవర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ డీఈ సాయికుమార్, ఉదయగిరి టెలికాం సలహా కమిటీ సభ్యురాలు తాటికొండ అనూష, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మ్యాపు ద్వారా అధికారులకు వివరిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

ప్రాజెక్టు వద్ద అప్రమత్తం

లింగసముద్రం: తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో రాళ్లపాడు ప్రాజెక్టు వద్ద అప్రమత్తంగా ఉన్నట్లు డీఈ వెంకటేశ్వరరావు తెలిపారు. భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయన్న వాతావరణ శాఖ సూచనలతో జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వివరించారు.

కంట్రోల్ రూమ్ ఏర్పాటు

దగదర్తి: దిత్వా తుపాను నేపథ్యంలో తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ కృష్ణ తెలిపారు. ఇందులో ఎనిమిది బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వారు షిఫ్ట్ పద్ధతిలో ఉదయం, రాత్రి విధులు నిర్వహిస్తారని వివరించారు.

వేళాపాళా లేని వాహనాలు.. ప్రజలకు అవస్థలు

మండల కేంద్రమైన దుత్తలూరులోకి భారీ, సరకుల రవాణా వాహనాలు వేళాపాళాలేకుండా వస్తున్నాయి. దీంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. వాహనాల నుంచి వస్తువులు దించే క్రమంలో నడిరోడ్డుపై నిలిపివేస్తుండడంతో వాహనదారులు, ప్రయాణికులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై ఎస్ఐ ఆదిలక్ష్మి మాట్లాడుతూ రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, దుత్తలూరు

సంపద తయారీ కేంద్రం.. నిరుపయోగం

చెత్త నుంచి సంపద సృష్టించాలని ప్రభుత్వం మాచవరం గ్రామంలో అయ్యల్‌రెడ్డి కొండపైన కేంద్రాన్ని నిర్మించింది. నాటి నుంచి నేటి వరకు చెత్త అందులో వేసి ఎరువు చేసే కార్యక్రమం చేపట్టలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కొండపై, మన్నేరు దగ్గర చెత్త వేస్తున్నారని పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. – న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం

రహదారి ఇలా.. రాకపోకలెలా?

మండలంలోని మదనగోపాలపురం నుంచి ఆనందపురంలోని ఉన్న భూములకు వెళ్లే మార్గం అధ్వానంగా తయారైంది. మదనగోపాలపురం నుంచి కందుకూరు వెళ్లేందుకు ఈ మార్గం దగ్గరగా ఉండడంతో ప్రయాణాలు సాగిస్తుంటారు. గుంతలు పడడంతో ఇబ్బందులు పడుతున్నారు. – న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం

పొంచి ఉన్న ప్రమాదం

బోగోలు పంచాయతీ అక్కరాజువారికండ్రిక కొత్త దళితవాడ రామాలయం వీధిలో విద్యుత్తు తీగలు కిందకు వేలాడుతున్నాయి. ఏదైనా వాహనంలో వెళ్లేటప్పుడు చెయ్యి పైకెత్తితే తగిలేలా ఉన్నాయి. ఆదమరిస్తే ప్రాణాలకే ముప్పని ఆ ప్రాంత వాసులు అంటున్నారు. దీనిపై డిస్కం ఏఈ జడరాయని అడగ్గా..పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, బిట్రగుంట

పొంగుతున్న మురుగు

ఇది కావలి పట్టణంలోని రైతుబజార్ ముందు మురుగు కాలువ. తరచూ ఇలాగే మురుగునీరు పొంగుతోంది. కొనుగోలుదారులకు ఇబ్బందిగా ఉంటోంది. ఈ విషయమై పురపాలక శానిటరీ ఇన్‌స్పెక్టర్ బషీర్ స్పందిస్తూ విక్రయదారులు బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. తరచూ చెత్త, బుట్టలు వేస్తున్నందున ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడుతున్నట్లు తెలిపారు. మా దృష్టికి రాగానే పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. – న్యూస్‌టుడే, కావలి

ప్రతిభావంతులు

కందుకూరు పట్టణం, కావలి, న్యూస్‌టుడే: కందుకూరు, కావలి పట్టణాల్లోని పాఠశాలల్లో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా 'విద్యార్థుల జీవితంపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశం పై నిర్వహించిన ఉపన్యాస పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రాళ్ల వాగు వీధిలో ఉన్న కేశవ విద్యాలయంలో షేక్ రుస్సానా, షేక్ సునైనాసనం, షేక్ సాజిద్ విజేతలుగా నిలిచారు. వారికి కరస్పాండెంట్ జె.రాఘవయ్య, హెచ్ఎం చంద్రమౌళి, ఉపాధ్యాయులు ముజీబ్, కె.కమల్, షాహీద, నుస్రత్, రోశయ్య బహుమతులు అందజేశారు. కేసరగుంట కాలనీలో ఉన్న నాగార్జున విద్యాలయంలో జి.జానుశ్రీ, కె.భవ్య, ఆర్.షాన్వి విజేతలుగా నిలిచారు. వారికి పాఠశాల ఛైర్మన్ ఉమామహేశ్వరరావు, హెచ్ఎం ఎం.మాలకొండారెడ్డి, ఉపాధ్యాయులు బి.శ్రీకాంత్, నాగసుందరరావు బహుమతులు అందజేశారు.

బహుమతులిస్తున్న కేశవ విద్యాలయం ఉపాధ్యాయులు

బహుమతులందుకుంటున్న నాగార్జున విద్యాలయం విద్యార్థులు

● కావలి పట్టణంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో పి.లక్ష్మీగాయత్రి, షేక్ సనీల, జి.రూపిక విజేతలుగా నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయురాలు శేషమ్మ బహుమతులు అందజేశారు. విశ్వోదయ బాలికోన్నత పాఠశాలలో యు.కీర్తన, బి.అంకిత, వి.మేరి వరుస స్థానాల్లో నిలిచారు. వారికి పాఠశాల బాధ్యురాలు జి.మహాలక్ష్మి బహుమతులు అందజేశారు.

బహుమతులిస్తున్న కావలి జడ్పీ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శేషమ్మ

విజేతలతో కావలి విశ్వోదయ పాఠశాల ప్రతినిధి మహాలక్ష్మి

ఉపాధ్యాయులకు క్రీడల పోటీలు

ఉదయగిరి, వింజమూరు, సీతారామపురం, దగదర్తి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు శనివారం ఆటలు పోటీలు నిర్వహించగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈవోలు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఉపాధ్యాయినులకు త్రోబాల్ క్రీడలు నిర్వహించారు. వీటిని సమగ్రశిక్షా ఏపీసీ వెంకటసుబ్బయ్య పరిశీలించారు. సీతారామపురం మండలంలోని అయ్యవారిపల్లి ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఉపాధ్యాయినులకు మండలస్థాయిలో త్రోబాల్ పోటీలు నిర్వహించారు. 20 మంది పాల్గొన్నారు. మండల స్థాయి విజేతలను జోనల్ స్థాయి పోటీలకు పంపించనున్నట్లు ఎంఈవో మస్తాన్‌వలి తెలిపారు. వింజమూరు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో మండల స్థాయిలో పురుషుల క్రికెట్ టీంకు 16 మంది, మహిళల త్రోబాల్‌కు 12 మందిని ఎంపిక చేశారు. వీరు కావలి డివిజన్ స్థాయిలో జరిగే పోటీల్లో ఆడనున్నారు. దగదర్తిలో ఎంఈవోలు భాస్కర్, విజయరత్నం పోటీలను ప్రారంభించారు.

స్వచ్ఛంద పదవీ విరమణ శుభాకాంక్షలు
విద్యాశాఖలో 27 సంవత్సరములుగా
విధి నిర్వహణలో ఎందరో విద్యార్థినీ విద్యార్థులను
భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది
నేడు స్వచ్ఛంద పదవీ విరమణ చేయుచున్న
మా తల్లి గారు
శ్రీమతి పన్నెం పద్మావతి గారికి
మా హృదయపూర్వక
స్వచ్ఛంద పదవీ విరమణ శుభాకాంక్షలు.
వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో
ఆనందమయం కావాలని ఆకాంక్షిస్తూ...

శ్రీ & శ్రీమతి పన్నెం పద్మావతి గారు
SGT., MPPS., గొల్లపాలెం 1వ వార్డు
కందుకూరు మండలం.
భర్త : గౌరవబత్తిన కృష్ణారావు
IND. Dept., Joint Director, Mangalagiri
కుమారులు - కోడలు
గౌరవబత్తిన ప్రణీత్‌కుమార్ - గౌరవబత్తిన హారిక
SWE
గౌరవబత్తిన ప్రణవ్‌కుమార్ - -
SWE, Germany
కుమార్తె - అల్లుడు
పీముజుల ప్రత్యూష - పీముజుల మురళీచంద్ర
మనుమరాలు : పీముజుల యోచన ఆధ్యా
మనుమడు : పీముజుల నిహాల్ చంద్ర

ఆహార అలవాట్లు ప్రోత్సహించేందుకే ఫుడ్ ఫెస్టివల్

దగదరి: విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లను ప్రోత్సహించడమే ఫుడ్ ఫెస్టివల్ లక్ష్యమని ఎంఈవో భాస్కర్ అన్నారు. శనివారం దగదర్తిలోని ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన వంటలను ప్రదర్శించగా.. వారిని ఆయన అభినందించారు.

వదిన, మరదలిపై గొడ్డలితో దాడి

ఉదయగిరి, న్యూస్‌టుడే: వదిన, మరదలిపై గొడ్డలితో విక్షణారహితంగా దాడి చేసిన వ్యక్తి వైనమిది. ఈఘటన మండలంలోని పుల్లాయపల్లి ఎస్సీ కాలనీ సమీపంలోని అటవీ ప్రాంతంలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... పుల్లాయపల్లి ఎస్సీ కాలనీకి చెందిన పంబా లక్ష్మీనరసమ్మ, జజ్జారి కవిత కట్టెల కోసం కాలనీ సమీపంలో అటవీ ప్రాంతానికి వెళ్లారు. వీరు బొబ్బా ఆదినారాయణకు వరుసకు వదిన, మరదలు అవుతారు. వారి వెంట ఇతను కూడా గొడ్డలి తీసుకొని వెళ్లాడు. అడవిలోకి వెళ్లగానే గొడ్డలితో ఇద్దరు మహిళలపై విక్షణారహితంగా దాడి చేశాడు. వారు బతిమాలాడుతున్నా వినలేదు. లక్ష్మీనరసమ్మకు తలపై ఏడు, కవితకు రెండు గొడ్డలి గాట్లు పడ్డాయి. రక్తస్రావంతో అతడి నుంచి తప్పించుకొని కాలనీకి చేరుకున్నారు. ఈసమాచారంతో 108 వాహన సిబ్బంది వచ్చి వారిని ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వ్యసనాలకు బానిసైన ఆదినారాయణను వారు కొద్దిరోజులుగా మందలిస్తుండడంతో దాడికి పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. ఆదినారాయణ పారిపోయాడు. ఎస్సై ఇంద్రసేనారెడ్డి వైద్యశాలలో క్షతగాత్రుల నుంచి వివరాలు తెలుసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జామాయిల్ తోట నరికివేతపై ఫిర్యాదు

వింజమూరు: గుండెమడకలలో తాము సాగుచేస్తున్నజామాయిల్ తోటను గుర్తుతెలియని వ్యక్తులు నరికి తరలించారని గ్రామానికి చెందిన ఆకుల వెంకటసుబ్బమ్మ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎనిమిదెకరాల్లో ఏడెకరాల్లో చెట్లు నరికారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారిస్తున్నామని ఎస్సై వీరప్రతాప్ తెలిపారు.

స్వయం ఉపాధి పొందాలి: డీఎస్పీ

కావలి, న్యూస్‌టుడే: మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు పొంది కుటుంబ పోషణలో భాగస్వాములు కావాలని కావలి డీఎస్పీ పి.శ్రీధర్ కోరారు. శనివారం పట్టణంలోని తుపాన్‌నగర్‌లో పీ-4 కార్యక్రమంలో భాగంగా సంయుక్త స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సంయుక్త సంస్థ అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాలకు మందులేవీ

అక్కరకురాని రైతు సేవా కేంద్రాలు

న్యూస్‌టుడే, దుత్తలూరు

ఉదయగిరి నియోజకవర్గంలో పశువైద్యం గాలిలో దీపంలా మారింది. పశుపోషకులకు ఆదరవుగా నిలిచే పశువులు ఇటీవల వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్నాయి. రైతు సేవా కేంద్రాల్లో వీటికి సంబంధించి మందులు అందుబాటులో లేకపోవడంతో పశుపోషకులు ప్రైవేటు వైద్యశాలలను ఆశ్రయిస్తున్నారు. ఇది వారికి ఆర్థికంగా భారమవుతోంది.

జలదంకి: కేశవరం ఆర్ఎస్‌కేలో అరకొరగా మందులు

ఉదయగిరి నియోజకవర్గంలో ఎనిమిది మండలాలుండగా 143 గ్రామ పంచాయతీలున్నాయి. వీటిపరిధిలో గత వైకాపా ప్రభుత్వం 95 సచివాలయాలను 89 చోట్ల రైతు భరోసా కేంద్రాలను (ప్రస్తుతం రైతు సేవా కేంద్రాలు) నిర్మించింది. గత ప్రభుత్వం ఈ కేంద్రాలను ఆర్భాటంగా నిర్మించినా మందుల సరఫరాలో నిర్లక్ష్యం చేయడంతో పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కూడా అందుబాటులోకి రాకపోవడంతో పాడి రైతులకు అవస్థలు తప్పటం లేదు. స్థానిక రైతు సేవా కేంద్రాల్లో మందులు లేకపోవడంతో వ్యయప్రయాసాలకోర్చి మండల పశువైద్యశాలలు, ప్రైవేటు వైద్యశాలలను ఆశ్రయిస్తున్నారు.

అంతంతమాత్రమే!

గత వైకాపా ప్రభుత్వ హయాంలో రైతు భరోసా కేంద్రాల్లో సుమారు రూ. 30 వేల నుంచి 40 వేల వరకు విలువైన మందుల కోసం పశుసంవర్ధక శాఖ అధికారులు ఇండెంట్ పెట్టుకునేందుకు అవకాశం కల్పించేవారు. 2021, 2022లో ఈ కేంద్రాలకు గత వైకాపా ప్రభుత్వం అరకొరగానే మందులు సరఫరా చేసింది. అవి కూడా చాలినన్ని లేకపోవడంతో పశుపోషకులు ఇబ్బందులు పడేవారు. ఈక్రమంలో 2023 నుంచి రైతు భరోసా కేంద్రాలకు మందుల సరఫరా నిలిచిపోయింది.

పశుపోషకుల అవస్థలు

రైతు సేవా కేంద్రాల్లో పశుసంవర్ధక శాఖ సహాయకుల వద్దకు పశువుల్ని తీసుకెళుతున్న పోషకులను మందుల కోసం ప్రైవేటు దుకాణాలకు పంపుతున్నారు. రైతు సేవా కేంద్రాల్లో ప్రస్తుతం పశుపోషకులు జీవాలకు ప్రాథమిక చికిత్స చేయడానికి కూడా మందులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం సాధారణ, కృత్రిమ గర్భధారణ టీకాలు వేయడానికే పశుసంవర్ధక శాఖ అధికారులు, సహాయకులు పరిమితమవుతున్నారు. ఈవిషయమై ఆ శాఖ ఏడీఏ చంద్రశేఖర్‌రెడ్డిని వివరణ కోరగా మందులు అందుబాటులో లేని విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ప్రస్తుతం ఉన్న వాటితోనే సేవలు అందిస్తున్నామన్నారు.

వేలము నోటీసు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
డిప్యూటి రిజిస్ట్రార్ / ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ - నెల్లూరు వారి ఉత్తర్వులు మేరకు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుట ఏమనగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి పట్టణము నందలి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్, ఉదయగిరి బ్రాంచ్ నందు ఈ క్రింద తెలుపబడిన బకాయిదారుడు తమ కుటుంబ అవసరముల నిమిత్తం అప్పు తీసుకుని ఇంతవరకు పూర్తిగా చెల్లించనందున వారిపై శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్, ఉదయగిరి బ్రాంచ్ వారు డిక్రీ పొందియున్నారు. సదరు డిక్రీ మొత్తమును రాబట్టుకొనుటకు గాను ఈ క్రింద చూపబడిన స్థిరాస్తులను సేల్ ఆఫీసరు, డిఆర్ / ఓయస్‌డి వారి కార్యాలయము, నెల్లూరు వారిచే ఈ క్రింద తెలుపబడిన తేదీలో బహిరంగముగా ఆయా ప్రదేశములలో వేలము వేయబడును. వేలము పాటకు సంబంధించిన ఇతర షరతులను బ్రాంచ్ మేనేజర్, ఉదయగిరి బ్రాంచ్ వారి వద్ద నుండి గాని లేక సేల్ ఆఫీసర్/ ఓయస్‌డి వారి కార్యాలయము జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ - గాంధీబొమ్మ వద్ద, ట్రంకురోడ్డు, నెల్లూరు వారి నుండి గాని పొందవచ్చును.

వరుస సంఖ్య	తీర్పు బకాయిదారుని పేరు, చిరునామా	జప్తు పిటీషన్ నెంబరు	రావలసిన బాకీ మొత్తము	వేలము వేయబడు స్థిరాస్తి వివరములు: సర్వే నెం.	విస్తీర్ణం ఎకరాలలో	LP No.	వేలము వేయబడు తేది మరియు సమయం	వేలము వేయబడు స్థలము
1.	శ్రీ పోలు అంకిరెడ్డి S/o చిన్నయ్య తురకపల్లి గ్రామం, దుత్తలూరు మండలం SPSR నెల్లూరు జిల్లా	07/ 2025-26	రూ. 17,16,025/- + వడ్డీ + ఇతర ఖర్చులు	462-A 424-2A 419-2A 913-A 345-A 450-A వెరశి	0.77 0.74 0.83 0.16 2.00 0.19 4.69		తేది 09.12.2025 ఉ॥ 11-00 గం॥కు	గ్రామ సచివాలయము, బైరవరం గ్రామం దుత్తలూరు మండలం SPSR నెల్లూరు జిల్లా
2.	లగంసాని రోశయ్య S/o కాశయ్య నర్రవాడ గ్రామం దుత్తలూరు మండలం SPSR నెల్లూరు జిల్లా	10/ 2024-25	రూ. 8,45,925/- + వడ్డీ + ఇతర ఖర్చులు	29-4 31-10 132-1 135-1 182-2 183-5 వెరశి	0.46 0.13 0.99 0.27 0.66 0.51 3.02	106 104 1276 2957 145 228	తేది 11.12.2025 ఉ॥ 11-00 గం॥కు	గ్రామ సచివాలయము, నర్రవాడ గ్రామం దుత్తలూరు మండలం SPSR నెల్లూరు జిల్లా

సం/- యస్‌డి. షఫీ, సేల్ ఆఫీసర్,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్, నెల్లూరు. సెల్ : 90106 35777

(c) eenadu

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

యువత క్రీడలపై దృష్టి సారించాలి

విజేతలకు బహుమతులు అందజేస్తున్న జిల్లా యువజన అధికారి మహేంద్ర

పొదలకూరు, న్యూస్‌టుడే: యువత చదువు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడలపై దృష్టి పెట్టాలని జిల్లా యువజన అధికారి ఎ.మహేంద్ర అన్నారు. శనివారం పొదలకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మేరా భారత్ కార్యక్రమంలో భాగంగా బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఆటల వల్ల మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారన్నారు. వాలీబాల్, 100 మీటర్ల పరుగు, ఖోఖో, షాట్‌పుట్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంపీడీవో నరసింహారావు, కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ ఛైర్మన్ మస్తాన్‌బాబు, ట్రస్ట్ సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు.

రక్తదానం చేయండి.. ప్రాణాలు కాపాడండి

అనంతసాగరం, న్యూస్‌టుడే: రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడొచ్చని తద్వారా కుటుంబాలు రోడ్డున పడకుండా ఆదుకున్న వారవుతారని రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ సూచించారు. శనివారం సోమశిలలోని హిల్ కాలనీలో గల గాంధీ బొమ్మ వద్ద రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సుమారు 32 మంది కిపైగా రక్తదానం చేశారు.

అందని నీరు.. తీరని దాహం

ప్రస్తుతం పనిచేస్తున్న నీటిశుద్ధి విభాగం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు పట్టణ అవసరాలకు అనుగుణంగా ప్రస్తుతం ఉన్న సోమశిల తాగునీటి శుద్ధి విభాగం పూర్తిస్థాయిలో అవసరాలు తీర్చలేకపోతుంది. తాగునీటికి ఇబ్బంది లేకుండా నిర్దేశించిన అమృత్-2 పథకం పనులు ఇంకా టెండర్ల దశలోనే ఉంది. దీంతో పలు ప్రాంతాలకు సోమశిల జలాలు అందుబాటులోకి రావడం లేదు. ఆ తీరుతెన్నులు పరిశీలిస్తే..

రద్దయిన టెండర్లు

పట్టణంలో 32వేలు పైనే జనాభా ఉంది. అప్పారావుపాలెం వద్ద ఉండే పంపింగ్ పథకం సోమశిల నీటిని అందిస్తుంది. ఇవి పూర్తి స్థాయిలో అవసరాలు తీర్చడంలేదు. 1, 2, 22, 23వార్డులకు సరిపోవడం లేదు. నెల్లూరు పాలెం, పడమటిపాడు గృహనిర్మాణ కాలనీలు, పూసల కాలనీ, టిడ్కో గృహసముదాయం, సరస్వతిపురం, ప్రాంతాలకు సోమశిల జలాలు అందించలేని పరిస్థితి ఉంది. దాంతో ఈ సమస్య పరిష్కారంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి నిలిపింది. అమృత్-2 పథకం కింద నిధులు అందుబాటులోకి వచ్చాయి. టెండర్ల దశకు రాగా.. ప్రస్తుత ఎస్టిమేట్ రేట్లు పెరగడంతో ఈ టెండర్లను రద్దు చేశారు. నూతన రేట్లతో మరోసారి టెండర్లకు సిద్ధమవుతున్నారు.

రూ.14 కోట్లతో పనులు

అమృత్-2 పథకం కింద రూ.14కోట్లు అందుబాటులోకి రానున్నాయి. వాటిలో రూ.9.4కోట్లతో ఆదనపు నీటిశుద్ధి విభాగాన్ని నిర్మిస్తారు. పమిడి పాడు కాలనీ గృహసముదాయానికి మరో రూ.4.6కోట్లతో సోమశిల నీటిపంపిణీ వ్యవస్థలు ఏర్పాటు చేస్తారు. ప్రస్తుతం ఐదు మిలియన్ లీటర్ల సామర్థ్యం సోమశిల శుద్ధి విభాగమే నీటిని సరఫరా చేస్తోంది. పనులు పూర్తయితే మరో రెండు మిలియన్ లీటర్ల శుద్ధి విభాగం అందుబాటులోకి వస్తుంది. ఫలితంగా పురపాలక పరిధిలో తాగునీటికి ఇబ్బంది లేకుండా ఉంటుంది.

మరోసారి సిద్ధం చేస్తున్నారు

ఆత్మకూరు పురపాలకానికి అమృత్-2 ఆదనపు నీటిశుద్ధి, పంపిణీ విభాగాల పనుల కోసం టెండర్లు సిద్ధమవుతున్నాయి. ఈ పథకం పూర్తయితే సోమశిల జలాలు పూర్తిస్థాయిలో పురపాలకానికి ప్రతిరోజు సరఫరా చేసే అవకాశం ఉంటుంది.

– గంగాప్రసాద్, కమిషనర్, ఆత్మకూరు

జలం పుష్కలం.. సమస్య పదిలం

మరమ్మతులకు నోచుకోని కాలువలు, చెరువులు

అనంతసాగరం, న్యూస్‌టుడే: ఇటీవల వచ్చిన మొంథా తుపానుకు చెరువులు జలకళ సంతరించుకున్నాయి. కానీ కాలువలు జమ్ము, పిచ్చి చెట్లతో దర్శనమిస్తుండటంతో నీరు పొలాలకు అందే పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. చెరువుల సైతం పూడికతో నిండిపోవడం, బలహీనంగా ఉండటంతో నీటి నిల్వలు తగ్గుతున్నాయి. గండ్లు పడుతున్నాయి. జలవనరుల నిర్వహణలో నీటి పారుదల శాఖ ఏళ్ల తరబడి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ఆత్మకూరు నియోజకవర్గంలో అనంతసాగరం, ఆత్మకూరు, మర్రిపాడు, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల మండలాల్లో 165 చెరువులు ఉన్నాయి. వీటి కింద సుమారుగా 40 వేల ఎకరాల ఆయకట్టు సాగవుతోంది. గత వైకాపా ప్రభుత్వంలో మరమ్మతులకు నోచుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర అవుతున్నా.. వాటి గురించి పట్టించుకున్న దాఖలాలు తక్కువగానే ఉన్నాయి.

పాతదేవరాయపల్లిలోని సవట వాగు కాలువలో పెరిగిపోయిన జమ్ము

నిర్వహణ లోపంతో..

చెరువుల ద్వారా ఆయకట్టుకు నీరందించే పంట కాలువలు శిథిలావస్థకు చేరుకుపోవడంతోపాటు వాటి డిస్ట్రిబ్యూటరు ఛానెల్స్ దెబ్బతిన్నాయి. దీంతో చివరి ఆయకట్టుకు చుక్క నీరందడం లేదు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నా.. క్రమంలో రైతులు పొలాలు, వరినాట్లు చేశారు. ఇతర పంటలకు సన్నద్ధమయ్యారు. ఆ పంట చేతికి వచ్చే సమయానికి వర్షాకాలం పోతోంది. ఈ తరుణంలో చెరువుల ఆధారంగా ఉన్న పంట వేసిన పొలాలకు ఇబ్బందులు తప్పేలా లేవు. అనంతసాగరం మండలంలోని పాతదేవరాయపల్లిలో సవట వాగు కాలువ ఆధునికీకరణ పనులు గతంలో పలు కారణాల రీత్యా మధ్యలో ఆగిపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. దీనికి తోడు మాదేపల్లెలో పంట కాలువల పూడికతీత పనులు చేపట్టక పోవడంతో సోమశిల ఉత్తర కాలువ నీరు, వర్షపు నీరు కాలువల గుండా పొంగి పొలాలకు ముంచెత్తుతున్నాయి. పొలాలకు, అధికారులు స్పందించి ఇప్పటికైనా చెరువులు, కాలువలకు మరమ్మతులు చేయాలని రైతులు కోరుకుంటున్నారు.

మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం

చెరువులు, పంట కాలువలు, తూముల మరమ్మతుల కోసం ఉన్నతాధికారులకు గతంలోనే సుమారు రూ.2 కోట్లతో ప్రతిపాదనలు పంపాము. ఇందులో ఇనగలూరు చెరువు పూడికతీత, అనంతసాగరం చెరువు తూముల మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయి. పనులు చేయాల్సి ఉంది. మిగిలిన వాటికి సంబంధించి నిధులు విడుదలైన వెంటనే మరమ్మతులు చేస్తాం.

–ఖాదర్ సయ్యద్, ఏఈఈ, ఇరిగేషన్, అనంతసాగరం

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య: ఏ.ఎస్.పేట మండలం చౌటభీమవరం గ్రామంలోని పలు కాలనీల్లో వీధి దీపాలు వెలగడం లేదు. - రమణయ్య, స్థానికుడు

సమాధానం: పరిశీలించి వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తాం. - లక్ష్మీనరసయ్య, సర్పంచి

? ఏ.ఎస్.పేట మండలం చౌటభీమవరం ఆత్మకూరు, వింజమూరు రోడ్డు నుంచి వెళ్లే రూరాల్ గోతులమయంగా ఉంది. - స్థానికుడు

✓ ఈ విషయమై అధికారులకు ప్రతిపాదనలు పంపాం. - లక్ష్మీనరసయ్య, గ్రామ సర్పంచి

? పొదలకూరు రూరల్ పరిధిలోని అమ్మవారిపాలెంలో విద్యుత్తు స్తంభానికి తీగలు అల్లుకుపోయాయి. సరఫరాలో తరచూ అంతరాయం కలుగుతోంది. - అశోక్, స్థానికుడు

✓ సరిచూసి అంతరాయం లేకుండా చూస్తాం. - శ్రీనివాసులు, ఏఈ, డిస్కం

? తోటపల్లిగూడూరు మండలం నుంచి సౌలిపేటకు వెళ్లే మార్గంలో కొత్తన్నవారిపాలెం వద్ద రోడ్డు మలుపు ప్రమాదకరంగా ఉంది. సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. -సుధాకర్

✓ రోడ్డు మలుపును పరిశీలించి సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తాం. - రమేష్, ఏఈ, పంచాయతీరాజ్ -తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే

? తోటపల్లిగూడూరు మండలం సౌత్‌ఆములూరు గ్రామంలోని ప్రధాన రోడ్డులో బోర్‌వెల్లు నిరుపయోగంగా ఉంది. -వెంకటేశ్వర్లు, స్థానికుడు

✓ పరిశీలించి వెంటనే ప్రజలకు ఉపయోగపడేలా తగిన చర్యలు తీసుకుంటాం.

- లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో

? పొదలకూరు పట్టణంలోని రాఘవనగర్ వీధిలో మురుగునీటి కాలువల మీద కట్టడాలు నిర్మించారు. దీంతో మురుగునీరు రోడ్డుమీద చేరుతుంది. - వెంకటేశ్వర్లు, స్థానికుడు

✓ మురుగు నీరు రోడ్డుపై రాకుండా తగిన చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాసులు, ఏఈ

? అనంతసాగరం మండలం సోమశిల గ్రామంలోని ప్రాజెక్టు కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రివేళల్లో విష సర్పాల సంచారం ఎక్కువగా ఉంది. - పార్థసారథి కృష్ణ, గ్రామస్థుడు

✓ పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. వీధి దీపాలు వెలిగేలా ఏర్పాటు చేస్తాం.

- తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శి

? మనుబోలు మండలంలోని పిడూరు గ్రామంలో పలు వీధుల్లో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్నాయి. రాత్రిళ్లు మాత్రమే వెలిగేలా చర్యలు తీసుకోవాలి. - రమణయ్య,

✓ పరిశీలించి పగలు వెలగకుండా చూస్తాం.

- అంకయ్య, పంచాయతీ కార్యదర్శి, పిడూరు

పంచసూత్రాల కార్యాచరణతో రైతులకు మేలు

కొడవలూరు, న్యూస్‌టుడే: పంచసూత్రాల కార్యాచరణతో కూటమి ప్రభుత్వం రైతుకు ఎంతో మేలు చేయనుందని పౌరసరఫరాలశాఖ రాష్ట్ర డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి పేర్కొన్నారు. కొడవలూరు మండలంలోని గండవరంలో రైతన్న మీకోసం కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్ ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే పంచసూత్రాలతో ప్రభుత్వం రైతులకు ఆదాయం తీసుకురానుందన్నారు. అధికారులు సూచించిన వరిరకాలు, పంటలు మాత్రమే రైతులు పండించాలన్నారు.

గిరిజనులకు సరకుల పంపిణీ

విడవలూరు : మొంథా తుపాను బాధితులకు నిత్యావసరాలు అందజేసినట్లు తెదేపా నాయకుడు బెజవాడ వంశీకృష్ణారెడ్డి తెలిపారు. శనివారం ఊటుకూరు, వీరారెడ్డిపాలెం, అలగానిపాడు శంభునిపాలెంలోని 264 గిరిజన కుటుంబాలకు ఏఆర్డీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కందిపప్పు, నూనె, ఉల్లిపాయలు పంపిణీ చేశామన్నారు.

గంజాయి ముఠాను శిక్షించాలి

ఆత్మకూరు : పెంచలయ్యను గంజాయి ముఠా హత్య చేయడం దారుణమని సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి యామాల మధు అన్నారు. నిందితులను అరెస్టు చేసి వెంటనే శిక్షించాలన్నారు.

స.హ చట్టంపై అవగాహన తప్పనిసరి

పొదలకూరు, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని నెల్లూరు వ్యవసాయ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టరు ఓ. వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం పొదలకూరులోని చిరుధాన్య పరిశోధనా కేంద్రంలోని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలోని విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వశాఖల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలు, వాటి పనితీరుపై అవగాహన కల్పించారు. పొదలకూరు ప్రధాన శాస్త్రవేత్త ప్రసన్న రాజేష్, సోమశిల పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ పుల్లంరాజు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

వెంకటాచలం : రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. సర్వేపల్లి జలాశయంలో శనివారం చేపపిల్లలు విడుదల చేశారు. వనమహోత్సవంలో భాగంగా జోసఫ్‌పేటలో మొక్కలు నాటారు. జలాశయంలో తొలి విడతగా 4.29 లక్షలు చేపపిల్లలు వదిలామని, త్వరలో మరో ఆరు లక్షలు వదలనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 1.25 లక్షల మొక్కలు నాటడంతో పాటు, వాటి సంరక్షణకు సీఎస్సార్ నిధులతో ట్రీ గార్డులు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. రైతు సంక్షేమానికి అన్ని కార్యక్రమలు అమలు చేస్తున్నట్లు చెప్పారు.

పొంచి ఉన్న ప్రమాదం

ఆత్మకూరు చెరువు అలుగువాగుపై లక్ష్మణరావుపల్లి వద్ద ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టు కోతకు గురైంది. ఎప్పుడైనా కుంగి పోయి ప్రమాదం జరిగే అవకాశం ఉంది. మరమ్మతులు చేసి ప్రమాదాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని లక్ష్మణరావుపల్లి వాసులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఆత్మకూరు

వాగులో జమ్ము.. రహదారిపై నీరు

వాగులో జమ్ము పెరిగి పూడిక నిండి పోవటంతో నీటి ప్రవాహం చప్టా మీదే ఉండి పోతుంది. సంగం-చేజర్ల మార్గంలో గొలపల్లి సమీపంలో ఉన్న చప్టాకు ఇరువైపులా ఎత్తుగా జమ్ము గడ్డి, చెట్లు పెరిగాయి. చిన్నపాటి వాన కురిసినా నీరెళ్లే దారి లేక చప్టా మునుగుతుంది. ఈ కారణంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ర.భశాఖ అన్వేష్ తెలిపారు. - న్యూస్‌టుడే, చేజర్ల

అస్వస్థతకు గురై.. సాయానికి ఎదురు చూసి

సంగంలో పెన్నానది వద్ద శనివారం స్పాట్‌బిల్డ్ పెలికాన్(గూడబాతు) ఒకటి అస్వస్థతకు గురై ఎగరలేక ఇబ్బందులు పడుతుంటే, సిద్ధయ్య అనే గిరిజనుడు దాన్ని రక్షించారు. స్థానికుల సాయంతో ఆత్మకూరు అటవీ అధికారులకు తెలియచేయడంతో వారు సంగంలోని పశువైద్యశాలకు తీసుకువచ్చి వైద్య సాయం అందించారు. వయో భారంతో బాధపడుతుందని, చికిత్స లభించినందున ఇబ్బందులుండవని ఆత్మకూరు చెరువులో వదిలిపెడతామని అటవీ అధికారి నాయబ్ రసూల్ తెలిపారు. -న్యూస్‌టుడే, సంగం

అమ్మో.. ఎంత భారీ పరికరమో!

వందల టన్నుల బరువు కలిగిన ఈ భారీ పరికరం నెల్లూరు నుంచి బద్వేల్ వైపు వెళుతూ మర్రిపాడులో రెండు రోజులపాటు ఆగింది. పరిశ్రమలకు 80 అడుగుల భారీ యంత్రాన్ని తీసుకెళుతున్న ఈ వాహనం పైన సూచిక బోర్డులు, వైర్లు వంటివి తగలకుండా నెమ్మదిగా ప్రయాణించింది. వాహనానికి వెనుక ముందు భాగంలో ఇద్దరు వ్యక్తులు వాకీ టాకీలతో డ్రైవర్‌కు సూచనలు ఇస్తూ ముందుకు తీసుకెళ్లారు. - న్యూస్‌టుడే, మర్రిపాడు (ఆత్మకూరు గ్రామీణం)

కళాశాలలో సినిమా బృందం సందడి

నార్తురాజుపాళెంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం 'అనుకోన నిజమనుకోన' సినిమా బృందం సందడి చేసింది. సినిమాలోని పాట టీజర్‌ను అమరావతి కృష్ణారెడ్డి విడుదల చేశారు. డైరెక్టర్ ఆది, కొరియోగ్రాఫర్ చిత్ర, తదితరులు ఉన్నారు. కళాశాల ఛైర్మన్ డాక్టర్ పి. గుణశేఖర్, ప్రిన్సిపల్ శ్రీనివాసకుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, కొడవలూరు

ఆకట్టుకున్న ఉపన్యాసం.. బహుమతులు సొంతం

ఆత్మకూరు, కోవూరు, మనుబోలు, పొదలకూరుల లోని పలుపాఠశాలల్లో ఈనాడు ఆధ్వర్యంలో శనివారం ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాసం పోటీలు నిర్వహించగా.. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చూపారు. - ఆత్మకూరు, కోవూరు, మనుబోలు, పొదలకూరు, న్యూస్‌టుడే

బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు తదితరులు

ఆత్మకూరు పట్టణం లోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పోటీలు నిర్వహించగా.. షేక్.హబీబాసుల్తానా(ప్రథమ), పి.రితిక(ద్వితీయ), షేక్.సనా(తృతీయ) విజేతలుగా నిలిచారు. ప్రధానోపాధ్యాయురాలు కోటేశ్వరమ్మ, ఉపాధ్యాయులు దాక్షాయణి, చంద్రకళాధరిలు విజేతలకు బహుమతులు అందజేశారు.

విజేతలతో ప్రధానోపాధ్యాయిని చందన, ఉపాధ్యాయులు

మనుబోలు మండలంలోని బద్దెవోలు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో బి.గీతిక(ప్రథమ), టి.ప్రేమ్‌కుమార్(ద్వితీయ), వి.విజయ్‌కృష్ణ(తృతీయ) విజేతలుగా నిలిచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని చందన చేతులమీదుగా వారికి బహుమతులు ప్రదానం చేశారు.

విద్యార్థులతో ఇన్‌ఛార్జి హెచ్‌ఎం శ్రీహరి తదితరులు

పొదలకూరు మండలం విరువూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పోటీలు జరగగా.. షేక్.ఖాదరున్నీసా (ప్రథమ), పి.వినీత (ద్వితీయ), యు.కీర్తన (తృతీయ) విజేతలుగా నిలిచారు. వారికి పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీహరి బహుమతులు అందజేశారు.

బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

కోవూరు పట్టణంలోని న్యూ లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీలో ఈశ్వర్‌ప్రసాద్ (ప్రథమ), సుదీప్తి (ద్వితీయ), ఎస్‌కె.అజ్మ(తృతీయ) విజేతలయ్యారు. వారికి పాఠశాల కరస్పాండెంట్ నందకిషోర్ బహుమతులు అందజేశారు.

ఆటల పోటీలు స్నేహానికి వారధి

చేజర్ల, న్యూన్‌టుడే: ఆటల పోటీలు స్నేహాన్ని పెంపొందిస్తాయని ఎంఈవో ఇందిర తెలిపారు. మండలంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఆటల పోటీలను చిత్తలూరులో శనివారం ప్రారంభించారు. చేజర్ల, తూర్పుపల్లి, ఆదూరుపల్లి క్లస్టర్ల మధ్య జరిగిన పోటీల్లో ఆదూరుపల్లి జట్టు విజేతగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 డీసీ మస్తానయ్య, వైద్యాధికారి నవీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **తోటపల్లిగూడూరు:** ఉపాధ్యాయ క్రీడా పోటీలకు ఎంపిక ప్రక్రియ మండలంలోని చిన్నచెరుకూరు జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో శనివారం నిర్వహించారు. ఎంఈవో-2 జయరామనాయుడు ఆధ్వర్యంలో క్రికెట్, త్రోబాల్ పోటీలు నిర్వహించారు. అనంతరం మండల స్థాయి జట్లను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ

విడవలూరు, న్యూస్‌టుడే: విడవలూరు మండలం వావిళ్ల ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్, ప్రాసెసింగ్‌పై ఇచ్చిన ఒకేషనల్ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ట్రైనర్ ఏడుకొండలు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల పండ్లు, కూరగాయల ఆకృతులతో వేషాలు ధరించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాలానుగుణ వ్యాధులపై అవగాహన

పార్లపల్లిలో మానవహారం చేస్తున్న విద్యార్థులు

విడవలూరు, న్యూస్‌టుడే: విడవలూరు డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్‌లో భాగంగా శనివారం పార్లపల్లిలో కాలానుగుణ వ్యాధులపై అవగాహన ప్రదర్శన చేపట్టారు. అనంతరం మానవహారంగా ఏర్పడి వ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య, ప్రిన్సిపల్ సుజాత, ఎన్ఎస్ఎస్ ప్రోగాం అధికారి ఈశ్వరయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్యం అందించడంలో నిర్లక్ష్యం చేయొద్దు

పొదలకూరు, న్యూస్‌టుడే: పేదలకు వైద్యం అందించడంలో ఎక్కడా నిర్లక్ష్యం వహించొద్దని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారిణి సుజాత అన్నారు. శనివారం పొదలకూరు మండలం మహ్మదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోగులకు అవసరమైన మందులు, వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని, ఎక్కడా ఇబ్బంది పెట్టొద్దన్నారు. గతంలో సీ గ్రేడులో ఉన్న ఈ ఆసుపత్రి.. బీ గ్రేడుకు రావడంపై పీహెచ్‌సీ డాక్టర్ నరసింహరావును అభినందించారు.

మేకల అపహరణపై ఫిర్యాదు

మనుబోలు : మండలంలోని కొమ్మలపూడి గ్రామంలో మేకలు దొంగతనానికి గురైనట్లు బాధితుడు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలమేరకు గ్రామానికి చెందిన దార్ల వెంకటేశ్వర్లు మేకల మేపుకొంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ఇంటి ఆవరణలోని కొట్టంలో ఉన్న 17 మేకలను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారంటూ ఫిర్యాదు చేశారు. వీటి విలువ రూ.25 వేలకు పైగా ఉంటుందని న్యాయం చేయాలని కోరారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: దిత్వా తుఫాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పురపాలక కమిషర్ గంగాప్రసాద్, ఎంపీడీవో రఫీఖాన్ అన్నారు. శనివారం పుర కార్యాలయంలో తుపాను సహాయ చర్యల కోసం కాల్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ రోజు నుంచి ఒకటో తేదీ వరకు 24గంటలపాటు అధికారులు సేవలు అందించేలా చూస్తామన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఎదుర్కొనకుండా సహాయచర్యలు చేపట్టేందకు చర్యలు తీసుకున్నామన్నారు.

కేజీబీవీలకు మహర్దశ..

తీరనున్న ఇరుకు గదుల కష్టాలు

మర్రిపాడులో నిర్మాణంలో ఉన్న అదనపు గదులు

మర్రిపాడు (ఆత్మకూరు గ్రామీణం), న్యూస్‌టుడే: బాలికా విద్యను పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుంది. కూటమి ప్రభుత్వం రాకతో కస్తూర్బా విద్యాలయాల (కేజీబీవీ)కు మహర్దశ పట్టింది. ఒక్కో విద్యాలయానికి రూ.1.50 కోట్లతో ఇంటర్‌కు అదనంగా ఆరు గదుల సముదాయంతో కూడిన తరగతి, వసతి భవనాలు నిర్మిస్తున్నారు. దాంతో ఇరుకు గదుల కష్టాలు తీరనున్నాయని ఉపాధ్యాయినులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆత్మకూరు నియోజకవర్గంలో మర్రిపాడు, అనుమసముద్రంపేట మండలాల్లో కేజీబీవీలు ఉన్నాయి. ఒక్కో మండలంలో 6 నుంచి 10 తరగతుల్లో మొత్తంగా సుమారు 200 మంది విద్యార్థినులున్నారు. పదోతరగతి తరువాత చదువు ఆపేయకూడదని మూడేళ్ల క్రితం గత ప్రభుత్వం కేజీబీవీలను జూనియర్ కళాశాలలుగా ఉన్నతీకరించడంతో మరో రెండు తరగతులు, ప్రయోగశాలలు పెరిగాయి. విద్యాలయాల హోదా పెంచినా అవసరమైన వసతుల కల్పనను గాలికొదిలేసింది. దాంతో ఉన్న గదుల్లోనే సర్దుకోవాల్సిన స్థితి నెలకొంది.

చదువు, వసతి ఒకే చోట..

అదనపు గదులు నిర్మించకుండా ఇంటర్‌లో ప్రవేశాలు తీసుకోవడంతో విద్యార్థినులు కష్టాలు రెట్టింపయ్యాయి. 'నాడు-నేడు' పథకంలో అదనపు గదులు మంజూరు చేసినా నిధులు విడుదలలో జాప్యం నెలకొనడంతో పనులు పూర్తి కాలేదు. ఇంతలో ఎన్నికలు రావడంతో నిర్మిణాలు నిలిచిపోయాయి. తరగతి గది, వసతి ఒకే చోట ఉండటంతో విద్యార్థునులు తీవ్ర ఇబ్బందులు పడేవారు.

యుద్ధప్రాతిపదికన పనులు

విద్యార్థినులకు త్వరలోనే అందుబాటులోకి తెచ్చేలా పనులు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయి. ఆరు గదులు, రెండేసి మరుగుదొడ్లు నిర్మిస్తున్నారు. దాంతో ఇంటర్‌లో ఎక్కువ సంఖ్యలో ప్రవేశాలు జరిగేందుకు ఆస్కారం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. వీటితోపాటు అధునాతన గ్రంథాలయం నిర్మిస్తున్నారు.

ఇబ్బందులు తొలగుతాయి

తరగతి, వసతి ఒకే చోట ఉండడంతో ఇబ్బందిగా ఉంటుంది. ప్రభుత్వం అదనపు తరగతులకు నిధులు కేటాయించడం ఆనందంగా ఉంది. ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. నూతన భవనాలు అందుబాటులోకి వస్తే ఇబ్బందులు తొలుగుతాయి.

లక్ష్మీదేవి, ప్రిన్సిపల్, కస్తూర్బా విద్యాలయం

బస్సులు ఆగక యాత్రికులకు అవస్థలు

చేజర్ల, న్యూస్‌టుడే: పెంచలకోనకు వెళ్లే బస్సులు శనివారం ఆదూరుపల్లి కూడలిలో ఆగని కారణంగా ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. నెల్లూరు నుంచి వచ్చే బస్సులు అక్కడి నుంచి కిక్కిరిసి రావటంతో ఉదయం మూడు బస్సులు ఆదూరుపల్లిలో ఆగకుండా వెళ్లిపోయాయి. దైవ దర్శనానికి వెళ్లే వారితో పాటు, ఆ మార్గంలోని గ్రామాల ప్రజలు నాలుగైదు గంటల పాటు నిరీక్షించాల్సి వచ్చింది. కొందరు అద్దెకు ఆటోలు తీసుకొని వెళ్లగా, అంత మొత్తం చెల్లించలేని వారు వెనుక బస్సు వరకు ఆగాల్సి వచ్చింది. ఆదూరుపల్లిలో పెంచలకోన వెళ్లే బస్సులు ఆగే విధంగా చర్యలు తీసుకొంటామని రాపూరు ఆర్టీసీ డిపో అధికారులు తెలిపారు.

శబరి శ్రీరామ క్షేత్రంలో చాలీసా పారాయణం

సామూహిక హనుమాన్ చాలీసా పఠనం

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరం దర్గామిట్ట ప్రాంతంలోని శబరి శ్రీరామ క్షేత్రంలో శనివారం సాయంత్రం నుంచి హనుమాన్ చాలీసా పారాయణం ప్రారంభమైంది. సామూహికంగా 72 గంటల పాటు ఆంజనేయస్వామిని వేడుకుంటూ భక్తులు కార్యక్రమాన్ని నిర్వహిస్తారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు.

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

ఉపన్యాసంలో మెరిసి.. విజేతగా నిలిచి..

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నగరంలోని పలు హైస్కూళ్లలో శనివారం 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు 'ప్రతిభా పాటవ పోటీలు' నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్ ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాసం(స్పీచ్) పోటీలు జరిగాయి. మూలాపేట విజయకృష్ణ హైస్కూల్ విద్యార్థులు కె.ధన్యశ్రీ ప్రథమ, ఎండీ.ఇబ్రహీమ్‌ఖాన్ ద్వితీయ, ఎ.నిఖిత తృతీయ బహుమతులు సాధించారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ విజయనిర్మల, డైరెక్టర్లు వెంకటరెడ్డి, మురళీకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు బహుమతులు ప్రదానం చేశారు.

● మూలాపేటలోని లిటిల్ ఏంజెల్స్ హైస్కూలు విద్యార్థులు ఎస్‌కె.సాధిక్ ప్రథమ, బి.తనుశ్రీ ద్వితీయ, ఎం.శ్రీపావని తృతీయ బహుమతులు సాధించారు. వీరికి ఆ పాఠశాల డైరెక్టర్ సీహెచ్ రాజేష్, అకడమిక్ కోఆర్డినేటర్ ఎండీ జరీనా, ఉపాధ్యాయుడు విక్టర్ బహుమతులు అందించారు.

బహుమతులతో మూలాపేట విజయకృష్ణ హైస్కూల్ విద్యార్థులు

బహుమతులు అందుకుంటున్న లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్ విద్యార్థులు

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: మూలాపేట రామయ్యబడి ప్రాంతంలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. వాటివల్ల విద్యార్థులతో పాటు రోడ్లపై వెళ్లే ద్విచక్రవాహన చోదకులు భయాందోళనకు గురవుతున్నారు. - రంగయ్య, స్థానికుడు

సమాధానం: కుక్కలను పట్టించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తాం. - డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

? ఇస్కాన్ సిటీ కాలనీలో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. దోమల వ్యాప్తి పెరుగుతున్నాయి. - బాలాజీ

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం. - డాక్టర్ కనకాద్రి, నగరపాలకసంస్థ ఆరోగ్యాధికారి

? నగరంలోని బీవీనగర్ పినాకిని గ్రామీణ బ్యాంక్‌ను ఆనుకుని ఉన్న వీధిలో వీధి లైట్లు వెలగడం లేదు. - రాజీ, స్థానికులు

✓దీపాలు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తాం. - ముజాహిద్దీన్, నగరపాలకసంస్థ డీఈ

-న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్, స్టోన్‌హౌస్‌పేట)

అక్రమాలకు అభయం!

విచ్చలవిడిగా నిర్మాణాలు

పట్టణ ప్రణాళికపై విమర్శలు

న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

నెల్లూరు నగర పరిధిలో అక్రమ నిర్మాణాలపై ప్రభుత్వం ఆరా తీస్తుండటంతో పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల్లో అలజడి రేగుతోంది. అక్రమాల్లో చాలా వాటికి పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి. నిర్మాణ ప్రారంభంలో పట్టించుకోకుండా ప్రస్తుతం హడావుడి చేస్తుండటంపై విమర్శలు వస్తున్నాయి.

నెల్లూరు నగరంలో 1,43,988 అసెస్‌మెంట్లు ఉన్నాయి. మరో 10వేల వరకు అనధికారికంగా ఉంటాయని అంచనా. అక్రమ నిర్మాణదారులకు తాఖీదులు ఇచ్చినా.. కనీసం స్పందన లేదు. నగరపాలకసంస్థ పరిధిలో జీ+ 4కు మాత్రమే అనుమతి ఇస్తారు. కానీ కొందరు ఏకంగా ఎనిమిది అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నా.. పట్టణ ప్రణాళిక అధికారులు కొందరు మామూళ్ల మత్తులో కళ్లకు గంతలు కట్టుకున్నట్లు విమర్శలున్నాయి. జేమ్స్‌గార్డెన్, పొగతోట, మాగుంట లేఅవుట్, మినీ బైపాస్‌రోడ్డు, ఇస్కాన్‌సిటీ, మనుమసిద్ధినగర్, పరమేశ్వరీనగర్, ట్రంకురోడ్డు, చిన్నబజారు, ఆచారివీధి, కాపువీధి, వేదాయపాలెం తదితర ప్రాంతాల్లో ఇష్టానుసారంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. వేదాయపాలెంలో పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులను అతిక్రమించి నిర్మిస్తున్న అదనపు అంతస్తును శనివారం తొలగించారు.

అదనపు నిర్మాణాన్ని తొలగిస్తున్న నగర పాలక సంస్థ సిబ్బంది

ఎదురుతిరిగి

అక్రమ నిర్మాణాలను కూల్చేందుకు వెళుతున్న అధికారులపై కొంతమంది సంబంధిత ఆస్తి యజమానులు తిరగబడిన సందర్భాలు ఉన్నాయి. ఇళ్లు, భవనాలు నిర్మించే సమయంలో తమ నుంచి మామూళ్లు తీసుకుని ఇప్పుడు కూల్చేందుకు ఎలా వస్తారని ప్రశ్నిస్తున్నారు. భవనాన్ని బట్టి రూ.2లక్షల నుంచి వసూలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. అక్రమ నిర్మాణదారుల్లో పలువురు రాజకీయ నేతలు, ఇతర పెద్దలు ఉండటంతో చర్యలకు అధికారులు వెనకడుగు వేస్తున్నారు.

చర్యలు తీసుకుంటాం

నిబంధనలు అతిక్రమించి నిర్మించిన అంతస్తు భవనాలను ఇప్పటికే కూల్చివేస్తున్నాం. అక్రమ నిర్మాణాలు ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు. సిబ్బంది అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకుంటాం. - వైవో నందన్, నగరపాలక సంస్థ కమిషనర్

ప్రభుత్వ పథకాలపై సమీక్ష

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: మున్సిపల్ పరిపాలన విభాగం కమిషనర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్ శనివారం వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నెల్లూరు నగరపాలకసంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరు నుంచి కమిషనర్ వైవో నందన్, అధికారులు హాజరయ్యారు. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు, రెవెన్యూ వసూళ్లు, ఆటోమ్యూటేషన్, యానిమల్ బర్త్ కంట్రోల్, అన్న క్యాంటీన్ల నిర్వహణ, ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పథకాలు, టిడ్కో ఇళ్ల కేటాయింపు తదితర అంశాలపై సమీక్షించారు. అనంతరం కమిషనర్ నందన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎస్ఈ రామమోహనరావు, డిప్యూటీ డైరెక్టర్ మాధురి, ఆరోగ్యాధికారి డాక్టర్ కనకాద్రి, సిటీప్లానర్ రఘునాథరావు, టీపీఆర్వో వాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందికి బియ్యం పంపిణీ

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో పనిచేస్తున్న సిబ్బందికి స్మైల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యుడు షేక్ యజ్దాది తల్లి జ్ఞాపకార్థం బియ్యం బస్తాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ మదార్, కార్యదర్శి షేక్ అజ్మీర్ బాషా, ట్రెజరర్ వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రక్షణ లేని పని.. ప్రమాదమని..



దిత్వా తుపాను కారణంగా పడుతున్న వర్షానికి పొదలకూరు రోడ్డు, సుజాతమ్మ కాలనీ, ఏవీఆర్ కాలనీల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద పనిచేసే లైన్‌మెన్లకు అధికారులు రక్షణ పరికరాలు అందించాలి. పొదలకూరురోడ్డులో విద్యుత్తు నియంత్రికపై నిల్చొని రక్షణ లేకుండానే విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు మరమ్మతులు చేస్తున్న దృశ్యం ఇది. -ఈనాడు, నెల్లూరు

గుంతలతో భయం.. భయం

నగరంలోని పలురోడ్ల మలుపుల్లో మంచినీటి పైపులైన్ల వద్ద గుంతలు తవ్వేశారు. వారం రోజులుగా పలు రోడ్ల వద్ద ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ప్రైవేటు సంస్థ సిబ్బంది, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పనులు చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. గుంత తవ్వి వెంటనే పూడ్చకుండా రోజుల తరబడి అలాగే ఉంచుతున్నారు. దీంతో రాత్రివేళల్లో ప్రయాణికులు బిక్కు బిక్కు మంటూ ప్రయాణిస్తున్నారు. - న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

పనిచేయని చేతిపంపు

నగరంలోని పోస్టల్ కాలనీ 9వ వీధిలో చేతి పంపు పనిచేయడంలేదు. నగర పాలక సంస్థ నీరు రాని సమయంలో ఇది ఉపయోగపడేదని స్థానికులు తెలిపారు. ప్రస్తుతం పనిచేయక నీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. అధికారులు మరమ్మతు పనులు చేయించాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతి సెంటర్)

మోస్తరు వర్షం..

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: దిత్వా తుపాను కారణంగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. వర్షానికి నగరంలోని పలు ప్రాంతాల్లో నీరు నిలిచింది. పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లపై నీరు నిలిచి వాహనచోదకులు అవస్థలు ఎదుర్కొన్నారు. గాంధీబొమ్మ, వీఆర్సీ సెంటరు, మూలాపేట, పొదలకూరురోడ్డు, కోటమిట్ట, మనుమసిద్ధినగర్ తదితర ప్రాంతాల్లో వర్షపునీరు నిలిచింది. శివారు కాలనీల్లోని రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక జనావాసాల మధ్య నీరు నిలుస్తోంది. కాలనీల్లో మురుగునీటి వ్యవస్థ లేకపోవడంతో నివాసాల నుంచి వచ్చే వ్యర్థ జలాలన్నీ ఖాళీ స్థలాల్లో నిలిచిపోతున్నాయి. దీనికి వర్షం నీరు తోడై మరింత సమస్యగా మారింది.

గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నిలిచిన వర్షపు నీరు

BUILDING FOR RENT

For Rent: Commercial Building @ Magunta Layout Nellore For Corporate Offices & Hospitals etc..

Contact 63029 67553

మూడువేల మంది విద్యార్థులతో గీతా పారాయణం

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: నగరంలోని దర్గామిట్ట సుజాత్మకాలనీలో రాధాకృష్ణ, అష్టలక్ష్మి దేవాలయ ప్రాంగణంలో సోమవారం ఉదయం 9గంటలకు గీతా జయంతి వేడుకలు ప్రారంభిస్తున్నట్లు గీతావైభవ ట్రస్ట్ ఛైర్మన్, ఆధ్యాత్మికవేత్త షేక్ నజీర్ బాషా గురూజీ, పలువురు కమిటీ సభ్యులు ప్రకటించారు. శనివారం నగరంలో మూలాపేట ప్రాంతంలో గల సత్యసాయి ధ్యాన మందిరంలో వారు విలేకర్ల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఒకే వేదికపై నుంచి దాదాపు మూడువేల మంది విద్యార్థులు భగవద్గీతలో 40 శ్లోకాలతో గీతా పారాయణం నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.

వేడుకల కరపత్రాలు విడుదల చేస్తున్న ఆధ్యాత్మికవేత్త నజీర్‌బాషా, సభ్యులు

ప్రేమ పేరుతో మోసం..

పోలీసులకు బాధితురాలి ఫిర్యాదు

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: నగరంలోని ఉస్మాన్‌సాహెబ్ పేట ప్రాంతానికి చెందిన ఓ యువతికి తొమ్మిది నెలల క్రితం కలిగిరి మండలానికి చెందిన మనోహర్‌తో పరిచయమైంది. అది కాస్తా ప్రేమకు దారి తీసింది. ఇద్దరూ కలిసి పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. యువకుడు సెప్టెంబరులో ఆమె ఇంటి వద్దకు వచ్చి తీసుకెళ్లి ముత్తుకూరు బస్టాండులోని ఓ లేడీస్ హాస్టల్‌లో చేర్పించాడు. మరుసటి రోజు ఆమెను శోధన్ నగర్‌లోని తన గదికి తీసుకెళ్లి లోబర్చుకున్నాడు. అనంతరం ఏఎస్‌పేటలోని తన బంధువుల ఇంటికి తీసుకెళ్లాడు. అక్కడికి వచ్చిన యువకుడి తల్లిదండ్రులు ఇద్దరిని మందలించి త్వరలోనే అందరం మాట్లాడుకుని పెళ్లి చేసుకుంటామని చెప్పి ఆమెను నెల్లూరులో వదిలి వెళ్లారు. అప్పటి నుంచి వారి నుంచి ఎలాంటి స్పందన లేదు. మోసపోయినట్లు గుర్తించిన బాధితురాలు ఈ మేరకు శనివారం చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

జట్టుకు సారథి.. విజయానికి వారధి

టెన్నిస్ బాల్ క్రికెట్, బేస్‌బాల్ క్రీడల్లో రాణిస్తున్న ప్రేమ్‌కుమార్

న్యూస్‌టుడే, నెల్లూరు(వేదాయపాలెం)

సాధారణంగా క్రీడాకారులు ఒక క్రీడలోనే ప్రతిభ కనబరుస్తుంటారు.. నగరానికి చెందిన ప్రేమ్‌కుమార్ ఒకవైపు టెన్నిస్ బాల్ క్రికెట్.. మరోవైపు బేస్‌బాల్ క్రీడల్లో ప్రతిభ చాటుకున్నాడు. నగరానికి చెందిన వెంకట ప్రేమ్ కుమార్. వెంకట లక్ష్మి, బాలయ్య దంపతుల కుమారుడు కోటకొండ వెంకట ప్రేమ్‌కుమార్ నగరంలోని ఏసీ నగర్ ఎంఎస్ఎం మున్సిపల్ కార్పొరేషన్‌లో పదో తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులిద్దరూ బేల్దారీ కూలీలు కావడంతో కష్టపడి చదివిస్తున్నారు. చదువుతూనే క్రీడల్లో రాణిస్తున్నాడు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పి.అజయ్‌కుమార్ వద్ద శిక్షణ తీసుకుంటూ క్రీడల్లో ఉన్న మెలకువలు తెలుసుకున్నాడు.

బేస్‌బాల్ ఆడుతున్న వెంకట ప్రేమ్‌కుమార్

ప్రేమ్‌కుమార్(అంతర్ చిత్రం)

జట్టుకు నాయకత్వం

ఈ ఏడాది సెప్టెంబరులో పిడుగురాళ్లలో జరిగిన అండర్-19 టెన్నిస్‌బాల్ క్రికెట్ ఛాంపియన్ పోటీల్లో జిల్లా జట్టుకు నాయకత్వం వహించి ద్వితీయ స్థానం సాధించాడు. పోటీల్లో ప్రతిభ కనబరచడంతో డిసెంబరు 16, 17, 18 తేదీల్లో ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో జరిగే జాతీయ స్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీలకు రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడు. తాజాగా 27, 28, 29 తేదీల్లో నంద్యాల జిల్లా అహోబిలంలో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్-17 బేస్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ప్రతిభ కనబరిచాడు. దాంతో జనవరి 23 నుంచి 30వ తేదీ వరకు దిల్లీలో జరిగే జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు రాష్ట్ర జట్టులో పాల్గొననున్నాడు.

ఉచిత నేత్ర వైద్యశిబిరం

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: నగరంలోని పుట్ట ఎస్టేట్‌లో సంఘమిత్ర లయన్స్ క్లబ్, మహిళా వాకర్స్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వాసన్ ఐ కేర్ ఆసుపత్రి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో ప్యూర్‌స్మైల్ సేవా సంస్థ నిర్వాహకురాలు పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Principal Senior Civil Judge, Nellore.

E.P.No. 111 / 2022

O.S.No. 187 / 2014

Smt. Immadisetty Venkatalakshmi
W/o Immadisetty Suresh ..DHr/ Plaintiff

Vs.

Smt. Renangi Padma
W/o Venu .. Jdr/ Defendant

వేలం ప్రకటన

పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు జె.డి.ఆర్. తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని తే: 15-12-2025దిన ఉదయం 10-30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలంపాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

SCHEDULE

SPSR Nellore District - Nellore Registration District - Nellore sub Registration – Nellore Municipal Corporation - Nellore Bit-1 area - Sy. No.1969 to 1971 - Layout approval - B'-Block - Plot No.27 - Near N.B.T.Colony, - Vengalarao Nagar, Ward No.25/1, D.No.2051 - an extent of 8.63 Ankanams, after measurement find out an extent of 11 ankanams or 73.579 sq.mtrs within asbestos roofed house without door number within the following boundaries as follows:
East : Road, **South :** House of Shaik Fathima, **West:** Play ground of Nice Foundation School. **North:** House of Shaik Jilani.
Within the boundaries total extent is 11 Ankanams and 73.579 sq.mtrs with all easementary rights

D.Hr Value Rs. 11,00,000/-
Amin Value Rs. 13,00,000/-
Market Value Rs. 10,83,840/-

వేమన గోపి, B.Com., L.L.B.,
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

బెదిరించిన కేసులో నిందితుల అరెస్టు

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: బెదిరించి నగదు దోచుకున్న ఘటనలో నిందితులను సంతపేట పోలీసులు అరెస్టు చేశారు. వారి కథనం మేరకు.. పొర్లుకట్ట ప్రాంతానికి చెందిన సంజయ్‌కుమార్ కాపువీధిలో పానీపూరి విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 26న రాత్రి కటారిపాలెంకు చెందిన శివాజీ అతని వద్దకు వెళ్లి పానీపూరి తిని.. అనంతరం అతనిపై దాడి చేసి కత్తితో బెదిరించి రూ.1500 నగదు దోచుకెళ్లాడు. బాధితుడు శనివారం సంతపేట పోలీసులు ఫిర్యాదు చేశారు. పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు.

మరో కేసులో..

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: సంతపేట కామాక్షి నగర్‌లో షేక్ షమీమ్ నివాసం ఉంటున్నారు. ఆమె తరచూ కపాడిపాలెంలోని తన మేనత్తను చూసి వస్తుండేది. ఈ నెల 27న రాత్రి అత్తను చూసేందుకు ఇంటికి వెళ్లారు. అదే ప్రాంతానికి చెందిన వరుసకు మరిది అయిన సత్తార్ మద్యం మత్తులో ఆమెను దుర్భాషలాడారు. మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వాలని కత్తితో బెదిరించి రూ. వెయ్యి నగదు దోచుకెళ్లాడు. బాధితురాలు సంతపేట పోలీసులకు శనివారం ఫిర్యాదు చేయగా.. సత్తార్‌ను అరెస్టు చేశారు.

హత్య చేసిన వారికి కఠిన శిక్ష తప్పదు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: నెల్లూరు రూరల్ హౌసింగ్ బోర్డు కాలనీలో జరిగిన పెంచలయ్య దారుణ హత్య కలచివేసిందని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, నేరస్థులను విడిచిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

రోడ్డు ప్రమాదంలో జడ్పీ అధికారికి గాయాలు

నెల్లూరు(జడ్పీ): జడ్పీలో పాలనాధికారిగా పనిచేస్తున్న రాజశేఖర్ రోడ్డు ప్రమాదంలో గాయపడి నెల్లూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న జడ్పీ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, పలువురు జడ్పీ ఉద్యోగులు, పాలనాధికారులు ఆసుపత్రికి చేరుకుని ఆయన్ని పరామర్శించారు.

కాకాణి నిజాలు తెలుసుకుని మాట్లాడాలి

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: సర్వేపల్లిలో రాజకీయాలు చేసుకునే వైకాపా నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డి నిజాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ధ్వజమెత్తారు. కల్లూరుపల్లిలో పెంచలయ్య హత్య విషయంపై కాకాణి చేసిన వ్యాఖ్యలను కోటంరెడ్డి ఖండించారు. శనివారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పెంచలయ్యను హత్య చేసింది వైకాపాకు చెందిన వారేనని చెప్పారు. గంజాయి బ్యాచ్‌ని పెంచి పోషించింది ఆ పార్టీ వారేనని విమర్శించారు. ఆయన భౌతికకాయానికి కనీసం నివాళులర్పించేందుకు కూడా వైకాపా నాయకులు రాలేదన్నారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని ప్రకటించారు.

విభిన్న ప్రతిభావంతులకు క్రీడా పోటీలు

నెల్లూరు (వేదాయపాలెం), న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో భాగంగా శనివారం నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో క్రీడా పోటీలు నిర్వహించారు. అన్ని విభాగాలకు సంబంధించి విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు, దృష్టి లోపం ఉన్న వారికి షాట్ పుట్, పరుగు పందెం, క్రికెట్ పోటీలు, బధిరులకు షాట్‌పుట్, పరుగు పందెం, క్రికెట్, చదరంగం, క్యారమ్స్ పోటీలు, శారీరక వైకల్యం ఉన్న వారికి షాట్‌పుట్, పరుగు పందెం, క్రికెట్, చదరంగం, క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు మహమ్మద్ అయూబ్, క్రీడాప్రాధికార సంస్థ అధికారులు పాల్గొన్నారు.

మూడు నెలలకే ఆరిపోయాయ్

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: నెల్లూరునగరంలో అత్యంత ప్రధానమైన పొదలకూరురోడ్డును ఆధునికీకరించారు. రోడ్డును వెడల్పు చేయడంతోపాటు ఆక్రమణలు తొలగించారు. డివైడర్ నిర్మించి పచ్చికతో పాటు సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేశారు. మూడు నెలలు కూడా కాకముందే సెంట్రల్ లైటింగ్ స్తంభాలకు పలుచోట్ల విద్యుద్దీపాలు కాలిపోయాయి. డైకస్‌రోడ్డు సెంటరులో నాలుగు స్తంభాలకు వెలగడం లేదు. మూడు నెలలు కూడా కాకముందే విద్యుద్దీపాలు ఆరిపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గుత్తేదారుడు నాసిరకం విద్యుద్దీపాలు ఏర్పాటు చేశాడనే ఆరోపణలు ఉన్నాయి. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

అరకొరగా వెలుగుతున్న దీపాలు

డ్రంకెన్ డ్రైవ్ కేసులో 17 మందికి జరిమానా

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడిపిన 17 మందికి ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున అపరాధ రుసుం విధిస్తూ రెండో అదనపు మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి ఎల్.శారద రెడ్డి శనివారం తీర్పు చెప్పారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేసి నార్త్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె.రామకృష్ణ న్యాయస్థానం ఎదుట హాజరుపరిచారు. ఈ మేరకు న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

సచివాలయాలే తుపాను సహాయక కేంద్రాలు

నెల్లూరు(నవాబుపేట), న్యూస్‌టుడే: దిత్వా తుపాను నేపథ్యంలో నెల్లూరు డివిజన్ పరిధిలోని అన్ని గ్రామ, వార్డు సచివాలయాలను తుపాను సహాయక కేంద్రాలుగా మార్చినట్లు ఆర్డీవో అనూష శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. నెల్లూరు గ్రామీణ మండల పరిధిలో ప్రజలకు తక్షణ సహాయం అందించే చర్యలను చేపట్టినట్లు తహసీల్దార్ కృష్ణప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని, సమస్య తలెత్తినప్పుడు వెంటనే 94415 92127 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

అప్రమత్తంగా ఉండండి

నెల్లూరు(నవాబుపేట): దిత్వా తుపాను నేపథ్యంలో మంత్రి నారాయణ ప్రజలను అప్రమత్తం చేశారు. పెన్నా పరివాహక ప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుపాను పరిస్థితిపై నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి ఎప్పటికప్పుడు టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్షించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు.

నేత్రదానం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: హత్యకు గురైన కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన పెంచలయ్య కళ్లను కుటుంబ సభ్యులు మల్లయ్య, అరుణాచలం, మురళీకృష్ణ అంగీకారంతో నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి శనివారం దానం చేశారు. నేత్రాలను కార్నియా రికవరీ స్పెషలిస్ట్ సునీల్ సేకరించారు.

IN THE COURT OF THE OFFICIAL RECEIVER: NELLORE

I.P. No. 05 / 2011

(IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE : NELLORE

THUMMALA VENKATA SUBBAIAH @ THUMMALA VENKATA SUBBAIAH NAIDU .. PETITIONER

Vs

1.MADAMANCHI VENKATASUBBAIAH
2.TALLURU VENKATESWARLU
3.YANAM VENKATESWARLU .. RESPONDENTS

వేలం నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియ చేయడమేమనగా మదమంచి వెంకటసుబ్బయ్య గారి మీద తుమ్మల వెంకటసుబ్బయ్య @ వెంకటసుబ్బయ్య నాయుడు గారు వేసిన IP/ దావా తుమ్మల వెంకట సుబ్బయ్య గారికి అనుకూలముగా గౌరవ కోర్టు వారు తీర్పు చెప్పినారు. ఈ క్రింది దాఖలా స్థిరాస్తిని వేలం వేసి ఆ వచ్చిన డబ్బులను తుమ్మల వెంకటసుబ్బయ్య @ వెంకటసుబ్బయ్య నాయుడు గారి బాకీ చెల్లించమని అఫీషియల్ రిసీవర్, నెల్లూరు వారిని కోర్టువారు ఆదేశించినారు. మదమంచి వెంకటసుబ్బయ్య (రెస్పాండెంట్ నెంబర్1)చే, తాళ్ళూరు వెంకటేశ్వర్లు పేరున రిజిస్టర్ చేసి ఇచ్చిన విక్రయ పత్రమును తదుపరి విక్రయ పత్రములను శ్రీ కోర్టువారు రద్దుపరచినారు. ఈ విషయమై లోగడ పైవారికి నోటీసు పంపించిననూ వారినుండి ఎటువంటి సమాధానం రాలేదు. కావున అఫీషియల్ రిసీవర్, Collectorate compound, Nellore వారు ఈ క్రింది దాఖలా స్థిరాస్తిని తేది: 19.12.2025న ఉదయం 10.30 గం.లకు వేలం వేయబడును. ఈ విషయమై ఈనాడు డైలీ న్యూస్ పేపర్ నందు ప్రకటన జరిపించమని ఉత్తర్వులు జారీ చేయడమైనది.

Auction Schedule Property

SPSR Nellore Registration District - Stonehouse Peta Sub- Registration, Nellore Corportation - Stonehousepeta Lakshmipuram- Ward No. 3, Door No. 562/2- Assessment No. 4000/52- An extent of 14 ankanams 55 square feet house site and RCC roofed building consisting of Ground floor, 1st floor, 2nd floor, 3rd floor with in the following boundaries. **East:** Municipal Road, **South:** House belongs to Alavala Lakhshminarayana, **West:** House belongs to Alavala Lakhshminarayana, **North:** Municipal Road, Within above boundaries an extent of 14 ankanams 55 square feet or 118.11 square yards RCC roofed building with all fittings etc.,

వేలం తేది: 19.12.2025

Official Receiver
Collectorate compound, Nellore

ఉప్పవాగు.. పూడికతీతలో జాగు

న్యూస్‌టుడే, నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట)

నెల్లూరు గ్రామీణ మండలం ఉప్పవాగులో పూడిక తీయకపోవడం.. రైతులకు శాపంగా మారింది. పొదలకూరు మండలం తోడేరు, రత్నగిరి, అయ్యగారిపాళెం ప్రాంతాల్లో వర్షాలు కురిస్తే వచ్చే నీరు ఉప్పవాగు ద్వారా నెల్లూరు రూరల్ మండలం ఉప్పుటూరు- కందమూరు మధ్య సౌత్‌మోపూరులోని కొత్త, పాత చెరువులకు చేరుతుంది. రూరల్ మండల పరిధిలో మూడు కిలోమీటర్ల వరకు ప్రవహిస్తుంది. రెండు చెరువులు నీటితో నిండేందుకు ఈ వాగు ప్రధానమైంది. దీని పరిసర ప్రాంతాల్లో వందల ఎకరాల పంట పొలాలున్నాయి. వర్షాకాలంలో వాగు ద్వారా ఎల్లవ నీళ్లు పోతాయి. మిగతా రోజుల్లో దీనికింద ఆయకట్టుకు సాగునీరు ఉంటుంది. రబీ సీజన్‌లో ఎక్కువ మంది రైతులు ఈ ప్రాంతంలో వరి సాగు చేస్తారు.

కర్షకులకు కష్టాలు

ఉప్పవాగు ముళ్లచెట్లు, గుర్రపుడెక్క, గడ్డితో నిండిపోయింది. పలుచోట్ల పూడిపోయింది. దీంతో ఏటా వర్షాకాలంలో వాగుకు ఇరువైపుల పొలాల రైతులకు ఆవేదన తప్పడం లేదు. ఓ మోస్తరు వర్షాలకు పొంగి నీరు పొలాలను ముంచెత్తుతోంది. ఇసుకమేటలు వేయడం, నారుమడులు దెబ్బతిని నష్టపోతున్నారు. మిగిలిన రోజుల్లో సాగునీరు రాక వాగు ఇరువైపులా ఉన్న వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతేడాది జలవనరుల శాఖ ఆధ్వర్యంలో కొంతమేర పూడికతీత పనులు చేసినట్లు చెబుతున్నారు. ఎంత మేర పనులు జరిగాయి.. అసలు జరిగాయా లేదా అన్నట్లుగా పరిస్థితి ఉంది. దీనిపై విమర్శలు వస్తున్నాయి. రబీ సీజన్ మొదలైనా పూడికతీత పనుల ఊసే లేదు. త్వరితగతిన పనులు చేయాలని రైతులు కోరుతున్నారు.

వాగులో ముళ్లచెట్లు, గుర్రపుడెక్క

ప్రతిపాదనలు పంపాం

– వాసుదేవరావు, జలవనరుల శాఖ ఏఈ

ఉప్పవాగు పూడికతీత పనులకు సంబంధించి అంచనాలు తయారు చేసి ప్రతిపాదనలు పంపాం. అనుమతి రాగానే త్వరితగతిన పనులు చేయిస్తాం.

నీరు ప్రవహించేలా చర్యలు తీసుకోండి

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. మనుమసిద్ధినగర్‌లో నిర్మిస్తున్న కాలువల పనులు, మొక్కల పెంపకాన్ని పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు. కాలువల్లో పూడికతీత పనులు క్రమం తప్పకుండా చేపట్టాలన్నారు. వర్షాకాలంలో వరద నీరు సాఫీగా ప్రవహించేలా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం భారీ వర్షాల నేపథ్యంలో సీఆర్‌పీడొంక, సర్వేపల్లి కాలు ప్రాంతాల్లో మురుగునీటి ప్రవాహాన్ని పరిశీలించారు.

తెరపై ఈనాడు

ఎం.I సినిమాస్.: స్క్రీన్.1 తేరే ఇష్క్ మె (హిందీ), బిసినెస్ మాన్ (తెలుగు), స్క్రీన్. 2 ఆంధ్రా కింగ్ తాలూకా (తెలుగు), స్క్రీన్ .3 రాజు వెడ్స్ రాంబాబు (తెలుగు), **స్పైస్.సినిమాస్:** స్క్రీన్.1 బిసినెస్ మాన్ (తెలుగు), స్క్రీన్ 2. జూటోపియా 2..3డీ (తెలుగు, ఇంగ్లిష్), స్క్రీన్ 3 రాజు వెడ్స్ రాంబాబు (తెలుగు), రివాల్వర్ రీటా (తెలుగు), స్క్రీన్ 4. తేరే ఇష్క్ మె (హిందీ), స్క్రీన్.5.. ఆంధ్రా కింగ్ తాలుకా (తెలుగు), **రెయిన్ సినిమా:** స్క్రీన్..1 జూటోపియా 2.3డీ (తెలుగు, ఇంగ్లిష్), రివాల్వర్ రీటా (తెలుగు), స్క్రీన్..2.ఆంధ్రా కింగ్ తాలూకా (తెలుగు), స్క్రీన్.3.. తేరే ఇష్క్ మె (హిందీ), స్క్రీన్..4.. రాజు వెడ్స్ రాంబాబు (తెలుగు), రివాల్వర్ రీటా (తెలుగు)



(c) eenadu

ఈనాడు
శ్రీ సత్యసాయి

ఆదివారం నవంబరు 30, 2025 5

బరితెగించి.. అట్టడుగుకు తవ్వేసి

అక్రమార్కులు ప్రకృతి వనరులను కొల్లగొడుతున్నారు. కాసుల కోసం ఇతరుల ప్రాణాలను సైతం పణంగా పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. కాసుల కోసం బరితెగిస్తున్నారు. అక్రమంగా మట్టిని తవ్వుకుని చెరువులో పెను ప్రమాదాన్ని మిగిల్చారు. చెరువు రూపురేఖలనే మార్చేశారు. అమరాపురం మండలం మద్దనకుంట గ్రామంలోని చెరువులో కొందరు ఇష్టారాజ్యంగా మట్టిని తవ్వేసి... ప్రైవేటు లేఅవుట్లకు తరలించి.. జేబులు నింపుకొన్నారు. దీంతో చెరువు మొత్తం భారీగా గుంతలు పడ్డాయి. విద్యుత్తు స్తంభాలు ఉన్నాయని తెలిసీ... అక్కడే అట్టడుగు దాకా తవ్వేశారు. దీంతో స్తంభాలు చిన్న దిబ్బపై ఉండేలా చేశారు. అవి అత్యంత ప్రమాదకరమైన 11 కేవీ తీగలు కావడంతో ఎప్పుడు కూలిపోయి ప్రమాదాలు జరగుతాయోనని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. మట్టి తవ్వకాలకు అడ్డుకట్టపడేలా నిఘా పెట్టి.. చెరువును సంరక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, మడకశిర, అమరాపురం

ప్రతి పనికి రేట్లు.. వాటాలు!

■ పురం పురపాలికలో అవినీతి దందా

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లాలోనే పెద్దదైన హిందూపురం పురపాలికలో కొందరు అధికారులు ప్రతి పనికి ఓ రేటు నిర్ణయించారు. అంత సొమ్ము ఇస్తేనే పని ముందుకు సాగుతుంది. లేదంటే దస్త్రం పక్కన పెట్టేస్తారు. ప్రధానంగా రెవెన్యూ విభాగం.. ఖాళీ జాగాపై పన్ను నిర్ణయంలో దండుకొంటున్నారు.

★ పట్టణంలో ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించి వాటి యజమానులకు నోటీసులు ఇచ్చి.. కొనుగోలు చేసిన సమయం నుంచి లేదంటే మూడు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న స్థలాలకు పన్ను వసూలు చేయాలి. యజమానులు స్థలాలను కొనుగోలు చేసి చాలా సంవత్సరాలు గడిచి ఉంటుంది. అప్పటి నుంచి పన్ను విధిస్తామని లెక్కలు కట్టి ఎక్కువ మొత్తాన్ని వారికి చెబుతారు. తగ్గించండని వారు అధికారులతో విన్నవించుకుంటుంటారు.

★ దీన్ని అవకాశంగా తీసుకుని అధికారులు బేరాలు పెడతారు. మీ పన్ను తగ్గిస్తాం. మాకు ఎంత ఇస్తారని అడుగుతారు. ఇలా పన్ను తగ్గింపు పేరుతో భారీగా వసూలు చేసుకుంటారు.

★ ఇంటి పన్ను నిర్ణయించే సమయంలోనూ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. పై అంతస్తులో రేకుల షెడ్డు, ఇతరత్రా నిర్మాణం చూపుతూ పన్ను తక్కువ విధిస్తారు. లంచంగా తీసుకున్న సొమ్ములో ఆ విభాగంలోని అధికారులు, ఉన్నతాధికారులకు ఎవరి వాటాలు వారికి పంచుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

★ లంచం తీసుకుంటూ ఆర్‌ఐ రామాంజనేయులు ఏసీబీకి చిక్కడంతో పురపాలిక కార్యాలయంలోని పలువురు సిబ్బంది జారుకున్నారు. నిత్యం కళకళలాడే కార్యాలయం శనివారం బోసిపోయింది.

అనిశాకు చిక్కిన ఆర్‌ఐ

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురం పురపాలిక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామాంజనేయులు శనివారం రూ.7వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నట్లు అనంతపురం ఏసీబీ ఇన్‌ఛార్జి డీఎస్పీ సోమన్న తెలిపారు. 36వ వార్డు పరిధిలో 600 గజాల స్థలాన్ని రవికుమార్ కొనుగోలు చేసి వీఎల్‌టీ (వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్) చెల్లించేందుకు సంబంధిత మున్సిపల్ ఆర్‌ఐని సంప్రదించారు. స్థలాన్ని పరిశీలించిన ఆర్‌ఐ .. నిబంధనల మేరకు రూ.40వేలు చెల్లించాల్సి వస్తుందని, రూ.10వేలు ముట్టజెప్పితే పని పూర్తి చేస్తానన్నారు. అంత మొత్తం లేదని రూ.7వేలు ఇచ్చేలా రవికుమార్ ఆర్‌ఐతో మాట్లాడినట్లు డీఎస్పీ వివరించారు. దీంతో సదరు వ్యక్తి అనిశా అధికారులకు ఫిర్యాదు చేయటంతో నిఘా పెట్టామన్నారు. శనివారం మధ్యాహ్నం మున్సిపల్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద ఆర్‌ఐ లంచం తీసుకొంటుండగా సీఐలు హమీద్‌ఖాన్, జయమ్మ, మోహన్‌ప్రసాద్‌తో కలిసి దాడి చేసి పట్టుకున్నామన్నారు. ఆదివారం కర్నూలులోని ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరు పరుస్తున్నట్లు వివరించారు.

పట్టుబడిన నగదు, మున్సిపల్ ఆర్‌ఐ రామాంజనేయులును చూపుతున్న అనిశా డీఎస్పీ, సీఐలు

మట్టి అక్రమ తరలింపునకు అడ్డుకట్ట

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కొత్తచెరువు మండల కేంద్రంలోని రెండు ప్రాంతాల్లో యంత్రాలతో పెద్ద ఎత్తున చేపట్టిన అక్రమ మట్టి తవ్వకాలను మైనింగ్ అధికారులు నిలిపేశారు. 'అధికారులు అదుగో.. అక్రమార్కులు ఆగదు' శీర్షికన 'ఈనాడు'లో ఈనెల 28న ప్రచురితమైన కథనానికి గనులు, భూగర్భశాఖ జిల్లా ఇన్‌ఛార్జి ఏడీ ఓబులరెడ్డి స్పందించారు. అక్రమంగా మట్టి తవ్వకాలు చేస్తున్న ప్రదేశాలను ఏడీ ఆదేశాలతో మైనింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో రెండు రోజుల పాటు పరిశీలించారు. పుట్టపర్తి, ధర్మవరం రోడ్డులో అక్రమంగా చేపట్టిన మట్టి తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు. పుట్టపర్తి రోడ్డులో పోలీసేవ గుండు దగ్గర పంచాయతీకి కేటాయించిన భూమిలో మట్టి తవ్వకాలపై ఇన్‌ఛార్జి ఈవో జనార్దన్‌రెడ్డిని అధికారులు విచారించారు. శ్మశానం, డంపింగ్ యార్డుకు కేటాయించిన భూమిని చదును చేయడానికి పంచాయతీ వీఎల్‌ఈ మాత్రమే ఇచ్చామని తెలిపారు. పనులు చేయడానికి అంచనాలు, పరిపాలనా అనుమతులు ఇవ్వలేదని, నిధుల కేటాయింపు లేదని వివరించారు. తరవాత రెండు ప్రాంతాల్లో ఎంత మేరకు మట్టి తవ్వకాలు సాగించారో సాంకేతికంగా లెక్కించే పనిలో మైనింగ్ అధికారులు నిమగ్నమయ్యారు. ఈనేపథ్యంలో మట్టి తవ్వకాలు సాగించకుండా రెవెన్యూ, పోలీస్ అధికారుల సహకారంతో తగు చర్యలు తీసుకున్నామని ఇన్‌ఛార్జి ఈవో తెలిపారు.

ఈనాడు కథనానికి స్పందన

పాసుపుస్తకాల రద్దుకు చర్యలు

తనకల్లు, న్యూస్‌టుడే: తనకల్లు మండలంలోని ఈతోడు పంచాయతీలో కొంతమంది భూములను అక్రమంగా పాసుపుస్తకాల్లో నమోదు చేసుకోవడంపై రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ నెల 22 "భూంఫట్" శీర్షికన "ఈనాడు"లో కథనం ప్రచురితమైంది. ఇందుకు రెవెన్యూ అధికారులు స్పందించారు. ఈతోడు పంచాయతీలో 9 మంది 40 ఎకరాలను అక్రమంగా వెబ్ ల్యాండ్‌లో ఎక్కించుకున్నట్లు గుర్తించి నోటీసులు ఇచ్చారు. వారు ఎలాంటి హక్కు పత్రాలు చూపించకుండా విచారణకు హాజరుకాలేదు. దీంతో ఆర్‌ఓఆర్ యాక్ట్ 1971 ప్రకారం పాసుపుస్తకాలు రద్దు చేయాలని కోరుతూ తహసీల్దారు షాబుద్దీన్ ఆర్డీఓ వీవీఎస్ శర్మకు శనివారం నివేదిక పంపారు.

India's No.1
BEST FILTER COFFEE PARTNER
TRUSTED SINCE 1987
JYOTHI
SUPER DELUX
CHICORY
Call : 98660 12915

ఉమ్మడి గృహసీమ

నార్పల మండలం గడ్డంనాగేపల్లి గ్రామంలో ఆరుగురు అన్నదమ్ములు కలిసి ఒకే చోట ఇళ్ల సముదాయాన్ని నిర్మించారు. రేగిటి చినబాలప్ప, దుబ్బ బాలప్ప, పెద్దరాముడు, చినరాముడు, పెద్దకొండయ్య, చినకొండయ్య సోదరులు. ఎప్పటికీ కలిసుండాలి. . కలకాలం ఉమ్మడి కుటుంబంగా కొనసాగాలని సంకల్పించారు. ఈ మేరకు 1984లో ఒకటిన్నర ఎకరాలో ఇళ్ల సముదాయాన్ని నిర్మించారు. వాటికి 72 వాకిళ్లు ఉన్నాయి. కుటుంబ సభ్యులు 80 మంది కాగా వారిలో కొందరు లేరు.. మరికొందరు చదువు, ఉద్యోగరీత్యా ఇతర ప్రాంతాల్లో ఉన్నారు. ప్రస్తుతం 60 మంది వరకు ఇక్కడున్నారు. దీన్ని చూస్తే ఉమ్మడి కుటుంబాలకు ఆ రోజుల్లో ఎంతో విలువ ఇచ్చేవారో అవగతమవుతోంది.

-ఈనాడు, అనంతపురం, న్యూస్‌టుడే, నార్పల

నిలువునా ముంచేసిన కిలేడీ

■ స్వయంశక్తి సంఘాల సభ్యుల్ని నమ్మించి మోసం
■ రూ.2.50 కోట్లతో పరారీ

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: స్వయంశక్తి సంఘాల సభ్యులను నమ్మించి నిలువునా మోసం చేసింది యానిమేటర్. డ్వాక్రా సంఘాల లెక్కలు రాస్తూ అందరికీ కుచ్చుటోపీ పెట్టింది. పైసా పైసా కూడబెట్టుకున్న వారి సొమ్ములు జమ చేసుకుని ఉడాయించింది. రాత్రికి రాత్రే ఆ కిలాడి మహిళ కనబడకుండా అదృశ్యమైంది. ఆమెకు అప్పులు ఇచ్చిన, చిట్టీలు కట్టిన మహిళలు లబోదిబోమంటున్నారు. పక్కా ప్రణాళిక ప్రకారం ఇంటిని సైతం తనఖా పెట్టి చడీచప్పుడు లేకుండా పారిపోయింది. ఏకంగా రూ.2.50 కోట్లు పోగు చేసుకుని కనపడకుండా వెళ్లిపోవడంతో బాధితులు విలపిస్తున్నారు. 150 మంది మహిళలు మోసపోయారు. ఒక్కొక్కరిది ఒక్కొక్కగాథ. చీటీలు కట్టి కొందరు.. అప్పులు ఇచ్చి మరికొందరు.. బ్యాంకు రుణాలు ఆమె ఖాతాకు జమ చేసి మరికొందరు నష్టపోయారు. ఆ మహిళ పేరు ఆదిలక్ష్మి. అనంతపురం గ్రామీణ మండలం నందమూరినగర్ గ్రామైక్య సంఘంలో యానిమేటర్‌గా పనిచేస్తోంది.

చీటీల ద్వారా రూ.1.50 కోట్లు

డ్వాక్రా మహిళలు బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని నెలనెలా కంతులు చెల్లిస్తూ ఉంటారు. సంఘాల్లో రుణాలు అవసరం లేని వారి అనుమతితో యానిమేటర్ ఆదిలక్ష్మి తన ఖాతాకు మళ్లించుని అప్పుడప్పుడు కొంత వడ్డీ ఇచ్చేది. ఇలా 30మంది మహిళల పేర్లపై రూ.40 లక్షల వరకు నొక్కేసింది. బ్యాంకుకు అప్పు చెల్లించాల్సింది మాత్రం డ్వాక్రా మహిళలే.

● ఆదిలక్ష్మి చీటీలు కూడా నిర్వహించేది. రెక్కల కష్టం, వృద్ధాప్య, వితంతు పింఛన్లు పొందేవారంతా ఆమె దగ్గరే చీటీలు వేసేవారు. వీటిని ఎత్తకుండా ఆమెకే వడ్డీకి ఇచ్చి మోసపోయారు. నెలకు మూడు చీటీలు నడుపుతూ పాటపాడిన అనేక మందికి డబ్బులు ఇవ్వకుండా ఉడాయించింది.

యానిమేటర్ ఆదిలక్ష్మి ఇంటివద్ద బాధిత మహిళలు

నిందితురాలు

అప్పులు సైతం ఇచ్చారు..

ఆదిలక్ష్మికి కొందరు వడ్డీ కోసం అప్పులు కూడా ఇచ్చారు. చాలామంది మహిళలు రూ.లక్ష నుంచి 6 లక్షల వరకు అప్పులు ఇచ్చారు. ఈ మొత్తం రూ.60 లక్షల వరకు ఉందని వెల్లడైంది. విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈమె చేస్తున్న మోసాలు డీఆర్‌డీఏ అధికారులకు తెలిసినా చర్యలు తీసుకోలేదు.

రూ.13 లక్షలు ఇచ్చా.. - ప్రభావతి, నందమూరినగర్

ఆదిలక్ష్మికి చీటీల రూపంలో రూ.7 లక్షలు, అప్పుల రూపంలో రూ.6 లక్షలు ఆమెకు ఇచ్చాను. కుమారుల ఉద్యోగాలు చేసి కూడబెట్టిన సొమ్ములన్నీ ఇచ్చి వంచనకు గురయ్యాం

కష్టం చేసి కూడబెట్టుకున్నది - సావిత్రి, దినసరి కూలీ

కూలినాలీ చేసుకుని కూడబెట్టుకున్న సొమ్ములన్నీ యానిమేటర్‌కు ఇచ్చాం. బ్యాంకు ద్వారా తాము తీసుకున్న రుణం ఆమె తీసుకుంది. రూ.1.50 లక్షల వరకు ఆమె తీసుకుంది. అధికారులు ఆమె ఆచూకీ కనుగొని సొమ్ముల్ని ఇప్పించాలని వేడుకుంటున్నాం.

విచారణ జరుగుతోంది..

- రవికుమార్, వెలుగు ఏపీఎం

డ్వాక్రా మహిళలను ఆదిలక్ష్మి మోసం చేసింది వాస్తవమే. వారం క్రితం ఆమెను ఉద్యోగం నుంచి తొలగించాం. ప్రస్తుతం ఎక్కడుందో తెలియని పరిస్థితి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయ సేవలకు ఆన్‌లైన్ బుకింగ్

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సేవలకు ఆన్‌లైన్‌లో బుకింగ్ సదుపాయం కల్పిస్తున్నట్లు ఈవో శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులకు సౌకర్యంగా వసతి గదులు, దర్శనం, అభిషేక పూజలు, ఇతర సేవల బుకింగ్, ప్రసాదాల టోకెన్ల విక్రయాలు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. www.aptemples.org , మనమిత్ర వాట్సాప్ నంబరు 9552300009లో బుక్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. భక్తులు వివిధ సేవల రుసుం, అన్నదానం, శాశ్వత పూజలు, గోసంరక్షణ తదితర పథకాలకు విరాళాలను క్రెడిట్‌కార్డు, డెబిట్ కార్డు, గూగుల్‌పే, ఫోన్‌పే, పేటీయం, భీమ్ యూపీఐతో చెల్లించవచ్చని పేర్కొన్నారు.

B.Sc(N) & M.Sc (Nursing)
BPT & MPT
ADMISSIONS
For MANAGEMENT QUOTA SEATS are in Progress for the Academic Year 2025-26.
CONTACT FOR DETAILS
98489 94526 / 9000 555 244
- Principal / Co-ordinator
LVTG College of Nursing & Physiotherapy
Behind Venkateswara Swamy Temple, New Sankal Bagh, KURNOOL-518004.

ఫల సంరక్షణతో అరటికి నాణ్యత

● రైతులకు అవగాహన కల్పించనున్న ఉద్యాన శాఖ
● ప్రోత్సాహకంగా హెక్టారుకు రూ.25 వేలు రాయితీ

అరటి మొగ్గకు ఇంజక్షన్ వేస్తూ..

ఈనాడు, అనంతపురం: ఉత్తర భారతంలో అరటి సాగు విస్తీర్ణం పెరగడం, రాష్ట్రంలో అకాల వర్షాలతో పంట నాణ్యత దెబ్బతినడంతో మన రైతులు పండించిన ఉత్పత్తికి డిమాండ్ తగ్గిపోయింది. ఫలితంగా ధరలు క్షీణించి తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో అరటి రైతుల్ని ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. అనంత జిల్లాలో ఫల సంరక్షణ (ఫ్రూట్ కేర్) ద్వారా దిగుబడిలో నాణ్యత పెంచి తద్వారా మంచి ధరలు వచ్చేలా చేయడం కోసం ప్రత్యేక శిక్షణ ఇవ్వనుంది. అరటి పండించే గ్రామాలను ఎంపిక చేసి ఉద్యాన అధికారులు, శాస్త్రవేత్తల ద్వారా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఫ్రూట్ కేర్ ప్రక్రియ పూర్తిస్థాయిలో చేసిన రైతులకు రూ.25 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించనున్నారు.

రూ.3 కోట్లు మంజూరు

గతంలో ప్రైవేటు ఏజెన్సీ ద్వారా ఫ్రూట్ కేర్ ప్రక్రియ చేపట్టేవారు. ప్రభుత్వం.. ప్రైవేటు కంపెనీకి డబ్బులు చెల్లించేది. కొన్నేళ్లుగా ఫ్రూట్ కేర్ చేపట్టే రైతులకే నేరుగా రాయితీ సొమ్ము అందిస్తున్నారు. ఫలసంరక్షణకు హెక్టారుకు రూ.55 వేలు అవుతుండగా సర్కారు రూ.25 వేలు చొప్పున రాయితీ ఇస్తోంది. జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 1500 హెక్టార్లకు రాయితీ ఇచ్చేందుకు అనుమతిచ్చారు. ఇందుకు గాను రూ.3.82 కోట్లు మంజూరు చేశారు.

జిల్లాలో అరటి సాగు ఇలా..

విస్తీర్ణం	: 35,000 ఎకరాలు
రైతులు	: 12,406
ఏటా దిగుబడి	: 3.7 లక్షల టన్నులు

ఏమి చేయాలి?

● మొగ్గ నిర్దిష్ట దశలో ఉన్నప్పుడు పైనుంచి పావువంతు కిందకు డెల్టామేత్రిన్ 2.8 ఈసీ మందును లీటరు నీటిలో ఒక ఎంఎల్ చొప్పున కలిపి 80 ఎంఎల్ నుంచి 100 ఎంఎల్ ద్రావణాన్ని ఇంజక్షన్ రూపంలో ఇవ్వాలి.

● గెల చివరన మగ పువ్వును తొలగించాలి. అరటి కాయల ముచ్చిక వద్ద ఉన్న ఆడపూల అవశేషాలను తీసేయాలి. గెలలో చివరి ఒకటి లేదా రెండు హస్తాలను తొలగించాలి. దీనివల్ల గెలలోని మిగతా హస్తాలు పూర్తిగా తయారవుతాయి. గెల కిందకు వంగిన తర్వాత కోటాకుతో కప్పాలి.

● గెలలను రసం పీల్చే పురుగుల నుంచి కాపాడేందుకు అధికారుల సూచన మేరకు 5 విడతల్లో క్రిమిసంహారక మందులు పిచికారీ చేయాలి.

● గెలలు పూర్తిగా విచ్చుకున్న తర్వాత 2 శాతం రంధ్రాలు ఉన్న తెలుపు రంగు పాలిథిన్ సంచులను తొడగాలి.

● సీగటోక ఆకుమచ్చ తెగుళ్ల నివారణకు మందులు పిచికారీ చేసుకోవాల్సి ఉంటుంది.

● ఈ ప్రక్రియను అధికారులు ఎప్పటికప్పుడు రికార్డు చేసి పూర్తయిన తర్వాతనే రాయితీ మొత్తాన్ని రైతులకు జమ చేస్తారు.

నేరాల నియంత్రణకు సమష్టిగా కృషి చేద్దాం: ఎస్పీ

పుట్టపర్తి పట్టణం: తప్పు చేసిన వారికి శిక్ష పడేలా, నిరపరాదుల్లో నమ్మకం కలిగించే దిశగా పోలీస్‌శాఖ మరింత కట్టుదిట్టంగా పని చేయాలని ఎస్పీ సతీష్‌కుమార్ పోలీసు అధికారులకు సూచించారు. శనివారం పుట్టపర్తిలోని సాయి ఆరామంలో జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళలపై అఘాయిత్యాలు, హత్యలు, చోరీలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, పెండింగ్ కేసులపై ఆరా తీశారు. అనంతరం కొన్ని సూచనలు చేశారు. డీఎస్పీలు రోజూ కేసులను మానిటరింగ్ చేయాలని, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి కేసులో పోలీసులు నిబద్ధతతో పనిచేస్తే నేరస్తుల్లో భయం, ప్రజల్లో విశ్వాసం కలిగి పోలీస్ శాఖపై మరింత గౌరవం పెరుగుతుందన్నారు. నేరాల నియంత్రణకు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. న్యాయ సలహాదారు సాయినాథరెడ్డి, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

విరివిగా రుణాలు అందించాలి

పుట్టపర్తి: జిల్లా అభివృద్ధిలో బ్యాంకర్ల భాగస్వామ్యం ఎంతో కీలకం, సమాజ ఆర్థికాభివృద్ధికి విరివిగా రుణాలు అందించాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లో జిల్లా లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. అన్ని బ్యాంకులకు రెండో త్రైమాసికం ముగిసేనాటికి నిర్దేశించిన పలు రకాల రుణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను వార్షికంగా రూ.14051 కోట్లు అందజేయడం లక్ష్యం కాగా రెండో త్రైమాసికం సెప్టెంబర్ 30 నాటికి రూ.10,059 కోట్లు రుణాలు మంజూరు చేసి, 71.50 శాతం ప్రగతిని సాధించినట్లు తెలిపారు. పంటల సాగుకు విరివిగా రుణాలు అందిస్తామన్నారు. ఇతర ప్రాధాన్యతా రంగాల్లో భాగంగా ఎంఎస్‌ఎంఈ సెక్టార్‌కు సంబంధించి రూ.843 కోట్లు మంజూరు చేశారని, దీన్ని మరింత మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి వ్యవసాయ ఆధారిత జిల్లాకు అన్ని విధాల ఆర్థిక రుణాలు మంజూరు చేసి అభివృద్ధిలో బ్యాంకర్లు భాగస్వామ్యం కావాలన్నారు.

SAI PROPERTIES & PROJECTS Ltd.
WANTED
AGRICULTURE OFFICER
ANANTAPURAM DISTRICT.
Qualification : B.Sc. in Agriculture / Horticulture or any Degree.
Minimum 2 to 5 years of experience in Plantations field.
MADHAVI, HR Manager 85228 74446

గేటు సంగతి మీరే తేల్చండి!

■ పైకి ఎత్తే ప్రయత్నాలన్నీ విఫలం ■ పీఏబీఆర్‌పై ప్రభుత్వానికి నివేదిక

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: పీఏబీఆర్ కుడి కాలువ అత్యవసర గేటును(షట్టర్) పైకెత్తి నీరు విడుదల చేసేందుకు హెచ్చెల్సీ అధికారులు విశ్వప్రయత్నాలు చేసినా సఫలం కాలేదు. రెండు వారాల నుంచి అనేక మార్గాలను అనుసరించినా ఏమాత్రం ఫలితం లేదు. శనివారం జిల్లా జలవనరుల శాఖ సీఈ నాగరాజు, హెచ్చెల్సీ ఎస్ఈ సుధాకర్‌రావు, మరికొందరు కీలక అధికారులు లోతుగా చర్చించారు. రాష్ట్ర జలవనరుల శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడమే ఉత్తమమైన మార్గమని నిర్ణయించారు. గేటు సంగతి మీరే తేల్చాలంటూ ప్రత్యేక దస్త్రం ద్వారా నివేదించారు. అక్కడి నుంచి ఉన్నత స్థాయి మెకానికల్ ఇంజినీర్ల బృందం వస్తే తప్ప.. సమస్యకు పరిష్కారం లభించని పరిస్థితి నెలకొంది. జిల్లా మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్‌ల దృష్టికి తీసుకెళ్లాలని కూడా సంకల్పించారు.

చేతులెత్తేసిన డైవర్లు

పీఏబీఆర్ కుడి కాలువకు ఈనెల 15న నీరు విడుదల చేయాలని నిర్ణయించారు. డ్యాం వద్ద కాలువకు రెండు రకాల గేట్లు ఉన్నాయి. ముందు అత్యవసర గేటు.. ఆ తర్వాత సర్వీసు గేటు ఉంది. వెనుక ఉన్న సర్వీసు గేటును నానా ప్రయత్నాలతో పైకిలేపారు. ఆ తర్వాత అత్యవసర గేటు పైకిలేస్తేనే నీరు విడుదల అయ్యేది. ఎత్తడానికి నానా తంటాలు పడినా ఫలితం లేదు. ఈనెల 25న నీరు ఇవ్వాలని అనుకున్నారు. ఇదీ కుదరలేదు. చివరకు రాష్ట్ర జలవనరుల మెకానికల్ సలహాదారు కన్నయ్య నాయుడు ప్రధాన సహాయకుడు కృష్ణారావు, ఇతర ఇంజినీర్లు సందర్శించారు. వారి సమక్షంలో పెద్దపెద్ద రోప్‌లు వేసి పైకి ఎత్తడానికి కృషి చేసినా ఇంచు కూడా కదల్లేదు. కర్ణాటక నుంచి డైవర్స్(నీటి అడుగున ఈతకొట్టే నిపుణులు) పిలిపించారు. గేటుకు 16 మీటర్ల దాకా నీరు ఉంది. తమ వల్ల కాదంటూ డైవర్లు చేతులెత్తేశారు. గేటుకు రంధ్రాలు పెట్టాలని అనుకున్నా శాస్త్రీయం కాదని విరమించుకున్నారు. డ్యాంలోకి గాలిపైపులు వేసి కాలువలోకి నీటిని తోడాలని భావించినా సులువైన మార్గం కాదని వద్దనుకున్నారు. ఆఖరు ప్రయత్నంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

(c) eenadu

అమ్మకు పరీక్ష.. బిడ్డకు జోలపాట

జోలాలి.. జోలాలి జో అంటూ చిన్నారులను కుటుంబ సభ్యులు ఓదార్చుతున్న ఘటన కళ్యాణదుర్గం ఎస్వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం చోటుచేసుకుంది. తల్లులు బీఈడీ పరీక్షలు రాసేందుకు వెళ్లగా.. చంటి బిడ్డలను ఓదార్చేందుకు కుటుంబ సభ్యులు అష్టకష్టాలు ఎదుర్కొన్నారు. అక్కడి చెట్లకు చీరలతో ఊయలలు కట్టి అందులో జోకొట్టారు. అయినా కొందరు చిన్నారులు ఏడుపు ఆపకపోవడంతో నాన్నలు, అమ్మమ్మలు వారిని నిద్రపుచ్చేందుకు బుజాలమీద వేసుకొని తిప్పాల్సి వచ్చింది. - న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం

EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా Pioneer's కెఫిన్ లేని ఖర్జూరా గింజల కాఫీ, ఇన్‌స్టెంట్ ఎనర్జీ ఖర్జూరా పౌడర్ ప్రోడక్ట్స్ లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారీగా అన్ని జిల్లాలలోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 9121657059, 9347727294

BUSINESS OFFER

స్త్రీ/పు చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్స్‌డ్ ప్రాఫిట్ పొందండి! ✆ 7013203996/ 7013544075.

FOR SALE

Automatic Car Washing, Manual Washing Machine 60x20 Iron Shed 7ft Black Bandalu All items in Ready-to-Use Good Condition Immediate sale– Only Genuine Buyers. ✆ 9491330012

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

FINANCIAL SERVICES

All Type of Funds (Direct): Mortgage (any prop) Project with Subsidy, Startup, Chew Fin, Npa, Takeover. Low Int. ✆ 9019388175

Tenfin Goals (Value Added Information Services) Mutual Funds, Gold Funds, ETF's, Stocks, NPS, Children Plans, Retirement Plans, Online New Demat AC Opening Services, Knowledge Based Financial Awareness కొరకు ఆసక్తిగలవారు ఫోన్‌చేసి క్రింది అడ్రస్ నందు సంప్రదించగలరు. O.చంద్రశేఖర్‌రెడ్డి: 8008776969 # 6-3-266-20, Kiran Complex, Flat No.203, 2nd Floor, Opp: Dhanvanthari Hospital, Ramnagar, Anantapur.

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్: 7331161999/ 9851595951

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు 9399955545.

ముదిగుబ్బ మం॥ రాళ్ళ అనంతపురంలో హైవేకు ఆనుకొని ఉన్న 75 సెంట్ల స్థలం, ATPటౌన్ అనంతటౌన్ షిప్ నందు కల డబుల్ బెడ్‌రూమ్‌ఇల్లు, ఈనాడు ఆఫీసు దగ్గర కల 4 సెంట్ల స్థలము వెంటనే అమ్మబడును.Cont: 9912733883.

HOUSE FOR SALE

ATP అనంతటౌన్‌షిప్ నందు పంగళ్ రోడ్డు దగ్గర (Opp: శిల్పా లేపాక్షినగర్) 2 BHK గల ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్రదించండి. Cell: 8008538019.

PLOT FOR SALE

ATP టౌన్ NH44కి ఆనుకొని కర్ణన్ సిటీ పక్కన నల్లపరెడ్డి గార్డెన్స్‌లో 4 ప్లాట్లు 16.5 సెంట్లు అమ్మకమునకు కలదు. (ప్లాట్ నం.35-5.5 సెంట్స్) ప్లాట్ నం: 36-4.06 సెంట్లు ప్లాట్ నం: 55-3.07 సెంట్స్. ప్లాట్ నం: 5 6-4.15 సెంట్స్ సం॥ప్ర॥ 9014241439.

ATP బైపాస్-హార్మోన్ సిటీ ఆనుకొని రెసిడెన్సియల్ ప్లాట్లు & సాక్షిప్రెస్ బ్యాక్‌సైడ్ రోడ్డుకి, కమర్షియల్‌సైట్21 సెంట్లు అమ్మబడును. వాట్సాప్‌కాల్ మాత్రమే. +91 6300772262.

ATP-కదిరి రోడ్‌కి విన్సెంట్‌డిపాల్ స్కూల్ ఎదురుగా రోడ్ నుంచి 3వ బిట్ AHUDA అప్రూవ్డ్ ఉ: 40 అ॥ల రోడ్, ద: 30అ॥ల రోడ్‌కార్నర్ 10సెంట్లప్లాటు అమ్మబడును. ✆ 9581196786.

TO LET

2BHK House Upstair for Rent Opp: Kalinga Shopping Mall, Sarojini Road, Anantapur. Cell: 94413 77933.

COMMERCIAL

ATP టౌన్, గుత్తిరోడ్డు నందు ఉమా గోడౌన్ ఎదురుగా కోళ్లఫారం బాడుగకు ఇవ్వబడును. సంప్రదించండి. 9440093337, 9494311597.

JOBS

Royaloak Furniture - Walk - In - Interview. Sales Executives & Asst. Manager. Date: 30-11-2025. Venue: Royaloak Furniture Showrooom, Anantapur.

Required: Farm Manager. Farm on the Cuddapah–Tirupati Highway seeks a dynamic, experienced Farm Manager with strong farming knowledge. Must manage daily operations independently, supervise day-to-day farm activities, and ensure smooth operations. Staying on-site or daily commute required. Email: kadapafarm2025@gmail.com WhatsApp (Resumes Only): 9154338979

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 99490 21122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలీకాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95736 91122.

హైదరాబాద్‌లో పనికి వంటమాస్టర్ ఫ్యామిలీ (భార్యభర్త) జీ: 35 వేలు. కిచెన్ హెల్పర్స్ ఫ్యామిలీ (భార్యభర్త) జీ: 26 వేలు. కావలెను. రూం, మీల్స్ ఫ్రీ. ✆ 9493931224, 7386951320.

ప్రముఖ ఫ్యాక్టరీలో పనిచేయుటకు 4సం॥ అనుభవం కల్గిన సేల్స్ రెప్రజెంటేటివ్స్ కావలెను.అర్హత ఏదైనా డిగ్రీ&ఇంగ్లీష్ కంప్యూటర్ పరిజ్ఞానం ✆ 63024 32657.

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs.20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషంట్స్ని, పిల్లలను చుసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను.ఫ్రీ వసతి, భోజనం, జీ: 18K ✆ 96402 58899, 96404 68899

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజీలో అడ్మిషన్స్ కొరకు PRO's (Male/ Female) కావలెను. సంప్ర: ✆ : 8465005959.

ట్రాక్టర్ అమ్మడంలో 4-5 సం॥ల అనుభవం కల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. స్వరాజ్ ట్రాక్టర్స్ మార్కెటింగ్ కొరకు రామగిరి, నార్పల, గుత్తి, వజ్రకరూరు, తాడిపత్రి, పప్పూరు, BKS, కనగానపల్లి, యల్లనూరు, పుట్లూరు మండలాలకి. 8465066566, 8374559867.

అనంతపురం టౌన్ రుద్రంపేట దగ్గర గలరామ్‌ఫంక్షన్ హాల్‌నందు పనిచేయడానికివాచ్‌మెన్(ఫ్యామిలీ) కావలెను. ఆకర్షణీయమైన జీతం+ వసతి. ✆ 99088 44099.

హైదరాబాద్‌కు చెందిన Spices కంపెనీకు మీ ఏరియాలో ఉంటూ ప్యాకింగ్ పని చేయుటకు స్త్రీలు కావలెను. అర్హత: 10th - ఇంటర్. 98482 73215.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మండలంలో పనిచేయుటకు ఫ్రిడ్జ్, వాషింగ్ మెషిన్, టీవీ & ఇతర హోమ్ అప్లయెన్సెస్ ప్రొడక్ట్స్ లో సేల్స్ & సర్వీస్ అనుభవం గలవారు కావలెను, కనీసం 10 సం అనుభవము గలవారు మాత్రమే apply చేయండి. Garuda Mart India Pvt Ltd ✆ 9364099698, 9353400245.

రామకృష్ణ బిల్డర్స్, Hyd, Vja న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల స్టాఫ్ కావలెను. భోజనం వసతి, మంచి జీతం. ✆ 94918 21122, 94916 51122.

ప్రభుత్వ పాఠశాలలో అవుట్సోర్సింగ్ పద్ధతిలో Vocational Faculty కావలెను, జీ: 28000, అన్ని కాంట్రాక్ట్ ఉద్యోగాలకు # 9848771117, 9849848817

డ్రీమ్‌హోమ్ కన్‌స్ట్రక్షన్, ATP నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్/ టెలీ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. శాలరీ + ఇన్సెంటివ్స్. Ph: 7893932828.

ప్రముఖ కంటి ఆసుపత్రి కొరకు పేషెంట్ కౌన్సిలర్స్ కావలెను. Q: డిగ్రీ+ ఆకర్షణీయమైన రూపం + మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ & Age: 22-32, మర్యాదపూర్వక, ఆత్మవిశ్వాసం, కంప్యూటర్ అనుభవం కలవారు సంప్రదించండి. జీతం: 12,000 to 18,000/- సెల్: 9441323469

అనంతపురం, హిందూపురంలో ఐస్‌క్రీం షాపు నందు పనిచేయుటకు స్త్రీ/పు ఆసక్తిగలవారు సంప్రదించండి. 9440045265.

లేడీ హాస్టల్ ATPలో పనిచేయుటకు లేడీ వార్డెన్ కావలెను. పని మనుషులు కావలెను. మంచి జీతం. రూం+ భోజనం ఫ్రీ. సెల్: 98851 84900.

MARKETING/ SALES

Ceiling Fans Electrical Gesyer & Standard Company Packagesలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం గల వ్యక్తులు కావలెను. Cell: 9440294666.

FACULTY/ TEACHERS

Wanted Faculty Skills- Java, .net, Python. Salary 15000 to 25000 Work - Relocation Contact Details: 9949263337.

DRIVERS

కాంపర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ॥ 25K/- కంపెనీలో హెల్పర్స్ జీ॥ 15K/- కా॥. RK ఎంటర్‌ప్రైజెస్. 9666500009/ 9666300009

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

కొరవడిన చొరవ..

ప్రభుత్వాసుపత్రుల్లో ‘ఎన్టీఆర్ వైద్యసేవ’ అంతంతమాత్రమే

సమకూరని నిధులు!

అనంతపురం (వైద్యం): ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద ప్రభుత్వ వైద్యశాలల్లో సేవలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. పైగా కేసులు తక్కువ నమోదుకావడంతో ఆసుపత్రులకు నిధులు రావడం లేదు. దీంతో అభివృద్ధి కుంటుపడుతోంది. ఈ ఏడాది సెప్టెంబరులో కర్నూలు జీజీహెచ్‌లో పథకం కింద 22 విభాగాల్లో 5,657 కేసులు నమోదు కాగా రూ.10.98 కోట్లు మంజూరయ్యాయి. ఇందులో పేషెంట్ కేర్‌కు రూ.3,29,56,260, వైద్యుల ఇన్సెంటివ్‌కు రూ.2,74,63,550 ప్రభుత్వం కేటాయించింది. అదే నెలలో అనంతపురంలోని సర్వజన వైద్యశాల, సూపర్‌స్పెషాల్టీ వైద్యశాలల్లో 20 విభాగాలకు సంబంధించి ఎన్టీఆర్ వైద్యసేవ కింద 1,654 కేసులకు గాను రూ.1.74 కోట్లు మంజూరు కాగా.. పేషెంట్‌కేర్‌కు రూ.94,91,308, వైద్యులకు ఇన్సెంటివ్‌గా రూ.79,09,779 కేటాయించింది. వ్యత్యాసాన్ని గమనిస్తే సర్వజన వైద్యశాల సేవల తీరు ఎలా ఉందో అవగతమవుతోంది.

- ఎన్టీఆర్ వైద్యసేవ పథకం ద్వారా చికిత్సలు అందిస్తే ఆసుపత్రి అభివృద్ధికి నిధులతో పాటు వైద్యులకు ఇన్సెంటివ్ మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేస్తుంది. ప్రస్తుతం వసతులు, వైద్యపరికరాల కోసం దాతల సాయం కోరాల్సిన పరిస్థితి నెలకొంది.

- అక్టోబరు 15న కలెక్టర్ ఆనంద్.. సర్వజన వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఎన్టీఆర్ వైద్యసేవలో తక్కువ కేసులు నమోదు కావడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పనితీరు మెరుగుపర్చుకోవాలని సూచించారు.

ఈ ఏడాది అక్టోబరు దాకా పథకం ద్వారా ఇలా..
- 16,658 : సర్వజన, సూపర్‌స్పెషాల్టీ వైద్యశాలల్లో చికిత్స పొందిన రోగులు.
- 6,074 : హిందూపురంలోని జిల్లా ఆసుపత్రి, ఇతర ప్రాంతీయ, సామాజిక కేంద్రాల్లో..
- 41,760 : ప్రైవేటు ఆసుపత్రుల్లో

సేవలు విస్తృతం చేస్తున్నాం

సర్వజన, సూపర్‌స్పెషాల్టీ వైద్యశాలల్లో ఎన్టీఆర్ వైద్యసేవ రోగులకు విస్తృతంగా సేవలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే సంబంధిత ఏజెన్సీతో మాట్లాడాం. రోగుల వివరాలను నమోదు చేసేందుకు సిబ్బందిని పెంచాలని సూచించాం. ఈమేరకు ఉద్యోగులను నియమించారు. ఆసుపత్రి అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నాం. - డాక్టర్ సుబ్రహ్మణ్యం, సూపరింటెండెంట్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

మాదిగ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు మాదిగ కుల అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ‘ఈనాడు పెళ్లిపందిరి’, మాదిగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, నవంబరు 30న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

రాయలసీమలో బలపడదాం: భాజపా

ఈనాడు, కడప: రాయలసీమలో పార్టీ బలపడింది.. గ్రామస్థాయిలోనూ బలమైన అడుగులు వేయాల్సిన అవసరం ఉందని పార్టీ శ్రేణులకు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. శనివారం వైఎస్ఆర్ కడప జిల్లా గండికోటలో రాయలసీమ జోన్ భాజపా మండలాధ్యక్షుల ప్రశిక్షణ (కార్యశాల) వర్గ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ 370 ఆర్టికల్‌తో పాటు ట్రిపుల్ తలాక్ రద్దు చేశారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో దేశం, రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీస్తోందన్నారు. పార్టీ మరింతగా పుంజుకోవాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ.. తెదేపా, జనసేన నేతలతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలన్నారు. మంత్రి వై.సత్యకుమార్ మాట్లాడుతూ.. మండల స్థాయిలో పార్టీ బలపడాల్సిన అవసరాన్ని వివరించారు. పార్టీ రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ జకియాఖానం, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేశ్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి దయాకర్‌రెడ్డి, రాష్ట్ర నేతలు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వెంకట సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

సర్వజన వైద్యశాల రేడియాలజిస్ట్‌పై విచారణ!

అనంతపురం(వైద్యం),న్యూస్‌టుడే: ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పనిచేస్తున్న ఒక రేడియాలజిస్ట్‌పై శనివారం ప్రభుత్వ వైద్యకళాశాలలో కర్నూలు ప్రభుత్వ వైద్య కళాశాల వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ సాయిసుధీర్ నేతృత్వంలోని కమిటీ సభ్యులు విచారణ చేపట్టారు. అనంతపురంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి సంబంధించి సదరు రేడియాలజిస్ట్‌పై కేసు నమోదైంది. సంబంధిత వైద్యుడిపై పలు ఫిర్యాదులు అందటంతో డీఎంఈ విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. విచారణ అధికారులు వివరాలు వెల్లడించేందుకు నిరాకరించారు. నివేదికను డీఎంఈకి పంపుతామని వారు తెలిపారు.

‘అగ్రిగోల్డ్ బాధితులపై నిర్లక్ష్యం తగదు’

ఆర్కేనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: దగా పడిన అగ్రిగోల్డ్ బాధితుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్ధేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీరాములు పేర్కొన్నారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. పదేళ్లుగా వేలాదిమంది డిపాజిటర్లు ఆర్థిక, మానసిక, ఆరోగ్యపరంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నేడు అమలు కాకపోవడం బాధాకరమన్నారు. డిసెంబరు 3న విజయవాడలో జరిగే ఆవేదనాత్మక తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఖాతాలు తెరిపించి.. కమీషన్లు దండుకుని

సైబర్ ముఠాకు సహకరిస్తున్న ఆరుగురి అరెస్టు

ఈనాడు- హైదరాబాద్: దేశవ్యాప్తంగా 400 సైబర్ నేరాలకు పాల్పడిన ముఠాకు బ్యాంకు ఖాతాలు అందజేస్తున్న ఆరుగురిని శనివారం హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. నిందితుల నుంచి 7 ఫోన్లు, మూడు చెక్‌బుక్కులు, 11 సిమ్‌కార్డులు స్వాధీనం చేసుకున్నారు. సైబరాబాద్ సైబర్‌క్రైమ్ డీసీపీ వైవీఎస్ సుధీంద్ర గచ్చిబౌలిలోని కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్, పశ్చిమ గోదావరి, అనంతపురం జిల్లాలకు చెందిన వెనిగళ్ల శ్రీనివాసరావు (52), చిట్లా గణేశ్ (45), గంధ్యాల నవీన్ కుమార్‌రెడ్డి (33) హైదరాబాద్‌లోని ఎస్ఆర్‌నగర్‌లో ఉంటారు. వివిధ ప్రాంతాల్లో ఉండే కొందరికి డబ్బు ఆశచూపి వారి పేర్లతో బ్యాంకు ఖాతాలు తీయిస్తారు. వాటిని మేడ్చల్ జిల్లాకు చెందిన సాతాని రాజేశ్ (41)కు ఇచ్చేవారు. ఒక్కో ఖాతాను రూ.10 వేలకు విక్రయించటంతో పాటు.. 1 శాతం కమీషన్ తీసుకునేవారు. రాజేశ్ 2 శాతం కమీషన్ ఒప్పందంతో ఆ ఖాతాలను.. ఏపీలోని కృష్ణా జిల్లాకు చెందిన మద్ది రాఘ సుధీర్ (50), హైదరాబాద్‌కు చెందిన మహ్మద్ అష్ఫక్ (39)కు ఇస్తాడు. సుధీర్, అష్ఫక్ 5 శాతం కమీషన్ తీసుకుని.. టెలిగ్రామ్‌లో సైబర్ పేరిట విదేశం నుంచి ఆపరేట్ చేసే సైబర్ నేరగాళ్లకు ఇచ్చేవారు.

కాలువల గేట్లకు సత్వర మరమ్మతు

కలెక్టర్‌కు రైతు సంఘం వినతి

కలెక్టర్ ఆనంద్‌కు వినతి అందజేస్తున్న రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, నారాయణస్వామి, రమణయ్య తదితరులు

జిల్లా సచివాలయం: ‘జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా ప్రజల దాహార్తి తీర్చడానికి కాలువలకు నీటి సరఫరా చేయాలి. ఇందుకు ఆయా కాలువల గేట్లను సత్వరం మరమ్మతులు చేసేందుకు చర్యలు చూపాలి’ అని ఏపీ రైతు సంఘం డిమాండ్ చేసింది. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు విడుదల చేయించాలన్నారు. శనివారం ‘ఈనాడు’లో ‘ఈ పాపం ఎవరిది’ అన్న కథనం ప్రచురితమైన నేపథ్యంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షుడు టి.నారాయణస్వామి, సీపీఐ నగర సహాయ కార్యదర్శులు రమణయ్య, కృష్ణుడు, తదితరుల సారథ్యంలో కలెక్టర్ ఆనంద్‌ను కలిసి వినతి అందజేశారు. మల్లికార్జున మాట్లాడుతూ.. పీఏబీఆర్ కుడి కాలువ, సుబ్బరాయ సాగర్ గేట్లు మొరాయించాయి. వీటివల్ల కాలువలకు నీటి సరఫరా ఆగిపోయింది. నిర్వహణ లోపం కారణంగానే ప్రస్తుతం ఆయా గేట్లు పైకి లేవడం లేదు. ఈ నేపథ్యంలో నిపుణులను రప్పించి సత్వరం గేట్లను పైకెత్తేలా చూడాలి. నీటిని విడుదల చేసి ఆయకట్టును ఆదుకోవాలి. తాగునీటి కొరత తీర్చడానికి చెరువులకు సరఫరా చేయాలన్నారు. రైతు సంఘం నాయకుడు బండి రామకృష్ణ, రాప్తాడు కార్యదర్శి నరేశ్, దుర్గాప్రసాద్, ఎల్లుట్ల నారాయణస్వామి, రాము, వెంకటరాముడు, ప్రసాద్ పాల్గొన్నారు.

నవజాత శిశువు మృతిపై విచారణ

హిందూపురం, న్యూస్‌టుడే: ఈనెల 27వ తేదీన ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాత శిశువు మృతిపై శనివారం జిల్లా వైద్యాధికారి ఫైరోజ్ బేగం, పెనుకొండ డివిజన్ ఉపవైద్యాధికారి మంజువాణి విచారణ చేపట్టారు. శిశువు తల్లి దివ్యశ్రీ ప్రసవానికి ఆసుపత్రిలో చేరినప్పటి నుంచి బిడ్డ మృతి చెందేవరకు చోటు చేసుకొన్న సంఘటనలపై విచారించారు. ఆసుపత్రి ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్ బాబా బుడేన్, వైద్యులు శివకుమార్, కేశవ్ నాయక్‌తో సమావేశమై శిశువు మృతిపై పలు విషయాలు అడిగి తెలుసుకొన్నారు. జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ తల్లీబిడ్డ ఆరోగ్యం అత్యంత ప్రధానమని, తల్లి గర్భిణిగా ఉన్నప్పుడే ఆమెకు బిడ్డ ఆరోగ్యం, ప్రసవం గురించి అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఆర్ఎంవో రాంనాయక్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల కొరత లేకున్నా..

మెరుగవని బోధన

- సర్దుబాటు చేసినా మారని తీరు
- కొన్నిచోట్ల నిబంధనలు బేఖాతరు..

‘శారదా నగరపాలక బాలికల ఉన్నత పాఠశాలలో కొత్త ఉపాధ్యాయులను నియమించారు. అందులో కొందరు యువ ఉపాధ్యాయులున్నారు. నిబంధనల ప్రకారం బాలికల ఉన్నత పాఠశాలలో పురుష ఉపాధ్యాయులను నియమిస్తే వారికి 50 సంవత్సరాలకు పైబడి ఉండాలి. శారద బాలికోన్నత పాఠశాలకు 30 సంవత్సరాల వయసులోపున్న యువ ఉపాధ్యాయులను నియమించారు. అధికారులు మాత్రం ఏమీ ఎరగనట్లు వ్యవహరిస్తున్నారు.’

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: మెగా డీఎస్సీ-2025లో ఉద్యోగాలకు ఎంపికైన ఉపాధ్యాయుల సర్దుబాటులో అనిశ్చితి నెలకొంది. అనంత నగరంలోని పాఠశాలల్లో ఈ కొత్త ఉపాధ్యాయుల సర్దుబాటులో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. నగరంలో 56 పాఠశాలలున్నాయి. వాటిని 3 క్లస్టర్లుగా ఏర్పాటు చేశారు. 52 మంది కొత్త ఉపాధ్యాయులను నగరపాలక పాఠశాలలకు కేటాయించారు. వారిని సర్దుబాటు చేయాల్సిన బాధ్యత క్లస్టర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అప్పగించారు. గతంలో ఎంఈవో ఉపాధ్యాయులను సర్దుబాటు చేసేవారు. ఈసారి క్లస్టర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు బాధ్యతలు కేటాయించారు. క్లస్టర్ పరిధిలో ఉన్న పాఠశాలల్లో కొరత ఉన్న పాఠశాలలకు నూతన ఉపాధ్యాయులను కేటాయించాలి. వాస్తవానికి నగరంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేదు. డీఎస్సీ ద్వారా 52 మంది ఉపాధ్యాయులు నగరపాలక పాఠశాలలకు వచ్చారు. అవసరం ఉన్న పాఠశాలలకు నియమించడంలో సహేతుకంగా లేదు. కొందరు ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలకు ఉపాధ్యాయులను కేటాయించాలని క్లస్టర్ ప్రధానోపాధ్యాయులను బతిమలాడాల్సిన పరిస్థితి. నిబంధనలు బేఖాతరు చేస్తూ బాలికోన్నత పాఠశాలలకు పురుషులను నియమించడం దారుణం. డీఎస్సీ నియామకాలకు ముందు 24 మంది మిగులు ఉపాధ్యాయులున్నారు. డీఎస్సీ ద్వారా వచ్చిన 52 మందితో కలిపి 76 మంది మిగులు ఉపాధ్యాయులు నగరపాలక పాఠశాలల్లో ఉన్నారు.

చర్యలు తీసుకుంటాం

కొత్త ఉపాధ్యాయుల కేటాయింపుపై ఫిర్యాదులు మా దృష్టి రాలేదు. లోపాలుంటే సరిదిద్దుతాం. వేళకు రాకపోవడం, బోధనపై నిర్లక్ష్యం ఉంటే చర్యలు తీసుకుంటాం. - ప్రసాద్‌బాబు, డీఈవో

వేళలు పాటించని వైనం..

ప్రతి పాఠశాలలో అదనంగా ఉపాధ్యాయులున్నారు. కానీ బోధన మాత్రం ముందుకు సాగడం లేదు. చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయులు వేళకు రావడం లేదని ఆరోపణలున్నాయి. హాజరు నమోదు చేసుకొని వెళ్లిపోతున్నట్లు కూడా సమాచారం. ఇటీవల ఉపవిద్యాశాఖాధికారి కోర్టురోడ్డులోని నెహ్రూ నగరపాలక పాఠశాలను తనిఖీ చేశారు. ఇతర పాఠశాలల్లో కూడా సక్రమంగా బోధన జరగడం లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి.

ఆలయ సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో నేడు(ఆదివారం) ఉదయం 10 గంటలకు శ్రీవారికి ఆర్జిత కల్యాణోత్సవం ఉంటుంది. ఉదయం ఆరుగంటలకు సాధారణ దర్శనం. 6.45 నుంచి 8.45 గంటల వరకు అభిషేక, స్వర్ణకవచ సేవలు ఉంటాయి. తర్వాత 9 నుంచి మధ్యాహ్నం 2.30 వరకు తిరిగి సాయంత్రం 5 నుంచి రాత్రి 9 వరకు భక్తులకు స్వామివారి సర్వదర్శనం ఉంటుంది.

జూడోలో బంగారు పతకాల పంట

ధర్మవరం పట్టణం: మండల పరిధిలోని చిగిచెర్ల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న 69వ రాష్ట్ర సాయి జూడో పోటీల్లో ఉమ్మడి జిల్లాకు పతకాల పంట పండింది. శనివారం జరిగిన పోటీల్లో బాల, బాలికల అండర్-14, 19 విభాగాల్లో 27 మంది క్రీడాకారులు పోటీపడ్డారు. ఈ పోటీల్లో ఉమ్మడి అనంత జిల్లా క్రీడాకారులు 13 బంగారు పతకాలను సాధించి అగ్రస్థానంలో నిలిచారు. రాష్ట్రంలోని క్రీడాకారులు పాల్గొంటున్నారని హెచ్ఎం తిమ్మారెడ్డి, పీడీ ప్రతాప్‌రెడ్డి తెలిపారు.

అప్పుల బాధతో ఒకరి ఆత్మహత్య

హనుమంతరాయుడు

కుందుర్పి, న్యూస్‌టుడే: చేసిన అప్పులు తీర్చేమార్గం లేకపోవడంతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కుందుర్పి మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. చాకలి హనుమంతరాయుడు(52) రెండేళ్లుగా బెంగళూరు పట్టణంలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. కొన్నాళ్లుగా పలువురి వద్ద అప్పులు చేసి స్వగ్రామంలోని 4 ఎకరాల భూమిలో బోరుబావులు తవ్వించి మామిడి మొక్కలు నాటించాడు. ఈ క్రమంలో అప్పులు పెరిగిపోవడంతో ఆ భూమిని బ్యాంకులో మార్ట్‌గేజ్ తనఖాపెట్టి లోను తీశాడు. ఆ కంతులు సకాలంలో చెల్లించేందుకు వీలుకాకపోవడంతో మనస్తాపానికి గురైన హనుమంతరాయుడు వారం కిందట బెంగళూరు నుంచి స్వగ్రామానికి చేరుకున్నాడు. శుక్రవారం రాత్రి ఇంటి పైకప్పుకు ఉరేసుకుని బలవన్మరణం చెందాడు. ఆయన భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సైలు నగేష్, చిన్నరాయుడు తెలిపారు.

నీటి బకెట్‌లో పడి చిన్నారి మృతి

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం నగరం ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాణీనగర్‌లో ఓ చిన్నారి నీటి బకెట్టులో పడి మృత్యువాత పడ్డాడు. కాలనీకి చెందిన షబ్రీన్‌కు ఇద్దరు కుమారులు. చిన్నకుమారుడు మహమ్మద్ ఆహిల్ (11 నెలలు) తన అన్నతో కలిసి శుక్రవారం ఉదయం ఇంటి ముందు ఆడుకుంటుండగా అక్కడే ఉన్న నిండుగా నీరున్న బకెట్‌లో ప్రమాదవశాత్తు పడిపోయాడు. గమనించిన పెద్ద కొడుకు తన తల్లికి విషయం చెప్పాడు. ఆమె చుట్టుపక్కల వారి సాయంతో చిన్నారిని ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం చనిపోయాడు. చిన్నారి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ట్రక్కును ఢీకొన్న కారు.. ముగ్గురుకి తీవ్ర గాయాలు

ప్రమాదంలో ధ్వంసమైన కారు

పెనుకొండ, న్యూస్‌టుడే: పట్టణ శివారులోని 44వ జాతీయ రహదారిపై శనివారం ఉదయాన్నే బెంగళూరు నుంచి రాయచూరు వెళుతున్న కారు చోదకుడు నిద్రమత్తులో డివైడర్ దాటి వెళ్లి ఎదురుగా వచ్చిన ట్రక్కును ఢీకొన్నారు. ప్రమాదంలో బెంగళూరులో నివాసం ఉంటున్న శంబన్న, అరుంధతి, శరణ్‌లు గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను పెనుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించారు. ఈఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆర్డీటీ పథకాల అమలు తీరు ప్రశంసనీయం

గ్రామీ అవార్డు గ్రహీత రిక్కీకేజ్ కితాబు

ఫుట్‌బాల్ స్టేడియంలో రిక్కీకేజ్, మాంచోఫెర్రర్

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: విద్య, వైద్యం, క్రీడల అభివృద్ధికి ఆర్డీటీ అమలు చేస్తున్న విధానాలు ప్రశంసనీయంగా ఉన్నాయని మూడుసార్లు గ్రామీ అవార్డు గ్రహీత, సంగీత స్వరకర్త రిక్కీ-కేజ్ కితాబిచ్చారు. శనివారం ఆయన ఆర్డీటీ అమలు చేస్తున్న పథకాలను స్వయంగా పర్యవేక్షించారు. ఉదయం అనంత క్రీడాగ్రామాన్ని సందర్శించారు. జాతీయ ఫుట్‌బాల్ పోటీలు, క్రికెట్ స్టేడియాలు పరిశీలించి ప్రశంసల వర్షం కురిపించారు. ఆర్డీటీ సమ్మిళిత ఉన్నత పాఠశాలను సందర్శించి దివ్యాంగులతో మమేకమయ్యారు. దివ్యాంగులకు సమాన అవకాశాలను కల్పించడానికి ఈ పాఠశాల పాత్రను తెలుసుకున్నారు. అక్కడి పిల్లలతో కాసేపు ముఖాముఖిగా మాట్లాడారు. స్పోర్ట్స్ అకాడమీలో యువ అథ్లెట్లతో సమావేశమయ్యారు. క్రీడలతో ఒనగూరే ప్రయోజనాలు తెలిపారు. ఆర్డీటీ అమలు చేస్తున్న విధానాలను తెలుసుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. క్రీడలు, చదువుకు సంస్థ ఇస్తున్న ప్రాధాన్యం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఆయనతోపాటు ప్రోగ్రాం డైరెక్టర్ మాంచోఫెర్రర్, స్పోర్ట్స్ డైరెక్టర్ పి.సాయికృష్ణ ఉన్నారు. ఆర్డీటీ ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణ కోసం వేచిచూస్తున్న ఈ సమయంలో రిక్కీ-కేజ్ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

వైకాపా నాయకుడి అరెస్టు

రిమాండ్‌కు తరలింపు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం నగరంలోని మూడో డివిజన్‌కు చెందిన వైకాపా నాయకుడు, జడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ బావ కృష్ణమూర్తి ఓ కేసులో అరెస్టయ్యాడు. వన్‌టౌన్ పోలీసుల వివరాల మేరకు.. వేణుగోపాల్ నగర్ తెదేపా బూత్ కన్వీనర్ గోపాల్‌ను ఓ గొడవ విషయంలో ఈ నెల 21న కృష్ణమూర్తి అతని అనుచరులు దాడి చేసి గాయపరిచారు. మూడో డివిజన్‌లో ఆధిపత్యానికి అడ్డొస్తున్నాడనే కారణంతో దాడి చేశారని బాధితుడు విచారణలో వెల్లడించాడు. ఈ నేపథ్యంలో బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దాడిలో పాల్గొన్న కృష్ణమూర్తితోపాటు మరో ఏడుగురిని శనివారం మధ్యాహ్నం పోలీసులు అరెస్టు చేసి జిల్లా కోర్టు ఎదుట హాజరుపరిచారు. కోర్టు నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు నిందితులను రెడ్డిపల్లి వద్దనున్న జిల్లా కారాగారానికి తరలించారు.

త్రుటిలో తప్పిన పెనుప్రమాదం

యాడికిలోని బుగ్గరోడ్డులో శనివారం ఓ భారీ రావి వృక్షం ఉన్నఫళంగా నేలకూలిన ఘటనలో పెను ప్రమాదం తప్పింది. చెట్టు సమీపంలో ఉర్దూ పాఠశాల, ప్రధాన రహదారి, పక్కనే పదుల సంఖ్యలో ఇళ్లు ఉన్నాయి. ఒక్కసారిగా కూకటివేళ్లతో విరిగి పడింది. సాయంత్రం పాఠశాల విడిచే కొన్ని నిమిషాల ముందే కూలడంతో భారీ ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఎలాంటి గాలివాన లేకున్నా ఉన్నట్టుండి కూలడంపై స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. -న్యూస్‌టుడే, యాడికి

(c) eenadu

హిందూపురం
• హిందూపురం • పెనుకొండ • మడకశిర

వేదపారాయణంతోనే ప్రతి ఇంట్లో వెలుగులు

మాట్లాడుతున్న రాష్ట్ర విద్యా, బాలవికాస్ కోఆర్డినేటర్ మధుసూదన్‌రావు

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: కుటుంబంలో నిత్యం మహిళలు సాయి, గాయత్రి పారాయణం పఠిస్తే ఇంట్లో వెలుగులు చేకూరుతాయని రాష్ట్ర విద్యా, బాలవికాస్ కోఆర్డినేటర్ మధుసూదన్‌రావు పేర్కొన్నారు. సాయి శతజయంతిని పురస్కరించుకుని పట్టణంలోని పాండురంగనగర్‌లో ఉన్న సత్యసాయి సేవా సమితిలో శనివారం రాత్రి మహిళలు సాయినామస్తోత్ర పారాయణం, భక్తిగీతాలను ఆలపించారు. కార్యక్రమంలో సత్యసాయి సేవాసమితి కోఆర్డినేటర్ శ్రీకాంత్, సేవాదళ్‌సభ్యులు పాల్గొన్నారు.

ఎల్వీప్రసాద్ కంటి ఆసుపత్రి తనిఖీ

ఎల్వీప్రసాద్ ఆసుపత్రిలో డాక్టరుతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ ఫైరోజాబేగం

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: నీలకంఠాపురంలో నూతనంగా ప్రారంభించిన ఎల్వీప్రసాద్ నేత్రవిజ్ఞాన సంస్థ ఆసుపత్రిని శనివారం డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఫైరోజాబేగం తనిఖీ చేశారు. కంటి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి రోగులకు అందుతున్న చికిత్సలపై ఆరా తీశారు. అనంతరం నీలకంఠాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా భక్తరపల్లిలో వెల్‌నెస్ సెంటర్‌ను తనిఖీ చేసి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అవసరమైన చికిత్సలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఆమె వెంట డిప్యూటీ డీఎంహెచ్‌ఓ మంజువాణి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: పరిగిలోని ఇందిరమ్మ బీసీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. **-పూజారి సోము**
సమాధానం: సిబ్బందితో కొత్తవి ఏర్పాటు చేస్తాం. **-నారాయణ, పంచాయతీ కార్యదర్శి, పరిగి.**
సమస్య: శంకరగల్లు ఎస్సీ కాలనీలో మురుగు ప్రవహిస్తోంది. **-హనుమంతరాయుడు**
సమాధానం: హరితరాయబారులతో తొలగిస్తాం. **-జయమ్మ, సర్పంచి, శంకరగల్లు**
సమస్య: నాచేపల్లి బీసీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. **-శివకుమార్**
సమాధానం: వెంటనే ఏర్పాటుచేస్తాం.
-తిప్పేస్వామి, సర్పంచి, మోరుబాగల్
-న్యూస్‌టుడే, పరిగి, గుడిబండ

సమస్యలు పరిష్కారం

అమరాపురం: మండలంలో నెలకొన్న వివిధ సమస్యలను 'ఈనాడు'లో మేమున్నాం..మీకుతోడుగా శీర్షికన ప్రచురించగా బాధ్యులు స్పందించారు. గౌడనకుంట నుంచి దేవగానపల్లి వెళ్లే రోడ్డులో బురద గుంతలపై మట్టిని వేయించారు. మద్దనకుంట కురుబవీధిలో సర్పంచి గోవిందప్ప కాలువలు శుభ్రం చేయించారు. వి.అగ్రహారం భూతప్ప కాలనీ, బసవనపల్లి దాసరి కాలనీలో సర్పంచులు రామన్న, భాగ్యమ్మలు వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. అబుకారు బీసీ కాలనీలో కుళాయి వద్ద మురుగు నీరు నిలవకుండా సర్పంచి హనుమక్క శుభ్రం చేయించారు. ఆలదమల్లి కరియమ్మ దేవస్థానం వద్ద మురుగు కాలువలలో ఉన్న చెత్తను సర్పంచి ఈరన్న శుభ్రం చేయించారు. కె.శివరం దళిత కాలనీలో తాగునీటి పైపులైను పంచాయతీ కార్యదర్శి నాగమణి మరమ్మతు చేయించారు.

హిందూపురం సాంస్కృతికం: పట్టణంలోని గాంధీ సర్కిల్ నుంచి పాత హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ వరకు ఉన్న రహదారిలో కాలువల్లో ప్లాస్టిక్‌కవర్లు, చెత్తాచెదారాన్ని శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించారు.

హిందూపురం సాంస్కృతికం: మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్ స్పందించి కార్మికులతో పట్టణంలోని పెనుకొండ రోడ్డు హీరో హోండా షోరూం నుంచి ఆర్టీసీ కాలనీలో వెళ్లే మొదటి భాగంలోని చెత్తను తొలగించారు. రహమత్‌పూర్ సర్కిల్ నుంచి రైల్వేస్టేషన్‌కు వెళ్లే రహదారిలో కాలువలు శుభ్రం చేయించారు. బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.

గ్రామాల్లో కలిసిమెలిసి ఉండాలి

గోరంట్ల, న్యూస్‌టుడే: గ్రామ ప్రాంతాల్లో విద్వేష తావులేకుండా కలిసిమెలిసి ఉండాలని తహసీల్దార్ మారుతి ప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని గుమ్మయ్యగారి పల్లిలో శనివారం పౌరహక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పౌరుల హక్కులకు భంగం కలిగిస్తే ఎంతటివారైనా చట్టపరంగా చర్యలు తీసుకోవడం తప్పదన్నారు. ఎంపీడీవో కమలాబాయి, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ నాయకులు ఉజ్వలకర్, శ్రీనివాస నాయక్ పాల్గొన్నారు.

అగళి : అగళిలోని ఎస్సీ కాలనీలో శనివారం తాహసీల్దార్ సుబ్బారావు ఆధ్వర్యంలో పౌరహక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎవరైనా హోటళ్లలో రెండు గ్లాసుల పద్ధతిని పాటించినా, ఆలయాల్లో ప్రవేశాలను అడ్డుకున్నా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వైకాపా పాపం.. చెరువులకు శాపం

కూటమి ప్రభుత్వంపై ఆశలు.. నిధులకు ప్రతిపాదనలు

అమరాపురం చెరువులో శిథిలమైన తూము

మడకశిర, అమరాపురం, హిందూపురం, న్యూస్‌టుడే : గత ఐదేళ్ల వైకాపా పాలనలో చెరువు కట్టల మరమ్మతులకు నిధులు మంజూరైనా దృష్టి సారించలేదు. దీంతో చెరువులు అధ్వానంగా తయారయ్యాయి. పలు గ్రామాల్లో చెరువు కట్టలు, తూములు, మరువ కాలువలు దెబ్బతిన్నాయి. కొన్ని చోట్ల తూములు పూడిపోవడం, చెరువు కట్టలపై కంపచెట్లు పెరిగిపోయాయి. నీటి వనరులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో పాటు నీటి వనరుల అభివృద్ధి కోసం ఒక్క పైసా ఖర్చు పెట్టిన దాఖలాల్లేవు. చెట్లు పెరిగి అడవులను తలపిస్తున్నాయి. పెనుకొండ డివిజన్ పరిధిలో 3 నియోజకవర్గాల పరిధిలో 375 చెరువులు 32వేల ఎకరాల ఆయకట్టు ఉంది. వీటిలో దాదాపు 60శాతం చెరువుల కట్టలు చాలా బలహీనంగా తయారయ్యాయి. పెద్ద పెద్ద కంపచెట్లు పెరగడంతో బీటలు వారాయి. చెరువులు నిండితే తెగిపోయే ప్రమాదం ఉంది.

ప్రత్యేక దృష్టి సారించాం

డివిజన్ పరిధిలోని ప్రతి చెరువుల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఒక్క మడకశిర నియోజకవర్గానికే ఆర్ఆర్ఆర్ కింద రూ.77కోట్లతో ప్రతిపాదనలు వెళ్లాయి. అమరాపురం చెరువులో నీరు వృథా కాకుండా చర్యలు తీసుకుంటాం. - **తిరుమలేశ్వరరెడ్డి, డీఈఈ, ఇరిగేషన్ శాఖ**

అమరాపురంలో అధ్వానమైన తూము

అమరాపురంలోని చెరువు కొన్నేళ్ల నుంచి ఎవ్వరూ పట్టించుకోక పోవడంతో తూము శిథిలమైంది. మరో 20 రోజుల్లో కృష్ణా జలాలు ఈ చెరువుకు చేరుతోంది. ఇలాంటి తరుణంలో చెరువు నిండితే నీరు వృథా అవుతాయని రైతులు వాపోతున్నారు. ఈ చెరువు కింద వీరాపురం, పుల్లికుంట, అమరాపురం పరిధిలోని 1200 ఎకరాల ఆయకట్టు ఉంది. అధికారులు చెరువు తూమును మరమ్మతులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రూ.148 కోట్లు కావాలని..

జిల్లాలో చెరువులు, కాలువల అభివృద్ధి కోసం ఆర్ఆర్ఆర్ కింద రూ.148కోట్లతో ప్రతిపాదనలు పంపించారు.

పెనుకొండ డివిజన్ పరిధిలో ఇలా..

నియోజకవర్గం	చెరువులు	నిధులు(రూ.కోట్లలో)
పెనుకొండ	52	50.39
హిందూపురం	18	21.14
మడకశిర	62	77.35

చెరువుల్లో మట్టిని దోచేశారు

గత ప్రభుత్వంలో కొంత మంది రైతులు వారి పొలాలకు మట్టిని తోలుకున్నారు. అయితే దీన్నే అడ్డంగా పెట్టుకుని అక్రమార్కులు లేఅవుట్లు, ఇళ్ల స్థలాలు చదును కోసం చెరువుల్లో ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు చేపట్టారు. ఇందుకు నిదర్శనం మద్దనకుంట చెరువులోని పరిస్థితి. ఈ చెరువులో మట్టిని పూర్తిగా తవ్వి గుంతలు చేశారు. చెరువు మరువ వద్ద మట్టిని తవ్వేయడంతో విద్యుత్తు స్తంభం కొంచెం మట్టిపై నిలబడింది.

బాబయ్యస్వామి ఉరుసు విజయవంతం చేద్దాం

సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ, ఆర్డీవో, అధికారులు

పెనుకొండ,న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రసిద్ధి చెందిన బాబయ్యస్వామి గంధం, ఉరుసు వేడుకల్లో యాత్రికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా విజయవంతం చేద్దామని డీఎస్పీ నరసింగప్ప, ఆర్డీవో ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు, పీస్ కమిటీతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్రవాహనాల్లో ఉరుసుకు వచ్చే యువత జాతీయ రహదారిపై రేసింగ్‌లు నిర్వహించి ప్రమాదాల బారిన పడకుండా రవాణాశాఖ, పోలీసు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. పిల్లలను ఉరుసుకు పంపించే తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలన్నారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

గోడపత్రాల విడుదల

హిందూపురం గ్రామీణం: అఖిలభారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని శనివారం సీఐటీయూ నాయకులు గోడపత్రాలను విడుదల చేశారు. జిల్లా అధ్యక్షుడు జడ్.పి.శ్రీనివాసులు, హిందూపురం కన్వీనర్ వి.ఆర్.రాము ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. డిసెంబరు 31 నుంచి జనవరి 4వరకు నిర్వహించే మహాసభల్లో వివిధ యూనియన్ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, అధికసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజల నుంచి అర్జీలు తీసుకుంటున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

మడకశిర, న్యూస్‌టుడే : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజలతో అర్జీలను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను సూచించారు. వృత్తి నిర్వహణలో భాగంగా వివిధ కారణాలతో మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం రూ.4లక్షల చొప్పున పరిహారం అందించి ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు.

ప్రతి పేదోడికి వైద్యం సకాలంలో అందాలి

మడకశిర: ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు సకాలంలో వైద్యం అందేలా చూడాల్సిన బాధ్యత వైద్యులపై ఉందని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు సూచించారు. శనివారం ప్రభుత్వాసుపత్రిలో అభివృద్ధి సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. రాత్రి వేళల్లో రోగులు వస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యం చేయాలన్నారు. అనంతరం రికార్డులను తనిఖీ చేసి ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుని నిధుల మంజూరుపై చర్చించారు. రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, మండల కన్వీనర్ నాగరాజు పాల్గొన్నారు.

సాంకేతికతను వినియోగించుకోవాలి

లేపాక్షి: రైతులు పంటల సాగులో ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని సత్యసాయి జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకుడు రామునాయక్ సూచించారు. శనివారం ఆయన హిందూపురం సహాయ సంచాలకులు కృష్ణయ్యతో కలిసి లేపాక్షిలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ డిమాండ్ ఆధారిత పంటలు వేయలని, బిందు, తుంపర సేద్యపు పరికరాలను వాడాలని సూచించారు.

చరవాణి మంచికి వాడితే భవితకు ఉపయోగం

చిన్మయ విద్యాలయంలో విజేతలతో కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురంలోని చిన్మయ విద్యాలయంలో శనివారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ల ప్రభావం' అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పోటీల్లో 10వ తరగతి విద్యార్థిని డి.సుహానా(ప్రథమ), 9వ తరగతికి చెందిన పి.సుచిత్ర (ద్వితీయ), 8వ తరగతి ఎం.నక్షత్ర(తృతీయ) స్థానంలో నిలిచారు. వీరికి విద్యాలయం కరస్పాండెంట్ భీమ్‌రాజు, ప్రధానోపాధ్యాయులు సరళ, వైస్ ప్రిన్సిపల్ మహేశ్, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ప్రిన్సిపల్ శౌరిరెడ్డి, అధ్యాపకులు

కొట్నూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో..

హిందూపురం సమీపంలోని కొట్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనూ 10వ తరగతి చదువుతున్న డి.మౌనిక (ప్రథమ), ఎస్.సాదియాభాను(ద్వితీయ), 7వ తరగతికి చెందిన ఆర్.మేఘవర్షిణి(తృతీయ) స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభ, ఉపాధ్యాయులు జాకీర్, పాండు బహుమతులు అందజేశారు.

కొట్నూరు: విజేతలతో ఉపాధ్యాయులు

బాలయేసు విద్యాలయంలో..

హిందూపురంలోని బాలయేసు విద్యాలయంలోనూ పోటీలు నిర్వహించారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎస్.జైనాబ్ అంజుమ్(ప్రథమ), ఎస్.హఫ్సా(ద్వితీయ), కె.అర్జున్(తృతీయ) స్థానంలో నిలిచారు. వీరికి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శౌరిరెడ్డి, అధ్యాపకులు బహుమతులు అందజేశారు.

'కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెద్దాం'

కాంగ్రెస్ పార్టీ నాయకులతో మాట్లాడుతున్న సీనియర్ నాయకులు తులసిరెడ్డి

మడకశిర, న్యూస్‌టుడే : ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఏఐసీసీ సభ్యురాలు కమలమ్మ తెలిపారు. పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే సుధాకర్ ఇంటిలో కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, గ్రామస్థాయి నుంచి పార్టీ బలపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తల నుంచి సలహాలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఐసీసీ పర్యవేక్షకులు అజయ్‌సింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా. తులసిరెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు ఇనాయతుల్లా పాల్గొన్నారు.

కొడిగెనహళ్లి, (పరిగి) : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం తథ్యమని ఏఐసీసీ పరిశీలకులు, కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్యే అజయ్‌సింగ్ వెల్లడించారు. శనివారం సేవామందిర్‌లోని ఏఐసీసీ మెంబర్ కె.టి.శ్రీధర్ ఇంట్లో పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి అజయ్‌సింగ్, డా.నర్రెడ్డి తులిసిరెడ్డి, కమలమ్మలు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం దేశాన్ని అప్పుల భారత్‌గా మార్చేసిందని విమర్శించారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకుండా విభజన చట్టంలోని అంశాలను అమలు చేయకుండా 11 ఏళ్లుగా కాలయాపన చేస్తూ రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందని ఆరోపించారు. పరిగి అధ్యక్షుడు ఈశ్వర్, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా శిశు సంరక్షణ దినోత్సవం

గోరంట్ల: పట్టణంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో శిశు సంరక్షణ, ప్రారంభ విద్య దినోత్సవాన్ని సూపర్‌వైజర్ నాగరాణి పర్యవేక్షణలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో మూడేళ్ల వయస్సు పిల్లలకే పాఠశాల విద్యను చేరువ చేయడానికి అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాన్నారు. చిన్నారులకు ఆటలు, పాటలు, కథలు, అక్షరాల అభ్యాసం చేయిస్తున్నామని పేర్కొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

మడకశిర, న్యూస్‌టుడే : ఉపాధ్యాయులు వృత్తితోపాటు క్రీడల్లోనూ పాల్గొంటే శారీరక శ్రమతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎంఈఓ భాస్కర్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం ఉపాధ్యాయుల క్రికెట్ టోర్నీ ఎంపిక పోటీలు నిర్వహించారు. మండలంలోని ఉపాధ్యాయులు పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో బాగా రాణించిన 16మంది జట్టు సభ్యులుగా, జట్టుకు కెప్టెన్‌గా ఎంఈఓ భాస్కర్‌ను ఎంపిక చేశారు. వచ్చే నెలలో పెనుకొండలో జరిగే డివిజనల్ ఉపాధ్యాయుల క్రికెట్ పోటీల్లో వీరు పాల్గొంటారు.

డివిజనల్ ఉపాధ్యాయ టోర్నీకి ఎంపికైన మడకశిర జట్టుతో ఎంఈఓ భాస్కర్

సమష్టిగా పనిచేసి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలి

మడకశిర గ్రామీణం: ఈనెల 30 నుంచి డిసెంబరు 8వరకు జరిగే భక్తరపల్లి లక్ష్మీనరసింహస్వామి, జిల్లడగుంట ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు, అన్ని శాఖల అధికారులు సమష్టిగా పనిచేసి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం దేవాదాయశాఖ, ఆలయ కమిటీ సభ్యులు, అన్నిశాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వీధి దీపాలు, తాగునీరు, మరుగుదొడ్ల సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, ఈఓ నరసింహరాజు, తహసీల్దార్ హసీనాసుల్తాన్, ఆలయ కమిటీ ఛైర్మన్ నర్సేగౌడు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలపై దృష్టి సారించండి

మడకశిర, న్యూస్‌టుడే : నగర పంచాయతీలో అక్రమ కట్టడాల పై దృష్టి పెట్టాలని, పట్టణంలోని హిందూపురం రోడ్డులో ప్రభుత్వ స్థలంలో నిర్మించిన అక్రమ కట్టడాలకు పరిశీలించి చర్యలు తీసుకుని మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు పేర్కొన్నారు. పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో శనివారం కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. గత ప్రభుత్వంలో టెండర్లు పిలవకుండా చేసిన పనులు, అక్రమ బిల్లులపై విజిలెన్స్ విచారణ చేయించాలని ఆదేశించారు. పట్టణంలో నిషేధిత జాబితాలోని గ్రామ కంఠంలో ఉన్న 419 సర్వే నంబరులో 63ఎకరాల్లో నివసిస్తూ అనుభవంలో ఉన్న వారు దళారులను నమ్మకుండా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. పలు వార్డుల్లో తాగునీటి సమస్య ఉందని, ఏళ్ల క్రితం వేసిన పైప్‌లైన్లు తుప్పుపట్టి డ్రైనేజీల్లో ఉన్న పైపుల వల్ల నీరు కలుషితమౌతోందని ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ ఛైర్మన్ రాజా, మున్సిపల్ కమీషనర్ జగన్నాథ్, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అపరిశుభ్రత ఎప్పుడు తొలగేనో...!

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎంజీఎం క్రీడామైదానంలో ప్రతి నిత్యం వందలాది మంది పాదచారులు, వృద్ధులు, మహిళలు ఉదయపు నడకకు వస్తుంటారు. మైదానంలో చుట్టు పక్కల, చివర్లో పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. ఈ విషయమై మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్‌ను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.
-న్యూస్‌టుడే, హిందూపురం సాంస్కృతికం

గొల్లాపురంలో కనకదాస విగ్రహావిష్కరణ

గొల్లాపురంలో విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బాలకృష్ణ పీఏ బాలాజీ, తెదేపా నాయకులు

హిందూపురం గ్రామీణం,న్యూస్‌టుడే: గొల్లాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన కురుబల ఆరాధ్యదైవం భక్త కనకదాస విగ్రహాన్ని ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం వ్యవసాయ మార్కెట్టు యార్డు ఛైర్మన్ అశ్వత్తనారాయణరెడ్డి, కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరిమళ, జడ్పీటీసీ మాజీ సభ్యుడు ఆదినారాయణ, కురుబ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

భక్తిగా జ్యోతుల ఉత్సవం

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: గౌడనహళ్లిలో శనివారం కనకదాస జయంతిని ఘనంగా నిర్వహించారు. కనకదాస విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించారు. మహిళలు జ్యోతులు మోసుకుని వీధుల గుండా ఊరేగింపుగా వచ్చి సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

జ్యోతులతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు

తెగిన తీగ.. తప్పిన ప్రమాదం

అమరాపురం, న్యూస్‌టుడే: అమరాపురం నుంచి మడకశిర వెళ్లే ప్రధాన రోడ్డు పక్కన శనివారం ఉదయం 11కేవీ విద్యుత్తు తీగ అకస్మాత్తుగా తెగి పడిపోయింది. ముళ్ల పొదలపై పడటంతో కొద్దిగా మంటలు వచ్చాయి. సమీపంలోనే గొర్రెల కాపర్లు జీవాలను మేపుతుండగా ఈవిషయాన్ని గమనించి విద్యుత్తు అధికారులకు సమాచారం అందించారు. ఏఈ సిద్ధేశ్వర సబ్‌స్టేషన్‌లో సరఫరా నిలిపివేయించి సిబ్బంది తీసుకెళ్లి మరమ్మతు చేయించారు. కాపర్లు చూసుకోకుంటే ప్రమాదం జరిగేదని ప్రయాణికులు తెలిపారు.

అమరాపురం నుంచి మడకశిర వెళ్లే రోడ్డులో తెగిపడిన 11కేవీ తీగ

అనుమతుల్లేని రోడ్డుకు సర్వే

రిసార్ట్ రోడ్డు కొలతలు వేస్తున్న రెవెన్యూ అధికారులు

పెనుకొండ, న్యూస్‌టుడే: పట్టణ శివారులోని గొర్రెల పెంపక క్షేత్రం సమీపంలో నిర్వహిస్తున్న ప్రైవేటు రిసార్ట్‌కు అనుమతుల్లేకుండా నిర్మించిన రోడ్డును శనివారం ఉదయం రెవెన్యూ అధికారులు సర్వే చేశారు. సర్వేనంబర్ 807లో గొర్రెలపెంపక క్షేత్రానికి సంబంధించిన కొంత భూమిని, పక్కనే ఉన్న వంక పోరంబోకు భూమిని కలుపుకొని త్రిపురా రిసార్ట్‌కు ఇటీవల రోడ్డు వేశారు. ఈ రోడ్డు నిర్మాణం కోసం గతంలో వంకపోరంబోకు భూమికి ప్రభుత్వ ధర చెల్లిస్తామని రిసార్ట్ యజమాని జిల్లా సంయుక్త కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకున్నారని, అయితే అనుమతులు ఇవ్వలేదని అధికారులు వివరించారు. ఈ వివాదాస్పద రోడ్డుకు సంబంధించి శనివారం పలువురు స్థానికులు వంక పోరంబోకు స్థలం ఆక్రమణకు గురికాకుండా రక్షణ కల్పించాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. సర్వేలో ఆర్ఐ షాషా, గ్రామసర్వేయర్లు హరిష్, శివతేజ, వీఆర్వో తేజ సర్వేనిర్వహించారు.

కొత్త రోడ్లు లేవు.. ఉన్నవి బాగోలేవు

పురం కాలనీల్లో మౌలిక వసతుల కరవు

డీబీకాలనీలో ఎప్పుడో వేసిన సీసీ రోడ్డు ఇలా..

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రేడ్-1 మున్సిపాలిటీగా రూపాంతరం చెంది ఏళ్లు గడుస్తున్నా పట్టణంలో చాలా కాలనీల్లో రోడ్లు లేవు. ఎప్పుడో వేసిన సిమెంటు రోడ్లలో కంకరరాళ్లు పైకితేలి వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నాయి. వర్షాకాలంలో అయితే పరిస్థితులు మరింత దారుణంగా ఉంటున్నాయి. 3,269 నివాసగృహాలు, 13,110 మంది జనాభా ఉన్న డీబీకాలనీ, శ్రీకంఠాపురం శివారు, లక్ష్మీపురం, నానెప్పనగర్, రైల్వేరోడ్డు, తదితర కాలనీల్లో ప్రధానంగా ఈ సమస్య వెంటాడుతోంది.

పరిశీలించి సమస్యలు తీరుస్తాం

అధికారులు, ఆయా వార్డుల కౌన్సిలర్లతో కలిసి కాలనీల్లో పరిశీలించి సమస్యలు పరిష్కారం చేసేలా చూస్తాం. ఇప్పటికే కొన్ని కాలనీల్లో కొత్త రోడ్లు నిర్మిస్తున్నాం. మిగతా వాటిలో కూడా రోడ్లు, డ్రైనేజీలు, ఇతర సమస్యలను గుర్తించి పరిష్కరిస్తాం. దోమలు, పందుల నియంత్రణకు చర్యలు తీసుకుంటాం.
-రమేశ్‌కుమార్, మున్సిపల్ ఛైర్మన్

ఇతర సమస్యలు ఏం ఉన్నాయంటే..

- కాలనీల్లోని పాఠశాలలు, దేవాలయాలు, నివాసితుల ఇళ్ల పరిసరాల్లో చెత్తాచెదారం తొలగించకపోవడంతో అపరిశుభ్రం పేరుకుపోయింది.
- ఖాళీగా ఉన్న ఇంటి స్థలాల్లో కంపచెట్లు, ఇతరత్రా పిచ్చి మొక్కలు పెరగడంతో ఆకతాయిల చేష్టలతో ప్రజలకు ఇబ్బందులు.
- కాలువలను శుభ్రం చేయకపోవడంతో పందుల, దోమల బెడద తీవ్రంగా ఉంది.
- ఇళ్లకు వేయించుకున్న మున్సిపల్ కుళాయిల్లో నీరు సక్రమంగా రావడంలేదు.
- శివారు ప్రాంతాల్లో వీధిదీపాలు పనిచేయడం లేదు.
- రైల్వే రోడ్డు నుంచి కొటిపికి వెళ్లే రోడ్డు చిన్నదిగా ఉన్నందున దీని మీదుగా మోడల్‌కాలనీ, డీఆర్.కాలనీ, కొటిపి, ఇతర గ్రామాలకు వాహనాల్లో వెళ్లేవారికే కాదు పాదచారులకు సైతం ఇబ్బందులు పడుతున్నందున విస్తరణ చేయాల్సి ఉందని ప్రజలు అంటున్నారు.

ప్రజలపై పన్నుల భారం

వాడీవేడిగా కౌన్సిల్ సమావేశం

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: పన్నులు పెంచడం లేదంటూనే, భారీగా విధిస్తున్నారని మున్సిపల్ వైస్ ఛైర్మన్ బలరాంరెడ్డి, కౌన్సిలర్లు నాగేంద్ర, జయప్ప తదితరులు ఆరోపించారు. వెంటనే పన్ను పెంపును పరిశీలించాలని డిమాండ్ చేశారు. శనివారం హిందూపురంలో మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ఆస్తి పన్ను పెంపుపై పలువురు కౌన్సిలర్లు మండిపడ్డారు. ఒక్కసారిగా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఎలా పెంచుతారని ప్రశ్నించారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ గతంలో కొందరు అధికారులను ఏదో ఒక విధంగా మాయ చేసి తక్కువ పన్ను వేయించుకున్నారని, అలాంటి వాటిని శాటిలైట్ ద్వారా జీఐఎస్ సర్వేలో గుర్తించి వాటికి మాత్రమే పన్ను పెంచామని, అందరికి పెంచడం లేదని వివరించారు. ఎవరైనా పన్ను ఎక్కువ వచ్చిందని భావిస్తే అలాంటి వారి విజ్ఞాపనలు వినడానికి బుధవారం నుంచి మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. పట్టణంలో అక్రమ కుళాయికనెక్షన్లు ఉన్నాయని వాటిని తొలగించాలని కొందరు కౌన్సిలర్లు కోరారు. ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి ఇంటింటా సర్వే నిర్వహిస్తామని ఛైర్మన్ రమేశ్ తెలిపారు. పట్టణంలో ఖాళీ స్థలాల్లో కంపచెట్లు పెరిగి పక్కన ఉన్న నివాస గృహాల వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని చర్యలు తీసుకోవాలని పలువురు కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. పట్టణంలో మాంస వ్యర్థాలను మున్సిపాల్టీ సేకరించి డంపింగ్ యార్డులో వేయాలని, ఇతర వాటికి ఉపయోగించకుండా చూడాలని సూచించారు. పట్టణంలో రాత్రి పూట మున్సిపాలిటీ తరపున నిర్వహించే నైట్ షెల్టర్లకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు బిల్లులు చెల్లింపులు, అన్నీ పరిశీలించిన తరువాతే చెల్లించాలని కౌన్సిలర్లు కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

TO-LET/ COMMERCIAL
1200 SQUARE FEET GROUND FLOOR & 1200 SQUARE FEET FIRST FLOOR, NEAR AMBEDKAR CIRCLE, HINDUPUR
CONTACT PH NUMBER
9440090171

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

ఉపన్యాసం... విద్యార్థుల ప్రతిభకు తార్కాణం

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ ప్రశాంతి

ధర్మవరం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో శనివారం 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభ పాటవ పోటీలు జరిగాయి. కృత్రిమ మేధ (ఏఐ) వల్ల భవిష్యత్తులో జరిగే మార్పులపై విద్యార్థులు ఉపన్యసించి ప్రతిభ చాటారు. బి.తేజస్విని ఇంటర్ ప్రథమ, ఎస్.హారిఫ్ ఇంటర్ ద్వితీయ, సి.విజయ్ ఇంటర్ ప్రథమ వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ ప్రశాంతి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. అధ్యాపకులు నాగరాజు, అంజినేయనాయక్, లలితకుమారి, శ్రీనివాసరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

బస్సుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: పాఠశాలల బస్సుల భద్రతపై యాజమాన్యం, డ్రైవర్లు ప్రత్యేక దృష్టిపెట్టాలని కదిరి అసిస్టెంట్ మోటారు వాహన తనిఖీ అధికారి రాజేష్ సూచించారు. శనివారం ప్రైవేటు పాఠశాలల బస్సులను ఆయన తనిఖీ చేశారు. బస్సు లోపల సీట్ల ఏర్పాటు, అత్యవసర ద్వారం, ఫైర్‌సేఫ్టీ పరికరాల పనితీరును పరిశీలించారు. ఫిట్‌నెస్ తెలుసుకోవడానికి పత్రాలు పరిశీలించారు... పారు.

అత్యవసర ద్వారాన్ని పరిశీలిస్తున్న అధికారి

పౌరహక్కులపై అవగాహన

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: ఎస్సీ కుంట మండల కేంద్రంలోని ఇందిరా కాలనీలో పౌరహక్కులపై ఎస్ఐ కిశోర్‌రెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ మాధవరెడ్డి, ఆర్ఐ శ్రీధర్ అవగాహన కల్పించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో వివక్ష లేకుండా అభివృద్ధి పనులు అమలు చేస్తున్నారా లేదా అనే అంశంపై వివరాలు సేకరించారు.

బుక్కపట్నం: సమాజంలో పౌరహక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన పొందాలని తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. బుక్కపట్నంలోని నూతన ఎస్సీ కాలనీలో శనివారం పౌర హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఏఓ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పుట్టపర్తి, న్యూస్‌టుడే: పుట్టపర్తి పట్టణానికి చెందిన జిల్లా తెలుగు మహిళా నాయకురాలు శిరిగారి లక్ష్మీ భర్త సాఫ్ట్‌వేర్ చంద్రశేఖర్ శుక్రవారం కృష్ణా జిల్లా నందిగామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శనివారం పట్టణ సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించారు. చంద్రశేఖర్ మృతదేహానికి ఎమ్మెల్యే పులమాల వేసి నివాళి అర్పించారు.

'అఖండ మెజారిటీతో గెలిపించాలి'

నల్లమాడ, న్యూస్‌టుడే: మండలంలోని దొన్నికోట గ్రామంలో తెదేపా స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు సోమ్లానాయక్, మండల కన్వీనర్ మైలేశంకర్ ఆధ్వర్యంలో శనివారం కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థులందరిని అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. అనంతరం రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. కేశవరెడ్డి, అంజనేయులు, బాలాజీ, పెద్దిపల్లినాయుడు, వెంకటరమణ నాయుడు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీలో అక్రమాలెన్నో?

ఆగని రేషన్ డీలర్ల ఆగడాలు ➡ తనిఖీల్లో నిర్లక్ష్యం వీడని అధికారులు

కలెక్టరుకు ఫిర్యాదు

తనకల్లు మండలంలోని రాసినేపల్లి గ్రామంలో 22వ చౌక దుకాణం పరిధిలో 443 కార్డులు ఉన్నాయి. నవంబరు కోటా చక్కెర డీలర్లకు అందినా కొంతమందికి మాత్రమే పంపిణీ చేశారు. ఈ నెల తక్కువగా వచ్చిందని, వచ్చే నెల ఇస్తానని డీలరు చెబుతున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అంత్యోదయ కార్డుదారులకు 35 కిలోల బియ్యం ఇవ్వాల్సి ఉండగా 25 కిలోలు మాత్రమే ఇస్తున్నట్లు లబ్ధిదారులు వాపోతున్నారు. స్టాక్‌పై సంచులు ఉంచి తూకాల్లో మోసాలకు పాల్పడుతున్నారని, సరుకులు తీసుకున్నట్లు రసీదు కూడా ఇవ్వడం లేదని గ్రామస్థులు కలెక్టరు, ఆర్డీఓ, తహసీల్దారుకు పోస్టు ద్వారా ఫిర్యాదు చేశారు.

కొక్కంటిక్రాస్(తనకల్లు), న్యూస్‌టుడే: రేషన్ డీలర్లు బియ్యం పంపిణీలో అనేక అక్రమాలకు పాల్పడుతున్నారు. స్కేల్‌పై డబ్బాలు, సంచులు పెట్టి తూకాలు వేస్తున్నారు. చక్కెర తక్కువగా వచ్చిందని.. వచ్చే నెల ఇస్తామని చెబుతూ పక్కదారి పట్టిస్తున్నారు. సరుకులకు రసీదు ఇవ్వకుండా బియ్యం మాత్రమే ఇస్తూ.. చక్కెర ఇచ్చినట్లు నమోదు చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు తనకల్లు మండలంలోని బాలసముద్రం, రాసినేపల్లిలో వెలుగులోకి వచ్చినా నిలువరించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి.

డబ్బా పెట్టి బియ్యం కాజేసినా..

బాలసముద్రం పంచాయతీ కొక్కంటిక్రాస్‌లో 17వ చౌక దుకాణంలో 1,200 కార్డులున్నాయి. డీలరు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆగస్టు, అక్టోబర్ నెలల్లో అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. పది కిలోలకు ఒక డబ్బా, 20 కిలోలకు మరో డబ్బా ఇలా పది కిలోలకు ఒక కిలో తక్కువగా ఇస్తున్న వీడియోలు అప్పట్లో సామాజిక మాధ్యమంలో వైరల్ అయ్యాయి. అయినా నేటికీ చర్యలు శూన్యం.

డబ్బాతో తూకం వేస్తూ.. (పాతచిత్రం)

విచారించి చర్యలు తీసుకుంటాం

రాసినేపల్లిలో చక్కెర ఇవ్వలేదని ఫిర్యాదులు వచ్చాయి. చక్కెర తక్కువ వచ్చినట్లు డీలరు చెబుతున్నారు. పూర్తిస్థాయిలో విచారిస్తాం. కొక్కంటిక్రాస్‌లోని చౌక దుకాణంలో జరిగిన అక్రమాలపై విచారిస్తున్నాం. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. - వెంకటరెడ్డి, సీఎస్‌డీటీ, తనకల్లు

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

వినతులు స్వీకరిస్తున్న పరిటాల శ్రీరామ్

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని లక్ష్మీ చెన్నకేశవపురం తెదేపా కార్యాలయంలో శనివారం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ప్రజాదర్బార్ నిర్వహించారు. పట్టణంలోని వార్డుల్లో నెలకొన్న సమస్యలు, వ్యక్తిగత సమస్యలపైన ప్రజలు వినతిపత్రాలు అందజేశారు. సీసీ రహదారులు, మురుగు కాలువలు నిర్మించాలని కోరారు. పట్టణంలో ఇంటింటా చెత్త సేకరణ సక్రమంగా జరగడం లేదని వీధుల్లో అపరిశుభ్రంగా ఉంటున్నాయని ప్రజలు ఫిర్యాదు చేశారు. లోఓల్టేజీ సమస్య ఉందని, విద్యుత్తుశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. వినతులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు చేపట్టామని పరిటాల శ్రీరామ్ అన్నారు. కార్యక్రమంలో నూరిబాషా కార్పొరేషన్ డైరెక్టర్ రాళ్లపల్లి షరీఫ్, తెదేపా నాయకులు పణికుమార్, సందా రాఘవ, నాగూర్ హుస్సేన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు లేని కౌన్సిల్ సమావేశాలెందుకు?

మాట్లాడుతున్న చైర్‌పర్సన్ లక్ష్మి

అధికారుల గైర్హాజరుపై అసంతృప్తి వ్యక్తపరుస్తున్న కౌన్సిలర్ నారాయణరెడ్డి

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక శాఖలో ముఖ్య అధికారులు లేనప్పుడు కౌన్సిల్ సమావేశాన్ని ఎందుకు నిర్వహిస్తున్నారని పలువురు కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని పురపాలక శాఖ కార్యాలయంలో చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఇన్‌ఛార్జి కమిషనర్ సాయి క్రిష్ణ గైర్హాజరు కావడంతో టీపీఓ అలివేలమ్మకు బాధ్యతలు అప్పగించారు. ఆమె కూడా సమావేశానికి రాలేదు. సమావేశం ప్రారంభం కాగానే కౌన్సిలర్లు అధికారుల తీరును తప్పుబట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని, కుక్కల శస్త్రచికిత్సలపై ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదన్నారు. గత నెలలో జరిగిన సమావేశంలో పలిన ప్రాంతాలపై ప్రకటన చేయాలని కోరినా అధికారులు మాట్లాడటం లేదన్నారు. అనంతరం అజెండాను చదివి వినిపించారు.

ఖైదీల ప్రవర్తనలో మార్పు రావాలి

మాట్లాడుతున్న న్యాయమూర్తి రాజశేఖర్

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: ఖైదీల్లో మార్పు కోసం న్యాయసేవాధికార సంస్థ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని, సద్వినియోగం చేసుకుని సత్ప్రవర్తనతో మెలగాలని న్యాయమూర్తి రాజశేఖర్ అన్నారు. శనివారం ఆయన కదిరి సబ్‌జైలును తనిఖీ చేశారు. ఖైదీల బ్యారెక్‌లు, వంటగది, జైలు ఆవరణను పరిశీలించారు. ఖైదీలకు నాణ్యమైన ఆహారంతో పాటు నిబంధనలకు అనుగుణంగా అవసరమైన సదుపాయాలను అందుబాటులో ఉంచాలని జైలు సిబ్బందికి సూచించారు. న్యాయమూర్తి వెంట జైలు సూపరింటెండెంట్ ఉమామహేశ్వర్, న్యాయవాది లోకేశ్వర్‌రెడ్డి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: రైతుల కోసం నిరంతరం పనిచేస్తూ వారి సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని వెంగళమ్మచెరువు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రైతు సేవలో మన కూటమి ప్రభుత్వం' కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో రైతులకు ఎలాంటి వ్యవసాయ పరికరాలు అందించకుండా ఇబ్బందిపెట్టారన్నారు. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు అర్హులైన ప్రతి రైతుకూ 90 శాతం రాయితీతో వ్యవసాయ పరికరాలు అందించనున్నారు. పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ పథకం కింద నగదు జమ చేస్తున్నదన్నారు. రైతులు డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్తు స్తంభం

కదిరి మండలం కె.కుట్లపల్లికి వెళ్లే దారిలో విద్యుత్తు స్తంభం పైభాగంలో హ్యాంగర్‌పై తీగలు లాగారు. తీగలు ఉన్న హ్యాంగర్ ఒక వైపునకు వాలింది. ఏదైనా జరిగితే భారీ నష్టాన్ని చవిచూడాల్సి వస్తుంది. ప్రమాదం జరగక ముందే సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఏఈ శ్రీనివాసనాయక్ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

- న్యూస్‌టుడే, కదిరి

రక్షణ కంచె ఏర్పాటు చేయరూ..

కదిరి మండల పరిధిలోని కాళసముద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెళ్లే దారిలో హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన నియంత్రిక ప్రమాదకరంగా ఉంది. ఫ్యూజ్ వైర్లు చేతికందే ఎత్తులో ఏర్పాటు చేశారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, చిన్నారులు ప్రమాదవశాత్తు వాటిని పట్టుకుంటే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. సమస్యను ఏఈ శ్రీనివాసనాయక్ దృష్టికి తీసుకెళ్లగా సిబ్బందిని పంపి రక్షణ చర్యలు చేపడతామని తెలిపారు.

- న్యూస్‌టుడే, కదిరి గ్రామీణం

నూతన విధానంతో ఉపాధిలో అక్రమాలకు అడ్డుకట్ట

గాండ్లపెంట, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన కొత్త విధానంతో ఉపాధి పనుల్లో అక్రమాలకు అడ్డుకట్ట పడనున్నట్లు ఏపీఓ చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సోమశేఖర్‌రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వివిధశాఖల అధికారులు తమ శాఖ పనితీరు, అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఎంఈఓ కృష్ణానాయక్ మాట్లాడుతూ మార్చ్ అసెంబ్లీలో విద్యార్థుల మాట్లాడిన తీరు అభినందనీయం అన్నారు. డిసెంబరు 5న పీటీఎం ఉంటుందని ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై పాఠశాలలో పనితీరును పర్యవేక్షించాలని కోరారు. గ్రామీణ నీటి సరఫరా అధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో తాగునీటి వద్ద శుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అమరావతి, వైస్ ఎంపీపీలు భారతి, గంగాజమ్మ, ఎంపీడీవో రామకృష్ణ పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దుకు డిమాండ్

పుట్టపర్తి పట్టణం: కార్మికుల హక్కులను కాలరాసేలా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవీంద్ర డిమాండ్ చేశారు. శనివారం పుట్టపర్తిలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సురేంద్రనాథ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు, జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ మాట్లాడుతూ దేశంలో సంపద సృష్టిస్తున్న కార్మిక, రైతులపై ప్రభుత్వాలు ఇబ్బంది కలిగించే చట్టాలను తీసుకొస్తున్నాయన్నారు.

జాతీయ రహదారుల్లో అంధకారం

రాత్రివేళ బిక్కుబిక్కుమంటున్న జనం

సంజీవపురం వద్ద వెలగని దీపాలు

బత్తలపల్లి, న్యూస్‌టుడే: అనంతపురం-చెన్నై జాతీయ రహదారిలో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. దీంతో రాత్రివేళ చీకట్లు కమ్ముకుని తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. బత్తలపల్లి కూడలిలో ఏర్పాటు చేసిన విద్యుత్, డివైడర్ మధ్యలో ఉన్న వీధి దీపాలు చాలా రోజుల నుంచి వెలగడం లేదు. దూర ప్రాంతాల నుంచి బస్సుల్లో వచ్చే ప్రయాణికులు రాత్రివేళ కూడలిలో దిగాలంటేనే భయపడుతున్నారు. ఆర్టీసీ వద్ద ఉన్న దీపాలు వెలగకపోవడంతో వైద్యం కోసం వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయాన్నే నడకకు వెళ్లాలంటే వృద్ధులు భయపడుతున్నారు. లింగారెడ్డిపల్లి, సంజీవపురం, క్రిష్ణారెడ్డిపల్లి కూడలిలో, ఎస్‌కేయూ ప్రధాన రహదారిలోనూ దీపాలు పని చేయడం లేదు. చాలా రోజులనుంచి దీపాలు వెలగడం లేదని ఆయా ప్రాంతాల ప్రజలు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి దీపాలు వెలిగేలా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

టెండర్లు పిలిచాం

జాతీయరహదారి నిర్వహణ చేపట్టే గుత్తేదారు గడువు ముగిసింది. మళ్లీ టెండర్లు పిలిచాం. పూర్తయిన వెంటనే పనులు ప్రారంభించి, సమస్య పరిష్కరిస్తాం.

- లక్ష్మీనరసయ్య, జాతీయరహదారుల ఏఈ

పోక్సో కేసులో నిందితుడి అరెస్ట్

బత్తలపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికను ప్రేమిస్తున్నానని నమ్మించి ఎత్తుకెళ్లిన ఘటనకు సంబంధించి బత్తలపల్లి పోలీసులు అరెస్టు చేశారు. దంపెట్ల గ్రామానికి చెందిన హరీష్ తన కుమార్తెను మోసం చేశాడని బాలిక తల్లి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ ప్రభాకర్ తెలిపారు.

పొట్టేళ్లు అపహరణ

తలుపుల, న్యూస్‌టుడే: కుమ్మరపేటలో కదిరి-తలుపుల ప్రధాన రోడ్డుపక్కనే ఉన్న రేకుల షెడ్డులోని 19 పొట్టేళ్లను గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు ఎస్సై గురుప్ర తెలిపారు. కుమ్మరపేటకు చెందిన పి.గంగయ్య జీవాల పోషణపై జీవనం సాగిస్తున్నాడు. రేకుల షెడ్డులో వాటిని తోలి కాపలాగా పడుకొనేవాడు. అర్ధరాత్రి చలి ఎక్కువ ఉండటంతో టీ తాగడానికి ఇంటికి వెళ్లాడు. అదే సమయంలో గుర్తు తెలియని దుండగులు సుమోలో వచ్చి పొట్టేళ్లను ఎత్తుకుపోతుండగా ఓ వ్యక్తి గుర్తించి బాధితుడికి సమాచారం ఇచ్చారు. గంగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

సర్పంచిపై నిరాధార ఆరోపణలు

మేడాపురం (చెన్నేకొత్తపల్లి), న్యూస్‌టుడే: మేడాపురం సర్పంచి రామాంజనేయులు తమపై చేసిన ఆరోపణలు నిరాధారమైనవని తెదేపా నాయకులు పేర్కొన్నారు. శనివారం వారు మాట్లాడుతూ పంచాయతీలో పనులు చేయకుండా, బిల్లులు పెట్టకుండా తాము అడ్డుకుంటున్నామని సర్పంచి ఈనెల 27న ధర్మవరం డీఎస్పీ హేమంత్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారని తెలిపారు. వైకాపా నాయకులతో సర్పంచి రామాంజనేయులు గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులు ఏమీలేవని అన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత, సీనియర్ నాయకుడు ఎల్ నారాయణచౌదరి గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్నారన్నారు.

విద్యుదాఘాతంతో సామగ్రి దగ్ధం

ధర్మవరం, న్యూస్‌టుడే: మండలంలోని పోతులనాగేపల్లిలో శనివారం ఆశా కార్యకర్త ఆదినారాయణమ్మ ఇంట్లో విద్యుదాఘాతం సంభవించింది. ఈఘటనలో వాషింగ్ మిషన్, కూలర్, ఫ్రిజ్, సోఫాసెట్, టీవీ, ఫర్నిచర్ పట్టు, సామగ్రి కాలిపోయాయి రూ.2.50 లక్షలు నష్టం వాటిల్లినట్లు బాధితురాలు వాపోయారు.

ఉపాధ్యాయుల క్రీడాపోటీలు ప్రారంభం

నంబులపూలకుంట: మాట్లాడుతున్న ఎంఈవో సుబ్బిరెడ్డి

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల క్రీడల్లో రాణించాలని విద్యాశాఖాధికారి సుబ్బిరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉన్నత పాఠశాల మైదానంలో ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. అందులో చక్కటి ఆట తీరు ప్రదర్శించిన ఉపాధ్యాయులను డివిజన్‌స్థాయి పోటీలకు వ్యాయామ ఉపాధ్యాయుడు సందీప్ ఎంపిక చేశారు.

గాండ్లపెంట: స్థానిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల క్రీడా పోటీలను విద్యాధికారి కృష్ణానాయక్ ప్రారంభించారు. రెడ్డి మాను క్లస్టర్, గాండ్లపెంట క్లస్టర్ ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. గాండ్లపెంట క్లస్టర్ మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ చేసి 62 పరుగులు చేయగా రెడ్డిమాను క్లస్టర్ 63 పరుగులు చేసి విజేతగా నిలిచింది. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను డివిజన్ స్థాయి పోటీలకు ఎంపికచేస్తున్నట్లు విద్యాధికారి తెలిపారు.

కనగానపల్లి: ఉపాధ్యాయుల క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని ఎంఈఓ అరుణమ్మ పేర్కొన్నారు. శనివారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల మైదానంలో ఉపాధ్యాయులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఉపాధ్యాయులను రెండు విభాగాలుగా విభజించి పురుషులకు క్రికెట్, మహిళలకు త్రోబాల్ పోటీలను నిర్వహించారు. పురుషుల క్రికెట్ విభాగంలో ఏ, బీ గ్రూపులుగా ఏర్పాటు చేయగా.. అందులో ఏ గ్రూప్ 16 ఓవర్లలో 96 పరుగులు సాధించగా... బీ గ్రూప్ 16 ఓవర్లలో 95 పరుగులు సాధించి రెండు పరుగుల తేడాతో బీ గ్రూప్ ఓడిపోయింది.

గీత కార్మికుడికి ఆర్థిక సాయం

నల్లచెరువు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఎం.అగ్రహారం పంచాయతీ తిరుమలదేవరపల్లికి చెందిన గీత కార్మికుడు అంజనేయులు కొన్ని రోజుల కిందట కల్లు గీస్తూ ప్రమాదవశాత్తు చెట్టు నుంచి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ రూ.50 వేలు నగదు అందజేసినట్లు కన్వీనర్ రాజశేఖర్‌బాబు పేర్కొన్నారు. ఈ నగదును శనివారం బాధిత కుటుంబానికి తెదేపా నాయకులు అందజేశారు. తెదేపా నాయకులు హరిప్రసాద్, సతీష్ చౌదరి, నాగరాజు, దేవేంద్రగౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల నిలిపివేత

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం సమీపంలో చేపట్టిన అక్రమ ఇంటి నిర్మాణాలను నిలిపివేయాలని డిప్యూటీ ఎంపీడీఓ మాధవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్‌నాయుడు లబ్ధిదారులకు సూచించారు. సర్వేనంబరు 274-2లో అనుమతులు లేకుండా లేఅవుట్లు వేసినట్లు గుర్తించారు. హెచ్‌ఎ అనుమతి పొందిన లబ్ధిదారులు మాత్రమే ఇంటి నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు.

ఇసుక టిప్పర్‌కు జరిమానా

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవపురం వద్ద శనివారం రెవెన్యూ అధికారులు ఇసుక టిప్పర్‌ను పట్టుకున్నారు. గొట్లూరుకు ఇసుక తరలిస్తుండగా అనుమతి లేకుండా ధర్మవరం మీదుగా ఎక్కడికి వెళుతున్నారని డ్రైవర్‌ను ప్రశ్నించారు. సరైన సమాధానం చెప్పకపోవడంతో తహసీల్దార్ కార్యాలయానికి టిప్పర్‌ను తరలించారు. రూ.10 వేలు జరిమానా విధించినట్లు తహసీల్దార్ సురేష్‌బాబు తెలిపారు.

సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం

తలుపుల, న్యూస్‌టుడే: తలుపుల మండలం ఈదులకుంటపల్లి పంచాయతీలో రైతన్నా-మీకోసం ముగింపు కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఎంపీడీవో నసీమా, కూటమి నాయకులు మేడా శంకర, దేవేంద్రనాయక్, శ్రీశైలం రమణ, నరసింహులు, చెన్నప్ప, తదితరులు, గంగరాజు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ న్యాయం చేస్తాం : ఎమ్మెల్యే

గాండ్లపెంట, న్యూస్‌టుడే: మోనేబావా డెబ్బరికుంట ఆలయానికి ప్రాధాన్యం ఇచ్చి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. కటారుపల్లి క్రాస్ సమీపంలోని సర్వేనంబర్ 477లో ఉన్న నరసింహస్వామి ధ్వజస్తంభం, సమాధులను పరిశీలించారు. మండల అధికారులు, గ్రామ పెద్దలతో సమస్యలను తెలుసుకున్నారు. భూమికి సర్వే నిర్వహించి నివేదికను తయారు చేయాలని తహసీల్దార్ బాబూరావు, మండల సర్వేయర్ చంద్రుని సూచించారు. భూముల వివాదం కోసం అవసరమైతే దగ్గరలోని ప్రభుత్వ లేదా ప్రైవేటు భూమిని కొనుగోలు చేసి అందజేస్తామని హామీ ఇచ్చారు. సర్వే చేయడానికి వచ్చిన రెవెన్యూ అధికారులను, సిబ్బంది అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీసులు సర్దిచెప్పి ఇరువర్గాలను అక్కడి నుంచి పంపించేశారు. రెవెన్యూ అధికారులు సర్వేను నిలిపివేసి వెళ్లారు.

పరిశ్రమల స్థాపనకు అధికారులు కృషి చేయాలి

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

పుట్టపర్తి, న్యూస్‌టుడే: జిల్లా ఆర్థిక ప్రగతికి పరిశ్రమల స్థాపనకు అధికారులు సమన్వయంగా కృషి చేయాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ఆదేశించారు. శనివారం జిల్లా పారిశ్రామిక కమిటీ సమీక్ష సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. పరిశ్రమల స్థాపన సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా అనుమతులకు వచ్చిన దరఖాస్తులపై కలెక్టర్ సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. అన్ని పరిశ్రమలకు అనుమతులు వేగంగా మంజూరు చేయాలని సూచించారు. పెట్టుబడి, విద్యుత్, సేల్‌టాక్స్, స్టాంప్ డ్యూటీ, రాయితీల కింద 19 పరిశ్రమలకు గాను రూ.4.43 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పరిశ్రమల మేనేజర్ నాగరాజు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నాగకుమార్, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య పాల్గొన్నారు.

సాయుధ దళాల పతాక దినోత్సవం నిధికి విరివిగా విరాళాలు ఇవ్వాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ పిలుపునిచ్చారు. డిసెంబరు 7న సాయుధ దళాల పతాక దినోత్సవ సంక్షేమ నిధి సంబంధించిన కరపత్రాలు, స్టిక్కర్లను శనివారం కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప, జిల్లా పౌరసరఫరాల అధికారి పురుషోత్తం, సైనిక సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విరాళాలు ఇవ్వండి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన సైనిక కుటుంబాలకు సహాయార్థం

డ్రగ్స్‌ను నిర్మూలించి యువతను కాపాడుదాం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అందరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ సతీష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో ఎస్పీ ఆధ్వర్యంలో ఈగిల్ అండ్ ఎన్కార్డ్ సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలో గంజాయి, మత్తుపదార్థాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాలను నియంత్రించడానికి అనేక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతి పాఠశాలలో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. చెడు వ్యసనాలకు, స్నేహాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. 2025లో 12 కేసుల్లో 32 కిలోల గంజాయి సీజ్ చేసి, 52 మందిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. డ్రగ్స్ సమాచారం తెలిస్తే 1972 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేయాలన్నారు. సమావేశంలో జిల్లా అధికారులు ఇందిర, లక్ష్మీకాంతరెడ్డి, డీఈవో క్రిష్టప్ప, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, డీపీవో సమత తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి గోల్‌షాట్‌బాల్ పోటీలకు విద్యార్థులు

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: తమ పాఠశాల విద్యార్థులు సబ్ జూనియర్ గోల్‌షాట్‌బాల్ పోటీల్లో రాష్ట్రజట్టుకు ఎంపికైనట్లు కదిరి బ్రహ్మానంద్ విద్యాసంస్థల చైర్మన్ శివశంకర్ తెలిపారు. అనంతపురం జిల్లా సబ్ జూనియర్ విభాగంలో ప్రతిభ కనబరిచిన తరుణ్, పునీత్, రేవంత్, దేవేంద్ర డిసెంబరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. శనివారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నలుగురు విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరింతగా రాణించేలా తర్ఫీదు ఇస్తామని పాఠశాల ఇన్‌ఛార్జి మాధవరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు రామాంజులరెడ్డి తెలిపారు.

వైద్యకళాశాలల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: వైద్యకళాశాలల ప్రైవేటీకరణను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలంటూ కదిరి విద్యార్థి సంఘాలు ర్యాలీ, ధర్నాలు చేపట్టాయి. వైద్యకళాశాలలను పీపీపీ విధానంలో పూర్తి చేయాలని ప్రభుత్వ యోచనను వ్యతిరేకిస్తూ ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసనలు చేపట్టారు. ఆర్‌అండ్‌బీ బంగ్లా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేపట్టారు. కూటమిప్రభుత్వం నిర్ణయం వల్ల పేద విద్యార్థులు వైద్యవిద్యకు దూరమయ్యే అవకాశం ఉందని విద్యార్థి నాయకులు అరుణ్, ఉపేంద్ర ఆరోపించారు. అనంతరం ఇన్‌ఛార్జి తహసీల్దార్ రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: బాల్య వివాహాల నిర్మూలనపై స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చైల్డ్ రక్షణ కౌన్సెలర్ శివలత, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు నాగలక్ష్మి, మహిళ పోలీస్ ప్రభావతి అవగాహన కల్పించారు. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు, బాల్య వివాహాలు, బాలికలపై దాడులు జరుగుతున్నట్లు మీదృష్టికి వస్తే వెంటనే 1098కు సమాచారం అందించాలని సూచించారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

ఆర్యవైశ్య అవివాహితులకు సువర్ణావకాశం

నేడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, ఆర్యవైశ్య అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (30 నవంబరు. 2025 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

అటు ఆంధ్ర.. ఇటు ఒడిశా

ఈ చిత్రంలో కనిపిస్తున్న రహదారే మెళియాపుట్టి మండల పరిధిలో ఆంధ్ర-ఒడిశా రాష్ట్రాలకు సరిహద్దు. ఓ వైపు ఒడిశాకు చెందిన అమర గ్రామం.. మరోవైపు ఆంధ్ర పరిధిలోని రట్టిని గ్రామం ఉంటాయి. రాష్ట్రాలు వేరైనా.. ఉత్కళాంధ్ర సంస్కృతితో రెండు పల్లెల వాసులు కలిసిమెలిసి జీవిస్తుంటారు. ఇటు ఒడిశాలోని లబ్ధిదారులకు ఆ ప్రభుత్వం కేటాయించిన ఇల్లు.. అటు ఆంధ్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహాలనూ చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, మెళియాపుట్టి

మిద్దె తోట.. ఆరోగ్యబాట..!

ఆదివారం ప్రత్యేకం

– న్యూస్‌టుడే, పాతశ్రీకాకుళం, టెక్కలి

పచ్చదనం.. ఆహ్లాదకర వాతావరణం కోసం ఒకప్పుడు ఇంటిపై మొక్కలు పెంచేవారు. ఇప్పుడు ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తూ మిద్దె తోట సాగుపై దృష్టి సారిస్తున్నారు. జిల్లాలో ఈ సంస్కృతి శరవేగంగా విస్తరిస్తోంది. ఇంటి బాల్కనీలు, సందులు, మేడ మీద.. ఇలా ఎక్కడ వీలుంటే అక్కడ కూరగాయలు, పూలు పండిస్తున్నారు. కొందరు దీన్నే వ్యాపకంగా మార్చుకుంటున్నారు.

ఇంటి మేడ, బాల్కనీలపై విరివిరిగా పంటల సాగు

↑ శ్రీకాకుళం నగరంలోని నెహ్రూ రోడ్డులో న్యాయవాది తంగుడు సాయిరాం ఇంటి మేడపై కూరగాయల సాగు

జిల్లాలో వివరాలిలా..

★ **మిద్దె తోటల పెంపకందారులు:** సుమారు 2 వేల మందికిపైగా

★ **ఎక్కువగా పండిస్తున్నవి:** పాలకూర, మెంతి, చుక్క, తోట, బచ్చలి, పొన్నగంటి, గోంగూర, పుదీనా, కొత్తిమీర, కరివేపాకు, మునగ, వంకాయ, బెండ, టమాటా, గోరుచిక్కుడు, క్యాప్సికం, మిరప, బీర, ఆనప, కాకర

★ **సాగుదారుల్లో యువత:** 30 శాతం.

మగువల ఆసక్తితోనే..

చదువుకునే మహిళల సంఖ్య పెరుగుతోంది. ఇంట్లో ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యం కోసం చాలా మంది వనితలు ఇళ్ల వద్దే ఆకుకూరలు, పూలు పండిస్తున్నారు. మార్కెట్‌లో కూరగాయల ధరలు మండిపోతున్న తరుణంలో ఆర్థికంగా ఇంటి పెద్దకు ఆసరానందిస్తున్నారు.

అదే సంతృప్తినిస్తోంది..: మేం వారానికి మూడు నుంచి నాలుగు రోజులు మిద్దె మీద పండించిన కూరగాయలనే తింటుంటాం. బంధువులు, ఇరుగుపొరుగువారికీ పంచుతున్నాం. ఖర్చు తగ్గిన మాట వాస్తవమే అయినప్పటికీ ఎలాంటి ఎరువులు, పురుగు మందులు వాడకుండా ఆరోగ్యకరమైన ఆహారం పిల్లలకు పెడుతుండటం సంతృప్తినిస్తోంది. – వారణాసి శిరీష, మంగువారితోట, శ్రీకాకుళం నగరం

‘సీటీజీ’గా ఏర్పడ్డారు..

● బ్యాంకర్స్ కాలనీకి చెందిన పేర్ల అనురాధ ‘సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్(సీటీజీ) పేరుతో నాలుగున్నరేళ్ల కిందట ఓ వాట్సప్ గ్రూప్ ప్రారంభించారు.

● అందులో ప్రస్తుతం మిద్దె పంటలు పండిస్తున్నవారు 267 మంది సభ్యులుగా ఉన్నారు. ● వారంతా ఎప్పటికప్పుడు పంటల ఉత్పత్తుల చిత్రాలు, సాగులో సందేహాలు, సమస్యలు, ఇతరత్రా అభిప్రాయాలు పంచుకుంటున్నారు.

● హైదరాబాద్, కడియం తదితర ప్రాంతాల నుంచి మొక్కలు రప్పించుకుని అందరూ సరఫరా చేసుకుంటారు.

● మూడు, నాలుగు నెలలకోసారి అందరూ సమావేశమై విత్తనాలు, మొక్కల మొలకలు పంచుకుంటారు.

● అనురాధ సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారు. ఈమె ఇప్పటికే ప్రభుత్వం నుంచి ఏరువాక, రైతు నేస్తం అవార్డులు అందుకున్నారు.

పేర్ల అనురాధ

సిక్కోలుకే ప్రథమం

జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థకు రాష్ట్రంలోనే మొదటి స్థానం దక్కింది. చేపడుతున్న కార్యక్రమాలు, అందిస్తున్న సేవలకుగాను ఈ గుర్తింపు దక్కింది. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఆ సంస్థ అధికారి యు. సాయికుమార్ రాష్ట్ర ఛైర్మన్ శేషారావు చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం సిబ్బందిని అభినందించారు. – న్యూస్‌టుడే, పాతబస్టాండ్

POLYCAB LT/HT Power & Control Cables

Stockist:

SPARK ENTERPRISES

DABAGARDENS, VISAKHAPATNAM.

CELL: 9963223454, 9849022345

e-mail: spa_ark2004@yahoo.com

సంస్కృతి గ్లోబల్ స్కూల్

P.S బోనంగి, పరవాడ మండలం, విశాఖపట్నం

ఆయాలు & లేడీ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను

మా స్కూల్, హాస్టల్ నందు నైట్ షిఫ్ట్‌లో పని చేయుటకు ఆయాలు మరియు హాస్టల్ నందు లేడీ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. (ఉచిత భోజన సదుపాయం కలదు) ఆసక్తి గలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

ఫోన్: 9542511213

సాంకేతిక చిక్కులు.. అన్నదాతకు చుక్కలు..!

– న్యూస్‌టుడే, నరసన్నపేట

జిల్లాలో అన్నదాతల పరిస్థితి దయనీయంగా ఉంది. ఓ వైపు వాతావరణంలో మార్పులు.. మరోవైపు సాంకేతిక చిక్కులు కర్షకులను కలవర పెడుతున్నాయి. శనివారం ధాన్యం కొనుగోలు యాప్ మొరాయించింది. ట్రక్ షీట్లు జారీ కాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రైతు సేవా కేంద్రాల వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరీక్షించి నిరాశగా వెనుదిరిగారు.

యాప్ పనిచేయక స్తంభించిన ధాన్యం కొనుగోళ్లు

కళ్లాలు, పొలాల్లోని ధాన్యం బస్తాలను వాహనాల్లోకి ఎక్కించుకుని ఆర్ఎస్‌కేలకు వెళ్లిన రైతులకు చేదు అనుభవం ఎదురైంది. యాప్ పని చేయకపోవడంతో ట్రక్ షీట్లు జనరేట్ కావట్లేదని సిబ్బంది తెలపడంతో విస్మయం వ్యక్తం చేశారు. నరసన్నపేట మండలం కంబకాయ, కరగాం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఆందోళనకు దిగారు. ధాన్యం వాహనాల్లోకి లోడ్ చేశాక యాప్ పని చేయట్లేదంటే ఎలా అని సిబ్బందిని నిలదీశారు. ‘సాంకేతిక సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. పునరావృతం కాకుండా చూస్తాం’ అని పౌరసరఫరాల సంస్థ డీఎం టి.వేణుగోపాల్ తెలిపారు.

కరగాం ఆర్ఎస్‌కే వద్ద రైతుల నిరసన

జిల్లాలో వివరాలిలా (మెట్రిక్ టన్నుల్లో..)

- రైతు సేవా కేంద్రాలు: 229
- కొనుగోలు లక్ష్యం: 6.50లక్షలు
- షెడ్యూలు జారీ: 28,057
- కొనుగోలు చేసింది: 18,572
- ట్రక్‌షీట్లు ఇచ్చింది: 15,689
- గుర్తించిన జీపీఎస్ వాహనాలు: 4,570

ఇప్పుడేం చేయాలి..?

★ వాహనాల్లోని ధాన్యం అన్‌లోడ్ చేయాలన్నా ఆర్థిక భారం భరించాలి.

★ పంటను భద్రపరుచుకుందామంటే వాతావరణ పరిస్థితులు అనుకూలించడం లేదు. ★ కొన్ని చోట్ల జీపీఎస్ పనిచేయక.. వాహనాలు మిల్లుల వద్ద రిలీజ్ కాక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

★ ధాన్యం సేకరణలో మిల్లర్ల గుత్తాధిపత్యం కొనసాగుతోంది. అంతా ఏకమై అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారు.

50 బస్తాలు అమ్మేందుకూ తంటాలు..: రెండెకరాల్లో వరి సాగు చేశాను. 50 బస్తాలను అమ్మేందుకు రెండు రోజుల నుంచి తంటాలు పడుతున్నా. అధికారులు ధాన్యం తీసుకురమ్మని చెప్పినా ముందు వాహనం దొరకలేదు. తీరా బండిలో ధాన్యం లోడ్ చేసుకుని ఆర్ఎస్‌కేకు వస్తే యాప్ పనిచేయట్లేదన్నారు. మరోవైపు మేఘాలు భయపెడుతున్నాయి. ఏం చేయాలో అర్థం కావట్లేదు. - **వీరంశెట్టి అప్పన్న, రైతు, కంబకాయ**

క్వాంటమ్ శిక్షణతో అవకాశాలు మెరుగు

– న్యూస్‌టుడే, టెక్కలి

క్వాంటమ్ టెక్నాలజీపై విద్యార్థులు అవగాహన పెంచుకుంటే ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవచ్చని క్యుబిటెక్ స్మార్ట్ సొల్యూషన్స్ సీఈవో పృథ్వీ పిన్నాక సూచించారు. టెక్కలి సమీపంలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలను శనివారం సందర్శించిన ఆయన ‘న్యూస్‌టుడే’తో మాట్లాడారు.

★ ‘రాష్ట్ర ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందం ప్రకారం క్వాంటమ్ టెక్నాలజీపై 50 వేల మంది విద్యార్థులకు నాలుగు వారాల పాటు రూ.500కే ఫౌండేషన్ కోర్సులో శిక్షణ ఇస్తాం. రెండో దశలో 3 వేల మందికి ఉచితంగా తర్ఫీదు అందించనున్నాం.

★ ఏప్రిల్, మే నాటికి క్వాంటమ్ ల్యాబ్ ప్రారంభమవుతుంది. అప్పటికి విద్యార్థుల్ని సిద్ధం చేస్తాం. నాలుగు వారాల ప్రాథమిక శిక్షణలో అకడమిక్, ల్యాబ్ టూల్స్, ఇండస్ట్రీకి సంబంధించిన అంశాలపై అవగాహన కల్పిస్తూనే.. వృత్యంతర శిక్షణ అందిస్తాం.

ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న క్యుబిటెక్ సీఈవో పృథ్వీ పిన్నాక, ఐతమ్ ప్రతినిధులు

రానున్న మూడేళ్లు కీలకం..

ఐటీ రంగంలో వచ్చే మూడేళ్లు చాలా కీలకం కానున్నాయి. కోర్ బ్రాంచులకు అవకాశాలు పెరిగి.. ఎలక్ట్రానిక్స్, మెకానికల్ నిపుణులకు డిమాండు పెరుగుతుంది. ఈ సమయంలో క్వాంటమ్ శిక్షణ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు ఎంతో దోహదపడుతుంది. శిక్షణార్థులకు వైజర్, క్యుబిటెక్ స్మార్ట్ సొల్యూషన్స్ తరఫున ధ్రువపత్రం వస్తుంది’ అని పేర్కొన్నారు.

★ క్యుబిటెక్ సంస్థతో ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల(ఐతమ్) శనివారం ఎంవోయూ కుదుర్చుకుంది.

★ ఆ సంస్థ సీఈవో పృథ్వీ పిన్నాక, కళాశాల డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు.

★ జిల్లా విద్యార్థులు క్వాంటమ్ శిక్షణకు learn.qubitech.io వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి.

గంజాయి తీసుకో.. పలాసలో రైలెక్కు..!

■ ఒడిశాలోని ఉదయగిరి, పర్లాఖెముండి, రాయగడ, బరంపురం ప్రాంతాల నుంచి గంజాయి కొనుగోలు చేసి ద్విచక్ర వాహనాలు, బస్సులపై కాశీబుగ్గ చేరుకుంటున్నారు. అక్కడి నుంచి 300 మీటర్ల దూరంలోని పలాస స్టేషన్‌కు నడుచుకుంటూ వెళ్లి రైలెక్కేస్తున్నారు. అలా చెన్నై, బెంగళూరు, ముంబయి, హైదరాబాద్‌తో పాటు మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలకు తరలిస్తున్నారు.

■ పొరుగు రాష్ట్రాల్లోని ముఖ్య ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రతి రైలు పలాసలో ఆగడం, ఇక్కడ నిఘా తక్కువగా ఉంటుందనే భావనతో నిందితులు ఈ స్టేషన్‌నే అక్రమ రవాణాకు ఎంచుకుంటున్నారు.

■ పోలీసులకు అనుమానం రాకుండా అక్రమార్కులు ఎత్తుగడలు వేస్తున్నారు. భార్యాభర్తలుగా నటిస్తూ. . ఎక్కడి నుంచో పనికి వచ్చినట్లు కనిపిస్తూ.. సూట్‌కేసులు, సంచుల్లో సరకు తీసుకెళ్తున్నారు.

– ఈనాడు డిజిటల్, శ్రీకాకుళం

పలాస రైలు నిలయం గంజాయి అక్రమ రవాణాకు అడ్డాగా మారింది. ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుంచి రోడ్డు మార్గం ద్వారా అక్రమార్కులు వందల కిలోల సరకును ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. జిల్లాలో ఈ ఏడాది ఇప్పటి వరకు గంజాయి కేసుల్లో 232 మంది నిందితులు పట్టుబడితే.. వారిలో 60 మందికి పైగా పలాస డివిజన్ లోనే పోలీసులకు చిక్కడం గమనార్హం.

కర్ణాటకకు చెందిన మహ్మద్ పర్విజ్ ఒడిశాలో గంజాయి కొనుగోలు చేసి ప్రతి నెలా మైసూర్ తీసుకెళ్తుంటాడు. ఈ క్రమంలో గత నెల 7న బ్రహ్మపుర నుంచి బయలుదేరి కాశీబుగ్గలో దిగి రైల్వేస్టేషన్‌కు వెళ్తుండగా పోలీసులకు పట్టుబడ్డాడు. అతడ్ని అదుపులోకి తీసుకుని 3.10 కిలోల సరకును స్వాధీనం చేసుకున్నారు.

జిల్లాలో కేసులిలా..

సంవత్సరం	స్వాధీనం చేసుకున్న సరకు (కిలోల్లో..)	నిందితులు
2023-24	219	16
2024-25	986	139
2025 (అక్టోబరు)	1,320	232

కాశీబుగ్గ స్టేషన్ పరిధిలో వారానికి రెండేసి కేసులు

నిందితుల్లో ఎక్కువ మంది మధ్యవర్తులే ఉంటున్నారు. వారిలో చాలా మంది వయసు 20 ఏళ్ల నుంచి 40 ఏళ్లలోపే ఉంటోంది. ఒడిశాలో గంజాయిని కిలో రూ. 1,500 నుంచి రూ.2 వేలకు కొనుగోలు చేసి.. నాలుగు రెట్లు అధిక ధరకు అమ్ముకుంటున్నారు. ప్రాంతాన్ని బట్టి కిలో రూ.10 వేలకు కూడా విక్రయిస్తారు. తక్కువ శ్రమతో ఎక్కువ ఆదాయం వస్తుందనే ఆశతో ఇలా చేస్తున్నారని పోలీసులు చెబుతున్నారు.

తక్కువ శ్రమ.. ఎక్కువ ఆదాయం..

నిఘా పటిష్ఠం చేశాం..: గంజాయి వినియోగించినా.. అక్రమ రవాణా చేసినా కఠిన చర్యలుంటాయి. ఎవరినీ ఉపేక్షించేదిలేదు. నిందితుల ఆస్తుల్నీ జప్తు చేస్తున్నాం. పలాస రైల్వే స్టేషన్‌లో నిఘా పటిష్ఠం చేశాం. ఎక్కడైనా గంజాయి అక్రమ రవాణాను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. - **కె.వి.మహేశ్వరరెడ్డి, ఎస్పీ**

ఆన్‌లైన్‌లో ఆదిత్యుడి ఆలయ దర్శన టిక్కెట్లు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: ప్రత్యేక మార్గంలో అరసవల్లి సూర్యనారాయణ స్వామి దర్శనానికి ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే అవకాశం కల్పించినట్లు ఆలయ ఈవో కేఎన్‌వీడీవీ ప్రసాదరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి శనివారం వరకు రూ.100, ప్రత్యేక ఆర్జిత సేవా టిక్కెట్లతోపాటు గదులు బుక్ చేసుకునే సదుపాయం కల్పించామన్నారు. www.aptemples.ap.gov.in, https://www.aptemples.org వెబ్‌సైట్లలో బుక్ చేసుకోవచ్చన్నారు.

ధాన్యం దిగుబడులు బాగున్నాయా..?

ఖరీఫ్‌లో ధాన్యం దిగుబడులు ఎలా ఉన్నాయని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆరా తీశారు. రైతన్నా.. మీ కోసం కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్‌లతో కలిసి శనివారం ఆయన గారలో పర్యటించారు. స్థానిక రైతులు, వ్యవసాయాధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రబీలో ఎరువు కొరత లేకుండా చూడాలని రైతులు కోరగా చర్యలు తీసుకుంటామన్నారు. మోతాదుకు మించి యూరియా వినియోగించొద్దని కలెక్టర్ రైతులకు సూచించారు. – న్యూస్‌టుడే, గార

నాలుగు రోజులుగా నరకం..!

శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లిఫ్ట్ గత నాలుగు రోజులుగా పనిచేయడం లేదు. లోపంతో రెండో అంతస్తులో తలుపులు తెరుచుకుని ఆగిపోయాయి. సిబ్బంది ఇప్పటి వరకు మరమ్మతులు చేపట్టకపోవడంతో ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులు, వైద్యులు, సిబ్బందికి ప్రయాసలు తప్పడం లేదు. ఈ విషయమై ఆర్ఎంవో బాల సుభాషిణి మాట్లాడుతూ ‘మరమ్మతులకు అవసరమైన పరికరాల్లేకపోవడంతో ఆలస్యమవుతోంది. వీలైనంత త్వరగా లిఫ్ట్‌ను అందుబాటులోకి తీసుకొస్తాం’ అన్నారు. – న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

మళ్లీ ఆటంకం..!

– న్యూస్‌టుడే, పాతబస్టాండ్

కోడిరామ్మూర్తి క్రీడామైదానం పనులకు మళ్లీ గ్రహణం పట్టింది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికే అభివృద్ధి అటకెక్కింది. కూటమి అధికారంలోకి రాగానే పనులను పట్టాలెక్కించింది. అవాంతరాలు తొలగాయనుకునేలోపే కథ మళ్లీ మొదటికొచ్చింది. నిధుల్లేక ఆరు నెలలుగా పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది.

నిలిచిన కోడిరామ్మూర్తి క్రీడామైదానం పనులు

అసంపూర్తిగా మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్

జరిగింది ఇదీ..

■ కేఆర్ మైదానం ఆధునికీకరణకు రూ.15 కోట్లతో అప్పట్లో తెదేపా హయాంలో ప్రణాళిక రూపొందించారు.

■ ప్రహరీ, వాకింగ్ ట్రాక్, గ్యాలరీ, కోర్టులు, ఆటగాళ్ల వసతి గృహం అందుబాటులోకి తీసుకొచ్చేందుకు పనులు చేపట్టారు.

■ గుత్తేదారు రూ.7.53 కోట్ల విలువైన పనులు పూర్తి చేయగా.. శాప్ రూ.4.90 కోట్లు చెల్లించింది.

■ వైకాపా వచ్చాక అప్పటి వరకు చేపట్టిన నిర్మాణాలను పక్కనెట్టి రూ.12 కోట్లతో నూతన ప్రతిపాదనలు రూపొందించి బాధ్యతల ఆర్అండ్‌బీశాఖకు అప్పగించారు.

■ పాత గుత్తేదారు సంస్థకే పనుల ఇచ్చినా బకాయిలు చెల్లించకపోవడంతో ఐదేళ్ల పాటు పనులు జరగలేదు.

త్వరలోనే చెల్లింపులు..: కేఆర్ మైదానం పనులకు సంబంధించి పాత బిల్లులు దశలవారీగా చెల్లించేందుకు ప్రభుత్వం, శాప్ చర్యలు చేపట్టాయి. త్వరలోనే బకాయిలు విడుదలయ్యే అవకాశం ఉంది. మరోసారి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి.. పనులు పునఃప్రారంభిస్తాం. **- ఎ.మహేష్‌బాబు, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి**

నిధుల్లేక నీరసంగా..

కూటమి ప్రభుత్వం కొలువుదీరాక ఎమ్మెల్యే గొండు శంకర్ మైదానం పనులపై దృష్టి సారించారు. గుత్తేదారుతో మాట్లాడి పాత బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చి.. పనులు పునఃప్రారంభమయ్యేలా చేశారు. ఆ మేరకు నిర్మాణం చేపట్టిన గుత్తేదారు రూ. 2.89 కోట్ల మేర పనులు చేశారు. పాత, కొత్త బకాయిలు కలిసి సుమారు రూ. 5.52 కోట్లు రావాల్సి ఉండటంతో మళ్లీ ఆపేశారు.

◆ మైదానం అందుబాటులోకి రాకపోవడం, ఉన్నది ఆటలకు అనువుగా లేకపోవటంతో క్రీడాకారులకు ఇబ్బందులు తప్పట్లేదు. ఇటీవల రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌ను సైతం ఎచ్చెర్లలో నిర్వహించాల్సి వచ్చింది. మైదానంలో వాలీబాల్, కబడ్డీ సాధన వీలుపడట్లేదని క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

80085 97609

కండ గుండె బలం.. పెరగాలని..!

న్యూస్‌టుడే, జి.సిగడాం

బాలికలకు చదువుతో పాటు ఆత్మరక్షణ కూడా ముఖ్యం. ప్రస్తుతం జరుగుతున్న దాడులను అడ్డుకునేందుకు తెగువ, ధైర్యంతో పాటు సత్తా అవసరం. కూటమి ప్రభుత్వం ఆ దిశగా యోచించి విద్యార్థినులకు ఆత్మరక్షణ విద్య నేర్పించాలని నిర్ణయించింది. జిల్లాలో ప్రస్తుతం కొన్ని పాఠశాలల్లో శిక్షణ జరుగుతోంది.

- జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలల్లో రాణి లక్ష్మీబాయి ఆత్మరక్షణ ప్రశిక్షణ్ పథకంలో భాగంగా 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న బాలికలకు ఈ విద్యా సంవత్సరంలో రెండు నెలలు 20 తరగతులు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించారు.

శ్రీకాకుళం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికలకు శిక్షణ

బాలికలకు ఆత్మరక్షణ విద్య

- బాలికల్లో మనోధైర్యం పెంచడం, దేహదారుఢ్యానికి, మానసిక వికాసానికి, అవసరమైన వేళ తమను తాము రక్షించుకునేలా మార్చడమే ఆత్మరక్షణ కార్యక్రమం లక్ష్యం
- ప్రత్యేకంగా నియమించిన మార్షల్ ఆర్ట్స్ అకాడమీ శిక్షకులు ఆయా పాఠశాలల్లో శిక్షణ ఇస్తున్నారు.
- కరాటే, మార్షల్ ఆర్ట్స్, కిక్ బాక్సింగ్ నేర్పించనున్నారు. సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగుతోంది. ప్రధానోపాధ్యాయులు, పీఈటీ, పీడీలు పర్యవేక్షిస్తారు.
- 'ఆత్మరక్షణ విద్య ఎంతో దోహదపడుతుంది. ఎంపిక చేసిన పాఠశాలల్లో శిక్షణ జరుగుతుంది. విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలి.' అని సమగ్రశిక్షా ఏపీసీ పప్పల వేణుగోపాలరావు తెలిపారు.

జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలలు: 383 **ఎవరెవరికి:** 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ చదువుతున్న బాలికలు
శిక్షణ ఎన్ని నెలలు: రెండు నెలలు(20 తరగతులు) **శిక్షణలో అంశాలు:** కరాటే, మార్షల్ ఆర్ట్స్, కిక్ బాక్సింగ్

సాయం.. 150 చెరువులకు జీవం..!

పోలాకి, న్యూస్‌టుడే: ఆక్రమణలకు గురైన చెరువుల ఆధునికీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వైకాపా హయాంలో పూడికతీతలకు నిధులు కేటాయించకపోవడంతో చెరువులు అస్తవ్యస్తంగా మారాయి. మదుములు, చప్టాలు పాడై నీరు వృథా అయింది

- కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత 2025-26 సంవత్సరంలో చెరువులపై దృష్టి సారించింది. జిల్లాలో మైనర్ ఇరిగేషన్ శాఖ పరిధిలో 6400 చెరువులు ఉన్నాయి. గతేడాది రూ.2 కోట్లతో కొన్ని చెరువులు బాగు చేయగా.. ప్రస్తుతం ప్రభుత్వ ఆదేశాల మేరకు 150 ముఖ్యమైన చెరువుల ఆధునికీకరణకు ప్రతిపాదనలు పంపించారు.

- ప్రభుత్వానికి నిధుల ప్రతిపాదన
- విడుదలైతే పనులు

గంగివలస వద్ద ఆక్రమణల అనంతరం మిగిలిన చెరువు

- వంశధార, నాగావళి ప్రాజెక్టులు వచ్చిన తరువాత కాలువల ద్వారా చెరువులను నింపి పొలాలకు నీరు అందించేవారు. మంచి ఫలితాలు ఇచ్చినా.. తరువాత ఆక్రమణలు పెరిగి కష్టాలు మొదలయ్యాయి. ప్రతిపాదించిన నిధులు ఎన్ఆర్ఈజీఎస్ నుంచి వస్తే వాటిని తొలగించి చెరువులను సుందరీకరించనున్నారు. ఈ చెరువులపై 25 వేల ఎకరాలు ఆధారపడి ఉన్నాయి.

"ప్రభుత్వం అడిగిన వివరాలు పంపించాం. రూ.5 కోట్లు మంజూరు కాగానే పనులు చేయిస్తాం. పనులకు డిసెంబరు, జనవరి నెలలే అనుకూలం.' అని జలవనరుల శాఖ ఈఈ పి.సుధాకర్ తెలిపారు.

ఆడాలని ఉంది.. అవకాశం లేదు

శ్రీకాకుళం నగరంలోని గాంధీ పార్కు నిర్వహణ నగరపాలక సంస్థ అధికారులు విస్మరించడంతో పార్కులో పిల్లల ఆటవస్తువులు పూర్తిగా పాడై నిరుపయోగంగా మారాయి. ఈ పార్కుకు వచ్చే పిల్లలు ఆటలకు దూరమవుతున్నారు. నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్, ఈఈ కె.శ్రీనివాసులను వివరణ కోరగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.
–న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్. చిత్రంలో ఎస్పీ

గంజాయి కార్యకలాపాల ప్రాంతాల్లో సీసీ కెమెరాలు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లాలో గంజాయి వినియోగం, అక్రమ రవాణాను అరికట్టేందుకు 65 ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం జిల్లా నార్కొటిక్స్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 16 మండలాల్లోని గంజాయి కార్యకలాపాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న మొత్తం 65 స్పాట్‌లు గుర్తించామన్నారు. శ్రీకాకుళం నగరంలో పాత వంతెన వద్ద రివర్‌బెడ్, దమ్మలవీధి వాటర్ ట్యాంకు, ఏపీ హెచ్‌బీ పార్కు, వెనక భాగం, ఆర్టీసీ కాంప్లెక్స్ పాతభవనాలతోపాటు మరికొన్ని ప్రాంతాల్లో గంజాయి బ్యాచ్ స్థావరాలుగా చేసుకున్నాయి. ఇప్పటి వరకు మూడు చోట్ల మాత్రమే కెమెరాల ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. గంజాయి నివారణకు ప్రజలు సహకరించాలని 112కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. రెండు, మూడు రోజుల్లో మొత్తం పని పూర్తి చేయాలని కలెక్టర్ వెల్లడించారు. అంధకారంగా ఉన్న ప్రాంతాల్లో విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలని డీపీవోకు ఆదేశించారు. 38 ప్రభుత్వ, 67 ప్రైవేటు కళాశాలల్లో ఈగల్ టీమ్‌లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం రహదారి భద్రతపై సమీక్షించారు. సమావేశంలో జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గోవిందా..హరి గోవిందా

మార్గశిర మాసం సందర్భంగా నగరంలో పలు ప్రాంతాల్లో వెంకటేశ్వరస్వామి దేవాలయాల్లో శనివారం వెంకటేశ్వరస్వామికి సుప్రభాత సేవ, విశేష అర్చన, ఆరాధన పూజలు నిర్వహించారు. భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.
– న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించండి

ఎస్ఆర్ పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో కె.అనిత

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లాలోని గ్రామ, వార్డు సచివాలయ ఆరోగ్య కార్యకర్తల ఉద్యోగోన్నతుల జాబితాలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించలేదని నందిగాం మండలానికి చెందిన పలువురు ఏఎన్ఎం గ్రేడ్ 2 కేటగిరీ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి దృష్టికి సమస్య తీసుకెళ్లగా పరిశీలిస్తామని చెప్పడంతో వారంతా వెనుదిరిగారు. సీనియారిటీ ప్రకారం ఉండాల్సిన జాబితా కనిపించకపోవడంపై గ్రేడ్ 3 ఆరోగ్య కార్యకర్తలు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. డీఎంహెచ్‌వో అధికారులు ముందుగానే సిద్ధం చేసిన 154 మంది అభ్యర్థుల ఎస్ఆర్‌లు, సంబంధిత ధ్రువపత్రాల పరిశీలన వేగవంతం చేశారు. దీనిపై డీఎంహెచ్‌వో మాట్లాడుతూ రోస్టర్, విద్యార్హతలు, విభిన్నప్రతిభావంతులు, ఒంటరి మహిళ అభ్యర్థులకు ముందస్తు అవకాశం ఇవ్వనున్నామని తదుపరి జనరల్ సీనియారిటీని పరిశీలించి జూమ్‌లో కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: జడ్పీ స్థాయీ సంఘాల సమావేశాల్లో సభ్యులు తెలిపిన సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని జడ్పీ అధ్యక్షురాలు పిరియా విజయ ఆదేశించారు. శనివారం జడ్పీ సమావేశ మందిరంలో స్థాయీ సంఘాల సమావేశాలు నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులపై మాట్లాడారు. ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ పనులు వచ్చే నెల నుంచి ప్రారంభించేలా చూడాలని డ్వామా పీడీ సుధాకర్‌ను ఆదేశించారు. కోరం లేక 3, 5, 6వ స్థాయీ సంఘాల సమావేశాలను జడ్పీ సీఈవో సత్యనారాయణ వాయిదా వేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ అధ్యక్షురాలు పి.విజయ

క్రికెట్ మైదానం ఏర్పాటుకు స్థల పరిశీలన

పాతబస్టాండ్, గార, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగర పరిధి పాత్రునివలస పరిధిలో క్రికెట్ మైదానం కోసం శనివారం స్థల పరిశీలన జరిగింది. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా క్రీడల అధికారి ఎ.మహేష్‌బాబుతో కలిసి పరిశీలించారు. గతంలో ఈ ప్రాంతంలో 32 ఎకరాల స్థలం క్రీడా మైదానానికి కేటాయించారు. 10 ఎకరాల స్థలం క్రికెట్ మైదానానికి అవసరముంటుందని ప్రాథమికంగా గుర్తించారు. ❖ గార మండలం వమరవెల్లి డైట్‌లో రూ. 6.06 కోట్ల సమగ్ర శిక్షా నిధులతో ఆడిటోరియం, అదనపు భవనాల నిర్మాణ పనులు, శంకుస్థాపన, భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. శిక్షణ కేంద్రం ఆవరణలో అంతర్గత రహదారులు, చుట్టూ రక్షణ గోడ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు.

స్థలం వద్ద చర్చిస్తున్న కేంద్రమంత్రి, ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్

కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ మంచి అవకాశం

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో పెండింగ్ కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కటి అవకాశమని ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి అన్నారు. అన్ని పోలీసుస్టేషన్ల పరిధిలో కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో వారాంతపు నేర సమీక్ష నిర్వహించారు. డిసెంబరు 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు, క్రిమినల్, ట్రాఫిక్ కాంపౌండ్, రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన కేసులు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ కె.వి.రమణ, డీఎస్పీలు సి.హెచ్. వివేకానంద, డి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలోపేతానికి కార్యాచరణ

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తామని ఏఐసీసీ సంయుక్త కార్యదర్శి, రాష్ట్ర ఇన్‌ఛార్జి డా.పాలక్‌వర్మ తెలిపారు. సంఘటన్ సృజన్ అభియాన్‌లో భాగంగా శనివారం జిల్లాకు వచ్చిన ఆమె కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు లక్ష్యాలను వివరించారు. ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. 24వ తేదీ నుంచి జరుగుతున్న ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీకి సారథ్యం చేపట్టబోయే వారిని గుర్తించనున్నట్లు తెలిపారు. గతంలో నేతలు సూచించిన వారికే పదవులు దక్కేవని ఈ మారు మండలస్థాయి నుంచి అభిప్రాయాలను సేకరించి, అనంతరం నిర్ణయించనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం 23 దరఖాస్తులు అందాయని జాతీయ కమిటీ తుది పరిశీలన చేసి నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు. ఏఐసీసీ కార్యదర్శి పార్టీ పంజాబ్ ఇన్‌ఛార్జి సూరజ్‌సింగ్ ఠాకూర్, మాజీ మంత్రి కిల్లి కృపారాణి, పీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఐసీసీ సంయుక్త కార్యదర్శి, స్టేట్ ఇన్‌ఛార్జి పాలక్‌వర్మ

కూర్మనాథుని సేవలో హైకోర్టు న్యాయమూర్తి

గార (శ్రీకూర్మం), న్యూస్‌టుడే: గార మండలం శ్రీకూర్మంలోని కూర్మనాథ క్షేత్రాన్ని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తర్లాడ రాజశేఖర రావు శనివారం సందర్శించారు. ఆలయ అర్చకులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

జాతీయస్థాయి క్రీడా పోటీలకు మేనేజర్లుగా నలుగురి ఎంపిక

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: 69వ జాతీయ పాఠశాలల క్రీడా పోటీలకు జిల్లా నుంచి నలుగురు వ్యాయామ ఉపాధ్యాయులను కోచ్, మేనేజర్లుగా నియమించారు. మధ్యప్రదేశ్ ఇండోర్‌లో డిసెంబర్ 1 నుంచి 4 తేదీ వరకు జరగనున్న అండర్-14 బాలబాలికల అథ్లెటిక్స్ జట్లకు బాడాన నారాయణరావు(టెక్కలి), నడిమింటి నాగరాజు(సంతబొమ్మాళి), పీరికట్ల సునీత (పలాస), సయ్యద్ సాజన్ (ఇచ్ఛాపురం) వీరిలో ఉన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవిబాబు, ఎస్‌జీఎఫ్ నిర్వహక కార్యదర్శి బి.వి.రమణ, గ్రిగ్స్ కార్యదర్శి టి.శ్రీనివాసరావు, వ్యాయామోపాధ్యాయులు వీరికి అభినందనలు తెలిపారు.

పోలీసుల కళ్లుగప్పి.. దొంగ పరారీ..!

నరసన్నపేట, శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: పోలీసుల కళ్లుగప్పి నరసన్నపేట పోలీసు స్టేషన్ నుంచి చోరీ కేసు నిందితుడు గురుగుబిల్లి అప్పలనాయుడు పరారైన ఘటన తీవ్ర చర్చనీయాంశమైంది. విచారణ కోసం ఉంచగా తెలివిగా అక్కడ నుంచి తప్పించుకున్నాడు. సారవకోట మండలం బుడితి గ్రామానికి చెందిన అప్పలనాయుడు ఉపాధి నిమిత్తం ప్రకాశం జిల్లాకు వలస వెళ్లిపోయాడు. అక్కడ నుంచి రాష్ట్రవ్యాప్తంగా తిరుగుతూ చోరీలకు పాల్పడేవాడు. ఈ నెల 20న స్థానిక వంశధార క్వార్టర్స్‌కు సమీపంలోని ఓం సాయీశ్వరా ఎంటర్ ప్రైజెస్‌లో మధ్యాహ్నం క్యాష్ కౌంటర్‌లో డబ్బులు దొంగలిస్తుండగా దుకాణం యజమాని రావాడ ప్రసాద్ చూసి వెంబడించి పట్టుకున్నారు. నిలదీయగా నాలుగు పర్యాయాలు ఇలా దుకాణంలో డబ్బులు దొంగిలించినట్లు అంగీకరించాడు. అనంతరం పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేయకుండా తాత్సారం చేశారు. స్టేషన్‌లో ఉంటున్న దొంగ మూడు రోజుల కిందట బయటకొచ్చి పోలీసులకు చెందిన ద్విచక్రవాహనంపైనే ఉడాయించాడు. దీనిపై సీఐ ఎం. శ్రీనివాసరావు వివరణ కోరగా అలాంటిదేమీ జరగ లేదని చెప్పారు. టెక్కలి డీఎస్పీ లక్ష్మణరావు వద్ద ప్రస్తావించగా ఉన్నతాధికారులు లిఖితపూర్వకంగా నివేదిస్తాం. స్టేషన్‌లో బెయిల్ ఇచ్చేందుకు సిద్ధం చేస్తున్న సమయంలో ఘటన చోటు చేసుకుందన్నారు. నిందితుడిపై జిల్లాలో 5 కేసులు ఉన్నట్లు సమాచారం. పోలీసులు నిర్లక్ష్య వైఖరిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	150	255	275

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
ప్రభుత్వ షెడ్యూలు బ్యాంకు
హెడ్ ఆఫీసు: గుంటూరు, ప్రాంతీయ కార్యాలయం: శ్రీకాకుళం

అద్దె / లీజు కొరకు బ్రాంచ్ ప్రాంగణం కావలెను

శ్రీకాకుళం జిల్లాలో (1) కవిటి (2) కలివరం ఏరియాలలో మరియు పరిసర ప్రాంతాల్లో 1200 చ॥అ॥లు నుండి 1400 చ॥అ॥లు విస్తీర్ణం కలిగి, నీరు మరియు పార్కింగ్ సౌకర్యం ఉండి స్ట్రాంగ్ రూమ్ సౌకర్యం కల్పించేలా బిల్డింగ్ అద్దెకు / లీజుకు కావలెను. గ్రౌండ్‌ఫ్లోర్ ప్రాధాన్యం, నిర్మాణంలో ఉన్నవి కూడా పరిశీలించబడును. ఆసక్తిగల పార్టీలు సంబంధిత అన్ని డాక్యుమెంట్స్‌తో ప్రాంతీయ కార్యాలయం / బ్రాంచ్‌లను తేదీ 19-12-2025లోగా సంప్రదించగలరు. ఏ ఒక్క కారణం చూపకుండా తమ బిడ్లను తిరస్కరించుటకు బ్యాంకుకు సర్వహక్కులు కలవు.

సంప్రదించండి:
1) బ్రాంచ్ మేనేజర్, APG బ్యాంక్, కవిటిశాఖ, ఫోన్: 8333989037.
2) బ్రాంచ్ మేనేజర్, APG బ్యాంక్, కలివరంశాఖ ఫోన్: 9490157024.

సం/- రీజనల్ మేనేజర్
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
శ్రీకాకుళం రీజియన్

జిల్లా ప్రధాన న్యాయమూర్తికి వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: నిత్యం కేసుల ఒత్తిడితో సతమతమయ్యే న్యాయసేవల సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. శనివారం జిల్లా న్యాయస్థానాల సముదాయంలో మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. దినచర్యలో నడక, యోగా వంటివి అలవాటు చేసుకోవాలన్నారు. జిల్లా 4,7,3 అదనపు న్యాయమూర్తులు ఎస్.ఎం.ఫణికుమార్, వివేక్ ఆనంద్ శ్రీనివాస్, తిరుమలరావు, శాంతిశ్రీ, ప్రిన్సిపల్ సబ్ జడ్జి ఎం.శ్రీధర్, డీఎల్ఎస్ఏ కార్యదర్శి కె.హరిబాబు, ప్రిన్సిపల్ జూ.సివిల్ జడ్జి అనురాగ్, ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ జుమృతా బేగం కమాలుద్దీన్, స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులు గేదెల వాసుదేవరావు, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తంగి శివ ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి పిట్టా దామోదరరావు, ఉపాధ్యక్షుడు ఇప్పిలి సీతరాజు, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులంతా పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd. 2019 Model. ✆ 94401 72901.

2022 September Model 02 Nos. Scorpios, 02 Nos. Tata Electric Cars & 10 Nos. Bolero Neos for Sale. M: 9293107575, 7386109141.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా Pioneer's కాఫీ లేని ఖర్జూర గింజల కాఫీ, ఇన్‌స్టెంట్ ఎనర్జీ ఖర్జూర పౌడర్ ప్రొడక్ట్స్ లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారీగా అన్ని జిల్లాలలోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 9121657059, 9347727294

BUSINESS OFFER

స్త్రీ/పు చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్స్‌డ్ ప్రాఫిట్ పొందండి! ✆ 7013203996/ 7013544075.

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ తో లోన్స్ ... ✆ 7331161999/ 9851595951

FOOD

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు NH16 రోడ్డును ఆనుకొని ఉన్న క్షత్రియ రెస్టారెంట్, లాడ్జి అమ్మమునకు కలదు. ✆ 9603632275, 7989365568.

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

PEOPLE CARE

BABY CARE CENTER

శ్రీకాకుళం పట్టణంలో చిన్న పిల్లలను డే టైంలో చూసుకొనుటకు కేర్‌టేకర్/ ఆయా కావలసినవారు సంప్రదించండి. C: 7799492167.

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్స్ సేవలు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు 9399955545.

FLAT FOR SALE

Tallavalasa Near Tirumala School Close to Highway 950 Sft South Facing New Flats for sale. ✆ 7569397533.

FLATS FOR SALE

శ్రీ వెంకటరమణ రెసిడెన్సీ
శ్రీకాకుళం పట్టణానికి చేరువలో అంపోలు రోడ్, కేశవరెడ్డి స్కూల్ ప్రక్కన
SUDA & RERA Approved 2 BHK Flats కేవలం 23 లక్షలు మాత్రమే
94910 81968 83285 19984
MVR BUILDERS, SRIKAKULAM

HOUSE FOR SALE

100 చదరపు గజాల ఇల్లు (15x60 కొలతలు) నరసన్నపేట, శ్రీరామ్‌నగర్ 3వ వీధినందు ఫైనాన్ను దగ్గరలో ఇల్లు అమ్మకమునకు కలదు. ✆ 9393006614.

Independent House (E/F) for Sale 273 Sq.yds. DCCBE Colony, Konnaveedhi, Backside of Madhav Motors, Srikakulam. ✆ 9849490707.

శ్రీకాకుళం టౌన్ అరసవిల్లి దగ్గర ఆదిత్యనగర్ కాలనీ గజలక్ష్మి టవర్స్ 1500 Sft 2వ ఫ్లోర్ కారుపార్కింగ్‌తో 100% వాస్తు ఫ్లాట్ అమ్మబడును. ✆ 9959966969, 8985484911.

LAND FOR SALE

భైరిసింగుపురం NH-5 రోడ్డుకి ఆనుకొని ఉన్న గొట్టాల ఫ్యాక్టరీ నుండి అర కిలోమీటర్ దూరంలో భైరినాగులపేటకి వెళ్లే త్రోవలో 20 అడుగుల సిమెంట్ రోడ్డుకి ఆనుకొని గెడ్డకు అనుకొని ఒక ఎకరా భూమి అమ్మకం కలదు. ✆ 9704514707.

PLOT FOR SALE

PLOT FOR SALE
భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర్లో మరియు తర్లువాడ గూగుల్ డేటా సెంటర్ దగ్గర ప్లాట్లు అమ్మకంనకు కలవు.
Cell: 98668 20859

శ్రీకాకుళం తోటపాలెం మనోహర్‌నగర్ ప్రక్కన టీచర్స్ కాలనీలో 5-1/2 సెంట్ల స్థలం అమ్మకమునకు కలదు. డైరెక్ట్ పార్టీస్ సంప్రదించగలరు. ✆ 9100302263

భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు దగ్గరలో VMRDA ప్లాట్స్ అమ్మకానికి కలవు. Bank Loan Available. ఫోన్: 9348738659.

విశాఖలో భోగాపురం ఎయిర్‌పోర్టు& ఆనందపురం Google చుట్టుప్రక్కల ఇళ్ళ స్థలాలు బ్యాంక్‌లోన్‌తో కలవు. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600, 9246678028.

ఇంటి స్థలం అమ్మకం శ్రీకాకుళం పట్టణం పీఎన్ కాలనీ సమీపం దుప్పలవలసలోని ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ ఎదురుగా (266.2 చ.గ) ఇంటి స్థలం అమ్మకం. ఫోన్: 9849147350

పూసపాటిరేగ హైవే 0.5 km దూరంలో VUDA LP- 10 ప్లాట్స్ 200గ. , 240గ. 267గ . అమ్మకానికి కలవు. గజం రేట్ 10,000 ఫైనల్. ✆ 7396818349, 9963064220

ఆమదాలవలస, ఫ్లైఓవర్ బ్రిడ్జి బస్‌స్టాప్ ఎదురు, కార్నర్ రోడ్‌లో షాపు / ఇల్లుకై 42x12.5 పిల్లర్స్‌తో నిర్మించిన పునాదుల అమ్మకం. ✆ 7989280721.

COMMERCIAL PLOT FOR SALE BHOGAPURAM
NATIONAL HIGHWAY FACING
Commercial property for sale 1245 Sq.yds, East : National highway, North: 60ft Road,
✆ 9246669578

COMMERCIAL SPACE FOR SALE

Bheemili Seaview (N) 1700 SFt. with Luxury Interiors & Running Business Monthly 1-2, 1-4L Profit @ 1.2 Cr. ✆ 7093354756.

TO LET

పాలకొండలో వీరఘట్టం రోడ్, చెక్‌పోస్ట్ సెంటర్ నందు గల షాపు, ఇల్లు అద్దెకు ఇవ్వబడును. ✆ 9912503339.

JOBS

Wanted Data Entry Operators in English & Telugu Experience MS-Word & MS-Excel & Pagemaker. Ph.: 9963034029.

బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్, బ్రాంచి మేనేజర్స్, కలెక్షన్ మేనేజర్స్, టీమ్‌లీడర్స్, టెలికాలర్స్ M/F వ॥ 25 సం॥లోపు. Qlf.: 10th to డిగ్రీ జీ॥ 15K to 45K. 9133309074

వైజాగ్, VZM, SKLM జిల్లాల్లో ఔట్‌సోర్సింగ్ & కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేయుటకు MRI, X-Ray, CT, ల్యాబ్‌టెక్నీషియన్స్, స్టాఫ్‌నర్స్, ANM, GNM 2 to 4 Yrs (Exp.) సూపర్‌వైజర్స్, కమర్షియల్ & క్లర్క్స్, Jr. & రికార్డ్ అసిస్టెంట్స్, DFO's, PO's, అటెండర్స్, GTF, ట్రైనీ Engg. 10th, ఇంటర్, ITI, ఆల్‌డిప్లొమా & బిటెక్, ఎనీడిగ్రీ, MBA, MCA జీ:19to50K Age:18 to 42 ఇంటర్వ్యూ: 1,2,3 10to4PM ✆ 7036613444.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయుటకి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

Wanted Civil Engineers having exp. in Water supply/ treatment and land survey be able to work on Auto Cad ✆ 8919167199.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. 95025 01122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 96769 01122.

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs.20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

టెక్కలి, నందిగాం, పాలకొండ, బూర్జ, వీరఘట్టం, ఇచ్ఛాపురం, వజ్రపుకొత్తూరు, సారవకోట, జలుమూరు మండలాలలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కంప్యూటర్ నాలెడ్జ్‌తో కావలెను. సంప్ర॥ R.K.సోలార్ టెక్ సొల్యూషన్స్, శ్రీకాకుళం ✆ 8985834777, 8919884223.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషెంట్స్‌ను పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ:18k ✆ 96402 58899, 96404 68899

శ్రీకాకుళం ఆఫీసు నందు మరియు వర్క్ ఫ్రమ్ హోమ్ చేయుటకు టెలికాలర్స్, ఆఫీస్ ఇన్‌ఛార్జ్ M/F కావలెను. 10K శాలరీ Cont: 7670877376.

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజిలో అడ్మిషన్స్ కొరకు PRO's (Male/Female) కావలెను. సంప్ర: ✆: 8465005959.

అనకాపల్లిలో పనిచేయుటకు డ్రైవర్ & ఇంట్లో ఉండి ఇంటిపని, వంటపని చేయుటకు పనిమనిషి కావలెను. ఫ్యామిలీకి ప్రాధాన్యత. వసతి కలదు. ✆ 9885070353.

ప్రముఖ ఫార్మా కంపెనీలో పనిచేయుటకు 3 సం॥లు ఫార్మా అనుభవం గల ఫిట్టర్స్, యుటిలిటీ ఆపరేటర్స్ కావలెను. సంప్రదించండి. ✆ 8143119966.

RDMS ప్రమోటర్స్‌లో సొంత మండలంలో ఉంటూ పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం + ఇన్సెంటివ్స్ కలవు. ✆ 9492266133.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మండలంలో పనిచేయుటకు ఫ్రిడ్జ్, వాషింగ్ మెషిన్, టీవీ & ఇతర హోమ్ అప్లయెన్సెస్ ప్రొడక్ట్ లో సేల్స్ & సర్వీస్ అనుభవం గలవారు కావలెను. కనీసం 10 సం అనుభవము గలవారు మాత్రమే apply చేయండి. Garuda Mart India Pvt Ltd ✆ 9364099698, 9353400245.

రామకృష్ణ బిల్డర్స్, Hyd, Vja న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల స్టాఫ్ కావలెను. భోజనం వసతి, మంచి జీతం. ✆ 94918 21122, 94916 51122.

FACULTY/ TEACHERS

Wanted Lecturers to teach B.com, M.Com Students on part-time basis: 9640054074. Experience compulsory.

Wanted Higher English Primary Hindi & Maths Faculties & Telecaller (F) Office Boy (M) Contact : 7382599568.

DRIVERS

కాంపౌర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ॥ 25K/- కంపెనీలో హెల్పర్స్ జీ॥ 15K/- కా॥ RK ఎంటర్‌ప్రైజెస్. 9666500009/ 9666300009

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315/- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

(c) eenadu

పలాస
• పలాస • ఇచ్ఛాపురం

విద్యార్థులు లేక మూతబడి

కవిటి మండలం కొరికానపుట్టుగలో గతంలో ఎస్ఎస్ఏ నిధులతో నిర్మించిన పాఠశాల భవనం వృథాగా ఉంది. అక్కడ విద్యార్థుల సంఖ్య తగ్గడంతో బడిని మూసేశారు. దీంతో భవనం చుట్టూ కంపచెట్లు పెరిగి అధ్వానంగా మారింది. అధికారులు స్పందించి ప్రభుత్వ అవసరాలకు దానిని వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై ఎంఈవో ధనంజయను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

పలాస: పెంటిభద్ర విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో నిర్వహణ పనుల నిమిత్తం ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ జి.యజ్ఞేశ్వరరావు తెలిపారు. ఉపకేంద్రం పరిధిలోని వినియోగదారులు సహకరించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 8008574279 9063144707

సమస్య : ఇచ్ఛాపురం పట్టణంలోని సైత్కాన్ చెరువుగట్టు రోడ్డు అధ్వానంగా ఉంది. - **కె.రవికుమార్, ఇచ్ఛాపురం**

సమాధానం : పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలు తయారు చేసి చర్యలు తీసుకుంటాం. - **ఎన్.రమేష్, కమిషనర్,** – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

? కంచిలి మండలం చిన్నశ్రీరాంపురం వినాయకుడి ఆలయం సమీపంలో వీధి దీపం నిత్యం వెలుగుతోంది. విద్యుత్తు వృథా అవుతోంది. చర్యలు తీసుకోండి. - **సూర్యం, చిన్న శ్రీరాంపురం**

● పరిశీలించి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - **పవన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి** – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

ప్రతిభ చాటారు.. ప్రశంసలు పొందారు

కాశీబుగ్గ మేధ ఉన్నత పాఠశాలలో శనివారం 'ఈనాడు ఈటీవీ' ఆధ్వర్యంలో 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. ఇందులో ఎం.వరుణ్ (8వ తరగతి), టి.తేజశ్రీ (10వ తరగతి), హర్షిత పాణిగ్రహి (10వ తరగతి) వరుస మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ ఐ.సోమేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు బి.సుధాకర్, ఉపాధ్యాయులు ఆర్.కాళమ్మ, టి.బీమారావు, ఈశ్వరరావు, ఎం.దిలీప్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. – న్యూస్‌టుడే, పలాస

శుద్ధ జలం ఉత్తిమాటే!

• అంగన్‌వాడీ కేంద్రాల్లో మూలకు చేరిన యంత్రాలు

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలు, బాలింతలు, గర్భిణులకు పోషకాహారంతో పాటు, తాగునీరు అందించేందుకు నాలుగేళ్ల కిందట పలు అంగన్‌వాడీ కేంద్రాలకు శుద్ధజల యంత్రాలు అందించారు. కొన్ని కేంద్రాల్లో తాగునీటి సరఫరా లేకపోవడం, మిగతా చోట్ల యంత్రాలు వాడకపోవడంతో అవి దిష్టి బొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. రూ.కోట్లు వెచ్చించి ఏర్పాటు చేసిన ప్లాంట్లు నిరుపయోగంగా మారాయి. దీంతో చిన్నారులు, గర్భిణులు, బాలింతలు సురక్షిత తాగునీటికి దూరం అవుతున్నారు.

★ చిన్నారులకు శుద్ధ జలం అందించకపోతే కాలానుగుణ వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. కొంత మంది ఇంటి నుంచి నీళ్ల సీసాలు తెచ్చుకుంటున్నా మరికొందరు దగ్గర లోని కుళాయి నీరు తాగేస్తున్నారు. దీంతో పలువురు చిన్నారులు జలుబు, దగ్గు, జ్వరం నీళ్ల విరేచనాలతో ఇబ్బంది పడుతున్నట్లు తల్లిదండ్రులు వాపోతున్నారు.

కవిటి మండలంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిరుపయోగంగా శుద్ధజల యంత్రం

★ వైకాపా హయాంలో నియోజకవర్గంలోని సొంత భవనాలు ఉన్న 54 అంగన్‌వాడీ కేంద్రాలకు నీటి శుద్ధి యంత్రాలు సమకూర్చారు. ఒక్కొక్కటి 10 లీటర్ల సామర్థ్యంతో ఉన్నా నీటి ద్వారా శుద్ధి అయ్యే నీరు కేవలం 3 లీటర్లు మాత్రమే. అవి మరమ్మతులకు గురైనా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు సిబ్బంది వాపోతున్నారు.

ఇచ్ఛాపురం నియోజకవర్గ వివరాలు

మండలం	కేంద్రాలు	సరఫరా చేసినవి	పని చేయనివి
కవిటి	106	21	15
ఇచ్ఛాపురం రూరల్	84	09	07
ఇచ్ఛాపురం టౌన్	70	-	-
కంచిలి	122	14	10
సోంపేట	106	10	06

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం..

అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసిన శుద్ధజల యంత్రాలు సక్రమంగా పని చేయడం లేదన్న విషయాన్ని సంబంధిత అధికారులకు దృష్టికి తీసుకెళ్లాం. చిన్నారులు, బాలింతలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం.

– ఎం.రాజేశ్వరి సీడీపీవో, ఇచ్ఛాపురం ప్రాజెక్టు

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌతు శిరీష

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం చేసుకుని తిరిగొస్తూ తమిళనాడులోని రామేశ్వరం సమీపంలో ఈ నెల 25న జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన పలాస మండలానికి చెందిన వ్యక్తుల మృతదేహాలు శనివారం స్వగ్రామాలకు చేరుకున్నాయి. వీరరామచంద్రాపురానికి చెందిన పి.సాయి, పెదంచలకు చెందిన ఐ.నవీన్ మృతదేహాలకు కుటుంబ సభ్యులు అంత్యక్రియలు పూర్తి చేశారు. ఎమ్మెల్యే గౌతు శిరీష మృతులు, క్షతగాత్రుల కుటుంబాలను పరామర్శించారు. ఓదార్చి, ధైర్యం చెప్పారు. గాయపడిన జి.రాజు, పి.తారకేశ్వరరావు, పి.గణపతి, టి.గణేష్ మదురైలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

అదుపు తప్పితే ప్రమాదమే..

ఇచ్ఛాపురం మండలం ఎం.తోటూరు సమీప చిదంబరేశ్వర ఆలయం మలుపు ప్రమాదకరంగా తయారైంది. అక్కడ రోడ్డు మరమ్మతులకు గురికావడంతో ప్రమాదాల బారిన పడుతున్నామని వాహనదారులు పేర్కొంటున్నారు. ఈ మార్గంలోనే విద్యార్థులు సైకిళ్లపై రాకపోకలు సాగిస్తుంటారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్అండ్‌బీ శాఖ జేఈ విక్రమ్‌కు వివరణ కోరగా పరిశీలించి సమస్య పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

చెట్ల నీడే రక్షణ..

వజ్రపుకొత్తూరు మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థుల సైకిళ్లు పెట్టుకునేందుకు ఎలాంటి రక్షణ షెడ్డులు లేవు. ఆరుబయట చెట్ల కింద వాటిని పార్కింగ్ చేస్తుండటంతో ఎండకు ఎండుతూ, వర్షానికి తడుస్తూ తొందరగా పాడవుతున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి షెడ్డులు నిర్మించాలని కోరుతున్నారు. ఈ విషయమై ఎంఈవో-2 వెంకటరమణను వివరణ కోరగా పాఠశాలల్లో సైకిల్ షెడ్డుల ఏర్పాటుకు కృషిచేస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

తుప్పు పడుతున్నాయి

మందస మండలం కుంటికోట సమీపంలోని వైటీసీ భవన సముదాయం ముందు ఉన్న బహిరంగ సమావేశ మందిరం ఇది. పైకప్పు తిత్లీ తుపాను సమయంలో గాలులకు ఎగిరిపోయింది. అప్పటి నుంచి ఎవరూ పట్టించుకోకపోవడంతో వర్షాలు, మంచుకు ఇనుప అమరికలు తుప్పు పట్టి పాడవుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రతిపాదన ఉందని, నిధులు వచ్చాక కొత్తగా పైకప్పు వేస్తామని ఐటీడీఏ డీఈ కృష్ణకుమార్ తెలిపారు. – న్యూస్‌టుడే, హరిపురం (మందస)

కీలక దారి.. అధ్వానంగా మారి

ఇచ్ఛాపురం పురపాలకసంఘం 18, 19, 20 వార్డుల ప్రజలు రాకపోకలు సాగించే రహదారి దుస్థితి ఇది. ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోకపోవడంతో కనీసం నడిచేందుకు సైతం ఇబ్బందులు తప్పడం లేదు. గతంలో పీర్లకొండ క్వారీ నుంచి రాళ్లను లారీలు, ట్రాక్టర్లలో ఈ మార్గంలో తీసుకెళ్లడంతో రోడ్డు ఛిద్రమయ్యింది. ఈ విషయమై పుర కమిషనర్ రమేష్ మాట్లాడుతూ గతంలో నిధులు కేటాయించామని, కొంత వరకూ సిమెంటు రోడ్డు వేశామని, మిగిలిన పనులు పూర్తిచేస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

బోరుమంటోంది..

ఇచ్ఛాపురం పురపాలకసంఘం పూరేటివీధి కూడలిలో తాగునీటి బోరు కొన్ని నెలలుగా మూలకు చేరింది. దీంతో స్థానికులు మంచి నీటి కోసం ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. పురాధికారులు స్పందించి బోరుకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని పురపాలక కమిషనర్ రమేష్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

రూ.1.32 కోట్లతో జంటగ్రామాలకు రోడ్లు

శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ అశోక్

సోంపేట, న్యూస్‌టుడే: బెంకిలి, జింకిభద్ర జంటగ్రామాలకు సంబంధించి రూ.1.32 కోట్లతో రహదారుల నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ శనివారం శంకుస్థాపన చేశారు. జింకిభద్ర పంచాయతీకి సంబంధించి రూ.72 లక్షలు, బెంకిలి పంచాయతీలో రూ.60 లక్షల వ్యయంతో రోడ్లు నిర్మించేందుకు చర్యలు చేపట్టడంతో రవాణా సమస్యలకు మోక్షం ఏర్పడనుందని ఆయన పేర్కొన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు ఎం.కుమార్, జె.పురుషోత్తం, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రైతును రాజు చేయడమే కూటమి లక్ష్యం

హరిపురం (మందస), ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే : రైతును రాజు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, లాభసాటి పంటలు పండించేందుకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మందస మండలం కొండలోగాంలో శనివారం 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని రైతులు అభివృద్ధి చెందాలని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ పేర్కొన్నారు. ఇచ్ఛాపురం మండలం తేలుకుంచిలో రైతులకు విత్తనాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు?

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాల చోరీ కేసులో ఇద్దరిని కాశీబుగ్గ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. కాశీబుగ్గ ప్రాంతంలో ఇటీవల ద్విచక్ర వాహనాలు చోరీకి గురైన విషయం విదితమే. ఈ మేరకు నిందితులను విచారిస్తూ వారి నుంచి ద్విచక్ర వాహనాలు సైతం రికవరీ చేసినట్లు సమాచారం.

ఆకట్టుకున్న షేక్ స్పియర్ డ్రామా

కవిటి గ్రామీణం: రాజ్యాంగ దినోత్సవంలో భాగంగా కవిటి కల్యాణి ఆంగ్ల పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన 'ద మర్చంట్ ఆఫ్ వెనిస్ షేక్ స్పియర్ డ్రామా' అందరినీ ఆకట్టుకుంది. ఇందులో బసానియో, ఆంటోనియో, షైలాక్, లాయర్ సన్నివేశాలు అలరించాయి. ప్రిన్సిపల్ బిందు మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటలతో మానసిక ఉత్తేజం

వజ్రపుకొత్తూరు: మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని ఎంఈవో-2 వెంకటరమణ అన్నారు. మండలంలోని నగరంపల్లి ఉన్నత పాఠశాలలో పీడీ గణేష్ ఆధ్వర్యంలో పలు పాఠశాల ఉపాధ్యాయులతో క్రికెట్, ఉపాధ్యాయులకు త్రోబాల్ జట్టు ఎంపిక చేశారు.

ఎయిడ్స్ నియంత్రణపై ప్రదర్శన

పలాస పట్టణం: ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వారోత్సవాలు నిర్వహించారు. ప్రతుల ప్రదర్శనలో విద్యార్థులు గాయత్రి గౌమాంగో, అనూష మహరణ, గౌతమీ బెహరా వరుస విజేతలుగా నిలిచి బహుమతులు అందుకున్నారు. ప్రిన్సిపల్ జె.వెంకటలక్ష్మి, రెడ్‌రిబ్బన్‌క్లబ్ కన్వీనర్ నరసింహులు పాల్గొన్నారు.

సందడిగా ఫుడ్ ఫెస్టివల్

ఇచ్ఛాపురం: జంక్ ఆహారం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వృత్తి విద్య విద్యార్థులు చేసిన ఆహార ప్రదర్శన అందరినీ అలరించింది. ప్రధానోపాధ్యాయులు కె.సూర్యారావు పర్యవేక్షణలో వివిధ రకాల తినుబండారాలను తయారు చేసి ప్రదర్శించారు. ఎంఈవోలు కె.అప్పారావు, ఎస్.విశ్వనాథం, ఉపాధ్యాయులు వాటిని రుచి చూసి విద్యార్థులను అభినందించారు.

ఉజ్జిడిమెట్ట ప్రాంతం పరిశీలన

కాశీబుగ్గ: పలాస మండలంలోని ఉజ్జిడిమెట్ట ప్రాంతాన్ని భూగర్భశాఖాధికారులు శనివారం పరిశీలించారు. 'ఉజ్జిడిమెట్టను ఊడ్చేస్తున్నారు' అనే శీర్షికతో ఈ నెల 24న 'ఈనాడు'లో వచ్చిన కథనంపై వారు స్పందించారు. ఉజ్జిడిమెట్టలో జరిగిన కంకర తవ్వకాలను పరిశీలించారు.

విద్యార్థిని సత్తా

సోంపేట: బేల్ ఇండియా డిస్ట్రిక్ట్‌లో సోంపేట జూనియర్ కళాశాల విద్యార్థిని శాన్వి నపురి తెలుగు రాష్ట్రాల్లో సత్తా చాటిందని ప్రిన్సిపల్ ఎ.మోహనరావు అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయులు పి.పద్మావతి పాల్గొన్నారు.

ఎన్జీజీవోఎస్ కార్యవర్గ ఎన్నిక

సోంపేట: సోంపేట ఏపీఎన్జీజీవోఎస్ అధ్యక్షుడిగా కె.నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా ఏపీఎన్జీజీవోఎస్ అధ్యక్షుడు జె.జయరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికైన వారిని అధికారులు అభినందించారు.

ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులు నడపాలి

కంచిలి: ప్రధాన రహదారి (పాత జాతీయ రహదారి)పై ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులు నడపాలని జడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి కోరారు. జిల్లా పరిషత్తు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జాతీయ రహదారి నుంచి కేసరపద-రిబ్బానిపేట రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు.

శంకర్‌రెడ్డికి మంత్రి అభినందన

ఇచ్ఛాపురం: రాష్ట్ర రెడ్డిక సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ అధ్యక్షుడిగా నియమితులైన కొండ శంకర్‌రెడ్డిని రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అభినందించారు. శనివారం విజయవాడలో మంత్రి కార్యాలయంలో ఆయనను కలిసిన శంకర్‌రెడ్డిని సత్కరించారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

ఇచ్ఛాపురం: కబడ్డీలో తలపడుతున్న విద్యార్థులు

క్రీడాకారులతో సందడిగా పలాస మైదానం

న్యూస్‌టుడే : పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల వ్యాప్తంగా మండల స్థాయి గ్రిగ్స్ పోటీలు ఉల్లాసభరితంగా సాగుతున్నాయి. శనివారం జరిగిన వివిధ పోటీల్లో విద్యార్థులు సత్తాచాటారు. విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. మండల విద్యాశాఖాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, బృందం

శ్మశాన వాటిక రూపు మారుస్తాం

పలాస: కాశీబుగ్గ శ్మశానవాటిక రూపు మార్చేందుకు చర్యలు చేపడతామని పురపాలక సంఘం కమిషనర్ ఇ.శ్రీనివాసులు పేర్కొన్నారు. శ్మశానవాటికలో పేరుకుపోయిన పనికిరాని మొక్కల తొలగింపు పనులు పరిశీలించారు. తెదేపా బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.కామేశ్వరరావు పాల్గొన్నారు.

వాట్సప్ గవర్నెన్స్‌ను సద్వినియోగం చేసుకోండి

వజ్రపుకొత్తూరు: వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజా సమస్యలు పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మండల కేంద్రమైన వజ్రపుకొత్తూరు తెదేపా కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల విభాగం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

విశ్రాంత ఉపాధ్యాయుడికి సంతాపం

నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి గౌతు శ్యామసుందరశివాజీ

హరిపురం (మందస), న్యూస్‌టుడే: విశ్రాంత ఉపాధ్యాయుడు ఎరుకోల సోమేశ్వరరావు ఉదార స్వభావి అని, దాన గుణంతో ప్రజల మనసులు గెలిచారని మాజీ మంత్రి గౌతు శ్యామసుందరశివాజీ అన్నారు. హరిపురంలో శనివారం నిర్వహించిన సోమేశ్వరరావు సంతాప సభలో శివాజీ పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశ్రాంత ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ శతాబ్ది ఉత్సవాలకు తరలిరండి

ఇచ్ఛాపురం: సీపీఐ స్థాపించి వంద ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఖమ్మంలో వచ్చే ఏడాది జనవరి 18న జరిగే ఉత్సవాలకు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం ఇచ్ఛాపురంలో పర్యటించి, కర్షక, కార్మికవర్గాలకు ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాలిన నారాయణస్వామి, పి.ఆరేలమ్మ, బొత్స సంతోష్, జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు.

వేడుకగా క్రీడాదినోత్సవం

చిన్నారుల పరుగు పోటీ

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే : విద్యార్థులలో దాగివున్న క్రీడా ప్రతిభను వెలికితీసి, వారికి మరింత శిక్షణ ఇవ్వడం ద్వారా అద్భుతమైన క్రీడాకారులు తయారవుతారని ఎంఈవో కురమాన అప్పారావు, పురపాలక సంఘ కమిషనర్ నల్లి రమేష్ అన్నారు. జ్ఞాన భారతి విద్యాలయంలో శనివారం క్రీడాదినోత్సవం సందర్భంగా వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కమిషనర్ క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలు ప్రారంభించారు. విజేతలకు ఎంఈవో పతకాలను అందజేశారు. పాఠశాల కార్యదర్శి జోహర్‌ఖాన్, పీఈటీలు పాల్గొన్నారు.

రైతన్నా.. మీ సాగుకు సహకారం

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

రైతులకు ముఖ్యమంత్రి సందేశ పత్రాలు అందజేస్తున్న వ్యవసాయాధికారులు

వ్యవసాయం లాభసాటి కావాలని, రైతన్న ఇంట సిరులు పండాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం గతం వారం రోజులగా 'రైతన్నా.. మీ కోసం' వారోత్సవాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ఇంటింటికీ వెళ్లి సేకరించిన వివరాలను ఆదివారం నుంచి వచ్చేనెల 3 వరకు విశ్లేషించనున్నారు. ఇందుకు వ్యవసాయశాఖ ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. వారం పాటు వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది బృందాలుగా వెళ్లి రైతులను కలిసి మాట్లాడి, సీఎం సందేశ లేఖ, కరపత్రం అందిస్తున్నారు.

★ ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

➤ ఆర్ఎస్‌కేల వద్ద ఈ నెల 3 స్థానిక రైతులతో సమావేశం నిర్వహించి ప్రస్తుత రబీ, రానున్న ఖరీఫ్ సీజన్లకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయనున్నారు. ముఖ్యమంత్రి దిశానిర్దేశంతో రైతుల జీవనోపాధి, ఆర్థిక స్థితి, నైపుణ్యాభివృద్ధి అంశాలపై అధికారులు వివరించి సాగులో ప్రయోజనాలు చేకూరే పంచ సూత్రాలను తెలియజేస్తారు. సాగు ప్రోత్సాహకాలు, యంత్రపరికరాల వినియోగం, ఇతర అంశాలను చర్చించనున్నారు.

ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల వివరాలు

మండలం	సాగు (ఎకరాల్లో)
కవిటి	2,830
ఇచ్ఛాపురం	7,817
కంచిలి	8,715
సోంపేట	8,887
పలాస	10,236
మందస	15,356

➤ నీటి భద్రత, డిమాండ్ ఆధారిత వ్యవసాయం, సాగులో సాంకేతికత, ఆహార ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు అంశాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ఆర్ఎస్‌కే, పశు సంవర్ధక, మత్స్య సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు, ఇంజినీరింగ్, ఎనర్జీ అసిస్టెంట్లు, ప్రగతిశీల రైతులు, ప్రాథమిక వ్యవసాయ కమిటీలు, నీటి వినియోగదారుల సంఘాల ప్రతినిధులు, మార్కెటు కమిటీ సభ్యుల భాగస్వామ్యం ఉంది.

అన్నదాతల అభ్యున్నతే లక్ష్యం..

అన్నదాతల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం 'రైతన్నా.. మీ కోసం' కార్యక్రమం నిర్వహిస్తోంది. ఇందులో సాగుకు ఉపయోగపడే అంశాలను వారికి వివరిస్తున్నాం.

– భవానీశంకరరావు, ఏడీఏ, సోంపేట

అనుమతి లేని భవనాలు క్రమబద్ధీకరించండి

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే : అనుమతి లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం బీపీఎస్ పథకాన్ని అమలుచేస్తోందని, ఈ అవకాశాన్ని ఆయా భవన యజమానులు వినియోగించుకోవాలని పుర కమిషనర్ నల్లి రమేష్ కోరారు. 1985 జనవరి 1 నుంచి 2025 ఆగస్టు 31లోగా నిర్మించిన భవనాలకే ఇది వర్తిస్తుందన్నారు. అక్రమ కట్టడాలను గుర్తించి నోటీసులు జారీచేస్తామన్నారు.

పశువుల వాహనాలు అడ్డగింత

కంచిలి, న్యూస్‌టుడే : ఇచ్ఛాపురం నుంచి కంచిలి జాతీయ రహదారి మీదుగా వెళ్తున్న పశువుల వాహనాలను కంచిలి పోలీసులు అడ్డుకున్నారు. శనివారం కంచిలి జాతీయ రహదారి పై వంతెన సమీపంలో విజిబుల్ పోలీసింగ్, వాహనాలు తనిఖీ చేపడుతున్న సమయంలో మూడు వాహనాల్లో తరలిస్తున్న 22 పశువులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పారినాయుడు తెలిపారు.

టెక్కలి
•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

కొత్తూరు, న్యూస్‌టుడే: అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరాల కట్టడి సాధ్యపడుతుందని కొత్తూరు ఎస్ఐ వెంకటేశ్ అన్నారు. మండలంలోని మహర్తాపురం గ్రామంలో సంకల్పం పేరిట శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. మాదక ద్రవ్యాలు రవాణా, మహిళా రక్షణ చట్టాలు, బాల్య వివాహాల వల్ల అనర్థాల గురించి ప్రజలకు వివరించారు.

మేలైన వంగడాలతో అధిక దిగుబడి

అడ్డంగిలో అల్లం సాగును పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

కొత్తూరు, న్యూస్‌టుడే: మేలైన వంగడాలను ఎంచుకుంటే అధిక దిగుబడి సాధ్యమని కేవీకే (ఆమదాలవలస) శాస్త్రవేత్తలు జీఎస్ రాయ్, సీహెచ్.బాలకృష్ణ, హరికుమార్, కిరణ్‌కుమార్ అన్నారు. అడ్డంగి గ్రామంలో సేంద్రీయ పద్ధతుల్లో పండిస్తున్న అల్లం సాగును శనివారం వారు పరిశీలించారు. వెలుగు సంస్థ అసోసియేషన్ ప్రతినిధులు ఆనందరావు, కృష్ణారావు పాల్గొన్నారు.

ప్రతిభకు పదును పెట్టాలి

టెక్కలి మహాత్మా జ్యోతిబా పులే బీసీ బాలికల గురుకుల పాఠశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో శనివారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాస పోటీలు జరిగాయి. ప్రతిభకు పదును పెడితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని ప్రిన్సిపల్ సుధారాణి పిల్లలకు సూచించారు. బి.కావ్యశ్రీ (10వ తరగతి), కె.మేఘన (10వ తరగతి), డి.లిఖిత కుమారి (7వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు.

– న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

గోవిందరాజులుకు సన్మానం



శ్రీకాకుళంలో గోవిందరాజులును సత్కరిస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, చిత్రంలో ఎమ్మెల్యే గొండు శంకర్

కలెక్టరేట్(శ్రీకాకుళం), కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన బోయిన గోవిందరాజులును కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్ శనివారం శ్రీకాకుళం నగరంలోని ఎంపీ కార్యాలయంలో సత్కరించారు. తనపై నమ్మకం ఉంచి ఛైర్మన్‌గా నియమించిన పార్టీ అధిష్ఠానానికి గోవిందరాజులు కృతజ్ఞతలు తెలిపారు. ★ కోటబొమ్మాళిలో వైశ్య సంఘం, తెదేపా నాయకులు, సత్యసాయి సేవా సంస్థ ప్రతినిధులు గోవిందరాజులుకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లామిల్లర్ల సంఘ అధ్యక్షుడు బోయిన రమేష్, కొత్తమ్మతల్లి ధర్మకర్తల మండలి ఛైర్మన్ కోరాడ చిన్నగోవిందరావు, పట్టణ తెదేపా అధ్యక్షుడు గోవిందరావు పాల్గొన్నారు.

వామ్మో వానరం..!

– న్యూస్‌టుడే, టెక్కలి, టెక్కలి పట్టణం

గూడెం గ్రామంలో ఓ ఇంటిపై కోతులు

టెక్కలి మండలం గూడెం గ్రామంలో కొద్దినెలల కిందట కోతులు ఓ మహిళపై దాడి చేశాయి. వెంటనే కుటుంబసభ్యులు రాళ్లతో వాటిని బెదిరించి ఆమెను కాపాడారు.

★ బన్నువాడకు చెందిన రైతు పల్లి మోహనరావుపై ఇటీవల వానరాలు గుంపుగా దాడి చేశాయి. ఆయన రాళ్లపై పడిపోవడంతో కాలికి బలమైన గాయమైంది. మీద పడి రక్కడంతో అతడ్ని టెక్కలి జిల్లా ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారు. ఆ తర్వాత రోజు అదే గ్రామంలో నగిరి భీమయ్య అనే రైతుపై కూడా కోతులు దాడి చేశాయి.

★ టెక్కలి మండలంలోని బన్నువాడ, గూడెం గ్రామాల్లో వానరాలను చూసి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఎటువైపు నుంచి వచ్చి దాడి చేస్తాయోనని.. ఇంటి పైకి, పెరట్లోకి, చివరికి పొలానికి వెళ్లాలన్నా భయపడుతున్నారు. వందల సంఖ్యలో కోతులు గ్రామాల్లో తిష్ఠ వేశాయి. నీళ్ల ట్యాంకులపై కూర్చుని ధ్వంసం చేస్తున్నాయి. ఇళ్లల్లోకి ప్రవేశించి సామగ్రి, బట్టలు పాడు చేస్తున్నాయని మహిళలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

నియంత్రించడం ఎలా..!

ఎక్కడి నుంచి వచ్చాయో, ఎలా వచ్చాయో తెలియదు. గ్రామాల్లోకి చేరి క్రమక్రమంగా సంఖ్యను పెంచుకుంటూ తిష్ఠ వేసిన వానరాలను నియంత్రించడం ఎలాగో తెలియక గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. పిల్లల్ని ఒంటరిగా ఆడుకోవడానికి సైతం బయటకు పంపించడానికి భయపడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సమస్య గురించి పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని, అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తే తమ పరిధిలోకి రాదని చేతులెత్తేస్తున్నారని ఆయా గ్రామాల వారు వాపోతున్నారు.

రైతులకు తీవ్ర నష్టం

గూడెంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు మామిడి పంటకు ప్రసిద్ధి. 300 ఎకరాల వరకు మామిడి తోటలు ఉండటంతో ఏటా రూ.కోటికి పైగా వ్యాపారం జరుగుతుంది. గతేడాది వేసవిలో పువ్వు, పిందె దశ నుంచే కోతులు పంటను నాశనం చేశాయి. గూడెం, బన్నువాడ గ్రామాల్లో పెరటి పంటలపై చాలా కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయి. మునగ, జామ, సపోట, సీతాఫలం, దానిమ్మ చెట్ల నుంచి వచ్చిన ఫల సాయాన్ని విక్రయిస్తుంటారు. టమాటాతో పాటు ఇతర కూరగాయలను కల్లాల్లో సాగు చేసుకుని ఇంటి అవసరాలకు వాడుకుంటారు. వీటిని వానరాలు నాశనం చేస్తున్నాయని రైతులు వాపోతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం

కోతుల బెడద తీవ్రత మా దృష్టికి వచ్చింది. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

– సత్యం, తహసీల్దార్, టెక్కలి

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ప్రేమ్‌కుమార్

హిరమండలం, టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు గులుమూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి సిగడాన ప్రేమ్‌కుమార్ ఎంపికయ్యాడు. నేడు గన్నవరంలో జరగనున్న పోటీల్లో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయుడు దాలయ్య తెలిపారు. గత నెల 5, 6వ తేదీల్లో టెక్కలిలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో సత్తాచాటడంతో ఈ అవకాశం దక్కిందన్నారు. క్రీడాకారుడిని పీఈటీ సుజాత, ఉపాధ్యాయులు అభినందించారు. ★ టెక్కలి ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రంలో శిక్షణ పొందిన పడాల అభిషేక్ 19 ఏళ్ల వయోవిభాగంలో రాష్ట్రస్థాయి గట్కా పోటీలకు ఎంపికైనట్లు శిక్షకుడు నర్సిపురం శేఖర్ తెలిపారు. కర్నూలు జిల్లాలో నేడు జరగనున్న పోటీల్లో పాల్గొంటాడని చెప్పారు. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి మహేశ్‌బాబు అభినందించారు.

శిక్షకుడు శేఖర్‌తో అభిషేక్

ఓటర్ల జాబితాలో కుటుంబీకులను చేర్చాలి

మాట్లాడుతున్న ఈఆర్వో జయదేవి

నరసన్నపేట, న్యూస్‌టుడే: ప్రస్తుత ఓటర్ల జాబితాతో 2002 జాబితాను అనుసంధానం చేయాలని ఈఆర్వో జయదేవి సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం బీఎల్‌వోల సమావేశం జరిగింది. కార్యక్రమంలో భాగంగా కుటుంబ యజమానికి చెందిన రక్త సంబంధీకుల పేర్లు నమోదు చేయాలని ఆమె పేర్కొన్నారు. తహసీల్దార్ రామారావు, డీటీలు పి.శ్రీనివాసరావు, శరత్ పాల్గొన్నారు.

ప్రమాదాన్ని నియంత్రించరూ

హిరమండలం మేజర్ పంచాయతీ ఎస్బీఐ ఎదురుగా ఉన్న మైత్రీ కాలనీ వద్ద విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా ఉంది. పనికిరాని మొక్కలు అల్లుకుపోవడంతో షార్ట్ సర్క్యూట్‌తో తరచూ నిప్పులు రాలుతున్నాయని, సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత సిబ్బంది స్పందించాలని కోరుతున్నారు. తక్షణమే పనికిరాని మొక్కలు తొలగిస్తామని ఇన్‌ఛార్జి ఏఈ వెంకటేశ్వరరావు తెలిపారు. – న్యూస్‌టుడే, హిరమండలం

మురుగుమయం.. దుర్భర జీవనం

టెక్కలి పట్టణం శంభానవీధిలోని శ్రీసాయి మందిరం పక్కనున్న చేతిపంపు చుట్టూ మురుగు నిలిచింది. కొన్ని నెలలుగా ఇదే పరిస్థితి ఉండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలువలు సరిగా లేకపోవడంతో చిన్నపాటి వర్షానికే ఆ ప్రాంతం చెరువుగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి వెంకటశ్రీనివాసరావు మాట్లాడుతూ.. సిబ్బందికి తెలియజేస్తామన్నారు. – న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

అసలే మలుపు.. ఆపై పొదలు

సారవకోట మండలం అగదల గ్రామ కూడలి వద్ద మలుపు ప్రమాదకరంగా ఉంది. పొదలు ఏపుగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాహన చోదకులు వాపోతున్నారు. ఈ మార్గంలో 30 నుంచి 40 గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. పొదలు తీసివేయాలని కోరుతున్నారు. పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని ర.భ.శాఖ ఏఈ సరోజ పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, సారవకోట

దారి పొడవునా ధాన్యం రాశులు

రెక్కల కష్టాన్ని అమ్ముకోవడానికి రైతన్నకు ఇబ్బందులు తప్పడం లేదు. ధాన్యం కేంద్రాల్లో 'షెడ్యూల్' ఇచ్చినప్పటికీ తేమ శాతంలో తేడాలు చూపిస్తూ మిల్లర్లు కొర్రీలు పెడుతుండటంతో ధాన్యాన్ని ఎక్కువ రోజులు ఆరబెట్టాల్సి వస్తుందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జలుమూరు మండలం గుగ్గిలి రోడ్డుపై పరిస్థితి చిత్రంలో చూడొచ్చు. కొనుగోళ్లు వేగవంతం చేస్తామని వ్యవసాయశాఖ అధికారి రవికుమార్ స్పష్టం చేశారు. – న్యూస్‌టుడే, జలుమూరు

జాతీయ పోటీలకు కరజాడ విద్యార్థి

తెండూల్కర్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: జాతీయస్థాయి క్రీడా పోటీలకు కరజాడ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం.తెండూల్కర్ ఎంపికయ్యాడు. ఈ నెల 24, 25 తేదీల్లో పల్నాడు జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పోల్‌వాల్ట్‌లో సదరు విద్యార్థి ద్వితీయస్థానం కైవసం చేసుకున్నట్లు ఉపాధ్యాయులు చెప్పారు. అదే పాఠశాలకు చెందిన గుణ శ్యామ్‌సుందర్ తృతీయస్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా శనివారం హెచ్ఎం టి.వి.రమణ మూర్తి, సిబ్బంది అభినందించారు.

కార్యాలయాల పనితీరుపై అవగాహన

పాతపట్నం వెలుగు కార్యాలయం వద్ద అధ్యాపకులు, విద్యార్థులు

పాతపట్నం, ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: విద్యార్థులకు ప్రభుత్వ కార్యాలయాల పనితీరుపై అవగాహన ఉండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ హేమసుందరరావు తెలిపారు. పాతపట్నం వెలుగు కార్యాలయాన్ని విద్యార్థులు, అధ్యాపకులు సందర్శించారు. కార్యాలయంలో సిబ్బంది బాధ్యతలను ఏపీఎం ఎస్.రవిరాజ్ వారికి వివరించారు. అధ్యాపకులు మంగపతి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ● ఆన్ జాబ్ ట్రైనింగ్‌ను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని శిక్షణాధికారి విశ్వనాథ్ పాణిగ్రహి పేర్కొన్నారు. ఎల్ఎన్‌పేట కేజీబీవీలో ఇంటర్ ఎంఎల్‌టీ కోర్సు చదువుతున్న విద్యార్థులకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెల రోజులు పాటు శిక్షణ ఇచ్చారు. ఈమేరకు బాలికలకు ఆయన పలు సూచనలు చేశారు.

నిత్యావసర సామగ్రి వితరణ

టెక్కలి పట్టణం, సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: టెక్కలికి చెందిన అభయం యువజన సేవా సంఘం నిరుపేద కుటుంబాలకు 25కిలోల బియ్యం, 20 రకాల నిత్యావసర సరకుల కిట్లను శనివారం అందజేసింది. మార్నింగ్ వాక్ ఫర్ పూర్ పీపుల్ పేరిట ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు పాల్గొన్నారు. ● సంతబొమ్మాళి మండలం గోవిందపురం, నరసాపురం, వడ్డివాడ పంచాయతీల్లో మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు 150 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. కృష్ణంరాజు, రవీంద్ర, తులసీరామ్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కూటమి ధ్యేయం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

సారవకోట, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పేర్కొన్నారు. బుడితివాడలో శనివారం జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు నవధాన్యాల కిట్లు పంపిణీ చేశారు. ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామన్నారు. ఎంపీపీ కూర్మినాయుడు, తహసీల్దార్ విజయలక్ష్మి, ప్రకృతి వ్యవసాయ డీపీఎం సత్యనారాయణ, వ్యవసాయ ఏడీ ఎస్వీ ఎల్లయ్య, తెదేపా మండలాధ్యక్షుడు కర్ణిరి వెంకటరమణ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఉపాధ్యాయ క్రీడా పోటీలు

పోలాకి: అంబలంలో క్రికెట్ పోటీల్లో గెలుపొందిన జట్టు

టెక్కలి పట్టణం, పోలాకి, నరసన్నపేట, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ క్రీడా పోటీలు శనివారం పలుచోట్ల ఉత్సాహంగా జరిగాయి. టెక్కలిలో పోటీలను మండల విద్యాశాఖాధికారులు డి.తులసీరావు, డి.చిన్నారావు, ఎంఎస్‌వో లక్ష్మణరావు ప్రారంభించారు. న్యాయనిర్ణేతలుగా కె.నారాయణ, ఆర్.గోరీప్రసాద్, కె.రామిరెడ్డి వ్యవహరించారు. పోలాకి మండలం అంబలంలో ఎంఈవో-2 శ్రీనివాసరెడ్డి, నరసన్నపేటలో ఎంఈవోలు యు.శాంతారావు, పి.దాలినాయుడు పోటీలను ప్రారంభించారు.

సంఘటితంగా పోరాడదాం

కొత్తూరులో ఎన్నికైన ఎన్జీవో సంఘ ప్రతినిధులతో జిల్లా అధ్యక్షుడు హనుమంతు సాయిరాం

కొత్తూరు, హిరమండలం, పాతపట్నం, న్యూస్‌టుడే: ఉద్యోగ బాధ్యతలను చక్కగా నిర్వహిస్తూనే సమస్యలపై సంఘటితంగా పోరాడదామని ఏపీ ఎన్జీజీ సంఘ జిల్లా అధ్యక్షుడు హనుమంతు సాయిరాం అన్నారు. కొత్తూరు రెవెన్యూ కార్యాలయంలో సంఘ మండల కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆల్లు తిరుపతిరావు బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చల్ల శ్రీనివాసరావు ఉన్నారు. ● హిరమండలంలో ఆర్.గోవిందపట్నాయక్ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా టి.శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. పాతపట్నంలో ఎన్నికల అధికారులుగా పూజారి జానకిరామ్, రాధాకృష్ణ వ్యవహరించారు. అధ్యక్షుడిగా లుకలాపు రామారావు బాధ్యతలు స్వీకరించారు. తహసీల్దార్ ఎన్.ప్రసాద్ పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించాలి

పోలాకి: తుపాను హెచ్చరికల నేపథ్యంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి చిరంజీవి తెలిపారు. గంగివలస, డోల, ఎస్.ఎల్.పురం, అంపలాం గ్రామాల్లో శనివారం ఆయన పర్యటించారు.

అక్రమాలకు పాల్పడితే చర్యలు

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలులో మిల్లర్లు అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని తహసీల్దార్ ఈశ్వరమ్మ హెచ్చరించారు. చింతలబడవంజ, రావిచెంద్రి రెవెన్యూ పరిధిలోని రైస్ మిల్లులను శనివారం ఆమె తనిఖీ చేశారు. రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

27 మంది ఉద్యోగాలకు ఎంపిక

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని స్కిల్‌హబ్ కేంద్రంలో శనివారం ప్రాంగణ నియామకాలకు ముఖాముఖి నిర్వహించారు. 61 మంది హాజరుకాగా, 27 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపల్ గోవిందమ్మ తెలిపారు.

వరిచేను కుప్పలు దగ్ధం

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: మలగాంలో బొమ్మాళి కృష్ణారావుకు చెందిన రెండెకరాల వరిచేను కుప్పలు శనివారం రాత్రి దగ్ధమయ్యాయి. పంట పొలాల్లో అగ్నికీలలు ఎగిసి పడటాన్ని చూసిన స్థానికులు బాధిత రైతుకు సమాచారమిచ్చారు. కోటబొమ్మాళి అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటల్ని అదుపు చేశారు. చేతికి అందిన పంట బుగ్గి పాలైందని, గుర్తుతెలియని వ్యక్తులు ఉద్దేశ పూర్వకంగానే నిప్పు పెట్టారని బాధిత రైతు లబోదిబోమన్నారు.

ఆక్రమణల తొలగింపు

పోలాకి, న్యూస్‌టుడే: జొన్నాం గ్రామంలో ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలను అధికారులు శనివారం తొలగించారు. కొద్ది రోజుల క్రితం ఓ వ్యక్తి ఫిర్యాదు చేయడంతో ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకు చర్యలు తీసుకున్నామని తహసీల్దార్ పి.శ్రీనివాసరావు తెలిపారు. ఎంపీడీవో రవికుమార్, ఎస్ఐ రంజిత్ పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

సారవకోట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో జనసేన నాయకుడు బచ్చల పృథ్వీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. రాగోలు జెమ్స్ ఆసుపత్రి వైద్యులు హాజరై పరీక్షలు చేశారు. పది మంది యువకులు రక్తదానం చేశారు. ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొని యువతను అభినందించారు. జెమ్స్ ఆసుపత్రి ఏజీఎం నారాయణరావు ఉన్నారు.

స్వయం ఉపాధితో మేలు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: స్వయం ఉపాధి అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ సత్యనారాయణ సూచించారు. జర్జంగిలో జీఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టులో శిక్షణ పొందిన మహిళలకు శనివారం ఆయన ధ్రువపత్రాలు, మిషన్లు అందించారు. హెచ్‌సీ విశ్వేశ్వరరావు, సంస్థ సమన్వయకర్త రామారావు పాల్గొన్నారు.

అక్రమాలపై విచారణ జరపండి

టెక్కలి, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని దళిత, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట శనివారం జరిగిన నిరసన కార్యక్రమంలో నాయకులు పి.దానేషు, వీరాస్వామి, బెలమర ప్రభాకరరావు, తాండ్ర ప్రకాశ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఐటీడీఏ ఏపీవో, డీడీలకు కొమ్ముకాసే వ్యక్తికి విచారణ అధికారిగా కొనసాగే నైతిక హక్కు లేదన్నారు.

సందడిగా కళాశాల వార్షికోత్సవం

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆటలు, పాటలతో అధ్యాపకులు, విద్యార్థులు సందడి చేశారు. ప్రిన్సిపల్ ఆరంగి అప్పన్న, అధ్యాపకుడు సురేష్ పట్నాయక్ పాల్గొన్నారు.

కుర్రకారు.. హుషారు

టెక్కలి, న్యూస్‌టుడే: యువతరం ఆనందోత్సవాలకు టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల వేదికైంది. శనివారం మొదటి సంవత్సరం విద్యార్థుల స్వాగతోత్సవ కార్యక్రమం ఆహ్లాదభరితంగా సాగింది. యువత నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ ఏఎస్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

భారత రాజ్యాంగం ప్రజల రక్షణకు దిక్సూచి

మాక్ అసెంబ్లీలో పాల్గొన్న విద్యార్థులు

పొందూరు, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగం ప్రజల రక్షణకు దిక్సూచి అని పొందూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మధుసూదనరావు అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో మాక్ అసెంబ్లీ సభను శనివారం నిర్వహించారు. సభలో విద్య, వ్యవసాయం, శాంతి భద్రతలు, పరిశ్రమలపైన ప్రతిపక్ష సభ్యులు వేసిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి, మంత్రివర్గ సభ్యులు చెప్పిన సమాధానాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు. సప్పటి వసంతరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రైతుల శ్రేయస్సే కూటమి ధ్యేయం: ఎంపీ

రణస్థలం, లావేరు, న్యూస్‌టుడే : రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. శనివారం కొండములగాం, పైడిభీమవరంలో 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతుల మేలు కోసం ప్రభుత్వం అన్నివిధాలా ప్రోత్సహిస్తుందన్నారు. అనంతరం లావేరు మండలం బుడతవలసకు చెందిన తెదేపా నాయకుడు రామకృష్ణ సోదరుడు వేణుబాబు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఆ కుటుంబాన్ని కలిశెట్టి పరామర్శించారు.

కొండములగాంలో 'రైతన్నా మీకోసం'లో పాల్గొన్న ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

ఉపన్యాసం భళా..

ఆమదాలవలస మహాత్మాజ్యోతిబా పులే బాలికల పాఠశాలలో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో 7, 8, 9, 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' పై ఉపన్యాస పోటీలు జరిగాయి. ఇందులో వి.జ్ఞానప్రసూన (10వ తరగతి), జె.గోపిక (10వ తరగతి), కె.ప్రణీతరాణి (10వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ఇన్‌ఛార్జి ఏటీపీ పి.భవానీ, ఉపాధ్యాయులు కె.శ్రీదేవి, పి.రాధ, కె.కృష్ణవేణి, విమలకుమారి, ఐ.భారతి, టి.సూర్యనారాయణ, ఎల్.విశ్వేశ్వరరావు విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

గుజరాతీపేట.. సమస్యలే అంతటా.!

న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

శ్రీకాకుళం నగరంలోని గుజరాతీపేట సమస్యలకు నిలయంగా మారింది. కనీస సదుపాయాల్లేక స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. సమస్యలు పరిష్కరించాలని అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాథుడే కరవయ్యారు. నగరంలోని కీలకమైన ఈ ప్రాంతం అభివృద్ధికి దూరంగా ఉంది.

● ఐసీడీఎస్ కార్యాలయం, పట్టణ ఆరోగ్య కేంద్రం ప్రాంతంలో పలు వీధుల్లో నేటికీ సీసీ దారులు, కాలువలు లేవు. ● పి.ఎన్.కాలనీ, బైరివానిపేట, ముచ్చవానిపేట, ఫాజుల్‌బేగ్‌పేట నుంచి వచ్చే మురుగునీరు నాగావళి నదిలో కలిసేలా కాలువలు లేక ఖాళీస్థలాల్లో నీరు నిల్వ ఉండి చెరువులను తలపిస్తున్నాయి. ● శివారు వీధులు వీధి దీపాలకు నోచుకోలేదు. ఉన్నచోట మరమ్మతులు చేపట్టలేదు.

● వాడుకనీరు నిల్వ ఉండిపోతోంది. రహదారులపై మురుగు ప్రవహించడంతో పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. వర్షాల సమయంలో రోజుల తరబడి నిల్వ ఉండిపోయే దుస్థితి.

గోడలు బీటలు వారి శిథిలావస్థకు చేరుకున్న పట్టణ ఆరోగ్య కేంద్రం

● పట్టించుకోని నగరపాలక సంస్థ

శిథిలావస్థలో పట్టణ ఆరోగ్య కేంద్రం

పలు డివిజన్ పరిధిలోని ప్రజలకు వైద్య సేవలు అందించే పట్టణ ఆరోగ్య కేంద్రం భవనం శిథిలావస్థకు చేరుకుంటుంది. భవన మరమ్మతులు, నిర్వహణను నగరపాలక సంస్థ విస్మరించడంతో గోడలు బీటలు వారి ప్రమాదకర స్థితికి చేరుకుంది. అక్కడ విధులు నిర్వహించే వైద్య సిబ్బంది, ఆసుపత్రికి వచ్చే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

అసంపూర్తిగా జీవీస్టీ భవనాలు

గుజరాతీపేటతో పాటు పలు డివిజన్ల పరిధిలో ఇంటింటా చెత్త సేకరించి వాటిని తడి, పొడి చెత్తగా వేరు చేసేందుకు జన్మభూమి పార్కులో నాలుగేళ్ల కిందట నిర్మించిన జీవీస్టీ భవనాల పనులు మధ్యలో నిలిచిపోయాయి.

సమస్యల పరిష్కారానికి చర్యలు ..

ప్రాధాన్యత క్రమంలో సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. వీధి దీపాలు తక్షణమే పునరుద్ధరించేలా చర్యలు తీసుకుంటాం. పారిశుద్ధ్య పనులు మెరుగుపరిచేలా దృష్టి సారిస్తాం. నిధుల లభ్యత ఆధారంగా అవసరమైన చోట్ల రహదారులు, కాలువలు నిర్మిస్తాం. – కె.శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి కమిషనర్, నగరపాలక సంస్థ కమిషనర్

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

?: పట్టణ ప్రధాన రహదారిపై తోపుడుబళ్లు పెట్టడంతో వాహనాలు నిలిపేందుకు ఇబ్బందులు పడుతున్నాం. - **రామకృష్ణ, స్థానికుడు.** ☛: తోపుడు బళ్లు లేకుండా చూస్తాం. - **ఎస్.బాలరాజు, ఎస్ఐ, ఆమదాలవలస.** ?: పంతులుపేటలో తాగునీటి బోరు పనిచేయడం లేదు, ఫిర్యాదు చేసినా మున్సిపల్ సిబ్బంది స్పందించడం లేదు. - **విక్రమ్, స్థానికుడు.** ☛: పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. - **జాన్సన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస.** - న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఎచ్చెర్ల మండల శాఖ మహాసభ తోటపాలెం సమీపంలోని శనివారం జరిగింది. సభలో ఎచ్చెర్ల మండలశాఖ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. మండలశాఖ అధ్యక్షుడిగా సి.హెచ్.రామారావు, సహాధ్యక్షులుగా జి.అజయ్‌కుమార్, ఎస్.స్వర్ణలత, ప్రధాన కార్యదర్శి జి.రమేష్, కోశాధికారి కె.ప్రవంత్‌కుమార్‌లతో పాటు 12 మంది కార్యదర్శులు, 13 మంది జిల్లా కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు.

ఎన్నికైన సభ్యులు

ఆహార భద్రతా ప్రమాణాలు ఉల్లంఘిస్తే చర్యలు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ప్రజలు వినియోగిస్తున్న వివిధ ఆహార పదార్థాల క్రయవిక్రయ వ్యాపారులు ఆహారభద్రత ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని శ్రీకాకుళం ఆహార భద్రత ప్రమాణాలశాఖాధికారి జి.శ్రీరాములు అన్నారు. కేశవరావుపేట సమీపంలో రాజీవ్ నగర్ కాలనీలో కేడీఎం కిరాణాషాపులో శనివారం ఆహార పదార్థాలు తనిఖీచేసి శాంపిల్స్‌ను సేకరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎలాంటి అనుమానమున్నా ఫిర్యాదు ఇవ్వాలని సూచించారు.



సీసీ రహదారిని ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

అభివృద్ధే ప్రధాన అజెండా

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: అభివృద్ధే ప్రధాన అజెండాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని కేంద్ర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. శనివారం శ్రీకాకుళం నగరంలోని డీసీసీబీ కాలనీలో పార్కు, విశాఖ 'బి' కాలనీలో సీసీ రహదారిని ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, నగపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం..అధ్వానం

శ్రీకాకుళం గ్రామీణ మండలం కనుగులవానిపేటలో కాలువ వ్యవస్థ లేకపోవడంతో ఎక్కడికక్కడ మురుగు నీరు నిలిచిపోతోంది. దోమలు విజృంభిస్తుండటంతో స్థానికులు తరచూ అనారోగ్యానికి గురవుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి హేమ శంకర్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం గ్రామీణం

ఉన్నా ఉపయోగం సున్నా

శ్రీకాకుళం నగరం వన్ వే ట్రాఫిక్ రహదారిలో పీఎస్ఎన్ఎం పాఠశాల నుంచి గొంటి వీధి వరకు కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళ వాహనదారులు, పాదచారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ కె.శ్రీనివాసులను 'న్యూస్‌టుడే' సంప్రదించగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

రోడ్డుపైకి మురుగు నీరు

ఆమదాలవలస మండలం చిన్న జొన్నవలసలో రహదారులపైకి మురికి నీరు వస్తుందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్లు నిర్మించి కాలువలు నిర్మాణం చేపట్టక పోవడంతో వాడుకల నీరంతా రోడ్లపై ప్రవహిస్తుందని ఆవేదన చెందుతున్నారు. దోమలు విపరీతంగా ఉండటంతో రోగాలబారిన పడుతున్నారని వాపోతున్నారు. తక్షణం చర్యలు చేపడతామని ఈవోపీఆర్డీ గోపాలరావు తెలిపారు. – ఆమదాలవలస గ్రామీణం

విశాఖ ఏ కాలనీలో తాగునీటి కష్టాలు

శ్రీకాకుళం నగరం విశాఖ ఏ కాలనీలో నగరపాలక సంస్థ రిజర్వాయర్ నుంచి ఇళ్లకు వెళ్లే ప్రధాన పైపులైన్ పగుళ్లు ఏర్పడ్డాయి. రెండు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్యాంకర్లతో నీరు సరఫరా చేయాల్సి ఉన్నా అధికారులు చర్యలు తీసుకోలేదు. ప్రజల ఫిర్యాదు మేరకు శుక్రవారం మరమ్మతులు చేపట్టారు. శనివారం నుంచి నీరు సరఫరా చేస్తామని నగరపాలకసంస్థ ఇన్‌చార్జి కమిషనర్ కె.శ్రీనివాసులు తెలిపారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

ముగిసిన సంగీతోత్సవం

బాపూజీకళామందిరంలో కళాకారులకు అభినందన సత్కారం

శ్రీకాకుళం సాంస్కృతికం: బాపూజీకళామందిరంలో ఆరాధ్య ద్రావిడ సంఘం, సుమిత్ర కళాసమితి సంయుక్తంగా నిర్వహించిన దివంగత ఇప్పిలి జోగారావు జయంతి వేడుకలు, సంగీత మహోత్సవాలు శనివారం ముగిశాయి. ఎమ్మెల్యే గొండు శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఇప్పిలి శంకరశర్మలు సుమిత్ర కళాసమితి తరపున శాక్సాఫోన్ వాద్యకళాకారుడు సుందరంపల్లి శ్రీనివాస్ ఆరోహి సంగీత కళాశాల వ్యవస్థాపకుడు పెంకి నాగేశ్వరరావు తదితరులను సత్కరించారు. ●వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు కొంక్యాన వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన సభలో సుడా ఈఈ డా.పొగిరి సుగుణాకరరావు విశిష్ట అతిథిగా పాల్గొని ఇప్పిలి వంశీయుల ఆధ్యాత్మిక, కళారంగ సేవలను కొనియాడారు.

పవర్ ప్లాంట్ వద్దే వద్దు

సరుబుజ్జిలి మండలం వెన్నెలవలస వద్ద నిర్మించనున్న థర్మల్ పవర్ ప్లాంట్ వద్దే వద్దు అంటూ నిరసన తెలిపారు. శనివారం వెన్నెలవలసలో ప్లాంట్ రద్దు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం ప్రతిపాదన ప్రతులను తగులబెట్టారు. ఆర్టీఐ రవికాంత్, సురేష్, గిరిజనులు పాల్గొన్నారు. పోరాట కమిటీ అధ్యక్షుడు సురేష్, కోశాధికారి రవికాంత్ ఇతర సభ్యులు ప్లకార్డులతో ప్లాంట్ ప్రతిపాదన ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోరారు. – న్యూస్‌టుడే, సరుబుజ్జిలి, బూర్జ

నిరసన తెలుపుతున్న గిరిజనులు

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గొండు శంకర్

ఘనంగా హారికా కన్‌స్ట్రక్షన్ వార్షికోత్సవం

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని హారికా కన్‌స్ట్రక్షన్ సంస్థ వార్షికోత్సవం శనివారం వారి కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే గొండు శంకర్, డీసీసీబీ అధ్యక్షుడు శివ్వాల సూర్యనారాయణ, మాజీ శాసన సభ్యురాలు గొండు లక్ష్మీదేవితో పాటు పలు పార్టీలకు చెందిన నాయకులు పిసిని చంద్రమోహన్, సిరిపురపు తేజేశ్వరరావు, ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు, ఎం.వి.పద్మావతి, పాండ్రంకి శంకర్, మామిడి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల ఆశలపై నీళ్లు

లావేరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేసి పేద విద్యార్థుల వైద్య విద్య చదువుకోవాలనే ఆశలపై నీళ్లు చల్లిందని ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ విమర్శించారు. శనివారం లావేరు మండలం వెంకటాపురంలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా ప్రజలతో కరపత్రాలపై సంతకాలు చేయించారు. వైకాపా మండలాధ్యక్షుడు రాజినాయుడు, జడ్పీటీసీ సీతంనాయుడు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో సమస్యలు పరిష్కరించండి

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్‌లో బాజాపా నాయకులు, స్టేషన్ మేనేజర్ ఉమా మహేశ్వరరావు అధ్యక్షతన కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా పలు సమస్యలు రైల్వే అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయని, అన్ని రైళ్లు ఆగటం లేదని, 2 నిమిషాల హాల్టును 5 నిమిషాలకు పెంచాలని కోరారు. బాజాపా నాయకులు సారు కిరణ్, రంగ, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

వైద్యసేవలు సక్రమంగా అందించాలి

జి.సిగడాం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఆరోగ్య ఉప కేంద్రాల నుంచి ప్రజలకు వైద్యసేవలు సక్రమంగా అందించాలని జిల్లా ఉప వైద్యాధికారి ధర్మేంద్ర అన్నారు. జి.సిగడాం మండలం పెంట, మెట్టవలస గ్రామాల్లో ఆరోగ్య ఉప కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించారు.

ప్రాథమిక చికిత్సపై అవగాహన అవసరం

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక వైద్య చికిత్స అందించడంపై అవగాహన అవసరమని రెడ్‌క్రాస్ జిల్లా మేనేజర్ కె.సత్యనారాయణ అన్నారు. కొయ్యాం జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్యం, ప్రథమ చికిత్స, వైపరీత్యాలపై అవగాహన నిర్వహించారు.

బూత్‌స్థాయి ఏజెంట్ల వివరాలు ఇవ్వాలి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: రాజకీయ పార్టీలు పోలింగ్ బూత్ ఏజెంట్ల వివరాలను అందించాలని శ్రీకాకుళం ఆర్డీవో కె.సాయిప్రత్యూష తెలిపారు. ఆర్డీవో కార్యాలయంలో శ్రీకాకుళం నియోజకవర్గ రాజకీయ పార్టీల నేతలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఓటర్ మ్యాపింగ్ 44.48 శాతం పూర్తయినట్లు చెప్పారు. శ్రీకాకుళం, గార తహసీల్దార్లు ఎస్.గణపతిరావు, చక్రవర్తి, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: విశ్రాంత ఉద్యోగుల బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఆ సంఘ ప్రధాన కార్యదర్శి బొడ్డేపల్లి జనార్దనరావు అన్నారు. శనివారం స్థానిక ఉపఖజానా కార్యాలయం ఆవరణలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. 12 శాతం పీఆర్సీ, 30 శాతం డీఆర్ ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో సంఘ గౌరవాధ్యక్షుడు తొగరాపల్లి మోహనరావు, హెచ్.వి.సత్యనారాయణ, డి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

నేత్ర సంరక్షణ తప్పనిసరి

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: పోలీసుల విధి నిర్వహణలో కంటి సంరక్షణ అవసరమైన యాంటీ-గ్లేర్ కళ్లద్దాలను ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి అందజేశారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో కంప్యూటర్ కానిస్టేబుళ్లు, ఐటీ కోర్ సిబ్బంది, డీసీఆర్బీ, పోలీసు కార్యాలయ ఉద్యోగులకు పంపిణీ చేశారు.

అల్లో యూనివర్సిటీ ఆధ్వర్యంలో నియామకాలు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: సాంకేతికరంగంలో ఉపాధి అవకాశాలను యువత అందిపుచ్చుకునేలా ప్రతిభ ఆధారిత నియామకాలను అల్లో యూనివర్సిటీ హైరింగ్ టోర్నమెంట్ అనే సంస్థ శనివారం చేపట్టింది. నగరంలోని బృందావన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రారంభించారు. పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా పలువురిని నియమించారు. 20కి పైగా ప్రముఖ కంపెనీలకు చెందిన మానవ వనరుల ప్రతినిధులు, మెంటార్లు పాల్గొన్నారు.

డిప్యూటీ డీఈవో విచారణ

ఉపాధ్యాయులను విచారిస్తున్న విజయకుమారి

పొందూరు, పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు మండలం తాడివలస జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బల్ల కంతయ్యపై శనివారం శ్రీకాకుళం ఉప విద్యాశాఖాధికారిణి ఆర్.విజయకుమారి, ఎంఈవో-1 వాగ్దేవి విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన పైడి విజయ్‌కుమార్ ఆర్థిక అవకతవకలు జరిగినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు. 2023లో కొన్ని చెట్లు నరికి విక్రయించి నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఈనేపథ్యంలో ఫిర్యాదుదారు సమక్షంలో వివరాలు సేకరించారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని ఉప విద్యాశాఖాధికారిణి విజయకుమారి తెలిపారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ప్రార్థనా మందిరాలు, దేవాలయాలు, చర్చిలు, మసీదుల వద్ద పబ్లిక్ సేఫ్టీ నిబంధనల చట్టం అనుసరించి భద్రతా నియమాలు పాటించాలని పోలీసులు తెలిపారు. మసీదు, చర్చి, దేవాదాయ శాఖ అధికారులకు లేఖలు అందజేశారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్ ఊసవానిపేట గేటు సమీపంలో శనివారం గుర్తు తెలియని వ్యక్తి(60) రైలు ఢీకొని మృతి చెందినట్లు జీఆర్పీ ఎస్ఐ మధుసూదనరావు తెలిపారు. మృతుని కుడి చేతిపైన పువ్వు గుర్తు పచ్చబొట్టు ఉందని, నీలం, తెలుపు, నలుపు చారలు కలిగిన టీషర్టు, తెలుపు, నీలం రంగు లుంగీ ధరించినట్లు వివరించారు. మృతదేహాన్ని శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించామన్నారు. వివరాలకు 94934 74582, 91103 05494 నంబర్లను సంప్రదించాలని ఎస్ఐ తెలిపారు.

అర్హులకు ఇళ్లు మంజూరు చేయండి

30 నెలలుగా గౌరవభృతి అందలేదని ఎంపీటీసీ సభ్యుల ఆందోళన

ఇళ్ల మంజూరుపై గృహనిర్మాణశాఖ ఏఈ రమేష్‌ని ప్రశ్నిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు సీతంనాయుడు

లావేరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు కొత్తగా ఇళ్లు మంజూరు చేయాలని జడ్పీటీసీ మీసాల సీతంనాయుడు అన్నారు. శనివారం లావేరు మండల కార్యాలయంలో ఎంపీపీ లుట్ల అమ్మాజమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఇంజినీరింగ్ సహాయకులు కూటమి నాయకులు చెప్పిన వారికి మాత్రమే ఇళ్లు మంజూరు చేసేందుకు గుర్తిస్తున్నారని, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులకు సమాచారం ఇవ్వడం లేదని గృహనిర్మాణశాఖ ఏఈ రమేష్‌ను జడ్పీటీసీ సభ్యులు నిలదీశారు. పత్తి పంటను కొనుగోలు చేయడం లేదని అదపాక ఎంపీటీసీ సభ్యులు సత్యం ఆందోళన వ్యక్తం చేశారు. 30 నెలలుగా ఎంపీటీసీ సభ్యులకు గౌరవ భృతి చెల్లించలేదని సభ్యులు ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పద్మజ, మండల పరిషత్ పర్యవేక్షకులు సునీత, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తెరలు కడదాం.. దోమల భరతం పడదాం..

పురపాలికలో మొత్తం గృహాలు: 14,321	జనాభా: సుమారు 49,000	గుర్తించిన మరుగుదొడ్లు: 16,630

'దోమ తెరలు కడదాం.. దోమల భరతం పడదాం.. ప్రతి నెలా దోమల కోసం పెట్టే ఖర్చు జీరో చేద్దాం.' నినాదంతో ఆమదాలవలస మున్సిపాలిటీ కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కేవలం రూ.20 ఖర్చుతో దోమలను నివారించేందుకు ప్రణాళిక రూపొందించారు. మున్సిపాలిటీ పరిధిలో మరుగుదొడ్లు ఉన్న ప్రతి సెప్టిక్ ట్యాంక్ గొట్టానికి పైభాగంలో నెట్(తెరలు) కట్టేలా ఏర్పాట్లు చేయాలని, దీన్ని ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని, పట్టణ ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అవగాహన కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇందుకు తగినట్లుగా పుర అధికారులు కార్యాచరణ రూపొందించారు.

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

❖ నివాస గృహాలు, వాణిజ్య సముదాయాలు, ప్రభుత్వ కార్యాలయాలు.. ఇలా అన్నింట్లో మరుగుదొడ్ల గాలిగొట్టాలకు తెరలు కడతారు. ఇలా చేయడం వల్ల దోమలు 80 శాతం వరకు నివారించవచ్చునని భావిస్తున్నారు. దీనిపై మహిళలకు అవగాహన కల్పిస్తూ పలు కార్యక్రమాలు చేపట్టనున్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే ప్రతి ఇంటి మరుగుదొడ్లకు ఉన్న గొట్టాలకు తెరలు అమర్చే ఏర్పాటు చేస్తున్నారు.

దోమలు వృద్ధి చెందేది ఇలా..

★ సహజంగా దోమలు సాయంత్రం 4 గంటల తర్వాత అవి ఏర్పాటు చేసుకున్న ప్రాంతాల నుంచి జనావాసాల్లోకి వస్తాయి. తిరిగి ఉదయం 6 గంటలకు వెళ్లిపోతాయి.

★ 90 శాతం మరుగుదొడ్ల గాలిగొట్టాల ద్వారా లోపలకి వెళ్లి సెప్టిక్ ట్యాంకులో నివాసం ఏర్పరచుకుంటాయి.

★ అక్కడే గుడ్లు పెట్టి సంతతి వృద్ధి చెందేలా చేస్తాయి. మిగిలిన పది శాతం కాలువల్లో ఉంటాయి.

★ గొట్టాలకు తెరలు కట్టడం వల్ల లోపలకు వెళ్లిన దోమలు తిరిగి బయటకు రాలేక అక్కడే చనిపోతాయి. తద్వారా దోమలు ఉత్పత్తి ఆగిపోతుంది.

★ దోమ జీవితకాలం చాలా తక్కువ. బయట ఉన్నవి కొద్ది రోజులకే చనిపోతాయి అన్నిచోట్లా సామూహికంగా ఇలా తెరలు కడితే ఫలితాలు ఉంటాయని అధికారులు చెబుతున్నారు.

శతశాతం ఫలితాలు..

మరుగుదొడ్ల గొట్టాలకు తెరలు కట్టడం ద్వారా దోమలు సమస్య తగ్గుతుంది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో అమలు చేస్తున్నాం. ఫలితాలొస్తున్నాయి. ప్రజలు స్వచ్ఛందంగా తెరలు కట్టాలి. మొదటిసారి సామూహికంగా ప్రజలు చేస్తే, రెండో విడతగా ప్రతిగాలి గొట్టానికి తెరలు కట్టే ఏర్పాట్లు పురపాలిక చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. – టి.రవి, పుర కమిషనర్, ఆమదాలవలస

ముక్కంటి సేవలు సులభతరం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీజ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి సేవలు మరింత సులభతరంగా భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఆలయ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. సుదూర ప్రాంతాల నుంచి ఆలయ సందర్శనకు వచ్చే భక్తుల సౌకర్యార్థం వాట్సప్ ద్వారా సేవలను పొందేలా చేస్తున్నట్లు ఈవో బాపిరెడ్డి తెలిపారు. యాత్రికుల సేవలు, ప్రసాదాలు, దర్శనం, వసతి సౌకర్యం నమోదు చేసుకొనేందుకు ఇప్పటికే https://www.aptemples.org వెబ్‌సైట్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వివరించారు.

టికెట్ నమోదుకు వాట్సప్ నంబరు:
95523 00009

గంటల శబ్దం విన్నాకే భోజనం



ఆరవీటి రామదేవ రాయలు (1617-32) విజయనగర సామ్రాజ్యాన్ని పాలించిన చివరి పాలకులలో ఒకరు. చంద్రగిరి కోటను స్థావరంగా చేసుకొని పరిపాలించారు. ఈయన స్వామి వారికి ఆలయంలో నైవేద్యాలు సమర్పించిన తరువాత.. అక్కడి గంట శబ్దం విన్నాకే భోజనం చేసేవారని చెబుతుంటారు. మరి ఎక్కడో తిరుమల ఆలయంలో మోగిన గంట ఎలా వినిపిస్తుందనే కదా సందేహం.

● స్వామి వారి ఆలయంలో జయ విజయుల వద్ద ఘంటా మండపం ఉంది. ఇప్పటికీ అక్కడ రెండు పెద్ద గంటలున్నాయి. స్వామి వారికి గర్భాలయంలో నైవేద్యాలు సమర్పించే సమయంలో వీటిని మోగిస్తారు. మరోటి కొండపై అవ్వాచారి కోన పైభాగంలో ఉండేది. ఇంకోటి చంద్రగిరి కోటకు సమీపంలో కొండపై కోతి గుండు రాయి సమీపంలో ఏర్పాటు చేశారు. తిరుమల శ్రీవారి ఆలయంలో నైవేద్యం సమర్పించే సమయంలో మొదట మోగించేవారు.. ఆ శబ్దం విని.. అవ్వాచారి కొండపై మోగించేవారు. అది చంద్రగిరి కోట వరకు స్పష్టంగా వినిపించేది. ఈ శబ్దం విని.. కోటపై ఉన్న గంటను కొట్టేవారు. అప్పుడు ఆరవీటి రామదేవరాయలు భుజించేవారని చెబుతుంటారు.

– ఈనాడు, తిరుపతి; న్యూస్‌టుడే, తిరుపతి (తితిదే)

కునుకు కరవాయే..!

మనిషికి సరైన నిద్ర ఉంటే చేయాల్సిన పనులు సాఫీగా జరుగుతాయి. అదే నిద్రలేమికి గురైతే మరుసటి రోజు పనులపై దృష్టి పెట్టలేరు. ప్రస్తుత ఆధునిక జీవనశైలితో ప్రజలు ఒత్తిడి, ఆందోళనలకు గురవుతూ నిద్రలేమి సమస్యను ఎదుర్కొంటున్నారు. దీర్ఘకాలంపాటు ఈ సమస్య శారీరక, మానసిక సమస్యలకు హేతువుగా మారుతుందని వైద్యవర్గాలు హెచ్చరిస్తున్నాయి.

– న్యూస్‌టుడే, తిరుపతి(వైద్యవిభాగం)

కారణాలు అనేకం..

● వృత్తిపరంగా, వ్యక్తిగతంగా చాలామంది ఒత్తిడికి గురవుతుంటారు. ఆందోళన ఎక్కువై కునుకు సక్రమంగా పట్టదు.

● రాత్రి ఆలస్యంగా భోజనం చేయడం.. అదీ ఎక్కువగా తినడం వల్ల కడుపులో అసౌకర్యం, గ్యాస్ సమస్యతో నిద్ర పట్టదు.

● కుంగుబాటు, రక్తపోటు, నొప్పి నివారణ, బరువు తగ్గించే మందులు నిద్రకు ఆటంకం కలిగిస్తాయి.

● అధిక బరువుతో గురక (స్లీప్ అప్నియా) నిద్రలేమికి కారణమవుతోంది. రుయా మానసిక వైద్య విభాగానికి రోజూ 10 - 15 మంది నిద్రలేమి సమస్యతో వస్తున్నారు.

● పొగతాగడం, మద్యం అలవాటు నిద్రలేమిని మరింత ఎక్కువ చేస్తాయి. ఆల్కహాల్ తీసుకున్న తర్వాత కొద్ది గంటలు నిద్ర పట్టినట్లు ఉంటుంది. కానీ మత్తు వదిలిన తర్వాత నిద్రపట్టదు.

● జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి. ఇంట్లో చేసిన ఆహార పదార్థాలు తీసుకోవడం మంచిది.

సమస్యలు ఎన్నెన్నో...

● రోడ్డు ప్రమాదాలకు గురికావడం
● చిరాకు, కోపం, పనులపై దృష్టి పెట్టలేకపోవడం
● ఏకాగ్రత, జ్ఞాపకశక్తి లోపించడం, చురుకుదనం తగ్గడం
● తలనొప్పి, కండరాల నొప్పి
● బైపోలార్ డిజార్డర్, స్కిజోఫ్రినియా లాంటి మానసిక రుగ్మతలు
● రక్తపోటు, గుండె జబ్బులకు దారి తీయడం
● బరువు పెరగడం
● జీవక్రియ లోపాలు, హార్మోన్ల అసమతుల్యత
● రోగ నిరోధకశక్తి తగ్గిపోవడం

6- 8 గంటలు నిద్రించాల్సిందే..

ప్రతి వ్యక్తికి రోజూ 6- 8 గంటలపాటు నాణ్యమైన నిద్ర అవసరమని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. నిద్రలేమితో ఒక్కోసారి విపరీతమైన నిర్ణయాలు తీసుకుంటారు. సరైన నిద్ర కోసం మోతాదుకు మించి మందు బిళ్లలు తీసుకుని అపస్మారక స్థితికి చేరి ఆస్పత్రులను ఆశ్రయిస్తుంటారు. నిద్ర విషయంలో కఠినంగా ఉండాల్సి ఉంది.

సరైన జీవనశైలి అవసరం

రుయాకు స్లీప్ అప్నియా, స్లీప్ హైజాన్ సమస్యలతో వస్తున్నారు. సరైన జీవనశైలిని పాటించాలి. అధిక గురకతో ఊపిరి ఆడక ఉలిక్కిపడే నిద్రలేచేవారు ప్రాణాయామం చేయాలి. వీలైతే పడుకునే అరగంట ముందు గోరువెచ్చని పాలు తీసుకోవచ్చు.

– డాక్టర్ మల్లికార్జున రావు, ప్రొఫెసర్, రుయా మానసిక వైద్య విభాగం

ఏం చేయాలి..?

● బరువును నియంత్రణలో పెట్టుకోవడం
● మంచి నిద్ర కోసం పడక గదిని సౌకర్యంగా ఉండేలా చూసుకోవాలి
● నిద్రపోయే రెండు గంటల ముందు టీవీ, చరవాణులు పక్కన పెట్టాలి
● ఒత్తిడిని దరిచేరనీయకూడదు. ఉపశమనం కోసం మనసుకు నచ్చిన పనిలో నిమగ్నమవ్వాలి
● వ్యాయామంతో మంచి నిద్ర పడుతుంది.
● కుటుంబ సంబంధాలు ముఖ్యం.

పుస్తకం దిద్దిన జీవితం



తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: ఫ్యాషన్, ట్రెండ్ అని టాటూలు వేయించుకునే వారి మధ్య.. పుస్తక పఠనం ద్వారా కలిగే చైతన్యం, జ్ఞానం ప్రాధాన్యాన్ని అందరికీ తెలియజేయాలని వినూత్నంగా ఆలోచించారు శ్రీపద్మావతి మహిళా వర్సిటీ ఎమ్మెస్సీ క్లినికల్ సైకాలజీ విద్యార్థిని లోకపావని. ఒకవైపు తెరచిన పుస్తకం.. మరోవైపు ఆ పుస్తక పుటల నుంచి ఆకాశానికి ఎగురుతున్న పక్షుల చిత్రాన్ని ఆమె తన చేతిపై టాటూగా వేయించుకున్నారు. ఆమె ఇంకేమంటున్నారంటే..

మందులా పని చేసింది..

నాలోని సమస్యలు సరిదిద్దుకోవడానికి పుస్తకం నాకు మందులా పనిచేసింది. నాన్న క్యాన్సర్‌తో చెన్నైలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. నన్ను నేను ఓదార్చుకోవడానికి చెన్నై ఫుట్‌పాత్‌పై దొరికే పుస్తకాలు కొని చదివేదాన్ని. అలా అక్కడ దొరికిన ‘ట్యూస్‌డే విత్ మోరీ’ పుస్తకం నా జీవితంలో చాలామార్పులు తెచ్చింది.

బహుమతులుగా ఇచ్చా: వివాహాలు, పుట్టినరోజులు, ఇతర శుభకార్యాలకు వెళ్తే పుస్తకాలే బహుమతిగా ఇస్తా. నేను చదివిన దాదాపు 500 పుస్తకాలను నా స్నేహితులు, బంధువులు, విద్యార్థులకు పంచా. భవిష్యత్తులో తిరుపతిలో ఒక బుక్ హబ్ ఏర్పాటు చేయాలని ఉంది.

తుక్కుతుక్కుగా తినేశారు

● పేదల పేరుతో బోగస్ సంస్థలు
● రంగంలోకి సీజీఎస్‌టీ అధికారులు

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: పేదలే లక్ష్యంగా స్క్రాప్ (తుక్కు) మాఫియా చెలరేగుతోంది. అడ్డదారుల్లో పన్ను ఎగవేస్తూ, ఐటీసీ రూపంలో ప్రభుత్వ సొమ్ము కాజేస్తోంది. చిత్తూరు కేంద్రంగా ఓ స్క్రాప్ వ్యాపారి ఆ వ్యాపారంలో డాన్‌గా ఎదిగాడు. కర్ణాటక, తమిళనాడు, ఆంధ్ర, తెలంగాణల్లో తన సామ్రాజ్యాన్ని విస్తరించాడు. బినామీ పేర్లతో సరకు విక్రయించి రూ.కోట్లు కొల్లగొడుతూ, కేంద్ర ప్రభుత్వానికి సీజీఎస్‌టీని ఎగవేస్తున్నాడు. బోగస్ రిజిస్ట్రేషన్లతో దొంగ బిల్లులు సృష్టించి ఇనుప తుక్కును విక్రయిస్తున్నాడు. రూ.కోట్లలో పన్ను ఎగవేస్తుండగా, రిజిస్ట్రేషన్ ఉన్న వారి పేరుతో సీజీఎస్‌టీ అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు.

రూ.12.32 కోట్లకు నోటీసులు

చిత్తూరు నగరంలోని ఓ చిరు వ్యాపారి రెండేళ్ల క్రితం రూ.10 వేలకు ఆశపడి తన ఆధార్, సిమ్ కార్డు, బ్యాంకు ఖాతా నంబర్లను స్క్రాప్ మాఫియాకు ఇచ్చాడు. అంతే అతని పేరుతో ఓ సంస్థ రిజిస్టరైంది. ఆ సంస్థ పేరుతో తుక్కు క్రయవిక్రయాలు జరిపి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) తీసుకున్నారు. 2024 అక్టోబరు నుంచి ఈ ఏడాది జులై వరకు ఆర్థిక లావాదేవీలకు సంబంధించి రూ.12.32 కోట్లు సీజీఎస్‌టీ చెల్లించాలని నోటీసులిచ్చారు.

బినామీ పేర్లతో ఎలాగంటే..

చిరు వ్యాపారులు, రోజు వారీ కూలీలకు రూ.10 వేలు, రూ.20 వేలు ఇచ్చి వారి ఆధార్, పాన్ కార్డు, బ్యాంకు ఖాతా, సిమ్ కార్డు తీసుకుంటారు. వారికి తెలియకుండానే సీజీఎస్‌టీ రిజిస్ట్రేషన్ చేయించి స్క్రాప్ క్రయవిక్రయాలు చేస్తున్నారు. ప్రభుత్వానికి పన్ను ఎగవేస్తున్నారు. పన్ను చెల్లించాలని ఏ పేరుతో రిజిస్ట్రేషన్ ఉందో వారు నోటీసులు అందుకుంటున్నారు.

ఎలా చేస్తారంటే..

స్థానికంగానే తుక్కు కొంటారు.. ఇక్కడే విక్రయిస్తారు. వీటికి బిల్లులు ఉండవు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లోని కొందరు వ్యాపారుల నుంచి ఆ తుక్కు కొన్నట్లు నకిలీ బిల్లులు తెచ్చుకుంటారు. బినామీ పేర్లతో ఇక్కడ రిజిస్ట్రేషన్ అయిన సంస్థల పేరుతో ఐటీసీ ఫైల్ చేసి ప్రభుత్వ సొమ్మును అప్పనంగా కాజేస్తున్నారు.

రూ.200 కోట్లు..

ఉమ్మడి జిల్లాలో బోగస్ సంస్థలు ఏటా రూ.200 కోట్లకు పైగా ఐటీసీ రూపంలో అక్రమంగా కాజేస్తున్నట్లు అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు.

దళవాయి చెరువును ‘మట్టి’బెడుతున్నారు

చెరువులో మట్టి తరలిస్తున్న టిప్పర్లు

సహజ వనరులను అక్రమార్కులు ఎంచక్కా కొల్లగొట్టేస్తున్నారు. తిరుపతి గ్రామీణ మండలంలోని పెరుమాళ్లపల్లి పంచాయతీలోని దళవాయి చెరువులో ఇదే జరుగుతోంది. నాలుగు నెలలకు ముందు మండలానికి చెందిన ఓ నాయకుడు అనుమతి లేకుండా సుమారు రెండు ఎకరాల్లో 15 అడుగుల లోతుతో జాతీయ రహదారికి మట్టిని తరలించేశారు. స్థానికులు అడ్డుకోవడం, పత్రికల్లో కథనాలు వెలువడటంతో అప్పట్లో వెనక్కు తగ్గారు. తాజాగా రెండు హిటాచీలు, పది టిప్పర్లతో పట్టపగలే సుమారు 15 అడుగుల లోతుతో మట్టి తరలించేస్తున్నారు. టిప్పర్ మట్టి రూ.7-10 వేల వరకు విక్రయిస్తూ ఎటువంటి సీనరేజ్ చెల్లించకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి రూ.లక్షల్లో గండిపడుతోంది.

– న్యూస్‌టుడే, తిరుపతి (గ్రామీణం)

2.62 లక్షల పింఛన్లు

తిరుపతి (భవానీనగర్), న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లు డిసెంబరులో 2,62,108 మంది లబ్ధిదారులకు రూ.112.69 కోట్లు విడుదల చేశారు.

WANTED
A well established Barcode Labels Manufacturing Company required young and dynamic
MARKETING EXECUTIVES
Age : Below 35 years
Salary: 20,000 to 25,000
Qual: Any Degree with Two Wheeler, No Sales Target
WEBPROS SOLUTIONS
MR PALLI CIRCLE, TIRUPATI
9063360407

గండ్లు పూడ్చరు.. కడగండ్లు తీర్చరు

సత్యవేడు నియోజకవర్గం కేవీబీపురం మండలంలోని ఓళూరు రాయల చెరువుకు నవంబరు 5న గండిపడింది. దీంతో పాతపాళెం అరుంధతివాడ, కళ్లత్తూరు ఎస్సీ కాలనీ, ఎల్‌ఎల్ పురం గ్రామాల్లోకి నీరు చేరింది. సుమారు 820 కుటుంబాలకు కట్టుబట్టలే మిగిలాయి. చెరువుకు గండిపడి 25 రోజులైనా ఇప్పటివరకు తాత్కాలిక పనులు కూడా చేపట్టలేదు.

చెరువులకు మరోసారి దిత్వా తుపాను ముప్పు

కేబీఆర్‌పురంగలో ఖాళీగా కనిపిస్తున్న ఓళూరు రాయల చెరువు

తిరుపతి జిల్లాలో	
మొత్తం చెరువులు:	3991
మొంథాతో దెబ్బతిన్నవి:	355
మరమ్మతులకు చేసిన ప్రతిపాదనలు:	రూ.15.18 కోట్లు

పుత్తూరు, చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రైతాంగం అధికంగా చెరువులు, బోర్లు, బావుల మీదే ఆధారపడి సాగు చేస్తుంటారు. ఈ చెరువులన్నీ గతంలో సంస్థానాలను పాలించిన రాజులు నిర్మించినవే. వీటి నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో గట్లు బలహీనపడుతున్నాయి. భారీ వర్షాలు కురిస్తే గండ్లుపడి నీరంతా వృథా అవుతోంది. ఏదైనా జరిగితే తాత్కాలిక మరమ్మతులతో చేతులు దులుపుకొంటున్నారు. మొంథా తుపాను సమయంలో పడిన గండ్లు చాలా చోట్ల ఇప్పటికీ అలాగే ఉన్నాయి. భారీ వర్షాలు కురిస్తే నీటిని నిల్వ చేసుకోలేని పరిస్థితి.

పొంచి ఉన్న మరో ఉపద్రవం

ఉమ్మడి చిత్తూరులో మొంథా ప్రభావం తక్కువే. దీంతో సుమారు 1500 చెరువుల వరకు నిండాయి. ప్రస్తుతం దిత్వా తుపాను ఉత్తర తమిళనాడులోని కారైకల్, పుదుచ్చేరి వద్ద కేంద్రీకృతమైనట్లు వాతావరణశాఖ అధికారులు చెబుతున్న నేపథ్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం నుంచే వర్షాలు పడుతున్నాయి. దీంతో చెరువులకు ప్రమాదం పొంచి ఉంది. అధికార యంత్రాంగం నష్టం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

తిరుపటీ

ఈనాడు డిజిటల్, తిరుపతి: టీ అంటే ఒక ఎమోషన్.. రోజును స్వాగతం పలికే తొలి అనుభూతి. మన దైనందిన జీవితంలో అంతర్భాగంగా మారిపోయింది. టీ తాగకపోతే ఏదో కోల్పోయిన ఫీలింగ్ వస్తుంది. అందుకే టీ అంటే ఇష్టపడే వాళ్లు బోలేడు మంది ఉంటారు. అలాంటి వారి కోసం నగరంలో 18 రకాల టీలతో చాయ్ రస్తా అందుబాటులోకి రానుంది. నగరంలో ఎస్వీ యూనివర్సిటీ వీసీ బంగ్లా వద్ద, రెండోది బస్టాండు సమీపంలోని శ్రీనివాసం దగ్గర ఏర్పాటు చేయనున్నారు. మెప్మా ఆధ్వర్యంలో నడిచే దీన్ని స్వయం సహాయక సంఘాల సభ్యులు నిర్వహించనున్నారు. ఇప్పటికే లబ్ధిదారులను ఇద్దరిని ఎంపిక చేశారు. ఒక్కో సభ్యురాలికి రూ.6 లక్షల బ్యాంకు రుణం అందించేందుకు మెప్మా కృషి చేస్తుంది. ఇటీవల నారా భువనేశ్వరి కుప్పంలో ‘చాయ్ రస్తా’ను ప్రారంభించారు. డిసెంబర్‌లో తిరుపతిలో ప్రారంభించేందుకు పనులు చురుగ్గా సాగుతున్నాయి.

4 నియోజకవర్గాలపై దిత్వా ప్రభావం

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: రానున్న రెండురోజులు దిత్వా తుపాను జిల్లాలోని శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, సత్యవేడు, గూడూరు నియోజకవర్గాలో తీవ్ర ప్రభావం చూపనుంది. తహసీల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయడంతోపాటు అన్ని శాఖల అధికారులు 24 గంటలపాటు ప్రజలకు అందుబాటులో ఉండాలంటూ కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఆదేశాలు జారీచేశారు. శనివారం కలెక్టర్, ఎస్పీ సుబ్బరాయుడు అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

కంట్రోల్ కేంద్రాలు ఇలా..

తిరుపతి కలెక్టరేట్:	0877-2236007
శ్రీకాళహస్తి ఆర్డీవో:	85550 03504
గూడూరు ఆర్డీవో :	08624-252807/ 85000 08279
సూళ్లూరుపేట ఆర్డీవో:	08623-295345
సత్యవేడు తహసీల్దార్ :	91775 59291
తిరుపతి ఆర్డీవో :	70321 57040

శనివారం వర్షపాతం మి.మీ.లలో

పెళ్లకూరు: 32.02, తొట్టంబేడు 30, దొరవారిసత్రం 20.06, సూళ్లూరుపేట 17.04, శ్రీకాళహస్తి 17 బీఎన్‌కండ్రిగ16.06, చిట్టమూరు15.06, ఏర్పేడు 14.06, వరదయ్యపాళెం 10.08.

104FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈస్ బ్యూటీఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశి వాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - రా॥ 7
# హాష్‌టాగ్	రా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

పనులు అటకెక్కించారు.. సిమెంటు గడ్డ కట్టించారు

నాగలాపురం మండలంలోని వేంబాకం ఉన్నత పాఠశాలలో గత ప్రభుత్వ హయాంలో ‘నాడు-నేడు’ పథకంలో భాగంగా చేపట్టిన పనులు మధ్యలోనే వదిలేశారు. నిర్మాణ పనుల కోసం తీసుకొచ్చిన 150 సిమెంటు బస్తాలు.. వాడకపోవడంతో గడ్డకట్టి పనికిరాకుండా పోయాయి. ఇనుప కమ్మీలు, ఇతర సామగ్రినైనా వినియోగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, నాగలాపురం**

కబడ్డీలో మన సివంగులు

రాష్ట్ర జట్టు కెప్టెన్, వైస్‌కెప్టెన్లుగా ‘పద్మావతి’ విద్యార్థినులు

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: చదువులో ప్రతిభ చూపుతూ.. క్రీడల్లోనూ ఉన్నత శిఖరాలు అధిరోహిస్తున్నారు శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినులు. ఇప్పటివరకు జిల్లా, రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో విజయాలు సాధించిన సీఈసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు ఎం.లిఖిత, బి.బి.లోహిత ఇప్పుడు జాతీయ స్థాయి జట్టులో కీలక హోదాలకు ఎంపికయ్యారు. డిసెంబరు 20న మహారాష్ట్రలో జరిగే పోటీలకు రాష్ట్రం తరపున ఆడనున్న జట్టుకు కెప్టెన్‌గా, వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యారు.

కెప్టెన్‌గా ఎంపికవడం గర్వకారణం

మాది చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం బూరగపల్లి. నాన్న మమ్మల్ని చిన్నప్పుడే వదిలి వెళ్లిపోయారు. అమ్మ మతిస్థిమితం కోల్పోయింది. పెద్దమ్మ అమరావతమ్మే నన్ను పెంచారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న సమయంలో మా ఉపాధ్యాయుడు రాజేంద్రబాబు క్రీడల్లో ప్రోత్సహించారు. 2023 నుంచి కబడ్డీ జట్టుకు నేనే కెప్టెన్. మధ్యప్రదేశ్, జమ్మూకశ్మీర్, రాయచోటి, చౌడేపల్లిలో జరిగిన పలు పోటీల్లో నాయకత్వం వహించి జట్టును గెలిపించడంలో ప్రముఖపాత్ర పోషించా. ఇటీవల కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించా. రాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా ఎంపికవ్వడం గర్వంగా ఉంది. అంతర్జాతీయ స్థాయిలో ఆడటమే నా కల. సైన్యంలో ఆఫీసర్‌గా పనిచేయడం నా లక్ష్యం. – ఎం.లిఖిత

భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం నా కల

మాది నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం బిరదవోలు. నాన్న రంగయ్య వ్యవసాయం చేస్తూ ఆటో నడుపుతున్నారు. అమ్మ అనిత గృహిణి. నాకు చదువుతోపాటు క్రీడలంటే చాలా ఇష్టం. ఇంటర్‌లో పద్మావతి కళాశాలలో చేరాక కబడ్డీలో శిక్షణ తీసుకున్నా. 2024లో రాయచోటిలో ప్రతిభచాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యా. ఇటీవల కర్నూలులో జరిగిన పోటీల్లో జట్టు మొదటి స్థానంలో నిలిచింది. డిసెంబరులో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టుకు వైస్‌కెప్టెన్‌గా ఎంపికవడం ఆనందంగా ఉంది. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం నా కల. భవిష్యత్తులో పోలీసు అధికారిగా సేవలందించాలనుకుంటున్నా. – బి.పి.లోహిత

(c) eenadu

తెల్లకోటు తొడిగి.. సంబరాల్లో మునిగి

ఎస్వీ ప్రభుత్వ వైద్య కళాశాలలో సంబరాలు అంబరన్నాంటాయి. శనివారం ఫ్రెషర్స్ డేను పురస్కరించుకుని భువన విజయం ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు వివిధ వేషధారణలు.. నృత్యాలతో అలరించారు.. సెల్ఫీ పాయింట్‌లో స్వీయచిత్రాలు తీసుకుంటూ ఆనందంగా కనిపించారు. శనివారం ఉదయం వైట్‌కోట్ కార్యక్రమం నిర్వహించినట్లు సీనియర్ విద్యార్థులు తెలిపారు. **- ఈనాడు, తిరుపతి**

నిరుద్యోగ యువతకు స్వయంఉపాధి శిక్షణ

చంద్రగిరి, న్యూస్‌టుడే: చంద్రగిరిలోని యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో పురుషులకు రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండిషనింగ్(ఏసీ)ల మరమ్మతులు, సర్వీసింగ్‌పై డిసెంబరు 8 నుంచి 31 రోజులపాటు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ పి.సురేష్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పదోతరగతి చదివిన 19-45 ఏళ్లలోపువారు అర్హులన్నారు. వివరాలకు 79896 80587, 94949 51289, 63017 17672లో సంప్రదించాలని ఆయన కోరారు.

అదివో.. అల్లదివో..

■ తిరుమల రెండో ఘాట్‌లో సహజశిలా స్వరూపం

శేషాచలం అటవీప్రాంతం అరుదైన వృక్ష సంపదకు నిలయంగానే కాకుండా సహజసిద్ధమైన కొండలకు ప్రసిద్ధిగాంచింది. అందులో రెండో ఘాట్ రోడ్డులోని అఖరు మలుపు వద్ద ఉన్న కొండపై శ్రీవారి సహజ శిలాస్వరూపం భక్తులను ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతంలో స్థానికులు కొందరు వెళ్లి అభిషేకాలు చేయడం, మాలలు వేయడం చేసేవారు. అయితే కొండపైకి వెళ్లడం ప్రమాదకరం కావడం, సహజశిలా స్వరూపం దెబ్బతినే అవకాశం ఉండటంతో తితిదే భక్తుల ప్రవేశాన్ని నిషేధించింది. వాహనాల్లో కొండపైకి వచ్చే భక్తులు సమీపంలో దిగి శ్రీవారి సహజ శిలాస్వరూపానికి నమస్కరించుకుని తిరుమలకు చేరుకోవడం ఇప్పటికీ కొనసాగుతోంది.

- న్యూస్‌టుడే, తిరుమల



ఎన్‌సీసీ శిక్షణ.. భవితకు నిచ్చెన

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో క్రమశిక్షణ, సేవాభావం, సామాజిక సేవ, నైతిక అంశాలను పెంపొందించడంతో పాటు దేశభక్తి, రక్షణలో భాగస్వాములయ్యే ఆలోచననూ ఎన్‌సీసీ కల్పిస్తోంది. పుంగనూరు శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2015-16 ఏడాదిలో ఎన్‌సీసీ ఏర్పాటైంది. విద్యార్థుల్లో క్రమశిక్షణ కోసం ఎన్‌సీసీలో చేరేలా ప్రోత్సాహం సన్నే, మరో వైపు విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్తును కల్పించేందుకు ప్రిన్సిపల్ వెంకటేశులు, వైస్ ప్రిన్సిపల్ రాజశేఖర్, ఎన్‌సీసీ అధికారి సోమరాజు కృషి చేస్తున్నారు. నవంబరు 26న కళాశాల నుంచి ఐదుగురు ఎన్‌సీసీ కేడెట్లు మహారాష్ట్రలో జరిగే 'ఆర్మీ అటాచ్‌మెంట్ క్యాంప్'లో శిక్షణకు వెళ్లారు. వారిపై న్యూస్‌టుడే కథనం.

కళాశాలలో పరేడ్ నిర్వహిస్తున్న ఎన్‌సీసీ కేడెట్లు

చదువుతో పాటు క్రమశిక్షణ

చదువుతో పాటు క్రమశిక్షణ ఒక్క ఎన్‌సీసీతోనే సాధ్యం. ఎన్‌సీసీలోని సీనియర్లు అంకితభావంతో పాటు వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడాన్ని పరిశీలించి ఎన్‌సీసీలో చేరాలని నిశ్చయించుకున్నా. ఆర్మీ అటాచ్‌మెంట్ క్యాంప్, సీఏటీసీ, ఆర్మీ తదితర శిబిరాల్లో పాల్గొని ప్రతిభ చాటాను. జూనియర్ అండర్ ఆఫీసర్‌గా ఉన్నాను. **- పి.సాయితేజ, బీకాం, తృతీయ**

చాలా ఆసక్తి

నా పేరు ముబారక్ తాజ్. బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్నా. నాకు ఎన్‌సీసీ అంటే చాలా ఆసక్తి. ఎన్‌సీసీ కేడెట్‌గా ఎంపికయ్యా. ఎన్‌సీసీలో చేరిన తర్వాత స్టేట్ క్యాంపులో సహా ట్రెక్కింగ్, ఏటీసీ, సీఏటీసీ, గుంటూరు తదితర మూడు శిబిరాల్లో సత్తా చాటా. అండర్ 35 బెటాలియన్‌లో ఉన్నా. **- ఎస్.ముబారక్ తాజ్, బీకాం, తృతీయ**

పరకామణి కేసులో భూమనే సూత్రధారి: పట్టాభిరామ్

తిరుపతి (భవానీనగర్): పరకామణి చోరీ కేసులో తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డే సూత్రధారని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. ఆయనతోపాటు తితిదే మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, అప్పటి ఈవో ధర్మారెడ్డిలు కీలకపాత్ర పోషించారన్నారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బోర్డు సమావేశంలో కేసు రాజీ అంశాన్ని ఆమోదించారని, ఈ కేసులో భూమన ఆదేశాలతో విచారణాధికారులు పనిచేశారని పేర్కొన్నారు. పరకామణి కేసులో వ్యవహారాలను పక్కదారి పట్టించారని, ఈ కేసులో కీలక వ్యక్తి అయిన పూర్వ ఏవీఎస్వో సతీష్‌కుమార్ దారుణ హత్య వెనుక భూమన పాత్ర ఉందని ఆయన ఆరోపించారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

పద్మశాలి కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు పద్మశాలి కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ వధూవరుల ఆత్మీయ వేదిక 'ఈనాడు పెళ్లిపందిరి', పద్మశాలి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్, రైల్వే కాలనీలోని ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (30 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91547 72006 91543 66099 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

పదేపదే నేరాలకు పాల్పడితే పీడీ యాక్ట్

ఆరుగురు గంజాయి నేరస్థులపై చర్యలు

ఎస్పీ సుబ్బరాయుడు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: పదేపదే నేరాలకు పాల్పడితే ముందస్తు నిర్బంధం (పీడీ యాక్ట్) కింద జైలుకు పంపుతామని ఎస్పీ సుబ్బరాయుడు హెచ్చరించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా.. విక్రయాలు సాగించే ఆరుగురిపై పీడీ యాక్ట్ నమోదు చేసినట్లు మీడియాకు వెల్లడించారు. ఇదివరకే ఏడుగురిపై పెట్టినట్లు పేర్కొన్నారు. వాటికి సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే పోలీస్ కంట్రోల్ రూమ్, 112కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అదనపు ఎస్పీ రవి మనోహరాచారి, డీఎస్పీలు మూర్తి, చెంచుబాబు, సీఐ సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిందితులు వీరే...

● శ్రీకాళహస్తి పట్టణం శ్రీరామ్‌నగర్‌కు చెందిన కరణి సాయికుమార్ (22) శ్రీకాళహస్తి వన్‌టౌన్, తొట్టంబేడు పోలీస్ స్టేషన్‌లో గంజాయి, మాదకద్రవ్యాలు, హత్య, దొమ్మి కేసుల్లో నేరస్థుడిగా ఉన్నారు.

● శ్రీకాళహస్తి పట్టణం బృందమ్మ కాలనీకి చెందిన చెరుకుర్తి వంశీ (24), ఇదే పట్టణం వీఎంపల్లికి చెందిన పైపూరి వేణుగోపాల్ (45)పై రెండు చొప్పున కేసులు నమోదయ్యాయి. ఇక్కడే వీఎంపల్లికి చెందిన పరందామయ్య (58)పై ఏడు కేసుల్లో ఉన్నారు.

● తిరుపతి సమీపంలోని పద్మావతిపురానికి చెందిన సాడు హరి (28)పై తిరుచానూరు, తిరుపతి తూర్పు, పడమర, అలిపిరి, ఎస్వీయూ పీఎస్‌ల్లో 13 కేసులు నమోదయ్యాయి.

బాంబ్ ఎక్స్‌ప్లోజివ్‌లోనూ : గంజాయి కేసులతోపాటు ఎర్రచందనం, బాంబు ఎక్స్‌ప్లోసివ్ కేసుల్లోనూ తడ మండలం శ్రీసిటీకి చెందిన నల్లూ మురళి (31) నేరస్థుడిగా ఉన్నారు. 6 కేసులు నమోదయ్యాయి.

వరి, వేరుశెనగ పంటలకు బీమా వర్తింపు

తిరుపతి(వ్యవసాయం): జిల్లాలో రబీకి సంబంధించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ప్రసాదరావు ఓ ప్రకటనలో తెలిపారు. దిగుబడి ఆధారిత బీమా పథకం కింద వీటిని ఎంపిక చేయగా వరికి గ్రామాన్ని, వేరుశెనగకు మండలాన్ని యూనిట్‌గా పరిగణించనున్నట్లు పేర్కొన్నారు. ఎకరానికి రూ.630, రూ.450 చొప్పున ప్రీమియం సొమ్మును డిసెంబరులోగా చెల్లించవచ్చన్నారు. అక్టోబర్ 2025 నుంచి పంటరుణాలు తీసుకున్న రైతుల ప్రీమియం సొమ్మును బీమా సంస్థకు బ్యాంకు జమ చేస్తుందని, వద్దనుకొనే రైతులు చివరి తేదీకి వారంముందే బ్యాంకర్‌కు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

ఎస్వీయూ, ఎస్ఆర్ఎంల మధ్య అవగాహన ఒప్పందం

తిరుపతి (ఎస్వీయూ): నూతన సాంకేతిక రంగాల్లో పరిశోధనలను బలోపేతం చేసే దిశగా ఎస్వీ, ఎస్ఆర్ఎం వర్సిటీల మధ్య శనివారం అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదిరింది. ఎస్వీయూ వైస్ ఛాన్సలర్ ఛాంబర్‌లో ఈ మేరకు ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి నరసింగరావు మాట్లాడుతూ సూపర్ కంప్యూటింగ్, క్వాంటం కంప్యూటింగ్, క్వాంటం నావిగేషన్, థిన్-ఫిల్మ్ టెక్నాలజీ, డైమండ్ థిన్-ఫిల్మ్ పరిశోధన, సముద్రపు నీటి విద్యుద్విశ్లేషణ, గ్రీన్ హైడ్రోజన్‌తో కూడిన డేటా సెంటర్‌లతో సహా క్లీన్-ఎనర్జీ పరిష్కారాలు వంటి అంశాలపై ఈ అంగీకారం దృష్టి పెడుతుందని తెలిపారు. ఎస్.ఆర్.ఎం. వైస్-ఛాన్సలర్ ఆచార్య సతీష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (పరిశోధన) ఆచార్య డి.నారాయణరావు, రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ ఎం.భూపతినాయుడు పాల్గొన్నారు.

యూపీఎస్సీ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

తిరుపతి (కలెక్టరేట్): తిరుపతిలోని ఆరు కేంద్రాల్లో యూపీఎస్సీ- ఈపీఎఫ్‌వో పోస్టుల భర్తీకి ఆదివారం ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు జరగనున్న పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు డీఆర్వో నరసింహులు తెలిపారు. పలు శాఖల అధికారులతో శనివారం సమీక్షించారు.

చరవాణి హ్యాక్‌చేసి రూ.12.05 లక్షల తస్కరణ

డక్కిలి: చరవాణిని హ్యాక్‌చేసి బ్యాంకు ఖాతాలోని రూ.12.05 లక్షలను సైబర్ నేరగాళ్లు దోచుకోవడంతో బాధితుడు శనివారం పోలీసులను ఆశ్రయించాడు. దిగువ లింగసముద్రం గ్రామానికి చెందిన అత్తి భార్గవ శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివ శంకర్‌రావు తెలిపారు. నెల్లూరు రామలింగాపురంలోని ఓ బ్యాంకులో భార్గవ రూ.13.59 లక్షలు రుణంగా తీసుకుని తన ఖాతాలో ఉంచారు. ఖాతాదారు చరవాణిని హ్యాక్‌చేసి 22న నాటికి తొమ్మిది విడతలుగా కలిపి రూ.12.05 లక్షలను సైబర్ నేరగాళ్లు దోచుకున్నారు.

EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా Pioneer's కెఫిన్ లేని ఖర్జూరా గింజల కాఫీ, ఇన్‌స్టెంట్ ఎనర్జీ ఖర్జూరా పౌడర్ ప్రోడక్ట్స్‌లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారీగా అన్ని జిల్లాలలోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 9121657059, 9347727294

BUSINESS OFFER

ఆరోగ్యము వ్యాపారము సంపాదన ఈ మూడింటిని అధికముగా గల మా సంస్థ నందు ఏలాంటి పెట్టుబడి లేకుండా పనిచేయుటకు వ్యాపార భాగస్వాములు కావలెను. Ph;7989636905

స్త్రీ/ పు చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్స్‌డ్ ప్రాఫిట్ పొందండి! ✆ 7013203996/ 7013544075.

WANTED

నెల్లూరు సిటీలో మిలాన్ లైఫ్‌స్టైల్ బిల్డింగ్ ట్రంకు రోడ్డు నందు 4000 SFT గ్రౌండ్ ఫ్లోర్ ఉన్నది. మల్టి బ్రాండ్ స్పోర్ట్స్ ఫ్రాంచైజ్ కావలెను. ✆ 77803 80268, 93986 44232

FOR SALE

మంచి రన్నింగ్‌లో వున్న కంప్యూటర్స్ షాప్ మొత్తం స్టాకుతో అమ్మబడును. 18-20 లక్షల స్టాకు వుంది. నెలకు 30-40 వేల రూ. ఆదాయం కలదు. సేల్స్ & సర్వీసింగ్ షాప్ రెంట్ మంచి సెంటర్. (నా ఆరోగ్యం బాగోలేక ఇస్తున్నాను) లేదా 50% షేర్ ✆ 73305 41676 తిరుపతి

BUILDING CONSTRUCTION

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

COMPUTER PRODUCT & SERVICES

కొత్త కంప్యూటర్లు రూ. 22-28 వేలు, 1 సం. వారంటీతో UPS ఫ్రీ. సెకండ్స్, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్స్ తక్కువ ధరలకు 3 నెలల వారంటీతో పాతవి అప్‌గ్రేడ్, ఎక్స్ఛేంజి కొనబడును. ఉద్యోగస్తులకు 50% ఇన్‌స్టాల్‌మెంట్స్. SV కంప్యూటర్స్, తిరుపతి ✆ 83318 57429/ 83175 09381

EDUCATION

LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/ Lateral Entry. ✆ 93812 87629.

FINANCIAL SERVICES

All Type of Funds (Direct): Mortgage (any prop) Project with Subsidy, Startup, Chew Fin, Npa, Takeover. Low Int. ✆ 9019388175

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ః బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్: 7331161999/ 9851595951

PROFESSIONAL SERVICES

సొసైటీలు - NGOs ఎడ్యుకేషనల్ సొసైటీలు సేవా సంస్థలు గుడి, చర్చి, మసీదు కమిటీలు మహిళామండలి గ్రామసంఘాలు యూత్ అసోసియేషన్స్ అపార్ట్‌మెంట్ అసోసియేషన్స్ వెల్ఫేర్‌సొసైటీలు సేవా ఫౌండేషన్స్ ట్రస్టులు కొత్తగా డాక్యుమెంటేషన్ రిజిస్ట్రేషన్స్ కొరకు పాతవి రెన్యువల్స్ మినిట్స్ వ్రాయుటకు ఆడిట్‌ల IT రిటర్న్స్ FCRA ఆన్‌లైన్ సర్వీసులు చేయుటకు సలహా సూచనల కొరకు సంప్ర: శ్రీభాస్కర్ ఏజెన్సీస్ 9100037369

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

GENERAL

తిరుపతి పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో ఇంటి స్థలాలు, అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్ మరియు ఖాళీ సైట్లు అమ్మాలన్నా, కొనాలన్నా సంప్ర: 97030 50098, 78932 33230.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు 93999 55545.

FLAT FOR SALE

GENERAL

తిరుపతి - పద్మావతి కళ్యాణ మండపం వెనుక నారాయణపురంలోని మహాలక్ష్మి రెసిడెన్సీలో 3 BHK తూర్పు ముఖం, 1900 sqft ఫ్లాట్ అమ్మబడును. ✆ 81062 18440.

LAND FOR SALE

GENERAL

Land For Sale: 20.4 ఎకరాల పొలం అమ్మబడును. శ్రీకాళహస్తి నుండి 10 Km, చెన్నై రోడ్. 94441 74822, 98400 37133, 79048 25478.

తిరుపతి, తుమ్మలగుంట, ఉప్పరపల్లి గ్రామం ఆనుకొని 50 సెంట్లు భూమి అపార్ట్‌మెంట్ నిర్మాణానికి అనుకూలమైనది అమ్మబడును. ✆ 72078 78246.

శ్రీకాళహస్తి సమీపంలోని పొయ్యి గ్రామం, హైవే రోడ్డుకి ఆనుకొనివున్న 60 సెంట్లు భూమి అమ్మబడును. Contact: 9652892176.

శ్రీకాళహస్తి నుండి తడ హైవే రోడ్డుకి 2.5km, మట్టి రోడ్డుకి 76 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి గలదు, కెనాల్ వాటర్, బోర్ సౌకర్యం, కొబ్బరి తోటలకు అనుకూలం. 12.5L/ Acre. 98490 55557.

PLOT FOR SALE

GENERAL

తిరుపతి-చంద్రగిరి రోడ్డు విద్యానగర్ కాలనీలో మరియు తాటితోపుకు ఆనుకొనివున్న సాయివెంకట్ నందు రెండు తుడా అప్రూవ్డ్ ప్లాట్లు కలవు ✆ 9247152500

Tirupati-Avilala area Near Highway, 40 Ank (30X48) South Facing plot 70L, Price Negotiable ✆ 8317588227, 9885450445.

తిరుపతి, మంగళం శేషాచల హిల్ వ్యూ లేఅవుట్ ఫేస్1లో 40 అ.రోడ్డుకు E/F ప్లాట్ అమ్మకమునకు కలదు. direct parties. 91006 78186.

శ్రీకాళహస్తి, తొండమనాడు దగ్గర తుడ అప్రూవల్ ప్లాట్లు పూర్తి డెవలప్‌మెంట్‌తో అన్ని డాక్యుమెంట్లతో అమ్మబడును. Con: 95027 76981.

తిరుపతి- కరకంబాడి- కడప NH సమీపం, తుడా అప్రూవ్డ్ ఓపెన్‌ప్లాట్ సేల్. శ్రీకర గార్డెన్స్, ప్లాట్ నెం. 54 (55x31 అః) తూర్పు ముఖం, 40 Ft రోడ్. 97014 63029.

తిరుపతి -A రంగంపేట మోహన్‌బాబు స్కూల్ వెనుక 30x44 అం|| ఈస్ట్/ వెస్ట్ ఫేసింగ్ ప్లాట్స్ అమ్మబడును. ✆ 73828 81119, 90147 27359.

తిరుపతి - చంద్రగిరి టౌన్‌లో మెయిన్‌రోడ్‌కు ఆనుకొని హౌస్ - విల్లా - హోమ్‌స్టే & అపార్ట్‌మెంట్ కట్టుకునే TUDA అప్రూవల్ కొత్త వెంచర్‌లో కమర్షియల్ - రెసిడెన్షియల్ - ఇన్వెస్ట్‌మెంట్ కొరకు 100% వాస్తు Plots అమ్మబడును. సంప్ర|| 9505502346

ఏర్పేడు to వెంకటగిరి రోడ్డు పల్లం నందు అప్రూవల్ కల్గిన 36.66 అంకణాల ప్లాట్ కేవలం రూ. 6,25,000/- మాత్రమే. ✆ 80997 85333.

తిరుపతి హీరో షోరూం ఎదురుగా కొత్త రోడ్డు దగ్గర H.N.లేఔట్లో 30x60 ఈస్ట్‌ఫేస్ రోడ్డుకి 2వ ప్లాట్ అమ్మకానికి కలదు ✆ 9032123809.

పుత్తూరు గోవిందపాళ్యంలో NGO కాలనీ USM నగర్‌లో సౌత్ ఈస్ట్ ప్లాట్ No: 20, 1733 Sft, సౌత్ వెస్ట్ ప్లాట్ No: 41, 2114 Sft, ఈస్ట్ & వెస్ట్ ఫేస్ ప్లాట్ No: 46, 1917 Sft, వెస్ట్ ఫేస్ ప్లాట్ No: 37, 1525 Sft ఇళ్ల ప్లాట్స్ అమ్మబడును ✆ 98490 77696.

LEASE/ RENT

GENERAL

Tirupati, Mangalam, Karakambadi Road RTC Depo Road, Front 60 feet Road, 1200 Sft for Godown Purpose. Pls Con: 9652441555

తిరుపతి, చెర్లోపల్లి వద్ద HP పెట్రోల్ బంక్ ఎదురుగా 45x55 కొలతలు గల గోడౌన్ అద్దెకి ఇవ్వబడును. సంప్ర: 94400 78441, 97097 97972.

TO LET

TIRUPATHI - Hare Krishna Road, Opp: SBI Bank, 1st Floor - 800 sqft. N/F Lift, Parking. Rent For Clinics, Office, Commercial. ✆ 63040 94712.

2 BED ROOM Flats Available B-Block Manohari Residency Opp: to Chillies Air Bypass Road, Tirupati. ✆ 94410 43476.

Scientific Warehouses with FCI Specification of 13500 Sqft, each 2 Warehouses totalling 27000 Sqft are readily available for Occupation for rent at adjacent national highway near tothe International Airport at Renigunta. PCR Warehousing Ltd, D.No.3-147, Guravarajupalli, Tirupati- Srikalahasti Road, Renigunta- 517520, Chittoor Dist, AP. Contact: 98490 46567, 98499 82900. Email: pcrayulu@gmail.com & pcrwhltd@gmail.com, web: www.pcrwarehousingltd.com

2400 Sft గోడౌన్ (37X61) & వాచ్‌మెన్ రూం (10X10) బాడుగకు ఇవ్వబడును. RC రోడ్, అవిలాల పార్క్ ఎదురుగా, తిరుపతి ✆ 85200 38198, 80740 25167.

కొత్తగా కట్టిన ఫ్లాట్స్‌లలో 2BHK ఫ్లాట్స్ అద్దెకు ఇవ్వబడును. (E/W) మల్లంగుంట శ్రీచైతన్య కాలేజి దగ్గర అవిలాల తిరుపతి ✆ 8331857429.

తిరుపతి పద్మావతిపురం SBI పక్కన 1BHK, 2BHK మరియు షాపు/ఆఫీసు/గోడౌన్ బాత్‌రూమ్ సౌకర్యంతో అద్దెకు కలదు ✆ 9392791325.

JOBS

తిరుచానూరులోని మా ఇంటివద్ద వున్న అమ్మను రాత్రిపూట చూసుకొనుటకు అనుభవం కల్గిన మహిళ కావలెను. జీతం: 12000 -15000. ✆ 94418 86594.

హైదరాబాద్‌కు చెందిన Spices కంపెనీకు మీ ఏరియాలో ఉంటూ ప్యాకింగ్ పని చేయుటకు స్త్రీలు కావలెను. అర్హత: 10th - ఇంటర్. 98482 73215.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

WANTED Faculty for Coaching Centre @ Tirupati 1. SSC Arithmetic, 2. English High & Grammar 3. General Studies. Ph: 83329 12328.

A Premier Construction Firm is highly Exp. Senior Sales & Marketing Executive Specialising in Residential Flats Tirupati Area. Over 5 Yrs Exp in Sales & Marketing ✆ +91-7780641034.

Parinaya Creation's (A Premium Gift Shop for All Occasions) Wanted Cashier with Computer Billing Knowledge is Must ✆ 63009 00677, 79934 34242

Parinaya Creation's (A Premium Gift Shop for All Occasions) Wanted Sales Girl/Boy with Good Communication Skills ✆ 63009 00677, 79934 34242.

Gynic OT experienced nursing staff with 2-5 years. Qua: B.Sc Nursing/ GNM. Timings 7 am to 4 pm. Ph: 86862 05595/ 94932 22384.

Wanted Teachers & Watchmen Higher Maths & Biology Sal:30K-35K. Primary all Subjects Sal: 15K-20K, RTS Olympaid School, Mangalam, TPT ✆ 9392322270, 7893113557.

ఎలక్ట్రీషియన్లు కావలెను. APSPDCL పరిధిలో చిత్తూరు, నెల్లూరు, కడప, కర్నూలు & అనంతపురం జిల్లాల్లో వర్క్స్ చేయుటకు ఎలక్ట్రీషియన్లు, హెల్పర్లు, సూపర్‌వైజర్లు కావలెను. జీతం 20K To 30K. Con: 73307 05344, 089131 41574.

Required: Farm Manager. Farm on the Cuddapah–Tirupati Highway seeks a dynamic, experienced Farm Manager with strong farming knowledge. Must manage daily operations independently, supervise day-to-day farm activities, and ensure smooth operations. Staying on-site or daily commute required. Email: kadapafarm2025@gmail.com WhatsApp (Resumes Only): 9154338979

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 99490 21122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలీకాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+ వ+ జీతం. ✆ 95736 91122.

రేణిగుంట IFB వాషింగ్ మిషన్ సర్వీస్ సెంటర్ నందు పని చేయుటకు ఇంటర్/ ఐటిఐ చదివిన టెక్నీషియన్స్ (M) & రిసెప్షనిస్ట్ (F) కావలెను. ✆ 79936 69233.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషంట్స్‌, పిల్లలను చుసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ: 18K ✆96402 58899, 96404 68899

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజిలో ఆడ్మిషన్స్ కొరకు PRO's (Male/Female) కావలెను. సంప్ర: ✆: 8465005959.

ఆఫీస్‌లో పనిచేయుటకు స్త్రీ/పు కావలెను. కంప్యూటర్స్ నాలెడ్జి వున్న, ఇంటర్ - డిగ్రీ వరకు చదువుకున్న వారు సంప్ర SV మ్యారేజిలింక్స్ తిరుపతి ✆ 8331857429

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మండలంలో పనిచేయుటకు ఫ్రిడ్జ్, వాషింగ్ మెషిన్, టీవీ & ఇతర హోమ్ అప్లయెన్సెస్ ప్రొడక్ట్స్ లో సేల్స్ & సర్వీస్ అనుభవం గలవారు కావలెను, కనీసం 10 సం అనుభవము గలవారు మాత్రమే apply చేయండి. Garuda Mart India Pvt Ltd ✆ 93640 99698, 93534 00245.

Exp. మాస్టర్స్(జీ: 30K) & వెయిటర్స్(జీ:12K) కావలెను. ఫ్రీ భోజనం + వసతి. హోటల్ శరవణ భవన్, తిరుచానూరు ✆ 7093543337, 8897940639.

రామకృష్ణ బిల్డర్స్, Hyd, Vja న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల స్టాఫ్ కావలెను. భోజనం వసతి, మంచి జీతం. ✆ 94918 21122, 94916 51122.

ప్రభుత్వ పాఠశాలలో అవుట్సోర్సింగ్ పద్ధతిలో Vocational Faculty కావలెను, జీ: 28000, అన్ని కాంట్రాక్ట్ ఉద్యోగాలకు # 98487 71117, 98498 48817

తిరుపతి సిటీస్‌లో ఆటోగేర్ వెహికల్స్ డ్రైవ్ చేయుటకు లైసెన్స్ కల్గిన డ్రైవర్ కావలెను. బేసిక్ కంప్యూటర్ నాలెడ్జ్ కల్గిన వారికి ప్రాధాన్యత ✆ 9849046681

నెల్లూరులోని ప్రముఖ మాల్‌లో క్రింది సిబ్బంది కావలెను. లాండ్రీ సూపర్‌వైజర్ : ఆటోమేటిక్ వాషింగ్ మిషన్‌లో యూనిఫారమ్స్ వాషింగ్, ఇస్త్రీ చేయుటలో మంచి అనుభవము ఉండవలెను. సెక్యూరిటీ సూపర్‌వైజర్, సెక్యూరిటీ గార్డ్స్: ఎత్తు: 5'8 ft (పురుషులు), 5'4 ft (స్త్రీలు) అనుభవజ్ఞులకు ప్రాధాన్యము. వయస్సు: 25-35 సంవత్సరాలు. మంచి జీతం, PF, ESI, గ్రాట్యూటీ, వార్షిక బోనస్ ఇవ్వబడును. దూరప్రాంత అభ్యర్థులకు ఉచిత బ్యాచిలర్ వసతి, భోజనం కలదు. ✆79977 33000, 79977 66000

WANTED
తిరుపతిలో ప్రముఖ ఎలక్ట్రానిక్స్ షోరూమ్ HS Enterprises నందు పనిచేయుటకు
★ AC Technicians-6 Salary:18,000- 20,000
★ AC Technician Helpers-06 Salary:12,000- 15,000
★ Auto Drivers-02 Salary:15,000- 18,000
అక్కారంపల్లి రోడ్, తిరుపతి 8008803316

DRIVERS

కాంపర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ|| 25K/- కంపెనీలో హెల్పర్స్ జీ|| 15K/- కా||. RK ఎంటర్‌ప్రైజెస్. 9666500009/ 9666300009

SECURITY GUARDS

Wanted Security Guards age 30-50Yrs, Good Salary with weekly off, For all over andhra. ✆ 9100058959, 9618508494.

HEALTH & CARE ఆరోగ్యమే మహాభాగ్యం

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ యూరాలజీ & ఐవిఎఫ్ సెంటర్ 548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. 0877-2220244, 7659077770 కిడ్నీలో రాళ్ళు? ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్టు, కోత లేకుండా చికిత్స కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపి, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్ Dr. K.HARSHA MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS CONSULTANT UROLOGIST & ANDROLOGIST

సూర్య మల్టీ స్పెషాలిటీ & ఎమర్జెన్సీ హాస్పిటల్ చెస్ట్, అలెర్జీ & గైనకాలజీ ★ఊపిరితిత్తులు, ★ఆస్తమా ★నెమ్ము ★ఇ.ఎన్.టి., 24 గంటల అత్యవసర కేసులు చూడబడును డా|| ఎస్.సూర్యప్రకాష్ MBBS, DNB(Pulmonology), DTCD, FCCP డా|| బి. మాధవి MBBS, DGO, DNB (OBG & GYN.) రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. అన్ని ఇన్సూరెన్స్ కంపెనీలకు క్యాష్‌లెస్ సౌకర్యం కలదు. 10-13-516, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి 0877-2280567, 2229444, 9247779341

HAIR CARE

సూర్య స్కిన్ & హేర్ హాస్పిటల్, 208, కోటకొమ్మల వీధి, Opp: వినాయక స్వామి గుడి, తిరుపతి. ✆ 96666 30626, లేజర్ ట్రీట్‌మెంట్స్, Hair Loss, PRP, Skin Whitening, Pimple, Scar, Nail & Allergy Treatments.

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్ ★ పక్షవాతం, మూర్ఛ వ్యాధి ★ తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి ★ నరములు, కండరముల జబ్బులు ★ మెదడు & వెన్నెముక ఇన్ఫెక్షన్ ★ తల, కాళ్ళు చేతులు వణుకుట ★ మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు డా|| యమ్. సుధాకర్ రావు MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు 10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి 0877-2250600 9246770603

డా|| నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర|| సాయినారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర|| పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

రవి న్యూరో & ఎమర్జెన్సీ హాస్పిటల్ 24 గం|| స్ట్రోక్ కేర్ సెంటర్ పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై సంప్రదించండి. డా|| రవిశేఖర్‌రెడ్డి, MD, DM (న్యూరో) 576, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 0877-2226668, 9394831151

PSYCHIATRIST

Dr. కె. కవిత, MD (Psy). మానసిక వైద్య నిపుణులు, శ్రీ వేంకటేశ్వర న్యూరో సైకియాట్రి క్లినిక్ మరియు కౌన్సిలింగ్ సెంటర్, (1st Floor, శ్రీ వేంకటేశ్వర ENT హాస్పిటల్) రష్ హాస్పిటల్ వీధి, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 95025 29719.

CARDIOLOGY

వెంకటరమణ హార్ట్ & మెటర్నిటీ హాస్పిటల్ డి.నెం. 10-3-206/ఎ3/ఎ, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. 0877-2258183, 9490109100 ప్రముఖ గుండె వైద్య నిపుణులు డా|| సి.వెంకటరమణ ఎం.డి.,డి.ఎం.,(కార్డియాలజీ) ✿ సంపూర్ణ గుండె చికిత్స ✿ ఇసిజి, 2డి ఇకో & కలర్ డాప్లర్ ✿ పీడియాట్రిక్ (చిన్నపిల్లలు) గుండె స్కానింగు ✿ టియం.టి, హోల్టర్ ✿ ఏంజియోగ్రామ్, ఏంజియోప్లాస్టి ✿ పేస్‌మేకర్ ఇంప్లాంటేషన్ ✿ వెంటిలేటర్ సదుపాయం ✿ 24 గం|| ఐసియు ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డా|| ఆర్.నిరుపమ ఎం.బి.బి.ఎస్., డిజిఓ ✿ స్త్రీలకు & అడోలెసెంట్ కేర్ క్లినిక్ ✿ పిల్లలు లేనివారికి చికిత్స ✿ నార్మల్ డెలివరీ & సిజేరియన్ ఆపరేషన్లు ✿ అల్ట్రాసౌండ్ స్కానింగ్ ✿ ల్యాపరోస్కోపి & క్రయోథెరపి EHS, WJHS, ALL TYPES OF INSURANCES AVAILABLE APSPDCL ప్రభుత్వ ఉద్యోగస్తులకు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు 24 గంటలు ఎమర్జెన్సీ, ICU Cathlab, CTOT, Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు

డా|| గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌సైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

DENTAL

టిటిడి ఉద్యోగస్తులకు శుభవార్త! ఉచిత కన్సల్టేషన్ ఎక్స్‌రే & దంత చికిత్సలకు రాయితీ ఇవ్వబడును రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు డా|| ఎం.హేమాద్రి, ఎండిఎస్ మేఘన దంత వైద్యశాల 18-2-91/బి, అశోక్ నగర్, తిరుపతి, ఫోన్: 0877-2248330 6648330, 9963289285

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్ స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి. గత 20 సం||లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా|| యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్ డా|| యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు 0877-2222606 7337556382

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా|| ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

THE EENADU WAY CLASSIFIEDS B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి B/W: రూ. 600 Colour: రూ. 800 ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

తిరుపతి

• తిరుపతి • చంద్రగిరి

తక్షణ సాయానికి సిద్ధంగా ఉండండి

తిరుపతి (నగరపాలిక, గ్రామీణ), పాకాల, న్యూస్‌టుడే: దిత్వా తుపాను నేపథ్యంలో నగరపాలిక యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే సాయం అందించేందుకు సిద్ధంగా ఉండాలని కమిషనర్ ఎన్. మౌర్య ఆదేశించారు. మండలంలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తిరుపతి గ్రామీణ, పాకాల తహసీల్దార్లు మోహన్ బాబు, సంతోష్‌సాయి తెలిపారు.

● నగరపాలిక టోల్‌ఫ్రీ నంబర్లు: 0877 – 2256776, 9000822909
● తిరుపతి గ్రామీణ: 93920 54152
● పాకాల: 94927 12100

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వీసీ నరసింగరావు, రెక్టార్ అప్పారావు

ఎస్వీయూలో అన్వేషణ్ - 2025

తిరుపతి (ఎస్వీయూ) : శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని స్టూడెంట్ వెల్ఫేర్, కల్చరల్ విభాగం ఆధ్వర్యంలో శనివారం అన్వేషణ్ - 2025ను ఉపకులపతి ఆచార్య నరసింగరావు, రెక్టార్ అప్పారావులు లాంఛనంగా ప్రారంభించారు. ఫార్మసీ, ఇంజినీరింగ్, హెల్త్‌సైన్స్, న్యూట్రిషన్ రంగాల్లో కళాశాలల విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయడానికి వివిధ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎస్వీయూ, ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'నేషనల్ కెరీర్, స్కిల్స్ కాంటెస్ట్ 2026' గోడప్రతులను ఉపకులపతి ఆవిష్కరించారు. ఇస్కాన్ అధ్యక్షుడు రేవతి రమణదాస్ పాల్గొన్నారు.

అదిగో సమస్య.. ఇదిగో పరిష్కారం

స్పందనకు వందనం

తిరుపతి (నగరపాలిక) : నగరంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు' లో ప్రచురిస్తున్న వినతులను అధికారులు సత్వరం పరిష్కరిస్తున్నారు. కమిషనర్ ఎన్. మౌర్య ఆదేశానుసారం నగర పాలిక వైద్యాధికారి డా. యువ అన్వేష్, ప్రణాళికా అధికారులు, ఇంజినీరింగ్ విభాగాధిపతి శ్యాంసుందర్‌లు శరవేగంగా స్పందిస్తున్నారు. నవంబరులో ప్రచురితమైన 22 సమస్యలకు అధికారుల చొరవతో పరిష్కారం లభించడం అభినందనీయం.

● బైరాగిపట్టెడలో అంతర్గత వీధులు శుభ్రంచేసే ప్రక్రియ క్రమం తప్పకుండా జరుగుతోంది. పాత ప్రసూతి ఆసుపత్రి రోడ్డు, బాబూ జగజ్జీవన్‌రాం పార్క్ ఎదుట రోడ్డు మరమ్మతులు ప్రారంభించనున్నారు. బండ్లవీధిలో, చెన్నారెడ్డి కాలనీ ప్రధాన రహదారికి ఇరువైపులా వేస్తున్న చెత్తను తరలిస్తున్నారు.

● అక్కారంపల్లెలో వీధిదీపాల సమస్యకు పరిష్కారం లభించింది. ఇక్కడే కొత్త రోడ్డులో మురుగునీటి సమస్య పరిష్కారమైంది. మధురానగర్ రోడ్లపై అదనపు నిర్మాణాలు అడ్డుకున్నారు.

● ఎయిర్‌బైపాస్ రోడ్డులో మురుగునీటి సమస్య పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి. ఎమ్మార్‌పల్లి పాత పంచాయతీ ఆఫీస్ పరిసరాల్లో మురుగునీటి కాలువలు మూసేయడంతో ఏర్పడుతున్న సమస్యను అధికారులు పరిష్కరించారు. మాధవనగర్‌లో మురుగునీటి కాలువల వ్యవస్థ, తాతయ్యగుంట గంగమ్మ గుడి ఆలయం వద్ద ఉన్న ఆక్రమణలతో నిండిపోయిన కొత్త రోడ్డులో వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు.

❖ ఇస్కాన్ సమీపంలోని ఎస్టీ కాలనీ మీదుగా వెళ్లే కాలువలో చెత్త తొలగింపు ప్రక్రియ పూర్తయింది. పద్మావతి పార్కు పడమటి వైపు ఉన్న ప్రహరీ చెత్తడిబ్బలు తొలగించారు. పద్మావతి డిగ్రీ కళాశాల ఎదుట పందుల పోషణను నియంత్రించేందుకు వాటి యజమానులను హెచ్చరించారు. తిరుపతి రూరల్ పోలీస్‌స్టేషన్ వద్ద నున్న కూడలిలో ట్రాఫిక్ సమస్య నుంచి ఉపశమనం లభించింది. రాజన్న పార్క్ పరిసరాలు శుభ్రం అయ్యాయి.

❖ బాలాజీకాలనీ నుంచి ఎస్వీయూ ప్రధాన ద్వారం వరకు ఫుట్‌పాత్ ఆక్రమణలను కట్టడి చేశారు. వెస్ట్ రైల్వేస్టేషన్‌లో వ్యర్థాలు వేసేవారిని గుర్తించేందుకు నిఘా ఏర్పాటు చేశారు. సీతమ్మ మార్గంలో పశువులు, రాఘవేంద్ర నగర్ వీధికుక్కల సమస్యకు పరిష్కారం దొరికింది. అలిపిరి నుంచి జూపార్కు వెళ్లే మార్గంలో భక్తులకు శుచి శుభ్రతతో ఆహారం అందించేలా దుకాణదారులకు అవగాహన కల్పించారు.

పనుల పురోగతిని పరిశీలిస్తున్న ఛైర్మన్ రవినాయుడు తదితరులు

మైలురాయిగా గొల్లవానిగుంట స్టేడియం

తిరుపతి (క్రీడలు, కలెక్టరేట్), న్యూస్‌టుడే: డిసెంబరులోగా గొల్లవానిగుంటలోని క్రికెట్ స్టేడియం పూర్తిచేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకొస్తామని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. పనుల పురోగతిని శనివారం పరిశీలించారు. క్రికెట్‌తోపాటు గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో వాలీబాల్, ఖోఖో, కబడ్డీ సాధన, పోటీలకు అనువుగా నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. రానున్న రోజుల్లో స్టేడియం ఓ మైలురాయిగా నిలుస్తుందన్నారు. యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, తాతయ్యగుంట గంగమ్మ ఆలయ ఛైర్మన్ మహేష్ యాదవ్ పాల్గొన్నారు. తిరుపతిని క్రీడాహబ్‌గా తీర్చిదిద్దేందుకు కలెక్టర్ డా. వెంకటేశ్వర్ అందిస్తున్న సహకారం మరువలేనిదని శాప్ ఛైర్మన్ అన్నారు. కలెక్టర్‌ను కలిసి ఘనంగా సత్కరించారు. దామినేడు వద్ద స్పోర్ట్స్ సిటీ కోసం 28 ఎకరాల మంజూరుకు మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు.

సేవలు ఆదర్శనీయం

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ బోర్డ్ జాయింట్ సెక్రటరీగా ఉద్యోగ విరమణ చేసిన భారతి సేవలు ఆదర్శనీయమని సీఓఈ సైమన్ విక్టర్, జేఎస్ అడ్మిన్ నాగమణి కొనియాడారు. శనివారం విజయవాడలో ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు.

భారతిని సన్మానిస్తున్న ఉద్యోగులు

క్రీడలు మానసికోల్లాసాన్నిస్తాయి

తిరుపతి (గ్రామీణం),న్యూస్‌టుడే: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్నిస్తాయని రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం పేర్కొన్నారు. రాస్ పొదుపు సంఘం కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి శనివారం పలు విభాగాల్లో క్రీడలు నిర్వహించారు. పద్మావతి బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం పద్మావతి, రాస్ సంయుక్త కార్యదర్శి మమత, సంచాలకులు నాగరాజు, అధికారులు పాల్గొన్నారు.

త్రోబాల్ విసురుతున్న రాస్ సంయుక్త కార్యదర్శి మమత, చిత్రంలో వెంకటరత్నం

నగలు కాజేత

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: డబ్బాలో పెట్టిన తాళాలతో ఇంటి తలుపులు తెరిచి.. బీరువాలోని నగలు కాజేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తిరుపతి రూరల్ సీఐ చిన్నగోవిందు వివరాల మేరకు.. స్థానిక పెరుమాళ్లపల్లిలో బ్రహ్మానందరెడ్డి, అలేఖ్య దంపతులు తలుపు వేసి ఇంటి తాళాలు మెట్ల కింద ఉన్న డబ్బాలో ఉంచేవారు. గురువారం ఇంట్లోని 64 గ్రాముల బంగారు నగలు అపహరణకు గురైనట్లు ఆలస్యంగా గుర్తించి ఫిర్యాదు చేశారు.

చెరువు లీకేజీలపై అప్రమత్తం

చంద్రగిరి, న్యూస్‌టుడే: ప్రభుత్వ బాలుర కళాశాల వెనుకవైపున ఉన్న పత్తిగుట్ట చెరువు కట్టభాగంలో అక్కడక్కడా లీకేజీలు ఉన్నవిషయాన్ని గుర్తించిన అధికారులు కట్టను పటిష్ఠతకు చర్యలు చేపట్టారు. లీకేజీ నీరు గ్రామం వైపు రాకుండా బందలమాను నార్వ కాల్వలోకి ప్రవేశించేలా చర్యలు చేపట్టారు. **చిన్నగొట్టిగల్లు :** చట్టేవారిపాలెం పంచాయతీ నెమలిగుండ్ల సమీపంలోని జాంద్రపేట చెరువు కట్టకు లీకేజీ ఏర్పడింది. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువు నిండటంతో శనివారం లీకేజీని స్థానికులు గుర్తించి అధికారులకు సమాచారం ఇచ్చారు. ఇరిగేషన్ ఏఈ గిరీష్‌కుమార్ పరిశీలించారు. తెదేపా నాయకుడు మల్లికార్జునరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో సోమశేఖర్‌రెడ్డి, కార్యదర్శి గిరిబాబు, తెదేపా నేత రమణారెడ్డిలు పర్యవేక్షించారు.

నేడు ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాల డైనింగ్, రిక్రియేషన్ భవనం ప్రారంభం .. తిరుపతి (ఎస్వీయూ): ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థినుల కోసం ఇప్పటికే వసతిగృహాన్ని నిర్మించారు. రూ.కోటితో ప్రత్యేకంగా డైనింగ్ హాల్, రిక్రియేషన్ కోసం విశాలమైన ప్రాంగణాన్ని ఏర్పాటు చేయగా శనివారం ఈ భవనాన్ని ప్రారంభించనున్నారు.

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న గ్రామస్థులు

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: అన్నదాతల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా రామిరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే నాని ఇంటింటికీ తిరిగారు. తెదేపా మండల అధ్యక్షుడు బాలకృష్ణమూర్తి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గౌసబాషా, నాయకులు పాల్గొన్నారు.

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే) : నేరుగా వచ్చే భక్తులకు 10 గంటల్లో, రూ. 300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. శుక్రవారం శ్రీవారిని 70,044 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ. 3.47 కోట్ల హుండీ కానుకలు లభించాయి. శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులకు సర్వదర్శన టోకెన్లు 16 వేలు జారీ చేశారు.

తితిదే ఉద్యోగులతో ఈవో చర్చలు

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తితిదే ఉద్యోగుల సమస్యలపై రెండు రోజులుగా ఆయా సంఘాల నేతలతో ఈవో అనిల్‌కుమార్ సింఘాల్.. జేఈవో వీరబ్రహ్మం, పలువురు డిప్యూటీ ఈవోలతో కలిసి సమీక్షిస్తున్నారు. త్వరలో పలు కీలక నిర్ణయాలు వెల్లడించే దిశగా ఈవో హామీ ఇచ్చారు. దర్శన టికెట్ల కేటాయింపు, వెల్ఫేర్ ఫండ్ పంపిణీ, కాంట్రాక్టు పద్ధతిలో ఖాళీల భర్తీ తదితర సమస్యలపై చర్చించారు. బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, లేఅవుట్‌ల అభివృద్ధి తదితర వాటిపై నేతలు మాట్లాడారు.

రాళ్లపాటి కృష్ణారావుకు ఘన సన్మానం

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: శ్రీ వేంకటేశ్వర నాదస్వర పాఠశాలలో డోలు విభాగాధిపతి రాళ్లపాటి కృష్ణారావును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం ఘనంగా సన్మానించారు. శనివారం కళాశాల ఆవరణలో రాళ్లపాటి కృష్ణారావు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ వై.ఎల్. శ్రీనివాసులు, సుధాకర్, సత్యనారాయణ, మునిరత్నం పాల్గొన్నారు.

కృష్ణారావు దంపతులను సన్మానిస్తున్న సదాశివం తదితరులు

మార్కెట్‌లోకి హైపర్ స్పోర్ట్స్ స్కూటర్

తిరుపతి (గాంధీరోడ్డు) : టీవీఎస్ ఎన్‌టార్క్- 150సీసీ హైపర్ స్పోర్ట్స్ స్కూటర్‌ను కెశ్విన్ టీవీఎస్ షోరూం అధినేత ఆర్. ఉదయ్‌కుమార్‌రెడ్డి, సీఈవో ఫణేంద్ర మార్కెట్‌లోకి విడుదల చేశారు. స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డులోని షోరూంలో శనివారం మొదట బుక్ చేసుకున్న వినియోగదారుడికి బైక్ తాళాలు అందజేశారు. రాయలసీమ టీమ్ మేనేజర్ ఎ. ప్రకాష్, మేనేజర్ ఎస్. సుకన్య, సిబ్బంది పాల్గొన్నారు.

వినియోగదారుడికి తాళం అందజేస్తున్న షోరూం ప్రతినిధులు



(c) eenadu

శ్రీకాళహస్తి

• శ్రీకాళహస్తి • సత్యవేడు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సత్యవేడు, న్యూస్‌టుడే: తుపాన్ కారణంగా ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ రాజశేఖర్ స్పష్టం చేశారు. శనివారం మండలంలోని వీఆర్ కండ్రిగ వద్ద ఉన్న కల్వర్టు, కలుజును పరిశీలించారు. గొడ్డేరు వాగు ప్రవహించే సమయంలో శ్రీసిటీకి వెళ్లే నాగలాపురం, సత్యవేడు మండల ప్రజలు వాగుని దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీటీ వెంకటేశ్వర్, ఏవో త్రివిక్రమరావు, ఏఎస్ఐ చంద్రశేఖర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టును పరిశీలిస్తున్న తహసీల్దార్ రాజశేఖర్, ఏవో త్రివిక్రమరావు

సామాజిక హక్కులపై అవగాహన సదస్సు.. పిచ్చాటూరు: మండలంలోని వేలూరులో సామాజిక హక్కులపై తహసీల్దారు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. పౌరుల హక్కులు, సామాజిక న్యాయంపట్ల స్థానికులకు సూచనలిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహమ్మద్ రఫీ, ఎంఈవో హేమమాలిని, సీసీ సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

ఏర్పేడు, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని జంగాలపల్లి పంచాయతీలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండటంతో నిత్యం దుర్వాసన వెదజల్లుతోంది. సాయంత్రమైతే దోమల బెడద అధికంగా ఉండటంతో స్థానికులు రోగాలబారిన పడుతున్నారు. – శ్రీనివాసులు

సమాధానం: సంబంధిత పంచాయతీ కార్యదర్శితో చర్చించి వెంటనే సమస్యను పరిష్కరిస్తాం.
– రమణకుమార్, డిప్యూటీ ఎంపీడీవో, ఏర్పేడు

నాగలాపురం, న్యూస్‌టుడే: సమస్య: నాగలాపురం కోట వీధిలో మురుగునీటి కాలువలు అధ్వానంగా ఉన్నాయి. కాలువల్లో మురుగు పేరుకుపోయి దోమలకు ఆవాసంగా మారింది. – బాలాజీ

సమాధానం: రెండు రోజుల్లో కాలువలను శుభ్రం చేయిస్తాం. – చిన్నదురైసుధ, సర్పంచి

విద్యుత్తు తీగల పునరుద్ధరణ

స్పందనకు వందనం

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: మండలంలోని సంతవేలూరు ఎస్సీకాలనీలో చేతికందే ఎత్తులో వేలాడుతున్న విద్యుత్తు తీగలను ఎట్టకేలకు పునరుద్ధరించారు. కాలనీలో విద్యుత్తు తీగలు కిందనే వేలాడుతుండటంతో ప్రమాదం పొంచి ఉండటంపై ఈ నెల 11వ తేదీన 'ఈనాడు'లో 'మేమున్నాం..మీకు తోడుగా' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన విద్యుత్తు సిబ్బంది తీగలను ఎత్తుగా ఉండేలా పునరుద్ధరించడంతో సమస్య తొలగింది. ● **వీధి దీపాల పునరుద్ధరణ.. నాగలాపురం:** మండలంలోని కస్తూరినాయుడుకండ్రిగలో దెబ్బతిన్న వీధి దీపాల స్థానంలో నూతన వీధి దీపాలను సర్పంచి కాంతమ్మ శనివారం ఏర్పాటు చేశారు. వీధి దీపాలు వెలగక అంధకారం అలముకోవడంపై ఈనెల 29వ తేదీన "మేమున్నాం.. మీకు తోడుగా" శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనంతో ఆమె స్పందించి వీధిదీపాలను పునరుద్ధరించారు.

రైతుకు కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, నాయకులు

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

రేణిగుంట, న్యూస్‌టుడే: రైతులకు ఎల్లప్పుడూ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని ఆర్.మల్లవరం గ్రామంలో 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో భాగంగా ఇళ్లకు వెళ్లి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్.మల్లవరం గ్రామంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకంలో భాగంగా రెండు విడతల్లో 364 మంది రైతులకు రూ.50.96 లక్షలు అందించామన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెంచయ్యనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, వస్త్రకుల రాష్ట్ర డైరెక్టర్ చిన్నారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, సీతారామిరెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, గజేంద్రయ్య, ఎంపీటీసీ రవీంద్ర, మండల వ్యవసాయాధికారి సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం దిత్వా తుపాన్ సందర్భంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి కోరారు. పట్టణంలోని కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికే వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని, మళ్లీ తుపాన్ కారణంగా భారీ వర్షాలు పడే అవకాశం ఉండటంతో మరింత జాగ్రత్తగా ఉండాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందించేందుకు అన్ని శాఖ అధికారులను అప్రమత్తం చేసినట్లు వివరించారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా అందుబాటులో ఉన్న అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

పారిశ్రామికవాడలు... సమస్యలకు నిలయాలు

విస్మరించిన ఏపీఐఐసీ

రేణిగుంట, న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని పారిశ్రామికపరంగా అభివృద్ధి చేస్తామని, పారిశ్రామిక వాడలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్న ప్రకటనలు క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదు. కనీస గుంతలను పూడ్చి, కాలువల్లో పిచ్చి మొక్కలను సైతం తొలగించలేక పోతున్నారు. రేణిగుంట మండలంలో ఐదు దశాబ్దాల కిందటే రేణిగుంట, గాజులమండ్యం, తూకివాకం పంచాయతీలలోని వినాయకపురం సమీపంలో ఈ వాడలను నిర్మించారు.

అధ్వానంగా పారిశ్రామికవాడ ప్రధాన మార్గం

మౌలిక వసతులు కల్పించాలి

వేలాది మంది కార్మిక కుటుంబాలకు జీవనోపాధిగా ఉన్న ఈ వాడలు ప్రస్తుతం అభివృద్ధి కోసం ఎదురు చూస్తున్నాయి. సుమారు 15 ఏళ్లుగా రహదారులను ఆధునీకరించకపోవడంతో పాటు నూతన డ్రెయిన్ల నిర్మాణం, దీపాల ఏర్పాటు చేయక పోవడంతో వాడలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఈ ప్రాంతాలపై క్రమేణా ప్రభుత్వ సంస్థల ప్రోత్సాహం, మౌలిక వసతులు లేక పోవడంతో అనేక పరిశ్రమలకు భవిష్యత్తు అంధకారంగా మారింది.

తీవ్ర ఇబ్బందులు

ఈ వాడల్లో ప్రధానంగా అంతర్గత రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. చిన్నపాటి వర్షం కురిసినా సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక వాడల్లోని రోడ్లు మురుగు కాలువలను, చెరువులను తలపిస్తున్నాయి. రాత్రి సమయాల్లో విష జంతువుల సంచారం అధికంగా ఉండడంతో ఆ సమయంలో పనులకు వచ్చే కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. కనీస వసతులు లేక వాడలో పని చేసే వారు అవస్థలు పడుతున్నా ఏపీఐఐసీ వారికి ఇదీ కనిపించడం లేదు. కొత్త పారిశ్రామికవాడలు నిర్మించడం ఏమో కానీ ఉన్న వాటిలో సౌకర్యాలు కల్పించాలని పారిశ్రామిక వేత్తలు కోరుతున్నారు. మరో పక్క ఇక్కడ అనేక సమస్యలు తిష్టవేశాయి.

రాత్రయితే భయం

సాయంత్రం దాటితే పరిశ్రమల్లో పని ముగించుకుని ఇంటికి వెళ్తున్న మహిళలకు పూర్తిగా రక్షణ కరువైంది. రేణిగుంట, తిరుపతి పారిశ్రామికవాడల్లో ఆకతాయిలు రాత్రి వేళ్లలో గుంపులు గుంపులుగా చేరి వారిని వేధిస్తున్నారు. ఇక్కడ వీధి దీపాలు ఏర్పాటు చేసినా వాటిని ధ్వంసం చేస్తున్నారు. ముఖ్యంగా రేణిగుంట పారిశ్రామికవాడ వద్ద ప్రభుత్వ మద్యం దుకాణం కార్మికులకు శాపంగా మారింది. ఇక్కడ రాత్రుల్లో స్త్రీ, పురుష కార్మికులకు మందు బాబులతో ఇబ్బంది ఏర్పడుతుంది. ఈ అంశాలపై సంబంధిత అధికారులను వివరణ కోరగా త్వరలో అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అరణియార్‌లో తగ్గిన నీటిమట్టం

అరణియార్ గేట్ల నుంచి దిగువకు విడుదలవుతున్న నీరు

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: తుపాను హెచ్చరికల నేపథ్యంలో అరణియార్ జలాశయం నుంచి నాలుగు రోజులుగా 400 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయంలో నీటిమట్టం 30.6 అడుగులకు చేరడంతో నీటి విడుదలను అధికారులు ప్రారంభించగా.. ప్రస్తుతం నీటిమట్టం 29.7 అడుగులకు తగ్గింది. తుపాను ప్రభావంతో వరద నీరు ఒక్కసారిగా జలాశయంలోకి చేరితే అంతే మోతాదులో నీటిని విడుదల చేసే క్రమంలో ప్రమాదాలు సంభవించే అవకాశాలుండటంతో ముందస్తుగా నీటిమట్టాన్ని తగ్గిస్తున్నట్లు డీఈ శ్రీనివాసులు తెలిపారు. తుపాను తీవ్రత తగ్గిన అనంతరం జలాశయంలో 30 అడుగులకు పైబడి నీటినిల్వ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.

పార్టీ బయటనే ఎమ్మెల్యే.. పనిచేసే కార్యకర్తలకే పదవులు

● శ్రీనివాసులురెడ్డి, తెదేపా నియోజకవర్గ సంస్థాగత ఎన్నికల పరిశీలకులు

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసులురెడ్డి

నాగలాపురం, న్యూస్‌టుడే: సత్యవేడు ఎమ్మెల్యే ప్రవర్తనతో తలెత్తిన పరిణామాలతో ఆయన అక్కర్లేదని పార్టీ బయటకు పంపించినట్లు తెదేపా నియోజకవర్గ సంస్థాగత ఎన్నికల పరిశీలకులు శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. స్థానిక గురుఅనుగ్రహ కల్యాణ మండప ఆవరణలో శనివారం తెదేపా మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తలకే పదవులు అందిస్తామన్నారు. గదుల్లో కూర్చుని పేర్లను ఎంపికచేసి ప్రతిపాదనలు పంపిస్తే అవమానాలు తప్పబోవని నేతలను ఆయన హెచ్చరించారు. మండల పరిశీలకుల సమక్షంలో గ్రామ కమిటీలు, మండల కమిటీలను ఎన్నుకుని అధిష్ఠానానికి ప్రతిపాదనలు పంపిస్తే తుది నిర్ణయం పార్టీ అధినాయకత్వం ప్రకటిస్తుందన్నారు. నియోజకవర్గంలో ఛిన్నాభిన్నమైన పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చేలా పని చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. లోపాలు, తప్పులు సహజంగా ప్రతి ఒక్కరిలోనూ ఉంటాయని, ఏకాభిప్రాయంతో ఆమోదయోగ్యమైన నేతను కార్యకర్తలే ఎన్నుకోవాలని సూచించారు. సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు సురేష్‌రాజు, వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాసులుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలని ఎంపీడీవో మహమ్మద్ రఫీ పేర్కొన్నారు. స్థానిక మండల కార్యాలయ ఆవరణలో అభివృద్ధి లక్ష్యాలు, పారిశుద్ధ్యంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో చెట్ల పెంపకం, పారిశుద్ధ్య పరిరక్షణ, చెత్త నిర్వహణపట్ల సిబ్బంది, వెలుగు సంఘ సభ్యులు శ్రద్ధ వహించాలన్నారు. ఏవో శివయ్య, ఈవో మునివాసులు, పంచాయతీ, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

విజేతలతో ఊరుందూరు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని రాజకుమారి

విద్యార్థులతో శ్రీసరస్వతీబాయి పురపాలక సంఘ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని బృందాదేవి

ప్రతిభ చాటి.. బహుమతులు చేపట్టి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే 'ఈనాడు- ఈటీవీ' సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వక్తృత్వ పోటీల్లో ఊరందూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. పాఠశాల ఆవరణలో శనివారం 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అన్న అంశంపై నిర్వహించిన పోటీల్లో పాఠశాల విద్యార్థులు హేమశ్రీ, గురుపవన్ కుమార్, లావణ్యలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ప్రతిభ కనబరిచారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని రాజకుమారి ప్రశంసా పత్రాలు, బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమతి, మునిచంద్ర పాల్గొన్నారు. ● పట్టణంలోని శ్రీసరస్వతీ బాయి పురపాలక సంఘ ఉన్నత పాఠశాల విద్యార్థులు హర్షిత, నాగపావనీప్రియ, పావనిలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ప్రతిభ కనబరిచారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని బృందాదేవి బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఉపాధ్యాయులు జ్యోతి, సుమిత్ర, కుమారి పాల్గొన్నారు.

16మంది ఉపాధ్యాయుల ఎంపిక

సత్యవేడు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు శనివారం స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాల ఆవరణలో మండల స్థాయిలో జరిగిన క్రికెట్, త్రోబాల్ పోటీల్లో పాల్గొన్నారు. 16 మంది ఉపాధ్యాయులను డివిజన్ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఎంఈవో రవి తెలిపారు.

శ్రీసిటీ వేంకటేశ్వరాలయంలో ముగిసిన భాగవత సప్తాహ మహోత్సవం

శ్రీసిటీ(వరదయ్యపాళెం), న్యూస్‌టుడే: శ్రీసిటీలోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీసిటీ-శ్రీవాణి సౌజన్యంతో భాగవత భక్తసమాజ బృందంచే వారం రోజుల పాటు చేపట్టిన భాగవత సప్తాహ మహోత్సవం శనివారంతో ఘనంగా ముగిసింది. ఈనెల 23వ తేదీన ఆలయంలో 25మంది బృంద సభ్యులు వారం రోజుల పాటు ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తిశ్రద్ధలతో 12 స్కందాలతో 335 అధ్యాయాలు, 18వేల భాగవత శ్లోకాలతో పఠనం గావించారు. ఆధ్యాత్మిక జ్ఞాన సముపార్జన చేసేక్రమంలో భాగవత వైశిష్ట్యాన్ని రాష్ట్రమంతటా భక్తులు కోరిన చోట నిర్వహిస్తున్న తాము ఇప్పటి వరకు 421 సప్తాహాలు పూర్తికాగా, శ్రీసిటీలో 422వ కార్యక్రమాన్ని పూర్తి చేసినట్లు భక్త బృంద సభ్యులు తెలిపారు. తమకు అవకాశం కల్పించిన శ్రీసిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ, శ్రీసిటీ ఎండీ డా.రవీంద్రసన్నారెడ్డిని సన్మానించారు. ప్రజల్లో ఆధ్యాత్మిక జ్ఞానాన్ని, హైందవధర్మాన్ని పెంపొందించేందుకు ఓ యజ్ఞంలా భాగవత భక్తసమాజ బృందం చేస్తున్న కృషిని డా.రవీంద్రసన్నారెడ్డి అభినందించారు. పీఎస్బీ శాస్త్రి, పల్లేటి బాలాజీ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

భాగవత సప్తాహ పఠనం చేస్తున్న భాగవత భక్త సమాజ బృందం

రోడ్డంతా.. బురదమయం

రేణిగుంట మండలంలోని కొన్ని గ్రామీణ రోడ్లు దారుణంగా ఉన్నాయి. చిన్నపాటి వర్షానికే అధ్వానంగా మారుతున్నాయి. ఈ పరిస్థితి అత్తూరు పంచాయతీలోనూ ఉంది. ఈ పంచాయతీలోని అమ్మవారిపట్టెడ గ్రామం నుంచి గొల్లఇళ్లు, యానాది సెంటర్‌కు వెళ్లే మార్గంలో అడుగు తీసి అడుగు వేసే పరిస్థితి లేదు. రోడ్డు మొత్తం అధ్వానంగా మారింది. కనీస మరమ్మతులు చేయాలని ప్రజలు వాపోతున్నారు. **- న్యూస్‌టుడే, రేణిగుంట**

తహసీల్దారు కార్యాలయానికి తాళం

నారాయణవనం, న్యూస్‌టుడే: నారాయణవనం తహసీల్దారు కార్యాలయానికి గుర్తు తెలియని వ్యక్తులు తాళం వేశారు. తహసీల్దారు కార్యాలయానికి సొంత భవనం లేక పోవడంతో నారాయణవనం-3 సచివాలయ భవనంలో తహసీల్దారు కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం గం.7.30 సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు కార్యాలయానికి తాళం వేశారని రాత్రి విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ద్వారా సమాచారం అందుకున్న తహసీల్దారు రోజారాణి కార్యాలయానికి చేరుకున్నారు. తహసీల్దారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పుత్తూరు గ్రామీణ సీఐ రవీంద్ర సిబ్బందితో కార్యాలయానికి చేరుకొని తాళాన్ని పగలకొట్టించి కార్యాలయ తలుపులు తీయించారు. తహసీల్దారు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అనుసంధానం చేయక.. దాహార్తి తీరక

పశువుల దాహార్తి తీర్చేందుకు ఆరు నెలల క్రితం పంచాయతీల్లో నీటి తొట్టెలు నిర్మించడానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మండలంలోని ఓబులరాజులకండ్రిగలో నిర్మించిన నీటి తొట్టె అధ్వానంగా మారింది. నీటితొట్టెకు తాగునీటి పైపులైను అనుసంధానం చేయక పోవడంతో పశువులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాయి. **- న్యూస్‌టుడే, సత్యవేడు**

వేడుకగా కల్యాణ వేంకన్న ఊయలసేవ

ఊయలపై కల్యాణ వేంకటేశ్వరస్వామి

నారాయణవనం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీపద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామికి ఊంజల్ సేవను వేడుకగా నిర్వహించారు. శనివారం ఉదయం ఆలయంలో మూలవర్లకు అభిషేకాల అనంతరం కైంకర్య పూజలు జరిపించారు. సాయంత్రం ఊయల సేవ నిర్వహించారు. ఆలయ అధికారి నాగరాజు, ప్రధాన అర్చకులు శ్రీధర్ భట్టాచార్య, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వీణానాదం

కళారాధన వేదికపై వీణ కచేరి చేస్తున్న శ్రీవాణి ఎల్లా

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ప్రముఖ వీణా కళాకారిని శ్రీవాణి ఎల్లా వీణ ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. రాష్ట్ర దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలతో శనివారం ఆలయ ఆవరణలోని సాంస్కృతిక కళారాధన మండపంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆధ్యాత్మిక గీతాలతో సాగిన కచేరితో సభికులు శ్రవణానందాన్ని పొందారు. అనంతరం కళాకారిణితో పాటు వారి బృందానికి ఆలయ డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు.

దుప్పట్లు అందుకున్న బాలికలతో సంస్థ ప్రతినిధులు

బాలికలకు దుప్పట్ల పంపిణీ

తొట్టంబేడు, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగుగంగ కాలనీలోని బీసీ సంక్షేమ వసతిగృహ బాలికలకు యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీసెస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు దుప్పట్లు పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షులు హేమకుమార్ ఆధ్వర్యంలో శనివారం ఈ పంపిణీ చేపట్టారు. బయటి ప్రాంతాల నుంచి వచ్చి విద్యనభ్యసిస్తున్న బాలికలు చలి తీవ్రతకు ఇక్కట్లు పడకుండా దుప్పట్లను అందజేసినట్లు పేర్కొన్నారు. మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ దీనదయాల్, గిరిజన సంక్షేమ కళాశాల ప్రిన్సిపల్ లలిత, సహాయ బీసీ సంక్షేమాధికారి మునీంద్ర, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

రైతుకు అండగా నిలవడమే లక్ష్యం

తొట్టంబేడు: ప్రతి రైతు కుటుంబానికి అండగా నిలబడటమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెదేపా మండలాధ్యక్షులు మునిరాజానాయుడు పేర్కొన్నారు. మండలంలోని పెన్నలపాడులో శనివారం ఆయన 'రైతన్నా మీ కోసం' కార్యక్రమాన్ని నిర్వహించారు.

'చిన్నచూపు చూస్తున్నారు'

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: సత్యవేడు నియోజకవర్గంలో తనను చిన్నచూపు చూస్తున్నారని.. దళితుడు కాబట్టే తనకు ఇలాంటి పరిస్థితి ఎదురవుతోందని ఎమ్మెల్యే ఆదిమూలం ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం కలెక్టరేట్‌లో జరిగిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఇదే అంశాన్ని అధికారుల ముందు ఆయన ప్రస్తావించారు. తహసీల్దార్లు, పోలీసులు, ఇతర అధికారులు ఎవరూ ప్రొటోకాల్ పాటించడం లేదని మండిపడ్డారు. నియోజకవర్గంలో ఎదురవుతున్న ఇబ్బందులపై ముఖ్యమంత్రి వద్దనే ప్రస్తావించి తేల్చుకుం టానంటూ సమావేశాన్ని బహిష్కరించారు.

క్రీడలతో మానసికోల్లాసం

ఏర్పేడు, న్యూస్‌టుడే: క్రీడలతో అన్నివర్గాల వారికి మానసికోల్లాసం ఏర్పడుతుందని ఎంఈవో ప్రేమలత తెలిపారు. మండలంలోని ఉపాధ్యాయులకు పల్లం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన ఉపాధ్యాయులు డివిజన్ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. **నారాయణవనం:** క్రీడలు మానసిక, శారీరక ఆరోగ్యానికి దోహదం చేస్తాయని ఎంఈవోలు కోదండనాయుడు, జనార్దన్‌రాజు అన్నారు. శనివారం పాలమంగలం ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఎస్ఈఎస్ఎస్ ఆధ్వర్యంలో మండలంలోని ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించారు. వ్యాయామ ఉపాధ్యాయులు సదాశివన్, రాజా, వెంకటేష్, శివకుమార్ పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో జంగమ కార్పొరేషన్ ఛైర్మన్

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర జంగమ కార్పొరేషన్ ఛైర్మన్ వాసునూరు చంద్రశేఖర్ వాయు లింగేశ్వరుని శనివారం దర్శించుకున్నారు. స్థానిక రజక సంఘం నేతలు ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో సంఘం నేతలు రవీంద్రబాబు, సుబ్రమణ్యం, లోకేష్, త్యాగమూర్తి, శ్రీలక్ష్మి, ముత్యాలయ్య, శంకరయ్య, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

వాసునూరు చంద్రశేఖర్‌తో స్థానిక రజక సంఘం నేతలు

అంతుచిక్కని వ్యాధి.. కుప్పకూలుతున్న నాటుకోళ్లు

● మండలంలో 1000పైగా మృతి

తొట్టంబేడు, న్యూస్‌టుడే: అంతుచిక్కని వ్యాధి సోకి నాటు కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. పక్షం రోజుల్లో తొట్టంబేడు మండలంలోని వివిధ ప్రాంతాల్లో 1000కిపైగా పెంపుడు కోళ్లు మృతి చెందడంతో పెంపకందార్లు ఆందోళన చెందుతున్నారు. కేవీబీపురం, బీఎన్‌కండ్రిగ, పెళ్లకూరు, ఏర్పేడు తదితర మండలాల్లోనూ నెల రోజుల్లోపు వేల సంఖ్యలో కోళ్లు మృతి చెందినట్లు పలువురు పేర్కొంటున్నారు. మృతి చెందుతున్న వాటిల్లో పందెం కోళ్లు ఉండడంతో రూ.వేలల్లో నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోళ్లను కాపాడుకునేందుకు పెంపకందార్లు అవస్థలు పడుతున్నారు. వ్యాధి సోకిన కోళ్లు గంటల వ్యవధిలోనే మృతి చెందుతున్నాయి.

వ్యాధితో మృతి చెందిన కోళ్లు

ఊసేలేని వ్యాక్సినేషన్

పశు వైద్యాధికారుల తీరుపై గ్రామీణ ప్రాంతాల్లో విమర్శలు గుప్పుమంటున్నాయి. అంతుచిక్కని వ్యాధి సోకి గ్రామీణ ప్రాంతాల్లో వేల సంఖ్యలో నాటు కోళ్లు మృత్యువాత పడుతున్నా స్పందించిన దాఖలాలు లేవు. గ్రామాల్లో పర్యటించి కోళ్లకు కాలానుగుణంగా వచ్చే వ్యాధులు, వైరస్‌ల పట్ల అవగాహన కల్పించడం, వాటి నివారణకు చేపట్టాల్సిన చర్యలను కోళ్ల పెంపకందారులకు తెలియజేయాల్సిన అధికారులు కేవలం కార్యాలయాలకే పరిమితమవుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. మందుల పంపిణీ, వ్యాక్సినేషన్ వేసినట్లు కనిపించడంలేదు. కేవలం సమస్యతో కార్యాలయాలకు వచ్చిన వారికి మాత్రమే మందులు చేతికిచ్చి పంపేస్తుండటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

రూ.10వేలు నష్టపోయా

రెండు రోజుల్లో 10 కోళ్లు చనిపోయాయి. వాటిలో పందెం కోళ్లు ఉన్నాయి. దాదాపు రూ.10 వేలకు పైగా నష్టపోయాను. అంతుచిక్కని వైరస్ వ్యాప్తితో ఎలాంటి లక్షణాలు లేకుండా గంటల వ్యవధిలోనే మృత్యువాత పడుతున్నాయి. పగటి వేళలో సాధారణంగానేతిరిగి గూటికి చేరిన కోళ్లు ఉదయం కల్లా కుప్పకూలిపోతుండటంపై అంతు చిక్కడం లేదు. బతికున్న వాటిని కాపాడుకునేందుకు గుంపుగా లేకుండా వేర్వేరుగా ఉంచుతున్నాను. **- ఉసేనమ్మ, బోనుపల్లి గ్రామం**

వ్యాధి నిర్ధారణ చేస్తాం

వర్షాలు కురుస్తున్న క్రమం లో బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ సోకి నాటు కోళ్లు చనిపోతుండొచ్చు. వెంటనే వ్యాధి నిర్ధారణకు మృతి చెందిన కోళ్ల నుంచి శాంపిల్స్ తీసుకుని ల్యాబ్‌కు పంపుతాం. నివేదిక రాగానే తదుపరి చర్యలు తీసుకుంటాం. బతికున్న వాటిని వేర్వేరుగా ఉంచాలి.

- డా.శరత్‌చంద్రారెడ్డి, మండల పశువైద్యాధికారి, తొట్టంబేడు

ఆశయాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నాదెండ్ల మనోహర్‌ను కలిసిన కొట్టే సాయి ప్రసాద్

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి, పీఏసీ అధ్యక్షులు నాదెండ్ల మనోహర్ తెలిపినట్లు ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు కొట్టే సాయిప్రసాద్ తెలిపారు. అమరావతిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో శనివారం ఆయన్ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సంస్థాగత ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేయాలని సూచించినట్లు వివరించారు. బూత్ స్థాయి నుంచి పార్టీని అభివృద్ధి పరచాలని దిశా నిర్దేశం చేశారన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలన్నారన్నారు. ఇటీవల ముక్కంటి ఆలయ పరంగా జరిగిన పరిణామాలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

వ్యక్తిపై దాడి: ఇద్దరిపై కేసు

తొట్టంబేడు, న్యూస్‌టుడే: వ్యక్తిపై దాడిచేసి తీవ్రంగా గాయ పరిచిన ఘటన మండలంలోని చిట్టత్తూరు అరుంధతివాడలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. కాలనీకి చెందిన శ్రీనివాసులపై అదే గ్రామానికి చెందిన నాగరాజు, వెంకటేష్‌లు పాతకక్షల నేపథ్యంలో దాడిచేసి తీవ్రంగా గాయ పరిచారు. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు శనివారం ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తొట్టంబేడు ఎస్సై బలరామయ్య తెలిపారు.

(c) eenadu

గూడూరు
• గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

వయోవృద్ధులు, దివ్యాంగులకు ఇళ్ల వద్దే సరకులు

వాకాడు, న్యూస్‌టుడే: మండలంలోని వయోవృద్ధులు, దివ్యాంగులకు రేషన్ సరకులను డీలర్లు వారి ఇళ్ల వద్దకు వెళ్లి ఇవ్వాలని దీనిపై ఎలాంటి ఫిర్యాదులు అందినా చర్యలు తప్పవని తహసీల్దార్ ఇక్బాల్ హెచ్చరించారు. శనివారం మండలంలోని చౌకదుకాణాల డీలర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో డీలర్లు అందరూ సరకుల పంపిణీకి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఆర్ఐ అఖిల్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

కోట: చెందోడులో శనివారం వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం ఎంవీరాస్ ఫౌండేషన్ ఆధ్వర్యాన మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. గూడూరులోని మేడిపల్స్ రక్తనిధి ప్రతినిధులు దాతల వద్ద రక్తాన్ని సేకరించారు. లీలామోహన్ కృష్ణ విజయలక్ష్మి, దాతలు పాల్గొన్నారు.

ప్రజల అభిప్రాయాన్ని ప్రభుత్వం గౌరవించాలి

నిరసన వ్యక్తం చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు, విద్యార్థులు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రజాభిప్రాయాన్ని గౌరవించకుండా ప్రభుత్వాలు రాజకీయ ప్రయోజనాల కోసం గూడూరును తిరుపతి జిల్లాలో కొనసాగించడం అన్యాయమని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యం.సునీల్ తెలిపారు. పట్టణంలోని విద్యార్థులతో కలిసి శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఖాదర్‌మస్తాన్, నవీన్, వంశీ పాల్గొన్నారు. గూడూరును నెల్లూరులో కలిపేందుకు గూడూరు ప్రజా సమితి నాయకుడు కోడూరు మీరారెడ్డి పట్టణంలోని పలువురు ప్రముఖులను కలిసి మద్దతు కోరారు.

జిల్లా పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు

వెంకటగిరి, న్యూస్‌టుడే: మండలస్థాయిలో ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించినట్లు ఎంఈవోలు కొండప్ప నాయుడు, బాబయ్య తెలిపారు. శనివారం ఆదర్శ పాఠశాల ప్రాంగణంలో పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. పురుషులకు క్రికెట్ పోటీలు, మహిళలకు త్రోబాల్ పోటీలు నిర్వహించామన్నారు. రెండు జట్లను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు వివరించారు.

పాడి పరిశ్రమపై దృష్టి సారించండి

వెంకటగిరి: రైతులు వ్యవసాయంతో సహా పాడి పరిశ్రమపై దృష్టి సారించాలని వైఎస్సార్ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ గోవిందరాజులు అన్నారు. శనివారం కేవీకేలో రైతులతో నిర్వహిస్తున్న కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో మూగజీవాలకు వ్యాధులు వ్యాపించకుండా ముందస్తుగా టీకాలు వేయించాలని సూచించారు. కేవీకే సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్, శాస్త్రవేత్తలు డాక్టర్ నాగార్జున రెడ్డి, తిరుపాల్, విజయశ్రీ, రాజీవ రెడ్డి పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల విభజనకు కసరత్తు

✦ గూడూరు డివిజన్‌లో నేతల విన్నపాలు

గూడూరు గ్రామీణం-వాకాడు, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల విభజన పునర్నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం ఎత్తివేస్తూ ఉత్తర్వులు ఇవ్వడంతో ఒక పంచాయతీని రెండుగా చేయడం, ఒక పంచాయతీలోని మజరాలను మరో పంచాయతీలో కలపడం వంటి ప్రక్రియ గూడూరు డివిజన్‌లో ప్రారంభమైంది.

వివరాలిలా..
డివిజన్- గూడూరు
మండలాలు- 9
మొత్తం పంచాయతీలు - 183
వార్డులు- 1644 జనాభా- 3,11,635

ప్రక్రియ వేగవంతం

డివిజన్‌లో జనాభా ఎక్కువగా ఉన్న పలు మజరాలను విభజించి కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని, అలాగే మరికొన్ని మజరాలను సమీప పంచాయతీల్లో విలీనం చేయాలని కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే నిషేధం ఉన్న సమయంలోనే వాకాడు, బాలాయపల్లి, డక్కిలి, మండలాల్లోని కొన్ని మజరా గ్రామాలను కొత్త పంచాయతీలుగా ఏర్పాటుకు ప్రతిపాదనలను సిద్ధం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పంచాయతీల్లో ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు. గూడూరు, వెంకటగిరి నియోజకవర్గాల్లోని మండలాల్లో భౌగోళిక పరిస్థితులు, పరిపాలన సౌలభ్యం వంటి వాటిని పరిశీలిస్తున్నారు.

పంచాయతీగా మారనున్న తూపిలిపాలెం

ఇదీ పరిస్థితి

వాకాడు మండలంలోని మత్స్యకార గ్రామమైన తూపిలిపాలెం మజరా గ్రామం జమీన్‌కొత్తపాలెం పంచాయతీలో ఉంది. ఇక్కడ 1600 మంది జనాభా ఉంది. ఈ గ్రామాన్ని కొత్త పంచాయతీగా ఏర్పాటు చేయాలంటూ స్థానికులు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్‌కు విన్నవించారు. అలాగే దుగరాజపట్నం పంచాయతీలోని మజరా గ్రామాలైన కొండూరుపాలెం, అంజలాపురం ఒక పంచాయతీగా, శ్రీనివాసపురం, పంబలి, పులింజేరివారిపాలెం, కాకివాకం మజరాలను పంచాయతీగా ఏర్పాటుకు కసరత్తు ప్రారంభించారు. పూడిరాయదొరువు పంచాయతీలోనూ కొన్ని మజరా గ్రామాలను విభజించి కొత్త పంచాయతీలుగా చేయాలన్న ఆలోచనలో కూడా ఉన్నారు. వాకాడు పంచాయతీలోని కొన్ని మజరా గ్రామాలు కూడా పరిశీలనలో ఉన్నాయి. బాలాయపల్లి, డక్కిలి, కోట, చిట్టమూరు మండలాల్లోని అధిక జనాభా కలిగిన కొన్ని మజరా గ్రామాలను కొత్త పంచాయతీలుగా విభజించడానికి పరిశీలన జరుగుతోంది. గూడూరు డీఎల్‌డీవో వాణిరెడ్డిని వివరణ కోరగా ప్రస్తుతం ఉన్న పంచాయతీ కేంద్రానికి 3 కి.మీ పైబడి ఉండి, ఎక్కువ జనాభా కలిగిన మజరా గ్రామాన్ని కొత్త పంచాయతీగా ఏర్పాటు చేయవచ్చని చెప్పారు.

సేవలు చిరస్మరణీయం

కోట, న్యూస్‌టుడే: దళిత ఉద్యమ నాయకుడు ఆర్వీ రమణయ్య ప్రజా సమస్యల పరిష్కారానికి చేసిన సేవలు చిరస్మరణీయమని విశ్రాంత సర్వే అండ్ ల్యాండ్ అసిస్టెంట్ డైరెక్టర్ సురేంద్రబాబు, పలువురు దళిత నాయకులు పేర్కొన్నారు. కోటలో శనివారం ఆర్వీ రమణయ్య వర్ధంతి సభను ఆర్వీ ఫౌండేషన్ ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు.

జేఎన్‌టీయూ వాలీబాల్ జట్టు ఎంపిక

కోట: విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో సౌత్‌జోన్ టోర్నమెంట్‌లో పాల్గొనే మహిళ, పురుషుల జేఎన్‌టీయూ వాలీబాల్ జట్ల క్రీడాకారులను ఎంపిక చేసినట్లు డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనివాసులు, పీడీ మల్లికార్జునరెడ్డి తెలిపారు. అనంతపూర్ జేఎన్‌టీయూ యూనివర్సిటీ పరిధిలోని కళాశాలలకు చెందిన 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. 50 మందిని ఎంపిక చేసినట్లు వారు చెప్పారు.

కంట్రోల్ రూం ఏర్పాటు

బాలాయపల్లి, న్యూస్‌టుడే: తుపాన్ కారణంగా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం నుంచి అయిదు రోజుల పాటు కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు తహసీల్దారు విజయలక్ష్మి తెలిపారు. వీఆర్వో, వీఆర్ఏ అందుబాటులో ఉంటారని డిప్యూటీ తహసీల్దారు, ఆర్ఐ పర్యవేక్షిస్తారన్నారు.

సమస్యలపై గళం విప్పిన కౌన్సిలర్లు

వెంకటగిరి, న్యూస్‌టుడే: మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో శనివారం పుర అధ్యక్షురాలు నక్కా భానుప్రియ ఆధ్వర్యంలో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను వార్డు సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. 20 అంశాలపై చర్చించి వాటికి ఆమోదం తెలిపారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి ఆలయంలో అమలు చేస్తున్న నిత్యాన్నదాన పథకానికి శనివారం కడప జిల్లాకు చెందిన ఎర్రమల చంద్రశేఖర్ రెడ్డి రూ.1,00,001 నగదును కార్యనిర్వహణాధికారి ప్రసన్నలక్ష్మికి అందజేశారు. వీరికి ఆలయం తరపున ప్రసాదాలను ఆమె అందజేశారు.

ఈవోకు నగదు అందజేస్తున్న ఎర్రమల చంద్రశేఖర్ రెడ్డి

ప్రత్యేక అలంకరణలో దేవదేవేరులు

లక్ష్మీ నరసింహునికి పల్లకీసేవ

చిల్లకూరు, న్యూస్‌టుడే: మండలంలోని కలవకొండ తిప్పపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో శనివారం విశేష పూజలు జరిగాయి. ఉదయం మూల విరాట్‌కు అభిషేకాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి పల్లకీసేవను వైభవంగా చేపట్టారు.

పౌరహక్కుల దినోత్సవం

నాయుడుపేట పట్టణం(పెళ్లకూరు),న్యూస్‌టుడే: పెళ్లకూరు మండలం కొత్తూరు పంచాయతీలోని గిరిజన కాలనీలో శనివారం పౌర హక్కుల దినోత్సవంలో తహసీల్దారు హరికృష్ణ, ఎంపీడీవో ప్రమీలారాణి, ఎంఈవో శంకరయ్య పాల్గొని ప్రసంగించారు. సర్పంచి సంచి కృష్ణయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సాయిలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండండి

సూళ్లూరుపేట: దిత్వా తుపాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ శనివారం ఓ ప్రకటనలో కోరారు. రానున్న రెండు, మూడు రోజుల్లో నియోజకవర్గంలో గాలులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె పేర్కొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

వాకాడు,న్యూస్‌టుడే: కోటలోని శ్రీ షిర్డీసాయి అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు అల్లం సాయిరాం నరేష్, సాయి వాణి ఆర్థిక సాయంతో 50 మంది పేదలకు దుప్పట్లను అందించారు. శనివారం బాలిరెడ్డిపాలెం పట్టాభి రామాలయంలో కొడవలూరు దామోదర్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఏపుగా పెరిగి.. మలుపులోకి దూసుకొచ్చి

సూళ్లూరుపేట మండలం అచ్చుకట్ల గ్రామంలోకి వెళ్ళే సిమెంట్ రోడ్డులో మలుపు ప్రమాదకరంగా మారింది. రోడ్డుకు ఇరువైపులా ముళ్లచెట్లు ఏపుగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. దీంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి ముళ్లచెట్లు తొలగించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, సూళ్లూరుపేట**

మొక్కే కదా అని వదిలేస్తే..

చిట్టమూరు మండలం కొత్తగుంట బైపాస్ కూడలి వద్ద దిమ్మె నిర్మించారు. దిమ్మె మధ్యలో ఓ రావి మొక్క ఏపుగా పెరుగుతోంది. ఎవరూ పట్టించుకోక పోవడంతో పెద్ద చెట్టుగా మారుతోంది. కాండం బలంగా మారుతుండటంతో దిమ్మె బలహీనమవుతోంది. ఏదైనా మొక్క దశలోనే తొలగిస్తే ఇలాంటి అవాంతరాలు రావన్న దానికి ఇదో చక్కటి ఉదాహరణగా చెప్పవచ్చు. **– న్యూస్‌టుడే, గూడూరు గ్రామీణం**

గండి కొడుతున్నా.. చోద్యం చూస్తున్నారు

స్థానిక ఆర్టీసీ బస్టాండు లోపలికి వచ్చే రోడ్డు వద్ద తమిళనాడు ప్రైవేటు బస్సులు ఆపుతుండటంతో ఆర్టీసీ సర్వీసులకు అంతరాయంగా మారింది. బస్టాండులోకి ప్రైవేటు బస్సు వచ్చి దారికి అడ్డంగా పెట్టి మరీ ప్రయాణికులను ఎక్కించుకొని పోతుంటే ఆర్టీసీ సిబ్బంది చోద్యం చూస్తున్నారు. రాష్ట్ర ఆదాయానికి గండికొట్టేలా వ్యవహరిస్తున్న ప్రైవేటు బస్సు యజమానుల వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం**

కొత్తగుంట.. చెరువు వెంబడి చెత్తగుంత

కొత్తగుంట సమీపంలోని చెరువు వెంబడి చెత్తను డంపింగ్ చేయడంతో వర్షానికి తడిసి దుర్వాసన వస్తోంది. దీంతో దోమలు సైతం స్వైరవిహారం చేస్తున్నాయి. చిట్టమూరు, కొత్తగుంట పరిసర ప్రాంతాల ప్రజలు, ఈ మార్గంలో ప్రయాణించడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో ఉమామహేశ్వరరావును వివరణ కోరగా వెంటనే నివారణ చర్యలు చేపడతామన్నారు.
– న్యూస్‌టుడే, చిట్టమూరు

బీటీఏ ఉపాధ్యాయ సంఘం ఎన్నిక

నూతన కమిటీ నాయకులు

కోట, న్యూస్‌టుడే: కోటలోని ఎస్ఎల్‌జీసీ స్కూల్ ప్రాంగణంలో శనివారం బీటీఏ ఉపాధ్యాయ సంఘ నూతన మండల కమిటీ ఎన్నికలు రాష్ట్ర ప్రచార కార్యదర్శి చక్రవర్తి పర్యవేక్షణలో శనివారం నిర్వహించారు. గౌరవాధ్యక్షులుగా ప్రభాకర్, సలహాదారుగా గిరిప్రసాద్, అధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం, అసోసియేట్ అధ్యక్షులు శేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమణయ్య, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, అదనపు కార్యదర్శిగా జనార్దన్, ఆర్థిక కార్యదర్శిగా ఏకుల నాగరాజ, ఆడిట్ కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, మహిళా కార్యదర్శులు సంపూర్ణమ్మ, సులోచనరాణి, శ్రీలత, జిల్లా కార్యదర్శులు ఎన్నికయ్యారు.

నాటుబాంబు పేలి మూగజీవాల మృత్యువాత

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: గ్రామాల్లోని కొందరు యువకులు అడవి పందుల కోసం పొలాలు, గ్రామ శివారులోని అటవీ ప్రాంతాల్లో నాటుబాంబులు ఉంచుతున్నారు. రెండు రోజుల క్రితం మండలంలోని శ్రీధనమల్లి గ్రామ శివారులో నాటుబాంబును ఓ గొర్రె కొరకడంతో నోటిలో పేలిపోయి తీవ్రంగా గాయపడింది. పక్కనే ఉన్న గొర్రెల కాపరి అస్వస్థతకు గురయ్యారు. స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

లారీని ఢీకొన్న కారు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని అయ్యప్పరెడ్డిపాళెం సమీపంలో జాతీయ రహదారిపై శనివారం కారు లారీని ఢీకొన్న ప్రమాదంలో అయిదు మంది గాయపడ్డారు. వివరాల మేరకు గుంటూరుకు చెందిన శ్రీనివాసరావు, పద్మావతి, భరత్, మణికంఠ, సురేష్, శబరిమల యాత్ర పూర్తి చేసుకొని స్వగ్రామానికి వస్తుండగా అయ్యపరెడ్డిపాళెం వద్ద ముందు వెళ్తున్న లారీని కారు ఢీకొంది. ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు, కాగా ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పారిశుద్ధ్య చర్యలు

స్పందనకు వందనం

గూడూరు పట్టణం: పురపాలికలోని పలు ప్రాంతాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను మేమున్నాం..మీకు తోడుగాలో ప్రచురించగా స్పందించిన కమిషనర్ వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బంది ద్వారా పరిష్కరించారు. పోస్టల్ క్వార్టర్స్, రాజావీధి, చెన్నూరు, నమాజుకట్ట, పోలయ్యగుంట కాలువలో మురుగు ముందుకు కదలకపోవడంతో సిబ్బందితో పూడిక తీయించారు. మాళవ్యానగర్, ఎస్ఆర్‌పీ టాకీస్, సాధుపేట, చర్చిరోడ్డు, జానకీరామ్‌పేటలో రహదారులపై చెత్తాచెదారాలను తొలగించారు. స్థానిక వేములపాలెం, వాలయానందపురం, రాణిపేట ప్రాంతాల్లో వీధి దీపాలకు మరమ్మతు చేయించి వెలిగేలా చేశారు.

విస్తృత తనిఖీలు..
ఉల్లంఘిస్తే జరిమానాలు

✦ రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల ఉక్కుపాదం

నాయుడుపేట, సూళ్లూరుపేట న్యూస్‌టుడే: ఇటీవల పలు ప్రాంతాల్లో జరిగిన వరుస రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని పోలీసులు నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడుపుతున్న వారిపై ఉక్కుపాదం మోపుతున్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం, శిరస్త్రాణం ధరించకపోవడం వంటి కారణాల వల్ల రోడ్డు ప్రమాదంలో ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారు.

తనిఖీల్లో డీఎస్పీ చెంచుబాబు, పోలీసులు (పాత చిత్రం)

నెలకు 5-7 మంది మరణం

నాయుడుపేట- రేణిగుంట జాతీయ రహదారి, చెన్నై, కోల్‌కతా, ఏర్పేడు- పెంచలకోన రహదారులపై వాహనాలు వేగంగా దూసుకెళ్తున్నాయి. దీంతో రహదారుల పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్లలో నెలకు పది వరకు కేసులు నమోదవుతున్నాయి. నెలకు 5- 7 మంది వరకు మరణిస్తున్నారు.

గూడూరు, నాయుడుపేట, శ్రీకాళహస్తి పోలీస్ సబ్ డివిజన్ల పరిధిలో పది రోజులుగా స్థానిక పోలీసులు రహదారులపై రాకపోకలు సాగించే వాహనాలు, చోదకులను విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు భారీగా జరిమానా విధిస్తున్నారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి కోర్టుల న్యాయమూర్తులు ఒక్కొక్కరికి రూ.10 వేల వరకు జరిమానా విధించారు.

చలానా వివరాలిలా (రూ.లలో)..

అంశం	జరిమానా
శిరస్త్రాణం ధరించకపోతే	1,000
డ్రైవింగ్ లైసెన్స్ లేకుంటే	5,000
ఇన్సూరెన్స్ లేకపోతే	2,000
పొల్యూషన్ సర్టిఫికెట్ లేకుంటే	1,500
చరవాణి మాట్లాడుతూ నడిపితే	1500
సీటు బెల్టు పెట్టుకోకుంటే	1,000
రిజిస్ట్రేషన్ లేకుంటే	2,000
రేసింగ్ చేస్తూ పట్టుబడితే	5,000
అతివేగానికి	1,000

కొత్త చట్టం ప్రకారం

ఈ ఏడాది మార్చి నుంచి కేంద్రం ప్రవేశపెట్టిన నూతన మోటార్ వాహనాల చట్టం ప్రకారం భారీ జరిమానాలు వేస్తున్నారు. వాహనదారులు మద్యం తాగి నడిపినా, రాష్ డ్రైవింగ్ చేసినా, సంబంధిత ధ్రువపత్రాలు లేకున్నా భారీ మొత్తంలో చెల్లించాల్సిందే. వాహనదారులు రోడ్లపైకి వచ్చే ముందు ధ్రువపత్రాలు అన్నీ సరిచేసుకొని రావాల్సిందే. లేకుంటే జేబులకు చిల్లులు పడే అవకాశం ఉంది.

(c) eenadu

aha@eenadu.in

ఆహా! ..ఏమి రుచి

చలికాలం లంచ్‌బాక్స్‌లో తెచ్చుకునే రోజువారీ కూరలు చల్లారిపోయి చప్పగా ఉంటాయి. కాబట్టి పెద్దగా నచ్చవు. అలా మొక్కుబడిగా తినడం కష్టమే కదూ! మరేం చేయాలంటారా.. వేడి చేసుకునే అవకాశం లేకపోయినా.. కొంచెం కారంగా, స్పైసీగా ఉంటే ఈ రెసిపీలు ప్రయత్నించండి. నోటికి హితవుగా ఉంటాయి.

చలికాలం.. కారం కారంగా..

ఉలవచారు కోడి కూర

ఉలవచారును ఇష్టపడని తెలుగువాళ్లుండరు. అది కోడి కూరతో జతకట్టిందనుకోండి.. ఆ ప్రత్యేక రుచిని వర్ణించడానికి మాటలు చాలవు.. ఆస్వాదించి ఆనందించాల్సిందే!

కావలసినవి: నాటుకోడి మాంసం - అర కిలో, ఉలవలు- 100 గ్రా, ఉప్పు- తగినంత, ఉల్లిపాయలు- 2, పచ్చిమిర్చి- 4, ధనియాల పొడి, నెయ్యి, అల్లం-వెల్లుల్లి పేస్ట్ -టేబుల్ స్పూన్, గరంమసాలా, కారం, పసుపు, ఆవాలు - స్పూన్ చొప్పున, కరివేపాకు - 2 రెబ్బలు, ఎండుమిర్చి- 2, చింతపండు- నిమ్మకాయంత, నూనె - 3 టేబుల్ స్పూన్లు

తయారీ: ఉలవలను ఉడికించి ఉలవనీళ్లు సిద్ధం చేసుకోవాలి. చింతపండు నానబెట్టాలి. ఉల్లిపాయలను సన్నగా తరగాలి. చికెన్‌ను శుభ్రం చేసి, అల్లం-వెల్లుల్లి పేస్టు, పసుపు, ఉప్పు వేసి కలిపి పావు గంట పక్కనుంచాలి. కుక్కర్లో నూనె వేడి చేసి.. ఆవాలు, కరివేపాకు, ఎండు మిర్చిలతో తాలింపు వేయాలి. అవి వేగాక.. ఉల్లి తరుగు జోడించి బంగారురంగులోకి మారే వరకూ వేయించాలి. అందులో సగానికి చీల్చిన పచ్చిమిర్చి, మ్యారినేట్ చేసిన కోడిమాంసం వేసి ఎక్కువ సెగ మీద వేయించాలి. కారం, ధనియాల పొడి, గరం మసాలా వేసి బాగా కలపాలి. ఇప్పుడు ఉలవనీళ్లు, చింతపండు పులుసు జతచేయాలి. మూతపెట్టి రెండు విజిల్స్ వచ్చే వరకూ ఉడికించాలి. వెయిట్ తీసి.. మరో పది నిమిషాలు సన్నసెగ మీదుంచండి. దగ్గరపడ్డాక దించేసి.. నెయ్యి చల్లండి. ఇందులో ప్రొటీన్లు అధికం. రెండు భిన్నమైన రుచుల కలయికతో తయారయ్యే ఈ కొత్త వెరైటీ వారాంతంలో చేస్తే కుటుంబమంతా సంతోషంగా ఆరగించవచ్చు. అన్నానికి బదులు జొన్నరొట్టెతో తింటే గ్రామీణ రుచి గుర్తుకొస్తుంది. పండుగ సందర్భాల్లో మట్టికుండలో అందిస్తే ప్రత్యేకంగా కనిపిస్తుంది. నాటుకోడి రుచి అదిరిపోతుంది. అది అందుబాటులో లేకుంటే బాయిలర్ కోడితోనూ చేయొచ్చు.

షెఫ్ స్పెషల్

- శ్రీదేవి, హోటల్ మేనేజ్‌మెంట్ నిపుణురాలు

బ్రోకలీ కొబ్బరి కూర

కావలసినవి: బ్రోకలీ - ఒకటి, కొబ్బరి తురుము - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, కారం - ఒకటిన్నర స్పూన్, కొబ్బరి పాలు - కప్పు, నూనె - 3 టేబుల్ స్పూన్లు, ఉల్లి తరుగు - అర కప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద - స్పూన్, కర్రీ పౌడర్ - స్పూన్, మిరియాలు, జీలకర్ర పొడులు - ముప్పావు స్పూన్ చొప్పున

తయారీ: బ్రోకలీని కడిగి, చిన్న పూలుగా తుంచి పక్కనుంచాలి. ప్యాన్‌లో నూనె వేడయ్యాక.. ఉల్లి తరుగును వేయించాలి. అది లేత గోధుమరంగులోకి మారాక.. అల్లం వెల్లుల్లి ముద్ద, కర్రీ పౌడర్, మిరియాలు, జీలకర్ర పొడులు వేసి.. అడుగంటకుండా కలియతిప్పుతూనే ఉండాలి. మంచి వాసన వస్తుండగా.. బ్రోకలీ పూలు జోడించి మూత పెట్టాలి. మధ్యమధ్యలో కలియబెడుతూ చక్కగా వేగనివ్వాలి. ఇందుకు ఏడెనిమిది నిమిషాలు పడుతుంది. ముక్కలు మెత్తగా అయ్యాక.. కొబ్బరి తురుము, కొబ్బరిపాలు, కారం, ఉప్పు జతచేసి ఉడికించాలి. ఇంకో రెండు నిమిషాలయ్యాక.. సెగ తీసేస్తే సరిపోతుంది.

షాహీ పనీర్

కావలసినవి: పనీర్ - 200 గ్రాములు, పెరుగు - అర కప్పు, ఉప్పు - రుచికి తగినంత, ఉల్లి తరుగు - అర కప్పు, జీడిపప్పులు - 2 టేబుల్ స్పూన్లు, బాదం, గుమ్మడి గింజలు - టేబుల్ స్పూన్ చొప్పున, అల్లం - అంగుళం ముక్క, వెల్లుల్లి - 4 రెబ్బలు, నెయ్యి - 3 టేబుల్ స్పూన్లు, పంచదార, ధనియాల పొడి - స్పూన్ చొప్పున, మిరియాల పొడి, గరం మసాలా, కారం, షాజీరా - అర స్పూన్ చొప్పున, కొత్తిమీర పొడి - పావు స్పూన్, కుంకుమపువ్వు - కొద్దిగా, హెవీ క్రీమ్ - టేబుల్ స్పూన్, బిర్యానీ ఆకు - 1, లవంగాలు - 3, నల్ల, ఆకుపచ్చ యాలకులు - 2 చొప్పున, దాల్చినచెక్క - అంగుళం ముక్క, రోజ్ వాటర్ - 2 స్పూన్లు, కొత్తిమీర తరుగు - గుప్పెడు

తయారీ: పనీర్‌ను అంగుళమంత ముక్కలుగా కోయాలి. ఉల్లి తరుగులో కొన్ని నీళ్లు, బాదం, గుమ్మడి, జీడిపప్పులు, అల్లం వెల్లుల్లి తరుగు వేసి ఏడెనిమిది నిమిషాలు ఉడికించాలి. చల్లారాక గ్రైండ్ చేయాలి. కుంకుమపువ్వును గోరువెచ్చని పాలలో నానబెట్టాలి. ప్యాన్‌లో నెయ్యి వేడయ్యాక.. దాల్చినచెక్క, బిర్యానీ ఆకు, యాలకులు, లవంగాలను.. అవి వేగాక.. ఉల్లి మిశ్రమం జోడించాలి. అది లేత గోధుమ రంగులోకి మారాక.. మిరియాల పొడి, గరం మసాలా, కారం, ధనియాల పొడి, పంచదార, గిలకొట్టిన పెరుగు చేర్చాలి. పది నుంచి పన్నెండు నిమిషాలు ఉడకనివ్వాలి. కుంకుమపువ్వు, దంచిన యాలకులు, పనీర్ క్యూబ్స్, క్రీమ్ జతచేసి కలియతిప్పాలి. అర నిమిషం తర్వాత దించేసి.. రోజ్ వాటర్, కొత్తిమీర చల్లితే ఘుమఘుమలాడే 'షాహీ పనీర్' తయారైపోయినట్లే.

కశ్మీరీ దమ్ ఆలూ

కావలసినవి: బేబీ పొటాటోలు - అర కిలో, కశ్మీరీ కారం - టేబుల్ స్పూన్, ఉప్పు - రుచికి తగినంత, సోంపు, షాజీరా పొడులు - టేబుల్ స్పూన్ చొప్పున, పసుపు, డ్రై జింజర్ పౌడర్ - అర స్పూన్ చొప్పున, దాల్చినచెక్క - అంగుళం ముక్క, మిరియాలు - 10, లవంగాలు - 3, యాలకులు - 2, చిక్కటి పెరుగు - ముప్పావు కప్పు, నూనె - 5 టేబుల్ స్పూన్లు

తయారీ: బంగాళదుంపల్లో కాస్త ఉప్పు వేసి ఉడికించాలి. చల్లారాక పొట్టు తీసి, ఫోర్క్‌తో అక్కడక్కడా గాట్లుపెట్టి పక్కనుంచాలి. పెరుగును బాగా గిలకొట్టి.. అందులో కారం కలపాలి. మిరియాలు, లవంగాలు, యాలకులను మెత్తగా నూరాలి. కడాయిలో 3 టేబుల్ స్పూన్ల నూనె వేడిచేసి.. దుంపలను బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అరకిలోకు సుమారుగా 20 వరకూ వస్తాయి కాబట్టి రెండుమూడు విడతల్లో అన్నీ వేగుతాయి. ప్యాన్‌లో మిగిలిన నూనె పోసి.. దాల్చినచెక్క, సోంపు, షాజీరా ఒక్కొక్కటిగా వేయాలి. అవి వేగాక.. పెరుగు జోడించి కలియతిప్పు తుండాలి. అందులో పసుపు, మిరియాలు, యాలకులు, లవంగాల పొడి, బీబే పొటాటోలు, ఉప్పు, డ్రై జింజర్ పౌడర్ జతచేసి కలపాలి. మూత పెట్టి సన్నసెగ మీద సుమారు పది నిమిషాలు ఉడికించాలి. దించేసి కాస్త సోంపు పైన చల్లితే.. 'కశ్మీరీ దమ్ ఆలూ' సిద్ధమైపోతుంది.

మష్రూమ్ మసాలా

కావలసినవి: పుట్టగొడుగులు - అర కిలో, పచ్చి బఠాణీలు, ఉల్లి తరుగు, టొమాటోగుజ్జు - కప్పు చొప్పున, ఉప్పు - రుచికి తగినంత, నూనె - 2 టేబుల్ స్పూన్లు, జీలకర్ర - స్పూన్, అల్లం ముద్ద, వెల్లుల్లి తరుగు, కసూరీ మేథీ, నిమ్మరసం - టేబుల్ స్పూన్ చొప్పున, ధనియాల పొడి - ఒకటిన్నర స్పూన్లు, కారం - స్పూన్, పచ్చిమిర్చి - 2, గరం మసాలా, పసుపు - అర స్పూన్ చొప్పున, కొత్తిమీర తరుగు - పావు కప్పు

తయారీ: బఠాణీలను ఉడికించి అందులో నీళ్లు వార్చేయాలి. మష్రూమ్స్‌ను కడిగి.. ముక్కలుగా తరిగి ఉంచాలి. ప్యాన్‌లో నూనె వేడిచేసి జీలకర్రను వేయించాలి. అది వేగాక.. ఉల్లితరుగును లేత గోధుమ రంగులోకి మారే వరకూ వేగనివ్వాలి. అందులో అల్లం, వెల్లుల్లి తరుగు, పచ్చిమిర్చి ముక్కలు చేర్చాలి. పచ్చి వాసన పోయాక.. టొమాటో గుజ్జు, పసుపు, ఉప్పు జోడించి మూత పెట్టాలి. ఐదు నిమిషాల తర్వాత పుట్టగొడుగులు, కప్పు నీళ్లు, ఉడికించిన బఠాణీలు, కారం, ధనియాల పొడి, గరం మసాలా జోడించి.. పది నుంచి పన్నెండు నిమిషాలు ఉడికించాలి. చివర్లో కసూరీ మేథీ, నిమ్మరసం, కొత్తిమీర వేసి కొన్ని క్షణాలుంచి.. దించేయాలి. అంతే.. రుచికరమైన 'మష్రూమ్ మసాలా' రెడీ అయినట్లే.

రుచీ ఆరోగ్యాల అవకాడో డిప్

అవకాడో మంచి పోషకాహారం. ఇది రక్తపోటును, కొలెస్ట్రాల్ స్థాయిని క్రమబద్ధంగా ఉంచుతుంది. దీంతో కూర, పచ్చడి, పరోటా, మిఠాయి.. ఇలా ఏదైనా చేయొచ్చు. అవకాడో డిప్ చేశారంటే పిల్లలకు బాగా నచ్చేస్తుంది...



పాఠకవంట

ఇందుకోసం పండిన అవకాడోలు- రెండు, క్యాప్సికం, టొమాటో, ఉల్లిపాయ- ఒక్కొకటి, చిల్లీ ఫ్లేక్స్, మిరియాల పొడి- స్పూన్, ఉప్పు- తగినంత, జీలకర్ర పొడి- అరస్పూన్, నిమ్మరసం- 2 స్పూన్లు, కొత్తిమీర తరుగు- గుప్పెడు చొప్పున తీసుకోవాలి.

ఎలా చేయాలంటే... టొమాటో, ఉల్లిపాయ, క్యాప్సికంలను చిన్న ముక్కలుగా కోసుకోవాలి. అవకాడోల్లో గింజలను తీసేసి.. మెత్తగా మెదపాలి. ఈ అవకాడో గుజ్జులో టొమాటో, ఉల్లి, క్యాప్సికం ముక్కలు, కొత్తిమీర, నిమ్మరసం, జీలకర్ర, మిర్యాల పొడులు, ఉప్పు, చిల్లీ ఫ్లేక్స్ వేసి బాగా కలపాలి. అంతే.. అవకాడో డిప్ రెడీ. అతి సులభంగా తయారయ్యే ఈ డిప్ బ్రెడ్‌స్లైసుల్లోకి చాలా బాగుంటుంది. దీన్ని పిల్లలూ పెద్దలూ అందరూ ఇష్టపడతారు. దీంతో ఆలూచిప్స్ తింటే సూపర్ టేస్టీగా ఉంటాయి. అవకాడో రుచే కాదు ఆరోగ్యం కూడా. దీన్ని ఎప్పటికప్పుడు తాజాగా చేసుకోవాలి. కొన్ని గంటలు నిలువుంచినా రంగు మారిపోతుంది.

- ఆర్.వి. రక్ష, చెన్నై

కొత్త వంటకం కనిపెట్టేశా!

బ్యాచిలర్స్ కిచెన్

నేను ఎంసీఏ చదువుతున్నప్పుడు.. ఇంకో ఇద్దరితో కలిసి దిల్‌సుఖ్‌నగర్‌లో అద్దెకు ఉండేవాడిని. పనులు ముగ్గురం సమానంగా పంచుకునేవాళ్లం. రాజేశ్‌ది వంటపని. తనకు తెలిసింది రెండు మూడు వంటకాలే. అవే మళ్లీ మళ్లీ చేసేవాడు. పైగా చాలాసార్లు నూడుల్స్‌తో సరిపెట్టేవాడు. ఒక ఆదివారం వాళ్లిద్దరూ బయటికెళ్లారు. మధ్యాహ్నమైనా రాలేదు. ఆకలి దంచేస్తోంది.. త్వరగా రమ్మని ఫోన్ చేస్తే.. వచ్చాక చేస్తాలే- అన్నాడు. నాకు బాగా కోపమొచ్చేసి.. నేనే ఏదో ఒకటి చేయాలని నిశ్చయించేసుకుని.. వెంటనే కిచెన్‌లో దూరిపోయాను. అక్కడ ఏమేం ఉన్నాయో క్షణంలో పరిశీలించా. అమ్మను తలచుకొని పని మొదలుపెట్టా. ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, టొమాటోలు షేప్‌లెస్‌గా అయితేనేం... చకచకా కట్ చేశా. కుక్కర్‌లో కొంచెం నూనె వేశా. ముందు పోపు గింజలు, తర్వాత ఉల్లి, మిర్చి, టొమాటో ముక్కలు వేశా. స్టవ్ పక్కన అల్లం-వెల్లుల్లి డబ్బా కనిపిస్తే.. అది కొంచెం వేసేశా. ఉప్పు, బిర్యానీ మసాలా, గరంమసాలా.. ఉన్న పొడులన్నీ కొద్దికొద్దిగా చల్లాను. పసుపు వేస్తారో లేదో తెలీదు కానీ.. కొంచెం కలర్‌ఫుల్‌గా ఉంటుందిగా నష్టమేముందని అది కూడా వేసేశా. బియ్యం కడిగేలోపు... ఇవన్నీ మాడిపోతాయేమో అనిపించి టక్కున స్టవ్వు కట్టేసి బియ్యం కడిగి.. అందులో జోడించా. నీళ్ల లెక్క తెలీదు. తక్కువైతే ఉడకవు కదాని గబగబా మూడు గ్లాసులు పోసి మూత పెట్టేశా. ఇక మూడు విజిల్స్ వచ్చేదాకా మొబైల్ జోలిక్కూడా వెళ్లలేదు. నాలుగో విజిల్ రాకముందే స్టవ్వు కట్టేశాను. వెయిట్ తీసి.. కుక్కర్ తెరిస్తే.. వాసన భలే ఘుమఘుమ లాడిపోయింది. కొంచెం కొత్తిమీర వేసి.. పళ్లెంలో వడ్డించుకున్నా. మెత్తగా ఉడికితేనేం.. పది పచ్చిమిర్చిలు వేశా కదా.. కారంకారంగా టేస్ట్ అద్దిరిపోయింది. ఇంకేం.. ఫుల్లుగా లాగించేశా. కాసేపయ్యాక వాళ్లిద్దరూ వచ్చారు. నేను వంట చేశానంటే ఆశ్చర్యపోయారు. తిని 'సూపర్‌గా ఉందిరా మామా.. ఇంతకీ ఇదేం వంటకం?' అన్నారు. నేను నవ్వి.. 'కొత్త వంటకం.. బ్యాచిలర్స్ మిర్చి మసాలా రైస్' అన్నాను. ఆరోజు నుంచీ 'నూడుల్స్ ఏం తింటాం కానీ.. మిర్చిమసాలా రైస్ చెయ్యరా' అనేవాళ్లిద్దరూ.



- అలువాల నాగరాజు, వరంగల్



ఎమ్మెల్యే చొరవతో సమస్య పరిష్కారం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో స్థానికులు కొన్ని రోజులుగా ఎదుర్కొంటున్న గ్యాస్‌బండ సమస్య తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చొరవతో పరిష్కారమైంది. వైకాపా హయాంలో స్థానిక బాలాజీనగర్‌లో గ్యాస్ గోదాములను తొలగించి.. సిలిండర్లను లారీల్లోంచి కిందకు దించకుండానే ఇవ్వాలనే నిబంధన పెట్టారు. అప్పటి నుంచి సిలిండర్లు నిల్వ లేక స్థానికులు ఇబ్బంది పడేవారు. ఈ సమస్య ఎమ్మెల్యే దృష్టికి రావడంతో ఆయన స్పందించి గ్యాస్ ఏజెన్సీలతో మాట్లాడి అత్యవసర సరఫరా కింద 68 మంది స్థానికులకు గ్యాస్ బండలను అందజేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి జీవన్ రాయల్, కార్యదర్శి మంజురాయల్, స్థానికులు పాల్గొన్నారు.

స్థానికులకు గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసి బిల్లులు అందిస్తున్న సిబ్బంది

త్వరలో తెదేపా అనుబంధ కమిటీలు

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: తిరుపతి నియోజకవర్గం పరిధిలో త్వరలో తెదేపా అనుబంధ కమిటీలు నియమిస్తామని పార్టీ పరిశీలకుడు దీపక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తెలిపారు. శనివారం నగరంలోని సుగుణమ్మ నివాసంలో పార్టీ క్లస్టర్ ఇన్‌ఛార్జుల సమావేశం జరిగింది. దీపక్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి అనుబంధ కమిటీల్లో స్థానం కల్పిస్తామన్నారు. పార్టీ నగర అధ్యక్షుడు చినబాబు, నాయకులు దంపూరి భాస్కర్‌యాదవ్, బుల్లెట్ రమణ, కృష్ణయాదవ్, మునిశేఖర్ రాయల్, పుష్పావతి యాదవ్, బ్యాంకు శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రథమచికిత్స పెట్టెల వితరణ

తిరుపతి (ఆర్టీసీ), న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులకు అత్యవసర సమయంలో ఉపయోగపడే ప్రథమ చికిత్స పెట్టెలను ఆస్టర్ నారాయణాద్రి ఆసుపత్రి యాజమాన్యం అందజేసింది. స్థానిక ఆర్టీసీ ప్రాంతీయ వైద్యశాలలో వైద్యురాలు గుణమాధురి, తిరుపతి డిపో మేనేజర్ సురేంద్రకు వంద పెట్టెలను అందజేశారు.

రుయాలో మెడికల్ రగడ

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: రుయా ప్రభుత్వ ఆస్పత్రిలో మందుల దుకాణాల రగడ కొనసాగుతోంది. పడకల సామర్థ్యం మేరకు మూడు దుకాణాలు మాత్రమే ఉండాల్సి ఉండగా.. ఎవరికివారు పైరవీలు సాగిస్తూ దుకాణాల ఏర్పాటుకు విశ్వప్రయత్నాలు సాగిస్తున్నారు. దీంతో అధికారులు ఎటూ తేల్చలేక మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం.

ఓపీ పదిహేను వందల వరకు ఉండగా 1,200 పడకల సామర్థ్యంతో ఆసుపత్రి నడుస్తోంది. వెయ్యికి పైగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిలో జీవో 516 ప్రకారం మూడు మందుల దుకాణాలు మాత్రమే ఉండాలి. ఇప్పటికే రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జనరిక్ మందుల దుకాణం నడుస్తోంది. 2009లో అన్నపూర్ణ మెడికల్స్ నిర్వాహకులకు టెండర్ ద్వారా మరో దుకాణం కేటాయించారు. ఆ సమయంలో రూ.27 లక్షల గుడ్‌విల్ చెల్లించారు. తర్వాత ఏర్పడ్డ వైకాపా ప్రభుత్వం ఉన్నఫళంగా దుకాణాలు ఖాళీ చేయించి పార్టీ అనుయాయులకు జనరిక్ మందుల దుకాణం కట్టబెట్టింది. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్నపూర్ణ నిర్వాహకులు కోర్టు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నాలుగేళ్ల గడువుతో దుకాణం ఏర్పాటుకు అనుమతులు తీసుకున్నారు. అత్యవసర విభాగం పక్కన రెండు గదుల్లో మందుల దుకాణం ప్రారంభించారు. ఇదే సమయంలో మరో ఇద్దరు జనరిక్ దుకాణాలకు ప్రయత్నాలు సాగించారు. అందులో శ్రీప్రియ పేరిట అనుమతులు తీసుకున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అత్యవసర విభాగం సమీపంలో దుకాణ ఏర్పాటుకు స్థలం కేటాయించినట్లు సమాచారం. ఈ విషయంగా రుయా సూపరింటెండెంట్ డా.రాధను సంప్రదించగా.. నిబంధనల మేరకు మూడు దుకాణాలు కేటాయించామని, గతంలో గుడ్‌విల్ చెల్లించినవారికి ఒక అల్లోపతి మెడికల్ షాపు. . ప్రస్తుతం జనరిక్ మందుల దుకాణానికి అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. ఇదివరకే రెడ్‌క్రాస్ సొసైటీ జనరిక్ దుకాణం నడుస్తోందని తెలిపారు.

రుయా ప్రధాన భవనం



అట్రాసిటీ కేసులు త్వరగా పరిష్కరించాలి

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. చిత్తూరు ఎంపీ ప్రసాదరావు, ఎస్పీ సుబ్బరాయుడు, ఇన్‌ఛార్జి జేసీ మౌర్య, ఎమ్మెల్యేలు ఆదిమూలం, నెలవల విజయశ్రీ, ఎమ్మెల్సీ బల్లి కల్యాణచక్రవర్తి, డీఆర్వో నరసింహులు, అదనపు ఎస్పీ రవిమనోహరాచారి పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అన్నిశాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ అన్నారు. జిల్లా స్థాయి రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో ఎస్పీ సుబ్బరాయుడు, జేసీ మౌర్యతో కలిసి పాల్గొన్నారు. 42 బ్లాక్‌స్పాట్‌లు గుర్తించి, ఆ ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ వివరించారు. మాదక ద్రవ్యాల నిషేధంపై ముద్రించిన అవగాహన గోడపత్రికలను సంయుక్తంగా ఆవిష్కరించారు.

మహిళలకు వ్యాపారంపై అవగాహన

తిరుపతి(భవానీనగర్) : పొదుపు మహిళలకు వ్యాపారంలో అవగాహన కల్పించాలని శనివారం స్థానిక టీటీడీసీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శోభన్‌బాబు పేర్కొన్నారు. రైతులు పంటను దళారులు లేకుండా నేరుగా విక్రయించే విధానం గురించి చర్చించాలన్నారు. ఏపీడీ ప్రభావతి, డీపీఎం వెంకటేష్ పాల్గొన్నారు.

సహపంక్తి భోజనాలతో సమన్వయం

రామచంద్రాపురం: ఉపాధ్యాయులు విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించి వారితో పాటు కూర్చొని సహపంక్తి భోజనాన్ని అలవర్చుకోవాలని ఎంఎస్‌ఎంఈ డైరెక్టర్ చినబాబు అన్నారు. శనివారం కమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు వడ్డించి రుచి చూశారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి హేమాంబరధరరావు, వనమాలి, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు సభాపతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

టూరిజం అభివృద్ధికి స్థల పరిశీలన

చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే: టేకలకుంట కుమ్మరపల్లి సమీపంలోని ఆవులపాసిన గుండ్ల వద్ద స్థలాన్ని జిల్లా టూరిజం అధికారి జనార్ధన్‌రెడ్డి, ఎస్టేట్ అధికారి రాంప్రసాద్‌లు శనివారం పరిశీలించారు. టూరిజం అభివృద్ధికి ఉన్న అవకాశాలు, నిర్మాణాలు, పార్కుల అభివృద్ధితో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని భావించి స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. తహసీల్దార్ భాగ్యలక్ష్మి, ఆర్ఐ జానకిరామ్, సర్వేయర్ గణేష్ పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: ఆనందమే పరమావధిగా రచనా వ్యాసంగం చేస్తున్న కవి తిరువాయపాటి రాజగోపాల్ అని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత మధురాంతకం నరేంద్ర అన్నారు. తిరుపతి సాహితీ మిత్రులు ఆధ్వర్యంలో శనివారం బైరాగిపట్టెడలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో జరిగిన 100 కబీర్ కవితలు తెలుగు సేత పుస్తకావిష్కరణలో ఆయన మాట్లాడారు. రచయిత శైలకుమార్, శంకరంబాడి సాహితీ పీఠం వ్యవస్థాపకురాలు డాక్టర్ మస్తానమ్మ, రంగస్థల కళాకారుడు వేణుగోపాలన్, తెలుగు భాషోద్యమ సమితి గౌరవాధ్యక్షులు నాదెండ్ల శ్రీమన్నారాయణ, సాకం నాగరాజ, గార్లపాటి దామోదరనాయుడు, తోట వెంకటేశ్వర్లు, పేరూరు బాలసుబ్రహ్మణ్యం, ఆర్.సి.కె.రాజు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణలో కవులు, రచయితలు సాహితీవేత్తలు

ఉద్యోగవిరమణ బకాయిలు విడుదల చేయాలి

పాకాల, న్యూస్‌టుడే: ఉద్యోగ విరమణ బకాయిలు వెంటనే విడుదల చేయాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ (బీటీఏ) జాతీయ ఉపాధ్యక్షుడు గుండ్లపల్లి ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎన్వీఎన్ పాఠశాలలో సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కె.రామచంద్రయ్య అధ్యక్షతన శనివారం నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రామమూర్తి, నాయకులు జ్యోతిప్రసాద్, ఆదికేశవులు, రాజేంద్రుడు, కృష్ణమూర్తి, జయబాల, కేఎన్‌తులసీరామన్, విజయమోహన్, గోపాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీవో నగర కార్యవర్గం

తిరుపతి (వైద్యవిభాగం): ఏపీ ఎన్జీవో అసోసియేషన్ తిరుపతి నగర శాఖ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షుడిగా ఎం.శ్రీనివాసులు, కార్యదర్శి లలిత్‌కుమార్, కోశాధికారి చెన్నకేశవులు, సహాధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీధర్, రజని, రాజగోపాల్, మోహన్‌రెడ్డి, భువనేశ్వరి, కార్యనిర్వహణ కార్యదర్శి రమణ, సహ కార్యదర్శులుగా చరణ్, కోదండ రామయ్య, శంకర్, రూపా శ్రీకాంత్, వాణిశ్రీ, పద్మజ ఎన్నికయ్యారు.

ఉపాధ్యాయులకు క్రీడాపోటీలు

చంద్రగిరి, న్యూస్‌టుడే: ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల మైదానంలో ఉపాధ్యాయుల మధ్య శనివారం క్రీడా పోటీలు నిర్వహించారు. ప్రాథమిక- జడ్పీ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయినులకు త్రోబాల్, ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు వేర్వేరుగా నిర్వహించారు. ఎంఈవో-2 భాస్కర్‌బాబు, ఎంఈవో-1 లలితకుమారి ప్రాతినిధ్యం వహించారు. హెచ్‌ఎం వెంకటరమణారెడ్డి, జగదీష్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సత్కారం.. యర్రావారిపాలెం: తహసీల్దారు పరమేశ్వరస్వామి ఉద్యోగ విరమణ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. వీఆర్‌వోల సంఘం మాజీ అధ్యక్షుడు బాలసుబ్రహ్మణ్యం, తెదేపా ప్రధాన కార్యదర్శి మహేష్ నాయుడు, సిబ్బంది, నాయకులు నిరంజన్, కేశవుల నాయుడు, గోపి, చిన్నపరెడ్డి, హరిశ్చంద్ర, రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

సాగర తీరాన.. సుమధుర పవనం

నౌకాదళానికి చెందిన సముద్రికా ఆడిటోరియంలో శనివారం రాత్రి నిర్వహించిన సంగీత విభావరికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన కుమారుడు అకీరానందన్‌తో కలిసి హాజరయ్యారు. సుమధురంగా ఆలపించిన దేశభక్తి గీతాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. –న్యూస్‌టుడే, సింధియా

ఈనాడు విశాఖపట్నం

పాస్‌పోర్ట్ ప్రక్రియ.. కష్టమేం కాదు!

ఈనాడు, విశాఖపట్నం: ఉన్నత విద్య, ఉద్యోగం, ఉపాధి.. ఇలా అవసరమేదైనా విదేశాలకు వెళ్లాలంటే పాస్‌పోర్టు తప్పనిసరి. ఇప్పటికీ పాస్‌పోర్టు కోసం దరఖాస్తు చేసుకోవడానికి చాలా మంది ఏజెంట్లు, స్నేహితులపై ఆధారపడుతున్నారు. కాస్త దృష్టి పెడితే సొంతంగానే ఈ ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చు. సాధారణ విధానంలో దరఖాస్తు, పరిశీలన ప్రక్రియ పూర్తయి.. 30 నుంచి 45 రోజుల్లో పాస్‌పోర్టు చేతికి అందుతుంది. అత్యవసరమైతే సరైన పత్రాలతో తత్కాల్ విధానంలో ఒకటి నుంచి మూడు పనిదినాల్లోనే పొందొచ్చు. దీనికి అదనపు రుసుము చెల్లించాల్సి ఉంటుంది.

12 జిల్లాల్లో సేవలు..

విశాఖలోని ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం (ఆర్పీవో) రాష్ట్రంలోని 12 జిల్లాల ప్రజలకు సేవలందిస్తుంది. ఉమ్మడి ఉభయ గోదావరి, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి ఇప్పటికీ పాస్‌పోర్టు కోసం నగరానికి వస్తున్నారు. ఆర్పీవో పరిధిలో ఉమ్మడి విశాఖ జిల్లాతోపాటు శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలకు రెండు పాస్‌పోర్టు సేవా కేంద్రాలు (పీఎస్కే), ఏడు పోస్టాఫీస్ సేవా కేంద్రాలు (పీవోపీఎస్కే) సేవలందిస్తున్నాయి. ఆయా జిల్లాల పరిధిలోని కేంద్రాల్లో సులభంగా ప్రక్రియ పూర్తిచేసుకోవచ్చు.

రుసుము..

సాధారణ విధానంలో పెద్దలకు రూ.1500, పిల్లలకు రూ. 1000

తత్కాల్ విధానంలో పెద్దలకు రూ.3,500, పిల్లలకు రూ.3,000

దరఖాస్తు ఇలా..

పాస్‌పోర్టు కోసం www.passportindia.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ముందుగా అభ్యర్థి పేరు, ఈమెయిల్ ఐడీ, ఇతర వివరాలతో నమోదు చేసుకోవాలి. తర్వాత లాగిన్ చేసి దరఖాస్తు నింపాలి. అపాయింట్‌మెంట్ కోసం మీ సమీప ఆర్పీవో, వాటి పరిధిలో మీకు దగ్గరగా ఉండే పీఎస్కే లేదా పీవోపీఎస్కేను ఎంపిక చేసుకోవాలి.

★ వ్యక్తిగత, కుటుంబ వివరాలు, చిరునామా తదితరాలు నమోదు చేసి.. వివరాలన్నీ సరిచూసుకుని.. సబ్‌మిట్ చేయాలి. తర్వాత అప్లికేషన్ రిఫరెన్స్ నంబర్ (ఏఆర్‌ఎన్) వస్తుంది.

★ ఒకసారి సబ్‌మిట్ చేసిన తర్వాత మార్పులకు అవకాశముండదు. తర్వాత రుసుము చెల్లించి, అపాయింట్‌మెంట్ తేదీ ఎంపిక చేసుకోవాలి.

★ రశీదు, చిరునామా గుర్తింపు పత్రం, పుట్టినతేదీ ధ్రువీకరణ పత్రం ఒరిజినల్స్ తీసుకుని పాస్‌పోర్టు సేవా కేంద్రానికి వెళ్లాలి. అక్కడ దరఖాస్తు, ధ్రువపత్రాల పరిశీలన పూర్తయ్యాక దరఖాస్తును పోలీసు విచారణకు పంపిస్తారు.

★ స్థానిక పోలీసులు ఇంటికి వెళ్లి ఏమైనా కేసులున్నాయేమో విచారిస్తారు. అన్నీ సక్రమంగా ఉంటే ఎలక్ట్రానిక్ చిప్‌తో కూడిన పాస్‌పోర్టు ఇంటికి వస్తుంది.

ఉమ్మడి విశాఖలో కేంద్రాలు..

విశాఖ పాస్‌పోర్ట్ సేవా కేంద్రం: మురళీనగర్

పోస్టాఫీసు పాస్‌పోర్ట్ సేవా కేంద్రం: అరకు

★ వినియోగదారులు మూడు సార్లు అపాయింట్‌మెంట్ రీషెడ్యూల్ చేసుకోవచ్చు. తత్కాల్ విధానంలో అయితే అది ఒక్కసారే. దరఖాస్తు చేసిన 90 రోజుల్లోగా పాస్‌పోర్టు సేవా కేంద్రానికి వెళ్లకుంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి.

6న జీవీఎంసీ 'స్థాయీ' సమావేశం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : జీవీఎంసీ స్థాయీ సంఘం సమావేశాన్ని డిసెంబరు 6న నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సమావేశంలో చర్చించే అజెండాలో దాదాపు 200పైగా అంశాలను చేర్చే అవకాశాలు ఉన్నాయి.

ANDHRA UNIVERSITY VISAKHAPATNAM

Expression of Interest is invited for Contractual appointment of experienced Chartered Account Firms for Preparation of Annual Accounts, Reconciliation of all Receipts, Bank Accounts and Income Tax issues etc., of Andhra University for a period of 2 financial years 2026-27 and 2027-28, Last Date : 15-12-2025

For further details, please visit: www.andhrauniversity.edu.in

Date: 28-11-2025 Sd/- Registrar

WANTED

A REPUTED COMPANY REQUIRED **ACCOUNTANT** (MALE/FEMALE)

Qualf: Commerce background with Computer knowledge (Tally) & Age below 45 years.

Exp: Min 5 years Exp. in any reputed company.

SALARY NEGOTIABLE

CONTACT IMMEDIATELY

RAMAN - SEETHAMMADHARA, VSP

9355777799

WANTED

Civil and road Construction Company requires the following man power for Road work at RIL, Gadimoga, Kakinada

- DIPLOMA CIVIL ENGINEERS 3 POSTS - 5 YRS EXP.
- QC SUPERVISORS 3 POSTS - 3 YRS EXP.
- SAFETY SUPERVISORS 3 POSTS - 5 YRS EXP.

Please send resume to wardrobevizag@gmail.com within 5 days with expected salary.

D S KUMAR

Sriharipuram, Visakhapatnam

సొరంగ మార్గం పనుల్లో పురోగతి

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : కొరాపుట్-సింగపూర్ రోడ్ డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా 35వ సొరంగ మార్గం పనులు పూర్తి చేసి, కీలక మైలురాయిని చేరుకున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. వాల్తేర్ డివిజన్‌లోని సికిరపాయి-కేజీగూడ స్టేషన్ల మధ్యలో 690 మీటర్ల పొడవైన సొరంగ మార్గాన్ని వంద శాతం అలైన్‌మెంట్‌తో అనుసంధానం చేశామన్నారు. ఈ నిర్మాణం విశాఖలోని కన్‌స్ట్రక్షన్-2 టీమ్ ఇంజినీరింగ్ పరిధిలోకి వస్తుందన్నారు.

'షెడ్' కట్టెయ్.. స్థలం కొట్టెయ్!

హెచ్చరిక బోర్డులు తొలగించి ఆక్రమణ

దారపాలెంలో కబ్జాల పర్వం

దారపాలెంలోని ప్రభుత్వ స్థలంలో నిర్మించిన రేకుల షెడ్లు

జులైలో ఇక్కడ ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు ఇదే

అరిలోవ, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూమి ఖాళీగా ఉందని తెలిస్తే చాలు కబ్జాదారులు పాగా వేస్తున్నారు. మొదట చిన్న పాక వేస్తారు..తర్వాత చుట్టూ ప్రహరీ నిర్మిస్తారు..అప్పటికీ అధికారులు స్పందించకపోతే ఏకంగా రేకుల షెడ్లు కట్టేసి అద్దెకు ఇవ్వడమో.. అమాయకులకు విక్రయించడమో చేసి జేబులు నింపుకొంటున్నారు. జీవీఎంసీ 13వ వార్డు దారపాలెం శివారులో ఈ తరహాలో ఆక్రమణదారులు చెలరేగిపోతున్నారు.

★ దారపాలెం శివారు సర్వే నెంబరు 15/12లో 3.07 ఎకరాల కొండ పోరంబోకు భూమి ఉంది. ఈ భూమిలో కొంత భాగం గత ప్రభుత్వ పాలనలో ఆక్రమణలకు గురైంది. అప్పటి వైకాపా నాయకులు రూ.కోట్ల విలువైన స్థలాన్ని ఆక్రమించారు. దీనిపై ఈ ఏడాది జులై నెల 9న 'ఆక్రమణల పాక పాచిక' శీర్షికతో 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనికి అధికారులు స్పందించారు. మిగిలి ఉన్న ప్రభుత్వ స్థలాల్లో 19 హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

ప్రస్తుత పరిస్థితి: కొద్ది నెలలపాటు ఆగిన ఆక్రమణలు ఇటీవల మళ్లీ కొనసాగుతున్నాయి. తాజాగా ఓ వ్యక్తి సుమారు 400 గజాల స్థలంలో హెచ్చరిక బోర్డును తొలగించి రెండు రేకుల షెడ్లు నిర్మించాడు. దీని విలువ రూ.కోటికిపైగా ఉంటుందని అంచనా. అతనికి స్థానిక ప్రజాప్రతినిధి, అధికారుల అండ ఉందని స్థానికులు చెబుతున్నారు. గతంలో పైనాపిల్ కాలనీ, దారపాలెం, బంగారమ్మతల్లి కాలనీ, ఆదివిరం శివారు భూముల్లో ఇలాంటి ఆక్రమణలను గుర్తించిన అధికారులు అది ప్రభుత్వ స్థలమని బోర్డులు ఏర్పాటు చేశారు. దీనిపై ఆక్రమణదారులు కోర్టుకు వెళ్లారు. ఆ పత్రాలు ఒరిజినల్, నకిలీవా అని తేల్చేలోపు నిర్మాణాలు పూర్తయిపోయాయి. ఈ పద్ధతిలో గత ఐదేళ్లలో రూ.10కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలపాలయ్యాయి.

చట్టపరంగా చర్యలు తీసుకుంటాం..: రేకుల షెడ్లు నిర్మించిన స్థలం ప్రభుత్వానికి చెందినది. తహసీల్దార్ ఆదేశాలతో నోటీసులు అంటిస్తున్నాం. హెచ్చరిక బోర్డు తొలగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. – సత్యందొర, వీఆర్‌ఓ, చినగదిలి మండలం

చిరు'నగ'వుల సౌందర్యం

సినీ నటి సంయుక్తామేనన్ శనివారం నగరంలో సందడి చేశారు. పలువురు అభిమానులు ఆమెను చూసేందుకు వచ్చారు. –న్యూస్‌టుడే, జగదాంబకూడలి

The Society for Collegiate Education

(Parent body of Dr.Lankapalli Bullayya Colleges)

D.No.52-14-75, Resapuvanipalem,Visakhapatnam-530013.

Phone: 0891-2703293 / 2701818, Email:recruitment@lbc.edu.in

NOTIFICATION FOR RECRUITMENT

Applications are invited from eligible candidates for the following posts in the newly Established Polytechnic College.

1. Principal - Polytechnic College

Qualifications & Experience: As per AICTE norms.

Candidates with PhD preferred with proven academic and administrative experience in Polytechnic/Engineering institutions will be given priority

2. Teaching Faculty (Lecturers / Senior Lecturers)

Departments: Mechanical Engineering, Electrical & Electronics Engineering, Civil Engineering, Computer Engineering, Electronics & Communication Engineering, Mathematics, Physics, Chemistry, English, Librarian, Physical Director.

Qualifications: As per AICTE norms.

Candidates with strong subject knowledge, good academic record, and relevant teaching experience. may apply.

Non-Teaching: Lab Technicians in all Departments

Office Staff: Superintendent, Sr Assistant, Jr Assistant, Attender.

Only shortlisted candidates will be called for interview.

SECRETARY & CORRESPONDENT

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్లు అయిన OTTON Resorts & Infra Pvt. Ltd. తరఫున డైరెక్టర్లు అయిన 1. శ్రీమతి [illegible] 2. శ్రీ గోకవరపు నరేంద్రగార్లు ఇచ్చిన భోగట్టా ప్రకారం మాక్లయింటు సంస్థకిచెందిన Larisa Mountain Valley Layout, అల్లూరి సీతారామరాజు జిల్లా, అనంతగిరి మండలం, గరుగుబిల్లి పంచాయితీ, శింగవరం గ్రామ రెవెన్యూ పరిధిలో గల సర్వే నెం. 11లో భాగమైన 1B-1A, 1C-1, 1A-1, 1B-1లో గల ప్లాట్ నెంబర్లు 35, 36, 49, 50, 1, 60, 61, 89, 90, 67, 68, 2, 23 మొత్తం 13 ప్లాట్లకు గతంలో ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, పెనమలూరు, పోరంకి,సాలిపేటరోడ్డు, డోర్ నెం.10-455, ఫ్లాట్ నెం.జి-2, PRG సమైక్య రెసిడెన్సీ వాస్తవ్యులైన శ్రీ పప్పుల అర్జునరావు గారి కుమారుడు పప్పుల రవి కుమార్ గారు కమీషన్ ప్రాతిపదికన పనిచేసి 13 ప్లాట్లకు కొనుగోలుదారులని పరిచయం చేసియున్నారు. ఆ సదరు లావాదేవీలు మాక్లయింటు సంస్థ అనుమతితో జరిగినవి.

తదుపరి తేదీ. 01-08-2025న పరస్పర అంగీకారంతో కుదిరిన ఒప్పందం ప్రకారం శ్రీ పప్పుల రవికుమార్ గారు లే-అవుట్‌లో మిగిలిన ప్లాట్ల విక్రయ కార్యక్రమాలలో ఏవిధంగాను పాల్గొనరాదు.

అందువలన ఈ లే-అవుట్‌లో మిగిలియున్న ప్లాట్ల విషయంలో ఏజెంట్లు, మధ్యవర్తులు లేదా థర్డ్ పార్టీల ద్వారా ఏవిధమైన చర్చలు, ఒప్పందాలు, అమ్మకాలు జరుపుటకు ఎవరికి ఎటువంటి అధికారం ఇవ్వలేదు. కావున ఎవరైనా ఇతర వ్యక్తులతో లావాదేవీలు జరిపినయెడల మాక్లయింటు సంస్థకి ఎటువంటి సంబంధంలేదనియూ అటువంటి లావాదేవీలు మాక్లయింటును బంధింపజాలవనియు అట్లు లావాదేవీలు జరిపినయెడల నష్టపోవుదురనియూ ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

P. SUBBA REDDY, Advocate

#4-43-17, Flat No.507, Venkatagiri Villa, Gandhi Center, Pedawaltair, Vsp. Cell: 73862 39666

PUBLIC NOTICE

Under the instructions of our client this Public Notice is being issued that my client Sri Birudavolu Surya Sasahank Reddy, S/o. Bhanu Prakash Reddy R/at D.No.53-33-29, KRM Colony, Seethammadhara, Visakhapatnam-530 013. Intends to purchase the below mentioned property from Smt. Tankigundala Rajeswari Reddy, W/o. Udaya Prakash Reddy, R/o. D.No.20-8-11, Nadellavari Street, Tanuku. Therefore it is to notify to the Public that if any one has any objection to the above stated sale of the property or any claim whatsoever manner over the property may intimate the same or raise their claim in writing with all relevant documents to the undersigned within **7 Days** from the date of publication of this Notice, if no such objections/claim received from any quarter on or before the above stated period by the undersigned, it shall be deemed that the property is free from encumbrances/claims and further our client is at liberty to proceed with the purchase of the property from Smt. Tanki gundala Rajeswari Reddy, W/o. Udaya Prakash Reddy, Visakhapatnam.

Description of the Property

All the site measuring landed property of an extent of 630 Sq.yards or 0.13 cents or 0.052 hectors or 526.763 Sq. Mtrs. Covered by Patta No.259, in Survey No. 350/8A of Kapuluppada Village, Madhura Thimmapuram Taluk Village Zirayathi Land, Bheemunipatnam Mandal, Visakhapatnam District and within the Jurisdiction of Sub-registrar Office, Bheemunipatnam, bounded by: **North**: Korrayi Yellayya & other Land & 40 Ft Road, **South**:Kesari Sudhakara Reddy Land, **East**: Satyanarayana Mohanthi land, **West**: Mekapati Sridevi Land.

SISTA VEERA VENKAT, SISTA SRINIVASA MURTY (VASU) B.S. LATA, KARISHMA ACHALLA

Advocates, Visakhapatnam.

Cell: 77024 91313 / 98481 91313

నగరంలో డ్రగ్స్ ముఠా!

ఈనాడు, విశాఖపట్నం: ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థులకు నైజీరియన్లు డ్రగ్స్ సరఫరా చేస్తున్న గుట్టు బయటపడింది. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో తనిఖీల్లో ముగ్గురు నైజీరియా మహిళలు చిక్కిన తరువాత ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి. చిన్న పొట్లాలుగా, సిగరెట్లుగా వాటిని నేరుగా కొన్ని వసతిగృహాల వద్దకే తీసుకువెళ్లి 'డెలివరీ' ముసుగులో అందజేస్తున్నట్లు సమాచారం. ఏయూ వసతి గృహాల్లో చదువుతున్న కొన్ని దేశాల విద్యార్థులకు ఈ డ్రగ్స్ చేరటానికి... అక్కడ సెక్యూరిటీ అంతంత మాత్రంగా ఉండడమే కారణమని తెలుస్తోంది. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మత్తు పదార్థాలు, మద్యం వినియోగంపై ఇటీవల బంగ్లాదేశ్ విద్యార్థి అధికారులకు ఫిర్యాదు కూడా చేశాడు.

ఐఎన్ఎస్ తారాగిరి అప్పగింత

సింధియా, న్యూస్‌టుడే: భారత నేవీకి చెందిన నీలగిరి నాలుగో శ్రేణిగా నిర్మించిన 'ఐఎన్ఎస్ తారాగిరి' యుద్ధ నౌకను నౌకాదళానికి అప్పగింత కార్యక్రమం శనివారం ముంబయిలో జరిగిందని నేవీ వర్గాలు తెలిపాయి. మజగావ్ డాక్ లిమిటెడ్ సంస్థ నిర్మించిన నౌకకు అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సెన్సార్, ఆయుధ సంపత్తితో కూడిన వ్యవస్థలు ఉన్నాయి. నౌక అప్పగింత కార్యక్రమంలో నేవీ, డాక్ సంస్థల అధికారులు పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు గవర అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

✦ తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' గవర అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది. ✦ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (ఆదివారం, నవంబరు 30న)** ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ✦ మరిన్ని వివరాలకు **9154918858, 8008001616** ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.– న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, విజయవాడ జోనల్ ఆఫీస్, 1వ అంతస్తు, ఇన్ఫినిటీ ప్లాజా, డి.నెం.59ఎ-21-7/3, హైస్కూల్ రోడ్డు, పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007.

Bank of Maharashtra

అద్దె ప్రాతిపదికన ఆవరణ కావలెను

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వారు ప్రస్తుతము దాబా గార్డెన్స్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న మా విశాఖపట్నం మెయిన్ బ్రాంచిని తరలించుటకు, వాణిజ్య కార్యకలాపాల నిమిత్తం గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ నుండి ఖచ్చితముగా అనుమతిని కలిగిన ఆవరణ యజమానుల నుండి బిడ్స్‌ను కోరుచున్నారు.

అవసరమైన ఆవరణ సుమారు కార్పెట్ ఏరియా	1500-1700 చ.అ.లు
ప్రాధాన్యత గల ప్రదేశములు	దాబా గార్డెన్స్, రామ్‌నగర్, ద్వారకానగర్

ప్రతిపాదిత ఆవరణము క్రింది అంతస్థు ప్రాధాన్యత కలిగి (తగినంత పార్కింగ్ స్థలముతో) లీజు / అద్దె ప్రాతిపదికపై నూతన శాఖ ఏర్పాటు చేయుటకు మరియు ఏటియమ్ గదితో విడివిడిగా ప్రవేశములు కలిగి యుండవలెను. ఈ ఆవరణము చాలినంత విద్యుత్ సామర్థ్యము మరియు బ్యాంక్ వారి యొక్క అవసరములు మరియు ప్రమాణములు అనుసరించి ఇతర మౌళిక సదుపాయములు కూడా ఉండవలెను. ఆవరణము వెంటనే స్వాధీనం చేసేకొనుటకు సిద్ధముగానూ లేదా బ్యాంక్ యొక్క అవసరములకు లోబడి 10 నుండి 15 రోజులలోగా సిద్ధముగా ఉండవలెను. కావున ఆసక్తి కలిగియున్న పార్టీలు / వ్యక్తులు బ్యాంక్ యొక్క సంబంధిత నమూనా దరఖాస్తు ద్వారా వారి ఆఫర్లను "టెక్నికల్ బిడ్" మరియు "కమర్షియల్ బిడ్"గా తెలియజేసి రెండు విడివిడిగా కవర్లలో సీల్డ్ కవర్ల యందు ఉంచి, కవరుపై "టెక్నికల్ బిడ్" / కమర్షియల్ బిడ్‌గా పేర్కొని, జోనల్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, #1వ అంతస్తు, ఇన్ఫినిటీ ప్లాజా, డి.నెం. 59ఎ-21-7/3, హైస్కూల్ రోడ్డు, పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007 వారి కార్యాలయము నందు **తేది.15.12.2025, సాయంత్రం గం. 05.00 లోగా** సమర్పించవలసినదిగా కోరుచున్నాము. ఈ సంబంధిత దరఖాస్తులు మా బ్యాంక్ యొక్క వెబ్‌సైట్: www.bankofmaharashtra.bank.in లో "టెండర్లు" విభాగము క్రింద ఈ టెండరు ప్రకటనతో పాటుగా డౌన్‌లోడ్ చేసుకొనగలరు మరియు పై చిరునామా వద్ద కార్యాలయము పనివేళలయందు వ్యక్తిగతముగా పొందవచ్చును. కారణం ఏదైనప్పటికినీ తెలియచేయు అవసరం లేకుండా ఏ ఆఫరునైనా రద్దుచేయు / తిరస్కరించు పూర్తి అధికారము / హక్కు బ్యాంక్ వారు కలిగియున్నారు. ఏవిధమైన బ్రోకరేజీ చెల్లించబడదు. అసంపూర్తిగా ఉన్న మరియు ఆలస్యముగా అందిన ప్రతిపాదనలు పరిశీలించబడవు. **గడువు తేది.15-12-2025** తర్వాత ప్రతిపాదనలు స్వీకరించబడవు. అదనపు వివరముల కొరకు pln_vjd@mahabank.co.in, gad_vjd@mahabank.co.in, ఫోన్: 7013388468 సంప్రదించగలరు.

'సంకల్ప'మే మహాబలంగా!

★ గ్రామీణ జీవన విధానం.. సేంద్రియ సాగుపై అవగాహన

★ తిలకించేందుకు కుటుంబ సమేతంగా వస్తున్న నగర వాసులు

కళా గ్రామాన్ని సందర్శించిన కేవీ విద్యార్థులు

ఈనాడు, విశాఖపట్నం: నగరం మధ్యలో అదో చిన్న పొలంబడి. లోపలికి వెళ్లగానే పల్లె వాతావరణం పలకరిస్తుంది. పచ్చని మొక్కలు ఆహ్వానిస్తాయి. అదే పెందుర్తి శివారులోని 'సంకల్ప' కళాగ్రామం. ఇప్పుడది వ్యవసాయ పాఠశాలగా మారింది. నగరం నుంచి విద్యార్థులు 'స్టడీ టూర్ల'కు వెళ్లి ఎంతో ఆసక్తిగా నేర్చుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు రోజంతా అక్కడ గడిపి వస్తున్నారు. ప్రజల జీవనశైలిలో మార్పు తెచ్చే దిశగా ఆ కళా గ్రామాన్ని నిర్వహిస్తున్నారు నిర్వాహకురాలు జమీల్యా. స్కూల్ ఆఫ్ డిజైనింగ్‌లో ప్రొడక్ట్ డిజైన్ కోర్సు చదివిన ఆమె దిల్లీలోని టాటా లైఫ్ సైన్సెస్‌లో కొంత కాలం పనిచేశారు. విదేశాల్లో భారీ వేతనాలతో పనిచేసే అవకాశం వచ్చినా వదులుకున్నారు.

ఆ గ్రామంలో ఇలా..: ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పరిచయం చేసేలా 'సంకల్ప' కళా గ్రామాన్ని ఏర్పాటు చేశారు. సేంద్రియ ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులో ఉంచడం అక్కడి ప్రత్యేకత. దేశీయ ఆవులు పెంచి వాటి పేడ, మూత్రం ద్వారా ఎరువులు తయారు చేస్తారు. వాటితోనే కూరగాయలు, ఔషధ, సుగంధద్రవ్య మొక్కలు పెంచుతున్నారు.

★ మొక్కల నుంచి పొడులు, సహజ రంగులు తీస్తారు. వేరుశనగ, వంట కొబ్బరి నూనె, నువ్వుల నూనెలు గానుగ ఆడిస్తారు. ★ సహజ రంగుల చేనేత వస్త్రాలు, చెక్కతో తయారు చేసే బొమ్మలు ఇంట్లో ఉపయోగించే వస్తువులు, టెర్రాకోట కుండలు, మట్టితో వివిధ రకాల వస్తువులు అక్కడే చేస్తారు.

★ దేశీయ విత్తనాల తయారీ, పండ్లు, పూల మొక్కలు పెంచుతారు. కొబ్బరి చిప్పలతో వస్తువులు, పనికిరాని వస్త్రాలతో అలంకరణలు, అరటి బెరడుతో కాగితం, ప్యాకింగ్ వస్తువులు చేస్తారు.

★ సేంద్రియ విధానంలో నర్సరీ మొక్కలు పెంచడం వీరి ప్రత్యేకత. అన్ని రకాల పండ్ల, పూల మొక్కలు, అందాన్నిచ్చేవి పెంచుతున్నారు. ఇక్కడ రెండేళ్ల నుంచి 25 ఏళ్ల వయసు కలిగిన బోన్సాయ్‌లున్నాయి.

చేనేత ఉత్పత్తులతో..

★ 'సంకల్ప' నుంచి తయారైన చెక్క బొమ్మలు, ఖాదీ వస్త్రాలు, చెక్క గుండీలకు దేశవిదేశాల్లో డిమాండు ఉంది. అమెరికాకు ఎక్కువగా ఎగుమతి చేస్తారు.

వారాంతాల్లో ఎక్కువ: 'ఈ కళా గ్రామంలో సేంద్రియ ఉత్పత్తుల తయారీ, సాగు విధానాలను పరిశీలించేందుకు రోజూ నగరం నుంచి పిల్లలతో కలిసి ఎంతో మంది కుటుంబ సభ్యులు వస్తుంటారు. ఇలా వారంలో 20 నుంచి 30 కుటుంబాలు వస్తుంటాయి. వారాంతాల్లో మరింత ఎక్కువ మంది వస్తారు. వచ్చిన వారికి ఉచితంగానే అవగాహన కల్పిస్తాం. వివిధ పాఠశాలల నుంచి వందల మంది విద్యార్థులు స్టడీ టూర్లకు వస్తున్నారు. ఫార్మసీ, డిజైనింగ్ కోర్సులు చదివే వారు శిక్షణ తీసుకునేందుకు వస్తుంటారు' అని జమీల్యా వివరించారు.

అమృతమూర్తికి అశ్రుతాంజలి



పట్టుదలకు ప్రతిరూపం.. ఆదర్శానికే ఆదర్శం.. క్రమశిక్షణకు మారుపేరుగా, నిరాడంబరతకు చిహ్నంగా, సేవాగుణమే రూపంగా మూర్తీభవించిన అమృతమూర్తికి మా శ్రద్ధాంజలి.

డా॥ తాతపూడి సీత

MS (Ophthalmology)

స్వర్గప్రాప్తి: 24-11-2025

(At the age of 85 Years)

విశాఖపట్నం

వదినలు: సుబ్బలక్ష్మి, డా॥ తిరుమల

మేనకోడళ్ళు: శ్రీలత - నారాయణ, శ్రీదేవి - భవానీప్రసాద్, అరుణ - శ్రీనివాస్, శ్రీకాంతి - కృష్ణ

మేనల్లుడు: సాయి

మరియు కుటుంబ సభ్యులు

నగరంలో 'టీ-20' క్రికెట్ సందడి

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : విశాఖలో త్వరలో టీ-20 మ్యాచ్‌ల సందడి మొదలుకానుంది. కొద్ది రోజుల కిందట మహిళల వన్డే ప్రపంచకప్ మ్యాచ్‌లు అయిదు జరిగాయి. డిసెంబరు 6న భారత్- దక్షిణాఫ్రికా జట్ల మధ్య వన్డే మ్యాచ్ జరగనుంది. తాజాగా మరో మూడు మ్యాచ్‌లను విశాఖకు కేటాయించారు. డిసెంబరు 21, 23న భారత్-శ్రీలంక మహిళల టీ-20 మ్యాచ్‌లతో పాటు, జనవరి 28న భారత్- న్యూజిలాండ్ పురుషుల టీ-20 మ్యాచ్ జరగనుంది. విశాఖలో వరుసగా అంతర్జాతీయస్థాయి మ్యాచ్‌లు జరుగుతుండడంతో ఏసీఏ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్, కార్యదర్శి, ఎంపీ సానా సతీష్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

ప్రకృతి ఆధారితంగా 'సాగు'దాం!

భారతీయ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రకృతి ఆధారిత సాగుపై అవగాహన కల్పిస్తూ శనివారం ఉదయం బీచ్ రోడ్‌లో ర్యాలీ నిర్వహించారు. త్వరలో ఏయూలో జరిగే సేంద్రియ పంటల మేళా వివరాలు వెల్లడించారు. –న్యూస్‌టుడే, పెదవాల్తేరు

యువతకు నైపుణ్యం.. భవితకు సోపానం! | 6లో

(c) eenadu

ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో కొత్త కోర్సులు

యువతకు నైపుణ్యం.. భవితకు సోపానం!

స్కిల్ హబ్స్‌లో బోధనకు సన్నాహాలు

జిల్లాలో ఐటీ, ఫార్మా, సేవా, ఇతర రంగాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. యువత వాటిని అందిపుచ్చుకునేలా నైపుణ్యాలు నేర్చుకునేందుకు బయట సరైన వనరులు అందుబాటులో లేవు. ఈ నేపథ్యంలో భవిష్యత్తు ఉపాధి అవసరాలకు తగ్గట్టుగా ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ద్వారా యువతకు నైపుణ్యాలు నేర్పిస్తున్నారు. ఏపీఎస్ఎస్‌డీసీ ప్రతిపాదన మేరకు జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ వచ్చే ఏడాదికి వివిధ కోర్సులు కేటాయించింది. –ఈనాడు, విశాఖపట్నం

జనవరి నుంచి తరగతులు: జిల్లాలోని 9 స్కిల్ హబ్స్ ద్వారా నిరుద్యోగ అభ్యర్థులకు నైపుణ్యాలు బోధించనున్నారు. వచ్చే ఏడాది జనవరి నుంచి తరగతులు ప్రారంభించే అవకాశముంది. ఆయా కోర్సులపై ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఇక్కడ పేర్కొన్న నంబర్లకు ఫోన్ చేసినా, నేరుగా కేంద్రానికి వెళ్లి వివరాలు తెలుసుకోవచ్చు. నైపుణ్యాభివృద్ధి సంస్థ టోల్‌ఫ్రీ నెంబర్ 9988853335 కు ఫోన్ చేసినా వివరాలు చెబుతారు.

❖ **స్కిల్ హబ్:** డా.వీఎస్ కృష్ణ డిగ్రీ కళాశాల, మద్దిలపాలెం ▲ **కోర్సు:** అప్లికేషన్ డెవలపర్ (వెబ్, మొబైల్), సెక్యూరిటీ అనలిస్ట్ ■ **అర్హత:** డిగ్రీ/బీటెక్ ✆ 9014766143

❖ ప్రభుత్వ ఐటీఐ, గాజువాక ▲ అప్లికేషన్ డెవలపర్ (వెబ్, మొబైల్), ఫోర్ వీలర్ సర్వీస్ టెక్నీషియన్, ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ ■ డిగ్రీ/బీటెక్, పదో తరగతి, డిప్లమో (పై కోర్సులకు వరుసగా) ✆ 8121743777

❖ ప్రభుత్వ పాత ఐటీఐ, కంచరపాలెం ▲ మెటల్ ఇనర్ట్ గ్యాస్/మెటల్ యాక్టివ్ గ్యాస్ / గ్యాస్ మెటల్ ఆర్క్ వెల్డర్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ ■ పదో తరగతి ✆ 8555868681

❖ ప్రభుత్వ పాలిటెక్నిక్, పెందుర్తి ▲ ఎలక్ట్రిక్ వెహికల్ సర్వీస్ టెక్నీషియన్, అప్లికేషన్ డెవలపర్ (వెబ్, మొబైల్) ■ పదో తరగతి ✆ 9966965502

❖ ప్రభుత్వ పాలిటెక్నిక్, కంచరపాలెం ▲ ఎలక్ట్రిక్ వెహికల్ సర్వీస్ టెక్నీషియన్, ఆటోమోటివ్ ఐఓటీ అప్లికేషన్ స్పెషలిస్ట్ ✆ 9948768778 ■ పదో తరగతి, బీటెక్ (వరుసగా)

❖ నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్, మహారాణిపేట ▲ వాటర్ టెక్నాలజీ, ఎలక్ట్రిక్ సేఫ్టీ సూపర్‌వైజర్ ■ పదో తరగతి ✆ 9676170026

❖ నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్, గాజువాక ✆ 7981022453 ▲ రోడ్‌వే సర్వేయర్, కన్‌స్ట్రక్షన్ ఫిట్టర్ ■ పదో తరగతి

ఇవి మహిళా అభ్యర్థులకు ప్రత్యేకం..

❖ విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, డాబాగార్డెన్స్ ▲ అప్లికేషన్ డెవలపర్ (వెబ్, మొబైల్) ■ డిగ్రీ/బీటెక్ ✆ 9121676360

❖ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్, భీమిలి ▲ సెక్యూరిటీ అనలిస్ట్ ■ డిగ్రీ / బీటెక్ ✆ 9014758949

మంచు సోయగం.. చూస్తే ఆనందం

మన్యంలో పర్యాటకుల తాకిడి కొనసాగుతోంది. ఆంధ్ర కశ్మీర్‌గా పేరొందిన లంబసింగి, తాజంగి, చెరువులవెనంలో మంచు అందాలు చూసేందుకు సందర్శకులు తరలివస్తున్నారు. జి.మాడుగులలో శనివారం ఉదయం 9.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ అప్పలస్వామి తెలిపారు. – న్యూస్‌టుడే, చింతపల్లి, జి.మాడుగుల

'తేనె'లూరు చిత్రం

ఆర్కేబీచ్ రోడ్డులోని కురుసుర జలాంతర్గామి మ్యూజియం సమీపంలో జీవీఎంసీ ఇసుమతో తయారు చేసిన ఆకృతులను ఏర్పాటు చేశారు. ఆకర్షణీయమైన రంగులతో పుష్పాల రూపంలో ఉన్న వాటిని అనువుగా చేసుకొని తేనెటీగలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుతున్నాయి. అక్కడ తయారైన తేనెపట్టును బీచ్‌కు వచ్చే సందర్శకులు ఆసక్తిగా తిలకిస్తున్నారు. –న్యూస్‌టుడే, ఆరిలోవ

గుండెకు అండగా... ★ ఖరీదైన ఇంజెక్షన్లు ఉచితంగా అందుబాటులో..

ప్రాణాలు కాపాడగా!

సీతంపేట, న్యూస్‌టుడే: ప్రస్తుత రోజుల్లో హృద్రోగ సమస్యలకు గురై ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. యువకులు కూడా గుండె జబ్బుల బారిన పడుతున్నారు. ముఖ్యంగా శీతాకాలంలో రక్తనాళాలు తగినంతగా సంకోచించక రక్తప్రసరణకు ఆటంకాలు ఏర్పడుతుంటాయి. దీంతో ఊపిరందక అకస్మాత్తుగా ఇబ్బందికర పరిస్థితుల్లో ప్రాణాపాయం గండం నుంచి బయటపడేందుకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో 'టెనెక్టెప్లస్' అనే ఖరీదైన ఇంజెక్షన్‌ను ఉచితంగా అందిస్తున్నారు. దీని ద్వారా రోగి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంది. 15 స్టెమీ (ఎస్‌టి-సెగ్మెంట్ ఎలివేషన్ మైకోకార్డియల్ ఇన్‌ఫ్రాక్షన్) ప్రోగ్రాంలో భాగంగా పలు చోట్ల అందుబాటులో ఉంచారు.

టెనెక్టెప్లస్ ఇంజెక్షన్లు

ఎలాంటి వారికంటే: ఛాతి నొప్పితో బాధపడే వారు సమీపంలోని ఆసుపత్రిలో చేరితే వెంటనే ఈసీజీ తీసి హృద్రోగ లక్షణాలు గుర్తించి అవసరమైతే ఈ ఇంజెక్షన్ ఇస్తారు. అలాగే.. ఈసీజీ రిపోర్టు కేజీహెచ్‌కి పంపించి అక్కడి వైద్యుల సూచన మేరకు ఇస్తారు. ● గుండెపోటుకు గురైన వారికి గోల్డెన్ హవర్ (మొదటి గంట సమయం)లో ఇంజెక్షన్ ఇస్తే సదరు రోగి గుండె పోటు బారి నుంచి బయటపడేందుకు అవకాశం ఉంటుంది.

ఎక్కడెక్కడ అందుబాటులో ఉంటాయంటే: సామాజిక ఆరోగ్య కేంద్రాలు (సీహెచ్‌సీ) 8: చోడవరం, కోటవురట్ల, భీమునిపట్నం, గోపాలపట్నం, కె.కోటపాడు, నక్కపల్లి, పెందుర్తి, వి.మాడుగుల

★ ఈ ఏడాది ఏప్రిల్ నుంచి నవంబరు 26వరకు 311 ఇంజెక్షన్లు అందుబాటులో ఉంచారు.

రోగులకు వరం

టెనెక్టెప్లస్ ఇంజెక్షన్ రోగులకు వరం లాంటిది. ఒక్కో ఇంజెక్షన్ ధర సుమారు రూ.30 వేలు ఉంటుంది. గతంలో ఏజెన్సీ ప్రాంతాల్లో రోగిని విశాఖపట్నం తీసుకొచ్చి వైద్యం అందించేందుకు సమయం మించిపోయేది. రోగి ప్రాణాలకు ముప్పు వాటిల్లేది. ఇప్పుడా పరిస్థితి లేదు. పలు సీహెచ్‌సీలు, ఏహెచ్‌లలో ఇంజెక్షన్లు ఉన్నాయి. – డా.శంకర్ ప్రసాద్, డీసీహెచ్‌ఎస్, విశాఖపట్నం

ప్రాంతీయ ఆరోగ్య కేంద్రాలు 2: అగనంపూడి, చింతపల్లి

జిల్లా వైద్య ఆరోగ్య కేంద్రం 1: పాడేరు

హబ్ సెంటర్లు 2: విమ్స్, కేజీహెచ్

'డ్రైవింగ్‌లో శిక్షణ' ఇస్తారా..?

కేంద్రాల ఏర్పాటుకు అవకాశం

ఇలాంటి ట్రాక్‌లు ఏర్పాటు చేయాలి

మాధవధార, న్యూస్‌టుడే : దేశ వ్యాప్తంగా డ్రైవింగ్ శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం విధివిధానాలు రూపొందించడంతో, నగరంలో ఉన్న కేంద్రాల నిర్వాహకులు, కొత్తగా ముందుకొచ్చే ఔత్సాహికులకు అవగాహన కల్పిస్తున్నామని జిల్లా రవాణా శాఖ డీటీసీ ఆర్.సి.హెచ్.శ్రీనివాస్ తెలిపారు. ఇకపై రవాణా కార్యాలయాలకు వెళ్లకుండానే, శిక్షణ కేంద్రాల ద్వారా డ్రైవింగ్ లైసెన్సులు పొందొచ్చు.

ఇవి తప్పనిసరి..: ★ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, ప్రైవేటు డ్రైవింగ్ సంస్థలు, గుర్తింపు పొందిన స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు అవకాశం ఉంటుంది. ★ శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు రెండు ఎకరాల సొంత స్థలం ఉండాలి. లేదా పదేళ్ల లీజు విధానంలో స్థలం పొంది ఉండాలి. ★ అక్కడ శిక్షణ తరగతుల గదులతో పాటు, ఎల్‌ఎంవీ, హెచ్‌ఎంవీ క్రిమిలేటర్స్ (కంప్యూటర్) ఉండాలి. వాటితో పాటు ఎల్‌ఎంవీ, 2 హెచ్‌ఎంవీ వాహనాలు ఉండాలి.

★ సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దిన ట్రాక్ నిర్మాణం, కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన సిబ్బంది ఉండాలి.

85 శాతం రాయితీ: కేంద్ర ప్రభుత్వం సూచనలతో కొత్తగా డ్రైవింగ్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసే వారికి దాదాపు 85 శాతం వరకు రాయితీ వస్తుందని, ఆసక్తి ఉన్న వారు 92816 07042 నంబరులో సంప్రదించాలని డీటీఓ తెలిపారు.

కొత్త బెర్తులు వస్తున్నాయ్!

షిప్‌యార్డులో రూ. 400 కోట్లతో పనులు

సింధియా, న్యూస్‌టుడే : నౌకా నిర్మాణ కేంద్రమైన హిందుస్థాన్ షిప్‌యార్డులో బెర్తులు ఆధునికత సంతరించుకుంటున్నాయి. పనులు వేగంగా కొనసాగుతున్నాయి. అయితే నాలుగు బెర్తులను రెండుగా మార్చి పూర్తిస్థాయి సామర్థ్యం ఉండేలా పనులు చేపడుతున్నారు. త్వరలో ఈ రెండు బెర్తులు అందుబాటులోకి వస్తాయి.

రక్షణ ఉత్పత్తుల విభాగంలోకి: స్వాతంత్రం రాకముందే స్థాపించిన షిప్‌యార్డుకి నాలుగు స్లిప్‌వే బెర్తులు ఉండేవి. వీటిపైనే జాతీయ స్థాయిలో పేరు గాంచిన అనేక వాణిజ్య నౌకలను తయారు చేశారు. అలాగే భారతీయ తీరగస్తీ దళానికి చెందిన కోస్టుగార్డు వెసల్స్ నిర్మాణాలు కూడా జరిగాయి. 2010లో ఈ సంస్థ కేంద్ర రక్షణ ఉత్పత్తుల విభాగంలోకి వెళ్లింది. దీంతో అప్పటి వరకు వాణిజ్య నౌకల నిర్మాణాలు చేపట్టిన ఈ సంస్థ, రక్షణ రంగానికి చెందిన నౌకాదళ అవసరాల నిమిత్తమే పని చేస్తోంది. యుద్ధనౌకల నిర్మాణం, జలాంతర్గాముల మరమ్మతులు మాత్రమే జరుగుతున్నాయి. ఈ పనుల వేగం పెరగడంతో నాలుగు బెర్తుల స్థానే రెండు బెర్తులను ఆధునికంగా చేపడుతున్నారు.

నిర్మాణ దశలో ఉన్న బెర్తు

భారీ నౌకల నిర్మాణానికి..: రూ. 400 కోట్లను ఈ బెర్తుల మార్పిడి, ఆధునికీకరణకు వినియోగిస్తున్నారు. ఎల్.అండ్.టి (జియో) సంస్థ ఈ పనులు చేస్తోంది. గత ఏడాదిన్నరగా ఈ పనులు జరుగుతున్నాయి. రెండు బెర్తులకు కలిపి ఒకే భారీ క్రేన్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ క్రేన్ 300 టన్నుల సామర్థ్యం కలిగి ఉంటుంది. భారీ నౌకల నిర్మాణం కూడా సులభంగా జరిపేలా బెర్తుల పరిమాణం సైతం పెంచుతున్నారు.

'అమృత మిత్ర'తో హరితం

'కార్పొరేషన్, న్యూస్‌టుడే: నగరంలో పచ్చదనం పెంపునకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో మహిళలను భాగస్వామ్యం చేస్తున్నారు. అమృత మిత్ర (ఉమెన్ ఫర్ ట్రీ) నిధులతో పచ్చదనం, నీటి వనరుల సంరక్షణ చర్యలు చేపడుతున్నారు.

మొక్కలు నాటుతూ..: అమృతమిత్ర ప్రాజెక్టును జీవీఎంసీ యూసీడీ చేపట్టింది. ఇప్పటివరకు నాతయ్యపాలెం, అక్కిరెడ్డిపాలెం, కొమ్మాది, నరవ, జగ్గరాజుపేట, చినగంట్యాడ, తుంగ్లాం, మింది, క్రాంతినగర్, చిల్లపేట, వాంబేకాలనీ, భగత్‌సింగ్‌నగర్ పరిసర చెరువుల వద్ద మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టారు.

అదీ లక్ష్యం..: పార్కుల నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాలకు ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఇప్పటికే రెండు పార్కులను అప్పగించిన జీవీఎంసీ యూసీడీ (పట్టణ సామాజికాభివృద్ధి) విభాగం అధికారులు, మరో 16 పార్కులు ఇవ్వడానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించారు. విశాఖ నగరంలో అన్యాక్రాంతమవుతున్న జీవీఎంసీ పార్కుల పరిరక్షణకు ఈ ప్రాజెక్టు ఎంతగానో ఉపయోగ పడుతుంది.

నాతయ్యపాలెం చెరువు వద్ద మొక్కలు నాటిన మహిళా సంఘాల ప్రతినిధులు

ఆర్థిక చేయూతనిచ్చేలా...!: కొన్ని పార్కుల నిర్వహణకు ఏటా రూ.4 లక్షలు నుంచి రూ.6 లక్షల వరకు, మొక్కల పెంపకానికి రూ.2 లక్షలు ఖర్చు చేస్తున్నారు. ప్రస్తుతం 16వ వార్డులో ఏపీఎన్‌జీఓస్ పార్కు, 20వ వార్డులో కేడీపీఎం పార్కు నిర్వహణ బాధ్యతలు చూసే మహిళా సంఘాలకు ఆయా నిధులు ఇవ్వడం ద్వారా వారు ఆర్థికంగా బలోపేతం కానున్నారు.

చేసిన పనికి కేటాయింపులు.. అమృతమిత్ర ప్రాజెక్టు ద్వారా నీటి వనరుల సంరక్షణ, పచ్చదనం పెంపు, కాలుష్య కారకాలు తగ్గించేలా చర్యలు చేపట్టాం. ఆయా బాధ్యతలు మహిళలకు అప్పగించాం. ఏటా నిర్వహణకు ఇచ్చే నిధుల్లోనే మహిళలు చేపట్టిన పనులకు కేటాయింపులు ఉంటాయి. –పీఎం. సత్యవేణి, యూసీడీ, పథక సంచాలకురాలు

'స్కాడా'... నీటి లెక్క పక్కా!

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ ద్వారా పరిశ్రమలకు ఇస్తున్న నీటి లెక్క పక్కాగా ఉంటుంది. ఆ మేరకు 125 బల్క్ కనెక్షన్లను 'స్కాడా (సూపర్‌వైజరీ సెంట్రల్ అండ్ డేటా అక్విజైషన్)' అనే అధునాతన విధానానికి అనుసంధానం చేశారు. రోజూ ఎంత మేర నీటి సరఫరా చేస్తున్నారో..?, ఆ మొత్తానికి బిల్లులు సిద్ధం చేస్తున్నారు.

★ జీవీఎంసీ విస్కో (విశాఖపట్నం పరిశ్రమల నీటి సరఫరా సంస్థ) ద్వారా 180 ఎంఎల్‌డీ (మిలియన్ లీటర్ పర్ డే) సరఫరా చేస్తున్నారు. కిలో లీటర్‌ను రూ.90 చొప్పున విక్రయిస్తున్నారు. ఈ లెక్కన ఏటా జీవీఎంసీకి రూ.240 కోట్లు ఆదాయం వస్తుంది.

★ ఇప్పుడు ఇదే విధానాన్ని ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు ద్వారా చేపట్టిన 24 గంటల నీటి సరఫరా పథకంలోనూ నీటి కనెక్షన్లకు అమలు చేయనున్నారు. ఇప్పటి వరకు 6 వేల కనెక్షన్లకు స్కాడా విధానాన్ని వినియోగించారు.



'డైనోసార్'.. కాలానికి వెళ్లొద్దాం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే : పెదవాల్తేరు రాణిచంద్రమణి దేవి ఆసుపత్రి ఆవరణలోని జీవ వైవిధ్య ఉద్యానవనంలో ఏర్పాటు చేసిన భారీ రాక్షసబల్లి (డైనోసార్) నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. డైనోసార్ కాలం నాటి మొక్కలు, వృక్ష జాతులతో సిద్ధం చేసిన జురాసిక్ పార్కు పలువురి విద్యార్థులకు విజ్ఞానం అందిస్తుంది. పార్కు సందర్శనకు వస్తున్న వారంతా ఒక్కసారిగా 'డైనోసార్'ను చూసి ఆశ్చర్యపోతున్నారు.

ఛాతి ఆసుపత్రి.. మరింత ఉన్నతి..!

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఛాతి ఆసుపత్రిలో పల్మనాలజీ సూపర్ స్పెషాలిటీ ప్రత్యేక వైద్య విభాగం అందుబాటులోకి వచ్చింది. ఇక్కడ ఆస్తమా, సీవోపీడీ, ఐఎల్‌డీ, లంగ్ క్యాన్సర్ లాంటి వ్యాధులకు వైద్యసేవలందిస్తారు. 'కేవలం క్షయ రోగులకు మాత్రమే చికిత్స అందిస్తారనే భావన ప్రజల్లో ఉందని, దాన్ని తొలగించడానికి సూపర్ స్పెషాలిటీ ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశామ'ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్‌కుమార్ తెలిపారు.

అందుబాటులోకి సూపర్‌స్పెషాలిటీ సేవలు

ఓపీ వేళలు ఇలా..

★ వారానికి మూడు రోజులు (మంగళ, గురు, శని) ★ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు.. ★ అందుబాటులో ఏడుగురు వైద్య సిబ్బంది

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్: 0891–2552525

ఆసుపత్రిలోని ఆర్ఐసీయూ విభాగం

పరిశోధనలతోపాటు మెరుగైన చికిత్స: ఈ విభాగానికి వచ్చే వ్యాధిగ్రస్థుల నుంచి సమగ్ర సమాచారం సేకరించి పరిశోధనశాలకు పంపిస్తారు. ఆ వ్యాధి ఎలా వచ్చింది.. నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఉపయోగించాల్సిన ఔషధాలను సూచిస్తారు. తర్వాత మెరుగైన చికిత్స అందేలా చూస్తారు. బ్రాంకోస్కోపి, పల్మనరీ ఫంక్షన్ టెస్ట్ (పి.ఎఫ్.టి.), డిఫ్యూజ్ లంగ్ ఆక్సిజన్ కెపాసిటీ (డి.ఎల్.టి.ఒ.) వంటి వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయి.

★ ఆస్తమా, అడ్వాన్స్‌డ్ సీవోపీడీ స్టేజ్ 3 అండ్ 4, లంగ్ క్యాన్సర్ వ్యాధులకు చికిత్స అందించడంతోపాటు, లంగ్ మార్పిడి చేస్తామని డాక్టర్ సునీల్‌కుమార్ తెలిపారు. ఆయా అత్యాధునిక వైద్య సేవలను పేద, మధ్యతరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అద్దాల నౌకలా..

ఆధునిక హర్మ్యం

విశాఖ నగరంలో సిరిపురం కూడలికి వెళ్తే.... చూపు తిప్పుకోలేనంతగా ఆకట్టుకునే నిర్మాణం మీ కళ్లెదుటే ఉంటుంది. ఇక్కడ వీఎంఆర్‌డీఏ నిర్మించిన 'డెక్' భవనాన్ని అద్దాలతో నౌకలా అద్భుతంగా తీర్చిదిద్దారు. తళతళ మెరిసే ఈ నిర్మాణం చూసే కొద్దీ చూడాలనిపిస్తుంది. ప్రఖ్యాత సంస్థలు, ప్రభుత్వ విభాగాలు ఇక్కడ కార్యాలయాల ఏర్పాటుకు ముందుకొస్తున్నాయి. దీనిపై నుంచి చూస్తే నీలి సాగరం అద్భుతంగా కనిపిస్తుంది. –ఈనాడు, విశాఖపట్నం

'కార్లు'.. పైపైకి..!

గంటకు అద్దె: రూ.40

ఆ తర్వాత ప్రతి గంటకు : రూ.20

నెల పార్కింగ్ పాస్ : రూ. 3,500

కార్పొరేషన్, న్యూస్‌టుడే: విశాఖ నగరంలో కార్లు అంతస్తులు ఎక్కుతున్నాయి. అత్యంత రద్దీగా ఉండే జగదాంబకూడలి, కేజీహెచ్, ప్రైవేటు ఆసుపత్రులు, కలెక్టరేట్, ఇతర ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు వచ్చే వారంతా తమ వాహనాలను పార్కింగ్ చేయడానికి ఇబ్బందులు పడేవారు. స్థానిక బహుళ అంతస్తు భవనాల సెల్లార్లలోకి పరిమితి సంఖ్యలోనే వాహనాలకు అనుమతి ఉంటుంది. ఈ సమస్యను అధిగమించేలా కొన్నాళ్ల కిందట మహా విశాఖ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో రూ.11 కోట్ల ఖర్చుతో జగదాంబకూడలి వద్ద మల్టీలెవల్ కారు పార్కింగ్ ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకొచ్చారు.

జగదాంబకూడలిలో మల్టీలెవల్ కారు పార్కింగ్ సముదాయం

★ మొత్తం అయిదు అంతస్తులను ఇనుప గ్రిల్స్‌తో తయారు చేసి, వాహనాల పార్కింగ్‌కు హైడ్రాలిక్ సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. ఇదే తరహాలో వీఎంఆర్‌డీఏ కార్యాలయం వద్ద మరో మల్టీలెవల్ కారు పార్కింగ్ నిర్మాణం జరుగుతుంది.

సముదాయం లోపల కార్ల పార్కింగ్ ఇలా..

రండి... ప్రపంచ దేశాలను చూసేద్దాం...!

చెక్కముక్కలతో తయారు చేసిన ప్రపంచ పటం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: చూడ్డానికి ఈ మ్యాప్ భలే ఉంది కదూ! సాధారణంగా ఫ్లెక్సీ మాదిరిగా ఉండే అట్టతో చిత్రపటాన్ని పాఠశాలల్లో ప్రదర్శిస్తుంటారు. కాని భీమిలి సన్ స్కూల్లో మాత్రం వినూత్నంగా ఏర్పాటు చేశారు. చెక్కముక్కలతో వివిధ దేశాల చిత్రాలను సన్‌మేక్ అట్టమీద క్రమపద్ధతిలో తాపడం చేసి ప్రపంచ పటాన్ని తీర్చిదిద్దిన తీరు ఆకట్టుకుంటోంది. విద్యార్థులు ప్రపంచ దేశాలను సులువుగా గుర్తు పెట్టుకునేందుకు ఇలా ఏర్పాటు చేశామని పాఠశాల కరస్పాండెంట్ కె.శ్రీనివాస్ తెలిపారు.

గాల్లో ఎగురుతూ..

పాయింట్లు సాధిస్తూ..

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా పరవాడ మండలం లంకెలపాలెంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల మైదానంలో ఈనెల 28 నుంచి నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి అండర్-14 ఖోఖో పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. శనివారం రెండో రోజు లీగ్ మ్యాచ్‌లు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా 13 చొప్పున బాల,బాలికల జట్లు తలపడుతున్నాయి. పాయింట్ల కోసం క్రీడాకారులు గాల్లో ఎగురుతూ విన్యాసాలు చేశారు. ఆ దృశ్యాన్ని పైచిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, పరవాడ

అవినీతిపై అస్త్రం @ 1064

రవాణా శాఖ కార్యాలయంలో అతికించిన పోస్టర్

మాధవధార, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు ఉచితంగా పౌర సేవలు అందించాలి. ప్రజల నుంచే వివిధ రూపాల్లో వసూలు చేసే పన్నుల నుంచే ఉద్యోగులకు ప్రభుత్వం జీతాలు చెల్లిస్తోంది. కానీ కొందరు అధికారులు, సిబ్బంది లంచం డిమాండ్ చేయడం పరిపాటిగా మారింది. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు, అవినీతిపై పోరాటానికి ప్రజలను సమాయత్తం చేసేందుకు అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నంబరు 1064ను అందుబాటులోకి తెచ్చింది. ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు చేసేందుకు ఎవరైనా లంచం అడిగితే ఈ నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చు. ఇదే విషయాన్ని తెలుపుతూ నగరంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద 'అవినీతిని అంతమొందిద్దాం.. ఆదర్శ ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిద్దాం' అనే నినాదంతో గోడపత్రికలు అంటించారు. దీంతో పాటు complaints-acb@ap.gov.in అనే వెబ్‌సైట్‌లో ఫిర్యాదులు చేయవచ్చు. ఫిర్యాదు చేసిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతారు.

బాల 'గురజాడ'.. భళా

గురజాడ వర్ధంతిని పురస్కరించుకుని గాజువాకలో గురజాడ వేషధారణలతో ఆకట్టుకున్న చిన్నారులు – న్యూస్‌టుడే, గాజువాక

'ఈత'రానికి ప్రతినిధులం!

రాష్ట్రస్థాయి పోటీల్లో నగర క్రీడాకారుల సత్తా

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: ఆరోగ్యంపై శ్రద్ధ.. ఈతపై ఆసక్తి ఉన్న బాలలు సొరచేపల్లా ఈత కొలనులో దూసుకెళ్తూ, ప్రత్యర్థుల కన్నా ముందే లక్ష్యాన్ని ఛేదించి పతకాలు సొంతం చేసుకుంటున్నారు. రోజూ సాధన చేస్తున్న కొందరు నగర క్రీడాకారులు ఇటీవల బీచ్‌రోడ్డులోని ఆక్వా స్విమ్మింగ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ముగిసిన రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్, జూనియర్ పోటీల్లో సత్తా చాటారు.

లక్ష్యం: జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో ఉత్తమ స్విమ్మర్లుగా రాణించడం, ఒలింపిక్స్‌లో పతకాలు సాధించడం.

పోటీల్లో పాల్గొన్న స్విమ్మర్లు

■ **పేరు:** పి.యశ్వంత్, కేజీహెచ్ ఏరియా. ★ **చదువు :** పదో తరగతి, ఆళ్వార్‌దాస్ పాఠశాల. ● **కుటుంబ నేపథ్యం:** తండ్రి నానాజీ పోలీస్ కానిస్టేబుల్, తల్లి వసంత గృహిణి.

▼ **సాధించిన పతకాలు:** 400 మీటర్ల వ్యక్తిగత మెడలీ విభాగంలో స్వర్ణ పతకం సొంతం చేసుకున్నాడు. రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ పోటీల్లో 50, 100, 200 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్‌లో స్వర్ణ, రజత, కాంస్య పతకాలు సొంతం.

■ **బి.ప్రీతి,** సింహాచలం. ★ ఇంటర్ ప్రథమ ఏడాది, బుల్లయ్య కళాశాల. ● తండ్రి వెంకట్రావు ఉక్కు ఉద్యోగి, తల్లి లీలా గృహిణి. ▼ 50, 100, 200 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో మూడు స్వర్ణాలు. 400 మీటర్ల వ్యక్తిగత మెడలీలో స్వర్ణం. స్కూల్‌గేమ్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో 50, 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో రెండు స్వర్ణాలు, 200 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో రజతం. ఖేలో ఇండియా జాతీయస్థాయి పోటీల్లో 200 మీటర్ల విభాగంలో రజతం.

■ **కె.అనన్య,** ఎంవీపీకాలనీ. ★ తొమ్మిదో తరగతి, లిటిల్ ఏంజెల్స్ పాఠశాల. ● తండ్రి సి.రవికుమార్ ప్రైవేటు అకౌంటెంట్, తల్లి వరలక్ష్మి గృహిణి. ▼ 50, 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో రెండు స్వర్ణాలు, 200 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో రజతం. 400 మీటర్ల ఫ్రీస్టయిల్‌లో రజతం. 400 మీటర్ల వ్యక్తిగత మెడలీలో రజతం. స్కూల్‌గేమ్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో 50, 100, 200 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో మూడు రజతాలు.

■ **ఎ.హాసిని సముద్ర,** మాధవధార. ★ తొమ్మిదో తరగతి, నేవీ చిల్డ్రన్ పాఠశాల. ● తండ్రి సంతోష్‌కుమార్ సీఐ (విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్), తల్లి ప్రభామూర్తి గృహిణి. ▼ 200 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్‌లో స్వర్ణం. 50, 100 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్‌లో రెండు రజతాలు. స్కూల్‌గేమ్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో 50 మీటర్ల బ్రెస్ట్‌స్ట్రోక్‌లో రజతం, 100, 200 మీటర్లలో రెండు కాంస్యాలు.

దేహం మెలితిరిగే... ఆసనం అదిరే..!

యోగాసనాల్లో ఈ బాలికల సత్తా ఏంటో తెలుసుకోవాలంటే... ఈ ఒక్క చిత్రం చూస్తే చాలు. పరవాడ మండలం తానాంలోని మహాత్మాజ్యోతిబా పులె గురుకుల పాఠశాల విద్యార్థినులు కఠోర సాధనతో యోగాపై పట్టుసాధించారు. ఎంతో క్లిష్టమైన ఆసనాలు సైతం అవలీలగా ప్రదర్శిస్తూ ఔరా అనిపిస్తున్నారు. అంతే కాదు... పోటీల్లో పతకాలు కూడా సొంతం చేసుకుంటున్నారు. వచ్చే నెలలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు సై అంటున్నారు. – న్యూస్‌టుడే, పరవాడ

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1 **ఆంధ్ర కింగ్ తాలూకా**

స్క్రీన్-2 - **రాజు వెడ్స్ రాంబాయి**

మర్యాదపూర్వక కలయిక

ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

పెందుర్తి, న్యూస్‌టుడే: విశాఖ పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం విమానాశ్రయంలో ఆయనకు పంచకర్ల స్వాగతం చెప్పి పుష్పగుచ్ఛాన్ని అందించారు. అనంతరం పవన్ కల్యాణ్ పర్యటనలో పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: **?:** ముత్యమాంబ కాలనీ కొండవాలు ప్రాంతంలోని కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. మురుగు పారుదల నిలిచిపోయింది. - **రామారావు** ✓: సిబ్బందితో పూడిక తొలగించేలా చూస్తాం. - **ప్రసాదరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

పరవాడ, న్యూస్‌టుడే: **?:** పరవాడ మండలం స్వయంభూవరంలోని పాఠశాల భవనం నిరుపయోగంగా ఉండడంతో పాటు శిథిలావస్థకు చేరుకుంది. ఈ భవనాన్ని కూల్చివేయాలి. - **ప్రకాశ్** ✓: సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం. - **రమేశ్‌నాయుడు, ఎంపీడీవో, పరవాడ**

ఉత్సాహంగా విద్యార్థుల విహారయాత్ర

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తిలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థుల విహారయాత్ర శనివారం ఉత్సాహంగా జరిగింది. ప్రిన్సిపల్ తారకేశ్వరరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నర్సరీ నుంచి తొమ్మిదో తరగతి వరకు విద్యార్థులను నగరంలోని శివాజీపార్కు సందర్శనకు తీసుకెళ్లారు. దీనిలో భాగంగా బాల బాలికలకు వేర్వేరుగా ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

విహారయాత్రలో పాల్గొన్న విద్యార్థులు

జాతీయ కరాటే పోటీలకు ఎంపిక

చినముషిడివాడ(పెందుర్తి), న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన ఎస్‌జీఎఫ్ క్రీడల్లో జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ శారదానగర్ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి రవికిశోర్ ఉత్తమ ప్రదర్శన చేశాడు. ఈ మేరకు శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు శానాపతి వసంత ఘనంగా సత్కరించారు. ఏడో తరగతి చదువుతున్న రవికిశోర్ రాష్ట్ర స్థాయిలో సత్తాచాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుని ఉప్పులూరి శ్రీవాణి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రవికిశోర్‌ను సత్కరిస్తున్న కార్పొరేటర్ వసంత, ఉపాధ్యాయులు

గీతాజయంతి వేడుకలకు భారీ ఏర్పాట్లు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట పరిసర ప్రాంతాల్లోని ఎస్వీ కాలనీలో ఈనెల 1న సోమవారం గీతా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ భారీ ఏర్పాట్లు చేస్తోంది. వేడుకల సందర్భంగా అన్ని ఆలయాలను సర్వాంగ సుందరంగా అలంకరిస్తున్నారు. ఆరోజు ఉదయం 6 గంటల నుంచే స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు జరుపనున్నారు.

అలంకరణలో శ్రీకృష్ణ భగవానుడు

పట్టుఖో.. పాయింట్ తెచ్చుఖో..

లంకెలపాలెం (పరవాడ), న్యూస్‌టుడే:

“స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో లంకెలపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి అండర్-14 ఖోఖో పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. ఆదివారం ఉదయం సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు నిర్వహించి విజేతలకు బహుమతులు అందిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రౌతు నాగేశ్వరరావు, ఎస్‌జీఎఫ్ ప్రతినిధులు తెలిపారు. పోటీలకు హాజరైన పలువురు క్రీడాకారులను ‘న్యూస్‌టుడే’ పలకరించగా వారి అభిప్రాయాలను ఇలా వ్యక్తం చేశారు.”

హోరాహోరీగా తలపడుతున్న క్రీడాకారులు

■ **పోలీసు అధికారి కావాలని:** ఇచ్ఛాపురం మున్సిపల్ హైస్కూల్లో 7వ తరగతి చదువుతున్నా. తండ్రి తుంబ నాథం రైతు, తల్లి ధనలక్ష్మి గృహిణి. జిల్లా స్థాయిలో సత్తాచాటి రాష్ట్ర పోటీలకు హాజరయ్యా. లంకెలపాలెం మైదానం బాగుంది. కింద పడినా గాయాలు కాకుండా తీర్చిదిద్దారు. సౌకర్యాలు బాగున్నాయి. రెండేళ్లుగా ఖోఖో ఆడుతున్నా. గతేడాది గుంటూరులో జరిగిన రాష్ట్ర పోటీల్లో ద్వితీయ స్థానం సాధించాం. పోలీసు అధికారి కావడమే లక్ష్యం. - జి.యామిని, శ్రీకాకుళం జిల్లా

■ **జాతీయ స్థాయిలో రాణిస్తా:** చిన్నతనం నుంచి ఖోఖో ఆటపై ఇష్టం పెంచుకున్నా. నాన్న శంకరరావు కార్మికుడు. తల్లి పార్వతి గృహిణి. ఆనందపురం మండలం సిర్లపాలెం ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నా. 2024లో గుంటూరులో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ ఖోఖో పోటీల్లో తృతీయ స్థానం సాధించి మహారాష్ట్రలో జరిపిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నా. ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో రాణించి ప్రస్తుతం లంకెలపాలెంలో జరుగుతున్న రాష్ట్ర పోటీల్లో పాల్గొన్నా. ఇక్కడ మైదానంలో వసతులు బాగున్నాయి. - ఆర్.కృతిక, విశాఖ బాలికల జట్టు కెప్టెన్

■ **ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో:** స్వగ్రామం చిత్తూరు దరి బంగారుపాలెం. ఏపీ గిరిజన సంక్షేమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నా. తండ్రి గోవిందరావు కూలీ. తల్లి తేజు టైలరింగ్ చేస్తారు. నాలుగేళ్లుగా ఖోఖో ఆడుతున్నా. జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్ర పోటీలకు లంకెలపాలెం వచ్చి ఆడుతున్నా. శ్రీకాకుళం, కృష్ణా జట్లపై విజయం సాధించాం. గతంలో చిత్తూరులో నిర్వహించిన రాష్ట్ర పోటీల్లో ప్రథమ, గుంటూరులో తృతీయ స్థానం సాధించి జార్ఖండ్‌లో జరిగిన జాతీయ పోటీల్లో పాల్గొన్నా. - ఎస్.ఐ.....‌, చిత్తూరు జిల్లా

■ **వసతులు బాగున్నాయి:** కర్నూలు నుంచి పోటీలకు వచ్చా. ఆత్మకూరు హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్నా. తండ్రి రాంబాబు, తల్లి లక్ష్మీదేవి వ్యవసాయం చేస్తారు. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఖోఖో ఆడుతున్నా. ఇటీవల జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో రాణించి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నా. గతేడాది చిత్తూరులో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం సాధించా. సమయానికి తాగునీరు, అల్పాహారం, భోజనాలు, స్నాక్స్ అందిస్తున్నారు. - ఎం.హర్షవర్ధన్, కర్నూలు జిల్లా

వ్యక్తిత్వ వికాసంతో ఉన్నత జీవనం

పెందుర్తి, న్యూస్‌టుడే: యువత వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవడం ద్వారా ఉన్నతమైన జీవితాన్ని సాగించవచ్చునని పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ పేర్కొన్నారు. అఖిల భారత వివేకానంద యువ మహా మండలి విశాఖ శాఖ, పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం యువతకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సీఐ సతీశ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని యువతకు సందేశమిచ్చారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.చంద్రశేఖర్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఏబీవీవైఎం కేంద్ర కార్యవర్గ సభ్యులు అరుణబ్‌సేన్ గుప్తా, ప్రశాంత చక్రవర్తి ‘శీల నిర్మాణం - వ్యక్తిత్వ నిర్మాణం’ అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులు గోవిందరావు, చిరంజీవి, మునిస్వామి, వెంకటరావు, యశ్వంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్

మేరీమాత మందిర నిర్మాణానికి శంకుస్థాపన

చింతగట్ల(వేపగుంట), న్యూస్‌టుడే: కులం, మతం ఏదైనా అంతా ఐకమత్యంగా ఉండటం ముఖ్యమని ఏపీ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్, పెందుర్తి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ అన్నారు. చింతగట్లలో స్థానిక క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న మేరీమాత పుణ్యక్షేత్రం మందిరానికి శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఏ మందిరాలనైనా ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించుకోవాలని భక్తులకు సూచించారు. సర్పంచి గనిశెట్టి వెంకటలక్ష్మి, జెడ్పీ మాజీ ఫ్లోర్‌లీడర్ రెడ్డినారాయణరావు, క్రైస్తవ మతపెద్ద తోమాస్‌రెడ్డి, మార్కెటింగ్ ఛైర్మన్ ఆవగడ్డ జ్యోతి, మండల తెదేపా ప్రధాన కార్యదర్శి గనిశెట్టి కనకరాజు, ఎంపీటీసీ నందవరపు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో పాల్గొన్న గండి బాబ్జీ, గనిశెట్టి వెంకటలక్ష్మి తదితరులు

పల్లెల్లో సమస్యల పరిష్కారానికి హామీ: ఎమ్మెల్యే

పెందుర్తి, న్యూస్‌టుడే: పల్లెలో సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. ‘మన పల్లెకు - మన ఎమ్మెల్యే’ కార్యక్రమంలో భాగంగా శనివారం పెందుర్తి మండలంలోని వి.జుత్తాడ, ఎస్‌ఆర్‌పురం పంచాయతీల్లో ఎమ్మెల్యే పర్యటించి గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లోని సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వాటి పరిష్కారానికి ఆయన హామీ ఇచ్చారు. ఎస్‌ఆర్‌పురంలో డ్వాక్రా మహిళలకు మంజూరైన రుణాలకు సంబంధించి పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెందుర్తి తహసీల్దార్ ఐ.వెంకటఅప్పారావు, ఎంపీడీవో గుండు అప్పలరాజు, వివిధ శాఖల అధికారులు, ఎస్‌ఆర్‌పురం సర్పంచి దూది విజయలక్ష్మి, భాజపా కన్వీనర్ గొర్లె రామునాయుడు, మండల తెదేపా అధ్యక్షుడు కునిగంటి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

దువ్వపాలెంలో సమస్యలను ఎమ్మెల్యేకు వివరిస్తున్న మహిళలు

ఘనంగా పాఠశాల క్రీడా దినోత్సవం

సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ నవనీత్‌కౌర్‌ను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

ఆర్.ఆర్.వెంకటాపురం(వేపగుంట), న్యూస్‌టుడే: ఆర్.ఆర్.వెంకటాపురంలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో వార్షిక క్రీడాదినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ నవనీత్‌కౌర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, మార్షల్ ఆర్ట్స్, మార్చ్‌పాస్ట్, ఫీల్డ్ ఈవెంట్స్, పరుగు పోటీలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళాశాల కోఆర్డినేటర్ భగవాన్ పర్యవేక్షణలో జరిగిన వేడుకల్లో డైరెక్టర్ హర్షిత, ప్రిన్సిపల్ విజయకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విజేతలకు ముఖ్యఅతిథి నవనీత్‌కౌర్ చేతులమీదుగా బహుమతులు అందజేశారు.

← విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు

శ్రీనివాసుడికి వైభవంగా తోమాల సేవ

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసునికి శనివారం తోమాల సేవ ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు మహర్షి రామానుజాచార్యుల నేతృత్వంలో అర్చకులు వేదమంత్రోచ్ఛారణల మధ్య శ్రీవారికి ప్రాతఃకాల పూజలు జరిపారు. వివిధ వర్ణాల పూలమాలలతో అలంకరించి సహస్రనామార్చన, ధూపదీప సేవలు చేసి విశేష నివేదనలు సమర్పించారు. మేయర్ పీలా శ్రీనివాసరావు సతీసమేతంగా కలియుగ దైవాన్ని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులు అధికసంఖ్యలో ప్రత్యక్షంగా తిలకించి తరించారు. మరోవైపు భక్తులు తులాభారం మొక్కులు చెల్లించుకున్నారు.

వేంకటాద్రిపై నిర్వహించిన తోమాల సేవలో పాల్గొన్న భక్తులు

శ్రీవారి సన్నిధిలో మేయర్ పీలా శ్రీనివాసరావు దంపతులు

వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ఈ.బోనంగి ఫార్మాసిటీ పునరావాసకాలనీ కొండపై కొలువైన వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీహరి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ సందర్భంగా అభిషేకాలు, గోత్రనామాలతో అర్చనలు జరిపారు. భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపన్యాస కళతో వ్యక్తిత్వ వికాసం

‘ఈనాడు - ఈటీవీ’ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

పోటీల్లో పాల్గొన్న రవీంద్ర భారతి విద్యార్థులు, బహుమతులందిస్తున్న జీఎం రమ్య, ఉపాధ్యాయులు

పెందుర్తి, న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్న వయసు నుంచే ఉపన్యాస కళను సాధన చేయడం ద్వారా వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని సుజాతనగర్ రవీంద్రభారతి పాఠశాల జీఎం కె.రమ్య, చినముషిడివాడ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని సీహెచ్ కవిత పేర్కొన్నారు. ‘ఈనాడు-ఈటీవీ’ ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల్లో శనివారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ‘విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం’ అనే అంశంపై విద్యార్థులు పోటాపోటీగా ప్రసంగించారు. రవీంద్రభారతి పాఠశాల విద్యార్థులు జేవీ శరణ్(ప్రథమ), ఎన్.పూజిత(ద్వితీయ), ఎం.భవ్య(తృతీయ) స్థానాల్లో నిలిచారు. విజేతలకు జీఎం రమ్య, ప్రిన్సిపల్ జి.సాయిబిందు, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో విద్యార్థులు ఆర్.కవిత(ప్రథమ), ఎన్.హర్షిత(ద్వితీయ), బి.ప్రణీతశ్రీ(తృతీయ) స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయిని సీహెచ్.కవిత, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

పోటీల్లో పాల్గొన్న ఇండియన్ స్ప్రింగ్స్ విద్యార్థులు; విజేతలకు బహుమతులందిస్తున్న ప్రధానోపాధ్యాయిని కవిత, ఉపాధ్యాయులు

చదువు బీటెక్.. వ్యాపారం గంజాయి..

పెందుర్తి, న్యూస్‌టుడే: బీటెక్ చదువుకుని.. ప్రేమించిన యువతిని వివాహం చేసుకున్న ఓ యువకుడు అందమైన జీవితాన్ని వదులుకుని గంజాయికి బానిసై జైలు పాలయ్యాడు. దీనికి సంబంధించి పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నరవలో నివాసముంటున్న స్వర్ణపూడి సంపత్ సాయి శ్రీరామ్ మణికంఠ మారుతి(31) హైదరాబాద్‌లో బీటెక్ చదివాడు. అక్కడే ఓ యువతిని ప్రేమించి వివాహం చేసుకున్నాడు. అనంతరం అతడు గంజాయికి బానిస కావడంతో ఏడాది క్రితం భార్యాభర్తలు విడిపోయారు. అనంతరం విశాఖ రైల్వే స్టేషన్ సమీపంలో సాధువుల వద్ద గంజాయి కొనుగోలు చేసి పీల్చేవాడు. ఈ ఏడాది ఫిబ్రవరిలో కుంభమేళా కోసం కాశీ వెళ్లిన సంపత్‌కు ఒడిశా రాష్ట్రం రాయగడకు చెందిన గణేశ్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. గంజాయి కావాలంటే రాయగడ రావాలని అతను సూచించారు. దీంతో సంపత్ తరచూ రాయగడ వెళ్లి గంజాయి తీసుకొచ్చి ఇక్కడ విక్రయించి జల్సాలు చేసేవాడు. విశ్వసనీయ సమాచారం మేరకు పెందుర్తి పోలీసులు నిఘా పెట్టారు. నరవలోని పాఠశాల సమీపంలో శుక్రవారం బ్యాగుతో సంచరిస్తున్న సంపత్ పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించాడు. ఎస్సై దేముడునాయుడు, సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకుని 1.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

గంజాయి రవాణా చేస్తున్న యువకుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

పార్టీ బలోపేతానికి సన్నాహక సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఏఐసీసీ సంయుక్త కార్యదర్శి పాలక్‌వర్మ

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సంస్థాగతంగా చర్యలు చేపట్టనున్నట్లు ఏఐసీసీ సంయుక్త కార్యదర్శి పాలక్‌వర్మ పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం శనివారం చినముషిడివాడ సప్తగిరినగర్‌లోని గౌరీ కల్యాణ మండపంలో నిర్వహించారు. అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు మీసాల సుబ్బన్న ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఏఐసీసీ కోఆర్డినేటర్ సుశాంత్ మిశ్ర, పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి బోడ వెంకట్ పాల్గొని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో బలంగా ఉన్న నాయకులను జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోవడం కోసం ఈ సమావేశం నిర్వహించి నాయకుల అభిప్రాయాలు తీసుకున్నట్లు పెందుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ విన్నకోట రాము తెలిపారు.

ఆలయాలకు సామగ్రి వితరణ

పరవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ పరిధి తాడికాలనీ, పెదతాడి గ్రామాల్లోని ఆలయాలకు శనివారం రాంకీ ఫౌండేషన్ యాజమాన్యం సీఎస్ఆర్‌లో భాగంగా ఇన్వర్టర్లు, మైక్, సౌండ్‌బాక్స్‌లు, స్పీకర్లు వితరణ చేశారు. విశాఖ ఫార్మాసిటీ సంస్థ ప్రతినిధి గిరిధర్ ముఖ్య అతిథిగా విచ్చేసి వీటిని గ్రామస్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముమ్ముందు విశాఖ ఫార్మాసిటీ సహకారంతో రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ శ్రీకాంత్, మాజీ ఎంపీపీ మాదంశెట్టి నీలబాబు, మాజీ సర్పంచి బొద్దపల్లి అప్పారావు, నాయకులు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థులకు సామగ్రి అందజేస్తున్న విశాఖ ఫార్మాసిటీ డీజీఎం గిరిధర్

డివిజన్ క్రీడా పోటీలకు ఉపాధ్యాయుల ఎంపిక

సబ్బవరం న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు సబ్బవరం మండల స్థాయిలో ఉపాధ్యాయుల క్రీడా పోటీలు స్థానిక ప్రతిభా విద్యాలయం మైదానంలో శనివారం ప్రారంభమయ్యాయి. పోటీలను ఎంఈవో ఎస్.లక్ష్మణరావు ప్రారంభించారు. పురుషుల ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు, మహిళా ఉపాధ్యాయులకు త్రోబాల్ పోటీలు నిర్వహించారు. క్రికెట్‌కు 16 మందిని, త్రోబాల్‌కు 16 మంది ఎంపిక చేయడం జరిగిందని ఎంఈవో లక్ష్మణరావు తెలిపారు. వీరు డివిజన్ స్థాయిలో డిసెంబరు 13, 14 తేదీల్లో అనకాపల్లిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు.

డివిజన్ స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన మహిళా ఉపాధ్యాయులు

రక్తదాన శిబిరానికి స్పందన

పెందుర్తి, న్యూస్‌టుడే: పార్వతీపురం మన్యం జిల్లా వైకాపా పరిశీలకుడు శరగడం చినఅప్పలనాయుడు పుట్టినరోజు సందర్భంగా చినఅప్పలనాయుడు యువసేన ఆధ్వర్యంలో శనివారం పెందుర్తిలో ఉచిత కంటి వైద్య, రక్తదాన శిబిరం నిర్వహించారు. రోటరీ రక్తనిధి కేంద్రం ప్రతినిధులు హాజరై 42 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. తొలుత చినఅప్పలనాయుడు కేకు కోసి వేడుకలు చేశారు. మాజీ ఎమ్మెల్యేలు అన్నంరెడ్డి అదీప్‌రాజ్, కరణం ధర్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలకు ధ్రువపత్రం అందిస్తున్న చినఅప్పలనాయుడు

హోరాహోరీగా ఖోఖో

పాయింట్ కోసం గాలిలో తేలి ఇలా..

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం లంకెలపాలెం జెడ్పీ పాఠశాల మైదానంలో జరుగుతున్న అండర్-14 ఎస్‌జీఎఫ్ ఖోఖో పోటీలు ఫ్లడ్‌లైట్ల వెలుగుల్లో హోరాహోరీగా సాగుతున్నాయి. శనివారం సెమీ ఫైనల్స్‌కు జట్ల ఎంపిక చేసినట్లు ప్రధానోపాధ్యాయులు రౌతు నాగేశ్వరరావు పేర్కొన్నారు. బాలికల విభాగంలో విశాఖపట్నం, చిత్తూరు, విజయనగరం, శ్రీకాకుళం జట్లు సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి. బాలుర విభాగంలో గుంటూరు, శ్రీకాకుళం, విశాఖపట్నం, ప్రకాశం, కర్నూలు, తూర్పుగోదావరి, చిత్తూరు, కడప జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాయని ప్రధానోపాధ్యాయుడు తెలిపారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

పరవాడ, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని పరవాడ సీఐ మల్లికార్జునరావు అన్నారు. జీవీఎంసీ 85వ వార్డు పరిధి మంత్రిపాలెం నిస్ట్ కళాశాలలోని విద్యార్థులకు నో డ్రగ్స్, సైబర్ నేరాలు, రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై శనివారం ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రహదారి భద్రతతో పాటు ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సహకారం అందించాలన్నారు. చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐ మల్లికార్జునరావు

ఈహెచ్‌ఎస్ కమిటీపై హర్షం

పెందుర్తి, న్యూస్‌టుడే: ఈహెచ్‌ఎస్ అమలులో సమస్యల పరిష్కారానికి మార్గాలను అన్వేషించడానికి ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేయడం పట్ల ప్రభుత్వ పింఛనుదారుల సంఘం పెందుర్తి యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు అల్లం కృష్ణారావు, వై.కామరాజు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కమిటీ నిర్ణీత సమయంలోగా జిల్లా కేంద్రాలను సందర్శించి పింఛనుదారులు, ఉద్యోగ సంఘాలను ఆహ్వానించి వారి అభిప్రాయాలు తీసుకోవాలని కోరారు.

పదో తరగతి పరీక్షా రుసుము గడువు పెంపు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: పదోతరగతి పరీక్షా రుసుము చెల్లింపు గడువును డిసెంబర్ 6వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమకుమార్ తెలిపారు. నవంబరు 30వ తేదీతో ముగిసినప్పటికీ పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని గడువు పొడిగించినట్లు పాఠశాల విద్యాశాఖ నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. అన్ని మండలాల విద్యాశాఖాధికారులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమాచారాన్ని పంపించాలన్నారు. రూ.50 అపరాధ రుసుముతో డిసెంబర్ 9 వరకు, రూ.200 అపరాధ రుసుముతో డిసెంబర్ 12 వరకు, రూ. 500 అపరాధ రుసుముతో డిసెంబర్ 15 వరకు ఫీజు చెల్లించవచ్చున్నారు.

ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు కృషి

సబ్బవరం, న్యూస్‌టుడే: ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ రత్నప్రకాష్ అన్నారు. కళాశాలలో శనివారం రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధి నివారణ అనే అంశంపై వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల యువతకు అవగాహన కల్పించేలా ఎప్పటికప్పుడు సదస్సులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు వి.రామకృష్ణ, కె.రజని, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి లెక్కల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతాల్లో ప్రవేశాలకు ఇంటిగ్రేటెడ్ కార్డు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు పర్యాటక ప్రాంతాలను సందర్శకులకు మరింత చేరువ చేసేందుకు కొత్తగా ఇంటిగ్రేటెడ్ కార్డును ప్రవేశపెడుతున్నామని సంస్థ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్, కమిషనర్ తేజ్‌భరత్ తెలిపారు.

విద్యా ప్రమాణాల పెంపుదలకు చర్యలు

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న డైట్ అధ్యాపకురాలు శోభారాణి, ఎంఈవో సువర్ణ

పెందుర్తి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి అయిదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుదలకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తుందని భీమిలి డైట్ అధ్యాపకురాలు శోభారాణి పేర్కొన్నారు. జీవీఎంసీ 96వ వార్డు పెందుర్తి పరిధి దొగ్గవానిపాలెం మండల పరిషత్ పాఠశాలలో శనివారం జీఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా బేస్‌లైన్ టెస్ట్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో కె.సువర్ణ, సీఆర్ఎంటీ దుర్గాప్రసాద్, ప్రధానోపాధ్యాయిని బి.భాగ్యవతి, ఉపాధ్యాయుడు నూకాచారి పాల్గొన్నారు.

లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాటం

వి.జుత్తాడ(పెందుర్తి), న్యూస్‌టుడే: సమాజంలో లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతామని మహిళలు ప్రతిజ్ఞ చేశారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో శనివారం పెందుర్తి మండలం వి.జుత్తాడ గ్రామంలో లింగ వివక్షకు వ్యతిరేక జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. వెలుగు ఏపీఎం పద్మావతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

Honda Amaze -2013 Model, Maruti Swift Dzire-2018 Model, Hyundai Grand I10 -2018 Model. Cars Available for sale. Contact: 8886635055.

2022 September Model 02 Nos. Scorpios, 02 Nos. Tata Electric Cars & 10 Nos. Bolero Neos for Sale. M: 9293107575, 7386109141.

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా Pioneer's కెఫిన్ లేని ఖర్జూరా గింజల కాఫీ, ఇన్‌స్టెంట్ ఎనర్జీ ఖర్జూరా పౌడర్ ప్రోడక్ట్స్ లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారీగా అన్ని జిల్లాలలోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 9121657059, 9347727294

BUSINESS OFFER

స్త్రీ/పు చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్స్‌డ్ ప్రాఫిట్ పొందండి! ✆ 7013203996/ 7013544075.

మంచి రన్నింగ్‌లోఉన్న Hotel Rooms, Function Hall & Restaurant Business కు SleepingPartner కావలెను. NH షేసింగ్ కూర్మన్నపాలెంలో. ✆ 9703369233, 9494102323.

WANTED

స్కూల్ కావలెను. విద్యార్థుల సంఖ్య కలిగి రన్నింగ్ కండిషన్‌లో వున్న స్కూల్ అమ్మదలచినవారు లేదా లీజుకు ఇవ్వదలచినవారు సంప్రదించండి. Ph:8500054848.

FOR SALE

Restaurant for Sale - Madhavadhara Fully Running, Well Established Restaurant Fully Equipped Setup. ✆ 9000199881.

FURNITURE SHOWROOM FOR SALE
Excellent Running Condition furniture showroom (Business with stock only) for sale. Near RAMA TALKIES, RESAPUVANI PALEM.
✆ 9652367834

BUILDING CONSTRUCTION

LRS BPS
FRESH APPLICATIONS INVITED
LICENSED CIVIL ENGINEER
N. SAMPATH REDDY (Regd.)
✆ 9908613579
9989966440

Premium Quality Constructions for Duplex, Villas Indp. Houses & Apartments with Modern Interiors. ✆ 9676762671.

RRNV constructions we takeup building constructions with Material per sft from 1400/- Cell: 72078 31395, 98667 46418.

We Undertake BPS (Building Penalization Scheme) & LRS (Layout Regularization Scheme) Services. ✆ 8885594477.

RCC Precast Compound Wall
STAND UP Strong
73820 13413
82002 36184
GAJANAND CEMENT PRODUCTS
Visakhapatnam

LRS BPS LRS
Contact for BPS/LRS Plan Approvals
PILLA BRAHMAJI RAO
Rtd. Building Inspector
GVMC PRESENT LICENSED SURVEYOR
✆ 92904 41348

TDR
AP & TELANGANA BONDS BUY & SELL
LAXMAN
✆ 9989908899
9030178636

Sahithya Infras(R) an ISO Certi. Co. Indv. విల్లాస్, డూప్లెక్స్ హౌసెస్, అపార్ట్‌మెంట్స్ మెటీరియల్‌తో 1400/-PerSft. 9346843006.

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

WATER PROOFING

27 సం॥ Exp తో పాత, కొత్త వాల్ క్రాక్స్, చెమ్మలు, స్లాబ్, ట్యాంక్, బాత్‌రూమ్‌లీకేజ్, ప్రెజర్ గ్రౌంటింగ్, చెదలు, బొద్దింకలు, పెస్ట్‌కంట్రోల్ గ్యారంటీ 9676276693

వన్‌టైమ్ ట్రీట్‌మెంట్ - లైఫ్‌టైమ్ సెటిల్‌మెంట్: అన్ని రకాల స్లాబ్‌లు, బాత్‌రూమ్స్, వాటర్ ట్యాంకులు, రెయిన్ వాటర్ లీకులు లైఫ్‌టైమ్ గ్యారంటీ కావాలంటే 33 సం॥ల అనుభవం గల మా సంఘమిత్ర బిల్డింగ్ డాక్టరు దగ్గర ఉన్న స్పెషల్ కెమికల్ ఫార్ములాతో ట్రీట్‌మెంట్ చేయించుకోండి ✆ 9393900900.

BEAUTY & PERSONAL CARE

Total Body Massage at your Home Step, Full Relaxation your body Massage. Contact Salonist. ✆ 7901087869.

EDUCATION

CRT, English Skills & Personality Development. Execellent Coaching with Multimedia Approach. Cont: 7780580303.

TUITIONS

Engineering Tuitions BE, B.Tech, Polytechnic, CA, Inter, ICSE, CBSE (4th-12th) Spoken English, Hindi, C, JAVA. ✆ 9347046459.

COACHING CENTRES

SAINIK SCHOOL ENTRANCE COACHING LONG TERM 2026-27
New Batch from: 03-12-2025
HOSTEL FACILITY AVAILABLE
RAO'S SAINIK ACADEMY
DWARAKANAGAR, VISAKHAPATNAM-16
9059131444

FINANCIAL SERVICES

All Type of Funds (Direct): Mortgage (any prop) Project with Subsidy, Startup, Chew Fin, Npa, Takeover. Low Int. ✆ 9019388175

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్: 7331161999/ 9851595951

FOOD

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు NH16 రోడ్‌ను ఆనుకొని ఉన్న క్షత్రియ రెస్టారెంట్, లాడ్జి అమ్మకమునకు కలదు. ✆ 9603632275, 7989365568.

HOME NEEDS

PEST CONTROL

RK Pest Control. Spl in Cockroaches, White Ants, Mosquitoes, Fogging & Wood Borers. Full Guarantee. ✆ 9989299267, 9989092567.

INTERIOR DECORATORS

NN INTERIORS
All interior WOODWORKS CEILINGS PARTITIONS ELEVATIONS are taken up
Residential / Commercial
✆ 9333333435

మాడ్యులర్ కిచెన్, TV యూనిట్, కబోర్డ్స్ నాణ్యమైన మెటీరియల్‌తో తక్కువ ధరకు చేయబడును. ✆ 9246717108.

PERSONAL INTEREST COURSES

MODELING & FASHION DESIGNING

బ్యూటీషియన్ & టైలరింగ్ నందు శిక్షణ ఇవ్వబడును. అనుభవంగల టైలర్స్ కావలెను. వివరాలకు Fashion Admire. P.M.Palem. ✆ 9110515175

MUSIC & DANCE CLASSES

కర్ణాటక సంగీతం గాత్రం, అన్నమాచార్య కీర్తనలు నేర్పబడును. పరీక్షలకు పంపబడును Sarada, NAD Ascent కాలేజీ ముందర. 9492456573

PEOPLE CARE

OLD AGE HOME

GVR హోంకేర్: వృద్ధులకు, పేషెంట్స్, బేబీకేర్, ఇంటి, వంటపనికి 12గం. 24గం. సేవ చేయుటకు కేర్‌టేకర్స్‌ని మీ ఇంటి వద్దకు పంపగలము. ✆9963822123

శ్రీనిజ ఓల్డేజ్ హోమ్: వృద్ధులకు, పేషెంట్లకు ఏసీ, నాన్ ఏసీ రూములతో రిటైర్‌మెంట్ హోమ్స్, ఇంటి వద్దకే సేవలు. రామటాకీస్. ఫోన్: 8919106992, 9059595022

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

ఆధునిక వసతులతో AC మరియు నాన్ AC రూమ్స్ మరియు డాక్టర్ పర్యవేక్షణలో రిటైర్మెంట్ హోమ్, అక్కయ్యపాలెం, హైవే బస్టాప్ దగ్గర. 7794948777.

గోల్డేజ్ హోమ్ & హాస్పిటల్ Ex.ఆర్మీ డాక్టర్లచే 1979 నుండి సేవ్యూ, ఏ.సి, గార్డెన్, ఫీజియో, Wifi రుషికొండ, మారికవలస. ✆ 9290635086

శ్రీవైష్ణవి రిటైర్మెంట్ హోమ్స్, హాస్పిటల్ హోమ్ నర్సింగ్, బేబీకేర్, ఫిజియోథెరపీ, A/C, Non A/C @MVP/సీతమ్మధార/విశాలాక్షినగర్/P.M.పాలెం. నరసింహారెడ్డి: 9676000633

S.V.R. హోంకేర్ వృద్ధులకు, పేషెంట్స్, బేబీకేర్, ఇంటి & వంటపనికి 12గం॥ & 24గం॥ సేవ చేయుటకు కేర్ టేకర్స్‌ని మీ ఇంటివద్దకు పంపగలం. 7702184399

REAL ESTATE

GENERAL

For best investment- Plots, Flats & Lands in and around Bheemili. ✆ 9848924089

Buy & Sell VMRDA Approved Plots & Lands in & Around Visakhapatnam. Ct: P. Suresh (RERA Authorised). ✆ 7288055558.

267- 1000 sy Yendada/ Madhurawada / kapuluppada, MVP-300, Subbalakshmi Nagar 500, 3/4 BHK (OLD & NEW) 95530 32796.

వైజాగ్, భీమిలి, ఆనందపురం, తగరపువలస, భోగాపురం ఏరియాల్లో ఉడా అప్రూవ్ ప్లాట్లు అమ్మాలన్నా కొనాలన్నా వెంటనే సంప్రదించండి. ✆ 9715971579.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు 9399955545.

FLAT FOR SALE

AKKAYYAPALEM

2BHK, N, 950, 12Y. Lalitangr, 3BHK, W, 1400 New Maddilapalem. Plots Sale @ Anandapuram ✆ 7674909589, 8125469243.

New 3 BHK, E/N, 1600 SFt. Dlx. Flat, Woodwork, Ready to Occupy, No GST, NGGO's Colony, Akkayyapalem. ✆ 9618418049, 9246638799.

Under Construction Flat for Sale. First Floor 1100 Sft. North Facing. Akkayyapalem, Visakhapatnam. Contact ✆ 8367413839.

2385 sft ultra modern 3 bhk east facing 2 road corner stand alone @very attractive price call: 9966691700.

2BHK North & South Facing (5th Floor) (1130Sft @ 7300), UDS 27Sqyds, Lift, Car Parking, Sangam Office, Akkayyapalem. 9948320079

For Sale, New Flat for Sale. 3 Bedroom 1350+100 Sft. West, 3rd Floor with Ceiling. Akkayyapalem. 1.15 Cr. ✆ 9246672227.

2B/R 1234 Sft. నరసింహనగర్ రైతుబజార్ 30' Rd., అక్కయ్యపాలెం, 2) సింగిల్ Bed 550 Sft. బర్మకాలని పంపుహౌస్. 9246677044.

ANAKAPALLI

2&3 BHK Deluxe Flats Car Parking, Lift, Generator @ New Colony, SR Hotel Backside, Anakapalli. Booking. 9885657999.

3BHK Dlx 100 Ft. Road Facing Flat Car Park, Lift, Gen. @ Ring Road Nr. Rly. Station, Anakapalli. Work in Progress. 9885657999.

3540 Sft 3 BHK Lux Flat Rs. 2850/- Sft. 1 Flat/ Floor VUDA 2.20 Cent (UDS) Nr. Rly Station, Anakapalli. ✆ 9652128586, 9666666633

ATCHYUTAPURAM

Brand New Ready to Move 3 BHK Flat 1350 Sqft for sale in Atchutapuram. with 1 year rental agrement 248.88 Sqyds Plot for sale in Atchutapuram. Ph: 9959542110.

BEACH ROAD

4BHK West 3113 Sft. 10 Years Old, 3 Car Parking, 3rd Floor, Near Pandurangapuram Temple. 9652236857, 9030036857.

Premium 3 BHK E/F 1600 Sft Newly Renovated Main Road Opp. Panduranga Swamy Temple, Beach Area ✆ 9246812599, 9246925579.

5520 sft Fully furnished Luxurious N/F 4 B/R Duplex Flat with Sea View 4&5 Floors Total Flat VRV A/C, 3 Cars Parking is for Sale at Kirlampudi Layout. Cont: 9849688299

Under Construction Semi Commercial Flat for Sale. First Flr. 2000 Sft. East Facing. Chinna Waltair. Contact ✆ 8367413839.

BHEEMILI

2BHK Flats E/W facing 950 Sft. & 975 Sft. with Car parking. Bank Colony, Bheemili, Vizag. Con: 9908240919, 9000637678.

DWARAKANAGAR

3 BHK 1100 Sft Commercial Space For Sale at Dwarakanagar 4th Line. Cont: 8688921089, 9110750234.

2BHK 1050 Sft. Group House N/F Wood work Carpark Lift @ Vigneswara Plaza Dwarakanagar Nr. Nehrubazar. ✆ 9449598160.

GAJUWAKA

FLATS FOR SALE
గాజువాకలో 3 బెడ్‌రూం ఫ్లాట్స్ కేవలం 38.49 లక్షలకే
(ఉచిత క్లబ్‌హౌస్ సదుపాయాలు, జనరేటర్, విద్యుత్ మరియు అన్ని సౌకర్యాలు కలిపి)
కొన్ని ఫ్లాట్లు మాత్రమే
గృహప్రవేశానికి సిద్ధంగా కలవు
✆ 77939 31000
70938 14153

Gajuwaka & Aganampudi Flat for Sale 2BHK East & West Facings Contact: 9392478947, 9100682263.

3 BHK IN GAJUWAKA
READY TO MOVE
CHINNAGANTYADA
NEAR CMR CENTRAL
✆ 8977999861

KOMMADI

FLATS FOR SALE
READY TO MOVE IN 2&3 BHK FLATS FOR SALE
@ KOMMADI, MARIKAVALASA
NO GST
✆ 9676854545

FLATS FOR SALE
1980 Sft, 3 BHK, E/F, One Flat Per Floor, False Ceiling, Gas Lines, Sunken Slab Toilets, Full Power Backup, Elec Car Charge Point, SS Body Lift
@ KOMMADI, 200m From NH
Rs. 4599/- Per Sft,
Possession May, 2026, Highly Qualified And Experienced Builder.
✆ 9177448893

Flat for Sale 3 BHK, South Facing, 1650 Sft. Location: Marikavalasa, Aditya College back side. ✆ 9000140101, 6305929122.

KURMANNAPALEM

2BHK 1100 SFt. E/F 4th Floor Cupboards, Lift, Generator Matrusrinagar Kurmannapalem 3 Yrs. Old. 9849272411, 9701347353.

3 BHK 1223 Sft 3 Yrs Old, S/W Facing with Cupboards, Lift, Car Park, Vadlapudi Near Sivalayam VEPZ Road. ✆ 9949701827.

3BHK 2000 SFt. N/F 2nd Floor Lakeview Near Gayatrimatha Temple Nr. Kurmannapalem. Ready to Occupy Ph: 8332960355.

3BHK 1170Sft. 2 Flats E/F 3rd & 4th Flr. Cupboards, 2 ACs & Fans Nr. to Walking Track, Kurmannapalem, Bharatnagar. 9963297666.

Aganampudi 9494151565 2&3 BHK Flats 100% Vastu VUDA Layout 60/ 40 Road Plenty Water No Dust. Sft 2800/- Few Days.

MADHURAWADA

RERA Project VUDA & SBI Approved PM Palem N/F 1510 Sft. U/C 2 Road Corner, UDS-52, Good Quality, Best Price. ✆ 9502595584.

3BHK 1580 Sft E/F & 2BHK 1220 Sft W/F Flats Sale 60 FT Road Nr. 100 ft Road Opp: SBI Sai Priya Layout. ✆ 9966671599.

2BHK 1390 Sft. E/F 1st Flr. Gated Community (Haritha Project) Near I.T.Hills, Midilapuri Colony, Madhurawada ✆ 9885465643.

NEW FLATS FOR SALE
MIDHILAPURI VUDA COLONY,
ROAD OPPOSITE TO ICICI BANK
MADHURAWADA.
3 BHK - 1420 TO 1515 SQ.FT.
NORTH / EAST / SOUTH FACINGS
NO GST - READY TO OCCUPY
OC ISSUED BY GVMC
LAST FEW FLATS
8822882828, 7075425471

Visakhapatnam Madurawada: 3BHK E/F, 1360 sft, interiors, amenities at Revallapalem for sale. Nr Srinivasa School, adj.Gayathri Engg.college. ✆ 9490755489/8247754600

2BHK, W/F, 1050sft 5th Flr Ready to Occupy (46L) @ Backside of Sai Priya Layout, Bakkannapalem. ✆ 9959521285, 98494 47047

1050, 1100, 1200, 1370, 2 BHK Flats, 2100, 1800, 1750, 1600, 1500, 1400, 3 BHK Flats. Madhurawada Om Sairam 8309028771.

Ready to Occupy 2, 3 BHK Deluxe Flats Sale Putty, Car Parking, Generator. P.M.Palem. Nr. 1st Bus Stop No GST. ✆8106696666.

Ready to Occupy 1750+80 Sft. 3BHK Flat E/F Nr. NH5 Midhilapuri VUDA Colony Madhurawada. Contact: 9492959596, 9618427958.

3 BHK S/F 1250 Sft, 4th Flr, 8 Yrs Old, Fully Furnished, Opp. Cricket Stadium, Nr. Highway, Madhurawada 8328305699.

1050 SFT 2 BHK Fully Furnished S/F 5th Flr (2 yrs old) @ 59Lakhs, 1800 SFT 3 BHK E/F @ 75 L, at Madhurawada ✆9246643439.

2 B/R Flat sale. 1025 Sft, North Face, 4th Floor, Car Park. Radhas Landmark, SFS School Road, Midhilapuri Colony. 8985436756.

FLATS FOR SALE
❖MADHURAWADA ❖KOMMADI ❖P.M. PALEM
❖ 2 BHK-1050 Sft. E/F
❖ 2 BHK-1240 Sft. E/F
❖ 2 BHK-1075 Sft. E/F
❖ 3 BHK-1615 Sft. S/F
❖ 2 BHK-1100 Sft. N/F
Handover Shortly | Direct Owner / Builder
✆ 6305272331

FLATS FOR SALE
2 & 3 BHK Brand New Flats at NAGARAMPALEM MADHURAWADA.
2 BHK 625 Sft Flat @ 28 Lakhs, 3 BHK 1250 SFT Flat @ 55 Lakhs.
No GST & No Aminities
✆ 8897496464

MVP COLONY

Pedawaltair 3 BHK (1270 Sft. & 1490 Sft.) 4 BHK 3000 Sft. Nr. Visakha Eye Hospital and MVP Colony 3 BHK 1295 Sft. Flats for Sale. No GST, Ready to Occupy @MVP Sector-1. ✆ 9888859333.

2300 SFt. Flat for Sale 3BHK East Facing @ Lawsonsbay Colony Visakhapatnam Contact Number: 7382836588, 7396583399.

1950 Sft. 3BHK Luxury Flat @ Sector-12, MVP Colony N/F. 1 Flat per Floor under Construction. Hurry!! Last Flat Special Price - Special Offer Free Modular Kitchen ✆ 9440115466, 9441968288.

Road side Balcony 1650 Sft 3 BHK S/F 2nd Floor UDS 68 Sq.yards 9 years old @Pedawaltair HMR Consultancy 9948216555.

FLATS FOR SALE
READY TO OCCUPY
MVP COLONY
3 BHK each Flr. single Flat
2300sft Luxury New Flats north facing like Individual House (Flats) with Premium Specifications @ sec-11, MVP Colony, VIZAG
9000922731
9866122731

3 BHK FEW FLATS FOR SALE
1800 Sq.Ft
1815 Sq.Ft
N/F & S/F at LAWSONS BAY COLONY
Opp. Kamat, Vizag.
✆ 95050 54890

Ready to Occupy. New 3Bed Room, 1600 Sft., N/F Flats for sale @ Lawsons Bay Colony, Vizag. 9949292699

1150 Sft. 2 B/R North Facing 2nd Floor Car Parking at Sec-6, MVP Colony Flat for Sale. ✆ 9885511469, 8790770081.

3 BHK 1600 Sft Fully Furnished For Sale. Cont: 8688921089, 9110750234

1440 Sft (3BHK) 26 Y. old S/F Vijayanagara Palace Layout, Visakha Eye Hospital @ 80 L Cont: 9966195222, 9885085219.

2BHK, 1285 Sft. Flat, S/F, 2nd Flr., 20 Yrs. Old, UDS - 54 Syds, Lift, Carpark @ Lawsonsbay Colony for Sale. ✆ 8885539394.

MADDILAPALEM

1300 Sft. 3 BHK, West Facing, 2nd Floor, Lift, Car Parking, 8 Years old, Near. Krishna College, 85 Lakhs. ✆ 9553311004

Sivajipalem Premium Flat Sale. 2 BHK 920 SFt. North Facing. Opp. Sivajipark Road. Cont: 9866122731, 9000922731.

New 3BHK with extraordinary Interior for Sale Opp: Krishna College Main Gate Maddilapalem Ph: 7702892529.

Flats for sale Maddilapalem 2BR, 3BR, Bhogapuram 337 Sqyds North Anandapuram 90, 200 Sqyds. ✆ 9059006423, 9182788373.

890 Sft Flat for sale N/F 3rd Flr with Carpark undivided 30 Sq. Yards Srilakshmi ganapathi Residency Sivajipalem, Vizag. Ph: 9030528259.

MURALINAGAR

3BHK 1500 Sft main road nr. 48 Bus Stop Madhavadara with all facilities. Work will be complete 10 days C: 8008059989.

Pre Booking Flat for Sale at Muralinagar, NGGO's Colony 1500 Sft. North Facing Visakhapatnam. Contact Cell ✆ 8367413839.

MARRIPALEM

1BHK 700 SFt. Group House 2nd Floor Marripalem VUDA Layout 2 Wheeler Parking No Lift. Contact: 9346333998.

FLAT FOR SALE
1050 (2 BHK) 18 Years Old, EAST Facing, Near FAIRFIELD MARIOTT, VUDA LAYOUT, MARRIPALEM
@ 48 LAKHS
Cont: 99661 95222
81421 95222

N A D

Pre Booking Flat for Sale at NAD Santhinagar. 1800 Sft. East and West Facing. Visakhapatnam. Contact ✆ 8367413839.

Vimannagar Lane10 Ram Kailash Apts 100'Rd. Frontage CCTV & C.P. 5Yrs. Old Not Rentedout 3BHK 1800 Sft. E/F, 2BHK 865 Sft. S/F & 820 Sft. N/F on Top Floor @ 4500. 9446139989.

PENDURTHI

2 BHK 1000 Sft. & 3 BHK 1260 Sft. Near Police Station to Pendurthi Centre, Zudio Backside Brundavan Garden. ✆ 8886216096.

BRTS రోడ్‌కి దగ్గరలో 120 చ॥గ॥ 2 ఫ్లోర్లు ఒక్కొక్క ఫ్లోరు 2BHK కారుపార్కింగ్, ఒక షాపు 3 రోడ్ల కార్నర్ ద్రోణంరాజునగర్, పెందుర్తి. 7981170903

RUSHIKONDA

3BHK Flats for Sale Ready to Occupy 1850Sft. North&South Facing Walkable to Beach PedaRushikonda. 7013296093, 9393959525

FLATS FOR SALE
2 BHK-1150 & 3 BHK-1570 SFT
READY TO OCCUPY
NO GST
Available 2 BHK only
BRINDAVANAM
Beside ISKCON TEMPLE, SAGARNAGAR
Lansum Properties LLP
✆ 98488 55569

SIRIPURAM

3 BHK, 2200 Sft. N/F Seaview, 7 Yrs Old, UD-93 Sqyd, 2 Car Park, Balaji Nagar, Near AU Engineer College. 9652236857, 9030036857

Large 3&4 BHK 1750 & 3250 SFt. Luxury Flats for Sale Dasapalla Hills, Vizag. New Construction, Lift, Generator, Car Parking, Teakwood Main Doors. Contact: 7396495111.

COMMERCIAL FLAT FOR SALE
2985 SFT LUXURIOUS COMMERCIAL FLAT FOR SALE at Siripuram with Ready Rental Income from Reputed Tenant
✆ 9849188822

4BHK 3500 SFt. Duplex Flat near VIP Road, Sea View. 3 Car Park. ✆ 6302836078.

FLAT FOR SALE
PREMIUM CORNER FLAT
East Facing 2190 Sft with Spacious Balcony, Cupboards / Kitchen furniture fully done in VIP TOWERS, Near SIRIPURAM Jn.
EXPECTATION : 2.5 Crs (NEGOTIABLE)
✆ 6305905463

SANKARAMATHAM

3BHK E/F 1375 Sft 2nd Floor Lift & Car Parking available Shankaramatam opp. Madhuranagar. Cont: 8019506485, 9848704272.

SEETHAMMADHARA

1450 Sft 3 Bed Room West Facing @Seethammadhara 9 Years Old, Well Maintained. Contact: 9177737777.

FLATS FOR SALE
Ready to Occupy
1150 Sft.
New 2 BHK North & South Facing Flats For Sale
Behind Volo office, Nr. Children park Seethammadhara, Visakhapatnam
Contact: 88080 14447

FLATS FOR SALE
Ready to Occupy
1240 Sft.
New 2 BHK East Facing Flats For Sale
Opp. Kashtriya Kalyana mandapam Seethammadhara, Visakhapatnam
Contact: 88080 14447

Rs.6999/Sft Luxury 3BHK 2450 Sft New Flat. North East Facing. 100% Vastu, Lift, Generator, 2 Parkings. Ph: 7893126804

East Facing 3BHK 5th floor fully furnished 2000 Sft, car parking & all amenities. Near Alluri Statue. Ph: 8639774647

Flat for Sale 3 BHK, East facing, 1300 Sft, Location: KRM Colony, Sivalayam Road, Seethammadhara. ✆ 9000140101, 6305929122.

3BHK E/F 1345sft flat for resale @90L in Seethammadhara with Lift & car parking. Ph: 8801144434, 9701114341

Ready to Occupy New 3BHK Luxury Flats 1580sft., E/F, 100% Vastu, Prime Location, Lift, Carparking @B.S.Layout Opp. More Near NRI Hospital (No GST) Only Few Flats Available. Ph: 7799397316

2BHK Flat Sale. 840 Sft. UDS 44.4 (Sq.Ys.), F-4, Ground Flr., Carpark. Aradhana Appts. BLS Layout, Loan available. ✆ 9052130778.

Seethammadhara B.S.Layout, 3B/R 1400 Sft. W/F, Top Floor, Full Furnished 16 Yr. Old, Car Parking UDS 47 Syds ✆ 9848126195.

FLAT FOR SALE
3 BHK 1485 sft , E/F
5th floor, 19 years old,
Newly Renovated flat
2 Road corner, 3 Balconies,
Road facing flat
SEETHAMMADHARA,
Near Abhaya Anjaneya Temple
✆7842270111, 9646969999

SUJATHANAGAR

Ready to Occupy, 2B/R, 1000 Sft. West & East facing, RERA Appd. # Sree Sai Mangal Enclave, Teachers Layout Sujathanagar. 9866073053.

FLATS FOR SALE
1130 SFT, 2 BHK
EAST / WEST FACING
READY TO MOVE 40 L Only
NO GST
AP RERA
VATSA SESHADRI
SESHADRI NAGAR, VEPAGUNTA
✆ 9885749849

Just Pay 5L Own your Flat 2BHK 1000Sft. E/N facing 2yrs old F-Ceiling Lift CarPark Nr DAV School Sujathanagar.7075566399

New 2BHK Premium Luxury West Facing 1100 Sft. Flats Sale @ Sft. 3000/- Nr. Jogulamba Bus Stop, Chinamusidiwada. 7702892529.

SujataNagr 3BHK1700Sft, E/F Flats for sale @65Laks only. Free GST+Reg, Loan upto 60Laks, SBI, Cond.aply. 7876555999, 9848444222

E/F Brand New 3BHK Ready to Occupy Flats For Sale Nr. Sujathanagar. 80Ft Rd, 1225 SFt. Only One Flat Per Floor. 9848833623.

1800 Sft, 3 BHK, East facing, 3 Yrs old, 2 BHK, 900 Sft. East facing 10 Yrs old, Furniture @Sujathanagar. 8328305699.

3BHK 1380 Sft. 3 Years Old Fully Furnished 1st Flr. with Car Parking Sujathanagar 62 Lakhs. ✆ 9247837889/ 9381229131.

3BHK E/F, Individual Floor, 1850 Sft with Car Parking No GST, 220 Mts from BRTS Road, Sujatha Nagar ✆ 8143769266.

సుజాతనగర్‌లో 2Bhk ఫ్లాట్ 850Sft S/F కార్ పార్కింగ్ లిఫ్ట్ సదుపాయాలతో @ 28.50 లక్షలకే అమ్మకం. ✆ 9866707382

SHEELANAGAR

Deluxe 2&3BHK Ready to Occupy Peaceful Residential Area @ Godavari VUDA Layout, Sheelanagar. ✆ 8297279999.

TAGARAPUVALASA

Ready to Accupy 2BHK Flats for Sale, Beside Anits College, Tagarapuvalasa (N&S Face), Rs.3300/- sft. 73066 57599, 63052 23737.

Tallavalasa Near Tirumala School Close to Highway 950 Sft South Facing New Flats for sale. ✆ 7569397533.

FLATS FOR SALE
READY TO MOVE
2BHK EAST & WEST FACING, NO GST
Limited Owners Flats
Opp: Avanthi Engg College
THAGARAPUVALASA
Visakhapatnam
✆ 7815867815

1050 Sft 2BHK తగరపువలస అవంతి కాలేజీకి 1కి.మీ. దూరంలో 28 లక్షలు మాత్రమే. డైరెక్ట్ ఓనర్ సేల్. ✆ 8009777977.

YENDADA

2600 Sft 3 BHK Nr. MK-1 Yendada & 1350/1150, 3 & 2 BHK Flats Nr. Mithilapuri Colony, Madhurawada. ✆ 7989328864, 8498892222.

MK one
@ YENDADA
FLATS FOR SALE
MK-ONE High-Rise
25 FLOORS APARTMENT
Gated Communiity
2350, 2580, 3030, 3510 Sft Available
733 733 9997

LUXURIOUS FLATS FOR SALE
Luxurious
3 BHK NEW FLATS
@ YENDADA EAST & WEST FACING, AREA 2876 Sft,
CLEAR TITLE;
RERA APPROVED; No GST
9393740888

1120 Sft. 2BHK Flats E&W Facing Under Construction, Nr. NH-5, Vivekananda Nagar, Yendada. ✆ 9492959596, 9618427958.

ఎండాడలో Sky Park అపార్ట్‌మెంట్‌లో 18th ఫ్లోర్ నార్త్/ ఈస్ట్ కార్నర్. 3BHK ఫ్లాట్ అమ్మబడును. Cell: ✆ 8688861549.

FLAT FOR SALE
1410 Sft. (14 Years Old)
EAST Facing, 3 BHK,
TRENDZ HARMONY,
Main Road, GITAM University, Rushikonda
@ 5,500/- Sft.
Cont: 91103 42275
98850 85219

GENERAL

1650 Sft, E/F, North & West Corner, Ground Floor, Each Floor 1 Flat. Pedawaltair Ready to Occupay. ✆ 9866667333, 8500267800.

In Maharanipeta 3BHK flat resale. 1490 sft semifurnished marble floored 3sides open in fourth floor with Puja room, sea view, CC camera, security, lift & parking. Call: 9051573038

Madhurawada Bakkannapalem New 3BR 1806 SFt. East Face @82 Lks, Car Park, 2BR 1063 SFt. East @ 51Lks, Car Park ✆ 9849666274.

2BHK 900 Sft 2nd Floor N/F Flat for sale Carparking CW Punjab Hotel Junction. Marripalem. Ph: 9701112962.

3 BHK 2550 Sft Flat For Sale. South Facing 2 Car Park. 100 UDS at Pandurangapuram. ✆ 9849363356.

Flat for sale Nr. Urvasi Bus stop, 3BHK, 1300 Sft E/F & 2BHK, 1100 Sft Flat for sale ready to move 90% loan. Cont: 9581974855.

FOR SALE
☛1810 Sft. 3 BHK, N/F at MADHAVADHARA
☛1600 Sft. 3 BHK, N/F at PATHA GOPALAPATNAM
☛12,000 Sft. Commercial Building at Dwarakanagar
✆ 8121051119
7416591119

FLATS FOR SALE
2 BHK, 1200 Sft., E/W Facing at RUSHIKONDA.
3 BHK 1800 Sft., N/F at MITHILAPURI COLONY
3 BHK 1650 Sft. near Cricket Stadium, P.M.PALEM
SIRI BUILDERS
9397667799, 8464912345

ఫ్లాట్ అమ్మకం
తగరపువలస, సంగివలస, ఎన్‌హెచ్ -5, అనిట్స్ కాలేజ్ దగ్గరలో "సుదులాస్ కుటీర్" మొదటి అంతస్తు నందు 1000 చ॥అ॥లతో గల ఫ్లాట్ నెం.101 యొక్క రిజర్వు ధర రూ. 19,65,000/- గా నిర్ణయించి వేలము నందు అమ్మబడును.
98496 36969

ఫ్లాట్ అమ్మకం
మద్దిలపాలెం నందు "ఓం శ్రీ సాయి ఎన్‌క్లేవ్" యొక్క క్రింది అంతస్తు నందు 500 చ॥అ॥లతో గల ఫ్లాట్ నెం.2 యొక్క రిజర్వు ధర రూ.23,00,000/- గా నిర్ణయించి వేలము నందు అమ్మబడును.
98496 36969

ఫ్లాట్ అమ్మకం
సీతంపేటలో మొదటి అంతస్తు నందు 650 చ॥అ॥లతో గల ఫ్లాట్ నెం. ఎఫ్‌ఎఫ్-4 యొక్క రిజర్వు ధర రూ. 28,00,000/- గా నిర్ణయించి వేలము నందు అమ్మబడును.
98496 36969

3 BHK సీతమ్మధార TPT కోలనీ, సీతంపేట అక్కయ్యపాలెం, NAD కొత్తరోడ్ ఏరియాలలో క్రొత్త ఫ్లాట్స్ సేల్. ✆ 9948446705.

పెందుర్తి శారదాపీఠం దగ్గర 1080 Sft, W/F, 4th ఫ్లోర్, 2 BHK (8y. Old) & పెందుర్తి మెయిన్‌రోడ్, 5th ఫ్లోర్, 930 Sft, S/F, 2 BHK (6y. Old), సింగిల్ ఫ్లాట్ 32 లక్షలు అమ్మకం కలవు. ✆ 70755 53377

విశాఖపట్నం సీతమ్మపేట బజారు దగ్గర, మధురానగర్ పాల డెయిరీ వీధి అమృత ఎన్‌క్లేవ్ గ్రౌండ్‌ఫ్లోర్ 2 BHK Flat అమ్మకమునకు కలదు. 6281556902.

HOUSE FOR SALE

GAJUWAKA

Gajuwaka B.C.Road 2 BHK &3 BHK Best Rental Income Property 300 Sq.Yd. 4 Cr, S+G+2 House for Sale. ✆ 9392478947, 9100682263.

96 Sq.Yds. 3 Floors W/F Building Beside S.V.C. Likitha Theater, Main Road ki 100 Meters, Sriharipuram. Individual House for Sale. Cont: 9515295555.

రెండు అంతస్తుల ఇల్లునందు క్రింద అంతస్తులో 2BHK (1050 చ॥అ॥లలో) రెండు ఇల్లులు అమ్మకంనకు కలదు, E/F, కారు పార్కింగ్, బోరు సౌకర్యంతో, స్టీలుప్లాంట్ దగ్గర, దేశపాత్రునిపాలెం. ✆ 7989299453.

గాజువాకలో హైస్కూలుకి అనువైన స్థలం 300 గ॥ అఫిషియల్‌కాలనీలో 150 గ॥ ఇల్లు 70 లు॥ కూర్మన్నపాలెంలో 360 గ॥ ఇ॥ ఇల్లు. 9000815178.

KOTHAVALASA

పెందుర్తి దరి దేశపాత్రునిపాలెం వద్ద 124 గ॥ న్యూ ఇండివిడ్యువల్ G+1 హౌస్ అమ్మకం కలదు. లోన్ సౌకర్యం కలదు. ✆ 8790698889.

MVP COLONY

305 sq.yards Ind. House, North East Corner Building for sale @ MVP Colony, sector-12, MIG. Ph: 9550293441, 9490880954

189 Sq.yds, Semi Comercial School Buildng For Sale (1 lak Rent Per Month) @ Sector-7, MVP colony. ✆ 9666968544, 8978887569.

MVP- 170, 300, 450, Pendurthy NH5, Sheelanagar-Indp. Houses 3Floors New Buildings, 150, 220, Fully Furniture. ✆ 9290809121.

167 Sq.Yards G/F & F/F West Face, Car Parking. Price 2.90 Cr. Negotiable. MVP Colony. ✆ 9441792342, 7760028985.

MADDILAPALEM

Premium Quality 3Floors Building & Top Room With Furniture, 60 sq.yds. @ Bhanu Nagar Near by Krishna College Road. Rs.1.10Cr, Rentals 30000/- PM. Ph: 9618630772

MARRIPALEM

104 ఏరియా jn. కంచాలమ్మ & దుర్గాలమ్మ. గుడి ఎదురు షాప్స్ వెనుక 156చ.గ. 2 పోర్షన్స్ ఇండిపెండెంట్ హౌస్ మేడ మీద 3 ఫ్లోర్స్ వేసుకునే సౌలభ్యం. 8978280133

N A D

3BHK Independent House 372 Sq.Yds. for Sale or Long Lease at Susarla Colony, Nr. Baji Jn., NAD. 8790472432, 9989926928.

PENDURTHI

Pendurthi - Juthada G+1 & Dplx. Indp. House, N/F, E/N, N/W, W/F, W/S in 160, 100, 111, 85 Syd's Loans availble. ✆ 9440165171, 9398796679.

N/E కార్నర్ 92 Sq.Yds. 1800 Sft. 3BHK డూప్లెక్స్ ఇల్లు దేశపాత్రునిపాలెం BRTS రోడ్డు నుండి 200 మీ॥ 48 లు॥ రిజిస్ట్రీ. 8121359688.

పెందుర్తికి 4KM కొత్తవలస రైల్వేస్టేషన్‌కి 3.5KM దూరంలో 150 గ॥లో E/F, W/F లలో, G+1 బిల్డింగ్స్ అమ్మకం. ✆ 9701927088, 7981188649.

పెందుర్తి, జుత్తాడలో N/F సెల్లార్ + G+3 హౌస్ అమ్మకం. 140 చ.గ. + 60 గ|| గార్డెన్, 30 అడుగుల CC రోడ్ ✆ 9949347651, 8096589747.

SEETHAMMADHARA

359 Sq.yds. E/F 3 Floors Building for Sale at Seethammadhara, ASR Nagar, Genuine Buyers only. ✆ 9246676722, 9989441234.

SUJATHANAGAR

Indp. 2BHK 1200 Sft in 267 Sqy VUDA HIG Building 2 Road corner 1 KM to BRTS Road Chinamushidiwada, Ph: 9989198444.

YENDADA

Triplex Villa 5254 Sft. in 395 Yds. South West Corner @ Iconica, Opp. Panorama Hills, 100' Rd, Law College Lane. 9966526175.

LAND FOR SALE

ANAKAPALLI

అనకాపల్లి దగ్గర చోడవరం టు చీడికాడ రోడ్డు 11 ఎకరాలు అమ్మకం కలదు. తారురోడ్డు ఫేసింగ్. Contact: 9849801724.

ATCHYUTAPURAM

అచ్యుతాపురం టు గాజువాక మెయిన్ రోడ్ ఫేసింగ్ 20 సెంట్లు భూమి సుమారు 960 గజాలు అమ్మకానికి కలదు. ఫోన్ : 9393271777.

BHOGAPURAM

అమతాం రావివలస గ్రామంలో భోగాపురం ఎయిర్‌పోర్ట్ & సన్‌రే రిసార్ట్ దగ్గరలో 22 సెంట్లు E/F అమ్మకానికి కలదు. ✆ 9849664250, 9848113210.

భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు పరిసర ప్రాంతాలలో, ఎకరములలో భూములు, ఓపెన్ ఉడా ప్లాట్స్, విల్లాస్ కొరకు సంప్ర॥ 9666530999, 9494359689.

భోగాపురం ఎయిర్‌పోర్ట్ దగ్గరలో, గంట్యాం విలేజ్, శ్రీశాంతి రిసార్ట్స్ ఫేస్-3 దగ్గర్లో, 20 & 30 సెంట్లు ల్యాండ్ అమ్మకానికి కలదు. ✆ 8790012309, 9908664019

Continued on Page No's 9 & 10

LAND FOR SALE

NARSIPATNAM

40 Acres Land (Mango 18 Acrs + Cashew 20 Acrs+Sapota & Teak 2Acrs) @Tallapalem Makavarapalem, Close to NH26. Ph: 9393889486

GENERAL

1 Acre 6 Cents Land for Sale Road Facing Suitable for Farm House @ Lingalavalasa, Gajapathi Nagaram. ✆ 9177737777.

Akkivaram 2 Acres Land for Sale. Road Facing Pass Book and Clear Title, No Brokers, Direct Parties Only. ✆ 8073033857.

విజయనగరం జిల్లా జామి మండలం జి.సింగవరం గ్రామంలో 1.39 ఎకరాల సపోటా తోట, ఒక్క సెంటు: 3,00,000/- అమ్మకానికి కలదు. సంప్ర 9063890162, 8106234196.

భోగాపురం Toll Gate ప్రక్కన Land కొనబడును మరియు అమ్మబడును. వివరాలకు సంప్రదించండి. సెల్: 9441632123.

PLOT FOR SALE

ANANDAPURAM

VMRDA 200 Syd's, E/F, 240N/F, GTD Community, Spot Reg. Ready for Construction Loans Aval. Nr. NH, IT Sez. 9676872373, 8688926789.

Pendurthi Tarluvada at Nr. Google Centre Sontyam Nr. to Highway for VUDA 8500 & 11999/- Rs. Bheemili Rs. 22000/- 9100926640.

VMRDA Plots @ Google Data Center Anandapuram & Tagarapuvalasa Highway Facing, Bhogapuram 80% Bank Loan. 9494794937.

Google Data Centre, Bheemili, Kapuluppada VMRDA Layouts 167, 267, 400, 600, 1000 Sqyds. 9866883434.

Anandapuram to Gottipalli (Village)లో ఉడా లేఅవుట్ నందు 200చ॥గ॥ జంటి స్థలం అమ్మకానికి కలదు. Ct: 9390893787

ఆనందపురం మండలం పరిధిలో సువర్ణభూమిలో ఉడా అప్రూవ్డ్ ప్లాట్స్ కలవు. Rs.7999 నుండి 11999/- ల్యాండ్ సొంతం కలదు. 9848863183.

ఆనందపురం తర్లువాడ డేటాసెంటర్ దగ్గర బాకురుపాలెం VMRDA వెంచర్లో 3వేల రిజిస్టర్ లేఅవుట్ ప్లాట్స్ అమ్మబడును. స్పాట్ రిజిస్ట్రేషన్. 9490489771.

Google డేటాసెంటర్కు తర్లువాడ, భోగాపురం Airport & వైజాగ్ GVMC పరిధిలో VMRDA Open Plots ✆ 9502230091

తర్లువాడ గూగుల్ డేటా సెంటర్కి దగ్గరలో నార్త్ ఈస్ట్ ప్లాట్ అమ్మకానికి కలదు. 217 Sq.yds, రెండువైపుల 40ft రోడ్స్, VMRDA అప్రూవ్డ్. ✆ 9391793301

ఆనందపురం పూలబావపేట జంక్షన్ 5km దూ. తూర్పుకోర్నర్ S/F 2 సెంట్లు ఖాళీ అమ్మకం. సెంటు ధర: 6 లక్షలు 98666 23569, 99856 84795.

ANAKAPALLI

200 Sqyds Plot for Sale at Anakapalli, Addu Road, NH Facing VMRDA RERA. Contact: 6300043281, 9381023201.

అనకాపల్లి కొండకర్ల లేఔట్లో శ్రీసాయి గార్డెన్స్ లేఅవుట్లో ఇళ్ళ సమీపానికి ఇళ్ళ కట్టుటకు ప్లాట్లు. గజం 5000/- 9154529398, 9052889998.

ATCHYUTAPURAM

220 SY (36x55) North 40ft Rd DTCP Aprvd Ganesh Township Layout Somavaram 2km Before atchutapuram. ✆ 9502534907

Two adjacent West- Facing Plots 200 Sq. Yds. (each 36'x50') Location: Kranthi Paradise Phase-2, SEZ Rd, Achyutapuram. Serious Inquiries Only. Ph: 9440128283

BEACH ROAD

GVMC Ward 4 VUDA/ RERA approval Plots for Sale at Bheemili 1/2 KM Beach Suitable for Villas Quick Bank Loan. 8897956418

BHEEMILI

Excellent VUDA Apprd 434 Sq.yd S/W Corner Plot for Sale, Nr. Sadguru SivanandaAshram, Bank Colony, Bhimili. Ph: 9949566909

PLOTS FOR SALE
*3388 Sq.yds N/W corner (VUDA Approved Plot)
*444.44 Sq.yds (80x50) N/F (LRS Applied Plot)
@ INS KALINGA, BHEEMILI
Contact: 99891 56587 98488 77544, 91606 78799

Plot for Sale 675 SqYds East Facing Size 60x100 GVMC Limits Compound Wall, 40Ft Rd at Bheemili. 9856199999/ 9642771999

183 Sq.Yds. VUDA Approved Plot Sale. 30x55, E/F, 40 Ft. Road in Navaratna Harbour City, Bheemili. ✆ 8367233999, 7997170011.

BHOGAPURAM

Bhogapuram East Facing 299+150 = 449 Sq.yds, Fully or Partly Plots for Sale VMRDA approval. ✆ 7989319387.

Plot for sale 1179.39 sq.yds. with guest house near Bogapuram International Airport. Call/WhatsApp: 9550444850

CMR Gold Fields @Savaravelli - Jn. towards Sun-Ray Resort Road Premium Plots for Re-Sale E/F, N/F 267, 533 Sqyds ✆ 8309646918

3436 Sqyds (72Cents) at Bhogapuram @ 2999/- * 240 Sqyds at Anandapuram 500 Sqyds at Revadi Nr. Oakridge School. 9246643439.

Bhogapuram Akkivaram Jn., 535 Sq.yds three Roads Corner Plot E/S/W 3 KMS away from Highway VUDA approved. Ph: 7032871499.

150 Sq.Yds. VMRDA approved East Facing Plot. Size: 30x45 Nearby Bhogapuram Airport for Sale. Ph: 8522962599.

COMMERCIAL PLOT FOR SALE BHOGAPURAM
NATIONAL HIGHWAY FACING
Commercial property for sale 1245 Sq.yds, East : National highway, North: 60ft Road,
✆9246669578

భోగాపురం ఎయిర్పోర్ట్ ఫ్లైఓవర్ దగ్గర 200 చ॥గ॥ E/F స్థలం & 300 చ॥గ॥ S/W ఫేసింగ్ స్థలం అమ్మకానికి కలదు. ఓన్లీ డైరెక్ట్ పార్టీస్. 7660923334

భోగాపురం హైవేకి 300 మీ.కి దగ్గరగా & ఎయిర్పోర్ట్కి చేరువలో 200చ.గ. విజయనగరం కప్పలంలో 267చ.గ. ప్లాట్ సేల్కి కలదు. ✆9948888530.

భోగాపురం NH16 కి 1 KM & ఎయిర్పోర్ట్కి 6 KM దగ్గరలో 60' తార్ రోడ్కి ఆనుకొని 30 సెంట్లు S/F స్థలం అమ్మకానికి కలదు. 9492746527.

భోగాపురం పోలిపల్లి హైవేకి దగ్గర 477 చ॥గ॥ VMRDA అప్రూవల్ సౌత్ ఫేసింగ్ ప్లాట్ అమ్మకమునకు. ✆ 6309977779, 8309023280.

భోగాపురం మెయిన్రోడ్డు దగ్గరలో ఇల్లు కట్టుకోవడానికి అనుకూలంగా ఉన్న జంటి స్థలం అమ్మకానికి కలదు. గజం 7999/- మాత్రమే. ✆ 8019863939.

భోగాపురం ఎయిర్పోర్ట్ దగ్గరలో హైవేఫేసింగ్లో ఉన్న 1 ఎకరం స్థలం అమ్మకానికి కలదు & మంచి రిసార్ట్లో ఉన్న హోటల్ లీజుకు కలదు. ✆ 9440255187

భోగాపురం (ముంజేరు) నీలాద్రి టౌన్షిప్, ఫేజ్ -5 లో ప్లాట్ నంబర్ 52 -13 ఉడా అప్రూవ్డ్ ప్లాట్ సేల్. ఫోన్: 9701347962, 6281018335.

భూమాతా తాళ్లూరి టౌన్షిప్ ఫేజ్ 3లో పోలిపల్లి భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ దగ్గరలో ప్లాట్లు అమ్మకానికి కలవు. Ct. VV Kumar 9032002299

GAJUWAKA

296 Sq. Yards North Facing, Srinagar, Ginger Hotel Backside. Gajuwaka, Visakhapatnam. Cont.: 9346717891, 9949839498.

గాజువాక CMR సెంట్రల్ పక్క శ్రీనగర్ 229 చ॥గ॥ N/W జంటి స్థలం అమ్మకం కలదు. Contact: 8790698889.

KOTHAVALASA

800 Sq.y Vuda Approved South, North Face Double Road Bit 5000/- per Sq.y Kothavalasa, Boddam Jn., Contact: 9938393898.

Kothavalasa Rly. Station to our Farm Land 5KM only Govt. Value 6000/- our Spl. Offer 5500/- Guest Houses, Pool. 8886621110.

కొత్తవలసలో 1200 గ॥ ప్లాట్ (90x120) ఇంటి కొరకు శక్తిగల వారికి అమ్మబడును. 8885611779.

కొత్తవలస విజయనగరం మెయిన్రోడ్ అనుకుని సంత దగ్గర ఉడా ప్లాట్ ఈస్ట్ ఫేసింగ్ అమ్మకం. డైరెక్ట్ రిజిస్ట్రేషన్ గ॥ 5800/- మాత్రమే. 9000953954.

NAD కి 22KM కొత్తవలస జంక్షన్కి 4KM & రాయపూర్ హైవేకి 1KM లో B.T. రోడ్డు ఆనుకుని VMRDA లేఅవుట్లో గజం 10,999/- కి. 9885186146, 7093317983.

కొత్తవలస జంక్షన్ 1.5 KM లో & రాయపూర్ హైవేకి 500 మీ॥లో VMRDA అప్రూవల్తో వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకునేలా ఇళ్ళ స్థలాలు. ✆ 9652635807.

Rs.7999/-చ॥గ॥ కొత్తవలస Sub రిజిస్ట్రార్ ఆఫీసుకి దగ్గరలో 167చ॥గ॥ నార్త్ ఫేసింగ్ VUDA ప్లాట్ అర్జెంటు సేల్. ఫోన్: 7780354216

KOMMADI

Kommadi 311 Yard VUDA Approved Site for Sale. Contact: 8179369758.

Marikavalasa Site for Sale. East Highway Facing NH-5, 550 Sq.yds 52x95. Direct Parties only. Contact: 8073033857.

KURMANNAPALEM

Kurmannapalem size (30/60) 200 Sqyd VUDA Plot 5th Phase North Face. Contact: 8332093134.

Kurmannapalem 194 Sq.yds. North Facing Site, Back side of Sairam Parlour Very Near to NH. Cont: 9849490707, 9398770578.

210 చ॥గ॥ S/W/F కూర్మన్నపాలెం Bharathi ITI Roadలో సైట్ అమ్మకంనకు కలదు. Contact: 7093166570.

Plot for sale in అగనంపూడి , దానబోయినపాలెం, Near stardom school, Rnumber plot 100 చ.గ Contact number ✆: 9885811158, 9493026468.

KAPULUPPADA

167, 200, 267 Sq.Yds. Plots for Sale at Kapuluppada Near Beach & Near TCS. 75% Bank Loan available. 9494794937.

LANKELAPALEM

176 Sq.Yds. N/F in Residential area, Very Near to Lankelapalem Junction and NH-Way. Contact: 9441367511.

MADHURAWADA

400 Sq.yd S/F Semi-Commercial VUDA Plot, Kalanagar, Madhurawada Near to NH(0.5 KM), 48000/- Sq.yd. Direct Buyers Only. 7989887899

VUDA Approved North Facing 267 Sqyds at Madhurawada, Ayodyanagar. ✆ 9985003759, 7989123906.

167 Sq.yards, 30X50, North, VUDA aproved, near SBI backside, PM palem, for sale. I am owner Ph: 9347493409.

Ozone Valley North & East Corner Premium Plots 647 Sq.Yds & 335 Sq.Yds. ✆ 9279279999

PM Palem Surrounding Vuda Plots 120, 155, 233, 281, 300, 311 Sq.y & 3BHK Flats Highway Facing ✆ 8520854484 (Direct Parties).

VUDA Approved 1111 Sq.yds at HSD Layout Behind Old Toyota Showroom Madhurawada For sale. 3 Sides 40 feet Roads South Metro Shop. 9849893932.

P.M.Palem VUDA Approved 200, 267, 400 Yds. (Mithilapuri VUDA Colony 200, 217 Yds) Site for Sale. Con: 7993756689.

Madhurawada VUDA Approved S/W Corner 850 Sq.yds SKML Layout 60x120, Nr. IT Jn., to 1 KM. Direct Parties Only. ✆ 8073033857.

Midhilapuri Colony 83 Sq.Y. (30x25) - 45 Lakhs + 67 Sq.Y. (20x30) - 35 Lakhs Parking or Shop VUDA Site Free. ✆ 8978941242.

PLOTS FOR SALE
వైజాగ్, మధురవాడలోని
లచ్చిరాజు లేఅవుట్ నందు
West Facing కలిగిన 266.66 Sq. Yards,
ఖాళీ స్థలం అమ్మబడును.
No Mediators/ Agents
Contact Owner Directly for the Best Price.
99499 92911

PLOT FOR SALE
311 Sq. YARDS (35x80)
South Facing, 33 Ft. Road, VUDA Approved,
Near: Haritha Apartments, Ayodhyanagar
@ 43,000/- Per Sq. YARD
Cont: 99661 95222 91103 42275

MURALINAGAR

333 S/Yds (60x50) VUDA Approved Plot Sale. LP No. 9372/08/L4 West: 40Ft. North: 20Ft Road Madhavadhara VUDA Colony. 9666111543.

N A D

160sq.yrd(35x41) N/F 30ft Rd. 2nd plot Laneno: 10, Vimanagar for sale. Direct parties only. Ph: 9446139989

Vuda అప్రూవ్డ్ 289 గజాల W/F ప్లాట్ అన్నింటికీ అందుబాటులో మంచి ఏరియా. గోపాలపట్నం నందు అమ్మకంనకు కలదు. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే. Cont : 9032527798.

PENDURTHI

Pendurty Opp. Nataraj Theatre North Facing 167 Sq.yds Plot No: 35, Sai Divya-I, Janachaitanya- Ready to Built ✆ 8499976229

పెదగాడి జనచైతన్య సాయిసాగర్ VUDA లేఔట్లో 2 ప్రక్క ప్రక్క బిట్స్ (240 + 240 Sq.Yards 36x60) S/F అమ్మకం Wattsapp. 8500492109.

వేపగుంటకి 5KM, పెందుర్తికి 3KM పినగాడి పంచాయతీలో నార్త్, ఈస్ట్, సౌత్ ఫేసింగ్ బిట్లు 40ft,100ft రోడ్స్. 9704441006, 7661061837.

పెందుర్తి సాయివిజయ లేఅవుట్ 2 వుడాబిట్లు 278, 279 గ. 80 Ft రోడ్ సాయిపురం వుడా ప్లాట్ నెం.210 S/F, N/F డైరెక్ట్ రిజిస్ట్రేషన్ 9703124666

పెందుర్తి to కొత్తవలస రోడ్డు దేశపాత్రునిపాలెం సాయిభారతి వుడా లేఅవుట్లో 2 బిట్లు 60Ft. BT రోడ్ ఆనుకొని N/F 500 గ, 500 గ. పెందుర్తి సాయిదివ్య వుడా లేఅవుట్ N/F బిట్ 158 గ॥ డైరెక్ట్ ఓనర్స్ మాత్రమే. 6281847972

PAYAKARAOPETA

విశాఖ నక్కపల్లిహైవే ధర్మవరం పెనుగొళ్లులో హైవేనుండి 500 మీ॥ విలేజ్రోడ్డుని అనుకుని 2.80 ఎ॥ 30' రోడ్డు, 12 సెంట్లు బిట్లు అమ్మకం. 9347621599.

RUSHIKONDA

Rushikonda Tarakarama Layout 167, 180, 600 Yard (IT SEZ Jn., 550, 622 Yard) Rushikonda 770 Yard Radisson Blue Resort Opp VUDA Site for Sale. Con: 8328461652.

SABBAVARAM

సబ్బవరం జం. మెయిన్ రోడ్కి 500మీ. దూరంలో ఇళ్ల స్థలాలు & కొత్తవలస దగ్గర ఫామ్ల్యాండ్స్లో EMI పద్ధతిలో ప్లాట్స్ కలవు. 8125341776, 9966441776.

SUJATHANAGAR

442 Sq.y Survey No. 59/7 Lakshmipuram 5 Feet Approch Road (30 Feet) from main Road 30% Less then Market Price. 9019639063.

400 Sqyds VUDA Approved Plot for sale in Sureddy Layout Phase-II, Beside Sujathanagar, VSP. Cont: 9849114699.

SHEELANAGAR

112 SqYds Site for Sale. Rs. 21000/- & 2BHK Independent House 49 Lakhs Only at Dockyard Colony, Nr. Sheelanagar. 9966722022

TAGARAPUVALASA

Thagarapuvalasa Y Jn & Near Raghu college, NH facing plots @ Dakammarri VUDA approved, Ready to construct. ✆ 9992273747

Tagarapuvalasa / Pydibimavaram VUDA/ DTCP/ Panchayati Plots & Anandapuram 32 Cents Land for Sale. Ph: 8074891666

COMMERCIAL PLOTS FOR SALE
366 Sq. yds
TAGARAPULVALSA "Y"JN
Towards Airport Road
150, 183 sq.yds Direct Highway facing plots, VIZIANAGARAM Road, Near Fresh Choice
✆9866844433

YELAMANCHILI

Farming opportunity. buy 20 cents land,near mittal steel plant Nakkapalli & earn profits every year 9866399515

YENDADA

Sagar Nagar 200 Sq.Yds East Facing Per Square Yard 1,00,000/-. Cell: 8008116237

267 Sq.Yd. VUDA Plot Yendada East Facing 33 Ft. Road Dasapalla Layout Nr. MVV Apartment Sale. Ct: 9849841915, 9347317700.

VZM ROAD

Dakamarri 248 Sqyds VUDA Approved Plot behind Raghu Engg. College 300 Mts Close to VSP Highway. 8978919212, 9948292227.

Near Jonnada Toll Plaza Dakamarri RK Temple Tree Meadows 267 & 393 Sq.Yds. Plots for Sale. ✆ 6302067545/ 9966263396.

VUDA/ DTCP Approval Plots near JNTU, Vizianagaram & Raipur Highway facing Plot for Sale. Contact Ph: 9849389894.

విజయనగరం జిల్లా మం॥ RTC కాంప్లెక్స్ / రైల్వే స్టేషన్ / R&B గెస్ట్ హౌస్కి 2.5KMలో దుప్పాడ విలేజ్ని ఆనుకొని పంచాయతీ & ఉడా ప్లాట్స్ కలవు. చెల్లూరు to గొట్లాం హైవేకు ఆనుకొని VMRDA VUDA ప్లాట్లు కలవు. ✆ 7993194136.

TUNI

తుని డీమార్ట్ ఎదురు 75సెంట్లు, డీమార్ట్ ప్రక్కన మున్సిపల్ లేఔట్ స్థలములు 4, డిగ్రీకాలేజ్ ఎదురు 1.16సెంట్లు అమ్మకం 98485 82586, 92474 69099

GENERAL

311 Sq.Yds (40'x70') East Facing Plot for Sale at Boyapalem VUDA approved Project. Contact: 9866073053, 9951529004.

SITE FOR SALE
543 Sq yds Subhalaxmi Nagar Railway New Colony
9394072199

GATED COMMUNITY PLOTS/ VMRDA
ADIVIVARAM PENDURTHI ANANDAPURAM
7207573300

VMRDA LP 38/2022 Duvvada Gollalapalem 133, 167, 200 S.Yds. Plots urgent sale. Govt. Bank Loan available. Owner 7729059999.

400Sq.Yds(200+200) (E/N/S 33ft Roads) 100 Mts to VZM Outer Highway S.Appala Naidu Layout near Ramavaram Flyover ✆: 9912975555.

1068 (267x4) Sqyds VUDA Approved Plots N/F, S/F at Sujathanagar. @ 36999/- at Chinthalapalem @ 15999/-. 6303964379, 9246643439.

133 Sq.Yards N/S Facing. Gated Community at Sujathanagar. Bank Loan also available. Contact: 9381797795.

VZM Local Skanda Township near JNTU Jn., VMRDA Approved Plots for Sale. Ready for House Construction 90% bank loan facilities on market value. ✆ 8247755114.

ఎండాడ, కొమ్మాది, మధురవాడ, బోయపాలెం, ఆనందపురం ఏరియాలలో కమర్షియల్ & నివాస ప్లాట్స్ కలవు. వుడా LP & ప్రైవేటు ప్లాట్స్. ✆ 9948446705.

హైదరాబాద్: పటాన్చెరు, ఇంద్రేశం, వికాస్ సొసైటీ, రామేశ్వరబండ, ఐనోలు, ఈదులనాగులపల్లి, గౌతమినగర్, కొల్లూరులో ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 8555863999.

HOUSE PLOTS FOR SALE
Sq. Yard. Rs. 7500/-
10 KM to BHOGAPURAM AIRPORT, 2 KM to JONNADA RING ROAD, GVMC LIMITS, BHEEMILI REGISTRATION. VIZAG DISTRICT.
DIRECT OWNER 8009777977

SITE FOR SALE
విశాఖపట్నం జిల్లా, తగరపువలస, అవంతి కాలేజ్ నుండి Divisకి వెళ్లే రోడ్డు మూలకుద్దు గ్రామం గోస్తని River View 3600, 1600 Sq. Yd. Near Bhogapuram, International Airport. Site for Sale.
✆7386373388

HOUSE PLOTS FOR SALE
Sq. Yard. Rs. 7500/-
10 KM to BHOGAPURAM AIRPORT, 2 KM to JONNADA RING ROAD, GVMC LIMITS, BHEEMILI REGISTRATION. VIZAG DISTRICT.
✆ 9151318111 8919189884

Nr. తగరపువలస, పోలిపల్లి హైవే ఫేస్, ఆనందపురం, భోగాపురం హైవే ఫేస్, పూసపాటిరేగ హైవే ఫేస్, రణస్థలం హైవే ఫేస్ చ॥గ॥ 13000/- నుండి 21,000/- & చ॥గ॥ 6500/-నుండి 12,500/- వరకు VMRDA ప్లాట్లు కలవు. గేటెడ్ కమ్యూనిటీ అన్ని డవలప్మెంట్స్ పూర్తి చేసి 90% బ్యాంకు లోనుతో స్పాట్ రిజిస్ట్రేషన్ L.P.నెంబర్తో
9247457590 9617796999

గచ్చిబౌలి, కొండాపూర్, నల్లగండ్ల, తెల్లాపూర్ & మోకిలా, తుక్కుగూడ పరిసర ప్రాంతాలలో ఫ్లాట్స్ అమ్మదలచిన, కొనదలచిన సంప్రదించండి. 9963077477.

విశాఖలో భోగాపురం ఎయిర్పోర్ట్కు& ఆనందపురం Google చుట్టుప్రక్కల ఇళ్ళ స్థలాలు బ్యాంక్లోన్తో కలవు. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600, 9246678028.

Farm Plots 6 లక్షలు, VMRDA Plots 20 లక్షలు, Villas 1.4 Cr నుండి కొత్తవలస, భోగాపురంలో కలవు. సెల్: 97015 98389.

81 చ॥గజాలు ఉడా అప్రూవ్, ఇంటి స్థలము 11 లక్షలు అమ్మకంనకు కలదు. సింహాచలంకి 6KM దూరంలో దబ్బంద గ్రామం Cont: 8759199999.

క్రిస్మస్ ఆఫర్గా పినగాడి గుల్లేపల్లి దగ్గర 80 చ॥గ॥ ఇంటిస్థలం 5 లక్షల 60 వేలకే స్పాట్ చేయించుకున్నవారికి Reg ఫ్రీ. ✆ 8179735533.

167 Sqyds VMRDA లేఔట్ Google డేటా సెంటర్ @ తర్లువాడ 200 Mtrs హైవే ప్లాట్లు అమ్మకమునకు కలవు. ✆ 9949375838.

శ్రీ శ్రీనివాస రిసార్ట్స్ పక్కన ప్రీమియం ప్లాట్లు
మరుపల్లి, గజపతినగరం, విజయనగరం ధర:
₹ 4,000 ప్రతి గజం సౌకర్యాలు:
- 30 ఫీట్ రోడ్లు
- 2 స్విమ్మింగ్ పూల్స్
- రెయిన్ డ్యాన్స్ & గేమ్ జోన్
- వాకింగ్ ట్రాక్
- కామన్ కిచెన్
- డైరెక్ట్ రిజిస్ట్రేషన్
- EMI / ఇన్స్టాల్మెంట్లు

రిటైర్మెంట్ హోం, వీకెండ్ హోం, ప్లాట్లు పరిమిత సంఖ్యలో మాత్రమే!
✆ సంప్రదించండి : 8179213275

PLOT FOR SALE
భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ దగ్గర్లో మరియు తర్లువాడ గూగుల్ డేటా సెంటర్ దగ్గర ప్లాట్లు అమ్మకంనకు కలవు.
Cell: 98668 20859

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

Commercial Space 1200 & 2350 Sft. 3rd F/L for Sale. Style Union beside DMart Muralinagar, VSP. ✆ 9014171258, 9246622197.

2000 Sft. Ground Floor Commercial Space for Sale. Rental Income 90000 P/Mat Ramatalkies Road, Behind Nexashowroom. Ph.: 9440319804.

Anakapalli to Atchutapuram Rd. Main Rd. Facing 32,16,12 Cents availb. Nr. Davinci International School, T.M.R. Peta. 9866666595

Bheemili Seaview (N) 1700 SFt. with Luxury Interiors & Running Business Monthly 1-2, 1-4L Profit @ 1.2 Cr. ✆ 7093354756.

పెందుర్తి పులగవానిపాలెం రోడ్ చల్లపల్లి రెసిడెన్సీలో గ్రౌండ్ఫ్లోర్ సౌత్ ఫేసింగ్ 2934 Sft కమర్షియల్ స్పేస్ అమ్మకానికి (కోటి 60 లక్షలు) 7075553377

LEASE

GENERAL

3 Floors Building 5100 Sft. For Lease Fully Furnished Ideal for Running PG, Clinics Commercial Use Ready to Occupy Dwarakanagar near Nehru Bazar, Vizag. ✆ 9246614488, 9490811238.

LEASE
LEASE IN VIZAG CITY
1) Dwaraka Nagar 60,000Sft New Building
2) 1,50,000 Sft. Health City
3) Yendada 1,10,000 Sft. Building
4) 10,000 Sft. Building Dasapalla Hills
5) 35,000Sft. Sheelanagar
6) 5.5 Acre Land Bheemili
7) 2.5 Acres Land Gidijala
8) Wanted Anandapuram Jn.; Land 1 Acre N.H. Facing
9) Wanted Property's Out Rate, Development, Commercial Rent Lease.
9395111133

FOR LEASE
Commercial Building Approximately 10000sft 5 Flrs North & East Rds East Facing near Srikanya Theatre, Dondaparti, VSP Suitable for Colleges/ Schools/ MNCs/ Banks/ Offices etc. Ready for long lease.
9885103442

LEASE/ RENT

GENERAL

PM Palem 1750 Sft 2nd Flr Lift Avl N/F 80' Rd 35K Suitable 4 Office/ Clinic/ CldKichn/ Coaching/ Training Inst. ✆9441901707

2.5 Acres Land for Lease /Rent at Pulaparathi Highway Anakapalli Dist. Contact Sundari - 9866865498.

FOR LONG LEASE / RENT
1700 Sft.
FOR LONG LEASE / RENT for MEDICAL / DENTAL / OFFICE PURPOSE at 2ND FLOOR, SUBHAM PREMA HOSPITAL, RAMA TALKIES JUNCTION VISAKHAPATNAM-3.
✆ 9949896901 9441037776

WANTED

GENERAL

Wanted Lands Purchase/ Development Visakhapatnam, Vizianagaram, Anakapalli Dists. Genuine Parties only ✆ 9885579475.

LEASE/ SALE

GENERAL

Restaurant For Sale/Lease Prime Location Siripuram Vizag Fully Equipped with Kitchen, AC, Furniture, Interiors & more. Ideal for immediate start of Operations. Ph: 8074464392

CONSULTANCY

GENERAL

Kalinga Properties we deal in clear titled lands in bulk for individual Investors, Companies, Societies, Sports, Trusts, mini Organization's Extra C: 8009777977.

LAND REQUIRED

GENERAL

Only Owners Required 1000 Sq.Yds - 2 Acres commercial, 1-4 Acres Appts10-30 Acres Villas & Plotting Development only Around Visakhapatnam Ph: 9391337899.

TO LET

BEACH ROAD

Semi - Furnished flat, 1200 sft, 100 meters distance from beach. Kirlampudi Layout Contact Number : 7330798990

GAJUWAKA

To-Let Commercial Building Sft. 7500 3Floors NH-16, Akkireddypalem, BHPV Post, Gajuwaka. ✆ 9848942554, 9849904098.

KURMANNAPALEM

To-Let 3BHK Flat No: 402, Fully Furnished, Bhavana Enclave, Sathavahananagar, Kurmannapalem. ✆ 9866070555, 9866070556.

MADHURAWADA

3BHK Flat 1800 Sft. E/F for Rent Sailakshmi Gardens, Madhurawada, Near MVV City. Cup Boards, Car Parking. ✆ 9490489655.

VILLA FOR RENT
Panorama Hills, Villa No. Orchids -85 Duplex, carpet 3350 Sft. Gated Community
70327 99506, 95738 08097

MVP COLONY

2600 Sft. E/F at KDPM High School Pedawaltair with Cupboards, Putty, Car Parking is for Rent. ✆ 6304252557, 8808938627.

3BHK North Facing 2nd Floor, Car Parking @ Yasavimansion, Sec-7, MVP Colony. Ph: 9866844428, 6281349165

TO-LET
3BHK, EAST FACING Posh G/F House (2BR suites with 2 Baths & 1BR) with Bath, Plinth area 2300sqft, at 6-20-7/1, KDPM High School Road, (Opp: Kirlampudi Enclave Aprt), East Point Colony, Car Parking
✆9849816492

MADDILAPALEM

Ind 2nd/Flr House with 3BedRooms/ 2Halls/ Kitchen / 3Baths for Residence/ Office @Pitapuram Colony, Nr.Kalabharathi. 8008131855

3BHK 3 bath 1850 Sft 2 Car Parking E/F Perfect Vastu for Rent. Near Kalabharathi, Maddilapalem. 35K ✆ 9110755406.

RAMNAGAR

2 BHK- 4th Floor- A.C. & Furnished Cup Boards @ Jyothi Apts.- Bombay Restaurant above, Ramnagar, Vizag. ✆ 9440102899

SEETHAMMADHARA

960 Sft 2BHK 1st Floor West Face Pujaroom @ Rams Apartment North Ext., Seethammadhara. ✆ 8309246838, 9441919865.

SUJATHANAGAR

వేపగుంట కృష్ణరాయపురం BRTS Rd.50Ft దూరంలో 2BHK N/F,G/F ఇల్లు అద్దెకుకలదు. వేదపండితులకు ప్రత్యేకం. 8500682549, 9390496464

GENERAL

2 BHK 1075 Sft with Car Parking 20k Rental Maddilapalem Kala Bharathi road back side of Sankar foundation. Ph: 8686078686.

Spacious 1BHK Portion with Balconies 1st Flr at Lawsonsbay. Only for IT or Employees Not for Business. ✆ 9490221850.

2BHK Ground Floor in H.B. Colony for Rent for Vegetarians only. Cont.: Ph.: 9818158258.

3 BR Flat, GF 2150 Sft, Pandurangapuram, Beach, 24 Hr water, generator. Phone: 9493601915

Ramnagar Near Care Hospital 1900 Sft 3B/R Furnished with Fall Ceiling 1st&2nd Flr @ 36000/- 9246212671/ 9866735212.

COMMERCIAL

CHODAVARAM

చోడవరం మెయిన్ రోడ్డులో ICICI Bank పైన కమర్షియల్ స్పేస్ ఫైనాన్స్ కంపెనీకి అద్దెకు కలదు. Contact : 8019512349.

DWARAKANAGAR

2800Sft Commercial Space 2nd Flr Pavan Towers Road Facing Opp: Budhil Park Hotel Dwarakanagar. ✆ 9440305360.

2427 Sft Commercial Space for Rent for Banks, Insurance, Corporate Offices, HDFC Bank upstairs, Dwarakanagar. ✆ 9346963599

MADHURAWADA

3200 sft commercial space for rent in Ground & 1st floor in prime locality near NH16 Highway of PM Palem 80 feet road with lift and parking. Preferred for Office or Corporates Call or msg: 9059209162.

TO-LET COMMERCIAL BUILDING
6500Sft, 3 Floors Banks, Clinics and Schools any purpose. Ready to Occupy. 3 Road Corner P.M. Palem Last Bus Stop Sai Priya Double Road
7569615383 9848147534

MVP COLONY

1200 Sft. 3BHK (1st Flr) for Offices, Clinics, Etc for Rent at Sector:2, MVP Colony, Prime Area, near by NH16. ✆ 9966117014.

8000 Sft. New 4 Floors Building for Rent @ MVP Colony Sector-11, Vizag. For Guest Houses, Hostels, Home Stay. Ph. 9642233344.

MURALINAGAR

Commercial Space (15x10) Mourya Chambers shop No:4 next to passport office, Muralinagar, VSP. C: 9441519845, 8919308070.

RLY. NEW COLONY

Commercial Space for Rent/Sale 2000Sft. N/F 1st Flr. S.S.Towers Srikanya Rd, Sharing/ IT, Offices Ph: 9177747003, 9490184140.

SEETHAMMADHARA

To-Let Commercial Space 1st Floor 2500 Sft Seethammadhara Near Gurudwara Opp: VBV High School Cont : 9866098939.

Fully Furnished Guest house / Commercial for Rent 3 Floors, Lift, Total 3300 Sft. HB Colony Last Bus stop. 9951211444.

Commercial Office Space 2200 SFt. Rent, Seethammadhara, B.S.Layout, Behind 4th Town P.S., Vizag. ✆ 9963324242, 9848199077.

GENERAL

2385 Sft open plan suitable for banks offices ware houses @akkayapalam two road corner call: 9966691700

16 bed rooms fully furnished for lease/rent at low price for companies/ banks/ guest houses/etc, at RK Beach road Visakhapatnam. ✆ 8978788899

Tolet 1900 sft for office, hostels opp. Sita residency Ramnagar visakhapatnam. Ph: 9652429356

900 Sft 2BHK 4th floor for Office /Residence Sirugudi Arcade Krishna Towers SVR Travel Building Srirampuram Nr:Rama Talkies, VSP ✆9440151239.

Continued on Page No 10

Lansum SQUARE — CITY and SEA VIEW
FLATS FOR SALE
LAND OWNERS SHARE OF FLATS FOR SALE
3 BHK 2165 SFT. EAST & WEST FACING
at ISUKATHOTA Jn, Opp. MVP Double Road
READY TO OCCUPY
9959385957 9966678866 9100027667

LUXURY FLATS FOR SALE @ MADHURAWADA
LAST FEW FLATS AVAILABLE
All 3BHK Luxury Flats
North, East, West Facing
1335 - 1950sft
Next to Car Shed Signal, Madhurawada
SRI RAJASRI CONSTRUCTIONS 9000772798

SRI SURYA CONSTRUCTIONS
GATED COMMUNITY
@ CHINNAMUSHIDIWADA, VISAKHAPATNAM
2 BHK -1135 Sft 3 BHK -1550, 1450 Sft FLATS
Ready to Move
SBI APPROVED PROJECT
3899/- PER SFT.
✆9652 33 4448 | 8358 88 5999

STARTS 49 LAKHS
STUDIO FLATS READY TO OCCUPY
1BHK, 2BHK & 3BHK 548, 938,1463 sft
MODERN & HIGH STANDARD All FACILITIES, AMENITIES
COMMERCIAL SPACE 680, 1023,1654 SFT
ASN CITY CENTRE
1ST LANE DWARAKANAGAR,VIZAG
93488 02456/ 81060 82982

MVV GREEN FIELD LIVE THE PRIME LIFE
95179 91799
SPECIAL OFFER : ₹5999 ₹4999/- PER SFT ONWARDS
OFFER VALID TILL 31ST DECEMBER
YENDADA
BEST PRICE IN YENDADA NO COMPARISONS | NO COMPETITION
EXCLUSIVE CLUBHOUSE WITH TOP CLASS AMENITIES
READY TO MOVE | NO GST | 5 ACRES | 4 BLOCKS 3 BHK | 550 UNITS
HURRY UP LIMITED FLATS AVAILABLE

3 BHK FLAT@MADHURAWADA FOR THE PRICE OF 2 BHK@YENDADA
MVV&GV SUNRISE
Nearest to all upcoming IT companies, Malls,Star Hotels & Metro stations
SPECIAL OFFER 4999/- ₹ 3999/- sft
READY TO OCCUPY NO GST
Limited period offer! hurry
HURRY! LAST FEW FLATS AVAILABLE
3 BHK FLATS 1595 to 2258 Sft. RTC Colony, MADHURAWADA
99486 61600
RERA Regd. No.P03280031929

MVV ORION
LUXURY 2&3 BHK FLATS 1100 sft -1765 sft. KOMMADI
₹ 4999/- sft
99486 61600 GRAB NOW

MVV GV THE GRAND
Just Pay 10% NO PRE EMI FOR 24MONTHS
Mega Luxurious Gated Community of Andhra Pradesh
RESORT STYLE LIFE STYLE
MADHURAWADA NEAR YSR CRICKET STADIUM
2 & 3 BHK 1390 - 2090 SFT | 75000 SFT CLUBHOUSE | 9.15 Acres | 5-Towers 25 Floors
BLOCK 1 ₹6999/- ₹6499/- | BLOCK 2, 3, 4, 5 ₹5999/- ₹5499/-
OFFER VALID TILL 31ST DECEMBER
99486 61600

గీతం వేదికగా 'లాసా' అంతర్జాతీయ సమావేశాలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీ వేదికగా డిసెంబరు 19, 20 తేదీల్లో లేబొరేటరీ ఎనిమల్ సైంటిస్ట్స్ అసోసియేషన్ (లాసా) 13వ అంతర్జాతీయ సమావేశాలు నిర్వహించనున్నట్లు లాసా జాతీయ అధ్యక్షుడు, సీఎస్ఐఆర్ శాస్త్రవేత్త డాక్టర్ విజయపాల్ సింగ్ వెల్లడించారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. లాసా ఉపాధ్యక్షుడు డాక్టర్ జె.మహేశ్ కుమార్, కార్యదర్శి డాక్టర్ ఆర్.కె.శక్తిదేవన్, సమావేశాల కమిటీ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎల్.శ్రీనివాస్, నిర్వాహక కార్యదర్శి డాక్టర్ జి.సుహాసిన్, కన్వీనర్లు డాక్టర్ నేమాని హరిశంకర్, డాక్టర్ నితిన్‌యాదవ్‌లతో కలిసి సమావేశాల బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. ఔషధ ప్రయోగాలకు ఉపయోగించే జంతువులను విమానాల ద్వారా రవాణా చేయడంలో కొత్త నిబంధనలు అవరోధంగా ఉన్నాయని డాక్టర్ విజయపాల్‌సింగ్ పేర్కొన్నారు. రహదారి రవాణాపై ఆధారపడుతున్న దృష్ట్యా ప్రయోగశాలలకు చేరేలోగా జంతువులు మరణిస్తున్నాయన్నారు. ప్రభుత్వం చొరవ చూపి గతంలో మాదిరిగా విమానాల ద్వారా రవాణాకు అనుమతులు ఇవ్వాలని కోరారు.

బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న లాసా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ విజయపాల్‌సింగ్ తదితరులు

భారత ప్రైవేటు మానసిక వైద్యుల సంఘం ఉపాధ్యక్షుడిగా రాజు

పెదవాల్తేరు, వన్‌టౌన్, న్యూస్‌టుడే: భారత ప్రైవేటు మానసిక వైద్యుల సంఘం ఉపాధ్యక్షుడిగా విశాఖకు చెందిన మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఎన్.ఎన్.రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజస్థాన్ రాష్ట్రం జోధ్‌పూర్‌లో ఈనెల 28న జరిగిన మానసిక వైద్యుల సర్వసభ్య సమావేశంలో ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా గుజరాత్‌కు చెందిన మృగేష్ వైష్ణవ్, కార్యదర్శిగా మహారాష్ట్రకు చెందిన అరుణ్ మార్వాల్ ఎన్నికయ్యారు. రెండేళ్ల పాటు ఈ కార్యవర్గం కొనసాగుతుందని డాక్టర్ రాజు తెలిపారు.

భార్యపై చాకుతో దాడి

సింధియా, న్యూస్‌టుడే : పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం మెయిన్‌రోడ్డుపై భార్యపై భర్త చాకుతో దాడికి పాల్పడ్డాడు. దీనికి సంబంధించి మల్కాపురం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్.దాడిబాబు, జ్యోతి(33) భార్యాభర్తలు. మల్కాపురంలో నివాసం ఉంటున్నారు. జ్యోతి మెయిన్‌రోడ్డులోని ఓ స్వీటు షాపులో పనిచేస్తున్నారు. అయితే శనివారం రాత్రి 8 గంటల సమయంలో షాపు వద్దకు వచ్చిన భర్త జ్యోతిపై చాకుతో దాడిచేశాడు. దీంతో ఆమె మెడ చాకు కోసుకుపోయి గాయమైంది. స్థానికులు వెంటనే సెయింట్ ఆన్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం తప్పిందని వైద్యులు చెప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులకు సమాచారం అందడంతో సి.ఐ. గొలగాని అప్పారావు, ఎస్సై శ్రీనివాసరావు ఘటనా ప్రదేశానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఆసుపత్రిలో జ్యోతి నుంచి సమాచారం సేకరించారు. భర్తను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఎందుకు దాడిచేశాడో వివరాలు తెలియాల్సి ఉంది. కేసుని సీఐ పర్యవేక్షణలో ఎస్సై దర్యాప్తు చేస్తున్నారు.

మనస్తాపంతో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

కె.నగరపాలెం(గ్రామీణ భీమిలి), న్యూస్‌టుడే : భీమిలి మండలానికి చెందిన ఇంటర్ విద్యార్థి (16)ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం... విశాఖ నగరంలోని ఆశీల్‌మెట్ట ప్రాంతంలోని ప్రైవేటు కళాశాలలో చదువుతున్న విద్యార్థి, శుక్రవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. ఇంతలో ఇంటికి చేరుకున్న తల్లిదండ్రులు కొన ఊపిరితో ఉన్న కుమారుడిని రుషికొండలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. చదువులో వెనుకబడి ఉండడంతో, మనస్తాపానికి గురై బలవన్మరణానికి పాల్పడి ఉండొచ్చని విద్యార్థి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తిరుమలరావు తెలిపారు.

కేజీహెచ్‌లో అగ్నిప్రమాదం

విద్యుదాఘాతంతో చెలరేగిన మంటలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : కేజీహెచ్ కార్డియాలజీ విభాగంలో శనివారం విద్యుదాఘాతంతో మంటలు చెలరేగాయి. ఆ వివరాలు.. ఉదయం 9.30 గంటల సమయంలో కార్డియాలజీ భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న ఎస్టేట్ ఆఫీసర్ వైద్య సేవ ట్రస్టు కార్యాలయంలో మంటలు చెలరేగి, దట్టమైన పొగ వ్యాపించింది. సిబ్బంది అప్రమత్తమై విద్యుత్తు సరఫరా నిలిపివేశారు. విభాగంలో ఉన్న 43 మంది రోగులను ఇతర వార్డులకు తరలించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటల్ని అదుపు చేశారు. ★ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఘటనాస్థలిని పరిశీలించారు. అనంతరం డాక్టర్ వాణి మాట్లాడుతూ.. ఘటన జరిగిన తర్వాత సిబ్బంది స్పందించి, 45 నిమిషాల్లోనే సాధారణ స్థితికి తీసుకొచ్చారన్నారు. రోగులంతా సురక్షితంగా ఉన్నారని, సుమారు రూ.లక్ష వరకు ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేశామన్నారు.

రోగులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న సిబ్బంది

ప్రమాదం జరిగిన విభాగంలో పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

బేరింగ్ సమస్యతో ఆగిన బ్లాస్ట్ ఫర్నేస్-3

ఉక్కునగరం (స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారంలోని బ్లాస్ట్ ఫర్నేస్-3లో సాంకేతిక సమస్య కారణంగా శనివారం ఉక్కు ఉత్పత్తి ఆపినట్టు సమాచారం. ఫర్నేస్ నడుస్తుండగా అకస్మాత్తుగా శబ్దం రావడంతో ఫర్నేస్‌ను ఆపి తనిఖీ చేయగా బేరింగ్ పాడైనట్టు గుర్తించారు. హుటాహుటిన బేరింగ్ మార్చే చర్యలు చేపట్టారు. శనివారం రాత్రికి తిరిగి పనిచేయించేలా మరమ్మతులు చేస్తున్నట్లు తెలిసింది. దీంతో సుమారు 12 గంటల పాటు ఉత్పత్తి నిలిచి పోయినట్టు తెలిసింది.

ఏయూలో ప్రకృతి ఆధారిత పంటల మేళా

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ప్రకృతి ఆధారిత పంటల మేళాను జయప్రదం చేయాలని కోరుతూ బీచ్‌రోడ్డు కాళీమాత ఆలయ ఆవరణలో శనివారం ఉదయం భారతీయ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సంఘం జాతీయ కార్యదర్శి కుమారస్వామి మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో డిసెంబరు 4 నుంచి 7వ తేదీ వరకు ఈ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. సేంద్రియ పంటల ప్రదర్శన ఏర్పాటు చేసి వాటి ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ నాగలక్ష్మి, ఆర్.ఎస్.ఎస్. సంయుక్త కార్యదర్శి జనార్దన్, జిల్లా అధ్యక్షులు పేరి రామకృష్ణ, గోఆధారిత వ్యవసాయదారుల సంఘం అధ్యక్షుడు దాట్ల సుబ్రహ్మణ్యం వర్మ, వ్యవసాయ శాస్త్రవేత్త అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న రైతులు, కిసాన్ మోర్చా ప్రతినిధులు

నవదిన ప్రార్థనలు ప్రారంభం

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : పాతపోస్టాఫీసు సమీప విశ్వపురి మేరీమాత పుణ్యక్షేత్రం ఉత్సవాల్లో భాగంగా శనివారం నవదిన ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. ప్రధాన చర్చి ఆవరణలో ఉత్సవ పతాకాన్ని విశాఖ ప్రావిన్స్ ప్రొవిన్షియల్ సుపీరియర్ ఫాదర్ బదిరి సురేష్‌బాబు ఆవిష్కరించారు. అనంతరం లూర్దుమాత గుహ వద్ద దివ్య బలిపూజను పునీత పేతురు ప్రధాన దేవాలయం విచారణ గురువులు నిర్వహించారు. కార్యక్రమంలో పుణ్యక్షేత్రం డైరెక్టర్ ఫాదర్ కొండాల జోసెఫ్, ఫాదర్ తోమాస్ పుల్లాట్, ఫాదర్ జొన్నాడ జాన్‌ప్రకాశ్, ఫాదర్ ప్రేమ్‌కుమార్, పలువురు క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

పతాకావిష్కరణలో ఫాదర్ సురేష్‌బాబు, తదితరులు

హాజరైన క్రైస్తవ విశ్వాసులు

ఉత్తమ ప్రతిభకు గుర్తింపు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విధుల్లో ఉత్తమ ప్రతిభ చూపిన పోలీసులను నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చీ అభినందించారు. శనివారం కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మొత్తం 209 మందికి ధ్రువీకరణ పత్రాలు అందించారు. నగరంలో గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడంతో పాటు, చోరీకి గురైన విలువైన సొత్తును స్వాధీనం చేసుకోవడం, ఇతర కేసుల్లో నిందితుల్ని అరెస్టు చేయడంలో చురుగ్గా వ్యవహరించిన వారికి రివార్డులు అందించామని సీపీ తెలిపారు.

ధ్రువీకరణ పత్రం అందిస్తున్న సీపీ శంఖబ్రతబాగ్చీ

సమావేశంలో కలెక్టర్ హరేంధిరప్రసాద్, వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్‌భరత్

పర్యాటక అభివృద్ధికి ప్రాధాన్యం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని, అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని కలెక్టర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన జిల్లా పర్యాటక శాఖ అధికారులు, ఇతర ప్రతినిధులతో సమావేశమయ్యారు. పర్యాటకశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న నూతన ప్రాజెక్టులతో పాటు పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్‌భరత్, ఇతర అధికారులు, హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పవన్‌కార్తీక్, టూర్, ట్రావెల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయ్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నెట్‌బాల్ పోటీల్లో సత్తా చాటిన విశాఖ జట్లు

పాలకోడేరు, న్యూస్‌టుడే: పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరు మండలం శృంగవృక్షం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన రాష్ట్రస్థాయి నెట్‌బాల్ అండర్-14 బాలుర, బాలికల పోటీలు శనివారంతో ముగిశాయి. బాలుర, బాలికల విజేతగా విశాఖ జట్లు నిలిచాయి. విజేతలకు పతకాలు, జ్ఞాపికలను ఉపసభాపతి రఘురామకృష్ణరాజు అందజేశారు.

ఉప సభాపతి రఘురామకృష్ణరాజుతో విశాఖ బాలురు, బాలికల జట్ల క్రీడాకారులు

ఉక్కులో ప్రవేశాలు కఠినతరం

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారంలోకి ప్రవేశాలను కఠినతరం చేస్తూ ఉక్కు యాజమాన్యం శనివారం ఉత్తర్వులు జారీచేసింది. శాశ్వత ఉద్యోగి తప్పకుండా తన ఒరిజినల్ గుర్తింపుకార్డు గేటు వద్ద ప్రదర్శించాలని ఉత్తర్వుల్లో ఉంది. ఒప్పంద కార్మికులు గేటుగుండా ప్రవేశించేటప్పుడు తప్పకుండా ఫొటో గుర్తింపు కార్డును కలిగి ఉండాలని.. ఉద్యోగులు, కార్మికులను తనిఖీ అధికారులు ఎపుడు ఎక్కడ అడిగినా చూపించాల్సి ఉంటుందని అందులో పేర్కొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : ఆశీలుమెట్ట శ్రీ సంపత్ వినాయగర్ ఆలయ హుండీ ఆదాయాన్ని శనివారం లెక్కించారు. 29 రోజులకు రూ.17,96,401 నగదు, 1.62 గ్రాముల వెండి, విదేశీ కరెన్సీ వచ్చిందని ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి డీవీవీ.ప్రసాదరావు, ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యుడు టీఆర్.చోళన్ తెలిపారు. శ్రీ విజయ వెంకటేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి పి.సత్యనారాయణమూర్తి పర్యవేక్షించారు. శ్రీ వెంకటేశ్వర సేవా సంఘం సభ్యులు, సిబ్బంది జి.గోవిందరెడ్డి, బీఎన్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

నగదు లెక్కిస్తున్న సేవా సంస్థల సభ్యులు

మోకాళ్ల చిప్ప మార్పిడికి రోబోటిక్ శస్త్రచికిత్స

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : షీలానగర్ కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో ఏఐ పరిజ్ఞానంతో కూడిన ఆధునిక మిస్సో రోబోటిక్ సేవలు అందుబాటులోకి వచ్చాయని ఆసుపత్రి ఎండీ, ఆర్థోపెడిక్ సర్జన్ సతీశ్‌కుమార్ పెతకంశెట్టి తెలిపారు. ముఖ్యంగా మోకాళ్ల చిప్ప మార్పిడి శస్త్రచికిత్సలకు దీనిని వినియోగిస్తున్నామన్నారు. రోబోటిక్ శస్త్రచికిత్సల్లో 100 శాతం కచ్చితత్వం ఉంటుందన్నారు. రోగి త్వరగా కోలుకుంటా రన్నారు. కార్యక్రమంలో కిమ్స్ ఐకాన్ ఈడీ సాయి బలరామ్ కృష్ణ, మెడికల్ డైరెక్టర్ గోపాలరాజు, ఈశ్వర ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

ఏఐ పరిజ్ఞానంతో కూడిన మిస్సో రోబోటిక్

రోబోటిక్ శస్త్రచికిత్స చేయించుకున్న వారితో వైద్యులు సతీశ్‌కుమార్ →

విధుల్లో పారదర్శకంగా ఉండాలి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నగర పోలీసు అధికారులు, సిబ్బంది విధుల్లో పారదర్శకంగా ఉండాలని సీపీ శంఖబ్రతబాగ్చీ అన్నారు. శనివారం కమిషనరేట్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... నగరంలోని ప్రతి స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు. చోరీల నియంత్రించి, గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు. పెండింగ్ కేసులతో పాటు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు. సైబర్ నేరాల నియంత్రణపై క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో డీసీపీలు మణికంఠ, మేరీప్రశాంతి, లతామాధురి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	112	108
లైవ్	139	128
డ్రెస్‌డ్	202	226
స్కిన్‌లెస్	229	236

EENADU Classifieds

SECOND SALE

Sell& Buy Old Furniture/ Cots/ Almars/ Fridges/ Sofas etc. on your behalf Masetty &Co. Nehru Bazar, Dwk ✆ 0891-2798616, 2563759

ఎక్విప్‌మెంట్స్ అమ్మకం
ఉపయోగములో ఉన్న మెడికల్ ఎక్విప్‌మెంట్స్ అమ్మకమునకు కలవు. వివరములు: 1. CR System (X-Ray) - Rs.3,00,000/-; 2. TMT with Software - Rs.2,00,000/-; 3. Mobile X-Ray Machine - Rs.1,00,000/-; 4. 12 CH ECG Connect - Rs.1,00,000/-; 5. Automated analyser (unicorn) 230 - Rs.3,00,000/-
98496 36969

విశాఖపట్నం - భీమిలిలో మా వద్ద పాత డెస్క్ మరియు బెంచీలు కొనుగోలు చేయుటకు అందుబాటులో కలవు. ఆసక్తిగలవారు సంప్రదించండి: 9848824481.

JOBS

Part Time Job: 10th/ Inter (Pass/ Fail) also Eligible. Salary: ₹6,000+. Age above 18+. Timings: 4PM to 9PM. ✆ 9133665544.

Air Conditioners Technicians-4, Helpers-6, Accountant-1, Gurudwara Jn., Visakhapatnam. Ph.:9849983606, 9849983610.

Experienced with 2 Wheeler Site Engineer/ Diploma Civil Engineer for a Interior Design Firm @ Vizag. Salary: 15K+PF+ESI. Ph: 8096910470.

Part Time Female Telecalles Required for MNC Company with Good Communication Skills in Telugu. ✆ 9705940444.

HIRING
20 YEARS RUNNING COMPANY OPEN BELOW POSITIONS
❖CUSTOMER RELATIONS (M/F)
❖SALES ASSOCIATE (RETD. PERSONS ALSO)
❖TELE CALLING (F)
CH. PRAPULLA DEVI SEETHAMMADHARA, VSP
✆9573758576

WANTED
❖BUSINESS EXECUTIVES
❖RESIDENT DOCTORS
❖LAB TECHNICIANS
❖DRIVERS
❖ADMINISTRATOR
❖SUPERVISORS
❖STAFF NURSES
WALK IN INTERVIEW
LATA HOSPITAL (P) LTD.
OLD GAJUWAKA, VIZAG

Earn Extra Income Part/ Full Time Looking For Young & Dynamic People. Contact. 81062 82856.

Vidya Vikas Jr. College Gajuwaka Wanted Marketing Agents and Telecallers Contact: 9912120699, 8884992255.

Wanted Female Study hours Teachers Timings: 9:30am to 6:00pm & Teacher for Maths for the classes 6th n 7th classes @ MSM School. ✆ 63056 17721, 93915 88015

Wanted Accountant for Construction Company with Knowledge in Tally, Excel, Word. 2+ yrs. Exp. Now! Ph: 9963453919.

Wanted Female Receptionist/ Assistant for Doctor's Clinic. (Skin Specialist) Yendada only from Yendada Cont: 9885123950.

Wanted ITI and Diploma in Electrical Freshers Candidates Contact: Positive Controls, Vizag. ✆ 9505055334, 9581643934.

Wanted Diploma Electrical Engineer 8 to 10 Years Experience. Salary 5 to 6 Lacs, PLC, VFD, 250 KV Generator, 550 K.V. Transformer, 11 K.V. Supply Thermax, Chillar Plant, 11 KV Certificate and Industrial Experience. Contact: 8367662000.

Reputed B2G Company is looking for Supervisor (or) Project Manager having Minimum 5+years Exp. in "Solar Energy" Projects (or) Working Similar Field. Send your resume to: sr.ea@hegroup.in

Sales Engineers(M) Qul: ITI/ Diploma 3 Lakhs CTC PA (Including Variable) resume to 9348754999 Email: kk@classique.co.in

Job: Front Office, Office Asst. (Female) Qlf: Graduation MS Office, Excel, Location: Tagarapuvalasa. ✆ 9000140101, 6305929122.

Wanted Marketing Executives (Male) Required for a reputed Hospital in Health city Chinagadili. Ph: 9550011567, 9704662266

Wanted M/F Exp. Php web Developer/ Wordpress Developer for Designing company.. Female Telecallers also ✆ 8985431644.

Wanted Maths, Home Tutor from Muralinagar only Female to Teach 6th to 10th. Evening 6 to 8 or 6 to 7 PM. 9010171258.

Work from home Bank Based/retired, business, accountent housewife salary, PF, ESI, unlimited income Cont: 8985502299

Wanted Marketing Executives (M/F) with 2 wheeler. Walk in: 30th Nov at 9 am -1Pm, NN interiors, Opp.HDFC BANK, Seethammadhara. ✆ 9333333435

Wanted Civil Engineers/ Diploma Holder having exposure to CAD & T.S. Survey works. Krishi Engg. Sarma. ✆ 9848139088.

Wanted Civil Site Supervisors (10th/ITI / Inter & Diploma Civil) &, Accountant. Ph : 6302049734, mvgeocon@rediffmail.com

Wanted Telecallers(F) for Real Estate Co. Qlf: Degree. Vepagunta, Pendurti, Sujathanagar Area preferred. ✆ 8885537799.

Well Exp. Computer Typist (Male) Required working Advocate Office Krishna College Rd. Maddilapalem. 9703430509, 9676300007

Staff Wanted for Bakery / Restaurant / Cook / Dosa Master / Helper / Delivery Boy Also Fast Food/ Dosa Counter with Space for hire@mvpcolony. Contact: 8074656086.

Wanted PROs & Telecallers (Reputed College, Vizag) PROs Required: Vijayanagaram (Local/ Non-Local) All Areas & Gajuwaka (Vizag) Telecallers Required: Visakhapatnam- Local. Work Location: NAD, Gajuwaka Salary: Negotiable. Contact: 9640205759, 8328684222 For Telecallers: 8886465396/ 7702222927.

Wanted Female Receptionist with good communication skills. Salary 8K - 10K. Timings 10 am - 5 pm. ✆ 88869 99519.

JANANI MOTHER & CHILD NOW HIRING!
FRONT OFFICE EXECUTIVE - 1
OP NURSE - 1
OT Nurse - 1
(Above all Posts Required 2 to 3 years Experience)
Kommadi Double Road, Madhurawada, Vizag
✆9673113306

WANTED
A REPUTED COMPANY REQUIRED
ACCOUNTANT
Qualification: Commerce background with Computer knowledge (Tally)
ECO CARE PEST CONTROL SHEELANAGAR, VIZAG
please send resume to vizag@ecocarefumigation.com or WhatsApp :7702177080

WANTED
PRO'S: for School Promotion Work. Dynamic, Energetic & Smart people may apply. Work Timings with Break: 08.30 to 07.00pm. Salary: 20k + Incentives. 2 Wheeler Driving must
Front Office (F): Exp. Strong Communication Skills, English, Telugu, Hindi, Fluency must. Salary: 20k.
SRIKASHYAP VIDYAANIKETAN Nr. Neelammavepachettu, Dabagardens, Vizag. Ph: 72072 72326.

WANTED
CHANNEL PARTNERS to market a ready to occupy Gated community apartments project in Gajuwaka Attractive Commissions
SALES EXECUTIVES Min. 2-3Years experience
Ph : 92466 44 336
Novus Constructions, Gajuwaka

WANTED
ENGINEER QC / QA
Location: Autonagar, Vizag
Qualf: Diploma / B.Tech / Civil / Mech Exp: 2-5 years & Good Communication & Technical Skills, willing to travel.
Lang: Hindi, English, Telugu
STRESZA SYSTEMS
✆7680955815

WANTED
RV INFRATECH, Dwarakanagar,vsp
OFFICE EXECUTIVE
Female -01
Qlf:Any Degree with MS Office & Computer Survey with 3 to 4 years experience
RESUME SEND TO WHATSAPP
97014 50419

NRI'S INDIAN SPRINGS SCHOOL
MVP Colony Branch, VSP
REQUIRED TEACHERS FOR HIGH SCHOOL FOR ALL SUBJECTS.
WALK IN INTERVIEW FROM 01-12-2025 to 04-12-2025
FOR DETAIL CONTACT: 7416939898, 8977040787

ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్, Rtd, VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ✆8919123403.

ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్, Rtd, VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ✆ 9704480659.

బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్, బ్రాంచి మేనేజర్స్, కలెక్షన్ మేనేజర్స్, టీమ్‌లీడర్స్, టెలికాలర్స్ M/F వ॥ 25 సం॥లోపు. Qlf.: 10th to డిగ్రీ జీ॥ 15K to 45K. 9133309074

విశాఖపట్నం నందు హోటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, హౌస్‌కీపింగ్, బెల్ బాయ్స్, స్టాఫ్ కావలెను. సంప్రదించండి. ✆ 9246234599.

ప్రముఖ పేరుపొందిన కంపెనీలో పనిచేయుటకు రిటైర్డ్ పర్సన్స్ / హౌస్‌వైఫ్స్ టెలికాలర్స్ M/F కావలెను. స్త్రీలకు ప్రాధాన్యత కలదు. సంప్ర॥ 7330799416.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

వైజాగ్, VZM, SKLM జిల్లాల్లో ఔట్‌సోర్సింగ్ & కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేయుటకు MRI, X-Ray, CT, ల్యాబ్ టెక్నీషియన్స్, స్టాఫ్‌నర్స్, ANM, GNM 2 to 4 Yrs (Exp.) సూపర్‌వైజర్స్, కమర్షియల్ & క్లర్క్స్, Jr. & రికార్డ్ అసిస్టెంట్స్, DFO's, PO's, అటెండర్స్, GTF, ట్రైనీ Engg. 10th, ఇంటర్, ITI, ఆల్ డిప్లొమా & బీటెక్, ఎనీడిగ్రీ, MBA, MCA జీ:19to50K Age:18 to 42 ఇంటర్వ్యూ: 1,2,3 10 to 4PM ✆7036613444.

DTP ఆపరేటర్స్ కావలెను. పేజ్‌మేకర్, ఫోటోషాప్‌లో అనుభవం కలిగి, ప్రింటింగ్ ప్రెస్‌లో. Q:డిగ్రీ ఇంగ్లీష్ టైపింగ్ వచ్చి. 9390726345, 7799888956.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. 95025 01122

ఆడ వంటమనిషి లాసన్స్‌బే కాలనీ గల ఇంటిలో పనిచేయుటకు కావలెను. చినవాల్తేరు, పెద్దవాల్తేరు, MVP పరిసరప్రాంతంవారు, జీ:15,000/- 9603279985, 9704476856.

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 96769 01122.

కావలెను: వైజాగ్ రైల్వేస్టేషన్ దగ్గర ప్రముఖ లాడ్జిలో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ జీ: 13 వేలు హౌస్‌కీపింగ్ & రూమ్ సర్వీస్ బాయ్స్ జీ: 10 వేలు. ✆ 9848150007

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs.20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

సీతమ్మధారలో 24 గం॥ ఇంట్లో ఉండి 30 సం॥పైబడిన పనిమనిషి కావలెను. వసతి కలదు. చిన్నకుటుంబంలో డ్రైవింగ్ చేయగలవారు కావలెను. ✆ 9346308248

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషంట్స్ని, పిల్లలను చుసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను.ఫ్రీ వసతి, భోజనం, జీ:18K ✆96402 58899, 96404 68899

ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్, Rtd, VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ✆ 9676595920.

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజిలో అడ్మిషన్స్ కొరకు PRO's (Male/ Female) కావలెను. సంప్ర: ✆: 8465005959.

టోయపాలెం హైవేకి దగ్గరలోగల 2ఎకరాల స్థలంలో వ్యవసాయం పనులు చేయుటకు ఫ్యామిలీ కావలెను. ఉండడానికి ఇల్లు ఇవ్వబడును. జీతం: 18,000/- ✆ 7416719696, 9246612798.

అనకాపల్లిలో పనిచేయుటకు డ్రైవర్ & ఇంట్లో ఉండి ఇంటిపని, వంటపని చేయుటకు పనిమనిషి కావలెను. ఫ్యామిలీకి ప్రాధాన్యత. వసతి కలదు. ✆9885070353.

Fresh Choice కంపెనీలో కమీషన్ పద్ధతిలో పని చేయుటకు సేల్స్‌మెన్ & లైన్‌మెన్ కావలెను. ఆసక్తి కలవారు సంప్రదించండి. ✆ 7093996905.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీ నందు సీతమ్మధారలో పనిచేయుటకు *రిసెప్షనిస్ట్ (ఫిమేల్) *టెలీకాలర్స్ కావలెను. Qlf.: 10th to ఇంటర్. 7995555557.

వైజాగ్‌లో వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు సేవ చేయుటకు కేర్‌టేకర్స్, ఆయాలు కావలెను. సంప్రదించండి: 8341083731.

ఇంట్లో వంట చేయుటకు వంట మనిషి కావలెను. M.V.P. కాలనీ. జీతం: 6,000/- రూ. ✆ 7702272727.

టాక్స్ కన్సల్టెంట్ ఆఫీసులో పనిచేయుటకు కంప్యూటర్ పరిజ్ఞానం / Tally తెలిసిన Male/ Female కావలెను. 9985307851, 8019716074

కావలెను. కల్వరి బాప్టిస్టు చర్చ్, అల్లిపురం, విశాఖపట్టణంలో పూర్తికాల ప్రాతిపదికన పనిచేయడానికి అర్హత మరియు అనుభవజ్ఞులైన సౌండ్ ఇంజనీర్ కావలెను. జీతం అర్హత మరియు అనుభవానికి అనుగుణంగా వుంటుంది. అయితే మీరు ఆశించిన జీతం తెలియజేయండి. ఇది చర్చించదగిన (Negotiable) అర్హతలు అనుభవంను గురించిన డాక్యుమెంటరీ రుజువులతో కూడిన బయోడేటాతో కల్వరి బాప్టిస్టు చర్చ్, అల్లిపురం, విశాఖపట్నం -530004 కు తేది 31-12-2025 లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. ఫోన్ 0891-2502806, సెల్ 9963470197. Mail: cbcvizag@gmail.com

ప్రముఖ కంపెనీ కొరకు హౌస్‌కీపింగ్ క్లీనింగ్ స్టాఫ్ కావెలెను. Male / Female మంచి జీతం ఇవ్వబడును. Call: 9000462226.

గోపాలపట్నం ప్రముఖ ఆఫీస్‌లో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. వెంటనే సంప్రదించండి. Cell: ✆ 9966638056.

మీ ఇంటి దగ్గరలో PRO జాబ్. లెస్ వర్క్, లెస్ టైమ్. ఈజీ వర్క్. నో టార్గెట్. గుడ్ కమీషన్. అందరూ అర్హులే. నో ఎక్స్‌పీరియన్స్. ✆ 9490972901.

సేల్స్ ఎగ్జిక్యూటివ్ & ఆఫీస్ బాయ్ కావలెను. 10th (18-40 yrs) SSR ఎంటర్‌ప్రైజెస్, ఓరా మోటార్స్ మేడ పైన, రైల్వే న్యూ కాలనీ. ఫోన్: 8184910100

ప్రముఖ బోటిక్‌లో డిజైనర్ బ్లౌజులు మరియు డ్రెస్సెస్ కుట్టుటకు అనుభవం గల టైలర్లు కావలెను @ ఊర్వశి జంక్షన్, కంచరపాలెం. ఫోన్: 99857 94054

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మండలంలో పనిచేయుటకు ఫ్రిడ్జ్ వాషింగ్ మెషిన్, టీవీ & ఇతర హోమ్ అప్లయెన్సెస్ ప్రొడక్ట్స్ లో సేల్స్ & సర్వీస్ అనుభవం గలవారు కావలెను, కనీసం 10 సం అనుభవము గలవారు మాత్రమే apply చేయండి. Garuda Mart India Pvt Ltd ✆ 9364099698, 9353400245.

రామకృష్ణ బిల్డర్స్, Hyd, Vja న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల స్టాఫ్ కావలెను. భోజనం వసతి, మంచి జీతం. ✆ 94918 21122, 94916 51122.

లేడీస్ టైలరింగ్ షాపులో పనిచేయుటకు అనుభవం కలిగిన టైలర్స్ (స్త్రీ పురుషులు) వెంటనే కావలెను. ✆ 9010801984, 8499938718.

US వీసాకలిగి 45నుండి55సం॥ వయసు కలిగిన స్త్రీలు ఇంటిపని, వంటపనిచేయుటకు కావలెను. NoAgents Ple. 9951525522/ 9676884281

ప్రముఖ క్యాటరింగ్ పాయింట్‌లో వెజ్ & నాన్‌వెజ్‌కి ఎక్స్‌పీరియన్స్ వంట మాస్టర్ కావలెను. Ph: 9652984733.

ప్రముఖ ఆఫీస్ నందు పనిచేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. బైక్ జీతం 15K-20K. 94944 60326, 93909 16550.

URGENT OPENING
Business Partner Required
★ Age : 30 Y - 75 Y (Male / Female)
Full time/ Part time
గృహిణులకు, రిటైర్డ్ పర్సన్స్/ ప్రస్తుతం ఉద్యోగంలో ఉన్న వారు కనీసం ఆదాయం నెలకు 80,000/- రూ॥ల నుండి 1,60,000/- ఇవ్వబడును.
C.V.SATYANARAYANA District Forest Officer, Rtd./DGM Seethammadhara, Visakhapatnam
Cell: 70130 33265

STAFF WANTED
• RECEPTIONIST
• SUPERVISORS
• HOUSE KEEPING BOYS
• WAITERS
• ACCOUNTANTS
Experienced Male / Female Candidates
Walk-in 9am - 12noon
SAROVAR HOTEL
1st Lane, Dwarakanagar, VSP.
Cell: 9441234123

FACULTY/ TEACHERS

Wanted Lecturers to teach B.com, M.Com Students on part-time basis: 9640054074. Experience compulsory.

Wanted Pre-Primary and Primary (E.M) Teachers Salary: Negotiable. Contact: Sri Gayatri Vidyanilayam, Sector -3, MVP Colony, Ph: 9246612798, 9154130132

Primary Teachers 1-5th All Subj., Higher Maths & 10th (Incharge), Tutors 1-6.30pm, 2.30-7pm. Quincy School, Sec-8, MVP Colony. Ct: 9440693003, 8121406394.

Wanted Mother Teachers & Primary Teachers for All Subjects (English Fluency is must) Computer, Hin & PET for High School. Shree Chaitanya E.M.School ✆ 9704189762.

Wanted Exp. Leady Teachers for 6th to 9th English, Social and 1st & 2nd Hindi. Cont: Success "N" Success School. 9492641179.

Wanted Exp. & Qulfd Teachers 6th to 10th- Maths, Physics (F/P Time). Salary: 20-25,000/- & Primary - Hindi. Sri Krishna School, Maddilapalem. ✆ 8106321819.

DRIVERS

కాంపర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ॥ 25K/- కంపెనీలో హెల్పర్స్ జీ॥ 15K/- కా॥. RK ఎంటర్‌ప్రైజెస్. 9666500009/ 9666300009

ACCOUNTING

Wanted Girl / Boy for Billing Section for Fast food Centre. Near Captain Ramarao Jn., Visakhapatnam. Contact : 8185002702.

మీరు డిగ్రీ చదువుకున్నారా? అకౌంటెంట్‌గా ఉద్యోగం చేయాలనుకుంటున్నారా? అయితే అకౌంటెంట్ ఉద్యోగంలో చేయవలసిన పనులను నేర్చుకోండి. ✆ 9292959527

B.Com., M.Com. వారికి, ఫ్రెషర్స్ Jr. & Sr. అకౌంటెంట్స్‌కి G.S.T. ఇన్‌కమ్ టాక్స్, T.D.S. లో ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇవ్వబడును. జాబ్స్‌కి కూడా రిఫరెన్స్ ఇవ్వబడును. ప్లేస్మెంట్ ఫీజు జాబ్ వచ్చాక శాలరీ నుండి వాయిదాలలో ఇవ్వవచ్చు. 9133036645.

SECURITY GUARDS

Wanted Security Officer (Ex. S.Man) & Security Guards At Sabbavaram Sal S/O 25K S/G 16K (12)hrs PF+ESI ✆ 9573335319, 7842827593.

సెక్యూరిటీ గార్డ్స్ (Male) కావలెను. అచ్యుతాపురం, APIIC ఇండస్ట్రియల్ ఏరియాలో పనిచేయడానికి డ్యూటీ 12 గంటలు. Ph: 9100988771.

సెక్యూరిటీ గార్డులు, సెక్యూరిటీ ఆఫీసర్స్ కావలెను. (Male / Female గాజువాక & వైజాగ్ సిటీ) మంచి జీతం ఇవ్వబడును ఫోన్ : 9396333199.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

భీమిలి

సిరుల స్వామికి సహస్రనామార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: సిరులొలికే సింహాద్రినాథుడికి శనివారం సహస్రనామార్చన ప్రత్యేక పూజ కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు దేవేరుల సమేతుడైన గోవిందరాజ స్వామిని పట్టు పీతాంబరాలు, ఆభరణాలతో అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆసీనులను చేశారు. తులసీ దళాలతో సహస్రనామార్చన జరిపారు. అనంతరం దేవతామూర్తుల నిత్య కల్యాణోత్సవాన్ని కనులపండువగా జరిపించారు.

ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

హేమంత్

భీమునిపట్నం, న్యూస్‌టుడే : నేటి నుంచి రెండు రోజుల పాటు గన్నవరం జెడ్పీ హైస్కూల్లో నిర్వహించే రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు భీమిలి సెస్కూలు విద్యార్థి కె.హేమంత్ ఎంపికయ్యాడు. అక్టోబరు 24న అనకాపల్లి జెడ్పీ హైస్కూల్లో నిర్వహించిన 14 ఏళ్లలోపు బాల, బాలికల జిల్లాస్థాయిలో పోటీల్లో హేమంత్ ప్రతిభ చూపాడని పాఠశాల కరస్పాండెంట్ కె.శ్రీనివాస్ తెలిపారు. శనివారం హేమంత్ గన్నవరం బయలుదేరి వెళ్లారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

పద్మనాభం, న్యూస్‌టుడే : తుపాను హెచ్చరికల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని పద్మనాభం మండల వ్యవసాయాధికారి ఎంవీఎస్.చలం సూచించారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో రబీకోతలు రెండు రోజుల పాటు వరికోతలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ★ రైతులకు రాయితీపై పంపిణీ చేసేందుకు విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని, అవసరమైన సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు వన సమారాధన

ఆనందపురం, న్యూస్‌టుడే : విశాఖ జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన ఏర్పాటు చేయనున్నట్లు సంఘం ప్రతినిధి వి.బాబూరావు శనివారం తెలిపారు. ఆదివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆనందపురం మండలంలోని గంభీరం వైజా ఇంజినీరింగ్ కళాశాల సమీప శ్రీ శరణ్య వెంకటేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో కార్యక్రమం జరుగుతుందన్నారు.

పంచగ్రామాల భూసమస్యపై నేడు ధర్నా

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: పంచగ్రామాల భూసమస్య పరిష్కారం కోరుతూ సమైక్య ప్రజా రైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా నిర్వహించనున్నట్లు సంఘం కార్యదర్శి టీవీ కృష్ణంరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30గంటల నుంచి అడివివరం ప్రధాన రహదారిలో జరిగే ఈ ధర్నాలో బాధితులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: విధుల్లో ఉత్తమ సేవలు అందించే వారికి గుర్తింపు ఉంటుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మినిమం టైమ్ స్కేల్(ఎంటీఎస్) ఆఫీస్ సబార్డినేట్‌గా పని చేస్తున్న ఎం.గోవిందరాజు పదవీ విరమణ సందర్భంగా శనివారం కళాశాల యాజమాన్యం, పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సన్మానించారు. కళాశాల ప్రధానాచార్యులు పి.సుధాకర్‌తో పాటు, చోడవరం, ఎస్.కోట, గుమ్మలక్ష్మీపురం డిగ్రీ కళాశాలలకు చెందిన అధ్యాపకులు హాజరయ్యారు.

ఉపన్యాసంలో ప్రతిభ చాటి.. బహుమతి పొంది..!

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

ఎండాడ, న్యూస్‌టుడే: ఎండాడలోని ఎస్ఎస్ఎస్ విద్యాలయంలో శనివారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అంశంపై జరిగిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బి.దిల్లేశ్వరరావు(7వ తరగతి), ఎం.ప్రవళిక(8వ తరగతి), కె.స్వాతి(9వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ సారిపిల్లి సూర్యకళ, ఉపాధ్యాయులు ఎం.పద్మలక్ష్మి, పి.వి.కామేశ్వరి, వి.లావణ్య తదితరులు బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు.

బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

ముగ్గురిపై బెదింపుల కేసు నమోదు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: ఓ వ్యక్తిని చంపేస్తామని బెదిరించిన ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు సీఐ జి.బాలకృష్ణ శనివారం తెలిపారు. పీఎంపాలెం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన ఉమశంకర్‌వర్మ స్థానిక ప్రధాన రహదారిలో నిబంధనలకు విరుద్ధంగా ఓ భవనం నిర్మించడంపై ఇటీవల జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. వారు స్పందించి భవనం మొదటి అంతస్తులో నిర్మించిన ఇనుప షట్టర్లను తొలగించారు. దీంతో భవన యజమానులు కృష్ణ, సృజాన్‌లు అతనిపై కక్ష పెంచుకున్నారు. గురువారం సాయంత్రం వీరు భవన నిర్మాణ మేస్త్రి రమణను వెంట బెట్టుకుని రెండో బస్టాప్ కూడలిలో ఉన్న ఉమాశంకర్‌శర్మను బెదిరించారు. ఫిర్యాదు వాపసు తీసుకోకుంటే చంపేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు బాధితుడు పీఎంపాలెం స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

మంగమారిపేట(గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే : భీమిలి విద్యుత్తు ఉపకేంద్రం పరిధి చిన మంగమారిపేట, పెద మంగమారిపేట, తిమ్మాపురం, కాపులుప్పాడ (గ్రేహౌండ్స్) ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపేస్తామని జోన్-3 ఈఈ సింహాచలంనాయుడు, డీఈ సాయిసుధాకర్ తెలిపారు.

పోషకాహారంతో ఆరోగ్యం

ఆనందపురం, న్యూస్‌టుడే : ఆనందపురం కస్తూర్బా విద్యాలయంలో శనివారం ఫుడ్‌ఫెస్టివల్ నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారులు జోగేంద్రనాథ్, గంగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని.. పోషకాహారంతో కలిగే ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కస్తూర్బావిద్యాలయం అధికారిణి బి.నాగమణి, విద్యాలయం కమిటీ అధ్యక్షుడు అప్పన్న పాల్గొన్నారు.

ఆనందపురం కస్తూర్బా విద్యాలయంలో వంటకాలు తయారు చేసిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

పద్మనాభం, న్యూస్‌టుడే : స్థానిక కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల వంటలను సిద్ధం చేసి, ప్రదర్శనగా ఉంచారు. ఎండీఎం ఇన్‌ఛార్జి పొట్నూరు మురళీమోహన్, ఎంఈవో-2 ఎస్.బాబూలాల్, ఎంవీ.కృష్ణకుమార్ ప్రదర్శనను తిలకించారు. హెచ్‌ఎం గ్రేసీలిల్లీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: పౌష్టికాహారం ఆవశ్యకతపై పిల్లలు అవగాహన పెంచుకోవాలని మధ్యాహ్న భోజన పథకం రాష్ట్ర అదనపు సంచాలకులు జి.గోపీకృష్ణ అన్నారు. శనివారం సింహాచలంలోని మహాత్మా జ్యోతిబా పులె ఏపీ బీసీ గురుకులంలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ప్రిన్సిపల్ పురుషోత్తం, చినగదిలి ఎంఈవో పి.అనూరాధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు పొందిన వారితో నిర్వాహకులు

అగ్నిపథ్‌కు 186మంది ఎంపిక

కొమ్మాది, న్యూస్‌టుడే: మాజీ ఆర్మీ ఉద్యోగి జగన్మోహన్‌రావు తన సొంత నిధులతో యువతకు ఉచితంగా శిక్షణ ఇచ్చి త్రివిధ దళాల్లో ఉద్యోగాలు సాధించేలా తీర్చిదిద్దుతూ మన్ననలు పొందుతున్నారు. 6వ వార్డు కొమ్మాది మాస్టర్ ప్లాన్ రహదారిలో గాంధీనగర్ వెనుక ఉన్న క్రీడామైదానంలో జె.వై. ఫ్రీ డిఫెన్స్ అకాడమీని స్థాపించి యువతకు శిక్షణ అందిస్తున్నారు. ఇటీవల కాకినాడలో నిర్వహించిన అగ్నిపథ్ (ఆర్మీ) ఎంపిక ప్రక్రియలో ఇక్కడ శిక్షణ పొందిన 186మంది యువకులు ఉద్యోగాలు సాధించారు. ఈ మేరకు శనివారం సాయంత్రం కొమ్మాదిలో విజయోత్సవం నిర్వహించారు.

అంతర్జాతీయ సదస్సులో ఆచార్య సునీత ప్రసంగం

పీఎంపాలెం, న్యూస్‌టుడే: సాంకేతిక విద్యాపరిషత్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్(ఈసీఈ) విభాగాధిపతి ఆచార్య డాక్టర్ రేగిడి సునీతకు అరుదైన గౌరవం దక్కింది. థాయిలాండ్ వేదికగా 'యూఎన్ ఎస్‌డీజీ ఫోరమ్-2025' ఆధ్వర్యంలో స్థిర అభివృద్ధి లక్ష్యాలు(సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్)పై ఇటీవల ఆసియా దేశాల అంతర్జాతీయ సదస్సు జరిగింది. దీనికి దేశం తరపున ప్రతినిధిగా హాజరైన ఆమె పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి తదితరాలపై ప్రసంగించి ఆకట్టుకున్నారు. నిర్వాహకుల నుంచి ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందుకున్నారు. ఆమెను ఆళ్వార్‌దాస్ గ్రూపు విద్యాసంస్థల కార్యదర్శి, కరస్పాండెంట్ ఎస్.వి.హెచ్.రాజేంద్ర, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాహుల్ ఆళ్వార్‌దాస్ తదితరులు అభినందించారు.

నిర్వాహకుల నుంచి ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందుకుంటున్న ఆచార్య రేగిడి సునీత

బీచ్‌రోడ్డులో ఆక్రమణల తొలగింపు

చేపలుప్పాడ(గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: భీమిలి బీచ్‌రోడ్డులోని చేపలుప్పాడ, కె.నగరపాలెంలో రహదారికి ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించారు. ఆర్డీవో సంగీత్‌మాథుర్, తహసీల్దార్ రామారావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బడ్డీలు, దుకాణాలు తొలగించామని, ఇతర ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేశామన్నారు. ఈ సందర్భంగా కొందరు బాధితులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ, అధికారులతో వాగ్వాదానికి దిగారు.

చేపలుప్పాడలో ఆర్డీవోతో మాట్లాడుతున్న స్థానికులు

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

ఆనందపురం, న్యూస్‌టుడే : ఆనందపురం దిల్లీ పబ్లిక్ స్కూల్‌లో శనివారం విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. ఎన్ఎస్‌టీఎల్ సంచాలకులు భుజంగరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి ఇలాంటి ప్రదర్శనలు ఉపకరిస్తాయన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు నైతిక విలువలు నేర్చుకోవాలన్నారు. విద్యాలయం వైస్‌ఛైర్మన్ రేవంత్, ఇతర అధికారులు జయరాజ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

నమూనాలను పరిశీలిస్తున్న ఎన్ఎస్‌టీఎల్ సంచాలకులు భుజంగరావు

లారీ ఢీకొని యువకుడి మృతి

పీఎంపాలెం, న్యూస్‌టుడే: ఎండాడ మహిళా పోలీసు స్టేషన్ ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పీఎంపాలెం సీఐ జి.బాలకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. పీఎంపాలెం ఆర్‌హెచ్ కాలనీకి చెందిన కారు డ్రైవర్ గొంప దేవుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఏడాది క్రితం పెద్ద కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడు. చిన్న కొడుకు **జశ్వంత్**(20) ఇంటర్‌తో చదువు మానేసి నగరంలోని ఓ ఐస్‌క్రీం కంపెనీలో పని చేస్తున్నాడు. శుక్రవారం తెల్లవారుజామున విధులు ముగించుకుని ద్విచక్రవాహనంపై ఇంటికి తిరిగి వస్తున్నాడు. పోలీసు స్టేషన్ ఎదురుగా వచ్చేసరికి వెనుక నుంచి వచ్చిన లారీ బలంగా ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన జశ్వంత్‌ను పోలీసులు కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సీఐ పేర్కొన్నారు. ఏఎస్సై రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చేతికి అంది వచ్చిన ఇద్దరు కుమారులు ఏడాది వ్యవధిలో చనిపోవడంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించడం పలువురిని కలచి వేసింది.

ఉత్సాహంగా టేబుల్‌టెన్నిస్ పోటీలు

ఆనందపురం, న్యూస్‌టుడే : జేఎన్‌టీయూ అంతర కళాశాలల టేబుల్ టెన్నిస్ పోటీలు శనివారం శొంఠ్యాం ఎన్ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగాయి. పోటీలను కళాశాల సీఎంవో పి.సుబ్బరాజు ప్రారంభించారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి 14 కళాశాలలకు చెందిన 40 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వారిలో ప్రతిభ చూపిన 5గురిని సౌత్ జోనల్ అంతర విశ్వవిద్యాలయాల పోటీలకు ఎంపిక చేశారు. ప్రతిభ చూపిన వారిలో ఏ.సంతోష్, వి.విజయకుమార్, కె.కార్తీక్, ఆర్.జ్ఞానేశ్వరరావు, బి.కార్తీక్‌రెడ్డి ఉన్నారు. వారంతా డిసెంబరు 25 నుంచి 28 వరకు జరిగే పోటీల్లో పాల్గొంటారని అధ్యాపకుడు దిల్లీశ్వరరావు తెలిపారు.

కేంద్రమంత్రికి కృతజ్ఞతలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: ఏపీ రాష్ట్ర కళింగ వైశ్య వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన సాగర్‌నగర్‌కు చెందిన తంగుడు సంతోష్‌కుమార్ తదితరులు సంబంధిత రాష్ట్ర ఛైర్మన్ బోయిన గోవిందరాజుల ఆధ్వర్యంలో శనివారం కేంద్రమంత్రి కె.రామ్మోహన్‌నాయుడిని శ్రీకాకుళంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిశారు. తనకు పదవి రావడానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. టి.దామోదర్‌రావు, పి.బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

డైరెక్టర్ సంతోష్‌కుమార్‌ను సత్కరిస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

'సమాజంలో విలువల్ని కాపాడాలి'

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే : సమాజంలో పతనమవుతున్న విలువలను విద్యార్థులే నిలబెట్టాలని అంబేడ్కర్ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి హనుమంతు లజపతిరాయ్ అన్నారు. శనివారం చిట్టివలస శ్రీ కృష్ణా డిగ్రీ, జూనియర్ కళాశాలలలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని.. విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కరస్పాండెంట్ నర్సింగరావు, ప్రిన్సిపల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

4న కార్మిక సమావేశం

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే : చిట్టివలస జ్యూట్‌మిల్లు కార్మికుల సమస్యపై చర్చించేందుకు 4న విశాఖ రానున్న రాష్ట్ర కార్మికశాఖ సహాయ కమిషనర్‌తో భేటీ అవుతామని ఐక్య కార్యాచరణ కమిటీ నేతలు జీరు వెంకటరెడ్డి, చిల్ల వెంకటరమణ, కొండపు ఈశ్వరరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

తొట్లకొండ తీరంలో చిత్రీకరణ

చేపలతిమ్మాపురం(గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే : బీచ్‌రోడ్డులోని తొట్లకొండ తీరంలో శనివారం జాబిలి చిత్రం షూటింగ్ జరిగింది. బీచ్ వ్యూ పాయింట్ వద్ద హీరో శ్రవణ్, ఇతర తారాగణంపై కొన్ని కీలక సన్నివేశాలు చిత్రీకరించారు.

(c) eenadu

విశాఖ తూర్పు

1న పోర్టు స్టేడియంలో అంబలం పూజ

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: పూర్ణపుష్కల అయ్యప్పసేవా ట్రస్టు, అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబరు 1న సాయంత్రం 6గంటలకు పోర్టు స్టేడియం కళావాణి మైదానంలో అయ్యప్ప అంబలం పూజ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పైల ఆదిమోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6గంటలకు అయ్యప్ప అభిషేకం, 10.30గంటలకు అన్నాభిషేకం, మధ్యాహ్నం 12.30గంటలకు అన్నప్రసాద వితరణ జరుగుతుందన్నారు. సాయంత్రం 4గంటలకు సాయి షణ్ముక రెసిడెన్సీ నుంచి దీపారాధన, తిరువీధి ఊరేగింపు జరుగుతుందని పేర్కొన్నారు.

సీఎం సహాయనిధి అందజేత

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైంది. శనివారం ఎంవీపీకాలనీలోని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పేర్ల మహేష్ (శివగణేష్‌నగర్)కు రూ. 4,20,00 బండారు భాగ్యలక్ష్మి(ఎంవీపీకాలనీ సెక్టార్-2)కి రూ. 43,438 మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వెలగపూడి ప్రతాప్‌రుద్ర, జి.పోలారావు, చందనాల పోలారావు, వి.గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

పొదుపు మహిళలకు నూతన భవనం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ఎంవీపీకాలనీలోని గొల్లవీధిలో మహిళా పొదుపు సంఘాల కార్యకలాపాల కోసం జీవీఎంసీ రూ. 10లక్షలతో నిర్మించిన నూతన భవనాన్ని వార్డు కార్పొరేటర్ గొలగాని మంగవేణి శనివారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తోందన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

అలరించిన సంగీత కచేరి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియంలో విశాఖ మ్యూజిక్ అకాడమీ 56వ వార్షికోత్సవాలు ఘనంగా ముగిశాయి. చివరిరోజు శనివారం చెన్నైకి చెందిన ప్రముఖ గాత్ర విద్వాంసుడు కల్యాణపురం అరవింద సౌందర రాజన్ కచేరి నిర్వహించారు. భజన సేయరాద, రవిచంద్రిక రాగంలో నిరవధి సుఖదా నిర్మలరూప వంటి కీర్తనలను ఆలపించి ఆకట్టుకున్నారు. హెచ్.ఎన్.భాస్కర్ (వయోలిన్), సతీష్‌కుమార్ (మృదంగం), కె.వి.గోపాలకృష్ణన్ (కుంజీర)పై సహకారం అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు కె.వి.రామ్మూర్తి, చంద్రశేఖర్, పేరాల బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గాత్ర కచేరి చేస్తున్న అరవింద సౌందర రాజన్

చెత్త సేకరణ తూతూమంత్రం..

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే

వీధులలో చెత్త నిల్వ ఉండకుండా, డస్ట్‌బిన్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో క్లాప్ (క్లీన్ ఆంధ్రప్రదేశ్) వాహనాలను ప్రవేశపెట్టారు. నివాసితులు తడి, పొడి, హానికర వ్యర్థాలను వేరు చేసి ఇవ్వడానికి మూడు డస్ట్‌బిన్‌లను ఇంటింటికి అందించారు. కానీ ఆ ప్రయత్నం సరిగా జరగడం లేదు. చాలా ప్రాంతాలకు చెత్తసేకరణ వాహనాలు వెళ్లకపోవడం, వెళ్లినా సమయపాలన పాటించకపోవడం సమస్యగా మారింది. దీంతో బహిరంగ ప్రదేశాలు, ప్రధాన కాలువల్లో చెత్త దర్శనమిస్తోంది.

ఇళ్ల వద్దకు రాని క్లాప్ వాహనాలు

చెత్తను సేకరిస్తున్న క్లాప్ వాహనం సిబ్బంది

■ **ఆదివారం వస్తే దుర్గంధమే..:** ఆదివారం క్లాప్ వాహనాలకు సెలవు ఇచ్చారు. ఆరోజు నివాసితులు ఇళ్లను శుభ్రం చేసి చెత్తాచెదారాలను సామాజిక ప్రదేశాలలో వేసేస్తున్నారు. దీంతో దుర్గంధం వెదజల్లుతోంది. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఉన్నప్పటికి చాలా మంది ఇంట్లోని వాడుకనీరు మురుగు కాలువల్లోకే వదిలేస్తున్నారు. రెండు రోజులు కాలువల్లో పూడిక తీయకపోవడంతో మురుగు నిలిచిపోయి దుర్వాసన వ్యాపించడంతోపాటు దోమలు వృద్ధి చెందుతున్నాయి.

కొండవాలు ప్రాంతాలపై శీతకన్ను..: మైదాన ప్రాంతాల్లోని ఇళ్లకు వెళ్తున్న క్లాప్ వాహనాలు కొండవాలు ప్రాంతాలను పట్టించుకోవడంలేదు. దీంతో స్థానికులు ఖాళీ ప్రదేశాలలో వ్యర్థాలను వేస్తున్నారు. అందులోని తడి చెత్త కుళ్లిపోయి దుర్వాసన వ్యాపిస్తోంది. నగరం అంతటా క్లాప్ వాహనాలకు ఆదివారం సెలవు ఇవ్వడంతో పారిశుద్ధ్యం దిగజారుతోందని, అలా కాకుండా ప్రాంతాల వారీగా వారానికి ఒక రోజు సెలవు ఇస్తే బాగుంటుందని నివాసితులు అభిప్రాయపడుతున్నారు. సెలవు ఇచ్చిన ప్రాంతానికి పక్కనున్న క్లాప్ సిబ్బంది వెళ్లి చెత్తను సేకరిస్తే సమస్య పరిష్కారమవుతుందని చెబుతున్నారు.

నియోజకవర్గంలో ఇలా..

■ వార్డులు :	15
■ క్లాప్ వాహనాల సంఖ్య :	142
■ చెత్త సేకరణ సమయం: ఉదయం 6 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు	
■ క్లాప్ వాహనాల సిబ్బంది :	284
■ కాలువలు, వీధులు శుభ్రం చేసే సిబ్బంది :	950

■ **సరిగా రావడం లేదు:** నివాసాల వద్దకు క్లాప్ వాహనాలు సరిగా రావడం లేదు. రోడ్డుపై నుంచే వెళ్లిపోతున్నాయి. దీంతో చాలా మంది చెత్తను తీసుకొచ్చి ప్రధాన గెడ్డలో వేసేస్తున్నారు. మురుగు పారుదల నిలిచిపోయి దోమలు వృద్ధి చెంది ఇళ్లలోకి వచ్చేస్తున్నాయి. రాత్రుళ్లు నిద్ర ఉండటం లేదు.
– స్వర్ణలత, ఎంవీపీకాలనీ

■ **అన్ని రోజులు చెత్త సేకరణ:** వారంలో అన్ని రోజులు చెత్తవాహనాలు వచ్చేలా చర్యలు తీసుకుంటాం. సమస్యను ఉన్నతాధికారులకు విన్నవించి కార్యాచరణ తయారు చేస్తాం. ప్రధాన కాలువల్లో వ్యర్థాలు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకుని సమస్యను పరిష్కరిస్తాం.
– సత్యనారాయణ, శానిటరీ అధికారి

ఉపన్యాసంలో ప్రతిభ చూపి.. బహుమతులు పొంది..

ఆరిలోవ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణాపురంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల/కళాశాలలో శనివారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 'కృత్రిమ మేధ (ఏఐ)తో భవిష్యత్తులో వచ్చే మార్పులు' అంశంపై జరిగిన ఉపన్యాస పోటీల్లో ఇంటర్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారిలో వై.అరవింద్ (ఇంటర్ ద్వితీయ) ప్రథమ, ఎన్.కల్యాణ రాజు (ఇంటర్ ప్రథమ) ద్వితీయ, ఎం.కిరణ్ (ఇంటర్ ప్రథమ) తృతీయ స్థానాలు సాధించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ పి.మురళి, అధ్యాపకులు వై.సత్యనారాయణ విజేతలను అభినందించి బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న అధ్యాపకులు

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఎంవీపీకాలనీ తి.తి.దే. కల్యాణమండపంలో శనివారం సాయంత్రం వాసవి జాగృతి ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేదపండితులు ఉత్సవ విగ్రహాలకు పూజలు చేశారు. అనంతరం తిరుమల తరహాలో స్వామి కల్యాణం నిర్వహించారు. భక్తులు భారీగా పాల్గొన్నారు. వాసవి జాగృతి ఇంటర్నేషల్ అధ్యక్షుడు టి.వేణుగోపాల్, కార్యదర్శి ఎన్.మురళీ, బంగార్రాజు, ఎం.సుగుణకుమార్, కె.ఎస్.రామారావు, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ: ఆరిలోవ, న్యూస్‌టుడే: చినగదిలి వేంకటేశ్వరస్వామి ఆలయం ఎదురుగా శనివారం సాయంత్రం అయ్యప్పస్వామి పడి పూజ వైభవంగా నిర్వహించారు. గణపతి, మహాలక్ష్మి పూజలు, అభిషేకం, పద్దెనిమిది మెట్లకు పూజలు, అయ్యప్పస్వామి భజనలు నిర్వహించామని గురు స్వామి నీలకంఠం తెలిపారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

రక్తదాన శిబిరానికి స్పందన

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ప్రభుత్వ వృత్తివిద్యా జూనియర్ కళాశాలలో శనివారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, లయన్స్ క్లబ్ రక్తనిధి కేంద్రం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రిన్సిపల్ ఎన్.ఎస్.వి.కేశవరావు మాట్లాడుతూ అన్నిదానాల కంటే రక్తదానం గొప్పదన్నారు. సుమారు 50 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కళాశాల అధ్యాపకులు బి.సత్యవినోద్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఎస్.సురేంద్రనాథ్, త్రినాథ్, వి.విజయసాయి, కె.సాయిసౌజన్య, సి.హెచ్.సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో సామాజిక రుగ్మతల నివారణ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ప్రపంచ శాంతిని కోరుతూ బీచ్‌రోడ్డు తాళ్లపాక అన్నమాచార్య విగ్రహం వద్ద శనివారం సాయంత్రం సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. హరేరామ హరేకృష్ణ మూవెంట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చైతన్య మహాప్రభు, నిత్యానంద మహాప్రభులకు హారతి ఇచ్చారు. హరేకృష్ణ మూవెంట్ అధ్యక్షులు నిష్కించిన భక్తదాస ఆధ్వర్యంలో ప్రవచనాలు నిర్వహించారు. ఆధ్యాత్మికతతో సమాజంలో రుగ్మతలను నివారించవచ్చన్నారు.

రాజ్యాన్ని ఏకం చేసింది రాజ్యాంగమే

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: వైవిధ్యమైన భాషలు, మతాలు ఉన్న భారతావనిని ఏకం చేసింది రాజ్యాంగమేనని విద్యావేత్త, రాష్ట్రప్రభుత్వ మాజీ సలహాదారు పరకాల ప్రభాకర్ అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం అంబేడ్కర్ ఛైర్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. భారత రాజ్యాంగం తయారీకి అంబేడ్కర్ అవిరళ కృషి చేశారన్నారు. భద్రత, భరోసా, న్యాయం లభిస్తాయనే నమ్మకాన్ని, ధీమాను రాజ్యాంగం ప్రజలకు కల్పించిందని చెప్పారు. అంబేడ్కర్‌ను రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ ఛైర్మన్‌గా మన తెలుగువారైన ఎన్.జి.రంగా ప్రతిపాదించారని గుర్తు చేశారు. అంబేడ్కర్ ఛైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న పరకాల ప్రభాకర్ తదితరులు

నైపుణ్యాలుంటే ఆరోగ్య నిపుణుడిగా ఎదగొచ్చు..

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ శతాబ్ది ఉత్సవాలు, ఏయూ ఫార్మస్యూటికల్ సైన్సెస్ ప్లాటినం జూబ్లీ వేడుకల సందర్భంగా ఫార్మసీ కళాశాల పాత భవనం గ్యాలరీలో ఒక్కరోజు అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి.గిరిజా శంకర్ ప్రారంభ ఉపన్యాసం చేయగా సెమినార్ కన్వీనర్ ఆచార్య కె.ఈశ్వర్ కుమార్ సదస్సు ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్య అతిథి అజినోమోటో బయోఫార్మా సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ కె.వి.వి.రాజు మాట్లాడుతూ ఆరోగ్య నిపుణుడిగా ఎదగడానికి జ్ఞానం, నైపుణ్యం, సామర్థ్యాన్ని ఎలా ఏకీకృతం చేయాలో వివరించారు. కాలిఫోర్నియా పసిఫిక్ విశ్వవిద్యాలయానికి చెందిన అనుబంధ ఆచార్యులు డి.ఆర్.కృష్ణ, న్యూజెర్సీలోని ఇషా థెరిప్యూటిక్స్ సీఈవో మనోజ్ పి.జాదవ్ వర్చువల్‌గా ప్రసంగించారు. 350మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో 110మంది శాస్త్రీయ పత్రాలను సమర్పించారు. ఉత్తమ పత్రాలు సమర్పించిన వారికి బహుమతులు అందించారు.

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కేవీవీ రాజు తదితరులు

ఏయూ సమాచారం

కార్మిక చట్టాల హేతుబద్ధీకరణతో పారిశ్రామిక వృద్ధి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని సోషల్ వర్క్ విభాగ విద్యార్థుల కోసం నిర్వహించిన రెండు రోజుల కార్యశాల శనివారం ముగిసింది. కార్మిక చట్టాల సంస్కరణలు, కార్మికుల సమస్యలపై నిపుణులు డాక్టర్ జె.ప్రసాద్ వివరించారు. నూతన లేబర్ కోడ్‌లపై ప్రభుత్వ నోటిఫికేషన్‌ను స్వాగతిస్తున్నామన్నారు. ఈ సంస్కరణలు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని వర్గాల కార్మికులపై ప్రభావం చూపుతాయన్నారు. కార్మిక చట్టాల హేతుబద్ధీకరణ పారిశ్రామిక వృద్ధిని బలోపేతం చేయడానికి, పారిశ్రామికీకరణకు కొత్త ఊపునివ్వడానికి ఉపయోగపడుతుందని తెలిపారు.

మాట్లాడుతున్న డాక్టర్ జె.ప్రసాద్

పోస్టుల భర్తీ నోటిఫికేషన్ల రద్దు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ జనాభా పరిశోధన కేంద్రం(పీఆర్‌సీ), ఆగ్రో ఎకనామిక్స్ రీసెర్చ్ సెంటర్‌లలో పలు పోస్టుల భర్తీకి గత నెల 25న ఇచ్చిన నోటిఫికేషన్లను ఏయూ అధికారులు రద్దు చేశారు. నోటిఫికేషన్లలో పలు లోపాలు ఉండడంతో వాటిని రద్దు చేశామని, లోపాలను సరిదిద్ది కొత్తగా నోటిఫికేషన్ ఇస్తామని రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు చెప్పారు. దరఖాస్తులకు రుసుం చెల్లించిన వారికి ఆ మొత్తం తిరిగి అందజేస్తామన్నారు.

(c) eenadu

విశాఖ ఉత్తరం

• విశాఖ ఉత్తరం • విశాఖ దక్షిణం

మేయర్ సతీమణికి బొట్టు పెడుతున్న ఈవో శోభారాణి

కనకమహాలక్ష్మి అమ్మవారికి పూజలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: మార్గశిర మాసం సందర్భంగా బురుజుపేట శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని శనివారం పలువురు భక్తులు దర్శించుకున్నారు. జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఈవో శోభారాణి సాదర స్వాగతం పలికి, ప్రసాదం అందించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షా రుసుము గడువు పెంపు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: పదోతరగతి పరీక్షా రుసుము చెల్లింపు గడువును డిసెంబర్ 6వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమకుమార్ తెలిపారు. నవంబరు 30వ తేదీతో ముగిసినప్పటికీ పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని గడువు పొడిగించినట్లు పాఠశాల విద్యాశాఖ నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. అన్ని మండలాల విద్యాశాఖాధికారులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమాచారాన్ని పంపించాలన్నారు. రూ.50 అపరాధ రుసుముతో డిసెంబర్ 9 వరకు, రూ.200 అపరాధ రుసుముతో డిసెంబర్ 12 వరకు, రూ.500 అపరాధ రుసుముతో డిసెంబర్ 15 వరకు ఫీజు చెల్లించవచ్చన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

?: గురుద్వారా, న్యూస్‌టుడే: సీతమ్మధార నార్త్ ఎక్స్‌టెన్షన్ దరి బాలికల పాఠశాల రహదారి గుంతలతో అధ్వానంగా ఉంది. స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. – సరోజ

✓: గొయ్యిలు పూడ్చేలా చర్యలు తీసుకుంటాం. – శ్రీనివాసరావు, 14వ వార్డు ఏఈ

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 51వ వార్డు గాంధీనగర్ ప్రధాన రహదారిలో వ్యర్థాలు నిల్వ ఉన్నాయి. తీవ్ర దుర్వాసనతో పాటు దోమలు ప్రబలడంతో విష జ్వరాల బారిన పడుతున్నాం. – ఎల్.వి.కుమార్

✓: సిబ్బందిని పంపించి వ్యర్థాలను తరలించేలా చూస్తాం. – వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

న్యూస్‌టుడే, జ్ఞానాపురం: ?: జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురం వైపు ఉన్న రైల్వేస్టేషన్ పరిసర రహదారుల్లో మట్టి, ఇసుక పేరుకుపోవడంతో రాకపోకలు సాగించే వారు ఇబ్బంది పడుతున్నారు. –రాజు, జ్ఞానాపురం

✓: పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రత పనులు చేయిస్తాం. –ప్రసాద్, వార్డు పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్

న్యూస్‌టుడే, జగదాంబకూడలి: ?: జీవీఎంసీ 37వ వార్డు నేవల్ కోస్టల్ బ్యాటరీ ఆనుకుని ఉన్న ఫుట్‌పాత్‌పై పలకలు శిథిలమయ్యాయి. –యర్రయ్య, స్థానికుడు

✓: పరిశీలించి, మరమ్మతులు చేయిస్తాం. – నాయుడు, వార్డు పారిశుద్ధ్య అధికారి.

స్పందనకు వందనం

కుక్కల్ని పట్టించారు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 30వ వార్డు సాలిపేటలో వీధి కుక్కల బెడద ఎక్కువైందని ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. తమ సిబ్బందితో కుక్కల్ని పట్టి, తరలించారు.

ఇంటింటా చెత్త సేకరణకు ప్రాధాన్యం

✦ సమస్యల పరిష్కారానికి ఏఎంహెచ్‌వో హామీ

✦ 'ఈనాడు' ఆధ్వర్యంలో 'ఫోన్‌ఇన్'

ఈనాడు ముఖాముఖి... ఈనాడు తోడు

సమాధానాలు ఇస్తున్న ఏఎంహెచ్‌వో డాక్టర్ కృష్ణంరాజు

అల్లిపురం, న్యూస్‌టుడే: జీవీఎంసీ జోన్-4 పరిధిలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని ఏఎంహెచ్‌వో డాక్టర్ కృష్ణంరాజు పేర్కొన్నారు. శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన 'డయల్ యువర్ ఏఎంహెచ్‌వో' కార్యక్రమంలో స్థానికులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చారు.

ప్రశ్న : గెడ్డల్లో వ్యర్థాలు పూడికపోవడంతో మురుగునీరు రహదారులపైకి చేరుతోంది. –సత్తిబాబు, కొబ్బరితోట

సమాధానం : జోన్ పరిధిలో గంగులగెడ్డ, ఎర్రిగెడ్డ, బుక్కావారిగెడ్డ, ఎస్ఎల్ కెనాల్‌లో రోజూ పూడికతీత పనులు చేపడుతున్నాం. రెండు నెలలకోసారి యంత్రాల సాయంతో స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్నాం. ఎక్కడా ఇబ్బందులు లేకుండా పర్యవేక్షిస్తున్నాం.

?: జీవీఎంసీ 31వ వార్డు డాబాగార్డెన్స్ సమీప లక్ష్మీవీధిలోని కాలువల్లో మురుగు పేరుకుపోయి తీవ్ర దుర్వాసన, దోమల బెడద ఎక్కువగా ఉంది. ఫిషింగ్ హార్బర్ సమీపంలోనూ సమస్య తీవ్రత ఉంది. –ఎస్.వి.జగదీష్, డాబాగార్డెన్స్, –వి.రమణ, ఫిషింగ్‌హార్బర్

✓: పారిశుద్ధ్య సిబ్బందిని పంపి, వెంటనే శుభ్రత పనులు చేయిస్తాం.

?: జీవీఎంసీ 34, 35, 39, 41వ వార్డు పరిధిలో ఫాగింగ్ చేయకపోవడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. క్షేత్రస్థాయి విధుల్లో మలేరియా సిబ్బంది నిర్లక్ష్యంగా ఉంటున్నారు. –టీఎస్.కృష్ణ, పూర్ణామార్కెట్

✓: రోజూ ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సిబ్బంది పారిశుద్ధ్య విధుల్లో ఉండేలా పర్యవేక్షిస్తున్నాం. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారిపై చర్యలు తీసుకుంటాం. వార్డుల్లో ఫాగింగ్ చేయిస్తాం.

?: జీవీఎంసీ 33వ వార్డులో యూజీడీ గొట్టాలు నుంచి వ్యర్థాలు బయటకు వస్తున్నాయి. –శేషగిరి, అల్లిపురం

✓: యూజీడీ, ప్రజారోగ్యం, ఇంజినీరింగ్ విభాగాల సమన్వయంతో సమస్యను పరిష్కరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తాం.

?: జీవీఎంసీ 41వ వార్డు హిందూ శ్మశానవాటిక స్థలంలో క్లాప్ వాహనాలను నిలిపేయడంతో, శ్మశానవాటికకు వచ్చే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. –రాంబాబు, డాబాగార్డెన్స్

✓: జోన్-5 పరిధిలో క్లాప్ వాహనాలు నిలిపే స్థలం లేకపోవడంతో శ్మశానవాటిక స్థలంలో నిలపాల్సి వస్తుంది. ఈ సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపడతాం.

?: పోర్టు మార్గం వెంబడి బహిరంగ మాల, మూత్ర విసర్జన చేయడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మేరీమాత ఉత్సవం నేపథ్యంలో శుభ్రత పనులు చేపట్టాలి. –రాజారావు, పాతపోస్టాఫీసు

✓: పారిశుద్ధ్య సిబ్బంది, అధికారులతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి... శుభ్రత పనులు చేయిస్తాం.

?: కొబ్బరితోట, అచ్చియమ్మపేట తదితర ప్రాంతాల్లో ఎక్కడికక్కడ పేరుకుపోతున్న వ్యర్థాలను సకాలంలో తరలించడం లేదు. –కె.రాజు, కొబ్బరితోట

✓: నిత్యం శుభ్రత పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం.

?: క్లాప్ వాహనాల సిబ్బంది సమయ పాలన పాటించడం లేదు. – రమణమూర్తి, దండుబజారు

✓: క్లాప్ వాహనాల ద్వారా ఇంటింటా చెత్తసేకరణకు ప్రాధాన్యం ఇస్తున్నాం. సిబ్బంది విధులపై పర్యవేక్షణ ఉంచుతాం.

?: జనన, మరణ ధ్రువపత్రాల మంజూరులో జాప్యం జరుగుతోంది. –రామకృష్ణ, జగదాంబకూడలి

✓: జోన్‌లో 30కిపైగా ఆసుపత్రులు ఉన్నాయి. కేజీహెచ్ నుంచి ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వస్తుండడంతో కాస్త జాప్యం జరుగుతుంది. ధ్రువపత్రాలకు సంబంధించిన విచారణ ప్రక్రియను పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్లు చేపడుతున్నారు. త్వరలో ఆ బాధ్యతలను పారిశుద్ధ్య కార్యదర్శులకు అప్పగించేలా చర్యలు చేపడతాం. అప్పుడు సమస్య పరిష్కారం అవుతుంది.

ఉపాధ్యాయులకు మండల స్థాయి ఆటల పోటీలు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులకు మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. జీవీఎంసీ 38వ వార్డు ఎన్‌జీజీఓస్ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన పోటీలను డీఈవో ఎన్.ప్రేమకుమార్ ముఖ్యఅతిథిగా, ఎంఈవోలు రామారావు, బాలమణి గౌరవ అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. వార్డు కార్పొరేటర్ ముక్కా శ్రావణి జ్యోతి వెలిగించారు. అనంతరం ఉపాధ్యాయులు క్రికెట్, త్రోబాల్ ఆడారు. ప్రధానోపాధ్యాయురాలు జయంతి రాధాకుమారి, తెదేపా వార్డు అధ్యక్షుడు ముక్కా కోటేశ్వరరావు, ఎస్‌జీఎఫ్ కోఆర్డినేటర్ పి.డి.రత్నం, జ్యోతి, సునీత, గౌరీ, విశ్వనాథం, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్న డీఈవో ప్రేమకుమార్, ఎంఈవోలు రామారావు, బాలమణి తదితరులు

రేపు వైభవపు ఆలయంలో భగవద్గీత పారాయణం

మురళీనగర్, న్యూస్‌టుడే: కప్పరాడ ఎన్‌జీజీఓస్ కాలనీలో వెలిసిన వైభవపు దివ్య క్షేత్రంలో గీతా జయంతి సందర్భంగా సోమవారం సంపూర్ణ భగవద్గీత పారాయణం నిర్వహించనున్నట్లు ఈవో బందారు ప్రసాద్ తెలిపారు. ఆ రోజు ఉదయం 8.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని భక్తులందరూ పాల్గొనాలని కోరారు.

బాలల అక్రమ రవాణాపై దృష్టి పెట్టాలి

సీతంపేట, న్యూస్‌టుడే: కొవిడ్ అనంతరం పిల్లల అక్రమ రవాణా, బడి ఈడు పిల్లల సంఖ్య పెరిగినట్లు ఇటీవల విడుదలైన జాతీయ స్థాయి ఆధారాలు చెబుతున్నాయని, వీటి నిర్మూలనకు ప్రభుత్వం దృష్టి పెట్టాలని పలు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ మేరకు విశాఖ పౌర గ్రంథాలయంలో శనివారం సమావేశమై చర్చించారు. చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం, బాల వికాస ఫౌండేషన్ ప్రతినిధులు నరవ ప్రకాశరావు, విశాలాక్షి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. బాలల అక్రమ రవాణాలో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో ఉందని పేర్కొన్నారు. బడి ఈడు పిల్లలు అధికంగా ఉండటం విచారకరమన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయి రోడ్ మ్యాప్ రూపొందించి అమలు చేయాలని కోరారు.

సమావేశంలో పాల్గొన్న వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

దర్పణం

సేవా రహదారిలో భారీ వాహనాల పార్కింగ్

మాధవధార, న్యూస్‌టుడే: జాతీయ రహదారి బిర్లా కూడలి నుంచి ఊర్వశి వరకు ఉన్న సేవా రహదారిలో ప్రతి రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు భారీ వాహనాలను నిలిపేస్తుండటంతో రాకపోకలు సాగించే ఆటో చోదకులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఉన్న పలు వాహన షోరూం కంపెనీలకు సంబంధించిన భారీ వాహనాలను సేవా రహదారిలో నిలిపేస్తూ లోడింగ్, అన్‌లోడింగ్ చేస్తున్నారు. వీటిని నియంత్రించాల్సిన ట్రాఫిక్ పోలీసులు చేతి వాటం ప్రదర్శించి ఎటువంటి చర్యలు తీసుకోకుండా వదిలేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. తక్షణమే ట్రాఫిక్ ఉన్నతాధికారులు స్పందించి, వాటికి ఒక సమయం, పార్కింగ్ స్థలాన్ని కేటాయించి కార్యకలాపాలు చేసుకునేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అవకాశవాద అపరావతారం కన్యాశుల్కం

ప్రసంగిస్తున్న రాంభట్ల నృసింహ శర్మ

సీతంపేట, న్యూస్‌టుడే: సమాజంలో అవకాశవాదం ఉన్నంతకాలం గిరీశాలు అవతరిస్తూనే ఉంటారనే శాశ్వత తార్కాణం మహాకవి గురజాడ 'కన్యాశుల్కం' నాటకమని ప్రముఖ కవి, వ్యాఖ్యాత, రాంభట్ల నృసింహశర్మ అన్నారు. చైతన్య సమితి సంస్థ శనివారం సాయంత్రం విశాఖ పౌర గ్రంథాలయంలో చేసిన గురజాడ సంస్మరణ సభలో ఆయన ప్రసంగించారు. కన్యాశుల్కంలో గిరీశం పాత్రను తీర్చిదిద్దడంలో గురజాడ శైలిని వివరించారు. ప్రముఖ న్యాయవాది గాడేపల్లి ప్రభాకరశాస్త్రి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిక్కిం పూర్వ డీజీపీ అత్తిలి సుధాకర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉప్పల అప్పలరాజు, బి.వి.అప్పారావు, కొణతాల సూర్యనారాయణ, పారుపూడి రవి తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్స్ రద్దు చేయాలని నిరసన

మాధవధార, న్యూస్‌టుడే: పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్స్‌ను కేంద్రం తీసుకొచ్చిందని, దీని వల్ల కార్మికులు సమ్మె హక్కు కోల్పోతారని తక్షణమే దీనిని రద్దు చేయాలని సీఐటీయూ నేతలు డిమాండ్ చేశారు. జీవీఎంసీ 49, 50, 51వ వార్డులో సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. వీటిని రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ సందర్భంగా లేబర్ కోడ్స్‌కు సంబంధించిన జీవో ప్రతులను దగ్ధం చేశారు. కార్యక్రమంలో జోన్ సీఐటీయూ అధ్యక్షుడు ఎస్.శ్రావణ్‌కుమార్, పాపారావు, భద్ర, పోలయ్య, కృష్ణ, దేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జీవో ప్రతులను దగ్ధం చేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

దర్గా పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన

మాధవధార, న్యూస్‌టుడే: పాత పోస్టాఫీసు వద్దనున్న హజ్రత్ ఇసాక్ మదనీ ఔలియా దర్గాను 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ ఆలీ ఆధ్వర్యంలో చేపట్టనున్న పునరుద్ధరణ పనులకు ముస్లిం మత గురువు బర్కత్ అహ్మద్ ముజిద్దిది చేతులమీదుగా శనివారం శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.25 లక్షలతో దర్గాను పునరుద్ధరించి, నమాజ్ కోసం వచ్చే ముస్లింలందరికీ అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు దాత బర్కల్ ఆలీ తెలిపారు. కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు మాజీ ఛైర్మన్ ఖాదర్ బాషా, ఏక్యూజే కళాశాల డైరెక్టర్ ఐ.హెచ్.ఫరూక్‌తో పాటు పలువురు మసీదు కమిటీ సభ్యులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు

శంకుస్థాపనలో పాల్గొన్న మత గురువు, ముస్లింలు

అ వీ ఇ వీ

● మర్యాదపూర్వక కలయిక

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖ పర్యటనకు వచ్చిన ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను శనివారం నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు నగరంలో శాంతిభద్రతలపై చర్చించారు.

● సేవలు మరువలేనివి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ఇంజినీర్‌గా ఎంతో కృషి చేసిన జీవీడీఎం.మల్లికార్జునరావు సేవలు మరువలేనివని రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి డీవీఎస్ఎస్.సోమయాజులు అన్నారు. శనివారం నగరంలో మల్లికార్జునరావు సంస్మరణ సభ నిర్వహించారు. కార్యక్రమంలో మల్లికార్జునరావు కుటుంబ సభ్యులు, ఇతరులు పాల్గొన్నారు

● విరాళాలు అందజేత

వన్‌టౌన్, న్యూస్‌టుడే : శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి శనివారం నగరానికి చెందిన ఆడారి కనకరాజు ఆయన కుమారుడు చందన ధృవ్ నిశ్చల్ పేరిట రూ.1,00,016, హైదరాబాద్‌కు చెందిన డి.సత్యనారాయణపేరిశాస్త్రి కుటుంబ సభ్యులు రూ.3 లక్షల చెక్కును ఈఓ శోభారాణికి అందజేశారు. వారు ముందుగా అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు.

హైమాస్ట్ స్తంభాల ఏర్పాటు

కంచరపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 47వ వార్డులో రూ.14.40 లక్షలతో కొత్తగా హైమాస్ట్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. వార్డులో సరిపడినన్ని విద్యుత్తు స్తంభాలు లేక రాత్రి వేళల్లో స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు. ఇక్కడి సమస్యలను వార్డు భాజపా అధ్యక్షురాలు గుణుపూడి అరుణ ఇటీవల ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వార్డులో 10 స్తంభాల ఏర్పాటుకు జీవీఎంసీ నిధులు మంజూరు చేసింది. కార్యక్రమంలో కప్పరాడ మండల భాజపా అధ్యక్షుడు జి.అరుణ్‌బాబు, తెదేపా ఇన్‌ఛార్జి ఎం.రాజారావు, జనసేన వార్డు అధ్యక్షుడు మోసేన్ తదితరులు పాల్గొన్నారు.

స్తంభాన్ని ఏర్పాటు చేస్తున్న భాజపా అధ్యక్షురాలు గుణుపూడి అరుణ తదితరులు

అర్హులైన వారికి గృహాల మంజూరు

అల్లిపురం, న్యూస్‌టుడే : విశాఖ దక్షిణం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహాలు మంజూరు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం సూర్యాబాగ్ జోన్-4 కార్యాలయంలో యూసీడీ ఆధ్వర్యంలో లబ్ధిదారులు, బ్యాంకు ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంకు అధికారులు గృహ లబ్ధిదారులకు సహకరించి, సకాలంలో రుణాలు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీడీ పద్మ, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

4న గీత సహకులాల వనభోజనాలు

మాట్లాడుతున్న ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి అధ్యక్షులు రాజుగౌడ్

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ఉత్తరాంధ్ర యాత సంక్షేమ అభివృద్ధి సాంస్కృతిక సేవా సంఘం ఆధ్వర్యంలో జనవరి 4న గీత సహకులాల వనభోజనాలు ఏర్పాటు చేశామని ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి అధ్యక్షులు రాజుగౌడ్ అన్నారు. శనివారం జగదాంబకూడలి సమీప సంఘం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆ రోజు ముడసర్లోవలో నిర్వహించే కార్యక్రమానికి సంఘం సభ్యులంతా హాజరై విజయవంతం చేయాలన్నారు. అనంతరం గోడపత్రిక ఆవిష్కరించారు. సంఘం సభ్యులు పిల్లి నూకరాజు, భానుప్రకాష్, కన్నారావు, శ్రీను పాల్గొన్నారు.

కుటుంబంలో మహిళ పాత్ర కీలకం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : రాష్ట్రీయ స్వయం సేవక్ సంస్థ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం ద్వారకానగర్ శ్రీకృష్ణ విద్యామందిర్ పాఠశాలలో సప్త శక్తి సంగం పేరిట ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి, మాతృమూర్తులను సత్కరించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా పరిషత్ సహాయ ఆచార్యులు డాక్టర్ సాయిబాల మాట్లాడుతూ... కుటుంబం ఉన్నతిలో మహిళ పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో 43వ వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉష, యు.శేషులత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.నర్మద తదితరులు పాల్గొన్నారు.

మాతృమూర్తులను సత్కరించిన శ్రీకృష్ణ విద్యామందిర్ నిర్వాహకులు

మాతృ మరణాల నివారణపై దృష్టి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : మాతృ మరణాలు నియంత్రించాల్సిన బాధ్యత వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బందిపై ఉందని కలెక్టర్ హరేంధిరప్రసాద్ సూచించారు. శనివారం ఆయన కలెక్టరేట్‌లో మాతృమరణాలపై జిల్లా మెటర్నటీ డెత్ సర్వేలెన్స్, రెస్పాన్స్ కమిటీతో సమీక్ష నిర్వహించారు. సెప్టెంబరు నెలలో 2 మాతృ మరణాలు జరిగాయన్నారు. భవిష్యత్తులో అలాంటి ఘటనలు జరిగితే, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జగదీశ్వరరావు మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఆడపిల్లలకు కౌమారదశలో వచ్చే మార్పులపై అవగాహన కల్పించాలన్నారు. డీసీహెచ్ఎస్ డాక్టర్ శంకర్‌ప్రసాద్, వీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఉషాప్రసాద్, ప్రసూతి వైద్య విభాగాధిపతి డాక్టర్ సౌమని, డాక్టర్ ఎన్‌వీ.సమత, డాక్టర్ బి.శ్రీనివాసరావు, డాక్టర్ షర్మిల, ఆచార్య డాక్టర్ టీవీఎస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

పారిశ్రామిక ప్రాంతాల్లో వసతుల కల్పన

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పారిశ్రామిక ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ హరేంధిరప్రసాద్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా పారిశ్రామిక ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆటోనగర్, మధురవాడ ఇండస్ట్రియల్, ఐటీ పార్కుల్లో పని చేసే కార్మికుల సౌకర్యార్థం బస్‌స్టాపులు ఏర్పాటు చేయాలని సూచించారు. గాజువాక, ఆటోనగర్ వద్ద వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జీఎం ఆదిశేషు, ఏపీఐఐసీ జెడ్ఎం సింహాచలం, ఐలా ప్రతినిధులు పాల్గొన్నారు.

1, 2న హస్తకళల ప్రదర్శన

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : దేశ సంస్కృతి, సంప్రదాయాలతో పాటు, ఆధునిక హస్తకళల వైభవాన్ని ప్రతిబింబించేలా డిసెంబరు 1, 2 తేదీల్లో క్రాఫ్ట్స్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వార్షిక ప్రదర్శన ఏర్పాటు చేయనున్నట్టు నిర్వాహకురాలు శ్రావణి తెలిపారు. హోటల్ గ్రీన్‌పార్కులో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రదర్శన ఉంటుందన్నారు. దేశం నలుమూలల నుంచి వచ్చే కళాకారులు రూపొందించిన వస్తువుల ప్రదర్శన ఉంటుందన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

నండూరు ఆశయ సాధనకు కృషి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : సీఐటీయూ (సిటూ) వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, దివంగత నండూరు ప్రసాదరావు ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిటూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్.నరసింగరావు కోరారు. శనివారం జగదాంబకూడలి సిటూ కార్యాలయంలో ప్రసాదరావు వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు నగరంలో నిర్వహించే సిటూ అఖిలభారత మహాసభల గోడపత్రిక విడుదల చేశారు. కార్యక్రమంలో సిటూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వీ.కుమార్, ఇతర నాయకులు ఎస్.జ్యోతీశ్వరరావు, కుమార్ మంగళం, ఎం.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ప్రదర్శిస్తున్న సిటూ ప్రధాన కార్యదర్శి నరసింగరావు, తదితరులు

పన్నుల చెల్లింపులతో అభివృద్ధి

అల్లిపురం, న్యూస్‌టుడే : జీవీఎంసీ జోన్-4 కార్యాలయంలోని 'సౌకర్యం' కేంద్రం సిబ్బంది ఆదివారం విధులు నిర్వహిస్తారని జెడ్సీ మల్లయ్యనాయుడు పేర్కొన్నారు. శనివారం ఆయన సౌకర్యం కేంద్రాన్ని పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. నగర ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి, విశాఖ అభివృద్ధికి సహకరించాలన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న జెడ్సీ మల్లయ్యనాయుడు

పర్యాటక ప్రాంతాల్లో ప్రవేశాలకు ఇంటిగ్రేటెడ్ కార్డు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు పర్యాటక ప్రాంతాలను సందర్శకులకు మరింత చేరువ చేసేందుకు కొత్తగా ఇంటిగ్రేటెడ్ కార్డును ప్రవేశపెడుతున్నామని సంస్థ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్, కమిషనర్ తేజ్‌భరత్ తెలిపారు. సిరిపురం వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన అథారిటీ సమావేశంలో రాష్ట్ర మున్సిపాల్, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్, ఏపీ ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్, పలువురు అధికారులు వర్చువల్‌గా పాల్గొని కీలక అంశాలపై చర్చించారు.

సమావేశంలో వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్, కమిషనర్ తేజ్‌భరత్

ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు పురపాలక సంఘం ఆదాయానికి నష్టం కలిగించారన్న ఆరోపణలపై గత కమిషనర్, నలుగురు ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలకు ఆదేశిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. 2015-16 ఆర్థిక సంవత్సరంలో కొవ్వూరు పట్టణంలోని రోడ్ మార్జిన్‌లో జరిగే రోజువారీ, వారపు సంతకు వేలం పాట నిర్వహణ, నిర్ధరణలో అవకతవకలకు పాల్పడం ద్వారా పురపాలక సంఘం ఆదాయానికి నష్టం కలిగించిన అప్పటి కమిషనర్ టి.నాగేంద్రకుమార్, మేనేజర్ బి.శ్రీధర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టరు పి.సాయిబాబు, జూనియర్ అసిస్టెంట్లు యు.వి.నూకాంబిక, మీసాల హరనాథ్‌లపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీరంతా 15 రోజుల్లోగా సంజాయిషీ ఇవ్వాలని పేర్కొన్నారు. నాగేంద్రకుమార్ ప్రస్తుతం మహా విశాఖ నగర పాలక సంస్థలో సూపరింటెండెంట్ హోదాలో పని చేస్తున్నారు. మేనేజర్ శ్రీధర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సాయిబాబు ఉద్యోగ విరమణ చేశారు. మిగిలిన ఉద్యోగులిద్దరు వేర్వేరు ప్రాంతాల్లో పనిచేస్తున్నారు.

(c) eenadu

గాజువాక

•గాజువాక •విశాఖ పశ్చిమం

ఎన్ఎస్ఎస్ వన మహోత్సవం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: జాతీయ సేవా పథకంలో భాగంగా చైతన్య జూనియర్ మహిళా కళాశాల విద్యార్థులు శనివారం రామచంద్రనగర్‌లో వనమహోత్సవం నిర్వహించారు. రోడ్లకు ఇరువైపులా విద్యార్థులు మొక్కలు నాటారు. కళాశాల ప్రతినిధులు శ్యామ్‌ప్రసాద్, మంత్రి శంకరనారాయణ, రాధా, కుమారి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న దృశ్యం

ఉప ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

ఎన్ఏడీకూడలి: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కి విశాఖపట్నం విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. శనివారం సాయంత్రం నేవీ డే వేడుకల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ నుంచి స్థానిక విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో చేరుకున్నారు. ఈ సందర్భంగా నేవీ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ హరేందిరప్రసాద్, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకంమాధవి, వీరమహిళలు పవన్‌కళ్యాణ్‌కి మనస్ఫూర్తిగా స్వాగతం పలికారు. ఆయన అభిమానులకు అభివాదం చేశారు.

విమానాశ్రయంలో అభిమానులకు అభివాదం చేస్తున్న పవన్‌కళ్యాణ్

కాళ్లకు చక్రం.. పతకమే ధ్యేయం..

జాతీయ స్కేటింగ్ పోటీలకు శిక్షణ

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే: విశాఖ నగరంలో డిసెంబరు 5 నుంచి 15 వరకు 63వ జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలు జరగనున్నాయి. అయితే ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల సాధనకు ఉక్కునగరం ఇందిరాగాంధీ స్టేడియంలోని స్కేటింగ్ రింక్ వేదిక అయ్యింది. పలు జిల్లాలకు చెందిన 211 మంది క్రీడాకారులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్నారు. ★ జూనియర్, సీనియర్ విభాగాల్లో బాలబాలికలకు వేర్వేరుగా శిక్షణ ఇస్తున్నారు. వీరికి శిక్షణతో పాటు పోషకాహారం అందిస్తున్నారు. విశాఖ, కృష్ణ, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన క్రీడాకారులు ఉక్కునగరంలో సాధన చేస్తున్నారు. క్రీడాకారులతో పాటు వచ్చిన తల్లిదండ్రులకు కూడా ఉక్కునగరంలో క్వార్టర్లు తీసుకొని వారికి వసతి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న పలువురు క్రీడాకారులు 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు.

సాధన చేస్తున్న క్రీడాకారులు

పతకాల సాధన..: డిపాల్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాను. జూనియర్ విభాగంలో 2022లో బెంగళూరు, 2024 కోయంబత్తూరులో జరిగిన జాతీయ పోటీల్లో పాల్గొని బంగారు, కాంస్య పతకాలు సాధించాను. విశాఖలో జరిగే పోటీల్లో బంగారు పతకం సాధించే లక్ష్యంతో సాధన చేస్తున్నాను. –అంబటి సంజీవ్ కుమార్ (ఉక్కునగరం, విశాఖ)

తొమ్మిదేళ్ల వయసు నుంచే..: విద్యాలయ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నా. తొమ్మిదేళ్ల వయసు నుంచే స్కేటింగ్ సాధన చేస్తున్నాను. జూనియర్ విభాగంలో 2024లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో సిల్వర్, బ్రాంజ్ పతకాలు, 2023లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు, సిల్వర్ పతకాలు అందుకున్నాను. –కారుణ్యశ్రీ (గుడివాడ, కృష్ణ)

రాణించాలని ఉంది..: శివశివాని పబ్లిక్ స్కూల్లో 6వ తరగతి చదువుతున్నాను. సబ్ జూనియర్ విభాగంలో 2023లో జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నాను. 2024లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో సిల్వర్, బ్రాంజ్ పతకాలు సాధించాను. 2025లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సిల్వర్, బ్రాంజ్ పతకాలు అందుకున్నాను. –ఎస్.వాత్సల్య, ఉక్కునగరం, విశాఖ

నమ్మకంతో ఉన్నాను..: నేను నెల్లూరులోని మౌంట్ లిటెరా పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నాను. టొటు విభాగంలో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించాను. దీంతో జాతీయ పోటీలకు అర్హత లభించింది. విశాఖలో జరిగే జాతీయ పోటీల్లో తప్పకుండా బంగారు పతకం సాధించగలనని నమ్మకంతో ఉన్నాను. – దారా మహిత రితు(నెల్లూరు)

సాధన చేస్తున్నాను: తణుకులోని మాంటిస్సోరి పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాను. కేడెట్ జూనియర్ విభాగంలో 2023లో జాతీయ పోటీల్లో పాల్గొన్నాను. 2024లో కోయంబత్తూరులో జరిగిన జాతీయ పోటీల్లో పాల్గొని బ్రాంజ్ పతకం సాధించాను. ఈ ఆటను మెరుగుపరుచుకుని బంగారు పతకం ధ్యేయంగా సాధన చేస్తున్నాను. – ఎం.నాగసాయి కేశవ(తణుకు, పశ్చిమగోదావరి)

తాగునీరు రోడ్డుపాలు

పైపు పగిలి రోడ్డుమీద ప్రవహిస్తున్న తాగునీరు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: తాగునీటి వృథా అధికారులకు పట్టడం లేదు. నిత్యం 86, 87వ వార్డుల్లో పలు ప్రాంతాల్లో నీరు లీకై వృథాగా పోతున్నా పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. నిర్వాసిత ఉక్కుపురంకాలనీ రోడ్డులోని గౌరీ పరమేశ్వరుని గుడివద్ద పైపు పగిలి తాగునీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. కొన్నిరోజులుగా మంచినీరు రోడ్డుపాలవుతున్నా నీటి సరఫరా అధికారులు అటువైపు చూడడం లేదు.

గోపాలపట్నంలో సినిమాలు

శ్రీనరసింహా : రాజు వెడ్స్ రాంబాయి, నరసింహా : ఆంధ్ర కింగ్ తాలూకా, మౌర్య : రివాల్వర్ రీటా, ఎస్బీఐలో: స్క్రీన్-1: సిసురోడ్డు టు రివెంజ్, స్క్రీన్-2: 12ఏ రైల్వే కాలనీ, స్క్రీన్-3: రాజు వెడ్స్ రాంబాయి, స్క్రీన్-4: ప్రేమంటే

ముందుకు పారని మురుగు

దర్పణం

గాజువాక, న్యూస్‌టుడే: 72వ వార్డు మెహెర్‌నగర్‌లో అస్తవ్యస్త డ్రైనేజీ వ్యవస్థ నివాసితులకు అవస్థలు మిగిల్చింది. ఎక్కడికక్కడ కాలువల అంచులు విరిగిపోయి, డ్రైనేజీలు పాడవడంతో మురుగునీరు ముందుకు పారడం లేదు. పాతగాజువాక పెట్రోల్‌బంక్ వెనుక వీధుల్లో కాలువలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఐదేళ్ల వర్షాలకు మరింతగా పాడై మురుగు ప్రవహించడం లేదని, తగిన నిధులు మంజూరు చేసి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలని పలువురు కోరుతున్నారు.

ధ్వంసమైన కాలువ

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
గాజువాక: 98494 65088
పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, గాజువాక: ?: గాజువాక 76వ వార్డు నడుపూరులో కుళాయి నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదు. నీళ్లు ఎప్పుడొస్తాయో తెలియడం లేదు. –సుబ్రహ్మణ్యం, నడుపూరు ✓: సిబ్బందిని పంపి చర్యలు తీసుకుంటాం. –కేదారీనాథ్, ఏఈ

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 90వ వార్డు సుసర్లకాలనీలో కాలువల్లో పూడికలు తీయడం లేదు. – మంజు, సుసర్లకాలనీ ✓: పరిశీలించి చర్యలు చేపడతాం. – బుచ్చిబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: జీవీఎంసీ 92వ వార్డు నాయుడుతోటర్ల రోడ్డులో వీధిదీపాలు వెలగడం లేదు. – మంగరాతి, నాయుడుతోట ✓: దీపాల మరమ్మతులు చేపడతాం. – గోవిందరావు, విద్యుత్ నిర్వాహకులు

స్పందనకు వందనం

ఎల్ఈడీ దీపాలు వెలిగే..!


పంతులుగారిమేడ (గాజువాక), న్యూస్‌టుడే: పట్టణంలో పలుకీసిన వీధి దీపాలను జీవీఎంసీ సిబ్బంది శనివారం పునరుద్ధరించారు. 'ఈనాడు'లో పట్టణ శివారులో మొరాయించిన వీధి దీపాలపై వార్తలు రావడంతో సిబ్బంది స్పందించి పంతులుగారి మేడ, జోగవానిపాలెం, చట్టివానిపాలెంలో ఎల్ఈడీ, హైమాస్ట్ దీపాలను మార్చారు.

పట్టాదారులకు సత్వర న్యాయం

మాట్లాడుతున్న సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక హౌస్ కమిటీ భూముల క్రమబద్ధీకరణ జీవో 44ను పక్కాగా యంత్రాంగం అమలు చేయాలని తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ సూచించారు. గాజువాక తెదేపా కార్యాలయంలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భూ బాధితులకు న్యాయం చేయాలని చూస్తుంటే... మండల రెవెన్యూ, సచివాలయాల సిబ్బంది అలసత్వం వల్ల జాప్యం జరుగుతోందన్నారు. నాయకులు తమిరె శివప్రసాద్, డి.సత్యారావు, సోమునాయుడు, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసాదానికి వంట యంత్రాల వితరణ

రైస్ స్టీమ్ బాయిలర్‌కు పూజలు నిర్వహించి ప్రారంభిస్తున్న దాత కె.శ్రీనివాస్ దంపతులు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: షీలానగర్‌లోని ఎస్టీబీఎల్ ప్రాంగణంలోని శ్రీ తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో అన్న ప్రసాదానికి గాజువాకకు చెందిన ఈటర్ స్పాట్ హోటల్స్ యజమాని కె.శ్రీనివాస్ రూ.4 లక్షల విలువైన యంత్రాలు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో వస్తుండడంతో అన్నం, పులిహోరా తయారు చేసేందుకు రైస్ స్టీమ్ బాయిలర్, వెసల్ రూ.4 లక్షలతో కొనుగోలు చేసి ఆలయానికి అందజేశారు. శనివారం దాత చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించి వాటిని ప్రారంభించారు. దాతను ఆలయ ట్రస్టు ప్రతినిధులు సత్కరించారు.

ఉపన్యాసాలతో అందరినీ మెప్పించి..!

'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న గాజువాక హైస్కూలు ఉపాధ్యాయులు... ఉపన్యాస పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

గాజువాక, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అన్న అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన మోహన్‌రావు, శ్రీలత, తేజస్వినిలకు పాఠశాల ఉపాధ్యాయులు పాండవులు, రాజు, లక్ష్మిల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: గాజువాక ప్రగతి హైస్కూల్లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శనివారం 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అన్న అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన మైథిలి, ప్రవల్లిక, పూర్ణిమవేదలకు పాఠశాల డైరెక్టర్ షణ్ముఖరావు, ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రగతి పాఠశాల ప్రతినిధులు... ఉపన్యాస పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

గోడపత్రిక ఆవిష్కరణ

గోపాలపట్నం, న్యూస్‌టుడే: సిటూ అఖిల భారత మహాసభల విజయవంతం చేయాలని కోరుతూ.. శనివారం గోపాలపట్నంలో సిటూ జోన్ ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జోన్ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో తొలిసారిగా డిసెంబరు 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు నిర్వహించనున్న ఆలిండియా సభల్లో అన్నివర్గాల కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాజు, సాంబమూర్తి, అనసూయ పాల్గొన్నారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న సిటూ నాయకులు

కలాసీలకు కార్మిక చట్టాల అమలుకు డిమాండ్

సింధియా, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతంలోని గోదాముల్లో పనిచేసే కలాసీలకు కార్మిక చట్టాలను అమలు చేయాలని కలాసీల సంఘం (సిటూ) గౌరవ అధ్యక్షులు ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు. మారుతి సర్కిల్ వద్ద గోదాముల వద్ద నిర్వహించిన కలాసీల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కలాసీల వేతనాలను ప్రతి రెండేళ్లకోసారి పెంచాల్సి ఉందన్నారు. ఉద్యోగ భద్రత, కార్మిక రాజ్య బీమా వంటి సదుపాయాలు కల్పించి అమలు చేయాలని కోరారు. సిటూ 18వ మహాసభలను విజయవంతం చేయడానికి కలాసీలు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సంఘ అధ్యక్షులు పూడి పైడిరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.లక్ష్మణమూర్తి, కార్యదర్శి సన్యాసిరావు, ప్రతినిధులు కటారాజు, అవతారం, శ్రీను, రాజు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలాసీల సంఘం గౌరవాధ్యక్షులు ఎం.జగ్గునాయుడు

ముగిసిన గౌరీపరమేశ్వరుల మహోత్సవాలు

మల్కాపురం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 62వ వార్డు జనతాకాలనీలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గతనెల 26న ప్రారంభమైన శ్రీ గౌరీపరమేశ్వరుల మహోత్సవాలు.. శనివారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గణబాబు తనయుడు మౌర్యసింహ హాజరయ్యారు. ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలను చేశారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర ఎస్సీసెల్ అధికార ప్రతినిధి నీలాపు జోగి, 62వ వార్డు తెదేపా సీనియర్ నాయకులు కోరిబిల్లి రాము, రాష్ట్ర టీఎన్‌టీయూసీ నాయకులు సీహెచ్ కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ గౌరీపరమేశ్వరుల ఆలయంలో కమిటీ సభ్యులతో మౌర్యసింహ

విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న హెచ్ఎం వేణుగోపాల్

ఇళ్లకు వెళ్లి.. చదువులపై ఆరా తీసి..

గోపాలపట్నం, న్యూస్‌టుడే : ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలలు బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులతో గ్రామసందర్శన కార్యక్రమం నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా గోపాలపట్నం జిల్లా పరిషత్ బాలుర ఉన్న పాఠశాల, ఎల్లపువానిపాలెం జెడ్పీ పాఠశాలలో ఈ ఏడాది పదోతరగతి పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల తల్లిదండ్రుల ఇళ్లకు హెచ్ఎంలు శనివారం రాత్రి సందర్శించారు. విద్యార్థి ప్రగతి, హాజరు, వ్యక్తిగత వివరాలను తెలుసుకున్నారు. చదువుపై శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

మహాసభల విజయవంతానికి పిలుపు

మల్కాపురం, న్యూస్‌టుడే : నగర పరిధి ఆర్కే బీచ్ వద్ద డిసెంబరు 31 నుంచి జనవరి 4 వరకు జరగనున్న సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని ఐపీఎల్ గోదాముల గౌరవాధ్యక్షులు జగ్గునాయుడు పిలుపునిచ్చారు. మారుతీకూడలి సమీప గోదాముల వద్ద ముఠా కార్మికులతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐపీఎల్ గోదాముల అధ్యక్షులు పైడిరాజు, కమిటీ సభ్యులు ఆర్.లక్ష్మణమూర్తి, ముఠా కార్మికులు పాల్గొన్నారు.

కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న గోదాముల గౌరవాధ్యక్షులు జగ్గునాయుడు

ఆలయ నిర్మాణానికి విరాళం

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి పరిధి పెదమడక కాలనీలోని రామాలయం పునర్‌నిర్మాణానికి స్థానిక ఉక్కు ఉద్యోగి అమరపిన్ని సూరిబాబు తనవంతు సహకారం అందించారు. శనివారం ఆలయ కమిటీ సభ్యులను కలిసి రూ. 51,116 విరాళంగా ఇచ్చారు. ఆలయ కమిటీ ప్రతినిధులు విందుల నారాయణరావు, చిరురాజు, కె.అప్పారావు, సతీష్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేస్తున్న దాత

● వేంకటేశ్వరస్వామి ఆరాధన

వాంబేకాలనీ (పెదగంట్యాడ), న్యూస్‌టుడే : వాంబేకాలనీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం పవిత్ర ఆరాధన, విశేష అభిషేకాలు జరిపారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. మధ్యాహ్నం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మంజుల, ఛైర్మన్ రమణ, తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

● నేడు మెగా రక్తదాన శిబిరం

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాకలోని అల్మిగిటీ జిమ్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు జిమ్ నిర్వాహకుడు రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు పాతగాజువాక బజాజ్ షోరూం సమీపంలో శిబిరం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. యువత రక్తదానానికి ముందుకు రావాలని, వందేభారత్ బ్లడ్ బ్యాంక్ పర్యవేక్షణలో శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు.

● డిసెంబరు 3న ప్రాంతీయ లేబర్ కమిషనర్‌తో సమావేశం

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారంలో ఉద్యోగులకు గత కొంతకాలంగా పూర్తివేతనం ఇవ్వకుండా అరకొర జీతాలు చెల్లించడం, ఉత్పత్తితో ముడిపెట్టి జీతాలు చెల్లిస్తామని యాజమాన్యం ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ డిసెంబరు 3న లేబర్ కమిషనర్‌తో చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేసినట్లు కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అధ్యక్షులు కె.ఎస్.ఎన్.రావు లేవనెత్తిన అంశాలను అనుసరించి యాజమాన్య ప్రతినిధులు, కార్మిక సంఘ ప్రతినిధులు ప్రాంతీయ లేబర్ కమిషనర్ కార్యాలయంలో జరిగే సమావేశంలో పాల్గొనున్నారన్నారు. దీనిపై ఉద్యోగుల్లో ఆసక్తి నెలకొంది.

నేటి నుంచి యోగా శిక్షణ ప్రారంభం

సింధియా, న్యూస్‌టుడే : భారత్ స్వాభిమాన్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈనెల 30 నుంచి యోగా టీచర్ల శిక్షణ శిబిరం ప్రారంభం కానుందని నిర్వాహకులు పతంజలి యోగా సమితి ప్రతినిధులు తెలిపారు. జీవీఎంసీ 58వ వార్డు వైష్ణవి ఫంక్షన్ హాలు సమీపాన అన్నపూర్ణనగర్‌లో ఉదయం 5.30 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఈ శిక్షణ 25 రోజులపాటు కొనసాగుతుందని వెల్లడించారు. ఈ శిబిరం ద్వారా వ్యక్తిగత, సామాజిక ప్రయోజనాలు కలుగుతాయన్నారు.

ఉపకరణాలకు 70 మంది ఎంపిక

గోపాలపట్నం, న్యూస్‌టుడే: గోపాలపట్నం జిల్లా పరిషత్ బాలుర, బాలికోన్నత పాఠశాల ఆవరణలో ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉపకరణాల పంపిణీకి ఎంపిక చేశారు. సహిత విద్యా విభాగం, సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో గోపాలపట్నం, పెందుర్తి మండలాల్లో ఈ ఎంపికలు జరిగాయి. 75 మంది దివ్యాంగ విద్యార్థులు పాల్గొనగా.. 70 మందిని ఎంపిక చేసినట్లు జిల్లా సహిత విద్యా కోఆర్డినేటర్ నీరజ పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు ట్రైసైకిళ్లు, వినికిడి పరికరాలు, కృత్రిమ అవయవాలు, మానసిక, అంధ వైకల్యం సామగ్రిలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంఈవోలు సువర్ణ, మధుమూర్తి, హెచ్ఎంలు స్వర్ణలత, వేణుగోపాల్, మెట్టా మోహనరావు, నాగేశ్వరరావు, మాధవి పాల్గొన్నారు.

విద్యార్థుల వివరాలను నమోదు చేస్తున్న సిబ్బంది

పదో తరగతి పరీక్షా రుసుము గడువు పెంపు

విశాలాక్షినగర్: పదోతరగతి పరీక్షా రుసుము చెల్లింపు గడువును డిసెంబర్ 6వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమకుమార్ తెలిపారు. నవంబరు 30వ తేదీతో ముగిసినప్పటికీ పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని గడువు పొడిగించినట్లు పాఠశాల విద్యాశాఖ నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. అన్ని మండలాల విద్యాశాఖాధికారులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమాచారాన్ని పంపించాలన్నారు. రూ.50 అపరాధ రుసుముతో డిసెంబర్ 9 వరకు, రూ.200 అపరాధ రుసుముతో డిసెంబర్ 12 వరకు, రూ. 500 అపరాధ రుసుముతో డిసెంబర్ 15 వరకు ఫీజు చెల్లించవచ్చన్నారు.

మల్కాపురం స్టేషన్‌లో సీపీ తనిఖీలు

సింధియా: పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం పోలీసు స్టేషన్‌ను శనివారం రాత్రి నగర సీపీ శంఖబ్రత బాగ్చీ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈస్ట్రన్ నేవల్ కమాండ్ పరిసరాల్లో బందోబస్తు పర్యవేక్షణలో పాల్గొన్న అనంతరం ఆయన సమీపంలో ఉన్న మల్కాపురం స్టేషన్‌ను పరిశీలించారు. స్టేషన్‌లో రైటర్, రికార్డులు, సీఐ, ఎస్సై గదులు చూశారు. అనంతరం స్టేషన్ బుక్‌లో సంతకం చేశారు.

స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చీ

ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు

మల్కాపురం, న్యూస్‌టుడే : ఉపాధ్యాయుల క్రీడాపోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. క్రికెట్ పోటీలు 40వ వార్డు షిప్‌యార్డుకాలనీ డిగ్రీ కళాశాల మైదానంలో, మహిళా త్రోబాల్ పోటీలను 62వ వార్డు మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగాయి. ఎంఈవోలు, త్రినాథ్, వెంకటరావు పర్యవేక్షించారు.

ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలను బ్యాటింగ్ చేసి ప్రారంభిస్తున్న ఎంఈవో వెంకట్రావు

అన్నప్రసాదానికి బారులు తీరిన భక్తులు

బాలాజీ దివ్యక్షేత్రానికి పోటెత్తిన భక్తులు

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : షీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలోని శ్రీ తిరుమల బాలాజీ దివ్యక్షేత్రానికి శనివారం భక్తులు పోటెత్తారు. బాలాజీకి శనివారం తెల్లవారుజామున సుప్రభాతసేవ, తోమాలసేవ, అభిషేకం, అర్చన అనంతరం అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం శ్రీవారి ఉత్సవమూర్తులకు విశిష్ట అలంకరణ చేసి సహస్రనామార్చాన పూజ నిర్వహించారు. భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

మట్టి గుట్టలు తీయండి..

ఫోకస్

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : గాజువాక 65, 76 వార్డుల్లో పక్కా డ్రైనేజీలు, గెడ్డల పునరుద్ధరణలో భాగంగా వెలికితీసిన మట్టి వ్యర్థాలను తరలించాలని నివాసితులు కోరుతున్నారు. దారిపక్కన గుట్టలు పేరుకుపోయాయి. వీటిని సకాలంలో తరలించకపోతే వర్షాలకు గుట్టలు కరిగిపోయి మళ్లీ కాలువల్లోకి జారిపడుతోంది. బీసీ రోడ్డులోనూ భూగర్భ విద్యుత్తు కేబుల్ పనుల పేరుతో తవ్విన మట్టి గుట్టలు కూడా వాహనదారులకు ఇబ్బందికరంగా తయారైంది. వీటిని ఎప్పటికప్పుడు ఖాళీ చేయాల్సిన అవసరాన్ని పలువురు గుర్తు చేస్తున్నారు.

VISAKHA PUBLIC SCHOOL
ATCHUTAPURAM, ANAKAPALLI (Dist)-531011
TEACHER VACANCY

1	Kinder Garten Teachers	Minimum 2Years of Experience with Training	Salary: 20K to 30K
2	Primary Teachers	English, Mathematics, Computers, Art and Craft, Hindi, P.E.T.	20K to 35K

NOTE: Please Send Your Resume with Colour Photo to the Following
e-mail: visakhaschool2009@gmail.com
WHATSAPP NUMBER : 9441967270
School Transport is Available from Gajuwaka

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ సూరావఝుల శ్రీనివాసరావు (వాసు) & ఈశ్వరి (రాణి) గారు
Dy. General Manager (Ele) SMS-2, విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్
ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో గత 36 సం॥లుగా RINL - VSPలో వివిధ హోదాలలో ప్లాంట్ ప్రగతి కొరకు అంకితభావంతో ఎనలేని సేవలందించి నియమ నిబద్ధత, క్రమశిక్షణతో అందరి గౌరవ అభిమానాలు చూరగొని మా ఉన్నతి కొరకు అహర్నిశలు శ్రమించి, మాకు ఉజ్వల భవిష్యత్తును ప్రసాదించిన మీరు నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న సందర్భంలో మా హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ భావిజీవితం సంపూర్ణ ఆయురారోగ్య, ఐశ్వర్య, సుఖసంతోషాలతో ప్రశాంతమైన జీవనం శతాధిక వసంతాలు వర్ధిల్లాలని సదా భగవంతుని ప్రార్థిస్తూ..
పెద్ద కుమారుడు - కోడలు: వెంకట కౌశిక్ MS (USA) - వెంకట శిరీష MBA (USA)
చిన్నకుమారుడు: వెంకట కశ్యప్ B.Tech. MBA RIL - Mumbai
మరియు కుటుంబసభ్యులు

(c) eenadu

ఈనాడు
విజయనగరం
ఆదివారం నవంబరు 30, 2025

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

పద్మశాలి అవివాహితులకు సువర్ణావకాశం

నేడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి.. పద్మశాలి అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా నిర్వహించనుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (30 నవంబరు 2025 ఆదివారం) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ వివరాలకు 91549 18858, 80080 01686ను సంప్రదించవచ్చు. ఫోన్/యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలనుకున్నవారు వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

చాపకిందనీరులా స్క్రబ్ టైఫస్

ఉభయ జిల్లాల్లో 65 పాజిటివ్ కేసులు

ఈనాడు, విజయనగరం: విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల ప్రజలను స్క్రబ్ టైఫస్ వణికిస్తోంది. విజయనగరం జీజీహెచ్‌లో, పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో ప్రయోగశాలల్లో అనుమానిత వ్యక్తుల నమూనాలు పరీక్షిస్తున్నారు. ఈ ఏడాది జనవరి ఒకటి నుంచి నవంబరు 17 వరకు మన్యంలో 27 నమూనాలు పరీక్షించగా.. 6 పాజిటివ్ కేసులు.. విజయనగరం జిల్లాలో 487 నమూనాలు పరీక్షించగా 59 పాజిటివ్ కేసులు బయటపడ్డాయి. ఇటీవల ఉభయ జిల్లాల్లో ఈ వ్యాధి లక్షణాలతో బాధపడుతున్న వారు పదుల సంఖ్యలో ఉంటున్నారు. తొలుత సాధారణ జ్వరంగా భావించి అందుబాటులో ఉన్న వైద్యులను సంప్రదిస్తున్నారు. వారిచ్చిన మందులతో జ్వరం తగ్గిందని భావిస్తున్నారు. జ్వరం తగ్గినా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిపడి మళ్లీ ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు.

బాలల నృత్య ప్రదర్శన

సాహో సైనిక

విజయనగరం సమీపంలోని కోరుకొండ సైనిక పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది. విద్యార్థుల విన్యాసాలు, నృత్యాలు, నాటికలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాల్గొన్న తూర్పు నావికాదళ కమాండర్, చీఫ్ ఆఫ్ స్టాఫ్ రియర్ అడ్మిరల్ ఎం.మురళీమోహన్‌రాజు మాట్లాడుతూ.. సైనిక పాఠశాలల్లో చదవడం అదృష్టంగా భావించాలన్నారు. ప్రిన్సిపల్, గ్రూప్‌కెప్టెన్ ఎస్.ఎస్.శాస్త్రి మాట్లాడుతూ అన్నిరంగాల్లో విద్యార్థులు రాణించాలన్నారు. అనంతరం విద్యార్థుల మల్లఖంబ్ విన్యాసాలు ఉత్సాహంగా సాగాయి. పలువురు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. లంచం ఓ యువకుడి ప్రాణాలు ఎలా తీసిందనే విషయమై కళ్లకు కడుతూ విద్యార్థులు ప్రదర్శించిన నాటిక అతిథులు.. బాలల తల్లిదండ్రుల అభినందనలు అందుకుంది.

– ఈనాడు, విజయనగరం, న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం



మల్లఖంబ్‌లో విద్యార్థుల విన్యాసం

ఆత్మవిశ్వాసంతో ఆడేశారు..

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని.. వారిలో క్రీడా స్ఫూర్తి, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు రాజీవ్ క్రీడా మైదానంలో శనివారం ఆటల పోటీలు నిర్వహించారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వీటిని ఏర్పాటు చేసినట్లు ఆ శాఖ ఏడీ కె.కుమార స్వామి తెలిపారు. పరుగుపందెం, షాట్‌పుట్, జావెలిన్ త్రో, లాంగ్‌జంప్, చెస్, బ్యాడ్మింటిన్, సాఫ్ట్‌బాల్ తదితర పోటీల్లో బాలలు పాల్గొన్నారు. దివ్యాంగ పిల్లల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడంలో ఉపాధ్యాయులు, సంబంధిత సంస్థ యాజమానులు ప్రత్యేక శ్రద్ధకనబరచాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి వెంకటేశ్వరరావు సూచించారు. విజేతలకు డిసెంబరు 3న బహుమతులు ప్రదానం చేస్తామన్నారు.

పరుగు పందెంలో బాలలు

షాట్‌పుట్ విసురుతూ..

2.27 లక్షల రైతు కుటుంబాల వివరాలు సేకరణ

విజయనగరం వ్యవసాయ విభాగం: రైతన్నా మీకోసం వారోత్సవాలు శనివారంతో ముగిశాయి. క్షేత్ర స్థాయిలో వ్యవసాయ, అనుబంధ శాఖల సిబ్బంది 2.27 లక్షల మంది అన్నదాతల వివరాలను సేకరించారు. ప్రకృతి వ్యవసాయం, అన్నదాత సుఖీభవ, సూక్ష్మ సేద్యంపై అవగాహన, ఎరువుల వినియోగం, పాడి రంగం తదితర అంశాలపై అవగాహన కల్పించారని జిల్లా వ్యవసాయాధికారి వీటీ రామారావు తెలిపారు.

POLYCAB LT/HT Power & Control Cables

Stockist:

SPARK ENTERPRISES

DABAGARDENS, VISAKHAPATNAM.

CELL: 9963223454, 9849022345

e-mail: spa_ark2004@yahoo.com

ధాన్యం కొనుగోలులో ఇబ్బందులకు తావివ్వొద్దు

సమీక్షిస్తున్న మంత్రి, చిత్రంలో కలెక్టర్, జేసీ

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం సేకరణ కేంద్రాల నిర్వహణపై సమీక్షించారు. మిల్లర్లు, ఎఫ్‌సీఐ, పౌరసరఫరాలు, వ్యవసాయాధికారులు, రైతు సేవాకేంద్రాల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ ఏడాది 4 లక్షల మెట్రిక్ టన్నుల పంట సేకరణ లక్ష్యంగా కాగా.. ఇప్పటివరకు 30 వేల మెట్రిక్ టన్నులు చేరిందన్నారు.

మిల్లర్లకు కలెక్టర్ హెచ్చరిక..

కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి మాట్లాడుతూ తేమశాతం, వృథా పేరుతో నాలుగైదు కిలోలు తక్కువ చేయడం సరికాదని మిల్లర్లను హెచ్చరించారు. వర్షాలు పడినా ధాన్యం పాడవకుండా రెండు వేల టార్పాలిన్లు సిద్ధంగా ఉంచామని, మరో 1,600 రానున్నాయని జేసీ సేధు మాధవన్ వెల్లడించారు. పౌరసరఫరాల జిల్లా ప్రబంధకురాలు బి.శాంతి, అధికారి మురళీనాథ్, మిల్లర్ల సంఘం అధ్యక్షుడు బి.వెంకటరావు, ఎఫ్‌సీఐ జిల్లా ప్రబంధకుడు సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహాకవి స్ఫూర్తితో.. మహా సంకల్పంతో

నేడు గురజాడ వర్ధంతి

న్యూస్‌టుడే, విజయనగరం కంటోన్మెంట్

సాహిత్యం సైతం సామాన్యులకు అర్థమయ్యే రీతిలో రచనలు చేశారు. వాడుక భాషలో విప్లవాత్మక మార్పులు తెచ్చారు. 'దేశమంటే మట్టి కాదోయి.. దేశమంటే మనుషులోయి.. వట్టి మాటలు కట్టిపెట్టోయి.. గట్టి మేల్ తలపెట్టవోయి' అంటూ అన్నివర్గాల వారిలో చైతన్యం తెచ్చారు గురజాడ వెంకట అప్పారావు. తండ్రి ఉద్యోగ రీత్యా జిల్లాలో స్థిరపడిన ఆయన ఎందరో రచయితలను తీర్చిదిద్దారు. మరణించినప్పటికీ ఆయన స్ఫూర్తితో ఇంకా కార్యక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి. గురజాడ పేరిట అనేక సంస్థలు, పాఠశాలలు వెలిశాయి. నేడు మహాకవి వర్ధంతి సందర్భంగా ప్రత్యేక కథనం.

● గురజాడ పేరుతో విభిన్న కార్యక్రమాలు

సమున్నత రీతిలో..

'గురజాడకు సమున్నత రీతిలో నివాళులర్పిదాం' అనే నినాదంతో 2000లో ఆయన పేరిట సాంస్కృతిక సమాఖ్య ఏర్పాటైంది. ఇందులో 20 సాహితీ సంస్థలు భాగస్వామ్యమయ్యాయి. ఏటా నవంబరు 30న చైతన్యోత్సవాన్ని నిర్వహిస్తారు. కవులు, కళాకారులు, కళాభిమానులను సత్కరిస్తారు. నాటి రచనలపై సదస్సులు ఏర్పాటు చేస్తారు.

బొబ్బిలిలో గురజాడ చిత్రపటాలతో విద్యార్థులు

పిల్లలకు ఉపయోగపడేలా..

గురజాడ స్ఫూర్తితో ఏర్పాటైందే సాహితీ స్రవంతి సంస్థ. ఏడాది పొడవునా పుస్తకాల ఆవిష్కరణ, కవులు, రచయితల పరిచయ సభలు, కార్యశాలలు, పాఠశాలలకు వెళ్లి పిల్లల్లో సాహిత్యాభిలాషను పెంపొందించడం, గ్రంథాల ప్రచురణ.. తదితర కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

ఇప్పటివరకు ఇలా..

పాతికేళ్లగా ఎంతోమంది ప్రముఖులు విశిష్ట పురస్కారాలను అందుకున్నారు. అందులో జేవీ సోమయాజులు, గొల్లపూడి మారుతీరావు, సి.నారాయణరెడ్డి, కె.విశ్వనాథ్, గుమ్మడి, షావుకారు జానకీ, మల్లెమాల, అంజలీదేవి, రావికొండలరావు, వంశీ, తనికెళ్ల భరణి, సుద్దాల అశోక్ తేజ, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, గరికిపాటి నరసింహారావు, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, డైరెక్టర్ క్రిష్, రామజోగయ్యశాస్త్రి, చాగంటి కోటేశ్వరరావు, సినీగేయ రచయిత చంద్రబోస్, మీగడ రామలింగస్వామి తదితరులున్నారు. ★ ఆదివారం సాహితీవేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్‌ను పురస్కారంతో సత్కరించనున్నారు.

దేశభక్తి పెంపునకు..

విజయనగరంలోని కంటోన్మెంట్ సాలిపేటలో 1998లో గురజాడ పబ్లిక్ పాఠశాల ప్రారంభమైంది. విద్యార్థుల్లో దేశభక్తిని పెంచడం, తెలుగుకు వెలుగునిచ్చే దిశగా ముందుకెళ్లడంలో భాగంగా ఆ పేరు పెట్టినట్లు విద్యాలయం డైరెక్టర్ కృష్ణాజీ తెలిపారు.

జననం: సెప్టెంబరు 21, 1862
తల్లిదండ్రులు: వెంకట రామదాసు, కౌసల్యమ్మ
భార్య: అప్పలనర్సమ్మ,
పిల్లలు: ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు
మరణం: నవంబరు 30, 1915

ప్రభుత్వ భూముల్లో హెచ్చరిక బోర్డులు

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలసలో ప్రభుత్వ భూములు ఆక్రమించుకోకుండా రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. తహసీల్దారు సునీత ఆర్ఐ షణ్ముఖరావు, సంబంధిత వీఆర్‌వోలను క్షేత్రస్థాయి పరిశీలనకు పంపుతున్నారు. ఇందులో భాగంగా కొత్తవలసలోని సర్వే నంబరు 170లో రస్తా పోరంబోకు స్థలంలో పునాది తొలగించి వీఆర్‌వో రాధాకృష్ణ హెచ్చరిక బోర్డు ఏర్పాటుచేశారు. సర్వే నంబరు 164/2లో రెండు సెంట్ల స్థలంలో హెచ్చరిక బోర్డు పెట్టారు. ప్రభుత్వ దస్త్రాల్లో గయాలుగా నమోదైన సర్వే నంబరు 156/2 సుమారు 4.66 భూమిపై డి పట్టా ఉందని చెబుతూ కొందరు ఫెన్సింగ్, పునాదులు వేసినట్లు ఆర్ఐ పరిశీలనలో గుర్తించారు. దస్త్రాలు పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ అక్రమాలపై తహసీల్దారు పి.అప్పలరాజును ఆర్డీవో నివేదిక ఆధారంగా కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. దీంతో రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తమైంది.

హెచ్చరిక బోర్డు పెట్టిన వీఆర్‌వో రాధాకృష్ణ

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో గత 36 సం॥లుగా వివిధ హోదాలలో ప్లాంట్ ప్రగతి కొరకు అంకితభావంతో ఎనలేని సేవలందించి అందరి గౌరవ అభిమానాలు చూరగొని మా ఉన్నతి కొరకు అహర్నిశలు శ్రమించి, మాకు ఉజ్వల భవిష్యత్తును ప్రసాదించిన మీరు నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న సందర్భంలో మా హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ భావిజీవితం సంపూర్ణ ఆయురారోగ్య, ఐశ్వర్య, సుఖసంతోషాలతో ప్రశాంతమైన జీవనం శతాధిక వసంతాలు గడపాలని సదా భగవంతుని ప్రార్థిస్తూ..

శ్రీమతి & శ్రీ సూరావర్గుల శ్రీనివాసరావు (వాసు) & ఈశ్వరి (రాణి) గారు

Dy. General Manager (Ele) SMS-2, విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్

Ph: 8500669549

పెద్ద కుమారుడు - కోడలు: వెంకట కౌశిక్ MS (USA) - వెంకట శిరీష MBA (USA)

చిన్నకుమారుడు: వెంకట కశ్యప్ B.Tech. MBA RIL - Mumbai

మరియు కుటుంబసభ్యులు

సంస్కృతి గ్లోబల్ స్కూల్

P.S బోనంగి, పరవాడ మండలం, విశాఖపట్నం

ఆయాలు & లేడీ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను

మా స్కూల్, హాస్టల్ నందు నైట్ షిఫ్ట్‌లో పని చేయుటకు ఆయాలు మరియు హాస్టల్ నందు లేడీ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. (ఉచిత భోజన సదుపాయం కలదు) ఆసక్తి గలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

ఫోన్: 9542511213

పోలీసుల వలయంలో నగరం

ఒకేసారి 150 ప్రాంతాల్లో తనిఖీలు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: విజయనగరం నగరపాలక సంస్థ పోలీసుల వలయంలోకి వెళ్లింది. దాదాపు 4 గంటల పాటు నగరాన్ని చుట్టేశారు. రోడ్డు నిబంధనలు, శిరస్త్రాణం ధరించడం, మైనర్ డ్రైవింగ్, క్షతగాత్రుల తరలింపు తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు శనివారం సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు దాదాపు 150 ప్రాంతాల్లో ఒకేసారి 800 మందికి పైగా తనిఖీలు చేపట్టారు. శిరస్త్రాణాలు లేనివారిని ఆపి హెచ్చరించారు. ధరించిన వారిని అభినందించారు. మయూరి కూడలి, ఆర్టీసీ కాంప్లెక్స్, బాలాజీ కూడలి, గంటస్తంభం, మూడు లాంతర్లు, కోట కూడలిలో ఎస్పీ దామోదర్ పర్యవేక్షించారు. ఇద్దరు ఏఎస్పీలు, అయిదుగురు డీఎస్పీలు, 30 మంది సీఐలు, 100 మంది ఎస్సైలతో దాడులు చేశామని చెప్పారు. సరైన పత్రాలు లేకపోయినా, కాలుష్యానికి కారణమయ్యే సైలెన్సర్లు వినియోగించినా సీజ్ చేస్తామన్నారు. ఏఎస్పీలు పి.సౌమ్యలత, జి.నాగేశ్వరరావు, డీఎస్పీలు గోవిందరావు, జి.భవ్యారెడ్డి, ఎస్.రాఘవులు, వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గంటస్తంభం సమీపంలో శిరస్త్రాణం ధరించిన మహిళను అభినందిస్తున్న ఎస్పీ దామోదర్

చెల్లకున్నా చెలామణీ

నకిలీ నోట్లతో తస్మాత్ జాగ్రత్త

న్యూస్‌టుడే – బొబ్బిలి

వ్యవసాయ ఉత్పత్తులు చేతికందొస్తున్నాయి. కొంతమంది రైతులు దళారులకు విక్రయిస్తుంటారు. అసలు నోట్ల మధ్య కొన్ని నకిలీ నోట్లు వచ్చే అవకాశముంది. మహిళా సంఘాల సభ్యులు ప్రతినెలా తీసుకున్న రుణాలు చెల్లిస్తుంటారు. గ్రూపులోని సభ్యుల్లో ఎవరికో ఎక్కడినుంచో తెలియకుండా నకిలీ నోట్లు వచ్చేస్తుంటాయి. ఆ తరుణంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముంది. మారుమూల గిరిజన ప్రాంతాల్లో, చిన్న చిన్న దుకాణాల్లో, సంతల్లో ఎక్కువగా రూ.500 దొంగనోట్ల చెలామణి కనిపిస్తోంది.

★ బొబ్బిలి పట్టణానికి చెందిన ఓ పొదుపు సంఘ సభ్యులు ఆరు నెలల క్రితం రుణం చెల్లించడానికి బ్యాంకుకు వెళ్లారు. నోట్ల కట్టలు బ్యాంకు అధికారులకు ఇవ్వగా.. అందులో రెండు రూ.500 నోట్లు తిరస్కరణకు గురయ్యాయి. దొంగనోట్లని తెలియడంతో వాటిని చించేశారు.

★ బొబ్బిలి మండలానికి చెందిన ఓ రైతు మూడేళ్ల కిందట బలిజిపేట సంతలో రూ.10 వేలకు పశువులు విక్రయించాడు. అందులో రూ.2 వేల వరకు నకిలీ రూ.500, రూ.100లు వచ్చాయి. మోసపోయిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఈ వ్యవహారంలో పలు ప్రాంతాలకు చెందిన ఐదుగురు వ్యక్తులను అప్పట్లో అరెస్టు చేశారు.

రూ.500 అసలు నోటు గుర్తించేందుకు ఆర్‌బీఐ సూచనలు..

● నోటు 63 మి.మీ.ల పొడవు.. 150 మి.మీ.ల వెడల్పు కలిగి ఉంటుంది. ● సెక్యూరిటీ థ్రెడ్‌పై బులుగు, పచ్చ వర్ణాలతో ఆర్‌బీఐ, భారత్ అని ఉంటాయి. ● కుడివైపు భాగంలో గవర్నర్ సంతకం ఉంటుంది. ● దేవనాగరి భాషలో భారత్, ఇండియా అని చిన్న అక్షరాలు ఉంటాయి. ● కుడి భాగంలో కింద 500 సింబల్ ఉండాలి. ● స్వచ్ఛభారత్ లోగో, నినాదం ఉంటాయి. ● కుడి, ఎడమ భాగం తెల్లని ప్రాంతంలో, నోటు మధ్య భాగంలో మహాత్మాగాంధీ చిత్రం గమనించాలి. ● అశోక్ పిల్లర్ ఎంబ్లమ్ ఎడమ భాగంలో గమనించాలి. ● ఇవి లేకుంటే నకిలీ నోటే.

చైతన్యం కల్పిస్తాం..

నకిలీ నోట్లను సులువుగా గుర్తించవచ్చు. అవగాహన సదస్సులు నిర్వహించి, రైతులకు చైతన్యం కల్పిస్తాం. ఆర్థిక అక్షరాస్యత గురించి వివరిస్తాం. బ్యాంకు ఏటీఎంలలో వచ్చే నోట్లపై అనుమానాలు ఉంటే సంబంధిత బ్యాంకు ప్రబంధుకులను సంప్రదించవచ్చు.

– కె.వెంకటేశ్వర్లు, ఎస్‌బీఐ సైబర్ క్రైమ్ జిల్లా పరిశీలనాధికారి, రమణమూర్తి, జిల్లా లీడ్ బ్యాంకు ప్రబంధకుడు

పదవీ విరమణ శుభాకాంక్షలు

గత 40 సం॥లుగా వృత్తినే దైవంగా భావించి విధి నిర్వహణలో విశిష్టమైన సేవలు అందించి, సంఘంలో గౌ॥ప్రదమైన స్థానం సంపాదించిన మీరు నేడు పదవీ విరమణ చేయుచున్న శుభవేళ మీ భావి జీవితం నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని మనసారా కోరుతూ...

శ్రీమతి & శ్రీ D.V.S.N పట్నాయిక్

Sr. Superintendent. Dist Court Vizianagaram

భార్య: శ్రీమతి D. కృష్ణకుమారి

కుమార్తెలు - అల్లుళ్లు - మనుమలు

DSV రాజేశ్వరి - గంధ్రేటి అప్పలజగదీష్ - G.A. కోవిద్

Judical Dept Satya Rama Degree College, CPP

D. పావని పట్నాయిక్ - కుప్పిలి సతీష్‌కుమార్ - K. చిన్మయి

HR Suptd. Railway

అక్క : రాజాం భాగ్యలక్ష్మీ W/o Late శ్రీనివాసరావు

బావమరిది: పట్నాయకుని తిరుపతిరావు H/o Late లక్ష్మి

అత్తగారు: పట్నాయకుని గౌరిలక్ష్మి W/o Late వెంకటఅప్పారావు

తోటి అల్లుళ్లు: రఘుపాత్రుని శివభాస్కరరావు - వరలక్ష్మి

Late పాల్తేరు కృష్ణారావు పట్నాయిక్ - ఉమాదేవి

మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

వియ్యంకులు - వియ్యపురాండ్రు

G.A సీతారామారావు - Rtd AEO., Agl Dept సత్యవతి

కుప్పిలి సుమాపట్నాయిక్ - W/o Late అచ్యుతరావు

అభినందనలతో...

వ్యయ్యూరి సత్యనారాయణ - నాగలక్ష్మి

వ్యయ్యూరి రవికిషోర్ - కృష్ణమానస BHEL - ఆహ్లాద్,

వ్యయ్యూరి శ్రీనివాసకుమార్ Air Force - ప్రవలిక - ధృతి

పట్టాలెక్కడికెళ్లాయో!

ఆవాస్ యోజనలో దరఖాస్తుల తిరస్కరణ

న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్

ప్రధానమంత్రి ఆవాస్ యోజన అమలుపై స్పష్టత కొరవడుతోంది. వివరాలు నమోదు చేస్తున్నా కొందరి దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయి. వారి పేరు మీద ఇప్పటికే ఇల్లు లేదా స్థలం మంజూరైనట్లు చూపుతున్నారు. కొందరిని అనర్హులుగా పేర్కొంటున్నారు. దీంతో లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో 90 రోజుల పథకం కింద నమోదైన వారికి ఈ సమస్య ఎదురవుతోంది.

నెల్లిమర్లలో ఆవాస్ సర్వేను పరిశీలిస్తున్న అధికారులు

విజయనగరం నగరపాలక సంస్థలో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. పీజీఆర్ఎస్‌కు భారీగా వినతులు వస్తున్నాయి. 90 రోజుల పథకంలో స్థలం కోసం దరఖాస్తులకు సంబంధించి కచ్చితమైన సంఖ్య లేకపోయినా, ఎక్కువ సంఖ్యలోనే వచ్చినట్లు చెబుతున్నారు. వీరిలో కొందరికి మంజూరు చేయగా ఇంకా 5,711 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇందులో కొత్తవలస, నెల్లిమర్ల, బొబ్బిలి ప్రాంతాల వారి పత్రాలు ఉన్నాయి. వీరంతా మళ్లీ నమోదుకు ముందుకు రావడంతో ఇబ్బంది ఏర్పడుతోంది. ఇప్పటివరకు కొత్తగా స్థలాల కోసం గృహనిర్మాణశాఖకు 1,500 మంది దరఖాస్తులు చేసుకున్నారు. వీఆర్వోల లాగిన్‌లో వచ్చిన వాటికి ఇవి అదనం.

సమస్యలిలా..

★ స్థలం మంజూరైన వారిలో ఇంకొందరికి పట్టాలివ్వలేదు. ప్రస్తుతం అవి ఎక్కడున్నాయో కూడా తెలియడం లేదు. అధికారులు, నాయకుల వద్ద ఉండొచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది

★ పట్టాలివ్వాలంటే స్థలం సేకరించాలి. సేకరణ జరగకుండానే పత్రాలు మంజూరు చేయడంతో కొందరు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు

★ ఇంటి పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వీఎన్ఆర్ నంబరు చూపిస్తోంది. దీనిని బట్టి గతంలో కేటాయింపు జరిగిందని అధికారులు చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదు.

ఇప్పటివరకు ఇలా..

అంశం	దరఖాస్తులు
ఇళ్ల కోసం	26,302
స్థలం కావాలని	1,500

అక్కడికే వెళ్లాలి..

వీఎన్ఆర్ నంబరు వస్తే పట్టా మంజూరైనట్లే.. అలాంటి వారు మళ్లీ స్థలం కోసం దరఖాస్తు చేసుకుంటే తీసుకోదు. రెవెన్యూ అధికారులను సంప్రదించాలి. ఇటీవల మాకు కొందరు ఫిర్యాదు చేయడంతో రెవెన్యూ విభాగానికి పంపించాం. స్థలం మంజూరై పట్టాలివ్వకపోయినా, పట్టాలిచ్చి స్థలం చూపకపోయినా వారినే సంప్రదించాలి.

– జి.మురళీమోహన్, జిల్లా గృహనిర్మాణశాఖాధికారి

జోనల్ వర్క్‌షాపును పరిశీలిస్తున్న ఎంపీ కలిశెట్టి తదితరులు

ఏకాగ్రతతో విధులు నిర్వహించాలి

విజయనగరం అర్బన్, అయ్యన్నపేట, న్యూస్‌టుడే: వైద్యుల చేతిలో ఒక ప్రాణముంటే.. చోదకుల చేతిలో వందల మంది ప్రాణాలుంటాయని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. బస్సులు నడిపేటప్పుడు ఏకాగ్రతతో ఉండాలని కోరారు. శనివారం విజయనగరంలోని ఆర్టీసీ జోనల్ శిక్షణ కళాశాలను సందర్శించారు. అద్దె బస్సులు, ఆన్‌కాల్ చోదకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జోన్ పరిధిలో విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన వంద మందిని సత్కరించారు. జోనల్ ఈడీ కేఎస్.బ్రహ్మానందరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ సుధాబిందు, డీపీటీవో వరలక్ష్మి, ఎంవీఐ రవిశంకర్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

★ పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రయోజనాల కోసం కృషిచేస్తానని ఎంపీ చెప్పారు. అశోక్‌బంగ్లాలో మాట్లాడుతూ.. రాజాంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు ప్రతిపాదిస్తామన్నారు. సీనియర్ సిటిజన్లకు ప్రయాణంలో రాయితీ పునరుద్ధరణ, భోగాపురం విమానాశ్రయానికి అనుసంధానంగా అభివృద్ధి.. అంశాలను ప్రస్తావిస్తామన్నారు.

సందర్భమేదైనా ఈనాడును చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

వేడుక ఏదైనా.. ఈనాడును చేసుకోండి వేదిక

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

9000866020, 8008597609

(c) eenadu

గురజాడ రచనలపై అధ్యయనం

గురజాడ విగ్రహానికి నివాళులర్పిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: గురజాడ వెంకట అప్పారావు మహనీయుడని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి.హెచ్.మానవేంద్రనాథ్ రాయ్ అన్నారు. శనివారం రాత్రి విజయనగరం వచ్చిన ఆయన గురజాడ స్వగృహంలో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. చిన్నతనం నుంచే ఆ మహాకవి రచనలపై అధ్యయనం చేశానన్నారు. మహాకవి నడయాడిన గృహాన్ని సందర్శించడం తన అదృష్టమని పేర్కొన్నారు. అనంతరం కన్యాశుల్కంలోని చిత్ర మాలికలు, అప్పారావు వాడిన వస్తువులు, నాటి రచనలను చూశారు. గురజాడ వారసులు వెంకటేశ్వర ప్రసాద్, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

జస్టిస్ తర్లాడ రాజశేఖరరావు పర్యటన



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాజశేఖరరావుకు మొక్క ఇస్తున్న కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి

జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తర్లాడ రాజశేఖరరావు జిల్లా న్యాయస్థాన సముదాయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి మృతి.. గుర్ల: వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతిచెందారు. ఎస్సై నారాయణరావు వివరాల ప్రకారం.. చీపురుపల్లికి చెందిన నాగభూషణం(48) చీపురుపల్లి వైపు ద్విచక్ర వాహనంపై వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని శనివారం రాత్రి నెల్లిమర్ల రైల్వే స్టేషన్ సమీపంలో మృతి చెందారు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. చుక్కపేట వద్ద ద్విచక్ర వాహనం పైనుంచి జారిపడడంతో తీవ్రంగా గాయపడి కలవచర్లకు చెందిన ఎన్.అప్పలనర్సమ్మ(65) మృతి చెందారు. ఈమెకు ఇద్దరు పిల్లలున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

న్యూస్‌టుడే, విజయనగరం వ్యవసాయ విభాగం

వర్షం మొస్తే.. వెనకాడొద్దు

అప్రమత్తతతో పంటలకు రక్ష

తుపాన్లు, వర్షాల నేపథ్యంలో ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే వరకు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటీవల కన్నీళ్లు తెప్పించిన మొంథా ప్రభావాన్ని మరవకముందే దిత్వా దూసుకొస్తోంది. ఉత్తరాంధ్రకు అంత తీవ్రత లేకపోయినా, సాధారణ వర్షాలున్న నేపథ్యంలో పంటలను కాపాడుకోవాలని ఏరువాక కేంద్రం సమన్వయకర్త కెల్ల లక్ష్మణ్, సస్యసంరక్షణ ప్రధాన శాస్త్రవేత్త ఎం.ఎం.వి.శ్రీనివాసరావు సూచిస్తున్నారు. శనివారం 'న్యూస్‌టుడే'కు పలు విషయాలను వెల్లడించారు.

పిచికారీ ఇలా..

గజపతినగరం, తెర్లాం, రామభద్రపురం, బొబ్బిలి మండలాల్లో 7,554 ఎకరాల మేర పత్తి సాగైంది. ఈ ఏడాది 6,375 మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుందని అంచనా. ఇప్పటి వరకు 1147 క్వింటాళ్ల మేర అమ్మకాలు జరిగాయి. రెండో తీత సాగుతోంది. విచ్చుకోకుండా ఉన్న కాయలు పాడవకుండా.. వర్షాలు తగ్గిన వెంటనే లీటరు నీటిలో 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను కలిపి మొక్క మొదళ్ల నుంచి చిగుర్ల వరకు తడిసేలా పిచికారీ చేయాలి.

రామభద్రపురంలో క్యాబేజీ సాగు

మిగిలిన వాటిల్లో..

● మొక్కజొన్న పొలాల్లో నీరు లేకుండా చూసుకోవాలి. ● నెలివాడ, కొండవెలగాడ, జామి, రామభద్రపురం, కుమ్మరిగుంట, పోరాం, జక్కువ, జయతి గ్రామాల్లో బెండ, క్యాబేజీ, వంగ, పొదవు చిక్కుడు, ఆనప, బీర, కాకర, ఆకుకూరల సాగు ఎక్కువ. నీరు నిల్వ ఉంటే ఇందులో తెగుళ్లు వస్తాయి. ముందుగానే అప్రమత్తం కావాలి. కుళ్లు తెగులు ఆశిస్తే లీటరు నీటిలో మూడు గ్రాముల బ్లైటాక్స్ కలిపి చల్లాలి. క్యాబేజీ పంటను కాపాడుకునేందుకు లీటరు నీటిలో గ్రాము అజాక్సిస్ట్రోబిన్‌ను కలిపి పిచికారీ చేయాలి.

కోతల వాయిదా..

జిల్లాలో ఇంకా వరి కోతలు జరుగుతున్నాయి. ఈ ఏడాది 3.07 లక్షల ఎకరాల్లో సాగైంది. 1.86 లక్షల ఎకరాల మేర పంట చేతికందింది. ఈమేరకు 7.36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాధికారులు అంచనా వేస్తున్నారు. ఇంకా కోస్తున్నవారు వాయిదా వేసుకోవాలి. పొలాల్లో నీరు లేకుండా చూసుకోవాలి. సాంబా మసూరి, శ్రీధృతి వంటి రకాలు తడిస్తే మొలకలు వచ్చే ముప్పుంది. ఆ పరిస్థితి ఏర్పడితే 5 శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారీ చేయాలి. ధాన్యం ముక్కిపోకుండా, రంగు మారకుండా ఉండేందుకు కుప్పల మధ్యలో గడ్డ ఉప్పు వేయాలి. నూర్పులు పూర్తయితే టార్పాలిన్లు కప్పాలి.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పథకాలను వివరిస్తున్న మంత్రి శ్రీనివాస్

గంట్యాడ గ్రామీణం: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. రావివలసలో శనివారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ, రైతన్నా మీకోసం కార్యక్రమాల్లో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించేలా ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతున్నామన్నారు. బిందు సేద్యం పరికరాలపై 100 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ గోపాలరాజు, తెదేపా మండలాధ్యక్షుడు భాస్కర రావు, ఏడీఏ నాగభూషణం పాల్గొన్నారు.

భాషా ఉద్యమాలకు ఉత్తరాంధ్ర ఊపిరి

తెలకపల్లి రవిని సన్మానిస్తున్న ప్రిన్సిపల్ రేఖ, అధ్యాపక సిబ్బంది

నెల్లిమర్ల, విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: భాషా ఉద్యమాలకు ఉత్తరాంధ్ర ఊపిరిగా నిలుస్తోందని రాష్ట్ర సాహితీ స్రవంతి గౌరవాధ్యక్షుడు తెలకలపల్లి రవి అన్నారు. శనివారం నెల్లిమర్లలోని డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్త్రీల పక్షాన నిలిచిన వారిగా గురజాడ చరిత్రకెక్కారన్నారు. ప్రముఖ న్యాయవాది ఎస్ఎస్ఎస్.రాజు, ప్రిన్సిపల్ కె.రేఖ తదితరులు పాల్గొన్నారు. ● విజయనగరంలోని గురజాడ స్వగృహాన్ని రవి సందర్శించారు. గురజాడ సాంస్కృతిక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండు చేశారు. అన్ని రాష్ట్రాల్లో సాహిత్య, సాంస్కృతిక రంగాలను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. మహాకవి గురజాడకు తగిన గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. సాహితీ స్రవంతి ప్రతినిధులు దివాకర్, జేవీవీ నాయకులు ఎం.వి.ఎన్.వెంకటరావు, రాజగోపాల్, గురజాడ వారసులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	130	230	240

విజినిగిరి యోగా పాఠశాల విద్యార్థుల ప్రతిభ

జామి, న్యూస్‌టుడే: జామి మండలం విజినిగిరి రామాస్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ విద్యార్థులు ఈనెల 23, 24వ తేదీల్లో బాపట్లలో నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో సత్తాచాటారు. కె.లోకేశ్, ఈ.దివినేష్ ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు సీతారామయ్య తెలిపారు. వీరితో పాటు, కోచ్ సన్యాసిరావును పాఠశాల అధ్యక్షుడు డాక్టర్ ఆర్.వెంకటేశ్వరరావు, డైరెక్టర్ పి.రవీంద్రనాథ్ శనివారం అభినందించారు.

SHRIAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ — స్వాధీనత ప్రకటన

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
జోనల్ కార్యాలయం : సరస్వతీ కాంప్లెక్స్ 1వ అంతస్తు, ఎస్.వి.సి.థియేటర్ ప్రక్కన, రామలక్ష్మణ జంక్షన్, శ్రీకాకుళం.

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది, ఎన్.సి.ఎల్.టి. బెంచ్-II, చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది. మరియు శ్రీరామ్‌ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొంది కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నది మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032 వద్ద దీని రిజిస్టర్డు ఆఫీసు కలిగి, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్ ను నడుపుటకు ఆర్.బి.ఐ.వద్ద కూడా రిజిస్టరై ఉన్నది, **డో.నెం.4-275, మొదటి అంతస్తు, శ్రీకాకుళం రోడ్, రాజాం-532127, శ్రీకాకుళం జిల్లా.** సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 (సదరు చట్టం) లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3 లో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దీని అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ పట్టికలోని వివరాలుగల రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు.

రుణగ్రహీతలు సదరు **(నడికొప్పుల వరలక్ష్మి)** మొత్తాన్ని తిరిగి చెల్లించనందున రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువు కోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఆస్తిని **25-11-2025** తేదీన స్వాధీన పర్చుకున్నారు.

ఋణగ్రస్తుని పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీస్ ప్రకారం బకాయిపడిన మొత్తం
R1. నడికొప్పుల లక్ష్మణరావు S/O నరసింగరావు, మల్లికార్జున కాలనీ, GMR నగర్, రాజాం గ్రామం & మండలం, శ్రీకాకుళం జిల్లా. పిన్:532127. ఫోన్ : 9949109121. R2. నడికొప్పుల వరలక్ష్మి W/O నడికొప్పుల లక్ష్మణరావు, మల్లికార్జున కాలనీ, GMR నగర్, రాజాం గ్రామం & మండలం, శ్రీకాకుళం జిల్లా. పిన్:532127. ఫోన్ : 9603954600. R3. లావేటి రామకృష్ణ నాయుడు S/O నరసింహనాయుడు లేట్, డో.నెం:8-52, మెయిన్ స్ట్రీట్, గురవం గ్రామం, రాజాం మండలం, శ్రీకాకుళం జిల్లా. పిన్:532127. ఫోన్ : 9392945833. R4. ఎన్.ఆనంద రావు S/O భుజంగరావు (లేటు), R/O మెహర్‌బాబా కాలనీ చీపురుపల్లి రోడ్, రాజాం గ్రామం & మండలం, శ్రీకాకుళం జిల్లా. పిన్:532127.	రూ. 92,58,205/- (రూపాయలు. తొంభై రెండు లక్షలు యాభై ఎనిమిది వేల రెండు వందల ఐదు మాత్రమే) ఋణ ఖాతా నెం:- RAJAMTF1406100001 & RAJAMTF1503280006 డిమాండ్ నోటీసు తేదీ:- 13.09.2025

ఋణగ్రహీత తనఖా ఉంచిన స్థిరాస్తి వివరణ డాక్యుమెంట్ నెంబర్ 3396/2009 ప్రకారము గల స్థిరాస్తి

శ్రీకాకుళం జిల్లా, రాజాం ఉప జిల్లా, రాజాం మండలం, రాజాం నగర్ పంచాయతీ మరియు గ్రామ లెక్క దాఖలాలో గల డిగ్రీ కళాశాల ప్రాంతం, డోర్ నెంబర్:1-202, సమీపంలోని గల S.No.89/1 పార్ట్ లో జిరాయితీ మెట్టుభూమి ప్లాట్ నెం. 3 & 4 లకు గల కొలతలు: తూర్పు నుండి పడమర 60 అడుగులు లేదా 18.3 మీటర్లు లేదా ఉత్తరం నుండి దక్షిణం వరకు 26 అడుగులు లేదా మొత్తం 7.93 మీటర్లు మొత్తం విస్తీర్ణం 173.33 చ॥గ॥ విస్తీర్ణంలో RCC బిల్డింగ్‌తో పాటుగా గ్రౌండ్ మరియు 1వ అంతస్తులు కు చెందిన అసెస్‌మెంట్ నెం.23తో గల ఆస్తికి సరిహద్దులు: **తూర్పు:** సిహెచ్.శ్రీనివాసరావు గారికి చెందిన ప్లాట్ నెంబర్ 5 ఖాళీ స్థలం, **దక్షిణం:** ప్లాట్ నెం.1&2 కిల్లారి సూర్యనారాయణకు చెందినది, **పడమర:** రాజాం నుండి బావికావివలసకు వెళ్లే రహదారి, **ఉత్తరం:** 16' వెడల్పు ఉమ్మడి మార్గం.

సాధారణ ప్రజానీకం అంతటికి ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా, ఇందులో పైన తెలిపిన స్థిరాస్థిపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి చట్టబద్ధమైన స్వాధీనతను కలిగియున్నారు. మరియు ఈ నోటీసు అందిన తరువాత ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ముందస్తు లిఖితపూర్వక సమ్మతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదైనా సెక్యూర్డ్ ఆస్థిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగాను బదిలీ చేయరాదు, లావాదేవీలు జరుపరాదు / అన్యాక్రాంతములు చేయరాదు.

స్థలం : శ్రీకాకుళం; తేదీ : 25.11.2025 సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking | సిండికేట్ Syndicate

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్ (13591), విశాఖపట్నం
మెలోడీ సినిమా థియేటర్ ఎదురుగా, సూర్యాబాగ్, విశాఖపట్నం-530020,
ఫోన్: 8332956773, 7095199455, ఇ-మెయిల్: cb13591@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నం వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 18.12.2025 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం: 18.12.2025, మ॥ 01.00 గం.ల నుండి మ॥ 02.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) | **ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 17.12.2025, సాయంత్రం 6.00 గం॥ల లోపు**

వ. నెం	ఋణగ్రహీత / హామీదారులు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నంకు బదిలీ చేయడమైనవి)	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	మెస్సర్స్ మారుతీ కాటన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాతినిధ్యం వహిస్తున్న డైరెక్టర్ శ్రీ పచ్చల శ్రీనివాసరావు, తండ్రి: పి. శివ శంకరరావు, 2. శ్రీమతి పచ్చల సునీత, భర్త: శ్రీ పచ్చల శ్రీనివాసరావు. తేది 31.10.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 2050.74 లక్షలు + తదుపరి వడ్డీ + ఇతర ఛార్జీలు (ఏవైనా ఉంటే).	శ్రీకాకుళం జిల్లా-535128, రాజాం మండలం, గ్రరాజుచీపురుపల్లి రెవిన్యూ గ్రామం మరియు గ్రామపంచాయితీ, ఎస్.నెం. 172/4 లో ఎ. 0.58 సెంట్లు, ఎస్.నెం 172/5 లో ఎ. 0.26 సెంట్లు, ఎస్.నెం 172/6 ఎ. 0.63 సెంట్లు మొత్తం విస్తీర్ణం ఎ. 1.47 సెంట్లు లేదా 0.588 హెక్టార్లు లేదా 7114.80 చ॥గ॥ (వాస్తవంగా అందుబాటులో ఉన్న విస్తీర్ణం ఎ. 1.43 సెంట్లు లేదా 6921.20 చ॥గ॥) ఖాళీ భూమి ఒకే ప్లాట్‌గా మరియు అందులోని సూపర్ నిర్మాణాలతో కలిపి యావత్తు ఆస్తి. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 215.00 లక్షలు	రూ. 21.50 లక్షలు
2	M/s. పర్ఫెక్ట్ బైండ్స్, యజమానురాలు: మిడతన పావని, మిడతన పావని (యజమానురాలు), తండ్రి: ఎం. ఈశ్వరరావు & హామీదారు /తనఖాదారు: శ్రీ చిటిమిరెడ్డి మహేష్, తండ్రి: శ్రీ చిటిమిరెడ్డి సూర్యనారాయణ. తేది 31.10.2025 నాటికి బకాయి మొత్తం: రూ. 96.24 లక్షలు + తదుపరి వడ్డీ + ఇతర ఛార్జీలు.	ఆస్తి-1: విజయనగరం జిల్లా, కొత్తవలస యస్ఆర్‌ఒ, లక్కవరపుకోట మండలం, భీమాలి గ్రామం, సర్వే నెం. 27-3 లో మొత్తం విస్తీర్ణం 4,480 చ॥గ॥ లేదా 1471.36 చ॥మీ॥లో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 4,480 చ॥గ॥ లేదా 1471 చ॥మీ॥ల స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 141.57 లక్షలు	రూ. 14.16 లక్షలు
	ఆస్తి-2: విజయనగరం జిల్లా, కొత్తవలస ఎస్ఆర్ఒ, లక్కవరపుకోట మండలం, భీమాలి పంచాయితీ, భీమాలి రెవిన్యూ గ్రామం, అసెస్‌మెంట్ నెం. 148, కరెంట్ సర్వీస్ నెం. 54, సర్వే నెం. 21-2 భాగం నందు 182.55 చ॥గ॥ల విస్తీర్ణంలోని డోర్ నెం. 1-205 కలిగిన ఆర్‌సిసి శ్లాబ్ ఇల్లు. హద్దులు డీడ్ ప్రకారం.		రూ. 21.27 లక్షలు	రూ. 2.13 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం: 11.12.2025, ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥4.00 గం॥ల వరకు.
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విశాఖపట్నం అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8332956773, 7095199455.

రిజర్వు ధరలో 10% సొమ్మును ధరావత్తుగా ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా https://baanknet.com లోని E-వాలెట్‌కు బిడ్డర్ లాగిన్ అయి తేది: 17.12.2025, సా॥ 6:00 గం.ల లోపుగా చెల్లించవలెను.

* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 50,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు. ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్(baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com, హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 25.11.2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

2022 September Model 02 Nos. Scorpios, 02 Nos. Tata Electric Cars & 10 Nos. Bolero Neos for Sale. M: 9293107575, 7386109141.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా Pioneer's కెఫిన్ లేని ఖర్జూరా గింజల కాఫీ, ఇన్‌స్టెంట్ ఎనర్జీ ఖర్జూరా పౌడర్ ప్రొడక్ట్స్ లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారీగా అన్ని జిల్లాలలోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 9121657059, 9347727294

BUSINESS OFFER

స్త్రీ/పు చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్స్‌డ్ ప్రాఫిట్ పొందండి! ✆ 7013203996/ 7013544075.

EDUCATION

Sri Geethika Study Circle, Parvathipuram. Mob: 9948171530 24/7 Hours Free Wi-fi. New Admission Open.

HOME TUITIONS

Wanted Home Tuition Teachers for Olympiad Classes sub: Maths & Science. Time: 6.30 to 7.30 AM & 5 to 6 PM ✆ 7032989656.

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్: 7331161999/ 9851595951

FOOD

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు NH16 రోడ్‌ను ఆనుకొని ఉన్న క్షత్రియ రెస్టారెంట్, లాడ్జి అమ్మకమునకు కలదు. ✆ 9603632275, 7989365568.

HEALTH & CARE

NEURO

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్
మెదడు, నరములు & వెన్నెముక వ్యాధి నిపుణులు
Dr.Nirmala Vangapandu M.D.(Gen.Med) DM (Neuro) JIPMER Specialist in Brain & Nerve Problems & General Physician
● ఆదివారం నుండి శుక్రవారం వరకు ● 9 గం॥ నుండి సా॥ 6 గం॥ వరకు
R.T.C.కాంప్లెక్స్ ఎదురుగా, INOX మల్టీప్లెక్స్ వెనుక వైపు,VZM
FOR APPOINTMENT : 63054 71147

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు 9399955545.

FLAT FOR SALE

2BHK Flats (1300sft) for sale at 100ft ring road, Surya Nagar, beside Bashyam school, VZM. Con: 9849516146, 9908835262.

2BHK 970Sft 2nd floor N/F corner flat 2 balconies prime location parking Palnagar Jn., VZM. ✆9425549220 / 8333923264.

Tallavalasa Near Tirumala School Close to Highway 950 Sft South Facing New Flats for sale. ✆ 7569397533.

ఫ్లాట్ అమ్మకం
తగరపువలస, సంగివలస, ఎన్‌హెచ్-5, అనిట్స్ కాలేజ్ దగ్గరలో "సుదులాస్ కుటీర్" మొదటి అంతస్తు నందు 1000 చ॥అ॥లతో గల ఫ్లాట్ నెం.101 యొక్క రిజర్వు ధర రూ.19,65,000/- గా నిర్ణయించి వేలము నందు అమ్మబడును.
98496 36969

విజయనగరం శ్రీనివాసనగర్ రింగ్ రోడ్డు దగ్గర్లో 2BHK 1160 Sft. కార్ పార్కింగ్‌తో 52 లక్షలు మాత్రమే. అర్జంట్ సేల్. Ct.: 8249601154.

3BHK G2 1st ఫ్లోర్ E/F 1380 Sft భాగ్యలక్ష్మి ఎన్‌క్లేవ్, ఈజీబై వెనుక రింగ్ రోడ్, విజయనగరం. for Sale. ✆ 9182650432.

విజయనగరం సూర్య హాస్పటల్ సింహాద్రినగర్ దగ్గర MNR రెసిడెన్సీలో కార్‌పార్కింగ్‌తో 1000 Sft, 2BHK ఫ్లాట్ అమ్మకం. ✆ 8248738470.

ధర్మపురి 80 అడుగుల రోడ్డుకు అతి దగ్గరలో 1000 sft 2BHK E/F Flat అతి తక్కువ ధరలో అమ్మకానికి కలదు. ✆ 7995588192

PREMIUM FLATS FOR SALE
WWW.SATYABUILDERS.COM
Site Address: CTO OFFICE LANE, NEAR RTC COMPLEX, VIZIANAGARAM
9346445777 9959812354

HOUSE FOR SALE

House Sale/Rent 2bh NW Face 222sy vuda Appr plots sale 267sy SW&NW face VT Agraharam. ✆ 8897096792

Mini Three Rooms Quarters at Garividi Near Foot Ball Ground, Vizianagaram Dist. Cont.: ✆ 9490940296.

LAND FOR SALE

విజయనగరం జిల్లా జామి మండలం జి.సింగవరం గ్రామంలో 1.39 ఎకరాలు సపోటా తోట, ఒక్క సెంటు: 3,00,000/- అమ్మకానికి కలదు. సంప్ర॥ 9063890162, 8106234196.

PLOT FOR SALE

VMRDA with Swimming pool, Resort, Rain Dance, Box Cricket Nr to Collector Office, VZM. 80% Bank Loan C: 9154920207.

CMR Layout 267 Sq. yards for sale. South facing near to Vizag Road, VZM. C: 8497961518, 8639817088.

200 చ॥గ॥ S/F "శ్రీకృష్ణ నగర్ లే-అవుట్" JNTU జంక్షన్, VZM. 267 చ.గ. N/F "భాస్కర్ నగర్" తాటిగూడ గ్రామం, గరివిడి అమ్మబడును. ✆ 8802889988, 9542031332.

233 చ॥గు॥లు, N/F స్థలం అమ్మకం. ఆకాశపు ఎంక్లేవ్ ప్లాట్ నెం.11, Sitam కాలేజ్ Opp. గాజులరేగా VZM. 9949478595, 9440501951

విజయనగరం జిల్లా మం॥ RTC కాంప్లెక్స్ / రైల్వే స్టేషన్ / R&B గెస్ట్ హౌస్‌కి 2.5KMలో దుప్పాడ విలేజ్‌ని ఆనుకొని పంచాయితీ & ఉడా ప్లాట్స్ కలవు. చెల్లూరు to గొట్లాం హైవేకు ఆనుకొని VMRDA VUDA ప్లాట్లు కలవు. ✆ 7993194136.

విజయనగరం KLపురంలో 267చ.గ. రెడీటూ కన్‌స్ట్రక్షన్ ప్లాట్ బొబ్బిలి 200 చ.గ., భోగాపురం ఎయిర్‌పోర్ట్ 200 చ.గ.ప్లాట్ సేల్‌కి కలదు. ✆ 9948888530.

Chipurapalli From Main Road 3KM Nr. Manasadevi Temple 30 Acers VUDA Layout Nr. by R.S. & Bus Stop. Govt Offices. 9912474621

400Sq.Yds(200+200) (E/N/S 33ft Roads) 100 Mts to VZM Outer Highway S.Appala Naidu Layout near Ramavaram Flyover ✆: 9912975555.

442 Sq.y Survey No. 59/7 Lakshmipuram 5 Feet Approch Road (30 Feet) from main Road 30% Less then Market Price. 9019639063.

PLOT FOR SALE
భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర్లో మరియు తర్లువాడ గూగుల్ డేటా సెంటర్ దగ్గర ప్లాట్లు అమ్మకంనకు కలవు.
Cell: 98668 20859

విశాఖలో భోగాపురం ఎయిర్‌పోర్టు& ఆనందపురం Google చుట్టుప్రక్కల ఇళ్ళ స్థలాలు బ్యాంక్‌లోన్‌తో కలవు. గరిమెళ్ళ శ్రీధర్ 9493640600, 9246678028.

భోగాపురం పోలిపల్లి హైవే ఫేసింగ్ రెవిడి తగరపువలస VMRDA పంచాయతీ లేఅవుట్‌లో ప్లాట్లు అమ్మకానికి కలవు. ✆ 97015 98389.

KVR Estates శక్తిదార్ ఫేజ్-1లో రోడ్డు పోటు ప్లాట్ ఫర్ సేల్ 238 గజాలు గవర్నమెంటు రేటు గజం 8000కే అమ్మకం ✆ 9493707594.

విజయనగరం దగ్గరలో (చెల్లూరు-రాయపూర్) హైవే ఫేసింగ్ VMRDA వెంచర్‌లో రెడీగా ఇల్లు కట్టుకొనుటకు గజం 15వేలు & 167, 183, 200, 300 గజాలు కలవు. ✆9391276529

పూసపాటిరేగ హైవే 0.5 km దూరంలో VUDA LP- 10 ప్లాట్స్ 200గ., 240గ., 267గ. అమ్మకానికి కలవు. గజం రేట్ 10,000 ఫైనల్. ✆ 7396818349, 9963064220

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

VZM టౌన్ లిమిట్‌లో ప్రాపర్టీలు అమ్మకం. క్లియర్ టైటిల్ ఉడా, పంచాయతీ లే-అవుట్స్, ప్లాట్లు, ఇల్లులు, అపార్ట్‌మెంట్స్, గ్రూప్‌హౌస్. బ్యాంక్‌లోన్ కలదు. ✆ 7799551096.

COMMERCIAL PLOT FOR SALE BHOGAPURAM
NATIONAL HIGHWAY FACING
Commercial property for sale 1245 Sq.yds, East : National highway, North: 60ft Road,
✆9246669578

COMMERCIAL SPACE FOR SALE

Bheemili Seaview (N) 1700 SFt. with Luxury Interiors & Running Business Monthly 1-2, 1-4L Profit @ 1.2 Cr. ✆ 7093354756.

SHOP FOR SALE

విజయనగరం వెంకటేశ్వర షాపింగ్ మాల్ బిల్డింగ్ 4వ ఫ్లోర్ లో 3 షాపులు 1060 sft అమ్మకానికి కలవు, మెయిన్ రోడ్ బాలాజీ కాంప్లెక్స్ ప్రక్కన. ✆ 7396818349, 9963064220

WANTED

WANTED LANDS
Purchase/ Development
VISAKHAPATNAM VIZIANAGARAM ANAKAPALLI Dists
Interested & Genuine Parties Pl. Call
9885579475
mail:apratla@gmail.com

TO LET

Rent for Flat, 1325 sft in first floor with car parking at Satya Green Towers, near RTC complex Vizianagaram. ✆ 8978788899

పాలకొండలో వీరఘట్టం రోడ్, చెక్‌పోస్ట్ సెంటర్ నందు గల షాపు, ఇల్లు అద్దెకు ఇవ్వబడును. ✆ 9912503339.

COMMERCIAL

విజయనగరం శ్రీనివాసనగర్ రింగ్‌రోడ్ దగ్గర్లో 750 Sft గ్రౌండ్‌ఫ్లోర్ షాప్/ గొడౌన్‌కు అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి. 8247572145.

JOBS

Wanted Data Entry Operators in English & Telugu Experience MS-Word & MS-Excel & Pagemaker. Ph.: 9963034029.

బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్, బ్రాంచి మేనేజర్స్, కలెక్షన్ మేనేజర్స్, టీమ్‌లీడర్స్, టెలికాలర్స్ M/F వ॥ 25 సం॥లోపు. Qlf.: 10th to డిగ్రీ జీ॥ 15K to 45K. 9133309074

వైజాగ్, VZM, SKLM జిల్లాల్లో ఔట్‌సోర్సింగ్ & కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేయుటకు MRI, X-Ray, CT, ల్యాబ్‌టెక్నీషియన్స్, స్టాఫ్‌నర్స్, ANM, GNM 2 to 4 Yrs (Exp.) సూపర్‌వైజర్స్, కమర్షియల్ & క్లర్క్స్, Jr. & రికార్డ్ అసిస్టెంట్స్, DFO's, PO's, అటెండర్స్, GTF, ట్రైనీ Engg. 10th, ఇంటర్, ITI, ఆల్‌డిప్లొమా & బిటెక్, ఎనీడిగ్రీ, MBA, MCA జీ:19to50K Age:18 to 42 ఇంటర్వ్యూ: 1,2,3 10to4PM ✆7036613444.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయుటకు ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

Wanted PROs & Telecallers (Reputed College, Vizag) PROs Required: Vijayanagaram (Local/ Non-Local) All Areas & Gajuwaka (Vizag) Telecallers Required: Visakhapatnam- Local. Work Location: NAD, Gajuwaka Salary: Negotiable. Contact: 9640205759, 8328684222 For Telecallers: 8886465396/ 7702222927.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. 95025 01122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 96769 01122.

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs.20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషంట్స్, పిల్లలను చుసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను.స్త్రీ వసతి, భోజనం, జీ:18K ✆96402 58899, 96404 68899

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజిలో ఆడ్మిషన్స్ కొరకు PRO's (Male/Female) కావలెను. సంప్ర: ✆: 8465005959.

అనకాపల్లిలో పనిచేయుటకు డ్రైవర్ & ఇంట్లో ఉండి ఇంటిపని, వంటపని చేయుటకు పనిమనిషి కావలెను. ఫ్యామిలీకి ప్రాధాన్యత. వసతి కలదు. ✆9885070353.

ప్రముఖ ఫార్మా కంపెనీలో పనిచేయుటకు 3 సం॥లు ఫార్మా అనుభవం గల ఫిట్టర్స్, యుటిలిటీ ఆపరేటర్స్ కావలెను. సంప్రదించండి. ✆ 8143119966.

VZMలో ప్రముఖ Pvt టెలికాలింగ్ సంస్థలో పనిచేయుటకు ఫిమేల్స్ కావలెను. Q: ఇంటర్ & ఆపై జీతం:10,000 + ఇన్సెంటివ్ ఇవ్వబడును. ✆ 7288933352.

విజయనగరం సమీపంలో గల ఆటోమొబైల్ అనుబంధ సంస్థలో పనిచేయుటకు విజయనగరం టౌన్ పరిసర ప్రాంతాలవారు సంప్ర : 9502266999.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మండలంలో పనిచేయుటకు ఫ్రిడ్జ్, వాషింగ్ మెషిన్, టీవీ & ఇతర హోమ్ అప్లయెన్సెస్ ప్రొడక్ట్స్ లో సేల్స్ & సర్వీస్ అనుభవం గలవారు కావలెను. కనీసం 10 సం అనుభవము గలవారు మాత్రమే apply చేయండి. Garuda Mart India Pvt Ltd ✆ 9364099698, 9353400245.

బొర్రా కేవ్స్ రైల్వే కాంట్రాక్టర్ వద్ద పనిచేయుటకు గ్రాడ్యుయేట్ Civil Engineer కావలెను. ఆకర్షణీయమైన జీతం C: 9849349996.

రామకృష్ణ బిల్డర్స్, Hyd, Vja న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల స్టాఫ్ కావలెను. భోజనం వసతి, మంచి జీతం. ✆ 94918 21122, 94916 51122.

విజయనగరం ఆఫీస్‌లో పనిచేయుటకు టెన్త్/ డిగ్రీ అర్హత గల ఇద్దరు మహిళలు కావలెను. పార్ట్/ ఫుల్ టైం చేసుకోవచ్చు. ✆ 9010311019.

విజయనగరంలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా 3 వెంచర్లు మార్కెటింగ్ చేయుటకు ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు అనుభవం ఉన్న మార్కెటింగ్ లీడర్లు, యువతీ యువకులు, టెలికాలర్లు, కార్ డ్రైవర్, అకౌంటెంట్ కావలెను. ✆ 8688796746.

JOBS @ N SOLUTIONS
1) Marketing Manager-5 Degree / MBA
2) Accountant- 2 B.Com with Tally must
Job location- Vizianagaram
Send Resume to 7993836424

FACULTY/ TEACHERS

A Private School is seeking applications from Qual., & Exp., candidates for the positions of Teacher and H.M ✆ 9391446385

Wanted Lecturers to teach B.com, M.Com Students on part-time basis: 9640054074. Experience compulsory.

DRIVERS

కాంపర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ॥ 25K/- కంపెనీలో హెల్పర్స్ జీ॥ 15K/- కా॥. RK ఎంటర్‌ప్రైజెస్. 9666500009/ 9666300009

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315/- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

బొబ్బిలి

•బొబ్బిలి •రాజాం •గజపతినగరం •చీపురుపల్లి

రాజాంలో బహుమతులు ప్రదానం చేస్తున్న ఇన్‌ఛార్జి హెచ్‌ఎం జి.వెంకటరమణ, స్టాఫ్ సెక్రటరీ అచ్యుత్‌కుమార్, ఉపాధ్యాయులు

పొట్టి శ్రీరాములు పాఠశాలలో బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

ప్రసంగించారు.. స్ఫూర్తి నింపారు

రాజాం ప్రభుత్వోన్నత పాఠశాలలో పాల్గొన్న విద్యార్థులు

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో రాజాం పట్టణంలోని ప్రభుత్వోన్నత పాఠశాల, బొబ్బిలిలోని పొట్టిశ్రీరాములు పురపాలక ఉన్నత పాఠశాలలో శనివారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితంపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాసం పోటీల్లో 7, 8, 9, 10వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రాజాంలో పదో తరగతి విద్యార్థినులు ఎ.హర్షిత, బి.హిమశ్రీ, టి.అస్మిత ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ఇన్‌ఛార్జి హెచ్‌ఎం జి.వెంకటరమణ, స్టాఫ్ కార్యదర్శి బీవీ అచ్యుత్‌కుమార్, ఉపాధ్యాయులు డీవీ సుబ్బారావు, సీహెచ్ కృష్ణ, పి.వరహాలరాజు, పి.గౌరీ ప్రసాద్ బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. బొబ్బిలిలో పి.బిందువర్ధన (10వ తరగతి), జి.సౌమ్యదీపిక (10వ తరగతి), ఎస్.యశ్వంత్ (8వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగదీష్ కుమార్, ఉపాధ్యాయులు సత్యనారాయణ, పార్వతీశ్వరరావు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. - న్యూస్‌టుడే, రాజాం, బొబ్బిలి

ఉపన్యసించి.. బహుమతి పొంది

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో గజపతినగరంలోని శ్రీ ప్రతిభ జూనియర్ కళాశాలలో శనివారం ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'కృత్రిమ మేధ వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పి.భవానీ (ద్వితీయ ఏడాది, బైపీసీ), వి.రేష్మ (ద్వితీయ, ఎంపీసీ), టి.నాగశ్రీ(ద్వితీయ, ఎంపీసీ) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రధానాచార్యులు శాస్త్రి, అధ్యాపకులు బహుమతులు అందించారు. - న్యూస్‌టుడే, గజపతినగరం

సమస్యలు చెప్పండి.. పరిష్కారం పొందండి

ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

బొబ్బిలి రెవెన్యూ డివిజన్ పరిధిలోని బొబ్బిలి, గజపతినగరం నియోజకవర్గ ప్రజలారా.. మీ గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు వేధిస్తున్నాయా? తాగునీరు సక్రమంగా అందడం లేదా? వీధి దీపాలు వెలగడం లేదా?, గ్రామ, వార్డు సచివాలయాల్లో సేవలు సక్రమంగా అందడం లేదా? సమస్యలు డివిజనల్ అభివృద్ధి అధికారి కిరణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లే అవకాశాన్ని 'ఈనాడు' మీకు కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా నిర్దేశిత సమయానికి ఫోన్ చేయడమే. - న్యూస్‌టుడే- బొబ్బిలి

★ తేది : 01-12-25 (సోమవారం)
★ సమయం : సాయంత్రం 3 గంటల నుంచి 4 గంటల మధ్య
ఫోన్ నంబర్ : 91544 09825

కొండపాలెం.. సమస్యల కూపం

(న్యూస్‌టుడే-గరివిడి)

కొండపాలెం (గరివిడి) మేజరు పంచాయతీలో అభివృద్ధి పడకేసింది. పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో మురుగు రోడ్లపై పారుతోంది. వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. పలు చోట్ల రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలు లేవు.

బద్రిప్రసాద్ కాలనీలోని ప్రధాన వీధిలో చెత్త పోగులు

నిధుల్లేక.. పనుల పడక

పంచాయతీలోని 16 వార్డుల్లో సుమారు 17 వేలకు పైగా జనాభా ఉంది. పారిశుద్ధ్య కాంట్రాక్టు సిబ్బంది 28 మంది, నీటిసరఫరా 11 మంది, విద్యుత్తు సిబ్బంది ఒకరు పని చేస్తున్నారు. ఒక్కొక్కరికీ రూ.14 వేలు చొప్పున వేతనాలకే ఏడాదికి రూ.67 లక్షలు పైనే అవుతోంది. సక్రమంగా స్టాంప్ డ్యూటీ పడితే పంచాయతీకి సాధారణ నిధులు రూ.58.50 లక్షలు వస్తాయి. ఇందులో 15 శాతం వీధి దీపాలకు వెచ్చించాలి. ఇక్కడ 1050 వరకు వీధి దీపాలున్నాయి. వీటి మరమ్మతులు, ఇతరాలకు ఏడాదికి రూ.1.5 లక్షలు కేటాయిస్తున్నా చాలా చోట్ల సమస్యే. ఇప్పటికే కొనుగోలు చేసిన వాటికి రూ.2.5 లక్షలు వరకు బకాయి ఉంది. ఈ నిధులు చాలక ఆర్థిక సంఘం నుంచి తీసుకుంటున్నారు. దీనివల్ల అభివృద్ధి కుంటుపడుతోంది. పంచాయతీకి ఏడాదికి రూ.80 లక్షలు ఆర్థిక సంఘం నిధులు వస్తున్నాయి.

మురికి కూపంలా వీధులు

కొండపాలెం ప్రధాన వీధిలో ఎక్కడికక్కడే చెత్తపోగులు దర్శనమిస్తున్నాయి. కొన్ని వీధులకు సీసీ రోడ్లు, కాలువల్లేక రహదారులపై మురుగు ప్రవహిస్తోంది. వర్షం నీరు ఇళ్లల్లోకి చేరుతోంది. కాలనీని ఆనుకుని కొత్తగా విస్తరించిన నివాసిత ప్రాంతాలకు మౌలిక సదుపాయాల్లేవు. రామేశ్వరకాలనీలో కొన్ని కాలువలు శిథిలం కాగా, మరికొన్ని పూడికతో నిండిపోయాయి. కొండపాలెం, బంగారమ్మకాలనీల్లోనూ ఇదే పరిస్థితి. రైల్వే వంతెన కింద పశువులు, గొర్రెలు కడుతుండడంతో ఆ ప్రాంతం అధ్వానంగా మారుతోంది. నిధుల కొరత ఉందని, లభ్యత మేరకు ప్రాధాన్యతా క్రమంలో సమస్యలు పరిష్కరిస్తామని పంచాయతీ ఈవో నాగమణి తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి- 80085 74348

? గతేడాది మామిడి తోటలకు బీమా చెల్లించాం. పంట నష్టపోయింది. పరిహారం ఇవ్వలేదు. - **అప్పలరాజు, రయింద్రాం** ★ ఈ ప్రక్రియ ప్రభుత్వ పరిశీలనలో ఉంది. త్వరలో విడుదలవుతుంది. - **దీప్తి, ఉద్యానశాఖ అధికారి, గజపతినగరం** - న్యూస్‌టుడే: గజపతినగరం

? గొడియాడ రహదారి మలుపుల్లో తుప్పలు పెరిగిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయి. - **స్థానికులు** ★ తుప్పలను తొలగిస్తాం - **శ్రీనివాసరావు, ఏఈ, గంట్యాడ.**
- న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

? రాజాం పట్టణం తిరుమల కాంప్లెక్స్ చివర యూనియన్ బ్యాంక్ వెనక చెత్త చెదారంతో నిండిపోయింది. -**స్థానికులు** ★ చెత్త వేయకుండా చర్యలు చేపడతాం. - **ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్** -న్యూస్‌టుడే, రాజాం పట్టణం

రక్షణ ఏర్పాటు చేస్తాం

స్పందనకు వందనం

బొండపల్లి: దేవుపల్లిలోని తెలగవీధికి వెళ్లే రహదారిలో విద్యుత్తు నియంత్రిక చేతికందే ఎత్తులో ప్రమాదకరంగా ఉండడంతో ఈనాడులో వార్త ప్రచురితమైంది. స్పందించిన ఈఈ బి.రఘు శనివారం పరిశీలించారు. రక్షణ ఏర్పాటు చేస్తామన్నారు.

చెత్త తరలదు.. దుర్వాసన వీడదు

బొబ్బిలి మండలంలోని కమ్మవలసలో పారిశుద్ధ్యం పడకేసింది. గ్రామంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం లేదు. దీంతో వీధుల్లో సేకరించిన చెత్తనంతా రహదారి పక్కనే పడేస్తున్నారు. దోమలు విజృంభిస్తున్నాయి. ముక్కు మూసుకుని రాకపోకలు చేయాల్సిన పరిస్థితి. అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని స్థానికులు వాపోతున్నారు. ప్రభుత్వ స్థలం లేక సంపద తయారీ కేంద్రం నిర్మించలేదని, రోడ్డు పక్కన చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటామని డిప్యూటీ ఎంపీడీవో భాస్కరరావు తెలిపారు. - న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

నెల రోజులుగా అంధకారం

పురిటిపెంట పంచాయతీకి చెందిన మామిడిబంద చెరువుగట్టుకు ఎదురుగా ఉన్న వీధిలో నెలరోజులుగా దీపాలు వెలగక స్థానికులు అవస్థలు పడుతున్నారు. అంధకారం అలుముకోవడంతో దొంగతనాలు జరిగే పరిస్థితి ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి జనార్దనరావు మాట్లాడుతూ పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.
- న్యూస్‌టుడే, గజపతినగరం

జాతీయ పోటీలకు ఎంపిక

గరివిడి: గరివిడి శ్రీ వేద జూనియర్ కళాశాల విద్యార్థినులు విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో ప్రతిభ చూపి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. పి.థెరిసా బంగారు, సీహెచ్ లావణ్య వెండి పతకం సాధించినట్లు ప్రిన్సిపల్ రమేష్ నాయుడు తెలిపారు.

ప్రజాదర్బార్‌తో పరిష్కారం

మంత్రికి సమస్య తెలుపుతున్న బెల్లాన కొండమ్మ

గజపతినగరం, న్యూస్‌టుడే: వారానికి ఒక మండలంలో ప్రజా దర్బార్ నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గజపతినగరంలో శనివారం ప్రజా దర్బార్ నిర్వహించారు. 62 వినతులు అందాయి. అనంతరం నియోజకవర్గానికి చెందిన 13 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.14 లక్షల చెక్కులను అందించారు. ఏఎంసీ అధ్యక్షుడు గోపాలరాజు, మక్కువ శ్రీధర్, తెదేపా మండలాధ్యక్షులు గంట్యాడ శ్రీదేవి, భాస్కరనాయుడు, చంద్రశేఖర్, అచ్చిరాజునాయుడు, స్వామినాయుడు పాల్గొన్నారు.

గురువుల ఆట.. ఉత్సాహం నిండేనంట

రామభద్రపురంలో వాలీబాల్ ఆడుతున్న ఉపాధ్యాయినులు

గజపతినగరం కళాశాల మైదానంలో క్రికెట్ ఆడుతున్న ఉపాధ్యాయులు

క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని మండల విద్యాశాఖాధికారులు అన్నారు. ఆయా మండలాల్లో ఉపాధ్యాయులకు శనివారం క్రీడాపోటీలు నిర్వహించారు. పురుషులకు క్రికెట్, మహిళలకు త్రోబాల్, వాలీబాల్ జరిగాయి. విజేతలు డివిజన్ స్థాయిలో పాల్గొంటారన్నారు. - న్యూస్‌టుడే, బృందం

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: నిర్వహణ పనుల కారణంగా మండలంలోని పీకే పాలవలస విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో ఆదివారం సరఫరాలో అంతరాయం ఉంటుందని విజయనగరం ఈఈ పి.త్రినాథరావు తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పీకే పాలవలస, బైరెడ్డిపేట, కలిశెట్టబడి, మెట్టబడి, చిలకరాళ్లబడికి ఉండదన్నారు.

స్థలం అమ్మకం
బొబ్బిలి లచ్చయ్యపేట మెయిన్‌రోడ్డుకి దగ్గరలో 110 గజాల ఇంటి స్థలం అమ్మకమునకు కలదు.
9490363850

పీహెచ్‌సీ వైద్యాధికారిపై విచారణ

గరివిడి, న్యూస్‌టుడే: కోనూరు పీహెచ్‌సీ వైద్యాధికారి వెంకట రమణమ్మ విధులకు హాజరవకుండా నిధులు దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు అభియోగాలు రావడంతో శనివారం జిల్లా వైద్యారోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి సుబ్రహ్మణ్యం విచారణ చేపట్టారు. మాజీ సర్పంచి వి.రమణమూర్తి, రమణ, రాము ఎమ్మెల్యే కళావెంకటరావుకు ప్రజాదర్బార్‌లో ఫిర్యాదు చేశారు. విధులకు రాకుండా అభివృద్ధి నిధులను సొంతానికి వాడుకుని బోగస్ బిల్లులు పెడుతున్నట్లు ఫిర్యాదుదారులు తెలిపారు. గర్భిణులకు పీహెచ్‌సీలో ప్రసవాలు చేయడం లేదన్నారు. తాటిపూడి కేంద్రంగా పనిచేస్తున్న ఎంఎల్‌హెచ్‌పీ కస్తూరి కూడా సక్రమంగా విధులకు రావడం లేదని గొలగాం సర్పంచి అప్పలరాజు లిఖితపూర్వకంగా విచారణాధికారికి ఫిర్యాదు చేశారు. నివేదిక డీఎంహెచ్‌వోకు అందజేస్తానన్నారు.

దేవాలయాల పరిరక్షణే ధ్యేయం

బొండపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రధాన దేవాలయాల పరిరక్షణకు ప్రత్యేక కృషి చేస్తానని మాజీ మంత్రి పడాల అరుణ పేర్కొన్నారు. దేవుపల్లి గ్రామంలో శ్రీ పైడితల్లమ్మ దేవాలయ భూమి పూజ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు రాపాక అచ్చిమినాయుడు, పడాల అప్పలనాయుడు, ఆర్ రామకృష్ణ, ఎం.కృష్ణమూర్తి, యూ.అప్పారావు తదితరులు ఉన్నారు.

అవగాహన ర్యాలీ

చీపురుపల్లి: ప్రపంచ ఎయిడ్స్ డే పురస్కరించుకుని చీపురుపల్లి ప్రాంతీయ ఆసుపత్రి, రెడ్‌క్రాస్ సొసైటీ డివిజన్ యూనిట్ ఛైర్మన్ బీవీ గోవిందరాజులు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

రూ.4 కోట్లతో దారులు బాగు

రామభద్రపురం: రామభద్రపురం మారుతీనగర్‌లో శనివారం ఎమ్మెల్యే బేబీనాయన పర్యటించారు. సమస్యలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. విలేకరులతో మాట్లాడుతూ రూ.4.5 కోట్లతో రామభద్రపురం-బొబ్బిలి, బాడంగి రహదారులు బాగుచేయనున్నామన్నారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి చిన్నంనాయుడు, మహేష్, రమేష్, కృష్ణమూర్తి పాల్గొన్నారు. బొబ్బిలి: ఎంటీఎస్ అమలు చేయాలని కోరుతూ కేజీబీవీ ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.

ఉచితంగా కంటి పరీక్షలు

రాజాం: కొండంపేటలోని అనాథాశ్రమంలో వృద్ధులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఆప్తాల్మిక్ అధికారి వసంతరావు పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేశారు. వృద్ధాప్యంలో వచ్చే దీర్ఘకాలిక వ్యాధులు, జాగ్రత్తలు వివరించారు.

కుష్ఠువ్యాధి నిర్ధారణ

బొబ్బిలి గ్రామీణం: రాజుపేటలో కుష్ఠువ్యాధి నిర్ధారణ సర్వే నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి పరిశీలించారు. తెల్లటి మచ్చలు, స్పర్శ లేకున్నా వెంటనే పరీక్షించుకోవాలన్నారు. వ్యాధి నిర్ధారణ అయితే మందులు అందజేస్తామని, సకాలంలో వాడితే నయమవుతుందన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జైలు

వంగర: మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన సంగాం గ్రామానికి చెందిన వ్యక్తికి పాలకొండ కోర్టు మెజిస్ట్రేట్ 15 రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై షేక్ శంకర్ తెలిపారు.

అంటరానితనానికి తావివ్వొద్దు

సమావేశంలో ఆర్డీవో రామ్మోహనరావు తదితరులు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో అంటరాని తనానికి తావివ్వొద్దని ఆర్డీవో రామ్మోహనరావు అన్నారు. గున్నతోటవలసలో శనివారం సివిల్ రైట్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. రాజ్యాంగం ఎన్నో హక్కులు కల్పించిందని, వినియోగించుకోవాలన్నారు. ప్రజలంతా కలిసి మెలిసి జీవించాలన్నారు. తహసీల్దారు శ్రీను, ఆర్ఐ రాంకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థికి ప్రశంస

బొబ్బిలి, న్యూస్‌టుడే: అమరావతిలో జరిగిన మాక్ అసెంబ్లీలో తన వాగ్ధాటితో ఆకట్టుకున్న బాడంగి మండలం పాల్తేరు ఉన్నత పాఠశాల విద్యార్థి షణ్ముఖ కుమార్‌ను ఎమ్మెల్యే బేబినాయన శనివారం కోటలో అభినందించారు. విద్యార్థి తెలివితేటలను, విషయ పరిజ్ఞానాన్ని మెచ్చుకున్నారు.

అభివృద్ధి పనులకు ఆమోదం

సభ్యుల ప్రశ్నలకు సమాధానం చెబుతున్న పురాధ్యక్షుడు శరత్‌బాబు, అధికారులు

బొబ్బిలి, న్యూస్‌టుడే: పురపాలికలో పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. శనివారం అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఆర్టీసీ కాంప్లెక్సు నుంచి తారకరామకాలనీ వరకు సెంట్రల్ లైటింగ్ రూ.5 లక్షలు, 14వ వార్డులో డ్రెయిన్ల పునరుద్ధరణకు రూ.4.50 లక్షలు, భోజరాజపురం నుంచి పట్టణానికి ప్రధాన పైపులైన్ల మరమ్మతులకు రూ.5 లక్షలు కేటాయించారు. కౌన్సిలర్ ఎస్.వెంకట మురళీకృష్ణారావు వరుసగా మూడుసార్లు గైర్హాజరు కావడంతో చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ సునీత కోరారు. కమిషనర్ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ★ **రామభద్రపురం:** ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ.. చెరువుల ఆధునికీకరణ పనులు చేయడం లేదని, రొంపల్లిలో 20 కిలోల బియ్యానికి బదులు 15 కిలోలే ఇస్తున్నారని వివరించారు. జడ్పీటీసీ సభ్యురాలు ఎ.సరస్వతి, ఎంపీడీవో రత్నం, తహసీల్దారు రఫీజాన్, ఐసీడీఎస్ సీడీపీవో వరహాలమ్మ పాల్గొన్నారు. ★ **మెంటాడ:** రెడ్డి సన్యాసినాయుడు అధ్యక్షతన సమావేశంలో 2025-26 సవరణ బడ్జెట్, 2026- 27 అంచనా బడ్జెట్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో పి.సుదర్శనరావు, తహసీల్దారు అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు. ★ **బాడంగి:** ఎంపీపీ భోగి గౌరి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం పెట్టి రోజులు గడుస్తున్నా ఎటువంటి చర్యలు లేకపోవడంతో తెదేపా ప్రతినిధులు సమావేశం బహిష్కరించారు. రైతులు నుంచి వంద కిలోల ధాన్యం కొనుగోలు వద్ద 5 కిలోలు అదనంగా తీసుకుంటున్నారని, దీంతో 50 క్వింటాళ్లకు రూ.6వేలు నష్ట పోతున్నారని ఎంపీటీసీ సభ్యులు వివరించారు. చర్యలు తీసుకుంటామని ఏవో సూర్యప్రకాశ్ తెలిపారు. ఉప ఎంపీపీ రమేష్, జడ్పీటీసీ పి.రామారావు, ఎంపీడీవో రామకృష్ణ ఉన్నారు.

గడ్డిమందు తాగి వృద్ధురాలి మృత్యువాత

వంగర: గడ్డి మందు తాగి వృద్ధురాలు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. నీలయ్యవలసకు చెందిన సి.హెచ్.విజయమ్మ(60) కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది శనివారం గడ్డిమందు తాగింది. కుటుంబ సభ్యులు శ్రీకాకుళం తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమెకు భర్త నారాయణస్వామి, కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

ద్విచక్రవాహనాల ఢీ: ఒకరికి గాయాలు

గంట్యాడ గ్రామీణం: కిర్తుబర్తికి చెందిన ఆర్.పైడినాయుడు ద్విచక్రవాహనంపై శనివారం గంట్యాడ వైపు వెళ్తుండగా గొడియాడ కూడలిలో ఎదురుగా వస్తున్న మరో వాహనం ఢీకొట్టింది. గాయాలవడంతో స్థానికులు విజయనగరంలోని ఓ ఆసుపత్రికి తరలించారు. దీనిపై ఎస్సై సాయికృష్ణను సంప్రదించగా సమాచారం అందలేదన్నారు.

విశ్రాంత ఉద్యోగి మృతి

రామభద్రపురం: ఆరికతోటకు చెందిన విశ్రాంత రెవెన్యూ ఉద్యోగి కె.రామారావు(70) అనారోగ్యంతో విశాఖలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. శిష్టకరణం మండలాధ్యక్షుడు పీవీ సత్యారావు, సర్పంచి పి.పుష్పమ్మ, మాజీ సర్పంచి భీమయ్య సంతాపం తెలిపారు.

వస్త్ర సంచి వాడుదాం.. పర్యవరణం రక్షిద్దాం

సంచులు పంపిణీ చేస్తున్న కమిషనర్ రామచంద్రరావు

రాజాం, న్యూస్‌టుడే: పాలిథిన్ సంచులను పూర్తిగా నిషేధించేందుకు ప్రజలు సహకరించాలని పురపాలిక కమిషనర్ ఎ.రామచంద్రరావు కోరారు. వికాస తరంగిణి ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం వస్త్ర సంచులు పంపిణీ చేశారు. మార్కెట్‌కు వెళ్లేటప్పుడు వీటినే తీసుకెళ్లాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని పేర్కొన్నారు. 350 సంచులను ఉచితంగా పింపిణీ చేసినట్లు శ్రీ విజయ కోదండరామా ఆశ్రమం అధ్యక్షుడు టీటీవీ రమణమూర్తి తెలిపారు. వికాసతరంగిణి అధ్యక్షుడు వి.పైడిరాజు, సారథి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచి టి.వెంకటేశం, నీలకంఠం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మత్తుతో జీవితాలు చిత్తు

రామభద్రపురం, న్యూస్‌టుడే: మత్తుతో జీవితాలు చిత్తవుతాయని, యువత వాటికి దూరంగా ఉండాలని సీఐ నారాయణరావు అన్నారు. శనివారం రామభద్రపురంలో అభ్యుదయం సైకిల్ యాత్ర ప్రారంభించారు. అనంతరం గాంధీబొమ్మ జంక్షన్ వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. గంజాయి వినియోగించినా, అమ్మినా కఠిన చర్యలు తప్పవన్నారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, మండలాధ్యక్షుడు కరణం భాస్కరరావు, తహసీల్దారు రఫీజాన్, ఎంపీడీవో రత్నం, ఎస్సైలు ప్రసాదరావు, తారకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో సీఐ, పోలీసులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు

దేశమును ప్రేమించుమన్నా

బొబ్బిలి, న్యూస్‌టుడే: గురజాడ వర్ధంతి పురస్కరించుకుని గురజాడ అధ్యయన వేదిక, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శనివారం బొబ్బిలి గురుకుల పాఠశాలలో ఆయన రచించిన 'దేశమును ప్రేమించుమన్నా' గేయాన్ని 700 మంది విద్యార్థులు సామూహికంగా ఆలపించారు. ఇందులో ఆశ్రమ పాఠశాల విద్యార్థులూ పాల్గొన్నారు. అంతకుముందు గురజాడ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురుకుల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, యూటీఎఫ్ నాయకులు విజయగౌరి, ప్రసన్నకుమార్, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం గురజాడ రచనల పుస్తకాలను ఆవిష్కరించారు.

అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని బుడతనాపల్లి గ్రామంలో శనివారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధమైంది. ఎస్టీ కాలనీలో నివాసం ఉంటున్న బొమ్మిడి సూరమ్మ పూరింటిపై ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ పూర్తిగా విస్తరించడంతో వస్త్రాలు, నగదు, ఇతర సామగ్రి కాలి బూడిదయ్యాయి. సుమారు రూ.లక్షన్నర నష్టం వాటిల్లినట్లు తెలిపారు. వీఆర్వో రవి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామన్నారు.

(c) eenadu

విజయనగరం

● విజయనగరం ● నెల్లిమర్ల ● ఎస్.కోట

ఆర్‌కే కళాశాలలో జరిగిన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఆర్‌కే జూనియర్ కళాశాలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న కళాశాల ప్రతినిధులు

ఉపన్యసించారు.. విజేతగా నిలిచారు

చాణుక్య పాఠశాలలో విజేతలతో ఉపాధ్యాయులు

ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో శనివారం విజయనగరంలోని ఆర్.కె.జూనియర్ కళాశాలలో 'కృత్రిమ మేధ వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు సత్తా చాటారు. కె.రిత్విక(ప్రథమ ఇంటర్), పి.స్రవంతి(ప్రథమ ఇంటర్), లక్ష్మీసాయి శ్రేయ(సీనియర్) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. కళాశాల డైరెక్టర్ కె.సంతోష్, అకడమిక్ చీఫ్ వి.వాసు, పరిపాలనాధికారి సీతాపతి, యల్లం నాయుడు విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు. ● కంటోన్మెంట్ చాణుక్య పబ్లిక్ పాఠశాలలో 'విద్యార్థుల జీవితాలపై చరవాణి ప్రభావం' అంశంపై నిర్వహించిన పోటీల్లో ఎన్.నీలశ్రీ(పదో తరగతి), బి.అతిశయ(తొమ్మిదో తరగతి), బి.రేష్మిత(ఏడో తరగతి) తొలిమూడు స్థానాల్లో నిలిచారు. కరస్పాండెంట్ ఎస్.వి.లక్ష్మి, ప్రధానోపాధ్యాయిని వై.విజయకరుణ, ఉపాధ్యాయులు పి.రమణ, ఎస్.లావణ్య, హరిబాబు, పద్మావతి విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు.

– న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

ఈవీఎం గోదాం తనిఖీ

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని ఈవీఎం గోదాంను శనివారం కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి తనిఖీ చేశారు. అనంతరం పోలీసు బందోబస్తుపై అధికారులతో సమీక్షించారు. సీసీ కెమెరాల ద్వారా నిఘా పెట్టాలన్నారు. ఆర్డీవో డి.కీర్తి, తహసీల్దార్ కె.శ్రీకాంత్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ భాస్కరరావు, నగర పంచాయతీ కమిషనరు జనార్దనరావు తదితరులు పాల్గొన్నారు.

షట్టరుకున్న షీళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి, చిత్రంలో ఆర్డీవో తదితరులు

అర్హులైన వారికి గృహాల మంజూరు

ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

సమస్యలు వింటున్న గృహనిర్మాణ శాఖ ఏఈ పవన్ చైతన్య

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నెల్లిమర్ల పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైనవారికి గృహాలు మంజూరు చేస్తామని గృహనిర్మాణశాఖ ఏఈ ఆర్.పవన్ చైతన్య తెలిపారు. శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో జరిగిన ఫోన్‌ఇన్‌లో పలువురి సందేహాలను నివృత్తి చేశారు. ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందని చెప్పారు. ఇబ్బందులుంటే నేరుగా కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

? మల్యాడలో ఇటీవల ఇళ్లు నిర్మించాం. ఆన్‌లైన్‌లో నమోదు చేయ లేదు. కార్యాలయాన్ని ఆశ్రయించాలా? **- కెల్ల సుశీల, రోహిణి, సీతమ్మ**

ఏఈ: స్థానిక సచివాలయ ఇంజినీరింగ్ సహాయకులకు తెలియజేయాలి. 9 అడుగుల గోడలు, పునాదులు, స్థలం ఉండి ఇంకా పనులు ప్రారంభించని వాటిని ఆన్‌లైన్ చేస్తున్నాం. వీటిపై జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

? రామతీర్థం గ్రామంలో ఖాళీ ఇంటి స్థలం ఉంది. ఇల్లు మంజూరు చేస్తారా? **- వి.సంతోషి, గృహిణి, ఎన్.పైడిరాజు**

ఏఈ: సచివాలయ సిబ్బందితో అవాస్+లో సర్వే చేయిస్తాం. అర్హులైతే మంజూరుకు చర్యలు తీసుకుంటాం.

? గత ప్రభుత్వం హయాంలో పట్టా ఇచ్చారు. స్థలం కేటాయించలేదు. **- కె.సుశీల, IIవ వార్డు**

ఏఈ: స్థానిక తహసీల్దారుతో మాట్లాడి, కేటాయింపుపై దృష్టిసారిస్తాం. ఆందోళన వద్దు.

? పీఎంఈవై- 2.0 పథకంలో నమోదైనా ధ్రువపత్రాలు రాలేదు **- మురళీమోహన్, జరజాపుపేట**

ఏఈ: తహసీల్దారుకు జాబితా పంపించాం. త్వరలో అందుతాయి.

? టిడ్కో ఇంటి కోసం ఆరేళ్ల క్రితం నగర పంచాయతీ అధికారులకు రూ.1 లక్ష డీడీ తీసి ఇచ్చాం. ఇప్పటికీ కేటాయించలేదు. **- కె.సూర్యకళ, 2వ వార్డు, నెల్లిమర్ల**

ఏఈ: టిడ్కో అంశం మా పరిధిలో లేదు. సంబంధిత అధికారితో మాట్లాడతాం. సాధారణ గృహాలు మంజూరు చేస్తాం.

? 2018-19లో ఇల్లు కట్టినా సగమే బిల్లు వచ్చింది. **- టి.సత్యవతి, జరజాపుపేట**

ఏఈ: పెండింగ్ బిల్లుల జాబితాను గృహనిర్మాణ శాఖ కార్యాలయానికి పంపించారు. త్వరలోనే ఖాతాల్లో జమవుతాయి.

? గత ప్రభుత్వ హయాంలో పట్టాలు జారీ చేశారు. ఇప్పటికీ ఇంటి స్థలం చూపించలేదు. **- లెంక రవణమ్మ, చిప్పాడ ఆదిలక్ష్మి, నెల్లిమర్ల**

ఏఈ: త్వరలోనే అందజేస్తారు.

? ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణంలో ఇల్లు నిర్మించాం. గతంలో రూ.1.08 లక్షల బిల్లు చెల్లించారు. మిగతా నగదు రాలేదు. ? అయిదేళ్లుగా బిల్లులు రాలేదు **- ఎస్.శ్రీనివాసరావు, పూతికపేట, రాజశేఖర్, విశ్రాంత జవాన్**

ఏఈ: ఎన్టీఆర్ గ్రామీణ యాప్‌లో లబ్ధిదారుల వివరాలను పరిశీలిస్తాం.

తెరపై ఈనాడు

● ఎన్సీఎస్: ఆంధ్రా కింగ్ తాలూకా ● శ్రీకృష్ణ: రాజు వెడ్స్ రాంబాయి ● ఆదిత్య: కె.ర్యాంప్ ● లీలామహల్: రివాల్వర్ రీటా ● రంజనీ స్క్రీన్- I: ఆంధ్రా కింగ్ తాలూకా ● శివరంజనీ స్క్రీన్-2: రివాల్వర్ రీటా ● హిమగిరి: 12ఎ రైల్వే కాలనీ ● సప్తగిరి: మఫ్టీ పోలీస్ – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	80085 74326
భోగాపురం	70959 54646

?: గొడిపాలెం నుంచి పేడాడ వెళ్లే మార్గంలో చెత్త పేరుకుపోయింది. **– స్థానికులు** ● పరిశీలించి, తొలగింపజేస్తాం. **- శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ** ?: డెంకాడ ఎస్సీ కాలనీలో కాలువలన్నీ మురుగుతో నిండిపోయాయి. **- స్థానికులు** ● వెంటనే పారిశుద్ధ్య పనులు చేయిస్తాం **- నాగలక్ష్మి తులసి, కార్యదర్శి** – న్యూస్‌టుడే, డెంకాడ

?: సుంకరివీధిలో కాలువలను శుభ్రం చేయడం లేదు. **- స్థానికులు** ● సిబ్బందిని పంపించి చర్యలు తీసుకుంటాం.

- కె.సాంబమూర్తి, ప్రజారోగ్య అధికారి

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

వ్యర్థాల తొలగింపు

విజయనగరం పట్టణం: నగరంలోని కాళీఘాట్ కాలనీలో ఇళ్ల మధ్య పేరుకుపోయిన వ్యర్థాలను ఎట్టకేలకు తొలగించారు. ఈనెల 29న 'ఈనాడు'లో 'కాలనీలను వెంటాడుతున్న సమస్యలు' శీర్షికన ప్రచురితమైన కథనానికి కమిషనర్ నల్లనయ్య స్పందించి, పారిశుద్ధ్య పనులు చేయించారు.

దీపాలు వెలిగాయ్

విజయనగరం పట్టణం: నగరపాలిక పరిధిలోని పెద్దచెరువు వాకింగ్ ట్రాక్ ప్రాంతం, తోటపాలెం ప్రాంతాల్లో వీధిదీపాలు వెలగడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు ఫిర్యాదు చేశారు. సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. స్పందించి బాగు చేయించారు.

మాట్లాడుతున్న ఎస్‌బీఐ కొత్తవలస శాఖ మేనేజర్ శ్రీనివాసరావు

కరవు భత్యం ప్రకటించాలి

కొత్తవలస, న్యూస్‌టుడే: విశ్రాంత ఉద్యోగుల, నాలుగు కరవు భత్యాలు బకాయి పెట్టి, పీఆర్సీ వేయకుండా ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛనుదార్ల బాగోగులు ప్రభుత్వం పక్కన పెట్టడం భావ్యం కాదని రాష్ట్ర ప్రభుత్వ పింఛనదార్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దింటి అప్పారావు అన్నారు. కొత్తవలస తాలూకా సంఘం అధ్యక్షుడు కరువు వెంకటేశ్వర్లు అధ్యక్షతన పింఛనదార్ల స్థానిక భవనంలో శనివారం నిర్వహించిన 18వ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నెలలు గడుస్తున్నా పీఆర్సీ వేయ పోగా, ఐఆర్ కూడా ప్రకటించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పింఛన్లపై రీఆర్బీ తీవ్రంగా కేంద్రం యోచిస్తోందని ఆందోళన వెలిబుచ్చారు. భారతీయ స్టేట్ బ్యాంకు పింఛనుదారుల కల్పిస్తున్న సదుపాయాల వివరించారు. కార్యక్రమంలో భాగంగా సీనియర్ సిటిజన్లను సత్కరించారు. తహసీల్దారు సునీల, కొత్తవలస తాలూకా ఎన్జీవో సంఘం అధ్యక్షుడు ప్రసాదరావు, పింఛనదార్ల విజయనగరం పట్టణ సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగురాలి సమస్య తెలుసుకుంటున్న ఎమ్మెల్యే లలితకుమారి

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

జామి, న్యూస్‌టుడే: జామి తహసీల్దారు కార్యాలయంలో శనివారం ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి లోకేశ్ ఆదేశాలతో ప్రతి మండలంలోనూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పింఛన్లు, రెవెన్యూ, రవాణా, తాగునీరు, రేషన్, గృహ నిర్మాణం, ఆరోగ్యం.. తదితర సమస్యలపై 150 అర్జీలు వచ్చాయన్నారు. జామి గ్రామానికి చెందిన గొర్లె జామన్న దంపతులు తమ కుమార్తె పుట్టుకతో దివ్యాంగురాలని ప్రభుత్వపరంగా రావాల్సిన పింఛను ఇప్పించాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహసీల్దారు మూర్తి, ఎంపీడీవో అప్పలనాయుడు, అధికారులు, తెదేపా మండల అధ్యక్షుడు రమణ, స్వామి నాయుడు, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీలక్ష్మి, భాజపా మండల అధ్యక్షురాలు ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విజయనగరంలోని గురజాడ పాఠశాలలో కన్యాశుల్కం నాటకాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థులు

గురజాడ.. వెలుగుజాడ

విజయనగరం విద్యావిభాగం, కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఆధునిక సమాజానికి మహాకవి గురజాడ అందించిన రచనలు ఎంతో గొప్పవని పలువురు వక్తలు పేర్కొన్నారు. వెంకట అప్పారావు వర్ధంతిని పురస్కరించుకుని జేఎన్టీయూ గురజాడ విద్యాలయంలో శనివారం విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ప్రముఖ రచయిత తెలకపల్లి రవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సాహితీ స్రవంతి ప్రతినిధి చీకటి దివాకర్, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఎస్.కె.వలి, ఉప ప్రధానాచార్యులు నాగరాజు, మాజీ ఉపకులపతి డి.రాజ్యలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు. ● గురజాడ పాఠశాలలో ప్రజాకవులు మల్లిపురం జగదీష్, పక్షి, రవీంద్ర, జి.శ్రీనివాసరావును సన్మానించారు. అంతకుముందు విద్యార్థులు కన్యాశుల్కం నాటకంతో అలరించారు. ● గురజాడ గృహంలోని విగ్రహానికి వాగ్దేవి సమారాధన్ అధ్యక్షురాలు సుసర్ల స్వప్న హైమ దని తదితరులు నివాళులర్పించారు. ● నగరానికి చెందిన కళాకారుడు, తెలుగు భాషా సేవా సంఘం అధ్యక్షుడు ఆర్.బి.రామానాయుడు గురజాడ వేషధారణలో విద్యార్థులను ఆకట్టుకున్నారు.

వివరాలు తెలియజేయాలి

ఉడాకాలనీ: బొడ్డవరలో జిందాల్ సేకరించిన భూముల వివరాలను తెలియజేయాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బాబ్జీ కోరారు. కేఆర్‌సీసీ ప్రత్యేక ఉప కలెక్టర్, జిందాల్ భూ సమస్యల పరిష్కార ప్రత్యేక అధికారి మురళికి వినతిపత్రం ఇచ్చారు.

శిలాఫలకాలు వేసి వదిలేస్తున్నారు

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవి అభివృద్ధి పనులకు సంబంధించి శిలాఫలకాలు వేసి వదిలేస్తున్నారు తప్ప, పనులు చేయడం లేదని వైకాపా పూసపాటిరేగ మండలాధ్యక్షుడు అప్పలనాయుడు ఆరోపించారు.

యాప్‌లను రద్దు చేయాలి.. మయూరి కూడలి: ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను వెంటనే రద్దు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.వాసు డిమాండ్ చేశారు. శనివారం విజయనగరంలో విద్యార్థులు, సంఘ నాయకులతో అవగాహన ర్యాలీ చేశారు.

జాతీయస్థాయి పోటీల్లో సత్తా

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: ఉత్తరప్రదేశ్‌లో ఈనెల 21 నుంచి 23 వరకు జరిగిన సీనియర్, క్యాడెట్ జాతీయస్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు ఒక స్వర్ణం, ఏడు కాంస్య పతకాలు సాధించారని తైక్వాండో సంఘం జిల్లా అధ్యక్షుడు గురాన అయ్యలు, రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.వేణుగోపాలరావు తెలిపారు. శనివారం క్రీడాకారులను అభినందించారు.

విదేశీ వస్తువులను బహిష్కరించాలి

కంటోన్మెంట్: విదేశీ వస్తువులను బహిష్కరించాలంటూ స్వదేశీ జాగరణ మంచ్ విజయనగరం శాఖ ఆధ్వర్యంలో శనివారం నగరంలో ర్యాలీ జరిగింది. దక్షిణ మధ్య సంయోజన స్వదేశీ ప్రముఖ్, కర్ణాటక యూనివర్సిటీ ఆచార్యుడు డా.లింగరాజు మాట్లాడుతూ ప్రజలంతా స్వదేశీ ఉత్పత్తులనే వాడాలన్నారు.

వెంకన్న సన్నిధిలో విజయనగరం ఎమ్మెల్సీ

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లిలో వేంకటేశ్వరస్వామిని విజయనగరం ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు కుటుంబ సభ్యులు శనివారం దర్శించుకుని పూజలు చేశారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శేషవస్త్రాలు కప్పి ఆశీర్వచనం గావించి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామి వారి చిత్రపటాన్ని దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు బహూకరించారు.

విధుల్లో నిర్లక్ష్యం తగదు

డెంకాడ, న్యూస్‌టుడే: డెంకాడ మండలంలోని గంట్లాం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని విజయనగరం డివిజినల్ డెవలప్‌మెంట్ అధికారిణి(డీడీవో) ఎం.రోజారాణి శనివారం పరిశీలించారు. పలు దస్త్రాలను తనిఖీ చేశారు. పారిశుద్ధ్య, పన్నుల వసూళ్లపై ఆరా తీశారు. చెత్త సంపద కేంద్రం నిర్వహణ సరిగా లేదని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉప ఎంపీడీవో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణరావు పాల్గొన్నారు.

మర్యాదపూర్వక కలయిక

విద్యావిభాగం, న్యూస్‌టుడే: రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) నూతన కార్యవర్గ సభ్యులు శనివారం జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, డీఈవో యు.మాణిక్యంనాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.అప్పారావు, డి.శ్యామ్, కౌన్సిలర్ వి.గోవిందరావు, ఆర్థిక కార్యదర్శి ఎస్ఎస్.దొర తదితరులున్నారు.

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే:

కొత్తాగ్రహారంలో సమస్యల తిష్ఠ

నగరపాలక సంస్థ పరిధిలోని కొత్తాగ్రహారంలో సమస్యలు తిష్ఠ వేశాయి. అయిదు లైన్లలోనూ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. తాగునీటి సరఫరా సక్రమంగా సాగడం లేదు. ఇక్కడ ఇంకా పురాతన డ్రైనేజీ వ్యవస్థ ఉంది. అన్ని చోట్లా ఇదే దుస్థితి. అపార్టుమెంట్లు, గ్రూపు ఇళ్లు వెలుస్తున్నా సౌకర్యాలు కానరావడం లేదు.

● నాడు-నేడు మొదట విడతలో ప్రతిపాదించిన సంతపేట పాఠశాల స్లాబు దశలోనే నిలిచిపోయింది. ఒక గది, వంటశాల, మరుగుదొడ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. కానీ పూర్తి చేయలేదు.

● కొత్తగ్రహారంలోని ప్రధాన వీధుల్లో పలు చోట్ల వీధి దీపాలు లేవు

● ప్రధాన కూడళ్ల వద్ద హైమాస్ట్ దీపాలు పెట్టాల్సి ఉంది

మూడేళ్ల నుంచి గోడల దశలో నిలిచిపోయిన కొత్తాగ్రహారంలోని సంతపేట పాఠశాల

● ఒకటో లైనులో ఇనుప విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా దర్శనమిస్తోంది

● అయిదో లైనులో రోడ్డు, కాలువ, కల్వర్టుల నిర్మాణానికి 2022లో రూ.16.10 లక్షలతో ప్రతిపాదించినా పనుల్లేవు.

● రోజుల తరబడి తొలగించకపోవడంతో ఒకటో లైనులో కాలువ పూడికతో నిండిపోయింది

● నిర్వహణ లోపంతో మూడో లైనులో కాలువలు దెబ్బతిన్నాయి.

● నాలుగో లైనులో నీళ్ల ట్యాంకు ఎదురుగా పైపులైన్‌ను మరమ్మతుల కోసం తవ్వి వదిలేశారు. అక్కడ పెద్దగుంత దర్శనమిస్తోంది. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని నగరపాలిక కమిషనరు పి.నల్లనయ్య తెలిపారు.

నాలుగోలైనులో పైపులైన్ మరమ్మతులకు గుంత తీసి, వదిలేశారిలా..

ఆకట్టుకున్న టెక్ ఫెస్ట్

ప్రదర్శనలను తిలకిస్తున్న ఎమ్మెల్యే, ఉపాధ్యాయులు, విద్యార్థులు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: మండలంలోని కొట్యాడలో ఉన్న బెహరా పాలిటెక్నిక్(బెహరా విద్యా సంస్థలు)లో యాజమాన్యం శనివారం నిర్వహించిన టెక్ ఫెస్ట్ ఆకట్టుకుంది. పాలిటెక్నిక్, బీఎస్సీ నర్సింగ్, అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ కళాశాలలు కలిసి ఈ ఫెస్ట్ నిర్వహించాయి. 110 ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఎల్.కోట, వేపాడ, ఎస్.కోట, జామి, కొత్తవలస మండలాల్లో ఉన్న 9, 10 తరగతుల విద్యార్థులు ప్రదర్శనలను తిలకించారు. ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుకూలంగా స్మార్ట్ విలేజ్ ప్రదర్శన ఉందన్నారు. కార్యక్రమంలో విద్యా సంస్థల వ్యవస్థాపకుడు బెహరా భాస్కరరావు, సంస్థ ఛైర్మన్ బీవీవీఎస్.దేవి, కరస్పాండెంటు విజయ, కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు. ప్రాజెక్టుల తయారీలో 400 మంది విద్యార్థులు పాల్గొని వివరించారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

జి.దేముడు (పాతచిత్రం)

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన మండలంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై నవీన్‌పడాల్ తెలిపిన వివరాల ప్రకారం.. లక్కవరపుకోట మండలంలోని మార్లాపల్లి గ్రామానికి చెందిన దాసరి గురప్ప దేముడు(57) అనారోగ్య సమస్యలు తాళలేక ఈనెల 22న ఉరేసుకుని, ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన కుటుంబ సభ్యులు కిందకి దించి విజయనగరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందారు. అతని భార్య సన్యాసమ్మ ఫిర్యాదుపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

సాధారణ సమావేశం వాయిదా

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నెల్లిమర్ల నగర పంచాయతీ కౌన్సిల్ సాధారణ సమావేశం వాయిదా పడింది. శనివారం జరగాల్సిన సమావేశానికి పూర్తి స్థాయిలో సభ్యులు రాకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమిషనరు జనార్దనరావు, ఛైర్‌పర్సన్ బంగారు సరోజని తెలిపారు. ఎప్పుడు నిర్వహిస్తామన్నది త్వరలో చెబుతామన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ మహంతి కళ్యాణి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 2026-27కు సంబంధించిన బడ్జెట్ సమావేశం నిర్వహించారు.

ద్విచక్రవాహనాల సీజ్

డెంకాడ, న్యూస్‌టుడే: డెంకాడ మండలం దతాడివాడ కూడలిలో శనివారం సాయంత్రం నిర్వహించిన వాహన తనిఖీల్లో భాగంగా పత్రాలు లేని మూడు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్సై ఎ.సన్యాసినాయుడు తెలిపారు. 18 వాహనాల నుంచి రూ.10,980 రుసుము వసూలు చేశామన్నారు.

పార్టీ బలోపేతానికి సమష్టిగా పనిచేద్దాం

మాట్లాడుతున్న ఏఐసీసీ పరిశీలకుడు రవీంద్ర దాస్

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: పార్టీ బలోపేతానికి అందరి నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తున్నామని, సమష్టిగా పనిచేద్దామని ఏఐసీసీ పరిశీలకుడు రవీంద్రదాస్ అన్నారు. శనివారం ఎస్.కోటలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. డీసీసీ కావాలంటే దరఖాస్తులు ఇవ్వాలన్నారు. ప్రజల నుంచే జిల్లా కమిటీని ఎన్నుకోవాలని జిల్లావ్యాప్తంగా పర్యటిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ పరిశీలకులు బొడ్డు శ్రీను, జీవీ త్రినాథ్, డీసీసీ అధ్యక్షుడు మురిపి విద్యాసాగర్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి గేదెల తిరుపతి, డీసీసీ ఉపాధ్యక్షుడు గడి బంగారునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లు ఇవ్వాలి.. మయూరి కూడలి: ధర్మపురిలో పేదలకు పట్టాలివ్వాలని బడుగు బలహీనవర్గాల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. శనివారం సంఘ నాయకులు నిరసన తెలిపారు.

ఉత్సాహంగా ఉపాధ్యాయుల క్రీడా పోటీలు

జామి మండలంలో విజేతలతో ఎంఈవోలు జయశ్రీ, గంగరాజు

లక్కవరపుకోట, కొత్తవలస, జామి, భోగాపురం, న్యూస్‌టుడే: మండలంలో ఉపాధ్యాయ క్రీడా పోటీలు శనివారం ఆసక్తిగా సాగాయి. వారిలో మహిళలకు త్రో బాల్, పురుషులకు క్రికెట్ నిర్వహించారు. క్రీడా సమన్వయకర్త పి.వెంకటరావు పర్యవేక్షణలో ఎంఈవోలు కూర్మారావు, శ్రీనివాసరావు పర్యవేక్షణలో పోటీలు వేర్వేరుగా రెండు చోట్ల నిర్వహించారు. త్రో బాల్‌లో 12 మంది, క్రికెట్‌లో 30 మందిని డివిజనల్ పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ● కొత్తవలసలోని వియ్యంపేట అంబేడ్కర్ బాలికల గురుకులంలో క్రికెట్‌ను ఎంఈవో-2 శ్రీనివాసరావు, ఉపాధ్యాయినుల త్రోబాల్ పోటీలను ఎంఈవో-1 శ్రీదేవి ప్రారంభించారు. ● జామి జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీలను ఎంఈవోలు జయశ్రీ, గంగరాజు ప్రారంభించారు. ● భోగాపురంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. త్రోబాల్, క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగాయి.

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా డిసెంబరు 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని ఎస్పీ దామోదర్ కోరారు. శనివారం పోలీసు అధికారులతో మాట్లాడారు. ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చూడాలన్నారు. దర్యాప్తులో ఉన్న కేసులపై ఆరా తీశారు. ● జిల్లాకు వచ్చిన హైకోర్టు న్యాయమూర్తి సీహెచ్.మానవేంద్రనాథ్‌రాయ్‌ను ఎస్పీ మర్యాదపూర్వకంగా కలిశారు. ● జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వు విభాగంలో అదనపు ఎస్పీగా పనిచేసి, రాష్ట్ర పోలీసు హెడ్ క్వార్టర్స్‌కు బదిలీ అయిన జి.నాగేశ్వరరావును ఎస్పీ సన్మానించారు.

నాయకులు స్పందించాలి

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: తమకు జరిగిన అన్యాయంపై 169 రోజులుగా నిరసన చేస్తున్నా ఎస్సీ, ఎస్టీ నాయకులు స్పందించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందని జిందాల్ నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. భూసేకరణలో 80 శాతం వరకు ఎస్టీ, ఎస్సీ రైతులున్నారని పేర్కొన్నారు.

రైతుల ఆనందమే ప్రభుత్వ ధ్యేయం

ప్రచారంలో పాల్గొన్న అధికారులు, నాయకులు

విజయనగరం గ్రామీణం, నెల్లిమర్ల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రైతు కుటుంబాలకు పూర్తిస్థాయిలో సేవలు అందిస్తోందని విజయనగరం ఏఎంసీ అధ్యక్షుడు కర్రోతు నర్సింగరావు అన్నారు. శనివారం విజయనగరం మండలం దుప్పాడలో రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ● రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు పేర్కొన్నారు. కొండవెలగాడ గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఏడాది పొడవునా పంటలు పండాలి

వేపాడ, న్యూస్‌టుడే: పంట పొలాలు ఏడాది పొడవునా పచ్చగా ఉండాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. శనివారం రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా సోంపురం పంట పొలాల్లో రైతులతో మాట్లాడారు. రాయితీలను అందిపుచ్చుకోవాలన్నారు. రీసర్వేలో పాల్గొని సమగ్ర సమాచారమివ్వాలన్నారు. కార్యక్రమంలో ఏవో స్వాతి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

దుకాణాల్లో దాడులు

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: విజయనగరంలోని ప్రధాన మార్కెట్‌లో వ్యవసాయాధికారులు శనివారం దాడులు నిర్వహించారు. క్రిమి సంహారక మందులతో తయారైన దోమల నివారణ అగరబత్తీలను స్వాధీనం చేసుకున్నట్లు ఏవో శ్రీనివాసరావు తెలిపారు. వాటిని వాడొద్దని కోరారు.

SHOPS FOR RENT

పైడిభీమవరం హైవే మెయిన్ రోడ్డులో VARMA ENCLAVE - SUNRISE INN గ్రౌండ్‌ఫ్లోర్‌లో 5 షాపులు ఫ్రంట్ (24x32) మరియు వెనుక (20x24, 16x24) (17x24=2) అద్దెకు ఇవ్వబడును. సెల్లార్ పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యం కలదు.

Cont: 9866789789, 7989582345

(c) eenadu

తెలిసినా అడగరు.. చూసినా ఆపరు!

పట్టణాల్లో యథేచ్ఛగా ఆక్రమణలు

పాలకొల్లు, భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: అసలే అంతంతమాత్రంగా ఉన్న పట్టణ రహదారులు ఆక్రమణలతో మరింత ఇరుకుగా మారుతున్నాయి. జిల్లా కేంద్రమైన భీమవరంతో పాటు ఆధ్యాత్మిక, కళా క్షేత్రంగా వెలుగొందుతున్న పాలకొల్లు పట్టణాల్లో కొన్నేళ్లుగా రహదారుల వెంబడి ఆక్రమణలు పెరుగుతూనే ఉన్నాయి. వీటి కారణంగా నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు, వర్షాకాలంలో ముంపు సమస్య తలెత్తుతున్నా యంత్రాంగం మొక్కుబడి చర్యలకే పరిమితమవుతోంది.

భీమవరం పట్టణంలో రెస్ట్‌హౌస్ రోడ్డు, పీపీరోడ్డు, తాలూకాఫీసురోడ్డు, మావుళ్లమ్మ ఆలయ కూడలి తదితర ప్రాంతాల్లో డ్రెయిన్లు కనిపించకుండా నిర్మాణాలు చేశారు. 17వ వార్డు, గునుపూడి ప్రాంతాల్లో పురపాలక స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేశారు. ఇంగిలాయికుంట, కూర్మయ్యపేట చెరువుల భూములు ఆక్రమణల చెరలోనే ఉన్నాయి.

● భీమవరం ఒకటో పట్టణ పరిధిలోని అధునాతన భవనాల మధ్య ఖరీదైన ప్రాంతంలో ఉన్న పురపాలక స్థలంపై అక్రమార్కుల కన్ను పడింది. ఈ జాగాకు తమ పేరిట పన్ను వేయించుకునేందుకు కొందరు యత్నాలు చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

పాలకొల్లులో ప్రధాన రహదారి, బస్టాండ్ రోడ్డు, బ్రాడీపేట బైపాస్ నుంచి కెనాల్ రోడ్డు, భీమవరం రోడ్డు, యడ్ల బజార్ ప్రాంతాల్లో డ్రెయిన్ల వెంబడి స్థలాలు ఆక్రమణదారుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి. కొన్ని చోట్ల డ్రెయిన్లు ఎక్కడున్నాయో తెలియనంతగా ఆక్రమణలు పెరిగిపోయాయి.

● పాలకొల్లులో క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయం, బస్టాండ్‌కు సమీపాన టౌన్‌హాలు రహదారిలో ఇలా డ్రెయిన్‌ను ఆక్రమించి మరీ నిర్మాణాలు చేశారు. కొందరైతే డ్రెయిన్లు దాటి వచ్చి మరీ షెడ్లు వేసేశారు. దీంతో వర్షాలు కురిసినప్పుడు నీరు నిలిచిపోయి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

● **పాలకొల్లు** టాక్సీ స్టాండ్ మీదుగా ప్రవహించే దిగమర్రు కాలువను ఇరువైపులా ఆక్రమణదారులు చుట్టుముట్టేశారు. పంటకాలువ కుచించుకుపోతున్నా పట్టించుకున్న నాథులు లేరు. బంగారుచెరువు గట్టు, శ్రీనివాస డీలక్స్ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు రోడ్డు అంచుల వరకు వచ్చేశాయి.
● కోర్టు ఎదురుగా ఉన్న రోడ్డులో వ్యాపారులంతా డ్రెయిన్లను పూడ్చేసి రోడ్డుపైకి దుకాణాలు విస్తరింపజేశారు.

● అక్రమ నిర్మాణాలు గుర్తించి యజమానులకు నోటీసులిస్తామని, స్పందించకుంటే ఆక్రమణలను తొలగిస్తామని పురపాలక కమిషనర్ బి.విజయసారథి తెలిపారు.

వేగంగా సర్వే

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: రెండో విడతలో చేపట్టిన స్వామిత్వ సర్వేను వేగంగా పూర్తి చేయాలని జేసీ రాహుల్ కుమార్‌రెడ్డి ఆదేశించారు. సంబంధిత అధికారులతో ఆయన శనివారం జూమ్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రతి ఇంటికీ వెళ్లి కచ్చితమైన కొలతలు తీసుకోవాలని, ప్రస్తుతం సర్వే చేస్తున్న 33 బృందాలకు అదనంగా ఏర్పాటు చేశామన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్ ఖరారు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పర్యటన ఖరారైంది. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా డిసెంబరు ఒకటిన ఉంగుటూరు మండలంలో పర్యటించనున్నారు. సోమవారం ఉదయం 10.30 గంటలకు ఉండవల్లిలో హెలికాప్టర్‌లో బయల్దేరి 10.55కు గొల్లగూడెం చేరుకుంటారు. హెలిప్యాడ్ వద్ద మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య ప్రజాప్రతినిధులు సీఎంను కలుస్తారు. 11.10 గంటలకు గోపినాథపట్నం బయల్దేరి వెళ్తారు. 11.20కు మూత్రపిండాల రోగి గుడ్ల నాగలక్ష్మి ఇంటికి వెళ్లి పింఛను అందజేసి ఆమెతో మాట్లాడతారు. 11.50కి నల్లమాడులో ఏర్పాటు చేసిన ప్రజావేదిక వద్దకు చేరుకుంటారు. వివిధ శాఖల ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలిస్తారు. 11.55 నుంచి 1.25 గంటల వరకు ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. 2 గంటలకు రోడ్డు మార్గంలో గొల్లగూడెం వచ్చి 2.05 నుంచి 3.35 గంటల వరకు కార్యకర్తలతో సమావేశమవుతారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో 3.40కు హెలిప్యాడ్ వద్దకు చేరుకొని 3.45 గంటలకు ఉండవల్లి బయల్దేరి వెళ్తారు. ఆయా గ్రామాల్లో ఏర్పాట్లను కలెక్టర్ వెట్రిసెల్వి ఎస్పీ ప్రతాప్ శివకిశోర్, జేసీ అభిషేక్ గౌడ తదితరులు శనివారం పరిశీలించారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ తదితరులు

రెడ్డి కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రెడ్డి కుల వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (30 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 80086 21414 & 91549 18858 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

పాఠశాలలకు 'నో బ్యాగ్ డే' నిధులు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: పాఠశాలల్లో శనివారం నో బ్యాగ్ డే కార్యక్రమాల నిర్వహణకు వీలుగా సమగ్ర శిక్షా నిధులను విడుదల చేసింది. ప్రాథమిక పాఠశాలకు రూ.500లు, ఉన్నత పాఠశాలకు రూ.వెయ్యి చొప్పున కేటాయించారు. జిల్లాలో 1341 పాఠశాలలకు రూ.7.70 లక్షలను విడుదల చేశారు

పింఛను నగదు విడుదల

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: డిసెంబరులో ఎన్టీఆర్ భరోసా కింద జిల్లాలో సామాజిక భద్రత పింఛన్ల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం రూ.97.28 కోట్లు విడుదల చేసిందని డీఆర్‌డీఏ పీడీ ఎంఎస్ఎస్. వేణుగోపాల్ శనివారం తెలిపారు.

రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పీఆర్వో కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. డిసెంబరు 7, 14, 21, 28 తేదీల్లో సికింద్రాబాద్-అనకాపల్లి (07041), డిసెంబరు 8, 15, 22, 29 తేదీల్లో అనకాపల్లి-సికింద్రాబాద్ (07402) రైళ్లు నడపనున్నట్లు తెలియజేశారు. చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, రాజమహేంద్రవరం, సామర్లకోట, అన్నవరం, తుని, ఎలమంచిలి స్టేషన్ల మీదుగా ఈ రైళ్లు పయనిస్తాయన్నారు

ఇప్పటికైనా ఓ దారి దొరకాలి

'అప్రోచ్'ల కోసం 17 ఏళ్లుగా ఎదురు చూపులు

పరిశీలన

భీమవరం పట్టణంలో..

ఈనాడు డిజిటల్, భీమవరం డిజిటల్, తాడేపల్లిగూడెం, భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: యనమదుర్రు డ్రెయిన్‌పై చేపట్టిన వంతెనలకు అప్రోచ్ రహదారులు పూర్తికాకపోవడంతో ప్రజల ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. రెండు మూడు దఫాలు ఎమ్మెల్యేలుగా ఆయా సమస్యలు చూసిన నేతలు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడంపై రైతులు, ప్రజలు పెదవి విరుస్తున్నారు.

యనమదుర్రు డ్రెయిన్‌పై ఆరుళ్ల, దువ్వ, బి.కొండేపాడు, ఎస్.కొండేపాడు, భీమవరం పట్టణం, గొల్లవానితిప్ప, తోకతిప్ప గ్రామాల్లో వంతెన్ల నిర్మాణానికి రూ.111.65 కోట్లతో అంచనాలు రూపొందించి పనులు ప్రారంభించారు. భీమవరం పట్టణం, గొల్లవానితిప్ప-రామాయణపురం, తోకతిప్ప-నాగేంద్రపురం, కోనాల-ఆరుళ్ల వద్ద వంతెన్ల నిర్మాణం పూర్తయినా అప్రోచ్ రహదారులు నేటికీ పూర్తికాలేదు. ప్రస్తుతం అంచనాలు పెరిగిపోయాయి.

ఉపయోగం: గొల్లవానితిప్ప, మరో 13 గ్రామాల ప్రజలు భీమవరం పట్టణానికి, దిరుసుమర్రు, ఇతర గ్రామాల ప్రజలు భీమవరం రెండో పట్టణానికి చేరుకునేందుకు అనువుగా ఉంటుంది.

నష్టం: సుమారు 15 కి.మీ. చుట్టూ తిరిగి ప్రయాణం

● దువ్వ, తోకతిప్ప, గొల్లవానితిప్ప వద్ద దాతలు, రైతులు మట్టి వేసుకున్నా వాహనాలు జారిపోతున్నాయి. తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో నాగేంద్రపురం వద్ద మట్టి ట్రాక్టరు బోల్తాపడి ఇద్దరు మృతి చెందారు. గొల్లవానితిప్ప వద్ద లోడు ట్రాక్టరు బోల్తాపడింది.

మొదలుపెట్టింది	2008
ఆలస్యం	17 ఏళ్లు
మొత్తం అంచనాలు	రూ.111.65 కోట్లు
ఒక్కో వంతెన నిర్మాణానికి ఖర్చయింది	రూ.5కోట్లు
ఒక్కో అప్రోచ్ రహదారికి	రూ.12 కోట్ల అంచనాలు (అప్పటి)

గొల్లవానితిప్ప-రామాయణపురం

గొల్లవానితిప్ప, గొంది, కొమరాడ, ఎల్‌వీఎన్ పురం, దిరుసుమర్రు, రామాయణపురం, తదితర గ్రామాల ప్రజలకు సుమారు 8 కి.మీ. తిరిగి ప్రయాణం

తోకతిప్ప-నాగేంద్రపురం

తోకతిప్ప, కొత్తపూసలమూరు, గూట్లపాడు, నాగేంద్రపురం, రెడ్డిచెరువు, దెయ్యాలతిప్ప తదితర గ్రామాల ప్రజలకు సుమారు 6 కి. మీ. తిరిగి ప్రయాణం

జాప్యం ఎందుకంటే: డెల్టా ఆధునికీకరణ ప్యాకేజీలో వీటికి నిధులు కేటాయించారు. ఒక్కో వంతెనకు రూ.5 కోట్లు ఖర్చు చేశారు. వంతెన్ల పనులు జల వనరుల శాఖ ఆధీనంలో పూర్తయితే అప్రోచ్ పనులు ఆర్‌అండ్‌బీ పరిధిలో జరగాలి. 2014లో రాష్ట్ర విభజన తర్వాత జల వనరులు, ఆర్‌అండ్‌బీ దస్త్రాల విభజనలో స్పష్టత ఆలస్యమైంది. వీటి బదలాయింపునకు సుమారు మూడేళ్లకు పైగా పట్టింది.

ఒకటి నుంచి దాళ్వాకు సాగునీరు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: దాళ్వా వరి పంటకు సాగునీటి కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు సూచించారు. కలెక్టరేట్‌లో శనివారం జరిగిన సాగునీటి సలహా మండలి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలో పంట, మురుగు కాలువలు పూడుకుపోయాయని, తక్షణం వాటి ప్రక్షాళనపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ధవళేశ్వరం నుంచి ఉప్పుటేరు వరకు నీటి కాలుష్యం పెరిగిపోయిందని, దాని వల్లే డెల్టా ప్రాంతంలో క్యాన్సర్ కేసులు పెరిగిపోతున్నాయన్నారు. జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ డిసెంబరు ఒకటో తేదీ నుంచి దాళ్వా పంటకు సాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ 15 నాటికి పంట పూర్తయి రైతుల చేతికొచ్చేలా ఇప్పటి నుంచే ప్రణాళిక రూపొందించాలన్నారు. కాలువల్లో పూడిక వల్ల ఎదురవుతున్న సమస్యల్ని పలువురు డీసీలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కె.మురళీకృష్ణంరాజు, వైస్ ఛైర్మన్ గుబ్బల మాత్రాజు, డీఆర్వో శివన్నారాయణరెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు, జల వనరుల శాఖ ఈఈ రమేష్ పాల్గొన్నారు.

డా. K.S. సూర్యప్రకాష్, MD. DM.
న్యూరాలజిస్ట్

న్యూరాలజీ వైద్య విభాగము

పక్షవాతం । వెన్నుపూస సమస్యలు ।
మూర్ఛ । తల నొప్పి । తల తిరగడం ।
మెదడు వాపు । వణుకుడు । మతిమరుపు ।
మెదడు మరియు నరముల వ్యాధులకు
ప్రత్యేక సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులు

భీమవరం హాస్పిటల్స్
గోదావరి సీమ ఆరోగ్య ప్రదాయిని
జె.పి. రోడ్, భీమవరం
221111, 22, 33
85005 24365

శుభకరాయ.. సుబ్రహ్మణ్యాయ!

వైభవంగా రథోత్సవం

సింగరాయపాలెం(ముదినేపల్లి), న్యూస్‌టుడే: సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటరులోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుడి షష్ఠి మహోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి స్వామివారు, అమ్మవార్లు గ్రామ వీధుల్లో అత్యంత వైభవోపేతంగా రథంపై ఊరేగారు. విద్యుత్తు దీపాలంకరణల నడుమ కల్యాణ రథయాత్ర కనుల పండువగా సాగింది. అడుగడుగునా భక్తుల పూజలు అందుకుంటూ స్వామివారు వైభవంగా పుర వీధుల్లో ఊరేగారు.

దివ్యమూర్తికి దీపార్చన

దీపాలంకరణలో ఉత్సవమూర్తులు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: మార్గశిర మాసం రెండో శనివారం సందర్భంగా జువ్వలపాలెం రోడ్డులోని డీజేఆర్ సత్రం అనుబంధ సంస్థ పద్మావతీ వేంకటేశ్వరస్వామికి ఉదయం విశేష పూజలు చేశారు. రాత్రి స్వామివార్ల ఉత్సవమూర్తులను శేష వాహనంపై కొలువుదీర్చి వివిధ రకాల పుష్పాలు, తులసీదళంతో అర్చన, సహస్ర దీపాలంకరణ నేత్రపర్వంగా నిర్వహించారు.

SURYA POWER TREE
D.No. 8-52-1/2, CHINNA WALTAIR,
VISAKHAPATNAM - 530003
WANTED DEALERS
Surya Power Tree is No.1 Rooftop Solar company in A.P.
We require both MALE AND FEMALE in all areas of
WEST GODAVARI (BHEEMAVARAM) AND ELURU DISTRICTS
TO CANVAS BENEFITS OF ROOFTOP SOLAR FOR HOMES AND TO GET ORDERS FOR PM SURYA GHAR SCHEME.
- Job training will be given.
- Attractive DISCOUNT. No Deposit.
- They can work from their home Town or Village.
- Sky is the limit for earning under this scheme as Government is supporting solar for homes by giving subsidy and Banks are giving loans with low interest without security.
RETIRED GOVERNMENT EMPLOYEES ALSO CAN CONTACT
79971 74274 / 98484 84001

రైతులు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో రెండు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశముందని కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై ఆమె శనివారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష జరిపారు. రైతులను అన్ని విధాలుగా అప్రమత్తం చేయాలని ఆదేశించారు. జిల్లాలో సరిపడా సంచులు అందుబాటులో ఉన్నాయని, ధాన్యం రవాణాకు వాహనాలను సిద్ధం చేశామన్నారు. ధాన్యం విక్రయంలో దళారుల జోక్యం ఉండకూదని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు రూ.313.78 కోట్ల విలువైన 1.31 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, రైతుల ఖాతాల్లో రూ.297.19 కోట్లు జమ చేశామన్నారు. సమావేశంలో జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి, ఇన్‌ఛార్జి డీఆర్వో శివన్నారాయణరెడ్డి పాల్గొన్నారు.

భీమవరం: బస్సులో తనిఖీ చేస్తున్న రవాణాధికారులు

55 బడి బస్సులకు నోటీసులు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాలోని విద్యాసంస్థల బస్సుల్లో రవాణాధికారులు శనివారం తనిఖీలు చేశారు. ఇప్పటి వరకు 55 బస్సులకు నోటీసులు ఇచ్చామని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న మూడింటిపై కేసులు రాసినట్లు జిల్లా రవాణాధికారి కృష్ణారావు తెలిపారు. భీమవరంలోని 45 బస్సులను తనిఖీ చేసి పదింట్లో భద్రతా లోపాలు ఉన్నట్లు గుర్తించి, ఒకటి సీజ్ చేశామన్నారు. మోటారు వాహన తనిఖీ అధికారులు నరేంద్ర, సత్యనారాయణ, రవికుమార్ పాల్గొన్నారు.

జీవితంలో మధురానుభూతి ఉద్యోగం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనలో యువత భాగస్వామ్యం కావాలని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నేషనల్ కెరీర్ సర్వీస్ ఆధ్వర్యంలో భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉద్యోగ మేళా శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర మంత్రి వర్మ మాట్లాడుతూ ఉద్యోగం జీవితంలో ఒక మధురమైన అనుభూతి అన్నారు. భవిష్యత్తులో ఉపాధిని మరింత చేరువ చేసేందుకు, పరిశ్రమల స్థాపనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికతో ముందుకెళ్తున్నాయని చెప్పారు. ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చదువుకున్న ప్రతి ఒక్కరికీ ఉద్యోగాలు లభించే ఎన్నో అవకాశాలు రాబోతున్నాయన్నారు. యువత ఆంగ్లంపై పట్టు సాధించాలని రాష్ట్ర ప్రజాపద్దుల సంఘం ఛైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. జాబ్ మేళాలో 28 కంపెనీలు పాల్గొని 3000 ఉద్యోగాలకు అవకాశం ఇవ్వగా 2180 మంది రిజిష్టర్ చేసుకోగా 790 మంది వివిధ రంగాల్లో ఉద్యోగాలకు ఎంపికకావడం ఆనందంగా ఉందని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, జేసీ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.లోకమాన్, కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంతవర్మ, డైరెక్టర్ ఎం.జగపతిరాజు పాల్గొన్నారు.

నియామక పత్రం అందిస్తున్న కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసవర్మ, ఉప సభాపతి రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యే రామాంజనేయులు, కలెక్టర్ నాగరాణి

సముద్రంలో చేపల వేటకు వెళ్లొద్దు

నరసాపురం, న్యూస్‌టుడే: తుపాను హెచ్చరికల నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలోకి చేపలవేటకు వెళ్లొద్దని మత్స్య శాఖ సహాయ సంచాలకుడు ఎల్ఎల్ఎన్ రాజు సూచించారు. ఇప్పటికే సముద్రంలోకి వేటకు వెళ్లిన మత్స్యకారులు వెంటనే తీరానికి చేరుకోవాలన్నారు.

బీచ్‌లోకి అనుమతి లేదు

మొగల్తూరు, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో సముద్ర అలలు ప్రమాదకరంగా ఉన్నందున పేరుపాలెం సౌత్, కేపీపాలెంసౌత్ బీచ్‌కు ఆదివారం పర్యాటకులను అనుమతించబోమని ఎస్సై జి.వాసు తెలిపారు.

ఇక్కడ పులుంది.. దానికో లెక్కుంది

రేపటి నుంచి వారం రోజుల పాటు అడవుల్లో గణన

బుట్టాయగూడెం, కుక్కునూరు, న్యూస్‌టుడే: మన అడవుల్లో పులులు ఎన్ని ఉన్నాయో గణనకు అటవీశాఖ సోమవారం నుంచి వారం రోజుల పాటు సర్వే చేయనుంది. వీటితో పాటు ఇతర జంతువులు, వాటి ఆవాస ప్రదేశాల్లో పరిసరాలు, వృక్ష, మొక్క జాతులు తదితర అంశాలను కూడా లెక్కిస్తారు. నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ, వైల్డ్ లైఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా (డెహ్రాడూన్)ల సారథ్యంలో ఈ సంస్థల మార్గదర్శకాల ప్రకారం సర్వే చేయనున్నారు. ఏలూరు జిల్లాలోని అడవులు, జాతీయ పార్కు అయిన పాపికొండల అభయారణ్యంలో జంతు గణన చేస్తారు. ఆవాస ప్రదేశాల్లో వన్యప్రాణుల జీవనం, మానవాళికి కలిగే ప్రతికూల పరిస్థితులను కూడా గుర్తిస్తారు.

వన్య ప్రాణులు సంచరించే అవకాశం ఉన్న ప్రదేశంలో చెట్టుకి గుర్తు వేస్తున్న అటవీ సిబ్బంది

ఇది ఆరోసారి.. నాలుగేళ్లకు ఒకసారి ఈ సర్వే చేస్తారు. ఇప్పుడు ఆరోసారి చేస్తున్నారు. మొదటి మూడు రోజులు పెద్ద పులులు, చిరుత పులులు వంటి మాంసాహార, తరువాత మూడు రోజులు శాకాహార జంతువుల గణన చేస్తారు. ఏలూరు జిల్లా మన్యం అడవులు, పాపికొండల్లో పెద్ద పులులు స్థిర నివాసాలు ఉన్నట్లు గతంలో ఆనవాళ్లు గుర్తించలేదు. కానీ సరిహద్దు రాష్ట్రాల్లోని అడవుల నుంచి మూడు పులులు వచ్చి వెళ్తున్నట్లు అంచనా. వీటితో పాటు ఎక్కువ సంఖ్యలో చిరుతలు ఉన్నాయి. గౌర్ర గేదెలు, కొండ గొర్రెలు, కొండ మేకలు, కౌంజు, చుక్క కౌంజులు, ఎదురు ఎలుకలు(మౌస్ డీర్), జింకలు, అడవి పందులు ఉన్నాయని చెబుతున్నారు.

ఎలా చేస్తారు.. నిర్దేశించుకున్న ప్రదేశంలో ఐదు కిలోమీటర్ల మేర సిబ్బంది నడిచి తిరుగుతూ పులులు, ఇతర జంతువుల సంచారానికి సంబంధించిన ఆనవాళ్లు గుర్తిస్తారు. జంతువులను నేరుగా కనిపిస్తే ఫొటో తీస్తారు. లేదా చెట్ల రాపిడి, పెంటికలు తదితరాలను గుర్తిస్తారు. అడవుల్లో సంచరించే వారి నుంచి కూడా సమాచారాన్ని సేకరిస్తారు. 'పులుల గణన ప్రధానం అయినా ఇతర జంతువులతో అన్ని అంశాలను సర్వేలో గుర్తిస్తారు' అని జిల్లా అటవీశాఖ అధికారి పి.వెంకట సందీప్‌రెడ్డి తెలిపారు.

జిల్లాలో అటవీ విస్తీర్ణం ఇలా.. (హెక్టార్లలో..)	ఏలూరు	జంగారెడ్డిగూడెం	కన్నాపురం	పోలవరం	కుక్కునూరు	అమరవరం
	19,778.37	19,765.81	19,356.83	24,331.42	30,741.27	16,935.02

R3 Promoters Developers

Ananda Lahari
Celebrate Retirement Living At Its Best

Edupugallu, Bandar Road, Vijayawada
ఉద్యోగ విరమణానంతరం ఉత్తేజభరిత జీవితం..
ఫైవ్ స్టార్ రిటైర్‌మెంట్ హోమ్స్ & మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

PROJECT HIGHLIGHTS
2 BHK FLATS FOR SALE
- 24x7 సెక్యూరిటీ
- ప్రతి ఫ్లాటుకు అత్యవసర అలారం సిస్టమ్
- 24x7 ఆరోగ్య భద్రత
- కామన్ కిచెన్ & డైనింగ్
- ఇంటర్‌కామ్
- యాక్టివిటీ సెంటర్‌తో జిమ్
- అంఫిథియేటర్
- అవుట్‌డోర్ జిమ్
- వాకింగ్ ట్రాక్స్
- హౌస్ కీపింగ్ సర్వీస్
- స్విమ్మింగ్ పూల్
- మినీ బాంకెట్ హాల్
- సెలూన్ & లైబ్రరీ
- కాఫీ షాప్

Scan for Location



Call: 98854 63376, 72101 44444, 96427 74699

(c) eenadu

విత్తన శుద్ధితో చీడపీడల నివారణ

పోలవరం, న్యూస్‌టుడే: మొక్కజొన్నలో సమగ్ర సస్య రక్షణలో భాగంగా ముందుగానే విత్తన శుద్ధి చేస్తే తొలి 30 రోజుల వరకు చీడపీడలు పంటను ఆశించవని వెంకట్రామన్నగూడెం కృషి విజ్ఞాన కేంద్ర సీనియర్ శాస్త్రవేత్త పి.విజయలక్ష్మి అన్నారు. కొండ్రుకోట పునరావాస కాలనీలో ఐటీడీఏ సేవ సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మొక్కజొన్న చేలల్లో ఆశించే రాల్లర నివారణకు లీటర్ నీటిలో ఐదు మిల్లీలీటర్ల వేప నూనె కలిపి పిచికారీ చేస్తే.. గుడ్డు పగిలి పిల్ల పురుగులు రాకుండా నివారించవచ్చన్నారు.

ఆకట్టుకున్న నాటికలు

'బ్రహ్మ స్వరూపం' నాటికలో ఒక సన్నివేశం

తోలేరు (వీరవాసరం), న్యూస్‌టుడే: మానవత్వం.. మంచితనం.. విలువలు పాటించే వ్యక్తులకు ఆపదొస్తే భగవంతుడే సాయం చేస్తాడు. ధర్మాన్ని రక్షిస్తే అదే మనల్ని రక్షిస్తుందని చాటి చెప్పిన 'బ్రహ్మ స్వరూపం' నాటిక ఆహుతులను ఆకట్టుకుంది. తోలేరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర కళా పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న 21వ జాతీయ స్థాయి నాటిక పోటీల్లో భాగంగా రెండో రోజు శనివారం మైత్రి కళా నిలయం విజయవాడ వారి 'బ్రహ్మ స్వరూపం', చైతన్య కళా స్రవంతి విశాఖ వారి '(అ) సత్యం' నాటికలను ప్రదర్శించారు. శుక్రవారం రాత్రి ఉషోదయ కళానికేతన్ కట్రపాడు వారి 'మంచి మనసులు', మధురవాణి ఆర్ట్స్ థియేటర్స్ విలుకూరిపేట వారి 'మా ఇంట్లో మహాభారతం' నాటికలను ప్రదర్శించారు.

క్షీరారామలింగేశ్వర స్వామి హుండీ ఆదాయం లెక్కింపు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయంలో హుండీ ఆదాయాన్ని శనివారం లెక్కించారు. 4 నెలల 15 రోజులకు రూ.32,64,772 ఆదాయం వచ్చినట్లు ఈవో ఎం.శ్రీనివాస్ తెలిపారు. దేవాదాయ శాఖ భీమవరం డివిజన్ ఇన్‌స్పెక్టర్ వి. వెంకటేశ్వరరావు, ఆలయ ఛైర్మన్ మీసాల రామచంద్రరావు, పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

కత్తి దూసిన స్నేహం!
మనస్పర్థలతో మిత్రుడిని హతమార్చిన వైనం

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ కృష్ణకుమార్

తణుకు, న్యూస్‌టుడే: కడవెడు పాలలో ఒక చుక్క విషం పడినా మొత్తం విరిగిపోతుంది. అదే తీరులో ప్రాణానికి ప్రాణమైన స్నేహితుల మధ్య చిన్న మనస్పర్థ పెనుభూతంగా మారి ప్రాణాలు తీసే వరకు వెళ్లింది. నిద్రిస్తున్న సమయంలోనే మిత్రుడిని కడతేర్చారు. తణుకు శివారులో ఉన్న డ్రైవర్ల కాలనీలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన ఈ ఉదంతం స్థానికంగా సంచలనం రేకెత్తించింది. ఈ ఘటనలో శిరాళం ప్రభాకర్ (28) మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు.. పైడిపర్రు డ్రైవర్ల కాలనీలో శిరాళం ప్రభాకర్, కలిదిండి శ్రీను ఇరుగుపొరుగు ఇళ్లలో నివాసముంటున్నారు. ప్రభాకర్ డ్రైవర్‌గా పనిచేస్తుండగా, శ్రీను ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్నాడు. శ్రీను సమీప బంధువైన మహిళతో ప్రభాకర్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని భావించి ఇటీవల అతణ్ని హెచ్చరించాడు. దీంతో ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయి. మూడురోజుల క్రితం శ్రీను తలపై ప్రభాకర్ బలంగా కొట్టాడు. దీన్ని అవమానంగా భావించిన అతడు తన మరో మిత్రుడైన కాపకాయల గణేష్‌తో కలిసి ప్రభాకర్‌పై దాడి చేయాలని ప్రణాళిక వేసుకున్నారు. శుక్రవారం మద్యం తాగి అర్ధరాత్రి దాటాక ప్రభాకర్ ఇంట్లోకి ప్రవేశించారు. నిద్రిస్తున్న సమయంలో కత్తితో విచక్షణ రహితంగా దాడి చేశారు. కుటుంబ సభ్యులు కేకలు వేయడంతో శ్రీను పారిపోయాడు. గణేష్‌ను స్థానికులు పట్టుకున్నారు. తీవ్రంగా గాయపడిన ప్రభాకర్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న తణుకు గ్రామీణ సీఐ బి.కృష్ణకుమార్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి నిందితులను విచారిస్తున్నారు.

342 చరవాణులు స్వాధీనం.. నలుగురి అరెస్టు

నిందితులు, స్వాధీనం చేసుకున్న చరవాణులతో పోలీసులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: ఒడిశాలోని గంజాం జిల్లా బ్రహ్మపుర పెద్దబజార థానా పోలీసులు చరవాణుల (మొబైల్ ఫోన్) చోరీ, క్రయవిక్రయాల వ్యవహారాన్ని గుట్టురట్టు చేశారు. గంజాం జిల్లా దారాకోట థానా పరిధిలోని దామోదరపల్లి గ్రామానికి చెందిన దాస్ సోను (20), దాస్ సుశీల్ కుమార్, ఆంధ్రప్రదేశ్ పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడుకు చెందిన దాస్ రాజా (38), పసుపులేటి శ్రీనివాసులు (39)లను అరెస్టు చేసి శనివారం న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం. సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. నిందితుల నుంచి 342 చోరీ చరవాణులు, ఎనిమిది ఫోన్ పౌచ్‌లు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు.

ఇలా పట్టుబడ్డారు.. రహస్య సమాచారం మేరకు పెద్దబజార థానా పోలీసులు శుక్రవారం ఓ ద్విచక్ర వాహనాన్ని వెతుకుతున్న నిందితుల్లో ఇద్దర్ని (గంజాం జిల్లా వాసులు) పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న సంచిలో స్విచ్ఛాఫ్ చేసి ఉన్న సుమారు వంద చరవాణుల్ని గుర్తించారు. అనంతరం వారిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా వారిచ్చిన సమాచారంతో స్థానిక శ్రీక్షేత్ర విహార్‌లోని వారు అద్దెకుంటున్న ఇంటిలో దాడి చేశారు. అక్కడ మిగిలిన ఇద్దరు నిందితులు (ఆకివీడు వాసులు) చిక్కారు. అక్కడ రెండు సంచుల్లో మిగిలిన చరవాణులు, ఫోన్ కవర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

రాష్ట్రేతర ప్రాంతాల్లో చోరీలు.. తక్కువ ధరకు కొనుగోళ్లు.. నిందితులు చెన్నై, హైదరాబాదు తదితర రాష్ట్రేతర ప్రాంతాల్లో చోరీ చరవాణుల్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ, అవసరమైన వాటికి మరమ్మతులు చేయించి అమ్ముతున్నారు. ఆయాచోట్ల రద్దీగా ఉండే ప్రాంతాల్లో చరవాణుల్ని చోరీ చేస్తున్నారు. వాటిని వేరే రాష్ట్రాల్లోని దుకాణాల్లో విక్రయించేందుకు శ్రీక్షేత్ర విహార్‌లోని అద్దె ఇంట్లో కొత్తవిలా కనిపించేలా సిద్ధం చేస్తూ పోలీసులకు పట్టుబడ్డారు.

యువతి ప్రేమ వ్యవహారం
స్టేషన్ ఆవరణలో యువకుడిపై దాడి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఓ ప్రేమ వ్యవహారం నూజివీడు పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఉద్రిక్తతకు కారణమైంది. యువకుడిపై యువతి బంధువులు దాడి చేసి గందరగోళం సృష్టించారు. దాడికి పాల్పడుతున్న వారిని కానిస్టేబుళ్లు అతి కష్టమ్మీద నిలువరించి యువకుడ్ని స్టేషన్‌లోకి తీసుకుని వెళ్లి రక్షణ కల్పించారు. సీఐ పి. సత్యశ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. నూజివీడు బాపునగర్‌కు చెందిన మార్టిన్ దానియేలు తన కుమార్తెకు వివాహం నిశ్చయించారు. కాగా శుక్రవారం నుంచి తమ కుమార్తె కనిపించడం లేదని ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ జరిపి ఆ యువతి తణుకులో పూజారి డేనియల్ అనే వ్యక్తితో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే కానిస్టేబుళ్లను పంపి వారిని శనివారం మధ్యాహ్నం స్టేషన్‌కు తీసుకొచ్చారు. భోజన సమయం కావడంతో స్టేషన్‌లో ముగ్గురు సిబ్బంది ఉన్నారు. ఈ సమయంలో యువతి బంధువులైన 20 మందికిపైగా వచ్చి మూకుమ్మడిగా డేనియల్‌పై దాడి చేశారు. వెంటనే కానిస్టేబుళ్లు ఆ యువకుడిని రక్షించి స్టేషన్ లోపలకు తీసుకెళ్లారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. స్టేషన్‌పై ఎటువంటి దాడి జరగలేదని, స్టేషన్ ఆవరణలో తమ అదుపులో ఉన్న వ్యక్తిపై దాడికి పాల్పడి వారిపై చట్ట ప్రకారం చర్యలుంటాయని స్పష్టం చేశారు.

విధ్వంసం నుంచి ప్రగతి పథంలోకి: మంత్రి

విద్యార్థులతో కలిసి శంకుస్థాపన చేస్తున్న రామానాయుడు

పాలకొల్లు, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టి ప్రగతి పథంలో నడిపిస్తోందని రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.34 లక్షలతో నిర్మించనున్న హాలు నిర్మాణానికి ఆయన విద్యార్థులతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం డంపింగ్‌యార్డు వద్ద పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. పాలకొల్లులో చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. యడ్లబజారు నుంచి పెనుమదం వైపు జరుగుతున్న రహదారి పనులను మంత్రి పరిశీలించారు. నాయకులు గండేటి వేంకటేశ్వర్లు, పెన్మెట్సి బాబు, ధనాని సూర్యప్రకాశ్, ఉన్నమట్ల కబర్ధి, బుగ్గే ఆనంద్ పాల్గొన్నారు.

పాలకొల్లు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మంత్రి నిమ్మల రామానాయుడు పార్టీ శ్రేణులకు సూచించారు. పాలకొల్లులోని మంత్రి కార్యాలయం వద్ద తెదేపా పట్టణ విస్తృత స్థాయి సమావేశం శనివారం జరిగింది. ఆయన మాట్లాడుతూ బూత్ కన్వీనర్లు, సేవా, సాధికార మిత్రలు, పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలకు పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు.

వికటించిన రాయితీ ప్రచారం!

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు పట్టణంలో ఓ వస్త్ర దుకాణం పునఃప్రారంభోత్సవం సందర్భంగా శనివారం సాయంత్రం 6 గంటలకు రూ. 10కే ప్యాంటు లేదా షర్టు ఇస్తామంటూ నిర్వాహకులు ప్రకటించారు. దీంతో సాయంత్రం 4 గంటలకే పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భారీ స్థాయిలో యువత ఆ దుకాణం వద్దకు చేరుకుని గుమిగూడారు. మొదటి 50 మంది కొనుగోలుదారులకే ఈ రాయితీ వర్తిస్తుందని దుకాణ యజమాని చెప్పడంతో వారంతా వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటంతో పోలీసులు రంగప్రవేశం అక్కడ గుమిగూడిన వారిని చెల్లాచెదురు చేసి పంపేశారు.

కీచక మామ బాధితుణ్ని తల్లికి అప్పగింత

తాడేపల్లిగూడెంపట్టణం: మామయ్య అంటే తండ్రి తర్వాత తండ్రి లాంటి వాడు. అటువంటి వాడు కీచక అవతారమెత్తాడు. మేనల్లుడిని లైంగికంగా వేధించి వికృతానందం పొందాడు. ఆ దుర్మార్గుడి పీడను విరగడ చేసి పోలీసులు పిల్లాడిని శనివారం విజయవాడలోని తల్లి ఒడికి చేర్చారు. ఈ నెల 19న ఘటన వెలుగులోకి వచ్చింది. దీనిపై 'మేనల్లుడిపై పైశాచికం' శీర్షికతో 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. ఈ ఘటనపై చేబ్రోలులో కుమార్ రాజుపై కేసు నమోదైంది. అప్పటి నుంచి బాలుడిని వైద్య పరీక్షలు, చికిత్స కోసం పరిమెళ్ల బీసీ వసతిగృహంలో ఉంచారు. బాలుడి తల్లికి సమాచారం ఇవ్వడానికి తొలుత చిరునామా తెలీయలేదు. ఎట్టకేలకు ఆమె వివరాలు తెలియడంతో జిల్లా బాలల సంరక్షణ అధికారి (డీసీపీవో) రాజేశ్, బాలల సంరక్షణ కమిటీ సభ్యురాలు హైమావతి ఆధ్వర్యంలో తల్లికి అప్పగించారు.

బస్ షెల్టర్లో దుకాణం.. రహదారిపై జనం

నిరుపయోగంగా మిగిలిన సగభాగం

బస్టాపులో ఇలా...

★ రహదారిపైనే నిరీక్షణ

పెంటపాడు మండల కేంద్రంలో ఆర్టీసీ బస్‌షెల్టర్‌లోని సగభాగంలో దుకాణం ఏర్పాటు చేశారు. మిగిలిన భాగంలో ప్రయాణికులు కూర్చున్నా బస్సులు చూసేందుకు వీలు కాకపోవడంతో నిరుపయోగంగా మారింది. దీంతో నిత్యం రద్దీగా ఉండే రహదారిపై ప్రయాణికులు బస్సుల కోసం నిరీక్షిస్తున్నారు. అధికారులు పరిశీలించి బస్టాపులోని దుకాణాన్ని తొలగించాలని కోరుతున్నారు. దీనిపై తాడేపల్లిగూడెం డిపో మేనేజరు దానమ్మ మాట్లాడుతూ బస్టాపులో దుకాణం ఏర్పాటుకు టెండర్ ద్వారా కేటాయించామన్నారు. దాతలు లేదా పంచాయతీ నుంచి స్థలాన్ని కేటాయిస్తే కొత్త బస్టాపు నిర్మిస్తామన్నారు. **- ఈనాడు, పెంటపాడు**

ప్రైవేటీకరణ విధానాలపై ఉద్యమిస్తాం: సీఐటీయూ

సీతారాం ఏచూరి చిత్రపటం వద్ద జోహార్లు అర్పిస్తున్న ఉమా మహేశ్వరరావు, నాయకులు

పెనుగొండ, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అస్తవ్యస్త విధానాలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి. ఉమామహేశ్వరరావు అన్నారు. పెనుగొండలోని జనార్దన స్వామి కల్యాణ మండపంలో శనివారం నిర్వహించిన సీఐటీయూ జిల్లా 13వ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. లేబర్ కోడ్లు, ప్రైవేటీకరణ విధానాలతో రైతులు, కార్మికులు కట్టు బానిసలుగా మారతారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం రైతుల నుంచి కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లిపోయే ప్రమాదం ఉందన్నారు. వీటిని అడ్డుకొనేందుకు ఉద్యమాలను ఉద్ధృతం చేస్తామన్నారు. ఎమ్మెల్సీ గోపీమూర్తి మాట్లాడుతూ ఉద్యోగులు, కార్మికులు, ప్రజా సమస్యలను చట్టసభ దృష్టికి తీసుకువెళ్తానన్నారు. తొలుత సీఐటీయూ పతాకాన్ని సంఘం జిల్లా అధ్యక్షుడు జేఎన్‌వీ గోపాలన్ ఆవిష్కరించారు. అనంతరం దివంగత నేతలు సీతారాం ఏచూరి, ఆర్ఎస్, చింతకాయల బాబూరావు, అల్లూరి సత్యనారాయణ, షేక్ షాబ్జీ, పొన్నాడ రాము తదితరుల చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

2 నుంచి రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: వీరవాసరం ఎంఆర్‌కే జడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డిసెంబరు 2 నుంచి 4వ తేదీ వరకు అండర్ 17 బాలబాలికల అంతర్ జిల్లాల సాఫ్ట్‌బాల్ పోటీలు నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు జుత్తిగ శ్రీనివాస్ తెలిపారు. పోటీలకు ఉమ్మడి 13 జిల్లాలకు చెందిన బాలబాలికల జట్ల నుంచి 416 మంది క్రీడాకారులు, 52 మంది శిక్షకులు, మేనేజర్లు హాజరు కానున్నట్లు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శులు పీఎస్ఎన్.మల్లేశ్వరరావు, డి.సునీత తెలిపారు. వివరాలకు 98660 03225 నంబరులో సంప్రదించాలని సూచించారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -113 రిటైల్ ధర 140 చికెన్ విత్ స్కిన్ - 203, చికెన్ స్కిన్‌లెస్ - 231.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

నెట్‌బాల్ పోటీల్లో.. జిల్లా జట్టుకు ద్వితీయం

పాలకోడేరు, న్యూస్‌టుడే: పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరు మండలం శృంగవృక్షం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన రాష్ట్రస్థాయి నెట్‌బాల్ అండర్-14 బాలుర, బాలికల పోటీలు శనివారంతో ముగిశాయి. బాలుర, బాలికల విజేతగా విశాఖ జట్లు నిలిచాయి. బాలుర విభాగంలో తూర్పుగోదావరి ద్వితీయ స్థానం కైవసం చేసుకోగా, పశ్చిమ గోదావరి జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. బాలికల విభాగంలో పశ్చిమగోదావరి ద్వితీయ స్థానంలో నిలవగా, కృష్ణా జట్టు తృతీయ స్థానం సాధించింది. బాలికల విభాగంలో పశ్చిమ, విశాఖ జట్ల మధ్య ఫైనల్ పోరు ఉత్కంఠభరితంగా సాగింది. చివరికి రెండు పాయింట్ల తేడాతో పశ్చిమ విజయాన్ని కోల్పోయింది. విజేతలకు పతకాలు, జ్ఞాపికలను ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి నారా లోకేశ్ విద్య, క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని, వచ్చే ఏడాది ఉండి నియోజకవర్గంలో మరిన్ని రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

రాష్ట్ర జట్టు ఎంపిక.. మహారాష్ట్ర నాందేడ్‌లో డిసెంబరులో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎస్‌జీఎఫ్ పరిశీలకురాలు కల్పన పర్యవేక్షణలో బాలుర, బాలికల రాష్ట్ర జట్లను ఎంపిక చేశారు. 13 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారుల్లో ప్రతిభ చాటిన వారిలో జట్టుకు 12 మంది చొప్పున 24 మందికి స్థానం కల్పించారు.

బాలుర జట్టు.. కె.సోహిల్, ఎం.మణికంఠ, పి.నిఖిల్ (విశాఖపట్నం), ఎం.వెంకట శ్రీనివాసకుమార్, కె.సృజన్ (తూర్పు గోదావరి), కె. ఆంటోని, వి.గౌతమబుద్ధ (పశ్చిమ గోదావరి), బి.లోకేశ్ (కృష్ణా), వి.డిల్లీ బాబు (నెల్లూరు), కె.బాలు (గుంటూరు), ఆర్.అజయ్‌కుమార్ (విజయనగరం), టీజే శేషాద్రి (చిత్తూరు).

బాలికల జట్టు.. బి.భాగ్యశ్రీ, ఎన్.నాగభవాని, పి.శ్రీగాయత్రి (విశాఖ), బి.బిందుశ్రీమంజు, పి.వసుంధర, జి.తేజశ్రీ (పశ్చిమ), వై.హన్న (కృష్ణా), సీహెచ్ విద్యాలక్ష్మి (తూర్పుగోదావరి), ఎం.ప్రణీత (కడప), ఎంకే కీర్తిక (చిత్తూరు), ఎం.అమూల్య (గుంటూరు), డి.మెహరిన్ (నెల్లూరు).

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశివాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - సా॥ 7
హ్యాష్ ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

Thar LX, AT, 4WD, Hard top Diesel, Grey, 2022 November, 19500 KM, 14 Lakhs, Bhimavaram. ✆ 62819 10832.

2022 September Model 02 Nos. Scorpios, 02 Nos. Tata Electric Cars & 10 Nos. Bolero Neos for Sale. M: 9293107575, 7386109141.

2006 మోడల్ Santro Xing పెట్రోల్ గ్రే కలర్ కార్ మంచి రన్నింగ్ కండీషన్‌లో వున్న రూ॥ 90000 కే అమ్మబడును. ✆ 77802 23137.

2010 మోడల్ TATA 1109 బాక్స్ వెహికల్ AP37TB 4355, మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్నది అమ్మకమునకు కలదు. Cont: 98486 18417.

CARS FOR SALE	
SELTOS-MT (2)	2024
CARENS-MT	2024
VENUE	2020
Contact 7799981599	

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా Pioneer's కెఫిన్ లేని ఖర్జూరా గింజల కాఫీ, ఇనిస్టెంట్ ఎనర్జీ ఖర్జూరా పౌడర్ ప్రొడక్ట్స్ లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ. హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారీగా అన్ని జిల్లాలలోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 9121657059, 9347727294

BUSINESS OFFER

స్త్రీ/పు చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్స్‌డ్ ప్రాఫిట్ పొందండి! ✆ 7013203996/ 7013544075.

BUILDING CONSTRUCTION

WATER PROOFING

తరుణ్ స్లాబ్ లీకేజీ వర్క్స్ ★25 సం॥ అనుభవం ★5 సం॥ గ్యారంటీతో చేయబడును. ★బాత్రూమ్ లీకేజీకి గ్రౌటింగ్ ఎపాక్స్ పెట్టబడును. ✆ 9494002285, 9951607504.

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్ః బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్: 7331161999/ 9851595951

HOME NEEDS

PEST CONTROL

తరుణ్ పెస్ట్ ★25 సం॥ అనుభవం, 5 సం॥ గ్యారంటీ ★వాసనలేని, మరకలుపడని బేయర్ కెమికల్స్ ★చెదలు, బొద్దింకల నివారణ. ✆ 9494002285, 9951607504.

PEOPLE CARE

OLD AGE HOME

ఏలూరు విజయ వృద్ధుల ఆశ్రమం. వృద్ధులు, పేషెంట్స్, మంచంపై ఉన్నవారిని ఆశ్రమంలో చేర్చుకోబడును. వైద్య సదుపాయం కలదు. సంప్ర॥ 96033 38054.

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

సిటీ ప్రాపర్టీస్ ఇంజనీర్స్ పర్యవేక్షణలో జంగారెడ్డిగూడెం రాజమండ్రిలో స్థలంతో కలిపి 2BHK హౌస్ 40Lks, 3BHK డూప్లెక్స్ 60Lks నుండి ప్రారంభం. ✆ 89886 78222.

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు 9399955545.

FLAT FOR SALE

2BHK Apt, with Car Parking, East Facing, Satyam Residency, Vamsi Krishna Nagar, Bhimavaram-2. Cont: 94901 10868.

ఏలూరు కట్టా సుబ్బారావుతోటలో 103-3BHK, 301-2BHK ఈస్ట్‌ఫేస్ డీలక్స్ ఫ్లాట్స్ 3 సైడ్ రోడ్స్, డికాలమ్ కబోర్డ్సుతో గృహప్రవేశానికి సిద్ధం. ✆ 84979 33999

నూజివీడు ఊరు మధ్యలో ద్వారక అపార్ట్‌మెంట్ గుర్రంగేట్ మధ్యన గల 515 గజాలు లేక 2 ఫ్లాట్లుగా (సెమీ కమర్షియల్ / రెసిడెన్షియల్) అమ్మకం. ✆ 90144 33221, 98481 05750.

ఏలూరుఆశ్రమం దగ్గర పిచ్చుకల నాగేశ్వరరావు వెంచర్ మహీమేన్షన్లో 2BHK 1300SFT అపార్ట్‌మెంట్స్ అమ్మకం. ✆ 94401 88188. 95539 66666

ఏలూరు ఆశ్రంహాస్పటల్ దగ్గర పిచ్చుకలనాగేశ్వరరావు వెంచర్‌లో సూర్యరెసిడెన్సీ 3BHK 2040 SFT అపార్ట్‌మెంట్స్ అమ్మకం. 9440188188, 9553966666

భీమవరం చినఅమిరంలో సూర్య ఎన్‌క్లేవ్‌లో ఫుల్లీ ఫర్నిష్డ్ 2 B/R ఫ్లాట్ అన్ని వసతులతో అమ్మకం. ✆ 87628 98438, 98867 99125.

HOUSE FOR SALE

ఏలూరు శనివారపు పేట సెంటరు వద్ద 384 గ॥ల్లో ఇల్లు 6 వేలు అద్దె, 100% వాస్తు బ్యాంక్‌లోన్ సౌ॥తో, గ॥ 20 వేలుకే అమ్మకము. ✆ 93962 84152.

తణుకు- T.వేమవరంలో 150 గ॥లలో G+2 డబుల్ బెడ్‌రూమ్ బిల్డింగ్ పడమర ఫేసింగ్ అమ్మకము. 50 గ॥ పార్కింగ్ కలదు. Cont: 88854 63838.

ఏలూరు శనివారపుపేట దుగ్గిరాల మెయిన్ రోడ్డుకి అతి సమీపంలో నూతనంగా నిర్మించిన డీలక్స్ 2BHK ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ ఈస్ట్, వెస్ట్ ఫేస్‌వి అమ్మకము. ✆ 73824 36722.

ఖండవల్లి గ్రామంలో కాముట్ల వీధిలో డబుల్ స్టేర్ బిల్డింగ్ క్రింద నివాసం పైన షాపు గలది అమ్మకమునకు కలదు. సంప్ర సెల్: 93921 22526.

బిల్డింగ్ అమ్మకం
తణుకు- టీచర్స్ కాలనీలో (K.సావరం) 273 చ॥గ॥ల్లో 3 అంతస్తులు ప్రతి ఫ్లోర్ 1250 చ॥అ॥లు విస్తీర్ణంతో 100% వాస్తు, మే 2025 ప్లాన్‌తో విశాలమైన 7 బెడ్‌రూమ్స్, 3 హాల్స్, 3 కిచెన్‌లు, హోమ్‌థియేటర్, అన్ని గదులు సీలింగ్, కబోర్డ్స్, 5 కార్లకు పార్కింగ్ సదుపాయాలతో ప్రతి ఫ్లోర్ విడివిడిగా గానీ లేదా బిల్డింగ్ మొత్తంగా అమ్మకం. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. సెల్: 81061 70365

LAND FOR SALE

Sale-305 sq.yds land with old house, North- East corner (45 61), Sriramnagar, 2nd Lane, backside- St.Anns College, ELURU, Ph no: 9885000551

పాలకొల్లు నర్సాపురం రోడ్డులో (దిగమర్రు) 3.16 ఎకరములు రొయ్యల చెరువు అమ్మకము. ఎకరం. రూ. 85 లక్షలు కాంటాక్ట్: 98481 25992.

ఏలూరు జిల్లా, ఉంగుటూరు మ॥, ఉంగుటూరు గ్రామం జాతీయ రహదారికి దగ్గర్లో సర్వే నెం. 1218లో 55 లక్షల విలువగల ఎ. 3.81 సెంట్ల వ్యవసాయ భూమి (వరి) అమ్మకం. Cont: 6304291951, 9666441616

ఏలూరు జి॥ ఉంగుటూరు గ్రామంలో వృద్ధాశ్రమం ఎదుట 10.5 ఎ వ్యవసాయ భూమి & 2 ఎ॥ రోడ్ ఫేసింగ్ పొలం నీటిసదుపాయం గలది అమ్మకం. 70328 08069

PLOT FOR SALE

ఏలూరు RR పేట గుబ్బల వారి వీధిలో మోడరన్ బేకరీ ప్రక్కన తూర్పుఫేస్ 156 గ॥ స్థలము అమ్మకమునకు కలదు. సెల్: 94917 17063.

ఏలూరు కొత్తపేట పవరుపేట దాసరి వారి వీధిలో 158 గ॥ ఈస్ట్‌ఫేస్ స్థలం అమ్మకమునకు కలదు. ✆ 63093 70495, 77939 74822.

ఏలూరు చాటపర్రు రోడ్ చైతన్య స్కూల్ ప్రక్కన 500 గ॥ స్థలం వెస్ట్, సౌత్ రోడ్ ఫేస్ గలది అమ్మకమునకు కలదు. ✆ 98662 04106, 94410 70630

రాజమండ్రిలో GPR గార్డెన్స్, రెసిడెన్సీ, SVLనగర్, కొంతమూరు, కోలమూరు, పిడింగొయ్యి, గాదాలమ్మనగర్, హార్లిక్స్ లేఔట్ అన్ని ఏరియాల్లో సైట్స్ కొనబడును. Cell: 90301 00536.

విశాఖపట్నంలో మధురవాడ, కొమ్మాది, ఆనందపురం, పెందుర్తి, భోగాపురం, తగరపువలస, భీమిలి, దువ్వాడ ఏరియాలో వుడా, పంచాయతీ సైట్స్ కొనబడును. Cell: 90301 00536.

ఏలూరు కండ్రికగూడెం RTO ఆఫీస్ దగ్గర వెంచర్లో 533 గ॥లు ఏకంగా/ విడిగా గాని అమ్మకమునకు కలదు. సంప్ర: 99123 23712.

చింతలపూడి గ్రామం T. నర్సాపురం రోడ్ భారత్ గ్యాస్ గొడౌన్ ప్రక్కన బిల్డింగ్, స్థలం 1675 గ॥ అమ్మకము ✆ 98481 20846, 99660 06554.

తణుకు, మున్సిపాలిటీలోని వేమవరం గ్రామపంచాయతీ పరిధిలోని కరుటూరి రామయ్య లేఅవుట్ లో 244.44 చదరపు గజాలు దక్షిణ ముఖం, స్థలం అమ్మకానికి కలదు. పొడవు 55, వెడల్పు 40 గజాలు ✆ 9490750816/ 9701112439.

ఏలూరు వెంకటాపురం బ్లాక్ II LP 83/86 ప్లాట్ No 17, 257 గ, తంగెళ్ళమూడి నోవా కాలేజ్ వెనుక తూర్పు 562 గ, పంపులచెరువుకి వెనుక ఉత్తరం 167 గ, కొత్తూరు జూట్‌మిల్ స్కూల్ దగ్గర తూర్పు 222 గ, కండ్రికగూడెం గ్యాస్ గొడౌన్ లైన్లో 269 గ DTCP లేఅవుట్‌లోవి అమ్మకము. ✆ 94404 02257.

ఏలూరు జిల్లా, ఉంగుటూరు మండలం, చేబ్రోలు గ్రామంలో సర్వే నెంబర్ 246-2లో Cent 2.5 లక్షల విలువగల 0-20 సెంట్ల కన్వర్షన్ చేసిన భూమి అమ్మకం. Cont: 63042 91951, 96664 41616.

ప॥గో॥జిల్లా, పాలకోడేరు మ॥, వేండ్ర గ్రామంలో సర్వే నెంబర్ 121/1లో మెయిన్‌రోడ్ ఆనుకొని చ॥గ॥ 12,000/- విలువగల 277.77 చ॥గ॥ల భూమి అమ్మకం. Cont: 6304291951, 9666441616.

భీమవరం భారతి విద్యాభవన్ స్కూల్ దగ్గరలో 200 చ॥గ॥ స్థలం పెన్సింగ్‌తో ఉన్నది అమ్మకమునకు కలదు. సంప్ర: సెల్: 93921 22526.

భీమవరం గునుపూడి, నల్లంవారి హైస్కూల్ సమీపంలో, యర్రంశెట్టి వీధిలో, 6 సెంట్లు ఖాళీస్థలము అమ్మబడును. ✆98483 62898, 80741 00057

వైజాగ్‌లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎండాడ, మధురవాడ, భోగాపురం ఏరియాలలో ఇళ్ళ స్థలాలు అమ్మకం. ✆ 9493244471, 9396972239.

నూజివీడు నుండి 5KM దూరంలో వెంకటాద్రిపురం నందు 3.60 సెంట్లు ఇండ్ల స్థలం ఈస్ట్ ఫేసింగ్‌తో అమ్మకమునకు కలదు. ఫోన్ నం: 94403 13315.

తాడేపల్లిగూడెం RTC బస్‌స్టాండ్ వెనుక FCI కాలనీ 6 రోడ్‌లో 300 గ॥ DTCP E/W ఫ్లాట్ (ఫుల్లీ డెవలప్‌మెంట్ ఏరియా) అమ్మకము. 81797 27899.

చ॥గ॥325లలో ఉన్నప్లాటు అమ్మకం. ఏలూరు. సత్రంపాడు నందు, పోలీస్ హౌసింగ్ సొసైటీలో, పడమర ఫేసింగ్‌తో ఉన్న ప్లాటునెం.5 అమ్మకమునకు కలదు సంప్ర: 9848123489

TO LET

ఏలూరు పవర్‌పేట రైల్వేస్టేషన్స్, ఓల్డ్ బస్టాండ్, కాలేజీలకు దగ్గరలో కొత్తపేట, సబ్బవరపువారి వీధిలో 3BHK ఫ్లాట్స్ అద్దె 15 వేలు. ✆ 7386936789.

COMMERCIAL

ఏలూరు YMHA హాల్ ప్రక్కన కమర్షియల్‌గా ఉపయోగపడే 200 SFT 1 ఫ్లోర్, 2 ఫ్లోర్, బిల్డింగ్ అద్దెకు కలదు. సంప్ర॥ ✆ 98857 49554.

భీమవరం బ్యాంక్ కాలని రోడ్డు చినపేట ఆంజనేయస్వామి వారి గుడి దగ్గర 2 షాపులు (పొడవు 14X8 వెడల్పు) అద్దెకు కలవు. సంప్ర: 63015 79709.

షెడ్డులు అద్దెకు కలవు. నల్లజర్ల, ఎర్నగూడెం మధ్యలో వీరవల్లి టోలుగేటు ఎదురుగా హైవేకి ఆనుకుని ఉన్నవి. కరెంటు, బోరు, గోడౌన్ సౌకర్యం కలదు. 8121479669

JOBS

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. 95025 01122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలికాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 96769 01122.

EXP నర్సులు/ ఆయాలు/ వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం Rs.20,000/- నుండి Rs.25,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. ✆ 9966568882, 9963489661.

సూర్య హాస్పటల్ కొవ్వూర నందు పనిచేయుటకు నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్స్, ఓటి టెక్నీషియన్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 90104 20771.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషంట్స్, పిల్లలను చుసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ.18K ✆96402 58899, 96404 68899

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజిలో అడ్మిషన్స్ కొరకు PRO's (Male/Female) కావలెను. సంప్ర: ✆: 8465005959.

నిడదవోలు మండలం శంకరాపురంలోని దివ్యాంగుల ఆశ్రమం హృదయాలయం నందు పనిచేయుటకు వంటవాళ్ళు, వార్డెన్, ఆయాలు, కేర్‌టేకర్, స్వీపర్ (ఆడవారు), అడ్మిన్ / డ్రైవర్ / వార్డెన్ (మగ) రెసిడెన్షియల్‌గా పనిచేయుటకు కావలెను. సెల్: 94409 42148, 94418 76034.

అర్థమెటిక్, రీజనింగ్, జనరల్ ఇంగ్లీష్ బోధించుటకు పార్ట్‌టైమ్ లెక్చరర్స్ కావలెను. రత్నం కోచింగ్ సెంటర్, భీమవరం - 2. ✆ 98482 33141.

పీపుల్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ జంగారెడ్డిగూడెం బ్రాంచి నందు పనిచేయుటకు సేల్స్ ఆఫీసర్స్ కావలెను. బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ ఆర్థిక సంస్థల యందు 1 సం॥ అనుభవం కావలెను. ✆ 91824 07554.

గుంటూరు, కృష్ణనగర్‌లో మా ఇంట్లో వుంటూ 2 సం॥ పాపను చూసుకొనుటకు ఆడమనిషి కావలెను. 97011 22555.

మేనేజర్లు, సూపర్‌వైజర్లు, గుమస్తాలు, కావలెను. ఆఫీసు, అవుట్ డోర్ పనులకు, దేవాలయ ఆచార నియమాలు పాటించే వ్యక్తి యోగ్యతబట్టి జీతం: 25 వేలు to లక్ష, బయోడేటా పంపండి. SRKBV-SBRDBD సేవా పరిషత్తు శ్రీరామ కోటిక్షేత్రమ్, వీరమ్మపార్కు గేటు ప్రక్కన భీమవరం- 534201.

ఏలూరు విజయ వాచ్ & ఎలక్ట్రానిక్స్ నందు పని చేయుటకు సేల్స్ గర్ల్స్, సేల్స్ బాయ్స్ టెక్నీషియన్స్ కావలెను. ఆసక్తిగలవారు సంప్ర॥ 99485 44444.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మండలంలో పనిచేయుటకు ఫ్రిడ్జ్, వాషింగ్ మెషిన్, టీవీ & ఇతర హోమ్ అప్లయెన్సెస్ ప్రొడక్ట్స్ లో సేల్స్ & సర్వీస్ అనుభవం గలవారు కావలెను, కనీసం 10 సం అనుభవము గలవారు మాత్రమే apply చేయండి. Garuda Mart India Pvt Ltd ✆ 9364099698, 9353400245.

తాడేపల్లిగూడెం శ్రీవిజయదుర్గ సోలార్స్ (బ్యాటరీ & ఇన్వర్టర్స్) నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, కంప్యూటర్, ఎలక్ట్రీషియన్స్, రిసెప్షనిస్ట్ కావలెను. 98485 35147.

రామకృష్ణ బిల్డర్స్, Hyd, Vja న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల స్టాఫ్ కావలెను. భోజనం వసతి, మంచి జీతం. ✆ 94918 21122, 94916 51122.

రామకృష్ణ గ్రూప్ VJA , HYD, న్యూఢిల్లీకు 10th అపైన చదివిన అనుభవం ఉన్న డ్రైవర్స్ కావలెను. భో+వ+ మంచిజీతం. ఇంటర్వ్యూ: VJA ✆ 95736 91122

Lupin Bio Science Hyd కంపెనీకి మేనేజర్స్ & ఎగ్జిక్యూటివ్స్ లోకల్‌లో Job చేయుటకు వెంటనే కావలెను. మంచి జీతం+TA. ✆ 8106927883

WANTED
A LEADING FINANCIAL SERVICES MARKETING COMPANY REQUIRES
AREA MANAGER
FOR SELLING MOTOR INSURANCE
CTC Rs.3.5-4.5 LACS/ANNUM
PREFERABLY FROM GENERAL INSURANCE COMPANIES OR INSURANCE BROKING COMPANIES WITH 3 TO 4 YEARS OF EXPERIENCE.
LOCATION
ELURU, BHIMAVARAM
send your RESUME to
resume@skiretail.in
✆ 9840335849
Ski Retail Capital limited
No.1, Sambandam Street,
T Nagar Chennai-600017.

DRIVERS

కాంపర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ॥ 25K/- కంపెనీలో హెల్పర్స్ జీ॥ 15K/- కా॥. RK ఎంటర్‌ప్రైజెస్. 9666500009/ 9666300009

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 6.25 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
CLASSIFIEDS

భీమవరం

•భీమవరం •ఉండి

ఉచిత న్యాయ సేవలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఆర్థిక స్తోమత లేని ముద్దాయిలకు మండల న్యాయసేవా సంస్థ తరఫున ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని భీమవరం ఒకటో అదనపు సివిల్‌జడ్జి పి.హనీష తెలిపారు. మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో భీమవరం ప్రత్యేక ఉపకారాగారాన్ని శనివారం సందర్శించారు. ముద్దాయిలకు అందుతున్న సదుపాయాల గురించి జడ్జి తెలుసుకున్నారు. ఆహార పదార్థాలను రుచి చూశారు. కార్యక్రమంలో కారాగార పర్యవేక్షక అధికారి డి.వెంకటగిరి పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి హనీష

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	10 AM to 1 PM
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే

? రెండో పట్టణ చెట్టుకింద సాయిబాబా ఆలయం సమీపంలోని పరిసరాలకు అల్లుకున్న తీగజాతి మొక్కలు, మట్టిపట్టిన్న లతో అధ్వాన్నంగా మారింది. తరచు విద్యుత్తు సమస్యలు వస్తున్నాయి. - స్థానికులు

✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - టి.పెద్దిరాజు, విద్యుత్తుశాఖ ఏఈ

స్పందనకు వందనం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం పట్టణం లోని సమస్యలను 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా పుర కమిషనర్ కె.రామచంద్రారెడ్డి స్పందించి వాటిని పరిష్కరించారు.

● పీపీ రోడ్డులో తాగునీటి పైపులైన్ లీకేజీలతో నీటి వృథాపై ఈ నెల 3, 9, 14న ప్రచురితం కాగా మరమ్మతులు చేశారు. గోతులు తవ్విన చోట పూడ్చడం లేదని 17న ప్రచురితం కావడంతో పనులు పూర్తి చేశారు.

● బలుసుమూడిలో చెత్త సమస్యపై 6, 7, 12, 17న ప్రచురితం కాగా పారిశుద్ధ్య కార్మికులను బృందాలుగా నియమించి శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరాజు పర్యవేక్షణలో తీయించారు.

● ఒకటో పట్టణం పారిశ్రామికవాడ, చినరంగనిపాలెంలోని డ్రెయిన్లు, చెత్త సమస్యలపై 4, 24 తేదీల్లో రావడంతో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సూర్యనారాయణరాజు స్పందించి శుభ్రం చేయించారు.

● రెస్టహౌస్ రోడ్డులో చెత్త సమస్యపై 7న ప్రచురితం కాగా శుభ్రం చేశారు.

● డీఎన్నార్ కళాశాల వెళ్లే దారిలో రహదారి నిర్మాణంపై 27న ప్రచురితం కావడంతో ఎం.ఇ పి.త్రినాధరావు గుత్తేదారుతో వేగవంతం చేయించారు. పనులు తుది దశకు చేరాయి.

● ప్రకాశంచౌక్, తాలూకాఫీసు కూడలిలో రహదారిపై వాహనాలు అడ్డదిడ్డంగా నిలపడంపై 10న ప్రచురితం కావడంతో సీఐ ఎం.నాగరాజు సిబ్బందిని నియమించి రోడ్డుపై నిలపకుండా చూశారు.

ఓ సారి రండి.. సమస్యలు చూడండి

అధ్వానంగా రైల్వే అండర్‌పాస్‌లు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం పట్టణంలోని అయిదు చోట్ల ఉన్న రైల్వే అండర్‌పాస్‌లో సమస్యలు తాండవం చేస్తున్నాయి. వీటి నిర్మాణంతో పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గాయి. వాటిని అధికారులు పర్యవేక్షించకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే శుభ్రం చేయించి సమస్యలు తలెత్తకుండా చూస్తామని పురపాలక కమిషనర్ కె.రామచంద్రారెడ్డి తెలిపారు.


మెంటేవారితోట ప్రాంతంలోని రైల్వే అండర్ పాస్‌లో నిలిచిన మురుగు ఇది. నిత్యం రద్దీగా ఉండే ఈ దారిలో చీకటిగా ఉండటంతో ఇటీవల నడిచి వెళ్తున్న మహిళ మెడలోని బంగారు ఆభరణం లాక్కెళ్లారు. ఆకతాయిలు, మందుబాబులకు అడ్డాగా ఉంది.

రెండో పట్టణ పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కూడలి నుంచి డాక్టర్ బీవీ రాజు మార్గకు వెళ్లే దారిలోని రైల్వే అండర్ పాస్ ఇది. వేలాది వాహనాలు, ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉంటోంది. అండర్‌పాస్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినప్పట్నుంచీ ఇదే సమస్య. మురుగు, సిల్టుతో నిండిపోతోంది. డ్రెయిన్‌పై పలకలు తీసి వదిలేయడంతో పాదచారులు ఇబ్బంది పడుతున్నారు

ఎక్కడెక్కడ.. భీమవరం అంబేడ్కర్ కూడలి, పెదపేట, మెంటేవారితోట, మూడో వార్డు, గునుపూడిలోని రైల్వే జంక్షన్ ప్రాంతంలోని ఎఫ్‌సీఐ గోదాముల దగ్గర అండర్ పాస్‌లు ఉన్నాయి. కొవిడ్ సమయంలో వీటిని ఆగమేఘాలపై నిర్మించి వినియోగంలోకి తెచ్చారు. వాటి నిర్వహణను పురపాలక సంఘం చేపట్టింది.

సమస్యలు ఇవీ.. ● ఇరుకైన వీధి దీపాలు వెలగవు. ● గుంతలు పడినా మరమ్మతులు చేయరు. ● అంచుల్లో పూడిక ఉంది. వాహనాలు జారిపోతున్నాయి. ● మురుగును తోడించే ఇంజిన్లు పనిచేయవు. ● పాదచారులు మురుగు, పూడిక దాటి వెళ్లాలి. ● చీకటిగా ఉండటంతో దొంగతనాలు జరుగుతున్నాయి.

అందరికీ ఆవాస యోగం

● స్థలాలు లేని వారూ అర్హులే
● నేటితో ముగియనున్న సర్వే

వీరవాసరం, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ), ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద పేదలకు ఇళ్లు మంజూరు చేసేందుకు చేపట్టిన సర్వే చురుగ్గా సాగుతోంది. తొలుత మండలాల్లో సాగింది. ఒక్క రోజు మాత్రమే గడువు ఉండటంతో అర్హులు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

రెండు నియోజకవర్గాల్లో ఇలా..

	లక్ష్యం	సర్వే పూర్తి
భీమవరం	895	1,187
ఉండి	1,041	1,527

పెన్నాడలో సర్వే చేస్తున్న సచివాలయ, గృహ నిర్మాణ శాఖ సిబ్బంది

భీమవరం, ఉండి నియోజకవర్గాల్లో పీఎంఏవై పథకానికి తొలుత 1,936 దరఖాస్తులు వచ్చాయి. సొంత స్థలం ఉన్న వారే గృహ నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించడంతో లేని వారు స్పందించలేదు. కేంద్రం గృహ నిర్మాణానికి రూ.1.59 లక్షలు ఇవ్వనుంది. రాష్ట్ర ప్రభుత్వం మరో రూ. లక్ష ఇవ్వనుందని సమాచారం ఉంది. ఇప్పుడు దరఖాస్తు చేసుకున్న వారికి తప్ప కొత్తవారికి రెండేళ్ల పాటు ఎటువంటి గృహ నిర్మాణ సాయం అందే అవకాశం లేదు. దీంతో పీఎంఏవై 2.0లో స్థలాలు లేనివారు సైతం దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించడంతో శనివారం నాటికి 2,714 దరఖాస్తులకు సంబంధించి సిబ్బంది సర్వే పూర్తి చేశారు. భవిష్యత్తులో ప్రభుత్వం స్థలాలు లేని వారికి మంజూరు చేయనున్న నేపథ్యంలో అర్హులైన వారంతా గృహ నిర్మాణ సాయం కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఆవాస్ ప్లస్ యాప్ సర్వే పూర్తి చేయడానికి ఆదివారం ఒక్కరోజు మాత్రమే మిగిలి ఉండటంతో అర్హులు దరఖాస్తు చేసుకోవాలని వీరవాసరం గృహ నిర్మాణ శాఖ ఏఈ కె.శ్రీనివాసరావు తెలిపారు.

తెదేపాకు కార్యకర్తలే బలం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: తెదేపాకు మొదటి నుంచి కార్యకర్తలే అసలైన బలమని ఆ పార్టీ పట్టణాధ్యక్షుడు మద్దుల రాము అన్నారు.

మాట్లాడుతున్న తెదేపా పట్టణాధ్యక్షుడు రాము

ఆయన ఆధ్వర్యంలో తెలుగు యువత నూతన కార్యవర్గ సమావేశం పట్టణ కార్యాలయంలో జరిగింది. పార్టీ కోసం పని చేసిన వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడంలో యువత చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. తెలుగు యువత పట్టణాధ్యక్షుడు రమేష్, ఉపాధ్యక్షుడు తిరుపతిరావు, నాగేశ్వరరావు, కార్యదర్శి చింతపల్లి బాలాజీ పాల్గొన్నారు.

కోతలు వాయిదా వేసుకోండి

ఉండి (పాలకోడేరు), న్యూస్‌టుడే: తుపాను హెచ్చరికల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఉండి వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనివాస్ సూచించారు. శనివారం ఆయన పెదపుల్లేరు, చిన్నపుల్లేరు, వాండ్ర, ఉండిలో పర్యటించి రైతులకు పలు సూచనలు చేశారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కోతలు వాయిదా వేసుకోవాలని, ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని కోరారు.

రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం

పాలకోడేరు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఉప సభాపతి, ఎమ్మెల్యే కనుమూరు రఘురామకృష్ణరాజు తెలిపారు. గొరగనమూడిలో నాబార్డు నిధులు రూ.82 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ, బీటీ రహదారి నిర్మాణానికి శనివారం ఆయన భూమిపూజ నిర్వహించారు. సర్పంచి గొట్టుముక్కల శివాజీరాజు, తెదేపా మండల అధ్యక్షుడు కొత్తపల్లి బాబు, ఏఎంసీ డైరెక్టర్ ఆరిపల్లి నాగలక్ష్మి పాల్గొన్నారు.

నాయకులతో మాట్లాడుతున్న ఉపసభాపతి రఘురామకృష్ణరాజు

ఓటీపీ చెప్పమంటే సమాచారమివ్వండి

తాడేరు (భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: సోషల్ మీడియాలో వస్తున్న ప్రకటనల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని తాడేరు సహకార సంఘం అధ్యక్షుడు కొట్టు సురేష్ పేర్కొన్నారు. నాబార్డు-జిల్లా సహకార బ్యాంకు ఆధ్వర్యంలో తాడేరులో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బ్యాంకు అధికారులమని ఫోన్ చేసి ఎవరైనా ఓటీపీ చెప్పమంటే తక్షణం అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. డీసీసీబీ మేనేజర్ దుర్గారావు డిజిటల్ మోసాలు ఎలా జరుగుతున్నాయి.. వాటిని అరికట్టాలంటే ఏమి చేయాలనే అంశాలపై అవగాహన కల్పించారు. సొసైటీ కార్యదర్శి నందమూరి సుబ్బారావు, బ్యాంకు డైరెక్టర్లు పాల్గొన్నారు.

జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపిక

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం భారతీయ విద్యాభవన్స్ పాఠశాలకు చెందిన దిరిశాల కార్తీక్ సాయి ప్రకాష్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు శిక్షకుడు దుర్గారెడ్డి తెలిపారు. మధ్యప్రదేశ్‌లో డిసెంబరులో జరిగే పోటీల్లో రాష్ట్ర జట్టు తరఫున ఆడనున్న ప్రకాష్‌ను అకడమిక్ డైరెక్టర్ ఎం.రఘుపతిరాజు, వైస్ ప్రిన్సిపల్ పవన్‌కుమార్ అభినందించారు.

ప్రకాష్‌ను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

బాలలు.. ఉపన్యాసంలో దిట్టలు

'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఏఆర్‌కేఆర్ పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని ఏఆర్‌కేఆర్ పురపాలక పాఠశాల, సీఎస్‌ఎన్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలను శనివారం నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై విద్యార్థులు ఉపన్యాసంతో ఆకట్టుకున్నారు. ★ ఏఆర్‌కేఆర్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు వి.మధుర మీనాక్షి, వై.ఆర్.ఎస్.కరుణ్, ఎం.ఎన్.ఎం.లాస్య వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించగా ప్రధానోపాధ్యాయుడు పి.బి శ్రీనివాసు బహుమతులు అందించారు. ★ సీఎస్‌ఎన్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థినులు పి.హెప్సి రక్షిత, ఎన్.మోహన ప్రియ, కె.నవ్య శ్రీనితిష వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. కరస్పాండెంట్ డాక్టర్ చీడే సత్యనారాయణ, ప్రిన్సిపల్ ఎన్.నిర్మల బహుమతులు అందించారు.

విద్యార్థినులతో సీఎస్ఎన్ కరస్పాండెంట్ సత్యనారాయణ, ఉపాధ్యాయుడు

వెండి సమర్పణ

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: మెంటేవారితోటలోని బాలాత్రిపురసుందరి వెండి పీఠానికి పట్టణానికి చెందిన ఉంగరాల మాణిక్యాలరావు దంపతులు 108 గ్రాముల వెండి శనివారం సమర్పించారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో జనవరి 7, 8, 9 తేదీల్లో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన గోడపత్రాన్ని కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ శనివారం ఆవిష్కరించారు.

CHANGE OF NAME

I,KURAMA LILLY GRACE W/o. Benarjee, Resident of 26-6-8, Church street, Balusumudi Bhimavaram, West Godavari District, Andhra Pradesh- 534202, Have Changed My Name From JELLI ANNALILLY GRACE D/o. Jelli Daneyelu, (Old Name) To KURAMA LILLY GRACE (NEW NAME) Hence Fourth I am Being Called As KURAMA LILLY GRACE (New Name) For All Purposes .

CHANGE OF NAME

I,VANKAYALA VIJAYA SRINIVAS S/o. Suresh, Resident of 4-352, Kovvada Center, DURGAPURAM Bhimavaram Mandal West Godavari District, Andhra Pradesh- 534202, Have Changed My Name From VANKAYALA SRINIVAS (Old Name) To VANKAYALA VIJAYA SRINIVAS (NEW NAME) Hence Fourth I am being called as VANKAYALA VIJAYA SRINIVAS (New Name) For All Purposes .

NAME CHANGE

I,TABITHA SUPRIYA POTLA W/o. Vikram Tejakar Thokala, Resident of Akividu Village, Akividu Mandal, W.G.Dist - 534 235 have changed my Name from TABITHA SUPRIYA THOKALA (Old Name) To TABITHA SUPRIYA POTLA (New Name) Hence after all my Documents and correspondence will be continue with my new name as TABITHA SUPRIYA POTLA.

CHANGE OF NAME

I,VIPPARTHI MARY MATHA W/o. Suryarao, Resident of D.No. 4-124, Harijanapeta,Gummuluru,Akividu Mandal West Godavari District, Andhra Pradesh- 534235, Have Changed My Name From VIPPARTHI NAVYA W/o. Suryarao, (Old Name) To VIPPARTHI MARY MATHA (NEW NAME) Hence Fourth I am Being Called As VIPPARTHI MARY MATHA (New Name) For All Purposes .

CHANGE OF NAME

I, MERLLA RAJARAO, S/o Ratayya, resident of D.No:13-168/1, Near Police Station, Attili Village, Attili Mandal, W.G.Dt., Andhra Pradesh. I declare that my Original Name is MERLLA RAJARAO, My father Name is RATAYYA and my date of Birth 01-01-1973. But my name , father name and Date Birth was intimation and mentioned as MERLA RAJARAO, PEDDA KAPU and 05-05-1971 instead of MERLLA RAJARAO, PEDDA KAPU and 01-01-1973 in my PAN Card No.AXRPR7868R. So I request, the concerned authorities may be Re-correct my correct name, Father name and Date of Birth as MERLLA RAJARAO, RATAYYA and 01-01-1973 instead of MERLA RAJARAO, PEDDA KAPU, 05-05-1971. Hence after all my Documents and Correspondance will be continuing with my Name, Father Name and Date of Birth MERLLA RAJARAO, RATAYYA, 01-01-1973 for all practical purposes.

ప్రమాదం జరిగితే.. ఎవరు బాధ్యులు!

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: నిత్యం ఉదయం, సాయంత్రం ట్రాఫిక్‌తో అడుగు పెట్టలేని విధంగా కనిపించే చిన వంతెన ప్రారంభానికి ఇరువైపులా ఉన్న భారీ ఇనుప గడ్డర్లు ప్రమాదకరంగా మారాయి. పైన మధ్యలో వంగిపోగా స్తంభం కింద విరిగిపోయి కనిపిస్తోంది. దీంతో ద్విచక్ర వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. భారీ వాహనదారులు ఢీకొట్టడంతో ఇలా మారాయని, అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రమాదకరంగా గడ్డర్

కింద విరిగిన భాగం

నీటి ద్వారాలను మూసేస్తున్న తూడు

ఉండి, న్యూస్‌టుడే: శివారు ప్రాంతాలకు సాగునీరందించే ఉప కాలువల నిర్వహణ అధిక చోట్ల అస్తవ్యస్తంగా మారింది. తూడు, గుర్రపు డెక్క, ఇతర వ్యర్థాలు అల్లుకుపోతుండటంతో సాగునీటికి ద్వారాలు మూసుకుపోతున్నాయి. దీంతో ప్రజలు, రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఖరీఫ్ పంట మాసూళ్లు జరుగుతున్నాయి. మరో 10-15 రోజుల్లో కోతలు పూర్తయిన చోట్ల రబీ నారుమడులు పోసుకోవాలి. ఈ దశలో శివారు, మెరక భూముల్లో సకాలంలో రబీ సాగు చేపట్టాలంటే అవరోధాలను పూర్తిగా తొలగించాలని వేడుకుంటున్నారు. ఈ అంశంపై జల వనరుల శాఖ ఉండి ఏఈ ఫణిశంకర్ స్పందిస్తూ కాలువల్లో సాగునీటి పారుదలకు ఏవిధమైన అవరోధాలు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అక్కడ నిర్లక్ష్యం మొలకెత్తుతోంది

ఉండి, న్యూస్‌టుడే: బ్రిటిష్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై నిర్లక్ష్యం నిలువునా మొలకెత్తుతోంది. 1906లో నిర్మించిన ఈ భవన నిర్వహణ పూర్తిగా కొండెక్కింది. 165 జాతీయ రహదారికి చేర్చి బాగా పల్లపు ప్రాంతంలో ఉన్న ఈ కార్యాలయానికి నూతన భవన నిర్మాణ పనులు ప్రతిపాదన దశలోనే ఉండిపోయాయి. దీంతో ఏమాత్రం చినుకు పడినా కార్యాలయ ప్రవేశ ద్వారానికి ఇరువైపులా గోడ నుంచి నీరు కిందకి దిగుతోంది. ఆ సమయంలో రిజిస్ట్రేషన్‌కు వచ్చే ప్రజలు, ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో భవనం గోడలపై నలుదిశలా మొలకెత్తుతున్న మొక్కలను తొలగించి, అవసరమైన మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

వీరవాసరం, న్యూస్‌టుడే: యునైటెడ్ కాపు క్లబ్, కాపు వనిత క్లబ్, వీరవాసరం కళా పరిషత్ ఆధ్వర్యంలో వీరవాసరంలో ఆదివారం భీమవరం వినాయక ఆసుపత్రి వైద్యులతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గుండా రామకృష్ణ తెలిపారు. క్యాన్సర్, గుండె, కిడ్నీ, స్త్రీలు, చర్మ, దంత సమస్యలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఔషధాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ సేవా విజ్ఞాన కేంద్రం ట్రస్టు ఆధ్వర్యంలో భీమవరం మెంటేవారితోట సుందరయ్య భవనంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ట్రస్టు ఛైర్మన్ బి.బలరాం తెలిపారు. న్యూరో సర్జన్ డాక్టర్ వి.శ్రీనివాసరావు అధిక రక్తపోటు, ఫిట్స్, చక్కెర, పక్షవాతం వ్యాధులకు పరీక్షలు చేస్తారని పేర్కొన్నారు.

భాగవతారిణి మల్లీశ్వరి మృతి

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన ప్రముఖ హరికథ కళాకారిణి కె.మల్లీశ్వరి (65) హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. చిన్న వయసు నుంచి నర్తకిగా, గాయనిగా రాణించి రాష్ట్రంలో వందల సంఖ్యలో హరికథలు చెప్పి గుర్తింపు పొందారు. ఈమె మృతికి కళాకారులు సంతాపం తెలిపారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి

కాళ్ల (భీమవరం గునుపూడి), న్యూస్‌టుడే: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు ఏఐసీసీ పరిశీలకుడు జస్‌బీర్ సింగ్‌గిల్ అన్నారు. కాళ్లకూరులో పార్టీ జిల్లా అధ్యక్షుడు పాతపాటి హరికుమార్‌రాజు అధ్యక్షతన జరిగిన పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో, జిల్లా కేంద్రాల్లో డీసీసీ అధ్యక్షుల నియామకాలు చేపట్టేందుకు సంస్థాగత నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రతి కార్యకర్త తన అభిప్రాయాన్ని తెలియజేయవచ్చని చెప్పారు. నాయకులు కేబీఆర్‌కే నాయుడు, పార్టీ కో-ఆర్డినేటర్ తాళ్లూరి విజయకుమార్, జిల్లా యూత్ అధ్యక్షుడు సోము నాగకేశవబాబు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకుడు జస్‌బీర్ సింగ్‌గిల్, నాయకులు

ముగిసిన షష్ఠి మహోత్సవాలు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: శ్రీరామపురం కూడలిలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివార్లకు విశేషాలంకరణ, పూజలు, పుష్పోత్సవం శనివారం నేత్రపర్వంగా జరిగాయి. రాత్రి ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

అజెండాలో అంశాలకు ఆమోదం

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు నగర పంచాయతీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శనివారం పాలకవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఛైర్‌పర్సన్ జామి హైమావతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మేనేజర్ వెంకటేశ్వరరావు అజెండాలోని అంశాలను చదివి వినిపించారు. వాటిని సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రజా సమస్యలు పెద్దగా ప్రస్తావించకుండానే సమావేశం ముగిసింది. కమిషనర్ కృష్ణమోహన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

3 నుంచి హనుమద్ వ్రత మహోత్సవాలు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: మారుతీ టాకీస్ కూడలిలోని దాసాంజనేయస్వామి ఆలయంలో వచ్చే నెల 3 నుంచి 7 వరకు 45వ వార్షిక హనుమద్ వ్రత సప్తరాత్ర మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఈవో జి.ఎన్.సీతారామ రాజు తెలిపారు. రోజూ ఉదయం సత్యనారాయణస్వామి వ్రతం, కొబ్బరి కాయలతో ఏకాదశ రుద్రాభిషేకం, సాయంత్రం లక్ష తమలపాకులు, పుష్పాలతో అలంకరణ ఉంటాయన్నారు. 9న అన్నసమారాధన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

దాతల సహకారం స్ఫూర్తిదాయకం: చెరుకువాడ (ఉండి), న్యూస్‌టుడే: వెహాన్ కాఫీ కంపెనీ సహకారంతో చెరుకువాడలో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడం అభినందనీయమని ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ కొనియాడారు. కంపెనీ సీఎస్ఆర్ నిధులు రూ.14.50 లక్షలతో రాజులపేట మంచినీటి చెరువు చుట్టూ నిర్మించిన రక్షణ గోడను శనివారం ప్రారంభించారు. కంపెనీ ఎండీ దాట్ల రామరాజు, డైరెక్టర్ పి.సుందరరామరాజులను అభినందించారు. ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, తెదేపా మండల అధ్యక్షుడు నాగరాజు, సర్పంచి సాంబశివరావు పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన: భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రయాణ సమయాల్లో వాహన చోదకులు అప్రమత్తంగా ఉండాలని మోటారు వాహన తనిఖీ అధికారులు ఎం.రవికుమార్, సత్యనారాయణ సూచించారు. రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని సీఎస్ఎన్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ఎండీ సలీంఖాన్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు.

ఉపాధ్యాయురాలికి సత్కారం: ఉండి (పాలకోడేరు), న్యూస్‌టుడే: ఉండి మానవత సేవా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ గాదిరాజు రంగరాజు ఆధ్వర్యంలో చెరుకువాడ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు రమాదేవిని సత్కరించారు. ఈమె యోగా, పాటల విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

అవి ఇవి అన్నీ

పరిశుభ్రతతోనే ఆరోగ్యం: అనాకోడేరు (భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్వర్ణాంధ్ర కార్పొరేషన్ జిల్లా ఇన్‌ఛార్జి రోహిత్ ఆనంద్ అన్నారు. డీఎన్నార్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం అనాకోడేరు ఉన్నత పాఠశాలలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. వాలంటీర్లు పాఠశాల ఆవరణను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు అనిల్‌దేవ్, సోమయ్య, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు రేపాక వెంకన్న బాబు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి అందజేత: ఆకివీడు, న్యూస్‌టుడే: పట్టణ తెదేపా అధ్యక్షుడు గంధం ఉమా సత్యనారాయణ పుట్టిన రోజును పురస్కరించుకుని ఆకివీడు బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేశారు. రహదారి వెంబడి మొక్కలు నాటారు. ఏఎంసీ ఛైర్మన్ బొల్లా వెంకట్రావు, నౌకట్ల రామారావు, బి.సరళకుమారి, బొర్రా సుజాత పాల్గొన్నారు.

జూద శిబిరంపై దాడి: ఆకివీడు, న్యూస్‌టుడే: కుప్పనపూడిలో జూద శిబిరంపై దాడి చేసి ఐదుగుర్ని అదుపులోకి తీసుకుని రూ.2,250 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

ఆక్రమణల తొలగింపు: వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం బాలినవారి వీధిలో సీసీ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా శనివారం ఆక్రమణలు తొలగించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదు మేరకు పనులు చేయించామని పంచాయతీ కార్యదర్శి కె.లక్ష్మి తెలిపారు.

క్రీడాకారులుగా గురువులు: దుంపగడప (ఆకివీడు), న్యూస్‌టుడే: దుంపగడప వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో ఆకివీడు మండల స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలు శనివారం నిర్వహించారు. ఉపాధ్యాయులు క్రికెట్, ఉపాధ్యాయినులు త్రోబాల్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన వారు త్వరలో నియోజకవర్గ స్థాయిలో నిర్వహించనున్న పోటీల్లో పాల్గొంటారని ఎంఈవోలు రవీంద్ర, సీతారామయ్య తెలిపారు.

అశ్రునివాళి

కీ॥శే॥ గవర్ల పుల్లారావు గారు

నిర్యాణం: 17-11-2025

మా కుటుంబ మార్గదర్శకులు, మాకు బంగారు భవిష్యత్తు కల్పించిన మహనీయులు, మా తండ్రిగారు, మా నుండి దూరమవ్వడం మాకు ఎన్నటికీ తీరనిలోటు. వారి ఆత్మ శాంతికి భగవంతుని ప్రార్థిస్తూ...

కుటుంబసభ్యులు

కుమార్ ఆటోమొబైల్స్, కుమార్ ఆటోస్టోర్స్

భీమవరం

పెద్దకార్యం: 30-11-2025 ఆదివారం ఉదయం 11 గంటల నుండి భీమవరం, నర్సయ్యఅగ్రహారం లోని మా స్వగృహము నందు జరుగును.

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

వేంకన్నకు సహస్ర నామార్చనలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం, పాలకొల్లు పట్టణాల్లోని వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో శనివారం సహస్ర నామార్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. స్వామిని తులసి, పుష్ప మాలలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. నరసాపురంలోని ఆదికేశవ ఎంబెర మన్నార్ స్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.

సుబ్రహ్మణ్యేశ్వరుడికి భస్మాభిషేకం

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: షష్ఠి మహోత్సవాల్లో భాగంగా దుస్సుంచాపాలెంలోని సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో శనివారం ఉదయం భస్మాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు.

వేములదీవిపడమరు: అలంకరణలో స్వామివారు

పాలకొల్లు గ్రామీణ, నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం వాలమర్రు, నరసాపురం మండలం వేములదీవి పడమర గ్రామాల్లోని వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిని తులసి, పుష్ప మాలలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

జడ్పీ పాఠశాలలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: యర్రంశెట్టిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనను సర్పంచి యర్రంశెట్టి నాగముత్యమాంబ ప్రారంభించారు. విద్యార్థులు రూపొందించిన పలు నమూనాలు ఆలోచింపజేశాయి. ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్పంచి బహుమతులు అందజేశారు.

పరిశోధనాత్మక ఆలోచనలే కీలకం

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: పరిశోధన ఆలోచనలే నూతన ఆవిష్కరణలకు మూలమని.. ఈ దిశగా విద్యార్థులు దృష్టి సారించాలని డీసీఎంఎస్ ఛైర్మన్ చాగంటి మురళీకృష్ణ అన్నారు. సంసిద్ పాఠశాలలో శనివారం నిర్వహించిన అకడమిక్ ఎక్స్‌పో సైన్స్ ఫెయిర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇలాంటి ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. ప్రిన్సిపల్ లావణ్య, క్లస్టర్ మేనేజర్ మెట్ల సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి వాలీబాల్ టోర్నీ

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఆదికవి నన్నయ వర్సిటీ అంతర కళాశాలల వాలీబాల్ పోటీలు నరసాపురం వైఎన్ కళాశాల ప్రాంగణంలో ఆదివారం నుంచి డిసెంబరు 2వ తేదీ వరకు జరుగుతాయని ప్రిన్సిపల్ సీహెచ్ కనకరావు తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి వర్సిటీ జట్టుకు ఎంపిక చేస్తారని తెలిపారు. పోటీల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ అండే సతీశ్, ఉపాధ్యక్షుడు చినిమిల్లి సత్యనారాయణ తెలిపారు.

1న మండల పరిషత్తు సమావేశం

పెనుమంట్ర, న్యూస్‌టుడే: పెనుమంట్ర మండల పరిషత్తు సమావేశాన్ని డిసెంబరు 1న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కృష్ణమూర్తి తెలిపారు. ఈ సమావేశంలో శాఖల వారీగా అభివృద్ధి పనులపై చర్చించి తీర్మానాలు చేస్తామన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు విధిగా హాజరు కావాలని కోరారు.

లెక్కతేలని అక్రమాలెన్నో!

పల్లెల్లో వెలుగు చూస్తున్న ఉదంతాలు

మార్టేరు, పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో అంది వచ్చిన అవకాశాలను ఆసరా చేసుకుని పల్లెల్లో కొందరు ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు చేతివాటం ప్రదర్శించి రూ.లక్షల్లో నిధులను స్వాహా చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నగదు బదలాయింపు, చెల్లింపులు, తప్పుడు బిల్లులు, పన్నుల సొమ్ము చేతివాటం, అడ్డగోలు తీర్మానాలు, సామగ్రి కొనుగోలులో అవినీతి వంటి ఉదంతాలు ఇప్పుడిప్పుడే వెలుగు చూస్తున్నాయి.

ములపర్రు పంచాయతీ కార్యాలయంలో విచారణ జరుపుతున్న డీఎల్‌డీవో రాణి

విస్తుపోయేలా.. పెనుగొండ మండలం ములపర్రు, నడిపూడి పంచాయతీల్లో గతంలో జరిగిన లావాదేవీల్లో విస్తుపోయే స్థాయిలో అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. ములపర్రులో పారిశుద్ధ్య కార్మికులు లేకున్నా వారి పేరిట సొమ్ము డ్రా చేయడంతో పాటు ఇంటి, కుళాయి పన్నుల సొమ్మును పక్కదారి పట్టించారు. పంచాయతీ సొమ్మును అక్రమంగా ఓ ప్రజాప్రతినిధి భర్త ఖాతాకు బదిలీ చేయడంతో పాటు భారీగా నిధులను దుర్వినియోగం చేసినట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. ఈ వ్యవహారాలపై ఇటీవల పూర్తిస్థాయి విచారణ ప్రారంభించారు. నడిపూడి పంచాయతీలో జరిగిన అక్రమాలపై వార్డు సభ్యుడు మన్నే రమేశ్ జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో దశల వారీగా విచారణ చేపట్టారు. పోడూరు మండలం పండితవిల్లూరులో సైతం ఇటీవల పలు అక్రమాలు వెలుగుచూశాయి.

● పెనుమంట్ర మండలం పొలమూరు పంచాయతీలో నిధుల దుర్వినియోగం వ్యవహారాన్ని అధికారులు ఎటూ తేల్చకుండా నాలుగేళ్లు గడిపేశారు. ఇక్కడ ఇన్‌ఛార్జిగా పనిచేసిన కార్యదర్శి తాను రెగ్యులర్ బాధ్యతలు నిర్వర్తించే పంచాయతీలో ఓ ఉద్యోగి ఖాతాకు రూ.లక్షల్లో సొమ్ము బదిలీ చేసినట్లు ఫిర్యాదులు అందాయి.

● ఇటీవల పెనుమంట్ర మండలంలోని ఓ మేజర్ పంచాయతీలో రూ.లక్షల విలువైన లావాదేవీలకు సంబంధించి ఎలాంటి బిల్లులు లేకపోవడంతో ఆడిట్ అధికారులు ఆరా తీశారు. ఈ క్రమంలో విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. నెలవారీగా రూ.లక్షల రూపాయలను వ్యక్తిగత, సమీప పంచాయతీల్లో పనిచేస్తున్న ఒప్పంద సిబ్బంది బ్యాంకు ఖాతాలకు బదిలీ చేసినట్లు గుర్తించారు. తరువాత తెరవెనుక ప్రలోభాలతో ఆడిట్‌ను గుట్టుచప్పుడు కాకుండా ముగించేశారు. చివరకు సదరు కార్యదర్శిని సైతం విచారణకు పిలిపించలేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

చర్యలు తీసుకుంటాం.. పంచాయతీల్లో అక్రమాలు, అవినీతి జరిగినట్లు ఫిర్యాదులు అందినా, అలాంటి అంశాలు మా దృష్టికి వచ్చినా విచారణ జరిపి బాధ్యులపై తగు చర్యలు తీసుకుంటామని జిల్లా పంచాయతీ అధికారి రామ్‌నాథ్‌రెడ్డి తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	80085 74504	ఆచంట	90631 44737
పాలకొల్లు	80085 74510	పెనుగొండ	80085 74469
పోడూరు	90631 44741	పెనుమంట్ర	91212 29087

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? రైతుబజారు రోడ్డులో వీధి దీపాలు వెలగటం లేదు. **- టి. సూరిబాబు, నరసాపురం**
✔ మరమ్మతులు చేయిస్తాం. **- ఎం. అంజయ్య, కమిషనర్**

పెనుగొండ, న్యూస్‌టుడే: ? పెనుగొండ వాసవీమాత ఆలయ వీధిలో డ్రెయిన్ పూడిపోయి మురుగు నిలిచిపోతోంది. దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. **-సత్యనారాయణరెడ్డి, స్థానికుడు**
✔ డ్రెయిన్లను శుభ్రం చేయిస్తాం. **-శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి**

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ? పాలకొల్లు- వరిధనం రహదారిలో వీధి దీపాలు వెలగడం లేదు.**- వెంకటేశ్**
✔ మరమ్మతులు చేయిస్తాం. **- కె.వినోద్, పంచాయతీ కార్యదర్శి**

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? మోళ్లపర్రులో విద్యుత్తు స్తంభానికి పాదులు అల్లుకుని ప్రమాదకరంగా మారాయి. **-బంధురాజు**
✔ తొలగింపు పనులు చేయిస్తాం. **- ప్రభాకరరావు, ఇన్‌ఛార్జి ఏఈ**

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పితాని

తేమశాతంలో రైతులకు వెసులుబాటు

పోడూరు, న్యూస్‌టుడే: ధాన్యంలో తేమశాతం 17కు పైన ఎంత ఉన్నా నిబంధనల ప్రకారం కొనుగోలు చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు మిల్లర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పేర్కొన్నారు. పండితవిల్లూరు రైతు సేవా కేంద్రంలో శనివారం రాత్రి నిర్వహించిన 'రైతన్నా మీ కోసం' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు ఉత్పత్తి సొసైటీలు ఎన్ని ఏర్పాటు చేశారని, ఎఫ్‌పీవోల పనితీరుపై సరైన సమాధానం చెప్పకపోవడంతో వారిపై పితాని ఆగ్రహం వ్యక్తం చేశారు. తుపాను ప్రభావం ఉన్నందున రైతులు కోతలు, ధాన్యం ఆరబోత పనులు చేయవద్దని సూచించారు. గ్రామాల్లో రైతులందరినీ అప్రమత్తం చేయాలని ఏవోకు సూచించారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల కారణంగా కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అందించలేకపోతున్నామన్నారు. ఎంపీపీ సబ్బితి సుమంగళి, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు గుబ్బల రాంబాబు, మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేశ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి విరాళం

పోడూరు, న్యూస్‌టుడే: జిన్నూరులో శ్రీ సీతారామరాజు విజ్ఞాన ప్రభ గ్రంథాలయం అభివృద్ధికి ఆ గ్రామానికి చెందిన ఎల్ఐసీ రాము జ్ఞాపకార్థం ఆయన మనవడు సాగిరాజు శ్రీసుమంత్‌వర్మ రూ.15 వేల విరాళం ఇచ్చారు. ఈ మొత్తాన్ని శనివారం గ్రంథాలయాధికారిణి జోగారత్నానికి అందజేశారు.

పేద ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం

నరసాపురం, న్యూస్‌టుడే: పేద ఖైదీలకు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామని జూనియర్ డివిజన్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఆర్. వరలక్ష్మి పేర్కొన్నారు. పట్టణంలోని ఉప కారాగారాన్ని ఆమె శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీలకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, కారాగారంలో సౌకర్యాలను పరిశీలించారు. ఖైదీలతో సమావేశమై కేసుల వివరాలను ఆరా తీశారు. న్యాయవాదులు డి.నరసింహ రాజు, బి.శిరీష, పీఎల్‌వీబీ శ్యామ్‌కుమార్, ఉప కారాగార అధికారి టి.అప్పారావు పాల్గొన్నారు.

ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న న్యాయమూర్తి వరలక్ష్మి

ముందస్తు జాగ్రత్తలతో నష్ట నివారణ

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: తుపాను హెచ్చరికల నేపథ్యంలో రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని నరసాపురం ఆర్డీవో దాసిరాజు సూచించారు. పాలకొల్లు మండలం లంకలకోడేరులో ఆరబోసిన ధాన్యాన్ని ఆయన శనివారం పరిశీలించి రైతులతో మాట్లాడారు. ధాన్యం రాశులను కప్పేందుకు అవసరమైన బరకాలను సొసైటీల ద్వారా అందుబాటులో ఉంచుతామన్నారు.

రైతులతో మాట్లాడుతున్న అధికారులు

ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించండి

పెనుగొండ గ్రామీణ, పెనుగొండ, న్యూస్‌టుడే: తుపాను నేపథ్యంలో రైతులు, మత్స్యకారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెనుగొండ తహసీల్దారు జి.అనితకుమారి సూచించారు. నవంబరు 30 నుంచి డిసెంబరు 3వ తేదీ వరకు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ఇప్పటికే కోసిన ధాన్యాన్ని రైతులు సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలన్నారు. కల్లాల్లో ఉన్న ధాన్యంపై కప్పేందుకు అవసరమైన బరకాలు సొసైటీలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ జి.శ్రీవేదఅరవింద హెచ్చరించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఆమె శనివారం మొగల్తూరు పోలీస్‌స్టేషన్ సందర్శించి దస్త్రాలు, కేసుల వివరాలను పరిశీలించారు. కోడిపందేలు, జూదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామన్నారు. ప్రజలు కూడా బాధ్యతగా ఆయా ప్రాంతాల్లో అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యక్రమాల సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సీఐ జి.దుర్గాప్రసాద్, ఎస్సైలు జి.వాసు, వై.నాగలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులకు సూచనలిస్తున్న డీఎస్పీ

చైతన్యంతో సైబర్ నేరాల కట్టడి

పాలకొల్లు, న్యూస్‌టుడే: ప్రజా చైతన్యంతో సైబర్ నేరాలను కట్టడి చేయవచ్చని పలువురు వక్తలు అన్నారు. ఈ నెల 30న కంప్యూటర్ సెక్యూరిటీ దినోత్సవం సందర్భంగా పాలకొల్లు డీఎన్నార్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కంప్యూటర్ సైన్సు విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు సైబర్ నేరాలపై చైతన్యం కలిగించేలా లఘు నాటికలు ప్రదర్శించారు. అధ్యాపకులు నోబుల్‌రాజ్, పి.వెంకటరమణ, శైలజ, మమత, ప్రవీణ్ పాల్గొన్నారు.

లఘు నాటికలో విద్యార్థులు

గుంతల రహదారులతో ప్రమాదాలు

నరసాపురం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ప్రధాన రహదారులను అభివృద్ధి చేయాలని కోరుతూ సీపీఐ నాయకులు శనివారం ఆర్డీవో దాసి రాజుకు వినతిపత్రం అందించారు. నరసాపురం నుంచి మత్స్యపురి మీదుగా భీమవరం, నరసాపురం-పాలకొల్లు, 216వ నంబరు జాతీయ రహదారిపై గుంతలు ఏర్పడి అధ్వానంగా మారడంతో వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారని వారు పేర్కొన్నారు. న్యాయవాది నెక్కంటి క్రాంతికుమార్, నాయకులు ఆరేటి మృత్యుంజయరావు, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

పీఆర్‌సీ బకాయిలు చెల్లించండి

మార్టేరు, న్యూస్‌టుడే: పెన్షనర్లకు పీఆర్‌సీ, డీఆర్ బకాయిలను వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం మండల కార్యదర్శి పాలా ప్రసాదరావు ప్రభుత్వాన్ని కోరారు. ఆ సంఘం సమావేశం మార్టేరు రోటరీ భవనంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వ పీఆర్‌సీని నియమించాలని, 40శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. సంఘం గౌరవ అధ్యక్షుడు టి.సత్యనారాయణ, సహాధ్యక్షుడు పి.కేశవరెడ్డి, కోశాధికారి సీహెచ్ సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల బస్సుల్లో తనిఖీలు

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: విద్యార్థులను తరలించే బస్సుల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఎంవీఐ అజ్మీర బద్దు అన్నారు. పాలకొల్లులో విద్యా సంస్థల బస్సులను ఆయన శనివారం తనిఖీ చేశారు. 25 బస్సులను పరిశీలించి పదింటిలో లోపాలు ఉన్నట్లు గుర్తించారు. వీటిపై సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు ఇచ్చామన్నారు.

అగ్నిమాపక పరికరాన్ని పరిశీలిస్తున్న అజ్మీర బద్దు

పన్ను వసూళ్లపై దృష్టి పెట్టాలి

ఆచంట, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, పన్ను వసూళ్లపై దృష్టి పెట్టాలని ఎంపీడీవో కృష్ణమోహన్ కార్యదర్శులకు సూచించారు. శనివారం ఆచంటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటి పన్నును ఆన్‌లైన్‌లో చెల్లించే విధానంపై అందరికీ అవగాహన కల్పించాలని, పాత బకాయిలు కూడా వసూలు చేయాలని సూచించారు.

నమూనా ప్రశ్న పత్రాల పంపిణీ

యలమంచిలి, న్యూస్‌టుడే: పదోతరగతి విద్యార్థుల కోసం యూటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన నమూనా ప్రశ్న పత్రాలను మండలంలోని 11 ఉన్నత పాఠశాలలకు శనివారం పంపిణీ చేశారు. గత 15 ఏళ్లుగా ఏటా నమూనా ప్రశ్న పత్రాలను పంపిణీ చేస్తున్నామని.. వీటి ద్వారా విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని యూటీఎఫ్ జిల్లా నాయకుడు పోలిశెట్టి క్రాంతికుమార్ తెలిపారు. దొడ్డిపట్ల ఉన్నతపాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కూటమి నాయకులు మామిడిశెట్టి పెద్దిరాజు, బోణం నాని పాల్గొని యూటీఎఫ్ సేవలను ప్రశంసించారు.

సాంకేతికత సద్వినియోగంతో ఉన్నతి

'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సరైన పద్ధతిలో వినియోగించుకొంటే ఉజ్వల భవితకు బాటలు వేసుకోవచ్చని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పాలకొల్లులోని గురుకుల విద్యాలయంలో 'ఈనాడు' ఆధ్వర్యంలో శనివారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చూపారు. ఈ పోటీల్లో కె.సిరి (9వ తరగతి), జి.హనోక్ (8వ తరగతి), పి.మాధవ్ (8వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు గణేశ్వర మహాపాత్ర, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

చాతుర్య పాఠశాలలో..

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లులోని చాతుర్య ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు 'ఈనాడు' ఆధ్వర్యంలో ఉపన్యాస పోటీలు జరిగాయి. జి.తేహ్యశ్రీ (9వ తరగతి), పి.ప్రణీత (8వ తరగతి), వై.చైతు (7వ తరగతి) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి డైరెక్టర్ కె.ఎన్.ఆర్.లక్ష్మి, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఎల్బీచర్ల జడ్పీ పాఠశాలలో..

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ఎల్బీచర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటారు. తొమ్మిదో తరగతి విద్యార్థినులు ఎం.మధుప్రియ, కె.మాధురి, ఎస్.ధనలక్ష్మిలు తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి హెచ్‌ఎం జేవీ నరసింహమూర్తి, ఉపాధ్యాయులు బహుమతులు అందించారు.

వాతావరణ మార్పులతో కలవరం!

ఆచంట, పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: తుపాను కారణంగా చోటు చేసుకున్న వాతావరణ మార్పులతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. డెల్టాలో పలు ప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం నుంచి ఆకాశంలో మబ్బులు కమ్మి గాలులు వీచాయి. ఆచంట, పాలకొల్లు, నరసాపురం నియోజకవర్గాల పరిధిలో 30-40 శాతం మేర ఖరీఫ్ వరి మాసూళ్లు పూర్తయ్యాయి. దిగుబడులు నిరాశాజనకంగా ఉన్నాయి. మరో పది రోజులు వాతావరణం అనుకూలిస్తే అన్ని ప్రాంతాల్లో పంట చేతికందుతుంది. ఇంతలోనే తుపాను ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉందనే హెచ్చరికలతో అన్నదాతలు ఉరుకులు పరుగులు పెడుతున్నారు. కోతలు పూర్తయిన ప్రాంతాల్లో ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించుకొనే పనుల్లో నిమగ్నమయ్యారు. మాసూళ్ల సమయంలో ఒక మోస్తరు వర్షం కురిసినా దాని ప్రభావం తీవ్రంగా ఉంటుందని, చెదురుమదురు చినుకులు పడితే మాత్రం పెద్దగా ఇబ్బంది ఉండదని అధికారులు చెబుతున్నారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా తుపాను ప్రభావం తగ్గే వరకు మాసూళ్లు వాయిదా వేసుకోవాలని సూచిస్తున్నారు.

పెరటి తోటల సాగుపై అవగాహన

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాల (రాజమహేంద్రవరం) ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో చినమల్లం గ్రామంలో ప్రత్యేక సేవా శిబిరం కొనసాగుతోంది. శనివారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో వ్యర్థాలను సేకరించి, పరిసరాల శుభ్రత, పెరటి తోటల పెంపకం, సేంద్రియ సేద్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఐక్యతతో దళితుల అభ్యున్నతి

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా దళితులు ఐక్యంగా ముందుకు సాగితేనే అభ్యున్నతి సాధ్యమని శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేనురాజు అన్నారు. నరసాపురం మండలం సీతారాంపురం సౌత్‌లో న్యాయవాది సోడదాసి శ్రీధర్ అధ్యక్షతన శనివారం జరిగిన నియోజకవర్గ స్థాయి మాలల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మాలలకు నష్టం కలిగించే ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్, మాజీ మంత్రి పీతల సుజాత, మాజీ ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్, రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి దేవీ ప్రసాద్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిపల్లి మంగరాజు, రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మాపు వరప్రసాద్, హైకోర్టు న్యాయవాది గోడ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శాసన మండలి ఛైర్మన్ మోషేనురాజు

భర్త మందలించాడని ఆత్మహత్యాయత్నం

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: భర్త మందలించడంతో మనస్తాపానికి గురైన పాలకొల్లు మండలం కాపవరం పరిధి రాళ్ల చెరువు గ్రామానికి చెందిన మహిళ శనివారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఆమె కలుపు నివారణ మందు తాగినట్లు గుర్తించిన స్థానికులు వెంటనే పాలకొల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె చికిత్స పొందుతున్నారు. దీనిపై అందిన సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ మూర్తి తెలిపారు.

స్వచ్ఛ వాహనాలు సిద్ధం

మొగల్తూరు, పెనుమంట్ర, పాలకొల్లు, న్యూస్‌టుడే: పంచాయతీల్లో సేకరించిన చెత్తను ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలకు తరలించేందుకు అవసరమైన వాహనాలను ప్రభుత్వం సమకూరుస్తోంది. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా 3 నుంచి 5 వేల వరకు జనాభా ఉన్న 79 పంచాయతీలకు సుమారు ఆరు నెలల కిందట ప్రభుత్వం ట్రాక్టర్లు సరఫరా చేసింది. ట్రక్కులు లేకపోవడంతో అప్పటి నుంచి అవి నిరుపయోగంగా మారాయి. కొన్ని పంచాయతీల్లో ట్రక్కులను అద్దెకు తీసుకుని వాటి ద్వారా చెత్త తరలిస్తున్నారు. పలు పంచాయతీల్లో ట్రక్కులు లేకపోవడం ఇబ్బందిగా మారింది. ఈ సమస్యకు పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. ట్రాక్టర్లు ఇచ్చిన పంచాయతీలకు ట్రక్కులను సమకూరుస్తున్నారు. కొన్ని పంచాయతీలకు ఇప్పటికే ట్రక్కులు చేశారు. వీటితో పాటు 39 ఈ- ఆటోలు, 216 రిక్షాలను ప్రభుత్వం పంపిణీ చేయనుందని జిల్లా పంచాయతీ అధికారి ఎన్‌రామ్‌నాథ్ రెడ్డి 'న్యూస్‌టుడే'కు తెలిపారు. స్వచ్ఛ గ్రామాల సాకారానికి ప్రజలు సహకరించాలని సూచించారు.

కేపీపాలెం నార్త్ పంచాయతీకి సమకూరిన ట్రక్కు

మురుగు పారదు.. ముంపు తప్పదు!

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు 19వ వార్డు ప్రజలు మురుగు, ముంపు సమస్యతో సతమతమవుతున్నారు. స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రం నుంచి లయన్స్ సామాజిక భవనం వరకు డ్రెయిన్లపై శ్లాబు రాళ్లు ఉండటంతో పూడిక తీసే వీలు లేకుండా పోయింది. పాత పోలీస్ స్టేషన్, పిన్నివారి వీధుల్లో డ్రెయిన్లను శుభ్రం చేయక పోవడంతో మురుగు నిలిచిపోతోంది. కారుమూరి వారి వీధిలోని వస్త్రా దుకాణాల వద్ద తరచూ వీధి దీపాలు మరమ్మతులకు గురవుతున్నాయి.

● వార్డులో కుక్కల బెడద అధికంగా ఉందని, రాత్రివేళ వాహన చోదకులు, పాదచారుల వెంటపడి భయాందోళనకు గురి చేస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.

పరిష్కరిస్తాం: వార్డులో సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పురపాలక కమిషనర్ విజయసారథి తెలిపారు.

19 వార్డు నివేదన

ప్రాంతాలు: కారుమూరి వారి వీధి, పిన్ని వారి వీధి, ఎన్టీఆర్‌కళా క్షేత్రం, బీవీఆర్ఎం బాలికల ఉన్నత పాఠశాల ప్రాంతం, మహాత్మాగాంధీ రోడ్డులో కొంతభాగం.

జనాభా : 2,600

జీవన మార్గదర్శి భగవద్గీత

పెనుగొండ, న్యూస్‌టుడే: మానవ జీవనానికి మార్గదర్శి భగవద్గీత అని పోగోలుకు చెందిన ఆధ్యాత్మిక ప్రవచనకర్త విద్యాసాగర్ స్వామి తెలిపారు. వడలిలోని మందాలమ్మ ఆలయ ప్రాంగణంలో శనివారం ఆయన భగవద్గీతలో అంశాలపై ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. మానవుడు ఎలా జీవించాలో భగవద్గీతలో స్పష్టంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ జీవహింసను వీడి సన్మార్గంలో నడవాలని సూచించారు.

డిప్యూటీ ఎంపీడీవోలుగా ఉద్యోగోన్నతి

యలమంచిలి, న్యూస్‌టుడే: ఇలపకుర్రు, దొడ్డిపట్ల, కట్టుకాల్వ పంచాయతీల కార్యదర్శులు బి.ఆనంద్‌బాబు, డి.శ్రీనివాస్, ఎ.ఎన్.వి.మల్లేశ్వరరావు డిప్యూటీ ఎంపీడీవోలుగా ఉద్యోగోన్నతి పొందారు. వీరిలో ఆనంద్‌బాబు నరసాపురం మండలానికి, డి.శ్రీనివాస్ పోడూరు మండలానికి, మల్లేశ్వరరావు పెనుగొండ మండలానికి బదిలీ అయ్యారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యదర్శుల సంఘం తరఫున వారిని శనివారం సత్కరించారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా Bank of India BOI

పాలకొల్లు బ్రాంచ్
డి నెం.19-1-15, 1వ అంతస్తు, టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర,
ఆర్.జి.కె.ఎమ్ కాంప్లెక్స్, పాలకొల్లు, ప.గో.జిల్లా-534260. ఫోన్ : 08814-229563, 64

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూలు 8(6) ప్రకారం ఋణగ్రహీతకు అమ్మకం ప్రకటన

Ref. No: BOI:PLK:2025-26:393A DATE: 24.11.2025

టు:

ఋణగ్రహీత : శ్రీ వేల్పుల గురవయ్య, తండ్రి : పెద్ద బాల సుబ్బా రావు, డి నెం.51-5-1/1, రామారావు పేట, రత్న శ్రీ చిల్డ్రన్ హాస్పిటల్ దగ్గర, పాలకొల్లు, పశ్చిమ గోదావరి జిల్లా-534260.

హామీదారులు : 1) శ్రీ వేల్పుల పెద సుబ్బారావు, తండ్రి : శ్రీ వేల్పుల గురవయ్య, డి నెం.51-5-1/1, రామారావు పేట, రత్న శ్రీ చిల్డ్రన్ హాస్పిటల్ దగ్గర, పాలకొల్లు, పశ్చిమ గోదావరి జిల్లా-534260.
2) శ్రీమతి వేల్పుల నాగమ్మ, భర్త : పెద సుబ్బారావు, డి నెం.51-5-1/1, రామారావు పేట, రత్న శ్రీ చిల్డ్రన్ హాస్పిటల్ దగ్గర, పాలకొల్లు, పశ్చిమ గోదావరి జిల్లా-534260.

సూచిక: సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 యొక్క రూలు 8(6) పరిధిలో మరియు అందు రూపొందించిన నియమావళి పరిధిలో అమ్మకం ప్రకటన.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 పరిధిలో మరియు అందు రూపొందించిన నియమావళి పరిధిలో సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించుకుని మరియు **బ్యాంక్ ఆఫ్ ఇండియా** అధీకృత అధికారిగా పూర్తి హక్కులను కలిగియున్న క్రింది సంతకందారు ఈ అమ్మకం ప్రకటన జారీ చేసినారు.

మా పాలకొల్లు బ్రాంచ్ వారిచే మంజూరు చేయబడిన **హౌసింగ్ లోన్** కు సంబంధించిన నరసరి మీరు చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.13,77,122.94/- (అక్షరాల పదమూడు లక్షల డెబ్బై ఏడు వేల నూట ఇరవై రెండు రూపాయల తొంభై నాలుగు పైసలు మాత్రమే) + తేది 21.04.2025 నుండి** @ 9.85% నెలవారీ వడ్డీతో మరియు ఖర్చులు చెల్లించుటలో మీరు విఫలమైనారు. కనుక పైన తెలిపిన మొత్తమును 60 దినములలోగా చెల్లించవలసినదిగా బ్యాంక్ వారు **తేది. 19.06.2025న** డిమాండ్ నోటీసును జారీ చేసినారు. 60 దినములు ముగిసిన తర్వాత కూడ సదరు మొత్తమును చెల్లించుటలో మీరు విఫలమైనారు. కాబట్టి, సదరు చట్టం 13(4) విభాగం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ప్రత్యేకంగా దిగువ షెడ్యూలులో వివరించిన ఆస్తిని అధీకృత అధికారి **తేది. 10.09.2025 న** స్వాధీన పరచుకొనినారు మరియు నిర్దిష్టమైన పద్ధతి ప్రకారం రెండు వార్తాపత్రికలలో స్వాధీనతా ప్రకటన ప్రచురించుటమైనది.

పైన చెప్పిన డిమాండ్ నోటీసు తేది. 19.06.2025 నందు తెలిపిన బకాయి మొత్తములు పూర్తిగా చెల్లించనిచో, ఈ నోటీసు తేది నుండి 30 దినములు ముగిసిన తర్వాత దిగువ చెప్పిన సెక్యూర్డ్ ఆస్తులు సదరు నియమావళి యొక్క ఉప-నియమావళి (6) పరిధిలో ఈ క్రింది పద్ధతులలో నా విచక్షణానుసారం ఒకటి లేదా అంతకంటే ఎక్కువ లాట్లుగా క్రింది సంతకందారు నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారం విక్రయిస్తారని ఈ ప్రకటన ద్వారా మీకు క్రింది సంతకందారు తెలియచేయటమైనది. చట్టం 13(8) విభాగం యొక్క (8) వ ఉపవిభాగం యొక్క నియమావళి ననుసరించి ఆస్తిని విడిపించుకొనుటకు తగిన సమయం లభిస్తుందని ఋణగ్రహీతకు విజ్ఞప్తి చేయటమైనది.

ఇ-వేలం సర్వీసు ప్రొవైడర్ **Ebkray.,** వెబ్‌సైట్ **www.baanknet.com** ద్వారా బహిరంగ వేలం నిర్వహిస్తారు. వేలం/అమ్మకం ప్రక్రియ మొత్తం మా అనుమతి పొందిన పైన తెలిపిన సర్వీసు ప్రొవైడర్ ద్వారా ఇ-వేలం వేదిక ద్వారా నిర్వహిస్తారు. వివరాలు వార్తాపత్రికలలో ప్రచురించబడే వేలం ప్రకటనలోను మరియు సర్వీసు ప్రొవైడర్ వెబ్‌సైట్ నందు కూడ లభిస్తాయి.

స్థిరాస్తి వివరములు: బ్యాంక్ వారికి ఛార్జ్ చేసిన, అమ్మకానికి పెట్టిన స్థిరాస్తి వివరములు: ఆంధ్రప్రదేశ్-534260, పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు ఎస్ఆర్ఓ, పాలకొల్లు, జిడిఎమ్ చర్చ్ ఎదురుగా, డి నెం.3-14-2, టి ఎస్ నెం.43/1 వద్ద విస్తీర్ణం 204-4-37 చ॥గ॥లులోని ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ భవనం గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తులతో నిర్మించబడినది. **ఆస్తి హద్దులు : తూర్పు :** డ్రైనేజీ బోది - 49 అ॥లు, **పడమర :** చిట్టూరి నాగేశ్వర రావు గారి ప్రహరీ గోడ - 35 అ॥లు - 4 అంగుళములు, **ఉత్తరం :** మున్సిపల్ రోడ్డు - 38 అ॥లు - 4 అంగుళములు, **దక్షిణం :** కొడవటి శ్రీనివాస రావు గారి ప్రహరీ గోడ - 51 అ॥లు. **మొత్తం విస్తీర్ణం 204-4-37 చ॥గ॥లు.**

తేది: 24.11.2025, ప్రదేశం: పాలకొల్లు సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

చిట్టి శాస్త్రవేత్తల ప్రతిభ

విజేతలతో పాఠశాల ఉపాధ్యాయులు

కడకట్ల(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణం కోడెవెంకట్రావు పాఠశాలలో శనివారం మండల స్థాయిలో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఇందులో ఆరుగొలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సందీప్, కోటిశేషు, పవన్ కుమార్, కార్తిక్ గౌడ్ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వారిని ప్రధానోపాధ్యాయుడు ఎస్ఎస్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

నాణ్యమైన విద్య అందించాలి

దస్త్రాలు పరిశీలిస్తున్న ప్రభాకర్

సుబ్బారావుపేట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని డీవైఈవో ప్రభాకర్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి జి.ప్రభాకర్‌రావు అధ్యాపకులకు సూచించారు. తాడేపల్లిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన శనివారం సాయంత్రం సందర్శించి దస్త్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగవేణి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	99488 53114
తణుకు	85558 50851
తణుకు గ్రామీణం	63005 79402
అత్తిలి	91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? తాడేపల్లిగూడెం శేషమహల్‌రోడ్డులోని శశికుమార్ ఆసుపత్రి ఎదురు రోడ్‌లో కల్వర్టు పగిలి రాకపోకలకు ఇబ్బందిగా మారింది - **శ్రీనివాస్, స్థానికుడు**

✔ సమస్య పరిష్కరిస్తాం. - **ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్**

? పాతూరు పశువుల ఆసుపత్రి ఎదురుగా కల్వర్టు వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడంతో దుర్వాసన వస్తోంది. - **ఇస్మాయిల్**

✔ ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించి నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపడతాం. - **సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

వ్యర్థాలతో అనర్థం

మాట్లాడుతున్న రాధాకృష్ణ

తణుకు, న్యూస్‌టుడే: వ్యర్థాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. రోటరీ క్లబ్, విశ్వ ఫౌండేషన్ సంయుక్తంగా స్వచ్ఛ తణుకు పేరుతో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యర్థాల నిర్మూలనకు ప్రభుత్వాలు, స్థానిక, స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషితో పాటు ప్రజల సహకారం కూడా ముఖ్యమని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే పర్యావరణాన్ని కాపాడుకోగలమన్నారు. రోటరీ క్లబ్ సభ్యులు, విశ్వ ఫౌండేషన్ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నిర్లక్ష్య లీకులు.. దాహం కేకలు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే

పట్టణంలో శీతాకాలంలోనూ దాహం కేకలు ఆగడం లేదు. ముఖ్యంగా శివారు ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. కుళాయిల నుంచి పూర్తిస్థాయిలో నీరు రాక అవస్థలు తప్పడం లేదు. అమృత పథకంలో భాగంగా కొత్త పైపులైన్లు ఇంటింటికీ కుళాయిలు వేసిన బిందెడు నీళ్లకోసం పడిగాపులు కాయాల్సిన దుస్థితి. రెండు పూటలా నీరు సరఫరా చేస్తున్నారనే మాటే గాని శివారు ప్రాంతాలకు తాగు నీరు చేరడం లేదు.

నీటి పంపు మురుగు కంపు

కొన్ని ప్రాంతాల్లో కుళాయిల నుంచి మురుగునీరు వస్తోంది. పదుల సంఖ్యలో ఉన్న లీకులను అరికట్టలేక పోతున్నారు. మరమ్మతుల కోసం తవ్విన గుంతలు రోజుల తరబడి పూడ్చట్లేదు. ఈ క్రమంలో లీకులపై లీకులు వచ్చి స్వచ్ఛమైన నీటి సరఫరా అందని ద్రాక్షగా మారుతోంది.

అలంకారప్రాయంగా కుళాయిలు

పట్టణంలో పేరుకే కుళాయిలు ఉన్నాయి. శివారు ప్రాంతాలైన హౌసింగ్‌బోర్డుకాలని, నరసింహారావుపేట, తాళ్లముదునూరుపాడు, మిలటరీకాలనీ, శివాలయం వీధి, జువ్వలపాలెం తదితర ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో నీళ్లు రావడం లేదని స్థానికులు వాపోతున్నారు. తాగునీరు వచ్చే సమయంలో విద్యుత్ కోతలు ఉండటంతో మోటర్లు వేసుకునే అవకాశం ఉండటం లేదు. దీంతో ఎగువ ప్రాంతాల వారికి నీళ్లు రాని పరిస్థితి. ఇదే అదనుగా కొంతమంది భవన యజమానులు నీటిని పై అంతస్తులకు తోడేస్తున్నారు.

చాలీచాలని ట్యాంకర్ల నీళ్లు.. పట్టణంలోని 16 వార్డులకు ఆరు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. ఇవి ఏ మాత్రం సరిపోవడం లేదు. పలు ప్రాంతాల్లో రెండు రోజులకోసారి ట్యాంకర్లు దర్శనమిస్తున్నాయి. ఆయా ప్రాంతాల్లో ఎంత జనాభా ఉన్నా ఒక్క ట్యాంకర్ ద్వారానే నీరందిస్తున్నారు. ఒక కుటుంబానికి రెండు మూడు బిందెల కంటే ఎక్కువ నీరు రావడం లేదు. కొన్ని సందర్భాల్లో గత్యంతరం లేక ప్రైవేటు నీటి శుద్ధి కేంద్రాల నుంచి నీటిని టిన్ రూ.30 చెల్లించి కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొంది.

సమస్యలు పరిష్కరిస్తాం: పట్టణంలో నీటి సరఫరాకు తగు చర్యలు తీసుకుంటాం. ట్యాంకర్లు పెంచి సమస్య ఉన్న చోట అదనపు ట్యాంకుల సరఫరాకు కృషి చేస్తాం.
-ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్

ఫోన్ సక్రమంగా వాడితే హితం.. లేకుంటే భూతం

'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

తణుకు, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఎకేటీపీ జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్ ఫోన్ ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాసం పోటీల్లో 7, 8, 9, 10 తరగతులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో ఎస్.శ్రీదేవి, టి.అమూల్య, టి.అభిషేక్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయులు టి.రామకృష్ణ బహుమతులను అందజేశారు. ● స్థానిక లిటిల్ ప్యారడైజ్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో నిర్వహించిన 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో బి.సాత్విక, జి.ఇక్షవాక్, జె.ప్రవల్లిక వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయిని కె.ఎన్.పద్మావతి బహుమతుల ప్రదానం చేశారు.

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం హౌసింగ్‌బోర్డులోని హేమగిరి ఆంగ్లమాధ్యమ పాఠశాలలో శనివారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్ ఫోన్ ప్రభావం' అనే అంశంపై ఉపన్యాసం పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఆర్.దుర్గాప్రియ, ఆర్.అమృత వర్షిణి, ఎం.మహలక్ష్మి లకు పాఠశాల ప్రిన్సిపల్ ఎం.రవికుమార్ బహుమతులు అందజేశారు.

వరప్రకాశ్ కుటుంబ సభ్యులకు పరామర్శ

తణుకు, న్యూస్‌టుడే: ఇటీవల మృతి చెందిన తెదేపా మండపేట నాయకుడు ముద్దు శ్రీవరప్రకాశ్ కుటుంబ సభ్యులను శనివారం తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పరామర్శించారు. ప్రకాశ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఇరగవరం, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల నిమిత్తం ఈ నెల 30న ఇరగవరం సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్తు డీఈఈ కె. నరసింహమూర్తి తెలిపారు. ఇరగవరంతో పాటు శివారు ప్రాంతాల్లో మధ్యాహ్నం 2గంటల నుంచి 6గంటలవరకు. కె.ముప్పవరం, కె.ఇల్లిందలపర్రు గ్రామాల్లో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

పేదలకు న్యాయ సహాయం

తణుకు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ న్యాయవాదిని కలిగి ఉండాలని, ఆర్థిక స్తోమత లేని కారణంగా న్యాయవాదిని పెట్టుకోలేకపోతే మండల న్యాయ సేవల కమిటీ ద్వారా ఉచిత న్యాయసేవలు అందిస్తారని తణుకు మొదటి అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి పి.వి.ఎన్.రంజిత్ కుమార్ పేర్కొన్నారు. తణుకులోని ఉపకారాగారాన్ని శనివారం ఆయన సందర్శించి రిమాండ్ ఖైదీలకు అందుతున్న ఆహారం, వసతి, వైద్య సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. డిసెంబరు 13న తణుకు న్యాయస్థానంలో లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారన్నారు. పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

బలుసులమ్మ జాతర ఏర్పాట్లకు సన్నాహక సమావేశం

రామచంద్ర ఘనపాఠిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ తదితరులు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: గ్రామదేవత బలుసులు అమ్మవారి జాతర సన్నాహక సమావేశాన్ని ఆలయ అధ్యక్షుడు శ్రీరంగం అంజిబాబు అధ్యక్షతన శనివారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సమావేశానికి తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ జాతర మహోత్సవాలను 2026 మార్చి 12 నుంచి 27 వరకు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. 22న నివేదనలు, 27న మహాకుంభాభిషేకం ఉంటుందని తెలిపారు. ఈ వేడుకకు 50 గ్రాముల బంగారం రూ.1,11,116 నగదును ఆలయ విరాళంగా ప్రకటించారు. . ఈ కార్యక్రమంలో బాజాపా రాష్ట్ర కార్యదర్శి ఈతకోట తాతాజీ, జనసేన పార్టీ అధ్యక్షుడు వర్తనపల్లి కాశీ, పైబోయిన రమ్య ఆలయ ఈవో సుబ్రహ్మణ్యం, నరిశే సోమేశ్వరరావు, దాట్ల జగన్నాథరాజు, బాజాపా పట్టణ అధ్యక్షుడు దువ్వా శ్రీను, రామగిరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ సిద్ధాంతాలు నచ్చి జనసేనలో చేరికలు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: పవన్ కల్యాణ్ సిద్ధాంతాలు నచ్చి వైకాపా నుంచి జనసేనలో చేరుతున్నారని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రాత్రి ఆయన సమక్షంలో వైకాపా నాయకుడు, సొసైటీ మాజీ ఛైర్మన్ చిక్కాల సత్యనారాయణ ఆధ్వర్యంలో పలువురు జనసేన తీర్థం పుచ్చుకున్నారు. కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

పాఠాలు చెబుతాం.. ఆటలూ ఆడతాం

క్రీడా పోటీల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహదం చేస్తాయని పెంటపాడు ఎంఈవో-2 టీవీ రామకృష్ణ తెలిపారు. పెంటపాడు ఎస్‌టీవీఎన్ హిందూ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం ఉపాధ్యాయులకు మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. క్రికెట్, త్రోబాల్ పోటీల్లో టీచర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ కేవీఎస్ రాఘవాచార్యులు, ఉపాధ్యాయులు శేఖర్‌బాబు, వైశాలి, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం స్ఫూర్తిదాయకం

ఉండి, న్యూస్‌టుడే: వెహాన్ కాఫీ కంపెనీ సహకారంతో చెరుకువాడలో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడం అభినందనీయమని ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ కొనియాడారు. కంపెనీ సీఎస్ఆర్ నిధులు రూ.14.50 లక్షలతో రాజులపేట మంచినీటి చెరువు చుట్టూ నిర్మించిన రక్షణ గోడను శనివారం ప్రారంభించారు. కంపెనీ ఎండీ దాట్ల రామరాజు, డైరెక్టర్ పి.సుందరరామరాజులను అభినందించారు. ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఎన్‌సీసీలో విద్యార్థుల సత్తా

అవార్డులు ప్రదానం చేస్తున్న భోగేశ్వరరావు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: పెంటపాడు మండలం అలంపురంలోని టీటీడీ సైనిక పాఠశాలను జాతీయ క్యాడెట్ దళం(ఎన్‌సీసీ)కి చెందిన ఉన్నతాధికారులు కల్నల్ రితిన్ మోహన్ అగర్వాల్, గ్రూప్ కమాండర్ కాకినాడ కల్నల్ అమిత్‌పాండేలు సందర్శించారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో ఎన్‌సీసీలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు బి.వేదశ్రీ, బి.హేమ చరణ్, జి.అంజలీదేవి, కె.సాయిమహేశ్‌లకు బహుమతులను ప్రదానం చేశారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి

కాళ్ల (భీమవరం గునుపూడి), న్యూస్‌టుడే: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు ఏఐసీసీ పరిశీలకుడు జస్‌బీర్ సింగ్‌గిల్ అన్నారు. కాళ్లకూరులో పార్టీ జిల్లా అధ్యక్షుడు పాతపాటి హరికుమార్‌రాజు అధ్యక్షతన జరిగిన పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో, జిల్లా కేంద్రాల్లో డీసీసీ అధ్యక్షుల నియామకాలు చేపట్టేందుకు సంస్థాగత నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రతి కార్యకర్త తన అభిప్రాయాన్ని తెలియజేయవచ్చని చెప్పారు. నాయకులు కేబీఆర్‌కే నాయుడు, పార్టీ కో-ఆర్డినేటర్ తాళ్లూరి విజయకుమార్, జిల్లా యూత్ అధ్యక్షుడు సోము నాగకేశవబాబు పాల్గొన్నారు.

జనరల్ నోటీసు

మహారాష్ట్రశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) తణుకు వారి కోర్టులో క్రెడిటర్ ఐ.పి.నెం. 38/2025

పిటీషనర్: పుష్ప మురళీ రామకృష్ణ ... పిటీషనర్

Vs

తణుకు రవికుమార్ వగైరా ... రెస్పాండెంట్స్

పై నెంబరు పిటిషన్ గ్రంథములోని దాఖలా 1వ రెస్పాండెంట్ పిటిషనర్కు ది. 02-10-2022వ తేదీన వ్రాయించి ఇచ్చిన ప్రోనోటు బాకీ ఎగవేయు దురుద్దేశ్యంతో తనకు గల తణుకు SRO, తణుకు మండలం, వేల్పూరు గ్రామ పంచాయతీ, వేల్పూరు గ్రామం తాలూకు రి.స.నెం. 162/10 దాఖల ప్లాట్ నెం. 14 నందు గల 139.633 చ.గ.లు స్థలమును లాలూచి గా రెండవ రెస్పాండెంట్ పేరిట ది. 13-08-2025వ తేదీన క్రయ దస్తావేజు నెం. 9683/2025 రు దస్తావేజును తాడేపల్లిగూడెం SRO నందు రిజిస్టర్ చేసియున్నారు. సదరు దస్తావేజు రద్దు పరచుచూ 1వ రెస్పాండెంట్ను ఇన్సాల్వెంట్గా డిక్లేర్ చేయమని పిటిషనర్ పై పిటిషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారంగా ఈ నోటీసు ఇవ్వడమైనది. అందుపై ఎట్టి అభ్యంతరములు గాని ఆక్షేపణలు గాని ఉన్న ఎడల ది. 28-12-2025వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, న్యాయవాది ద్వారా గాని హాజరై తెలియపర్చవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

// BY ORDER //

సం/- రాయప్రోలు రాజ కిరణ్
ఆర్.అజీజున్నీసా బేగమ్,
న్యాయవాదులు, తణుకు, సెల్: 83414 37279

తణుకు
29-11-2025

ఉద్యోగోన్నతిపై వెళ్లిన కార్యదర్శికి మెమో జారీ

ఇరగవరం, న్యూస్‌టుడే: రేలంగిలో కార్యదర్శిగా పనిచేసి కృష్ణాజిల్లాకు ఉద్యోగోన్నతిపై వెళ్లిన బి. లక్ష్మీనారాయణకు మెమో జారీ చేసినట్లు ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు శనివారం తెలిపారు. మూడు నెలల క్రితం వెళ్లినా రికార్డులు, చార్జి అప్పగించలేదు. గ్రామంలో అక్రమ కట్టడాలకు అనుమతులు ఇవ్వడం, పంచాయతీకి చెందిన చేపల చెరువుల పాట దారుల నుంచి లీజు వసూలు చేయడంలో ఉదాసీనంగా వ్యవరించినట్టు సమాచారం. పరిపాలనా ఇబ్బందులు తలెత్తుతుండటంతో చర్యలకు ఉపక్రమించినట్లు శ్రీనివాసరావు తెలిపారు.

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా కార్యాచరణ

ఇరగవరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో పీవీ నరసింహమూర్తి శనివారం తెలిపారు. ప్రతీ వారం పంచాయతీ కార్యదర్శులంతా మండలంలోని ఒక గ్రామంలో అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. దుకాణాలు తనిఖీ చేసి నిషేధిత ప్లాస్టిక్ కవర్లు అమ్మే వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని వివరించారు.

పిల్లలకు దుస్తుల పంపిణీ

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక కొండయ్య చెరువు వద్ద వున్న లార్డ్ ఆఫ్ లైఫ్ స్కూలులో 18 మంది పిల్లలకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థవారు దుస్తులు పంపిణీ చేశారు. దీనికి కొయ్య ప్రశాంతి ఆర్థిక సహాయం అందచేశారు.

వేంకన్న ఆలయాల్లో పూజలు

ఇరగవరం, న్యూస్‌టుడే: తూర్పువిప్పర్రు, గోటేరు, రేలంగి గ్రామాల్లోని వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. తులసి దళాలతో అర్చన చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

వాతావరణంలో మార్పులు.. అన్నదాత పరుగులు



తరలించడానికి సిద్ధంగా ధాన్యం

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: తుపాను రానుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. మొంథా తుపానుతో నష్టపోయిన రైతుకు మరో గండం పొంచి ఉంది. వాతావరణ మార్పులతో వీచే ఈదురు గాలులకు చేతికొచ్చిన పంట నేలకొరుగుతుందేమోనని కర్షకులు ఆందోళన చెందుతున్నారు. తణుకు నియోజకవర్గంలో ఇప్పుడిప్పుడే కోతలు కోసే పనిలో పడ్డారు. ఇప్పటివరకు 30 శాతం వరి కోతలే పూర్తయ్యాయని వ్యవసాయాధికారి రాజేశ్ తెలిపారు. మిగిలిన వారు కోతలు కోయాలా వద్దా అన్న డోలాయమానంలో ఉన్నారు. కోసిన పంటను మిల్లులకు తరలించడానికి సాగుదారులు ఆపసోపాలు పడుతున్నారు.

తుపాను హెచ్చరికలతో... తణుకు నియోజకవర్గం పరిధిలో 42 వేల ఎకరాల్లో వరి సాగవుతోంది. ఇప్పటికే రెండు సార్లు పంట నీట మునిగింది. ఇటీవల మొంథా తుపాను ప్రభావంతో పంటకు రకరకాల తెగుళ్ల సోకడంతో రైతులు పలు రకాల మందులు పిచికారీ చేశారు. ప్రస్తుతం స్వల్పకాలిక రకాలైన స్వర్ణ, సంపతి స్వర్ణ తదితరాలు కోతకు సిద్ధంగా ఉన్నాయి. వాతావరణం అనుకూలిస్తే మరో వారం రోజుల్లో కోతకు వచ్చే అవకాశముందని వ్యవసాయదారులు చెబుతున్నారు. ఈ క్లిష్ట సమయంలో ఏం చేయాలో తెలియని స్థితిలో ఉన్నామని వారు వాపోయారు.

టార్పాలిన్లు అవసరం

నియోజకవర్గంలో 41,429 ఎకరాలు 23,282 మంది రైతులు వరిసాగు చేస్తున్నారు. అన్నదాతలకు 16,400 టార్పాలిన్లు అవసరమవుతాయని ప్రాథమికంగా వ్యవసాయాధికారులు అంచనా వేశారు.

మండలం	ఎకరాలు	రైతులు	టార్పాలిన్లు
అత్తిలి	15018	9010	6000
ఇరగవరం	13904	7262	5500
తణుకు	12507	7020	4900

గ్రామాల్లో 'రైతన్నా మీకోసం'

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: మండలంలోని వెంకట్రామన్నగూడెంలో రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని శనివారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఆర్డీవో ఖతీఫ్ కౌసర్ బానో పాల్గొని రైతులతో మాట్లాడారు. వ్యవసాయానికి సాంకేతికత జోడించి పెట్టుబడి తగ్గించుకుంటూ రైతులు లాభాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఎం.సునీల్ కుమార్, ఏఈవో విద్యాసాగర్, వీహెచ్ఏ ఆర్. బాల గంగాధర్, ఏహెచ్ఏ ఆదిలక్ష్మి, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

ఇరగవరం: మండలంలోని రేలంగి, ఇరగవరం, తూర్పువిప్పర్రు గ్రామాల్లో వ్యవసాయాధికారి వై.రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను, పథకాలను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు.

ఔషధాల కంటే మనోధైర్యమే ముఖ్యం

తణుకు, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థికి ఎయిడ్స్‌పై అవగాహన అవసరమని ఎస్సీఐఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్.ఏడుకొండలు అన్నారు. డిసెంబరు 1 ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని శనివారం స్థానిక రెడ్ రిబ్బన్ క్లబ్ (ఆర్ఆర్‌సి) సమన్వయకర్త డా కే.నాగభూషణం అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోస్టర్ ప్రదర్శన, క్విజ్, రీల్ మేకింగ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన వీడియోలు ఆలోచింపచేశాయి. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తణుకు, న్యూస్‌టుడే: ఔషధాల కంటే మనోధైర్యమే మనకు ఆరోగ్యకరమని మానవత సంస్థ జిల్లా శాంతి ర్యాలీ ఛైర్మన్ గమిని రాంబాబు పేర్కొన్నారు. డిసంబరు 1న ఎయిడ్స్ నిరోధక దినం సందర్భంగా శనివారం జిల్లా ఆసుపత్రి ఆవరణలోని యాంటీ రిట్రోవైరల్ థెరపీ (ఏఆర్‌టీ) కేంద్రంలోని రోగులకు ప్రొటీన్ పౌడర్‌ను గమిడి కృష్ణ ఆర్థిక సహకారంతో అందజేశారు. కార్యక్రమంలో కన్వీనర్ ఎస్.వి. సతీష్ బాబు, హనుమంతురావు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client, M/S HINDUSTAN PETROLEUM CORPORATION LIMITED (A Govt. of India Enterprise) represented by in Deputy General Manager-Retail, Mangalagiri Road, Tadepalli, Guntur District issue this Public Notice as follows:

That Smt. Allamsetty Padma wife of Srinu, Kadiyadda Village, Tadepalligudem Mandal, West Godavari District is the owner in possession and enjoyment of the below mentioned schedule land. Smt. Allamsetty Padma leased the schedule land to Sri. Dulapalli Raghu S/O. Nageswara Rao, Badampudi Village, Unguturu Mandal, Eluru District on 22-09-2023 by way of Registered Lease Deed bearing No. 12402/2023, SRO, Tadepalligudem and my client Corporation proposes to take the schedule land on sub-lease from Sri. Dulapalli Raghu S/O. Nageswara Rao, Badarnpudi Village, Unguturu Mandal, Eluru District.

Therefore, the General Public is hereby called upon that if any person(s) having any claim or right, title, possession or interest etc., on the schedule land should submit his/her written objection(s) along with supporting documents to the undersigned within 30 days from the date of publication by way of Speed post with Ack/Due and if no objection is received within stipulated period, my client - Hindustan Petroleum Corporation Limited will construe that none have objections and would take the said schedule property on lease and any subsequent claims if any will not bind my client In any manner.

SCHEDULE PROPERTY

The property in an extent of 1250.75 Sq. Mts in Survey No. 221/2A, Kadiyadda Village, Tadepalli Mandal, West Godavari District and within the Jurisdiction of Office of Sub-Registrar, Tadepalli gudem, and being Bounded by: **East:** R & B Road, **South:** Land of Allamsetty Surya Rao, **West:** Land of Akkina Bapiraju, **North:** Land of Vatti Ganga Rao.

Sd/- **KOTHAPALLI SANJEEV,** Advocate
Kota Nagabhushanam Street,
Hanumanpet, Vijayawada-520 003

దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్

నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: నెల్లూరులో ప్రజానాట్య మండలి కళాకారుడు, సీపీఎం కార్యకర్త కె. పెంచలయ్యను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి కర్రి రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యకర్తలపై హత్యలను ఖండిస్తూ తాడేపల్లిగూడెం బ్రహ్మానందరెడ్డి మార్కెట్‌లో ధర్నా చేశారు. గంజాయి, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా వివిధ కళారూపాలతో ప్రజలను చైతన్యపరుస్తున్న యువ కళాకారుడిని నడిరోడ్డుపై దారుణంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కారకులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి పట్టణ కార్యదర్శి పోతు శ్రీనివాస్, సీఐటీయూ పట్టణ కార్యదర్శి జవ్వాది శ్రీను, గొన్నాబత్తుల నాగేశ్వరరావు, నరమాల కృష్ణ, మాదాసు రాజు, బర్ల బాలాజీ, దత్తు రాము తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మలుపు

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: వేల్పూరు గ్రామం నుంచి మహాలక్ష్మి చెరువు వెళ్లే రహదారిలో ఉన్న మలుపు ప్రమాదకరంగా ఉంది. మలుపునకు ఆనుకొని ప్రధాన కాలువ ఉంది. ఎటువంటి రక్షణ చర్యలు లేవు. దీంతో అటుగా రాకపోకలు సాగించేందుకు ప్రయాణికులు అదుపు తప్పి కాలువలో పడే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు, చోదకులు కోరుతున్నారు.

కళాశాలకు దారేది!

ఏపీనిట్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పట్టణం నుంచి నిట్‌కు వెళ్లే మార్గం సుమారు 2 కిలో మీటర్ల మేర రాత్రులు అంధకారంగా మారింది. నిత్యం రాకపోకలు సాగించే వారు విద్యుత్ దీపాలు లేక అవస్థలు పడుతున్నారు. విద్యుత్ దీపాలు కొన్ని ఉన్నా అవి వెలగక రహదారి చీకటి మయంగా మారింది. దీంతో ఆయా మార్గంలో పయనించే వారికి ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు, నాయకులు స్పందించి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

ఈ సేతువు.. ప్రమాదాలకు హేతువు!

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మండపాక గ్రామం నుండి ఎర్రనీలిగుంట వెళ్లే మార్గంలో అత్తిలి కాలువ పై ఉన్న వంతెన ప్రమాదకరంగా మారింది. ఈ మార్గం మీదుగా ఎర్రనీలి గుంట, గుమ్మంపాడు, బల్లిపాడు, వరిఘేడు, అత్తిలి వంటి తదితర గ్రామాలకు వెళ్లడానికి నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. వంతెన ఎక్కే రహదారికి ఇరువైపుల ఎటువంటి రక్షణ గోడలు లేకపోవడంతో పాటు వంతెన శిథిలావస్థకు చేరింది. దీని పై స్పందించిన ఆర్అండ్‌బీ ఏఈ యశ్వంత్ మాట్లాడుతూ నూతన వంతెన నిర్మాణానికి రూ. 1.5 కోట్లు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

అదుపు తప్పితే 'ఊచ'కోతే

తాడేపల్లిగూడెం అర్బన్ (న్యూస్‌టుడే): స్థానిక బస్టాండు సమీపంలోవున్న రోడ్డు కూడలికి ఆనుకుని వున్న సిమ్మెంటు దిమ్మ నుండి ఇనుప ఊచలు బయటకు పొడుచుకొచ్చాయి. ఇక్కడి నుంచే వాహనదారులు రోడ్డు మలుపు తిరుగుతూ ఉంటారు. దీంతో వాహనదారుల వెనుక కూర్చున్న వారి సామానులకు, దుస్తులకు ఇనుప ఊచలు తగిలి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి సిమ్మెంటు దిమ్మెను తొలగించాలని, లేదా ఊచలనైనా కోసివేయాలని చోదకులు కోరుతున్నారు.

గుంతల మధ్యలో రోడ్డు!

ఇరగవరం, న్యూస్‌టుడే: కాకిలేరు నుంచి కంతేరు వెళ్లే రహదారి గోతులు పడి వాహన చోదకులకు ఇబ్బందిగా మారింది. సుమారు 2కిలో మీటర్ల మేర రహదారి పాడైంది. గోతుల్లో వర్షంనీరు నిలిచిపోవడంతో గొయ్యి గమనించక తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అధికారులు స్పందించి వెంటనే రోడ్డును బాగుచేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై ఏఈ యశ్వంత్ స్పందిస్తూ, రహదారి నిర్మాణానికి రూ.1.30కోట్లు అంచనాతో ప్రతిపాదనలు పంపామని, నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతామని ఆయన వివరించారు.

శౌచాలయాలు తెరిపించండి సారూ..!

తాడేపల్లిగూడెం అర్బన్ (న్యూస్‌టుడే): పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు పరిసర ప్రాంతంలో సార్వజనిక శౌచాలయాలను(పబ్లిక్ టాయిలెట్లు) తొమ్మిది నెలల క్రితం ఆధునికీకరించారు. కాని ప్రస్తుతం అవి పనిచేయడం లేదు. నిత్యం వందలాది మంది ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల నిమిత్తం ఇక్కడికి వచ్చి వెళ్తుంటారు. ఒక్కోసారి గంటల తరబడి ఇక్కడే వేచిఉండే పరిస్థితి. అటువంటి సమయంలో ఇక్కడికి వచ్చే వారికి టాయిలెట్లు ఉపయోగంగా ఉండేవి. అటువంటి వాటిని మూసివేయడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

ప్రథమ వర్ధంతి



ఆప్యాయతానురాగాలు మాకు పంచి ఇచ్చి, మా ఉన్నతికి నిరంతరం శ్రమించిన మా కుటుంబ మార్గదర్శకులు
శ్రీ రంపా సూర్యనారాయణ గారు
మా నుండి దూరమై సంవత్సర కాలమైనా వారి జ్ఞాపకాలు మా మదిలో చిరస్మరణీయం. దివికేగిన వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ శ్రీ రంపా సూర్యనారాయణ గారు
జననం: 17-05-1951 మరణం: 10-12-2024

భార్య: వెంకట పద్మకుమారి
కుమార్తె: రంపా సౌమ్యాదేవి, Bank Employee
కుమారుడు: రంపా మహేష్‌బాబు, Bank Employe కోడలు: దీపిక
అత్తగారు: గుజ్జు లక్ష్మి మరదలు: గుజ్జు మాధవి
మనుమడు: భువన్‌శ్రీసాయి మరియు బంధుమిత్రులు

సంవత్సరీకము: ది. 30-11-2025 ఆదివారం తాడేపల్లిగూడెం కడకట్లలో గల మా స్వగృహము నందు జరుపబడును.

(c) eenadu

ఆకాశమే హద్దు.. పారా హుషారు

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: ఒక వైపు విద్యాభ్యాసం.. మరోవైపు సాహస కృత్యాలపై ఆసక్తితో అడుగులేస్తున్నారు నేటి విద్యార్థులు. ఎత్తైన కొండలను అవలీలగా ఎక్కేసేలా, లోయలపై భయం లేకుండా నడిచే సాహస కృత్యాల్లో నైపుణ్యం సాధించేందుకు సై అంటున్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రం నుంచి సుమారు వంద మందికి పైగా విద్యార్థులు గండికోట అడ్వెంచర్ స్పోర్ట్స్ అకాడమీలో శిక్షణ పొందుతున్నారు. పరిసరాల్లోని కొండల్లో 16 కి.మీ. ట్రెక్కింగ్ పూర్తి చేసి, రోప్ కోర్స్‌లో లీడర్‌షిప్ నైపుణ్యాలు, భద్రతా చర్యలు, రోప్ సెటప్ విధానం, అడెంచర్, ఎక్విప్‌మెంట్ హ్యాండ్లింగ్ వంటి విషయాలు తెలుసుకున్నారు. వీరికి కిలిమంజారో, ఎవరెస్ట్ శిఖరాలను అధిరోహించిన మురళీకృష్ణ, దుర్గారావు, ఎస్.ఆనంద్, అన్విత, ఈశ్వరప్ప నైపుణ్యాలను నేర్పుతున్నారు.

ఉరకలేసిన బాలోత్సవం

కడప విద్య, న్యూస్‌టుడే: కడప నగరం మరియాపురం బాలికల పాఠశాలలో బాలోత్సవం- 3.0 పేరుతో చేపట్టిన పిల్లల పండగ శనివారం సందడిగా ప్రారంభమైంది. ఇరవై ఎనిమిది అంశాల్లో విద్యార్థులకు నిర్వాహకులు పోటీలు నిర్వహించారు. చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరై తమ ప్రతిభ ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నారు. కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులను చిత్రంలో చూడొచ్చు.

పోటీపడిన ఉపాధ్యాయ లోకం

బద్వేలు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు మండల స్థాయి క్రీడా పోటీలు జిల్లావ్యాప్తంగా శనివారం సందడిగా సాగాయి. నిత్యం విద్యాబోధన, విద్యార్థులను తీర్చిదిద్దడంలో తలమునకలై ఉండే పురుష ఉపాధ్యాయులు క్రికెట్‌లో.. ఉపాధ్యాయినులు త్రోబాల్ అంశాల్లో ఉత్సాహంగా పోటీ పడ్డారు. బద్వేలు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆటల పోటీల్లో పాల్గొన్న మహిళా ఉపాధ్యాయినులను చిత్రంలో చూడొచ్చు.

రేవుల్లో ఇసుక తోడేళ్లు

రెచ్చిపోతున్న వైకాపా జమానా నేతలు

ఈనాడు, కడప: 'ఉచిత ఇసుక వ్యవహారంలో వేలు పెడితే సహించను. ఈ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోంది. మచ్చ తెచ్చేలా ఎవరూ వ్యవహరించవద్దు. ఎమ్మెల్యేలు, నేతలు క్రమశిక్షణతో మెలగాలి'.. ఇవీ ముఖ్యమంత్రి చంద్రబాబు పదే పదే చేసే హెచ్చరికలు.

చెయ్యేరు నదిలో బాలరాజుపల్లె రేవుకు నిర్మించిన రహదారి

● గత ప్రభుత్వంలో కొందరు వైకాపా నేతలు ఇసుక మేసి ఇనప్పెట్టెలు నింపుకొన్నారు. కూటమి హయాంలోనూ దోపిడీకి తెర లేపారు. టెండర్ల ముసుగులో ఇష్టారీతిన తోడేస్తున్నారు. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌కు తరలిస్తూ ఒక్కో రేవు నుంచి నిత్యం రూ.లక్షల్లో దోచుకుంటున్నారు. ఇందుకు తెదేపా నేతలూ కొందరు సహకారం అందిస్తున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలను పెడచెవిన పెడుతూ కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరిస్తున్నారు. రైల్వేకోడూరులో అధికారుల కనుసన్నల్లోనే ఈ అరాచకం నడుస్తోంది. తంబళ్లపల్లె, రాజంపేట, రాయచోటి నియోజకవర్గాల్లోనూ దందా సాగిస్తున్నారు.

తవ్వకాలతో భారీ వంతెనకు ముప్పు

రాజంపేట నియోజకవర్గం చెయ్యేరు నదిలో బాలరాజుపల్లె వద్ద ఇసుక రేవు ఉంది. వాహనాల రాకపోకలకు వీలుగా రహదారి నిర్మించారు. ఏడాది కాలంగా ఇక్కడ విచ్చలవిడిగా తవ్వకాలు సాగిస్తున్నారు. భారీ వంతెనకు సమీపంలోనూ తోడేస్తున్నారు. ఇటీవల రహదారి తెగిపోగా ఇప్పుడు పునర్నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. తవ్వకాలతో భారీ వంతెనకు ముప్పు వాటిల్లే పరిస్థితులు తలెత్తుతున్నాయి. సుండుపల్లి మండలంలోని బహుదా నదిలో కుప్పగుట్ట వద్ద యంత్రాలతో తవ్వకాలు భారీ ఎత్తున సాగిస్తున్నారు.

అనుమతులు లేకుండానే..!

బాలరాజుపల్లె రేవుకు జల వనరుల శాఖ నుంచి అనుమతులు తీసుకోలేదు. అధికారులపై ఒత్తిడి తెచ్చి తవ్వకాలు సాగిస్తున్నారు. కుప్పగుట్ట వద్ద కూడా ఇదే పరిస్థితి. రైల్వేకోడూరు నియోజకవర్గ పరిధిలో కోమంతరాజుపురం, నారాయణ నెల్లూరు రేవుల్లోనూ ఆగడాలకు అడ్డుకట్ట పడటం లేదు. స్థానిక రెవెన్యూ, పోలీసు, గనుల శాఖ అధికారులు తెలిసే ఈ దందా సాగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

టమాట.. ధరల దోబూచులాట



కలకడ, చిన్నమండెం, న్యూస్‌టుడే: ఆరుగాలం శ్రమించి సాగు చేసిన టమాట దిగుబడులతో మార్కెట్‌లో ధరలు దోబూచులాడుతున్నాయి. గత రెండు వారాలకు ముందు వరకు ధరలు లేకపోవడం, వర్షాలకు కాయలు దెబ్బతినడం, నాణ్యత లోపించడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆ తర్వాత ధరలు పెరగడంతో ఆనందించారు. ఇటీవల మళ్లీ తగ్గుముఖం పట్టాయి. మహారాష్ట్రతో పాటు ఇతర ప్రాంతాల్లో దిగుబడులు ప్రారంభం కావడంతో ఎగుమతులు తగ్గి ఈ పరిస్థితి తలెత్తిందని వ్యాపారులు చెబుతున్నారు.

కమనీయం.. శ్రీవారి కల్యాణం

పులివెందుల, న్యూస్‌టుడే: శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాన్ని పులివెందులలోని కల్యాణ వెంకట రమణ స్వామి ఆలయంలో శనివారం కనులపండువగా నిర్వహించారు. తొలుత మూలవిరాట్, ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకాల, అర్చనలు చేశారు. శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీవారిని పుష్పమాలలతో అలంకరించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య కల్యాణ క్రతువు చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తిలకించి పులకించారు.

స్వానిధి రుణం.. మనమే ప్రథమం

జిల్లాలో లక్ష్యానికి మించి మంజూరు
వీధి, చిరు వ్యాపారుల ఉన్నతికి బాటలు

ఎన్జీవో కాలనీలో కూరగాయలు విక్రయిస్తున్న మహిళ

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: తాము చేసుకునే చిరు వ్యాపారాలకు కొందరికి రోజూ డబ్బు అవసరం అవుతుంటుంది. అందుకుగాను ఇతరుల నుంచి అధిక వడ్డీకి తీసుకుని ఏ రోజుకారోజు తిరిగి చెల్లిస్తుంటారు. ఇటువంటి వారు నగరం, పట్టణ ప్రాంతాల్లో ఎక్కువ. ఇదే అదనుగా కొందరు వడ్డీ వ్యాపారులు అధికంగా వసూలు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో వడ్డీ వ్యాపారుల నుంచి రక్షించడమే కాకుండా చిరు వ్యాపారులు ఆర్థికంగా ఎదిగేలా చేయాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ప్రధానమంత్రి స్వానిధి పథకాన్ని తెచ్చింది. ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యానికి మించి లబ్ధిదారులకు రుణం ఇప్పించడంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) అధికారులు, యంత్రాంగం కృషి ఫలించింది.

మొత్తం రూ. 30.31 కోట్లు

రెండో ఏడాదిలో పథకం కింద జిల్లాలో కడప నగర పాలక, బద్వేలు, జమ్మలమడుగు, కమలాపురం, మైదుకూరు, ప్రొద్దుటూరు, పులివెందుల, ఎర్రగుంట్ల పురపాలకాలున్నాయి. వీటిల్లో రుణానికి దరఖాస్తు చేసిన 15,096 మందిలో 12,578(83.32 శాతం) మందికి ఇప్పటి వరకు రూ. 30.31 కోట్ల రుణం మంజూరయ్యేలా అధికారులు కృషిచేశారు. తద్వారా రాష్ట్రంలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా చేశా. అపరిష్కృతంగా ఉన్న దరఖాస్తులను పరిష్కరించేందుకూ చర్యలు తీసుకుంటున్నారు.

అర్హులందరికీ మంజూరు

ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు పీఎం స్వానిధి కింద అందరికి రుణాలు ఇప్పించేందుకు కృషి చేస్తున్నాం. ఇప్పటికే రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉన్నాం. మిగిలిన దరఖాస్తుదారులకు కూడా అందించేందుకు బ్యాంకర్లతో నిత్యం మాట్లాడుతున్నాం. త్వరలోనే వారికీ రుణం మంజూరవుతుంది.

- కిరణ్‌కుమార్, మెప్మా పీడీ

పాస్‌పోర్టు... సులువుగా పొందొచ్చు

కలకడ, న్యూస్‌టుడే: ఉపాధి కోసం.. ఉన్నత విద్య, పర్యాటక ప్రాంతాల సందర్శనకు చాలా మంది విదేశాలకు వెళ్తుంటారు. ఇందుకు పాస్‌పోర్టు తప్పనిసరి. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకుని సులువుగా పొందొచ్చనే విషయాన్ని తెలుసుకుందాం.

● తొలుత https://www.passportindia.gov.in వెబ్‌సైట్‌లో మెయిల్ ఐడీ లేదా ఫోన్ నంబర్‌తో రిజిస్టర్ చేసుకుని పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకోవాలి. లాగిన్ అయిన తర్వాత దరఖాస్తు నింపాలి.

● ఇంటి పేరు, వ్యక్తి పేరు పూరించాలి. కుటుంబ సభ్యులు, చిరునామా, అత్యవసర పరిస్థితిలో సంప్రదించాల్సిన వారి వివరాలు, చరవాణి నంబర్లు నమోదు చేయాలి.

● రెన్యువల్ అయితే పాత పాస్‌పోర్టు నంబరు, ఇతర వివరాలు పొందుపరచాలి.

● దరఖాస్తును సబ్‌మిట్ చేశాక మార్పులు, చేర్పులకు అవకాశం ఉండదు.

● సబ్‌మిట్ చేయగానే రిఫరెన్స్ నంబర్ (ఏఆర్ఎన్) వస్తుంది. పెద్దలకు రూ. 1,500, పిల్లలకు రూ. 1,000 చొప్పున రుసుము చెల్లించాలి. ● ఏ రోజు, ఎన్ని గంటలకు ఎక్కడికి రావాలో సూచిస్తారు.

● చిరునామా, గుర్తింపు పత్రం, పుట్టినరోజు ధ్రువీకరణ పత్రం అసలువి ఉండాలి. ప్రభుత్వం సూచించిన 12 రకాల పత్రాల్లో ఏ ఒక్కటి తీసుకెళ్లినా చిరునామా గుర్తింపుగా పరిగణిస్తారు.

● దరఖాస్తు ఫీజు చెల్లించిన పత్రం ప్రింట్ తీసుకోవాలి. చిరునామా, పుట్టిన రోజు, ధ్రువీకరణ పత్రం అసలు, జిరాక్స్ ప్రతులతో కేటాయించిన సమయానికి అర గంట ముందే పాస్‌పోర్టు సేవా కేంద్రానికి చేరుకోవాలి.

● అసలు పత్రాలు పరిశీలించి ఒక సీరియల్ నంబరు ఇస్తారు. చరవాణికి సదరు నంబరు వస్తుంది. ఈ సంఖ్యా సాయంతో స్టేటస్ తెలుసుకోవచ్చు.

● చివరిగా పోలీసు విచారణ ఉంటుంది. అన్నీ సక్రమంగా ఉంటే నివేదికను పైఅధికారులకు పంపుతారు. ఆ తర్వాత ఎలక్ట్రానిక్ చిప్‌తో కూడిన పాస్‌పోర్టు వస్తుంది.

దిత్వా.. అప్రమత్తంగా ఉండాలంతా

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: దిత్వా తుపాను ప్రభావం జిల్లాపై ఉంటుందనే సమాచారం నేపథ్యంలో అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ శ్రీధర్ ఆదేశించారు. తుపాను పరిస్థితులను ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయి, జిల్లా అధికారులతో శనివారం ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్‌రూం ఏర్పాటు చేసి 21 మంది సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఎక్కడ ఎలాంటి సమస్య ఉత్పన్నమైనా ప్రజలు అధికారుల దృష్టికి తేవాలని కోరారు.

వీళ్లు మేశారు.. వాళ్లు అమ్మేశారు

ప్రొద్దుటూరు శివారులోని ఓ అనధికారిక లే-అవుట్

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం గత అక్టోబరు 23న లే-అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం(ఎల్ఆర్ఎస్) అమలుకు ఆదేశాలు జారీ చేసింది. 2025 జూన్ 30కు ముందుగా రిజిస్ట్రేషన్ అయిన వాటిని క్రమబద్ధీకరణకు అర్హతగా పేర్కొంది. నిర్దేశిత గడువులో ఆశించిన ప్రతిస్పందన లేకపోవడంతో 2026 జనవరి 23 వరకు గడువు పొడిగించింది. ఆచరణలో అనధికారిక లే-అవుట్లు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ క్రమబద్ధీకరణకు ముందుకు రాకపోవడంపై అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఈ పరిస్థితికి కారణం ఉద్యోగుల్లోని ఇంటి దొంగలనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఉమ్మడి జిల్లాలో అనధికారిక లేఅవుట్ల వివరాలు...

నియోజకవర్గం పేరు	అనధికారికం	విస్తీర్ణం (ఎకరాల్లో)
ప్రొద్దుటూరు	110	539
పులివెందుల	87	469
జమ్మలమడుగు	37	192.40
బద్వేలు	40	196
మైదుకూరు	34	176
కమలాపురం	46	220.80
రాయచోటి	34	170
రైల్వేకోడూరు	36	208.80
రాజంపేట	10	120

ఖజానాకు జమకాని సొమ్ములు

నిబంధనల ప్రకారం గృహ, భవన తదితర కట్టడాలకు నిర్మాణ ఆకృతుల జారీకి 14 శాతం చొప్పున, 5 శాతం నాలా పన్నులను పంచాయతీ, రెవెన్యూ అధికారులు వసూలు చేయాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించిన సొమ్ము స్థానిక సంస్థల ఖజానాకు పూర్తిస్థాయిలో జమ కాలేదు. కొన్నిచోట్ల ఇంటి దొంగలు చేతివాటం ప్రదర్శించి జేబులు నింపుకొన్నారు. ఇదే అదనుగా ఉమ్మడి జిల్లాలో స్థిరాస్తి వ్యాపారులు కొందరు బరితెగించారు. గ్రామపంచాయతీల నుంచి అమోదం లేకుండా 434 అనధికారిక లే-అవుట్లలో నిబంధనలకు విరుద్ధంగా 2,293 ఎకరాలను నివేశన ప్లాట్లుగా ఏర్పాటు చేసి విక్రయించారు.

పంపినా పర్యవేక్షించడం లేదు

కడప పట్టణాభివృద్ధి సంస్థ(కుడా) ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలో ఎల్ఆర్ఎస్ పథకం అమలు తీరును సమీక్షిస్తున్నారు. నియోజకవర్గాల వారీగా సేకరించిన అనధికారిక లే-అవుట్ల వివరాలను పంచాయతీ కార్యదర్శులకు పంపారు. ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ చేసిన ప్లాట్ నుంచి 70 శాతం స్థానిక సంస్థలకు ఆదాయాన్ని బదలాయింపు చేస్తామని చెబుతున్నారు. తద్వారా గ్రామపంచాయతీలకు అదనపు రాబడి వచ్చే అవకాశం ఉన్నా కార్యదర్శులు సద్వినియోగం చేసుకోవడం లేదు. క్షేత్రస్థాయిలో ప్లాట్ల యాజమానుల వద్దకు వెళ్లి ఎల్ఆర్ఎస్ కింద దరఖాస్తు చేసేలా పర్యవేక్షించడం లేదు. ఈ విషయమై డీపీవో రాజ్యలక్ష్మిని 'న్యూస్‌టుడే' వివరణ కోరింది. దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదుకు ప్రత్యేక కార్యచరణ చేపడతామని తెలిపారు.

(c) eenadu

దిత్వా తుపాన్‌ను ఎదుర్కొంటాం : ఎస్పీ

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: దిత్వా తుపాను దృష్ట్యా జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉందని ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలు, బలగాలు సన్నద్ధంగా ఉన్నాయన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు ఫోన్ చేస్తే తక్షణ సహాయక చర్యలు చేపడుతామన్నారు.

అన్నదాతలూ.. దళారుల చేతిలో మోసపోవద్దు

కర పత్రాలను చూపుతున్న డీఏవో చంద్రానాయక్, ఏడీఏ అనిత, తదితరులు

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: ఆరుగాలం కష్టపడి పండించిన వరిధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే కనీస మద్దతు ధర క్వింటాకు రూ.2,389తో అమ్ముకోవాలని వ్యవసాయశాఖ జిల్లా అధికారి చంద్రానాయక్ సూచించారు. ప్రొద్దుటూరు మండలం చెన్నమరాజుపల్లెలో శనివారం ఎంఏవో వరహరికుమార్ అధ్యక్షతన 'రైతన్న మీ కోసం' ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన ఏడీఏ అనితాతో కలిసి రైతు ప్రయోజనాల కర పత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యంలో తేమ 17 శాతం కంటే తక్కువ ఉండాలని, ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని కామనూరు, ఉప్పరపల్లెల్లోని రైతు సేవా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకెళ్లి రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవచ్చునని చెప్పారు.

కొనసాగిన బడి బస్సుల తనిఖీలు

బస్సులో అత్యవసర ద్వారాన్ని పరిశీలిస్తున్న బ్రేక్ఇన్‌స్పెక్టరు విజయభాస్కర్

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా రెండో రోజు శనివారం బడి బస్సుల తనిఖీలు నిర్వహించారు. అందులో భాగంగా 53 బస్సులు ఆర్టీవో కార్యాలయానికి రాగా వాటిల్లో 27 మాత్రమే కండీషన్‌లో ఉన్నాయని.. మిగిలిన బస్సులకు తగు మరమ్మతులు అవసరమని రవాణాశాఖ అధికారులు నోటీసులు జారీ చేసి వెనక్కు పంపించారు.

వృథాగా రూ.లక్షలు.. అత్యవసరానికీ అవస్థలు

బద్వేలు ఆర్టీసీ బస్టాండులో ఇదీ పరిస్థితి

–న్యూస్‌టుడే, బద్వేలు

ప్రజా రవాణా సంస్థ ఏది చేసినా వ్యాపార కోణంలోనే ఆలోచిస్తోంది. కనీస వసతులను పట్టించుకున్న పాపాన పోవడంలేదని ప్రయాణికులు అంటున్నారు. సౌకర్యాల కల్పనలో తమకేమీ పట్టనట్లుగా బద్వేలులో అధికారులు వ్యవహరిస్తున్నారు. పురపాలక సంఘ అధికారులు నిర్మించిన మరుగుదొడ్లే ఇందుకు నిదర్శనంగా కనిపిస్తోంది. పదేళ్ల కిందట లక్షలాది రూపాయలు వ్యయం చేసి ప్రయాణికుల కోసం మరుగుదొడ్లను నిర్మించి ఆర్టీసీ అధికారులకు అప్పజెప్పారు. అంతవరకు బాగానే ఉన్నా ఇంతవరకు వినియోగంలోకి తీసుకురాకపోవడం సంస్థ నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నిలుస్తోంది. రూ.15 లక్షల ప్రజాధనం వెచ్చించినా ప్రయోజనం లేకుండా పోయింది.

రోజుకు 15 వేలమంది రాకపోకలు

బద్వేలు ఆర్టీసీ డిపోలో 50 ఆర్టీసీ, 18 అద్దె బస్సులు నడుస్తున్నాయి. నిత్యం 12 వేల నుంచి 15 వేల మంది దాకా బస్టాండు నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. పురపాలక అధికారులు నిర్మించిన ఉచిత మరుగుదొడ్డి వినియోగంలో లేకపోవడంతో ఆర్టీసీ బస్టాండులో ఇదే అదనుగా చూసుకుని ప్రయాణికుల నుంచి అధిక రుసుం వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పురపాలకం నిర్మించిన మరుగుదొడ్డి వినియోగంలోకి వస్తే తమకు ఎక్కడ ఆదాయం తగ్గుతుందోనని ఆర్టీసీ అధికారులపై గుత్తేదారు ఒత్తిడిపెట్టి వినియోగంలోకి రాకుండా మోకాలడ్డుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఈ విషయాన్ని పురపాలక డీఈఈ సుమంత్ రెడ్డిని 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా ఆర్టీసీ బస్టాండులో మరుగుదొడ్లను త్వరలో వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ఆర్టీసీ బస్టాండులో వినియోగంలోకి రాని మరుగుదొడ్డు

రాయలసీమలో మరింత వేగంగా అడుగులు వేద్దాం

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పిలుపు

భాజపా రాయలసీమ జోన్ ప్రశిక్షణ వర్గ కార్యక్రమానికి హాజరవుతున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, తదితరులు

ఈనాడు, కడప, న్యూస్‌టుడే, జమ్మలమడుగు: రాయలసీమలో పార్టీ బలపడింది.. గ్రామ స్థాయిలోనూ బలమైన అడుగులు వేయాల్సిన అవసరం ఉందని పార్టీ శ్రేణులకు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. శనివారం వైఎస్ఆర్ కడప జిల్లా గండికోటలో రాయలసీమ జోన్ భాజపా మండలాధ్యక్షుల ప్రశిక్షణ (కార్యశాల) వర్గ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ 370 ఆర్టికల్‌తో పాటు ట్రిపుల్ తలాక్ రద్దు చేశారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో దేశం, రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీస్తోందన్నారు. మంత్రి వై.సత్యకుమార్ మాట్లాడుతూ మండల స్థాయిలో పార్టీ బలపడాల్సిన అవసరాన్ని వివరించారు. మండల స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, పార్టీ శ్రేణులకు బాధ్యతలు కల్పించడం తదితర అంశాలపై మూడు విభాగాలుగా ఏర్పాటు చేసిన కార్యశాలలో వివరించారు. పార్టీ రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ జకియాఖానం, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి, రాష్ట్ర నేతలు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వెంకట సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

కనికరం లేని కరకరాజు.. జగన్

జమ్మలమడుగు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కనికరం లేని కరకరాజు అని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి విమర్శించారు. ధనం, అధికారం లేకపోవడంతో రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరగలేదని చెప్పడం భావ్యం కాదన్నారు. శనివారం గండికోటలో ఆయన మాట్లాడుతూ సీమ జిల్లాల్లోని సుమారు 300 మంది భాజపా మండల అధ్యక్షులతో నిర్వహించిన సమావేశం విజయవంతమైందని సంతోషం వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం వచ్చిందన్నారు. ప్రధాని మోదీ సారథ్యంలో దేశం, రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. జగన్‌కు మాత్రం అది నచ్చడం లేదని విమర్శించారు. అయిదు నగరాల్లో పెద్ద పెద్ద భవనాలు ఉన్న ఆ నాయకుడికి పేదరికం అంటే ఏమిటో తెలుసునని ప్రశ్నించారు. సీఎంగా ఆయన పరిపాలన చూసిన ప్రజలు విసుగెత్తి పోయారన్నారు. పదవి, డబ్బు తప్ప మరేదీ పట్టించుకోని ఆయనకు అవి రెండూ లేకపోవడంతో ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు.

గండికోటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

ముస్లిమ్స్ (మహమ్మద్), (సయ్యద్), (షేక్), (పఠాన్) కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు ముస్లిమ్స్ (మహమ్మద్), (సయ్యద్), (షేక్), (పఠాన్) కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' ముస్లిమ్స్ (మహమ్మద్), (సయ్యద్), (షేక్), (పఠాన్) అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, నవంబర్ 30న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

ఎంపీ సీఎం రమేష్ తల్లి మృతికి నివాళి

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: రైల్వే స్టాండింగ్ కమిటీ ఛైర్మన్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ తల్లి రత్నమ్మ చిత్రపటానికి భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, నాయకులు నివాళులు అర్పించారు. శనివారం ఎర్రగుంట్ల మండలం పోట్లదుర్తిలోని సీఎం రమేష్ నివాసంలో చింతకుంట రత్నమ్మ చిత్రపటానికి వారు పుష్పాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ మార్గదర్శకురాలైన మాతృమూర్తిని కోల్పోవడం సీఎం రమేష్ కుటుంబ సభ్యులకు తీరని లోటు అని ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

● రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ తల్లి రత్నమ్మ చిత్రపటానికి శనివారం నివాళులు అర్పించారు. సీఎం రమేష్ కుటుంబ సభ్యులతో మాట్లాడి చింతకుంట రత్నమ్మ మృతి బాధాకరమన్నారు.

జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయండి

పోలీసు అధికారులతో చర్చిస్తున్న జడ్జి భార్గవి

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: డిసెంబరు 13వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని జమ్మలమడుగు జూనియర్ సివిల్ జడ్జి భార్గవి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కోర్టులో న్యాయవాదులు, జమ్మలమడుగు సబ్ డివిజన్‌లోని పోలీసు, ఎక్సైజ్‌శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కక్షిదారులకు అవగాహన కల్పించి వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని కోరారు. లోక్ అదాలత్‌లో కేసు పరిష్కారమైతే ఇరువురు గెలిచినట్లేనని చెప్పారు.

యువకుడి ఆత్మహత్య

వినోద్ (పాత చిత్రం)

చాపాడు, న్యూస్‌టుడే: చాపాడు మండలం చిన్నగురువలూరుకు చెందిన కుచ్చుపాప వినోద్ (26) ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ చిన్నపెద్దయ్య తెలిపారు. వినోద్ గత కొన్నాళ్లుగా కడపలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తున్నారని ఎస్ఐ చెప్పారు. శనివారం ఉదయం అనుమానాస్పదంగా మృతి చెందిన విషయం తెలుసుకుని ఇంటికి వెళ్లి విచారించామన్నారు. వినోద్ తల్లి సుబ్బలక్షుమ్మ ఐదు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందారని, ప్రేమలో విఫలమై మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని తండ్రి వీరయ్య ఫిర్యాదు మేరకు, మృతదేహాన్ని ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టామన్నారు.

హత్యాయత్నం కేసు నమోదు

కొండాపురం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని దత్తాపురం గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ, బుడిగి అంజిపై అదే గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు దాడికి పాల్పడినట్లు తాళ్లప్రొద్దుటూరు ఎస్సై శివనాగిరెడ్డి శనివారం తెలిపారు. ఎస్సై వివరాల మేరకు.. దత్తాపురం గ్రామంలో ఓ వివాహ ఊరేగింపులో పాటల విషయంతో గొడవ జరిగినట్లు తెలిపారు. అలాగే పాత గొడవల నేపథ్యంలో లక్ష్మీనారాయణ, బుడిగి అంజిపై అదే గ్రామానికి చెందిన వీరాంజనేయులు, రవి, వెంకటేష్ అలియాస్ రాకేష్, సుబ్బరాయుడు అనే వ్యక్తులు దాడికి పాల్పడినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు నలుగురిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై వివరించారు.

మూగజీవాల అక్రమ తరలింపు

కంటెయినర్లలోని మూగజీవాలు

ఎర్రగుంట్ల: ఎర్రగుంట్ల మీదుగా అక్రమంగా మూడు కంటెయినర్లలో తరలిస్తున్న మూగజీవాలను విశ్వహిందూపరిషత్తు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సభ్యులు అడ్డుకున్నారు. శనివారం ఎర్రగుంట్ల మీదుగా అక్రమంగా మూగ జీవాలను తీసుకువెళ్తున్న వీటిని అడ్డుకుని పరిశీలించారు. ఒక వాహనంలో గేదెలు ఉండటంతో వదిలివేశారు. మరో రెండింటిలో ఎద్దులు, ఆవులు ఉన్నట్లు వారు అనుమానిస్తుండటంతో వాటిని పరిశీలించేందుకు ఎర్రగుంట్ల పోలీసుస్టేషన్‌కు తరలించారు. వీటిని పరిశీలించాక చర్యలు తీసుకుంటామని ఎస్సై నాగమురళీ తెలిపారు. ఆ సంఘటన స్థలానికి భారీగా నాయకులు, కార్యకర్తలు, అయ్యప్ప స్వామి భక్తులు చేరుకున్నారు.

బద్వేలులో అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

పట్టుబడిన నిందితుడు, స్వాధీనం చేసుకున్న ఆభరణాలను చూపుతున్న పోలీసులు

బద్వేలు, న్యూస్‌టుడే: పట్టణంలోని నెల్లూరురోడ్డులో శనివారం అంతర్రాష్ట్ర దొంగ దాస్ శ్రీరామ్‌ను పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. అతని నుంచి రూ.8.60 లక్షల విలువైన వెండి, బంగారం ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్ శనివారం విలేకరులకు తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు 9వ తేదీన స్థానిక సిద్దవటంరోడ్డులోని మసీదు కాంప్లెక్స్ జేబీ సిల్వర్ గోల్డ్ షాపులో రూ 8.60 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలు చోరీకి గురయ్యాయి. దుకాణం యజమాని జబీబుల్లా ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. పట్టణ సీఐ లింగప్ప, ఎస్సై సత్యనారాయణ పోలీసు సిబ్బంది చోరీ ఘటనకు సంబంధించి సీసీ పుటేజీ, వేలిముద్రల ఆధారంగా అంతర్రాష్ట్ర దొంగ శ్రీరామ్‌ను గుర్తించారు. ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లా ఆస్కా తాలుకా కలసందాపూర్‌కు చెందిన ఇతనిపై పలు చోరీ కేసులు అక్కడ పోలీసు స్టేషన్లలో ఉన్నాయి. ఈ కేసుల్లో జైలుకు కూడా వెళ్లి వచ్చాడు. నిందితుడిని బద్వేలు న్యాయస్థానంలో హాజరు పెట్టినట్లు డీఎస్పీ తెలిపారు. ఇతను అదే ప్రాంతానికి చెందిన రావుల బినోద్, తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన పోతురాజు, అతని సోదరుడు మౌలాలీతో కలిసి బద్వేలుకు వచ్చి చోరీకి పాల్పడినట్లు డీఎస్పీ తెలిపారు. త్వరలో వీరిని కూడా అరెస్ట్ చేయనున్నట్లు తెలిపారు. అతి త్వరగా కేసును ఛేదించిన పట్టణ సీఐ లింగప్ప, పట్టణ ఎస్సై సత్యనారాయణ, పోలీసు సిబ్బందిని ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, డీఎస్పీ ఈ సందర్భంగా అభినందించారు.

మట్టి కట్టలు.. పట్టించుకోక దట్టంగా కోతలు

మట్టి కట్టపై దట్టంగా పెరిగిన ముళ్ల పొదలు

మట్టి కోతకు గురై ఇలా..

పైడిపాళెం జలాశయం మట్టి కట్టపై దట్టంగా ముళ్ల కంపలు దర్శనమిస్తున్నాయి. పలు చోట్ల మట్టి కోతకు గురైంది. కొండాపురం శివారు ప్రాంతంలోని గండికోట ఎత్తిపోతల పథకం నుంచి కృష్ణా జలాలను సింహాద్రిపురం మండలంలో నిర్మించిన పైడిపాళెం జలాశయానికి తరలించేలా రూపకల్పన చేశారు. మొత్తం 6 టీఎంసీల నీటిని నిల్వ చేసేవిధంగా జలాశయాన్ని నిర్మించగా, ప్రస్తుతం 5.1 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టు మట్టికట్టపై అక్కడక్కడ కోతకు గురికావడంతో రానున్న రోజుల్లో లీకులేర్పడే ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జలాశయాన్ని పరిశీలించి ముళ్ల పొదలను తొలగించి, కోతకు గురైన మట్టి కట్టల పునరుద్ధరణకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. **-ఈనాడు, కడప, -న్యూస్‌టుడే, కొండాపురం**

LAND FOR SALE

అన్నమయ్య జిల్లాలోని కోడూరు (తూర్పు) రెవిన్యూ లెక్క దాఖలో గల 8 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మబడును

సంప్ర: 93816 05582 77998 89944

శబరిమలకు ప్రత్యేక బస్సులు

జమ్మలమడుగు: అయ్యప్ప స్వామి భక్తుల కోసం శబరిమలకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు జమ్మలమడుగు డీఎం సుబ్బమ్మ తెలిపారు. శనివారం స్థానిక డిపో కార్యాలయంలో మాట్లాడుతూ భక్తులు, ప్రజలకు ఆర్టీసీ అధికారులు ఈ అవకాశం కల్పించారన్నారు. ఇంద్ర ఏసీ, అల్ట్రాటెక్, సూపర్ లగ్జరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. బస్సు బుకింగ్ చేసిన గురుస్వామికి రూ.2 వేలు కమీషన్‌తోపాటు ఏడుగురు భక్తులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. పూర్తి వివరాలకు 99592 25778 నంబరుకు సంప్రదించాలని కోరారు.

MYDUKUR MUNICIPALITY

(1st Call)

'e' Procurement Tender Notice No.16/15th FCG 2020-21-2nd/E1 (01 no. of work)	Estimate cost : 7.00 Lakhs
'e' Procurement Tender Notice No.15/15th FCG 2020-21-2nd/E1 (01 no. of work)	Estimate cost : 40.00 Lakhs
'e' Procurement Tender Notice No.22/BPS LRS 2019-20/E1 (01 no. of work)	Estimate cost : 30.00 Lakhs
'e' Procurement Tender Notice No.3,4,5 /DMF/ 24-2025/E1 (03 no. of works)	Estimate cost : 43.60 Lakhs
'e' Procurement Tender Notice No.01 to 13/15th FCG 23-24(2nd)/E1 (13 no.of works)	Estimate cost : 70.58 Lakhs
'e' Procurement Tender Notice No.01/KUDA 24-25/E1 (1 no.of work)	Estimate cost : 40.00 Lakhs

Bid Document Downloading Start Time : **01.12.2025 @ 10.00 AM.**
Bid Document Downloading End Date : **15.12.2025 @ 5.00 PM.**
Last Date/Time of Receipt of Tender : **15.12.2025 @ 5.30 PM.**

Contact : Commissioner, Mydukur Municipality - 8008559302. Further details can be seen @ 'e' Procurement market place @ www.'e'procurement.gov.in Assistant Engineer, Contact No. 9494161444

Sd/- **Municipal Commissioner**, Mydukur Municipality

కువైట్‌లో పోరుమామిళ్ల వాసి మృతి

సుబ్బయ్య (పాత చిత్రం)

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దయరసాల గ్రామానికి చెందిన సూరే సుబ్బయ్య (40) గుండెపోటుతో కువైట్ దేశంలోని ఖైతాన్ ప్రాంతంలో మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. సుబ్బయ్య ఎంబీఏ చదివారు. ఉపాధి నిమిత్తం కువైట్ దేశంలోని ఖైతాన్ ప్రాంతంలోని ఒక కంపెనీలో విధులు నిర్వహిస్తున్నారు. భార్య కోమల, తమ్ముడు ప్రసాదు అక్కడే ఉపాధి పొందుతున్నారు. సుబ్బయ్య శుక్రవారం రాత్రి గుండెపోటుకు గురికాగా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఇతనికి ఇద్దరు కుమారులున్నారు. కుమారుడి మరణవార్త విన్న తల్లి సొమ్మసిల్లి పడిపోయారు. తెదేపా అభివృద్ధికి సుబ్బయ్య విశేష సేవలు అందించారు. అప్పులు చేసి ఉపాధి కోసం వెళ్లితే అక్కడ గుండెపోటుతో మృతి చెందాడని ఆర్థికంగా చితికి పోయిన ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, మృతదేహాన్ని కువైట్ నుంచి త్వరగా ఇంటికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. పెద్దయరసాల గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

EENADU e Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా Pioneer's కెఫిన్ లేని ఖర్జూరా గింజల కాఫీ, ఇన్‌స్టెంట్ ఎనర్జీ ఖర్జూరా పౌడర్ ప్రొడక్ట్స్ లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారీగా అన్ని జిల్లాలలోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 9121657059, 9347727294

BUSINESS OFFER

స్త్రీ/పు చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్స్‌డ్ ప్రాఫిట్ పొందండి! ✆ 7013203996/ 7013544075.

BUILDING CONSTRUCTION

కడపలో రెసిడెన్సియల్, కమర్షియల్ నిర్మాణాలకు ఆసక్తి ఉన్నవారు నిర్మాణ రంగంలో 30 సం॥ అనుభవం Er. M.శ్రీనివాసులు AMIE, BSc, LCE Sr. సివిల్ ఇంజనీర్. 8297757827.

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సిబిల్ స్కోర్: బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్: 7331161999/ 9851595951

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

HEALTH & CARE

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ యూరాలజీ & ఐవిఎఫ్ సెంటర్ 548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. 0877-2220244, 7659077770

కిడ్నీలో రాళ్ళు? ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్టు, కోత లేకుండా చికిత్స

కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు

యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపి, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్

Dr. K.HARSHA MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS CONSULTANT UROLOGIST & ANDROLOGIST

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్ స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి.

గత 20 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా॥ యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్

డా॥ యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు

0877-2222606 7337556382

CARDIOLOGY

డా॥సి.వెంకటరమణ, M.D., D.M., (కార్డియాలజీ) ప్రముఖ గుండె వైద్యనిపుణులు, సంపూర్ణ గుండె చికిత్స ఇ.సి.జి. 2D& కలర్ డాప్లర్, పీడియాట్రిక్, చిన్నపిల్లలు గుండె స్కానింగ్, పేస్‌మేకర్, ఇంప్లాంటేషన్, 24 గం.లు ఇంటెన్సివ్‌కేర్ సదుపాయం. ప్రముఖ స్త్రీ వైద్యనిపుణులు డా॥ ఆర్.నిరుపమ MBBS, D.G.O. (24గం.లు ఎమర్జెన్సీ, ICU, Cathalab CTOT Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు.) Dr. ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ, EHS, WJHS, All Types of Insurance Available. APSPDCL, ప్రభుత్వ ఉద్యోగులకు రీ ఎంబర్స్‌మెంట్స్ సౌకర్యం కలదు. వెంకటరమణ హార్ట్ & మెటర్నిటి హాస్పిటల్, రెడ్డి&రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 0877-2258183, 94901 09100.

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌సైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ పుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్

* పక్షవాతం, మూర్ఛ వ్యాధి
* తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి
* నరములు, కండరముల జబ్బులు
* మెదడు & వెన్నెముక ఇన్‌ఫెక్షన్
* తల, కాళ్లు చేతులు వణుకుట
* మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు

డా॥ యమ్. సుధాకర్ రావు MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు

10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి 0877-2250600 9246770603

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రామచంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచిన వారు 9399955545.

HOUSE FOR SALE

ప్రొద్దుటూరు వసంతపేట, టెలిఫోన్ కాలనీలో ఉన్న 4.2 సెంట్లు స్థలంలో ఉన్న 2 ఇళ్ళు అమ్మకానికి కలవు. Cont: 8806514048, 9849824270.

LAND FOR SALE

Land For Sale: 20.4 ఎకరాల పొలం అమ్మబడును. శ్రీకాళహస్తి నుండి 10 Km, చెన్నై రోడ్. 9444174822, 9840037133, 7904825478.

కడపజిల్లా-రాజంపేట మండలం చక్రంపేట విలేజ్‌లో మెయిన్‌రోడ్‌కు నార్త్‌ఫేస్ 38X105=10 సెంట్ల ఖాళీ జాగా. సెంటు 15 లక్షలు ✆ 9912944613.

శ్రీకాళహస్తినుండి తడ హైవే రోడ్డుకి 2.5km, మట్టి రోడ్డుకి 76ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి గలదు, కెనాల్ వాటర్, బోర్ సౌకర్యం, కొబ్బరి తోటలకు అనుకూలం, 12.5L/Acre. 9849055557.

PLOT FOR SALE

Tirupati-Avilala area Near Highway, 40 Ank (30X48) South Facing plot 70L, Price Negotiable ✆ 8317588227, 9885450445.

కడప కలెక్టర్ ఆఫీసు ఎదురుగా గల ARP కాలనీలో 33x66 కొలతలు గల 5 సెంట్లు ఉత్తర ముఖం స్థలం అమ్మబడును. సం॥ 9963288480.

తిరుపతి -A రంగంపేట మోహన్ బాబు స్కూల్ వెనుక 30x44 అం॥ ఈస్ట్/ వెస్ట్ ఫేసింగ్ ప్లాట్స్ అమ్మబడును. ✆ 73828 81119, 90147 27359.

TO LET

COMMERCIAL

ITI సర్కిల్ ఫ్లైఓవర్ బ్రిడ్జ్ క్రింద పార్క్ దగ్గర BNR రైస్ మిల్ ప్రక్కన 7400 SFT గల గోడౌన్ బాడుగకు ఇవ్వబడును. సెల్: 9848277001, 9110593250.

JOBS

Required: Farm Manager. Farm on the Cuddapah–Tirupati Highway seeks a dynamic, experienced Farm Manager with strong farming knowledge. Must manage daily operations independently, supervise day-to-day farm activities, and ensure smooth operations. Staying on-site or daily commute required. Email: kadapafarm 2025 @gmail.com WhatsApp (Resumes Only): 9154338979.

Wanted PRO's for Admissions - Jeevan Jyothi Junior College and Edify Proddatur. Cell: 9440914765, 9908278718.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 99490 21122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలీకాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95736 91122.

ప్రముఖ ఫ్యాక్టరీలో పనిచేయుటకు 4సం॥ అనుభవం కల్గిన సేల్స్ రెప్రజెంటేటివ్స్ కావలెను. అర్హత ఏదీ డిగ్రీ&ఇంగ్లీష్ కంప్యూటర్ పరిజ్ఞానం ✆ 63024 32657.

ఎలక్ట్రీషియన్లు కావలెను. APSPDCL పరిధిలో చిత్తూరు, నెల్లూరు, కడప, కర్నూలు & అనంతపురం జిల్లాల్లో వర్క్స్ చేయుటకు ఎలక్ట్రీషియన్లు, హెల్పర్లు, సూపర్‌వైజర్లు కావలెను. జీతం 20K To 30K. Con: 73307 05344, 089131 41574.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషంట్స్‌ని, పిల్లలను చుసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ: 18K ✆ 96402 58899, 96404 68899

ప్రొద్దుటూరు D&C అసోషియేట్స్‌లో పనిచేయుటకు ఇంటర్/డిగ్రీ చదివి Comp. Operator గా పని చేయుటకు మహిళలు కావలెను. శాలరీ: 10 -12K స్టార్టింగ్. ✆ 9642484707.

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజిలో అడ్మిషన్స్ కొరకు PRO's (Male/Female) కావలెను. సంప్ర: ✆: 8465005959.

ఫ్యాషన్ బొటిక్యూ & శారీస్ షాపులో పనిచేయుటకు టైలర్స్ మరియు మాస్టర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. అహ్మద్‌సాహెబ్ వీధి, కడప. ✆ 9966222870.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మండలంలో పనిచేయుటకు ఫ్రిడ్జ్, వాషింగ్ మెషిన్, టీవీ & ఇతర హోమ్ అప్లయెన్సెస్ ప్రొడక్ట్స్ లో సేల్స్ & సర్వీస్ అనుభవం గలవారు కావలెను, కనీసం 10 సం అనుభవము గలవారు మాత్రమే apply చేయండి. Garuda Mart India Pvt Ltd ✆ 93640 99698, 9353400245.

రామకృష్ణ బిల్డర్స్, Hyd, Vja న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల స్టాఫ్ కావలెను. భోజనం వసతి, మంచి జీతం. ✆ 94918 21122, 94916 51122.

ప్రభుత్వ పాఠశాలలో అవుట్సోర్సింగ్ పద్ధతిలో Vocational Faculty కావలెను, జీ: 28000, అన్ని కాంట్రాక్ట్ ఉద్యోగాలకు # 9848771117, 9849848817

పల్లా హాస్పిటల్, 7రోడ్స్ సర్కిల్, కడప నందు పనిచేయుటకు వార్డు బాయిస్, నర్సింగ్ స్టాఫ్ కావలెను. Contact: 9849040153.

FACULTY/ TEACHERS

Wanted Teachers Preprimary Teachers, Primary Teachers - Hindi Teachers & Vice Principals. Kadapa. Cell: 9966947823.

DRIVERS

కాంపర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ॥ 25K/- కంపెనీలో హెల్పర్స్ జీ॥ 15K/- కా॥. RK ఎంటర్‌ప్రైజెస్. 9666500009/ 9666300009.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే

Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

ప్రొద్దుటూరు

● ప్రొద్దుటూరు ● జమ్మలమడుగు ● బద్వేలు ● మైదుకూరు

మంత్రి మెచ్చిన మాస్టారికి సన్మానం

ఉపాధ్యాయుడు హయత్‌బాషాను సన్మానిస్తున్న ఎంఈవోలు ఓబులేసు, రామయ్య, ఉపాధ్యాయ బృందం

కొండాపురం, న్యూస్‌టుడే: వినూత్న బోధన పద్ధతులను అమలు చేస్తూ విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికితీసేందుకు ఉపాధ్యాయుడు హయత్‌బాషా కృషి చేస్తున్నారని ఎంఈవోలు ఓబులేసు, రామయ్య పేర్కొన్నారు. శనివారం తాళ్లప్రొద్దుటూరు మెయిన్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ బృందంతో కలిసి హయత్‌బాషాను ఘనంగా సన్మానించారు. హయత్‌బాషా బోధన తీరును మంత్రి నారా లోకేశ్ అభినందించడం తెలిసిందే.

ఉపాధ్యాయ సమస్యలపై మంత్రికి వినతిపత్రం

మంత్రి సత్యకుమార్‌కు వినతి పత్రం అందిస్తున్న శ్రీనివాసులు రెడ్డి, కొండయ్య, తదితరులు

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: భాషా పండిట్ల ఉన్నతీకరణ తర్వాత మిగిలిపోయిన లాంగ్వేజ్ పండిట్ల పోస్టులను ప్రాథమిక స్థాయిలో పనిచేస్తూ అర్హత కలిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతుల ద్వారా అవకాశం కల్పించాలని భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు అంకాల్ కొండయ్య తెలిపారు. ఈ మేరకు ప్రొద్దుటూరులో వైద్యఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు గంగాధర్, కన్నయ్య, సాయికుమార్, ప్రసాద్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత

స్పందనకు వందనం

మైదుకూరు: మైదుకూరు పట్టణం మార్కెట్ కమిటీ ఎదురుగా పెద్దఎత్తున పేరుకున్న చెత్తను పుర సిబ్బంది తొలగించారు. పరిసరాల పరిశుభ్రత దిశగా చర్యలు తీసుకున్నారు.

విద్యార్థులను పరీక్షించిన వైద్య బృందం

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు వసంతపేట పురపాలక ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్నం కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన విద్యార్థులను కడప రిమ్స్ వైద్య బృందం శనివారం పరీక్షించింది. పాఠశాల వంట గదిని పరిశీలించిన బృందం శుభ్రంగా లేదని గుర్తించి సరి చేసుకోవాలని ప్రధానోపాధ్యాయుడికి సూచించింది. వైద్యులు మాట్లాడుతూ వంటకు వినియోగించే సరకులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.

రాత్రిళ్లు రెచ్చిపోతున్న ఇసుకాసురులు

కొమ్ముకాస్తున్న నేతలు, పోలీసులు

–న్యూస్‌టుడే, చాపాడు

చాపాడు రాణా వద్ద పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లు

ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం ప్రవేశపెట్టగా దీన్ని కొందరు వ్యాపారంగా మలుచుకుని రాజకీయ పలుకుబడితో రాత్రివేళల్లో సైతం రవాణా చేస్తూ జోరుగా వ్యాపారం సాగిస్తున్నారు. చాపాడు మండలం తిప్పిరెడ్డిపల్లె, కమలాపురం మండలం కంచన్నగారిపల్లె వద్ద పెన్నా నదిలో గత కొద్దిరోజులుగా అక్రమార్కులు పోటాపోటీ ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తున్నారు. నదిలో ఇసుక తోడుతున్నది, రవాణా చేస్తున్నది ఎవరి అడ్డాలో ఎవరు ప్రవేశిస్తున్నారనే విషయాలపై ఏర్పడుతున్న వివాదాలు ముదురుతున్నాయి. సమస్య పోలీసుల దృష్టికి పోవడం, తిరిగి నేతలు ఫోన్లు చేయడం వాహనాలను వదిలేయడం జరుగుతూ వస్తోంది. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు ఇసుక రవాణా చేసుకోవాల్సి ఉండగా రాత్రిళ్లు తిరగరాదని గ్రామ నౌకర్లను ముందుగా ఏట్లోకి పంపించి, తర్వాత రాజకీయ ప్రతాపం చూపిస్తున్నారు. ఈ తతంగమంతా గత కొద్దిరోజులుగా జరుగుతుండగా శుక్రవారం చాపాడు పోలీసులు ఒక అడుగు ముందుకేశారు. అర్ధరాత్రి వేళ ఎనిమిది ట్రాక్టర్లు పట్టుకుని తహసీల్దారుకు అప్పజెప్పగా జరిమానా విధించారు. సంబంధిత గ్రామాల్లో భూగర్భ జలాలు తగ్గకుండా, ట్రాక్టర్ల రవాణాతో ఇబ్బంది ల్లేకుండా పోలీసులు, రెవెన్యూ అధికారులు దృష్టి పెట్టి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

తెదేపాతోనే రాష్ట్రాభివృద్ధి

కరపత్రాలు పంపిణీ చేస్తున్న రితేష్‌రెడ్డి, నాయకులు

కలసపాడు, న్యూస్‌టుడే: తెదేపాతోనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త రితేష్‌రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం వారు మండలంలోని కలసపాడు, చెన్నుపల్లెలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీచేసి ప్రజలు, రైతులతో మాట్లాడారు. కలసపాడు-అక్కివారిపల్లెలో రూ.50 లక్షలతో తారురోడ్డు, చెన్నుపల్లెలో రూ.50 లక్షలతో సిమెంటు రహదారి నిర్మాణానికి భూమి పూజ చేశారు. కలసపాడులోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో స్మార్ట్‌కిచెన్, నూతనంగా రూ.2.50 కోట్లతో నిర్మిస్తున్న బాలుర వసతిగృహాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్డీసీ డైరెక్టరు రంతూ, మండల పార్టీ అధ్యక్షుడు జి.వెంకటరామిరెడ్డి, టౌన్ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్‌రెడ్డి, నాయకులు పట్టాభిరెడ్డి, సలీం, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి

మాట్లాడుతున్న తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి

కొండాపురం, న్యూస్‌టుడే: వ్యవసాయ సహకార సంఘాలు రైతుల సంక్షేమానికి కృషి చేయాలని జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి, మండల ఎన్డీయే కూటమి నాయకుడు శివనారాయణరెడ్డి అన్నారు. శనివారం తాళ్లప్రొద్దుటూరు గ్రామంలో ఆంధ్రప్రగతి రైతు సహకార సేవా సంఘం జనరల్ బాడీ సమీక్ష సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బ్యాంకు ఛైర్మన్ వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతుల సంక్షేమం కోసం గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.కోటి 4 లక్షల బ్యాంకు ఆదాయాన్ని రైతుల ఖాతాలో విడతల వారీగా జమ చేసేందుకు తీర్మానం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టరు వెంకటేశ్వరరావు, రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు.. ఉపన్యాస పోటీల్లో దిట్టలు

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ప్రొద్దుటూరు శ్రీవిద్య జూనియర్ కళాశాల డైరెక్టర్ రామ్మోహన్‌రెడ్డి

ప్రొద్దుటూరు విద్య, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో వివిధ కళాశాల, పాఠశాలల్లో విద్యార్థులకు ప్రతిభాపాటవ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో ప్రతిభ చాటారు. 'కృత్రిమ మేధ (ఏఐ) వల్ల భవిష్యత్తులో వచ్చే మార్పులు' అనే అంశంపై జరిగిన పోటీల్లో ప్రొద్దుటూరు పట్టణంలోని శ్రీవిద్య జూనియర్ కళాశాల విద్యారుల్లో బైపీసీ విభాగం రెండో సంవత్సరానికి చెందిన మైథిలిరెడ్డి, సోమేశ్వరి, మొదటి సంవత్సరానికి చెందిన సౌమ్య వరుస విజేతలుగా నిలిచారు. వారికి కళాశాల డైరెక్టర్ రామ్మోహన్ బహుమతులు అందించారు. ❖ 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై జరిగిన పోటీల్లో ప్రొద్దుటూరు పట్టణంలోని టీవీఆర్ పాఠశాల విద్యార్థులు కీర్తి (9వ తరగతి), దీక్షిత (9వ తరగతి), సాయి ఆరాధ్య (8వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారు. వీరికి ఉపాధ్యాయులు విష్ణుప్రకాష్, సుధాకర్‌రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ❖ ప్రొద్దుటూరు పట్టణంలోని ఉషోదయ పాఠశాల విద్యార్థులు షాఫిన్ (7వ తరగతి), శ్రీజరెడ్డి (6వ తరగతి), నవీన్‌కుమార్ (8వ తరగతి) వరుస విజేతలుగా నిలవగా ప్రిన్సిపల్ స్వర్ణలత, ఇన్‌ఛార్జి పార్వతిరెడ్డి బహుమతులు అందించారు. ❖ ప్రొద్దుటూరు పట్టణంలోని విద్యాధరి పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థులు సమీర్, శాంతిప్రియ, తేజేశ్వరి (6వ తరగతి) మొదటి, రెండో, మూడో స్థానాల్లో నిలిచారు. వీరికి కరస్పాండెంట్ హేమలత, హెచ్‌ఎం ప్రియాంక బహుమతులు అందించారు.

ప్రొద్దుటూరులోని టీవీఆర్ పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఉపాధ్యాయులు విష్ణుప్రకాష్, సుధాకర్‌రెడ్డి

ప్రొద్దుటూరులోని ఉషోదయ పాఠశాలలో బహుమతులు ఇస్తున్న ప్రిన్సిపల్ స్వర్ణలత, ఇన్‌ఛార్జి పార్వతిరెడ్డి

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ప్రొద్దుటూరు విద్యాధరి పాఠశాల కరస్పాండెంట్ హేమలత, హెచ్‌ఎం ప్రియాంక

రసాభాసగా ప్రొద్దుటూరు పురపాలక కౌన్సిల్ సమావేశం

ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి, కమిషనర్ రవిచంద్రారెడ్డి వెళుతుండగావైకాపా కౌన్సిలర్ల ఆందోళన

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలక సంఘ అత్యవసర కౌన్సిల్ సమావేశం రసాభసగా ముగిసింది. శనివారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశానికి ఛైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి అధ్యక్షత వహించగా అతిథిగా ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి విచ్చేశారు. సమావేశం ప్రారంభమైన వెంటనే ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ క్యాంప్ క్లర్క్ ఓబులేసు బదులు శానిటేషన్ విభాగ ఉద్యోగి విజయ్ అజెండాను ఎందుకు చదువుతున్నారని అడిగారు. కమిషనర్ రవిచంద్రారెడ్డి జవాబు ఇస్తూ ఓబులేసుపై చర్యలు తీసుకోవాలని పురపాలక రీజినల్ డైరెక్టర్‌కు సిఫార్సు చేశానన్నారు. అజెండా రూపొందించడంలో కమిషనర్ కార్యదర్శి హోదాలో పరిశీలించి సంతకం చేసిన అనంతరమే ఆమోదించిన అంశాలు బయటకు వెళ్లాలన్నారు. గత కౌన్సిల్ అజెండా రూపొందించడంలో ఆర్థికపనమైన అంశంపై తాను సంతకం చేయలేని అంశం కూడా అజెండాలో రూపొందించారన్నారు. అజెండా రూపొందించడంలో కమిషనర్‌కు ఛైర్‌పర్సన్ మధ్య సమన్వయంగా ఉండాల్సిన క్యాంప్ క్లర్క్ నిర్లక్ష్యంగా వహించడంతో ఈ చర్యకు సిఫార్సు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఛైర్‌పర్సన్ ఆ సమయంలో మాట్లాడుతుండగా సమాధానం చెబుతున్నానని ఆగాలని, ఈ ఉద్యోగి నిర్లక్ష్యంగా వహించడం వలన కొన్ని సమాధానాలను చెప్పలేనని అందుకు తాను సభ నుంచి వెళ్లిపోతున్నట్లు కమిషనర్ చెప్పారు. కమిషనర్ జవాబుకు ఉపాధ్యక్షులు బంగారురెడ్డి, ఖాజా అభ్యంతరం తెలపడంతో పాటు సహచర కౌన్సిలర్లు వారికి మద్దతు తెలిపారు. పాలకవర్గ కౌన్సిలర్లు గట్టిగా మాట్లాడుతుండగా కమిషనర్‌తో పాటు ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి కూడా ఆ స్థానం నుంచి కిందకు దిగి వెళ్లారు. ఈ సమయంలో వైకాపా కౌన్సిలర్లు కమిషనర్ జవాబు చెప్పి వెళ్లాలని బయటకు వెళ్లకూడదని వాదించారు. ఈక్రమంలో తోపులాట చోటుచేసుకుంది. పోలీసులు కౌన్సిల్ సభ్యులను తొలగించడంతో ఎమ్మెల్యే, కమిషనర్‌లు సమావేశ సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. అజెండాలోని 22 అంశాలు ఏ ఒక్కటీ ఆమోదం పొందలేదు.

కనులపండువగా అయ్యప్పస్వామి గ్రామోత్సవం

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: హరిహరపుత్రుడు అయ్యప్పస్వామి గ్రామోత్సవాన్ని ఎర్రగుంట్లలో శనివారం కనులపండువగా నిర్వహించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య, అయ్యప్ప భక్తుల హరిహరపుత్రుడు నామస్మరణతో కనులపండువగా జరిగింది.

చాపాడు, న్యూస్‌టుడే: సిద్ధారెడ్డిపల్లెలో అయ్యప్పస్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి గ్రామంలో అయ్యప్ప మాలలు ధరించిన భక్తులు గుడి ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద ఎత్తున భిక్ష నిర్వహించారు.

గ్రామోత్సవంలో హరిహరపుత్రుడు అయ్యప్పస్వామి

పూజలు చేస్తున్న అయ్యప్ప భక్తులు

క్రికెట్ టోర్నమెంట్‌కు ఉపాధ్యాయుల ఎంపిక

ఎంపికైన ఉపాధ్యాయులు, పీడీలు

రాజుపాళెం, న్యూస్‌టుడే: మండలంలోని జడ్పీ హైస్కూల్లో ఉపాధ్యాయులకు, మోడల్ పాఠశాల నుంచి క్రికెట్ టోర్నమెంట్‌కు క్రీడాకారుల ఎంపిక చేసినట్లు ఎంఈవో ప్రసాదు శనివారం తెలిపారు. వీరిలో రామసుబ్బయ్య (వెలవలి), మోషే రవి (కొర్రపాడు), బాలచౌడయ్య (రాజుపాళెం), చక్రపాణిరెడ్డి (వెలవలి), విజయమోహన్‌రెడ్డి (రాజుపాళెం), శ్రీహరి (వెలవలి), మధుసూదన్ (తొండలదిన్నె), చంద్రమోహన్‌రెడ్డి, (టంగుటూరు), ఈశ్వరయ్య, ప్రసాదు, ఓబుళరెడ్డి (పర్లపాడు), శివకుమార్ (టంగుటూరు), కిశోర్ (పొట్టిపాడు), హుసేన్ భరత్ (ఏర్వపాళెం)లు ఉన్నారని వివరించారు. వీరికి డివిజను స్థాయిలో వచ్చేనెల 13, 14వ తేదీ పోటీల్లో పాల్గొంటారన్న తెలిపారు.

కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తేవాలి

మాట్లాడుతున్న కన్యాకుమారి ఎంపీ విజయ్‌వసంత్,

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటు వారి సమస్యలు పరిష్కరించాలని కన్యాకుమారి ఎంపీ విజయ్ వసంత్ పేర్కొన్నారు. శనివారం బద్వేలు పట్టణంలో సంఘటన్ సృజన్ అభియాన్ కమిటీ తరపున జరిగిన కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉన్నప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఉండేదన్నారు. తెదేపా, వైకాపాలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి టి.వెంకటనరసింహులు, లీగల్ సెల్ ఛైర్మన్ సోమశేఖర్, డీసీసీ అధ్యక్షురాలు ఎన్డీ.విజయజ్యోతి, పార్టీ నాయకులు అచ్యుతరాజు, నరసింహ, అన్వర్, సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గండికోటలో జెండా ఆవిష్కరణ

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని గండికోట గ్రామంలో భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించారు. శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గండికోట అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సాస్కి పథకం కింద రూ.78 కోట్లు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి, గ్రామ సర్పంచి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీలపై ఫిర్యాదు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ వైద్యుల్లా ఆర్‌ఎంపీలు వైద్యం చేస్తున్నారని సీఐటీయూ నాయకులు ఏసుదాసు, వినయ్‌కుమార్ ఆరోపించారు. శనివారం డీసీహెచ్‌ఎస్ డాక్టర్ హిమదేవి స్థానిక ప్రాంతీయ వైద్యశాలను తనిఖీ చేసేందుకు వచ్చిన సందర్భంగా ఆమెను కలిసి వినతిపత్రం అందజేశారు.

మహిళపై మందుబాబు వీరంగం

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు మండలం సి.బోయినపల్లెలో శనివారం కె.వెంకటసుబ్బయ్య మద్యం సేవించి వీరంగం తొక్కాడు. ఓ మహిళపై అసభ్యంగా ప్రవర్తించాడు. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు కె.వెంకటసుబ్బయ్యపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

శ్రద్ధాంజలి

కీ॥శే॥ సందడి వీరప్రతాపరెడ్డి
రియల్టర్
మరణం : 29.11.2025

వీరి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో...

కుటుంబసభ్యులు
గోకుల్‌నగర్-I, ప్రొద్దుటూరు.

ENDOWMENTS DEPARTMENT
Sri Sathyanarayana swamy Temple
Dantelapalli (V), B.Koduru (M), Kadapa District.
e-Procurement Tender
NIT.No.P/COE/316/2024 Dt:26.02.2024
E-Tenders are invited through the e-Procurement portal for the Construction of Mandapam. Interested bidders may visit the official website www.apeprocurement.gov.in for detailed information, eligibility criteria, and submission guidelines.
Trustee

పదవీ విరమణ శుభాకాంక్షలు
విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసి నేడు పదవీ విరమణ చేయుచున్న మా నాన్న శ్రీ సి.నాగేశ్వరరావు గారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
శ్రీ చింతల నాగేశ్వరరావు గారు M.A., B.Ed., B.P.Ed., Head Master, Z.P.H.S., నరసాపురం, S.A. కాశినాయన.
శ్రీమతి సి.విజయలక్ష్మి గారు
కుమార్తెలు : సి.భార్గవి M.Sc., B.Ed., సి.సందిని M.A., B.Ed.,
అల్లుళ్లు : పి.వెంకటసురేష్ S.I., యం.చైతన్యకుమార్ J.E.,
కుమారుడు : సి.సాయి సతీష్, B.D.S.

పదవీ విరమణ శుభాకాంక్షలు
వృత్తినే దైవంగా భావించి ఎందరో విద్యార్థినీ, విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించి నేడు పదవీ విరమణ చేయుచున్న శ్రీ చింతా ఓబులేసు గారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు. వారి శేషజీవితం ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటూ..
శ్రీ చింతా ఓబులేసు గారు M.Sc., B.Ed., H.M., మున్సిపల్ ఉర్దూ హైస్కూల్, కొత్తకొట్టాల, ప్రొద్దుటూరు.
ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల బృందం
మున్సిపల్ ఉర్దూ హైస్కూల్, కొత్తకొట్టాల, ప్రొద్దుటూరు.







(c) eenadu

రాయలసీమలో మరింత వేగంగా అడుగులు వేద్దాం

ఈనాడు, కడప, న్యూస్‌టుడే, జమ్మలమడుగు: రాయలసీమలో పార్టీ బలపడింది.. గ్రామస్థాయిలోనూ బలమైన అడుగులు వేయాల్సిన అవసరం ఉందని పార్టీ శ్రేణులకు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. శనివారం వైఎస్‌ఆర్ కడప జిల్లా గండికోటలో రాయలసీమ జోన్ భాజపా మండలాధ్యక్షుల ప్రశిక్షణ (శిక్షణ) వర్గ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పార్టీ మరింతగా పుంజుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. తెదేపా, జనసేన నేతలతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలన్నారు. మంత్రి వై.సత్యకుమార్ మాట్లాడుతూ మండల స్థాయిలో పార్టీ బలపడాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ జకియాఖానం, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమానికి హాజరవుతున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, తదితరులు

మాటల మాంత్రికుడు.. ఇంద్రజాల ప్రదర్శకుడు

వివిధ రంగాల్లో రాణిస్తున్న దరియా సుజన్‌కుమార్

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ కేంద్రం (ఎస్‌సీఈఆర్‌టీ)లో అసిస్టెంట్ ఎస్‌పర్ట్‌గా విధులు నిర్వర్తిస్తున్న దరియా సుజన్‌కుమార్ బహుముఖ ప్రజ్ఞాశాలి. మెజీషియన్‌గా పేరు తెచ్చుకున్న ఆయన పలు కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ సత్తా చాటుతున్నారు. ఐటీజీఎల్ పెండ్లిమర్రిలో సీఎం చంద్రబాబు సమక్షంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

● జిల్లాలోని ఎర్రగుంట్లకు చెందిన ఈయన తొలుత 2002లో వీఎన్‌పల్లె వల్లూర్తిలో లాంగ్వేజ్ పండిట్(హిందీ)గా బాధ్యతలు చేపట్టారు. తదుపరి నందలూరులోని పొత్తపి, సింహాద్రిపురంలోని గురజాల, కమలాపురంలోని సి.రాజుపాలెం, ఎర్రగుంట్ల జడ్పీ హెచ్‌ఎస్‌లో విధులు నిర్వర్తించారు. ఆపై 2019లో స్కూల్ అసిస్టెంట్(హిందీ)గా ఉద్యోగోన్నతి పొంది వీఎన్‌పల్లెలోని మొయిల్ చెరువు, పాయసంపల్లె జడ్పీహెచ్‌ఎస్‌లో విధులు నిర్వర్తించారు. అనంతరం ఎస్‌సీఈఆర్‌టీ నిర్వహించిన పరీక్షలో సత్తా చాటి ఈ ఏడాది మార్చి నుంచి ఎస్‌సీఈఆర్‌టీలో హిందీ అసిస్టెంట్ ఎక్స్‌పర్ట్‌గా పని చేస్తున్నారు.

● ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు.. ముఖ్యమంత్రి, మంత్రుల సభలు, సమావేశాలకు ఏళ్లుగా వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. స్వాతంత్య్ర, గణతంత్ర దినోత్సవాలలో పాటు గండికోట ఉత్సవాలు, పర్యాటక దినోత్సవాల సందర్భంగా వ్యాఖ్యాతగా వ్యవహరించారు. హిందీ, ఆంగ్ల భాషలకు లైవ్ ట్రాన్స్‌లేటర్‌గా సైతం చేశారు. వీటితో పాటు ఈవెంట్ ఆర్గనైజర్‌గా కూడా రాణిస్తున్నారు.

సీఎం చంద్రబాబు సమక్షంలో వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న సుజన్‌కుమార్



ఇంద్రజాల ప్రదర్శనలో సుజన్‌కుమార్

వందల పురస్కారాలు సొంతం

సుజన్‌కుమార్ ఏళ్లుగా మెజీషియన్‌గా రాణిస్తున్నారు. ఇప్పటి వరకు రెండు వేలకు పైగా ఇంద్రజాల ప్రదర్శనలు చేపట్టి ప్రేక్షకులను అబ్బుర పరిచారు. ప్రజల్లో మూఢ నమ్మకాలను పారదోలుతూ దేశ వ్యాప్తంగా హిందీ, తెలుగు, ఆంగ్ల భాషల్లో పలు రాష్ట్రాల్లో ప్రదర్శనలిచ్చారు. 2014లో జరిగిన రాష్ట్ర స్థాయి యువజనోత్సవాల్లో ప్రథమ బహుమతి అందుకున్నారు. ఈ నెల 9న ఏపీ మ్యాజిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజంపేటలో నిర్వహించిన ఇంద్రజాల మహోత్సవంలో ప్రతిష్ఠాత్మకమైన జాదురత్న రాష్ట్ర పురస్కారాన్ని పొందారు. ఇప్పటి వరకు రాష్ట్ర, జాతీయస్థాయి సంస్థల ద్వారా వందకు పైగా అవార్డులు సొంతం చేసుకున్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

ముస్లిమ్స్ (మహమ్మద్), (సయ్యద్), (షేక్), (పఠాన్) కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు ముస్లిమ్స్ (మహమ్మద్), (సయ్యద్), (షేక్), (పఠాన్) కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' ముస్లిమ్స్ (మహమ్మద్), (సయ్యద్), (షేక్), (పఠాన్) అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, నవంబర్ 30వ) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ పొందాలని యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

ఒంటిమిట్ట ఎస్సై అత్యుత్సాహం!

● అకారణంగా మాజీ సర్పంచిని ఠాణాకు తీసుకెళ్లిన వైనం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట ఎస్.ఐ.ప్రణయ్‌కుమార్ అత్యుత్సాహం ప్రదర్శించారు. మద్యం గొలుసు దుకాణం నిర్వహిస్తున్నారనే నెపంతో గొల్లపల్లె మాజీ సర్పంచి నరసింహులును తన నివాసం వద్ద నుంచి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లడం చర్చనీయాంశమైంది. స్థానికులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గొల్లపల్లెలో మద్యం అనధికారికంగా విక్రయిస్తున్నట్లు పోలీసులకు ఫిర్యాదు అందడంతో ఎస్.ఐ. తన సిబ్బందితో నరసింహులు నివాసం వద్దకు వెళ్లి దుకాణంలో సోదాలు చేశారు. ఆ సమయంలో ఎలాంటి మద్యం సీసాలు దొరకలేదు. అయినా.. పోలీస్ వాహనంలో ఎక్కాలని ఎస్.ఐ. ఒత్తిడి తెచ్చారు. తన ద్విచక్ర వాహనంలో వస్తానని మాజీ సర్పంచి చెప్పినా వినిపించుకోలేదు. దీంతో పోలీస్ వాహనంలోనే ఠాణాకు వెళ్లారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మండల తెదేపా నేతలు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని తమ నాయకుడిని ఎందుకు తీసుకొచ్చారని ప్రశ్నించారు. ఆ సమయంలో మద్యం దొరకపోయినా మాజీ ప్రజాప్రతినిధిని ఎందుకు అదుపులోకి తీసుకున్నారని ప్రశ్నించారు. సమాచారం రావడంతో తనిఖీ చేయాలని తానే చెప్పానన్నారు. వెంటనే ఎస్పైతో మాట్లాడి మాజీ సర్పంచిని వదిలిపెట్టాలని ఆయన సూచించారని మని చెప్పారు. అనంతరం ప్రైవేటు వాహనంలో తిరిగి సోమవారం రావాలని ఎస్.ఐ.హుకుం జారీ చేశారు. పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లిన తెదేపా నేతలు మద్యం అమ్ముతున్నట్లు ఎలాంటి ఆధారాలు లేకున్నా ఎందుకు ఆయన్ను అదుపులోకి తీసుకున్నారని ప్రశ్నించారు. ఆ సమయంలో ఎస్.ఐ, నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం మాజీ సర్పంచిని ఇంటికి పంపించేశారు. ఈ విషయమై ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని తెదేపా మండల శాఖ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి చెప్పారు.

పరుగుల హోరు.. వికెట్ల జోరు

● సెంచరీలు చేసిన వర్మ, శ్రీరామ్ ● ఆరు వికెట్లు తీసిన రక్షణ్‌సాయి

193 పరుగులు చేసిన వర్మ

ఆరు వికెట్లు తీసుకున్న రక్షణ్‌సాయి

కడప క్రీడలు, న్యూస్‌టుడే: ఏసీఏ అండర్-14 అంతర్ జిల్లాల క్రికెట్ పోటీల్లో శనివారం రెస్ట్ ఆఫ్ సెంట్రల్ జోన్ బ్యాట్స్‌మెన్ వర్మ, నార్త్‌జోన్ విన్నర్స్ జట్టు బ్యాట్స్‌మెన్ శ్రీరామ్ అద్భుతంగా ఆడి పరుగుల వరద పారించారు. బౌలింగ్ విభాగానికి వస్తే సౌత్‌జోన్ విన్నర్స్ బౌలర్ రక్షణ్‌సాయి ఆరు వికెట్లు తీసుకుని రాణించారు.

★ వైఎస్‌ఆర్‌ఆర్-ఏసీఏ స్టేడియంలో 19 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో బ్యాటింగ్‌ను రెండో రోజు (శనివారం) ప్రారంభించిన రెస్ట్ ఆఫ్ సెంట్రల్ జోన్ జట్టు 82 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 352 పరుగులు చేసి తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. జట్టులో వర్మ అద్భుతంగా ఆడి 193 పరుగులు సాధించాడు. మరో బ్యాట్స్‌మెన్ తులసీరామ్ 59 పరుగులు చేసి రాణించారు. మ్యాచ్ డ్రాగా ముగిసింది. ★ కెవోఆర్ఎం క్రికెట్ మైదానంలో 4 వికెట్ల నష్టానికి 176 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో బ్యాటింగ్‌ను ఆరంభించిన రెస్ట్ ఆఫ్ నార్త్‌జోన్ జట్టు 64.1 ఓవర్లలో 295 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. జట్టులో సౌత్‌జోన్ విన్నర్స్ బౌలర్లలో రక్షణ్ సాయి 6 వికెట్లు తీసుకున్నారు. ఆపై సౌత్‌జోన్ విన్నర్స్ జట్టు బ్యాటింగ్ చేసి 62 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 197 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. మ్యాచ్ డ్రాగా ముగిసింది. ★ కెఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో ఒక వికెట్ నష్టానికి 12 పరుగుల ఓవర్‌నైట్ స్కోర్‌తో శనివారం బ్యాటింగ్ చేసిన నార్త్‌జోన్ విన్నర్స్ జట్టు ఆట ముగిసే సమయానికి 7 వికెట్లు కోల్పోయి 306 పరుగులు చేసింది. జట్టులో శ్రీరామ్ అజేయంగా 105 పరుగులు చేయగా.. సాయిఅర్జున్ 53 పరుగులు చేశారు. మ్యాచ్ డ్రాగా ముగిసింది.

విద్యార్థుల్లో నైపుణ్యం పెంపునకు కృషి

సిద్దవటం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో నైపుణ్య విలువలు పెంపొందించేందుకు కృషి చేస్తామని డీఈవో షంషుద్దీన్ తెలిపారు. సిద్దవటంలోని జడ్పీ ఉన్నత పాఠశాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులను ప్రశ్నించి వారి సామర్థ్యాలపై ఆరా తీశారు. అనంతరం డీఈవో మాట్లాడుతూ.. ప్రాథమిక స్థాయి నుంచి ఇంటర్ వరకు విద్యార్థులు ఏరకమైన పుస్తకాలు ఇష్టపడతారో అడిగి తెలుసుకుంటామన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించి సూచనలు తెలిపారు. బాధ్య హెచ్ఎం సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి వెబినార్ 2న

కడప విద్య, న్యూస్‌టుడే: కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల (ఆర్ట్స్)లో శనివారం డిసెంబర్ 2వ తేదీన కళాశాల వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ స్థాయి వెబినార్ (ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్-ఏ లైఫ్ స్కిల్ అండర్ ఎన్ఈపీ 2020) కరపత్రాన్ని ప్రధానాచార్యులు డాక్టర్ రవీంద్రనాథ్ అధ్యాపకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించేందుకు ఈ వెబినార్ ఉపయుక్తమవుతుందన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ నాగరాజు, వైస్‌ప్రిన్సిపల్ రమేష్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ సురేష్‌బాబు, వెంకటసుబ్బయ్య, మధుసూదన్, నీలయ్య, రామకృష్ణ, రాజశేఖర్‌రెడ్డి, శివరాం పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ప్రధానాచార్యులు డాక్టర్ రవీంద్రనాథ్

సమర్థులకే డీసీసీ పీఠం

మాట్లాడుతున్న ఎంపీ విజయ్‌వసంత్

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: సమర్థవంతమైన నాయకత్వమే జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పీఠంపై ఉంటారని ఏఐసీసీ ప్రతినిధి, కన్యాకుమారి ఎంపీ విజయ్ వసంత్ అన్నారు. జిల్లా పర్యటన ముగించుకుని శనివారం రాత్రి పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని జిల్లాల్లో సమర్థులకు డీసీసీ, నగర కమిటీ అధ్యక్షులుగా ఎంపిక చేసేందుకు పార్టీ అధిష్ఠానం కమిటీలను ఏర్పాటు చేసి జిల్లాలకు పంపిందన్నారు. అలా ఈ జిల్లాకు తమ కమిటీ వచ్చిందన్నారు. జిల్లాలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో తిరిగి ఆశావహుల నుంచి దరఖాస్తులు తీసుకున్నామన్నారు. పార్టీ అభివృద్ధికి అంతా పని చేయాలన్నారు. కమిటీ ప్రతినిధులు నరసింహులు, సోమశేఖర్, డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

విలీనం విరమించుకోకుంటే ఉద్యమిస్తాం

సిద్దవటం, న్యూస్‌టుడే: సిద్దవటం మండలాన్ని జిల్లాలో విలీనం చేసే ప్రక్రియను విరమించుకోకుంటే ఉద్యమాలు చేపడుతామని సిద్దవటం మండలం జేఏసీ నాయకులు హెచ్చరించారు. మండలంలోని మాధవరం-1లో శనివారం సిద్దవటాన్ని కడప జిల్లాలో కొనసాగింపు సాధనపై నూతన జేఏసీ ఏర్పాటు సమావేశం నిర్వహించారు. జేఏసీ ఛైర్మన్ అమరనాథ్‌శర్మ (భాజపా మండల అధ్యక్షుడు), ఉపాధ్యక్షుడు నాయబ్ రసూల్, ప్రధాన కార్యదర్శి సురేష్, కార్యదర్శి డాక్టరు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులకు గురి చేసే నిర్ణయాలు తీసుకోవడం తగదన్నారు. సిద్దవటం మండలాన్ని కడప జిల్లాలోనే కొనసాగించే చర్యలు తీసుకోవాలని జేఏసీ నాయకులు డిమాండు చేశారు.

సమావేశంలో జేఏసీ నాయకులు

జిల్లా సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం నేడు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: జిల్లాలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం కడప ప్రెస్ క్లబ్‌లో నిర్వహించే రౌండ్‌టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్(ఆర్ఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేసుయాదవ్ కోరారు. ఈ మేరకు నగరంలోని ఐటీఐ వద్ద శనివారం నిర్వహించనున్న రౌండ్‌టేబుల్ సమావేశానికి సంబంధించిన గోడపత్రాలను ఆవిష్కరించారు. కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం, కడప-బెంగళూరు రైల్వేలైన్, వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయవద్దు అనే అంశాలపై సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమానికి రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన, ప్రజాసంఘాల నాయకులు హాజరవుతారని ఆయన తెలిపారు.

దిత్వాపై అప్రమత్తత అవసరం: ఎస్పీ

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: దిత్వా తుపాను దృష్ట్యా జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉందని ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలు, బలగాలు సన్నద్ధంగా ఉన్నాయన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు ఫోన్ చేస్తే తక్షణ సహాయక చర్యలు చేపడుతామన్నారు.

కొనసాగిన బడి బస్సుల తనిఖీ

అత్యవసర ద్వారాన్ని పరిశీలిస్తున్న బ్రేక్‌ఇన్‌స్పెక్టరు విజయభాస్కర్

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా రెండో రోజు శనివారం బడి బస్సుల తనిఖీలు నిర్వహించారు. అందులో భాగంగా 53 బస్సులు ఆర్టీవో కార్యాలయానికి రాగా వాటిల్లో 27 మాత్రమే కండీషన్‌లో ఉన్నాయని.. మిగిలిన బస్సులకు తగు మరమ్మతులు అవసరమని రవాణాశాఖ అధికారులు నోటీసులు జారీ చేసి వెనక్కి పంపించారు.

లైన్‌మెన్ ఆత్మహత్యాయత్నం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్టలో నివాసం ఉంటున్న విద్యుత్తు లైన్‌మెన్ ఏరికల్‌రెడ్డి (50) విష ద్రావణం తాగి శనివారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఇంట్లో మిద్దెపై అపస్మారక స్థితిలో ఉండగా కుటుంబ సభ్యులు గుర్తించి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం కడపలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఏ కారణంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు.

బడుల్లో బోగస్ ఎన్‌రోల్‌మెంట్!

ఇప్పటికైనా ఏరివేత చేపట్టేనా?

కడప విద్య, న్యూస్‌టుడే: పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలంలోని రెండు పాఠశాలల్లో విద్యార్థులు పాఠశాలలకు రాకపోయినా ఎన్‌రోల్‌మెంట్ చేయడం చర్చనీయాంశమైంది. ఈ విషయమై పలువురు ఉపాధ్యాయులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం చర్చకు దారి తీసింది. అదే మండలంలోని ఓ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 285 మందిగా గతంలో నమోదై ఉంది. పాఠశాలలో విచారణ జరపగా సుమారు 70 మంది బోగస్ నమోదు అని తేలింది. కానీ మొత్తం విద్యార్థుల పేరిట మధ్యాహ్న భోజనం నిధులు విడుదల చేయడం.. కొందరు ప్రజాప్రతినిధులకు తెలిసింది. అదే మండలంలోని మరో ప్రాథమిక పాఠశాలలో 61 మంది విద్యార్థులు నమోదు కాగా క్షేత్రస్థాయిలో 40 మంది మాత్రమే ఉన్నారు. అక్కడా 21 మంది బోగస్ నమోదుగా తేలింది. రోజూ పాఠశాలల పర్యవేక్షణలో పలువురు ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని.. ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఉన్నతాధికారులకు కొందరు ఫిర్యాదు చేయగా ఓ విద్యాశాఖ అధికారి మౌఖికంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఓ ఉపాధ్యాయ వర్గం అదే విద్యా శాఖ అధికారి తీరుపై జిల్లా ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదు చేశారు. మొత్తంగా రెండు వర్గాలుగా మారి ఉన్నతాధికారుల వరకు ఈ పంచాయితీ చేరింది. ఉపాధ్యాయ వర్గం ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదరు విద్యా శాఖ అధికారిపై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. సమాన హోదా కలిగిన అధికారులను విచారణకి నియమించడంతో అటు శాఖలో, ఇటు ఉపాధ్యాయుల్లోనూ విస్తృత చర్చ సాగుతోంది. ఈ విషయమై ఆర్జేడీ శామ్యూల్‌ను వివరణ కోరగా ఈ ఘటనపై విచారించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

నడి రోడ్డులో పొంచి ఉన్న ప్రమాదం

వేంపల్లె, న్యూస్‌టుడే: పట్టణంలోని గాంధీ రోడ్డులోని బంగారు దుకాణం వద్ద నడిరోడ్డుపై గొయ్యి ఏర్పడటంతో ఆ మార్గం గుండా వెళ్లే వాహనదారులకు ప్రాణ సంకటంగా మారింది. వారం రోజుల కిందట గ్రామ పంచాయతీ సిబ్బంది ఆ ప్రాంత వాసికి తాగునీటి కుళాయి కనెక్షన్ కోసం సిమెంటు రోడ్డు తవ్వించారు. అనంతరం దాన్ని పూడ్చకుండా అలాగే వదిలేశారు. రోడ్డుపై ఉన్న ఈ గొయ్యిని చూడక ఇటీవల ఓ ద్విచక్ర వాహనదారుడు, మరో మహిళ ప్రమాదానికి గురయ్యారు. ఈ విషయమై గ్రామ పంచాయతీ ఈవో నాగభూషణ్‌రెడ్డిని అడగగా పంచాయతీ సిబ్బందితో రోడ్డుపై ఉన్న గొయ్యిని పూడ్చించి సిమెంటు పూత వేయిస్తామని తెలిపారు.

LAND FOR SALE

అన్నమయ్య జిల్లాలోని కోడూరు (తూర్పు) రెవిన్యూ లెక్క దాఖలో గల 8 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మబడును

సంప్రదించండి: 93816 05582, 77998 89944

MYDUKUR MUNICIPALITY

(1st Call)

'e' Procurement Tender Notice No.16/15th FCG 2020-21-2nd/E1 (01 no. of work)	Estimate cost : 7.00 Lakhs
'e' Procurement Tender Notice No.15/15th FCG 2020-21-2nd/E1 (01 no. of work)	Estimate cost : 40.00 Lakhs
'e' Procurement Tender Notice No.22/BPS LRS 2019-20/E1 (01 no. of work)	Estimate cost : 30.00 Lakhs
'e' Procurement Tender Notice No.3,4,5 /DMF/ 24-2025/E1 (03 no. of works)	Estimate cost : 43.60 Lakhs
'e' Procurement Tender Notice No.01 to 13/15th FCG 23-24(2nd)/E1 (13 no.of works)	Estimate cost : 70.58 Lakhs
'e' Procurement Tender Notice No.01/KUDA 24-25/E1 (1 no.of work)	Estimate cost : 40.00 Lakhs

Bid Document Downloading Start Time : 01.12.2025 @ 10.00 AM.
Bid Document Downloading End Date : 15.12.2025 @ 5.00 PM.
Last Date/Time of Receipt of Tender : 15.12.2025 @ 5.30 PM.

Contact : Commissioner, Mydukur Municipality - 8008559302. Further details can be seen @ 'e' Procurement market place @ www.'e'procurement.gov.in Assistant Engineer, Contact No. 9494161444

Sd/- Municipal Commissioner, Mydukur Municipality

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

FOR SALE: Tippers & Millers (Swing Setter), 3 Tippers - Bharat Benz 12 Tyres, 2 Tippers 10 Tyres, 2 Millers - Ashok Leyland Ltd, 2019 Model. ✆ 94401 72901.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా Pioneer's కెఫిన్ లేని ఖర్జూరా గింజల కాఫీ, ఇనిస్టెంట్ ఎనర్జీ ఖర్జూరా పౌడర్ ప్రోడక్ట్స్ లకు శ్రీకృష్ణ ఫుడ్ కంపెనీ, హైదరాబాద్ వారికి తెలంగాణ, ఆంధ్రా వారీగా అన్ని జిల్లాలలోనూ కొత్త డీలర్స్ కావలెను. Ph: 9121657059, 9347727294

BUSINESS OFFER

స్త్రీ/పు చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు/ ఇంటివద్దే గోల్డ్ జ్యూవలరీ అమ్మండి/ కొనండి ప్రతిరోజు ఫిక్స్‌డ్ ప్రాఫిట్ పొందండి! ✆ 7013203996/ 7013544075.

BUILDING CONSTRUCTION

కడపలో రెసిడెన్సియల్, కమర్షియల్ నిర్మాణాలకు ఆసక్తి ఉన్నవారు నిర్మాణ రంగంలో 30 సం॥ అనుభవం Er. M.శ్రీనివాసులు AMIE, BSc, LCE Sr. సివిల్ ఇంజినీర్. 8297757827.

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

FINANCIAL SERVICES

ISO 9001: 2015 Certified Company సివిల్ స్కోర్: బాగ లేకున్న అతితక్కువ వడ్డీతో ప్రభుత్వ ఉద్యోగులకు గ్యారెంటర్లు లేకుండా & ఇతరులకి థర్డ్ పార్టీ గ్యారెంటర్లతో పర్సనల్/ బిజినెస్, ప్రాపర్టీ లోన్స్: 7331161999/ 9851595951

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

HEALTH & CARE

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
యూరాలజీ & ఐవీఎఫ్ సెంటర్
548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి.
0877-2220244, 7659077770
కిడ్నీలో రాళ్ళు?
ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్లు, కోత లేకుండా చికిత్స
కిడ్నీ మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు
యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపి, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్
Dr. K.HARSHA
MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS
CONSULTANT UROLOGIST & ANDROLOGIST

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్
స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల
శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి.
గత 20 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా॥ యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్
డా॥ యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు
0877-2222606
7337556382

CARDIOLOGY

డా॥సి.వెంకటరమణ, M.D., D.M., (కార్డియాలజీ) ప్రముఖ గుండె వైద్యనిపుణులు, సంపూర్ణ గుండె చికిత్స ఇ.సి.జి. 2D& కలర్ డాప్లర్, పిడియాట్రిక్, చిన్నపిల్లలు గుండె స్కానింగ్, పేస్‌మేకర్, ఇంప్లాంటేషన్, 24 గం.లు ఇంటెన్సివ్‌కేర్ సదుపాయం. ప్రముఖ స్త్రీ వైద్యనిపుణులు డా|| ఆర్.నిరుపమ MBBS, D.G.O. (24గం.లు ఎమర్జెన్సీ, ICU, Cathalab CTOT Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు.) Dr. ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ, EHS, WJHS, All Types of Insurance Available. APSPDCL, ప్రభుత్వ ఉద్యోగులకు రీ ఎంబర్స్‌మెంట్స్ సౌకర్యం కలదు. వెంకటరమణ హార్ట్ & మెటర్నిటి హాస్పిటల్, రెడ్డి&రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 0877-2258183, 94901 09100.

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్. డా॥ ఎస్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌సైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్
★ పక్షవాతం, మూర్ఛ వ్యాధి
★ తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి
★ నరములు, కండరముల జబ్బులు
★ మెదడు & వెన్నెముక ఇన్‌ఫెక్షన్
★ తల, కాళ్లు చేతులు వణుకుట
★ మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు
డా॥ యమ్. సుధాకర్ రావు
MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS)
CONSULTANT NEUROLOGIST
మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు
10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2250600
9246770603

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర|| పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రామవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూప్, VJA, వృద్ధులకు, పేషెంట్లసేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9704741122

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచిన వారు 9399955545.

HOUSE FOR SALE

ప్రొద్దుటూరు వసంతపేట, టెలిఫోన్ కాలనీలో ఉన్న 4.2 సెంట్లు స్థలంలో ఉన్న 2 ఇళ్ళు అమ్మకానికి కలవు. Cont: 8806514048, 9849824270.

LAND FOR SALE

Land For Sale: 20.4 ఎకరాల పొలం అమ్మబడును. శ్రీకాళహస్తి నుండి 10 Km, చెన్నై రోడ్. 9444174822, 9840037133, 7904825478.

కడపజిల్లా-రాజంపేట మండలం చక్రంపేట విలేజ్‌లో మెయిన్‌రోడ్‌కు నార్త్‌ఫేస్ 38X105=10 సెంట్ల ఖాళీ జాగా. సెంటు 15 లక్షలు ✆ 9912944613.

శ్రీకాళహస్తినుండి తడ హైవే రోడ్డుకి 2.5km, మట్టి రోడ్డుకి 76ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి గలదు, కెనాల్ వాటర్, బోర్ సౌకర్యం, కొబ్బరి తోటలకు అనుకూలం. 12.5L/Acre. 9849055557.

PLOT FOR SALE

Tirupati-Avilala area Near Highway, 40 Ank (30X48) South Facing plot 70L, Price Negotiable ✆ 8317588227, 9885450445.

కడప కలెక్టర్ ఆఫీసు ఎదురుగా గల ARP కాలనీలో 33x66 కొలతలు గల 5 సెంట్లు ఉత్తర ముఖం స్థలం అమ్మబడును. సం|| 9963288480.

తిరుపతి -A రంగంపేట మోహన్ బాబు స్కూల్ వెనుక 30x44 అం|| ఈస్ట్/ వెస్ట్ ఫేసింగ్ ప్లాట్స్ అమ్మబడును. ✆ 73828 81119, 90147 27359.

TO LET

COMMERCIAL

ITI సర్కిల్ ఫ్లైఓవర్ బ్రిడ్జ్ క్రింద పార్క్ దగ్గర BNR రైస్ మిల్ ప్రక్కన 7400 SFT గల గోడౌన్ బాడుగకు ఇవ్వబడును. సెల్: 9848277001, 9110593250.

JOBS

Required: Farm Manager. Farm on the Cuddapah–Tirupati Highway seeks a dynamic, experienced Farm Manager with strong farming knowledge. Must manage daily operations independently, supervise day-to-day farm activities, and ensure smooth operations. Staying on-site or daily commute required. Email: kadapafarm 2025 @gmail.com WhatsApp (Resumes Only): 9154338979.

Wanted PRO's for Admissions - Jeevan Jyothi Junior College and Edify Proddatur. Cell: 9440914765, 9908278718.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయటానికి ఇద్దరు బ్రాహ్మణ స్త్రీలు, కేర్ టేకర్ కావలెను ఆకర్షణీయమైన జీతం, భోజనం వసతి కలదు. ✆ 9866252220.

రామకృష్ణ గ్రూప్ (AP No1) HYD, VJA, న్యూఢిల్లీకు టెలీకాలర్స్, కస్టమర్ కేర్ అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ కావలెను. భో+వ+జీ ఇంటర్వ్యూ VJA. ✆ 99490 21122

విశ్వశాంతి యూనివర్సల్ ట్రస్ట్ VJA. పని/ సేవ/ డ్యూటీ చేయుటకు M/F టెలీకాలర్స్, వాలంటీర్స్, స్టాఫ్ కావలెను. భో+వ+జీతం. ✆ 95736 91122.

ప్రముఖ ఫ్యాక్టరీలో పనిచేయుటకు 4సం॥ అనుభవం కలిగిన సేల్స్ రెప్రజెంటేటివ్స్ కావలెను. అర్హత ఎనీ డిగ్రీ&ఇంగ్లీష్ కంప్యూటర్ పరిజ్ఞానం ✆ 63024 32657.

ఎలక్ట్రీషియన్లు కావలెను. APSPDCL పరిధిలో చిత్తూరు, నెల్లూరు, కడప, కర్నూలు & అనంతపురం జిల్లాల్లో వర్క్స్ చేయుటకు ఎలక్ట్రీషియన్లు, హెల్పర్లు, సూపర్‌వైజర్లు కావలెను. జీతం 20K To 30K. Con: 73307 05344, 089131 41574.

హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషంట్స్‌ని, పిల్లలను చుసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం, జీ: 18K ✆ 96402 58899, 96404 68899

ప్రొద్దుటూరు D&C అసోషియేట్స్‌లో పనిచేయుటకు ఇంటర్/డిగ్రీ చదివి Comp. Operator గా పని చేయుటకు మహిళలు కావలెను. శాలరీ: 10 -12K స్టార్టింగ్. ✆ 9642484707.

నిజామాబాద్‌లో గల ప్రముఖ కాలేజిలో ఆడ్మిషన్స్ కొరకు PRO's (Male/Female) కావలెను. సంప్ర: ✆: 8465005959.

ఫ్యాషన్ బొటిక్యూ & శారీస్ షాపులో పనిచేయుటకు టైలర్స్ మరియు మాస్టర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. అహ్మద్‌సాహెబ్ వీధి, కడప. ✆ 9966222870.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి మండలంలో పనిచేయుటకు ఫ్రిడ్జ్, వాషింగ్ మెషిన్, టీవీ & ఇతర హోమ్ అప్లయెన్సెస్ ప్రొడక్ట్స్ లో సేల్స్ & సర్వీస్ అనుభవం గలవారు కావలెను, కనీసం 10 సం అనుభవము గలవారు మాత్రమే apply చేయండి. Garuda Mart India Pvt Ltd ✆ 93640 99698, 9353400245.

రామకృష్ణ బిల్డర్స్, Hyd, Vja న్యూఢిల్లీకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, అన్నిరకాల స్టాఫ్ కావలెను. భోజనం వసతి, మంచి జీతం. ✆ 94918 21122, 94916 51122.

ప్రభుత్వ పాఠశాలలో అవుట్సోర్సింగ్ పద్ధతిలో Vocational Faculty కావలెను, జీ: 28000, అన్ని కాంట్రాక్ట్ ఉద్యోగాలకు # 9848771117, 9849848817

పల్లా హాస్పిటల్, 7రోడ్స్ సర్కిల్, కడప నందు పనిచేయుటకు వార్డు బాయిస్, నర్సింగ్ స్టాఫ్ కావలెను. Contact: 9849040153.

FACULTY/ TEACHERS

Wanted Teachers Preprimary Teachers, Primary Teachers - Hindi Teachers & Vice Principals, Kadapa. Cell: 9966947823.

DRIVERS

కాంపర్ నడుపుటకు, Badge కలిగిన డ్రైవర్స్ జీ|| 25K/- కంపెనీలో హెల్పర్స్ జీ|| 15K/- కా॥. RK ఎంటర్‌ప్రైజెస్. 9666500009/ 9666300009.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే

Contact: KDP: 9989997626, 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

మాట్లాడుతున్న ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు నర్రెడ్డి సంగమేశ్వర్‌రెడ్డి

తెలుగు భాషపై చిన్నచూపు తగదు

కడప విద్య, న్యూస్‌టుడే: నూతన విద్యా విధానంలో దేశమంతటా మాతృభాషలకు ప్రాధాన్యం ఇస్తుంటే రాష్ట్రంలో మాత్రం తెలుగు భాషను చిన్నచూపు చూస్తున్నారని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు నర్రెడ్డి సంగమేశ్వర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఎస్టీయూ భవన్‌లో శనివారం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకొండయ్య అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర కార్యవర్గసభ్యులు రమణారెడ్డి, కంభం బాలగంగిరెడ్డి, ఇలియాస్‌బాషా, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ కృషి అభినందనీయం

కడప విద్య, న్యూస్‌టుడే: యూటీఎఫ్ ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థుల సౌకర్యార్థం ఏటా మోడల్ పేపర్లను రూపొందించి అందుబాటులోకి తేవడం అభినందనీయమని డీఈవో షంషుద్దీన్ అన్నారు. స్థానిక కార్యాలయంలో శనివారం యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ రూపొందించిన పదో తరగతి మోడల్ పేపర్లను నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. డీఈవో మాట్లాడుతూ.. యూటీఎఫ్ కేవలం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికే పరిమితం కాకుండా ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయకుమార్, మహేష్ బాబు, నాయకులు పాల్గొన్నారు.

పదోతరగతి మోడల్ పేపర్లను యూటీఎఫ్ నాయకులతో కలిసి ఆవిష్కరిస్తున్న డీఈవో షంషుద్దీన్

పిచ్చిమొక్కల తొలగింపు

కమలాపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో ఉన్న విద్యుత్తు స్తంభాలకు పిచ్చి మొక్కల తీగలు అల్లుకున్నాయి. దీంతో తరచూ విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుండటంతో మేమున్నాం మీకు తోడుగా కింద ఈ నెల 23న వార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు సిబ్బందితో పిచ్చి మొక్కల తీగలను తొలగింపజేశారు.

పుర సమస్యల పరిష్కారం

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులలో గత వారంలో 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన 'వాక్ విత్ పులివెందుల మున్సిపల్ కమిషనర్' కార్యక్రమంలో గుర్తించిన సమస్యలను కమిషనర్ రాముడు పరిష్కరించారు. ఇస్లాంపురం, వై.ఎస్. జయమ్మ పార్క్ సమీపంలో, తదితర ప్రాంతాల్లో దెబ్బతిన్న భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ పైకప్పులను సిబ్బందితో కొత్త వాటిని ఏర్పాటు చేయించారు.

స్పందనకు వందనం

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: కడప భగత్‌సింగ్‌నగర్‌కు చెందిన పాస్టర్ సందీప్‌రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం అందుకున్న ఆంధ్రా-తెలంగాణ క్రీస్తు సంఘం సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కుటుంబ అవసరాలకు రూ.72 వేల ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు.

కోదండ రామా.. ఇదేం నిర్వహణ!

రామ, లక్ష్మణ తీర్థాలపై అధికారుల నిర్లక్ష్యం

పవిత్ర రామతీర్థం దుస్థితి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రామాలయానికి అనుబంధంగా శృంగిశైలం వద్ద ఉన్న ప్రాచీన రామ, లక్ష్మణ తీర్థాల నిర్వహణ తీరు అధ్వానంగా మారింది. పురాతన కాలంలో భక్తులు తొలుత ఈ కోనేరులో పుణ్య స్నానాలు ఆచరించి అనంతరం రామయ్య దర్శనం కోసం వచ్చేవారు. ఇక్కడే ఉన్న మాన్యంలో బమ్మెర పోతనామాత్యుడు కూడా కాడి మేడి చేతబూని వ్యవసాయం చేశారని పురాణ గాథ చెబుతోంది. కడప-రేణిగుంట మార్గంలో వెళ్తున్న ప్రయాణికులు, వాహన చోదకులు ఇక్కడ కాసేపు కూర్చుని సేద తీరి ఆ తర్వాత గమ్యస్థానం వైపు కదిలేవారని ఈ ప్రాంత ప్రజలు చెబుతున్నారు.

● తితిదేలోకి రామాలయాన్ని విలీనం చేసిన తర్వాత కొంత వరకు అభివృద్ధి చేశారు. కోనేరులోకి ఎవరూ ప్రవేశించకుండా ప్రధాన ద్వారానికి తాళం వేశారు. తితిదే అధికారులు వచ్చిన సమయంలోనే తాళాలు తీస్తున్నారు. మళ్లీ గేట్ వేస్తున్నారు. తితిదేలోకి విలీనం చేసిన తర్వాత కూడా తొలుత ఎవరికైనా ప్రవేశం ఉండేది. ఆనక ఆ నీటిలో మునిగి కొంతమంది భక్తులు మృతి చెందారు. అనంతరం ప్రమాదాలు జరగకుండా రామతీర్థం చుట్టూ కంచె వేశారు. ఎవరూ లోపలికి వెళ్లకుండా చేశారు. భక్తుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. సహజ సిద్ధంగా ఉన్న పుష్కరిణి చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయడంపై నిపుణుల బృందం కూడా అభ్యంతరం చెప్పారు. మరో వైపు ఇటీవల కురిసిన వర్షాలతో ఎగువన ఉన్న చెరువులోకి నీరు చేరింది. ఊట జలం రావడంతో రెండు కోనేర్లు నిండుగా ఉన్నాయి. శుభ్రం చేయకపోవడంతో పాచి పట్టి అధ్వానంగా ఉంది. పోతన మడిలోని ఉద్యాన వనంలో కలుపు మొక్కలు పెరిగి కళావిహీనంగా ఉంది. అయినా.. తితిదే అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని యాత్రికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు
విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ఉన్నతోద్యోగుల, సహోద్యోగుల మన్ననలు పొంది నేడు పదవీ విరమణ చేయుచున్న శ్రీ దాసరి వెంకట రామయ్య గారికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు.
శ్రీమతి ఎ.వి.రేవతి - శ్రీ దాసరి వెంకటరామయ్య
SE, TGP సర్కిల్, కడప.
P.V.శేషుబాబు
Executive Engineer, TGP Division, Badvel.

పదవీ విరమణ శుభాకాంక్షలు
విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ఉన్నతోద్యోగుల, సహోద్యోగుల మన్ననలు పొంది నేడు పదవీ విరమణ చేయుచున్న శ్రీ దాసరి వెంకట రామయ్య గారికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు.
శ్రీమతి ఎ.వి.రేవతి - శ్రీ దాసరి వెంకటరామయ్య
SE, TGP సర్కిల్, కడప.
T.బాబు, Asst. Engineer,
వేంపల్లె సెక్షన్, రాయచోటి సబ్‌డివిజన్.

అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్

వైవీయూ, న్యూస్‌టుడే: స్థానిక కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ **ప్రియాంక**కు హిందుస్థాన్ విశ్వ విద్యాలయం చెన్నై కంప్యూటర్ సైన్స్ విభాగం డాక్టరేట్ ప్రదానం చేసింది. 'ఆప్టిమైజ్ వెహికల్ డిటెక్షన్ ఎన్ డైనమిక్ ట్రాఫిక్ ఎన్విరాన్‌మెంట్ యూజింగ్ హైబ్రిడ్ డీప్ లెర్నింగ్ అప్రోచ్' అనే అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గోపాలకృష్ణన్ హిందూస్థాన్ విశ్వవిద్యాలయం పర్యవేక్షణలో ఆమె ఈ పరిశోధన చేశారు. సీఎస్ఈ విభాగం ప్రొఫెసర్ లోకేశ్వరరెడ్డి గైడెన్స్‌తో త్వరితగతిన పూర్తయిందని ఆమె వివరించారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి

పులివెందుల : పులివెందులలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం తేవాలని కన్యాకుమారి ఎంపీ విజయ్ వసంత్, ఏఐసీసీ కార్యదర్శి గణేష్ యాదవ్‌లు పిలుపునిచ్చారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి మూలం ధ్రువకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి, ఏపీ పీసీసీ ప్రధాన కార్యదర్శి నరసింహులు, రాష్ట్ర లీగల్ సెల్ ఛైర్మన్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడి బలవన్మరణం

పులివెందుల : పులివెందులలోని ఇస్లాంపురం వీధికి చెందిన నూర్‌బాషా (34) మద్యం మత్తులో ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు తొమ్మిదేళ్ల కిందట ఓ మహిళతో వివాహమైంది. ఇద్దరు సంతానం ఉన్నారు. ఈ క్రమంలో నూర్‌బాషా మద్యానికి బానిసవ్వడంతో ఆమె నాలుగేళ్ల కిందట పుట్టింటికి వెళ్లిపోయారు. ఈ క్రమంలో శనివారం మనస్తాపానికి గురై శనివారం ఉరేసుకున్నారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పాస్‌పోర్ట్ పోయినది
షేక్ అలైయబకాష్, తండ్రి షేక్ మహమ్మద్ సాబ్, కొలుములపల్లె, NTPC దర్గా, చింతకొమ్మదిన్నె, వై.ఎస్.ఆర్. డిస్ట్రిక్ట్, పాస్‌పోర్ట్ నెంబరు S2659785 నాకు సంబంధించిన పాస్‌పోర్ట్ ఇంటి నుండి కడపకు ఆటోలో వెళ్తుండగా పోయినది. దొరికిన వారు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.
Cell : 6281140012

In the Court of the MACT-CUM Principal District Judge: Kadapa
M.V.O.P No. 445/2019
1. G.Shobha Rani, W/o Late Ravi Prasad 2. G.Sai Prasanna, D/o Late Ravi Prasad, 3. Lakshmi Prasanna, D/o Late Ravi Prasad, Petitioner 2 and 3 are minors. Rep by their Natural guardian next friend mother who is the 1st Petitioner here in all are Residing at Chinnaorampadu (V), Obulavaripalli (M), Kadapa District. ..వాదులు
Vs
R1) O.Rajesh Kumar, S/o O.Subbanna, aged not Known but major, Hindu, owner of the car bearing No. AP02-S-3077, R/o Imom Nagar, Vempalli Town and Mandal, Kadapa (District). ...Respondent No.1
ప్రకటన
పై తెలిపిన కేసు నందు వాదులు మోటారు యాక్సిడెంట్ నందు నష్టపరిహారం కొరకు ప్రతివాదులుగా వున్న మీపైన రాజశ్రీ కోర్టు నందు దావా దాఖలు చేసియున్నారు. సదరు కేసు 05.12.2025 తేదీన మీ హాజరు కొరకు రాజశ్రీ కోర్టు వారు వాయిదా వేసియున్నారు. కావున 06.12.2025 తేదీన ఉదయం 10:30 గంటల సమయంలో మీరు గానీ, మీ తరపు లాయర్ గానీ పై తెలిపిన రాజశ్రీ కోర్టు ఎదుట హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని పిదప మీ పరోక్షమున కేసు తీర్మానించబడును.
// By Order of the Court //
ఇట్లు : పి.నాగార్జునుడు, అడ్వకేట్, రైల్వేకోడూరు.

7వ వర్ధంతి
మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడముట్టించితిని, నా విశ్వాసము కాపాడుకుంటిని. 2 తిమోతి 4:7
మమ్మల్ని వదిలి వెళ్లిన నా బంగారు తల్లి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రభువు పాదాల చెంత కన్నీటితో ప్రార్థిస్తూ...
శోకతప్త హృదయాలతో...
కీ.శే. శ్రీమతి వేపరాల దేవి కళారాణి
సీనియర్ సూపరింటెండెంట్, ఆరవ అదనపు జిల్లా జడ్జి కోర్టు, ఫ్యామిలీ కోర్టు, కడప.
జననం : 01.07.1962 మరణం : 30.11.2018
నీ భర్త :
CHK.మోసెస్ జాషువా
న్యాయవాది, సెల్ : 9885890197.

ఒంటిమిట్టలో త్రో బాల్ ఆడుతున్న ఉపాధ్యాయినులు.. కమలాపురంలో పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈవో సుభాషిణి

నిత్య సాధనతో విజయం తథ్యం

ఒంటిమిట్ట: మైదానంలో నిత్యం సాధన చేస్తే క్రీడల్లో సులువుగా రాణించి విజయం సాధించవచ్చునని ఎంఈవో లావణ్య అన్నారు. ఒంటిమిట్ట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయినులకు త్రోబాల్, కొత్తమాధవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువులకు క్రికెట్ పోటీలను శనివారం ఆమె ప్రారంభించారు. క్రికెట్‌లో కేశవరెడ్డి జట్టు తొలుత 10 ఓవర్లలో 77 పరుగులు చేయగా మహేశ్వర్‌రెడ్డి బృందం బరిలోకి దిగి 79 పరుగులు చేసి విజేతగా నిలిచింది.

కమలాపురం: గురువుల్లో దాగి ఉన్న ప్రతిభ, నైపుణ్యాలు వెలికితీసి ఉత్సాహాన్ని నింపేందుకు క్రీడా పోటీలు ఉపయోగపడతాయని కళాశాల ప్రధానాచార్యులు రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ, పీజీ కళాశాలలో మండలంలోని మహిళా ఉపాధ్యాయులకు త్రోబాల్ పోటీలు, పురుష ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీలను ఎంఈవో సుభాషిణి ప్రారంభించారు.

రోడ్డు భద్రత... అందరి బాధ్యత

పెండ్లిమర్రి: రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా ప్రయాణిద్దామని గ్రామీణ సీఐ మోహన్ అన్నారు. పెండ్లిమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 'రోడ్డు భద్రత మనందరి బాధ్యత' అనే నినాదంతో శనివారం పెండ్లిమర్రిలో ర్యాలీ నిర్వహించారు. మానవ హారంగా ఏర్పడి విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎస్సై మోహన్ కుమార్ గౌడ్, ప్రిన్సిపల్ ఇందిరా, ఎన్ఎస్ఎస్ పీవో రాజగోపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, సీఐ, ఎస్సై, అధ్యాపకులు

సింహాద్రిపురం: గ్రామీణులు ఫ్యాక్షన్ వీడి ప్రశాంతంగా ఉండాలని పులివెందుల గ్రామీణ సీఐ రమణ అన్నారు. మండలంలోని బిదినంచెర్లలో శనివారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన వెంట ఎస్సై రవికుమార్ ఉన్నారు.

ఆ అగర బత్తీలు ప్రాణాంతకం

పులివెందుల, వేముల, న్యూస్‌టుడే: దోమల నివారణకు ఆషికాష్ స్లీప్‌వెల్ బ్రాండ్ అగర్‌బత్తీలను వినియోగించొద్దని ఏడీఏ ప్రభాకర్‌రెడ్డి సూచించారు. పులివెందులలోని పలు ఏజెన్సీల్లో ఇతర అధికారులు, సిబ్బందితో కలిసి విక్రయాలు, నిల్వలపై శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. . అగరబత్తీల్లో ప్రాణాంతకమైన మెపర్ ఫ్లూత్రిన్ అనే పురుగు మందు అవశేషం ఉన్నట్లు ప్రయోగశాలలో నిర్ధారణ అయిందన్నారు. వేములలో ఏవో ఓబులేసు పరిశీలించారు. అగరబత్తీల వాడకంతో శ్వాసకోశ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

అగరుబత్తీలను పరిశీలిస్తున్న ఏడీఏ ప్రభాకర్‌రెడ్డి, ఇతర అధికారులు

ఎమ్మెల్యే వైఖరి తెలపాలి

మారుతీనగర్ : సేవా కార్యక్రమాల పేరుతో నగరపాలికకు పన్నుల రూపంలో రూ.లక్షలు ఎగ్గొట్టి వ్యాపార సముదాయాల నిర్మాణానికి పూనుకున్న యాదాళ్ల పిచ్చయ్య శెట్టి ఛారిటీస్‌పై ఎమ్మెల్యే మాధవి తమ వైఖరిని స్పష్టం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గాలిచంద్ర డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ.. ఛారిటీస్ వారు తాము ఎలాంటి లాభాపేక్ష లేని సేవా కార్యక్రమాలు చేస్తామంటూ పన్ను బకాయిల్లో మినహాయింపు ఇవ్వాలని కోరుతూ.. ఎలాంటి అనుమతులు లేకుండా వ్యాపార సముదాయ నిర్మాణాలు చేపట్టారన్నారు. ఈ విషయమై నగరపాలక అధికారులు స్పందించాలని ఆయన కోరారు.

అవినీతి అధికారులపై చర్యలు అభినందనీయం

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: అవినీతి అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడం అభినందనీయమని ఆర్ఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. కడప నగరంలోని ఆర్ఎస్‌యూ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. కొన్నేళ్లుగా అవినీతికి పాల్పడుతున్న డీబీసీడబ్ల్యూవో, ఏబీసీడబ్ల్యూవోల అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కొంతకాలంగా ఆర్ఎస్‌యూ పోరాటాలు, ఉద్యమాలు చేసిందన్నారు. ఇప్పటికైనా విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. సమావేశంలో ఆర్ఎస్‌యూ నగర అధ్యక్షుడు గురుమోహన్, రాఘవ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్ఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్

అరటి రైతులను ఆదుకోండి

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే: నష్టపోయిన అరటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి కోరారు. శనివారం మండలంలోని నాగిరెడ్డిపల్లె, గూడవాండ్లపల్లె గ్రామాల్లోని అరటి తోటలను ఆయనతో పాటు ఏపీ రైతు సంఘం నాయకులు పరిశీలించారు. టన్ను రూ.15 వేలతో ప్రభుత్వం అరటిని కొనుగోలు చేయాలన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పరిహారం బకాయిలు సత్వరం చెల్లించాలి

వేంపల్లె: భవననిర్మాణ కార్మికులకు పెండింగ్ బకాయిలను సత్వరం చెల్లించాలని భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు కోరారు. వేంపల్లెలో శనివారం భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కడపలో నిర్వహించతలపెట్టిన రాయలసీమ, నెల్లూరు జిల్లాల ప్రాంతీయ సదస్సుకు సంబంధించిన గోడపత్రాలను ఆవిష్కరించారు.

సిద్దవటం, ఒంటిమిట్టలను కడపలోనే ఉంచాలని వినతి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలను కడపలోనే ఉంచాలని లేకపోతే అన్ని విధాలుగా నష్టపోవాల్సి ఉంటుందని ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి స్పష్టం చేశారు. పలువురునాయకులతో కలిసి శనివారం ఆయన కలెక్టరేట్ ఏవో విజయ్‌కుమార్‌కు వినతి పత్రం అందించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ రెండు మండలాల వారు అన్నమయ్య జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే 80 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తుందని ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు.

రామయ్య అభిషేకం నయనానందకరం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రామాలయంలో వేదపండితుల మంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాల నడుమ అభిషేకం ఘట్టం ఆద్యంతం నయనానందకరంగా సాగింది. రాములోరి సన్నిధిలో శనివారం సుప్రభాత సమయాన శ్రీరామచంద్రమూర్తికి ఆలయ తనిఖీ అధికారి నవీన్‌కుమార్ వస్త్రాలు సమర్పించారు. అర్చకులు ఎ.శ్రావణ్‌కుమార్, ఎ.పవన్‌కుమార్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా అభిషేకించారు. తిరుమల శ్రీవారి పోటు నుంచి తెప్పించిన లడ్డూలను సందర్శకులకు విక్రయించారు.

పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న ఆలయ తనిఖీ అధికారి నవీన్‌కుమార్

శక్తి యాప్ మహిళలకు వరం

వేంపల్లె : మహిళల భద్రతకు శక్తియాప్ వరంలాంటిదని పట్టణ సీఐ నరసింహులు అన్నారు. వేంపల్లెలోని ఉషాకిరణ్ ఉన్నత పాఠశాలలో శనివారం మహిళల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

మోడల్ పేపర్లు సద్వినియోగం చేసుకోండి

ఎన్ఎంఎంఎస్ మాదిరి ప్రశ్నపత్రాలను అంతర్జాలంలో విడుదల చేస్తున్న ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు

పులివెందుల, న్యూస్‌టుడే: ఎన్ఎంఎంఎస్ పోటీ పరీక్ష కోసం చదివే విద్యార్థులు మాదిరి ప్రశ్నావళిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి అన్నారు. జాతీయ ఉపకార వేతనం పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులకు స్కూల్ అసిస్టెంట్స్ అసోసియేషన్, ఫిజికల్ సైన్స్ ఫోరం సంయుక్తంగా తయారు చేసిన మాదిరి ప్రశ్నపత్రాన్ని ఎమ్మెల్సీ పులివెందులలో శనివారం అంతర్జాలంలో విడుదల చేశారు. ముఖ్యంగా ఫిజికల్ సైన్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బి.మహేశ్వరరెడ్డి ప్రశ్నపత్రాన్ని అంతర్జాలంలో పొందుపరిచేలా చర్యలు తీసుకున్నారు. నియోజకవర్గంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు
విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ, ఉన్నతోద్యోగుల, సహోద్యోగుల మన్ననలు పొంది నేడు పదవీ విరమణ చేయుచున్న శ్రీ డి.వెంకటరామయ్య గారికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు.
శ్రీ దాసరి వెంకటరామయ్య, శ్రీమతి ఎ.వి.రేవతి
SE, పర్యవేక్షక ఇంజినీర్.
NTR TGP సర్కిల్ కార్యాలయం, కడప.
GNSS ఇంజినీరింగ్ సిబ్బంది

పదవీ విరమణ శుభాకాంక్షలు
విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ఉన్నతోద్యోగుల, సహోద్యోగుల మన్ననలు పొంది నేడు పదవీ విరమణ చేయుచున్న శ్రీ దాసరి వెంకటరామయ్య గారికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు.
శ్రీమతి ఎ.వి.రేవతి - శ్రీ దాసరి వెంకటరామయ్య
SE, NTR TGP సర్కిల్, కడప.
మధుసూధన్‌రెడ్డి
Executive Engineer, DEE, AE, AEE లు మరియు సిబ్బంది
NTR TGP Division-I, Kadapa.

పదవీ విరమణ శుభాకాంక్షలు
విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ఉన్నతోద్యోగుల, సహోద్యోగుల మన్ననలు పొంది నేడు పదవీ విరమణ చేయుచున్న శ్రీ దాసరి వెంకటరామయ్య గారికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు.
శ్రీమతి ఎ.వి.రేవతి - శ్రీ దాసరి వెంకటరామయ్య
SE, TGP సర్కిల్, కడప.
P.చెంగల్రాయుడు, D.E
T.బాబు, A.E
మహబూబ్ బాషా, A.E
డి.నాగేంద్ర, A.E
మరియు సిబ్బంది, ఇరిగేషన్ సబ్ డివిజన్, రాయచోటి.

పదవీ విరమణ శుభాకాంక్షలు
విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి, ఉన్నతోద్యోగుల, సహోద్యోగుల మన్ననలు పొంది నేడు పదవీ విరమణ చేయుచున్న శ్రీ దాసరి వెంకటరామయ్య సార్ గారికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు.
శ్రీ దాసరి వెంకటరామయ్య శ్రీమతి ఎ.వి.రేవతి
SE, T.G.P. సర్కిల్, కడప.
బి.వేణుగోపాల్‌రెడ్డి, DE
ఇరిగేషన్ సబ్ డివిజన్, బద్వేల్.

పదవీ విరమణ శుభాకాంక్షలు
జలవనరుల శాఖ నందు వివిధ హోదాలలో పనిచేసి ఉన్నతోద్యోగుల, సహోద్యోగుల మన్ననలు పొంది తెలుగుగంగ ప్రాజెక్ట్ పర్యవేక్షక ఇంజినీర్‌గా నేడు పదవీ విరమణ చేయుచున్న "శ్రీ దాసరి వెంకటరామయ్య" గారికి ఇవే మా హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు. మీ శేష జీవితం ఆయురారోగ్య, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ...
శ్రీ దాసరి వెంకటరామయ్య శ్రీమతి ఎ.వి.రేవతి
పర్యవేక్షక ఇంజినీర్,
ఎన్టీఆర్ తెలుగుగంగ ప్రాజెక్టు కార్యాలయం, కడప.
వియ్యంకులు : మనుమడు : కోడలు : పెద్దకుమారుడు :
ఎం.జయశ్రీ కె.ఎల్.జి.ప్రసాద్ డి.వి.జస్విక్ కిషన్ డాక్టర్ నవీన డి.వి.పవన్‌కుమార్

పదవీ విరమణ శుభాకాంక్షలు
విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ఉన్నతోద్యోగుల, సహోద్యోగుల మన్ననలు పొంది నేడు పదవీ విరమణ చేయుచున్న శ్రీ దాసరి వెంకట రామయ్య గారికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు.
శ్రీమతి ఎ.వి.రేవతి - శ్రీ దాసరి వెంకటరామయ్య
SE, NTR TGP సర్కిల్, కడప.
వెంకటరామయ్య గారి ప్రియ శిష్యులు
పి.దొరస్వామిరెడ్డి
టి.డి.పి. నాయకులు
డి.మోహన్‌కుమార్
ఓటేరు టి.డి.పి. అధ్యక్షులు, చంద్రగిరి నియోజకవర్గం, తిరుపతి జిల్లా.

పదవీ విరమణ శుభాకాంక్షలు
జలవనరుల శాఖ నందు వివిధ హోదాలలో పనిచేసి ఉన్నతోద్యోగుల, సహోద్యోగుల మన్ననలు పొంది తెలుగుగంగ ప్రాజెక్ట్ పర్యవేక్షక ఇంజినీర్‌గా నేడు పదవీ విరమణ చేయుచున్న మా బావగారైన "శ్రీ దాసరి వెంకటరామయ్య" గారికి ఇవే మా హృదయపూర్వక హార్దిక శుభాకాంక్షలు. మీ శేష జీవితం ఆయురారోగ్య, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ...
శ్రీ దాసరి వెంకటరామయ్య శ్రీమతి ఎ.వి.రేవతి
పర్యవేక్షక ఇంజినీర్,
ఎన్టీఆర్ తెలుగుగంగ ప్రాజెక్టు కార్యాలయం, కడప.
A.V.L.NATH BABU
Builder, Dhanyaboomi Developers, Tirupati
Nephew : A.V.PRAJNADITYA, Advocate, Tirupati.

(c) eenadu